నేడు విశాఖకు సీఎం చంద్రబాబు రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ శుక్రవారం విశాఖ రానున్నారు. ఉదయం 11.30 గంటలకు హెలికాప్టర్‌లో మధురవాడ ఐటీ హిల్-3 హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. పలు ఐటీ సంస్థల శంకుస్థాపన కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. తర్వాత రుషికొండ సమీపంలోని ఏ-1 (గ్రాండ్ బేఫ్రంట్ హాల్) 'విశాఖ ఎకనామిక్ రీజియన్(వీఈఆర్)'పై నిర్వహించే సమీక్షలో సీఎం పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత తిరుగుపయనమవుతారు.

విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్) పరిధిలోని 9 జిల్లాల్లో చేపట్టే 49 ప్రాజెక్టుల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. ఇదే అంశంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నగరంలో కీలక సమావేశం జరగనుంది. సీఎంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, 9 జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, కలెక్టర్లు, హాజరుకానున్నారు.

సంతలో ఇటలీ దేశీయుల సందడి

ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సరిహద్దులోని ఒనకఢిల్లీ సంతలో గురువారం ఇటలీకి చెందిన పర్యాటకుల సందడి చేశారు. ఏటా అధిక శాతం ఇటలీకి చెందిన పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు. గురువారం ఇటలీ నుంచి దాదాపు 30 మంది వచ్చారు. ఇక్కడి బోండా, గదబ మహిళల వేషధారణ, సంప్రదాయాలు తెలుసుకున్నారు. – ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే

అడవి బిడ్డలకు అభయం!

గిరిజన ప్రాంతాల్లో డ్రోన్ సేవలు

చింతపల్లి, న్యూస్‌టుడే

మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా ఇప్పటికే డ్రోన్లు వివిధ రంగాల్లో సేవలందిస్తున్నాయి. నిన్నమొన్నటి వరకూ డ్రోన్లను కేవలం వివాహ శుభకార్యాలు, పెద్దపెద్ద వేడుకల్లో, రాజకీయ నాయకుల బహిరంగ సభలు, సమావేశాల్లో జనసమూహాన్ని కవర్ చేసేందుకే అధికంగా వినియోగించేవారు. కాలక్రమంలో వాటి సేవలను రక్షణ, వైద్యరంగాలతోపాటు అత్యవసర సమయాల్లోనూ వినియోగించే పరిస్థితి వచ్చింది. అగ్ని ప్రమాదాలు, అనుకోని సంఘటనలు, తుపానులు, వరదలు వంటి విపత్కర సమయాల్లో మనుషులు వెళ్లలేని ప్రాంతాలకు డ్రోన్లను పంపి వాటి ద్వారా కొన్ని సేవలు ప్రభుత్వం అందిస్తోంది. ఈ క్రమంలోనే భౌగోళికంగా భిన్నమైన ప్రాంతంగా ఉన్న అల్లూరి జిల్లాలో గంజాయి నిర్మూలన, దాని సాగు గుర్తింపుతోపాటు మావోయిస్టుల ఆచూకీని కనుగొనేందుకు పోలీసు యంత్రాంగం డ్రోన్ సేవలను వినియోగించుకుంటోంది. తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో తెగుళ్లు, పురుగుమందులు, ఎరువుల వినియోగంలోనూ డ్రోన్ సేవలను వాడుతున్నారు. తాజాగా ఈ సేవలను వైద్యరంగంలోనూ పూర్తిస్థాయిలో వినియోగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

పైలెట్ ప్రాజెక్టు ట్రయల్ రన్‌లో భాగంగా పాడేరు నుంచి తాజంగికి మందులు తీసుకొచ్చిన డ్రోన్

ట్రయల్‌రన్: ఇప్పటికే ట్రయల్‌రన్‌లో భాగంగా చింతపల్లి మండలంలోని తాజంగి, చింతపల్లికి మానవరహిత వైమానిక వాహనాలు వచ్చి వెళ్లాయి. వైద్యులు, సిబ్బంది వెళ్లలేని ప్రాంతాల్లో వీటి సేవలను వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇవి భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇవ్వనున్నాయి.

రోడ్డు లేని గ్రామాలకు..: అల్లూరి జిల్లాలోని పాడేరు డివిజన్ పరిధిలో 244 పంచాయతీలున్నాయి. వాటి పరిధిలో 3,915 గ్రామాలుండగా.. ఇప్పటికీ కేవలం 1,724 గ్రామాలకు మాత్రమే రహదారి, రవాణా సదుపాయాలున్నాయి. మిగిలిన 2,191 గ్రామాలకు రహదారి, రవాణా సదుపాయాలు లేవు. ఇక్కడివారు వేరే ప్రాంతాలకు వెళ్లాలంటే కాలినడకే ఆధారం. అత్యవసర సమయాలు, విపత్తులు, ఆపద సమయాల్లో ఈ గ్రామాలకు వైద్యసేవలందడం లేదు. కనీసం అంబులెన్సులు, బైక్ అంబులెన్సులు వెళ్లలేని పరిస్థితి. దీంతో నేటికీ గిరిజన ప్రాంతాల్లో డోలీమోతలపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రహదారులు, రవాణా సదుపాయాలు పూర్తిగా లేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా గిరిజనులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీహెచ్‌సీల నుంచి మందులు, రక్త నమూనాలు, రక్తపూతల సేకరణ వంటి సేవలు అందించాలని భావిస్తోంది.

■ అరుణాచల్ ప్రదేశ్‌లో ఇప్పటికే డ్రోన్ల ద్వారా అత్యవసర మందులు, వ్యాక్సిన్‌లు, బ్లడ్ యూనిట్లను ఒక సంస్థ పంపిణీ చేస్తోంది. ఇదే సంస్థ అల్లూరి జిల్లాలోనూ ప్రయోగాత్మకంగా సేవలందించేందుకు ముందుకొచ్చింది.

స్క్రబ్‌టైఫస్‌పై.. అజాగ్రత్త వద్దు!

❖ అవగాహనతోనే వ్యాధి కట్టడి
❖ డీఎంహెచ్‌ఓ హైమావతి

ఈనాడు డిజిటల్, పాడేరు, న్యూస్‌టుడే, చింతూరు

'స్క్రబ్‌టైఫస్.. ఈ బ్యాక్టీరియా ఏటా శీతాకాలంలో ప్రబలడం మామూలే. తక్షణ ప్రాణాంతకం కాదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది సోకినా.. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే నయం అయిపోతుంది' అని అల్లూరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి హైమావతి అన్నారు. ఇటీవల చింతూరులో ఓ ప్రభుత్వ ఉద్యోగి వ్యాధి సోకింది. పొరుగు జిల్లాల్లో దీని వ్యాప్తి, జిల్లాలో ఇటీవల కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'ఈనాడు డిజిటల్'తో ఆమె మాట్లాడారు. ★ స్క్రబ్ టైఫస్ అనేది పురుగు కుట్టడం ద్వారానే వస్తుంది. ఒక మనిషి నుంచి ఇంకొకరికి సంక్రమించదు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కేసులు నమోదయ్యాయి. వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స అందుతోంది. ఈ వ్యాధిపై ఆందోళన అవసరం లేదు. దీనికి అన్ని రకాల మందులు ఉన్నాయి.

అల్లిపురంలో పరిస్థితిని పరిశీలిస్తున్న వైద్య బృందం

★ స్క్రబ్ టైఫస్ పురుగు కుట్టిన ప్రదేశంలో నల్లటి మచ్చ ఏర్పడుతుంది. మూడురోజుల తర్వాత ఒళ్లునొప్పులతో కూడిన జ్వరం, తలనొప్పి, ఆయాసం, దగ్గు, తిన్న పదార్థం జీర్ణం కాకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి నిర్ధారణ అయితే.. అక్కడే చికిత్స అందిస్తారు. ఆలస్యం చేయకూడదు. తీవ్రత బట్టి చికిత్స ఉంటుంది. గుండె, ఊపిరితిత్తుల సమస్య, మధుమేహం, క్యాన్సర్, న్యుమోనియా వంటి అనారోగ్య సమస్యలున్నవారు అప్రమత్తంగా ఉండాలి.

★ చిగ్గర్ (నల్లిని పోలిన పురుగు) అనే పురుగు కాటు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. దీని అరికట్టడానికి వ్యక్తిగత పరిశుభ్రత, జాగ్రత్తలే కీలకం. పొలాలు, తుప్పల్లో పనులు చేసేవారు కాళ్లు, చేతులు కప్పేలా దుస్తులు ధరించాలి. ఇంట్లో దోమతెరలు వాడాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. స్క్రబ్‌టైఫస్ లక్షణాలతో ఐదు కేసులు నమోదైన ప్రాంతాల్లో ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (తక్షణ స్పందన బృందం) పంపించి పరీక్షలు చేయిస్తాం. ప్రస్తుతం కేజీహెచ్ నుంచి వచ్చిన బృందం దేవరాపల్లి మండలంలో పరీక్షలు చేస్తోంది.

విహారంలో విషాదం

రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం

హుకుంపేట, న్యూస్‌టుడే: మన్యంలో మంచు అందాలు చూసేందుకు వచ్చిన యువకులు అదే మంచు కారణంగా ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. సీఐ సన్యాసినాయుడు, స్థానికుల వివరాల ప్రకారం.. విశాఖ నగరంలోని గీతం కళాశాలలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు పాడేరు సమీప వంజంగి మేఘాలకొండలను గురువారం ఉదయం సందర్శించి.. కారులో అరకు బయల్దేరారు. మార్గమధ్యలో మంచు కారణంగా రహదారి కనిపించక.. హుకుంపేట సమీపంలోని రాళ్లగెడ్డ వంతెనను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో విజయనగరం జిల్లా గరివిడి మండలం వెదుళ్లవలస గ్రామానికి చెందిన గుడివాడ రుద్రసాయి (19) సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. శ్రీయాన్ నిహార్ తలకు బలమైన గాయాలయ్యాయి. శ్రీవాస్తవ్ కాలు విరిగిపోయింది మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. తోటి ప్రయాణికులు 108 వాహనం, పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనాస్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. నిహార్‌ను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. వంతెనను ఢీకొన్న కారు రహదారికి అడ్డంగా ఉండిపోవటంతో హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, సిబ్బంది వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

రుద్రసాయి (పాతచిత్రం)

సంఘటనా స్థలంలోని దృశ్యం

పాడేరు, హుకుంపేట, న్యూస్‌టుడే

■ ఈనెల 11న ఉదయం హుకుంపేట మండలం రాళ్లగెడ్డ వద్ద వంతెనను కారు ఢీకొన్న ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.

■ ఈనెల 5వ తేదీన పాడేరు నుంచి మైదాన ప్రాంతానికి వెళ్తున్న కలప లారీ ఘాట్‌రోడ్డులో మంచు కమ్ముకోవడంతో యేసుప్రభు మలుపు సమీపంలో అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

■ ఈనెల 7న హుకుంపేట మండలం గూడ నుంచి వంజంగి మేఘాలకొండకు వెళ్తున్న యువకులు.. గబ్బుండి సమీపంలోని బురెలవాక మలుపు వద్ద ప్రమాదానికి గురయ్యారు. ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

'మంచు' తోంది!

మన్యంలో శీతాకాలంలో చలితోపాటు పొగమంచు వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. రహదారులపై దట్టంగా పొగ మంచు కమ్మేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో జరిగే ప్రమాదాల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని పోలీసు అధికారులు చెబుతున్నారు. మన్యంలోని పర్యాటక ప్రాంతాలకు తాకిడి పెరుగుతోంది. పర్యాటకులు, స్థానికులు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని పాడేరు డీఎస్పీ షహబాజ్ అహ్మద్ పేర్కొన్నారు.

ఇలా చేస్తే మేలు: ★ తెల్లవారుజామున ప్రయాణించేటప్పుడు అప్పుడప్పుడు హారన్ కొట్టాలి. దీనివల్ల ఎదురుగా వస్తున్న చోదకుడు గుర్తించే వీలుంటుంది.

★ మలుపుల వద్ద అతివేగం పనికిరాదు. ముందు వెళ్లే వాహనాలను ఓవర్‌టేక్ చేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించవు. మంచు కురిసే వేళలో ద్విచక్రవాహన ప్రయాణం రద్దు చేసుకుంటే మేలు. ఒక వేళ అత్యవసరమైతే హెల్మెట్ ధరించి లైటు వెలుగులో రహదారి పక్కలో వెళితే మంచిది.

★ వాహనం చెడిపోయిందనో.. టీ, కాఫీ తాగడానికనో రహదారిపై వాహనాలు నిలపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. వాహనం నిలిపినప్పుడు వెనుక లైటు వెలిగేలా చూసుకోవాలి.

అరకు- పాడేరు జాతీయ రహదారిపై అలముకున్న పొగమంచు

ప్రమాదాల నివారణకు చర్యలు : మన్యంలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నాం. వంజంగి మేఘాల కొండకు వెళ్లే మార్గంలో నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తాం. ఇటీవల అరకులో శిరస్త్రాణం వినియోగంపై అవగాహన ర్యాలీ చేపట్టాం. ద్విచక్రవాహనదారులు జాగ్రత్తలు పాటించాలి.
– ఎస్.కె. షహబాజ్ అహ్మద్, డీఎస్పీ, పాడేరు

కొత్త పంచాయతీలకు ప్రతిపాదనలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసాదరావుతో కలిసి గురువారం కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎక్కువ విస్తీర్ణం ఉన్న పంచాయతీలను విభజించడానికి.. ఆయా పంచాయతీలు తీర్మానం చేసి తమకు పంపితే ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఇంటి పన్నుల వసూలులో రాష్ట్రంలో అల్లూరి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. బూదరాళ్ల పంచాయతీని విభజించాలని కోరుతూ సర్పంచి ముత్యాలమ్మ, నేతలు డీపీవోకు వినతిపత్రం అందించారు.

ఒకే చోట.. వేర్వేరు బాట!

పాడేరు- జి.మాడుగుల మండలాల సరిహద్దులో ఆహ్లాదపర్చే వాతావరణంలో పక్కపక్కనే రెండు భారీ వృక్షాలు ఉన్నాయి. ఇందులో ఒకటి.. ప్రకృతి రమణీయతను ఉట్టిపడేలా పచ్చగా కనువిందు చేస్తోంది. మరొకటి ఎండు బారిన మోడులా మారింది. పక్కపక్కనే ఉన్న ఈ రెండు వృక్షాలను పలువురు ఆసక్తిగా తిలకిస్తున్నారు.
– పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

ఆపదలో అండగా!

అందుబాటులో టోల్‌ఫ్రీ నంబర్లు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు, బాలల భద్రత, రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సహాయక కేంద్రాలు ఏర్పాటు చేశాయి. ప్రతిరోజూ 24 గంటలూ ఆయా కేంద్రాలు అందుబాటులో ఉంటాయి. మహిళలు గృహహింసకు గురైనా, దాడులు జరిగినా బాధితులు ఆయా కేంద్రాలను సంప్రదిస్తే వైద్య సాయంతోపాటు పునరావాసం కల్పిస్తారు, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ బాధితులకు చేయూతనిస్తారు.

1098 బాలలతో వెట్టి చాకిరీ చేయించుకోవడం, పరిశ్రమలు, కర్మాగారాల్లో పనులకు పెడితే వారిని రక్షించేందుకు హెల్ప్‌లైన్ నంబరు 1098కు ఫోన్ చేయవచ్చు. అధికారులు వెంటనే స్పందించి వారికి విముక్తి కల్పిస్తారు. బాలలపై హింస, దాడులకు పాల్పడితే ఫిర్యాదు చేయవచ్చు.

100 మహిళలు, యువతులు, విద్యార్థినులను ఎవరైనా వేధిస్తే 100 నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఆదుకుంటారు. దూరప్రాంతమైతే ఆ ప్రాంత పోలీసులకు సమాచారం చేరవేసి రక్షణ కల్పించేలా చూస్తారు.

181 మహిళలను కట్నం కోసం వేధించడం, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడిన సందర్భంలో బాధితులు 181 నంబరుకు ఫోన్ చేయవచ్చు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఈ వివరాలు నమోదు చేసుకుని బాధితులను ఆదుకుంటారు.

1930 కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుని వారిని బెదిరిస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో 1930 నంబరుకు ఫోన్ చేసి సాయం కోరవచ్చు. పోలీసులు, అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేస్తారు. ఆన్‌లైన్ ద్వారా ఆర్థికంగా మోసాలకు పాల్పడితే వారిపై ఫిర్యాదు చేస్తే బ్యాంకు ఖాతా నుంచి నగదు లావాదేవీలు నిలిపివేస్తారు.

జడ్పీటీసీ సభ్యుడి హత్యకేసులో మరొకరి అరెస్టు

రోలుగుంట, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు హత్యకేసులో పరారీలో ఉన్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. నూకరాజు గతనెల 20న రోలుగుంట మండలం ఎం.కె.పట్నం శివారు ఛటర్జీపురం వద్ద ఓ భూవివాదంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే ఛటర్జీపురం గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులను అరెస్టు చేయగా... కీలక నిందితునిగా పరిగణిస్తున్న పి.ఎస్.అజయ్‌కుమార్‌ను అనకాపల్లి డీఎస్పీ అరెస్ట్‌చేసి కోర్టుకు హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితుడికి 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు ఎస్సై రామకృష్ణారావు వివరించారు.

కోల్‌కతాలో.. ఏపీ పర్యాటక కేంద్రం

ఈనాడు, విశాఖపట్నం: అరకు, అనంతగిరి, విశాఖ నగరాల్లో పర్యటించే సందర్శకుల్లో పశ్చిమ బెంగాల్ వాసులు అధికం. డిసెంబరు, జనవరిలో ఎక్కువగా కనిపిస్తారు. వారిని మరింతగా ఆకర్షించేలా ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) అధికారులు ఇటీవల కోల్‌కతాలో పర్యటించారు. అక్కడ ఏపీ సెంట్రల్ రిజర్వేషన్ కేంద్రాన్ని కొత్తగా ఏర్పాటు చేసేందుకు ఆ రాష్ట్ర అధికారులను సంప్రదించారు. ఇటీవల కోల్‌కతాలో నిర్వహించిన 'ట్రావెల్ మార్ట్' ప్రదర్శనలో ఏపీటీడీసీ స్టాల్‌కు మంచి స్పందన వచ్చింది. రిసార్ట్‌లు ఎక్కడున్నాయి, వసతులు ఏమిటి..ఎవర్ని సంప్రదించాలనే అంశాలను ఎక్కువ మంది ఆరా తీశారు. డిమాండ్ గమనించిన ఏపీ అధికారులు... కోల్‌కతా పర్యాటక శాఖాధికారులతో కలిపి ఏపీ కేంద్రాన్ని నిర్వహిస్తే బాగుంటుందని భావించారు. ఏపీటీడీసీ ఎండీ ఆదేశాల మేరకు ముందుకు సాగుతారు. ★ సీజన్‌లో విశాఖలో పర్యాటక ప్రాంతాలను సందర్శించే వారిలో 60 శాతం బెంగాల్ వాసులు ఉంటే, 20 శాతం తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తమిళనాడు నుంచి వచ్చేవారుంటారు. మిగిలిన 20 శాతం మంది స్థానికులు.

మిగిలిన రాష్ట్రాల్లోనూ: పశ్చిమ బెంగాల్‌తో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల పర్యాటకులు విశాఖను సందర్శిస్తారు. ఆయా రాష్ట్రాల పర్యాటకశాఖ ఉన్నతాధికారులతో చర్చించాలనుకుంటున్నాం. అక్కడా సెంట్రల్ రిజర్వేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటక కార్యకలాపాలు నిర్వహించాలనేది ఆలోచన.
– జి.జగదీష్, డీవీఎం, విశాఖ

విశాఖకు మహర్దశ

నేడు తొమ్మిది కంపెనీలకు భూమి పూజ

ఈనాడు–విశాఖపట్నం: సాగరతీరంలో ఐటీ వెలుగులు మొదలయ్యాయి. కొత్త పెట్టుబడులతో విశాఖ కొంగొత్తగా మారనుంది. ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్‌తోపాటు మరో ఎనిమిది కంపెనీల భూమి పూజకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శుక్రవారం శంకుస్థాపనలు జరగనున్నాయి. ఈ కంపెనీల ద్వారా రాబోయే మూడేళ్లలో భారీగా ఉద్యోగాలు కల్పించనున్నారు.



విశాఖ ఐటీ హబ్‌గా మారుతున్న నేపథ్యంలో రుషికొండ ఐటీ అసోసియేషన్ ప్రతినిధులు సృజనాత్మకంగా రూపొందించిన విశాఖ ఏఐ చిత్రం

అందివచ్చే అవకాశాలు ఎన్నో..

★ గూగుల్, మెటా, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు డేటా సెంటర్‌లు ఏర్పాటు చేస్తుండటంతో ఏఐ ఆధారిత స్టార్టప్స్ వస్తాయి.

★ రెండు ప్రధాన భూగర్భ సముద్ర కేబుల్స్, ల్యాండింగ్ స్టేషన్స్‌తో హై స్పీడ్ ఇంటర్నెట్, హైస్పీడ్ కంప్యూటింగ్ వల్ల హై టెక్నాలజీ ఇండస్ట్రీస్ వస్తాయి. ★ పెరుగుతున్న ఐటీ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలతో స్థానిక యువతను సన్నద్ధం చేసుకోవచ్చు.

★ బ్యాంకింగ్, బీమా రంగాల పెట్టుబడులు పెరుగుతాయి.

★ రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంటుంది.

★ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

★ టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి కంపెనీలు క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తుండటంతో అనుభవజ్ఞులైన నిపుణులు, కంపెనీల దృష్టి విశాఖపై ఉంటుంది.

వీటిపైనా దృష్టి పెడితేనే..

విశాఖకు భారీగా పెట్టుబడులు వస్తున్న సమయంలో కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. పార్కింగ్ స్థలాలు, బస్‌స్టాప్‌లు, విశాలమైన రోడ్లు, ఫ్లైవంతెనలతో సహా పట్టణ మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, ముంబైకి కొత్త రైళ్లను ఏర్పాటు చేసి కనెక్టివిటీని మెరుగుపర్చాలి. దువ్వాడ, గోపాలపట్నం రైల్వేస్టేషన్ల సామర్థ్యం పెంచాలి.

★ భోగాపురంలో నిర్మించే కొత్త విమానాశ్రయంతో పాటు.. విశాఖ విమానాశ్రయాన్ని కూడా అందుబాటులో ఉంచాలి.

భూమి పూజ జరిగే కంపెనీలు ఇవే..

కంపెనీ	పెట్టుబడి (రూ.కోట్లలో)	భూ కేటాయింపు (ఎకరాల్లో)
కాగ్నిజెంట్	1583	22.19
మదర్సన్ టెక్నాలజీ	109.73	3.55
ఫ్లూయెంట్ గ్రిడ్	150	4.05
నాన్‌రెల్ టెక్నాలజీస్	50.60	1.00
క్వార్క్స్ టెక్నోసాఫ్ట్	115	4.00
టెక్ తమ్మిన	62	0.81
సత్వా గ్రూప్	1500	30.00
ఇమాజిన్నోవేట్	140	3.32
ఏసీఎన్ ఇన్ఫోటెక్ హెల్త్‌కేర్	30	––

వేగంగా అమలు కావాలి: మౌలిక సదుపాయాలపై ప్రణాళిక వేగంగా అమలు కావాలి. అప్పుడు ఇంకా పెట్టుబడులు వస్తాయి. ఇప్పటికే చంద్రబాబు, లోకేశ్ విజన్‌తో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు విశాఖకు వస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిపెట్టి కేంద్ర సాయంతో పూర్తి చేస్తారన్న నమ్మకం ఉంది' అని రుషికొండ ఐటీ హిల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, విశాఖ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు **ఒ.నరేష్‌కుమార్** పేర్కొన్నారు.

528 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు పదోన్నతి

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో 528 మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా రాష్ట్ర ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిందని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం ఐసీడీఎస్ పీడీ సీహెచ్.ఝాన్సీరామ్ పడాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన 5జీ చరవాణులు అందించారు. అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. గర్భిణులను ప్రసవానికి వారం ముందుగానే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు నియామకపత్రాలు, చరవాణులు అందజేసిన కలెక్టర్ దినేష్‌కుమార్.. చిత్రంలో ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరామ్ పడాల్

విద్యాప్రమాణాల పెంపుపై దృష్టి

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యాశాఖ బలోపేతానికి కృషి చేస్తానని నూతన విద్యాశాఖ అధికారి కె.రామకృష్ణారావు తెలిపారు. డీఈవోగా గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా పాడేరు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మధ్యాహ్నం కలెక్టరేట్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను డీఈవో మర్యాదపూర్వకంగా కలిశారు. డీఈఓ మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాల పెంపు, గుణాత్మక విద్య లక్ష్యాలు, ఉపాధ్యాయులతో సమన్వయం వంటివాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. రానున్న పదో తరగతి పరీక్ష ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని వివరించారు. బదిలీపై వెళ్తున్న డీఈఓ బ్రహ్మాజీరావు, అధికారులు పాల్గొన్నారు.

రామకృష్ణారావుకు స్వాగతం పలుకుతున్న కార్యాలయ అధికారులు.. బదిలీపై వెళ్తున్న డీఈఓ బ్రహ్మాజీరావు

ఉద్యోగ ఎంపికకు ప్రకటన

అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, జిల్లా సూక్ష్మ నీటి పారుదల శాఖ కార్యాలయము నందు APCOS నియమ నిబంధనలకు లోబడి ఔట్ సోర్సింగ్ పద్ధతిపై పనిచేయుట కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఉద్యోగము పేరు : మైక్రో ఇరిగేషన్ జిల్లా సమన్వయ అధికారి
2. ఉద్యోగముల సంఖ్య : ఒక్కటి (1)
3. విద్యార్హతలు : బి.ఎస్సీ లేదా యం.ఎస్సీ హార్టికల్చర్ / అగ్రికల్చర్
4. భృతి : 30,750/-
5. గరిష్ఠ వయస్సు : 42 సంవత్సరములు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మరియు ఈడబ్ల్యూయస్ అభ్యర్థులకు 5 సంవత్సరములు వయస్సు మినహాయింపు ఉండును.

1. ఉద్యోగము పేరు : డేటా ప్రాసెసింగ్ అధికారి
2. ఉద్యోగముల సంఖ్య : ఒక్కటి (1)
3. విద్యార్హతలు : ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ మరియు ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వరంగ /ప్రైవేట్‌రంగ సంస్థలలో కంప్యూటర్ డేటా ప్రాసెసింగ్, ప్రోగ్రామింగ్ మరియు కంప్యూటర్ ప్రాజెక్టుల అమలులో 3 సంవత్సరాల సంబంధిత అనుభవం.
4. భృతి : 21,500/-
5. గరిష్ఠ వయస్సు : 42 సంవత్సరములు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మరియు ఈడబ్ల్యూయస్ అభ్యర్థులకు 5 సంవత్సరములు వయస్సు మినహాయింపు ఉండును

గమనిక: సాంకేతిక అర్హతలో సాధించిన గరిష్ఠ మార్కులు ఆధారంగా ఎంపిక జరుగును.

ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు వారి యొక్క దరఖాస్తులు జిల్లా సూక్ష్మ నీటి పారుదల అధికారి కార్యాలయము, కలెక్టరేట్, వై.టి.సి., తలారిసింగి, కుమారిపుట్టు, అల్లూరి సీతారామరాజు జిల్లా వారికి తేది: 27.12.2025 సాయంకాలం 5.00 గంటలలోగా సమర్పించవలెను. తదుపరి వచ్చు దరఖాస్తులు స్వీకరించబడవు.

స్థలం: అల్లూరి సీతారామరాజు జిల్లా
తేది: 10-12-2025

సం/- తిరుమణి శ్రీపూజ (I.A.S)
జిల్లా జాయింట్ కలెక్టర్
అల్లూరి సీతారామరాజు జిల్లా

సం/- ఎ.యస్. దినేష్‌కుమార్
జిల్లా కలెక్టర్ మరియు
ఛైర్మన్: జిల్లా సూక్ష్మ నీటి పారుదల శాఖ
అల్లూరి సీతారామరాజు జిల్లా

(c) eenadu

క్రీడాపోటీల్లో విద్యుత్తు ఉద్యోగుల ప్రతిభ

విజేతలతో లోయరు సీలేరు స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు

మోతుగూడెం, న్యూస్‌టుడే: ఆలిండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ (మహిళ), తెలంగాణ జెన్‌కో యాదగిరిగుట్టలో జరిగిన ఆలిండియా బాల్ బ్యాడ్మింటన్, ఏపీ విద్యుత్తు పంపిణీ సంస్థ కాకినాడలో నిర్వహించిన ఇంటర్ సర్కిల్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో లోయరు సీలేరు జట్టు సత్తాచాటాయి. ★ జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్‌లో ఓపెన్ డబుల్స్, సింగిల్స్‌లో, టెన్నికాయిట్‌లో ఏపీ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. ఈ జట్టులో సీలేరు కార్యాలయం ప్లాంట్ అటెండెంట్ పొట్నూరి పూర్ణిమ ప్రతిభ చూపారు. ★ టేబుల్ టెన్నిస్ ఇంటర్ సర్కిల్ డబుల్స్‌లో ప్రథమ, సింగిల్స్‌లో తృతీయ, టీమ్ ఈవెంట్‌లో తృతీయ స్థానం సాధించిన జట్టులో లోయరు సీలేరు టీజీ సభ్యులు ఎ.లక్ష్మణరావు (ఏడీఈ), కృష్ణకుమార్ (ఏడీఈ) ఉన్నారు. ★ ఆలిండియా బాల్ బ్యాడ్మింటన్‌లో ఏపీ జట్టు తృతీయ స్థానంలో నిలిచారు. వీరందరినీ లోయరు సీలేరు స్పోర్ట్స్ కౌన్సిల్ బోర్డు చైర్మన్ కేవీ రాజారావు గురువారం సత్కరించారు. స్పోర్ట్స్ ప్రధాన కార్యదర్శి భీమవరపు బాలకృష్ణను అభినందించారు. కార్యదర్శి సతీష్ రామన్, సంయుక్త కార్యదర్శి రత్నాకర్, కోశాధికారి ఆనంద్‌బాబు, కార్యనిర్వాహక సభ్యులు దొరబాబు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

జాతీయస్థాయికి ఎంపిక

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల అధ్యాపకులు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ పెసా మహోత్సవ క్రీడా పోటీలకు అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ చలపతిరావు తెలిపారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఎస్. మంజుల 100 రన్ మారథాన్‌లో మొదటి, ఆర్చరీలో పి.నీలవేణి ద్వితీయ స్థానం, కబడ్డీ పోటీల్లో భారతి, మంజుల, నీలవేణి, అనిత, జ్యోతి ప్రతిభ చూపారన్నారు. ఈనెల 23, 24 తేదీల్లో విశాఖలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులు, పీడీ జ్యోతిలను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

టెట్‌కు 93.45 శాతం హాజరు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 2383 మందికి గాను 2227 మంది (93.45 శాతం) హాజరయ్యారని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. తాను చినముషిడివాడ, కొమ్మాదిలోని పరీక్ష కేంద్రాలను సందర్శించానని, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఐదు కేంద్రాలను తనిఖీ చేశాయని పేర్కొన్నారు.

పైరవీలతో పాగా.. వసూళ్లు బాగా..!

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో నడక మార్గాలు, రహదారి పక్క స్థలాలు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిని 'ఆపరేషన్ లంగ్స్' పేరిట ఇటీవల జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు తొలగించారు. అప్పుడే స్ట్రీట్ ఫుడ్ స్టాళ్లను ఖాళీ చేయించారు. ఆ సమయంలో వ్యాపారులు ఆందోళన చేయగా, ప్రత్యామ్నాయంగా వ్యాపార స్థలాలు ఎంపిక చేసి.. దుకాణదారులకు కేటాయిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. నేటికీ హామీ నెరవేర్చలేదు. దీంతో వ్యాపారాలు బాగా జరిగే ప్రాంతాల్లో దుకాణాల కోసం పైరవీలు ప్రారంభమయ్యాయి.

మళ్లీ అక్కడే..!

దుకాణాలు కోల్పోయిన వారంతా ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ.. గతంలో తొలగించిన ప్రాంతంలోనే దుకాణాల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు దుకాణాలు ఏర్పాటు చేశారు. వారంతా స్థానిక చోటా నాయకులకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ముట్టజెప్పినట్లు సమాచారం.

★ ఎంవీపీకాలనీ, పెదవాల్తేరు, కరకచెట్టు పోలమాంబ దేవాలయం, జగదాంబకూడలి- కొత్తరోడ్డు, ఆలోవ సమీప బాలాజీనగర్, అంబేడ్కర్ విగ్రహం పరిసర ప్రాంతాల్లో నూతనంగా దుకాణాలు వెలిశాయి.

పాతవాళ్లదే హవా..!

జీవీఎంసీ ఏర్పాటు చేయబోయే స్ట్రీట్ వెండింగ్ జోన్లలో దుకాణాల కోసం బేరసారాలు జరుగుతున్నాయి. ఒక్కో దుకాణానికి రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలిచ్చేలా ఒప్పందాలు కుదురుతున్నాయి. ముందుగా రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. గతంలో ఎవరైతే దుకాణాల నిర్వహణ చూస్తూ, నెలవారీ మామూళ్లు వసూలు చేశారో.. ఇప్పుడూ దుకాణాల ఏర్పాటుకు వసూలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

వ్యాపార స్థలం కోసం జీవీఎంసీ కేటాయించిన స్థలం

సమన్వయం లేకపోవడంతోనే..: 'ఆపరేషన్ లంగ్స్'లో దుకాణాలు తొలగించిన వ్యాపారులకు స్థలాలను కేటాయించేలా 22 ప్రాంతాలను ఎంపిక చేశారు. వసతులు కల్పించి, వ్యాపారులను అక్కడికి తరలించాల్సి ఉన్నా.. నేటికీ ఒక్క వెండింగ్ జోన్ ప్రారంభించలేదు. ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎవరికీ మామూళ్లు ఇవ్వకుండా వ్యాపారాలు చేసుకోవడానికి సహకరిస్తామని చెప్పిన అధికారులు, ఆ మేరకు ఏర్పాట్లు చేయలేదు. ★ క్షేత్రస్థాయిలో వ్యాపారుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసిన యూసీడీ అధికారులు, స్థలాలను ఎంపిక చేసిన పట్టణ ప్రణాళికాధికారుల మధ్య సమన్వయం లేకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది.

ఎన్నికల విధుల్లో అప్రమత్తం

చింతపల్లి, న్యూస్‌టుడే: ఎన్నికల విధుల్లో బీఎల్‌ఓలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శంకరరావు అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం బీఎల్‌ఓలతో సమావేశమయ్యారు. వారికి ప్రభుత్వం మంజూరు చేసిన గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ప్రస్తుతం మండలంలో 78 పోలింగ్ కేంద్రాలకు 78 మంది బీఎల్‌ఓలు ఉన్నారన్నారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

బీఎల్‌ఓలకు గుర్తింపుకార్డులు అందిస్తున్న తహసీల్దారు శంకరరావు

ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న పీవో తదితరులు

చింతూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న చేపట్టనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ చుక్కల మందు వేయించాలని ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీవో శుభం నొఖ్వాల్ కోరారు. ఐటీడీఏ కార్యాలయంలో గురువారం టాస్క్‌ఫోర్సు కమిటీ సమావేశం నిర్వహించారు. డివిజన్ వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులు 10,710 మంది ఉన్నారన్నారు. వీరందరికీ చుక్కల మందు వేసేందుకు 377 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా ఉప వైద్యాధికారి పుల్లయ్య, ఏపీవో తులసి, నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి చక్రధర్ సూచించారు. చెరువుకొమ్ముపాలెం కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లను గురువారం పరిశీలించారు. రాజవొమ్మంగి, శరభవరం, దూసరిపాము, లబ్బర్తి, జడ్డంగి, కొమరాపురంలో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రేడు 'ఎ' రకం రూ.2,389, సాధారణ రకం రూ.2,369 చొప్పున కొనుగోలు చేస్తున్నామన్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లోగా రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమవుతుందన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు.

ధాన్యం కొనుగోలును పరిశీలిస్తున్న ఏవో చక్రధర్

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

గంగవరం, న్యూస్‌టుడే: డివిజన్, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అవార్డు గ్రహీతలకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం ఏర్పాటైంది. స్థానిక ఎంపీపీ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో టేకులవీధి పాఠశాల హెచ్ఎం బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మరింత ఉత్సాహంతో విద్యార్థులకు మెరుగైన బోధన చేస్తున్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జిదొర, రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు రుక్మిణి, నాయకులు రాంబాబు, రమణబాబు, వెంకన్నదొర పాల్గొన్నారు.

లైంగిక దాడుల నియంత్రణపై అవగాహన

రంపచోడవరం, న్యూస్‌టుడే: పిల్లలపై లైంగిక దాడుల నియంత్రణ, అందుబాటులో ఉన్న చట్టాలపై వైద్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సచివాలయ ఏఎన్ఎంలు, మహిళా పోలీసులకు గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటైంది. ప్రాంతీయ ఆసుపత్రిలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు పవన్, డిసోజ, మనోహర్, సైకాలజిస్టు రాజ్యలక్ష్మి, మేనేజర్ సతీష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పని

పెదబయలు, న్యూస్‌టుడే: గోమంగి పంచాయతీలో సామాజిక తనిఖీ గ్రామసభ గురువారం నిర్వహించారు. పంచాయతీ అధ్యక్షులు గంపరాయి ధనుంజయ్ మాట్లాడుతూ.. అర్హులందరికీ ఉపాధి కల్పించాలని కోరారు. ఉపాధి పనుల్లో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా సాంకేతిక సహాయకుడు(టీఏ), వీఆర్పీలు చర్యలు చేపట్టాలన్నారు. సర్పంచి సత్తిబాబు, ఉప సర్పంచి మత్స్యకొండబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాస్కర్‌రావు, కార్యదర్శి గుణశేఖర్, ఈసీ సింహాచలం, డీఆర్పీలు నరసింహమూర్తి, జగన్నాథం పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ సభలో మాట్లాడుతున్న ధనుంజయ్

సమస్యల పరిష్కారంలో జాప్యంపై ఆందోళన

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని దేవీపట్నం మండలం తొయ్యేరుకు చెందిన నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన శివరామకృష్ణ, రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, నవీన్ తదితరులు గురువారం సబ్ కలెక్టరేట్‌లో డీటీ త్రిమూర్తులు నుంచి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కృష్ణునిపాలెంలో నిర్మించిన పునరావాస కాలనీలో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. 2021 నుంచి శ్మశానానికి స్థలం చూపాలని కోరుతున్నా.. ఇప్పటికీ అతీగతి లేదన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి 80 మంది నిర్వాసితుల ఖాతాలకు రూ.6.5 కోట్లు జమ చేశారని, నిర్మాణాలు చేపట్టే ప్రదేశాన్ని చదును చేసేందుకు టెండర్ పిలవలేదన్నారు.



డీటీ త్రిమూర్తులకు వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

కాలనీలో సీసీ రోడ్లు, సామాజిక భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. తొయ్యేరుకు చెందిన 70 మంది ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని 2017 నుంచి వినతులు ఇస్తున్నా.. పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతిలోగా పరిష్కరించకుంటే సబ్‌కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపడతామని పేర్కొన్నారు.

చెక్కవాడ పంచాయతీ ఏర్పాటుకు తీర్మానం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: చావడికోట పంచాయతీని పునర్విభజన చేయాలని గిరిజనులు కోరారు. ఈ పంచాయతీ పరిధిలో 14 గ్రామాలు ఉన్నాయి. పంచాయతీ కేంద్రం చావడికోట అయినప్పటికీ.. పంచాయతీ కార్యాలయం బొడ్లంకలో, గ్రామ సచివాలయం ఆకుమామిడికోటలో ఉన్నాయి. చెక్కవాడ, బంద, తుర్రవాడ, సిరిపెనలోవ, ఆకుమామిడి కోట, బందపాటివీధి శివారు గ్రామాలుగా ఉండటంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఈ ఆరు గ్రామాలను కలిపి చెక్కవాడ కేంద్రంగా పంచాయతీ ఏర్పాటు చేయాలని గురువారం నిర్వహించిన గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సర్పంచి ప్రేమ్‌కుమార్‌రెడ్డి, ఈవోఆర్డీ శ్రీనివాస్, పీసా గ్రామ సభల ఉపాధ్యక్ష, కార్యదర్శులు శంభురెడ్డి, కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, జాన్‌రెడ్డి, భాస్కరరెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న ఈవోఆర్డీ శ్రీనివాస్

బోధనేతర పనులు తగ్గిస్తే ఉత్తమ ఫలితాలు

గంగవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులు తగ్గిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణ అన్నారు. గంగవరం ఎంపీపీ పాఠశాలలో గురువారం యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతలు లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, రాచూరి రామిరెడ్డి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఎన్నికల అధికారిగా ఆదిరెడ్డి వ్యవహరించారు. అధ్యక్షుడిగా బొజ్జిదొర, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, కోశాధికారిగా సత్యకిరణ్, గౌరవాధ్యక్షుడిగా రాంబాబుదొర, సహ అధ్యక్షుడిగా చిన్నవెంకటరెడ్డి, సహ అధ్యక్షురాలిగా రుక్మిణిదేవి, తొమ్మిది మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

మారేడుమిల్లిలో ఉపాధ్యాయ ఉద్యమకారులకు నివాళి అర్పిస్తూ..

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) మారేడుమిల్లి మండల అధ్యక్షునిగా కె.పండయ్య ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఎన్నికకు అధికారిగా జి.విశ్వరాజు, పరిశీలకునిగా కె.ఆదిరెడ్డి వ్యవహరించారు. గౌరవాధ్యక్షునిగా బి.ఆంజనేయరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.సాల్మన్‌బాబు, లక్కొండ దయామణి, ప్రధాన కార్యదర్శిగా కె.కృష్ణారెడ్డి, కోశాధికారిగా పి.రమేష్, పత్రిక కార్యదర్శిగా వి.అబ్బాస్, కార్యదర్శులుగా డి.చంద్రశేఖర్, జ్యోతిలక్ష్మి, జయలక్ష్మి, లింగారెడ్డి, గంగాధర్, నిర్మలాదేవి, ఆడిట్ కమిటీ సభ్యునిగా జి.త్రినాథ్ ఎన్నికయ్యారు. కె.సూరిబాబు, సనాతన్‌బాబు, వెంగలరావు, చిన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో ఎన్నికైన యూటీఎఫ్ నూతన కమిటీ సభ్యులు

బస్కిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: బస్కిలో ప్రతి ఏడేళ్లకు ఒకసారి జరిగే శ్రీరామ ఉయ్యాల పండగ జనవరిలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ యువత బస్కి ప్రీమియర్ లీగ్ పేరుతో క్రికెట్ టోర్నీని గురువారం నుంచి ప్రారంభించారు. పంచాయతీకి చెందిన పలువురు పెద్దలు పాల్గొని దీన్ని ఆరంభించారు. సుమారు 60 జట్లు ఇందులో పాల్గొననున్నాయి.

క్రికెట్ టోర్నీ ప్రారంభ కార్యక్రమంలో యువత

పాడేరులోనూ..

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరులో నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని మోదమాంబ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎంసీసీ క్రికెట్ క్లబ్ ఛైర్మన్ కొట్టగుళ్లి సుబ్బారావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ. లక్ష, రెండో బహుమతిగా రూ.50 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు రూ.3500 ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు 94919 13191, 86881 54921 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: బస్కి పంచాయతీ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగంపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని ఎంపీటీసీ మాజీ సభ్యులు దశరథ్, సీపీఎం మండల కార్యదర్శి రామారావు డిమాండ్ చేశారు. ఐటీడీఏ గ్రీవెన్స్‌లో ఆధారాలతో ఫిర్యాదు చేసినా అధికారులు విచారణ చేపట్టకపోవడంపై గ్రామస్థులతో కలసి బస్కి సచివాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. రూ.31 లక్షల నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. సచివాలయం డీఏకు వినతిపత్రం అందజేశారు. క్లాప్‌మిత్ర అర్జున్, డొంబు, దొన్ను, దేవన్న, పెసా కార్యదర్శి సుబ్బారావు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్కి సచివాలయం ఎదుట నినాదాలు చేస్తున్న గ్రామస్థులు

నూరుశాతం ఫలితాలే లక్ష్యం

గంగవరం, న్యూస్‌టుడే: ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు పదో తరగతిలో నూరుశాతం ఫలితాలే లక్ష్యంగా పనిచేయాలని ఎంఈవో మల్లేశ్వరరావు, ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు. వేములోవ, గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలను గురువారం సందర్శించారు. వంద రోజుల ప్రణాళిక అమలు తీరుపై ఆరా తీశారు. వ్యవసాయాధికారి విశ్వనాథ్, హెచ్ఎంలు వరలక్ష్మి, మల్లమ్మ, ఉపాధ్యాయులు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంఈవో మల్లేశ్వరరావు

నిబంధనలకు నీళ్లు.. నచ్చినట్టు వసూళ్లు!

ఇష్టా రాజ్యంగా కొత్త చెక్‌పోస్టుల్లో దందా

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలోని వందల సంఖ్యలో క్వారీలు ఉన్నా.. గతంలో ప్రభుత్వానికి సీనరేజ్ రూపంలో ఒక్క రూపాయి కూడా ఆదాయం వచ్చేది కాదు. దీంతోపాటు అధికారిక క్వారీల్లో పరిమితికి మించి తవ్వేసేవారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం.. అక్రమ మైనింగ్, రవాణాను అడ్డుకట్ట వేసేందుకు సీనరేజ్ వసూళ్లను ప్రైవేటు సంస్థకు అప్పగించేసింది. దీంతో ఆ సంస్థ జిల్లాలో పలుచోట్ల అక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. ఈ చెక్‌పోస్టుల్లో ఎక్కడా నిబంధనలు అమలు కావడం లేదు.

అంచనా ప్రకారం లెక్కేసి..

నిబంధనల ప్రకారం క్వారీలు ఉన్న ప్రాంతాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలి. గ్రానైట్, గ్రావెల్, క్రషర్, నల్లరాయి, మెటల్ రవాణా వాహనాలకు వే బిల్లు లేకపోతే.. వాటి నుంచి సీనరేజ్ వసూలు చేయాలి. కానీ.. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు వద్ద ఎక్కడా వేబ్రిడ్జిలు లేవు. వాహనంలో ఎంత పరిమాణంలో సరకు వెళ్తోందో కూడా చూడటంలేదు. అంచనా ప్రకారం లెక్కలేసి.. డబ్బులు ఇవ్వాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఇవ్వమంటే.. వాహనాన్ని కదలనీయడం లేదు. కొన్నిచోట్ల వాహనాల వెంట ద్విచక్రవాహనాలపై వెళ్లి మరీ నిలుపుదల చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.

★ ఇటీవల పాయకరావుపేట మండలంలోని సత్యవరానికి చెందిన పడాల కృష్ణ సమీపంలోని క్వారీ బూడిదను పశువుల పాకను ఎత్తుచేసేందుకు ట్రాక్టర్‌తో తీసుకెళ్తుండగా.. ఇద్దరు బైక్‌పై వచ్చి ఆపారు. ట్రాక్టర్ బూడిదకు రూ. 800 ఇవ్వాలని ముక్కుపిండి వసూలు చేశారు.

తుమ్మపాల పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు

ఆన్‌లైన్ బిల్ ఇవ్వాలి: ప్రభుత్వ అనుమతులతోనే జిల్లా పరిధిలో సీనరేజ్ వసూళ్లు ప్రైవేటు సంస్థకు అప్పగించాం. ఇసుకను మినహాయించి.. అన్ని రకాల ఖనిజాలకు సీనరేజ్ వసూలు చేసుకోవచ్చు. జిల్లాలో మైనింగ్ జరిగిన ప్రదేశాల్లో ఎన్నయినా పెట్టుకోవచ్చు. ఆన్‌లైన్ రసీదులు మాత్రమే ఇవ్వాలి. చేతిరాతలతో బిల్ ఇవ్వకూడదు. ప్రస్తుతం సీనరేజ్ మాత్రమే వసూలు చేసేందుకు అనుమతులు ఉన్నాయి.
– శ్రీనివాస్, మైనింగ్, ఏడీ, అనకాపల్లి

రసీదులు ఇవ్వకుండానే..

కాంట్రాక్టు పొందిన సంస్థ ముద్రించిన బిల్లులు కూడా ఇవ్వడంలేదు. కొన్నిచోట్ల చేతి రాతతో.. వాహనం నంబర్, సమయం, తేదీ, చెక్‌పాయింట్ పేరు రాసి అదే రసీదంటూ డ్రైవర్ చేతిలో పెట్టేస్తున్నారు. కాంట్రాక్టు పొందిన సంస్థ పేరు, చిరునామా, సీనరేజ్ వసూలు సొమ్ము కూడా వేయడం లేదు. వాస్తవానికి ఈ చెల్లింపులంతా.. ఆన్‌లైన్ రూపంలోనే జరగాలి. కానీ అలా జరగడంలేదు. ఒకవేళ నిలదీసి అడిగినా ఫోన్‌కు మెసేజ్ వస్తుంది, వెళ్లిపోండి అంటూ వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అసలు సీనరేజ్ ప్రభుత్వానికి వెళ్తోందా.. లేక ఎవరి జేబులోకైనా వెళ్తున్నాయా అంటూ క్వారీ, లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ★ క్వారీలకు చేరువలో చెక్‌పాయింట్లు ఏర్పాటు చేసి.. వే బిల్లులు ఉన్నా, లేకపోయినా నగదు రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇటీవల మార్టూరులో ఏర్పాటు చేసిన ప్రైవేటు చెక్‌పోస్టు వద్ద ట్రాక్టర్, లారీ యజమానులు చుట్టుముట్టి, రసీదులు ఇవ్వకుండా ఎలా వసూలు చేస్తారంటూ నిలదీశారు. అయినా.. ఇప్పటికీ దందా కొనసాగుతూనే ఉంది.

మేజర్ శారదా నది గట్టుకు కోత

రాంబిల్లి, న్యూస్‌టుడే: కొత్తూరు వద్ద ఏడుమూళ్ల ఆనకట్ట సమీపాన మేజర్ శారదానది వరదగట్టు కుంగిపోయి నదివైపు విరిగిపడింది. సుమారు 50 మీటర్ల దూరం వరకు సగానికి పైగా కోతకు గురయింది. జలవనరుల శాఖ ఎస్ఈ అప్పలనాయుడు, ఈఈ బాలసూర్యం, డీఈ సాయిప్రశాంతి, ఏఈ కె.శివాజీ గురువారం గట్టును పరిశీలించారు. నదిలో చేపలవేటకు వచ్చే కొందరు బాంబులు వేయడంతో వరదగట్టుకు ఇలా నష్టం జరిగిందని కొందరు గ్రామస్థులు ఎస్ఈకి చెప్పారు. వరదగట్టు నదిలో నీటి ప్రవాహానికి కోతకు గురై ఇప్పుడు ఇలా పడిందని జలవనరులశాఖ అధికారులు భావిస్తున్నారు. దెబ్బతిన్న 50 మీటర్ల దూరం వరదగట్టుతోపాటు బలహీనంగా మరో 70 మీటర్ల దూరం పటిష్ఠం చేసేందుకు అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపించాలని డీఈ, ఏఈలను ఎస్ఈ అప్పలనాయుడు ఆదేశించారు. సుమారు దీనికి రూ.అయిదు కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎస్ఈ చెప్పారు.

కుంగిపోయి నదివైపు విరిగిపడ్డ వరదగట్టు

అక్రమాస్తుల కేసులో.. విశ్రాంత ఈఎన్‌సీ శ్రీనివాస్‌కు రిమాండ్

ఈనాడు–విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖలో ఈఎన్‌సీగా పదవీ విరమణ పొందిన సబ్బవరపు శ్రీనివాస్‌ను అక్రమాస్తుల కేసులో విశాఖలో అరెస్టు చేశారు. గురువారం న్యాయస్థానంలో హాజరుపర్చగా ఈ నెల 24వ తేదీ వరకు రిమాండ్ విధించి విశాఖ కేంద్ర కారాగారానికి తరలించినట్లు అనిశా (అవినీతి నిరోధక శాఖ) డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా పనిచేస్తూ శ్రీనివాస్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని విశాఖ అనిశా అధికారులకు పక్కా సమాచారం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఈ నెల 10న దర్యాప్తు చేపట్టామన్నారు. విశాఖ, హైదరాబాద్, ఏలూరు ప్రాంతాల్లో శ్రీనివాస్ బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, వ్యవసాయ భూములు, మెట్టభూములు వంటి పది స్థిరాస్తులు గుర్తించామని, బంగారం, వెండి, ఓ విలువైన కారు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. శ్రీనివాస్ ఈ ఏడాది ఆగస్టులో లంచం తీసుకుంటూ పట్టుబడి జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. అక్రమాస్తుల కేసులో మరోసారి జైలుకు వెళ్లారు.

అనిశా అధికారులు స్వాధీనం చేసుకున్న దస్త్రాలు

లంచమడిగితే ఫిర్యాదు చేయండి: ప్రభుత్వ విభాగాల్లో అవినీతి జరిగినా, లంచాలు డిమాండ్ చేసినా అనిశా కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని విశాఖ అనిశా డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. టోల్‌ఫ్రీ నంబరు 1064, ఏసీబీ ఈ మెయిల్ఐడీ (ఏసీబీజీఏపీ. జీవోవీ. ఇన్)కు ఫిర్యాదు చేయొచ్చన్నారు. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

సింహాచలానికి డబుల్ డెక్కర్ సర్వీసు ప్రారంభం

సింహాచలం, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో పర్యాటక ఆకర్షణగా ప్రవేశపెట్టిన డబుల్ డెక్కర్ బస్సు సర్వీసులు గురువారం నుంచి సింహాచలం వరకు పొడిగించారు. ఇప్పటికే ఈ దారిలో బస్సులు నడిపేందుకు పర్యాటక శాఖ అధికారులు ట్రయల్‌రన్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆర్‌కే బీచ్ నుంచి సింహాచలం కొండ దిగువ బస్టాండు వరకు డబుల్ డెక్కర్ బస్సులు నడపనున్నట్లు సిబ్బంది తెలిపారు. తొలిరోజు మూడు సర్వీసులు నడిపారు. పెద్దలకు రూ.263, పిల్లలకు రూ.105 టికెట్లు కొనుగోలు చేస్తే 24 గంటల్లోగా ఎప్పుడైనా ఈ బస్సులో ప్రయాణించవచ్చని సిబ్బంది తెలిపారు. ఆర్‌కే బీచ్ నుంచి సింహాచలం సర్వీసులకు సంబంధించి రాకపోకల సమయాలు ఇంకా నిర్ణయించాల్సి ఉందన్నారు. సింహాచలంలో బస్సు నిలిపేందుకు బస్‌స్టాప్, టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే దీనిపై దేవస్థానం ఈవోను లేఖ ద్వారా కోరినట్లు వివరించారు.

సింహాచలంలో డబుల్ డెక్కర్ బస్సు

తాటిచెట్టుపై నుంచి పడి గిరిజనుడి మృతి

రంపచోడవరం, న్యూస్‌టుడే: మండలంలోని బి.రామన్నపాలెంలో ఈకా కృష్ణదొర (33) తాటిచెట్టుపై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం చోటుచేసుకుంది. వ్యవసాయ కూలిపనులు చేస్తున్న కృష్ణదొర కల్లు తీసేందుకు గురువారం మధ్యాహ్నం తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు తాడు తెగిపోయి కిందపడిపోయాడు. దీంతో స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా వచ్చి చూసేసరికి కొన ఊపిరితో ఉన్నాడు. వెంటనే గ్రామస్థులు ఆటోలో రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యసిబ్బంది చెప్పారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	118
లైవ్	148	138
డ్రెస్డ్	215	246
స్కిన్‌లెస్	244	256

(c) eenadu

మెనూ ప్రకారం భోజనం పెట్టండి

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యాబోధన చేయడంతోపాటు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఎస్టీ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి ఆదేశించారు. మండలంలోని పెదగెద్దాడ గ్రామంలో గురువారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఛైర్మన్ ఆకస్మికంగా సందర్శించారు. వంటశాలను, మరుగుదొడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో భాజపా గిరిజన మోర్చా అధ్యక్షుడు మడకం వరప్రసాద్ పాల్గొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఏపీ ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక జీసీసీ డిపోను, పెదగెద్దాడలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, ముసురుమిల్లి గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. పాఠశాలలో భోజనం చేశారు. గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు రుక్మాంగదయ్య, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, ఏఎస్‌ఓ విజయభాస్కర్, పీఎంఆర్‌సీ సీఎంఓ మంగిరెడ్డి, ఏఎంఏ చిన్నబాబు, వార్డెన్ విజయరాజారావు, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, బిఎస్ కుమార్, ఎస్టీయూ ప్రతినిధి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాలలో భోజనం చేస్తున్న ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

సరకుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రేషన్ కార్డుదారులు, పాఠశాలలకు సరకుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఫుడ్ కమిషన్ సభ్యుడు కాంతారావు స్పష్టం చేశారు. స్థానిక పీఎంఆర్‌సీలో గురువారం మాట్లాడుతూ.. పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందజేయాలన్నారు. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనల పంపామన్నారు. ఏఎస్‌వో విజయభాస్కర్, ఫుడ్ సేఫ్టీ అధికారిణి గ్రేష్మశ్రీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

తడ 'బడి'.. సమస్యల జడి!

మన్యంలోని పలు ప్రాథమిక పాఠశాలల భవనాలు శిథిలమై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పైకప్పు లేని భవనాల్లో చలి, గాలి, వానకు అవస్థలు పడుతూ చదువు సాగిస్తున్నారు. బూసిపుట్టు పంచాయతీ డెంగాగుడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం పైకప్పు రేకులుపోయాయి. గోడలు బీటలువారాయి. ఐదేళ్లు గడుస్తున్నా నేటికీ మరమ్మతులు చేపట్టలేదు. ఇందులోనే ఐదు తరగతుల్లోని 30 మంది విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువుకుంటున్నారు.

– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

డెంగాగుడలో రేకులు లేని ప్రాథమిక పాఠశాల

అసంపూర్తి పనులతో అవస్థలు

కిలగాడలో మొండిగోడలతో..

కిలగాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు వసతులు కల్పించేందుకు మూడేళ్ల క్రితం నాడు-నేడు కింద పనులు చేపట్టారు. పాఠశాల భవనాలపై అదనపు గదులు నిర్మించేందుకు గోడలు కట్టి అసంపూర్తిగా వదిలేశారు. ఈ పనులు పూర్తి చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాలు పూర్తి చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

పాకలోనే పాఠాలు

పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ గండలంలో 1985లో పాఠశాల ఏర్పాటు చేశారు. ఈ బడికి నేటికీ భవనం లేక విద్యార్థులకు పాకలోనే పాఠాలు చెప్పాల్సి వస్తోంది. వర్షాకాలంలో బాలలకు అవస్థలు తప్పడం లేదు. ఇక్కడ సుమారు 35 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒకే పాకలో ఇంతమంది విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. ఇటీవల తల్లిదండ్రుల సమావేశంలో అందరూ కూర్చోవడానికి వసతి లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని గ్రామస్థులు చిట్టిబాబు తదితరులు కోరారు.

– పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

పాఠశాల భవనం ఏర్పాటు చేయాలని కోరుతున్న గ్రామస్థులు, ఉపాధ్యాయురాలు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

అనంతగిరి, న్యూస్‌టుడే: తైడాలోని రామచంద్ర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త రామచంద్రరావు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

అలంకరణలో ప్రసన్నాంజనేయస్వామి

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండి.. వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్సై యాసీన్ కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల నుంచి వివిధ వ్యాపారాల నిమిత్తం వస్తున్నవారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుమానాస్పద కదలికలు గమనించినా.. అదే పనిగా తాళాలు వేసిన ఇళ్లు, ఇతర వస్తువులను గమనిస్తున్నా తమకు తెలపాలన్నారు.

వంతెన లేక వేదన

వెలగపల్లి వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై ప్రవహించే కొండవాగుపై వంతెన ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే వెలగపల్లి వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో యర్రమెట్ల నుంచి దామనపల్లి వరకు ఉన్న గ్రామాల గిరిజనులు రంపచోడవరం వైపునకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో కొండవాగు పొంగితే దాదాపు నాలుగు గంటల వరకు ఇరువైపులా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని చెబుతున్నారు. రంపచోడవరం వైపునకు ఇదే ప్రధాన రహదారి కావడంతో వర్షాకాలంలో ఇక్కట్లు తప్పడం లేదని, వాగుపై వంతెన ఏర్పాటు చేయాలని వారంతా కోరుతున్నారు. – దేవీపట్నం, న్యూస్‌టుడే

వర్షాకాలంలో వెలగపల్లి వాగు ఉద్ధృతి

అద్దం.. ఆపుతోంది ప్రమాదం

మన్యానికే మకుటాయమానంగా 516- ఈ జాతీయ రహదారి రూపుదిద్దుకుంటోంది. ఇంతకాలం ఇరుగ్గా ఉండే మన్యం ఘాట్‌రోడ్లు జాతీయ రహదారి కారణంగా సువిశాలంగా మారుతున్నాయి. ప్రధానంగా కొయ్యూరు మండలంలోని చింతలమ్మ, గూడెం కొత్తవీధి మండలంలోని నడింపాలెం తదితర ప్రాంతాల్లో ఘాట్‌రోడ్లను విస్తరించారు. ఇక్కడ మలుపుల్లో ఎదురుగా వచ్చే వాహనాలు చోదకులకు స్పష్టంగా కనిపించేలా పలుచోట్ల పుటాకార దర్పణాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటివల్ల ఎదురుగా వచ్చే వాహనాలతోపాటు కొండపైనుంచి వచ్చే వాహనాలు చోదకులకు కనిపిస్తున్నాయి. వీటి వల్ల చాలా వరకు ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. – చింతపల్లి, కొయ్యూరు, న్యూస్‌టుడే

కొయ్యూరు ఘాట్‌రోడ్లో ప్రమాదకర మలుపు; పుటాకార దర్పణం

రహదారి.. కలగానే మిగిలేనా?

రహదారి సదుపాయం లేకపోవడంతో గిరిజనులకు కాలినడక కష్టాలు తప్పడం లేదు. డుంబ్రిగుడ మండలంలోని కండ్రుం పంచాయతీలో ఏవోబీలో ఉన్న ఒంబి గ్రామానికి ఇప్పటికీ శాశ్వత రహదారి లేదు. గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి ఆర్భాటంగా శంకుస్థాపన చేసి చేతులు దులుపుకొంది. దీంతో గిరిజనులకు అత్యవసర సేవలు సైతం అందడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో డోలీమోతలే దిక్కవుతున్నాయి. కూటమి ప్రభుత్వం చొరవచూపి శాశ్వత రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

అధ్వానంగా ఒంబి రహదారి

రాయవరంలో తాగునీటి ఇక్కట్లు

రాయవరంలో తాగునీటి ఇక్కట్లు తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు. గ్రామంలో మూడు తాగునీటి బోర్లు ఉన్నా రెండు బోర్లు నిరుపయోగంగా మారాయని చెప్పారు. ఉన్న ఒక తాగునీటి బోరుపైనే గ్రామం అంతా ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేసవి రాకముందే గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తడంతో ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో తాగునీటి ట్యాంకు నిర్మాణం చేపట్టాలని కోరారు. సీతపల్లి వాగు ఆవల వైపున ఉన్న గుంపెనపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు మరమ్మతుకు గురవడంతో అక్కడి గిరిజనులను కూడా తాగునీటి సమస్యలు వెంటాడుతున్నాయి. అధికారులు చర్యలు చేపట్టి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దేవీపట్నం

నిరుపయోగంగా తాగునీటి బోరు

పాఠశాలలకు కుర్చీల వితరణ

కూనవరం, న్యూస్‌టుడే: జిన్నెలగూడెం ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కుంజా లక్ష్మి దంపతులు గురువారం నాలుగు కుర్చీలు వితరణగా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కన్నారావు పాల్గొన్నారు.

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంచాయతీ చింతపల్లి క్యాంపు ఎంపీపీ పాఠశాలకు గ్రామానికి చెందిన కిల్లో నింది 10 కుర్చీలను తన సొంత నిధులతో అందించారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భగీరథ, విద్యార్థులకు వీటిని అందజేశారు

అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టులో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని గ్రామ రెవెన్యూ అధికారి రమేష్ సూచించారు. స్థానికంగా నివాసం ఉంటున్న వ్యాపారి అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన వీఆర్వో నిర్మాణాన్ని పరిశీలించారు.

15న పాడేరులో ర్యాలీ

కొయ్యూరు, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15న పాడేరులో వైకాపా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీపీ రమేష్‌బాబు తెలిపారు. శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

ఎంఈవో దృష్టికి సమస్యలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని తెదేపా మండల కార్యదర్శి పి.నాగమణి పేర్కొన్నారు. ఇటీవల జీకేవీధి మండల విద్యాశాఖ-1 అధికారిగా బాధ్యతలు చేపట్టిన గోవిందరావుపడాల్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పాఠశాలల్లో సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

చింతూరు, న్యూస్‌టుడే: సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా ప్రజలు మభ్యపెడుతోందని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి విమర్శించారు. చింతూరులో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతిగా 18 ఏళ్లు నిండిన యువతీయువకులకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఎంపీపీ అమల, జడ్పీటీసీ సభ్యుడు మురళి, రామలింగారెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలది కీలకపాత్ర

జి.మాడుగుల, చింతపల్లి గ్రామీణం, కొయ్యూరు, న్యూస్‌టుడే: పిల్లల శారీరక, మానసిక అభివృద్ధిలో అంగన్‌వాడీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఎంపీపీ అప్పలరాజు పేర్కొన్నారు. జి.మాడుగులలో అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లు, మినీ నుంచి మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా పదోన్నతి పొందినవారికి నియామక పత్రాలు అందజేశారు. తహసీల్దారు రాజ్‌కుమార్, సీడీపీవో కె.బి.చంద్రమణిదేవి పాల్గొన్నారు. చింతపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషాదేవి మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలందించాలన్నారు. ఎంపీడీవో సీతామహలక్ష్మి పాల్గొన్నారు. కొయ్యూరులో అంగన్‌వాడీలకు పదోన్నతి పత్రాలు, చరవాణులను జీసీసీ మాజీ ఛైర్పర్సన్ ఎంవీవీ ప్రసాద్,

జి.మాడుగులలో అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణులు అందజేస్తున్న ఎంపీపీ, తహసీల్దార్ సీడీపీవో తదితరులు

ఎంపీపీ రమేష్ పంపిణీ చేశారు. సర్పంచి సింహాచలం, వైస్ ఎంపీపీ నూకాలమ్మ, సీఐ శ్రీనివాసరావు, తెదేపా మండల అధ్యక్షులు చంద్రరావు పాల్గొన్నారు.

పెదబయలు గ్రామీణం, ముంచంగిపుట్టు, అనంతగిరి, న్యూస్‌టుడే: పెదబయలు మండలంలో కార్యకర్తలకు పదోన్నతి పత్రాలు, కొత్త చరవాణులను ఎంపీపీ వరహాలమ్మ చేతులమీదుగా అందించారు. ఎంపీడీవో శ్యామ్‌సుందర్, జడ్పీటీసీ సభ్యులు బొంజుబాబు, సర్పంచి మాధవరావు, సీడీపీవో స్రవంతి పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో సీడీపీఓ విమలకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ ధర్మారావు, తెదేపా మండల అధ్యక్షురాలు సన్యాసమ్మ, ఎంఈఓ కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతగిరిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ నీలవేణి, జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, సీడీపీఓ సుగుణ, సర్పంచి సోమేల రూతు పాల్గొన్నారు.

పెదబయలులో..

నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

కొయ్యూరు, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈనెల 13న జరిగే పరీక్షకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ గాంధీ తెలిపారు. కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో జరిగే ఈ పరీక్షకు 117 మంది హాల్‌టికెట్లు తీసుకొన్నారని చెప్పారు.

నేడు సర్వసభ్య సమావేశం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లవరాజు ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి మండలంలోని అన్ని ప్రభుత్వ విభాగాల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలన్నారు.

జెన్‌కో ఎస్‌ఈగా హుస్సేన్

సీలేరు, న్యూస్‌టుడే: ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ పర్యవేక్షక ఇంజినీర్‌గా హుస్సేన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఎస్‌ఈగా పనిచేసిన చంద్రశేఖర్‌రెడ్డి పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో దామోదర సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్(నెల్లూరు)లో ఈఈగా పనిచేస్తున్న హుస్సేన్‌కు పదోన్నతి కల్పించి సీలేరు కాంప్లెక్స్‌కు ఎస్‌ఈగా నియమిస్తూ ఎండీ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు గురువారం ఇన్‌ఛార్జి ఎస్‌ఈ డి.చినకామేశ్వరరావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఇంజినీరింగ్ అధికారులు ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

పంప్డ్ స్టోరేజీ ఎస్‌ఈగా హనుమా: సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజినీరుగా సి.హనుమా విధుల్లో చేరారు. పోలవరం జలవిద్యుత్కేంద్రంలో కార్యనిర్వాహక ఇంజినీరుగా పనిచేస్తున్న ఈయనకు పదోన్నతి కల్పించి ఇక్కడ నియమించారు. ఈఈ జి.భాస్కరరావు, డీఈఈ టి.అప్పలనాయుడు, ఏఈఈ సీహెచ్ సురేష్, అనుదీప్ ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

ఎస్‌ఈగా బాధ్యతలు స్వీకరించిన హుస్సేన్‌ను కలిసిన జెన్‌కో అధికారులు

చింతపల్లి జీసీసీ డీఎంగా సింహాచలం

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ చింతపల్లి డివిజనల్ మేనేజరుగా డి.సింహాచలం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఇక్కడ డీఎంగా పనిచేసిన బుక్కా వెంకటేష్ శ్రీశైలం డివిజన్‌కు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న సింహాచలంను చింతపల్లికి బదిలీ చేస్తూ ఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన మాట్లాడుతూ.. జీసీసీ సేవలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జీసీసీ ఉద్యోగులు రమణమూర్తి, చిన్నబ్బాయి, సేల్స్‌మెన్‌లు, ఇతర సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఈయనకు స్వాగతం పలికారు.

త్వరితగతిన పెండింగ్ కేసుల దర్యాప్తు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గిరిజన ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని పాడేరు డీఎస్పీ షహబాజ్ అహ్మద్ పేర్కొన్నారు. జి.మాడుగుల పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులు దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పనితీరు మెరుగుకు సూచనలు, సలహాలు చేశారు. సీఐ బి.శ్రీనివాసరావు, ఎస్సై ఎస్.షణ్ముఖరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి సూచనలు చేస్తున్న పాడేరు డీఎస్పీ షహబాజ్ అహ్మద్

అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ పీవో శ్రీనివాసు

బాల్య వివాహాలతో అనర్థాలు

సీలేరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనర్థాలను వివరిస్తూ సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథం వాలంటీర్లు గురువారం దుప్పిలవాడ పంచాయతీ బూసుకొండలో అవగాహన ర్యాలీ చేపట్టారు. 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసుకోకూడదని పేర్కొన్నారు. బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.శ్రీనివాసు సూచించారు.

ఇరుముడులతో శబరిమల పయనం

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు మోతుగూడెం పరిసర ప్రాంతాల్లో అయ్యప్ప దీక్షలు పూర్తి చేసుకున్న వారంతా ఇరుముడులతో గురువారం శబరిమల పయనమయ్యారు. గురుస్వామి సత్తిబాబు ఆధ్వర్యంలో మోతుగూడెంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు వారికి వీడ్కోలు పలికారు.

ఇరుముడులతో అయ్యప్పస్వాములు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ శర్మ వీఎస్ వేలూరి అన్నారు. చింతపల్లి డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా స్కీం సహకారంతో ప్రిన్సిపల్ విజయభారతి అధ్యక్షతన డిజిటల్ ఎడ్యుకేషన్ సెమినార్ గురువారంతో ముగిసింది. విద్యార్థులు డిజిటల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్ఈపీ ప్రొసీడింగ్స్ పుస్తకాలు ఆవిష్కరించారు. నందికొట్కూరు అధ్యాపకులు పరిమళదేవి, కర్నూలు కేవీఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సునీత, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస పాత్రుడు, కోఆర్డినేటర్ రమణ పాల్గొన్నారు.

వాణిజ్య పంటల సాగుతో ఆర్థికాభివృద్ధి

మారేడుమిల్లి, వై.రామవరం, న్యూస్‌టుడే: గిరిజన మహిళలు వాణిజ్య పంటల సాగు ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రోత్సాహం అందిస్తామని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ చెప్పారు. మారేడుమిల్లి, గుర్తేడు మండలాల్లో గురువారం పర్యటించారు. కూడూరులో పీఎం జన్‌మన్ పథకంలో మంజూరైన గృహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఆకుమామిడికోట, బొడ్లంకలో పసుపు సాగు చేస్తున్న రైతులతో మాట్లాడారు. బొడ్లంకలో పసుపు ప్రాసెసింగ్ యంత్రం మరమ్మతుకు గురైందని చెప్పగా.. వినియోగంలోకి తీసుకువస్తామని చెప్పారు. అనంతరం ధారగడ్డ, గుర్తేడు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గుర్తేడు పీహెచ్‌సీని తనిఖీ చేశారు. తంగేడుకోట రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీభూపతిరెడ్డి, గుర్తేడు సర్పంచి దుష్యంతుడు, వై.రామవరం ఎంపీడీవో బాపన్నదొర పాల్గొన్నారు.

గుర్తేడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న పీవో స్మరణ్‌రాజ్

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	రంపచోడవరం: 94908 77172

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గుమ్మకోట పంచాయతీ మెట్టవలస గ్రామానికి రహదారి లేక ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు నిర్మించాలి. – బాబూరావు, గ్రామస్థుడు

✓: రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతాం. – రవికుమార్, పంచాయతీరాజ్ ప్రాజెక్టు డీఈఈ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దారెల పంచాయతీలోని రంగిలిసింగి ప్రాథమిక పాఠశాలకు భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – పి.సోమన్న, స్థానికుడు

✓: నిధుల మంజూరుకు ప్రతిపాదించాం. నిధులు వస్తే పనులు చేపడతాం. – కృష్ణమూర్తి, ఎంఈఓ, ముంచంగిపుట్టు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక గిరిజన సహకార సంస్థ కార్యాలయం చుట్టూ ప్రహరీ లేదు. ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి. – అప్పారావు, మారేడుమిల్లి

✓: పరిశీలించి ప్రతిపాదనలు పంపుతాం. – బాలాజీ, తహసీల్దారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఏనుగురాయి పంచాయతీ కొండపడ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం శిథిలమైంది. కొత్త భవనం నిర్మించాలి. – రాజన్న, స్థానికుడు ✓: నిధులు విడుదలైతే కొత్త భవన నిర్మాణం చేపడతాం. – ఝాన్సీరామ్‌పడాల్, ఐసీడీఎస్ పీడీ

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

గంగవరం, న్యూస్‌టుడే: గంగవరంలో వీధి దీపాలు మరమ్మతుకు గురై వెలగకపోవడంతో రాత్రులు వీధుల్లో చీకట్లు కమ్ముకుని గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో ఇటీవల 'మేమున్నాం .. మీకు తోడుగా' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ సిబ్బంది పనిచేయని వీధిదీపాల స్థానంలో కొత్తవి వేసి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

తెదేపా బలోపేతానికి చర్యలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో తెదేపా బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని పార్టీ పరిశీలకులు, అనంతగిరి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర అన్నారు. చింతపల్లి తెదేపా పట్టణ అధ్యక్షుడు రీమల ఆనంద్ అధ్యక్షతన నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర ఎస్టీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమల, లక్ష్మణరావు, ఝాన్సీ, గాంధీ, పెద్ద, ముత్యం సత్యనారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా పరిశీలకులు నరేంద్రతో మండల నాయకులు

21న అమరవీరుల సంస్మరణ సభ

చింతూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి ఏపీలో దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల సంస్మరణ సభ ఈ నెల 21న చింతూరులో జరగనుంది. ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సురేశ్ గురువారం మదుగూరులో కార్యకర్తలతో సమావేశమయ్యారు. సుబ్బారావు, మనోజ్, వినోద్, సీతారామయ్య, భారతి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

మదుగూరులో నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

మారుమూల గ్రామాలకు రహదారుల సౌకర్యం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. బలపం పంచాయతీ కోరుకొండ నుంచి సురుతుపల్లి వరకు సుమారు ఆరు కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణానికి సర్పంచి కొర్రా రమేష్‌నాయుడుతో కలసి గురువారం శంకుస్థాపన చేశారు. వైస్ సర్పంచి కామరాజు, వార్డు సభ్యులు లింగరాజు, కూటమి నాయకులు గబులంగి అప్పారావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెదేపా నాయకులు, దారెల సర్పంచి పాండురంగస్వామి అన్నారు. దారెల పంచాయతీలోని కోడాపుట్టు, పెదపాడు గ్రామాల మధ్య తారురోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. పెసా ఉపాధ్యక్షులు మురళి, ఉప సర్పంచి మధు, గోపాలం, చిరంజీవి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలో జడ్పీటీసీ సభ్యుడు బాలయ్య తదితరులు

12వ పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేయాలి

గంగవరం, న్యూస్‌టుడే: వేతన బకాయిల చెల్లింపు, ఐఆర్ ప్రకటించడంతోపాటు 12వ పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటుచేయాలని యునైటెడ్ మెడికల్, హెల్త్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రత్నరాజు డిమాండ్ చేశారు. గంగవరంలో యూనియన్ కార్యాలయం వద్ద గురువారం రంపచోడవరం జిల్లా అధ్యక్షురాలు బి.సత్యవతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి యోహాన్, నాయకులు రాధాకృష్ణ, రాఘవ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రత్నరాజు

(c) eenadu

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'లో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా. చిత్రంలో కె.ఎల్.విశ్వవిద్యాలయం డీన్ ఎం.కిశోర్ కుమార్, 'ఈనాడు' ఏపీ బ్యూరో ఇన్‌ఛార్జి కనపర్తి శ్రీనివాస్ తదితరులు. ప్రదర్శనలో విద్యార్థులు

మరిన్ని చిత్రాలు.. www.eenadu.net లో చూడవచ్చు

భళారే బాల.. ఆవిష్కరణ అదిరేలా..

- అద్భుత ప్రాజెక్టులతో అబ్బురపరిచిన విద్యార్థులు
- 'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకట్టుకున్న నమూనాలు

KL (DEEMED TO BE UNIVERSITY)

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 126. స్వయంగా వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులివి. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు తమదైన శైలిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పరిష్కారం చూపించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' కేఎల్ విశ్వవిద్యాలయం సంయుక్తాధ్వర్యంలో గురువారం గుంటూరు లక్ష్మీపురంలోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు అనూహ్య స్పందన వచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రాజెక్టులు ప్రదర్శించారు. మూడింటికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించగా... ఐదింటికి ప్రోత్సాహకాలు అందజేశారు. శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాల కరస్పాండెంట్ విష్ణు ప్రాజెక్టులను తిలకించారు.

1 ప్రథమ: ప్రమాదాల వేళ కాపాడే స్మార్ట్ హెల్మెట్
వేములూరిపాడు జడ్పీహైస్కూల్
ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా
విద్యార్థులు: కొండా ప్రశాంత్, షేక్ మహమ్మద్ ఆరిఫ్

ఉపయోగం: ద్విచక్రవాహనాలకు ప్రమాదం జరిగినప్పుడు లొకేషన్.. జీపీఎస్ విధానంలో కుటుంబ సభ్యుల మొబైల్ ఫోన్‌కు మెసేజ్ రూపంలో వెళ్తుంది. కుటుంబ సభ్యులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవచ్చు. వాహనదారులు హెల్మెట్ పెట్టుకుంటేనే అది స్టార్ట్ అవుతుంది. రాత్రి వేళల్లో భారీ వాహనాల డ్రైవర్లు నిద్రపోతుంటే వారిని శబ్దం ద్వారా అప్రమత్తం చేస్తుంది. జీపీఎస్ ఆర్డినో మైక్రో కంట్రోలర్, జీపీఎస్ మాడ్యూల్స్, ఎలక్ట్రిక్ సెన్సార్ల ద్వారా దీనిని తయారుచేశారు.

2 ద్వితీయ: హైడ్రో ఫోనిక్ సిస్టం.. తక్కువ స్థలంలో సాగు
దొడ్లేరు జడ్పీహైస్కూల్ క్రోసూరు మండలం, పల్నాడు
విద్యార్థులు: పల్లా శ్రీలక్ష్మి (8వ తరగతి),
పల్లా యుక్త కృష్ణప్రియ (9వ తరగతి)

ఉపయోగం: తక్కువ స్థలంలో కొద్ది నీటితో పంటలను సేద్యం చేయొచ్చు. ఎకరా విస్తీర్ణంలో పండించే పంటను ఈ విధానంలో సెంటు స్థలంలోనే సాగు చేయొచ్చు. మొక్కలకు అవసరమైన ఖనిజ లవణాలను నేరుగా అందేలా చేయడం ద్వారా నీటి వినియోగం తగ్గించొచ్చు.

3 తృతీయ: అగ్రి గ్రో ఆటో మోటార్.. సాంకేతికతతో వ్యవసాయం
శ్రీ పాటిబండ్ల సీతారామయ్య పాఠశాల, గుంటూరు
విద్యార్థులు: రుషిధ అంజుం, షిజాయుస్కాన్, 9వ తరగతి

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ తమీమ్

ఉపయోగం: సోలార్ విద్యుత్తు ద్వారా పంటలకు సాగునీరందించడం. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. తక్కువ నీటితో సాగు చేయొచ్చు. పెట్టుబడి తగ్గుతుంది. విత్తనాలు నాటడం, నీరు పెట్టడం వరకు అంతా సాంకేతిక పరిజ్ఞానంతోనే. బ్లూటూత్‌కు కనెక్ట్ చేసి ఫోన్‌తోనే ఆపరేట్ చేస్తారు.

చక్కని వేదిక

– ఎ.తమీమ్ అన్సారియా, గుంటూరు కలెక్టర్

పిల్లలు పాఠ్యాంశాలు చదువుతారు.. పరీక్షల్లో ఆ విషయాలు రాస్తారు. వారు ఎంత మేరకు సబ్జెక్టును అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు చక్కని వేదికలు. ఆ కోవలో 'ఈనాడు' ప్రదర్శన నిర్వహించడం అభినందనీయం. ప్రభుత్వ పాఠశాలల పిల్లలు ప్రైవేటుకు దీటుగా ప్రతిభ చూపడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ బడుల్లో ప్రమాణాల మెరుగుదలకు ఇది నిదర్శనం. విద్యార్థులు పోటీతత్వంతో అడుగేయాలి.

ప్రోత్సాహకం: స్మార్ట్ సెక్యూరిటీ లాకర్
సిరిపురం జడ్పీహైస్కూల్, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా
విద్యార్థులు: షేక్ అబ్బాస్, కె.ప్రవీణ్, తొమ్మిదో తరగతి



ఉపయోగం: లాకర్లకు పటిష్ఠ భద్రతను ఇచ్చేలా స్మార్ట్ సెక్యూరిటీ రూపొందించారు. మొబైల్‌లో పాస్‌వర్డ్ కొడితే లాకర్ తలుపు తెరుచుకుంటుంది. మళ్లీ మొబైల్ ద్వారానే పాస్‌వర్డ్ ఎంటర్ చేసి మూసేయొచ్చు. పాస్‌వర్డ్‌ను ఫోన్‌లో నమోదు చేసుకోవడంతో ఎవరూ తెరిచే వీలుండదు. ఒకవేళ ఎవరైనా తెరవాలని చూస్తే మొబైల్‌కు మెసేజ్ వెళ్తుంది. నోడ్ ఎంసీయూ, సర్వో మోటార్, బ్యాటరీ పవర్‌ను వినియోగించారు.

ప్రోత్సాహకం: వరి పొట్టు, మైదాతో బయో డిగ్రేడబుల్ టీ కప్పులు
వినుకొండ జడ్పీహైస్కూల్ పల్నాడు జిల్లా
విద్యార్థులు: వెంకటసాయి, కార్తిక్, తొమ్మిదో తరగతి

ఉపయోగం: వరి పొట్టు, మైదా కలిపి తయారు చేశారు. ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ తాగడం వల్ల ఎన్నో దుష్ప్రభావాలున్నాయి. క్యాన్సర్ బారిన పడుతున్నారు. తవుడు, మైదా మిశ్రమంతో తయారు చేసిన కప్పులో తాగితే విటమిన్లు సైతం శరీరానికి అందుతాయి. తాగి పడేశాక భూమిలో కలిసిపోతుంది.

ఆసక్తిగా తిలకించిన కలెక్టర్.. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతీ ప్రాజెక్టు గురించి కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆసక్తిగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రెండుగంటలకుపైగానే అక్కడే ఉన్నారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రశ్నలు అడుగుతూ.. వాటికి విద్యార్థులు చెప్పిన సమాధానాలకు మెచ్చుకున్నారు. ప్రేరణగా నిలిచిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఆమెతో ఫొటోలు దిగేందుకు విద్యార్థులు పోటీ పడ్డారు.

పోటెత్తిన విద్యార్థులు.. ప్రదర్శన తిలకించేందుకు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మూడు వేలకుపైగా విద్యార్థులు తరలివచ్చారు. శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాల ఉపాధ్యాయురాలు కె.అనూష, పెదనందిపాడు జడ్పీ ఉపాధ్యాయుడు పి.మల్లికార్జునరావు, కొర్నెపాడు జడ్పీ ఉపాధ్యాయుడు సీహెచ్ గంగాధరరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. మరో ఐదు ప్రాజెక్టులకు ప్రోత్సాహక బహుమతులందించారు.

ప్రోత్సాహకం: క్వాంటమ్ కంప్యూటింగ్
శ్రీ చైతన్య పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరు
విద్యార్థులు: పి.కోమలి చందన రాయల్, వి.సింధు, తొమ్మిదో తరగతి

ఉపయోగం: భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటర్ల వినియోగం పెరగనుంది. కేవలం అర సెకనులోనే సమాచారం చేరవేస్తోంది. యూనివర్సల్ కంప్యూటర్ కన్నా.. క్వాంటమ్ కంప్యూటర్ సమాచార వ్యవస్థ వేగంగా పని చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 2026 జనవరిలో రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సును ప్రారంభిస్తామని చెప్పడంతో విద్యార్థులు ఈ ప్రాజెక్టు రూపొందించారు.

ప్రోత్సాహకం: స్టెమ్ సెల్ రివల్యూషన్.. మూల కణాలతో వైద్యం
పాఠశాల: శ్రీ చైతన్య స్కూల్, నవభారత్‌నగర్, గుంటూరు
విద్యార్థులు: ఈదర సాయి ప్రీతిక, ఎం.జెనీతా సుజాన, పదో తరగతి

ఉపయోగం: బిడ్డ పుట్టాక బొడ్డు పేగు నుంచి మూల కణాలను సేకరించి మైనస్ 190 డిగ్రీల వద్ద నిల్వ చేస్తారు. భవిష్యత్తులో తలసీమియా, క్యాన్సర్‌లాంటి వ్యాధులు వచ్చినప్పుడు అవసరమైన దాత దొరక్కపోతే ఈ మూల కణాలను వినియోగించొచ్చు.

ప్రోత్సాహకం: మునగ చెట్టు కాండంతో నీరు శుభ్రం
పాఠశాల: ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, ఎత్తిపోతల, పల్నాడు జిల్లా
విద్యార్థులు: ఎం.శ్రీలక్ష్మి(8వ తరగతి), ఎన్.త్రిష(9వ తరగతి)

ఉపయోగం: ప్లాస్టిక్ సీసాను సగానికి కోసి మూత భాగంలో మునగచెట్టు కాండం బిగించారు. అందులో మురికి నీరు పోయగా.. మునగలోని పోషకాలతో తక్కువ ఖర్చుతోనే శుద్ధి చేస్తోంది. ఈ నీరు ఆరోగ్యకరం. నమూనాలను పరీక్షించగా.. పీహెచ్ 8-9 వరకు వచ్చింది.

సృజనాత్మకత వెలికితీతకు ఉపయుక్తం

– ఆకే రవికృష్ణ, ఐజీ, ఈగల్ విభాగాధిపతి

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయి. ప్రతీ విద్యార్థి మంచి స్నేహాలు, అలవాట్లతో ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి. గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి. వీటికి సంబంధించి సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబరు 1972కు తెలియజేయండి. వివరాలు గోప్యంగా ఉంచుతాం.

ఉత్తమ పౌరులుగా రాణించండి

– కిశోర్‌కుమార్, డీన్, కేఎల్ విశ్వవిద్యాలయం

చక్కగా చదువుకోండి.. ఉత్తమ పౌరులుగా ఎదగండి.. ప్రతిభకు సానబడుతూ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోండి. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రాజెక్టులు చాలా బాగున్నాయి. సౌరశక్తిపై అవగాహన పెంచుకుని విద్యుదుత్పత్తి అంశాలపై దృష్టి పెట్టాలి. రోడ్డు పక్కన సిమెంటు బెంచీలు ఖాళీగా ఉంటున్నాయి. వాటిపై సోలార్ ప్యానల్స్ బిగించి విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చన్న ఆలోచన వచ్చింది.

– ఈనాడు, అమరావతి – న్యూస్‌టుడే, పట్టాభిపురం, కలెక్టరేట్, గుంటూరు విద్య, సాంస్కృతికం, క్రైమ్, జడ్పీ, ఏటీ అగ్రహారం, నగరంపాలెం, మేడికొండూరు



దీక్ష విరమణ... అమ్మ సన్నిధిలోన..

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ సన్నిధిలో గురువారం భవానీ దీక్షల విరమణ ప్రారంభమైంది. మండల, అర్ధ మండల దీక్షలు స్వీకరించిన భవానీ దీక్షాధారులు అమ్మవారి ఆలయానికి పోటెత్తారు. గిరిప్రదక్షిణ పూర్తయిన తరువాత గురు భవానీల సమక్షంలో ఇరుముడులు సమర్పించారు. క్యూలైన్లో వెళ్లి దుర్గమ్మను దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. భవానీలు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. - ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఓఆర్ఆర్ 3ఏ ప్రతిపాదనలు కొలిక్కి

కృష్ణా ప్రతిపాదనలకు గెజిట్ పబ్లికేషన్
నేడు దిల్లీ చేరనున్న ఎన్టీఆర్ జిల్లా వివరాలు

ఈనాడు, అమరావతి: అమరావతికి మణిహారంగా నిర్మించనున్న ఓఆర్ఆర్ (అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు) పూర్వ నిర్మాణ పనులు వడివడిగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాలకు సంబంధించిన 3ఏ నోటిఫికేషన్ వివరాలు ఎన్‌హెచ్ అధికారులు పోర్టల్‌లో నమోదు చేశారు. ఏలూరు, పల్నాడు, గుంటూరు, కృష్ణా జిల్లాలకు సంబంధించిన 3ఏ వివరాలు దిల్లీకి పంపించగా తాజాగా ఎన్‌హెచ్ఏఐ, మంత్రిత్వ శాఖ ఆమోదించింది. ఈ జిల్లాలకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ సైతం పబ్లిష్ అయింది. 3ఏ ప్రతిపాదనల తయారీలో ఇబ్బందులతో ఆలస్యంగా అందిన ఎన్టీఆర్ వివరాలు సైతం శుక్రవారం దిల్లీకి పంపనున్నారు. వీటికి కూడా ఆమోదం దొరికితే ఆయా సర్వే నంబర్లతో ఉన్న వారికి, సాధారణ ప్రజలకు ఉన్న అభ్యంతరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రకటన ఇస్తారు. అభ్యంతరాలపై జేసీ విచారణ చేసి అడ్డంకులు లేకుంటే భూసేకరణ ప్రక్రియకు మార్గం సుగమం అవుతుంది. ఓఆర్ఆర్ మొత్తం 5 జిల్లాల్లో, 23 మండలాల్లో, 97 గ్రామాల మీదుగా వెళ్లనుంది.

Dr. NTR VAIDYA SEVA TRUST
(GOVERNMENT OF ANDHRA PRADESH)
NOTIFICATION FOR APPOINTMENT OF AUDITORS
Invite Tender from qualified Audit Firms for conducting of Statutory Audit for financial year 2024-25 and Last date for submission Tender 19-12-2025, 03:00 PM. visit the website for Tender Documents : **https://www.drntrvaidyaseva.ap.gov.in**
Sd/- Executive Officer, Dr. NTR Vaidya Seva Trust.

అక్రమాల లోతెంతో?

రంగంలోకి విజిలెన్స్

న్యూస్‌టుడే – పొన్నూరు

2023లో పొన్నూరు పట్టణ పరిధిలోని 26వ వార్డులో రూ.12 లక్షలతో వంద మీటర్ల మేర సిమెంటు మురుగుకాలువ నిర్మించారు. ఇందులో ఇసుక కాకుండా బుసక వాడడంతో నిర్మాణ సమయంలోనే గోడలు కుప్పకూలిపోయాయి.

26వ వార్డులో పడిపోయిన సిమెంటు మురుగు కాలువ గోడలు

నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన పనుల్లో నాణ్యత ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. ప్రతీ పనిలోనూ అవకతవకలే. నాణ్యత నేతిబీర చందమే. వీటిపై అప్పటి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ నాటి వైకాపా ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అక్రమాలపై అనేక ఆధారాలు చూపినా.. నాడు ఎలాంటి స్పందన లేదు. 2019-2024 మధ్య కాలంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఎమ్మెల్యే ధూళిపాళ్ల చేసిన ఫిర్యాదుకు కూటమి ప్రభుత్వం స్పందించింది. విచారణకు విజిలెన్స్ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు ప్రజారోగ్య శాఖ ఉన్నతాధికారులకు లేఖ ద్వారా సమాచారం అందిందని ప్రజారోగ్యశాఖ సాంకేతిక పర్యవేక్షణాధికారి దాసరి శ్రీనివాసులు వెల్లడించారు.

- నాటి వైకాపా పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పద్దుల ద్వారా పొన్నూరు పురపాలక సంఘానికి రూ.37.24 కోట్లు మంజూరు చేసినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో రూ.18.86 కోట్లను ఖర్చు చేసి.. వివిధ అభివృద్ధి పనులు చేసినట్టు అధికారులు ప్రకటించారు.
- అప్పట్లో వైకాపా నేతలు సిఫార్సు చేసిన గుత్తేదారులకే పనులను అప్పగించారు. ఆ పార్టీలోని కీలక నేతకు ముందుగా 10 నుంచి 15 శాతం వరకు ముడుపులు చెల్లించారు.
- అనేక అభివృద్ధి పనుల్లో ఇసుక కాకుండా బుసక వాడారు. ఫలితంగా అవి కొన్నాళ్లకే దెబ్బతిన్నాయి. రహదారులు పగుళ్లిచ్చాయి.
- పనుల్లో అక్రమాలను జూన్ 30న 'అడ్డగోలుగా వేసి...అందినకాడికి మేసి' శీర్షికన 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది. అంతకుముందు వివిధ పనుల్లో అక్రమాలపైనా కథనాలిచ్చింది.

గుంటూరు రైల్వేస్టేషన్‌కు సౌర వెలుగులు

ప్లాంటు ప్రారంభిస్తున్న డీఆర్ఎం సుధేష్ణసేన్

ఈనాడు, అమరావతి: గుంటూరు రైల్వేస్టేషన్‌లో 500 కేడబ్ల్యూపీ ఆన్‌-గ్రిడ్ సౌరవిద్యుత్తు ప్లాంటును గురువారం డీఆర్ఎం సుధేష్ణసేన్ ప్రారంభించినట్లు గుంటూరు రైల్వే డివిజన్ అధికారులు తెలిపారు. ఈ రూఫ్‌టాప్ సౌర ప్లాంటు వార్షికంగా సుమారు 8.10 లక్షల యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయనుంది. తద్వారా ఏటా సుమారు రూ.61.96 లక్షల వరకు ఆదా అవుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా సంవత్సరానికి సుమారు 4,882 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని, ఏటా 2.19 లక్షల మొక్కలను నాటినంత ప్రయోజనమని వివరించారు. అదనంగా 600 కేడబ్ల్యూపీ సౌర విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు పేర్కొన్నారు.

ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా వందనాదేవి

సత్తెనపల్లి గ్రామీణ, గోరంట్ల, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం పణిదం గ్రామానికి చెందిన భీమనేని వందనాదేవి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెదేపా సీనియర్ నాయకురాలిగా, పార్టీకి విధేయురాలిగా వందనాదేవి గుర్తింపు పొందారు. ప్రస్తుతం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఇదివరకు తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకురాలిగా వ్యవహరించారు. జిల్లావ్యాప్తంగా పర్యటిస్తూ మహిళలకు కల్పిస్తున్న అవకాశాలు, అమలు చేస్తున్న పథకాల్ని వివరించేందుకు కృషి చేశారు.

నిజాంపట్నంలో రాడార్ కేంద్రం

రెండెకరాల భూమి కేటాయింపు

బాపట్ల, నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం ప్రగతి దిశగా వేగంగా అడుగు పడుతోంది. ప్రస్తుతం రూ.451 కోట్లతో హార్బర్ విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో కీలకమైన తీర ప్రాంత రక్షణ దళ కార్యాలయం ఉంది. తీర ప్రాంత భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు కోస్ట్‌గార్డ్ ఆధ్వర్యంలో కొత్తగా రాడార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. కేంద్రం నిర్మాణానికి రెండెకరాల భూమిని కలెక్టర్ వినోద్‌కుమార్ కేటాయించారు.

జిల్లాకు 74 కి.మీ. పొడవైన తీరం ఉంది. తీర ప్రాంత భద్రతకు రెండు దశాబ్దాల కిందట సూర్యలంక, నిజాంపట్నంలో మెరైన్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. తర్వాత నిజాంపట్నానికి తీర ప్రాంత రక్షణ దళ కార్యాలయం వచ్చింది. హార్బర్ విస్తరణ పనులు పూర్తి చేస్తే 250కు పైగా వేట పడవలు నిలిపే అవకాశం లభిస్తుంది. చేపల వేట భారీగా సాగుతుంది.

తీర ప్రాంత భద్రత పెరిగేలా.. శ్రీలంక మత్స్యకారులు 2010, 2011లో చేపల వేట కోసం నిజాంపట్నం తీర ప్రాంతం సమీపంలోకి వచ్చారు. తీర ప్రాంత రక్షక దళం, సూర్యలంక మెరైన్ పోలీసులు కలిసి వారి పడవలను స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. శ్రీలంక ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు తర్వాత వారిని కేంద్రం విడుదల చేసింది. సూర్యలంకలో రక్షణపరంగా వాయుసేన కేంద్రం ఉంది. ఉగ్రవాదులు మత్స్యకారుల్లా వేట పడవల్లో సముద్ర మార్గాన చొరబడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కోస్ట్‌గార్డ్ రాడార్ కేంద్రం ఏర్పాటుతో పడవల రాకపోకలపై నిఘా పెరుగుతుంది.

పొన్నూరులో ఉద్యోగ మేళా నేడు

కలెక్టరేట్: నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గంలో ఉద్యోగ మేళా శుక్రవారం జరుగుతుందని నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి కొండా సంజీవరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పొన్నూరులోని వెలగా నాగేశ్వరరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో మేళా జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

CREDAI గుంటూరు వారి ప్రాపర్టీ ఎక్స్‌పో
8th
12 శుక్రవారం 13 శనివారం 14 ఆదివారం డిసెంబర్ 2025
ప్రతిరోజు ఉ॥ 10 గం॥ల నుండి రాత్రి 9 గం॥ వరకు | సిద్ధార్థ కన్వెన్షన్ హాల్, రింగ్ రోడ్, గుంటూరు
సురక్షితమైన స్థిరాస్తి వేడుక గుంటూరులో
అన్ని తరగతుల వారి అభిరుచికి అనువైన ఇండిపెండెంట్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్స్ మరియు ప్లాట్స్
ముఖ్య అతిథులు: గౌ॥ శ్రీ కోవెలమూడి రవీంద్ర గారు, మేయర్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్
గౌ॥ శ్రీ మహమ్మద్ నసీర్ అహ్మద్ గారు, ఎంఎల్ఏ, గుంటూరు ఈస్ట్ | గౌ॥ శ్రీమతి గల్లా మాధవి గారు, ఎంఎల్ఏ, గుంటూరు వెస్ట్ | గౌ॥ శ్రీ బూర్ల రామాంజనేయులు గారు, ఎంఎల్ఏ, ప్రత్తిపాడు
గౌ॥ శ్రీ పులి శ్రీనివాసులు గారు, ఐఏఎస్, కమీషనర్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ | గౌ॥ శ్రీ కృష్ణ కుమార్ బి. ప్రభు గారు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ | గౌ॥ శ్రీ సయ్యద్ జవహర్ గారు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ | గౌ॥ శ్రీ బోనబోయిన శ్రీనివాస యాదవ్ గారు, గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్
గౌరవ అతిథులు: గౌ॥ శ్రీ ఆళ్ళ శివారెడ్డి గారు, ఎక్స్ ఛైర్మన్, క్రెడాయ్ ఏపీ & క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ఫౌండర్ | గౌ॥ శ్రీ బుడ్డిగ శ్రీనివాస్ గారు, ఛైర్మన్, క్రెడాయ్ ఏపీ | గౌ॥ శ్రీ బయన శ్రీనివాసరావు గారు, ప్రెసిడెంట్, క్రెడాయ్ ఏపీ | గౌ॥ శ్రీ దాసరి రాంబాబు గారు, సెక్రటరీ, క్రెడాయ్ ఏపీ
PLATINUM SPONSOR SBI HOME LOANS
ప్రతి రోజు బంపర్ డ్రా లో 10 ఆకర్షణీయమైన బహుమతులు
DIAMOND PARTICIPANTS | GOLD PARTICIPANTS
* Terms & Conditions Apply
AWAITING YOUR ESTEEMED PRESENCE
అరుమళ్ళ సతీష్ రెడ్డి, ఛైర్మన్ | మామిడి రాము, ప్రెసిడెంట్ | మెట్టు సాంబశివా రెడ్డి, సెక్రటరీ | ఎ.వి. నాగార్జున రెడ్డి, ట్రెజరర్ | తియ్యగూర వినోద్ రెడ్డి, ప్రాపర్టీ షో 2025 కన్వీనర్
CONFEDERATION OF REAL ESTATE DEVELOPERS ASSOCIATIONS OF INDIA, GUNTUR

(c) eenadu

ఆలోచనలు.. అద్భుత ప్రయోగాలు

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్ 2025)లో విద్యార్థుల సృజన

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు

హ్యాకథాన్‌లో పాల్గొన్న పలు రాష్ట్రాల బీటెక్ విద్యార్థులు

విజుంపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: స్మార్ట్ఇండియా హ్యాకథాన్ చివరి సంవత్సరం చదువుతున్న ఇంజినీరింగ్ విద్యార్థుల మదిలో సరికొత్త ఆలోచనలు పుట్టాయి. పాతకాల ఆలోచనలకు కొత్త రూపం సాంకేతికత జోడించి విద్యార్థులు తమకు నచ్చిన ప్రొటోటైప్‌లను అభివృద్ధి చేశారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలంలోని విజుంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో 36 గంటల పాటు నిర్వహించిన హ్యాకథాన్ వేదికపై భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు సత్తా చాటారు. ప్రతిభ చూపిన ఐదు విద్యార్థి బృందాలు చేసిన ప్రాజెక్టులకు, ఒక్కో బృందం రూ.1.50 లక్షల చొప్పున కేంద్రం నుంచి నగదు పొందింది.

టీమ్ వెబ్‌కోడ్స్: టీమ్ వెబ్‌కోడ్స్ బృందం హెరిటేజ్ అండ్ కల్చర్ పరిరక్షణ కృషి చేసే ప్రొటోటైప్ ప్రాజెక్టు అభివృద్ధి చేసింది. ఇందులో వాస్తు వంటి మన కళలను భావితరాలకు అందించేందుకు వీటిని ఆన్‌లైన్‌లో భద్రపరిచేలా, మన సంస్కృతికి కొత్త రూపం ఇచ్చేలా కృషి చేస్తున్నారు. మహారాష్ట్రలోని రాజా రాంబాపు ఇంజినీరింగ్ కళాశాల, నరసరావుపేటలోని నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ ప్రాజెక్టు అభివృద్ధి చేస్తున్నారు.

డినోడాట్స్: ఇందులో విద్యార్థులు టూల్ స్పైర్ట్ ఫ్రీట్ అనే ప్రొటోటైప్ ప్రాజెక్టును మెరుగు పరుస్తున్నారు. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రం, మరో దేశం వెళ్లినవారు అక్కడి భాష అర్థం కాక ఇబ్బందులు పడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. ఏ భాషలో సందేశం ఉన్నా దాన్ని స్కాన్ చేస్తే మనకు తెలిసిన భాషకు అది మారుతుంది. రాంచీలోని సరళ్ బిర్లా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు దీన్ని తయారు చేస్తున్నారు.

ఇన్‌స్ట్రుమెంటేషన్ అల్గారిథమ్స్: ఇందులో ఖగోళశాస్త్రంపై విద్యార్థుల పరిశోధనలు ఉంటాయి. గ్రహాలు ఎలా మారుతున్నాయి... వాటి కదలికలపై ఆన్‌లైన్‌లో అధ్యయనం చేయడంపై ప్రాజెక్టు సిద్ధం చేస్తున్నారు. తమిళనాడులోని కంచీపురంలో ఉన్న చెన్నై ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ ప్రాజెక్టు సిద్ధం చేస్తున్నారు.

నగదు అవార్డులు అందుకున్న బృందాలు

చందన్ ఐడెంటిఫైయర్: గురుపులు, ఉపయోగిస్తున్న కలపను, పురాతనంగా ఉన్న వీటిని పలకడంపై, రామాయణం వంటి చారిత్రక పదాలను ఆన్‌లైన్లో అధ్యయనం చేయడంపై ప్రాజెక్టు విద్యార్థులు సిద్ధం చేస్తున్నారు. వీటి ద్వారా శ్లోకాలను మన తర్వాత తరం వారికి అందించేందుకు కృషి చేస్తున్నారు. నాసిక్‌లోని కేకేవాఘ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు దీన్ని సిద్ధం చేస్తున్నారు.

డెవలప్‌మెంట్ కంప్యూటర్ ప్రోగ్రామ్స్: కంప్యూటర్‌లో ఏ భాషలోనైనా ప్రోగ్రాంలను పొందుపరిచినా పైథాన్‌లో వినియోగించుకునేలా ఓ ప్రాజెక్టు సిద్ధం చేస్తున్నారు. ఇందులో విద్యుత్తును కోలమ్ డిజైన్‌ను రూపొందిస్తున్నారు. ఇందులో అనేక సబ్జెక్టుల విద్యార్థులు రూపొందిస్తున్నారు. తమిళనాడులోని సెయింట్ జోసెఫ్ ఇంజినీరింగ్ కళాశాల, కోల్‌కతాలోని గవర్నమెంట్ లెదర్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ ప్రాజెక్టు తయారు చేస్తున్నారు.

* హ్యాకథాన్‌కు హాజరైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3 వేలు ప్రయాణ భత్యం చెల్లించారు. దేశవ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో అనేక ప్రాజెక్టులు విద్యార్థుల మేధస్సు నుంచి ఉద్భవించాయి.

రాజధాని ప్రాంతానికి భారీగా నిర్మాణ సామగ్రి

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా చేస్తున్నారు. రైతులకు అభివృద్ధి చేసి తిరిగి ఇవ్వాల్సిన రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్లు, ట్రంక్ రోడ్ల నిర్మాణ పనుల్లో ప్రస్తుతం మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు చేపడుతున్నారు. భూగర్భ విధానంలో వరద, తాగునీరు, డ్రైనేజీలు, విద్యుత్తు, ఇంటర్నెట్, టెలిఫోన్ వంటి సదుపాయాలు కల్పించటానికి పైపులు, డక్టుల నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని గ్రామాలకు గుత్తేదారు సంస్థలు భారీగా నిర్మాణ సామగ్రిని తరలిస్తున్నాయి. అనంతరం తెచ్చి నిల్వ చేస్తున్నారు. జోన్-4లో రహదారుల నుంచి దొండపాడు వెళ్లే మార్గంలో గురువారం ఎన్-17 రహదారి పక్కన లారీల్లో భారీగా పైపులు, పక్కన భూగర్భ విధానంలో విద్యుత్తు తీగలు ఏర్పాటు చేయటానికి సామగ్రిని తరలించారు.

జోన్-4కు లారీల్లో తరలించిన పైపులు

భూగర్భ విధానంలో విద్యుత్తు, టెలిఫోన్, ఇంటర్నెట్ ఏర్పాటుకు తీసుకొచ్చిన కేబుళ్లు

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆందోళన విరమణ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి భరత్ హామీ మేరకు మంగళగిరిలో ఏపీఐఐసీ భవనం ఎదుట ఎనిమిది రోజులుగా రావల్సిన రాయితీ నిధులను విడుదల చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు చేస్తున్న ఆందోళనను గురువారం విరమించారు. వీరి దీక్షాశిబిరాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ యువరాజ్, డైరెక్టర్ శుభం బన్సల్, అడిషనల్ డైరెక్టర్ రామలింగేశ్వరరాజు, ఇతర అధికారులు సందర్శించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారి ప్రతినిధి బృందాన్ని మంగళగిరిలోని తన కార్యాలయానికి ఆహ్వానించి మంత్రి భరత్ చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. అయినా గురువారం ఆందోళన శిబిరం కొనసాగించారు. దీంతో మంత్రి ఆందోళన శిబిరం వద్దకు వచ్చి సమస్యలను సీఎంతో చర్చించినట్లు తెలిపారు. సంక్రాంతి నాటికి వందశాతం నిధులను విడుదల చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమిస్తున్నట్లు కారెం సత్యనారాయణమ్మ, నాగలక్ష్మి, నీరజ ప్రకటించారు.

గాయని సాధ్యకు సీఎం అభినందనలు

కాకుమాను, న్యూస్‌టుడే: కాకుమాను మండలం కొండపాటూరుకు చెందిన కాటూరి వైద్య కళాశాల అధినేత సుబ్బారావు మనవరాలు సాధ్య అంతర్జాతీయ స్థాయిలో పాటలు పాడి బంగారు పతకాలు సాధించింది. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబును కలిశారు. గాయని తల్లిదండ్రులు స్వైరా, సిరికృష్ణతో చంద్రబాబు మాట్లాడారు. సాధ్య అంతర్జాతీయ వేదికపై పాడిన పాటలు, బంగారు పతకాలు దక్కించుకుంటిని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ వేదికపై పాటలు పాడి బహుమతులు సాధించడంపై అభినందించారు. మన దేశ గౌరవాన్ని నిలబెట్టిందని కొనియాడారు. గాయని తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. చిన్నారిని ప్రోత్సహించాలని, మరిన్ని అవార్డులు గెలిచి దేశ సత్తా చూపించాలన్నారు. 22 ప్రపంచ 22 ప్రతిష్ఠాత్మక అవార్డులను సాధ్య సాధించినట్లు తల్లిదండ్రులు సీఎంకు చెప్పారు. పారిశ్రామికవేత్త కారుమంచి ప్రసాద్‌బాబు పాప ప్రతిభ గురించి సీఎంకు వివరించారు.



సీఎం చంద్రబాబుతో సాధ్య, తల్లిదండ్రులు స్వైరా, సిరికృష్ణ

అమరావతి నిర్మాణంలో సీఆర్డీఏ ఉత్తమ ఫలితాలు

తుళ్లూరు: అమరావతి నిర్మాణంలో అమలు చేస్తున్న ప్రణాళికలతో పారదర్శకత, బాధ్యత, ఉత్తమ పద్ధతుల అమలు ద్వారా సాధించిన అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఏపీ సీఆర్డీఏ బృందం పని చేస్తుందని ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల బృందం వెల్లడించింది. ఈ నెల 4న ప్రారంభమైన ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల జాయింట్ టెక్నికల్ మిషన్ బృందం పర్యటన 7వ రోజు గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో రాజధాని నిర్మాణ ప్రాజెక్టు అమలుకు కాంట్రాక్ట్ లైఫ్ సైకిల్, నిర్మాణ పనుల నాణ్యత, వచ్చే సమస్యల పరిష్కారంపై చర్చించారు. కాంట్రాక్ట్ అగ్రిమెంట్ నిర్వహణ, బాధ్యతలు, నగదు చెల్లింపుల్లో పారదర్శకతను నిబంధనలు, కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్ ప్లాన్, పనుల పర్యవేక్షణ, మెరుగైన తుది ఫలితాల సాధనకు పాటించాల్సిన సూచనలు వంటి అంశాలపై బ్యాంకుల బృందంతో సమగ్ర చర్చలు చేశారు. కార్యక్రమంలో ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్, పీఎంయూ, పీఎంసీ అధికారులు, గుత్తేదారు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధులతో చర్చిస్తున్న సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు, గుత్తేదారు సంస్థల ప్రతినిధులు

గర్భిణులకు జననీ మిత్ర యాప్

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణుల పోషణ ఆరోగ్య పరిస్థితులను, శిశు మరణాలను తగ్గించేందుకు ప్రత్యేకంగా జననీ మిత్ర యాప్ అందుబాటులోకి తీసుకు రానున్నట్లు మెటర్నల్ హెల్త్ జేడీ డాక్టర్ సతీష్ అన్నారు. ఈ యాప్‌ను ఏఐ టెక్నాలజీ ఎంటర్‌ప్రైజ్ ఫౌండేషన్ అండ్ ఏఐ గ్యాస్ట్రో ఎంటరాలజీ హాస్పిటల్ (హైదరాబాద్) వారు రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ యాప్‌ను ఎన్టీఆర్ జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా, గుంటూరు జిల్లా మంగళగిరి ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ యాప్ ద్వారా గర్భిణులు తీసుకునే ఆహారం, పదార్థాల ఫొటోలు తీసి కెలరీలను లెక్కించవచ్చని పేర్కొన్నారు. వారానికి ఆహారం ఎంత తీసుకోవాలి... ఏ సమయంలో ఏ ఆహారాన్ని తీసుకోవాలి అనే విషయాన్ని తెలుపుతుందని చెప్పారు. గర్భిణులు మందులు సమయానికి ఎలా వేసుకోవాలని సూచిస్తుందని, మర్చిపోతే యూజర్లకు నోటిఫికేషన్ పంపుతుందని తెలిపారు. వారు ఇచ్చే సమాచారాన్ని ఆధారంగా తీసుకుని ఏదైనా ఆందోళనకరమైన లక్షణాలు గుర్తిస్తే ప్రమాద సూచిక వెలువరుస్తుందని అన్నారు. ఈ యాప్ గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్య పరిస్థితి తెలియజేసి, మెరుగుకు సూచనలు చేస్తుందని అన్నారు. గర్భిణులకు ఆరోగ్యపరంగా ఏ సమస్య వచ్చినా సమస్యను క్లిక్ చేస్తే యాప్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వెళ్తుందని తెలిపారు. దాని ద్వారా ఆశా, ఆరోగ్య కార్యకర్తలను సూచన చేసి వెంటనే చికిత్స అందించవచ్చని పేర్కొన్నారు. యాప్‌లో రిస్క్ మీటర్ అనే విశ్లేషణ అమర్చినట్లు, గర్భిణి ప్రమాదం ఏర్పడితే రెడ్ మార్క్, వైట్ మీటర్ చూపిస్తుందని అన్నారు. యాప్‌లో ఎస్ఓఎస్ ప్రమాద సూచిక (రిస్క్ మీటర్) అనే ఆప్షన్‌ను అమర్చినట్లు తెలిపారు. యాప్ అర్థం అయ్యేలా ఐదు భాషల్లో అమర్చినట్లు, కావాల్సిన భాషను ఎంచుకునే అవకాశాన్ని కల్పించారని తెలిపారు.

గోవుల ప్రత్యుత్పత్తితో మేలు జాతి పశువుల వృద్ధి

జిల్లాపరిషత్తు(గుంటూరు): గోవుల్లో ప్రత్యుత్పత్తి, పిండ మార్పిడి చేయడం వల్ల మేలు జాతి పశువుల వృద్ధి చెందుతాయని శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ జె.వి.రమణ అన్నారు. గుంటూరుకు సమీపంలోని ప్రాంతీయ పశు పరిశోధన స్థానం లాంఫాంలో పశువుల్లో పిండోత్పత్తి, పిండ మార్పిడి అంశంపై శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన జె.వి.రమణ మాట్లాడుతూ పశు శాస్త్రవేత్తలు, వైద్యులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో రైతులు, పశు పోషకులకు అవగాహన కల్పించడం ద్వారా పిండోత్పత్తి, పిండ మార్పిడి ప్రక్రియను విధానంలో చేసేలా చూడాలన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ నందని సలారియా మాట్లాడుతూ లాంఫాంలోని ల్యాబ్‌లు సాంకేతికంగా అభివృద్ధి చెందినందున శిక్షణకు హాజరైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంతో జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఎల్ఆర్ఎస్ అధిపతి డాక్టర్ ఎం.ముత్తారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రాష్ట్రీయ గోకుల్ మిషన్, లాంఫాం దేశంలోనే ప్రముఖ ఇన్ విట్రో ఫర్టిలైజేషన్ (ఐవీఎఫ్) ప్రయోగాలలో ఒకటిగా గుర్తింపు పొందిందని వివరించారు. ఎంబ్రియో బయోటెక్నాలజీ ల్యాబ్ అత్యాధునిక మౌలిక వసతులతదిబి03 ఒంగోలు, గిర్ వంటి స్వదేశీ జాతుల అభివృద్ధి కోసం ఐవీఎఫ్ పిండాలను ఉత్పత్తి చేస్తుందని వివరించారు. ఈనెల 20 వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది. సమావేశంలో లాంఫాం శాస్త్రవేత్తలు ఎన్.ఆర్.శ్రీకాంత్, కె.రవిచంద్ర, కె.సన్నీ ప్రవీణ్, పలు రాష్ట్రాల నుంచి శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్వీవీయూ ఉప కులపతి డాక్టర్ రమణ

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బాల్యవివాహాల రహిత జిల్లాగా గుంటూరు నిలవాలి

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు బాల్య వివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో బాల్య వివాహ ముక్త్ భారత్‌పై వంద రోజుల ప్రచార కార్యక్రమంపై జిల్లా కమిటీ సమావేశం గురువారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. చిన్నారులు, వారి తల్లిదండ్రులకు విద్య, ఉన్నత ఉద్యోగ అవకాశాలు, వాటి ఫలితాలు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. వంద రోజుల ప్రచారంలో కార్యాచరణ పక్కాగా తయారుచేయాలని ఆదేశించారు. ఐసీడీఎస్ పీడీ పి.ప్రసూన, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, నగరపాలక సంస్థ ఉప కమిషనర్ శ్రీనివాసరావు, తెనాలి మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు, సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, గిరిజన సంక్షేమ సాధికారత అధికారి పి.మురళీధర్, కార్మిక శాఖ ఉపకమిషనర్ ఎ.గాయత్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

APS RTC పల్లె వెలుగు

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా లోని వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/షాపులు/ క్యాంటిన్/ సైకిల్/ స్కూటర్ స్టాండ్ మొదలగు వ్యాపారములు చేసుకొనుటకు అనుభవము ఆసక్తి కలిగిన వ్యాపారస్థుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయములలో తేది.15-12-2025 నుండి తేది.27-12-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉదయం 10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.29-12-2025న ఉదయం 10.30 గం॥ల నుండి మ॥02.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, గుంటూరు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.03.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం. O2/797(04)/2025-DPTO(GNT), తేది:10-12-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, గుంటూరు.

ఫార్మసీ పరీక్షల ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని ఫార్మసీ కళాశాలలో ఈ ఏడాది అక్టోబరులో నిర్వహించిన ఫార్మసీ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ గురువారం విడుదల చేశారు. ఫార్మా డీ మొదటి సెమిస్టర్‌లో 285 మంది పరీక్ష రాయగా.. 194 మంది, బీఫార్మసీ ఐదో సెమిస్టర్‌లో 370 మంది రాయగా.. 211 మంది ఉత్తీర్ణత సాధించారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈనెల 22లోపు ఒక్కో పేపర్‌కు రూ. 2070 చెల్లించాలని సీఈ తెలిపారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

విధుల్లోకి నూతన డీఈవో సలీం బాషా

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిగా సలీంబాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఆయన జిల్లా పాలనాధికారి తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసి రిపోర్టింగ్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ పక్కాగా ఉండేలా చూస్తామన్నారు. అటెండర్, డ్రైవర్ ఎవరూ తనకు అవసరం లేదని. ఎక్కడికైనా స్వయంగా వెళ్లి సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు. పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఎన వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేసేలా దృష్టి సారిస్తామని తెలిపారు. అర్జీలు, దస్త్రాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారమయ్యేలా చూస్తామని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమయ్యారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని సూచించారు.

వ్యాపార ప్రపంచంలో ఏఐ పాత్ర కీలకం

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఐటీసీ జనరల్ మేనేజర్ దేబాశిష్ హైట్

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఆధునిక వ్యాపార ప్రపంచంలో ఏఐ పాత్ర మరింత కీలకమవుతుందని ఐటీసీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ దేబాశిష్ హైట్ అన్నారు. చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు రీఇన్వెంటింగ్ బిజినెస్ త్రు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భవిష్యత్ పోటీ ప్రపంచంలో ముందంజలో ఉండాలంటే విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను వ్యాపార నిర్వహణ నైపుణ్యాలతో సమన్వయం చేసుకోవటం అత్యవసరమని సూచించారు. వ్యాపార సంస్థల్లో నిర్ణయాలు తీసుకునే విధానం, వినియోగదారుల ప్రవర్తన విశ్లేషణ, మానవ వనరుల అభివృద్ధి వంటి కీలక విభాగాల్లో ఏఐ విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. ఆధునిక డిజిటల్ యుగంలో ప్రతి రంగం సాంకేతికతపై ఆధారపడుతోందని, అందుకు అనుగుణంగా విద్యార్థులు తమ భవితను రూపొందించుకోవాలని చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్లు రవీంద్ర, శ్రీనివాసరావు, ఎంబీఏ విభాగాధిపతి శ్రీకృష్ణ, బాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలిక మెడలో పసుపు కొమ్ము కట్టి.. లైంగిక దాడి

ఇద్దరి అరెస్టు

గుంటూరు నేరవార్తలు: పదిహేనేళ్ల బాలిక మెడలో పసుపుతాడు కట్టి లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తితోపాటు అతనికి సహకరించిన మరో వ్యక్తిని పోక్సో చట్టం కింద అరెస్టు చేసినట్టు గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయ తెలిపారు. గురువారం డీఎస్పీ తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. సత్తెనపల్లికి చెందిన దేవెళ్ల కొండ అలియాస్ పండు (22) గుంటూరులో ఉంటూ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తొమ్మిదో తరగతికి చెందిన బాలికతో పరిచయం పెంచుకున్నాడు. నవంబరు 23న మార్కెట్‌సెంటర్‌కు రావాలని, లేకపోతే చనిపోతానని బెదిరించాడు. అక్కడికి వెళ్లిన బాలికను తన స్నేహితుడు సుబ్బు సహాయంతో బలవంతంగా విజయవాడకు అక్కడి నుంచి మహారాష్ట్ర తీసుకెళ్లాడు. అక్కడ బేల్దారి పని చేస్తున్న స్నేహితుడు కంచర్ల అనిల్‌ను కలిసి అతని సహకారంతో చించోళి ప్రాంతంలో గది అద్దెకు తీసుకున్నాడు. బాలిక మెడలో పసుపుతాడుకట్టి 12 రోజులు లైంగిక దాడి చేశాడు. కుమార్తె కనిపించడంలేదని పండుపై అనుమానం వ్యక్తం చేస్తూ బాలిక తల్లిదండ్రులు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ భానోదయ ప్రత్యేక బృందాలతో గాలింపులు చేపట్టారు. ఇది తెలుసుకున్న పండు ఈ నెల 7న బాలికను వాళ్లింట్లో దించేసి తనపై పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలని బెదిరించి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో పండుతోపాటు అతని స్నేహితుడు అనిల్‌కుమార్‌లను గురువారం మధ్యాహ్నం అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్టు డీఎస్పీ చెప్పారు. సుబ్బును కొద్ది రోజుల కిందటనే అరెస్టు చేశామని డీఎస్పీ తెలిపారు.

తప్పుడు ఫిర్యాదు చేసిన మాజీ ఏఎస్సైపై కేసు

తాడికొండ, న్యూస్‌టుడే : ఓ మాజీ ఏఎస్సై ముగ్గురిపై తప్పుడు కేసు పెట్టినట్లు రుజువైంది. తాడికొండకు చెందిన మాజీ ఏఎస్సై పోలరాజు.. తనను కులం పేరుతో దూషించారని ముగ్గురిపై తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఈడే మురళీకృష్ణ, అద్దంకి శ్రీకృష్ణ, ఎర్రంశెట్టి రవిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈడే మురళీకృష్ణ దీనిపై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తనపై తప్పుడు కేసు పెట్టిన పోలరాజుపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. విచారణలో ఊహించని నిజాలు వెలుగులోకి వచ్చాయి. పోలరాజును, మురళీకృష్ణను తాడికొండ సీఐ వాసు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. పోలరాజు మురళీకృష్ణను చూసి ఇతను ఎవరో తనకు తెలియదని తెలిపారు. దీంతో పోలీసులు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. తప్పుడు ఆరోపణలు చేసి పోలీసులను తప్పు దారి పట్టించిన మాజీ ఏఎస్సై పోలరాజుపై గురువారం కేసు నమోదు చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

గొట్టిపాడు-ఏబీపాలెం రహదారికి నిధులు మంజూరు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండలంలోని గొట్టిపాడు-ఏబీపాలెం రహదారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.17 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రభుత్వం పంచాయతీరాజ్ నుంచి జీవో 970తో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 3.828 కిలోమీటర్ల మేర గొట్టిపాడు- ఏబీపాలెం రహదారి బలోపేతం చేయడానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. గ్రామస్థులు అనేకసార్లు రహదారి నిర్మాణం చేపట్టాలని పీజీఆర్ఎస్‌లోనూ వినతులు అందించారని, ఆ సమస్యలకు నిధుల మంజూరుతో పరిష్కారం లభించడం సంతోషదాయకమన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు: 49,043
అమ్మకాలు: 52,010
నిల్వలు: 10,925

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	10,000-17,000
నంబర్ 5	11,500-15,400
273	10,500-14,600
341	10,500-16,500
సూపర్ 10	11,500-16,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,500
బాడిగ	10,500-16,500
దేవనూరు డీలక్స్	11,000-16,700
ఆర్మూర్	10,500-12,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-17,000
నంబర్ 5	11,000-15,300
341	11,000-16,700
4884	11,500-14,300
సూపర్10	12,000-16,800

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	10,000-16,500
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,200-7,500

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

గుంటూరు శ్రీనివాసరావుపేట, 60 అ॥ల రోడ్డు, సౌత్ ఫేస్ 58 గజాలలో G+1హౌస్ రాఘవయ్య పార్కు దగ్గర, అమ్మకం. నోబ్రోకర్స్. ఓనర్: ✆ 97312 17728

PLOT FOR SALE

CHUTTUGUNTA

గుంటూరు, చిలకలూరిపేట రోడ్డు, మిర్చియార్డ్, వినాయక స్వామి గుడి వెనుక, 200 చ" గ" సౌత్- నార్త్ ఫేస్ స్థలం అమ్మకం. 85550 55155.

GENERAL

ఫ్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ॥ 21500/- Hyma Prasad ✆9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Wanted Nursery, Telugu (II-VII) Class) and Biology (X Class) Teacher. Contact immediately. Guntur. Ph : 99123 77669.

Wanted Ex Female Telecallers cum Computer Operators in Educational Consultancy GNT. Sal: 15kto20k, Q: Degree, 9052975353.

Jayalakshmi Nexa Hiring for Autonagar Guntur. Good opertunity for Freshers/Experienced. Whatsapp: 91007 87054.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

Wanted Milk Delivery Boys 5am to 8am Sal: 6000+Petrol 1500. Bike & Smart Phone must Raithanna Milk Dairy GNT. 8247595344.

Required Tally Accountant with GST Knowledge for Individuals Part Time/Full Time. ✆ 93919 33861 & 98481 33861.

ఆంధ్ర,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను . 77310 66066

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నిషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలికాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

గుంటూరులోని పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంపు బాయ్స్ & స్టాఫ్ కావలెను. Gntలోకల్ వారికి ప్రాధాన్యత ✆ 99495 24208.

రాయల్ ఎంఫీల్డ్ షోరుమ్ తాడేపల్లి నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ & మెకానిక్ కావలెను. Contact: 99891 28328.

తుళ్లూరు మం, అనంతవరం గ్రామంలో స్టోన్ క్రషర్ ఆఫీస్ నందు 8-12 సం॥ అనుభవమున్న అకౌంటెంట్ (Male) కావలెను. 80082 95361.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. వీక్లీ 5000 to 10000. సంపాదించుకొనే అవకాశం. ✆ 90329 53345

చుట్టుగుంట నుండి యడ్లపాడు హైవే వరకు గల పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు మరియు సూపర్వైజర్ కావలెను. 9149986335, 9652689259.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30సం॥ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 550/- . ఏజ్: 20-50. ✆ 80994 44758 / 63012 23697.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80085 10541 ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14589

తెనాలి

•తెనాలి •పొన్నూరు

హిందూ మహాసమ్మేళనం విజయవంతానికి పిలుపు

పెదకాకాని, న్యూస్‌టుడే: ఈనెల 14న విజయవాడలో శివశక్తి దళపద్దలో భాగంగా నిర్వహించనున్న హిందూ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని శివయోగి శంభునాద్ తెలిపారు. పెదకాకానిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విజయవాడ కేసరపల్లి గ్రౌండ్‌లో 10 వేల మంది హిందూ ధర్మయోగులు, పీఠాధిపతులు, స్వాములు, ధార్మిక ప్రవచనకర్తలు హాజరుకానున్నట్లు చెప్పారు. సమ్మేళనానికి అందరూ తరలి రావాలని ఆయన కోరారు.

26 వరకు అయ్యప్పలకు భిక్ష

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అయ్యప్ప దీక్ష తీసుకున్న వారికి 25 ఏళ్లుగా 41 రోజుల పాటు భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్వామి అయ్యప్ప భక్త బృందం నిర్వాహకులు తెలిపారు. ఆయన గురువారం మరం బజారులో నిర్వహించిన భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. డిసెంబరు 26 వరకు భిక్ష ఉంటుందని ఆయన తెలిపారు.

రక్తదాన శిబిరం

పెదకాకాని, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడులోని ఐటీఐ కళాశాలలో గురువారం డాక్టర్ నక్కా అఖిలేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా తానాసేమియా రక్తదాన శిబిరం(సంస్థ) ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. పలువురు రక్తదానం చేశారు. ఈసందర్భంగా అఖిలేష్‌బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పలువురి ప్రాణాలు కాపాడేందుకు దోహదపడిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.(క్వింట)



అత్యధికం: 1400
అత్యల్పం: 900
సగటు: 1200

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి ఉడా కాలనీ, ప్రభుత్వ వైద్యశాల రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. - నరసింహారావు, ఉడా కాలనీ ✓ సత్వరం మరమ్మతులు చేయిస్తాం. - రామాంజనేయుడు, మున్సిపల్ కమిషనర్. ? తెనాలి మండలం అంగలకుదురు ప్రధాన కాలువ పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. - శ్రీనివాస్. ✓ ఆక్రమణలు తొలగింపజేస్తాం. - వైవీటీ. ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో. ? పొన్నూరు పరిధిలోని సంజీవ్ నగర్ కాలనీలో రహదారి మధ్యలో ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. - పి.రమేష్‌బాబు, స్థానికుడు. ✓ మరమ్మతులు చేయిస్తాం. - షేక్ వాసీనా, సహాయ ఇంజినీరు. ? పొన్నూరు పరిధిలోని 20వ వార్డు వైఎస్ కాలనీలో రెండు రోజులుగా చెత్త తొలగించలేదు. -షేక్ బాజీ, స్థానికుడు. ✓ చెత్త తొలగిస్తాం. - పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి

మేమున్నాం...మీకు తోడుగా శీర్షిక ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని శాంతినగర్‌లోని మురుగు నీటి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులు తొలగించారు. * డీసీసీ కాలనీలో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. - న్యూస్‌టుడే, పొన్నూరు ☛ తెనాలి ఐతానగర్ కాలనీలో మూర్ఖంపూ లోని పైపులు పగిలి తాగునీరు వృథా అవుతుందని, లీకుల ద్వారా జలాలు కలుషితమవుతున్నాయని ప్రచురించిన కథనానికి ఈనెల 9న మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారులకు తెలియజేయగా స్పందించిన ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది పగిలిన పైపులను మార్చి నీటివృథా అరికట్టారు. ఇతర సమస్యలు నివారించారు. ☛ తెనాలి ఇస్లాంపేటలో దోమల సమస్యను స్థానికులు ఈనెల 10న మున్సిపల్ అధికారులకు తెలియజేయగా కాలువల్లో పూడికలు తొలగించి చేసి, దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

స్పందనకు వందనం

నిబంధనల ఉల్లంఘనే

లాడ్జిలు, హోటళ్ల తనిఖీల్లో వెల్లడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇటీవల తెనాలి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో 50కు పైగా ఉన్న లాడ్జిలు, హోటళ్లు, వివిధ పేర్లతో గదులు అద్దెకు ఇస్తున్న చోట్ల పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అత్యధికులు నిబంధనలు అమలు చేయడం లేదని గుర్తించారు. ఈ తనిఖీల్లో భాగంగానే తెనాలి త్రీ టౌన్ పరిధిలో ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నాన్ని తుది నిమిషంలో గుర్తించి అతన్ని కాపాడగలిగారు. ప్రతి లాడ్జి, హోటల్‌కు వచ్చిన వారి వివరాలు ఏ రోజుకా రోజు పోలీస్ విభాగానికి మెయిల్ ద్వారా తెలపాల్సి ఉంటుంది. ఈ నిబంధనను కేవలం ఇద్దరు, ముగ్గురు మాత్రమే పాటిస్తున్నారు.

పోలీసులు గుర్తించిన అంశాలు: గదులు తీసుకున్న వారి వివరాలు ఆధార్ కార్డు నంబరు, వినియోగంలో ఉన్న ఫోన్ నంబరు, ఇక్కడకు వచ్చిన పని వంటి అంశాలతో సహా నమోదు చేస్తూ రిజిస్టర్ నిర్వహించాల్సి ఉండగా అది చేయడం లేదు. వచ్చిపోయే వారిని గుర్తించేలా ప్రవేశ ద్వారం వద్ద కచ్చితంగా కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా చాలా చోట్ల అవి లేదు. కొన్నిచోట్ల పారిశ్రా, కళాశాల విద్యార్థులకు గదులు అద్దెకు ఇస్తున్నారు. జూదం, అసాంఘిక పనులు జరుగుతున్నాయి. మరి కొన్ని చోట్ల వివిధ పనుల మీద గదులు అద్దెకు తీసుకున్న వారిని అసాంఘిక పనుల వైపు ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. గుంపులుగా పార్టీల పేరుతో వచ్చే వారికి ఎటువంటి ప్రాథమిక పరిశీలన లేకుండా గదులు ఇస్తున్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న త్రీ టౌన్ సీఐ సాంబశివరావు, ఎస్సైలు, సిబ్బంది

కేసులు నమోదైతే నిర్వాహకులూ బాధ్యులవుతారు

తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో గుర్తించిన అంశాలపై సంబంధితులను హెచ్చరించాం. పోక్సో, జూదం, మాదకద్రవ్యాలు, ఇతర నేరాల కేసులు నమోదు అయితే నిర్వాహకులు బాధ్యులవుతారని గుర్తించాలి. ఈ విషయాన్నే అందరికీ తెలియజేశాం. నిర్వాహకుల తరఫున పొరపాట్లు జరగకుండా చూసుకోవాలి. రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలి. ప్రవేశ ద్వారం వద్ద కెమెరాలు కచ్చితంగా ఉండాలి. వచ్చిన వారి ఎటువంటి వారన్నది తెలుసుకునే ప్రయత్నం చేయాలి. - బి.జనార్దనరావు, డీఎస్పీ

సిలిండర్లు స్వాధీనం

మంగళగిరి: తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర నేతృత్వంలో మంగళగిరిలోని వివిధ టీ దుకాణాల్లో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు గురువారం తనిఖీలు చేశారు. నిబంధనలు విరుద్ధంగా వంట సిలిండర్లను దుకాణాల్లో వినియోగిస్తున్న 33 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

పాడైన కుర్చీలే దిక్కు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి జిల్లా ఆసుపత్రిలో రోగులకు సేవలందించేందుకు సరిపడా ఎఫ్‌ఎన్‌వోలు, ఎంఎన్‌వోలు ప్రభుత్వం నియమించలేదు. వీరి కొరతతో రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. రోగుల బంధువులే ఎఫ్‌ఎన్‌ఓ, ఎంఎన్‌వోల విధులు నిర్వర్తిస్తున్నారు. బంధువులే రోగులను చక్రాల కుర్చీ లేదా స్ట్రెచర్‌పై పెట్టుకుని డాక్టర్లు రాసిన రక్త పరీక్షలు, ఎక్సరే, స్కానింగ్ వంటివి చేయించడానికి తీసుకెళుతున్నారు. పరీక్షలు చేయించాక తిరిగి వార్డుకు తీసుకువస్తున్నారు. బంధువులకు ఆ పరికరాలను ఎలా వాడాలో కూడా తెలియడం లేదు. ఇక్కడ ఉన్న పాత పరికరాలకే తాళ్లు, తీగలు కట్టి వాడుతున్నారు. ఈ బాధలు చూసి చలించిన స్వచ్ఛంద సంస్థలు కొన్ని కొత్తవి కొని ఇచ్చారు. వీటిని అవగాహన లేని వారు వాడటంతో అవి కూడా పాడవుతున్నాయి. ప్రభుత్వం సరిపడా ఎఫ్ఎన్‌వోలు, ఎంఎన్‌వోలను నియమించాలని రోగులు కోరుతున్నారు.

తాడు కట్టిన చక్రాల కుర్చీలో రోగిని తీసుకెళ్తున్న బంధువు

మాజీ సర్పంచి మృతి

తెనాలి టౌన్: తెనాలి మండలం సోమసుందరపాలెం గ్రామ మాజీ సర్పంచి వెంకటేశ్వరరావు(80) గురువారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, పలువురు నాయకులు, స్థానికులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

నిరుద్యోగ యువతకు నైపుణ్యాలపై శిక్షణ

పొన్నూరు, న్యూస్‌టుడే: ముస్లిం, మైనార్టీలో అర్హులైన నిరుద్యోగ యువతకు నైపుణ్యాల శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 4వ వార్డు షాదీఖానా రోడ్డులో నిర్మించిన అంజుమన్ భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ అభివృద్ధి కోసం రూ.2 లక్షల విరాళం ఇస్తానని హామీ ఇచ్చారు. అబ్దుల్ కలాం మార్గ్‌లో షాదీఖానా నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. నియోజకవర్గ పరిధిలో మైనార్టీల అవసరాల కోసం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను చేపడతామని తెలిపారు. పొన్నూరు తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించి విధంగా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ముబ్బుల్ బేగ్, బాజీ, పఠాన్ ఫైరోజ్, మోహిన్, గౌస్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్, పక్కన నాయకులు

ప్రభుత్వంతో ఏఎన్‌యూ ఎంవోయూ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంతో ఏపీ ప్రభుత్వం గురువారం సచివాలయంలో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఏఎన్‌యూలోని ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ విభాగం తరఫున రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఫ్యాక్టరీస్ సంచాలకులు మోహన్‌రావు మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.. అనంతరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఒప్పందంలో భాగంగా పరిశ్రమలలో పని చేసే కార్మికులకు భద్రత, ఆరోగ్యం, సంక్షేమం, కార్మికశాఖ ఆధ్వర్యంలో, విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ, ఫ్యాక్టరీస్, బాయిలర్స్ ప్రతినిధులకు ఏఎన్‌యూ శిక్షణ ఇస్తోందని రిజిస్ట్రార్ సింహాచలం చెప్పారు. కార్యక్రమంలో సంయుక్త ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉషశ్రీ, ఏఎన్‌యూ ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ విభాగాధిపతి సునీల్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో ఎంవోయూ చేసుకుంటున్న ఏఎన్‌యూ రిజిస్ట్రార్ సింహాచలం

15 వరకు రేషన్ పంపిణీ చేయాలి

చేబ్రోలు: రేషన్ దుకాణాల్లో ప్రతి నెల 15వ తేదీ వరకు నిత్యావసరాలు పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీనివాస శర్మ సూచించారు. గురువారం చేబ్రోలులోని 5వ దుకాణాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. దుకాణాల నుంచి అక్రమంగా బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్‌ఐ సరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన యువజనోత్సవాల్లో అత్యధిక సంఖ్యలో పతకాలు సాధించిన ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. మొత్తం 42 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 29 మంది బహుమతులు సాధించారని తెలిపారు. మరిన్ని బహుమతులు సాధించాలని విభాగాధిపతి ఆచార్య నిరుపమ సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు షకీలా తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు సాధించిన వారితో అధ్యాపకులు

గట్లు పగలగొట్టి మూడు నెలలు

తెనాలి గంగానమ్మపేట పాత శివాలయం సమీపంలోని రోడ్డులో మూడు నెలల క్రితం ఇళ్లు, దుకాణాల ముందు గట్లను పగలగొట్టారు. ఆ తర్వాత ఇక్కడ కొత్తగా కాలువ కడతామని మున్సిపల్ సిబ్బంది స్థానికులకు చెప్పారు. రోజులు గడుస్తున్నా పనులే మొదలు కాలేదు. ఒక వంక మురుగు నిలిచి..మరో వంక గట్లు లేక, తాము సొంతంగా మరమ్మతులు చేయించుకునే అవకాశం లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.- న్యూస్‌టుడే, తెనాలిటౌన్

వరి దిగుబడి అంచనా

పెదకాకాని, న్యూస్‌టుడే : ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో భాగంగా వరి దిగుబడిని గుంటూరు వ్యవసాయ సంయుక్త సంచాలకురాలు పద్మావతి పరిశీలించి అంచనా వేశారు. మండలంలోని దేవరాయభట్లపాలెంలో వరి పంట కోసి ధాన్యాన్ని సేకరించి ఉన్నతాధికారులకు పంపారు. వేసిన పంటకు సరైన దిగుబడి రాకపోతే బీమా వర్తించే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రమణకుమార్, స్టాటిస్టికల్ అధికారి వేణుగోపాల్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి వెంకటశివరావు తదితరులు పాల్గొన్నారు.

పంట పరిశీలిస్తున్న పద్మావతి, పక్కన ఏవో రమణకుమార్ తదితరులు

బ్రోచర్ ఆవిష్కరణ

తెనాలి(కొత్తపేట): తెనాలిలో జనవరి 4న నిర్వహించనున్న రాష్ట్ర లఘుచిత్రాల వేడుక బ్రోచర్‌ను రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ గురువారం సచివాలయంలో ఆవిష్కరించినట్లు మా ఏపీ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా తెలిపారు. ఆయన గురువారం వివరాలు తెలిపారు.

గృహ సముదాయాల నడుమ చెరువు

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్డులో గృహ సముదాయాల నడుమ ఉన్న పెద్ద ఖాళీ స్థలంలో నీరు చేరి చెరువుగా మారింది. అందులో పాములు, పురుగులు చేరడంతోపాటు దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు

కొల్లిపర, న్యూస్‌టుడే

ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. కొల్లిపర మండలంలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, బొమ్మువానిపాలెం గ్రామాల్లో ఈ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. కూటమి నేతల ముసుగులో వైకాపా నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలకు బాట వేస్తున్నారు. బాటల పేరుతో సొమ్ములు కొట్టేసేందుకు పన్నాగాలు పన్నుతున్నారు.

◆ వివిధ వర్గాల ప్రయోజనాల నిమిత్తం ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుమతులు మంజూరు చేసింది. టైరుబండ్లు, ట్రాక్టర్లతో ఇసుక తవ్వకాలకు అనుమతిచ్చింది. కానీ ఉచిత ఇసుక విధానాన్ని నేతలు అనుచితంగా మార్చారు. అక్రమ తవ్వకాలు స్థానిక నేతల నడుమ వివాదాలకు, శాంతిభద్రతల సమస్యలకు దారితీస్తోంది.

బొమ్మువానిపాలెం రేవులో ఇసుక తవ్వకాలపై వివాదం

బాటల పేరతో దోపిడీ: ట్రాక్టరుకు ఇసుక ఎగుమతి చేసినందుకు కూలీలకు దక్కుతోంది రూ.350 నుంచి రూ.400 మాత్రమే. బాటల నిర్వహణ, నేతలకు ముడుపుల పేరుతో ట్రక్కుకు రూ.700 నుంచి 800 వసూలు చేస్తున్నారు. ఇసుక వినియోగదారులకు ఇది భారంగా మారింది. ఎగుమతులు, తరలింపుల పేరుతో భారీ మొత్తంలో దోపిడీకి తెరతీశారు. స్థానిక అవసరాలకు కూడా ట్రక్కు రూ.1200 నుంచి రూ.1500 కొనుగోలు చేయాల్సి వస్తోంది. నదీ పరివాహక ప్రాంతాల్లో వినియోగిస్తామంటూ అనుమతుల పత్రాలతో ఇసుకను పట్టణాలకు తరలిస్తున్నారు. ట్రక్కు రూ.4000 నుంచి రూ.5000 ధరకు విక్రయిస్తూ..అక్రమార్జనకు పాల్పడుతున్నారు.

నిత్యం పర్యవేక్షిస్తున్నాం

స్థానిక అవసరాలకు మాత్రమే అనుమతులు మంజూరు చేస్తున్నాం. రెవెన్యూ యంత్రాంగం, పోలీసులు నిత్యం ఇసుక తవ్వకాలను పర్యవేక్షిస్తున్నారు. అక్రమ తరలింపులకు పాల్పడిన ట్రక్కుకు రూ.10 వేలు జరిమానా విధిస్తున్నాం. నదిలో అక్రమ తవ్వకాలను గుర్తిస్తే నిలువరిస్తున్నాం.

- సిద్ధార్థ, తహసీల్దార్

ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పిస్తున్నాం

పొన్నూరు, న్యూస్‌టుడే: ప్రయాణికులకు తగిన మౌలిక వసతుల కల్పిస్తున్నామని తహసీల్దారు మహమ్మద్ జియావుల్ హక్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు గురువారం జీబీసీ రహదారిలోని ఆర్టీసీ డిపోను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రయాణికులతో మాట్లాడి వసతులపై ఆరా తీశారు. డిపో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్త్రీ శక్తి పథకంలో ప్రయాణిస్తున్న వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ రామారావు, వీఆర్వో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
తెనాలి బ్రాంచ్
ఇంటి నెం.7-11-129, గోపాలరెడ్డి వీధి, గంగానమ్మపేట, తెనాలి, ఆం.ప్ర.-522201

స్వాధీనత ప్రకటన

(స్థిరాస్తి కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్టు 54, 2002) ప్రకారం **ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్ (01) : శ్రీ ఆకురాతి ప్రకాష్ అలియాస్ వెంకట ప్రకాష్, తండ్రి : శ్రీ వెంకట శివ నందీశ్వర రావు,** ఇంటి నెం.16-24-9/1, 16-24-8 నుండి 16-24-29, శాలిపేట, సత్యనారాయణ వీధి, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522202. **హామీదారు (02) : శ్రీ మధుకర్ షా, తండ్రి : శ్రీ ప్రేమ్ చంద్ షా,** 39, చిన్న భాగ్య నిలయ 3వ క్రాస్, పిడబ్ల్యూడి రోడ్, మహదేవపుర, బెంగుళూరు నార్త్, కర్నాటక-560016, **హామీదారు (03) : శ్రీ ఏ.వి.యస్. సంధ్య రాణి, భర్త : శ్రీ మధుకర్ షా,** 39, చిన్న భాగ్య నిలయ 3వ క్రాస్, పిడబ్ల్యూడి రోడ్, మహదేవపుర, బెంగుళూరు నార్త్, కర్నాటక-560016, వార్లను బకాయి సొమ్ము **రూ.1,16,96,991.63 పై. (అక్షరాలా ఒక కోటి పదహారు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల తొంభై ఒక్క రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే)** నోటీసు అందిన 60 రోజులలోపుగా చెల్లించవలసినదిగా **తేది.17.09.2025** న డిమాండు నోటీసు జారీచేయబడినది. మరియు **డిమాండ్ నోటీసు తేది.02-10-2025**న **ఈనాడు** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు తేది.03-10-2025**న **ఉదయ కళ-బెంగుళూరు మరియు తేది.04-10-2025**న **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్-బెంగుళూరు** ఎడిషన్ దినపత్రికలలో ప్రచురించిడమైనది.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు / మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సదరు చట్టంలోని సబ్-సెక్షన్ (4) సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన అస్తులను **తేది.11.12.2025** న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా దిగువ పట్టికలో తెలిపిన బకాయి **రూ.1,20,16,315.63 పై. (అక్షరాలా ఒక కోటి ఇరవై లక్షల పదహారు వేల మూడు వందల పదిహేను రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీకి **ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. మరియు లోను వివరములు దిగువ తెలుపబడినవి.

క్ర.సం.	ఋణ సౌకర్యం	ఖాతా నెం	బకాయి మొత్తం
01	Personal Loan - Term Loan	143792600001253	తేది.05.12.2025 నాటికి రూ.1,20,16,315.63 పై.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సబ్-సెక్షన్ (8) సెక్షన్ 13 లోని నిబంధనలు గమనించవలెను.

షెడ్యూలు -ఎ :

శ్రీ ప్రకాష్ ఆకురాతి అలియాస్ వెంకట ప్రకాష్ గారి పేరున గల ఆస్థి. :
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపాలిటీ, తిరుపతి రాయుడుపేట వీధి, మొదటి బ్లాకు, వార్డు నెం.3, డి.నెం.15-16-2, టి.యస్.నెం.77 వద్ద 245.25 చ.గ.లు విస్తీర్ణం గల కమర్షియల్ భూమి మరియు క్రిందీ, మొదటి మరియు రెండు అంతస్థులతో గల భవనము. **హద్దులు ; తూర్పు :** తిరుపతి రాయుడు వీధిగా పిలువబడు మున్సిపల్ బజారు, **దక్షిణం :** దేగ రమణయ్య మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** గుండపు వెంకటేశ్వర రావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** ఆర్ కె టవర్స్ వారి ఆస్తి.

గమనిక : పైన తెలిపిన ఆస్తి ఖాతా నెంబరు 143792600001341 ప్రకారం పర్సనల్ లోన్ యొక్క రూ.23.74 లక్షలు కు కూడా ఛార్జ్ చేయబడినది.

తేది : 11.12.2025 అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి ది కరూర్ వైశ్యా బ్యాంక్ లి.

సీనియర్ నాయకులకు సత్కారం

తెనాలి (కొత్తపేట): సీపీఐ శతవసంతాల కార్యక్రమాల్లో భాగంగా ఆ పార్టీ ముఖ్య, సీనియర్ నాయకుల సేవలను స్మరించుకుని, సత్కరిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. గురువారం కొల్లిపరలో ఆపార్టీ నియోజకవర్గ మాజీ కార్యదర్శి కనపర్తి కృపాదాసును ఆయన కలిశారు. ఆయన్ను సత్కరించారు. నాయకులు సింగారావు, హనుమంతరావు పాల్గొన్నారు.

పచ్చని చెట్టును ముక్కలు చేసి..

కొల్లిపర, న్యూస్‌టుడే: రహదారుల వెంట, ప్రభుత్వ భూముల్లోని పచ్చని చెట్లను నరికి తరలించుకుపోవడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో శ్మశానవాటికల్లోని చెట్లను అక్రమార్కులు వదలడం లేదు. కొత్తబొమ్మువానిపాలెం శ్మశానవాటికలో వేప చెట్టును నరికి సొమ్ము చేసుకునేందుకు కొందరు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక నేతలు పంచాయతీ సిబ్బంది, మండలస్థాయి అధికారులకు గురువారం సంబంధిత చిత్రాలను పంపారు. తీరా కోసిన కలప స్వాధీనం చేసుకునేందుకు అధికారుల తాత్సారం చేయడం విమర్శలకు తావిస్తోంది.

పశువులకు వైద్య పరీక్షలు

పెదకాకాని: వెనిగండ్ల గ్రామంలో గురువారం 'పశు సంవర్ధకశాఖ-ఆత్మ' ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ కేవీవీ సత్యనారాయణ తెలిపారు. శిబిరంలో 62 పశువులకు పరీక్షలు చేశారు. 35 పశువులకు 270 నట్టల నివారణ మందులు ఇచ్చారు. 100 గేదెలకు గొంతు వాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ అధికారి సుధాకర్, ఉప సంచాలకుడు టి.శ్రీనివాసరావు, పెదకాకాని పశువైద్యుడు సుబ్బారెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

ఫిరంగిపురం: రేపూడి సచివాలయాన్ని మండల ప్రత్యేక అధికారి, డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ వి.శంకర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు.

మాజీ ఎమ్మెల్యే శివకుమార్ గృహనిర్బంధయత్నం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలో పిన్నెల్లి సోదరుల లొంగుబాటు క్రమంలో వైకాపా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను గృహ నిర్బంధం చేస్తుండగా గలాటా చోటు చేసుకుంది. పోలీసులు నోటీసులు ఇవ్వడానికి గురువారం ఐతానగర్‌లోని ఆయన ఇంటికి వెళ్లారు. ఇంటి నుంచి బయటకు వెళ్తున్న ఆయన్ను అడ్డుకున్నారు. ఈ క్రమంలో నోటీసులు తీసుకోమని పోలీసులు, తీసుకోనని ఆయన సుమారు గంట సేపు వారి మధ్య వాగ్వాదం జరిగింది. అప్పటికే అధిక సంఖ్యలో అక్కడికి చేరిన వైకాపా నాయకులు ఆయనకు మద్దతుగా పోలీసు జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. ఎట్టకేలకు ఆయన ఇంటి నుంచి ఐతానగర్ సెంటర్‌కు చేరుకుని గంగానమ్మపేటలోని ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పల్నాడు వెళ్లకున్నా..తనకు నోటీసులిచ్చి గృహ నిర్బంధం చేసేందుకు పోలీసులు ప్రయత్నించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మంత్రి చూడాలని ఆయన కోరారు.

ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించొద్దు

చేబ్రోలు, న్యూస్‌టుడే: రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తహసీల్దార్ శ్రీనివాస శర్మ తెలిపారు. గురువారం చేబ్రోలులో రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కోసిన ధాన్యం ఆరబోసేందుకు రైతు సేవా కేంద్రం వద్ద టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 17 శాతం తేమ ఉండాలని.. జీడీసీఎంఎస్ సిబ్బందే ధాన్యం ఎగుమతి చేసేందుకు గోతాలు అందజేస్తారన్నారు. అనంతరం రైస్ మిల్లులకు తరలించాలన్నారు.

ఉపాధి అవకాశాలపై అవగాహన

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగంలో ఉపాధి అవకాశాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కేరళలోని నిఫ్ట్ మాస్టర్ ఆఫ్ డిజైన్ విద్యార్థిని వైష్ణవి, విశ్వభారతి విశ్వవిద్యాలయం శాంతినికేతన్ మాస్టర్ ఆఫ్ డిజైన్ విద్యార్థి పవన్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఫైన్ ఆర్ట్స్ కోర్సులు ఉన్న ఉపాధి, ఉన్నత విద్య ప్రాముఖ్యత, డిజైన్ రంగంలో నైపుణ్యాలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ వైష్ణవి, పవన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఆచార్యులు త్రిమూర్తిరావు, బ్రహ్మాజీ, దేవకాంత్, డాక్టర్ జాన్ రత్న బాబు తదితరులు పాల్గొన్నారు.

Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
తెనాలి బ్రాంచ్
ఇంటి నెం.7-11-129, గోపాలరెడ్డి వీధి, గంగానమ్మపేట, తెనాలి, ఆం.ప్ర.-522201

స్వాధీనత ప్రకటన

(స్థిరాస్తి కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్టు 54, 2002) ప్రకారం **ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్ (01) : మెస్సర్స్ మణి ట్రేడ్స్ ఏకైక ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ప్రకాష్ ఆకురాతి అలియాస్ వెంకట ప్రకాష్,** ఇంటి నెం.20-26-54, చినరావూరు డొంక రోడ్డు, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202. **మరొక చిరునామా : శ్రీ ఆకురాతి ప్రకాష్ అలియాస్ వెంకట ప్రకాష్, తండ్రి : శ్రీ వెంకట శివ నందీశ్వర రావు,** ఇంటి నెం.16-24-9, శాలిపేట, మూర్తి కొండయ్య వీధి, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **మరొక చిరునామా : శ్రీ ఆకురాతి ప్రకాష్ అలియాస్ వెంకట ప్రకాష్, తండ్రి : శ్రీ వెంకట శివ నందీశ్వర రావు,** ఇంటి నెం.16-24-9/1, 16-24-8 నుండి 16-24-29, శాలిపేట, సత్యనారాయణ వీధి, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **హామీదారు (02) : శ్రీమతి ఆకురాతి నాగమణి, తండ్రి : శ్రీ ఆకురాతి ప్రకాష్ అలియాస్ వెంకట ప్రకాష్,** ఇంటి నెం.16-24-9, శాలిపేట, మూర్తి కొండయ్య వీధి, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **మరొక చిరునామా : శ్రీమతి ఆకురాతి నాగమణి, తండ్రి : శ్రీ ఆకురాతి ప్రకాష్ అలియాస్ వెంవెంకట ప్రకాష్,** ఇంటి నెం.16-24-9/1, 16-24-8 నుండి 16-24-29, శాలిపేట సత్యనారాయణ వీధి, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వార్లను బకాయి సొమ్ము **రూ.60,66,151.00 పై. (అక్షరాలా అరవై లక్షల అరవై ఆరు వేల నూట యాభై ఒక్క రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన 60 రోజులలోపుగా చెల్లించవలసినదిగా **తేది.17.09.2025** న డిమాండు నోటీసు జారీచేయబడినది. మరియు **డిమాండ్ నోటీసు తేది.02-10-2025**న **ఈనాడు** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు సవరణ యాడ్‌ను తేది.07-10-2025**న **ఈనాడు** దినపత్రికలలో ప్రచురించిడమైనది.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు / మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సదరు చట్టంలోని సబ్-సెక్షన్ (4) సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను **తేది.11.12.2025** న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా దిగువ పట్టికలో తెలిపిన బకాయి **రూ.63,19,262.00 పై. (అక్షరాలా అరవై మూడు లక్షల పంతొమ్మిది వేల రెండు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీకి **ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. మరియు లోను వివరములు దిగువ తెలుపబడినవి.

క్ర.సం.	ఋణ సౌకర్యం	ఖాతా నెం	బకాయి మొత్తం
01	Secured Over Draft	1437280000000487	తేది.30.11.2025 నాటికి రూ.63,19,626.00 పై.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సబ్-సెక్షన్ (8) సెక్షన్ 13 లోని నిబంధనలు గమనించవలెను.

షెడ్యూలు -ఎ :

శ్రీ ప్రకాష్ ఆకురాతి అలియాస్ వెంకట ప్రకాష్ గారి పేరున గల ఆస్థి. : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపాలిటీ, చినరావూరు, జంపని డొంక, ఖన్నాభిరామ్ రెసిడెన్సీ దగ్గర, టి.యస్.నెం.194, వార్డు నెం.7, బ్లాకు నెం.6, అసెస్‌మెంట్ నెం.1028009327, డి.నెం.20-26-54 సమీపాన, చినరావూరు గ్రామ పంచాయితీ డి.నెం.లు 122/6 మరియు 122/7 ల వద్ద 320 చ.గ.లు (160 చ.గ.లు + 160 చ.గ.లు) విస్తీర్ణం గల కమర్షియల్ భూమి మరియు భవనము.
మొత్తం విస్తీర్ణం 320 చ.గ.లు హద్దులు : తూర్పు : రావూరి దేవదానం గారి ఆస్తి, **దక్షిణం :** 80 అడుగుల వెడల్పు సిసి రోడ్, **పడమర :** వేజండ్ల సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** వెంకట ప్రకాష్ అలియాస్ ప్రకాష్ ఆకురాతి గారి ఆస్తి.
160 చదరపు గజాల విస్తీర్ణంకు హద్దులు : తూర్పు: రావూరి దేవదానం గారి ఆస్తి వెనుక సొంత ప్రహారీ గోడ, **దక్షిణం:** కొనుగోలుదారుని ఆస్తి (వెంకట ప్రకాష్ అలియాస్ అకురాతి ప్రకాష్), **పడమర :** వేజండ్ల సుబ్బారావు గారి ఆస్తి వెనుక సొంత ప్రహారీ గోడ, **ఉత్తరం:** కొనుగోలుదారునికి వారి తండ్రి కానుగ ఇచ్చిన ఆస్థి (అకురాతి ప్రకాష్ అలియాస్ వెంకట ప్రకాష్).
160 చదరపు గజాలు విస్తీర్ణం హద్దులు : తూర్పు: రావూరి దేవదానం గారి ఆస్తి, **దక్షిణం:** డొంక రోడ్, **పడమర :** వేజండ్ల సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం:** అకురాతి శివ లీల ఆస్తి.
షెడ్యూల్-బి : శ్రీ ప్రకాష్ అకురాతి అలియాస్ వెంకట ప్రకాష్ గారి పేరు మీద ఉన్న ఆస్తి : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపాలిటీ ఎక్స్‌టెన్షన్ ఏరియా, చినరావూరు, డొంక రోడ్డు, ఏబీఎమ్‌సి చర్చి దగ్గర, రెవెన్యూ వార్డు 14, వార్డు నెం.7, అసెస్‌మెంట్ నెం.1028040282, ప్రక్క డి.నెం.20-26-56/1 & 20-26-55/2 ((as per the Legal), సమీప డి.నెం.20-26-54 (as per Tax), బ్లాకు నెం.6, చినరావూరు గ్రామ పంచాయితీలోని డి.నెం.122/6, 122/7,122/7ఎ, బ్లాక్ నెం.6 వద్ద 185.88 చదరపు గజాలు (132.25 చదరపు గజాలు + 53.63 చదరపు గజాలు) విస్తీర్ణం హద్దులు :
మొత్తం విస్తీర్ణం (185.88 చదరపు గజాలు (132.25 చదరపు గజాలు + 53.63 చదరపు గజాలు))
హద్దులు : తూర్పు : అకురాతి వెంకట శివ నందీశ్వర రావు గారి ఆస్తి, **దక్షిణం:** అకురాతి శివ లీల గారి ఆస్తి, **పడమర :** సుబ్బారావు గారి నీటి బావి ఆస్తి, **ఉత్తరం:** ఆనంద రావు గారి ఆస్తి.
132.25 చదరపు గజాల హద్దులు : తూర్పు : 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** పి సత్యకాంత్ బాబ్జీ గారి ఆస్తి, **పడమర :** సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఆనందరావు గారి ఆస్తి.
53.63 చదరపు గజాల హద్దులు : తూర్పు : 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** అకురాతి శివ లీల గారి ఆస్తి, **పడమర :** సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** పేర్నపు రమేష్ మరియు ఇతరుల ఆస్తి.
షెడ్యూలు-సి : వాణిజ్య ప్రాంగణంలో గల తనఖాలో ఉన్న నిల్వలు.

తేది : 11.12.2025 అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి ది కరూర్ వైశ్యా బ్యాంక్ లి.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

భక్తులకు అసౌకర్యం లేకుండా నృసింహుని దర్శనం

సమావేశంలో ఈవో సునీల్‌కుమార్, ఎస్సై నాయక్, తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే : మంగళగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించే సందర్భంలో భక్తులకు అసౌకర్యం లేకుండా దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సంకల్పించారు. ఆలయ ఆవరణలో ఈవో సునీల్‌కుమార్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ సౌకర్యాల కల్పనలో లోపాలు లేకుండా చూడాలని నిర్ణయించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, లోపాలు కలిగినా.. ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్నిమాపక అధికారులు తమ వాహనాన్ని ప్రత్యేక ప్రదేశంలో ఉంచాలని చెప్పారు. ప్రమాదాలు జరిగితే నివారణకు ఇప్పటికే ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఈవో పేర్కొన్నారు. భక్తులకు వైద్యసేవలను అందించేందుకు ఆ శాఖ సిద్ధం కావాలని కోరారు. అంబులెన్స్ అందుబాటులో ఉంచడంతో పాటు గాలి గోపురం వద్ద వైద్య శిబిరం నిర్వహించాలని సూచించారు. ఆలయ మాడ వీధుల్లోకి వాహన రాకపోకలు అనుమతి లేదని తెలిపారు. 29న నృసింహస్వామి జగన్నే హిసాగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎస్సై నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధిని పట్టించుకోరా?

వేదికపై ఎంపీపీ స్వప్న, ఎంపీడీవో డేవిడ్ ప్రభాకర్

మేడికొండూరు, న్యూస్‌టుడే : సర్వసభ్య సమావేశంలో సమస్యల మోత మోగింది. మేడికొండూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పేరేచర్ల తెల్లకార్డు వాసులు శ్మశాన వాటికల స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని.. గతంలో ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదని చెప్పారు. మంగళగిరిపాడు పంచాయతీ పరిధిలో రోడ్డు వైపుల ఆక్రమణ గుర్తించారు.. ఆర్టీసీ, పాఠశాల బస్సులు వచ్చి వెళ్లే సమయంలో ఇబ్బందిగా ఉందని.. ఆక్రమణలు తొలగించాలని కోరారు. అన్నదాతా సుఖీభవ, పీఎం కిసాన్ పథకం లబ్ధిదారుల పేర్లు గందరగోళంగా పడుతున్నాయని, సరి చేసి లబ్ధి అందేలా చూడాలని కోరారు. మండపాడు అంబేడ్కర్ విగ్రహం వద్ద నేల బావి అభివృద్ధి చేయాలన్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించాలని సభ్యులు వాపోయారు. సమావేశంలో ఎంపీపీ స్వప్న, ఎంపీడీవో డేవిడ్ ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవో పూర్ణ శంకరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీదేవి

పెదనందిపాడు, న్యూస్‌టుడే : చదువుతో పాటు నైపుణ్యాలు సాధిస్తేనే ఉపాధి పొందుతారని ఎంపీడీవో లక్ష్మీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం డీఆర్‌డీఏ, సీడాప్ నైపుణ్యాల విభాగం ఆధ్వర్యంలో అభ్యర్థులకు శిక్షణ నిమిత్తం ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉన్న వనరులను వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. నిరుద్యోగులకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తుందని.. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ప్రధాన కార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన నిమిత్తం కృషి చేస్తుందని చెప్పారు. కోటప్పకొండ, బుర్రిపాలెం నైపుణ్య కేంద్రాల శిక్షకులు రామకోటేశ్వరరావు, సురేష్ 50 మంది అభ్యర్థులను శిక్షణ నిమిత్తం ఎంపిక చేశారు. వీరికి 3 నెలల పాటు అన్ని వసతులు కల్పించి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు రము రామారావు, తెలుగు యువత అధ్యక్షుడు రవికుమార్, నియోజకవర్గ ఐటీడీపీ సమన్వయకర్త నాగరాజు, జేసీవో వీరాస్వామి పాల్గొన్నారు.

మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా అనూరాధ

ఫిరంగిపురం: ఫిరంగిపురం మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా అమీనాబాద్- 2 ఎంపీటీసీ అమర్లపూడి అనూరాధ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వి.శంకర్ తెలిపారు. మండల పరిషత్ సభ్యులకు గురువారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రత్యక్ష పద్ధతిన ఎన్నిక నిర్వహించగా ఆమె ఎన్నికయ్యారని చెప్పారు.

రాష్ట్రంలోనే అధునాతనంగా..

మంగళగిరిలో రూ.21.30 కోట్లతో కూరగాయలు, పండ్ల మార్కెట్

5.90 ఎకరాల్లో నిర్మాణానికి ప్రతిపాదనలు

తాడేపల్లి, న్యూస్‌టుడే

రాజధాని ముఖద్వారంగా ఉన్న మంగళగిరిలో అత్యాధునిక వసతులతో మార్కెట్ నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ సంకల్పించారు. నగరానికి ఇంతవరకు కూరగాయల, పండ్ల మార్కెట్టు లేవు. ఉన్న అరకొర సౌకర్యాలతో వినియోగదారులు ఇటు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. హోల్‌సేల్, రిటైల్ మార్కెట్‌తో పాటు మార్కెట్‌కు తీసుకొచ్చిన పంటలు అక్కడే నిల్వ చేసుకునేలా శీతల గిడ్డంగి నిర్మాణానికి ప్రతిపాదించారు. అన్ని మౌలిక సదుపాయాలతో నిర్మించే మార్కెట్ రాష్ట్రంలో అతి పెద్ద మార్కెట్‌గా గుర్తింపు దక్కనుంది. రాజధాని ప్రజల అవసరాలకు తగ్గట్టుగా దీని నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన నమూనా చిత్రాలను మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ విడుదల చేసింది. దేశంలోనే నంబర్‌వన్‌గా మంగళగిరిని తీర్చిదిద్దుతానని మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా మంగళగిరిలో భారీ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి రూపకల్పన చేస్తున్నారు. కూరగాయలు, పండ్లతో పాటు దుకాణ సముదాయం, శీతల గిడ్డంగి నిర్మించనున్నారు. ఇందుకు మంగళగిరి- తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ రూపొందించిన ప్రతిపాదనను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పరిశీలించారు. మంత్రి లోకేశ్ చొరవతో నిడమర్రు రోడ్డులో 5.90 ఎకరాల్లో కూరగాయల రిటైల్, హోల్‌సేల్ మార్కెట్‌కు రూపకల్పన చేస్తున్నారు. ఇందుకు రూ.21.30 కోట్లతో ప్రాజెక్టు రూపొందించి ఆమోదం కోసం సిద్ధం చేస్తున్నారు. రెండంతస్తులుగా దీన్ని నిర్మించాలని సంకల్పించారు. గ్రౌండ్ ఫ్లోర్, రిటైల్, హోల్‌సేల్ కూరగాయలు, పండ్ల మార్కెట్‌తో పాటు లోడింగ్ అన్ లోడింగ్ ప్లాట్ ఫారం, కూరగాయల దుకాణాలు, మరుగుదొడ్లు, శీతల గిడ్డంగి, 150 ద్విచక్ర వాహనాల పార్కింగ్‌తో పాటు 60 కార్లు నిలిపేలా నిర్మించనున్నారు. వీటిపై ఇటీవల కార్పొరేషన్ కార్యాలయంలో మంగళగిరి అభివృద్ధిపై మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్షలో చర్చించారు.

దుకాణ సముదాయ భవన నమూనా చిత్రం

సింహాల మేడ పరిరక్షణకు చర్యలు

పురాతన భవనం

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరిలో పాతతరానికి సింహాల మేడ అంటే తెలియకుండా ఉండదు. నంద్యాల నారాయణమ్మ శ్రీవైష్ణవ రామానుజ కూటమి నిర్మించిన సత్రమే సింహాల మేడ. ఇది శిథిలమై.. ఉనికి కోల్పోయింది. పాత కట్టడం వైభవం కోల్పోకుండా శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అధికారులు పరిరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఫలితంగా నూతన కళ సంతరించుకోనుంది. 1921లో నిర్మితమైన మేడ ఆలనాపాలనా లేక శిథిలమైంది. దాన్ని నేడు యాత్రికులకు అనుకూలంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు కోర్టులో వివాదం ఉండటం వల్ల పట్టించుకోలేదు. అది తొలగడంతో దేవస్థానం స్వాధీనం చేసుకుని దాని రక్షణకు చర్యలు చేపడుతున్నారు. పురాతన కట్టడం కావటం వల్ల టేకు కలపతో దీన్ని నిర్మించారు. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కొంత భాగాన్ని అలానే ఉంచి.. కూలిన వెనక భాగాన్ని తొలగించి యాత్రికుల వసతి గదులు నిర్మించాలని భావిస్తున్నారు. సున్నంతో కట్టిన కట్టడం కావటంతో అదే సున్నంతో దాని రక్షణ చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులు సంకల్పించారు.

డొంక రోడ్డు అధ్వానం.. రాకపోకలు గగనం

మండల పరిధిలో పొలాలకు వెళ్లే డొంకరోడ్లు అధ్వానంగా మారాయి. ఎక్కడా బాగు చేయక పోవడంతో.. రోడ్లలో గుంతలు పడి గోతులుగా మారాయి. చినుకు పడితే చిత్తడి ఉంటోంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రహదారి బాగు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. **-మేడికొండూరు, న్యూస్‌టుడే**

స్వయంఉపాధి పథకాలపై తెదేపా కార్యకర్తలకు అవగాహన నేడు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే : స్వయం ఉపాధి పథకాలపై తెదేపా నాయకులు, కార్యకర్తలకు 12న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ కార్యాలయం నుంచి గురువారం ప్రకటన విడుదల చేశారు. మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సు మధ్యాహ్నం 3 గంటలకు నందాదామ్మ చెరువు వద్ద ఉన్న భావనారిషి స్వామి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళా నాయకులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు అనుబంధ సంఘాల కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఇకపై సీఆర్డీఏలో ప్రతిరోజు గ్రీవెన్స్

తుళ్లూరు, న్యూస్‌టుడే : రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ఏపీ సీఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. కమిషనర్ కె. కన్నబాబు సూచనల మేరకు ఇకపై రాయపూడి సమీపంలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ప్రతి రోజు రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. ఇందుకు గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రారంభంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. కార్యాలయ పని దినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు అర్జీలు అందించటానికి ఏర్పాట్లు చేశారు. దీంతో రాజధాని రైతులు, కౌలు రైతులు, స్థానికులు తమ సమస్యలు వేగంగా పరిష్కరించుకునే వీలుంది. సీఆర్డీఏ పోర్టల్‌లో అర్జీలు సమర్పించి.. వినియోగదారులు సమస్యలు పరిష్కరించుకోవచ్చని సీఆర్డీఏ కార్యాలయం వెల్లడించింది.

తెదేపా కేంద్ర కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రత

బందోబస్తు పర్యవేక్షిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

తాడేపల్లి, న్యూస్‌టుడే : తెదేపా కేంద్ర కార్యాలయం వద్ద ఎస్పీ వకుల్ జిందాల్ పర్యవేక్షణలో గురువారం పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు గ్రీవెన్స్‌కు హాజరైన సందర్భంలో కార్యాలయానికి వచ్చే వారికి అసౌకర్యం లేకుండా పోలీసులు రక్షణ చర్యలు తీసుకున్నారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. వచ్చిన వారిని తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. గ్రీవెన్స్ ముగిసేవరకు సిబ్బంది చర్యలు చేపట్టారు. ఏఎస్పీ రవి కుమార్, తెనాలి డీఎస్పీ జనార్దనరావు, గొట్టిపాటి శ్రీనివాసరావు, మంగళగిరి గ్రామీణ సీఐ బ్రహ్మం, ఎస్సై వెంకట్ పాల్గొన్నారు.

పేరేచర్ల కూడలిలో పోలీసుల పహారా

మేడికొండూరు, న్యూస్‌టుడే : మేడికొండూరు పోలీసులు ముందస్తు చర్యలో భాగంగా పేరేచర్ల కూడలిలో గురువారం కాపు పహారా కాశారు. పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డి ఇద్దరూ తెదేపా నేతల జంట హత్య కేసు విషయంలో కోర్టు ఆదేశాల మేరకు పోలీసులకు లొంగిపోయారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు ఆందోళన చేస్తారని పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అనుమానిత కార్లు, వాహనాలు తనిఖీ చేసి.. విచారించి పంపారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఉమా మహేశ్వరరావు

తాడేపల్లి, న్యూస్‌టుడే : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు కోరారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో మండల మున్సిపల్ వర్కర్స్ రెండో మహాసభ గురువారం నిర్వహించారు. 2023లో మున్సిపల్ కార్మికులు 17 రోజులు చేసిన సమ్మెకు వేతనాలు చెల్లించాలని కోరారు. మండల పారిశుద్ధ్య సంఘానికి 16 మందితో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సీఐటీయూ నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, జొన్నా శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు

విరాళం అందజేత

పెదనందిపాడు, న్యూస్‌టుడే : శిర్డీ సాయి మందిరం అన్నపూర్ణాలయ అభివృద్ధి నిమిత్తం గురువారం తుమ్మల పుష్పావతి, తల్లం లక్ష్మీదేవి జ్ఞాపకార్థం వారి మనమడు విశ్వతేజ రూ.25,116 మందిర కమిటీ కార్యదర్శి రామసుబ్బారావుకు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

◆ మంగళగిరి మండలం నూతక్కి వేణుగోపాలస్వామి గుడి సమీపంలో మురుగు స్తంభించిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా పారిశుద్ధ్య అధికారి కరుణ్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన స్పందించి పూడిక కార్మికులతో కాలువలో పూడిక తీయించారు. **– మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే**

◆ ఐనవోలు ఎస్సీ కాలనీలో మురుగు కాలువల్లో మురుగు నిల్వ ఉందని మేమున్నాం మీకు తోడుగా ద్వారా స్థానికులు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్మికులతో కాలువల్లో పూడిక తీయించారు. ◆ దొండపాడులో ఎస్సీకాలనీ, శ్మశానం ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉందని గ్రామస్థులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా పంచాయతీ అధికారులకు తెలిపారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి కుమార్ పారిశుద్ధ్య కార్మికులతో పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగింపజేశారు.

-తుళ్లూరు, న్యూస్‌టుడే

రైల్వేస్టేషన్‌లో సౌకర్యాలు బాగు



రైల్వేస్టేషన్‌లో భాజపా నాయకులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే : మంగళగిరి రైల్వే స్టేషన్‌ను గురువారం భాజపా పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ అమృత్ రైల్వేస్టేషన్ పథకం కింద మంగళగిరి రైల్వేస్టేషన్‌కు కేటాయించిన రూ.12.6 కోట్ల నిధులతో స్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. దివ్యాంగులకు, మహిళలకు మరుగుదొడ్లు నిర్మించారని, వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లిఫ్ట్ సౌకర్యాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. మంగళగిరి ఓబీసీ కోస్తా ఆంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి తుల్లి మిల్లి రామకృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి పంచమర్తి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు టంకశాల ఈశ్వర్ నాయుడు, బుద్దంటి రవికిరణ్ పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు అందజేత

దుగ్గిరాల, న్యూస్‌టుడే : స్థానిక బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు, రాత్రి కాపలాదారులకు పద్మాస్ ఫౌండేషన్ తరఫున చుండూరు భాస్కరరావు నిత్యావసర సరకులు పంపారు. వాటిని పసుపులేటి గణేష్, హెచ్ఎం శోభాదేవి అందజేశారు.

అధ్యాపకులకు క్రీడా పోటీలు

మంగళగిరి గ్రామీణ: నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో తెనాలి డివిజన్ (ఎనిమిది మండలాలు) పరిధిలో ఉన్న పాఠశాల అధ్యాపకులకు రెండు రోజులు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెనాలి ఉప విద్యాశాఖాధికారి శాంతకుమారి తెలిపారు.

అలరించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో చిన్నారులు

తాడేపల్లి, మంగళగి, న్యూస్‌టుడే : మంగళగిరి రవీంద్రభారతి పబ్లిక్ పాఠశాలలో విచిత్ర వేషధారణ, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ప్రిన్సిపల్ వేమూరి డానియేల్ అధ్యక్షత వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ, డైరెక్టర్ శాంతి పాల్గొని విద్యార్థులను అభినందించారు. అకడమిక్ అధిపతి రమాదేవి, సరళ, శిరీష పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ

ఫిరంగిపురం న్యూస్‌టుడే : రేపూడి సచివాలయాన్ని మండల ప్రత్యేక అధికారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. సెలవు తీసుకుంటే హెచ్ఆర్ఎంఎస్‌లో నమోదు చేయాలని, రాతపూర్వక సెలవు చీటీని పరిగణించమని చెప్పారు. అనంతరం ఫిరంగిపురం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం, తహసీల్దార్ ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు కమిటీ ఎంపిక

మేడికొండూరు, న్యూస్‌టుడే : ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీని ప్రభుత్వం ప్రకటించింది. గౌరవ ఛైర్మన్‌గా తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ వ్యవహరిస్తారు. ఛైర్మన్‌గా తడవర్తి కేశవరావు, వైస్ ఛైర్మన్‌గా షేక్ జానీ బేగం సభ్యులను ప్రకటించారు.

వసతి గృహాలు పరిశీలించిన తహసీల్దార్

దుగ్గిరాల : స్థానిక సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను తహసీల్దార్ సునీత గురువారం పరిశీలించారు. వసతుల విషయమై విద్యార్థులతో మాట్లాడారు. మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. భోజనం రుచి చూసి బాగున్నట్లు చెప్పారు.

అన్నవరం ఎత్తిపోతల పథకం పనితీరు పరిశీలన

పూజ చేస్తున్న వెంకటరామయ్య, రాధారాణి దంపతులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : పెదనందిపాడు మండలం ఉప్పలపాడు సమీపంలో ఓగేరువాగుపై నిర్మిస్తున్న అన్నవరం ఎత్తిపోతల పథకం పనితీరును గుత్తేదారు తరఫున కమిటీ వారు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం నిర్మాణ నిమిత్తం 50 సెంట్ల పొలాన్ని ఉచితంగా ఇచ్చిన గణేశుని వెంకటరామయ్య, రాధారాణి దంపతులు, కమిటీ సభ్యులు పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి అంజనిరావు, విశ్రాంత ఎస్ఈ సుబ్బారావు, తెదేపా నాయకులు హనుమంతరావు, వెంకటాద్రి, శివరామప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

కాకుమాను ఎంపీడీవోగా ఉషారాణి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని కాకుమాను ఎంపీడీవోగా ఉషారాణిని నియమిస్తూ జిల్లా పరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఎంపీడీవోగా పనిచేసిన యుగకీర్తిని తాడేపల్లిలోని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఆన్‌డ్యూటీ కింద పని చేసేందుకు రిలీవ్ చేశారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే : లాల్‌పురం సమీపంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో గురువారం మంజీర నృత్యాలయం చిన్నారులు భరతనాట్యం భక్తులను అలరించింది. 16 రోజుల పండగ సందర్భంగా స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు.

క్రైం కార్నర్

ఆటోను ఢీకొట్టిన లారీ.. మహిళ మృతి

నలుగురికి గాయాలు

క్వారీలో పడిన ఆటో

తాడికొండ, న్యూస్‌టుడే : లారీ ఆటోను ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళ మృతి చెందిన ఘటన తాడికొండ మండలం లాం గ్రామ శివారులో గురువారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. లాం శివారు తాతిరెడ్డి పాలెం రోడ్డు నుంచి జొన్నలగడ్డకు ఐదుగురు ప్రయాణికులతో ఓ ఆటో బయలుదేరింది. మార్గమధ్యలో పాత క్వారీ సమీపంలో ఎదురుగా అతి వేగంతో ఓ లారీ వచ్చి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోతో సహా లారీ క్వారీలో పడిపోయింది. స్థానికులు క్షతగాత్రులను బయటకు తెచ్చారు. ఆటోలో ఉన్న ఐదుగురు ప్రయాణికుల్లో ఇక్కుర్తి ఉమాదేవి (55)కి తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. రెవెన్యూ, పోలీసు అధికారులు క్వారీలో ఉన్న ఆటోను, లారీను జేసీబీ సాయంతో బయటకు తెచ్చారు. క్షతగాత్రులను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారయ్యాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : పెదనందిపాడు-గుంటూరు రహదారిలో అబ్బినేనిగుంటపాలెం సమీపంలోని మల్లాయిపాలెం మేజర్ కాలువ వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలయ్యాయి. కాకుమాను మండలం పెదపాలెం నుంచి మేకల ప్రకాష్, భార్య విశ్రాంతి ద్విచక్ర వాహనంపై ప్రత్తిపాడు వెళుతుండగా వాహనం అదుపు తప్పింది. ప్రకాష్‌కు తలపై, కాలికి గాయాలయ్యాయి. స్పృహ కోల్పోయాడు. ఆమెకు చేతులపై గాయాలయ్యాయి. వీరిని 108లో గుంటూరు ఆసుపత్రికి తరలించారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య?

చిలువూరు (దుగ్గిరాల), న్యూస్‌టుడే : చిలువూరు రైల్వేస్టేషన్ వద్ద గురువారం రైలు ఢీకొని గుర్తు తెలియని పురుషుడు అక్కడికక్కడే మృతి చెందాడు. శరీరం రెండు ముక్కలైంది. ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్సై పి.రమేష్‌బాబు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు జీఆర్‌పీ ఎస్సై 98492 34990కు ఫోన్ చేయాలని రైల్వే పోలీసులు కోరారు.

వృద్ధుడి అదృశ్యంపై ఫిర్యాదు

మంగళగిరి, న్యూస్‌టుడే : మంగళగిరి ఎన్నారై వైద్యశాలకు చికిత్స కోసం వచ్చిన వృద్ధుడు అదృశ్యమైనట్లుగా గురువారం పోలీసులు తెలిపారు. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామానికి చెందిన దీక్షితులు (75) మంగళవారం సాయంత్రం నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ చెప్పారు.

వరగాని వద్ద వాగులోకి లారీ బోల్తా

పెదనందిపాడు, న్యూస్‌టుడే : పెదనందిపాడు-గుంటూరు రహదారిలో వరగాని సమీపంలోని సిరి కోల్డ్ స్టోరేజ్ ఎదురుగా ఉన్న మేకలవాగులో పత్తి గింజల లోడ్‌తో గుంటూరు వైపు నుంచి పెదనందిపాడుకు వస్తున్న లారీ టైర్ పంచర్ అయి అదుపు తప్పి పడి బోల్తా పడింది. లారీ డ్రైవర్ ప్రమాదం నుంచి బయట పడ్డాడు. ఈ ప్రదేశాన్ని పోలీసులు పరిశీలించారు.

దాడి చేసిన భర్తపై కేసు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : మద్యం తాగి వచ్చి భార్యను హింసిస్తున్న భర్తపై కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని కొప్పర్రుకు చెందిన బి.జ్యోతికి కాకుమాను మండలం ప్రాండపాడుకు చెందిన సురేష్‌తో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇటీవల మద్యం తాగి వచ్చి భార్యను అతను హింసిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆమె పుట్టింటికి వచ్చింది. అక్కడకు మద్యం తాగి వచ్చి ఆమె తల్లిదండ్రులతో గొడవపడ్డాడు. తన వెంట పాండ్రపాడు రావాలని ఇటుకరాయితో భార్యను కొట్టి గాయపరిచాడు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యార్థుల మధ్య ఘర్షణ.. ఉద్రిక్తత

మంగళగిరి, న్యూస్‌టుడే : మంగళగిరి మండలం నీరుకొండ వద్ద గురువారం రాత్రి విద్యార్థుల్లో రెండు వర్గాలు ఘర్షణకు దిగటంతో ఉద్రిక్తత ఏర్పడింది. గ్రామీణ పోలీసుల వివరాల మేరకు.. ఓ విశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థుల్లో రెండు వర్గాలు పరస్పరం దాడి చేసుకున్నాయి. ఫలితంగా ఓ విద్యార్థి చేతికి గాయమైంది. ఘర్షణకు క్రికెట్‌లో వివాదమే కారణమని చెబుతున్నారు. మంగళగిరి గ్రామీణ పోలీసులు ఘటనా స్థలికి వెళ్లారు. అప్పటికే ఓ కారు అద్దాలను ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు.

నూతన కార్యవర్గ ఎన్నిక



నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా కమిటీ ప్రతినిధులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే : ప్రత్తిపాడు తాలూకా యూనిట్ హంస నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సహాయ కార్యదర్శి మాజేటి రామకృష్ణ ఎన్నిక ప్రక్రియ పర్యవేక్షించారు. ప్రత్తిపాడు తాలూకా హంస యూనియన్ అధ్యక్షుడిగా మర్రిపూడి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాదు, కోశాధికారిగా రత్నప్రియ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శేషమ్మ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. హంస రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్, జిల్లా అధ్యక్షుడు నరేంద్ర, జిల్లా కార్యదర్శి రాజ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు షరీఫ్, నర్సింగ్ అసోసియేషన్ ఉమెన్ సెక్రటరీ ఆశాలత, ప్రశాంతికుమారి పాల్గొన్నారు.

33 వంటగ్యాస్ సిలిండర్లు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న సిలిండర్లతో అధికారులు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే : జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర నేతృత్వంలో మంగళగిరిలోని వివిధ టీ దుకాణాల్లో పౌర సరఫరాల ఉప తహసీల్దార్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు సంయుక్తంగా గురువారం తనిఖీలు చేశారు. నిబంధనకు విరుద్ధంగా వంట సిలిండర్లను దుకాణాల్లో వినియోగిస్తున్న వాటి యజమానుల నుంచి 33 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిపై 6ఏ కేసులు నమోదు చేశారు.

పూరి గుడిసె దగ్ధం

తాడేపల్లి, న్యూస్‌టుడే : తాడేపల్లి మండలం గుండిమెడలో గురువారం తెల్లవారుజామున విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా పూరి గుడిసె దగ్ధమైంది. అందులో ఉన్న జెట్టి రాఘవులు, అతని భార్య గమనించి బయటకు పరుగులు తీయగా ప్రమాదం తప్పింది. గుడిసె మొత్తం కాలిపోయింది. అందులోని వంట సామాన్లు, ఇతర వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A No.1158/ 2025 in C.F.R. No.2385/A/2025 in O.S. /2025

బిట్వీన్:

శ్యామల వేణు గోపాల్ రెడ్డి, తండ్రి.సూరా రెడ్డి, నివాసం,నూతక్కి గ్రామం, మంగళగిరి(మం), గుంటూరు జిల్లా. .....వాది

ఎదిరి

1)ధనేకుల రఘుబాబు, 2)ధనేకుల వెంకటేష్ బాబు, 3)ధనేకుల మహేష్ బాబు,అందరి నివాస డోర్.నెం.15-1-293, నూతక్కి గ్రామం, మంగళ గిరి(మం),గుంటూరు జిల్లా.

....ప్రతివాదులు

సదరు 1వ ప్రతివాది, తన నూతక్కి గ్రామము లోని ఇంటిని 2 మరియు 3 ప్రతివాదులకు మంగళగిరి సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.7176/2022, ద్వారా దఖలు చేసినాడని సదరు దఖలు, 1వ ప్రతివాది యొక్క ఋణదాతలను మోసగించే ఉద్దేశ్యముతో కూడినదని, అట్టి బదలాయింపు 1వ ప్రతివాది యొక్క ఋణదాతలు, వారి ఋణములు తీర్మానము పొందుటలో అడ్డంకి కాదని నిర్ణయించవలసినదిగా ప్రార్థించుచూ, వాది దావాను వేసియున్నారు. వాది, సదరు దావాను, తన తరుపున మరియు 1వ ప్రతివాది యొక్క ఋణదాతలందరి తరుపున వేసియున్నారు. కావున, సదరు దావాపై గాని లేక వాది సదరు ఋణదాతలందరి తరుపున దావాను సదుపుటకు ఎవరికైన, ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల, వారు గౌరవ కోర్టు వారి ఎదుట ది.07-01-2026న, స్వయముగా కాని, ప్లీడర్ గారి గాని ఉ.గం.10-30 ని.లకు హాజరుఅయి అభ్యంతరములు నివేదించుకొనగలరు.కావున ఎల్లరికీ తెలియపరచటమైనది

కాశీనేడి బాజీ గంగాధర రావు, ఆరెగకూటి రామ్మోహన్ రెడ్డి, గాదె శృతి, వాది తరుపు అడ్వకేట్స్, మంగళగిరి, గుంటూరు జిల్లా

(c) eenadu

గుంటూరు తూర్పు

డీలర్లు పనితీరు మెరుగుపర్చుకోవాలి

కలెక్టరేట్: జిల్లాలో రేషన్, గ్యాస్ ఏజెన్సీల డీలర్లు పనితీరు మెరుగుపర్చుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో గురువారం గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, రేషన్ డీలర్లతో సమావేశమయ్యారు. గ్యాస్ ఏజెన్సీల్లో పేలవమైన పనితీరు కనబర్చిన డీలర్లను కారణాలడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణాల డీలర్లలో పేలవమైన పనితీరు చూపిన డీలర్లపై విచారణ చేపట్టనున్నట్లు జేసీ తెలిపారు. ప్రజల సంతృప్తికి అనుగుణంగా పనితీరు ఉండాలని సూచించారు. సమావేశంలో డీఎస్‌ఓ పి.కోమలి పద్మ, అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 33, వంగ 18, బెండ 37, పచ్చిమిర్చి 41, కాకర 30, క్యారెట్ 38, క్యాబేజీ 24, బీర 34, దొండ 35, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 44, దోస 25, పొట్ల 30, చామదుంప 22, మునగ 10, గోంగూర 10, తోటకూర 10, పుచ్చకాయ 14, కొత్తిమీర 25, బీట్‌రూట్ 35, కీర 30, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 54, సొర 13, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

★ తారకరామనగర్ ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలను రెండ్రోజులుగా తీయడం లేదు. దీనివల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు హనీఫ్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తొలగించారు.

★ ఆనందపేట 8వ లైన్‌లో పైపు కాలువల్లో పూడికలు చేరి మురుగునీరు కదలడం లేదని స్థానికుడు అష్ఫాక్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్య ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాలువల్లో పూడికలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

ఆరోగ్య కేంద్రాల్లో మందులు నిల్

న్యూస్‌టుడే - పట్నంబజారు

నగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత ఏర్పడింది. దాదాపు రెండు నెలల నుంచి ఈ పరిస్థితి ఉందని సీడీఎస్ (సెంట్రల్ డ్రగ్ స్టోర్స్)కు మొర పెట్టుకున్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోగ్య కేంద్రాల్లోని సిబ్బంది చెబుతున్నారు. తూర్పు పరిధిలో 25 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఒక్కోచోట నిత్యం సగటున 40 నుంచి 50 మందికి పైగానే రోగులు వస్తుంటారు.

★ రెండు నెలలుగా టెల్మా తదితర రకాల బీపీ మాత్రలతోపాటు దగ్గు మందు కొరతగా ఉంది. దీంతో వృద్ధులు నిరాశతో వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి. కన్నిర్కోట్లలో... జీజీహెచ్‌కు వెళ్లి బీపీ మాత్రలు తెచ్చుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అంతదూరం వెళ్లలేనివారు ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల నెలకు రూ.400 వరకు అదనంగా ఖర్చవుతోందని రోగులు ఆందోళన చెందుతున్నారు. కొంతమందైతే ఖర్చు భరించలేక రోజు విడిచి రోజు మాత్రలు వాడుతున్నారు.

★ అంబ్రాజ్ అనే దగ్గు మందు కొరత తీవ్రంగా ఉంది. ప్రస్తుతం పిల్లల నుంచి పెద్దల వరకు రోగులు వస్తున్నారు.

★ మందుల కొరత గురించి పలుమార్లు సీడీఎస్‌కు ఆన్‌లైన్ ద్వారా ఇండెంట్ పెట్టినా ప్రయోజనం లేదని పలువురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు.

మొక్కుబడి పనులు.. లీకేజీలతో అవస్థలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరంలో తాగునీరందక అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. సరఫరా వ్యవస్థలో లోపాలతో వేలాది లీటర్ల శుద్ధజలం వృథా అవుతున్నాయి. ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. శారదాకాలనీ ప్రధాన రోడ్డులో పైపులైనుపై ఆరునెల్ల లీకేజీ ఉన్నా... అలాగే వదిలేశారు. వసంతరాయపురం నుంచి శారదాకాలనీ రిజర్వాయర్‌కు వచ్చే ప్రధాన పైపులైనుపైనే ఇవన్నీ ఉండడంతో తాగునీరు వృథాగా పోతోంది. లీకేజీల కారణంగా చుట్టుపక్కల మురుగుకాలువల నుంచి వస్తున్న వ్యర్థాలు పైపులైన్లలోకి చేరుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. 2024 జనవరిలో శారదాకాలనీలోనే కలుషిత నీరు తాగి ఒక మహిళ మృతి చెందగా అనేకమంది ఆసుపత్రుల పాలయ్యారు.

శారదాకాలనీ 7వ లైన్ వద్ద నీటి లీకేజీ

జేబులు నింపేందుకే...

స్థానికంగా పైపులైన్లపై లీకేజీల మీదుగా పలుమార్లు ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పనులు జరిగాయి. పరిస్థితి ఏమాత్రం మారలేదు. అధికారుల పర్యవేక్షణ లేకుండా కేవలం బిల్లుల కోసమే పనులు చేపట్టి వదిలేస్తున్నారు. రిజర్వాయర్ పరిధిలో లీకేజీ కార్మికులు ఏళ్లుగా పాతుకుపోయి ఉండటంతో అధికారులను లెక్కచేయని పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని శారదాకాలనీలోకి వచ్చే ప్రధాన పైపులైనుపై సర్వే చేయించి లీకేజీలకు శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు. పైపులైను పూర్తిగా పాడైన ప్రాంతాల్లో కొత్తవి వేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలను డీఈఈ కల్యాణరావు దృష్టికి తీసుకెళ్లగా ఇటీవలే నాలుగుచోట్ల పనులు చేయించామని, ఇంకా ఎక్కడైనా ఉంటే మరమ్మతులు చేయిస్తాయని చెప్పారు.

జీజీహెచ్‌లో 16 స్క్రబ్ టైఫస్ కేసులు

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లో గురువారం నాటికి 16 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. వీరికి ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డులో చికిత్స అందిస్తున్నారు. గురువారం ఒక్క రోజే ఇద్దరు ఆసుపత్రిలో చేరారు. అనుమానిత లక్షణాలున్న 52 మందికి ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

వీధిదీపాల సమస్యలు వారంలోగా పరిష్కరించండి

నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో అన్ని డివిజన్లలో వీధిదీపాల సమస్యలు వారంలోగా పరిష్కరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధిదీపాల సమస్యలపై యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా వీధిదీపాల అవసరమైన ప్రాంతాల్లో వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత సమయానికి పూర్తయ్యేలా దృష్టి సారించాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పక్కాగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, నీటి సరఫరా సమయంలో క్లోరిన్ పరీక్షలు చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తిస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, వేణు, మేనేజరు బాలాజీబాష తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వార్డు సచివాలయాల పరిధిలో అపార్ట్‌మెంట్స్, నివాస సముదాయాల్లో పర్యావరణహిత క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లు ఏర్పాటు చేసేలా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఆయన శ్యామల్ రింగురోడ్డు, రెడ్డిపాలెం, మదురానగర్, స్తంభాలగరువు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు పరిశీలించారు. ఇళ్ల నుంచి వచ్చే తడి చెత్తతో హోం కంపోస్ట్ తయారు చేసేలా ఐటీసీ సిబ్బంది సహకారంతో దృష్టి సారించాలన్నారు. ఈనెలాఖరుకు ప్రతి వార్డు సచివాలయం పరిధిలో 50 ఇళ్లలో హోంకంపోస్ట్, 10 అపార్ట్‌మెంట్లలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లు ఏర్పాటుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇన్నర్ రింగురోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన రోడ్డు పరిశీలించి విద్యుత్ స్తంభాలు వెంటనే తరలించాలని ఆదేశించారు. రోడ్డు పక్క లోతట్టుగా లేకుండా మెరక చేయించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా ప్రకాష్‌నగర్‌లో పర్యటించి రాకపోకలకు వీలుగా వెట్‌మిక్స్ రోడ్డు నిర్మించాలని ఆదేశించారు. స్తంభాలగరువులో డ్రెయిన్లు శుభ్రం లేకపోవడం గమనించి ప్రజారోగ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పర్యటనలో డీఈఈ రమేష్‌బాబు, ఎస్ఎస్ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులు కల్పించాలి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శులకు సీనియారిటీ జాబితా ఇచ్చి ఉద్యోగోన్నతులు కల్పించాలని ఆ సంఘం నాయకులు గురువారం రాయపూడిలోని సీడీఎంఏ కార్యాలయంలో అదనపు సంచాలకులు రవీంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు బుల్లియ్య, కోశాధికారి దుర్గారావు, ఉపాధ్యక్షుడు సాంబశివరావు పాల్గొన్నారు.

రవీంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శుల సంఘం నాయకులు

కర్రసాము పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

గోరంట్ల: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థులు కర్రసాము పోటీల్లో ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య.టి అన్నారు. ఇటీవల జరిగిన సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్‌లో కళాశాలకు చెందిన ప్రసన్న, గీతాంజలి భార్గవిలు పతకాలు సాధించారు. నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో సాయిలీల, అఖిలకు స్వర్ణ, రజత, కాంస్యం, వాలీబాల్ జట్టుకు కళాశాలకు చెందిన పి.హారిక ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు సుభాష్

రాష్ట్ర స్థాయి అండర్-17 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో లాంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి జి.సుభాష్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. త్వరలో హరియానాలో జరగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సుభాష్ పాల్గొంటాడని తెలిపారు. ప్రతిభ కనబర్చిన సుభాష్‌ను ఈ సందర్భంగా అభినందించారు. - న్యూస్‌టుడే, గోరంట్ల

మాలల హక్కుల పరిరక్షణే సమితి ధ్యేయం

నగరంపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాలల పట్ల అనుసరిస్తున్న వివక్షపూరిత విధానాలను మాల సామాజిక వర్గం వ్యతిరేకిస్తుందని మాలల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుస్సా రత్నప్రసాద్ అన్నారు. నగరంలోని సమితి కార్యాలయంలో 'మాలల హక్కుల పరిరక్షణ సదస్సు' గురువారం జరిగింది. రత్నప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అశాస్త్రీయమైన వర్గీకరణతో కొత్త రోస్టర్ విధానం వల్ల మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగాల్లో పదోన్నతులు లేకుండా చేసిందన్నారు. పంచాయతీలతోపాటు అధికారులకు వైకాపా బురద జల్లి పోస్టింగ్‌లు ఇవ్వకుండా, ఇచ్చినా ప్రాధాన్యం లేనివి ఇవ్వడం వంటి చర్యలు ఏకపక్ష దాడిగా గుర్తించామన్నారు. విశ్వవిద్యాలయాల్లో 75 శాతం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలేదన్నారు. సదస్సులో మాలల హక్కుల బలోపేతం, సామాజిక-ఆర్థిక, పురోగతికి విద్య, ఉద్యోగ అవకాశాలు, కొత్తతరం మాల యువత శిక్షణ, సంఘ ఐక్యతపై చర్చించారు. మాలల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రెడాయ్ ఎక్స్‌పో

గోరంట్ల, న్యూస్‌టుడే: క్రెడాయ్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ ఎక్స్‌పో ఈనెల 12, 13, 14 తేదీల్లో జరుగుతుందని క్రెడాయ్ ఏపీ మాజీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి తెలిపారు. గుంటూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నగరంలోని సిద్ధార్థ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రాపర్టీ షో జరుగుతుందన్నారు. బ్యాంకులు, బిల్డర్లు, మెటీరియల్ దుకాణాలు, నిర్మాణ రంగానికి సంబంధించిన షాపుల వారు పాల్గొంటారని తెలిపారు. క్రెడాయ్ అధ్యక్షుడు మామిడి రాము మాట్లాడుతూ సొంతిల్లు ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారికి మంచి అవకాశమని తెలిపారు. సమావేశంలో ప్రాపర్టీ షో కన్వీనర్ తియ్యగూర వినోద్ రెడ్డి, క్రెడాయ్ కార్యదర్శి మెట్టు సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షుడు శివనాగేశ్వరరావు, కోశాధికారి ఆళ్ల నాగార్జునరెడ్డి, ఈసీ కల్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న క్రెడాయ్ ఏపీ మాజీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి

ప్రజల సంతృప్తి మేరకు సేవలందేలా కృషి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజల సంతృప్తి మేరకు సేవలందేవిధంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో మాట్లాడారు. జిల్లా పరిస్థితిపై కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో పరిశుభ్రత మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. వీసీలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్

కాలువల్లో వ్యర్థాలు.. నిలిచిన మురుగు

నిత్యం మధ్యాహ్నం వేళ కాలువల్లో వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు ఇస్తున్నా అమలు మాత్రం కొన్ని చోట్లే కనిపిస్తోంది. స్థానిక సంజీవయ్యనగర్ ప్రధానరోడ్డు రైల్వేగేటు పక్కగా ఉన్న డ్రెయిన్‌లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పెత్తఎత్తున పేరుకుపోయాయి. ఇక్కడ కాలువల్లో మురుగునీటి పారుదలకు వీలుగా ఇనుప గ్రిల్ ఏర్పాటు చేశారు. చెత్త, వ్యర్థాలు ఇనుప గ్రిల్ వద్ద నిలిచిపోయి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉంది. దీంతో దోమల వ్యాప్తితో ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. - నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే

సంజీవయ్యనగర్ మొదటిలైన్‌లో..

పేరుకే సెల్లార్లు.. రోడ్డుపైనే పార్కింగులు

బస్టాండు సెంటర్ నుంచి కొత్తపేటకు వెళ్లే దారిలో కొందరు ఆస్పత్రుల నిర్వాహకులు కార్లను సెల్లార్లలో కాకుండా రోడ్లపై నిలుపుతున్నారు. వాటిని ల్యాబ్‌లు, మందుల షాపుల నిర్వహణకు వాడుకుంటున్నారు. దీంతో ఆ ప్రాంతంలో నిత్యం గంటల కొద్దీ ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై నిలిపిన కార్లుకు వీల్‌లాక్‌లు వేసి చలానాలు రాస్తున్నా ప్రయోజనం ఉండడం లేదు. -పట్నంబజారు, న్యూస్‌టుడే

కొత్తపేటలో రోడ్డుపై నిలిపిన కార్లు

ప్రమాదకరంగా గుంతలు

నెహ్రూనగర్ 1వ వీధి మహాలక్ష్మమ్మ ఆలయం సమీపంలో తాగునీటి పైపు లీకుల మరమ్మతులకు రెండు చోట్ల గుంతలు తీసి చుట్టూ రక్షణ చర్యలు తీసుకోకుండా వదిలేశారు. ఇవి ప్రమాదకరంగా మారాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంతల్లో మురుగునీరు చేరింది. త్వరగా గుంతలు పూడ్చివేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

రహదారులపైనే భవన నిర్మాణ సామగ్రి

ప్రజలు ఇబ్బంది పడితే మాకేంటి? మా పనులు జరిగితే చాలన్న రీతిలో గుత్తేదారులు, కొందరు భవన నిర్మాణ యజమానులు వ్యవహరిస్తున్నారు. రహదారులపై ఎక్కడబడితే అక్కడ భవన నిర్మాణ సామగ్రి నిల్వ చేస్తున్నారు. ఇసుక, కంకర రోడ్లపైకి వచ్చేయడంతో ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోంది. ఒక్కో సమయంలో రహదారిని పూర్తిగా బ్లాక్ చేసేస్తున్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాల పనులు చేస్తున్న గుత్తేదారులు సైతం కంకర, ఇసుక రోడ్లపైనే నిల్వ చేస్తున్నారు. కాకుమానువారి తోట, సంజీవయ్యనగర్, శ్రీనివాసరావుపేట, శారదా కాలనీ తదితర ప్రాంతాల్లో రోజుల తరబడి ఇదే పరిస్థితి. - న్యూస్‌టుడే, గుంటూరు నగరం

సంజీవయ్య నగర్ నుంచి రెడ్డిపాలెం వెళ్లే రోడ్డులో..

ప్రైవేట్ బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ ప్రైవేట్ కళాశాల బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటనపై గురువారం పశ్చిమ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి పట్టాభిపురం ప్రధాన రహదారిలోని మసీదు ఎదురుగా రోడ్డుపై వెళ్తున్న వృద్ధురాలిని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ ఆమెను జీజీహెచ్‌కు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ట్రాఫిక్ సీఐ సింగయ్య తెలిపారు. మృతురాలి వయసు 50 నుంచి 55 సంవత్సరాలు ఉండొచ్చని, ఆమె వివరాలు తెలిసిన వారు పశ్చిమ ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ సురేష్‌కుమార్ మోహన్‌లాల్ జీ, S/o.మోహన్‌లాల్ జీ,డోర్.నెం.17-8-538/2, జైన్ విల్లా అపార్ట్‌మెంట్స్, విద్యానగర్ 3వ లైను, సాయి బాబా దేవాలయం దగ్గర, గుంటూరు వారు గుంటూరు, బ్రాడీపేట 4/7వ అడ్డరోడ్డు, డోర్.నెం.5-37-44 కాళంగి హనుమంతరావు, S/o.సుబ్రహ్మణ్యం, కోడూరి భార్గవప్రతాప్, S/o. విజయ్‌కుమార్, వీరి భార్య కోడూరి దీప్తి మరియు కొత్త మాసు హారిక,W/o.నాగ సైదా రావు గుప్తా అను వారలకు మాత్రమే హక్కు కలిగిన కాళంగి కాంప్లెక్స్ కొనుగోలుచేయుటకు ది.12-11-2025న అగ్రిమెంటు చేసుకొనియున్నారు. ఈ ఆస్తివిషయంలో ఎవరికైనా అభ్యంతరాలు వున్న యెడల వారం రోజులలోగా తెలియపరచగలరు.

షెడ్యూలు : గుంటూరు డి॥ & సబ్.డి॥ జి.యం.సి.ఏరియాలో చేరిన బ్రాడీపేట, 4వ లైను, పాత వార్డు నెం.2, కొత్త వార్డునెం.3, బ్లాక్ నెం.2, టౌన్ సర్వే నెం.528, విస్తీర్ణం 179.5చ.గ.లు వీటికి **హద్దులు.తూర్పు:**జానీ కాంప్లెక్స్, అ.69లు,**దక్షిణం:**ముకేష్ ఎలక్ట్రికల్స్ సురేష్, అ. 23.06లు,**పడమర:**పోలిశెట్టి ప్రేమ్‌కుమార్ తదితరులు,అ.68లు, **ఉత్తరం:**మునిసిపల్ రోడ్డు, అ.23.06లు.

పార్శ్వం మధుసూధన బాల గంగాధర తిలక్, అడ్వకేట్
ఫ్లాట్ నెం.201, శ్రీ వాసవి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, హనుమాన్ నగర్, 2వలైను, నగరాలు, గుంటూరు. సెల్: 9030644945

ప్రణాళిక సిబ్బందిపై దాడి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట రోడ్డు మిర్చియార్డు పక్క నుంచి అంకిరెడ్డిపాలెం వెళ్లే రోడ్డులో రహదారిని ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో గురువారం ప్రణాళిక విభాగం సిబ్బంది వాటిని తొలగించారు. దీంతో వీరిపై దుకాణాలు కడుతున్న స్థానిక కారం మిల్లు యజమాని దాడికి దిగారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం రహదారి వెడల్పు 40 అడుగులు ఉండాలి. ఇప్పటికే 22 అడుగుల మేర ఆక్రమణల్లో చిక్కుకుంది. తాజాగా మరో 10 అడుగుల మేర ఆక్రమణను సిబ్బంది అడ్డుకున్నారు. అధికారులు దాడి విషయాన్ని బయటకు రానివ్వలేదు.

ఇంటింటి సర్వేకు సహకరించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో వార్డు సచివాలయాల వారీగా చేస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేకు అందరూ సమాచారం అందించి సహకరించాలని కమిషనర్ శ్రీనివాసులు కోరారు. గురువారం శ్యామలానగర్‌లో సర్వే తీరు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ ఆథరైజేషన్ సర్వేలో కచ్చితమైన వివరాలతో అప్‌లోడ్ చేయాలన్నారు. సర్వేకు వెళ్లే వారు ఐడీ కార్డులు తప్పకుండా ధరించాలని సూచించారు. సర్వే పర్యవేక్షణకు అధికారులను కేటాయించామని ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే పీఎంయూ టీంతో సంప్రదించాలని తెలిపారు. ఇంటి వద్ద నుంచే పురపాలకసేవలు పొందేలా ప్రజలు పురమిత్ర, మనమిత్ర యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

డిజిటలైజేషన్‌కు నెలాఖరు వరకు గడువు

ఈనాడు, అమరావతి: గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో అన్ని విభాగాల్లోని దస్త్రాలను డిజిటలైజేషన్ చేసేందుకు ఈ నెలాఖరు వరకు గడువు పెట్టుకున్నారు. 31వతేదీ కల్లా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. దీంతో యుద్ధప్రాతిపదికన యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కొన్ని విభాగాల్లో పూర్తికాగా.. మిగిలిన వాటికి తేదీల వారీగా లక్ష్యాలు నిర్దేశించారు.

సగం పనులతో సరిపెట్టారు

నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌లో సౌకర్యాలు నిల్

న్యూస్‌టుడే, గుంటూరు నగరం

నగరవాసులు సేదతీరేందుకు ఏర్పాటు చేసిన ఉద్యానవనాలు, ఉదయం నడక కోసం అందుబాటులోకి తెచ్చిన వాకింగ్ ట్రాక్‌ల వద్ద పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడంలో యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పర్చూరు రోడ్డులోని నల్లచెరువు ట్యాంకు ఆవరణలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ అక్కడ ప్రజలకు ఉపయోగపడడం లేదు. నల్లచెరువు ట్యాంకు ఆవరణలో అభివృద్ధి పనులు చేపట్టిన గుత్తేదారు పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. వాకింగ్ ట్రాక్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురాలేదు. ఓపెన్ జిమ్‌లో గతంలో ఉన్న వ్యాయామ పరికరాలు తొలగించి నూతన ప్లాట్‌ఫాం నిర్మించారు. ఆరు నెలలైనా జిమ్ పరికరాలు బిగించలేదు. మొక్కుబడిగా ఒకటి బిగించగా అదీ నెల రోజులకే ఒకవైపు ఊడిపోయింది. రెండు నెలల కిందట రావాల్సిన కొత్త ఓపెన్ జిమ్ పరికరాలు ఇంతవరకు అందలేదని అధికారులు చెబుతున్నారు. గతంలో ఉన్న పాత సామగ్రిని మూలనపడేశారు. అధికారులు దృష్టి సారించి వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ పాయింట్‌లో పనులు సత్వరం పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఓపెన్ జిమ్ పరికరాలు బిగించేందుకు నిర్మించిన ప్లాట్‌ఫాం

బిగించిన నెలరోజులకే ఒకవైపు ఊడిపోయిన వ్యాయామ పరికరం

డీఈవో సలీంబాషాకు ఎన్టీఏ అభినందన

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించిన సలీంబాషాను గురువారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్టీఏ) నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హైమారావు మాట్లాడుతూ పదోతరగతి ఫలితాల్లో గుంటూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలుస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్య బలోపేతానికి ఎన్టీఏ సహకారం అందిస్తుందన్నారు. డీఈవోను కలిసిన వారిలో ఎన్టీఏ జిల్లా అధ్యక్షుడు సాయివిశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి భాస్కరరావు, సహాధ్యక్షులు పి.లలితబాబు, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవులు, టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సలీంబాషాతో ఉపాధ్యాయ సంఘ నాయకులు

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరుడి పూజా వేడుకలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు మెయిన్‌రోడ్డులోని శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం 16 రోజుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత నెల 27న శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 45వ కల్యాణ మహోత్సవాల అనంతరం నిర్వాహకులు ఈ వేడుకలు నిర్వహించారు. అర్చకులు బేతనబొట్ల శ్రీనివాసమూర్తి గణపతిపూజ నిర్వహించి, అనంతరం స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. మహిళలు ఊరేగింపుగా సారె తీసుకొచ్చి స్వామికి సమర్పించారు. పాదర్తి సుగుణ, దాచేపల్లి ధనలక్ష్మి, కొలిశెట్టి లక్ష్మీకోటేశ్వరి, వక్కలగడ్డ పద్మావతి, కొల్లిపర శివనాగేశ్వరి, బొలిశెట్టి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల్ని ఆకట్టుకున్నాయి.

సారె తీసుకొస్తున్న మహిళలు

నేటి నుంచి బోనాల జాతర

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కాకానిరోడ్డు పరమయ్యకుంటలో భద్రకాళి అమ్మవారి ఆలయంలో ఈ నెల 12 నుంచి 14 వరకు బోనాల జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పీఠాధిపతి రామకృష్ణ కాపాలిక్ గురువారం తెలిపారు. 12న భారీ భజన, అగ్నిగుండం ఉంటాయన్నారు.

శ్రద్ధాంజలి



నిండైన మనస్తత్వం, మంచి మనస్సుతో
మీ ఒడిలో అల్లారుముద్దుగా బాధ్యతగా పెరిగాము.
పెంచిన అనురాగం, పంచిన ప్రేమ ఆదర్శాలతో మా జీవితాలను
ముందుకు నడిపారు. మీ వాత్సల్యం, మాతో పంచుకున్న
మధుర స్మృతులు ఎన్నటికీ మరువని మధుర జ్ఞాపకాలు
భౌతికంగా మా మధ్య లేకున్నా... మీ రూపం మా కళ్ళముందే కదలాడుతుంది.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ పెనుముచ్చు వెంకటేశ్వర్లు గారు (PV)
జననం : 11-10-1934 మరణం : 28-11-2025

కుమార్తె : అరుణ బండ్లమూడి
W/o (లేటు) కోటేశ్వరరావు బండ్లమూడి (బుల్లి)
మనుమళ్ళు & మనుమరాలు :
అజయ్ బండ్లమూడి - ఉమాదేవి
రాజేష్ బండ్లమూడి - మంజుష
డా॥ అనిల్ కుమార్ శాఖమూరి- డా॥ స్వాతి బండ్లమూడి
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : ది. 12-12-2025 శుక్రవారం గుంటూరులోని మా స్వగృహము నందు జరుగును. సెల్. 9491694949

(c) eenadu

గుంటూరు పశ్చిమ

క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వార్డు సచివాలయాల పరిధిలో అపార్ట్‌మెంట్లు, నివాస సముదాయాల్లో పర్యావరణహిత క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లు ఏర్పాటు చేసేలా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఆయన ఇన్నర్ రింగురోడ్డు, రెడ్డిపాలెం, మధురానగర్, స్తంభాలగరవు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు పరిశీలించారు. ఇళ్ల నుంచి వచ్చే తడి చెత్తతో హోం కంపోస్ట్ తయారు చేసేలా ఐటీసీ సిబ్బంది సహకారంతో దృష్టి సారించాలన్నారు. ఈనెలాఖరుకు ప్రతి వార్డు సచివాలయం పరిధిలో 50 ఇళ్లలో హోంకంపోస్ట్, 10 అపార్ట్‌మెంట్లలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లు ఏర్పాటుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇన్నర్ రింగురోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన రోడ్డు పరిశీలించి విద్యుత్తు స్తంభాలు వెంటనే తరలించాలని ఆదేశించారు. రోడ్డు పక్క లోతట్టుగా లేకుండా మెరక చేయించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా ప్రకాష్ నగర్‌లో పర్యటించి రాకపోకలకు వీలుగా వెట్‌మిక్స్ రోడ్డు నిర్మించాలని ఆదేశించారు. పర్యటనలో డీఈఈ రమేష్ బాబు, ఎస్ఎస్ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

దోమల మందు పిచికారీ: యేసుభక్తనగర్ కాలువల్లో మురుగు ముందుకు కదలకపోవడంతో దోమల బెడద ఎక్కువైంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బంది సాయంతో కాలువలోని వ్యర్థాలు తొలగించి దోమల మందు పిచికారీ చేయించారు.

వ్యర్థాల తొలగింపు: శాంతినగర్ రెండో లైన్‌లో చెత్తతో కూడిన వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బంది సాయంతో వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. -న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 29, వంగ 24, బెండ 39, పచ్చిమిర్చి 40, కాకర 48, బీర 49, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజి 23, క్యారెట్ 45, దొండ 38, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 44, దోస 24, సొర 24, పొట్ల 34, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 57, చామదుంప 22, మునగ 10, బీట్‌రూట్ 36, కీరదోసకాయ 34, బీన్స్ 84, క్యాప్సికమ్ 69, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 110. -న్యూస్‌టుడే, పట్టాభిపురం

వీఐపీ రహదారే.. వెళ్లాలంటే బేజారే..

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

ఈ రహదారిపై ప్రయాణం కష్టమే..

టైల్స్ ఊడిపోతున్నాయిలా..

రహదారి నిర్మాణ సమయంలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ.. పనుల్లో నాణ్యతా లోపం.. గుత్తేదారుడి స్వార్థం.. అన్నీ వెరసి ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. చుట్టుగుంట నుంచి లాలుపురం వైపు వెళ్లే వీఐపీ రహదారి పరిస్థితి ఇది. చుట్టుగుంట నుంచి వీఐపీ రోడ్డులోకి వెళ్లే మలుపులో రోడ్డు అధ్వానంగా ఉండడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

భారీ వాహనాల రాకపోకలతో.. రహదారి నిర్మాణం జరిగి ఏడాదిన్నర పూర్తి కాకముందే మళ్లీ మొదటికి వచ్చింది. భారీ వాహనాలు ఇటుగా ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటాయి. చుట్టుగుంట నుంచి హైవే పైకి వెళ్లే వాహనాలు ఈ మార్గం నుంచి వెళ్తుంటాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి అడుగుకో గుంత అన్న రీతిలో ఉండడంతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. ★ రహదారి నిర్మాణ సమయంలో డివైడర్ నిర్మించి దానికి రెండు వైపులా టైల్స్ వేశారు. నాణ్యత, ప్రమాణాలు పాటించకపోవడంతో ఆ టైల్స్ ఊడిపోయి దర్శనమిస్తున్నాయి. ఒకటిన్నర కిలోమీటరు మేర ఉన్న వీఐపీ రహదారిలోకి ద్విచక్ర వాహనాలు, కార్లు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో వాహన చోదకులు గుంతల్లో పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. డివైడర్‌కు వేసిన రాళ్లు ఊడి రోడ్డుపై పడినా వాటిని తొలగించకుండా వదిలేస్తున్నారు. పెను ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి వీఐపీ రహదారిలో మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

జీజీహెచ్‌లో 16 స్క్రబ్‌టైఫస్ కేసులు

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లో గురువారం నాటికి 16 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. వీరికి ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డులో చికిత్స అందిస్తున్నారు. గురువారం ఒక్క రోజే ఇద్దరు ఆసుపత్రిలో చేరారు. అనుమానిత లక్షణాలున్న 52 మందికి ఇప్పటివరకు పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

డిజిటలైజేషన్‌కు నెలాఖరు వరకు గడువు

ఈనాడు, అమరావతి: గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో అన్ని విభాగాల్లోని దస్త్రాలను డిజిటలైజేషన్ చేసేందుకు ఈ నెలాఖరు వరకు గడువు పెట్టుకున్నారు. 31వతేదీ కల్లా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. దీంతో యుద్ధప్రాతిపదికన యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కొన్ని విభాగాల్లో పూర్తికాగా.. మిగిలిన వాటికి తేదీల వారీగా లక్ష్యాలు నిర్దేశించారు.

ప్రజల సంతృప్తి మేరకు సేవలందేలా కృషి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజల సంతృప్తి మేరకు సేవలందేవిధంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో మాట్లాడారు. జిల్లా పరిస్థితిపై కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో పరిశుభ్రత మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. వీసీలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చైతన్యతో మాజీ మంత్రి నాగార్జున ములాఖత్

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లా జైలులో ఉన్న విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యను మాజీ మంత్రి మేరుగు నాగార్జున, తాడికొండ సమన్వయకర్త బాలవజ్రబాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి గురువారం పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తున్న చైతన్యను అరెస్టు చేయడాన్ని ఖండించారు.

పేదరిక నిర్మూలన పీ-4 వల్లే సాధ్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పీ-4 వల్లే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. పీ-4లో భాగంగా గుజ్జనగుండ్లలోని రామిశెట్టి రామారావు నగరపాలక పాఠశాలలో వికాస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదరిక నిర్మూలనకు పీ-4 కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఈ ప్రాంతంలో 1900 బంగారు కుటుంబాలకు వికాస్ ఆసుపత్రి మార్గదర్శులుగా ముందుకొచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయించే బాధ్యత తీసుకుంటుందన్నారు. వికాస్ ఆసుపత్రి వైద్యులు వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రతిభావంతులకు నగదు పురస్కారాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఇటీవల ఏఎన్‌యూ ప్రకటించిన ప్రథమ సంవత్సరం ద్వితీయ సెమిస్టరు ఎంబీఏ, ఎంబీఏ హాస్పిటల్ మేనేజిమెంట్ కోర్సుల్లో అమరావతి రోడ్డులోని హిందూ కాలేజీ ఆఫ్ మేనేజిమెంట్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. డిస్టింక్షన్‌లో కృతార్థులైన వారికి గురువారం నగదు పురస్కారాలు అందించారు. విద్యార్థులకు ఓరియంటల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ పి.వి.నాథ్ పేరున ప్రోత్సాహక నగదు బహుమతులు కుమారుడు రవి, కోడలు శ్రీలక్ష్మి (స్వీడన్) అందించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వేమూరి వసుంధరాదేవి విద్యార్థులను అభినందించారు. సభకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వి.రమణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ, ఐక్యూఏసీ డైరెక్టర్ కె.లలిత, డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలతో ప్రిన్సిపల్ డాక్టర్ రమణ తదితరులు

జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు సుభాష్

రాష్ట్ర స్థాయి అండర్-17 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో లాంలోని దిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి జి.సుభాష్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. త్వరలో హరియానాలో జరగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సుభాష్ పాల్గొంటాడని తెలిపారు. ప్రతిభ కనబర్చిన సుభాష్‌ను ఈ సందర్భంగా అభినందించారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

వీధిదీపాల సమస్యలు పరిష్కరించండి

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో అన్ని డివిజన్లలో వీధిదీపాల సమస్యలు వారంలోగా పరిష్కరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధిదీపాల సమస్యలపై యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా వీధిదీపాలు అవసరమైన ప్రాంతాల్లో వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంకు పూర్తయ్యేలా దృష్టి సారించాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పక్కగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, నీటి సరఫరా జరుగు సమయాల్లో క్లోరిన్ పరీక్షలు చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తిస్తే వెంటనే పరిష్కారంకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, వేణు, మేనేజరు బాలాజీబాష తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరమైనా పట్టించుకోరా..!

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభాలకు పరిమితికి మించి కేబుల్ వైర్లు గుండ్రంగా చుట్టి ఇష్టం వచ్చిన విధంగా పెడుతున్నారు. నగరంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. కొన్నాళ్ల క్రితం ఈవిధంగా పెట్టడం వల్ల కేబుల్ వైర్లు మంటలు వచ్చి ప్రమాదాలు సంభవించిన ఘటనలున్నాయి. అప్పట్లో స్పందించిన విద్యుత్తు శాఖ అధికారులు అధికంగా ఉన్న కేబుల్ వైర్ల చుట్టల్ని తొలగించారు. అంతర్జాల సంస్థల నిర్వాహకులతో సమావేశమై అవసరానికి మించి కేబుల్ వైర్లు చుట్టల్ని స్తంభాలకు పెట్టవద్దని ఆదేశించారు. అయినప్పటికీ పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు. కొన్ని రోజులకు ఆ పద్ధతికి స్వస్తి పలికిన కేబుల్ సంస్థల నిర్వాహకులు ఆ తర్వాత యథావిధిగా విద్యుత్తు స్తంభాల నిండా వైర్లు, బాక్సులు పెడుతూనే ఉన్నారు. ❖ లక్ష్మీపురం ప్రధాన రహదారిలో బేకర్స్‌ఫన్ వద్ద విద్యుత్తు స్తంభానికి ఎక్కడా ఖాళీ అనేది లేకుండా కింద నుంచి పైవరకు కేబుల్ వైర్లు, చుట్టలు, బాక్సులు పెట్టారు. నగరంలో చాలాచోట్ల ఇదే పరిస్థితి. ❖ మరమ్మతులు నిమిత్తం స్తంభం ఎక్కేందుకు వీల్లేకుండా వైర్లు అడ్డంకిగా ఉన్నాయి. విద్యుత్తు లైన్‌మెన్‌లు, సిబ్బంది మరమ్మతులు నిర్వహించే సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తోందని గగ్గోలు పెడుతున్నారు. ప్రధాన రహదార్లతో పాటు అడ్డరోడ్లలోని స్తంభాల వద్ద ఇదే పరిస్థితి ఉంటుందని వారు చెబుతున్నారు. పలుమార్లు చెబుతున్నా కేబుల్, అంతర్జాల సంస్థల నిర్వాహకులు ఇదే పద్ధతి అవలంబిస్తున్నారని సిబ్బంది గోడు వెళ్లబోసుకుంటున్నారు. ప్రమాదాలు సంభవించకుండా పరిస్థితి చేయి దాటక ముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు సైతం కోరుతున్నారు.

లక్ష్మీపురం ప్రధాన రహదారిలో బేకర్స్ ఫన్ వద్ద స్తంభం కింద నుంచి పైవరకు కేబుల్ వైర్లు, బాక్సులు

నిరుపయోగంగా చేతిపంపు

ఆ ప్రాంతంలోని పేదల కోసం ఏర్పాటు చేసిన చేతిపంపు నిరుపయోగంగా మారింది. అరండల్‌పేట పదో లైన్‌లో కొద్ది రోజుల క్రితం మురుగు కాలువలు నిర్మించారు. కాలువల నిర్మాణం కోసం తవ్విన మట్టిని పక్కనే ఉన్న బోరింగ్ పంపు చుట్టూ పడేశారు. కాలువ పనులు పూర్తి చేసిన గుత్తేదారుడు చేతిపంపు చుట్టూ ఉన్న మట్టి తొలగించకుండా అలాగే వదిలేశారు. దీంతో బోరింగ్ ఉన్నా అక్కడి ప్రజలు నీరు పట్టుకోలేని పరిస్థితి నెలకొంది. -న్యూస్‌టుడే, గుంటూరు నగరం

శివారు ప్రాంతమని చిన్నచూపా..!

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

గుంటూరు నగరపాలక సంస్థలో గోరంట్ల విలీనమై ఏళ్లు గడుస్తున్నా.. ఆ పంచాయతీలోని కొన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించపోవడంతో ప్రగతికి దూరంగా ఉంది. గోరంట్లలోని ఎరుకుల కాలనీ తూర్పు బజారు నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వైపు వెళ్లాలంటే మల్లికార్జునపురం మీదుగా వెళ్లాలి. ఈ మట్టి రోడ్డు గుంతలమయంగా మారింది. ఇటీవల వర్షాలకు రోజులుగా గుంతల్లో నీరు నిలిచిపోవడం.. ట్రాక్టర్లు, లారీలు తిరగడంతో రోడ్లు పాడయ్యాయి. నడిచేందుకు కూడా వీలు కాని పరిస్థితి. ప్రైవేటు విద్యా సంస్థల బస్సుల డ్రైవర్లు గుంతలను దాటుకుని వెళ్లడం కష్టంగా ఉంటుందంటున్నారు. విద్యార్థుల ఒళ్లు హూనమైపోతోందంటున్నారు. మరోవైపు అపార్ట్‌మెంట్ల సమీపంలో డ్రెయినేజీ వ్యవస్థ లేక కాలువల్లో మురుగు నీరు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీ ఎక్కడో మూలన ఉండడంతో అధికారులు మరిచారని స్థానికులు వాపోతున్నారు. జీఎంసీ అధికారులు దృష్టి సారించి తారు రోడ్లు వేసి, డ్రెయిన్లు నిర్మించాలని స్థానికులు, విద్యార్థులు కోరుతున్నారు.

గుంతలతో అధ్వానంగా రోడ్డు

కాలువలో నిలిచిన మురుగు నీరు

14న మాలల ఆత్మీయ సమావేశం

గోరంట్ల, న్యూస్‌టుడే: ఈనెల 14న గుంటూరు రూరల్ మండలం గొర్లవారిపాలెంలో మాలల ఆత్మీయ సమావేశం జరుగుతుందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్‌కుమార్, మాలమహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకటరావు తెలిపారు. ఈ మేరకు గురువారం అంబేడ్కర్ భవన్‌లో ఆత్మీయ సమావేశం కరపత్రాలు విడుదల చేశారు. ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

డీలర్లు పనితీరు మెరుగుపర్చుకోవాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో రేషన్, గ్యాస్ ఏజెన్సీల డీలర్లు పనితీరు మెరుగుపర్చుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో గురువారం గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, రేషన్ డీలర్లతో సమావేశమయ్యారు. గ్యాస్ ఏజెన్సీల్లో పేలవమైన పనితీరు కనబర్చిన డీలర్లను కారణాలడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణాల డీలర్లలో పేలవమైన పనితీరు చూపిన డీలర్లపై విచారణ చేపట్టనున్నట్లు జేసీ తెలిపారు. ప్రజల సంతృప్తికి అనుగుణంగా పనితీరు ఉండాలని సూచించారు. సమావేశంలో డీఎస్‌వో పి.కోమలి పద్మ, అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

ప్రణాళిక సిబ్బందిపై దాడి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట రోడ్డు మిర్చియార్డు పక్క నుంచి అంకిరెడ్డిపాలెం వెళ్లే రోడ్డులో రహదారిని ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో గురువారం ప్రణాళిక విభాగం సిబ్బంది వాటిని తొలగించారు. దీంతో వీరిపై దుకాణాలు కడుతున్న స్థానిక కారం మిల్లు యజమాని దాడికి దిగారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం రహదారి వెడల్పు 40 అడుగులు ఉండాలి. ఇప్పటికే 22 అడుగుల మేర ఆక్రమణల్లో చిక్కుకుంది. తాజాగా మరో 10 అడుగుల మేర ఆక్రమణను సిబ్బంది అడ్డుకున్నారు. అధికారులు దాడి విషయాన్ని బయటకు రానివ్వలేదు.

మాలల హక్కుల పరిరక్షణే సమితి ధ్యేయం

నగరంపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాలల పట్ల అనుసరిస్తున్న వివక్షపూరిత విధానాలను మాల సామాజిక వర్గం వ్యతిరేకిస్తుందని మాలల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుస్సా రత్నప్రసాద్ అన్నారు. నగరంలోని సమితి కార్యాలయంలో 'మాలల హక్కుల పరిరక్షణ సదస్సు' గురువారం జరిగింది. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అశాస్త్రీయమైన వర్గీకరణతో కొత్త రోస్టర్ విధానం వల్ల మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగాల్లో పదోన్నతులు లేకుండా చేసిందన్నారు. వందలాది మంది అధికారులకు వైకాపా బురద జల్లి పోస్టింగ్‌లు ఇవ్వకుండా, ఇచ్చినా ప్రాధాన్యం లేనివి ఇవ్వడం వంటి చర్యలు ఏకపక్ష దాడిగా గుర్తించామన్నారు. విశ్వవిద్యాలయాల్లో 75 శాతం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలేదన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటుకు కట్టబెట్టడంతో మాలలకే కాకుండా పేద వర్గాలందరికీ ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలు హరించి వేయడాన్ని నిరసిస్తూ అన్నివర్గాల వారు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సదస్సులో మాలల హక్కుల బలోపేతం, సామాజిక-ఆర్థిక, పురోగతికి విద్య, ఉద్యోగ అవకాశాలు, కొత్తతరం మాల యువత శిక్షణ, సంఘ ఐక్యతపై చర్చించారు. కార్యక్రమంలో మాలల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

నేటి తరానికి తుమ్మల సాహిత్యం అవసరం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేటి తరానికి తుమ్మల సాహిత్య పరిచయం అవసరమని సుప్రసిద్ధ సాహితీవేత్త ఏల్చూరి మురళీధరరావు అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై తుమ్మల కళాపీఠం ఆధ్వర్యంలో తుమ్మల సాహిత్య పురస్కారాన్ని ఏల్చూరికి గురువారం అందించారు. డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించిన సభలో డాక్టర్ ఏల్చూరి మాట్లాడుతూ తుమ్మల సమగ్ర సాహిత్యాన్ని మరోసారి ప్రజలకు అందించాలన్నారు. సంస్థ కార్యదర్శి సూర్యదేవర రవికుమార్ మాట్లాడుతూ తుమ్మల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. సభలో అప్పాజోస్యుల సత్యనారాయణ, అక్కిరాజు సుందరరామకృష్ణ, ఎస్.వి.ఎస్.లక్ష్మీనారాయణ, వెన్నిశెట్టి సింగారావు, పాపినేని, పెనుగొండ, పారా అశోక్, ముత్తేవి, భూసురపల్లి, నాగరాజ్యలక్ష్మి, నాగసుశీల, దేశం పాపిరెడ్డి, బొల్లేపల్లి సత్యనారాయణ, నూతలపాటి తిరుపతయ్య, ప్రొఫెసర్ మస్తాన్, సుఖవాసి మల్లికార్జున రాయ శాస్త్రి తదితర సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు.

పురస్కారం అందుకున్న మురళీధరరావుతో అతిథులు, నిర్వాహకులు

క్రీడా నైపుణ్యాలు వెలికితీయడానికి పోటీలు దోహదం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని క్రీడానైపుణ్యాలు వెలికితీయడానికి పోటీలు దోహదపడతాయని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐవో జి.సునీత తెలిపారు. టీజేపీఎస్ కళాశాలలో మెగా స్పోర్ట్స్‌మీట్-2025 గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రయత్నం చాలా ముఖ్యమని చెప్పారు. కళాశాల కార్యదర్శి కేవీ బ్రాహ్మం మాట్లాడుతూ విద్యాసంస్థలు విద్యతో పాటు క్రీడలకూ పెద్దపీట వేయాలన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ పూర్వ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.రామకృష్ణ, ప్రిన్సిపల్ బీవీహెచ్ కామేశ్వరశాస్త్రి, పీజీ ప్రిన్సిపల్ ఎస్.అనితాదేవి, కోశాధికారి వి.కృష్ణానంద్, వ్యాయామ అధ్యాపకుడు టి.వాసుదేవరరావు, కోచ్ ఆర్.శివాజీ, పలు విద్యాసంస్థల నుంచి వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, షటిల్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, క్యారమ్స్, షాటపుట్, పరుగు పందెం, లాంగ్ జంప్ పోటీలు జరిగాయి.

క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఆర్ఐవో సునీత

కనులపండువగా శ్రీరామ పట్టాభిషేకం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీరామనామక్షేత్రంలో 99వ శ్రీరామకోటి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమాల్లో భాగంగా గురువారం శ్రీరామ పట్టాభిషేకం కనులపండువగా సాగింది. హోమం, 108 కళాశలతో అభిషేకం, తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామికి పట్టాభిషేక కిరీటాన్ని అర్చకులు అలంకరించి భక్తుల జై శ్రీరామ్ నినాదాల నడుమ మహా హారతిని అందించారు. పట్టాభిరాముడిని హనుమత్ వాహనంపై ఊరేగించారు. ఆలయ ధర్మకర్తలు రాగం వెంకటలీలావతి, బెల్లంకొండ మస్తాన్‌రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

వైకాపా నేతలకు పోలీసుల నోటీసులు

గోరంట్ల, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలో పిన్నెల్లి సోదరులను పరామర్శించేందుకు వెళ్తారన్న సమాచారంతో పోలీసులు ముందస్తుగా గుంటూరు నగరంలోని వైకాపా నేతలకు గురువారం ఉదయాన్నే నోటీసులు అందించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉంటున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగు నాగార్జున, తాడికొండ సమన్వయకర్త బాలవజ్రబాబు, గుంటూరు నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమాకు పోలీసులు ముందస్తు నోటీసులు అందించి పరామర్శకు వెళ్లవద్దని, ఇంటి వద్దే ఉండాలని తెలిపారు. నోటీసుల నేపథ్యంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కోర్టు ఆదేశాలతో పిన్నెల్లి సోదరులు లొంగిపోతున్నారని, వారిని కలిసే హక్కు మాకు లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేపట్టినా పోలీసులతో అక్రమ నిర్బంధాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ పిన్నెల్లి సోదరులపై అక్రమంగా కేసులు నమోదు చేశారని ఆరోపించారు.

నేటి నుంచి క్రెడాయ్ ఎక్స్‌పో

గోరంట్ల, న్యూస్‌టుడే: క్రెడాయ్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ ఎక్స్‌పో ఈనెల 12, 13, 14 తేదీల్లో జరుగుతుందని క్రెడాయ్ ఏపీ మాజీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి తెలిపారు. గుంటూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నగరంలోని సిద్ధార్థ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రాపర్టీ షో జరుగుతుందన్నారు. బ్యాంకులు, బిల్డర్లు, మెటీరియల్ దుకాణాలు, నిర్మాణ రంగానికి సంబంధించిన షాపుల వారు పాల్గొంటారని తెలిపారు. క్రెడాయ్ అధ్యక్షుడు మామిడి రాము మాట్లాడుతూ సొంతిల్లు ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారికి మంచి అవకాశమని తెలిపారు. సమావేశంలో ప్రాపర్టీ షో కన్వీనర్ తియ్యగూర వినోద్‌రెడ్డి, క్రెడాయ్ కార్యదర్శి మెట్టు సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షుడు శివనాగేశ్వరరావు, కోశాధికారి ఆళ్ల నాగార్జునరెడ్డి, ఈసీ కల్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న క్రెడాయ్ ఏపీ మాజీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి

ఇంటింటి సర్వేకు సహకరించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో వార్డు సచివాలయాల వారీగా చేస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేకు అందరూ సమాచారం అందించి సహకరించాలని కమిషనర్ శ్రీనివాసులు కోరారు. గురువారం శ్యామలానగర్‌లో సర్వే తీరు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ ఆథరైజేషన్ సర్వేలో కచ్చితమైన వివరాలతో అప్‌లోడ్ చేయాలన్నారు. సర్వేకు వెళ్లే వారు ఐడీ కార్డులు తప్పకుండా ధరించాలని సూచించారు. సర్వే పర్యవేక్షణకు అధికారులను కేటాయించామని ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే పీఎంయూ టీంతో సంప్రదించాలని తెలిపారు. ఇంటి వద్ద నుంచే పురపాలక సేవలు పొందేలా ప్రజలు పురమిత్ర, మన మిత్ర యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

కర్రసాము పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థులు కర్రసాము పోటీల్లో ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య.టి అన్నారు. ఇటీవల జరిగిన సౌత్‌జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్‌లో కళాశాలకు చెందిన ప్రసన్న, గీతాంజలి భార్గవిలు పతకాలు కైవసం చేసుకున్నారన్నారు. నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో సాయిలీల, అఖిలకు స్వర్ణ, రజత, కాంస్యం, వాలీబాల్ జట్టుకు కళాశాలకు చెందిన పి.హారిక ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ సురేష్‌కుమార్ మోహన్‌లాల్ జీ, S/o.మోహన్‌లాల్ జీ,డోర్.నెం.17-8-538/2, జైన్ విల్లా అపార్ట్‌మెంట్స్, విద్యానగర్ 3వ లైను, సాయి బాబా దేవాలయం దగ్గర, గుంటూరు వారు గుంటూరు, బ్రాడీపేట 4/7వ అడ్డరోడ్డు, డోర్.నెం.5-37-44 కాళంగి హనుమంతరావు, S/o.సుబ్రహ్మణ్యం, కోదూరి భార్గవప్రతాప్, S/o.విజయ్‌కుమార్, వీరి భార్య కోదూరి దీప్తి మరియు కొత్త మాసు హారిక,W/o.నాగ సైదా రావు గుప్తా అను వారలకు మాత్రమే హక్కు కలిగిన కాళంగి కాంప్లెక్స్ కొనుగోలుచేయుటకు ది.12-11-2025న అగ్రిమెంటు చేసుకొనియున్నారు. ఈ ఆస్తివిషయంలో ఎవరికైనా అభ్యంతరాలు వున్న యెడల వారం రోజులలోగా తెలియపరచగలరు.
షెడ్యూలు : గుంటూరు డి॥ & సబ్.డి॥ జి.యం.సి.ఏరియాలో చేరిన బ్రాడీపేట, 4వ లైను, పాత వార్డు నెం.2, కొత్త వార్డునెం.3, బ్లాక్ నెం.2, టౌన్ సర్వే నెం.528, విస్తీర్ణం 179.5చ.గ.లు వీటికి **హద్దులు. తూర్పు:**జాని కాంప్లెక్స్, అ.69 లు,**దక్షిణం:**ముకేష్ ఎలక్ట్రికల్స్ సురేష్, అ.23.06లు,**పడమర:**పోలిశెట్టి ప్రేమ్‌కుమార్ తదితరులు,అ.68లు, **ఉత్తరం:**మునిసిపల్ రోడ్డు, అ.23.06లు.
పార్వం మధుసూధన బాల గంగాధర తిలక్, అడ్వకేట్
ప్లాట్ నెం.201, శ్రీ వాసవి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, హనుమాన్ నగర్, 2వలైను, నగరాలు, గుంటూరు. సెల్ : 9030644945

శ్రద్ధాంజలి



నిండైన మనస్తత్వం, మంచి మనస్సుతో
మీ ఒడిలో అల్లారుముద్దుగా బాధ్యతగా పెరిగాము.
పెంచిన అనురాగం, పంచిన ప్రేమ ఆదర్శాలతో మా జీవితాలను
ముందుకు నడిపారు. మీ వాత్సల్యం, మాతో పంచుకున్న
మధుర స్మృతులు ఎన్నటికీ మరువని మధుర జ్ఞాపకాలు
భౌతికంగా మా మధ్య లేకున్నా.. మీ రూపం మా కళ్ళముందే కదలాడుతుంది.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ పెనుముచ్చు వెంకటేశ్వర్లు గారు (PV)
జననం : 11-10-1934 మరణం : 28-11-2025

కుమార్తె : అరుణ బండ్లమూడి
W/o (లేటు) కోటేశ్వరరావు బండ్లమూడి (బుల్లి)
మనుమళ్ళు & మనుమరాలు :
అజయ్ బండ్లమూడి - ఉమాదేవి
రాజేష్ బండ్లమూడి - మంజుష
డా॥ అనిల్ కుమార్ శాఖమూరి- డా॥ స్వాతి బండ్లమూడి
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : ది. 12-12-2025 శుక్రవారం గుంటూరులోని మా స్వగృహము నందు జరుగును. సెల్. 9491694949

(c) eenadu

దీక్ష విరమణ... అమ్మ సన్నిధిలోన..

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ సన్నిధిలో గురువారం భవానీ దీక్షల విరమణ ప్రారంభమైంది. మండల, అర్ధ మండల దీక్షలు స్వీకరించిన భవానీ దీక్షాధారులు అమ్మవారి ఆలయానికి పోటెత్తారు. గిరిప్రదక్షిణ పూర్తయిన తరువాత గురు భవానీల సమక్షంలో ఇరుముడులు సమర్పించారు. - ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

సమస్యా.. జేసీకి చెప్పండి

ఈనాడు మీతోడు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 12న 'ఈనాడు' ఆధ్వర్యంలో జరగనున్న 'డయల్ యువర్ జాయింట్ కలెక్టర్' కార్యక్రమం ద్వారా రైతులు, ప్రజల సమస్యలను జేసీ మల్లారపు నవీన్‌కు చెప్పుకోవచ్చు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు.. ఎన్నిసార్లు రైతు సేవా కేంద్రానికి వెళ్లినా అధికారులు పట్టించుకోకపోవడం.. దళారుల పెత్తనం.. లారీలు, గోనె సంచుల కొరత.. రీసర్వేలో

ఈనాడు ఆధ్వర్యంలో 'డయల్ యువర్ జాయింట్ కలెక్టర్' నేడు

లోపాలు.. రెవెన్యూ సమస్యలు.. అధికారుల అలసత్వం, సమస్యలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా సరైన సమాధానం ఇవ్వకపోవడం, అర్జీలు మూసేయడం వంటి చట్ట పరిధిలో వచ్చే సమస్య లేవైనా నేరుగా సంయుక్త కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా పై నంబరుకు సూచించిన సమయానికి ఫోన్ చేయడమే.
- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

82476 93551 | 12.12.2025 శుక్రవారం | ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

చక్కెర మాటున చోరీ

- చౌకదుకాణాల్లో రూ.17కి బదులు 20కి అమ్మకం
- మిగులు నిల్వలు పక్కదారి పట్టిస్తున్న డీలర్లు

చౌక దుకాణాల్లో యథేచ్ఛగా చక్కెర మాటున దోపిడీ జరిగిపోతోంది. బియ్యం దందా స్థాయిలో రాబడి రాకున్నా గుట్టుచప్పుడు కాకుండా డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిర్దేశిత రేటుకు మించి అమ్మకాలు, నిల్వలను కిరాణా దుకాణాలకు అమ్మకం వంటి అక్రమాలు నిత్యకృత్యాలే. అధికారులు సైతం అదెంత అన్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

చిల్లర దోపిడీ.. ★ చౌక దుకాణాల్లో ఒక్కో కార్డుకు అర కేజీ పంచదార రూ.17కి అమ్మాల్సి ఉంది. క్షేత్ర స్థాయిలో మాత్రం రూ.20 వసూలు చేస్తున్నారు. ★ ప్రభుత్వ ధర రూ.20 అనే స్థాయిలో జనాలను మభ్యపెట్టారు. తెలిసిన వారు ప్రశ్నిస్తే చిల్లర లేదని సర్ది చెబుతున్నారు. వినియోగదారులు సైతం రూ.3 కోసం ఏం అడుగుతాం అని వదిలేస్తున్నారు. ★ ఉమ్మడి జిల్లాలో మొత్తం 525 మెట్రిక్ టన్నుల పంచదార ప్రతి నెలా సరఫరా అవుతుంది. ఇందులో 80శాతంపైగా దుకాణాల్లో అంటే 4.2 లక్షల కేజీల చక్కెర అదనపు ధరకే అమ్ముతున్నారు. కేజీకి రూ.6 చొప్పున నెలకు రూ.25.2లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ★ హోల్‌సేల్ మార్కెట్‌లో కేజీ చక్కెర రూ.48 అమ్ముతున్నారు. అదనపు వసూళ్ల వల్ల చౌక దుకాణంలో సైతం రూ.40 అవుతోంది. రెండింటికి పెద్ద వ్యత్యాసం లేక రాయితీపై పంచదార అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మసకబారుతోంది. ★ పెనమలూరు నియోజకవర్గంలో దాదాపు 70 శాతం పైగా దుకాణాల్లో పంచదార 20కే విక్రయిస్తున్నారు. కొన్ని దుకాణాల్లో మిగిలిన రూ.3కి చాక్లెట్లు, బిస్కెట్లు వంటి తినుబండారాలు బదలాయిస్తున్నారు.

దుకాణాలకు తరలిస్తారు..

★ కార్డుదారుల్లో పంచదార తీసుకోని వారుంటారు.. ఈ-పోస్ యంత్రంలో వారికి బియ్యం మాత్రమే నమోదు చేయాలి. డీలర్లు మాత్రం చక్కెర తీసుకున్నట్లు నమోదు చేసి బిల్లు తీస్తారు. దీంతో రికార్డుల్లో తీసుకున్నట్టే చూపిస్తుంది. ★ రేషన్ సరఫరా పూర్తి చేశాక.. దుకాణాలకు కేజీ రూ.45 వరకు అమ్ముకుని రూ.11 వరకు మిగుల్చుకుంటున్నారు. అదనపు వసూళ్లు చేస్తూనే.. పంచదారను దారి మళ్లిస్తూ కాసులు పోగేసుకుంటున్నారు. ★ విజయవాడ నగర పరిధిలోని దుకాణాల్లోనే ఎక్కువ మొత్తంలో అమ్మకాలు జరుగుతున్నాయి. ★ **తనిఖీలు చేస్తాం:** దీనిపై ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల డీఎస్వోలు పాపారావు, మోహన్‌రావులు మాట్లాడుతూ చక్కెర సరఫరాలో అక్రమాలకు పాల్పడితే తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. - ఈనాడు, అమరావతి

అసంపూర్తి ఇళ్లు.. ఆగని కన్నీళ్లు

ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారులకు ఏళ్లుగా నిరీక్షణే

ఈనాడు, అమరావతి

కూటమి సర్కారు అధికారం చేపట్టడంతో గంపెడాశలు పెట్టుకున్న ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారులకు నిరీక్షణే మిగులుతోంది. ఏళ్లు గడుస్తున్నా బిల్లులు జమ కాక అవస్థలు పడుతున్నారు. బిల్లులు వచ్చే స్థాయని అప్పు చేసి ఇళ్లు కట్టుకున్న వారికి వడ్డీ బాధలు. ప్రభుత్వ సాయం లేకుండా ఇల్లు కట్టే స్థోమత లేక అసంపూర్తిగా వదిలేసిన వారికి గూడు లేక అవస్థలు మిగిలాయి. ఇప్పటికైనా ప్రభుత్వం బకాయిలు జమ చేస్తే లబ్ధిదారులు ఊపిరిపోసుకుంటారు.

ఎన్నెన్నో వ్యథలు..

☛ **నందిగామ మండలానికి** చెందిన యమున అనే మహిళకు 2015లో ఇల్లు మంజూరైంది. చివరి బిల్లు రూ.30వేల వరకు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు చెల్లించలేదు. అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేపట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. నందిగామ నియోజకవర్గంలో 2042 మంది లబ్ధిదారులకు రూ.5.73కోట్ల బకాయిలు ఉన్నాయి.

అంశం (రూ.కోట్లలో)	ఎన్టీఆర్	కృష్ణా
చెల్లించాల్సిన బిల్లులు	201	197.3
జమయిన మొత్తం	175.35	167.7
మిగిలిన బకాయిలు	25.78	29.6
నిరీక్షిస్తున్న లబ్ధిదారులు	12,733	14,620
మొత్తం గృహాలు	18,481	22,429

27,353 మందికి

2014-19 తెదేపా పాలనలో పేదల ఇంటి నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారుడికి రూ.1.5లక్షల చొప్పున నాలుగు దశల్లో చెల్లించారు. ఉమ్మడి జిల్లాలో 40,910 నిర్మాణాలకు మొత్తం రూ.390.3 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.343.05 కోట్లు అప్పుడే చెల్లించారు. వైకాపా ప్రభుత్వం రావడంతో ఐదేళ్లలో పైసా విదల్చలేదు. కూటమి సర్కారు వచ్చాక హౌసింగ్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో సర్వే చేసి 27,353 మందికి బిల్లులు ఇవ్వాలని తేల్చారు. ఇది జరిగి ఏడాది కావస్తున్నా ఇప్పటివరకు నగదు జమ కాలేదు. త్వరలోనే బిల్లులు జమవుతాయని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల హౌసింగ్ పీడీలు విజయకుమారి, పోతురాజు తెలిపారు.

✦ **గుడివాడ మండలం** దొండపాడులో సుజాతకు 2015లో ఇల్లు రాగా ప్రారంభంలో కొంత బిల్లు జమయింది. ప్రభుత్వం మారడంతో సొమ్ము లేక నిర్మాణం అసంపూర్తిగా వదిలేశారు.

✦ **పెనుగంచిప్రోలుకు చెందిన** సునీత అనే లబ్ధిదారు అప్పులు చేసి ఇల్లు చివరి దశకు తెచ్చారు. ప్రభుత్వం నుంచి రూ.60వేల వరకు రావాల్సి ఉండగా అసంపూర్తిగా నిలిపేశారు.

టెట్‌కు 1784 మంది హాజరు

భాస్కరపురం(మచిలీపట్నం): జిల్లాలోని మూడు కేంద్రాల్లో గురువారం నిర్వహించిన టెట్‌కు 1784 మంది హాజరయ్యారు. ఉదయం 598, మధ్యాహ్నం 1186 మంది పరీక్ష రాశారు. రెండు సెషన్లలో పరీక్షకు హాజరైన వారి శాతం 93.48గా నమోదైంది.

బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు లోక్ అదాలత్

చుట్టుగుంట, న్యూస్‌టుడే : కోర్టుల్లో ఈ నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో. . క్లోజ్ చేసిన బీఎస్ఎన్ఎల్ ఫోన్ నంబర్లకు సంబంధించిన బకాయిలు చెల్లించేందుకు వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఎల్.శ్రీను కోరారు. కోర్టుకు హాజరుకాకుండా ఈ నెల 13వ తేదీలోపు వడ్డీ లేకుండా బకాయిలు చెల్లించవచ్చని పేర్కొన్నారు. సమస్య పూర్వాపరాలు పరిశీలించిన తర్వాత తగిన రాయితీ పొందవచ్చని వివరించారు. వివరాలకు 0866-2444588, 2444266, 83338 98997, 94911 19556, 94900 70707లో సంప్రదించవచ్చన్నారు.

ఓఆర్ఆర్ 3ఏ ప్రతిపాదనలు కొలిక్కి

ఈనాడు, అమరావతి: అమరావతికి మణిహారంగా నిర్మించనున్న ఓఆర్ఆర్ (అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు) పూర్వ నిర్మాణ పనులు వడివడిగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాలకు సంబంధించిన 3ఏ నోటిఫికేషన్ వివరాలు ఎన్‌హెచ్ అధికారులు పోర్టల్‌లో నమోదు చేశారు. ఏలూరు, పల్నాడు, గుంటూరు, కృష్ణా జిల్లాలకు సంబంధించిన 3ఏ వివరాలు దిల్లీకి పంపించగా తాజాగా ఎన్‌హెచ్ఏఐ, మంత్రిత్వశాఖ ఆమోదించింది. ఈ జిల్లాలకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ సైతం పబ్లిష్ అయింది. 3ఏ ప్రతిపాదనల తయారీలో ఇబ్బందులతో ఆలస్యంగా అందిన ఎన్టీఆర్ వివరాలు సైతం శుక్రవారం దిల్లీకి పంపనున్నారు. వీటికి కూడా ఆమోదం లభిస్తే ఆయా సర్వే నంబర్లతో ఉన్న వారికి, సాధారణ ప్రజలకు ఉన్న అభ్యంతరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రకటన ఇస్తారు.

హస్త కళ.. భళా..

మీరు చూస్తున్నవి అరటి నార, గుర్రపు డెక్క, వెదురుబొంగులతో తయారైన అలంకరణ వస్తువులు. ఎంత అందంగా ఉన్నాయో కదా.. కూటమి ప్రభుత్వ చొరవతో చేనేత, జౌళి శాఖ కార్పొరేషన్ సహకారంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన నిపుణులతో రాష్ట్రంలోని మహిళలకు చేతి వృత్తులపై శిక్షణ ఇప్పించి తయారు చేయించినవి. విజయవాడ ఆటోనగర్ గేటు సమీపంలో ఏర్పాటు చేసిన ఓ ప్రదర్శనశాలలో ఇవి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. -ఈనాడు, అమరావతి

బాలోత్సవం.. మెచ్చిన ఆబాలగోపాలం

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో 3రోజుల పాటు నిర్వహించిన అమరావతి బాలోత్సవం గురువారం ఘనంగా ముగిసింది. 'పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం' అనే నినాదంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు.. మట్టి బొమ్మల తయారీ, వ్యాసరచన, కవితా రచన, దినపత్రికా పఠన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండో రోజు చిత్రలేఖన పోటీల్లో స్ఫూర్తిదాయకమైన చిత్రాలు వేసి అందర్నీ ఆలోచింపజేశారు. బెస్ట్ ఫ్రం వేస్ట్‌లో వ్యర్థాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివిధ ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు. మూడో రోజు సైన్స్ ప్రదర్శనలో వివిధ ప్రాజెక్టులు ఆవిష్కరించి సందర్శకుల నుంచి శెభాష్ అనిపించుకున్నారు. వివిధ జిల్లాల నుంచి 16వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. - విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

విజేతలతో అతిథులు, నిర్వాహకులు

ఆకట్టుకున్న బాలికల నృత్యం

సైబర్ నేరగాళ్ల నుంచి రూ.15.78 లక్షలు వెనక్కి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సైబర్ నేరగాళ్లు ఓ విశ్రాంత ఉద్యోగిని మోసం చేసి రూ.78.5 లక్షలు కొట్టేసిన సొమ్ములో రూ.15.78 లక్షలను సైబర్ క్రైం పోలీసులు వెనక్కి తీసుకువచ్చారు. దాదాపు రెండు నెలల తర్వాత ఫిర్యాదు చేసినా.. కొంత వరకు రికవరీ చేశారు. మొగల్రాజపురానికి చెందిన విశ్రాంత మెడిసిన్ ప్రొఫెసర్ (77)ను గుర్తు తెలియని వ్యక్తి వాట్సప్ మేసేజ్ పంపారు. పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలో ఎక్కువ లాభం వస్తుందని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మి.. విడతల వారీగా 12 బ్యాంకు ఖాతాలకు రూ.78.5లక్షలు పంపించారు. తర్వాత మోసపోయినట్లు గుర్తించి గత నెల 27న సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు. సదరు ఖాతాల వివరాలను సేకరించారు. వాటిలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిలాక్ జిల్లా చౌరాహ తాలూకా రథోండా యూకో బ్యాంకు శాఖలో రూ.15.78లక్షలు ఉన్నట్లు గుర్తించి.. వెంటనే దానిని స్తంభింపజేశారు. న్యాయస్థానం ఆదేశాలతో ఆ డబ్బులను విశ్రాంత ప్రొఫెసర్ ఖాతాకు గురువారం బదిలీ చేశారు. పోయిన నగదులో కొంత వెనక్కి రావడంతో.. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గత నెల 17న ఏపీకే ఫైల్ క్లిక్ చేసి నందిగామ మండలం కోడూరు గ్రామానికి చెందిన వీరభద్రరావు అనే రైతు రూ.9.26లక్షలు పోగొట్టుకోగా.. వారం రోజుల తర్వాత కేసు నమోదు చేశారు. ఈ ఘటనలోనూ పోలీసులు రూ.2.70లక్షలు వెనక్కి రప్పించి బాధితుడి ఖాతాలో జమ చేయించారు.

చెక్కుచెదరని 165 సంవత్సరాల నాటి కట్టడం

1858లో అప్పటి బ్రిటిష్ పాలకుల ఆధ్వర్యంలో పమిడిముక్కల మండలం ఐనంపూడిలో బందరు కాలువకు నిర్మించిన అండర్ టన్నెల్ (భూగర్భ జలమార్గం) నేటికీ చెక్కుచెదరలేదు. తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, పామర్రు మండలాల పరిధిలోని లక్షల ఎకరాల మురుగు నీరు ఐనంపూడి డ్రెయిన్ ద్వారా జీలగలగండి వద్ద సముద్రంలో కలుస్తుంది. నామమాత్రంగా ఉన్న బందరు కాలువను 1801లో అభివృద్ధి చేశారు. 1857లో కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీ నిర్మించిన తర్వాత ఈ కాలువకు ప్రాధాన్యం పెరిగింది. వర్షాలు పడినపుడు ఐనంపూడి వద్ద బందరు కాలువ నీరు డ్రెయిన్‌లో కలుస్తున్నందున అప్పట్లో ఇక్కడ అండర్ టన్నెల్ నిర్మించారు. మురుగునీరు కింద నుంచి సొరంగం ద్వారా డ్రెయిన్‌లోకి వెళుతుండగా పైనుంచి బందరు కాలువ ప్రవహించడం ఇక్కడి విశేషం. - పమిడిముక్కల, న్యూస్‌టుడే

మూగజీవాలతో చీకటి దందా

యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా

- ఈనాడు, అమరావతి,
- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

ఉమ్మడి జిల్లాలో పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. సంతల ముసుగులో వేలాదిగా కబేళాలకు తరలిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటించి రూ.కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. వాటి మాంసం ఇతర దేశాలకు ఎగుమతి చేస్తూ మూగజీవాలతో చీకటి వ్యాపారం చేస్తున్నారు.

సంతలో సడేమియా...

అక్రమంగా తరలిస్తున్న ఆవులు

✪ ఉమ్మడి జిల్లాలో ఆవులు, గేదెలు, ఎద్దులు, దున్నలు కలిపి 6,04,337 ఉన్నాయి. ఇందులో ఏటా 10శాతం వరకు వట్టిపోతాయి. వీటిని సంత ముసుగులో కొందరు రాజకీయ నాయకుల అండతో అమ్మకుంటున్నారు. ✪ 1960 జంతు సంరక్షణ చట్టం ప్రకారం జంతువులను వధించడం నేరమైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. వట్టిపోయిన పశువును రూ.5వేల నుంచి 10వేలకు దళారులు కొనుగోలు చేస్తున్నారు. ✪ ఉత్తరాంధ్ర నుంచి హనుమాన్ జంక్షన్ సమీపంలోని సంతకు తరలిస్తున్నారు. ఇక్కడ రూ.15వేల నుంచి రూ.20వేల వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ నుంచి భారీగా కంటైనర్లు, లారీలు, ఇతర వాహనాల్లో ఎక్కించి హైదరాబాద్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లోని కబేళాలకు తరలిస్తున్నారు. ✪ మాంసం మాత్రమే కాకుండా చర్మం, కొమ్ములు, ఎముకలు అన్నీ ఎగుమతి చేస్తున్నారు. వీటిని చెప్పులు, వాద్య పరికరాలు, ఎరువుల తయారీలో ఉపయోగిస్తారు. ✪ వీటి రవాణా జరగకుండా చూడాల్సిన పశుసంవర్ధక, పోలీస్, మార్కెటింగ్ శాఖలు కళ్లుమూసుకున్నాయి. ✪ హనుమాన్ జంక్షన్ సంతలో కొనుగోలు చేసి వరంగల్ జాతీయ రహదారి గుండా హైదరాబాద్ పరిధిలోని బహదూర్‌పురా కబేళాకు నిత్యం పశువులను తరలిస్తున్నారు. ఇటీవల అందిన ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేపట్టిన అధికారులు ఏదులాబాద్ మార్గంలో కంటైనర్‌లో 31 ఆవులు, 35 ఎద్దులను రవాణా చేస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. ✪ దీనిపై ఎన్టీఆర్, కృష్ణా పశుసంవర్ధకశాఖ జేడీలు హనుమంతరావు, నరసింహులు మాట్లాడుతూ.. పోలీసు, రవాణా, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో పశువుల అక్రమ రవాణాను అరికడతామన్నారు.

పోలీసుల నిర్లిప్తత..

కొంతకాలం కిందట ఉత్తరాంధ్ర నుంచి గోవులను కబేళాకు తరలిస్తుండగా గోసంరక్షణ సమితి సభ్యులు వాహనంతో సహా ఆత్కూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. పోలీసుల సమక్షంలోనే మాఫియా బృందం గోసంరక్షణ సమితి సభ్యులపై దాడికి తెగబడ్డారు. పోలీసులు మాత్రం ప్రేక్షకపాత్ర వహించి ఉదాసీనంగా వ్యవహరించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో హనుమాన్‌జంక్షన్ సీఐ, ఆత్కూరు ఎస్సైని వీఆర్‌కు పంపారు. ఈ ఉదంతం పశువుల అక్రమ రవాణాలో పోలీసుల నిర్లిప్తతకు అద్దం పడుతోంది.

ఏడాదిగా కలవలేదన్నా.. వినలే!

శ్రవణ్ సాయి హత్య కేసులో ముమ్మర విచారణ

అమీన్‌పూర్ (హైదరాబాద్): బీరంగూడ సృజన లక్ష్మీనగర్‌లో చోటుచేసుకున్న బీటెక్ విద్యార్థి శ్రవణ్ సాయి హత్య కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగుతుంది. విచారణలో కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. గతంలో హెచ్చరించినా వినకుండా, ఇద్దరు కలిసి తిరుగుతున్నారని తెలియడంతో.. యువతి తల్లి మాట్లాడుదామని మంగళవారం యువకుడిని ఇంటికి పిలిచినట్లు సమాచారం. తాను ఏడాదిగా యువతిని కలవలేదని యువకుడు చెప్పినా.. వినకుండా వాగ్వాదానికి దిగారు. ఆ క్రమంలోనే బ్యాట్‌తో తల్లి మొదట కుమార్తెపై దాడి చేసిందని.. దాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన యువకుడిని విచక్షణ రహితంగా కొట్టినట్లు తెలుస్తోంది. యువకుడి తలకు, వీపు వెనక తీవ్ర గాయాలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. యువకుడికి ఎవరూ లేరనే విషయాన్ని గుర్తించే తీవ్రంగా కొట్టి ఉంటారని.. తీవ్ర అస్వస్థతకు గురైనా ఆసుపత్రికి తరలించకుండా 18 గంటలు ఇంట్లోనే నిర్బంధించడంతో ప్రాణాలు పోయాయని పోలీసులు చెబుతున్నారు. దాడి సమయంలో యువతి తల్లి, సోదరుడు, మేనమామ, తల్లితో సహజీవనం చేస్తున్న వ్యక్తి ఇంట్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని గురువారం స్టేషన్‌కు పిలిపించి విచారించారు. చేయి విరగడంతో యువతి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. శ్రవణ్‌సాయిని ఏ స్థితిలో ఆసుపత్రికి తీసుకొచ్చారు? ఎవరెవరు వెంట ఉన్నారు? గాయాల పరిస్థితి.. తదితర వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనకు తానే కారణమని యువతి తల్లి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.



పోర్టు, హైవే అనుసంధానానికి 0.58 ఎకరాలు

కలెక్టరేట్ (మచిలీపట్నం): గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నుంచి ఎన్‌హెచ్-216కు అనుసంధాన రహదారి నిమిత్తం అవసరమైన సర్కారు భూమిని కేటాయించాలని ప్రభుత్వం కలెక్టర్ బాలాజీని ఆదేశించింది. పోర్టుకు రోడ్డు, రైల్ కనెక్టివిటీ కోసం మచిలీపట్నం ఉత్తర మండల పరిధిలోని కరగ్రహారంలోని ఆర్ఎస్ నం.28-5, 30-1, 251-1, 253-8ల్లోని ప్రభుత్వ భూమి 0.58 ఎకరాలను.. ఏపీ మారిటైం బోర్డుకు అప్పగించే అధికారాన్ని కలెక్టర్‌కు కల్పిస్తూ.. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

రహదారి.. ప్రమాదకరంగా మారి..

గుడివాడ పట్టణం సత్యనారాయణపురం ఐఎంఏ హాల్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు గుంతలో దిగబడి పోయింది. రైల్వే గేటు తీసిన సమయంలో ఒక్కసారిగా వాహనాలు రావడంతో లారీని తప్పించే క్రమంలో ఈ ఘటన జరిగింది. సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. - గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

మత్తు.. భవిత చిత్తు

గతేడాది నుంచి నవంబరు వరకు కేసులు: 62
అదుపులోకి తీసుకున్న వారు: 261
మైనర్లు:15 పట్టుబడిన గంజాయి: 650 కేజీలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

గంజాయి, ఇతర మత్తు పదార్థాలు యువత, బాలల జీవితాలను చిత్తుచేస్తున్నాయి. కొందరు చాక్లెట్లు, ఇతర పదార్థాల ద్వారా వాటిని విద్యార్థులకు అలవాటు చేసి, క్రమంగా బానిసలుగా మార్చుతున్నారు. మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. గంజాయి దుష్ప్రభావాలపై ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నా, పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా పూర్తిస్థాయిలో కట్టడి చేయలేకపోతున్నారు. మచిలీపట్నం, గుడివాడ, పెనమలూరు, గన్నవరం తదితర నియోజకవర్గాల్లోని విద్యా సంస్థలు, పర్యాటక ప్రాంతాలు, పట్టణాల్లోని పలు ప్రాంతాల్లో యువకులు, బాలలు ఎక్కువగా గంజాయికి బానిసలవుతున్నారు. పలు ప్రాంతాల్లో సిగరెట్ల మాదిరి విక్రయాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

యువతే లక్ష్యంగా విక్రయాలు

ఉదంతాలు ఇలా.. గుడివాడలోని ఓ కళాశాలలో పరీక్ష రాసేందుకు వచ్చిన ఇంటర్ విద్యార్థి జేబులో గంజాయి పొట్లాలు బయటపడ్డాయి. ఈ విషయమై మందలించినందుకు సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. విషయం బయటపడితే విద్యా సంస్థ పేరు దెబ్బతింటుందని గుట్టుచప్పుడు కానివ్వలేదు. ★ కొన్నాళ్ల కిందట మచిలీపట్నంలోని ఓ పాఠశాల విద్యార్థి బ్యాగులో గంజాయి పొట్లాన్ని ఉపాధ్యాయుడు గమనించారు. తల్లిదండ్రులకు చెప్పగా నిర్ఘాంతపోయారు. ★ బందరులో కొందరు ఆకతాయిలు ఓ బడిఈడు పిల్లోడిని పరిచయం చేసుకొని రోజూ ఇంట్లో డబ్బులు దొంగిలించుకొస్తే గిఫ్టులు ఇస్తామని నమ్మించి, డబ్బులు తీసుకుని.. అందరూ వెళ్లిపోయాక ఆ పాఠశాల వద్దే గంజాయి తాగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ★ ఇటీవల పెనమలూరులోని ఓ పచారీ కొట్టులో సిగరెట్ ఇవ్వలేదని గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు దుకాణంలో ఉండే భార్యాభర్తలపై కర్రలు, బీరు సీసాలు, ఇటుక రాళ్లతో దాడి చేశారు.

డ్రోన్లతో పర్యవేక్షిస్తున్నాం..

గంజాయి కట్టడిపై పకడ్బందీ చర్యలు చేపడుతున్నాం. జిల్లాలోని పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాం. అనుమానిత ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తున్నాం.
-ఎస్పీ, విద్యాసాగర్‌నాయుడు

(c) eenadu

దుర్గమ్మకు ఇరుముడుల సమర్పణ

అన్నప్రసాదం స్వీకరిస్తూ..

హోమ గుండంలో నేతి కొబ్బరి కాయలు వేస్తున్న భవానీలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భవానీ దీక్షల విరమణ గురువారం ప్రారంభమైంది. మండల, అర్ధ మండల దీక్షలు స్వీకరించిన భవానీ దీక్షాధారులు వేకువ జామున 3 గంటల నుంచి గిరిప్రదక్షిణ పూర్తి చేసుకుని సీతమ్మ వారి పాదాల సెంటర్ సమీపంలోని కంపార్ట్‌మెంట్లకు చేరారు. కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి నుంచి క్యూలైన్లలో దర్శనానికి వెళ్లారు. ఉదయం 6 గంటలకు అమ్మవారి ప్రధాన ఆలయం నుంచి ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, స్థానాచార్య శివప్రసాద శర్మ, వేదపండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కనకదుర్గానగర్‌లో 6.30 గంటలకు నిర్వహించిన అగ్నిప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఈవో శీనానాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం క్యూలైన్లలో వేచి ఉన్న భవానీ దీక్షాధారులను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. దర్శనం అనంతరం అన్నప్రసాద తయారీ కేంద్రం మొదటి అంతస్తులో గురు భవానీల సమక్షంలో ఇరుముడులు సమర్పించారు. నేతి కొబ్బరికాయను హోమగుండంలో వేసిన భవానీ దీక్షాధారులు కేశఖండన శాలలో తలనీలాలు సమర్పించారు.

తొలి రోజు విశేష స్పందన

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణలు గురువారం ప్రారంభమయ్యాయి. బుధవారం అర్ధరాత్రి నుంచే భవానీ మాలధారణ భక్తులు ఆలయానికి చేరుకున్నారు. దుర్గగుడి టోల్‌గేట్ నుంచి బ్రాహ్మణవీధి మీదుగా భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.

* మొదటి రోజు రూ.15 లడ్డూల ద్వారా రూ.8,415, రూ.100 లడ్డూల ద్వారా 31,65,000.
* కేశఖండన ద్వారా రూ.2,35,480, మిగతా సేవల ద్వారా రూ.4,090 మొత్తం రూ.34,12,985 ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు ప్రకటనలో వెల్లడించారు. అల్పాహారం 7500 మందికి, అన్నప్రసాదం ఎనిమిది వేల మందికి పంపిణీ చేశారు.

మొదటి రోజు అవస్థలమయం.. గిరిప్రదక్షిణలో భక్తులు అవస్థలు పడ్డారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున

వైద్య శిబిరంలో కనిపించని సిబ్బంది

ఏర్పాటైన వైద్య శిబిరాల్లో సిబ్బంది ఎవ్వరూ లేక పోవడంతో విమర్శలు తలెత్తాయి. కార్పొరేషన్ ద్వారా ఏర్పాటైన మంచినీటి శిబిరాల వద్ద సిబ్బంది కనిపించలేదు.

* పోలీసు శాఖ ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గిరిప్రదక్షిణ మార్గంలో భవానీ భక్తులు నడిచేందుకు వీలుగా ప్లాస్టిక్ డివైడర్‌లను ఏర్పాటు చేశారు.

కోరినన్ని లడ్డూలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ సందర్భంగా దీక్షాధారులకు కోరినన్ని లడ్డూలు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఈవో శీనానాయక్ తెలిపారు. దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణతో కలిసి ఈవో ప్రసాదాలు, అన్నప్రసాద పంపిణీని గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తుల కోరినన్ని లడ్డూలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అన్నప్రసాదం కూడా కావాల్సినంత పెట్టమని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు.

మానసిక వికాసానికి పోటీలు దోహదం

హాజరైనవారినుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: చదువుకోవడం వల్ల విజ్ఞానం కలిగితే.. వివిధ పోటీల్లో పాల్గొనడం వల్ల పిల్లల్లో మానసిక వికాసం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. కొన్నేళ్లుగా ఇలా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల మానసిక వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతున్నారని నిర్వాహకులను అభినందించారు. సిద్ధార్థ ఆడిటోరియంలో మూడు రోజులుగా జరుగుతున్న బాలోత్సవం పిల్లల పండుగ గురువారం ఘనంగా ముగిసింది. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ పిల్లల అభిరుచి, ఆసక్తి, ఆలోచనలకు అనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కొత్తగూడెం బాలోత్సవం వ్యవస్థాపకుడు డాక్టర్ వాసిరెడ్డి రమేశ్‌బాబు మాట్లాడుతూ సృజనాత్మకత పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందన్నారు. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఆర్. కొండలరావు మాట్లాడుతూ గత ఏడేళ్లుగా నిర్వహించిన దానికంటే ఈ ఏడాది ఎంతో చక్కగా, విస్తృతంగా జరిగిందని, ఉత్సవంలో 16,500 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ ప్రదర్శించారన్నారు. బాలోత్సవం గౌరవాధ్యక్షుడు చలవాది మల్లికార్జునరావు, అధ్యక్షుడు ఎస్పీ రామరాజు, మంగళగిరి, తాడేపల్లి బాలోత్సవం అధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు, నిర్వహణ కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, నాగళ్ల విద్యాకన్య, రావి శారద, వెన్న వల్లభరావు, యార్లగడ్డ సుబ్బారావు, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన సృజన: అమరావతి బాలోత్సవం ముగింపు సందర్భంగా కోలాటలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు సందడి చేశారు. శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు చేసి అలరించారు. అమ్మవారి వేషధారణలతో అలరించారు. పల్లె వాతావరణం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి జానపద నృత్యాలు చేశారు. ఏకపాత్రాభినయంతో ఆహూతులను కట్టిపడేశారు. వివిధ అంశాలపై ముఖాభినయాన్ని ప్రదర్శించి సమాజానికి సందేశం ఇచ్చారు. జనరల్ క్విజ్, ఏకాగ్రత, స్పెల్‌బీ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

తయారు చేసిన ప్రాజెక్టులతో..

జానపద సవ్వడి..

ఫ్లాష్‌మాబ్ ప్రదర్శనలో విద్యార్థినులు

ఉర్రూతలూగించిన నృత్యరూపకం

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన జిల్లా తాగునీరు, పారిశుద్ధ్య కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ ఎంపీ ల్యాడ్స్, పీఎం ఏజీవై, సీఎస్ఆర్, జల్‌జీవన్ మిషన్ తదితర గ్రాంట్ల ద్వారా పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించారు. 18 అంగన్‌వాడీ కేంద్రాలు, 169 ప్రభుత్వ సంస్థలు, 6 జడ్పీ పాఠశాలలు, 82 సంక్షేమ వసతిగృహాల్లో పారిశుద్ధ్య సముదాయాల పనులు వెంటనే ప్రారంభించాలని చెప్పారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, బాధ్యులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఏలూరు కాలువ పరిధిలో ముంపు నివారణ పనులు చేపట్టిన నేపథ్యంలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా గన్నవరం, నందివాడ, బాపులపాడు, ఉంగుటూరు మండలాల పరిధిలోని అన్ని చెరువులను నూరుశాతం నింపాలన్నారు. అవసరమైతే బోర్లు వేయించాలని సూచించారు.

మురుగు కాలువల నిర్మాణానికి ఎవరైనా అడ్డుపడితే ఉపేక్షించవద్దన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీఎంహెచ్‌వో యుగంధర్, డీపీవో అరుణ, స్వచ్ఛాంధ్ర కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

15 లోగా నివేదికలు సమర్పించండి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన పూర్తి నివేదికలను ఈ నెల 15 లోపు అందచేయాలని కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు ఈ నెల 17, 18 తేదీల్లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అంశాల్లో ఏవైనా మార్పులుంటే వాట్సప్ గ్రూపు ద్వారా తెలియజేస్తామని చెప్పారు. సమావేశంలో కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డ్వామా, డీఆర్‌డీఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, ఆర్అండ్‌బీ ఈఈ లోకేశ్, జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పనితీరు ఆధారంగా అధికారులకు ర్యాంకులు

కలెక్టర్ బాలాజీకి అభినందనలు తెలుపుతున్న జేసీ నవీన్, అధికారులు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: డిజిటల్ పాలనలో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచేలా కృషిచేసిన కలెక్టర్ డీకే బాలాజీకి.. జిల్లా అధికార యంత్రాంగం అభినందనలు తెలిపింది. కలెక్టరేట్‌లో జేసీ నవీన్, జిల్లా అధికారులు గురువారం కలెక్టర్‌ను దుశ్శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ-కార్యాలయం ద్వారా స్వీకరించిన 1,482 దస్త్రాల్లో.. 1,469ని వేగవంతంగా పరిష్కరించడం ద్వారా జిల్లాను కలెక్టర్ అగ్రస్థానంలో నిలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దస్త్రాల పరిష్కారంలో మూడో స్థానంలో నిలిచిన జేసీ నవీన్ అభినందనీయులని కొనియాడారు. అధికారుల పనితీరు ఆధారంగా వారికి ర్యాంకులు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్‌జాహిద్, కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డీఎస్‌వో మోహన్‌బాబు, జిల్లా ఉద్యానవన అధికారిణి జ్యోతి, డీఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొరమేను చేపల పెంపకం షెడ్డు ప్రారంభం

చేపల పెంపకాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పెదపారుపూడి, న్యూస్‌టుడే: అన్ని రంగాలలో ఆర్థికంగా మహిళలు బలోపేతం కావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మండలంలోని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ద్వారా కొరమేను చేపల పెంపకం షెడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీలకు 75% రాయితీతో కొరమేను పిల్లల పెంపకానికి ప్రభుత్వం నిధులు ఇస్తుందన్నారు. తమ్ములంపాడు గ్రామంలో డ్వాక్రా మహిళలు 20 సెంట్ల స్థలంలో రూ.4.40 లక్షలు వెచ్చించి చేపల పెంపకం చేపట్టడం జరిగిందన్నారు. 8 నెలల్లోనే సుమారు రూ.2.5 లక్షల ఆదాయం పొందవచ్చునని అన్నారు. వెలుగు ఏపీఎం మహంకాళరావు, తహసీల్దారు శ్రీనునాయక్, ఎంపీడీవో విమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

కృష్ణావిశ్వవిద్యాలయం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రాంగణ ఎంపికల నిమిత్తం కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపకులపతి కె. రాంజీ అన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలోనే ప్రాంగణ ఎంపికలు కూడా ఉంటాయని చెప్పారు. రెండు వారాల్లో మరిన్ని బహుళజాతి సంస్థలు ప్రాంగణ ఎంపికల నిమిత్తం వస్తాయని, విద్యార్థులు అవసరమైన నైపుణ్యాలతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణ ఎంపికల డైరెక్టర్ వైకే సుందరకృష్ణ మాట్లాడుతూ ఇంజినీరింగ్, ఎంసీఏ విద్యార్థులకు ఈ నెల 17 వరకు కృత్రిమ మేధపై శిక్షణ ఇస్తామని చెప్పారు. సమన్వయకర్తలు కిశోర్, అలీమీర్జా, విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపకులపతి రాంజీ

డీఈవోగా బాధ్యతల స్వీకరణ

యూవీ సుబ్బారావు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో)గా యూవీ సుబ్బారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యాశాఖాధికారులు, జిల్లా కార్యాలయ సిబ్బంది ఆయనను సత్కరించి, అభినందనలు తెలిపారు. అనంతరం సుబ్బారావు.. కలెక్టర్ డీకే బాలాజీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో విద్యాశాఖ పరంగా మెరుగైన ఫలితాలు సాధించేలా తన వంతు కృషిచేస్తానని తెలిపారు.

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఎంఎస్ బేగ్

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్‌ను నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 2019 వరకు వైకాపాలో కొనసాగారు. పశ్చిమ నియోజకవర్గానికి ఎమ్మెల్యే సీటు వెలంపల్లి శ్రీనివాసరావుకు కేటాయించడంతో ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేశారు.

డిపాజిట్ సొమ్ము వడ్డీతో సహా చెల్లించండి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: డిపాజిట్ చేసిన సొమ్మును వడ్డీతో సహా చెల్లించాలని శాశ్వత లోక్‌అదాలత్ గురువారం తీర్పు చెప్పింది. మచిలీపట్నంకు చెందిన ఎం.దుర్గాకల్యాణి సహారా ఇండియా మచిలీపట్నం శాఖలో 2012 ఏప్రిల్ 30న రూ.10వేలు డిపాజిట్ చేశారు. ఆ సంస్థ చెప్పిన మార్గదర్శకాల ప్రకారం 2012 ఏప్రిల్ 30 నాటికి రూ.26,120 చెల్లించాల్సి ఉండగా.. గడువు దాటినా ఆ సొమ్ము ఇవ్వలేదు. దీంతో ఆమె శాశ్వత లోక్‌అదాలత్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ అనంతరం డిపాజిట్ సొమ్మును 6 శాతం వడ్డీతో చెల్లించాలని, పరిహారం రూ.2వేలు, ఖర్చుల నిమిత్తం రూ.1000 ఇవ్వాలని సహారా సంస్థను ఆదేశిస్తూ శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ ఒ. వెంకటనాగేశ్వరరావు, సభ్యులు ఎస్.నరసింహారావులు తీర్పుచెప్పారు.

నగలుతో పాటు పరిహారం కూడా ఇవ్వాలి .. మచిలీపట్నంకు చెందిన ఎస్. పద్మజ 2016 ఫిబ్రవరి 18న 40 గ్రాముల బరువున్న రెండు బంగారు గాజులు, చైను తాకట్టుపెట్టి స్థానిక కెనరా బ్యాంకు బ్రాంచిలో రూ.60వేలు రుణం తీసుకున్నారు. అనంతరం అప్పు తీర్చేందుకు ఆమె బ్యాంకుకు వెళ్లగా.. అప్రయిజర్ నగలు మాయం చేసిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అధికారులు చెప్పారు. కాలయాపన చేస్తూ నగలు ఇవ్వక పోవడంతో శాశ్వత లోక్ అదాలత్‌లో పద్మజ ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ నిర్వహించి.. నగలు తాకట్టు పెట్టిన తేదీ నుంచి ఇప్పటి వరకు వడ్డీతో బ్యాంకు రుణం చెల్లించాలని, బ్యాంకు అధికారులు ఆమెకు నగలు ఇవ్వాలని శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ ఒ. వెంకటనాగేశ్వరరావు, సభ్యులు ఎస్.నరసింహారావులు తీర్పుచెప్పారు. నగలు ఇవ్వకపోతే గ్రాముకు(22క్యారెట్లు) రూ.11925 చొప్పున విలువ కట్టి ఫిర్యాదుదారుకు అందజేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. మానసిక ఆందోళన కలిగించినందుకు రూ.2వేలు, ఇతర ఖర్చుల నిమిత్తం రూ.2వేలు అదనంగా ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు.

బీడీఎస్ మూడో విడతలో 200 సీట్ల భర్తీ

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు దంత వైద్య కళాశాలల్లో రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన బీడీఎస్ కన్వీనర్ కోటా 200 సీట్లకు నిర్వహించిన మూడో విడత కౌన్సెలింగ్ సీట్ల ఖరారును విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం గురువారం వెల్లడించింది. మొత్తం సీట్లన్నీ భర్తీ కాగా.. సీట్లు సాధించిన విద్యార్థులు ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా ఆయా కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. ఇంకా కళాశాలల్లో చేరని సీట్లకు సంబంధించి త్వరలో 'స్ట్రే' వేకెన్సీ కౌన్సెలింగ్ చేపడతామన్నారు. ఇప్పటికే మొదటి బీడీఎస్ తరగతులు అక్టోబరు 13వ తేదీ నుంచి ప్రారంభించారు.

బీడీఎస్ యాజమాన్య సీట్లకు ఐచ్ఛికాలు.. రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన బీడీఎస్ యాజమాన్య కోటా ప్రవేశానికి నిర్వహిస్తున్న మూడో విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి అర్హత కలిగిన అభ్యర్థులు ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి 15వ తేదీ ఉదయం 11.30 గంటల మధ్య ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు 'బి1' కేటగిరీలో 55, 'బి2' కేటగిరీలో 110, ఎన్నారై 'సి' కేటగిరీలో 79 కలిపి మొత్తం 244 సీట్లు అందుబాటులో ఉంచారు.

అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయాల్సిందే

మాట్లాడుతున్న నారగోని. చిత్రంలో అయ్యన్నబాబు, శ్రీనివాసనాయుడు, జైబాబు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఏళ్ల తరబడి రెండు మూడు కులాలే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నాయని.. అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాల్సిన అవసరం ఉందని జాతీయ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ ఛైర్మన్ వీజీఆర్ నారగోని అన్నారు. 'అన్నివర్గాలు, కులాలకు రాజకీయ న్యాయం'అనే అంశంపై గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీలు, బీసీలు ఐకమత్యంతో రాజ్యాధికారం చేజిక్కించుకోవాలని పిలుపునిచ్చారు. దీని కోసం త్వరలోనే అన్ని జిల్లాల్లో ప్రజాచైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు లక్షల ఓట్లు కలిగిన ప్రతి కులానికీ ఒక ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని, జనగణన, కులగణను వెంటనే చేపట్టాలని కోరారు. బీసీ సంఘర్షణ సమితి ఏపీ అధ్యక్షుడిగా జయచంద్రగౌడ్‌ను నియమించారు. రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు వీరంకి అయ్యన్నబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జి. శ్రీనివాసనాయుడు, జైబాబు, కె. ఎన్.శ్రీధర్, వేల్పుల శ్రీనివాస్, రాజు, నాదెళ్ల సుధాకర్, పద్మిని, వారణాసి మురళీకృష్ణ, చిట్టిబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

నిందితులను కస్టడీకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు

అంతదాస్, రాజు, మిథున్ దాస్, హాజీలను తీసుకొస్తున్న పోలీసులు

ఈనాడు, అమరావతి: మద్యం కేసులో నలుగురు నిందితులను ఎక్సైజ్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఎక్సైజ్ కోర్టు ఇచ్చిన ఆదేశాలతో నెల్లూరు కారాగారంలో రిమాండ్‌లో ఉన్న అంతదాస్, మిథున్‌దాస్, సయ్యద్ హాజీ, కట్టా రాజులను ఐదు రోజుల కస్టడీకి తీసుకుని విజయవాడ తరలించారు. వీరికి నెల్లూరు కేంద్ర కారాగారంలోనే వైద్య పరీక్షలు చేయించి బస్సులో విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరు వచ్చేసరికే రాత్రి 7 గంటలు దాటింది. దీంతో వీరిని తొలి రోజు ప్రశ్నించేందుకు వీలు కాలేదు. ఈనెల 15వ తేదీ వరకు వీరిని పోలీసులు ప్రశ్నించనున్నారు. అప్పటివరకు వీరిని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌లోనే ఉంచుతారు.

మద్యం కేసులో నిందితుల పిటిషన్లపై విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: మద్యం కేసులో నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై సిట్ అధికారులు కౌంటర్లు దాఖలు చేసేందుకు విచారణను ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. అనిల్ చోఖ్రా (ఏ49) పిటిషన్‌ను 15వ తేదీకి, చాణక్య (ఏ8) దాఖలు చేసుకున్న పిటిషన్‌ను 12వ తేదీకి వాయిదా పడింది. జైలులో తమకు వసతులు కల్పించాలని అనిల్ చోఖ్రా, వెంకటేష్ నాయుడు పిటిషన్లపై కౌంటర్లు వేసేందుకు 15వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. బెయిల్ ఆంక్షలను సడలించాలని బాలాజీ గోవిందప్ప వేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా పడింది.

సత్యవర్ధన్ అపహరణ కేసులో కొమ్మా కోట్లు..

ఈనాడు, అమరావతి: సత్యవర్ధన్ అపహరణ, దాడి కేసులో వంశీ ప్రధాన అనుచరుడైన కొమ్మా కోట్లు (ఏ2)ను కస్టడీకి ఇవ్వాలని పటమట పోలీసులు ఎస్సీ, ఎస్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో మరిన్ని కోణాలను వెలికితీయాల్సి ఉందని, ఈ నేపథ్యంలో నిందితుడిని రెండు రోజుల కస్టడీకి ఇవ్వాలని ఆ పిటిషన్‌లో పోలీసులు అభ్యర్థించారు. బెయిల్ మంజూరు చేయాలని నిందితుడు పిటిషన్ వేశారు. ఈ రెండు పిటిషన్లపై నోటీసుల నిమిత్తం శుక్రవారానికి కోర్టు వాయిదా వేసింది.

అద్దేపల్లి జనార్దనరావును కస్టడీ కోరుతూ..

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడైన అద్దేపల్లి జనార్దనరావు (ఏ1)ను మరోసారి విచారించేందుకు అనుమతించాలని ఎక్సైజ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో కుట్రకు సంబంధించి ఏ1ను మరింత లోతుగా విచారించాలని, ఎక్సైజ్ కోర్టులో వేసిన పిటిషన్‌లో అభ్యర్థించారు. తిరుమలశెట్టి శ్రీనివాసరావు (ఏ13), చెక్కా సతీష్ (ఏ17) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. వీటిపై తీర్పును ఈనెల 18న వెల్లడించనున్నట్లు న్యాయాధికారి ప్రకటించారు.

సంజయ్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖ, సీఐడీ డీజీగా పనిచేసిన కాలంలో అక్రమాలకు పాల్పడ్డారని నమోదైన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్ గురువారం ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. దీనిపై ఇరుపక్షాల వాదనలు పూర్తి అయ్యాయి. తీర్పును ఈనెల 15వ తేదీకి వెల్లడించనున్నట్లు న్యాయాధికారి భాస్కరరావు ప్రకటించారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆83338 33368

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకుల లో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆814229 2071

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆99590 21122, 96038 42233

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

విజయవాడ ఎనికేపాడులో 2nd ఫ్లోరు నందు 1100S.Ft. గల 2BHK ఫ్లాట్ వెస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్‌తో 35 లక్షలకే అమ్మకం. ✆ 86396 33455

PLOT FOR SALE

4 గ్రా. గోల్డ్ ఫ్రీ. బండిపాలెంలో 60అ. రోడ్డుకు, ఇళ్ళ దగ్గర పంచాయతీ ప్లాట్లు & 12 గ్రా. గోల్డ్‌ఫ్రీ. కంచికచర్ల- అమరావతి ORRకి 200మీ లోపు CRDA ప్లాట్లు. రి.జి.ఫ్రీ ✆88018 03689

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్ ఫేసింగ్ CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆9959645468

PLOTS FOR SALE
శుభగృహ ప్రాజెక్ట్స్ వారి సుకృతి సిగ్నేచర్ CRDA, RERA అప్రూవ్డ్ లేఅవుట్‌లో నిర్మాణానికి రెడీగా విజయవాడలో రామవరప్పాడు రింగ్ దగ్గరగా అందుబాటు ధరలో 183, 200 గజాలు విల్లా ప్లాట్స్ అందుబాటులో కలవు.
99855 51446
98481 80666

SHOP FOR SALE

నందిగామ ఓల్డ్‌హైవే లక్ష్మీప్రసన్న థియేటర్ సెంటర్ నందు నూతనముగా నిర్మించిన 2 షాపులు & 2 ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రామకృష్ణ. ✆ 99498 94028

TO LET

COMMERCIAL

2700Sft Office Space for Lease on 2nd Floor in Punnaih & Vajramma Complex Below Tata Capital In HDFC Bank Bldg. Opp: Maris Stella College ✆95507 17832, 98490 02025

WANTED

విజయవాడలో ప్లే స్కూల్ కోసం డూప్లెక్స్ లేదా 500 గజాలు ఉన్న Independent House ఇల్లు లీజ్‌కు కావలెను. Cell: 96678 99196

JOBS

Wanted Female Telecallers. Qul: any Degree, Salary:Up To 15000+Incentives, Job Location: Benzcircle, & Kankipadu. ✆98481 72444

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

విజయ గౌతమ ల్యాండ్ ప్రోపర్టీస్ (రియల్ ఎస్టేట్) గాంధీనగర్ ఆఫీసు నందు రిసెప్షనిస్ట్‌గా పని చేయుటకు ఇంటర్ చదివిన లేడీ కావలెను. ✆ 98492 21955.

నూతనముగా ప్రారంభించిన ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థకు రిటైర్డ్ స్టేట్, సెంట్రల్ ఎంప్లాయీస్, బ్యాంకర్స్ ఆడిటర్స్ కావలెను. ✆ 99120 24720

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A: 25-30Y, Sal:18-25K Qul. డిగ్రీ ✆ 99495 58181, 81215 58181

దివ్య ఇమేజింగ్ సెంటర్ పటమట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్‌లు మేనేజర్, టైపిస్ట్ (మెడికల్ ట్రాన్స్క్రిప్ట్) X-RAY, CT MRI టెక్నీషియన్స్ కావలెను. ✆ 98491 50699, 63091 02019

విజయవాడ ఫార్చ్యూన్ మురళీ పార్క్ రోడ్ కరావి జేకరి వెనుక వీధిలో ఆఫీస్ నందు కలెక్షన్‌కు చురుకైన యువకులు కావలెను. ✆ 81422 24444

M.R. Estates నందు సేల్స్ మేనేజర్స్ (M/F) కావలెను. జీతం 10వేలు+3వేలు. ఇన్సెంటివ్ కలదు. వయస్సు 30 సం||లలోపు వారికి ప్రాధాన్యత. విజయవాడ. 92900 95959.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3సం||ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం||ల లోపువారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

DRIVERS

విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు అనుభవం గల కార్ డ్రైవర్లు కావలెను. ✆ 96189 62917, 90140 84525.

విజయవాడలో ఇన్నోవా కారు నడుపుటకు హైవేలలో కారు నడిపిన అనుభవం 3సం||-5సం|| ఉన్న ఫుల్‌టైమ్ కారు డ్రైవర్ కావలెను. వయస్సు 25 సం|| - 35 సం||లోపు. ✆ 96184 24888.

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

పాడి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

సంఘాల అధ్యక్షులకు చెక్కులు పంపిణీ చేస్తున్న నగేశ్

పెడన: పాడి రైతుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ అధిక ప్రాధాన్యమిస్తోందని యూనియన్ డైరెక్టర్ అర్జా నగేశ్ చెప్పారు. స్థానిక కప్పలదొడ్డి పాల సొసైటీలో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో గుడ్లవల్లేరు చిల్లింగ్ కేంద్రం పరిధిలోని 98 పాల సొసైటీలకు రూ.49.24లక్షల బోనస్ అందజేశారు. చిల్లింగ్ కేంద్రం మేనేజరు పిట్టా దామోదర కృష్ణ గోపీనాథ్ మాట్లాడుతూ.. పాడి రైతులు మరింత ఆర్థిక ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కప్పలదొడ్డి సొసైటీ అధ్యక్షుడు మాదం శ్రీనివాసరావు, వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ధర వరలు

టమాట 31, వంగ 20, బెండ 44, పచ్చి మిర్చి 44, కాకర 38, క్యాబేజీ 24, క్యారెట్ 44, దొండ 37, బంగాళదుంప 29, ఉల్లి పాయలు 23, గోరుచిక్కుడు 48, దోస 34, సొర 15.20, అరటికాయ 7.8, చిక్కుళ్లు 50,బీర 46, చామదుంప 28,ముల్లంగి 20/15, కంద 45, బీట్‌రూట్ 40, కీరదోస 32, బీన్స్ 90, క్యాప్సికం 68, అలసందలు 45, చిలకడదుంప 40, కొత్తిమీర 17/08, పుదీనా 15/05 శుక్రవారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు

సినిమాలు

రేవతి: అఖండ-2
సిరికృష్ణ: అఖండ-2
సిరివెంకట: అఖండ-2
- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

నగరంలోని బైపాస్ రోడ్డులో రహదారి పక్కన వేసిన ఖాళీ కొబ్బరి బొండాలు తొలగించక పోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు. - మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

స్పందన వందనం

దేశస్థాయి గుర్తింపు ప్రశంసనీయం

సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: దేశ స్థాయిలో ఎస్బీఐ మచిలీపట్నం రీజియన్ మొదటి స్థానంలో నిలవడం ప్రశంసనీయమని విశ్రాంత ఏజీఎం ఎలిజెన్ఎస్వీవీడీ హనుమంతరావు అన్నారు. ఎస్బీఐ 600 క్విజ్‌లో పరిధిలో ఉత్తమ పని తీరుతో మచిలీపట్నం రీజియన్ ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా నగరంలోని హిందూ కళాశాలలో ఎస్బీఐ ప్రాంతీయ శాఖ ఏజీఎం ఎస్.సుబ్రహ్మణ్యంను గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ.. బ్యాంకు ద్వారా కళాశాలలో అనేక వసతులు సమకూర్చి, పేద విద్యార్థులకు సుబ్రహ్మణ్యం మేలు చేశారన్నారు. అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషితో ఈ గుర్తింపు లభించిందని సన్మాన గ్రహీత తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ పి. లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్వాన దారులకు మహర్దశ!

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బందరు, పెడన నియోజకవర్గాల్లోని పలు గ్రామాల ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షం పడినా గోతులు ప్రమాదకరంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తాజాగా పలు మార్గాల అభివృద్ధికి నిధులు కేటాయించింది. దీంతో అధికారులు పనులు ప్రారంభించే దిశగా కార్యాచరణ చేపట్టారు.

బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి నుంచి నరసాపురంచెరువు మార్గం అడుగులోతు గుంతలతో అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికే అనేక ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. పెడన మండలం కొంకేపూడి నుంచి ఉరుమనుక వెళ్లే రహదారి అభివృద్ధి చేయాలని ప్రజలు ఏళ్ల తరబడి మొత్తుకుంటున్నారు. గూడూరు మండలం రాయవరం నుంచి పోలవరం వెళ్లే దారి గుంతమయంగా తయారైంది. బందరు మండలంలోని వివిధ గ్రామాల్లో అనేక ప్రధాన రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తాజాగా సాస్కీ పథకంలో 17 ప్రధాన రహదారుల అభివృద్ధికి రూ.28.64 కోట్లు విడుదల చేసింది.

తాళ్లపాలెం- జొన్నలవారిమోడి మార్గం ఇలా..

మండలం	మంజూరైన నిధులు (రూ.కోట్లు)	అభివృద్ధి చేయనున్న రోడ్లు
బందరు	19.27	11
పెడన	4.13	02
గూడూరు	2.32	02
బంటుమిల్లి	2.10	01
కృత్తివెన్ను	0.82	01

బందరు మండలంలో అత్యధికంగా 11 రహదారులు అభివృద్ధి చేయనున్నారు. పల్లెపాలెం నుంచి తాళ్లపాలెం, పోతేపల్లి నుంచి పిల్లంగోళ్లపాలెం, శివగంగపాలెం నుంచి పెడన మండలం కాకర్లమూడి మీదుగా బుద్ధాలపాలెం, తాళ్లపాలెం నుంచి జొన్నలవారి మోడి, క్యాంప్‌బెల్‌పేట నుంచి బందరు పోర్టు, కమ్మవారిచెరువు నుంచి వెంకటరాంపురం, హుస్సేన్‌పాలెం నుంచి బొర్రపోతుపాలెం తదితర రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఈ పరిణామంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్వరితగతిన పనులు

రహదారుల అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా టెండరు ప్రక్రియ పూర్తి చేసి, వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నాం. ఆ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందికి కూడా ఆదేశాలు జారీ చేశాం. అతి త్వరలోనే పనులు ప్రారంభమవుతాయి.

- నగేష్‌కుమార్, పంచాయతీరాజ్ డీఈ, మచిలీపట్నం

పూర్వ విద్యార్థి వితరణ

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్లవోలు మెయిన్ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి నల్లగుళ్ల దుర్గాప్రసాదు రూ.10,110 అందజేశారు. ఆ మొత్తాన్ని విద్యార్థుల అవసరాలకు వినియోగించాలని ప్రధానోపాధ్యాయుడు కె.రాంబాబును కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి బియ్యం..

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రం బంటుమిల్లి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద స్వాములు, భవానీలు ఇతర దీక్షాధారులకు నిత్యాన్నదానం జరుగుతోంది. ఎల్వీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, జనసేన నాయకుడు లింగం నాగేశ్వరరావు శుక్రవారం 500 కేజీల బియ్యం అన్నదానం కోసం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సన్మానించారు. పీఏసీఎస్ ఛైర్మన్ యిల్లూరి లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కృషి

చిన్నతుమ్మిడిలో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

లక్ష్మీపురం, చినపాండ్రాక (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, చినపాండ్రాక జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్మించిన అదనపు తరగతుల భవనాలను, లక్ష్మీపురంలో రూ.20.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. లక్ష్మీపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రహరీ, సీతనపల్లి నుంచి వచ్చే తాగునీరు ప్రత్యేకంగా ఇవ్వాలని ఎమ్మెల్యేను గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, డీసీ ఛైర్మన్ నెక్కంటి విజయభాస్కరరావు, జనసేన పెడన సమన్వయకర్త పంచకర్ల సురేష్, నాయకులు తిరుమలశెట్టి చంద్రమౌళి, నాగిడి చెన్నకేశవరావు, కూనసాని చిన్న పాల్గొన్నారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే: పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ముల్లపర్రు, చిన్నతుమ్మిడి ప్రాథమికోన్నత పాఠశాలల్లో నిర్మించిన అదనపు తరగతి గదులను గురువారం ఆయన ప్రారంభించారు. సర్పంచి బొడ్డు మంగమ్మ, ఎంఈవోలు ముబీనా భాను, వెంకటేశ్వరరావు, మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్, సుంకర మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించండి

మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: మచిలీపట్నం హిందూ కళాశాలలో పుస్తక జ్ఞానంతో పాటు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. గురువారం హిందూ కళాశాల ఆవరణలో స్వాగత వేడుకలు, ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ కుటుంబరావు మాట్లాడుతూ సచ్ఛీలత, సమయపాలన, పెద్దలపై విధేయత అలవడితే జీవితంలో ఎదుగుతారన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ ఎలైట్ ఇనిస్టిట్యూట్ అడ్మిషన్స్ డైరెక్టర్ అన్నపూర్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన

ప్రకృతి వ్యవసాయంతో స్థిరమైన ఆదాయం

గూడూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందని జిల్లా ప్రాజెక్టు మేనేజరు పార్థసారథి అన్నారు. పినగూడూరులంక సౌభాగ్య గోసదన్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో గురువారం సీఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ్ సంస్థ నిర్వాహకుడు విజయరామ్.. ప్రకృతి సాగు విస్తరణకు చేస్తున్న కృషిని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ప్రతి గింజా ఆరోగ్యకరమైనదేనన్నారు. విజయరామ్ తాను అవలంబిస్తున్న విధానంపై సీఆర్పీలకు అవగాహన కల్పించడంతో పాటు క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంటలను వివరించారు.

క్షేత్రంలో పంటలను పరిశీలిస్తున్న సీఆర్పీలు

నిర్లక్ష్యం ఆవరించి.. ఆదాయం విస్మరించి..!

పెడన, న్యూస్‌టుడే:

స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని మహిళా వాణిజ్య సముదాయం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. మచిలీపట్నం-గుడివాడ ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న ఈ కాంప్లెక్స్ దీర్ఘకాలంగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. దుకాణాలు శిథిల స్థితికి చేరుకోవడంతో లీజుదారులు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. షట్టర్లకు రంధ్రాలు పడినా పట్టించుకోవడం లేదు. మొత్తం పది దుకాణాల్లో ఇద్దరు మినహా మిగిలిన వ్యాపారులు ఖాళీ చేశారు. ఈ కాంప్లెక్స్ ద్వారా నెలకు రూ.60 వేల ఆదాయానికి ప్రస్తుతం రూ.10వేలు కూడా రావడం లేదు. మున్సిపల్ పాలకవర్గం దీనిపై దృష్టిసారించి వినియోగంలోకి తీసుకురావాలని పుర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మూతపడిన షాపులు

ఉత్సవ దారి.. చెత్తాచెదారంగా మారి!

పెడన, న్యూస్‌టుడే:

పెడనలో పైడమ్మ ఉత్సవాలు జరుగుతున్న వేళ మున్సిపల్ ప్రజారోగ్య విభాగం అధికారులు పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పురపాలక రహదారులు ఎక్కడికక్కడ చెత్తాచెదారంతో నిండి ఉంటున్నాయి. భక్తులు ప్రభలను బంగ్లా స్కూలు రోడ్డులో నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లడం సంప్రదాయంగా వస్తోంది. అయితే గురువారం ఆ రోడ్డు చెత్తాచెదారంతో నిండిపోయి కనిపించింది. పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో సైతం ఇలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. మున్సిపల్ అధికారులు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బంగ్లా స్కూల్ రోడ్డులో..

రేషన్ దుకాణం సీజ్

పట్టుబడిన చౌక బియ్యం

పెడన, న్యూస్‌టుడే: పెడనలో పౌర సరఫరాల అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక బ్రహ్మపురంలోని రేషన్ దుకాణం-9లో 10 క్వింటాళ్ల చౌక బియ్యం, 150 కిలోల చక్కెర అక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించి సీజ్ చేశారు. డ్వాక్రా మహిళ వీణం పార్వతి ఆధ్వర్యంలో ఈ దుకాణం నడుస్తోందని, ఆమె డీలర్‌షిప్‌ను రద్దుచేసినట్లు పీడీఎస్ డిప్యూటీ తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు చెప్పారు. ఈ దాడుల్లో ఏఎస్‌వో ప్రదాన్, వీఆర్వో ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి మొక్కల వితరణ

బంటుమిల్లి: మండలంలోని నెహ్రూనగర్‌కు చెందిన మాజీ సర్పంచి నడా ఉయ్యమ్మ ఫౌండేషన్ తరఫున రూ.6 వేలు విలువ గల 30 కొబ్బరి మొక్కలను పంచాయతీకి అందజేశారు. మంచినీటి చెరువు గట్లపై వీటిని పెంచడం ద్వారా భవిష్యత్తులో పంచాయతీకి ఆదాయ వనరుగా మారతాయనే ఉద్దేశంతో ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. సందయ్య, మునిపల్లి రమేష్, సురేష్, విజయకుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందజేత

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రం బంటుమిల్లిలో విద్యుదాఘాతం కారణంగా సర్వం కోల్పోయిన కోటేశ్వరరావు, లక్ష్మీ కుటుంబ సభ్యులకు ఎల్వీఆర్ ఫౌండేషన్ తరపున జనసేన నాయకుడు లింగం నాగేశ్వరరావు.. రూ.10 వేలు, నిత్యావసర సరకులు గురువారం అందజేశారు. ఆర్ఐ శివశంకర్, వీఆర్వోలు సుదర్శన్, ప్రసాద్, సుజ్ఞానం జనార్దనరావు, పట్టపు నాగబాబు, వీఆర్ఏ కడవకల్లు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా టెట్

పెడన, న్యూస్‌టుడే: నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో టెట్ పరీక్ష రెండో రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గం.ల వరకు జరిగిన పరీక్షకు 180 మంది అభ్యర్థులకు గాను 159 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం సీఎస్ డా.బీఆర్ఎస్ రెడ్డి చెప్పారు.

నిధులు రావాలి.. కష్టాలు తీరాలి!

పెడన, న్యూస్‌టుడే:

పెడన పురపాలక సంఘ పరిధిలో డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధి చెందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మచిలీపట్నం పోర్టుకు సమీపంలో ఉన్న ఈ పట్టణంలో ఎక్కడికక్కడ మురుగు స్తంభిస్తోంది. కొన్నేళ్లుగా ఏర్పాటైన కాలనీల్లో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఈ సమస్య దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉండటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మచిలీపట్నం రోడ్డులోని మేజర్ డ్రెయిన్

మేజర్ డ్రెయిన్లు: 2 కిమీ
మీడియం: 30 కిమీ
పట్టణ విస్తీర్ణం: 12.87 చ.కిమీలు
జనాభా: 35వేలు

కలంకారీ పరిశ్రమకు ప్రసిద్ధి

కొన్నేళ్లుగా పట్టణ విస్తీర్ణం, జనాభా గణనీయంగా పెరుగుతోంది. కలంకారీ పరిశ్రమకు ప్రసిద్ధి చెందడంతో నీటి వినియోగం అధికంగా ఉంటుంది. అయితే ఇప్పటికీ ప్రధాన డ్రెయిన్లు అభివృద్ధి చెందక మురుగు ఎక్కడికక్కడ నిలుస్తోంది. పట్టణంలో జనాభా నివసిస్తోన్న విస్తీర్ణం 8చదరపు కిలోమీటర్లకు 60 శాతం మాత్రమే డ్రెయిన్లు ఉండటం గమనార్హం.

అవుట్‌లెట్లు లేక

పెడనకు నలువైపులా అవుట్‌లెట్లు లేక మురుగు శివారు ప్రాంతాల్లో స్తంభిస్తోంది. బ్రహ్మపురం, డీటీపాలెంల నుంచి వస్తోన్న డ్రెయిన్ల అవుట్‌లెట్లను పంట కాలువల్లో కలిపేయడం చర్చనీయాంశమైంది. రామరాజుపాలెం కాలువలోకి వ్యర్థాలు వదిలేయడం, ఆ పక్కనే ఉన్న వాటర్ వర్క్స్‌కు కాలువ నీటిని వినియోగించడం అభ్యంతరకరంగా మారింది. గూడూరు రోడ్డులోని పంట కాలువలోకి మురుగు వదిలేస్తున్నారు. ఈ సమస్య దీర్ఘకాలంగా ఉన్నా పరిష్కారం కావడం లేదు. గుడివాడ రోడ్డులోని వాద డ్రెయిన్ తూడుతో మూసుకుపోయింది. మచిలీపట్నం రోడ్డులో అవుట్‌లెట్ పంట పొలాలను కలుషితం చేస్తోంది.

ఎస్టీపీలకు ప్రతిపాదనలు

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో మూడు సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గుడివాడ రోడ్డులోని పీహెచ్‌సీ, మచిలీపట్నం రోడ్డులో ద్విచక్ర వాహనాల షోరూం పక్కగా, కట్లపల్లిలో ఆయా ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి. మురుగును శుద్ధిచేసి పంట కాలువల్లో కలపడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. భూసేకరణ పెండింగ్‌లో ఉండగా ఇటీవల ఓ కార్పొరేట్ సంస్థ రూ.3కోట్ల సీఎస్ఆర్ నిధులిచ్చేందుకు ముందుకొచ్చింది. ఎంపీ, ఎమ్మెల్యే చొరవ చూపి మురుగు సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పైడమ్మా.. పాహిమాం!

పెడన, న్యూస్‌టుడే: పెడన గ్రామ దేవత పైడమ్మ ఉత్సవాలు గురువారం 8వ రోజుకు చేరాయి. భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. శిడి బొమ్మలు అనే ప్రభల ఊరేగింపు ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉత్సవాల 9వ రోజు శుక్రవారం అమ్మవారి దర్శనానికి భారీ స్థాయిలో భక్తులు తరలి వస్తారన్న అంచనాలతో దేవాదాయ, పోలీసు శాఖలు విస్తృత ఏర్పాట్లు చేశాయి. పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ చెప్పారు. మచిలీపట్నం-గుడివాడ-బంటుమిల్లి వైపునకు వెళ్లే వాహనాలను బైపాస్ మీదుగా మళ్లిస్తామని తెలిపారు. మొత్తం 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఆలయం వద్ద అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచామని ఈవో గోవాడ వెంకట కృష్ణారావు తెలిపారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

13న సామాజిక భవనం ప్రారంభం

గూడూరు, న్యూస్‌టుడే: మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి కేటాయించిన సీఎస్సార్ నిధులు రూ.65 లక్షలతో గూడూరులో నిర్మించిన బహుళ ప్రయోజన సామాజిక భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 13న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జనసేన నాయకుడు, కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ తలుపుల కృష్ణారావు తెలిపారు. ప్రారంభోత్సవానికి ఎంపీతో పాటు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ హాజరవుతారన్నారు.

వాహన చోదకులు నిబంధనలు పాటించాలి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: వాహన చోదకులు నిబంధనలు పాటించాలని ఎస్సై గణేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం వాహనాల తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 వాహనాలకు సుమారు రూ.6700 జరిమానా విధించినట్లు చెప్పారు.

పేదలకు రగ్గుల పంపిణీ

రగ్గులు ఇస్తున్న డీఎస్పీ రాజా తదితరులు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: పేదలకు అండగా నిలబడటం సామాజిక బాధ్యత అని మచిలీపట్నం డీఎస్పీ సీహెచ్ రాజా అన్నారు. వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300 మంది రోడ్డు పక్కన పడుకున్న పేదలకు డీఎస్పీ రాజా, విశ్రాంత ఎంపీడీవో కృష్ణమోహనరావులు రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు, జె.జగ్గారావు, కె.సీతారామయ్య, దుర్గాప్రసాద్, హరికృష్ణ, స్మైల్ మోహన్, గంగ పాల్గొన్నారు.

డీఈవోని కలిసిన వివిధ సంఘాల నాయకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: జిల్లావిద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన యూవీ సుబ్బారావును గురువారం వివిధ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఇమ్మానియేల్, ప్రధాన కార్యదర్శి యూవీ కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు ఎంవీఎస్ఎన్ ప్రసాద్, డి.చంద్రశేఖర్, కొమ్ము ప్రసాద్‌లతో కూడిన నూతన కార్యవర్గ సభ్యులు డీఈవోని సత్కరించారు. ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంజీ మెహదీ, జిల్లా అధ్యక్షుడు జి.నవీన్‌బాబు, నాయకులు జయరాజు, శ్రీనివాస్, ఇస్మాయిల్, రాంబాబు, అజ్మత్, సతీష్ కుమార్, అస్లామ్, అలీరజా, జిల్లా పీఈటీ అసోసియేషన్, స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ నాయకులు మత్తి అరుణ, రమేష్, నరసింహారావు, ముకుంద్, శివనారాయణ,పశ్రీనివాసరావు, శివ, కుముదావతి, సీతామహాలక్ష్మి, గోవిందరాజు, స్వరాజ్యలక్ష్మి, ఇస్మాయిల్, భవానీ తదితరులు డీఈవోని దుశ్శాలువాలు, పూలదండలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

డీఈవో సుబ్బారావును అభినందిస్తున్న పీఈటీ అసోసియేషన్ నాయకులు

కమ్మేసినా.. కిమ్మనరేం!

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని బీసీ బాలికల విద్యాలయం ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని పిచ్చిమొక్కల పొదలు కమ్మేశాయి. స్తంభానికి ఉన్న దీపం కూడా కనిపించడం లేదు. ఈ విషయమై ఎవరూ పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అవి క్రమేపీ తీగల వెంబడి కూడా వ్యాపిస్తున్నాయి. అలాగే వదిలేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి పొదలు తొలగించేలా చర్యలు కోవాలని స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు కోరుతున్నారు.



నేటి నుంచి కూచిపూడి నాట్యంలో శిక్షణ

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలోని మొవ్వ రోడ్డులోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 12 నుంచి 14 వరకు నాట్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠం విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఈ తరగతుల్లో 'సంగీత సామ్రాజ్య సంచారిణి' అంశంపై శిక్షణ, కూచిపూడి నాట్య చరిత్ర, పరిక్రమణ సిద్ధాంతంపై అవగాహన తరగతులు, డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవానీతో సంగీతం తాళాలపై శిక్షణ ఉంటాయన్నారు.

తొలగించి.. ఇబ్బందులు సృష్టించి..

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ పార్కు ప్రాంతంలో రహదారి మధ్యలో కల్వర్టు దిమ్మెలు పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యను గుర్తించిన అధికారులు వాటిని తొలగించి కొత్త కల్వర్టు నిర్మించారు. అయితే తొలగించిన దిమ్మెలను రహదారి పక్కన గుట్టగా వేసి వదిలేశారు. దీంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముళ్ల పొదలతో ముప్పు!

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరం నుంచి పోతేపల్లికి వెళ్లే రహదారి పక్కన వివిధ ప్రాంతాల్లో ఉన్న ముళ్ల పొదలు రోడ్డుపైకి చొచ్చుకు రావడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పోతేపల్లితో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, జ్యువలరీ పార్కులోని పరిశ్రమల్లో పనిచేసే వేలాదిమంది కార్మికులు అటుగా రాకపోకలు సాగిస్తారు. కొన్ని చోట్ల ముళ్లపొదలు విద్యుత్తు తీగలను తాకుతున్నాయి. ఈ సమస్యపై అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పబ్లిక్ నోటీస్

గుడివాడ స్థిరనివాసం మా క్లయింటు మాటూరి ఆనంద్ కుమార్, S/o మాటూరి లక్ష్మీ నరసింహారావు సంజాయిషీ ప్రకారం యావన్మందికీ ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా... మా క్లయింటు మచిలీపట్నంకు చెందిన వడ్డి గాంధీ గారి భార్య వెంకట భారతి మరియు మచిలీపట్నం దేశాయిపేటకు చెందిన క్యానం ఆనంద వెంకట రామకృష్ణ ఆంజనేయులు గారి భార్య నాగలక్ష్మి మరియు విజయవాడ కాపురస్తులు రాజనాల సీతా వెంకట దుర్గా ప్రసాదరావు గారి భార్య రమాదేవి, విజయవాడ అజిత్‌సింగ్ నగర్ కాపురస్తులు పంచాది శ్రీనివాసరావు గారి భార్య నాగజ్యోతిలకు 21-09-2016వ తేదీన దఖలు దస్తావేజు నెం.6054/2016గా వారి తల్లిగారైన జొన్నలగడ్డ సాధుమణిగారి ద్వారా జాయింటుగా సంక్రమించిన చ॥గ॥ 396.92లు, సదరు జొన్నలగడ్డ సాధుమణిగారు మరియు బాడిగ మహాలక్ష్మిగారు ది. 18-1-1974న మొగిలిశెట్టి సుబ్బారావు వగైరాల వద్ద క్రయం పొంది ఆ పిదప వారు ఇరువురూ మూజువాణిగా పంచుకోగా జొన్నలగడ్డ సాధుమణిగార్కి సంక్రమించిన చ॥గ॥ 542లలో పైన పేర్కొన్న దఖలు దస్తావేజు స్థిరాస్తి పోను మిగిలిన చ॥గ॥ 146లు సదరు సాధుమణిగారి మరణానంతరం వారసత్వరీత్యా వారి కుమార్తెలైన పై నలుగురికీ సంక్రమించి తదాది వారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వున్న చ॥గ॥ 146+396.92లు వెరశి చ॥గ॥ 542ల ఖాళీ నివేశన స్థలంలో ఉత్తరం వైపున ఈక్రింది షెడ్యూలులో పేర్కొన్న హద్దుల మధ్య చ॥గ॥ 200 ఖాళీ నివేశన స్థలమును నాక్లయింటు కొనుగోలు చేయుటకు క్రయము స్థిరపరుచుకొనియున్నారు. గాన సదరు ఆస్తి విషయమై ఎవర్కికైనా ఏవిధమైన అభ్యంతరములుగానీ, క్లయిములుగానీ వున్న యెడల తగిన లిఖితపూర్వకమైన ఆధారములతో ఈ ప్రకటన తేదీనుండి 10 రోజులలోపు ఈక్రింది తెలిపిన మాకు తెలియజేయవలయునని లేనిచో తదుపరి లేవనెత్తు అభ్యంతరములు మా క్లయింటును బైండు చేయజాలవు అని తెలియజేయటమైనది.

క్రయ ఆస్తి షెడ్యూలు: కృష్ణాజిల్లా, మచిలీపట్నం, బలరామునిపేట మున్సిపల్ పాత వార్డు నెం. 10, ప్రస్తుత వార్డు 9లోని డోర్ నెం. 9/737-3రు గల డాబా ఇంటిని చదునుచేయగా ఏర్పడిన ఖాళీ స్థలం మరియు ఇతర స్థలంకు కలిపి చ॥గ॥ 396.92 + 146లు వెరశి చ॥గ॥ 542లో ఉత్తరం ప్రక్కన చ॥గ॥ 200ల ఖాళీ స్థలంకు **హద్దులు. తూర్పు:** మున్సిపల్ రోడ్డు - 36 అడుగులు, **దక్షిణం:** పైన పేర్కొన్న నలుగురి తాలూకూ మిగిలిన స్థలం - 50 అడుగులు, **పడమర:** పైన పేర్కొన్న నలుగురి తాలూకు మిగిలిన స్థలం - 36 అడుగులు, **ఉత్తరం:** పిళ్లారిశెట్టి కృష్ణగారి ఇంటి ప్రహరీగోడ - 50 అడుగులు.

ఇట్లు: A.V.R.Raju, P.Maheswari, Advocates
D.No: 11/713, Lakshmi Venkateswara Nilayam, Robertsonpet, Machilipatnam, Cell: 94401 09433.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

నేడు ఫిర్యాదుల స్వీకరణ

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు నియోజకవర్గ స్థాయి ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని శుక్రవారం పోరంకిలోని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కార్యాలయ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, ప్రజాసమస్యల ఫిర్యాదులను నేరుగా ఎమ్మెల్యే బోడేప్రసాద్ స్వీకరిస్తారని ఆ ప్రకటనలో వివరించారు.

పెద్దఅవుటపల్లిలో ప్రజాదర్బార్ నేడు

గన్నవరం గ్రామీణం: పెద్దఅవుటపల్లిలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ప్రత్యేకాధికారి షేక్ షాహిద్‌బాబు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే కార్యక్రమాన్ని పెద్దఅవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, ఎన్.ఎస్.పేట పంచాయతీల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఆసరా

అంగన్‌వాడీ కార్యకర్తలకు సెల్‌ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే బోడేప్రసాద్, చిత్రంలో నాయకులు

పెనమలూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే బోడేప్రసాద్ వివరించారు. గురువారం తన కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు ఆయన 5జీ సెల్‌ఫోన్లతో పాటు మేజర్ అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలుగా ఉద్యోగోన్నతి పొందిన 9 మందికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలుగా నియమితులైన వారికి రూ.11,500 జీతం అందజేయనున్నట్లు వివరించారు. నియోజకవర్గంలోని 230 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ సెల్‌ఫోన్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు అందించడం ద్వారా కార్యకర్తల విధుల నిర్వహణ సులువుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో సీడీపీవో జేబీస్ కన్య, అధికారులు నళినీకుమారి, లక్ష్మీప్రసన్న, నాయకులు అనుమోలుప్రభాకరరావు, కోయ ఆనంద్, వీరా గోపీచంద్, తాతపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్: 98486 27585

* కానూరు ఎండోమెంట్స్ కాలనీలో గత కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. ఈవిషయంపై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి చెత్తకుప్పలు తరలింపజేసి సమస్య పరిష్కరించారు.
* యనమలకుదురు లంబాడీపేటలో కొన్ని రోజులుగా మురుగు కాల్వల్లో పూడికతీయక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈవిషయంపై స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ శరత్‌కుమార్ సిబ్బందిని పంపి పూడిక తీయించి సమస్య పరిష్కరించారు.

-న్యూస్‌టుడే, కానూరు, యనమలకుదురు

ఆర్ఎస్‌కే సిబ్బంది తీరుపై ఆగ్రహం

చోడవరంలో అన్నదాతల ఆందోళన

పెనమలూరు, న్యూస్‌టుడే

చోడవరం రైతుసేవాకేంద్రం అధికారులు, సిబ్బంది తీరుపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనమలూరు మండలంలో అత్యధిక విస్తీర్ణంలో వరి సాగయ్యే గ్రామం చోడవరం. ఈ గ్రామ రైతు సేవా కేంద్రం వ్యవహారాలపై రైతులు విసిగిపోయి కేంద్రంలోనే గురువారం నిరసన వ్యక్తం చేశారు. అసలే భారీవర్షాలు, తుపాను తాకిడితో దిగుబడులు తగ్గి నష్టాల్లో ఉన్న తమకు సేవాకేంద్రం సిబ్బంది తీరు సాగుపైనే విరక్తి కలిగిస్తోందంటూ వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ 17 శాతం ఉన్నా.. ధాన్యంలో క్వింటాలుకు రెండు మూడు కిలోల కోత పెడతామంటూ గురువారం కేంద్ర అధికారులు, సిబ్బంది చెబుతున్నారంటూ రైతులు అగ్గిమీద గుగ్గిలమయ్యారు. తగ్గించిన ధాన్యాన్ని ఏం చేస్తారు, ఎక్కడకు, ఎవరి పేరు మీద పంపుతారంటూ ప్రశ్నించారు. పైగా పలానా మిల్లుకు పంపిన వారికే సంచులు ఇస్తామంటూ పేచీ పెడుతున్నారని ఆరోపించారు. సేవాకేంద్రం తీరుపై అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని రైతులు తెలిపారు. సేవాకేంద్రంలో పనిచేసే ఓ అధికారి తీరుపైనా వీరు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

చోడవరం రైతుసేవాకేంద్రంలో రైతులు

పౌరసరఫరాల శాఖ సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశా

– కె.శైలజ, వ్యవసాయ అధికారి

రైతుసేవాకేంద్రాల్లో పౌరసరఫరాల శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీరి అభ్యంతరకర వ్యవహారంపై రైతులు ఫిర్యాదు చేస్తున్నారు. రైతుల ఆందోళన ఆధారంగా ఆ సిబ్బంది, అధికారుల తీరుపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేశాను. మిల్లర్లు 17 తేమశాతం ఉన్నా నూకల శాతాన్ని సాకుగా చూపి క్వింటాలుకు రెండు, మూడు కేజీల వరకూ తగ్గించి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అన్ని ఆరోపణలపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాను. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు ఉంటాయి.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

రామవరప్పాడు, న్యూస్‌టుడే : గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరిశ్రమల యాజమాన్యాలు సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. గురువారం పటమటలోని క్యాంపు కార్యాలయంలో హెచ్‌సీఎల్ ప్రతినిధులతో యార్లగడ్డ సమావేశమై మాట్లాడారు. గన్నవరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జనరేటర్ ఏర్పాటుకు సీఎస్ఆర్ నిధులు మంజూరు చేసిన హెచ్‌సీఎల్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పాఠశాలల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారానికి హెచ్‌సీఎల్ సంస్థ నుంచి నిధులు ఇవ్వాలని కోరారు. దీనిపై హెచ్‌సీఎల్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. హెచ్‌సీఎల్ ఆపరేషన్ లీడ్ జి.శ్రీనివాసరావు, హెచ్‌సీఎల్ ఫౌండేషన్ స్టేట్ లీడ్ బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీఎల్ ప్రతినిధులతో మాట్లాడుతున్న విప్ యార్లగడ్డ వెంకట్రావు

మైనార్టీల సంక్షేమమే లక్ష్యం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అన్నారు. ఉయ్యూరులోని సీవీఎం ప్రాంగణంలో బుధవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కోశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, వర్ల కుమార్‌రాజా, మాజీ ఎమ్మెల్యే వై.వి.బి.రాజేంద్రప్రసాద్, ఉడా మాజీ ఛైర్మన్ షేక్, ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, కౌన్సిలర్లు పరిమి సులోమి తదితరులు పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకల్లో మంత్రి ఫరూఖ్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వైవీబీ

డిమాండ్ ఆధారిత పంటలు వేయాలి

గండిగుంట(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని ఏడీఏ ఎం.సునీల్‌కుమార్ సూచించారు. రబీ-2025 కార్యాచరణ ప్రణాళికపై గన్నవరం డివిజన్‌లోని పెనమలూరు, పమిడిముక్కల, ఉయ్యూరు మండలాలలోని వీఏఏ, వీహెచ్ఏలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం గండిగుంట వ్యవసాయాధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ మొక్కజొన్న, మినుములోని సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, ఉద్యానశాఖ నుంచి బిందు సేద్యం, పండ్లు, పూల తోటల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మండల వ్యవసాయాధికారి నిర్మలగ్రేస్, శాస్త్రవేత్తలు సుధారాణి, రేవతి, ఉద్యానశాఖాధికారులు హరిచంద్, మానస, కీర్తి, ఏఈవో బి.మణిమాల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఏ సునీల్‌కుమార్

బస్టాండ్ పనులు త్వరగా పూర్తి చేయండి

కంకిపాడు, న్యూస్‌టుడే : కంకిపాడు బస్టాండ్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ స్థానిక అధికారులను ఆదేశించారు. గత మూడు నెలలుగా జరుగుతోన్న పనులను పరిశీలించారు. ప్లాట్‌ఫారాలపై కప్పు వేయడంతో పాటు పాదచారుల గుర్తింపు కొత్త రేకులు ఏర్పాటు, ప్రాంగణంలో వర్షపు నీరు నిలబడకుండా ఉత్తరం, తూర్పు వైపున డ్రెయినేజీ వ్యవస్థను పునరుద్ధరించడానికి అనుమతి ఇచ్చారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు తప్పక పాటించాలని ఆదేశించారు. ఉయ్యూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసాద్ తదితరులు సమాచారం అందజేశారు.

అధికారులు, ప్రయాణికులతో మాట్లాడుతున్న ఈడీ రాజశేఖర్

తేమ శాతం పేరుతో రైతులను తిప్పొద్దు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : రైతులకు ఎలాంటి ఆటంకం కల్పించకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి రంగనాథ్‌బాబు సూచించారు. గురువారం ఆరుగొలను, కాకులపాడు గ్రామాల్లో పర్యటించిన ఆయన, పలుచోట్ల ధాన్యం రాశులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తేమ శాతం పేరుతో సాగుదారులను రైతు సేవా కేంద్రాల చుట్టూ తిప్పవద్దని, సస్యమైన అవగాహన కల్పించాలని కోరారు. తేమ శాతం నిబంధనలు కర్షకులకు ఇబ్బందికరంగా మారాయని, రోజుల తరబడి రహదారులపైనే పండించిన పంటను నానా యాతన పడుతూ ఆరబెట్టుకోవాల్సి వస్తుందని సీపీఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు ఆయన దృష్టికి తెచ్చారు.

ఆరుగొలనులో ధాన్యం పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి రంగనాథ్‌బాబు

21న పల్స్ పోలియో

ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే : రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు చేర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉయ్యూరు ఎంపీపీ చేలి కల్యాణ్ అన్నారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఉయ్యూరులోని సభా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాటూరు ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.శివరామకృష్ణ మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డిసెంబరు 21న నిర్వహించే పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు వివరించారు.

విద్యతోనే పిల్లల భవిష్యత్తు

గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే : విద్యతోనే పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీహరిబాబు అన్నారు. ఉంగుటూరు మండలం ఎన్.అప్పారావుపేటలో ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంప్‌ను ఆయన గురువారం పర్యవేక్షించారు. పాఠశాలలో ఉన్న చిన్నారులకు చదువుపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి విజేతలకు ఉపాధ్యాయులతో కలిసి బహుమతులు అందించారు.

17న పెన్షనర్ల దినోత్సవం

గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే : గన్నవరంలోని విశ్రాంత ఉద్యోగుల సేవా భవనంలో ఈ నెల 17న పెన్షనర్ల దినోత్సవం నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం స్థానిక అధ్యక్షుడు అవుటపల్లి మోహనరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.లవకుమార్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

కాలుష్యంపై ప్రజలకు అవగాహన

నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నున్న, న్యూస్‌టుడే : గతంలో ప్రభుత్వాలు వీధి నాటికల ద్వారా వివిధ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేవి. అదే విధంగా నున్న రెడియంట్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు గురువారం నున్న ప్రధాన కూడలిలో కాలుష్యంపై జనాలకు అవగాహన కల్పించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

నాణ్యమైన విద్యుత్తు అందించాలి

పోరంకి, న్యూస్‌టుడే : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని ఎస్ఈ హనుమయ్య సూచించారు. గురువారం పోరంకిలో విద్యుత్తు సర్వీసులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కల్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఎస్ఈ మాట్లాడుతూ వినియోగదారులతో సరిగా వ్యవహరించాలన్నారు. విజిలెన్స్ ఈఈ విజయకుమారి మాట్లాడుతూ విద్యుత్తు చౌర్యంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కానూరు డీఈఈ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ప్రభుత్వమే ఉచితంగా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మొత్తం 4119 సర్వీసులు తనిఖీ చేయగా.. అందులో 67 సర్వీసులకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు.

మాట్లాడుతున్న ఎస్ఈ హనుమయ్య, చిత్రంలో విజయకుమారి తదితరులు

అవగాహన సదస్సులు

మద్దూరు (కంకిపాడు), న్యూస్‌టుడే : గంగూరులోని ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మద్దూరులో గురువారం 'జీవనశైలి-ఆరోగ్యం', గ్రామస్థుల ఆర్థిక స్థితిగతులు, యోగ, పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు, కార్యశాల, సర్వే నిర్వహించారు. వీటిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దీనిలో ఆయా రంగాలకు చెందిన నిపుణులు ఎన్.ఉషశ్రీ, డి.ఆర్.సరోజని, టి.విజయచందర్, ఉషారాణి, పీవో టి.వెంకటేశ్వరరావు, సమన్వయకర్తలు కె.శివనాగేంద్ర, డి.రత్నకుమార్, కె.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

వృద్ధులతో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

అక్కరకు రాకుండానే ఆగమైపోతోంది!

బాపులపాడు మండలం కాకులపాడులో వైకాపా హయాంలో నిర్మించిన రైతు సేవా కేంద్రం భవనం ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలమైపోతోంది. నిర్మాణ పనులన్నీ దాదాపుగా పూర్తయి, కార్యకలాపాల నిర్వహణకు అనువుగానే ఉన్నప్పటికీ పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ అధికారులు దీని గురించే పట్టించుకోవడం లేదు. దీంతో రైతు సేవా కేంద్రాన్ని సహకార సంఘం ఆవరణలో అరకొర వసతుల నడుమ నిర్వహించాల్సి వస్తోంది. మరో పక్క ఈ భవనం పలుచోట్ల ధ్వంసమవ్వడం పనుల నాణ్యతను ప్రశ్నార్థకంగా మార్చింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రూ.లక్షల వ్యయంతో నిర్మించిన భవనం వినియోగంలోకి వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

నూతన కోర్సులు ప్రవేశపెట్టాలి

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఘంటసాల, న్యూస్‌టుడే: వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల్లో మరిన్ని నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో నూతన విద్యార్థులకు ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే మొదటి ఫిషరీస్ కళాశాల బావదేవరపల్లిలో తమ హయాంలోనే ఏర్పడిందన్నారు. ఈ కళాశాలలో సత్ఫలితాలు వచ్చి అనేక ఉద్యోగ అవకాశాలు రావడంతో దేశవ్యాప్తంగా అనేక ఫిషరీస్ కళాశాలలు ఏర్పడ్డాయన్నారు. సంప్రదాయ దుస్తులలో విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కళాశాలకు ప్రహరీ, సీసీ రోడ్డు నిర్మింపజేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను పలువురు విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ, తెదేపా సీనియర్ నాయకుడు పరుచూరి సుభాష్‌చంద్రబోస్, ప్రిన్సిపల్ వి.సత్యప్రియలలిత, వైస్‌ప్రిన్సిపల్ జె.పద్మావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, పెదపాడు గ్రామ డోర్ నెం. 14-26 గ్రామ నివాసులైన షేక్ సంజీత్, భర్త: జానీకు చెందిన ఖాళీ నివేశన స్థలము విక్రయ దస్తావేజు నెం. 1744/2005 దస్తావేజును నేను ది. 28-09-2025వ తేదీన ఉదయం గం. 10.00 సమయంలో నా ఇంటి దగ్గర నుండి జిరాక్స్ తీసుకొను నిమిత్తము నా కుమారుడైన మౌలాలి బైక్‌పై జిరాక్స్ సెంటరుకు హనుమాన్‌జంక్షన్, కృష్ణా జిల్లా వెళ్ళి చూసుకొనగా పై దస్తావేజు కలిగివున్న కవర్ పోయినట్లు గమనించియున్నాను. దారిలో ఎంత వెతికినను కనిపించలేదు. నాయందు దయవుంచి పై దస్తావేజు దొరికిన వారు పెదపాడు పోలీసు స్టేషనులో గానీ, ఈ క్రింది అడ్రస్సుకు గానీ తెలియచేయగల ప్రార్థన.

ఇట్లు: **షేక్ సంజీత్,** భర్త: జానీ, డో.నెం. 14-51/ఎ, తెలగలపేట, పెదపాడు మండలం, పెదపాడు, ఏలూరు జిల్లా. సెల్: **81065 87911.**

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP. No. 8/2024 in OS No. 390/2022 Between

గోసాల విజయ్‌కుమార్ .. D.Hr

మరియు

షఫీ ఉల్లా షరీఫ్ .. J.Dr

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J.Dr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలోగల ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 31.12.2025న ఉదయం గం. 10.30ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు పంచాయతి, R. S. నెం. 679/2, డోర్ నెం. 7-129/Aరుకు చెందిన చ.గ. 100ల స్థలమునందు గల RCC బిల్డింగ్‌కు గల **హద్దులు: తూర్పు:** పంచాయతీ రోడ్, **దక్షిణం:** అబ్దుల్ సుభాన్ గారి ఇల్లు, **పడమర:** కూనపరెడ్డి చలమయ్య వగైరాల ఆస్తి, **ఉత్తరం:** షేక్ మస్తాన్ వగైరాల స్థలము, ఇల్లు.

D.Hr కిమ్మత్తు: Rs. 20,00,000/-

అమీనా కిమ్మత్తు: Rs. 20,00,000/-

రిజిస్ట్రారు వారి కిమ్మత్తు: Rs. 12,84,000/-

NOTE: E.C. దాఖలా అన్యాక్రాంతములు ఏమియునూ లేవు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వేలం తేది: 31-12-2025

Md. కరీముల్లా

D.Hr తరపున అడ్వకేట్, మచిలీపట్నం

యువతకు సేవాభావం అవసరం

తేలప్రోలు(గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే : యువత పేదలకు అండగా నిలవాలని.. తోచిన సాయం చేయాలని ఫాదర్ గోళ్ల విజయకుమార్ సూచించారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు కథోలిక విచారణ యువత ఆధ్వర్యంలో గురువారం వృద్ధులు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. యువత సేవాభావం కలిగి ఉండాలని.. తద్వారా తప్పుదోవ పట్టకుండా ఉంటారని విజయకుమార్ తెలిపారు.

చీరలు అందుకున్న మహిళలతో ఫాదర్ విజయకుమార్

డీఈవోని కలిసిన వివిధ సంఘాల నాయకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: జిల్లావిద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన యూవీ సుబ్బారావును గురువారం వివిధ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఇమ్మానియేల్, ప్రధాన కార్యదర్శి యూవీ కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు ఎంవీఎస్ఎన్ ప్రసాద్, డి.చంద్రశేఖర్, కొమ్ము ప్రసాద్‌లతో కూడిన నూతన కార్యవర్గ సభ్యులు డీఈవోని సత్కరించారు. ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంజీ మెహదీ, జిల్లా అధ్యక్షుడు జి.నవీన్‌బాబు, నాయకులు జయరాజు, శ్రీనివాస్, ఇస్మాయిల్, రాంబాబు, అజ్మత్, సతీష్‌కుమార్, అస్లామ్, అలీరజా, జిల్లా పీఈటీ అసోసియేషన్, స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ నాయకులు మత్తి అరుణ, రమేష్, నరసింహారావు, ముకుంద్, శివనారాయణ,ప శ్రీనివాసరావు, శివ, కుముదావతి, సీతామహాలక్ష్మి, గోవిందరాజు, స్వరాజ్యలక్ష్మి, ఇస్మాయిల్, భవానీ తదితరులు డీఈవోని దుశ్శాలువాలు, పూలదండలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

సుబ్బారావును అభినందిస్తున్న పీఈటీ అసోసియేషన్ ప్రతినిధులు

దేశస్థాయి గుర్తింపు ప్రశంసనీయం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: దేశ స్థాయిలో ఎస్బీఐ మచిలీపట్నం రీజియన్ మొదటి స్థానంలో నిలవడం ప్రశంసనీయమని విశ్రాంత ఏజీఎం ఎల్ఎస్ఎస్ వీడీ హనుమంతరావు అన్నారు. ఎస్బీఐ 600 సర్కిల్స్ పరిధిలో ఉత్తమ పనితీరుతో మచిలీపట్నం రీజియన్ ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా నగరంలోని లేడియాంప్థిల్ కళాశాలలో ఎస్బీఐ ప్రాంతీయ శాఖ ఏజీఎం ఎస్.సుబ్రహ్మణ్యంను గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ.. బ్యాంకు ద్వారా కళాశాలలో అనేక వసతులు సమకూర్చి, పేద విద్యార్థులకు సుబ్రహ్మణ్యం మేలు చేశారన్నారు. అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషితో ఈ గుర్తింపు లభించిందని సన్మాన గ్రహీత తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు

డీలర్లకు కమీషన్ విడుదల చేయాలి

కలవపాముల(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే : రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసిన నిత్యావసర సరకులకు సంబంధించి మూడు నెలల నుంచి డీలర్లకు రావాల్సిన కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని ఏపీ రేషన్ డీలర్ల ఈపాస్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాగిత కొండ అన్నారు. ఉయ్యూరు మండలం కలవపాములలో రేషన్ దుకాణం వద్ద గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి నెల నుంచి గోధుమ పిండి రేషన్ డిపోల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేయాలని ఆలోచనలో ఉందని, డీడీలు తీయడానికి డీలర్లకు ఆర్థికంగా సౌలభ్యంగా ఉండేందుకు బకాయిలు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకానికి దిగుమతి చేసిన సరుకుల కమీషన్‌ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఉయ్యూరు రూరల్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ముక్కు ప్రసాద్, జిల్లా కార్యదర్శి మెరుగుమాల యేసుబాబు, కలపాల దేవపాలన పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో స్థిరమైన ఆదాయం

గూడూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందని జిల్లా ప్రాజెక్టు మేనేజరు పార్థసారథి అన్నారు. పినగూడూరులంక సౌభాగ్య గోసదన్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో గురువారం సీఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ్ సంస్థ నిర్వాహకుడు విజయరామ్.. ప్రకృతి సాగు విస్తరణకు చేస్తున్న కృషిని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ప్రతి గింజా ఆరోగ్యకరమైనదేనన్నారు. విజయరామ్ తాను అవలంబిస్తున్న విధానంపై సీఆర్పీలకు అవగాహన కల్పించడంతో పాటు క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంటలను వివరించారు.

పంటలు పరిశీలిస్తున్న సీఆర్పీలు

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు ఏజీఎస్‌జీఎస్ స్వర్ణోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయిలో జరిగిన ఆటల, సాంస్కృతిక పోటీల్లో ఉయ్యూరు శ్రీశ్రీనివాస అక్షరాలయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారని ప్రిన్సిపల్ పి.నీలిమ తెలిపారు. జానపద నృత్యం పోటీల్లో కె.రిషిత, సుష్మ సుదర్శన్, లీలాసాయి, త్రిపుర, జాస్మిత దుర్గ, భావిక, పావని, నాగలక్ష్మిలు ద్వితీయస్థానం పొందారు. వక్తృత్వ పోటీల్లో సుహానా మీర్జా ద్వితీయస్థానం, వ్యాసరచనలో షబీనా, క్విజ్‌లో ఆదిలాతబస్సుం, అమీన్, అఖిల్‌రెడ్డిలు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారని వెల్లడించారు.

సాధించిన పతకాలతో విద్యార్థులు

నేటి నుంచి కూచిపూడి నాట్యంలో శిక్షణ

కూచిపూడి: కూచిపూడిలోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 12 నుంచి 14 వరకు నాట్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠం విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఈ తరగతుల్లో 'సంగీత సామ్రాజ్య సంచారిణి' అంశంపై శిక్షణ, కూచిపూడి నాట్య చరిత్ర, పరిక్రమణ సిద్ధాంతంపై అవగాహన తరగతులు, డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవానీతో సంగీతం తాళాలపై శిక్షణ ఉంటాయన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008, యన్‌టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.04-06-2025**వ తేదీ నాటికి మొత్తము బకాయి **24,18,521.00 (అక్షరాల ఇరవైనాలుగులక్షల పద్దెనిమిదివేల ఐదువందల ఇరవైఒక్క రూపాయిలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు: శ్రీ సుంకర అరవిందబాబు,** తండ్రి: నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.509, సి బ్లాక్, గ్రీన్ ఫీల్డ్స్ అపార్ట్‌మెంట్స్, పోరంకి, విజయవాడ-521137, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, **శ్రీ సుంకర అరవిందబాబు,** తండ్రి: నాగేశ్వరరావు, ప్లాట్ నెం.17, ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, **"యువాస్ హిల్ క్రెస్ట్"**, దుప్పిటూరు గ్రామం, అచ్యుతాపురం మండలం, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్. **అకౌంట్ నెం.43295598241 - హౌసింగ్ లోన్, 43295553436-సురక్ష** లోన్ వీరిని కోరుతూ **ది:04-06-2025** న డిమాండ్ నోటీసును మరియు **ది:22-06-2025**న ప్రచురించబడి రిజిష్టర్ పోస్టు ద్వారా మీకు పంపడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:06-12-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ **ది.04-06-2025**వ తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.24,18,521.00 (అక్షరాల ఇరవైనాలుగులక్షల పద్దెనిమిదివేల ఐదువందల ఇరవైఒక్క రూపాయిలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత / హామీదారు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్-ఎ: విశాఖపట్టణం జిల్లా, యలమంచిలి సబ్ రిజిస్ట్రీ, అచ్యుతాపురం మండలం, దుప్పిటూరు గ్రామంలోని ఆర్‌యస్ నెం.51/1, ప్లాట్ నెం.17లో 444.44 చ॥గ॥ల స్థలం **శ్రీ సుంకర అరవిందబాబు** గారికి చెందిన డాక్యుమెంట్ నెం.14859/2024, తేది: 31-08-2024 కంకిపాడు జెయస్‌ఆర్ఒ. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.32, దక్షిణం: ప్లాట్ నెం.18, పడమర: 40.00 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.16. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 444.44 చ॥గ॥ల స్థలం, దీనిలో విభజించబడని మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా 44.44 చ॥గ॥లు లేదా 37.07 చ॥మీ॥ స్థలం.

షెడ్యూల్-బి: పైన పేర్కొన్న మొత్తం విస్తీర్ణంలో షెడ్యూల్-ఎ సైట్‌లో **"యువాస్ హిల్ క్రెస్ట్"** అపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.102, హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై. ఈ నాలుగు హద్దుల మధ్య 1030 చ॥అడుగుల ప్లింత్ ఏరియా మరియు 255 చ॥అడుగుల కామన్ ఏరియా, 100 చ॥అడుగుల పార్కింగ్ ఏరియాతో కూడిన ఆర్‌సీసీ భవనము.

తేది : 06-12-2025 అధీకృత అధికారి

ప్రదేశం: విజయవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గుడివాడ
•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

నేటి నుంచి కూచిపూడి నాట్యంలో శిక్షణ

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలోని మొవ్వ రోడ్డులోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 12 నుంచి 14 వరకు నాట్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠం విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఈ తరగతుల్లో 'సంగీత సామ్రాజ్య సంచారిణి' అంశంపై శిక్షణ, కూచిపూడి నాట్య చరిత్ర, పరిక్రమణ సిద్ధాంతంపై అవగాహన తరగతులు, డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవానీతో సంగీతం తాళాలపై శిక్షణ ఉంటాయన్నారు.

రూ.15 లక్షలతో రోడ్డు నిర్మాణం

పెదపారుపూడి: గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని దోసపాడు శివారులోని తమ్మలంపాడు గ్రామంలో సుమారు రూ.15లక్షలతో నిర్మించిన సి.సి.రోడ్లను గురువారం ఆయన ప్రారంభించారు. సర్పంచ్ వికృతి స్వాతి, సజ్జా శివకుమార్, తహసీల్దారు శ్రీనునాయక్, ఎంపీడీవో విమాదేవి, దాసు రమేష్, దూళ్ల జమీబాబు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్ల అందజేత

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాలలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫైవ్‌జీ స్మార్ట్ ఫోన్లు, ఉన్నతీకరణ పత్రాలను ఘంటసాలోని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం పంపిణీ చేశారు. నాయకులు గొర్రెపాటి వెంకటరామకృష్ణ, పరుచూరి సుభాష్‌చంద్రబోస్, సర్పంచి బి.వెంకటేశ్వరమ్మ, ఐసీడీఎస్ సీడీపీవో ప్రసన్న విశ్వనాథ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రమానాగమణి, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో పరిధిలో పనిచేస్తున్న ఆరుగురు మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రధాన అంగన్‌వాడీ కార్యకర్తలుగా పదోన్నతి లభించినట్లు ఇన్‌ఛార్జి సీడీపీవో సహనాజ్ బేగం చెప్పారు. పదోన్నతి పొందిన ఆరుగురికి గురువారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఉత్తర్వుల కాపీలు అందించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

చోరగుడి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గురువారం చోరగుడిలో పర్యటించారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు రూ.25వేలు చొప్పున చెక్కులను తిరుమలశెట్టి సత్యవతి, కొడాలి శివకుమారిలకు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

☛ అవనిగడ్డ న్యాయస్థానాల ప్రహరీ పక్కన మురుగు డ్రైన్ నిండిపోయి, పారుదలలేక దుర్వాసన కొడుతోందని జనం 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావుకు తెలియజేయగా గురువారం మురుగు కాల్వ పూడిక తీయించి, నీటి పారుదలకు చర్యలు చేపట్టారు.

☛ అవనిగడ్డ 7వ వార్డు సోషల్ క్లబ్ వద్ద, 8వ వార్డు మిల్క్ బల్క్ కేంద్రం వద్ద చెత్త కుప్పలు దుర్వాసన కొడుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు సుబ్బారావు, వేణుగోపాల్ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లగా చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. - న్యూస్‌టుడే, అవనిగడ్డ

స్పందనకు వందనం

తవ్వి వదిలేస్తే ఎలా?

రాకపోకలకు వీలు లేకుండా ఉన్న మట్టి గుట్టలు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న ఐఎంఏ హాలు రోడ్డులో పైపులైను కోసం తవ్విన అధికారులు అక్కడ మట్టిని చదును చేయకపోవడంతో పట్టణ ప్రజలు ఈ రహదారిలో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆంధ్ర నలందా పురపాలక ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ రోడ్డు వరకూ రహదారికి ఓ పక్కన తవ్వారు. ఆ పని ముగిశాక తవ్విన గుంతను మట్టితో పూడ్చారు. కానీ ఎత్తుగా ఉన్న మట్టిని చదును చేయలేదు. దీనివలన వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పామర్రు రోడ్డులో పై వంతెన నిర్మాణం జరుగుతుండగా పామర్రు, మచిలీపట్నం వైపు నుంచి వచ్చే వాహనాలు అన్నీ ఈ రహదారి నుంచే గుడివాడకు చేరుతున్నాయి. భారీ వాహనాలు వస్తే ఈ రోడ్డులో మరొకటి వెళ్లే అవకాశం లేదు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు తక్షణం రహదారి పక్కన పొడవునా తవ్విన మట్టిని వెంటనే చదును చేయాలని పట్టణంలోని వాహన చోదకులు కోరుతున్నారు.

నిధులూ లేవు.. స్థలమూ లేదు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఉప ఖజానా కార్యాలయం పైకప్పు శిథిలమై గదులలో వర్షం పడుతోందని విశ్రాంత ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు చేసిన విన్నపంపై కలెక్టర్ స్పందించి తక్షణం మరమ్మతులు చేయాలని, లేదా కొత్త భవనానికి స్థలం కేటాయించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లో జిల్లా ఖజానా శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై స్థానిక అధికారులు మరమ్మతుల నిమిత్తం ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు తయారు చేయించగా రూ.20 లక్షలు అవసరమవుతాయన్నారు. ఆ అంచనాలను ఉన్నతాధికారులకు పంపినట్లు స్థానిక అధికారులు చెబుతున్నారు. కొత్త భవన నిర్మాణానికి ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించలేదు. కలెక్టర్ వరం ఇచ్చినా, అధికారులు మాత్రం కరుణించని చందంగా ఉప ఖజానా కార్యాలయం పరిస్థితి నెలకొందని విశ్రాంత ఉద్యోగులు వాపోతున్నారు. ఇటీవల తుపాన్లకు వర్షాలు పడటంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భయంతో శిథిల భవనంలోనే గడిపారు. దీనిపై స్థానిక ఎస్టీవో అనీస్ అహ్మద్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరమ్మతులకు అంచనాలు తయారుచేయించి పంపామన్నారు. ఇప్పటి వరకు నిధులు, నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయించలేదని చెప్పారు.

అవనిగడ్డ ఉప ఖజానా కార్యాలయ భవనం

నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయం నూతన పాలకవర్గం గురువారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేసింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, తదితరులు నూతన పాలకవర్గాన్ని అభినందించారు. చైర్మన్‌గా అన్నపరెడ్డి వెంకటస్వామి, పాలకవర్గ సభ్యులుగా యాసం లంకమ్మ, మత్తి శివపార్వతి, ఎం.శివకుమార్, పి.శివపార్వతి, ఎస్.శ్రీనివాస రావు, బట్టు మాధవి, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.

☛ స్థానిక చోళ రాజుల కాలం నాటి శివాలయంలో ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన చైర్మన్‌గా ఘంటసాల రాజామోహన్‌రావు, పాలకవర్గ సభ్యులతో ఆలయ ఈవో వాసు ప్రమాణం చేయించారు.

అవనిగడ్డ శివాలయంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

నూతన కోర్సుల్ని ప్రవేశపెట్టాలి

సంప్రదాయ దుస్తులలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఘంటసాల, న్యూస్‌టుడే: వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల్లో మరిన్ని నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో నూతన విద్యార్థులకు ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే మొదటి ఫిషరీస్ కళాశాల బావదేవరపల్లిలో తమ హయాంలోనే ఏర్పాటైందన్నారు. ఈ కళాశాలలో సత్ఫలితాలు వచ్చి అనేక ఉద్యోగ అవకాశాలు రావడంతో దేశవ్యాప్తంగా అనేక ఫిషరీస్ కళాశాలలు ఏర్పడ్డాయన్నారు. సంప్రదాయ దుస్తులలో విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కళాశాలకు ప్రహరీ, సీసీ రోడ్డు నిర్మింపజేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను పలువురు విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీమాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ, తెదేపా సీనియర్ నాయకుడు పరుచూరి సుభాష్‌చంద్రబోస్, ప్రిన్సిపల్ వి.సత్యప్రియ లలిత, వైస్‌ప్రిన్సిపల్ జె.పద్మావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతులకు కూటమి ప్రభుత్వం సహకారం

లక్ష్మీపురంలో రైతు సేవాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

చల్లపల్లి, న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం సహకారం అందించేందుకు కృషి చేస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. గురువారం చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన రైతుసేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చల్లపల్లి మండలానికి ఐదు గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో 34వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని, రూ.80.65 కోట్లు రైతులకు చెల్లించారన్నారు. సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ లంకబాబు, వ్యవసాయశాఖ ఏడీఏ శ్యామల, పీఆర్ డీఈ పగడాల సురేష్, ఏఈ బొప్పన శ్రీనివాసరావు, ఏవో కె.మురళీకృష్ణ, నీటిసంఘం అధ్యక్షుడు గోరిపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో తలగడదీవి విద్యార్థుల ప్రతిభ

కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటిన బాలికల జట్టు

నాగాయలంక (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఉయ్యూరులోని సిద్ధార్థ కళాశాలలో నిర్వహించిన ఆటలు పోటీల్లో తలగడదీవి జడ్పీ పాఠశాల విద్యార్థులు కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు బండ్రెడ్డి శివరామ ప్రసాద్ తెలిపారు. బాలికల కబడ్డీ, ఖో-ఖో పోటీల్లో ప్రథమ స్థానం పొందినట్లు చెప్పారు. బాలుర విభాగంలో కబడ్డీలో ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. శిక్షణ ఇచ్చిన పీడీ ప్రసాద్‌ను అభినందించారు.

పీ4లో భాగస్వాములు కావాలి

పెదపారుపూడి : కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పీ4 పథకంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అన్నారు. అమెరికాలో స్థిరపడిన గ్రామానికి చెందిన బొబ్బ సుజయ్ కుమారుడు అమీర్ తను దాచుకున్న పాకెట్‌మనీ డబ్బులను వెంట్రప్రగడ జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు రాత పుస్తకాల కోసం ఆర్థిక సహాయం అందజేసిన నేపథ్యంలో ఆయన అభినందించారు. హెచ్.ఎం.హరికిషోర్, పి.ఈ.టి.రోజా పాల్గొన్నారు.

రాళ్లులేచి పాడైన రిమ్మనపూడి రహదారి

ఎట్టకేలకు రోడ్డుకి మోక్షం

పామర్రు గ్రామీణం: రాళ్ల లేచి, గోతులతో దర్శనమిచ్చే పామర్రు మండలం రిమ్మనపూడి ప్రధాన రోడ్డుకి పదముూడేళ్ల తరువాత ఎమ్మెల్యే కుమార్ రాజా చొరవతో మోక్షం లభించింది. ప్రభుత్వంచే పీఆర్ నిధుల నుంచి రోడ్డు నిర్మాణానికి రూ.1.05 కోట్లు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన అనుమతి ఉత్తర్వులు వెలువడిన విషయం తెలుసుకొని గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజా దర్బారులో వృద్ధురాలి నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రాము

గుడివాడ, న్యూస్‌టుడే: పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక 1, 36 వార్డుల పరిధిలో గురువారం ప్రజా దర్బారు నిర్వహించారు. ప్రజల నుంచి 152 అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలు తీరుతాయని ఎంతో ఆశతో వస్తారని, అధికారులు వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పింఛను, టిడ్కో కాలనీ సమస్యలు, జిల్లా స్థాయిలో సమస్యలు వచ్చాయన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్, తహసీల్దారు కిరణ్ కుమార్, వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్, ఎంఈవో రజిని, పట్టణ తెదేపా అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాడైన రోడ్ల అభివృద్ధికి నిధులేవీ..

దెబ్బతిన్న కొక్కిలిగడ్డ రహదారి

మోపిదేవి మండలంలో దారుణాతి దారుణంగా దెబ్బతిన్న రహదారులు మూడుకు పైగా ఉన్నాయి. అందులో 216 జాతీయ రహదారి నుంచి కొక్కిలిగడ్డ దారుణంగా దెబ్బతింది. నిత్యం రద్దీగా, రెండువైపులా పంటపొలాలు, కరకట్టమీద నుంచి మోపిదేవికి వయా కొక్కిలిగడ్డ వచ్చే మార్గమిది. దీని అభివృద్ధికి జడ్పీ నిధులు వస్తాయని అధికారులు పేర్కొంటున్నా విశ్వసించలేని పరిస్థితి. దీనిపై పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీ దృష్టిలో స్థానిక నేతలు ఉంచారు. సాస్కీ నిధులు మోపిదేవి మండలంలో ఒక్క రహదారికీ కేటాయించకపోవటంపై నేతలు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. - మోపిదేవి, న్యూస్‌టుడే

మహాప్రభో... ఈ పశువైద్యశాలను మార్చండి

పశువైద్యశాలలో తగిన వసతులు లేవని... భవనం మెట్లు, గదులు బీటలువారి ప్రమాదకరంగా మారిందని కృష్ణాపురం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దాణా సంచులు, వైద్యపరికరాలు, మందులు ఉండే గదిలోనే వైద్యాధికారి సర్దుకోవాల్సి వస్తుంది. వైద్యానికి వచ్చే పశువులను కట్టేందుకు తగిన స్థలం లేదని మరో చోట విశాలమైన భవనం కట్టించాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కృష్ణాపురం (పమిడిముక్కల)

లబ్ధిదారుల అవస్థలు తీరేనా?

స్థానిక దింటిమెరక జగనన్న కాలనీ ప్రధాన రహదారి మీదుగా పంట పొలాలకు ట్రాక్టర్లు రాకపోకలు సాగించడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోకి వెళ్లడానికి ద్విచక్ర వాహనదారులు, సైకిలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్లు తిరగడంతో అడుగులోతు గుంతలు పడి వర్షపు నీరు నిలుస్తోంది. లబ్ధిదారులు, ద్విచక్ర వాహనాలు జారి పడిపోతున్నాయి. కనీసం రహదారిని అభివృద్ధి చేసి, రాకపోకలకు అవకాశం కల్పించాలని 40 గృహాల లబ్ధిదారులు అధికారులను కోరుతున్నారు. - కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే

గడ్డిని చుట్టేసి.. వాముగా పేర్చి..

ధాన్యం నూర్చిన తర్వాత వరి గడ్డిని కట్టలుగా కట్టి ఇళ్లకు చేర్చుకుని వాములుగా వేసుకుని పశువులకు గ్రాసంగా ఏడాదంతా వాడుకోవడం మనకు సాధారణం. ప్రకాశం జిల్లాలో చాలా వరకూ వరిగడ్డిని చేలల్లోనే ప్రత్యేక యంత్రాల ద్వారా ముక్కలు చేసి వాటిని చుట్టగా చుట్టేసి ఆపై కొసతో కట్టగా కట్టేస్తారు. దీని వలన కూలీ ఖర్చు తగ్గుతుంది. వాము వేసే స్థలం తగ్గుతుంది. పశువులు తినేందుకు వీలుగా గడ్డి కోసి ఉంటుంది. ఇప్పుడు ఈ యంత్రాలను కౌతవరం, అంగలూరు తదితర ప్రాంతాల రైతులు వినియోగించుకుంటున్నారు. - అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే

సెమీక్రిస్మస్ వేడుకలు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక సంతరోడ్డులోని శ్రీసాయి విద్యానికేతన్‌లో గురువారం సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు క్రీస్తు, శాంతాక్లాజ్, దేవదూతల వేషధారణలలో ఆకట్టుకున్నారు. పాస్టర్ పెయ్యల సురేశ్‌బాబు, హెచ్‌ఎం సింగంశెట్టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయం రోడ్డు పనులు ప్రారంభం

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: ఎట్టకేలకు స్థానిక అయ్యప్పస్వామి గుడి రహదారి నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా రహదారి సరిగా లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దృష్టికి జనసేన నాయకులు తీసుకువెళ్లారు. ఆయన చొరవ తీసుకున్నారు. దీనిపై ఆలయ కమిటీ చైర్మన్ బడే భావన్నారాయణ ధన్యవాదాలు తెలిపారు. దీని వలన సమీపంలోని వీవర్స్ కాలనీలోని 70 కుటుంబాలకు కూడా రహదారి సౌకర్యం ఏర్పడుతుందని చెప్పారు.

సహకార సంఘ సభ్యురాలి కుటుంబానికి సాయం

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: ఉల్లిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యురాలు బడే నాంచారమ్మ ఇటీవల మరణించగా మట్టి ఖర్చుల నిమిత్తం గురువారం సొసైటీ చైర్మన్ బొలిశెట్టి విఠల్‌రావు రూ.10 వేలు నగదు అందించారు. ఈఈవో మత్తి అర్జునరావు, బడే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం

కర్రా సుధాకర్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక సీతాయిలంకకు చెందిన న్యాయవాది కర్రా సుధాకర్ స్థానిక ఆరవ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో 3 సంవత్సరాలు కొనసాగుతారు. పలువురు అభినందనలు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

విజేతలతో నిర్వాహకులు

గుడివాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సొంతం అవుతాయని మానవత సంస్థ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి పేర్కొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో కెరీర్ గైడెన్స్ తరగతుల్లో భాగంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు నగదు బహుమతులను అందించారు. వైస్ ప్రిన్సిపల్ పద్మజ, దండమూడి జయలక్ష్మి, వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి కూలీల్ని ఎక్కిస్తే కఠిన చర్యలు

ఆటోలను ఆపి డ్రైవర్లను హెచ్చరిస్తున్న ఎస్సై

మోపిదేవి, న్యూస్‌టుడే: పరిమితికి మించి వ్యవసాయ కూలీలు, ప్రయాణికులను ఎక్కిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ గౌతమ్‌కుమార్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. మోపిదేవి 216 టోల్‌ప్లాజా వద్ద అధిక లోడుతో గమ్యస్థానాలకు వెళుతున్న ఆటోలను ఆపారు. 20 వాహనాలకు డాక్యుమెంట్లు లేకపోవటంతో జరిమానా విధించారు.

లయన్స్ క్లబ్‌లో వృద్ధులకు అన్నదానం

పేదలకు దుప్పట్లు పంచుతున్న లయన్స్ ప్రతినిధులు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక లయన్స్ సేవాభవన్‌లో గురువారం వల్లభనేని వీరభద్రరావు జయంతి సందర్భంగా కుటుంబ సభ్యుల ఆర్థిక వితరణతో పేద వృద్ధులకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ నిర్వహించారు. లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, చాపరాల రాజా, పెంటపాటి చిట్టిబాబు, వల్లభనేని సుబ్బారావు, పోలవరపు వెంకట్రావ్, కాకాని ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

టిడ్కో కాలనీకి వాజ్‌పేయీ పేరు పెట్టాలి

ఆర్డీవో కార్యాలయ ఏవో బాలాజీకి వినతిపత్రం సమర్పిస్తున్న భాజపా నేతలు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలోని టిడ్కో కాలనీకి దివంగత ప్రధాని వాజ్‌పేయీ పేరును పెట్టాలని కృష్ణా జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఈనెల 11 నుంచి 25 వరకూ సుపరిపాలనా దినోత్సవాలు నిర్వహిస్తుండగా గురువారం భాజపా నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఈమేరకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పిల్లి మురళీ కృష్ణ, ఉపాధ్యక్షుడు పి.వీరభద్రరావు, కేడీ ప్రసాద్, చందు, మాకాని జనార్ధన్, పద్మావతి, జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు ధాన్యం పరిశీలన

ధాన్యాన్ని పరిశీలిస్తున్న పౌరసరఫరాల అధికారులు

అయ్యంకి(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం అయ్యంకిలో ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆత్మహత్యకు ప్రయత్నించిన కౌలు రైతు రాజులపాటి మోహనకృష్ణ ధాన్యాన్ని, రహదారిపై ఉన్న వాటిని గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి టి.శివరామప్రసాద్ వచ్చి పరిశీలించారు. సబ్‌డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సూరపనేని శ్యామల, మండల వ్యవసాయాధికారి బి.సురేష్‌బాబునాయక్, ఆర్ఐ విజయదుర్గ, నాయకులు రంగారావు, కోసూరు శివనాగేంద్ర, లక్ష్మణస్వామి, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై ఆవేదన

పమిడిముక్కల, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి పండించిన పంట అమ్ముకోటానికి తాము పడుతున్న అవస్థలు అధికారులకు పట్టటంలేదని, రోడ్డు పక్కన ధాన్యాన్ని ఉదయంపూట ఆరబోసుకోవటం, సాయంత్రం అవ్వగానే పరదాలతో మూసివేసి కాపలా కాయటం తప్పటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరిలో తేమ అని, సంచులు, వాహనాల కొరత అని చెప్పి కాలం గడుపుతున్నారని వాపోయాడు కపిలేశ్వరపురం రైతు వెంకటేశ్వరరావు. ధాన్యం ఆరబోస్తే మంచి ధర పలుకుతుందని అధికారులు చెబుతున్నా, రూ.1790లు ఇంతవరకు ఏ రైతుకైనా ఇచ్చారా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. పట్టాల అద్దె, ధాన్యం ఆరబెట్టేందుకు కూలీ ఖర్చులు రోజూ వేలల్లో అవుతున్నాయని, చివరకు తేమశాతం తగ్గి మిల్లర్ల వద్దకు వెళితే బియ్యంలో నూక, పాయ ఉందంటూ ధర తెగ్గోసి చెబుతున్నారని మరికొందరు వాఖ్యానిస్తున్నారు. తుపానుకు భయపడి రూ.1200కే అమ్ముకోవాల్సి వచ్చిందని గురుజాడ రైతు పేర్కొన్నారు.

రీ సర్వేపై అవగాహన

నాగాయలంక(అవనిగడ్డ గ్రామీణం): నాగాయలంక మండలం నంగేగడ్డలో జనవరి 2నుంచి చేపట్టే రీసర్వే పై రైతులకు గురువారం రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. 13 మంది రైతుల నుంచి భూసమస్యలపై అర్జీలు స్వీకరించారు. సర్వే డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరావు, డీటీ మండలి కేసవి, వీఆర్వోలు పాల్గొన్నారు.

అందుబాటులోకి రియల్‌టైమ్ డాటా

అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్లు అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎంతో ఉపయుక్తమని ఎమ్మెల్యే కుమార్‌రాజా అన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో ప్రధాన, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ సెల్‌ఫోన్లు లాంఛనంగా అందజేసి మాట్లాడారు. వీటి వల్ల పోషణ, ఆరోగ్య సేవలు అమలు మరింత పారదర్శకంగా జరుగుతాయన్నారు. ఈ డిజిటల్ అప్‌గ్రేడేషన్ సేవలపై సమగ్రమైన రియల్‌టైమ్‌డేటా ప్రభుత్వానికి అందుబాటులోకి వచ్చి పథకాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. డి.ఉష, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వం అండ

పామర్రు, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఫణికుమార్‌తో కలిసి లబ్ధిదారులకు కార్పొరేషన్ చెక్కులు అందించే కార్యక్రమంలో మాట్లాడారు. బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రూ.3లక్షల చెక్కులను వెంకటవిజయలక్ష్మి, వెంకటసాయికృష్ణలకు అందించారు. బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్, నాయకులు కాశీ విశాలాక్షి, ఫణికిషోర్‌శర్మ, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

చెరకులో సస్యరక్షణ చర్యలు

రైతులకు సూచనలు ఇస్తున్న సుధారాణి, శాస్త్రవేత్త డాక్టరు రేవతి

భద్రిరాజుపాలెం(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: చెరకు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల సమన్వయకర్త డాక్టరు డి.సుధారాణి, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డాక్టరు రేవతి పేర్కొన్నారు. భద్రిరాజుపాలెం గ్రామ పరిధిలో చెరకు పంటను కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం గురువారం పరిశీలించారు.

(c) eenadu

దీక్ష విరమణ... అమ్మ సన్నిధిలోన..

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ సన్నిధిలో గురువారం భవానీ దీక్షల విరమణ ప్రారంభమైంది. మండల, అర్ధ మండల దీక్షలు స్వీకరించిన భవానీ దీక్షాధారులు అమ్మవారి ఆలయానికి పోటెత్తారు. గిరిప్రదక్షిణ పూర్తయిన తరువాత గురు భవానీల సమక్షంలో ఇరుముడులు సమర్పించారు. క్యూలైన్లో వెళ్లి దుర్గమ్మను దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. భవానీలు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. – ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

చక్కెర మాటున చోరీ

- చౌకదుకాణాల్లో రూ.17కి బదులు 20కి అమ్మకం
- మిగులు నిల్వలు పక్కదారి పట్టిస్తున్న డీలర్లు

చౌక దుకాణాల్లో యథేచ్ఛగా చక్కెర మాటున దోపిడీ జరిగిపోతోంది. బియ్యం దందా స్థాయిలో రాబడి రాకున్నా గుట్టుచప్పుడు కాకుండా డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిర్దేశిత రేటుకు మించి అమ్మకాలు, నిల్వలను కిరాణా దుకాణాలకు అమ్మకం వంటి అక్రమాలు నిత్య కృత్యాలే. అధికారులు సైతం అదెంత అన్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

చిల్లర దోపిడీ.. ★ చౌక దుకాణాల్లో ఒక్కో కార్డుకు అర కేజీ పంచదార రూ.17కి అమ్మాల్సి ఉంది. క్షేత్ర స్థాయిలో మాత్రం రూ.20 వసూలు చేస్తున్నారు. ★ ప్రభుత్వ ధర రూ.20 అనే స్థాయిలో జనాలను మభ్యపెట్టారు. తెలిసిన వారు ప్రశ్నిస్తే చిల్లర లేదని సర్ది చెబుతున్నారు. వినియోగదారులు సైతం రూ.3 కోసం ఏం అడుగుతాం అని వదిలేస్తున్నారు. ★ ఉమ్మడి జిల్లాలో మొత్తం 525 మెట్రిక్ టన్నుల పంచదార ప్రతి నెలా సరఫరా అవుతుంది. ఇందులో 80శాతంపైగా దుకాణాల్లో అంటే 4.2 లక్షల కేజీల చక్కెర అదనపు ధరకే అమ్ముతున్నారు. కేజీకి రూ.6 చొప్పున నెలకు రూ.25.2లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ★ హోల్‌సేల్ మార్కెట్‌లో కేజీ చక్కెర రూ.48 అమ్ముతున్నారు. అదనపు వసూళ్ల వల్ల చౌక దుకాణంలో సైతం రూ.40 అవుతోంది. రెండింటికి పెద్ద వ్యత్యాసం లేక రాయితీపై పంచదార అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మసకబారుతోంది. ★ పెనమలూరు నియోజకవర్గంలో దాదాపు 70 శాతం పైగా దుకాణాల్లో పంచదార 20కే విక్రయిస్తున్నారు. కొన్ని దుకాణాల్లో మిగిలిన రూ.3కి చాక్లెట్లు, బిస్కెట్లు వంటి తినుబండారాలు బదలాయిస్తున్నారు.

దుకాణాలకు తరలిస్తారు.. ★ కార్డుదారుల్లో పంచదార తీసుకోని వారుంటారు.. ఈ-పోస్ యంత్రంలో వారికి బియ్యం మాత్రమే నమోదు చేయాలి. డీలర్లు మాత్రం చక్కెర తీసుకున్నట్లు నమోదు చేసి బిల్లు తీస్తారు. దీంతో రికార్డుల్లో తీసుకున్నట్టే చూపిస్తుంది. ★ రేషన్ సరఫరా పూర్తి చేశాక..దుకాణాలకు కేజీ రూ.45 వరకు అమ్ముకుని రూ.11 వరకు మిగుల్చుకుంటున్నారు. అదనపు వసూళ్లు చేస్తూనే..పంచదారను దారి మళ్లిస్తూ కాసులు పోగేసుకుంటున్నారు. ★ విజయవాడ నగర పరిధిలోని దుకాణాల్లోనే ఎక్కువ మొత్తంలో అమ్మకాలు జరుగుతున్నాయి. ★ **తనిఖీలు చేస్తాం:** దీనిపై ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల డీఎస్వోలు పాపారావు, మోహన్‌రావులు మాట్లాడుతూ చక్కెర సరఫరాలో అక్రమాలకు పాల్పడితే తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – ఈనాడు, అమరావతి

అందని బిల్లు.. ఆగని కన్నీళ్లు

ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారులకు ఏళ్లుగా నిరీక్షణ

ఈనాడు, అమరావతి

కూటమి సర్కారు అధికారం చేపట్టడంతో గంపెడాశలు పెట్టుకున్న ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారులకు నిరాశే మిగులుతోంది. ఏళ్లు గడుస్తున్నా బిల్లులు జమ కాక అవస్థలు పడుతున్నారు. బిల్లులు వస్తాయని అప్పు చేసి ఇళ్లు కట్టుకున్న వారికి వడ్డీ భారం. ప్రభుత్వ సాయం లేకుండా ఇల్లు కట్టే స్తోమత లేక అసంపూర్తిగా వదిలేసిన వారికి గూడు లేక అవస్థలు మిగిలాయి. ఇప్పటికైనా ప్రభుత్వం బకాయిలు జమ చేస్తే లబ్ధిదారులు ఊపిరిపోసుకుంటారు.

ఎన్నెన్నో వ్యధలు.. నందిగామ మండలానికి చెందిన యమున అనే మహిళకు 2015లో ఇల్లు మంజూరైంది. చివరి బిల్లు రూ.30వేల వరకు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు చెల్లించలేదు. అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేపట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. నందిగామ నియోజకవర్గంలో 2042 మంది లబ్ధిదారులకు రూ.5.73కోట్ల బకాయిలు ఉన్నాయి.

అంశం (రూ.కోట్లలో)	ఎన్టీఆర్	కృష్ణా
చెల్లించాల్సిన బిల్లులు	201	197.3
జమయిన మొత్తం	175.35	167.7
మిగిలిన బకాయిలు	25.78	29.6
నిరీక్షిస్తున్న లబ్ధిదారులు	12,733	14,620
మొత్తం గృహాలు	18,481	22,429

2014-19 తెదేపా పాలనలో పేదల ఇంటి నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారుడికి రూ.1.5లక్షల చొప్పున నాలుగు దశల్లో చెల్లించారు. ఉమ్మడి జిల్లాలో 40,910 నిర్మాణాలకు మొత్తం రూ.390.3 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.343.05 కోట్లు అప్పట్లో చెల్లించారు. వైకాపా ప్రభుత్వం రావడంతో ఐదేళ్లలో పైసా విదల్చలేదు. కూటమి సర్కారు వచ్చాక హౌసింగ్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో సర్వే చేసి 27,353 మందికి బిల్లులు ఇవ్వాలని తేల్చారు. ఇది జరిగి ఏడాది కావస్తున్నా ఇప్పటివరకు నగదు జమ కాలేదు. త్వరలోనే బిల్లులు జమవుతాయని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల హౌసింగ్ పీడీలు విజయకుమారి, పోతురాజు తెలిపారు.

27,353 మందికి

పెనుగంచిప్రోలుకు చెందిన సునీత అనే లబ్ధిదారు అప్పులు చేసి ఇల్లు చివరి దశకు తెచ్చారు. ప్రభుత్వం నుంచి రూ.60వేల వరకు రావాల్సి ఉండగా అసంపూర్తిగా నిలిపేశారు.

గుడివాడ మండలం దొండపాడులో సుజాతకు 2015లో ఇల్లు రాగా ప్రారంభంలో కొంత బిల్లు జమయింది. ప్రభుత్వం మారడంతో సొమ్ము లేక నిర్మాణం అసంపూర్తిగా వదిలేశారు.

ధాన్యం కొనుగోళ్లు 50 శాతం పూర్తి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ఖరీఫ్ సీజనులో ధాన్యం సేకరణ లక్ష్యం 1,50,000 మెట్రిక్ టన్నులు కాగా.. గురువారం నాటికి సుమారు 50 శాతానికి చేరింది. ఇప్పటి వరకు 9,693 మంది రైతుల నుంచి 70,156.240టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సతీష్ తెలిపారు. రైతుల ఖాతాల్లో రూ.146.10 కోట్లు జమచేసినట్లు పేర్కొన్నారు. 18.75లక్షల గోనె సంచులు అవసరం కాగా, 23.21 లక్షల సంచులు అందుబాటులో ఉంచామని వివరించారు. గత ఏడాది ఖరీఫ్‌లో 438 వాహనాలు వినియోగించగా, ఈ ఏడాది 1,599 వాహనాలను అందుబాటులో ఉంచారు. 148 రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయగా, ప్రస్తుతం 136 కేంద్రాల్లో కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిపారు. ధాన్యం సొమ్ము 24 గంటల్లోనే జమచేస్తున్నారని గంపలగూడెం మండలానికి చెందిన రైతులు గోపి, సుధారాణి సంతోషం వ్యక్తం చేశారు.

ఓఆర్ఆర్ 3ఏ ప్రతిపాదనలు కొలిక్కి

ఈనాడు, అమరావతి: అమరావతికి మణిహారంగా నిర్మించనున్న ఓఆర్ఆర్ (అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు) పూర్వ నిర్మాణ పనులు వడివడిగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాలకు సంబంధించిన 3ఏ నోటిఫికేషన్ వివరాలు ఎన్‌హెచ్ ఆధారిత పోర్టల్‌లో నమోదు చేశారు. ఏలూరు, పల్నాడు, గుంటూరు, కృష్ణా జిల్లాలకు సంబంధించిన 3ఏ వివరాలు దిల్లీకి పంపించగా తాజాగా ఎన్‌హెచ్ఏఐ, మంత్రిత్వశాఖ ఆమోదించింది. ఈ జిల్లాలకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ సైతం పబ్లిష్ అయింది. 3ఏ ప్రతిపాదనలు తయారీలో జాప్యంతో ఆలస్యంగా అందిన ఎన్టీఆర్ వివరాలు సైతం శుక్రవారం దిల్లీకి పంపనున్నారు. వీటికి కూడా ఆమోదం లభిస్తే ఆయా సర్వే నంబర్లతో ఉన్న వారికి, సాధారణ ప్రజలకు ఉన్న అభ్యంతరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రకటన ఇస్తారు.

హస్త కళ.. భళా..

మీరు చూస్తున్నవి అరటి నార, గుర్రపు డెక్క, వెదురుబొంగులతో తయారైన అలంకరణ వస్తువులు. ఎంత అందంగా ఉన్నాయో కదా.. కూటమి ప్రభుత్వ చొరవతో చేనేత, జౌళి శాఖ కార్పొరేషన్ సహకారంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన నిపుణులతో రాష్ట్రంలోని మహిళలకు చేతి వృత్తులపై శిక్షణ ఇప్పించి తయారు చేయించినవి. విజయవాడ ఆటోనగర్ గేటు సమీపంలో ఏర్పాటు చేసిన ఓ ప్రదర్శనశాలలో ఇవి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. -ఈనాడు, అమరావతి

బాలోత్సవం.. మెచ్చిన ఆబాలగోపాలం

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో 3రోజుల పాటు నిర్వహించిన అమరావతి బాలోత్సవం గురువారం ఘనంగా ముగిసింది. ‘పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం’ అనే నినాదంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు.. మట్టి బొమ్మల తయారీ, వ్యాసరచన, కవితా రచన, దినపత్రికా పఠన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండో రోజు చిత్రలేఖన పోటీల్లో స్ఫూర్తిదాయకమైన చిత్రాలు వేసి అందర్నీ ఆలోచింపజేశారు. బెస్ట్ ఫ్రం వేస్ట్‌లో వ్యర్థాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివిధ ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు. మూడో రోజు సైన్స్ ప్రదర్శనలో వివిధ ప్రాజెక్టులు ఆవిష్కరించి సందర్శకుల నుంచి శెభాష్ అనిపించుకున్నారు. వివిధ జిల్లాల నుంచి 16వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. - విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

విజేతలతో అతిథులు, నిర్వాహకులు

ఆకట్టుకున్న బాలికల నృత్యం

సైబర్ నేరగాళ్ల నుంచి రూ.15.78 లక్షలు వెనక్కి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సైబర్ నేరగాళ్లు ఓ విశ్రాంత ఉద్యోగిని మోసం చేసి రూ.78.5 లక్షలు కొట్టేసిన సొమ్ములో రూ.15.78 లక్షలను సైబర్ క్రైం పోలీసులు వెనక్కి తీసుకువచ్చారు. దాదాపు రెండు నెలల తర్వాత ఫిర్యాదు చేసినా.. కొంత వరకు రికవరీ చేశారు. మొగల్రాజపురానికి చెందిన విశ్రాంత మెడిసిన్ ప్రొఫెసర్ (77)ను గుర్తు తెలియని వ్యక్తి వాట్సప్ మేసేజ్ పంపారు. పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలో ఎక్కువ లాభం వస్తుందని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మి.. విడతల వారీగా 12 బ్యాంకు ఖాతాలకు రూ.78.5లక్షలు పంపించారు. తర్వాత మోసపోయినట్లు గుర్తించి గత నెల 27న సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు. సదరు ఖాతాల వివరాలను సేకరించారు. వాటిలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిలాక్ జిల్లా చౌరాహ తాలూకా రథోండా యూకో బ్యాంకు శాఖలో రూ.15.78లక్షలు ఉన్నట్లు గుర్తించి.. వెంటనే దానిని స్తంభింపజేశారు. న్యాయస్థానం ఆదేశాలతో ఆ డబ్బులను విశ్రాంత ప్రొఫెసర్ ఖాతాకు గురువారం బదిలీ చేశారు. పోయిన నగదులో కొంత వెనక్కి రావడంతో.. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గత నెల 17న ఏపీకే ఫైల్ క్లిక్ చేసి నందిగామ మండలం కోడూరు గ్రామానికి చెందిన వీరభద్రరావు అనే రైతు రూ.9.26లక్షలు పోగొట్టుకోగా.. వారం రోజుల తర్వాత కేసు నమోదు చేశారు. ఈ ఘటనలోనూ పోలీసులు రూ.2.70లక్షలు వెనక్కి రప్పించి బాధితుడి ఖాతాలో జమ చేయించారు.

చెక్కుచెదరని 165 సంవత్సరాల నాటి కట్టడం

1858లో అప్పటి బ్రిటిష్ పాలకుల ఆధ్వర్యంలో పమిడిముక్కల మండలం ఐనంపూడిలో బందరు కాలువకు నిర్మించిన అండర్ టన్నెల్ (భూగర్భ జలమార్గం) నేటికీ చెక్కుచెదరలేదు. తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, పామర్రు మండలాల పరిధిలోని లక్షల ఎకరాల మురుగు నీరు ఐనంపూడి డ్రెయిన్ ద్వారా జీలగలగండి వద్ద సముద్రంలో కలుస్తుంది. నామమాత్రంగా ఉన్న బందరు కాలువను 1801లో అభివృద్ధి చేశారు. 1857లో కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీ నిర్మించిన తర్వాత ఈ కాలువకు ప్రాధాన్యం పెరిగింది. వర్షాలు పడినపుడు ఐనంపూడి వద్ద బందరు కాలువ నీరు డ్రెయిన్‌లో కలుస్తున్నందున అప్పట్లో ఇక్కడ అండర్ టన్నెల్ నిర్మించారు. మురుగునీరు కింద నుంచి సొరంగం ద్వారా డ్రెయిన్‌లోకి వెళుతుండగా పైనుంచి బందరు కాలువ ప్రవహించడం ఇక్కడి విశేషం. – పమిడిముక్కల, న్యూస్‌టుడే

మూగజీవాలతో చీకటి దందా

యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా

– ఈనాడు, అమరావతి,
– న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

ఉమ్మడి జిల్లాలో పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. సంతల ముసుగులో వేలాదిగా కబేళాలకు తరలిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటించి రూ.కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. వాటి మాంసం ఇతర దేశాలకు ఎగుమతి చేస్తూ మూగజీవాలతో చీకటి వ్యాపారం చేస్తున్నారు.

సంతలో సడేమియా...

అక్రమంగా తరలిస్తున్న ఆవులు

✪ ఉమ్మడి జిల్లాలో ఆవులు, గేదెలు, ఎద్దులు, దున్నలు కలిపి 6,04,337 ఉన్నాయి. ఇందులో ఏటా 10శాతం వరకు వట్టిపోతాయి. వీటిని సంత ముసుగులో కొందరు రాజకీయ నాయకుల అండతో అమ్మకుంటున్నారు. ✪ 1960 జంతు సంరక్షణ చట్టం ప్రకారం జంతువులను వధించడం నేరమైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. వట్టిపోయిన పశువును రూ.5వేల నుంచి 10వేలకు దళారులు కొనుగోలు చేస్తున్నారు. ✪ ఉత్తరాంధ్ర నుంచి హనుమాన్ జంక్షన్ సమీపంలోని సంతకు తరలిస్తున్నారు. ఇక్కడ రూ.15వేల నుంచి రూ.20వేల వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ నుంచి భారీగా కంటైనర్లు, లారీలు, ఇతర వాహనాల్లో ఎక్కించి హైదరాబాద్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లోని కబేళాలకు తరలిస్తున్నారు. ✪ మాంసం మాత్రమే కాకుండా చర్మం, కొమ్ములు, ఎముకలు అన్నీ ఎగుమతి చేస్తున్నారు. వీటిని చెప్పులు, వాద్య పరికరాలు, ఎరువుల తయారీలో ఉపయోగిస్తారు. ✪ వీటి రవాణా జరగకుండా చూడాల్సిన పశుసంవర్ధక, పోలీస్, మార్కెటింగ్ శాఖలు కళ్లుమూసుకున్నాయి. ✪ హనుమాన్ జంక్షన్ సంతలో కొనుగోలు చేసి వరంగల్ జాతీయ రహదారి గుండా హైదరాబాద్ పరిధిలోని బహదూర్‌పురా కబేళాకు నిత్యం పశువులను తరలిస్తున్నారు. ఇటీవల అందిన ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేపట్టిన అధికారులు ఏదులాబాద్ మార్గంలో కంటైనర్‌లో 31 ఆవులు, 35 ఎద్దులను రవాణా చేస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. ✪ దీనిపై ఎన్టీఆర్, కృష్ణా పశు సంవర్ధకశాఖ జేడీలు హనుమంతరావు, నరసింహులు మాట్లాడుతూ..పోలీసు, రవాణా, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో పశువుల అక్రమ రవాణాను అరికడతామన్నారు.

పోలీసుల నిర్లిప్తత..

కొంతకాలం కిందట ఉత్తరాంధ్ర నుంచి గోవులను కబేళాకు తరలిస్తుండగా గోసంరక్షణ సమితి సభ్యులు వాహనంతో సహా ఆత్కూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. పోలీసుల సమక్షంలోనే మాఫియా బృందం గోసంరక్షణ సమితి సభ్యులపై దాడికి తెగబడ్డారు. పోలీసులు మాత్రం ప్రేక్షకపాత్ర వహించి ఉదాసీనంగా వ్యవహరించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో హనుమాన్‌జంక్షన్ సీఐ, ఆత్కూరు ఎస్సైని వీఆర్‌కు పంపారు. ఈ ఉదంతం పశువుల అక్రమ రవాణాలో పోలీసుల నిర్లిప్తతకు అద్దం పడుతోంది.

ఏడాదిగా కలవలేదన్నా.. వినలే!

శ్రవణ్ సాయి హత్య కేసులో ముమ్మర విచారణ

అమీన్‌పూర్ (హైదరాబాద్): బీరంగూడ సృజన లక్ష్మీనగర్‌లో చోటుచేసుకున్న బీటెక్ విద్యార్థి శ్రవణ్ సాయి హత్య కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగుతుంది. విచారణలో కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. గతంలో హెచ్చరించినా వినకుండా, ఇద్దరు కలిసి తిరుగుతున్నారని తెలియడంతో.. యువతి తల్లి మాట్లాడుదామని మంగళవారం యువకుడిని ఇంటికి పిలిచినట్లు సమాచారం. తాను ఏడాదిగా యువతిని కలవలేదని యువకుడు చెప్పినా.. వినకుండా వాగ్వాదానికి దిగారు. ఆ క్రమంలోనే బ్యాట్‌తో తల్లి మొదట కుమార్తెపై దాడి చేసిందని.. దాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన యువకుడిని విచక్షణ రహితంగా కొట్టినట్లు తెలుస్తోంది. యువకుడి తలకు, వీపు వెనక తీవ్ర గాయాలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. యువకుడికి ఎవరూ లేరనే విషయాన్ని గుర్తించే తీవ్రంగా కొట్టి ఉంటారని.. తీవ్ర అస్వస్థతకు గురైనా ఆసుపత్రికి తరలించకుండా 18 గంటలు ఇంట్లోనే నిర్బంధించడంతో ప్రాణాలు పోయాయని పోలీసులు చెబుతున్నారు. దాడి సమయంలో యువతి తల్లి, సోదరుడు, మేనమామ, తల్లితో సహజీవనం చేస్తున్న వ్యక్తి ఇంట్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని గురువారం స్టేషన్‌కు పిలిపించి విచారించారు. చేయి విరగడంతో యువతి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. శ్రవణ్‌సాయిని ఏ స్థితిలో ఆసుపత్రికి తీసుకొచ్చారు? ఎవరెవరు వెంట ఉన్నారు? గాయాల పరిస్థితి.. తదితర వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనకు తానే కారణమని యువతి తల్లి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.



బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు లోక్ అదాలత్

చుట్టుగుంట, న్యూస్‌టుడే : ఉమ్మడి కృష్ణా జిల్లాలోని కోర్టుల్లో ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో.. క్లోజ్ చేసిన బీఎస్ఎన్ఎల్ ఫోన్ నంబర్లకు సంబంధించిన వినియోగదారుల బకాయిలు చెల్లించేందుకు వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఎల్.శ్రీను కోరారు. కోర్టుకు హాజరుకాకుండా ఈ నెల 13వ తేదీలోపు వడ్డీ లేకుండా బకాయిలు చెల్లించవచ్చని పేర్కొన్నారు. వినియోగదారుల సమస్య పూర్వాపరాలు పరిశీలించిన తర్వాత తగిన రాయితీ పొందవచ్చని వివరించారు. మరిన్ని వివరాలకు 0866-2444588, 2444266, 83338 98997, 94911 19556, 94900 70707 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our VIJAYAWADA-1 TOWN BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT S	50	6,000	3,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000
TT C	30	30,000	9,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr.K.SRINIVASA RAO,** for futher details.
Mobile Nos. 80085-38750, 85005-73881, Landline: 0866-2427171, 2421717.

మూడోకన్ను.. నడిపించేను!

భవానీదీక్షల విరమణకు సాంకేతికతతో పర్యవేక్షణ

ఈనాడు, అమరావతి

భవానీ దీక్షల విరమణ గురువారం నుంచి ప్రారంభమైంది. ఇది ఈ నెల 15 వరకు సాగనుంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీక్షలు విరమించే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. తొక్కిసలాట, గందరగోళానికి తావులేకుండా దీక్షల విరమణ, అమ్మవారి దర్శనం చేసుకునేందుకు వీలుగా సీపీ రాజశేఖరబాబు సాంకేతికతను వినియోగిస్తున్నారు. రద్దీ నియంత్రణ, హోల్డింగ్ ఏరియాలు, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ కష్టాలు తలెత్తకుండా గరిష్ఠంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతున్నారు. దుర్గాఘాట్ వద్ద ఉన్న మోడల్ గెస్ట్ హౌస్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి అన్నింటినీ పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు.

నిఘా నేత్రాల సాయంతో.. ఆలయం, పరిసర ప్రాంతాల్లో పర్యవేక్షణ నిమిత్తం మొత్తం 231 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి నుంచి వచ్చే ఫీడ్‌ను 24 గంటలూ పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. భక్తులు, వాహనాల సంఖ్యను లెక్కించే రెండు ప్రత్యేక డ్రోన్లను మోహరించారు. ఈ దృశ్యాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు.

* భక్తుల సౌకర్యార్థం మూడోచోట్ల హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేశారు. వీటిని కంపార్ట్‌మెంట్లుగా విభజించారు. ఒక్కో కంపార్ట్‌మెంట్ ఖాళీ కాగానే కమాండ్ కంట్రోల్‌లోని తెరపై పరిశీలించేలా ఏర్పాటు చేశారు.

గతం నుంచి గుణపాఠాలు

2009లో సరైన ప్రణాళిక లేకుండా ఏర్పాట్లు చేయడంతో భక్తులు పోటెత్తారు. అధికారులు చేతులెత్తేయడంతో ఆ ఏడాది జనవరిలో ఘాట్ రోడ్డులో అమ్మవారి దర్శనానికి వెళ్లే సమయంలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు యంత్రాంగం పక్కాగా ఏర్పాట్లు చేసింది. రోజుకు లక్ష నుంచి 1.50 లక్షల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలైన ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగర, విశాఖపట్నం నుంచి వచ్చే రైళ్లలో ఎంత మంది వస్తున్నారు. ఆ సమయంలో రద్దీ ఎలా ఉంటుంది? అన్నది అంచనా వేస్తూ హోల్డింగ్ పాయింట్లలోని భక్తులను వదులుతున్నారు.

పార్కింగ్ ప్రాంతాల్లో 13 చోట్ల

దొంగలు, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు ఆలయ పరిసర ప్రాంతాల్లోకి వస్తే.. వెంటనే వారిని గుర్తించేలా ఫేషియల్ రికగ్నేషన్ కెమెరాలను బిగించారు. మొత్తం 11 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 13 చోట్ల పార్కింగ్ ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ద్వారా వాటిల్లోని ఖాళీ వివరాలు, వాహనాల సంఖ్యను పరిశీలించనున్నారు.

(c) eenadu

దుర్గమ్మకు భక్తితో ఇరుముడుల సమర్పణ

అన్నప్రసాదం స్వీకరిస్తూ..

హోమ గుండంలో నేతి కొబ్బరి కాయలు వేస్తున్న భవానీలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భవానీ దీక్షల విరమణ గురువారం ప్రారంభమైంది. మండల, అర్ధ మండల దీక్షలు స్వీకరించిన భవానీ దీక్షాధారులు వేకువ జామున 3 గంటల నుంచి గిరిప్రదక్షిణ పూర్తి చేసుకొని సీతమ్మ వారి పాదాల సెంటర్ సమీపంలోని కంపార్టుమెంట్స్‌కు చేరారు. కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి నుంచి క్యూలైన్లలో దర్శనానికి వెళ్లారు. ఉదయం 6 గంటలకు అమ్మవారి ప్రధాన ఆలయం నుంచి ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, స్థానాచార్య శివప్రసాద శర్మ, వేదపండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కనకదుర్గానగర్‌లో 6.30 గంటలకు నిర్వహించిన అగ్నిప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఈవో శీనానాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం క్యూలైన్లో వేచి ఉన్న దీక్షాధారులకు అమ్మవారి దర్శనానికి అనుమతించారు. దర్శనం అనంతరం అన్నప్రసాద తయారీ కేంద్రం మొదటి అంతస్తులో గురు భవానీల సమక్షంలో ఇరుముడులు సమర్పించారు. నేతి కొబ్బరికాయను హోమగుండంలో వేసిన భవానీ దీక్షాధారులు కేశఖండన శాలలో తలనీలాలు సమర్పించారు.

తొలి రోజు విశేష స్పందన

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణలు గురువారం ప్రారంభమయ్యాయి. బుధవారం అర్ధరాత్రి నుంచే భవానీ మాలధారణ భక్తులు ఆలయానికి చేరుకున్నారు. దుర్గగుడి టోల్‌గేట్ నుంచి బ్రాహ్మణవీధి మీదుగా భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.

* మొదటి రోజు రూ.15 లడ్డూల ద్వారా రూ. 8,415, రూ.100 లడ్డూల ద్వారా 31,65000,
* కేశఖండన ద్వారా రూ.2,35,480, మిగతా సేవల ద్వారా రూ.4,090 మొత్తం రూ.34,12,985 ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు ప్రకటనలో వెల్లడించారు. అల్పాహారం 7500 మందికి, అన్నప్రసాదం ఎనిమిది వేల మందికి పంపిణీ చేశారు.

మొదటి రోజు అవస్థలమయం.. గిరిప్రదక్షిణలో భక్తులు అవస్థలు పడ్డారు. వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఏర్పాటైన వైద్య శిబిరాల్లో సిబ్బంది ఎవ్వరూ లేకపోవడంపై విమర్శలు తలెత్తాయి. కార్పొరేషన్ ద్వారా ఏర్పాటైన మంచినీటి శిబిరాల వద్ద సిబ్బంది కనిపించలేదు.

* పోలీసు శాఖ ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గిరిప్రదక్షిణ మార్గంలో భవానీ భక్తులు నడిచేందుకు వీలుగా ప్లాస్టిక్ డివైడర్లను ఏర్పాటు చేశారు.

వైద్య శిబిరంలో కనిపించని సిబ్బంది

కోరినన్ని లడ్డూలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ సందర్భంగా దీక్షాధారులకు కోరినన్ని లడ్డూలు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఈవో శీనానాయక్ తెలిపారు. దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణతో కలిసి ఈవో ప్రసాదాలు, అన్నప్రసాద పంపిణీని గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తుల కోరినన్ని లడ్డూలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అన్నప్రసాదం కూడా కావాల్సినంత పెట్టమని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు.

మానసిక వికాసానికి పోటీలు దోహదం

హాజరైనవారినుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: చదువుకోవడం వల్ల విజ్ఞానం కలిగితే.. వివిధ పోటీల్లో పాల్గొనడం వల్ల పిల్లల్లో మానసిక వికాసం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. కొన్నేళ్లుగా ఇలా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులు మానసిక వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతున్నారని నిర్వాహకులను అభినందించారు. సిద్ధార్థ ఆడిటోరియంలో మూడు రోజులుగా జరుగుతున్న అమరావతి బాలోత్సవం-పిల్లల పండగ గురువారం ఘనంగా ముగిసింది. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ పిల్లల అభిరుచి, ఆసక్తి, ఆలోచనలకు అనుగుణంగా తల్లిదండ్రులు వ్యవహరించాలని సూచించారు. కొత్తగూడెం బాలోత్సవం వ్యవస్థాపకుడు డాక్టర్ వాసిరెడ్డి రమేశ్‌బాబు మాట్లాడుతూ సృజనాత్మకత పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందన్నారు. బాలోత్సవ ప్రధాన కార్యదర్శి ఆర్. కొండలరావు మాట్లాడుతూ గత ఏడేళ్లుగా నిర్వహించిన దానికంటే ఈ ఏడాది ఎంతో చక్కగా, భిన్నంగా జరిగిందని, అత్యధికంగా 16,500 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ ప్రదర్శించారన్నారు. బాలోత్సవం గౌరవాధ్యక్షుడు చలువాది మల్లికార్జునరావు, అధ్యక్షుడు ఎస్పీ రామరాజు, మంగళగిరి, తాడేపల్లి బాలోత్సవం అధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు, నిర్వహణ కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, నాగళ్ల విద్యాకన్నా, రావి శారద, వెన్న వల్లభరావు, యార్లగడ్డ సుబ్బారావు, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన సృజన: అమరావతి బాలోత్సవం ముగింపు సందర్భంగా కేరింతలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు సందడి చేశారు. శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. అమ్మవారి వేషధారణలతో అలరించారు. పల్లె వాతావరణం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి జానపద నృత్యాలు చేశారు. ఏకపాత్రాభినయంతో ఆహూతులను కట్టిపడేశారు. వివిధ అంశాలపై ముఖాభినయాన్ని ప్రదర్శించి సమాజానికి సందేశం ఇచ్చారు. జనరల్ క్విజ్, ఏకాగ్రత, స్పెల్‌బీ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

తయారు చేసిన ప్రాజెక్టులతో..

జానపద సవ్వడి..

ఫ్లాష్‌మాబ్ ప్రదర్శనలో విద్యార్థినులు

ఉర్రూతలూగించిన నృత్యరూపకం

బీడీఎస్ మూడో విడతలో 200 సీట్ల భర్తీ

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు దంత వైద్య కళాశాలల్లో రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన బీడీఎస్ కన్వీనర్ కోటా 200 సీట్లకు నిర్వహించిన మూడో విడత కౌన్సెలింగ్ సీట్ల ఖరారును విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం గురువారం వెల్లడించింది. మొత్తం సీట్లన్నీ భర్తీ కాగా.. సీట్లు సాధించిన విద్యార్థులు ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా ఆయా కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. ఇంకా కళాశాలల్లో చేరని సీట్లకు సంబంధించి త్వరలో 'స్ట్రే' వేకెన్సీ కౌన్సెలింగ్ చేపడతామన్నారు. ఇప్పటికే మొదటి బీడీఎస్ తరగతులు అక్టోబరు 13వ తేదీ నుంచి ప్రారంభించారు.

బీడీఎస్ యాజమాన్య సీట్లకు ఐచ్ఛికాలు

రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన బీడీఎస్ యాజమాన్య కోటా ప్రవేశానికి నిర్వహిస్తున్న మూడో విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి అర్హత కలిగిన అభ్యర్థులు ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి 15వ తేదీ ఉదయం 11.30 గంటల మధ్య ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు 'బి1' కేటగిరీలో 55, 'బి2' కేటగిరీలో 110, ఎన్నారై 'సి' కేటగిరీలో 79 కలిపి మొత్తం 244 సీట్లు అందుబాటులో ఉంచారు.

పదో తరగతి ఉత్తీర్ణత పెంపునకు కృషి

డీఈవో చంద్రకళను కలిసిన యూటీఎఫ్ నాయకులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిణిగా ఎల్.చంద్రకళ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎంజీ రోడ్డులోని కార్యాలయానికి వచ్చిన ఆమెకు సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్యలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. డీఈవో మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు, అధికారులు, సమన్వయంతో పని చేద్దామని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలనేది లక్ష్యమని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అదే విధంగా పలు సంఘాల నేతలు డీఈవోను కలిశారు.

14న దశవర్ధ విజయ శంఖారావం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఈ నెల 14న కేతనకొండలోని నేతాజీ స్కూల్ గ్రౌండ్స్‌లో వేలాది మంది హిందువులతో దశవర్ధ విజయ శంఖారావం నిర్వహిస్తున్నట్లు శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక అధ్యక్షుడు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి కల్యాణ్ కుమార్ తెలిపారు. శివశక్తి ఆధ్యాత్మిక సంస్థ పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గురువారం వారు ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 10వేల మంది హిందూవీరుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అతిథిగా చినజీయర్ స్వామి హాజరవుతారని చెప్పారు. హిందువులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఎంఎస్ బేగ్

విజయవాడ వన్‌టౌన్, విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్‌ను నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 2019 వరకు వైకాపాలో కొనసాగారు. పశ్చిమ నియోజకవర్గానికి ఎమ్మెల్యే సీటు వెలంపల్లి శ్రీనివాసరావుకు కేటాయించడంతో ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేశారు.

నూతన ఆవిష్కరణలతో ఉజ్వల భవిష్యత్తు



హ్యాకథాన్‌కు హాజరైన వివిధ రాష్ట్రాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న శాస్త్రవేత్త, శాస్త్ర సాంకేతిక విభాగం మేనేజింగ్ డైరెక్టర్ చదరం శివాజీ

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శాస్త్రవేత్త, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం మేనేజింగ్ డైరెక్టర్ చదరం శివాజీ సూచించారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం 'మైండ్ స్ప్రింట్ 2కె25' పేరుతో 36 గంటల పాటు జాతీయ స్థాయి హ్యాకథాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్ర సాంకేతిక రంగంలో మన దేశ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని.. వారి ప్రతిభను ఆయా దేశాల అభ్యున్నతికి ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షుడు వంకదారు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించడానికి హ్యాకథాన్లు దోహదపడతాయని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల నుంచి సుమారు 2 వేల మంది విద్యార్థులు హ్యాకథాన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. దీనిలో యాప్ డెవలప్‌మెంట్, ఏఐ, అండ్ ఎంఎల్, ఐవోటీ అండ్ రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్, ఎలక్ట్రికల్ వాహనాలు, బిజినెస్ ప్లాన్స్, బయో మెడికల్, క్వాంటమ్ కంప్యూటింగ్, మహిళా సాధికారత, ఓపెన్ ఇన్నోవేషన్ వంటి విభాగాల గురించి చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు మల్లికార్జునరావు, కార్యదర్శి అమర్‌సుధీర్, ఏవో నారాయణరావు, కోశాధికారి రాఘవయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో చోరీ.. ఆభరణాలన్నీ హరీ

దొంగలను పట్టుకున్న పోలీసులు ✷ రూ.27.50 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ ప్రసాదరావు, పోలీసులు

మైలవరం, న్యూస్‌టుడే : ఊరి చివర, నిర్మానుష్య ప్రాంతాల్లోని ఆలయాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు పట్టుకుని పెద్ద మొత్తంలో ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఎన్టీఆర్ జిల్లా మైలవరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజయవాడ రూరల్ డీసీపీ పి.లక్ష్మణరావు, ఏసీపీ వై.ప్రసాదరావు, సీఐ చంద్రశేఖర్‌తో కలిసి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలానికి చెందిన ఆరుముళ్ల పురుషోత్తం పదేళ్లుగా ఏలూరు జిల్లా నూజివీడు సిద్ధార్థనగర్‌లో పొట్లూరి పద్మ అనే మహిళతో కలిసి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆమెతో పాటు మైలవరం మండలం వెల్వడానికి చెందిన ఏకుల రవికుమార్, ఏకసిరి అభిలాష్, చిట్టెమ్మలతో బృందంగా ఏర్పడి కొంత కాలంగా దేవాలయాల్లో ఆభరణాలే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్నారు. తెలంగాణలోనూ పలు నేరాలకు పాల్పడిన పురుషోత్తం, మైలవరం నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ చోరీలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో గురువారం మైలవరం ప్రభుత్వాసుపత్రి వద్ద గస్తీలో ఉన్న పోలీసులకు తారసపడిన ముఠాను విచారించగా పలు నేరాలను అంగీకరించినట్లు డీసీపీ వివరించారు. వారి వద్ద నుంచి రూ.16,84,050 విలువైన 11.227 కిలోల వెండి ఆభరణాలు, రూ.10.66 లక్షల విలువైన 106.6 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ద్వారకా తిరుమల, తడికలపూడి, విజయవాడ టూ టౌన్, ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 10 కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసినట్లు వెల్లడించారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం ఎస్సైలు కె.సుధాకర్, సతీష్, శ్రీను, సిబ్బందిని రివార్డులతో ఆయన అభినందించారు.

అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయాల్సిందే

మాట్లాడుతున్న నారగోని. చిత్రంలో అయ్యన్నబాబు, శ్రీనివాసనాయుడు, జైబాబు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఏళ్ల తరబడి రెండు మూడు కులాలే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నాయని.. అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాల్సిన అవసరం ఉందని జాతీయ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ ఛైర్మన్ వీజీఆర్ నారగోని అన్నారు. 'అన్నివర్గాలు, కులాలకు రాజకీయ న్యాయం'అనే అంశంపై గురువారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీలు, బీసీలు ఐకమత్యంతో రాజ్యాధికారం చేజిక్కించుకోవాలని పిలుపునిచ్చారు. దీని కోసం త్వరలోనే అన్ని జిల్లాల్లో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు లక్షల ఓట్లు కలిగిన ప్రతి కులానికీ ఒక ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని, జనగణన, కుల గణను వెంటనే చేపట్టాలని కోరారు. బీసీ సంఘర్షణ సమితి ఏపీ అధ్యక్షుడిగా జయచంద్రగౌడ్‌ను నియమించారు. రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు వీరంకి అయ్యన్నబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జి.శ్రీనివాసనాయుడు, జైబాబు, కె.ఎన్.శ్రీధర్, వేల్పుల శ్రీనివాస్, రాజు, నాదెళ్ల సుధాకర్, పద్మిని, వారణాసి మురళీకృష్ణ, చిట్టిబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

100 మందికి జరిమానా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలో మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా 2, 4, 5 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల అధికారులు.. మద్యం తాగి వాహనాలు నడిపిన 100 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని 6వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. 14 మందికి రూ.15 వేలు, 86 మందికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జి.లెనిన్‌బాబు తీర్పు చెప్పారు.

పారిశ్రామికవేత్తలకు బకాయిలు విడుదల చేయాలి

మాట్లాడుతున్న శ్రీనివాసరావు. పక్కన రమాదేవి

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు బకాయిలు విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో గురువారం ఆ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు మూడేళ్లుగా రాయితీ నిధులు విడుదల చేయడం లేదని విమర్శించారు. గూగుల్ పేరుతో అదానీ కంపెనీకి రాయితీ ఇస్తూ.. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల పట్ల వివక్ష చూపిస్తుండటం తగదన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామంటున్న ప్రభుత్వం.. ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నారు. అధికారంలోకి రాగానే అంగన్‌వాడీలకు బకాయిలు చెల్లిస్తామన్న హామీని అమలు చేయాలని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో అంగన్‌వాడీలు చేపట్టిన 45రోజుల సమ్మె కాలం బకాయిలు చెల్లించాలని కోరారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ వైఫల్యానికి కేంద్ర ప్రభుత్వ వైఖరే ప్రధాన కారణమని శ్రీనివాసరావు దుయ్యబట్టారు. వారి వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకు పార్లమెంటులో వందేమాతరంపై మతపరమైన చర్చ చేపట్టినట్లు విమర్శించారు. దేశభక్తి గీతాన్ని, స్వాతంత్ర్య సమరయోధుల నినాదాలను మతపరంగా చూడకూడదన్నారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

నిందితులను కస్టడీకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు

అంతదాస్, రాజు, మిథున్ దాస్, హాజీలను తీసుకొస్తున్న పోలీసులు

ఈనాడు, అమరావతి: మద్యం కేసులో నలుగురు నిందితులను ఎక్సైజ్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఎక్సైజ్ కోర్టు ఇచ్చిన ఆదేశాలతో నెల్లూరు కారాగారంలో రిమాండ్‌లో ఉన్న అంతదాస్, మిథున్‌దాస్, సయ్యద్ హాజీ, కట్టా రాజులను ఐదు రోజుల కస్టడీకి తీసుకుని విజయవాడ తరలించారు. వీరికి నెల్లూరు కేంద్ర కారాగారంలోనే వైద్య పరీక్షలు చేయించి బస్సులో విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరు వచ్చేసరికే రాత్రి 7 గంటలు దాటింది. దీంతో వీరిని తొలి రోజు ప్రశ్నించేందుకు వీలు కాలేదు. ఈనెల 15వ తేదీ వరకు వీరిని పోలీసులు ప్రశ్నించనున్నారు. అప్పటివరకు వీరిని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌లోనే ఉంచుతారు.

మద్యం కేసులో నిందితుల పిటిషన్లపై విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: మద్యం కేసులో నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై సిట్ అధికారులు కౌంటర్లు దాఖలు చేసేందుకు విచారణను ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. అనిల్ చోఖ్రా (ఏ49) పిటిషన్‌ను 15వ తేదీకి, చాణక్య (ఏ8) దాఖలు చేసుకున్న పిటిషన్‌ను 12వ తేదీకి వాయిదా పడింది. జైలులో తమకు వసతులు కల్పించాలని అనిల్ చోఖ్రా, వెంకటేష్ నాయుడు పిటిషన్లపై కౌంటర్లు వేసేందుకు 15వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. బెయిల్ ఆంక్షలను సడలించాలని బాలాజీ గోవిందప్ప వేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా పడింది.

సత్యవర్ధన్ అపహరణ కేసులో కొమ్మా కోట్లు..

ఈనాడు, అమరావతి: సత్యవర్ధన్ అపహరణ, దాడి కేసులో వంశీ ప్రధాన అనుచరుడైన కొమ్మా కోట్లు (ఏ2)ను కస్టడీకి ఇవ్వాలని పటమట పోలీసులు ఎస్సీ, ఎస్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో మరిన్ని కోణాలను వెలికితీయాల్సి ఉందని, ఈ నేపథ్యంలో నిందితుడిని రెండు రోజుల కస్టడీకి ఇవ్వాలని ఆ పిటిషన్‌లో పోలీసులు అభ్యర్థించారు. బెయిల్ మంజూరు చేయాలని నిందితుడు పిటిషన్ వేశారు. ఈ రెండు పిటిషన్లపై నోటీసుల నిమిత్తం శుక్రవారానికి కోర్టు వాయిదా వేసింది.

అద్దేపల్లి జనార్దనరావును కస్టడీ కోరుతూ..

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడైన అద్దేపల్లి జనార్దనరావు (ఏ1)ను మరోసారి విచారించేందుకు అనుమతించాలని ఎక్సైజ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో కుట్రకు సంబంధించి ఏ1ను మరింత లోతుగా విచారించాలని, ఎక్సైజ్ కోర్టులో వేసిన పిటిషన్‌లో అభ్యర్థించారు. తిరుమలశెట్టి శ్రీనివాసరావు (ఏ13), చెక్కా సతీష్ (ఏ17) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. వీటిపై తీర్పును ఈనెల 18న వెల్లడించనున్నట్లు న్యాయాధికారి ప్రకటించారు.

సంజయ్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖ, సీఐడీ డీజీగా పనిచేసిన కాలంలో అక్రమాలకు పాల్పడ్డారని నమోదైన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్ గురువారం ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. దీనిపై ఇరుపక్షాల వాదనలు పూర్తి అయ్యాయి. తీర్పును ఈనెల 15వ తేదీకి వెల్లడించనున్నట్లు న్యాయాధికారి భాస్కరరావు ప్రకటించారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆83338 33368

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకుల లో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆814229 2071

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆99590 21122, 96038 42233

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

విజయవాడ ఎనికేపాడులో 2nd ఫ్లోరు నందు 1100S.Ft. గల 2BHK ఫ్లాట్ వెస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్‌తో 35 లక్షలకే అమ్మకం. ✆ 86396 33455

PLOT FOR SALE

4 గ్రా. గోల్డ్ ఫ్రీ. బండిపాలెంలో 60ల. రోడ్డుకు, ఇళ్ళ దగ్గర పంచాయతీ ప్లాట్లు & 12 గ్రా. గోల్డ్‌ఫ్రీ. కంచికచర్ల- అమరావతి ORRకి 200మీ లోపు CRDA ప్లాట్లు. రి.జి.ఫ్రీ ✆88018 03689

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్ ఫేసింగ్ CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గII 21500/- Hyma Prasad ✆9959645468

PLOTS FOR SALE
శుభగృహ ప్రాజెక్ట్స్ వారి సుకృతి సిగ్నేచర్ CRDA, RERA అప్రూవ్డ్ లేఅవుట్‌లో నిర్మాణానికి రెడీగా విజయవాడలో రామవరప్పాడు రింగ్ దగ్గరగా అందుబాటు ధరలో 183, 200 గజాలు విల్లా ప్లాట్స్ అందుబాటులో కలవు.
99855 51446
98481 80666

SHOP FOR SALE

నందిగామ ఓల్డ్‌హైవే లక్ష్మీప్రసన్న థియేటర్ సెంటర్ నందు నూతనముగా నిర్మించిన 2 షాపులు & 2 ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రామకృష్ణ. ✆ 99498 94028

TO LET

COMMERCIAL

2700Sft Office Space for Lease on 2nd Floor in Punnaih & Vajramma Complex Below Tata Capital In HDFC Bank Bldg. Opp: Maris Stella College ✆95507 17832, 98490 02025

WANTED

విజయవాడలో ప్లే స్కూల్ కోసం డూప్లెక్స్ లేదా 500 గజాలు ఉన్న Independent House ఇల్లు లీజ్‌కు కావలెను. Cell: 96678 99196

JOBS

Wanted Female Telecallers. Qul: any Degree, Salary:Up To 15000-Incentives. Job Location: Benzcircle, & Kankipadu. ✆98481 72444

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

విజయ గౌతమ ల్యాండ్ ప్రోపర్టీస్ (రియల్ ఎస్టేట్) గాంధీనగర్ ఆఫీసు నందు రిసెప్షనిస్ట్‌గా పని చేయుటకు ఇంటర్ చదివిన లేడీ కావలెను. ✆ 98492 21955.

నూతనముగా ప్రారంభించిన ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థకు రిటైర్డ్ స్టేట్, సెంట్రల్ ఎంప్లాయీస్, బ్యాంకర్స్ ఆడిటర్స్ కావలెను. ✆ 99120 24720

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A: 25-30Y, Sal:18-25K Qul. డిగ్రీ ✆ 99495 58181, 81215 58181

దివ్య ఇమేజింగ్ సెంటర్ పటమట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్‌లు మేనేజర్, టైపిస్ట్ (మెడికల్ ట్రాన్స్‌స్క్రిప్ట్) X-RAY, CT MRI టెక్నీషియన్స్ కావలెను. ✆ 98491 50699, 63091 02019

విజయవాడ ఫార్చ్యూన్ మురళీ పార్క్ రోడ్ కరాచి బేకరి వెనుక వీధిలో ఆఫీస్ నందు కలెక్షన్‌కు చురుకైన యువకులు కావలెను. ✆ 81422 24444

M.R. Estates నందు సేల్స్ మేనేజర్స్ (M/F) కావలెను. జీతం 10వేలు+3వేలు. ఇన్సెంటివ్ కలదు. వయస్సు 30 సం॥లలోపు వారికి ప్రాధాన్యత. విజయవాడ. 92900 95959.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపువారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

DRIVERS

విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు అనుభవం గల కార్ డ్రైవర్లు కావలెను. ✆ 96189 62917, 90140 84525.

విజయవాడలో ఇన్నోవా కారు నడుపుటకు హైవేలలో కారు నడిపిన అనుభవం 3సం॥-5సం॥ ఉన్న ఫుల్‌టైమ్ కారు డ్రైవర్ కావలెను. వయస్సు 25 సం॥ - 35 సం॥లోపు. ✆ 96184 24888.

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5 % జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేధాదక్షిణామూర్తి స్వామికి నమస్కరిస్తున్న భక్తులు

ఆలయంలో ప్రత్యేక పూజలు

గోసవీడు(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండల పరిధి గోసవీడులోని విశ్వేశ్వర స్వామి ఆలయంలో అర్చకుడు కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో గురువారం మేధాదక్షిణామూర్తి స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అభిషేకం, అర్చన, అలంకారం చేశారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నిర్మాణ పనులకు శంకుస్థాపన

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లి పురపాలిక పశ్చిమ ఇబ్రహీంపట్నంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు గురువారం శంకుస్థాపన చేశారు. సీఆర్‌డీఏ నిధులు రూ.22 లక్షలతో వీటిని నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాణి ఫణి, ఆదినారాయణ, బుల్లబ్బాయి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎక్స్‌లెన్స్ అవార్డు

గొల్లపూడి : గొల్లపూడిలోని ఎస్‌ఆర్‌కే ఇండియన్ స్ప్రింగ్ పాఠశాలకు ఎక్స్‌లెన్స్ అవార్డు వచ్చినట్లు పాఠశాల డైరెక్టర్ కమ్మరెడ్డి చైతన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఈటీజీ ఎక్స్ పాఠశాల ఈ ఎక్స్‌లెన్స్ అవార్డు అందించినట్లు ఆయన వెల్లడించారు. పాఠశాలలో అత్యుత్తమ బోధన, పరిశుభ్రత తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ అవార్డును ఇచ్చినట్లుగా చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

❖ తిరువూరు 4వ వార్డులోని డ్రెయిన్లలో మట్టి పేరుకుపోయి స్థానికులు పడుతున్న సమస్యను 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రెయిన్లను శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

? కొండపల్లి బాలుర పాఠశాల నుంచి సీసీ రోడ్డు నిర్మించడం వల్ల ఆర్టీసీ బస్సులు ప్రధాన రహదారి నుంచి రాకపోకలు సాగించడం లేదు. రోడ్డు నిర్మాణం పూర్తి అయినా బస్సుల రాకపోకలు పునరుద్ధరించలేదు. - శ్రీవత్సవ్, స్థానికుడు

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. వంతెన పనులు జరుగుతున్నందున అప్పట్లో ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించలేదు. - వేణు, డిపో మేనేజర్ - న్యూస్‌టుడే, కొండపల్లి

? చెవుటూరు బాపూజీ కాలనీలోని మురుగు కాలువల్లో పూడిక పేరుకుంది. నీరు పారక దోమలతో అవస్థలు పడుతున్నాం. - డి.సుబ్బారావు, గ్రామస్థుడు

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించి దోమల నివారణకు చర్యలు చేపడతాం.

- బసవ లింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు

28న హిందూ సమ్మేళనం

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఈ నెల 28న హిందూ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా శ్రీశివ స్వామిజీ హాజరవుతారని వారు చెప్పారు.

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

జి.కొండూరు, న్యూస్‌టుడే : గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన పనులు పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెదేపా గ్రామ అధ్యక్షుడు పజ్జూరు విజయ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీ రోడ్ల నిర్మాణం, ఎన్టీఆర్ విగ్రహానికి మరమ్మతులు, తాగునీటి పైపులైన్ ఏర్పాటు కోసం తీర్మానించుకున్నారు. రవికుమార్, ఉమా, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కష్టాలు.. నగరానికి పరుగులు

ఇబ్రహీంపట్నం, కొండపల్లి, న్యూస్‌టుడే

ఆధార్ సేవలు పొందడానికి ప్రజలు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కొండపల్లి పురపాలికతో పాటు ఇబ్రహీంపట్నం గ్రామీణ ప్రజలు వీటిని పొందేందుకు విజయవాడకు పరుగులు తీస్తున్నారు. దరఖాస్తుల గుర్తింపునకు, ప్రభుత్వ పథకాల అర్హతకు ఆధార్ తప్పని సరైన నేపథ్యంలో దీని అవసరత ప్రతి ఒక్కరికీ కలిగింది. గతంలో ప్రత్యేక శిబిరాల ద్వారా పుట్టే శిశువులు మినహా అందరూ దీన్ని పొందారు. అయితే జారీ అయిన వాటిలో అనేక తప్పులు సాధారణంగా మారాయి. ఈ పరిస్థితుల్లో వాటిని సరిచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ ఈ సేవలు పొందడానికి ప్రజలకు స్థానికంగా వెసులుబాటు లేక

ప్రాంతం పేరు	ప్రజలు	ఆధార్ కేంద్రాలు
కొండపల్లి పురపాలిక	లక్ష	2
ఇబ్రహీంపట్నం గ్రామీణం	40 వేలు	1

శిబిరంలో సవరణలు చేయించుకుంటున్న విద్యార్థులు

ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో కొన్ని ఎంపిక చేసిన మీసేవా, ఆన్‌లైన్ సెంటర్లలో ఈ సేవలు లభించేవి. ప్రభుత్వం వాటికి లైసెన్స్‌లు నిలిపేయడంతో ఆయా చోట్ల సేవలు నిలిచాయి.

ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి..

ప్రస్తుతం కొండపల్లి పురపాలికలో వీటీపీఎస్ తపాలా కార్యాలయం, ఇబ్రహీంపట్నంలోని ఓ బ్యాంకులో ఆధార్ సేవలున్నాయి. కానీ వాటిల్లో అన్ని రకాలు అందుబాటులో లేకపోవడం గమనార్హం. దీనికి తోడు సిబ్బంది సహకరించక పోవడంతో ప్రజలు రోజుల తరబడి ఆయా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి వారికి అధికంగా నగదు చెల్లించి సేవలు పొందుతున్నారు. వీరు పలు ఆధార్ సేవలకు సంబంధించి కొంత మొత్తాలను తీసుకొని విజయవాడ, నందిగామ తదితర ప్రాంతాల్లో సవరణలు, నమోదులు చేయిస్తున్నారు.

గ్రామానికో చోట ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నాం. గ్రామానికో చోట వీటిని ఏర్పాటు చేసి వారం రోజుల పాటు ప్రజలకు సేవలు అందిస్తున్నాం. విద్యార్థుల కోసం కొన్ని విద్యాసంస్థల్లో కూడా వీటిని ఏర్పాటు చేస్తున్నాం. - శకుంతల, ఎంపీడీవో

గాయత్రి కుటుంబ సభ్యులకు చెక్కు ఇస్తున్న నర్సిరెడ్డి తదితరులు

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మండల కేంద్రానికి చెందిన వికాస్ కళాశాల విద్యార్థిని గుడిపూడి గాయత్రి ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఈ సందర్భంగా ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం వికాస్ విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి రూ.1,60,000 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల అధినేత ఎన్.నర్సిరెడ్డి గాయత్రి కుటుంబ సభ్యులకు దానికి సంబంధించిన చెక్కు ఇచ్చారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధుల కేటాయింపు హర్షణీయం

వివరాలు వెల్లడిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, పక్కన నాయకులు

తిరువూరు, గంపలగూడెం : తిరువూరు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 43.3 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలు వెల్లడించారు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

తిరువూరు, గంపలగూడెం న్యూస్‌టుడే : నియోజకవర్గంలో దెబ్బతిన్న చెరువుల కట్టలను గుర్తించి, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. గురువారం ఆయన కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులు, చేయాల్సిన వాటిపై చర్చించారు.

విస్సన్నపేట ఎంపీపీగా మల్లయ్య ఏకగ్రీవం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం జరిగిన మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశంలో విస్సన్నపేట ఎంపీపీగా గద్దల మల్లయ్యను 17 మంది ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్. ఇలక్కియా పర్యవేక్షణలో ఆర్డీవో కె. మాధురి ఆయనకు ధ్రువపత్రం అందించి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అధికారులు, సభ్యులు మల్లయ్యకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కార్యాలయానికి తోడ్కొని వెళ్లి ఆయనకు కేటాయించిన సీటులో కూర్చొబెట్టి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె. లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో చిన్నరాట్నాలు, మండల వైద్యాధికారి శ్రీనివాసరావు, పంచాయతీ ఈవో కేశవ హరికృష్ణ కుమార్, ఆర్ఐ సుజాత, ఏవో ప్రసాద్, సీఐ గిరిబాబు, ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న తిరువూరు ఆర్డీవో మాధురి

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

గొల్లపూడి, న్యూస్‌టుడే : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గొల్లపూడి పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ నర్రా వాసు, నాయకులు బొమ్మసాని సుబ్బారావు, అక్కల గాంధీ పాల్గొన్నారు.

❖ మైలవరం నియోజకవర్గంలోని 50 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్ఓసీలను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అందజేశారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం: మైలవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 11.22 కోట్లు మంజూరు చేసిందని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. వీటితో నియోజకవర్గంలో 20.149 కి.మీ పొడవున ఆరు రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. దాములూరులో రూ.45 లక్షలతో నిర్మించనున్న షాదీఖానా నిర్మాణానికి ఆయన గురువారం భూమిపూజ చేసి మాట్లాడారు. దాములూరు నుంచి కొత్తపేట ప్రధాన రహదారి కూడలి వరకు సీసీ రోడ్డు మంజూరైందని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. సర్పంచి మధుసూదనరావు, నియోజకవర్గ జనసేన ప్రతినిధి అక్కల రామ్మోహనరావు, తెదేపా నాయకులు జంపాల సీతారామయ్య, రవి, చిట్టిబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గొల్లపూడి: అర్జీదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

ఇంధన పరిరక్షణపై అవగాహన

మైలవరం, న్యూస్‌టుడే : ఇంధన పరిరక్షణ వారంలో భాగంగా గురువారం స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి వి.ఉమాలక్ష్మి ఆధ్వర్యంలో ఇంధన పరిరక్షణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. శక్తిని ఆదా చేయాల్సిన ఆవశ్యకతను ప్రిన్సిపల్ పి. రంగారావు విద్యార్థులకు చెప్పారు. నేడు పరిరక్షించిన శక్తి రేపటి తరాలకు గొప్ప సంపదని తెలిపారు. విద్యుత్తు ఆదా పద్ధతులను వివరించారు. వాటిపై రూపొందించిన కరపత్రాలను వాహనదారులకు, సమీప గ్రామ ప్రజలకు విద్యార్థులు పంచారు. ప్రతి ఒక్కరు ఇంధన ఆదాపై దృష్టి పెట్టాలని కోరారు.

న్యాయం చేయాలని వినతి

మైలవరం, న్యూస్‌టుడే : మండలంలోని గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో వంట ఏజెన్సీ నిర్వాహకురాలికి అకారణంగా తొలగించారని, ఆమెకు తగిన న్యాయం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి సీహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. తొలగించిన నిర్వాహకురాలు రత్నకుమారి, కుటుంబ సభ్యులతో కలిసి గురువారం స్థానిక ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఎంఈవో బాలుకు వినతిపత్రం అందించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ ఆయాగా పని చేస్తున్న వ్యక్తిని గత నెలలోనే రాజీనామా చేయించి, ఏజెన్సీ చూసుకోమని చెప్పి, తిరిగి రాజకీయ ప్రమేయంతో తొలగించి రోడ్డున పడేశారని ఆరోపించారు.

దాతలు స్పందించండి.. చొరవ చూపండి

కాచవరం శివారు సత్యనారాయణపురంలో మూసేసిన ఎంపీయూపీ పాఠశాల భవనంతో పాటు స్థలాన్ని ప్రజావసరాలకు వినియోగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామ పరిధిలో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు చేసి పేదలకు గృహాలు కేటాయించారు. అక్కడే ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయగా విద్యార్థులందరూ తమ నివాసాలకు దగ్గరగా ఉందని ఇందులో చేరారు. తర్వాత విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో విద్యా శాఖ అధికారులు బడిని మూసివేశారు. ఆనాటి నుంచి పాఠశాల భవనంతో పాటు స్థలాన్ని పరిసరాల వారు వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. గ్రామంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించే దాతలు ముందుకొచ్చి ఈ స్థలంలో తాగునీటి శుద్ధికేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

మహిళా సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతున్న శంకర్ నాయక్

తక్కువ వ్యయంతో నాణ్యమైన దిగుబడులు

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ సాగు వ్యయంతో విషరహితమైన నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు వై.శంకర్ నాయక్ వివరించారు. కేతనకొండ, మూలపాడు గ్రామాల్లో క్షేత్ర స్థాయి సిబ్బందికి నిర్వహించిన శిక్షణ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో ఖర్చును తగ్గించి రైతును లాభాల బాట పట్టించేందుకు ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సహిస్తుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో నూతన కార్యవర్గ ఎన్నిక

మైలవరం, న్యూస్‌టుడే : ఏపీఎన్జీవో మైలవరం తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆ సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం స్థానిక ర.భ. కార్యాలయ అతిథి గృహంలో నిర్వహించిన నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఎస్‌డీ వజిరుద్దీన్ ఖాదీర్ ప్యానెల్ సభ్యులు ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి పి.రమేష్ గురువారం ప్రకటించారు. అందులో అధ్యక్ష, సహాధ్యక్షుడిగా ఎస్‌డీ వజిరుద్దీన్ ఖాదీర్, వి.రవికుమార్, కార్యదర్శిగా సీహెచ్.నరసింహరావు, కోశాధికారిగా ఎన్ఎన్ సత్యనారాయణ తదితరులు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. సంఘం నాయకులు రాజశేఖర్, జానీబాషా, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న సంఘ సభ్యులతో నాయకులు

వృద్ధురాలి గృహ నిర్మాణానికి చేయూత

విస్సన్నపేట : విస్సన్నపేటకు చెందిన సర్వవరపు నాగేశ్వరమ్మ వృద్ధురాలు. ఈ నేపథ్యంలో ఆమె ఇంటి నిర్మాణానికి జనసేన నాయకుడు, డాక్యుమెంట్ రైటర్ తోట వెంకటేష్ వితరణతో రూ.10,000లు నగదును నాగేశ్వరమ్మకు గురువారం అందించారు. ఆమె కుమారుడు లీలాకృష్ణ దివ్యాంగుడు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం సహాయం చేయాలని ఆమె కోరారు. జనసేన మండల నాయకులు, వీర మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

అన్యాక్రాంత భూములు వెనక్కివ్వాలి

మైలవరం, న్యూస్‌టుడే : గతంలో పేదలకు పంపిణీ చేయగా, అన్యాక్రాంతమైన భూములను వెనక్కి తీసుకుని, పేదలకే దక్కేలా చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ కోరారు. ఈ మేరకు గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్ దరియాకు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని గ్రామాల్లో భూముల వివరాలను తహసీల్దార్‌కు వివరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుధాకర్, వ్య.కా.స.నాయకులు వెంకటేశ్వర్లు, సురేష్, ప్రసాదరావు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం 16-09-1949
మరణం 30-11-2025

శ్రీమతి ఉప్పల రాజేశ్వరి దేవి గారు

చెరగని చిరునవ్వుతో అందర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ... ఆదర్శ గృహిణిగా కుటుంబ ఉన్నతికై శ్రమించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీతో గడిపిన మధుర స్మృతులు మాతోనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ... శోకతప్త హృదయాలతో...

భర్త: ఉప్పల సత్యనారాయణ రెడ్డి
Executive Engineer, Irrigation (Retd)
కుమారుడు: ఉప్పల సువీణ్ కుమార్ రెడ్డి (USA)
మనుమడు: సహోర్ష కేశవ్ రెడ్డి మనుమరాలు: దీత్య సాయి రెడ్డి
కుమార్తె: జంగా సుష్మాదేవి అల్లుడు: జంగా నారాయణ రెడ్డి (USA)
మనుమరాలు: నవ్య సాయి రెడ్డి మనుమడు: నీహోర్ సాయి రెడ్డి

పెద్దకర్మ: ది. 13-12-2025 శనివారం, NTR జిల్లా, గంపలగూడెం (మం) 'కనుమూరు' గ్రామములో మా స్వగృహమునందు జరుగును. కావున తెలియపరచడమైనది. ఫోన్: 63039 75361

సాహిత్య సేవలు ఎనలేనివి

జి.కొండూరు, న్యూస్‌టుడే : భారతీయ భాషోత్సవంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ కవి సుబ్రహ్మణ్య భారతి జయంతిని చెవుటూరులో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి చెవుటూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. సుబ్రహ్మణ్య భారతి సాహిత్యానికి చేసిన సేవలను విద్యార్థులకు తెలిపారు. హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, వాసు, కిరణ్, నాగరాజు పాల్గొన్నారు.

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో గురువారం భారతీయ భాషోత్సవ్- 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం హేమలత మాట్లాడుతూ కవి సుబ్రహ్మణ్య భారతి జయంతిని పురస్కరించుకొని భారతీయ భాషోత్సవ్‌ను వారం రోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య భారతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రమాదేవి, వాసు తదితరులు

మూత్రపిండాల వ్యాధితో ఒకరు మృతి

బాలాజీ (పాతచిత్రం)

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ఎ.కొండూరు మండలం మత్రియా తండాకు చెందిన బర్మావత్ బాలాజీ(47) అనే వ్యక్తి మూత్రపిండాల వ్యాధి కారణంగా గురువారం మృతి చెందాడు. కొన్నేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న అతనికి పెద్ద మొత్తంలో నగదు ఖర్చు చేసి వైద్యం చేయించినా ఫలితం లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటి తాళం పగలగొట్టి చోరీ

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : తిరువూరులోని ఓ ఇంట్లో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సాయి రాఘవ ఎస్టేట్‌లో నివాసం ఉండే వాసం చిన్ని కృష్ణా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని తన కుమారుడి వద్దకు వెళ్లి గురువారం ఉదయం తిరిగి వచ్చారు. ఈ నేపథ్యంలో ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడం గమనించి విలువైన వస్తువులు, కొంత నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి వచ్చి పరిశీలించారు. క్లూస్ బృందం సాయంతో వేలిముద్రలు, ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గదిలో చిందరవందరగా పడి ఉన్న దుస్తులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

సజావుగా ధాన్యం కొనుగోళ్లు

గంపలగూడెం, విస్సన్నపేట, న్యూస్‌టుడే : జిల్లాలో ఖరీఫ్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతోందని, రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్.ఇలక్కియా తెలిపారు. తిరువూరు ఆర్డీవో కె. మాధురితో కలిసి విస్సన్నపేట, గంపలగూడెం, పెదకొమిరలో అన్నదాతల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆమె గురువారం తనిఖీ చేశారు. స్థానిక రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు.

రెడ్డిగూడెం: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఏవో డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు.

తూకం పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలక్కియా, పక్కన ఆర్డీవో మాధురి, అధికారులు

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము
పెనుగంచిప్రోలు (గ్రా & మం), NTR జిల్లా.

టెండరు ప్రకటన

NIT No. REV-61/PRIN/1/2022 Dated: 10-12-2025

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునందు రంగుల మహోత్సవం- 2026 సందర్భంగా వివిధ నిర్వహణ మరియు ఏర్పాట్ల పనులు (14 Nos) చేయుటకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. టెండరు వివరముల కొరకు www.tender.apeprocurement.gov.in ఈ-ప్రొక్యూర్‌మెంట్ సైట్ నందు చూడగలరు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు 2026 సంవత్సరం నందు వివిధ మెయింటెనెన్స్ పనులకు అవసరం అగు సిమెంట్, స్టీల్, పెయింట్లు, S&W మెటీరియల్స్, టైల్స్, హార్డ్‌వేర్ సామానులు, ఎలక్ట్రికల్ మెటీరియల్స్ వగైరాలను సప్లయి చేయుటకుగాను కొటేషన్స్ ది. 12-12-2025 నుండి 20-12-2025 వరకు కోరబడుచున్నవి. వివరములకు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించగలరు.

అమ్మవారి సేవలో

శ్రీ జంగాల శ్రీనివాసరావు
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

B. మహేశ్వరరెడ్డి
డిప్యూటీ కమిషనర్ & కార్యనిర్వాహణాధికారి

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM 80085 74652

స్పందనకు వందనం

★ 9వ డివిజన్ నాగార్జున నగర్ కాలనీ డ్రెయిన్లలో మురుగునీరు రంగు మారి దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి కృష్ణారావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయించారు.

★ మూడో డివిజన్ గుణదల గాంధీ బొమ్మ సెంటర్, కాపుల రామయ్య ప్రాంతాల్లో బుగ్గర్ల డ్రైనేజ్ మ్యాన్‌హోల్ పొంగుతున్నాయని స్థానిక నివాసి సీహెచ్ మధుసూదన్ రావు ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. యంత్ర సాయంతో పూడిక తీయించారు.

★ 5వ డివిజన్ క్రీస్తురాజపురం 5-20/34 విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం వెలగట్లేదని స్థానిక నివాసి కృపారావు ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బందిని పంపించి కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. -న్యూస్‌టుడే, కరెన్సీనగర్

ప్రజల ఆకాంక్షలకనుగుణంగా కూటమి పాలన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తోందని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. మూడో డివిజన్ గంగిరెద్దుల దిబ్బ ప్రాంతంలో గురువారం ఆయన పర్యటించారు. విద్యుత్ షాక్‌కు గురైన ఆవాల రాంబాబుకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు తాడి బాబూరావు, గద్దె రమేశ్, గుత్తికొండ కృష్ణమోహన్, యలమంచిలి పండు, పాకం కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో తెదేపా కార్యాలయం

కృష్ణలంక, న్యూస్‌టుడే: తూర్పు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి డివిజన్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రాణిగారితోట 18వ డివిజన్ తెదేపా కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు పార్టీ కార్యాలయం అవసరం అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించాలని పార్టీ నేతలను కోరారు. డివిజన్ తెదేపా అధ్యక్షుడు కొక్కెర తిరుపతయ్య, సిద్ధం నాగేంద్రరెడ్డి, మైలమూరి వీరబాబు, రాయి రంగయ్య, దేవళ్ల శ్రీను, వెంకటేశ్వరరెడ్డి, మహాలక్ష్మయ్య, గోగుల ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలు అదుర్స్
బాలోత్సవంలో ఆకట్టుకున్న ప్రాజెక్టులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ఆలోచనలు ఆచరణ రూపం దాల్చితే సరికొత్త ఆవిష్కరణలను రూపొందించవచ్చని చాటి చెప్పారు విద్యార్థులు. పదో తరగతి లోపు చదివినా మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ ప్రాజెక్టులు రూపొందించి గురువారం విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న అమరావతి బాలోత్సవంలో ప్రదర్శించి భళా అనిపించారు.

ఆత్మహత్యకు ప్రయత్నిస్తే తెలియజేస్తుంది..

మానసిక ఒత్తిడి, ఇతర కారణాల వల్ల విద్యార్థులు, మహిళలు ఎక్కువ మంది ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటివి జరగకుండా యాంటీ సూసైడ్ ఫ్యాన్‌ను రూపొందించారు 9వ తరగతికి చెందిన **వెంకట సందీప్, కార్తికేయ.** ఆర్డినో నానో సాంకేతిక పరిజ్ఞానంతో ఈఎస్‌పీ-32 సెన్సర్, డీసీ సిజరిజాక్, గేర్‌మోటర్, ఎల్ఈడీ లైట్లను ఒక ఫ్యాన్‌కు అనుసంధానం చేశారు. ఫ్యాన్‌కు ఐదు కిలోల బరువు పడితే చాలు.. డీసీ సిజరిజాక్ వల్ల ఫ్యాన్ కిందకు దిగిపోతుంది. సెన్సర్ వెంటనే నమోదు చేసిన ఫోన్ నంబర్లకు సంక్షిప్త సమాచారం పంపిస్తుంది. వెంటనే కుటుంబ సభ్యులు, ఇంటి, వసతిగృహాల కాపలాదారులు అప్రమత్తమై అక్కడకు వెళ్లి బాధితులను రక్షించే అవకాశం ఉంటుందని విద్యార్థులు చెబుతున్నారు.

మద్యం తాగి డ్రైవింగ్ చేయలేరు..

ఇటీవల కాలంలో మద్యం తాగడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటివి జరగకుండా ఉండేందుకు ఏడో తరగతి చదువుతున్న **సందీప్, ఆంత్రోజు..** 'ఆల్కహాల్ డిటెక్షన్ అండ్ ఇగ్నీషన్ కంట్రోల్' పేరుతో ఓ ప్రాజెక్టు రూపొందించారు. ఆర్డినో నానో, ఎల్‌సీడీ డిస్‌ప్లే, గ్యాస్ సెన్సర్, రిలే స్విచ్ ఏర్పాటు చేశారు. కారు నడిపే వ్యక్తి ముందుగా గ్యాస్ సెన్సర్‌పై ఊదాలి. అతడు మద్యం తాగి ఉంటే వెంటనే ఆర్డినో నానో గుర్తిస్తుంది. కరెంట్ సరఫరా కాకుండా నిలిపివేస్తుంది. దీని వల్ల వాహనం స్టార్ట్ కాదు. ఈ విధానాన్ని వినియోగిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని విద్యార్థులు సూచిస్తున్నారు.

శిరస్త్రాణం ధరించకపోతే ద్విచక్ర వాహనం కదలదు

ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకపోవడం వల్లే తలకు బలమైన గాయాలై మృతి చెందిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి వాటిని నియంత్రించాలనే ఆలోచనతో తొమ్మిదో తరగతి చదువుతున్న **వి.తేజస్** ఓ ప్రాజెక్టు రూపొందించారు. శిరస్త్రాణం లోపల రెండు కాపర్ ప్లేట్లు, దాని పక్కనే రెండు తీగలు ఏర్పాటు చేశారు. ఆ వైర్లను ద్విచక్ర వాహనానికి అనుసంధానం చేశారు. ద్విచక్ర వాహనం నడపాలి అంటే ముందుగా శిరస్త్రాణం తలకు పెట్టుకోగానే అందులో ఉన్న కాపర్ ప్లేట్ల నుంచి పక్కనే ఉన్న తీగకు విద్యుత్తు సరఫరా అవుతుంది. ఇది ద్విచక్ర వాహనానికి వెళుతుంది. అప్పుడు ఇంజిన్ పనిచేస్తోందని తేజస్ చెబుతున్నారు.

కుటుంబ సభ్యులతో మాత్రమే మాట్లాడేలా చెవిరెడ్డిని నియంత్రించండి

ఈనాడు, అమరావతి: వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కోర్టుకు హాజరు పరిచే సందర్భంలో ఆయన అనుచరులు, పలువురు నేతలు వచ్చి కలుస్తున్నారని, వీరిని నియంత్రించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేవలం ఆయన కుటుంబ సభ్యులతో మాత్రమే మాట్లాడేందుకు పరిమితం చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. రిమాండ్ పొడిగింపు సమయంలో కోర్టుకు తెచ్చిన సమయంలో ప్రతిసారి భారీ సంఖ్యలో వస్తున్నారని, వీరిని నియంత్రించడం కష్టసాధ్యంగా మారుతోందని, వారితో సుదీర్ఘ సమయం చెవిరెడ్డి మాట్లాడుతున్నారని సిట్ పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని నిందితుడి తరఫు న్యాయవాదులకు కోర్టు నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

భక్తితో భవానీ దీక్షల విరమణోత్సవాలు

ఘాట్ పరిసరాల్లో కేశఖండనశాల

అందుబాటులో తాగు నీటి బాటిళ్లు

కృష్ణవేణిఘాట్ వద్ద జల్లు స్నానాలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణోత్సవాలను పురస్కరించుకుని గురువారం కృష్ణవేణిఘాట్ పరిసరాలు భవానీ నామస్మరణతో హోరెత్తాయి. దీక్షల మొదటి రోజున భక్తుల రద్దీ ఒక మోస్తరుగా ఉన్నప్పటికీ రానున్న రోజుల్లో పెరిగే అవకాశం ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న భవానీలు ఘాట్ వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు గాను ప్రత్యేకంగా జల్లు స్నానాలు ఏర్పాటు చేశారు. ఘాట్ పరిసరాల్లో కేశఖండనశాల, సామాన్లు భద్రపర్చుకునే క్లోక్‌రూమ్, వాటర్ స్టాక్ పాయింట్, ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఘాట్ పరిసరాల్లో మన అమరావతి పాయింట్ వద్ద వాటర్ స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసిన వీఎంసీ ఆయా పాయింట్లకు నీటి బాటిళ్లను ఇక్కడి నుంచి సరఫరా చేస్తోంది. కేశఖండనశాలలో మూడు కౌంటర్లు ఏర్పాటు చేసి కేశఖండనకు రూ.40లుగా టోకెన్ ధరను నిర్ణయించారు. కేశఖండన నిమిత్తం టోకెన్ తప్ప.. నాయీ బ్రాహ్మణులకు ఇతరత్రా చెల్లింపులు చేపట్టవద్దంటూ మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని వినాయకుని గుడి, కెనాల్‌రోడ్డు, మోడల్ అతిథి గృహం, కృష్ణవేణిఘాట్, పున్నమిఘాట్ ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ.. భవానీలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. భక్తుల కోసం పాలు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. సామాన్లను భద్రపరిచే ప్రదేశాలను, చెప్పుల స్టాండ్లలో సిబ్బంది ఉండాలని తెలిపారు. ఘాట్‌లు, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, సహాయ వైద్య అధికారి కె.అర్జునరావు పాల్గొన్నారు.

మంచినీరు ఇచ్చే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

తెదేపా హయాంలోనే కొండ ప్రాంతాల అభివృద్ధి

మొగల్రాజపురం (చుట్టుగుంట), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలోనే డివిజన్‌లో కొండ ప్రాంతాల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. కొండ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులు, రోడ్లు, మెట్లు, రెయిలింగ్ వంటి నిర్మాణాలు చేపట్టింది తెదేపా హయాంలోనేనని, కూటమి ప్రభుత్వం వచ్చాక కొండ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల చేపట్టేందుకు చెన్నైకి చెందిన ఐఐటీ నిపుణులతో ప్రత్యేకంగా డీపీఆర్‌ను రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఆరో డివిజన్ బందులదొడ్డి సెంటర్, బాలభాస్కర్ ప్రాంతాల్లో గురువారం ఉదయం ఆయన పర్యటించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలభాస్కర్ నగర్ రెండో రోడ్డులో మెట్ల నిర్మాణ పనులకు, బ్రహ్మానందరెడ్డి నగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ.63లక్షలతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం కొండ ప్రాంతాల అభివృద్ధి గురించి అసలు పట్టించుకోలేదని అన్నారు. ఆరో డివిజన్ తెదేపా అధ్యక్షుడు పడాల గంగాధర్, అమిర్నేని కరుణకుమారి, గద్దె రమేష్, పడాల నాగు, ఉనుము దుర్గారావు, పటమట సతీష్ చంద్ర, పెనుకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ఫిబ్రవరి 22న బీసీ మహాగర్జన

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: బీసీలకు స్థానిక సంస్థలు, చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లే ధ్యేయంగా వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 22న రాజధాని ప్రాంతంలో బీసీ మహాగర్జన నిర్వహించనున్నట్లు భారత చైతన్య యువజన పార్టీ(బీసీవై) వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ప్రకటించారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో 'ఏపీ బీసీ మహా సదస్సు-చర్చ కార్యక్రమం' గురువారం నిర్వహించారు. రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నింటినీ కలుపుకొని బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాగర్జనలో భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతి రాజధాని ప్రాంతంలో వెయ్యి ఎకరాలు కేటాయించాలని, బీసీలకు రక్షణ చట్టం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి కేంద్ర ప్రభుత్వం నుంచి చట్టబద్ధత తీసుకురావడంలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. 33 వేల ఎకరాలు చాలదన్నట్లు రాజధానికి అదనంగా భూములు సేకరించాలని తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటీవల జగన్ మీడియా సమావేశాలు ముందుకొచ్చి మాట్లాడుతున్నారని, కనీసం బీసీల సమస్యల గురించి చెప్పడం లేదని, ఆయనకు బీసీలు అంటే చిత్తశుద్ధిలేదని విమర్శించారు. ఇటీవల సమావేశాల్లో జగన్. . బీసీ అధికారులను ఏకవచనంతో బోధించడం సరికాదని రామచంద్రయాదవ్ తెలిపారు. ఆ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామచంద్ర యాదవ్, పక్కన నాయకులు, అభిమానులు

జగన్‌ను కలిసిన జోజినగర్ బాధితులు

ఈనాడు, అమరావతి: విజయవాడ జోజినగర్‌లో ఇటీవల కూల్చిన ఇళ్లకు సంబంధించిన బాధితులు గురువారం మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కొనుగోలు చేసి నిర్మించుకున్న భవనాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసి తమను రోడ్డు పాల్జేశారని వారు ఆయనకు వివరించారు. 'మీకు వైకాపా అండగా ఉంటుంది. అవసరమైన న్యాయ సహాయాన్ని పార్టీ అందిస్తుంది' అని జగన్ హామీనిచ్చారు. ఈ వివరాలను జగన్ కార్యాలయం వెల్లడించింది. బాధితులను మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు అక్కడకు తీసుకొచ్చారు.

కళాశాలలో 'విశ్లేషక్' నేడు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): పీబీ సిద్ధార్థ కళాశాల బిజినెస్ ఎనలిటిక్స్ విభాగం ఆధ్వర్యంలో విశ్లేషక్ పేరుతో రాష్ట్ర స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ శుక్రవారం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మేకా రమేశ్, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, డైరెక్టర్ వేమూరి బాబూరావు అన్నారు. ఈ మేరకు కళాశాలలో గురువారం గోడప్రతులు ఆవిష్కరించారు. బిజినెస్ ఎనలిటిక్స్ విభాగాధిపతి, ఈవెంట్ కన్వీనర్ బి.జయప్రకాశ్ మాట్లాడుతూ బిజినెస్ క్విజ్, డేటా గేమ్, మిస్టర్ అండ్ మిస్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

జనవరి 8, 9 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, వేణుగోపాల్, శ్రీకుమార్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరి 8, 9 తేదీల్లో ఆంధ్రా లయోలా కళాశాలలో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు సంబంధించి గోడపత్రికను గురువారం ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్ ఆవిష్కరించారు. కళాశాల భౌతిక, రసాయన, ఎలక్ట్రానిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ సదస్సు కళాశాల ఆవరణలో జరుగుతుందన్నారు. శాస్త్ర రంగాల్లో తాజా ధోరణులు, ఆవిష్కరణలు, అంతరిక్ష శాఖ పరిశోధనలపై చర్చించేందుకు జాతీయ, అంతర్జాతీయ ఆచార్యులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపైకి తీసుకురావడం సదస్సు ప్రధాన లక్ష్యమని ఫాదర్ మిల్కీయోర్ అన్నారు. ఆవిష్కరణలో సైన్స్ డీన్, సదస్సు సమన్వయకర్త పి.వేణుగోపాల రావు, కన్వీనర్ డి.బాల కరుణ కుమార్, కార్యదర్శులుగా తుమ్మల శ్రీకుమార్, కె.రాయపరెడ్డి, ఎల్.ఏకాంబరం పాల్గొన్నారు.

భవనం పైనుంచి జారిపడి కార్మికుడి దుర్మరణం

కృష్ణలంక, న్యూస్‌టుడే: భవనంపై నుంచి పడి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ కార్మికుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజరాజేశ్వరి పేటలో నివాసముంటున్న ముత్తయ్య(42) తాపీ కార్మికుడు కాగా. . అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత నెల 27వ తేదీన 18వ డివిజన్ రాణిగారితోట సిమెంటు గోదాము పక్క వీధిలో నిర్మాణంలో ఉన్న భవనానికి పని నిమిత్తం వచ్చాడు. మొదటి అంతస్తుకు సిమెంటు బస్తా తీసుకెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మెట్ల నుంచి జారి కింద పడడంతో మెడకు, మోకాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని తొలుత ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. భార్య దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శ్మశానంలోకి రానివ్వట్లేదని కాటికాపరి ఫిర్యాదు

గుణదల(పటమట), న్యూస్‌టుడే: గుణదలలోని ఈఎస్‌ఐ ఆసుపత్రి ఎదురుగా ఉన్న హిందూ శ్మశానవాటిక కాటికాపరిగా పనిచేస్తున్న తనను లోపలకు రానివ్వట్లేదని దత్తు గురువారం మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గుణదలకు చెందిన దత్తుకు అతని బంధువులైన ఐజాక్, వినయ్‌లు 2009లో శ్మశాన వాటిక బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి దత్తు అందులో కాటికాపరిగా పని చేస్తున్నారు. ఇటీవల వారి మధ్య ఘర్షణలు జరగ్గా అప్పటి నుంచి దత్తును శ్మశానవాటికలోకి రానీయకుండా అడ్డుకుంటున్నారు. దత్తు అక్కడకు వెళ్లే ప్రయత్నం చేయగా ఐజాక్, విజయ్‌లు.. కొంతమంది వైకాపా నేతలను అడ్డం పెట్టుకుని అతనిని చంపేస్తామని బెదిరించారు. దత్తు ఫిర్యాదు మేరకు ఇరువర్గాలను పిలిచి విచారిస్తున్నట్లు సీఐ ప్రకాష్ తెలిపారు.

వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ నివారణకు ప్రత్యేక కౌన్సిలర్

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: అనుబంధ వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ నివారణకు ప్రతి 20 మంది విద్యార్థులకు కౌన్సిలర్‌ను కేటాయించాలని సమావేశం నిర్ణయించింది. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో గురువారం 59వ ఆర్థిక, 243వ పాలకమండలి సమావేశం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్‌లు హాజరయ్యారు. తొలుత జరిగిన ఆర్థిక కమిటీ సమావేశంలో 11 అంశాలను చర్చించి ఆమోదించారు. అలాగే గత ఆర్థిక కమిటీ సమావేశాల్లో విశ్వవిద్యాలయం తీసుకున్న చర్యలను ఆమోదించారు. కార్యనిర్వాహక మండలి సమావేశంలో 14 అంశాలను చర్చించగా.. వాటికి ఆమోదముద్ర పడింది. ప్రధాన అంశాల్లో ప్రస్తుత రిజిస్ట్రార్ పదవీ కాలంలో వచ్చే ఏడాది జనవరి 26వ తేదీతో ముగియనుంది. కొత్త రిజిస్ట్రార్ ఎంపికపై నిర్ణయం, అలాగే పరీక్షల నియంత్రణాధికారి పదవీ కాలం ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీతో ముగియనుండగా కొత్త పరీక్షల కంట్రోలర్‌పై నిర్ణయం తీసుకోవడంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంచే డీజీ లాకర్ పోర్టల్‌లో విద్యార్థుల సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

మాట్లాడుతున్న సౌరభ గౌర్, వీసీ చంద్రశేఖర్ తదితరులు

క్రికెట్ పోటీలో ఎస్వీడీ సిద్ధార్థ, నలంద జట్ల విజయం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో జరుగుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రికెట్ పోటీల్లో రెండో రోజైన గురువారం ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల, నలంద డిగ్రీ కళాశాల జట్లు విజయం సాధించాయి. నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఈ పోటీల్లో ఉదయం జరిగిన మ్యాచ్‌లో ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు నాలుగు వికెట్ల తేడాతో నూజివీడులోని కృష్ణా వర్సిటీ పీజీ సెంటర్ జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా వర్సిటీ పీజీ సెంటర్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. ఈ జట్టులో రఘునందన్ 44 పరుగులతో రాణించాడు. బదులుగా బ్యాటింగ్ దిగిన ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు 14.5 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 109 పరుగులతో విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో నలంద డిగ్రీ కళాశాల జట్టు 52 పరుగుల ఆధిక్యంతో ఆంధ్రా లయోలా కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన నలంద జట్టు బ్యాటింగ్‌ను ఎంచుకొని నిర్ణీత 18 ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. జట్టులో గోకుల్ 48, విశాల్ యాదవ్ పరుగులతో రాణించారు. బదులుగా 149 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా లయోలా కళాశాల జట్టు 16.1 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. ప్రత్యర్థి బౌలర్ బి.విశాల్ యాదవ్ 18 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు కూల్చాడు. శుక్రవారం పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్ల మధ్య, మధ్యాహ్నం కేబీఎన్ కళాశాల, కృష్ణా వర్సిటీ ఫార్మసీ కళాశాల జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగనున్నాయి.

విశాల్ యాదవ్

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో మెరిసిన చంద్రిక



విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఇస్తాంబుల్ (తుర్కియే)లో ఈ నెల 6 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించిన ఆసియా ఓపెన్ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నగరానికి చెందిన బొల్లినేని చంద్రిక ఓవరాల్ కాంస్య పతకాన్ని సాధించింది. సీనియర్ మహిళల +84 కేజీల విభాగంలో తలపడిన ఆమె స్క్వాట్‌లో 220 కేజీలతో రజతం, బెంచ్ ప్రెస్‌లో 107.5 కేజీలతో కాంస్యం, డెడ్ లిఫ్ట్‌లో 200 కేజీల బరువెత్తి కాంస్య పతకాలు సొంతం చేసుకుంది. దీంతో మొత్తం 527.5 కేజీల బరువెత్తి ఓవరాల్‌గా కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. దీపక్ నెక్స్‌జెన్ సంస్థ, జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం ప్రతినిధులు, పలువురు లిఫ్టర్లు ఆమెను అభినందించారని కోచ్ కేవీఎస్ నరేంద్ర తెలిపారు.

వాలీబాల్ జట్టుకు ఎంపిక

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థిని బీఎన్‌జీజీ అన్నపూర్ణ ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం హెల్త్ సైన్సెస్ వాలీబాల్ జట్టుకు ఎంపిక అయ్యిందని కళాశాల ప్రిన్సిపల్ డా.ఏడుకొండలరావు గురువారం తెలిపారు. 2023 బ్యాచ్‌కు చెందిన ఆమె ఈనెల డిసెంబర్ 15నుంచి 19వ తేదీ వరకు చెన్నైలో నిర్వహించే సౌత్‌జోన్ వర్సిటీ వాలీబాల్ టోర్నీలో పాల్గొనుందని తెలిపారు. ప్రిన్సిపల్, పీడీ రాముతో కలిసి ఆమెను అభినందించారు.

అన్నపూర్ణను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డా.ఏడుకొండలరావు, పీడీ రాము

క్రీడా అకాడమీలు ఏర్పాటు చేయాలి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర క్రీడాభివృద్ధిపై విస్తృతంగా చర్చించారని శాప్ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌ను 'క్రీడాంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ దిశలో క్రీడా వసతుల విస్తరణ, క్రీడాకారుల అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన కీలక కార్యక్రమాలను వివరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువ క్రీడాకారులు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ పొందేలా రాష్ట్ర వ్యాప్తంగా ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన క్రీడా అకాడమీలు ఏర్పాటు చేయాలని, క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అత్యవసరమైన కోచ్‌ల నియామకాలను తక్షణం చేపట్టాలని కోరారు. కడపలోని వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని శాప్ ఛైర్మన్.. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. వీటిపై స్పందించిన అజయ్ జైన్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.

అజయ్ జైన్‌తో మాట్లాడుతున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

రవాణా సమస్యల పరిష్కారానికి కృషి

ఆటోనగర్, న్యూస్‌టుడే: డ్రైవర్ల సంక్షేమం, రహదారి భద్రత, సరకు రవాణా రంగంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి న్యూఆంధ్రా మోటార్స్ (ట్రక్కర్స్) అసోసియేషన్ కృషి చేస్తోందని రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మహారథి తెలిపారు. ఆటోనగర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సభ్యులతో కలిసి 2026 డైనందినిని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ లారీ యజమానులకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు ఒక సంఘానికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ మిగిలిన సంఘాలను చర్చలకు పిలవకుండా వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. రవాణా శాఖ అధికారులు సంఘాలను గుర్తించాలని డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శేషగిరి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో తమ సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామని తెలిపారు. కోశాధికారి బీవీ నరసింహారావు, వ్యవస్థాపకుడు చినబాబు, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జి గరికపాటి భాస్కర్ రావు, సభ్యులు వరప్రసాద్, గంగుల శ్రీనివాస్, సాంబశివ రావు పాల్గొన్నారు.

అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న మహారథి, శేషగిరి తదితరులు



నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

ప్రతిభా పాటవ పోటీలకు స్పందన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ

శ్రీచైతన్య విద్యార్థులతో ప్రిన్సిపల్ రమేష్‌వారి, డీన్ జాన్‌బాబు

పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఎం.వర్ష(తొమ్మిదో తరగతి), ఎం.శ్రీవైష్ణవి(తొమ్మిదో తరగతి), పి.హాసిని(ఎనిమిదో తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్ రమేష్‌వారి, డీన్ షేక్ జాన్‌బాబు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

❖ కంచికచర్ల పెద్ద బజారులో తాగు నీటి పైపులైను పగిలి నీరు వృథాగా పోతోందని స్థానికులు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావుకు తెలుపగా ఆయన స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేయించారు. ❖ కంచికచర్ల ప్రణీత కాలనీలో రహదారికి ఇరువైపులా చెత్త నిల్వ ఉండి దుర్గంధం వస్తోందని కాలనీకి చెందిన రమణయ్య పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యంకు ఫిర్యాదు చేయగా.. ఆయన సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల

నీటి సరఫరా పునరుద్ధరించినా తప్పని అవస్థలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సోమవరం గ్రామానికి బుధవారం నుంచి తాగునీటి సరఫరా పునరుద్ధరించినా ఇంకా సమస్య తీరలేదు. పైపులైన్ లీకులతో కొద్ది రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఎట్టకేలకు మరమ్మతులు చేసి నీటిని విడుదల చేశారు. కానీ కుళాయి నుంచి సన్నధార రావడంతో తాగునీటికి నిరీక్షణ తప్పలేదని పలువురు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ పురపాలక సంఘం పరిధిలో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కోరారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం తడి, పొడి, హానికర చెత్త వేర్వేరుగా సేకరించేందుకు డస్ట్‌బిన్‌లు, తోపుడు బండ్లను ఆమె పంపిణీ చేశారు. సౌమ్య మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతకు కార్మికులు

డస్ట్‌బిన్లు, తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న విప్ సౌమ్య

కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రక్రియలో మరింత తోడ్పాటునందించేందుకు కొత్తగా డస్ట్‌బిన్‌లు సరఫరా చేస్తున్నామన్నారు. ఈ విధుల్లో ఉన్న కార్మికుల రక్షణకు, సౌకర్యాలు కల్పనకు అవసరమైన సామగ్రి సరఫరా చేయాలని కమిషనర్ లోవరాజును ఆదేశించారు. నందిగామలో పచ్చదనం పెంపునకు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మున్సిపల్ ఛైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, ఏఈ పణిశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌లో తప్పులు.. సరిచేయక తిప్పలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

నందిగామ నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో అపార్ సంఖ్య నమోదు కాక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. చిన్నారుల ఆధార్ కార్డుల్లో చిరునామా, ఇంటి పేర్లు, పుట్టిన తేదీ నమోదు తప్పుగా ఉండడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. పాఠశాల రికార్డు, జనన ధ్రువపత్రంలో నమోదైన ప్రకారం.. ఆధార్ కార్డుల్లో నమోదై ఉండాలి. చాలామంది విద్యార్థుల ఆధార్‌కార్డుల్లో తప్పులు ఉన్నాయి. ★ నందిగామలో ఆధార్ కేంద్రాలకు ఒక్కో విద్యార్థి అనేకసార్లు తప్పుల సవరణకు వెళుతున్నా సరిచేయడం లేదని ఆందోళన చెందుతున్నారు. జనన ధ్రువపత్రం ఉన్నా విజయవాడ ఆధార్ కేంద్రానికి వెళ్లాలని చెప్పడంతో అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానిక వార్డు సచివాలయాల్లో విద్యార్థులకు ప్రత్యేకించి ఆధార్ కార్డుల సవరణకు శిబిరాలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ★ నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో

ఆధార్ కార్డుల్లో తప్పులు సరికాని విద్యార్థులు 116 మంది ఉన్నారు. వీరికి అపార్ సంఖ్య నమోదుకు వీలుపడక ఉపాధ్యాయులు తిప్పలు పడుతున్నారు. మిగిలిన ఉన్నత పాఠశాలల్లో సైతం ఇలా అనేకమంది విద్యార్థులు ఆధార్ కార్డుల్లో తప్పులను సవరించుకునే వీలుపడక అవస్థలు పడుతున్నారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుతున్న విద్యార్థుల పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఉన్నతాధికారులు వీరికోసం ప్రత్యేకించి ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ★ కంచికచర్ల మండలంలో 2000 మంది విద్యార్థులుండగా 1000 మందికి మాత్రమే అపార్ పూర్తి చేశారు. అనంతరం శిబిరాలను కూడా ఎత్తివేశారు.

రెండుసార్లు వెళ్లినా పుట్టిన తేదీ మార్పు కాలేదు: కె.సంధ్యప్రియ

పదో తరగతి చదువుతున్నా. ఆధార్ కార్డులో పుట్టిన తేదీ నమోదు తప్పుగా ఉంది. జనన ధ్రువపత్రంతో స్థానిక ఆధార్ కేంద్రానికి రెండుసార్లు వెళ్లినా సవరించ లేదు. విజయవాడలోని ఆధార్ కేంద్రానికి వెళ్లమంటున్నారు. దీనివల్ల చాలా అసౌకర్యంగా ఉంది. నందిగామలోనే ఆధార్ కార్డులో తప్పులు సవరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఘనంగా భారతీయ భాషా ఉత్సవం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: లింగాలపాడు పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మహాకవి సుబ్రహ్మణ్యభారతి జయంతి పురస్కరించుకుని భారతీయ భాషా ఉత్సవం నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు వీరరాఘవులు సుబ్రహ్మణ్యభారతి జీవితం గురించి విద్యార్థులకు వివరించారు. దేశంలో వివిధ రాష్ట్రాల భాషల గురించి అవగాహన కల్పించారు. కన్నడ, మళయాళ, తమిళం, పంజాబీ, బెంగాలీ భాషల్లో పుస్తకం, భోజనం, కలం, కమలం తదితర పదాలు, ఒకటి నుంచి పది అంకెలను విద్యార్థులు చదివి వినిపించారు. ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడిగా బాషు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ తాలూకా యూనిట్ ఎన్జీవో అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షుడిగా ఎస్.కె.బాషు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో గురువారం ఎన్నికల అధికారి వి.నాగార్జునరావు, సహాయ ఎన్నికల అధికారి సిహెచ్ మధుసూదనరావు, పరిశీలకుడు రాటకొండ శ్రీనివాసరావు సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఒక ప్యానల్ మాత్రమే నామపత్రాలు దాఖలు చేయడం పోటీ లేకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. సంఘ కార్యదర్శిగా గ్రామపాటి శ్రీనివాసరావు, సహ అధ్యక్షుడిగా ఎమ్.బిజ్జాలు, ఉపాధ్యక్షులుగా వి.యలమందయ్య, కె.నవీన్, కె.సురేష్‌కుమార్, సజ్జా లక్ష్మీనరేష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎమ్.డి.ఇషత్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎమ్.సాయిరాం, సహాయ కార్యదర్శులుగా వై.వీరపాల్, కొల్లి నరేష్, ఎస్.రమేష్, బి.శ్రీనివాస్, మహిళా కార్యదర్శిగా బి.పద్మావతి, కోశాధికారిగా ఎమ్.డి.అబ్దుల్‌షరీఫ్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్‌గా ఎ.రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారులు

మార్మోగిన అయ్యప్ప శరణుఘోష

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో గురువారం ఆలయ ఛైర్మన్ మహంకాళి వెంకన్న గురుస్వామి శిష్య బృందానికి ఇరుముడుల వేడుక వైభవంగా నిర్వహించారు. పద్మనాభన్ నంబూద్రి(పప్పా స్వామి) ఆధ్వర్యంలో మండల దీక్షలు పూర్తయిన 45 మంది అయ్యప్ప మాలధారులకు ఇరుముడులు కట్టారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాములు హాజరై పూజలు నిర్వహించారు. ❖ స్థానిక రైతుపేట కుమార క్షేత్రంలో స్వామివారి కల్యాణం పూర్తయి 16 రోజులు అయిన సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు చివలూరి లక్ష్మణాచార్యులు మహాగణపతి, కుమారస్వామి, పంచముఖాంజనేయస్వామి మూలమూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తులతో దేవాలయాలు పోటెత్తాయి.



మాలధారులతో మాజీ మంత్రి ఉమా, పద్మనాభన్ నంబూద్రి, వెంకన్నగురుస్వామి

నేడు ప్రజాదర్బార్

జగ్గయ్యపేట: మండలంలోని కొండూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రజాదర్బార్ నిర్వహిస్తారని ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు గురువారం తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, ప్రజా అవసరాలకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యేకు నేరుగా తెలియజేయవచ్చని చెప్పారు.

వెల్లంకి(వీరులపాడు), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు, వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం 'ప్రజాదర్బార్' ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని తెదేపా మండలాధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వెల్లంకిలో శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని తెలిపారు.

పత్తి కొనుగోలు చేసేవారేరీ?

మండలంలోని సోమవరంలో పత్తిని కొనుగోలు చేసేవారే కరవయ్యారని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన జంగాల శ్రీనివాసరావు ఇంట్లో 20 క్వింటాళ్లు, నాగవరపు భీమయ్య ఇంట్లో 25 క్వింటాళ్ల పత్తి నిల్వ ఉంది.

సీసీఐ కేంద్రంలో విక్రయించుకోడానికి స్లాట్ బుక్ అవ్వడంలేదని, దళారులు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయక ఇళ్లల్లో నిల్వ చేశామని చెప్పారు. కొందరు దళారులు తూకంతో పనిలేకుండా టోకున పత్తిని కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల సీసీఐ మద్దతు ధర అందక నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

కరదీపికల ఆవిష్కరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని రంగనాయకస్వామి ఆలయంలో ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న ధనుర్మాస ఉత్సవాల కరదీపికలను గురువారం ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, మాజీ ఛైర్మన్ శ్రీరాంసుబ్బారావు, బదరీనారాయణ, రాంబాబు, ఆర్యవైశ్య టీవీఎస్ ఆచార్యులు, రామకృష్ణమాచార్యులు, కొండూరు నాగేశ్వరరావు, సిబ్బంది కలిసి ఆవిష్కరించారు.

నిత్యాన్నదానానికి విరాళం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: తిరుమలగిరి క్షేత్రంలో నిర్వహించిన నిత్యాన్నదానానికి పలువురు రూ.74 వేలు విరాళం అందించారని దేవస్థానం ప్రతినిధులు తెలిపారు. ఇంటూరి హరినాథ్ రూ.58 వేలు, స్థానిక భక్తులు రూ.10 వేలు, ఇతరులు మరికొంత ఇచ్చారని చెప్పారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

జగ్గయ్యపేట గ్రామీణం, జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని 13వ వార్డులో రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ రోడ్డు, డ్రెయినేజీ వంటి ప్రాథమిక అవసరాలు తీర్చడం మున్సిపల్ పాలకవర్గం బాధ్యతని చెప్పారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, కమిషనర్ వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య

నాణ్యతలో రాజీ పడొద్దు: మొంథా తుపాను కారణంగా ధ్వంసమైన ఆర్‌అండ్‌బీ రోడ్ల మరమ్మతు పనులను ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య గురువారం పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడకూడదని, ప్రజల సౌకర్యమే ప్రధానంగా పనులు చేయాలని అధికారులకు సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత: వత్సవాయి మండలంలో 24 మందికి సుమారు రూ.9.19 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య లబ్ధిదారులకు గురువారం అందించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల పట్ల చూపుతున్న అభిమానం, బాధ్యత నిజంగా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌బుక్ పోయినది
గాదర వరప్రసాదరావు S/o అచ్చయ్య, వత్సవాయి మండలం పెద్దమోదుగపల్లి గ్రామంలోని R.S.No. 37-3లో ఎ. 1.12 సెంట్లు గల భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్ (నెం. 167634, పట్టా నెం. 234) చిల్లకల్లు నుండి పెద్దమోదుగపల్లి వెళ్ళేదారి మధ్యలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబరుకు తెలిపి అందించగలరు.
Cell: 73829 69624

హిందూ సమ్మేళనాలు విజయవంతం చేయండి

కంచికచర్ల, న్యూస్‌టుడే : సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని హిందూ సంఘాల ప్రతినిధులు అన్నారు. మండలంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. ధర్మ పరిరక్షణకు హిందువులు ఏకతాటిపై నడిచేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. మండలాన్ని మూడు ఉప సంఘాలుగా విభజించి మూడు హిందూ సమ్మేళనాలను ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. ఇందులో హిందూ ధర్మ విశిష్టతపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రతి హిందువు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

వీలునామా పోయినది
ముక్కపాటి ముధుసూదనరావు S/o. నారాయణ కేతవీరునిపాడు గ్రామం, నందిగామ మండలం N.T.R. జిల్లా R.S. No. 44/1లో య.1-89 సెంట్లు, 44/2లో య. 1-04 సెంట్లు, 44/3లో య. 1-16 సెంట్లు, 44/4లో 0-28 సెంట్లు డాక్యుమెంట్ నెం.17/1970 సంబంధించి వీలునామా కేతవీరునిపాడు నుండి నందిగామకు బైకుమీద వస్తుండగా జారిపడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.
Cell : 93815 01601

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు'

నందిగామ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం వల్ల విద్య, వైద్యం అందక పేద, మధ్య తరగతి వర్గాల వారికి భారం అవుతుందని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో గురువారం వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల పత్రాలను జిల్లా పార్టీ కేంద్రానికి పంపారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల నుంచి 60వేల సంతకాలను సేకరించినట్లు తెలిపారు.

సొసైటీ సభ్యులకు లాభాల పంపిణీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక సహకార సంఘం సభ్యులకు మూడేళ్ల డివిడెండ్‌లు రూ.57 లక్షలు సొసైటీ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ గురువారం పంపిణీ చేశారు. అదేవిధంగా 2023, 2024 సంవత్సరాలకు మూడు శాతం చొప్పున రూ.34 లక్షలు పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో తొలిసారి సొసైటీ ద్వారా సభ్యులకు లాభాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. సంఘం లాభాల్లో ఉండడానికి సహకరించిన రైతులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. సంఘ సీఈవో శివరాంబొట్ల కొండలుశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల్లో నూతనోత్సాహం కోసం ఆటల పోటీలు తోడ్పడతాయని ఎంఈవో ధారావత్ రవీందర్ తెలిపారు. స్థానిక కాకాని వెంకటరత్నం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల ఆటల పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. క్రికెట్, త్రోబాల్ పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇదే ఉత్సాహంతో నూరుశాతం ఫలితాలు సాధించేందుకు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జలజ, నక్కా బాబూరావు, వ్యాయామోపాధ్యాయుడు వేగినేటి వెంకటరమణ, ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, ప్రభుదాస్, బాబుప్రసాద్, త్రివేణి, శ్రీదేవి, ఉష, సుమలత పాల్గొన్నారు.

క్రికెట్ ఆడుతున్న ఎంఈవో రవీందర్

విద్యార్థుల విజయోత్సవం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: బాలచైతన్య స్ఫూర్తి క్రీడోత్సవంలో ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న చేగు విద్యార్థులు గురువారం పాఠశాలలో విజయోత్సవం నిర్వహించారు. 16 ప్రథమ, 6 ద్వితీయ, 4 తృతీయ బహుమతులు గెలచుకున్న జట్లు, క్రీడాకారులను ప్రిన్సిపల్ రాయపూడి నరసింహారావు, ఉపాధ్యాయులు రామానుజం తదితరులు పాఠశాలలో అభినందించారు. శిక్షణ ఇచ్చిన క్రీడోపాధ్యాయులు తారక్, నరేష్, వాసు, ఉపేంద్రలకు ప్రశంసించారు. క్రీడాస్ఫూర్తిని నింపిన ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యకు, వారికి స్ఫూర్తిగా నిలిచిన తాత్వికులు గెంటేల వెంకటరమణకు యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఛాంపియన్‌షిప్ సాధించిన క్రీడాకారులు

క్రీడోత్సవాలు ప్రారంభం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని విజ్ఞాన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వార్షిక క్రీడోత్సవాలు గురువారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. డైరెక్టర్ తన్నీరు సుధారాణి, నాగేశ్వరరావు, ఫిరోజ్‌ఖాన్‌లు వీటిని ప్రారంభించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

వైద్య సేవలు అభినందనీయం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: జొన్నలగడ్డలో గురువారం జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండెపు దశరథజనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. ఈ శిబిరంలో విజయవాడ అమరావతి కంటి ఆసుపత్రి వైద్యనిపుణులు కృష్ణారావు, సిద్ధిక్, భాగ్యశ్రీ, విశ్రాంతకుమార్, బెస్ట్ ఆసుపత్రి డాక్టర్లు సంధ్య, ఆచంట లక్ష్మీపతి ఆసుపత్రి డాక్టర్ నిశిత, ప్రశాంతి ఆసుపత్రి డాక్టర్ సౌందర్య 310 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఇందులో 150 మందికి కంటి పరీక్షలు చేసి అందులో 60 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. 80 మందికి కళ్లజోళ్ల పంపిణీకి సిఫార్సు చేశారు. 160 మందికి బీపీ, షుగర్, హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యురాలు మన్నె కళావతి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, సర్పంచి లగడపాటి పుష్పరేణి, ఎంపీటీసీ సభ్యురాలు అబ్బూరి నాగమణి, తెదేపా నాయకులు లగడపాటి బాబి, మాజీ సర్పంచి గుర్రం కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న నాగమణి, కళావతి, పుష్పరేణి

స్వాములకు అన్నసమారాధన

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ప్రారంభించిన దీక్షా స్వాముల నిత్య సమారాధన కార్యక్రమం గురువారం 39వ రోజుకి చేరుకుంది. మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాంసుబ్బారావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి పూజలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట వీఎస్‌పీ టౌన్‌షిప్ కల్యాణ వెంకటేశ్వరాలయంలోని సుబ్రహ్మణ్య స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. స్వామి షష్ఠి సందర్భంగా పూజా క్రతువులను ఘనంగా నిర్వహించారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల ఏపీఎం సత్యవోలు భూపతిరావు అన్నారు. 'నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్'లో భాగంగా గురువారం జుజ్జూరులో జల్లి ఏసోబు సామాజిక భవనంలో మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రైతుల వద్దకు వ్యవసాయ సిబ్బంది వెళ్లినప్పుడు గ్రామ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, వెలుగు సిబ్బంది వారికి సహకరించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయ అధికారి సుధాకర్, ఏఈవో గోపాలరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, సచివాలయ పశు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థి శివకు కన్నీటి వీడ్కోలు

పోలీసులు న్యాయంగా దర్యాప్తు చేయాలన్న కుటుంబ సభ్యులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన పెనుగంచిప్రోలుకు చెందిన బీటెక్ విద్యార్థి కాకాని శ్రవణ్‌సాయి అలియాస్ శివకి కన్నీటి వీడ్కోలు పలికారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలుకు మృతదేహాన్ని గురువారం తెల్లవారుజామున తీసుకొచ్చారు. మృతదేహం వద్ద నాయనమ్మ వసంత, మేనత్త మురుకుట్ల కవిత, పెదనాన్న వెంకటేశ్వరరావు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. హైదరాబాద్ నుంచి స్నేహితులు, సహ విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి కడసారి శివను చూసి బోరున విలపించారు. చిన్నతనంలోనే తల్లి, అనంతరం తండ్రి మృతి చెందడంతో నాయనమ్మ, పెదనాన్న, కుటుంబ సభ్యులు ప్రేమగా చూస్తున్నారు. మేడ్చల్ జిల్లా మైసమ్మగూడెంలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో చదివిస్తున్నారు. అందరినీ ఆప్యాయంగా పిలిచేవాడని, ఎంతో ఉన్నత స్థాయికి చేరుకుంటాడనుకుంటే. ఇలా హత్య చేసి పొట్టన పెట్టుకున్నారని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

శ్రవణ్‌సాయి మృతదేహం వద్ద రోదిస్తున్న మేనత్త కవిత

హత్య కేసు దర్యాప్తుపై అనుమానాలు: బీటెక్ విద్యార్థి హత్య కేసు దర్యాప్తుపై బంధువులు, స్నేహితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ.. 'బీరంగూడలో సృజనలక్ష్మీనగర్‌లో ఉండే యువతి, శ్రవణ్‌సాయి ప్రేమించుకున్నారు. ఈక్రమంలోనే యువతి ఇంటికి పిలిచి ఆమె తల్లి, కుటుంబ సభ్యులు కలిసి విచక్షణారహితంగా కొట్టి హత్య చేశాకే వైద్యశాలకు తీసుకెళ్లారు. పోలీసులు సక్రమంగా దర్యాప్తు చేయట్లేదు. శరీరంపై చాలాచోట్ల గాయాలున్నాయి. ప్రేమిస్తే పెద్దలను పిలిచి చెప్పాలి.. హత్య చేస్తే ఎలా. ఇప్పటి వరకు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు ఉన్నత స్థాయి విచారణ చేసి న్యాయం చేయాలి'.. అని కోరారు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము
పెనుగంచిప్రోలు (గ్రా & మం), NTR జిల్లా.

టెండరు ప్రకటన

NIT No. REV-61/PRIN/1/2022 Dated: 10-12-2025

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునందు **రంగుల మహోత్సవం- 2026** సందర్భంగా వివిధ నిర్వహణ మరియు ఏర్పాట్ల పనులు **(14 Nos)** చేయుటకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. టెండరు వివరముల కొరకు www.tender.apeprocurement.gov.in ఈ-ప్రొక్యూర్‌మెంట్ సైట్ నందు చూడగలరు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు 2026 సంవత్సరం నందు వివిధ మెయింటెనెన్స్ పనులకు అవసరం అగు సిమెంట్, స్టీల్, పెయింట్లు, S&W మెటీరియల్స్, టైల్స్, హార్డ్‌వేర్ సామానులు, ఎలక్ట్రికల్ మెటీరియల్స్ వగైరాలను సప్లయి చేయుటకుగాను కొటేషన్స్ **ది. 12-12-2025 నుండి 20-12-2025 వరకు కోరబడుచున్నవి.** వివరములకు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించగలరు.

అమ్మవారి సేవలో

శ్రీ జంగాల శ్రీనివాసరావు — ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
B. మహేశ్వరరెడ్డి — డిప్యూటీ కమిషనర్ & కార్యనిర్వాహణాధికారి

దేవదాయ ధర్మదాయ శాఖ, ఆం.ప్ర.
శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము, వేదాద్రి గ్రామం, జగ్గయ్యపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా

ఇ-టెండరు, సీల్డు టెండర్లు, బహిరంగ వేలంపాటల ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు చెందిన ఈ క్రింది తెలిపిన లైసెన్స్‌లకు ఒక సంవత్సర కాలపరిమితికి ది.17-12-2025న అనగా బుధవారం ఉదయం గం॥ 11-00ల నుండి శ్రీ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు దేవస్థానము కార్యనిర్వహణాధికారి, వంశపారంపర్య ధర్మకర్త గారు మరియు డిపార్టుమెంటు అధికారుల సమక్షంలో టెండర్లు, బహిరంగ వేలము పాటలు నిర్వహించబడును. పాటలో పాల్గొనదలచిన వారు ఈ క్రింది పట్టికలో పొందుపరచిన విధముగా ప్రథమ ధరావత్తు చెల్లించి సీల్డు టెండర్/ వేలం పాటల షరతులకు లోబడి బహిరంగ వేలం నందు పాల్గొనవలెను.

వ. నెం.	లైసెన్సు వివరము	ప్రాథమిక ధరావత్తు (డి.డి.ద్వారా)	టెండరు షెడ్యూలు జారీచేయు తేదీ	టెండరును టెండరు బాక్సు నందు వేయుతేదీ	టెండరు షెడ్యూలు ఖరీదు	కాల పరిమితి
1.	కొబ్బరికాయలు-కిరాణా సామగ్రి అమ్ముకొను లైసెన్స్ హక్కునకు (బహిరంగవేలం/సీల్డు/ఇ-టెండర్లు)	రూ.3,00,000/-	ది. 12.12.2025 ఉ. 10.00 గం.ల నుండి 16.12.2025 సా. 5-00 గం.ల వరకు	ది. 17.12.2025 ఉ. 11.00 గం.ల నుండి 11-30 గం.ల వరకు	రూ. 1,000/-	ది. 25-12-2025 నుండి 24-12-2026 వరకు (1సం॥)
2.	కాఫీ హోటల్ నడుపుకొను లైసెన్సు (సీల్డు టెండరు/బహిరంగ వేలం)	రూ.1,00,000/-	"	"	రూ. 1,000/-	ది. 01-01-2026 నుండి 31-12-2026 వరకు (1సం॥)
3.	కూల్‌డ్రింక్స్-పటములు- బొమ్మలు అమ్ముకొనుటకు లైసెన్స్ (బహిరంగ వేలం/సీల్డు/ఇ-టెండర్లు)	రూ.2,00,000/-	"	"	రూ. 1,000/-	ది. 17-01-2026 నుండి 16-01-2027 వరకు (1సం॥)

వేలంపాట షరతులు : (1) ఈ బహిరంగ వేలము పాటలు హిందూ దేవదాయ ధర్మదాయ చట్టము 30/87 అనుసరించి జరుపబడును. (2) **టెండరు షెడ్యూలు:** సీల్డు టెండరు వేయువారు టెండరు షెడ్యూలు పైన, లైసెన్సు షరతుల పైన సంతకం చేసి వీటితో పాటు ఇ.యమ్.డి.ను "The EO, Sri Yogananda Lakshmi Narasimha Swamy Temple, Vedadri". వారి పేరున తీసిన డి.డి.ను. ఫర్మ్ రిజిస్ట్రేషన్, జి.యస్.టి రిజిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీ & స్టాండర్డ్స్ యాక్ట్ ఆఫ్ ఇండియా లైసెన్సు, అడ్రస్ ప్రూఫ్ (రేషను కార్డు/ఆధార్ కార్డు) కాపీలను టెండరు షెడ్యూలుతో జతపరిచి సీల్డు టెండరు వేయవలెను. (3) హెచ్చుపాటదారులు / టెండరదారులు సంవత్సరం యొక్క హెచ్చుపాట మొత్తం పాట ముగిసిన వెంటనే అదేరోజు నగదుగా గానీ, చెక్కు/డిమాండు డ్రాఫ్ట్ ద్వారాగానీ చెల్లించి తగు రసీదు పొందవలెను. లేని యెడల హెచ్చుపాటదారుల/ టెండరుదారుల ప్రథమ ధరావత్తు/ఇ.యం.డి.లను అపరాధము క్రింద దేవస్థానమునకు ఫర్ ఫిట్ చేసి, తిరిగి పాట నిర్వహించబడును. (4) **ఇ-ప్రొక్యూర్‌మెంట్:** కొబ్బరికాయల- కిరాణా సామగ్రి అమ్ముకొను హక్కు లైసెన్సునకు, కూల్‌డ్రింక్స్ - పటములు - బొమ్మలు అమ్ముకొను లైసెన్సునకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరునందు పాల్గొనదలచిన వారు తేదీ 07-12-2025 నుండి https://tender.apeprocurement.gov.in టెండరు సైట్‌నందు టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనవలెను. తదితదర వివరములకు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

సదా శ్రీ స్వామివారి సేవలో

స్థలం : వేదాద్రి
తేది: 06-12-2025

శ్రీమతి డా॥ వి.యల్.ఇందిరాదత్తు గారు — వంశపారంపర్య ధర్మకర్త

సం/- కానూరి సురేష్‌బాబు — కార్యనిర్వహణాధికారి

విజయవాడ పశ్చిమ



ధర వరలు

వంకాయలు-20/30, టమాటా-30, బెండ-44, పచ్చిమిర్చి-44, కాకర-38, బీర-46/52, క్యాలీ ఫ్లవర్-22/25, క్యాబేజీ-24, క్యారెట్-44, దొండ-36, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-23, గోరుచిక్కుళ్లు-48, దోస-34, సొర-15/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-26, అల్లం-80, మునగ-20/18, ఆకు కూరలు (కట్ట)-3, కంద-40, బీట్ రూట్-40, క్యాప్సికమ్-68, చింతకాయలు-60, నిమ్మ (డజను)-24/18, కొత్తిమీర-8/15, పుదీనా-5/15, ముల్లంగి-10, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

చిప్పలు తొలగిస్తున్న సిబ్బంది

హోమగుండాల్లో నీటి కొబ్బరికాయలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీదీక్షల విరమణ సందర్భంగా దీక్షాధారులు నేతి కొబ్బరి కాయలు వేసేందుకు ఏర్పాటు చేసిన హోమగుండాల్లో నీటి కొబ్బరికాయలు వేస్తున్నారు. ఐదు రోజుల పాటు హోమగుండాల్లో అగ్ని కొనసాగేందుకు నేతి కొబ్బరికాయలు దోహదపడతాయి. నీటి కొబ్బరికాయలు హోమగుండంలో వేసినప్పుడు మంట ఆరిపోయే ప్రమాదం ఉంది. హోమగుండాల్లో దేవస్థాన సిబ్బంది కొబ్బరి చిప్పలను దిగి తీయడం కంటే మైకులో ప్రచారం చేస్తే ప్రయోజనం ఉంటుందని దీక్షాధారులు చెబుతున్నారు. కొబ్బరికాయలు కొట్టే ప్రాంతం ఎంపిక చేయకపోవడంతో దీక్షాధారులు తమ వెంట తెచ్చిన నేతి కొబ్బరికాయతోపాటు వీటిని కూడా హోమగుండంలో వేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ పాతబస్తీ అర్జునవీధి బుద్ధా వెంకన్న ఇంటికి సమీపంలో దుర్గగుడి గోడ వైపు చెత్త వేస్తున్నారని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తరలించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? వాగుసెంటర్ కొండప్రాంతానికి వెళ్లే మార్గంలో కుక్కల బెడద అధికంగా ఉంది. **-కరుణ్‌కుమార్, స్థానికుడు.**

✔ పట్టేందుకు చర్యలు తీసుకుంటాం. **- సోమశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్**

? పాతరాజరాజేశ్వరీపేట బీరువాల కంపెనీ రోడ్డులో చెత్త రోడ్డుపై దర్శనమిస్తోంది. **- వాసవి, స్థానికురాలు.**

? చెత్త తరలిస్తాం. **- రంగారావు, స్థానికుడు**

– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఏఐ రోబో.. నూతన ఆవిష్కరణల అవకాశం

కేబీఎన్ కళాశాలలో రోబోట్‌పై కార్యశాల

చిట్టినగర్, న్యూస్‌టుడే

ఆధునిక సాంకేతికత పరుగులు తీస్తున్న తరుణంలో అంతే వేగంగా అందిపుచ్చుకుని ముందుకు సాగేందుకు యువత నడుం బిగించాలి. దాని ఆధారితంగా సెన్సార్లు ఉపయోగించి అప్లికేషన్స్, కోడింగ్ ద్వారా మనిషి ఆలోచనలకు అనుగుణంగా పని తీరు ఉండేలా రోబోట్ రూపొందించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలా పరిశ్రమల్లో ఏఐ హ్యూమనాయిడ్ రోబోట్‌లను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి రోబోట్ యుగంలో అడుగు పెట్టేందుకు కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో కృత్రిమ మేధ హ్యూమనాయిడ్ రోబోట్‌పై నిర్వహిస్తున్న కార్యశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు.

రోబోట్ గురించి తెలుసుకుంటున్న విద్యార్థులు

భవిష్యత్తు అంతా ఏఐనే..

రోబోట్ గురించి పూర్తిస్థాయిలో తెలుసుకునే అవకాశం కల్పించారు. దీన్ని ఏ విధంగా ప్రోగ్రామింగ్ కోసం సులువుగా ఉండే పైథాన్ లాంగ్వేజ్ ఉపయోగిస్తున్నాం. రోబోట్‌ను కంట్రోలింగ్ చేయడం, సెన్సార్లు పొందుపరిచి సమాజానికి ఉపయోగపడే ఆలోచనలకు ఆవిష్కరణలు చేయడం నేర్చుకుంటున్నాం. దాని ద్వారా ప్రోగ్రామింగ్ చేయడం.. వాటిని రోబోట్‌లోకి ఎలా అనుసంధానం చేసి వినియోగించడం తెలుసుకున్నాం.

- ఎస్.లోకేష్, బీఎస్సీ ఫైనలియర్

సులువుగా ఉద్యోగ అవకాశాలు

కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యశాలలో రోబోట్‌ను కంట్రోల్ చేయడం, ఆపరేటింగ్ చేసే విధానం నేర్చుకుంటున్నాం. ప్రోగ్రామింగ్ ఇన్‌స్టాల్ చేయడానికి పైథాన్ హైలెవల్ లాంగ్వేజ్ అవసరం. అందుకే దీన్ని వినియోగించి రోబోట్ పని తీరు మెరుగు పరుస్తున్నాం. ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఎక్కువగా ఉండడంతో దీనిపై ఆసక్తి చూపుతున్నాం.

- సిహెచ్.మనోజ్, బీఎస్సీ ఫైనలియర్

సర్వీసింగ్ నేర్చుకున్నాం

ఎలక్ట్రానిక్ విభాగంలో చిన్న చిన్న మోటార్లు, బ్లూటూత్ వంటి వాటిపై నేర్చుకున్నాం. రోబోట్‌తో మాట్లాడే విధంగా వాయిస్, తయారు చేసే విధానం తెలుసుకుంటున్నాం. సర్వీసింగ్ చేయడం, ప్రాజెక్టులు రూపొందించడం వంటివి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఎదగడానికి అవకాశం ఉంది.

- ఎస్.కుసుమ బీఎస్సీ ఫైనలియర్

విద్యార్థులకు అనేక ఉపయోగాలు

పాఠశాల స్థాయిలో బ్లాక్ కోడింగ్, కళాశాల స్థాయిలో పైథాన్ లాంగ్వేజ్ ఉపయోగించి విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా పని చేసేలా రూపొందించారు. దీనిలో ఏఐ, గూగుల్ జెమిని జోడించి ప్రాజెక్టు చేసుకోవచ్చు. టెస్టింగ్, అసెంబ్లింగ్, సెన్సార్స్ ఉపయోగాలు నేర్పిస్తున్నాం. డాన్సింగ్, టీచింగ్ అప్లికేషన్స్ పొందుపరిచేలా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

- ఆర్.ఉదయ్‌కుమార్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి

దుర్గగుడి విశేషాలు

★ మొదటి రోజు భవానీదీక్షా విరమణలతో ఇంద్రకీలాద్రి ఎరుపెక్కింది. ★ హోమగుండం, అమ్మవారి ఇరుముడి(బంధనం) సమర్పణ కేంద్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదు. దీంతో పోలీసులు, దుర్గగుడి సిబ్బంది ఆ కేంద్రాలను గురువారం రాత్రికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ★ అమ్మవారిని దర్శించుకునే వారంతా భవానీ భక్తులే కావడం విశేషం. ★ భవానీల రద్దీ నేపథ్యంలో తెల్లవారుజాము 03 గంటల నుంచి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

శిశు మరణాలపై కేసులు నమోదు చేయాలి

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: శిశు మరణాలపై కేసులు తప్పనిసరిగా నమోదు చేయించాలని జిల్లాలోని పీహెచ్‌సీ వైద్యాధికారులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని సూచించారు. గురువారం పాతాసుపత్రిలోని ఆమె కార్యాలయం వేదికగా వైద్యాధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, ప్రగతి సాధించాలని సూచించారు. ఇటీవల ప్రవేశపెట్టిన ఎన్‌సీడీ-4.0 సర్వేలో వచ్చిన రిఫరల్ కేసులు క్యాన్సర్ కేసులను నిర్ధారణకు తప్పనిసరిగా పీహెచ్‌సీకి, రిఫరల్ ఆసుపత్రులకు పంపించి వెంటనే చికిత్స చేయించాలని సూచించారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

భవానీపురం, విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని వినాయకుని గుడి, కెనాల్‌రోడ్డు, మోడల్ అతిథి గృహం, కృష్ణవేణిఘాట్, పున్నమిఘాట్ ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ.. భవానీలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. భక్తుల కోసం పాలు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. సామాన్లను భద్రపరిచే ప్రదేశాలను, చెప్పుల స్టాండ్లలో సిబ్బంది ఉండాలని తెలిపారు. ఘాట్‌లు, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, సహాయ వైద్య అధికారి కె.అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో సాంకేతిక రంగం కీలకం

మాట్లాడుతున్న రోబో విజ్ఞాన శాస్త్రవేత్త సందీప్

చిట్టినగర్, న్యూస్‌టుడే: మారుతున్న సాంకేతిక యుగంలో మానవ రోబోలే కీలకమని రోబో విజ్ఞాన శాస్త్రవేత్త, ఎడ్యుబోటిక్స్ బిజినెస్ మేనేజర్ కె.సందీప్ పేర్కొన్నారు. ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్, భారత ప్రభుత్వ ఎం.హెచ్.ఆర్.డి ఇన్నోవేషన్ విభాగం సహకారంతో కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఏఐ హ్యూమనాయిడ్ రోబోట్ అనే అంశంపై మూడు రోజుల పాటు జరిగే కార్యశాల గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోబోలు మనం పని చేసే విధానాన్ని సులభతరం చేస్తాయని చెప్పారు. విద్యార్థుల్లో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, రోబోటిక్స్ తదితర రంగాలు ఆసక్తి పెంచుతాయని అన్నారు. రోబోటిక్స్ ట్రైనర్ కె.రియాజ్ మాట్లాడుతూ.. రోబోట్ నిర్మాణం, పని చేసే విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఉదయ్‌కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో రోబో సందడి

చిట్టినగర్, న్యూస్‌టుడే: హ్యూమనాయిడ్ రోబో విద్యార్థులతో కాసేపు సందడి చేసింది. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో జరిగిన ఏఐ హ్యూమనాయిడ్ రోబోట్ కార్యశాలలో రోబోతో విద్యార్థులు సరదా చేశారు. రోబోతో కరచాలనం చేస్తూ హాయ్.. హలో అంటూ పలకరింపు, ఐడీ కార్డు చూపిస్తే దానిలో వివరాలు చెప్పడం. పెన్ను చూపిస్తే దాని ప్రయోజనం గురించి వివరించడంతో విద్యార్థులు ముచ్చటపడ్డారు.

పరిశోధనలతో బోధన నైపుణ్యాల మెరుగు

శివాజీకు జ్ఞాపిక అందిస్తున్న ఏవో నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: సాధారణ బోధనకు అదనంగా అధ్యాపకులు పరిశీలన, పరిశోధన నిర్వహించడం వల్ల బోధన నైపుణ్యాలు మెరుగుపడతాయని శాస్త్రవేత్త, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం మేనేజింగ్ డైరెక్టర్ చదరం శివాజీ పేర్కొన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల రీసెర్చ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం అధ్యాపకులకు 'పరిశోధన విధానాలు-ఆధునిక పరిజ్ఞానం' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్ర సాంకేతిక విభాగాల్లో అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కోసం డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వివిధ పథకాల ద్వారా ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు చెప్పారు. పరిశోధనలో అత్యాధునిక విధానాలు ఉపయోగించడంతో పాటు సమాజ అనువర్తనాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఇంటర్ డిసిప్లినరీ విధానంలో చేసే అధ్యయనాలు, పరిశోధనలకు ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. డి.ఎస్.టి (డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ)కి ప్రాజెక్టుల కోసం ఏ విధంగా దరఖాస్తులు చేసుకోవాలో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ.. బోధనతో పాటు సమాజ సమస్యలపై అధ్యయనం, పరిశోధన చేసినప్పుడే అధ్యాపక వృత్తి పరిపూర్ణం అవుతుందన్నారు. సదస్సులో హిందూ హైస్కూల్స్ కమిటీ ఏవో వి.నారాయణరావు, రీసెర్చ్ విభాగం డైరెక్టర్ కె.కిరణ్‌కుమార్, ఐక్యూఏసీ సమన్వయకర్త షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఊర్మిళానగర్‌లో ప్రజాదర్బార్

సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: ఊర్మిళానగర్‌లో గురువారం తెదేపా నాయకులు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, నివాస గృహాలు కేటాయించాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రజలు అర్జీలు అందజేశారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, ఫతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

బంగారం వ్యాపారి అదృశ్యం

చిట్టినగర్, న్యూస్‌టుడే: బంగారం వ్యాపారి అదృశ్యమైన ఘటనపై కేసు నమోదైంది. చిట్టినగర్ వెలగవారివీధి, వివిఎస్‌కె సాయిరాం అపార్టుమెంటులో సరోజ్, ప్రకాష్‌చంద్‌జైన్ దంపతులు ఉంటున్నారు. బంగారం వ్యాపారంలో నష్టం రావడంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. దీంతో ఈనెల 7న భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు భార్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

పాఠశాలలో నేత్ర వైద్య శిబిరం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీలోని కూరపాటి పాఠశాలలో అయాన్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం 310 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మందులు అందజేశారు. ప్రిన్సిపల్ గానుగుల యుగంధరాచార్య మాట్లాడుతూ... కళ్లను జాగ్రత్తగా రక్షించుకోవాలని సూచించారు. పండ్లు, ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. కంటి వైద్యుడు బషీర్ అహ్మద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

నిర్లక్ష్యం.. సందర్శకులకు భయం

ప్రమాదభరితంగా విద్యుత్తు ఫ్యూజ్, ఇతర పరికరాలు

కేఎల్‌రావు పార్కులో విద్యుత్తు ఫ్యూజ్ బాక్సులు, ఇతర పరికరాలు, కేబుల్స్ బహిరంగంగా వదిలేయడంతో ప్రమాదభరితంగా మారింది. పార్కులో విద్యుత్తు కాంతుల కోసం ప్రత్యేకంగా స్తంభాలు వేసి దీపాలు అమర్చారు. వాటికి విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వలేదు. ప్రస్తుతం ఉన్న విద్యుత్తు దీపాలు పాత ఉపకరణాలతోనే విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. అవన్నీ ఆరు బయటే ఉన్నాయి. కెపాసిటీ పెంచి విద్యుత్తు ఫ్యూజ్ బాక్సులు అందుకు సంబంధించిన పరికరాలు, సామగ్రి ఏర్పాటు కోసం ప్రత్యేకంగా ఒక గదిని నిర్మించి 6 నెలలకు పైగా గడుస్తుంది. అందులోకి మార్పిడి చేయాల్సి ఉన్న స్పందన లేదు. అధికారులు మాత్రం అంతా కొత్త విద్యుత్తు ఉపకరణాలు వస్తాయని ఒకేసారి గదిలో ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. ఆరు బయట ఉన్న విద్యుత్తు బాక్సులు ప్రమాదం జరగక ముందే.. వాటి స్థానంలో కొత్తవి తీసుకొచ్చి సురక్షితంగా అమర్చాలని సందర్శకులు విజ్ఞప్తి చేస్తున్నారు.**- న్యూస్‌టుడే, చిట్టినగర్**

ఫిబ్రవరి 22న బీసీ మహాగర్జన

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: బీసీలకు స్థానిక సంస్థలు, చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లే ధ్యేయంగా వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 22న రాజధాని ప్రాంతంలో బీసీ మహాగర్జన నిర్వహించనున్నట్లు భారత చైతన్య యువజన పార్టీ(బీసీవై) వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ప్రకటించారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో 'ఏపీ బీసీ మహా సదస్సు-చర్చ కార్యక్రమం' గురువారం నిర్వహించారు. రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నింటినీ కలుపుకొని బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాగర్జనలో భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతి రాజధాని ప్రాంతంలో వెయ్యి ఎకరాలు కేటాయించాలన్నారు.

ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. జాగిలాలతో డాగ్ స్క్వాడ్ బృందాలు రహదారుల వెంట తనిఖీలు చేస్తున్నారు.

జాగిలంతో పరిశీలిస్తున్న స్క్వాడ్

వాహనాల దారి మళ్లింపు

భవానీపురం, న్యూస్‌టుడే: గిరిప్రదక్షిణ చేసే భవానీలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇంద్రకీలాద్రి పరిసరాల్లో ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాలను మళ్లిస్తున్నారు. కనకదుర్గ పైవంతెన దిగువన కేవలం ద్విచక్ర వాహనచోదకులను మాత్రమే అనుమతిస్తున్నారు. కార్లు, ఆటోలు, ఇతర వాహనాలను గోరీలదొడ్డి సెంటర్ వద్ద నుంచి మళ్లిస్తున్నారు. వాహనాలను పున్నమిఘాట్‌తో పాటు నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే నిలపాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.

గోరీలదొడ్డి వద్ద పోలీసుల బందోబస్తు

భాజపా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడికి సన్మానం

పట్నాయక్‌తో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు బుల్లబ్బాయి

చిట్టినగర్, న్యూస్‌టుడే: భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బలివాడ శివకుమార్ పట్నాయక్ నియామకం కావడం హర్షణీయమని ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలపల్లి గణేష్ తెలిపారు. గురువారం కలరా ఆసుపత్రి సెంటర్‌లోని ఎస్.వి.కన్వెన్షన్‌లో భాజపా చిట్టినగర్ మండలం ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలకు పైగా భారతీయ జనతా పార్టీలో పని చేస్తూ నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లేందుకు పట్నాయక్ ఎంతో కృషి చేశారని అన్నారు. పార్టీ కోసం కష్టపడడంతో పదవి లభించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు అవ్వారు బుల్లబ్బాయి, డి.హరిప్రసాద్, పి. భేసుకంఠేశ్వరుడు, బాబు, విజయకుమారి, రాజేశ్వరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత, అప్పారావు, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన విజయవాడ జోజినగర్ బాధితులు

ఈనాడు, అమరావతి: విజయవాడ జోజినగర్‌లో ఇటీవల కూల్చిన ఇళ్లకు సంబంధించిన బాధితులు గురువారం మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కొనుగోలు చేసి నిర్మించుకున్న భవనాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసి తమను రోడ్డు పాల్జేశారని వారు ఆయనకు వివరించారు. 'మీకు వైకాపా అండగా ఉంటుంది. అవసరమైన న్యాయ సహాయాన్ని పార్టీ అందిస్తుంది' అని జగన్ హామీనిచ్చారు. ఈ వివరాలను జగన్ కార్యాలయం వెల్లడించింది. బాధితులను మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు అక్కడకు తీసుకొచ్చారు.

కుటుంబ సభ్యులతో మాత్రమే మాట్లాడేలా చెవిరెడ్డిని నియంత్రించండి

ఈనాడు, అమరావతి: వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కోర్టుకు హాజరుపరిచే సందర్భంలో ఆయన అనుచరులు, పలువురు నేతలు పెద్దఎత్తున వచ్చి కలుస్తున్నారని, వీరిని నియంత్రించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేవలం ఆయన కుటుంబ సభ్యులతో మాత్రమే మాట్లేందుకు పరిమితం చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. రిమాండ్ పొడిగింపు సమయంలో కోర్టుకు తెచ్చిన సమయంలో ప్రతిసారీ భారీ సంఖ్యలో వస్తున్నారని, వీరిని నియంత్రించడం కష్టసాధ్యంగా మారుతోందని, వారితో సుదీర్ఘ సమయం చెవిరెడ్డి మాట్లాడుతున్నారని సిట్ పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని నిందితుడి తరఫు న్యాయవాదులకు కోర్టు నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ నివారణకు ప్రత్యేక కౌన్సిలర్

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం: అనుబంధ వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ నివారణకు ప్రతి 20 మంది విద్యార్థులకు కౌన్సిలర్‌ను కేటాయించాలని సమావేశం నిర్ణయించింది. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో గురువారం 59వ ఆర్థిక, 243వ పాలకమండలి సమావేశం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్‌లు హాజరయ్యారు. తొలుత జరిగిన ఆర్థిక కమిటీ సమావేశంలో 11 అంశాలను చర్చించి ఆమోదించారు. అలాగే గత ఆర్థిక కమిటీ సమావేశాల్లో విశ్వవిద్యాలయం తీసుకున్న చర్యలను ఆమోదించారు. కార్యనిర్వాహక మండలి సమావేశంలో 14 అంశాలను చర్చించగా. . వాటికి ఆమోదముద్ర పడింది. ప్రధాన అంశాల్లో ప్రస్తుత రిజిస్ట్రార్ పదవీ కాలంలో వచ్చే ఏడాది జనవరి 26వ తేదీతో ముగియనుంది. కొత్త రిజిస్ట్రార్ ఎంపికపై నిర్ణయం, అలాగే పరీక్షల నియంత్రణాధికారి పదవీ కాలం ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీతో ముగియనుండగా కొత్త పరీక్షల కంట్రోలర్‌పై నిర్ణయం తీసుకోవడంపై చర్చించారు.

31 నుంచి సీఐటీయూ జాతీయ మహాసభలు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: సీఐటీయూ జాతీయ మహాసభలు ఈనెల 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్నాయని ముఠా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు జి.చౌదరి తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ సంఘాలు ముఠా, బిల్డింగ్, ఆటో తదితర వర్కర్ల యూనియన్లు పిలుపునిచ్చాయి. గురువారం నన్నేసాహెబ్‌వీధిలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో 18వ జాతీయ మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక చట్టాలు అన్నింటిని నిర్వీర్యం చేసే లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు సిహెచ్.దాసు, కె.శంకరయ్య, ఇ.వి.నారాయణ, సుధాకరరెడ్డి, ఎస్.డి.కరీముల్లా, ఎస్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వృద్ధుడికి గాయాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడికి గాయాలయ్యాయి. వించిపేట, రామాలయం వీధికి చెందిన శ్రీరామ్‌శెట్టి శ్రీనివాసరావు(65) విశ్రాంతి ఉద్యోగి. ఈనెల 4న రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై మనవరాలిని ఎక్కించుకుని చిట్టినగర్ వస్తున్నారు. పెట్రోలు బంకు వద్దకు వెళ్లే క్రమంలో వెనుక నుంచి ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స పొందిన అనంతరం కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ప్రకటన/నోటీసు

నా క్లయింటు అయిన వల్లాల మధుసూదనరావు గారి కుమారుడు వల్లాల నాగబాబు, నివాసం. డోరు నెం. 5-60-3/ఎ, ఆంజనేయవిలాస్ రోడ్డు, వై.యస్.ఆర్. కాలనీ రింగు రోడ్డు, జక్కంపూడి, విజయవాడ రూరల్ మండలం, యన్.టి.ఆర్. జిల్లా అను వారు యిచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా. నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని అనగా విజయవాడ, విద్యాధరపురంలో గల ఆస్తికి ఆర్.యస్.నెం. 12/4 మరియు 14/13ర్లు దాఖలా చ.గ. 165-0లు స్థిరాస్తిని 1. కోపూరి నాగేశ్వరరావు గారి కుమారుడు కోపూరి నాగ వెంకట శివ బ్రహ్మేంద్రకుమార్, 2. చలువాది వెంకట గుప్తాబాబు గారి కుమారుడు చలువాది సత్యనారాయణ గారల తాలూకు దిగువ షెడ్యూలులో చూపిన ఆస్తిని నాక్లయింట్ విక్రయఖరారు పొంది, వారికి కొంతసొమ్మును బయానాగా యిచ్చియున్నారు. సదరు క్రయవిక్రయము గురించి ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు వున్నచో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 15 రోజులలోపు లిఖితపూర్వకంగా తగు ఆధారములతో తిరుగు రశీదుతో కూడిన రిజిష్టరు పోస్టు ద్వారా నాకుగానీ, నా క్లయింట్‌కు గానీ తెలుపవలెను. గడువు దరిమిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని, విజయవాడ విద్యాధరపురంలోగల ఆస్తికి ఆర్.యస్. నెం. 12/4 మరియు 4/13ర్లు దాఖలా చ.గ. 165-0లు స్థిరాస్తికి **హద్దులు: తూర్పు :** వి.డి.బి.మల్లేశ్వరరావు గారి ఆస్తి - అ. 40-0లు, **దక్షిణం:** పి.రామకృష్ణ గారి ఆస్తి - అ. 37-0లు, **పడమర:** పి.త్రినాథ్ గారి ఆస్తి - అ. 40-0లు, **ఉత్తరం:** అ. 15-0లు వెడల్పు గల రోడ్డు - అ. 37-0లు. యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 165-0లు లేక చ.మీ 137.961ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మాత్రము.

V.V.S.S.P. Ravi Sankar, Advocate,
D.No. 14-20-17, Kotavari Building, Gandhinagar,
Vijayawada-520 003. Cell No. 94401 58755
విజయవాడ, తేది 11-12-2025

ప్రకటన

నా క్లయింట్లు అయిన విజయవాడ, భవానీపురం, సభాపతి రోడ్డు, డోర్ నెం. 76-7-6/2, ఫస్ట్ ఫ్లోర్ కాపురస్తురాలు శ్రీమతి పార్వతి రామనాథం, భర్త. వెంకట దుర్గారావు రామనాథం మరియు విజయవాడ, భవానీపురం, రంగూన్ సాహెబ్ వీధి, డోర్ నెం. 75-4-64, కాపురస్తుడు మహ్మద్ అమీర్, తండ్రి. మహ్మద్ అబ్బుల్లా గార్ల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని హైదరాబాద్, [illegible]

విజయవాడ తే.ది. 11-12-2025

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

పట్టు స్పర్శ | చేనేత వస్త్రాల గొప్పతనం!

100% చేనేత ఉత్పత్తులతో

ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి

వెడ్డింగ్, క్రిస్మస్ & సంక్రాంతి పండుగల సందర్భంగా అతిపెద్ద & అత్యంత విశ్వసనీయ ప్రదర్శన అమ్మకం

GRAND INAUGURATION TODAY

Chief Guest

Mrs. KESINENI JANAKI LAKSHMI GARU

తేది: 12 నుంచి 17 డిసెంబర్ 2025 (6 రోజులు మాత్రమే) ఉ. 10.30 నుంచి రా. 8.00 వరకు

వేదిక: ఎ కన్వెన్షన్ సెంటర్ బెంజ్ సర్కిల్ విజయవాడ

బనారసి ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బోటిక్ వస్తువులు | టస్సార్ కాంత & ప్రింటెడ్ | చందేరి / మహేశ్వరి / కోటా రాజ్‌కోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగళూరు ప్యూర్ క్రేప్ సిల్క్స్ | బీహార్ & జార్ఖండ్ టస్సార్ వస్త్రాల మెటీరియల్స్ | గద్వాల్ | కలంకారి | కాంచీపురం | పైఠాని చీరలు | వెంకటగిరి / ఉప్పాడ జమ్దాని చీరలు మరియు కాటన్ దుస్తులు మెటీరియల్స్ | బెడ్ లినెన్లు | ఆభరణాలు

సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 Info@indiansilkgallery.com

(c) eenadu

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

వెలిగిన వీధి దీపాలు

పాయకాపురం, న్యూస్‌టుడే : రాధానగర్ ప్రధాన రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గురువారం 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. కార్పొరేషన్ విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. వరుసగా ఉన్న నాలుగు స్తంభాలకు దీపాలు అమర్చి, వెలిగించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

స్పందనకు వందనం

కేదారేశ్వరపేటలో..

సీతారాంపురం, న్యూస్‌టుడే : కేదారేశ్వరపేట జీరో లైన్‌లో విద్యుత్తు స్తంభానికి (నం: 34/226/63)ఉన్న దీపం గత పది రోజులుగా వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా..'కు సమాచారం అందించారు. దీనిపై ఈ నెల 7వ తేదీన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన వీఎంసీ ఏఈ ఎం.శ్రీనివాసన్.. తమ సిబ్బందితో దీపం ఏర్పాటు చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పాయకాపురం, న్యూస్‌టుడే : వాంబేకాలనీ సీ-1 బ్లాక్ ఆరో అపార్టుమెంట్ వద్ద కొందరు భవన నిర్మాణ సామగ్రి వేస్తున్నారని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై బుధవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు.. నిర్మాణ సామగ్రిని తరలించారు. ❖ డిస్నీ సిబార్ ల్యాండ్‌లో రాత్రివేళ ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. సమస్యపై వచ్చిన వార్తకు నున్న పోలీసులు స్పందించారు. గురువారం ఆ కూడలిలో నిఘాను ఏర్పాటు చేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల తనిఖీలు, మరమ్మతుల కారణంగా సూర్యారావుపేట విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాలకు శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు నక్కలరోడ్డు, గోపరాజు రామచంద్రరావువీధి, చిలుకు దుర్గయ్యవీధి, గోవిందరాజులునాయుడు వీధి, నరసింహారావునాయుడు వీధి, కాళేశ్వరరావురోడ్డు, వెంకటరత్నం వీధి, గోరీల దొడ్డి ప్రాంతం, పాత విజయాటాకీస్ ప్రాంతం, విష్ణువర్ధనరావువీధి, పీసపాటివారి వీధి, తాడేపల్లివారివీధి, కోకా చలపతిరావు వీధి, ఎండోకేర్ ఆసుపత్రి పరిసరాల్లో విద్యుత్తు ఉండదని ఈఈ తెలిపారు.

నిరుపేదకు ఆర్థిక సాయం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : సూర్యారావుపేటకు చెందిన వెంకట్రావు కంటి శుక్లాలకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. పనులకు వెళ్లకపోవడంతో కుటుంబ పోషణ కష్టమైంది. ఈ క్రమంలో కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆయనకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.

ధర వరలు

వంకాయలు-20/30, టమాటా-30, బెండ-44, పచ్చిమిర్చి-44, కాకర-38, బీర-46/52, క్యాలీ ఫ్లవర్-22/25, క్యాబేజి-24, క్యారెట్-44, దొండ-36, బంగాళ దుంప-28, ఉల్లిపాయలు-23, గోరుచిక్కుళ్లు-48, దోస-34, సొర-15/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-26, అల్లం-80, మునగ-20/18, ఆకు కూరలు (కట్ట)-3, కంద-40, బీట్ రూట్-40, కీరదోస-32, బీన్స్-82/90, క్యాప్సికమ్-68, చింతకాయలు-60, నిమ్మ (డజను)-24/18, కొత్తిమీర-8/15, పుదీనా-5/15, ముల్లంగి-10, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

కాలనీలు బాగుపడేనా..?

పాయకాపురం, న్యూస్‌టుడే

విజయవాడ నగర శివారు ప్రాంతాలైన కండ్రిక, రాజీవ్‌నగర్, పాయకాపురం, రాధానగర్, ఉడాకాలనీలలోని అంతర్గత వీధులు దారుణంగా తయారయ్యాయి. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో పరిస్థితి భయానకంగా ఉంది. ఒకవైపు మట్టి రోడ్లు, మరో వైపు ఖాళీ స్థలాలు ఉండడంతో ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణాలు చేస్తుంటే.. వెన్నునొప్పులు వస్తున్నాయని బెంబేలెత్తి పోతున్నారు.

గత పాలకులు పట్టించుకుంటే కదా..

గత వైకాపా పాలనలో శివారు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. మౌలిక వసతులపైనా నాయకులు దృష్టిసారించలేదు. అయిదేళ్లు కాలం గడిపేశారు. మట్టిరోడ్లు కాస్త దారుణ స్థితికి చేరాయి. అటుగా వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. 2014-2019 మధ్య కాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వం సీసీ రోడ్లు నిర్మించాలని భావించింది. బడ్జెట్ కూడా కేటాయించింది. ఇంతలో 2019 ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అభివృద్ధి పనులు చేపట్టడంలో పూర్తిగా విఫలమైంది. రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి వాటిని అసలు పట్టించుకోలేదు.

రూ.5.92 కోట్ల నిధులు...

గత వైకాపా ప్రభుత్వం అంతర్గత వీధులు, నూతన రోడ్ల నిర్మాణంపై పూర్తిగా అలసత్వం ప్రదర్శించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ మూడు డివిజన్‌లలోని రోడ్ల అభివృద్ధికి రూ.5.92 కోట్లు నిధులను వెచ్చించారు. ఇందులో ఇప్పటికే ప్రకాష్‌నగర్ సెంటర్ వీధిని రూ.88.77 లక్షలతో నిర్మించింది. ఉడాకాలనీ ఎల్ఐజీ-1కు రూ.124.86 లక్షలు, ఎల్ఐజీ 6వ వీధికి రూ.107.90 లక్షల, రాజీవ్‌నగర్ కరకట్ట రోడ్డుకు రూ.119.62లక్షలు, ఉడాకాలనీ-1 నుంచి రాజీవ్‌నగర్ రోడ్డుకు రూ.150.87 లక్షల చొప్పున నిధులు విడుదల చేసింది. ఈ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు.

కండ్రికలోని విడిది ఇళ్లు కాలనీ రహదారి దుస్థితి

ఇవీ లెక్కలు...

డివిజన్‌లు :	62, 63, 64
ప్రాంతాలు :	ఉడాకాలనీ ఎల్ఐజీ-1, 3, ఉడా కాలనీ, ఈడబ్ల్యూఎస్-1, 6, కరకట్ట రోడ్డు, రాజీవ్‌నగర్ కట్ట రోడ్డు, కండ్రిక, ప్రకాష్‌నగర్
నివాసిత ప్రజలు :	సుమారు 40వేల మంది
ఓటర్లు :	సుమారు 24వేల మంది

నాగమానసాదేవికి అన్నాభిషేకం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : మార్గశిర మాసం మూడో గురువారం సందర్భంగా లెనిన్ కూడలిలోని శిర్డీ నాగసాయిబాబా నాగమానసాదేవి మందిరంలో అమ్మవారికి అన్నాభిషేకం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు నాగమానసాదేవిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపకులు సుధాస్వామి నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మార్గశిర మాసం ముగింపు సందర్భంగా ఈ నెల 18న ఆలయంలో ఐశ్వర్యజ్యోతి వెలిగిస్తామని తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు. అయ్యప్ప, భవానీ, శివ మాలదారులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ

క్యాలెండర్లతో మంత్రి అచ్చెన్నాయుడు, పద్మశ్రీ, ప్రసాదరావు తదితరులు

చుట్టుగుంట, న్యూస్‌టుడే : చుట్టుగుంటలోని బొబ్బిలి తాండ్రపాపారాయుడు రేచర్ల బ్రహ్మానాయుడు ట్రస్టుకు సంబంధించిన నూతన సంవత్సర కాలమానిని గురువారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారని వ్యవస్థాపక ఛైర్మన్ మడిచర్ల వెంకటేశ్వరరావు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ట్రస్టు అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, కార్యదర్శి అల్లు మురళి, ఉత్తరాంధ్ర చెరువుల కమిటీ ఛైర్మన్ మడిచర్ల కృష్ణమూర్తినాయుడు దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు.

కార్మికుల సంక్షేమమే తెదేపా లక్ష్యం

గాంధీనగర్, న్యూస్‌టుడే : కార్మికుల సంక్షేమమే తెదేపా లక్ష్యమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. హాకర్లు, ఆటో కార్మికులు, వీధి వ్యాపారులకు అండగా ఉంటామని చెప్పారు. గురువారం దుర్గాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో దుర్గాభవానీ హాకర్స్ యూనియన్, డీమార్ట్ ఆటో యూనియన్ 11వ వార్షికోత్సవ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో పని చేస్తున్న కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య సాయం, సీఎంఆర్ఎఫ్, వ్యాపార అనుమతులు, సహకారం వంటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ.. కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే ఉమా అందుబాటులో ఉంటూ ఆదుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు గరిమెళ్ల చిన్నా, రమణమ్మ, సురేష్, వెంకన్న, చంటి, దాసరి జయరాజు, సురేష్, కోటి పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు, సాంబశివరావు, రమణమ్మ తదితరులు

సీఎం సహాయ నిధి అందజేత

గాంధీనగర్, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని.. కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.9కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యం పొందలేని వారికి అండగా నిలుస్తుందని చెప్పారు. గురువారం బీఆర్‌టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో 32వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి గంటా కృష్ణమోహన్, విజయకృష్ణా సూపర్ బజార్ ఛైర్మన్ వెలగా సురేష్, ఇప్పిలి రామ్మోహన్, నవీన్, కె.సాంబశివరాజు, పి.నగేష్, జి.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ధనుర్మాసోత్సవాలు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుంచి జనవరి 14 వరకు ముత్యాలంపాడులోని శిర్డీ సాయిబాబా ఆలయంలో ధనుర్మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండలి వ్యవస్థాపకుడు ఎం.సత్యశ్రీహరి తెలిపారు. గురువారం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి రోజు బ్రహ్మీముహూర్తంలో విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని నగర సంకీర్తన, ప్రత్యేక పూజలు, జనవరి 8న స్వామి వారికి ముత్యాల హారతులు, 9న పసుపు, కుంకుమలతో అభిషేకాలు, 10న అమ్మవారికి గాజుల సమర్పణ, 11న 1008 నిస్సెంట్ పాయస నివేదన, 12న సారె సమర్పణ, 13న వడమాలల అలంకరణ, 14న గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు కుమార్, శ్రీను, సత్యశ్రీమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

భవానీపురం,: భవానీ దీక్షల విరమణలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని వినాయకుని గుడి, కెనాల్‌రోడ్డు, మోడల్ అతిథి గృహం, కృష్ణవేణిఘాట్, పున్నమిఘాట్ ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ.. భవానీలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. భక్తుల కోసం పాలు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు.

కళాకారులకు ప్రోత్సాహం అవసరం

బ్రహ్మానందం, ఫౌజియాను సత్కరించిన ఆశాకిరణ్, విజయలక్ష్మి తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం మహానటి సావిత్రి జయంతి వేడుకలు నిర్వహించారు. మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళాపీఠం సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. విశ్రాంత సంగీత ఆచార్యులు కె.వి.బ్రహ్మానందం, ఫౌజియా తరన్నుమ్‌లకు మహానటి సావిత్రి పురస్కారాలు అందించి, సత్కరించారు. వంగవీటి ఆశాకిరణ్, ఏపీ నాటకరంగం ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. దక్షిణ భారతదేశ చలనచిత్ర చరిత్రలో మకుటం లేని మహారాణి సావిత్రి అని కొనియాడారు. గాయకులను అభినందించారు. కళాకారులను ప్రోత్సహించాల్సి బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోళ్ల నారాయణరావు, ప్రసూన రామన్, వీరభద్రరావు, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన జోజినగర్ బాధితులు

ఈనాడు, అమరావతి: విజయవాడ జోజినగర్‌లో ఇటీవల కూల్చిన ఇళ్లకు సంబంధించిన బాధితులు గురువారం మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కొనుగోలు చేసి నిర్మించుకున్న భవనాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసి తమను రోడ్డు పాల్జేశారని వారు ఆయనకు వివరించారు. 'మీకు వైకాపా అండగా ఉంటుంది. అవసరమైన న్యాయ సహాయాన్ని పార్టీ అందిస్తుంది' అని జగన్ హామీనిచ్చారు. ఈ వివరాలను జగన్ కార్యాలయం వెల్లడించింది. బాధితులను మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు అక్కడకు తీసుకొచ్చారు.

ప్రమాదకరంగా కేబుల్ వైర్లు

స్థానిక 34వ డివిజన్, ఒకటో లైన్‌లో విద్యుత్తు స్తంభానికి ఉన్న కేబుల్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. నేలపైనే ఉండడంతో.. స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ తీగలు వేస్తుండడంతో ఈ పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు.
- న్యూస్‌టుడే, కేదారేశ్వరపేట

మురుగులో కోదండరామిరెడ్డి రోడ్డు

గవర్నర్‌పేటలోని కోదండరామిరెడ్డి వీధి మురుగునీటితో మునిగిపోయింది. ప్రారంభంలో పెద్ద మొత్తంలో మురుగు చేరి రాకపోకలకు వీలులేకుండా పోయింది. తటాకాన్ని తలపించేలా ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రకాశం రోడ్డులో గ్యాస్‌పైపు లైను నిర్మాణం నిమిత్తం అండర్ గ్రౌండ్ పైపులైను వేశారు. ఈ క్రమంలో పైపులైను పగిలిపోయి ఈ సమస్య తలెత్తిందని స్థానిక డ్రైనేజీ ఇన్‌స్పెక్టర్ కెనడీ వెల్లడించారు. రెండు రోజుల్లో సమస్య తీరుస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట**

మలుపులో దిమ్మెల ఏర్పాటు

సూర్యారావుపేట: చుట్టుగుంట కూడలిలో బి.ఎస్.ఎన్.ఎల్. భవన్ మలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న ఓపెన్ డ్రెయిన్‌పై అధికారులు దిమ్మెలు వేశారు. ఇక్కడి ఓపెన్ డ్రెయిన్‌పై దిమ్మెలు లేక ఖాళీగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనిపై ఈ నెల 10న 'మలుపులో ముప్పు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఏఈ దుర్గాభవానీ స్పందించారు. గురువారం సిబ్బందిని పంపి సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేయించారు. సమస్య పరిష్కారంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక

విజయవాడ క్రీడలు, గాంధీనగర్, న్యూస్‌టుడే : గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న టి. సాయిదుర్గ సాత్విక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపల్ హారిక తెలిపారు. ఇటీవల యోగాసన భారత్ ఆధ్వర్యంలో పటమటలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-14 ఆర్టిస్టిక్ పెయిర్ విభాగంలో తలపడి పసిడి పతకాన్ని కైవసం చేసుకుందని చెప్పారు. ఈ ప్రతిభ ద్వారా ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. గురువారం సాత్వికను, కోచ్ బి.శిరీషను పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

సాయిదుర్గ సాత్వికను అభినందిస్తున్న ప్రిన్సిపల్ హారిక

మహా సభల విజయవంతానికి పిలుపు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కాశీనాథ్, సోమేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని హాకర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. దీనిపై గురువారం బీసెంట్‌రోడ్డులో ప్రచారం చేశారు. అనంతరం మహంతి మార్కెట్ వద్ద మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం పోరాటాలు చేస్తోందన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థలు, దేశీయ పరిశ్రమల రక్షణకు ఐక్యపోరాటాలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు ఎం.సోమేశ్వరరావు, హాకర్స్ యూనియన్ నాయకులు బెవర వెంకటేశ్వరరావు, సి.హెచ్.మురళీ, బి.లక్ష్మణ్, స్రవంతి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన మగువా.. ఓ మగువా!

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే : వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గురువారం ఎంబీ విజ్ఞాన కేంద్రంలో మగువా ఓ మగువా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు హౌసీ, అత్తాకోడళ్ల స్కిట్స్, నృత్య ప్రదర్శనలు, మ్యాచింగ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి, నెల్లూరు, ప్రకాశం, విశాఖ, చిత్తూరు, కడప జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఠాగూర్ డ్యాన్స్ పాఠశాల చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది. కృష్ణాజిల్లా వీ001జే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరివేధి వేణుగోపాల్, వరలక్ష్మి, డూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు

వ్యర్థాలపై అవగాహన

అజిత్‌సింగ్ నగర్, న్యూస్‌టుడే : స్థానిక ఎం.కె.బేగ్ మున్సిపల్ పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులో భాగంగా వ్యర్థాల నుంచి వస్తువుల తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ప్రధానోపాధ్యాయుడు హుస్సేన్ విద్యార్థులను అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎక్సెల్ ఫ్యాక్టరీకి తీసుకెళ్లారు. వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి.. ఉపయోగకరమైన ఉత్పత్తులుగా మార్చే విధానాన్ని వివరించారు. నైపుణ్యాలను పెంపొందించి భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఒకేషనల్ కోర్సు ఉపాధ్యాయులు లావణ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న హుస్సేన్, విద్యార్థులు

ప్రకటన

విజయవాడ కాపురస్తులు కూనపులి వెంకట సూరి బాబు గారి భార్య ప్రమీల సంజాయిషీతో తెలియజేయునదేమనగా విజయవాడ కాపురస్తులు బోలినేని కోటయ్య గారి కుమారుడు సుబ్బారావు గారు దిగువ షెడ్యూలు దాఖలాస్తిని 28-03-2023వ తేదీన కొనుగోలు చేసి దస్తావేజు నెం. 2839/2007గా విజయవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసునందు రిజిస్టర్ చేయించి దరిమిలా ఏవిధమైన వ్రాతపూర్వక ఏర్పాటు చేయకుండా ది. 20-07-2025వ తేదీన మరణించిన దరిమిలా వారి ఏకైక వారసురాలు బోలినేని సంధ్యా కమలేష్ రాణి అని తెలియపరిచిన దరిమిలా తదుపరి ఆమె స్వాధీనము పొంది తదాది నేటివరకూ, ఇతరులెవ్వరికీ ఏవిధమైన హక్కులూ, తనఖాలు, అగ్రిమెంట్లు, కలుగచేయకుండా వారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో, నిష్పేచిగాయున్నదని చెప్పబడినందున, సదరు ఆస్తిని నాక్లయింటు శ్రీ కూనపులి వెంకట సూరిబాబు గారి భార్య [illegible]

Satyalok Apartment, Katurivari Street, Machavaram Down, Vijayawada-520 004
J.V.R.L. NARASIMHAM, Advocate
Vijayawada. Date :11-12-25

భాషా సంఘం అధ్యక్షుడికి అభినందన

విజయవాడ సాంస్కృతికం: మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన త్రివిక్రమ్‌రావును చింతకాయల చిట్టిబాబు, ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. తెలుగు భాషకు మరింత వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు.

పలువురికి వస్త్రదానం

విజయవాడ సాంస్కృతికం: సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో సంతోషంగా ఉందని శ్రీదేవి సాంస్కృతిక సాంఘిక సంక్షేమ సంఘం అధ్యక్షురాలు దూపాటి శ్రీదేవి అన్నారు. గురువారం శాంతినగర్, లోటస్ ల్యాండ్ మార్క్ వద్ద 100 మందికిపైగా పేదలకు వస్త్రాలు దానం చేశారు. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు

ట్రెజరీ ద్వారా పింఛన్లు చెల్లించాలి

గాంధీనగర్: జిల్లా గ్రంథాలయ సంస్థల్లో పని చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా పింఛన్లు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయం సంస్థల పింఛనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కళ్లేపల్లి మధుసూదనరాజు గురువారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా పదవీ విరమణ ప్రయోజనాలు వర్తింపజేస్తూ జీవో 915 జారీ చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం పూర్తిగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆ విధానంలో విడుదల కాకపోవడంతో పింఛనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ట్రెజరీ ద్వారా పింఛన్లు చెల్లిస్తే ప్రభుత్వంపై భారం పడదన్నారు.

వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ నివారణకు కౌన్సిలర్లు

మాట్లాడుతున్న సౌరభ గౌర్, వీసీ చంద్రశేఖర్ తదితరులు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: అనుబంధ వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ నివారణకు ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక కౌన్సిలర్‌ను కేటాయించాలని సమావేశం నిర్ణయించింది. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో గురువారం 59వ ఆర్థిక, 243వ పాలకమండలి సమావేశం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్‌లు హాజరయ్యారు. తొలుత జరిగిన ఆర్థిక కమిటీ సమావేశంలో 11 అంశాలను చర్చించి ఆమోదించారు. అలాగే గత ఆర్థిక కమిటీ సమావేశాల్లో విశ్వవిద్యాలయం తీసుకున్న చర్యలను ఆమోదించారు. కార్యనిర్వాహక మండలి సమావేశంలో 14 అంశాలను చర్చించగా.. వాటికి ఆమోదముద్ర పడింది. ప్రధాన అంశాల్లో ప్రస్తుత రిజిస్ట్రార్ పదవీ కాలంలో వచ్చే ఏడాది జనవరి 26వ తేదీతో ముగియనుంది. కొత్త రిజిస్ట్రార్ ఎంపికపై నిర్ణయం, పరీక్షల నియంత్రణాధికారి పదవీ కాలం డిసెంబరు 31వ తేదీతో ముగియనుండగా కొత్త పరీక్షల కంట్రోలర్‌పై నిర్ణయం తీసుకోవడంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంచే డీజీ లాకర్ పోర్టల్‌లో విద్యార్థుల సర్టిఫికేట్లను అప్‌లోడ్ చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

గొలుసు దొంగ అరెస్టు

ప్రసాద్

మధురానగర్: మహిళను చంపుతానని బెదిరించి బంగారు గొలుసు చోరీ చేసిన వ్యక్తిని.. గంటల వ్యవధిలోనే గుణదల పోలీసులు అరెస్టు చేశారు. గుణదల శివాలయం సెంటరులోని రక్తపరీక్షా కేంద్రంలో ఒక మహిళ స్వీపర్‌గా పని చేస్తున్నారు. గురువారం ఉదయం శిరస్త్రాణం పెట్టుకున్న ఒక వ్యక్తి లోపలకు వెళ్లాడు. కత్తి పట్టుకుని వచ్చి.. గొలుసు ఇవ్వమని బెదిరించాడు. ఆమె భయంతో కేకలు వేయగా.. గొలుసు లాక్కుని పారిపోయాడు. సగం మాత్రమే అతని చేతిలోకి వచ్చింది. సెంట్రల్ ఏసీపీ దామోదర్ తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించి.. నిందితుడు సింగ్‌నగర్‌కు చెందిన గొర్రెల ప్రసాద్‌గా గుర్తించి, అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి గొలుసు స్వాధీనం చేసుకున్నారు.

పాఠశాల నుంచి బాలల పరారీ

మధురానగర్: గుణదల ఒకటో డివిజన్ కర్మెల్‌నగర్‌లోని విజయ మేరీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు గోడదూకి పారిపోయిన ఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గుణదలకు చెందిన బాలలు.. మధ్యాహ్నం వేళ వాష్‌రూమ్‌కు అని చెప్పి బయటకు వచ్చారు. పాఠశాల గోడ దూకి పరారయ్యారు. తోటి విద్యార్థులు గమనించి ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లారు. వారి కోసం చుట్టుపక్కల వెతికారు. అనంతరం తల్లిదండ్రులకు సమాచారం అందించారు. రాత్రి వరకు ఎక్కడా కనిపించకపోవటంతో ప్రిన్సిపల్ గుణదల పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పట్టు స్పర్శ
100% చేనేత ఉత్పత్తులతో
చేనేత వస్త్రాల గొప్పతనం!
ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి
వెడ్డింగ్, క్రిస్మస్ & సంక్రాంతి పండుగల సందర్భంగా
అతిపెద్ద & అత్యంత విశ్వసనీయ ప్రదర్శన అమ్మకం
GRAND INAUGURATION TODAY
Chief Guest
తేది: 12 నుంచి 17 డిసెంబర్ 2025 (6 రోజులు మాత్రమే) ఉ.10.30 నుంచి రా.8.00 వరకు
వేదిక: ఎ కన్వెన్షన్ సెంటర్ బెంజ్ సర్కిల్ విజయవాడ

Mrs. KESINENI JANAKI LAKSHMI GARU
బనారస్ ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బాటిక్ వస్తువులు | టస్సార్ కాంత & ప్రింటెడ్ | చందేరీ / మహేశ్వర | కోటా రాజ్‌కోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగళూరు ఫ్యాన్సీ సిల్క్స్ | గద్వాల్ | కంచికాటన్ | కాంచీపురం | పైఠాని చీరలు | వెంకటగిరి | ఉప్పాడ | జామదాని చీరలు | బెడ్ షీట్లు | ఆభరణాలు
సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 | info@indiansilkgallery.com

కుంగిపోయి నదివైపు విరిగిపడ్డ వరదగట్టు

మేజర్ శారదా నది గట్టుకు కోత

రాంబిల్లి, న్యూస్‌టుడే: కొత్తూరు వద్ద ఏడుముళ్ల ఆనకట్ట సమీపాన మేజర్ శారదానది వరదగట్టు కుంగిపోయి నదివైపు విరిగిపడింది. సుమారు 50 మీటర్ల మేర కోతకు గురైంది. జలవనరుల శాఖ ఎస్ఈ అప్పలనాయుడు, ఈఈ బాలసూర్యం, డీఈ సాయిప్రశాంతి, ఏఈ కె.శివాజీ గురువారం గట్టును పరిశీలించారు. నదిలో చేపలవేటకు వచ్చే కొందరు బాంబులు వేయడంతో ఇలా జరిగిందని కొందరు గ్రామస్థులు ఎస్ఈకి చెప్పారు. వరద వచ్చినప్పుడు గట్టు కోతకు గురై ఇప్పుడు ఇలా పడిందని జలవనరులశాఖ అధికారులు భావిస్తున్నారు. దెబ్బతిన్న 50 మీటర్ల మేర గట్టుతోపాటు బలహీనంగా ఉన్న మరో 70 మీటర్ల పటిష్ఠం చేసేందుకు అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపించాలని డీఈ, ఏఈలను ఎస్ఈ అప్పలనాయుడు ఆదేశించారు. సుమారు దీనికి రూ.అయిదు కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎస్ఈ చెప్పారు.

నేడు సీఎం చంద్రబాబు రాక

విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం విశాఖ రానున్నారు. ఉదయం 11.30 గంటలకు హెలికాప్టర్‌లో మధురవాడ ఐటీహిల్-3 హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. పలు ఐటీ సంస్థల శంకుస్థాపన కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. తర్వాత రుషికొండ సమీప ఏ-1 గ్రాండ్ ఫంక్షన్ హాల్లో 'విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్)'పై నిర్వహించే సమీక్షలో సీఎం పాల్గొంటారు.

సింహాచలానికి డబుల్ డెక్కర్ సర్వీసు ప్రారంభం

సింహాచలం, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో పర్యాటక ఆకర్షణగా ప్రవేశపెట్టిన డబుల్ డెక్కర్ బస్సు సర్వీసులు గురువారం నుంచి సింహాచలం వరకు పొడిగించారు. ఇప్పటికే ఈ దారిలో బస్సులు నడిపేందుకు పర్యాటక శాఖ అధికారులు ట్రయల్‌రన్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆర్కే బీచ్ నుంచి సింహాచలం కొండ దిగువ బస్టాండు వరకు డబుల్ డెక్కర్ బస్సులు నడపనున్నట్లు సిబ్బంది తెలిపారు. తొలిరోజు మూడు సర్వీసులు నడిపారు. పెద్దలకు రూ.263, పిల్లలకు రూ.105 టికెట్లు కొనుగోలు చేస్తే 24 గంటల్లోగా ఎప్పుడైనా ఈ బస్సులో ప్రయాణించవచ్చని సిబ్బంది తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి సింహాచలం సర్వీసులకు సంబంధించి రాకపోకల సమయాలు ఇంకా నిర్ణయించాల్సి ఉందన్నారు. సింహాచలంలో బస్సు నిలిపేందుకు బస్‌స్టాప్, టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే దీనిపై దేవస్థానం ఈవోను లేఖ ద్వారా కోరినట్లు వివరించారు.

నిబంధనలకు నీళ్లు.. నచ్చినట్టు వసూళ్లు!

ఇష్టా రాజ్యంగా కొత్త చెక్‌పోస్టుల్లో దందా

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలోని వందల సంఖ్యలో క్వారీలు ఉన్నా.. గతంలో ప్రభుత్వానికి సీనరేజ్ రూపంలో ఒక్క రూపాయి కూడా ఆదాయం వచ్చేది కాదు. దీంతోపాటు అధికారిక క్వారీల్లో పరిమితికి మించి తవ్వేసేవారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం.. అక్రమ మైనింగ్, రవాణాను అడ్డుకట్ట వేసేందుకు సీనరేజ్ వసూళ్లను ప్రైవేటు సంస్థకు అప్పగించేసింది. దీంతో ఆ సంస్థ జిల్లాలో పలుచోట్ల అక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. ఈ చెక్‌పోస్టుల్లో ఎక్కడా నిబంధనలు అమలు కావడం లేదు.

అంచనా ప్రకారం లెక్కేసి..

నిబంధనల ప్రకారం క్వారీలున్న ప్రాంతాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలి. గ్రానైట్, గ్రావెల్, క్రషర్, నల్లరాయి, మెటల్ రవాణా వాహనాలకు వే బిల్లు లేకపోతే.. వాటి నుంచి సీనరేజ్ వసూలు చేయాలి. కానీ.. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ఎక్కడా వే బిల్లులు లేవు. వాహనాల్లో ఎంత పరిమాణంలో సరకు వెళ్తోందో కూడా చూడటంలేదు. అంచనా ప్రకారం లెక్కలేసి.. డబ్బులు ఇవ్వాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఇవ్వకుంటే.. వాహనాన్ని కదలనివ్వడం లేదు. కొన్నిచోట్ల వాహనాల వెంబడించి మరీ నిలుపుదల చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.

★ ఇటీవల పాయకరావుపేట మండలంలోని సత్యవరానికి చెందిన పడాల కృష్ణ సమీపంలోని క్వారీ బూడిదను పశువుల పాకను ఎత్తుచేసేందుకు ట్రాక్టర్‌తో తీసుకెళ్తున్నారు. ఇద్దరు బైక్‌పై వచ్చి ఆపారు. ట్రాక్టర్ బూడిదకు రూ. 800 ఇవ్వాలని ముక్కుపిండి వసూలు చేశారు.

తుమ్మపాల పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు

ఆన్‌లైన్ బిల్ ఇవ్వాలి: ప్రభుత్వ అనుమతులతోనే జిల్లా పరిధిలో సీనరేజ్ వసూళ్లు ప్రైవేటు సంస్థకు అప్పగించాం. ఇసుకను మినహాయించి.. అన్ని రకాల ఖనిజాలకు సీనరేజ్ వసూలు చేసుకోవచ్చు. జిల్లాలో మైనింగ్ జరిగిన ప్రదేశాల్లో ఎన్నయినా పెట్టుకోవచ్చు. ఆన్‌లైన్ రసీదులు మాత్రమే ఇవ్వాలి. చేతిరాతలతో బిల్ ఇవ్వకూడదు. ప్రస్తుతం సీనరేజ్ మాత్రమే వసూలు చేసేందుకు అనుమతులు ఉన్నాయి.

– శ్రీనివాస్, మైనింగ్, ఏడీ, అనకాపల్లి

రసీదులు ఇవ్వకుండానే..

కాంట్రాక్టు పొందిన సంస్థ ముద్రించిన బిల్లులు కూడా ఇవ్వడంలేదు. కొన్నిచోట్ల చేతి రాతతో.. వాహనం నంబర్, సమయం, తేదీ, చెక్‌పాయింట్ పేరు రాసి అదే రసీదంటూ డ్రైవర్ చేతిలో పెట్టేస్తున్నారు. కాంట్రాక్టు పొందిన సంస్థ పేరు, చిరునామా, సీనరేజ్ వసూలు సొమ్ము కూడా వేయడం లేదు. వాస్తవానికి ఆ చెల్లింపులంతా.. ఆన్‌లైన్ రూపంలోనే జరగాలి. కానీ అలా జరగడంలేదు. ఒకవేళ నిలదీసి అడిగినా ఫోన్‌కు మెసేజ్ వస్తుంది, వెళ్లిపోండి అంటూ వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. సీనరేజ్ ఎవరి జేబులోకైనా వెళ్తోందని క్వారీ, లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ క్వారీలకు చేరువలో చెక్‌పోయింట్లు ఏర్పాటు చేసి.. వే బిల్లులు ఉన్నా, లేకపోయినా నగదు రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇటీవల మార్టూరులో ఏర్పాటు చేసిన ప్రైవేటు చెక్‌పోస్టు వద్ద ట్రాక్టర్, లారీ యజమానులు చుట్టుముట్టి, రసీదులు ఇవ్వకుండా ఎలా వసూలు చేస్తారంటూ నిలదీశారు. అయినా.. ఇప్పటికీ దందా కొనసాగుతూనే ఉంది.

ఆహార లైసెన్స్ పేరిట టోకరా!

అనకాపల్లి, న్యూస్‌టుడే

సార్.. మేము ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ ఏజెన్సీ నుంచి మాట్లాడుతున్నాం. మీ ఫుడ్ లైసెన్సు గడువు ముగిసిపోతోంది. వెంటనే డబ్బులు పంపండి. లేకపోతే లైసెన్సు రద్దవుతుంది... జిల్లాలోని పలు ప్రాంతాల్లో హోటల్ యజమానులకు కొద్దిరోజులుగా ఇలాంటి ఫోన్లే వస్తున్నాయి. ఎంత డబ్బులు పంపాలో తెలియపరుస్తూ క్యూఆర్ కోడ్‌ను కూడా వాట్సాప్ చేస్తున్నారు. కార్యాలయ సమయం అయిపోయిన తర్వాత రాత్రి ఏడు గంటల వేళ కొందరికి ఫోన్లు రావడంతో విషయం ఆహార భద్రత అధికారి దృష్టికి తీసుకెళ్లారు. తమ కార్యాలయం నుంచి ఎవరికీ ఇటువంటి ఫోన్లు చేయడం లేదని సమాచారం ఇచ్చారు. నిజమేనని నమ్మి స్కానర్‌కి డబ్బులు పంపి మోసపోయినవారూ ఉన్నారు.

ఎవరినీ నమ్మొద్దు: ఆహార భద్రత అధికారి

దీనిపై జిల్లా ఆహార భద్రత అధికారి కె.సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ఫోన్లకు ఎవరినీ నమ్మొద్దని స్పష్టం చేశారు. ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ఉంటే ఇంటి నుంచి ఫీజు రెన్యువల్ చేసుకోవచ్చునని తెలిపారు. ఏడాదికి రూ. రెండు వేలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇంతవరకు ఏడాది సమయం ముగిసిన తర్వాత రోజుకు రూ. 200 అపరాధ రుసుం వసూలు చేసేవారని, ఇప్పుడు రెన్యువల్ ఫీజు రూ. రెండు వేలు కాగా.. అపరాధ రుసుం రూ. ఆరు వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

'చిరు'సాయం.. బాలలకు బలం

దాతలూ ముందుకు రండి

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ఈ ఏడాది పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నదే లక్ష్యం. ఇందుకోసం వంద రోజుల ప్రణాళిక రూపొందించి ఈ నెల 6 నుంచి అమలుకు శ్రీకారం చుట్టారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులు పాఠశాలల్లోనే ఉంటున్నారు. 8 నుంచి 9 గంటల వరకు అధ్యయనం కోసం, సాయంత్రం 4 వరకు చదవడం, రాయడానికి కేటాయించారు. సాయంత్రం 4 నుంచి 5 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

★ జిల్లాలో 262 జడ్పీ పాఠశాలలు, 11 ప్రభుత్వ పాఠశాలల నుంచి ఈ ఏడాది 12 వేల మందికిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం పాఠశాలల్లో 10.40 గంటలకు రాగిజావ, 12.15 గంటలకు మధ్యాహ్న భోజనం అమలవుతోంది. అప్పట్నుంచి సాయంత్రం వరకు ఇంకేమీ ఉండదు. దీంతో చాలామంది అలసటకు గురవుతున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించేటప్పుడు గతంలో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు తలా కొంత సొమ్ము వేసుకుని రోజూ సాయంత్రం అల్పాహారంగా ఉప్మా, ఉడకబెట్టిన సెనగలు, బఠానీలు, బిస్కెట్లు అందించే వారు. కొందరు వ్యాపారులు, వివిధ సంఘాల ప్రతినిధులు ముందుకొచ్చి స్నాక్స్ అందజేశారు. ఈ ఏడాది ఈ తరహా దాతృత్వ కార్యక్రమాలు మొదలు కాలేదు.

★ ఉన్నతాధికారులు సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని సూచిస్తున్నా. ఫలితాలు సాధించాలన్న ఆశయంతో కొన్నిచోట్ల ఇంకా ఎక్కువ సమయం పిల్లలను ఉంచుతున్నారు. నర్సీపట్నం, వేములపూడి, గొలుగొండ మండలం చీడిగుమ్మల, కృష్ణదేవిపేట పాఠశాలలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులు వస్తుంటారు. వీరందరికీ సాయంత్రం చిరు తిండి అందిస్తే వారంతా ఉత్సాహంగా చదువుకోవడానికి వీలవుతుంది.

చీడిగుమ్మల హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులు

ఏదో ఒకటి పెడితే సంతోషం

గొలుగొండ మండలం పోలవరం గ్రామం నుంచి చీడిగుమ్మల పాఠశాలకు వస్తున్నా. సాయంత్రం వేళ ఆకలేస్తోంది. ప్రత్యేక తరగతులు చూసుకుని ఇంటికి వెళ్లేసరికి రాత్రి అయిపోతోంది. పాఠశాలలో సాయంత్రం పూట ఏదో ఒకటి పెడితే ఆకలి తీరుతుంది.

– మొల్లి యువతేజ, విద్యార్థి

దాతలు స్పందిస్తే మేలు

మధ్యాహ్న భోజనం తర్వాత దాదాపు 5 గంటలపాటు విద్యార్థులు తినేందుకు ఏమీ ఉండదు. వారంతా సహజంగానే కొంత శక్తి కోల్పోతారు. మానసికంగానూ ఉత్సాహం తగ్గుతుంది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విరాళం వేసుకుని స్నాక్స్ ఇస్తుంటారు. దాతలు సహకరిస్తే ఉపయుక్తంగా ఉంటుంది.

– తలుపులు, ఎంఈవో, నర్సీపట్నం

స్క్రబ్‌టైఫస్‌పై.. అజాగ్రత్త వద్దు!

- అప్రమత్తత, అవగాహనతోనే వ్యాధి కట్టడి
- డీఎంహెచ్‌ఓ హైమావతి

ఈనాడు డిజిటల్–అనకాపల్లి

"స్క్రబ్‌టైఫస్.. ఈ బ్యాక్టీరియా ఏటా శీతాకాలంలో ప్రభావం చూపుతుంది. తక్షణ ప్రాణాంతకం కాదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది సోకినా.. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే నయం అయిపోతుంది. అని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి హైమావతి అన్నారు. పొరుగు జిల్లాల్లో దీని వ్యాప్తి, జిల్లాలో ఇటీవల కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'ఈనాడు డిజిటల్'తో ఆమె మాట్లాడారు.

★ స్క్రబ్ టైఫస్ అనేది పురుగు కుట్టడం ద్వారానే వస్తుంది. ఒక మనిషి నుంచి ఇంకొకరికి సంక్రమించదు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కేసులు నమోదయ్యాయి. వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స అందుతోంది. ఈ వ్యాధిపై ఆందోళన అవసరం లేదు. దీనికి అన్ని రకాల మందులు ఉన్నాయి. జిల్లాలోని అన్ని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచాం.

అల్లిపురంలో పరిస్థితిని పరిశీలిస్తున్న వైద్య బృందం

★ స్క్రబ్ టైఫస్ పురుగు కుట్టిన ప్రదేశంలో నల్లటి మచ్చ ఏర్పడుతుంది. మూడురోజుల తర్వాత ఒళ్లునొప్పులతో కూడిన జ్వరం, తలనొప్పి, ఆయాసం, దగ్గు, తిన్న పదార్థాలు జీర్ణం కాకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి నిర్ధారణ అయితే.. అక్కడే చికిత్స అందిస్తారు. ఆలస్యం చేయకూడదు. తీవ్రత బట్టి చికిత్స ఉంటుంది. గుండె, ఊపిరితిత్తుల సమస్య, మధుమేహం, క్యాన్సర్, న్యుమోనియా వంటి అనారోగ్య సమస్యలున్నవారు అప్రమత్తంగా ఉండాలి.

★ చిగ్గర్ (నల్లిని పోలిన పురుగు) అనే పురుగు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. దీనిని అరికట్టడానికి వ్యక్తిగత పరిశుభ్రత, జాగ్రత్తలే కీలకం. పొలాలు, తుప్పల్లో పనులు చేసేవారు కాళ్లు, చేతులు కప్పేలా దుస్తులు ధరించాలి. ఇంట్లో దోమతెరలు వాడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిబారిన పడిన వారు.. వైద్యుల పర్యవేక్షణలో ఉండి వారు సూచించిన మందులు వాడాలి. ఉతికిన దుస్తులు ధరించి, రోజూ వేడి నీళ్లతో స్నానం చేయాలి.

తక్షణ స్పందన బృందాల ఏర్పాటు

జిల్లాలో స్క్రబ్‌టైఫస్ లక్షణాలతో ఐదు కేసులు నమోదైతే.. ఆ ప్రాంతాల్లో ర్యాపిడ్ రెస్పాన్స్ టీంను (తక్షణ స్పందన బృందం) పంపించి పరీక్షలు చేయిస్తాం. ప్రస్తుతం కేజీహెచ్ నుంచి వచ్చిన ఈ బృందం దేవరాపల్లి మండలం అల్లిపురంలో పరీక్షలు చేస్తోంది. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో ఉంచి చికిత్స అందిస్తాం. ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం.

ఆరోగ్యం.. ఆదాయం

చిరుధాన్యాలతో ఉప ఉత్పత్తులపై మహిళలకు శిక్షణ



అనకాపల్లి, న్యూస్‌టుడే

బెల్లం, చిరుధాన్యాలతో ఆహార ఉత్పత్తుల తయారీపై మహిళా రైతులకు శిక్షణ ఇవ్వాలని శాస్త్రవేత్తలు నిర్ణయించారు. అనకాపల్లి పరిశోధన కేంద్రంలో బెల్లం, చిరుధాన్యాలతో తయారు చేసిన పలు ఉత్పత్తులను ఇటీవల తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో నిర్వహించిన 'రైతన్నా మీకోసం'లో ప్రదర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వీటి వివరాలను తెలుసుకుని బెల్లం, జొన్నతో తయారు చేసిన బిస్కెట్ల రుచి చూశారు. వీటి తయారీపై మహిళ రైతులకు శిక్షణ ఇవ్వాలని ప్రధాన శాస్త్రవేత్త జగన్నాథరావుకు సూచించారు. దీంతో వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం లభించడంతో పాటు రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ మేరకు జిల్లాలోని మహిళా రైతులకు వీటి తయారీపై శిక్షణ ఇవ్వాలని శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులపై తర్ఫీదు ఇచ్చి, వారు సొంతంగా తయారుచేసి అమ్మకాలు చేసుకునే విధంగా నేర్పుతామని జగన్నాధరావు తెలిపారు.

ఉప ఉత్పత్తులపై దృష్టి

జిల్లాలలోని అధికశాతం మంది రైతులు వ్యవసాయ ఉత్పత్తులను నేరుగానే అమ్మకాలు చేస్తున్నారు. దీనివల్ల ఆశించిన ఆదాయం రావడం లేదు. వ్యాపారులు వీటిని కొనుగోలు చేసి ఉప ఉత్పత్తులుగా మార్చి అధిక లాభాలు పొందుతున్నారు. అందుకే గ్రామీణ స్థాయిలోనే వ్యవసాయ ఉప ఉత్పత్తులు రూపొందించి విక్రయిస్తే మంచి లాభాలు వస్తాయని ఆర్థిక శాస్త్రవేత్తలు తరచూ చెబుతుంటారు. ఇటీవల కాలంలో చిరుధాన్యాల వినియోగమూ పెరిగింది. అందుకే బెల్లం, చిరుధాన్యాలు కలిపి చేసే బిస్కెట్, అరిసె, చాక్లెట్, కేక్, జెల్లీ, గవ్వలు వంటివాటి తయారీపై శిక్షణ ఇస్తారు. వీటితోపాటు చిరుధాన్యాలతో చేసే ఇడ్లీ, దోసె పిండి తయారీ విధానం.. వాటి ప్యాకింగ్, మార్కెటింగ్ విధానం గురించి వివరిస్తారు.

రాయితీతో రుణాలు: మహిళలు సొంతంగా లేదా బృందంగా ఏర్పడి ఉప ఉత్పత్తులు తయారీ చేసుకుంటే బ్యాంకులు రాయితీతో కూడిన రుణాలు అందిస్తాయి. వ్యక్తిగతంగా అయితే రూ.10 లక్షలు, బృందానికి రూ.కోటి వరకు రుణంగా ఇస్తారు. మూడేళ్లు యూనిట్ విజయవంతంగా నిర్వహిస్తే 35 శాతం రాయితీగా ఇస్తారు.

మీ కళ ప్రత్యేకం.. అందుకే ప్రోత్సాహం

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపించేందుకు దివ్యాంగులకు అవకాశాలెన్నో ఉన్నాయి. ఈ దిశగా వారిలో చైతన్యం నింపేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ పోటీలు నిర్వహిస్తోంది. ఇప్పటికే పర్వతారోహణ, సాహస క్రీడలకు సన్నద్ధం చేసింది. పారాలింపిక్స్‌లోనూ సత్తా చాటేందుకు అవకాశం కల్పించింది. ఇప్పుడు ముందెన్నడూ లేనివిధంగా కళలు, సాంస్కృతిక ప్రదర్శనల పోటీల్లోనూ ప్రతిభా పాటవాలను కనబరిచేందుకు పోటీలకు సిద్ధమవుతోంది. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయాలని సహిత విద్య అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

మెగా పీటీఎంలో చిందులతో అలరించిన దివ్యాంగ విద్యార్థులు

★ ప్రత్యేక అవసరాలున్న పిల్లలను అన్నివిధాలా తీర్చిదిద్దేందుకు పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కళల్లో వీరికి ఉన్న ప్రతిభను గుర్తించడంతోపాటు వెలికితీసి ప్రోత్సహించేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యల్లేవు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రప్రథమంగా పోటీలకు కార్యాచరణను సిద్ధం చేస్తోంది. నాట్యం, చిత్రలేఖనం, సాంస్కృతిక ప్రదర్శనలతోపాటు వివిధ కళల్లో రాణించేలా ప్రోత్సాహం అందించనుంది. జిల్లాల్లో రెండు రోజులపాటు జరిగే పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తోంది.

★ మండలానికి ఒకటి చొప్పున జిల్లా వ్యాప్తంగా 24 భవిత కేంద్రాలున్నాయి. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు 3006 మంది ఉన్నారు. వీరితోపాటు ఇంటర్ చదువుతున్న వారికి ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఇటీవల పాఠశాలలు, కళాశాలల్లో ఏర్పాటైన మెగా పీటీఎంల్లో ప్రత్యేక అవసరాలున్న పిల్లలు నాట్యం తదితర కళలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇలాంటి వారందరికీ ఈ పోటీలు చక్కని వేదిక కానున్నాయి.

★ సోలో, గ్రూప్ డ్యాన్స్, గీతాలాపన, వివిధ వాయిద్యాలు, నాటిక ప్రదర్శనలు ఉంటాయి. చిత్రలేఖనం, క్లే మోడలింగ్, పోస్టర్ మేకింగ్, పేపర్ ఫోల్డింగ్ తదితర వాటిలోనూ ప్రతిభ చూపవచ్చు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని జిల్లా సహిత విద్య సమన్వయకర్త రామకృష్ణ చెప్పారు.

వాహనదారులూ.. ఈసేవలు తెలుసా?

పాయకరావుపేట, న్యూస్‌టుడే

కారు, బస్సు, లారీ ఇలా... ఏపెద్ద వాహనం టోల్‌ప్లాజా దాటాలన్నా సొమ్ము చెల్లించాల్సిందే. దీనికోసం ఫాస్టాగ్‌తో డబ్బులు వసూలు చేస్తున్నారు. టోలుగేటు పరిధిలో రహదారికి మరమ్మతులు చేపట్టడంతోపాటు వాహనచోదకులకు సౌకర్యాలు కల్పించడం టోల్ యాజమాన్యాల బాధ్యత. రోడ్డు ప్రమాదాలు సంభవించినా, ట్రాఫిక్ నిలిచినా పర్యవేక్షించాలి. కూడళ్ల వద్ద విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలి. వీటన్నింటితోపాటు వాహన చోదకులకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పించాలి.

★ జిల్లా పరిధిలో 16వ నంబరు జాతీయ రహదారిపై నక్కపల్లి మండలం కాగిత, అనకాపల్లి నుంచి ఆనందపురం వెళ్లే రహదారిలో టోల్‌ప్లాజాలు ఉన్నాయి. నిత్యం 30 వేలకు పైగా వాహనాలు ప్రయాణిస్తుంటాయి.

రోడ్డు పక్కన ఎస్ఓఎస్

సౌకర్యాలు ఇలా...

★ **ఎస్‌వోఎస్...**జాతీయ రహదారిపై ప్రతి మూడు కి.మీ.ఒక ఎస్‌వోఎస్ పెట్టె రోడ్డు పక్కన ఉంటుంది. దీనికి సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. అత్యవసర సమయంలో పెట్టెపై ఉండే బటన్ నొక్కి వివరాలు చెబితే టోల్ సిబ్బంది అక్కడి చేరుకుని అవసరమైన సాయాన్ని అందిస్తారు.

★ టోల్‌ప్లాజాల వద్ద ఏటీఎంలో నగదు జమ, ఉపసంహరణకు ఏర్పాటు చేయాలి. దీనికి సమీపంలోనే పెట్రోలు బంకులు, మరమ్మతులు చేసే దుకాణాలు ఉండాలి. వాహనాలు నిలిపేందుకు ఏర్పాట్లు, డ్రైవర్లు విశ్రాంతి తీసుకునేందుకు స్థలాలు ఉండాలి.

15 నిమిషాల్లోనే...: జాతీయ రహదారిపై ఏదైనా ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స అందించాలి. 1033కు కాల్ చేస్తే 15 నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకుంటారు. అవసరమైతే తాగునీటి సదుపాయం అందించాల్సి ఉంటుంది. వాహనం ఆగిపోయినా, ఇంధనం అయిపోయినా సేవలందిస్తారు.

WALK - IN - INTERVIEW

REQUIRED SCHOOL PRINCIPAL

REQUIREMENT: QUALIFIED IN B.Ed. & EXPERIENCE IN MANAGEMENT

EXPERIENCE: 10 years+ LOCATION: Anakapalli

☛ Interview Date: 13-12-2025 along with Resume & Photo ID. AGE: Below 50 years

K.R. SURYA - NEAR RAMACHANDRA THEATRE, PETROL BUNK BACKSIDE, ANAKAPALLI. CONTACT: 9154898171

ఈనాడు, విశాఖపట్నం, అరకులోయ: అరకు, అనంతగిరి, విశాఖ నగరాల్లో పర్యటించే సందర్శకుల్లో పశ్చిమ బెంగాల్ వాసులు అధికం. డిసెంబరు, జనవరిలో ఎక్కువగా కనిపిస్తారు. వారిని మరింతగా ఆకర్షించేలా ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) అధికారులు ఇటీవల కోల్‌కతాలో పర్యటించారు. అక్కడ ఏపీ సెంట్రల్ రిజర్వేషన్ కేంద్రాన్ని కొత్తగా ఏర్పాటు చేసేందుకు ఆ రాష్ట్ర అధికారులను సంప్రదించారు. ఇటీవల కోల్‌కతాలో నిర్వహించిన 'ట్రావెల్ మార్ట్' ప్రదర్శనలో ఏపీటీడీసీ స్టాల్‌కు మంచి స్పందన వచ్చింది. రిసార్ట్‌లు ఎక్కడున్నాయి, వసతులు ఏమిటి..ఎవర్ని సంప్రదించాలనే అంశాలను ఎక్కువ మంది ఆరా తీశారు. డిమాండ్ గమనించిన ఏపీ అధికారులు... కోల్‌కతా పర్యాటకశాఖాధికారులతో కలిపి ఏపీ కేంద్రాన్ని నిర్వహిస్తే బాగుంటుందని భావించారు. ఏపీటీడీసీ ఎండీ ఆదేశాల మేరకు ముందుకు సాగుతారు.

కోల్‌కతాలో.. ఏపీ పర్యాటక కేంద్రం

★ ఏర్పాటు దిశగా ప్రణాళిక

ఏపీ స్టాల్ వద్ద కోల్‌కతా వాసులు

★ సీజన్‌లో విశాఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించేవారిలో 60 శాతం బెంగాల్ వాసులుంటే, 20 శాతం తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తమిళనాడు నుంచి వస్తారు.

మిగిలిన రాష్ట్రాల్లోనూ: పశ్చిమబెంగాల్‌తో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల పర్యాటకులు విశాఖను సందర్శిస్తారు. ఆయా రాష్ట్రాల పర్యాటకశాఖ ఉన్నతాధికారులతోనూ చర్చించాలనుకుంటున్నాం. అక్కడా సెంట్రల్ రిజర్వేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఇరు రాష్ట్రాల సిబ్బందితో పర్యాటక కార్యకలాపాలు నిర్వహించాలనేది ఆలోచన. దీనిపై ఉన్నతాధికారుల సూచన మేరకు కసరత్తు ఆరంభించాం.

– జి.జగదీష్, డీవీఎం, విశాఖ

రబీ సాగుకు యూరియా సిద్ధం

అనకాపల్లి, న్యూస్‌టుడే: రబీ సాగుకు అవసరమైన యూరియా సిద్ధం చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎం.ఆశాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువుల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రబీలో సాగుచేసే అన్ని పంటలకు 14,559 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందన్నారు. నెలాఖరుకు 8,824 టన్నులు అవసరం కాగా, ఇంతవరకు 7,120 టన్నులు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పటికే 5,287 టన్నులు రైతులకు అందించామన్నారు. జిల్లాలో ఎటువంటి ఎరువుల కొరత లేదన్నారు. వ్యాపారులు కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా.. లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలుచేసే సమయంలో నిర్ణీత ధర మాత్రమే చెల్లించాలని, రసీదు తీసుకోవాలని స్పష్టం చేశారు.

(c) eenadu

విశాఖకు మహర్దశ

నేడు తొమ్మిది కంపెనీలకు భూమి పూజ

అందివచ్చే అవకాశాలు ఎన్నో..

ఈనాడు-విశాఖపట్నం: సాగరతీరంలో ఐటీ వెలుగులు మొదలయ్యాయి. కొత్త పెట్టుబడులతో విశాఖ కొంగొత్తగా మారనుంది. ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్‌తోపాటు మరో ఎనిమిది కంపెనీల భూమి పూజకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శుక్రవారం శంకుస్థాపనలు జరగనున్నాయి. ఈ కంపెనీల ద్వారా రాబోయే మూడేళ్లలో భారీగా ఉద్యోగాలు కల్పించనున్నారు.



వీటిపైనా దృష్టి పెడితేనే..

విశాఖకు భారీగా పెట్టుబడులు వస్తున్న సమయంలో కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. పార్కింగ్ స్థలాలు, బస్‌స్టాప్‌లు, విశాలమైన రోడ్లు, ఫైవంతెనలతో సహా పట్టణ మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, ముంబైకి కొత్త రైళ్లను ఏర్పాటు చేసి కనెక్టివిటీని మెరుగుపర్చాలి. దువ్వాడ, గోపాలపట్నం రైల్వేస్టేషన్ల సామర్థ్యం పెంచాలి.

★ భోగాపురంలో నిర్మించే కొత్త విమానాశ్రయంతో పాటు.. విశాఖ విమానాశ్రయాన్ని కూడా అందుబాటులో ఉంచాలి.

భూమి పూజ జరిగే కంపెనీలు ఇవే..

కంపెనీ	పెట్టుబడి (రూ.కోట్లలో)	భూ కేటాయింపు (ఎకరాల్లో)
కాగ్నిజెంట్	1583	22.19
మదర్సన్ టెక్నాలజీ	109.73	3.55
ఫ్లూయెంట్ గ్రిడ్	150	4.05
నాన్‌రెల్ టెక్నాలజీస్	50.60	1.00
క్వార్క్స్ టెక్నోసాఫ్ట్	115	4.00
టెక్ తమ్మిన	62	0.81
సత్వా గ్రూప్	1500	30.00
ఇమాజిన్నోవేట్	140	3.32
ఏసీఎన్ ఇన్ఫోటెక్ హెల్త్‌కేర్	30	--

★ గూగుల్, మెటా, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుండటంతో ఏఐ ఆధారిత స్టార్టప్స్ వస్తాయి.

★ రెండు ప్రధాన భూగర్భ సముద్ర కేబుల్స్, ల్యాండింగ్ స్టేషన్స్‌తో హై స్పీడ్ ఇంటర్నెట్, హైస్పీడ్ కంప్యూటింగ్ వల్ల హై టెక్నాలజీ ఇండస్ట్రీస్ వస్తాయి. ★ పెరుగుతున్న ఐటీ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలతో స్థానిక యువతను సన్నద్ధం చేసుకోవచ్చు.

★ బ్యాంకింగ్, బీమా రంగాల పెట్టుబడులు పెరుగుతాయి.

★ రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంటుంది.

★ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

★ టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి కంపెనీలు క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తుండటంతో అనుభవజ్ఞులైన నిపుణులు, కంపెనీల దృష్టి విశాఖపై ఉంటుంది.

విశాఖ ఐటీ హబ్‌గా మారుతున్న నేపథ్యంలో రుషికొండ ఐటీ అసోసియేషన్ ప్రతినిధులు సృజనాత్మకంగా రూపొందించిన విశాఖ ఏఐ చిత్రం

వేగంగా అమలు కావాలి: మౌలిక సదుపాయాలపై ప్రణాళిక వేగంగా అమలు కావాలి. అప్పుడు ఇంకా పెట్టుబడులు వస్తాయి. ఇప్పటికే చంద్రబాబు, లోకేశ్ విజన్‌తో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు విశాఖకు వస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిపెట్టి కేంద్ర సాయంతో పూర్తి చేస్తారన్న నమ్మకం ఉంది' అని రుషికొండ ఐటీ హిల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, విశాఖ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు **ఓ.నరేష్‌కుమార్** పేర్కొన్నారు.

పైరవీలతో పాగా.. వసూళ్లు బాగా..!

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో నడక మార్గాలు, రహదారి పక్క స్థలాలు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిని 'ఆపరేషన్ లంగ్స్' పేరిట ఇటీవల జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు తొలగించారు. అప్పుడే 'నైట్ ఫుడ్ స్ట్రీట్'ను ఖాళీ చేయించారు. ఆ సమయంలో వ్యాపారులు ఆందోళన చేయగా, ప్రత్యామ్నాయంగా వ్యాపార స్థలాలు ఎంపిక చేసి.. దుకాణదారులకు కేటాయిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. నేటికీ హామీ నెరవేర్చలేదు. దీంతో వ్యాపారాలు బాగా జరిగే ప్రాంతాల్లో దుకాణాల కోసం పైరవీలు ప్రారంభమయ్యాయి.

మళ్లీ అక్కడే..!

దుకాణాలు కోల్పోయిన వారంతా ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, గతంలో తొలగించిన ప్రాంతంలోనే దుకాణం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు దుకాణాలు ఏర్పాటు చేశారు. వారంతా స్థానిక చోటా నాయకులకు రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకు ముట్టజెప్పినట్టు సమాచారం.

★ ఎంవీపీకాలనీ, పెదవాల్తేరు, కరకచెట్టు పోలమాంబ దేవాలయం, జగదాంబకూడలి- కొత్తరోడ్డు, ఆరిలోవ సమీప బాలాజీనగర్, అంబేడ్కర్ విగ్రహం పరిసర ప్రాంతాల్లో నూతనంగా దుకాణాలు వెలిశాయి.

వ్యాపార స్థలం కోసం జీవీఎంసీ కేటాయించిన స్థలం

పాతవాళ్లదే హవా...!

జీవీఎంసీ ఏర్పాటు చేయబోయే స్మార్ట్ వెండింగ్ జోన్‌లోనూ దుకాణాల కోసం బేరసారాలు జరుగుతున్నాయి. ఒక్కో దుకాణానికి రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలిచ్చేలా ఒప్పందాలు కుదురుతున్నాయి. ముందుగా రూ.30 వేలు వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. గతంలో ఎవరైతే దుకాణాల నిర్వహణ చూస్తూ, నెలవారీ మామూళ్లు వసూలు చేశారో... ఇప్పుడూ దుకాణాల ఏర్పాటుకు వసూలు చేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది.

సమన్వయం లేకపోవడంతోనే..: 'ఆపరేషన్ లంగ్స్'లో దుకాణాలు తొలగించిన వ్యాపారులకు స్థలాలను కేటాయించేలా 22 ప్రాంతాలను ఎంపిక చేశారు. వసతులు కల్పించి, వ్యాపారులను అక్కడికి తరలించాల్సి ఉన్నా.. నేటికీ ఒక్క వెండింగ్ జోన్ ప్రారంభించలేదు. ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎవరికీ మామూళ్లు ఇవ్వకుండా వ్యాపారాలు చేసుకోవడానికి సహకరిస్తామని చెప్పిన అధికారులు, ఆ మేరకు ఏర్పాట్లు చేయలేదు. ★ క్షేత్రస్థాయిలో వ్యాపారుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసిన యూసీడీ అధికారులకు, స్థలాలను ఎంపిక చేసిన పట్టణ ప్రణాళికాధికారులకు మధ్య సమన్వయం లేకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది.

టెట్‌కు 93.45 శాతం హాజరు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 2383 మందికి గాను 2227 మంది (93.45 శాతం) హాజరయ్యారని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. తాను చినముషిడివాడ, కొమ్మాదిలోని పరీక్ష కేంద్రాలను సందర్శించానని, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఐదు కేంద్రాలను తనిఖీ చేశాయని పేర్కొన్నారు.

పాఠశాలల్లో ప్రత్యేక ఆడిట్ బృందాల తనిఖీలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి మండలం, పట్టణ పరిధిలోని పలు పాఠశాలలు, వసతి గృహాలను గురువారం జిల్లాస్థాయి ప్రత్యేక సోషల్ ఆడిట్ బృందాలు సందర్శించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం, నిధుల వినియోగం అంశాలను తనిఖీ చేశారు. వారి వెంట సీఆర్పీలు ఉన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ధర్నా

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ వర్కర్లు, ఆయాలు ధర్నా చేపట్టనున్నారు. కేంద్రాలను మూసివేసి అందరూ ఈ ధర్నాలో పాల్గొంటారని అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగశేషు తెలిపారు. ధర్నా అనంతరం సమస్యలపై కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు.

'రాజీ మార్గం'.. సత్వర న్యాయం

రేపు జాతీయ లోక్‌అదాలత్

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి రాజీమార్గం ఉత్తమమని, లోక్ అదాలత్‌తోనే సత్వర న్యాయం సాధ్యమని జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు, ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 13న జిల్లాలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

★ రాష్ట్ర న్యాయసేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏటా నాలుగుసార్లు జాతీయ లోక్‌అదాలత్‌లు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మూడుసార్లు పూర్తవగా, శనివారం నాలుగోది నిర్వహించనున్నారు. జిల్లా న్యాయశాఖ పరిధిలోకి వచ్చే అన్ని మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు 42 బెంచ్‌లు ఏర్పాటు చేశారు. దాదాపు 21 వేల పెండింగ్ కేసుల్ని రాజీ ద్వారా పరిష్కరించేందుకు వీలుగా గుర్తించారు. వీటికి అదనంగా మరో 2500 ప్రీలిటిగేషన్ వివాదాలను సరి చేసేందుకు ప్రయత్నించనున్నారు. ఇప్పటివరకు నిర్వహించిన మూడు పర్యాయాల్లో దాదాపు 31 వేలకు పైగా వివాదాలను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు.

★ పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ వివాదాలు, రాజీకి అర్హత ఉన్న క్రిమినల్ కేసులు, చెక్కుబౌన్స్ కేసులు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, అన్ని రకాల ట్యాక్స్ వివాదాలు, ప్రీలిటిగేషన్ వివాదాలు, కార్మిక, కుటుంబ వివాదాలు (విడాకులు మినహా), ట్రాఫిక్ జరిమానాలను రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చు. న్యాయ సహాయం కావాల్సిన వారు ముందుగానే కేసు వివరాలు, సంబంధిత దస్త్రాలను జత చేసి న్యాయసేవల సాధికార సంస్థ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలి.

★ 'వివాద రహిత సమాజమే ధ్యేయంగా న్యాయశాఖ పని చేస్తుంది. సత్వర న్యాయం పొందేందుకు నిర్వహిస్తున్న లోక్‌అదాలత్‌లను అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాల'ని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు సూచించారు.

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: టెక్నికల్ కోర్సులకు సంబంధించిన డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, హ్యాండ్‌లూమ్ అండ్ వీవింగ్ లోయర్, హయ్యర్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. ఇందుకోసం అపరాధ రుసుము లేకుండా డ్రాయింగ్ లోయర్‌కు రూ.100, హయ్యర్‌కు రూ.150, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ లోయర్‌కు రూ.150, హయ్యర్‌కు రూ.200 చొప్పున చెల్లించాలన్నారు. బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఈనెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ప్రతికి విద్యార్హత ధ్రువీకరణ జిరాక్స్ ప్రతులు జతపర్చి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

అక్రమాస్తుల కేసులో.. విశ్రాంత ఈఎన్‌సీ శ్రీనివాస్‌కు రిమాండ్

ఈనాడు-విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖలో ఈఎన్‌సీగా పదవీ విరమణ పొందిన సబ్బవరపు శ్రీనివాస్‌ను అక్రమాస్తుల కేసులో విశాఖలో అరెస్టు చేశారు. గురువారం న్యాయస్థానంలో హాజరుపర్చగా ఈ నెల 24వ తేదీ వరకు రిమాండ్ విధించి విశాఖ కేంద్ర కారాగారానికి తరలించినట్లు అనిశా (అవినీతి నిరోధక శాఖ) డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా పనిచేస్తూ శ్రీనివాస్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని విశాఖ అనిశా అధికారులకు పక్కా సమాచారం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఈ నెల 10న దర్యాప్తు చేపట్టామన్నారు. విశాఖ, హైదరాబాద్, ఏలూరు ప్రాంతాల్లో శ్రీనివాస్ బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, వ్యవసాయ భూములు, మెట్టభూములు వంటి పది స్థిరాస్తులు గుర్తించామని, బంగారం, వెండి, ఓ విలువైన కారు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. శ్రీనివాస్ ఈ ఏడాది ఆగస్టులో లంచం తీసుకుంటూ పట్టుబడి జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. అక్రమాస్తుల కేసులో మరోసారి జైలుకు వెళ్లారు.

★ లంచమడిగితే ఫిర్యాదు చేయండి: ప్రభుత్వ విభాగాల్లో అవినీతి జరిగినా, లంచాలు డిమాండ్ చేసినా అనిశా కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని విశాఖ అనిశా డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. టోల్‌ఫ్రీ నెంబరు 1064, ఏసీబీ ఈ మెయిల్ఐడీ (ఏసీబీజీఏపీ.జీవోవీ.ఇన్)కు ఫిర్యాదు చేయొచ్చన్నారు. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికలు

ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ ప్రతినిధులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు జిల్లా జట్టు ఎంపికలు అచ్యుతాపురంలో గురువారం జరిగాయి. ఎనిమిది విద్యా సంస్థల నుంచి 60 మంది పోటీలకు హాజరయ్యారు. రగ్బీ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కూండ్రపు వెంకటనాయుడు ఎంపిక పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి క్రీడాకారులు 15 మందికి బూట్లు అందజేశారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు శిక్షకుడు వెంకట్ చెప్పారు. అండర్-15, 18 విభాగాల్లో బాల, బాలికల జట్లను ప్రకటించారు. అండర్-15 విభాగంలో అనిమిరెడ్డి అర్చన, లాలం చైత్రి, కావ్య, కె.లాస్యశ్రీ, బి.నాగరత్నం, అండర్-18లో బొడ్డి కుసుమ, బి.ఇందు, దుర్గాభవాని, సుధా, సీనియర్ విభాగంలో ధర్మిరెడ్డి వసంత, రొంగలి దీపిక, రాజాన బాల, విష్ణుప్రియ ఎంపికయ్యారు. గుంటూరు కేంద్రంగా ఈ నెల 14 నుంచి రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి. సంఘ అధ్యక్ష, కోశాధికారులు జగదీశ్, రమేష్, పీఈటీలు ధర్మిరెడ్డి రాజు, త్రినాథరావు, శివాజీ పాల్గొన్నారు.

జడ్పీటీసీ సభ్యుడి హత్యకేసులో మరొకరి అరెస్టు

రోలుగుంట, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు హత్య కేసులో మరో నిందితుడిని అరెస్టు చేసినట్లు రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. నూకరాజు గతనెల 20న రోలుగుంట మండలం ఎంకేపట్నం శివారు చటర్జీపురం వద్ద ఓ భూవివాదంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్టు చేయగా... కీలక నిందితునిగా పరిగణిస్తున్న పి.ఎస్.అజయ్‌కుమార్‌ను అనకాపల్లి డీఎస్పీ అరెస్ట్‌చేసి కోర్టుకు హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితుడికి 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు ఎస్సై రామకృష్ణారావు వివరించారు.

ఎలమంచిలి ఎంపీపీగా శేషు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎలమంచిలి మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికలో ఎంపీటీసీ సభ్యులంతా మండల పరిషత్తు అధ్యక్షుడిగా రాజాన శేషును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో ఎన్నికల అధికారి పి.కె.పి.ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంపీపీ గోవిందరావుపై మెజార్టీ సభ్యులు అవిశ్వాసం ప్రకటించి పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. దీంతో ఖాళీ అయిన ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. మండలంలో ఏడుగురు ఎంపీటీసీ సభ్యులకు ఒకరు మృతిచెందగా ఆరుగురు ఉన్నారు. వీరంతా వైకాపాకు చెందిన వారు కాగా... వారిలో నలుగురు జనసేనలో చేరారు. గురువారం నాటి సమావేశానికి జనసేనలో చేరిన రాజాన శేషు (రేగుపాలెం), శిలపరశెట్టి ఉమా (జంపపాలెం), బర్రె శివలక్ష్మి (కొత్తలి), నగిరెడ్డి అమ్మాజీ (ఏటికొప్పాక) నలుగురు సభ్యులు హాజరయ్యారు. మిగిలిన వైకాపా సభ్యులు బొడెపు గోవిందరావు, వూటకూటి రామగణేష్ హాజరు కాలేదు. కోరం సరిపడటంతో అధికారులు ఎన్నిక నిర్వహించారు. వీరిలో ఇప్పటి వరకు ఉప ఎంపీపీగా ఉన్న శేషును ఎంపీపీగా నిర్ణయించుకున్నామని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు. దీంతో శేషును ఎంపీపీగా ఎన్నికల అధికారి ప్రకటించారు. శేషు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా మండలంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. అధికారులు అంతా సహకరించాలని కోరారు.

అభినందిస్తున్న ఎంపీటీసీ సభ్యులు, అధికారులు

13, 14 తేదీల్లో డివిజన్‌స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యాశాఖ ఎలమంచిలి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, అనుబంధ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయుల ఆటల పోటీలు ఈ నెల 13, 14 తేదీల్లో అనకాపల్లిలో నిర్వహించనున్నట్లు జిల్లా ఉప విద్యాశాఖాధికారి అప్పారావు తెలిపారు. పోటీల నిర్వహణపై గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు అనువుగా క్రీడా ప్రాంగణాలను సిద్ధం చేసి నియమించారు. ప్రధానోపాధ్యాయుల బ్రహ్మాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ అరుణ కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, నాయుడు, నర్సింహం తదితరులు పాల్గొన్నారు.

14న చెస్ టోర్నమెంట్

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెంలో ఈనెల 14న జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ జరుగనుంది. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. అండర్-18 విభాగంలో ఆసక్తి ఉన్న బాలబాలికలు పోటీల్లో పాల్గొనవచ్చు. ఐదు రౌండ్లలో అధిక పాయింట్లు సాధించిన వారిని విజేతలుగా ప్రకటిస్తామని నిర్వాహకులు సుధీర్ చెప్పారు. ఈ టోర్నమెంట్‌ను ప్రగతి చెస్ వెల్ఫేర్ అసోసియేషన్ (కన్నూరుపాలెం), గౌతమి లలిత కళా శిక్షణ కేంద్రం (మాకవరపాలెం) సంయుక్తంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

Good Running UPVC Windows Fabricating Machine for Sale or Lease. Contact Phone Number: 9502138279.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

PEOPLE CARE

OLD AGE HOME

హైవే ప్రక్కనే ఓల్డ్‌ఏజ్ హోంలో వృద్ధులకు, తిరిగే వారికి డార్మిట్రీ 8,000/- షేరింగ్ 24 గం॥ డాక్టర్, నర్స్ మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 8500519737.

REAL ESTATE

GENERAL

*మీఇంటిపైగల ఓపెన్ స్పేస్ అమ్మదలచిన / షేరింగ్‌కి ఇవ్వగలవారు. * 10 అ॥ రోడ్డు ఉన్న100 నుండి 200 గ॥లోపు స్థలాలు అవుట్ రేట్ / డెవలప్‌మెంట్‌కు కావలెను. *కన్‌స్ట్రక్షన్ కంపెనీకై కొలెట్రాల్ సెక్యూరిటీ కావలెను. Contact Phone: 9963585556.

LAND FOR SALE

SEETHAMMADHARA

484 sq.yd, prime location corner land, no broker direct contact Phone Number: 9441887237.

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం సేల్. ✆ 9440255187

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం Airportకి దగ్గరలో ఉడాఅప్రూవ్డ్ లేఅవుట్‌నందు ఇంటిస్థలం అమ్మకానికి కలదు. 40Ft రోడ్స్ & పార్క్, మొ॥ సదుపాయాలతో కలవు. బ్యాంకులోన్ కలదు. 10Daysలో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి రిజిస్ట్రేషన్ Free. Contact Phone Number: 8142619849.

Rs. 15,999/- చ॥గ॥ భోగాపురం టోల్‌గేట్ ప్రక్కన హైవేఫేసింగ్ లేఅవుట్‌లో 202 చ॥గ॥ E/F అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. ఫోన్ 9603434344.

JOBS

Wanted a Reputed Multi Crore Org. Requires * Team Development Officers/ Business Partners. Qualification: 40+, M/F Prefer: Retd/ VRS/ Employees, Housewives, LIC, Insurance Marketing Agents. Salary+Incentives. T&C Apply. Contact: 7576964466, 9398372019.

కావలెను
పేరం గ్రూప్ న్యూ వెంచర్స్ మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ కావలెను. ఆఫీస్ ప్రెమిసస్ మరియు ఆకర్షణీయమైన ప్యాకేజీ ఇవ్వబడును.
Peram Group
రామాటాకీస్ థియేటర్ ఎదురుగా
9246812689, 8688400230

Earn Extra Income Part/ Full Time Looking For Young & Dynamic People. Contact Phone Number: 81062 82856.

Marketing Executives 10K to 30K, Telecallers (F) 10K to 15K, DTP & Digital (F&M) 15 to 25K. Ph: 0891-2563215, 9381756318.

Wanted Chartered Certified Accountant or Chartered Accountant for BVK With 2Years Experience in Financial Accounting. Apply on or Before 14-12-2025. Mail: bvkvsp@gmail.com. ✆ 90146 46936.

Wanted *Receptionist (F)-1 No. Age: 30 above English must. *Jr. Accountant (F)-1 No. *Collection Executive-1 No. Ph.: 9348738659.

Wanted Senior Driver Sagar nagar Near Iskon Temple Married Experienced Salary 16,000 - 18,000/- ✆ 8328539794, 8121755558.

WANTED MARKETING EXECUTIVES with bike, For International Couriers
SVS COURIER & CARGO
Near Diamond Park, Vizag
9291901303

శృతి హోంకేర్ HYD నందు వృద్ధులు/ పేషెంట్స్ చూసుకునేందుకు వర్కర్స్/ ఏజెంట్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 20K to 25K. ✆ 8106172211.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

వైజాగ్ ఇండస్ట్రియల్ ఏరియా సెక్యూరిటీ గార్డులు -M, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు-M, హాస్పటల్ ఆయాలు -F కావలెను. 12గం॥ డ్యూటీ. జీతం: 15-18K. ✆ 7306582829

MVP కాలనీ గెస్ట్‌హౌస్ (OYO హోటల్) & భీమిలి, తిమ్మాపురంనందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఫుడ్ & రూం ఫ్రీ. వ॥ 28 సం॥లోపు. ✆ 7036488899

శ్రీతిరుమల ఆటోఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 18K + పెట్రోల్. లొకేషన్: నర్సీపట్నం. ✆ 9100960677.

FACULTY/ TEACHERS

ప్రైమరీ టీచర్స్ & విద్యా వాలంటీర్లు 20-40 సం|| వారు కావలెను. జీతం 15000 & బోనస్ ఇవ్వబడును. గాజువాక / కూర్మన్నపాలెం ✆ 8096767935.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

నక్కపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం లేకుండా చూసుకోవాలని జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.నారాయణమూర్తి స్పష్టం చేశారు. దోసలపాడులో గురువారం ఆయన పర్యటించారు. వీధుల్లో కాలువలు, తాగునీటి పథకం, సంపద కేంద్రం తదితర వాటిని తనిఖీ చేశారు. అధికారులు, ఉద్యోగులతో మాట్లాడారు. ఐవీఆర్ఎస్ ద్వారా గ్రామాల్లో పరిస్థితిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తుందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వాటిపై తక్షణం స్పందించి తగు పరిష్కారం చూపాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా ప్రజల కనీస అవసరాలపై దృష్టి సారించి ఇబ్బందులు తొలగించాలన్నారు. గ్రామాల్లో తాను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తానని అన్నారు. ఎంపీడీఓ బి.చైతన్య, ఉప ఎంపీడీఓ చలపతిరావు, ఏఈలు దుర్గాశంకర్, శివప్రసాద్, కార్యదర్శి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

దోసలపాడులో అధికారులతో మాట్లాడుతున్న సీఈఓ నారాయణమూర్తి

దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రవేశాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రాంతీయ శిక్షణ కేంద్రం (ఆర్‌టీసీ-మహిళ)లో ఎంపీహెచ్‌ఏ కోర్సు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకుని కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థులందరికీ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ డాక్టర్ బి.సుజాత తెలిపారు. ఈ మేరకు శిక్షణ కేంద్రంలో 128 సీట్లకు గాను 123 మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడంతో వారందరికీ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. డీఎంహెచ్‌వో కార్యాలయం పరిపాలనాధికారి ఎల్.విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, సీనియర్ సహాయకులు నాగభూషణం, పాడేరు ఆర్‌టీసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఈ-శ్రమ్ కార్డుతో సామాజిక భద్రత

మునగపాక, న్యూస్‌టుడే: అసంఘటితరంగ కార్మికుల సామాజిక భద్రతకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్ కార్డులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కార్మికశాఖ సహాయ అధికారి కె.మనోజ్ సూచించారు. వాడ్రాపల్లిలో కొండకర్ల ఆవ మత్స్యకార సొసైటీ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మనోజ్ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో, వలస సమయంలో కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించాలనే సంకల్పంతో ఈ-శ్రమ్ కార్డులు అందజేస్తోందన్నారు. మత్స్యకారులతో పాటు వ్యవసాయ కూలీలు, ఆశా కార్యకర్తలు, వలస కార్మికులు, గృహాలు, దుకాణాల్లో పనిచేసేవారు, తోపుడుబళ్ల కార్మికులు, పాలవ్యాపారులు, చేతివృత్తిదారులు, భవన నిర్మాణకార్మికులకు, ఉపాధిహామీ కూలీలకు ఇవి వర్తిస్తాయన్నారు. కృష్ణకుమారి అధ్యక్షతన కార్యక్రమంలో అధికారులు అభిలాష్, నరేంద్ర, కొండకర్ల ఆవ మత్స్యకారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమణ, నాగేశ్వరరావు, గ్రీన్ క్లైమేట్ ఎన్‌జీఓ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం పాల్గొన్నారు.

ఈ శ్రమ్ కార్డు చూపిస్తున్న మనోజ్

చదవడం కన్నా ప్రత్యక్షంగా నేర్చుకోవడం ప్రధానం

వ్యవసాయ నమూనాల ప్రదర్శన

కశింకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు పుస్తకాల్లో చదివి నేర్చుకోవడం కన్నా.. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నేర్చుకోవడం ముఖ్యమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్.ముకుందరావు అన్నారు. మండలంలోని సోమవరంలో వ్యవసాయ కళాశాల నైరా విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రైతు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు, విద్యార్థులకు ప్రస్తుతం పంటలో ఉన్న పద్ధతులు వివరించారు. వ్యవసాయశాస్త్రవేత్త డాక్టర్ ఉమా మహేశ్వరరావు ప్రస్తుతం వరిలో నూతన వంగడాలను గురించి వివరించారు. ఏడీఏ సుబ్రహ్మణ్యం, రాజేంద్రప్రసాద్, డా.రమణమూర్తి, వ్యవసాయాధికారిణి స్వప్న, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాకీ టోర్నీ విజేత కడప జట్టు

పులివెందుల, న్యూస్‌టుడే : అండర్ -17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీల విజేతగా కడప జిల్లా జట్టు నిలిచింది. వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్స్‌లో కడప - విశాఖపట్నం జిల్లాల జట్లు తలపడగా.. కడప జిల్లా జట్టు 2-0 స్కోరుతో విజయం సాధించి విన్నర్స్‌గా నిలిచింది. విశాఖపట్నం జిల్లా జట్టు రన్నర్స్ స్థానంతో పరిపెట్టుకుంది. తృతీయ స్థానంలో కోసం జరిగిన మ్యాచ్‌లో అనంతపురం జిల్లా జట్టుపై పశ్చిమ గోదావరి జిల్లా జట్టు గెలుపొందింది. నాల్గో స్థానంలో అనంతపురం జట్టు నిలిచింది. విజేతలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రీడలతో బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎస్‌జీఎఫ్ తరపున అధికారులు ఎమ్మెల్సీని ఘనంగా సత్కరించారు.

పరిమితికి మించి లోడుతో ప్రయాణిస్తే జరిమానా

కశింకోట, న్యూస్‌టుడే: పరిమితికి మించి లోడు తీసుకువెళ్లే వాహనాలకు జరిమానా తప్పదని సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. అనకాపల్లి మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం అధికలోడుతో వెళ్తున్న వాహనాల ప్రత్యేక తనిఖీ చేపట్టారు. ఒక లారీని సీజ్‌చేసి రూ. 65 వేల జరిమానా విధించారు. లారీ డ్రైవర్లు, ఇతర వాహన చోదకులు నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడపాలని సూచించారు.

పోలీసులు సీజ్‌చేసిన అధిక లోడు లారీ

మద్యం మత్తులో వాహనాలు నడిపిన 13 మందికి జరిమానా

నక్కపల్లి, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి ఎలమంచిలి న్యాయస్థానం భారీగా జరిమానా విధించినట్లు ఎస్సై కె.సన్నిబాబు తెలిపారు. జాతీయ రహదారిపై కొద్దిరోజులుగా వివిధ సందర్భాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా పలు గ్రామాలకు చెందిన 13 మంది పట్టుబడ్డారన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న మరో 8 మందిపైనా కేసులు పెట్టినట్లు వెల్లడించారు. సీఐ జె.మురళి ఆధ్వర్యంలో వీరిని ఎలమంచిలి అదనపు జ్యుడీషియల్ ప్రథమశ్రేణి న్యాయస్థానంలో హాజరుపరిచామన్నారు. వీరిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి ఒక్కొక్కరికి రూ. 10 వేలు జరిమానా విధించారని, జరిమానా చెల్లించని రౌతు దుర్గాప్రసాద్‌కు వారం రోజులు జైలు శిక్ష పడిందన్నారు. బహిరంగంగా మద్యం తాగిన వారికి కాస్త తక్కువ జరిమానా పడిందని వివరించారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	118
లైవ్	148	138
డ్రెస్డ్	215	246
స్కిన్‌లెస్	244	256

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా, రామచంద్ర: **అఖండ-2**, సత్యనారాయణ స్క్రీన్‌1: **ఆంధ్రా కింగ్ తాలూకా**, స్క్రీన్‌2: **అఖండ-2**, వెంకటేశ్వర, పర్తిసాయి, షిర్డిసాయి: **అఖండ-2**

అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: ఉదయం, మొదటి ఆట **అఖండ-2**, మ్యాట్నీ, రెండో ఆట **ఆంధ్ర కింగ్ తాలుకా**, బాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-2: **నాలుగు ఆటలు అఖండ-2.**

ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు

పాయకరావుపేట: పేటలో ఇళ్ల నిర్మాణాలకు అడ్డంకులు తీరాయి. లేఅవుట్లలో అనుమతులు ఇవ్వకూడదని మూడు నెలల క్రితం అధికారులు నిర్ణయించారు. నిరభ్యంతర పత్రాలు ఇవ్వడం నిలిపివేశారు. సమస్యను హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. దీనిపై ఆమె అధికారులతో మాట్లాడారు. అన్నీ సక్రమంగా ఉంటే అనుమతులివ్వాలని సూచించారు. దీంతో అధికారులు ఎన్‌ఓసీలు ఇచ్చేందుకు అంగీకరించారు.

క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురం క్రైట్స్ డిగ్రీ కళాశాలలో గురువారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు రామ్మోహనరావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు వీరభద్రరావు, జగన్నాథరావు పాల్గొన్నారు. విద్యార్థులకు పలు సూచనలు అందించారు. బేకరీ ఆహారం, మద్యం, ధూమపానం వల్ల ఎక్కువ కేసులు వస్తున్నాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, ప్రిన్సిపల్ అప్పలనాయుడు, సన్యాసిరావు, మహేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

● నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎస్.రాయవరం: ఎస్.రాయవరం, లింగరాజుపాలెం గ్రామాలకు శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ రాజశేఖర్ చెప్పారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

● పేదలకు దుప్పట్ల పంపిణీ

ఎస్.రాయవరం: అడ్డురోడ్డులో పేదలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు దాట్ల రాజన్‌రాజు, శ్రీరామరాజు, మధువర్మ, ఆనంద్, వెంకటరమణ పాల్గొన్నారు.

● విద్యార్థులకు అభ్యసన సామగ్రి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో అభ్యసన సామగ్రి శుక్రవారం అందజేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలల్లోని 172 మందికి స్టడీ మెటీరియల్‌తోపాటు పెన్నులు పంపిణీ చేశారు. భజన మండలి కన్వీనరు రమేష్‌బాబు, యాజ్ఞవల్క్యశర్మ, సాయికుమారి పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన సంఘ సభ్యులు

● ఏకగ్రీవంగా ఉద్యోగుల సంఘం ఎన్నిక

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి తాలూకా ఏపీ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సత్తిబాబు, డి.సీతారామరాజు తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద నిర్వహించిన ఎన్నికలో అధ్యక్ష, కార్యదర్శులతోపాటు ఉపాధ్యక్షులుగా కె.సూరిబాబు, కార్యదర్శిగా రాజకుమానందరాజు, సంయుక్త కార్యదర్శిగా కె.సుజాత, ట్రెజరర్‌గా సత్య నూకరత్నం, జిల్లా కౌన్సిలర్లుగా బి.లక్ష్మణరాజు, ఎం.ఎన్.మూర్తి ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకుడిగా ఉమ్మడి విశాఖ సంయుక్త కార్యదర్శి వై.రామకృష్ణ వ్యవహరించారు.

● బలవంతపు భూసేకరణ వద్దు

నక్కపల్లి, న్యూస్‌టుడే: మిత్తల్ స్టీల్‌ప్లాంట్ నిమిత్తం రైతుల నుంచి బలవంతంగా చేస్తున్న రెండో విడత భూ సేకరణ ఆపాలని కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని నెల్లిపూడిలో రైతులతో కలిసి గురువారం భూములను పరిశీలించిన అనంతరం నిరసన తెలిపారు. ఈ నిరసనలో సూరకాసుల గోవింద్, ఎం.రమేశ్‌రాజు, టి.జోగిరాజు, టి.వెంకటరాజు, కురందాసు నాని తదితరులు పాల్గొన్నారు.

● 16 నుంచి ధనుర్మాసోత్సవాలు

మునగపాక: మునగపాక రామాలయంలో ఈనెల 16నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి రాంబాబు, సత్యనారాయణాచార్యులు తెలిపారు.

● వ్యక్తిగత పరిశుభ్రత పాటించండి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: రుతుక్రమం సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యురాలు స్వాతి పేర్కొన్నారు. పట్టణంలోని ఆదినారాయణ మహిళా కళాశాలలో గురువారం విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్, అనూష, డా. గణేష్, ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

● క్రమశిక్షణతోనే ఉన్నతి

మునగపాక, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే ఉన్నత శిఖరాలను అందుకోగలరని మహిళా ఎస్సై రాములమ్మ అన్నారు. మునగపాక మండలం పాటిపల్లి ఆదర్శ పాఠశాలలో గురువారం వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎస్సై రాములమ్మ మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. వ్యసనాలకు లోనుకాకుండా చూడాలన్నారు. వన్‌స్టాప్ సెంటర్ ఇన్‌ఛార్జ్ సరస్వతి మాట్లాడుతూ హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.పి.ఎస్.శ్రీలక్ష్మి, ఉమామహేశ్వరరావు, హీరాలాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె రహదారులకు కొత్తకళ..

సాస్కీ కింద 'పేట'కు రూ.18 కోట్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే

వైకాపా పాలనలో రహదారుల విషయంలో నరకాన్ని చవిచూసిన ప్రజలకు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి రుచి చూస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం పలు రహదారులు నిర్మించగా, తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా వందల కొద్దీ రోడ్లను అభివృద్ధి చేయడానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రూ. రెండు వేల కోట్లకు పైగా మంజూరు చేశారు. ఇందులో 'పేట' పరిధిలోనే అనేక రహదారులకు కొత్త కళ రానుంది.

రాళ్లు తేలిన ఉపమాక దొండవాక మార్గం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి అనిత పాయకరావుపేట నియోజకవర్గంలో అనేక రహదారుల నిర్మాణం, మరమ్మతులకు నిధులు రప్పించి పనులు చేయించారు. ఇప్పుడు ఏపీ గ్రామీణ రహదారుల అభివృద్ధి పథకం ఫేజ్ 1 కింద మారుమూల గ్రామాల్లో ఏళ్ల తరబడి గుంతలు పడిన రోడ్లకు మోక్షం కలిగించే ఏర్పాట్లు చేశారు. తాజాగా విడుదల చేసిన జాబితాలో నాలుగు మండలాల్లో 13 రహదాలను అభివృద్ధి చేస్తుండగా, ఇందుకు రూ. 18.16 కోట్లు కేటాయించారు. ప్రధానంగా ఉపమాక-దొండవాక, న్యాయంపూడి, దేవవరం, జి.జగన్నాథపురం, సీతానగరం, పెద ఉప్పలం, సోముదేవుపల్లి తదితర గ్రామాల కష్టాలు తీరనున్నాయి.

ఎక్కిడి నుంచి ఎక్కడకు	పొడవు కి.మీ.	నిధులు రూ. కోట్లలో
రేవుపోలవరం-బసవాడు	4.19	2.86
దార్లపూడి రైల్వేగేటు-సోముదేవుపల్లి	3.91	2.52
కె.అగ్రహారం-విశ్వనాథపురం	3.21	1.14
రేవుపోలవరం-పెద ఉప్పలం	3.01	1.76
పీకేపల్లి-ఆక్సాహెబ్‌పేట	2.98	1.27
గొడిచెర్ల-చీడిక	6.45	3.81
ఉపమాక-దొండవాడ	4.91	2.92
జి.కొత్తూరు-సీతానగరం	3.1	1.82
దేవవరం	1.22	67లక్షలు
న్యాయంపూడి	0.79	43లక్షలు
కె.తంగేడు అప్రోచ్‌రోడ్డు	1.29	80లక్షలు
కోనవానిపాలెం	0.71	39 లక్షలు
పెదరామభద్రపురం-వి.కొత్తూరు	3.02	69లక్షలు

త్వరలోనే పూర్తి: మంత్రి అనిత సూచనలతో నాలుగు మండలాల పరిధిలో అత్యవసరంగా చేయించాల్సిన పనులకు సంబంధించి పంపిన ప్రతిపాదనలతో 13 రోడ్లు మంజూరయ్యాయి. వీటికి టెండర్లు పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రక్రియ జరిగిన వెంటనే పనులు చేపట్టి, వేగంగా పూర్తి చేయిస్తాం. రహదారులతోపాటు, అవసరమైన చోట్ల కల్వర్టులు నిర్మిస్తాం. దీంతో చాలా గ్రామాలకు రహదారి ఇబ్బందులు తొలగిపోతాయి. - ఎన్.కుమారరాజు, డీఈ

మొదటి దశ మొదలయ్యేదెన్నడో..

శంకుస్థాపన చేసి రెండు నెలలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే

గుంటపల్లి నుంచి ఒడ్డిమెట్ట వెళ్లే రోడ్డు

వైకాపా పాలనలో రోడ్ల మరమ్మతులకు సైతం నిధులు విడుదల చేయక గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి పాలనలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. అయితే గుత్తేదారులు పనులు ఆరంభించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు. నియోజకవర్గంలో ఐదు రోడ్లకు కొత్తరూపు తీసుకువచ్చేందుకు మూడు నెలల క్రితం రూ.5 కోట్లు కేటాయించారు. పాయకరావుపేట నుంచి మంగవరం వరకు రూ.కోటి, రాజగోపాలపురం నుంచి కందిపూడి వెళ్లే రోడ్డుకు రూ.65 లక్షలు మంజూరు చేశారు. కోటవురట్ల మండలంలోని ఎండపల్లి రోడ్డుకు రూ.60 లక్షలు కేటాయించారు. వీటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో అక్టోబరు 18న రోడ్డు పనులకు హోంమంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. ఇప్పటికి ఆ పనులు మొదలు కాలేదు. గుంటపల్లిలో రోడ్డులో తుప్పలు తొలగించి చేతులు మిన్నకున్నారు.

ఇక్కట్లు తీరేదెన్నడో...: గుంటపల్లి నుంచి ఒడ్డిమెట్ట వెళ్లే రహదారి గుంతలకు కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకోవాలి. పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. రాకపోకలు ఏమాత్రం సాగించలేని దుస్థితి. పాయకరావుపేట నుంచి మంగవరం వరకు రోడ్డు ఇరుకుగా ఉండటంతోపాటు గోతులు ఏర్పడ్డాయి. అరట్లకోట వద్ద శిథిలమైన రహదారితో వాహన చోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. మిగిలిన రోడ్లలోనూ ఇదే పరిస్థితి ఉంది. నిధులు మంజూరు కావడంతో ఇక్కట్లకు తెరపడుతుందని ఆశించిన గ్రామస్థులకు ఇంకా ఎదురుచూపులు తప్పడం లేదు. దీన్ని ర.భ.శాఖ అధికారుల దృష్టికి వెళ్లగా గుత్తేదారు పనులు చేపట్టేందుకు వెనుకంజ వేస్తున్నారని వివరించారు. ఇప్పటికే చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు రాకపోవడంతో ఈ దుస్థితి తలెత్తింది. అధికారులు స్పందించి పనులు ఆరంభించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

నాడు మొదలు.. నేటికి అలాగే...

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని గవరపాలెం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వ హయాంలో నాడు- నేడు పనుల పేరుతో అట్టహాసం చేశారు. రూ.80 లక్షలతో అదనపు తరగతి గదులు, ఆడిటోరియం నిర్మాణం చేపట్టారు. ఇవి మధ్యలో నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనం

చేతికి అందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కూండ్రం గ్రామంలో ప్రధాన రహదారి పక్కగా అందినంత ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురవుతారు. దీని చుట్టూ రక్షణ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

తూతూమంత్రంగా తుప్పల తొలగింపు

మునగపాక, న్యూస్‌టుడే: చెర్లోపాలెం శివారు నరేంద్రపురం గ్రామానికి సమీపాన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ఫ్యూజ్‌బాక్స్‌ను సైతం ఇవి కప్పివేశాయి. వీటి తొలగింపు పూర్తి స్థాయిలో చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

శిథిలావస్థలో తాగునీటి పథకం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పూడిమడకలో మత్స్యకారుల దాహం తీర్చే తాగునీటి ట్యాంకు శిథిలావస్థలకు చేరుకుంది. దీని మెట్లు కూలిపోయే స్థితికి చేరుకున్నాయి. ఈ కారణంగా ట్యాంకు లోపలి భాగాన్ని శుభ్రం చేయడం లేదు. ఈ నీటిని తాగుతున్న ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఈ గ్రామానికి చెందిన మత్స్యకారుడు సురాడ ధనరాజు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో ట్యాంకు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

CHANGE OF NAME

I, PAKKURTHI CHALAPATHI RAO, S/o. PAKKURTHI APPARAO residing at D.No. 5-100, Mulakothuru Village, Gokivada Post, Rambilli Mandal, Anakapalli District - 531061, Andhra Pradesh, changing my Father name from APP RAO PAKKURTHI (Old Name) to PAKKURTHI APPARAO (New Name), henceforth my Father being called PAKKURTHI APPARAO (New Name), for all purposes

PUBLIC NOTICE

Under the instructions of my client M/S SHRIRAM FINANCE LIMITED GAJUWAKA Branch, Gajuwaka, Visakhapatnam, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. TELU TRINADHA VENKATA RAO** S/o Telu China Rao by keeping the below mentioned schedule property of **Mr. TELU CHINNA RAO** S/o T China Venkanna as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULES OF THE PROPERTY

Schedule No.01: (Property covered under document No.504/2010) Erstwhile Visakhapatnam District, presently Anakapalli District, Anakapalli District Registrar Area, Lankepalapalem Sub-District, Greater Visakhapatnam Municipal Corporation Area, Nanginarapadu village accounts dry land covered by S.Nos. 50 & 49- 1 to 10, 12 to 17 divided into house plots in which **Plot No.6** an extent of 300 Sq. yards or 250.83 Sq. meters of vacant site is measured and bounded by: **East:** Plot No.7 site - 60 feet or 18.29 meters; **South:** Plot no.12 site - 45 feet or 13.72 meters; **West:** Plot No.5 site - 60 feet or 18.29 meters; **North:** 30 feet wide road - 45 feet or 13.72 meters.

Schedule No.02: (Property covered under document No.1246/2008) Erstwhile Visakhapatnam District, presently Anakapalli District, Anakapalli District Registrar Area, Lankepalapalem Sub-District, Greater Visakhapatnam Municipal Corporation Area, Nanginarapadu village accounts dry land covered by S. Nos.50 & 49- 1 to 10, 12 to 17 divided into house plots in which **Plot No.1** an extent of 240 Sq. yards or 200.66 Sq. meters of vacant site is measured and bounded by: **East:** Plot No.30 site - 40 feet or 12.17 meters; **South:** 30 feet wide road - 54 feet or 16.45 meters; **West:** Plot No.2 site - 40 feet or 12.17 meters; **North:** Site of Indala Sitaramayya - 54 feet or 16.45 meters.

Schedule No.03: (Property covered under document No.1218/2008) Erstwhile Visakhapatnam District, presently Anakapalli District, Anakapalli District Registrar Area, Lankepalapalem Sub-District, Greater Visakhapatnam Municipal Corporation Area, Nanginarapadu village accounts dry land covered by S. Nos.50 & 49- 1 to 10, 12 to 17 divided into house plots in which **Plot Nos.2,3 & 4** an extent of 600 Sq. yards or 501.66 Sq. meters of vacant site is measured and bounded by: **East:** Plot No.1 site - 40 feet or 12.17 meters; **South:** 30 feet wide road - 135 feet or 41.14 meters; **West:** 30 feet wide road - 40 feet or 12.17 meters; **North:** Site of Indala Sitaramayya - 135 feet or 41.14 meters.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
ADVOCATES,
S-2, Bharat Apartments,
Seethammadhara, Visakhapatnam-13.
Mobile No.9885166648
Mail:sreenivaskoduri@gmail.com

Visakhapatnam
Dt.10.12.2025

భక్తిశ్రద్ధలతో కనకమహాలక్ష్మికి పూజలు

కశింకోట: మార్గశిరమాసం మూడో గురువారం పురస్కరించుకుని కశింకోట గవరపేటలో కొలువైన కనకమహాలక్ష్మీ అమ్మవారికి తెల్లవారుజాము నుంచి అర్చకులు వెలవలపల్లి బాబ్జి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. సీఐ అల్లు స్వామినాయుడు దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎలమంచిలి/గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మార్గశిర మాసం గురువారం కావడంతో పట్టణానికి చెందిన మహిళలు, భక్తులు ఆలయానికి తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొఠారి సాంబశివరావు తెలిపారు. కనకదుర్గమ్మ మండల పూజలు ముగియడంతో ఎలమంచిలిలో భవానీ భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు. జంపపాలెంలో దుర్గమ్మ అనుపోత్సవ సందర్భంగా సారె ఊరేగించి నైవేద్యంగా సమర్పించారు. రాత్రి వీధుల్లో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు.

ఎలమంచిలిలో భవానీ భక్తుల ఊరేగింపు

ఎలమంచిలిలో అమ్మవారు

కశింకోటలో ..

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని భీమునిగుమ్మం వద్ద నవదుర్గా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చండీ యాగ మహోత్సవాల్లో భాగంగా గురువారం భారీ అన్నసమారాధన చేపట్టారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, 84వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి మాదంశెట్టి నీలబాబు అమ్మవారిని దర్శించుకున్నారు.

గాంధీనగర్‌లో కూలిన శిథిలం

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీనగరంలో భారీ లారీల కారణంగా కల్వర్టు కొంతమేర శిథిలమైంది. ఈ ప్రాంతంలో నిర్మిస్తున్న అపార్టుమెంటుకు అవసరమైన ఇసుక, సిమెంటు, పిక్క వంటి సామగ్రిని భారీ లారీల్లో తరలిస్తున్నారు. దీంతో కల్వర్టు కూలి గురువారం మురుగు రహదారిపైకి వచ్చింది. విషయం తెలుసుకున్న జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లారు. మురుగు కాలువలో పేరుకుపోయిన మట్టి, చెత్త తొలగించడమే కాకుండా కూలిపోయిన కల్వర్టును సొంత నిధులతో బాగు చేయించాలని అపార్టుమెంటు యజమానులను జోనల్ కమిషనర్ ఆదేశించారు. నిర్మాణం చేపట్టకపోతే అపార్టుమెంటు నిర్మాణ పనులు నిలుపు చేస్తామని హెచ్చరించారు.

దెబ్బతిన్న కల్వర్టును పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్

మారుమూల ప్రాంతాలకు సిమెంట్‌రోడ్లు

మునగపాక, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాలనలో గ్రామాలు నూతన శోభ సంతరించుకొంటున్నాయని జనసేన మండల అధ్యక్షుడు టెక్కలి పరశురామ్ అన్నారు. మునగపాక మండలం ఒంపోలులో రూ. పది లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి పరశురామ్ గురువారం భూమిపూజ చేశారు. సర్పంచి గనిరెడ్డి సూరి అప్పారావు, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఉల్లింగల గోవింద, వరసత్య, బొద్దపు సాంబశివరావు పాల్గొన్నారు.

తెదేపా నేతకు ఆర్థికసాయం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేటకు చెందిన తెదేపా నాయకుడు భజంత్రీల శివకు రూ. 20 వేల ఆర్థికసాయం అందించారు. శివ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో కూరగాయల వ్యాపారులు ఈ ఆర్థిక సాయం అందజేశారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ శాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, జి.రాజబాబు, జూరెడ్డి ప్రసాద్, కూరగాయల వ్యాపారులు జూరెడ్డి చిరంజీవి, కె.సత్తిబాబు, కె.శ్రీను, కె.ఆనంద్ పాల్గొన్నారు.

సమష్టిగా ఉంటేనే విజయావకాశాలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: పార్టీ బలంగా ఉంటేనే విజయం సొంతం చేసుకోగలమని తెదేపా మండల శాఖ అధ్యక్షుడు లాలం శ్రీభరత్ పేర్కొన్నారు. స్థానికంగా గురువారం పార్టీ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు గ్రామాల నుంచి వచ్చిన తెదేపా గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాల్లో తాము చెప్పిన పనులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా నుంచి కూటమిలో చేరిన వారికే పనులు జరుగుతున్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గరికిన గోవిందు అన్నారు. రాష్ట్ర తెదేపా కార్యదర్శి దూళి రంగనాయకులు మాట్లాడుతూ ఈ సమస్యను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరుదామని చెప్పారు. తెదేపా మండల కమిటీ మాజీ కార్యదర్శి లాలం తాతబాబు, పీఏసీఎస్ ఛైర్మన్ ఎరిపల్లి చిట్టిబాబు, తెలుగుయువత అధ్యక్షుడు ఎరిపల్లి అజయ్, పార్టీ గ్రామకమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

కిడ్నీవ్యాధి బాధితులకు మందుల పంపిణీ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో మూత్రపిండాల వ్యాధి బారిన పడిన వారికి గురువారం కూటమి నేతలు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొండిపాలెంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో జనసేన మండల ఇన్‌ఛార్జి చదరం నాగేశ్వరరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పూసపాటి భరత్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కృషితో గ్రామాల్లో అనుమానితులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతినెలా ఇంటికే మందులు పంపిణీ చేయిస్తున్నారు. తెలుగు యువత మండల శాఖ అధ్యక్షుడు చందక నర్సింగరావు, జనసేన మండల నాయకుడు రొంగలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజుకు చేరిన దీక్షలు

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మునగపాకలో వైకాపా ఆధ్వర్యాన చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో తోటాడ, గవర్ల అనకాపల్లి, టి.సిరసపల్లి, వెంకటాపురం గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకులు కూర్చున్నారు. దీక్ష శిబిరం ఎదుట టి.సిరసపల్లి సేవగరిడి సేవచేస్తూ మహిళలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో బొడ్డేడ ప్రసాదు, ఆడారి అచ్చింనాయుడు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి ఆర్అండ్‌బీ అతిథిగృహం మార్గంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. - నర్సింగమూర్తి, అనకాపల్లి ✓: కాలువలు శుభ్రం చేయించి సమస్యను పరిష్కరిస్తాం. - రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: పెదపల్లి గెడ్డ వద్ద పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. దోమలు పెరిగిపోయాయి. - ఎం.నానాజీ, పెదపల్లి ✓: చెత్త తొలగించి శుభ్రం చేయిస్తాం. - ప్రసాదరాజు, కమిషనర్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: భోగాపురం పంచాయతీ పరిధిలో గతంలో వేసిన తాగునీటి కుళాయిల నుంచి నీరు రావడంలేదు. - రాములమ్మ, భోగాపురం ✓: కుళాయిల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం. - చిరంజీవి, ఏఈ

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డులో మూత్రశాలలు తుప్పలతో నిండిపోయాయి. లోపలకు వెళ్లడానికి భయం వేస్తోంది. - దాడి కోటి, అనకాపల్లి ✓: మూత్రశాలలు బాగు చేయిస్తాం. - శకుంతల, కార్యదర్శి, మార్కెట్ కమిటీ, అనకాపల్లి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని పీహెచ్‌సీ సమీపంలో భారీ వృక్షాల కొమ్మలు ఎండిపోయాయి. గాలులకు రోడ్డుపై విరిగి పడుతున్నాయి. - ఎన్.రాజు, స్థానికుడు ✓: కొమ్మలు తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తాం. - కె.డేవిడ్, ఈవో

స్పందనకు వందన

హరిపాలెం వంతెనపై స్టాపర్లు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెం పాతయేరుపై ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆర్అండ్‌బీ ఏఈ పద్మిని తెలిపారు. 'ప్రమాదం అంచున ప్రయాణం!' శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 10న ప్రచురించిన కథనానికి ఆమె స్పందించారు. వాహనాలు కాలువలోకి, ఇనుప చువ్వల్లోకి దూసుకెళ్లకుండా ఉండేటట్లు వంతెన మొత్తం స్టాపర్లను ఏర్పాటు చేశారు.

ఎం.జగన్నాథపురంలో ఉచిత వైద్యశిబిరం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఎం.జగన్నాథపురంలో గురువారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. అనకాపల్లికి చెందిన ఉషాప్రైమ్ ఆసుపత్రికి చెందిన వైద్యులు శ్రీనివాసరావు, సూర్యచక్రవర్తి, రాజేష్, ఉమామహేష్‌తోపాటు నర్సింగ్ సిబ్బంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచి కరెడ్ల బుల్లమ్మ, మాజీ సర్పంచి ప్రకాశ్ ప్రారంభించారు. 230 మంది పేదలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందించారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

గాలికుంటు వ్యాధితో పశువుల మృతి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పశుసంవర్ధకశాఖ సేవలు బోర్డులకే పరిమితం అయ్యాయని పాడిరైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మరాజుపేటలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గాలికుంటువ్యాధితో ఆరోగ్యం క్షీణించిన పశువుల వద్ద గురువారం పాడి రైతులతో కలిసి నాయకులు నిరసనకు దిగారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు మాట్లాడుతూ కొండకర్ల గ్రామంలో ఇప్పటివరకు ఐదు మూగజీవాలు చనిపోయినా అధికారులు, పశువైద్యులు పట్టించుకోలేదని ఆరోపించారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు వల్ల పేదరికం, ఆరోగ్య సమస్యలతోపాటు సామాజిక అసమానతలు పెరుగుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక జీవీఎంసీ పట్టణ బాలికోన్నత పాఠశాలలో గురువారం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయరాలు ఎస్.రాణి మాట్లాడారు. ప్రసవ సమయంలోను సమస్యలు వస్తాయన్నారు. అర్జున్, రమాదేవి మాట్లాడారు.

మునగపాక, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజరు అన్నపూర్ణ అన్నారు. మునగపాక మండలం నాగులాపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వందరోజుల ప్రణాళికలో భాగంగా గురువారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజరు మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

[illegible]

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

చేబ్రోలు ఆలయంలో పూజలు చేస్తున్న అయ్యన్నపాత్రుడు దంపతులు

సత్తెమ్మతల్లికి సభాపతి పూజలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారున జాతీయ రహదారి పక్కన ఉన్న సత్తెమ్మతల్లి ఆలయంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యన్నపాత్రుడు దంపతులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. గతంలోనూ పలుమార్లు సత్తెమ్మతల్లిని అయ్యన్నపాత్రుడు దర్శించుకుని పూజలు చేయడం విశేషం.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: అన్నగారు వస్తున్నారు, అమర కావ్యం, పైసావాలా, డ్రైవ్, ఆడి 2: ఆడి 3: అఖండ-2, ఆడి 4: అఖండ-2, మిస్టీరియస్, రాజు: అఖండ-2, **చోడవరం:** శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలుకా, సాయిలక్ష్మి: పాంచ్ మినార్, పూర్ణా: అఖండ2

పట్టుదలతోనే రాణింపు

ప్రసంగిస్తున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఎంచుకున్న రంగంలో రాణించాలంటే స్వయంకృషితోపాటు పట్టుదల అవసరమని జన విజ్ఞానవేదిక ఆవిర్భావ అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి అన్నారు. లయన్స్‌క్లబ్ హాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటైన సమావేశాల్లో డిగ్రీ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. వేదికలపై మాట్లాడటం అలవాటు చేసుకుంటే భయం పోతుందన్నారు. చదవండి, పరీక్ష రాయండి. ఫలితం కోసం ఎదురు చూడకండి అన్నారు. జేవీవీ నాయకుడు త్రిమూర్తులరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గోపాలరావు, కోశాధికారి బీఎస్ఆర్‌శర్మ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజు పాల్గొన్నారు. గ్రంథాలయంలో సాయంత్రం పాఠకులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ప్రసంగాలతో ఆకట్టుకున్నారు...

చోడవరం, న్యూస్‌టుడే: పేరుకు పాఠశాల దశలోనే ఉన్నా సమాజంలోని ఉన్నత స్థితిలో ఉన్న వక్తలకు ఏమాత్రం తీసిపోకుండా విద్యార్థులు తమ ఉపన్యాసాలతో అబ్బుర పరిచారు. ఇచ్చిన అంశంపై పూర్తి అవగాహనతో మాట్లాడారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం అంకుపాలెంలోని ఏడమ్స్ స్కూల్‌లో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థుల జీవితాలపై మొబైల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై వక్తృత్వం పోటీలను నిర్వహించారు. పోటీలో విజేతలుగా నిలిచిన పోషిక, జ్యోత్స్న, లోహిత నిలిచారు. వీరికి ఏడమ్స్ స్కూల్ ప్రిన్సిపల్ బద్రీమహంతి ఫల్గుణ బహుమతులను అందజేశారు. రాజేష్, ముక్కా రమేష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలతో కరస్పాండెంట్ ఫాల్గుణ తదితరులు

పోటీల్లో పాల్గొన్న బాలికలు

నృత్యం చేస్తున్న బాలికలు

ఘనంగా క్రిస్మస్ ముందస్తు వేడుకలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: కొండల అగ్రహారంలోని ఇమ్మానుయేల్ చర్చిలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ ప్రతినిధులు కె.జీవన రాయ్, నళిని బైబిల్‌లో వాక్యాలు చదివి అర్థం వివరించారు. బాలబాలికలు ఏసుప్రభువు జీవిత చరిత్రపై లఘునాటిక ప్రదర్శించారు. భక్తి పాటలకు బాలికలు నృత్యం చేశారు.

అపరాల సాగు.. ఆదాయం బాగు

రైతులకు విస్తృతంగా విత్తనాల పంపిణీ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: అపరాల సాగుకు విత్తనాల పంపిణీ ముమ్మరంగా సాగుతోంది. రబీ సీజన్ కావడంతో అధికారులు ఇండెంట్ పెట్టి సమృద్ధిగా ఇవి సిద్ధం చేశారు. ఇప్పటికే ఒక్కో మండలంలో రాయితీపై వీటిని రైతులకు అందజేస్తున్నారు. ప్రస్తుతం ఈ పంటలు లాభదాయకంగా ఉండటంతో సాగు చేయడానికి రైతులు ముందుకొస్తున్నారు. దీన్ని విస్తృతంగా చేపట్టేందుకు వ్యవసాయాధికారులు కృషి చేస్తున్నారు. అవసరమైన వారంతా రైతు సేవా కేంద్రాల నుంచి పొందవచ్చని తెలిపారు.

★ ఏటా రబీలో అపరాల సాగుకు అధికారులు ముందుగానే ఇవి సమకూర్చుతున్నారు. అమ్మకం అనంతరం సొమ్ము చెల్లించే వెసులుబాటుతో కావల్సిన పంటల విత్తనాలను సంబంధిత సంస్థ నుంచి సరఫరా చేసుకున్నారు. వరి కంటే ఈ అపరాల సాగుతో అధికరాబడి వస్తుంది. మార్కెట్టులో వీటి ధర పెరగడమే దీనికి కలిసివస్తుంది. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే వీలు ఉంది. జిల్లాకు అన్ని రకాల పంటల విత్తనాలు సుమారు మూడు వేల క్వింటాళ్ల వరకు సరఫరా అయ్యాయి.

★ వరి విత్తనాలను సుమారు 3 వేల మంది రైతులకు అలాగే మిగతావి 9 వేల మందికి అవసరమవుతాయని గుర్తించారు. వరి విత్తనాల్లో ఒక కిలోకు రూ.10 చొప్పున రాయితీ మిగతా అపరాలకు వాటి బస్తాల ధరపై 30 శాతం నుంచి 40 శాతం వరకు సబ్సిడీ వర్తింపజేస్తున్నారు.

పంపిణీకి సిద్ధం చేసిన విత్తనాల ప్యాకెట్లతో వ్యవసాయ అధికారి విజయలక్ష్మి

రైతులు తమ దగ్గర్లోని కేంద్రాలకు ఆధార్, పాసు పుస్తకం తీసుకెళ్లి వేలిముద్ర నమోదుతో ఆన్‌లైన్లో ఇవి పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఎం.ఆశాదేవి తెలిపారు. ప్రభుత్వ రాయితీ సదుపాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని అపరాల సాగుతో రైతులంతా తమ ఆదాయాన్ని మెరుగుపర్చుకోవాలని ఆమె సూచించారు.

★ జిల్లాలోని నర్సీపట్నం, బుచ్చెయ్యపేట, రావికమతం తదితర మండలాల్లో ఇప్పటికే అక్కడి ప్రజా ప్రతినిధులతో విత్తనాల పంపిణీ ప్రారంభించారు. కోటవురట్ల తదితర మండలాల్లో ఒకటి రెండు రోజుల్లో ఇవి సరఫరా కానున్నాయి. రబీలో వరి రెండో పంట సాగు తక్కువైనందున దీనికి అవసరమైన నాలుగు రకాల విత్తనాలు 560 క్వింటాల్ వరకు జిల్లా కోసం రప్పించారు. మినుముల విత్తనాలు 560, పెసలు 280, వేరుశనగ 928, రాగి 17, నువ్వులు 44 క్వింటాళ్ల చొప్పున కేంద్రాల్లో పంపిణీ చేయడానికి సమకూర్చారు.

సిమెంటు దిమ్మె కూల్చివేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పిపి అగ్రహారంలో రోడ్డు పక్కన విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు కోసం నిర్మించిన సిమెంటు దిమ్మెను గురువారం కొందరు దౌర్జన్యంగా కూల్చి వేశారు. దీనిపై గ్రామానికి చెందిన నైదాన కన్నారావు(నానిబాబు) తదితరులు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు దృష్టికి తీసుకెళ్లారు. దిమ్మెను కూల్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దారు లక్ష్మి, ఎస్సై శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. గ్రామానికి కొత్తగా విద్యుత్తు లైన్ ఏర్పాటులో భాగంగా రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు దిమ్మెను నిర్మించారు. పక్కన ఉన్న స్థలయజమాని అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ నిర్మాణంపై వివాదం నెలకొంది. గ్రామానికి 24 గంటల కరెంటు వస్తే తమ సమస్యలు తీరతాయని గ్రామస్థులంతా ఆశపడుతున్న సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పి.పి. అగ్రహారంలో కూల్చివేసిన దిమ్మె

అవీ ఇవీ

కొణతాల పరామర్శ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకుడు అడపా నర్సింహమూర్తిని గురువారం అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పరామర్శించారు. ప్రస్తుతం జనసేన పార్టీలో కొనసాగుతున్న నర్సింహమూర్తి ఇటీవల అస్వస్థతకు గురికావడంతో కొద్దిరోజులు విశాఖపట్నంలో చికిత్స చేయించుకుని ప్రస్తుతం వడ్డాదిలోని తన ఇంట్లో విశ్రాంతి పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కొణతాల ఆయనను యోగక్షేమాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సత్యపురెడ్డి సత్యనారాయణ, నాగేశ్వరరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కేసుల నమోదుపై ధ్వజం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఆదివాసీల హక్కుల కోసం పోరాడే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారంటూ సబ్ కలెక్టరేట్ ఎదుట ఆదివాసీ నాయకులు గురువారం ధ్వజమెత్తారు. సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగార్రాజు ఆధ్వర్యంలో వారంతా నినాదాలు చేశారు. ఛటర్జీపురం ఘటనలో ఆదివాసీ సంఘ సలహాదారు పీఎస్ అజయ్‌కుమార్‌ను కేసులో ఇరికించారన్నారు. నాయకులు జనార్దన్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఏపీఎన్‌జీవో ఎన్నిక

మాడుగుల గ్రామీణం: మండలంలోని ఏపీఎన్‌జీవో అసోసియేషన్ అనకాపల్లి జిల్లా మాడుగుల తాలూకా యూనిట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గురువారం మాడుగుల ఎంపీడీవో కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి నర్సీపట్నం తాలూకా కార్యదర్శి రమణబాబు సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాసరావు ప్రకటించారు. అధ్యక్షుడు సిద్దాబత్తులు నాని, కార్యదర్శిగా ఇందల శంకర్, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులను ముగ్గురేసి చొప్పున ఎన్నుకున్నారు.

కేజీహెచ్ వైద్య బృందం పరిశీలన

దేవరాపల్లి : అల్లిపురంలో స్క్రబ్‌టైఫస్ లక్షణాలతో మృతి చెందిన వ్యక్తి నివాస ప్రాంతాన్ని విశాఖపట్నం కింగ్‌జార్జి ఆసుపత్రికి (కేజీహెచ్) చెందిన రాపిడ్ రెస్పాండ్ టీమ్ గురువారం పరిశీలించింది. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడగా.. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. అల్లిపురంలో నివాసముంటున్న 15 కుటుంబాలలో ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉన్నయో, లేదో తెలుసుకున్నారు. అనంతరం దేవరాపల్లి ప్రభుత్వ వైద్యాధికారి పూజ్య మేఘనతో మాట్లాడారు. పంచాయతీ కార్యనిర్వహణాధికారి అనంత ఉమాదేవి దగ్గరుండి పారిశుద్ధ్య పనులు చేయించారు. బృందంలో వైద్య నిపుణులు రామారావు, విజయ్, యోగిత సభ్యులుగా ఉన్నారు. సీహెచ్ఓ ఆనంద్, హెచ్ఎస్ పుష్పరాజు పాల్గొన్నారు.

ఇష్టారీతిన ఇచ్చేసి.. కష్టాలు పెడుతున్నారు

కె.కోటపాడు, న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వ హయాంలో కోరువాడలో జగనన్న కాలనీ పేరిట ఇచ్చిన ఇంటి స్థలాలు చాలా వరకు అమ్ముడుపోయాయి. గత ప్రభుత్వంలో ఇళ్లు దక్కించుకున్న లబ్ధిదారులే సొమ్ముకు ఆశపడి ఇతరులకు విక్రయించారు. స్థలాలు లేవనే నెపంతో వైకాపా ప్రభుత్వం వారాడ, వి.సంతపాలెం, గవరపాలెం, పిండ్రంగి, కొరువాడ, లంకవానిపాలెం, కె.జె.పురం, రామయోగి అగ్రహారం, పొతనవలస, ఆనందపురం, ఎ.కోడూరు, పోతుకపాలెం, కొరువాడ, తదితర గ్రామాలకు చెందిన దాదాపు 140మందికి కొరువాడ ప్రభుత్వ భూమిలో స్థలాలను కేటాయించారు. ఇందులో కొన్నింటిని ఇప్పటికే అమ్మేశారు.

★ అప్పట్లో వైకాపా నేతల సూచనల మేరకు అనర్హులకు ఇళ్లను మంజూరు చేశారు. ఇక్కడ మంజూరు చేసిన 140 ఇంటి స్థలంలో 110 ఇతర గ్రామాలకు చెందినవారికి కేటాయించారు. ఈ తంతు అంతా అప్పటి మంత్రి కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపణలున్నాయి. దీంతో స్థానికులకు ఇవ్వడానికి స్థలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై అప్పటి జిల్లా కలెక్టర్‌కు స్థానికులు ఫిర్యాదు చేసినా నేటికీ స్పందన లేదు. గతంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ గ్రామానికి వచ్చి అధికారులతో సమావేశం నిర్వహించినప్పుడు స్థానికులు వినతి అందించారు.

కోరువాడలోని జగనన్న కాలనీ

ధాన్యం అమ్మకాలకు సర్వం సిద్ధం

చీడికాడ, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వ్యవసాయ పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఎక్కడ చూసినా రైతులు పొలం పనుల్లో తలమునకలయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో పండిన వరి పంట కోతలు, కళ్లాలకు తరలించి కుప్పలు పెట్టడం, నూర్పుడు పనులు జరుగుతున్నాయి. ధాన్యం రాశులను కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో పరిమిత ఆశాజనకంగా పండిందని రైతులు చెబుతున్నారు. రబీ సాగుకు సన్నద్ధమవుతున్నారు.

తరలించేందుకు సిద్ధం చేసిన ధాన్యం బస్తాలు

భూసార పరీక్షలతో ప్రయోజనాలెన్నో..

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: భూసార పరీక్షల ఆవశ్యకత, ప్రయోజనాలపై వ్యవసాయ అధికారులు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. సచివాలయ వ్యవసాయ సిబ్బంది, భూసార పరీక్షల సిబ్బంది సంయుక్తంగా కొత్తమల్లంపేట, అమ్మపేట, రేఖపల్లి గ్రామాల్లో గురువారం రైతులకు అవగాహన కల్పించారు. పంటల సాగులో అధికంగా రసాయన మందుల పిచికారీ వల్ల మూడు గ్రామాల్లో భూసారం తగ్గినట్లు గుర్తించామన్నారు. విప్పలపాలెం నీటి సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు సాంబమూర్తి, సిబ్బంది సతీష్ పాల్గొన్నారు.

పెడదారి పడితే భవితంతా అంధకారమే

మాట్లాడుతున్న ఎస్ఐ సత్యనారాయణ, ఎంఈఓ ఉమ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : పెడదారి పడితే.. భవిష్యత్తు అంతా అంధకారమేనని ఎస్ఐ వి.సత్యనారాయణ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. సంకల్పం పేరుతో విద్యార్థుల ప్రవర్తనపై పోలీసుశాఖ కొంతకాలంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఆయన దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎంఈఓ ఉమ పాల్గొన్నారు.

సంపద కేంద్రం మరమ్మతు పూర్తి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగులలో గతంలో నిర్మించిన సంపద కేంద్రం పూర్తిగా మరమ్మతులకు గురైంది. దీంతో దాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించామని ఎంపీడీవో కొంకి అప్పారావు క్షేత్రస్థాయిలో పర్యటించిన క్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

చినపాచిల హైస్కూల్లో భారతీయ భాష ఉత్సవ్

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని చినపాచిల పీఎంశ్రీ జడ్పీ హైస్కూల్లో హెచ్.ఎం విజయశ్రీ ఆధ్వర్యంలో భారతీయ భాష ఉత్సవ్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కవి సుబ్రహ్మణ్య భారతి జన్మదినం సందర్భంగా భాష మేళా నిర్వహించారు. ఏడు రోజుల కార్యక్రమాలకు సంబంధించి ప్రచారం నిర్వహించారు. హెచ్.ఎం విజయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సంఘ సంస్కర్త సుబ్రహ్మణ్య భారతి జయంతిని పెదబొడ్డేపల్లి హైస్కూల్లో గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు గొట్టేటి రవి మాట్లాడుతూ సుబ్రహ్మణ్య భారతి పదకొండేళ్ల వయసులోనే కవిత్వం రాసిన మహానుభావుడని తెలిపారు. 1882లో జన్మించిన ఆయనకు 32 భాషల్లో ప్రావీణ్యం ఉందన్నారు.

సుబ్రహ్మణ్య భారతి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఇంటింటి సర్వే

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సాగరంకాలనీలో జాతీయ సేవా పథం ప్రత్యేకసేవ శిబిరాన్ని ఆరో రోజు గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులోభాగంగా వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లే సర్వే చేసి, సామాజిక, ఆర్థిక ఆరోగ్య స్థితిగతుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి రామ్‌కుమార్ ఈ వివరాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామ పెద్దలు, సర్పంచి జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజనకు తీర్మానం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: జి.వెంకటాపురం పంచాయతీ విభజన కోరుతూ గ్రామస్థులు గ్రీవెన్స్‌లో ఇచ్చిన వినతి మేరకు కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాలతో సర్పంచి మేరీ అధ్యక్షతన గురువారం గ్రామసభ ఏర్పాటైంది. ఈ పంచాయతీ శివారు గ్రామాలైన సుభద్రయ్యపాలెం, జి.నగరంను విడదీసి జి.నగరం పంచాయతీగా ఏర్పాటు చేయడంపై తీర్మానం చేసేందుకు కార్యదర్శి రవిరాజా అభిప్రాయ సేకరణ చేపట్టారు. స్థానికులకు విభజనకు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. ఈ మేరకు నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నట్లు కార్యదర్శి చెప్పారు.

పాఠశాలకు టీవీ వితరణ

రోలుగుంట : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం పూర్వ విద్యార్థులు రూ.25వేల విలువ చేసే టీవీని ఉపాధ్యాయులకు గురువారం అందజేశారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తెలిపారు. పూర్వవిద్యార్థులు నాగలక్ష్మి, పెంటారావు, మణిబాబు, రోహిణి, కుమార్, లోవలక్ష్మి, సూర్యకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టీవీ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

అసంఘటిత కార్మికులకు ఈ-శ్రమ కార్డులు

చోడవరం పట్టణం : నిర్మాణ, ఉపాధి హామీ పథకం తదితర రంగాల్లో పని చేస్తున్న కార్మికులు ఈ-శ్రమ కార్డులు పొందవచ్చని చోడవరం సహాయ కార్మిక శాఖాధికారి సూర్యనారాయణ సూచించారు. చోడవరంలో కిరాణా దుకాణాల్లో పని చేస్తున్న కార్మికులకు కార్డులను అందజేశారు. కార్మికులు సచివాలయం, మీ సేవా కేంద్రాలో పేరు నమోదు చేయించుకోవచ్చన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన సదస్సు

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని చీమలపాడు శివారు చలిసింగం గిరిజన గ్రామంలో గురువారం స్క్రబ్‌టైఫస్‌పై అవగాహన సదస్సు, ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం ఏర్పాటు చేసి గిరిజనులకు సేవలు అందించారు. ఆరోగ్య విస్తరణాధికారి రామారావు, జోషిని, లక్ష్మి, భవాని, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఏఎల్‌పురం జడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజాన సూర్యచంద్ర గురువారం అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు దొరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవి, నాయకులు ప్రసాద్‌బాబు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, వెంకటేష్, పాఠశాల కమిటీ ఛైర్మన్ రాజుబాబు, ప్రధానోపాధ్యాయుడు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పొందిన విద్యార్థులతో నాయకులు

బాల్యవివాహ రహిత సమాజమే ధ్యేయం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీఓ మంగతాయారు అన్నారు. వడ్డాదిలో గురువారం స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలతో ఎదురయ్యే అనర్థాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లి చేసేవారిపై అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ చేసి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

రావికమతం, న్యూస్‌టుడే: గొంప ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.కె. దాలిం బేబి యూపీ స్కూల్లో విద్యార్థులకు సూచనలు చేశారు.

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల్లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని సీడీపీవో జి.ఎర్రయ్యమ్మ అన్నారు. మండలంలోని స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మాట్లాడుతున్న డా. పూజ్య మేఘన

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవరాపల్లి ప్రభుత్వ వైద్యాధికారిణి పూజ్య మేఘన పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సీహెచ్ఓ ఆనంద్, హెచ్ఎస్ పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : గరిసింగి పంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి గూడెపు రాము మాట్లాడుతూ మడ్డు వారి కళ్లాలకు సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ తమ నిధుల నుంచి రూ.4 లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రోలుగుంట, న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన కళావేదికను చాలామంది తమ వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారు. దీనివల్ల సామాజిక కార్యక్రమాల నిర్వాహణకు ఇబ్బందిగా ఉంది. **- చంద్రరావు, జె.నాయుడిపాలెం**, ✓: ఈ సమస్య ఇటీవల మాదృష్టికి వచ్చింది. తప్పకుండా నివారణ చర్యలు తీసుకునేలా పంచాయతీ సిబ్బందికి ఆదేశాలిస్తాం. **- బగుడు వెంకటరమణ, సర్పంచి, జె.నాయుడిపాలెం**

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట శివారు గవిరంపేట పాలకేంద్రం వద్ద పైపులైను దెబ్బతిని తాగునీరు వృథాగా పోతోంది. 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన దీంతో ఈ నెల 5న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన సచివాలయ సిబ్బంది పైపులైన్‌కు మరమ్మతు చేపట్టి నీటి వృథాకు అడ్డుకట్ట వేశారు.

స్పందనకు వందనం

దిబ్బపాలెం రోడ్డు మరమ్మతుకు నిధులు

చీడికాడ మండలంలోని జైతవరం కూడలి నుంచి దిబ్బపాలెం మీదుగా.. దండిసురవరం రోడ్డు వరకు మరమ్మతుకు పంచాయతీ రాజ్‌శాఖ ఎట్టకేలకు నిధులు మంజూరు చేసింది. శిథిలమైన రహదారిపై రాకపోకలకు ఐదేళ్లుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై 'అమ్మో దిబ్బపాలెం రోడ్డు' శీర్షికన ఈనెల 1న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పంచాయతీరాజ్ శాఖ ద్వారా 4.080 కిలోమీటర్లకు రూ.92 లక్షల నిధులు మంజూరు చేయించారు. రోడ్డు పనులు త్వరలోనే మొదలు కానున్నాయి.

వసతిగృహం వదిలి ఇళ్లకు వెళ్లొద్దు

రావికమతం, న్యూస్‌టుడే: వసతిగృహాన్ని వదిలి విద్యార్థులు ఎవరూ ఇళ్లకు వెళ్లొద్దని నర్సీపట్నం ఏఎస్‌డబ్ల్యూఓ ఎ.బాబూరావు సూచించారు. రావికమతం ఎస్సీ బాలికల వసతి గృహంలోని విద్యార్థులపై ఆదివారంరాత్రి కోతి దాడి చేసింది. ఈ ఘటనలో ఇద్దరు బాలికలు గాయపడ్డారు. దీంతో మిగతా బాలికలు సైతం భయాందోళన చెంది వసతిగృహం నుంచి వెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల సూచన మేరకు నర్సీపట్నం ఏఎస్‌డబ్ల్యూఓ బాబూరావు బుధవారం రాత్రి వసతిగృహాన్ని సందర్శించారు. బాలికలు, వసతిగృహం మెట్రీన్ లలిత, సిబ్బందితో మాట్లాడారు. కోతులు బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రాయపాడు, పెదగరువులోని గాయపడిన బాలికలు స్నేహ, మంగ ఇళ్లకువెళ్లి వారిని పరామర్శించారు. కోలుకున్న తర్వాత బాలికలు ఇద్దరినీ వసతిగృహానికి పంపాలని తల్లిదండ్రులకు ఏఎస్‌డబ్ల్యూ బాబూరావు కోరారు.

గాయపడిన బాలికలను పరామర్శిస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ బాబూరావు

గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి

రావికమతం, న్యూస్‌టుడే: చలిసింగంలో పీవీఎస్ఎన్.రాజు జన్మదిన వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామానికి తారు రోడ్డును మంజూరు కావడానికి కృషి చేయడంతో గిరిజనులు అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో చలిసింగం సహా గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

గిరిజనులతో పీవీఎస్ఎన్.రాజు

నాతవరంలో ర్యాలీగా వస్తున్న భక్తులు

మార్మోగిన రామనామం

నాతవరం, న్యూస్‌టుడే: రామ నామం జపిస్తూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నాతవరంలో గురువారం ర్యాలీ చేశారు. పలు గ్రామాల నుంచి వచ్చి భక్తులతో కమిటీ మండల కన్వీనర్ నానాజీ శింగంపల్లి కల్యాణ మండపంలో సమావేశమయ్యారు. గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రకాషరావు, ఆర్ఎస్ఎస్ ప్రాంత సహప్రచార్ జనార్దన్, భారతి పాల్గొన్నారు.

గుడ్డిపలో భూలోకమ్మ పండగ

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని గుడ్డిప గ్రామంలో గురువారం గ్రామదేవత భూలోకమ్మతల్లి పండగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి భక్తులు అమ్మవారి గుడికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. భూలోకమ్మతల్లి ఆలయాన్ని పలురకాల పూలదండలతో సుందరంగా అలంకరించారు. రాత్రికి వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న కూటమి నాయకులు

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
అఖండ-2
స్క్రీన్-2 - ఆంధ్ర కింగ్ తాలూకా

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆశయం మేరకు యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆదర్శ్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టి.థియోఫిలస్ పేర్కొన్నారు. కళాశాలలో గురువారం ఎంఎస్ఎంఈ శిక్షణ శిబిరం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన సీఐటీఈ సంస్థ నుంచి నిపుణుల వంశీకృష్ణ హాజరై విద్యార్థులకు ఏఐ ఇన్నోవేషన్, డీప్ టెక్నాలజీ ఫర్ స్టార్టప్ డెవలప్‌మెంట్ అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. యువత సొంతంగా అంకురాలను స్థాపించేందుకు అవసరమైన విషయాలపై అవగాహన కల్పించారు.

పెందుర్తి

నేడు జనసేన నేత నాగబాబు రాక

వేపగుంట, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన క్రియాశీలక సమావేశం శుక్రవారం మీనాక్షి కల్యాణ మండపంలో (బీమలపాలెం) మధ్యాహ్నం 2 గంటల నుంచి జరుగుతుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తెలిపారు. ఈ సమావేశానికి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు హాజరవుతారని పేర్కొన్నారు. రూరల్ జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల నుంచి జనసేన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తీరంలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. - నాగేశ్వరరావు, నాయుడుపాలెం ✓: పర్యాటకుల అవసరాలను దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. - రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: అప్పన్నపాలెం పాఠశాల వీధుల్లో కాలువలు లేక ఎక్కడికక్కడ వ్యర్థాలు నిలిచిపోతున్నాయి. - అప్పారావు, అప్పన్నపాలెం ✓: కొత్త కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. సిబ్బందితో తక్షణ చర్యలు చేపడతాం. - శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ ఎస్సీ, బీసీ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెంటాడుతోంది. - ఎం. శ్రీనివాసరావు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - పి. ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: సబ్బవరం ప్రశాంతినగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. - ఎస్.మల్లేశ్వరరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: చినముషిడివాడ చాణక్యనగర్‌లో 280ఎ/5/1 స్తంభానికి ఉన్న వీధిదీపం కొన్నాళ్లుగా వెలగక ఇబ్బంది పడుతున్నాం. - శివకుమార్, చాణక్యనగర్. ✓: త్వరలో మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. - ప్రసాద్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 97వ వార్డు

భయపెడుతున్న పైవంతెన...

రాకపోకలకు నిత్యం ఇక్కట్లే..

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జాతీయ రహదారి లంకెలపాలెం కూడలి నుంచి ఫార్మాసిటీ మీదుగా పరవాడ వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి శిథిలావస్థకు చేరుకుని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మార్గంలో ఫార్మాసిటీ నుంచి లంకెలపాలెంకి మధ్యనున్న సుమారు 800 మీటర్ల పొడవు గల పైవంతెన మరమ్మతులకు గురై ఏడాదవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనదారులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ★ పైవంతెన మార్గంలో గుంతలు ఏర్పడి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. పలుచోట్ల కాంక్రీటు దెబ్బతిని రంధ్రాలు ఏర్పడ్డాయి. ★ ఫార్మాసిటీకి 25వేల మంది ఉద్యోగులు, కార్మికులతో పాటు వందలాది ఫార్మా బస్సులు, ముడిసరకు తీసుకెళ్లే లారీలు, భారీ సంఖ్యలో బొగ్గు, ఫ్లైయాష్ బూడిద లారీలు ఈ మార్గంలో నిత్యం రాకపోకలు చేస్తాయి.

గుంతలు పడి బయటకు కనిపిస్తున్న ఇనుప చువ్వలు

డివైడర్ మధ్యలో ధ్వంసమైన పలకలు

తక్షణ మరమ్మతులు చేపట్టకుంటే కొన్నాళ్లకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పరిసర గ్రామాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు కోరుతున్నారు.

★ నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి అధిక లోడుతో బూడిద, బొగ్గు లారీలు పయనిస్తుండడంతో పైవంతెన మరమ్మతులకు గురైంది.

★ డివైడర్‌లలో సిమెంట్ పలకలు ధ్వంసమయ్యాయి. శాంతి టాలెంట్ స్కూల్ సమీపంలో వంతెన రెయిలింగ్ కొంతమేర దెబ్బతినడంతో స్థానికులు రాకపోకలకు భయపడుతున్నారు.

రెయిలింగ్ ఇలా..

ప్రతిరోజు బిక్కుబిక్కుమంటూ పయనిస్తున్నాం. వందల సంఖ్యలో లారీలు పరిమితికి మించిన అధికలోడుతో రాకపోకలు చేస్తున్నాయి. అటువంటి వాహనాలను గుర్తించి అధికారులు చర్యలు చేపట్టాలి. ఈ వంతెన ప్రాధాన్యాన్ని గుర్తించి తక్షణ మరమ్మతులతో పాటు ఎప్పటికప్పుడు నిర్వహణ పనులు చేపట్టాలి.
-నాయుడు, ఫార్మాసిటీ కార్మికుడు

లంకెలపాలెం పైవంతెనతో పాటు పరవాడ వరకు శిథిల రహదారికి మరమ్మతులు చేపట్టడానికి రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి. త్వరలో మరమ్మతులు చేపడతాం. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.
-లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బి

రోటరీ క్లబ్ సౌజన్యం.. వంటగది నిర్మాణం

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, రోటరీ క్లబ్ ప్రతినిధులు

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం రాంపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సౌజన్యంతో రూ.6లక్షల వ్యయంతో నూతనంగా వంటగది, స్టోర్ రూం నిర్మించారు. ఈ భవన ప్రారంభోత్సవం గురువారం జరిగింది. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధి రాంప్రసాద్ శోభన్, ప్రధానోపాధ్యాయుడు కె.రాము, ఎంపీటీసీ సభ్యురాలు జి.హిమబిందు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేపగుంట-పినగాడి రహదారి విస్తరణకు మార్గం సుగమం

పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

రహదారి విస్తరణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి మార్గంలో జీవీఎంసీ పరిధి రహదారిని కమిషనర్ కేతన్‌గార్గ్ గురువారం పరిశీలించారు. ఆక్రమణలు ఏమేరకు ఉన్నాయి.. ఎంతమందికి నష్టపరిహారం అందించాలి.. ఎక్కడెక్కడ మలుపులున్నాయి.. వాటిని ఎలా సరిచేయవచ్చుననే విషయాలను పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగు విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీపురం సమీపంలో కొంత భాగం బాగా వంపుగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని ఇక్కడ కొంతభాగం సరిచేస్తే మంచిదని స్థానిక అధికారులు కమిషనర్‌కు వివరించారు. అనంతరం వేపగుంట నుంచి జుత్తాడకు నిర్మించనున్న మరో రహదారి పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) మండల నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం రాత్రి పెందుర్తిలోని సిటూ కార్యాలయంలో జరిగింది. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేడ్కర్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడు జి.అప్పలరాము, ప్రధాన కార్యదర్శిగా పి.తమ్మారావు, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేడ్కర్, చుక్క సత్యం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

'విలీనం'పై జూనియర్ లైన్‌మెన్ల హర్షం

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యుత్తు పంపిణీ సంస్థల్లో పనిచేస్తున్న గ్రేడ్-2 ఉద్యోగులను జూనియర్ లైన్‌మెన్లుగా విద్యుత్తు సంస్థలో విలీనం చేయడంపై 'తెలుగు నాడు విద్యుత్తు కార్మిక సంఘం' డిస్కం అధ్యక్షుడు బీఎం నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం పెందుర్తి సెక్షన్‌లో జూనియర్ లైన్‌మెన్లతో కేకు కోయించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎం నాయుడు మాట్లాడుతూ విలీనం కోసం అయిదేళ్లుగా చేస్తున్న పోరాటానికి ఎట్టకేలకు ఫలితం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీరు హైమావతి, లైన్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో కేకు కోస్తున్న కార్మిక సంఘం నాయకులు, జూనియర్ లైన్‌మెన్‌లు

మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

మాట్లాడుతున్న మండల పరిషత్ పరిపాలనాధికారి వెంకటరావు

పెందుర్తి, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చి వారు సొంతంగా బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకునే స్థాయికి చేరుకునేలా తీర్చిదిద్దాలని పెందుర్తి మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు సూచించారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం పెందుర్తి వెలుగు కార్యాలయంలో వీవోఏలకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. వెలుగు ఏపీఎం పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటరావు మాట్లాడుతూ ప్రతి పది మంది నిరక్షరాస్యులకు ఒక డ్వాక్రా మహిళ, వీవోఏ చొప్పున శిక్షణ అందించాలని సూచించారు.

స్పందనకు వందనం

ఎట్టకేలకు రహదారులకు మోక్షం

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 95, 97 వార్డుల్లోని పలు కాలనీల్లో రహదారి పనులు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. గుత్తేదారులు సీనరేజీ సమస్య నేపథ్యంలో రహదారులపై కంకర వేసి వదిలేశారు. దీంతో ప్రజలు రాళ్ల దారుల్లో నరకయాతన అనుభవించారు. ఆయా సమస్యలపై గత నెల 8న 'కంకర దారులు.. అడుగేయలేక అవస్థలు..!' ఈ నెల 8న 'సీనరేజీ భారం.. నిలిచిన పనులు..' శీర్షికలతో 'ఈనాడు'లో వెలువడిన కథనాలకు ఎట్టకేలకు అధికారులు స్పందించారు. సీనరేజీ సమస్యను పరిష్కరించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ మేరకు 95వ వార్డు పరిధిలోని ఎన్‌ఏడీ లేఅవుట్, ఎల్ఎన్‌నగర్, లక్ష్మీనరసయ్యమ్మనగర్ ప్రాంతాల్లో బీటీ రహదారి పనులు పూర్తి చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్‌ఏడీ లేఅవుట్‌లో నిర్మించిన బీటీ రోడ్డు

అ వీ ఇ వీ

వినియోగదారుల హక్కులపై అవగాహన

ఇస్లాంపేట(పరవాడ), న్యూస్‌టుడే: ఇస్లాంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం వినియోగదారుల హక్కులపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఆసరా సంస్థ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈనెల 18 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న జాతీయ వినియోగదారుల వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో భాగంగా నిర్వహించనున్న వ్యాసరచన తదితర పోటీల్లో విద్యార్థులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దేవస్థానం ఛైర్మన్‌కు పరామర్శ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం లింగాల తిరుగుడు సోమలింగేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ దొడ్డి రామ వెంకట సత్యనారాయణ అనారోగ్యం కారణంగా అస్వస్థతకు గురై విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. ఈనేపథ్యంలో పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెదేపా నాయకులు దాడి కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్లకు ఉచిత శిక్షణ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ (న్యాక్) గాజువాక ఆధ్వర్యంలో పవర్ సెక్టార్ కింద జూనియర్ టెక్నీషియన్ స్మార్ట్ ఎనర్జీ కోర్సులో 10 రోజుల ఉచిత స్వల్పకాలిక కోర్సు శిక్షణకు అనుభవం కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు న్యాక్ విశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌వీఎస్ఎస్ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 నుంచి 55 ఏళ్లలోపు వయసు ఉండి, ఏడాదిపాటు ఎలక్ట్రీషియన్ రంగంలో అనుభవం కలిగినవారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 93948 85164, 75696 56576కు సంప్రదించవచ్చన్నారు.

నేడు స్పాట్ అడ్మిషన్లు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ) కోర్సులో ప్రవేశానికి శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ పి. సురేఖ తెలిపారు. 9 సీట్లు ఖాళీగా ఉన్నాయని, బీఎస్సీ పాసైన విద్యార్థులు నేరుగా ధ్రువపత్రాలతో హాజరై ప్రవేశాలు పొందొచ్చని సూచించారు. ఇతర వివరాలకు 94401 33142 నంబరులో సంప్రదించాలన్నారు.

వైభవంగా స్వర్ణపుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువైన అప్పన్న స్వామికి గురువారం స్వర్ణపుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని అందంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శత నామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఫార్మసీ విద్యలో సాంకేతికత

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిరంజన్‌బాబు, తదితరులు

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: ఫార్మసీ విద్యలో సాంకేతికత జోడించడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు నిరంజన్ బాబు అన్నారు. గురువారం దువ్వాడ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) సహకారంతో ఆధార్ ఎనేబుల్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టం(ఏఈబీఏఎస్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మసీ విద్యలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పీసీఐ సభ్యులు ప్రసాదరెడ్డి, పీసీఐ ఐటీ ఛైర్మన్ సత్యమూర్తి, ఉపాధ్యక్షులు జశుభాయ్ హారాభాయ్ చౌదరి కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు. విజ్ఞాన్ ఫార్మా కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ప్రాణాధారం నేలపాలు

బంటాకాలనీలో లీకవుతోందిలా..

వేపగుంట, న్యూస్‌టుడే: 92వ వార్డు బంటాకాలనీ సామాజిక మరుగుదొడ్ల సమీపంలో మంచినీటి పైపులైను పగిలిపోయి కొద్దిరోజులుగా నీరు వృథాగా పోతోంది. స్థానిక సచివాలయ అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. ఈ నీటి కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధికారులు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

భ్రమరాంబికా దేవికి నీరాజనం

పరవాడ, న్యూస్‌టుడే: మార్గశిర గురువారం సందర్భంగా పరవాడ మల్లికార్జునస్వామి ఆలయంలోని శ్రీభ్రమరాంబికా దేవిని 9రకాల డ్రైఫ్రూట్స్‌తో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం దేవీపురంలో మార్గశిర గురువారాన్ని పురస్కరించుకుని మహాలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో ప్రత్యేక హోమం జరిగింది. భక్తులను గురుమాత అన్నపూర్ణమ్మ ఆశీర్వదించారు. గురుకులం విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైఫ్రూట్స్ అలంకరణలో అమ్మవారు, పూజలు చేస్తున్న భక్తులు

ధనుర్మాస పూజలకు సన్నాహాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలో ధనుర్మాస పూజలకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ మేరకు ఈనెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు సబ్బవరం కోదండ సీతారామ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5గంటల నుంచి తిరుప్పావై, సుప్రభాత సేవ, నగర సంకీర్తనలు జరుగుతాయని వారు పేర్కొన్నారు.

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: శీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం విశిష్ట పూజలు జరిగాయి. బాలాజీని సుందరంగా అలంకరించి తిరప్పావడ సేవ చేపట్టారు. సుమారు 25 కిలోల పులిహోరను రాశిగా పోసి పండ్లు, పూలతో అలంకరించి తిరుప్పావడ సేవను అర్చకులు నిర్వహించారు. పులిహోరను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.

వృద్ధురాలి అదృశ్యం

సరస్వతి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రశాంతినగర్‌కు చెందిన ఎం.సరస్వతి (67) గత నెల 28 నుంచి అదృశ్యమయ్యారు. అంతటా గాలించినా ఆచూకీ లేకపోవడంతో కటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సబ్బవరం ఎస్సై సింహాచలం పేర్కొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

కలపాక(పరవాడ), న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా గురువారం కలపాక సామాజిక భవనం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఎన్టీపీసీ టెక్నికల్ సర్వీస్ విభాగం జీఎం పద్మప్రియ ముఖ్యఅతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య సిబ్బంది 525 మందికి పరీక్షలు చేసి 239 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 395 మందికి అక్కడికక్కడే కళ్లద్దాలు పంపిణీ చేశారు. మరో 39మందిని శస్త్రచికిత్స నిమిత్తం శంకర్ ఫౌండేషన్‌కు తరలించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఎన్టీపీసీ హెచ్ఆర్ డీజీఎం శ్రీమంత మహాపాత్ర, సీఎస్ఆర్ అసోసియేట్ అధికారి ప్రకాశరావు, సర్పంచి బొండా కనకారావు తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాలు అందజేస్తున్న ఎన్టీపీసీ జీఎం పద్మప్రియ

సౌత్‌జోన్ మహిళల టీటీ విజేత జైన్ వర్సిటీ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీలో గురువారం జరిగిన దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళ టేబుల్ టెన్నిస్ (టీటీ పోటీల) ఫైనల్స్‌లో జైన్ విశ్వవిద్యాలయం(కర్ణాటక) జట్టు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం(తమిళనాడు) జట్టుపై(3-2) స్కోరుతో విజయం సాధించింది. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయూ) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విశాఖపట్నం టీటీ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో జరిగిన ఈ పోటీల్లో దక్షిణ భారతదేశంలోని వివిధ యూనివర్సిటీల నుంచి 400 మంది క్రీడాకారిణులు హాజరయ్యారు.

★ ఎస్ఆర్ఎం, అన్నా, మద్రాస్ యూనివర్సిటీల (తమిళనాడు) జట్లు వరుసగా ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాల్లో నిలిచాయి. విజేత జట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం(తెలంగాణ)లో త్వరలో జరగనున్న ఏఐయూ అఖిల భారత మహిళల టీటీ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించాయి. ★ గీతం ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్ కార్తిక్, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, మేనేజర్ కె.తపస్వి, విశాఖ టీటీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ డీవీఎస్‌వై.శర్మ విజేత జట్లను అభినందించి ట్రోఫీలు, పతకాలు అందజేశారు.

గీతం ప్రొ-వీసీ గౌతమ్‌రావుతో విజయం సాధించిన జట్లు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ఆకట్టుకున్న బాలికల నృత్య ప్రదర్శన

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వవార్డు పరిధి ఇస్లాంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం బాషోత్సవాలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ప్రమీల మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి భాషపై పట్టు సాధించాలన్నారు. త్రిభాషా సూత్రం ప్రకారం విద్యార్థులు మూడు భాషలు నేర్చుకుంటే రాణిస్తారన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణతపై కార్యశాల

సబ్బవరం, న్యూస్‌టుడే: వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పది, ఇంటర్ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 65మంది ఉపాధ్యాయులు, 5గురు ప్రధానోపాధ్యాయులతో గురువారం కార్యాచరణ ప్రణాళిక తయారు చేసినట్లు విశాఖ, అనకాపల్లి జిల్లాల గురుకుల పాఠశాలల సమన్వయాధికారిణి గ్రేస్ తెలిపారు. ఈమేరకు సబ్బవరం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో కార్యశాల చేపట్టామన్నారు. సబ్బవరం అంబేడ్కర్ గురుకులం ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు, సమన్వయాధికారి గ్రేస్ మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారు కూడా ఉత్తీర్ణులయ్యే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

మెరుగైన వైద్యంతో వైకల్యం దూరం

బ్రోచర్ ఆవిష్కరణలో వైద్యులు సంధ్యాదేవి, చక్రవర్తి, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నవజాత శిశువుల్లో మెదడు ఎదుగుదల లోపాలను సరైన సమయంలో గుర్తించి, మెరుగైన చికిత్స అందిస్తే... భవిష్యత్తులో పిల్లలకు రాబోయే తీవ్రమైన వైకల్యాలను నివారించవచ్చునని వైద్య నిపుణులు పేర్కొన్నారు. నియోకాన్ సదస్సులో భాగంగా 'హై రిస్క్ న్యూబోర్న్, న్యూరో డెవలప్‌మెంట్' అనే అంశంపై గురువారం ఏఎంసీలో కార్యశాల నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్ కె.ముఖోపాధ్యాయ, డాక్టర్ ఎన్‌బీఈ.మాథుర్, డాక్టర్ ఐవీ. పద్మావతి, డాక్టర్ సెంథిల్ తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించి, శిక్షణ ఇచ్చారు. దేశ నలుమూలల నుంచి 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యాదేవి, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ బీఎస్.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ★ అనంతరం అదే కార్యశాలలో 'అడ్వాన్స్‌డ్ లాక్టేషన్, హ్యూమన్ మిల్క్ బ్యాంకింగ్' అనే అంశంపై పిల్లల వైద్య నిపుణులు చర్చించారు. తర్వాత మిల్క్ బ్యాంకింగ్‌పై ప్రచురించిన బ్రోచర్ ఆవిష్కరించారు.

ఇంజినీరింగు విద్యార్థుల ప్రతిభ

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు నగరంలో ఇటీవల జరిగిన మిలీనియం ఆప్టిట్యూడ్ అండ్ కోడింగ్ టెస్ట్(మ్యాక్ట్)-2025లో నరవ విశాఖ ఇంజినీరింగు కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపల్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు 5వేల మంది హాజరుకాగా తమ కళాశాలకు చెందిన 10మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

అంతర్జాతీయ ఐటీ హబ్‌గా విశాఖ

మధురవాడ, న్యూస్‌టుడే : విశాఖను అంతర్జాతీయ ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లు కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ హరిత గృహ సముదాయాలకు సమీపంలో ఏర్పాటు కానున్న ప్రముఖ ఐటీ సంస్థ 'కాగ్నిజెంట్'కు శుక్రవారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనుండటంతో వాటికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం కార్యక్రమ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్‌తో కలిసి గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం రుషికొండ ఏ-1 గ్రాండ్‌లో ముఖ్యమంత్రి సమీక్షించే విశాఖ రీజియన్ ఎకనామిక్ జోన్ సమావేశ ఏర్పాట్లను గంటా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పి.వి.నరసింహం, నాయకులు చిక్కాల విజయ్ బాబు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, మొల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హిల్స్ వద్ద సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సమన్వయకర్త వెంకటేష్ తదితరులు

(c) eenadu

తెదేపాతోనే మున్సిపాలిటీ ప్రగతి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమి, కౌన్సిలర్లతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: తెదేపాతోనే కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ ఎన్నిక జరగగా తెదేపా కౌన్సిలర్ తలారి గౌతమి గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మున్సిపల్ ఛైర్మన్‌గా తలారి గౌతమిని నియమించారు. తాము అందరూ మద్దతు తెలిపి ఎన్నిక చేసుకున్నామని తెలిపారు. అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతున్నా కళ్యాణదుర్గం మాత్రం వెనుకబడి ఉందని, ఇక్కడ అభివృద్ధి జరగాలంటే తెదేపా ఉండాలన్నారు. వైకాపాకు 11 సంఖ్య అచ్చు వచ్చిందని, అందుకే కౌన్సిలర్లు కూడా 11 మందే హాజరయ్యారని ఎద్దేవా చేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓటు వేయడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రికి, ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద తెదేపా శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో ఊరేగింపు చేపట్టారు. అంబేడ్కర్, గాంధీ, వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేశారు. డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సాయిలీల

రామగిరి ఎంపీపీ ఉపఎన్నిక ప్రశాంతం

- కప్పల సాయిలీల ఏకగ్రీవం
- పంతం నెగ్గించుకున్న తెదేపా

రామగిరి, న్యూస్‌టుడే: రామగిరి ఎంపీపీగా కుంటిమద్ది ఎంపీటీసీ సభ్యురాలు కప్పల సాయిలీల ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. గురువారం రామగిరి మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించిన ఉపఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారిన ఈ ఎంపీపీని ఎట్టకేలకు తెదేపా కైవసం చేసుకుంది. కొంతకాలంగా ఎన్నిక వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు వైకాపా ఎంపీటీసీ సభ్యులు తెదేపా తీర్థం పుచ్చుకోవడంతో ఆసక్తిగా మారింది. గురువారం జరిగిన ఎన్నికల్లో కుంటిమద్ది ఎంపీటీసీ సాయిలీలను ఎంపీపీగా నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు ప్రతిపాదించారు. మాదాపురం ఎంపీటీసీ సభ్యుడు సంపత్‌కుమార్, పేరూరు-1 ఎంపీటీసీ కరెన్న బలపరిచారు. కోరం లేకున్నా ఎన్నిక నిర్వహించడానికి అనుమతి ఉండటంతో ఎన్నికల అధికారి సంజీవయ్య ఎంపీపీగా కప్పల సాయిలీల ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. వైకాపా ఎంపీటీసీ సభ్యులు ఐదుగురు గైర్హాజరయ్యారు.

ఏది అసలు.. నకిలీ

- ఉమ్మడి జిల్లాలో కల్తీ వస్తువుల కలకలం
- తక్కువ ధర అంటూ అంటగడుతున్న వ్యాపారులు
- విజిలెన్స్ తనిఖీల్లో వెలుగులోకి

అల్ట్రాటెక్ కంపెనీ పేరుతో తయారు చేసిన నకిలీ సిమెంట్ సంచి

ఈనాడు, అనంతపురం: కాదేది కల్తీకి అనర్హం అని కేటుగాళ్లు నిరూపిస్తున్నారు. సబ్బులు, షాంపులు, వాషింగ్ పౌడర్లు, కొబ్బరి నూనె, వంట నూనె, గోధుమపిండి.. ఇలా అన్నింటిలోనూ కల్తీ చేస్తున్నారు. ఆఖరికి నకిలీ సిమెంట్ తయారీ చేసి బ్రాండెడ్ కంపెనీల పేరుతో అమాయకులకు అంటగడుతున్నారు. విజిలెన్స్ అధికారుల దాడుల్లో వెలుగు చూస్తున్న విషయాలను చూస్తే ఏది అసలు, ఏది నకిలీ తెలియక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. తాము కొన్న వస్తువుపై కంపెనీ లోగో, ఐఎస్ఐ ముద్ర, బార్‌కోడ్, క్యూఆర్ కోడ్ ఉన్నా అది అసలు కాదోనని అనుమానించాల్సిన పరిస్థితి దాపురించింది.

అచ్చం బ్రాండ్‌లాగే..

నాణ్యత కోసం బ్రాండెడ్ వస్తువులను ఆశ్రయించే ప్రజల నమ్మకాన్ని మోసగాళ్లు క్యాష్ చేసుకుంటున్నారు. అచ్చం బ్రాండ్లను పోలి ఉండే నకిలీ వస్తువులను తయారుచేసి అమ్ముతున్నారు. లోగో, ప్యాకింగ్ అన్నీ బ్రాండ్‌నే పోలి ఉండటంతో ప్రజలకు అనుమానం రావడం లేదు. సాంకేతిక సాయంతో బార్ కోడ్‌లను సైతం ట్యాంపరింగ్ చేస్తున్నారు. అనుమానం వచ్చి స్కాన్ చేసినా కంపెనీ పేరే చూపించేలా పకడ్బందీగా నకిలీలు తయారు చేస్తున్నారు. ఇటీవల గోరంట్లలో అల్ట్రాటెక్ పేరుతో తయారు చేస్తున్న నకిలీ సిమెంట్ బస్తాలను కంపెనీ ప్రతినిధులు కూడా గుర్తించలేక పోయారంటే కల్తీ ఏ స్థాయిలో చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

ఇలా చేస్తున్నారు

- తమిళనాడు ప్రాంతంలోని ప్లాస్టిక్ సంచులు, కవర్లు తయారు చేసే కంపెనీలతో స్థానిక వ్యాపారులు కుమ్మక్కైనట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. తమకు కావాల్సిన కంపెనీ పేరు చెబితే చాలు వాళ్లే ప్యాకింగ్ కవర్లు తయారు చేసి ఇస్తున్నారు. అలాగే లేబుళ్లు, స్టిక్కర్లు వందశాతం అసలైన కంపెనీలాగే తయారుచేసి సరఫరా చేస్తున్నారు.
- బెంగళూరుతో పాటు కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో సబ్బులు, షాంపులు, నూనెలు, ఉప్పు, వాషింగ్ పౌడర్లు వంటి నకిలీ వస్తువులు తయారు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రత్యేక డీలర్లను నియమించుకుని జిల్లాలో సరఫరా చేస్తున్నారు.

ఒరిజినల్ కంపెనీ కంటే తక్కువ ధరకు ఇస్తుండటంతో హోల్‌సేల్ వ్యాపారులు నకిలీ వస్తువులనే తెప్పించుకుని జనాలకు విక్రయిస్తున్నారు.

ఎమ్మార్పీ కంటే తక్కువకు ఇస్తే

నాగభూషణం, డీఎస్పీ, విజిలెన్స్

నకిలీలపైనా ఒరిజినల్ కంపెనీకి చెందిన బార్ కోడ్‌లను ముద్రిస్తుండటంతో స్కాన్ చేయడం ద్వారా కనుక్కోలేం. అయితే ఒరిజినల్ బ్రాండ్‌తో పోలిస్తే నకిలీ వస్తువుపై ఉన్న రంగుల్లో కచ్చితంగా తేడా ఉంటుంది. మెరిసిపోయే రంగుల్లో ఉండే వస్తువులు నకిలీవి అయ్యే అవకాశం ఉంది. వాస్తవ ధర కంటే తక్కువకే ఇస్తామని చెబితే కచ్చితంగా అనుమానించాల్సిందే.

జాతీయ రహదారిలో 18 వంతెనలు

- ప్రమాదాల నివారణకు చర్యలు
- రూ.600 కోట్ల నిధులు మంజూరు

నగరశివారులోని 44వ నంబరు జాతీయరహదారి

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లా మీదుగా వెళ్లే 44వ నంబరు జాతీయ రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్- బెంగళూరులను కలిపే ఈ రహదారిలో ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా బ్లాక్‌స్పాట్లను గుర్తించారు. అవసరమైన చోట అండర్‌పాస్, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మాణానికి రంగం సిద్ధమైంది. 14 అండర్‌పాస్ బ్రిడ్జిలు, 4 ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. కేంద్రం నుంచి వీటి నిర్మాణం కోసం రూ.600 కోట్లు మంజూరయ్యాయి. పామిడి సమీపంలో 2, కల్లూరు, లోలూరు, వడియంపేట, ఆర్.ఫంక్షన్‌హాల్, ప్రసన్నాయపల్లి, రామినేపల్లి, హంపాపురం, మరూరు, యర్రంపల్లి, అమ్మవారిపల్లి, అమ్మినాయనపల్లి, మిషన్‌తాండ వద్ద అండర్‌పాస్ బ్రిడ్జిలు ఈ రూ.600 కోట్లతో నిర్మించనున్నారు. ఇందులో పాదచారుల కోసం ఫుట్‌ఓబీ కూడా అనంతపురం వద్ద నిర్మిస్తారు వీటితో పాటు తపోవనం, రాప్తాడు, సోమందేపల్లి, కోడూరు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని నిర్ణయించారు. వీటికి సంబంధించిన డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో జనసంచారం, చిన్నవాహనాలు ప్రయాణించే మలుపులు ఎక్కువగా ఉన్నాయి. బ్రిడ్జిల నిర్మాణం పూర్తయితే రాకపోకలకు సజావుగా సాగడానికి, ప్రమాదాలు తగ్గించడానికి అవకాశముంటుంది.

ఆక్రమణ దారులకు తాఖీదులు

ప్రసన్నాయపల్లి సమీపాన పెద్దపెద్ద హోటళ్లు జాతీయ రహదారి స్థలాన్ని ఆక్రమించి నిర్మించారని గుర్తించారు. వాటి యజమానులకు ఇటీవల నోటీసులు జారీ చేశారు. ఆక్రమణలు తొలగించడానికి పూనుకొంటున్నారు. ఆక్రమణలు తొలగించడానికి జేసీబీలతో సిబ్బంది వెళ్లారు. కొంత గడువు ఇవ్వాలని, నోటీసులు రాలేదని కొందరు చెబుతున్నారు. అయితే కొందరు ప్రైవేటు వ్యక్తులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోములదొడ్డి, కోడూరు వద్ద కూడా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించి, నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌ఛెఫ్ సమీపంలో ఆక్రమణలకు వారం రోజుల క్రితం నోటీసులు ఇచ్చారు. ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జాతీయ రహదారుల శాఖకు చెందిన అధికారులు తెలిపారు.

పీఏబీఆర్ దిగువకు నీటి విడుదల నిలిపివేత

ఉరవకొండ, న్యూస్‌టుడే: పీఏబీఆర్ నుంచి గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదలను గురువారం జలాశయం అధికారులు నిలిపివేశారు. ఇన్‌ఫ్లో తగ్గడంతోపాటు 5 టీఎంసీల మేర మాత్రమే నీరు నిల్వ ఉండడంతో ప్రస్తుతానికి గేట్లను బంద్ చేశారు. ఎంపీఆర్‌కు 150, జల విద్యుదుత్పత్తికి 110 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. మొత్తంగా జలాశయానికి 220 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 340 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది.

వాజ్‌పేయీ స్ఫూర్తితో ధర్మవరం అభివృద్ధి

అటల్ - మోదీ సుపరిపాలన బస్సుయాత్రను ప్రారంభిస్తున్న పీవీఎన్ మాధవ్, సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, న్యూస్‌టుడే: ప్రధానిగా అటల్‌బిహారీ వాజ్‌పేయీ ఎన్నో సంస్కరణలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని, ఆయన స్ఫూర్తితో ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. భాజపా ఆధ్వర్యంలో అటల్-మోదీ సుపరిపాలన బస్సు యాత్రను ఎన్డీఏ కార్యాలయం నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. భాజపా శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కూడలి వద్ద వాజ్‌పేయీ విగ్రహాన్ని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం క్రీడా మైదానంలో 1000 మంది పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎంజేఎస్‌వై కింద పేదలకు ఇళ్ల మంజూరు పట్టాలు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.. ధర్మవరం ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ.. వాజ్‌పేయీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ.. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గుడ్‌మార్నింగ్ పేరుతో భూ కబ్జాలు చేశారని, భాజపా హయాంలో అలాంటివి ఉండవని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ సంధి, లేదంటే సమరం వాజ్‌పేయీ సిద్ధాంతాలన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయీ విగ్రహాన్ని ధర్మవరంలో ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాటమయ్య, భాజపా రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్‌కుమార్, సందిరెడ్డి శ్రీనివాసులు, మిట్టా వంశీ, దేవానంద్, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేశు, కార్యదర్శి డోలా రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు జింకా రామాంజనేయులు, భాజపా నాయకుడు హరీశ్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పట్టణాధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, పక్కన డీఈవో, డీసీఈబీ కార్యదర్శి

పదోతరగతి విద్యార్థుల స్టడీ మెటీరియల్ విడుదల

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఉత్తీర్ణత పెరగడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. పదోతరగతి విద్యార్థుల కోసం 100 రోజుల కార్యాచరణలో భాగంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ (అభ్యసన సామగ్రి) కలెక్టర్ గురువారం విడుదల చేశారు. అన్ని పాఠశాలల్లో 100 రోజుల కార్యాచరణ పక్కాగా అమలు చేయాలన్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి అన్ని చర్యలు తీసువాలని సూచించారు. ఉపాధ్యాయుల లీప్ యాప్‌లో మెటీరియల్ పొందుపరిచినట్లు డీఈవో తెలిపారు. డీఈవో ప్రసాద్‌బాబు, సాధారణ పరీక్ష మండలి జిల్లా కార్యదర్శి గంధనేని శ్రీనివాసులు పాల్గొన్నారు.

జింకల అమీతుమీ

చిన్న అలికిడికే ఆమడ దూరం శరవేగంగా పరిగెత్తే జింకలు.. గుంతకల్లు నుంచి గుత్తి వెళ్తున్న దారిలో ఉదయాన్నే ఓ పొలంలో చాలాసేపు కనువిందు చేశాయి. రెండు జింకలు తమ వాడి కొమ్ములతో అరగంట సేపు పోట్లాడుకున్నాయి. పాదచారులు, వాహనదారులు ఆగి చాలాసేపు వీటిని తిలకించారు. - **ఈనాడు, అనంతపురం**

దున్నేవాడిదే భూమి నినాదం సీపీఐదే

పార్టీ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలు చేసిన సీపీఐ పేదవాడికి భూమి దక్కేవరకు ఉద్యమాన్ని కొనసాగించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలో సీపీఐ శతాబ్ది వారోత్సవాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో కలిసి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాల సాగు భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐదేనని గుర్తు చేశారు. రాయలసీమలో ప్రధానంగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిర్బంధాలకు ఎదురొడ్డి భూస్వాముల చెరలో ఉన్న వేల ఎకరాల పేదలకు పంచి.. 'దున్నేవాడిదే భూమి' అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. ఐదుకల్లు సదాశివన్, నీలం రాజశేఖర్‌రెడ్డి, తరిమెల నాగిరెడ్డి, వీకే ఆదినారాయణరెడ్డి, గుత్తి రామకృష్ణ, బంగి రామప్ప, బంగి ఎర్రిస్వామి, పీఎస్ శర్మ వంటి స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో నెహ్రూ 12 ఏళ్లు జైల్లో ఉంటే, ఆయనను అవమానిస్తూ ప్రధాని మోదీ పార్లమెంటులో మాట్లాడటం దిగుజారుడుతనానికి నిదర్శనమన్నారు.

- రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెదేపా, వైకాపా, జనసేన పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక ఏర్పాటుకు కమ్యూనిస్టు పార్టీ చొరవ చూపిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, జగన్, పవన్‌కల్యాణ్‌లు ముగ్గురూ ఒకటేననీ, వీరికి ప్రజల బాగోగులు పట్టవన్నారు. నాయకులు సంజీవప్ప, కేశవరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గోవిందు, రమణయ్య, కుళ్లాయిస్వామి, మల్లికార్జున, రమేశ్, చెన్నప్ప, చిరంజీవి పాల్గొన్నారు.

వేగంగా మరమ్మతులు

- రూ.90 లక్షలు అంచనా
- తెగిన పీఏబీఆర్ కాలువ గట్టు వద్ద నేటి నుంచే పనులు

గేట్లను పరిశీలిస్తున్న సీఈ నాగరాజు, ఎస్ఈ సుధాకర్‌రావు, ఉప ఎస్ఈ పెంచలయ్య, తదితరులు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: పీఏబీఆర్ కుడి కాలువ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఈ కాలువ తెగిన నాలుగు రోజులకే అత్యవసరంగా శాశ్వత మరమ్మతులు చేసేందుకు రూ.90 లక్షల అంచనా విలువతో పరిపాలన అనుమతులు ఇవ్వడం ప్రస్తావనార్హం. ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలకు అనుగుణంగా ఇక్కడి హెచ్చెల్సీ అధికారులు వేగంగా మరమ్మతు అంచనాలను తయారీ చేశారు. హెచ్చెల్సీ ప్రాజెక్టు ఎస్ఈ సుధాకర్‌రావు సారథ్యంలో సీఈ నాగరాజు, కలెక్టర్ ఆనంద్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అధికారుల ఆదేశాలతో సత్వరమే మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టాలని సంకల్పించారు. ఈ కుడి కాలువ గట్టు తెగిన 4 కి.మీ. వద్ద ఈనెల 12న మరమ్మతు పనులు మొదలు పెట్టనున్నారు. ఇందుకు నమ్మకమైన, అంకితభావం కలిగిన గుత్తేదారుడిని ఎంపిక చేసి పనుల ఒప్పందాన్ని అప్పగించారు. శుక్రవారం నుంచి పనులకు శ్రీకారం చుట్టడానికి అనుమతి ఇచ్చారు.

సీఈ, ఎస్ఈ పరిశీలన

శుక్రవారం నుంచి పనులు మొదలు పెట్టనున్న దృష్ట్యా గురువారమే జలవనరుల శాఖ సీఈ నాగరాజు, హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు, ఉప ఎస్ఈ పెంచలయ్య, తదితరులు కట్ట తెగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సత్వరమే ఏమేం శాశ్వత మరమ్మతులు చేయాలన్న దానిపై అక్కడే సమాలోచనలు చేశారు. అక్కడి నుంచి నేరుగా జలాశయం కుడి కాలువ ప్రధాన గేట్లను చూశారు. అసలు గేట్ల పరిస్థితి ఎలా ఉందన్న దానిపై ఆరా తీశారు. తెగిన కట్టను నిర్మించే లోపే.. గేట్ల మరమ్మతులు చేసేలా పనులు మొదలు పెడతారు.

10 రోజుల్లో నీరు విడుదల

పీఏబీఆర్ కుడి కాలువకు ఈ నెల 1న నీరు విడుదల చేసిన సంగతి తెలిసిందే. 7న తెల్లవారుజామున కూడేరు మండలం జల్లిపల్లి సమీపాన ఈ కాలువ 4 కి.మీ. వద్ద గట్టు తెగింది. తాత్కాలిక మరమ్మతు చేసేందుకు అవకాశమే లేదని భావించారు. శాశ్వత మరమ్మతు తప్పనిసరి అని అధికారులు తేల్చారు. ఈ విషయాన్ని కలెక్టర్, జలవనరుల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రానున్న పది రోజుల్లో కుడి కాలువకు నీరు విడుదల చేసేలా తగిన మరమ్మతులు చేయనున్నారు. 2 మీటర్ల మేర గట్టు కోతకు గురైంది. ఈ ప్రాంతంలో తొలుత కనీసం రెండు మీటర్ల ఎత్తు కొత్త గట్టు నిర్మిస్తారు. ఈ కాలువ ఎత్తు 5.8 మీటర్లు ఉంది. సత్వరమే రెండు మీటర్లు ఎత్తి నిర్మించి.. నీరు వదులుతారు. ఆ తర్వాత కూడా తక్కిన పనులను పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు.

దస్త్రాల పరిష్కారంలో వెనకడుగు

కలెక్టర్‌కు 22.. జేసీకి 19వ ర్యాంకు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన దస్త్రాల (ఈ-ఫైల్) పరిష్కారంలో అనంత జిల్లా వెనుకపడింది. ఇతర జిల్లాలతో పోల్చితే మన జిల్లా కింద స్థానాల్లో ఉండటం ప్రస్తావనార్హం. మంత్రుల తరహాలోనే కలెక్టర్, జేసీల దస్త్రాల పరిష్కారంపై రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు మదింపు చేశారు. ఎవరు ఏ ర్యాంకులో (స్థానం) ఉన్నారో జాబితాను వెల్లడించారు. ఈ ఏడాది సెప్టెంబరు 9 నుంచి ఈ నెల 9 దాకా (మూడు మాసాలు) పరిష్కరించిన దస్త్రాల సంఖ్య ఆధారంగా ఈ మదింపు చేశారు. ఈ ప్రకారం అనంత జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు 930 ఇ-దస్త్రాలు రాగా 862 ఫైళ్లను పరిష్కరించారు. ఒకటి మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు చూపారు. ఒక్కొక్క దస్త్రం పరిష్కారానికి ఐదు రోజుల 22 గంటలు 60 నిమిషాలు పట్టింది. మొత్తం 26 జిల్లాల్లో కలెక్టర్ 22వ ర్యాంకులో ఉన్నారు. కలెక్టర్ ఈ ఏడాది సెప్టెంబరు 13న బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.

జేసీ కొంచెం పర్వాలేదు!

కలెక్టర్ మూడు మాసాల క్రితమే బాధ్యతలు తీసుకున్నారు. జేసీ శివనారాయణ శర్మ మాత్రం 2024 ఆగస్టు 21న విధుల్లో చేరారు. జేసీ మూడు మాసాల దస్త్రాల పరిష్కారాన్ని పరిగణలోకి తీసుకుంటే... రాష్ట్రస్థాయిలో 19వ ర్యాంకులో నిలబడ్డారు. మొత్తం 616 దస్త్రాల్లో 607 పరిష్కరించారు. తక్కినవి పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్కొక్క దస్త్రం పరిష్కారానికి ఐదు రోజుల 6 గంటల 57 నిమిషాలు పట్టింది. ఈయన విధుల్లో చేరిన నాటి నుంచి దస్త్రాల పరిష్కారాన్ని పరిశీలిస్తే.. మొత్తం 4,822 దస్త్రాల్లో.. 4783 ఫైళ్లను పరిష్కరించినట్లు నమోదు చేశారు. సగటున ఒక్కో దస్త్రం పరిష్కారానికి 4 రోజుల ఏడు గంటల 54 నిమిషాల సమయం పట్టింది.

ERA INTERNATIONAL SCHOOL
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004,
Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com

WANTED
EXECUTIVE OFFICERS/PROS
A leading institution providing excellent education since a decade is looking for dynamic and result -oriented Marketing Executive Officers/Public Relations Officers (PROs) to join our school admissions & outreach team

Location : ANANTAPUR
District Salary: 15 K to 30K + Incentives+ Food
Responsibilities:
- Lead Local Promotional Campaign
- Coordinate School Visits & Parent Interactions
- Manage Apartment & Community Engagement Drives

Interested Candidates may call or Whatsapp 7095399991

ERA INTERNATIONAL SCHOOL
WE ARE HIRING
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004,
Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com

A leading institution providing excellent education since a decade is looking for dynamic candidates

PRINCIPAL / VICE PRINCIPAL
Master's Degree, Age 40-45 preferred, B.Ed/M.Ed with minimum 5 years of experience
PRE-PRIMARY TEACHER
Graduate with PPTIC
PRIMARY (CLASS 1-5) ALL SUBJECTS
Graduate with B.Ed/D.El.Ed
HIGH SCHOOL (CLASS 6-10) ALL SUBJECTS
Graduate / Post Graduate with B.Ed
MUSIC, ART & CRAFT
Technical Qualification in the respective field
OTHERS
Librarian, Graphic Designer, Wellness Counsellor, Special Educator, Computers, Drivers & Cooks

Interested Candidates may call or Whatsapp 7095399991

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు

పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

SUNDRAM FINANCE LTD. 1) Mahindra Alfa 3 Wheeler Model 2025 AP39WC5780, 2) Mahindra Alfa Mahindra 3 Wheeler Model 2025 AP39WD3424. 3) Mahindra Supro Profit Maxi Truck Model 2025 AP39WB5810. Cell: 9440909743, 7382837401.

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డ్ ట్రేడింగ్ కు ✆: 7382114647.

REAL ESTATE

LAND FOR SALE

ATPజిల్లా ఆత్మకూరు హైవేకి దగ్గర 3 ఎకరాలు 11 ఎకరములు వ్యవసాయ భూమి అమ్మబడును. Cell: 9440823006/ 8008538019.

WANTED

హిందూపూర్ చుట్టూ లేపాక్షి ఆనుకొని 10 నుండి 15 ఎకరాల భూమి అవసరం. ✆ 9663614614

TO LET

అనంతపురంలో బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు అతిదగ్గరలో వేణు గోపాల్‌నగర్, పాతూరు నందు 1 BHK పెంట్‌హౌస్ (2nd Floor) బాడుగకు ఇవ్వబడును. ✆: 6300413604, 9493832318.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ : 8121618919, 8978043042.

Wanted Managers & Sales Staff for Anantapur Biggest Furniture Store MAMATHA FURNITURE. 2 Yrs Exp & Computer Skills. Sal: Upto 25K + Incentives. Interview: 14 & 15th Dec. @ 11 Am - 4 Pm. # Gooty Road, Opp: Market Yard, ATP.

ప్రముఖ SMLహోరంలో మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనంతపురం. ✆: 7075183999, 7075184999

Online Mktg. Executive (F) - Degree, అనుభవం 1-3, కంప్యూటర్ జ్ఞానం తప్పనిసరి, Sales Executive (M) - ఫీల్డ్ వర్క్, Degree /MBA. అనుభవం 1 & above Yrs. ఉన్న అభ్యర్థులు అవసరం. ✆: 9100703123.

అనంతపురం నందు పనిచేయుటకు యువతీ/యువకులు కావలెను. Qualification: డిగ్రీ. 8,000 to 25,000. Contact: 8500242049.

FACULTY/ TEACHERS

Wanted: Tutors, Social, Computer Faculty to Teach upto Class10 (CBSE). Montessori Elite EM School, Gollapalli, ATP. ✆: 9866676304, 7386261972.

URGENTLY WANTED TEACHER For ENGLISH in 6th to 9th EM Classes. Trained (or) Un-Trained (Graduate/Post Graduate) Also Preferable. But 2 years Teaching Experience Must. For Staying Gent Teachers Providing Free Food & Accommodation. Daily Travelling 30 KM (TA) Extra Paying. Contact: VIGNAN EM HIGH SCHOOL, SOMANDEPALLI, NEAR PENUKONDA, SRI SATHYA SAI (Dist), A.P. ✆: 83099 13221, 93479 86668.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలలోని విషయాలను పాఠకులు తగిన జాగ్రత్తలు తీసుకుని సంప్రదించవలసిందిగా సూచన.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్‌రెడ్డి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లాకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన 2006 నుంచి ఉమ్మడి జిల్లా పీఆర్‌టీయూలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆయన సేవలు గుర్తించి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విష్ణువర్దన్‌రెడ్డి, తిమ్మారెడ్డి అభినందనలు తెలిపారు.

రాయదుర్గం, గుత్తి బస్టాండ్లను ఆధునికీకరించండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం, గుత్తి బస్టాండ్ల ఆధునికీకరణకు నిధులు మంజూరు చేయాలని ఆర్టీసీ కడప జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు వినతి పత్రం అందజేశారు. విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో గురువారం మధ్యాహ్నం ఎండీని కలిశారు. రాయదుర్గం డిపో నుంచి బెంగళూరు, విజయవాడలకు వెన్నెల, సూపర్‌లగ్జరీ స్పెషల్ బస్సులు నడపాలని, కడప జోనల్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న బస్టాండ్లను ఆధునికీకరించాల్సిందిగా ఆయన కోరారు. డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లుగా పూల నాగరాజు తెలిపారు.

ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావుకు వినతి పత్రాన్నిస్తున్న కడప జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు

గ్రామీణ విద్యార్థులకు నవోదయం

రేపే ప్రవేశ పరీక్ష .. 6,634 మంది దరఖాస్తు

లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఈ విద్యాలయంలో సీటు లభిస్తే విద్యార్థి భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. జాతీయ విద్యావిధానం ద్వారా నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే ఈ పాఠశాలల ప్రధాన ఉద్దేశం. అధునాతన పద్ధతుల్లో బోధనలు అందిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం జవహర్ విద్యాలయాల ప్రత్యేకత.

ఆరో తరగతి ప్రవేశానికి..

2026-27 సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశానికి (13వ తేదీ) శనివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. ఆరో తరగతిలో 80 సీట్లకు గాను 6634 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్ష ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుంది. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రానికి ఉదయం 10.30 గంటలకే హాల్‌టికెట్లు తీసుకుని చేరుకోవాల్సి ఉంటుంది.

లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయం

పరీక్షా విధానం

- 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.
- మెంటల్ ఎబిలిటి, గణితం, పేరాగ్రాఫ్స్ ఇలా మూడు విభాగాల్లో 80 ప్రశ్నలు ఉంటాయి.
- మెంటల్ ఎబిలిటి(మేధాశక్తి)కి సంబంధించి 50 మార్కులకు గాను 40 ప్రశ్నలు పది విభాగాల్లో ఉంటాయి. ఒక్కొక్క భాగంలో నాలుగు ప్రశ్నలు డయాగ్రమ్స్ రూపంలో ఉంటాయి.
- గణితం సంబంధించి 25 మార్కులకు గాను 20 ప్రశ్నలు ఉంటాయి.
- పేరాగ్రాఫ్స్ (గద్యభాగాలు)కు సంబంధించి 25 మార్కులకు గాను 20 ప్రశ్నలు ఉంటాయి.

దళారుల మాటలు నమ్మొద్దు

నవోదయ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉన్న సమయాన్ని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకుంటే ఎక్కువ మార్కులు సాధించవచ్చు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి అభ్యర్థుల ఎంపిక వరకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌ఈ) చూసుకుంటుంది. ఎంపికలో పైరవీలకు తావుండదు. పరీక్ష పూర్తిగా పారదర్శకంగా జరుగుతుంది. ప్రవేశాలు కల్పిస్తామని మాటలు చెప్పే దళారులను నమ్మొద్దు.

- నాగరాజు, ప్రిన్సిపల్, జవహర్ నవోదయ విద్యాలయం, లేపాక్షి

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా వెంకట్ నియామకం

రాంనగర్, అశోక్‌నగర్ : ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా వడ్డె వెంకట్ (తెదేపా) నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన 1994 నుంచి తెదేపాలో క్రియాశీలకంగా పనిచేశారు. గతంలో తెలుగు విద్యార్థి సంఘం, టీఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగు యువత, వడ్డెర సాధికార రాష్ట్ర కమిటీల్లో చురుగ్గా పనిచేశారు. రాష్ట్ర తెదేపా గుర్తించి గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమించడంపై వెంకట్ హర్షం వ్యక్తం చేశారు. వెంకటేశ్‌ది స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ. కాగా ప్రస్తుతం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటారు. పార్టీలో తనను గుర్తించి ఛైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మంత్రులకు ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో గ్రంథాలయాలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఏర్పడింది.

రూ.19.75 లక్షలు డ్రిప్ ఎరువుల అమ్మకం నిలుపుదల

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం డివిజన్‌లో రసాయన ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాల్లో గురువారం రెండో రోజు గుత్తి వ్యవసాయ సబ్ డివిజన్ ఏడీఏ వెంకట్రాముడు, అనంతపురం గ్రామీణం ఏవో వెంకట్ కుమార్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతపురం గ్రామీణం తపోవనంలో సుముఖ ఫార్మ్ ప్రొడక్ట్ లిమిటెడ్, గుత్తిరోడ్డులోని ఎస్ఎంఆర్, టీఆర్ అగ్రి న్యూట్రిన్స్ లిమిటెడ్, న్యూఇండియా క్రాప్ లిమిటెడ్ దుకాణాల్లో తనిఖీలు చేశారు. లైసెన్సులు, '0' ఫారం, బిల్లు పుస్తకాలు, ఎరువుల నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. అయితే లైసెన్సుకు కంపెనీకి సంబంధించిన '0' ఫారం జతపరచక పోవడం గుర్తించారు. ఏ కంపెనీ నుంచి ఏఏ రకాల ఎరువులు ఎంతెంత వచ్చిందన్నది డీలర్ల వద్ద కాగితమే లేకపోతే ఎరువులు ఎలా అమ్ముతారని ఏడీఏ వెంకట్రాముడు డీలర్లను ప్రశ్నించారు. సుముఖ ఫార్మ్ ప్రొడక్ట్ లిమిటెడ్ దుకాణంలో రూ.19,75,522 విలువైన 11.81 మెట్రిక్ టన్నులు డ్రిప్‌లో కరిగే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశామని ఏడీఏ తెలిపారు. అందుకు సంబంధించిన రికార్డులు చూపే వరకు నిలుపుదల చేసిన ఎరువులు అమ్మకూడదని డీలరుకు సూచించారు.

సుముఖ ఫార్మ్ ప్రొడక్ట్ దుకాణంలో ఎరువుల్ని పరిశీలిస్తున్న ఏడీఏ వెంకట్రాముడు, ఏవో వెంకట్‌కుమార్

రైల్వే ఉద్యోగులకు అత్యాధునిక వైద్యసేవలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లులోని రైల్వే డివిజనల్ ఆసుపత్రిలో కల్పించిన సౌకర్యాలను ఉద్యోగులు, కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాదు జోనల్ చీఫ్ ప్రిన్సిపల్ మెడికల్ డైరెక్టరు నిర్మలారాజారాం, డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. రైల్వే ఆసుపత్రిలో రూ.2 కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఐసీయూ భవనాన్ని, అధునాతన పరికరాలను వారు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఉద్యోగులు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఆసుపత్రిలోనే అత్యవసర చికిత్స పొందడానికి సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు రోగులకు వైద్యం అందించడంలో ఎలాంటి జాప్యం చేయకుండా చికిత్సచేసి వారి నుంచి మెప్పు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఏడీఆర్‌ఎం సుధాకర్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కోఆర్డినేషన్ శ్రీనివాస్, గతిశక్తి అధికారి రామకృష్ణ, సీనియర్ డీఎస్టీఈ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీయూను ప్రారంభిస్తున్న సికింద్రాబాద్ జోనల్ చీఫ్ ప్రిన్సిపల్ మెడికల్ డైరెక్టరు నిర్మలా రాజారాం

కోడిగుడ్ల పరిమాణంలో ఈ తేడాలు ఏంటి?

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాన్ని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం ఉదయమే ఆమె పాఠశాలకు చేరుకున్నారు. నేరుగా వంట గదికి వెళ్లారు. కూరగాయలు, వంటనూనెలు, బియ్యం, చింతపండు, మసాల దినుసలను పరిశీలించారు. కోడిగుడ్ల ట్రేలను తనిఖీ చేసి పరిమాణంలో తేడాను గుర్తించారు. ట్రేలను తూకం కూడా వేయించారు. కొన్ని గుడ్లు చాలా చిన్నవిగా ఉన్నట్లు గుర్తించారు. ఇలాంటి వాటిని గుత్తేదారుడికి వెనక్కి పంపాలని ఆదేశించారు. భోజనం తినే హాలును కూడా పరిశీలించారు. చింతపండులో గింజలు ఎక్కువగా ఉన్నట్లు గమనించారు. ఈ చింతపండు ఎక్కడి నుంచి తెప్పిస్తున్నారని ప్రిన్సిపల్ సునీతను ప్రశ్నించారు. ఈ చింతపండు కడప నుంచి ప్రభుత్వమే సరఫరా చేస్తోందని వివరించారు. తాజా కూరగాయలు తెప్పించి కూరల్లో వాడాలన్నారు. ఆహారం రుచుల్లో, పరిమాణంలో తేడాలు రాకుండా చూడాలన్నారు. పిల్లలకు అడిగినంత భోజనం వడ్డించాలని సూచించారు. ఆమెతో పాటు ఐసీడీఎస్ అధికారులు, అధ్యాపకులు ఉన్నారు.

సిబ్బందిని ప్రశ్నిస్తున్న గంజిమల దేవి

గర్భిణితో లంచం డిమాండ్

☛ ఇద్దరు పొరుగు సేవల సిబ్బంది తొలగింపు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాన్పుల వార్డులో పనిచేస్తున్న ఇద్దరిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పదిరోజుల క్రితం కాన్పు కోసం అనంతపురం నగరానికి చెందిన ఓ గర్భిణి ఆసుపత్రిలో చేరగా.. చికిత్సలో భాగంగా ఆమెను డబ్బు ఇవ్వాలని తీవ్రంగా డిమాండ్ చేశారు. ఆమె భర్త పేదవాడినని చెబుతున్నా డబ్బు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి ఇప్పించుకున్నారు. ఆసుపత్రి నుంచి ఆమె డిశ్చార్జ్ అయిన తర్వాత భర్త ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యంకు ఫిర్యాదు చేశారు. ఫోన్‌పే ద్వారా చెల్లించడంతో తగిన ఆధారాలు కూడా ఆయన అందించారు. అంతర్గత విచారణ జరిపిన తర్వాత ఎంఎన్‌ఓ నరసింహులు, ఎఫ్‌ఎన్‌ఓ పార్వతిలను ఉద్యోగాల నుంచి తొలగించారు. సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఏఓ మల్లికార్జునరెడ్డి, ఆర్‌ఎంఓ హేమలతలు స్వయంగా విచారణ నిర్వహించి నిర్ధారించిన తర్వాత వారిని విధుల నుంచి తొలగించారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేటి (శుక్రవారం) ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు. 10 గంటలకు శ్రీవారికి ఆర్జిత కల్యాణోత్సవం. దర్శన వేళలు.. ఉదయం 6 నుంచి 6.30 వరకు, 9 నుంచి మధ్యాహ్నం 2.30, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 9గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వ దర్శనం.

ప్రేమ పేరుతో.. నయవంచన

● యువతిపై వేర్వేరుగా ముగ్గురి అత్యాచారం ● ఆలస్యంగా వెలుగులోకి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రేమ, పెళ్లి పేరుతో ఓ యువతిని ముగ్గురు వ్యక్తులు వంచించారు. ప్రేమిస్తున్నామంటూ మోసపూరిత మాటలతో వేర్వేరుగా అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బస్సులో ఒకరు, ఆటోలో ఒకరు, కళాశాలలో ఒకరు పరిచయమైన నిందితులు మంచిగా నటిస్తూ అఘాయిత్యానికి పాల్పడ్డారు. తాడిపత్రి నియోజకవర్గానికి చెందిన ఓ యువతి అనంతపురం నగరంలో డిప్లొమో రెండో సంవత్సరం చదువుతోంది. రోజూ సొంతూరు నుంచి కళాశాలకు వచ్చి వెళ్తుంటుంది. ఈ క్రమంలో పాతూరులోని ఆటోడ్రైవర్ గురుమోహన్ పరిచయమై, ప్రేమపేరుతో దగ్గరయ్యాడు. ఈనెల 2న కళాశాల నుంచి పంపనూరుకు ఆటోలో తీసుకెళ్లాడు. సాయంత్రం ఇంటికి వెళ్లడానికి ప్రయత్నించిన యువతని తన ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై బలవంతంగా అత్యాచారం చేశాడు. మరుసటి రోజు (3న) సొంతూరికి వెళ్లడానికి బస్సెక్కించాడు. తాడిపత్రి చేరుకున్న బాధితురాలు ఇంటికి వెళ్లడానికి భయపడి అప్పటికే బస్సులో పరిచయమైన ప్రదీప్ (శింగనమల) దుకాణం వద్దకు వెళ్లింది. దీన్ని ఆసరాగా తీసుకుని తాను ఉంటున్న అద్దె గదికి తీసుకెళ్లి ప్రేమిస్తున్నానంటూ చెప్పి శారీరకంగా కలిశాడు. అనంతరం ఆమెను కడపకు వెళ్లే బస్సు ఎక్కించాడు. కడపకు చేరుకున్న యువతి అక్కడ నుంచి తిరుపతికి వెళ్లింది. అక్కడ అప్పటికే కళాశాలలో పరిచయమున్న బ్రహ్మానాయుడు (కదిరి తాలుకా)కు ఫోన్ చేయగా, అతడు బాధితురాలిని తాను నివాసం ఉంటున్న గదికి తీసుకెళ్లాడు. 'నువ్వంటే ఇష్టం.. పెళ్లి చేసుకుంటాను' అంటూ 4 నుంచి 7 వరకు గదిలో ఉంచుకుని అత్యాచారం చేశాడు. బాధితురాలు అక్కడ నుంచి తాడిపత్రి పట్టణానికి చేరుకుని స్నేహితురాలి ఇంట్లో ఆశ్రయం పొందింది. ఇంతలో యువతి కుటుంబ సభ్యులు నగరంలో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. చివరికి బాధితురాలు తన కుటుంబ సభ్యులను కలిసి ముగ్గురి బాగోతాలను బయటపెట్టింది. దీంతో పోలీసులు ముగ్గురిపై పోక్సో కేసు నమోదు చేశారు.

భూ సేకరణ, బదలాయింపుపై శ్రద్ధ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో అభివృద్ధి పనుల కోసం ఎంపిక చేసిన భూసేకరణ, బదలాయింపు సత్వరమే పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జేసీ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో కలెక్టరేట్ కీలక అధికారులు, ఆర్డీఓ, తహసీల్దార్లతో వీసీ నిర్వహించారు. పీజీఆర్‌ఎస్‌కు సంబంధించిన రీ ఓపెన్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జేసీ అన్నారు. రీసర్వే చేస్తున్న మూడు విడతల గ్రామాల్లో అన్ని రకాల పనులు త్వరగా పూర్తి చేయాలి. జాతీయ రహదారులు, రైల్వే, నెడ్‌క్యాప్.. వంటి ప్రాజెక్టులకు తగిన భూమిని సేకరించాలి. సేకరించిన భూమిని బదలాయించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఏ సమస్య, పనులు పెండింగ్ ఉండటానికి వీలులేదన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి డీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి, కేఆర్‌ఆర్‌సీ ఉప కలెక్టర్ తిప్పేనాయక్, సర్వే ఏడీ రూప్లానాయక్, పీజీఆర్‌ఎస్ ఇన్‌ఛార్జి జయశ్రీ, కలెక్టరేట్ భూమి విభాగం పర్యవేక్షకుడు రియాజుద్దీన్, పాల్గొన్నారు.

నలుగురు విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: నగరంలోని ఓ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. సంక్షేమ వసతి గృహంలో ఉంటూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నారు. వారు సక్రమంగా చదవడం లేదని వారం రోజుల క్రితం అధికారులు తల్లిదండ్రులకు అధికారులు ఫిర్యాదు చేశారు. మనస్తాపానికి గురైన ఆ విద్యార్థినులు రెండు రోజుల క్రితం సూపర్ వాస్మోల్ సేవించారు. అనంతరం వారే ఆసుపత్రికి వెళ్లి మందులు తెచ్చుకున్నారు. స్వల్ప అస్వస్తతతోనే ఉన్నందున గురువారం ప్రభుత్వ ఆసుపత్రికెళ్లి రక్త పరీక్షలు చేయించుకున్నారు. రక్తపరీక్షలు చేయించుకొనే సమయంలో అసలు సంగతి వెలుగులోకొచ్చింది. ప్రస్తుతం ఆసుపత్రిలో వారు చికిత్స పొందుతున్నారు. ప్రాణపాయం లేదని వైద్యులు తెలిపారు.

మస్కట్ నుంచి తిరిగొచ్చిన జుబేదాబేగం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: మస్కట్‌లో చిత్రహింసలతో నరకయాతన పడుతున్న జుబేదా బేగం ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం అండతో బుధవారం రాత్రి గుంతకల్లుకు చేరుకుంది. గురువారం గుంతకల్లు ఈద్గా మసీదులో తెదేపా మైనార్టీ నాయకులు, జుబేదాబేగం, ఆమె కుటుంబ సభ్యులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. మైనార్టీ నాయకులు ఫ్రూట్ మస్తాన్, గుజిరి ఖాజా మాట్లాడుతూ జుబేదాబేగంను గుమ్మనూరు జయరాం సహకారంతో గుంతకల్లుకు తీసుకువచ్చినట్లు తెలిపారు. స్వదేశానికి తీసుకునిరావడానికి కృషి చేసిన కూటమి ప్రభుత్వానికి జుబేదాబేగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఉండటానికి ఇల్లు లేదని, అప్పులు ఉన్నాయని ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మైనార్టీ నాయకులు అభయమిచ్చారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు సద్దాం, ఫజులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మైనార్టీ నాయకులు, జుబేదాబేగం

APS RTC

టెండరు ప్రకటన

అనంతపురం జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, ఖాళీ స్థలములలో వ్యాపారములు చేసుకొనుటకు మరియు మరుగుదొడ్ల నిర్వహణకు అనుభవం ఆసక్తి కలిగిన వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములో తేది.12-12-2025 నుండి తేది.26-12-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.27-12-2025న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం,అనంతపురం నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https:// www.apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.O2/437(04)/2025-DPTO(A), తేది:02-12-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, అనంతపురం, అనంతపురం జిల్లా.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION

Tender Notice

SEALED BIDS ARE INVITED FOR MAINTENANCE OF FOLLOWING PARKING PLACES

The interested Agencies/Contractors having valid registration may obtain tender schedule in the Municipal Office by paying schedule cost Rs:-5,000/- in the fame of Demand Draft in Favor Commissioner AMC (or) Municipal Challan in the following dates for maintenance of parking places at **1) Municipal Complex cellar, 2) Flower shop to Petrol bunk at Municipal complex, 3) Keerthy medical shop, 4) Bangalore Bakery Sweet Shop, 5) PTC Compound near Gangamma temple, 6) More shop Nadimivanka, 7) Side berms of KLD to Bellary bypass, 8) Arts college main gate to Nalanda college, 9) Railway station to Saifulla bridge, 10) under Saifulla flyover, 11) Raghuveera Towers, 12) Satya shop to Bommana Shop, 13) Anantapur club to lalithakalaparishath, 14) Municipal office Opposite, 15) Church to Ambedkar Statue, 16) DMHO TO Telugutalli statue, 17) Under Ambedkar flyover Judge Quarters, 18) Gandhi statue to CD hospital, 19) Chennakesava swamy temple, 20) One way to Triveni Bridgem, 21) Junior college Compound & 22) Arts college opposite** in Ananthapuramu Municipal Corporation limits.

i Schedule Cost (Non-Refundable) Rs. 5,000/-

ii Tender schedule issue date from 15-12-2025 to 22-12-2025 up 4.30 AM

iii Last date of submission of Tender Document 22-12-2025 @ 4.30 PM

iv Tender Opening Date: 22-12-2025 @ 6.00 PM

The Commissioner Ananthapuramu Municipal Corporation reserves all rights to cancel, reject or postpone and to fix up any special conditions for the above work on administration grounds.

Contact details: 9849906626, 9849907033,

Sd/- Commissioner Municipal Corporation, Anantapuramu

ఆటో బోల్తాపడి బాలుడి మృతి

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే : మండలంలోని మల్లికేతి గ్రామ సమీపంలో నాగలాపురం ప్రధాన రహదారిలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఫైజాన్(12) అనే బాలుడికి తీవ్ర రక్త గాయాలు కాగా హుటాహుటిన బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతిచెందాడు. కుటుంబసభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటకలోని నాగసముద్రం గ్రామానికి చెందిన హస్సేన్ అనే అతను గురువారం సాయంత్రం తన కుటుంబసభ్యులతో కలిసి ఆటోలో బొమ్మనహాళ్ మండలం దర్గావన్నూరు గ్రామంలోని దైవ దర్శనానికి వెళుతుండగా మార్గమధ్యలో మల్లికేతి గ్రామ సమీపంలోని ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఫైజాన్ అనే బాలుడికి తీవ్ర రక్తపు గాయాలు కాగా, హుటాహుటిన బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు వారు తెలిపారు. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. దీనిపై పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.

ఆర్టీసీ బస్సు కిందపడి ఒకరు..

ఈశ్వరప్ప

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయదుర్గం- కణేకల్లు ప్రధాన రహదారిలోని టి.వీరాపురం గ్రామ సమీపంలో ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు కింద పడి అదే గ్రామానికి చెందిన బోయ ఈశ్వరప్ప(45) దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు, గ్రామ ప్రజలు తెలిపిన వివరాల మేరకు మృతునికి భార్య, కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. మేకల పోషణతో జీవనం సాగించేవారు. ద్విచక్ర వాహనంలో బస్సును ఓవర్‌టేక్ చేస్తూ అదుపుతప్పి బస్సు ముందు చక్రం కిందపడి అక్కడికక్కడే మరణించాడు. మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకునే లోపు ప్రమాదం జరిగి మరణించడంతో బంధువులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

చరణ్

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కొలిమిగుండ్ల మండలం రామాపురానికి చెందిన బండి చరణ్(20) బంధువులతో కలిసి ద్విచక్రవాహనంలో బంధువులతో కలిసి తాడిపత్రికి బయలుదేరి వచ్చారు. సజ్జలదిన్నె గ్రామ సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ద్విచక్రవాహనం ఢీకొంది. దీంతో చరణ్‌కు తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్రవాహనంలో ఉన్న మద్దిలేటికి స్వల్ప గాయాలవ్వగా మరో ఇద్దరు చిన్నారులు బయటపడ్డారు. గమనించిన స్థానికుల వెంటనే గాయపడిన మద్దిలేటిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

(c) eenadu

రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా శారదామాత జయంతి

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని క్షేమపురం పాఠశాల వద్ద గల శ్రీరామకృష్ణ మఠంలో గురువారం శ్రీశారదమాత జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వామీఅర్చనానంద ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శారదామాత గురించి వివరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పోరాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటరు జాబితా తయారీకి సహకరించండి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: తప్పుల్లేని ఓటరు జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఓటరు నమోదు అధికారి రవిశంకర్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు మ్యాపింగ్ జరుగుతోందని, రెండు చోట్ల ఓట్లు, మరణించిన వారి ఓట్లను తొలగించేందుకు బీఎల్వోలకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. జాబితాలో మార్పులతో పాటు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఈడీటీ సుజాత, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండలో ఈశ్వరమ్మ ఆలయం నుంచి అంబేడ్కర్ నగర్‌కు వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభానికి పక్కనే తీగలు అల్లుకొని ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని తొలగించాలి. - ఉమామహేశ్, ఉరవకొండ

సమాధానం: పరిశీలించి, తీగలను తొలగించేస్తాం. - సత్యం, విద్యుత్తు ఏఈఈ

సమస్య: వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద గుంతకల్లు ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. మరమ్మతులు చేయించండి. - మధు, ఉరవకొండ

సమాధానం: గుంతలను పరిశీలించాం. వాటికి ప్యాచ్‌లు వేయించి, ప్రమాదాలకు అవకాశం లేకుండా చూస్తాం.
- నాగభూషణ, ఆర్‌అండ్‌బీ ఏఈఈ

– న్యూస్‌టుడే, ఉరవకొండ

అటవీ అధికారులకు జింక పిల్ల అప్పగింత

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన వెస్ట్ నాగరాజు వరి పొలంలో గురువారం జింక పిల్లను కుక్కలు వెంటాడుతూ ఉండగా రైతు కుక్కల బారి నుంచి రక్షించి బొమ్మనహాళ్ పోలీసులకు అప్పగించారు. ఎస్సై నబీరసూల్ రాయదుర్గం అటవీ శాఖ సిబ్బందికి జింకను అప్పగించారు. కుక్కల దాడి నుంచి జింక పిల్ల ప్రాణాన్ని కాపాడిన రైతు నాగరాజును పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది అభినందించారు. వన్య ప్రాణులను ప్రతి ఒక్కరు కాపాడాలని ఎస్సై కోరారు.

ధర్నాకు వెళ్లేందుకు అనుమతివ్వాలి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారించాలని ఈనెల 16న మంగళవారం సీసీఎల్ఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని, అందుకు అనుమతి ఇవ్వాలంటూ వీఆర్‌ఏలు తహసీల్దారు భాస్కర్‌కు వినతిపత్రాన్ని గురువారం సమర్పించారు.

ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనాలి

కణేకల్లు, న్యూస్‌టుడే: చిన్న, సన్నకారు రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఏపీ రైతు సంఘం, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆదర్శభారతి సొసైటీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. సకాలంలో గోనెసంచులు పంపిణీ చేయాలన్నారు.

శివారు కాలనీలు.. సమస్యల లోగిళ్లు

■ విద్యుత్తు స్తంభాలు లేక ఇక్కట్లు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శివారు కాలనీలపై అధికారుల నిర్లక్ష్యం కారణంగా మౌలిక వసతులు నోచుకోవడంలేదు. దీంతో కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కాలనీలు ఏర్పడి 15 నుంచి 20 ఏళ్లు గడుస్తున్నా నేటికీ సరైన వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన విద్యుత్తు సరఫరాలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. తమ నుంచి బిల్లులు, పన్నులు వసూలు చేస్తున్న అధికారులు వసతులు కల్పించడంలో పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వాల్మీకి నగర్, వాణి పాఠశాల వెనుక, సిద్ధేశ్వర కాలనీ చివరన నివసిస్తున్న ప్రజలు నేటికీ అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల విద్యుత్తుస్తంభాలు లేకపోవడంతో గత్యంతరంలేక కట్టెలను పాతుకుని వాటిపై తీగలను ఏర్పాటు చేసుకున్నారు. మరికొన్ని చోట్ల స్తంభాలు ఉన్నా విద్యుత్తు తీగలు ఏర్పాటు చేయలేదు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వాణి పాఠశాల వెనుక కట్టెలే విద్యుత్తు స్తంభాలుగా

అవసరం ఓ చోట.. అలంకారంగా మరోచోట

వాల్మీకి నగర్‌లో కేజీబీవీకి వెళ్లే దారిలో గతంలో విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేశారు. అయితే నేటికీ వాటికి తీగలు లాగలేదు. మరో ప్రాంతంలో వాణి పాఠశాల వెనుక విద్యుత్తు స్తంభాలు లేకపోవడంతో స్థానికులే కట్టెలను స్తంభాల మాదిరి ఏర్పాటు చేసుకుని కనెక్షన్లు తీసుకున్నారు. ప్రతి నెలా తాము బిల్లులు చెల్లిస్తున్నా, స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం

- బాలచంద్ర, ట్రాన్స్‌కో ఏఈ, రాయదుర్గం

వివిధ పరిస్థితుల్లో స్తంభాలను నాటాం. ఆర్డీఎస్ కింద ఓ పథకంలో భాగంగా వాల్మీకి నగర్‌లో స్తంభాలను నాటాం. అయితే అనుమతులు రాకపోవడంతో అర్ధాంతరంగా ఆపేశాం. వాణి పాఠశాల వెనక క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్టమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడుతో** పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.
అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.
న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

కూడేరు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అహగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 13-12-2025 తేదీన (శనివారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

రాయదుర్గం: 2010, అంతకు ముందు ప్రభుత్వం నియమించిన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం ఆ సంఘం కార్యాదర్శి టి.రామాంజినేయులు ఆధ్వర్యంలో ఏపిటిఎప్ జోనల్ సమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏపిటిఎప్ నాయకులు జి.మోహన్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసులు, బి.ఆనందరావు తదితరులు మాట్లాడారు. సెలవు, పండగ రోజుల్లో పదవతరగతి ప్రత్యేక తరగతులు నిర్వహించరాదన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి

ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కాసింపీరా, అనిల్‌కుమార్, కె.పి.రమేష్, రామకృష్ణనాయకుడు, మల్లికార్జున, ఆంజనేయులు, టి.సునీల్, పాండు, సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.

ఉండబండలో వ్యక్తిపై దాడి

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో గురువారం రాత్రి గోపాల్ అనే వ్యక్తిపై పలువురు దాడి చేశారు. గాయపడిన అతణ్ని కుటుంబ సభ్యులు ఉరవకొండ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు.

మీ ఇళ్లల్లోనూ రుచిలేని భోజనం తింటారా?

బెళుగుప్ప(ఉరవకొండ), న్యూస్‌టుడే: మీ ఇళ్లల్లోనూ రుచిలేని భోజనాన్నే తింటారా? గడువు ముగిసిన ఆహార వస్తువులనే వంటకు ఉపయోగిస్తారా? అంటూ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఆమె బెళుగుప్ప మండలం కాలువపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, గడువు దాటిన కందిపప్పును వినియోగించడాన్ని గుర్తించారు. దాన్ని వంటకు ఎలా వినియోగిస్తారని కార్యకర్తపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంగన్‌వాడీ కార్యకర్త, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. చౌకధాన్యపు డిపోలను తనిఖీ చేశారు. ఒక దుకాణంలో 1631 కిలో బియ్యం, 267 కిలోల జొన్నలు, 160 కిలోల రాగులు లేని కారణంగా 6ఏ కేసు నమోదు చేశారు. మరో దుకాణంలో 29 పామాయిల్ ప్యాకెట్లు, బియ్యం 155 కిలోలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు.

కళ్యాణదుర్గం : భోజనం పరిశీలిస్తున్న ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి

జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. దానిని తిని, రుచి లేని ఆహారాన్ని వడ్డిస్తున్నారని అక్కడి అధికారులపై మండి పడ్డారు. ఆమె వెంట తహసీల్దార్ అనిల్‌కుమార్, జిల్లా ఉప విద్యాధికారి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

రాయదుర్గం గ్రామీణం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు విద్యార్థులకు, పిల్లలకు, ప్రజలకు అత్యంత చేరువ కావాలనే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి అన్నారు. రాయదుర్గం బళ్లారి రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, మండల పౌర సరఫరాల శాఖ గోదాంను ఆమె జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లారెడ్డితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఆమె రాయదుర్గం ర.భ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు.

కళ్యాణదుర్గం : పట్టణంలోని ఆదర్శ పాఠశాలను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఆ పాఠశాల ఆవరణలో వసతి గృహంలో భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం కస్తూర్బాగాంధీ విద్యాలయంలోనూ భోజనం నాణ్యతను పరిశీలించి, పలు సూచనలు చేశారు.

విద్యార్థులకు చేయూత

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిస్వార్థ ఫౌండేషన్ ఉచిత ట్యూషన్‌కు వస్తున్న పేద విద్యార్థులకు సామాజిక కార్యకర్త చింతగింజల కేశవ్ పలకలు, పరీక్ష రాసే అట్టలను గురువారం అందించారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చూస్తామని ట్యూషన్ ఉపాధ్యాయిని పద్మావతి పేర్కొన్నారు. నిస్వార్థ ప్రతినిధులు దాతను అభినందించారు.

విత్తన కాయలను రైతులకు అందిస్తున్న నాయకులు

రాయితీ వేరుసెనగ విత్తనకాయల పంపిణీ

ఉరవకొండ, న్యూస్‌టుడే: రాయితీ వేరుసెనగ విత్తన కాయలను గురువారం ఉరవకొండ మండలం రాకెట్ల రైతుసేవా కేంద్రంలో తెదేపా నాయకులు నెట్టెం రామ్మోహన్, సిసింద్రీ, సుదర్శన్, పాండురంగ, శివప్ప, కొండారెడ్డి రైతులకు పంపిణీ చేశారు. రైతులు నగదు చెల్లించి, స్థానిక ఆర్ఎస్కేల్లోనే విత్తన కాయలను పొందే సదుపాయాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో రామమూర్తి పాల్గొన్నారు.

వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు తరలిరండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: అనంతపురం పట్టణంలోని గుత్తిరోడ్డులో శుక్రవారం జరగనున్న మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ తెదేపా అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర తదితరులు విజ్ఞప్తి చేశారు. విగ్రహ ప్రతిష్ఠకు నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

ఉరవకొండ న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ కాలనీకి చెందిన 14 ఏళ్ల బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి, ఆమె గర్భం దాల్చడానికి కారణమైన బొమ్మనహాళ్ మండలం శ్రీధరఘట్ట గ్రామానికి చెందిన శివమణి అనే యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ మహానంది గురువారం తెలిపారు. కొన్ని నెలల కిందట తన బంధువుల ద్వారా బాలికకు పరిచయమైన యువకుడు ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి బాలికను గర్భిణిని చేశాడని చెప్పారు. ఈ ఘటనపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

వీధి దీపానికి మరమ్మతు చేయరూ..

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన వీధిలో వీధిదీపం వెలగక పోవడంతో చీకట్లు అలుముకున్నాయి. ఈ దారిలో రాకపోకలకి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి పూట విద్యార్థులు ట్యూషన్ల నుంచి ఇళ్లకు వెళ్లాలంటే చీకటి కారణంగా ఇతర మార్గాల ద్వారా వెళుతున్నారు. వారం రోజులుగా వీధి దీపం వెలగడంలేదని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

కోనాపురం చెరువుకు జలకళ

ఉరవకొండ మండలం కోనాపురం చెరువు కృష్ణాజలాలతో నిండి మరువ పారుతోంది. గత ప్రభుత్వంలో చెరువును నీటితో నింపిన దాఖలాలు లేవు. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకుని హంద్రీనీవా నుంచి నీటిని విడుదల చేయించారు. ఈ ఏడాది కూడా నీరు చేరడంతో చెరువు తొణికిసలాడుతోంది. దీంతో చెరువు పరిధిలోని చిన్నముష్టూరు, కోనాపురం గ్రామ పరిసరాల్లో భూగర్భ జలం పెరిగింది. బోర్లలో నీటి లభ్యత మెరుగుపడింది. తద్వారా వెయ్యి ఎకరాలకుపైగా నీరు అందుతోంది. రైతులు వేరుసెనగ, కందితోపాటు ఉద్యాన పంటలు పండిస్తున్నారు. నీరు పుష్కలంగా ఉండటంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఉరవకొండ

దారిలో గుంతలు.. చోదకులకు ఇబ్బందులు

వజ్రకరూరు మండల పరిధిలోని రాగులపాడు వద్ద గుంతకల్లు- ఉరవకొండ ప్రధాన రహదారిలో గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈదారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. చోదకులు గుంతలను తప్పించే క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై గుంతలకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వజ్రకరూరు

సీపీఎస్ రద్దు చేయాలని పూజలు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: భాగస్వామ్య పింఛన్(సీపీఎస్)ను ప్రభుత్వాలు రద్దు చేయాలని కోరుతూ హైదరాబాద్‌కు చెందిన ఏఐఎన్‌పీఎస్‌ఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రఘునందన్ కూడేరులోని బసాపురం ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం పూజలు చేయించారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఈనెల 15న దిల్లీలో ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నామని, అది విజయవంతం కావాలని పూజలు చేయించినట్లు ఆయన తెలిపారు.

మిరప రైతులు జాగ్రత్తలు పాటించాలి

విడపనకల్లు, ఉరవకొండ, న్యూస్‌టుడే: మిరప పంటకు విల్ట్ సోకిన వేళ రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యాన అధికారిణి ఉమాదేవి, ఏడీ దేవానంద, రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం ఉద్యాన శాస్త్రవేత్తలు రమణ, దినేష్, ఉద్యానశాఖ డివిజన్ అధికారిణి యామిని పేర్కొన్నారు. విడపనకల్లు మండలం ఉండబండ, పాల్తూరు గ్రామాల్లో గురువారం వారు రైతులకు మిరపలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఎలాంటి మందులు పిచికారీ చేయాలి, నీటితడులలో ఎలాంటి విధానం పాటించాలో వివరించారు. మిరప సాలల్లో చివరన అధికంగా నీరు నిలువకుండా చూసుకోవాలన్నారు. ప్రతి రైతు పంట మార్పిడి తప్పనిసరిగా చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉండబండ వన్నూరుస్వామి, పాల్తూరు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మిరప రైతుల్లో అవగాహన కోసం నిర్వహించిన సదస్సులను ఉద్యాన అధికారులు ఓ ప్రముఖ మందుల కంపెనీతో కలిసి చేపట్టడం విమర్శలకు తావిస్తోంది. వారికి సంబంధించిన ఫ్లెక్సీలు, ఫ్లకార్డులు, మందు సీసాల ప్రదర్శన చేపట్టారు.

ఉండబండలో మిరప రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

బెళుగుప్ప(ఉరవకొండ), న్యూస్‌టుడే: పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించడం అభినందనీయమని ఎంపీపీ పెద్దన్న, హెచ్ఎం శ్రీనివాస్‌నాయక్ పేర్కొన్నారు. బెళుగుప్ప మండలం కోనంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అనంతపురానికి చెందిన ప్రమీలమ్మ, గూడూరు నరసింహులు, ఆయన కుమారులు, పూర్వ విద్యార్థులు హరికృష్ణ, శరత్ రూ.1.5 లక్షలతో రేకులషెడ్డు నిర్మించారు. గురువారం పాఠశాల యాజమాన్యం ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేసి, దాతలను ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ వన్నూరుస్వామి, వైస్‌ఛైర్మన్ బాలకృష్ణ, స్థానికులు గోవిందరాజులు, యుగంధర్, భాస్కర్, శరత్, ఎర్రిస్వామి, సురేశ్, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

దాతలను సత్కరిస్తున్న పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు

అర్హులందరూ సొంతింటికి దరఖాస్తు చేసుకోండి

కంబదూరు, న్యూస్‌టుడే: అర్హులై ఇల్లులేని నిరుపేదలు ఎవరైనా ఉంటే ఈ నెల 14 లోపు సంబంధిత అధికారిని కలిసి ఆన్‌లైన్‌లో లాగిన్ చేసుకోవాలని గృహనిర్మాణ శాఖ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలస్యం చేయకుండా గడువులోపు ఆన్‌లైన్‌లో లాగిన్ కావాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జార్జ్ దృష్టికి కొంత మంది సభ్యులు తాగునీటి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో లీలావతి, ఏవో తిప్పయ్య, తహసీల్దారు బాలకిషన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గృహనిర్మాణ శాఖ ఏఈ రామకృష్ణ

'రైతులను ఆదుకోవడంలో విఫలం'

ఉరవకొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని వైకాపా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను సమర్థంగా అమలు చేయకుండా వ్యవసాయాన్ని కుదేలు చేశారని ఆరోపించారు. కంది, మొక్కజొన్న, మిరప లాంటి పంటలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించలేదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ అలసత్వమే ఉందని పేర్కొన్నారు. వాతావరణం అనుకూలించక కందితోపాటు ఇతర పంటల్లో దిగుబడులు తగ్గాయని, రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండు చేశారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం హావళిగి ప్రభుత్వ పాఠశాలలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, ఏఎన్ఎం రామలింగమ్మ, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనకు వంద రోజులు జాతీయ ప్రచార కార్యక్రమం చేపట్టారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై డెమో చేసి తెలిపారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎక్కడైన బాల్య వివాహాలు జరిగితే టోల్‌ఫ్రీ నంబర్ల 1089, 112, 100 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

హోమియో ఆస్పత్రి పరిశీలన

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోళ్ల గ్రామంలో మూతపడిన హోమియో ఆస్పత్రిని ఆ శాఖ జిల్లా అధికారులు గురువారం పరిశీలించారు. ఇటీవలే దీని పై 'ఈనాడులో కథనం' వెలువడడంతో వారు స్పందించారు. సీనియర్ హోమియో వైద్యులు లాల్యానాయక్, యునానే వైద్యులు రఫీక్, ఆయుర్వేద వైద్యాధికారి రామకుమార్ గ్రామానికి చేరుకొని మూతపడిన ఆస్పత్రిని, సామగ్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రి ఇక్కడే కొనసాగించేలా చూడాలని తెదేపా మండల కన్వీనర్ వెంకటేశులు, ఎంపీటీసీ ఓబయ్య, గ్రామ పెద్దలు శివన్న, కన్నయ్య, నాగరాజు తదితరులు వినతి ప్రతాన్ని అందజేశారు. వెంటనే పరిశీలించి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వైద్యులు తెలియజేశారు

వైద్యులకు వినతిప్రతం అందజేస్తున్న తెదేపా మండల కన్వీనర్ వెంకటేశులు, గ్రామస్థులు

మార్కెట్‌యార్డులో క్రయ విక్రయాల్లేవ్..

● దృష్టిసారించని అధికారులు
● రైతులకు తప్పని అవస్థలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మార్కెట్‌యార్డులో పంట ఉత్పత్తుల క్రయవిక్రయాలు సాగడం లేదు. రైతులు తాము పండించిన పంటలను ఇక్కడ ఆరబోసుకుంటున్నారు. యార్డు అధికారులు, కమిటీ సభ్యులు ఆ దిశగా దృష్టిసారించకపోవడంతో రైతులకు అవస్థలు తప్పడం లేదు.

ఉరవకొండ నియోజకవర్గంలో 50 వేల మందికి పైగా రైతులు ఉన్నారు. ఇక్కడ హెచ్చెల్సీ, జీబీసీ, హంద్రీనీవా కాలువలతో పాటు వర్షాధారంగా 1.5 లక్షల ఎకరాలకుపైగా పంటలు సాగు చేస్తారు. ప్రస్తుతం కంది, మొక్కజొన్న, వరి పంటలు చేతికి వస్తున్నాయి. పట్టణంతోపాటు చుట్టుపక్కల మండలాల రైతులు పంటల ఉత్పత్తులను గత వారం రోజులుగా మార్కెట్‌యార్డుకు తరలించి ఆరబెట్టుకుంటున్నారు. అయితే క్రయ విక్రయాలు మాత్రం కనిపించవు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో అలాంటి ప్రయత్నమే చేయలేదు. యార్డుకు కమిటీని ఏర్పాటు చేసి చేతులు దులుపుకొన్నారు.

యార్డులో కందులను ఆరబెట్టుకుంటున్న రైతులు

కర్ణాటక మార్కెట్లకు వెళ్లాల్సిందే..

ప్రస్తుతం కంది క్వింటా రూ.6,500 పలుకుతోంది. మొక్కజొన్న రూ.1,700 ఉంది. అయితే ఈ ఉత్పత్తులను అమ్ముకోవడానికి రైతులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కంది అమ్ముకోవడానికి ప్రధాన మార్కెట్ రాయచూరు. అంత దూరం వాహనాల్లో రైతులు పంట ఉత్పత్తులను తరలించడం భారంగా మారుతుంది. స్థానికంగా విక్రయిద్దామంటే దళారులు నిర్దేశించిన ధరలకు, వారు చెప్పే నిబంధనలకు రైతులు ఇబ్బందులు పడాల్సిందే. ప్రభుత్వం చొరవ తీసుకుని యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, వ్యాపారులను రప్పించి క్రయవిక్రయాలు నిర్వహించే దిశగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. దీనిపై యార్డు కార్యదర్శి నారాయణస్వామి వివరణ కోరగా.. కొత్త పాలక వర్గం ఏర్పాటు కాగానే, వారి సహకారంతో వ్యాపారులను రప్పిస్తాం. పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరిగేలా కృషి చేస్తామన్నారు.

'ప్రలోభాలు పెట్టి గెలుపొందారు'

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: వైకాపాలోని పలువురు కౌన్సిలర్లను ప్రలోబపెట్టి తెదేపా ఛైర్మన్ స్థానం దక్కించుకున్నారని వైకాపా సమన్వయకర్త రంగయ్య ఆరోపించారు. గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి వైకాపా కౌన్సిలర్లు ఆ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడారు. తెదేపా నైతికంగా ఓడిపోయిందన్నారు. కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

NAME CHANGE

I **SUGALI LAKSHMANA NAYAK** (old name) S/o SUGALI VENKAT NAYAK, Door No. 9-4-574A, RAJEEV GANDHI COLONY, RAYADURGAM TOWN and MANDAL, ANANTHAPURAMU DISTRICT. ANDHRA PRADESH, Present at Rayadurgam, Anantapur District, Andhra Pradesh. Changing my name from SUGALI LAKSHMANA NAYAK (old name) to **SUGALI LAXMANNAYAK** (New name). Hence forth, I am being called as **SUGALI LAXMANNAYAK** for all purpose.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

తహసీల్దారు అరుణకుమారి బదిలీ

నార్పల, న్యూస్‌టుడే: నార్పల తహసీల్దారు అరుణకుమారిని జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు గురువారం బదిలీ చేశారు. అహుడాకు ఎస్జీటీ అధికారిణిగా స్థానచలనం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె ఏడాది కిందట నార్పల తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈమెపై అనేక ఆరోపణలు వచ్చాయి. నకిలీ ఫ్యామిలీ మెంబర్ ధ్రువపత్రాల జారీ, చామలూరులో ప్రభుత్వ భూములు ఆక్రమించినా చర్యలు తీసుకోకపోవడం, తాజాగా వీఆర్‌ఏ వెంకటరాజు రైతునుంచి లంచం డిమాండు చేస్తూ తహసీల్దారు పేరు ప్రస్తావించి, సస్పెండ్ కావడం జిల్లాలోనే సంచలనంగా మారింది. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశించినా నార్పల జగనన్న కాలనీలో నెలలు గడుస్తున్నా ఆక్రమణలు తొలగించలేదు. దీంతో జిల్లా రెవెన్యూశాఖ అధికారులు ఆమెను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈక్రమంలోనే బదిలీ చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో ఎవరైనా రోడ్డు నియమాలు పాటించకుండా రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పేర్కొన్నారు. గురువారం ఆయన సీబీ రోడ్డులోని పలు ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహన పత్రాలు సరిచూసుకుని బయటకు రావాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, అధిక లోడుతో వాహనాలు నడిపితే శాఖా పరంగా చర్యలు తప్పవన్నారు. గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి, పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: మర్తాడు నుంచి కోటంక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వరకు రోడ్డు గుంతలు పడ్డాయి. ఆలయం వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి. **- నరేష్, మర్తాడు**

సమాధానం: ప్రస్తుతం రూ.3కోట్లతో 600మీటర్ల దూరం రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నాం. పెట్రోలు బంకు వద్ద నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వరకు దాదాపు రూ.4 కోట్లు నిధులకు ప్రతిపాదనలు పంపాం. **- శ్రీనివాసులు, మండల ఇంజినీరు**

సమస్య: గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేక మురుగు రోడ్లపై నిల్వ ఉండటంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. కాలువలు నిర్మించాలని కోరుతున్నాం. **- నరేష్, మర్తాడు**

సమాధానం: గ్రామంలో పర్యటించి నీరు ఉండే చోట కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. **- శివరంజని, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, గార్లదిన్నె

సమస్య: కల్లూరులో రైల్వే భూగర్భ వంతెనలో వర్షం వచ్చినప్పుడు నీరు ఉండడంతో ప్రయాణం ఇబ్బందిగా ఉంటోంది. **- రవి, కల్లూరు**

సమాధానం: రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తాం. **- రామకృష్ణ, రైల్వే సీఎస్‌వో**

– న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

తిలక్‌నగర్.. సమస్యలతో బేజార్!

◆ కాలువలు, రోడ్లు కరవు ◆ అవస్థల్లో కాలనీ వాసులు

తిలక్‌రోడ్డు కూడలిలో దెబ్బతిన్న రోడ్డుపై కష్టంగా రాకపోకలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు పట్టణంలోని తిలక్‌నగర్‌లో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సరైన మురుగు కాలువలు, రోడ్లు సరిగా లేక జనం ఇబ్బంది పడుతున్నారు. గుంతకల్లులోనే అతిపెద్దకాలనీల్లో ఒకటి తిలక్‌నగరే. కాలనీ గుండానే పట్టణానికి చెందిన ప్రధాన మురుగు కాలువ వెళుతోంది. ఈ కాలువపై పలువురు ఆక్రమించి నిర్మాణాలు చేయడంతో పారిశుద్ధ్య కార్మికులు కాలువలోని చెత్తను, మట్టిని తొలగించడానికి ఇబ్బంది పడాల్సి వస్తోంది.

పురపాలిక	: గుంతకల్లు
కాలనీ	: తిలక్‌నగర్
నివాస గృహాలు	: 10 వేలు
జనాభా	: 40 వేలు
వ్యాపార దుకాణాలు	: 150

ప్రధాన సమస్యలివిగో!

● పట్టణంలోని వన్‌వే ట్రాఫిక్ రోడ్డుకు వెళ్లే చోట నాలుగు రోడ్లు కలుస్తున్నాయి. ఇక్కడి రోడ్డులో పెద్ద గుంతలు పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. దీనికి తోడు రోడ్లు ఇరుకుగా ఉండడంతో తరచుగా ట్రాఫిక్ స్తంభిస్తోంది. దీనికి ఆనుకుని ఉన్న మురుగు కాలువ అధ్వానంగా ఉంది. తిలక్‌నగర్ చివరిలో ప్రధాన మురుగు కాలువ ఎక్కువ లోతు, వెడల్పు లేకపోవడంతో వర్షం వచ్చిన సమయంలో నీరు ఇళ్లలోకి వెళుతుంటే ఇళ్లలోని వస్తువులు పాడైపోయి పేదలు నష్టపోతున్నారు.

● కాలనీలోని రవీంద్రనాథ్ ఠాగూర్ మున్సిపల్ పాఠశాలలో నాడు-నేడు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. పాఠశాల ప్రధాన ద్వారం వద్ద మురుగు కాలువలను నిర్మించక పోవడంతో మురుగుతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దుకాణాలకు వాహనాల్లో వచ్చేవారు వారి వాహనాలను నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలంలేక ఇబ్బంది పడుతున్నారు. నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే నిరాశ్రయులకు మున్సిపల్ అధికారులు భోజనాన్ని సరఫరా చేయక పోతుండడంతో వారు నానా ఇబ్బందులు పడుతున్నారు.

● తిలక్‌నగర్‌లోని హిందీ పండిట్ శిక్షణ కళాశాల నాలుగేళ్ల కిందట మూతపడింది. ఫలితంగా హిందీని బోధించే ఉపాధ్యాయులు ఉపాధిని కోల్పోగా హిందీ పండిట్ కోర్సు చేసే నిరుద్యోగులు అవస్థ పడుతున్నారు. దీన్ని తెరిపించడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని వారు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

రోడ్డు, మురుగు కాలువల మరమ్మతుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. పనులను గుత్తేదారుకు అప్పగించాం. పనులను ప్రారంభించే విధంగా చూస్తాం. వన్‌వే ట్రాఫిక్ రోడ్డు పక్కన పాడైపోయిన మురుగు కాలువకు బాగు చేయిస్తాం. పాఠశాల ముందు మురుగు కాలువను నిర్మించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం.
- హరికృష్ణ, మున్సిపల్ ఏఈ

ఆలయంలో జేసీ ప్రత్యేక పూజలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి గురువారం తాడిపత్రికి వచ్చారు. జేసీ భుజానికి శస్త్రచికిత్స చేయడంతో సుమారు రెండు నెలల పాటు తాడిపత్రికి రాకుండా హైదరాబాదులోనే విశ్రాంతి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన రావడంతో పెద్దఎత్తున కార్యకర్తలు ఆయన అభిమానులు స్వాగతం పలికారు. అనంతరం జేసీ స్థానిక బుగ్గరామలింగేశ్వరస్వామి వారిని, సుంకులమ్మపాలెంలోని సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

రహదారుల నిర్మాణానికి నిధులు

బుక్కరాయసముద్రం: శింగనమల నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.10.12 కోట్లు మంజూరు చేసిందని, ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి లోలూరు నుంచి ఆకులేడు గ్రామం వరకు రహదారి నిర్మాణానికి రూ.2.38 కోట్లు, గార్లదిన్నె నుంచి కోటంక వయా మర్తాడు వరకూ రూ.3.86 కోట్లు, వడియంపేట నుంచి పొడరాళ్ల, రేగడికొత్తూరు, ఆకులేడు వరకు రూ.3.88 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో విస్తృతమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతో పాటు ఈటీవీ, ఈనాడు.నెట్, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులు కావలెను.

అర్హత: డిగ్రీ, వయస్సు: 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రచనలో ఆసక్తి, ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి. న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

తాడిపత్రి గ్రామీణం, గుంతకల్లు గ్రామీణం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 13-12-2025 తేదీన (శనివారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

ప్యాసింజర్ రైళ్లు ఆపాలని ఎంపీకి వినతి

యాడికి, న్యూస్‌టుడే : యాడికి మండలం రాయలచెరువు రైల్వేస్టేషన్‌లో పలు ప్యాసింజర్ రైళ్లు ఆపాలని తెదేపా నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రవిప్రసాద్ కలిసి మండల వ్యాప్తంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీకి వివరించారు. ఎంపీ స్పందిస్తూ మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ త్వరలోనే రాయలచెరువులో ఆపేలా చేస్తామని, మిగతా రైళ్ల పరిస్థితిపై కూడా రైల్వే బోర్డు సమావేశంలో వివరించి నిలిపేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తెదేపా నాయకులు రుద్రమనాయుడు, గోపాల్‌నాయుడు, నాగరాజుగౌడ్, జాఫర్, సురేశ్, లయన్స్ సభ్యులు లక్ష్మీనారాయణశెట్టి పాల్గొన్నారు.

నడకబాట శిథిలం!

గుత్తి రెవెన్యూ కార్యాలయంలోకి వెళ్లేందుకు నిర్మించిన నడక బాట శిథిలమైంది. నిత్యం కార్యాలయానికి ప్రజల రాకపోకలు సాగిస్తుంటారు. ఈక్రమంలో నడక బాట కుంగిపోయింది. కుంగిన చోట ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా నడక బాటకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, గుత్తి

ఆర్వోప్లాంటును బాగుచేయరూ!

గుంతకల్లులో సరోజినీనాయుడు పురపాలిక బాలికల ఉన్నత పాఠశాలలో శుద్ధజలం అందించే ఆర్వోప్లాంటు మరమ్మతులకు గురైంది. మొదటి విడత నాడు-నేడులో పాఠశాలలో తాగునీటి ప్లాంటును ఏర్పాటు చేశారు. ప్లాంటు మరమ్మతులకు గురై మూడు కుళాయిలు నిరుపయోగంగా మారాయి. హెచ్‌ఎం శంకరయ్యను వివరణ అడుగగా మరమ్మతుల చేయిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

బస్సుల కోసం ఎదురుచూపులు

ఆర్టీసీ బస్సుల గంటల కొద్దీ రాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాడిపత్రి-గుత్తిల మధ్య 20 నిమిషాలకు ఒక సర్వీసు ఉన్నా అద్దె బస్సుల డ్రైవర్ల నిర్వాకం వల్ల ముందు వెనకాల వెళ్తున్నారు. వీరి కారణంగా గంటల సమయం వృథా అవుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. యాడికి బస్ షెల్టర్ వద్ద ఒక ఆర్టీసీ సిబ్బంది ఉండగా, క్రమ పద్ధతిలో బస్సులు నడుస్తుండేవి. సిబ్బందిని తొలగించడంతో బస్సుల రాకపోకల సమయం ఇష్టానుసారంగా మారింది.
– న్యూస్‌టుడే, యాడికి

ఎన్‌సీసీ యూనిట్‌కు డమ్మీ తుపాకులు

పామిడి, న్యూస్‌టుడే : పామిడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శివకార్తిక్ రెడ్డి, ఆయన మిత్రబృందం టీసీ ప్రభుత్వోన్నత పాఠశాలలోని ఎన్‌సీసీ యూనిట్‌కు 10 డమ్మీ ఎస్‌ఎల్‌ఆర్ తుపాకులను అందించారు. గురువారం పాఠశాల ఎన్‌సీసీ అధికారి రామాంజనేయులు ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారి శివకార్తిక్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు తుపాకులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థులు శిక్షణ పొందడానికి అవసరమైన తుపాకులను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామ్‌కుమార్, రామ్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

తుపాకులు అందజేస్తున్న ఆసుపత్రి వైద్యాధికారి శివకార్తిక్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు

రేపు నార్పలలో ఉచిత కంటివైద్య శిబిరం

నార్పల: ఈ నెల 13న నార్పలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక సీతారామ వాల్మీకి దేవాలయంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు, మందులు పూర్తి ఉచితంగా చేస్తామన్నారు. కంటి పరీక్షలకు హాజరయ్యే ప్రజలు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డు, తెచ్చుకోవాలన్నారు. దివ్యాంగులు, చిన్నపిల్లలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

డ్వాక్రా సంఘాలకు విరివిగా రుణాలు

మాట్లాడుతున్న సెర్ప్ డీజీఎం శశికుమార్

నార్పల, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సెర్ప్ కర్నూలు డీజీఎం శశికుమార్ సూచించారు. గురువారం ఆయన నార్పల వెలుగు కార్యాలయంలో డ్వాక్రా సంఘాల నాయకురాళ్లు, సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మహిళల అవసరాల మేరకు బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, ఉన్నతి రుణాలను మంజూరు చేస్తామన్నారు. మండల పరిధిలోని మహిళల ఆర్థిక స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఏజీఎం దయాసాగర్, స్త్రీనిధి మేనేజర్ రాజశేఖర్, ఏపీఎం తిప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కళాకారుడి మృతికి సంతాపం

పామిడి, న్యూస్‌టుడే : ఓబుళాపురం గ్రామానికి చెందిన హుస్సేన్ పీరా అనే సీనియర్ కళాకారుడు గురువారం మృతి చెందాడు. తోటి కళాకారులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. పామిడి శ్రీ సాయిబాబా నాటక కళా సమితి ప్రధాన కార్యదర్శి నాగరాజు, అధ్యక్షుడు వెంకటరామి, కళాకారులు దామోదర్ రెడ్డి, సూర్యనారాయణ, ఓబులేసు, పామిరెడ్డి, నాగరాజు, సుంకన్న, మాణిక్యం, చంద్రశేఖర్ రెడ్డి బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. గురువారం రెడ్డిపల్లి కేవీకేలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి రైతుసేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాలో రబీ వ్యవసాయ పంటల సాగు ప్రారంభమైందని, సిబ్బంది రైతులకు పంటల సాగు, విత్తనాల ఎంపిక, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్‌తో పురుగుల మందుల పిచికారీ, వాతావరణ అనుకూల పద్ధతులపై రైతులకు చెప్పాలన్నారు. రైతులు వరి సాగుకు బదులుగా, ఆరుతడి పంటలు సాగుచేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్త శశికళ, కిషోర్‌రెడ్డి, ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఈ నెల 21 నుంచి 23వ తేది వరకూ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీవో సదాశివ తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వైద్య శాఖ, అంగన్‌వాడీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డతో మొదలుకుని 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. మండల వ్యాప్తంగా 7367 మంది చిన్నారులకు చుక్కలు వేయాలన్నారు. మూడు రోజుల్లో నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, తెహరున్నీసా, ఎంఈవో లింగానాయక్, సిబ్బంది మోహన్‌రావు, మోహన్‌బాబు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో సదాశివ

ఆర్టీసీ బస్సులు వేళకు నడపాలి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల నుంచి సరియైన వేళలకు ఆర్టీసీ బస్సులను నడపటం లేదని గురువారం గుంతకల్లులో ఆర్టీసీ బస్టాండు దగ్గర రోడ్డులో డీవైఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు ధర్నా నిర్వహించారు. డీవైఎఫ్‌ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిరోజు స్కూళ్లకు, కళాశాలలకు వస్తుంటారని, సమయానికి బస్సులు రాకపోవడంతో కళాశాలలకు ఆలస్యమవుతోందని, లోపలికి రానియటం లేదని వాపోయారు. సమస్యను పరిష్కరించాలని ఆర్టీసీ అధికారులను కోరారు.

మట్కా నిర్వాహకుడి అరెస్ట్

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలో మట్కా రాస్తున్న ఓ నిర్వాహకుడిని గురువారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గాంధీ కూడలి సమీపంలో మంగళ చిన్న రంగనాయకులు మట్కా రాస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుని వద్ద నుంచి రూ.9,560 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పోలీసుల అదుపులో జూదరులు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జూదం ఆడుతున్న ఇరువురిని అరెస్టు చేసినట్లు సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సిబ్బందితో కలిసి జూద కేంద్రంపై దాడులు నిర్వహించగా ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.46 వేలు నగదు, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎస్ సేవలు అభినందనీయం

విద్యార్థులతో మండల విద్యాధికారి రాముడు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : గుత్తిలోని గేట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు చేస్తున్న సేవలు ఎనలేనివని పెద్దవడుగూరు మండల విద్యాధికారి రాముడు పేర్కొన్నారు. మండలంలోని గుత్తిఅనంతపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మొక్కలు నాటి, పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారి రాముడు విద్యార్థులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిదంబర రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దారు షర్మిలకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

వీఆర్‌ఏల సమస్యలపై పోరుబాట

పామిడి, న్యూస్‌టుడే: ఈ నెల 16న ఏపీ గ్రామ రెవెన్యూ సహాయక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి సీసీఎల్‌ఏ ఆఫీసు దగ్గర నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా వీఆర్‌ఏ సంఘం అధ్యక్షుడు ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండల తహసీల్దారు షర్మిలకు వీఆర్‌ఏలు వినతిపత్రం అందజేశారు. వీఆర్‌ఏల అందరికీ తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు, నామినీలుగా పని చేస్తున్న అందరినీ వీఆర్‌ఏలు నియామకం, అర్హులైన అందరికీ 70శాతం పదోన్నతులు, కారుణ్య నియామకాలు చేపట్టాలనే తదితర అంశాల సాధనే లక్ష్యంగా చేపడుతున్న ధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా రాణించాలి

గుంతకల్లు, న్యూస్‌టుడే : విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఆవిష్కరణలు చేయాలని తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి అన్నారు. పట్టణంలోని హనుమేశ్‌నగర్‌లో ఉన్న కె.సి. నారాయణ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు తెదేపా జిల్లా నాయకుడు కె.సి.హరి, యాదవ ఫెడరేషన్ డైరెక్టరు మస్తాన్ యాదవ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం దేశంలో శాస్త్రవేత్తల కొరత ఉందని, దీన్ని భర్తీ చేయడానికి విద్యార్థులు ఆవిష్కర్తలుగా మారాలని చెప్పారు. విద్యార్థులు వారి పాఠ్యాంశాలకు చెందిన ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. పట్టణానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు వాటిని తిలకించారు. చిన్నారులు నృత్యప్రదర్శనలను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబియా, ఎస్ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాల సలహాదారు శ్రీనివాసులు, తెదేపా నాయకులు మహమ్మద్ ఖాజా, నందీశ్వర్ పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో చిన్నారులు

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : మండలంలోని కొండూరు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శాంతమ్మ గాయాలయ్యాయి. తన కుమారుడితో పామిడి నుంచి ద్విచక్ర వాహనంలో సొంత గ్రామమైన కొండూరుకు వెళ్తుండగా వాహనం అదుపు తప్పి బోల్తాపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. బాధితురాలిని చికిత్స కోసం పామిడి ఆసుపత్రికి తరలించారు.

బాలుడి అదృశ్యంపై ఫిర్యాదు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీకి చెందిన 14 ఏళ్ల బాలుడు భానుప్రకాష్ మూడు రోజులుగా కనిపించడం లేదని తల్లిదండ్రులు కదిరప్ప, లక్ష్మీ బుక్కరాయసముద్రం సీఐ పుల్లయ్యకు ఫిర్యాదు చేశారు. భానుప్రకాష్ ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్నాడు. మూడు రోజుల క్రితం ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

మిరపలో సస్యరక్షణ చర్యలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గొల్లలదొడ్డి గ్రామంలో గురువారం మిరప పంటల సస్యరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం, పంట పొలాల పరిశీలన జరిగింది. శాస్త్రవేత్తలు మురళీ, దినేశ్ మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో మిరపకు వైరస్, తామర పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంది. ఆముదం పూసిన పసుపు రంగు అట్టాలను మిరపలో ఉంచాలన్నారు. వైరస్ సోకిన మిరప చెట్లను తొలగించి నాశనం చేయాలనానరు. నల్లతామర, పురుగు నివారణకు యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈకార్యక్రమంలో ఉద్యానాధికారిణి మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యాన కేంద్రానికి కుర్చీల వితరణ

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులో పిరమిడ్ ధ్యాన కేంద్రానికి గురువారం రోటరీ క్లబ్ సభ్యులు కుర్చీలు వితరణ చేశారు. దాతలు దేవరశెట్టి సుబ్రహ్మణం, మాధవీలత దంపతులు 30 కుర్చీలు, అభయ విద్యానిధి ఛైర్మన్ వసుంధరాదేవి 20 కుర్చీలను వితరణ చేశారు. దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుర్చీలను ధ్యాన కేంద్రం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డికి అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు సుధీర్ కార్వా, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

మోటారు పంపుసెట్టు ధ్వంసం

నార్పల, న్యూస్‌టుడే : నార్పల మేజర్ పంచాయతీ పరిధిలో ఓ రైతుకు సంబంధించి వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని దుండగులు వ్యవసాయ పంపుసెట్టును పూర్తిగా ధ్వంసం చేశారు. గ్రామ శివారులో వెంకటరాముడు అనే రైతు తన చీనీ తోటలో ఏర్పాటు చేసుకున్న రెండు బోర్లను ధ్వంసం చేసిన దుండగులు విద్యుత్తు తీగలను ఎత్తుకెళ్లారు. ఉదయం తోటకు వెళ్లిన రైతులు విషయాన్ని గుర్తించి నార్పల పోలీసులకు పిర్యాదు చేశారు. దుండగుల చర్యల కారణంగా రూ.లక్ష నష్టం వచ్చిందని బాధితుడు వాపోయారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

ఆయకట్టు రైతులను ఆదుకుంటాం

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఆయకట్టు రైతులను ఆదుకుంటామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సేవాఘడ్ సమీపంలోని చెంద్రాయని కుంట రిజర్వాయర్ వద్ద సాగునీటి విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ చెంద్రాయని కుంట రిజర్వాయర్ కింద దాదాపు 7 వేల ఎకరాలకు గాను 800 మంది రైతులకు ఆయకట్టుకు సాగునీరు అందించామన్నారు. గత ప్రభుత్వంలో రిజర్వాయర్‌కు ఉన్న షెల్టర్ మరమ్మతులు కూడా చేయలేదన్నారు. రిజర్వాయర్ కొండపై ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయానికి సీసీ రహదారి నిర్మిస్తామన్నారు. పూలకుంట వద్ద రూ.కోట్లతో వంతెన పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రతాప్, శ్రీనివాసులు యాదవ్, రమేష్, సోలమాన్ రాజా, సర్పంచి అప్పా వెంకటేశ్, మండల కన్వీనర్ లక్ష్మీరంగయ్య, మాజీ మండల కన్వీనర్ భర్ధివలి, తిమ్మప్ప, నారాయణస్వామి, సాగునీటి సంఘం అధ్యక్షులు అప్పా రామకృష్ణ, బాలం రామకృష్ణ, శ్రీనినివాసులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

కాలువలే లక్ష్యంగా కబ్జా పర్వం

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి పురపాలికలో మురుగు కాలువలనూ వదలడంలేదు. కొందరు కాలువలను ఆక్రమించి మరుగుదొడ్లు, స్నానపు గదులను నిర్మించుకుంటున్నారు. ఓ వ్యక్తి ఏకంగా కాలువపై ఇంటినే నిర్మించుకున్నాడు. కోటకు వెళ్లేదారిలో ఉన్న పెద్దకాలువపై అక్రమంగా నిర్మాణాలు సాగుతున్నాయి. అనేక మంది కాలువలపై అక్రమంగా నిర్మాణాలను చేపడతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. కర్నూలు రోడ్డులో ఓ వ్యాపారి నెల కిందట దుకాణాన్ని కాలువపై విస్తరించాడు. కాలువపై ఇనుప రేకులతో దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. కాలువలను శుభ్రం చేసేందుకు పారిశుద్ధ్య కార్మికులు అనేక పాట్లు పడాల్సి వస్తోంది. పురపాలిక అధికారులు ఆక్రమణలపై నోరుమెదపడంలేదు. ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎక్కడెక్కడంటే?

● జండాగేరి, కోట, బండగేరి, బీసీకాలనీ, దాసరికాలనీ తదితర చోట్ల కాలువలు ఆక్రమణలకు గురవుతున్నాయి. కాలువపై అనంతపురం రోడ్డులో సిమెంట్ నిర్మాణాలు చేపట్టి కాలువను మూసివేసి రహదారులను ఏర్పాటు చేసుకున్నారు.

గుత్తిలోని కోటకు వెళ్లేదారిలో కాలువపై నిర్మాణాలు

(c) eenadu

అనంతపురం

● అనంతపురం ● రాప్తాడు

పొగాకు ఉత్పత్తులను నియంత్రించాలి

అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే: విద్యాసంస్థల వద్ద పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నియంత్రించాలని టొబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత మాచన రఘునందన్ కోరారు. ఆయన గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావుకు వినతిపత్రం అందజేశారు. రఘునందన్ మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాలలు, పాఠశాలల వద్ద తల్లిదండ్రులకు తెలియకుండా ధూమపానం చేస్తున్నారన్నారు. జిల్లాలోని విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులను నియంత్రించేలా జిల్లా యంత్రాంగానికి తగిన ఆదేశాలు జారీ చేయాలన్నారు. తాను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 50 రోజుల పాటు పొగాకు రహిత యువత కోసం పలు కార్యక్రమాలు చేపట్టానన్నారు.

నేడు అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. నగరంలోని గుత్తి రోడ్డు ఎన్టీఆర్ మార్గ్ కూడలి సమీపంలో ఉదయం 11.30 గంటలకు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. జిల్లా భాజపా ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ నుంచి గుత్తిరోడ్డు వరకు ద్విచక్ర వాహన ప్రదర్శన జరుగుతుంది. విగ్రహాన్ని ఆవిష్కరించిన తర్వాత బహిరంగసభ నిర్వహిస్తారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, భాజపా నాయకులు పాల్గొంటారు. విగ్రహావిష్కరణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి తెలిపారు.

పరిష్కారం.. హర్షం

జులై 2న, నవంబరు 19న, ఈనెల 4న ఈనాడులో ప్రచురితమైన చిత్ర కథనాలకు హౌసింగ్ బోర్డులో నగరపాలక అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న కాలువపై పలకలు వేసి సమస్య తీర్చారు. **- న్యూస్‌టుడే, శారదానగర్**

రహదారుల నిర్మాణానికి నిధులు

బుక్కరాయసముద్రం: శింగనమల నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.10.12 కోట్లు మంజూరు చేసిందని, ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి లోలూరు నుంచి ఆకులేడు గ్రామం వరకు రహదారి నిర్మాణానికి రూ.2.38 కోట్లు, గార్లదిన్నె నుంచి కోటంక వయా మర్తాడు వరకూ రూ.3.86 కోట్లు, వడియంపేట నుంచి పొడరాళ్ల, రేగడికొత్తూరు, ఆకులేడు వరకు రూ.3.88 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

ఇంజినీర్ల కొరత.. ప్రశ్నార్థకంగా పనుల నాణ్యత

● రాప్తాడులో ముగ్గురే ఏఈలు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: పంచాయతీరాజ్‌లో ఇంజినీర్ల కొరత పట్టిపీడిస్తోంది. పదవీ విరమణల సంఖ్య పెరగడం, కొత్త నియామకాలు లేకపోవడం వల్ల అనేక మండలాల్లో ఖాళీల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్‌లో పదోన్నతుల సంఖ్య రాష్ట్ర వ్యాప్తంగా పదివేలకు దాటింది. అలాగే ఎంతోమంది సీనియర్ సహాయకులు సైతం ఎంపీడీఓలు, ఏఓలుగా పదోన్నతులు పొందారు. సీనియర్, జూనియర్ సహాయకులుగా చాలామందికి అవకాశం కల్పించారు. ఇంజినీరింగ్ విభాగంలో మాత్రం పదోన్నతుల మాట పక్కనబెడితే.. కొత్త నియామకాలు అసలే చేపట్టలేదు. ఉన్న డీఈఈలు, ఏఈలకు పనిభారం పెరిగిపోతోంది. కొత్త పనుల మంజూరు సంఖ్య కూడా పెరిగింది.

పర్యవేక్షణకు ఇబ్బందులు

రాప్తాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న అనంతపురం గ్రామీణ మండలం చాలా పెద్దది. మొత్తం 21 గ్రామ పంచాయతీలు ఆ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయి. ప్రస్తుతం రూ. 3.30 కోట్ల పనులు జరుగుతున్నాయి. మరో రూ. 3 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. త్వరలోనే పాలనా ఆమోదం లభించనుంది. ఇక్కడ ఒక ఏఈ మాత్రమే పనిచేస్తున్నారు. అన్ని పనులు పర్యవేక్షించడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు.

● కనగానిపల్లి, రామగిరి, సీకే మండలాలకు అసలు ఏఈలు లేక చాలా రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్నారు. ఆయా మండలాలకు రూ. 4 కోట్ల విలువైన పనులు మొదలెట్టారు. అన్ని పనులు డీఈఈనే పర్యవేక్షించాల్సి ఉంది. రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో కూడా రూ. 3 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. సిమెంటు రహదారులు, తారు రోడ్లు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయి. సిమెంటు రహదారుల నిర్మాణ సమయంలో ఏఈలు తప్పనిసరిగా అక్కడే ఉండాల్సి ఉంటోంది. నాణ్యత పరంగా తేడాలొస్తే అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

● ఇంజినీర్ల కొరత ఉందని ఉన్నతస్థాయి అధికారులు చెబుతున్నా.. కొత్త నియామకంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో మొత్తం 31 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు. వీటిని మార్చిలోగా పూర్తి చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ సమయంలో ఇంజినీర్ల కొరత ఉన్నందున సకాలంలో ఎలా పూర్తి చేస్తామంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సోములదొడ్డిలో ఆగిపోయిన ఆరోగ్య కేంద్రం

సగానికి సగం

రాప్తాడులో ఆరు మండలాలు ఉండగా. కేవలం ముగ్గురు మాత్రమే ఏఈలు పనిచేస్తున్నారు. కనగానపల్లి, సీకే పల్లి, రామగిరి మండలాలకు ఏఈలు లేక పనులు సాగడం లేదు. అన్ని మండలాల్లో సిమెంటు రహదారులు, తారురోడ్లు, ఆరోగ్య కేంద్రాలు నిర్మించాల్సి ఉంది. **- లక్ష్మీనారాయణ, అనంతపురం డీఈఈ**

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ

రైతులకు అందుబాటులో ఉండాలి

బుక్కరాయసముద్రం: రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. గురువారం రెడ్డిపల్లి కేవీకేలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి రైతుసేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాలో రబీ వ్యవసాయ పంటల సాగు ప్రారంభమైందని, సిబ్బంది రైతులకు పంటల సాగు, విత్తనాల ఎంపిక, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్‌తో పురుగుల మందుల పిచికారీ, వాతావరణ అనుకూల పద్ధతులపై రైతులకు చెప్పాలన్నారు. రైతులు వరి సాగుకు బదులుగా, ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

అనుమతులు లేని భవనాలకు తాఖీదులు

క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచన

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ, అహుడా అనుమతులు లేకుండా అక్రమ పద్ధతుల్లో బహుళ అంతస్తుల భవనాలను నిర్మించిన యజమానులకు తాఖీదులు జారీ చేశారు. అనంతపురం గ్రామీణ మండలంలోని ఏ.నారాయణపురం, రాజీవ్‌కాలనీ పంచాయతీ పరిధిలోని పలువురు బహుళ అంతస్తుల భవనాలను అక్రమంగా నిర్మించారు. వీటిని స్వయంగా పరిశీలించి తాఖీదులు ఇవ్వడమే కాకుండా క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తిచేసుకున్న భవనాలను స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న బిల్డింగ్ పీనలైజేషన్ (బీపీఎస్), లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్)పై అవగాహన కల్పించారు. క్రమబద్ధీకరణ వచ్చే నెల 23 లోపు, బీపీఎస్ వచ్చే ఏడాది మార్చి 30 లోపు తగిన ఫీజులు చెల్లించాలని హెచ్చరించారు. గడువులోగా క్రమబద్ధీకరణ చేసుకోకుంటే శాఖపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ, ఉప ఎంపీడీఓలు

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అహుడా పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టరు శివనారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం అహుడా కార్యాలయంలో ప్రత్యేక ఫిర్యాదులు స్వీకరణ చేపట్టారు. అనంతరం అహుడా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎల్‌ఆర్‌ఎస్ కింద వచ్చిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచకూడదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే అతి పెద్ద లేఅవుట్ ఉన్న ధర్మవరం కనుతూరులో ప్లాట్లు కొనుగోలు చేయడానికి వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అనంతపురం అహుడా కార్యాలయం, ధర్మవరం సబ్‌రిజిస్టర్ కార్యాలయం వద్ద ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లేఅవుట్‌లో ఒప్పందం ప్రకారం మూడేళ్లు దాటిన పనులు చేయని డెవలపర్లు, రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

టోల్‌గేట్ల వద్ద వాహనదారులకు శ్వాస పరీక్షలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎస్పీ జగదీశ్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల టోల్‌గేట్ల వద్ద పోలీసులు వాహనాల చోదకులకు శ్వాసపరీక్షలు నిర్వహించారు. పెద్దవడుగూరు మండలం కాశేపల్లి, రాప్తాడు మండలం మరూరు, కూడేరు మండలం జల్లిపల్లి, పెద్దపప్పూరు మండలం జోడి ధర్మాపురం టోల్‌గేట్ల వల్ల బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అనేక వాహనదారులకు శ్వాస పరీక్షలు చేయగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వారిపై కేసులు నమోదు చేశారు. రాత్రివేళల్లో జరిగే రోడ్డు ప్రమాదాలను నిరోధించడానికి తనిఖీలను బలోపేతం చేస్తామని ఎస్పీ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శారదాదేవి జయంతి

అనంత సాంస్కృతికం: శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక హెచ్‌ఎల్సీ కాలనీ సమితి ప్రాంగణంలో శారదాదేవి జయంతి ఉత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. సుప్రభాతంతో ఉత్సవం ప్రారంభమై వేద పఠనం, సామూహిక భజనలు, శారద రామకృష్ణుల విశేష పూజ, శారద మాత చరితామృత పఠనం, శ్రీనృత్య కళానిలయం నృత్య రూపకం సంధ్యారతి ఆధ్వర్యంలో భక్తి గీతాలాపనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. అనంతరం డా. శ్రీకృష్ణప్రీతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిన్మయ మిషన్ ఆత్మ విదానంద స్వామి, ఆచార్య ప్రవుల్ల, పీటీసీ ఎస్పీ మల్లికార్జునవన్య, నగర మాజీ మేయర్ స్వరూప ముఖ్య అతిథులుగా హాజరై శారద మాత మాతృ ప్రేమ విశేషాలను వివరించారు.

మాట్లాడుతున్న ఆత్మవిదానంద స్వామి

హాకీ టోర్నీలో జిల్లా జట్టుకు నాలుగోస్థానం

పులివెందుల, న్యూస్‌టుడే: అండర్ -17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీల విజేతగా కడప జిల్లా జట్టు నిలిచింది. వైఎస్‌ఆర్ కడప జిల్లా పులివెందులలో మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్స్‌లో కడప - విశాఖపట్నం జిల్లాల జట్లు తలపడగా.. కడప జిల్లా జట్టు 2-0 స్కోరుతో విజయం సాధించి విన్నర్స్‌గా నిలిచింది. విశాఖపట్నం జిల్లా జట్టు రన్నర్స్ స్థానంతో సరిపెట్టుకుంది. తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో అనంతపురం జిల్లా జట్టుపై పశ్చిమ గోదావరి జిల్లా జట్టు గెలుపొందింది. నాలుగో స్థానంలో అనంతపురం జట్టు నిలిచింది.

నగరంలో నేటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 12 శుక్రవారం ఉదయం 7 గంటలకు నారాయణరావు మిత్రబృందం దాతలుగా వ్యవహరించే సహస్ర కలశాభిషేకం ఉత్సవం జరుగుతుందని నిర్వాహకులు గంగన లక్ష్మీరెడ్డి, కొర్రపాటి శ్రీనివాసులు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు పీవీ మాధవీలత ప్రధాన దాతగా వ్యవహరించే అగ్నిగుండం కార్యక్రమం జరుగుతుందన్నారు.

● హెచ్‌ఎల్సీ కాలనీలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో సేవా సంఘం ఆధ్వర్యంలో 12 శుక్రవారం సాయంత్రం 6.30కు ప్రాకారోత్సవం అనంతరం అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందని ఆలయ గురుస్వామి లింగమయ్య తెలిపారు.

సందడిగా స్వాగతోత్సవం

రుద్రంపేట, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణ (మండలం) ఆలమూరు పంచాయతీ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవం నిర్వహించినట్లు అసోసియేట్ డీన్ నారాయణ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సీనియర్లు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం అలరించారు.

మురుగుతో నిత్యం తంటా

ఆత్మకూరు మండల కేంద్రం ఎస్సీ కాలనీలో నుంచి వచ్చే మురుగు ముందుకు సాగక రోడ్డుపై నిలుస్తోంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల లోపల నుంచే నీటిని ప్రత్యేకంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి ముందుకు పంపాల్సి ఉంటుంది. నీరు మొత్తం రోడ్డుపై నిలుస్తూ స్థానికంగా ఉండేవారితోపాటు రోడ్డుపై వెళ్లేవారికి ఇబ్బంది కలుగుతోంది. పంచాయతీ అధికారులు స్పందించి మురుగు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు

నిప్పు పెడితే ముప్పే..

బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి మధ్య విభాగినిపై మొలచిన గడ్డి మొక్కలను కట్టర్‌తో తీసివేయాలి. అలా కాకుండా గార్లదిన్నె వద్ద నిప్పు పెట్టారు. ఎండిన ఆ గడ్డి కాలుతూ ఇస్కాన్ మందిరం వరకు వచ్చింది. పెద్ద ఎత్తున మంటలు పైకి లేస్తూ పొగలు వ్యాపించాయి. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రోడ్డు పక్కగా వెళ్తున్న వాహనాలకు అతి సమీపంలో మంటలు అంటుకుంటాయోమోనన్న విధంగా మంటలు వ్యాపించాయి. అదే సమయంలో గ్యాస్ బండలను తీసుకెళ్తున్న లారీ కూడా మెల్లగా దాని పక్క నుంచే వెళ్లింది. **- ఈనాడు, అనంతపురం**

నగరంలో అఖండ-2 ర్యాలీలు..

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: బాలకృష్ణ నటించిన అఖండ-2 చిత్రం విడుదల కావడంతో టీటీడీ సభ్యుడు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌లు వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించి సంబరాలు జరుపుకొన్నారు. శ్రీనగర్‌కాలనీలోని నీరు-చెట్టు ప్రగతి పార్కు నుంచి 80 అడుగుల రోడ్డు, రాంనగర్ వంతెన మీదుగా పెద్దాసుపత్రి, రాజురోడ్డు, శ్రీకంఠం కూడలి మీదుగా బిగ్-సి థియేటర్‌కు ఆటో ర్యాలీ కొనసాగింది. అనంతరం థియేటర్‌లో ఎంఎస్.రాజు తోపాటు నాయకులు, కార్యకర్తలంతా ప్రీమియర్ షో తిలకించారు. కేకులు కోసి సంబరాలు జరుపుకొన్నారు.

● బాలకృష్ణ నటించిన అఖండ-2 చలనచిత్రం విజయం సాధిస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ పేర్కొన్నారు. శ్రీనగర్‌కాలనీలోని అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయం వద్ద టపాసులు కాల్చారు. అక్కడ్నుంచి బైక్ ర్యాలీ 80 అడుగుల రోడ్డు, రాంనగర్ ఉపరితల వంతెన, ఆసుపత్రి, సప్తగిరి కూడలి, రాజురోడ్డు, శ్రీకంఠం కూడలి మీదుగా గౌరీ థియేటర్ వరకు కొనసాగింది.

● **కమలానగర్:** బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్, ఎన్‌బీకే ఫ్యాన్స్ అధ్యక్షుడు ఎన్‌బీకే జగన్ ఆధ్వర్యంలో బాలకృష్ణ భారీ కటౌట్లను నగరంలో ఏర్పాటు చేశారు. లలితకళా పరిషత్ వద్ద బాలకృష్ణ తాండవం కటౌట్ ఆకట్టుకుంటోంది.

ద్విచక్ర వాహనంపై ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

రాంనగర్ వంతెనపై బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, తదితరులు



పుష్పమండపంలో అయ్యప్పస్వామి

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు

అనంత సాంస్కృతికం: నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో 5 రోజులపాటు జరిగే అయ్యప్పస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. గురుస్వాములు ప్రసాద్ నంబూద్రి, రంగాచారి ఆధ్వర్యంలో ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభం కాగా, శివాలయం ఆలయ ఛైర్మన్ నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు అతిథులుగా హాజరయ్యారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. నిర్వాహకులు గంగన లక్ష్మీరెడ్డి, కొర్రపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ.. 5 రోజుల పాటు వైభవంగా జరుగనున్న బ్రహ్మోత్సవాల్లో నిత్యం పూజలు జరుగుతాయన్నారు. ద్వారక చలమారెడ్డి కుటుంబసభ్యులు హరినాథరెడ్డి మూలమూర్తికి పట్టువస్త్రాలు సమర్పించారు.

తెరపై ఈనాడు

కమలానగర్: గంగ, గౌరి, గాయత్రి, గౌతమి, త్రివేణి, తరంగిణి, తేజశ్విని, నీలిమ, ఎస్వీ సినిమా, శాంతి, సుధా : **అఖండ-2..**

నగరంలో నేడు

కమలానగర్, న్యూస్‌టుడే : నేడు గుత్తి రోడ్డులో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమం.. పాల్గొననున్న కూటమి నాయకులు.

17న పెన్షనర్ల దినోత్సవం

రుద్రంపేట: అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం ఈనెల 17న లలిత కళాపరిషత్‌లో నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు పైబడిన పెన్షనర్లను సత్కరించనున్నట్లు తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో జేఎన్‌టీయూ విద్యార్థులు

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపునకు గురువారం బయలుదేరారు. రాప్తాడు మండలం రామినేపల్లిలో వారం రోజుల పాటు ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నారు. ప్రిన్సిపల్ చెన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ప్రయాణించే బస్సును ప్రారంభించారు. కోఆర్డినేటర్ శారద ఆధ్వర్యంలో ఆ గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల ఎంపిక

అనంతపురం విద్య: అఖిల భారత విద్యార్థిబ్లాక్ (ఏఐఎస్‌బీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడుగా రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పాపిరెడ్డిపల్లి పృథ్వి ఎంపికయ్యారు. ఆ విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలు అనంత నగరంలో రెండు రోజులు జరిగాయి. మహాసభలు గురువారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో వారిని ఎన్నుకున్నారు. వారితో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అ వీ.. ఇ వీ..

ప్రయాణ ప్రాంగణాలను ఆధునికీకరించాలి

అనంతపురం ఆర్టీసీ: అనంతపురం జిల్లాలోని గుత్తి, రాయదుర్గం ప్రయాణ ప్రాంగణాలతోపాటు కడప జోన్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న ప్రయాణ ప్రాంగణాలను ఆధునికీకరించాలని కడప జోనల్ ఛైర్మన్ నాగరాజు కోరారు. గురువారం విజయవాడలోని కార్యాలయంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టరు ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై విన్నవించారు. రాయదుర్గం డిపో నుంచి వెన్నెల, సూపర్ లగ్జరీ స్పెషల్ సర్వీసులను బెంగళూరు, విజయవాడలకు నడపాలని కోరారు.

పల్స్‌పోలియో విజయవంతం చేద్దాం

ఆత్మకూరు: ఈనెల 21న నిర్వహిస్తున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీవో లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో గురువారం మండల అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. మండలవ్యాప్తంగా 34 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేసేందుకు నిర్ణయించామన్నారు. పుట్టిన చిన్నారి నుంచి 5 సంవత్సరాల చిన్నారులను విధిగా కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించండి

సన్న బియ్యాన్ని పరిశీలిస్తున్న దేవి

ఆత్మకూరు: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమల దేవి సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు సన్నబియ్యం అందిస్తోందన్నారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో భోజన తీరుపై ఆరాదీశారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎంపీపీ సాయిలీల, ఎంపీటీసీ సభ్యులు

మండలాభివృద్ధికి నిబద్ధతతో పనిచేయండి: ఎమ్మెల్యే

రామగిరి: రామగిరి మండలాభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని నూతన ఎంపీపీ సాయిలీల, ఇతర ఎంపీటీసీ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు చేశారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక అనంతరం స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను నూతన ఎంపీపీ, ఇతర సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొంత కాలంగా కొన్ని అభివృద్ధి పనులకు ఎంపీపీ లేకపోవడం అడ్డంకిగా మారిందని, ఇక ఆ పరిస్థితి తొలగిపోయిందన్నారు. అభివృద్ధి పనులపై సభ్యులంతా దృష్టి సారించాలని తెలిపారు. తమ నుంచి పూర్తి సహకారం ఉంటుందని సభ్యులకు భరోసా ఇచ్చారు. తెదేపా నాయకులు రామ్మూర్తినాయుడు, పరంధామ యాదవ్, రంగయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు ముత్యాలప్ప, శివకుమార్, శంకర్, ఆవులు ముత్యాలప్ప, శ్రీధర్‌నాయుడు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలో పట్టణ ప్రణాళిక అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు సాగిస్తున్న భవనాల కట్టడాలను తొలగించారు. ఈనెల 10న 'పట్టణ ప్రణాళిక.. అవినీతి మరక' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురించిన విషయం విదితమే. ఈ వార్తకు స్పందించిన నగరపాలక సంస్థ కమిషనరు బాలస్వామి నగరంలో నిబంధనలు అతిక్రమించి ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న వాటిపై చర్యలకు ఉపక్రమించాలని నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక ఏసీపీ నీరజాక్షిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో గురువారం నగరంలోని నాయక్‌నగర్, ఆర్.కె.నగర్‌లో అనుమతికి మించి మరో అంతస్తు నిర్మాణం చేస్తుండగా వాటి కట్టడాలను తొలగించారు. రామచంద్రనగర్‌లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేస్తుండగా గోడను పగలకొట్టారు. పలు ప్రాంతాల్లో ఆగస్టు తర్వాత నిర్మాణాలు అతిక్రమిస్తే కూల్చివేయాలని ఆదేశాలు ఇచ్చినా యంత్రాంగం మాత్రం తూతూ మంత్రంగా చేపడుతున్నారన్న విమర్శ ఉంది.

నాయక్‌నగర్‌లో పై అంతస్తు నిర్మాణం తొలగింపు

రామచంద్రనగర్‌లో గోడను పగలగొడుతూ

మారుతున్న దారులు.. తగ్గుతున్న ప్రయాసలు

గత వైకాపా హయాంలో ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఏ గ్రామానికి రోడ్డు నిర్మాణాలు చేపట్టిన దాఖలాలు లేవు. కేవలం ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన నాటి నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ రోడ్డు నిర్మాణాలు చేపడతామని హామీలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణాలను పూర్తి చేస్తోంది. పి.కొత్తపల్లికి రూ.కోటితో తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయించింది. గ్రామంలో నుంచి ప్రధాన రహదారిపైకి చేరుకోవాలంటే కంకర దారిలో ప్రజలు ఇబ్బంది పడేవారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని తలుపూరు గ్రామానికి రూ.కోటితో రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. మది గుబ్బ-కళ్యాణదుర్గం ప్రధాన రహదారి వరకూ 5 కిలోమీటర్ల మేర నిలిచిపోయిన తారు రోడ్డు నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించారు. ఇప్పటికే మండలంలోని కుర్లపల్లి, డీకే తండా గ్రామాలు మినహా అన్ని గ్రామాలకు తారు రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశారు. **- న్యూస్‌టుడే, ఆత్మకూరు**

గతంలో అధ్వానంగా కొత్తపల్లి రోడ్డు

కూటమి ప్రభుత్వం తారు రోడ్డు వేయించాక ఇలా..

సమావేశంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య అనిత, సభ్యులు

వర్సిటీల్లో ప్రగతిపై చర్చ

ఎస్కేయూ: విశ్వవిద్యాలయాల్లో ప్రగతి పనులపై పాలకమండలి చర్చించింది. ఎస్కేయూ, జేఎన్‌టీయూ పాలకమండలి సమావేశాలు గురువారం జరిగాయి. ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ అనిత, జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు అధ్యక్షత ఆయా వర్సిటీల పాలకమండలి సమావేశాలకు అధ్యక్షత వహించారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి, ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఎస్కేయూలో నూతన భవన నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులపై చర్చించారు. ఉద్యోగుల పదోన్నతులపై చర్చించారు.

(c) eenadu

రీమా.. అందాల భామ

ఇటీవల జైపూర్‌లో నిర్వహించిన మిస్ ఎకో ఇంటర్నేషనల్ ఇండియా 2025 పోటీల్లో సుండుపల్లెకు చెందిన షేక్ రీమా విజేతగా నిలిచింది. ఆమె షాహినా జహూద్, బాషాల కుమార్తె. రీమా బెంగళూరులో ఇంటర్మీడియట్ స్థాయి విద్య పూర్తి చేసింది. జైపూర్‌లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేలో మిస్ ఎకో ఇంటర్నేషనల్ ఇండియా పోటీల్లో పాల్గొని కిరీటం దక్కించుకుంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, తన ఆసక్తి కిరీటం సాధనకు బాటలు వేసినట్లు ఆమె తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతినిధిగా పాల్గొని ప్రతిభ చాటేందుకు సన్నద్ధమవుతానని చెప్పారు. కిరీటం గెలిచిన తర్వాత స్వగ్రామానికి వచ్చిన ఆమెను పలువురు అభినందించారు. - న్యూస్‌టుడే, సుండువపల్లి

కడప.. హాకీ విజేత

పులివెందులలోని క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అండర్ -17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు గురువారంతో ముగిశాయి. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు గెలుపు కోసం హోరాహోరీ తలపడ్డారు. ఫైనల్స్‌లో కడప - విశాఖపట్నం జిల్లాల జట్లు పోటీ పడగా.. కడప విజేతగా నిలిచింది. - న్యూస్‌టుడే, పులివెందుల

వినాశకాలే అరాచక బుద్ధి

రాజంపేట ఇలాకాలో సాగుతున్న భూదందాలు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- రాజంపేట గ్రామీణ: రాజంపేట నియోజకవర్గంలో కొందరి వైకాపా నేతల అరాచకాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. వారి ఆగడాలు ఆగడం లేదు. తెదేపాలోని కొందరి సహకారంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైకాపా హయాంలో ఆ పార్టీ నేతలతో అంటకాగిన అధికారులు ఇందుకు తమవంతు సహకారం అందిస్తున్నారు. ఈ పరిణామాలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. భూఅక్రమాలపై ఉక్కుపాదం మోపాలని పదే పదే చెబుతున్నా ప్రభుత్వ పెద్దల మాటలను చెవికెక్కించుకోకపోవడంపై తెదేపా శ్రేణులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నాయి.

రాత్రికి రాత్రే కట్టేశారు

నందలూరుకు చెందిన వైకాపా ప్రజాప్రతినిధి భర్త ఒకరు రాజంపేట మండలం మన్నూరు రెవెన్యూ గ్రామంలోని జాతీయ రహదారిని ఆక్రమించారు. రాత్రికి రాత్రే దౌర్జన్యంగా దుకాణాలు నిర్మించారు. అయినా అటు జాతీయ రహదారుల విభాగం, ఇటు రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. ఇతనే గతంలో ఓ దళితుడిపై దాడి చేసి గాయపర్చారు.

● **అనుమతులు లేకుండానే వెంచరు:** వైకాపాకు చెందిన కొందరు నేతలు రాజంపేట పట్టణానికి సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ వెంచర్ వేశారు. విషయం తెలుసుకున్న పురపాలక కమిషనర్ నోటీసు ఇచ్చారు. అంతే తెదేపాకు చెందిన ఓ కీలక నేత రంగంలోకి దిగారు. వైకాపా నేతల వెంచర్‌కు అండగా నిలిచారు. కమిషనర్‌పై ఒత్తిడి తెచ్చి నోటీస్ ఉపసంహరించుకునేలా చేశారు.

కన్నేశారు.. కూల్చివేయించారు

నందలూరు మండలం నల్ల తిమ్మాయపల్లె వద్ద గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ ఏర్పాటైంది. ఈ భూమి చుట్టూ వైకాపా నేతకు చెందిన మామిడి తోట ఉంది. ఆ తర్వాత కాలనీ నిర్మాణం ఆగిపోయింది. ఆ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి సదరు నేత విద్యుత్తు స్తంభాలను కూల్చివేయించారు. సమీపంలోని ఇరవై ఎకరాల ప్రభుత్వ భూమిలో పాగా వేశారు. ఇదే నేత నందలూరు, రాజంపేట మండలాల్లో రూ. 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కాజేశారనే ఆరోపణలున్నాయి.

కస్తూర్బాల్లో అదనపు గదులు

చిన్నమండెం కస్తూర్బాలో చురుగ్గా సాగుతున్న అదనపు గదుల పనులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో అదనపు గదులు నిర్మించకుండానే గత ప్రభుత్వం ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభించింది. దీంతో విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడ్డారు. కొన్ని చోట్ల నాడు-నేడు కింద చేపట్టినప్పటికీ.. నిధులు సకాలంలో ఇవ్వక అసంపూర్తిగా మిగిలాయి. కూటమి ప్రభుత్వం బాలికా విద్యకు ప్రాధాన్యమిస్తూ అదనపు గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో ఇరవై పాఠశాలల్లో రూ. 40 కోట్లతో ఈ పనులు చేపట్టింది.

● **చురుగ్గా సాగుతున్న పనులు:** ఇంటర్ విద్యార్థినుల ఇబ్బందులు పరిష్కరించేలా ఒక్కో పాఠశాలలో ఆరు గదుల నిర్మాణ పనులు సాగుతున్నాయి. వీటిని రెండు అంతస్తులుగా నిర్మిస్తోంది. అనుబంధంగా ఆరు మరుగుదొడ్లు, ఆరు స్నానపు గదులు ఏర్పాటు చేస్తోంది. కేవీపల్లె, బి.కొత్తకోటలో ఇప్పటికే పనులు పూర్తయ్యాయి. తంబళ్లపల్లె, కురబలకోట పాఠశాలలకు రూ. 2.55 కోట్లు, రామాపురం, టి.సుండుపల్లికి రూ. 1.60 కోట్లు, మిగిలిన పదహారింటికి రూ. 2.12 కోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయి. వీటిల్లో ఆరు చోట్ల సిమెంట్ పూత పనులు చేపడుతుండగా.. మిగతా చోట్ల స్లాబ్ దశకు చేరుకున్నాయి.

● **ఫిబ్రవరి నాటికి పూర్తి:** కస్తూర్బా పాఠశాలల్లో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులు ఫిబ్రవరి ఆఖరుకు పూర్తి చేయాలన్న లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. ఈ మేరకు ఇంజినీరింగ్ పనులు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. నాణ్యతలో రాజీ లేకుండా చేయిస్తున్నాం. అనుకున్న సమయానికి పూర్తి చేసి పాఠశాలలకు గదులు అప్పగిస్తాం.
- టీఎం.సుధాకరరావు, ఎస్ఎస్‌ఏ ఈఈ, అన్నమయ్య జిల్లా

టమాట.. వసూళ్ల పంట

పీలేరు, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆర్థిక పరిస్థితి ఈ సంవత్సరం కాస్త ఆశాజనకంగా ఉంది. జిల్లా మార్కెటింగ్ శాఖ రూ. 915 లక్షల వసూలును లక్ష్యంగా నిర్దేశించుకుంది. అందుకు అనుగుణంగా నవంబరు చివరి నాటికి రూ. 710.05 లక్షలు(78 శాతం) లక్ష్యాలను సాధించింది. గత సంవత్సరం నవంబరు నాటికి ఈ మొత్తం రూ. 676.46 లక్షలుగా ఉంది. జిల్లాలో మొత్తం పది వ్యవసాయ కమిటీలుండగా.. ఆదాయపరంగా మదనపల్లె ప్రథమ స్థానంలో నిలిచింది. ఇతర వాటితో పోలిస్తే టమాట మార్కెట్లున్న మదనపల్లె, ములకలచెరువు, కలికిరి, వాల్మీకిపురం, అంగళ్లలో ఆదాయం ఆశాజనకంగా ఉండడం గమనార్హం. ఈ విషయమై ఏడీఎం త్యాగరాజు మాట్లాడుతూ.. పాలకవర్గాల ప్రతిపాదనల మేరకు పనులు చేపట్టేందుకు నిధులు వెచ్చిస్తామన్నారు. వసూళ్లలో అవకతవకలకు అవకాశం లేకుండా ఉద్యోగులతో ప్రత్యేకంగా తనిఖీ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మార్కెట్ కమిటీ	లక్ష్యం (రూ.లక్షల్లో)	వసూలు (శాతాల్లో)
రాయచోటి	65	39
మదనపల్లె	225	86
ములకలచెరువు	140	97
వాల్మీకిపురం	98	84
కలికిరి	70	73
అంగళ్లు	55	97
రైల్వేకోడూరు	103	81
రాజంపేట	74	66
పీలేరు	35	58
లక్కిరెడ్డిపల్లె	50	36

● జిల్లాలో మొత్తం వ్యవసాయ కమిటీలు 10 ఉన్నాయి.

● ఆదాయపరంగా మదనపల్లె ప్రథమ స్థానంలో ఉంది.

● నవంబరు చివరి నాటికి అన్ని కమిటీల్లో నగదు నిల్వ: రూ.1,382.81 లక్షలు

● టమాట మార్కెట్లున్న మదనపల్లె, ములకలచెరువు, కలికిరి, వాల్మీకిపురం, అంగళ్లలో ఆదాయం ఆశాజనకంగా ఉండగా.. మిగిలిన చోట్ల తక్కువగా ఉంది.

చివరికి రహదారే దిక్కాయే

ఈ ఏడాది వరుణుడు కరుణించడంతో పాటు కేసీ కాలువ నుంచి నీటిని ముందుగా విడుదల చేశారు. దీంతో చాపాడు మండలం తిప్పిరెడ్డిపల్లె సమీపంలోని పెన్నా నది నుంచి కడప- కర్నూలు మార్గంలోని ద్వారకానగరం వరకు ఉన్న పొలాల్లో రైతులు వరి పంటను ఈ ఏడాది విస్తారంగా సాగు చేశారు. ప్రస్తుతం నూర్పిళ్లు చేపట్టారు. అదే సమయంలో ధాన్యం ఆరబెట్టుకునేందుకు అనువైన స్థలాలు లేకపోయాయి. ఈ నేపథ్యంలో రైతులు నిర్మాణంలోని విజయవాడ- బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేపై ధాన్యం ఆరబోసుకుంటూ.. అక్కడే విక్రయాలు సాగిస్తున్నారు. - న్యూస్‌టుడే, చాపాడు

కేఎంసీ మేయర్‌గా పాకా సురేష్

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగర పాలక సంస్థ మేయర్ పదవికి సంబంధించి వారం రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తెర పడింది. కేఎంసీ మేయర్‌గా 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ కుమార్ ఎన్నికయ్యారు. తొలుత జేసీ అదితిసింగ్ కేఎంసీ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. అనంతరం పాకా అభ్యర్థిత్వాన్ని డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, 30వ డివిజన్ కార్పొరేటర్ షఫీ బలపరిచారు. పోటీకి ఇతరులు ముందుకు రాకపోవడంతో సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి నియామకపత్రం అందించారు. ఎన్నిక అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ బాధ్యుడు అంజాద్‌బాషా, కార్పొరేటర్లు, నాయకులు నూతన మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలకు పదో డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది.

స్మార్ట్ కార్డు.. ఇంకా తీసుకోవచ్చు

ముకోసం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: రేషన్ పంపిణీలో అక్రమాల కట్టడికి కూటమి ప్రభుత్వం మూడు నెలల క్రితం స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. లబ్ధిదారులకు పంపిణీ ప్రక్రియ చేపట్టింది. తొలుత నవంబరు 30 తుది గడువుగా పేర్కొంది. పాత వాటితోనూ సరకులు అందుతుండటంతో స్మార్ట్ కార్డులను తీసుకోవడంలో కొందరు అశ్రద్ధ వహిస్తున్నారనే అభిప్రాయం వినిపిస్తోంది. మరికొన్నింటిపై ఫోన్ నంబర్లు లేకపోవడం, చిరునామాలు సక్రమంగా నమోదు కాకుండటంతో లబ్ధిదారుల గుర్తింపు కష్టంగా మారింది. దీంతో చాలా స్మార్ట్ కార్డులు పంపిణీకి నోచుకోకుండా మిగిలిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 15వ తేదీ వరకు లబ్ధిదారులు తీసుకునేలా ప్రభుత్వం గడువు పొడిగించింది. ఆ తర్వాత కూడా మిలిగిపోయిన వాటిని అధికారులు ప్రభుత్వానికి సరెండర్ చేయనున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి డీఎస్వో సునీత మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఎక్కడ ఉన్నప్పటికీ రేషన్ కార్డులో ఉన్న చిరునామాకు వచ్చి ఆయా ప్రాంతంలోని డీలరు వద్ద నుంచి స్మార్ట్ కార్డు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇంకా 28 వేల వరకు కార్డులు పంపిణీకి నోచుకోలేదని, వీలైనంత వరకు పూర్తి స్థాయిలో అందజేసేలా కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో స్మార్ట్ కార్డులు	పంపిణీ చేసినవి	ఇంకా చేయాల్సినవి
4,87,246	4,58,976	28,270

ప్రతి వర్షపు చుక్క లెక్క పక్కా

రాయచోటి, వీరబల్లి, న్యూస్‌టుడే: వర్షపాతం కొలిచే పరికరం రెయిన్ గేజ్(వర్ష మాపకం). వాతావరణ మార్పులు.. ప్రభావం అధ్యయనానికి ఇవి ఎంతగానో దోహదపడతాయి. ఇటువంటి వ్యవస్థ గత తెదేపా ప్రభుత్వ హయాంలో పక్కాగా అమలైంది. వైకాపా హయాంలో అస్తవ్యస్తంగా మారింది. కొన్ని చోట్ల రెయిన్‌గేజ్‌లు మరమ్మతులకు గురైనా పట్టించుకోలేదు.

రాయచోటి రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో అలంకారప్రాయంగా ఆటోమేటిక్ రెయిన్‌గేజ్ స్టేషన్.. ఇటువంటి వాటికి త్వరలో మరమ్మతులు చేపడతారు...

● వాతావరణ స్టేషన్లు, రెయిన్‌గేజ్ వ్యవస్థ బలోపేతం

- ఇప్పటి వరకు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు, రెయిన్‌గేజ్‌ల బాధ్యతను విపత్తు నిర్వహణ శాఖ చూసేది. కూటమి ప్రభుత్వం ప్రణాళిక శాఖకు అప్పగించింది. దీంతో గాడిలో పెట్టే పనులు మొదలయ్యాయి.
- జిల్లాలో మొత్తం 98 రెయిన్ గేజ్‌లుండగా.. 69 వెదర్ స్టేషన్లు, 29 ఆటోమేటిక్ రెయిన్ గేజ్‌లు. వీటిలో సుమారు 35 రెయిన్‌గేజ్‌లు మరమ్మతులకు గురయ్యాయి.
- బాగు చేసి తిరిగి అందుబాటులోకి తెచ్చేందుకు రాయచోటి, మదనపల్లె, రాజంపేట డివిజన్లకు ముగ్గురు సహాయ ఇంజినీర్లను నియమించింది.
- ఆటోమేటిక్ రెయిన్ గేజ్‌లు అందుబాటులోకి వస్తే 24 గంటల వ్యవధిలో ప్రతి గంటకు ఎంత వర్షపాతం కురిసిందీ రియల్‌టైంలో నమోదవుతుంది. వాతావరణంలో ఉష్ణోగ్రత, తేమ శాతం, ఈదురుగాలుల ప్రభావాన్ని పక్కాగా తెలుస్తుంది.

ఇవీ ప్రయోజనాలు

● ఏటా రైతులు వర్షాధారంపై ఆధారపడి పంటలు సాగు చేస్తారు. చాలా సందర్భాల్లో వర్షాభావంతో నష్టపోతుంటారు. ఇలాంటి సమయంలో కరవు మండలాలుగా ప్రకటించడానికి ఆ ప్రాంతంలో కురిసిన వర్షపాతం లెక్కలే ప్రామాణికం.

● తుపాన్ల సమయంలో కురిసే అత్యధిక వర్షపాతంతో పాటు ఈదురు గాలుల తీవ్రతతో జనం, జంతు జాతులకు ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. ప్రతి గంటకు నమోదయ్యే వర్షపాతం, ఈదురు గాలుల తీవ్రతను బట్టి హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉంటుంది.

యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సీజన్‌కు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 2025-26 అన్ని పంటలకు అవసరమైన 18,071 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రస్తుతం 6,124 మెట్రిక్ టన్నులు అవసరమవగా ఇప్పటికే 6,250 వరకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎరువుల డీలర్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

నిత్యాన్నదానానికి చకచకా ఏర్పాట్లు

ఒంటిమిట్ట శ్రీరామ కుటీరంలో ఏర్పాటు చేసిన జర్మన్ షెడ్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రాముడి దర్శనానికి వచ్చే భక్తులకు మూడు పూటలా భోజన వసతి కల్పించేందుకు తితిదే ముందుకొచ్చింది. అందుకుగాను శ్రీరామ కుటీరం(ప్రస్తుతం అన్నప్రసాద కేంద్రం) కాలిబాట పక్కనే ఉన్న ఉద్యాన వనంలో అవసరమైన పనులకు కేంద్ర పురావస్తు శాఖ ఉన్నతాధికారులు ఇటీవల అనుమతిచ్చారు. ఈ నేపథ్యంలో సివిల్ విభాగం సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో జర్మన్ షెడ్డును గురువారం ఏర్పాటు చేశారు. వర్షం కురిసినా తడవకుండా ఉండేలా.. ఒకేసారి 200-250 మంది భక్తులు కూర్చునేలా 60 x 40 అడుగుల వైశాల్యంతో పందిరి ఏర్పాటు చేస్తున్నారు. కూరగాయలు, సరకుల నిల్వకు ఇక్కడే ప్రత్యేక గదిని సిద్ధం చేస్తున్నారు. వంట తయారీకి అవసరమైన బాయిలర్లు, ఇతర యంత్ర సామగ్రిని తిరుపతి నుంచి తెప్పిస్తున్నారు. ఈ నెల 30న ముక్కోటి ఏకాదశిలోపే పనులన్నీ పూర్తి చేస్తామని సివిల్ ఏఈ కె.అమరనాథ్‌రెడ్డి తెలిపారు.

తలమానికానికి సొంత గూడూ లేదు

నెలకు రూ. కోట్లలో విక్రయాలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: డూపియాన్ పట్టు దారం(కచ్చా/ పేక) విక్రయాలు ప్రొద్దుటూరు కేంద్రంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఇది పసిడిపురికి తలమానికంగా ఉంది. పలు ప్రాంతాల నుంచి రీలర్స్(అమ్మకందారులు) తెచ్చిన పట్టు దారాన్ని బహిరంగ వేలంలో ఇక్కడ విక్రయిస్తుంటారు. ఈ సందర్భంగా కొనుగోలుదారుల నుంచి కిలోకు రూ.8 చొప్పున కమీషన్ వసూలు చేస్తుంటారు. ఇంతవరకు బాగానే ఉంది. ఇంతటి కీలకమైన కార్యాలయం స్థానిక ముస్లింపురంలోని ఓ అద్దె భవనంలో గత ఇరవై ఏళ్లుగా కొనసాగుతోంది. ఇందుకుగాను నెలకు రూ. 20,300 చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. ఈ మొత్తంతో ఏకంగా స్థలం కొనుగోలుతో పాటు సొంత భవనం ఏర్పాటు చేసుకోవచ్చని.. ఆ దిశగా చర్యలు లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై జిల్లా సెరిఫెడ్ అధికారి రామశివ దీక్షిత్ మాట్లాడుతూ.. కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటుకు అనువైన స్థలం అన్వేషిస్తున్నామన్నారు.

ప్రొద్దుటూరులో అద్దె గదిలో ఉన్న సిరిఫెడ్ కార్యాలయం

సిరిఫెడ్ కార్యాలయంలో డూపియాన్ పట్టు దారం వేలంలో పాల్గొన్న మాస్టర్ వీవర్లు

● **దేశ, విదేశాలకూ ఎగుమతులు:** రెండో రకమైన మల్బరీ డూపియాన్ పట్టుదారం అమ్మకాలకు రాష్ట్రంలో ప్రొద్దుటూరు కేంద్రంగా కొనసాగుతోంది.

● మాస్టర్ వీవర్లు నెలకు 12 నుంచి 15 వేల కిలోల డూపియాన్ ముడిపట్టును బహిరంగ వేలంలో ఇక్కడ కొనుగోలు చేస్తుంటారు. విలువ రూ. 2.50 కోట్ల వరకు ఉంటుంది.

● రోజుకు కనీసం రూ. 20 లక్షలకు పైగా మాస్టర్ వీవర్లు సరకు కొనుగోలు చేస్తుంటారు.

● పేక(పట్టుదారం)తో గుంత, ఫైమగ్గాలపై డూపియాన్ వస్త్రాలకు దేశ, విదేశాల్లో గిరాకీ ఉంది. ● బెంగళూరు మార్కెట్ కేంద్రంగా వీటిని ఐరోపా, గల్ఫ్ దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు.

నైపుణ్యమే రక్షణ కవచం

14 వరకు హస్త కళా వారోత్సవాలు

జమ్మలమడుగు మండలం గూడెంచెరువులో వెండి కవచాల తయారీలో నిమగ్నమైన కళాకారులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మీరు ఏదేని ప్రసిద్ధ దేవాలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకుంటే.. అక్కడ కనిపించే కవచాలు ఆ ఊరి కళాకారుల చేతిలో సుందరంగా రూపుదిద్దుకున్నది కావొచ్చు. వారు శిల్పాలను చెక్కితే జీవకళ ఉట్టి పడుతుంది. దేవతామూర్తులకు కవచాలు తయారు చేస్తే ఎంతో సుందరంగా ఉంటాయి. పంచ లోహాలతో రకరకాల విగ్రహాలు, కిరీటాలు, ఆభరణాలను అద్భుతంగా తీర్చిదిద్దుతారు. ఆ నైపుణ్యమే వారిని వెతుక్కుంటూ కడప, అన్నమయ్య, అనంతపురం, నంద్యాల, కర్నూలు తదితర జిల్లాల నుంచి భక్తులు శిలా విగ్రహాల తయారీకి వచ్చేలా చేస్తుంది.

● **తయారీలో వహ్వా:** జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలోని రాజీవ్ నగర్‌లో సుమారు పాతికేళ్ల నుంచి ఆల్వార్ కుటుంబం ఇలాంటి హస్తకళలల్లో నిమగ్నమై ఉంది. పంచ లోహాలతో హనుమత్, గరుడ, ఒంటె వాహనాలు, ద్వార బంధాలు, పల్లకీలు తయారు చేస్తుంటారు. పంచలోహ విగ్రహాలు, మకర తోరణాలు, శిలా విగ్రహాల రూపకల్పనలోనూ సిద్ధహస్తులు. ఎత్తు, వెడల్పు ప్రకారం ఒక్కో వస్తువు తయారీకి కనీసం రెండు నెలల సమయం తీసుకుంటారు. చూడచక్కగా రూపొందించి వహ్వా అనిపిస్తారు. అరుదైన ఈ కళ అంతరించిపోకుండా ఉండేందుకు, ఇతరులకు నేర్పేందుకు ప్రభుత్వం ఆధునిక పరికరాలు సమకూర్చాలని, రాయితీ రుణాలు అందజేస్తే తమ వంటి కళాకారులకు ఎంతో ప్రోత్సహించినవారవుతారని జక్కా కులశేఖర్ ఆల్వార్ అనే శిల్ప కళాకారుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

జమ్మలమడుగు అంబాభవానీ దేవస్థానంలో అమ్మవారికి వెండి కిరీటాలు

గుంతకల్లు కసాపురం నెట్టికంట ఆంజనేయస్వామికి గరుత్మంతుడి వాహనం

వెయ్యినూతల కోనలోని లక్ష్మీ నరసింహస్వామికి తయారు చేసిన కవచాలు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : కడప : 99899 97626 | మదనపల్లె : 80080 01768

మంత్రి సమక్షంలో తెదేపాలో చేరిన వైకాపా నాయకులు

తెదేపాలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రామాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సొంత గ్రామానికి చెందిన వైకాపా ముఖ్య నాయకులు ఎస్‌బీఎంఎస్ గ్రూప్స్ యాజ్యమాని వీరబల్లి నాగబసిరెడ్డితో పాటు పలువురు విజయవాడలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. గురువారం వారికి కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్‌తో పేదలకు అన్ని పథకాలు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తెదేపా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బసిరెడ్డి తెలిపారు. తెదేపా పార్టీలో చేరిన వారు నాగ సునీల్‌రెడ్డి, లోకేష్, అశోక్, అలీబాష, పేట మధు, శ్రీకాంత్, హరిరెడ్డి, అంజాద్‌బాష, జిలానీ, వల్లి పెద్దరాయుడు, అన్వర్, కరీముల్లా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెదేపా నాయకులు ఆంజనేయరెడ్డి, శ్రీనివాసులు, పోలి సుబ్బరెడ్డిలు పాల్గొన్నారు.

దస్త్రాలకు వెబ్‌ల్యాండ్ సరిపోవాలి

దస్త్రాలను పరిశీలిస్తున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

రామాపురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో వివాదాలకు తావు లేకుండా భూముల వివరాలు సక్రమంగా ఉండాలని జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. గురువారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాయచోటి డివిజన్‌కు సంబంధించిన వెబ్‌ల్యాండ్ మార్పులు దస్త్రాలను పరిశీలించారు. 8 మండలాలకు చెందిన 41 వెబ్‌ల్యాండ్ మార్పులపై చర్యలు తీసుకునేందుకు స్వయంగా వెళ్లి పరిశీలించి సంబంధిత తహసీల్దార్లతో చర్చించి దస్త్రాలపై చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

భవనాలు పరిశీలించిన సబ్ కలెక్టర్

భవనానికి సంబంధించిన పటాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలో నిరుపయోగంగా ఉన్న వసతి గృహాలను సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి క్షేత్ర స్థాయిలో గురువారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలో అవసరమైన శాఖలకు సంబంధించిన భవనాలు కేటాయించాల్సి ఉంది. ఇందులో భాగంగా కొన్ని రోజులుగా పట్టణంలోని ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన ఖాళీగా, నిరుపయోగంగా ఉన్న భవనాలను పరిశీలిస్తున్నారు. పట్టణంలోని బీటీ కళాశాల ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న రెండు వసతి గృహాలను తనిఖీ చేశారు. వీటికి సంబంధించిన స్థితిగతుల వివరాలను ఆరాతీశారు. అదే విధంగా జలవనరుల శాఖకు సంబంధించిన భవనాల వివరాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆర్‌ఐ బాలసుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యంలను ఆదేశించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, పంచాయతీ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలతో ఉచితంగా రోగాలు

పట్టించుకోని పురపాలక అధికారులు

రాయచోటి ప్రశాంత్ నగర్‌లో నిలిచిన మురుగు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాయచోటి పురపాలక పరిధిలోని ఖాళీ స్థలాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో నిల్వ ఉన్న నీరు దుర్గంధం వెదజల్లుతుండగా చెత్తచెదారం కుళ్లి దోమల ఖార్ఖానాలుగా మారుతున్నాయి. పిచ్చిమెక్కలు పెరగడంతో పాములు, విష కీటకాలకు నిలయంగా మారాయి. చుట్టుపక్కల నివాస గృహాల వారికి ఉచితంగా రోగాలు సరఫరా చేసేలా మారాయి. భవిష్యత్తు అవసరాలకు జిల్లా కేంద్రంలో చాలా మంది స్థలాలను కొనుగోలు చేశారు. వాటి నిర్వహణ విషయంలో యజమానులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఆయా స్థలాలు మురుగు కూపాలుగా మారుతున్నాయి. పురపాలక అధికారులు, సిబ్బంది ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి వాటి నిర్వహణపై దృష్టి పెట్టాల్సి ఉండగా పట్టించుకోవడం లేదు.

సమస్య ఎక్కడెక్కడంటే..

పురపాలిక రాయచోటి
వార్డులు : 34
నివాసాలు : 31 వేలు
జనాభా : 1.30 లక్షలు
ఖాళీ స్థలాలు : వేలల్లో

● పురపాలిక పరిధిలో పాత రాయచోటి, కొత్తపల్లె, ప్రశాంత్ నగర్, కె. రామాపురం, ఎన్జీవో కాలనీ, బోస్‌నగర్, మాసాపేట, గాలివీడు రోడ్డు, ఎస్ఎన్ కాలనీ, సరస్వతి నగర్, లక్ష్మీపురం, చిత్తూరు రోడ్డు, రవీ హాల్ వెనుక ప్రాంతం, పూలతోట మాదిగ పల్లె, తదితర ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉన్నాయి. ● ఈ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తా చెదారం, మురుగు నీరు చేరి అపరిశుభ్రతకు నిలయంగా మారుతున్నాయి. దీంతో దోమలు వృద్ధి చెంది స్థానికులు వ్యాధుల బారిన పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● పాత రాయచోటిలోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి చిట్టడవులను తలపిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో విష సర్పాలు నివాసాల్లోకి వస్తున్నాయి. అధికారులు స్పందించి ఖాళీ స్థలాల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జరిమానాలు విధిస్తాం

పురపాలిక పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేస్తున్నాం. కొందరి చిరునామాలు దొరకక పోవడంతో సమస్యలు వస్తున్నాయి. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాల యజమానులతో నిర్వహణ సొమ్మును జమ చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- రవి, పురపాలక కమిషనర్, రాయచోటి

ప్రకృతి వ్యవసాయంలో ఐసీఆర్పీలదే కీలక పాత్ర

వేరుసెనగ పంటను పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు వెంకట మోహన్

వీరబల్లి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం విస్తరించడంలో ఐసీఆర్పీలదే కీలక పాత్ర అని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ అన్నారు. గురువారం వంగిమళ్లలో ఆయన క్షేత్ర స్థాయిలో సాగు చేసిన పంటలను పరిశీలించి ఐసీఆర్పీలకు అవగాహన కల్పించారు. రైతు శంకర్‌రెడ్డి పొలంలో ఏటీఎం మోడల్, ఏ-గ్రేడ్ మోడల్ వేరుసెనగ పంటలను చూశారు. ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, సీడ్ ఫర్టిలైజేషన్ తయారీ విధానం, వాటి ప్రయోజనాలను రైతులకు వివరించారు. అనంతరం ఐసీఆర్పీలు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలను గుర్తు చేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రయోజనాలు, రసాయన రహిత పంటల ద్వారా భూ సారాన్ని కాపాడడం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచడం వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎఫ్‌టీఎంలు, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని సీఎంకు వినతి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ విజయవాడలో సీఎం నారా చంద్రబాబునాయుడును కలసి వినతిపత్రం అందించినట్లు శ్రీశైలం ఆలయ ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలాకాలంగా రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని ప్రజల్లో బలమైన కోరిక ఉందని, ప్రస్తుతం మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో రాజంపేట కూడా జిల్లా కేంద్రంగా చేయాలని ప్రజల్లో డిమాండ్ పెరిగిందన్నారు. రాజంపేట రైల్వేకోడూరు, రాయచోటికి మధ్యలో ఉన్న ప్రాంతమని చెప్పారు.

సరిహద్దు మహిళలకు ఉచిత ప్రయాణం

స్పందనకు వందనం

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: సరిహద్దు గ్రామాలకు చెందిన మహిళలకు ఎట్టకేలకు స్త్రీశక్తి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణానికి అనుమతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 12 నుంచి బీటీపీ మండలంలోని కందుకూరు, టి.సదుం, పట్టెవాండ్లపల్లె, కమ్మచెరువు తదితర సరిహద్దు గ్రామాల్లోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ 1వ డిపో మేనేజరు ఎం.ఓ.రమణారెడ్డి తెలిపారు. సరిహద్దు గ్రామాల మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో పది రోజుల కిందట ఉచిత ప్రయాణాన్ని రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఈ నెల 10న 'ఈనాడు' లో కథనం ప్రచురితం అయింది. దీంతో మండలానికి చెందిన రామచంద్ర, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు విజయవాడలోని కార్యాలయంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలసి సమస్యను వివరించారు. సమస్యను పరిశీలించిన ఆయన వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆర్టీసీ ఎండీని ఆదేశించారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారి గీత

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : కస్తూర్బాల్లో ఇంటర్, పదో తరగతి విద్యార్థినులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలని రాష్ట్ర సమగ్ర శిక్ష టీఎస్‌జీ కన్సల్టెంట్ టి.గీత, జీసీడీవో సుమలి సూచించారు. గురువారం ఓబులవారిపల్లె కస్తూర్బా పాఠశాలను వారు తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి, వారి సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటర్‌మీడియట్, పదో తరగతి విద్యార్థినులు విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థినులు పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని యువకుడి మృతి

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని మదనపల్లె రింగ్‌రోడ్డు వద్ద గురువారం అర్ధరాత్రి టాటా వాహనం స్కూటర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. రాయచోటి ట్రాఫిక్ సీఐ కులాయప్ప కథనం మేరకు.. చిన్నమండెం మండలం కేశాపురానికి చెందిన ఫయాజ్, రిజ్వాన్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ తమ పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామమైన చిన్నమండెంకు వెళ్తుండగా రాయచోటికి సమీపంలోని రింగ్ రోడ్డు వద్దకు రాగానే టాటా వాహనం ఢీకొనడంతో ఫయాజ్ (20) అక్కడికక్కడే మృతి చెందగా రిజ్వాన్ తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయపడ్డ రిజ్వాన్‌ను చికిత్స కోసం రాయచోటి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. మృతి చెందిన ఫయాజ్ మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం రాయచోటి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విద్యార్థి ఇషాన్, పీఈటీ అబీదుల్లా

మడితాడు (సుండుపల్లి), న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ బేస్‌బాల్ క్రీడల్లో 14 ఏళ్లలోపు విభాగం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థి ఎస్. ఇషాన్, పీఈటీ శివాజీ నాయక్‌ను గురువారం మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సత్కరించారు. జ్ఞాపిక అందించి శాలువతో సత్కరించారు. జాతీయ పోటీల్లో రాణించాలని కోరారు. హెచ్ఎం అబీదుల్లా, ఎస్టీయూ నాయకుడు అరీఫుల్లా, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

manipalhospitals LIFE'S ON

మణిపాల్ హాస్పిటల్స్, మిల్లర్స్ రోడ్, బెంగుళూరు వారి ప్రముఖ న్యూరో సర్జన్లు ఇప్పుడు మన రాయచోటి పట్టణం నందు సంప్రదించగలరు.

మెదడు మరియు వెన్నముక క్లినిక్

Dr కార్తీక్‌రెడ్డి MNV
Associate Consultant - Neuro Surgery
DrNB-Manipal Hospitals, Bangalore | Fellow in Neuroendoscopy
Fellow in Endoscopic Spine Surgery - S Korea | Fellow in Pain Medicine (FIPM), MBBS - Kurnool Medical College, Kurnool

స్థలం: భరత్ స్పెషాలిటీ హాస్పిటల్ & న్యూరో కేర్
55/59, డా. బయ్యారెడ్డి హాస్పిటల్ ఎదురుగా, హరినాథ వీధి, గాలివీడు రోడ్డు, రాయచోటి - 516269
తేది: 13th డిసెంబర్ 2025, శనివారము, సమయం: ఉదయం 11 AM నుండి మధ్యాహ్నం 2 PM వరకు

మీరు క్రింద పేర్కొన్న లక్షణాలతో బాధపడుతున్నారా?
• తీవ్రమైన మెడ మరియు వెన్నునొప్పి • చేతులు మరియు కాళ్ళకు వ్యాపించే నొప్పి
• చేతులు మరియు కాళ్ళలో బలహీనత • చేతులు లేదా కాళ్ళల్లో తిమ్మిరి
• నడకలో ఇబ్బంది లేదా అసమతుల్యత • తరచుగా మూత్ర విసర్జన • మూర్ఛ
• మెదడులో కణితులు • పక్షవాతం • స్ట్రోక్ • మెదడులో రక్తం గడ్డకట్టడం • మెదడు క్యాన్సర్

అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించండి : +91 6282487640
నృసింహ శేఖర్ ఎ.వి. - 9980527425

గమనిక: 14-12-2025 తేదీన ఆదివారం ఏషియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆంధ్ర పాలిటెక్ ఎదురుగా, శంకరాపురం, కడపలో ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు అందుబాటులో ఉంటారు.

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION: KADAPA

Tender Notice No.03/EE/APMSIDC/Div/Kdp/2025-26, dt: 11.12.2025

Tender is invited through 'e' procurement platform for the following works

S. No.	Name of the work	Estimate Amount
I	**Ayush Works**	
1	Construction of Stand Alone Government Ayush Dispensary (Ayurveda) at Kandinimmayapalli in YSR District.	Rs.30.00 lakhs
2	Construction of Stand Alone Government Ayush Dispensary (Ayurveda) at Jammalamadugu in YSR District.	Rs.30.00 lakhs
3	Construction of Co-Located Government Ayush Dispensary (Ayurveda) at CHC, Chennur in YSR Kadapa District.	Rs.30.00 lakhs
4	Renovation of Old Ayush Dispensary Building (Ayurveda) at CHC, Sidhout in YSR Kadapa District.	Rs.30.00 lakhs
5	Construction of Co-Located Government Ayurva Dispensary at PHC, Chilamkur in YSR District.	Rs.20.00 lakhs
6	Construction of Co-Located Government Homeo Dispensary at PHC, C.K.Dinne in YSR Kadapa District.	Rs.20.00 lakhs
7	Construction of Co-Located Government Unani Dispensary at PHC, Khajipet in YSR Kadapa District.	Rs.20.00 lakhs
8	Construction of Stand Alone Government Ayush Dispensary (Ayurveda) at Pullampet in Annamayya District.	Rs.30.00 lakhs
9	Construction of Co-Located Government Ayush Dispensary (Homeo) at CHC, Rly.Koduru in Annamayya District.	Rs.30.00 lakhs
10	Construction of Co-Located Government Ayush Dispensary (Homeo) at CHC, Lakkireddypalli in Annamayya District.	Rs.30.00 lakhs
11	Construction of Co-Located Government Unani Dispensary at PHC, Penagalur in Annamayya District.	Rs.20.00 lakhs
II	**DSH (APVVP) Maintenance works**	
1	Providing DG set and Repairs to E.I at CHC Mydukur in YSR District.	Rs.26.00 lakhs
2	Providing Kitchen and Laundry at Porumamilla in YSR District.	Rs.26.00 lakhs
III	**DME Maintenance works**	
1	Maintenance of certain works in Teaching Hospitals in Government General Hospital, Kadapa, YSR District.	Rs.30.00 lakhs
2	Maintenance of certain works in Government Medical College, Kadapa, YSR District.	Rs.23.63 lakhs
3	Maintenance of certain works in Government Dental College and Hospital, Kadapa, YSR District	Rs.4.23 lakhs

Tender Schedules to be uploaded in www.apeprocurement.gov.in on 15.12.2025 For any other information and clarification, please contact the Executive Engineer, APMSIDC Division office, New RIMS Campus, Kadapa in office working hours. Ph. No.08562-225632 (8978680849) (8523839240)

EE/APMSIDC/DIV/KDP

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

రహదారుల భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్

రాయచోటి, న్యూస్‌టుడే : మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమాని లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టాలని, అనుమతి లేకుండా ద్విచక్ర వాహనాల్లో మార్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలని, జాతీయ, రాష్ట్ర రహదారాలపై గుర్తించిన బ్లాక్‌స్పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాదిలో జరిగిన రహదారి ప్రమాదాలు, హిట్ అండ్ రన్ కేసులు, భద్రతపై అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారి సహదేవరెడ్డి, పోలుసుశాఖ అధికారులు, ఆర్టీవో ప్రసాద్ పాల్గొన్నారు.

మత సామరస్యంతో మేటి రాయచోటి

రాయచోటి, న్యూస్‌టుడే : గత ఏడాదిలో చేటుచేసుకున్న అనుకోని పరిస్థితుల నేపథ్యంలో, రాయచోటిలో అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహణపై కొందరిలో నెలకొన్న ఆందోళనలను పటాపంచలు చేస్తూ ఈ ఏడాది ఉత్సవం శాంతియుతంగా, ఎలాంటి ఆందోళనలు లేకుండా విజయవంతం చేశారని ఎస్పీ ధీరజ్ కుసుబిల్లిని మత పెద్దలు, పీస్ కమిటీ సభ్యులు, భక్తులు గురువారం ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మతసామరస్య వాతావరణానికి ఎస్పీ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఇక హిందూ-ముస్లిం పండుగలు ఏవైనా సరే సామరస్యంగా, శాంతియుతంగా జరుపుకోవడానికి సంపూర్ణ సహకారం అందిస్తామని అందరూ ప్రకటించారు.

గంజాయి పట్టివేత.. ఏడుగురి అరెస్ట్

నిందితులను చూపుతున్న జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. మదనపల్లెలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. . కురబలకోట మండలం సర్కారుతోపు వద్ద 8 మంది వ్యక్తులు నల్ల కవర్లతో ఉండగా అనుమానంతో ములకలచెరువు సీఐ వెంకటేశులు, ముదివేడు ఎస్సై మధురామచంద్రుడు సిబ్బందితో వెళ్లి విచారించగా వారు పారిపోయేందుకు యత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిపై దాడి చేసి ఏడుగురు నిందితులను పట్టుకోగా, మరో వ్యక్తి పరారైనట్లు తెలిపారు. విచారణలో అరకుకు చెందిన కిషోర్ గంజాయిని కురబలకోటకు చెందిన కె.ఆవేశ్ అలియాస్ పండు (22)కు గంజాయి పంపుతాడన్నారు. ఆవేష్ మదనపల్లె, కురబలకోట, తంబళ్లపల్లె మండలాలకు చెందిన వారికి గంజాయి విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో ఆవేశ్‌తో పాటు మదనపల్లెకు చెందిన కె.సురేష్ బాబు (30), సి.తేజకుమార్ (20), కె.చిట్టిసాయి (22), ఎస్.చంద్రశేఖర్ (55), బి.భార్గవ్‌కుమార్ (30), కె.వెంకటరమణ (60)లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 6 కిలోల గంజాయి, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో తంబళ్లపల్లె మండలం కంచేవారిపల్లెకు చెందిన భానుచంద్రరెడ్డి పరారీలో ఉన్నాడన్నారు. అలాగే ఆవేశ్‌కు గంజాయి సరఫరా చేసే అరకుకు చెందిన కిషోర్ అరెస్టు కావాల్సి ఉందన్నారు. అతన్ని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యంపై నిరసన

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రాయచోటి, న్యూస్‌టుడే : సివిల్ కేసులో పోలీసులు జోక్యం చేసుకోవద్దని రాయచోటి బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం నిరసన తెలిపారు. సివిల్ కేసులో జోక్యం చేసుకోవద్దని హిందూపురంలో న్యాయవాది అబ్దుల్ రహీం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను అడగడంతో దుర్భాషలాడి స్టేషన్ నుంచి గెంటివేశారని సీఐపై చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్టు విధులను బహిష్కరించి మెయిన్ గేట్ వద్ద నిరసన తెలియజేశారు.

ట్రైన్ మేనేజర్ పోస్టులు భర్తీ చేయాలి

నూతన కార్యవర్గంతో గుంతకల్ డివిజనల్ రైల్వే ఏఐజీసీ నాయకులు

నందలూరు, న్యూస్‌టుడే: రైల్వేలో ట్రైన్ మేనేజర్ క్యాడర్‌లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆల్ ఇండియా గార్డ్ కౌన్సిల్ గుంతకల్లు డివిజనల్ సెక్రటరీ వీకే సింగ్ డిమాండ్ చేశారు. గురువారం నందలూరు రైల్వే కేంద్రంలో ఏఐజీసీ బ్రాంచి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 8వ పే కమీషన్‌లో ట్రైన్ మేనేజర్లకు న్యాయమైన ప్రయోజనాలు కల్పించాలని అన్నారు. గూడ్స్ బ్రేక్ వ్యాన్లు, కోచింగ్ బ్రేక్ వ్యాన్లను మెరుగుపరచాలన్నారు. అనంతరం బ్రాంచ్ సెక్రటరీగా దామోదర్ రావు, ప్రెసిడెంట్ నితిన్ యాదవ్, కోశాధికారిగా నరేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ రత్నెస్ కుమార్, చీఫ్ అడ్వైజర్ థామస్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానమే ఉపాధికి నిచ్చెన

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలంటే నిరంతరం సాంకేతికతపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమని అమెజాన్ సంస్థ హైదరాబాద్ హెచ్‌ఆర్ ముజీర్ గురువారం తెలిపారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఎంబీఏ విద్యార్థులకు బిల్డింగ్ బ్రిడ్జెస్, క్యాంపస్ లర్నింగ్ టు కార్పొరేట్ లీడర్షిప్ అన్న అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్పొరేట్ రంగంలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు, కెరీర్ ఎదుగుదల, అంశంపై నైపుణ్యం, సాఫ్ట్‌స్కిల్స్, వంటి అంశాలపై వివరించారు. విద్యార్థుల్లో కార్పొరేట్ కల్చర్‌పై అవగాహన, కెరీర్ ప్లానింగ్‌కు అవసరమైన స్పష్టతను తెలిపారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ నవనీత, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట జిల్లా కేంద్రం ప్రజల ఆకాంక్ష

రిలే దీక్షల్లో కూర్చున్న వివిధ పార్టీల నాయకులు

రాజంపేట, న్యూస్‌టుడే: 'వైకాపా చేసిన గాయాల నుంచి ఈ ప్రాంతం కోలుకోలేకపోతోంది... రాజంపేటను జిల్లా చేస్తే ఆ గాయాల నుంచి బయటపడే అవకాశముంది. . కలసికట్టుగా ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా పోరాడి సాధించుకుందాం' అని భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ తెలిపారు. రాజంపేట జిల్లా సాధన కోసం ఐకాస తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. శిబిరానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ రాజంపేటను జిల్లా చేయాలని ప్రజలు చేస్తున్న ఉద్యమానికి భాజపా మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను, ఆకాంక్షను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ నెల 14న మదనపల్లిలో దివంగత ప్రధాని వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు వస్తున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ దృష్టికి తీసుకెళ్తామని, ఐకాస నాయకులు కూడా వస్తే స్వయంగా సమస్యను విన్నవించవచ్చునని చెప్పారు. రెండో రోజు రిలే దీక్షలో డి.సుబ్రహ్మణ్యం నాయుడు, డాక్టర్ డి.నవీన్‌కుమార్, ఇడిమడకల కుమార్, నరసింహ, కె.రెడ్డయ్యనాయుడు, మనుబోలు వెంకటేశ్వర్లు,గుగ్గిళ్ల చంద్రమౌళి, జి.చిన్నా, ఎం.చిన్నయ్య, పి.సుధాకర్, అంజిబాబు, ఎస్.కె.కరీం, నాగరాజు, టి.రమేష్, రాజేష్, కేశవ, మహమ్మద్‌అలీ, పీరుసాహెబ్, వాణి, సూరి కూర్చున్నారు. కార్యక్రమంలో డాక్టర్ సి.సుధాకర్, ప్రభాకర్‌నాయుడు, పూల భాస్కర్, టి.లక్ష్మీనారాయణ, చల్లా సుధాకర్, ఎస్వీ రమణ, రాజశేఖర్‌నాయక్, డి.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES
JOBS

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంకుల్లో/ప్రైవేట్‌లో తాకట్టు ఉన్నవా? మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ [illegible] ☏ 7382114047.

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

ప్రముఖ SML పోరం [illegible] Cont: 7075183999, 7075184999.

REAL ESTATE
HOUSE FOR SALE
ఇల్లు అమ్మబడును, ఇండిపెండెంట్ ఇల్లు (గ్రౌండ్ + ఫస్ట్‌ఫ్లోర్), కడప, [illegible] సంప్ర: 9963451132.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ. 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జీఎస్‌టీ 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులను సూచించడమైనది. [illegible]

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం జిల్లా కన్వీనర్ రమణారెడ్డి తదితరులు

మదనపల్లె గ్రామీణ: రైతులకు సంబంధించిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కన్వీనర్ రమణారెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక కార్యాలయంలో సబ్‌కలెక్టర్ చల్లాకల్యాణి అర్జీ సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో భూ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. వీటిపై పీజీఆర్‌ఎస్‌లో రైతులు అర్జీలు సమర్పిస్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.

ప్రకృతి వ్యవసాయం.. ఆరోగ్య హితం

పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు తదితరులు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: మహిళా సంఘాల్లోని సభ్యులు సైతం ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలని డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు కోరారు. మండలంలోని వింతపల్లి, అయ్యవారిపల్లెల గ్రామాల్లో సాగవుతున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు, సీడ్ బ్యాంకు, ఏపీఎస్ మోడల్, బయో రిసోర్స్ సెంటర్‌ను గురువారం ఆయన క్షేత్ర స్థాయి అధికారులు, ప్రకృతి రైతులతో కలిసి సందర్శించారు. భూమి బాగుండాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఎస్‌హెచ్‌జీ, ఎఫ్‌పీవోల ద్వారా ప్రకృతి వ్యవసాయంలో రైతులకు ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: మదనపల్లె ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి, సభ్యుడు విజయ్‌కుమార్ తెలిపారు. మదనపల్లె అధ్యక్షుడిగా కె. మహేష్, ప్రధాన కార్యదర్శిగా రాజారెడ్డి, కోశాధికారిగా జోషి, ఉపాధ్యక్షుడుగా షఫీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ ల్యాబ్ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ గుర్తింపు కలిగి ఉండాలని, నిబంధనల ప్రకారం పరీక్షలు చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ల్యాబ్ యజమానులు పాల్గొన్నారు.

మదనపల్లె గ్రామీణ: పట్టణంలోని వివేకానందనగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మదుసూదన్, చంద్రశేఖర్, కోశాధికారిగా శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శులుగా గురుస్వామి, కార్యవర్గ సభ్యులుగా సుబ్బరాజు, చౌడప్ప, షామీర్‌బాషా, కల్యాణ్, సాంబశివ, సునీల్, పురుషోత్తంరెడ్డి, పంతంలక్ష్మిరెడ్డి, శివయ్య, చక్రధర్, వారదిరెడ్డిలను కాలనీవాసులు ఎన్నుకున్నారు.

ఎంపికైన నూతన కార్యవర్గం సభ్యులు వీరే

బాహుదా పర్యాటక కేంద్రంగా మారేనా..!

ఆశలు కూటమి ప్రభుత్వం పైనే

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: ఒకప్పుడు బాహుదా నిండా నీళ్లు.. సందర్శకుల వచ్చే పర్యాటకుల కోసం అతిథి భవనం.. సిబ్బంది అక్కడే నివాసం ఉండేలా వసతి గృహం.. చూడడానికి సర్వాంగ సుందరంగా కళకళలాడుతూ ఉండేది. 20 ఏళ్ల ముందు బాహుదా నిండితే విహారం చేయడం పడవలు ఉండేవి. క్రమేణా బాహుదా నిండక పోవడంతో వాటి బాగోగులు చూసేవారు లేక పడవలు కూడా కనుమరుగయ్యాయి. బాహుదా సందర్శకుల వచ్చే ముఖ్య అతిథుల కోసం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరాయి. దాని కున్న తలుపులు, కిటికీలు చోరీకి గురయ్యాయి. ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగ మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు నిండుకుండలా మారిన బాహుదా ప్రాజెక్టు మరలా పర్యాటక కేంద్రంగా మారేనా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. జలాశయం నిండిన ప్రతిసారీ అప్పట్లో పనిచేసిన ఎమ్మెల్యేలు, ఎంపీలు బాహుదాకు అధిక ప్రాధాన్యం ఇస్తామని పర్యాటక కేంద్రంగా మార్పుచు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని హామీలు ఇవ్వడం, అవి కాస్తా నీరుగారి పోతా వచ్చాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మీద విశ్వాసంతో బాహుదా అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఇటీవల జలహారతి కార్యక్రమానికి వచ్చిన నేపథ్యంలో బాహుదా అందాలను చూసి విహార యాత్రకు బోటింగ్ ఏర్పాటు చేయాలని భావించారు. భవనాలు శిథిలావస్థ దుస్థితి నుంచి మార్పు చెందాలని పర్యాటక శాఖకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జలవనరుల శాఖ డీఈ, ఏఈలకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. అయినా ఆ పనులు ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు.

నిమ్మనపల్లెలోని బాహుదా జలాశయం

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం

ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో అధికారులు సమన్వయంతో పర్యాటక శాఖకు బోటింగ్ సిస్టం, మొక్కలు పెంపకానికి, పిల్లలు ఆడుకోవడానికి క్రీడాపరికరాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. అనుమతులు, నిధులు వచ్చిన వెంటనే బోటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తాం.

- దేవేంద్రరెడ్డి, బాహుదా జలాశయంచైర్మన్ నిమ్మనపల్లె

ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రతిభతో పాటు బస్సుల్లో ప్రయాణికులకు సేవలు పెంపొందించిన అవసరం ఉందని 1వ డిపో మేనేజరు ఎం.వి.రమణారెడ్డి అన్నారు. ఆదర్శ ఉద్యోగులకు అభినందన కార్యక్రమంలో భాగంగా డిపో ఆవరణలో గురువారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డిపో సిబ్బంది ప్రతిభతో జిల్లాలో 1వ డిపోను ప్రథమ స్థానంలో నిలిపి నందుకు ఆదర్శ ఉద్యోగులను అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. గత రెండేళ్లుగా అన్ని రంగాల్లో జిల్లాలో 1వ డిపో ప్రథమ స్థానం సాధిస్తుండటాన్ని పరిశీలించిన ప్రధాన కార్యాలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.చెంగల్‌రెడ్డి గ్యారేజిలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి అవసరమైన నిధులను మంజూరు చేసి, సహకారం అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంప్లాయ్ రవి, జీవ వాలెనాయక్, ఎస్వీఐ రెడ్డెప్ప, ఏఎంఎఫ్ సుందరరాజులు, ఎల్‌హెచ్ నాగరాజునాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న 1వ డిపో మేనేజరు రమణారెడ్డి

తంబళ్లపల్లె ఎంపీపీగా శ్యామలమ్మ

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె ఎంపీపీగా చీటీకీ శ్యామలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతక మునుపు తంబళ్లపల్లె ఎంపీపీగా ఉన్న అనసూయమ్మ వ్యక్తిగత కారణాలతో ఈ ఏడాది అక్టోబర్ 13న తన ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఇతర పదవులకు ఎన్నికలు నిర్వహించి భర్తీ చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఓ నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఎల్‌డీవో అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు 11 మంది ఎంపీటీసీలకు గాను 10 మంది సభ్యులు హాజరయ్యారు. ఎంపీపీ అభ్యర్థిగా కోసువారిపల్లి సభ్యురాలు శ్యామలమ్మను ఎద్దలవారిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు హరిత ప్రతిపాదించగా మిగిలిన ఎంపీటీసీ సభ్యులు ఆమోదం తెలిపి నామినేషన్ సమర్పించారు. ఒకే నామినేషన్ దాఖలవ్వడం, సభ్యులందరి ఆమోదం ఉండడంతో శ్యామలమ్మ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అమరనాథ్‌రెడ్డి ప్రకటించారు. శ్యామలమ్మకు నియామక పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి గట్టి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్యామలమ్మ

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మదనపల్లె గ్రామీణ, మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను మండలంలోని బాధితులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో రూ.1.11 కోట్ల విలువగల చెక్కులు మంజూరైందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

✶ ప్రజలకు అధికారులంతా అందుబాటులో ఉండి సేవలందించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. పురపాలక సంఘం కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. కొన్ని విభాగాల్లో అధికారులు అందుబాటులో లేకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పట్టణంలో తాగునీటి పథకం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు తదితర సమస్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో పురపాలక సంఘం డీఈ శ్రావణి, వాటర్‌వర్క్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త వ్యాపార మార్గాలపై దృష్టి సారించండి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: యువత కొత్త వ్యాపార మార్గాలను అన్వేషించాలని హైదరాబాద్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విభాగం వారు 'ఎంట్రప్రెన్యూర్‌షిప్ ఇన్ ఇండియా ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజ్ ఫర్ యంగ్ మైండ్స్' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పారిశ్రామికవేత్తగా ఎదగడానికి ఉన్న మెలుకువలను, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి రంగాల్లో కొత్త వ్యాపారాలు స్థాపించేందుకు విస్తృత అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్, డీన్ డాక్టర్ భానుశ్రీరెడ్డి, సమన్వయకర్త కె.ఎలియ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

దాత సహకారం.. ఆవరణం శుభ్రం

కలికిరి, న్యూస్‌టుడే: మండలంలోని ఇందిరమ్మ కాలనీ ఉన్నత పాఠశాల ఆవరణం శివారులో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో అపరిశుభ్రంగా మారింది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పీడీలు పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ట్రాక్టర్ మోకానిక్ ఖాదర్‌వల్లీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గురువారం పాఠశాల ఆవరణాన్ని జేసీబీ సాయంతో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు తొలగించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు మదనపల్లె విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి దీపేష్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సేతు గురువారం తెలిపారు. ఇటీవల మదనపల్లెలో నిర్వహించిన అండర్ 14 రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపడంతో రాష్ట్ర జట్టులో స్థానం సంపాధించాడన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పాఠశాల ఛైర్మన్‌తో పాటు ప్రిన్సిపల్ నిశ్చిత, ప్రధానోపాధ్యాయిని రాణితో, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

విద్యార్థితో పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సేతు

హిందూ సమ్మేళనం గోడపత్రాల ఆవిష్కరణ

పీలేరు, న్యూస్‌టుడే: హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరికీ వివరించాలన్న ఉద్దేశంతో ఈనెల 14న పీలేరు ఆర్టీసీ ప్రాంగణంలో హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీరౌద్రాల అంకాళమ్మ దేవత దేవస్థానం ఛైర్మన్ రామకృష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలో ప్రతినిధులతో కలిసి ఆయన సంబంధిత గోడపత్రికలను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా పెన్షనర్ల సంఘ అధ్యక్షులు రాజగోపాల్‌రెడ్డి, మానవత సంస్థ అధ్యక్షులు రామచంద్రయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

విగ్రహావిష్కరణ విజయవంతానికి పిలుపు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని అన్నమయ్య కూడలిలో ఈ నెల 14న నిర్వహించనున్న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్‌చౌదరి, మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ జంగాల శివరాంలు కోరారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి నాయకుల సమన్వయంతో అటల్- మోదీ సందేశ్ సుపరిపాలన బస్సు యాత్ర చేపడతాం అన్నారు. ప్రజలు, జనసైనికులు, వీర మహిళలు, ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత విభాగ నాయకులు సురేంద్ర, బండిమనోహర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లిక, పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాందాస్‌చౌదరి, జంగాల శివరాం

విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలకు డిమాండ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పొన్నూటిపాళ్యం పంచాయతీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారించాలని డీపీవో రాధమ్మ ఎంపీడీవో తాజ్‌మస్రూర్‌ను ఆదేశించారు. డీపీవో వివరాల మేరకు.. పంచాయతీలో పారిశుద్ధ్య పనులకు చెల్లించే వేతనాల్లో అవకతవకలు జరిగాయని ప్రజల నుంచి ఫిర్యాదు వచ్చిందన్నారు. పంచాయతీ సర్పంచి మల్లికార్జున భార్య లక్ష్మీనరసమ్మ, బిల్‌కలెక్టర్ ఆనంద్ భార్య మాధవి పేర్లతో నెలకు రూ.11వేలు చొప్పున డ్రాచేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లాయని, ఆయన ఆదేశాల మేరకు విచారించి నివేదిక ఇవ్వాలని ఎంపీడీవో తాజ్ మస్రూర్‌ను డీపీవో ఆదేశించారు.

విద్యుత్తు ఉప కేంద్రాలు పెంచేంలా చర్యలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: డివిజన్‌లోని ఉప కేంద్రాల సామర్థ్యాన్ని దశల వారీగా పెంచేందుకు చర్యలు చేపట్టనున్నామని ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం.గంగాధరం తెలిపారు. స్థానిక ఉత్తర విభాగంలోని ఉప కేంద్రాన్ని 70 ఏళ్ల క్రితం ఏర్పాటు చేయగా, ఉప కేంద్రం సామర్థ్యం పెంపునకు వివిధ పనులను చేపట్టారు. ఈ పనులను రూరల్ ఏడీఈ సురేంద్రనాయక్, ఏఈలు అజయ్, ఉత్తన్న కలిసి గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం డివిజన్‌లో విద్యుత్తు వాడకం పెరగడంతో వీటి సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉప కేంద్రాల్లో ప్రత్యేకంగా టవర్లను ఏర్పాటు చేసినా, సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. విద్యుత్తు కోతలను నియంత్రించడానికి నూతన డివిజన్‌లో ఎనిమిది 33కేవీఏ ఉప కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎస్పీడీసీఎల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

నేటికీ ఆరు బయటకు వెళ్లాల్సిందే

మండలంలోని మేడికుర్తి ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంద మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు నాడు-నేడు పథకం కింద మరుగుదొడ్లు మంజూరైనా.. నిధుల విడుదలలో జాప్యం కారణంగా నిర్మాణ పనులు మధ్యలోనే ఆపేశారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరుబయటికి వెళ్లాల్సి వస్తోంది. అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మేడికుర్తి(కలికిరి)

వైద్య కళాశాల ప్రైవేటీకరణ తగదు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే ప్రభుత్వ నియంత్రణ ఉండదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు హరినాథ్‌రెడ్డి అన్నారు. ఎస్టీయూ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. మౌలిక సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభజన చట్టంలో అమలు కావాల్సిన వాటిని సాధించుకోవడంలో విఫలమైందన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందే పరిస్థితి ఉండదన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కృష్ణప్ప, సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు హరినాథ్‌రెడ్డి

పార్టీ బలోపేతానికి కృషి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా మదనపల్లె మండలం జడ్పీటీసీ సభ్యుడు **ఉదయ్‌కుమార్‌ను** నియమించినట్లు ఆ పార్టీ కేంద్రకార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినందుకు పార్టీ అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

మురుగు కాలువలు లేక.. సమస్య తీరక

పట్టణ పరిధిలోని నక్కలదిన్నె ప్రాంతంలో బెంగళూరు రహదారికి ఇరు వైపులా మురుగు కాలువలు లేవు. దీంతో స్థానికులు ఇళ్లు, హోటళ్లు నుంచి వచ్చే వ్యర్థపునీరంతా రహదారిపై పారుతోంది. వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పుడు తారురోడ్డు దెబ్బతిని గుంతలుగా మారుతోంది. దీంతో ఆ నీరంతా రోడ్డుపై ఉన్న గోతుల్లో నిలిచి దుర్వాసనతో పాటు దోమలకు నిలయంగా మారింది. పురపాలక సంఘం అధికారులు స్పందించి మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

-మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే

మిత ఆహారం ఆరోగ్యకరం

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు ఆర్య వైశ్య కల్యాణ మండపంలో గురువారం 'ధ్యాన జ్ఞాన సప్తాహం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్మాతిక బోధకులు తిరుపతి కంచి రఘురాం పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యంగా జీవించేందుకు తప్పనిసరిగా శాకాహారం తీసుకుని ధ్యానం చేయడంతో శరీరంలోని అన్ని అవయవాలు శక్తిని పుంజుకుని బలంగా ఉంటాయన్నారు. మాటలు సున్నితంగా ఉండాలి, ఆహారం తక్కువగా ఆరోగ్యకరమైనదిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి సతీష్, రేవూరి సుధీర్, మోహన్‌రెడ్డి, కృష్ణప్రసాద్, సురేంద్రనాథరెడ్డి పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న తిరుపతి కంచి రఘురాం, పక్కన సతీష్

రక్తహీనత లేని బాల్యమే లక్ష్యం

లార్వా నివారణకు చమురు చల్లుతున్న డిప్యూటీ ఎంపీడీవో గఫూర్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: రక్త హీనత లేని బాల్యమే లక్ష్యంగా పని చేస్తున్నామని తలపుల పీహెచ్‌సీ వైద్యురాలు శిరీషా అన్నారు. గురువారం మండలంలోని తలపుల ప్రాథమిక పాఠశాలలో రక్త హీనతపై అవగాహన సదస్సు నిర్వహించారు. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గితే రక్త హీనత ఏర్పడి శారీరక, మానసికంగా ఎదుగుదల మందగిస్తుందన్నారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్‌ఈవో కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం, న్యూస్‌టుడే: వ్యాధుల నివారణకు గ్రామపంచాయతీలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ హెచ్చరించారు. కేసీపల్లె, మాలేనత్తం, మానేవారిపల్లె గ్రామాలను గురువారం ఆయన సందర్శించారు. మురుగు నీటిలోని లార్వా నివారణకు ఆయిల్‌బాల్, కిరోసిన్ వంటి ద్రావణాలను పిచికారీ చేయించారు. అలాగే గ్రామాలకు శుద్ధినీటి సరఫరాలో లీకేజీలను అరికట్టాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. మానేవారిపల్లెలో పైప్‌లైన్ లీకేజీలను మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కంభంవారిపల్లె, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని గ్యారంపల్లె పీహెచ్‌సీ వైద్యుడు రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం గ్యారంపల్లె ప్రాథమిక పాఠశాల, ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవని ఆయన తెలిపారు. తీవ్రమైన చలి, ఒంటి నొప్పులు ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు.

జూదరుల అరెస్టు

పెద్దతిప్పసముద్రం: పీటీఎంలో జూదమాడుతున్న ఆరుగురుని అరెస్టు చేసినట్లు ఎస్సై పరమేశ్వర నాయక్ గురువారం తెలిపారు. జూదం ఆడుతున్నట్లుగా సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించాం. వారిని అదుపులోకి తీసుకొని రూ. 6,390లు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

మలుపుల్లో ముప్పు... ఎప్పటికో కనువిప్పు

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం- పుంగనూరు ప్రధానరహదారిలోని మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారి పుంగనూరు నుంచి తిరుపతి, చిత్తూరు ప్రధాన రహదారులకు లింకు రోడ్డుగా ఉంది. అలాగే రామసముద్రం నుంచి బెంగళూరు రహదారులను కలుపుతోంది. దీంతో ఈ రహదారిలో వాహనాలు రాకపోకలు విపరీతంగా పెరిగాయి. ఇంత ప్రాధాన్యత గల రోడ్డుపై ప్రమాదాల నివారణకు ఆర్‌అండ్‌బీ అధికారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. వాహనాల రద్దీతో నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాహనచోదకులు, ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

మినికి వద్ద ప్రమాదకరంగా ఉన్న మలుపు

గాంధీనగరం, మినికి, రాగిమాకులపల్లె, కేసీపల్లె, మొండివానితోపు, గుమ్మళ్లకుంట, పటాలమ్మగుడి, పత్తెమ్మగారిపల్లె వద్ద ఉన్న మలుపులు ప్రాణాలను హరిస్తున్నాయి. మినికి సమీపంలోని మలుపులో ఏడాది క్రితం రెండు ప్యాసెంజరు ఆటోలు ఢీకొని గొల్లపల్లెకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. అలాగే పత్తెమ్మగారిపల్లె మలుపులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు సంఘటనా స్థలంలోనే మృత్యువాత పడ్డారు. కేసీపల్లె మలుపులో కృష్ణారెడ్డి అనే వ్యక్తిని లారీ ఢీకొని మృతి చెందిన సంఘటన ఉంది. కాళ్లుచేతులు పోగొట్టుకున్న బాధితుల సంఖ్య ఎక్కువగానే ఉంది. ఈ రహదారిలో ఇన్ని మలుపులున్నా వాహనచోదకులను జాగ్రత్త పరిచే ఒక్క సూచక బోర్డు కూడా లేకపోవడం బాధాకరం. దీనిపై ఆర్‌అండ్‌బీ ఏఈ బుర్రయ్యను వివరణ కోరగా సూచికబోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పీలేరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని తితిదే పాలకమండలి సభ్యులు డాక్టర్ హరిప్రసాద్ అన్నారు. గురువారం ఆయన పీలేరు మార్కెట్ కమిటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ట్రిబుల్ ఇంజిన్ సర్కారు ప్రజలకు ఇచ్చిన హామీలను అంకితభావంతో అమలు చేస్తోందని చెప్పారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామ్మూర్తి, దినేశ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

శిథిల వంతెన.. ప్రమాదపుటంచున

పుల్లంపేటలో ప్రమాదాలకు నిలయంగా మారిన వంతెన ఇదే

మండలంలోని పుల్లంగేరుపై ఏర్పాటు చేసిన వంతెనపై రోజుకు కనీసం రెండు వాహనాలైన ప్రమాదాలకు గురవుతున్నాయి. బ్యారికేడ్లు పాడై పోవడంతో చిన్న చిన్న గుంతలు ఏర్పడ్డాయి. దూరం నుంచి వచ్చే భారీ వాహనాలు దగ్గరకు వచ్చిన తర్వాత గుంతలను గుర్తించి బ్రేకులు వేయడంతో అదే వేగంతో వెనుక వచ్చే వాహనాలు గమనించక ముందున్న వాటిని ఢీకొంటున్నాయి. ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పుల్లంపేట

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

నిండిన పెద్ద చెరువు

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలో అతి పెద్ద చెరువైన కోమటివాని చెరువు నిండి అలుగు పారుతోంది. ఇటీవల కురిసిన వర్షాలతో ప్రస్తుతం నీటితో నిండుకుండలా ఉంటోంది. ఈ చెరువు నిండితే అయిదేళ్ల పాటు సమీప గ్రామాల వారికి కరవు ఉండదని పెద్దలు చెబుతారు. గుర్రప్పగారిపల్లి పంచాయతీలోని చెరువు నిండి అలుగు ప్రవహిస్తుండడంతో ఆ నీరంతా కోమటివాని చెరువులోకి చేరి పూర్తిగా నిండింది. సమీప మామిడి తోటలకు నీటి ఇక్కట్లు ఉండవని సమీప గ్రామాల వారు పేర్కొంటున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
రాజంపేట : 9444187265
రాయచోటి : 9703622242
రైల్వేకోడూరు : 9703572572

- న్యూస్‌టుడే, వీరబల్లి

?: వీరబల్లి నుంచి వంగిమళ్లకు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు గతంలో కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది? **- సలీం, వంగిమళ్ల**

✓: ఆర్‌అండ్‌బీ అధికారులకు నివేదించి కనీస మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తాం. **- గౌస్‌బాషా, ఎంపీడీవో**

?: వీరబల్లిలో వీధి దీపాలు వెలగక రాత్రి వేళ అంధకారం నెలకొంది. బయటకు రావాలంటే భయంగా ఉంది? **- మండల కేంద్ర వాసులు, వీరబల్లి**

✓: సమస్య మా దృష్టికి రాలేదు. తక్షణం మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- కార్యదర్శి**

న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

?: పట్టణంలోని బోస్ నగర్‌లో వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది. స్థానికులపై కుక్కలు దాడి చేసి గాయపరుస్తున్నాయి? **- మదన్, స్థానికుడు**

✓: వీధి కుక్కలను పట్టి, వాటికి టీకాలు వేసి సంతతి పెరగకుండా శస్త్రచికిత్సలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం. **- రవి, పురపాలక కమిషనర్, రాయచోటి**

?: పట్టణంలోని లక్ష్మీపురం శివారులో పూర్తి స్థాయిలో వీధి దీపాలు లేక అంధకారం అలుముకుంటోంది. వీధి లైట్లు ఏర్పాటు చేయాలి? **- రఘు స్థానికుడు**

✓: శివారు ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో వీధిలైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బందిని పంపి లక్ష్మీపురంలో వీధి లైట్లు ఏర్పాటు చేయిస్తాం. **- విశ్వకిరీటి, ఏఈ, రాయచోటి పురపాలక సంఘం**

?: పట్టణంలో కోట్లు వెచ్చించి నిర్మించిన రైతుబజారును వినియోగంలోకి తేవాలి? **- రామాంజులు, స్థానికుడు**

✓: రైతుబజారును వినియోగంలోకి తీసుకు రావడానికి కమిటీ వేశాం. త్వరలోనే పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తాం. **- రవి, పురపాలక కమిషనర్, రాయచోటి**

- న్యూస్‌టుడే, సుండుపల్లి

?: సుండుపల్లి అప్పన్నకుంట కటవ సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. చీకట్లో రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉంది? **- అమ్మూనాయక్, సుండుపల్లి**

?: సుండుపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద వీధి దీపాలు కొన్ని రోజులుగా వెలగడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు? **- అరుణ, సుండుపల్లి**

✓: వీధి దీపాలకు మరమ్మతులు చేయించి, సమస్యను పరిష్కరిస్తాం. **- రాంమోహన్, కార్యదర్శి, సుండుపల్లి**

?: మండలంలోని బుర్రలదిన్నెపల్లిలో స్టార్టర్‌తో పాటు సర్వీసు వైరు కాలిపోవడంతో కొన్ని వారాలుగా తాగునీటికి ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి?. **- జి.రెడ్డెన్న, బుర్రలదిన్నెపల్లి**

✓: తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. **- సురేష్ బాబు, ప్రత్యేక అధికారి**

అడుగుకో గుంత.. అగచాట్లే దారంతా!

● అధ్వానంగా గ్రామీణ రహదారులు
● రాకపోకలకు తప్పని నరకయాతన

రాయచోటి- వీరబల్లి మార్గంలో ఎలకచెట్టుపల్లి వద్ద గుంతలమయంగా రహదారి

వీరబల్లి, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామీణ దారులు బురదమయంగా మారడంతో పాటు గుంతల లోతులు పెరిగాయి. ప్రధాన రహదారులే గుంతలమయం కావడం వర్షం వచ్చిన సమయంలో నీరు నిల్వ చేరి ప్రజలకు ఇబ్బందిగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం గ్రామీణ రహదారుల దుస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుని మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. నూతన రహదారుల ఏర్పాటుతోనైనా ప్రజలకు ఇబ్బందులు తీరే అవకాశం ఉంది. దిత్వా తుపాను దెబ్బకు రహదారులు మరింత అధ్వానంగా తయారయ్యాయి.

వైకాపా పాలనతో శాపం : ● గ్రామీణ ప్రాంతాల్లో పాలకులంతా గత వైసీపీ వారు కావడంతో ఇలాంటి గ్రామీణ రహదారులకు కనీస మరమ్మతులు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి రోడ్లపై రాకపోకలెలా సాగించాలని వాపోతున్నారు.

● రాయచోటి-వంగిమళ్ల మార్గంలో ఓబ్బిపురం, నాగిరెడ్డిగారిపల్లి, వంగిమళ్లలో గుంతలు అధికంగా ఉన్నాయి. వర్షాకాలంలో నీరు నిల్వ చేరి వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. రెండు, మూడు రోజుల పాటు నీరు నిల్వ చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు అధికమై విష జ్వరాలు వస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

● వంగిమళ్లలో కూడా రోడ్డులో గుంతలు ఎక్కువగా ఉన్నాయి. వర్షం వచ్చిన సమయంలో బురదమయంగా మారడంతో సమీప గృహాల వారు మా ఇంటి ముందు వెళ్లనివ్వమంటూ ఇరువైపులా వారు ఘర్షణ పడుతున్నారు. ఇది శాంతి భద్రతల సమస్యగా మారుతోంది.

● మట్లి-ఆర్‌కేటీ రహదారి సమీపంలో గుంతలు అధికంగా ఉన్నాయి. ఎల్లంపల్లిలో రహదారిపై గుంతలు ఎక్కువగా ఉండడంతో పలుసార్లు పాలకుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ గుంతల విషయమై సంబంధిత అధికారులకు, కార్యదర్శికి తెలిపినా పట్టించుకోలేదని గ్రామ సర్పంచి సోమారపు నాగార్జునాచారి తెలుపుతున్నారు.

● రాయచోటి-వీరబల్లి రోడ్డులో సోమవరం వడ్డెపల్లె, ఎలకచెట్టుపల్లి, మట్లి తదితర గ్రామాల వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు అధికమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిలో తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్న తూతూమంత్రంగా చేపట్టి చాలా గుంతలను వదిలారు. నిత్యం ఈ రహదారి వాహనాలతో రద్దీగా ఉంటుంది.

● వీరబల్లి-కోనేటివాండ్లపల్లి, వీరబల్లి-భోగం వాండ్లపల్లి, వీరబల్లి-వంగిమళ్ల, వీరబల్లి-కోనేటివాండ్లపల్లి రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయి. కంకర పరిచి రోడ్డు ఏర్పాటు చేయకుండా వదిలేశారు. వర్షంతో దెబ్బతిన్న కల్వర్టులకు, రహదారికి మరమ్మతులు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో వర్షంతో వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని ఎంపీడీవో గౌస్‌పీర్ దృష్టికి తీసుకెళ్లగా ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు.

వంగిమళ్ల-కావలి గడ్డ మార్గం దుస్థితి

గ్రామీణ రహదారులకు మహర్దశ

■ రూ.21.61 కోట్లు నిధులు విడుదల

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మండలాలను అనుసంధానం చేస్తూ కలుపుతున్న 12 రహదారులకు అవసరమైన రూ.21.61 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిసి పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామీణాభివృద్ధి రోడ్ల దుస్థితిని తెలియజేశారు. స్పందించిన డిప్యూటీ సీఎం వెంటనే ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని సీకే రోడ్డు నుంచి శెట్టిపల్లి రోడ్డు, సీకే రోడ్డు నుంచి దిన్నెమీదపల్లె, మాధవరం నుంచి మల్లెంవాండ్లపల్లె రహదారితో పాటు మరో తొమ్మిది మార్గాలకు నిధులు మంజూరు చేశారన్నారు. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి రహదారుల మరమ్మతు పనులు చేపడతామని ఆయన తెలియజేశారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గంలో అన్ని గ్రామీణ ప్రాంత దారులకు అవసరమైన మరమ్మతు పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో చర్చిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

సంబేపల్లె, న్యూస్‌టుడే: కూటమి సర్కారు రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది, సంబేపల్లె మండలంలోని రెండు రహదారులకు రూ.3.09 కోట్లు ప్రత్యేక సహాయ పథకం (సాస్కీ) కింద మంజూరు చేసింది. చిత్తూరు - కర్నూల్ జాతీయ రహదారి 99/2 కిలోమీటరు నుంచి శెట్టిపల్లె రోడ్డు వరకు ఉన్న 5.682 కిలోమీటర్లకు రూ.1.81 కోట్లు, జాతీయ రహదారి నుంచి దిన్నెమీదపల్లెకు 2.327 కిలోమీటర్ల తారు రోడ్డుకు రూ.1.28 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది.

ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రాయలసీమ విజ్డమ్ అకాడమీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 16 మంది ఉపన్యాసం చెప్పారు. వారిలో టి.చరిత (7వ తరగతి), పి.కుష్వంత్‌సిన్హా (8వ తరగతి), ఎస్.మెహక్ (8వ తరగతి) విజేతలుగా నిలిచారు. కరస్పాండెంట్ కే.శ్రావణి వారికి బహుమతులు అందజేశారు. హెచ్ఎం భరత్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ శ్రావణి, ఉపాధ్యాయులు

క్రమశిక్షణతో ఎదగాలి.. ఆదర్శంగా నిలవాలి

రాజంపేట, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం తెలిపారు. ఈ నెల 5 నుంచి 11 వరకు నిర్వహించిన ఎన్ఎస్ఎస్-2 యూనిట్ ప్రత్యేక శిబిరం గురువారంతో ముగిసింది. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. రాజంపేట మండలం ఎన్టీఆర్ కాలనీలో వారం రోజులు పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించి అక్కడి ప్రజల్లో చైతన్యం తీసుకరావడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి కె.వెంకటనరసయ్య, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం

14న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

సుండుపల్లి, న్యూస్‌టుడే: మదనపల్లిలో ఈ నెల 14న భాజపా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ సభకు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర సహకార సంఘం కన్వీనరు గోపాల్‌రెడ్డి పిలుపిచ్చారు. గురువారం భాజపా మండల అధ్యక్షులు రమణగౌడ్ ఆధ్వర్యంలో సుండుపల్లిలో పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.. 14వ తేదీ ఉదయం పది గంటలకు మదనపల్లిలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ సభ జరుగుతుందని కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎస్ మాధవ్ హాజరు కానున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మునయ్య, సుబ్బరాజు, వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

13న విద్యుత్తు సరఫరా నిలిపివేత

రాజంపేట, చిట్వేలి, పుల్లంపేట: ఈ నెల 13న రాజంపేట మండలం బ్రాహ్మణపల్లికి సమీపంలోని 230 కేవీ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాజంపేట, నందలూరు, పెనగలూరు, చిట్వేలి ప్రాంతాల్లోని పట్టణ, గ్రామీణ విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆశాఖ ఈఈ ఎన్.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. రైతులకు శనివారం తెల్లవారుజామున 2 గంటల నుంచి 8 గంటల వరకు త్రీఫేస్ సరఫరా ఉంటుందని, గృహ వినియోగదారులు కూడా ఆ సమయంలో ఇంటి అవసరాలకు నీటిని నింపుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

గుండాల వంక.. గండాల డొంక

మండలంలోని పెద్దినేనికాలువ భట్రాజుగారిపల్లి నుంచి తిమ్మసముద్రం గ్రామం కొత్తపల్లె మార్గంలోని గుండాల వంకపై నిర్మించిన వంతెన అయిదేళ్ల క్రితం వచ్చిన వరద ఉద్ధృతికి తెగిపోయింది. అప్పటి నుంచి పునరుద్ధరణకు నోచుకోలేదు. ఫలితంగా వర్షాకాలం వస్తే ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. వంతెన దుస్థితిపై కూటమి నాయకులకు ఫిర్యాదు చేయడంతో తెదేపా మండల అధ్యక్షులు సి.రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. **- న్యూస్‌టుడే, సుండుపల్లి**

చురుగ్గా వసతి గృహాల మరమ్మతు పనులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. జి.కె.రాచపల్లిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం, 1, 2లలో ప్రస్తుతం పాత శ్లాబును తొలగించి దెబ్బతిన్న గోడలను పునరుద్ధరించి శ్లాబు వేసేందుకు సెంట్రీ కట్టే పనులు జరుగుతున్నాయి. వీటి మరమ్మతులకు రూ.49 లక్షలు మంజూరయ్యాయి. సుండుపల్లిలోని వసతి గృహంలో దెబ్బతిన్న ఫ్లోరింగు బండల పునరుద్ధరణ, తలుపులు, కిటికీల పునరుద్ధరణ, స్నానపు గదులు, మరుగుదొడ్ల తలుపుల పునరుద్ధరణ, నీటి పైపులు, తాగునీటి బోరుకు మోటారు నిమిత్తం రూ.30 లక్షలు మంజూరయ్యాయి. స్నానపు గదులు, మరుగుదొడ్లకు తలుపులు, రంగులు వేసే పనులు జరుగుతున్నాయి. బాలికల వసతి గృహం మరమ్మతు నిమిత్తం రూ.23 లక్షలు మంజూరయ్యాయి. పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

జి.కె.రాచపల్లిలో శ్లాబు నిర్మాణం పనులు

గుంతలు తప్ప రోడ్డెక్కడ!

సుండుపల్లి-పించ రహదారిలో ఒంటిల్లు నుంచి భట్రాజుగారిపల్లెకు వెళ్లే మార్గం గుంతలతో నిండింది. సగం వరకు తారు ఉండగా మిగిలిన సగం రహదారి పనులు జరగక అడుగుకో గుంతతో అధ్వానంగా మారింది. ఈ రహదారిపై ద్విచక్ర వాహనాల్లో వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పడం లేదని, అత్యవసర సమయాల్లో అంబులెన్సు రావాలన్నా అష్టకష్టాలు తప్పవని స్థానికులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సుండుపల్లి**

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

తూముకుంట (గాలివీడు): చట్టాలపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని లక్కిరెడ్డిపల్లె సీఐ కొండారెడ్డి తెలిపారు. తూముకుంట సచివాలయం ఆవరణలో గురువారం చట్టాలపై అవగాహన నిర్వహించారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు, డ్రగ్స్‌పై సీఐ అవగాహన కల్పించారు. ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో ఫార్మసీ విద్యార్థి ప్రతిభ

రాజంపేట గ్రామీణ: రాజంపేట అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండో బహుమతి సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గంగిరెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపల్ స్వర్ణలత గురువారం తెలిపారు. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి గణేష్ రెండో బహుమతి సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు.

ఎరుకుల సమస్యలు పరిష్కరించాలి

లక్కిరెడ్డిపల్లె: ఎరుకుల సామాజికవర్గ సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ఎరుకుల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూజారి రెడ్డి శేఖర్ తెలిపారు. గురువారం లక్కిరెడ్డిపల్లెలో తెదేపా మండల అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్‌ను కలిసి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కూటమి ప్రభుత్వం తమ కులం అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలన్నారు. నాగసుబ్బయ్య, మధుబాబు, నాయకులు పాల్గొన్నారు.

ఛైర్మన్‌కు నియామక పత్రం అందజేసిన ఈవో

సంబేపల్లె: దేవరరాయి నల్ల గంగమ్మ ఆలయ ఛైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్‌కు ఆలయ ఈవో కొండారెడ్డి గురువారం బోర్డు సభ్యులుగా నియామక ప్రతిని అందజేశారు. ఆలయాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి పొత్తూరి అశోక్ చౌదరి, మండల ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు అమరనాథ్‌రెడ్డి నల్ల గంగమ్మ ఆలయంలో సుబ్బరాజు యాదవ్‌ను శాలువతో సన్మానించారు. మోహన్, శంకర్, హేమంత్ కుమార్, మాజీ సర్పంచ్ గోపాల్, కాలనీ తెదేపా అధ్యక్షుడు కొండమర్ల రామచంద్ర పాల్గొన్నారు.

రమణయ్య సేవలు అభినందనీయం

సుండుపల్లి, న్యూస్‌టుడే: మడితాడు ఏబీపీఎం వి.వెంకట రమణయ్య సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. మడితాడులో గురువారం జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన సభలో గ్రామస్థులు, పలువురు తపాలాశాఖ అధికారులు పాల్గొన్నారు. రమణయ్య 38 సంవత్సరాల పాటు ప్రజలకు మంచి సేవలు అందించి నమ్మకం సంపాదించిన తీరు ఇతర ఉద్యోగులకు అనుసరణీయమన్నారు. రాయవరం ఎస్పీఎం మనోహర్, రాయచోటి తపాలా ఇన్‌స్పెక్టరు పీపీ రాఘవరెడ్డి, మైల్‌ఓవర్‌తలన కృష్ణానాయక్, హరినాథ్, జీడీఎస్ కార్యదర్శి కేవీ సుబ్రహ్మణ్యం, గ్రామస్థులు వై.భగవాన్ సహాయరెడ్డి, గోపాల్‌రాజులు, రమణయ్య పాల్గొన్నారు.

• రాజంపేటలో 80 శాతం భూ సమస్యలే

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నియోజకవర్గం వ్యాప్తంగా 80 శాతం భూ సమస్యలే ఉన్నాయని వైకాపా పాపాలే దీనికి కారణమని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్ మోహన్‌రాజు చెప్పారు. రాజంపేట మండలం వరదయ్యగారిపల్లిలో ప్రభుత్వ అధికారులతో గురువారం సమావేశమై మాట్లాడారు. నాటి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరిస్తే చాలా వరకు సమస్యలు రావని అధికారులకు సూచించారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ గన్నే సుబ్బనరసయ్యనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలను వదులుతున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు, ఇతర అధికారులు

నందలూరు: మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకుని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట తెదేపా ఇన్‌ఛార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు. గురువారం మండలంలోని కోనాపురం వద్ద సోమశిల వెనుక జలాల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. తెదేపా మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపులేటి ప్రవీణ్, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

పుల్లంపేట, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలని పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన పుల్లంపేట పంచాయతీలో వీధుల శుభ్రతా కార్యక్రమాన్ని సర్పంచి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. మన ఇంటిలోని చెత్తను పొడి, తడిగా విభజన చేసి చెత్త సేకరణ కార్మికులకు అందించాలన్నారు. పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రతను పాటించినపుడే అందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లంపేట పురవీధులను శుభ్రం చేసి సున్నంపొడి చల్లుతున్న పంచాయతీ సిబ్బంది

సుండుపల్లి: అగ్రహారం సమీపంలో బాహుదా నది ఒడ్డున ఉన్న హిందూ శ్మశాన వాటికలో తెదేపా మండల అధ్యక్షుడు సి.రమేష్ నాయుడు, ఆయన సోదరుడు రాష్ట్ర నాయకుడు మహేష్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం పరిశుభ్రత చర్యలు చేపట్టారు. యంత్రంతో పిచ్చి మొక్కలు తొలగించారు.

నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న మనోహర్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అధికార శిక్షకుడు సురభి మనోహర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని జంగాలపల్లె, పర్వతరెడ్డిగారిపల్లె ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే తమ లక్ష్యాలను ఎంచుకుని విధానాలను నిర్ణయించుకోవాలన్నారు. చదువుకున్న పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసి దానిని గుర్తించుకుని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. అలాగే చరవాణులకు బానిసవ్వకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం వ్యక్తిత్వ వికాసంపై పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధేశ్వరుడు, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపు.. భావితరాలకు వెలుగు

రాజంపేట, న్యూస్‌టుడే: విద్యుత్తును పొదుపు చేయడం ద్వారా భావితరాలకు వెలుగునివ్వవచ్చునని విద్యుత్తుశాఖ ఈఈ ఎస్.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. విద్యుత్తు పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని రాజంపేట పట్టణం మన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యుత్తు, ఇంధన పొదుపు అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో రెడ్డిసాయి, వరుణ్, నిత్యసాయి, సమీర, దేవిక, వెంకటలక్ష్మి, హరిణి, కార్తీక్, సృజన విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు కె.పరిమళ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట, రైల్వేకోడూరు, చిట్వేలి విద్యుత్తుశాఖ ఏడీఈలు ఎం.సురేంద్ర, మురళీధర్‌రెడ్డి, ప్రియదర్శనరెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

క్రికెట్ పోటీలు ప్రారంభం

రాజంపేట గ్రామీణ: మండల పరిధిలోని వెంకట రాజంపేటలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు గురువారం క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. పోటీల్లో 50 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలు నెల రోజులు జరుగుతాయని, విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. తెదేపా నేతలు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు నాయుడు, గుల్జార్, చెంగల్ రాయుడు, సుబ్రహ్మణ్యం, అజయ్, వెంకటస్వామి, రాము పాల్గొన్నారు.

ఇరు వర్గాల ఘర్షణ

గాలివీడు: నడింపల్లెకు చెందిన అయ్యప్ప, శ్రీనివాసులు, కృష్ణయ్య ఇరువురు జీవాలు (పందులు) వ్యాపారం చేసేవారు. గురువారం వాటిని అమ్మగా వచ్చిన లాభాన్ని సమానంగా పంచుకోవడంలో వాదోపవాదాలు జరిగాయి. ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

IN THE COURT OF THE V ADJ COURT RAYACHOTY,
E.P.No.152/2019 in ARC No.191/2017
M/s Shriram Finance Ltd. ... Petitioner [D.Hr.]
Vs.
R2: S.Sazidunnisa W/o. Adbul Khadar, H.No.22-133, Mahammad pura Street, Kothapalli, Rayachoty (M), Annamayya (D) ... Respondents / JDr.
ప్రకటన
... 15-12-2025 ... ఉ.10.30 ...
ఎస్.సునీల్ కుమార్‌రెడ్డి,
పిటిషనర్ తరఫు న్యాయవాది, రాయచోటి,
అన్నమయ్య జిల్లా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97624
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా. చిత్రంలో కె.ఎల్.విశ్వవిద్యాలయం డీన్ ఎం.కిషోర్‌కుమార్ తదితరులు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

మరిన్ని చిత్రాలు.. www.eenadu.net లో చూడవచ్చు

భళారే బాల.. ఆవిష్కరణ అదిరేలా..

- అద్భుత ప్రాజెక్టులతో అబ్బురపరిచిన విద్యార్థులు
- 'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకట్టుకున్న నమూనాలు

KL (DEEMED TO BE UNIVERSITY)

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 126. స్వయంగా వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులివి. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు తమదైన శైలిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పరిష్కారం చూపించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' కేఎల్ విశ్వవిద్యాలయం సంయుక్తాధ్వర్యంలో గురువారం గుంటూరు లక్ష్మీపురంలోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు అనూహ్య స్పందన వచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రాజెక్టులు ప్రదర్శించారు. మూడింటికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించగా... ఐదింటికి ప్రోత్సాహకాలు అందజేశారు. శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాల కరస్పాండెంట్ విష్ణు ప్రాజెక్టులను తిలకించారు.

1 ప్రథమ: ప్రమాదాల వేళ కాపాడే స్మార్ట్ హెల్మెట్
పాఠశాల: వేములూరిపాడు జడ్పీహెచ్ఎస్, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా
విద్యార్థులు: కొండా ప్రశాంత్, షేక్ మహమ్మద్ ఆరిఫ్

ఉపయోగం: ద్విచక్రవాహనాలకు ప్రమాదం జరిగినప్పుడు లొకేషన్.. జీపీఎస్ విధానంలో కుటుంబ సభ్యుల మొబైల్ ఫోన్‌కు మెసేజ్ రూపంలో వెళ్తుంది. కుటుంబ సభ్యులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవచ్చు. వాహనదారులు హెల్మెట్ పెట్టుకుంటేనే అది స్టార్ట్ అవుతుంది. రాత్రి వేళల్లో భారీ వాహనాల డ్రైవర్లు నిద్రపోతుంటే వారిని శబ్దం ద్వారా అప్రమత్తం చేస్తుంది. జీపీఎస్ ఆర్డినో మైక్రో కంట్రోలర్, జీపీఎస్ మాడ్యూల్స్, ఎలక్ట్రిక్ సెన్సార్ల ద్వారా దీనిని తయారుచేశారు.

2 ద్వితీయ: హైడ్రో ఫోనిక్ సిస్టం.. తక్కువ స్థలంలో సాగు
పాఠశాల: దొడ్లేరు జడ్పీహెచ్ఎస్, క్రోసూరు మండలం, పల్నాడు జిల్లా
విద్యార్థులు: పల్లా శ్రీలక్ష్మి (8వ తరగతి), పల్లా యుక్త కృష్ణప్రియ (9వ తరగతి)

ఉపయోగం: తక్కువ స్థలంలో కొద్ది నీటితో పంటలను సేద్యం చేయొచ్చు. ఎకరా విస్తీర్ణంలో పండించే పంటను ఈ విధానంలో సెంటు స్థలంలోనే సాగు చేయొచ్చు. మొక్కలకు అవసరమైన ఖనిజ లవణాలను నేరుగా అందేలా చేయడం ద్వారా నీటి వినియోగం తగ్గించొచ్చు.

3 తృతీయ: అగ్రి గ్రో ఆటో మోటార్.. సాంకేతికతతో వ్యవసాయం
పాఠశాల: శ్రీ పాటిబండ్ల సీతారామయ్య పాఠశాల, గుంటూరు
విద్యార్థులు: రుషిధ అంజుం, షిజాయుస్కాన్, 9వ తరగతి

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ తమీమ్

ఉపయోగం: సోలార్ విద్యుత్తు ద్వారా పంటలకు సాగునీరందించడం. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. తక్కువ నీటితో సాగు చేయొచ్చు. పెట్టుబడి తగ్గుతుంది. విత్తనాలు నాటడం, నీరు పెట్టడం వరకు అంతా సాంకేతిక పరిజ్ఞానంతోనే. బ్లూటూత్‌కు కనెక్ట్ చేసి ఫోన్‌తోనే ఆపరేట్ చేస్తారు.

చక్కని వేదిక
– ఎ.తమీమ్ అన్సారియా, గుంటూరు కలెక్టర్

పిల్లలు పాఠ్యాంశాలు చదువుతారు.. పరీక్షల్లో ఆ విషయాలు రాస్తారు. వారు ఎంత మేరకు సబ్జెక్టును అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు చక్కని వేదికలు. ఆ కోవలో 'ఈనాడు' ప్రదర్శన నిర్వహించడం అభినందనీయం. ప్రభుత్వ పాఠశాలల పిల్లలు ప్రైవేటుకు దీటుగా ప్రతిభ చూపడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ బడుల్లో ప్రమాణాల మెరుగుదలకు ఇది నిదర్శనం. విద్యార్థులు పోటీతత్వంతో అడుగేయాలి.

ప్రోత్సాహకం: స్మార్ట్ సెక్యూరిటీ లాకర్
పాఠశాల: సిరిపురం జడ్పీహెచ్ఎస్, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా
విద్యార్థులు: షేక్ అబ్బాస్, కె.ప్రవీణ్, తొమ్మిదో తరగతి

ఉపయోగం: లాకర్లకు పటిష్ఠ భద్రతను ఇచ్చేలా స్మార్ట్ సెక్యూరిటీ రూపొందించారు. మొబైల్‌లో పాస్‌వర్డ్ కొడితే లాకర్ తలుపు తెరుచుకుంటుంది. మళ్లీ మొబైల్ ద్వారానే పాస్‌వర్డ్ ఎంటర్ చేసి మూసేయొచ్చు. పాస్‌వర్డ్‌ను ఫోన్‌లో నమోదు చేసుకోకపోతే ఎవరూ తెరిచే వీలుండదు. ఒకవేళ ఎవరైనా తెరవాలని చూస్తే మొబైల్‌కు మెసేజ్ వెళ్తుంది. నోడ్ ఎంసీయూ, సర్వో మోటార్, బ్యాటరీ పవర్‌ను వినియోగించారు.

ప్రోత్సాహకం: వరి పొట్టు, మైదాతో బయో డిగ్రేడబుల్ టీ కప్పులు
పాఠశాల: వినుకొండ జడ్పీహెచ్ఎస్, పల్నాడు జిల్లా
విద్యార్థులు: వెంకటసాయి, కార్తీక్, తొమ్మిదో తరగతి

ఉపయోగం: వరి పొట్టు, మైదా కలిపి తయారు చేశారు. ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ తాగడం వల్ల ఎన్నో దుష్ప్రభావాలున్నాయి. క్యాన్సర్ బారిన పడుతున్నారు. తవుడు, మైదా మిశ్రమంతో తయారు చేసిన కప్పులో తాగితే విటమిన్లు శరీరానికి అందుతాయి. తాగి పడేశాక భూమిలో కలిసిపోతుంది.

ఆసక్తిగా తిలకించిన కలెక్టర్.. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతీ ప్రాజెక్టు గురించి కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆసక్తిగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రెండుగంటలకుపైగానే అక్కడే ఉన్నారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రశ్నలు అడుగుతూ.. వాటికి విద్యార్థులు చెప్పిన సమాధానాలకు మెచ్చుకున్నారు. మరణాల నిరోధానికి ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. అనంతరం ఫొటోలు దిగేందుకు విద్యార్థులు పోటీ పడ్డారు.

పోటెత్తిన విద్యార్థులు.. ప్రదర్శన తిలకించేందుకు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మూడు వేలకుపైగా విద్యార్థులు తరలివచ్చారు. శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాల ఉపాధ్యాయులు కె.అనూష, పెదనందిపాడు జడ్పీ ఉపాధ్యాయుడు పి.మల్లికార్జునరావు, కొర్నెపాడు జడ్పీ ఉపాధ్యాయుడు సీహెచ్ గంగాధరరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. మరో ఐదు ప్రాజెక్టులకు ప్రోత్సాహక బహుమతులందించారు.

ప్రోత్సాహకం: క్యాంటమ్ కంప్యూటింగ్
పాఠశాల: శ్రీ చైతన్య పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరు
విద్యార్థులు: పి.కోమలి చందన రాయల్, వి.సింధు, తొమ్మిదో తరగతి

ఉపయోగం: భవిష్యత్తులో క్యాంటమ్ కంప్యూటర్ల వినియోగం పెరగనుంది. కేవలం అర సెకనులోనే సమాచారం చేరవేస్తుంది. యూనివర్సల్ కంప్యూటర్ కన్నా క్యాంటమ్ కంప్యూటర్ సమాచార వ్యవస్థ వేగంగా పని చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 2026 జనవరిలో రాజధాని అమరావతిలో క్యాంటమ్ కంప్యూటింగ్ కోర్సును ప్రారంభిస్తామని చెప్పడంతో విద్యార్థులు ఈ ప్రాజెక్టు రూపొందించారు.

సృజనాత్మకత వెలికితీతకు ఉపయుక్తం
– ఆకే రవికృష్ణ, ఐజీ, ఈగల్ విభాగాధిపతి

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయి. ప్రతీ విద్యార్థి మంచి స్నేహాలు, అలవాట్లతో ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి. గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి. వీటికి సంబంధించి సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబరు 1972కు తెలియజేయండి. వివరాలు గోప్యంగా ఉంచుతాం.

ఉత్తమ పౌరులుగా రాణించండి
– కిశోర్‌కుమార్, డీన్, కేఎల్ విశ్వవిద్యాలయం

చక్కగా చదువుకోండి.. ఉత్తమ పౌరులుగా ఎదగండి.. ప్రతిభకు సానబెడుతూ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోండి. వైజ్ఞానిక ప్రదర్శనల్లో ప్రాజెక్టులు చాలా బాగున్నాయి. సౌరశక్తి వెలికితీతకు ఆవశ్యకతను పెంపొందించుకుని విద్యుత్తు ఉత్పత్తి అంశాలపై దృష్టి పెట్టాలి. రోడ్డు పక్కన సిమెంటు బెంచీలు ఖాళీగా ఉంటున్నాయి. వాటిపై సోలార్ ప్యానెల్స్ బిగించి విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చన్న ఆలోచన వచ్చింది.

ప్రోత్సాహకం: స్టెమ్ సెల్ రివల్యూషన్.. మూల కణాలతో వైద్యం
పాఠశాల: శ్రీ చైతన్య స్కూల్, నవభారత్‌నగర్, గుంటూరు
విద్యార్థులు: ఈదర సాయి ప్రీతిక, ఎం.జెనితా సుజన, పదో తరగతి

ఉపయోగం: బిడ్డ పుట్టాక బొడ్డు పేగు నుంచి మూల కణాలను సేకరించి మైనస్ 190 డిగ్రీల వద్ద నిల్వ చేస్తారు. భవిష్యత్తులో తలసేమియా, క్యాన్సర్‌లాంటి వ్యాధులు వచ్చినప్పుడు అవసరమైన దాత దొరక్కపోతే ఈ మూల కణాలను వినియోగించొచ్చు.

ప్రోత్సాహకం: మునగ చెట్టు కాండంతో నీరు శుభ్రం
పాఠశాల: ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, ఎల్లిపాలెం, పల్నాడు జిల్లా
విద్యార్థులు: ఎం.శ్రీలక్ష్మి(8వ తరగతి), ఎన్.ద్రష(8వ తరగతి)

ఉపయోగం: ప్లాస్టిక్ సీసాను సగానికి కోసి మూత భాగంలో మునగచెట్టు కాండం బిగించారు. అందులో నుంచి నీరు పోయగా.. మునగలోని పోషకాలతో తక్కువ ఖర్చుతోనే శుద్ధి చేస్తోంది. ఈ నీరు ఆరోగ్యకరం. నమూనాలను పరీక్షించగా.. పీహెచ్ 8-9 వరకు వచ్చింది.

– ఈనాడు, అమరావతి – న్యూస్‌టుడే, పట్టాభిపురం, కలెక్టరేట్, గుంటూరు విద్య, సాంస్కృతికం, క్రైమ్, జడ్పీ, ఏటీ అగ్రహారం, నగరంపాలెం, మేడికొండూరు

నిజాంపట్నంలో రాడార్ కేంద్రం

రెండెకరాల భూమి కేటాయింపు

బాపట్ల, నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం ప్రగతి దిశగా వేగంగా అడుగు పడుతోంది. ప్రస్తుతం రూ.451 కోట్లతో హార్బర్ విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో కీలకమైన తీర ప్రాంత రక్షణ దళ కార్యాలయం ఉంది. తీర ప్రాంత భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు కోస్ట్ గార్డ్ ఆధ్వర్యంలో కొత్తగా రాడార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. కేంద్రం నిర్మాణానికి రెండెకరాల భూమిని కలెక్టర్ వినోద్‌కుమార్ కేటాయించారు.

జిల్లాకు 74 కి.మీ. పొడవైన తీరం ఉంది. తీర ప్రాంత భద్రతకు రెండు దశాబ్దాల కిందట సూర్యలంక, నిజాంపట్నంలో మెరైన్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. తర్వాత నిజాంపట్నానికి తీర ప్రాంత రక్షణ దళ కార్యాలయం వచ్చింది. హార్బర్ విస్తరణ పనులు పూర్తి చేస్తే 250కు పైగా వేట పడవలు నిలిపే అవకాశం లభిస్తుంది. చేపల వేట భారీగా సాగుతుంది.

తీర ప్రాంత భద్రత పెరిగేలా.. శ్రీలంక మత్స్యకారులు 2010, 2011లో చేపల వేట కోసం నిజాంపట్నం తీర ప్రాంతం సమీపంలోకి వచ్చారు. తీర ప్రాంత రక్షక దళం, సూర్యలంక మెరైన్ పోలీసులు కలిసి వారి పడవలను స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. శ్రీలంక ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు తర్వాత వారిని కేంద్రం విడుదల చేసింది. సూర్యలంకలో రక్షణపరంగా వాయుసేన కేంద్రం ఉంది. ఉగ్రవాదులు మత్స్యకారుల్లా వేట పడవల్లో సముద్ర మార్గాన చొరబడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కోస్ట్‌గార్డ్ రాడార్ కేంద్రం ఏర్పాటుతో పడవల రాకపోకలపై నిఘా పెరుగుతుంది. తీర ప్రాంత భద్రత పటిష్ఠం కావడమే కాకుండా విపత్తుల వేళ సముద్రంలో చిక్కుకునే మత్స్యకారులను తీర ప్రాంత రక్షణ దళం కాపాడటానికి అవకాశం ఉంటుంది.

ఎరువుల కొరత.. అన్నదాతకు వెత

వరదకు దెబ్బతిన్న పసుపుతోపాటు కొద్ది రోజుల కిందట విత్తిన మొక్కజొన్న పంటకు వేసేందుకు ఒక్కో యూరియా బస్తా రూ.400కు కొనుగోలు చేశానని, కొల్లూరులోని దుకాణం వద్ద నుంచి ఇంటికి చేర్చేందుకు ఒక్కో బస్తాకు రూ.50 ఖర్చయిందని పోతార్లంకకు చెందిన కౌలురైతు దంతాల రాఘవయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

కొల్లూరు, భట్టిప్రోలు, న్యూస్‌టుడే

కొల్లూరులో మూసేసిన ఎరువుల విక్రయ కేంద్రం

ఎరువుల కొరతతో కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని వేలాది ఎకరాల లంక భూముల్లో పంటలు సాగు చేస్తున్న అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. నిర్ణీత ధరకు ప్రభుత్వం పంపిణీ చేసే ఎరువుల కోసం గోదాముల చుట్టూ నెల రోజులుగా తిరుగుతున్నా ప్రయోజనం ఉండటం లేదు. ఫలితంగా వరదలు, తుపాన్ల కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న పంటలను కాపాడుకోవడం కష్టంగా మారింది. పూర్తిగా పంట దెబ్బతిన్న పొలాల్లో రెండో పంట సాగు చేసి కొంత మేరకైనా నష్టాన్ని పూడ్చుకుందామని ఆశిస్తున్న రైతులకు నిరాశే మిగులుతోంది. ఇదే అదనుగా ప్రైవేటు వ్యాపారులు ఎరువుల ధరలు అమాంతం పెంచేయడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

పంపిణీ కాని నిల్వలు.. కొల్లూరు మండలంలోని 6,600 ఎకరాల లంక భూముల్లో అరటి, పసుపు, కంద, తమలపాకు, బొప్పాయి, దొండ తదితర పంటలు సాగు చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన కర్షకులకు ఎరువుల ధరలు.. ముఖ్యంగా యూరియా ధర భారంగా మారింది. రెండో పంటగా మొక్కజొన్న, అరటి, కూరగాయల సాగు ప్రశ్నార్థకంగా మారింది. కొల్లూరులోని గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ గోదాములో 1,760 యూరియా బస్తాలను నిల్వ చేశారు. దాన్ని నెలరోజుల కిందట మూసివేయడంతో రైతులకు అందడం లేదు. ఇదేవిధంగా మండల పరిధిలోని కొన్ని రైతు సేవా కేంద్రాల గోదాముల్లో ఎరువుల నిల్వలు మూలుగుతున్నాయని రైతులు చెబుతున్నారు.

అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులు.. నిర్ణీత ధరకు ప్రభుత్వం సరఫరా చేసే ఎరువులు అందుబాటులో లేక పోవడాన్ని ఆసరాగా తీసుకుని ప్రైవేటు వ్యాపారులు ధరల్ని అమాంతం పెంచేశారు. రూ.266.50కు విక్రయించాల్సిన యూరియా బస్తాను రూ.450 నుంచి రూ.500కు అమ్ముతున్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలనూ పెంచేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై కొల్లూరు మండల వ్యవసాయాధికారి బుష్ మాట్లాడుతూ యూరియాతో పాటు మిగిలిన ఎరువులను రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

నోరూరించే స్వీట్ సమోసా

సమోసా అంటే ఉల్లిపాయలు, ఆలు, క్యారెట్ ముక్కలు, మొక్కజొన్న పొత్తు గింజలు, మిర్చి వంటి వాటిని కలిపి ఎక్కువగా చేస్తుంటారు. ఇవి ఎక్కడైనా లభిస్తాయి. చీరాలలో మాత్రం ప్రత్యేకంగా స్వీట్ సమోసా దొరుకుతుంది. సుమారు రెండు దశాబ్దాలుగా ఇక్కడ తయారు చేస్తున్నారు.

జీడిపప్పు, కొబ్బరి, రవ్వ, బెల్లం, యాలకలు, నెయ్యి మిశ్రమంతో దీన్ని తయారు చేస్తారు. నోరూరించే దీన్ని రుచి చూసిన వారు వదలరు. ఇతర ప్రాంతాల్లోని మిత్రులకు పంపిస్తుంటారు. విజయవాడ, గుంటూరు, తెనాలి, ఒంగోలు తదితర ప్రాంతాల్లో జరిగే శుభ కార్యాలకూ వీటిని తీసుకెళ్తుంటారు. ఆర్డర్లపై మూడు రకాల సైజుల్లో తయారు చేస్తారు. ఇవి నాలుగు రోజుల పాటు నిల్వ ఉంటాయని తయారీదారులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, దర్బార్ రోడ్డు (చీరాల అర్బన్)

నిధులు రాక.. పనులు సాగక..

ఇదీ బాపట్ల జీడిమామిడి పరిశోధన స్థానం పరిస్థితి

బాపట్ల జీడిమామిడి పరిశోధన స్థానం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. నిధులు రావడం లేదు.. పనులు సాగడం లేదు.. ఆరేళ్లుగా ఇదే పరిస్థితి. కేంద్రం సొమ్ములిచ్చినా రాష్ట్ర వాటా సరిగా అందక పోతుండటంతో ఫీల్డ్ ఆపరేషన్స్‌పై ఆ ప్రభావం పడుతోంది.

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, బాపట్ల

బాపట్ల జీడిమామిడి పరిశోధన స్థానం 1955లో 11.36 ఎకరాల్లో ఏర్పాటైంది. క్రమేణా విస్తరిస్తూ ప్రస్తుతం మూడు వేల చెట్లు.. లక్షల్లో మొక్కల ఉత్పత్తితో ప్రత్యేకత సంతరించుకుంది. ఇప్పటివరకు 10 కొత్త వెరైటీలు ఉత్పత్తి కాగా.. మరో ఐదు రకాలు పరీక్షల దశలో ఉన్నాయి. ఇంతటి కీలకమైన పరిశోధన స్థానాన్ని నిధుల కష్టాలు వెంటాడుతున్నాయి. గతంలో ఏటా రూ.కోటి మేర బడ్జెట్ కేటాయింపులు జరగ్గా.. ప్రస్తుతం రూ.75 లక్షలకే పరిమితమైంది. అందులోనూ రూ.60 లక్షలు జీతభత్యాలు, నిర్వహణకు.. రూ.15 లక్షలు కంటింజెన్సీ కింద అందిస్తున్నారు. ఈ సొమ్ముతోనే ఫీల్డ్ ఆపరేషన్లు నిర్వహించాల్సి రావడంతో సమస్య ఉత్పన్నమవుతోంది.

రాష్ట్ర వాటా సకాలంలో అందక..

ప్రస్తుతం ఏటా విడుదలవుతున్న రూ.75 లక్షల్లో కేంద్రం వాటా 75 శాతం కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటా 25 శాతం. ఇందులో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కాస్త అటుఇటుగా అందుతుండగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటా అందడంలో జాప్యం జరుగుతోంది. గత ఆరేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నందున పరిశోధనలపై ఆ ప్రభావం పడుతోంది. చేతిలో డబ్బులు లేకపోవడంతో 'ఫీల్డ్ ఆపరేషన్స్' పక్కాగా నిర్వహించలేని దుస్థితి. కూలీలకు చెల్లించడానికీ కష్టపడాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తే బాగుంటుంది. పరిశోధనలపై నిధుల కొరత ప్రభావం పడకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం కనిపిస్తోంది.

నిర్ణీత వినియోగం.. ఆదాకు అవకాశం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే

మనం నిత్యం వినియోగించే విద్యుత్తును యూనిట్లలో లెక్కిస్తారనే విషయం అందరికీ తెలిసిందే. ఆ యూనిట్ల సంఖ్య పెరిగే కొద్దీ ఛార్జీలు పెరుగుతాయని ప్రతి ఒక్కరూ గమనించాలి. అవగాహనతో విద్యుత్తును వినియోగిస్తే ఛార్జీలు తగ్గే అవకాశం ఉంది.

★ చీరాల పట్టణానికి చెందిన సుబ్బారావు తన ఇంట్లో 138 యూనిట్లు వినియోగించారు. రూ.823 బిల్లు వచ్చింది. అదే ప్రాంతానికి రాంబాబు 125 యూనిట్లు వాడితే రూ.562.50 వచ్చింది. ఇద్దరి మధ్య తేడా రూ.266. అదే యూనిట్లపై అవగాహన ఉంటే సొమ్ము ఆదా చేసుకోవచ్చు.

జిల్లాలో ఇలా..

సర్వీసులు	5,66,893
గృహావసరాలు	4,67,716
వాణిజ్య	45,990

గృహావసరాలకు యూనిట్ల వారీగా ఛార్జీలు (రూ.ల్లో)

0–30	1.90
30–75	3.00
76–125	4.50
126–225	6.00
226–400	8.75
401పైన	9.75

బాధ్యతల స్వీకరణ

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిగా ఎస్.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి మొక్క అందజేశారు. పది పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న డీఈవో శ్రీనివాస్

ఉత్సాహంగా పరుగు

పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కేవీఆర్, కేవీఆర్, ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. వర్సిటీ పరిధిలోని కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరుగు తదితర పోటీల్లో ప్రతిభ చాటారు. – న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

యాప్‌సోపాలకు సెల్‌చీటీ!

అంగన్‌వాడీలకు 5జీ ఫోన్లు

కొత్తపేట (వేటపాలెం), న్యూస్‌టుడే

రాష్ట్రంలో 4జీ నెట్‌వర్క్ ఉన్నప్పుడు అంగన్‌వాడీ కార్యకర్తలకు 2జీ ఫోన్లు అందించారు. వాటిల్లో కేంద్రాలకు సంబంధించిన బాలసంజీవిని, పోషణ ట్రాకర్ యాప్‌లో వివరాలు నమోదు చేయడానికి అష్టకష్టాలు పడాల్సి వచ్చేది. నిత్యం సమస్య ఎదురవుతుండటంతో విసుగెత్తిన కార్యకర్తలు నాలుగు నెలల కిందట 'ఫోన్లలో వివరాలు నమోదు చేయడం మావల్ల కాదని... రికార్డుల్లో నమోదు చేస్తాం' అంటూ వారి వద్ద ఉన్న వాటిని ప్రాజెక్టు కార్యాలయాల్లో మూకుమ్మడిగా అందజేశారు. ఆ సమయంలో ప్రభుత్వం త్వరలో కొత్త ఫోన్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో వాటిని తిరిగి తీసుకున్నారు. ప్రస్తుతం కొత్త ఫోన్లు అందజేసేందుకు ప్రభుత్వం ముందుకురావడంతో వారి అవస్థలు తొలగే అవకాశం ఉంది.

ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటి రూ.12,500 విలువ చేసే 5జీ సెల్‌ఫోన్లు అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. రెండు రోజుల కిందట విజయవాడలో శిశు సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి కార్యకర్తలకు అందజేశారు. ఇప్పటికే జిల్లాలోని తొమ్మిది ప్రాజెక్టులకు వీటిని సరఫరా చేశారు. సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ చేశాక కార్యకర్తలకు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని, జిల్లాలో 1,888 చరవాణులు అందజేయనున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ రాధామాధవి తెలిపారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా వందనాదేవి

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం పణిదం గ్రామానికి చెందిన భీమనేని వందనాదేవి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెదేపా సీనియర్ నాయకురాలిగా, పార్టీకి విధేయురాలిగా వందనాదేవి గుర్తింపు పొందారు. ప్రస్తుతం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

Dr. NTR VAIDYA SEVA TRUST
(GOVERNMENT OF ANDHRA PRADESH)
NOTIFICATION FOR APPOINTMENT OF AUDITORS
Invite Tender from qualified Audit Firms for conducting of Statutory Audit for financial year 2024-25 and Last date for submission Tender 19-12-2025, 03:00 PM. visit the website for Tender Documents : https://www.drntrvaidyaseva.ap.gov.in
Sd/- Executive Officer, Dr. NTR Vaidya Seva Trust.

(c) eenadu

అత్యవసరమైతే అద్దంకి కొండెక్కాలి..!

మరుగుదొడ్లు పూర్తికాక వసతి గృహ విద్యార్థుల ఇబ్బందులు

కళాశాల వసతిగృహం విద్యార్థులు అత్యవసరాలకు అద్దంకి కొండ ఎక్కాల్సి వస్తోంది. శింగరకొండలో సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహం వద్ద 60 మంది విద్యార్థులు పక్కనే ఉన్న కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్నారు. ఏడాది క్రితం వసతి గృహాల ఆధునికీకరణలో భాగంగా వసతి గృహానికి రూ.32.50 లక్షలు కేటాయించారు. మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, రంగులు, గేటు, ఆర్చి నిర్మాణం వంటివి చేపట్టారు. ఆరు మరుగుదొడ్లు, స్నానపుగదుల చొప్పున వసతిగృహానికి ఉన్నాయి. వీటి మరమ్మతులు చివరి దశకు చేరుకున్నాయి. దీంతో ఏడాదిగా విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళల్లో మలవిసర్జన కోసం పక్కనే ఉన్న అద్దంకి కొండ ఎక్కుతున్నారు. ఈ విషయమై సాంఘిక సంక్షేమ శాఖ ఏఈ గోపీని వివరణ కోరగా మరుగుదొడ్ల మరమ్మతులు పూర్తి అయ్యాయని, వాటిని ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచిస్తామన్నారు. - న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి)

మరుగుదొడ్ల నుంచి సెప్టిక్ ట్యాంకుకు చేపట్టిన పైపులైను

అవసరాలే ఆవిష్కరణలు

ఆధునిక వ్యవసాయ పరికరాలకు అడ్డా ఇంకొల్లు

కోరిన రీతిలో తయారు చేసే మెకానిక్‌లు

ఇంకొల్లు, న్యూస్‌టుడే

ఆలోచన ఉండాలే గానీ తయారీకి చదువుతో పనిలేదని నిరూపిస్తున్నారు.. అవసరాలను ఆవిష్కరణలుగా మార్చేస్తున్నారు. ఆధునిక వ్యవసాయంలో కీలకమైన యంత్ర సామగ్రిని రైతులు కోరిన రీతిలో రూపకల్పన చేసేస్తున్నారు. వీటిని తయారు చేసేవారేమీ ఇంజినీర్లు కాదు. సేద్య పరికరాల రూపొందించడంలో రాటుదేలిన ఇంకొల్లుకు చెందిన మెకానిక్‌లు.

ట్రాక్టరు గొర్రు, విత్తన గ్రేడింగ్, ఒకేసారి ఎరువులు, రెండు రకాల విత్తనాలు వెదబెట్టుకునే పరికరాలు, పురుగుమందు పిచికారీ, కోత, విత్తనం శుద్ధిచేసే డీస్టోన్ పరికరాలు.. ఇలా ఒకటేమిటి పదుల సంఖ్యలో పరికరాల తయారీకి చిరునామాగా మారింది ఇంకొల్లులోని ఆటోనగర్. ఏయంత్రాన్నైనా రైతులకు అనుకూలంగా మార్చడం ఇక్కడ ప్రత్యేకత. ఎలాంటిదైనా వీళ్ల చేతికి చిక్కితే కొత్తరూపు సంతరించుకుంటుంది. సాధారణంగా ఒక యంత్రం ఒక పనికి మాత్రమే ఉపయోగపడుతుంది. కొన్ని మార్పులతో బహుముఖ వినియోగంగా తీర్చిదిద్దడంలో దిట్టలు ఇక్కడివారు. మిరప కోత, పత్తి తీత యంత్రాలు మినహా మిగిలిన అన్నిరకాల పరికరాలు తయారుచేసి రైతులకు అందజేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, కర్ణాటక, మహారాష్ట్ర రైతులు ఇక్కడి పరికరాలు వినియోగించటం విశేషం. వీటి తయారీ, అమ్మకాల ద్వారా ఏటా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతోంది. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే మరిన్ని తయారుచేస్తామంటున్నారు.. ఇక్కడి ఫౌండ్రీల నిర్వాహకులు.

వ్యవసాయ పరికరాలు

రైతులకు కావాల్సిన విధంగా..: సురేష్, ఫౌండ్రీ నిర్వాహకుడు

విత్తన గొర్రులు, నూర్పిడి యంత్రాలు, బోదెలు తీసే పరికరాలు, పిచికారీ యంత్రాలు, ఆయా ప్రాంతాలకు అనుకూలంగా తయారు చేసి రైతులకు అందజేస్తున్నాం. పేరొందిన కంపెనీలకు పోటీగా ధర, నాణ్యతలో రాజీ లేకుండా తయారు చేసి అందిస్తున్నందునే పక్క రాష్ట్రాల రైతులు ఇంకొల్లులో పరికరాలు కొనుగోలు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండ్లలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. పట్టణంలోని ఆర్టీసీ కొత్త, పాత బస్టాండ్లను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రయాణికులకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం సరిగా లేదని ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు. కొత్త బస్టాండ్‌లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలని చెప్పారు. బస్టాండ్ పరిసరాలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డిపో మేనేజర్ కార్యాలయం, డ్రైవర్లు, సిబ్బంది విశ్రాంతి గదులు పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి బస్సులు సకాలంలో వస్తున్నాయా లేదా అని ఆరా తీశారు. ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఏఎన్‌యూ అథ్లెటిక్స్ పోటీలు

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని ఖాజీపాలెం కేవీఆర్, కేవీకేఆర్, ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ 48వ అంతర కళాశాలల అథ్లెటిక్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా జ్యోతి వెలిగించి, క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పరిధిలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 360 మంది క్రీడాకారులు మొదటి రోజు ట్రిపుల్ జంప్, హైజంప్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. మహిళల 100 మీటర్ల పరుగు పందెంలో గుంటూరు ఏసీ కళాశాలకు చెందిన నాగ నవీన ప్రథమ స్థానం సాధించగా, గుంటూరు జేకేసీ కళాశాలకు చెందిన కావ్యశ్రీ, ఖాజీపాలెం డిగ్రీ కళాశాలకు చెందిన తేజశ్రీ వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ★ మహిళల 1500 మీటర్ల పరుగు పందెంలో ఖాజీపాలెం డిగ్రీ కళాశాలకు చెందిన లీల ప్రవల్లిక ప్రథమ స్థానం సాధించగా, ఏఎన్‌యూకు చెందిన ధనలక్ష్మి, నరసరావుపేట కేడీసీ కళాశాలకు చెందిన హేమలత వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ధ్రువపత్రాలు అందజేశారు.

విజేతకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

హైజంప్‌లో క్రీడాకారిణి

2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తాం: జేసీ

వేమూరు, న్యూస్‌టుడే: జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన తెలిపారు. వేమూరు పర్యటనలో భాగంగా గురువారం వచ్చిన ఆమె మాట్లాడుతూ ఈ సీజన్లో ఇక్కడి ధాన్యం కొనుగోలు చేసి, ఇతర జిల్లాలకు తరలించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే 24వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ఆధ్రత పద్ధతి పాటించాలన్నారు.

మాట్లాడుతున్న భావన

అర్హులైన కుటుంబాలకు ఆరోగ్యశ్రీ కార్డులు

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించటమే లక్ష్యంగా వైద్యాధికారులు పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. గురువారం వైద్య ఆరోగ్య శాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులు అందించాలన్నారు. ప్రధానమంత్రి ఆరోగ్య కార్డుల కోసం ఈకేవైసీ జిల్లాలో 9,600 పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వైద్యశాలల్లో ఔషధాల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, డీసీ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ విభాగాధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

17, 18 తేదీల్లో కలెక్టర్ల సదస్సు

బాపట్ల, న్యూస్‌టుడే: అమరావతిలోని సచివాలయంలో ఈ నెల 17, 18 తేదీల్లో కలెక్టర్ల సదస్సు జరుగుతుందని సీఎస్ విజయానంద్ తెలిపారు. అమరావతి నుంచి సీఎస్ నిర్వహించిన వీసీలో బాపట్ల కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల, అద్దంకి, చీరాల, రేపల్లె బస్సు డిపోలను నవీకరిస్తున్నామన్నారు. బాపట్లలో ప్రయాణికులు ఎక్కువగా పాత బస్టాండులో బస్సులు ఎక్కుతున్నారని, దాని ఆవరణ చిన్నదన్నారు. కొత్త బస్టాండుకు వచ్చి బస్సులు ఎక్కేలా ప్రోత్సహిస్తామన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, డీఎస్పీ జమీల్‌బాషా, డీఎల్‌వో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కేసులు

కారంచేడు, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఆ శాఖ ఎస్ఈ జి.ఆంజనేయులు చెప్పారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఆ శాఖ విజిలెన్స్ అధికారులు చేపట్టిన తనిఖీల వివరాలను స్థానిక యార్లగడ్డ కళ్యాణ మండపంలో ఆయన వెల్లడించారు. 30 బృందాలు తనిఖీ చేయగా 49 కేసులు నమోదు చేశాయని, రూ.4.16 లక్షల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఈఈ కె.జనార్దన్, డీఈలు ఎం.భాస్కరరావు, ఈశ్వర్, డీఈలు జె.శ్రీనివాసులు, బి.హరిప్రసాద్, పి.శ్రీనివాసరావు, ఏఈ జె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఈ ఆంజనేయులు

అంతర్ కళాశాలల క్రీడల్లో రాణింపు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: తిరుపతిలో జరిగిన ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. క్రీడలు, సాంస్కృతిక విభాగంలో రెండు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లు సాధించినట్లు అసోసియేట్ డీన్ డా.పి.ప్రసూనరాణి గురువారం తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

పతకాలు సాధించిన క్రీడాకారులు

రాయితీ రుణాలకు బడ్జెట్ మంజూరు చేయాలి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ దళితుల ఐక్యతను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీల సబ్సిడీ రుణాల బడ్జెట్‌ను త్వరలో మంజూరు చేయాలని కోరారు.

సముద్రపు నాచు సాగుతో మహిళలకు ఉపాధి

పెదగంజాం (చినగంజాం), న్యూస్‌టుడే: చినగంజాం మండలం పెదగంజాం పంచాయతీ పరిధిలోని ఏటిమొగ తీరం వద్ద చేపట్టిన సముద్రపు నాచు సాగును విజయవాడ సెర్ప్ డైరెక్టర్ వి.శివశంకర ప్రసాద్, ఆక్వా ల్యాబ్ డాక్టర్ వీవీ రావు గురువారం పరిశీలించారు. ఎంత మందికి జీవనోపాధి కలుగుతుందన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంత డ్వాక్రా మహిళలతో ఈ సాగు చేయించడానికి ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపి, అనుమతి తీసుకోనున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ సాగుతో డ్వాక్రా మహిళలకు ఆదాయం పెరిగి చాలా మందికి జీవనోపాధి లభిస్తుందన్నారు. సెర్ప్ ఏపీఎం వెంకట్రావు, డీపీఎం సునీత, రవీంద్రబాబు, వెలుగు ఏపీఎం జి.పెదసుబ్బారావు, సీసీ వెంకటస్వామి, వీవోఏ మరియమ్మ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న విజయవాడ సెర్ప్ డైరెక్టర్ శివశంకరప్రసాద్ తదితరులు

13న జిల్లా బాలుర ఖోఖో జట్ల ఎంపిక

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఈ నెల 13న ఉమ్మడి ప్రకాశం జిల్లా సీనియర్, జూనియర్ బాలుర జట్లను ఎంపిక చేయనున్నట్లు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు మేకల సీతారామిరెడ్డి తెలిపారు. ఈ ఎంపిక పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి బాలిక నారాయణమ్మ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో జరుగుతుందని చెప్పారు. జూనియర్ విభాగంలో డిసెంబర్ 31 నాటికి 18 సంవత్సరాల లోపు ఉండాలని, ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రం తీసుకురావాలని, సీనియర్ విభాగంలో ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల పత్రం తీసుకురావాలని సూచించారు.

ఆయిల్‌పామ్ సాగుకు శ్రీకారం

మార్టూరు, న్యూస్‌టుడే: రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఆదాయ పంటలపై దృష్టి సారించింది. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందేలా రైతుల్ని ప్రోత్సహిస్తూ ఆయిల్‌పామ్ సాగు చేపట్టేలా చర్యలు చేపట్టింది. ఒకే రకమైన పంటలు సాగు చేసి నష్టాలు చవిచూస్తున్న రైతులకు ఇది ప్రత్యామ్నాయం కావడంతో ఆయిల్‌పామ్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించడంతోపాటు రాయితీలు అందనున్నారు. ఇప్పటికే మండలంలోని జనగామహేశ్వరపురంలో ఐదుగురు రైతులు 39 ఎకరాల్లో 2100 మొక్కలు నాటారు. మొక్కలు ఉచితంగా అందించడంతోపాటు వాటిని సంరక్షించేందుకు ఒక్కో రైతుకు హెక్టారుకు సంవత్సరానికి రూ.5250 చొప్పున నాలుగేళ్లపాటు అందించనున్నారు. అంతర పంటల సాగుకు మరో రూ.5250 నాలుగేళ్లపాటు అందేలా సర్కారు చర్యలు చేపట్టింది. సాగు చేపట్టే రైతులు తమకు వివరాలు అందించాలని మండల హెచ్‌వో బి.హనుమంత్‌నాయక్ తెలిపారు.

ఆయిల్‌పామ్ పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖాధికారి హనుమంత్‌నాయక్, రైతులు

అంకితభావంతో పనిచేయండి

బాపట్ల: స్వర్ణాంధ్ర సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు అధికారులు అంకితభావంతో కష్టపడి పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాను ప్రగతి పథంలో నిలపాలన్నారు. అభివృద్ధి ఆధారంగా ఇంజినీరింగ్ శాఖలకు ప్రభుత్వం ర్యాంకులు ఇస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి పక్కా గృహం ఉండాలన్నారు. గుంతల రహితంగా రోడ్లు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. సీపీవో షాలెంరాజు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, గృహనిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వరరావు, గనుల శాఖ పీడీ రామచంద్రయ్య, ఆర్అండ్‌బీ డీఈ అరుణ పాల్గొన్నారు.

నూరు శాతం హాజరుపై పర్యవేక్షణ అవసరం

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నూరు శాతం తరగతులకు హాజరయ్యేలా హెచ్ఎంలు పర్యవేక్షించాలని డీఈవో శ్రీనివాస్ అన్నారు. పురపాలక ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో 48 శాతం మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చేరారన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో దీనిని పెంచటానికి అందరూ కృషి చేయాలని చెప్పారు. పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణ సాధించటమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. జిల్లా పరిశీలకురాలు గంగాభవానీ, ఎంఈవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో శ్రీనివాస్

ఇంటి పన్ను వసూళ్లు ఆన్‌లైన్లో చేయండి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : ఇంటి పన్నులు ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించాలని బాపట్ల డీడీవో విజయలక్ష్మీ అన్నారు. గురువారం డీడీవో కార్యాలయంలో డివిజనల్ పరిధిలోని డిప్యూటీ ఎంపీడీవోలు, మేజర్ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులను పెంచుకునేలా కృషి చేయాలన్నారు. స్వామిత్వ సర్వే సత్వరమే పూర్తి చేయాలన్నారు. మార్టూరు మండలంలోని మేజర్ పంచాయతీల కార్యదర్శులు సమావేశానికి రాకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రానివారికి మెమో జారీ చేస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న విజయలక్ష్మి

గోవుల ప్రత్యుత్పత్తితో మేలు జాతి పశువుల వృద్ధి

గుంటూరు, న్యూస్‌టుడే: గోవుల్లో ప్రత్యుత్పత్తి, పిండ మార్పిడి చేయడం వల్ల మేలు జాతి పశువులు వృద్ధి చెందుతాయని శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ జె.వి.రమణ అన్నారు. గుంటూరుకు సమీపంలోని ప్రాంతీయ పశు పరిశోధన స్థానం లాంఫాంలో పశువుల్లో పిండోత్పత్తి, పిండ మార్పిడి అంశంపై శిక్షణ గురువారం ప్రారంభమైంది.

దేశంలోనే అగ్రగామిగా ఏపీటీడీసీ

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీటీడీసీని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. గురువారం నాగార్జునసాగర్, ఎత్తిపోతలను తెదేపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్‌తో కలిసి సందర్శించారు. విజయపురిసౌత్‌లోని బోటింగ్ యూనిట్, హరిత రిసార్ట్స్‌లో పర్యాటకులకు అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. సాగర్ జలాశయంలో శాంతిసిరి లాంచీలో షికారు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏపీ టూరిజం నూతన పాలసీతో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూసి పర్యాటక శాఖ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పర్యటకుల సౌకర్యార్థం రెండు చిన్న బోట్లను ప్రవేశపెడతామన్నారు. నాగార్జునసాగర్‌లో రూ.25 కోట్లతో రూపుదిద్దుకుంటున్న హెరిటేజ్ పార్కును ఆయన సందర్శించారు.

నేడు మెగా జాబ్‌మేళా

చీరాల, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య ఆధ్వర్యంలో శుక్రవారం చీరాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. స్థానిక ఎన్ఆర్‌పీఎం పాఠశాలలో జరిగే మేళాలో 17 బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, అభ్యర్థులు ఉదయం 9 గంటలకు హాజరవ్వాలని నిర్వాహకులు తెలిపారు. డ్రెస్‌కోడ్ పాటించడంతో పాటు రెజ్యూమ్ అదనపు కాపీలు, అర్హత కలిగిన ధ్రువపత్రాలతో రావాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

అధ్వానంగా జాతీయ రహదారి

మేదరమెట్ల, న్యూస్‌టుడే: నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే జాతీయ రహదారి అధ్వానంగా మారింది. కొరిశపాడు మండలం మేదరమెట్ల-తిమ్మనపాలెం గ్రామాల మధ్య ఇది పూర్తిగా దెబ్బతింది. అకస్మాత్తుగా వచ్చే గుంతలతో చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కొంచెం పాడైన వెంటనే మరమ్మతులు చేయించే హైవే అధికారులు ఏడాదిగా ఈ రోడ్డు వైపు కన్నెత్తి చూడలేదు. పగుళ్లు వచ్చినా పట్టించుకోవడం లేదు. తక్షణం అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని చోదకులు కోరుతున్నారు.

మేదరమెట్ల వద్ద ఇలా..

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట, బేబీ కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

గుంటూరు శ్రీనివాసరావుపేట, 60 అ||ల రోడ్డు, సౌత్ ఫేస్ 58 గజాలలో G+1హౌస్ రాఘవయ్య పార్కు దగ్గర, అమ్మకం. నోబ్రోకర్స్. ఓనర్: ✆ 97312 17728

PLOT FOR SALE

CHUTTUGUNTA

గుంటూరు, చిలకలూరిపేట రోడ్డు, మిర్చియార్డ్, వినాయక స్వామి గుడి వెనుక, 200 చ'' గ'' సౌత్- నార్త్ ఫేస్ స్థలం అమ్మకం. 85550 55155.

GENERAL

ఫైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజీ ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Wanted Nursery, Telugu (II-VII) Class) and Biology (X Class) Teacher. Contact immediately. Guntur. Ph : 99123 77669.

Wanted Ex Female Telecallers cum Computer Operators in Educational Consultancy GNT. Sal: 15kto20k, Q: Degree, 9052975353.

Jayalakshmi Nexa Hiring for Autonagar Guntur. Good opertunity for Freshers/Experienced. Whatsapp: 91007 87054.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

Wanted Milk Delivery Boys 5am to 8am Sal: 6000+Petrol 1500. Bike & Smart Phone must Raithanna Milk Dairy GNT. 8247595344.

Required Tally Accountant with GST Knowledge for Individuals Part Time/Full Time. ✆ 93919 33861 & 98481 33861.

ఆంధ్ర,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను. 77310 66066

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నీషియన్స్ ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

గుంటూరులోని పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంపు బాయ్స్ & స్టాఫ్ కావలెను. Gntలోకల్ వారికి ప్రాధాన్యత ✆ 99495 24208.

రాయల్ ఎంఫీల్డ్ షోరూమ్ తాడేపల్లి నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ & మెకానిక్ కావలెను. Contact: 99891 28328.

తుళ్లూరు మం, అనంతవరం గ్రామంలో స్టోన్ క్రషర్ ఆఫీస్ నందు 8-12 సం|| అనుభవమున్న అకౌంటెంట్ (Male) కావలెను. 80082 95361.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. వీక్లీ 5000 to 10000. సంపాదించుకొనే అవకాశం. ✆ 90329 53345

చుట్టుగుంట నుండి యడ్లపాడు హైవే వరకు గల పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు మరియు సూపర్వైజర్ కావలెను. 9149986335, 9652689259.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3 సం||ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30సం||ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ|| 550/-. ఏజ్: 20-50. ✆ 80994 44758 / 63012 23697.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం. పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : స్థానిక బీసీ వసతి గృహంలో ఉంటూ టీఎంరావు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు దాతలు యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచురించిన టెస్టు పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. పరీక్షలకు సంబంధించి సులభంగా చదువుకొనే విధంగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. కరస్పాండెంట్ మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయుడు రామకోటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మనోజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముత్తుపల్లి(నిజాంపట్నం): నిజాంపట్నం మండలంలోని ముత్తుపల్లి జిల్లా పరిషత్తు పాఠశాల పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్, నగరం ఇండియన్ బ్యాంకు సహకారంతో ముద్రించిన స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. బ్యాంకు మేనేజరు కోట ప్రభుకిరణ్, ప్రధానోపాధ్యాయురాలు కె.వనజాక్షి పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

మాట్లాడుతున్న ఎస్సై అనిత

హాజరైన విద్యార్థులు

నగరం, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని జిల్లా శక్తి టీమ్ ఎస్సై ఎం.అనిత అన్నారు. బాపట్ల జిల్లా నగరం గ్రామంలోని వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనిత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు సరి కొత్త విధానాల్లో మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఉద్యోగులు, విద్యావంతులతో పాటు వ్యాపారులు మోసాలకు గురవుతున్నారన్నారు. వ్యక్తిగత సమాచారంతో పాటు బ్యాంకు సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. తల్లిదండ్రులకు, స్నేహితులకు, బంధువులకు సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. బెదిరింపులు, సైబర్ నేరగాళ్ల సమాచారం తెలిసిన వెంటనే 1930 నంబరుకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వారి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె మండలం బేతపూడి ఒకటో సచివాలయం పరిధిలో పలుచోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. **- వెంకటేశ్వరరావు స్థానికుడు** ✔ వెంటనే వెలగని దీపాలు గుర్తించి ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. **- నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్ ? చెరుకుపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియా బజారులో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. **- యెల్లెల రవికిరణ్, చెరుకుపల్లి** ✔ సిబ్బందిని పంపి వెలగని దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటుచేసి సమస్య పరిష్కరిస్తాం. **- కేజేఏ శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో, చెరుకుపల్లి** – న్యూస్‌టుడే, చెరుకుపల్లి ? ఖాజీపాలెం శివాలయం వెనుక వీధిలో సీసీ రహదారిపైకి మురుగునీరు నిల్వటంతో వాహన చోదకులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- నాగరాజు, ఖాజీపాలెం** ✔ పరిశీలించి వెంటనే నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటాం.**- ప్రసాదరావు, కార్యదర్శి, ఖాజీపాలెం** –న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం ? కారంకివారిపాలెం శివారు మాన్యంలో అక్కడక్కడ వీధి దీపాలు వెలగడం లేదు. **- రాఘవయ్య, స్థానికుడు** ✔ వెలగని దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త దీపాలు ఏర్పాటు చేయిస్తాం. **- సతీష్, గ్రామ కార్యదర్శి, కారంకివారిపాలెం** – న్యూస్‌టుడే, నగరం

యోగాలో భళా.. పతకాలు సాధించేలా

సత్తా చాటుతున్న ఐలవరం విద్యార్థులు

ఐలవరం (భట్టిప్రోలు), న్యూస్‌టుడే

అది మారుమూల గ్రామం.. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాల కీర్తిని పెంచుతున్నారు మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు. జిల్లాలోనే ఈ పాఠశాల యోగాలో పేరుగాంచింది. యోగా శిక్షణ నియోజకవర్గంలో ఈ పాఠశాలలోనే ఇస్తున్నారు. ఇక్కడి విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు యోగా పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాసరెడ్డి అయిదు సంవత్సరాలుగా విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల జె.పంగులూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. రాజస్థాన్‌లోని జైపూర్, చెన్నైలోని కోయంబత్తూరులో జాతీయస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. మెరుగైన శిక్షణ పొందుతూ మంచి ఆరోగ్యంతో పాటు పతకాలను కైవసం చేసుకుంటున్నారు.

ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

ఆసక్తితోనే సాధన

యోగాపై వ్యాయామ ఉపాధ్యాయుడు ఇస్తున్న శిక్షణ ఆసక్తిని పెంచింది. అన్ని ఆసనాలు సులభంగా వేయడంతో జాతీయ స్థాయిలో ప్రదర్శించి బహుమతి సాధించాను. ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆసనాలను వేస్తాను. మయూరీ ఆసనమంటే ఇష్టం.ఆరోగ్యంగా ఉంటూ సులభంగా చదువుకుంటున్నా. **- కె.సంపత్, 9వ తరగతి విద్యార్థి, ఐలవరం**

ఉన్నతస్థానంలో నిలవడమే ధ్యేయం

యోగాలో జాతీయ స్థాయిలో ప్రథమస్థానంలో నిలవాలన్నదే ఆకాంక్ష. గతంలో జరిగిన పోటీల్లో ద్వితీయ స్థానం పొందాను. ఉపాధ్యాయుడు వద్ద అన్ని ఆసనాల్లో మెలకువలు తెలుసుకుంటున్నా. పాఠశాలలో తోటి విద్యార్థులకు శిక్షణ ఇస్తుండటం సంతోషాన్ని ఇస్తోంది. **- ఎం.జితేంద్రనాథ్ మణికర. 9వ తరగతి విద్యార్థి, ఐలవరం**

వేమూరు మండల పరిషత్తు కో-ఆప్షన్ సభ్యుడిగా బషీర్

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరు మండల పరిషత్తు కో- ఆప్షన్ సభ్యుడి ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు గురువారం మండల ప్రత్యేకాధికారి పద్మ తెలిపారు. కో-ఆప్షన్ సభ్యుని ఎన్నిక కోసం షేక్ బషీర్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడం, అందుకు సమావేశానికి హాజరైన 9మంది ఎంపీటీసీ సభ్యులు ఆమోదం తెలపడంతో ఈ ఎన్నిక జరిగింది. బషీర్‌కు జిల్లా సంయుక్త కలెక్టర్ భావన ధ్రువపత్రం అందజేశారు. రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్, తహసీల్దార్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

బషీర్‌కు ధ్రువపత్రం అందజేస్తున్న జేసీ భావన

'ప్రజలకు అండగా నిలుస్తా'

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజలకు అండగా నిలిచి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు అన్నం సతీష్ అన్నారు. అన్నం సతీష్ జన్మదిన వేడుక గురువారం నిర్వహించారు. అన్నం పుట్టినరోజు సందర్భంగా రామలింగేశ్వరాలయంలో భాజపా జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. నేతలు, అభిమానులతో కలిసి భాజపా కార్యాలయం, తన గృహం, ఫుడ్‌పార్క్ వద్ద సతీష్ కేక్ కోశారు. కూటమి నేతలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, దివ్యాంగుల, కాపు సేవ సంఘాల నేతలు అన్నంను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

కేకు కోస్తున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్

సూర్యలంకలో దుకాణాలకు స్థలాలు కేటాయింపు

బాపట్ల, న్యూస్‌టుడే: సూర్యలంక బీచ్‌లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు ఉపాధి కోసం సమీపంలో ప్రత్యామ్నాయ స్థలాలు చూపుతున్నట్లు ఆర్డీవో గ్లోరియా తెలిపారు. మెరైన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో కేటాయించిన స్థలాలను ఆమె గురువారం పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ కేటాయించిన స్థలాల్లో వ్యాపారులు తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. డీఎస్పీ ప్రభాకర్, తహసీల్దారు సలీమా, ఎంపీడీవో బాబూరావు, మెరైన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో గ్లోరియా, డీఎస్పీ ప్రభాకర్

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

బేతపూడి(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి చేస్తున్నారని తెదేపా నేత శివప్రసాద్ అన్నారు. రేపల్లె మండలం బేతపూడిలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.91 లక్షలతో నిర్మిస్తున్న ఓవర్‌హెడ్ ట్యాంకు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో ఆరేటి గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. వేసవి నాటికి ఎక్కడ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నాయకులు నరసింహారావు, పడమటి రాఘవ, కారుమూరు జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాంకుమార్, కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజలో అనగాని శివప్రసాద్

ప్రజల అభీష్టానికి అనుగుణంగా మాస్టర్‌ప్లాన్

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణ ప్రజల అభీష్టానికి అనుగుణంగా మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు చేర్పులు చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై పురపాలక కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాపట్ల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా మాస్టర్‌ప్లాన్ రూపొందించాలన్నారు. రైలుపేట, తవ్వకాలువ, నరాలశెట్టివారిపాలెం, ఇస్లాంపేట రహదారులను అరవై అడుగులు కాకుండా నలభై అడుగులకు పరిమితం చేయాలని పేర్కొన్నారు. సూర్యలంక రోడ్డును 60, 80, 100 అడుగులుగా ప్రతిపాదించారన్నారు. నరాలశెట్టివారిపాలెం రోడ్డు నుంచి పెయింటర్స్ కాలనీకి వెళ్లే మార్గం మాజీ సైనికుల ఇళ్ల స్థలాలు కోల్పోయే విధంగా చేశారని, వారికి ఇబ్బంది లేకుండా మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని సూచించారు. బావుడ చైర్మన్ సలగల రాజశేఖరబాబు మాట్లాడుతూ ప్రజల నుంచి జనవరి నాలుగు వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు, ప్రజలు అడిగిన సందేహాలను పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి నివృత్తి చేశారు. ఆర్‌డీడీ మయుఖాలు, టీపీవో పూర్ణచంద్రరావు, మల్లికార్జునరావు, బావుడ పీవో శోభన్‌బాబు, కూటమి నేతలు పాల్గొన్నారు.

రఘునాథరెడ్డితో చర్చిస్తున్న ఎమ్మెల్యే వేగేశన

అర్ధాంతరంగా వదిలేసి.. అవస్థలకు గురిచేసి

సాధారణంగా పంచాయతీల్లో నిధుల లభ్యత బట్టి, అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేస్తారు. గత వైకాపా పాలనలో చుండూరు మండలం అంబేడ్కర్ నగర్ పంచాయతీలో నిధుల గురించి ఆలోచించకుండా 15వ ఆర్థిక సంఘం నిధులతో స్థానికంగా ఆరు సిమెంటు రోడ్లు వేయాలని తీర్మానించారు. హడావుడిగా పనులు మొదలు పెట్టారు. ఆయా ప్రాంతాల్లో కంకర వేసి, వాటి మధ్య కంకర పోశారు. సిమెంటు రోడ్లు వేయడానికి ఇసుక కూడా తరలించారు. తీరా నిధులు చాలలేదంటూ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో అసంపూర్తిగా ఉన్న రోడ్లపై రాకపోకలు సాగించేందుకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. రోడ్ల పనులు నిలిపివేసి ఏడాది దాటింది. ఇంతవరకు పనులు ప్రారంభించడానికి అధికారులు చొరవ చూపడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. సమస్యపై పంచాయతీ రాజ్ ఏఈ మరియదాసు మాట్లాడుతూ పంచాయతీలో నిధులు లేవని, మండల పరిషత్తు నిధులు కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అనుమతులు లభించాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, చుండూరు**

కంకర, ఇసుక తోలి వదిలేశారిలా..

ప్రమాదకరంగా మలుపులు

పిట్టలవాని పాలెం మండలంలో రహదారులు ప్రమాదకరంగా ఉన్నాయి. రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చందోలు నుంచి చోడిపాలెం వెళ్లే ప్రధాన రహదారికి నదీముల్లాయపాలెం మలుపు వద్ద పిచ్చి మొక్కలు పెరిగి ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి అభివృద్ధి పనులతో పాటు, మలుపుల వద్ద పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చందోలు(పిట్టలవానిపాలెం)**

మరుగుదొడ్డికి తాళాలు

మండలంలోని పిట్టువారిపాలెం సచివాలయానికి వచ్చే ప్రజల అవసరార్థం గత ప్రభుత్వం సామూహిక మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.3 లక్షలు కేటాయించింది. మరుగుదొడ్డి నిర్మాణం పూర్తయినా గుత్తేదారుడు తాళాలు వేసి ఉంచాడు. సచివాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అధికారులు స్పందించి మరుగుదొడ్డి తాళాలు తీయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భాగ్యరాజ్ మాట్లాడుతూ గుత్తేదారుడితో మాట్లాడి మరుగుదొడ్డిని వినియోగంలోకి తీసుకోస్తామన్నారు. **- న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

సర్కారు జాగా.. వేసెయ్ పాగా..

సర్కారు జాగా అయితే చాలు రాత్రికి రాత్రే పాగా వేసేస్తున్నారు. రాజకీయ నేతల అండదండలతో కొందరు వ్యక్తులు నగరం ఆర్‌ఎమ్ డ్రైయిన్ కరకట్టలపై ఇష్టారాజ్యంగా పక్కా నిర్మాణాలు నిర్మిస్తున్నారు. బకులపల్లి రుద్ర కోసమని మొదలు పెట్టి రాత్రికి రాత్రే పక్కా నిర్మాణాలు నిర్మించి అద్దెలకు కూడా ఇస్తున్నారు. రేపల్లె ఆర్‌అండ్‌బీ రహదారిని ఆనుకుని కారంకివారిపాలెం, ముత్యాల్లి రహదారుల్లో కరకట్టలను ఆక్రమించి రేకుల షెడ్లు నిర్మించి వ్యాపారాలు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలని తెలిసినా విద్యుత్తుశాఖాధికారులు వాటికి కనెక్షన్లు ఇవ్వడం గమనార్హం. ఇంత తంతు జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, డ్రెయిన్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారి తీస్తుంది. ఈ విషయమై తహసీల్దార్ నాంచారయ్య మాట్లాడుతూ ఇప్పటికే ఒకటి రెండు కట్టడాలను తొలగించామన్నారు. మిగితా వాటిని తొలగిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, నగరం**

నగరం ఆర్‌ఎమ్ డ్రైయిన్ కరకట్టపై ఆక్రమణలు

'రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది'

గుళ్లపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వేమూరు నియోజకవర్గ వైకాపా బాధ్యుడు వరికూటి అశోక్ బాబు అన్నారు. వైకాపా నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ రద్దు కావడం, ఆయన అరెస్ట్ కావడంతో మండలంలోని పొన్నపల్లి ఆదిశంకర వ్యాలీలో నివాసం ఉంటున్న అశోక్‌బాబును ఆయన నివాసంలో పోలీసులు గురువారం గృహనిర్బంధం చేశారు. అనంతరం ఆయన్ను పోలీసులు వదిలేయడంతో అశోక్ బాబు తన అనుచరులతో చెరుకుపల్లి ఐలాండ్ కూడలికి చేరుకొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి వినతి పత్రాన్ని విగ్రహం చేతికి కట్టి నిరసన తెలియజేశారు.

వైద్యశాల వద్ద ఈవూరి నిరసన

రేపల్లె వైకాపా నియోజకవర్గ బాధ్యుడు ఈవూరి గణేష్‌ను పోలీసులు గుళ్లపల్లిలోని ఆయన ఇంటి వద్ద గృహనిర్బంధం చేశారు. ఆయన తన వైద్యశాలకు వెళ్లాలని చెప్పడంతో ఆయన వెంటనే పోలీసులు వైద్యశాల వద్దకు వచ్చి బయటకు రాకుండా అడ్డుకున్నారు. దీంతో ఆయన అనుచరులతో కలిసి వైద్యశాల వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

'వైకాపా నేతల నిర్బంధం అన్యాయం'

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలో నిరసన ప్రదర్శనలకు ఎలాంటి అనుమతి లేదని పట్టణ సీఐ రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లాలో పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోతున్న సందర్భంగా వైకాపా నేతలు ప్రదర్శనలు, ఆందోళనలు చేపట్టకుండా పోలీసు శాఖ ముందస్తుగా నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఇంటికి సీఐ వెళ్లి బయటకు వచ్చి ఎలాంటి ఆందోళనలు చేయరాదంటూ నోటీసు ఇచ్చారు. వైకాపా నేతలు సుధీర్ బాబు, రాఘవరెడ్డి, రామయ్యను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. వైకాపా నేతలకు సంఘీభావంగా పట్టణ పోలీసుస్టేషన్‌కు రఘుపతి వచ్చారు. ఆయన మాట్లాడుతూ వైకాపా నేతలను అక్రమంగా నిర్బంధించడం అన్యాయమన్నారు. కూటమి ప్రభుత్వ తీరును ఖండిస్తున్నామన్నారు.

పైప్‌లైన్ నిర్మాణ పనులు మొదలు

కావూరు (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: కావూరులో తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్ పనులను గురువారం నేతలు ప్రారంభించారు. పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ మండవ తాతాజీ, పంచాయతీ కార్యదర్శి డోగేంద్ర కొబ్బరికాయ కొట్టి పనులు మొదలు పెట్టారు. కావూరమ్మ ఆలయం నుంచి 420 మీటర్ల మేర పైప్‌లైను నిర్మించేందుకు రూ.3 లక్షల మండల సాధారణ నిధులతో ఏర్పాటు చేయనున్నారు.

కొల్లూరు.. సమస్యలతో తల్లడిల్లేరు

కొల్లూరు, న్యూస్‌టుడే:

మండల కేంద్రం కొల్లూరు సమస్యలకు నిలయంగా మారింది. ముఖ్యంగా మురుగు నీటి సమస్య స్థానికుల్ని వేధిస్తోంది. విస్తీర్ణం, జనాభా ప్రాతిపదికన చూస్తే కొల్లూరు నియోజకవర్గంలోకెల్లా పెద్ద గ్రామపంచాయతీ. 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం ఇక్కడి జనాభా 16,072 కాగా ప్రస్తుత జనాభా 23,000 పైమాటే. ఇదే రీతిలో ఇక్కడి సమస్యలు సైతం ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా పేరుకు పోయాయి. మురుగు నీటి కాలువల నిర్వహణ లోపం స్థానికుల పాలిట శాపంగా మారింది. పలు చోట్ల మురుగు నీరు నిలిచి దుర్గంధం వ్యాపిస్తోంది. ఏడాది పొడవునా మురుగు నీరు నిలిచి ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీని వల్ల స్థానికులు తరచూ వ్యాధుల బారిన పడుతున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమా హాలు వద్ద మురుగు కాలువలో నెలల తరబడి నడుము లోతు నీరు నిలిచి పందులకు ఆవాసంగా మారింది. సుమారు పావు కిలో మీటరు పొడవున్న లాకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు నీటి కాలువ అడుగడుగునా పూడికతో నిండింది. గ్రామంలో అంతర్గత మురుగు నీటి వ్యవస్థ నిర్మాణం ఏళ్ల తరబడి ఆచరణకు నోచుకోలేదు. అంతర్గత మురుగు నీటి వ్యవస్థ నిర్మాణం చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై స్పందించిన పంచాయతీ కార్యదర్శి శంకర్రావు అదనపు సిబ్బందిని వినియోగించి మురుగునీటి పారుదల వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని తెలిపారు. అంతర్గత మురుగు నీటి పారుదల వ్యవస్థ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కొల్లూరు వెంకటేశ్వర సినిమా హాలు వద్ద ఇలా..

వాడీవేడిగా మండల పరిషత్తు సమావేశం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : మండల పరిషత్తు నిధులు రూ.75 లక్షలకు సంబంధించిన పనులు గతంలో జరగక వెనక్కి మళ్లడంపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఎంపీపీ దావూరి వెంకటలలితకుమారి అధ్యక్షత నిర్వహించిన సమావేశం వాడీవేడిగా జరిగింది. ఒక్కో ఎంపీటీసీ ఇష్టానుసారం పనులు చేయిస్తానంటే కుదరదని, అందరికీ సమానంగా పనులు అప్పగిస్తామని ఎంపీడీవో ఎస్.వి.రమణ తెలిపారు. ప్రస్తుతం మండల పరిషత్తులో నిధులు లేవని సమాధానం ఇచ్చారు. గత తీర్మానంలో చేయాల్సిన పనులు ఎందుకు అనుమతి ఇవ్వరని మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు కౌతరపు పిచ్చియ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు కౌతరపు పద్మావతి, పలువురు మహిళా ఎంపీటీసీ సభ్యులు నిలదీశారు. ఈక్రమంలో సమావేశం రసాభాస అయింది. వ్యక్తిగత విషయాలు మాట్లాడుకోవడంతో సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు. తొలుత శాఖల వారీగా అధికారులు ప్రభుత్వ పథకాలను వివరించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఉషారాణి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు,

సమావేశంలో ఎంపీటీసీ సభ్యుల వాగ్వాదం

నేడు అయ్యప్పస్వామి నగరోత్సవం

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: పట్టణంలో అయ్యప్పస్వామి ఉత్సవమూర్తితో శుక్రవారం రాత్రి నగరోత్సవం నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. పుర వీధుల్లో ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. మిరుమిట్లు గొలిపేలా భారీగా బాణాసంచా కాల్చనున్నారు.

విద్యుత్తు ప్రతిమ

పీజీఆర్ఎస్ నేడు

కొల్లూరు, న్యూస్‌టుడే: ప్రజాఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం కార్యక్రమం శుక్రవారం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభం అవుతుందని ఎంపీడీవో నరసింహారావు తెలిపారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని తమ సమస్యల సత్వర పరిష్కారం కోసం వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చెత్త నిల్వతో ఇబ్బందులు

వెదుళ్లపల్లి(బాపట్ల టౌన్), న్యూస్‌టుడే: వెదుళ్లపల్లిలో జాతీయ రహదారి పక్కన చెత్త వేస్తున్నారు. అటుగా వెళ్లే వారికి దుర్వాసన వెదజల్లుతోంది. అక్కడ కుక్కలు చేరి ప్రమాదాలు కలిగిస్తున్నాయని వాహనదారులకు వాపోతున్నారు ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మాణిక్యమ్మ మాట్లాడుతూ చెత్తను జాతీయ రహదారి పక్కనుంచి తొలగిస్తామని తెలిపారు.

వైభవంగా శారదాదేవి జయంత్యుత్సవాలు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: పట్టణంలోని రామకృష్ణ ఆశ్రమంలో శారదాదేవి జయంత్యుత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శారదాదేవికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఏఎన్‌యూ సంగీత కళాశాల విభాగాధిపతి ఆచార్యురాలు మంజుల పాట కచేరి, చిన్నారి సాయి నాగసహస్ర కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి.

పూజలు చేస్తున్న అర్చకుడు

రోటరీ యూత్ లీడర్‌షిప్ అవార్డులకు విద్యార్థుల ఎంపిక

కొల్లూరు, న్యూస్‌టుడే: రోటరీ యూత్ లీడర్‌షిప్ అవార్డులకు మండలంలోని చిలుమూరు శ్రీ రామా సైనిక్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ సంస్థ నిర్వాహకుడు కొలసాని తులసీ విష్ణుప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో శ్రీశైలంలో రోటరీ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 నిర్వహిస్తున్న యువ చైతన్యం కార్యక్రమంలో భాగంగా రోటరీ యూత్ లీడర్‌షిప్ అవార్డుల కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ తదితర ప్రముఖులు పాల్గొని, శిక్షణనిచ్చే ఈ కార్యక్రమానికి తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎగ్గొని చాణుక్యరాం, ఘంటా నితిన్ రాం చౌదరి, ఏకాంబరం జాహ్నవి రెడ్డి, రెడ్డిమళ్ల గీతిక, ఆనందిత సానియల్ ఎంపికైనట్లు తులసీ విష్ణుప్రసాద్ తెలిపారు.

ఎంపికైన చిలుమూరు విద్యార్థులు

ఉత్సాహంగా భాషా ఉత్సవ్

గుళ్లపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో భారతీయ భాషా ఉత్సవ్ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ కవి సుబ్రమణ్య భారతి జయంతి పురస్కరించుకని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.

వృద్ధుడి అదృశ్యంపై ఫిర్యాదు

మంగళగిరి, న్యూస్‌టుడే : గుంటూరు జిల్లా మంగళగిరి ఎన్నారై వైద్యశాలకు చికిత్స కోసం వచ్చిన వృద్ధుడు అదృశ్యమైనట్లుగా గురువారం పోలీసులు తెలిపారు. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామానికి చెందిన దీక్షితులు (75) మంగళవారం సాయంత్రం నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ చెప్పారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

స్టూవర్టుపురం (బాపట్ల టౌన్), న్యూస్‌టుడే : స్టూవర్టుపురం కూడలిలో గురువారం రాత్రి ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరిని చీరాల వైద్యశాలకు, మరొకరిని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఒక వ్యక్తి పేరు చవట శేఖర్, మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రణాళికలతోనే విజయం

కర్లపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. యాజలి జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఈ తరంలో మేము ప్రత్యేకం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అబ్జర్వేషనల్ సైకాలజిస్టు శ్రీమన్నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుగుణమణి, పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు నాగరాజు(చిన్నబాబు), రమేష్ పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలు విజయవంతం చేయండి

భట్టిప్రోలు, చెరుకుపల్లి, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో జనవరి 4న విశాఖపట్నంలో జరిగే అఖిల భారత మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను స్థానిక కార్యాలయంలో, చెరుకుపల్లి ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, నాయకులు కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ భారీగా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, కార్మికులు, ఉద్యోగులు అధికసంఖ్యలో హాజరయ్యేలా ప్రచారం చేయాలని సూచించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి మణిలాల్, జిల్లా కార్యదర్శి పి.మనోజ్, మండల అధ్యక్షురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అశ్రుతాంజలి

జననం: 15-09-1926 మరణం: 28-11-2025

కీ॥శే॥ పిట్టు సత్తిరెడ్డి గారు

తెదేపా మండల పార్టీ ప్రథమ అధ్యక్షుడు

కుటుంబ సభ్యులకు ప్రోత్సాహమిస్తూ..
సమాజ సేవలో అందరికీ ఆదర్శంగా ఉంటూ..
తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న తెదేపా
మాజీ మండల అధ్యక్షులు శ్రీ పిట్టు సత్తిరెడ్డి గారి
మరణానికి చింతిస్తూ.. వారి ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమార్తెలు - అల్లుళ్ళు :
టి.శివకుమారి - నాగేంద్రరెడ్డి
కె.నాగభూషణమ్మ - వెంకటేశ్వరరెడ్డి
ఎ.భారతమ్మ - మోహన్‌రెడ్డి
కె.వెంకటరమణమ్మ - మన్యంరెడ్డి

భార్య : పిట్టు నాగేంద్రమ్మ
కుమారులు - కోడళ్ళు :
పి.వి.యస్.ఆర్.అంజిరెడ్డి - సుగుణ
పి.శ్రీనివాసరెడ్డి - భాగ్యలక్ష్మి

మనుమలు, మనుమరాండ్రు మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: ది.12-12-2025(శుక్రవారం)న చెరుకుపల్లి మండలం రాంభొట్లపాలెం శివారు పగడంవారిపాలెం గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. సెల్ : 9703696595, 9705218191.

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

★ వేటపాలెం జడ్పీ పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్డులోని సచివాలయం వీధిలో వరుసగా మూడు వీధి లైట్లు వెలగడంలేదు. దీనిపై సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడంలేదు. **సత్యనారాయణ, స్థానికుడు** ★ వెంటనే సిబ్బందిని పంపి అక్కడ లైట్లు బాగుచేయిస్తా. టి.వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి కార్యదర్శి, కొత్తపేట. **– వేటపాలెం, న్యూస్‌టుడే**

? గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచి దోమలకు అవాస కేంద్రాలుగా మారుతోంది. తక్షణం సమస్యను పరిష్కరించగలరు. **- పాలపర్తి నాగేశ్వరరావు, తూర్పు తక్కెళ్లపాడు** ✔ జలజీవన్ పనులు పూర్తయిన వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. **- పంచాయతీ కార్యదర్శి పిన్నక సందీప్, తూర్పు తక్కెళ్లపాడు.**

– జె.పంగులూరు, న్యూస్‌టుడే

? కడవకుదురు యానాది సంఘంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రులు ఇబ్బందిగా ఉంది. సమస్యను పరిష్కరించండి. **-సుబ్బారావు, స్థానికుడు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి, సమస్యను పరిష్కరిస్తా. **-పి.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి, కడవకుదురు** – చినగంజాం, న్యూస్‌టుడే

? ఇంకొల్లు-పర్చూరు రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు రోడ్డుపైకి చొచ్చుకువచ్చి ద్విచక్ర వాహనాల చోదకులకు గాయాలవుతున్నాయి. వాటిని తొలగించాలి. **-హైటెక్ సుభాని, ఇడుపులపాడు** ✔ కొంతమేర చిల్లచెట్లు తొలగించాం. త్వరలో మిగిలిన ప్రాంతాల్లోనూ తొలగించి సమస్య పరిష్కరిస్తాం. **-శ్రీకాంత్ ఆర్‌అండ్‌బీ ఏఈ, ఇంకొల్లు.** – ఇంకొల్లు, న్యూస్‌టుడే

? పేరాల కూడలిలో ఉన్న బస్టాప్ లోపల అపరిశుభ్రంగా ఉంది. ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. **-వెంకటరావు, స్థానికుడు** ✔ సిబ్బందితో బస్టాప్‌లో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. **-ప్రవీణ్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు, చీరాల పురపాలక సంఘం**

– చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే

గోడపత్రికల ఆవిష్కరణ

మార్టూరు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి జరిగే సీఐటీయూ ఆలిండియా 18వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర నాయకులు గురువారం పౌరసరఫరాల గోదాముల వద్ద గోడపత్రికలను ఆవిష్కరించారు. సీఐటీయూ రాష్ట్ర నేతలు ఉమామహేశ్వరరావు, అహ్మద్, రమాదేవి పాల్గొన్నారు.

13 నుంచి డివిజన్ స్థాయి పోటీలు

వేటపాలెం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు డివిజన్ స్థాయి ఆటల పోటీలు ఈనెల 13, 14 తేదీల్లో ఇంకొల్లు, పమిడిపాడు జడ్పీ పాఠశాలల్లో జరుగుతాయని డివిజన్ క్రీడల సమన్వయకర్త కర్ణ నాగేశ్వరరావు తెలిపారు. స్థానికంగా 13 మండలాల క్రీడా కో-ఆర్డినేటర్ల సమావేశంలో గురువారం ఈ విషయాన్ని ఆయన వెల్లడించారు.

మాదిరి పరీక్ష పత్రాలు అందజేత

అనంతవరం(యద్దనపూడి), న్యూస్‌టుడే: మండలంలోని అనంతవరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మాదిరి పరీక్ష పత్రాలు అందజేశారు. పూర్వవిద్యార్థి రావి శ్రీనివాసరావు ఆర్థికసాయంతో వీటిని అందజేసినట్లు హెచ్ఎం ఎం.రాఘవరెడ్డి తెలిపారు. దాత తండ్రి రావి వెంకటరత్తయ్య పాల్గొన్నారు.

చిన్నారులు.. ఆటల్లో విజేతలు

దర్బార్ రోడ్డు (చీరాల), న్యూస్‌టుడే

విద్యకే అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రస్తుత రోజుల్లో కొందరు విద్యార్థులు చదువుతో పాటు ఆట, పాటల్లోనూ సత్తాచాటుతున్నారు. వివిధ అంశాల్లో తమ నైపుణ్యాలు ప్రదర్శిస్తూ విజేతలుగా నిలుస్తున్నారు.

చదరంగంలో సత్తా

బాష్యం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న **డి.హర్షిణిశ్రీ** చెస్‌లో సత్తాచాటుతోంది. కుమార్తె ఆసక్తి గమనించిన తండ్రి ఈ క్రీడలో ప్రోత్సహించాడు. దీంతో స్కూల్ గేమ్స్‌తో పాటు వివిధ జిల్లా స్థాయి పోటీల్లో పతకాలు సాధించింది. తాజాగా రోటరీ యువజనోత్సవాల్లో వరుసగా రెండో సంవత్సరం కూడా మొదటిస్థానం సాధించింది. చెస్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాలని అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకోవాలనేది తన లక్ష్యంగా పెట్టుకుంది.

బొమ్మలేయడం ఇష్టం

ఈపూరుపాలెం జడ్పీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దామర్ల నంద **విజయ కిషోర్**కు బొమ్మలేయడం అంటే ఇష్టం. ఈ బాలుడి ఆసక్తిని గమనించిన ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో జరిగిన అనేక పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించాడు. తాజాగా రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన వారోత్సవాల్లోనూ సీనియర్ విభాగంలో మొదటి బహుమతి సొంతం చేసుకున్నాడు. భవిష్యత్తులో మంచి ఆర్టిస్ట్ అవ్వాలన్నదే తన లక్ష్యమని చెబుతున్నాడు.

ఆలోచనలు అమోఘం

కొత్తపాలేనికి చెందిన **డి.శ్రీనివాసరెడ్డి** ఏకే అండ్ కే పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. డ్రాయింగ్‌లో బాలుడి ప్రతిభ చూసిన ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. రోటరీ యువజనోత్సవాల్లో జూనియర్ విభాగంలో ఈ బాలుడు వేసిన డ్రాయింగ్ మొదటి బహుమతి సొంతం చేసుకుంది. బాగా చదువుకొని మంచి ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని చెబుతున్నాడీ బాలుడు.

పిట్ట కొంచెం కూత ఘనం



సెయింటాన్స్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న **జి.ఆదిత్యసాయి** చెస్‌లో సంచలనాలు సృష్టిస్తున్నాడు. మూడు సంవత్సరాలుగా వివిధ జిల్లా, జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటూ బహుమతులు సొంతం చేసుకుంటున్నాడు. రోటరీ యువజనోత్సవాల్లో జూనియర్ విభాగంలో మొదటిస్థానం సాధించాడు. జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడమే తన ధ్యేయంగా పెట్టుకున్నాడు.

గుంతలు తవ్వేశారు.. వదిలేశారు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: జలజీవన్ పనుల్లో భాగంగా తవ్విన గంతలు ఎక్కడివి అక్కడే వదిలేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని తూర్పు తక్కెళ్లపాడులో మూడు నెలల క్రితం ఇంటింటికీ మంచి నీరు అందించే లక్ష్యంతో గ్రామంలోని ప్రతి వీధిలో రోడ్డు వెంబడి గుంతలు తవ్వి, పైపులు వేశారు. కొన్ని చోట్ల తీసిన గుంతలు పూడ్చకుండా వదిలేయడంతో గ్రామంలో చెన్నుపాటి జానకి అనే మహిళ గుంతలో పడటంతో కాలుకు గాయమైంది. దీనిపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణం వాటిని పూడ్చాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీకృష్ణను వివరణ కోరగా గుత్తేదారుతో మాట్లాడి, గుంతలు పూడ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

పశువులకు వైద్య పరీక్షలు

చింతగుంపల (చినగంజాం), న్యూస్‌టుడే: పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం చింతగుంపలలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఆ శాఖ చీరాల సహాయ సంచాలకుడు డాక్టర్ సజ్జా చిట్టిబాబు, సంతరావూరు, చినగంజాం పశు వైద్యశాలల డాక్టర్లు కిరణ్, బాలకృష్ణ, ఆశలు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

మిరపలో సస్యరక్షణ అవసరం

మిరప పైరు పరిశీలిస్తున్న ఉమామహేశ్వరరావు తదితరులు

వంకాయలపాడు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: [illegible] ... అధికారులు ఖలీమ్, రవిప్రకాష్‌బాబు పాల్గొన్నారు.

నూతలపాడు (పర్చూరు): మిరపలో వేసవిలో రైతులు లోతుగా దుక్కులు చేసుకోవడం ద్వారా పురుగు దశలు తగ్గించుకోవచ్చని జిల్లా ఉద్యాన శాఖాధికారి ఖలీం సూచించారు. గురువారం నూతలపాడులో మిరప సాగుపై రైతులకు శిక్షణ నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు వి.సతీష్, వీహెచ్‌వో ఎం.అలెగ్జాండర్ పాల్గొన్నారు.

నిషేధిత భూములు, కట్టడాల పరిశీలన

ర.భ. అతిథి గృహం వద్ద మ్యాప్ చూస్తున్న ఆర్డీవో తదితరులు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకిలో నిషేధిత జాబితాలోని స్థలాలు, కట్టడాలను చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ జి.శ్రీచరణ్, దేవాదాయ శాఖ [illegible] ... ళ్లుగా ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానికులు ఈ సమస్యను మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు కలెక్టర్ సూచనతో చీరాల ఆర్డీవోతో కూడిన అధికారుల బృందం [illegible] ... లకు నివేదిక అందించారు. ఫలితంగా ఈ భూముల్ని నిషేధిత జాబితాలో చేర్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు దస్త్రాలు పరిశీలించిన రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు గురువారం స్వీయ పరిశీలన చేశారు. నివేదికను కలెక్టర్‌కు అందించనున్నట్లు ఆర్డీవో తెలిపారు.

మార్టూరు ఎన్జీజీవో ఎన్నిక ఏకగ్రీవం

నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న సంఘ ప్రతినిధులు

మార్టూరు, న్యూస్‌టుడే: [illegible] ... ఎన్నికల అధికారులు తెలిపారు. అధ్యక్షుడిగా పి.చంద్రశేఖర్, కార్యదర్శిగా జి.గోపి, సభ్యులుగా పాండురంగస్వామి, సుభాని, ఎం.వి సుబ్బారావు, వి.నాగరాజుతో పాటు మరో 10 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులను ప్రకాశం, బాపట్ల జిల్లా ఎన్జీవో అధ్యక్షులు, కార్యదర్శులు కె.శరత్‌బాబు, సీహెచ్ కృష్ణారెడ్డి, పి.నాగేశ్వరరావు, ప్రసాద్‌లతో పాటు పలువురు ఉద్యోగులు అభినందించారు.

క్రిస్మస్ శోభ

మేదరమెట్లలో ఏర్పాటు చేసిన స్టార్

పేరాల (చీరాల), మేదరమెట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో చీరాల, బాపట్ల, రేపల్లె ఇలా అనేక ప్రాంతాలు క్రిస్మస్ శోభను సంతరించుకున్నాయి. చీరాల [illegible] ... గ్‌లు ఏర్పాటు చేశారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి.

చీరాల: విద్యుత్తు దీపాలతో స్వాగత తోరణాలు

వి.కొప్పెరపాడులో పడకేసిన పారిశుద్ధ్యం

అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ కాలువలో మురుగు

వి.కొప్పెరపాడు (బల్లికురవ, అద్దంకి), న్యూస్‌టుడే: మండలంలోని వి.కొప్పెరపాడులో పారిశుద్ధ్యం పడకేసింది. రాష్ట్రీయ రహదారికి పడమర వైపున ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఎక్కడి మురుగునీరు అక్కడే నిలిచి ఉంది. అంగన్‌వాడీ కేంద్రానికి మూడు వైపులా మురుగు నిలిచి ఉండటంతో స్థానిక మహిళలు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు తక్షణం పారిశుద్ధ్యం మెరుగు పరచాలని కోరుతున్నారు.

మంచినీటి పైపు లైనుకు మరమ్మతులు చేయరా?

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మంచి నీటి పైపు లైను పగిలి మూడు నెలలు అవుతున్నా పట్టించుకునేవారే లేరని గ్రామస్థులు వాపోతున్నారు. మండలంలోని తూర్పు తక్కెళ్లపాడులో తమ్మవరం నుంచి కశ్యాపురం, రేణింగవరం, అలవలపాడు, తూర్పు తక్కెళ్లపాడు, తూర్పు కొప్పెరపాడు, నూజిళ్లపల్లి గ్రామాలకు రక్షిత మంచి నీరు అందించేందుకు సీపీడబ్ల్యూఎస్ పథకంలో పైపు లైను ఏర్పాటు చేశారు. ఇది తూర్పు తక్కెళ్లపాడులోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో మూడు నెలల క్రితం పగిలింది. దీంతో నీరు వృథాగా పోతుంది. ఈ పైపు లైను నుంచి బయటికి వచ్చిన నీరు అక్కడ పరిసరాల్లో ఉన్న వ్యర్థాలతో కలుస్తోంది. దీని వల్ల వ్యాధులు ప్రబలుతాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం గుండా అధికారులు నిత్యం ప్రయాణిస్తుంటారు. కానీ పైపు లైను మరమ్మతుల గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి తక్షణం మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీకృష్ణను వివరణ కోరగా రెండు రోజుల్లో పైపును మరమ్మతు చేసి, వృథా నీటిని అరికట్టి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

పైపు పగిలి రోడ్డుపై ప్రవహిస్తున్న మంచి నీరు

గుంతల దారి.. ప్రమాదకరంగా మారి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు-నూతలపాడు మధ్య పాతచెన్నై రహదారిలో గుంతల కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. పర్చూరు-ఇంకొల్లు మధ్య రహదారి విస్తరణకు రూ. 22కోట్లు నిధులు మంజూరై ఏడేళ్లు గడిచినా వాగులు, కాలువలపై కొన్నిచోట్ల మాత్రమే వంతెనల నిర్మాణం పూర్తి చేశారు. 2018లో నిధులు మంజూరు కాగా తర్వాత వైకాపా ప్రభుత్వంలో విస్తరణ పనులు జరుగలేదు. కూటమి ప్రభుత్వంలో పనులు ప్రారంభం కాలేదు. మరమ్మతులు చేసినా ఇటీవల వర్షాలకు తిరిగి రహదారిలో గుంతలు ఏర్పడ్డాయి. నూతలపాడు - వంకాయలపాడు మధ్య రహదారి పూర్తిగా ధ్వంసమైంది. దగ్గుబాడు సమీపంలోనూ, నాయుడువారిపాలెం క్రాస్‌రోడ్డు దగ్గర సాగరుకాలువలపై వంతెనలు నిర్మించిన చోట రహదారి గుంతలు ఎక్కువగా ఉన్నాయి. మరమ్మతులు చేపట్టాలని వంకాయలపాడు, పూసపాడు, దగ్గుబాడు ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు మధ్యలో స్తంభాల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే: గత నెల 25న 'నెరవేరిన ముప్పవరం వాసుల కల' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్తు శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు స్పందించారు. తక్షణం బైపాస్ రోడ్డు మధ్యలో అడ్డుగా ఉన్న స్తంభాలు తొలగించాలని ఏఈ ఆంజనేయులను ఆదేశించారు. దీంతో వాటిని తొలగించి రోడ్డు పక్కన వేశారు. నిర్మాణ పనులకు అడ్డుగా ఉన్న స్తంభాల సమస్య తీరడంతో బైపాస్ నిర్మాణ పనుల్లో వేగం పెరుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

మార్టూరు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవరుచుకోవాలని రోటరీక్లబ్ గవర్నర్ డాక్టర్ రామ్‌ప్రసాద్ తెలిపారు. గురువారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మార్టూరులోని హైవే పెదఖానా వద్ద రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి జాస్తి వెంకటమోహనరావు, రోటరీక్లబ్ సభ్యులు ఎం.సాంబశివరావు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న రోటరీ క్లబ్ గవర్నర్ రామ్‌ప్రసాద్

తీర్మానం అందక.. పనులు ప్రారంభించక

కలవకూరు (అద్దంకి), న్యూస్‌టుడే: కలవకూరు సచివాలయం దారిలో రెండు కల్వర్టులు, సైడు కాలువలు, సిమెంటు రహదారి నిర్మాణానికి పంచాయతీరాజ్ అధికారులు సిద్ధపడ్డారు. సుమారు రూ.5 లక్షలతో అంచనాలు తయారు చేశారు. పంచాయతీ తీర్మానం అందకపోవడంతో పనులు ఆలస్యం అవుతున్నట్లు ఏఈ ఎల్.వెంకటేశ్వర్లు తెలిపారు. పైపు కల్వర్టులు, సైడు కాలువల నిర్మాణంతో బీసీ, ఎస్సీ కాలనీలో ఎక్కువ శాతం సమస్యలు తొలగుతాయన్నారు. తీర్మానం వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

కలవకూరు సచివాలయం వద్ద మురుగు గుంత

31 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

వేటపాలెం, న్యూస్‌టుడే: స్థానికంగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం 31 బస్తాలను మినీ వ్యానుతో సహా గురువారం తెల్లవారుజామున గస్తీ పోలీసులు అనుమానం వచ్చి స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు.

ధాన్యం కొనుగోలులో అప్రమత్తంగా పనిచేయాలి

కలవకూరు(అద్దంకి), న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్ నాయుడు అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని బియ్యం మిల్లు, కలవకూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రం, ధర్మవరం సహకార సంఘం వద్ద గల గోదామును పరిశీలించారు. తొలుత అద్దంకి-కలవకూరు రోడ్డులోని బియ్యం మిల్లును ఆర్డీవో తనిఖీ చేశారు.

సిమెంట్ రహదారి పనులకు శ్రీకారం

కొమ్మాలపాడు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: కొమ్మాలపాడులో రూ.40 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణ పనులను కూటమి నాయకులు గురువారం చేపట్టారు. భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎన్నికల హామీలో భాగంగా విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు నాయకులు తెలిపారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సన్నెబోయిన గురుయాదవ్, నేతలు వాసురెడ్డి, బాజీ మసూద్, ఖాలేషాగారి బుజ్జి, చెన్నుపల్లి నాగూర్, ఎన్.ఖాదర్‌మస్తాన్, కోష్టాల మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

విద్యతోనే అభివృద్ధి

పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే: మహిళలు విద్యావంతులై ఆర్థికాభివృద్ధి సాధించాలని, విద్యతోనే ప్రగతి సాధ్యమని డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి పీడీ ఉసురుపాటి సుబ్బారావు అన్నారు. పర్చూరు, మార్టూరు మండల వెలుగు కార్యాలయాల్లో ఈసీ సభ్యులకు జరుగుతున్న శిక్షణలో గురువారం ఆయన మాట్లాడారు. ఏపీఎంలు రామకృష్ణ, రమేష్‌బాబు, డీపీఎం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యాసంతో ఆత్మవిశ్వాసం

చీరాల, న్యూస్‌టుడే: ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని రోటరీ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా మురళీకృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధాకృష్ణ, ఏకాంబరేశ్వరబాబు, వళి, నాగేశ్వరరావు వ్యవహరించారు. జాలాది కృష్ణమూర్తి, రామారావు, డాక్టర్ ఐ.బాబూరావు, సురేష్, సుభాషిణి పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీల్లో విద్యార్థికి బంగారు పతకం

పందిళ్లపల్లి(వేటపాలెం), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన రాష్ట్రస్థాయి బాలబాలికల ఫెన్సింగ్ పోటీల్లో అండర్-14 విభాగంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ఎం.దీపక్ రామ్ హర్షిత్ బంగారు పతకం సాధించాడు. గురువారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో క్రీడాకారుడ్ని ప్రధానోపాధ్యాయిని తలమల దీప్తి, పీఈటీలు కర్ణ నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు అభినందించారు. హర్షిత్‌కి రూ.1000 నగదును స్టాఫ్ కార్యదర్శి బుద్ధి మోహనరావు అందజేశారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

అద్దంకి: విద్యార్థులందరూ ఆంగ్ల భాషపై పట్టుసాధించాలని అతిథి అధ్యాపకుడు డాక్టర్ ఎ.నగేష్ అన్నారు. స్థానిక కేఆర్‌కే డిగ్రీ కళాశాలలో 'టైం ట్రావెల్ విత్ టెన్సెస్' అనే అంశంపై గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఆంగ్ల భాషపై పట్టుసాధించేందుకు కావాల్సిన అంశాలు వివరించారు. నగేష్‌ను కళాశాల సిబ్బంది సత్కరించారు. ప్రిన్సిపల్ వేల్పుల మోహన్‌రావు, సిబ్బంది ఎం.సత్యనారాయణ, షర్మిలరాణి, వేటి ప్రసాద్, డి.గంగయ్య పాల్గొన్నారు.

కలవకూరు రోడ్డుకు మరమ్మతులు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి-సంతమాగులూరు రాష్ట్రీయ రహదారిలో మరమ్మతు పనులను గురువారం చేపట్టారు. ఇటుక బట్టీల వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చి తారుతో చదును చేస్తున్నారు. ఇటీవల కురిసిన తుపాను, వర్షాల కారణంగా రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని గుత్తేదారు నిర్వహణ బాధ్యతలో భాగంగా మరమ్మతులు జరిపిస్తున్నట్లు ర.భ.శాఖ ఏఈ శివన్నారాయణ తెలిపారు. అనంతరం ముప్పవరం, కొణికి రహదారుల మరమ్మతులు చేయిస్తామని వెల్లడించారు.

తల్లిదండ్రులను గౌరవించాలి

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవించాలని కాకానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.సీహెచ్. గురవయ్య అన్నారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. పట్టణాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఇవి నిర్వహించారు. బాచిన శివధర పూర్ణచంద్రరావు, ముద్దన విష్ణుప్రసాద్ పాల్గొన్నారు.

రహదారి వెంబడి చిల్లచెట్లు తొలగింపు

అద్దంకి, న్యూస్‌టుడే: దక్షిణ అద్దంకి నుంచి వేలమూరిపాడు వరకు భవనాశి కాలువ కట్ట వెంబడి పెరిగిన చిల్లచెట్లను పురపాలక అధికారులు గురువారం తొలగించారు. గొరకాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలకు వేలమూరిపాడు నుంచి విద్యార్థులు ప్రతిరోజూ సైకిళ్లపై వస్తున్నారు. చిల్లచెట్లు పెరగడంతో వీరి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. దీన్ని గుర్తించిన దక్షిణ అద్దంకి తెదేపా నేతలు విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సూచనతో అధికారులు యంత్రంతో చిల్లచెట్లను తొలగించే పనులు చేపట్టారు. భవిష్యత్తులో ఈ రహదారిని పూర్తిస్థాయిలో విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎంబీఏ విద్యార్థులకు కార్యశాల

వేటపాలెం, న్యూస్‌టుడే: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎంబీఏ విద్యార్థులకు ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్‌పై కార్యశాలను గురువారం ప్రారంభించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. 21 రోజుల పాటు ఇది జరుగుతోందని ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్ బాబు చెప్పారు. ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి పి.అన్వేష్ కార్యశాలను నిర్వహించనున్నారు.

బాలిక ఆచూకీ లభ్యం

కారంచేడు: కారంచేడులో ఈనెల 7న ఇంటి నుంచి కనిపించకుండా వెళ్లిపోయిన బాలిక ఆచూకీని గురువారం రాత్రి గుర్తించినట్లు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. బాలిక తప్పిపోయినట్లు పెంచిన తల్లిదండ్రులు చౌటూరి వెంకటేశ్వర్లు, లక్ష్మిలు ఈనెల 9న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. చీరాల డీఎస్పీ మొయిన్ ఆధ్వర్యంలో ఇంకొల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.వి.రమణయ్య నేతృత్వంలో ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామన్నారు. గురువారం చిలకలూరిపేటలోని కోటప్పకొండ క్రాస్ రోడ్డు వద్ద బాలికను గుర్తించి, కారంచేడు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చామన్నారు. అనంతరం బాలికను బాపట్లలోని సఖి సెంటర్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. సీఐ రమణయ్య, ఎస్సైలు ఖాదర్‌బాషా, సురేష్, రమేష్‌లను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అభినందించారు.

మధుసూదనరెడ్డి గృహనిర్బంధం

ఇంకొల్లు: పర్చూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. మాజీ శాసన సభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు కోర్టులో లొంగిపోనున్న సందర్భంగా వారిని కలువకుండా పావులూరులోని మధుసూదనరెడ్డి స్వగృహంలో ఎస్సై సురేష్ బుధవారం అర్ధరాత్రి నోటీసులిచ్చి, గురువారం గృహ నిర్బంధం చేశారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

బ్రాంచ్ : ఒంగోలు: డి.నెం.37-1-41, 1వ అంతస్థు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు-1, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523001, వెబ్‌సైట్ : www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

[illegible]

లోన్ అకౌంట్ నెంబరు: ONGL2TF2201300005

డిమాండ్ నోటీసు తేది: 17-08-2025

స్థిరాస్తుల వివరములు

[illegible]

తేది: 06-12-2025, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బియ్యం కార్డు పొందండి ఇలా..

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: గతంలో కొత్త బియ్యం కార్డు కావాలన్నా.. పిల్లల పేర్లు చేర్చాలన్నా కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ అవస్థలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను తీసుకొచ్చారు. డిజిటల్ సహాయకులకు ఆయా బాధ్యతలు అప్పగించారు.

● జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జులైలో.. జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జనవరిలో కొత్త బియ్యం కార్డులు అందజేయనున్నారు.

కొత్తగా పెళ్లయితే..

పెళ్లైన దంపతులు బియ్యం కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే గతంలో పెద్ద ప్రక్రియ ఉండేది. తొలుతగా ఆ మహిళను తల్లిదండ్రుల కార్డు నుంచి తొలగించి తదుపరి ప్రక్రియ చేపట్టేవారు. ఈ వ్యవధిలో లబ్ధిని కోల్పోయేవారు. ఇకపై అలాంటి ఇబ్బందులు ఉండవు. భార్యాభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాత బియ్యం కార్డు, పెళ్లి ధ్రువీకరణ పత్రం తీసుకుని సచివాలయానికి వెళ్తే ప్రభుత్వ వెబ్‌సైట్‌లో మ్యారేజీ స్ప్లిట్ ఆప్షన్‌లో నమోదు చేస్తారు. వారికో నంబరు కేటాయించి దాని ఆధారంగా ఈకేవైసీ చేస్తారు. తర్వాత వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. అక్కడి నుంచి అనుమతి పొందగానే కార్డు మంజూరు చేస్తారు.

పిల్లల పేర్లు చేర్చాలంటే..

పిల్లల ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల బియ్యం కార్డు వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. వారు అనుమతించగానే కార్డులో పేర్లు చేరుస్తారు. మరిన్ని వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలని డీఎస్వో శంకరన్ తెలిపారు. కార్డులో చిరునామా మార్పులకు అవకాశం ఉందన్నారు.

● అర్హులైన లబ్ధిదారులు గ్రామ, వార్డు సచివాలయాలు, వీఆర్వోలను సంప్రదించాలని డీఎస్వో కోరారు.

చిత్తూరు జిల్లాలో శ్రీని మెగా ఫుడ్‌పార్క్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఏపీకి మూడు ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన (పీఎం కేఎస్‌వై) ఫుడ్ పార్కులు మంజూరయ్యాయని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు గురువారం పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బంగారుపాళ్యం సమీప మొగిలి వద్ద శ్రీని మెగా ఫుడ్‌పార్క్ ఏర్పాటుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించి రైతుల ఆదాయాన్ని పెంచడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే వీటి లక్ష్యమని వివరించారు. కేంద్రం 41 మెగా ఫుడ్ పార్క్ ప్రాజెక్టులు ఆమోదించిందని, వీటిలో 24 కార్యాచరణలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇవి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, అసోం, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మిజోరం, ఒడిశా, రాజస్థాన్, తెలంగాణ, త్రిపుర, ఉత్తరాఖండ్, పశ్చిమబంగాలో ఉన్నాయని ఎంపీ పేర్కొన్నారు.

గ్రానైట్.. అక్రమాలకు రైట్‌రైట్

అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న లారీలను సీజ్ చేసి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఉంచిన దృశ్యం

- సీఎం ఆదేశించినా అక్రమార్కులపై చర్యలుండవా?
- కుప్పంలో వైకాపా నాయకులతో తెదేపా నేతల కుమ్మక్కు

“కుప్పం.. ప్రశాంతతకు నిలయం. అలాంటి నియోజకవర్గాన్ని వైకాపా ప్రభుత్వం అక్రమాలు, అరాచకాలకు చిరునామాగా మార్చింది. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన నేతలు సహజ వనరులను దోచుకుని రూ.కోట్లు సంపాదించుకొని వెళ్లారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రానైట్, మట్టి, బియ్యం అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలున్నా ఉపేక్షించవద్దని హెచ్చరించారు. గనుల శాఖ యంత్రాంగం మాత్రం మొద్దునిద్ర నటిస్తోంది. విచ్చలవిడిగా ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నా తర్వాత చూద్దాంలే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అక్రమాల్లో ఆరితేరిన వైకాపా నాయకులే.. తెదేపా నేతలను ముందుండి నడిపిస్తుండటం గమనార్హం.

ఈనాడు- చిత్తూరు, కుప్పం పట్టణం

చంద్రబాబు తనిఖీ చేసిన ప్రాంతంలోనే

కుప్పం నియోజకవర్గంలో ఒక్క రామకుప్పంలో మినహా గుడుపల్లె, శాంతిపురం, కుప్పం పట్టణం, కుప్పం మండల పరిధిలో గ్రానైట్ నిక్షేపాలున్నాయి. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలోని కీలక ప్రజాప్రతినిధి, వైకాపాలో నంబరు 2 నేత అడ్డగోలుగా దందాలకు పాల్పడ్డారు. చివరకు ద్రవిడ విశ్వవిద్యాలయంలో కూడా అక్రమంగా తవ్వకాలు చేశారు. శాంతిపురం మండలం సి.బండపల్లిలో అటవీ శాఖ పరిధిలోని భూముల్లోనూ పేలుళ్లు జరిపి గ్రానైట్ వెలికితీశారు. ఇక్కడ ముఖ్య ప్రజాప్రతినిధికి నెలకు రూ.లక్ష- రూ.2 లక్షలు మామూళ్లు ఇవ్వాలని హుకుం జారీ చేశారు. ఈవిషయం ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో నాలుగేళ్ల క్రితం ఆయనే స్వయంగా వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అనంతరం తమిళనాడు, కర్ణాటక సీఎంలకూ లేఖలు రాశారు. కుప్పం నుంచి వస్తోన్న గ్రానైట్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరారు. తాజాగా ఈ ప్రాంతంలోనూ కొందరు తవ్వకాలు ప్రారంభించడం విస్మయానికి గురి చేస్తోంది. వైకాపా హయాంలో నామినేటెడ్ పదవి పొందిన నేత అనుచరులు ఈ దందాలో కీలక భూమిక పోషిస్తున్నారు. తెర ముందు మాత్రం తెలుగు తమ్ముళ్లను ఉంచారు.

నియోజకవర్గవ్యాప్తంగా 25కుపైగానే

శాంతిపురం మండలం రాళ్లబూదుగూరు, కోనేరుకుప్పం, గెసికపల్లి, 64-పెద్దూరు, 121.పెద్దూరు, సోమాపురం, సోలిశెట్టిపల్లె, సి.బండపల్లి, గుడుపల్లె మండలం పొగురుపల్లి, యామగానిపల్లి, కుప్పంలో శీగలపల్లి, తదితర ప్రాంతాల్లో అనధికారిక క్వారీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గవ్యాప్తంగా 25 చోట్ల అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారు. తమిళనాడు క్రిష్ణగిరిలోని పాలిషింగ్ యూనిట్లకు ఈ సంపద తరలుతోంది.

అధికారులకూ వాటాలు

అక్రమ రవాణాకు పచ్చజెండా ఊపినందుకు రెవెన్యూ, గనుల శాఖ అధికారులకు సైతం వాటాలు అందుతున్నాయి. లారీలు పట్టుబడినప్పుడు నామమాత్రపు జరిమానాలు విధించడమే దీనికి నిదర్శనం. ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినప్పుడు మాత్రమే వీటిని పెంచుతున్నారు. ఇప్పటికైనా దాడులతోపాటు భారీగా జరిమానాలు విధిస్తేనే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు కసరత్తు

- 25 బ్లాక్‌స్పాట్‌ల గుర్తింపు
- ‘న్యూస్‌టుడే’తో డీటీసీ నిరంజన్‌రెడ్డి

న్యూస్‌టుడే, చిత్తూరు(నేరవార్తలు)

జిల్లాలో జాతీయ రహదారులు 8.. రాష్ట్ర రహదారులు 18.. వెరసి 682 కిమీ దూరం విస్తరించి ఉన్నాయి.. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది.. వాటి నిరోధానికి ప్రత్యేక కసరత్తు చేస్తున్నామని డీటీసీ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.. రోడ్డు ప్రమాదాలు పూర్తిస్థాయిలో తగ్గించడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.. చిత్తూరులోని తన కార్యాలయంలో బుధవారం ఆయన ‘న్యూస్‌టుడే’తో మాట్లాడారు.

పూర్తయిన సర్వే.. గతేడాది 693 ప్రమాదాలు జరిగి.. 333 మంది మృతి చెందితే, ఈ ఏడాది 714 ప్రమాదాలు.. 358 మరణాలు సంభవించాయి. కొత్త సంవత్సరంలో ప్రమాదాలు తగ్గించడమే ధ్యేయంగా పనిచేస్తాం. ప్రస్తుతం జిల్లాలో 25 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి. అవి కాని ప్రాంతాల్లోనూ ప్రమాదాలు జరుగుతుండటం ఆందోళన రేకెత్తించే విషయం. వాటిపై ఇటీవల కలెక్టర్ ఆదేశాలతో ఇతర శాఖల అధికారులతో కలిసి చేపట్టిన సర్వే పూర్తయింది.

ఇవిగో ఇక్కడే.. ■ చిత్తూరు నుంచి పుత్తూరుకు వెళ్లే రహదారిలో ఆరు ప్రాంతాలు ఉన్నాయి. చిత్తూరు నగర శివారు ఇరువారం నుంచి కలెక్టరేట్ మీదుగా చెన్నై సరిహద్దు వరకు 13 ప్రాంతాలు గుర్తించాం. ఆయా కీలక మార్గాల్లో పలు లోపాలు గుర్తించాం. ముఖ్యంగా విద్యుత్తు కాంతి, మలుపుల్లో సూచికలు, ఇతర సౌకర్యాలు లేకపోవడంతో పాటు పలు కారణాలు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించాం. ఆయా ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు చేపట్టనున్నాం.

ఆకస్మిక తనిఖీలు మొదలు.. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎంవీఐల ద్వారా వారి పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాం. వాహనాలు వేగంగా నడిపినా.. నిబంధనలు అతిక్రమించినా వాహనాలను ఆపి జరిమానా విధిస్తున్నారు. ఇటీవల విద్యాసంస్థల బస్సులపై దృష్టి పెట్టి తనిఖీలు చేశాం. చిన్న లోపాలు ఉన్నా గుర్తించి 200 బస్సులకు నోటీసులు ఇచ్చాం. ఇతర ప్రైవేటు బస్సులను సైతం గుర్తించి 100 కేసులు రాశాం. 10 బస్సులు సీజ్ చేసి ఆపై వాటి ఫిట్‌నెస్‌లు రద్దు చేశాం. ముందుముందు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తాం. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు.

వ్యర్థం వేయండి.. రూ.5 పొందండి

తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మరిన్ని రిసైకిల్ యంత్రాలు ఏర్పాటు చేయాలని తితిదే నిర్ణయించింది. సెప్టెంబరులో ప్రయోగాత్మకంగా యాత్రికుల వసతి సముదాయం (పీఏసీ-05)లో ఏర్పాటు చేసిన రెక్లైమ్ డిపాజిట్ రీఫండ్ మిషన్లకు స్పందన రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. భక్తులు టెట్రాప్యాక్, టిన్నుల్లోని పానీయాలు స్వీకరించిన అనంతరం వాటిని ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఈ డిపాజిట్ మిషన్లలో వేస్తే రూ.5 తిరిగి వస్తుంది. ఈ విషయమై తిరుమలలోని వ్యాపారులు, టెట్రాప్యాక్ డీలర్లు భక్తులకు అవగాహన కల్పించాలని, స్వచ్ఛ తిరుమలలో ప్రతిఒక్కరిని భాగస్వామ్యం చేయాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదేశించారు. ఇదే విషయమై గురువారం శ్రీపద్మావతి అతిథి గృహంలో రెక్లైమ్ రీసైకిల్ సంస్థ ప్రతినిధులు కిరణ్, రవి, తితిదే అధికారులతో సమీక్షించారు. **- న్యూస్‌టుడే, తిరుమల**

పర్యావరణానికి పొగపెడుతున్నారు

ప్రస్తుతం చెరకు పంట సాగు చేతికందే సమయం. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కోతలు మొదలయ్యాయి. జిల్లాలోని శ్రీరంగరాజపురం, కార్వేటినగరం, నగరి పరిసర ప్రాంతాల్లో చెరకు తోటల్లో పంట కోసి అక్కడే వదిలేసిన వ్యర్థాలను కాల్చొద్దని వ్యవసాయశాఖ అధికారులు ఇప్పటికే సూచించారు. అయినా వారి మాటలు వినక.. కొందరు రైతులు వాటిని తమ తోటల సమీపానే కాల్చేయడంతో పలు ప్రాంతాల్లో ఇలా పొలాల్లో మంటలు కనిపిస్తున్నాయి. ఈ పొగతో పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పినా కొందరు వినిపించుకోవడం లేదు.

-న్యూస్‌టుడే, శ్రీరంగరాజపురం, ఈనాడు- చిత్తూరు

వంటగదే.. అంగన్‌వాడీ కేంద్రం

పుంగనూరు మండలం ఆరడిగుంట పంచాయతీ కురప్పల్లెలో అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం లేదు. ప్రాథమిక పాఠశాల వంటగదినే అంగన్‌వాడీ ప్రధాన కేంద్రంగా వాడుకుంటున్నారు. వీరికి మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేదు. చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాలింతలు.. గర్భవతులు ఆరు బయట పాఠశాల వరండాలో వేచి ఉండాల్సి వస్తోంది. చిన్నారులు చాలీచాలని ఇరుకు వంటగదిలో తలదాచుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ**

జనవరిలో సీఎం కుప్పం పర్యటన..!

కుప్పం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడు జనవరి రెండో వారం కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఇప్పటివరకు నిర్ణయించిన షెడ్యూలు మేరకు.. 8, 9 తేదీల్లో సీఎం కుప్పంలో పర్యటించే అవకాశం ఉందని స్థానిక నేతలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు వేల మందికి ఈ-సైకిళ్ల పంపిణీ, కంగుంది పర్యాటక ప్రగతి, కంగుంది కోట ట్రెక్కింగ్ కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో సీఎం పాల్గొననున్నారు.

లాటరీ గెలిచి.. ఎంపీపీలుగా ఎన్నికై

నాలుగేళ్ల క్రితం ఎంపీపీ ఎన్నికల సమయంలో పోరాడి పదవి కోల్పోయిన నింద్ర మండలం కొప్పేడు ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డిని, విజయపురం మండలం శ్రీహరిపురం ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీపతిరాజును.. గురువారం జరిగిన ఎన్నికల్లో లక్కీడిప్ విధానంలో అదృష్టం కలిసొచ్చి ఎంపీపీ పదవులు వరించాయి.

న్యూస్‌టుడే, నింద్ర, విజయపురం

లక్ష్మీ భాస్కర్..

ఎన్నికల అధికారి, నగరి ఆర్డీవో అనుపమ నుంచి డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

నింద్ర మండలంలో వర్గ విభేదాల కారణంగా కొప్పేడు ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి సోదరుడు శ్రీశైలం ఆలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో తన అనుచరులతో కలిసి తెదేపా గూటికి చేరారు. నాలుగు నెలల క్రితం ఎంపీపీ దీపపై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని నగరి ఆర్డీవోకు ఐదుగురు ఎంపీటీసీలు ఫిర్యాదు చేయడంతో ఆమె ముందస్తుగా రాజీనామా చేశారు. భాస్కర్‌రెడ్డి, కావనూరు ఎంపీటీసీ సభ్యుడు ఏకే. విజేష్‌లు బరిలో ఉండగా.. ఇద్దరికీ సమానంగా నలుగురు చొప్పున చేతులు ఎత్తడంతో లాటరీ అనివార్యమైంది. లక్కీడిప్ తీయగా తెదేపా మద్దతుదారు భాస్కర్‌రెడ్డి ఎంపీపీ పదవి దక్కించుకొని బాధ్యతలు చేపట్టారు. ఆయన్ను మండల తెదేపా నాయకులు, అభిమానులు ఘనంగా సత్కరించారు.

వరించిన అదృష్టలక్ష్మి

ఎంపీపీ లక్ష్మీపతిరాజును సత్కరిస్తున్న తెదేపా నాయకులు

విజయపురంలో ఎంపీపీగా శ్రీహరిపురం ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీపతిరాజు ఎన్నికయ్యారు. మండలంలోని 8మంది ఎంపీటీసీ సభ్యుల్లో.. తెదేపా, వైకాపాకు చెరో నలుగురు సభ్యులు ఉండటంతో లాటరీ విధానంలో ఎన్నుకున్నారు. తెదేపా తరఫున లక్ష్మీపతిరాజు, వైకాపా తరఫున మంజు బాలాజీ పేర్లు లాటరీ వేయటంతో లక్ష్మీపతిరాజు గెలుపొందారు. ఆయన గతంలో వైకాపా ఎంపీటీసీ సభ్యుడిగా గెలిచి ఎంపీపీ పదవి కోసం ఎదురు చూసి రాకపోవడం, ఆపై గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయాన తెదేపాలో చేరారు. డీడీవో, ఎన్నికల అధికారి ఇందిరమ్మ చేతుల మీదుగా లక్ష్మీపతిరాజు డిక్లరేషన్ ఫారం అందుకుని ఆపై కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఎంఎస్ఎంఈ ఛైరెక్టర్ చినబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రైతన్న నోట.. లాభాల టమాట..!

టమాటాలను ఒబ్బిడి చేస్తున్న కూలీలు

టమాటా రైతన్నలకు లాభాలు పండిస్తోంది. దిగుబడులు మెండుగా ఉండటంతో పాటు.. గిట్టుబాటు ధర కారణంగా ఈ ఏడాది మంచి లాభాలు వచ్చాయని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది వర్షాలు ‘హంద్రీ-నీవా’ జలాలతో భూగర్భ జలాలు వృద్ధి చెందాయి. సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకపోవడంతో టమాటా సాగును అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం**

15 కిలోలు.. రూ.350.. స్థానిక మార్కెట్‌లో 15 కిలోల టమాటా పెట్టె రూ.350 వరకు ధర పలుకుతోంది. జిల్లాలో.. కుప్పం, పలమనేరు, పుంగనూరు ప్రాంతాల్లో పండించిన టమాటాలను వ్యాపారులు కొనుగోలు చేసి పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. స్థానిక మార్కెట్ నుంచి రోజుకు సగటున 700 టన్నులకు పైబడి ఎగుమతి చేస్తున్నారు. సరిహద్దు ప్రాంత రైతులు కర్ణాటకలోని కోలార్ మార్కెట్‌లో సరకు విక్రయిస్తున్నారు.

వర్షాలు తగ్గడంతో.. సాగు ఆశాజనకం

నేను మూడెకరాల్లో టమాటా సాగు చేశా. ఇప్పటికి 15 టన్నుల సరకు విక్రయించా. పెట్టుబడి పోను రూ.4 లక్షల ఆదాయం చేతికందింది. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడం.. ఉద్యాన పంటలకు అనుకూల వాతావరణం ఏర్పడటంతో.. ఎక్కువ మంది టమాటా సాగు చేశారు.

- బాబు, ఎంకేపురం, (శాంతిపురం)

ఔరా.. కులాన్నే మార్చేశారు..?

☛ గుట్టుగా పదవుల కైవసం

2014లో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడిగా తెదేపా తరఫున ఎంపికైన ఆనంగి హరి(గడ్డం ఉన్న వ్యక్తి)

పుత్తూరు, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు పదవులు ఇవ్వడానికి కులాన్నే మార్చుచేసి మున్సిపల్ ఛైర్మన్ పదవి చేజిక్కించుకున్నారు.. పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ ఆనంగి హరి రెండుసార్లు తెదేపా పట్టణ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014 పురపాలిక ఎన్నికల్లో మున్సిపాలిటీని తెదేపా కైవసం చేసుకోగా.. హరి క్రిస్టియన్ మైనారిటీ కోటాలో కో-ఆప్షన్ పదవి అవకాశం రావడంతో పుత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో క్రిస్టియన్ ధ్రువీకరణ పత్రాన్ని తీసుకుని ఐదేళ్లు ఆ పదవిలో ఉన్నారు. 2020లో మున్సిపల్ ఎన్నికల ప్రకటనతో వైకాపాలో చేరి 23వ వార్డు నుంచి పోటీ చేశారు. మున్సిపల్ ఛైర్మన్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించడంతో తిరిగి ఎస్సీ(మాల) ధ్రువీకరణ పత్రాన్ని (09.03.2020) పొందారు.

తెదేపా ఫిర్యాదుతో వెలుగులోకి..

ఆయన పదవి కోసం కుల ధ్రువీకరణ పత్రాలు మార్చారని అధికార పార్టీ నాయకులు తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన విచారణకు తహసీల్దార్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. రికార్డులు పరిశీలించి 2014లో క్రిస్టియన్ ధ్రువపత్రం బీసీ-సీగా, 2020లో మరోసారి ఎస్సీ(మాల) ధ్రువీకరణ పత్రం పొందారని నిర్ధారించి అక్టోబర్ 8న కలెక్టర్‌కు నివేదించారు. పాఠశాలలో చదివిన టీసీ ప్రకారం ఎస్సీ(మాల) అని ఉందని ఆ నివేదికలో పేర్కొన్నారు. కలెక్టర్ పురపాలకశాఖ ఉన్నతాధికారులకు దీన్ని పంపగా.. అతడిని అనర్హుడిగా ప్రకటించాలని, ఈ మేరకు ప్రొసీజర్ పూర్తిచేయాలని ఆదేశించినట్లు సమాచారం.

వేట ముగిసింది.. వేటు మొదలైంది

ఎస్పీడీసీఎల్‌లో అక్రమార్కులపై చర్యలు

న్యూస్‌టుడే, చిత్తూరు (మిట్టూరు),తిరుపతి (నగరం)

ఐదేళ్ల వైకాపా పాలనలో ఏపీఎస్పీడీసీఎల్‌లో అవినీతి అక్రమాలకు అంతే లేకుండాపోయింది. మూడు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన సీఎండీ శివశంకర్ అవినీతి, అక్రమార్కుల భరతం పట్టారు. తొలుతగా డిస్కం పరిధిలో నిర్లక్ష్యం సహా అక్రమాలకు పాల్పడిన 25 మంది అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఎస్పీడీసీఎల్ వర్గాల్లో ప్రకంపనలు రేపింది.

చర్యలెందుకంటే..? ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న 25 మంది అధికారులు, సిబ్బందిపై సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి గురువారం క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. ఒక ఈఈ, ఐదుగురు డీఈఈలు, 13 మంది ఏఈలు, ఒకరు చొప్పున జూనియర్ ఇంజినీర్, లైన్ ఇన్‌స్పెక్టర్, జూనియర్ లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్, మరో ఇద్దరు ఎనర్జీ అసిస్టెంట్లపై చర్యలకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరందరిపై పలు ఆరోపణలు రావడంతో అంతర్గత విచారణ అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

■ తిరుపతిలో విధులు నిర్వర్తిస్తూ వ్యవసాయ సర్వీసుల జారీ, నియంత్రికలు అమర్చడంలో నిబంధనలు అతిక్రమించిన ఏఈ ఉత్తన్నకు ఇంక్రిమెంట్ నిలిపేశారు.

■ తిరుపతిలో గోశాల, నీటి సరఫరా ప్లాంట్లకు విద్యుత్తు సర్వీసులు అనధికారికంగా ఇచ్చిన డీఈఈ డి.వసంతయ్యకు సైతం ఇంక్రిమెంట్ ఆపేశారు.

■ తిరుపతి సర్కిల్‌లో విధులు నిర్వర్తిస్తూ ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండా ఉన్నత విద్య అభ్యసించిన ఏఈలు రవిచంద్రబాబు, మోహన్‌రావు, బి.వెంకటరమణ, బాలగున్నయ్యకు షోకాజ్ నోటీసులిచ్చారు.

■ వ్యవసాయ సర్వీసుల జారీలో అవినీతి అక్రమాలపై తిరుపతి సర్కిల్‌లో పనిచేస్తున్న డీఈఈ శంకరయ్య, ఏఈ మల్లికార్జునకు ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జెస్ అందజేశారు.

అవినీతిపై కదలని దర్యాప్తు..

● నాటి సీఎండీకి అవినీతి అధికారులు వంతపాడి రూ.కోట్లు దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పలమనేరు, అన్నమయ్య జిల్లా పీలేరులోని నియంత్రికల మరమ్మతు కేంద్రాల్లో రూ.10 కోట్ల -రూ.12 కోట్ల విలువైన తుప్పుపట్టిన తీగలు, కమ్మీలు మాయమైనట్లు ఏపీటీఎస్ విభాగం నిర్ధారించినా స్వాహాచేసిన వారిని వదిలేసి కిందిస్థాయి అధికారిపై మాత్రమే వేటు వేశారు. ● నాటి విద్యుత్తు శాఖ మంత్రి సిఫార్సు లేఖలతో నిబంధనలకు విరుద్ధంగా ఉపకేంద్రాల్లో ఒప్పంద పద్ధతిలో 2,100 మందిని నియమించారు. దర్యాప్తు దస్త్రం సైతం నేటికీ ముందుకు కదల్లేదు. ● రూ.కోట్ల విలువైన స్క్రాప్‌ను రిపీట్ ఆర్డర్ల పేరుతో తమకు అనుకూలమైన గుత్తేదారులకు అప్పగించి రూ.కోట్లు దండుకున్నా దర్యాప్తు పత్తా లేదు.

104FM Tirupati
ఈ FM 104 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

నౌకల మరమ్మతుల కేంద్రంగా దుగరాజపట్నం

సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక

షిప్ బ్రేకింగ్ భవనాలు నిర్మించనున్న ప్రాంతం

గూడూరు గ్రామీణం, నాయుడుపేట, న్యూస్‌టుడే: నౌకల మరమ్మతులకు వాకాడు మండలం దుగరాజపట్నం తీర ప్రాంతం కేంద్రం కానుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో భాగంగా ఇక్కడ ఓడరేవు నిర్మించాలని తలపెట్టినా అభ్యంతరాల కారణంగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. మళ్లీ ఈ ప్రాంతాన్ని నౌకల మరమ్మతు, నిల్వల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది.

భూసేకరణలో యంత్రాంగం

రాష్ట్రంలో నౌకల మరమ్మతులు, నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ లేదు. కేరళలోని కొచ్చిన్, ముంబయితోపాటు గుజరాత్‌లో ఉన్న షిప్‌యార్డులపై ఆధారపడాల్సి వస్తోంది. నౌకల మరమ్మతులు, నిర్వహణ కోసం భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఇక్కడ కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఇందులో భాగంగా షిప్ బ్రేకింగ్ యూనిట్ ఏర్పాటుకు భూసేకరణ పనులు జరుగుతున్నాయి.

- ● **మొత్తం పెట్టుబడి:** రూ.3 వేల కోట్లు
- ● **సేకరిస్తున్న భూములు:** 5.028 ఎకరాలు
- ● **ఉద్యోగ అవకాశాలు:** 10 వేలు

పోర్టు ప్రాక్సిమల్ ప్రాంతంగా

దుగరాజపట్నం సముద్ర తీరం నుంచి 100 కి.మీ దూరంలో ఉన్న ప్రాంతాలను పోర్టు ప్రాక్సిమల్ ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి చేస్తారు. దీని సమీపంలో ఉన్న గ్రామాలను పోర్టు ఆధారిత సమగ్ర ఆర్థిక నగరాలుగా అభివృద్ధి చేస్తారు. నౌకల మరమ్మతుల కేంద్రానికి అనుబంధంగా మెరైన్ సెజ్, రోబోటిక్ షిప్‌యార్డు మాడ్యులర్ డ్రై డాక్‌యార్డులు, ఏకోసిస్టమ్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశారు. కేంద్రం కూడా ఆమోదం తెలిపింది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

నిలిచిన నీటి విడుదల

కలవకుంట ఎన్టీఆర్ జలాశయం నుంచి రెండు నెలల పాటు కొనసాగిన నీటి విడుదలను అధికారులు గురువారం మధ్యాహ్నం నిలిపేశారు. ఇటీవలి తుపాన్ల కారణంగా భారీ వర్షాలు కురిసిన సంగతి విదితమే. జలాశయం ఎగువ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వరద చేరడంతో రెండు నుంచి ఐదు గేట్లు ఎత్తి మిగులు నీటిని దిగువకు విడుదల చేశారు. ఇటీవల రెండు గేట్ల ద్వారా రెండు వందల క్యూసెక్కుల నీటిని నిరంతరాయంగా దిగువకు వదిలారు. తాజాగా వర్షాలు నిలిచిపోయి జలాశయంలోని నీటి రాక తగ్గడంతో అధికారులు అన్ని గేట్లు మూసివేసి నీటి విడుదల నిలిపేశారు. **- న్యూస్‌టుడే, పెనుమూరు**

14న బాలుర క్రికెట్ పోటీలు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ (సీడీసీఏ) ఆధ్వర్యంలో అండర్- 12 బాలుర క్రికెట్ జట్టు ఎంపికలు ఈనెల 14న నిర్వహించనున్నట్లు సీడీసీఏ కార్యదర్శి మందపాటి సతీష్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. మదనపల్లె డివిజన్‌కు పీలేరులో తిరుపతి డివిజన్‌కు మంగళం రోడ్డులోని కజారియా టైల్స్ ఎదుట ఉన్న సీవీ క్రికెట్ అకాడమీలో చిత్తూరు డివిజన్‌కు అక్కడి పోలీస్ గ్రౌండ్‌లో ఎంపికలు జరుగుతాయని, వివరాలకు 88861 85559, 90002 14966లో సంప్రదించాలన్నారు.

క్రీడా వికాసం.. సాకారమయ్యేలా

❖ 276 ప్రభుత్వ పాఠశాలలకు కిట్ల పంపిణీ ❖ భావి క్రీడాకారులకు ఉపయుక్తం

చిత్తూరు(క్రీడలు, విద్య), న్యూస్‌టుడే: చాలా ఏళ్లుగా నిధుల్లేక.. పరికరాలు అందక ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా విభాగం నిర్లక్ష్యానికి గురైంది.. రాష్ట్రంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం క్రీడాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది.. విద్యార్థుల శారీరక, మానసిక దారుఢ్యం పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా పరికరాలు పంపిణీ చేసింది.. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యాశాఖ ఇండెంట్ తీసుకుంది. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాకు వీటిని అందజేశారు.. చిత్తూరు, కుప్పం మండలాల్లోని 276 పాఠశాలలకు ఈ కిట్లు ఇప్పటికే సరఫరా అయ్యాయి.. మిగిలిన పాఠశాలలకు త్వరలోనే ఇవి సరఫరా కానున్నాయి.

క్రీడా పరికరాలు

కిట్‌లో ఏముంటాయంటే..

బేస్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ బ్యాట్, బాల్స్, త్రోబాల్, స్కిప్పింగ్ రోప్, టెన్నికాయిట్, షటిల్, క్యారమ్స్, చెస్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, ఆర్చరీకి సంబంధించిన విల్లులు, బాణాలు, టార్గెట్లు, అథ్లెటిక్స్ ఈవెంట్ల కోసం హైజంప్ పోల్స్, జావెలిన్స్ ఇలా వివిధ రకాల సామగ్రి ఉంటాయి. చాలాకాలం తర్వాత నూతన క్రీడా సామగ్రి రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహం చూపుతున్నారు.

అందజేసిన పరికరాలివే..

ప్రాథమిక పాఠశాలకు రూ.10 వేలు, ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.17 వేలు, ఉన్నత పాఠశాలకు రూ.25 వేలు నుంచి రూ.30 వేల విలువజేసే చక్కటి కిట్లు సరఫరా చేస్తోంది. ఈ కిట్ ద్వారా 67 రకాల క్రీడా సామగ్రి అందజేస్తోంది. పాఠశాలలో ఆటస్థలం, అక్కడ వారికి ఆసక్తి ఉన్న క్రీడలకు సంబంధించి హెచ్‌ఎంల ద్వారా వివరాలు సేకరించారు. తదనుగుణంగా ఆయా కిట్లు పంపిణీ చేస్తున్నారు.

క్రీడల్లో సాధనకు దోహదం..

విద్యార్థుల్లో శారీరక మానసిక వికాసాల వృద్ధికి ఆటలు దోహదం చేస్తాయి. పిల్లలు క్రీడల్లో సాధన చేసేందుకు ప్రభుత్వం క్రీడా కిట్లు పంపిణీ చేస్తోంది. పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో శిక్షణ తీసుకుని ప్రావీణ్యం సాధించేలా ప్రోత్సహిస్తున్నాం.

-వెంకటరమణ, ఏపీసీ, సమగ్ర శిక్షా, చిత్తూరు

మెరుగ్గా ప్రభుత్వ సేవల అమలు

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలకు ప్రభుత్వ సేవలు మెరుగ్గా అందజేస్తున్నామని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం అమరావతి నుంచి నిర్వహించిన వీసీలో జిల్లా అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక భద్రత పింఛన్ల రూపంలో డిసెంబర్‌లో జిల్లాలో 2,68,066 మందికి రూ.114.80 కోట్లు అందజేశామని చెప్పారు. రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, వైద్యం, ఆర్టీసీ ఇతర సేవల గురించి సమీక్షించారు. శిక్షణ కలెక్టర్ నరేంద్ర పడాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెండో రోజు టెట్ ప్రశాంతం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: టెట్ జిల్లాలో గురువారం రెండోరోజు ఉదయం నిర్వహించిన పరీక్షకు 440 మంది అభ్యర్థులకు గాను 398 మంది, మధ్యాహ్నం 538 మందికి గాను 495 మంది హాజరయ్యారని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. జిల్లాలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో టెట్ నిర్వహించినట్లు చెప్పారు.

డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలో ఈ ఏడాది మేలో నిర్వహించిన డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేశారు. వివరాలను ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చని ఆ విభాగం ఓ ప్రకటనలో పేర్కొంది.

ఎస్వీయూ స్టోర్స్ కమిటీ గడువు పొడిగింపు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ ఉద్యోగుల సహకార స్టోర్స్‌కు గతంలో నియమించిన ముగ్గురు నిర్వహణ కమిటీ సభ్యుల పదవీ కాలాన్ని వచ్చే ఏడాది జూన్ 7 వరకు పొడిగిస్తూ సహకారశాఖ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మూడు మాసాలకు కమిటీని పొడిగించడంపై ఉద్యోగుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఏడేళ్లపాటు అడహాక్ కమిటీ పాలన కొనసాగింది. నిధులు దుర్వినియోగం అయినట్లు విజిలెన్స్ నివేదికలు రూపొందించింది. ప్రస్తుత ప్రభుత్వంలోనూ ఎన్నికలు ఆలస్యం చేస్తుండటాన్ని వారు తప్పుబడుతున్నారు. గతనెల 30న ఎన్నికలు నిర్వహించాలంటూ బోధనేతర సిబ్బంది సంఘం ప్రతినిధులు జిల్లా సహకార శాఖ అధికారికి ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. రానున్న రెండు మాసాల వ్యవధిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

14న ఖోఖో జూనియర్స్, సీనియర్స్ జిల్లా జట్ల ఎంపిక

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: ఖోఖో జూనియర్స్, సీనియర్స్ బాలురు, బాలికల విభాగంలో జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 14న చిత్తూరులోని డీఎస్‌ఏ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఖోఖో సంఘం కార్యదర్శి బాలాజీ గురువారం తెలిపారు. జూనియర్స్ విభాగంలో పాల్గొనేవారు 1-1-2008 తర్వాత జన్మించి ఉండాలన్నారు. సీనియర్స్ విభాగానికి వయోపరిమితి లేదని, ఎత్తు/బరువు ఇండెక్స్ ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. ఖరారైన జట్లు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున తలపడతారని ఆయన పేర్కొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బ్రహ్మోత్సవ పనులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్రవరిలో నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచించారు. ముక్కంటి ఆలయ పరిపాలన భవనంలోని సమావేశపు హాలులో గురువారం ధర్మకర్తల మండలి సమావేశాన్ని ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఆలయ ఈవో బాపిరెడ్డిల సమక్షంలో నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రూ.6 కోట్లు బడ్జెట్‌తో ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటన్నింటికి ట్రస్టుబోర్డు ఆమోదం తెలిపింది.

బ్రహ్మోత్సవాలపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

సమస్యలపై సభ్యుల డిమాండ్

ట్రస్టుబోర్డు సమావేశంలో పలువురు సభ్యులు పలు అంశాలకు సంబంధించి ప్రశ్నలను మండలి సమావేశం దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిసింది. ప్రధానంగా వైకాపా హయాంలో ధర్మకర్తల మండలి అనుమతి లేకుండా ఛైర్మన్ ఇష్టానుసారం ఆలయ నిధులు వ్యయం చేయడంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆలయంలో అనధికారిక సిఫార్సులు, అడ్డదారి దర్శనాలతో ఆలయ పవిత్రకు విఘాతం కలుగుతోందని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం.

చర్చకు వచ్చిన అంశాల్లో కొన్ని..

❖ రూ.39 లక్షలతో విద్యుద్దీపాలంకరణలు, రూ.27 లక్షలతో సాంస్కృతిక వేదిక ఏర్పాటు, రూ.19.50 లక్షలతో తాత్కాలిక సౌండ్ సిస్టమ్స్, జనరేటర్ల ఏర్పాటు, రూ.15.75 లక్షలతో కార్మికులకు యంత్రాలు, సామగ్రి అందజేత తదితర బ్రహ్మోత్సవ ఏర్పాట్ల అంశాలకు ఆమోదం తెలిపారు. ❖ రూ.18 లక్షల వ్యయంతో రథం షెడ్డు, ఊరేగింపునకు వినియోగించే బండ్లు, రథాల మరమ్మతులు, తెప్పోత్సవ నిర్వహణ తదితర అంశాలను ఆమోదించారు. ❖ బ్రహ్మోత్సవాల బ్యానర్లు, హోర్డింగ్‌ల ఏర్పాటుకు రూ.10 లక్షల వ్యయానికి ఆమోదం. ❖ రూ.37 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆర్జిత సేవా కౌంటర్లను అందుబాటులోకి తీసుకురావడం. ❖ శివరాత్రి రోజు పుష్పాలు, పండ్లతో పాటు విద్యుద్దీపాలంకరణ, ప్రత్యేక అలంకరణలకు ఈ-టెండర్లు పిలవడం. ❖ లోబావిలో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్డు ఏర్పాటుకు అనుమతి ఇస్తూ మండలి తీర్మానం చేసింది. దర్శనం పూర్తయిన భక్తులకు ఆలయం తరపున కుంకుమ, విభూదిలను అందించేందుకు సభ్యులు ఆమోదించారు. సమావేశంలో ట్రస్టుబోర్డు సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ బోధనతోనే గుర్తింపు

✷ సీఎం, విద్యాశాఖ మంత్రి ప్రశంసలు ✷ ఈ నెలాఖరులో సింగపూర్ ప్రయాణం

నౌజియా బేగంను సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉత్తమ బోధనతో పాటు నైతిక విలువలను నేర్పిస్తూ రాష్ట్రస్థాయిలో జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు ఇటీవల 'ఉత్తమ ఉపాధ్యాయ' పురస్కారం అందుకున్నారు. పుంగనూరు పురపాలికలోని కేజీబీవీ విద్యాలయం నుంచి నౌజియాబేగం, రామ్‌నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నుంచి హేమలత, గుడిపాల మండలం నరహరిపేట ఆదర్శ పాఠశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకుడు నౌషద్ అలీని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ప్రభుత్వం ఈ ముగ్గురు ఉపాధ్యాయులను సింగపూర్‌లో అమలు చేస్తున్న విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి ఈ నెలాఖరులో పంపనుంది. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలు ఇలా..

స్పష్టమైన లక్ష్యం పెట్టుకోవాలి..

విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవడమే లక్ష్యం కాదు. రోజువారీ, వారం, నెలవారీ లక్ష్యం పెట్టుకుని స్వతహాగా చదివింది అర్థం చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలి. అందులో భాగంగానే పాఠశాలలో పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం మార్కులు సాధించేలా కృషి చేశా.

- నౌజియా బేగం, కస్తూర్బా విద్యాలయం, పుంగనూరు

ఫ్రెండ్లీ నేచర్‌తో సాధ్యం..

ఫ్రెండ్లీ నేచర్‌తో విద్యార్థులకు పాఠాలు బోధించడం వల్ల చెప్పిన విషయాలు బాగా గుర్తుంటాయి. ఆటపాటలు, బొమ్మలు, గేయాల ద్వారా బోధించడం వల్ల వందశాతం అవగాహనతో ఉంటారు. నేను రచించిన 'మంచు పూలు' అనే పుస్తకానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించింది. దీంతో మరింత బాధ్యత పెరిగింది. ప్రభుత్వం సింగపూర్ పాఠశాలల పరిశీలనకు పంపడం ఎంతో ఆనందంగా ఉంది. **- సి.హేమలత, రామ్‌నగర్ ప్రాథమిక పాఠశాల, పుంగనూరు**

ఒత్తిడిని దూరం చేయాలి..

విద్యార్థుల్లో ఒత్తిడి.. ఆందోళన దూరం చేసి వారిలో ఏకాగ్రత సాధించేందుకు కృషి చేయాలి. తరగతి గదిలో ఉత్సాహంగా, ఉల్లాసంగా పాఠాలు వినే వాతావరణం కల్పించాలి. అప్పుడే విద్యార్థులు చక్కగా రాణిస్తారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నా. **- నౌషద్ అలీ, ఆదర్శ పాఠశాల, నరహరిపేట (గుడిపాల)**

సైన్స్ విభాగం ఆచార్యులతో వీసీ ఆచార్య నరసింగరావు

పరిశోధనలతోనే ప్రగతి

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూ వినూత్న సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనాశాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తన శాయశక్తులా కృషి చేస్తున్నానని వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావు పేర్కొన్నారు. గురువారం రసాయనశాస్త్రం విభాగంలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. తనకు తొలినుంచి ఇష్టమైన అంశం రసాయన శాస్త్రమని, ఇందులోనే అనేక పరిశోధనలు చేసి దేశ, అంతర్జాతీయ స్థాయిలో అనేక నివేదికలు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు దేశం గర్వించదగ్గ స్థాయిలో ఎదగాలని, అందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తగిన సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పద్మావతి, హెచ్‌వోడీ పద్మజ, సీనియర్ ప్రొఫెసర్లు యుగంధర్‌రెడ్డి, సుబ్బానాయుడు పాల్గొన్నారు.

అద్దె భారం తీరేదెన్నడో

✷ బకాయిలు ప్రశ్నార్థకం ✷ కొరవడిన సౌకర్యాలు ✷ ఇదీ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల దుస్థితి

న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు)

జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు దాదాపు చాలాచోట్ల సొంత భవనాలు ఉన్నాయి.. ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటిల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి.. స్టాంపులు-రిజిస్ట్రేషన్ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని ఆర్జించే కీలక శాఖల్లో ఒకటి.. ఆదాయం ఆర్జించి ఏం లాభం ? కొన్నిచోట్ల కార్యాలయానికి సొంత భవనాలు లేవు.. కొన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఇప్పటికీ అద్దె భవనాల నుంచే పాలన కొనసాగిస్తున్నాయి.. దీంతో నెలవారీగా అద్దెలు చెల్లించడం భారంగా మారుతోంది.. ప్రభుత్వం స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్ని సొంత భవనాల్లో నిర్వహించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

నాలుగు కార్యాలయాలు అద్దె భవనాల్లోనే..

జిల్లాలో 8 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటిలో చిత్తూరు రూరల్, బంగారుపాళ్యం, కార్వేటినగరం, నగరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు చాలా ఏళ్లుగా అద్దె భవనాల నుంచే కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. అద్దె చెల్లింపులకు బడ్జెట్ సక్రమంగా విడుదల కాకపోవడంతో అధికారులు ఇబ్బంది పడుతున్నారు. అసలు సదరు నిధులు ఎప్పుడు వస్తాయో.. తమ ఇబ్బందులు తొలగేదెన్నడోనని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అద్దె భవనంలోనే చిత్తూరు రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

మౌలిక వసతులు కరవు..

అద్దె భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు బాగానే జరుగుతున్నాయి. అయితే వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే క్రయవిక్రయదారులకు కనీస సౌకర్యాలు లభించడం లేదనే బహిరంగ విమర్శలు ఉన్నాయి. వారు కార్యాలయ ఆవరణలో కూర్చునేందుకు కనీసం కుర్చీలు ఉండవు. మరుగుదొడ్లు ఉన్నా.. అవి అలంకారప్రాయమే. అవి అక్కరకు వచ్చిన పాపాన పోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆయా కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించేందుకు సత్వర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

'పది'లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి



డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్రప్రసాద్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో జిల్లా మెరుగైన ఫలితాలు సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని నూతన డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన జిల్లా విద్యాశాఖాధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించిన తర్వాత విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వంద రోజుల ప్రణాళిక చక్కగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తాను ప్రత్యేక తరగతుల నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఆపై విద్యాశాఖ, సమగ్ర శిక్షా అధికారులు, సిబ్బందితో వేర్వేరుగా సమావేశమయ్యారు. అనంతరం డీఈవోకు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు.. కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి బదిలీ ఉత్తర్వులను అందజేశారు. వరలక్ష్మి ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనుండటం గమనార్హం.

నేటి నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 25వ రాష్ట్ర మహాసభలు నగరంలోని కచ్చపి ఆడిటోరియంలో శుక్రవారం నుంచి మూడురోజులపాటు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. స్థానిక ఎస్వీ ఆర్ట్స్ కళాశాల నుంచి ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభం కానుంది. నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో బహిరంగ సభ జరగనుంది. జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు ఆదర్శ్ ఎం.సాజి, శ్రీజన్ భట్టాచార్య హాజరుకానున్నారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

JOBS

ఉద్యోగ అవకాశం వాటర్ ప్రూఫింగ్ వర్క్‌చేయుటకు అభ్యర్థులు కావలెను. అనుభవం అవసరం లేదు. ట్రైనింగ్ ఇవ్వబడును. ఫ్రీ వసతి, రూమ్. జీతం: 12,000/- తిరుపతి ✆ 9866440565.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

Wanted for Primary Teachers and Marketing PRO's. Attractive Salary, Immediate Contact ✆ 7731809480.

తిరుపతిలో గవర్నమెంట్ సెక్టార్‌లో నడుపు ఎలెక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ వర్క్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. Con: 95421 94369.

వార్డెన్ (మేల్) వాచ్‌మెన్, ఆయాలు వెంటనే కావలెను. మాతృశ్రీ హైస్కూల్, తిరుపతి. రైల్వేకాలనీ. ✆ 94407 29853.

గాయత్రి హాస్పిటల్స్ నందు పని చేయుటకు స్వీపర్లు మరియు ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి కావలెను. D.No: 484 & 485 వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యూవెలరీ ప్రక్కన, తిరుపతి ✆ 0877- 2253714, 2228082, 78422 89558.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య

తవణంపల్లె, న్యూస్‌టుడే: బాపినాయుడుపల్లె గ్రామంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. బాపినాయుడుపల్లె గ్రామానికి చెందిన మాణిక్యం కుమారుడు సురేష్(35) కుటుంబ కలహాల కారణంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య శ్రావణికుమారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చలిమంట.. ప్రాణం తీసింది

తీవ్రంగా గాయపడిన వృద్ధురాలి మృతి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: చలి.. యుక్త వయసు వారికే ప్రస్తుతం వణుకు పుట్టిస్తోంది.. పైగా ఆమెది వృద్ధాప్యం.. కర్ర పుల్లలను, వ్యర్థాలను చలిమంటగా వేసి నులక మంచంపై నిద్రకు ఉపక్రమించింది. ఆ చలిమంటే తన పాలిట మృత్యువు అవుతుందని ఊహించలేకపోయింది. ప్రమాదవశాత్తు మంట అంటుకొని తీవ్రంగా గాయ పడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన తొట్టంబేడు మండలం చిన్నకనపర్తి ఎస్సీ కాలనీలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కాలనీకి చెందిన వృద్ధురాలు నాగమ్మ(65) కూలి పనులకు వెళుతూ జీవిస్తోంది. ఇమె భర్త కొన్నాళ్ల క్రితం మృతి చెందగా.. ప్రస్తుతం ఒంటరిగా ఉంటోంది. బుధవారం రాత్రి చలిమంట దుప్పటికి అంటుకొని గాయపడింది. శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుమలలో యువకుడి హల్‌చల్

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో ఓ యువకుడు తనకు తానుగా చేతిని గాయపర్చుకుని హల్చల్ చేసిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. తిరుమల టూటౌన్ సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం నల్గొండకు చెందిన గోగుల శ్రీనివాస్(20) తండ్రి నగేష్ రెండు దశాబ్దాల కిందట భవన నిర్మాణ పనుల నిమిత్తం ఇక్కడకు వచ్చారు. రేణిగుంటలో ఉంటూ తిరుమలకు వచ్చి వెళ్లేవారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ తిరుమలలో ఉంటూ సమస్యలు సృష్టిస్తుండటంతో ఏడాది కిందట కిందకు పంపారు. గురువారం మరోసారి తిరుమలకు చేరుకున్నాడు. తన ప్రేమ విఫలమైందంటూ స్థానిక డీఎన్‌బీ రోడ్డులో తనను తాను బ్లేడ్‌తో గాయపరుచుకున్నాడు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు, తితిదే భద్రతా సిబ్బంది అతడిని ఆసుపత్రికి తరలించారు. ఎవరైనా తిరుమల పవిత్రతకు భంగం కలిగించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. రౌడీషీట్ ఓపెన్ చేయడంతోపాటు అతని కుటుంబాన్ని తిరుమలకు రాకుండా బహిష్కరిస్తూ ఆదేశాలు జారీచేశారు.

పట్టు తప్పితే ప్రమాదమే

అసలే చిత్తూరు-పుత్తూరు ప్రధాన రహదారి.. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే మార్గం.. ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్న ప్రమాదాల బారిన పడొచ్చు. అయినా ఏమాత్రం లెక్కచేయక ప్రమాదకర ప్రయాణం చేస్తున్నారు కొందరు చిరు వ్యాపారులు. శ్రీరంగరాజపురం మండలంలోని కొత్తపల్లిమిట్ట నుంచి జీడీనెల్లూరు వచ్చే మార్గంలో ఇద్దరు చిరు వ్యాపారులు పెద్దపెద్ద సంచులను బ్యాటరీ రిక్షాపై తెస్తున్నారు. వారిలో ఒకరు ఎత్తుగా ఉన్న సంచిపై కూర్చోవడంతో పాటు నునుపుగా ఉండటంతో కిందకు జారే ప్రమాదం ఉందని సహచర వాహన చోదకులు ఆందోళన చెందారు. **-ఈనాడు, చిత్తూరు**

పంటలపై ఆగని ఏనుగుల దాడులు

సోమల, న్యూస్‌టుడే: పంటలపై ఏనుగుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మధులమల్లె అడవిలో ఉన్న ఏనుగులు బుధవారం రాత్రి మండలంలోని మఠంగొల్లపల్లెకు చెందిన దేవేంద్ర, రెడ్డిబాబు, సోమశేఖర్, వెంకట్రమణ, దిడ్డివారిపల్లెకు చెందిన గోవిందయ్య, గన్నావారిపల్లెకు చెందిన చిట్టిబాబుకు చెందిన వరి, కొబ్బరి చెట్లను నాశనం చేశాయి. ఏనుగులు నష్టపరిచిన పంటలను ఎఫ్‌బీవో ప్రభాకర్ గురువారం పరిశీలించారు.

పంట పరిశీలిస్తున్న ఎఫ్‌బీవో ప్రభాకర్

నోటీసులు ఇచ్చారు.. మరి వసూళ్లేవి..?

మూడు సబ్‌డివిజన్ల పరిధిలో బకాయిలు రూ.170.24కోట్లు..!

పుంగనూరు, న్యూస్‌టుడే: అంతరాయం లేని, నాణ్యతతో కూడిన విద్యుత్తు సరఫరా చేయాలని సామాన్య వినియోగదారుడి నుంచి ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, దుకాణదారులు కోరుకోవడం సహజం. గృహ, వాణిజ్య, చిన్న, మధ్య తరహా పరిశ్రమల నిర్వాహకులు బిల్లుల చెల్లింపులో నిబంధనలు పాటిస్తున్నారు. కానీ ప్రభుత్వ కార్యాలయాల బిల్లులు మాత్రం రూ.కోట్లలో పెండింగ్‌లో ఉంటున్నాయి. విద్యుత్తు అధికారులు బకాయిలు ఉన్న కార్యాలయాలకు నోటీసులు పంపుతున్నా ఎలాంటి ఫలితం ఉండటం లేదు. పుంగనూరు విద్యుత్తుశాఖ డివిజన్ పరిధిలో పుంగనూరు, సదుం, పలమనేరు సబ్ డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల నుంచి విద్యుత్తు ఛార్జీలు సక్రమంగా వసూళ్లు కావడం లేదు. బకాయిల వసూళ్లపై దృష్టిసారించామని పుంగనూరు ఈఈ శ్రీనివాసమూర్తి తెలిపారు.

విద్యుత్తు సబ్‌స్టేషన్

పుంగనూరు, సదుం, పలమనేరు సబ్ డివిజన్ల పరిధిలో బకాయిలు ఇలా.. (రూ.లక్షల్లో)

విద్యాశాఖ	177.19
పంచాయతీరాజ్	71.29
ఆరోగ్యశాఖ	49.39
రెవెన్యూ	33.36
పోలీసు	24.19
మార్కెటింగ్	23.11
బీసీ సంక్షేమశాఖ	19.30
పంచాయతీలు	166.27 (రూ.కోట్లు)

(c) eenadu

ఆలయానికి రూ. 2.92 లక్షల ఆదాయం

శ్రీరంగరాజపురం: గంగమ్మగుడి గ్రామంలో వెలసిన అరిమాను గంగమ్మ ఆలయానికి వేలంలో రూ. 2,92,500 ఆదాయం వచ్చిందని ఈవో వెంకటరాయలు తెలిపారు. గురువారం వేలం నిర్వహించారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్వేతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కృషిచేయాలి

పూతలపట్టు, న్యూస్‌టుడే: పిల్లలు చిన్నప్పటి నుంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించాలని సీఐ గోపి తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, బాల్య వివాహాల నిర్మూలన, ఈవ్‌టీజింగ్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. చక్కగా చదివి జన్మభూమి పేరు నిలపాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తొలగిన మురుగు

ఎస్‌ఆర్‌ఆర్‌కండ్రిగ పంచాయతీ తొట్టికండ్రిగ గ్రామ వీధుల్లో అధ్వానంగా పేరుకున్న మురుగు సమస్యపై ఎంపీడీవో సతీష్ ఆదేశాలతో ఈవోపీఆర్డీ.. సిబ్బందిచే మురుగు తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, పాలసముద్రం

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: సమస్య: మిట్టూరు తానప్పశెట్టి వీధిలో పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు వృథా అవుతోంది. **-స్థానికులు**

సమాధానం: పైప్‌లైన్ లీకేజీకి తక్షణ చర్యలు చేపడతాం. **- రమణ, డీఈఈ, నగరపాలక సంస్థ**

న్యూస్‌టుడే, తవణంపల్లె: సమస్య: కారకాంపల్లె ఎస్సీ కాలనీలో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. **-స్థానికులు**

సమాధానం: పంచాయతీ అధికారులతో మాట్లాడి అవసరమైన వీధుల్లో సీసీ రహదారులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. **- హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో**

న్యూస్‌టుడే, నగరి: సమస్య: స్థానిక నగరిపేటలో కాలువలు దుస్థితిలో ఉన్నాయి. **- లత, మాజీ కౌన్సిలర్**

సమాధానం: సమస్య పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- కృష్ణారెడ్డి, కమిషనర్**

పేదలు ఆర్థికంగా ఎదిగేలా కూటమి పాలన

యూనిట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

తవణంపల్లె, న్యూస్‌టుడే: పేదలు ఆర్థికంగా ఎదిగేలా కూటమి పాలన సాగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నల్లశెట్టిపల్లె గ్రామంలో రైతుల పొలాల్లో ఆర్‌ఏఎస్(రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్) ద్వారా ఏర్పాటు చేసిన చేపల పెంపకం యూనిట్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేపల పెంపకం యూనిట్లకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందని, నీటి పొదుపు, చిన్న స్థలంలో అధిక ఉత్పత్తి, కాలుష్యం తక్కువ.. తదితర ప్రయోజనాలు ఉంటాయన్నారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి, ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటేశ్వరచౌదరి, క్లస్టర్ ఇన్‌ఛార్జి మోహన్‌నాయుడు, హరిబాబునాయుడు, దిలీప్, సునీల్‌కుమార్, గాంధీ, గోపీ యాదవ్ పాల్గొన్నారు.

‘దైవ చింతనతో మోక్షం’

చిత్తూరు(సంతపేట) : దైవ చింతనతో మోక్షం సిద్ధిస్తుందని ప్రవచన కర్త రాధా మనోహర్‌దాస్ అన్నారు. స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో చిత్తూరు నారాయణి సేవా సమితి ఆధ్వర్యంలో భజగోవిందంపై గత నాలుగు రోజులు సాగుతున్న ప్రవచన కార్యక్రమం గురువారం ముగిసింది. ఆయన మాట్లాడుతూ మనిషి చేసే పనులే కర్మల్ని నిర్ణయిస్తాయన్నారు. ఉన్నంత తృప్తిగా జీవించాలని, అత్యాశను త్యజిస్తే ఉన్నత జీవితం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.

ఏళ్లు గడుస్తున్నాయ్..

- అధ్వాన దారులతో అవస్థ
- ఇబ్బందుల్లో రైతులు
- అధికారులు దృష్టిసారిస్తే మేలు

ఎల్‌బీపురం వద్ద కంకరతేలిన రోడ్డు

కోతకు గురైన ఎల్‌బీపురం-వేలూరు మార్గ అనుసంధానం రోడ్డు

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

పేరుకేమో చిత్తూరు నగరపాలక సంస్థ పరిధి.. మౌలిక వసతులు అధ్వానం.. ప్రజాప్రతినిధుల నుంచి అధికారుల వరకు హడావుడే తప్ప ఫలితం లేదు.. దశల వారీగా మౌలిక వసతులు కల్పిస్తామంటూ మాటలే తప్ప ఆపై వాటి ఊసే లేదు.. ఇందుకు నిదర్శనం చిత్తూరు నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేదు.. కంకర తేలిన, గుంతలమయమైన రోడ్లతో ప్రజలు, రైతులు అవస్థలు పడుతున్నారు.. ఆయా ప్రాంతాలు, కాలనీల్లోనూ పన్నులు వసూలులో ఆసక్తి చూపే నగరపాలక అధికారులు వసతుల కల్పనలో శ్రద్ధ పెట్టడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

కంకర తేలిన రోడ్డు..

చిత్తూరు-కన్నికాపురం రహదారిలో బండపల్లె రైల్వే గేటు నుంచి ఎల్‌బీపురం మీదుగా కన్నికాపురం వరకు ఉన్న రహదారి కంకర తేలింది. ఇటుగా వెళ్లే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ మార్గం పూర్తిగా కంకర తేలి గుంతలమయం కావడంతో ప్రజలు అవస్థల వర్ణనాతీతం. గతంలో ఈ రహదారి ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉండేది. అధికారులు నిబంధనలు కాదని.. రైల్వేశాఖ సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రహదారిని ఆర్‌అండ్‌బీ రోడ్డుగా మార్పు చేశారు, ఆపై పూర్వ బండపల్లె రైల్వేగేటు నుంచి కన్నికాపురం వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారిని విస్మరించారు.

ఈ రోడ్డంటేనే భయం..

బండపల్లె, ఎల్‌బీపురం, వెంకటాపురం, గువ్వకల్లు, నల్లప్పనాయుడు కండ్రిగ తదితర గ్రామాలను అనుసంధానం చేస్తూ ఎల్‌బీపురం నుంచి చిత్తూరు-వేలూరు రహదారికి వెళ్లే రోడ్డు అంటేనే వాహనదారులకు భయం. రెండు కిలో మీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు దుస్థితి గురించి వేరే చెప్పనక్కరలేదు. ఈ మార్గంలో కల్వర్టు లేనందున ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నిత్యం రైతులు పంట ఉత్పత్తుల రవాణాతో పాటు పలు గ్రామాల ప్రజలు వేలూరు సీఎంసీ ఆసుపత్రికి ఇటుగానే రాకపోకలు సాగిస్తుంటారు. ఇక వర్షం కురిసిందంటే ఈ రోడ్డు దుస్థితి చెప్పనక్కర్లేదు. దీనికితోడు రహదారి దురాక్రమణ, ఇరువైపులా చెట్లు, ముళ్లకంపలు ఏపుగా పెరిగి ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఇక కన్నికాపురంలో రోడ్ల దుస్థితి మరీ దయనీయం. కంకర తేలి వర్షానికి కోతకు గురవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు తమ ప్రాంత రహదారులపై కాసింత కనికరం చూపాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఎక్కడ..?

తడుకుఆర్‌ఎస్ నుంచి అప్పలాయగుంటకు వెళ్లే మార్గంలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మార్గంలో ఎక్కడా సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడున్న మూడు మలుపులు ఎస్ ఆకారంలో ప్రమాదకరంగా ఉండటంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడక ప్రమాదాలు జరిగి వాహనదారులు, చోదకులు గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి ఈ మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, వడమాలపేట**

ఆటోస్టాండ్ ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్మోహన్

దక్షిణామూర్తి సేవలో ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: గిరింపేట దక్షిణామూర్తి ఆలయ 21వ వార్షికోత్సవ పూజల్లో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. గురువారం ఎమ్మెల్యేతో పాటు ప్రముఖ ప్రవచనకర్త రాధామనోహర్‌దాస్‌ను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం కొంగారెడ్డిపల్లిలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలో పాల్గొని అన్నదానం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ క్రాస్ రోడ్డులో జీజేఎం ట్రస్టు ఆటోస్టాండ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆటో డ్రైవర్లతో కలిసి అన్నదానం చేశారు. తెలుగునాడు ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్తూరు ఎన్టీఆర్ బస్టాండు మార్కెట్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ఉప మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మనోహర్ పాల్గొన్నారు.

ఇక్కడో బస్‌షెల్టర్ ఉంది తెలుసా..?

చిత్తూరు-తిరుపతి మార్గంలో పెనుమూరు క్రాస్ వద్ద ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మించారు. ఇటీవల కాణిపాకం పాలకమండలి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఓ మహిళా డైరెక్టర్‌కు అభినందనలు తెలుపుతూ బ్యానర్‌ను షెల్టర్ కనిపించకుండా కట్టేశారు. దీంతో ప్రయాణికులు ఉదయం మంచు, మధ్యాహ్నం ఎండకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి బ్యానర్ తొలగించి తమకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెనుమూరు**

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు

మణికంఠేశ్వరరెడ్డి

జయశ్రీ

తేజస్విని

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బీఎన్‌ఆర్‌పేట ఎస్సైగా మణికంఠేశ్వరరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పుంగనూరు రూరల్ సర్కిల్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. బీఎన్‌ఆర్‌పేట స్టేషన్ తమిళనాడు సరిహద్దులో ఉన్న నేపథ్యంలో మద్యం, ఇసుక అక్రమ రవాణా, అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులపై ప్రత్యేక నిఘా పెడతామని ఆయన పేర్కొన్నారు. **కార్వేటినగరం, న్యూస్‌టుడే:** నూతన ఎస్సైగా తేజస్విని బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు వెస్ట్ సర్కిల్‌లో ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఆమె మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ చర్యలు తీసుకోవడంతోపాటు నేరాలు అరికట్టడానికి కృషి చేస్తానన్నారు. **ఐరాల, న్యూస్‌టుడే:** నూతన ఎస్సై జయశ్రీ బాధ్యతలు స్వీకరించారు. పలమనేరు రూరల్ సర్కిల్‌లో శిక్షణ ఎస్సైగా పనిచేస్తూ ఇక్కడ నియమితులయ్యారు.

ఎంఈవో-2గా భానుప్రకాష్.. ఐరాల: ఎం. పైపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భానుప్రకాష్ ఎంఈవో-2గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయులకు ఆయనకు అభినందనలు తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు.. వడమాలపేట: గొల్లకండ్రిగ నుంచి ఓబీఆర్ కండ్రిగ మీదుగా కుప్పంబాదూరు వరకు దెబ్బతిన్న రోడ్డు సమస్యను ప్రజలు గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తారు రోడ్డు నిర్మాణానికి రూ. 2.28 కోట్లు మంజూరు చేయించారు.

పీహెచ్‌సీలో క్యాన్సర్ పరీక్షలు.. యాదమరి: సంతగేటు పీహెచ్‌సీలో గురువారం సీఎంసీ ఆసుపత్రి సిబ్బంది సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. అంకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అనన్య బృందంతో 30-60 సంవత్సరాలు వయస్సున్న మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు చేశారు. వైద్యులు జమాల్, సిబ్బంది పాల్గొన్నారు.

చెరకు రైతుల సంక్షేమమే లక్ష్యం.. పాలసముద్రం: చెరకు మొలకల ఉత్పత్తి, చెరకు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎస్ఎన్‌జే షుగర్ ఫ్యాక్టరీ లక్ష్యంగా ముందుకు సాగుతోందని డీజీఎం గోవిందరాజు పేర్కొన్నారు. గురువారం తిరుమలరాజుపురం పంచాయతీ రైతులతో అవగాహన ర్యాలీ నిర్వహించి సబ్సిడీ వివరాలు తెలియజేశారు. ఏజీఎం రాజ, ఏవో చిరంజీవి, కేశవులు, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి.. చిత్తూరు గ్రామీణ: అంగన్‌వాడీ సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట జరిగే ఆందోళన విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. కలెక్టరేట్ ఎదుట జరిగే ఆందోళనకు తరలి రావాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘ జిల్లా నాయకులు ప్రభావతి, అరుణ, సుజాత, ప్రేమ, సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ పాల్గొన్నారు.

ఈ దీపాలు వెలిగేదెన్నడో..?

బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో మండల కేంద్రంలో హైవే అధికారులు ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాలు వెలగక ఆ ప్రదేశం అంధకారంగా మారింది. మండల కేంద్రంలో రద్దీగా ఉంటూ తరచూ ప్రమాదాలు అధికంగా జరుగుతుండటంతో మూడు నెలల క్రితం వీటిని ఏర్పాటు చేశారు. ఇవి అనతి కాలంలోనే వెలగక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- న్యూస్‌టుడే, గుడిపాల**

ఎంపీపీ రెడ్డివారి భాస్కర్‌రెడ్డిని సత్కరిస్తున్న మండల తెదేపా నాయకులు

విజయపురం: ఎంపీపీ లక్ష్మీపతిరాజును సత్కరిస్తున్న తెదేపా నాయకులు

ఎంపీపీలకు ఘన సత్కారం

నింద్ర, విజయపురం, న్యూస్‌టుడే: ఎంపీపీలుగా గెలుపొందిన రెడ్డివారి భాస్కర్ రెడ్డి(నింద్ర), లక్ష్మీపతిరాజు(విజయపురం)ను గురువారం ఆయా మండలాల్లో తెదేపా నాయకులు, అభిమానులు ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యలపై దృష్టిసారించి వెంటనే పరిష్కరించాలని ఆకాంక్షించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండల తెదేపా కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు చక్రపాణిరెడ్డి, వెంకటేశులు నాయుడు, నాగభూషణంరాజు, ఆనందరాజు, దశరథవాసు, సంపూర్ణమ్మ, రవికుమార్, రఘుయాదవ్, బాబుయాదవ్, మనోహర్‌నాయుడు, భాస్కర్, ఆనందన్, తంగవేలు, లోకేష్ పాల్గొన్నారు. ● విజయపురంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు నూతన ఎంపీపీ లక్ష్మీపతిరాజును ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

టెట్ నుంచి మినహాయించాలి

నగరి, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు నిరసన తెలుపుతూ, ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఆపై ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి ఎన్.మణిగండన్, రాష్ట్ర కౌన్సిలర్ పి.ఆర్.మునిరత్నం, జిల్లా సభ్యులు రవీంద్ర, వంశీకృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు, డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఎస్వీ కుమార్

సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీ కుమార్ పేర్కొన్నారు. పిళ్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులు పిళ్లారిపట్టు, బండారుపల్లి, చౌటూరు, తాయిమాంబాపురం తదితర గ్రామాల్లో శుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, వ్యాధులు, సూపర్ జీఎస్టీపై అవగాహన కల్పించారన్నారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు ఈశ్వర్‌కుమార్, విభాగాధిపతులు కిషోర్‌కుమార్, అమర్‌నాథ్, వేలాయుధాచారి, ఎన్ఎస్ఎస్ పీవో సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీహెచ్‌సీ అభివృద్ధికి కృషి

సీహెచ్‌సీకి కుర్చీలు, ఏసీ అందజేస్తున్న ఎమ్మెల్యే థామస్

పెనుమూరు : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే థామస్ అన్నారు. ఎమ్మెల్యే నిధుల నుంచి సీహెచ్‌సీకి 50 కుర్చీలు, ఏసీని గురువారం ఆయన అందజేసి ఆపై మాట్లాడారు. వైద్యాధికారి శ్రీధర్‌బాబు ఆసుపత్రికి అవసరమైన వసతులు కావాలని కోరడంతో వీటిని అందజేశామన్నారు. స్టోర్ రూం అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానన్నారు. వైద్యులు, సిబ్బంది, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, మండల తెదేపా అధ్యక్షుడు రుద్రయ్యానాయుడు, పెనుమూరు మాజీ సర్పంచి కృష్ణమూర్తి, ఏఎంసీ డైరక్టర్లు ఎన్ఎస్‌నాయుడు, రేణుక, పీహెచ్‌సీ మాజీ అధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ● స్థానిక ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఎంఈవో వరలక్ష్మి పేద విద్యార్థుల సౌకర్యార్థం సమకూర్చిన పది సైకిళ్లను విద్యార్థులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

‘న్యాయవాదులతో పోలీసుల తీరు దుర్మార్గం’

పుత్తూరు: న్యాయవాదులపై కొందరు పోలీసులు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాలి సురేష్‌బాబు పేర్కొన్నారు. పట్టణంలో కోర్టు విధులు బహిష్కరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి కార్వేటినగరం రోడ్డు కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా హిందూపురం వన్‌టౌన్ సీఐ, సిబ్బంది కోర్టు ఆదేశాలు ధిక్కరించి సివిల్ కేసులో జోక్యం చేసుకుని ఓవరాక్షన్ చేశారని, దాన్ని ప్రశ్నించిన న్యాయవాది అబ్దుల్ రహీంను అసభ్యకరంగా మాట్లాడటం చాలా దారుణమన్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం ఏదో ఒకచోట జరుగుతున్నాయని, ఇది సరికాదన్నారు. న్యాయవాదుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలు కాలరాయడం తగదు

పుత్తూరు: కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాయడం తగదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సీపీఐ కార్యాలయంలో సభ్యులు, ప్రజా సంఘాల నాయకులకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. మండల కార్యదర్శి మహేష్, నాయకులు గోపీ, సెల్వరాజ్ ఆచారి. మణి, చంద్రబాబు, రమేష్, రమణ, రవి, నవీన్, అన్బు, తిరుమలయ్య పాల్గొన్నారు.

సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ

సరస్వతీ దేవి విగ్రహం వద్ద దాతలు

.. **పుత్తూరు:** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, గిరిజ కుటుంబసభ్యులు తన తల్లిదండ్రులు ఆదిశేషారెడ్డి, రుక్మిణమ్మ జ్ఞాపకార్థం రూ. లక్షతో శ్రీసరస్వతీ దేవి విగ్రహం ప్రతిష్ఠించారు. రూ. లక్షతో దాతలు నరసింహారావు దంపతులు రేకుల షెడ్డు నిర్మించారు. డీవైఈవో రఘుపతి, ప్రిన్సిపల్ పద్మావతి, గోవింద ధామం వ్యవస్థాపక అధ్యక్షుడు దామోదరం, డాక్టర్ సుభాషిణి, రవిరాజు, విశ్రాంత న్యాయమూర్తి లక్ష్మీపతి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలి

పాలసముద్రం : రైతులకు మెరుగైన విద్యుత్తు సరఫరా అందించడంతో పాటు వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలని ఈఈ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం శ్రీబొమ్మరాజుపురం విద్యుత్తు ఉపకేంద్రం ఆవరణలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

మొగిలి ఘాట్‌లో టెంపో దగ్ధం

పలమనేరు: పలమనేరు-బంగారుపాళ్యం జాతీయ రహదారిలో మొగిలి ఘాట్‌లో గురువారం వేకువజామున టెంపో వాహనం పూర్తిగా కాలి బూడిదైంది. షార్ట్ సర్క్యూట్‌తో వాహనంలో మంటలు చెలరేగినట్లు డ్రైవర్ బాలాజీ తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

పది మందికి రూ.లక్ష జరిమానా

చిత్తూరు(నేరవార్తలు): నగరంలో మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ పట్టుబడిన పది మందికి రూ. లక్ష జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉమాదేవి తీర్పునిచ్చారు. ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన పది మందిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయమూర్తి పరిశీలించి రూ. 10 వేలు చొప్పున పది మందికి రూ. లక్ష జరిమానా విధించారు.

ప్రథమ వర్ధంతి

కీ॥శే॥ B.ముత్తు గారు
కడపగుంట గ్రామ వాస్తవ్యులు, G.D.నెల్లూరు మండలం,
మరణం : 12-12-2024
మీరు మమ్ములను భౌతికంగా విడిచి ఒక సంవత్సరం గడిచింది అని నమ్మలేక పోతున్నాము. మీ ఆశీస్సులు సదా మమ్ములను నడిపిస్తున్నాయని స్మరిస్తూ...
మీ కుమారుడు.. M.శివకుమార్
SSS. Builders & Developers, Bengaluru - 97

దహనక్రియలు

శ్రీమతి కురుచవేటి కామాక్షమ్మ గారు
Retd. Teacher పరమేశ్వర మంగళం, పుత్తూరు.
W/o స్వర్గీయ కురుచవేటి సుబ్రమణ్యం రాజు
అజరామరమైన కీర్తి, ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని నింపుకుని మాకు ప్రేమానురాగాలు పంచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా మాతృమూర్తి శ్రీమతి కురుచవేటి కామాక్షమ్మ గారు 10-12-2025 బుధవారము ఉ॥ 11.20 ని॥ స్వర్గస్తులైనారు.
తదుపరి 13-12-2025 శనివారం ఉ॥ 11.00 గం॥లకు తిరుపతి నందు అంత్యక్రియలు జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో...
కోడలు : కె. సుజాత మనవడు కె. అమరేంద్ర
మరియు కుటుంబ సభ్యులు
Flat No: 204, పద్మావతి నిలయం అపార్ట్‌మెంట్స్,
నారాయణపురం, తిరుపతి.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

వేడుకగా గంగమ్మ ఆలయంలో పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దాసార్లపల్లెలో నూతనంగా నిర్మించిన తిరుపతి గంగమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో గురువారం వేడుకగా పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు జరిపారు. గ్రామస్థులు అమ్మవారికి పిండి దీపాలతో దీపారాధన చేశారు.

పుష్పాలంకరణలో ముత్యాలమ్మ

నూతన కార్యవర్గం

కల్లూరు: టెట్ పరీక్షపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిటిషన్లు వేయాలని జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి ఈశ్వర సురేంద్ర, రాష్ట్ర కౌన్సిలర్ సదాశివారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం యూటీఎఫ్ సర్వసభ్య సమావేశం పులిచెర్ల మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా దేవేందర్‌రెడ్డి, అధ్యక్షుడిగా హరినాథ్‌రెడ్డి, సహాధ్యక్షులుగా రామానుజులు, వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా జవహర్‌అలీ, కోశాధికారిగా వీఎం రఫీ, జిల్లా కౌన్సిలర్లుగా మహేంద్ర, సదాశివారెడ్డి, మండల కౌన్సిలర్లుగా కామేశ్వర, కుణాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహర్షి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఈశ్వర మహేంద్ర, ఎన్నికల పరిశీలకుడిగా సదాశివారెడ్డి వ్యవహరించారు.

బాధ్యతల స్వీకరణ

చందనప్రియ, మధుసూదన్, ఎన్.రమేష్

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లె పోలీస్‌స్టేషన్ ఎస్సైగా చందనప్రియ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పని చేసిన పరశురాముడు సీఐగా పదోన్నతిపై వెళ్లడంతో చందనప్రియ బైరెడ్డిపల్లె ఎస్సైగా విధుల్లోకి చేరారు. **రొంపిచెర్ల:** రొంపిచెర్ల ఎస్సైగా మధుసూదన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సుబ్బారెడ్డి చిత్తూరుకు బదిలీపై వెళ్లారు. **సోమల:** సోమల నూతన ఎస్సైగా ఎన్.రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై శివశంకర్ చిత్తూరు మహిళా పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులు పంటలపై రసాయనిక ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని వ్యవసాయ శాఖ జిల్లా జేడీ మురళీకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏడీఏ శివకుమార్ అధ్యక్షతన 8 మండలాల రైతులు, డీలర్లు, అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రబీ 2025-26 సీజన్‌లో ఎరువుల వినియోగం, ఈ-పంట నమోదుపై సూచనలు చేశారు. ఏవోలు రాధ, జ్యోతమ్మ, మోహన్, సుధాకర్ పాల్గొన్నారు.

మార్పులు, చేర్పులు.. ఇలా సులువు..!

పుంగనూరు, న్యూస్‌టుడే: నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. అప్పుడు ఓటరు జాబితాలో పేరు లేదు, చిత్రం లేదు, చిరునామాలో తప్పులున్నాయని అవస్థలు పడటం కంటే ఇప్పటి నుంచే చేర్పులు, మార్పులు చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఆన్‌లైన్‌లో 'ఓటరు సర్వీసు' పోర్టల్ ద్వారా చేర్పులు, మార్పులకు అవకాశం ఉంది.

సాధారణంగా ఓటరు కార్డు.. ఎన్నికల వేళ ఓటు వేసేందుకు మాత్రమే ఉపయోగపడుతోందని చాలా మంది భావిస్తుంటారు. కేవలం ఆ సమయంలో మాత్రమే వీటిని బయటకు తీసి చూస్తుంటారు. వాటిలో మార్పులు చేయాలన్నా వాటి కోసం పెద్దగా పట్టించుకోరు. ఈ ఓటరు కార్డు గుర్తింపు కార్డుగా పరిగణిస్తారనే విషయం కొంతమందికే తెలుసు. వీటి ఉపయోగం తెల్సినవారు నవీకరించుకుంటూ ఉంటారు. గతంలో ఓటరు కార్డులో చేర్పులు, మార్పులకు ఫారం-8 ద్వారా నిర్ణీత సమయాల్లో మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా ఆన్‌లైన్ ద్వారా ఓటరు కార్డులో ఎప్పుడైనా మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించింది.

ఓటరు కార్డు

చిన్న తేడా ఉన్నా తిరస్కరణే

ప్రతి వ్యక్తి గుర్తింపు కార్డుల్లో ఏ చిన్న తేడా ఉన్నా తిరస్కరణే. మొదట ఆధార్‌లో పేర్లు, చిరునామా ఉండాలి. ఆన్‌లైన్‌లో ఓటరు కార్డు చిరునామా, పేరు మార్పునకు ఆధార్, పాస్‌పోర్టు, పాన్‌కార్డు తదితర గుర్తింపు కార్డులను అనుమతిస్తారు. ఆధార్‌లో ఏ విధంగా ఉందో అలాగే ఓటరు కార్డులోనూ ఉండేలా చూసుకోవాలి. వేర్వేరుగా ఉంటే మార్పుల కోసం దరఖాస్తు చేసినా వాటిని రిజెక్ట్ చేస్తారు. ఓటరు సర్వీసు పోర్టల్‌లోకి వెళ్లి ఫారం-8 ఆప్షన్‌లో వివరాలు నమోదు చేయాలి. ప్రస్తుతం చిరునామా మార్పునకు మాత్రమే అవకాశం ఉండగా.. పేరులో తప్పులుంటే బీఎల్వోను సంప్రదించాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణ పరిధిలోని తూర్పు మొగశాల, కుమ్మరవీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. **- బాబు, తూర్పుమొగశాల**

సమాధానం: పరిశీలించి మరమ్మతు చేయిస్తాం. **- మహేష్, డీఈఈ**

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: మార్లపల్లె సమీపంలోని జగనన్న కాలనీలో విద్యుత్తు దీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. **- రాజా, మార్లపల్లె**

సమాధానం: మీటలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం. **- సుధారాణి, కార్యదర్శి**

గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు

స్పందనకు వందనం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని మార్లపల్లెలో మురుగు కాలువలు శుభ్రం చేసి వీధుల్లోని చెత్త తొలగించినట్లు ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. ఈ నెల 4న 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వచ్చిన సమస్యకు స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరించారు. ● అలాగే చంద్రమాకులపల్లెలో రక్షిత మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించినట్లు కార్యదర్శి వెంకటరత్నమ్మ తెలిపారు. ● సింగిరిగుంటలో వీధి దీపాలకు మీటలు అమర్చినట్లు కార్యదర్శి సుధారాణి చెప్పారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కడపనత్తం విద్యార్థులు

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని మాంచాల, పీడీ చిరంజీవి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కడపనత్తం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని మాంచాల, పీడీ చిరంజీవి తెలిపారు. చిత్తూరు పీవీకేఎన్ క్రీడా మైదానంలో గత నెల 21న జరిగిన జిల్లాస్థాయి అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు కార్తిక్, మౌనిష, సౌమ్య ప్రతిభ కనబరచినట్లు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో విద్యార్థులు తలపడనున్నట్లు వివరించారు.

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు

మాట్లాడుతున్న ప్రసన్న వెంకటేష్

కుప్పం, కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని చక్కటి భవిష్యత్తును సాకారం చేసుకోవాలని ఏపీఎస్‌డబ్ల్యూ ఆర్ ఐఈ సొసైటీ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం కుప్పం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. రామకుప్పం మండలం విజలాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకులం, కుప్పం మండలంలోని పరమసముద్రం బాలికల గురుకులాన్ని సందర్శించారు. విద్యార్థుల చదువులు, సంక్షేమంపై తెలుసుకున్నారు. భవన నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సమన్వయకర్త టి.పద్మజ పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి

ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న ఎంఈవో విజయకుమారి

సోమల, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే విద్యా ప్రమాణాలు పెంచేందుకు చొరవ తీసుకోవాలని ఎంఈవోలు విజయకుమారి, శివరత్నమ్మ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ తరగతులలో ఎంఈవోలు మాట్లాడారు. అనంతరం సూరయ్యగారిపల్లె ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి ప్రత్యేక తరగతులను ఎంఈవో పరిశీలించారు.

మాట్లాడుతున్న మధుసూదనరాయల్

వైకాపా నాయకుల ఆరోపణలు అర్థరహితం

పుంగనూరు, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వ నిర్ణయాలపై చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని తెదేపా నాయకుడు మధుసూదనరాయల్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ, విశాఖపట్టణంలో తక్కువ ధరకే ప్రభుత్వ భూములు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారన్నారు. వాటిపై ఎలాంటి అనుమానాలు ఉన్నా వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లి చర్చిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. సమావేశంలో నాయకులు మోహన్‌నాయుడు, సుబ్రహ్మణ్యం, జగదీష్, నూర్‌షా, అఫ్రోజ్, వినోద్ పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

కరాటేలో కుప్పం విద్యార్థుల ప్రతిభ

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా బనగానపల్లెలో జరిగిన కరాటే పోటీల్లో కుప్పం విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచినట్లు కరాటే మాస్టర్లు గురువారం తెలిపారు. 24 మంది బంగారు, 17 మంది వెండి, 15 మంది కాంస్యం సాధించినట్లు చెప్పారు.

వందశాతం ఫలితాలే లక్ష్యం

ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న మురళీకృష్ణ

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: పదోతరగతిలో వందశాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు పనిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి, పెద్దపంజాణి ప్రత్యేకాధికారి మురళీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎంఈవో-1 గోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దేవరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని ఒడిసి పడదాం

చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

కల్లూరు, న్యూస్‌టుడే: 'వర్షపు నీటిని ఒడిసి పడదాం-జీవనాధారం పెంచుదాం' అని మండల సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయనాయుడు, మండల తెదేపా నాయకులు కుమార్‌రెడ్డి, అబ్దుల్ నజీర్, మండల వాటర్‌షెడ్ పీవో తేజస్విని పిలుపునిచ్చారు. గురువారం బోడ్రెడ్డిగారిపల్లె వాటర్ షెడ్ ప్రాజెక్టు పరిధిలోని వెంకటదాసరిపల్లె, రెడ్డివారిపల్లె సచివాలయాల్లో వాటర్‌షెడ్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. వెంకటదాసరిపల్లె, రెడ్డివారిపల్లె పంచాయతీలో రూ.4లక్షలతో నిర్మించిన చెక్‌డ్యాంను పరిశీలించారు. నాయకులు నాగార్జున, బాబు, సుందరరాజ, శివకుమార్ పాల్గొన్నారు.

చెక్‌డ్యాం ఇలా.. జలసంరక్షణ ఎలా..?

శాంతిపురం మండలం సి. బండపల్లె పంచాయతీ రాళ్లపల్లె వద్ద వర్షపునీటి సంరక్షణార్థం నిర్మించిన చెక్‌డ్యాం దుస్థితికి చేరుకొంది. 20 ఏళ్ల కిందట వాటర్‌షెడ్ నిధులతో నిర్మించిన చెక్‌డ్యాం కనీస మరమ్మతులు కొరవడి. . సిమెంటు, కంకర కాంక్రీటు కూలిపోవడంతో.. అడ్డుగా మట్టిని వేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసినా.. నీటి నిల్వకు అవరోధం ఏర్పడుతోందని స్థానిక రైతులు పేర్కొంటున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

ఎప్పటికి తీరేనో..!

పలమనేరు-చౌడేపల్లె ప్రధాన మార్గంలో రాయలపేట గ్రామం ఉంది. ఇక్కడ దశాబ్దాలుగా రోడ్డు విస్తరణకు నోచుకోకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఉంటోంది. రోడ్డు విస్తరణకు నిధులు మంజూరైనా కొందరు నష్టపరిహారం కోసం కోర్టును ఆశ్రయించారు. దీంతో విస్తరణ పనులకు బ్రేక్ పడింది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

పగటి వెలుగులతో వృథా..!

చప్పిడిపల్లె పంచాయతీలోని గ్రామాల్లో వీధి దీపాలు పగటి పూట కూడా వెలుగుతూనే ఉన్నాయి. వీధిదీపాలు రేయింబవళ్లు నిరంతరాయంగా వెలగడంతో త్వరగా పాడైపోయే అవకాశం ఉంది. మరో విద్యుత్తు వృథా కూడా జరుగుతుంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె**

వినియోగించకనే శిథిలావస్థకు..!

పంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెత్త తరలింపు ఈ-ఆటోలు వాడకనే శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలోని ఇరికిపెంట పాత పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఈ-ఆటో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పుపడుతోంది. వైకాపా హయాంలో వీటి వినియోగాన్ని విస్మరించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. **- న్యూస్‌టుడే, సోమల**

చెత్త తొలగించండి సారూ..!

పట్టణ పరిధిలోని చంద్రకాంత్ వీధి విస్తరణ ప్రాంతంలో చెత్త చాలా రోజులుగా నిల్వ ఉంది. దుర్వాసన వస్తుండటంతో స్థానిక నివాస గృహాల వారు ఇబ్బంది పడుతున్నారు. పుర అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు**

గ్రామాల్లో ఎల్‌ఈడీ వెలుగులు

బల్బులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎల్‌ఈడీ వెలుగులు అందించేందుకు కడా ద్వారా 2,589 ఎల్‌ఈడీ బల్బులను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీలకు గురువారం బల్బులను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం సరఫరా చేసిన చరవాణులను కడా కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు నీడ ఎలా..?

కుప్పం-పొగురుపల్లె అంతరాష్ట్ర మార్గంలో.. గుడుపల్లె మండలం కె. గొల్లపల్లె వద్ద బస్సు షెల్టర్ దుస్థితికి చేరుకొంది. చుట్టూ పొదలు, పిచ్చి మొక్కలతో విష సర్పాలకు నిలయంగా మారిన షెల్టర్‌లో కనీసం నిలబడలేని పరిస్థితి దాపురించిందని స్థానికులు వాపోతున్నారు. పాలకులు, అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం**

మినహాయింపు ఇవ్వాలని నిరసన

నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

పలమనేరు: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ కోరారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు సత్వరమే న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ప్రకాష్, కృష్ణమూర్తి, బాబు, ప్రసన్నకుమార్, రామ్మోహన్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

కవర్ల వినియోగంపై దాడులు

పుంగనూరు: పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై కమిషనరు మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో పుర అధికారులు గురువారం ఆకస్మిక దాడులు జరిపి కేసులు నమోదు చేశారు.

పీహెచ్‌డీ ప్రదానం

శాంతిపురం: బెండనకుప్పంకు చెందిన ఉదయ్‌కుమార్ గణితశాస్త్రంలో చేసిన పరిశోధనలకు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. కర్ణాటక పరిధి కేజీఎఫ్‌లోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్న ఉదయ్ రాజస్థాన్‌లోని సన్‌రైజ్ వర్సిటీ ప్రొఫెసర్ పర్యవేక్షణలో గణితంలో చేపట్టిన పరిశోధనలకు పీహెచ్‌డీ పట్టా అందుకున్నట్లు తెలిపారు.

14న ఉచిత నేత్ర వైద్య శిబిరం

బైరెడ్డిపల్లె: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 14న ఆరోగ్య సేవా సంస్థ, మిషన్ ఫర్ విజన్ ట్రస్టు సహకారంతో చెన్నై శంకర్ నేత్రాలయ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు శ్రీనివాసులు గురువారం తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా .. రొంపిచెర్ల, న్యూస్‌టుడే: వైకాపా కార్యకర్తలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పంచాయతీల్లో పర్యటించి కార్యకర్తలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు పురుషోత్తంరెడ్డి, రెడ్డీశ్వర్‌రెడ్డి, విజయశేఖర్ పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి



జేఏసీ కన్వీనర్లకు వినతిపత్రం ఇస్తున్న సిబ్బంది

చౌడేపల్లె: విద్యుత్తు శాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీఎస్పీడీసీఎల్ డిస్కం విద్యుత్తు ఉద్యోగులు రాష్ట్ర విద్యుత్తు జేఏసీ కన్వీనర్ ఎంవీ.రాఘవరెడ్డి, తిరుపతి జేఏసీ కన్వీనర్ మురళీకి వినతిపత్రం ఇచ్చారు. గురువారం చౌడేపల్లె మండలంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యుత్తుశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కైగల్ కాలనీకి విద్యుత్తు సదుపాయం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో అధికారులు కైగల్ కాలనీకి గురువారం విద్యుత్తు సదుపాయం కల్పించారు. కాలనీ వీధులకు విద్యుత్తు సదుపాయం కల్పించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందితో చర్చించారు. రైతులకు రాయితీ ఉలవలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, గోవిందస్వామి, రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు

సమస్యలపై మంత్రులకు వినతులు

సోమల, న్యూస్‌టుడే: స్థానిక ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు విజయవాడలో గురువారం పలువురు మంత్రులను కలిసి మండల సమస్యలపై వినతులు ఇచ్చారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు, మండలంలోని పలు సమస్యలపై జిల్లా మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి, సోమల-పెద్దఉప్పరపల్లెకు డబుల్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ర.భ.శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డికి వినతులు అందజేశారు.

ఆలయంలో వార్షిక వేడుకలు

సదుం, న్యూస్‌టుడే: ఎర్రాతివారిపల్లెలో కన్యమూల వినాయక స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఆలయంలో రుద్రాభిషేకం, కలశ స్థాపన, గణపతి హోమం నిర్వహించారు.

మొగిలి ఘాట్‌లో టెంపో దగ్ధం

పలమనేరు-బంగారుపాళ్యం జాతీయ రహదారిలో మొగిలి ఘాట్‌లో గురువారం వేకువజామున టెంపో వాహనం పూర్తిగా కాలి బూడిదైంది. షార్ట్ సర్క్యూట్‌తో వాహనంలో మంటలు చెలరేగినట్లు డ్రైవర్ బాలాజీ తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. **- న్యూస్‌టుడే, పలమనేరు**

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా..?

● ముందు జాగ్రత్తలు అవసరమని వాహనదారుల వేడుకోలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పుంగనూరు-పలమనేరు బైపాస్ రోడ్డు కూడలిలో అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ఈ కూడలి వద్ద నియంత్రణ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

గూడూరుపల్లె సమీపంలోని మలుపులు, బైపాస్ రోడ్డు కూడలిలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాల మీదకు తెస్తోంది. తమిళనాడు నుంచి భారీ వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. కూడలిలో ఎలాంటి వేగ నిరోధకాలు లేకపోవడంతో చోదకులు వాహనాలు అదుపు చేయలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. మూడు నెలల్లో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొనగా.. మరో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను ఢీకొంది. ద్విచక్ర వాహనాలు అధిక సంఖ్యలో ప్రమాదాలకు గురవుతున్నాయి.

తల్లిదండ్రుల్లో ఆందోళన..

ఈ మార్గంలో పలు మలుపులు ఉండటంతో తరచూ ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ మార్గంలోనే గూడూరుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ఉంది. ఇక్కడ వేగ నిరోధకాలు లేవు. వాహనాల రద్దీ ఎక్కువ. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పుంగనూరు బైపాస్ రోడ్డు కూడలి

వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి..

గూడూరుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న వేగ నిరోధకాలను గతంలో తొలగించారు. దీంతో ఈ ప్రాంతం ప్రమాదాలకు కేంద్రంగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. బైపాస్ రోడ్డు కూడలి, పాఠశాల సమీపంలో వాహనాల వేగం తగ్గించేందుకు సూచిక బోర్డులు, వేగ నిరోధకాలు ఏర్పాటు 90చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సీఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. కూడళ్ల వద్ద ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: చౌడేపల్లె మండలం శెట్టిపేట వద్ద గురువారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో అగ్రహారానికి చెందిన వెంకటరామయ్య తీవ్రంగా గాయపడ్డారు. గుర్తించిన స్థానికులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

ఆమినిగుంటకు వెళ్లే మార్గంలో..

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని ఆమినిగుంటకు వెళ్లే మార్గంలో గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. మండలానికి చెందిన రామ్మోహన్, సురేంద్రకు గాయాలయ్యాయి.

పుంగనూరులో..

పుంగనూరు గ్రామీణ: మండలంలోని మద్రిమాకులపల్లె సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలై ఆస్పత్రి పాలయ్యారు. బండ్లపల్లెకు చెందిన శ్రీనివాసులు, మొరంపల్లెకు చెందిన కృష్ణప్ప ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం మదనపల్లె ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమణ తెలిపారు.

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
శుక్రవారం డిసెంబరు 12, 2025

పట్టుబడి పట్టిన రొయ్యలు

ధర అదర.. సరకు అరకొర

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

రొయ్య ధరల తీరిది

పెరుగుదల (రూ.లలో)		
కౌంట్	గత నెల	ప్రస్తుతం
100	220	260
90	230	270
80	240	290
70	260	320
60	280	340
50	300	360

ఇటీవల తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్న రొయ్య రైతులకు తాజాగా కాస్త ఉపశమనం. గత నెలతో పోల్చితే ధరలు పెరిగాయి. అమెరికా సుంకాల పెంపు తర్వాత.. ఈ స్థాయిలో ధరలు పెరగడం ఇదే తొలిసారి. మరోవైపు ఆశించిన స్థాయిలో దిగుబడులు లేవు. ఇటీవల వాతావరణ మార్పులు, తుపాన్లు, వ్యాధుల బెడదతో చెరువులు ఖాళీ అయిపోయాయి. ఆక్సిజన్ హెచ్చుతగ్గుల కారణంగా మధ్యలోనే పట్టుబడి పట్టేశారు. ఈహెచ్‌పీ వ్యాధి కారణంగా ఎదుగుదల తగ్గిపోయింది. జిల్లాలో ఇటీవల సుమారు 10-12 వేల ఎకరాల్లో చెరువులు ఖాళీ అయ్యాయి. దిగుబడులు లేకపోవడంతో ధర పెరిగిందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం రొయ్యల ఎగుమతుల్లో వృద్ధి కనిపిస్తోంది. పెరిగిన ధరలు రైతులకు ఎంతో ఉపకరిస్తాయని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

జిల్లాలో ఆక్వాసాగు 49,000 ఎకరాలు

రొయ్యల ఉత్పత్తి 1.10 లక్షల టన్నులు

ఇటీవల ఖాళీ అయిన చెరువులు 12 వేల ఎకరాలు

నువ్వా.. నేనా..!

ఉత్సాహంగా అంతర్ వర్సిటీ వాలీబాల్ పోటీలు

గాంధీనగర్: దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. జేఎన్‌టీయూకే, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (సూరంపాలెం), రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ మైదానంలో రెండోరోజు గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాయి. తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీ, విజయనగరంలోని జేఎన్‌టీయూవీ, జేఎన్‌టీయూకే, విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ, జేఎన్‌టీయూహెచ్ (హైదరాబాద్), ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, అనంతపురం జేఎన్‌టీయూఏ జట్లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించాయి. టోర్నమెంట్ డైరెక్టర్ జి.శ్యామ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి. రాజు తదితరులు పర్యవేక్షించారు.

తలపడుతున్న హైదరాబాద్, తమిళనాడు జట్ల క్రీడాకారులు

మ్యాట్.. మన్నికకు మార్గం

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

కొబ్బరి పీచుతో ఇప్పటికే ఎన్నో ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. తాజాగా పీచుతో తయారు చేసిన మ్యాట్లను రహదారుల నిర్మాణంలో వినియోగిస్తున్నారు. వీటిని ప్రస్తుతం ఆలమూరు, తాడేపల్లిగూడెంలలో తయారు చేస్తున్నారు. వీటిని స్థానికంగా ఉత్పత్తి పెంచేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ విధానంలో జిల్లాలో 180 కిలోమీటర్ల రహదారులు నిర్మించేందుకు అధికారులు నిర్ణయించారు.

గతంలో జియో మ్యాట్..

గతంలో పంట కాలువలు, ఇతర గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రహదారుల నిర్మాణాల్లో జియో మ్యాట్లను వినియోగించే వారు. ఇవి ప్లాస్టిక్‌తో తయారు చేస్తారు. వీటి ధర ఎక్కువ కావడం, క్షేత్ర స్థాయిలో ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వకపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు. జియో మ్యాట్లకు బదులుగా కొబ్బరి పీచుతో తయారు చేసినవి వినియోగించడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నట్లు గుర్తించి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు.

అల్లవరం మండలం ఎంట్రుకోనలో రహదారుల నిర్మాణంలో క్వాయర్ మ్యాట్ వినియోగం

సాంకేతికంగా నిరూపణ..

వీటిపై తిరుపతి ఎన్ఐటీ నిపుణులు పరిశోధనలు చేశారు. వీటి వల్ల రహదారుల నాణ్యత, జీవిత కాలం పెరిగినట్లు తేలిందని పీఆర్ ఇంజినీర్లు తెలిపారు. సాధారణ బీటీ రహదారి అయిదేళ్లు ఉంటుంది. క్వాయర్ మ్యాట్లు వినియోగిస్తే 8 నుంచి 10 ఏళ్ల వరకు మన్నుతున్నట్లు తెలిపారు.

రహదారుల నిర్మాణాల్లో వినియోగం

రహదారుల నిర్మాణ సమయంలో కంకర, గ్రావెల్‌తో కూడిన వెట్‌మిక్స్ వేసి రోలింగ్ చేసే తారు కంకర మిక్స్ వేస్తారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో కింద ఉన్న బురద పైకి వస్తుంది. అది కంకరలో కలవడంతో పటుత్వాన్ని కోల్పోయి రహదారులు కుంగడం, గుంతలు పడటం జరుగుతోంది. క్వాయర్ మ్యాట్లను వినియోగించడం వల్ల బురద పైకి రాకుండా నియంత్రిస్తాయి.

ఉపయోగం ఇలా..

ఆశించిన స్థాయిలో ఫలితాలు

క్వాయర్ మ్యాట్లను జిల్లాలోని రహదారుల నిర్మాణంలో వినియోగిస్తున్నాం. కాలువల వెంబడి, భూమి గట్టిగా లేనిచోట్ల వినియోగిస్తే నాణ్యతకు ఢోకా ఉండదు. వీటిని ఉపయోగించడం వల్ల కి.మీ. రూ.7 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు అదనంగా ఖర్చు అవుతుంది. జీవిత కాలం రెట్టింపు అవుతుంది.

-అన్యం రాంబాబు, పీఆర్ ప్రాజెక్ట్స్ డీఈఈ, అమలాపురం

పట్టు పవిత్రాల అలంకరణలో జగన్మోహనుడు

కమనీయం.. పవిత్రోత్సవం

ర్యాలి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ప్రసిద్ధి గాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం పూర్ణాహుతితో పరిసమాప్తమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత జగన్మోహనుడు పూజా ఉత్సవ విగ్రహం నిర్వహించి మండపానికి విచ్చేసిన అనంతరం పండితులు శ్రీనివాసుల వెంకటాచార్యుల నేతృత్వంలో రుత్విక్కులు యాగశాలలో మహాశాంతి హోమం, శాంతి కల్యాణం, మహాదాశీర్వచనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం విశేష సమర్పణ, సాయంత్రం ఉత్సవ మూర్తుల ఊరేగింపు జరిగాయి. పూర్ణాహుతి అనంతరం కేశవమూర్తి శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో కలిసి ఊరేగుతూ స్వామివారి సన్నిధికి చేరుకున్నారు. దీంతో మూడురోజుల పవిత్రోత్సవాలు ముగిశాయి. దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో బాగాడుల వెంకటరమణమూర్తి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఈశ్వరరాజువర్మ

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా మామిడికుదురు మండలం గోగన్నమఠానికి చెందిన భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ(సాయిబాబారాజు) నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం చంద్రబాబునాయుడు నుంచి గురువారం ఆయనకు సమాచారం వచ్చింది. గతంలో ఆయన జడ్పీటీసీ సభ్యుడిగా, గోదావరి డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు తెదేపాలో కీలక పదవులు చేపట్టారు. బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

కూలుతున్న చెట్లు.. కుమిలిపోతున్న రైతు

వైనతేయ తీరంలోని పాశర్లపూడి పరిధి చింతలమెరకలోని దృశ్యమిది. భూమి క్రమేణా కోతకు గురవుతూ కొబ్బరి చెట్లు నదీ గర్భంలో కలిసిపోతుంటే బాధిత రైతులు అల్లాడిపోతున్నారు. అమలాపురం ఎంపీ హరీశ్‌మాథుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను అక్కడి రైతులు ఇటీవల పడవపై తీసుకువెళ్లి కోత దుస్థితిని స్వయంగా చూపించారు. ఇప్పటికైనా నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలని విన్నపాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలు చేసి పంపామని, నిధులు వచ్చిన వెంటనే రాతికట్టు పనులు చేపడతామని హెడ్ వర్క్స్ ఏఈఈ టీఎల్ఎన్ మూర్తి తెలిపారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు

మరింత ఇసుక

కొత్తగా నాలుగు రీచ్‌లకు టెండర్లు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అమలాపురం బైపాస్ రోడ్డులోని స్టాక్ యార్డులో నిల్వలు

ప్రజలకు మరింత ఎక్కువ ఉచిత ఇసుక అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం జిల్లాలో 12 ఓపెన్ రీచ్‌లలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. వీటితోపాటు పలు స్టాక్ పాయింట్లలో నిల్వలు ఉన్నాయి. వీటికి అదనంగా మరో నాలుగు రీచ్‌లను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. దీని కోసం ఈ నెల 12 నుంచి టెండర్లు స్వీకరించి 18న గుత్తేదారులను నిర్ణయిస్తారు.

రీచ్	ఇసుక నిల్వలు (లక్షల టన్నుల్లో)
ఆలమూరు	2.75
జొన్నాడ	3.15
కపిలేశ్వరపురం	2.25
మెర్లపాలెం	0.75

మరో 8.87 లక్షల టన్నుల కోసం...

జిల్లాలోని 12 రీచ్‌లలో 20.70 లక్షల టన్నులు, 5 స్టాక్ పాయింట్లలో 5.8 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉంది. మరో 8.87 లక్షల టన్నుల ఇసుక తవ్వేందుకు ఆలమూరు, జొన్నాడ, కపిలేశ్వరపురం, మెర్లపాలెంలో నాలుగు సెమీ మెకనైజ్డ్ రీచ్‌లను ప్రారంభించనున్నారు.

అక్కడ అమ్మకాలు నిలుపుదల..

స్టాక్ యార్డుల్లో జరుగుతున్న ఇసుక అమ్మకాలను మరో వారం రోజుల్లో నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇసుకకు కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయంగా అదనపు రీచ్‌ల ప్రారంభానికి కలెక్టర్ మహేష్ కుమార్ చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారు టెండర్లు దాఖలు చేయవచ్చునని జిల్లా గనులశాఖ అధికారి వంశీధర్‌రెడ్డి తెలిపారు. తక్కువ ధర కోడ్ చేసిన వారికి నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

రోజూ పాఠం.. పరీక్ష

- వెంటనే మూల్యాంకనం, పునశ్చరణ
- ఇదీ పదో తరగతి విద్యార్థుల సన్నద్ధత

న్యూస్‌టుడే, పామర్రు

విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలక దశ. ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసే తరుణంలో నూరు శాతం ఉత్తీర్ణతకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలకు మూడు నెలలే గడువుండగా ఎస్‌ఈఆర్టీ, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇప్పటికే 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా ఉండేలా ఆదివారం నుంచి ప్రత్యేక ప్రణాళికను ప్రారంభించారు. ఆదివారాలు, సెలవు రోజుల్లోనూ ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. సంక్రాంతి సెలవులు మూడు రోజులే కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో 57 మందిని అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా నియమించారు. జిల్లా నుంచి ప్రభుత్వ, జిల్లా పరిషత్తు, మున్సిపల్, గురుకుల, బీసీ సంక్షేమ, ఎయిడెడ్ యాజమాన్యాల పరిధిలో 240 పాఠశాలలు 240 ఉన్నాయి. వీటిలో పదో తరగతి విద్యార్థులు 12,716 మంది చదువుతున్నారు. వీరందరికీ ఇదే ప్రణాళికను అమలు చేస్తున్నారు. వందశాతం ఉత్తీర్ణతతో పాటు ప్రథమశ్రేణిలో ఎక్కువ మంది పాసయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని డీఈవో డా.సలీంబాషా చెప్పారు.

పామర్రు ఉన్నత పాఠశాలలో మాదిరి పరీక్ష రాస్తున్న పదో తరగతి విద్యార్థులు

ఇదీ కార్యాచరణ..

రోజూ ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఆరు పీరియడ్లలో బోధిస్తారు. విద్యార్థులను షైనింగ్ స్టార్స్, రైజింగ్ స్టార్స్‌గా విభజించారు. ఈ రెండు గ్రూపులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. రోజూ ఒక సబ్జెక్టు మీద పాఠ్యాంశాల్లో బ్లూప్రింట్ ప్రశ్నలకు అనుగుణంగా, విషయ నిపుణులు తయారుచేసిన ప్రశ్నలతో 20 మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నారు. స్టడీ అవర్‌లో ఆ సబ్జెక్టులోని అంశాలనే చదివిస్తారు. ఈ రెండు గ్రూపులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాల్ని ఇస్తున్నారు. ఏ రోజుకారోజే మూల్యాంకనం చేసి మార్కులను లీప్ యాప్‌లో నమోదు చేస్తుండడంతో తల్లిదండ్రుల చరవాణిలో పరిశీలించి ప్రోత్సహిస్తున్నారు. ప్రతి అయిదుగురు విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకుని వారి ప్రగతి, సామర్థ్యాన్ని అంచనా వేస్తున్నారు.

రహదారులు, వంతెనల నిర్మాణానికి వినతి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని గోదావరి డెల్టా ప్రాంతంలో కీలక రహదారులు, వంతెనలు నిర్మించి అభివృద్ధికి సహకరించాలని అమలాపురం ఎంపీ హరీష్ మాథుర్ బాలయోగి గురువారం లోక్‌సభలో కోరారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రస్తుత రహదారులు ఇరుకుగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కాట్రేనికోన మండలంలోని పల్లం గ్రామాన్ని కలిపే నీళ్లరేవు వంతెన, ఐ.పోలవరం మండలం జి.మూలపాలెం నుంచి పల్లం కుర్రు మధ్య వంతెనలు నిర్మించాలని కోరారు.



సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

సౌర విద్యుత్తుతో నిధుల ఆదా

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పురపాలక సంఘాలు సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని సొమ్ము ఆదా చేసుకునే వెసులుబాటు ఉంటుందని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో సోలార్ వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు. సోలార్ విద్యుత్తు వినియోగంలోకి వస్తే బిల్లుల భారం తగ్గుతుందన్నారు. వీధి దీపాలు, తాగునీటి పథకాల నిర్వహణకు అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసే వీలు కలుగుతుందని తెలిపారు. పురపాలక సంఘాల పరిధిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రీన్ పురపాలిక సాధ్యమవుతుందన్నారు. అమలాపురం నడిపూడిలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీఆర్వో కె.మాధవి, పురపాలిక కమిషనర్ నిర్మల్ కుమార్, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

వారసత్వం.. తగ్గిన రుసుం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఉమ్మడి ఆస్తులను కుటుంబ సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గతంలో భారీగా రుసుం చెల్లించాల్సి వచ్చేది. దీనివల్ల వాటాలను రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా.. రూ.100 స్టాంపు పేపర్లపై ఒప్పంద పత్రాలు రాసుకోవడ అలవాటుగా మారింది. తర్వాత ఆ కుటుంబంలో వాటా పొందిన వ్యక్తి తన ఆస్తిని అమ్ముకోవాలంటే మిగిలిన కుటుంబ సభ్యుల ఆమోదం తప్పనిసరి అవుతోంది. ఈ నేపథ్యంలో కుటుంబాల్లో మనస్పర్థలు, వివాదాలు చోటు చేసుకుంటున్నాయి.

భూముల రిజిస్ట్రేషన్ ఇక వేగవంతం

ఎన్నో ఉపయోగాలు

ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ రూ.10 లక్షల లోపు ఉంటే స్టాంపు డ్యూటీగా రూ.100 చెల్లిస్తే సరిపోతుంది. రూ.10 లక్షలపైన విలువ ఉన్న ఆస్తులకు రూ.1000 చెల్లించాలి. ఈ విధానం వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తుంది. పిల్లలకు తమ ఆస్తుల వీలునామా రాయకుండా కుటుంబ పెద్ద మరణిస్తే భార్య, పిల్లలు పంపిణీ చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నిర్ణయం వల్ల జిల్లాలో పెద్ద ఎత్తున వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ జరగనుంది. రిజిస్ట్రేషన్ తర్వాత పూర్తి హక్కులు పొందడంతో పాటు.. అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందే అవకాశం ఉంది.

ఇప్పటి వరకు ఇలా..

గతంలో ఇలాంటి రిజిస్ట్రేషన్లకు ఆస్తి విలువలో ఒక శాతం స్టాంపు డ్యూటీ చెల్లించాల్సి వచ్చేది. వారసుల్లో ఎవరికైనా ఎక్కువ వాటా వస్తే 3 శాతం కట్టేవారు. దీనిపై జిల్లా రిజిస్ట్రార్ నాగలింగేశ్వరరావు మాట్లాడుతూ వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు స్టాంపు డ్యూటీ తగ్గింపు ఉత్తర్వులు వచ్చాయన్నారు.

రోజువారీ రిజిస్ట్రేషన్లు: 300-350 | ఈ ఏడాది భూ భాగాల రిజిస్ట్రేషన్లు: 480 | వార్షిక ఆదాయం లక్ష్యం: రూ.250 కోట్లు

పూడికతీత పనులకు అంచనాలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మామిడికుదురు మండలం పరిధిలోని పాశర్లపూడి వాడబోది మేజర్ డ్రెయిన్ పూడికతీత పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో డ్రెయిన్స్, కాలుష్య నియంత్రణ మండలి, ఓఎన్జీసీ ఇంజినీర్లు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఓఎన్జీసీ కార్యాకలాపాల వల్ల ఈ డ్రెయిన్ పూడుకు పోయిందన్నారు. మురుగు ప్రవహించక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కలల వారధికి అడుగులు..!

'కనకాయలంక' వంతెన నిర్మాణానికి టెండర్లు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: కొన్నేళ్లుగా వరదల సమయంలో ఇబ్బందులు పడుతున్న కనకాయలంక గ్రామ ప్రజల ఇక్కట్లు తీరేలా కూటమి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. వంతెన నిర్మాణానికి జలవనరులశాఖ ఉన్నతాధికారులు టెండర్ల ప్రక్రియ చేపట్టారు. గోదావరి హెడ్‌వర్క్స్ ఇంజినీరింగ్ అధికారులు పనులు పర్యవేక్షిస్తారు. జూన్‌లో వంతెన నిర్మాణానికి రూ.24 కోట్లు నిధులు మంజూరైన సంగతి తెలిసిందే.

వరద వస్తే ప్రజల ఇబ్బందులు ఇలా..

'ఈనాడు' కథనాలతో..

గ్రామస్థులు పడుతున్న వెతలను 'ఈనాడు' పలు కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చింది. పి.గన్నవరం మండలం చాకలిపాలెం సమీపంలో వశిష్ఠ ఎడమ ఏటిగట్టు దిగువన ఉన్న లోతట్టు కాజ్‌వే వరదల సమయంలో ముంపుబారినపడుతుంది. ధవళేశ్వరం బ్యారేజి నుంచి 6 లక్షల క్యూసెక్కుల వరదనీటిని సముద్రంలోకి విడిచిపెడితే ఇది మునిగిపోతుంది. మంత్రి నిమ్మల రామానాయుడి కృషితో నిధులు మంజూరయ్యాయి. ఇటీవల టెండర్లు తెరిచారు. వశిష్ఠ ఎడమ ఏటిగట్టును చేర్చి చాకలిపాలెంవైపు నుంచి కనకాయలంకలోకి 4.25 మీటర్ల వెడల్పుతో 310 మీటర్ల ప్రధాన కట్టడంతో వంతెన నిర్మాణం రూపుదిద్దుకుంటుంది. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఈఈ శ్రీనివాస్ అన్నారు.

(c) eenadu

సత్తెమ్మతల్లికి స్పీకర్ అయ్యన్న పూజలు

గొల్లప్రోలు: చేబ్రోలు శివారున జాతీయ రహదారి పక్కన ఉన్న సత్తెమ్మ తల్లి ఆలయంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యన్నపాత్రుడు దంపతులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.

ప్రకటన

ఇందుములముగా యావన్మందికి ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్ అనగా పాటంశెట్టి విష్ణు, S/o గాలిదేవుడు, శ్యామల నగర్, రాజమండ్రి వాస్తవ్యులు వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం, మా క్లయింట్ వద్దకు ఈ దిగువ షెడ్యూల్ ఆస్తి అమ్ముకుందారు ఆయున రామారావుపేట, కాకినాడ వాస్తవ్యులు మాతంశెట్టి సూర్య రంగారావు గారి కుమారుడు మాతంశెట్టి రామ మోహన్ కుమార్ ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని మా క్లయింట్ కు ఎకరా ఒక్కింటికి రూ.22,09,000/- చొప్పున అమ్మజూపి మా క్లయింటుకు ది. 31-12-2023 న అగ్రిమెంట్ వ్రాసి రూ.30,50,000 బయానాగా తీసుకుని ఉన్నారు. కావున సదరు ఆస్తిని ఇతరులు ఎవరూ కొనుగోలు చేయరాదు అని అట్లే సదరు ఆస్తిపై ఏరకమైన లావాదేవీలు చేయరాదు అని అందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రయత్నించిన అవి మా క్లయింట్‌ను బైండ్ చేయనేరవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. అట్లు ప్రవర్తించి ఏదేని క్రియ అగ్రిమెంట్లు దస్తావేజులు మున్నగునవి పొందినా కూడా అవి అన్నీ చట్టప్రకారం చెల్లనేరవు అని యిందుములముగా యావన్మందికి తెలియజేయడమైనది

ఆస్తి వివరం

East Godavari District, Gokavaram Mandal, Sri Korukonda Sub Registrar, belongs to Tirumalayapalem Gram panchayat, Tirumalayapalem village zeroyiti, R.S.No.479/4, out of total extent of Ac22-94cts out of my extent Ac11-40cts in its Eastern side extent of Ac6.50cts, and with all its easement rights and its boundaries are:
East: Land belongs to Vakada Katama Swamy and Vakada Yedukondalu and others; South: Land belongs to Matamsetti Naresh Kumar; West: Remaining land belongs to the executant/vendor; North: Land belongs to Vakada Peda anand and perumalla Veera Kumari and others
In the above said boundaries for the extent of Ac6-50cts with a way is created as 5 yards wide way as path way to reach the above said extent.

N B. SUBRAHMANYAM,
M. A., B.L, ADVOCATE,
Opp. Ramalayam Temple, Seethampeta,
RAJAHMUNDRY-533 104.
Ph: 9490186618
తేది.12-12-2025,
రాజమండ్రి.

ధనుర్మాస వ్రతం.. సర్వం సన్నద్ధం

అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయంలో ఈనెల 16 నుంచి జనవరి 14 వరకు గోదాదేవి అమ్మవారికి ధనుర్మాస వ్రతాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సన్నద్ధమయ్యారు.

గోదాదేవి అమ్మవారు

ఇందులో భాగంగా ప్రతిరోజు వేకువజాము 5 గంటలకు దివ్య ప్రబంధ సేవాకాలం, తిరుప్పావై జరగనుంది. దీనికిగాను తిరుమలలోని ధర్మగిరి వేదపాఠశాల నుంచి వేదపండితులు విచ్చేయనున్నారు. వైనతేయ నది నుంచి పవిత్ర జలాలను మంగళవాయిద్యాల నడుమ కలశాలతో తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం చేస్తారు. జనవరి 14 భోగి రోజున గోదాదేవి కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఏసీ సత్యనారాయణరాజు తెలిపారు. **- న్యూస్‌టుడే, మామిడికుదురు**

మా ఊరి దేవుడు.. సిత్రాల రాముడు

ఎస్ఎల్‌డీ సినిమాస్ బ్యానర్‌పై స్థానిక కళాకారులతో పెచ్చెట్టి లక్ష్మీదేవి నిర్మాతగా నిర్మితమైన సీతారాముడు(తూగో జిల్లా ఉప శీర్షిక) సినిమా పోస్టర్‌ను మలికిపురంలోని ఎల్ఎస్ ల్యాండ్‌మార్క్‌లో హీరో రాంకీ, హీరోయిన్ సత్య, దర్శకుడు గెద్దాడ సత్యవెంకట్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. నిర్మాత మాట్లాడుతూ కోనసీమలోని ప్రతిభ ఉన్న కళాకారులతో సినిమా నిర్మించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాంతంలోనే తెరకెక్కించినట్లు తెలిపారు. కథానాయకుడిగా నందన్, కథానాయికలుగా జీవిత, నాగనిధి నటించారన్నారు. **- న్యూస్‌టుడే, మలికిపురం**

పోస్టరు ఆవిష్కరిస్తున్న చిత్రబృందం

ముక్తేశ్వరం రేవులో మొసళ్లు బాబోయ్

ముక్తేశ్వరం రేవు పరిసరాల్లో మొసళ్లు సంచరిస్తున్న వైనంపై 'ఈనాడు'లో ఈ నెల 10న 'ఒకటికాదు రెండు మొసళ్లు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన డీఎఫ్‌వో ఎంవీవీ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం అటవీశాఖ సెక్షన్ అధికారి రాంబాబు, సిబ్బంది ఆయా ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ మొసళ్ల కాలి గుర్తులను గుర్తించారు. స్థానిక రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. విషయం ఉన్నతాధికాలకు తెలియజేస్తామన్నారు. వాటిని బంధించి అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తహసీల్దారు విద్యాపతితో చర్చించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు సెక్షన్ అధికారి వివరించారు. **- న్యూస్‌టుడే, అయినవిల్లి**

మొసలి కాలి గుర్తులు

'బ్యారేజీ గేట్లకు తూట్లు పొడుస్తున్నారు'

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రొయ్యసీడు వేటదార్లు బ్యారేజీ పొడవునా గేట్లకు తూట్లు పొడుస్తున్నా పట్టించుకోవట్లేదని సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మద్దూరు లాకుల వద్ద పరిధిలో గేట్లకు కొంతమంది రంధ్రాలు పెట్టి, బహిరంగంగా రొయ్యసీడు సేకరిస్తున్నారని అన్నారు. ఇరిగేషన్, హెడ్‌వర్క్స్ అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. సాగునీరు వృథాతో పాటు, బ్యారేజీ మనుగడకు ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు. బ్యారేజీ ఎగువన నీటిని నిల్వ చేసేందుకు వీలుగా ఇసుక డీసిల్టింగ్ చేయాలన్నారు. ఈ రబీలో నిత్యం 2వేల నుంచి 2,200 క్యూసెక్కుల నీరు అవసరం అవుతుందన్నారు. సాగునీటికి ఇబ్బందులు లేకుండా సీలేరు నుంచి గోదావరికి నీరు మళ్లించాలని కోరారు.

జాగ్రత్త..! కొలువంటారు.. కొల్లగొడతారు..

● కొత్తపేటకు చెందిన ఓ గృహిణి ఇంట్లో ఖాళీగా ఉంటున్నారు. ఆ సమయంలో ఆమె చరవాణికి ఓ సందేశం వచ్చింది. అనుభవం, విద్యార్హత లేకపోయినా చరవాణి ఉంటే చాలు.. ఇంటి దగ్గర నుంచే సంపాదించుకోవచ్చు నేడే ఈ సందేశం సారాంశం. ఆమె ఆ నంబరుకు సంప్రదించారు. నమోదు కోసం రూ.1,000 చెల్లించాలన్నారు. ఆ తర్వాత ఓరోజు పని ఇచ్చి, అందుకు డబ్బులు కూడా చెల్లించారు. ఆ తర్వాత వివిధ వారీగా రూ.8వేలు కట్టించుకున్నారు. పని చేసినందుకు అంతా కలిపి రూ.3,800 వచ్చాయి. మిగిలిన మొత్తం ఇవ్వలేదు. నెల తర్వాత ఆమెకు అనుమానం వచ్చి ప్రశ్నించారు. ఆ తర్వాత రోజు నుంచి ఆ చరవాణి పనిచేయలేదు. దాంతో మోసపోయినట్లు ఆమె గ్రహించారు.

కడియం, మోరంపూడి, న్యూస్‌టుడే: ఎలాంటి అనుభవం అవసరం లేదంటారు.. వయసుతో సంబంధం లేదంటారు.. ఇంటి దగ్గరే పనిచేసుకుని వేలకు వేలు సంపాదించుకోవచ్చని అంటారు. నమ్మారో నిలువునా ముంచేస్తారు. సందేశాలు, మెయిల్, సామాజిక మాధ్యమాల్లో రీల్స్ రూపంలో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు కనిపిస్తున్నాయి. వాటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు, పోలీసులు సూచిస్తున్నారు.

వీటిని నమ్మొద్దు..

● సంస్థ గురించి పూర్తి వివరాలు చెప్పరు. అధికారిక వెబ్‌సైట్ ఉండదు. ఆన్‌లైన్‌లో ఆ సంస్థ చిరునామా, ఇతర సమాచారం కనిపించదు. ● ఫోన్ నంబరు లేదా లింక్ మాత్రమే అందుబాటులో ఉంటాయి. కార్యాలయం వివరాలు అడిగితే చెప్పరు. ● ఉద్యోగుల ఎంపిక చాలా సులువుగా ఉంటుంది. ఎలాంటి అర్హత లేకపోయినా ఎంపిక చేస్తారు. ● శిక్షణ ఇచ్చేందుకు కొంత సొమ్ము జమ చేయాలని నమ్మబలుకుతారు. ● కొన్ని సందర్భాల్లో పెద్ద సంస్థల పేరుతో నకిలీ ప్రకటనలు ఇస్తారు. ● ఇంకొంతమంది అభ్యర్థి గురించి ఎలాంటి వివరాలు అడక్కుండానే నియమించుకున్నట్లు చెప్తారు.

ఇలా చేయాలి..

● ఆ సంస్థ గురించి పూర్తి ఆరా తీయాలి. వివరాలు చెప్పట్లేదంటే అనుమానించాలి. దాని గురించి ఆన్‌లైన్‌లో వెతకాలి. ● వెబ్‌సైట్, ఈ-మెయిల్ డొమైను పరిశీలించాలి. ● ఇంటర్వ్యూ చేయకుండా పని అప్పజెప్పినా సందేహించాలి. ● సామాజిక మాధ్యమాల్లో వచ్చే స్పిన్నింగ్ వీల్, ఏపీకే ఫైల్స్ క్లిక్ చేయకుండా ఉండటం శ్రేయస్కరం. ● ఎప్పటికప్పుడు ప్లేస్టోర్‌లోని ప్లేప్రొటెక్ట్ ఆప్షన్‌తో మొబైల్‌లో ప్రైవస్‌లను డిలీట్ చేయవచ్చు.

డబ్బులు ఊరికే రావు..

డబ్బులు ఊరికే రావనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. గృహిణులు, వృద్ధులు, నిరుద్యోగ యువతే లక్ష్యంగా ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తారు. ఇలాంటి కేసుల్లో మోసం విలువ రూ.5వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుంది. ఫిర్యాదు చేసేందుకు చాలామంది ముందుకు రారు. రేటింగ్ అని, టాస్కులని, ఫోన్‌కాల్ మాత్రమేనని రకరకాల పేర్లతో టోకరా వేసేందుకు యత్నిస్తారు. బాధితులు వెంటనే సైబర్ క్రైం పోలీసులను సంప్రదించాలి. నేరాన్ని బట్టి ఐటీ కోర్‌లో విభాగాల వారీగా సిబ్బంది పనిచేస్తున్నారు.
- నరసింహ కిశోర్, ఎస్పీ, తూర్పుగోదావరి జిల్లా

అంతర్వేదిలో 16 నుంచి ఉత్సవాలు

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వామివారికి ఆర్జిత అభిషేకం 17 నుంచి జనవరి 14 వరకు తెల్లవారుజాము 4.30 గంటలకు జరుగుతుందని ఆలయ ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం పల్లకి సేవ, 10 గంటలకు సుదర్శన నరసింహ హోమం జరుగుతుందని, రాత్రి 7.30 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారని చెప్పారు. ఈ నెల 16న శాంతి కల్యాణం జరుగుతుంది. ముందస్తుగా టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని ఏసీ తెలిపారు. **- న్యూస్‌టుడే, అంతర్వేది**

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● కోనసీమ తిరుమల వాడపల్లిలో శుక్రవారం ఉదయం 5 గంటలకు ప్రభాతసేవ, స్వామివారికి మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీహోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన. ● 6 గంటలకు గోపూజ, దర్శనాలు, అష్టోత్తర నామార్చన ప్రారంభం. ● 11 గంటలకు నిత్య కల్యాణం, 12 గంటలకు అర్చన, అనంతరం నైవేద్యం. ● సాయంత్రం 6 గంటలకు అర్చన, రాత్రి 7.30 గంటలకు నైవేద్యం, 8 గంటలకు పవళింపు సేవ. **- న్యూస్‌టుడే, ఆత్రేయపురం**

IN THE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA
I.P.No.35/2025

Between:
Talabattula Ravi Kumar, S/o Veera Brahmanandam, Hindu, Aged 42 years, Nill-occupation, Resident of D.No. 1-170, Near Z-Bridge, Indrapalem, Kakinada Rural, Kakinada District, Kakinada J.C.J. Limits. ...**Petitioner**
And
1) **Patnala Siva Brahmam,** S/o Unknown, Aged 48 years, Business, Resident of Bapanammatalli Temple Street, Anaparthi, Anaparthi Mandal, East Godavari District - 533342.
2) **Telu Srinu,** S/o Unknown, Aged 48 years, Business, Resident of Seshagiri rao Peta, Anaparthi, Anaparthi Mandal, East Godavari District- 533342.
3) **Pasam Arjuna Rao,** S/o Unknown, Aged 46 years, Business, Resident of Gandhi Bomma center, Pedaparthi, Anaparthi Mandal, East Godavari District- 533264.
4) **Kakaraparthi Satish,** S/o Srinivas, Aged 38 years, Gold Worker, Resident of Pullala aditi veedhi, Opp. to Sachivalayam, Ramachandrapuram, Dr.B.R.Ambedkar Konaseema District - 533255.
5) **Tadi Madhava Ganesh,** S/o unknown, Aged 38 years, Finance Business, Resident of Fire Station street, Ramachandra puram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.
6) **Omepolu Rambabu,** S/o Unknown, Aged 45 years, Gold works business, Nallamandu sandhu, Near Balaji Diamonds, Gandhi Bomma Centre, Rajahmundry, East Godavari District - 533101.
7) **Gundumalla Maha Lakshmi,** S/o unknown, Aged 50 years, Goldsmith, Resident of C/o Paatoju Suri Babu, Pothula Vari Veedhi, Gold market street, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.
8) **Saka Arjunarao,** S/o Unkonwn, Aged 52 years, Finance business, Someswaram, Rayavaram Mandalam, Dr. B.R.Ambedkar Konaseema District - 533261.
9) **Turai Kumari,** W/o Unknown, Aged 42 years, Housewife, Resident of Pasarlapudi Lanka, Mamidikuduru Mandalam, Dr. B.R.Ambedkar Konaseema District - 533247.
10) **S.Madhura Meenakshi,** W/o Srinivas, Aged 48 years, Housewife, Gubbalavaripeta, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533 255.
11) **Bangaru Bujji** @ Brahmam, S/o Unknown, Aged 38 years, Gold Appraiser, Gandhi Bomma Centre, Kolanka Village, Kajuluru Mandal, Kakinada District - 533450.
12. **Juttuga Anil,** S/o Unknown, Aged 48 years, Software Employee, Resident of Old Post Office Street, Ratnam Pela, Old Kamalamma Hospital, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టువారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.06-01-2026న ఉదయం 10.30 ని॥లకు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
యనమల రామం
దేవులపల్లి V.S.శ్రీలక్ష్మి, అడ్వకేట్స్
డో.నెం.4-35, సుందర్ నగర్, సర్పవరం జంక్షన్
కాకినాడ-5, సెల్: 98484 42583, 62818 41178.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మాదిగలకు జిల్లాలో రాజకీయ ప్రాధాన్యం కల్పించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ కోరారు. అమలాపురంలోని కొంకాపల్లి సత్తెమ్మతల్లి ఆలయం వద్ద ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో గురువారం మాదిగల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు, మాదిగలకు బేధాభిప్రాయాలు ఉన్నా, దళితులు ఐక్యతతో రాజ్యాధికారాన్ని సాధించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీ రిజర్వు అసెంబ్లీ సీట్లను మాదిగ, ఉపకులాలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఎత్తు రోడ్డు వద్ద పోలీసులకు, యువకులకు మధ్య వాగ్వాదం జరిగింది. కార్యక్రమంలో రవీంద్ర, మడికి శ్రీరాములు, నథానియేల్, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్

అంతరిక్ష సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

రాజానగరం, న్యూస్‌టుడే: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం అంతరిక్ష సాంకేతికత అవసరమని, విద్యార్థులంతా స్పేస్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొ.ఎస్.విజయభాస్కరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ (ఏపీఎస్ఏ), అమరావతి, నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ (ఏఎస్‌టీసీ), హైదరాబాద్ సహకారంతో విశ్వంపై జిజ్ఞాసను పెంపొందించడం - అంతరిక్ష సాంస్కృతిక ఉత్ప్రేరకం అనే అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. విజయభాస్కరరావు మాట్లాడుతూ స్పేస్ 2030కి సంబంధించిన స్పేస్ సొసైటీ, అంతరిక్ష ప్రాముఖ్యత, అంతరిక్ష దౌత్యం, అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ నాలుగు స్తంభాలుగా ఉన్నాయన్నారు. భూమిపై ప్రస్తుత రిమోట్ సెన్సింగ్ సామర్థ్యాలు గురించి వివరించారు. వీసీ ఎస్.ప్రసన్నశ్రీ మాట్లాడుతూ యువ అభ్యాసకులు కొత్త ఆలోచనలను అన్వేషించడానికి, ఆచరణాత్మక అనుభవాన్ని పొందడానికి వివిధ రంగాల నిపుణులతో సంభాషించడానికి ఒక వేదికను అందించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ ఉపాధ్యక్షులు, ఇస్రో అసోసియేట్ డైరెక్టర్ డా.వి.శేషగిరిరావు మాట్లాడుతూ స్పేస్‌టెక్ న్యూస్పేస్‌ను అన్వేషించడం- భారతీయ, ప్రపంచ దృశ్యాల ప్రదర్శన అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ అందించారు.

తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ రి. స. నెం. 93/1రులో గల య.1-00ట్ల జిరాయితీ భూమి కొనుగోలుకు సంబంధించిన

బహిరంగ ప్రకటన తేది: 12-12-2025

'విజ్ఞాన్' అను ప్రఖ్యాతి చెందిన పేరుతో ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ అనేక చోట్ల విద్యా సంస్థలను స్థాపించి, అత్యంత ప్రతిష్టాత్మకముగానూ, విజయవంతముగానూ నిర్వహించుచున్న మాక్లయింటైన **'లావు ఎడ్యుకేషనల్ సొసైటీ'** సంస్థ వారు, ఈ దిగువ పేర్కొన్న షెడ్యూలులో ఉదహరించిన స్థిరాస్థిని, సదరు ఆస్థి తాలుకు ఏకైక పూర్తి హక్కుదారైన శ్రీ గండ్రెడ్డి అప్పన్న గారి నుండి క్రయము పొందుటకు ఉద్దేశించి, వారికి హెచ్చు మొత్తములో బయానా ఇచ్చి కొదువ క్రయ ధనము వారికి చెల్లించుటకున్నూ, వారి నుండి రిజిష్టర్డు క్రయ దస్తావేజును పొందుటకున్నూ, సంసిద్ధులై ఉన్నారు. కావున, సదరు వ్యవహారము పట్ల ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు గాని, సదరు ఆస్తిపై ఎట్టి క్లెయిములుగాని ఉన్నచో, వాటిని, ఈ పత్రికా ప్రకటన వెలువడిన పది దినములలోగా, తగు సాక్ష్యాధారములతో సహా ఈ క్రింది చిరునామాకు రిజిష్టర్డు పోస్టు ద్వారా మాత్రమే వారి వారి ఫోన్ నెంబర్లతో సహా తెలుపవలెను. ఆపై వచ్చు అభ్యంతరములు పరిగణింపబడవు.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ పంచాయతీకి చెందిన, వడిశలేరు గ్రామం తాలూకు రి. స. నెం. 93/1 రులో ఉన్న య 1-00ట్ల జిరాయితీ భూమికి హద్దులు:
తూర్పు : స.నెం.93/2రులో గల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి
దక్షిణం : రోడ్డు
పడమర : ఇదే స.నెం.93/1రులోగల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి
ఉత్తరం : స.నెం.93/1 & 93/2ర్లలోగల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి

B.A. Raja Rao & M. Jayasree,
Tata Rama Rao, V.V Srujan, T. Ramadevi, Saripilli Krishna
Advocates
Vignan Admin Office: # 8-1-13/1, Siripuram, Opp: A U Registrar Office,
Visakhapatnam - 530 003

వైద్యారోగ్యశాఖలో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో వైద్యారోగ్యశాఖలో వివిధ పోస్టులకు అర్హుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డీఎంహెచ్‌వో డా.నరసింహానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్లు, ఆడియో మెట్రీషియన్, టీబీ హెల్త్ విజిటర్, ఫార్మసిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, పబ్లిక్ అండ్ ప్రైవేటు మిక్స్‌డ్ కోఆర్డినేటర్ ఫర్ టీబీ, అకౌంటెంట్, డ్రగ్ రెసిస్టెంట్ టీబీ కౌన్సిలర్, ఎల్‌జీఎస్ పోస్టులు ఉన్నాయని చెప్పారు. దరఖాస్తులను ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయంలో స్వీకరిస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్లలో పొందుపరిచారని పేర్కొన్నారు.

మడ అడవులపై అధ్యయనం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా కోరింగ అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని విశాఖపట్నానికి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు గురువారం సందర్శించారు. స్థానిక ఎఫ్‌బీవో కె.మహేష్ మడ అడవుల విశిష్టత, వన్యప్రాణుల సంరక్షణ అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాతావరణ మార్పులపై అధ్యయనం చేశారు. అనంతరం వారంతా చెక్కల వంతెనపై పర్యటించారు. సముద్ర మొగ వరకు బోటు షికారు చేశారు. శాస్త్రవేత్త తాతిపర్తి శ్రీనివాస్, కోస్టల్ ఎకోసిస్టమ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రం వద్ద ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్,ఎడ్యుకేషన్ ప్రతినిధులు

SHORT TENDER NOTICE

No. 5/2025-26 **Dt. 11.12.2025.**

Tenders are invited for 18 works erstwhile East Godavari District. Details can be had from http://tender.apeprocurement.gov.in.

Sd/- **Executive Engineer**
APMSIDC Division, Kakinada.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జిల్లా స్థాయి ఇసుక కమిటీ, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

నోటిఫికేషన్ సంఖ్య:1233/SAND-TENDERS/2024-1 తేదీ:11-12-2025

ఇందుములముగా ప్రకటించునది ఏమనగా ఈ క్రింది తెలిపిన కాల పరిమితి వరకు దిగువ షెడ్యూల్‌లో పేర్కొనబడిన రీచ్‌లలో ఇసుక సెమీ-మెకనైజ్డ్ త్రవ్వకం, ఇసుక రీచులో లోడింగ్ మరియు నిల్వ కేంద్రం ఏర్పాటు కొరకు సీల్డ్ టెండర్ ఆహ్వానించబడుచున్నది. సీల్డ్ టెండర్ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయములో 17-12-2025 తేదీన సాయంత్రం 05.00 PM వరకు స్వీకరించబడును.

షెడ్యూల్

క్రమ సంఖ్య	ఇసుక రీచ్ పేరు	మండలం	పరిమాణం క్యూబిక్ మీటర్లలో	పరిమాణం మెట్రిక్ టన్నుల్లో	జీయో –కో ఆర్డినెట్స్	కాల పరిమితి
1	జొన్నాడ (2025-1)	ఆలమూరు	210000	315000	16°47'40.99"81°50'52.71" 16°47'34.97"81°50'44.77" 16°47'26.53"81°50'52.68" 16°47'18.09" 81°51'0.61" 16°47'24.11" 81°51' 8.57" 16°47'32.51" 81°51'0.67"	ఒక సంవత్సరం వరకు
2	మెర్లపాలెం (2024-5)	ఆత్రేయపురం	48000	72000	16°48'4.76" 81°49'19.14" 16°48'4.68"81°49'23.19" 16°48'17.67"81°49'23.01" 16°48'17.76"81°49'18.96"	ఒక సంవత్సరం వరకు
3	ఆలమూరు (2025-2)	ఆలమూరు	180000	270000	16°46'32.88"81°52'13.41" 16°46'26.65"81°52'21.21" 16°46'20.41"81°52'29.05" 16°46'13.99"81°52'21.38" 16°46'20.20"81°52'13.56" 16°46'26.41"81°52'5.70"	ఒక సంవత్సరం వరకు
4	కపిలేశ్వరపురం (2025 -1)	కపిలేశ్వర పురం	135000	202500	16°45'14.75"81°53'55.62" 16°45'10.84" 81°53'49.12" 16°45' 3.89" 81°53'56.52" 16°44'57.17" 81°54'3.66" 16°45' 1.15" 81°54'10.17" 16°45' 7.85" 81°54'2.99"	ఒక సంవత్సరం వరకు

Sd/- **కలెక్టర్,**
ఛైర్మన్, జిల్లాస్థాయి ఇసుక కమిటీ, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

గమనిక: వేలం నియమ నిబంధనలు దరఖాస్తు నమూనాలు మరియు అనుబంధములను ఈ కార్యాలయం నుంచి దరఖాస్తు ఒక రీచ్‌కి రూ.10,000/- చొప్పున COLLECTOR, DR. B.R.AMBEDKAR KONASEEMA DIST FREE SAND POLICY, PAYABLE AT AMALAPURAM వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించి పొందవచ్చును. ఏమైనా సమాచారం కావలసినచో ఫోన్ నెంబర్ 99497 35422 నందు సంప్రదించగలరు.

రెండు రోజుల్లో 21 మందిపై కుక్కదాడి

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పి.గన్నవరం: వివిధ గ్రామాల్లో రెండు రోజుల వ్యవధిలో 21 మందిని కుక్కలు కరిచాయి. వీరు పి.గన్నవరం సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందారు. వీరిలో నలుగురికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. బుధవారం 14, గురువారం ఏడుగురిని కరవడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. బాధితుల్లో పి.గన్నవరం మండలంలోని వివిధ గ్రామాలతో పాటు కొత్తపేట మండలం గంటి, అంబాజీపేట మండలం చిరతపూడికి చెందినవారు ఉన్నారు.

ఖండన ప్రకటన

ది.07-12-2025వ సం॥రం తేదీన శ్రీ అరుణ్ దేవ్, అడ్వకేటు విశాఖపట్నం వారు వారి క్లయింట్లు 1) నల్లా సూర్యవతి, 2) నల్లా నారాయణరావు, 3) బండారు లతమంగేష్కర్ మరియు 4) చక్రధర భానుమతి గార్ల తరఫున ఈనాడు దినపత్రికలో ఇచ్చిన ప్రకటన ఆవాస్తవము మరియు సత్యదూరము. సదరు ప్రకటన మా క్లయింటును కాకినాడ పట్టణ కాపురస్తులు జ్యోతుల నూకరాజు గారి భార్య వెంకటలక్ష్మి గార్ని ఎంత మాత్రము బద్ధురాలిని చేయదు. సదరు నోటీసులో ఉదహరించిన కాకినాడ సబార్డినేటు కోర్టు డిక్రీ ఫైలు నెం. 286/1993 నందు ది.20-07-2000 సం॥రం తేదీన జారీచేసిన కాంప్రమైజు డిక్రీని సదరు దావాలోని వాదులు ఉద్దేశ్యపూర్వకముగా ఉల్లంఘించి మరియు అతిక్రమించినందున సదరు డిక్రీ అమలు చేయుటకు వీలు కానిది మరియు కాలదోషము పట్టినది అయివున్నది. సదరు నోటీసు షెడ్యూలు ఆస్తి మా క్లయింటు స్వాధీనములో కలదని, మా క్లయింటు సదరాస్తిని చట్ట ప్రకారము అమలు చేయుటకు పూర్తి హక్కులు అధికారములను కలవని ఇందు మూలముగా తెలియజేయడమైనది. సదరు హక్కును నిరోధించు ప్రయత్నములు చట్ట ప్రకారము ఎంత మాత్రము చెల్లవు. శ్రీ హైకోర్టు వారు కూడా సదరు కాంప్రమైజు డిక్రీని అమలు చేయుటకు వీలుకానిదిగా సి.ఆర్.పి1301/2020లో, ది.30-10-2023 తీర్పు ద్వారా నిర్ధారించి ఉన్నారు. సదరు ఆర్డరును సుప్రీంకోర్టు వారు కూడా ది.18-03-2025న ఎస్.ఎల్.పి 12904/2024 నందు సమ్మతించినారు. కావున యావన్మందికి వైవిధముగా తెలియజేయడమైనది.
గాదం సత్యప్రభాకరరావు
తేది.12-12-2025 అడ్వకేట్
67-1-43/3, అశోక్‌నగర్,
కాకినాడ, ఫోన్: 94417 12729

ఏపీఎన్‌జీవో జిల్లా నూతన కార్యవర్గ సభ్యులతో నాయకులు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్ (ఏపీఎన్‌జీవో) పోరాటం చేస్తుందని సంఘ జిల్లా నూతన అధ్యక్షుడు మాధవరపు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కొంకాపల్లిలోని పించనర్ల భవనంలో ఏపీఎన్‌జీవో నాయకుల సమావేశం, కార్యవర్గ ఎన్నిక గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల అధికారి బి.సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడిగా మల్లికార్జునుడు, ఉపాధ్యక్షులుగా సీహెచ్.చిట్టిబాబు, సూర్యారావు, ఏసుబాబు, నరసింహరాజు, నిర్వాహణ కార్యదర్శిగా మహాదశ శ్రీనివాసరావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా కె.లోవలక్ష్మి, కార్యదర్శిగా కృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా సీతారామరాజు, డి.రామకృష్ణ, జి.వెంకటేశ్వరరావు, రామారావు, పృథ్వీరాజ్, మహిళల సంయుక్త కార్యదర్శిగా ఎస్.కృష్ణవేణి, కోశాధికారిగా గుర్రాల సురేష్‌సింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని సత్కరించారు.

జీజీహెచ్‌లో కార్డియాలజిస్ట్ నియామకానికి సీఎం హామీ

మసీదుసెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో కార్డియాలజిస్ట్ నియామకంపై సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక్కడి సమస్యపై అమరావతిలో సీఎంతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కార్డియాలజిస్టును ఆవశ్యకత వివరించారు. సీఎం సానుకూలంగా స్పందించారని, గురువారం ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

EENADU eClassifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES
ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE
LAND FOR SALE
JAGGAMPETA
రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ|| రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

GENERAL
Land for sale 5 acres dry land suitable for layout. Near satellite city morampudi village, Rajahmundry. Contact: 9848048646, 9642223332.

PLOT FOR SALE
TUNI
తుని లోవ ఆర్చి జంక్షన్ NH-16 బైపాస్ ప్రక్కన 424 చ.గ. కమర్షియల్ స్థలం అమ్మబడును. Contact Cell: 94901 48315, 99121 67437

GENERAL
కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం రోడ్‌లో మిద్దెవారి ఇంటిదగ్గరలో 308చ॥గ॥ (6.41 సెంట్లు) W/F &N/F స్థలం అమ్మకం. 8247446556, 7396765368 నోబ్రోకర్స్

JOBS
Wanted Eng., Mat. Teacher for 6,7th. Sal: 18,000 Negotiable. ✆ Prakasham EM Hi-School, Madhuranagar, Kkd. 63023 05325, 9948881449(Wtsap)

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada, Contact Cell: 79898 79447.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

Wanted Male Counselors & Female Telecallers Qualification any Degree, Age limit: 25 to 45 Years, Salary: 12000/- to 16000/- Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384

శ్రుతి హోంకేర్ HYD నందు వృద్ధులు/ పేషెంట్స్ చూసుకునేందుకు వర్కర్స్/ ఏజెంట్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 20K to 25K. ✆ 8106172211

అమలాపురంలో ప్రముఖ ఆక్వా ల్యాబ్ నందు పనిచేయుటకు B.Sc చదివిన యువతులు కావలెను. Contact Cell: 70959 36777, 96181 61313.

రాజమండ్రి మెయిన్‌రోడ్డు JRB జ్యూయలర్స్ నందు హెల్పర్‌గా పనిచేయుటకు 20 సం||లోపు బోయ్ కావలెను. చదువు అవసరం లేదు. Timings:10.30AM to 8PM ✆ 98481 83683.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Q: డిగ్రీ ఆపైన Cont. 99898 76799

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

RJYలోని A.V. అప్పారావు రోడ్‌లో బట్టల షోరూంలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. జీ:15000/- 4 W/o+ESI+EPF కలవు. ✆ 98852 95999.

UETS PU HIV Migrants ప్రాజెక్ట్ కాకినాడనందు ANM కావలెను. అర్హత: ANM డిగ్రీ, ఫీల్డ్ లెవెల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో 1సం. అనుభవం. మీcvని uetsmigrants@gmail.com ✆ 9849010575

రాజమండ్రి కొవ్వూరు అనకాపల్లిల్లో ప్రాంకం షోరూమ్స్‌లో సె.గార్డ్స్ సూపర్‌వైజర్స్. జీ. 12to15వేలు. రూం+భో. రాజ్‌సెక్యూరిటీ Rjy. 9392269369, 9492444369

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-55 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని డిగ్రీ కళాశాలలో జేకేసీ కోఆర్డినేటర్ కె.రజని ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. టాటా ఎలక్ట్రానిక్స్, ఇసుజ మోటార్స్, గేట్ వైండింగ్, ఐసాక్ ఎక్స్‌పీరియన్సెస్, డెక్కన్ కెమికల్స్, కె.ఎం.ఎల్ హెండాయ్ కంపెనీల ప్రతినిధులు హాజరై ముఖాముఖిలు నిర్వహించారు. 185 మంది అభ్యర్థులు హాజరుకాగా వీరిలో 55 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్‌రావు తెలిపారు. వీరందరికీ ఎంపికైనట్లు ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో సుభాషిణి, సిద్ధార్థ, సుందరరామిరెడ్డి, యువరాజ్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది రహదారులకు రూ.14.93 కోట్లు

రావులపాలెం పట్టణం, కొత్తపేట: కొత్తపేట నియోజకవర్గంలో నూతనంగా తొమ్మిది రహదారులకు రూ.14.93కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పొడగట్లపల్లి నుంచి జనిపెరిడిపాలెం రూ.60లక్షలు, రావులపాలెం గౌతమి వంతెన వద్ద నుంచి వాడపల్లి ఏటిగట్టు వరకు రూ.7కోట్లు, పలివెల నుంచి మసాయిపేట లిఖ్లర్ల వరకు రూ.1.14కోట్లు, పలివెల నుంచి పెదపేట వరకు రూ.1.16కోట్లు, అమలాపురం కెనాల్ దేగలవారిపాలెం బ్రిడ్జి నుంచి శ్రీరామనగర్ వరకు రూ.76లక్షలు, ఆత్రేయపురం ఎస్సీపేట నుంచి ర్యాలీ పుంతరోడ్డుకు రూ.1.64కోట్లు, ఆత్రేయపురం నుంచి యూజీపాలెం వరకూ రూ.52లక్షలు ఆలమూరు మండలం పినపళ్ల నుంచి వరహాల కాలువ రహదారికి రూ.1.21కోట్లు మంజూరైనట్లు వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 ఉ.10 - మ.1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

వీధి దీపాలు వెలిగాయి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఊబలంకలో వీధి దీపాలు వెలగక పోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజు దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

రావులపాలెం (గ్రామీణం): రావులపాడు పూరేటిపాలెం వెళ్లే రోడ్డులో వీధి దీపాలు సక్రమంగా వెలగక రాత్రి సమయాల్లో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.



రోడ్డు పక్కన మట్టి తొలగింపు

మలికిపురం: ఇటుకల మలికిపురం, మొండికోట పంట కాలువల్లో పూడిక తీసి మట్టిని రోడ్డు పక్కన వేశారు. ఆ వాహనచోదకుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. సమస్యను సర్పంచి గెడ్డం రాజ్యలక్ష్మి, కార్యదర్శి తాడి ఏసుబాబు దృష్టికి తేగా సిబ్బందితో మట్టిని తొలగించారు.

మంచినీటి వాల్వుకు మరమ్మతులు

మామిడికుదురు: ఈదరాడలోని సమగ్ర రక్షిత మంచినీటి ప్రాజెక్టు పరిధిలోని నీటిశుద్ధి విభాగానికి చెందిన వాల్వు లీకై సరసరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను సంబంధిత ఏఈఈ జయశ్రీ దృష్టికి తీసుకువెళ్లగా కొత్త వాల్వు ఏర్పాటు చేయించారు.

పరిసరాల శుభ్రం

అంబాజీపేట: మాచవరం పంచాయతీ పరిధి కె.పి.పాలెం, ఉన్నత పాఠశాల రహదారి, వారపుసంత ప్రాంతాలను పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య లోపాలు తలెత్తడంతో సమస్యను సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి పనులు చేయించారు.

విద్యార్థులూ.. మట్టి పరీక్ష ఇలా..

భూసారం, భూసార పరీక్షలపై అవగాహన పెంపుకోవాలని అంబాజీపేట భూసార పరీక్షా కేంద్రం అధికారి ఎం.శిరీష అన్నారు. ఆత్మ సౌజన్యంతో అంబాజీపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బీవీఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో మట్టి నమూనాల సేకరణ, పరీక్షల తీరును వివరించారు. వ్యవసాయాధికారి కె.వర్షప్రసాద్, ఏతవో జాబీజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, అంబాజీపేట

అలరించిన భాషోత్సవం

పాఠశాల స్థాయి నుంచే భాషలపై పట్టు సాధించాలని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని ఎంఈవోలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ అన్నారు. అంబాజీపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో భారతీయ భాషోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కన్నడ, ఒడియా, సంస్కృత భాషలకు సంబంధించి ప్రదర్శనలు అలరించాయి. హెచ్‌ఎం కడలి సాయిరాం, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బీవీఎస్ఎన్ మూర్తి, పీడీ కుంపట్ల ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, అంబాజీపేట

'అసత్య ప్రచారం తగదు'

కొత్తపేట: వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానంపై వైకాపా నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తగవని కొత్తపేట మండల భాజపా అధ్యక్షులు సంపతి కనకేశ్వరరావు అన్నారు. గురువారం ప్రకటన విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో పులిగోత, ఆలయ అభివృద్ధి ఓర్వలేకే వైకాపా నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

విద్యార్థులకు సంతృప్తిగా భోజనాలు పెట్టాలి

మామిడికుదురు: వసతిగృహాల్లో విద్యార్థులకు సంతృప్తికరంగా భోజనాలు పెట్టాలని బీసీ ఫర్ యువజన సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు కలిగితి పల్లంరాజు, ఎంపీటీసీ సభ్యు అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, బత్తుల జనార్దనరావు తెలిపారు. 'పెట్టింది తిను.. అడగొద్దు మెనూ' శీర్షికన ఈ నెల 10న ప్రచురిత మైన కథనానికి స్పందించి అధికారులు తయారైన వంటలను వారు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిర్వహణ సక్రమంగా లేని వసతిగృహాల్లో పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

బిల్లు రాకుంటే సంప్రదించాలి

గృహనిర్మాణశాఖ ఏఈఈ అయ్యప్పనాయుడు

- న్యూస్‌టుడే, మామిడికుదురు

గతంలో నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు రాని వర్గంలో లబ్ధిదారులు ఆధార్, బ్యాంకు ఖాతా నంబర్లతో కార్యాలయానికి వస్తే ఆన్‌లైన్‌లో పరిశీలిస్తామని గృహనిర్మాణశాఖ ఏఈఈ కె.అయ్యప్పనాయుడు అన్నారు. మామిడికుదురులో 785 ఇళ్లకు రూ.2.71 కోట్లు రావాల్సి ఉందన్నారు. కొత్త నిర్మాణాలకు చేసిన సర్వేలో 1,138 మంది పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం జరిగిన 'ఫోన్ ఇన్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. పలువురు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

? నేను గతంలో ఇల్లు పొంది లేదు. ప్రస్తుతం దీనికి సంబంధించి నాకు ఎస్ఎంఎస్ ప్రవేశరణ పత్రం కావాలి.
- జి.మానరయ్య, మొగలికుదురు

✓ గతంలో ఏదైన మైన పథకం ద్వారా లబ్ధి పొందకపోతే వచ్చిన వెంటనే ఎన్‌వోసీ పత్రం ఇస్తాం.

? గతంలో బిల్లులు పూర్తిగా ఇవ్వలేదు. చాలాకాలం నుంచి ఎదురు చూస్తున్నాం.
- అప్పన శ్రీరామకృష్ణ, బాడేలంక

✓ ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలతో కార్యాలయానికి వస్తే పరిశీలన చేసి ఎంత సొమ్ము వచ్చిందో తెలియజేస్తాం. రావాల్సిన సొమ్ముకు బిల్లు చేసి పంపిస్తాం.

? ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేశాను. ఇప్పటివరకు ఏవిధమైన మంజూరు రాలేదు.
- మామిడికుదురు వాసులు

✓ సర్వేలో నమోదై ఉండి అన్ని అర్హతలు ఉంటే త్వరలో మంజూరు వస్తుంది.

? ఇంటి నిర్మాణానికి గతంలో దరఖాస్తు చేశాను. నిర్మాణం పూర్తయినా ఇప్పటివరకు సొమ్ములు పడలేదు.
-కె.వర్ధన్రావు, వీరవిరక

✓ ఏవిధమైన సొమ్ములు మంజూరు కాకుండా నిర్మాణం పూర్తయి పంచాయతీ వారు ఇంటిపన్ను విధిస్తే ఇక దానిని పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉండదు.

? 2019లో ఖాతాలో రూ.18 వేల పడ్డాయి. మళ్లీ సొమ్ములు రాలేదు. వెంటనే బిల్లులు పెట్టి వచ్చేలా చూడాలి.
- తోలేటి లక్ష్మి, పాశర్లపూడి

✓ దీనికి సంబంధించి బిల్లులు చేసి ఆమోదానికి పంపించాం. ప్రభుత్వం నుంచి రాగానే ఖాతాలో జమవుతాయి.

? గతంలో గృహనిర్మాణశాఖ ద్వారా ఖాతాల్లో రూ.1 జమైన వారికి తదుపరి బిల్లులు పడకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఎప్పటికి సొమ్ములు వస్తాయి.
- మొండా ఆదినారాయణ, మామిడికుదురు, ఎన్.త్రిలోచనరావు, మగటపల్లి

✓ బిల్లులు పడింది లేనిది బ్యాంకు ఖాతా ఆధారంగా పరిశీలిస్తాం. కొంత మొత్తం సొమ్ము వస్తే మిగతా వాటికి బిల్లు చేసి పంపిస్తాం. అసలు జమ కాకపోతే కొత్త ఇంటి నిర్మాణానికి అవకాశం ఉంటుంది.

? గతంలో మాకు కాలనీలో స్థలం ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి ఆమోదం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.
- జి.సత్యనారాయణమూర్తి, పాశర్లపూడిలంక, కె.రామకృష్ణ, లూటుకుర్రు

✓ ప్రస్తుతం రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల ఆధ్వర్యంలో పరిశీలన జరుగుతుంది. అది పూర్తయ్యాక ప్రభుత్వ విధివిధానాల ఆమనరించి అవసరమైన కార్యాచరణ చేపడతాం.

? గతంలో నిర్మించుకున్న మా ఇళ్లకు మరమ్మతులు చేయాల్సి ఉంది. నిధులు మంజూరు చేస్తారా.
- జి.శ్రీరామరాజు, అప్పనపల్లి, కె.వి.నరసింహమూర్తి, మాకనపాలెం, టి.సూర్యనారాయణ, మామిడికుదురు

✓ ఇళ్ల మరమ్మతులకు సంబంధించి ప్రస్తుతం ఏవిధమైన నిధులు మంజూరు కాలేదు.

వాడపల్లి ప్రత్యేక ఆహ్వానితులుగా అగ్నికుల క్షత్రియులకు స్థానం

రావులపాలెం పట్టణం: వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థాన పాలకవర్గంలో అగ్నికుల క్షత్రియులకు స్థానం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అగ్నికుల క్షత్రియుల కోరిక మేరకు వెలగపూడిలోని ముఖ్యమంత్రి చంద్రబాబును గురువారం కలిసి, వివరించినట్లు చెప్పారు. కొత్తపేట మండలం వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆలయం వద్ద గజేంద్రుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి స్పందించారన్నారు. పాలకమండలిలో ఇప్పటికే మత్స్యకార వర్గానికి చెందిన పాయకరావుపేటకు చెందిన గోసాల అన్నవరపు నియమితులయ్యారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తున్న ఎమ్మెల్యే బండారు

సమస్యల పరిష్కారానికే 'వాడవాడకు ఎమ్మెల్యే'

అయినవిల్లి: సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారానికి 'వాడవాడకు ఎమ్మెల్యే' కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. గురువారం శానపల్లిలంక, ఎస్.మూలపాలెం, కె.జగన్నాథపురం గ్రామాల్లో పర్యటించారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.20.63 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. శానపల్లిలంకలో పలువురికి ఇళ్లపట్టాలు అందజేశారు. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3.14 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పాఠశాల భవనంలో ఉపాధ్యాయుడు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థుల ఫిర్యాదు చేయడంతో విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

వినతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

రాజోలు, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. ఎంపీపీ కడలి శ్రీదుర్గ అధ్యక్షతన గురువారం జరిగిన రాజోలు మండల పరిషత్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. సమస్యలపై ఈ నెల 11న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాన్ని ప్రస్తావిస్తూ డంపింగ్‌యార్డ్‌ల నిర్మాణానికి కార్యాచరణ చేపడతామన్నారు. రాజోలులో తీవ్రరూపం దాల్చిన ఈ సమస్యను నెలాఖరు నాటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో 60 రక్షిత ట్యాంకులు మరమ్మతులకు గురై ఉన్నాయని, వచ్చే వేసవి నాటికి తాగునీటి సమస్య తీరనుందన్నారు. లోవోల్టేజీ అధిగమించేందుకు ప్రాధాన్యత క్రమంలో సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పల్లెల్లో వెయ్యి చిన్న రోడ్ల నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటివరకు 250 వరకు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మట్టా శైలజ, ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, మార్కెఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, ఉప ఎంపీపీలు ఆనందరావు, శ్యాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసీల్దార్ భాస్కర్, సీఐ నరేష్‌కుమార్, ఎస్సై రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

రాకపోకలకు దారేది?

పుల్లేటికుర్రు పంచాయతీ వ్యాఘ్రేశ్వరం-చిరుతపూడి గ్రామాలను కలిపే పంటకాలువ రహదారి అధ్వానంగా మారింది. రైతులు పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించేందుకు ఇది దగ్గర మార్గం. దీనిపై సర్పంచి ఇళ్ల బాలరాజును వివరణ కోరగా ఇక్కడి రహదారి కోసం గతంలోనే ప్రతిపాదనలు తయారు చేసి పంపామన్నారు.

- న్యూస్‌టుడే, అంబాజీపేట

పెచ్చులు రాలుతున్నా.. తప్పని బోధన

గెద్దాడలోని ప్రధాన ప్రాథమిక పాఠశాల భవనం శిథిలస్థితికి చేరింది. ఇక్కడ 15 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతి గదుల పైకప్పు సహా పలుచోట్ల పెచ్చులు రాలిపడుతున్నాయి. ఇనుప ఊచలు బయటకు తేలి భయాందోళనకు కలిగిస్తున్నాయి. వర్షాలు కురిసినప్పుడు పెచ్చులు పడ్డాయన్న అంగన్‌వాడీ భవనంలోకి తరలించి విద్యా బోధన చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో-2 మోకా వెంకన్నబాబు దృష్టికి తీసుకువెళ్లగా కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి పంపామన్నారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు



బస్సులు లేక సాహసం

బొబ్బర్లంక మార్గంలో విద్యార్థులు బస్సులో సాహసం చేయాల్సి వస్తోంది. గురువారం ఉదయం 5.50 రావులపాలెంలో, 7.15 గంటలకు రాజమహేంద్రవరంలో బయలుదేరే బస్సులు రద్దు చేయడంతో వచ్చిన పాఠ్యు ఇన్నీకాప్. తదుపరి వచ్చిన బస్సులో ప్రమాదకరంగా వేలాడుతూ వెళ్లాల్సి వచ్చింది. డీఎం కుమార్ వద్ద ప్రస్తావించగా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం

వ్యర్థాలతో దుర్వాసన

శానపల్లిలంక పంచాయతీ కార్యాలయం సమీపంలో వ్యాపారులు చేపలు, మాంసం వ్యర్థాలను వేయడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. మరోవైపు కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపుదల చేయడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సరోవర్ రావు తెలిపారు.

- న్యూస్‌టుడే, అయినవిల్లి

కొత్త విద్యుత్తు స్తంభం ఏర్పాటు

మాకనపాలెం పరిధి కాలువ గట్టు సమీపంలోని నివాసిత ప్రాంతంలో గతంలో తుపాను తాకిడికి దెబ్బతిన్న విద్యుత్తు స్తంభం స్థానే కొత్తది ఏర్పాటు చేశారు. అక్కడి కొబ్బరి చెట్లకు కట్టిన తీగలను పూర్తిగా తొలగించి విద్యుత్తు స్తంభానికి అమర్చారు. ఇక్కడి స్థానికులకు ఎదురైన ఇబ్బంది పై 'కొబ్బరి చెట్టే.. విద్యుత్తు స్తంభాలు' శీర్షికన ఈ నెల 11న ప్రచురితమైన కథనానికి సంబంధిత ఏఈ వెంకటేశ్ స్పందించి వెంటనే చర్యలు చేపట్టడంతో సమస్యకు పరిష్కారం లభించింది.

- న్యూస్‌టుడే, మామిడికుదురు

సాహిత్య పురస్కారానికి ఎంపిక

రాజోలు, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మకమైన పైడి తెరేష్‌బాబు స్మారక సాహిత్య అవార్డుకు రాజోలుకు చెందిన దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ ఎంపికయ్యారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తాను రాసిన 'జముకు' దీర్ఘ కవిత పుస్తకానికి గాను తెలంగాణ ఉద్యమ సాహితీవేత్త పైడి తెరేష్‌బాబు స్మారక అవార్డుకు ఎంపికైనట్లు ఆయన గురువారం స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ నెల 14న గుంటూరులో జరిగే మాలల ఆత్మీయ కలయికలో మాల మహాసభ ఉభయ రాష్ట్రాల అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు చేతుల మీదుగా అందుకుంటున్నారు.

బత్తుల మురళీకృష్ణ

క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

అంబాజీపేట, న్యూస్‌టుడే: క్రైస్తవుల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీ క్రైస్తవ నాయకుడు, ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి అన్నారు. రాష్ట్ర జిల్లా స్థాయిలో నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలకు సంబంధించి బడ్జెట్ను గణేజీ కంటే భారీగా పెంచారన్నారు. పాస్టర్లకు ఇచ్చే గౌరవవేతనం విషయంలో చర్యలు, బ్యాంకు ఖాతా నంబర్లను మార్చుకునే అవకాశం కల్పించారన్నారు. అంబాజీపేటలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆడి చర్చి ప్రాపర్టీ కి సంబంధించి ఓ ప్రకటన విడుదల చేశారు. మ్యారేజ్ లైసెన్సులు త్వరితగతిన మంజూరు చేస్తున్నారన్నారు.

హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

కొత్తపేట: హిందూ సంప్రదాయాలు, ధార్మిక విలువలు, సాంస్కృతిక వైభవం, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు శిల్ప ప్రదయార్ తెలిపారు. గురువారం కొత్తపేట శిల్పకళారామంలోని సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 25న కొత్తపేట ఆర్య వైశ్య కల్యాణ మండపంలో శృంగవృక్షం పీఠాధిపతి, ధార్మిక సామాజిక పరిషత్ అధ్యక్షులు శ్రీ సాయి దత్త నాగానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో జరిగే హిందూ సమ్మేళన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్ఎస్ఎస్ సభ్యులు

నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు రూ.1,11,111 విరాళాన్ని గురువారం అందించారు. అయినవిల్లి మండలం తోటరామూడు గ్రామానికి చెందిన వి.వీరభద్రరావు, ఈశ్వరి దంపతులు ఈ విరాళాన్ని పీఠర్వో ప్రసాద్‌కు ఇచ్చారు. దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని అందించి సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

విరాళాన్ని పీఠర్వోకు అందిస్తున్న దాత

సచివాలయాలకు ప్రత్యేక డిప్యూటీ ఎంపీడీవో

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ వార్డు సచివాలయాలకు ప్రత్యేక డిప్యూటీ ఎంపీడీవోగా కె.రమేష్‌బాబు నియమితులయ్యారు. ఈయన గురువారం కేరు కొండ పంచాయతీ (గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడ నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలన్నీ సక్రమంగా అందేలా చూస్తానన్నారు. ఎంపీడీవో వెంకటరామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆర్టీసీ డ్రైవర్ తీరుపై ప్రయాణికుల నిరసన

ఆత్రేయపురం: రావులపాలెం ఆర్టీసీకి సంబంధించిన ఆర్డ డ్రైవర్ తీరుపై ప్రయాణికులు నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రావులపాలెం నుంచి ఆత్రేయపురం మీదుగా రాజమహేంద్రవరం వెళ్తున్న బస్సు గురువారం రాత్రి ప్రయాణికులు అధికంగా ఎక్కారని ఆత్రేయపురం రేవులో 20 నిమిషాలు నిలిపివేశారు. దీంతో రైలుకు వెళ్లే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు బలిమిలాడినా బస్సును ముందుకు వెళ్లనీయకుండా నిలిపివేశారు. అతని తీరుపై సర్వత్ర నిరసన వ్యక్తం చేశారు.

చౌక బియ్యం స్వాధీనం

అంతర్వేది, న్యూస్‌టుడే: మోరి గ్రామంలో రూ.87 వేల విలువైన పీడీఎస్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం మధ్యాహ్నం ఏఎస్ఓ సత్యారావు, సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అక్రమ బియ్యం రవాణా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు.

స్లూయిస్ నిర్మాణం జరిగేనా?

- న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండలం అంతర్వేది రాళ్ల కాలువపై నూతన స్లూయిస్ నిర్మాణం ఎప్పటికి జరుగుతుందోనని రైతులు ఎదురు చూస్తున్నారు. తీరప్రాంత భూములు సస్యశ్యామలంగా మారడానికి గత 50 ఏళ్ల కిందట రాళ్ల ముంపు కాలువపై స్లూయిస్ నిర్మించారు. ఇది శిథిలమై తలుపులు మూసుకుపోయి మురుగునీరు బయటకు వెళ్లకుండా నిలిచిపోయింది. దీంతో అంతర్వేదిదేవస్థానం, అంతర్వేదికర, కేశవదాసుపాలెం, శృంగవరప్పాడు, అంతర్వేదిపాలెం గ్రామాల్లో వేలు ముంపునకు గురై పంటలు పండకుండా బీడు భూములుగా మారాయి. ఇక్కడి పరిస్థితిని గమనించిన అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన స్లూయిస్ నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలు చేశారు.

శిథిలమైన అంతర్వేది స్లూయిస్

రూ.2.5 కోట్లు మంజూరు

ఇక్కడ స్లూయిస్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.2.5 కోట్లు మంజూరు చేసింది. దీనికి హెడ్‌వర్క్స్ అధికారులు టెండర్లు పిలిచి డిసెంబర్ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి కాలువలకు వరద నీటిని రాదడంతో టెండర్లు నిలిపివేశారు. దీంతో నూతన స్లూయిస్ నిర్మాణం ఎప్పటికి ప్రారంభం అవుతుందోనని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నిర్మించి ముంపు నివారణకు కృషి చేయాలని కోరుతున్నారు.

ఏఈ ఏమన్నారంటే..

దీనిపై హెడ్‌వర్క్స్ ఏఈ మూర్తిని వివరణ కోరగా టెండర్లు పిలవగా ఎవరు రాలేదని, మరోసారి పిలిచామన్నారు. దీనికి ఈ నెల 22 వరకు గడువు ఉందన్నారు. టెండర్లు పూర్తై నిర్మాణం చేపడతామని వెల్లడించారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

రావులపాలెం పట్టణం: రావులపాలెం మండలం ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం జరిగింది. రాష్ట్ర నాయకులు కె.ఎ.శేఖర్, జి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఎన్నికల్లో గౌరవాధ్యక్షుడిగా పి.మరియదాస్‌రావు, అధ్యక్షుడిగా అడపా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా పి.శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శిగా శ్రీరామచంద్రుడు, మహిళా కార్యదర్శిగా గొడ అంజలి, అభయ కన్వీనర్‌గా రమేష్‌బాబు, ఉపాధ్యాయ కన్వీనర్‌గా బి.రామచంద్రరావు, సీపీఎస్ కన్వీనర్‌గా రాంప్రసాద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ అన్నారు. అంతర్వేదిలో మండల శాఖ అధ్యక్షుడు పోతురాజు సురేష్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. మండలం, గ్రామస్థాయి శ్రేణులు, బూత్ కమిటీలు గ్రామాల్లో తిరిగి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శివరామకృష్ణంరాజు, సూర్యప్రకాశరావు, బొంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భవానీల ఇరుముడుల కార్యక్రమం

మలికిపురం: స్థానిక భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. మంగళవల్లి పవన్ శర్మ ఆధ్వర్యంలో ముందుగా ప్రత్యేక పూజలు చేసి విజయవాడ బయలుదేరి వెళ్లారు.

సీసీరోడ్డు పనులకు భూమిపూజ

మామిడికుదురు, న్యూస్‌టుడే: లూటుకుర్రు పరిధి ఎన్టీఆర్ కాలనీ నుంచి రూ.50 లక్షల నరేగా నిధులతో సుమారు 800 మీటర్ల మేర చేపట్టిన సీసీ రోడ్డు పనులకు స్థానిక సర్పంచి, నియోజకవర్గ సర్వంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు గురువారం భూమిపూజ చేశారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కృషితో నిధులు మంజూరయ్యాయన్నారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

నవోదయ పరీక్షకు రెండు కేంద్రాలు

యానాం, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు (జేఎన్‌వీఎస్‌టీ-2026) యానాంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ ఎస్.ఎస్.పీ కీర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 10.45 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు గంట ముందు కేంద్రాలకు చేరుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. ఒరిజినల్ ఆధార్ కార్డు, హాల్ టికెట్ విధిగా తీసుకురావాలన్నారు. హాల్ టికెట్ అందనివారు జేఎన్‌వీఎస్‌టీ ఇన్‌ఛార్జి కె.రమేష్‌ను 85550 22122 నంబరులో సంప్రదించాలని కీర్తి తెలిపారు. యానాంలో నవోదయ పరీక్షకు బాలురు 178, బాలికలు 196 హాజరుకానున్నారని చెప్పారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం: టమాట- 36, వంకాయలు నలుపు - 36, వంకాయలు తెలుపు - 30, బెండకాయలు - 60, పచ్చిమిర్చి- 45, కాకరకాయ - 40, బీరకాయలు - 58, కాలీఫ్లవర్ -26, క్యాబేజీ - 32, క్యారెట్ - 52, దొండకాయలు - 34, బంగాళదుంపలు - 25, ఉల్లిపాయలు - 18, 27, గోరుచిక్కుడు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 58, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 48, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 90, చిలకడ దుంపలు - 45, గుమ్మడి -30, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు - 75, నిమ్మకాయలు - 30, మామిడికాయ - 70. ఒక్కొక్కటి చొప్పున ఆనపకాయ - 25, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -15, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 15, కొబ్బరికాయ - 20.

రహదారుల నాణ్యతకు ప్రాధాన్యం

అల్లవరం, న్యూస్‌టుడే: జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న రహదారుల నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం అల్లవరం మండలం ఎంట్రుకోడులో ఆధునిక సాంకేతికతతో నిర్మిస్తున్న రహదారి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

రహదారి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

రోడ్డు నిర్మాణంలో క్యూరింగ్ మ్యాటల్ వినియోగం పెరిగితే స్థానికంగా యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఇటీవల అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. సర్పంచి తిక్కిరెడ్డి శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఎస్ఈ కృష్ణారెడ్డి, డీఈఈ అన్నం రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి: ఓడలరేవులో రహదారిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. పంచవటి డ్రెయిన్ వంతెన నుంచి ఒఎన్‌జీసీ క్షేత్రం వరకు అభివృద్ధి చేస్తున్న రహదారి పనులను ఆయన పరిశీలించారు. రహదారి విస్తరణకు సహకరించాలని గ్రామస్థులను కోరారు. ఆయన వెంట కొల్లు విష్ణుమూర్తి, లెనిన్ బాబు, తదితరులు ఉన్నారు.

మొండి గోడలకు మోక్షం ఎప్పుడో..?

అసంపూర్తిగా దర్శనమిస్తున్న ఆర్‌ఎస్‌కే, హెల్త్‌క్లినిక్, సచివాలయ భవనాలు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో సచివాలయ, రైతు భరోసా, గ్రామ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుకు హడావుడి చేశారు. భవన నిర్మాణాల మంజూరుకు ఉత్తర్వులు ఇచ్చారు. ఎక్కడికక్కడ పునాదులు వేసిన తర్వాత నిధులు విడుదల విషయంలో చేతులు ఎత్తేశారు. గుత్తేదారులు పనులు నిలిపివేయడంతో ప్రతి గ్రామంలో భవనాలు మొండిగోడలతో దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.

నియోజకవర్గంలో భవన నిర్మాణాలు ఇలా..

మండలం	సచివాలయం	ఆర్‌బీకే	హెల్త్‌క్లినిక్
ముమ్మిడివరం	14	10	9
ఐ.పోలవరం	20	12	14
కాట్రేనికోన	18	12	15

ఇదీ పరిస్థితి..

ముమ్మిడివరం నియోజకవర్గంలో ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన మండలాల్లో 124 గ్రామ సచివాలయ, రైతు భరోసా, గ్రామ ఆరోగ్య కేంద్రాలకు 2021లో శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. వాటిలో చాలా భవన నిర్మాణాలు పునాది స్థాయిలో నిలిచిపోగా.. కొన్ని స్లాబుల వరకు తీసుకువచ్చి వదిలేశారు. కొన్ని గ్రామాల్లో భవన నిర్మాణాలు 90 శాతం వరకు పనులు పూర్తికాగా.. నిధుల లేమితో అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి.

65 పునాది దశలోనే..

వైకాపా పాలనలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులను ఈ భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు.

క్రవిరావనిరేవు గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం ఇలా..

ఆ నిధులు దారి మళ్లించడంతో చేసిన పనులను బిల్లులు రాక.. పనులు చేపట్టిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, గుత్తేదారులు వాటిని మధ్యలోనే వదిలేశారు. నియోజకవర్గంలో రూ.36.40 కోట్లతో ఈ పనులు చేపట్టగా.. వాటిలో స్లాబ్ వరకు 20 భవనాలు మాత్రమే పూర్తయ్యాయి. 65 భవన నిర్మాణాలు పునాది స్థాయిలోనే నిలిచిపోయాయి.

90 శాతం వరకు..

ముమ్మిడివరం మండలంలోని క్రవిరావనిరేవులో గ్రామ సచివాలయ, ఆర్‌ఎస్‌కే భవన నిర్మాణ పనులు 90 శాతం వరకు పూర్తయ్యాయి. గేదెల్లంకలో రైతు సేవా కేంద్రం పనులు స్లాబు వరకు చేశారు. ఇలా నియోజకవర్గంలో ఈ దశలో 20 వరకు భవనాలు ఉన్నాయి. వీటిపై దృష్టి సారించి నిధులు మంజూరు చేస్తే గ్రామంలో ప్రభుత్వ భవనం అందుబాటులోకి వస్తుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

నిర్మాణానికి చర్యలు

ఈ భవనాల పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. 90 శాతం వరకు పూర్తయిన వాటికి సంబంధించి మిగిలిన పనులు పూర్తి చేయడానికి ఆయా గ్రామ పంచాయతీలు నిధులు కేటాయించాలని కోరుతున్నాం. త్వరలోనే అసంపూర్తి భవన నిర్మాణాలను పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం.

-శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డీఈఈ, ముమ్మిడివరం

యానాం పురపాలక కమిషనర్‌గా రాఘవన్

యానాం, న్యూస్‌టుడే: యానాం పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా ఐ.రాఘవన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన అరుల్ ప్రకాశం గతేడాది సెప్టెంబర్‌లో గురికావడంతో సూపరింటెండెంట్ బండలపల్లి రామకృష్ణ, అధ్యక్ష మల్లికార్జునరావు కమిషనర్లుగా వ్యవహరించారు.

బెయిల్ రాకుండా చూడాలని వినతి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కొంకాపల్లికి చెందిన కందికట్ల శ్రీనివాస్ హత్య కేసులో ప్రధాన నిందితులకు బెయిల్ రాకుండా చూడాలని ఆయన భార్య దేవి కోరారు. గురువారం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కేసు విచారణ బాధ్యత నుంచి పట్టణ సీఐ వీరబాబును తప్పించి వేరే అధికారికి అప్పగించాలని కోరారు.

విభిన్న ప్రతిభావంతులు క్రీడల్లో రాణించాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లోనూ ముందుంటారని జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు పేర్కొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో, అధికారులు

అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల చిన్నారుల క్రీడల పోటీలను డీఈవో నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. డీఈవో మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సమగ్ర శిక్ష ఏపీసీ జి.మమ్మీ, సమగ్ర శిక్షా ఏపీవో రంగారావు, సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ ఎంవీ సత్యనారాయణ, డీవైఈవో సూర్యప్రకాశరావు, సుబ్రహ్మణ్యం, భీమరావు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పరుగు పోటీలో విభిన్న ప్రతిభావంతులు

దేశాభివృద్ధిలో ఆర్‌ఎస్‌ఎస్ కీలక పాత్ర

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టడంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) కీలక పాత్ర వహిస్తోందని జిల్లా సంఘ సంచాలకులు డాక్టర్ గోడి గంగరాజు పేర్కొన్నారు. అమలాపురం గ్రాండ్ పార్కు వేదిక మందిరంలో జిల్లా సమ్మేళన కార్యక్రమం గురువారం నిర్వహించారు.

మాట్లాడుతున్న సంఘ సంచాలకుడు గంగరాజు

ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహకుడు ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్‌ను మారుమూల ప్రాంతాలకు విస్తరించడం కోసం కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బులుసు జగదీష్, జిల్లా ప్రచార్ ప్రముఖ్ సర్వప్ జిల్లా సేవా ప్రముఖ్ పులిమె రాజా, భానుప్రకాష్, డాక్టర్ వెన్నా శ్రీహరి, కముజు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల రక్షణే ప్రథమ కర్తవ్యం

మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్. చిత్రంలో సీఐలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మహిళా పోలీసులు.. పాఠశాలలకు వెళ్లే ఆడపిల్లల రక్షణను చూడాలని డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ సూచించారు. అమలాపురం శ్రీసత్యసాయి వేదిక మందిరంలో పట్టణ సీఐ వీరబాబు, రూరల్ సీఐ ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ మహిళా పోలీస్ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చరవాణి, సామాజిక మాధ్యమాల వల్ల నష్టాలను వారికి వివరించాలన్నారు.

ఎప్పటికి పూర్తి చేస్తారో..?

మండల కేంద్రం ఉప్పలగుప్తం సచివాలయం-2 పరిధిలో గత ప్రభుత్వ హయాంలో తలపెట్టిన వెల్‌నెస్ సెంటర్ భవన నిర్మాణ పనులు రెండేళ్లుగా నిలిచిపోయాయి. వైద్య సిబ్బంది ప్రస్తుతం వసతులు లేని కమ్యూనిటీ భవనంలో విధులు నిర్వర్తిస్తున్నారు. భవనం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. భవన నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ రాజ్ జేఈ రాధాకృష్ణ వద్ద ప్రస్తావించగా ఆగిన ఆరోగ్య భవనాల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. –న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

చెదురుతున్న రాతికట్టు

కాట్రేనికోన మండలం గచ్చకాయలపోరలో సముద్రపు పర్యాటకానికి ఆనుకుని ఉన్న రోడ్డు కోతకు గురవ్వకుండా గతంలో నిర్మించిన రాతి కట్టుబడి కొన్నిచోట్ల అలల తాకిడికి పాడవుతోంది. సుమారు పదిహేనేళ్ల క్రితం రోడ్డు కోతకు గురవ్వకుండా గట్టు అంచున రాతికట్టుబడిని నిర్మించారు. దీనికి మరమ్మతులు చేపట్టకపోతే రోడ్డు సైతం పాడయ్యే అవకాశం ఉంది. అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు – న్యూస్‌టుడే, కాట్రేనికోన

అసంపూర్తిగా తాగునీటి ట్యాంకు నిర్మాణం

అమలాపురం మండలం చిందాడగరువు న్యూకాలనీలో తాగునీటి ట్యాంకు నిర్మాణం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గతేడాది ఇక్కడ నిర్మాణ పనులు ప్రారంభించగా ఇప్పటికీ తాగునీటి ట్యాంకు అందుబాటులోకి రాని పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతంలో గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. తాగునీటి ట్యాంకును పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో నీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

యానాం, న్యూస్‌టుడే: యానాం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ గురువారం భూమి పూజ చేశారు. బెజవాడ గార్డెన్‌లో రూ.16,95,675, గోపాల్ నగర్‌లో రూ.15,34,016, శ్రీరామ్ నగర్‌లో రూ.21,87,093, కనకాలపేట తిరుమలనాయుడు కాలనీలో రూ.18,72,130, మత్స్యకార పేటలో రూ.4,70,004తో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, ఏఈలు జ్యోతిరాజు, కుమార్, ఆదిబాబు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస అశోక్

సాయ్ వసతిగృహ నిర్మాణస్థలం పరిశీలన

యానాం, న్యూస్‌టుడే: సుమారు రూ.5 కోట్ల వ్యయంతో గోపాల్‌నగర్ వెనుక నిర్మిస్తున్న సాయ్ క్రీడాకారుల వసతిగృహం స్థలాన్ని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు గురువారం పరిశీలించారు. ఆయుష్ ఆసుపత్రి భవన ప్రదేశాల్ని ప్రజాపనులశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. సాయ్ హాస్టల్ స్థలంలో సుబ్బమ్మతల్లిగా కొలుచుకునే వేపచెట్టును చేర్చి మరో వేపమొక్కను మల్లాడి నాటారు. ఇన్‌ఛార్జి ఈఈ కే జ్యోతిరాజు, జేఈ బి.ప్రసాద్, దవులూరి సత్తిబాబు, వేగేశ్న భాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు. ● స్థానిక యర్రాగార్డెన్లో సోమవారం నిర్వహించనున్న ఐక్య గ్రాండ్ క్రిస్మస్ గోడపత్రికను మల్లాడి కృష్ణారావు, దొమ్మేటి శామ్యూల్‌సాగర్, యానాం, తాళ్లరేవు పాస్టర్లు ఆవిష్కరించారు.

శాయ్ వసతిగృహం వద్ద మొక్క నాటుతున్న మల్లాడి

నిబంధనలు పాటించకుంటే చర్యలు: వాహన తనిఖీ అధికారి

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రాంతంలోకి ప్రవేశించే వాహనాలు పుదుచ్చేరి రవాణాశాఖ నిర్దేశించిన స్థానిక పర్మిట్ చెల్లించాలని, నిబంధనలు కచ్చితంగా పాటించాలని వాహన తనిఖీ అధికారి అరుళలగన్ స్పష్టం చేశారు. బుధవారం, గురువారం రాత్రిళ్లు స్థానిక ఏటిగట్టు రహదారి, ద్రాక్షారామ రోడ్డు పరిసరాలలో పలు వాహనాల్ని ఆపి తనిఖీ చేశారు. వాహన రవాణా చట్టాల్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. తనిఖీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ నరేంద్రనాథ్ పాల్గొన్నారు. కొన్ని నెలలుగా రవాణాశాఖాధికారి స్థానికంగా లేకపోవడంతో అనేక వాహనాలు ట్రాన్స్‌పోర్టు పర్మిట్ చెల్లించకుండా యానాంలోకి రాకపోకలు సాగిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. దీని నివారణకు ఆయన ఆకస్మిక తనిఖీలు మొదలుపెట్టారు.

దర్గా వద్ద ముకరం హుస్సేన్, తెదేపా నాయకులు

ఖాజాబాబా ఉర్సు ఉత్సవాలు

అమలాపురం పట్టణం : స్థానిక ముస్లింవీధిలో హజరత్ ఖాజాబాబా 68వ ఉర్సు ఉత్సవాలు నిర్వహించారు. ముకరం హుస్సేన్, షేక్ బాషాజాన్, సాజిద్, మహ్మద్ అమీర్, ఆజం, బషీర్, హామిద్, ఫిరోజ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాలపై మా పేర్లొద్దు

ప్రజలకు తాగునీరందించండి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణాలు నేటికీ పూర్తికాలేదు. వాటి శిలాఫలకాలపై మా పేర్లొద్దు.. దయచేసి ప్రజలకు తాగునీరందించండి... నేను ఎంపీటీసీగా గెలిచిన ఊరిలో రోడ్లకు గుంతలు సైతం పూడ్చించుకోలేకపోతున్నాను.. ఈ పదవి ఎప్పుడైపోతుందా అని ఎదురుచూస్తున్నానంటూ అమలాపురం ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి (వైకాపా) ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ భాగ్యలక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. గత సమావేశంలో మేము చెప్పిన సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు శ్రీహరిరామ్‌గోపాల్ విద్యుత్తు ఏఈ సుగుణను నిలదీశారు. సమనస గురివింతగుంట ప్రాంతంలో లోఓల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

తాగునీటి ట్యాంకులు పూర్తి చేయాలని ఏఈ చినబాబుకు చేతులు జోడించి నమస్కరిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

ఇళ్లస్థలాల మాటేంటి..

గత అయిదేళ్ల కాలంలో నిరుపేదలకు పలు ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిని చూపించకపోవడంతో ప్రజాప్రతినిధులను లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారని ఎంపీపీ భాగ్యలక్ష్మి ఏఈ వినయ్‌వర్మను ప్రశ్నించారు. ఆ సమస్య రెవెన్యూ పరిధిలో ఉందని ఆయన బదులిచ్చారు. తాండవపల్లిలో 50 ఎకరాల స్థలం కొనుగోలు చేసి లబ్ధిదారులకు ఇవ్వకుండా వదిలేశారని ఎంపీటీసీ సభ్యుడు రేవు శ్రీనుబాబు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో నిర్మాణ దశలో ఉన్న 32 తాగునీటి ట్యాంకులను ఎప్పుడు అందుబాటులోకి తీసుకొస్తారని జడ్పీటీసీ సభ్యుడు శ్రీహరిరామ్‌గోపాల్, ఎంపీపీ భాగ్యలక్ష్మి ఏఈ చినబాబును ప్రశ్నించగా.. గుత్తేదారులకు బిల్లులు రావడం లేదని పనులు నిలిచిపోయాయని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అమలాపురం బస్టాండ్ నుంచి ఈదరపల్లి వంతెన వరకు ఉండే ప్రధాన రహదారిలో మురుగునీరు ముంచెత్తుతోందని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వైస్ ఎంపీపీ పోలమూరి బాలకృష్ణ కోరారు. సర్వసభ్య సమావేశానికి ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి మండల స్థాయి అధికారులు రాకపోవడంతో ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. సమావేశానికి ముందుగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2026-27కు సంబంధించిన ఆదాయం రూ.1,05,32,85,473లు ఉండగా.. వ్యయం రూ.1,05,31,48,473లు చూపించి రూ.1,37,000లను మిగులు బడ్జెట్‌గా ప్రకటించారు. సమావేశంలో ఎంపీడీవో బాబ్జీరాజు, వైఎస్ ఎంపీపీలు పోలమూరి బాలకృష్ణ, అడపా సుబ్రహ్మణ్యం, ఏవో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేరూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పేరూరు పంచాయతీ పరిధిలోని తోట్లపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు డాక్టర్ మహ్మద్ హసన్ కంటి పరీక్షలు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎన్.దుర్గారావు, కళాశాల ప్రిన్సిపల్ జె.వి.జి.రామారావు, ఏవో కృష్ణారావు, పీడీ రవిసుధీర్, పంచాయతీ కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యుడు

మైక్రో లెర్నింగ్ సెంటర్‌ను వినియోగించుకోవాలి

కాట్రేనికోన, న్యూస్‌టుడే : మలబారు గ్రూపు చారిటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మైక్రో లెర్నింగ్ సెంటర్(ఎమ్మెల్సీ)లను విద్యార్థులంతా వినియోగించుకోవాలని మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు గంటి సుధాకర్, చారిటీ ప్రతినిధి అమీన్ తెలిపారు. మలబారు గ్రూపు చారిటీ సంస్థ ఆర్థిక సహాయంతో కాట్రేనికోనలోని వెంకమ్మచెరువు, చెంచులగరువు గ్రామాల పిల్లలకు సాయంత్రం వేళ నిర్వహించే ఉచిత ట్యూషన్ కేంద్రాలను గురువారం ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు అమీన్, మణికంఠ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు విద్యలో మెళకువలు నేర్పిస్తూ, నైపుణ్యం పెంచేలా శిక్షణ పొందిన సిబ్బందిని నియమించి ట్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో పిల్లలకు చదువుతోపాటు ప్రతిరోజు కోడిగుడ్డు, పాలు అందిస్తారన్నారు. కాట్రేనికోనలో త్వరలో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శిథిల భవనాల్లో తరగతులు

న్యూస్‌టుడే, కాట్రేనికోన

కాట్రేనికోన మండలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరాయి. పెచ్చులూడి ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యాయులు, పిల్లలు భయాందోళనలో ఉన్నారు. వీటికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఈ పాఠశాలల్లో..

● గచ్చకాయలపోర జడ్పీఉన్నత పాఠశాలలో 145 మంది చదువుతున్నారు. ఇక్కడ రెండు అంతస్థుల పాఠశాల భవనం శిథిలస్థితికి చేరి పలుచోట్ల పెచ్చులూడుతోంది. భవనం వెనుక స్లాబ్, ముందు కారిడార్, కొన్ని తరగతి గదులు, మెట్ల వద్ద పెచ్చులూడి ఇనుప ఊచలు బయటపడ్డాయి. నాడు-నేడు రెండో విడతలో చేపట్టిన పనులు అసంపూర్తిగా నిలవడంతో ఇబ్బందికరంగా మారింది. తాగునీటి సమస్య ఉంది. టాయిలెట్లు, వంటగది నిర్మాణం మధ్యలోనే నిలిచాయి.

● కాట్రేనికోన జడ్పీపాఠశాలలో సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన స్టాఫ్, కార్యాలయ భవనం శిథిలస్థితికి చేరి ప్రమాదకరంగా ఉంది. వర్షాల వేళ నీరంతా స్లాబ్ నుంచి లీకవుతోంది. నూతన భవనం నిర్మించాల్సి ఉంది. ఇక్కడ చేపట్టిన అదనపు తరగతుల భవనాలు నిర్మాణంలో నిలిచాయి.

● మర్లచెరువులో పాఠశాల భవనం రెండో అంతస్తు పెచ్చులూడి ఇనుప ఊచలు బయటపడ్డాయి. సాపేవారి జడ్పీపాఠశాలలో చేపట్టిన అదనపు తరగతుల భవనం పునాది దశలో నిలిచిపోవడంతో ఇనుప ఊచలు వర్షానికి తడిచి ఎండకు ఎండుతూ తుప్పు పట్టి పాడవుతున్నాయి.

గచ్చకాయపోరలో తరగతిగదిలో పెచ్చులూడుతున్న స్లాబ్

డీఈవోను కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన పి.నాగేశ్వరరావును ఏపీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ప్రతినిధులు గురువారం ముమ్మిడివరంలోని విద్యా శాఖ కార్యాలయంలో కలిశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎన్ మునేశ్వరరావు డీఈవోను సత్కరించారు. జిల్లా విద్యాభివృద్ధికి ఏపీ ఉపాధ్యాయ ఫెడరేషన్ పూర్తిగా సహకరిస్తుందన్నారు. ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జీవీవీ సత్యనారాయణ, జిల్లా అదనపు కార్యదర్శి గుత్తాల వెంకటేశ్వరరావు, ఎన్.సత్యనారాయణ, మోకా ప్రకాష్ తదితరులు ఉన్నారు.

డీఈవోను సత్కరిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

మత్స్యకారుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఉప్పలగుప్తం, అల్లవరం, న్యూస్‌టుడే: మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు అన్నారు. ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం, ఎన్.కొత్తపల్లి, రాఘవులపేట, వాసాలతిప్ప గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పేరుతో నిధులు దుర్వినియోగం చేసిందన్నారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియుల కార్పొరేషన్ డైరెక్టర్ లంకే భీమరాజు, ముదే ఏడుకొండలు, లంకే సహదేవుడు, మల్లాడి వెంకటరమణ, అంగాని వీరవెంకటసత్యనారాయణ, అంగాని గంగాధర్, ఆకుల జగపతి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ●రాష్ట్రంలో మత్స్యకారుల అభ్యున్నతి తెదేపా ప్రభుత్వంలోనే సాధ్యమని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ పెద్దిరాజు అన్నారు. గురువారం ఆయన అల్లవరం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించారు. కొల్లు విష్ణుమూర్తి, మల్లాడి భాను, ఉమామహేశ్వరరావు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.యానాంలో మత్స్యకారులతో మాట్లాడుతున్న పెద్దిరాజు

ఎస్.యానాం బీచ్‌లో అభివృద్ధి పనులు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల నేపథ్యంలో ఎస్.యానాం తీరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గురువారం పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి నిర్మిస్తున్న ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం, బీచ్ రెస్టారెంట్, ఆడిటోరియం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తాబత్తుల కరణ్, పలచోళ్ల పద్మనాభం, చీకట్ల శ్రీను, వాసు, వర్మ, పీఆర్ జేఈ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

బాస్కెట్‌బాల్ పోటీలో ద్వితీయ స్థానం

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి కాలాపేటలోని పిమ్స్ వైద్య కళాశాలలో పాండిచ్చేరి ఇంటర్‌కాలేజియేట్ బాస్కెట్‌బాల్ టోర్నమెంటును మూడు రోజులు పాటు నిర్వహించారు. పోటీల్లో డాక్టర్ ఎస్సార్కే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి గురువారం తెలిపారు. తొమ్మిది మంది క్రీడాకారుల జట్టుకు కోచ్ చింతం అజయ్, ఫిజికల్ డైరెక్టర్ కొప్పనాతి భాస్కర్ అడుగడుగునా ప్రోత్సాహం అందించారన్నారు.

బహుమతి అందజేస్తున్న పిమ్స్ వైద్యకళాశాల ప్రతినిధులు

(c) eenadu

మండపేట

•మండపేట •రామచంద్రపురం

పంచాయతీ గ్రేడ్-I కార్యదర్శిగా సుధారాణి

రాయవరం: రాయవరం పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా ఎస్.సుధారాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని కూర్మాపురం పంచాయతీ గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఆమె పదోన్నతితో బదిలీపై రాయవరం వచ్చారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణపై దృష్టిపెట్టి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఎంపీడీవో ఎన్.కీర్తిస్పందన, మండల పరిషత్తు అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు రూ.1,11,111 విరాళాన్ని గురువారం అందించారు. అయినవల్లి మండలం తోతారాముడు గ్రామానికి చెందిన వి.వీరభద్రరావు, ఈశ్వరి దంపతులు ఈ విరాళాన్ని పీఆర్వో ప్రసాద్‌కు ఇచ్చారు.

హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

కొత్తపేట: హిందూ సంప్రదాయాలు, ధార్మిక విలువలు, సాంస్కృతిక వైభవం, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు శిల్పి వుడయార్ తెలిపారు. గురువారం కొత్తపేట శిల్పకళారామంలోని సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 25న కొత్తపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శృంగవృక్షం పీఠాధిపతి, ధార్మిక సామాజిక పరిషత్ అధ్యక్షులు శ్రీ సాయి దత్త నాగనంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో జరిగే హిందూ సమ్మేళన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ : 80085 74192 ద్వారపూడి : 91543 96553

మురుగు పారుదలకు చర్యలు..

సమస్య: మండపేట మండలం కేశవరం దేవుడుతాళ్లకాలనీ రెండో వీధి డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడంలేదు. తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. **- వి.శ్రీనివాస్, కేశవరం**

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎన్.సుబ్బారావుకు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి మురుగుపారుదలకు చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, ద్వారపూడి**

సమస్య: అన్నక్యాంటీన్‌లో మధ్యాహ్నం రూ.5 టిక్కెట్ కొని క్యూలో వెళితే అన్నంతో పాటు కూర, సాంబార్ తక్కువ వడ్డిస్తున్నారు. తక్కువ వడ్డించారని అడగ్గా నిర్వాహకులు దుర్భాషలాడి అవమానకరంగా మాట్లాడారు. **- అంగర పురుషోత్తం, మండపేట**

సమాధానం: ఘటనపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటాం. **- టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట**

- న్యూస్‌టుడే, మండపేట

పిచ్చిమొక్కలు తొలగించారు..

స్పందనకు పందనం

ద్వారపూడి: మండపేట మండలం ద్వారపూడి స్టేట్ బ్యాంక్ సమీపంలోని విద్యుత్తు నియంత్రిక చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను అధికారులు గురువారం తొలగించారు. నియంత్రిక చుట్టూ మొక్కలు, పొదలు పెరగడంతో విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని బ్యాంక్‌కు వచ్చే ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారని గురువారం 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి విద్యుత్తు శాఖ ఏఈ రవికుమార్ స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి నియంత్రిక చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించే పనులు చేయించారు.

బాటలు బాగవుతున్నాయి..

• రామచంద్రపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు రోడ్లకు మహర్దశ పట్టనుంది. నియోజకవర్గంలో కాజులూరు, కె.గంగవరం, రామచంద్రపురం మండలాల పరిధిలో 13 రహదారుల అభివృద్ధికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి రూ.22.22 కోట్లు మంజూరయ్యాయని మంత్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత 18 నెలల్లో రూ.150 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో కాజులూరు మండలంలో రూ.15.97 కోట్లతో తొమ్మిది రోడ్లు, కె.గంగవరం మండలంలో రూ.4.76 కోట్లతో మూడు రోడ్లు, రామచంద్రపురం మండలంలో రూ.1.49 కోట్ల వ్యయంతో ఒక రహదారి నిర్మాణం చేపడతామని వివరించారు. వైకాపా పాలనలో నిర్లక్ష్యం చేసిన కారణంగా ఏర్పడిన గుంతల రోడ్ల నుంచి విముక్తి కలుగుతుందన్నారు. కొత్త రోడ్ల నిర్మాణంతో నియోజకవర్గం సరికొత్త రూపు దాల్చుతుందని మంత్రి పేర్కొన్నారు.

కాజులూరులో..

కాజులూరు మండలం అడ్రంగి నుంచి దుగ్గుదూరుకు రూ.4.9 కోట్లు, ఆర్యవటం నుంచి వయా జగన్నాథగిరి మామిడాడ, తర్లంపూడి రోడ్డుకు రూ.2.61 కోట్లు, తుమ్మలపల్లిలంక నుంచి మతుకుమిల్లి వయా ఆర్యవటం బంధనపూడి రోడ్డుకు రూ.2.51 కోట్లు, గొప్పిరేవు నుంచి పల్లిపాలెం వయా నామవానిపాలెం రహదారికి రూ.1.78 కోట్లు, కోలంక నుంచి చలివేంద్రపాడుకు రూ.1.14 కోట్లు, కోలంక నుంచి పెదలంక రూ.49 లక్షలు, పల్లిపాలెం నుంచి ఎర్రగుంటపేటకు రూ.68 లక్షలు, వై.డి.రోడ్డు నుంచి పొలమూరుపాడుకు రూ.47 లక్షలు వెచ్చించి బాటలు నిర్మిస్తున్నారు.

రామచంద్రపురంలో..

రామచంద్రపురం మండలంలో కాకినాడ నర్సాపురం ఫెర్రీ రోడ్డు, వెంకటాయపాలెం నుంచి గణపతినగరం మార్గాన్ని రూ.1.49 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. కె.గంగవరం మండలంలో రూ.4.78 కోట్లతో కేఎన్ఎఫ్ (కాకినాడ నర్సాపురం ఫెర్రీరోడ్డు) నుంచి సుందరపల్లి కొత్తకోటకు రూ.1.92 కోట్లు, పేకేరు నుంచి పొలమూరుపాడు వయా దుగ్గుదూరుకు రూ.1.48 కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కొత్తకొంపలు వయా కుడుపూరు సావరం వరకు రూ.1.36 కోట్లతో మార్గాలను ఆధునికీకరిస్తామని మంత్రి పేర్కొన్నారు.

అభివృద్ధి చెందనున్న ఆర్యవటం మతుకుమిల్లి రోడ్డు

మండపేటలో రూ.22.76 కోట్లతో అభివృద్ధి..

మండపేట: మండపేట నియోజకవర్గం పరిధిలో పంచాయితీ రాజ్ శాఖకు చెందిన పలు లింకురోడ్ల నిర్మాణానికి రూ.22.76 కోట్లు మంజూరయ్యాయని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నిధులు విడుదలకు సంబంధించి ఉత్తర్వులు జారీచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణను ఆయన అభినందించారు.

కౌమార బాలికలకు అవగాహన

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కౌమార దశలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై ద్వారపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు కెనడాలోని గైనకాలజీ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు పాలడుగు శారదశ్రీ గురువారం అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం కోసం పాటించాల్సిన జాగ్రత్త చర్యలు వివరిస్తూ ముద్రించిన పుస్తకాలను బాలికలకు అందించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ కంకటాల మురళీ, హెచ్ఎం బత్తిన రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు పుస్తకాలు అందిస్తున్న వైద్యురాలు శారదశ్రీ

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు

ఎమ్మెల్యేకు సత్కారం

మండపేట, న్యూస్‌టుడే: మండపేట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ స్థాయి పెంపునకు కృషిచేసిన రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును కౌన్సిలర్లు గురువారం సత్కరించారు. రాబోయే రోజుల్లో ఎక్కువ నిధులు వచ్చి పట్టణం మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసేలా కృషిచేసినందుకు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి సత్కారం చేశారు.

నగర పంచాయతీగా గుర్తించండి..

కలెక్టర్‌కు ద్రాక్షారామ సర్పంచి అరుణ వినతి

కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న సర్పంచి అరుణ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: దేశంలోని 18 శక్తిపీఠాల్లో 12వ పీఠంగా, పంచారామ క్షేత్రాల్లో ప్రముఖమైందిగా, త్రిలింగ దేశాల్లో ఒకటిగా ప్రసిద్ధికెక్కిన ద్రాక్షారామను పంచాయతీ నుంచి నగర పంచాయతీ స్థాయికి పెంపు చేయాలని కోరుతూ సర్పంచి కొత్తపల్లి అరుణ కలెక్టర్ మహేష్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. జనాభాపరంగా మున్సిపాలిటీకి ఏమాత్రం తక్కువ లేదని ఆమె లెక్కలతో సహా వివరించారు. గతంలో మున్సిపాలిటీగా ఉండగా స్థాయి తగ్గించారని, అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

పదేళ్లు మున్సిపాలిటీగా..

ద్రాక్షారామ 1956 నవంబరు నుంచి 1964 డిసెంబరు వరకు మున్సిపాలిటీగా కొనసాగింది. అప్పట్లో చుట్టూ ఉన్న వెలంపాలెం, తోటపేట, జగన్నాయకులపాలెం, అన్నాయిపేట గ్రామాలను కలిపి పట్టణంగా ప్రకటించారు. మున్సిపల్ ఛైర్మన్‌గా వెలంపాలేనికి చెందిన డా.కళా సుబ్బారావు వ్యవహరించారు. ఆయన పదవీ కాలం ముగిసిన తరవాత రాజకీయ కారణాలతో పంచాయతీగా మార్పు చేశారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ప్రస్తుతం పంచాయతీగా ఉన్న ద్రాక్షారామకు భక్తుల తాకిడి పెరుగుతోంది. అయితే అందుకు తగిన వసతులు లేవు. ఎక్కడికక్కడ ఆక్రమణలు పెరిగి రహదారులు కుంచించుకుపోతున్నాయి. ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ రాజకీయ పలుకుబడి ఉన్నవారు నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిని తొలగించడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేసి నగర పంచాయతీగా ప్రకటిస్తే అభివృద్ధికి నిధులు సమకూరతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమీప గ్రామాలను విలీనం చేసి మున్సిపాలిటీగా స్థాయిని పెంచితే గ్రామం అభివృద్ధి చెందుతుందని, భక్తులకు కనీస వసతులు సమకూరుతాయని సర్పంచి అరుణ కలెక్టర్‌కు వివరించారు. త్వరలోనే పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసి నగర పంచాయతీ ప్రతిపాదనను ఆయన దృష్టికి తీసుకువెళతానని పేర్కొన్నారు.

కాకినాడ జిల్లాలో చేర్చితేనే భవిష్యత్తు

సంతకాల సేకరణ, పోస్ట్‌కార్డుల ఉద్యమంలో అఖిలపక్ష నేతలు

సంతకాలు సేకరిస్తున్న ఐకాస నాయకులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ పురపాలక సంఘం కార్యాలయం ఎదుట అఖిలపక్ష ఐకాస కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కోకన్వీనర్ బత్తుల సిద్ధు ఆధ్వర్యంలో గురువారం సంతకాల సేకరణ, పోస్ట్‌కార్డు ఉద్యమం కొనసాగించారు. ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని కాకినాడ జిల్లాలో విలీనంతోనే రామచంద్రపురం నియోజకవర్గానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. దాదాపు అయిదు నెలల కాలంలో ఉద్యమాలు, 52 గ్రామ పంచాయతీలు రెండు మండల ప్రజా పరిషత్, రామచంద్రపురం పురపాలక సంఘం విలీనం కోరుతూ తీర్మానాలు చేసినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ దీనిపై దృష్టి సారించాలని కోరారు. కాకినాడ జిల్లాలో విలీనం చేయకపోతే రామచంద్రపురం కె.గంగవరం మండలాలు దిక్కులేనివిగా మారే ప్రమాదం ఉందని, రెవెన్యూ డివిజన్ కూడా క్రమంగా కోల్పోయే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం విలీన ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మలపాటి సత్యనారాయణ, రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమశంకరం, ఐఎఫ్‌టీయూ నాయకులు దేవా రాజారెడ్డి, కాపవరం సాయికులు విష్ణు, షేక్ వల్లి, న్యాయవాదులు గంగాధర్, శేషు, కె.సత్యనారాయణ, షేక్ శ్రీనివాస్, దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు మల్లాడి ఆహ్వానం

మండపేట: యానాం మాజీ మంత్రి, దిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు గురువారం మండపేట విచ్చేశారు. యానాంలో నిర్మించిన వైఎస్సార్ స్మృతి మందిరాన్ని ఈనెల 21వ తేదీన ప్రారంభిస్తున్నామని, కార్యక్రమానికి విచ్చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరిని ఆహ్వానించారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ, శివకోటి శేషసుబ్రహ్మణ్యం, సొసైటీ మాజీ అధ్యక్షుడు పెంకే గంగాధర్ తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

రావులపాలెం పట్టణం: రావులపాలెంలోని డిగ్రీ కళాశాలలో జేకేసీ కోఆర్డినేటర్ కె.రజిని ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. టాటా ఎలక్ట్రానిక్స్, ఇసుక మోటార్స్, గీకే వైండింగ్, ఐసాన్ ఎక్స్‌పీరియన్సెస్, డెక్కన్ కెమికల్స్, కె.ఎం.ఎల్ హుందాయ్ కంపెనీల ప్రతినిధులు హాజరై ముఖాముఖిలు నిర్వహించారు. 55 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్‌రావు తెలిపారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

మండపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం పరామర్శించారు. పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ సబ్బెళ్ల సూర్యనారాయణరెడ్డి తల్లి పార్వతి మృతిచెందినట్లు తెలుసుకుని సూర్యనారాయణరెడ్డితో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. విజయలక్ష్మినగర్‌లో ఇటీవల మృతిచెందిన బలవరెడ్డి రమేష్, కపిలేశ్వరపురం, అంగర, మాచర గ్రామాల్లో బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

సతీష్‌రావు గృహంలో..

నాగిరెడ్డి సతీష్‌రావును పరామర్శిస్తున్న భాజపా నాయకులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: మాతృవియోగంతో బాధపడుతున్న భాజపా కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్‌రావును గురువారం పలువురు పరామర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భాజపా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా పార్టీ ఇన్‌ఛార్జి కర్రి చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు చెదుకూరి గోపి, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, రామచంద్రపురం మండలం, పట్టణ అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, పుణ్యమంతుల శివాజీ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. అతని తల్లి నాగమణి చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

విలీనంపై మంత్రి తీరుతో నిరసన

పామర్రు, న్యూస్‌టుడే: రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడలో విలీనం చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విముఖత చూపడంతో జేఏసీ నాయకులు కుందూరులో గురువారం నిరసన వ్యక్తంచేశారు. వీరి ఆందోళనకు స్థానికులు మద్దతునిచ్చారు. జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కోకన్వీనర్ బత్తుల సిద్ధు మాట్లాడుతూ పంచాయతీలు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీల్లో తీర్మానాలు ఆమోదించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. విలీనం చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగినవిధంగా బుద్ధి చెబుతారన్నారు. జేఏసీ నాయకులు వెంటపల్లి భీమశంకరం, చింతా రాజారెడ్డి, వీరవెంకటసత్యనారాయణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కుందూరులో జేఏసీ సభ్యుల నిరసన

విద్యార్థులకు నమూనా ప్రశ్నపత్రాల పుస్తకాలు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ద్వారపూడి మానవత స్వచ్ఛంద సంస్థ ద్వారపూడి శాఖ ఆధ్వర్యంలో గురువారం 60 మంది జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు నమూనా ప్రశ్నపత్రాల పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులను ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో ద్వారపూడి శాఖ అధ్యక్షుడు పల్లా బాబు, సభ్యులు అడబాల బుల్లబ్బు, అర్జున్, కోట లక్ష్మణ్, తటవర్తి రమేష్, హెచ్ఎం రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు భ్రమరాంబ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నమూనా ప్రశ్నపత్రాలు చూపుతున్న విద్యార్థులు

రేపు మండల సర్వసభ్య సమావేశం

ద్రాక్షారామ: రామచంద్రపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 13న నిర్వహిస్తున్నట్టు ఇన్‌ఛార్జి ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. ఎంపీపీ అంబటి భవాని అధ్యక్షతన నిర్వహించే సభకు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

కాజులూరులో వాయిదా..

కాజులూరు: సమావేశం నిర్వహణకు అవసరమైన కోరం లేక మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో జె.రాంబాబు తెలిపారు. గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించినా 20 మంది ఎంపీటీసీ సభ్యులకు అయిదుగురు మాత్రమే హాజరయ్యారని, సభ నిర్వహణకు కనీసం ఏడుగురు సభ్యులు హాజరుకావాల్సి ఉంటుందని వివరించారు. కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా వేసినట్లు ఆయన వివరించారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేదీ త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

ఆర్‌వో ప్లాంటును ప్రారంభించిన వెంకట్రావు, సత్యారామ్ తదితరులు

పామర్రు, న్యూస్‌టుడే: విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు పూర్వ విద్యార్థుల బృందం రూ.1.11 లక్షల విలువైన మౌలిక వసతులు కల్పించి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కె.గంగవరం మండలం సత్యవాడ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పలువురు ఆ పాఠశాలలో గతంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రస్తుత విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా పాఠశాలలో మొదటి అంతస్తు తరగతి గదుల పిట్టగోడలకు రక్షణగా ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయించారు. ఈ పనులకు రూ.60 వేలు వెచ్చించారు. మరో రూ.16 వేలతో తాగునీటి నిమిత్తం బోర్‌వెల్ తవ్వించారు. తాజాగా శుద్ధ తాగునీటిని అందించేందుకు రూ.35 వేలతో ఆర్‌వో ప్లాంట్ సమకూర్చారు. గురువారం ఆధ్యాత్మికవేత్త, గ్రామపెద్దలు పోలిశెట్టి వెంకట్రావు ప్లాంట్‌ని ప్రారంభించారు. ఈ పథకానికి ఓవర్‌హెడ్ ట్యాంకును రూ.10 వేలతో గ్రామస్థులు సలాది వెంకటేశ్వరరావు, విశాలాక్షి దంపతులు, నీటిని తోడడానికి అవసరమయ్యే మోటారును పాఠశాల గణితోపాధ్యాయుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు అందించారని ప్రధానోపాధ్యాయుడు ఎస్ఆర్‌కే సత్యారామ్ చెప్పారు. గత నాలుగు నెలల కాలంలో సత్యవాడ ఉన్నత పాఠశాలకు గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొత్తంగా రూ.4.22 లక్షలను అందించి పాఠశాలను అభివృద్ధి చేశారు.

పల్స్ పోలియోపై శిక్షణ

మండపేట గ్రామీణం: మండపేట మండలం కేశవరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సంధ్య ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై వైద్య సిబ్బందికి గురువారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్య సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ఎం.మాణిక్యం, చిన్నమ్మ, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగర: అంగర పీహెచ్‌సీలో గురువారం పల్స్ పోలియోపై వైద్య ఆరోగ్య సిబ్బందికి శిక్షణ శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డా.రత్నకుమారి మాట్లాడుతూ ఈనెల 21న చుక్కల మందువేసే కార్యక్రమం నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రెండు రోజుల పాటు గృహ సందర్శన ద్వారా మిగిలిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని కోరారు. ఆసుపత్రి పరిధిలో 11 కేంద్రాలు ఏర్పాటుచేసి, 1277 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్దేశించామని వివరించారు. కార్యక్రమంలో డా.బి.అనంత రామకృష్ణ, సీడీపీవో పూర్ణిమ, డిప్యూటీ ఈవో రామారావు, హెల్త్ విజిటర్ మేరీమణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కుమారి, నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న వైద్య సిబ్బంది

సచివాలయాలకు ప్రత్యేక డిప్యూటీ ఎంపీడీవో

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ వార్డు సచివాలయాలకు ప్రత్యేక డిప్యూటీ ఎంపీడీవోగా కె.రమేష్‌బాబు నియమితులయ్యారు. ఈయన గురువారం కోరుకొండ పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడ నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలన్నీ సక్రమంగా అందేలా చూస్తానన్నారు. ఎంపీడీవో వెంకటరామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆర్టీసీ డ్రైవర్ తీరుపై ప్రయాణికుల నిరసన

ఆత్రేయపురం: రావులపాలెం ఆర్టీసీకి సంబంధించిన అల్ట్రా డ్రైవర్ తీరుపై ప్రయాణికులు నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రావులపాలెం నుంచి ఆత్రేయపురం మీదుగా రాజమహేంద్రవరం వెళ్లాల్సిన బస్సు గురువారం రాత్రి ప్రయాణికులు అధికంగా ఎక్కారని ఆత్రేయపురం రేవులో 20 నిమిషాలు నిలిపివేశారు. దీంతో రైలుకు వెళ్లే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు బతిమిలాడినా బస్సును ముందుకు వెళ్లనీయకుండా నిలిపివేశారు. అతని తీరుపై సర్వత్ర నిరసన వ్యక్తం చేశారు.

భక్తాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

అంగర: కోరుమిల్లి శివారు కొత్తవీధి కాలువ గట్టున కొలువైన శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. హనుమద్వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని అయిదు రోజుల పాటు విశేష పూజలు, భజనలు చేశారు.

అలంకరణలో స్వామివారు

భక్తిశ్రద్ధలతో సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

రామచంద్రపురం: పట్టణంలోని చప్పిడివారి సావరం షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు గొల్లపల్లి కృష్ణ, గొల్లపల్లి శ్రీనివాస్ సోదరులు, కె.గంగవరం తహసీల్దారు శ్రీరామ్ కుటుంబీకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, శ్రీధర్ దంపతులు, రామచంద్రపురం ఉప ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, రాధాకృష్ణ దంపతులు, జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కాపు సంఘం నాయకులు నారపరెడ్డి బలరాం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి పసుపులేటి సత్తిబాబు పాల్గొన్నారు.

మోడల్ నవోదయ పరీక్ష

అంగర: ఈనెల 13న నవోదయ పరీక్షకు హాజరయ్యే కపిలేశ్వరపురం, వల్లూరు విద్యార్థులకు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో గురువారం మోడల్ పరీక్ష నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచినవారికి ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వై.కోటేశ్వరరావు, ఐ.సూరిబాబు, ఎన్.వెంకట్రావు, చిట్టూరి వెంకట శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం ఎంపీపీగా వెంకటలక్ష్మి ఏకగ్రీవం

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం ఎంపీపీగా తాతపూడి ఎంపీటీసీ సభ్యురాలు జుత్తుగ వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత అక్టోబరు 13న ఎంపీపీ పదవికి మేడిశెట్టి సత్యవేణి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేయగా ఎన్నికల అధికారి, డీఎల్‌పీవో వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ఎన్నిక నిర్వహించారు. ఎంపీపీ అభ్యర్థిగా వెంకటలక్ష్మిని కేదార్లంక ఎంపీటీసీ సభ్యుడు యర్రంశెట్టి నాగేశ్వరరావు ప్రతిపాదించగా నేలటూరు ఎంపీటీసీ సభ్యురాలు రుద్రాక్షుల వీరగౌరీకుమారి బలపరిచారు. సభ్యుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు అధికారులు ప్రకటించి ధ్రువీకరణపత్రం అందించారు. జాయింట్ కలెక్టర్ నిశాంతి ఎన్నికను పర్యవేక్షించారు. నూతన ఎంపీపీగా ఎన్నికైన వెంకటలక్ష్మిని జడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో హెచ్.భానోజీరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో రాజేంద్రప్రసాద్ అభినందించారు.

● ఎంపీపీగా ఎన్నికైన వెంకటలక్ష్మిని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభపరిణామమని, అదే స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు.

ఎంపీపీ వెంకటలక్ష్మిని అభినందిస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్ తదితరులు

పోయినవి

నేను అనగా సత్తింశెట్టి వెంకటరావు, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 67 సం॥లు, నివాసం డోర్ నెం. 2-2/1, పల్లపువీధి, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆం.ప్ర. నివాసిని.

నా తండ్రి గారు సత్తింశెట్టి సత్యనారాయణ గారి యొక్క ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 626/1988, SRO, మండపేట వద్ద సమోదైనవి ది. 09-12-2025న జిరాక్స్ నిమిత్తం ద్వారపూడి ఫ్లైఓవర్ వద్ద గల జిరాక్స్ షాపుకు వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్లు దొరికిన యెడల పై చిరునామా వద్ద అందచేయగలరు.

(c) eenadu

ఈనాడు తూర్పుగోదావరి

శుక్రవారం డిసెంబరు 12, 2025

కూలుతున్న చెట్లు.. కుమిలిపోతున్న రైతు

వైనతేయ తీరంలోని పొశ్వపూడి పరిధి చింతలమెరకలోని దృశ్యమిది. భూమి క్రమేణా కోతకు గురవుతూ కొబ్బరి చెట్లు నదీ గర్భంలో కలిసిపోతుంటే బాధిత రైతులు అల్లాడిపోతున్నారు. అమలాపురం ఎంపీ హరీశ్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు అక్కడి రైతులు ఇటీవల పడవపై తీసుకువెళ్లి కోత దుస్థితిని స్వయంగా చూపించారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలు చేసి పంపినామని, నిధులు వచ్చిన వెంటనే రాతికట్టు పనులు చేపడతామని హెడ్‌వర్క్స్ ఏఈఈ టీవీఎస్ మూర్తి తెలిపారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

పట్టు పవిత్రాల అలంకరణలో జగన్మోహినుడు

కమనీయం.. పవిత్రోత్సవం

రావుల(ఆత్రేయపురం): రావులి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం పూర్ణాహుతితో పరిసమాప్తమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత జగన్మోహినుడు పూజా ఉత్సవ క్రతువు నిర్వహించే మండపానికి వేంచేసిన అనంతరం పండితులు శ్రీనివాసుల వెంకటాచార్యులు నేతృత్వంలో రుత్విజులు యాగశాలలో మహాశాంతి హోమం, శాంతి కల్యాణం నిర్వహించారు.

ఆకాశ నేత్రం.. భద్రత కట్టుదిట్టం

జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ ఆధ్వర్యంలో శక్తి టీం బృందాలు గురువారం రాజమహేంద్రవరంలోని వివిధ కూడళ్ల వద్ద డ్రోన్‌తో ప్రత్యేక నిఘా చేపట్టాయి. ఎస్‌కేవీటీ మహిళా కళాశాల, ఆదెమ్మదిబ్బ కళాశాల, తిలక్ రోడ్డులో సంబంధం లేకుండా తిరుగుతున్న వారిని, ఆకతాయిలను వెళ్లగొట్టారు. అనుమానితంగా సంచరిస్తున్న వ్యక్తులను డ్రోన్‌తో పరిశీలించి చిత్రాలు తీశారు. - న్యూస్‌టుడే, కంబాలచెరువు(రాజమహేంద్రవరం)

నిధులు మళ్లించి.. నగరాన్ని ముంచి..

గత సర్కారు నిర్వాకంతో ప్రజలకు తప్పని అవస్థలు

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, టి.నగర్: భారీ వర్షం కురిస్తే డ్రెయిన్లన్నీ పొంగి నగరాన్ని ముంచెత్తుతాయి. సమస్య శాశ్వత పరిష్కారానికి గత తెదేపా ప్రభుత్వ హయాంలో కీలకమైన ప్రధాన డ్రెయిన్ల విస్తరణ, ఆధునికీకరణ చేపట్టేందుకు అమృత్‌లో ప్రతిపాదించింది. దీని కోసం రూ.82.16 కోట్లు మంజూరయ్యాయి. ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ పనులు సమర్థంగా పూర్తి చేయకపోవడం, వాటిని ఇతర అవసరాలకు మళ్లించడం, ఆ తరువాత కేంద్రం నుంచి నిధులు నిలిచిపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పలేదు.

పని వివరాలు	(కి.మీల్లో) చేయాల్సినవి	చేసింది
తారకరామనగర్-ఆవ అవుట్ ఫాల్	6.01	5.26
ఎస్‌హెచ్-దివాన్‌చెరువు కూడలి (కల్వర్టులతో)	2.37	1.53
మోరంపూడి కూడలి-వేంకటేశ్వర హార్బర్ కాలనీ	0.88	0.69
దీవీఎల్‌పురం కూడలి-ఆవ ఛానల్ (కల్వర్టులతో)	2.24	0.87
రైల్వేస్టేషన్-సాయిబాబా గుడి	4.10	0.63
కాతేరు ప్రాంతంలో (కల్వర్టులతో)	2.37	0
కోటగుమ్మం కూడలి-ఆవ ఛానల్	1.71	0.39

అమృత్ 1.0లో 19.68 కి.మీ మేర కాలువల విస్తరణ, ఆధునికీకరణకు రూ.82.16 కోట్లు మంజూరయ్యాయి. కేంద్రం రూ.21.91 కోట్లు, రాష్ట్రం రూ.8.60 కోట్లు కేటాయించాయి. నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.51.65 కోట్లు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీయూఐడీసీ)లో జమ చేసింది. వీటితో రూ.37.04 కోట్లతో 9.32 కి.మీ మేర డ్రెయిన్ల పనులు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం మిగతా పనులకు సంబంధించిన నిధులు మంజూరు చేయకపోవడం, కేంద్రానికి యూసీలు వెళ్లకపోవడంతో నిధుల విడుదల నిలిచిపోయింది. దాదాపు 1.36 కి.మీ మేర కాలువలను నగరపాలక సంస్థ తన నిధులతో పూర్తి చేసింది. ఇవి కాగా అమృత్ 1.0లో మంజూరైన పనుల్లో 10.36 కి.మీ పనులు నిలిచిపోయాయి. రెండు పనులు పూర్తవగా, ఒకటి కనీసం ప్రారంభానికి నోచుకోలేదు.

భారీ వర్షం కురిస్తే నగరంలో పరిస్థితి ఇలా..

అసంపూర్తి పనులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వీటిపై దృష్టి సారించి పనులు చేసి, బిల్లులు ఇవ్వక నిలిచిపోయిన పనులు రద్దు చేయాలని నిర్ణయించింది.

నువ్వా.. నేనా..!

ఉత్సాహంగా అంతర్ వర్సిటీ వాలీబాల్ పోటీలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. జేఎన్‌టీయూకే, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (సూరంపాలెం), రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ మైదానంలో రెండో రోజు గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాయి. తిరుపతి లోని మోహన్‌బాబు యూనివర్సిటీ, విజయనగరంలోని జేఎన్‌టీయూవీ, జేఎన్‌టీయూకే, విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ, జేఎన్‌టీయూ (హైదరాబాద్), ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, అనంతపురం జేఎన్‌టీయూఏ జట్లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించాయి. టోర్నమెంట్ కన్వీనర్ జి.శ్యామ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.పి.రాజు తదితరులు పర్యవేక్షించారు.

తలపడుతున్న హైదరాబాద్, తమిళనాడు జట్ల క్రీడాకారులు

కమీషన్ జమ చేస్తేనే సహకారం

ఏటా రూ.20 కోట్లకు పైగానే..

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియతో సహకార సంఘాలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన కమీషన్ సొమ్ములు జమ కానందున అవస్థలు తప్పడం లేదు. సొసైటీలు రైతులకు పంట రుణాలు ఇవ్వడమే కాకుండా ధాన్యం కొనడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ధాన్యం తేమ శాతం నమోదు, ట్రక్కు సీట్లు జనరేట్ చేయడంతోపాటు మిల్లుల నుంచి గోనె సంచులను తెప్పించి రైతులకు అందిస్తున్నాయి. ఇందుకు గాను టన్ను ధాన్యానికి 2 శాతం చొప్పున ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. నాలుగేళ్లుగా సుమారు రూ.60 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని తెలుస్తోంది. వీటిని విడుదల చేస్తే రైతులకు మరిన్ని సేవలందించే అవకాశం ఉంటుంది.

గోనె సంచుల్లోకి ధాన్యం నింపుతున్న రైతులు

జిల్లాలో 2024-25 ఏడాది రబీ సీజనులో 23,690 మంది రైతుల నుంచి 2.40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. దీనికి కమీషను సొసైటీలకు రూ.17 కోట్లు రావలసి ఉంది. మంజూరైంది కేవలం రూ.6.30 కోట్లు మాత్రమే. 2025-26 ఖరీఫ్ సీజనులో (ఈనెల 2వ తేదీ వరకు) 2.47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా రూ.12 కోట్లు కమీషన్ రావాలి. 2022 ఏడాది ఏప్రిల్ నుంచి 2024 ఏడాది రబీ వరకు జిల్లాలోని అన్ని సొసైటీలకు రూ.45 కోట్ల వరకు బకాయి ఉందని తెలుస్తోంది.

'బకాయిలపై ప్రభుత్వానికి ఇప్పటికే నివేదికలు పంపించాం. త్వరలోనే విడుదల అవుతాయి.' అని జిల్లా సహకార అధికారి వెంకటరమణ అన్నారు.

రైతు సేవా కేంద్రాలు (ఆర్బీకే): 211

సహకార సంఘాలు: 107

ధాన్యం కొనుగోలుకు ఎంపికైన సొసైటీలు: 94

కప్పు.. పోషకాలు మెండు

బొమ్మూరు, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ నివారించడానికి ఈటబుల్ కప్పు (తినే కప్పు)లో టీ తాగమని బొమ్మూరులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిబ్బంది చెబుతున్నారు. మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరంలోని తారకరామనగర్‌లో ఓ సంస్థ తృణధాన్యాలతో ఈటబుల్ కప్పు తయారు చేసి వెయ్యి కప్పులను టాటాహబ్‌కు అందజేశారు. హబ్‌కు వచ్చే పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులకు వీటిలోనే టీ ఇస్తున్నారు. తృణధాన్యాలతో తయారుచేసిన కప్పు తింటే శరీరానికి పోషకాలు అందుతాయని నోడల్ ఆఫీసర్ టి.వి.సూర్యప్రకాష్ చెబుతున్నారు. 30 నిమిషాల వరకూ వేడిని తట్టుకునేలా రూపొందించారు.

అంగన్‌వాడీలకు చరవాణులు వచ్చాయ్..!

బిక్కవోలు, రాజానగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపుతోంది. తాజాగా కార్యకర్తలకు 5జీ నెట్‌వర్క్‌తో కూడిన చరవాణులు మంత్రి సంధ్యారాణి ఆదేశాలతో పంపించారు. దీంతో పాతవాటితో ఇప్పటివరకు పడుతున్న ఇబ్బందులు అన్నీ తీరనున్నాయి. ఇవి జిల్లా నుంచి సెక్టార్ల వరకు వచ్చాయి. కావలసిన యాప్‌లు చరవాణిలో పొందుపరచిన తరువాత వాటిని అంగన్‌వాడీ కార్యకర్తలకు అందిస్తారు.

సీడీపీవో కార్యాలయాలు: 7

కేంద్రాలు: 1556

సూపర్‌వైజర్లు: 59

ఎందుకంటే..?

కార్యకర్తలకు చరవాణులు ఎందుకంటే ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా వారు ప్రతిరోజు చేసే కార్యకలాపాలను ఆండ్రాయిడ్ చరవాణిలోని యాప్‌లో నమోదు చేయాలి. పోషణ్‌ట్రాకర్‌లో ముందుగా కేంద్రం తెరిచినట్టు చూపించాలి. బాల సంజీవనిలో చిన్నారుల చిత్రాలు తీసి ప్రీ స్కూలు హాజరు వేస్తారు. ఆహార పంపిణీకి ఎలాంటి సరకులు వచ్చినా యాప్‌లో చిత్రం తీసి ఉన్నతాధికారులకు పంపాలి. టేక్‌హోం రేషన్ ఇచ్చినపుడు బాలింతలు, గర్భిణులు, మూడేళ్లలోపు చిన్నారులకు, తల్లులకు ముఖహాజరు తీయాలి. ఇవన్నీ ఎప్పటికప్పుడు ఆయా యాప్‌ల్లో నమోదు చేయాలి. ఏరోజు ఏపాఠం చెప్పాలనేది కూడా వారికి ఆన్‌లైన్‌లో చరవాణి ద్వారానే వస్తుంది.

త్వరలోనే పంపిణీ

అంగన్‌వాడీ కార్యకర్తలు పాత చరవాణులతో పడుతున్న ఇబ్బందుల్ని ప్రభుత్వం గుర్తించింది. 5జీ నెట్‌వర్క్‌తో వచ్చిన చరవాణులకు యాప్‌లు పొందుపరచాల్సి ఉంది. యాప్‌లు వేసిన తరువాత వీటిని ప్రజా ప్రతినిధుల ద్వారా పంపిణీ చేస్తారు. వారం రోజుల్లోపే కార్యక్రమాలన్నీ పూర్తి చేసి కార్యకర్తలకు పంపిణీ చేస్తాం.

- తోట శ్రీదేవి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారిణి

ఆదమరిస్తే.. మోసపోతారు..!

న్యూస్‌టుడే, కంబాలచెరువు, కోటగుమ్మం (రాజమహేంద్రవరం), కొవ్వూరు పట్టణం

రాజమహేంద్రవరం నగరంలో ఇటీవల ఓ బంకులో మీటరు తిరుగుతున్నా అందులో నుంచి పెట్రోలు రాకపోవడాన్ని ఓ వినియోగదారుడు గమనించి అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లాలోని కొన్ని పెట్రోలు బంకుల్లో వినియోగదారులను యథేచ్ఛగా మోసగిస్తున్నారు. ఓ వైపు కల్తీ, మరోవైపు మీటర్ల మోసాలతో బురిడీ కొట్టిస్తున్నారు. అధికారులు సైతం నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతుండడంతో వారికి న్యాయం జరగడం లేదు.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలో మొత్తం 195 పెట్రోలు బంకులున్నాయి. ఆయా కంపెనీల ప్రతినిధులతోపాటు నిత్యం పౌరసరఫరాలు, తూనికలు, కొలతలు, రెవెన్యూశాఖల అధికారులు పెట్రోలు బంకుల్లో తనిఖీలు చేయాల్సి ఉంది. పెట్రోల్‌లో ఇథనాల్ కలిపి కల్తీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2024-25 ఏడాది మొత్తం పది కేసులే నమోదయ్యాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

వసతులు శూన్యం.. తనిఖీలు నామమాత్రం

రాజమహేంద్రవరంలోని ఓ పెట్రోలు బంకులో తనిఖీలు చేస్తున్న అధికారులు

మౌలిక వసతులూ కరవే..

మోసాలతోపాటు వినియోగదారులకు అందించాల్సిన మౌలిక వసతులు సైతం 80 శాతం బంకుల్లో ఉండకపోయినా పట్టించుకున్న నాథుడు లేడు. మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స కిట్టు, టైర్లలో గాలి నింపే యంత్రం, తాగునీరు వంటివన్నీ సమకూర్చాల్సి ఉండగా జిల్లాలోని చాలా బంకుల్లో ఇవి కనిపించడం లేదు.

ఇవి గమనించాల్సిందే..

- పెట్రోల్ బంకుల్లో ముఖ్యంగా ఎంపీడీపై సున్నా చూపిస్తుందా లేదా, నాజల్ లాక్ చేస్తున్నారా అనేది సరిచూసుకోవాలి. ఒకవేళ సున్నా చూపించినా జంప్ ట్రిక్‌తో బోల్తా కొట్టిస్తారు.
- రీడింగు చూపించేచోట పెట్రోలు సాంద్రత 750 పైన చూపిస్తుందా లేదా గమనించాలి. డీజిల్ అయితే 820-860 మధ్య ఉండాలి.
- లిట్మస్ పేపర్‌పై పెట్రోలువేసి, నాణ్యతను పరీక్షించుకోవచ్చు. ఆ కాగితంపై పెట్రోలు పోసిన తరువాత ఆరిపోతే అది కల్తీ లేదని.. పెట్రోలు మరక అలాగే ఉంటే అందులో కల్తీ జరిగినట్లు తెలుసుకోవచ్చు. ఆ లిట్మస్ కాగితం సైతం బంకు యాజమాన్యమే ఇవ్వాల్సి ఉంది.

ఏడాది	కేసులు	అపరాధ రుసుం
2024-25	10	రూ.3.35 లక్షలు
2025-26	08	రూ.75 వేలు

చికిత్స మాది.. మందులు మీవే..!

పశు వైద్యశాలలకు ఏడాదిగా సరఫరా నిల్

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, దేవీచౌక్: కీలకమైన పాడి పరిశ్రమను నమ్ముకున్న రైతులపై మందుల రూపంలో ఆర్థిక భారం పడుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పశువైద్యశాలల్లో ఔషధాల కొరత ఉంది. మూగజీవాలను చికిత్సకు తీసుకెళ్తుంటే పరీక్షలు చేసి మందుల చిట్టీ రాసి బయట కొనుక్కోవాలని సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఇప్పటి వరకు సరఫరా చేయలేదు. మరో నెల రోజుల వరకు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు.

ఆసుపత్రులు	71
ఆర్ఎస్‌కేలు	198
పశువులు	1,23,668
గొర్రెలు, మేకలు	1,03,598

నిత్యం అవసరమయ్యేవి లేక..

జీర్ణ సంబంధిత, నొప్పులు, గర్భ సంబంధ సమస్యలు అనేక జీవాల్లో ఉంటాయి. అజీర్తి, ఆమ్ల, జలగ వ్యాధులు, బికోలై ఇన్ఫెక్షన్, ఫెర్టిలిటీ, బ్యాక్టీరియా, వైరల్ సమస్యలతో వాటిని ఆసుపత్రులకు తీసుకొస్తుంటారు.

- ఆసుపత్రులకు ప్రతి మూడు నెలలకోసారి మందులు సరఫరా చేయాలి. ఏడీ స్థాయి ఉన్నవాటికి త్రైమాసికానికి రూ.1.50 లక్షలు, వైద్యాధికారి స్థాయి ఉన్నవాటికి రూ.లక్ష బడ్జెట్ ఉండేది. ఇక్కడ నుంచి గ్రామీణ, రైతు సహాయక కేంద్రాలకు అవసరమైన మందులు పంపిణీ చేయాలి.

పశువుల సంఖ్య ఆధారంగా

పశువుల సంఖ్య ఆధారంగా లైవ్‌స్టాక్ యూనిట్లుగా గణించి డైరెక్టరేట్ నుంచే ఏ ప్రాంతానికి ఏ మందులు ఎన్ని అవసరమో ఇండెంట్ పెట్టే ప్రక్రియ ప్రారంభించారు. గతవారం ఆర్సీ ఒప్పందం జరిగిన నేపథ్యంలో ఈ ప్రక్రియ పూర్తయి మందులు క్షేత్రానికి చేరే సరికి నెలరోజులు పట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. 'పశువైద్యశాలల్లో మందుల కొరత ఉన్న మాట వాస్తవమే. ఈ నెలలో పూర్తిస్థాయిలో వస్తాయి.' అని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు: డీఏవో

వి.ఎల్.పురం: ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘించినా, కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) ఎస్.మాధవరావు డీలర్లను హెచ్చరించారు. రబీ పంట కాలానికి అవసరమయ్యే ఎరువులు అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే 21 రోజులకు అవసరమయ్యే యూరియా ప్రస్తుతం జిల్లాలోని కోఆపరేటివ్ సొసైటీలు, ఆర్ఎస్‌కేలు, మార్క్‌ఫెడ్, రిటైల్, హోల్‌సేల్ ఎరువుల కంపెనీల గోదాముల్లో అందుబాటులో ఉందని తెలిపారు.

టెట్‌కు 1805 మంది హాజరు

శ్యామలాసెంటర్(రాజమహేంద్రవరం): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్-25) రెండో రోజు గురువారం రాజమహేంద్రవరంలోని ఐయాన్ డిజిటల్ జోన్ సెంటర్‌లో ప్రశాంతంగా జరిగింది. ఉదయం 955మందికిగాను 907, మధ్యాహ్నం 955కి 898 మంది హాజరైనట్లు డీఎస్ఈవో వాసుదేవరావు తెలిపారు.

నాలుగు స్క్రబ్ టైఫస్ కేసులు.. యంత్రాంగం అప్రమత్తం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నాలుగు నమోదు కావడంతో కలెక్టర్ కీర్తి చేకూరి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ పలు అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి కలెక్టర్‌తోపాటు జేసీ మేఘాస్వరూప్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు.

- ప్రభుత్వ పథకాల అమలు, పౌరసేవలపై ఐవీఆర్ఎస్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని, జిల్లాలో ప్రజల సంతృప్తిస్థాయి బాగానే ఉన్నప్పటికీ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. సమయపాలన, పారదర్శకత, ప్రజాసమస్యలపై వేగవంతమైన స్పందన వంటి అంశాల్లో మరింత దృష్టి సారించాలన్నారు.

ఉద్యోగ ప్రాప్తిరస్తు..

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

గత వైకాపా ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లింది. ప్రభుత్వ ఉద్యోగాల మాట అటుంచి కనీసం ప్రైవేటు కంపెనీల్లోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయింది. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రధానంగా దృష్టిసారించింది. ఆయా నియోజవర్గాల్లో వికాస, జిల్లా ఉపాధి కార్యాలయ మోడల్ కెరీర్ సెంటర్(ఎంసీసీ), నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు జిల్లాలో నిర్వహించిన ఉద్యోగ మేళాల ద్వారా వివిధ సంస్థల్లో 10,245 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది.

జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు ఇలా..

నిర్వహించిన జాబ్ మేళాలు	99
పాల్గొన్న కంపెనీలు	760
ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు	10,245

ఉద్యోగ మేళాలో పాల్గొన్న యువత

- జిల్లా ఉపాధి కార్యాలయ ఎంసీసీ ఆధ్వర్యంలో జనవరి నుంచి ఇప్పటి వరకు 52 ఉద్యోగ మేళాలు నిర్వహించారు. 330 సంస్థలు పాల్గొన్నాయి. 1,946 మంది ఆయా సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా ఉపాధి అధికారి హరీష్‌చంద్రప్రసాద్ తెలిపారు.
- జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 18 ఉద్యోగ మేళాలు నిర్వహించారు. 5,965 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా అధికారి మురళి తెలిపారు.
- వికాస ఆధ్వర్యంలో 29 ఉద్యోగ మేళాలు నిర్వహించగా.. 2,334 మంది ఆయా కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు పీడీ లచ్చారావు తెలిపారు.

309 పోస్టులకు ఎంపికలు నేడు

వికాస, మోడల్ కెరీర్ సెంటర్ల ఆధ్వర్యంలో వేర్వేరుచోట్ల శుక్రవారం నిర్వహించనున్న ఉద్యోగ మేళాల ద్వారా మరో ఆరు కంపెనీల్లో 309 వివిధ పోస్టుల భర్తీకి అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. కలెక్టరేట్‌లోని వికాస, రాజమహేంద్రవరం తాడితోట వద్ద ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయాల వద్ద మేళాలు నిర్వహించనున్నారు.

పిల్లలూ.. ప్రధానితో మాట్లాడతారా..

చివరి తేది జనవరి 11, 2026

అర్హులు: 6 నుంచి 12వ తరగతి వరకు

మోరంపూడి, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రధానమంత్రితో నేరుగా మాట్లాడే సువర్ణావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. పిల్లలకు పరీక్షలపై ఉన్న భయం, ఒత్తిడి తగ్గించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు జాతీయ స్థాయిలో ఏటా పరీక్షాపే చర్చ నిర్వహిస్తున్నారు. 9వ విడత జనవరి 2026లో జరగనుంది. దీనికి సంబంధించి పిల్లలు తమ ప్రశ్నలు, సందేహాలు, అనుభవాలు, పరీక్షల సంసిద్ధతకు సంబంధించిన అభిప్రాయాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో సమర్పించాలి.

- అన్ని తరగతులకు పరీక్షల సమయం ఆసన్నమవుతోంది. వాటికి ఎలా సన్నద్ధమవ్వాలి, పిల్లలు ఎదుర్కొనే సవాళ్లు ఏమిటి? వాటిని ఎలా అధిగమించాలి? విద్యార్థుల ఆకాంక్ష ఏమిటి? వాటిని చేరుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలు, ప్రశాంతంగా ఉండేందుకు ఏం చేయాలి తదితర అంశాలపై కార్యక్రమం జరుగుతుంది. ప్రశ్న గరిష్ఠంగా 500 అక్షరాల్లో ఉండాలి.

నమోదు ఇలా..

- innovateindia1. my gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి అనంతరం పార్టిసిపేట్ బటన్‌పై క్లిక్ చేసి విద్యార్థి/ టీచర్/ తల్లిదండ్రులు అనే ఆప్షన్ ఎంచుకోవాలి.
- చరవాణి నంబరు లేదా ఈ-మెయిల్ ద్వారా లాగిన్ అయి వివరాలు నమోదు చేయాలి.
- అక్కడున్న బహుళ ఐచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి.
- అందులో కొందర్ని విజేతలుగా ఎంపిక చేస్తారు.
- వారికి నేరుగా ప్రధానితో మాట్లాడే అవకాశం కల్పిస్తారు.
- ప్రశంసాపత్రాలు, ఎగ్జామ్ వారియర్స్ కిట్లు బహుమతిగా ఇస్తారు.

ధాన్యం మిల్లుల యజమానులపై కొరడా

రైతులను ఇబ్బందిపెడుతున్న 9 మందికి షోకాజ్ నోటీసులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్న తొమ్మిది మంది రైస్ మిల్లర్లకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అనధికారికంగా వసూళ్లు, ధాన్యం తేమ శాతం అధికంగా ఉందంటూ కొర్రీలు పెట్టడం, బస్తాపై రూ.40 నుంచి రూ.50 వరకు అనధికారికంగా కోత విధించడం, రైతులు నేరుగా మిల్లులకు చేర్చిన ధాన్యాన్ని దిగుమతి చేసేందుకు డబ్బులు డిమాండ్ చేయడంపై రైతులఫిర్యాదులు, ఐవీఆర్ఎస్ సర్వే నివేదికలపై ప్రాథమిక పరిశీలన చేశారు. అనపర్తి మండలం రామవరంలోని వారాహి రైస్ ఇండస్ట్రీస్, పోలమూరులోని అయ్యప్ప పీఅండ్‌బీఆర్ఎం, అనపర్తిలోని వైష్ణవి రైస్ ఇండస్ట్రీస్, బిక్కవోలు మండలం తొస్సిపూడిలోని సాయితేజ అగ్రో ఇండస్ట్రీస్, పందలపాకలోని కోదండరామ బీఅండ్ఆర్ఆర్ఎంపీ, చాగల్లు మండలం బ్రాహ్మణగూడెంలో వెంకటసూర్యట్రేడర్స్, సూర్యదత్త ట్రేడర్స్, కడియంలోని వెంకట సూర్యసుబ్బరాయ బీఅండ్ఆర్ఆర్ఎం, కోరుకొండ మండలం పశ్చిమ గోనగూడెంలోని విశ్వేశ్వర రైస్ ట్రేడర్స్ మిల్లుల యజమానులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జేసీ మేఘాస్వరూప్ గురువారం తెలిపారు. దీనిపై మూడు రోజుల్లో కార్యాలయానికి వచ్చి రాత పూర్వకంగా వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

VIGNAN's INSTITUTE OF INFORMATION TECHNOLOGY (AUTONOMOUS)

Accredited by NAAC with 'A+' Grade (CGPA of 3.40/4.00)

DUVVADA, VISAKHAPATNAM

website: vignaniit.edu.in

WALK-IN INTERVIEW

On 14-12-2025 (Sunday)

at SAROVAR HOTEL, KAKINADA.

9.30 AM to 2.00 PM

Interested and eligible candidates may WALK-IN for the following TEACHING Positions

PROFESSORS | ASSOC. PROFESSORS | ASST. PROFESSORS

CSE | IT | CSE (AI) | CSE (CS) | CSE(DS) | ECE

ENGLISH | MATHEMATICS | PHYSICS | CHEMISTRY

(Eligibility as per AICTE Norms)

* Better compensation for Doctorates and Experienced Candidates

Faculty Benefits

* Research Incentives upto Rs. 25,000/- per SCI/WOS/ Scopus Paper
* Academic Leave for staff pursuing Ph.D
* Group Medical Insurance for the staff
* Fee concession for staff children in Vignan Schools
* Subsidized transport facility for staff

Designation	Entry Pay (CSE & Allied)	Entry Pay (ECE)	Entry Pay (BS & H)
Asst. Professor	4.9 to 5.8 LPA	4.3 to 5.3 LPA	3.7 to 4.4 LPA
Assoc. Professor	8.8 to 11 LPA	7.1 to 9 LPA	5.2 to 6.6 LPA
Professor	15.6 to 18.6 LPA	13 to 15.4 LPA	8.8 to 10.7 LPA

Principal

Contact : 9440031140, 8919645728 | Office : 0891 - 2755333

(c) eenadu

కూర్మాకృతిలో కంద

ఉండ్రాజవరం మండలంలోని తాడిపర్రులో కోడూరి కిరణ్ పొలంలో కంద దుంప కూర్మాకృతిలో ఊరింది. దీనిని పరిసరప్రాంత ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. జన్యులోపం వల్ల ఇలా పిలకలు మొలకెత్తి వివిధ ఆకృతుల్లో భూమిలో తయారవుతుందని ఉద్యానశాఖ అధికారి కాలహస్తి గంగాధర్ తెలిపారు. - న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

ముగిసిన అంతర్ వైద్య కళాశాలల క్రీడా సమరం

రాజానగరం, న్యూస్‌టుడే: డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని వైద్య, దంతవైద్య కళాశాలలు నిర్వహించిన పురుషుల అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా గురువారంతో ముగిశాయి. రెండు దశల్లో జరిగిన ఈ క్రీడా పోటీల్లో జీఎస్ఎల్ వైద్య కళాశాల క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. జీఎస్ఎల్ ఛైర్మన్ డా. గన్ని భాస్కరరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ● ఫుట్‌బాల్, చెస్, బ్యాడ్మింటన్ పోటీల్లో జీఎస్ఎల్ వైద్య కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కబడ్డీ, లాన్‌టెన్నిస్‌లో విజయవాడకు చెందిన ఎస్ఎంసీ జట్టు విజేతలుగా నిలిచాయి.

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన జీఎస్ఎల్ వైద్య కళాశాల క్రీడాకారులు

వైద్య కళాశాలల విజేతల వివరాలు..

క్రీడ	ప్రథమం	ద్వితీయం
ఫుట్‌బాల్	జీఎస్ఎల్	కర్నూలు
చదరంగం	జీఎస్ఎల్	పీఎస్ఐఎంఎస్
బ్యాడ్మింటన్	జీఎస్ఎల్	ఆశ్రం (ఏలూరు)
లాన్‌టెన్నిస్	సిద్ధార్థ (విజయవాడ)	ఎస్ఎంసీ (వైజాగ్)
వాలీబాల్	ఏఎంసీ (వైజాగ్)	ఎన్ఆర్ఐ (వైజాగ్)
కబడ్డీ	ఎస్ఎంసీ (విజయవాడ)	జీఎంసీ (శ్రీకాకుళం)
టేబుల్‌టెన్నిస్	జీఎంసీ (అనంతపురం)	కాటూరి (గుంటూరు)
బాల్‌బ్యాడ్మింటన్	కర్నూలు	ఎస్ఎంసీ (విజయవాడ)

సివిల్స్‌లో ఉచిత శిక్షణకు 12 మంది ఎంపిక

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు ప్రభుత్వం అందించే ఉచిత శిక్షణకు రాజమహేంద్రవరం బీసీ స్టడీ సర్కిల్ ద్వారా దరఖాస్తు చేసిన వారిలో 12 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఈ నెల 7న ఇక్కడి బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షకు 126 మంది అభ్యర్థులు హాజరుకాగా వీరిలో జిల్లాకు చెందినవారు పది మంది, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఇద్దరు ఉచిత శిక్షణ పొందేందుకు అర్హత సాధించినట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి, స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.శశాంక తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 12న విజయవాడ గొల్లపూడిలోని బీసీ భవన్‌లో జరుగుతుందని, అనంతరం 14 నుంచి అక్కడే సివిల్స్‌లో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు.

ఖండన ప్రకటన

ది.07-12-2025న [illegible] ... సదరాష్ట్రిని చట్ట ప్రకారము అమలు చేయుటకు పూర్తి హక్కులు అధికారముసు కలవని ఇందు మూలముగా తెలియజేయడమైనది. సదరు హక్కులను నిరోధించు ప్రయత్నములు చట్ట ప్రకారము ఎంత మాత్రము చెల్లవు. శ్రీ హైకోర్టు వారు కూడా సదరు కాంప్రమైజు డిక్రీని అమలు చేయుటకు వీలుకానిదిగా సి.ఆర్.పి1301/2020లో, ది.30-10-2023 తీర్పు ద్వారా నిర్ధారించి ఉన్నారు. సదరు ఆర్డరును సుప్రీంకోర్టు వారు కూడా ది.18-03-2025న ఎస్.ఎల్.పి 12904/2024 నందు సమ్మతించినారు. కావున యావన్మందికి పైవిధముగా తెలియజేయడమైనది.

గాదం సత్యప్రభాకరరావు
తేది:12-12-2025 అడ్వకేట్
67-1-43/3, అశోక్‌నగర్,
కాకినాడ, ఫోన్: 94417 12729

'బ్యారేజీ గేట్లకు తూట్లు పొడుస్తున్నారు'

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: [illegible] ... కాశం ఉందన్నారు. బ్యారేజీ ఎగువున నీటిని నిల్వ చేసేందుకు వీలుగా ఇసుక డీసిల్టింగ్ చేయాలన్నారు. ఈ రబీలో నిత్యం 2వేల నుంచి 2,200 క్యూసెక్కుల నీరు అవసరం అవుతుందన్నారు. సాగునీటికి ఇబ్బందులు లేకుండా సీలేరు నుంచి గోదావరికి నీరు మళ్లించాలని కోరారు.

జాగ్రత్త..! కొలువంటారు.. కొల్లగొడతారు..

కడియం, మోరంపూడి, న్యూస్‌టుడే: [illegible] ...

● కడియంకు చెందిన ఓ యువతి డిగ్రీ చదివి [illegible] ... కట్టారు. పని చేసినందుకు రూ. 3,800 తిరిగి పొందారు. మిగిలిన మొత్తంరాక పోవడంతో మోస పోయినట్లు గ్రహించారు.

వీటిని నమ్మొద్దు..

[illegible] ... వివరాలు చెప్పరు. అధికారిక వెబ్‌సైట్ ఉండదు. ఆన్‌లైన్‌లో ఆ సంస్థ చిరునామా, ఇతర సమాచారం కనిపించదు. ● ఫోన్ నంబరు లేదా లింక్ మాత్రమే అందుబాటులో ఉంటాయి. కార్యాలయం వివరాలు అడిగితే [illegible] ... అర్హత లేకపోయినా ఎంపిక చేస్తారు. ● శిక్షణ ఇచ్చేందుకు కొంత సొమ్ము జమ చేయాలని నమ్మబలుకుతారు. ● కొన్ని సందర్భాల్లో పెద్ద సంస్థల పేరుతో నకిలీ ప్రకటనలు ఇస్తారు. ● ఇంకొంత మంది అభ్యర్థి గురించి ఎలాంటి వివరాలు అడక్కుండానే నియమించుకున్నట్లు చెప్తారు.

ఇలా చేయాలి..

డబ్బులు ఊరికే రావు..

[illegible] ... టాస్క్‌లని, ఫోన్‌కాల్ మాత్రమేనని రకరకాల పేర్లతో టోకరా వేసేందుకు యత్నిస్తారు. బాధితులు వెంటనే సైబర్ క్రైం పోలీసులను సంప్రదించాలి. నేరాన్ని బట్టి ఐటీ కోర్‌లో విభాగాల వారీగా సిబ్బంది పనిచేస్తున్నారు.

- నరసింహ కిశోర్, ఎస్పీ, తూర్పుగోదావరి జిల్లా

కేంద్ర స్టాండింగ్ కౌన్సిల్‌గా రామారాయుడు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయవాదిగా ఉన్న పరిమి రామారాయుడు కేంద్ర స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. [illegible] ... హైకోర్టులో డిప్యూటీ సొలిసిటర్ జనరల్ నుంచి పంపిన జాబితా ద్వారా ఈ నియామకం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన కేసుల పరిష్కారాలకు రాష్ట్రం నుంచి ఎంపికైన రామారాయుడిని కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో న్యాయవాదులు, ప్రముఖులు అభినందించారు.

అంతరిక్ష సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న వీసీ ప్రసన్నశ్రీ

రాజానగరం, న్యూస్‌టుడే: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం అంతరిక్ష సాంకేతికత అవసరమని, విద్యార్థులంతా స్పేస్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొ.ఎస్.విజయభాస్కరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ (ఏపీఎస్‌ఏ), అమరావతి, నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ (ఏఎస్‌టీసీ), హైదరాబాద్ సహకారంతో విశ్వంపై జిజ్ఞాసను పెంపొందించడం - అంతరిక్ష సాంస్కృతిక ఉత్ప్రేరకం అనే అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. విజయభాస్కరరావు మాట్లాడుతూ స్పేస్ 2030కి సంబంధించిన స్పేస్ సొసైటీ, అంతరిక్ష ప్రాముఖ్యత, అంతరిక్ష దౌత్యం, అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ నాలుగు స్తంభాలుగా ఉన్నాయన్నారు. భూమిపై ప్రస్తుత రిమోట్ సెన్సింగ్ సామర్థ్యాలు గురించి వివరించారు. వీసీ ఎస్.ప్రసన్నశ్రీ మాట్లాడుతూ యువ అభ్యాసకులు కొత్త ఆలోచనలను అన్వేషించడానికి, ఆచరణాత్మక అనుభవాన్ని పొందడానికి వివిధ రంగాల నిపుణులతో సంభాషించడానికి ఒక వేదికను అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ ఉపాధ్యక్షులు, ఇస్రో అసోసియేట్ డైరెక్టర్ డా.వి.శేషగిరిరావు మాట్లాడుతూ స్పేస్‌టెక్ న్యూస్పేస్‌ను అన్వేషించడం - భారతీయ, ప్రపంచ దృశ్యాల ప్రదర్శన అనే అంశం పై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ అందించారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ డా.కె.వి.రమణ మాట్లాడారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ప్రిన్సిపల్ పి.విజయనిర్మల, భౌతికశాస్త్రం కోర్సు కో ఆర్డినేటర్ ఎస్.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా పాఠ్య ప్రణాళికలు

మాట్లాడుతున్న విజయభాస్కర్

దేవీచౌక్, న్యూస్‌టుడే: పాఠ్య ప్రణాళికలు విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను పెంపొందించే విధంగా ఉండాలని ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ బాధ్య వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్.విజయభాస్కర్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఐక్యూఏసీ(ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్) సెల్, అకాడమిక్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విద్యావిధానం-2020 పరిశోధనా నైపుణ్యాలు, విద్యాపరమైన మార్గదర్శకత్వంపై సామర్థ్యాభివృద్ధి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయభాస్కర్ మాట్లాడుతూ ఎడ్యుకేషన్ 4.0 లక్ష్యం ఆవిష్కరణ ఆధారిత విద్య దిశగా సాగడమేనని తెలిపారు. విద్యార్థుల్లో సంక్లిష్ట సమస్యపరిష్కారం, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, మానవ వనరుల నిర్వహణ, ఇతరులతో సమన్వయం చేసుకోవడం, భావోద్వేగ మేధస్సు, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సేవాధోరణి, చర్చలు, చురుకుదనం తదితర ముఖ్య నైపుణ్యాలను నూరిపోయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డీవీఎస్ఎన్ మూర్తి, డాక్టర్ ఎ.ఎ.అన్నపూర్ణ, డాక్టర్ ఎ.రాజేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలయ్య అభిమానుల సందడి

థియేటర్ వద్ద కోలాహలం

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: సినీ నటుడు బాలకృష్ణ 110వ చిత్రం అఖండ-2 చిత్రం ప్రీమియర్ షో గురువారం రాత్రి నగరంలోని పలు థియేటర్లలో విడుదలైంది. ఈ సందర్భంగా సాయంత్రం నుంచే థియేటర్ల వద్ద సందడి వాతావరణం నెలకొంది. భారీ ఫ్లెక్సీలు, బాణసంచా, డప్పువాయిద్యాలతో అభిమానులు సందడి చేశారు.

తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ రి. స. నెం. 93/1రులో గల య. 1-00ట్ల జిరాయితీ భూమి కొనుగోలుకు సంబంధించిన

బహిరంగ ప్రకటన

తేది: 12-12-2025

'విజ్ఞాన్' అను ప్రఖ్యాతి చెందిన పేరుతో ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ అనేక చోట్ల విద్యా సంస్థలను స్థాపించి, అత్యంత ప్రతిష్ఠాత్మకముగానూ, విజయవంతముగానూ నిర్వహించుచున్న మాక్లయింటైన 'లావు ఎడ్యుకేషనల్ సొసైటీ' సంస్థ వారు, ఈ దిగువ పేర్కొన్న షెడ్యూలులో ఉదహరించిన స్థిరాస్థిని, సదరు ఆస్తి తాలుకు ఏకైక పూర్తి హక్కుదారైన శ్రీ గండ్రెడ్డి అప్పన్న గారి నుండి క్రయము పొందుటకు ఉద్దేశించి, వారికి హెచ్చు మొత్తములో బయానా ఇచ్చి కొదువ క్రయ ధనము వారికి చెల్లించుటకున్నూ, వారి నుండి రిజిష్టర్డు క్రయ దస్తావేజును పొందుటకున్నూ, సంసిద్ధులై ఉన్నారు. కావున, సదరు వ్యవహారము పట్ల ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు గాని, సదరు ఆస్తిపై ఎట్టి క్లెయిములుగాని ఉన్నచో, వాటిని, ఈ పత్రికా ప్రకటన వెలువడిన పది దినములలోగా, తగు సాక్ష్యాధారములతో సహా ఈ క్రింది చిరునామాకు రిజిష్టర్డు పోస్టు ద్వారా మాత్రమే వారి వారి ఫోన్ నెంబర్లతో సహా తెలుపవలెను. ఆపై వచ్చు అభ్యంతరములు పరిగణింపబడవు.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ పంచాయతీకి చెందిన, వడిశలేరు గ్రామం తాలూకు రి. స. నెం. 93/1 రులో ఉన్న య 1-00ట్ల జిరాయితీ భూమికి హద్దులు:

తూర్పు : స.నెం.93/2రులో గల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి
దక్షిణం : రోడ్డు
పడమర : ఇదే స.నెం.93/1రులోగల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి
ఉత్తరం : స.నెం.93/1 & 93/2ర్లలోగల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి

B.A. Raja Rao & M. Jayasree,
Tata Rama Rao, V.V Srujan, T. Ramadevi, Saripilli Krishna
Advocates
Vignan Admin Office: # 8-1-13/1, Siripuram, Opp: A U Registrar Office, Visakhapatnam - 530 003

ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్ అనగా పాటంశెట్టి విష్ణు, S/o గాలిదేవుడు, శ్యామల నగర్, రాజమండ్రి వాస్తవ్యులు వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం, మా క్లయింట్ వద్దకు ఈ దిగువ షెడ్యూల్ ఆస్తి అమ్మకందారు అయిన రామారావుపేట, కాకినాడ వాస్తవ్యులు మాతంశెట్టి సూర్య రంగారావు గారి కుమారుడు మాతంశెట్టి రామ మోహన్ కుమార్ ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని మా క్లయింట్ కు ఎకరా ఒక్కింటికి రూ.22,09,000/- చొప్పున అమ్ముచూపి మా క్లయింటుకు ది. 31-12-2023 న అగ్రిమెంట్ వ్రాసి రూ.30,50,000 బయానాగా తీసుకుని ఉన్నారు. కావున సదరు ఆస్తిని ఇతరులు ఎవరూ కొనుగోలు చేయరాదు అని అట్టి సదరు ఆస్తిపై ఏరకమైన లావాదేవీలు చేయరాదు అని అందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రయత్నించిన అవి మా క్లయింట్‌ను బైండ్ చేయనేరవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. అట్లు ప్రవర్తించి ఏదేని క్రయ అగ్రిమెంట్లు దస్తావేజులు మున్నగునవి పొందినా కూడా అవి అన్నీ చట్టప్రకారం చెల్లనేరవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది

ఆస్తి వివరం

East Godavari District, Gokavaram Mandal, Sri Korukonda Sub Registrar, belongs to Tirumalayapalem Gram panchayat, Tirumalayapalem village zeroyiti, R.S.No.479/4, out of total extent of Ac22-94cts out of my extent Ac11-40cts in its Eastern side extent of Ac6.50cts, and with all its easement rights and Its boundaries are:
East: Land belongs to Vakada Katama Swamy and Vakada Yedukondalu and others; **South:** Land belongs to Matamsetti Naresh Kumar; **West:** Remaining land belongs to the excutant/vendor; **North:** Land belongs to Vakada Peda anand and perumalla Veera Kumari and others
In the above said boundaries for the extent of Ac6-50cts with a way is created as 5 yards wide way as path way to reach the above said extent.

N B. SUBRAHMANYAM,
M. A., B.L, ADVOCATE,
Opp. Ramalayam Temple, Seethampeta,
తేది:12-12-2025, RAJAHMUNDRY-533 104.
రాజమండ్రి. Ph: 9490186618

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఈశ్వరరాజువర్మ

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా మామిడికుదురు మండలం గోగన్నమఠానికి చెందిన భూపతిరాజు ఈశ్వరరాజువర్మ(సాయి బాబారాజు) నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం చంద్రబాబునాయుడు నుంచి గురువారం ఆయనకు సమాచారం వచ్చింది. గతంలో ఆయన జడ్పీటీసీ సభ్యుడిగా, గోదావరి డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు తెదేపాలో కీలక పదవులు చేపట్టారు. బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

పోలీసు వ్యవస్థపై దుష్ప్రచారాలు మానుకోవాలి: ఎస్పీ

సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ నరసింహకిషోర్

గోకవరం, న్యూస్‌టుడే: చిన్న అధికారిపై కోపంతో కొందరు పోలీసు వ్యవస్థనే బలహీనపరిచే విధంగా సామాజిక మాధ్యమాల్లో నిరాధార ఆరోపణలతో దుష్ప్రచారం చేస్తున్నారని ఇటువంటి చర్యలు సరికావని ఎస్పీ నరసింహ కిషోర్ అన్నారు. గోకవరం పోలీస్‌స్టేషన్‌లో గురువారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. దస్త్రాలను పరిశీలించారు. భర్త తాగి వచ్చి కొడుతున్నాడని ఫిర్యాదు చేసిన మహిళతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఫిర్యాదు ఇచ్చిన ఎంతసేపటికి పోలీసులు వచ్చారు? సమస్యను ఏవిధంగా పరిష్కరించారు అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. అన్ని పోలీస్‌స్టేషన్లలోను అవినీతి రహిత పాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఏవిధమైన ఆధారాలు లేకుండా కేవలం గాలిని పోగేసి పోలీస్ వ్యవస్థను దెబ్బతిసే దుష్ప్రచారాలు సరికాదన్నారు. పోలీసు శాఖలో సాంకేతికంగా వచ్చిన పురోగతిని వివరించారు. గోకవరం పోలీస్‌స్టేషన్‌లోనే 2023లో 261 కేసులు నమోదు కాగా ఈ ఏడాది కేవలం 142 కేసులు నమోదు అయ్యాయన్నారు. ఏజెన్సీ ముఖద్వారం కావడంతో గంజాయి రవాణా అధికంగా జరుగుతుందన్నారు. డీఎస్పీ శ్రీకాంత్, సీఐ సత్యనారాయణ, ఎస్సై పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల పరిస్థితులు : జేసీ

దేవీచౌక్: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ మేఘాస్వరూప్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన స్పార్క్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్ సాంస్కృతిని బలోపేతం చేయాలన్నారు. ఆధునిక సాంకేతికతలు, రియల్‌టైమ్ ఇండస్ట్రీ అవసరాలు, మార్కెట్‌లో అవకాశాలను విద్యార్థులు ముందుగానే అర్థం చేసుకునేలా ఆర్‌టీహెచ్, కళాశాల ఇన్నోవేషన్ సెంటర్ ఈ కార్యక్రమాన్ని రూపొందించాయన్నారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఆర్ట్స్ కళాశాల ఆర్టీహెచ్ సంయుక్తంగా ఇంక్యుబేషన్ సదుపాయం సిద్ధం చేసిపెట్టామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, ఆర్టీహెచ్ నోడల్ అధికారి సూర్యప్రకాష్, డాక్టర్ బేబీనిర్మల తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA
I.P.No.35/2025

Between:
Talabattula Ravi Kumar, S/o Veera Brahmanandam, Hindu, Aged 42 years, Nill-occupation, Resident of D.No. 1-170, Near Z-Bridge, Indrapalem, Kakinada Rural, Kakinada District, Kakinada J.C.J. Limits. ...Petitioner
And
1) **Patnala Siva Brahmam,** S/o Unknown, Aged 48 years, Business, Resident of Bapanammatalli Temple Street, Anaparthi, Anaparthi Mandal, East Godavari District - 533342.
2) **Telu Srinu,** S/o Unknown, Aged 48 years, Business, Resident of Seshagiri rao Peta, Anaparthi, Anaparthi Mandal, East Godavari District- 533342.
3) **Pasam Arjuna Rao,** S/o Unknown, Aged 46 years, Business, Resident of Gandhi Bomma center, Pedaparthi, Anaparthi Mandal, East Godavari District- 533264.
4) **Kakaraparthi Satish,** S/o Srinivas, Aged 38 years, Gold Worker, Resident of Pullala adili veedhi, Opp to Sachivalayam, Ramachandrapuram, Dr.B.R.Ambedkar Konaseema District - 533255.
5) **Tadi Madhava Ganesh,** S/o unknown, Aged 38 years, Finance Business, Resident of Fire Station street, Ramachandra puram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.
6) **Omepolu Rambabu,** S/o Unknown, Aged 45 years, Gold works business, Nallamandu sandhu, Near Balaji Diamonds, Gandhi Bomma Centre, Rajahmundry, East Godavari District - 533101.
7) **Gundumalla Maha Lakshmi,** S/o unknown, Aged 50 years, Goldsmith, Resident of C/o Paatoju Suri Babu, Pothula Vari Veedhi, Gold market street, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.
8) **Saka Arjunarao,** S/o Unkonwn, Aged 52 years, Finance business, Someswaram, Rayavaram Mandalam, Dr. B.R.Ambedkar Konaseema District - 533261.
9) **Turai Kumari,** W/o Unknown, Aged 42 years, Housewife, Resident of Pasarlapudi Lanka, Mamidikuduru Mandalam, Dr. B.R.Ambedkar Konaseema District - 533247.
10) **S.Madhura Meenakshi,** W/o Srinivas, Aged 48 years, Housewife, Gubbalavaripeta, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533 255.
11) **Bangaru Bujji** @ Brahmam, S/o Unknown, Aged 38 years, Gold Appraiser, Gandhi Bomma Centre, Kolanka Village, Kajuluru Mandal, Kakinada District - 533450.
12. **Juttuga Anil,** S/o Unknown, Aged 48 years, Software Employee, Resident of Old Post Office Street, Ratnam Peta, Old Kamalamma Hospital, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టువారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.06-01-2026న ఉదయం 10.30 గం॥లకు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.

యనమల రామం
దేవులపల్లి V.S.శ్రీలక్ష్మి, అడ్వకేట్స్
డో.నెం.4-35, సుందర్ నగర్, సర్పవరం జంక్షన్
కాకినాడ-5, సెల్: 98484 42583, 62818 41178

దూసుకొచ్చిన మృత్యుశకటం

కారు.. ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మరణం

జగ్గంపేట గ్రామీణం: మోటారుసైకిల్ కిస్తీ చెల్లించేందుకు తాత, మనుమడు వెళ్తుండగా తాత మృతిచెందిన ఘటన జగ్గంపేటలో చోటు చేసుకుంది. వివరాలివీ.. ఏలేశ్వరానికి చెందిన బొల్లం నూకరాజు(64) పాస్టర్. మనుమడు డి.శ్రీను జగ్గంపేటలో బండిని కొనుగోలు చేశారు. గురువారం నెల వాయిదా కట్టేందుకు వారిద్దరూ బయల్దేరారు. రామవరం బొప్పిడి సిరామిక్స్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. వెనుక కూర్చున్న నూకరాజుకు తీవ్రగాయాలు కాగా అక్కడికక్కడే మృతిచెందారు. శ్రీనుకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యర్రవరం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న కారు మోటారు సైకిల్‌ను ఢీకొని అదుపుతప్పి చెట్టును ఢీకొని పక్కనే ఉన్న పామాయిల్ తోటలోకి దూసుకుపోయింది. కారులో ప్రయాణిస్తున్న రాజానగరం మండలం నందరాడకు చెందిన బి.శ్రీదేవి(35) తీవ్రగాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రామవరం వద్ద తోటలోకి దూసుకుపోయిన కారు

మరో ఘటనలో ఇద్దరికి గాయాలు

దేవరపల్లి: ద్విచక్రవాహనం జారి డ్రెయిన్‌లోకి దూసుకెళ్లడంతో ఇద్దరు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏలూరుకు చెందిన బంగారు ఉమామహేశ్వర గుప్తా, తవ్వ ప్రేమ్‌సాయి ద్విచక్రవాహనంపై గురువారం రాజమహేంద్రవరం వచ్చి, ఆసుపత్రిలో బంధువులను పరామర్శించి తిరిగి బయలుదేరారు. దేవరపల్లి మండలం బంధపురం జాతీయ రహదారిపై బండి జారి ప్రమాదానికి గురయ్యారు. ఉమామహేశ్వర గుప్తాకు తీవ్ర గాయాలు అవ్వడంతో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యానికి రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఫిర్యాదు అందలేదని ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

తండ్రి మందలించాడని కుమారుడి ఆత్మహత్య

సీతానగరం (కోరుకొండ): సీతానగరం మండలం రాజంపేటకు చెందిన ఓ యువకుడు తండ్రి మందలించాడని మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేటకు చెందిన మామిడి వీరవెంకట సత్యనారాయణ(24) తన తండ్రితో కలిసి రాజమహేంద్రవరంలో కూరగాయల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇటీవల శబరిమలై వెళ్లి వచ్చాడు. పది రోజులుగా దుకాణానికి రాకపోవడంతో తండ్రి కుమారుడిని మందలించాడు. మనస్తాపం చెందిన కుమారుడు బుధవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. హెచ్‌సీ శ్రీనివాస్ గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడి మృతి.. నిందితులకు ఏడేళ్ల జైలు

కడియం: చికిత్స పొందుతూ బాలుడు మృతిచెందిన ఘటనలో నిందితులకు ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం తీర్పును ప్రకటించింది. కడియం సీఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. జేగురుపాడు గ్రామానికి చెందిన రాయ్ వెంకన్న, నల్లి శేఖర్ 2018లో మాధవరాయుడుపాలెం గ్రామానికి చెందిన శీలం సంతోష్‌కుమార్(13) అనే బాలుడిని రాత్రి వేళ పెట్రోలు చోరీ చేస్తున్నాడంటూ కొట్టారు. దెబ్బలు తట్టుకోలేని బాలుడు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ 12.09.2018న మృతి చెందాడు. అప్పటి సీఐ ఎం.సురేశ్‌కుమార్ కేసు నమోదు చేశారు. రాజమహేంద్రవరంలోని పీడీజే కోర్టులో కేసు విచారణకు వచ్చింది. విచారణలో నిందితులపై నేరం రుజువుకావడంతో జిల్లా జడ్జి గంధం సునీత ముద్దాయిలకు ఏడేళ్ల జైలుశిక్షతో పాటు రూ.5వేలు జరిమానాను విధిస్తూ గురువారం తీర్పు ప్రకటించారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పీపీగా కె.రాధాకృష్ణ రాజు వాదనలు వినిపించారు.

SHORT TENDER NOTICE
No. 5/2025-26 Dt. 11.12.2025.
Tenders are invited for 18 works erstwhile East Godavari District. Details can be had from http://tender.apeprocurement.gov.in.
Sd/- Executive Engineer
APMSIDC Division, Kakinada.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

GENERAL

Land for sale 5 acres dry land suitable for layout. Near satellite city morampudi village, Rajahmundry. Contact: 9848048646, 9642223332.

PLOT FOR SALE

TUNI

తుని లోవ ఆర్చి జంక్షన్ NH-16 బైపాస్ ప్రక్కన 424 చ.గ. కమర్షియల్ స్థలం అమ్మబడును. Contact Cell: 94901 48315, 99121 67437

GENERAL

కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం రోడ్‌లో మిద్దేవారి ఇంటిదగ్గరలో 308చ॥గ॥ (6.41 సెంట్లు) W/F &N/F స్థలం అమ్మకం. 8247446556, 7396765368 నోబ్రోకర్స్

JOBS

Wanted Eng., Mat. Teacher for 6,7th. Sal: 18,000 Negotiable. ✆ Prakasham EM Hi-School, Madhuranagar, Kkd. 63023 05325, 9948881449(Wtsap)

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Contact Cell: 79898 79447.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

Wanted Male Counselors & Female Telecallers Qualification any Degree, Age limit: 25 to 45 Years, Salary: 12000/- to 16000/- Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384

శృతి హోంకేర్ HYD నందు వృద్ధులు/పేషెంట్స్ చూసుకునేందుకు వర్కర్స్/ఏజెంట్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 20K to 25K. ✆ 8106172211

అమలాపురంలో ప్రముఖ ఆక్వా ల్యాబ్ నందు పనిచేయుటకు B.Sc చదివిన యువతులు కావలెను. Contact Cell: 70959 36777, 96181 61313.

రాజమండ్రి మెయిన్‌రోడ్డు JRB జ్యూయలర్స్ నందు హెల్పర్‌గా పనిచేయుటకు 20 సం॥లోపు బోయ్ కావలెను. చదువు అవసరం లేదు. Timings:10.30AM to 8PM ✆ 98481 83683.

రాజమండ్రి దేవీచౌక్‌లో గల శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Q: డిగ్రీ ఆపైన Cont. 99898 76799

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

RJYలోని A.V. అప్పారావు రోడ్‌లో బట్టల షోరూంలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. జీ:15000/- 4 W/o+ESI+EPF కలదు. ✆ 98852 95999.

UETS PU HIV Migrants ప్రాజెక్ట్ కాకినాడనందు ANM కావలెను. అర్హత: ANM డిగ్రీ, ఫీల్డ్ లెవెల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో 1సం. అనుభవం. మీCVని uetsmigrants@gmail.com ✆ 9849010575

రాజమండ్రి కొవ్వూరు అనకాపల్లిల్లో ప్రా॥కం షోరూమ్స్‌లో సె.గార్డ్స్ సూపర్‌వైజర్స్. జీ. 12to15వేలు. రూం+భో. రాజ్‌సెక్యూరిటీ Rjy. 9392269369, 9492444369

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-55 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

హుండీ ఆదాయం లెక్కింపు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం గోదావరి తీరంలో కొలువైన శ్రీఉమా కోటిలింగేశ్వస్వామి దేవస్థానంలో గురువారం హుండీ ఆదాయం లెక్కించగా తొమ్మిది నెలలకు రూ.3,98,706 ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి ఆర్.లక్ష్మీబాయి తెలిపారు. ఆలయ ఛైర్మన్ కొయ్యల రమణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారని చెప్పారు.

రైతు బజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-28, వంకాయలు నలుపు-20/ గులాబీ-30/తెలుపు-22/దొమ్మేరు-38, బెండ-48, కాకర-34, బీర పందిరి-56, దొండ-36, క్యారెట్-48, బీట్‌రూట్-42, గోరు చిక్కుళ్లు-46, దోస-24, ఆనబకాయ-26/28, చిక్కుళ్లు-52, పచ్చిమిర్చి-40/ లావులు-38, బంగాళదుంపలు-21, ఉల్లిపాయలు-19

వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

మాట్లాడుతున్న డీఎస్ఈవో వాసుదేవరావు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: పదిలో మెరుగైన ఉత్తీర్ణత లక్ష్యంగా రూపొందించిన వందరోజుల ప్రణాళికను నిబద్ధతతో అమలు చేయాలని డీఎస్ఈవో కె.వాసుదేవరావు ఉపాధ్యాయులకు సూచించారు. రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో అర్బన్ పరిధిలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో వంద రోజుల ప్రణాళికపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళిక అమలు తీరుపై ప్రత్యేకంగా పర్యవేక్షణాధికారులను నియమించటం జరిగిందన్నారు. విద్యార్థులకు రోజువారీ పరీక్షలు నిర్వహించి జవాబుపత్రాలను దిద్దాలన్నారు. ప్రాథమికస్థాయిలో 75 రోజుల ప్రణాళిక అమలు చేసి విద్యార్థులందరికి చదవటం, రాయటం విధిగా రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఐ బి.దిలీప్‌కుమార్, ఎంఈవో-2 రమారజని, ఎనిమిది క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి సామగ్రి బహూకరణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: పౌర గ్రంథాలయ శిక్షణ ఫౌండేషన్ సహకారంతో సీతంపేట శాఖా గ్రంథాలయానికి రెండు కంప్యూటర్లు, స్మార్ట్ టీవీ, ఫోన్, ఇంటర్నెట్ సదుపాయం కలిచించినట్లు గ్రంథపాలకుడు వెంకట రమణ తెలిపారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉండే అంతర్జాల సౌకర్యాన్ని గ్రంథాలయ విశ్రాంత కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ, విశ్రాంత ఎల్ఐసీ అధికారి చెక్కా తాతారావు చేతుల మీదుగా గురువారం ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

'టెట్' నుంచి మినహాయింపు ఇవ్వకపోతే ఆందోళన

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: టెట్ పరీక్ష నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం రాజమహేంద్రవరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. దశాబ్దాల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయులకు ఇప్పుడు టెట్ పరీక్ష రాయాలని చెప్పటం సమంజసం కాదని సంఘం రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి పేర్కొన్నారు. సంఘ అధ్యక్షుడు పి.జయకర్, ఎ.షరీఫ్ మాట్లాడుతూ 18న జిల్లా కేంద్రాల్లో, వచ్చే నెల 29న దిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. పదో తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో సెలవు దినాలను మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా కోశాధికారి ఈవీఆర్ ప్రసాద్, కార్యదర్శులు ఇ.శ్రీమణి, కె.రమేష్‌బాబు, చిలుకూరి శ్రీనివాసరావు, ప్రకాష్‌రావు, ఎం.శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కళాశాల ప్రోత్సాహం..
క్రీడలకు ఉత్తేజం

▲ వివిధ పోటీల్లో సత్తా చాటుతున్న ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులు

న్యూస్‌టుడే, దేవీచౌక్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇష్టమైన క్రీడలో రాణించేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి వేదికలపై ప్రతిభ నిరూపించుకుంటున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఈ ఏడాది వివిధ క్రీడల్లో జిల్లాస్థాయిలో సత్తాచాటి అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికయ్యారు. క్రికెట్ ముగ్గురు, ఇద్దరు బాక్సింగ్, రెజ్లింగ్, వాలీబాల్ పోటీలకు ఒక్కొరు చొప్పున ఎంపికయ్యారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కళాశాల యాజమాన్యం ఏడాదికి సుమారు రూ.6 లక్షలు వరకు ఖర్చుచేస్తోంది. కళాశాలలో అథ్లెటిక్, క్రికెట్, బాస్కెట్‌బాల్, షటిల్, టెన్నిస్ వంటి క్రీడలతోపాటు చెస్, టేబుల్ టెన్నిస్, బిలియర్డ్స్, క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ సౌకర్యాలు ఉన్నాయి. ఇతర ప్రాంతాలకు వెళ్లే క్రీడాకారులకు టీఏ, డీఏ ఇస్తున్నట్లు కళాశాల క్రీడా విభాగం బాధ్యుడు ప్రసాద్ తెలిపారు. పేద విద్యార్థులకు ఫీజులు కట్టడంతోపాటు క్రీడా దుస్తులు అందిస్తున్నామన్నారు. గత ఏడాది నాగపండు అనే విద్యార్థి నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొన్నట్లు వెల్లడించారు. గత మూడు సంవత్సరాల నుంచి కబడ్డీ, టెన్నిస్, జూడో, షటిల్, అథ్లెటిక్స్ వంటి ఇంటర్ కాలేజ్ పోటీలను కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్ నుంచి బాక్సింగ్‌కు..

పాఠశాల స్థాయి నుంచి బాక్సింగ్ అంటే ఇష్టం ఉన్నప్పటికీ మా ప్రాంతంలో తగిన సౌకర్యాలు లేకపోవడంతో వెయిట్‌లిఫ్టింగ్ సాధన మొదలుపెట్టా. రాజమహేంద్రవరం వచ్చిన తర్వాత బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. రాజోలులో జరిగిన ఇంటర్ కాలేజ్ పోటీల్లో యూనిర్సిటీకి ఎంపికయ్యా. ఈ నెల 15 నుంచి 19 వరకు హరియాణాలోని కురుక్షేత్రలో జరిగే పోటీల్లో యూనివర్సిటీ తరఫున పాల్గొంటున్నా. ప్రొఫెషనల్ బాక్సర్‌గా వెళ్లాలనే ఆలోచన ఉంది.

- పి.సుమంత్‌కుమార్, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం

పీడీ సూచనతో రెజ్లింగ్‌ను ఎంచుకున్నా..

తాడేపల్లిగూడెం సమీపంలోని ఆరుగొలనులో హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ చదివా. వివిధ క్రీడా పోటీల్లో ఆసక్తిగా పాల్గొంటుండడంతో అక్కడి పీడీ రెజ్లింగ్ వైపు వెళ్లమని ప్రోత్సహించారు. అప్పట్లోనే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని తృతీయ స్థానం సాధించా. గత నెలలో నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర కళాశాలల పోటీల్లో ప్రథమ స్థానం రావడంతో విశ్వవిద్యాలయం పోటీలకు ఎంపిక చేశారు. జనవరి 5 నుంచి 9 వరకు పంజాబ్‌లోని మొహాలీలో జరిగే పోటీల్లో పాల్గొంటా. ఆర్మీకి వెళ్లాలనే ఆలోచన ఉండటంతో క్రీడలతోపాటు ఎన్‌సీసీని కూడా ఎంపిక చేసుకున్నా.

- బి.అఖిల్, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం

క్రికెట్ అండర్-19 జట్టులో స్థానమే లక్ష్యం..

క్రికెట్‌లో యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యాను. దీన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర అండర్-19 జట్టులో స్థానం సంపాదించాలని కృషి చేస్తున్నాను. కొవ్వూరులో శిక్షణ తీసుకుంటూ సాధన చేస్తున్నా. జనవరి 12 నుంచి 16వ తేదీ వరకు చెన్నై అన్నా యూనిర్సిటీలో జరిగే విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటాను. అక్కడ ప్రతిభ కనబరిస్తే మరింత ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది.

- ఎస్.త్రిపురేశ్వరి, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గురువారం గోకవరం బస్టాండ్ మున్సిపల్ కాంప్లెక్స్ విస్తరణకు రూ. 50 లక్షలతో తలపెట్టిన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంప్లెక్స్‌లోని ఉర్దూ అకాడమీ పైభాగం పెచ్చులు ఊడిపోతున్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వైకాపా చిత్తశుద్ధి లేని పాలనకు ఇదే నిదర్శనమన్నారు. తక్షణం కాంప్లెక్స్ మరమ్మతులు చేపడతామన్నారు. ✦ తిలక్ రోడ్డులోని తన నివాసంలో ప్రణాళిక విభాగం అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. అనధికార నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. టీపీఎస్‌ల ప్రభుత్వ ఆదాయం కోల్పోయిన నేపథ్యంలో నిబంధనలు పరిశీలించాలన్నారు.

శారదామాత జయంతి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులోని రామకృష్ణ మఠంలో శారదామాత 173వ జయంతి వేడుక ఘనంగా జరిగింది. గురువారం ఉదయం నుంచి జపం, మంగళహారతి, సుప్రభాతసేవ, వేద పఠనం, హోమం నిర్వహించారు. మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ శారదామాత జీవితంపై ప్రసంగించారు. స్వామి సేవ్యానందజీ మహరాజ్, స్వామి లోకమయానందజీ మహరాజ్, బ్రహ్మచారి ఇష్టచైతన్య ప్రసంగించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతుల నిమిత్తం శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కోటిలింగాలపేట, సీతంపేట, గోదావరి బండ్, ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంతం, టీచర్స్ కాలనీ, మూలగొయ్యిసెంటర్, ఎన్జీఆర్ కాలనీ, కృష్ణనగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

పూర్వవిద్యార్థుల సేవలు అమూల్యం

కందుకూరి రాజ్యలక్ష్మి చిత్రపటం వద్ద నివాళి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు అందిస్తున్న సేవలు అమూల్యమని ప్రిన్సిపల్ రాఘవ కుమారి ప్రశంసించారు. కళాశాలలో గురువారం ఉదయం జరిగిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ ఇదే కళాశాలలో విద్యాభ్యాసం చేసి దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఏటా కందుకూరి దంపతుల తొలి వితంతు పునర్వివాహం జరిపించిన డిసెంబరు 11న సమ్మేళనం పేరిట కలవడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజీవ్‌గాంధీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యాభ్యాసం చేసిన కళాశాలకు సహకారం అందించడం గర్వకారణమన్నారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐసీఏఆర్ అసిస్టెంట్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ వాసంతి మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్నారు. బీసీ సంక్షేమాధికారి బి.శశికళ మాట్లాడుతూ ఉన్నత విద్యతో నైతిక విలువలు, మానవతా భావాలు పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు డిబేట్, క్విజ్, గ్రూప్ డిస్కషన్, వక్తృత్వం తదితర పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ రాఘవ కుమారి బహుమతులు అందించారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

సమాజ హితం కందుకూరి ఆశయం

కందుకూరి దంపతుల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సమాజ హితం కోసం కందుకూరి వీరేశలింగం చేసిన సంస్కరణలు నిత్యనూతనమని నన్నయ విశ్వవిద్యాలయం ఆచార్యుడు తరపట్ల సత్యనారాయణ అన్నారు. ఎస్‌కేవీటీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో సంఘ సంస్కరణ దినోత్సవ సభ గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ స్త్రీ చైతన్యం, విద్యావ్యాప్తికి కందుకూరి కృషి మరువలేమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం మాట్లాడుతూ 1881 డిసెంబరు 11న కందుకూరి జన్మగృహంలో జరిపించిన తొలి వితంతు పునర్వివాహ మహోత్సవం గుర్తుగా సంఘ సంస్కరణ దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమన్నారు. పి.వి.బి.సంజీవరావు మాట్లాడుతూ కందుకూరి లేవనెత్తిన ప్రశ్నలు, సంధించిన సమస్యలు నేటికీ సజీవంగా ఉన్నాయన్నారు. వాటిని రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కందుకూరి దంపతుల చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

ఒకటి విరిగి.. మరొకటి ఒరిగి

నగరంలోని తాడితోట జంక్షన్ వద్ద సంహిత డిగ్రీ కళాశాల సమీపంలో ప్రధాన ప్రధాన రహదారి పక్కనున్న విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక్కడున్న సిమెంట్ స్తంభం విరిగిపోయి.. దాని పక్కనున్న ఇనుప స్తంభం ఒరిగి దర్శనమిస్తున్నాయి. నిత్యం ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ఈ రోడ్డులో ఇటువంటి స్తంభాల వల్ల ముప్పు పొంచి ఉందని, తక్షణం వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

రోడ్లపై పశువులు.. రాకపోకలకు ఇక్కట్లు

నగరంలోని ప్రధాన రహదారులపై పశువుల సంచారం అధికమైంది. దీనివల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా తితిదే, మహిళా కళాశాల, గోకవరం బస్టాండు, లలితానగర్, ఆర్యాపురం ప్రాంతాల్లో రోడ్లపై పశువులు తిష్ఠ వేసుండడంతోపాటు అటుఇటూ సంచరిస్తున్నాయి. రాత్రి సమయాల్లో వాటిని గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారులపై పశువుల సంచారాన్ని నివారించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కంబాలచెరువు

అపరిశుభ్రతతో అవస్థలు

కొంతమూరు బీసీ కాలనీలోని మురుగు కాలువలో చెత్త పేరుకుపోయింది. జంతువులు, పశువుల కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. కాలువలో వ్యర్థాల పారుదలకు అడ్డుగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొంతమూరు

పొగ.. కాలుష్య సెగ

నగరంలో పొగ వెలువరించుకుంటూ అధిక శబ్దంతో వెళ్లే వాహనాల వల్ల వాయు, శబ్ద కలుష్యం ఏర్పడుతోంది. కాలుష్య ధ్రువపత్రం(పొల్యూషన్) ఇచ్చే ఏజెన్సీలు సాంకేతికపరమైన ఒక పైపును కారు లేదా వాహనం సైలెన్సర్‌లో అమర్చి దాని శబ్దం, పొగ తీవ్రత గుర్తిస్తుంది. దాని ద్వారా ధ్రువపత్రం మంజూరు చేస్తారు. ఆ ఏజెన్సీలు నామమాత్రంగా పొల్యూషన్ సర్టిఫికేట్ ఇచ్చేస్తున్నాయనే ఆరోపణలున్నాయి. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నగరంలోని జైలు రోడ్డులో విపరీతమైన పొగ వెలువడుతూ వెళ్తున్న ఓ కారు చిత్రమిదీ..

– న్యూస్‌టుడే, కంబాలచెరువు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ఆర్డీవో కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ అన్నారు. విలీన ప్రక్రియతో వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 6400 కోట్లు విడుదల చేయాలన్నారు. జీవో 77తో పేద, బలహీనవర్గ ప్రజలు పీజీవిద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు పీపీపీ విధానం తీసుకువచ్చి ప్రైవేటీకరణ చేస్తే సహించేదిలేదని స్పష్టం చేశారు. అనంతరం ఆర్డీవో కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాకి భానుప్రసాద్, నగర కార్యదర్శి దినేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ గుర్రయ్య తదితరులు

జాతీయస్థాయి చిత్రలేఖనంలో ప్రతిభ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఫ్రాగ్రాన్స్ ఆఫ్ బడ్స్ యంగ్ ఇన్వాయిస్ ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం శ్రీసత్యసాయి గురుకులంలో గురువారం జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సత్యసాయి గురుకులం విద్యార్థులు ప్రతిభ కనబరిచి 39 బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. 80 జ్యూరీ అవార్డులను అందుకున్నారు. ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు మొత్తం 270 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 119 విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులను గురుకులం కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ప్రిన్సిపల్ గుర్రయ్య, ఉపాధ్యాయులు మోటూరి శ్రీ, శివాజీ, సతీష్ తదితరులు అభినందించారు.

'బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే శిక్షలు'

కడియం: బాల్యవివాహాలకు సహకరించినా, ప్రోత్సహించిన వారిపై కఠిన శిక్షలు తప్పవని జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల రక్షణ అధికారి క్రాంతిలాల్ సూచించారు. బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా వేమగిరి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.

పదవులను బాధ్యతగా స్వీకరించాలి

ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

టి.నగర్, న్యూస్‌టుడే: పదవులను బాధ్యతలుగా స్వీకరించాలని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. కోటిపల్లి బస్టాండ్ సమీపంలో విశ్వేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ బాధ్యతగా పని చేస్తున్నారన్నారు. రానున్న పుష్కరాలకు కొత్త పాలకమండలి విరివిగా సేవలు అందించాలన్నారు. అనంతరం ఆలయం నూతన ఛైర్మన్‌గా బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యులు సత్యనారాయణ, ధనలక్ష్మి, రాము, మోహిని, వీర వెంకటరమణ, లక్ష్మి, సుబ్బాయమ్మ, ఈశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.

క్రీడా మహోత్సవ విజయవంతానికి పిలుపు

టి.నగర్: రాజమహేంద్రవరం పార్లమెంటు పరిధిలో ఈ నెల 16 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న క్రీడా మహోత్సవ్‌ను విజయవంతం చేయాలని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి కోరారు. గురువారం ఆయన నివాసంలో సంబంధిత గోడ పత్రికను ఆవిష్కరించారు. గ్రామస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

అమ్మవారికి పూజలు

ఏవిఏ రోడ్డు: స్థానిక 27వ వార్డు ఇన్నీసుపేట రెడ్డి రామాలయం వద్ద కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం వేకువజాము నుంచ పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దర్శించుకుని అభిషేకం చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మద్యం మాఫియాపై బహిరంగ చర్చకు రావాలి

టి.నగర్: రాజమహేంద్రవరంలో మద్యం మాఫియా రెచ్చిపోతుందని బీసీ సంఘం నాయకుడు బర్ల బాబూరావు ఆరోపించారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెదేపా నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, మాజీ కార్పొరేటరు కిలపర్తి శ్రీనివాస్, ఎక్సైజ్ శాఖ సీఐ త్రినాధరావు మాఫియాలో బయటకు వచ్చారన్నారు. ఎక్సైజ్ శాఖలో పై అధికారులకు ముడుపులు ఇవ్వాలని డబ్బులు డిమాండ్ చేయడం, కిలపర్తి శ్రీనివాస్ ఎమ్మెల్యేకు రూ.1.40 లక్షలు కట్టాలని, మజ్జి రాంబాబు బెల్ట్ షాపులు ఎలా నడిపించాలో చెప్పిన విషయాలు ఆడియోల్లో విన్నామన్నారు. నాయకులు మాత్రం అది ఏఐ టెక్నాలజీ అని చెప్పడం దారుణమన్నారు. ఇప్పటికైనా బహిరంగ చర్చకు రావాలన్నారు.

'బర్లవి బ్లాక్ మెయిల్ రాజకీయాలు'

టి.నగర్: బర్ల బాబూరావు అనే వ్యక్తి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని తెదేపా నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు పేర్కొన్నారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బర్లకు తెదేపా సభ్యత్వం కూడా లేదన్నారు. ఆయన విడుదల చేసిన ఆడియోలో తన కుమారుడు రూ. 1.50 లక్షలు లంచం అడిగితే రూ. లక్ష ఇచ్చినట్లు చెప్పారని లంచం ఇచ్చిన వారితోపాటు తీసుకొన్న వ్యక్తి కూడా నేరం చేసినట్లవుతుందన్నారు. దీనిపై కేసు నమోదు చేస్తామన్నారు. ఆయన తీరుపై పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తామన్నారు.

ఆ 23 రోడ్లకు మహర్దశ

● విస్తరణకు రంగం సిద్ధం
● తొలివిడతలో ఐదు ఎంపిక

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

పుష్కరాల నేపథ్యంలో రోడ్ల విస్తరణకు ప్రణాళికా విభాగం చర్యలు చేపడుతోంది. ఇటీవల మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్షలోనూ ఈ అంశంపై దృష్టి సారించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. దీని వల్ల అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం ఉండదని తేల్చి చెప్పారు. ప్రధానంగా గోదావరి ఘాట్లకు అనుబంధంగా ఉన్న రోడ్లను వెడల్పు చేయాలన్నారు. దీనిలో భాగంగా ఆక్రమణలు తొలగించాలని స్పష్టం చేశారు.

ధవళేశ్వరం నుంచి కాతేరు వరకు..

పుష్కర ప్రణాళిక ప్రకారం ఘాట్లను ఆనుకొని 23 రోడ్లను విస్తరించాలని నిర్ణయించారు. ధవళేశ్వరం నుంచి కాతేరు వరకు పుష్కర స్నానాల కోసం 17 ఘాట్లను నిర్ధారించారు. వీటికి అనుబంధంగా ఉన్న రోడ్లను విస్తరించి, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం రైల్వే, బస్ స్టేషన్లు, ఇతర వాహనాల రాకపోకల మార్గాల్లో ఆక్రమణలు తొలగించనున్నారు. ఇందుకు తొలివిడతో ఐదు రోడ్లను ఎంపిక చేశారు. వీటిలో తూర్పురైల్వే స్టేషన్ నుంచి నగరంలో ప్రవేశించే ప్రధాన రోడ్డు ఒకటి. పుష్కరాలకు రైల్వే విభాగం కూడా అటు వైపు అభివృద్ధి చేస్తుండడంతో అక్కడ అవసరతను బట్టి 80 నుంచి వంద అడుగుల వరకు రోడ్డు నిర్మిస్తారు. మోరంపూడి నుంచి తాడితోట మీదుగా కోటిపల్లి బస్టాండ్, గోదావరి గట్టు వైపు ఉన్న రోడ్డును కూడా పరిగణలోకి తీసుకొన్నారు. ఇప్పటికే ఇక్కడ మార్కింగ్ చేశారు. దీనిని ఆనుకొని ఉన్న నిర్మాణాల్లో 56 మందిని గుర్తించారు. వారందరికీ టీడీఆర్ బాండ్లను అందించనున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే భవిష్యత్తులో గోదావరి బండ్ మీదుగా వచ్చే, ఇటు ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. కంబాలచెరువు జంక్షన్ నుంచి సీతంపేట మీదుగా కోటిలింగాల రేవు వరకు మరో రోడ్డుకు ప్రతిపాదనలు చేశారు. దీనివల్ల ఇటు కాతేరు, అటు లాలాచెరువు, కోరుకొండ రోడ్డు మీదుగా వచ్చే భక్తులు కోటిలింగాల ఘాట్‌కు నేరుగా వెళ్లేందుకు ఆస్కారం ఉంటుంది. అక్కడ వంద అడుగుల రోడ్డు విస్తరణకు సిద్ధపడుతున్నారు. మరోవైపు పేపరుమిల్లు మీదుగా కాతేరు, తొర్రేడు వరకు రోడ్డు విస్తరిస్తారు. దీనివల్ల సీతానగరం నుంచి దిగువకు వచ్చే వాహనాలకు ఇబ్బందులు తగ్గుతాయి. ఇక ఏజెన్సీకి వాహనాలు కోరుకొండ రోడ్డు మీదుగా వెళ్లేందుకు అనువుగా, కంబాలచెరువు జంక్షన్ నుంచి రామకృష్ణ మఠం మీదుగా క్వారీ జంక్షన్, కొంతమూరు వరకు రోడ్లను విస్తరిస్తారు. ఇప్పటికే కొన్ని చోట్ల స్థల సేకరణ నిమిత్తం నోటీసులు కూడా జారీ చేసినట్లు డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు తెలిపారు. మరో రెండు నెలల్లో విస్తరణ పనులు పూర్తి చేస్తామన్నారు.

తాడితోట రోడ్డులో వాహనాల రద్దీ

వరికి ప్రత్యామ్నాయ పంటలు పండించాలి

రాజానగరం, న్యూస్‌టుడే: వరికి ప్రత్యామ్నాయంగా పామాయిల్, కోకో, కొబ్బరి, డ్రాగన్‌ఫ్రూట్ తదితర రైతులకు లాభం చేకూర్చే నూతన పంటలను సాగుచేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎన్.మల్లికార్జునరావు అన్నారు. వ్యవసాయ, అనుబంధంగా రైతులకు పంటసరళి - సాగు ప్రణాళిక విధానం పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం రాజానగరంలో నిర్వహించారు. రాబోయే రబీ సీజన్‌లో వీఏఏ, వీహెచ్ఏ వరి పంటల ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను పండించే విధంగా ఆ గ్రామంలో బోర్‌వెల్ సదుపాయం ఉన్నచోట రైతులతో పంట మార్పిడి చేసుకునే విధంగా సూచించారు. రైతులు ప్రగడ రాంబాబు, పెద్దశెట్టి ప్రసాద్, దొడ్డ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఎ.కళ్యాణ్, మండల ఉద్యాన శాఖ అధికారి ఎ.నాగదేవిశ్రీ పాల్గొన్నారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

కొత్త ఆలోచనలకు టాటా హబ్ సహకారం

బొమ్మూరు: కొత్త ఆలోచనలతో వచ్చే యువ పారిశ్రామికవేత్తలను బొమ్మూరులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రోత్సహిస్తుందని నోడల్ ఆఫీసర్ టి.వి.సూర్యప్రకాష్ అన్నారు. బొమ్మూరు హబ్‌లో స్పార్క్ ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. కేడీఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఛైర్మన్ జగదీష్ స్టార్టప్ అంశంపై మాట్లాడారు. డా.భవ్య మంజీర ప్రోటోటైప్ డెవలప్‌మెంట్‌పై మాట్లాడారు. హబ్ సిబ్బంది మాట్లాడుతూ ఆలోచనను మెరుగుపరిచి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే నైపుణ్యాలు అవసరమన్నారు. కార్యక్రమంలో ఔత్సాహికులు పాల్గొన్నారు.

తార తళుక్కు

బొమ్మూరు: క్రిస్మస్ పురస్కరించుకుని బాలాజీపేట కూడలిలో విద్యుత్తు వెలుగులతో క్రిస్మస్ నక్షత్రాలు ఏర్పాటు చేశారు. కూడలికి ఇరు పక్కలా రంగు రంగుల స్టార్స్ దగ్గర చిన్నారులు సందడి చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 — మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

బోరు పనిచేయక నీటికి కష్టాలు

సమస్య: దొడ్డిగుంట దళితవాడలోని మంచినీటి బోరు మూడు నెలలుగా పని చేయకపోవడంతో స్థానికులు నీటి కోసం ఇబ్బంది పడుతున్నాం. పంచాయతీ సిబ్బంది ఈ బోరులోని మోటారుని తొలగించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. పంచాయతీ అధికారిని కోరినా స్పందన కరవై నీటి కోసం ఇబ్బంది పడుతున్నాం. **- దళిత కాలనీవాసులు, దొడ్డిగుంట**

సమాధానం : నా దృష్టికి ఈ సమస్య రాలేదు. పరిశీలించి స్థానికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

- సూర్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్, జేఈ – న్యూస్‌టుడే, రంగంపేట

సమస్య: శాటిలైట్ సిటీ బీ బ్లాక్ ప్రధాన రహదారి పక్కనే చెత్త పేరుకుపోయి ఉంది. పందులు వాటిని రోడ్డుపైకి వెదజల్లుతూ పరిసర ప్రాంతాలను పాడుచేస్తున్నాయి. **- సుబ్బలక్ష్మి, స్థానికురాలు**

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపించి సమస్య పరిష్కరిస్తాం.

- టి.కృష్ణ, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, మోరంపూడి

చెత్త తీయాలి

సమస్య: బొమ్మూరు ప్రశాంతీనగర్ మూడో వీధిలో చెత్త పేరుకుపోయింది. కుక్కలు, పందులు అక్కడకు చేరి ప్రాంతాన్ని కలుషితం చేస్తున్నాయి. **- కిరణ్, స్థానికుడు**

సమాధానం: చెత్త పూర్తిగా తొలగించమని సిబ్బందిని ఆదేశిస్తాం. **- కాశీ, గ్రామకార్యదర్శి**

– న్యూస్‌టుడే, బొమ్మూరు

స్తంభం నుంచి మంటలు

మోరంపూడి: పిడింగొయ్యి గ్రామ పంచాయతీ ప్రక్కనే ప్రధాన రహదారిలో ఉన్న విద్యుత్తు స్తంభం నుంచి తరచూ మంటలు వ్యాపిస్తున్నాయి. విద్యుత్తు నిలిపి, మరలా తిరిగి వచ్చే సమయంలో, పెద్ద శబ్దాలతో కూడిన మంటలు వస్తున్నాయని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

పల్లె పిల్లలు.. కరాటేలో మెరికలు

కోరుకొండ, రాజానగరం, న్యూస్‌టుడే: పల్లె పిల్లలు కరాటే పోటీల్లో తమ సత్తా చాటుతున్నారు. ఇటీవల జరిగిన అటల్‌జీ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్- 2025 పోటీల్లో పలువురు విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించి, ప్రశంసాపత్రాలు పొందారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆరోగ్యం, రక్షణ దృష్ట్యా కరాటే నేర్చుకుంటూ తమదైన శైలిలో రాణిస్తున్నవారిలో కొందరు విద్యార్థులు ఇలా అంటున్నారు.

బంగారు పతకం సాధించి..

☛ పులపర్తి తనీష్
☛ రాఘవపురం
☛ ఆరో తరగతి

ప్రతీరోజూ ఉదయం 6 గంటలకే సుమారు పది కిలోమీటర్లు వెళ్లి ఉత్సాహంతో కరాటే నేర్చుకునేవాడు. తిరిగి వచ్చి మళ్లీ పాఠశాలకు వెళ్లేవాడు. చదువుతో పాటు కరాటేలోనూ ప్రతిభ చాటుకునేందుకు చాలా ఇష్టంతో నేర్చుకున్నాడు. భవిష్యత్తులోనూ ప్రత్యేక శ్రద్ధతో మరింత ప్రతిభ కనబరిచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాడు. ఇటీవల జరిగిన కరాటే రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించి తన ప్రతిభను చాటాడు.

లక్ష్యం: మంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం.

రక్షణగా నిలుస్తుందని..

☛ విక్టోరియా
☛ కోరుకొండ
☛ ఐదో తరగతి

రక్షణగా ఉంటుందని ఇష్టంతో కరాటే నేర్చుకుంటోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మరిన్ని పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతోంది. చిన్నతనం నుంచే తనదైన శైలిలో పంచ్‌లు కొడుతూ కరాటేలో రాణిస్తోంది. 2025 ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ చూపి వెండి పతకం సాధించింది.

లక్ష్యం:ఉపాధ్యాయురాలిగా స్థిరపడటం

ఉన్నత స్థానం సాధించాలని..

☛ వెంకట ప్రదీప్
☛ కోరుకొండ
☛ మూడో తరగతి

చిన్న వయసులోనే కరాటేపై ఇష్టం పెంచుకున్నాడు. ఎంతో ఇష్టంతో మెళకువలు నేర్చుకుని టోర్నమెంట్‌లో తొలిసారి పాల్గొని వెండి పతకం సాధించి తన ప్రతిభను చాటాడు. ఉపాధ్యాయులు, కోచ్ ప్రోత్సాహంతో కరాటేలో మరింత ఉన్నతస్థానం సాధించాలని పట్టుదలతో ఉన్నాడు. తొలిసారి పోటీల్లో పాల్గొని పతకం సాధించడంతో పాటు రానున్న రోజుల్లోనూ మరింత కష్టపడి మంచి పేరు తెచ్చుకోవాలని కోరిక.

లక్ష్యం: ఇంజినీర్ అవుతా.

ప్రత్యేక డిప్యూటీ ఎంపీడీవోగా రమేష్‌బాబు

ఆత్రేయపురం: మండలంలోని గ్రామ వార్డు సచివాలయాలకు ప్రత్యేక డిప్యూటీ ఎంపీడీవోగా కె.రమేష్‌బాబు నియమితులయ్యారు. ఈయన గురువారం కోరుకొండ పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడ నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలన్నీ సక్రమంగా అందేలా చూస్తానన్నారు. ఎంపీడీవో వెంకటరామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

చేనేత కార్మికుడికి ఆర్థిక సాయం

కడియం: పొట్టిలంక గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు నిల్లా వీర్రాజు గుండె సంబంధిత అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. సత్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తుమ్మా రవి కార్యవర్గ సభ్యులతో కలిసి బాధిత కుటుంబాన్ని గురువారం ఉదయం పరామర్శించారు. రెండు నెలలకు సరిపడా నిత్యావసర సామగ్రితో పాటు వైద్యఖర్చుల నిమిత్తం రూ. 4వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కార్యవర్గ సభ్యులు ఎంవీఆర్ఎస్ శాస్త్రీ, చిలుకోటి పోశయ్య, వీరా శ్రీవేణి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రబీలో స్వల్పకాలిక వరి రకాల సాగు మేలు

రంగంపేట: రబీ సీజన్‌లో స్వల్పకాలిక వరి విత్తనాలతో సాగు చేపట్టడం మంచిదని విశ్వేశ్వర ఎత్తిపోతల పథకం రైతుల సంఘం నాయకుడు పుట్టా సోమన్నచౌదరి అన్నారు. గురువారం రంగంపేట మండలం మర్రిపూడిలో ఆయకట్టు రైతులతో సమావేశం జరిగింది. మార్చిలో ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు నీటి సరఫరా కష్టం కానున్నందున పంటకాలం తక్కువ ఉన్న వరి రకాలను సాగు చేయాలని ఆయన సూచించారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

రంగంపేట: పోలియో రహిత సమాజం కోసం అందరూ కృషి చేద్దామని జడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. గురువారం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై సమీక్ష జరిగింది. డిసెంబరు 21న జరగనున్న ఈ కార్యక్రమానికి వైద్య, ఆశ, అంగన్‌వాడీ సిబ్బందికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలని పీహెచ్‌సీ వైద్యాధికారిణి వేణుశ్రీలక్ష్మి తెలిపారు. ఆత్మ కమిటీ ఛైర్మన్ ఎలుబండి సత్తిబాబు, ఆళ్ళ గోవిందు, ఉద్దండ్రావు శ్రీనివాసరావు, వుండవిల్లి మాణిక్యం, అడబాల వెంకట్రావు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిహ్నంగా కాలనీని మారుస్తా: బత్తుల

రాజానగరం, న్యూస్‌టుడే: ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురైన లాలాచెరువు హౌసింగ్‌బోర్డుకాలనీని అభివృద్ధికి చిహ్నంగా తీర్చిదిద్దుతానన్న తన హామీని నిలబెట్టుకుంటున్నానని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. హౌసింగ్‌బోర్డుకాలనీలో రూ. 2.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రహదారులు, డ్రెయినేజీల నిర్మాణాలకు రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. రూ.30 లక్షలతో ఏర్పాటు చేసిన మంచినీటి బోర్లను సైతం వారు ప్రారంభించారు. అనంతరం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇళ్లస్థలాలు, పింఛన్లు, రహదారులు, వీధి దీపాలు, గోదావరి జలాల సరఫరా తదితర సమస్యలకు సంబంధించి 54 అర్జీలు వచ్చాయి. కాలనీకి గోదావరి జలాల ద్వారా ఇంటింటా మంచినీటి సరఫరాకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇంటి పన్నుల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర కార్మిక సంక్షేమబోర్డు డైరెక్టర్ నీలపాల అరవరాజు, రాష్ట్ర కాపు సంక్షేమ సంస్థ డైరెక్టర్ గంగిశెట్టి చంటిబాబు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ బి.నాగేశ్వరరావు, బత్తుల వెంకటలక్ష్మి, రాయుడు శ్రీను, కిమిడి శ్రీరామ్, దేశాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల, రుడా ఛైర్మన్ బి.వి.ఆర్.చౌదరి

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

గోకవరం: మల్లవరం లోకల్ ఫీడర్‌కు 11 కేవీ కొత్త లైను నిర్మాణ పనుల్లో భాగంగా కొత్తపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నటరాజన్ తెలిపారు. కొత్తపల్లి, కామరాజుపేట, సూదికొండ, గంగంపాలెం, ఠాకూర్‌పాలెం, జగన్నాధపురం, మల్లవరం, భూపతిపాలెం, శివరామపట్నం గ్రామాలకు ఉండదన్నారు.

'మా పంచాయతీని విడదీయవద్దు'

రాజానగరం, న్యూస్‌టుడే: గత 50 సంవత్సరాలుగా కలిసి ఉన్న రాజానగరం, సూర్యారావుపేట గ్రామాలను వేరు వేరు పంచాయతీలుగా విడదీయవద్దు అని కోరుతూ రాజానగరం పంచాయతీ గురువారం తీర్మానం చేసింది. ఈ సందర్భంగా పంచాయతీ సభ్యులు పి.చక్రధర్‌రావు, యు.అనంతలక్ష్మి, ఎం.సత్యవేణి, అంకం సాయిబాబా, ఎక్కల వెంకటనాగేశ్వరరావు, ప్రగడ అరుణ, కొల్లి వీర్రాజు ఈ తీర్మానంపై సంతకాలు చేశారు. రెండు గ్రామాలు కలిపి ఉంటేనే రాజానగరం అభివృద్ధి సాధ్యమన్నారు.

రహదారుల నాణ్యత పరిశీలన

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం దొడ్డిగుంట, కోటపాడు, వెంకటాపురంలలో నిర్మించిన సీసీ రోడ్లను గురువారం నాణ్యత నియంత్రణ విభాగం అధికారులు పరిశీలించారు. నిర్మించిన రోడ్లను సాంకేతిక పరికరంతో తవ్వి వాటి నాణ్యతను తనిఖీ చేశారు. 2024-25 సంవత్సరంలో దొడ్డిగుంటలో రూ.31లక్షలతో నాలుగు, కోటపాడులో రూ.23లక్షలతో నాలుగు, వెంకటాపురంలో రూ.30లక్షలతో మూడు రహదారులను నిర్మించినట్టు డీఈఈ ఎండీ అహ్మద్ తెలిపారు. అధికారులు డీఈ కె.అచ్యుతరామరెడ్డి, జేఈలు దీప్తి, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దొడ్డిగుంటలో రోడ్ల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు: డీఈవో

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచి ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు అన్నారు. గురువారం కాతేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదోతరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళిక అమలు తీరును సమీక్షించారు. పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. పాఠశాల హెచ్‌ఎం దేవా అనిత, వైద్యులు గీతిక, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో వాసుదేవరావు

బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే శిక్షలు తప్పవు

కడియం, న్యూస్‌టుడే: బాల్యవివాహాలకు సహకరించినా, ప్రోత్సహించిన వారిపై కఠిన శిక్షలు తప్పవని జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల రక్షణ అధికారి క్రాంతిలాల్ సూచించారు. బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా వేమగిరి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. బాలికలు లైంగిక ఇబ్బందులకు ఎదురైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112 నంబర్లకు సమాచారాన్ని అందించాలన్నారు. జిల్లా కోఆర్డినేటర్ రాజకుమార్, డీఎల్ఎస్ఏ శ్రీనివాసరావు, దివ్యవాణి, లావణ్య, చాందిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుర్వాసన, దోమల బెడద

దివాన్‌చెరువు గ్రామంలో సంతోష్‌నగర్ నుంచి జాతీయ రహదారికి చేరువలో రహదారిలో అపరిశుభ్రత తాండవిస్తోంది. అనేకరకాల వ్యర్థాలు రహదారి పక్కనే వేస్తుండడంతో అవన్నీ కుళ్లి దుర్వాసన వస్తోంది. దీనికి తోడు దోమల ఆవాసంగా మారి సమీప గృహాల వారికి కంటిమీద కునుకు ఉండటంలేదు. సంబంధిత అధికారులు స్పందించి చెత్త సేకరణకు ఉపయోగించి ట్రాక్టర్లు, రిక్షాలు వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రాజానగరం

ఆరోగ్య కేంద్రం ప్రారంభించరా ?

బొమ్మూరు జేఎన్‌టీనగర్‌లోని హెల్త్‌క్లినిక్ రెండేళ్ల నుంచి నిరుపయోగంగా ఉంది. వైద్య సహాయం అందక జేఎన్‌టీనగర్, శ్రీనివాసనగర్‌లో నివసించే వృద్ధులు, గర్భిణులు జాతీయరహదారి దాటి చెరువుగట్టు వద్ద ఆరోగ్య కేంద్రానికి రావాల్సివస్తుందని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. సమస్యపై మండల వైద్యాధికారి సత్యనారాయణ స్పందిస్తూ ఉన్నతాధికారులకు సమస్య తెలియజేశామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

అపరిశుభ్రతతో అవస్థలు

కొంతమూరు బీసీ కాలనీలోని మురుగు కాలువలో చెత్త పేరుకుపోయింది. జంతువులు, పశువుల కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. కాలువలో వ్యర్థాల పారుదలకు అడ్డుగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొంతమూరు

వెళ్లాలంటే సిగ్గేస్తుంది

అనపర్తి మెయిన్‌రోడ్డులోని మార్కెట్ దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్‌లో గదులకు తలుపులు పూర్తిగా ఊడిపోయాయి. దీంతో అత్యవసరంగా వినియోగించుకోవాల్సిన సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్‌ను వివరణ కోరగా తక్షణమే వాటిని మరమ్మతులు చేయించి తలుపులు ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

నోరుతెరిచిన మృత్యుగుంత

కడియం మండలంలోని దుళ్ల నుంచి మడికి వెళ్లే రహదారిలో గుంతలు భయాందోళనలు కలిగిస్తున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నుంచి మూడు అడుగుల లోతులో మృత్యుగుంతల్లా మారాయన్నారు. రాత్రి వేళ కనిపించక పలువురు కుటుంబ సభ్యులతో సహా వాటిలో పడుతూ క్షతగాత్రులుగా మారుతున్నారని వివరించారు. ర.భ అధికారి సత్యనారాయణను సంప్రదించగా ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కడియం

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ గుర్రయ్య తదితరులు

జాతీయస్థాయి చిత్రలేఖనంలో ప్రతిభ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఫ్రాగ్రాన్స్ ఆఫ్ బడ్స్ యంగ్ ఇన్వాయిస్ ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం శ్రీసత్యసాయి గురుకులంలో గురువారం జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సత్యసాయి గురుకులం విద్యార్థులు ప్రతిభ కనబరిచి 39 బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. 80 జ్యూరీ అవార్డులను అందుకున్నారు. ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు మొత్తం 270 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 119 విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులను గురుకులం కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ప్రిన్సిపల్ గుర్రయ్య, ఉపాధ్యాయులు మోటూరి శ్రీ, శివాజి, సతీష్ తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు

గోకవరం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు తమ విద్యార్థిని ఎంపికైనట్లు గుమ్మళ్లదొడ్డి జడ్పీఉన్నత పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీకాంతం తెలిపారు. ఇటీవల నిర్వహించిన పోటీలలో సాంకేతికతకు సంబంధించి రీల్స్ విభాగంలో పదో తరగతి విద్యార్థిని టి.గీతాశ్రీ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 27న తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో తమ విద్యార్థిని పాల్గొంటుందన్నారు.

సుబ్రహ్మణ్య భారతి జయంతి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి మండలం పులగుర్త జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సుబ్రహ్మణ్యభారతీ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సీతామహలక్ష్మీ ఉపాధ్యాయులతో కలిసి సుబ్రహ్మణ్య భారతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

పులగుర్తలో బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వరికి ప్రత్యామ్నాయ పంటలు పండించాలి

రాజానగరం, న్యూస్‌టుడే: వరికి ప్రత్యామ్నాయంగా పామాయిల్, కోకో, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ తదితర రైతులకు లాభం చేకూర్చే నూతన పంటలను సాగుచేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎన్.మల్లిఖార్జునరావు అన్నారు. వ్యవసాయ, అనుబంధంగా రైతులకు పంటసరళి - సాగు ప్రణాళిక విధానం పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం రాజానగరంలో నిర్వహించారు. రాబోయే రబీ సీజన్‌లో వీఏపీ, వీహెచ్‌పీ వరి పంటల ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను పండించే విధంగా ఆ గ్రామంలో బోర్‌వెల్ సదుపాయం ఉన్న చోట రైతులతో పంట మార్పిడి చేసుకునే విధంగా సూచించారు. రైతులు ప్రగడ రాంబాబు, పెద్దశెట్టి ప్రసాద్, దొడ్డ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఎ.కళ్యాణ్, మండల ఉద్యాన శాఖ అధికారి ఎ.నాగదేవిశ్రీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు

రబీలో సాగునీటిని పొదుపుగా వాడాలి

బిక్కవోలు, న్యూస్‌టుడే: రబీ పంట కాలంలో సాగు నీటిని పొదుపుగా వాడాలని ఉమ్మడి జిల్లా ఐడీసీ ఎత్తిపోతల పథకాల సమాఖ్య అధ్యక్షుడు పుట్టా సోమన్న చౌదరి కోరారు. గురువారం ఇల్లపల్లిలోని విఘ్నేశ్వర ఎత్తిపోతల పథకం వద్ద డైరెక్టర్ల బోర్డు సమావేశం నిర్వహించారు. రంగాపురంలోని గాజులగొయ్యి చెరువుకు ఎత్తిపోతల పథకం నీరు అందుతున్నట్టే వెంకటరాజు చెరువుకు కూడా నీరు అందిస్తే ఆచెరువుకింది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని డైరెక్టర్లు కనుమూరి సాయిరాజు, పోట్రు వాడపల్లి, చెల్లి జోషిబాబు కోరారు. కాటన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కాటన్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రైతులు

వనువులమ్మకు సహస్ర కుంకుమార్చన

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: తొర్రేడులో వనువులమ్మ ఆలయంలో గురువారం విశేషంగా సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. మార్గశిర మాసం గురువారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు ఆర్.సూర్యకుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేశారు.

'భాషలు అనేకం.. భావం ఒక్కటే'

బిక్కవోలు, న్యూస్‌టుడే: పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం భాషోత్సవం కార్యక్రమం నిర్వహించారు. తమిళ మహాకవి సుబ్రహ్మణ్యం భారతి జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు భాషలు అనేకం.. భావం ఒక్కటే అనే అంశంపై వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్యాంగం ఆమోదించిన 22 భారతీయ భాషలు, వాటి విశిష్టత, ప్రాంతాలను వివరించారు. బిక్కవోలు, కాపవరం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కూడా ఈకార్యక్రమాలు నిర్వహించారు.

కాపవరంలో గుర్తింపు పొందిన భారతీయ భాషలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

ప్రత్యేక తరగతులు సరే.. అల్పాహారం మాటేమిటి ?

• పదోతరగతి విద్యార్థుల ఆవేదన

బిక్కవోలు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తుంది. దీనిపై సర్వత్రా ఆనందం వ్యక్తం అవుతోంది. దీని వల్ల పది ఉత్తీర్ణతా శాతం పెరగటంతో పాటు, ఎక్కువ మార్కులు సాధించే అవకాశం ఉంది. అయితే ఉదయం 8 గంటలకు పాఠశాలకు హాజరయ్యే విద్యార్థి తిరిగి 5 గంటలకు కాని పాఠశాల నుంచి బయటికి వెళ్లడు. ఉదయం 7:30 నుంచి సాయంత్రం 5:30 వరకు మధ్యాహ్నం పాఠశాలలో తిన్న భోజనం తప్ప మరే ఇతర ఆహారం విద్యార్థికి లభించదు. దీంతో విద్యార్థులు అలసటకు గురై.. అనుకున్న రీతిలో చదవలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం లేదా దాతలు ముందుకు వచ్చి అల్పాహారం ఏదైనా ఏర్పాటు చేస్తే మరింత ఉత్సాహంగా చదువుతామంటున్నారు.

మండలం	విద్యార్థుల సంఖ్య
అనపర్తి	586
బిక్కవోలు	525
రంగంపేట	558

పరీక్షలకు సాధన చేస్తున్న విద్యార్థులు

అనపర్తి నియోజకవర్గం నుంచే..

ఒక్క అనపర్తి నియోజకవర్గంలోనే 1669 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి పది పరీక్షలకు హాజరవుతున్నారు. వీరంతా పేదింటి కుసుమాలే. గ్రామాల్లోని పంచాయతీల నుంచి కాని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి కాని మిగిలిన రోజులకు కొంత మొత్తం అందిస్తే పరీక్షలు పూర్తవుతాయి.

హిందూ సమ్మేళనానికి హాజరుకావాలి

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురం ఆంధ్ర శిర్డీ సాయి మందిరంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనానికి హిందువులంతా హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. ఈసమావేశానికి బలభద్రపురం, పందలపాక, కొమరిపాలెం, తొస్సిపూడి, కాపవరం గ్రామాల నుంచి తరలిరావాలని ఆహ్వానించారు. హిందూమత సంప్రదాయం, దాని సనాతన గొప్పతనం తదితర వివరాలు అందించటానికి ఇస్కాన్ దేవాలయం జనరల్ మేనేజరు రవీంద్ర చైతన్యదాస్ ప్రభూజీ, అడ్వకేట్ పట్నాయక్ తదితరులు హాజరవుతారని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలం ఇనుగంటివారిపేటకు చెందిన ఒక వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై డి.రాంకుమార్ తెలిపిన వివరాల ప్రకారం సత్యం మురళీకృష్ణ ఈ నెల 9వ తేదీన రాత్రి 11.30 గంటల ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం బలంగా ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడిని రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

కొవ్వూరు
•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం


మాట్లాడుతున్న మురళీనాథ్ శ్యాందాస్

ఆధ్యాత్మికతకు సమయం కేటాయించాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతకు సమయం కేటాయించాలని తాడేపల్లిగూడెం ఇస్కాన్ టెంపుల్ గురువు మురళీనాథ్ శ్యాందాస్ సూచించారు. నల్లజర్ల వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం రాత్రి భగవద్గీత గృహస్థ సత్సంగం కార్యక్రమం జరిగింది. శ్యాందాస్ మాట్లాడుతూ భగవద్గీత మనం ఎలా నడుచుకోవాలో జీవన మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మద్దిపాటి చంద్రశేఖర్ 35 వారాల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

‘చలో కలెక్టరేట్’ విజయవంతం చేయాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలపై 15న చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు కోరారు. గురువారం నిడదవోలు బస్టాండ్ వద్ద దీనికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. నాయకులు మల్లిపూడి రామచంద్రరావు, అశోక్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుపతికి సైకిల్ యాత్ర

సైకిల్‌పై తిరుపతికి వెళ్తున్న చాగల్లు గ్రామస్థులు

చాగల్లు, న్యూస్‌టుడే: తిరుపతి వేంకటేశ్వర స్వామి దర్శనానికి చాగల్లు నుంచి నలుగురు వ్యక్తులు గురువారం సైకిల్ యాత్ర ప్రారంభించారు. రైతులకు స్వామి వారి అనుగ్రహం ఉండి మేలు జరగాలని కోరుతూ ఈ యాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

ఒరిగిన స్తంభాన్ని సరిచేశారు

కొవ్వూరు పట్టణం : కొవ్వూరు మండలం వేములూరు నుంచి పశివేదల వెళ్లే మార్గంలో ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్న ఎల్‌టీ విద్యుత్తు సరఫరా చేసే స్తంభాన్ని సరిచేశారు. తీగలు వేలాడకుండా చర్యలు తీసుకున్నారు. ‘ఒరిగిన ప్రమాదం’ పేరిట బుధవారం ‘ఈనాడు’లో ప్రచురితమైన కథనానికి కొవ్వూరు గ్రామీణ ఏఈ సీహెచ్ శ్రీనివాస్ స్పందించి ఈ పనులు చేయించారు.

ఆచూకీ దొరకలేదా.. లబ్ధిదారులే లేరా..?

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి

పంపిణీకి నోచుకోని 7,354 స్మార్ట్‌కార్డులు

చౌక డిపోల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరకుల పంపిణీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టింది. లబ్ధిదారులందరికీ వీటిని అందించాలని ఆదేశించింది. పంపిణీ గడువు ముగిసినా కొంత మంది లబ్ధిదారుల ఆచూకీ దొరకలేదు. వారి పేరిట వచ్చిన కార్డులు అలాగే ఉన్నాయి. వీటిలో బోగస్ కార్డులు ఏమైనా ఉన్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై ఆరా తీస్తున్న ఆర్డీవో రాణి సుస్మిత

నియోజకవర్గం	స్మార్ట్‌కార్డులు	పంపిణీ కానివి
కొవ్వూరు	70,582	2,059
నిడదవోలు	81,041	2,718
గోపాలపురం	73,253	2,577

ఆటంకాలు ఇవీ..

● స్మార్టు కార్డులు సచివాలయాలు, డీలర్ల వద్దకు చేరినా లబ్ధిదారుల చిరునామాలు మారిపోవడం, వలస వెళ్లిన వారు కొందరైతే ఇతర జిల్లాలకు చెందిన వారు ఉండటం.

● కార్డు ఇచ్చినప్పుడు చరవాణికి ఓటీపీ వస్తుంది. చరవాణి సంఖ్యలు మారిపోవడం, గడువు దాటిపోవడం, పని చేయకపోవడం. ● పాత కార్డులు తీసుకెళ్లినా సరకులు అందుతాయి కదాని తీసుకోవడానికి కొందరు ఆసక్తి చూపించకపోవడం.

మిగిలినవి కలెక్టరేట్‌కు పంపిస్తాం..

వేలిముద్ర, ఐరిస్, ఓటీపీ సంఖ్యలు చెప్పడం ద్వారా స్మార్టు కార్డులను తీసుకోవచ్చు. వీటి పంపిణీకి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. కార్డులు డీలర్లు, వీఆర్వోల వద్ద ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో పరిశీలించి మిగిలిన వాటిని కలెక్టరేట్‌కు పంపించనున్నాం.

- రంగప్రసాద్, డివిజినల్ పౌరసరఫరాల అధికారి

హడావుడి చేస్తే వంద పడకల ఆసుపత్రి రాదు: మంత్రి దుర్గేష్

నిడదవోలు, న్యూస్‌టుడే: హడావుడి చేస్తే వంద పడకల ఆసుపత్రి రాదని, పూర్తిస్థాయి పరిపాలన, ఆర్థిక, వైద్య సిబ్బంది నియామక అనుమతులు సాధిస్తే వస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడుపై మంత్రి ఓ ప్రకటనలో గురువారం ఘాటు వ్యాఖ్యలు చేశారు. పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది నియామకం లేకుండా భవనం నిర్మించినా ప్రయోజనం ఉండదని, సిబ్బంది నియామకం ఎక్కడ జరిగిందో మాజీ ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని మంత్రి అందులో పేర్కొన్నారు. నాబార్డు ద్వారా రుణానికి ప్రతిపాదనలు పంపించినంత మాత్రాన ఆసుపత్రి నిర్మాణం జరగదన్నారు. అర్థం లేని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. గత వైకాపా హయాంలో నిధులు కాగితాలపైనే ఉన్నాయని, నిర్మాణాలు పునాదులకే పరిమితమయ్యాయని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా శంకుస్థాపనలు చేస్తే ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

మురుగు పారక ఇక్కట్లు..

సమస్య: దేవరపల్లిలోని పల్లంట్ల వెళ్లే రహదారిలో ప్రభుత్వ ఆసుపత్రి ఆనుకుని ఉన్న మురుగు కాలువలో పిచ్చిమొక్కలు పెరిగి మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు

సమాధానం: కాలువను పరిశీలించి శుభ్రం చేయిస్తాం. - రవికిషోర్, కార్యదర్శి

- న్యూస్‌టుడే, దేవరపల్లి

తాగునీరు వృథా

సమస్య: చిట్యాల నుంచి చెరుకుమిల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన సత్యసాయి తాగునీటి పైపు లైన్ నుంచి నీరు వృథాగా పోతోంది. దీంతో రహదారి బురదమయం అవుతోంది. - స్థానికులు

సమాధానం: పంచాయతీ వారికి, సత్యసాయి తాగునీటి పథక కార్యాలయం విషయం తెలియజేసి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకుంటాం. - బంగార్రాజు, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

- న్యూస్‌టుడే, గోపాలపురం

సమస్య: స్థానిక శివాలయం నుంచి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలోని మురుగుకాలువ వ్యర్థాలు, పిచ్చిమొక్కలతో అధ్వానంగా మారింది. - స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపి మురుగు కాలువను బాగుచేసేలా చర్యలు తీసుకుంటాం.

- వీరన్న, పంచాయతీ కార్యదర్శి, తాళ్లపూడి

- న్యూస్‌టుడే, తాళ్లపూడి

సమస్య: ప్రకాశరావుపాలెం కృష్ణుని ఆలయం వద్ద డ్రెయిన్ పారక ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోంది. - స్థానికులు

సమాధానం: డ్రెయిన్ మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.

- లావణ్యవతి, పంచాయతీ కార్యదర్శి, ప్రకాశరావుపాలెం

- న్యూస్‌టుడే, నల్లజర్ల

రహదారులు శుభ్రం

స్పందనకు వందనం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని అన్నదేవరపేటలోని బీసీ కాలనీలో రహదారులపై ఉన్న వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది గురువారం శుభ్రం చేశారు. ‘మేమున్నాం.. మీకుతోడుగా’ ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి చర్యలు చేపట్టారు.

బసవతారకం ఆసుపత్రి సేవలు స్ఫూర్తిదాయకం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మారిన జీవన స్థితిగతులు, ఆహారపు అలవాట్లతో క్యాన్సర్ వస్తోందని, ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేసే వీలుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ద్వారా కొవ్వూరు మండలం వాడపల్లిలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. పరీక్ష చేసే విధానం, బసవతారకం ఆసుపత్రి ద్వారా చేసే శస్త్ర చికిత్సలు, వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఆశయ సాధనతో తల్లి పేరున బాలకృష్ణ నిర్వహిస్తున్న ఈ ఆసుపత్రి, పరిశోధనలు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతాయన్నారు. ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, ద్విసభ్య కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కాకర్ల బ్రహ్మాజీ, బూరుగుపల్లి వీరరాఘవులు, స్థానికులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

ఆర్థిక వెతలు ఉన్నా అభివృద్ధికే ప్రాధాన్యం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆర్థిక వెతలు ఉన్నా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చి అమలు చేస్తోందని ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు తెదేపా కార్యాలయంలో నాయకులతో కలిసి గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఆరు రహదారుల నిర్మాణానికి ఎస్‌ఎస్‌సీఏ నిధులు రూ.9.60 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ నిధులు రూ.2.18 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే పశివేదల- ఆరికిరేవుల, కుమారదేవం (గురుకుల కళాశాల) రహదారి, గోపాలపురం నుంచి కాటకోటేశ్వరం రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ఒక్క రోడ్డు నిర్మించకపోగా గోతులు కూడా పూడ్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ ప్రత్యేక కార్యాచరణతో రాష్ట్రాభివృద్ధి సాకారమవుతోందన్నారు. తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, అర్బన్‌బ్యాంకు అధ్యక్షుడు మద్దిపట్ల శివరామకృష్ణ, తెదేపా పట్టణాధ్యక్షుడు అర్జెల్లి రామకృష్ణ, బొండాడ సత్యనారాయణ, మద్దుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

నిడదవోలు: చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని శిక్షణ ఎస్సై కల్పన అన్నారు. నిడదవోలు మండలం తాడిమళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొవ్వూరు శక్తి టీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. శక్తి యాప్, 112 అత్యవసర సేవలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, సెల్ఫ్ డిఫెన్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శక్తి టీం సభ్యులు, ఏఎస్సై గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ రామారావు, మహిళా పోలీసులు ఎ.పద్మావతి, వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పెరవలి, న్యూస్‌టుడే: పెరవలి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల దృష్ట్యా సరఫరాకు శుక్రవారం అంతరాయం ఏర్పడుతుందని నిడదవోలు ఈఈ నారాయణ అప్పారావు గురువారం తెలిపారు. తీపర్రు, అజ్జరం, కాకరపర్రు, వెంకటరాయపురం, సీతారామపురం గ్రామాలకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం శ్రీఉమా కోటిలింగేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం హుండీలు లెక్కించగా తొమ్మిది నెలలకు రూ.3,98,706 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మీబాయి తెలిపారు. ఆలయ ఛైర్మన్ రమణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

25న హిందూ సమ్మేళనం

నిడదవోలు, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద ఏళ్లు అయిన సందర్భంగా ఈనెల 25న నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ ఆలయంలో నిర్వహించే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తిమ్మర సురేష్‌శర్మ కోరారు. హిందూ సమ్మేళన కరపత్రాన్ని గురువారం కోటసత్తెమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో ఆవిష్కరించారు. నాయకులు సత్యనారాయణ, సుబ్బారావు, సుబ్బారాయుడు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు

డ్రమ్ము సీడింగ్‌తో ఆర్థికభారం తగ్గుతుంది

దేవరపల్లి, న్యూస్‌టుడే: వినూత్న పద్ధతిలో డ్రమ్ము సీడింగ్ వేస్తే రైతులకు ఆర్థికభారం తగ్గి పంట ఉత్పత్తి అధికంగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ బి.తాతారావు అన్నారు. దేవరపల్లిలోని పల్లంట్ల వెళ్లే రహదారిలో వెంకట రామారావు, రాజేష్ రైతుల పొలాల్లో డ్రమ్ము సీడింగ్ ప్రక్రియపై సిబ్బంది సుమారు 35 మందికి శిక్షణ ఇచ్చారు. బయోచార్, దశపర్ణికషాయం తయారు చేసి చూపించారు. ఆకుకూరలు, కూరగాయలు, తీగ, దుంప జాతి మొక్కలను ఏటీఎం పద్ధతిలో వేయడంపై అవగాహన కల్పించారు. అనంతరం గౌరీపట్నంలో ప్రకృతి సిబ్బంది వేసిన సాగును పరిశీలించారు. కృపావతి, వీరబాబు, శ్రీనివాస్, పి.కృష్ణ పాల్గొన్నారు.

కషాయం తయారీ వివరిస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు

వ్యర్థాలు తొలగక.. దుర్వాసన వీడక

నిడదవోలు పట్టణంలోని ఉజ్జినవారి వీధిలో ఉన్న ప్రధాన డ్రెయినేజీ వ్యర్థాలతో నిండిపోవడంతో మురుగు పారుదలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. పట్టణంలోని సగం వార్డుల నుంచి మురుగు ఈ కాలువలోకి చేరి మాలకోడులో కలుస్తుంది. ఇంత ప్రాధాన్యమున్న కాలువ అధ్వానంగా మారింది. దుర్వాసన వెల్లువెత్తుతుండడంతో పరిసరాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యర్థాలను తొలగించి మురుగు కాలువను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

మలుపు తిరగాలంటే అవస్థలు

ప్రకాశరావుపాలెం ప్రధాన కూడలి నుంచి ఆవపాడు, సింగరాజుపాలెం, ఉంగుటూరు గ్రామాలకు వెళ్లే రోడ్డు మలుపు చిన్నదిగా ఉండడంతో వాహనాలు మలుపు తిప్పడానికి చోదకులు ఇబ్బందులుపడుతున్నారు. తాడేపల్లిగూడెం, నల్లజర్ల నుంచి వచ్చే వాహనాలు ఆ గ్రామాల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదువుతున్నాయి. చోదకుడు ఒకటి, రెండు సార్లు ముందుకు, వెనుకకు వాహనాన్ని తిప్పుతూ మలుపు తిప్పాల్సి వస్తోంది. మలుపులో రహదారి విస్తరించి సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

వద్దన్న చోటే వాహనాల నిలుపుదల

నిడదవోలు రైల్వేస్టేషన్ ఆవరణలో ద్విచక్ర వాహనాలను క్రమ పద్ధతిలో నిలిపేందుకు వీలుగా అధికారులు నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేశారు. అతిక్రమించిన వారికి రూ.500 జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. అయినా కొంతమంది తీరు మారడం లేదు. ఆ బోర్డుల ఎదురుగానే వాహనాలు నిలుపుతున్నారు. దీనివల్ల స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. హెచ్చరికలు ఖాతరు చేయని వాహనదారులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

పంటలు తెచ్చుకునేదెలా?

అజ్జరం నుంచి తీపర్రు, తాడిపర్రు మీదుగా వెలగదుర్రు వైపు ఉన్న పుంతరోడ్డు సుమారు 5 కిలోమీటర్ల మేర అధ్వానంగా మారింది. ఈ దారి పరిధిలో అరటి, కొబ్బరి, కంద, కోకో, కూరగాయలు, అపరాల సాగు ఎక్కువగా ఉండటంతో పంట ఉత్పత్తులు తరలించడానికి రైతులు నానాతంటాలు పడుతున్నారు. కోళ్లఫారాలు ఉండటంతో కోడిగుడ్ల లోడు లారీలు సైతం నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రాధాన్యత గల పుంతరోడ్డుకు మరమ్మతులు చేయాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామని పీఆర్ ఏఈ ఏడుకొండలు తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

జాతీయ చిత్రలేఖనంలో ప్రతిభ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఫ్రాగ్రాన్స్ ఆఫ్ బడ్స్ యంగ్ ఇన్వాయిస్ ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం శ్రీసత్యసాయి గురుకులంలో గురువారం జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సత్యసాయి గురుకులం విద్యార్థులు ప్రతిభ కనబరిచి 39 బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. 80 జ్యూరీ అవార్డులను అందుకున్నారు. ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు మొత్తం 270 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 119 విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులను గురుకులం కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ప్రిన్సిపల్ గుర్రయ్య, ఉపాధ్యాయులు మోటూరి శ్రీ, శివాజి, సతీష్ తదితరులు అభినందించారు.

విజేత విద్యార్థులకు బహుమతులు

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

నిడదవోలు, న్యూస్‌టుడే: మండలంలోని సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు చిన్నస్వామి సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. పద్యాలు, వ్యాసరచన, వివిధ భాషల్లో సంభాషణలు వంటి పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.జిలాని, ఉపాధ్యాయుడు డి.రవికుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజరాజేశ్వరీ సహిత గోలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఛైర్మన్‌గా బచ్చు వీరవెంకట లక్ష్మణరావు, సభ్యులుగా పొన్న సుబ్రహ్మణ్యం, పూసల సూర్య చంద్రరావు, సురుమహేంద్రపు రపు మల్లేశ్వరి, కాకి అరుణ, దేవగళ్ల వెంకటలక్ష్మి, ఎక్స్‌అఫీషియో సభ్యునిగా ఆలయ అర్చకుడు శ్రీకాకుళం వెంకటేశ్వరరావులతో దేవాదాయ, ధర్మదాయ శాఖ తాడేపల్లిగూడెం తనిఖీదారు లక్ష్మీనరసింహరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నామా సూర్యప్రకాశరావు, తెదేపా, జనసేన పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేసిన సభ్యులు

పరిశుద్ధాత్మతో ప్రార్థించాలి

కేకు కోస్తున్న సంఘకాపరులు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ప్రభు ఏసును పరిశుద్ధాత్మతో ప్రార్థించాలని సంఘకాపరి ఇశ్రాయేలు అన్నారు. ఉండ్రాజవరంలోని లూథరన్ చర్చిలో యూత్ క్రిస్మస్ వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. క్రీస్తు చరిత్ర తెలుపుతూ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విశ్వాసులు ప్రార్థనలు చేశారు. కేకు కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

శరవేగంగా మురుగు కాలువ పనులు

గోపాలపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన గోపాలపురంలో సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న మురుగు కాలువ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఉప్పరగూడెం వద్ద రామాలయం వెనుక ఏటా వర్షాకాలంలో కాలువ పొంగి చుట్టుపక్కల ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై వారు అనేకసార్లు అప్పటి నాయకులకు మొరపెట్టుకున్నా ఫలితం దక్కలేదు. ఎట్టకేలకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్పందించి వెంటనే డ్రెయిన్ నిర్మించాలని ఆదేశించడం, ఉపాధి హామీ నిధులు మంజూరు చేయడంతో పనులు వేగంగా సాగుతున్నాయి.

ముగ్గురు జూదరుల అరెస్టు

చాగల్లు, న్యూస్‌టుడే: మండలంలోని గౌరిపల్లి గ్రామ శివారులో జూదం ఆడుతున్న ముగ్గురిని గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై కె.నరేంద్ర తెలిపారు. వీరి నుంచి రూ.3,060 నగదును స్వాధీన చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

గోపాలపురం: మండల పరిధిలోని కరిచర్లగూడెం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. గోపాలపురం గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడు ద్విచక్రవాహనంపై వెళ్తూ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఈ సంఘటనలో నవీన్ కాలుకు తీవ్ర గాయం కావడంతో గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కొయ్యలగూడెం తరలించారు.

ఉద్దేశం ఉన్నతం.. ఆచరణ నామమాత్రం

● తూతూమంత్రంగా ‘పొలం పిలుస్తోంది’

● హాజరుకాని ఆయా శాఖల అధికారులు

గోపాలపురం, న్యూస్‌టుడే: రైతులకు సాగులో విలువైన సూచనలు, సలహాలు ఇవ్వడం, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అయితే వ్యవసాయాధికారులు, సిబ్బంది తప్ప వాటి అనుబంధశాఖల అధికారులు వీటికి హాజరుకాకపోవడంతో క్షేత్రస్థాయిలో తూతూమంత్రంగా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మూడు నియోజకవర్గాల పరిధిలో ఇలా...

కొవ్వూరు డివిజన్‌లోని తొమ్మిది మండలాల పరిధిలో సుమారు 1,10,000 ఎకరాల్లో సాగు జరుగుతోంది. అనేక రకాల ఉద్యాన పంటలతో పాటు, పొగాకు, వరి, మొక్కజొన్న, మినుము తదితర పంటలు సాగు చేస్తుంటారు. ఇవి కాక నిమ్మ, ఆయిల్‌పాం, చెరకు, వేరుశనగ వంటి పంటలున్నాయి. డివిజన్ పరిధిలో 175 రైతు సేవా కేంద్రాలు ఉన్నాయి. రైతులకు సకాలంలో సలహాలు ఇచ్చి అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం మంగళ, బుధ వారాల్లో ప్రతి మండలంలో రోజుకు రెండు గ్రామాల చొప్పున వారంలో నాలుగు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించాలి. కార్యక్రమం నిర్వహణకు ఒక్కో మండలానికి నెలకు రూ.10 వేల వరకు ప్రభుత్వం మంజూరు చేస్తోంది. వ్యవసాయాధికారులతో పాటు ఉద్యాన, బిందు, రెవెన్యూ, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉంది. ఈ ఏడాది రబీ సీజన్‌కు సంబంధించి నవంబరు 4 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరి వరకు పలు శాఖల అధికారులతో ఈ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలున్నాయి. వ్యవసాయశాఖ అధికారులు తప్ప మిగిలిన ఏ శాఖ చెందిన వారు సక్రమంగా పాల్గొనటం లేదు.

పొలంపిలుస్తోందిలో అధికారులు, రైతులు

మొక్కుబడి తంతు మారాలి..

పొలం పిలుస్తోంది మొక్కుబడిగా జరుగుతోంది. కొన్ని రైతు సేవా కేంద్రాల్లో అయితే మండల వ్యవసాయాధికారి కూడా రాని పరిస్థితి. ఏదో నిర్వహించాం అని చెప్పడానికి సచివాలయ వ్యవసాయ సహాయకులతో చేస్తున్నారు. అధికారులు రాకపోవడంతో రైతులు సైతం రావడానికి ఇష్టపడడం లేదు.

- గంగరాజు, రైతు, గోపాలపురం

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 33/2021 in OS 123/2019

బిట్వీన్: సింహాద్రి ధర్మావతార్ వాది/DHR
And
సిద్ధాబత్తుల మౌళి అనే మావుళ్ళయ్య ప్రతివాది/JDR

యీ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా ఆస్తిని వాది/DHR కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు ది. 26-12-2025 తేదీ ఉదయం 10-30 ని॥ల లగాయితూ బహిరంగ వేలం వేయబడును. కాబట్టి ఆసక్తి గలవారు కోర్టు పని సమయంలో పై కోర్టు నందు వేలపు షరతులు తెలుసుకొని ది. 26-12-2025 తేదీన పై కోర్టులో హాజరై పాడుకొనవచ్చును.

షెడ్యూలు: (లోగడ) పశ్చిమగోదావరి జిల్లా (ప్రస్తుతం) తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అనంతపల్లి SRO లో చేరిన అనంతపల్లి గ్రామం/పంచాయతీ తాలూకు డోర్ నెం: 9-51(A) గల య.0-04 ట్లు స్థలం అందలి బంగాళా పెంకుటి యింటికి హద్దులు: **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** బోణుల పెద అప్పారావు గారి భూమి, **పడమర:** వలిరెడ్డి అర్జునరావు అలియాస్ అర్జున్ అండ్ అదర్స్ భూమి, **ఉత్తరం:** తంగెళ్ళ సింధు గారి స్థలం

యీ హద్దుల మధ్య య. 0-04 సెంట్లు స్థలం అందలి బంగాళా పెంకుటి యిల్లు, యావత్తు ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, కరెంటు సర్వీసు, తలుపులు, ద్వార బంధములు అందలి యావత్తు నానా విధ ఫల వృక్షములు, యీజిమెంటు హక్కులతో సహా

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

DHR విలువ: రూ. 2,00,000/- అమీనా విలువ: రూ. 2,50,000/-

Sd/- Pantham Veera Venkata Satyanarayana
Advocate, Darsiparru, Pentapadu Mandal
Cell: 93469 13014, 97013 55773

తాడేపల్లిగూడెం
09-12-2025

(c) eenadu

ఈ చక్కెర బొమ్మల చక్కని ముచ్చట్ల ప్రత్యేక వివరాలు.. 6లో

సువర్ణ కాంతులు

మునుపెన్నడూ లేనంతగా బెళగావి సువర్ణసౌధకు కొత్త కాంతులద్దారు. ఇప్పటికే ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఖద్దరు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా.. ఆ వైభవాన్ని చూడటానికి సందర్శకులు పోటెత్తుతున్నారు. శాసనసభ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో భవన ప్రాంగణంలోనే కళాకారుల ప్రదర్శన వేదిక సిద్ధం చేసి.. పలు అంశాలతో రంజింప చేస్తున్నారు. సూర్యుడు అస్తమించే సరికి.. భవంతి వైభవం.. భువనమోహనాన్ని తలపిస్తోందిలా.. (న్యూస్‌టుడే, బెళగావి)

కుర్చీలాట.. రాజకీయ గలాటా

నా కుర్చీకి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని భాజపా సభ్యులకు చెబుతున్న సిద్ధరామయ్య

ఈనాడు, బెళగావి : రాష్ట్ర అధికార పక్షంలో బెంగళూరు కేంద్రంగా మొదలైన కుర్చీలాట బెళగావిలోనూ కొనసాగుతోంది. కేవలం బెంగళూరు, దిల్లీలకే పరిమితమైన ఈ 'కుర్చీ' కదనం శీతాకాల సమావేశాల మొదటి రోజే తన ప్రతాపాన్ని చూపింది. కాంగ్రెస్‌ను చుట్టుముట్టిన ఈ కుర్చీ రాజకీయం ఇంకా సమసిపోలేదని ముఖ్యమంత్రి కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర తేటతెల్లం చేశారు. సమావేశాల తొలిరోజు మా తండ్రి ఐదేళ్ల పాటు సీఎంగా కొనసాగుతారని వ్యాఖ్యానించిన యతీంద్ర ముఖ్యమంత్రి పోటీదారుల శిబిరంలో అలజడి రేపారు. ఆయన వ్యాఖ్యలకు డీకే శివకుమార్ మద్దతుదారులు గట్టిగా బదులిచ్చారు. కొందరు సీనియర్లు కుర్చీ రాజకీయంపై ఆచితూచి మాట్లాడుతూ తటస్థంగా వ్యవహరించారు. ఇక సభలోనూ విపక్ష సభ్యులు తమ ప్రసంగాల్లో సమయం దొరికినప్పుడల్లా కాంగ్రెస్‌లోని నాయకత్వ రాజకీయాలను జోడిస్తూ చురకలంటిస్తున్నారు. ప్రస్తుతం ఉత్తర కర్ణాటక సమస్యలపైనే దృష్టి సారించిన సువర్ణసౌధ.. వచ్చేవారం అధికార పక్షంలోని కుర్చీలాటకు ఎలాంటి ముగింపునిస్తుందనే వాదనా లేకపోలేదు.

యతీంద్ర రాజకీయం..

తండ్రి కుర్చీకి భంగం కలగకుండా ఎమ్మెల్సీ యతీంద్ర రక్షకుడిగా మారిపోయారు. ఈ సమావేశాల్లో కుర్చీ రాజకీయాలను ముందుండి

తండ్రి పీఠానికి తనయుడి రక్ష

నడిపిస్తున్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు అల్పాహార విందు తర్వాత మామధ్య ఏం లేదని, ఇకపైనా ఎలాంటి భిన్నాభిప్రాయాలు మా మధ్య ఉండవని ప్రకటించారు. అధిష్ఠానం ఏం చెబితే అది పాటిస్తామని కూడా చెప్పేవారు. బెళగావిలో యతీంద్ర.. 'పార్టీలో సీఎం కుర్చీ కోసం ఎవరూ పోటీ పడలేదు. డీసీఎం డీకే శివకుమార్ కూడా సీఎం పీఠంపై ఆసక్తి చూపటంతోనే సమస్య మొదలైంది' అన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఇక్బాల్ హుస్సేన్, కుణిగల్ రంగనాథ్ అభ్యంతరం చెప్పటం, జనవరి రెండో వారం వరకు వేచి చూడాలని చెబుతూ సిద్ధరామయ్య శిబిరానికి సవాలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్సీ చెన్నరాజ్ హట్టిహొళి డీకేకు మద్దతుగా చేసిన సామాజిక మాధ్యమ పోస్టులు, ఇందుకు బదులుగా మంత్రి భైరతి సురేశ్ చేసిన 'కింగ్ ఈజ్ అలైవ్' పోస్టులూ సభలో సందడి చేశాయి. ఈ తతంగంపై విపక్ష నేత ఆర్.అశోక్ సభలో పదేపదే ప్రస్తావించారు.

అధిష్ఠానం చెప్పేసింది..

యతీంద్ర సిద్ధరామయ్య గురువారం మరో అడుగు ముందుకు వేసి అధిష్ఠానం ఇప్పట్లో నాయకత్వ మార్పు లేదని సూచించినట్లు చెప్పారు. ఆయన మాటలపై తాను స్పందించబోనని చెప్పిన డీకే శివకుమార్.. ముఖ్యమంత్రితోనే యతీంద్ర మాటలపై వివరణ కోరాలని సూచించారు. ఈ కుర్చీ రాజకీయాలకు బలం చేకూర్చేలా బుధవారం రాత్రి మాజీ ఎమ్మెల్సీ ఫిరోజ్ సేఠ్ నివాసంలో ఏర్పాటు చేసిన విందు కూడా రాజకీయ కాక పుట్టించింది. ఈ విందుకు సతీశ్ జార్ఖిహొళి, మహదేవప్ప, భైరతి సురేశ్, ఎం.సి. సుధాకర్, జమీర్ అహ్మద్, కేజే జార్జ్ తదితరులు హాజరయ్యారు. వీరంతా సీఎం మద్దతుదారులే కావటం చర్చనీయాంశం. ఇక్కడ రాజకీయాలేవీ మాట్లాడలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేసినా తాను అనివార్యంగా రాజీనామా చేయాల్సి వస్తే అహింద నేతకే పట్టం కట్టాలని అధిష్ఠానం ముందు ప్రతిపాదన చేస్తారని తెలుస్తోంది.

నిరుద్యోగం.. మహాభారం

- రిజర్వేషన్లు, కోర్టుల్లో కేసులే కారణమని సర్కారు వివరణ
- ఉభయ సభలను కుదిపేసిన ఖాళీ పోస్టుల వ్యవహారం

సమస్యలు పరిష్కరించాలంటూ బెళగావిలో గురువారం గ్రామ పంచాయతీల అనుబంధ గ్రంథాలయాల నిర్వాహకుల ధర్నా

ఈనాడు, బెళగావి : చూస్తుండగానే కర్ణాటక సర్కారు పాలన కాలానికి రెండున్నరేళ్లు ముగిసింది. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల ప్రకారం ఏటా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి. ఈ హామీ ప్రకారం ఈపాటికి రాష్ట్రంలో కనీసం నాలుగు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయాలి. ఇందుకు భిన్నమైన పరిస్థితులు రాష్ట్రంలో కనిపించాయి. నాలుగు లక్షల ఉద్యోగాల సంఖ్య వాస్తవమే అయినా.. అవి భర్తీ అయిన పోస్టుల సంఖ్య కాదు. ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య మాత్రమే. రెండేళ్లలో రాష్ట్రాన్ని నిరుద్యోగ ప్రాంతంగా మార్చారంటూ ఉభయ సభల్లోని విపక్ష సభ్యులు సర్కారుపై దుమ్మెత్తిపోశారు. అసలే గ్యారంటీల కారణంగా అభివృద్ధి ఆగిందని విపక్ష సభ్యులతో పాటు సొంత సభ్యులందరూ విమర్శిస్తున్న వేళ సర్కారు అప్రమత్తం కాకతప్పని పరిస్థితి. గురువారం ముఖ్యమంత్రి ఈ సభల్లో నిరుద్యోగ చేదు నిజాన్ని బయటపెట్టారు. మరోవైపు ఉత్తర కర్ణాటక సమస్యలపై దిగువ సభలో సభ్యుల చర్చలు జోరందుకున్నాయి. శీతాకాల సమావేశాల్లో తొలివారం చర్చలు నేడు (శుక్రవారం) ముగియనున్నాయి.

వామ్మో అన్ని పోస్టులా?

ఆర్థికమంత్రిగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలు విధానసభ, పరిషత్తులో వెల్లడించారు. పరిషత్తులో నిరాని హనమంత్ రుద్రప్ప, విధానసభలో బీఆర్ పాటిల్, బసవనగౌడ యత్నాళ్, చెన్నబసప్ప తదితరులు ఖాళీ పోస్టులు పెరిగి నిరుద్యోగులు తిరగబడే పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరించారు. నేపాల్‌లో యువత అసంతృప్తి కారణంగా అక్కడి ప్రభుత్వానికి ఎదురైన పరిస్థితి కాంగ్రెస్‌కూ తప్పదని బసవనగౌడ యత్నాళ్ కాలింగ్ అటెన్షన్ సమయాన హెచ్చరించారు. వచ్చే సమావేశాల సమయానికి ఖాళీలు భర్తీ చేస్తేనే సౌధలో అధికార పక్షం అడుగుపెడుతుందన్నారు. లేదంటే క్లిష్ట పరిస్థితి తప్పదన్నారు. వీరి ప్రశ్నలకు ముఖ్యమంత్రి వివరణ ఇస్తూ కుల వర్గీకరణ, ఎస్సీ అంతర్గత రిజర్వేషన్, కోర్టులో వ్యాజ్యాలే ఉద్యోగ నియామకాలకు అడ్డుకట్ట వేశాయన్నారు. ప్రస్తుతం ఈ పరిస్థితి మెరుగుపడిందని, రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నామన్నారు. ఆ తర్వాత క్రమంగా భర్తీ ప్రక్రియ ఊపందుకుంటుందని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో భాజపా అధికారంలో ఉన్న సమయంలోనూ ఖాళీలున్నాయంటూ సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఖాళీలున్నా 84,844 మందిని ఒప్పంద సేవల ఆధారంగా నియమించినట్లు గుర్తు చేశారు. ఉత్తర కర్ణాటకలోని 371జే పరిధిలో 33 వేల పోస్టుల భర్తీ ప్రక్రియకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్లు మంత్రి హెచ్‌కే పాటిల్ కూడా ఇదే సమయంలో బదులిచ్చారు.

దిగువసభలో ప్రసంగిస్తున్న మంత్రి కేజే జార్జ్

ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల వివరాలిలా

మొత్తం ఖాళీలు	4,00,978
ప్రభుత్వ శాఖల్లో	2,84,881
మండలి, కార్పొరేషన్లలో	1,01,420
విశ్వవిద్యాలయాల్లో	14,677
శాఖల వారీగా..	
విద్యాశాఖ	79,694
వైద్యవిద్య, ఆరోగ్యం	37,572
ఉన్నతవిద్య	13,599
కేపీటీసీఎల్	34,474
హుబ్బళ్లి విద్యుత్తు వలయం	6,540
కేపీసీఎల్	4,635
యూఏఎస్	2,817
కర్ణాటక విశ్వవిద్యాలయం	1,263
బెంగళూరు విశ్వవిద్యాలయం	1,006
అనుమతి పొందిన పోస్టులు	24,300

విధానసభలో మాట్లాడుతున్న మంత్రి ఎంబీ పాటిల్

ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవారేరీ?

ఈనాడు, బెళగావి : అత్యధిక ఉద్యోగాల ఖాళీలున్న శాఖగా గుర్తించిన విద్యాశాఖలో ప్రభుత్వ పాఠశాలల ప్రవేశాలు నానాటికీ తీసికట్టుగా మారినట్లు ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మధుబంగారప్ప సభకు అందించిన వివరాల ప్రకారం వెల్లడైంది. భాజపా సభ్యులు సురేశ్‌కుమార్ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ గత 15 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల నుంచి 17 లక్షల మంది విద్యార్థులు మధ్యలో మానేసి ప్రైవేటు పాఠశాలల్లో చేరారు. ఇందుకు కారణం తల్లిదండ్రులు కేంద్రీయ పాఠ్యాంశాలతో పాటు ఆంగ్ల బోధన వైపు పిల్లల్ని మళ్లిస్తుండటమేనని మంత్రి తెలిపారు. వలస కుటుంబాలు, గ్రామాల్లోనూ ప్రైవేటు పాఠశాలల విస్తరణ మరో కారణమని అభిప్రాయపడ్డారు. కన్నడ, ఆంగ్ల భాషల ఉభయ మాధ్యమంలో ఆరు వేలకు పైగా, 1-5వ తరగతులూ ఆంగ్లంలో బోధించేలా మరో 9,552 పాఠశాలలు, 3 వేలకు పైగా స్మార్ట్ స్కూళ్లు, 173 పాఠశాలలకు ఇన్నోవేటివ్ ల్యాబ్‌లు, 489 పాఠశాలలకు సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసినా ప్రైవేటు పాఠశాలల వైపే విద్యార్థులు ఆసక్తి పెంచుకున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేలా జనవరి 30 వరకు ప్రత్యేక అవగాహన శిబిరాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. మరోవైపు కల్యాణ కర్ణాటకలో 5,267 మంది ఉపాధ్యాయులతో పాటు మిగిలిన చోట్ల 5 వేల పోస్టుల భర్తీ, 309 కర్ణాటక పబ్లిక్ స్కూళ్లు, మరో వెయ్యికిపైగా పాఠశాలలను కేపీఎస్‌గా ఉన్నతీకరించే ప్రక్రియ కొనసాగుతోందని బదులిచ్చారు.

మాట్లాడుతున్న మధు బంగారప్ప

జాతీయ రహదారిపై బీభత్సం

కారు ప్రమాదంలో ముగ్గురి మృతి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దేవనహళ్లి సమీపంలోని లాలగొండనహళ్లి గేట్ వద్ద బుధవారం అర్ధరాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో మోహన్ కుమార్ (33), సుమన్ (28), సాగర్ (23) అనే యువకులు మరణించారు. సాదహళ్లికి చెందిన వీరు చిక్కబళ్లాపుర నుంచి దేవనహళ్లికి వస్తున్న సమయంలో వాహనం అదుపు తప్పి రహదారి విభాజకాన్ని ఎక్కి, అవతలి వైపునకు ఎగిరి పడింది. అక్కడ.. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వారు ముగ్గురూ అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంతో బెంగళూరు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న వాహనాలు రెండు గంటలకు పైగా నిలిచిపోయాయి. మృతదేహాలను ఆకాశ్ ఆసుపత్రికి తరలించారు. దేవనహళ్లి ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కలబురగిలో మరో ముగ్గురు..

కలబురగి: కలబురగిలో గురువారం సాయంత్రం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించారు. పది మంది గాయపడ్డారు. మృతులను అఫ్జలపుర తాలూకా తెల్లోణి గ్రామానికి చెందిన దంపతులు చంద్రకాంత చిత్తాపుర, సులోచన చిత్తాపుర, మరో వ్యక్తి మిట్టు సాబ రసూల్ పటేల్‌గా గుర్తించారు. వారు ప్రయాణిస్తున్న జీపును ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి జిమ్స్‌లో చేర్పించారు. నగర పోలీసు కమిషనర్ ఎస్‌డీ శరణప్ప సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కలబురగి నగర ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అన్నను కడతేర్చిన తమ్ముడు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : చిన్న విషయంలో తలెత్తిన గొడవలో మహ్మద్ ముజాయిద్ (37) అనే వ్యక్తిని అతని సోదరుడు మహ్మద్ ముసాద్ దారుణంగా హత్య చేశాడు. అన్నదమ్ములు ఇద్దరూ యారబ్‌నగర శెట్టి గార్డెన్‌లో ఉండేవారు. సమీపంలోని మదర్‌సాలో అరబ్బీని బోధించేవారు. కొద్ది రోజులుగా అన్న నుంచి విడిపోయి బొమ్మనహళ్లిలో ఉంటున్న తల్లిదండ్రుల వద్ద ముసాద్ ఉంటున్నాడు. తన అన్న ఇంటికి తల్లిదండ్రులను బుధవారం రాత్రి తీసుకువచ్చాడు. ఇల్లు ఇరుకుగా ఉండడంతో సోదరులు ఇద్దరూ మదర్‌సాలో పడుకునేందుకు వెళ్లారు. ఈ సమయంలో జరిగిన గొడవలో అన్నను హత్య చేశాడు. చేతికి గాయం కావడంతో అతను కూడా ఆసుపత్రిలో చేరాడు. మహ్మద్ ముజాయిద్ హత్యకు గురయ్యాడని గురువారం ఉదయం గుర్తించారు. బనశంకరి ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సభాపర్వంలో ప్రత్యేక రాష్ట్ర వాదన

ఉత్తర సమస్యలపై మాట్లాడుతున్న విపక్ష నేత అశోక్

ఈనాడు, బెళగావి : ఉత్తర కర్ణాటక సమస్యలపై చర్చల సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ వినిపించింది. గురువారం ఈ చర్చల సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు రాజుకాగె మాట్లాడుతూ మా ప్రాంత సమస్యల కోసం మేము ప్రభుత్వం ముందు యాచించాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు. నాలుగేళ్లయినా ఇక్కడి ప్రాజెక్టులకు నిధులు రాని పరిస్థితి. కరవు, అతివృష్టి పరిస్థితుల్లో అల్లాడే ఉత్తర కర్ణాటక ప్రజలు కేంద్ర, రాష్ట్రాలు చల్లే పరిహారం కోసం ఎదురుచూడాల్సి ఉందన్నారు. మహారాష్ట్ర నుంచి వృథాగా నీరు సముద్రానికి చేరుతున్నా ఆ రాష్ట్రంతో చర్చించి ఇక్కడి ప్రజలకు నీరు అందించాలన్న కనీస ప్రయత్నం ప్రభుత్వం చేయలేదన్నారు. బెళగావిలో ప్రత్యేక సచివాలయం, ప్రత్యేక రాష్ట్రంతోనే దశాబ్దాల ఈ సమస్యకు పరిష్కారం సాధ్యమన్నారు. 224 మంది ఎమ్మెల్యేలు వ్యతిరేకించినా తన కొన ఊపిరి వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడతానన్నారు. ఇదే అంశంపై భాజపా సభ్యుడు అరవింద్ బెల్లద్ మాట్లాడుతూ పరిశ్రమల కేటాయింపుల్లోనూ ఉత్తర ప్రాంతంపై వివక్ష ఉంటుందని సెమీకండక్టర్ యూనిట్ కోలారుకు తరలించిన సందర్భాన్ని ఉటంకిస్తూ ఆరోపించారు. ఇందుకు మంత్రి ప్రియాంక్ ఖర్గే బదులిస్తూ మానవ వనరులు, భౌగోళిక పరిస్థితుల కారణంగానే పెట్టుబడులు పెడతారన్నారు. బియాండ్ బెంగళూరు, లీప్ కార్యక్రమాల్లో భాగంగా ఉత్తర కర్ణాటకకు ఐటీ పార్కులు, ఎఫ్ఎంసీజీ పార్కులు వచ్చాయన్నారు. విపక్ష నేత ఆర్.అశోక్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రాజెక్టుల ప్రగతి గురించి అధికారులకు పలుమార్లు అడిగినా బదులివ్వలేదన్నారు. ఇక్కడ ఖజానా ఖాళీగా ఉంటే అధికారులు జాలీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ అంశంపై బసవనగౌడ యత్నాళ్ మాట్లాడుతూ రూ.లక్షల కోట్లకు చేరుకున్న ఎగువ కృష్ణా ప్రాజెక్టులు, కళసా బండూరిపై ప్రస్తుత ప్రభుత్వాలకు నిబద్ధత లేదన్నారు. కల్యాణ కర్ణాటక మాదిరిగా కిత్తూరు కర్ణాటక అభివృద్ధి మండలి ఏర్పాటు చేసి రూ.5వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఉత్తర సమస్యలకు ప్రాధాన్యమివ్వాలంటూ పెద్దలసభలో అంబిగెర చౌడయ్య చిత్రాన్ని ప్రదర్శిస్తున్న రవికుమార్

సామాజిక బహిష్కారానికి శిక్ష

ఈనాడు, బెళగావి : శాసనసభలో గురువారం మరో రెండు బిల్లులు సభలో ప్రవేశపెట్టారు. ఇందులో సామాజిక బహిష్కార నిషేధ బిల్లు ఒకటి. కులం, మతం, ప్రాంతం, లింగ వివక్షతో బహిష్కార చర్యలకు పాల్పడితే రూ.లక్ష జరిమానా, 3ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. ఈ బహిష్కార తీర్పులు చేసిన పంచాయతీలు, నగర సభలు, పోలీసులు, ఈ సమావేశాల్లో పాల్గొన్నవారు కూడా నేరస్తులుగా పరిగణిస్తారు. ఆధ్యాత్మిక కేంద్రాలు, వ్యాపారాలు, ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో మానవ హక్కులను ఉల్లంఘించేలా చేసే చర్యలు కూడా నేరంగా పరిగణిస్తారు.

- గ్రేటర్ బెంగళూరు ప్రాధికారలో సవరణ చేస్తూ మరో బిల్లును తెచ్చారు. స్థానిక సంస్థల పునర్విభజన, తర్వాత మూడు నెలల్లోనే ఎన్నికలు, 20వేల మంది జనసంఖ్యకు ఒక సభ్యుడిగా, నగర పాలికెకు ఈ సభ్యుడిని ప్రభుత్వమే నామినేట్ చేయటం, ఈ ఎన్నిక సమితిలో లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, పరిషత్తు సభ్యులను సభ్యులుగా నియమించేలా చట్టం తేనున్నారు.

మరిన్ని వివరాలు: ఆస్పత్రులు, వాటిల్లో వైద్యులు, స్పెషలిస్టులు, నర్సులను నియమించేందుకు, వీరి సేవల అనివార్యతలను గుర్తించేందుకు ప్రత్యేక సమితిని ఏర్పాటు చేస్తామని, త్వరలో వివిధ స్థాయిలో 900పోస్టులు భర్తీ చేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. రాష్ట్రంలోని డీమ్డ్ అటవీ ప్రాంతాల విస్తారానికి ఆరు నెలల్లో అటవీ, రెవెన్యూ అధికారులతో సంయుక్త సర్వే, అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి హక్కు పత్రాల కోసం కేంద్రానికి లేఖ రాస్తామని ఆ శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే చెప్పారు. కార్మికులకు, వారి పిల్లలకు ఇచ్చే పౌష్టికాహార కిట్లకు బదులుగా విద్యార్థి వేతనం ఇస్తామని మంత్రి సంతోశ్‌లాడ్ వివరించారు. సంధ్యా సురక్ష ద్వారా అందించే పింఛనుకు సరూన లబ్ధిదారుల ఎంపిక, 90 ప్రభుత్వ ఐటీఐలకు రూ.50 కోట్లతో యంత్రోపకరణాల కొనుగోలు, గ్రామాలు, వృద్ధులు, ఎస్సీ సముదాయాలకు కోసం ప్రత్యేక ఉపరేషన్ కేంద్రాలను స్థాపిస్తామని ఆయా శాఖల మంత్రులు పలు ప్రశ్నలకు బదులిస్తూ హామీలిచ్చారు.

గోలీలు.. బొంగరాలు.. టైరాట!

బెళగావి, న్యూస్‌టుడే : కొందరు ఎమ్మెల్యేలతో కలిసి స్పీకర్ యూటీ ఖాదర్ గురువారం ఉదయం గోలీలు ఆడారు. బొంగరం, టైరాట, బండి నడపడం, ఏడు పెంకులాట ఆడుతూ ఎమ్మెల్యేలతో సరదాగా గడిపారు. కుందానగరిలోని టిళకవాడిలోని లేలే మైదానంలో ఎమ్మెల్యే అభయ్ పాటిల్ నిర్వహించిన బాల్య క్రీడల పోటీల్లో ఆయన పాల్గొన్నారు. స్పీకర్, ఎమ్మెల్యేలు ఆడిన ఆటలను స్థానికులు చప్పట్లు కొడుతూ, ఈలలు వేస్తూ ప్రోత్సహించారు. డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ తమ చరవాణిలు దూరంగా పెట్టి ఇటువంటి ఆటలు ఆడాలని యూటీ ఖాదర్ పిలుపునిచ్చారు.

టైరాటలో ముందున్న ఖాదర్

నవ జంటను విడదీసిన కులం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కొప్పళ తాలూకా చుక్కనకల్ గ్రామానికి చెందిన గణేశ్.. తాను ప్రేమించిన స్థానిక యువతిని కొద్ది రోజుల కిందట హులగమ్మ దేవాలయంలో వివాహం చేసుకున్నాడు. వివాహమైన వారానికే వధువును ఆమె తల్లిదండ్రులు తీసుకువెళ్లారు. గణేశ్ తమ కన్నా తక్కువ కులానికి చెందినవాడని వధువు తల్లిదండ్రులు అభ్యంతరం తెలిపారు. తన భార్యను తనతో పంపించాలని వధువు ఇంటి వద్దకు వెళ్లగా తనను బెదిరించి పంపించారని, కొప్పళ ఎస్పీ కార్యాలయంలో బాధితుడు ఫిర్యాదు చేశాడు.

అసత్య ప్రచారం.. కల్యాణానికి కష్టకాలం

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : కన్నడిగుల రాజధాని నగరి.. హలసూరులోని చరిత్ర ప్రసిద్ధ, శతాబ్దాల చరిత్ర ఉన్న సోమేశ్వర ఆలయంలో వివాహం చేసుకునేందుకు యువ ప్రేమికులు ప్రాధాన్యమిస్తారు. ఇక్కడ వివాహం చేసుకున్న వారిలో ఎక్కువ మంది విడాకులు తీసుకుంటున్నారని ప్రచారం మొదలైంది. దీంతో తాము ఇక్కడ వివాహం చేయించే విధానాలను పూర్తిగా రద్దు చేశామని ఆలయం పాలక మండలి ప్రకటించింది. ఇక్కడ వివాహం చేసుకుంటే, విడాకులు తప్పనిసరి అని జరుగుతున్న ప్రచారం అర్థరహితమని మండలి ప్రతినిధులు తెలిపారు. ఇప్పటికే తమ వివాహాలు చేయించాలని కోరుతూ పెళ్లిళ్ల సీజన్‌లో వధూవరుల తల్లిదండ్రులు వస్తున్నప్పటికీ తాము నిరాకరిస్తున్నామని వారు చెప్పారు. విడాకులకు సంబంధించిన కేసులు న్యాయస్థానాలకు వెళ్లినప్పుడు తాము సాక్ష్యం చెప్పడానికి సొంత ఖర్చుతో వెళ్లి వస్తున్నామని అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ ప్రతిష్ఠను కాపాడుకునేందుకు, చట్టపరమైన చిక్కులను ఎదుర్కొనకుండా ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని అర్చకులు తెలిపారు.

బెంగళూరులోని చారిత్రక సోమేశ్వరాలయం

పెళ్లిళ్ల పంచాయితీ

మండ్య: రైతు కుటుంబాల్లోని యువకులకు వివాహం కావడం కష్టంగా మారింది. మండ్య జిల్లాలో ఎక్కువ మంది వారసత్వంగా సేద్యం పనులు చేస్తూ లాభాలు ఆర్జిస్తూ వస్తున్నారు. రైతు కుటుంబానికి తమ పిల్లను ఇస్తే పనులు ఎక్కువగా ఉంటాయని ఎక్కువ మంది యువతుల తల్లిదండ్రులు యోచిస్తున్నారు. మండ్య జిల్లాలో అవివాహిత యువకుల సంఖ్య నానాటికీ ఎక్కువ అవుతోంది. మరళిగ గ్రామానికి చెందిన 30 మంది యువకులు తాము ముదురు బెండకాయలం అనిపించుకోవలసి వస్తోందని ఆక్రోశించారు. ఆస్తి, అందం, వయసు ఉన్నా తమకు ఎవరూ పిల్లను ఇవ్వడం లేదని గ్రామ పంచాయతీకి లేఖలు రాశారు. తమకు వివాహం కావడం లేదని, కనీసం ఒక మఠాన్ని అయినా కట్టించి ఇస్తే అందులో చేరతామని స్థానిక యువకుడు ప్రసన్న ఆవేదన వ్యక్తం చేశారు. తమ లేఖను తీసుకున్న పంచాయతీ అభివృద్ధి అధికారి దాన్ని తహసీల్దారుకు పంపిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.

నినాదాలు రాసిన అట్టముక్కలతో నిరసన ప్రదర్శనలో కార్మికులు

కార్మికుల గోడు పట్టేదెవరికి?

మహాలక్ష్మి లేఅవుట్, న్యూస్‌టుడే : ఏపీఎంసీ యార్డుల్లో సేవలందిస్తున్న కార్మికులకు లైసెన్సులు, బీమా పథకాలు అమలు చేయాలని హమాలీ కార్మికుల సంఘం డిమాండ్ చేసింది. అసంఘటిత కార్మికులకు సమగ్ర సామాజిక భద్రతను కల్పించాలని కోరుతూ స్వాతంత్ర్య ఉద్యానవనంలో సీఐటీయూ కార్మికులతో కలిసి హమాలీ కార్మికుల సంఘం గురువారం ధర్నాకు దిగింది. కేరళ, మహారాష్ట్ర తరహాలో కర్ణాటకలోనూ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ మండలి ఏర్పాటు చేయాలని ఆందోళనకారులు నినాదాలు చేశారు.

అత్యాచార కేసులో శిక్ష

శివమొగ్గ : ఓ బాలిక (17)పై అత్యాచారానికి పాల్పడిన ఆరోపణలు రుజువు కావడంతో ఓ యువకుడికి (21) ఏకంగా 30 ఏళ్ల జైలు శిక్ష, రూ.1.85 లక్షల జరిమానా విధిస్తూ శివమొగ్గ అదనపు జిల్లా, ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానంలో న్యాయమూర్తి నింగనగౌడ పాటిల్ తీర్పు ఇచ్చారు. భద్రావతి న్యూటౌన్ ఠాణా పరిధిలో నిందితుడు 2023లో అత్యాచారానికి పాల్పడ్డాడని కేసు నమోదైంది. నేరం రుజువు కావడంతో శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

సందర్శన.. ఓ తీపి జ్ఞాపకం.. సెల్‌ఫోన్లో పదిలం..

బెళగావి శైలి: రేణుకాయల్లమ్మ తల్లి భక్తుల వేషంలో యువతులు

చట్టసభల గడపలో కళాతాండవం!

భువనేశ్వరి మాత, మైసూరు ప్యాలెస్, చందనసీమలోని ప్రముఖ నిర్మాణాల చిత్రాలు గీస్తున్న ఉడుపికి చెందిన ప్రణతి

బెళగావి, న్యూస్‌టుడే : శీతాకాలం శాసనసభ సమావేశాల్లో చర్చలు వేడిగా సాగుతున్నా.. సభ్యుల హాజరు గురువారం తక్కువగా కనిపించింది. ఉభయ సభలకు చెందిన వారు మధ్యాహ్నం తరువాత తక్కువగా కనిపిస్తున్నారు. ఎగువసభలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు పరమేశ్వర్, హెచ్‌కే పాటిల్, బోసు రాజు తదితరులు మాట్లాడగా.. దిగువ సభలో మంత్రులు ఈశ్వర ఖండ్రే, కేహెచ్ మునియప్ప, మధు బంగారప్ప, డాక్టర్ ఎంసీ సుధాకర్, శరణు ప్రకాశ్ పాటిల్, సీనియరు నాయకులు ఎన్‌హెచ్ కోనరెడ్డి, సురేశ్ కుమార్, సునీల్ కుమార్ తదితరులు వివిధ అంశాలపై మాట్లాడారు. సువర్ణసౌధ వద్ద ఏర్పాటు చేసిన భారీ ఖాదీ జాతీయ పతాకాన్ని వీక్షించేందుకు వస్తున్న సందర్శకుల కాలక్షేపానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంగీత, నృత్య కళాకారులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉడుపికి చెందిన విద్యార్థిని ప్రణతి కర్ణాటకలోని ప్రముఖ నిర్మాణాలు, భువనేశ్వరి మాత చిత్రాలు గీసి అభినందనలు అందుకుంది. పోలీసు సిబ్బందికి ఏడాదిలో ఉన్న వేతన సహిత సెలవలను 15 నుంచి 30కు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి పరమేశ్వర్ సభలో తెలిపారు. తాలూకా ఆసుపత్రుల్లో రోజంతా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. ఆయా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సులను నెలలోగా భర్తీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. కుందానగరి వంటకాలను చేయడంలో నలభీములు శ్రమిస్తుండగా, సువర్ణ సౌధ వెలుగులను చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. వివిధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ధర్నాకు దిగుతున్న ఆందోళనకారులు సువర్ణ సౌధను ముట్టడించకుండా, పోలీసులు అన్ని దిక్కుల్లో నిఘా ముమ్మరం చేశారు.

సువర్ణ సౌధ ఆవరణలో నృత్యం చేస్తున్న భరతనాట్య కళాకారిణి

పరిషత్ కార్యకలాపాల్ని వీక్షిస్తున్న విద్యార్థినులు

ఎగువ సభలో మాట్లాడుతున్న మంత్రి బోసురాజు

ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి సురేశ్ కుమార్

దిగువసభలో మాట్లాడుతున్న మంత్రి ఈశ్వర ఖండ్రే

మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్

డ్రగ్స్ విక్రయిస్తే.. ఇల్లు కూలినట్లే

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కర్ణాటకను మాదక ద్రవ్యాల నుంచి విముక్తి కలిగిస్తామని, వాటి విక్రయదారులను గుర్తించి వారి ఇళ్లను కూల్చివేస్తామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ హెచ్చరించారు. పరిషత్‌లో కాంగ్రెస్ సభ్యుడు అబ్దుల్ జబ్బార్ గురువారం అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాన్ని నిలిపే ప్రశ్నేలేదని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేశామన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో వాటి విక్రయాలు ఎక్కువైనట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ఇళ్లలో వీటి తయారీని పోలీసులు గుర్తించి, నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సర ప్రారంభ నేపథ్యంలో కోట్లాది రూపాయల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు గుర్తు చేశారు. మాదక ద్రవ్యాలు విక్రయించే నిందితులను క్షమించబోమని, వారి ఆస్తులను ధ్వంసం చేసి తీరుతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న పరమేశ్వర్

విధానపరిషత్‌లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

పెద్దల సభలోనూ ప్రశ్నల వర్షాలే

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను దశలవారీగా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. బెళగావిలో విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో గురువారం భాజపా సభ్యుడు నిరాణి హణమంత రుద్రప్ప అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. ఎస్సీ వర్గాల రిజర్వేషన్ల వర్గీకరణ వివాదం పరిష్కారమయ్యే వరకు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయలేదని, ఆ వివాదం పరిష్కారమైన తరువాత ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. వ్యవసాయం, పశు సంవర్ధకం, వెనుకబడిన వర్గాల సంక్షేమం, సహకారం, ఇంధనం, ఆర్థిక, అటవీ, ఆరోగ్యం, రవాణా, నగరాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమం, రెవెన్యూ, ప్రజా పనుల శాఖల్లో 2,84,881 ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు ఆయన సమాచారం అందించారు. గత మూడేళ్లలో 8,557 ఉద్యోగాలను భర్తీ చేశామని, 3081 ఉద్యోగ భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కల్యాణ కర్ణాటక 371జే నిబంధన కింద 32,132 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చినట్లు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి తీరుతామని తెలిపారు. రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియ నేపథ్యంలో నియామకాల్లో జాప్యం జరిగిందన్నారు.

విజేతలకు ప్రభుత్వోద్యోగాలు

అంతర్జాతీయ, జాతీయ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు వివిధ శాఖల్లో రెండు శాతం ఉద్యోగ నియామకాలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు ఐవాన్ డిసౌజా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ వివిధ శాఖల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన 13 మంది క్రీడాకారులను ఆద్యోగులుగా నియమించినట్లు గుర్తు చేశారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తున్న డీకే శివకుమార్

గాంధారిలో మహిమ

కళ్లకు గంతలు కట్టుకుని బాలిక సత్తా

కళ్లకు గంతలు కట్టుకుని పరీక్ష రాస్తున్న హిమబిందును పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

బళ్లారి, న్యూస్‌టుడే: పుట్టుకతోనే అంధులుగా ఉండటం, చిన్న తనంలో రెండు కళ్లు కనిపించకపోవడం వంటి వారికి ప్రత్యేక పాఠశాలల్లో శిక్షణ ఇవ్వడంతో చదవడం, రాయడం మనం చూస్తున్నాం. హిమబిందు అనే చిన్నారి రెండు కళ్లకు గంతలు కట్టుకుని పరీక్ష రాయడం, చిత్రాలు వేయడం, నోట్లు ఇస్తే చేత్తో తాకి దాని విలువ చెప్పడం, అక్కడితో ఆగిపోకుండా మీరు చేసుకున్న దుస్తులు రంగులు చెప్పడం, సైకిల్ తొక్కడం వంటివి చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

శిక్షణతోనే సాధ్యమైంది

బళ్లారి తాలూకా కొర్లగొంది గ్రామానికి చెందిన రామాంజినిరెడ్డి, కవితలకు ఇద్దరు కుమార్తెలు.. . పెద్ద కుమార్తె హిమబిందు బళ్లారి నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. రెండో కుమార్తె జీవిక 5వ తరగతి చదువుతోంది. హిమబిందు 5వ తరగతి చదువుతున్నప్పుడు సామాజిక మాధ్యమంలో వచ్చిన వీడియోను చూసింది. దాని ప్రకారం నేర్చుకోవాలని తల్లిదండ్రుల వద్ద పట్టుపట్టింది. తండ్రి చిన్న వ్యాపారి కావడంతో సామాజిక మాధ్యమంలో వచ్చిన గురువును సంప్రదించారు. చిక్కమగళూరికి చెందిన సతీష్ పద్మనాభం వద్ద 20 రోజుల పాటు ఆన్‌లైన్‌లో గాంధారి కళ విద్యను నేర్చుకున్నారు. నాటి నుంచి నేటి వరకు సాధన చేయడంతో ప్రతిభ కనబరిచింది. గతంలో ఇంటి వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు. కళ్లకు గంతలు కడితే కనిపిస్తోందని పలువురు అనుమానించారు. అనంతరం కనిపించకుండా కింద పత్తిని పెట్టి పరిశీలించారు. కొంత మంది అనుమానం వ్యక్తం చేయడంతో తలపై బకెట్ చేసుకుని ఏ పరీక్ష పెట్టిన కచ్చితంగా చెప్పడంతో వారి నోళ్లకు తాళాలు వేసింది. బుధవారం ప్రైవేట్ పాఠశాలలో జరిగిన సాంఘికశాస్త్రం పరీక్షను కళ్లకు గంతలు కట్టుకుని గంటలోపు పరీక్ష పూర్తి చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. దీనిపై చిన్నారి హిమబిందు మాట్లాడుతూ గురువు గాందారి కళ విద్యతోనే సాధ్యమైంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాల్సి ఉంది. తల్లిదండ్రులు, గురువులు మార్గదర్శనంతో రాణించినట్లు తెలిపారు.

సైకిల్ తొక్కేందుకు సిద్ధమవుతున్న హిమబిందు

13న విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర జెస్కాం ఉప విభాగం-2 వ్యాప్తిలోని మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 13న ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం వ్యాప్తిలోని తాళూరు రహదారి, స్నేహకాలనీ, శ్రీనగర, రేణుకానగర, భగత్‌సింగ్ నగర, కన్నడ నగర, మహానంది కొట్టం, పార్వతినగర, వాల్మీకి కూడలి, శాస్త్రీనగర, బ్యాంకు కాలనీ, బసవనకుంటె, సిరుగుప్ప రహదారి, రామనగ,ర, హవంబావి, శ్రీధర గడ్డ, జిల్లా కోర్టు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని వివరించారు.

గ్రామీణ ప్రాంతంలో..

బళ్లారి: బళ్లారి గ్రామీణ జెస్కాం ఉపవిభాగం వ్యాప్తిలోని 11 కె.వి.లో విద్యుత్తు స్తంభాలు మార్పు పనులు జరుగుతుండటంతో ఈ నెల 13న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం పరిధిలోని బిసలహళ్లి, జనతానగర, టి.బూదిహాళ్, తగ్గినబూదిహాళ్, అమరాపురం, బేవినహళ్లి, అసుండి, కక్కబేవినహళ్లి, తదితర చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని చెప్పారు.

విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిపుణుడు డా.సాహెబ్ హెచ్.అలీ, సిద్ధలింగప్ప, డా.సతీష్ హిరేమఠ్

విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలి

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయడానికి ఉపాధ్యాయ కోర్సు (బీఎడ్) శిక్షణ పొందుతున్న విద్యార్థులకు విలువైన విద్యను బోధించాలని నిపుణుడు డా.సాహెబ్ అలీ హెచ్.నిరగుడి సూచించారు. బళ్లారి కొట్టూరుస్వామి శిక్షణ శిక్షకర మహావిద్యాలయం ఆధ్వర్యంలో గురువారం బళ్లారి తాలూకా చెళ్లగుర్కి ఎర్రితాత మఠంలో ఏర్పాటు చేసిన పౌరసత్వ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, సమాజంలో బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తీర్చిదిద్ది, గౌరవప్రదమైన స్థానంలో ఉంచడం కలలు కంటున్నారు. నేటి ప్రపంచంలో పిల్లల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సమయపాలన, సంస్కృతి ఉండాలన్నారు. ప్రతి బిడ్డకు విలువ, నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఉపాధ్యాయుడు సిద్ధలింగప్ప మాట్లాడుతూ సమాజంలో విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, వ్యక్తిత్వ వికాసం ముఖ్యమన్నారు. కొట్టూరుస్వామి శిక్షణ శిక్షకర మహావిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన మండలి సభ్యులు సదాశివన్‌గౌడ, గవిసిద్ధప్ప, ప్రధాన ఆచార్యులు సతీశ్ హిరేమఠ్, అధ్యాపకులు విక్రమ్ చంద్రకాంత్, మల్లికార్జున, జయణ్ణ పాల్గొన్నారు.

12 నుంచి రాష్ట్ర స్థాయి పీయూసీ కళాశాలలు హాకీ పోటీలు

బళ్లారి, న్యూస్‌టుడే: పదవీ పూర్వ విద్యా శాఖ, బళ్లారి, విజయనగర ప్రధానాచార్యుల సంఘం, సెయింట్‌జాన్స్ పదవీ పూర్వ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 2025-26 ఏడాది పదవీ పూర్వ కళాశాలల హాకీ పోటీలు ఈ నెల 12 నుంచి మూడు రోజులపాటు జిల్లా క్రీడామైదానంలో నిర్వహిస్తామన్నారు. ఈ విషయాన్ని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను జిల్లా బాధ్య మంత్రి జమీర్ అహమ్మద్ ఖాన్, ఎమ్మెల్యేలు నారా భరత్‌రెడ్డి, నాగేంద్ర ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

వాయుయానానికి రూ.47 కోట్ల ఖర్చు

బెళగావి, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గత నెలాఖరు వరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హెలికాప్టర్, విమాన ప్రయాణాలకు రూ. 47,38,24,347 ఖర్చుచేశారు. శీతాకాలం సమావేశాల్లో భాజపా ఎమ్మెల్సీ రవికుమార్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నుంచి బదులు వచ్చింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు, దిల్లీ, హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రభుత్వం ఖర్చు చేసింది. మొదటి ఏడాది హెలికాప్టర్లకు రూ. 12.65 కోట్లు, 2024-25 జనవరి 15 వరకు రూ. 19.35 కోట్లు ఖర్చు చేశారు. బెంగళూరు నుంచి గంటన్నర ప్రయాణ దూరంలో ఉన్న మైసూరుకు కూడా ఆయన హెలికాప్టర్లలో వెళ్లారు.

● బుధవారం శాసనసభ సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కుర్చీలో కూర్చుని కునుకు తీసిన భంగిమలో కనిపించారు. ఆ చిత్రాన్ని పంచుకుంటూ 'పడుకో, పడుకోండి. ప్రజలు కొట్టి తరిమేంత వరకు లేవవద్దు' అంటూ విపక్ష నేత ఆర్.అశోక్ తన సామాజిక మాధ్యమంలో ఎద్దేవా చేస్తూ పోస్టు పెట్టారు.

చక్కెర బొమ్మల చక్కని కబుర్లు

చక్కెర అచ్చులో ఒదిగిన ఓ రూపం

పూరీ జగన్నాధుడు, బలరాముడు, సుభద్ర

రాయల్ డ్రీమ్ క్యాజెల్

ముస్లింల ప్రార్థన మందిరం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ఉద్యాననగరిలో ఎంతో పేరొందిన చక్కెర అచ్చులు, కేకుల ప్రదర్శనకు శుక్రవారం శ్రీకారం చుట్టి. . సందర్శకులను అనుమతించనున్నారు. బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బేకింగ్ అండ్ కేక్ ఆర్ట్, జాతీయ వినియోగదారుల సంఘం (నేషనల్ కన్స్యూమర్ ఫోరం) సంయుక్తంగా నిర్వహిస్తున్న 51వ ఏడాది ప్రదర్శనను ప్యాలెస్ మైదానం త్రిపురవాసిని విభాగంలో జనవరి నాలుగు వరకు కొనసాగిస్తారు. దేశంలో మొదటిసారిగా కేకులు, చక్కెర అచ్చులతో బొమ్మలు, నిర్మాణాలు చేసేందుకు లేజర్‌కట్ సాంకేతికతను వినియోగించుకున్నామని నిర్వాహక ప్రతినిధులు మనీశ్ గౌర్, గౌతమ్ అగర్వాల్ తెలిపారు. ఈ ఏడాది ప్రదర్శనలో పాతికకు పైగా ఉంచిన నమూనాలకు 50 మంది బేక్ ఆర్టిస్టులు 90 రోజులు శ్రమించారని ప్రకటించారు. ప్రదర్శన అనంతరం ఈ చక్కెర అచ్చులను స్వచ్ఛంద సంస్థలకు అందిస్తామని తెలిపారు. జగన్నాథుని ఆలయంలో విగ్రహాలు, కాంతార చిత్రం నుంచి పొందిన స్ఫూర్తితో చేసిన దైవ నర్తకుడు, గోపురాలు, వెడ్డింగ్ కేక్, మసీదు, టర్బో రేసింగ్ కారు, వేలాంగణి చర్చి, 18 అడుగుల ఎత్తున్న రాయల్ డ్రీమ్ క్యాజల్ బాలలు, సందర్శకులను ఆకట్టుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు.

భూకేటాయింపులు ఆపాలని 21న ఆందోళన

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నేతలు గురుశాంత్, సత్యబాబు

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వివిధ కార్పొరేట్ సంస్థలకు బలవంతంగా భూస్వాధీనం చేసుకోవడాన్ని నిలిపివేయాలని కోరుతూ ఈ నెల 21న బెంగళూరులో సీపీఎం నేతృత్వంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు గురుశాంత్, సత్యబాబు పేర్కొన్నారు. గురువారం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బళ్లారి తాలూకా కుడతిని భాగంలో ఎన్ఎండీసీ, ఉత్తమ్ గాల్వ (బ్రాహ్మణి), లక్ష్మీమిట్టల్, తదితర కంపెనీలకు 14 ఏళ్ల క్రితం 12,500 ఎకరాల వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్కటై తక్కువ ధరలకు భూమిని స్వాధీనం చేసుకుని రైతులను మోసం చేశారని ఆరోపించారు. దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు నాలుగేళ్లుగా ఆందోళన చేస్తున్నారని చెప్పారు. తక్షణమే పరిశ్రమలు స్థాపించాలి. భూమి కోల్పోయిన రైతుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలి. నూతన భూస్వాధీన చట్టం ప్రకారం ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు 21న బెంగళూరులో 'జనదని ర్యాలీ'ని ఆందోళన, బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో చంద్రకుమారి, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిర్వహణాధికారి శ్రీనివాస, ఉపకులపతి మునిరాజు, తదితరులు

హాజరైన విద్యార్థులు, ఆచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది

సాంకేతిక పరిజ్ఞానంతో ఉజ్వల భవిత

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సరిగ్గా ఉపయోగించడం ద్వారా తమ జీవితాలను చక్కగా తీర్చిదిద్దుకోవచ్చని బెంగళూరు ఇండియా ఐఏఎస్ శిక్షణ సంస్థ సీఈవో పి.సి.శ్రీనివాస పేర్కొన్నారు. బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం డా.బి.ఆర్.అంబేద్కర్ సభాభవనంలో గురువారం ఏర్పాటు చేసిన జాబ్‌సెల్ ప్రాముఖ్యత, అమలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ యుగంలో కోట్లాది మంది ఉద్యోగాలు కోసం ఆరాటపడుతున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కన్నడిగులు స్థాపించిన సంస్థల్లో నిర్వహించే పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. సాంకేతిక విద్యాశాఖ ప్లేస్‌మెంట్ సెల్ నోడల్ అధికారి నారాయణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం లేకపోవడం వల్ల రాణించలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు సాంకేతికత, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడానికి విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కార్యశాలను నిర్వహించినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరాజు మాట్లాడుతూ విద్యార్థులను ఐఏఎస్, కేఏఎస్ పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. సామాజిక పరిజ్ఞానం కూడా చాలా ముఖ్యమన్నారు. ఉద్యోగ అవకాశాలను పొందడానికి విద్యార్థులు విషయ నిపుణులతో చర్చలు, ఉపన్యాసాలు, సెమినార్లు వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. అధికారులు నాగరాజు, సునీల్, ఆచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువులో మునిగి ఇద్దరు యువకులు మృతి

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే : గొర్రెలకు నీరు తాపడానికి చెరువు వద్దకు వెళ్లిన ఇద్దరు యువకులు అందులో మునిగి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చెళ్లకెర తాలూకా గుద్దడ రంగవ్వనహళ్లి గ్రామ సమీపాన చోటుచేసుకుందని సంబంధిత పోలీసు అధికారులు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన యువకులు విశ్వనాథ్ (23), మారుతి(20) చనిపోయినట్లు గుర్తించారు. ఉదయం గొర్రెలు నీరు తాగడానికి వీలుగా వాటిని అక్కడికి తరలించుకుని వెళ్లి.. లోతు ప్రాంతానికి వెళ్లారు. తొలుత విశ్వనాథ్ బురద నీటిలో చిక్కుకోగా.. రక్షించడానికి వెళ్లిన మారుతి ప్రమాదంలో చనిపోయాడు. పోలీసులు, అగ్నిమాపక దళం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను చెరువు నుంచి బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు.

బాలలకు సంస్కారం నేర్పించండి

సిరిగేరిలో కనకదాస, సంగొళ్లి రాయణ్ణ విగ్రహావిష్కరణ చేస్తున్న స్వామీజీ, ప్రతినిధులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: బాలలకు ఇంటి నుంచి సంస్కారం నేర్పిస్తే ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకుంటారని కనకపీఠం పీఠాధిపతి శ్రీ సిద్ధరామనందపురి మహాస్వామి పేర్కొన్నారు. సిరిగేరి గ్రామంలో గురువారం భక్త కనకదాస, క్రాంతి వీర సంగొళ్లి రాయణ్ణ విగ్రహాల ఆవిష్కరణను స్థానిక సమాజం ప్రతినిధులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆశీర్వచనం చేస్తూ ఇంట్లో పిల్లల ముందు తల్లిదండ్రులు గొడవపడితే వారిపై ఆ ప్రభావం పడుతుందన్నారు. వారు బాగుండాలంటే పెద్దలు కష్టపడి జీవనం సాగిస్తూ పిల్లలకు విద్య నేర్పించాలన్నారు. సంస్కారంతోనే జీవనముక్తి లభిస్తుందని కనకదాస తన సంకీర్తనలతో ప్రజల్లో మార్పు తీసుకొచ్చారన్నారు. సంగొళ్లి రాయణ్ణ వంటి పోరాట యోధులు దేశం కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు తులాభారం నిర్వహించారు. కురుబ సమాజం ప్రతినిధులు బి.ఎం.పాటిల్, పి.ఎల్.గాదిలింగనగౌడ, దమ్మూరు సోమప్ప, కరిబసప్ప, భీమలింగప్ప, అయ్యాళప్ప, గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు రాజమ్మ పాల్గొన్నారు.

కనకదాస, సంగొళ్లి రాయణ్ణ చిత్ర పటాలతో మహిళల ఊరేగింపు

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

శ్మశానవాటికల్లో సదుపాయాలేవీ?

కంప్లి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ పాలక మండలి పరిధిలోని శ్మశానవాటికల్లో నీరు, విద్యుత్తు వంటి కనీస సదుపాయాలు కల్పించాలని కృషిక సంఘం రాష్ట్ర సభ్యుడు సి.బసవరాజ్ కోరారు. హంపాదేవనహళ్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో హంపాదేవనహళ్లి, జవుకు, జీరిగనూరు, గోనాళు, చిక్క జాయిగనూరు, రెగ్యులేటరీ క్యాంపు రుద్ర భూముల కార్మికులకు గురువారం పార, గొడ్డలి వంటి పరికరాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశాన కార్మికులకు గ్రామ పంచాయతీ గౌరవ ధనం, ఇంటి వసతి కల్పించాలని కోరారు. జీపీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

కాలువలో గుర్తు తెలియని మృతదేహం

హొసపేటె, న్యూస్‌టుడే: కమలాపుర సమీప తుంగభద్ర పవర్ కెనాల్లో గుర్తు తెలియని వ్యక్తి(45) మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడి ఎడమ చేతిపైన మంజునాథ్ అనే పేరును, భుజంపైన 'హరేరామ్.. హరేరామ్' అని పచ్చ వేసుకున్నాడు. మృతుడి వివరాలు తెలిసినవారు వెంటనే కమలాపుర పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందివ్వాలని పోలీసులు కోరారు.

ఆసుపత్రిలో పరికరాల చోరీ కేసులో అరెస్టు

హొసపేటె, న్యూస్‌టుడే: హరపనహళ్లి తాలూకా పుణభగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరికరాల చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేశారు. విజయనగర ఎస్పీ గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. నవంబరు 25న పుణభగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు సీసీ కెమెరాలు, రెండు ఫ్యాన్లు, 20 ట్యూబ్‌లైట్లు, ఇతర పరికరాలను ఎత్తుకెళ్లారు. అరసీకెరె పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపై హరపనహళ్లి ఇన్‌స్పెక్టర్ డీఎస్పీ మల్లేశ్ దొడ్డమని నేతృత్వంలో సీఐ మహంతేశ్ సజ్జన్, ఎస్సై విజయకృష్ణ నేతృత్వంలో దర్యాప్తు చేశారు. దావణగెరె తాలూకా కాటిహళ్లికి చెందిన అలీ అనే నిందితుడిని బుధవారం రాత్రి అరెస్టు చేశారు. దొంగిలించిన రూ.1,01,486 విలువచేసే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును చేధించిన పోలీస్ అధికారులు, సిబ్బంది పీక్యానాయక్, హరీశ్ దేవరట్టి, కె.గురురాజ్, గుర్యానాయక్, చంద్రశేఖర్, మత్తిహళ్లి కొట్రేశ్‌లను ఎస్పీ ఎస్.జాహ్నవి అభినందించారు.

తల్లిపాలతో పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి

న్యుమోనియా గోడ ప్రచార పత్రాలను విడుదల చేస్తున్న జిల్లా ఆర్‌సీహెచ్ అధికారి డాక్టర్ అభినవ్

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: తల్లి పాలు పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచి న్యుమోనియా లాంటి వ్యాధులను నియంత్రించవచ్చని జిల్లా ఆర్‌సీహెచ్ అధికారి డాక్టర్ అభినవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఇక్కడ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా రూపొందించిన గోడ ప్రచార పత్రాలను విడుదల చేసి మాట్లాడారు. నేటి యువ తల్లులు తమ అందం పోగొట్టుకుంటామనే అపోహలతో రెండు, మూడు నెలలకే పిల్లలకు పాలను ఇవ్వడం ఆపివేస్తున్నారన్నారు. ఇది పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు. తాలూకా ఆరోగ్య అధికారి డాక్టర్ గిరీశ్, తాలూకా ఆరోగ్య శిక్షణ అధికారి మూగప్ప, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న హమాలీ సంఘం ప్రతినిధులు, సభ్యులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: హమాలీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించాలని హమాలీ కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ధర్నాలో తాలూకా అధ్యక్షుడు ఈశప్ప మాట్లాడుతూ తాలూకా వ్యాప్తంగా బియ్యం మిల్లులు, ఏపీఎంసీ, వేర్‌హౌస్, బజారు, కూరగాయల మార్కెట్, బస్సు ప్రయాణ ప్రాంగణం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని 8 విభాగాల్లో సుమారు 6 వేల మంది హమాలీలు పనులు చేస్తున్నారు. బియ్యం మిల్లుల్లో పని చేసే హమాలీలకు మిల్లుల నుంచి వెదజల్లే కాలుష్యంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వాపోయారు. మిల్లుల్లో కాలుష్య నియంత్రణ పరికరాలు అమర్చి కాలుష్యం నుంచి హమాలీలకు, చుట్టు పక్కల ఉన్న ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ గౌసియాబేగంకు వినతిపత్రం అందించారు. సంఘం ప్రతినిధులు లతీఫ్‌ఖాజా, తిమ్మప్ప, ఈరణ్ణ, తదితరులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

గోసంరక్షణ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ధర్నా

జిల్లా పాలనాధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: గోసంరక్షణ చట్టం-2020కు రాష్ట్ర ప్రభుత్వం సవరణలు తెచ్చి దాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.కె. బసవరాజన్ విమర్శించారు. గురువారం ఆయన ఇక్కడ విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ కార్యకర్తలు గోసంరక్షణ చట్ట సవరణ బిల్లును విధానసభలో ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం జిల్లా పాలనాధికారికి వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గోవులను సంరక్షించడానికి బదులుగా ఒక సామాజిక వర్గం ప్రజలకు అనుకూలం కలుగజేయడానికి సవరణలు తేవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వీహెచ్‌పీ నేతలు ప్రభంజన్, ఓంకారేశ్వర, మంజునాథ్, కృష్ణ, లోకేశ్ పాల్గొన్నారు.

కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మానవ హక్కుల దినోత్సవం జరిగింది. దీని ఆంతరిక గుణమట్ట భరవసా కోశ కార్యక్రమంలో భాగంగా రాజ్యశాస్త్ర విభాగం, మానవ హక్కుల హిత రక్షణ సమితి ఈ కార్యక్రమం నిర్వహించాయి. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి మానవ హక్కుల ప్రతిజ్ఞా విధిని బోధించారు. రాజ్య శాస్త్ర విభాగ ఉపన్యాసకులు, మానవ హక్కుల హిత రక్షణ సమితి సంచాలకులు టి.ఎం.ఆర్.రాజ్యా విద్యార్థులకు మానవ హక్కుల పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఉపన్యాసకులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కె.మహేశ్, ఖలీల్, గ్రంథ పాలకుడు బీరప్ప, సిద్ధరూఢ పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

11-12-2025 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1619.99	1629.40
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	579	5,182
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	16,890	5,387
నీటి నిల్వ (టి.ఎం.సి)	61.291	91.830

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

పాలికె ప్రతిపక్షనేతగా శ్రీనివాస్ మోత్కార్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె ప్రతిపక్షనేతగా 24వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాస్ మోత్కార్ ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఆయనను అధికారికంగా ఎంపిక చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకు పాలికెలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించిన ఇబ్రహీంబాబు పదవీ కాలం ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో శ్రీనివాసను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు. నేడు నగర పాలికె కార్యాలయంలో శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

నాణ్యమైన విద్యకు అగ్రాసనం

ఉమ్మడి జిల్లాలో 31 కేపీఎస్ పాఠశాలలు ప్రారంభం

ఎల్‌కేజీ నుంచి పీయూసీ వరకు బోధన

జిల్లా విద్యాశాఖ కార్యాలయం

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, పదవీ పూర్వ కళాశాల తరగతుల వరకు ఒకేచోట నాణ్యమైన విద్యను అందించడం, హాజరుశాతం పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా 900 కర్ణాటక పబ్లిక్ స్కూళ్లను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కల్యాణ కర్ణాటకలో 200 పాఠశాలలు, ఉమ్మడి బళ్లారి జిల్లాలో 31 కేపీఎస్ పాఠశాలలను ప్రారంభించడానికి కార్యాచరణ సిద్ధమైంది.

అక్షర ఆవిష్కార్ పథకం కింద..

అక్షర ఆవిష్కార్ పథకం కింద కల్యాణ కర్ణాటకలోని 50 పాఠశాలలకు కల్యాణ కర్ణాటక అభివృద్ధి బోర్డు (కె.కె.ఆర్.డి.బి.) నుంచి రూ.200 కోట్ల నిధులను కేపీఎస్‌గా ఉన్నతీకరించి చేయాలని 2025-26 బడ్జెట్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కేపీఎస్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్రాంతంలోని మొత్తం 200 పాఠశాలలను కేకేఆర్‌డీబీ బోర్డు కేపీఎస్‌లుగా ఉన్నతీకరించాలని ఆదేశించింది. దీని ప్రకారం బళ్లారి జిల్లాలో 18, విజయనగర జిల్లాలో 13 పాఠశాలలను వర్గీకరించారు. హొసపేటె-4, సిరుగుప్ప-5, బళ్లారి-4, సండూరు-5, హరపనహళ్లి-3, హూవినహడగలి, హగరిబొమ్మనహళ్లి, హొసపేటెలో రెండు, కూడ్లిగి-4 కేపీఎస్ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి. ఈ పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 29న ఉత్తర్వు జారీ చేసింది.

మౌలిక సదుపాయాల కల్పన

1200 మంది విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందించడానికి ప్రతి పాఠశాలకు రూ.2 కోట్ల నుంచి రూ.4 కోట్ల అంచనా వ్యయంతో నివేదికను సిద్ధం చేసింది. ఈ నివేదికను కేకేఆర్‌డీబీకి పంపించింది. ఈ నివేదికను ఉపయోగించి అభివృద్ధి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. 1 నుంచి 5 కిలోమీటర్ల పరిధిలోకి చిన్న పాఠశాలలను ఈ మాగ్నెట్ పాఠశాలల్లో విలీనం చేయాలి. పాఠశాల అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ విద్యార్థులకు రవాణా వ్యవస్థను సమకూర్చాలని ప్రభుత్వం ఆదేశించింది.

హాజరుశాతం పెరుగుతుంది

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్యను బోధించడంతో పాటు, హాజరు శాతం పెంచడానికి అనుకూలంగా ఉంటుంది. కేపీఎస్ పాఠశాలల ప్రారంభించడం వల్ల పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించవచ్చు. ఇలా చేస్తే ఉత్తీర్ణత శాతం పెరుగుతుంది.

- ఉమాదేవి, జిల్లా విద్యాశాఖాధికారి, బళ్లారి

చదువుతూ.. నేర్చుకుంటూ..

కొత్తగా ప్రారంభమవుతున్న కేపీఎస్‌లలో ఎల్‌కేజీ నుంచి పీయూసీ వరకు బోధిస్తారు. 5వ తరగతి వరకు ఒకే తరగతి పాఠ్య పుస్తకాల ఆధారంగా కన్నడ, ఆంగ్ల మాధ్యమాల్లో బోధన ఉంటుంది. 6 నుంచి 10వ తరగతి వరకు మాధ్యమాల వారీగా ఒకే తరగతి పాఠ్యపుస్తకాలతో తరగతులు, యాక్టివ్ లెర్నింగ్ సిస్టమ్ అమలు చేయనున్నారు. 1వ తరగతి నుంచి కంప్యూటర్ శిక్షణ, ఆరో తరగతి నుంచి నైపుణ్య శిక్షణ ఉండే విధంగా పాఠ్యాంశాలను తీసుకొస్తున్నారు.

ఇంటి స్థలాల మంజూరుకు వినతి

విలేకరులతో మాట్లాడుతున్న రైతు సంఘం అధ్యక్షుడు శివశంకర్, చిత్రంలో సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: కురుగోడు పట్టణం, తాలూకాలో ఇంటి స్థలాలు లేని ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 13న బళ్లారి జిల్లాకు రానున్న జిల్లా బాధ్యమంత్రి జమీర్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేయాలని రైతు సంఘం తీర్మానించినట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శివశంకర్ తెలిపారు. కురుగోడు పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురుగోడు పట్టణంలో ఇంటి స్థలాలు లేని వారికి పట్టాలు ఇవ్వాలని గత 11 ఏళ్లగా పోరాటం చేస్తున్నాం. మంత్రి, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేసినా ప్రయోజనం లేకుండాపోయిందని ఆరోపించారు. కురుగోడు తాలూకా యంత్రాంగం, పురసభ నేతృత్వంలో 15.81 ఎకరాల స్థలం కొనుగోలు చేసి నగర పథకం కింద ఇవ్వాలని నివేదికను సిద్ధం చేసి పురసభ, హౌసింగ్ బోర్డుకు పంపినట్లు గాలి బసవరాజు తెలిపారు. కొనుగోలు చేసిన స్థలంలో ఇంటి స్థలాలు అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి. విద్యుత్తు కనెక్షన్లు, తాగునీటి వ్యవస్థ, మురుగు కాలువ రహదారి తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని మంత్రితో పాటు ఎమ్మెల్యేను కోరుతున్నట్లు తెలిపారు. సభ్యులు యంకమ్మ, గంగమ్మ, సుజాతమ్మలు పాల్గొన్నారు.

రైతు నేతల విడుదలకు డిమాండ్

కొళూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సంఘటన అధ్యక్షుడు, సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రంలో ఆదివాసుల భూముల స్వాధీనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నేత, సంఘటన అధ్యక్షుడు సత్యవాన్, ఏకేకేఎంఎస్ ఒడిశా రాష్ట్ర అధ్యక్షుడు సదాశివ్ దాస్‌ను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ బళ్లారి జిల్లా అఖిల భారత రైతు కృషి కార్మిక సంఘం నేతృత్వంలో గురువారం బళ్లారి తాలూకా కొళూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. జిందాల్, ఇతర కార్పొరేట్ కంపెనీల కోసం ఏళ్ల తరబడి ఆదివాసులు సాగు చేస్తున్న భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులకు మద్దతుగా ఆందోళన చేస్తున్న వారి గొంతు నొక్కడానికి జిలానీ అరెస్టులు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సంఘం అధ్యక్షుడు గోవింద, సభ్యులు గుర్జెళ్ల రాజ, మౌలాసాబ్, ముస్తార్గ, గురుశేఖర్, శివప్ప, మస్తాన్ సాబ్, జంబణ్ణ, తిమ్మప్ప పాల్గొన్నారు.

కన్నడ సాహిత్యం మనుగడకు కృషి

రాయచూరు, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల ప్రభావంతో కన్నడ సాహిత్యం, సంస్కృతి మనుగడను కోల్పోకుండా చూసుకోవడం మీడియా తన బాధ్యతగా భావించాలని మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య శివానంద కెళగినమని సూచించారు. విశ్వవిద్యాలయం పత్రికోద్యమ విభాగం ఆధ్వర్యంలో సభా భవనంలో సాహిత్యం ప్రత్యేక ఉపన్యాసం గోష్ఠిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప కులపతి మాట్లాడుతూ సాహితీవేత్తల ఉత్తమ రచనలను ప్రజలకు పరిచయం చేయడం నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. స్థానిక దినపత్రిక సంపాదకుడు బసవరాజస్వామి ఉపన్యసిస్తూ పత్రికలు లేని దేశాన్ని ఊహించుకోలేమన్నారు. మెరుగైన సమాజం నిర్మాణం కోసం పాటు పడుతున్న పాత్రికేయులకు సహకారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉప రిజిస్ట్రార్ వెంకటేష్ ప్రసంగిస్తూ సామాజిక సామరస్యానికి పత్రికలు ప్రాధాన్యం ఇవ్వాలని అభిలషించారు. సామాజిక పరివర్తనకు, దళితుల హక్కుల రక్షణకు పత్రికా రంగాన్ని అంబేడ్కర్ బలమైన సాధనగా భావించారని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులు రూపొందించిన కృష్ణ తుంగ కన్నడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ చెన్నప్ప, ప్రత్యేక అధికారి డా.మల్లికార్జున కులకర్ణి, ఆచార్యులు పార్వతి, భాస్కర్, అధ్యాపకురాలు లత, ఎన్‌ఎస్‌ఎస్ సంయోజనాధికారి బిరాదార్ పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖలో దళారుల బెడద

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖలో ఉద్యోగాలిప్పిస్తామని కొందరు వ్యక్తులు నిరుద్యోగులను వంచిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, సామాన్యులు మోసపోరాదని ఆ శాఖాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కొందరు నిరుద్యోగులు ఇప్పటికే దళారుల చేతిలో మోసపోయినట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయని వివరించారు. ఆరోగ్య శాఖలో పోస్టుల ఖాళీపై బహిరంగంగా ప్రకటనలు వెలువడతాయనే విషయం గమనించాలన్నారు.

ఓబవ్వ చిత్రపటం ఊరేగింపు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి వారపు సంత ప్రాంగణం సమీపంలోని ఒనకె ఓబవ్వ కూడలిలో ఛలవాది సముదాయ నాయకులు గురువారం ఓబవ్వ నామ ఫలకం ఆవిష్కరించారు. ఆ కూడలి నుంచి మేళ, తాళాలతో ఓబవ్వ చిత్ర పటాన్ని ఊరేగించారు. డాక్టర్ రాజ్‌కుమార్ మార్గం గుండా ఊరేగింపు అంబేడ్కర్ కూడలి వరకు జరిగింది. విద్యార్థిని నిర్మల ఒనకె ఓబవ్వ వేషధారణలో ఆకట్టుకుంది. ఛలవాది మహాసభ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, తాలూకా అధ్యక్షుడు సి.ఎ.చెన్నప్ప, ఛలవాది సముదాయ నాయకులు ఎ.సి.దానప్ప, కె.లక్ష్మణ, మాయప్ప, హనుమేశ్, సిద్ది అంజినప్ప, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం ఊరేగింపులో పాల్గొన్న ఛలవాది సముదాయ నాయకులు

జనన, మరణాల నమోదు ప్రక్రియలో జాప్యం తగదు

స్థానిక సంస్థల అధికారులకు సూచనలిస్తున్న డీసీ కవితా మన్నికేరి

హొసపేటె, న్యూస్‌టుడే: జనన, మరణాల నమోదు ప్రక్రియలో స్థానిక సంస్థల జాప్యం చేస్తే, సంబంధిత అధికారులపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి హెచ్చరించారు. గురువారం జిల్లాలోని స్థానిక సంస్థల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలోని మాతాశిశు ఆసుపత్రిలో సమయానికి సరిగ్గా జనన, మరణాల నమోదు ప్రక్రియ చేయడంలేదన్న ఫిర్యాదులు ఉన్నాయి, వెంటనే వాటిని క్రమబద్ధం చేయడానికి వైద్యాధికారులకు సూచించారు. జనన, మరణాల ధ్రువపత్రాలను 24 గంటలు తిరగక ముందే సంబంధించినవారికి వితరణ చేయాలని స్పష్టం చేశారు. జడ్పీ సీఈవో నోంగ్జాయ్ మహ్మదలీ అక్రం షా మాట్లాడుతూ గ్రామీణులకు సంబంధించిన గ్రామ పంచాయతీల్లోనే ధ్రువపత్రాలను మంజూరు చేసే చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా గణాంకాల శాఖ అధికారి ఎస్.కె.పత్రి బసప్ప, ప్రజాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ హరప్రసాద్ పాల్గొన్నారు.

గోవులకు లయన్స్ క్లబ్ గ్రాసం సరఫరా

గోవులకు ట్రాక్టరులో గ్రాసం సరఫరా చేసిన సింధనూరు లయన్స్ ప్రతినిధులు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు లయన్స్ క్లబ్ యువకులు అనాథ గోవులకు ఆకలి తీర్చే ప్రయత్నంలో భాగంగా మధుమతి గోశాలకు మూడు ట్రాక్టర్ల పశు గ్రాసాన్ని ఉచితంగా అందించారు. అధ్యక్షుడు గూడపాటి వెంకటేశ్ నేతృత్వంలో లయన్స్ ప్రతినిధులు గురువారం ఈ గ్రాసాన్ని గోశాలకు తరలించి తమ చేతులతో వాటికి అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ..పరిసరాలు, పశువుల సంరక్షణ ధ్యేయంగా భావించాలి, నోరు లేని ఈ మూగజీవుల ఆకలి తీరిస్తే ఎంతో పుణ్యం అని భావించి ఈ కార్యం తలపెట్టినట్లు చెప్పారు.

విరక్తమఠానికి దీపతోరణాలు

మఠంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: కురుగోడు తాలూకా సోమసముద్రం గ్రామంలోని విరక్తమఠంలో బుధవారం కార్తీకోత్సవం, సంగనబసవేశ్వర పుణ్యారాధన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మఠంలో మహామంగళ హారతి, హోమం, మంత్ర పఠనం, మంగళవాద్యలతో కార్తికోత్సవం కొనసాగించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొట్టూరు బసవలింగ శ్రీగురు మాట్లాడుతూ కార్తికోత్సవం కొనసాగిస్తే పాడిపంటలు పొంగి పొర్లుతాయని వివరించారు. రైతుల జీవితాలు ఆనందంగా సాగుతాయని విశ్లేషించారు. కొట్టూరు మఠం సర్వమానవుల శ్రేయస్సుకే శ్రమిస్తోందని చెప్పారు. అందరికీ అన్నదానం చేస్తూ, అక్షర భిక్షపెట్టి, అనాథలకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మఠం సిద్ధలింగ దేశీకర స్వామి మాట్లాడుతూ దీపంతో అజ్ఞానం తొలగుతుందన్నారు. కార్యక్రమంలో దరూరు మఠం కొట్టూరు మహాస్వామి, కురుగోడు మఠం నిరంజన ప్రభు మహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొట్టూరు బసవలింగ శ్రీగురు

మొబైల్ టవర్ మార్చాలని విన్నపం

క్యాంపు హృదయభాగంలో ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న మొబైల్ టవర్

గాంధీనగర్ (సింధనూరు), న్యూస్‌టుడే: గాంధీనగర్ గ్రామం మధ్యలో ఉన్న రిలయన్స్ మొబైల్ టవర్‌ను స్థలాంతరం చేసి మా ఆరోగ్యాలు కాపాడాలని టవర్ చుట్టు పక్కల నివాసులు అధికారులను అభ్యర్థిస్తున్నారు. టవర్‌ను ఇక్కడ నుంచి తొలగించి గ్రామం చివర్లో ఎక్కడైనా నెలకొల్పాలని డిమాండ్ చేస్తున్నారు. తరంగాల కారణంగా సమీపంలో ఉన్న మా ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు టవర్ బాధితులు సంతకాలు చేసిన ఫిర్యాదు పత్రాన్ని రాయచూరు జిల్లాధికారికి పంపారు. సంతకాలు చేసిన వారిలో ప్రభుత్వ పాఠశాల ముఖ్య గురువులు కూడా ఉన్నారు. దాదాపు 700 మంది చదువుతున్న తమ విద్యార్థులకు టవర్‌తో ఇబ్బందిగా ఉందని, ఎవరూ దీనిని శుభ్రం చేయక వ్యర్థాలు పేరుకుంటున్నాయని ఆవేదన చెందారు. టవర్ ఇక్కడ నుంచి తొలగించకుంటే పోరాటం చేస్తామని గాంధీనగర్‌లోని జనం హెచ్చరిస్తున్నారు.

14న గంగావతిలో దైవజ్ఞ దర్శనం

కారటగి, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సముదాయ ప్రథమ పీఠాధిపతి, కుల గురువు సచ్చిదానంద జ్ఞానేశ్వర భారతి స్వామీజీ, సుజ్ఞానేశ్వర భారతి స్వామీజీ ఈనెల 14న గంగావతి రానున్నారు. పట్టణ రామలింగేశ్వర కాలనీలోని జ్ఞాన గణపతి ఆలయంలో దైవజ్ఞ దర్శనం, గురు వందన కార్యక్రమాలు ఉంటాయని దైవజ్ఞ సముదాయ అధ్యక్షుడు మంజునాథ వర్ణేకర్ తెలిపారు. సనాతన ధర్మ జాగృతికి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఆరు వేల కిలోమీటర్లు దైవజ్ఞ దర్శన యాత్ర కొనసాగుతుందన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహామండల పూజ

అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న మాలధారులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: అయ్యప్ప స్వామి మహామండల పూజను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మహామండల పూజను పురస్కరించుకుని గురువారం ఉదయం గణపతి హోమం, నవవిధ, పంచామృత, సువర్ణ తదితర అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప మాలధార స్వాముల అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. సాయంత్రం నగరేశ్వర దేవాలయం నుంచి అయ్యప్ప స్వామి విగ్రహమూర్తిని వాద్య బృందాలు, మేళతాళాల మధ్య ఆలయం వరకు ఊరేగించారు.

'తంబ్రహళ్లి' ఎత్తిపోతలకు హామీ


మాట్లాడుతున్న ఏచరెడ్డి సతీశ్

బళ్లారి, న్యూస్‌టుడే: హగరిబొమ్మనహళ్లి తాలూకా తంబ్రహళ్లి రెండో విడత ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని బెళగావిలో కొనసాగుతున్న విధానపరిషత్ సమావేశంలో ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీశ్ గురువారం సంబంధిత మంత్రిని కోరారు. 1976లో ప్రారంభమైన ఈ ప్రతిపాదన అమలులోకి వస్తే.. మూడు వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని గుర్తుచేశారు. మరిన్ని పనులు జోడిస్తే మరో 1400 ఎకరాలకు సాగునీటిని విడుదల చేయొచ్చని గుర్తుచేశారు. ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. చిన్ననీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు స్పందిస్తూ తంబ్రహళ్లి పథకం కోసం ప్రత్యేక పద్దుల నుంచి రూ.2.5 కోట్లు, నీటిపారుదల శాఖ తరపున రూ.1.75 కోట్లు కేటాయించామన్నారు. పనులు వేగంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు మంత్రి బదులిచ్చారు. పథకం పూర్తి చేయడానికి అంచనా ఖర్చులు పెరిగాయని, మరోసారి నిపుణులతో చర్చించి వచ్చే బడ్జెట్‌లో నిధులు సమకూర్చడానికి శ్రమిస్తామన్నారు.

మద్యం అక్రమ విక్రయాలపై ఆగ్రహం

అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న సమాఖ్య నాయకులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లితో పాటు వివిధ గ్రామాల్లో మద్యం అక్రమ విక్రయాలను నియంత్రించాలని ప్రగతిపర సంఘాల సమాఖ్య నాయకులు డిమాండు చేశారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారి పంపాపతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమాఖ్య నాయకుడు కె.లక్ష్మణ మాట్లాడుతూ పాన్ షాపు తదితర చిన్న దుకాణాల్లో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. తెల్లవారుజామున ఐదు గంటలకే గ్రామాల్లో మద్యం విక్రయిస్తున్నారని, ఈ అక్రమాలు అడ్డుకోవాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు వసంతరాజ కహాళె, సణాపుర మరి స్వామి, రవి మణ్ణూరు, ధనుంజయ, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు

(c) eenadu

సందర్శన.. ఓ తీపి జ్ఞాపకం.. సెల్‌ఫోన్లో పదిలం..

బెళగావి శైలి: రేణుకాయల్లమ్మ తల్లి భక్తుల వేషంలో యువతులు

చట్టసభల గడపలో కళాతాండవం!

భువనేశ్వరి మాత, మైసూరు ప్యాలెస్, చందనసీమలోని ప్రముఖ నిర్మాణాల చిత్రాలు గీస్తున్న ఉడుపికి చెందిన ప్రణతి

బెళగావి, న్యూస్‌టుడే : శీతాకాలం శాసనసభ సమావేశాల్లో చర్చలు వేడిగా సాగుతున్నా.. సభ్యుల హాజరు గురువారం తక్కువగా కనిపించింది. ఉభయ సభలకు చెందిన వారు మధ్యాహ్నం తరువాత తక్కువగా కనిపిస్తున్నారు. ఎగువసభలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు పరమేశ్వర్, హెచ్‌కే పాటిల్, బోసురాజు తదితరులు మాట్లాడగా.. దిగువ సభలో మంత్రులు ఈశ్వర ఖండ్రే, కేహెచ్ మునియప్ప, మధు బంగారప్ప, డాక్టర్ ఎంసీ సుధాకర్, శరణు ప్రకాశ్ పాటిల్, సీనియరు నాయకులు ఎన్‌హెచ్ కోనరెడ్డి, సురేశ్ కుమార్, సునీల్ కుమార్ తదితరులు వివిధ అంశాలపై మాట్లాడారు. సువర్ణసౌధ వద్ద ఏర్పాటు చేసిన భారీ ఖాదీ జాతీయ పతాకాన్ని వీక్షించేందుకు వస్తున్న సందర్శకుల కాలక్షేపానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంగీత, నృత్య కళాకారులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉడుపికి చెందిన విద్యార్థిని ప్రణతి కర్ణాటకలోని ప్రముఖ నిర్మాణాలు, భువనేశ్వరి మాత చిత్రాలు గీసి అభినందనలు అందుకుంది. పోలీసు సిబ్బందికి ఏడాదిలో ఉన్న వేతన సహిత సెలవలను 15 నుంచి 30కు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి పరమేశ్వర్ సభలో తెలిపారు. తాలూకా ఆసుపత్రుల్లో రోజంతా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. ఆయా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సులను నెలలోగా భర్తీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. కుందానగరి వంటకాలను చేయడంలో నలభీములు శ్రమిస్తుండగా, సువర్ణ సౌధ వెలుగులను చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. వివిధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ధర్నాకు దిగుతున్న ఆందోళనకారులు సువర్ణ సౌధను ముట్టడించకుండా, పోలీసులు అన్ని దిక్కుల్లో నిఘా ముమ్మరం చేశారు.

సువర్ణ సౌధ ఆవరణలో నృత్యం చేస్తున్న భరతనాట్య కళాకారిణి

పరిషత్ కార్యకలాపాల్ని వీక్షిస్తున్న విద్యార్థినులు

ఎగువ సభలో మాట్లాడుతున్న మంత్రి బోసురాజు

ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి సురేశ్ కుమార్

దిగువసభలో మాట్లాడుతున్న మంత్రి ఈశ్వర ఖండ్రే

మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్

డ్రగ్స్ విక్రయిస్తే.. ఇల్లు కూలినట్లే

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కర్ణాటకను మాదక ద్రవ్యాల నుంచి విముక్తి కలిగిస్తామని, వాటి విక్రయదారులను గుర్తించి వారి ఇళ్లను కూల్చివేస్తామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ హెచ్చరించారు. పరిషత్‌లో కాంగ్రెస్ సభ్యుడు అబ్దుల్ జబ్బార్ గురువారం అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాన్ని నిలిపే ప్రశ్నేలేదని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేశామన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో వాటి విక్రయాలు ఎక్కువైనట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ఇళ్లలో వీటి తయారీని పోలీసులు గుర్తించి, నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సర ప్రారంభ నేపథ్యంలో కోట్లాది రూపాయల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు గుర్తు చేశారు. మాదక ద్రవ్యాలు విక్రయించే నిందితులను క్షమించబోమని, వారి ఆస్తులను ధ్వంసం చేసి తీరుతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న పరమేశ్వర్

విధానపరిషత్‌లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

పెద్దల సభలోనూ ప్రశ్నల వర్షాలే

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను దశలవారీగా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. బెళగావిలో విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో గురువారం భాజపా సభ్యుడు నిరాణి హణమంత రుద్రప్ప అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. ఎస్‌సీ వర్గాల రిజర్వేషన్ల వర్గీకరణ వివాదం పరిష్కారమయ్యే వరకు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయలేదని, ఆ వివాదం పరిష్కారమైన తరువాత ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. వ్యవసాయం, పశు సంవర్ధకం, వెనుకబడిన వర్గాల సంక్షేమం, సహకారం, ఇంధనం, ఆర్థిక, అటవీ, ఆరోగ్యం, రవాణా, నగరాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమం, రెవెన్యూ, ప్రజా పనుల శాఖల్లో 2,84,881 ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు ఆయన సమాచారం అందించారు. గత మూడేళ్లలో 8,557 ఉద్యోగాలను భర్తీ చేశామని, 3081 ఉద్యోగ భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కల్యాణ కర్ణాటక 371జే నిబంధన కింద 32,132 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చినట్లు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి తీరుతామని తెలిపారు. రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియ నేపథ్యంలో నియామకాల్లో జాప్యం తప్పడం లేదన్నారు.

విజేతలకు ప్రభుత్వోద్యోగాలు

అంతర్జాతీయ, జాతీయ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు వివిధ శాఖల్లో రెండు శాతం ఉద్యోగ నియామకాలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు ఐవాన్ డిసౌజా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ వివిధ శాఖల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా చర్య తీసుకుంటామన్నారు. ఇప్పటికే అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన 13 మంది క్రీడాకారులను ఆద్యోగులుగా నియమించినట్లు గుర్తు చేశారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తున్న డీకే శివకుమార్

మెట్రోకు గులాబీ పూలబాట!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నమ్మ మెట్రో మూడో దశ గులాబీ నడవా (పింక్ కారిడార్)లో 2026 జూన్ నాటికి పైలెట్ రహిత రైలు పరుగులు తీయనుంది. ఆ మార్గంలో అవసరమైన పైలెట్ రహిత మెట్రో రైలు యంత్రం, బోగీలను అందించేందుకు బెమెల్ కంపెనీ ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా బెమెల్ తయారు చేసిన ఆరో బోగీల మెట్రో రైలును బీఎంఆర్‌సీఎల్‌కు గురువారం సంబంధిత అధికారులు అందించారు. బెమెల్ ఎండీ శాంతనూర్ ఈ రైలు- బోగీలను బీఎంఆర్‌సీఎల్ ఎండీ రవిశంకర్‌కు సాంకేతికంగా అందించారు. కొత్త గులాబీ రైలు ప్రస్తుతం హెబ్బగోడి డిపోకు చేర్చారు. కాళేనఅగ్రహార- నాగవార అవుటర్ రింగ్ రోడ్డు వరకు 21.3 కిలోమీటర్ల పొడవైన మార్గం సిద్ధమవుతోంది. అందులో కాళేన అగ్రహార నుంచి తావరకెరె వరకు 7.5 కిలోమీటర్ల ఉపరితల వంతెనపై ఈ రైలు సేవ అందించబోతోంది. మరో 13.8 కిలోమీటర్ల పొడవునా భూగర్భంలో రైలు సంచరించే విధంగా మార్గాన్ని సిద్ధం చేశారు. 2026 జూన్‌లో కాళేనా అగ్రహార- తావరకెరె మధ్య ఉపరితల వంతెనపై కొత్త రైలు సేవలు అందుబాటులోకి వస్తాయి. మార్చి నుంచే ఆ మార్గంలో ప్రయోగాత్మకంగా రైలు నడుపుతారు. బెమెల్ సంస్థ 16 పైలెట్ రహిత రైళ్లను తయారు చేసి బీఎంఆర్‌సీఎల్‌కు అందించనుంది. కొత్త మార్గం పరిధిలో 26 ప్రయాణ ప్రాంగణాలు నిర్మించనుండగా ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన వ్యవస్థ సంపూర్ణంగా పనిచేస్తే మైసూరురోడ్డు, బన్నేరుఘట్ట తదితర ప్రాంతాల్లో సంచార రద్దీ అదుపులోకి వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

పైలెట్ లేని గులాబీ రంగు మెట్రో రైలును బెమెల్ ఎండీ శాంతనూరు ఆధ్వర్యంలో బీఎంఆర్‌సీఎల్ ఎండీ రవిశంకర్‌కు అప్పగించిన వేళ..

హెబ్బగోడి మెట్రో డిపోలో కొత్త రైలు ఇదిగో..

చెరువులో మునిగి ఇద్దరు యువకులు మృతి

చెళ్లకెరె (చిత్రదుర్గం), న్యూస్‌టుడే : గొర్రెలకు నీరు తాపడానికి చెరువు వద్దకు వెళ్లిన ఇద్దరు యువకులు అందులో మునిగి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చెళ్లకెర తాలూకా గడ్డదరగనహళ్లి గ్రామ సమీపాన చోటుచేసుకుందని సంబంధిత పోలీసు అధికారులు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన యువకులు విశ్వనాథ్ (23), మారుతి(20) చనిపోయినట్లు గుర్తించారు. ఉదయం గొర్రెలు నీరు తాగుతుండగా వాటిని అదుపులోకి తెచ్చుకుని వెళ్లి.. లోతు ప్రాంతానికి వెళ్లారు. తొలుత విశ్వనాథ్ జారిపడి నీటిలో మునిగిపోగా.. రక్షించడానికి వెళ్లిన మారుతి ప్రమాదంలో చనిపోయాడు. పోలీసులు, అగ్నిమాపక దళం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను చెరువు నుంచి బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు.

భూకేటాయింపులు ఆపాలని 21న ఆందోళన

బళ్లారి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో వివిధ కార్పొరేట్ సంస్థలకు బలవంతంగా భూస్వాధీనం చేసుకోవడాన్ని నిలిపివేయాలని కోరుతూ ఈ నెల 21న బెంగళూరులో సీపీఎం నేతృత్వంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు గురుశాంత్, సత్యబాబు పేర్కొన్నారు. గురువారం పత్రికావిలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బళ్లారి తాలూకా కుడతిని భాగంలో ఎన్ఎండీసీ, ఉత్తమ్ గాల్వ (బ్రాహ్మణి), లక్ష్మీమిట్టల్, తదితర కంపెనీలకు 14 ఏళ్ల క్రితం 12,500 ఎకరాల వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్కటై తక్కువ ధరలకు భూమిని స్వాధీనం చేసుకుని రైతులను మోసం చేశారని ఆరోపించారు. దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు నాలుగేళ్లుగా ఆందోళన చేస్తున్నారని చెప్పారు. తక్షణమే పరిశ్రమలు స్థాపించాలి. భూమి కోల్పోయిన రైతుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలి. నూతన భూస్వాధీనం చట్టం ప్రకారం ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

చక్కెర బొమ్మల చక్కని కబుర్లు

చక్కెర అచ్చులో ఒదిగిన ఓ రూపం

పూరీ జగన్నాధుడు, బలరాముడు, సుభద్ర

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ఉద్యాననగరిలో ఎంతో పేరొందిన చక్కెర అచ్చులు, కేకుల ప్రదర్శనకు శుక్రవారం శ్రీకారం చుట్టి.. సందర్శకులను అనుమతించనున్నారు. బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బేకింగ్ అండ్ కేక్ ఆర్ట్, జాతీయ వినియోగదారుల సంఘం (నేషనల్ కన్స్యూమర్ ఫోరం) సంయుక్తంగా నిర్వహిస్తున్న 51వ ఏడాది ప్రదర్శనను ప్యాలెస్ మైదానం త్రిపురవాసిని విభాగంలో జనవరి నాలుగు వరకు కొనసాగిస్తారు. దేశంలో మొదటిసారిగా కేకులు, చక్కెర అచ్చులతో బొమ్మలు, నిర్మాణాలు చేసేందుకు లేజర్‌కట్ సాంకేతికతను వినియోగించుకున్నామని నిర్వాహక ప్రతినిధులు మనీశ్ గౌర్, గౌతమ్ అగర్వాల్ తెలిపారు. ఈ ఏడాది ప్రదర్శనలో పాతికకు పైగా ఉంచిన నమూనాలకు 50 మంది బేక్ ఆర్టిస్టులు 90 రోజులు శ్రమించారని ప్రకటించారు. ప్రదర్శన అనంతరం ఈ చక్కెర అచ్చులను స్వచ్ఛంద సంస్థలకు అందిస్తామని తెలిపారు. జగన్నాధుని ఆలయంలో విగ్రహాలు, కాంతార చిత్రం నుంచి పొందిన స్ఫూర్తితో చేసిన దైవ నర్తకుడు, గోపురాలు, వెడ్డింగ్ కేక్, మసీదు, టర్బో రేసింగ్ కారు, వేలాంగణి చర్చి, 18 అడుగుల ఎత్తున్న రాయల్ డ్రీమ్ క్యాజల్ బాలలు, సందర్శకులను ఆకట్టుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు.

రాయల్ డ్రీమ్ క్యాజెల్

ముస్లింల ప్రార్థన మందిరం

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	55
క్యారెట్-	70
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	80
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	45
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(మాములు)-	20
వెల్లుల్లి-	140
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

మాదకద్రవ్యాల విక్రేతల అరెస్టు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : కేరళ నుంచి మాదక ద్రవ్యాలు తీసుకువచ్చి నగరంలో విక్రయిస్తున్న శివన్, సోయబ్ నవాజ్‌లనే యువకులను పరప్పన అగ్రహార ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.3 లక్షల విలువైన 300 గ్రాముల ఎండీఎంఏ గుళికలను జప్తు చేసుకున్నారు. సింగసంద్ర కాంప్లెక్స్ వద్ద వీరు తమ కార్లలో కూర్చుని యువతకు మాదక ద్రవ్యాలు విక్రయిస్తూ దొరికిపోయాడు. నిందితుల నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణను తీవ్రం చేశామని పోలీసులు వివరించారు. నూతన సంవత్సరం నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి తరలించుకొస్తున్న మాదక ద్రవ్యాలపై బెంగళూరు పోలీసులు ఇప్పటికే గట్టి నిఘా పెట్టారు.

పనిలో చేరి.. 'చక్కబెట్టేసింది'

కేర్ టేకర్ నేరప్రవృత్తి

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ఇంట్లో కేర్‌టేకర్‌గా పని చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న బిహారుకు చెందిన చాందిని కుమారి (28) అనే యువతిని బాణసవాడి ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. హెణ్ణూరు సమీపంలోని ప్రకృతి లేఅవుట్‌లో ఉంటూ, కమ్మనహళ్లి జలవాయు విహార్‌లో ఫాతిమా జీన్యూ షర్లిన్ జైబ్ అనే మహిళ తల్లిని చూసుకునేందుకు హీలింగ్ బెల్ హెల్త్ కేర్ సంస్థ తరపున రెండేళ్ల కిందట పనిలో చేరింది. వీలు కుదిరిన ప్రతిసారీ కొన్ని ఆభరణాలు దొంగిలించేదని గుర్తించారు. ఫాతిమా తల్లికి చెందిన ఏటీఎం కార్డు తీసుకుని రూ25 వేలను కొట్టేసింది. గత అక్టోబరులో ఫాతిమా విదేశాలకు వెళ్లిన సమయంలో మరికొన్ని నగలు దొంగిలించింది. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ చేపట్టి నిందితురాలిని అరెస్టు చేశారు. ఆమె నుంచి 236 గ్రాముల ఆభరణాలు, 9.25 గ్రాముల ప్లాటినం కడియం, 118 గ్రాముల వెండి వస్తువులను జప్తు చేసుకున్నారు. వీటి విలువను రూ.31 లక్షలుగా అంచనా వేశామని ఇన్‌స్పెక్టర్ అరుణ్ తెలిపారు.

హత్యకేసులో నిందితుల అరెస్టు

బెంగళూరు (గ్రామీణం) : గత వారం పవన్ (30) అనే వ్యక్తిని హత్య చేసిన ఆరోపణలపై దొడ్డబళ్లాపుర నగర ఠాణా పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. మల్లతహళ్లి నివాసి సందీప్ (32), సిద్ధేనాయకనహళ్లి నివాసులు ఉదయ్ (23), హేమంత్ (22), మంజు (24), ఒక బాలుడు (17)ను నిందితులుగా గుర్తించారు. హత్య అనంతరం వినియోగించిన కారును కేఆర్‌పురం వద్ద వదలి, హొసకోటె తాలూకా మేడిమల్లసంద్ర గ్రామంలో తలదాచుకున్నట్లు గుర్తించి, కార్యాచరణ చేపట్టారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరు పరచి, మూడు రోజుల పాటు విచారణ చేసేందుకు పోలీసులు వారిని తమ అదుపులోనికి తీసుకున్నారు.

వాయుయానానికి రూ.47 కోట్ల ఖర్చు

బెళగావి, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గత నెలాఖరు వరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హెలికాప్టర్, విమాన ప్రయాణాలకు రూ.47,38,24,347 ఖర్చుచేశారు. శీతాకాలం సమావేశాల్లో భాజపా ఎమ్మెల్సీ రవికుమార్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నుంచి బదులు వచ్చింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు, దిల్లీ, హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రభుత్వం ఖర్చు చేసింది. మొదటి ఏడాది హెలికాప్టర్లకు రూ.12.65 కోట్లు, 2024-25 జనవరి 15 వరకు రూ.19.35 కోట్లు ఖర్చు చేశారు. బెంగళూరు నుంచి గంటన్నర ప్రయాణ దూరంలో ఉన్న మైసూరుకు కూడా ఆయన హెలికాప్టర్లలో వెళ్లారు.

హెలికాప్టర్ దిగుతున్న సిద్ధరామయ్య

- బుధవారం శాసనసభ సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కుర్చీలో కూర్చుని కునుకు తీసిన భంగిమలో కనిపించారు. ఆ చిత్రాన్ని పంచుకుంటూ 'పడుకో, పడుకోండి. ప్రజలు కొట్టి తరిమేంత వరకు లేవవద్దు' అంటూ విపక్ష నేత ఆర్.అశోక్ తన సామాజిక మాధ్యమంలో ఎద్దేవా చేస్తూ పోస్టు పెట్టారు.

ప్రజ్వల్‌కు 'సుప్రీం'లో చుక్కెదురు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : పని మనిషిపై అత్యాచారానికి పాల్పడి, జీవిత ఖైదు శిక్ష ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వేసుకున్న అర్జీని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పీఠం ముందుకు అర్జీ వెళ్లింది. కేసు విచారణను మరో పీఠం ముందుకు మార్చాలని ప్రజ్వల్ తరపు న్యాయవాది విన్నపాన్ని చేసుకున్నారు. పీఠాన్ని ఎందుకు మార్చాలి? దానికి సరైన కారణాలు చెప్పాలని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని పీఠం ప్రశ్నించింది. సరైన కారణాలు చెప్పకపోవడంతో అర్జీని తోసిపుచ్చుతున్నట్లు ప్రకటించి, ఏమైనా విన్నపాలు ఉంటే, కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో చూసుకోవాలని ధర్మాసనం హితవు పలికింది.

త్రిముఖ ప్రేమ.. సుఖాంతం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఆనేకల్‌కు చెందిన లీల అనే గృహిణి తన ముగ్గురు బిడ్డలను వదిలి కొద్ది నెలల కిందట ప్రేమికుడు సంతోశ్‌తో కలిసి వెళ్లిపోయింది. పిల్లలను వదలి వెళ్లడం భావ్యం కాదని ఆమె భర్త మంజునాథ్ వేడుకున్నా.. .. ఆమె కనికరించలేదు. ఇదే కోపంతో ఆమె ప్రియునిపై దాడి చేసి గాయపరచడంతో పోలీసులు అరెస్టు చేసి, అతన్ని కారాగారానికి తరలించారు. బెయిలుపై బయటకు వచ్చిన మంజునాథ్ కొత్త ఆటోను కొనుగోలు చేసుకున్నాడు. ఇప్పటి వరకు తల్లి వద్ద ఉన్న పిల్లలను వెనక్కు తెచ్చుకున్నాడు. ఇప్పటికైనా తిరిగి రావాలని భార్యకు కబురు పంపాడు. గత కొద్ది రోజులుగా సంతోశ్ తనను పట్టించుకోవడం లేదని ఆవేదనకు గురైన లీల.. మళ్లీ తన భర్త వద్దకు బుధవారం తిరిగి వచ్చింది. దీంతో ముక్కోణపు ప్రేమ కథ సుఖాంతమైంది.

రక్షణ శాఖతో ఒప్పందాలు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : భారతీయ రక్షణ శాఖలో పని చేస్తున్న సిబ్బంది, సైనికులు, మాజీ సిబ్బంది కుటుంబాల్లోని విద్యార్థులకు అండగా ఉండేందుకు ఆకాశ్ విద్యా సంస్థ ముందుకు వచ్చింది. దేశ వ్యాప్తంగా వారి కుటుంబాల్లోని విద్యార్థులకు ఉపకారవేతనాలు, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆకాశ్ విద్యాసేవల సంస్థ సీఈఓ చంద్రశేఖర్ గరిసారెడ్డి ప్రకటించారు. భారతీయ సైన్యానికి సంబంధించిన సెరిమోనియల్, సంక్షేమ శాఖ విద్యా వ్యవహారాల విభాగం అధికారి డాక్టర్ యశ్‌పాల్‌తో కలిసి ఆయన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. సైనికుల కుటుంబాల్లోని విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. సాయుధ దళాల్లో పని చేస్తూ అమరులైన కుటుంబాలకు చెందిన వారు, 20 శాతం కన్నా ఎక్కువ వైకల్యం, శౌర్య పురస్కారాలు పొందిన వారి కుటుంబాల్లోని విద్యార్థులకు పూర్తి రాయితీతో విద్యాభ్యాసాన్ని అందిస్తామని ఆయన వివరించారు.

ఒప్పంద పత్రాలు ప్రదర్శిస్తున్న సంస్థ ప్రతినిధులు

దర్శన్ అభిమానుల సందడి

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్ కారాగారం నుంచి బెయిలుపై బయటకు వచ్చి నటించిన 'డెవిల్' చిత్రం గురువారం విడుదలైంది. సినిమా చూసేందుకు అభిమానులు పోటీ పడ్డారు. చిత్రదుర్గలోని వేంకటేశ్వర థియేటర్ వద్ద 'దర్శన్' సినిమా పోస్టరులో అభిమానులు తమ ఫొటోతో పాటు రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఫొటోను ముద్రించారు. దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు దీనిపై అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. దర్శన్ సినిమా విడుదలైనా దానికి సంబంధించి సమీక్షలు ప్రకటించకూడదని న్యాయస్థానం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అభిమానులు సినిమాకు సంబంధించిన వివరాలను తమ సామాజిక మాధ్యమాల ఖాతాల్లో పోస్టు చేసుకున్నారు. సినిమా పైరసీ జరుగుతోందని మరికొందరు అభిమానులు ఆక్రోశించారు. పరప్పన అగ్రహార కారాగారంలో దర్శన్‌కు రాజాతిథ్యాన్ని ఇచ్చారని భాజపా సభ్యుడు డాక్టర్ ధనుంజయ సర్జి ప్రస్తావించారు. ఐజీపీ డాక్టర్ చంద్రగుప్త నేతృత్వంలోని సమితి ఇచ్చిన నివేదికలో ఈ అంశం ఉందని ఆయన గుర్తు చేశారు. కర్ణాటకలో 350 థియేటర్లలో డెవిల్ సినిమా విడుదలైంది. బుధవారం రాత్రంతా కారాగారంలో దర్శన్ నిద్రకు దూరమయ్యాడని సమాచారం. చిత్రం బాగుందని సమాచారం అందిన అనంతరం కన్నీరు పెట్టుకున్నాడని జైలు సిబ్బంది గుర్తించారు. సినిమా చూడలేకపోవడం తన దురదృష్టం అంటూ రోదించినట్లు సమాచారం. మరో వైపు దర్శన్ భార్య విజయలక్ష్మి, కుమారుడు వినీశ్, సోదరుడు దినకర్ తూగుదీప, ఇతర కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి ఈ సినిమాను నేరుగా థియేటర్లోనే వీక్షించడం ప్రస్తావనార్హం.

బెంగళూరు ప్రసన్న థియేటర్ ముంగిట అభిమానులు, ప్రేక్షకుల సందడి

(c) eenadu

ఉద్యానవనం, ఫౌంటెయిన్ల ప్రారంభం

సువర్ణసౌధ ఆవరణలో ఒకటిన్నర ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఉద్యానవనాన్ని, ఫౌంటెయిన్లకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బుధవారం రాత్రి ప్రారంభించారు. బృందావన్ గార్డెన్, ఆలమట్టిలోని ఉద్యానవనాల నమూనాలను పరిగణనలోకి తీసుకుని దీన్ని అభివృద్ధి చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. కిత్తూరురాణి చెన్నమ్మ, సంగొళ్లి రాయణ్ణ, అంబేడ్కర్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. రూ.4.63 కోట్లతో ఉద్యానవనంలో 400 మంది కూర్చునేందుకు రెండు ఓపెన్ ఎయిర్ థియేటర్లు, 8 ఫౌంటెయిన్లు, జలపాతం, 30 రకాల మొక్కలను నాటామని ఉద్యానశాఖ అధికారులు తెలిపారు. – బెళగావి, న్యూస్‌టుడే

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

సత్యగణపతి ఆలయంలో గిరిజాకళ్యాణం

బసవేశ్వరనగరలోని సత్యగణపతి స్వామి ట్రస్టు నేతృత్వంలో గురువారం సత్యలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం, మహారుద్రహోమం, గిరిజకళ్యాణం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ప్రధాన అర్చకుడు జె.ఎస్.రాఘవేంద్ర శాస్త్రి ప్రధాన పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పార్వతీ పరమేశ్వర, శ్రీదేవి భూదేవి వేంకటేశ్వరస్వామి ఉత్సవం పురవీధుల్లో సాగింది. ప్రజలు, భక్తులు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఉపమేయర్ హేమలత గోపాలయ్య, భాజపా నేత శ్రీనివాస్, ట్రస్టు అధ్యక్షుడు లక్కప్ప శెట్టి తదితరులు హాజరయ్యారు. – న్యూస్‌టుడే, బెంగళూరు (యలహంక)

హోసూరు కబుర్లు

కాంగ్రెస్ అభ్యర్థిగా మనోహరన్ దరఖాస్తు

హోసూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ప్రారంభించాయి. కృష్ణగిరి జిల్లా హోసూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి మనోహరన్ గురువారం హోసూరు నేతాజీ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎ.మురళీధరన్‌కు దరఖాస్తు అందజేశారు. కాంగ్రెస్ ప్రముఖులు కీర్తిగణేష్, గణేష్, అబూ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

మురళీధరన్‌కు దరఖాస్తు అందజేస్తున్న మనోహరన్

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసిన నరసింహన్

హోసూరు, న్యూస్‌టుడే : కృష్ణగిరి జిల్లాకు చెందిన మాజీ ఎంపీ సి.నరసింహన్ గురువారం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను దిల్లీలోని అతని కార్యాలయంలో కలిశారు. కృష్ణగిరి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. మామిడి ఉత్పత్తి అధికంగా ఉంటుందని, మామిడి గుజ్జు తయారీ పరిశ్రమలు అధికంగా ఉన్నాయన్నారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని వినతి పత్రం అందజేశారు. రైతుల సమస్యలను పరిశీలించడానికి కేంద్ర మంత్రి జిల్లాలో పర్యటించడానికి అంగీకరించాలని నరసింహన్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నరసింహన్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : డెంకణీకోట తాలూకా కెలమంగలం శివారు వరగానపల్లి వద్ద ద్విచక్రవాహనం విభాగినిని ఢీకొని ఇద్దరు మృతి చెందారు. ఉద్దనపల్లి పోలీసుల వివరాలు మేరకు చెన్నైకు చెందిన భాస్కర్ కొడుకు దినేశ్ (27), హోసూరుకు చెందిన నాగరాజు తనయుడు చరణ్ (24) కెలమంగలం శివారు కూతనపల్లి వద్ద గల టాటా ఎలక్ట్రానిక్స్‌కు పనికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా ప్రమాదానికి గురైై చరణ్ అక్కడే చనిపోయాడు. తీవ్రంగా గాయాలైన దినేశ్‌ను హోసూరు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

చేనేత కార్మికులకు చేయూత ఇవ్వండి

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం పట్టణం నాలుగు రోడ్ల కూడలిలో సిక్కిబోర్డు సహకార సంఘం భవనాన్ని పునరుద్ధరించి చేనేత కార్మికులు ఉపాధి పొందాలని చేనేత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అణ్ణాదురై డిమాండ్ చేశారు. గతంలో ఖాదీ బోర్డు ఆధ్వర్యంలో చేనేత కార్మికులు మగ్గాలు ఏర్పాటు చేసి వారి జీవనానికి ప్రభుత్వం దారి చూపించేది, చాలా ఏళ్లుగా భవనం శిథిలావస్థ చేరిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అయ్యప్పన్, జిల్లా అధ్యక్షుడు రామప్ప, మాజీ పంచాయతీ అధ్యక్షుడు రాజశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న అణ్ణాదురై

బావిలో పడి మహిళ మృతి

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం నేతాజీనగర్‌కు చెందిన గౌరమ్మ (48) అనే మహిళ మతి స్థిమితం లేక గ్రామ శివారులోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కెలమంగలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

ముళబాగిలు, న్యూస్‌టుడే : నగరంలోని రెహ్మత్‌నగర్‌లో తన సవతి తండ్రి తన తల్లి నుంచి విడాకులు తీసుకున్నందుకు బంధువులతో గొడవపడి అఫ్సాన్ (26) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. సవతి తండ్రి తన తల్లికి విడాకులు ఇచ్చి వేరే వ్యక్తిని వివాహం చేసుకుందనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని ముళబాగిలు పోలీసులు తెలిపారు.

సంగసంద్రంలో గుర్తు తెలియని మృతదేహం

ముళబాగిలు, న్యూస్‌టుడే : తాలూకాలోని అన్నమయ్య జిల్లా సరిహద్దు సంగసంద్ర గ్రామంలోని బస్టాండ్ వద్ద గుర్తు తెలియని మృతదేహం గురువారం లభ్యమైంది. మృతుడి గురించి ఎలాంటి సమాచారం అందలేదు. మృతదేహాన్ని ముళబాగిలు నగర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

రేపు క్రిస్మస్ వేడుకల ఫెలోషిప్

బెంగళూరు (బ్యాటరాయనపుర), న్యూస్‌టుడే : ముద్దప్పగార్డెన్ జీవనహళ్లిలోని సజీవ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో ఈనెల 13న ఉదయం 10 గంటలకు పాస్టర్స్ క్రిస్మస్ వేడుకల ఫెలోషిప్ నిర్వహిస్తున్నట్లు చర్చి వ్యవస్థాపకుడు డాక్టర్ ఎ.జె.జె.శ్యాంసన్ తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు లోకానికి రక్షకుడని, ప్రపంచమంతా క్రిస్మస్ వేడుకలు చేసుకుంటారన్నారు. సమావేశంలో ప్రతినిధులు బెంజమిన్, డాక్టర్ ఆనందరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్యాంసన్, తదితరులు

జీపీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏకగ్రీవం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : చిక్కబళ్లాపుర తాలూకా సరిహద్దులోని కోరమంగల గ్రామ పంచాయతీకి రెండో సారి నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పలికిన చెన్నేగౌడ, కనకరత్న అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ఎం కృష్ణ అనారోగ్యంతో మరణించారు. అధ్యక్ష, ఉపాధ్యక్షుల స్థానాలకు రొటేషన్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించగా, ఎవరూ పోటీలో లేకపోవడంతో వీరిద్దరి ఎన్నిక ఏకగ్రీవమైంది.

అధ్యక్షుడు, ఉపాధ్యక్షులతో సభ్యులు

కృష్ణరాజ ఒడెయార్ నాడరత్న పురస్కారాల ప్రదానం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : కువెంపు కళానికేతన ఆధ్వర్యంలో నిర్వహించిన రాజరుషి నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ 141వ జయంతి కార్యక్రమంలో వివిధ రంగాల్లో సాధనలు చేసిన ప్రముఖులకు నాడరత్న ప్రశస్తులు ప్రదానం చేశారు. కన్నడ పోరాటయోధుడు జాణగెరె వెంకటరామయ్య, చెన్నగౌడ, అమృత్‌రాజ్‌లకు ప్రశస్తులు అందజేశారు. నయనా సభాప్రాంగణంలో జరిగిన వేడుకల్లో నిశ్చలానందస్వామీజీ సాన్నిధ్యంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి వి.గోపాలగౌడ, సీనియర్ సాహితీవేత్త జాణగెరె వెంకటరామయ్య, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కన్నడ క్రియా సమితి గౌరవాధ్యక్షుడు చెన్నేగౌడ, జీబీఏ పాలికెల అధికారులు, నౌకరుల క్షేమాభివృద్ధి సంఘం అధ్యక్షుడు అమృత్‌రాజ్, కర్ణాటక సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ఎల్.ఎన్.ముకుందరాజ్, కర్ణాటక నాటక అకాడమీ అధ్యక్షుడు కె.వి.నాగరాజమూర్తి, సీనియర్ సినీనటి అభినయ, విశ్వమానవ రాష్ట్రకవి కువెంపు కళానికేతన అధ్యక్షుడు కువెంపు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

స్వామీజీ తదితరులతో ప్రశస్తులు అందుకున్న సాధకులు

నగరంలో ఓటరు జాబితా సవరణ

కమిషనర్లతో సమావేశమైన చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు బెంగళూరు నగర ఓటరు జాబితాను సవరించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. గురువారం ఇక్కడ ప్రాధికార కార్యాలయంలో ఐదు నగర పాలికె కమిషనర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయడంతో పాటు కొత్త పోలింగు బూత్‌లను గుర్తిస్తామన్నారు. ఉపాధ్యాయుల నియోజకవర్గానికి జనవరిలో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ఎన్నికల పట్టభద్రుల ఓటరు జాబితాను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.

కార్మికుల సంక్షేమానికి సాలప్ప కృషి

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ఐపీడీ సాలప్ప శ్రమించారని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఐపీడీ సాలప్ప జయంతి సందర్భంగా ప్రాధికార ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి చీఫ్ కమిషనర్, పారిశుద్ధ్య కార్మిక సంఘాల నేతలతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సాలప్ప సఫాయి కర్మచారి కమిషన్ అధ్యక్షుడిగా పని చేస్తున్న కాలంలో కార్మికుల సంక్షేమం కోసం శ్రమించారని, అనేక నిబంధనలు అమలులోకి తెచ్చారని, అవి ఇప్పటికీ అమలులో ఉన్నట్లు వివరించారు.

సాలప్ప విగ్రహానికి నివాళులర్పిస్తున్న మహేశ్వరరావు తదితరులు

అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సమాజాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు యువత ప్రధాన పాత్ర పోషిస్తున్నారని స్వర్ణ గ్రూపు సంస్థల అధ్యక్షుడు డాక్టర్ వి.ఎస్.వి.ప్రసాద్ తెలిపారు. హుబ్బళ్లిలో వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన యువ ఆలోచన సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత తమ జీవితాన్ని నిర్మించుకోవడంతో పాటు సమాజాభివృద్ధి, సమాజాన్ని ఉత్తమ మార్గంలో నడిపించడంలో ముందుండాలని సూచించారు. హావేరి, కార్వార్, ధార్వాడ్ తదితర ప్రాంతాలకు చెందిన ఐదు వేల మంది శిక్షణ పొంది సమాజానికి ఉపయోగపడే విధంగా మారినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలికె మేయర్ జ్యోతి పాటిల్, కె.ఎ.ఎల్ మాజీ అధికారి భీమసేనరావుశింధె, యువచింతనా సమావేశం అధ్యక్షుడు సునీల్‌బాగేవాడి, కార్పొరేటర్ ఈరేశ్ అంచటిగేరి తదితరులు పాల్గొన్నారు.

దీపం వెలిగిస్తున్న ప్రసాద్, జ్యోతిపాటిల్ తదితరులు

ముఖ్యమంత్రిని సత్కరించిన మఠాధిపతి

బెళగావి, న్యూస్‌టుడే : ఫిబ్రవరి తొమ్మిదిన తాము నిర్వహించే జనజాగృతి మహోత్సవాన్ని ప్రారంభించాలని కోరుతూ మహర్షి వాల్మీకి గురుపీఠం ట్రస్టు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కోరింది. గత ఆరేళ్లుగా తాము మహోత్సవాలను నిర్వహిస్తున్నామని హరిహర తాలూకా రాజనహళ్లిలోని గురుపీఠం అధ్యక్షుడు ప్రసన్నానందస్వామి గుర్తు చేశారు. బెళగావిలో సిద్ధరామయ్యను మఠం ప్రతినిధులు, సముదాయం నాయకులు గురువారం కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. రాష్ట్రంలో తమ సముదాయం జనాభా 42 లక్షలు ఉందని ఇదే సందర్భంలో గుర్తు చేశారు.

వినతి పత్రాన్ని అందుకుంటున్న సిద్ధరామయ్య

ప్రతిభావంతులకు బహుమతులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ధర్మస్థల మంజునాథేశ్వర ఆంగ్ల పాఠశాలలో గురువారం ప్రతిభా దినాచరణ వేడుకలను ఘనంగా ఆచరించారు. ధర్మస్థల మంజునాథేశ్వర శిక్షణా సంస్థల కార్యదర్శి ఎస్.సతీశ్చంద్ర ప్రారంభించి మాట్లాడారు. ప్రతిభా దినాచరణ విద్యార్థులకు చక్కని అవకాశాలు కల్పించే వేదిక అన్నారు. పదో తరగతి పరీక్షల్లో చక్కని సాధనలు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేసి సత్కరించారు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలో అగ్రస్థానం చేపట్టి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సమర్థ్‌భట్‌ను ఘనంగా సత్కరించారు. బెళ్తంగడి తాలూకా విద్యాధికారి తారాకేసరి, ధర్మస్థల గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి గాయత్రి, సంచాలకుడు అనంత పద్మనాభ భట్, ముఖ్యోపాధ్యాయిని ఎం.వి.పరిమళ పాల్గొన్నారు.

సమర్థ్‌భట్‌ను సత్కరిస్తున్న సతీశ్చంద్ర తదితరులు

అంతరాష్ట్ర ముఠా అరెస్టు

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు, శివారులోని పాఠశాలలు, కళాశాలల సమీపంలో మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి రూ.9.60 లక్షల విలువైన 8 కిలోల గంజాయి, రూ.78 వేల విలువైన ఎండీఎంఏ మాదకద్రవ్యం, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కె.వి.అశోక్ తెలిపారు. గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ బెంగళూరు జిల్లా నెలమంగల పట్టణానికి చెందిన షేక్ సాహిల్‌అక్బర్, ఫారూక్ హుస్సేన్, తుమకూరుకు చెందిన వసీం బిన్ మక్బూల్, రోషన్ సమీర్, నయీమ్, మైసూరుకు చెందిన సోయబ్‌లను తిలక్ పార్క్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని గుబ్బి తాలూకా చేళూరు పరిధిలోని బంగారు నగల దుకాణంలో దోపిడీకి ప్రయత్నించిన ఆరుగురు అంతరాష్ట్ర దొంగలను సైతం అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్, ఓం ప్రకాష్, దిలీప్, రవీంద్రశరణ్, దినేష్, కెలాస్ చౌదరిలను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వివరించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ అభినందించారు. అదనపు ఎస్పీలు పురుషోత్తమ్, గోపాల్, డీఎస్పీలు చంద్రశేఖర్, శేఖర్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ అశోక్, పోలీస్ అధికారులు

బిహార్ యువకుడి దారుణ హత్య

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని తిరుమణి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అప్పాజిహళ్లి గ్రామ సమీపంలో ఉన్న అఫెక్స్ ఎస్టేటులో బిహారుకు చెందిన మహమ్మద్ అవెద్ అలీ (23) అనే యువకుడు దారుణహత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిహారు రాష్ట్రంలోని మదేపుర జిల్లా హతియ ఉంద గ్రామానికి చెందిన మహమ్మద్ అఫ్తాబ్ ఆలమ్ కుమారుడు అవెద్ అలీ మూడు నెలల క్రితం నాగలమడక హోబళిలోని అఫెక్స్ ఫారంలో కూలీ పనికి వచ్చాడు. బుధవారం రాత్రి బీహారుకు చెందిన శంషద్, మరో యువకుడితో కలిసి మద్యం తాగారు. అవెద్ అలీ శంషద్ మధ్య గొడవ జరిగింది. శంషద్ బండ రాయితో అవెద్‌అలీ తలపై బలంగా కొట్టడంతో అక్కడే పడిపోయాడు. మరో వ్యక్తి అఫెక్స్ ఫారం మేనేజరు లింగేశ్‌కు సమాచారం అందించాడు. పావగడ ప్రభుత్వాసుపత్రికి అవెద్ అలీని తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మేనేజరు లింగేశ్ ఫిర్యాదుతో గురువారం ఉదయం ఎస్పీ అశోక్‌కుమార్, డీవైఎస్పీ మంజునాథ, తిరుమణి సీఐ గిరీశ్, ఎస్సై విజయ్‌కుమార్ తదితరులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని నిందితుడు శంషద్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

14న కన్నడ డిండిమ ప్రశస్తి ప్రదానం, గీతగాయన

గోడప్రతికలు విడుదల చేస్తున్న విశ్వసంతోష భారతి, శివరాజు తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : కన్నడ డిండిమ ప్రతిష్ఠాన ఆధ్వర్యంలో ఈనెల 14న అంబేడ్కర్ క్రీడాప్రాంగణం అగ్రహార దాసరహళ్లిలో కన్నడ డిండిమ ప్రశస్తి ప్రదానం, సహస్ర కంఠగాన వైభవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యావాచస్పతి విశ్వ సంతోష భారతి శ్రీపాదరు మాట్లాడుతూ కన్నడ డిండిమ ప్రశస్తికి దివంగత నటుడు డాక్టర్ రాజ్‌కుమార్‌ను ఎంపిక చేశామని, అవార్డును ఆయన కుమారుడు శివరాజ్‌కుమార్ స్వీకరిస్తారన్నారు. సహస్ర కంఠగాన వైభవంలో వేలాది మందితో కన్నడ పాటలు, దాసవరేణ్యుల పదాలు, శివశరణర పాటలు, కగ్గతత్వపదాలు, జానపదాల గానవైభవం ఉంటాయన్నారు. వేడుకల్లో అవధూత వినయ్‌గురూజీ, ఆదిచుంచనగిరి మఠానికి చెందిన ప్రకాశనాథగురూజీ, ఎమ్మెల్యే ఎం.కృష్ణప్ప, ఉడే.పి.కృష్ణ తదితరులు పాల్గొంటారన్నారు. సమావేశంలో సంఘటన ప్రధాన కార్యదర్శి, పాలనపక్షం మాజీ నాయకుడు ఎం.శివరాజు, సంఘం పదాధికారులు నవీన్‌హెగడే, చిక్కణ్ణ, సోమశేఖర్, నాగరాజశెట్టి పాల్గొన్నారు.

నేటి నుంచి ఆసియా జ్యువెలరీ ప్రదర్శన

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలో ఆసియా జ్యువెలరీ ప్రదర్శన-2025 ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు ప్యాలెస్ రహదారిలోని ఐదు నక్షత్రాల హోటల్ శాంగిలాలో ప్రారంభం కానుంది. దేశంలో వివిధ ప్రాంతాల్లో ఖ్యాతి పొందిన బంగారు నగలు, వజ్రాభరణాలను ప్రదర్శనలో ఉంచనున్నారు. నగరంలోని ఖ్యాతి పొందిన ప్రముఖ జ్యువెలరీ వ్యాపార సంస్థలు తమ వద్ద ఉన్న అన్ని నమూనాల నగలు, వజ్రాభరణాలు, వెండి వస్తువులను ఒకే దగ్గర వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బెంగళూరు, ముంబయి, దిల్లీ, జైపూర్, హైదరాబాద్, సూరత్, అహ్మదబాద్‌లో ప్రసిద్ధి చెందిన బంగారు, వజ్రాభరణాల వ్యాపారులు తమ వద్ద నగలు నమూనాలను ప్రదర్శనలో ఉంచుతారని వివరించారు. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలో ఖాళీగా ఉన్న 7 అంగన్‌వాడి కార్యకర్తలు, 51 సహాయకుల ఉద్యోగాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో డి.జె.సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కల అభ్యర్థులు డిసెంబరు 10వ తేదీ నుంచి జనవరి 9వ తేదీలోగా ఆన్‌లైన్లో దరఖాస్తులను పంపాలన్నారు. వివరాల కోసం పావగడలోని సీడీపీవో కార్యాలయంలో సంప్రదించాలని ఆమె వివరించారు.

సునీత

బెళగావిలో పత్రికా పంపిణీదారుల సదస్సు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : పత్రికా పంపిణీదారుల రాష్ట్ర స్థాయి ఆరో సమ్మేళనాన్ని బెళగావిలో నిర్వహిస్తామని సంఘం రాజ్యాధ్యక్షుడు కె.శంభులింగ తెలిపారు. గురువారం బెళగావి శహరద శివాజీనగర రుక్మిణీ నివాసం ఆవరణలో రాష్ట్ర పత్రికా పంపిణీదారుల ఒక్కూట, జిల్లా పత్రికా పంపిణీదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మేళన ముందస్తు సమావేశంలో శంభులింగ మాట్లాడారు. కరోనా సమయంలో 300 మందికి పైగా పంపిణీదారులను కోల్పోయామని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సాయం అందించడం తమ సంఘటన బాధ్యత అన్నారు. కర్ణాటక వర్కింగ్ జర్నలిస్టు సంఘం తమకు సహకరిస్తున్నందున ఆనందంగా ఉందన్నారు. బెళగావి సంఘం జిల్లా అధ్యక్షుడు దీపక రాజగోళ్కర మాట్లాడుతూ బెళగావిలో ఈ సదస్సు నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ సమ్మేళనం గురించి 15 జిల్లాల్లో ముందస్తు సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పత్రికా పంపణీదారుల జాతీయ మండలి సభ్యుడు రాజు భూసలే, ప్రతినిధులు శివాజీ మైత్రి, రాజు ముచ్చండి, భీమశంకర కూటూర, యాసిన్ కిత్తూర, శివాజీ సింధు, రమేశ్ హిరేమఠ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో శంభులింగ, దీపక రాజగోళ్కర తదితరులు

వ్యవసాయేతర రంగాలపై దృష్టి సారించాలి

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : వ్యవసాయం లాభదాయ కావాలంటే వ్యవసాయేతర రంగాలపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ సంయుక్త డైరెక్టర్ దీపజా ఎస్.ఎం. తెలిపారు. హెసరఘట్ట భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ (ఐసీఏఆర్-ఐఐహెచ్ఆర్)లో పదిరోజులుగా తేనెటీగల పెంపకంపై జరుగుతున్న ముగింపు శిక్షణ శిబిరంలో ఆమె గురువారం మాట్లాడారు. పాడిపరిశ్రమతో పాటు ఉద్యానవనాల పంటలు, తేనెటీగలు. పుట్టగొడుగుల పెంపకం రైతులకు లాభాదాయకమన్నారు. వాటి పెంపకాల ద్వారా రైతులు పారిశ్రామిక వేత్తలు కావచ్చని సూచించారు. వీటన్నింటికీ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐసీఏఆర్-ఐఐహెచ్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ తుషార్‌కాంతి బెహరా, డాక్టర్ ఎం.సి.కీర్తి, డాక్టర్ వి.శ్రీధర్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ పీవీఆర్‌రెడ్డి, డాక్టర్ సుదీప్‌కుమార్, డాక్టర్ ప్రసన్నకుమార్ తదితరులు హాజరయ్యారు.

శిక్షణ శిబిరంలో ప్రతినిధులతో దీపజా, తుషార్‌కాంతి బెహరా తదితరులు

కన్నడ భాషను కాపాడుకోవాలి

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ కన్నడ భాషను, సాహిత్యాన్ని కాపాడుకునేందుకు చేతులు కలపాలని ఆచార్య కృష్ణేగౌడ పేర్కొన్నారు. నేర్చుకునేందుకు కోటి భాషలు ఉన్నాయని, మాట్లాడే భాష మాత్రం కన్నడే ఉండాలని కువెంపు చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఎస్‌జేసీఐటీ టెక్నికల్ కళాశాలలో చిరవినూతన్ కన్నడ సంఘం నిర్వహించిన రాజ్యోత్సవాలు, రాష్ట్ర కవి కువెంపు జయంతి ఉత్సవాలను మంగళానందనాథ స్వామి, కన్నడ సంఘాల ప్రతినిధులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. సరిహద్దు జిల్లాల్లోని ఇళ్లలో వారి భాషలు మాట్లాడుతున్నప్పటికీ, బయటకు వస్తే కన్నడకే పెద్దపీట వేయాలని కోరారు. ఈ సందర్భంగా జానపద కళాకారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

జ్యోతి వెలిగిస్తున్న కృష్ణేగౌడ, ప్రముఖులు

(c) eenadu

తల్లీబిడ్డల ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

రాయచూరు, న్యూస్‌టుడే : రాత్రి వేళల్లో అత్యవసర చికిత్సకు వచ్చే బాలింతలకు సత్వరం మెరుగైన వైద్యం అందించాలని జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆయన నగరంలోని తల్లీబిడ్డల ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. వార్డుల్లోకి వెళ్లి మౌలిక వసతులను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలను పలుకరించి ఆరోగ్యాన్ని విచారించారు. ఉత్తమ చికిత్స అందిస్తున్నారా? అన్ని మందులను ఇస్తున్నారా? సరైన సమయానికి భోజనం అందుతోందా అని ప్రశ్నించారు. సంతృప్తికరమైన సేవలందుతున్నాయని మహిళలు సమాధానం ఇచ్చారు. ఆసుపత్రి ఆవరణలో నెలకొల్పుతున్న అత్యవసర పనులను వీక్షించారు. పనులను నాణ్యతగా, వేగంగా పూర్తి చేయించాలని గుత్తేదారుకు సూచించారు. జడ్పీ ప్రణాళిక నిర్దేశకుడు బసవరాజ్, డీహెచ్ఓ సురేంద్రబాబు, జిల్లా ఆర్‌సీహెచ్ అధికారి ఎం.ఎస్.నందిత, తల్లీబిడ్డల ఆసుపత్రి వైద్యాధికారి ప్రజ్వల్ ఉన్నారు.

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

వాయుయానానికి రూ.47 కోట్ల ఖర్చు

బెళగావి, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గత నెలాఖరు వరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హెలికాప్టర్, విమాన ప్రయాణాలకు రూ. 47,38,24,347 ఖర్చు చేశారు. శీతాకాల సమావేశాల్లో భాజపా ఎమ్మెల్సీ రవికుమార్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నుంచి బదులు వచ్చింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు, దిల్లీ, హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రభుత్వం ఖర్చు చేసింది. మొదటి ఏడాది హెలికాప్టర్లకు రూ. 12.65 కోట్లు, 2024-25 జనవరి 15 వరకు రూ. 19.35 కోట్లు ఖర్చు చేశారు.

హెలికాప్టర్ దిగుతున్న సిద్ధరామయ్య

ఆరు రోజులైనా అరెస్టు చేయరా

రాయచూరు, న్యూస్‌టుడే : దేవదుర్గ తాలూకా క్యాదిగేరా పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీవో) లింగప్పపై దాడి చేసిన రాజశేఖర్ రాథోడ్‌ను (గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు నీలమ్మ భర్త) అరెస్టు చేయాలని జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పోలీస్ శాఖపై ఒత్తిడి తెచ్చింది. ఈ మేరకు గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ శావంతగేరా నేతృత్వంలో ప్రతినిధులు ఎస్పీ పుట్ట మాదయ్యను కలసి వినతిపత్రాన్ని అందించారు. తాను సూచించిన వ్యక్తికి వంట సహాయకుడి ఉద్యోగం ఇవ్వలేదన్న కోపంతో లింగప్పను ఈ నెల 5న పంచాయతీ కార్యాలయంలోని గదిలో బంధించి దూషించి, దాడి చేసి, చంపేస్తానని రాజశేఖర్ బెదిరించినట్లు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగి ఆరు రోజులైనా ఇంకా అరెస్టు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఉద్యోగులు మనోస్థైర్యాన్ని కోల్పోకుండా ఉండేందుకు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్పీకి వినతి పత్రం ఇస్తున్న ఉద్యోగులు

ఉద్యోగాల భర్తీకి వేగంగా చర్యలు

విధానపరిషత్‌లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను దశలవారీగా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. బెళగావిలో విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో గురువారం భాజపా సభ్యుడు నిరాణి హణమంత రుద్రప్ప అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. ఎస్సీ వర్గాల రిజర్వేషన్ల వర్గీకరణ వివాదం పరిష్కారమయ్యే వరకు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయలేదని, ఆ వివాదం పరిష్కారమైన తరువాత ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. వ్యవసాయం, పశు సంవర్ధక, వెనకబడిన వర్గాల సంక్షేమం, సహకారం, ఇంధనం, ఆర్థిక, ఆటవీ, ఆరోగ్యం, రవాణా, నగరాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమం, రెవెన్యూ, ప్రజా పనుల శాఖల్లో 2,84,881 ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు ఆయన సమాచారం అందించారు. గత మూడేళ్లలో 8,557 ఉద్యోగాలను భర్తీ చేశామని, 3081 ఉద్యోగ భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కల్యాణ కర్ణాటక 371జే నిబంధన కింద 32,132 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చినట్లు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి తీరుతామని తెలిపారు. రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియ నేపథ్యంలో నియామకాల్లో జాప్యం తప్పడం లేదన్నారు.

విజేతలకు ప్రభుత్వోద్యోగాలు

అంతర్జాతీయ, జాతీయ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు వివిధ శాఖల్లో రెండు శాతం ఉద్యోగ నియామకాలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు ఐవాన్ డిసౌజా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ వివిధ శాఖల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా చర్య తీసుకుంటామన్నారు. ఇప్పటికే అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన 13 మంది క్రీడాకారులను ఆద్యోగులుగా నియమించినట్లు గుర్తు చేశారు.

సభ్యుల ప్రశ్నలకు బదులిస్తున్న డీకే శివకుమార్

డ్రగ్స్ విక్రయిస్తే.. ఇల్లు కూలినట్లే

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కర్ణాటకను మాదక ద్రవ్యాల నుంచి విముక్తి కలిగిస్తామని, వాటి విక్రయదారులను గుర్తించి వారి ఇళ్లను కూల్చివేస్తామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ హెచ్చరించారు. పరిషత్‌లో కాంగ్రెస్ సభ్యుడు అబ్దుల్ జబ్బార్ గురువారం అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాన్ని నిలిపే ప్రశ్నేలేదని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేశామన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో వాటి విక్రయాలు ఎక్కువైనట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ఇళ్లలో వీటి తయారీనీ పోలీసులు గుర్తించి, నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సర ప్రారంభ నేపథ్యంలో కోట్లాది రూపాయల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు గుర్తు చేశారు. మాదక ద్రవ్యాలు విక్రయించే నిందితులను క్షమించబోమని, వారి ఆస్తులను ధ్వంసం చేసి తీరుతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న పరమేశ్వర్

కన్నడ సాహిత్యం మనుగడకు కృషి చేయాలి

రాయచూరు, న్యూస్‌టుడే : సామాజిక మాధ్యమాల ప్రభావంతో కన్నడ సాహిత్యం, సంస్కృతి మనుగడను కోల్పోకుండా చూసుకోవడం మీడియా తన బాధ్యతగా భావించాలని మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య శివానంద కెళగమని సూచించారు. విశ్వవిద్యాలయం పత్రికోద్యమ విభాగం ఆధ్వర్యంలో సభా భవనంలో సాహిత్యంపై ప్రత్యేక ఉపన్యాస గోష్ఠిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప కులపతి మాట్లాడుతూ సాహితీవేత్తల ఉత్తమ రచనలను ప్రజలకు పరిచయం చేయడం నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. స్థానిక దినపత్రిక సంపాదకుడు బసవరాజస్వామి ఉపన్యసిస్తూ పత్రికలు లేని దేశాన్ని ఊహించుకోలేమన్నారు. మెరుగైన సమాజం నిర్మాణం కోసం పాటు పడుతున్న పాత్రికేయులకు సహకారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉప రిజిస్ట్రార్ వెంకటేష్ ప్రసంగిస్తూ సామాజిక సామరస్యానికి పత్రికలు ప్రాధాన్యం ఇవ్వాలని అభిలషించారు. సామాజిక పరివర్తనకు, దళితుల హక్కుల రక్షణకు పత్రికా రంగాన్ని అంబేడ్కర్ బలమైన సాధనగా భావించారని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులు రూపొందించిన కృష్ణ తుంగ కన్నడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ చెన్నప్ప, డాక్టర్ సుయిమీంద్ర కులకర్ణి, ఆచార్యులు పార్వతి, భాస్కర్, అధ్యాపకురాలు లతా, ఎన్ఎస్ఎస్ సంయోజనాధికారి బిరాదార్ పాల్గొన్నారు.

పత్రికను విడుదల చేస్తున్న ప్రముఖులు, విద్యార్థులు

రెండు రోజుల సంగీత సమ్మేళనం

విలేకరులకు వివరిస్తున్న రఘుకుమార్, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే : దివంగత పండిత్ పుట్టరాజ గవాయి 15వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 13, 14వ తేదీల్లో నగరంలోని సోమవారపేట హీరేమఠం ఆవరణలో జాతీయ, అంతర్జాతీయ సంగీత కళాకారుల సమ్మేళనాన్ని నిర్వహిస్తామని పుట్టరాజ సాంస్కృతిక ట్రస్టు ప్రధాన కార్యదర్శి రఘుకుమార్ వెల్లడించారు. గురువారం పత్రికా భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కళాకారులకు అవకాశం కల్పించామని తెలిపారు. తొలి రోజు సమ్మేళనానికి వీరశివాచార్య స్వామీజీ సాన్నిధ్యం వహిస్తారని, శాంతమల్ల శివాచార్య స్వామీజీ ప్రారంభిస్తారని, ముఖ్య అతిథిగా మంత్రి బోసురాజు హాజరవుతాన్నారు. రెండో రోజు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్ ప్రారంభిస్తారని వివరించారు. కన్నడ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రతినిధులు ఈరణ్ణ హూగార, చెన్నయ్య స్వామి, చేతనకుమార్, అయ్యప్ప స్వామి పాల్గొన్నారు.

మహిళలకు రుణపత్రాల పంపిణీ

రాయచూరు, న్యూస్‌టుడే : మహిళల ఆర్థిక సబలీకరణకు స్వసహాయ బృందాలు దోహదం చేస్తాయని పంజాబ్ నేషనల్ బ్యాంకు సహాయ ప్రధాన మేనేజర్ సూర్యమని సాహో పేర్కొన్నారు. పంజాబ్ బ్యాంకు, జీవన్‌మిత్ర సమాజ సేవా సంస్థ సంయుక్తంగా వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం సభాభవనంలో వ్యవసాయ మహిళా స్వసహాయ సంఘాల రుణ మేళా జరిగింది. 32 గ్రూపుల్లోని 350 మంది సభ్యులకు రూ3.20 కోట్ల రుణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యమని మాట్లాడుతూ కుటుంబం స్వావలంబన జీవితం కొనసాగించాలంటే మహిళలది ప్రముఖ పాత్ర అని, మహిళలందరూ సంఘాల్లో చేరాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన నబార్డు డిప్యూటీ మేనేజర్ కళావతి మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. జీవన మిత్ర సంస్థ కార్యదర్శి నటరాజ్, ఎంఎస్ఎంఈ ఫౌండేషన్ (హైదరాబాద్) ముఖ్యుడు రాజకుమార్, బ్యాంకు మేనేజర్ మధుస్మిత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూర్యమని, ప్రతినిధులు

భూగర్భ జలాల సంరక్షణ అవసరం

సదస్సులో ప్రసంగిస్తున్న కృష్ణమూర్తి

రాయచూరు, న్యూస్‌టుడే : భూగర్భజలాల్లో నీటి మట్టాన్ని పెంచాలని, నీరు వృధా కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని సీజీడబ్ల్యూబీ, ఎస్‌డబ్ల్యూఆర్ ప్రాంతీయ నిర్దేశకుడు జి. కృష్ణమూర్తి తెలిపారు. కేంద్ర జలశక్తి సచివాలయం జల సంపన్మూల శాఖ-గంగా పునర్జీవన కేంద్రం, బెంగళూరు అంతర్జల మండలి సంయుక్తంగా ఇక్కడి వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల హాల్లో భూగర్భ జలాల నిర్వహణపై సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి ఉపన్యసిస్తూ దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో భూగర్భంలో జలాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పలు కారణాల వల్ల వేసవిలో నీరు అడుగంటి పోయి నీటి సమస్య ఏర్పడుతోందన్నారు. ఉప కులపతి డాక్టర్ ఎం. హనుమంతప్ప ప్రసంగిస్తూ జలాలను రక్షించుకోకపోతే భవిష్యత్తులో నీటి సమస్య జఠిలమవుతుందని హెచ్చించారు. నీటిని నిల్వ చేస్తూ పొదుపుగా వాడాలని ప్రజల్లో చైతన్యం తెచ్చే కార్యక్రమాలను చేపడుతామని వివరించారు. ఇంజినీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ ఎం. ఎస్. అయ్యనగౌడరు, శాస్త్రవేత్తలు గోపినాథ్, నరసింహులు, శరణగౌడ హీరేగౌడ వేదికపై ఆసీనులయ్యారు. సదస్సులో వ్యవసాయ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వీరాపూరులో గడ్డి వాములు దగ్ధం

రాయచూరు : లింగసూగూరు తాలూకా వీరాపూరు గ్రామంలోని దుర్గమ్మ అనే మహిళ పొలంలో నిల్వ చేసుకున్న సజ్జ, కంది గడ్డి వాములు, వేరుసెనగ పొట్టు గురువారం అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. వేసవిలో పశువుల కోసం నిల్వ చేసింది. అగ్నిమాపక దళం సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను ఆర్పారు. జాప్యమై ఉంటే ఉంటే దగ్గర్లోని ఐదు గడ్డి వాములకు మంటలు వ్యాపించేవి. బాధితురాలికి పరిహారం ప్రకటించాలని గ్రామ పంచాయతీ సభ్యుడు రమేష్ వీరాపూరు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

11-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1619.99	1629.40
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	579	5,182
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	16,890	5,387
నీటి నిల్వ (టి.ఎం.సి)	61.291	91.830

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

తీరనున్న కంది రైతుల కష్టాలు

రాయచూరు, న్యూస్‌టుడే : కర్ణాటకలోని కంది రైతులకు ఎదురైన సమస్యపై కేంద్రం స్పందించింది. కనీస మద్దతు ధరతో పంటను నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా ఖరీదు చేసేందుకు అనుమతించింది. కొనుగోళ్లను పెంచాలని ఇటీవల ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రధానికి లేఖ రాశారు. కర్ణాటక నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి ప్రహ్లాదజోషి కంది రైతుల కడగండ్లను వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఫలితంగా 9.67 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం ఆమోదించింది. 90 రోజుల్లో కొనుగోలు చేయాలని నిర్దేశించారు.

16.80 లక్షల హెక్టార్లలో సాగు

కందిని సాగు చేసే కలబురగి, యాదగిరి, బీదర్, రాయచూరు, విజయపుర, కొప్పళ, బెళగావి, బళ్లారి, విజయనగరం, బాగలకోట, కోలారు, చిక్కబళ్లాపూరు, చిత్రదుర్గం జిల్లాల్లో 2025-26 సీజన్‌లో 16.80 లక్షల హెక్టార్లలో విత్తు వేశారు. 12.60 లక్షల మెట్రిక్ టన్నులు పంట చేతికొస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. గతేడాది కంటే అధిక దిగుబడులు వచ్చాయి. రాష్ట్రంలో కలబురగి జిల్లాలో అధికంగా పండించారు. వ్యవసాయ ఉత్పత్తుల విపణిల సమితికి పంటను తేవడం మొదలైంది. కేంద్రం క్వింటాల్‌కు ఖరారు చేసిన ధర రూ. 8 వేలు. రాయచూరు ఏపీఎంసీకి గురువారం ఎరుపు రకం కందిని 1229 క్వింటాళ్లు విక్రయించారు. కనీస ధర రూ. 6022, గరిష్ఠం రూ. 7589, మాదరి రూ. 7211 పలికింది. వర్తకులు కొద్ది మందికే అత్యధిక ధరను చెల్లించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ మార్కెట్లలో ఇవే ధరలు ఉన్నాయి. కలబురగిలో నెలకొల్పిన కంది బోర్డు నామమాత్రంగా మారిపోయిందని రైతు సంఘం నాయకులు ఎప్పటి నుంచో విమర్శిస్తున్నారు.

షరతులు సడలిస్తే..

కేంద్రాలు ప్రారంభమైతే మార్కెట్లలో ధర పెరిగే అవకాశముంది. షరతులను సడలించాలి. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల చొప్పున గరిష్ఠంగా 40 క్వింటాళ్ల తేవాలన్న నిబంధన కొనసాగుతోంది. దీని వల్ల రైతులు మొగ్గు చూపడం లేదు. గరిష్ఠ మొత్తాన్ని రెట్టింపు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ఏటా సీజన్ చివరిలో అంటే ఫిబ్రవరి, మార్చిలో కేంద్రాలను తెరుస్తున్నారు. అంతలోపు మూడో వంతు మంది విక్రయించుకుంటారు. ఈ సారి డిసెంబరు నెలలో తీయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర సర్కారు ఇందిరా కిట్‌లో 2 కిలోల కందిని ఇవ్వాలని నిర్ణయించడం తెలిసిందే. ధాన్యం సేకరణ పెరగనున్నందున ఫిబ్రవరి లేక మార్చి నుంచి పంపిణీ చేస్తారని భావిస్తున్నారు.

ఏపీఎంసీలో రహదారి మీద ఆరబోసిన కంది

జాతీయ రహదారిపై బీభత్సం

☛ కారు ప్రమాదంలో ముగ్గురి మృతి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దేవనహళ్లి సమీపంలోని లాలగొండనహళ్లి గేట్ వద్ద బుధవారం అర్ధరాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో మోహన్ కుమార్ (33), సుమన్ (28), సాగర్ (23) అనే యువకులు మరణించారు. సాదహళ్లికి చెందిన వీరు చిక్కబళ్లాపుర నుంచి దేవనహళ్లికి వస్తున్న సమయంలో వాహనం అదుపు తప్పి రహదారి విభాజకాన్ని ఎక్కి, అవతలి వైపునకు ఎగిరి పడింది. అక్కడ.. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వారు ముగ్గురూ అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంతో బెంగళూరు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న వాహనాలు రెండు గంటలకు పైగా నిలిచిపోయాయి. మృతదేహాలను ఆకాశ్ ఆసుపత్రికి తరలించారు. దేవనహళ్లి ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నిందితునికి 30 ఏళ్ల శిక్ష

శివమొగ్గ, న్యూస్‌టుడే : ఓ బాలిక (17)పై అత్యాచారానికి పాల్పడిన ఆరోపణలు రుజువు కావడంతో ఓ యువకుడికి (21) ఏకంగా 30 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1.85 లక్షల జరిమానా విధిస్తూ శివమొగ్గ అదనపు జిల్లా, ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానంలో న్యాయమూర్తి నింగనగౌడ పాటిల్ తీర్పు ఇచ్చారు. భద్రావతి న్యూటౌన్ ఠాణా పరిధిలో నిందితుడు 2023లో అత్యాచారానికి పాల్పడ్డాడని కేసు నమోదైంది. నేరం రుజువు కావడంతో శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని సంబంధిత అధికారులు గురువారం వెల్లడించారు.

దర్శన్ అభిమానుల సందడి

బెంగళూరు ప్రసన్న థియేటర్ ముంగిట అభిమానులు, ప్రేక్షకుల సందడి

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్ కారాగారం నుంచి బెయిలుపై బయటకు వచ్చి నటించిన 'డెవిల్' చిత్రం గురువారం విడుదలైంది. సినిమా చూసేందుకు అభిమానులు పోటీ పడ్డారు. చిత్రదుర్గలోని వేంకటేశ్వర థియేటర్ వద్ద 'దర్శన్' సినిమా పోస్టరులో అభిమానులు తమ ఫొటోతో పాటు రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఫొటోను ముద్రించారు. దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు దీనిపై అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. దర్శన్ సినిమా విడుదలైనా దానికి సంబంధించి సమీక్షలు ప్రకటించకూడదని న్యాయస్థానం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అభిమానులు సినిమాకు సంబంధించిన వివరాలను తమ సామాజిక మాధ్యమాల ఖాతాల్లో పోస్టు చేసుకున్నారు. సినిమా పైరసీ జరుగుతోందని మరికొందరు అభిమానులు ఆక్రోశించారు. పరప్పన అగ్రహార కారాగారంలో దర్శన్‌కు రాజాతిథ్యాన్ని ఇచ్చారని భాజపా సభ్యుడు డాక్టర్ ధనుంజయ సర్జి ప్రస్తావించారు. ఐజీపీ డాక్టర్ చంద్రగుప్త నేతృత్వంలోని సమితి ఇచ్చిన నివేదికలో ఈ అంశం ఉందని ఆయన గుర్తు చేశారు. కర్ణాటకలో 350 థియేటర్లలో డెవిల్ సినిమా విడుదలైంది. బుధవారం రాత్రంతా కారాగారంలో దర్శన్ నిద్రకు దూరమయ్యాడని సమాచారం. చిత్రం బాగుందని సమాచారం అందిన అనంతరం కన్నీరు పెట్టుకున్నాడని జైలు సిబ్బంది గుర్తించారు. సినిమా చూడలేకపోవడం తన దురదృష్టం అంటూ రోదించినట్లు సమాచారం. మరో వైపు దర్శన్ భార్య విజయలక్ష్మి, కుమారుడు వినీశ్, సోదరుడు దినకర్ తూగుదీప, ఇతర కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి ఈ సినిమాను నేరుగా థియేటర్లోనే వీక్షించడం ప్రస్తావనార్హం.

ప్రజ్వల్‌కు 'సుప్రీం'లో చుక్కెదురు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : పని మనిషిపై అత్యాచారానికి పాల్పడి, జీవిత ఖైదు శిక్ష ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వేసుకున్న అర్జీని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పీఠం ముందుకు అర్జీ వెళ్లింది. కేసు విచారణను మరో పీఠం ముందుకు మార్చాలని ప్రజ్వల్ తరపు న్యాయవాది విన్నపాన్ని చేసుకున్నారు. పీఠాన్ని ఎందుకు మార్చాలి? దానికి సరైన కారణాలు చెప్పాలని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని పీఠం ప్రశ్నించింది. సరైన కారణాలు చెప్పకపోవడంతో అర్జీని తోసిపుచ్చుతున్నట్లు ప్రకటించి, ఏమైనా విన్నపాలు ఉంటే, కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో చూసుకోవాలని ధర్మాసనం హితవు పలికింది.

అన్నను కడతేర్చిన తమ్ముడు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : చిన్న విషయంలో తలెత్తిన గొడవలో మహ్మద్ ముజాయిద్ (37) అనే వ్యక్తిని అతని సోదరుడు మహ్మద్ ముసాద్ దారుణంగా హత్య చేశాడు. అన్నదమ్ములు ఇద్దరూ యారబ్‌నగర శెట్టి గార్డెన్‌లో ఉండేవారు. సమీపంలోని మదర్‌సాలో అరబ్బీని బోధించేవారు. కొద్ది రోజులుగా అన్న నుంచి విడిపోయి బొమ్మనహళ్లిలో ఉంటున్న తల్లిదండ్రుల వద్ద ముసాద్ ఉంటున్నాడు. తన అన్న ఇంటికి తల్లిదండ్రులను బుధవారం రాత్రి తీసుకువచ్చాడు. ఇల్లు ఇరుకుగా ఉండడంతో సోదరులు ఇద్దరూ మదర్‌సాలో పడుకునేందుకు వెళ్లారు. ఈ సమయంలో జరిగిన గొడవలో అన్నను హత్య చేశాడు. చేతికి గాయం కావడంతో అతను కూడా ఆసుపత్రిలో చేరాడు. మహ్మద్ ముజాయిద్ హత్యకు గురయ్యాడని గురువారం ఉదయం గుర్తించారు. బనశంకరి ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మొబైల్ టవర్ ఏర్పాటుపై అభ్యంతరం

గాంధీనగర్ (సింధనూరు), న్యూస్‌టుడే: గాంధీనగర్ గ్రామం మధ్యలో ఉన్న రిలయన్స్ మొబైల్ టవర్‌ను స్థలాంతరం చేసి మా ఆరోగ్యాలు కాపాడాలని టవర్ చుట్టుపక్కల నివాసులు అధికారులను అభ్యర్థిస్తున్నారు. టవర్‌ను ఇక్కడ నుంచి తొలగించి గ్రామం చివర్లో ఎక్కడైనా నెలకొల్పాలని డిమాండ్ చేస్తున్నారు. తరంగాల కారణంగా సమీపంలో ఉన్న మా ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు టవర్ బాధితులు సంతకాలు చేసిన ఫిర్యాదు పత్రాన్ని రాయచూరు జిల్లాధికారికి పంపారు. సంతకాలు చేసిన వారిలో ప్రభుత్వ పాఠశాల ముఖ్య గురువులు కూడా ఉన్నారు. దాదాపు 700 మంది చదువుతున్న తమ విద్యార్థులకు టవర్‌తో ఇబ్బందిగా ఉందని, ఎవరూ దీనిని శుభ్రం చేయక వ్యర్థాలు పేరుకుంటున్నాయని ఆవేదన చెందారు. టవర్ ఇక్కడ నుంచి తొలగించకుంటే పోరాటం చేస్తామని గాంధీనగర్‌లోని జనం హెచ్చరిస్తున్నారు.

క్యాంపు హృదయభాగంలో ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న మొబైల్ టవర్

గోవులకు లయన్స్ క్లబ్ గ్రాసం సరఫరా

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు లయన్స్ క్లబ్ యువకులు అనాథ గోవులకు ఆకలి తీర్చే ప్రయత్నంలో భాగంగా మధుమతి గోశాలకు మూడు ట్రాక్టర్ల పశు గ్రాసాన్ని ఉచితంగా అందించారు. అధ్యక్షుడు గూడపాటి వెంకటేశ్ నేతృత్వంలో లయన్స్ ప్రతినిధులు గురువారం ఈ గ్రాసాన్ని గోశాలకు తరలించి తమ చేతులతో వాటికి అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ..పరిసరాలు, పశువుల సంరక్షణ ధ్యేయంగా భావించాలి, నోరులేని ఈ మూగజీవుల ఆకలి తీరిస్తే ఎంతో పుణ్యం అని భావించి ఈ కార్యం తలపెట్టినట్లు చెప్పారు.

గోవులకు ట్రాక్టరులో గ్రాసం సరఫరా చేసిన సింధనూరు లయన్స్ ప్రతినిధులు

చక్కెర బొమ్మల చక్కని కబుర్లు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ఉద్యాననగరిలో ఎంతో పేరొందిన చక్కెర అచ్చులు, కేకుల ప్రదర్శనకు శుక్రవారం శ్రీకారం చుట్టి.. సందర్శకులను అనుమతించనున్నారు. బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బేకింగ్ అండ్ కేక్ ఆర్ట్, జాతీయ వినియోగదారుల సంఘం (నేషనల్ కన్స్యూమర్ ఫోరం) సంయుక్తంగా నిర్వహిస్తున్న 51వ ఏడాది ప్రదర్శనను ప్యాలెస్ మైదానం త్రిపురవాసిని విభాగంలో జనవరి నాలుగు వరకు కొనసాగిస్తారు. దేశంలో మొదటిసారిగా కేకులు, చక్కెర అచ్చులతో బొమ్మలు, నిర్మాణాలు చేసేందుకు లేజర్‌కట్ సాంకేతికతను వినియోగించుకున్నామని నిర్వాహక ప్రతినిధులు మనీశ్ గౌర్, గౌతమ్ అగర్వాల్ తెలిపారు. ఈ ఏడాది ప్రదర్శనలో పాతికకు పైగా ఉంచిన నమూనాలకు 50 మంది బేక్ ఆర్టిస్టులు 90 రోజులు శ్రమించారని ప్రకటించారు. ప్రదర్శన అనంతరం ఈ చక్కెర అచ్చులను స్వచ్ఛంద సంస్థలకు అందిస్తామని తెలిపారు. జగన్నాథుని ఆలయంలో విగ్రహాలు, కాంతార చిత్రం నుంచి పొందిన స్ఫూర్తితో చేసిన దైవ నర్తకుడు, గోపురాలు, వెడ్డింగ్ కేక్, మసీదు, టర్బో రేసింగ్ కారు, వేలాంగణి చర్చి, 18 అడుగుల ఎత్తున్న రాయల్ డ్రీమ్ క్యాజల్ బాలలు, సందర్శకులను ఆకట్టుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు.

ముస్లింల ప్రార్థనా మందిరం

ఈనాడు ఒడిశా

శుక్రవారం డిసెంబరు 12, 2025 5

ఇరువర్గాల సయోధ్యకు చర్యలు

మల్కాన్‌గిరి చేరుకున్న ఉపముఖ్యమంత్రి

మాచ్‌ఖండ్, మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లాలో రెండు గ్రామాల మధ్య చెలరేగిన గొడవల నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, పశుసంవర్ధక శాఖ మంత్రి గోకులానంద మల్లిక్ గురువారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. ఇరువర్గాలను పిలిపించి సయోధ్య కుదర్చడానికి ప్రయత్నిస్తున్నారు. హత్యకు సంబంధం ఉన్నట్లు అనుమానించి ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. భద్రత దృష్ట్యా గురువారం మరో 12 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేయాలని నిర్ణయించారు. అదనపు బలగాలను మోహరించినట్లు ఆదేశించారు. దక్షిణాంచల్ ఆర్డీసీ సంగ్రామ్‌కేశరి మహాపాత్ర, పోలీస్ ఏడీజీ సంజీవ్‌పండా, డీఐజీ కన్వల్‌విశాల్‌సింగ్, కలెక్టర్ సోమేశ్ ఉపాధ్యాయ్, ఎస్పీ వినోద్‌పాటిల్‌లు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో సమావేశమైన ఉపముఖ్యమంత్రి తదితరులు

19 నెలల్లో 37,916 పోస్టులు భర్తీ చేశాం: సీఎం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తమ ప్రభుత్వం 19 నెలల పాలనలో 37,916 పోస్టులు భర్తీ చేసిందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. గురువారం భువనేశ్వర్‌లోని ఒడిశా వ్యవసాయం, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నియామకాల మేళా జరిగింది. జలవనరులు, ప్రజాపనులు, పట్టణాభివృద్ధి శాఖలకు సంబంధించి 591 మంది నియమితులయ్యారు. వారందరికీ ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లలో 65 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని యోచిస్తున్నామని, దశల వారీగా అయిదు లక్షల మంది నియమితులవుతారన్నారు. గతంలో నవీన్ పట్నాయక్ ప్రభుత్వం నూతన నియామకాలు చేయకుండా, తాత్కాలిక పోస్టులు సృష్టించిందని, అన్ని శాఖల్లో ఖాళీలు ఉండేవన్నారు. కొత్తగా బాధ్యతలు చేపడుతున్నవారు శ్రద్ధతో, బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జలవనరులశాఖకు సంబంధించి రూ. 495 కోట్ల వ్యయంతో నిర్మాణమైన సాగునీటి పథకాలు ప్రారంభించిన మోహన్ రూ.2,063 కోట్లతో వివిధ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రజాపనుల శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర, అభివృద్ధి కమిషనర్ అనూగార్గ్, పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషా పాడి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


సాగునీటి ప్రాజెక్టులను రిమోట్ ద్వారా ప్రారంభిస్తున్న సీఎం మోహన్‌చరణ్. పక్కన మంత్రులు హరిచందన్, కృష్ణచంద్ర, అధికారులు

రవుర్కెలా ఎన్ఐటీలో ఏఐ రోబో

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రవుర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) పరిశోధకులు ఏఐ రోబోట్ తయారు చేశారు. ఇది మానవుల మాదిరిగా చెప్పిన పనులన్నీ చేయగలదు. దీనికి వినికిడి శక్తి ఉంది. సంకేతాలు, సూచనలకు అనుగుణంగా పనులు చేస్తుంది. ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలదని ఎన్ఐటీ అధికార వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి.

మందులు పారబోసిందెవరు?

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా రెమునా ఆసుపత్రి వెనుకవైపు గురువారం విలువైన మందులు పారబోసి ఉండటాన్ని చూసిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 'నిరామయ' కార్యక్రమం కింద ప్రభుత్వం బాధితులకు ఆసుపత్రుల్లో ఉచితంగా మందులు అందిస్తోంది. ఈ నేపథ్యంలో 2026 నవంబరు వరకు వాడుకోవడానికి సమయం ఉన్న మందులను రెమునా ఆసుపత్రి ఆవరణలో వ్యర్థాలుగా పారబోయడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటిలో చంటి పిల్లలకు ఇచ్చే సిరప్‌లు ఎక్కువగా ఉన్నాయి. దీనిపై విలేకరులు ఆసుపత్రి వైద్యాధికారిని వివరణ అడగ్గా దీనికి బాధ్యులెవరన్న దానిపై అధ్యయనం చేయించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఆసుపత్రి ఆవరణలో పారబోసి ఉన్న మందులు

రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు

సిమిలిగుడ, మాచ్‌ఖండ్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉంది. ముఖ్యంగా దమన్‌జోడి ప్రాంతంలో ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోయి తీవ్రమైన చలితో ప్రజలు గజగజలాడుతున్నారు. గురువారం ఇక్కడ ఉష్ణోగ్రతలు 2.9 డిగ్రీలకు పడిపోయింది. అర్ధరాత్రి ఒక డిగ్రీకి దిగజారుతోంది. తీవ్రతకు వృద్ధులు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో సిమిలిగుడ, పొట్టంగి ప్రాంతాల్లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది.

జి.ఉదయగిరి @ 4 డిగ్రీలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా చలిగాలులు వీస్తున్నాయని, ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయని, గురువారం సిమిలిగుడలో అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైనట్లు గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం (ఐఎండీ) అధికారి కె.ఎస్.మూర్తి 'న్యూస్‌టుడే'కు చెప్పారు. జి.ఉదయగిరిలో 4, ఫుల్బాణిలో 5.2, చిపిలిమీలో 6.1, రవుర్కెలాలో 6.5, ఝార్సుగుడలో 6.8, దారింగిబాడిలో 7, భవానీపాట్నా, అనుగుల్‌లో 8, కిర్తెలో 8.1, నవరంగపూర్‌లో 8.61, కొరాపుట్, బొలంగిర్‌లో 9.3 డిగ్రీలుగా ఉందన్నారు. మిగతా కేంద్రాల్లో 11 నుంచి 15 డిగ్రీలుగా నమోదైందన్నారు. చలిగాలుల తీవ్రత కొనసాగుతుందని, మంచు కురుస్తుందని చెప్పారు. శుక్రవారం సుందర్‌గడ్, అనుగుల్, ఝార్సుగుడ, కేంద్రపడ, జగత్సింగ్‌పూర్, ఖుర్దా, ఢెంకనాల్, కలహండి, కొంధమాల్‌లలో మంచు కురిసే సూచనలు ఉన్నందున ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు.

గురువారం ఉదయం అనుగుల్‌లో ఇలా..

రాష్ట్రవ్యాప్తంగా 73 వేల దగ్గు మందు సీసాలు స్వాధీనం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో పోలీసులు 73 వేలకుపైగా దగ్గు మందు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసు వర్గాల సమాచారం మేరకు... నిషేధిత దగ్గు సీసాల రవాణా, విక్రయాలపై విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 73,181 సీసాలను స్వాధీనం చేసుకొని, 181 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీటికి సంబంధించి ఆయా స్టేషన్ల పరిధిలో మొత్తం 61 కేసులు నమోదు చేశారు. వీటిలో భువనేశ్వర్ ఎస్టీఎఫ్ సిబ్బంది అత్యధికంగా 26,658 సీసాలను స్వాధీనం చేసుకోగా, సంబల్‌పూర్ పోలీసులు 13 కేసులు నమోదు చేసి 19,908 బాటిళ్లను సీజ్ చేశారు. బరగడ్‌లో 17 కేసులు నమోదు కాగా 12,856, బొలంగిర్-5,468 , (12 కేసులు), బౌద్ధ్ -1,886 (4 కేసులు), సుందర్‌గడ్-595 (3 కేసులు), సోన్‌పూర్-451 సీసాల (6 కేసులు)తో తరువాత స్థానాల్లో నిలిచాయి. అరెస్టులపరంగా చూస్తే సంబల్‌పూర్ (66 మంది) అగ్రస్థానంలో ఉండగా, బరగడ్ 64, బొలంగిర్ 23, సోన్‌పూర్ 7 అరెస్టులతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి. సుందర్‌గడ్, కేంఝర్ జిల్లాల్లో ఆరుగురు చొప్పున అరెస్టు కాగా, మిగతా అరెస్టులు పలు ఇతర జిల్లాల్లో జరిగాయి. దాడులు కొనసాగనున్నాయి.

స్వాధీనం చేసుకున్న దగ్గు మందు సీసాలతో పోలీసులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

దేబేంద్ర సబరొ, బిష్ణు సబరొ

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కళాశాల విద్యార్థులు దుర్మరణం చెందిన ఘటన రాయగడ జిల్లాలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడారిలోని సవర వీధికి చెందిన దేబేంద్ర సబరొ(19), తెంబగూడకు చెందిన బిష్ణు సబరొ(18) ప్లస్‌టూ మొదటి సంవత్సరం చదువుతున్నారు. గురువారం పరీక్షలు రాసేందుకు ఇద్దరూ ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. రామన్నగూడ స్టేషన్ పరిధి కొందొజామ్ సమీపంలో పాలుపాయి వద్ద వీరి వాహనాన్ని ఓ ప్రైవేటు బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన వీరిని స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే వారు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఓపీటీసీఎల్, నాబార్డుల మధ్య ఒప్పందం

ఉపముఖ్యమంత్రి సమక్షంలో ఓపీటీసీఎల్, నాబార్డు అధికారులు ఎంఓయూ వివరాలు చూపుతున్న దృశ్యం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో బుధవారం రాత్రి ఒడిశా పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నాబార్డు మధ్య ఒప్పందం కుదిరింది. విద్యుత్తుశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ సమక్షంలో కుదిరిన ఎంఓయూ మేరకు నాబార్డు 7.75 శాతం వడ్డీ కింద ఓపీటీసీఎల్‌కు రూ.1,685.27 కోట్లు కేటాయిస్తుంది. ఈ మొత్తంలో రూ.900 కోట్లు విద్యుత్తు నిర్వహణ, మిగతా నిధులు ఇతర సామగ్రి కొనుగోలుకు వినియోగిస్తారు. ఓపీటీసీఎల్ సీఎండీ భాస్కరజ్యోతి శర్మ, నాబార్డు రాష్ట్ర సంచాలకుడు వి.జె. నాగ్ ఎంఓయూపై సంతకాలు చేశారు. అనంతరం ఉపముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం వినియోగదారులకు ఉత్తమ సేవలకు ప్రాధాన్యమిస్తోందని, ఈ నేపథ్యంలో ఓపీటీసీఎల్ సామర్థ్యం పెంచడానికి నాబార్డు నిధులు వినియోగమవుతాయన్నారు.

లక్ష తులసి పూజలు.. కుంకుమార్చనలు

దేవస్థానం ఆవరణలోని శ్రీ మహాలక్ష్మీ దేవికి అలంకరణ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శుక్రవారోత్సవ మహిళా మండలి వార్షిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రెండోరోజు గురువారం ఉదయం శ్రీభూ సమేత సత్యనారాయణ స్వామికి వేద పండితులు లక్ష తులసి పూజలు నిర్వహించారు. స్వామి సన్నిధిలో మహిళలు సామూహిక లలితా పారాయణం, ఇతర పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవస్థానం ఆవరణలోని శ్రీ మహాలక్ష్మీ దేవికి లక్ష కుంకుమార్చనలు చేపట్టారు.

శ్రీ సత్యనారాయణ స్వామి సన్నిధిలో సామూహిక పారాయణ చేస్తున్న మహిళలు

ఇంటికి బయలుదేరాడు... మధ్యలో కన్నుమూశాడు

బలరామ్ గౌడ (పాత చిత్రం)

నెల రోజుల తర్వాత కుటుంబ సభ్యులకు తెలిసిన మరణవార్త
- చివరి చూపూ దక్కలేదు.. గడ్డిమోపును మృతదేహంగా భావించి అంత్యక్రియలు!

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ముంబయిలో వలస కార్మికుడిగా పని చేస్తున్న గంజాం జిల్లా దిగపొహండి సమితిలో బి.తురుబుడి గ్రామానికి చెందిన బలరామ్ గౌడ మృత్యువాత పడిన విషయం ఆయన కుటుంబానికి నెల రోజుల తర్వాత తెలిసింది. ఆయన చివరి చూపునకు నోచుకోని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ.. చివరకు గడ్డిమోపును బలరామ్ మృతదేహంగా భావించి మంగళవారం రాత్రి అంత్యక్రియలు నిర్వహించి శ్రాద్ధకర్మలు జరిపించారు.

పదిహేనేళ్లుగా ముంబయిలో..

బి.తురుబుడికు చెందిన బలరామ్ పదిహేనేళ్లుగా ముంబయిలో వలస కార్మికుడిగా పని చేస్తున్నాడు. అస్వస్థతకు గురైన ఆయన నవంబరు 7న ముంబయి నుంచి మరో ముగ్గురు ఒడియా కార్మికులతో కలిసి రైల్లో సొంతూరుకు బయలుదేరాడు. కుటుంబ సభ్యులు ఆయనకు పలుసార్లు ఫోన్ చేసినా అది సర్వీసులో లేదంటూ బదులు వచ్చింది. దీంతో బలరామ్ ఆచూకీ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి తదితర రైల్వే స్టేషన్లలో పోలీసులను వారు వాకబు చేసినా ఎలాంటి సమాచారం తెలియలేదు. చివరకు కుటుంబ సభ్యులు ఆయనతోపాటు ప్రయాణించిన ఒడియా కార్మికుల వివరాలు కనుక్కొని, వారిని సంప్రదించగా.. నవంబరు 8న ఉదయం బలరామ్ తందురు (తెలంగాణ) స్టేషన్‌లో ఒంటరిగా దిగిపోయినట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి పోలీసులకు ఆయన ఫొటోలు చూపించగా, గుర్తించిన పోలీసులు బలరామ్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆయన ఆచూకీ తెలియక మూడు రోజులపాటు నిరీక్షించి, మృతదేహాన్ని ఖననం చేశామని తెలిపిన పోలీసులు పాతిపెట్టిన ప్రాంతాన్ని కుటుంబ సభ్యులకు చూపించారు. ఆయన చివరి చూపునకు నోచుకోని కుటుంబ సభ్యులు సొంతూరు తిరిగి వచ్చి, గ్రామంలో గడ్డిమోపును మృతదేహంగా శ్మశానికి తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సర్పంచి లింగరాజ దొర విన్నవించాడు. బలరామ్ ఆ స్టేషన్‌లో ఎందుకు దిగాడు? తర్వాత ఏం జరిగింది? అనే విషయమై చర్చ సాగుతోంది. ఆయన బయలుదేరే సమయానికి అనారోగ్యంతో ఉన్నట్లు కొందరు చెబుతున్నారు. అందువల్లే మరణించాడా? ఇంకేమైనా జరిగిందా అనేది నిర్ధారణ కావలసి ఉంది. బలరామ్ కుటుంబానికి రెడ్‌క్రాస్ నిధి నుంచి రూ.30 వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశామని బి.తురుబుడి సర్పంచి లింగరాజ దొర చెప్పారు. సాయంత్రం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ బలరామ్‌కు భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారని తెలిపారు.

గౌడ ఫొటోలు పట్టుకొని విలపిస్తున్న భార్య, తల్లి

పంచాయతీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రానున్న పంచాయతీ, పురపాలిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేసేందుకు ప్రణాళికలు చేపట్టాలని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అన్నారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్, ఉపాధ్యక్షుడు కోడూరు నారాయణరావుతో పాటు నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొత్తగా జిల్లాల వారీగా నియమితులైన పర్యవేక్షకులకు అభినందనలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ జెండా ప్రతి పంచాయతీలో ఎగరవేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపినట్లు నారాయణరావు చెప్పారు.

ముఖ్యమంత్రి మోహన్‌తో మన్మోహన్, కోడూరు నారాయణరావు తదితరులు

సాంకేతికత మానవ వికాసానికి దోహదపడాలి

ఐఐటీ సదస్సులో కంభంపాటి హరిబాబు

ప్రసంగిస్తున్న గవర్నరు. సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు, ప్రముఖులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సాంకేతికత (టెక్నాలజీ) మానవ వికాసానికి దోహదకారి కావాలని, యువ పరిశోధకులు జాతి మనుగడ, అవసరాలు ధ్యేయంగా పరిశోధనలు చేయాలని గవర్నరు కంభంపాటి హరిబాబు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం భువనేశ్వర్‌లోని ఐఐటీలో జియోసైన్స్, రిమోట్ సెన్సింగ్ సింపోజియం 2025 సదస్సు జరిగింది. దీన్ని ప్రారంభించిన గవర్నరు మాట్లాడుతూ యువ పరిశోధకులు భవిష్యత్తు, ఉన్నత సమాజం, సంక్షేమం విస్మరించకూడదన్నారు. ఒడిశా విపత్తుల నివారణలో ముందంజ వేసిందని, ఫైలిన్, యాస్, ఫణి తదితర తుపానులు చుట్టుముట్టినా ప్రాణనష్టం లేకుండా చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇది సాంకేతికత సాధించిన విజయమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా, ఐటీ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ రౌత్, జీఏఆర్ఎస్ఎస్ డాక్టర్ షబున్ ఔజా, నాసా సైంటిస్టు డాక్టర్ పాల్.ఎ. రోసెన్, ఐఐటీ సంచాలకుడు ఆచార్య ఆశీష్ ఘోష్, యాదవ్‌పూర్ వర్సిటీ శాస్త్రవేత్త ఆచార్యిణి సుస్మితా ఘోష్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'లేడీస్ నైట్' వేడుకలు

వాసవీ క్లబ్ బ్రహ్మపుర అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిని సత్కరించి బహుమతులు అందజేస్తున్న వాసవీ లేడీస్ క్లబ్ ప్రతినిధులు ఇతరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'వాసవీ లేడీస్ క్లబ్ బ్రహ్మపుర' ఆధ్వర్యంలో 'రజతోత్సవాల సంవత్సరం' (25 ఏళ్ల పండగ)ను పురస్కరించుకుని బుధవారం రాత్రి 'లేడీస్ నైట్' వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ప్రేమనగర్ మెయిన్ రోడ్డులోని రోటరీ సామాజిక భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు ఎ.సుష్మా చేపట్టారు. అతిథులుగా వాసవీ క్లబ్ బ్రహ్మపుర అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాసమూర్తి, కోశాధికారి ఎస్.ప్రసాద్, ఎన్నికల అధికారిణి ఎం.ప్రశాంతి పాల్గొన్నారు. వాసవీ లేడీస్ క్లబ్ కార్యదర్శి సీహెచ్.స్వప్న, కోశాధికారిణి ఎ.జయసుధ, ప్రాజెక్టు ఛైర్‌పర్సన్లు ఎ.రాజా, ఎస్.స్వాతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వేడుకల్లో అధ్యక్షురాలు సుష్మా, ఇతర ప్రతినిధులు, లేడీస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కేక్ కోసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఏడాది పొడవునా క్లబ్ నిర్వహించిన వివిధ ప్రాజెక్టులకు సహకరించిన సభ్యులకు, మాజీ అధ్యక్షురాళ్లకు జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ బ్రహ్మపుర అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, ఇతర సంస్థల ప్రతినిధులు, ప్రముఖుల్ని సత్కరించారు.

ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎంపిక

వాసవీ లేడీస్ క్లబ్ బ్రహ్మపుర 2026 సంవత్సరానికి కొత్త కార్యవర్గం ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. ఎన్నికల అధికారిణి ఎం.ప్రశాంతి ఆయా పేర్లను ప్రకటించారు. క్లబ్ నూతన అధ్యక్షురాలిగా పి.స్వాతి, కార్యదర్శిగా ఎ.కావ్య, కోశాధికారిణిగా ఎన్.శ్రావణి లక్ష్మీ ఏకగ్రీవమయ్యారు. అలాగే ఉపాధ్యక్షురాళ్లుగా సీహెచ్.స్వప్న, పి.శ్యామల, సంయుక్త కార్యదర్శులుగా వి.లక్ష్మీ, పి.సంధ్యలు ఎంపికయ్యారు. వీరికి ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు సుష్మా, స్వప్న ఇతర అతిథులు అభినందించారు.

వాసవీ లేడీస్ క్లబ్ కొత్త అధ్యక్ష, కార్యదర్శులతో కరచాలనం చేసి అభినందిస్తున్న ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు. చిత్రంలో అతిథులు, ఇతరులు

పోటాపోటీగా ఒడిశా మాస్టర్స్ బ్యాడ్మింటన్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కటక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో కొనసాగుతున్న ఒడిశా మాస్టర్స్ బీడబ్ల్యూఎఫ్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సిరీస్ పోటీల్లో బుధవారం ప్రీక్వార్టర్ మ్యాచులు నిర్వహించారు. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయా మ్యాచులను ప్రారంభించారు. తొలుత జరిగిన మ్యాచులకు ఆయన టాస్ వేసి పురుషులు, మహిళా క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం ఆయన బ్యాడ్మింటన్ ఆడి మ్యాచులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో క్రీడా శాఖ సంచాలకుడు విజయ్ ఎద్దుల, కటక్ సదర్ ఎమ్మెల్యే ప్రకాష్ సెఠి, పాలనాధికారి దత్తాత్రేయ శింధె భావుసాహెబ్, భారత, ఒడిశా బ్యాడ్మింటన్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రెండోరోజు నిర్వహించిన ప్రీక్వార్టర్స్ సింగిల్స్, డబుల్స్ మ్యాచుల్లో భారత్, ఆస్ట్రేలియా, మలేసియా, యూఏఈ, ఇండోనేషియా తదితర దేశాలకు చెందిన పురుషులు, మహిళా క్రీడాకారులు పోటీ పడ్డారు.

సింగిల్స్ ప్రీ క్వార్టర్ మ్యాచులో క్రీడాకారిణి ఆట

బ్యాడ్మింటన్ ఆడి పోటీలు ప్రారంభించిన మంత్రి సూర్యవంశీ

తహసీల్దార్ కార్యాలయ ఆస్తుల జప్తు.. తిరిగి అప్పగింత

ఢెంకనాల్‌లో పరిహారం చెల్లింపులో జాప్యంపై కోర్టు చర్యలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఢెంకనాల్‌లో తహసీల్దార్ కార్యాలయ ఆస్తులు జప్తు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. బాజీ కూడలి సమీపంలో ఫ్లైవంతెన నిర్మాణానికి 2013లో స్థల సేకరణ జరిగింది. దీంతో ఈ ప్రాంతానికి చెందిన సత్యబది బెహర 12 సెంట్ల స్థలాన్ని కోల్పోయారు. ఇందుకు ఆయనకు రూ.6 లక్షల పరిహారం చెల్లించాల్సి ఉండగా, ఆయన చనిపోయిన తరువాత 2024 ఫిబ్రవరి 15న బాధిత కుటుంబానికి రూ.6.74 లక్షలు చెల్లించారు. దీంతో బాధిత కుటుంబీకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, వడ్డీ కింద మరికొంత మొత్తం చెల్లించాలని కోర్టు సూచించింది. దీని చెల్లింపులోనూ జాప్యం కావడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా సివిల్ న్యాయస్థానం రూ.12.01 లక్షలు చెల్లించాలని, లేకుంటే ఆస్తులు జప్తు చేయాలని ఆదేశాలతో జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న కోర్టు సిబ్బంది ఆయన వినియోగిస్తున్న బొలెరో వాహనం, కంప్యూటర్, బీరువా, కుర్చీలు తదితర సామగ్రిని సీజ్ చేశారు. దీంతో తహసీల్దార్ స్వాధీన్‌కుమార్ బెహర పరిహారానికి సంబంధించి రూ.12,01,908 చెక్కు అందజేశారు. దీంతో జప్తు చేసుకున్న వాహనం, ఇతర సామగ్రి తిరిగి అప్పగించారు.

తహసీల్దార్ బొలెరోను సీజ్ చేస్తున్న కోర్టు సిబ్బంది

(c) eenadu

మానవ హక్కుల పరిరక్షణపై చర్చ

సమావేశంలో పాల్గొన్న గంజాం జిల్లా జడ్జి అశాంత కుమార్ దాస్, గంజాం పాలనాధికారి కీర్తివాసన్, ఎస్పీ శరవణ వివేక్ తదితరులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఎ) ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని జ్యుడీషియల్ అకాడమీ భవనంలో వేడుకలు జరిగాయి. గంజాం జిల్లా సెషన్స్ జడ్జి అశాంత కుమార్ దాస్ అధ్యక్షతన నిర్వహించిన ఇందులో జడ్జిలు ఆయుష్మాన్ మహంత, అసిత్ సింగ్‌లు పాల్గొన్నారు. గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్, బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం., బీఈఎంసీ కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కె, గంజాం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మనోజ్ పట్నాయక్ తదితరులు పాల్గొని మాట్లాడారు. మహిళలు, బాలలు, దారిద్ర్య రేఖ దిగువనున్న వారి హక్కుల పరిరక్షణ, చట్టాలు తదితరాలపై వారు మాట్లాడారు. డీఎల్ఎస్ఎ కార్యదర్శి వ్యోమకేష్ నాయక్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సమావేశంలో పలువురు న్యాయశాఖ అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోలీసు బ్యాడ్మింటన్ పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గంజాం పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో 4వ రాష్ట్రస్థాయి పోలీసు బ్యాడ్మింటన్ పోటీలు-2025-26 గురువారం ప్రారంభమయ్యాయి. హింజిలికాటులోని మినీ స్టేడియంలో ఏర్పాటైన వేడుకలను దక్షిణ మండల ఐజీ నితీ శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు తమ విధుల నిర్వర్తిస్తూ మరోవైపు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గంజాం ఎస్పీ సుభేందు కుమార్ పాత్ర్ ఐజీకి టోర్నీ జ్ఞాపిక అందజేశారు. ప్రారంభ వేడుకల్లో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు. వివిధ జోన్ల జిల్లాల 19 జట్లకు చెందిన 110 మంది పోలీసులు పోటీపడుతున్నారు. ఈ నెల 14 వరకు జరుపుతున్న వివిధ కేటగిరీల్లో సింగిల్స్, డబుల్స్ మ్యాచులు నిర్వహిస్తున్నారు.

ఐజీ నితీ శేఖర్‌కు జ్ఞాపిక ఇస్తున్న గంజాం ఎస్పీ సుభేందు కుమార్ పాత్ర్

డబుల్స్ మ్యాచులో పోలీసుల ఆట

యూఐపీఎం ప్రపంచ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులకు పతకాలు

పతకాలతో క్రీడాకారులు. చిత్రంలో జట్టు అఫీషియల్స్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: దక్షిణాఫ్రికాలో ఈ నెల 8 నుంచి 13 వరకు జరుగుతున్న యూఐపీఎం ప్రపంచ క్రీడల్లో రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఇందులో బుధవారం నిర్వహించిన అండర్-19 వ్యక్తిగత, బృంద కేటగిరీల విభాగంలో రాష్ట్ర క్రీడాకారులు అమియకుమార్ ప్రధాన్, ప్రణబ్ దాస్ రెండో రజత పతకం, రాజ్‌గురు సూర్యాంశు మహాపాత్ర్ కాంస్య పతకం గెలుచుకున్నట్లు రాష్ట్ర క్రీడాశాఖ 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది.

గోపాల్‌జీ విగ్రహాల పునః ప్రతిష్ఠ

గోపాల్‌జీ అష్టధాతిక విగ్రహాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సోన్‌పూర్ జ్ఞాన కేంద్రంలో గురువారం గోపాల్ జీ ఆలయంలో విగ్రహాల పునః ప్రతిష్ఠ కార్యక్రమం జిల్లా పాలనాధికారి నృపరాజ్ సాహు ఆధ్వర్యంలో జరిగింది. 42 ఏళ్ల క్రితం (1983లో) గోపాల్ జీ ఆలయంలోని రాధాకృష్ణులు, ఇతర అష్టధాతు విగ్రహాలు 12 చోరీ అయ్యాయి. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టింది. దిల్లీ విమానాశ్రయంలో నిందితులను అరెస్టు చేసిన అధికారుల విగ్రహాలు స్వాధీనం చేసుకున్నారు. ఇవి భువనేశ్వర్‌లోని సీబీఐ కార్యాలయం స్టోర్ గదిలో ఉంచారు. ఇవి సోన్‌పూర్ ఆలయానికి తేవడానికి దేవదాయ శాఖ కోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది. పాలనాధికారి నృపరాజ్ చొరవతో విగ్రహాలు సోమవారం సోన్‌పూర్‌కి చేరుకోగా బుధవారం నుంచి పునః ప్రతిష్ఠ వేడుకలు ప్రారంభం కాగా గురువారం పూర్ణాహుతి నిర్వహించారు.

బాల్య వివాహాలు నేరం

వేదికపై హరిహరపాఢి, రతన్ ప్రధాన్, రాజేశ్వరిరెడ్డి, సంతోష్

గోపాల్‌పూర్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, అవగాహనలేని పెళ్లిళ్లు భవిష్యత్తులో ఇబ్బందులకు గురి చేస్తాయని, దీనిపై ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని గంజాం జిల్లా శిక్షణ శిబిరాల సమన్వయకర్తలు హరిహరపాఢి, రతన్ ప్రధాన్, ఎస్.రాజేశ్వరిరెడ్డి, ఇన్‌ఛార్జి పంచాయతీల అధికారి సంతోష్‌కుమార్ బెహరాలు కోరారు. గురువారం గోపాల్‌పూర్ పరిధిలోని రొంగాయిలొండ సమితి కార్యాలయంలో బాల్య వివాహాలు లేని గ్రామం, అన్న అంశంపై శిక్షణ శిబిరం జరిగింది.

రాష్ట్ర క్రికెట్ ఛాంపియన్‌గా గజపతి జట్టు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: జాజ్‌పూర్ జిల్లాలో జరుగుతున్న 69వ క్రికెట్ పోటీల్లో గజపతి జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. గురువారం జాజ్‌పూర్-గజపతి జట్ల మధ్య తుది పోరులో గజపతి జట్టు విజయం సాధించింది. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేయగా, జాజ్‌పూర్ జట్టు 7 వికెట్లు కోల్పోయి 166 పరుగులకే పరిమితమైంది. జిల్లా విద్యాశాఖాధికారి మాయాధర్ సాహు మాట్లాడుతూ ఈ విజయం జిల్లాకు ఎంతో గర్వకారణమని కోచ్‌తోపాటు క్రీడాకారులను అభినందనలు తెలియజేశారు. ● గజపతి జిల్లా గుసాని సమితి బొమ్మిక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న క్రీడా వార్షిక పోటీలు గురువారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి సమితి అభివృద్ధి అధికారి గౌరచంద్ర పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న అతిథులు

13, 14 తేదీల్లో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అథ్లెటిక్స్ సంఘం (జీడీఏఏ) ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో 62వ గంజాం జిల్లా అథ్లెటిక్స్ పోటీలు జరుగనున్నాయి. జీడీఏఏ ప్రధాన కార్యదర్శి జె.కామేశ్వరరావు గురువారం సాయంత్రం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ స్థానిక మహత్మాగాంధీ క్రీడామైదానంలో రెండు రోజులు నిర్వహించనున్న ఇందులో జిల్లాలోని వివిధ సమితులు, క్రీడా సంస్థలు, క్లబ్‌లకు చెందిన జూనియర్, సీనియర్ పురుషులు, మహిళా క్రీడాకారులు వివిధ అంశాల్లో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు సంబంధిత పత్రాలతో మైదానంలోని జీడీఏఏ కార్యాలయంలో ఉదయం, సాయంత్రం వేళల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు.

నేడు జిల్లా బాక్సింగ్ ఎంపిక శిబిరం

18, 19 తేదీల్లో జరుగనున్న రాష్ట్రస్థాయి ఎలైట్ పురుషులు, మహిళా బాక్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు గంజాం జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు జీడీఏఏ కార్యదర్శి కామేశ్వరరావు చెప్పారు. ఇందుకోసం శుక్రవారం స్థానిక మహత్మాగాంధీ క్రీడామైదానంలో జట్టు క్రీడాకారుల ఎంపిక శిబిరం జరగనుంది. స్థానిక మహత్మాగాంధీ క్రీడా మైదానంలో ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా ఆర్.ఉదయగిరి సమితి రామగిరి గ్రామ ప్రాంతంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఆమా ఒడిశా, సంబాద్ తరఫున గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 14 యూనిట్ల రక్తం సేకరించారు.

డీహెచ్‌హెచ్‌లో కార్యకల్ప్ బృందం పర్యటన

జయపురం, న్యూస్‌టుడే: జయపురం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో గురువారం మల్కాన్‌గిరి డీహెచ్‌హెచ్ కార్యకల్ప్ బృందం పర్యటించింది. బృందంలో ఏడీహెచ్‌వో డాక్టర్ సౌభాగ్య రన్‌సింగ్, ఆసుపత్రి మేనేజర్ బిశ్వజిత్ ప్రధాన్ సన్‌క్షమర్ గౌడ్ ఆసుపత్రిలో వివిధ వార్డుల్లో పర్యటించి పరిశుభ్రత, వైద్య సేవలు పర్యవేక్షించారు. ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ అక్షయ్ రత్, కర్మచారుల నిపుణుడు డాక్టర్ జయబాబు, డాక్టర్ సత్యజిత్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

చౌయితి ముగింపు వేడుకలు

సంప్రదాయ దుస్తులతో ఆదివాసీలు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే; రాయగడ జిల్లా కల్యాణసింగపూర్ సమితిలో 2025 చౌయితి వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా స్థానిక సమితి మైదానంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక బృందాల స్టాల్స్‌ను జిల్లా పరిషత్ ఛైర్మన్ సరస్వతి మాఝి ప్రారంభించారు.

తదుపరి ఉత్తర్వుల వరకు అరెస్టు చేయొద్దు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంఝర్ జిల్లా నందిపడ రాణా ప్రాంతానికి చెందిన నీలకంఠ మహాకుడ్, మానస్ బెహెరాలను తదుపరి ఆదేశాల వరకు అరెస్టు చేయరాదని హైకోర్టు కేంద్రపడ పోలీసులను బుధవారం ఆదేశించింది. నవంబరు 13న కేంద్రపడ సదర్ పోలీసులు కేంఝర్ పోలీసు కస్టడీలో ఉన్న 11 మందిని బలవంతంగా నీలకంఠ, మానస్‌లు ఈడ్చుకెళ్లారు. ఇది వర్గసంఘర్షణమైంది. ఈ నేపథ్యంలో వీరిద్దర్నీ అరెస్టు చేయడానికి పోలీసులు సన్నద్ధం కాగా హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానంలో తదుపరి విచారణ ఈ నెల 22న జరగనుండగా అంత వరకు అరెస్టు చేయరాదని న్యాయస్థానం సూచించింది.

జయపురంలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు

మాట్లాడుతున్న క్రైస్తవ విశ్వాసులు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో గురువారం ప్రీ-క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ బ్రజానంద్ నాగ్, సత్యదాస్ మహానందియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ శామ్యూల్ జోసఫ్, డాక్టర్ జాన్ సి.వర్గీస్ హాజరై ప్రార్థనలు చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి రబీనారాయణ నందా, ఎమ్మెల్యే తారా ప్రసాద్ దాస్, మాజీ కౌన్సిలర్ బాలారామ్ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ వారోత్సవాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సమితిలోని సరస్వతి శిశు విద్యామందిర్‌లో స్వదేశీ వారోత్సవాల సందర్భంగా గురువారం ఆహార ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. శిశు మందిర్ కార్యదర్శి ప్రకాష్‌పాత్ర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇళ్ల నుంచి తీసుకువచ్చిన ఆహారాన్ని ప్రదర్శించగా, ఉత్తమ ఆహారాలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రియ అధ్యక్షత వహించారు.

ఆహార ప్రదర్శనలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అలరించిన జిల్లా స్థాయి పోటీలు

కొరాపుట్, న్యూస్‌టుడే: లోకోత్సవం పరబ్ ఉత్సవాలు తుది దశకు చేరుకుంది. జిల్లా స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక సాంస్కృతిక అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పోటీలను ప్రారంభించిన పురపాలక ఛైర్మన్ లలిత రంజన్ సేథ్ పంచాయతీ, సమితి స్థాయిల నుంచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బృందాల కళాకారులను అభినందించారు తెలిపారు.

సంప్రదాయ గదబ నృత్యం ప్రదర్శించిన చిన్నారులు

సవర భాష పండితుడు దిగాత్మి మృతి

దిగాత్మి గొమాంగో (పాత చిత్రం)

రాయగడ, న్యూస్‌టుడే: లిపిలేని భాషకు లిపి కూర్చిన సవర భాష లిపి రూపకర్త, సొర పండితుడు మంగాయ్ గొమాంగో కుమారుడు దిగాత్మి గొమాంగో(58) మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మార్చిగుడ గ్రామంలోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి పలువురు నివాళులర్పించారు.

న్యాయం చేయండి

భువనేశ్వర్ గాంధీ మార్గ్‌లో ఆశా సేవికల ఆందోళన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పుట్టుక నుంచి మరణాల వరకూ ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న తమకు న్యాయం చేయాలని ఆశా సేవికలు వేలాదిమంది గురువారం భువనేశ్వర్‌లోని గాంధీ మార్గ్‌లో ఆందోళన చేశారు. తమ 15 డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. నెలకు రూ.26 వేలు వేతనం, ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు, చనిపోతే రూ.10 లక్షలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయాలన్నది వీరి ప్రధాన డిమాండు.

మహిళలపై వేధింపులు చట్టరీత్యా నేరం

లక్ష్మీ, రంజితలను సత్కరిస్తున్న కలెక్టర్ మనోజ్

కొరాపుట్, న్యూస్‌టుడే: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులపై గిరిజన గ్రామాల్లో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న కార్యకర్తలు లక్ష్మీ, రంజితలను పాలనాధికారి మనోజ్‌సత్యవాన్ మహాజన్ సత్కరించారు. ● జిల్లాలో పరబ్ ముఖ్య ఉత్సవాలు నిర్వహించే ఛాపర్ గ్రామంలో ఉత్సవ ప్రాంగణం తుది మెరుగులు దిద్దుకుంటోంది.

వ్యర్థాల నిర్వహణపై అవగాహన

విద్యార్థులతో కుల్దీప్ తదితరులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఘన వ్యర్థాల నిర్వహణపై పురపాలక అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం స్థానిక ఒంటారిగుడలోని సూక్ష్మ ఎరువుల తయారీ కేంద్రం, వ్యర్థాల నిర్వహణ ప్లాంటులను సెయింట్ జేవియర్స్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా పురపాలక ఈవో కుల్దీప్‌కుమార్, ఇతర సిబ్బంది విద్యార్థులకు కేంద్రంలో వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ఏవిధంగా సంపదగా మారుస్తున్నారన్న అంశంపై విద్యార్థులకు వివరించారు.

నిరాశ్రయులకు ఆశ్రయ కేంద్రాల ఏర్పాటు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: చలికాలంలో నిరాశ్రయులైన ప్రజల కోసం పురపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆశ్రయ కేంద్రాల (నైట్ షెల్టర్)ను ఏర్పాటు చేశారు. గత పది రోజులుగా సిమిలిగుడ, సునాబెడ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోవడంతో చలి తీవ్రత అధికమైంది. నిరాశ్రయుల ఇబ్బందుల దృష్ట్యా వెంటనే పట్టణంలో ఇవి ఏర్పాటు చేశామని పురపాలక సంస్థ అధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్ర్ తెలిపారు.

పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కేంద్రం

5-ఇ బోధన పద్ధతిలో పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు, పీజీ కౌన్సిలర్ ఛైర్‌పర్సన్ తదితరులు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని విక్రమ్‌దేవ్ విశ్వవిద్యాలయంలో బీఈడీ విభాగ అధికారి డాక్టర్ మనోరంజన్ ప్రధాన్ నేతృత్వంలో ప్రొఫెసర్ లోకేష్ ప్రధాన్ రచించిన '5-ఇ మోడల్ డెవలపింగ్, 5-ఇ టీచింగ్ మెథడాలజీపై పాఠాలు అందించడం' అనే ఆంగ్ల పుస్తకాన్ని గురువారం విడుదల చేశారు. ఇందులో వివిధ పరిశోధన ఆధారిత డేటా ఉంది. రిజిస్ట్రార్ మహేశ్వర్ చంద్రనాయక్, పీజీ కౌన్సిల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ప్రశాంత్‌కుమార్ పాత్ర్ పుస్తకావిష్కరణ చేసి, అందులో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు.

ఆధునిక వ్యవసాయంతో లాభాలు

రాయగడ, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలతో వ్యవసాయం చేయడంతో అధిక దిగుబడి సాధించి, లాభాలు పొందొచ్చని గుణుపురం పురాధ్యక్షురాలు మమత గౌడ్ అన్నారు. బుధవారం గుణుపురం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల మైదానంలో జిల్లా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన యంత్ర పరికరాల ప్రదర్శనలో ప్రసంగించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దివ్యశ్వరూప్ పండా, శాస్త్రవేత్త ప్రశాంత్‌కుమార్ పండా, ఈఈ సంతోష్ మిశ్ర పాల్గొన్నారు.

రైతును సత్కరించి జ్ఞాపిక అందిస్తున్న అతిథి

ధాన్యం కొనుగోలు సక్రమంగా చేపట్టాలి...

ధాన్యం రాశుల వద్ద రైతులతో ఎమ్మెల్యే రూపేష్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలును ఎలాంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి ఆదేశించారు. బుధవారం ఖరడ గ్రామం వద్ద రైతులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ● జిల్లాలోని కాశీనగర్, గుమ్మ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా ఏనుగులు పంటను, ఇళ్లను ధ్వంసం చేస్తున్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి గురువారం ఆయా ప్రాంతాల్లో పరిశీలించారు. బాధితులతో మాట్లాడుతూ వారికి అండగా ఉంటామని తెలిపారు.

'సమస్య వాడది.. పరిష్కారం మనది' పథకం శుభారంభం

కొత్త పథకాన్ని ప్రారంభిస్తున్న కల్యాణి ఘోష్ తదితరులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం 'సమస్య వాడది.. పరిష్కారం మనది' అనే నూతన సంక్షేమ పథకాన్ని రెండు నెలల కిందట ప్రకటించింది. ఈ పథకం కింద వార్డుల్లో ఉండే సమస్యలను వార్డు ప్రజలు గుర్తించడం కౌన్సిలర్ దృష్టికి తీసుకొస్తారు. ప్రభుత్వం ఇందుకు నిధులు మంజూరు చేస్తుంది. ఖరగ్‌పూర్ 35 వార్డుల్లో 270 బూత్‌లకు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసింది. రూ.10 లక్షలు ప్రతి బూత్‌కు ఖర్చు చెయ్యాలని నిర్ధారణకు వచ్చారు. దీనికోసం ఓ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కల్యాణి ఘోష్ నిధులు విడుదల చేసినట్లు ప్రకటించారు.

ఊలు దారాలే జీవనాధారాలు

టిబెట్ మార్కెట్‌లో ఊలు దుస్తుల అమ్మకాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: శీతాకాలం రాకతో గేట్ బజార్ మార్కెట్ దగ్గరలో ఊలు దుస్తుల అమ్మకాలు టిబెట్ మార్కెట్‌లో దర్శనమిస్తున్నాయి. 90 రోజులు ఈ మార్కెట్ ఉంటుంది. టిబెట్ నుంచి ఉలెన్ దుస్తులు తీసుకువచ్చి వ్యాపారాలు చేస్తారు. 42 స్టాల్స్ ఈ సంవత్సరం ఏర్పాటయ్యాయి. స్థానికులు తమకు ఎంతో సహకరిస్తారని, తమ సరకును నమ్మకంగా కొనుగోలు చేస్తారని వీరు చెబుతున్నారు. వీరందరూ సరకు ఒకే ధరకు విక్రయించడం వీరి ఐక్యతకు నిదర్శనం.

అన్‌మోల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు

బహుమతితో అన్‌మోల్ ఎక్కా

బ్రహ్మపుర క్రీడలు: చెన్నైలోని మేయరు రాధాకృష్ణన్ మైదానంలో జరిగిన ఎఫ్ఐహెచ్ పురుషుల జూనియర్ హాకీ ప్రపంచ కప్ పోటీల్లో భారత్ జట్టు కాంస్య పతకం గెలుచుకుంది. బుధవారం జరిగిన మ్యాచులో భారత్ జట్టు అర్జెంటీనాతో ఆడి ఓడిపోయి మూడోస్థానంలో నిలిచింది. భారత తరఫున ఉత్తమంగా ఆడిన ఒడిశా క్రీడాకారుడు అన్‌మోల్ ఎక్కా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచు' బహుమతి అందుకున్నారు.

జాతీయ స్థాయి విజ్ఞాన పోటీలకు ఎంపికైన ఓయిషికి

పురస్కారం అందుకుంటున్న ఓయిషికి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ క్యాంపస్‌లోని పీఎం కేంద్రీయ విద్యాలయంలో రీజనల్ స్థాయి 53వ బాల విజ్ఞాన సదస్సు బుధవారం సాయంత్రం బహుమతి ప్రదానోత్సవం విజయవంతంగా ముగిసింది. ఈ పోటీలలో ఐఐటీ కేంద్రీయ విద్యాలయం విద్యార్థిని ఓయిషి ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి విజ్ఞాన సదస్సుకు ఎంపికైంది. ఆచార్య సుధా గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ముండేయి ఉత్సవం ప్రారంభం

జయపురం, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లాలో ముండేయి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం నవరంగపూర్ సమితి స్థాయిలో ఈ ఉత్సవాలు ప్రారంభం కాగా బొతరసివునా గ్రామంలో ఉన్న బాబాసిద్ధేశ్వర పీఠం వద్ద పూజలు నిర్వహించారు.

తండ్రిని హత్య చేసిన వ్యక్తి అరెస్టు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్ కొనేందుకు డబ్బులు ఇవ్వలేదని తన తండ్రినే కొడుకు హత్యచేసిన ఘటన రాయగడలోని కైలాస్‌పూర్ పంచాయతీ లాలిబి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసు అధికారి ఉమాకాంత్ సాహు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమ కద్రక(55)ని అతని కొడుకు ఉదయ్ కద్రక(20) సెల్‌ఫోన్ కొనడానికి మంగళవారం డబ్బులు అడిగాడు. తన దగ్గర డబ్బులు లేవని తండ్రి తెలిపాడు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. అనంతరం భీమ పొలానికి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి సమయంలో ఉదయ్ పొలానికి వెళ్లి నిద్రలో ఉన్న తండ్రిని గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. బుధవారం ఉదయం మృతదేహాన్ని తగలబెట్టేందుకు ఏర్పాట్లు చేస్తుండగా కొంతమంది చూడటంతో అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో భీమ కద్రక భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు ఉదయ్‌ను అరెస్టు చేశారు.

విద్యార్థి మృత్యువాత



జయపురం, న్యూస్‌టుడే: పాఠశాల నిర్వహణ కమిటీ నిర్లక్ష్యంతో బాలుడు మృతిచెందినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కొరాపుట్ జిల్లా కొట్పాడు సమితి ఘుమర పంచాయతీ డామణహండి ఆదర్శ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి శ్రీరామ్ భుమియా(12)కు నవంబర్ 24 జ్వరం వచ్చింది. రెండు రోజుల తరువాత ఆ విషయాన్ని పాఠశాల సిబ్బంది తల్లి పద్మకు తెలియజేశారు. వెంటనే వారు జయపురంలో ఉన్న జిల్లా ప్రధానాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. పాఠశాల నిర్వహణ కమిటీ నిర్లక్ష్యంతోనే తమ కుమారుడు చనిపోయాడని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

ఏనుగు దాడిలో మహిళ మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఏనుగు దాడి చేయడంతో మహిళ దుర్మరణం చెందిన ఘటన బొలంగీర్‌లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. అటవీశాఖ వర్గాల సమాచారం మేరకు.. తురెకేలా పోలీస్‌స్టేషన్ పరిధి సన్నొబంకి గ్రామంలోకి ఓ గజరాజు చొరబడింది. ఓ ఇంటిని ధ్వంసం చేసిన కరిరాజు అందులో నిద్రిస్తున్న మండర్ పుతేల్‌పై దాడి చేయడంతో ఆమె ఘటనా స్థలంలోనే మృతి చెందింది. సమాచారం అందుకున్న అటవీ సిబ్బంది చేరుకొని మృతదేహాన్ని పరీక్షకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో పాత్రికేయుడి కన్నుమూత

జయపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో పాత్రికేయుడు మృతి చెందిన ఘటన నవరంగపూర్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. డాబుగావ్ సమితికి చెందిన అశోక్ పొలాయి(39) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా డాబుగావ్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఆయనను ఢీకొట్టింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

బావిలో పడి ఒకరు..



జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగూడ సమితికి చెందిన సమాజ సేవకుడు త్రినాథ్ పాత్ర్ (72) బావిలో పడి గురువారం మృతి చెందాడు. త్రినాథ్ ప్రతి రోజు మాదిరిగా స్నానం చేసేందుకు బావి దగ్గరకు వెళ్లాడు. స్నానం చేస్తుండగా కాలు జారి అందులో పడిపోయాడు. స్థానికులు బయటకి తీసి ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

విస్ఫోటన సామగ్రి స్వాధీనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్ జిల్లా రవుర్కెలా నగర పరిధిలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) గురువారం ఒక క్వారీలో 4 వేల కిలోల పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసింది. అధికార వర్గాలు తెలిపిన సమాచారం మేరకు స్వాధీనమైన సామగ్రిలో ప్రమాదకరమైన 200 పేడులు పదార్థాల ప్యాకెట్లు ఉన్నాయి. పట్టుబడిన వారికి మావోయిస్టులతో లింకులు న్నాయా? అన్నదానిపై దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపాయి.

ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అస్కా ఠాణా పరిధిలో ఓ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడికి గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని ఉపాధ్యాయుడ్ని కాపాడి ఠాణాకు తరలించారు. బాధిత బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

యువకుడిపై చాకుతో దాడి

గంజాం జిల్లా అస్కా ఠాణా పరిధిలో అల్లిపూర్ పంచాయతీలోని గబనాళ కల్వర్టు వద్ద గురువారం ద్విచక్ర వాహనంపై వస్తున్న సాగర్ గౌడ (28) అనే యువకుడ్ని కొందరు అటకాయించి, ఆయనపై చాకుతో దాడి చేసి పరారయ్యారు. గాయపడ్డ గౌడను స్థానికులు అస్కా ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు. పాతకక్షల వల్ల ఈ దాడి జరిగినట్లు తెలిసింది. ఈ ఘటనపై వివరాలు ఆరా తీస్తున్నారు.

ఔషధ దుకాణంలో మద్యం విక్రయాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భద్రక్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ కూడలి పరిధిలో ఒక ఔషధాల దుకాణంలో మద్యం విక్రయాలు జరుగుతున్న వైనం గురువారం వెలుగులోకి వచ్చింది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ భద్రక్ సదర్ ఠాణా పోలీసులతో మందుల షాపు లైసెన్సు పరిశీలనకు వచ్చారు. తనిఖీలో 7 పెట్టెల్లో మద్యం సీసాలు గుర్తించారు. దుకాణం యజమానిని అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దీపక్ జెనా మాట్లాడుతూ తమ పరిశీలనలో 2022 నుంచి మద్యం దుకాణాల లైసెన్సు రెన్యువల్ కాలేదన్నారు.

చిరుత పిల్ల మృతిపై వివాదం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ మినీ జంతు ప్రదర్శనశాలలో ఉన్న మూడు పులి పిల్లల్లో ఒకటి చనిపోయింది. దీనికి జూ అధికారులే కారణమని పలువురు ఆందోళన చేశారు. అటవీశాఖ అధికారులు దీనిపై ఒక కమిటీని వేశారు.

కత్తితో దాడి.. బాలుడి అరెస్టు

జయపురం, న్యూస్‌టుడే: బాలుడిపై కత్తితో దాడి చేసిన కేసులో జయపురం పోలీసులు మరో బాలుడు(17)ను గురువారం అరెస్టు చేశారు. ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో ఇద్దరు బాలురు బుధవారం సారా తాగేందుకు వెళ్లారు. అక్కడ ఒకరి డబ్బులు మరొకరు ఇవ్వాలని డిమాండ్ చేయగా అందుకు ఒకరు నిరాకరించారు. దీంతో డబ్బులు ఇవ్వని బాలుడి మెడపై కత్తితో నరికాడు. బాలుడికి ప్రస్తుతం కొరాపుట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేసి జువెనైల్‌కు తరలించారు.

చోరీ కేసులో మరొకరు..

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: స్థానిక గేట్ బజార్‌లో ఓ దుకాణంలో చోరీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు పట్టణ పోలీసు అధికారి పార్థసారథిపాల్ బుధవారం రాత్రి ప్రకటించారు. నిందితుడి పేరు ఆకాశ్‌నాయక్‌గా తెలిపారు. ఆయన నుంచి రూ.21,430 నగదు, దుకాణంలో చోరీ చేసిన సరకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బోల్తాపడిన ఎల్పీజీ ట్యాంకరు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఎల్పీజీ(గ్యాస్) ట్యాంకరు అదుపుతప్పి రహదారిపై బోల్తా పడిన ఘటన కలహండిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..విశాఖపట్నం నుంచి బొలంగీర్‌కు వెళ్తున్న వాహనం బంజారి ఘాట్ వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఛాటికుడ, సికెరకుపా మధ్య జరిగిన ఈ ప్రమాదంలో చోదకునికి తీవ్ర గాయాలవడంతో జిల్లా కేంద్రాసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. జిల్లా యంత్రాంగం ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చింది.

కెమెరాకు చిక్కిన వేటగాళ్లు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సిమిలిపాల్ దక్షిణ వన్యప్రాణి డివిజన్ పరిధిలో అమర్చిన ట్రాప్ కెమెరాలు ఐదుగురి వేటగాళ్లను పట్టించాయి. అటవీశాఖ వర్గాల సమాచారం మేరకు.. జెనాబిల్ రేంజ్ జొడిదార్ గ్రామానికి చెందిన ఐదుగురు నిందితులు వన్యప్రాణులను వేటాడుతూ కెమెరాకు చిక్కారు. దీంతో వారి చిత్రాల ఆధారంగా గ్రామానికి చేరుకున్న అటవీ సిబ్బంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో బర్సింగ్‌హో, చరణ్ హో, ఛాలెహో, సాగర్ హో, సుక్రో హో ఉన్నారు. వీరి నుంచి చేతి తయారీ తుపాకీ, వలలు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు.

(c) eenadu

నీటి గంట.. మోగక తంటా

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు ప్రవేశ పెట్టిన నీటి గంట కార్యక్రమం సక్రమంగా అమలు కావడం లేదు. పర్యవేక్షణ లోపాలతో ఇది ఎక్కడా మోగడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలతో తగినంత నీరు తాగించి పలు రుగ్మతలు దూరం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.

★ ఇది ఐదేళ్ల కిందట వరకు పక్కాగా అమలయ్యేది. కొవిడ్ సమయంలో మరుగునపడింది. మరో వైపు పాఠశాలల్లో శుద్ధి చేసిన నీరు సక్రమంగా అందడం లేదు. ప్రభుత్వంతోపాటు దాతలు, పలు స్వచ్ఛంద సంస్థలు బడుల్లో నీటి శుద్ధి యంత్రాలు అమర్చినా అనేక చోట్ల అవి పనిచేయక నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు ఇంటి నుంచే నీటి సీసాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

ఇంటి నుంచి తెచ్చుకున్న సీసాలతో భోజనం చేస్తున్న విద్యార్థులు

ఇదీ పరిస్థితి..: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాల్లో 30,597 మంది విద్యార్థులు చదువుతున్నారు. వాస్తవంగా తగినంత మోతాదులో నిర్ణీత సమయం ప్రకారం నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. పాఠశాలలో ఉదయం, మధ్యాహ్నంతో పాటు స్వల్ప విరామ సమయంలో విద్యార్థులు నీరు తాగేలా చర్యలు చేపట్టాలి. ఉదయం 10, 11.15 గంటలు, మధ్యాహ్నం 2 గంటలు, చివరగా 3 గంటలకు నీటి గంట విధానాన్ని అమలు చేయాలని విద్యారంగ నిపుణులతోపాటు వైద్యులు సూచిస్తున్నారు.

అమలయ్యేలా చర్యలు

పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యంతో బడి గంట కార్యక్రమాన్ని సరిగా అమలు చేయడం లేదు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బడి గంట పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– ధనంజయ మజ్జి, ఎంఈవో, కవిటి

నియోజకవర్గ వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
కవిటి	102	8,169
ఇచ్ఛాపురం	70	9,943
కంచిలి	101	5,973
సోంపేట	79	6,512

ఒడియా చదువులకు ఉత్కళ్ గ్రహణం

వాలంటీర్ల నియామకంపై అనిశ్చితి

న్యూస్‌టుడే, సోంపేట

జిల్లాలో ఒడియా పాఠశాలలకు ఒడిశా ప్రభుత్వం అందించే ప్రోత్సాహకానికి ఉత్కళ్ సమాజ్ వ్యవహారం ఆటంకంగా మారింది. వాలంటీర్లకు గౌరవభృతి, ఇతర బకాయిలు చెల్లించకపోవడంతో ఈ ఏడాది నియామకాలు జరగలేదు. ఉపాధ్యాయుల కొరత ఏర్పడి తరగతుల నిర్వహణకు ఇబ్బందులు నెలకొన్నాయి.

గౌరవ భృతికి దూరం

☛ కొవిడ్ సమయంలో ఒడిశాలోని పాఠశాలలు మూతపడటంతో 2021-22కు సంబంధించి గౌరవభృతి చెల్లించే విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. ఆ సమయంలో ఇక్కడి బడుల్లో వాలంటీర్లు తరగతులు నిర్వహించారని వివరాలు అందజేయడంతో పరిశీలించి చెల్లిస్తామని అక్కడి అధికారులు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు సొమ్ము మంజూరు చేయలేదు.

☛ ఒడిశా ప్రభుత్వ సహకారంతో ఉత్కళ్ సమాజ్ నియమించే వాలంటీర్లకు నెలకు రూ.3 వేలు చొప్పున గౌరవభృతి అందిస్తున్నారు.

☛ 2022-23 నుంచి గౌరవభృతి రూ.6 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నప్పటికీ 2023-24 వరకు రెండేళ్ల పాటు పాత జీవో ప్రకారమే చెల్లించారు.

☛ 2024-25కు సంబంధించి గౌరవభృతి పూర్తిగా అందలేదు. రెండేళ్లకు సంబంధించి సొమ్ము రాకపోగా మరో రెండేళ్లకు సంబంధించి పెంచిన మొత్తం చెల్లించలేదు.

☛ ప్రస్తుత విద్యా సంవత్సరంలో వాలంటీర్లను కొనసాగించాలని అనుమతి వచ్చినప్పటికీ బకాయిలు చెల్లించిన తర్వాతే పని చేస్తామని వారు స్పష్టం చేయడంతో పిల్లల చదువులకు ఇబ్బందులు నెలకొన్నాయి.

కంచిలి మండలం డీజీపురంలో సబ్జెక్టు టీచర్ లేకపోవడంతో ఖాళీగా ఉన్న విద్యార్థులు

☛ నిధులు విడుదలైన తర్వాతే వాలంటీర్లను నియమించాలని ఉత్కళ్ సమాజ్, ఏపీ ఒడియా ఉపాధ్యాయుల సంఘం, ఒడియా డీఐ నిర్ణయించారు.

☛ అధికార పార్టీకి అనుబంధంగా ఉన్న ఓ సంఘం ఉత్కళ్ సమాజ్‌పై అవినీతి ఆరోపణలు చేయడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ వ్యవహారంపై ఒడిశా ప్రభుత్వం విద్యాశాఖ డివిజనల్, బ్లాక్ అధికారులతో విచారణ కమిటీ నియమించింది.

☛ గణితం, బయాలజీ, ఫిజిక్స్, ఎన్‌ఎస్ సబ్జెక్టుల పరంగా 28 బ్లాక్ లాగ్ పోస్టులు భర్తీ కాలేదు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో తరగతుల నిర్వహణ ఇబ్బందికరంగా మారింది.

☛ ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట, మందస, మెళియాపుట్టి, పాతపట్నం, భామిని, కొత్తూరు తదితర మండలాల పరిధిలో వాలంటీర్లను నియమించకపోవడంతో సమస్యలు తలెత్తున్నాయి. ఈ విషయమై జిల్లా ఒడియా ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ చౌదరిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా నిధులు మంజూరైతే వాలంటీర్లను నియమిస్తామని తెలిపారు.

☛ రెండు నెలలుగా ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం నియోజకవర్గాల పరిధిలోని ఒడియా పాఠశాలల్లో విచారణ చేపట్టారు.

జిల్లాలో ఒడియా ఉన్నత పాఠశాలలు 33 ప్రాథమికోన్నత 11 ప్రాథమిక 127 ఏకోపాధ్యాయ 39 విద్యార్థులు 8,500 ఉత్కళ్ సమాజ్ నియమిస్తున్న వాలంటీర్లు: 130

బాలికా నేర్చుకో.. భవితను తీర్చిదిద్దుకో

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో నాణ్యమైన బోధనతోపాటు వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో బాలికలకు ఉపకరించే వృత్తివిద్య కోర్సులను అమలు చేస్తున్నారు. స్వయం ఉపాధి దిశగా సాగి, జీవితంలో ఆర్థిక స్వావలంబన సాధించేలా విద్యార్థినులను తీర్చిదిద్దుతున్నారు. బాలికలు కూడా ఈ కోర్సులు నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో 25 కేజీబీవీలుండగా 20 విద్యాలయాల్లో ఆరు రకాల వృత్తివిద్యల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఏపీసీ అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి.వేణుగోపాల్ తెలిపారు.

★ ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో ఇచ్ఛాపురం, కంచిలిలో ఆహారం, పానీయాలు, సోంపేట, మందసలో బ్యూటీ అండ్ వెల్‌నెస్ శిక్షణ ఇస్తున్నారు. కవిటి (బల్లిపుట్టుగ)లో ఐటీ, ఐటీఈఎస్ కోర్సుల్లో తర్ఫీదు ఇస్తున్నారు. ఆయా పాఠశాలల్లో 9 నుంచి ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం వరకు చదువుతున్న బాలికలు ఈ శిక్షణను పొందుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక శిక్షకురాలిని నియమించారు.

కోడిగుడ్డుతో అల్పాహారం తయారీ శిక్షణలో బాలికలు

★ పదో తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతోపాటు వృత్తివిద్య కోర్సులకు సంబంధించిన పరీక్షలు ఉంటాయి. ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వ ప్రత్యేకంగా ప్రశంసాపత్రాలు అందిస్తుంది. సెలవుల్లో బయట సంస్థల్లో ఇంటర్న్‌షిప్ కల్పించి, స్టైఫండ్ ఇప్పిస్తారు.

మంచి కోర్సులు

వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆగిపోయిన బాలికలను తిరిగి చదివించేందుకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు తోడ్పడుతున్నాయి. వీరికి చదువుతో పాటు భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా వృత్తివిద్య కోర్సులు సహకరిస్తున్నాయి. ఇచ్ఛాపురంలో శిక్షణ పొందుతున్న బాలికలు చక్కగా నేర్చుకుని, ఆయా పదార్థాలను తయారుచేసి, ప్రదర్శిస్తున్నారు. – డా.పొన్నాడ శిరీష, ఎస్‌వో, కేజీబీవీ, ఇచ్ఛాపురం

స్వయం ఉపాధికి ఊతం.. విద్యార్థినులు చదువుకునే సమయంలో పొందిన వృత్తివిద్య ప్రశంసాపత్రాలు రానున్న రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు పొందేందుకు ఉపకరిస్తాయి. ప్రభుత్వం స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పేందుకు రాయితీతో కూడిన రుణాలు కల్పిస్తోంది. ఆ విధంగా కూడా సంస్థలు స్థాపించి, మరికొందరికి ఉపాధి కల్పించే వీలుంటుంది. – పి.వేణుగోపాల్, అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త, ఏపీసీ, శ్రీకాకుళం

చందనమూర్తి.. చల్లని స్వామి

సీతానగరం మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధిలోని లక్ష్మీనరసింహుడు గురువారం చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యుల ఆధ్వర్యంలో మూల విరాట్‌ను 8 కిలోల చందనంతో అలంకరించారు. ఈనెల 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. న్యూస్‌టుడే, సీతానగరం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని కల్యాణి పాఠశాల ప్రిన్సిపల్ బిందుమాధవి అన్నారు. పర్యావరణం కాపాడడానికి మేము సైతం అంటూ పాఠశాల విద్యార్థులు గురువారం పుక్కళ్లపాలెం బీచ్‌లోని చెత్తనంతా ఒక చోట పోగు చేసి కాల్చి వేశారు. ఇక్కడికి ఇచ్ఛాపురం, సోంపేట మండలాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని, వారికి ఇబ్బందులు కలగకుండా సరుగుడు తోటలు, బీచ్‌ను శుభ్రం చేసినట్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుక్కళ్లపాలెం బీచ్‌లో చెత్త సేకరిస్తున్న విద్యార్థులు

సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖాధికారి కృష్ణంరాజు

భాషలన్నింటినీ కాపాడుకోవాలి

సోంపేట, న్యూస్‌టుడే: భాష ఏదైనా భావం ఒకటే అనే స్ఫూర్తితో భాషలన్నింటినీ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. గురువారం సోంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ భాషల దినోత్సవం ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సుబ్రహ్మణ్యం భారతి జన్మదినం సందర్భంగా నిర్వహించే జాతీయ భాషల దినోత్సవంలో ఒడియా డీఐ దుర్గాప్రసాద్ చౌదరి, ఎంఈవోలు జోరాడు, కృష్ణంరాజు మాట్లాడుతూ భాషల గొప్పతనం గురించి వివరించారు.

పసిమొగ్గలు మగ్గిపోవాల్సిందేనా..?

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

అంగన్‌వాడీ కేంద్రాలు అగచాట్లకు నిలయాలుగా మారాయి. కొన్నిచోట్ల అద్దె భవనాల్లో నడుస్తుండగా, మరికొన్నిచోట్ల పరాయి పంచన, ఇంకొన్ని వృథాగా పడి ఉన్న ప్రభుత్వ పాత భవనాల్లో నిర్వహిస్తున్నారు. దీంతో చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు కష్టాలు తప్పడం లేదు. గతంలో తెదేపా హయాంలో నిధులు కేటాయించి ప్రారంభించిన నిర్మాణాలను జగన్ సర్కార్ పక్కన పెట్టడంతో లక్ష్యం నెరవేరలేదు.

టెక్కలిలోని భవానీనగర్‌లో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవన నిర్మాణం

తప్పని అవస్థలు

టెక్కలి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 546 మంది గర్భిణులు, 651 మంది బాలింతలు, 7 నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు 2,936 మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు 5,041 మందితో కలిపి మొత్తం 6,211 మంది లబ్ధిదారులున్నారు. శిథిల స్థితిలో ఉన్న భవనాలు, ఇతర సమస్యల కారణంగా కేంద్రాలకు చిన్నారుల్ని పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు.

ఏళ్లుగా అసంపూర్తిగా..

2018లో తెదేపా హయాంలో టెక్కలి భవానీనగర్, పెద్దబ్రాహ్మణవీధి, చిరుతనాపల్లి, చిన్నకేదారి, లంకపాడు, చిన్ననారాయణపురం, నందిగాం మండలం కైజోల, హుకుంపేట, కర్లపూడి, పెంటూరు-2, కొండతెంబూరు, కాపుతెంబూరు-1, 2, పెద్దలవునుపల్లి, కోటిపల్లి, సైలాడలో ఒక్కో కేంద్రానికి రూ.7.5 లక్షల ఉపాధిహామీ నిధుల్ని కేటాయించారు. దాదాపు అన్ని చోట్ల శ్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తిచేశారు. ప్రభుత్వం మారిపోవడంతో పనులు పక్కన పెట్టేశారు. దీంతో అవన్నీ స్థానికులు పాత సామగ్రి నిల్వ చేసుకునేందుకు వినియోగించుకుంటున్నారు.

పూర్తిచేయాలని కోరుతున్నాం

ఉపాధిహామీ, నాడు- నేడు కింద నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా ఉండిపోయిన కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నాం. టెక్కలి, నందిగాం ఎంపీడీవోలతో సంప్రదింపులు జరిపి ఇటీవల ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించాం. మరో 47 కేంద్రాలకు మరమ్మతులు జరపాలని కోరుతున్నాం. వచ్చే బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయింపులు జరిగి నిర్మాణాలు పూర్తయితే ఇబ్బందులు తీరుతాయి. – ఎస్.విద్య, ఐసీడీఎస్ పీవో, టెక్కలి

నాడు- నేడు.. అదే గోడు

2021లో నాడు- నేడులో భాగంగా ఒక్కో కేంద్రానికి రూ.13 లక్షలు కేటాయించారు. టెక్కలిలోని తెలుగుబ్రాహ్మణవీధి, పెద్దభీంపురం, విశ్వనాథపురం, బూరగాం-1 కేంద్రాలతో పాటు నందిగాం మండలం మణిగాం, హరిదాసుపురం-2, పెద్దలవునుపల్లి, కాశీరాజుకాశీపురం, పెద్దగురువూరు, భర్తుపురం కేంద్రాల నిర్మాణాలు దాదాపు పూర్తయినప్పటికీ ఫ్లోరింగ్, పెయింటింగ్, తలుపులు అమర్చడం వంటి చిన్న చిన్న పనులు పూర్తవక పోవడంతో ప్రారంభానికి నోచుకోలేదు.

★ ఐసీడీఎస్ ప్రాజెక్టు పేరు	: టెక్కలి
★ మండలాలు	: టెక్కలి, నందిగాం
★ అంగన్‌వాడీ కేంద్రాలు	: 231
★ సొంత భవనాలు ఉన్నవి	: 81
★ అద్దె భవనాల్లో కొనసాగుతున్నవి	: 80
★ ఇతర చోట్ల నిర్వహిస్తున్నవి	: 70

వ్యవసాయం పెరగాలి.. రైతు మురవాలి

న్యూస్‌టుడే– రాజాం

ఖరీఫ్ పంట చేతికందడంతో అందరి చూపు రబీ సాగుపై ఉంది. సాధారణ విస్తీర్ణానికి మించి సాగవుతుందని లెక్కలు కట్టినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా రబీలో మొక్కజొన్న, పెసర, మినుము, చెరకు, నువ్వు పంటల పాత్ర కీలకం. వీటి సాగు విస్తీర్ణం తగ్గితే ఉత్పత్తిపై గణనీయమైన ప్రభావం పడుతుంది. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, దళారుల బెడద పెరిగిపోవడం, మద్దతు ధర అందకపోవడంతో రైతులు ఆచితూచి అడుగేస్తున్నారు. సాధారణంగా అక్టోబరులో రబీ సీజన్ మొదలై మార్చికి దాదాపుగా పంట చేతికి అందుతుంది.

జిల్లాలో ఈ ఏడాది రబీలో 57,661 హెక్టార్లు సాధారణ విస్తీర్ణంగా వ్యవసాయశాఖ అంచనా వేసింది. దీనికి మించి విస్తీర్ణంలో నేలలు పచ్చదనంతో మురిస్తేనే సాగు ఆశాజనకంగా ఉన్నట్లు లెక్క. తగ్గితే మాత్రం ఇబ్బందుల్లో ఉన్నట్లే. రబీ మొదలై అప్పుడే రెండున్నర నెలలు కావస్తోంది. 18,910 హెక్టార్లలో సాగైనట్లు గుర్తించారు.

రాజాం మండలం ఎంజేవలసలో పెసర సాగు

ప్రధాన పంటల సాగు పరిస్థితి ఇదీ..

పంట రకం	సాధారణం (హెక్టార్లలో)	సాగైంది (హెక్టార్లలో)
మొక్కజొన్న	21,126	5,907
రాగులు	1,058	365
ఉలవలు	910	114
పెసర	9,136	4,253
మినుము	18,479	7,888
చెరకు	3,097	90
నువ్వులు	1,103	0
వరి	2,070	32
ఇతర పంటలు	706	261

జిల్లాలో చెరకు కీలకం

జిల్లాలో చెరకు సాగు కీలకంగా మారింది. సాగు విస్తీర్ణం పెరగకపోతే రేగిడి మండలం సంకిలి ప్యారీ చక్కెర పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. ఈనెల 4న జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం (డీఆర్సీ)లోనూ దీనిపై చర్చ జరిగింది. సరిపడా ఉత్పత్తి లేకపోతే పరిశ్రమ మూత పడుతుందని, రైతులు నష్టపోతారని చర్చకు తెచ్చారు. కొనుగోలు, మద్దతు ధరపైనా మంత్రులు అనిత, శ్రీనివాస్ ప్రశ్నించారు. డిసెంబరు, జనవరిలో విత్తు నాటుతారు. దీర్ఘకాల పంట కావడంతో రైతుల ఆసక్తి కీలకం. రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు తెలిపారు.

ఇరుకు.. రాకపోకలకు బెరుకు

జాడుపూడి రైల్వేస్టేషన్ నుంచి బొరివంకకు వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉంది. దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, రాకపోకలకు అవస్థలు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన దుకాణాలు తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ధనంజయను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ప్రహరీ అసంపూర్ణం.. పరిసరాలు అధ్వానం

మెట్టూరు ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో పశువులు, కుక్కల సంచారంతో పాఠశాల పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. చదువు, ఆటలకే కాకుండా మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ ప్రాంతంలో ఎలుగుబంట్లు బెడద అధికంగా ఉండటంతో తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. పరిశీలించి ప్రహరీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎంఈవో దశరథ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

తుప్పల్లో తుప్పు పడుతోంది

కవిటిలో ఎన్టీఆర్ సుజల పథకం మదర్‌ప్లాంట్ గతేడాది కాలంగా పని చేయడం లేదు. అక్కడ ప్లాంటుకు విద్యుత్తు లేని సమయంలో వాడుకునేందుకు జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. అది ఇప్పుడు తుప్పల మధ్య తుప్పుపడుతోంది. అధికారులు స్పందించి జనరేటర్‌ను సురక్షిత ప్రాంతంలో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఎన్టీఆర్ సుజల ప్రాజెక్టు అధికారి రవిశంకర్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఇది రోడ్డేనండి..

మందస మండలం కిల్లోయి నుంచి కుడుమాసింగి వెళ్లే రహదారి ఇది. బంజరుయువరాజపురం వద్ద గెడ్డకు రెండు వైపులా ర్యాంపుల్లో సిమెంటు రహదారులను పదేళ్ల కిందట నిర్మించారు. అవి శిథిలమై అసౌకర్యంగా మారాయి. మరమ్మతులకు ప్రతిపాదన పెట్టామని, నిధులు వచ్చాక పనులు చేపడతామని ఐటీడీఏ ఏఈఈ ఇబ్రహీం తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

రైలుకింద పడి ఒకరి ఆత్మహత్య

కాచిగూడ, న్యూస్‌టుడే: ప్రేమ విఫలమైందంటూ రైలు కింద పడి సెక్యూరిటీ గార్డు ఆత్మహత్య చేసుకున్న సంఘటన హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. . బ్రహ్మపుర ప్రాంతానికి చెందిన సునీల్(29) ఉపాధి కోసం కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చాడు. బేగంపేటలో నివసిస్తూ సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నాడు. ఆయన ప్రేమించిన యువతి పెళ్లికి నిరాకరించడంతో బుధవారం రాత్రి ఓయూ ఆర్ట్స్ కాలేజీ- సీతాఫల్‌మండి స్టేషన్ల మధ్య రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: డి.గొనపపుట్టుగలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బడియా నాగమణికి ఆ గ్రామానికి చెందిన అంబేడ్కర్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సంస్థ సభ్యులు పందిరి లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

రబీ సాగుపై ఆశలు..!

ఉత్సాహంగా సిద్ధమవుతున్న అన్నదాతలు

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

జిల్లాలో రబీ సాగుకు కర్షకులు సిద్ధమయ్యారు. ఖరీఫ్ దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఉత్సాహంగా ఉన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువులు, కాలువలు, గెడ్డలు, వాగులు జలకళ సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరగొచ్చని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. మినుములు, పెసర, నువ్వులు, మొక్కజొన్న, వేరుశనగ, కట్టెజనుము, రాగులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

వజ్రపుకొత్తూరు మండలం రిట్టపాడు వద్ద సాగుకు సిద్ధం చేసిన పొలం

ఇదీ పరిస్థితి

జిల్లాలో ఎక్కువగా వర్షాలపై ఆధారపడి సాగు చేస్తున్నారు. వంశధార శివారులో రెండో పంటకు వెళ్లే దాఖలాలు లేవు. ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఇప్పటికే కోతలు పూర్తి చేసిన పొలాల్ని రబీ సాగుకు సిద్ధం చేస్తున్నారు. గతేడాదికి కంటే విస్తీర్ణం పెరిగేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. అవసరమైన విత్తనాలు, పురుగు మందులు సకాలంలో రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

పంట	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
వరి	8,460
రాగులు	2,170
మినుము	28,136
పెసర	18,658
మొక్కజొన్న	15,265
నువ్వు	908
వేరుశనగ	4,264
జినుగులు	5,576

రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించండి

గతేడాది రబీలో 90 వేల హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యం పెట్టుకోగా 1.04 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. ఈసారి లక్ష్యం లక్ష హెక్టార్లు కాగా మరో 20 వేల హెక్టార్లలో అదనంగా సాగయ్యే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి విత్తనాలు సిద్ధం చేయగా పంపిణీ ప్రక్రియ మొదలైంది. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఎలాంటి సమస్యలున్నా సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలి.

– కె.త్రినాథస్వామి, జేడీ, వ్యవసాయ శాఖ, శ్రీకాకుళం

ఘనంగా శారదామాత జయంతి వేడుకలు

సోంపేట రామకృష్ణ మందిరంలో శారదామాత జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో రామకృష్ణ, శారదామాత, స్వామి వివేకానందల అష్టోత్తర శతనామావళి, పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన సమారాధన ఏర్పాటు చేశారు. సమితి ప్రతినిధులు జి.శంకరరావు, ఆర్.నారాయణ, ఎం.అప్పారావు, డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

విజేతలకు అభినందన

సోంపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో రాణించిన కర్తలిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. పాఠశాలకు చెందిన ఎం.ఢిల్లేశ్వరి, కె.జ్యోత్స్న, తెలుకుల సందీప్ ఖోఖో స్టేట్‌మీట్‌లో ప్రతిభ చూపారు. నియోజకవర్గస్థాయిలో పలువురు విద్యార్థులు వివిధ పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, పీడీ పి.మోతీలాల్ అభినందనలు తెలిపారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై జూన్‌టి 5% శాతం అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు
యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

అభయ్ కుమార్‌సింగ్‌కు ఇన్‌ఛార్జి డీజీపీగా అదనపు బాధ్యతలు

అభయ్ కుమార్ సింగ్

ప్యారిస్, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి డీజీపీగా ఉన్న వెంకట్రామన్ అనారోగ్య కారణంగా సెలవుపై ఉండటంతో అభయ్‌కుమార్‌సింగ్‌కు ఇన్‌ఛార్జి డీజీపీ(శాంతి భద్రతలు)గా ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. డీజీపీ శంకర్ జివాల్ గత ఆగస్టు 31న ఉద్యోగ విరమణ చెందారు. కొత్త డీజీపీని ఎన్నుకునే ప్రక్రియ ఆలస్యం కావడంతో సీనియర్ ఐపీఎస్ అధికారి వెంకట్రామన్‌ను ఇన్‌ఛార్జి డీజీపీగా ప్రభుత్వం నియమించింది. ఆయనకు ఈనెల 9న అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో చెన్నై గిండిలోని కలైజ్ఞర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. యాంజియో పరీక్షలు చేయగా రక్తనాళాల్లో మూడు బ్లాకులు ఉన్నట్లు తెలిసింది. మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నేపథ్యంలో 23 వరకు సెలవులో ఉండనున్నారు. అవినీతి నిరోధకశాఖ(అనిశా) డీజీపీ అభయ్‌కుమార్ సింగ్ ఇన్‌ఛార్జి డీజీపీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

కూటమిపై సంపూర్ణ అధికారాలు విజయ్‌కే

☛ టీవీకే సమావేశంలో తీర్మానం

చెన్నై, న్యూస్‌టుడే: ఎన్నికల కూటమి ఏర్పాటు విషయంలో సంపూర్ణ అధికారాలు టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు అప్పగిస్తూ ఆ పార్టీ సమావేశం తీర్మానించింది. పనైయూర్‌లోని టీవీకే ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా నిర్వాహకుల సమాలోచన గురువారం జరిగింది. ఇందులో పలు అంశాలపై చర్చించి 4 తీర్మానాలు చేశారు. ఆ మేరకు... టీవీకే తరఫున ఎన్నికల కూటమికి సంబంధించిన చర్చలు జరిపేందుకు కమిటీ ఏర్పాటు చేస్తారు. కూటమిపై అంతిమ నిర్ణయాన్ని తీసుకోవడానికి పార్టీ అధ్యక్షుడు విజయ్‌కి సంపూర్ణ అధికారాలు ఇస్తూ తీర్మానించారు. అలాగే ఎన్నికల హామీల రూపకల్పన కమిటీని ఏర్పాటు చేస్తూ, కమిటీలకు పలు బాధ్యతలపై పార్టీ అధ్యక్షుడికి నిర్ణయాధికారం అప్పగిస్తూ తీర్మానాలు చేశారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ చీఫ్ కో-ఆర్డినేటర్ సెంగొట్టైయన్, ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున, ప్రచార ప్రధాన కార్యదర్శి అరుణ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో విద్యుత్తు సమర్థ వినియోగం

- దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిన రాష్ట్రం
- విద్యుత్ కార్యక్రమాలకు కేంద్రం ప్రశంసలు

భారీ, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో విద్యుత్తు వృథా కాకుండా తయారీ ముందుకెళ్లడమంటే పెద్ద సవాలే. దీన్ని చాలెంజ్‌గా తీసుకున్న తమిళనాడు దేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా సమర్థనీయత సాధించింది. - ఈనాడు-చెన్నై

రాష్ట్రంలోని పరిశ్రమలకు సమర్థమంతంగా విద్యుత్తు వినియోగించడంలో తమిళనాడు తిరుగులేకుండా ముందుకెళ్లింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన గణాంకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'స్టేట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇండెక్స్(ఎస్ఈఈఐ) 2024'లో ఈ విద్యుత్తు వినియోగ సమర్థతలో తొలిస్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు.

రెండింతల ముందు

విద్యుత్తును సమర్థనీయంగా పరిశ్రమలకు వాడటంలో తమిళనాడు అత్యధికంగా 55.3 శాతం స్కోర్ సాధించింది. ఈ కేటగిరిలో రాష్ట్రం తర్వాత ఛత్తీస్‌గఢ్(29శాతం), ఆంధ్రప్రదేశ్(26శాతం), ఒడిశా(23శాతం), మధ్యప్రదేశ్ (17శాతం), త్రిపుర(11శాతం) ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రెండోస్థానంలో ఉన్న ఛత్తీస్‌గఢ్ పోల్చితే... తొలిస్థానంలోని తమిళనాడు సుమారు రెండింతల సమర్థనీయతను ప్రదర్శించడం గమనార్హం. ఇందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అవార్డు ప్రదానం చేసింది.

పీస్ పథకం తోడు

రాష్ట్రంలో విద్యుత్తును అత్యంత సమర్థమంతంగా సరఫరా చేసేందుకు, వృథాను అరికట్టేందుకు పారిశ్రామిక రంగంలో 'ప్రమోషన్ ఆఫ్ ఎనర్జీ ఆడిట్ అండ్ కన్సర్వేషన్ ఆఫ్ ఎనర్జీ (పీస్)' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చింది. ఇందులో భాగంగా పరిశ్రమల్లో విద్యుత్తు వినియోగ ఆడిట్స్ జరుగుతున్నాయి. పరిశ్రమల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాల్ని చేపడుతున్నారు.

25 శాతం రాయితీ

పర్యావరణహిత పరిశ్రమల నినాదాన్ని రాష్ట్రం తీసుకుంది. విద్యుత్తు సమర్థత, ఆదాపై ఒప్పందం కుదుర్చుకున్న పరిశ్రమలకు 25 శాతం రాయితీ ఇస్తున్నారు. ఆయా పరిశ్రమల పనితీరును ప్రత్యేక బృందాలు తనిఖీ చేస్తూ మార్పులు, చేర్పులు సూచిస్తున్నాయి. రాష్ట్రంలో

చక్కటి విద్యుత్ కార్యక్రమాల్ని తీసుకొస్తున్నారని కేంద్ర ప్రభుత్వం తన నివేదికలో చెప్పింది. ఫలితంగా గతంతో పోల్చితే 2024లో 10శాతానికి మించి వృద్ధిని సాధించిందని తెలిపింది.

40శాతం వాటా

తాజాగా మదురైలో జరిగిన 'టీఎన్ రైజింగ్ కాంక్లేవ్'లో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీ పెట్టుబడులతో ఒప్పందం కుదుర్చుకుంది. బయోఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు రూ.11,760 కోట్లు వెచ్చిస్తోంది. పర్యావరణహిత విద్యుత్తురంగానికి ఇదో పెద్ద ఊతంగా మిగిలిపోనుంది. ఇప్పటికే రాష్ట్రంలో పవన విద్యుత్తు సామర్థ్యం 64 గిగావాట్లకు పెరగ్గా దేశంలోనే పునరుత్పాదక ఇంధన వనరుల సరఫరాలో 40 శాతం వాటా సొంతం చేసుకుంది.

పర్యవేక్షణే పెద్ద బలం

పరిశ్రమలకు బలమైన పాలసీలు ఇవ్వడం, విద్యుత్తు సరఫరా, నాణ్యత, ఆదాను పర్యవేక్షించడంలో రాష్ట్ర నాయకత్వం, అధికార యంత్రాంగం సఫలీకృతులయ్యారు. ఈ కృషి పారిశ్రామికరంగ వృద్ధికి ఇంధనంగా మారుతోంది. డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన పారిశ్రామిక ఒప్పందాల్లో 80శాతం పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటవున్నాయి. ఇవన్నీ విద్యుత్తు సమర్థతకు కట్టుబడేలా ప్రణాళికలు చేస్తున్నాం.

- టీఆర్‌బీ రాజా, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి

ఎన్నికల సన్నద్ధతపై సీఈవో సమాలోచన

చెన్నై: ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ సమాలోచన నిర్వహించారు. సచివాలయంలో జరిగిన సమాలోచనలో పోలీసు, రెవెన్యూ, వాణిజ్యపన్నులు, తపాలా, రైల్వే తదితర శాఖలు, సీఆర్‌పీఎఫ్, విమానాశ్రయాల అథారిటీ, మత్తుపదార్థాల నిరోధక విభాగం వంటి 15శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎన్నికలు దృష్ట్యా చేపట్టాల్సిన సన్నాహకాలు, ఎన్నికల నిబంధనలు అమలు చేయడంపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.

'సర్' ప్రక్రియ గడువు మళ్లీ పొడిగింపు

చెన్నై: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ప్రక్రియ గడువును భారత ఎన్నికల కమిషన్ మళ్లీ పొడిగించింది. రాష్ట్రంలో 'సర్' ప్రక్రియను నవంబరు 4న ప్రారంభించిన విషయం తెలిసిందే. డిసెంబరు 4వ తేదీని గడువుగా ప్రకటించగా తర్వాత 11 వరకు పొడిగించారు. గురువారం పూర్తవుతున్న నేపథ్యంలో 14 వరకు పొడిగిస్తున్నట్లు గురువారం ప్రకటించింది.

విజేత జట్టుకు కప్పు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్

హాకీ విజేతకు బహుమతి ప్రదానం

సైదాపేట: రాష్ట్రంలో నిర్వహించిన 14వ పురుషుల జూనియర్ హాకీ ప్రపంచ కప్-2025లో విజేతగా నిలిచిన జర్మనీ జట్టుకు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ బుధవారం ట్రోఫీ అందించారు. క్రీడాకారులకు బంగారు పతకాలు అందించారు. రెండో స్థానంలో నిలిచిన స్పెయిన్ జట్టు, మూడో స్థానంలో నిలిచిన భారత జట్టుకు కూడా పతకాలు అందించి అభినందించారు. తమిళనాడు యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధిశాఖ అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అతుల్య మిశ్రా, క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి జె.మేఘనాథ్‌రెడ్డి, అంతర్జాతీయ హాకీ సమ్మేళన అధ్యక్షుడు తయ్యాబ్ ఇక్రమ్, భారత హాకీ సంఘ అధ్యక్షుడు దిలీప్ టిర్కీ తదితర పలువురు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ నియంత్రణకు చర్యలు: ఆరోగ్యశాఖ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది. ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు, అలసట, చలి ప్రధాన లక్షణాలుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో చెన్నై, కాంచీపురం, తిరుప్పత్తూర్, తిరువళ్లూర్, చెంగల్పట్టు, రాణిపేట్టై, వేలూర్ ప్రాంతాల్లో స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రభావం అధికంగా ఉందన్నారు. పశ్చిమ, తూర్పు కనుమల్లోనూ కనిపిస్తోందన్నారు. పొలాలకు వెళ్లే రైతులు, అటవీ, కొండ ప్రాంతాల్లో నివసించేవాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలిసా రక్తపరీక్షలు, ఎలిమెంటల్ పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చన్నారు. ఈ సంవత్సరం 4వేల మంది బాధితులను గుర్తించామన్నారు. నిత్యం 40 నుంచి 50మంది వరకు ఆ లక్షణాలతో ఆస్పత్రికి వస్తున్నారని తెలిపారు. గతేడాది 5వేల మంది ఆ వ్యాధి బారినపడ్డారన్నారు.

వారంతపు సెలవులకు 860 ప్రత్యేక బస్సులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వారంతపు సెలవుల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 860 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ప్రభుత్వ రవాణ సంస్థ తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. శుక్రవారం నుంచి 14వ తేదీ వరకు అదనంగా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. చెన్నై కిళాంబాక్కం నుంచి తిరువణ్ణామలై, తిరుచ్చి, కుంభకోణం, మదురై, తిరునెల్వేలి, కన్నియాకుమరి, నాగర్‌కోవిల్, కోయంబత్తూర్, తూత్తుకుడి, సేలం, ఈరోడ్, తిరుప్పూర్‌కు శుక్రవారం 320 బస్సులు, 13న 310 బస్సులు నడపాలని నిర్ణయించారు. చెన్నై కోయంబేడు నుంచి తిరువణ్ణామలై, నాగపట్నం, వేలాగంణ్ణి, హోసూరు, బెంగళూరుకు శుక్రవారం 55 బస్సులు, శనివారం 55 బస్సులు తిరగనున్నాయి. బెంగళూరు, తిరుప్పూర్, ఈరోడ్, కోవైకు పలుప్రాంతాలకు 100 ప్రత్యేక సర్వీసులు రాకపోకలు సాగించనున్నాయి. మాధవరం నుంచి శుక్ర, శనివారాల్లో 20 ప్రత్యేక బస్సులు నడవనున్నాయి. ఆదివారం సొంతూళ్ల నుంచి చెన్నై, బెంగళూరు వెళ్లేందుకు ప్రయాణికుల అవసరానికి తగ్గట్లు అన్నిచోట్ల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

తిరుప్పరంకుండ్రం కొండపై దీపం వెలిగించాలని 13న నిరాహారదీక్ష

మదురై ధర్మాసనం అనుమతి

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న దీప స్తంభంపై దీపం వెలిగించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిరాహార దీక్ష చేపట్టేందుకు మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం అనుమతిచ్చింది. మదురై తిరుప్పరంకుండ్రంకు చెందిన ప్రభ దాఖలు చేసిన పిటిషన్‌లో.. మురుగన్ ఆలయం 2 వేల ఏళ్ల పురాతనమైనదని, ఈ ఏడాది కొండపై ఉన్న దీపస్తంభంలో దీపం వెలిగించాలని మదురై ధర్మాసనం సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చినా అమలు చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో తిరుప్పరంకుండ్రంలో ప్రశాంతంగా నిరాహారదీక్ష చేపట్టేందుకు నిర్ణయించి పోలీసుల అనుమతి కోరగా శాంతి భద్రతల సమస్యలు ఏర్పడతాయని అంగీకరించలేదన్నారు. 13న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిరాహారదీక్ష చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్ న్యాయమూర్తి జస్టిస్ శ్రీమది ముందు గురువారం విచారణకు వచ్చింది. 50 మంది వ్యక్తులతో మాత్రమే పిటిషనర్ నిరాహారదీక్ష చేపట్టాలని, అంత కన్నా ఎక్కువమంది పాల్గొనకూడదని న్యాయమూర్తి తెలిపారు.

ఖనిజ వనరుల దోపిడీ అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలం: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఖనిజ వనరుల దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మద్రాసు హైకోర్టు తెలిపింది. ధర్మపురిలో ఖనిజ వనరుల దోపిడీని అడ్డుకోవాలని హైకోర్టులో నటేశన్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం విచారణకు వచ్చింది. రాష్ట్రంలో జరుగుతున్న ఖనిజ వనరుల దోపిడీని అడ్డుకోవడానికి ఏం చర్యలు చేపట్టారని న్యాయమూర్తులు ఖనిజ వనరుల శాఖ కమిషనర్‌ను ప్రశ్నించారు. జరిమానా విధిస్తున్నట్లు, ప్రభుత్వ అనుమతితో ఖనిజ వనరులు తీసుకెళ్లే వాహనాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం, జీపీఎస్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన జవాబిచ్చారు. క్రిమినల్ చర్యలు చేపట్టాలని, జరిమానా రూ.లక్షల్లో విధిస్తే చాలదని, కనీసం రూ.కోటి వరకు విధించాలని న్యాయమూర్తులు తెలిపారు. ఖనిజ వనరులు దేశ సంపద అని, వాటిని దోపిడీ చేసేందుకు అనుమతించరని, ఇప్పటివరకు ఈ వ్యవహారంలో ఎన్ని కేసులు నమోదయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దోపిడీదారులతో కలిసి అధికారులు పనిచేస్తే అడ్డుకోవడం కుదరదన్నారు. ఈ విషయంలో తహసీల్దారు ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. ఇసుక దోపిడీ అడ్డుకట్టకు చేపట్టిన చర్యలపై ఖనిజ వనరులశాఖ కమిషనర్ సమగ్ర నివేదిక దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణ వాయిదా వేశారు.

ప్రజలకు ఏం చేయాలో సీఎంకు తెలుసు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లో అన్నాడీఎంకే 210 నియోజకవర్గాల్లో గెలిచే అవకాశం లేదని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెరియస్వామి తెలిపారు. దిండుక్కల్ జిల్లా కల్‌నాట్టాన్‌పట్టి కాలనీ, అంబాదురై అమలినగర్, పిళ్లైయార్ నత్తం ప్రాంతాల్లో గురువారం మంత్రి రేషన్‌దుకాణాలను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రాబోయే పొంగల్‌కు కుటుంబానికి రూ.5వేలు ఇవ్వాలన్న ఈపీఎస్ డిమాండ్‌పై ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయం తీసుకుంటారన్నారు. ప్రజలకు ఏది చేస్తే బాగుంటుందో ముఖ్యమంత్రికి తెలుసన్నారు. కూటమిలో ఉన్నందున 210 నియోజకవర్గాల్లో అన్నాడీఎంకే పోటీ చేయడానికి అవకాశం లేదన్నారు. 24 స్థానాల్లో కూడా వాళ్లు గెలవలేరన్నారు. శాసనసభలో ప్రకటించిన మేరకు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందిస్తున్నామని చెప్పారు. మగలిర్ ఉరిమై తొగై తొలిదశలో 1.16కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. శుక్రవారం మరో 25లక్షల మందికి అందించడం ప్రారంభిస్తామని తెలిపారు.

జ్యోతి వెలిగిస్తున్న మంత్రి పెరియస్వామి

బాధ్యతలు బాగా నిర్వర్తించారు

☛ ఇషా సింగ్‌ను ప్రశంసించిన పుదువై హోంమంత్రి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ఎస్ఎస్పీ ఇషా సింగ్‌ను హోంమంత్రి ప్రశంసించారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ పాల్గొన్న బహిరంగసభ 9న స్థానిక ఉప్పలం మైదానంలో జరిగింది. పాస్ లేనివారిని లోనికి పంపేందుకు టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్ ప్రయత్నించగా అక్కడ విధుల్లో ఉన్న ఇషా సింగ్ అడ్డుకున్నారు. నిబంధనలు పాటించాల్సిందేనని తేల్చి చెప్పారు. ఆ సమయంలో తీసిన వీడియో నెట్టింట చక్కర్లు కొట్టింది. ఇషా సింగ్ ధైర్యసాహసాలను చాలామంది ప్రశంసిస్తున్నారు. గురువారం ఆమెను హోం మంత్రి నమశ్శివాయం డీజీపీ కార్యాలయంలో శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందించారు. టీవీకే బహిరంగసభకు భద్రత చక్కగా నిర్వర్తించారని అభినందించారు. డీజీపీ షాలిని, అధికారులు పాల్గొన్నారు.

ఐపీఎస్ అధికారిణి ఇషా సింగ్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న మంత్రి నమశ్శివాయం

కాంచీపురం జిల్లా మాజీ జడ్జి సస్పెన్షన్

సెమ్మలై

ప్యారిస్, కాంచీపురం, న్యూస్‌టుడే: డీఎస్పీని అరెస్టు చేయాలని ఉత్తర్వులు ఇచ్చిన కాంచీపురం మాజీ జడ్జి సస్పెండయ్యారు. వేధింపుల కేసులో నిందితులను అరెస్టు చేయడంలో విఫలమయ్యారని కాంచీపురం జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు జడ్జి సెమ్మలై కాంచీపురం డీఎస్పీ శంకర్ గణేష్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో ఉత్తర్వులు ఇచ్చారు. ఆ మేరకు డీఎస్పీని అరెస్టు చేశారు. ఉత్తర్వులను సవాలు చేస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.సతీష్‌కుమార్ ఎదుట ప్రభుత్వం తరఫున అప్పీల్ చేశారు. జిల్లా జడ్జి, డీఎస్పీకి మధ్య ఇదివరకే పాతకక్షలు ఉన్నాయని అందుకే ఆ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. అనంతరం డీఎస్పీ శంకర్ గణేష్‌ను వెంటనే విడుదల చేయాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. తర్వాత జడ్జి సెమ్మలై అరియలూర్ లోక్ అదాలత్ ఛైర్మన్‌గా బదిలీ అయ్యారు. హైకోర్టు క్రమశిక్షణ కమిటీ విచారణ అనంతరం సెమ్మలైను సస్పెండ్ చేసినట్లు మద్రాసు హైకోర్టు చీఫ్ రిజిస్ట్రార్ అల్లి గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

ఇంటి స్థల పట్టాలివ్వాలి

■ 16న సీఎంకు లక్ష వినతిపత్రాలు అందించనున్న సీపీఎం



విలేకర్లతో మాట్లాడుతున్న షణ్ముగం

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై, శివారు ప్రాంతాల్లో ఇంటి స్థల పట్టాల్లేని ప్రజలకు వెంటేనే వాటిని అందించడానికి అనువుగా జీవో జారీ చేయాలని 16వ తేదీన లక్షమందితో ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రికి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం తెలిపారు. నగరంలోని పార్టీ రాష్ట్ర కమిటీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చెన్నై, శివారు ప్రాంతాల్లోని నివాసాల్లో మూడింట ఒక ఇంటికి పట్టా లేదదన్నారు. నగరాభివృద్ధి కారణంగా నిరుపయోగమైన జలవనరుల ప్రాంతాన్ని బహుళంతస్తుల భవనాలుగా మార్చేసి ప్రజలకు ప్రభుత్వ పోరంబోకు స్థలాల్లో పునరావాసం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలకు పలు వసతులు కల్పించినా వారిని ఆక్రమణదారులుగా వర్గీకరించిందన్నారు. జలవనరులు, పోరంబోకు, ఆక్షేపిత, ప్రభుత్వ, రైల్వే భూములు తదితర కారణాలతో పట్టా ఇవ్వడంలేదని తెలిపారు. పట్టా లేదనే కారణంతో కొన్నిచోట్ల విద్యుత్తు, డ్రైనేజీ, తాగునీటి కనెక్షన్లు నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. తమిళనాడు అర్బన్ హాబిటాట్ డెవెలప్‌మెంట్ బోర్డు కేటాయించిన స్థలాలకు పూర్తి మొత్తం చెల్లించినా లబ్ధిదారులకు క్రయపత్రం ఇవ్వడంలేదని తెలిపారు. 16వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వామి శివానంద రోడ్డు నుంచి ర్యాలీగా సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించనున్నామని ప్రకటించారు. ఆయన వెంట పొలిట్‌బ్యూరో సభ్యులు వాసుకి, జిల్లా కార్యదర్శులు వేల్‌మురుగన్, ఎం.రామకృష్ణన్, జి.సెల్వ తదితరులు ఉన్నారు.

మహాకవి భారతియార్‌కు ఘన నివాళి

చెన్నై, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమర యోధుడు, అభ్యుదయవాది, మహాకవి సుబ్రహ్మణ్య భారతియార్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తిరువల్లిక్కేణిలోని భారతియార్ స్మారక నివాసంలో ఉన్న ఆయన విగ్రహానికి గవర్నర్ ఆర్.ఎన్.రవి పుష్పాంజలి ఘటించారు. స్థానిక పార్థసారథి ఆలయం వద్ద వానవిల్ కల్చరల్ ట్రస్ట్ తరఫున జరిగిన జతి పల్లకీని జెండా ఊపి ప్రారంభించారు. పల్లకీని మోశారు. కామరాజర్ రోడ్డు, మెరినా బీచ్‌లోని భారతియార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు సామినాథన్, పి.కె.శేఖర్‌బాబు, చెన్నై మహానగర పాలకసంస్థ మేయర్ ప్రియ, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ తదితరులు పుష్పాంజలి ఘటించారు.

పల్లకీ మోస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారతియార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న దృశ్యం

మంత్రి టీఆర్బీ రాజాకు జ్ఞాపిక అందిస్తున్న వి.కామకోటి

సాంకేతికతతో అందరికీ ప్రయోజనం అందాలి

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్‌లో 10, 11 తేదీల్లో సేఫ్ అండ్ ట్రస్టడ్ ఏఐఅంశంపై రెండు రోజుల సదస్సు జరిగింది. ప్రభుత్వ, పరిశ్రమ, విద్యాసంస్థలతో పాటు స్థానిక పౌర సమాజం, ప్రపంచ ఏఐ సంస్థల నుంచి అనుభవజ్ఞులను ఒకచోటకు చేర్చి ఏఐ భద్రత, పాలనపై చర్చలు నిర్వహించేందుకు సదస్సు వేదికగా నిలిచింది. అధునాతన ఏఐ సేఫ్టీ కామన్స్, ఏఐ పాలన మార్గదర్శకాలను సిఫారసు చేసే మార్గాలపై వక్తలు దృష్టి సారించారు. సాంకేతికత అందరికీ ప్రయోజనం కలిగించినప్పుడే శక్తిమంతంగా, నైతికంగాను మారుతుందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ టీఆర్బీ రాజా పేర్కొన్నారు. డల్లాస్‌లోని టెక్సాస్ వర్సిటీ ఆచార్యులు శ్రీరామ్‌నగరాజన్ కీలకోపన్యాసం చేశారు. మెయిటీలోని ఇండియా ఏఐ మిషన్ డైరెకర్ మొహమ్మద్ వై నఫిరుల్లా తదితరులు ప్రసంగించారు. ఐఐటీ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి, డబ్ల్యూఎస్ఏఐ అధిపతి, ఆచార్యులు బలరామన్ రవీంద్రన్ తదితరులు పాల్గొన్నారు. ఏఐ ప్రతి ఒక్కరి జీవితంలోకి దగ్గరయ్యే దశకు చేరుకుందని, ఆరోగ్యం, విద్య వంటి పలు క్లిష్టమైన వాటికి సాయం చేయడానికి ఆ సాంకేతికతను వినియోగించుకోవాలనుకుంటున్నామని కామకోటి తెలిపారు. మంత్రికి కామకోటి జ్ఞాపిక బహూకరించారు.

నకిలీ పట్టుచీరల విక్రయాలు అడ్డుకోలేరా?

మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురంలో నకిలీపట్టు చీరల విక్రయాలను డీఎంకే ప్రభుత్వం అడ్డుకోలేకపోయిందని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ విమర్శించారు. కాంచీపురం కుమరకోట్టం వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచఖ్యాతి పొందిన కాంచీపురం పట్టుచీరలకు బదులు ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో నకిలీవి విక్రయిస్తున్నారని తెలిపారు. పలు జిల్లాల్లో చేనేత కార్మికులకు సరైన కూలీ లభించడంలేదని, రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడగానే చేనేత కార్మికులకు ఒకే విధమైన కూలీలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ద్వారా 74 లక్షల బోగస్ ఓటర్లను జాబితాల్లో నుంచి తొలగించారని అవన్నీ డీఎంకేకు చెందినవని తెలిపారు. తిరుప్పరంకుండ్రంలో కొండపై దీపాన్ని వెలిగించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేయగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టరు 144 సెక్షన్ అమలు చేసి అడ్డుకున్నారని అన్నారు. సభలో అన్నాడీఎంకే జిల్లా కార్యదర్శి వి.సోమసుందరం, మాజీ ఎమ్మెల్యే వాలాజాబాద్ గణేశన్, భాజపా జిల్లా అధ్యక్షుడు యు.జగదీశన్ తదితరులు పాల్గొన్నారు.

ఎగ్మూరు స్టేషన్ వద్ద తుదిదశకు పార్కింగ్ భవన నిర్మాణం

వడపళని, న్యూస్‌టుడే: ఎగ్మూరు రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనుల్లో భాగంగా బహుళ అంతస్తుల పార్కింగ్ భవంతి పనులు తుదిదశకు చేరుకుంటున్నాయి. గాంధీ ఇర్విన్ రోడ్డు ప్రవేశద్వారంలోని ఐదంతస్తుల పార్కింగ్ భవనం నెలాఖరుకల్లా పూర్తవుతుందని దక్షిణ రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. భవనాన్ని 19,362 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. 210 కార్లు, 240 ద్విచక్ర వాహనాలు నిలిపే వీలుంటుంది. పూందమల్లి హైరోడ్డు వైపునుంచి ప్రవేశద్వారం వద్ద కడుతున్న భవంతి కూడా ఇదే తరహా డిజైన్ అన్నారు. గాంధీ ఇర్విన్ రోడ్డులో స్థల సేకరణ కాస్త సులభతరమైందని, ప్రాజెక్టు పనులు కూడా వేగంగానే జరిగాయని దక్షిణ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సెందమిళ్ సెల్వన్ పేర్కొన్నారు. మొదటి రెండంతస్తులు వాణిజ్య అవసరాలు, మిగిలిన మూడంతస్తులు పార్కింగ్‌కు ఉపయోగిస్తామన్నారు. పూందమల్లి హైరోడ్డులో మెట్రో పనులు, స్థల సేకరణ పనులతో జాప్యమైందని, ఇక్కడ ఫిబ్రవరికల్లా పూర్తవుతాయని చెప్పారు.

(c) eenadu

ఐరాస పురస్కారంపై ముఖ్యమంత్రి హర్షం

చెన్నై, న్యూస్‌టుడే: వాతావరణ మార్పులకు సంబంధించి ఐక్యరాజ్యస మితి పురస్కారాన్ని అందుకోవడంపై ముఖ్యమంత్రి స్టాలిన్ హర్షం వ్యక్తం చేశారు. తన 'ఎక్స్' పేజీలో.. 'ఛాంపియన్ ఆఫ్ ది ఎర్త్' పురస్కారాన్ని అందుకున్న రాష్ట్ర పర్యావరణ, వాతావరణ మార్పులు, అటవీశాఖ అదనపు ప్రధానకార్యదర్శి సుప్రియ సాహుకు అభినందనలు తెలిపారు. చిత్తడినేల సంరక్షణ, పామ్‌గ్రోవ్ అడువుల విస్తీర్ణం పెంచడం, అంతరించిపోతున్న అరుదైన జీవజాలం పరిరక్షణ, ప్లాస్టిక్ ఉపయోగం తగ్గించడం తదితర ప్రభుత్వ సక్రమ ప్రయత్నాలు మరింత మెరుగుపరిచేలా ఆమె సేవలు కొనసాగేందుకు ఈ పురస్కారం ప్రేరణగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు.

జర్మనీ హాకీ జట్టుకు అభినందనలు

చెన్నై: జూనియర్ హాకీ ప్రపంచకప్ టైటిల్ సొంతం చేసుకున్న జర్మనీ జట్టుకు ముఖ్యమంత్రి స్టాలిన్ అభినందనలు తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... కఠినంగా పోరాడిన స్పెయిన్ జట్టు తీరు ప్రశంసనీయమని, పూర్తిస్థాయి శక్తిని ప్రదర్శించి పోరాడిన భారత్, అర్జెంటీనా జట్టులు సగౌరవాన్ని గెలుచుకున్నాయని పేర్కొన్నారు. తమిళనాడు మరోసారి అంతర్జాతీయ స్థాయిలో తన నైపుణ్యాన్ని, ప్రపంచస్థాయి దక్షతను, మాధుర్యమైన అతిథ్యాన్ని, క్రీడారంగంలో ఉన్నతిని ప్రోత్సహించే ఉత్తమ వాతావరణాన్ని నిరూపించిందని తెలిపారు.

పతక విజేతలకు ఘన స్వాగతం

అరక్కోణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులకు ఘనస్వాగతం లభించింది. 11వ టైక్వాండో అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు సింగపూర్‌లో జరిగాయి. అరక్కోణం నుంచి కలాం యూవీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు యువరాజ్ లోకనాథన్ కాంస్యం, తొమ్మిదో తరగతి విద్యార్థి దివాకర్ లోకేష్ బంగారు పతకం గెలుచుకున్నారు. గురువారం అరక్కోణం చేరుకోగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు.

క్రీడాకారులను పూలమాలలు, శాలువాలతో సత్కరిస్తున్న దృశ్యం

కాంచీపురం జిల్లాలో లక్షకుపైగా ఓట్లు తొలగింపు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లాలో లక్షకుపైగా ఓట్లు తొలగించినట్లు సమాచారం. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా జిల్లాలో 13.67 లక్షల మంది ఓటర్లకు దరఖాస్తులు అందించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 14.22 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. చిరునామా మార్పు, ఇతర కారణాలతో 55 వేల మంది ఓటర్లకు దరఖాస్తులు అందించలేదు. రెండు చిరునామాలు, మృతులు కలిపి 56 వేల మంది ఉన్నట్లు తెలిసింది. ఈ కారణంగా వారి పేర్లు జాబితా నుంచి తొలగించినట్లు సమాచారం.

జనవరికి రెండో ఏసీ సబర్బన్ రైలు

వడపళని, న్యూస్‌టుడే: సబర్బన్ మార్గంలో రెండో ఏసీ రైలు వచ్చే జనవరికి పట్టాలపైకి వచ్చే అవకాశాలున్నాయి. బీచ్-తాంబరం-చెంగల్పట్టు మార్గంలో మొదటి ఏసీ రైలు నడుస్తున్న సంగతి తెలిసిందే. అనుకున్నంతగా ప్రయాణికులు లేరని, టిక్కెట్ల ధర కూడా ఎక్కువగా ఉందనే ఫిర్యాదులు తలెత్తుతున్నా దక్షిణ రైల్వే మరో ఏసీ రైలును ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది. ● కొత్తగా రానున్న ఏసీ రైలు చెన్నై సెంట్రల్-అరక్కోణం లేదా గుమ్మిడిపూండి సెక్షనులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మాస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్(ఎమ్మార్టీఎస్) మార్గంలో ఏసీ రైలును ప్రవేశపెట్టే వీల్లేదు. ఆ మార్గంలో తొమ్మిది బోగీల వరకు మాత్రమే పలు స్టేషన్లలో ఆగే వీలుంది. ఏసీ రైలు 12 బోగీలతో ఉంటుంది.

ఏసీ సబర్బన్ రైలు

ప్రయోగాత్మకం.. ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్) నుంచి బయటికొచ్చిన రైలుకి దక్షిణ రైల్వే ప్రయోగాత్మక పరీక్షలు నిర్వహిస్తోంది. ఇందులో 1,120 మంది కూర్చునేందుకు, 3,800 మంది నిల్చునే వీలుంటుంది. చెన్నై బీచ్-తాంబరం-చెంగల్పట్టు మార్గంలో నడుస్తున్న ఏసీ రైలులో రోజుకు సగటున 2,800 మంది ప్రయాణిస్తున్నారు. రైల్వే వివరాల మేరకు రోజుకు 40వేల మంది ప్రయాణించే వీలుంది. అందులో 10 శాతం మందే రాకపోకలు సాగిస్తున్నారు.

ఛార్జీలు అధికం.. బీచ్-తాంబరం-చెంగల్పట్టు మార్గంలో నడుస్తున్న ఏసీ రైలులో ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలు పలువురు ప్రయాణికుల నుంచి వినిపిస్తున్నాయి. నగరంలో తిరుగుతున్న మెట్రో రైలు ధరలకు అనుగుణంగా సబర్బన్ రైల్వే ఛార్జీలను కూడా సవరించాలని రవాణా ఔత్సాహికుడు నవీన్ చందర్ కోరారు. విమానాశ్రయం(త్రిశూలం) నుంచి ఎగ్మూరుకు మెట్రోలో రూ.32 వసూలు చేస్తున్నారు. దక్షిణ రైల్వే ఏసీ సబర్బన్ రైలులో రూ.60గా ఉంది. రెండో తరగతి టిక్కెట్ బాగా తక్కువగానే ఉంది.

మెట్రోలో తక్కువే స్థానికుడు, సామాజిక కార్యకర్త దయానంద్ కృష్ణన్ టిక్కెట్ల ధరపై మాట్లాడుతూ సీఎంఆర్ఎల్ ప్రయాణికులకు సౌకర్యాలను కల్పిస్తున్నా ఛార్జీలు తక్కువగానే వసూలు చేస్తోందన్నారు. గతేడాది ఇంటర్‌సిటీ రాపిడ్ ట్రావెల్ కోసం ప్రవేశపెట్టిన వందే మెట్రోలో కూడా ఛార్జీలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. వందే మెట్రో 30 కిలోమీటర్ల దూరానికి రూ.40 ఛార్జీగా ఉంది. ఇది సబర్బన్ ఏసీ రైలు టిక్కెట్‌తో పోలిస్తే 120శాతం తక్కువని తెలిపారు.

భూదానం దస్తావేజు గుర్తింపు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై వడపళనిలోని మురుగన్ ఆలయానికి భూమిని విరాళంగా అందజేసిన పురాతన దస్తావేజు గుర్తించినట్లు పురావస్తుశాఖ అధికారులు తెలిపారు. దేవాదాయ శాఖ సలహాదారుగా పనిచేస్తున్న వి.రామమూర్తి వడపళణి మురుగన్ ఆలయానికి భూదానం చేసినట్లు దస్తావేజు గుర్తించి దానిని పురావస్తు శాస్త్రవేత్త కృష్ణమూర్తికి పంపారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ మురుగన్ ఆలయానికి దాత భాగ్యనాథ తంబిరాన్, విరుగంబాక్కానికి చెందిన వెంకటనాయక్ కుమారుడు బాలనాయక్ 1.41 ఎకరాల సారవంతమైన భూమిని విరాళంగా ఇచ్చారని తెలిపారు. ఈ భూమి 1893 జూన్ 17న సైదాపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టరై ఉంది. 1892 ఆగస్టు 17న కొనుగోలు చేసి ఏడాది అనుభవించిన తర్వాత ఆలయానికి విరాళంగా ఇచ్చారన్నారు. దీనిద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలకు ఉపయోగించవచ్చని రాసి ఉందన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం తిరువళ్లిక్కేణిలో రూపాయి బాండ్‌ను కొనుగోలు చేశారని పేర్కొన్నారు.

లభించిన పురాతన దస్తావేజు

పూండి చెరువు నుంచి నీటి విడుదల

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో చెన్నై ప్రజల దాహార్తిని తీర్చే పూండి చెరువు పూర్తిగా నిండింది. చెరువు ఎత్తు 35 అడుగులు కాగా 3.231 టీఎంసీల నీటిని నిల్వజేయొచ్చు. గురువారం నాటికి చెరువు పూర్తిస్థాయిలో నిండింది. చెరువుకు 1050 క్యూసెక్కుల నీరు చేరుతోంది. చెరువు నుంచి చెంబరంబాక్కం చెరువుకు గురువారం 700 క్యూసెక్కుల నీటిని లింక్ కాలువ ద్వారా వదిలారు. చెన్నై జలమండలికి బేబీ కాలువలో 17 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. షట్టర్ల ద్వారా 300 క్యూసెక్కుల నీటిని కుశస్థలి నదికి విడుదల చేస్తున్నారు. 3.645 టీఎంసీల సామర్థ్యం కలిగిన చెంబరంబాక్కం చెరువులో 3.559 టీఎంసీల నీరుంది. పుళల్ చెరువు సామర్థ్యం 3.300 టీఎంసీలు కాగా అదే మోతాదులో నీరుంది. 1.081 టీఎంసీల సామర్థ్యం కలిగి చోళవరం చెరువులో 532 మిలియన్ క్యూసెక్కుల నీటి నిల్వ ఉంది. 500 మిలియన్ క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన కన్నన్‌కోట్టై చెరువులో 464 మిలియన్ క్యూసెక్కుల నీరు నిల్వ ఉంది.

కాలువ నుంచి విడుదలవుతున్న నీరు

తై పూసం రోజున దీపం వెలిగిస్తాం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రంలో తైపూసం రోజున కొండపైన దీపం వెలిగిస్తామని అఖిల భారత హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పీఆర్ సెంథిల్ పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఉళుందూర్‌పేట టోల్‌గేట్ వద్ద గురువారం హిందూ మహాసభ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తిరుప్పరంకుండ్రంపై ఉన్నది సరిహద్దు రాయి కాదని, గతంలో అక్కడ దీపాలు వెలిగించేందుకు ఏర్పాటు చేసిన దీపస్తంభమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేను ఓడించడానికి ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఆలయ భూములను ఆక్రమణదారుల నుంచి పొందేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సెంథిల్‌కు స్వాగతం పలుకుతున్న నిర్వాహకులు

మాదర్‌పాక్కం యూనియన్ ఆవిర్భావం

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గుమ్మిడిపూండి యూనియన్‌ను రెండుగా విభజించింది. మాదర్‌పాక్కం కొత్త యూనియన్‌గా ఆవిర్భవించింది. తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి యూనియన్‌లో 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాలోనే అధిక గ్రామ పంచాయతీలు ఈ యూనియన్‌లో ఉన్నాయి. నిర్వహణ రీత్యా అధికారులు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు ఉత్తుకోట సమీపంలోని మాదర్‌పాక్కం యూనియన్‌ను కొత్తగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవోను గురువారం విడుదల చేసింది. మాదర్‌పాక్కం యూనియన్‌లోకి బూదూరు, సెది ల్‌పాక్కం, ఈగువారుపాళ్యం, ఎరుక్కువాయ్, కన్నంబాక్కం, కన్నన్ కోట్టై, కరడిపుత్తూరు, కొళ్లనూరు, మానెల్లూరు, మాదర్‌పాక్కం, ముక్కరంబాక్కం, నెల్వాయ్, నేమలూరు, పాదిరివేడు, పల్లవాడ, పెరియపులియూరు, పొందవాక్కం, పూవలంబేడు, సానాపుదూరు, సిరువాడ, సూరపూండి, తేర్వాయ్ పంచాయతీలను చేర్చారు.

ఈరోడ్ జిల్లాలో కొత్త పంచాయతీలు

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లాలోని కొండ ప్రాంతంలో ఉన్న 3 గ్రామ పంచాయతీలను విభజించి 12 గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందియూర్ పంచాయతీ యూనియన్‌లోని బర్గూర్ పంచాయతీని విభజించి బర్గూర్, కుట్టియూర్, తామరైక్కరై, దేవర్‌మలై, కోవిల్‌నత్తం పంచాయతీలుగా, సత్యమంగళం పంచాయతీ యూనియన్‌లోని కడంబూర్ కొండ ప్రాంతంలోని కుత్తియాలత్తూర్‌ను విభజించి కడంబూర్, పవళకుట్టై, ఇరుట్టిపాళయం, కరళయం, అరిగియం తదితర పంచాయతీలుగా, తాళవాడి పంచాయతీని విభజించి తాళవాడి, తొట్టగానూర్ పంచాయతీలను ఏర్పాటు చేశారు. పంచాయతీ ఎన్నికల సమయంలో సూచించిన పంచాయతీలకు ప్రత్యేక ఓటర్ల జాబితా వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ప్రత్యేక కార్యాలయాలు నిర్మించి కార్యదర్శుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

పలు రైళ్లకు తాత్కాలికంగా టెర్మినల్ మార్పు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మూరు స్టేషనులో పునరాభివృద్ధి పనులు జరుగుతున్నందున పలు రైళ్లకు తాత్కాలికంగా టెర్మినల్‌లో మార్పులు చేసినట్లు దక్షిణ రైల్వే బుధవారం ప్రకటన విడుదల చేసింది. ● **16866** తంజావూరు-చెన్నై ఎగ్మూరు డిసెంబరు 15 నుంచి 2026 ఫిబ్రవరి 2వరకు తాంబరం టెర్మినల్‌గా ఉంటుంది. తాంబరానికి 03.45కి వస్తుంది. ● **20636** కొల్లం-ఎగ్మూరు ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 2 వరకు తాంబరానికి 05.20కి వచ్చి చేరుతుంది. ● **16752** రామేశ్వరం-ఎగ్మూరు ఈనెల 15 నుంచి 2 వరకు తాంబరానికి 06.45కి చేరుకుంటుంది. ● **12760** హైదరాబాద్-తాంబరం చార్మినార్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ జనవరి 1 నుంచి ఫిబ్రవరి 3 వరకు బీచ్‌కు 07.00కి వస్తుంది. ● **16865** ఎగ్మూరు-తంజావూరు ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు తాంబరంలో 23.00కి బయలుదేరుతుంది. ● **20635** ఎగ్మూరు-కొల్లం అనంతపురి ఎక్స్‌ప్రెస్ ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 3వరకు తాంబరంలో 20.20 గంటలకు నడుస్తుంది. ● **16751** ఎగ్మూరు-రామేశ్వరం ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 3 వరకు తాంబరంలో 19.42కు బయలుదేరుతుంది. ● **22158** ఎగ్మూరు-ముంబై సీఎస్ఎంటీ ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 3 వరకు చెన్నై బీచ్‌లో 06.45కి నడుస్తుంది. ● **12759** తాంబరం-హైదరాబాద్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు చెన్నై బీచ్‌లో 18.20కి బయలుదేరుతుంది.

దారి మళ్లింపు:

● **09419** అహ్మదాబాద్-తిరుచ్చిరాపల్లి వీక్లీ ప్రత్యేక రైలు ఈనెల 15 నుంచి జనవరి 29 వరకు 09.30కి బయలుదేరే రైలు రేణిగుంట, అరక్కోణం నార్త్, మేల్‌పాక్కం, కాట్పాడి, వేలూరు, విళుపురం మీదుగా వెళ్తుంది. అరక్కోణం, పెరంబూరు, ఎగ్మూరు, తాంబరం, చెంగల్పటు మీదుగా నడవదు. తిరుత్తణికి 13.00కి చేరుకుని ఐదు నిమిషాలు ఆగుతుంది. ● **09420** తిరుచ్చిరాపల్లి-అహ్మదాబాద్ ఈనెల 21 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు 05.45గంటలకు బయలుదేరే రైలును వేలూరు, కాట్పాడి, మేల్‌పాక్కం, తిరుత్తణి, రేణిగుంట మీదుగా మళ్లించారు. చెంగల్పట్టు, తాంబరం, చెన్నై ఎగ్మూరు, పెరంబూరు, అరక్కోణంలో ఆగదు. ప్రయాణికుల సౌకర్యార్థం తిరుత్తణికి 15.15కి చేరుకుని ఐదు నిమిషాలు నిలుస్తుంది.

పాఠశాల విద్యకు తగ్గిన నిధుల కేటాయింపు: అన్బుమణి

సైదాపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను దెబ్బతీయడమే డీఎంకే లక్ష్యమని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ తెలిపారు. గురవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గత రెండేళ్లలో విద్యార్థుల సంఖ్య 5.31 లక్షలు తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని డీఎంకే హామీ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఓ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ పాఠశాలలను దెబ్బతీస్తోందని తెలిపారు. పాఠశాల విద్యకు కేటాయించే నిధులు కూడా తగ్గుతున్నాయన్నారు.

రేషన్ కార్డుల్లో పేర్లు సవరణ శిబిరం 13న

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు చేర్పు, తొలగింపు, చిరునామా మార్పునకు సంబంధించి ప్రత్యేక శిబిరం 13న(శనివారం) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతాప్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తాలూకా కార్యాలయాల్లోని టీఎస్వో విభాగాల్లో నిర్వహించనున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్డుల్లో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరు ఈనెల 25లోపు వేలిముద్రలు నమోదు చేసుకోవాలన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్‌లో యాళిని సత్తా

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తమిళనాడు వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు తిరువళ్లూరు జిల్లా మాధవరంలో గురువారం నిర్వహించారు. వివిధ జిల్లాలకు చెందిన 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. 84 కిలోల విభాగంలో ఊత్తుకోటకు చెందిన యాళిని బంగారు పతకం సాధించింది. ఆమెను వెయిట్‌లిఫ్టింగ్ శిక్షణ కేంద్రం నిర్వాహకులు అభినందించారు.

యాళినిని అభినందిస్తున్న స్థానికులు

ఎలా ఉన్నారు?

రాత్రిపూట ప్రజలను పలకరించిన మంత్రి

ఆర్యేనగర్, న్యూస్‌టుడే: మంత్రి కేఎన్ నెహ్రూ బుధవారం రాత్రి 7 గంటల సమయంలో తిరుచ్చి ఉరైయూర్ పంచవర్ణ స్వామి ఆలయం వద్ద జరిగిన నిర్వాహకుడి వివాహ వేడుకలో పాల్గొని అక్కడి నుంచి 2 కి.మీ దూరంలోని తన ఇంటి వరకు నడిచివెళ్లారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. ఓ టీ దుకాణంలో కూర్చొని టీ తాగి ప్రజల క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు నమస్కరిస్తున్న మంత్రి నెహ్రూ

ఎన్నికల్లో పోటీకి అన్నాడీఎంకే దరఖాస్తుల ఆహ్వానం

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే తరఫున పోటీ చేసేందుకు ఆసక్తి చూపే వారు ఈనెల 15 నుంచి దరఖాస్తు చేసుకోవాలని ఆ పార్టీ తెలిపింది. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి విడుదల చేసిన ప్రకటనలో.. తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే తరఫున పోటీ చేయాలనే ఆసక్తి ఉన్నవారు 15 నుంచి 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో దరఖాస్తులు పొంది అన్ని వివరాలు పూర్తి చేసి సమర్పించాలని తెలిపారు.

36 ఇండిగో విమాన సేవలు రద్దు

వడపళని, న్యూస్‌టుడే: నగర విమానాశ్రయం నుంచి ఇండిగో విమాన సేవలు గురువారం కూడా రద్దయ్యాయి. చెన్నై నుంచి బయలుదేరాల్సినవి 24, రావాల్సినవి 12 మొత్తం 36 విమానాల సేవలు స్తంభించాయి. దిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, పట్నా, భువనేశ్వర్, కొచ్చి, కోల్‌కతా, కోయంబత్తూరుకు వెళ్లాల్సిన విమానాలు, సింగపూర్, పెనాంగ్ నుంచి రావాల్సినవి రద్దయ్యాయి. జైపూర్, బెంగళూరు, కోయంబత్తూరు, దిల్లీ, ముంబై నుంచి రావాల్సిన విమానాలు రాలేదు.

ఎడప్పాడి కలలు ఫలించవు

మంత్రి రఘుపతి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: మతతత్వ సిద్ధాంతాలు కలిగిన భాజపాతో చేతులు కలిపి ఎలాగైనా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవాలని ఎడప్పాడి పళనిస్వామి కంటున్న కలలు ఫలించవని మంత్రి రఘుపతి గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కుట్రలు, కుంతంత్రాలకు పేరొందిన ఎడప్పాడి గతంలో టీటీవీ దినకరన్ వర్గ ఎమ్మెల్యేలు 18 మందిపై అనర్హత వేటు వేసినందుకే నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆయన చెన్నైలో జరిగిన అన్నాడీఎంకే సర్వసభ్య సమావేశంలో డీఎంకేపై లేనిపోని ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ద్రావిడ సిద్ధాంతాలకు స్వస్తి పలికి భాజపా నేతల చేతుల్లో కీలుబొమ్మగా మారిన ఈపీఎస్‌కు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం నేర్పడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నాలుగున్నరేళ్లలో ప్రవేశపెట్టిన జనాకర్షక పథకాలు రానున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి ఘన విజయం అందించనున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

పశువులను వెంబడించిన చిరుత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సత్యమంగళం సమీపంలోని ఆసనూర్ కొండ ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం పశువులను చిరుత వెంబడించింది. ఈ దృశ్యం ఆ ప్రాంతంలోని ఓ ఇంట్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో నమోదైంది. చిరుత భయంతో పశువులు వేగంగా పరుగుదీశాయి.

గృహాల కేటాయింపునకు దరఖాస్తు చేసుకోండి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ నగర వాస అభివృద్ధి మండలి తరఫున నిర్మించిన బహుళంతస్తుల గృహాలను పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. కరూర్ జిల్లాలో నగరపాలక, మున్సిపల్, పట్టణ పంచాయతీల్లో సొంతిల్లులేని వారు వెబ్‌సైట్‌లో లేదా గానీ, 'ఈ-సేవా' కేంద్రాల ద్వారా తగిన దస్త్రాలను అప్‌లోడ్ చేయాలి. వార్షికాదాయం రూ.3 లక్షలకన్నా తక్కువగా, సొంతిల్లు, సొంత స్థలంలేని, నగర ప్రాంతాల్లో అద్దెకు ఉంటున్నవారు ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం చెల్లించడానికి సిద్ధంగా ఉన్న పేద కుటుంబాలు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎం.తంగవేల్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం తొలగింపు

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం తిరుకండలానికి చెందిన గోవర్ధన్ పురట్చి భారతం కట్చి ఎల్లాపురం యూనియన్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాడు. ఈయన కొత్తగా నిర్మించిన ఇంటి ప్రాంగణంలో అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. రెవెన్యూశాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. అనుమతి లేకుండా విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తేలింది. అనుమతి తప్పనిసరి అని అధికారులు గోవర్ధన్‌కు నచ్చజెప్పి గురువారం విగ్రహాన్ని తొలగించారు.

పశ్చిమ కనుమల నుంచి వచ్చిన మూడు అడవి ఏనుగులు నీటికోసం 15 కి.మీ. నడిచి కోయంబత్తూరు నగరానికి ఆనుకుని ఉన్న కీరనట్టం ఐటీ పార్కు సమీపంలోని చెరువులోకి వచ్చాయి. సమాచారం మేరకు పెరియనాయన్‌పాళ్యం అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకుని ఏనుగులను తరిమేశారు.

-ట్రిప్లికేన్, న్యూస్‌టుడే

షోళింగనల్లూర్‌లో రెండు ప్రధాన చెరువుల పునరుద్ధరణ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: వేగంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణ చెన్నై పరిసరాలలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, ప్రజా వినోద స్థలాలను సృష్టించే యత్నంలో భాగంగా చెన్నై మహానగర పాలకసంస్థ షోళింగనల్లూర్ జోన్‌లోని రెండు ప్రధాన చెరువులను పునరుద్ధరించనుంది. ఆ మేరకు 38.17 ఎకరాల్లో 1.54 క్యూబిక్ మీటర్లకు పైగా నిల్వ సామర్థ్యమున్న వాల్వెట్టి తాంగల్, సమీపంలోని 9.80 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పుదుచ్చేరి చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. దీని గురించి కార్పొరేషన్ అధికారులు మాట్లాడుతూ.. ప్రాథమిక పనులు ప్రారంభించినట్టు చెప్పారు. కట్టలను బలోపేతం చేసి, పాదచారుల నడకబాటను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. సీసీ కెమెరాలు, హ్యాండ్ రెయిలింగ్లు, మరుగుదొడ్లు, పరిపాలనా గది, వ్యాయామశాల, చిన్నారుల ఆటస్థలం ఇందులో భాగమని వివరించారు. కట్టల దీర్ఘకాలిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి లోపలి స్లాబ్‌ల కింద కొబ్బరి పీచు పరచనున్నట్టు పేర్కొన్నారు. మట్టిని పట్టి ఉంచే గడ్డి జాతులతో కట్టలను బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టినల్లు తెలిపారు. కాంక్రీట్ పేవర్లకు బదులుగా పెర్మియబుల్ బ్లాక్‌లను ఏర్పాటు చేస్తారని, అవి వాటి మధ్య మొక్కలు పెరగడానికి, వాననీరు ఇంకడానికి వీలు కల్పిస్తాయని చెప్పారు.

షోళింగనల్లూర్ జోన్‌లోని వాల్వెట్టి తాంగల్, సెమ్మంజేరిలోని పుదుచ్చేరి చెరువు

స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరిన పి.టి.సెల్వకుమార్ తదితరులు

విజయ్ మాజీ మేనేజర్ డీఎంకేలో చేరిక

చెన్నై, న్యూస్‌టుడే: నటుడు విజయ్ మాజీ మేనేజర్, కలప్పై మక్కళ్ ఇయక్కం వ్యవస్థాపకుడు పి.టి.సెల్వకుమార్ నేతృత్వంలో 50 మందికిపైగా డీఎంకేలో చేరారు. అన్నా అరివాలయంలో గురువారం ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో వారంతా డీఎంకేలో చేరారు. వెంట డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి, మంత్రి పి.కె.శేఖర్‌బాబు, కన్నియాకుమరి తూర్పు జిల్లా కార్యదర్శి మహేశ్, మనోజ్ పాండియన్ తదితరులు ఉన్నారు. విలేకర్లతో పి.టి.సెల్వకుమార్ మాట్లాడుతూ... డీఎంకే సేవలు తమను ఆకర్షించడంతో ఆ పార్టీలో చేరామన్నారు. విజయ్ మక్కళ్ ఇయక్కానికి ఓ స్తంభంగా 27ఏళ్లు సేవలు అందించానని, కొత్తగా వచ్చినవారితో తనవంటి వారి ప్రస్థానం ముందుకు సాగలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. విజయ్ వద్ద మంచి సమూహం, చెడు సమూహం రెండూ ఉన్నాయని, దుష్ట సమూహం మంచివారిని బయటకు నెట్టేస్తుందని పేర్కొన్నారు. విజయ్ ప్రచారసభలకు వచ్చే సమూహం ఓట్లుగా మారదని, నటులను చూసేందుకు జనం రావడం సహజమని తెలిపారు. విజయ్ నటించిన 'పులి' చిత్ర నిర్మాత పి.టి.సెల్వకుమార్ కావడం గమనార్హం.

ఖాళీ అవుతున్న అన్నాడీఎంకే

కాంచీపురం, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ఖాళీ అవుతోందని వ్యవసాయ శాఖ మంత్రి ఎంఆర్కే పన్నీర్ సెల్వం ఎద్దేవా చేశారు. కాంచీపురం పిళ్లయార్ పాళ్యం ప్రాంతంలో ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చేనేత కార్మికులు, వ్యాపారుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ముద్రించిన కరపత్రాలను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జోరువానలో పుట్టిన పుట్టగొడుగులాంటి వ్యక్తి టీవీకే అధ్యక్షుడు విజయ్ అన్నారు. సినిమా సెట్లలో గడిపిన విజయ్ ప్రస్తుతం ముఖ్యమంత్రి అవుతానంటున్నారని విమర్శించారు. అన్నాడీఎంకేలో నెలకొంటున్న గందరగోళం కారణంగా ఆ పార్టీ నుంచి చాలా వెళ్లిపోతున్నారన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి ఎంఆర్కే పన్నీర్‌సెల్వం

దక్షిణ భారతదేశ పుస్తక విక్రేతలు, పబ్లిషర్ల సంఘం నూతన అధ్యక్షుడు షణ్ముగం, ఉపాధ్యక్షుడు నక్కీరన్ గోపాల్ తదితరులు గురువారం అన్నా అరివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిశారు. వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న చెన్నై పుస్తక ప్రదర్శనను ప్రారంభించాలని కోరారు. వెంట మాజీ ఎంపీ ఆర్.ఎస్.భారతి తదితరులు ఉన్నారు.

-న్యూస్‌టుడే, చెన్నై

అంతర్జాతీయంగా భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం

టీనగర్, న్యూస్‌టుడే: ప్రపంచ మార్పుల మధ్య భారతదేశం కీలకశక్తిగా మారుతోందని అమెరికాలో భారత మాజీ రాయబారి టి.ఎస్.తిరుమూర్తి పేర్కొన్నారు. ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు దివంగత రసిక్‌లాల్ ఎం.మెహతా జ్ఞాపకార్థం స్మారక ఉపన్యాస కార్యక్రమం బుధవారం రాత్రి చెన్నై టీనగర్‌లో జరిగింది. ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వీఎల్ ఇందిరాదత్ ప్రోత్సాహంతో జరిగిన కార్యక్రమంలో ఐఐటీఎం విశిష్ఠ ఆచార్యులు టీఎస్ తిరుమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యాసం అందించారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని వివరించారు. రసిక్‌లాల్ ఎం.మెహతా కుమారుడు శైలేష్ మెహతా, ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు నరసింహన్ తదితరులు ప్రసంగించారు.

తిరుమూర్తికి జ్ఞాపిక అందిస్తున్న శైలేష్ మెహతా

భారతియార్ ఔన్నత్యాన్ని చాటుదాం: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళ సమాజానికి కొత్త విధానాన్ని చూపించిన కవి భారతియార్ ఔన్నత్యాన్ని అష్టదిక్కులా చాటుదామంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. ఆయన తన ప్రకటనలో... మహిళల అభ్యున్నతికి డిమాండ్ చేసిన మహాకవి భారతి శతజయంతి సందర్భంగా డీఎంకే ప్రభుత్వం గతంలో 14 ప్రత్యేక ప్రకటనలను చేసి వాటిని అమలు చేస్తోందన్నారు. ఆయన వర్ధంతిని 'మహాకవి దినం'గా పాటించాలని ప్రకటించామని తెలిపారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించండి

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గంలోని రామ్‌నగర్‌లో డీఎంకే నిర్వాహకులు, యువజన విభాగం, మహిళా విభాగంతో మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ డీఎంకే ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రతి ఇంటికెళ్లి ఓటర్లకు వివరించాలన్నారు. ఓటర్లు ఏవైనా స్థానిక సమస్యలు, డిమాండ్లు చేస్తే వాటిని కార్పొరేషన్ యంత్రాంగానికి అందించాలన్నారు.

పళనిసామితో నయినార్ భేటీ

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామితో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ గురువారం భేటీ అయ్యారు. చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని ఎడప్పాడి పళనిసామి నివాసంలో ఈ భేటీ జరిగింది. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు అన్నాడీఎంకే, భాజపా కూటమి కట్టిన సంగతి తెలిసిందే. కూటమి బలోపేతం, కొత్త పార్టీలను చేర్చుకోవటం తదితర పలు విషయాలు చర్చించినట్లు సమాచారం. ఈనెల 14న నయినార్ నాగేంద్రన్ దిల్లీ వెళ్లి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలవనున్నారు.

ఈపీఎస్‌తో మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

పవన్ కల్యాణ్‌కు తమిళనాడు పరిస్థితి తెలియదు

మంత్రి ఎస్ఎస్.శివశంకర్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ద్వారా భాజపా తమిళనాడులో ఏమీ చేయలేదని మంత్రి ఎస్ఎస్.శివశంకర్ తెలిపారు. అరియలూరు జిల్లా జయంకొండం, కున్నం అసెంబ్లీ నియోజకవర్గాలలో రూ.23 కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులకు గురువారం శంకుస్థాపన చేశారు. తమిళనాడు సమస్యలకు సంబంధించి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. భాజపా ప్రతి రాష్ట్రం నుంచి ఒకరిని తీసుకొచ్చి రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తుందన్నారు. తమిళనాడు పరిస్థితి ఆయనకు అర్థంకాదన్నారు. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లోనే భాజపాకు సరైనస్థానం లేదని చెప్పారు.

(c) eenadu

చిత్రీకరణ పూర్తయిన సంబరాల్లో చిత్రబృందం

గ్రాండ్ ఫాదర్ చిత్రీకరణ పూర్తి

చెన్నై, న్యూస్‌టుడే: కుట్టి స్టోరీస్ పిక్చర్స్ పతాకంపై ఎం.ఎస్.భాస్కర్, ఫ్రాంక్ స్టార్ రాహుల్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గ్రాండ్ ఫాదర్'. ఫ్రాంక్ స్టార్ రాహుల్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తెలుగు నటుడు సునీల్, అరుళ్‌దాస్, మునీశ్‌కాంత్, శ్రీనాథ్, శివ అరవింద్, ప్రియదర్శిని, మైమ్ గోపీ, మెడ్రాస్ రమ, అంజలి రావు తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సినిమా చిత్రీకరణ పనులు పూర్తైనట్లు చిత్రబృందం తెలిపింది. స్టైలిష్ యాక్షన్, ఎమోషనల్ డ్రామా, థ్రిల్‌తో కూడిన హారర్, కామెడీ అంటూ పలు సన్నివేశాలతో రూపొందిందని, ఇద్దరు అగ్రతారలు అతిథిపాత్రలు చేశారని పేర్కొంది.

నకిలీ మందుల తయారీతో సంబంధముంటే అరెస్టు చేయండి

పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో నకిలీ మందుల తయారీతో సంబంధాలు ఉంటే తనను అరెస్ట్ చేయొచ్చని మాజీ సీఎం నారాయణస్వామి తెలిపారు. నకిలీ మందుల తయారీదారులను అరెస్ట్ చేయాలని, సీబీఐ విచారణకు ప్రభుత్వం ఆదేశించాలని, ముఖ్యమంత్రి రంగసామి రాజీనామా చేయాలని కోరుతూ రాజ్‌నివాస్ నియోజకవర్గ కాంగ్రెస్ తరఫున నెహ్రూవీధిలో గురువారం ఆందోళన జరిగింది. నారాయణస్వామి మాట్లాడుతూ నకిలీ మందుల వ్యవహారంలో కీలకవ్యక్తి రాజా స్పీకర్‌కు సన్నిహితుడని ఆరోపించారు. రాజా ఇంట్లో దొరికిన డైరీలో రాజకీయ నాయకులు డబ్బు, 22 కార్లు అందుకున్నట్లు సమాచారం ఉందన్నారు. నకిలీ మందుల తయారీ పరిశ్రమకు తానే అనుమతిచ్చినట్లు హోం మంత్రి చెప్పారన్నారు. తాను సీబీఐ, ఏ విచారణకైనా సిద్ధమన్నారు. తనకు భాగస్వామ్యం ఉంటే రాజకీయాల నుంచి వైదొలగుతానని చెప్పారు.

తమిళ కోర్సుల్లో చేరే విద్యార్థులకు 66 శాతం ఫీజు రాయితీ

ప్రసంగిస్తున్న పుదుచ్చేరి వర్సిటీ ఉపకులపతి ప్రకాశ్‌బాబు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వచ్చే విద్యాసంవత్సరం నుంచి తమిళ కోర్సుల్లో చేరే విద్యార్థులకు 66శాతం ఫీజు రాయితీ అందించనున్నట్లు పాండిచ్చేరి యూనివర్సిటీ ఉపకులపతి ప్రకాశ్‌బాబు ప్రకటించారు. మహాకవి భారతియార్ జయంతి సందర్భంగా వర్సిటీ ప్రాంగణంలో గురువారం సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతియార్ అన్ని భాషలను సమానంగా గౌరవించారని, ప్రపంచ భాషల సాహిత్యాన్ని విస్తృతంగా చదివారని ప్రశంసించారు.

అన్నాడీఎంకే తీర్మానాలతో డీఎంకేలో ఆందోళన

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన తీర్మానాలతో డీఎంకే బెంబేలెత్తుతోందని అన్నాడీఎంకే మాజీ మంత్రి జయకుమార్ తెలిపారు. డీఎంకే అధిష్ఠానం వద్ద మంచి పేరు సంపాదించేందుకు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు.

తిరువణ్ణామలైలో భారతియార్ జయంతి

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై రెడ్‌క్రాస్ తరఫున మహాకవి భారతియార్ జయంతి ఉత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు పి.ఇంద్రరాజ్ అధ్యక్షత వహించారు. తమిళనాడు శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.పిచ్చాండి ప్రత్యేక అతిథిగా పాల్గొని భారతియార్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వెట్రి తమిళర్ మహాసభ అధ్యక్షుడు కార్తి వేల్మారాన్, జిల్లా తమిళ్ సంఘం కోశాధికారి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ స్పీకర్ పిచ్చాండి తదితరులు

పీఎంకే తరఫున పోటీకి దరఖాస్తుల ఆహ్వానం

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పలు పార్టీలు రాబోయే శాసనసభ ఎన్నికలకు ఔత్సాహికులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో పీఎంకే తరఫున పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న వారినుంచి 14 నుంచి 20 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ తెలిపారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. చెన్నై ఈసీఆర్‌లోని పనైయూరులో పార్టీ అధ్యక్షుడి కార్యాలయంలో నిర్ణీత రోజుల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటలోపు దరఖాస్తులు పొంది పూర్తి చేసి సమర్పించాలన్నారు.

తిరుప్పరంకుండ్రం సమస్య కోర్టులో పరిష్కారమవుతుంది

ప్రసంగిస్తున్న మోహన్ భగవత్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం దీపం సమస్యను హిందువులకు అనుకూలంగా పరిష్కరించాలని ఆర్ఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు మోహన్ భగవత్ కోరారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిరుచ్చి సమయపురంలో కార్యక్రమం నిర్వహించింది. భాజపా సీనియర్ నేత హెచ్.రాజా మాట్లాడుతూ.. తిరుప్పరంకుండ్రం దీపం సమస్యను జాతీయస్థాయికి తీసుకెళ్లాలని కోరారు. మోహన్ భగవత్ బదులిస్తూ.. ఈ వ్యవహారం ప్రస్తుతం కోర్టులో ఉందని, అక్కడే పరిష్కారమవుతుందని చెప్పారు.

నిర్మాతపై చర్యలు చేపట్టకూడదన్న మధ్యంతర స్టే తొలగించాలి: ఈడీ

ప్యారిస్, న్యూస్‌టుడే: టాస్మాక్ అక్రమాల కేసులో సినీ నిర్మాత ఆకాష్ భాస్కరన్‌పై చర్యలు చేపట్టకూడదని విధించిన మధ్యంతర స్టే తొలగించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కోరింది. టాస్మాక్ అక్రమాల కేసులో సోదాలు జరిపిన ఈడీ.. భాస్కరన్, పారిశ్రామికవేత్త విక్రమ్ రవీంద్రన్‌లపై చర్యలు చేపట్టింది. ఈడీ చర్యలను సవాలు చేస్తూ ఆకాష్ భాస్కరన్, విక్రమ్ రవీంద్రన్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు మధ్యంతర స్టే విధించి, స్వాధీనం చేసుకున్న వస్తువులను తిరిగి ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ కేసు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో గురువారం మళ్లీ విచారణకు వచ్చింది. ఈడీ తరఫున.. విక్రమ్ రవీంద్రన్ ఇల్లు, కార్యాలయాల్లో ఎలాంటి సోదాలు జరపలేదని తెలపడంతో న్యాయమూర్తులు ఆమోదించారు. విక్రమ్ రవీంద్రన్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణ ముగించేశారు. ఆకాష్ భాస్కరన్‌పై విధించిన మధ్యంతర స్టే తొలగించాలని ఈడీ కోరింది. టాస్మాక్ అక్రమాల వ్యవహారంలో ఈడీ చర్యలు సవాలు చేస్తూ దాఖలైన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని తెలిపిన న్యాయమూర్తులు ఆకాష్ భాస్కరన్ పిటిషన్‌పై తుది విచారణ జనవరికి వాయిదా వేశారు.

ఈవీఎంల పరిశీలన ప్రారంభం

చింతాద్రిపేటలోని కేంద్రంలో భద్రపరిచిన ఈవీఎంలు

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఈవీఎం తొలిదశ పరిశీలన గురువారం ప్రారంభమైంది. వచ్చే ఏడాది తొలి అర్ధభాగంలో రాష్ట్రానికి శాసనసభ ఎన్నికలు జరగనుండగా అవసరమైన 1.30 లక్షల ఈవీఎంలను అన్ని జిల్లా కేంద్రాల్లో భద్రపరిచారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వాటిని పరిశీలించారు. చింతాద్రిపేటలో జిల్లా ఎన్నికల అధికారి, జీసీసీ కమిషనర్ కుమరగురుబరన్ పరిశీలించారు.

సికందర్ దర్గాకు మళ్లీ బాంబు బెదిరింపు

ప్యారిస్, న్యూస్‌టుడే: మదురై తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న సికందర్ దర్గాకు గురువారం మళ్లీ బాంబు బెదిరింపులు వచ్చాయి. బాంబు స్క్వాడ్ నిపుణులు దర్గాలో తనిఖీ చేశారు. ఎలాంటి పేలుడు పదార్థం లభించలేదు. తిరుప్పరంకుండ్రం కొండపై పోలీసులు భద్రతా విధులు చేపట్టారు.

14న సీఎంఆర్ఎల్ ప్రత్యేక సేవలు

వడపళని, న్యూస్‌టుడే: 'ఇండియన్ నేవీ హాఫ్ మారథాన్ 2025' 14న జరగనుంది. స్థానిక ప్రజలు అధికసంఖ్యలో విచ్చేసే అవకాశాలుండటంతో సీఎంఆర్ఎల్ ఆ రోజు తెల్లవారుజామున 3 గంటల నుంచి 5 గంటల వరకు ప్రతి 15 నిమిషాలకో మెట్రో సర్వీసు నడపనున్నట్లు సీఎంఆర్ఎల్ గురువారం ప్రకటన విడుదల చేసింది. ఆ రోజున డాక్టర్ ఎంజీ రామచంద్రన్ సెంట్రల్ మెట్రో, ఎయిర్‌పోర్ట్(వయా కోయంబేడు) నుంచి తెల్లవారుజామున 3 నుంచి 5 గంటల వరకు సర్వీసులు అందుబాటులో ఉండవు. ఈ సమయంలో ప్రయాణికులు అందుబాటులో లేదా చెన్నై సెంట్రల్‌లో లైన్లు మార్చాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఎప్పటిలాగానే ఆదివారం తరహాలో 5 నుంచి సర్వీసులు నడుస్తాయి. సెంట్రల్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు(వయా కోయంబేడు) గ్రీన్ లైన్‌లో తెల్లవారుజామున 5 నుంచి రైళ్లు ఉంటాయి. మారథాన్‌లో పాల్గొనే వారు స్పెషల్ టిక్కెట్ కౌంటర్లు లేదా ఆన్‌లైన్‌లో పొందొచ్చు. వాహనాల పార్కింగ్‌కు ఎప్పటిలాగానే రుసుములు చెల్లించాలి.

బోనులో పట్టుబడిన పులి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మహిళపై దాడి చేసి చంపిన పులి ఎట్టకేలకు బోనులో పట్టుబడింది. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. నీలగిరి జిల్లా గూడలూర్ సమీపంలోని మావనల్ల ప్రాంతంలో గత నెల 24వ తేదీ పులి దాడికి నాగియమ్మాళ్(60) అనే మహిళ మృతి చెందారు. దీంతో ప్రజలు భయాందోళనకు చెందారు. ప్రజల విజ్ఞప్తి మేరకు అటవీ శాఖ 5 ప్రాంతాల్లో బోన్లు ఉంచి, 29 ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున మావనల్ల ప్రాంతంలో ఉంచిన బోనులో పులి చిక్కడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పంటలను ధ్వంసం చేసిన ఏనుగులు

మల్లన్‌కుళి ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తాళవాడి కొండ ప్రాంతంలో ఉన్న మల్లన్‌కుళి గ్రామం అంచులోని అడవి ప్రాంతం నుంచి బుధవారం మధ్యాహ్నం బయటికి వచ్చిన ఏడు ఏనుగుల గుంపు పొలాల్లో చొరబడి పంటలను ధ్వంసం చేశాయి. దీంతో అటవీ శాఖ వారికి సమాచారం చేరవేశారు. రైతులు ట్రాక్టర్ ఉపయోగించి ఏనుగుల గుంపును అటవీ ప్రాంతంలోకి తరుముకున్నారు. ఏనుగుల సంచారాన్ని అటవీ శాఖ పర్యవేక్షిస్తోంది.

విమర్శలతో పెరిగాను: నాంజిల్ సంపత్

నాంజిల్ సంపత్, సెంగోట్టైయన్

సైదాపేట, న్యూస్‌టుడే: ఇటీవల టీవీకేలో చేరిన సీనియర్ నేత సెంగోట్టైయన్, మరో సీనియర్ నేత నాంజిల్ సంపత్ కలిశారు. టీవీకే రాష్ట్ర నిర్వాహకులు, జిల్లా కార్యదర్శుల ఆలోచనా సమావేశం గురువారం జరిగింది. నాంజిల్ సంపత్ మాట్లాడుతూ.. విమర్శలతో పెరిగానని, చాలా కలలతో రంగంలోకి దిగుతున్నానని తెలిపారు.

అన్నా అరివాలయంలో 'ఉడన్‌పిరప్పే వా' పేరిట ధారాపురం, కాంగేయం శాసనసభ నియోజక వర్గాలకు చెందిన డీఎంకే నిర్వాహకులతో ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ గురువారం వన్ టు వన్ నిర్వహిస్తున్న దృశ్యం. -న్యూస్‌టుడే, చెన్నై

లోక్‌సభలో భారతియార్‌ను ప్రశంసించిన మోదీ

నిరంజన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: లోక్‌సభలో భారతియార్‌ను ప్రధాని మోదీ ప్రశంసించడం తమిళనాడుకే గర్వకారణమని భారతియార్ మునిమనవడు నిరంజన్ భారతి అన్నారు. రెండ్రోజుల కిందట పార్లమెంట్‌లో ప్రధాని మోదీ స్వాతంత్ర్య పోరాటకాలంలోని వి.ఒ.చిదంబరం పిళ్లై, మహాకవి భారతియార్‌ని ప్రశంసించారు. గురువారం నిరంజన్ భారతి విలేకరులతో మాట్లాడుతూ... తమిళనాడులో వందేమాతరం గీతాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చింది భారతియార్ అన్నారు.

చెన్నై తేనాంపేటలో ప్రైవేటు ఆస్పత్రి నిర్మాణం కోసం ఆ సంస్థ తరఫున రోడ్డుపై ప్రజలకు, రవాణాకు ఇబ్బంది కలిగేలా నిలిపిన కంటైనర్లను కార్పొరేషన్ అధికారులు తొలగించి రూ.లక్ష జరిమానా విధించి వసూలు చేశారు. -ట్రిప్లికేన్, న్యూస్‌టుడే

తిరుత్తణిలో డీఎంకే కార్యాలయం ప్రారంభం

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా తిరుత్తణిలో కొత్తగా నిర్మించిన తూర్పు మండల డీఎంకే కార్యాలయాన్ని గురువారం తిరువళ్లూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి, తిరుత్తణి శాసనసభ్యుడు ఎస్.చంద్రన్ ప్రారంభించారు. మండల పార్టీ కార్యదర్శి ఆర్తి రవి, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ మార్గం.. రాకపోకలు సులభతరం

వేగంగా జరుగుతున్న పనులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: జీఎస్టీ రోడ్డులోని కరంగుళి, ఈసీఆర్‌లోని పూంజేరిని కలిపే 32 కి.మీ కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు దక్షిణ చెన్నై ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు తోడ్పాటు అందించనుంది. నిత్యం లక్షకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్న చెంగల్పట్టు-తాంబరం మార్గంలో రద్దీని తగ్గించం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. పనులు పూర్తయ్యాక ప్రజలు మామల్లపురానికి వేగంగా, సులభంగా చేరుకోవచ్చు. ముఖ్యంగా వారాంతరం, సెలవు రోజుల్లో తక్కువ ప్రయాణ సమయంతోపాటు ఇంధన వినియోగం, వాహన ఉద్గారాలు తగ్గుతాయని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

ప్రదర్శన తిలకిస్తున్న మంత్రి మనో తంగరాజ్ తదితరులు

కోవైలో ప్రదర్శన ప్రారంభం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఆవిన్‌లో రైతుల నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు శిక్షణ ఇస్తున్నట్లు పాడి పరిశ్రమ మంత్రి మనో తంగరాజ్ అన్నారు. కోయంబత్తూరులో కొడిసియా మైదానంలో పాల ఉత్పత్తులకు సంబంధించిన మూడు రోజుల ప్రదర్శనను మంత్రి గురువారం ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... పాడి పరిశ్రమలో నూతన ఆవిష్కరణలు, యంత్రాలు, పరికరాలు ఉన్నాయని, వాటి గురించి తెలుసుకోవడానికి ప్రదర్శన ఒక అవకాశమని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మనవరాలిని లైంగికంగా వేధించిన తాతకు 20 ఏళ్లు జైలు శిక్ష

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా కున్నూర్ సమీపంలోని గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక ఆరోగ్యం క్షీణించడంతో ఏప్రిల్ 16న తల్లి కున్నూర్‌లోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లింది. వైద్యులు పరిశీలించి గర్భం దాల్చినట్లు చెప్పారు. ఆస్పత్రి నిర్వాహకులు బాలల సంక్షేమ శాఖాధికారి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. కున్నూర్ మహిళా పోలీసులు దర్యాప్తు చేపట్టి 75 ఏళ్ల వయసున్న బాలిక తాతను పోక్సో చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ కేసు బుధవారం ఊటీ మహిళా కోర్టులో విచారణకు రాగా తాతకు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.15 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.సెందిల్‌కుమార్ తీర్పు ఇచ్చారు. బాధిత బాలికకు ప్రభుత్వం నుంచి రూ.3 లక్షలు పరిహారం ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

యువతిపై అత్యాచారం: తండ్రి, అన్నకు 14 ఏళ్లు...

ప్యారిస్, రెడ్‌హిల్స్: యువతిని అత్యాచారం చేసిన కేసులో తండ్రి, అన్నకు 14 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. చెన్నై తండయార్‌పేటలో 2020 నుంచి 2023 వరకు 18 ఏళ్ల యువతిపై ఆమె తండ్రి, అన్న అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత యువతి 2023లో తిరువొట్రియూర్ ఆల్ ఉమెన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి తండ్రి కొడుకులను అరెస్టు చేశారు. విచారణ జరిపిన పోక్సో కోర్టు న్యాయమూర్తి ఉమామహేశ్వరి బుధవారం తండ్రీ కొడుకులకు 14 ఏళ్ల చొప్పున జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి ప్రభుత్వం రూ.5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు.

ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీప తిరుమళిసై గుండుమేడుకు చెందిన హరికృష్ణన్(32) ఆటో డ్రైవర్. బుధవారం రాత్రి ఇంట్లో ఉండగా గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు కారులో వచ్చి కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. గురువారం ఉదయం చోళవరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నిర్వాహకులు హరికృష్ణన్ భార్యకు ఫోన్‌చేసి తీవ్ర గాయాలతో హరికృష్ణన్ చికిత్స పొందుతున్నాడని సమాచారం అందించారు. ఆమె ఆస్పత్రికి చేరుకోగా భర్త విగతజీవిగా పడి ఉండడాన్ని చూసి దిగ్భ్రాంతి చెందింది. తల, చేతులపై కత్తి పోట్లు ఉండడంతో తన భర్త మృతిలో అనుమానం ఉందని వెళ్లవేడు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది.

కాలువలో మునిగి భవన నిర్మాణ కార్మికుడు..

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం కున్నమంజేరికి చెందిన త్యాగరాజన్(40) భవన నిర్మాణ కార్మికుడు. బుధవారం పనికి వెళ్లి రాత్రికి ఇంటికి చేరుకోలేదు. బంధువులు పలుచోట్ల వెతికినా కనిపించకపోవడంతో పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం కున్నమంజేరి గ్రామ పొలిమేరలోని కాలువలో ఆయన మృతదేహం తేలుతుండడాన్ని పశువుల కాపర్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అదుపు తప్పిపడి త్యాగరాజన్ మృతి చెందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

లారీ ఢీకొని వృద్ధుడు...

ముత్తుస్వామి

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం కడంబత్తూరు అతికత్తూరుకు చెందిన ముత్తుస్వామి(70) ఎల్ఐసీ ఏజెంట్. బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై తిరువళ్లూరుకు బయలుదేరాడు. తిరువళ్లూరు రైల్వేస్టేషన్ వంతెన వద్ద లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం

ముగ్గురు పరిస్థితి విషమం

ప్రమాదానికి గురైన కారు

మహాబలిపురం, న్యూస్‌టుడే: రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ఘటనలో ఓ విద్యార్థిని మృతి చెందగా నలుగురు గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. కోవైకు చెందిన రాజేష్ కుమార్ కుమారుడు అభినందన్ చెన్నై క్రోంపేటలో ఉన్న బాలాజీ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ 4వ ఏడాది చదువుతున్నాడు. ఇతనితో పాటు అదే కళాశాలలో చదువుతున్న తిరునెల్వేలికి చెందిన షెన్బగ వినాయగం, కేరళకు చెందిన ముహమ్మద్ అలీ, నవ్య, వేలూర్‌కు చెందిన మిస్బా పాతిమా(21)తో కలిసి రెండు కార్లలో బుధవారం రాత్రి మహాబలిపురంలో గల బీచ్ రిసార్ట్‌కు వెళ్లారు. అక్కడ నిర్వహించిన పార్టీలో పాల్గొని సమీపంలోని తీరంలో అర్ధరాత్రి వరకు గడిపారు. గురువారం తెల్లవారుజామున అక్కడి నుంచి రెండు కార్లలో క్రోంపేటకు బయలుదేరారు. తిరుప్పోరూర్ బైపాస్ రోడ్డులో వెళుతూ తిరుప్పోరూర్ ప్రాంతంలో కలపలోడుతో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రొక్లైనర్ సాయంతో కారును వెనక్కుతీసి క్షతగాత్రులను అతి కష్టంపై బయటకు తీశారు. ఈ ఘటనలో మిస్బా పాతిమా అదే చోటులో మృతి చెందింది. మిగిలిన నలుగురు విద్యార్థులను చికిత్స కోసం చెంగల్పట్టు ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. కడలూర్ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ సుభాష్(40)ను పోలీసులు అరెస్టు చేసి విచారణ జరుపుతున్నారు.

మహిళలను మోసం చేసిన నిత్యపెళ్లికొడుకు అరెస్టు

అరుళ్‌మొళి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: మ్యాట్రిమోని ద్వారా వివాహం చేసుకుంటానని పలువురు మహిళలను మోసం నిత్యపెళ్లికొడుకును పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. చెన్నై పూందమల్లికి చెందిన అరుళ్‌మొళి తన నుంచి ద్విచక్ర వాహనం, ఐఫోన్, రూ.12 లక్షలు తీసుకొని మోసం చేశాడని విళుపురం జిల్లాకు చెందిన 28 ఏళ్ల మహిళ దిండివనం డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. డీఎస్పీ ప్రకాష్ నేతృత్వంలో స్పెషల్ సబ్ ఇన్‌స్పెక్టర్ అయ్యప్పన్ పర్యవేక్షణలో ఏర్పాటైన ప్రత్యేక బృందం సెల్‌ఫోన్ ఆధారంతో అరుళ్‌మొళిని బుధవారం చెన్నైలో అరెస్టు చేసి దిండివనం సమీప మయిలం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరుళ్‌మొళికి ఇప్పటికే రెండుసార్లు వివాహమైందని, మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు, రెండో భార్యకు పిల్లాడు ఉన్నట్లు తెలిసింది. మ్యాట్రిమోని ద్వారా వివాహం చేసుకుంటానని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 20 మంది మహిళల నుంచి రూ.లక్షలు మోసం చేసినట్లు తెలిసింది. గురువారం దిండివనం కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

క్రైం కార్నర్

వివాహితకు అశ్లీల ఫొటోలు పంపిన యువకుడు..

అరక్కోణం: వివాహితకు అశ్లీల ఫొటోలు పంపిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. తక్కోళం ప్రాంతానికి చెందిన 30 ఏళ్ల వివాహితతో చెన్నై తాంబరం ప్రాంతానికి చెందిన గణేష్‌బాబు(39)కు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైంది. పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న గణేష్‌బాబు వివాహితకు అశ్లీల చిత్రాలు పంపాడు. ఆమె షాక్‌కు గురై తక్కోళం పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదుచేసి గణేశ్‌బాబును అరెస్టు చేసి జైలుకు తరలించారు.

అప్పు తిరిగి చెల్లించని కానిస్టేబుల్...

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లికి చెందిన శివ ఎన్నూరు పోలీసుస్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఆయనపై ఓ పోలీసు కానిస్టేబుల్ భార్య పూందమల్లి పోలీసుస్టేషన్లో రెండ్రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. శివ తన నుంచి 120 సవర్ల బంగారు నగలు, రూ.20 లక్షలు అప్పుగా తీసుకున్నాడని, తిరిగివ్వాలని అడిగితే బెదిరిస్తున్నారని పేర్కొంది. మోసానికి పాల్పడినట్లు దర్యాప్తు తేలడంతో శివను గురువారం అరెస్టు చేశారు.

వ్యాపారి హత్య కేసులో ముగ్గురు...

విల్లివాక్కం, న్యూస్‌టుడే: హత్య కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ధర్మపురి జిల్లా హొగినేకల్ సమీపంలో కృష్ణగిరి జిల్లా అంజెట్టి ప్రాంతం మరాఠివీధికి చెందిన కూరగాయల వ్యాపారి రుద్రాజీరావు(34) హత్యకు గురయ్యాడు. రుద్రాజీరావును ఊట్టమలై ఇందిరానగర్ కాలనీకి చెందిన నాగరాజ్, కేరట్టి ప్రాంతానికి చెందిన మురుగేశన్, సాణార్‌పట్టికి చెందిన మూర్తి ఊట్టమలై సమీపంలోని నీలగిరి బ్లడ్ ప్రాంతానికి మద్యం తాగడానికి తీసుకెళ్లారు. నగదు వ్యవహారమై జరిగిన గొడవలో రుద్రాజీరావును కత్తితో దాడిచేసి హతమార్చినట్లు పోలీసుల దర్యాప్తులో తెలిసింది. నాగరాజ్, మురుగేశన్, మూర్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచి జైలుకు తరలించారు.

బంగారు నగలు విడిచి వెళ్లిన వ్యవహారంలో బ్యాంకు మాజీ మేనేజరు...

ప్యారిస్, న్యూస్‌టుడే: ఓ ప్రైవేటు బ్యాంకులో కిలో బంగారు నగలను విడిచి వెళ్లింది మాజీ మేనేజరు అని పోలీసుల దర్యాప్తులో తెలిసింది. పోలీసుల వివరాల మేరకు.. చెన్నై వేళచ్చేరిలోని ఓ ప్రముఖ ప్రైవేటు బ్యాంకు బ్రాంచ్‌లో ఖాతా ప్రారంభించేందుకు వచ్చిన ఓ మహిళ 1.250 కిలోల నగలు ఉన్న బ్యాగు వదిలివెళ్లింది. ఫిర్యాదు మేరకు వేళచ్చేరి పోలీసులు కేసు నమోదు చేశారు. నగలు వదిలి వెళ్లింది ఆ బ్యాంకు మాజీ మేనేజరు పద్మప్రియ అని, కావాలనే చేసిన కుట్ర అని తెలిసింది. పద్మప్రియ గత సెప్టెంబరులో బ్యాంకులో పనిచేసే సమయంలో లాకర్‌లో ఉన్న 250 గ్రాముల నగలు చోరీ చేసిన కేసులో అరెస్టై బెయిల్‌పై బయటికొచ్చినట్లు తెలిసింది. మరో లాకర్‌లో ఉన్న 1.250 కిలోల నగలను చోరీ చేసినట్లు, మళ్లీ అరెస్టు చేస్తారనే భయంతో నగలను లాకర్‌లో పెట్టాలని ప్రయత్నించినట్లు తేలింది. ఆ ప్రకారం డిసెంబరు 5న బ్యాంకుకు బురఖా ధరించి వచ్చి నగలను ఎవరికీ తెలియకుండా పెట్టేందుకు యత్నించినట్లు, కుదరకపోవడంతో వదిలివెళ్లినట్లు గుర్తించిరు. పద్మప్రియ భర్త అప్పుల కారణంగా ఐదేళ్ల ముందు ఆత్మహత్య చేసుకున్నట్లు, అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి చేస్తుండడంతో చోరీకి పాల్పడినట్లు పద్మప్రియ పోలీసుల దర్యాప్తులో అంగీకరించింది.

రౌడీ హత్య

ప్యారిస్, న్యూస్‌టుడే: రౌడీ హత్యకు గురైన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చెన్నై ఎన్నూర్‌కి చెందిన రౌడీ సత్య(24)పై పలు కేసులు ఉన్నాయి. రెండేళ్ల కిందట ఎన్నూర్‌లో విజయ్ అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో ముఖ్య నిందితుడైన అతను బుధవారం రాత్రి తిరువొట్రియూర్‌లో ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఎనిమిది మంది వ్యక్తులు అడ్డుకుని కత్తితో దాడిచేయగా తీవ్రగాయాలతో ఘటనాస్థలిలోనే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, సీసీ కెమెరాల సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ముగ్గురికి రెండు జీవితఖైదులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: చిన్నమనూరులో యువకుడి హత్య కేసులో ముగ్గురికి రెండు జీవిత ఖైదులు విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. పోలీసుల కథనం మేరకు.. తేని జిల్లా చిన్నమనూరుకు చెందిన కాఫిల్‌ఖాన్ అదే ప్రాంతానికి చెందిన అల్లావుదీన్ భార్య షబానా యాస్మిన్‌తో పరిచయం పెంచుకున్నాడు. అల్లావుదీన్ మందలించినా కాఫిక్ ఖాన్ పరిచయం కొనసాగించాడు. భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో అల్లావుదీన్ 2023 సెప్టెంబరులో తన భార్య ద్వారా కాఫిల్‌ఖాన్‌ను పిలిపించి అల్లావుదీన్, షబానా యాస్మిన్, ఆమె సోదరుడు మొహమ్మద్ షమీ కలిసి కాఫిల్‌ఖాన్‌ను కొడవలితో నరికి చంపారు. చిన్నమనూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ కేసు తేని జిల్లా ప్రాథమిక సెషన్ కోర్టులో జరుగుతున్నది. కేసు విచారణ గురువారం ముగిసిన నేపథ్యంలో న్యాయమూర్తి స్వర్ణం జె.నటరాజన్.. ముగ్గురికి రెండు జీవిత ఖైదులు, రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

కుమారుడిని నడుముకు కట్టుకుని చెరువులో దూకిన తల్లి

ఇద్దరూ మృతి

పాండిలక్ష్మి పిల్లలతో చివరిగా తీసుకున్న సెల్ఫీ

ట్రిప్లికేన్: కుమారుడిని నడుముకు కట్టుకుని తల్లి చెరువులో దూకిన విషాద ఘటన అరియలూరు జిల్లాలో చోటుచేసుకుంది. అరియలూరు జిల్లా ఒట్టకోవిల్‌కి చెందిన రఘుపతి, పాండిలక్ష్మి(32) దంపతులు తిరుప్పూర్‌లో ఉంటున్నారు. వారికి కుమారులు లోకేశ్(6), కమలేశ్(2) ఉన్నారు. రఘుపతి ఇటుకబట్టీలో పనికెళుతుంటాడు. పాండిలక్ష్మి స్థానిక బ్యూటీపార్లర్‌లో పనిచేస్తోంది. వివిధ ప్రాంతాల్లో ఇటుకబట్టీల్లో పని చేస్తుండటంతో కొద్ది నెలలుగా రఘుపతి తిరుప్పూర్ వెళ్లలేదు. దీపావళికి పాండిలక్ష్మి, ఇద్దరు కుమారులతో అరియలూరుకు వచ్చి తర్వాత తిరుప్పూర్ వెళ్లిపోయింది. గురువారం పాండిలక్ష్మి కుమారులతో తిరుప్పూరు నుంచి అరియలూరు విక్రమంగళం వచ్చింది. అక్కడి బస్టాండు వద్ద కీళ్‌కొట్టేరిలో ఇద్దరు కుమారులతో సెల్ఫీ తీసుకుంది. పెద్ద కుమారుడు లోకేశ్‌ను చెరువు ఒడ్డున నిల్చోబెట్టింది. కమలేశ్‌ను శాలువాతో నడుముకు కట్టుకుని దూకేసింది. భయాందోళనకు గురైన లోకేశ్ కేకలు విన్న స్థానికులు అక్కడికి చేరుకున్నారు. సరస్సులో దూకి పాండిలక్ష్మి, కమలేశ్‌ను ఒడ్డుకు చేర్చారు. అప్పటికే ఇద్దరూ మృతిచెందిరు. పోలీసులు అక్కడికి చేరుకుని పాండిలక్ష్మి సెల్‌ఫోన్‌ను పరిశీలించారు. తన చివరి సెల్ఫీ ఇదేనని, తన మృతికి తిరుప్పూరులో తనతో పాటు పనిచేస్తున్న వ్యక్తి అని, అతని ఫొటోను ఫేస్‌బుక్‌లో పోస్టు చేసినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు భర్త రఘుపతి వద్ద దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించింది. పోలీసుల వివరాల మేరకు.. .. చెన్నై గిండిలోని అన్నా యూనివర్సిటీలో విళుపురానికి చెందిన 18 ఏళ్ల విద్యార్థిని హాస్టల్‌లో ఉంటూ బీటెక్ మొదటి ఏడాది చదువుతోంది. సెమిస్టర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని మనస్తాపంతో గురువారం తన గదిలో అధిక మోతాదులో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించింది. స్పృహ కోల్పోయిన ఆమెను తోటి విద్యార్థినులు గిండి ఆస్పత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

నారాయణపురం: త్వరలో పూర్తి చేయనున్న క్రీడా వికాస కేంద్రం

ఇక ఆటంకాలు ఉండవు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: జిల్లాలో క్రీడా వికాసానికి శాప్ అడుగులేస్తోంది. 'ఆట'కాలు అధిగమించి.. క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు చర్యలు తీసుకుంటోంది. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం క్రీడా వికాస కేంద్రాల (కేవీకే) నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది.

రాష్ట్రంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా అయిదేళ్ల పాలనలో వీటి వైపు కన్నెత్తి చూడలేదు. అసంపూర్తి కేంద్రాల పూర్తికి రూపాయి విదల్చలేదు. పైగా 'ఆడుదాం-ఆంధ్ర' పేరుతో రూ.కోట్ల దోపిడీకి పాల్పడింది. క్రీడాభివృద్ధికి దోహదపడే క్రీడా వికాస కేంద్రాల సేవలు అందని ద్రాక్షగా మారాయి. తాజాగా కూటమి ప్రభుత్వం కేవీకేలను పూర్తి చేయాలని సంకల్పించింది.

రూ.2 కోట్లతో.. జిల్లాలో 2017-18 మధ్య తెదేపా ప్రభుత్వం నారాయణపురం (ఉంగుటూరు), చింతలపూడి, కోటదిబ్బ (ఏలూరు), జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రాంగణాలు; భీమడోలు జడ్పీ ఉన్నత పాఠశాల, గోపన్నపాలెం (దెందులూరు), కొంగువారిగూడెం (జంగారెడ్డిగూడెం)లో కేవీకేల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఒక్కో కేంద్రం ఏర్పాటుకు రూ.2 కోట్లు ప్రతిపాదించింది. ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి నిధులు కేటాయించి పనులు ప్రారంభించింది.

తొలి దశలో మూడు.. శాప్ ఆధ్వర్యంలో అసంపూర్తి క్రీడా వికాస కేంద్రాల పూర్తిపై ప్రభుత్వం దృష్టి సారించింది. మొదటిగా 60-70 శాతం పనులు జరిగిన నారాయణపురం, భీమడోలు, కొంగువారిగూడెం వాటర్ స్పోర్ట్స్ అకాడమీ భవనాలు పూర్తి చేయనుంది. ఈ మేరకు శాప్ అధ్యక్షుడు రవినాయుడు ఏలూరు వచ్చి అధికారులకు మార్గదర్శనం చేసి వెళ్లారు.

కేరింతల ఆనందోత్సవం



అమరావతి బాలోత్సవం ముగింపు సందర్భంగా గురువారం కేరింతలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు సందడి చేశారు. విజయవాడలో సిద్ధార్థ ఆడిటోరియంలో మూడు రోజులుగా జరుగుతున్న అమరావతి బాలోత్సవం-పిల్లల పండగ గురువారం ముగిసింది.. శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలతో బాలలు ఆకట్టుకున్నారు. అమ్మవారి వేషధారణలతో అలరించారు. పల్లె వాతావరణం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి జానపద నృత్యాలు చేశారు. ఏకపాత్రాభినయంతో ఆహూతులను కట్టిపడేశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలలకు బహుమతులు అందజేశారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, ఏలూరు జిల్లాల నుంచి వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. **- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ**

గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా నాగరాజు

ఉండి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఉండి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజును నియమిస్తూ ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. కష్టకాలంలో జనసేన వెన్నంటి ఉండి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషిచేశారు. జనసేన తరఫున టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తానని ఎన్నికలకు ముందు ఆయన తెలిపారు. ఒక దశలో ముందస్తుగా ప్రచారం చేపట్టారు. కూటమి పొత్తులో భాగంగా తెదేపా అభ్యర్థిగా రఘురామ కృష్ణరాజును ఎంపిక చేయడంతో ఆయన అభ్యర్థిత్వానికి మద్దతుగా నాగరాజు ప్రచారం చేశారు. ఉండిలో ఇటీవల జరిగిన ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో.. తన గెలుపులో కీలకంగా పని చేసిన నాగరాజు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా త్వరలో నియమితులవుతున్నారని రఘురామ ప్రకటించారు. తనకిచ్చిన పదవికి వన్నె తెచ్చేలా శ్రమిస్తానని నాగరాజు వివరించారు.

అందని పప్పు.. అడిగితే తప్పు

చౌక దుకాణాల్లో నిలిచిన సరఫరా

కైకలూరు, న్యూస్‌టుడే: అప్పు చేసి పప్పు కూడు అన్న సామెతను పాలకులు నిజం చేస్తున్నారు. చౌకధరల దుకాణాల్లో పేదలకు రాయితీపై అందించాల్సిన కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన రెండు, మూడు నెలల తప్పితే ఏడాదికిపైగా కందిపప్పు పంపిణీ ఊసే లేదు. కనీసం పెద్ద పండగల నాటికి ఇస్తారని భావించినా క్రిస్మస్ నెల కందిపప్పు జాడ లేకపోయింది. తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతికైనా పంపిణీ చేయకపోతే ఎలాగని డీలర్లను ప్రశ్నిస్తున్నారు.



జిల్లాలో 1164 చౌకధరల డిపోలు ఉండగా ఇందులో 6.40 లక్షల మంది కార్డుదారులు ఉన్నారు. ప్రతి నెలా 60 శాతం మంది రేషన్ సరకులపై ఆధారపడి బతుకు బండి నెట్టుకొస్తున్నారు. గత తెదేపా హయాంలో ప్రతినెలా బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు, వంట నూనె, రాగి, గోధుమ పిండి, గోధుమలు, చింతపండు, సబ్బులు వంటి వస్తువులు రాయితీపై అందించేవారు. వైకాపా ఎండీయూ వాహనాల పేరుతో ఈ విధానాన్ని అటకెక్కించింది. కూటమి వచ్చినా గత విధానాలే అమలు చేస్తున్నారు. చౌక దుకాణాల్లో కిలో కందిపప్పు ధర రూ.67గా ఉంది. బహిరంగ మార్కెట్‌లో రూ.120-140కు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం నిత్యావసరాల ధరలు రెట్టింపై ఆర్థిక భారంతో అవస్థలు పడుతున్నామని, ఈ నేపథ్యంలో రాయితీ కందిపప్పు ఇస్తే బాగుంటుందని కార్డుదారులు అంటున్నారు.

కానుకలపై ఆశాభావం..

తెదేపా హయాంలో సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్‌లకు పండగ కానుకలను అందించేవారు. అందులో కంది పుప్పు, వంట నూనె, నెయ్యి, శనగలు, గోధుమ పిండి, బెల్లం, సేమ్యా వంటి నిత్యావసరాలు ఉండేవి. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పండగ కానుకలకు స్వస్తి పలికారు. మరోమారు కూటమి ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో పండగ కానుకలు ఇస్తే కొంత భారం తగ్గుతోందని పేదవర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

అయ్యే వరకు.. ఆగుతుందా దాహం

జల్‌జీవన్ మిషన్ పనుల్లో జాప్యం

పరిశీలన

ఆగిరిపల్లి, చాట్రాయి, నూజివీడు రూరల్, ముసునూరు, మండవల్లి, కైకలూరు, న్యూస్‌టుడే: పల్లెల్లో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన నీరు కుళాయిల ద్వారా అందించేందుకు చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులు ముందుకు కదలడం లేదు. నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో గత ప్రభుతంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు. దీంతో గుక్కెడు నీటికి జనం ఇబ్బందులు పడుతున్నారు.

నూజివీడు నియోజకవర్గంలో 86 గ్రామాలుండగా పథకం కింద 158 పనులను రూ.5,686.93 లక్షలతో చేపట్టారు. వాటిలో 93 మాత్రమే పూర్తయ్యాయి. 39 జరుగుతుండగా 26 పనులు ఇంకా ప్రారంభమే కాలేదు. ఆగిన వాటి పరిస్థితిపై నివేదిక రూపంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వేసవి ప్రారంభం నాటికి పనులు పూర్తి చేస్తే గ్రామీణులకు తాగునీటి కష్టాలు తీరుతాయి.

ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లిలో రూ.30 లక్షలతో నిర్మించిన తాగునీటి పథకం నిరుపయోగంగా మారింది. 2024 ఫిబ్రవరిలో నాటి వైకాపా ఎమ్మెల్యే ప్రారంభించినప్పటికీ దానికి విద్యుత్తు సరఫరా లేకపోవడంతో వాడుకలోకి రాలేదు. బొద్దనపల్లిలో పనులను గుత్తేదారుడు వదిలేశారు.

చిన్నఆగిరిపల్లిలో నిరుపయోగంగా పథకం

చాట్రాయి మండలం పోతనపల్లిలో రూ.90 లక్షలతో నిర్మించిన తాగునీటి పథకం పనులు తుది దశకు చేరుకున్నాయి. తుమ్మగూడెం శివారులో రూ.35 లక్షల పనులు నత్తనడకన సాగుతున్నాయి.

మండవల్లి మండలం చింతపాడు గ్రామంలో జల్‌జీవన్ మిషన్ కింద రూ.1.20 కోట్లతో పనులు చేసినప్పటికీ 2500 మందికి తాగునీరు అందడం లేదు.

కైకలూరు మండలంలో 28 పనులకు రూ.4.30 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వైకాపా ప్రభుత్వంలో టెండర్లు వేసేందుకు గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో ఆ పనులన్నీ కూటమి ప్రభుత్వం రద్దు చేసింది.

త్వరలో పూర్తి చేస్తాం.. జిల్లాలో 4,74,000 గ్రామీణ కుటుంబాలు ఉండగా 86 శాతం కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. 14 శాతం ఇవ్వాల్సి ఉంది. వాటిని త్వరలో పూర్తి చేస్తాం. రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నాం. **- త్రినాథ్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్ఈ**

నేటి నుంచి బాలోత్సవం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు సమీప సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో శుక్ర, శనివారాల్లో హేలాపురి బాలోత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. బాలల్లో సృజనాత్మకత, శాస్త్రసాంకేతిక పరిశోధనలపై ఆసక్తి పెంపునకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ ప్రతినిధులు ఎ.నిర్మల, ఎ.నాగేశ్వరరావు తెలిపారు. విజేతలకు ఈ నెల 14న సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో బహుమతులు ప్రదానం చేస్తామని వారు పేర్కొన్నారు.

పాఠాలే కాదు.. కాసేపు క్రీడలు

వారంతా ఉపాధ్యాయులు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే గురువులు. వారంతా మైదానంలో అడుగెట్టారు. క్రీడల్లో పాల్గొని రోజంతా ఉల్లాసంగా గడిపారు. నగరంలో విద్యాశాఖ ఆధ్వర్యాన ఏలూరు డివిజన్ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను డీవైఈవో రవీంద్రభారతి ప్రారంభించారు. . స్థానిక అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానంలో ఉపాధ్యాయులకు క్రికెట్, అశోక్ నగర్ కేపీడీటీ పాఠశాలలో ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. 11 మండలాల నుంచి సుమారు 450 మంది గురువులు తరలివచ్చారు. జాతీయ క్రీడాకారులకు ఏమాత్రం తగ్గకుండా హోరాహోరీగా తలపడ్డారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

ఉద్యోగ మేళా... సంతోష హేల

ఉంగుటూరులోని ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన.. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సహకారంతో గురువారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ధర్మరాజు మేళాను ప్రారంభించి మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి 292 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ముఖాముఖీల అనంతరం 191 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో రాజ్‌మనోజ్, కూటమి నాయకులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, ఉంగుటూరు**

వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరిద్దాం

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేద్దామని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి పిలుపునిచ్చారు. స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలోని తన ఛాంబరులో గురువారం విలేకరులతో మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశానుసారం శనివారం లోక్ అదాలత్ ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో రాజీ యోగ్యమైన క్రిమినల్, సివిల్ తగాదాలు, కుటుంబ వివాదాలు, బ్యాంకు లావాదేవీలు, వాహన ప్రమాద బీమా కేసులు పరిష్కరించనున్నట్లు చెప్పారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవన్‌లో రోజూ ప్రీ లోక్‌అదాలత్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13,800 కేసులు రాజీ చేయదగినవిగా గుర్తించామని, అన్ని న్యాయస్థానాల్లో కలిపి 33 బెంచులు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎక్కడా లేదు.. ఇంత దారిద్ర్యం

రహదారి దుస్థితి ఇదీ

పరిశీలన

పాములపర్రు-పెదకాపవరం

ఉండి మండలం పాములపర్రు నుంచి ఆకివీడు మండలం పెదకాపవరం వరకు 12 కిలోమీటర్ల మేర రూ.25 కోట్లతో రహదారిని వెడల్పు చేసి పటిష్ఠపరచాల్సి ఉంది.

- రూ.47.50 కోట్లున్నా.. రెండేళ్లుగా పూర్తికాని పనులు

రహదారులు: 2
సీఆర్ఎఫ్ నిధులు: రూ.47.50 కోట్లు
శంకుస్థాపన చేసిన తేదీ: 20.04.2023

ఆకివీడు, ఉండి, నిడమర్రు, కాళ్ల మండలాలను కలుపుతూ సరిహద్దు గ్రామాల మధ్య ఉన్న రహదారుల అభివృద్ధికి కేంద్రం సీఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయగా అప్పటి వైకాపా పాలనలో పనులు ప్రారంభించారు. చేసిన పనులకు కేంద్రం నిధులు విడుదల చేసినా ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించక అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పటి వరకు రహదారుల రిటైనింగ్‌వాల్, కల్వర్టులు తదితర పనులు పూర్తిచేశారు. రహదారులను వెడల్పు చేసి పూర్తిస్థాయిలో నిర్మించాల్సి ఉంది. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ జేఈ కె.శ్రీహరిరాజు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా భారీ గోతులను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయించేలా కృషి చేస్తామన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే, ఈనాడు-ఆకివీడు

ఎగసిపడుతున్న దుమ్ము

క్రొవ్విడి- పెదకాపవరం

నిడమర్రు మండలం క్రొవ్విడి నుంచి ఆకివీడు మండలం పెదకాపవరం వరకు, మరికొంత భాగం ఆకివీడు మండలం అయిభీమవరం నుంచి కాళ్ల మండలం ఏలూరుపాడు వరకు 16 కిలోమీటర్ల పొడవునా రహదారిని రూ.20.50 కోట్లతో వెడల్పు చేసి నిర్మించాల్సి ఉంది. ఈ పనులు రెండేళ్లుగా నిలిచిపోయాయి.

ప్రస్తుత పరిస్థితి

☛ పెదకాపవరం నుంచి పాములపర్రు వెళ్లే రహదారి గోతులమయంగా తయారైంది. వర్షం కురిస్తే గోతుల్లో నీరు నిల్వ ఉండి చెరువుల్లా మారుతున్నాయి. ఎండకాస్తే దుమ్ముతో కళ్లు దెబ్బతింటున్నాయి. దీంతో నిత్యం రాకపోకలు సాగించే పెదకాపవరం, పాములపర్రు, చినకాపవరం, అప్పారావుపేట. గుమ్ములూరు, అయిభీమవరం, చెరుకుమిల్లి తదితర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు నరకం చూస్తున్నారు. వాహనాలు పాడవుతున్నాయి. ఒళ్లు నొప్పులతో పాటు అనారోగ్యం పాలవుతున్నారు.

☛ పెదకాపవరం నుంచి క్రొవ్విడి గ్రామాల మధ్య రహదారితో పాటు అయిభీమవరం నుంచి ఏలూరుపాడు వరకు ఉన్న మార్గం లెక్కపెట్టలేనన్ని గోతులతో నిండి ఉంది. ఈ రహదారి పలు చోట్ల కుంగిపోయింది. పెదకాపవరం-క్రొవ్విడి మధ్య రహదారి పల్లంగా తయారవడంతో పక్కనే ఉన్న కాలువలో నీటి ఊట చేరి బురదమయంగా మారుతోంది. దీంతో వాహనాలు తరచు దిగబడిపోతున్నాయి. ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం.

ఆసుపత్రికే చికిత్స అవసరం

ఇక్కడికొస్తే పంపేయడమే

పలు విభాగాల్లో వైద్యులు లేక ఇబ్బందులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యులు లేక పలు విభాగాల్లో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ వైద్యం అందుతుందని ఆసుపత్రికి వస్తున్నవారు వైద్యులు, వైద్య నిపుణులు లేక, సక్రమంగా చికిత్స అందక ఇతర ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా ఎముకలు, కంటి వైద్యులు లేకపోవడంతో ఈ రెండు విభాగాల్లో తీవ్ర సమస్య నెలకొంది. రేడియాలజిస్టు లేక గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే అత్యవసర వైద్యం కోసం వచ్చేవారికి ప్రాథమిక వైద్యం చేసి.. ఇతర ఆసుపత్రులకు పంపడం అధికమైంది.

మోచేతి గాయంతో.. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన బాకి శ్రీను పడిపోవడంతో మోచేతికి తీవ్ర గాయమై ప్రాంతీయ ఆసుపత్రికి వచ్చారు. ఎక్స్‌రే తీశాక చేయి విరిగిందని నిర్ధారించారు. అయితే ఆసుపత్రిలో ఎముకల వైద్యుడు లేకపోవడంతో వైద్యం కోసం జంగారెడ్డిగూడెంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లమని సిఫార్సు చేశారు. సమస్య నిర్ధారణ తప్ప వైద్యం అందని పరిస్థితి.

సహకరించలేదని.. మధుమేహంతో బాధపడుతున్న కొమ్ము ఏసురత్నాన్ని వేదాంతపురం నుంచి కుటుంబ సభ్యులు గురువారం ఉదయం 11.30 గంటలకు 108లో తీసుకువచ్చారు. ప్రాథమిక వైద్యంలో భాగంగా.. సెలైన్ పెడితే లాగేశారు. దీంతో వైద్యానికి సహకరించడం లేదని ఏలూరు రిఫర్ చేసేశారు. వైద్యం చేస్తారని ఎంతో ఆశతో ఇక్కడకు తీసుకువస్తే మళ్లీ ఏలూరు పంపేస్తున్నారంటూ ఏసురత్నం భార్య మణెమ్మ, కుమార్తె మేరీ ఆవేదన చెందారు. జంగారెడ్డిగూడెం తీసుకువచ్చిన 108లోనే మధ్యాహ్నం 2 గంటలకు మళ్లీ ఏలూరు తరలించారు.

ఆపరేషన్ కోసం.. జీలుగుమిల్లి మండలం తాటిరామన్నగూడెం గ్రామానికి చెందిన తాటి నరసమ్మ గర్భసంచి సంబంధ సమస్యతో బాధపడుతున్నారు. ఆపరేషన్ కోసమని దుప్పట్లు, దిండ్లు, సామగ్రి అన్నీ సర్దుకొని సహాయకురాలిని కూడా తీసుకొని గురువారం ఆసుపత్రికి వచ్చారు. అయితే ఆపరేషన్ చేసే వైద్యులు ఈ రోజు లేరు. సోమవారం రమ్మనడంతో నరసమ్మ వెనక్కి వెళ్లారు.

రైళ్ల సేవల పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు రైళ్ల సేవలను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ నెల 29 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 వరకు ప్రతి సోమవారం సికింద్రాబాద్- అనకాపల్లి(07059), ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 10 వరకు ప్రతి మంగళవారం అనకాపల్లి-సికింద్రాబాద్(07060) రైళ్లు నడపనున్నట్లు చెప్పారు. ఈ నెల 17 నుంచి ఫిబ్రవరి 14 వరకు ప్రతి శనివారం చర్లపల్లి-అనకాపల్లి(07035), ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 15 వరకు ప్రతి ఆదివారం అనకాపల్లి-చర్లపల్లి(07036) రైళ్లు తిరుగుతాయని వారు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కలిపి.. ఏడుపిస్తున్నారు

విలీన గ్రామాల ప్రజల ఆవేదన

శనివారపుపేటలో అసంపూర్తిగా డ్రెయిన్ నిర్మాణం

ఈనాడు-ఏలూరు: నగరంలో కలిస్తే పట్టణ స్థాయి మౌలిక వసతులు సమకూరుతాయని.. ఎద్దడి లేకుండా తాగునీటి సరఫరా ఉంటుందని చెప్పి వైకాపా పాలకులు ఏలూరు చుట్టుపక్కల ఉన్న ఏడు పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేశారు. తీరా చూస్తే ఐదేళ్ల పాలనలో పన్నుల భారం మోపడం తప్ప ఒరిగింది లేదు. దీంతో తిరిగి పంచాయతీలుగా కొనసాగించాలని డిమాండ్ వస్తోంది. ఇటీవల జరిగిన నగరపాలక సర్వసభ్య సమావేశంలో పెదవేగి మండలం దొండపాడును తిరిగి రెవెన్యూ గ్రామంగా కొనసాగించాలని నగరపాలక సంస్థ తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఇంతకు ముందే వెంకటాపురం పంచాయతీవాసులు తమకు మోక్షం కల్పించాలని, విలీనమయ్యాక అభివృద్ధికి నోచుకోలేదని ఆందోళనలు చేశారు.

విముఖత ఎందుకంటే.. నగరపాలికలో కలిసి ఉండటంతో భవన నిర్మాణ అనుమతులకు పట్టణ ప్రణాళిక విభాగం యంత్రాంగం భారీగా లంచాలు ఆశిస్తోంది. కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నా రూ.వేలకు వేలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, అందుకే నగరపాలక నుంచి తప్పించాలని కోరుతున్నామని దొండపాడుకు చెందిన వీవర్స్ కాలనీకి చెందిన వంగా శ్రీనివాసరావు, దత్తాశ్రమం రోడ్డుకు చెందిన విశ్రాంత ఉద్యోగి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఐదేళ్ల నుంచి నరకం చూస్తున్నామని, కాల్వల్లో మురుగు పూడిక తీయటానికి డబ్బులు మేమే ఇచ్చుకోవాల్సి వస్తోందని వాపోయారు.

గ్రాంట్లు పొందినా.. సత్రంపాడు, శనివారపుపేట, తంగెళ్లమూడి, పోణంగి, వెంకటాపురం, కొమడవోలు, చొదిమెళ్ల గ్రామాలను విలీనం చేసుకుని కేంద్ర, రాష్ట్రాల నుంచి అధికంగా వచ్చిన ఆర్థిక సంఘం గ్రాంట్లు నగరపాలక సంస్థ పొందింది. తీరా అభివృద్ధి పనులు మాత్రం గ్రామాల్లో చేపట్టలేదు. అమృత్ పథకం 2.0 కింద గోదావరి జలాలు తీసుకొచ్చి విలీన గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరందిస్తామని ఆర్భాటం చేశారు. ఆ పథకం పనులకు అతీగతీ లేదు.

ఆటల పయనంలో.. గెలుపు తీరంలో..

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: చిన్నప్పటి నుంచి ఆటలంటే అమితమైన ఇష్టం. ఆరుగాలం కష్టపడుతూ వ్యవసాయంతో కుటుంబాన్ని పోషిస్తున్న తల్లిదండ్రుల నేపథ్యం. నలుగురు ఆడపిల్లలను చదివించి ఉత్తమంగా తీర్చిదిద్దాలన్న వారి తాపత్రయం ఆమెలో మరింత స్ఫూర్తిని నింపింది. చదువుతోపాటు ఆటల్లోనూ ప్రతిభ చాటి ఉద్యోగ సాధనే లక్ష్యంగా కృషి చేస్తోంది మన్యానికి చెందిన **ముచ్చిక సంధ్య.**

కబడ్డీ, వాలీబాల్, పరుగు పందెం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తోంది. పలుమార్లు స్కూల్ గేమ్స్‌లో పాల్గొంది. నన్నయ యూనివర్శిటీ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్, కబడ్డీ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. తాజాగా కేఆర్‌పురం మైదానంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మన్యంలోని పెసా కమిటీల పరిధి గ్రామాల్లోని గిరిజన యువతకు జిల్లాస్థాయిలో నిర్వహించిన కబడ్డీ, పరుగు పందెం ఎంపిక పోటీల్లో పాల్గొని.. విశాఖలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంది. ఏలూరు జిల్లా నుంచి 10కె రన్, కబడ్డీలో ప్రతిభ చాటి.. 22 నుంచి జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది.

పునరావాసంలో.. వసతిగృహంలో.. 'మా స్వగ్రామం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మల్లెతోట. తల్లిదండ్రులు కాంతమ్మ, రామయ్య. నేను మూడో కుమార్తెను. ముంపు పరిధిలో ఉన్న మాకు జీలుగుమిల్లి మండలంలో ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోంది. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ డిగ్రీ మొదటి సంవత్సరం వసతిగృహంలో ఉండి చదువుతున్నా. జాతీయ స్థాయికి ఎంపికవడం చాలా సంతోషంగా ఉంది' అని చెబుతోంది సంధ్య.

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

బాల భారతం.. సృజన భరితం!

వ్యర్థాలకు అర్థమిస్తున్న పిల్లలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సృజనాత్మకతకు పెద్దపీట వేస్తున్నారు. పలు ప్రాజెక్టులు, అర్థవంతమైన కళాఖండాలు రూపొందిస్తున్నారు. తమ ప్రతిభతో పలువురి మన్ననలు పొందుతున్నారు. వివిధ కళల్లో రాణిస్తున్న ఏలూరు పాఠశాలల విద్యార్థులపై కథనం.

తల్లిదండ్రులపై ఆధారపడకుండా..

నా పేరు రేష్మ. కస్తూర్బా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. కుట్టులో ప్రత్యేక శిక్షణ పొందుతున్నా. వివిధ రకాల దుస్తులు అందంగా కుట్టడంతోపాటు ప్రత్యేక గొలుసు కుట్టు పైనా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో తర్ఫీదు పొందుతున్నా. తరగతి గదిలో పాఠాలు నేర్చుకుంటూనే కుట్టు శిక్షణకు కొంత సమయం కేటాయిస్తున్నా. ఖాళీ సమయంలో వస్త్రాలు కుట్టుతూ.. తల్లిదండ్రులపై ఆధారపడకుండా చదువుకు నగదు సమకూర్చుకుంటా.

చంద్రయాన్‌లా దూసుకెళ్తూ..

నా పేరు దుర్గా భవాని. కస్తూర్బా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. నాకంటూ గుర్తింపు తెచ్చుకునేలా వినూత్నంగా ఆలోచిస్తున్నా. విద్యాభ్యాసానికే పరిమితం కాకుండా.. తరగతి గదిలో నేర్చుకున్న పాఠ్యాంశాల ద్వారా గ్రహించిన మేధస్సుతో పలురకాల సైన్స్ ప్రాజెక్టులు రూపొందిస్తున్నా. చంద్రయాన్-3 నమూనా తయారు చేయడమే కాకుండా సాంకేతికంగా అది పైకి ఎగిరేలా ప్రాజెక్టును రూపొందించి ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నా.

చిత్తు కాగితాలతో..

నా పేరు షరీఫ్. ఏలూరు సుబ్బమ్మదేవి నగరపాలకోన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నా. ఎందుకూ పనికిరాని వస్తువులతో అర్థవంతమైన వస్తువులు రూపొందిస్తున్నా. చిత్తు కాగితాలతో వివిధ రకాల అలంకరణ వస్తువులు తయారు చేస్తున్నా. వివిధ రకాల గృహోపకరణాలు రూపొందిస్తున్నా. నా ఆలోచనలను ఉపాధ్యాయులతో పంచుకొని.. వారి సలహాలు, సూచనలతో మరింత పరిణతి సాధిస్తున్నా.

పాఠశాలల్లో స్పెల్ బి పోటీలు

నేటి నుంచి జనవరి 31 వరకు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు స్పెల్ బి క్విజ్ పోటీల నిర్వహణకు పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. భాషాజ్ఞానాన్ని పెంపొందించడంలో కీలకమైన ధారణను అంచనా వేయడానికి ఇవి ఉపయోగపడతాయి. రాష్ట్ర అడ్వైజరీ అలయన్స్(ఆర్‌ఏ)లో భాగంగా వర్డ్ పవర్ ఛాంపియన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజా-ఎల్ఎఫ్‌జఫ్యూ, ఎస్‌సీఈఆర్టీ సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయి. జిల్లాలో పోటీల నిర్వహణకు రూ.లక్ష నిధులు మంజూరు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ✦ మండలస్థాయిలో డిసెంబరు 12న, జిల్లాస్థాయిలో 27న, జోనల్ జనవరి 22న, రాష్ట్రస్థాయి జనవరి 31న జరుగుతాయి. 2-5 తరగతులకు మండల, జిల్లా స్థాయి పోటీలు ఆన్‌లైన్, మిగిలిన పోటీలతోపాటు 6-12 తరగతులకు ఆఫ్‌లైన్ విధానంలో జరుగుతాయి. 2-5 తరగతుల పోటీలు ఎస్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో విజా-ఎల్ఎఫ్ సహకారంతో నిర్వహిస్తారు. ప్రతిస్థాయిలోనూ విజేతలకు ధ్రువపత్రాలను అందజేస్తారు.

లెవెల్	తరగతులు
1	2, 3, 4, 5
2	6, 7, 8
3	9,10
4	11, 12

కొనసాగిన టెట్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) కొనసాగింది. స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్‌ఈ పాఠశాలలో గురువారం ఉదయం 176కి 166 మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం 174కి 161 మంది పరీక్ష రాశారు. రెండు పూటలా కలిపి 23 మంది గైర్హాజరయ్యారని డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

పల్స్ పోలియో విజయవంతం చేద్దాం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఐదులోపు పిల్లలు రెండు లక్షల మంది ఉన్నారు. వీరికి పోలియో చుక్కలు వేసేందుకు 1707 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 72 సంచార కేంద్రాల ద్వారా చుక్కలు వేసేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అనంతరం పల్స్ పోలియో గోడపత్రాలు ఆవిష్కరించారు. డీఎంహెచ్‌వో అమృతం, డీసీహెచ్‌ఎస్ పాల్ సతీశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతుల కల్పనకు వినతి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్వో)కు ఉద్యోగోన్నతులు కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడను గురువారం వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. రవీంద్రరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న గ్రేడ్-1 వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు.

ఉపాధ్యాయుల్ని మినహాయించండి: ఎంపీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శీతాకాల సమావేశాల సందర్భంగా గురువారం లోక్‌సభలో ఈ అంశాన్ని ఎంపీ ప్రస్తావించారు. సర్వీసులోని ఉపాధ్యాయులు రెండేళ్లలో టెట్ ఉత్తీర్ణత సాధించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వారిలో అశాంతి నెలకొందన్నారు. గురువుల ప్రయోజనాలను కాపాడేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీవారి దేవస్థానానికి ట్రాక్టర్ బహూకరణ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల ఆలయ నిత్య అవసరాల వినియోగం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ట్రాక్టర్‌ను విరాళంగా ఇచ్చారు. రూ.10 లక్షల విలువైన ట్రక్కుతో కూడిన ట్రాక్టర్‌ను ఆలయ అధికారులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ జోనల్ హెడ్ సి.వి.ఎన్.భాస్కరరావు, ఏలూరు రీజనల్ హెడ్ ఎన్.శ్రీనివాస్, డిప్యూటీ రిజనల్ హెడ్ ఎస్.లక్ష్మీనారాయణ, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.నీలాద్రి, ద్వారకాతిరుమల బ్రాంచ్ మేనేజర్ ఎం.సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అధికారులకు ట్రాక్టర్ అప్పగిస్తున్న బ్యాంకు అధికారులు

13న సెలవు దినంగా ప్రకటించండి: ఫ్యాప్టో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ యాజమాన్య పాఠశాలల్లో విద్యా క్యాలెండర్ ప్రకారం 220 పని దినాలు పూర్తయినందున.. ఈ నెల 13న రెండో శనివారం సెలవు దినంగా ప్రకటించాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. స్థానిక డీఈవో కార్యాలయంలో ఎమ్మెల్సీ గోపీమూర్తి, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. 220 పని దినాలు పూర్తికాని పాఠశాలలు విద్యా క్యాలెండర్ ప్రకారం 13న పని దినంగా కొనసాగించుకునేలా ఆదేశాలివ్వాలన్నారు. మిగతా బడులకు సెలవు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డీఈవో వెంకట లక్ష్మమ్మకు వినతిపత్రం అందజేశారు. ఫ్యాప్టో నాయకులు జి.మోహన్, ఎం.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

దేవుడా?

- శ్రీవారి కొండపై మద్యపానం
- నిద్ర మత్తులో భద్రతా సిబ్బంది

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి కొండపై కొందరు మద్యం తాగుతూ.. బిర్యానీ పొట్లాలు తింటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇలాంటివి జరగకుండా చూడాల్సిన భద్రతా సిబ్బంది నిద్ర మత్తులో జోగుతున్నారు. దీంతో రాత్రి సమయంలో మందు బాబులు కొండపై ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం తాగి ఖాళీ సీసాలను వదిలేస్తున్నారు.

అంత మంది ఉన్నా

దేవస్థానంలో ఓ ప్రైవేట్ సంస్థ ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో సెక్యూరిటీ గార్డులు సుమారు 120 మంది, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు నలుగురు, సెక్యూరిటీ అధికారులు ఇద్దరు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఒక్కరు పనిచేస్తున్నారు. అలాగే సుమారు 18 మంది హోంగార్డులు ఉన్నారు. వీరంతా ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఇలా మూడు షిఫ్ట్‌లలో విధులు నిర్వహిస్తారు. ఇంత మంది భద్రతా సిబ్బంది పని చేస్తున్నప్పటికీ సాక్షాత్తు చిన వేంకన్న కొలువైన

పవిత్రమైన కొండపై కొందరు మద్యం తాగుతూ.. బిర్యానీ ప్యాకెట్లు తెచ్చుకుని తింటూ అపవిత్రం చేస్తున్నా.. చర్యలు మాత్రం శూన్యం.

ఎక్కడెక్కడ అంటే..

మందుబాబులు వాటర్ ట్యాంక్ దగ్గర, సూర్య గడియారం, 120 గదుల సత్రం వద్ద, కేశఖండనశాల వెనుక ఖాళీ ప్రదేశాల్లో మద్యం తాగుతున్నట్లు సమాచారం. శ్రీవారి క్షేత్రానికి వచ్చే మందుబాబులకు కొండపైన పండ్లు అమ్ముకుంటున్న కొందరు చిరు వ్యాపారులు మద్యం సీసాలను సరఫరా చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల కొండపై నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామానికి చెందిన ఓ మహిళ పండ్ల గంపలో సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు చేయగా.. రెండు మద్యం సీసాలు దొరికాయి. దీంతో ఆమెను పోలీసులకు అప్పగించారు. 'కొండపైకి కొంత మంది మద్యం తాగుతున్నారని తెలిసి నిఘా పెట్టాం. మద్యం తాగుతున్న ప్రదేశాలను గుర్తించాం. సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి ఇలాంటివి జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం.' అని దేవస్థానం ఈఈ భాస్కర్ తెలిపారు.

నడిచారు.. నడిపించారు!

జిల్లా అంతటా ఫుట్ పెట్రోలింగ్

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా వ్యాప్తంగా గురువారం రాత్రి పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ చేపట్టారు. ఏలూరు అగ్నిమాపక కూడలి, ఆర్ఆర్ పేట, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ వీధుల్లో నడుస్తూ ట్రాఫిక్‌ను పరిశీలించారు. నడకదారులపైనున్న వ్యాపారులతో మాట్లాడారు. కొందరు వాహనదారులను ఆపి, వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని రద్దీ కూడళ్లలో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందన్నారు. దాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఆకతాయిలు మహిళలను, విద్యార్థినులను వేధించకుండా చర్యలు చేపట్టాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఎస్పీ వెంట డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐలు లక్ష్మణరావు, కోటేశ్వరరావు తదితరులున్నారు.

ఆర్ఆర్‌పేటలో నడుస్తున్న ప్రతాప్ శివకిశోర్, డీఎస్పీ శ్రావణ్ కుమార్ తదితరులు

అచ్యుతాపురం వీఆర్వో సస్పెన్షన్

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అచ్యుతాపురం వీఆర్వో ఎన్.రాజేశ్వరరావును సస్పెండ్ చేస్తూ.. కలెక్టరు వెట్రిసెల్వి గురువారం ఆదేశాలు జారీ చేశారు. బోడిగూడెంలో పనిచేస్తున్న సమయంలో పలు ధ్రువపత్రాలు, పొలం మ్యుటేషన్‌కి లంచం డిమాండ్ చేస్తున్నారని అందిన ఫిర్యాదు మేరకు ఆర్డీవో నివేదిక ఆధారంగా సస్పెండ్ చేశారని తహసీల్దారు నాగరాజు తెలిపారు.

వన సంరక్షణ, మొక్కల పెంపకానికి ప్రాధాన్యం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం ముంపు ప్రాంతాల్లోని చెట్లు నరికి వేలం వేయగా వచ్చిన ఆదాయంలో 50 శాతం వన సంరక్షణ సమితి, 50 శాతం మొక్కల సంరక్షణకు కేటాయించేలా తీర్మానించినట్లు డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి తెలిపారు. ముఖ్య అటవీ సంరక్షణాధికారి బీఎన్ మూర్తి అధ్యక్షతన గురువారం జిల్లా కార్యాలయంలో అభివృద్ధి సమాఖ్య సమావేశం నిర్వహించారు.

చిన వేంకన్న దేవస్థానం గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
11న రాత్రి 10గంటల సమయానికి	12న	13న
ధర్మప్పారాయ నిలయం	90	110
టి.టి.డి.సత్రం	12	16
రాణి చిన్నమ్మారావు సత్రం	30	25
కాటేజీలు	29	29
బాలాజీ	05	05

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం: www.aptemples.ap.gov.in

నిబంధనలు ఉల్లంఘించి.. విధులు విస్మరించి!

- హెచ్‌ఎంలపై ఎంఈవోల పెత్తనం
- జిల్లాలో ముదురుతున్న వివాదం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న సీనియర్ ప్రధానోపాధ్యాయులపై ఆయా మండల విద్యా శాఖాధికారుల పెత్తనం ఎక్కువైంది. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల సహాయక ఉపాధ్యాయులను పూర్తి అదనపు బాధ్యతలతో ఎంఈవోలుగా నియమించారు. వీరికి, ప్రధానోపాధ్యాయులకు మధ్య విభేదాలు నెలకొంటున్నాయి. ఈ పరిణామాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. హెచ్‌ఎంలపై పెత్తనం చెలాయించే ఎంఈవోలను నియంత్రించాలని సంఘ నాయకులు ఇటీవల డీఈవో వెంకట లక్ష్మమ్మకు ఫిర్యాదు చేశారు.

ఏకీకృత సర్వీసు నిబంధనల అమలుకు ఇబ్బందులన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్ఏలను ఎంఈవోలుగా నియమించాలన్న నిబంధన ఉంది. దీన్ని సాకుగా చేసుకుని సీనియర్లను విస్మరించి కొందరు జూనియర్లను ఎంఈవోలుగా నియమించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు డీఈవో కార్యాలయ సిబ్బంది కొందరు పైరవీలు సాగించారన్న ప్రచారమూ సాగుతోంది. దీనిపై డీఈవో వెంకట లక్ష్మమ్మను వివరణ కోరగా.. నిబంధనల ప్రకారమే నియమిస్తూ ఆర్జేడీ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు.

ఎఫ్ఏసీ విధానంలో..

జిల్లాలో మొత్తం 26కి 11 మండలాలకు రెగ్యులర్ ఎంఈవో-1లు, 19 మండలాలకు రెగ్యులర్ ఎంఈవో-2లు విధులు నిర్వర్తిస్తున్నారు. ఏ మండలంలోనైనా ఎంఈవోలు ఉద్యోగ విరమణ పొందితే ఆ స్థానాలను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అవకాశం లేదు. ఈ దృష్ట్యా ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు చెందిన ఎస్ఏలను ఎఫ్ఏసీ ప్రాతిపదికన ఎంఈవోలుగా నియమిస్తున్నారు. ఆగిరిపల్లి, ముసునూరు, లింగపాలెం, ద్వారకాతిరుమల, కుక్కునూరు, చాట్రాయి మండలాలకు ఇటీవల ఎంఈవో-1లను ఇలానే నియమించారు.

బోధన వదిలేసి.. పూర్తి అదనపు బాధ్యతలతో ఎంఈవోలుగా నియమితులైన వారు బోధనను విస్మరిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల్లో వీరూ భాగస్వాములవ్వాలి. వారంలో కనీసం మూడ్రోజులైనా పాఠశాలలకు హాజరై పాఠాలు బోధించాలి. జడ్పీ ఉన్నత పాఠశాలల సీనియర్ గెజిటెడ్ హెచ్‌ఎంలు ఎంఈవో-2లుగా వ్యవహరిస్తుండటం, ప్రభుత్వ బడుల జూనియర్ ఎస్ఏలు ఎంఈవో-1లుగా నియమితులు కావడంతో పదో తరగతి విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోంది.

ఎంఈవోల నియామకమిలా..

దెందులూరు మండలం గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ఎస్ఏలను ముసునూరు, ద్వారకాతిరుమల ఎంఈవోలుగా నియమించారు. ఏలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఏను చాట్రాయి, గార్లమడుగు పాఠశాల ఎస్ఏను నూజివీడు, కొయ్యలగూడెం ఎస్ఏను నిడమర్రు ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించారు. ఇలాగే మరికొందరు పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించిన ఉపాధ్యాయులను ఎంఈవోలుగా నియమించడంతో.. బోధన కుంటుపడుతోంది.

ఆలయాల్లో చోరీలు.. నిందితుల అరెస్టు

రూ.27.50 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

మైలవరం, న్యూస్‌టుడే: ఊరి చివర, నిర్మానుష్య ప్రాంతాల్లోని ఆలయాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు పట్టుకుని పెద్ద మొత్తంలో ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఎన్టీఆర్ జిల్లా మైలవరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజయవాడ రూరల్ డీసీపీ పి.లక్ష్మణరావు, ఏసీపీ వై.ప్రసాదరావు, సీఐ చంద్రశేఖర్‌తో కలిసి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలానికి చెందిన ఆరముళ్ల పురుషోత్తం పదేళ్లుగా నూజివీడు మండలం సిద్ధార్థనగర్‌లో పొట్లూరి పద్మ అనే మహిళతో కలిసి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆమెతో పాటు మైలవరం మండలం వెల్వడానికి చెందిన ఏకుల రవికుమార్, ఏకసిరి అభిలాష్, చిట్టెమ్మలతో బృందంగా ఏర్పడి కొంత కాలంగా దేవాలయాల్లో ఆభరణాలే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్నారు. తెలంగాణలోనూ పలు నేరాలకు పాల్పడిన పురుషోత్తం, ఆంధ్రప్రదేశ్‌లోని మైలవరం నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ చోరీలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో గురువారం మైలవరం ప్రభుత్వాసుపత్రి వద్ద గస్తీలో ఉన్న పోలీసులకు తారసపడిన ముఠాను విచారించగా పలు నేరాలను అంగీకరించినట్లు డీసీపీ వివరించారు. వారి వద్ద నుంచి రూ.16,84,050 విలువైన 11.227 కిలోల వెండి ఆభరణాలు, రూ.10.66 లక్షల విలువైన 106.6 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ద్వారకాతిరుమల, తడికలపూడి, విజయవాడ టూ టౌన్, ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 10 కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసినట్లు వెల్లడించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ ప్రసాదరావు

రేపట్నుంచి పీడీఎస్‌యూ శిక్షణ తరగతులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం వేదికగా శని, ఆదివారాల్లో పీడీఎస్‌యూ జిల్లా విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు కె.నాని, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.సునీల్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.

పునరావాస కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం రామన్నగూడెం శివారున పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాస కాలనీలో అభివృద్ధి పనులకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు గురువారం శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్ల నిర్మాణానికి మార్కింగ్‌లు ఇచ్చి, డ్రెయిన్ల కోసం గోతులు తవ్వే పనులను చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా తుమ్మిలేరు పంచాయతీ కొండేపూడి, కొల్లూరు, తుమ్మిలేరు, పోచవరం, చొక్కనపల్లి గ్రామాల నిర్వాసితులకు ఈ కాలనీలో 562 గృహాలను నిర్మించారు. పాఠశాల, గుడి, చర్చి, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, పశువుల తొట్టెలు, ఆరోగ్య ఉప కేంద్ర భవనం వంటి 13 రకాల మౌలిక సదుపాయాలతో పాటూ సీసీ రహదారులు, డ్రెయిన్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం సుమారు రూ.16 కోట్లు కేటాయించింది. ఆయా పనులను చురుగ్గా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ అంకిరెడ్డి తెలిపారు.

సీసీ రోడ్డుకు మార్కింగ్ ఇచ్చి, డ్రెయిన్ నిర్మాణానికి తవ్విన గొయ్యి

మంత్రి మండలి ఆమోదంతో దీర్ఘకాలిక సమస్యకు మోక్షం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితులు, వ్యాయామోపాధ్యాయుల ఉద్యోగాలకు వర్గోన్నతి (అప్‌గ్రేడ్) కల్పించేందుకు మంత్రి మండలి గురువారం ఆమోదించడంపై ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. బుట్టాయగూడెంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఈ దస్త్రాన్ని ఆమోదించడంతో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి ఇందుకు ఎంతో కృషి చేశారన్నారు. మంత్రి మండలి ఆమోదంతో రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న 417 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిస్తాయన్నారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తెల్లం రాములు, జిల్లా గౌరవాధ్యక్షుడు సోదెం రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సరియం నాగేశ్వరరావు, కుంజం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం రోడ్డు, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన చట్టబద్ధ ప్రకటన.

[illegible]

సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: NUZVDTF2203210007.

[illegible]

... 0.38 సెంట్లు లేదా 1839.2 చదరపు గజాలు లేదా 1537.791 చదరపు మీటర్ల ఖాళీ ఇంటి స్థలం యొక్క హద్దులు: **తూర్పు:** అడపాల కుసుమ కుమారి గారి భూమి, **దక్షిణం:** పల్లగాని సత్యనారాయణ గారి భూమి, **పడమర:** చొప్పరమెట్ల రోడ్డు, **ఉత్తరం:** అడపాల కుసుమ కుమారి గారి భూమి. పైన పేర్కొన్న వాటిలో ఎకరా 0.38 సెంట్లు లేదా 1839.2 చదరపు గజాలు లేదా 1537.791 చదరపు మీటర్ల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. నూజివీడు యొక్క డాక్యుమెంట్ నెం. 2377/2013 కి అనుగుణంగా ఉంది).

తేది: 11.12.2025 — అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
సర్ సిఆర్ఆర్ కాలేజ్ బ్రాంచ్ (10711)
టిటిడి కళ్యాణమండపం ఎదురుగా, ఏలూరు, ఏలూరు జిల్లా-534007, ఫోన్: 94416 47493

బ్యాంకుకు తనఖా దస్తావేజు కింద సెక్యూరిటీగా తనఖా పెట్టిన వాహనం అమ్మకానికి వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SIR CRR కాలేజ్ బ్రాంచ్ (10711), ఏలూరు** సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా స్వాధీనం చేసుకోబడిన, బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన వాహనం, పట్టికలో పేర్కొన్న విధంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఋణగ్రహీత(లు) / హామీదారు (లు) నుండి బకాయిల రికవరీ కోసం **తేది.12-01-2026 న మధ్యాహ్నం 12.00 నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే, "ఏది ఉంటే అది", "ఏది ఉన్నా అది" మరియు "ఎటువంటి ఆశ్రయం లేకుండా"** అనే ప్రాతిపదికన విక్రయించబడుతుంది. ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, వాహనం యొక్క సంక్షిప్త వివరణ, స్వాధీనం రకం, రిజర్వ్ ధర మరియు ముందస్తు ధరావతు కూడా క్రింద ఇవ్వబడ్డాయి.

ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	వసూలు చేయవలసిన బకాయిలు (ప్రస్తుత లెడ్జర్ + వడ్డీ + ఖర్చులు & వ్యయాలు) తేది.11.12.2025 నాటికి	వాహనం యొక్క సంక్షిప్త వివరములు	రిజర్వు ధర	ధరావత్తు
శ్రీమతి అంబటి లావణ్య	మొత్తం బకాయిలు: రూ.35,00,000/- కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో.	i. Registration No: AP39UJ5433 ii. Year of Registration: 2022 iii. Year of Manufacturing: 2022 iv. Make: Ashok Leyland v. Model: Contract Carriage vi. Colour: White & Blue vii. Chassis No.: MB1PBEHD0NEEJ2096 viii. Engine No.: NEEZ415039 ix. Fuel Used: DIESEL x. Meter reading (Odometer): Transmission	రూ. 28,90,000/-	రిజర్వు ధరలో 10%
శ్రీ అంబటి రజనీ కుమార్	మొత్తం బకాయిలు: రూ.29,80,000/- కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో.	i. Registration No: AP39UJ5434 ii. Year of Registration: 2022 iii. Year of Manufacturing: 2022 iv. Make: Ashok Leyland v. Model: Contract Carriage vi. Colour: White & Blue vii. Chassis No.: MB1PBEHD3NEEJ2089 viii. Engine No.: NEEZ415072 ix. Fuel Used: DIESEL x. Meter reading (Odometer): Transmission:	రూ. 28,90,000/-	రిజర్వు ధరలో 10%

ధరావత్తు సమర్పించుట కోసం ఖాతా వివరాలు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SIR CRR కాలేజ్ బ్రాంచ్, ఖాతా నెం.107111980050000, IFSC: UBIN0810711
వివరాల కోసం బ్యాంక్ అధికారిని సంప్రదించండి: శ్రీ పి. సురేష్, ఫోన్: 9441647493
1) ఆసక్తి గల బిడ్డర్లు బిడ్ సమర్పించే ముందు వాహనాన్ని తనిఖీ చేసుకొని, దాని గురించి సంతృప్తి చెందిన తరువాతనే బిడ్ సమర్పించవలెను. 2) బిడ్ దరఖాస్తుతో పాటు KYC పత్రాలను సమర్పించాలి. 3) పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. 4) వేలం ముగిసిన తర్వాత అత్యధిక బిడ్‌ను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను విజేత బిడ్డర్‌గా ప్రకటిస్తారు. 5) సెక్యూర్డ్ క్రెడిటార్ దానిని ధృవీకరించిన తర్వాత, విజేత బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది. 6) విజేత బిడ్డర్ వేలం తేదీ నుండి 15 రోజులలోపు మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి, లేనియెడల ధరావత్తు మొత్తం జప్తు చేయబడుతుంది. 7) ఎటువంటి కారణం తెలుపకుండా వేలం నిబంధనలు మరియు షరతులను వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి బ్యాంకుకు హక్కు ఉంది. 8) అమ్మకపు వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి బ్రాంచ్‌ను సంప్రదించండి.

తేది: 11.12.2025, ప్రదేశం: ఏలూరు — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

92.7 FM Rajamahendravaram — ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ళ మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559.

PLOT FOR SALE

ఫ్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆ 9959645468

JOBS

SIMPLE & SMART work using Mobile. Work from any where. 1st Importance Marketing Experience. Best Salary, Spl. Incentives. ✆ 99129 55558.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల మందుల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, కైకలూరు,అమలాపురం,ఆకివీడు,గణపవరం హెడ్‌క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం&అలవెన్సులు కలవు. 2వీలర్ తప్పనిసరి. సంప్ర|| అల్ట్రాటెక్ మినరల్స్, గుంటూరు. మెయిల్: ultratechminerals@gmail.com. Ph: 95733 08158. గమనిక: ఆక్వా రంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్ర.

శృతి హోంకేర్ HYD నందు వృద్ధులు/పేషెంట్స్ చూసుకునేందుకు వర్కర్స్/ఏజెంట్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 20K to 25K. ✆ 8106172211

MARKETING/ SALES

విజయవాడ- ఏలూరు హైవేఫేసింగ్, అమరావతి ORR Exitకి సమీపంలో అప్రూవుడ్ లేఅవుట్ వెంచర్‌కు ఉత్సాహవంతులైన మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. సంప్ర. ✆ 99125 12356.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

- For the Information of Trade & Industry
- గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.55 పై॥

తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు, పోలీసులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: అతివల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు అమలు చేస్తోందని మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు.రవిచంద్ర అన్నారు. స్థానిక సూర్య పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు తమ ఫోన్లలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకొని, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ పొందాలన్నారు. అనంతరం మహిళా చట్టాలపై ముద్రించిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఎస్సై నాగమణి, కరస్పాండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు గుణాత్మక విద్య: ఆర్జేడీ

చిన్నారులతో ముచ్చటిస్తున్న సుజాతరాణి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకొచ్చే పిల్లలకు గుణాత్మకమైన పూర్వ ప్రాథమిక విద్య బోధించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ బి.సుజాతరాణి సూచించారు. బాదంపూడిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, సౌకర్యాలు, దస్త్రాల నిర్వహణపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటించారు. ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీల ద్వారా అందించే సేవలపై రాజీ పడొద్దని దిశానిర్దేశం చేశారు. భీమడోలు సీడీపీవో ఎంఎస్ రాజశేఖర్, సెక్టారు పర్యవేక్షకురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: ? సత్యనారాయణ థియేటర్ ఎదురుగా గజ్జెవారి చెరువు ప్రహరీని ఆనుకుని డ్రెయిన్‌లో పూడిక తీశారు. మట్టిని రోడ్డుపైనే వేయడంతో దుర్వాసన వస్తోంది. బుద్ధుని విగ్రహం చూసేందుకొచ్చే ప్రజలు ముక్కులు మూసుకుంటున్నారు. **- రామకృష్ణ, స్థానికుడు**

✔ సిబ్బందిని పంపి పూడిక మట్టి తొలగిస్తాం. దుర్గంధం రాకుండా బ్లీచింగ్ చల్లిస్తాం. **- శివారెడ్డి, ఉప కమిషనర్**

దెందులూరు, న్యూస్‌టుడే: ? దెందులూరు సమీప జాతీయ రహదారి పక్కన చెత్త నిల్వలు పేరుకుపోయాయి. ఆ ప్రాంతం మినీ డంపింగ్ యార్డును తలపిస్తోంది. **- అచ్యుత్, గ్రామస్థుడు**

✔ చెత్తాచెదారం తొలగింపజేస్తాం. మరోమారు వ్యర్థాలు పడేయకుండా చూస్తాం. **- స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ? దొంతవరం నుంచి రావులపర్రు, కాకర్లమూడి గ్రామాలకెళ్లే మార్గాలు అధ్వానంగా ఉన్నాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **- మహంకాళిరావు**

✔ ఆయా గ్రామాలకెళ్లే రహదారుల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం. **- కృష్ణ మోహన్, పంచాయతీరాజ్ జేఈ**

? చేబ్రోలు సాయిబాబా ఆలయ సమీప ర.భ.శా. రోడ్డును ఆనుకుని ఉన్న డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. పూడిక తీయకపోవడంతో దుర్వాసన వస్తోంది. **- ఆనందరావు**

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి డ్రెయినేజీలో పూడిక తీయిస్తాం. **- జీడీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

పదేళ్ల కల.. నెరవేరుతోన్న వేళ!

వంగాయగూడెం-కొత్తూరు పనులు షురూ

రూ.3 కోట్లతో సిమెంటు, బీటీ రహదారి నిర్మాణం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: దశాబ్దం తర్వాత ఆ రోడ్డుకు మోక్షం లభిస్తోంది. ఏలూరు వంగాయగూడెం నుంచి కొత్తూరు వరకున్న ర.భ.శా. రోడ్డు పునర్నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ రహదారి ఏళ్లుగా అధ్వానంగా ఉండేది. భారీ గోతులతో చిన్నపాటి వర్షానికే తటాకాలను తలపించేది. ఈ మార్గంలో ప్రయాణమంటేనే వాహనచోదకులు, ప్రయాణికులు, పాదచారులు నరకం చూసేవారు.

తట్టెడు మట్టిపోయక.. గత వైకాపా ప్రభుత్వం రోడ్డు అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. గోతుల్లో తట్టెడు మట్టి పోసిన దాఖలాల్లేవు. దీంతో ప్రయాణికులు, నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు దశాబ్దం కలను కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోంది. రెండున్నర కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.3 కోట్లు విడుదల చేసింది.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో కార్మికులు

వేగంగా పనులు ప్రస్తుతం రహదారి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, అధికారులు వారం రోజుల కిందట రోడ్డు పనులను పరిశీలించారు. గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో పనులు చేయకుండా వెళ్లిపోయిన గుత్తేదారులను పిలిపించి మాట్లాడారు. త్వరితగతిన బిల్లులు మంజూరు చేస్తామని హామీనిచ్చారు. పనులు పునఃప్రారంభించేలా చొరవ చూపారు. నాణ్యత ప్రమాణాలతో పది రోజుల్లో రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

'ఈనాడు' చొరవ.. అధ్వాన రహదారిపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఆగస్టు 29న 'భారీ వర్షాలు.. ఛిద్రమైన రోడ్లు', అక్టోబర్ 14న 'ఈ రోడ్లకు దండం', అదే నెల 15న 'రోడ్ల అధ్వానం.. ప్రజలకు శాపం' శీర్షికలతో కథనాలు వెలువడ్డాయి. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి. . రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి: ఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశించారు. రెండో పట్టణ పోలీసుస్టేషన్ సమీప నిర్మాణంలోని డార్మిటరి పనులను గురువారం ఆయన తనిఖీ చేశారు. అక్కడ చేపడుతున్న పనులను పరిశీలించారు. ఏయే వసతులు కల్పిస్తున్నారు? ఎలాంటి ప్రమాణాలు పాటిస్తున్నారు? ఎప్పటిలోపు పూర్తి చేస్తారు? తదితరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీలు శ్రావణ్ కుమార్, రవిచంద్ర, సీఐలు సత్యనారాయణ, కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ప్రతాప్ శివకిశోర్

వ్యాపారాలు ప్రారంభించకుంటే రద్దు: బడేటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఒకటో పట్టణంలోని చేపల మార్కెట్ వద్ద 2018-19 మధ్య నగరపాలక సంస్థ ఆధ్వర్యాన నిర్మించిన దుకాణాల్లో లబ్ధిదారులు నిర్ణీత గడువులోపు వ్యాపారాలు ప్రారంభించాలని, లేనిపక్షంలో వాటిని రద్దు చేసి ఇతరులకు కేటాయిస్తామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. వాణిజ్య సముదాయాన్ని గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇక్కడ దుకాణాల్లో 14 మంది మాత్రమే వ్యాపారాలు ప్రారంభించారని తెలిపారు. మిగతా వారు కార్యకలాపాలు ఎందుకు మొదలుపెట్టలేదని ప్రశ్నించారు. గతంలో కృష్ణా కాలువ ఒడ్డునున్న దుకాణాలు తొలగించాక, వ్యాపారులు నష్టపోకుండా చేపల మార్కెట్ వద్ద దుకాణాలు నిర్మించినట్లు గుర్తుచేశారు. ఆయన వెంట ఇడా ఛైర్మన్ శివప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు, వెంకటరత్నం తదితరులున్నారు.

వాణిజ్య సముదాయాన్ని పరిశీలిస్తున్న చంటి

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం: చింతమనేని

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో పలువురు లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా సేవలందిస్తున్నట్లు చెప్పారు. పేదలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని ఆయన తెలిపారు.

లబ్ధిదారుకు ఎల్‌వోసీ పత్రం ఇస్తున్న ప్రభాకర్

పెదవేగి: గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. దుగ్గిరాల విడిది కార్యాలయంలో ఇటీవల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మడాల హరిగోపాల్ గురువారం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చింతమనేని మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలన్నారు. అంతకుముందు పలు గ్రామాల నుంచి ప్రజలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యల పరిష్కారానికి వినతులు అందజేశారు.

ఈవీఎంల గోదాము తనిఖీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదామును కలెక్టర్ వెట్రిసెల్వి గురువారం తనిఖీ చేశారు. సీసీ కెమెరాల నిర్వహణ, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఈవీఎంల గోదాముకు పటిష్ఠ భద్రత కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. కలెక్టర్ వెంట పర్యవేక్షకుడు సీహెచ్ చల్లన్నదొర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులున్నారు.

పాదుల తొలగింపు

స్పందనకు వందనం

భోగాపురం(పెదవేగి) న్యూస్‌టుడే: భోగాపురంలో విద్యుత్తు నియంత్రికకు అల్లుకుపోయిన పిచ్చిమొక్కల తీగలను ఎట్టకేలకు తొలగించారు. 'నియంత్రిక.. రక్షణ లేక' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి విద్యుత్తు అధికారి నరేంద్రబాబు స్పందించారు. సిబ్బందిని పంపి నియంత్రిక, తీగలకు అల్లుకున్న పాదులు తొలగింపజేశారు.

ఎమ్మెల్సీ పాఠశాలల సందర్శన

గార్లమడుగు(పెదవేగి) న్యూస్‌టుడే: మండలంలోని పలు పాఠశాలలను ఎమ్మెల్సీ గోపిమూర్తి గురువారం సందర్శించారు. గార్లమడుగులో ఎంఈవో ఐ.వి.వి.ప్రభాకర్‌రావు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, పాఠశాలల బలోపేతంపై కాసేపు చర్చించారు.

స.హ.చట్టంపై అవగాహన

ఏలూరు ఆధ్యాత్మికం: స.హ.చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా దేవాదాయ శాఖాధికారి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జిల్లా కేంద్ర కార్యాలయంలో గురువారం ఈవోలు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో విస్తృతంగా సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీల్లో మెరుగైన సేవలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో భీమడోలు ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సెక్టారు పర్యవేక్షకులకు గురువారం ఆయన 5జీ సెల్‌ఫోన్లు అందజేసి మాట్లాడారు. 5జీ సెల్‌ఫోన్ల వినియోగంతో మరింత సమర్థంగా పని చేయాలన్నారు. మినీ అంగన్‌వాడీల స్థాయిని పెంచి ప్రధాన కేంద్రాలుగా మార్పు చేశామన్నారు. కార్యకర్తలు, సహాయకుల వేతనాల పెంపు విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని ఆయన పేర్కొన్నారు. సీడీపీవో ఎంఎస్ రాజశేఖర్, సెక్టార్ల పర్యవేక్షకులు భాగ్యలక్ష్మి, నూర్జహాన్, రూప తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు చూపుతున్న ధర్మరాజు, కార్యకర్తలు

ప్రారంభించి.. కాసేపటికే ముగించి!

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశాన్ని మమ అనిపించారు. తొలుత ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. కాసేపటికే ముగిసినట్లు ఎంపీడీవో నాగరాజకుమారి, తహసీల్దార్ విజయకుమార్‌రాజు ప్రకటించి వెళ్లిపోయారు. అజెండాలోని అంశాలను ప్రస్తావించకపోగా.. గ్రామాల్లోని సమస్యలపై కనీసం చర్చించకపోవడంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మూణ్నెల్లకోసారి నిర్వహించే సమావేశాన్ని మొక్కుబడిగా ముగించడం ఏంటని వారు ప్రశ్నించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న పద్మశ్రీ

జడ్పీ ఛైర్‌పర్సన్ ఆగ్రహం.. సమావేశానికి జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ హాజరయ్యే సమయానికి ఎంపీడీవో, తహసీల్దార్, ఇతర అధికారులు లేరు. తనను సమావేశానికి ఎంపీడీవో ఆహ్వానించారని.. తానొచ్చే టప్పటికి వెళ్లిపోవడం సమంజసం కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు

గణపవరం, న్యూస్‌టుడే: వాహనదారులు రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని నిడమర్రు సీఐ రజనీకుమార్, ఎస్సై మణికుమార్ హెచ్చరించారు. గణపవరంలో గురువారం రాత్రి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులతో మాట్లాడారు. అనంతరం బస్టాండ్‌కు చేరుకొని లగేజీలను పరిశీలించారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	రాజు వెడ్స్ రాంబాయి
బాలాజీ	అన్నగారు వస్తారు
సత్యనారాయణ 1	అఖండ 2
సత్యనారాయణ 2	అఖండ 2
సత్యనారాయణ 3	అఖండ 2
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	డ్రైవ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అఖండ 2

అడ్డదిడ్డంగా.. ఇష్టానుసారంగా!

భీమడోలు రైల్వే గేటు సమీప కనకదుర్గమ్మ ఆలయం వద్ద వాహనదారులు అడ్డదిడ్డంగా జాతీయ రహదారి దాటేస్తున్నారు. అపసవ్య దిశలో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అపసవ్య దిశలో వాహనాలు నడిపే చోదకులపై చర్యలు తీసుకుంటామని ఎస్సై మదీనాబాషా తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమడోలు**

నీరు తొలగక.. సంపద ఒనగూరక

పెదవేగి మండలం నడిపల్లిలో సంపద కేంద్రం చుట్టూ నీరు నిలిచిపోయి చెరువును తలపిస్తోంది. చెత్త నిల్వకు నిర్మించిన తొట్టెల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోయి అధ్వానంగా మారింది. చెత్త నుంచి సంపద సృష్టించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతోంది. **- న్యూస్‌టుడే, పెదవేగి**

ప్రచార యావ.. నిర్లక్ష్య తోవ



ఏలూరు గ్రామీణ మండలం చాటపర్రులోని శాఖా గ్రంథాలయాన్ని ఎప్పుడు తెరుస్తారో.. ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి. ఇక్కడ సమయపాలన పాటించకపోవడంతో.. గ్రంథాలయానికొచ్చే పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్ణీత సమయంలో గ్రంథాలయాన్ని తెరిచేలా చూడాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ**

మట్టి తీసి.. పక్కనే పోసి

పెదవేగి మండలం వంగూరు లక్ష్మీపురంలోని డ్రెయినేజీల్లో ఇటీవల పూడిక తీశారు. దాన్ని అక్కడే వదిలేయడంతో దుర్వాసన వస్తోంది. వర్షమొస్తే మళ్లీ మట్టంతా డ్రెయినేజీలోకి వెళ్లే ప్రమాదముంది. రోడ్డు పైనున్న పూడిక తొలగింపజేస్తామని పంచాయతీ కార్యదర్శి సందీప్ తెలిపారు. **- న్యూస్‌టుడే, పెదవేగి**

తాగి వాహనాలు నడిపితే చర్యలు

భీమడోలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ యు.జె.విల్సన్ అన్నారు. స్థానిక కూడలిలో ఎస్సై మదీనాబాషాతో కలిసి గురువారం వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పద్దెనిమిదేళ్లలోపు పిల్లలకు మోటారు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

రెండో శనివారం సెలవు ఇవ్వండి: ఎన్టీఏ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఈ నెల 13న సెలవు దినంగా ప్రకటించాలని ఎన్టీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర సహాధ్యక్షుడు రాము విజ్ఞప్తి చేశారు. నగరంలో డీఈవో వెంకట లక్ష్మమ్మను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల తుపాను కారణంగా పాఠశాలలకు సెలవు ప్రకటించారని, దాన్ని భర్తీ చేసేందుకు రెండో శనివారం పని చేయాలని ఆదేశాలిచ్చారని గుర్తుచేశారు. విద్యా క్యాలెండర్ ప్రకారం ఇప్పటికే 220 పని దినాలు పూర్తయిన నేపథ్యంలో.. రెండో శనివారం యథావిధిగా సెలవు ఇవ్వాలని వారు కోరారు.

పిల్లలకు భోజనం వడ్డిస్తున్న వెంకట లక్ష్మమ్మ

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం: డీఈవో

దెందులూరు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు డీఈవో వెంకట లక్ష్మమ్మ స్పష్టం చేశారు. స్థానిక గారపాటి హైమావతిదేవి ఉన్నత పాఠశాలలో శుభ భోజన కార్యక్రమాన్ని గురువారం ఆమె పరిశీలించారు. గ్రామానికి చెందిన వీరమాచనేని శివాజీ విద్యార్థులకు కూరగాయల బిర్యానీ వండించగా.. డీఈవో పిల్లలకు వడ్డించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థి జీవితానికి పదో తరగతి మొదటి మెట్టని.. ఈ విషయాన్ని గుర్తుంచుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆమె సూచించారు.

పీహెచ్‌సీకి చికిత్స!

భవన నిర్మాణానికి సీఎం హామీ

పెదనింద్రకొలను(నిడమర్రు), న్యూస్‌టుడే: నిడమర్రు మండలంలో 16 పంచాయతీలుండగా.. 50 వేల మంది నివసిస్తున్నారు. వీరికి జలుబు వచ్చినా.. జ్వరమొచ్చినా పెదనింద్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే దిక్కు. ప్రస్తుతం సదుపాయాలలేమితో కునారిల్లుతోన్న పీహెచ్‌సీకి మంచి రోజులు రానున్నాయి. ఈ నెల 1న ఉంగుటూరు మండలం నల్లమాడులో నిర్వహించిన ప్రజా వేదికలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పెదనింద్రకొలను పీహెచ్‌సీ దుస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన తక్షణం స్పందించి నూతన భవన నిర్మాణానికి హామీ ఇచ్చారు.

65 ఏళ్లుగా సేవలు.. ఈ ఆరోగ్య కేంద్రాన్ని 1960లో ప్రారంభించారు. సుమారు 65 ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తోంది. ప్రస్తుతం భవనాలు, సిబ్బంది నివాస గృహాలు శిథిలావస్థకు చేరాయి. స్లాబు పెచ్చులూడుతున్నాయి. చిన్నపాటి వర్షానికే భవనం ఉరుస్తోంది. ఫలితంగా దస్త్రాలు తడిసిపోయేవి.. పరికరాలు దెబ్బతినేవి. దీంతో గత ఏప్రిల్‌లో గ్రామ సచివాలయం-2లోకి ఆరోగ్య కేంద్రాన్ని మార్పు చేశారు. అక్కడా వసతుల్లేకపోవడంతో రోగులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. విధిలేని పరిస్థితుల్లో ఆరుబయట వైద్యం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

పెదనింద్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం

చిగురించిన ఆశలు.. కొల్లేరు గ్రామాలకు దిక్కయిన పెదనింద్రకొలను ఆరోగ్య కేంద్రం దుస్థితిని గత పాలకులు శాసనసభలో ప్రస్తావించినా, ఫలితం లేకుండా పోయింది. తాజాగా పీహెచ్‌సీకి నూతన భవనం నిర్మిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో స్థానికుల్లో ఆశలు చిగురించాయి. ఆసుపత్రిని అభివృద్ధి చేస్తే.. వైద్యానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

పల్నాడు జిల్లాలో రోడ్డు ప్రమాదం

ఒకరి పరిస్థితి విషమం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండల పరిధిలో తాతపూడి వద్ద జాతీయ రహదారి పైవంతెన వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గోవిందమాల ధరించి భీమడోలు నుంచి తిరుమలకు నడక మార్గాన వెళ్తున్న సతీష్, ప్రసాద్ తాతపూడి వద్ద వంతెనపై నడుస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. 108 సిబ్బంది హుటాహుటిన చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. గాయపడిన వారిలో సతీష్ పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

ఇద్దరికి గాయాలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: ఆసుపత్రిలో ఉన్న బంధువులను పరామర్శించి వెళ్తుండగా ద్విచక్రవాహనం జారి సమీపంలోని డ్రెయిన్‌లోకి దూసుకెళ్లడంతో ఒకరికి తీవ్ర, మరొకరికి స్వల్పగాయాలు అయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. ఏలూరు ఒకటో పట్టణానికి చెందిన బంగారు ఉమామహేశ్వర గుప్తా, తవ్వ ప్రేమ్ సాయి ద్విచక్రవాహనంపై గురువారం ఉదయం రాజమహేంద్రవరం వెళ్లి ఆసుపత్రిలో ఉన్న బంధువులను పరామర్శించి ఏలూరు బయలుదేరారు. దేవరపల్లి మండలం బంధపురం జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి ద్విచక్రవాహనం జారి ప్రమాదానికి గురయ్యారు. ఉమామహేశ్వర గుప్తాకు తీవ్ర గాయాలు అవ్వడంతో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

రైలులో ప్రయాణిస్తూ మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: లింగపాలెం మండలం కలరాయగూడేనికి చెందిన రాచకొండ నాగరాజు(45) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తిరుపతిలోని ఓ ఆసుపత్రిలో కొన్నాళ్ల క్రితం శస్త్రచికిత్స చేయించుకున్నారు. అక్కణ్నుంచి డిశ్చార్జి అయ్యాక.. సొంతూరు వచ్చేందుకు బుధవారం రాత్రి విశాఖపట్నం వెళ్లే రైలెక్కారు. గురువారం ఉదయం ఏలూరు రైల్వేస్టేషన్‌కొచ్చేసరికి నాగరాజు అచేతనంగా పడి ఉన్నారు. కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. వారు నాగరాజును సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జూద స్థావరాలపై దాడి

పెదపాడు: ఏపూరులోని జూద స్థావరంపై గురువారం పోలీసులు దాడులు చేశారు. ఏడుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6,350 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కట్టా శారదా సతీశ్ తెలిపారు.

పెదపాడు: వడ్డిగూడెంలోని జూద స్థావరంపై పోలీసులు దాడి చేసి.. 15 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 15 ఫోన్లు, రూ.1,12,400 స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కట్టా శారదా సతీశ్ తెలిపారు.

30 కోడి పుంజుల చోరీ

ఉంగుటూరు: గొల్లగూడెం పంచాయతీ కొత్తగూడేనికి చెందిన కొల్లేపర శ్రీనివాస్ తన ఇంటి వద్ద కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. స్థానికంగా ఆయిల్‌పామ్ తోట అద్దెకు తీసుకొని.. కోడి పుంజులు పెంచుతున్నారు. ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి దాటాక దుండగులు కాపాలాదారుడిని కొట్టి రూ.6 లక్షలు విలువైన 30 కోడి పుంజులు ఎత్తుకెళ్లిపోయారు. బాధితుడు చేబ్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

శ్రీ దామెర కిషోర్ కుమార్ మహిపాల్ గారు

డివిజనల్ మేనేజర్ (రిటైర్డ్): యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లి., ఏలూరు

జననం: 18-03-1955 స్వర్గప్రాప్తి: 03-12-2025

నిండైన స్నేహమే నిజమైన ఆభరణంగా భాసిల్లే వ్యక్తిత్వం. ఆదర్శ, అభ్యుదయ భావాల కలబోత, ఆత్మీయత, అనురాగాలు మాకు పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన ఆదర్శమూర్తి అయిన మీ మరణం తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య: పద్మావతి (లేటు)

కుమారులు:	దామెర కుమార్ శ్రీరామ్ మహిపాల్	కోడళ్లు:	ఆముక్త
	దామెర కుమార్ లక్ష్మణ్ మహిపాల్	-	భావన
కుమార్తె:	సూరనేని మాధురి	అల్లుడు:	సుమంత్
అన్నలు:	దామెర కుమార్ మురళీ మహిపాల్	వదినలు:	జగదీశ్వరిదేవి
	దామెర కుమార్ నవనీత మహిపాల్	-	జ్యోతి
	దామెర కుమార్ గోపాలకృష్ణ మహిపాల్	-	శోభారాణి
	దామెర విజయకుమార్ మహిపాల్	-	సౌజన్య
అక్కలు:	K. ఉమాదేవి (లేటు)	బావలు:	జగన్నాథరావు
	W. రాజేశ్వరిదేవి (లేటు)	-	నరసింహారావు
	P. రేఖ	-	యతేంద్ర
చెల్లెళ్లు:	R. కవిత	-	అశోక్
	T. వినీత	-	కిషన్

వైకుంఠ సమారాధన: ది. 13-12-2025 స్థిరవారం అశ్వారావుపేటలోని మా స్వగృహమునందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

పోలవరం
•పోలవరం •చింతలపూడి

ధనుర్మాస ఉత్సవాలకు సన్నాహాలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి దత్తత ఆలయం తూర్పుయడవల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు ఈవో ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. జనవరి 14వ తేదీ వరకు నిర్వహించనున్న ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గోదారంగనాథస్వామివార్లకు ప్రత్యేక పూజలు, శ్రీకృష్ణ గోదా అష్టోత్తరములు, తిరుప్పావై సేవలు నిర్వహిస్తామన్నారు. 30వ తేదీ వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనం, జనవరి 11న వైభవంగా కుడారై ఉత్సవం, 108 వెండి గంగాళాలతో ప్రసాద నివేదన, 14న భోగి పండగ రోజు ఉదయం శ్రీగోదారంగనాథుల కల్యాణం ప్రధాన అర్చకుడు అళహరి శేషాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

కాలినడకన తిరుగుతూ సమస్యలపై ఆరా

ప్రధాన రహదారిని పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

పోలవరం, న్యూస్‌టుడే: గ్రామాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, అందుకోసం కాలినడకన తిరగాలన్న పోలీసు అధికారుల సూచనల మేరకు డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు గురువారం రాత్రి పోలవరం వీధులను సందర్శించారు. సీఐ బాలసురేశ్‌బాబు, ఎస్సై పవన్‌కుమార్ సిబ్బందిని వెంటబెట్టుకుని ఏటిగట్టు సెంటర్ నుంచి పాతపోలవరం వరకు వెళ్లారు. మార్గం మధ్యలో దుకాణాల వద్ద పరిస్థితులను గుర్తించారు. గ్రామస్థులతో మాట్లాడారు. పలుచోట్ల దుకాణాల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపివేయడం, మరికొన్ని చోట్ల వీధి దీపాలు లేకపోవడం గుర్తించారు.

కొత్త భవన నిర్మాణానికి చర్యలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: 1975లో నిర్మించిన బుట్టాయగూడెం గిరిజన బాలుర వసతి గృహం భవనం యాభై ఏళ్ల పాటు వేలాది మంది ఉన్నత పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఆశ్రయాన్నిచ్చింది. శిథిలస్థితికి చేరి దెబ్బతిని ప్రమాదకరంగా మారడంతో కూటమి ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్టికల్-275 కింద కొత్త భవన నిర్మాణానికి రూ.2.70 కోట్లు మంజూరు చేసింది. పాత భవనం స్థానంలో కొత్త భవన నిర్మాణ పనులను కేఆర్‌పురం ఐటీడీఏలోని గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో చేపట్టారు. ఈ క్రమంలో గురువారం పాత భవనాన్ని కూల్చారు. ఇక్కడ వసతి పొందుతున్న కళాశాల గిరిజన విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అధికారులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న, ఇంజినీరింగ్ డీఈ కార్యాలయ భవనాల గదుల్లో తాత్కాలిక వసతి సదుపాయాన్ని కల్పించారు.

జడ్పీటీసీ మాజీ సభ్యురాలికి సత్కారం

లక్ష్మీరమణి, శ్రీనివాసరావును సత్కరిస్తున్న గ్రామస్థులు

ద్వారకా తిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల నుంచి సింహాచలం దైవ సన్నిధికి పాదయాత్ర చేసిన స్థానిక జడ్పీటీసీ మాజీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి దంపతులను గ్రామస్థులు గురువారం ఘనంగా సత్కరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినందుకు ఆమె గత నెల 25న ద్వారకాతిరుమల శ్రీవారి సన్నిధి నుంచి పాదయాత్ర ప్రారంభించి సుమారు 350 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. తిరిగి గ్రామానికి వచ్చిన ఆమెను, ఆమె భర్త మొగతడకల శ్రీనివాసరావును గ్రామస్థులు సత్కరించారు.

చలి గాలుల వేళ.. పిల్లలు జాగ్రత్త

'ఈనాడు ఫోన్ ఇన్'లో వైద్యుడు గుణశేఖర్ సూచనలు

పోలవరం, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: శీతాకాలం వాతావరణంలో పిల్లల ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం చిన్న పిల్లల వైద్యుడు గుణశేఖర్ సూచించారు. సూర్యోదయం ముందు, సూర్యాస్తమయం తర్వాత బయటకు తీసుకురావద్దని తల్లిదండ్రులకు హితవు పలికారు. ఇదే అంశంపై 'ఈనాడు మీతోడు' శీర్షికన గురువారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో పలువురి సందేహాలకు ఆయన జవాబిచ్చారు.

? **సమస్య:** మా పిల్లలు జలుబు, దగ్గుతో ఇబ్బందులు పడుతున్నారు. మందులు వాడినా తగ్గడం లేదు. - **సుంకర శిరీష(కరెడ్లగూడెం), ఎంవీవీ సుబ్బారావు(పోలవరం), లక్ష్మి(బయ్యనగూడెం), సత్య దుర్గభవాని(భూదేవిపేట), పూనెం రాశి(వేలేరుపాడు), శ్రీనివాస్(వేగవరం)**

✓ **వైద్యుడు:** చలి వాతావరణంలో పిల్లలను బయటకు తీసుకొస్తే నిండుగా దుస్తులు కప్పాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. అప్పటికీ తగ్గకపోతే అందుబాటులో ఉండే వైద్యులను సంప్రదించండి.

? మా గ్రామంలోని పాఠశాలలో 650 మంది పిల్లలున్నారు. వారిలో చాలా మంది జలుబు, గొంతునొప్పి, దగ్గుతో బాధ పడుతున్నారు. **- పారేపల్లి నరేశ్, బయ్యనగూడెం**

✓ పాఠశాలలో పిల్లలను తరగతి గదుల్లో తప్ప ఆరుబయట ఉంచవద్దు. స్టడీ అవర్ కూడా లోపలే నిర్వహించాలి. పిల్లలందర్నీ కొంత దూరంలో కూర్చోబెట్టే విధంగా చర్యలు తీసుకోండి. బయటి నీరు తాగకపోవడం మేలు.

? మా పాపకు 14 సంవత్సరాలు. జ్వరం అంటే తీసుకెళ్లి పరీక్షలు చేయించాం. నార్మల్ అన్నారు. కడుపు నొప్పితో వికారంగా బాధ పడుతోంది. **- స్వాతి, బొర్రపాలెం**

✓ ఆహారంలో కారం, మసాలాలు తగ్గించండి. రాన్‌టెక్ సిరప్ వాడండి. అంతకూ తగ్గకపోతే ఒకసారి స్కానింగ్ చేయించండి.

? అయిదేళ్ల వయసు బాబు కండ్లకలకతో ఇబ్బంది పడుతున్నాడు. **- ఎస్‌కే ఇస్మాయిల్, తాడువాయి**

✓ కళ్లు ఎక్కువగా నలపడంతో ఎర్రబడి ఉంటాయి. కంటి చుక్కల మందు వాడండి. తగ్గకపోతే ఒకసారి కంటి వైద్యుడికి చూపించండి.

? 12 సంవత్సరాల బాబు 20 రోజులుగా జలుబు, దగ్గుతో ఇబ్బంది పడుతున్నాడు. రాత్రి సమయంలో ఊపిరి పీల్చుకోడానికి ఇబ్బంది పడుతున్నాడు. **- ఉప్పాల కృష్ణారావు, బొర్రపాలెం**

✓ వేడి నీళ్లు తాగిస్తూ ఉండండి. ఒకసారి పిల్లల వైద్యుడి వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించండి.

? రాత్రి సమయంలో మా బాబు జలుబుతో ఇబ్బంది పడుతున్నాడు. పైగా గురక ఎక్కువ పెడుతున్నాడు. **- దోసూరి సుబ్బారావు, జంగారెడ్డిగూడెం**

✓ బయట తిప్పడం చేయొద్దు. ఒకసారి ఈఎన్‌టీ వైద్యుడికి చూపించండి.

? మా బాబుకు ఐదేళ్లు. పన్నెండు కిలోలు ఉన్నాడు. బరువు పెరగడం లేదు. **- ఉమాదేవి, కరెడ్లగూడెం**

✓ ఈ వయసులో 20 కేజీల వరకు ఉండాలి. పోషకాహారం అందించాలి. కూరగాయలు, పండ్లతో పాటు మార్కెట్‌లో లభించే పాల పొడి డబ్బా తీసుకుని వినియోగించడంతో మెరుగుపడవచ్చు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? వేగవరంలోని బీసీ కాలనీలో మురుగు కాలువలు చెత్తాచెదారాలతో నిండిపోతున్నాయి. దీంతో తీవ్ర దుర్గంధం వస్తోంది. **- కిరణ్**
✓ పూడిక తీయిస్తాం. **- పి.అప్పారావు, కార్యదర్శి**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం ఎన్‌వీఎన్ కాలనీలో మురుగునీరు ప్రవహించడం లేదు. భరించలేని దుర్వాసన వస్తోంది. **- అప్పారావు, స్థానికుడు**
✓ మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. కాలనీలో బ్లీచింగ్ చల్లి పరిసరాలు శుభ్రంగా ఉంచుతాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

శాంతి భద్రతలపై దృష్టి: ఏఎస్పీ

సిబ్బందికి సూచనలు ఇస్తున్న సుస్మిత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి సారించామని జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత అన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పెట్రోలింగ్‌ను గురువారం రాత్రి నిర్వహించారు. కాగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణను పరిశీలించి ప్రయాణికుల బ్యాగులను ఆమె తనిఖీ చేశారు. అనంతరం రహదారి వెంబడి దుకాణదారులతో మాట్లాడి దుకాణాల ఎదుట నిలుపుదల చేసిన వాహనాలను తీయించడంతో పాటు ఆటో చోదకులకు పలు సూచనలు చేశారు.

పోటీలో నిలిచి.. సత్తా చాటి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రేవతిరాణి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక కిడ్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కరెంటు అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై క్విజ్ పోటీలు జరిగాయి. వై.హైవిధ్, ఎస్.డి.ఎ.సాయిలక్ష్మి, ఎస్.మోనిక వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ కొరా రేవతిరాణి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శిరీష, కరుణకుమారి పాల్గొన్నారు.

లక్ష్యాలు చురుగ్గా పూర్తి చేయాలి: పీవో

మాట్లాడుతున్న రాములు నాయక్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తుల కొనుగోలు, జీసీసీ ఉత్పత్తుల విక్రయాల్లో నిర్దేశించిన లక్ష్యాలను చురుగ్గా పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో రాములు నాయక్ ఆదేశించారు. గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డిపోల సేల్స్‌మెన్‌లు, సిబ్బందితో కేఆర్‌పురం శాఖా కార్యాలయంలో గురువారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. లక్ష్యాల సాధనకు సంబంధించిన నివేదికలను పరిశీలించారు. అటవీ ఉత్పత్తుల కొనుగోలు చేయడం ద్వారా గ్రామాల్లోని ఆదివాసీలకు జీవనోపాధి అవుతుందన్నారు. శాఖ ఇన్‌ఛార్జి మేనేజర్ సీహెచ్ రాజయోగి, అకౌంటెంట్ సింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకు పనుల పరిశీలన

పోలవరం, న్యూస్‌టుడే: జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా విజయం పంచాయతీ పరిధి బక్కులూరుగూడెంలో రూ.30.80 లక్షలతో నిర్మిస్తున్న ట్యాంకు పనులను ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాథబాబు గురువారం తనిఖీ చేశారు. ట్యాంకు అడుగు భాగంలో కాంక్రీట్ వేయడం కోసం చేపట్టిన పనులను పరిశీలించారు.

రక్షణ చట్టాలపై అవగాహన అవసరం

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని అన్ని పాఠశాలలను గ్రామ మహిళా సంక్షేమ కార్యదర్శులు సందర్శించి విద్యార్థులకు రక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని ఎస్సై క్రాంతికుమార్ కోరారు. జీలుగుమిల్లి పోలీసు స్టేషన్‌లో గురువారం వారితో సమావేశం నిర్వహించారు. పోక్సో చట్టం, సైబర్ నేరాలు, శక్తి యాప్, డ్రగ్స్ తదితర అంశాల గురించి వివరించాలన్నారు.

స.హ.చట్టం వజ్రాయుధం

ర్యాలీలో ఆర్డీవో రమణ తదితరులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధమని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.వి.రమణ అన్నారు. స.హ.చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆర్డీవో కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎం.వి.రమణ మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని ప్రజలు మంచిగా ఉపయోగించుకోవాలన్నారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయ ఏవో శేఖర్‌బాబు, రెవెన్యూ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

మాట్లాడుతున్న ఎస్సై వీరప్రసాద్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జంగారెడ్డిగూడెం ఎస్సై వీరప్రసాద్ అన్నారు. స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ బృందం, ఈగల్ క్లబ్, షీ టీమ్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలో చెడు అలవాట్లకు లోనవడం, పోలీసు కేసులకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి జీవితం చాలా గొప్పదన్నారు. పాడు చేసుకోకుండా ఆదర్శవంతంగా జీవించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, బదరీనారాయణ, జి.శ్రీనివాసరావు, సన్యాసిరావు, హనుమంతురావు, విజయదీపిక, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలో కార్డెన్ సెర్చ్

వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సైలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధి దేవరగొంది పునరావాస కాలనీలో గురువారం సీఐ పి.బాలసురేశ్‌బాబు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ముందుగా గ్రామంలోకి వెళ్లే అన్ని మార్గాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రతి ఇంటిని తనిఖీ చేసి వారి వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు ఇళ్ల ముందు ఉన్న ద్విచక్ర వాహనాల గురించి ఆరా తీశారు. నేర నియంత్రణలో భాగంగా అపరిచిత వ్యక్తులు, పరారీలో ఉన్న నేరస్థులు, పలుచోట్ల దొంగతనం చేసి వస్తువులు తీసుకొచ్చిన వస్తువుల ఆచూకీ కోసం సెర్చ్ నిర్వహించినట్లు సీఐ పేర్కొన్నారు. మొత్తం 24 ద్విచక్ర వాహనాలకు సరైన కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేవని గుర్తించామన్నారు. తనిఖీలో ఎస్సై పవన్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

సారా నిర్మూలనకు కృషి

మాట్లాడుతున్న శ్రీలత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: సారా తయారీ, విక్రయాలనే వృత్తిగా చేసుకుని జీవనం సాగిస్తున్న వారి జీవితాలను మార్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీలత అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నవోదయం 2.0లో భాగంగా 'మార్పు' కార్యక్రమంపై నాటుసారా విరమించిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ.. కలెక్టర్ వెట్రిసెల్వి ప్రత్యేక చొరవతో 'మార్పు' కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. దీనిలో భాగంగా సారా విక్రయిస్తున్న వారికి అవగాహన కల్పించడంతో పాటు వేరే వృత్తులు, వ్యాపారాలు చేసుకుని సమాజంలో గౌరవంగా జీవించేందుకు వివిధ శాఖల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. డీఆర్‌డీఏ, పశుసంవర్ధక శాఖ, ట్రైబల్ వెల్‌ఫేర్, వ్యవసాయశాఖ తదితర శాఖల సిబ్బంది హాజరై లబ్ధిదారులకు అందించే రుణాలను వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ కమిషనర్ కేవీ నాగప్రభుకుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.పాండురంగారావు, లైజన్ ఆఫీసర్ షేక్ రమేశ్, జంగారెడ్డిగూడెం, పోలవరం సీఐలు శ్రీనుబాబు, వీరబ్రహ్మం, డీఆర్‌డీఏ ఏపీఎం రామారావు, పశు వైద్యాధికారి డా.శ్రీనివాసన్, గౌరీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చేది వరి గింజంత.. ఖర్చయ్యేది దుబ్బంత

'చింతలపూడికి చెందిన సీహెచ్.రాములు రెండెకరాల్లో వరి సాగు చేశారు. ఎకరానికి 30 బస్తాల చొప్పున రెండెకరాలకు 60 బస్తాలు పండింది. ధాన్యం బస్తాల్లో నింపి, బరువు తూచేందుకు రైతు దగ్గర బస్తా (40 కేజీలు)కు హమాలీ ఖర్చు, కూలీల కింద రూ.24 వసూలు చేశారు. క్వింటాకు రైతుకు రూ.60 ఖర్చయింది. కానీ ప్రభుత్వం క్వింటాకు రైతుకు కేవలం రూ.22 మాత్రమే చెల్లిస్తోంది.'

హమాలీ ఖర్చు సరిపోక రైతుల ఇక్కట్లు

గోనె సంచుల్లో ధాన్యం నింపుతున్న రైతులు

చింతలపూడి, న్యూస్‌టుడే: రైతుకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటున్నా.. హమాలీల ఖర్చు భారం తడిసి మోపెడవుతోంది. దళారుల ప్రమేయంతో రైతుకు ఈ ఖర్చు ఎక్కువవుతోంది. దళారులు చేతుల్లోనే కూలీలు పనిచేస్తుండటంతో వారు చెప్పిన రేటు ఇస్తేనే బస్తాల్లో ధాన్యం నింపేందుకు ముందుకు వస్తున్నారు. రైతులు చేసేదేం లేక కూలీలు అడిగినంత ఇవ్వాల్సి వస్తోంది.

వరి సాగు ఇలా..

మండలం	ఎకరాలు
చింతలపూడి	17,400
లింగపాలెం	7,500
కామవరపుకోట	3,500
టి.నరసాపురం	2,500

30,900 ఎకరాల్లో సాగు

చింతలపూడి వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఖరీఫ్‌లో మొత్తం 30,900 ఎకరాల్లో వరి సాగు చేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది వరి దిగుబడులు బాగా వచ్చాయి. వర్షాలు అనుకూలంగా పడటంతో ఎకరాకు సుమారు 35 బస్తాల వరకు దిగుబడి వచ్చింది. కానీ హమాలీల ఖర్చులు రైతుకు భరించలేని భారంగా మారాయి.

కొనుగోలు కేంద్రాల పరిధిలో..

ప్రభుత్వం రైతుకు క్వింటాకు కూలీల ఖర్చు కింద రూ.22 చెల్లిస్తోంది. కానీ కూలీలు క్వింటాకు రూ.50 నుంచి రూ.60 వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాల పరిధిలో హమాలీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. ఇది తూతూమంత్రంగానే సాగుతోంది. దళారులే రెండు, మూడు హమాలీల ముఠాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

దళారులను ఆశ్రయించవద్దని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులకు ప్రభుత్వం హమాలీ ఖర్చుల రూపంలో క్వింటాకు రూ.22 చెల్లిస్తోంది. ఐకేపీ ఆధ్వర్యంలోని కూలీలను రైతులు వినియోగించుకోవాలి.' అని వ్యవసాయ శాఖ చింతలపూడి ఏడీ సుబ్బారావు తెలిపారు.

రైలులో ప్రయాణిస్తూ మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: లింగపాలెం మండలం కలరాయగూడేనికి చెందిన రాచకొండ నాగరాజు(45) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తిరుపతిలోని ఓ ఆసుపత్రిలో కొన్నాళ్ల క్రితం శస్త్రచికిత్స చేయించుకున్నారు. అక్కణ్నుంచి డిశ్చార్జి అయ్యాక.. సొంతూరు వచ్చేందుకు బుధవారం రాత్రి విశాఖపట్నం వెళ్లే రైలెక్కారు. గురువారం ఉదయం ఏలూరు రైల్వేస్టేషన్‌కొచ్చేసరికి నాగరాజు అచేతనంగా పడివున్నారు. కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. వారు నాగరాజును సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ..

లింగపాలెం (చింతలపూడి), న్యూస్‌టుడే: విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చల్లారి సత్యనారాయణ(39) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అనారోగ్యం రీత్యా పనిచేయలేకపోతున్నాననే మనస్తాపంతో గత నెల 30న పొలానికి వెళ్లి పురుగుమందు తాగారు. గమనించిన స్థానికులు మొదట ధర్మాజీగూడెం, అక్కడి నుంచి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

వారం తిరక్కుండానే నిధులిచ్చారు

పవన్‌కల్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటానికి ఏడువాడలపాలెం గ్రామస్థులు గురువారం క్షీరాభిషేకం చేశారు. ముందుగా గ్రామ కూడలి వద్ద కేకు కోశారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ.. వారం కిందట తమ పంచాయతీ మీదుగా పవన్‌కల్యాణ్ వస్తున్నారని తెలిసి వెళ్లి సమస్యను వివరించగా.. నిధులు మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు గవరవరం, కృష్ణంపాలెం, గంగన్నగూడెం, తిమ్మన్నకుంట వరకు ఉన్న రహదారికి వారం తిరక్కుండానే రూ.7కోట్లు మంజూరు చేశారన్నారు. తోట రవి, ప్రగడ రమేశ్, సిరిబత్తుల హనుమంతు, వరికూటి రాజు, లక్ష్మణరావు, కొయ్యలనాగు, సుజాత, శిరీష, వరలక్ష్మి, తాయారు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రణాళిక

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాల మేరకు మోదెలలో పలు సమస్యల పరిష్కార మార్గాలపై అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఎంపీడీవో శ్రీహరి, కుక్కునూరు అటవీ రేంజి అధికారిణి కృష్ణకుమారి గురువారం మోదెలను సందర్శించారు. గృహనిర్మాణ, మంచినీరు తదితర సమస్యలను గుర్తించారు. ఇటీవల వారికి సౌర విద్యుత్తు దీపాలను అందించామని శ్రీహరి తెలిపారు. కార్యక్రమంలో డీటీ సురేంద్ర, కార్యదర్శి దావీదు పాల్గొన్నారు.

కొత్త జిల్లాలో కలపాలని డిమాండ్

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కుక్కునూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని కోటరామచంద్రాపురం ఐటీడీఏ భూభాగం మొత్తాన్ని రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటవుతున్న పోలవరం జిల్లాలో కలపాలని ఆదివాసీ చైతన్య యాత్ర నాయకులు డిమాండ్ చేశారు. ఆ యాత్ర మూడో రోజు కుక్కునూరు మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా గిరిజన నాయకులు కుక్కునూరు తహసీల్దార్ రమేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. రంపచోడవరం కేంద్రంగా ఏజెన్సీ జిల్లా ఏర్పాటుకు 2015లోనే ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందన్నారు. ఈ ప్రాంత ఆదివాసీలంతా ఆ జిల్లా ఏర్పాటుకు సుముఖంగా ఉన్నారన్నారు. నూతన మన్యం జిల్లాకు కారం తమ్మన్నదొర పేరు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు రామారావు దొర, మడకం నాగేశ్వరరావు, వర్సా నాగేశ్వరరావు, కన్నపరాజుదొర, చంద్రరావు, రాజులు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు తీవ్ర గాయాలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం శివాలయం సమీపాన గురువారం పొలం పని చూసుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా.. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొని బుట్టాయగూడేనికి చెందిన కరాటం రాజగోపాల్ అనే రైతు తీవ్ర గాయాల పాలయ్యారు. కుడి చెయ్యి విరగడంతో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర చికిత్స చేయించి, మెరుగైన వైద్యానికి కుటుంబీకులు ఏలూరు తరలించారు.

ఎస్టీ కమిషన్ సభ్యురాలికి సన్మానం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా ఇటీవల నియమితురాలైన బిల్లిమిల్లి గ్రామానికి చెందిన కాకి లక్ష్మిని దిప్పకాయలపాడు గ్రామస్థులు గురువారం సత్కరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గెడా గెరటయ్యబాబు, రామయ్య, షేక్ ఆలీషా, సిద్ధూ పాల్గొన్నారు.

విద్యార్థినికి వితరణ

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2002-2003 సంవత్సరం పదోతరగతి విద్యార్థుల బృందం(పూర్వ విద్యార్థులు) అక్కడే హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వన్యం కావ్యాంజలికి రూ.15వేల ఆర్థిక సాయం చేశారు. 2023-24, 2004-25సంవత్సరాల్లో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.12 వేల చొప్పున రూ.24వేలను గురువారం అందజేశారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లింగ స్వామి, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించారు.

తీరనున్న దారి కష్టం!

అచ్యుతాపురం- శ్రీరంగపట్నం రహదారి దుస్థితి

అచ్యుతాపురం నుంచి త్రినాథపురం మీదుగా శ్రీరంగపట్నం వెళ్లే రహదారి 4.87కిలోమీటర్ల మేర బీటీ రహదారిగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రూ.2.67 కోట్లు నిధులు మంజూరు చేసింది. దశాబ్దాల తరబడి కనీసం మరమ్మతులకు నోచుకోక గుంతల దారిలో రాకపోకలకు స్థానికులు పడిన అగచాట్లకు తెరపడనుంది. ఇదే రహదారిలో జాతీయ రహదారి మొదలుకుని త్రినాథపురం దారిలో సుమారు 400మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మించనున్నారు. రహదారి దుస్థితిని వివరిస్తూ.. 'పల్లెదారుల్లో.. ప్రజల పాట్లు' శీర్షికన ఆగస్టు 17న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. **- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ**

పాము కాట్లు.. హరిస్తున్నాయి ప్రాణాలు

- ఈ నెల 3న వేలేరుపాడు మండలం రామవరానికి చెందిన ఐదేళ్ల బాలుడు హన్సిక్‌ను తాచు పాము కరిచింది. జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గం మధ్యలో మృతి చెందారు.
- ఈ నెల 4న జగన్నాథపురానికి చెందిన నూపా వెంకయ్య పొలం పనులు చేస్తుండగా.. పాము కరిచింది. వెంటనే స్థానిక పీహెచ్‌సీకి రావడంతో వైద్యులు చికిత్స అందించారు. ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారు.
- గత నెలలో జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గేదెలకు మేత తీసుకువచ్చేందుకు పొలానికి వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా.. పాము కరచింది. కొద్ది సేపటికే అతను ప్రాణాలు విడిచారు.

వేలేరుపాడు గ్రామీణ, జంగారెడ్డిగూడెం పట్టణం, పోలవరం, న్యూస్‌టుడే: పాము కాటు కేసులు అధికంగా నమోదవుతున్నాయి. కొన్నేళ్లుగా వాటి సంతతి పెరగటంతో పాము కాట్లు ప్రాణాలను హరిస్తూనే ఉన్నాయి. వేలేరుపాడు, పోలవరం మండలాల్లో రెండు వారాలకు గానూ.. 4 పాము కాట్ల కేసులు నమోదయ్యాయి. పొలాల్లో పనిచేయడానికి రైతులు, రైతు కూలీలు హడలెత్తుతున్నారు. పొలాలతో పాటు నివాసాల వద్ద కూడా తిష్ఠ వేస్తుండటంతో పల్లెల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



సొంత చికిత్సతో..

గ్రామీణ ప్రాంతాల్లో పాము కాటుకు గురైన వారు అవగాహన లేకపోవడంతో సొంత వైద్యంతో పాటు మంత్రాలు, నాటు వైద్యం వైపు పరుగులు పెడుతున్నారు. నాటు వైద్యం పొందిన తరువాత ఆసుపత్రులకు వస్తున్నారు. అప్పటికే శరీరం మొత్తం విషం వ్యాపించి ఉంటుంది. దీంతో ఎక్కువ ప్రాణ నష్టం జరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. పాము కరిచిన వెంటనే ఆసుపత్రికి రావాలని సూచిస్తున్నారు.

అయిదు నెలల్లో 58 కేసులు

పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గత ఐదు నెలల కాలంలో 58 మంది పాము కాటుకు గురయ్యారు. వీరిలో ఐదుగురిని మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు. సకాలంలో ఆసుపత్రికి రావడంతో 58 మంది సురక్షితంగా బయట పడ్డారు.

వెంటనే తీసుకురండి

'పాము కరిచిన వారు భయ పడకూడదు. కరిచిన చోటును కదిలించకుండా చూడాలి. వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలి. నాటు వైద్యం చేయించకూడదు' అని కోయిదా వైద్యాధికారి ఎంకేఎన్ గణేశ్ తెలిపారు.

వెదురు కర్రలు తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెం సమీపాన వెదురు కర్రలను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం పట్టుకున్నట్లు అటవీశాఖ ములగలంపల్లి సెక్షన్ అధికారి కురసం రాంబాబు తెలిపారు. రెండు వేల వెదురు కర్రలు ఉన్నట్లు గుర్తించామని, పొగాకును కట్టేందుకు వినియోగించడానికి పట్టుకెళ్తున్నట్లు గుర్తించామన్నారు. పట్టుకున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని జంగారెడ్డిగూడెం రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. బీట్ అధికారి డి.రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

ఆది వినాయకుడి సేవలో కామినేని

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద ఉన్న ఆది వినాయకుడిని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కూటమి నాయకులు బొంగు రవికుమార్, చల్లగుళ్ల ఆదిత్య చౌదరి, ఏఎస్ బాబు, పోకల గోపాలకృష్ణ, వీరంకి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడి హుండీ ఆదాయం లెక్కింపు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ షష్ఠి ఉత్సవాల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. జిల్లా సహాయ కమిషనర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టగా రూ. 19,55,828 ఆదాయం వచ్చింది. అందులో హుండీ ద్వారా రూ. 19,23,869, అన్నదానం హుండీ ద్వారా రూ. 31,959 వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. వీటితో పాటు 1.500 మిల్లీ గ్రాములు బంగారం, 490 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఏసీ గంగా శ్రీదేవి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ? అల్లూరులో ప్రధాన రహదారి వెంబడి అక్కడక్కడ మాత్రమే వీధి దీపాలు వెలుగుతున్నాయి. ప్రమాదాల బారినపడుతున్నాం. **-నాగరాజు, అల్లూరు**

✔ సిబ్బందిని పెట్టి మరమ్మతులు చేయిస్తాం. **- గిరిజ, పంచాయతీ కార్యదర్శి**

స్పందనకు వందనం

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఆటపాక శివాలయానికి వెళ్లే మార్గంలో మురుగునీరు ప్రవహిస్తోందని స్థానికుడు బ్రహ్మం 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో ఎం.రవికిరణ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన మురుగు నీరు మళ్లించి సమస్య పరిష్కరించారు.

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు కోర్టు వీధిలో కొన్ని రోజులుగా చెత్త సేకరించక పోవడంతో వీధి మొత్తం దుర్వాసన వస్తోందని స్థానికుడు ప్రసాద్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ ఈవో ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. చెత్త, వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

పదహారు రోడ్లు.. రూ.32.50 కోట్లు

గ్రామీణ రహదారులకు మహర్దశ.. ఇక రయ్.. రయ్..!

నూజివీడు, న్యూస్‌టుడే: గ్రామీణ రోడ్లకు ఇక మహర్దశ రానుంది. వైకాపా ప్రభుత్వం అయిదేళ్లు గ్రామీణ ప్రాంతాల్లోని రహదారుల మరమ్మతులు, అభివృద్ధిని పట్టించుకోలేదు. ఫలితంగా అడుగుకొక గుంతలా మారి రోజువారీ ప్రయాణాలతో పాటు పంట ఉత్పత్తులు తరలించేందుకు రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పల్లె రోడ్ల రూపురేఖలు మార్చాలని ఎమ్మెల్యేల నుంచి విజ్ఞప్తులు వెళ్లాయి. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు గ్రామాల పర్యటనలకు వెళ్లినప్పుడు రోడ్లను పట్టించుకోవాలని వినతులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 15,093 కి.మీ మేర రహదారులను అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. స్థానిక మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి చొరవ చూపించారు.

అభివృద్ధి చేయనున్న అడవినెక్కలం-వెల్వడం మార్గం

నిధుల మంజూరు ఇలా..

మండలం	పనులు	రోడ్లు (కి.మీ)	సొమ్ము (రూ.కోట్లలో)
నూజివీడు	02	0.9	3
ఆగిరిపల్లి	03	19.86	8.50
ముసునూరు	05	21.8	9.38
చాట్రాయి	06	38.17	11.62

పనులు చేసేదిక్కడ..

నూజివీడు మండలంలో.. నూజివీడు-రావిచర్ల రహదారి కొన్నంగుంట దగ్గర, మచిలీపట్నం-నూజివీడు-కల్లూరు రహదారి అభివృద్ధి, ఆగిరిపల్లి మండలంలో వీరవల్లి-వట్టిగుడిపాడు, అడవినెక్కలం-వెల్వడం రహదారి, నూజివీడు-గన్నవరం రహదారి అభివృద్ధి, ముసునూరు మండలంలో గోగులంపాడు-లోపూడి రహదారిలో మైనర్ బ్రిడ్జి నిర్మాణం, పోతురెడ్డిపల్లి-రమణక్కపేట రహదారి, గోపవరం-మీర్జాపురం రహదారి, లోపూడి-కొత్తగూడెం రహదారి, గోపవరం-మీర్జాపురం(కెఆర్ఎండీ) రహదారి అభివృద్ధి, చాట్రాయి విస్సన్నపేట-చింతలపూడి రహదారిలో తమ్మిలేరు ప్రాజెక్టు-బూరుగు గూడెం, మంకొల్లు-కోటపాడు రహదారి వయా చీపురుగూడెం రహదారి, రమణక్కపేట రహదారిలో బసవరప్పాడు-జనార్దనపురం రహదారి, రమణక్కపేట-పోలవరం రహదారి మరమ్మతులు, చిత్తపూర్- బూరుగుగూడెం రహదారి అభివృద్ధి, మంకొల్లు- కోటపాడు వయా చీపురుగూడెం రహదారి అభివృద్ధి పనులు చేపడతారు.

● గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడిన గుంతలు పూడ్చడంతోపాటు రోహదారులు అభివృద్ధి చేయనున్నారు. రోడ్ల నిర్మాణంలో నూతన పరిజ్ఞానం వినియోగించనున్నారు. నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 16 రహదారుల్లో 80.73 కి.మీ అభివృద్ధికి రూ.32.50 కోట్లు కేటాయించారు.

● గ్రామీణ రహదారుల అభివృద్ధికి కేటాయించిన నిధులతో త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని ర.భ.శాఖ డీఈ బాబూరావు తెలిపారు.

సాయిబాబాకు క్షీరాభిషేకం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు దీపక్ పాండ్యే స్వామివారికి గణపతి హోమం, సహస్రనామం, క్షీరాభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో బాబాను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఛైర్మన్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

ఏపీటీఎఫ్ కార్యవర్గం ఏర్పాటు

కైకలూరు, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ కైకలూరు శాఖ నూతన అధ్యక్షుడిగా వడ్డి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా అల్లూరి సురేశ్‌ను గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ పాలకులు మారుతున్నా ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం తగ్గడం లేదని తెలిపారు. యాప్స్, యాక్షన్ ప్లాన్ అంటూ నిత్యం ఉపాధ్యాయులకు అదనపు పనులు కేటాయిస్తున్నారన్నారు. ప్రభుత్వం రెండున్నర ఏళ్లు అవుతున్నా పీఆర్సీ ఇవ్వలేదని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐయికల్ రాష్ట్ర కౌన్సిలర్ నంబూరి భాస్కర వర్మ, విల్సన్, అక్బర్ హుస్సేన్, వెంకటేశ్వరరావు, మీర్జా రజా తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గంతో ఉపాధ్యాయులు

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పౌరులకు మెరుగైన సేవలు

ట్రాఫిక్ సమస్యలు తెలుసుకుంటున్న డీఎస్పీ, పక్కన ఎస్సై

నూజివీడు, న్యూస్‌టుడే: ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పౌరులకు మెరుగైన సేవలు అందించవచ్చని, ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్వీ ప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం రాత్రి నూజివీడు-విజయవాడ ప్రధాన రహదారిలోని ఆగిరిపల్లి ప్రధాన కూడలిలో ఎస్సై శుభశేఖర్‌తో కలిసి ట్రాఫిక్ సమస్యలు పరిశీలించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రజల రక్షణ, మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సైబర్ వలలో చిక్కితే చిత్తే!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: అత్యాశకు పోయి సైబర్ దొంగల వలకు చిక్కితే జీవితం నాశనమవుతుందని నూజివీడు రూరల్ సీఐ కె. రామకృష్ణ, ఆగిరిపల్లి ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం ఉన్నత పాఠశాలలో గురువారం యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వల్ల కలిగే అనర్థాలు, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, లోన్ యాప్స్, శక్తి యాప్‌లపై అవగాహన కల్పించారు. అత్యవసర సేవలకు-112, సైబర్ నేరాల నివారణకు -1930, బాల్య వివాహాల నివారణకు-1098లను సంప్రదించాలని సూచించారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ఆగిరిపల్లి: గోదాములో స్క్వాడ్ అధికారుల పరిశీలన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: అంతర్గత తనిఖీల్లో భాగంగా గురువారం స్క్వాడ్ సభ్యులు నూజివీడులోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. మండవల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జి.వెంకటమణి పర్యవేక్షణలో దుకాణాల్లోని రికార్డులు, ఎరువులు, పురుగు మందులు తదితరాలను పరిశీలించారు. నూజివీడులోని విజయలక్ష్మి కార్పొరేషన్‌లో రూ. 2,62,565 విలువైన 19.0 కాంప్లెక్స్ ఎరువు, హోస్మాన్ ట్రేడర్స్‌లో రూ. 15,69,225 విలువైన 31.42 టన్నుల ఎరువుల ఉత్పత్తిలో వ్యత్యాసం ఉన్నందున అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు చెప్పారు. ఏడీఏ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు సక్రమంగా నిర్వహించాలన్నారు.

అమ్మకాల నిలుపుదల

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అంతర్గత తనిఖీలు కొనసాగాయి. కైకలూరు ఏడీఏ ఎ.పార్వతి, ఏవో బి.వేణుమాధవ్ రికార్డులు, నిల్వలను పరిశీలించారు. అనంతరం సింగరాయపాలెంలోని లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్, శ్రీనాధపురంలోని సుబ్రహ్మణ్యేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ముదినేపల్లిలోని విజయలక్ష్మి ఫెర్టిలైజర్స్‌లో సరైన పత్రాలు లేకపోవడంతో రూ.2,58,445 విలువ చేసే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు ఏవో తెలిపారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. మండవల్లి ఏడీఏ వెంకటమణి ఆధ్వర్యంలో తనిఖీ బృందం దుకాణాల్లో నిల్వలు, గోదాముల అనుమతులు, క్రయ విక్రయాలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు.

ఘనంగా బహుభాషా ఉత్సవం

పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్ఆర్ఆర్ పాఠశాలలో గురువారం బహుభాషా ఉత్సవం ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య భారతి జయంతి పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని డీవీఎల్ పుష్పలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో 1 ఎం.దేవవరప్రసాదరావు, ఎంఈవో 2 జమలయ్య హాజరయ్యారు. పాఠశాలలో బోధిస్తున్న సంస్కృతం, తెలుగు, హిందీ, ఇంగ్లిషు, ఉర్దూ భాషల గొప్పతనం, ప్రాముఖ్యాలను భాషా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల పద్యాలు, శ్లోకాలు, నాటికలు, పాటలు, కోలాటాలు అందరిని ఆకర్షించాయి.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

రోగులతో మాట్లాడుతున్న ఎంపీపీ, ఎంపీడీవో

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకం కలిగించేలా మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ సూచించారు. ముదినేపల్లి పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చేవారికి అందుబాటులో ఉండాలన్నారు. మందులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. అనంతరం పెద్దపాలపాటిచెన్ను సెంటర్‌లో మరమ్మతులు చేయించాలని సూచించారు. ఎంపీడీవో యద్దనపూడి రాజకృష్ణ, వైద్యాధికారి శాంతిశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్‌లో కుళాయి కనెక్షన్లు

పరిశీలిస్తున్న సర్పంచి, నాయకులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండల కేంద్రంలో జల్‌జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఉచిత కుళాయి కనెక్షన్లు అందిస్తున్నారు. సర్పంచి మేండా ఝాన్సీ, తెదేపా నాయకులు గణేశ్, శివయ్యలు గురువారం పనులు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి తాగు నీటిని అందించేందుకు పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ఇప్పటికే పైపులైన్లను మార్చి పూర్తిస్థాయిలో నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	అఖండ 2
సత్యనారాయణ మినీ	రాజు వెడ్స్ రాంబాయి
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	అఖండ 2
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	....
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	రాజు వెడ్స్ రాంబాయి
మాగంటి సినిమాస్	అఖండ-2
శ్రీవెంకటరమణ సినిమాస్	అఖండ-2
ముదినేపల్లి: పూర్ణిమ	అఖండ-2

మరమ్మతులకు గురై.. అలంకారప్రాయమై..

కానుకొల్లులో నిరుపయోగంగా ఆర్వో ప్లాంట్లు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం కానుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు ఆర్వో ప్లాంట్లు ఉన్నా మరమ్మతులకు గురవ్వడంతో విద్యార్థులకు బయట నీరే దిక్కైంది. నాడు- నేడు పనుల్లో భాగంగా పాఠశాలకు రూ.2 లక్షల విలువైన ఆర్వో ప్లాంట్లు ఇచ్చారు. రెండేళ్ల కిందటే కేటాయించినా.. దాన్ని బిగించకపోవడంతో మూలకు చేరింది. దీంతో నిత్యం బయట ఆర్వో ప్లాంట్ల నుంచి నీటిని కొనుగోలు చేసి విద్యార్థులకు అందిస్తున్నారు. ఆర్వో ప్లాంట్ మంజూరు చేసినా దాన్ని పనిచేసేలా చేయడంలో అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. దీనిపై హెచ్ఎం ఏవీఎస్ ప్రసాద్‌ను సంప్రదించగా పాఠశాలకు ఆర్వో ప్లాంట్లు ఉన్నా.. వాటిని సంబంధిత గుత్తేదారు బిగించలేదని తెలిపారు.

ఒరిగింది.. కూలితే

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పేరూరు మంచినీటి చెరువు గట్టుపై ఉన్న విద్యుత్తు స్తంభం ఒరిగింది. పక్కన చెరువు ఉండటంతో ఎప్పుడు అందులో కూలుతుందోనని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కూలితే పెనుప్రమాదం తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ పూర్ణచంద్రరావును సంప్రదించగా వెంటనే సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తానని తెలిపారు.

ఎక్కడి చెత్త అక్కడే!

కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండి పంచాయతీని డంపింగ్ యార్డు సమస్య వేధిస్తోంది. గతంలో కలిదిండి శివారులో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుకు రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో చెత్త ఎక్కడ వేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ఎక్కడి చెత్త అక్కడే తిష్ఠ వేస్తోంది. స్థానిక సొసైటీ కార్యాలయం, రైతు బజారు, మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీనిపై పంచాయతీ కార్యదర్శి బండి రమేశ్‌బాబు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు చెత్త తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కలిదిండి: సొసైటీ కార్యాలయం పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

తూడు తొలగక.. నీరు కదలక..

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలంలోని 15 గ్రామాలకు తాగు నీటిని అందిస్తున్న మోటూరు ఛానెల్ తూడు పట్టి దారుణంగా తయారయ్యింది. చెత్తాచెదారం పేరుకుపోయి నీరు కిందకు పారే వీల్లేకుండా పోయింది. మరీ ముఖ్యంగా ఆనందపురం, తక్కెళ్లపాడు, నుచ్చుమిల్లి గ్రామాల్లో కాలువ మొత్తం తూడు, గుర్రపు డెక్కతో, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. 5 నెలల క్రితం కాలువ తవ్వి శుభ్రం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పుడు మళ్లీ కాలువ దారుణంగా తయారవటంతో పాటు నీటిని ఎప్పటికి విడుదల చేస్తారోనని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. దీనిపై ఏఈ బేగ్‌ను వివరణ కోరగా.. త్వరలో తూడును తొలగించే పనులు చేస్తామన్నారు.

పంటల సాగులో భూసారం కీలకం

అడవినెక్కలం (ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: పంటల సాగులో భూసారం కీలక భూమిక పోషిస్తుందని, నేల స్వభావం.. సూక్ష్మ పోషకాల లోటును గుర్తించి.. ఆ మేరకు ఎరువులు వాడటం ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారిణి జె.భవాని, నూజివీడు భూసార పరీక్ష కేంద్రం అధికారిణి కృష్ణవేణి తెలిపారు. ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షలతో రైతులకు ఎలాంటి ప్రయోజనం కలుగుతుందో క్షేత్ర స్థాయిలో వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.వి.రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదిరి ప్రశ్న పత్రాల పంపిణీ

మండవల్లి, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం కానుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో మోడల్ ప్రశ్న పత్రాలు పంపిణీ చేశారు. నీలగిరిపట్నం పూర్వపు ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో పాఠశాలలోని 28 మంది విద్యార్థులకు పుస్తకాలు అందించారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పిచ్చోడు మాస్టారు, ఆనంద్ కుమార్, సనావుల్లా పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ ఎన్నిక ఏకగ్రీవం

నూతన కార్యవర్గ సభ్యులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ ఎన్నిక గురువారం నూజివీడులో జరిగింది. నూజివీడు తాలుకా యూనిట్ అధ్యక్షుడిగా జి.శ్రీనివాసరావు, సహ అధ్యక్షుడిగా జి.పవన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జేవీకే శేషగిరిరావు, జి.వీరయ్య, నిషాక్ అలీ, సుబ్రహ్మణ్యం, ఎం.వెంకటరమణ, కార్యదర్శిగా టి.శ్రీనివాసబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.సందీప్, జాయింట్ సెక్రటరీలుగా డి.అవినాశ్, వి.శివరామప్రసాద్, ఆర్.గోపిరాజు, ఎం.సంధ్యారాణి, కె.ఇందిరా ప్రియదర్శిని, కోశాధికారిగా డి.వెంకటేశ్వర్లు, మహిళా విభాగం ఛైర్‌పర్సన్‌గా కె.డి.మల్లీశ్వరి, కో ఛైర్‌పర్సన్‌గా ఉమారాణి, వైస్ ఛైర్‌పర్సన్లుగా ఎన్.శైలజ, ఎల్.శ్రీలక్ష్మి, చంద్రకళ, ఎస్‌కే హజరబీ, కన్వీనర్‌గా సీహెచ్ లక్ష్మి, కోకన్వీనర్‌గా కె.సునంద, జాయింట్ కన్వీనర్లుగా ఎస్.ఇందిరా ప్రియదర్శిని, ఎన్.భాగ్యలక్ష్మి, ఎం.భామిని, ఎన్.మౌనిక, పి.పద్మజ, కోశాధికారిగా ఐ. విజయలక్ష్మిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా డి.సురేంద్రబాబు, సహాయ ఎన్నికల అధికారిగా సాంబశివరావులు వ్యవహరించారు. పరిశీలకులుగా ఝాన్సీబాయి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత పాల్గొన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, నెర్సు వెంకట్రాములు నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

విశ్వబ్రాహ్మణులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

కైకలూరు సమావేశంలో పాల్గొన్న శివకేశవరావు

కైకలూరు, న్యూస్‌టుడే: విశ్వ బ్రాహ్మణులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలభక్తుల శివకేశవరావు కోరారు. కైకలూరు కార్యాలయంలో అధ్యక్షుడు తుపాకుల సోమాచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గురువారం పాల్గొన్నారు. సంప్రదాయ వృత్తులకు సమాజంలో ఆదరణ తగ్గుతున్న వేళ ఆధునిక ఉత్పత్తులతో కొత్త మార్గాన్ని సృష్టించాలన్నారు. స్ఫూర్తి పథకం ద్వారా రూ.2.50 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు 90శాతం రాయితీతో కామన్ మిషనరీ ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. ఐక్యతతో ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు సమష్టిగా ముందుకు సాగాలన్నారు. ఇందులో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

19న కలిదిండిలో ఆక్వా సదస్సు

మాట్లాడుతున్న మహంకాళీరావు

కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండిలో ఈ నెల 13న జరగాల్సిన అనివార్య కారణాల వల్ల 19న నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి శేషపు మహంకాళీరావు తెలిపారు. కలిదిండిలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ కల్యాణి ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభం అవుతుందన్నారు. అమెరికా సుంకాల నేపథ్యంలో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ విధానాలపై రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుని వాటిని సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు. జిల్లా స్థాయిలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులను కోరారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న పుష్పలత

ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహించడం అభినందనీయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు వివిధ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని ఎంఈవో ఎం.దేవవరప్రసాదరావు తెలిపారు. ఉద్యోగపరమైన ఒత్తిడిని ఈ క్రీడలు తగ్గిస్తాయన్నారు. మానసికోల్లాసాన్ని అందిస్తాయని అభిప్రాయ పడ్డారు. ఈ క్రీడలను ఎస్ఆర్ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని పుష్పలత ప్రారంభించారు. రెండు టీమ్‌ల సభ్యులను అధికారులు పరిచయం చేసుకున్నారు. క్రికెట్ పోటీలో ముసునూరు, నూజివీడు ఉపాధ్యాయులు పోటీపడ్డారు. టాస్ దక్కించుకున్న నూజివీడు ఉపాధ్యాయులు బ్యాటింగ్ ఎంచుకొని ఆటను ప్రారంభించారు.

సత్తా చాటిన ఆగిరిపల్లి జట్టు.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీల్లో క్రికెట్ సెమీ ఫైనల్స్‌లో ఆగిరిపల్లి బృందం సత్తా చాటి ఫైనల్స్‌కు చేరిందని ఎంఈవోలు ఎస్.హేబేలు, కె.ఆనంద్ కుమార్‌లు తెలిపారు. శుక్రవారం ఫైనల్ మ్యాచ్ చింతలపూడి జట్టుతో తలపడుతుందన్నారు. ఈ సందర్భంగా క్రికెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో తాడి ప్రసాద్, హర్ష, శివ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి: ఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు శాఖ ఆధ్వర్యంలో కైకలూరులో ఏర్పాటు చేసిన పోలీసు పెట్రోలు బంకు సిబ్బంది శ్రీహరి, షాహెదా బేగం, నాగలక్ష్మి ఉత్తమ సేవలందిస్తున్నందుకుగానూ ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ వారిని అభినందించారు. ఏలూరులోని ఎస్పీ కార్యాలయంలో గురువారం వారికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. కష్టపడి నీతి, నిజాయతీగా పని చేయాలని, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని వారికి సూచించారు. ఏఆర్ ఆర్ఐ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విజిలెన్సు అధికారుల దాడులు

రూ.13 లక్షల జరిమానా

మీటరు పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

కలిదిండి, న్యూస్‌టుడే : నిర్ణీత లోడు కంటే అదనపు విద్యుత్తు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్తు శాఖ విజిలెన్సు డీఈ సీహెచ్ వాసు, గుడివాడ ఈఈ జీబీ శ్రీనివాసరావు హెచ్చరించారు. కలిదిండిలో అక్రమ విద్యుత్తు వినియోగంపై గురువారం ఆకస్మికంగా విజిలెన్సు దాడులు నిర్వహించారు. 86 మంది అధికారులు 43 బృందాలుగా తనిఖీలు నిర్వహించినట్లు ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. 3,330 సర్వీసులు తనిఖీ చేశామని, వాటిలో 320 సర్వీసులు అదనపు లోడు వాడుతున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. వీటికి రూ.13 లక్షలు జరిమానా విధించామన్నారు. 50 శాతం రాయితీతో అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం ఈ నెలాఖరు వరకు ఉందని, వినియోగదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గుడివాడ డివిజన్ పరిధిలోని ఏడీఈలు, ఏఈలు, జేఈలు పాల్గొన్నారు.

గ్రాసం కరవు.. పశు పోషణ బరువు

చాట్రాయి, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలో 25 వేల ఎకరాలకు పైగా వరి పంట సాగవుతోంది. గతంలో అక్కడక్కడ కొద్ది మంది రైతులు మాత్రమే యంత్రాలతో కోతలు కోయించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. కూలీలతో కోయించి, పనలు ఆరపెట్టి, కుప్పేసి, తర్వాత నూర్పిడి చేసే వరకు అయ్యే ఖర్చులతో పోలిస్తే యంత్రాలతో చాలా తక్కువ అవుతుంది. సమయం కూడా కలసి వస్తుంది. మరోవైపు రబీలో పంటల సాగు ముందుగా చేట్టాలనే ఆత్రుతతో యంత్రాలతో వరి కోతలకు నూరు శాతం రైతులు శ్రీకారం చుట్టారు. ఫలితంగా పాడి పశువులకు అవసరమైన గ్రాసం కొరతకు కారణమైంది.

నియోజకవర్గంలో పశువుల సమాచారం ఇలా..

మండలం	ఆవులు	గేదెలు
నూజివీడు	2,162	27,528
ఆగిరిపల్లి	1,186	26,423
ముసునూరు	2,979	26,809
చాట్రాయి	2,555	24,618

తెలంగాణ గడ్డికి గిరాకీ

తెలంగాణ రాష్ట్రంలో కోతలు కూలీలతో చేస్తుండగా అక్కడి నుంచి గ్రాసాన్ని కొనుగోలు చేసి ట్రాక్టర్లపై తీసుకు వస్తున్నారు. మరి కొందరు గ్రాసాన్ని రైతుల అవసరాల మేరకు తీసుకు వచ్చి అమ్మకాలు చేస్తున్నారు. ఇదొక ఉపాధి మార్గంగా చాలా మందికి మారింది.

తెలంగాణ నుంచి కొనుగోలు చేసి తీసుకొస్తున్న మేత

రూ.12 వేలకు చేరిన ధర

యంత్రాల కోతలతో వరి గడ్డి ధరలు చుక్కలంటుతున్నాయి. గతంలో ఎకరాకు రూ. 3-5 వేలు ధర ఉండగా. ప్రస్తుతం రూ. 6 వేలు డిమాండ్ చేస్తున్నారు. ట్రాక్టర్ గడ్డికి రూ. 12 వేలు వెచ్చించాల్సి వస్తుంది. ఫలితంగా చాలా మంది రైతులు తెలంగాణకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు.

నియోజకవర్గ ప్రజా దర్బార్ నేడు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కారానికి నియోజకవర్గ స్థాయి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆగిరిపల్లి తహసీల్దారు కార్యాలయం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్, ఎంపీడీవో బి.భార్గవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని ప్రజా సమస్యలకు పరిష్కరిస్తారని, నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.

(c) eenadu

కమనీయం.. పవిత్రోత్సవం

పట్టు పవిత్రాల అలంకరణలో స్వామివారు

ర్యాలి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ప్రసిద్ధి గాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం పూర్ణాహుతితో పరిసమాప్తమయ్యాయి. రుత్విక్కులు యాగశాలలో మహాశాంతి హోమం, శాంతి కల్యాణం, మహదాశీర్వచనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం విశేష సమర్పణ, సాయంత్రం ఉత్సవ మూర్తుల ఊరేగింపు జరిగాయి. పూర్ణాహుతి అనంతరం కేశవమూర్తి శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో కలిసి ఊరేగుతూ స్వామివారి సన్నిధికి చేరుకున్నారు.

మ్యాట్.. మన్నికకు మార్గం

అల్లవరం మండలం ఎంట్రుకోనలో క్వాయర్ మ్యాట్‌తో రోడ్డు నిర్మాణం

కొబ్బరి పీచుతో ఇప్పటికే ఎన్నో ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. తాజాగా వీటితో తయారు చేసిన మ్యాట్‌లను కోనసీమ జిల్లాలో రహదారుల నిర్మాణంలో వినియోగిస్తున్నారు. సాధారణంగా కంకర, గ్రావెల్‌తో కూడిన వెట్‌మిక్స్ వేసి రోలింగ్ చేసి తారు కంకర మిక్స్ వేస్తారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో కింద ఉన్న బురద పైకి వస్తుంది. అది కంకరలో కలవడంతో పటుత్వాన్ని కోల్పోయి కుంగడం, గుంతలు పడటం జరుగుతోంది. క్వాయర్ మ్యాట్‌ల వినియోగంతో బురద పైకి రాకుండా నియంత్రిస్తాయి. వీటిపై తిరుచ్చి ఎన్ఐటీ నిపుణులు పరిశోధనలు చేశారని, రహదారుల నాణ్యత, జీవిత కాలం పెరిగినట్లు తేలిందని పీఆర్ ఇంజినీర్లు తెలిపారు. సాధారణ బీటీ రహదారి అయిదేళ్లు ఉంటుంది. క్వాయర్ మ్యాట్‌లు వినియోగిస్తే 8 ఏళ్ల వరకు మన్నుతుందన్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

వెయ్యి కోట్ల భూమిపై ఇంత నిర్లక్ష్యమా?

ఎమ్మెల్యే కొండబాబు ఫిర్యాదుతో సీఎంవో ఆరా

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, కాకినాడ నగరం



సీఎం చంద్రబాబుకు ఆనంద నిలయం భూములపై ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం నడిబొడ్డునున్న వివాదాస్పద ఆనంద నిలయం భూములపై ముఖ్యమంత్రి కార్యాలయం ఆరా తీసింది. కోర్టు తీర్పు పేరుతో ప్రైవేటు వ్యక్తి ఒకరు సుమారు రూ.వెయ్యి కోట్ల ప్రభుత్వ స్థలంలో పాగా వేయాలని చూస్తున్నారని నగర ఎమ్మెల్యే కొండబాబు సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. అధికారుల వైఫల్యంతో శతాబ్దం కిందట దాతలు సదుద్దేశంతో ఇచ్చిన భూములు ప్రైవేటు వ్యక్తుల పరమయ్యే పరిస్థితి వచ్చిందంటూ వివరించారు. రూ.వెయ్యి కోట్ల భూములపై ఇంత నిర్లక్ష్యమా అంటూ సీఎం.. రెవెన్యూశాఖను ప్రశ్నించడంతో ఈ వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని కాకినాడ కలెక్టరేట్ వర్గాలను ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో ఆఘమేఘాలపై ఆ భూముల పుట్టు పూర్వోత్తరాలు, కోర్టుల్లో నడిచిన కేసుల వివరాలు, తీర్పుల సమాచారంతో ఓ నివేదికను సీఎంవోకు పంపించారు.

భూముల అప్పగింతకు బ్రేక్

కాకినాడ అర్బన్ మండలం రమణయ్యపేట పరిధిలో సర్వే నంబర్ 134-3లో పిఠాపురం మహారాజాకు చెందిన భూములున్నాయి. అందులో 17.19 ఎకరాలపై కొన్నేళ్లుగా వివాదం నడుస్తోంది. ఇది రెవెన్యూ రికార్డుల్లో ల్యాండ్ సీలింగ్ భూమిగా నమోదైంది. ఇదే భూమిని ముంబయికి చెందిన బైట్ టౌన్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ కొనుగోలు చేసింది. దీనిపై కోర్టులో కేసులు నడిచాయి. సీలింగ్ భూమి కాబట్టి ప్రభుత్వానికే చెందుతుందని అధికారులు వాదిస్తూ వచ్చినా సరైన ఆధారాలు చూపలేకపోయారు. దీంతో జిల్లా కోర్టు నుంచి హైకోర్టు వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. ఇదే సర్వే నంబర్‌లోని 11 ఎకరాలపై రంగరాయ కళాశాలకు హక్కులు కల్పించినప్పుడు మిగతా భూమి ప్రైవేటు వ్యక్తులకు ఎలా చెందుతుందనే ప్రశ్న వినిపిస్తుంది. నేతల ఒత్తిళ్లు, ఇతర సంబంధాలు, కోర్టుల్లో బలంగా వాదనలు వినిపించకపోవడం, దస్త్రాలను చూపకపోవడం..అధికారుల నిర్లక్ష్యంతో విలువైన భూమి చేజారిందనే ఆరోపణలున్నాయి.

◗ రూ.వందల కోట్లు విలుచేసే ఈ భూమిపై అప్పీలుకు వెళ్లే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకుండా ప్రైవేటు సంస్థకు అప్పగించేయడానికే అధికారులు ఆసక్తి చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే కొండబాబు ఫిర్యాదు చేయడంతో ఆయా భూముల అప్పగింతకు బ్రేక్ పడింది. అలాగే సర్పవరంలో ఐటీ పార్కునకు కేటాయించిన స్థలాన్ని వినియోగంలోకి తేవాలని, కాకినాడ నగరంలో అసంపూర్తిగా ఉన్న స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీఎంను కొండబాబు కోరారు.

ఆయుష్ పోయండి..!

ఈనాడు, కాకినాడ

మార్గం లేని ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సదుద్దేశంతో ప్రాచీన భారతీయ ఆయుర్వేద వైద్యం, విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నాయి. కాకినాడలో 50 పడకలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రికి మూడేళ్లుగా రోడ్డు మార్గం చూపించలేక పోయారు. భవనాలు పూర్తయినా వాటిని వినియోగంలోకి తేవడానికి అవకాశం లేకుండా పోయింది. తాజాగా ఆ ఆసుపత్రికి అనుబంధంగా వైద్య కళాశాల మంజూరు చేశారు. అయిదు ఎకరాలు స్థలం ఉంటేనే కళాశాల అందుబాటులోకి వస్తుంది. ఆసుపత్రికి దారే చూపలేని అధికారులు వైద్యకళాశాలకు అయిదు ఎకరాలు చూపించగలరా అన్నది అనుమానమే..

ఆదిలోనే అవాంతరాలు..

నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా ఆయుర్వేద కళాశాలలు, పరిశోధనా కేంద్రాల ఏర్పాటును కేంద్రం ప్రోత్సహిస్తోంది. దీనిలో భాగంగా సుమారు రూ.16.40 కోట్ల అంచనాతో కళాశాల ఏర్పాటుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. కానీ స్థలం విషయంలో అవరోధం ఏర్పడుతోంది. గతంలో మహిళా పాలిటెక్నిక్ కళాశాల స్థలంలోనే ఏడు ఎకరాలు మెడికల్ హబ్ కోసం కేటాయించారు. దీనిలో ఇప్పటికే రెండు ఎకరాల్లో ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయగా మిగిలిన అయిదు ఎకరాలు వైద్య కళాశాలకు ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. కళాశాల, సంబంధితశాఖలు ఒప్పుకోవడం లేదు. వేరే చోట భూములు చూసుకోండని చెబుతున్నారు.

నియామకాలు జరిగితేనే ఉపయుక్తం

కాకినాడ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏడాదిన్నర కిందటే సుమారు రూ.15 కోట్లతో 50 పడకలతో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేశారు. వైద్యులతో పాటు సిబ్బంది నియామకాలు జరగాలి. ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. అవసరమైన పరికరాలు, పడకలు, శస్త్రచికిత్సలు, పంచకర్మ చికిత్సల సామగ్రికి గత నెలలోనే టెండర్లు పిలిచారు. కొత్తగా ఫ్యాకల్టీ నియామకం చేయనున్నారు. ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి రహదారి సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని జిల్లా ఆయుష్ అధికారి డా.అలీ తెలిపారు.

అడుగు కదలాలంటే అరగంట

కాకినాడ నగరం బోట్‌క్లబ్ పార్కు సమీప ప్రాంతం నుంచి రాజేంద్రనగర్‌కు వచ్చే రహదారిలో నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడం లేదు. ఇక్కడే ఓ ప్రైవేటు పాఠశాలల బస్సులను ఉదయం, సాయంత్రం వేళల్లో రహదారిపైనే నిలిపేస్తుండటంతో ఈ పరిస్థితి ఏర్పడుతుంది. సమస్యను చక్కదిద్దాల్సిన ట్రాఫిక్ పోలీసులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – ఈనాడు, కాకినాడ

నువ్వా.. నేనా..

ఉత్సాహంగా అంతర్ వర్సిటీ వాలీబాల్ పోటీలు

దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. జేఎన్‌టీయూకే, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల (సూరంపాలెం), రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ మైదానంలో రెండోరోజు గురువారం ఉదయం నుంచి రాత్రి వరకూ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాయి. తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ, విజయనగరంలోని జేఎన్‌టీయూవీ, జేఎన్‌టీయూకే, విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ, జేఎన్‌టీయూ (హైదరాబాద్), ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, అనంతపురం జేఎన్‌టీయూ జట్లు ప్రత్యర్థులపై విజయం సాధించాయి. టోర్నమెంట్ కన్వీనర్ జి.శ్యామ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.పి.రాజు తదితరులు పర్యవేక్షించారు.
– న్యూస్‌టుడే, గాంధీనగర్

కిక్కిరిసిపోతూ.. వేలాడుతూ..

సరిపడా బస్సుల్లేక ప్రయాణికుల ఇక్కట్లు

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. జిల్లాలోని కాకినాడ, తుని, ఏలేశ్వరం డిపోల నుంచి మొత్తం 321 బస్సుల ద్వారా రోజువారీ లక్ష మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇందులో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులే కీలకం. ఇవి 180 వరకు ఉన్నాయి. వీటి సంఖ్య తక్కువగా ఉండటం.. ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆటోలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఉదయం, సాయంత్రం విపరీతమైన రద్దీ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల మధ్యలో విపరీతమైన రద్దీగా ఉంటోంది. ఆ సమయాల్లో కళాశాల విద్యార్థులు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల ఉచిత ప్రయాణంతో మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా పెరిగింది.

కాకినాడ కల్పన సెంటర్‌లో అద్దరిపేట మీదుగా తుని వెళ్లే బస్సు వద్ద ప్రయాణికుల రద్దీ

డిపోల వారీగా బస్సులు..

ఏలేశ్వరం	56
తుని	85
కాకినాడ	180

విద్యుత్తు వాహనాలు ఎప్పుడో

కాకినాడ డిపోకు 50 విద్యుత్తు బస్సులు వస్తాయంటూ ఏడాది నుంచి ఊరిస్తున్నా రాలేదు. ఆర్టీసీ డిపో గ్యారేజ్ వెనుక వైపు స్థలం ఉన్నా సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ఇంతవరకు చర్యలు చేపట్టలేదు. ఆరునెలల కిందట విద్యుత్ అధికారులు స్థలాన్ని పరిశీలించి వెళ్లినా ముందడుగు పడలేదు. ఉన్నతాధికారులు దృష్టిసారించి బస్సుల సంఖ్య పెంచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

- రౌతులపూడి, శంఖవరం, కోటనందూరు ప్రజలు తునికి రాకపోకలు సాగిస్తుంటారు. రౌతులపూడి, తొండంగి నుంచి తునికి ఉదయం, సాయంత్రం వేళల్లో ఒక్కొక్క బస్సు చొప్పున మాత్రమే తిరుగుతోంది.
- కాకినాడ నుంచి ఉప్పాడ, అద్దరిపేట మీదుగా తునికి రెండు బస్సులు చొప్పున తిరుగుతున్నాయి. వీటిలో విపరీతమైన రద్దీ ఉంటోంది. కాకినాడ నుంచి జి.మామిడాడకు ఒక్క బస్సు కూడా లేదు. ప్రయాణికులు, విద్యార్థులు ఆటోలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.
- ప్రత్తిపాడు, ఏలేశ్వరం, జగ్గంపేట, కిర్లంపూడి రూట్లలో కూడా రద్దీ అధికంగా ఉన్నా బస్సుల్లేవు. ● ఉప్పాడ నుంచి కాకినాడకు రెండు బస్సులు మాత్రమే తిరుగుతున్నాయి. మరో రెండు తిప్పాల్సిన అవసరం ఉంది.

నిబంధనలు బేఖాతర్

వాహనదారుల ఇష్టారాజ్యం

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

● ఉల్లంఘన బట్టి రూ.500 నుంచి రూ.10 వేల వరకు జరిమానా విధిస్తున్నారు. మద్యం మత్తులో నడిపేవారికి జైలుశిక్ష వేస్తున్నారు.

వాహన తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా, ఇష్టారాజ్యంగా నడుపుతున్నారు. అతివేగం, రాంగ్ రూట్, సిగ్నల్ జంప్, మద్యంమత్తులో వాహనాలపై వెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీంతో పలువురు గాయాలపాలవుతున్నారు. ఒక్కోసారి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో నగర ట్రాఫిక్-1, 2 పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. నిబంధనలు పాటించేలా కేసుల నమోదును ముమ్మరం చేస్తున్నారు.

ఈ ఏడాది కొన్ని ఉల్లంఘనల్లో కాకినాడలో నమోదైన కేసులిలా..

మద్యం మత్తులో నడపడం	డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా	శిరస్త్రాణం లేకపోవడం	చరవాణి మాట్లాడుతూ డ్రైవింగ్	నంబర్ ప్లేట్లు సరిగాలేనివి	అతివేగం	ట్రిపుల్ డ్రైవింగ్
2449	19212	6653	481	4128	2836	499

కాకినాడలో ఎక్కువ..

కాకినాడలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అడ్డగోలుగా నడపడంతో మిగిలిన వారు ఇబ్బందులు పడుతున్నారు. వన్‌వేలో ఓ వైపు నుంచే వాహనాలకు అనుమతి ఉన్నా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రధాన రహదారులైన సినిమారోడ్డు, మెయిన్‌రోడ్డు, దేవాలయం వీధి తదితర రహదారుల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. వీటి ద్వారా ట్రాఫిక్‌కు సైతం అంతరాయం ఏర్పడుతుంది. నిబంధనల ఉల్లంఘనపై ఈ ఏడాది ఇప్పటివరకూ నగర వ్యాప్తంగా 37,902 కేసులు నమోదు చేయడం గమనార్హం.

ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం

ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం. కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నాం. దీంతో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణాలు చేయవచ్చని వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. -ఎన్.రమేష్, డి.రామారావు, ట్రాఫిక్ సీఐలు

అక్రమాలకు.. చెక్ పడేనా..!

● 'మన డబ్బులు.. మన లెక్కలు' యాప్ అమలుకు కసరత్తు

ఈనాడు, కాకినాడ:

అవగాహన కార్యక్రమంలో పొదుపు మహిళలు

డ్వాక్రా సంఘాలు : 39,022
సభ్యులు 3.89 లక్షలు
గ్రామైక్య సంఘాలు 1,123

డ్వాక్రా మహిళలకు ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్న రూ.వేల కోట్లలో ఏటా కొంత మొత్తం పక్కదారి పడుతోంది. సభ్యుల నిరక్షరాస్యత, అవగాహన లేమిని ఆసరాగా చేసుకున్న గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, వెలుగు సిబ్బంది రూ.కోట్లలోనే స్వాహాకు పాల్పడిన దాఖలాలున్నాయి.. వీటికి అడ్డుకట్ట వేసేలా, పొదుపు సంఘాల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతకు 'మన డబ్బులు-మన లెక్కలు' పేరిట యాప్ తీసుకొచ్చారు. నాలుగు నెలలుగా దీని నిర్వహణపై పొదుపు మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే మూడు విడతల్లో శిక్షణ పూర్తి చేశారు. నాలుగో విడతలో 370 వీవోఏలకు తర్ఫీదు ఇస్తున్నారు.

మండలానికి రూ.కోటి తక్కువ కాకుండా అక్రమాలు..

బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్ పథకాల ద్వారా ఏటా సుమారు రూ.2,390 కోట్ల వరకు రుణాలు ఇస్తున్నారు. వాటి మంజూరు మొదలుకొని రుణ వాయిదాల చెల్లింపుల వరకు కొంత మంది వీవోఏలు అక్రమాలకు పాల్పడుతున్నారు. చెల్లించాల్సిన స్త్రీనిధి వాయిదాల కంటే ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారు. గతంలో పిఠాపురం నియోజకవర్గంలో ఏకంగా నకిలీ సంఘాలు సృష్టించడం గమనార్హం. ఇటీవల కరప మండలంలో సుమారు రూ.కోటి పైగా యానిమేటర్ స్వాహా చేశారు. జిల్లాలో ఏటా రూ.40 కోట్ల వరకు పొదుపు సొమ్ము పక్కదారి పట్టినట్లు డీఆర్‌డీఏ అధికారులే గుర్తించారు.

ఫోన్‌లోనే సమగ్ర సమాచారం..

డ్వాక్రా సభ్యులు తీసుకున్న రుణం ఎన్ని వాయిదాలు చెల్లించాలి..ఎంత చెల్లిస్తున్నాం.. ఎప్పుడు తీసుకున్నాం వంటి వివరాలు తెలియకపోవడంతో అక్రమాలకు ఆస్కారం ఏర్పడుతోంది. కొత్త యాప్‌లో సభ్యురాలి వ్యక్తిగత సమాచారం నుంచి రుణాల వివరాలు, కుటుంబ సభ్యుల నైపుణ్య విషయాలన్నీ నిక్షిప్తం చేస్తున్నారు. యాప్ తెరిస్తే వాయిస్ కమాండ్‌తో సభ్యురాలి పేరు మొదలుకొని చివరి వరకు చదివి వినిపిస్తుంది. జనవరి నుంచి యాప్ వినియోగంలోకి తెస్తామని డీఆర్‌డీఏ పీడీ జీ.శ్రీనివాసరావు తెలిపారు.

ఇలాగైతే.. కవళ్లు కనుమరుగే..!

శీలంవారిపాలెం ఉప్పుటేరులో చేపలు పడుతున్న మత్స్యకారులు

ఓ పక్క కూటమి ప్రభుత్వం రాష్ట్ర పరిధిలోని సముద్రంలో మత్స్యసంపద పెంచేందుకు వివిధ విధానాలు అవలంబిస్తోంది. చేప పిల్లల్ని సముద్రంలోకి వదులుతుంటే.. మరో పక్క మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించి వేటలో చేప పిల్లల్నిసైతం వదలకుండా పడుతున్నారు. దాంతో తీరంలో చేపల లభ్యత తగ్గుతుందనే విషయాన్ని గమనించడం లేదు. ముఖ్యంగా వలలను అందుకు తగినవే ఎంచుకోవాలనే ఆలోచన చేయడం లేదు. ◆ ఇటీవల యు.కొత్తపల్లి మండలం శీలంవారిపాలెం వద్ద ఉప్పుటేరులో కొందరు మత్స్యకారులు చేపలు పట్టారు. చిన్నపాటి గడులున్న వల వేయడంతో కవళ్ల జాతికి చెందిన చేపపిల్లలు భారీగా చిక్కాయి. సాధారణంగా ఈ చేపలు ఎనిమిది అంగుళాల వరకు పెరుగుతాయి. ఆ పరిమాణంలో ఉండేవే అధిక ధర పలుకుతాయి. కానీ ఇక్కడ పట్టుకున్న చేప పిల్లలు అంగుళం పొడవే ఉన్నాయి. వీటికి మార్కెట్లో అంతగా ధర లభించదు. మరో మూడు నెలలు పెరిగితే అనుకున్న ధర వచ్చేది. దీనిపై మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శ్రీరామ్‌కృష్ణను సంప్రదించగా నిబంధనలు ఉల్లంఘించి చేపలు వేటాడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, కొత్తపల్లి

కూలుతున్న చెట్లు.. కుమిలిపోతున్న రైతులు

వైనతేయ తీరంలోని పాశర్లపూడి పరిధి చింతలమెరకలోని దృశ్యమిది. భూమి క్రమేణా కోతకు గురవుతూ కొబ్బరి చెట్లు నదీ గర్భంలో కలిసిపోతుంటే బాధిత రైతులు అల్లాడిపోతున్నారు. అమలాపురం ఎంపీ హరీశ్‌మాథుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను అక్కడి రైతులు ఇటీవల పడవపై తీసుకువెళ్లి కోత దుస్థితిని స్వయంగా చూపించారు. ఇప్పటికైనా నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలని విన్నపాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలు చేసి పంపామని, నిధులు వచ్చిన వెంటనే రాతికట్టు పనులు చేపడతామని హెడ్‌వర్క్స్ ఏఈఈ టీఎల్ఎన్ మూర్తి తెలిపారు.
- న్యూస్‌టుడే, మామిడికుదురు

టెట్‌కు 331 మంది హాజరు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 331 మంది హాజరయ్యారు. 34 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో కాకినాడ, రాయుడుపాలెం, సూరంపాలెం ప్రాంతాల్లో 5 కేంద్రాల్లో పరీక్షలు పకడ్బందీగా, ప్రశాంతంగా జరుగుతున్నాయని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు.

VIGNAN's
INSTITUTE OF INFORMATION TECHNOLOGY
(AUTONOMOUS)
Accredited by NAAC with 'A+' Grade (CGPA of 3.40/4.00)
DUVVADA, VISAKHAPATNAM
NIRF 201-300
website: vignaniit.edu.in

WALK-IN INTERVIEW
On 14-12-2025 (Sunday)
at
SAROVAR HOTEL, KAKINADA.
9.30 AM to 2.00 PM
Interested and eligible candidates may WALK-IN for the following TEACHING Positions
PROFESSORS | ASSOC. PROFESSORS | ASST. PROFESSORS
CSE | IT | CSE (AI) | CSE (CS) | CSE(DS) | ECE
ENGLISH | MATHEMATICS | PHYSICS | CHEMISTRY
(Eligibility as per AICTE Norms)
* Better compensation for Doctorates and Experienced Candidates

Faculty Benefits
* Research Incentives upto Rs. 25,000/- per SCI/WOS/ Scopus Paper
* Academic Leave for staff pursuing Ph.D
* Group Medical Insurance for the staff
* Fee concession for staff children in Vignan Schools
* Subsidized transport facility for staff

Designation	Entry Pay (CSE & Allied)	Entry Pay (ECE)	Entry Pay (BS & H)
Asst. Professor	4.9 to 5.8 LPA	4.3 to 5.3 LPA	3.7 to 4.4 LPA
Assoc. Professor	8.8 to 11 LPA	7.1 to 9 LPA	5.2 to 6.6 LPA
Professor	15.6 to 18.6 LPA	13 to 15.4 LPA	8.8 to 10.7 LPA

Principal
Contact : 9440031140, 8919645728 | Office : 0891 - 2755333

అంబా అని అరిచినా.. ఆలకించరా!

పశు వైద్యశాలలకు ఏడాదిగా మందుల్లేవ్

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, దేవీచౌక్: కీలకమైన పాడి పరిశ్రమను నమ్ముకున్న రైతులపై మందుల రూపంలో ఆర్థిక భారం పడుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పశువైద్యశాలల్లో ఔషధాల కొరత ఉంది. మూగజీవాలను చికిత్సకు తీసుకెళ్తుంటే పరీక్షలు చేసి మందుల చీటీ రాసి ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఇప్పటి వరకు సరఫరా చేయలేదు. మరో నెల రోజుల వరకు పూర్తి స్థాయిలో నిల్వలు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు.

నిత్యం అవసరమయ్యేవీ లేక..

జీర్ణ సంబంధిత, నొప్పులు, గర్భ సంబంధ సమస్యలు అనేక జీవాల్లో ఉంటాయి. అజీర్తి, ఆమ్ల, జలగ వ్యాధులు, బీకోలై ఇన్ఫెక్షన్, ఫెర్టిలిటీ, బ్యాక్టీరియా, వైరల్ సమస్యలతో వాటిని ఆసుపత్రులకు తీసుకొస్తుంటారు. ● ఆసుపత్రులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి మందులు సరఫరా చేయాలి. ఏడీ స్థాయి ఉన్నవాటికి త్రైమాసికానికి రూ.1.50 లక్షలు, వైద్యాధికారి స్థాయి ఉన్నవాటికి రూ.లక్ష వరకు బడ్జెట్ ఉండేది. ఇక్కడ నుంచి గ్రామీణ, రైతు సహాయక కేంద్రాలకు అవసరమైన మందులు పంపిణీ చేయాలి.

ఆసుపత్రులు	85
ఆర్ఎస్‌కేలు	222
పశువులు	3,16,000
గొర్రెలు, మేకలు	2,44,000

పశువుల సంఖ్య ఆధారంగా

పశువుల సంఖ్య ఆధారంగా లైవ్ స్టాక్ యూనిట్లుగా గణించి డైరెక్ట్ రేట్ నుంచే ఏ ప్రాంతానికి ఏ మందులు ఎన్ని అవసరమో ఇండెంట్ పెట్టే ప్రక్రియ ప్రారంభించారు. గతవారం ఆర్‌సీ (రేట్ కాంట్రాక్ట్) ఒప్పందం జరిగిన నేపథ్యంలో ఈ ప్రక్రియ పూర్తయి మందులు క్షేత్రానికి చేరే సరికి నెల రోజులు పట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. 'పశువైద్యశాలల్లో మందుల కొరత ఉన్న మాట వాస్తవమే. ఈ నెలలో పూర్తిస్థాయిలో వస్తాయి.' అని కాకినాడ జిల్లా పశువైద్యాధికారి కృష్ణమూర్తి అన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

సీతారామ సత్రం.. పునర్నిర్మాణానికి సిద్ధం

అన్నవరం దేవస్థానంలో (రత్నగిరిపై) సీతారామసత్రం పునర్నిర్మాణానికి చురుగ్గా చర్యలు చేపడుతున్నారు. మొదటి దశలో రూ.7.07 కోట్లతో పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా శిథిలావస్థలో ఉన్న సీతారామసత్రాన్ని తొలగించి, ఈ స్థలంలో రూ.23 కోట్లతో 210 గదులతో (జీ ప్లస్ 2) రెండు భవనాలు, రెండు దశల్లో వసతి సముదాయం నిర్మాణానికి ముందుగా ప్రణాళిక చేశారు. దీనికి ఠ.ఠ దేవాదాయ సాంకేతిక సలహాదారు, జేఎన్‌టీయూకే ప్రొఫెసర్ నివేదిక పరిశీలించారు. ఈ భవనం తొలగించాలని సూచనలతో దేవాదాయశాఖ అధికారులు నూతన వసతి సముదాయం నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. ఇందులో భాగంగా ముందుగా 105 గదులతో బ్లాక్ ఏ నిర్మించనున్నారు. - న్యూస్‌టుడే, అన్నవరం

స్నేహబంధం.. రక్తదానంతో 'అమరం'

పెద్దాపురం వరహాలయ్యపేటకు చెందిన జామి ఆనంద్(23) అనారోగ్యంతో ఈనెల ఒకటో తేదీన మృతి చెందారు. ఆయనకి నివాళిగా స్నేహితులంతా కలిసి 29 మంది గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కాకినాడ రెడ్‌క్రాస్ ద్వారా శిబిరం నిర్వహించారు. మృతుడు ఆనంద్ కుటుంబ సభ్యులు కార్తిక్, అప్పారావు, దేవి రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

శిబిరంలో రక్తదానం చేస్తున్న స్నేహితులు

ధనుర్మాస వ్రతం.. సర్వం సన్నద్ధం

గోదాదేవి అమ్మవారు

అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయంలో ఈనెల 16 నుంచి జనవరి 14 వరకు గోదాదేవి అమ్మవారికి ధనుర్మాస వ్రతాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సన్నద్ధమయ్యారు. ఇందులో భాగంగా ప్రతిరోజు వేకువజాము 5 గంటలకు దివ్య ప్రబంధ సేవాకాలం, తిరుప్పావై జరగనుంది. దీనికోసం తిరుమలలోని దర్శగిరి వేదపాఠశాల నుంచి వేదపండితులు విచ్చేయనున్నారు. వైనతేయ నది నుంచి పవిత్ర జలాలను మంగళవాయిద్యాల నడుమ కలశాలతో తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం చేస్తారు. జనవరి 14 భోగి రోజున గోదాదేవి కల్యాణోత్సవం కమనీయంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఏసీ సత్యనారాయణరాజు తెలిపారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

ఖండన ప్రకటన

ది.07-12-2025వ సంవత్సరం తేదీన ... [illegible] ...

గాదం సత్యప్రభాకరరావు, అడ్వకేట్

తేది.12-12-2025

67-1-43/3, ... కాకినాడ, ఫోన్: 94417 12729

జాగ్రత్త..! కొలువంటారు.. కొల్లగొడతారు..

● కాకినాడకు చెందిన ఓ యువకుడు ఇంజినీరింగ్ చేశారు. గంటకు పనిచేస్తే రూ.1,000 అని ప్రకటనను సామాజిక మాధ్యమాల్లో చూశారు. ఆ లింక్‌లో వెళ్లి తన వివరాలు ఇచ్చారు. వాళ్లు డేటా ఎంట్రీ పని అప్పజెప్పారు. నాలుగైదు గంటలు పట్టేది. ... [illegible] ...

● కొత్తపేటకు చెందిన ఓ గృహిణి ఇంటి దగ్గర నుంచే సంపాదించుకోవచ్చని ... రూ.3,800 తిరిగి పొందారు. ... మోస పోయినట్టు గ్రహించారు.

కడియం, మోరంపూడి, న్యూస్‌టుడే: ఎలాంటి అనుభవం అవసరం లేదంటారు.. వయసుతో సంబంధం లేదంటారు.. ఇంటి దగ్గరే పనిచేసుకుని వేలకు వేలు సంపాదించుకోవచ్చని ఆశ చూపుతారు. ... [illegible] ...

ఇలా చేయాలి..

● ఆ సంస్థ గురించి పూర్తి అవగాహన తీసుకోవాలి. వివరాలు చెప్పలేదంటే అనుమానించాలి. ... ● వెబ్‌సైట్, ఈ-మెయిల్ డొమైన్లు పరిశీలించాలి. ... [illegible] ...

వీటిని నమ్మొద్దు..

● సంస్థ గురించి పూర్తి వివరాలు చెప్పరు. ... ● ఫోన్ నంబరు లేదా లింక్ మాత్రమే అందుబాటులో ఉంటాయి. కార్యాలయం వివరాలు అడిగితే చెప్పరు. ... [illegible] ...

డబ్బులు ఊరికే రావు..

డబ్బులు ఊరికే రావనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. గృహిణులు, వృద్ధులు, నిరుద్యోగ యువత లక్ష్యంగా ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తారు. ఇలాంటి కేసుల్లో మోసం విలువ రూ.5వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుంది. ... బాధితులు వెంటనే సైబర్ క్రైం పోలీసులను సంప్రదించాలి. నేరాన్ని బట్టి బీఎన్ఎస్ కోడ్‌లో విభాగాల వారీగా శిక్షలు పడతాయి.

- నరసింహ కిశోర్, ఎస్పీ, తూర్పుగోదావరి జిల్లా

కాపు సంఘాలన్నీ ఏకం కావాలి

జేఏసీ సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

సర్పవరం (కరప), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కాపు సంఘాలన్నీ ఒక తాటిపైకి రావడంతోపాటు దళిత, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలతో కలిసి పయనిస్తే రాజ్యాధికారం సాధ్యమవుతుందని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. కరప గ్రామంలోని కాపు కల్యాణ మండపంలో గురువారం ఏసుదాసు అధ్యక్షతన కాపు జేఏసీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జేఏసీ నాయకులు ... మాట్లాడుతూ ... కాపులు మనుగడ కష్టంగా ఉందని, వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర కాపు నాయకులపై ఉందన్నారు. ముఖ్యంగా కాపుల్లో 70 శాతం నిరుపేదలుగా ఉన్నారని, వారిని ఆర్థికంగా ఎదిగేలా చేయాలన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా ... రూ.2 వేల కోట్లను విడుదల చేయాలని ... కోరారు. కాపు సద్భావన సంఘం గౌరవాధ్యక్షుడు బసవా ప్రభాకర్, ఆకుల రామకృష్ణ, కర్రి వెంకటరమణ, ఆరేటి ప్రకాష్, సీతయ్యదొర, కోన ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఈశ్వరరాజువర్మ

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా మామిడికుదురు మండలం గోగన్నమఠానికి చెందిన భూపతిరాజు ఈశ్వరరాజువర్మ(సాయిబాబాజీ) నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం చంద్రబాబునాయుడు నుంచి గురువారం ఆయనకు సమాచారం వచ్చింది. గతంలో ఆయన జడ్పీటీసీ సభ్యుడిగా, గోదావరి డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు తెదేపాలో కీలక పదవులు చేపట్టారు. బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

క్రీడా రంగ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట

ఎంపీ సానా ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం

కాకినాడ నగరం: క్రీడాభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర క్రీడల మంత్రి డా.మన్సుఖ్ మాండవీయ తెలిపారు. రాజ్యసభలో గురువారం ఎంపీ సానా సతీష్‌బాబు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఈ విషయాన్ని ఎంపీ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఏపీలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, శిక్షణ కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై ఎంపీ అడిగారు. దీనికి కేంద్ర మంత్రి సమాధానమిస్తూ ... [illegible] ... జిల్లాల్లో క్రీడల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంపీ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

ఫర్నిచర్ తయారీ రంగాన్ని బలోపేతం చేయాలి: ఎంపీ ఉదయ్

సర్పవరం(కరప): దేశంలో ఫర్నిచర్ ఎగుమతులు, తయారీ రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో గురువారం ఆయన ఈ అంశంపై మాట్లాడారు. ఈ రంగంలో మలేసియా, వియత్నాం వంటి చిన్న ఆర్థిక వ్యవస్థల కంటే మన దేశం వెనుకబాటులో ఉండడం విచారకరమన్నారు.

శ్రీప్రియ-పద్మప్రియ థియేటర్ల వద్ద బాణసంచా కాలుస్తున్న అభిమానులు

అభిమానం.. 'అఖండం'

గాంధీనగర్, న్యూస్‌టుడే: నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన అఖండ-2 చిత్రం ప్రీమియర్ షో సందర్భంగా గురువారం రాత్రి కాకినాడలో థియేటర్ల వద్ద అభిమానులు సందడి చేశారు. బాణసంచా కాలుస్తూ, డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేశారు. థియేటర్ల వద్ద జై బాలయ్య అంటూ నినాదాలతో మార్మోగాయి.

జీజీహెచ్‌లో కార్డియాలజిస్టు నియామకానికి సీఎం హామీ

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జీజీహెచ్‌లో కార్డియాలజిస్టు నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ... [illegible] ... వారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

ప్రకటన

... [illegible] ... కుమారుడు మాతంశెట్టి రామ మోహన్ కుమార్ ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని మా క్లయింట్ కు ఎకరా ఒక్కింటికి రూ.22,09,000/- చొప్పున అమ్ముజూపి మా క్లయింటుకు ది. 31-12-2023 న అగ్రిమెంట్ వ్రాసి రూ.30,50,000 బయానాగా తీసుకుని ఉన్నారు. కావున సదరు ఆస్తిని ఇతరులు ఎవరూ కొనుగోలు చేయరాదు అని అట్లే సదరు ఆస్తిపై ఏకమైన లావాదేవీలు చేయరాదు అని అందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రయత్నించిన అవి మా క్లయింట్‌ను బైండ్ చేయనేరవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. అట్లు ప్రవర్తించి ఏదేని క్రియ అగ్రిమెంట్లు దస్తావేజులు ముస్నగుపటి పొందినా కూడా అవి అన్ని చట్టప్రకారం చెల్లనేరవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది

ఆస్తి వివరం

East Godavari District, Gokavaram Mandal, Sri Korukonda Sub Registrar, belongs to Tirumalayapalem Gram panchayat, Tirumalayapalem village zeroyiti, R.S.No.479/4, out of total extent of Ac22-94cts out of my extent Ac11-40cts in its Eastern side extent of Ac6.50cts, and with all its easement rights and Its boundaries are:
East: Land belongs to Vakada Katama Swamy and Vakada Yedukondalu and others; **South:** Land belongs to Matamsetti Naresh Kumar; **West:** Remaining land belongs to the excutant/vendor; **North:** Land belongs to Vakada Peda anand and perumalla Veera Kumari and others
In the above said boundaries for the extent of Ac6-50cts with a way is created as 5 yards wide way as path way to reach the above said extent.

N B. SUBRAHMANYAM,
M. A., B.L, ADVOCATE,
Opp. Ramalayam Temple, Seethampeta,
RAJAHMUNDRY-533 104.
Ph: 9490186618
తేది:12-12-2025, రాజమండ్రి.

సత్తెమ్మతల్లికి శాసన సభాపతి పూజలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారున జాతీయ రహదారి పక్కన ఉన్న సత్తెమ్మతల్లి ఆలయంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యన్నపాత్రుడు దంపతులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. గతంలోనూ పలు దఫాలు సత్తెమ్మతల్లిని అయ్యన్నపాత్రుడు దర్శించుకుని పూజలు చేయడం విశేషం.

చేబ్రోలు ఆలయంలో పూజలు చేస్తున్న అయ్యన్నపాత్రుడు దంపతులు

మడ అడవులపై అధ్యయనం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా కోరింగ అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని విశాఖపట్నానికి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు గురువారం సందర్శించారు. స్థానిక ఎఫ్‌బీవో కె.మహేష్ మడ అడవుల విశిష్టత, వన్య ప్రాణుల సంరక్షణ అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాతావరణ మార్పులపై అధ్యయనం చేశారు. అనంతరం వారంతా చెక్కల వంతెనపై పర్యటించారు. సముద్ర మొగ వరకు బోటు షికారు చేశారు. శాస్త్రవేత్త తాతిపర్తి శ్రీనివాస్, కోస్టల్ ఎకోసిస్టమ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రం వద్ద ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్,ఎడ్యుకేషన్ ప్రతినిధులు

తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, వడిశలేరు గ్రామ రి. స. నెం. 93/1రులో గల య.1-00ట్ల జిరాయితీ భూమి కొనుగోలుకు సంబంధించిన

బహిరంగ ప్రకటన తేది: 12-12-2025

'విజ్ఞాన్' అను ప్రఖ్యాతి చెందిన పేరుతో ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ అనేక చోట్ల విద్యా సంస్థలను స్థాపించి, అత్యంత ప్రతిష్ఠాత్మకముగానూ, విజయవంతముగానూ నిర్వహించుచున్న మాక్లయింటైన 'లావు ఎడ్యుకేషనల్ సొసైటీ' సంస్థ వారు, ఈ దిగువ పేర్కొన్న షెడ్యూలులో ఉదహరించిన స్థిరాస్తిని, సదరు ఆస్తి తాలుకు ఏకైక పూర్తి హక్కుదారైన శ్రీ గండ్రెడ్డి అప్పన్న గారి నుండి క్రయము పొందుటకు ఉద్దేశించి, వారికి హెచ్చు మొత్తములో బయానా ఇచ్చి కొదువ క్రయ ధనము వారికి చెల్లించుటకున్నూ, వారి నుండి రిజిష్టర్డు క్రయ దస్తావేజును పొందుటకున్నూ, సంసిద్ధులై ఉన్నారు. కావున, సదరు వ్యవహారము పట్ల ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు గాని, సదరు ఆస్తిపై ఎట్టి క్లెయిములుగాని ఉన్నచో, వాటిని, ఈ పత్రికా ప్రకటన వెలువడిన పది దినములలోగా, తగు సాక్ష్యాధారములతో సహా ఈ క్రింది చిరునామాకు రిజిష్టర్డు పోస్టు ద్వారా మాత్రమే వారి వారి ఫోన్ నెంబర్లతో సహా తెలుపవలెను. ఆపై వచ్చు అభ్యంతరములు పరిగణింపబడవు.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రంగంపేట మండలం, వడిశలేరు గ్రాప పంచాయతీకి చెందిన, వడిశలేరు గ్రామం తాలూకు రి. స. నెం. 93/1 రులో ఉన్న య 1-00ట్ల జిరాయితీ భూమికి హద్దులు:

తూర్పు : స.నెం.93/2రులో గల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి
దక్షిణం : రోడ్డు
పడమర : ఇదే స.నెం.93/1రులోగల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి
ఉత్తరం : స.నెం.93/1 & 93/2ర్లలోగల లావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి భూమి

B.A. Raja Rao & M. Jayasree,
Tata Rama Rao, V.V Srujan, T. Ramadevi, Saripilli Krishna
Advocates
Vignan Admin Office: # 8-1-13/1, Siripuram, Opp: A U Registrar Office, Visakhapatnam - 530 003

వైద్యారోగ్యశాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో వైద్యారోగ్యశాఖలో వివిధ పోస్టులకు అర్హుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డీఎంహెచ్‌వో డా.నరసింహనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్లు, ఆడియో మెట్రీషియన్, టీబీ హెల్త్ విజిటర్, ఫార్మసిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, పబ్లిక్ అండ్ ప్రైవేటు మిక్స్‌డ్ కోఆర్డినేటర్ ఫర్ టీబీ, అకౌంటెంట్, డ్రగ్ రెసిస్టెంట్ టీబీ కౌన్సిలర్, ఎల్‌జీఎస్ పోస్టులు ఉన్నాయని చెప్పారు. దరఖాస్తులను ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయంలో స్వీకరిస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్లలో పొందుపరిచారని పేర్కొన్నారు.

దూసుకొచ్చిన మృత్యుశకటం

కారు.. ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మరణం

జగ్గంపేట గ్రామీణం: మోటారుసైకిల్ కిస్తీ చెల్లించేందుకు తాత, మనుమడు వెళ్తుండగా తాత మృతిచెందిన ఘటన జగ్గంపేటలో చోటుచేసుకుంది. వివరాలివీ.. ఏలేశ్వరానికి చెందిన బొల్లం నూకరాజు(64) పాస్టర్. మనుమడు డి.శ్రీను జగ్గంపేటలో బండిని కొనుగోలు చేశారు. గురువారం నెల వాయిదా కట్టేందుకు వారిద్దరూ బయల్దేరారు. రామవరం బొప్పిడి సిరామిక్స్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. వెనుక కూర్చున్న నూకరాజుకు తీవ్రగాయాలు కాగా అక్కడికక్కడే మృతిచెందారు. శ్రీనుకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యర్రవరం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న కారు మోటారు సైకిల్‌ను ఢీకొని అదుపుతప్పి చెట్టును ఢీకొని పక్కనే ఉన్న పామాయిల్ తోటలోకి దూసుకుపోయింది. కారులో ప్రయాణిస్తున్న రాజానగరం మండలం నందరాడకు చెందిన బి.శ్రీదేవి(35) తీవ్రగాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రామవరం వద్ద తోటలోకి దూసుకుపోయిన కారు

మహిళపై అర్ధరాత్రి కత్తులతో దాడి

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సునీత

పిఠాపురం: కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్న అల్లం సునీతపై బుధవారం రాత్రి గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. పిఠాపురంలోని వైఎస్సార్ గార్డెన్స్‌కు చెందిన సునీత జగ్గయ్యచెరువు సమీపంలో ఓ ఆసుపత్రిలో పని చేస్తున్నారు. విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై రాత్రి 12 గంటల ప్పుడు ఇంటికి వెళ్తున్న ఆమెపై సీతయ్యగారితోట సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు వెంబడించి కత్తులతో దాడి చేశారు. ఆమె కేకలు వేయడంతో పరారయ్యారు. గాయాలతో కొట్టుమిట్టులాడుతున్న ఆమెను స్థానికులు పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి, అక్కడ్నుంచి ఆమె పనిచేస్తున్న ఆసుపత్రికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న పిఠాపురం పోలీసులు వివరాలు సేకరించారు. బాధితురాలు ఆమె భర్త, మరో మహిళపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మణికుమార్ తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

IN THE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA
I.P.No.35/2025

Between:
Talabattula Ravi Kumar, S/o Veera Brahmanandam, Hindu, Aged 42 years, Nill-occupation, Resident of D.No. 1-170, Near Z-Bridge, Indrapalem, Kakinada Rural, Kakinada District, Kakinada J.C.J. Limits. ...Petitioner
And
1) **Patnala Siva Brahmam,** S/o Unknown, Aged 48 years, Business, Resident of Bapanammatalli Temple Street, Anaparthi, Anaparthi Mandal, East Godavari District - 533342.
2) **Telu Srinu,** S/o Unknown, Aged 48 years, Business, Resident of Seshagiri rao Peta, Anaparthi, Anaparthi Mandal, East Godavari District- 533342.
3) **Pasam Arjuna Rao,** S/o Unknown, Aged 46 years, Business, Resident of Gandhi Bomma center, Pedaparthi, Anaparthi Mandal, East Godavari District- 533264.
4) **Kakaraparthi Satish,** S/o Srinivas, Aged 38 years, Gold Worker, Resident of Pullala aditi veedhi, Opp to Sachivalayam, Ramachandrapuram, Dr.B.R.Ambedkar Konaseema District - 533255.
5) **Tadi Madhava Ganesh,** S/o unknown, Aged 38 years, Finance Business, Resident of Fire Station street, Ramachandra puram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.
6) **Omepolu Rambabu,** S/o Unknown, Aged 45 years, Gold works business, Nallamandu sandhu, Near Balaji Diamonds, Gandhi Bomma Centre, Rajahmundry, East Godavari District - 533101.
7) **Gundumalla Maha Lakshmi,** S/o unknown, Aged 50 years, Goldsmith, Resident of C/o Paatoju Suri Babu, Pothula Vari Veedhi, Gold market street, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.
8) **Saka Arjunarao,** S/o Unkonwn, Aged 52 years, Finance business, Someswaram, Rayavaram Mandalam, Dr. B.R.Ambedkar Konaseema District - 533261.
9) **Turai Kumari,** W/o Unknown, Aged 42 years, Housewife, Resident of Pasadapudi Lanka, Mamidikuduru Mandalam, Dr. B.R.Ambedkar Konaseema District - 533247.
10) **S.Madhura Meenakshi,** W/o Srinivas, Aged 48 years, Housewife, Gubbalavaripeta, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533 255.
11) **Bangaru Bujji @ Brahmam,** S/o Unknown, Aged 36 years, Gold Appraiser, Gandhi Bomma Centre, Kolanka Village, Kajuluru Mandal, Kakinada District - 533450.
12. **Juttuga Anil,** S/o Unknown, Aged 48 years, Software Employee, Resident of Old Post Office Street, Ratnam Peta, Old Kamalamma Hospital, Ramachandrapuram, Dr. B.R.Ambedkar Konaseema District - 533255.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టువారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.06-01-2026న ఉదయం 10.30 గం॥లకు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.

యనమల రామం
దేవులపల్లి V.S.శ్రీలక్ష్మి, అడ్వకేట్స్
డో.నెం.4-85, సుందర్ నగర్, సర్పవరం జంక్షన్ కాకినాడ-5, సెల్: 98484 42583, 62818 41178

గంజాయి విక్రేతల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీహరిరాజు

కిర్లంపూడి: హైవేపై గంజాయి తరలిస్తున్న ఏడుగురు యువకులను బూరుగుపూడి గ్రామం పోలవరం కాలువ సమీపంలో పట్టుకున్నామని డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. కిర్లంపూడిలో గురువారం తెలిపిన వివరాల మేరకు.. ఎస్సై సతీష్‌కు అందిన సమాచారం మేరకు హైవే టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. మూడు మోటారు సైకిళ్లపై మూటలతో ఏడుగురు అనుమానాస్పదంగా వేగంగా వెళ్లడాన్ని పోలీసులు గమనించారు. ఈగల్ టీమ్ సహకారంతో వెంబడించి బూరుగుపూడిలో పట్టుకున్నామన్నారు.

ఆరుగురు పెద్దాపురం యువకులే..

పెద్దాపురం, పరిసర ప్రాంతాలకు చెందిన జంపా దుర్గాప్రసాద్, పంచదార స్వామి, వనపర్తి రాజేష్, గొంపు అప్పారావు, సప్పా అశోక్, లంక శ్రీకల్యాణ్ రామ్ పాడేరు మండలం హుకుంపేటలోని వకుల్ సింగ్ దగ్గర కొని, విక్రయిస్తున్నారు. ఎప్పటిలాగే 24.690 కిలోల గంజాయిని 12 ప్యాకెట్లుగా చేసి మూడు మోటారు సైకిళ్లపై తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. వారి నుంచి రూ.13,29,500 విలువైన గంజాయి, మూడు మోటారు సైకిళ్లు, నాలుగు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

SHORT TENDER NOTICE

No. 5/2025-26 **Dt. 11.12.2025.**

Tenders are invited for 18 works erstwhile East Godavari District. Details can be had from http://tender.apeprocurement.gov.in.

Sd/- **Executive Engineer**
APMSIDC Division, Kakinada.

92.7 FM Rajamahendravaram (92.7 Mee FM)

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

GENERAL

Land for sale 5 acres dry land suitable for layout. Near satellite city morampudi village, Rajahmundry. Contact: 9848048646, 9642223332.

PLOT FOR SALE

TUNI

తుని లోవ ఆర్చి జంక్షన్ NH-16 బైపాస్ ప్రక్కన 424 చ.గ. కమర్షియల్ స్థలం అమ్మబడును. Contact Cell: 94901 48315, 99121 67437

GENERAL

కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం రోడ్‌లో మిద్దేవారి ఇంటిదగ్గరలో 308చ॥గ॥ (6.41 సెంట్లు) W/F &N/F స్థలం అమ్మకం. 8247446556, 7396765368 నోబ్రోకర్స్

JOBS

Wanted Eng., Mat. Teacher for 6,7th. Sal: 18,000 Negotiable. ✆ Prakasham EM Hi-School, Madhuranagar, Kkd. 63023 05325, 9948881449(Wtsap)

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Contact Cell: 79898 79447.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

Wanted Male Counselors & Female Telecallers Qualification any Degree, Age limit: 25 to 45 Years, Salary: 12000/- to 16000/- Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384

శృతి హోంకేర్ HYD నందు వృద్ధులు/ పేషెంట్స్ చూసుకునేందుకు వర్కర్స్/ ఏజెంట్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 20K to 25K. ✆ 8106172211

అమలాపురంలో ప్రముఖ ఆక్వా ల్యాబ్ నందు పనిచేయుటకు B.Sc చదివిన యువతులు కావలెను. Contact Cell: 70959 36777, 96181 61313.

రాజమండ్రి మెయిన్‌రోడ్డు JRB జ్యూయలర్స్ నందు హెల్పర్‌గా పనిచేయుటకు 20 సం||లోపు బోయ్ కావలెను. చదువు అవసరం లేదు. Timings:10.30AM to 8PM ✆ 98481 83683.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Q: డిగ్రీ ఆపైన Cont. 99898 76799

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

RJYలోని A.V. అప్పారావు రోడ్‌లో బట్టల షోరూంలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. జీ:15000/- 4 W/o+ESI+EPF కలవు. ✆ 98852 95999.

UETS PU HIV Migrants ప్రాజెక్ట్ కాకినాడనందు ANM కావలెను. అర్హత: ANM డిగ్రీ, ఫీల్డ్ లెవెల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో 1సం. అనుభవం. మీCVని uetsmigrants@gmail.com ✆ 9849010575

రాజమండ్రి కొవ్వూరు అనకాపల్లిల్లో ప్రముఖ షోరూమ్స్‌లో సె.గార్డ్స్ సూపర్‌వైజర్స్. జీ. 12to15వేలు. రూం+భో. రాజ్‌సెక్యూరిటీ Rjy. 9392269369, 9492444369

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారంగేటు ధర రూ. **6-55** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: **8008597607**

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాటా- 26, వంకాయలు- 30, 40, 44, బెండకాయలు- 64, పచ్చిమిర్చి- 48, 50, 60, కాకరకాయ- 54, బీర- 65, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 36, క్యారెట్- 52, 54, దొండకాయలు- 44, బంగాళాదుంపలు- 24, 27, ఉల్లి- 24, 29, దోసకాయలు- 24, చిక్కుళ్లు- 46, 56, చేమదుంపలు- 32, బీట్‌రూట్- 44, 48, కీరదోస- 40, బీన్స్‌కాయలు- 100, అల్లం- 74, క్యాప్సికం- 70, బొబ్బర్లు- 50, చిలకడదుంపలు- 40, ఒకటి చొప్పున ఆనపకాయ- 30, 35, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 6, 8, మునగకాడ- 18, 20, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

తెరపై ఈనాడు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్– అఖండ 2, డ్రైవ్, దురంధర్, మిస్టీరియస్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- అఖండ 2, ఆంధ్ర కింగ్ తాలూకా, డ్రైవ్, లక్ష్మి- అఖండ 2, సత్యగౌరి - డ్రైవ్, తిరుమల– అఖండ 2, సీఅండ్‌సీ 1- అఖండ 2, సీఅండ్‌సీ 2- అఖండ 2, శ్రీప్రియ – అఖండ 2, పద్మప్రియ- అఖండ 2, సూర్య1(వాకలపూడి) – అఖండ 2.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ॥ 10 - మ॥ 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

వృథాను అరికట్టారు..

స్పందనకు వందనం

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ భాస్కర్‌నగర్ ప్రధాన రహదారిపై పైపులైను పగిలిపోవడంతో నీరు వృథాగా పోతుందని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు.

మురుగులో పైపు.. ప్రజారోగ్యానికి ముప్పు

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కాకినాడలో నగరంలోని పలు ప్రాంతాల్లో మంచినీటి పైపులు, కుళాయిలు అపరిశుభ్ర వాతావరణంలో, మురుగు కాలువల్లో దర్శనమిస్తున్నాయి. దీంతో నీరు కలుషితమై ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల కాలువలో ఉన్న పైపులు తుప్పు పట్టి పాడై ఉంటున్నాయి. దీంతో మురుగంతా నీటిలో కలుస్తుందని పలువురు పేర్కొన్నారు. వర్షాల సమయంలో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉంటోందని వాపోతున్నారు.

కొత్తకాకినాడలోని మురుగు కాలువ వద్ద కుళాయి

ఏయే ప్రాంతాల్లో అంటే..

● కొత్తకాకినాడలోని పలు వీధుల్లో తాగునీటి పైపులైన్లు కాలువల్లో నుంచి ఉన్నాయి. ఇక కొళాయిలు సైతం మురుగు కాలువ వద్దే దర్శనమిస్తున్నాయి. వర్షం పడితే కాలువలు నిండి మురుగు చెంతనే తాగునీటి పట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ● పర్లోపేట రాజీవ్ గృహకల్ప సముదాయాల వద్ద చివరన దుర్గంధభరిత వాతావరణం నెలకొంది. అందులోనే పైపులైన్లు ఉన్నాయి. కొన్ని చోట్ల తుప్పు పట్టి ఉన్నాయి. ● లక్ష్మీనగర్‌లోని బురద వద్ద తాగునీటి కొళాయి దర్శనమిస్తోంది. వర్షం పడితే ఆ ప్రాంతమంతా చిత్తడిగా మారి నీరు పట్టుకోవడానికి ఇబ్బందులు పడాల్సిన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేచర్లపేట, సంజయ్‌నగర్, దుమ్ములపేట, గొడారిగుంట తదితర ప్రాంతాల్లో ఇదే దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులను మార్చాలని, పాడైన వాటిని తొలగించి కొత్తవి అమర్చాలని నగరవాసులు కోరుతున్నారు.

పర్లోపేట రాజీవ్ గృహకల్ప వద్ద మురుగులో పైపులైను

జేసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్యవర్గ సభ్యులు

జేసీని కలిసిన ఏపీజీఈఏ కార్యవర్గ సభ్యులు

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అపూర్వ భరత్‌ను కలెక్టరేట్‌లోని ఏపీజీఈఏ కార్యవర్గ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు మల్లాది జగన్నాథం, కార్యదర్శి రాంబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్(మెడికల్ అండ్ హెల్త్) రత్నంరాజు, ఖజానా శాఖ స్వామి, కమర్షియల్ టాక్స్ వైస్ ప్రెసిడెంట్స్ డా.వెంకటేశ్వర్లు, డ్వామా ఏపీడీ భానుప్రకాష్, ఐసీడీఎస్ నుంచి సూర్యప్రభ, జాయింట్ సెక్రటరీలు చీకట్ల శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ రవితేజ, పట్టాభి, నరేష్, నాగలక్ష్మి తదితరులున్నారు.

క్రీడాకారులకు అభినందనలు

క్రీడాకారులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఇటీవల విశాఖ జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కాకినాడ ఆశ్రమ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మెరిసి, జాతీయస్థాయి పతకాలు సాధించారని ప్రిన్సిపల్ డా. టి.అగస్టీన్ గురువారం తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న ఆకుల కావ్యశ్రీ మూడు విభాగాల్లో మూడు పతకాలు, మూడో తరగతి చదువుతున్న చీకట్ల అశ్విన్ నిహాల్ రెండు కాంస్య పతకాలు సాధించారని చెప్పారు. ఎస్‌జీఎఫ్ నిర్వహిస్తున్న పోటీల్లో రాణించి దివ్యశ్రీ(బాస్కెట్‌బాల్), తహస్రాజ్(స్క్వాష్), దుర్గం గౌరవ్(హాకీ) జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. పాఠశాల ఛైర్మన్ అభిషేక్ సాయి, డైరెక్టర్ అస్మిత, డీన్ ఉమామహేశ్వరరావు, హెచ్‌ఎం చైతాలీ, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

సాంబమూర్తినగర్: కావ్యశ్రీ తన తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ షాన్ మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలవగా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఆలయ హుండీల ఆదాయం లెక్కింపు

గాంధీనగర్, న్యూస్‌టుడే: సూర్యారావుపేటలోని శ్రీబాలాత్రిపుర సుందరి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలోని హుండీల ఆదాయాన్ని గురువారం ఆలయ ఈవో ఉండవిల్లి వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో లెక్కించారు. దేవాదాయశాఖ తనిఖీదారు ఫణీంద్రకుమార్ పర్యవేక్షించారు. రెండు నెలలకు రూ.3,72,809 ఆదాయం లభించింది. ఉత్సవ కమిటీ ఛైర్మన్ గ్రంధి బాబ్జి, నెక్కంటి శ్రీనివాసు, చెక్క సుమిత్ర, నల్లూరి తులసి, శ్రీదేవి పాల్గొన్నారు.

ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని స్కిల్ హబ్‌లో ఈ కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపీకృష్ణ తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకూ చదివి, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు అర్హులన్నారు. ఇతర వివరాలకు కోఆర్డినేటర్‌ను సంప్రదించాలన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

విద్యార్థినులతో కలెక్టర్ షాన్ మోహన్, ఉపాధ్యాయులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: చిన్ననాటి నుంచే క్రీడల్లో రాణించడం అభిందనీయమని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. రాజమహేంద్రవరంలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన ఖేలో ఇండియా ఉష ఛాంపియన్ షిప్ పోటీల్లో యండమూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థినులు యు.విజ్ఞశ్రీ, పి.రమ్యాదేవి బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా ఈనెల 24 నుంచి 30వ తేదీవరకు ఛత్తీస్‌గఢ్‌లో సబ్ జూనియర్ ఫైట్స్‌కి విజ్ఞశ్రీ, రమ్యదేవితో పాటు పి.రమాదేవి, పి.హాస్నిక, వేళంగి అక్షర స్కూల్‌కి చెందిన పి.కీర్తన ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో విద్యార్థినులు గురువారం కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిశారు. ఎంపీయూపీ స్కూల్ వైస్ ఛైర్మన్ యు.సరోజకృష్ణ, ఉపాధ్యాయులు లోవరాజు, కృష్ణ, అక్షర స్కూల్ ప్రతినిధి టి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సైనిక సంక్షేమ శాఖ అధికారి

సాంబమూర్తినగర్: జిల్లా నూతన సైనిక సంక్షేమ శాఖ అధికారిగా మజ్జి కృష్ణారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన శ్రీకాకుళం జిల్లా నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. అనంతరం ఆయన కలెక్టర్ షాన్ మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

వాజ్‌పేయీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి

గాంధీనగర్: కాకినాడ నగరంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని భారతీయజనతాపార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహన్‌కు విజ్ఞప్తి చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.లక్ష్మీప్రసన్న, మాజీ ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణరాజు, పైడా కృష్ణమోహన్, జిల్లా కమిటీ సభ్యులు గురువారం కలెక్టర్‌కు కలిసి విన్నవించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని సురేష్‌నగర్‌లో శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. విలువలే ప్రధానం ఇతివృత్తంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.విజయప్రకాష్, పాఠశాల జాయింట్ డైరెక్టర్ సమీర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవో భవ, అతిథి దేవోభవ, కర్తవ్య దేవో భవ, సంఘ్‌దేవో భవ నినాదాలతో వివిధ వృత్తాంతాలు, భారతీయ ప్రముఖుల విశేషాలపై ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ ఎంవీవీఎస్.మూర్తి, కాకినాడ సినర్జీ ప్రిన్సిపల్ యం.శ్రీదేవి, కోఆర్డినేటర్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీరాముడి జీవిత వృత్తాంతంపై రూపకం ప్రదర్శిస్తున్న చిన్నారులు

బాల్య వివాహాలు నేరం

సామర్లకోట: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించాలని సీడీపీవో ఉష సూచించారు. గురువారం సామర్లకోట పట్టణంలోని యార్లగడ్డ అక్కిరాజు పురపాలిక ఉన్నత పాఠశాలలో 'బాల్య వివాహ ముక్త భారత్' 100 రోజుల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడారు.

జంతువులపై కరుణ కలిగి ఉండాలి

మసీదుసెంటర్: స్థానిక ఓల్డ్ కౌస్ షెల్టర్ హోం ఆవరణలో డ్రైవ్ ఫర్ నీడీ యానిమల్స్ డే సందర్భంగా మంతెన రామ్ ఆధ్వర్యంలో శ్రీ సత్య దంత ఆసుపత్రి వైద్యులు డా.అడ్డాల సత్యనారాయణ, డేగల సతీష్, సిబ్బంది గోవులకు గురువారం గ్రాసం అందజేశారు. డా. అడ్డాల మాట్లాడుతూ గోవులకు గ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు. ఎస్‌పీసీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శారదామాత జయంతి ఉత్సవాలు

శోభాయాత్రలో పాల్గొన్న సమితి సభ్యులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం శాంతినగర్‌లో శారదామాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం మంగళహారతి, సుప్రభాతం, విశేషపూజ, హోమం, శోభాయాత్ర జరిగిపారు. ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, ఎన్‌టిపిసీ విశ్రాంత మేనేజర్ భావరాజు శ్రీనివాసు, మండల విద్యాశాఖాధికారి సుబ్బారావు, పీఎన్‌బీ మేనేజర్ శ్రీనివాసు, డాక్టర్ ఆనంద్ హాజరై శారదామాత జీవిత విశేషాలు, బోధనలను వివరించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. సమితి అధ్యక్షుడు వివిఎల్.గాంధీ, వక్కలంక రామకృష్ణ, శర్మ, సుబ్రహ్మణ్యేశ్వరరావు, మామహేశ్వరరావు, అల్లూరి సురేంద్ర, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

తగిలితే తంటా!

కాకినాడ రామారావుపేటలోని జిల్లా పరిషత్ కల్యాణ మండపం సమీపంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద విద్యుత్తు ఫ్యూజు బాక్సుకు మూత లేక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. బాక్సు చేతికి అందేంత తక్కువ ఎత్తులో ఉండటంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

ఎవరిష్టం వారిది.. వెళ్లే దారేది?

కాకినాడ ఆర్టీసీ బస్టాండు ఆవరణలో వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పార్సిల్ కేంద్రానికి వెళ్లాలంటే దారి లేకుండా పోతోందని పలువురు వాపోతున్నారు. ఓ వైపు ద్విచక్ర వాహనాలు, మరో వైపు వరుసగా ఆటోలు నిలిపి ఉండటంతో అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా డిపో అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తిచేస్తున్నారు.

–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

గుంతలు.. తప్పని అవస్థలు

కాకినాడ అశోక్‌నగర్ ప్రధాన రహదారిలోని నారాయణ పాఠశాలకు వెళ్లే మార్గం గుంతలమయంగా మారింది. రోడ్డు పూర్తిగా ధ్వంసం అవడంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ మాత్రం అదుపు తప్పినా ప్రమాదం బారిన పడే అవకాశముందని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

కొమ్మలు తొలగించారు.. వదిలేశారు

శ్రీ విద్యాకాలనీ డీమార్ట్ పక్కన గల నగరపాలక సంస్థ ఉద్యానం ఎండిపోయిన కొమ్మలు, ఆకులతో కళాహీనంగా ఉంది. సుమారు రెండు నెలల కిందట ఉద్యానశాఖ సిబ్బంది నడకదారికి అడ్డుగా ఉన్న కొమ్మల్ని నరికి అక్కడే వదిలేశారు. ఇటీవల తుపానుతో కొన్ని చెట్లు పడిపోగా వాటి దుంగలు కూడా తరలించలేదు. ప్పటికైనా ఉద్యానశాఖ అధికారులు స్పందించి ఎండిన కొమ్మల్ని ఆకుల్ని తొలగించి పార్కును శుభ్రం చేయాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సందర్శకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

రైళ్లు నిలుపుదల చేయాలని వినతి

జీఎంకు వినతి పత్రం అందజేస్తున్న ఎన్‌వీఎల్ శేఖర్

సాంబమూర్తినగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ(జడ్ఆర్‌యూసీసీ) సభ్యుడు ఎన్‌వీఎల్ శేఖర్ గురువారం సికింద్రాబాద్‌లోని రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, డీజీఎం ఉదయ్‌కోట్లను కలిశారు. ఈసందర్భంగా సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు స్టేషన్లలో పలు రైళ్ల నిలుపుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ చెన్నై నుంచి హౌరా వెళ్లే కోరమండల్ సూపర్ ఫాస్ట్ రైలును సామర్లకోటలో ఆపకపోవడంతో పరిసర ప్రాంతాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా కాకినాడ నుంచి బయల్దేరే కోకనాడ ఎక్స్‌ప్రెస్ రైలును సామర్లకోట స్టేషన్‌లో ఆపడం లేదన్నారు. రత్నాచల్, జన్మభూమి రైళ్ల పిఠాపురం స్టేషన్‌లో హాల్ట్ లేదన్నారు. పిఠాపురంలో దత్తపీఠం, శక్తిపీఠంతోపాటు పలు దేవాలయాలు ఉన్నాయన్నారు. ఆ రైళ్లు ఆపితే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

వివాదంపై రెండు వర్గాలతో ఆర్డీవో చర్చలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు కొత్తపేట వీధిలో రెండు ప్రార్థనాలయాల వివాదంపై కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ఇతర అధికారులతో కలిసి గురువారం సాయంత్రం చర్చలు జరిపారు. గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో రెండు వర్గాల వారితో వేర్వేరుగా మాట్లాడారు. భారీగా జనం రావడంతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 7న అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రార్థనాలయాల్లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. చర్చల అనంతరం ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ సామరస్యంగా సమస్య పరిష్కారానికి సహకరించాలని రెండు వర్గాలను కోరామన్నారు. తహసీల్దార్ రామ్‌కుమార్, నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణ, టీపీవో నీలిమాదీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్వోలపై ఆర్డీవో ఆగ్రహం

గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని ఏడుగురు వీఆర్వోలు, కార్యాలయ సబార్డినేట్‌పై కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 7న గొల్లప్రోలులో వివాదం నెలకొని ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినా అధికారులకు సమాచారం అందించకపోవడంతో వీఆర్వోలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆర్డీవోను వీఆర్వోలు, కార్యాలయ సబార్డినేట్ కలిసి సమాధానాలు అందించారు. డీటీ సౌజన్య పాల్గొన్నారు.

సీఆర్‌ఎంటీల వేతనాలు పెంచాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షాలో పనిచేస్తోన్న సీఆర్‌ఎంటీ (క్లస్టర్ రిసోర్సు మొబైల్ టీచర్స్)ల వేతనాలను పెంపుదల చేయాలని ఏపీ క్లస్టర్ మొబైల్ టీచర్స్ యునైటెడ్ ఫోరం అసోసియేషన్ కోరింది. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తెలిపే రాంజీ ప్రసాద్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం డీఈవో పిల్లి రమేష్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఆర్‌ఎంటీల వేతనాలను గత ఆరేళ్ల నుంచి పెంచలేదన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కూడా సీఆర్‌ఎంటీలకు మినిమం టైం స్కేలు, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని సూచించారు. 25 పాఠశాలల క్లస్టర్‌కు ఒక సీఆర్పీని నియమించంటం వల్ల వారు పని ఒత్తిడికి గురవుతున్నారని, పాత పద్ధతిలోనే క్లస్టర్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈ నెల 15న కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.

డీఈవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీఆర్‌ఎంటీ సంఘ నాయకులు

ఓటరు జాబితాల్లో తప్పులు సరిచేయండి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఓటరు జాబితాలో తప్పులను గుర్తించి, సరిచేయాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబు సూచించారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం నగర పరిధిలో గల బూత్ లెవల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. 2002లో నమోదైన ఓటరు వివరాలను 2005 రికార్డులతో సరిపోల్చాలని ఆదేశించారు. పోలింగు కేంద్రాల వారీగా కచ్చితమైన జాబితాలను రూపొందించాలన్నారు. కాకినాడ నగరంలో ఈ ప్రక్రియ మందగమనంలో ఉందన్నారు. అదనపు కమిషనర్ సుధాకర్, ఏఈఆర్‌వో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఉప తహసీలార్లు కృష్ణకుమారి, గోవిందరాజు, డీసీపీ కృష్ణారావు, ఏసీపీ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో మల్లిబాబు, చిత్రంలో అదనపు కమిషనర్ సుధాకర్, తదితరులు

పేదలకు దుస్తులు, కళ్లజోళ్ల పంపిణీ

గాంధీనగర్: రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్(1978) ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం రామారావుపేటలోని లయన్స్‌క్లబ్ హాల్లో పేదలకు ఉచితంగా కళ్లజోళ్లు, బట్టలను పంపిణీ చేశారు. ఎన్.కల్యాణి, ప్రసాద్, సీమకుర్తి పాపారావు, రామచరణ్ తదితరులు పాల్గొన్నారు.

రంగా ఆశయ సాధనే లక్ష్యంగా పని చేస్తాం

సర్పవరం(కరప), న్యూస్‌టుడే: వంగవీటి రంగా ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేస్తామని ఉమ్మడి జిల్లాల రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు సలాది శ్రీనివాస్ అన్నారు. గైగోలుపాడులో గురువారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. కృష్ణా జిల్లాకు వంగవీటి రంగారావు జిల్లాగా కూటమి ప్రభుత్వం నామకరణం చేసేవరకు ఉద్యమం ఆగదన్నారు. అనంతరం 'రంగానాడు' బహిరంగ సభకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించి ఈ నెల 26న చలో వైజాగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి బీఎన్ మూర్తి, బండారు నారాయణమూర్తి, రెడ్ల రాఘవరావు, గరగ పెదకాపు, మెహర్ గంగాధర్, చూగాని మనోజ్, కె.పుత్రరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆసరాగా నిలుద్దాం

కరప: ఆశ్రమాల్లో ఉంటున్న వృద్ధులకు ప్రతిఒక్కరూ ఆసరాగా నిలవాలని పిఠాపురం పాదగయ క్షేత్రం అసిస్టెంట్ కమిషనర్, ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ అన్నారు. కరప మండలం నడకుదురులోని జనావళి అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్నవారికి గురువారం ఆయన తన భార్య విశాలక్ష్మి పుట్టినరోజును పురస్కరించుకుని పండ్లు, మిఠాయిలు, దుప్పట్లు అందజేశారు.

22 నుంచి సప్తాహ మహోత్సవాలు

పెదపూడి: పెదపూడి భూసమేత జనార్దన స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 22వ తేదీ సోమవారం నుంచి శ్రీరామసప్తాహ మహోత్సవాలు నిర్వహిస్తామని ఆధ్యాత్మిక వేత్త డా॥చింతపల్లి కామేశ్వరరావు తెలిపారు. వారం రోజులు ప్రత్యేక పూజలు, అభిషేకాలతోపాటు భక్తి గీతాలాపన కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

వేగంగా క్యాన్సర్ బ్లాక్ నిర్మాణం

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ద్వారా అత్యాధునిక కాన్సర్ వైద్యాన్ని అందించే లక్ష్యంతో కాకినాడ ప్రభుత్వ ఐటీఐ వెనుక రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న క్యాన్సర్ బ్లాక్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వై.డి.రామారావు తెలిపారు. దీనిని రూ.7.08 కోట్లతో నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో భవనాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

– న్యూస్‌టుడే, గాంధీనగర్

పార్కులో సౌకర్యాల మెరుగుకు చర్యలు

కాకినాడ నగరం: జగన్నాథపురం చర్చిస్క్వేర్ కూడలి వద్ద ప్రభాజోసెఫ్ నగరపాలక సంస్థ ఉద్యానంలో నెలకొన్న అసౌకర్యాలను పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు. గురువారం ఆయన పార్కును సందర్శించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్కులో పచ్చదనం లేదని, దీపాలు సరిగా వెలగటం లేదని, భద్రత చర్యలు లేకపోవటంతో ఆకతాయిలు రాత్రి పూట ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని కమిషనర్‌కు తెలిపారు. స్పందించిన సుధాకర్ పార్కులో అసౌకర్యాలను సరిదిద్దుతామన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధర్మాజీ, తదితరులున్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

నియోజకవర్గానికి ఒక పశువుల వసతి గృహం

గొల్లప్రోలు: ఉపాధి హామీ పథకంలో నియోజకవర్గానికి ఒక పశువుల వసతి గృహాన్ని రూ.10 లక్షలతో నిర్మించనున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. గొల్లప్రోలు మండలంలోని గ్రామాల్లో ఉపాధి పథకం సిబ్బందితో కలిసి గురువారం పర్యటించి చెరువులను పరిశీలించారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 20 నుంచి 30 పశువులను ఉంచేలా షెడ్లు నిర్మించి ఏర్పాట్లు చేస్తామన్నారు. స్థలంలేని రైతులు పశువులను ఉమ్మడిగా పెంచుకునేలా చర్యలు చేపడతారన్నారు. జిల్లాలో అయిదు చెరువులను పూర్తిస్థాయిలో ఆధునికీకరించే పనులు చేపట్టేందుకు మొదటి విడతగా ఎంపిక చేస్తామన్నారు. ఎ.కె.మల్లవరం, చేబ్రోలు, దుర్గాడల్లో చెరువులు పరిశీలించారు. గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల ఏపీవోలు గంగాభవానీ, కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లతో కేసుల రాజీ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీహరి

పిఠాపురం: లోక్ అదాలత్‌లతో కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అంతిమ తీర్పు పొందవచ్చని 12వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం.శ్రీహరి పేర్కొన్నారు. ఈ నెల 13న పిఠాపురం కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న సందర్భంగా గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకుని సత్వర న్యాయం పొందాలని కోరారు.

వృద్ధులకు ఆసరాగా నిలుద్దాం

కరప: ఆశ్రమాల్లో ఉంటున్న వృద్ధులకు ప్రతిఒక్కరూ ఆసరాగా నిలవాలని పిఠాపురం పాదగయ క్షేత్రం అసిస్టెంట్ కమిషనర్, ఈవో కాట్నం జగన్మోహనశ్రీనివాస్ అన్నారు. కరప మండలం నడకుదురులోని జనావిశ్ అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్నవారికి గురువారం ఆయన తన భార్య విశాలక్ష్మి పుట్టినరోజును పురస్కరించుకుని పండ్లు, మిఠాయిలు, దుప్పట్లు అందజేశారు. సాంబశివరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం చేద్దాం

కరప: కరపలో నిరుపేద కుటుంబానికి చెందిన వాడ్రేవు నూకరాజు కుటుంబ సభ్యులకు ఆసరా చారిటబుల్ ట్రస్ట్ సమాహార్యన నిత్యావసరాలను గురువారం అందజేశారు. ఇటీవల నూకరాజు గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. సామాజిక 'సేవాదృక్ష' పోలిశెట్టి నారాయ్య ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు సరుకులు అందించారు. డేగల లక్ష్మి, ఎంపీ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందిన వైద్యం

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలం కొండెవరంలోని గురువారం పిఠాపురం కార్తికేయ ఆసుపత్రి సహకారంతో డాక్టర్ కావేట్య నారం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. వైద్యాధికారిణి దివ్య పలువురికి పరీక్షలు చేసి సూచనలు చేశారు. 250 మంది శిబిరానికి హాజరై సేవలు పొందారు. వీరికి ఆసుపత్రి తరఫున యాజమాన్యం ఉచితంగా మందులు అందించింది.

విద్యార్థులూ.. జాగ్రత్త

పిఠాపురం: తప్పుదోవ పట్టించే మోసాలపై విద్యార్థులు అవగాహన పొంది ప్రజల్లో చైతన్యపరచాలని పిఠాపురం ఎస్సై లోకేశ్ పిలుపునిచ్చారు. పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ప్రిన్సిపల్ సుబాషిణి, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పిఠాపురం: పిఠాపురం బార్ అసోసియేషన్ నుంచి తొలిసారిగా స్టేట్ బార్ కౌన్సిల్‌కు పోటీ చేస్తున్న కుంట ముక్కల సాయిరంగ భాస్కర్‌కు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని సీనియర్ న్యాయవాదులు కోరారు. గురువారం పిఠాపురం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అధ్యక్షుడు రాజారావు, ఆలీ, రామకృష్ణ, మూర్తి, లక్ష్మణదొర, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దండిగా నిధులు.. వేగంగా పనులు

పిఠాపురం పురపాలికలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో వివిధ రకాల నిధులు కేటాయించారు. దాంతో రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర పనులు జరుగుతున్నాయి. దీర్ఘకాలికంగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లోనూ సదుపాయాలు మెరుగుపడుతున్నాయి. ఏదేమైనా మరో నెల రోజుల్లో రూ.5 కోట్ల విలువైన పనులు పూర్తిచేసేలా అధికారులు కృషి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం, కొత్తపల్లి

పిఠాపురం పట్టణంలోని వార్డుల్లో గత వైకాపా హయాంలో పోల్చితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి. ముఖ్యంగా దాదాపు పది, పదిహేనేళ్లుగా నిర్మాణానికి నోచుకోని రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తున్నారు. కచ్చా డ్రెయిన్లు, మట్టి రోడ్లు సిమెంటు నిర్మాణాలుగా మారుతున్నాయి. గత పాలనలో కౌన్సిలర్లు తమ వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని పదేపదే డిమాండ్ చేసినా పట్టించుకునేవారు కాదు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పురపాలికపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏప్రిల్ 25న పిఠాపురంలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు వచ్చిన ఆయన పట్టణాభివృద్ధికి రూ.5 కోట్లు ప్రకటించారు. గతంలో ప్రకటనలు చేసినా నిధులు ఇచ్చేవారుకాదు. కొన్నింటికి టెండర్లు ఖరారైనా గుత్తేదారులు పనులు పూర్తి చేయలేదు. ఇప్పుడు పవన్‌కల్యాణ్‌పై నమ్మకంతో అధికారులు జూన్ లోపే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి గుత్తేదారులకు అప్పగించడంతో ఆగస్టులోనే పనులు మొదలుపెట్టేశారు. ఆరు నెలల కాలంలో దాదాపు 80 శాతం పూర్తి చేశారు. జగ్గయ్యచెరువు ప్రాంతానికి ప్రత్యేకంగా రూ.2.5 కోట్లు కేటాయించారు. ఇక మోహన్ నగర్, వెలంపేట, చల్లవారివీధి, నూకాలమ్మ గుడి, అగ్రహారం, చిట్టోడితోట, ఉప్పాడ సెంటర్, వస్తాద్ వీధి, ఇందిరానగర్, గొల్లపేట, కత్తులగూడెం, కాకినాడ రోడ్డు, సీతయ్యగారితోట, జీవన్‌నగర్, మంగాయమ్మరావు పేట, ఏమరాలపులు ప్రాంతాల్లో ఎక్కువగా పనులు జరుగుతున్నాయి.

కేటాయింపుల వివరాలు ఇలా...

గ్రాంటు	పనులు	నిధులు
బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్	39	రూ.3 కోట్లు
ఎంపీ ల్యాడ్స్	3	రూ.50 లక్షలు
సాధారణ నిధులు	11	రూ.96.41 లక్షలు
గృహనిర్మాణశాఖ	13	రూ.50 లక్షలు

జగ్గయ్యచెరువులో రోడ్డు పనులు పరిశీలిస్తున్న అధికారులు

మరో నెల రోజుల్లో పూర్తి చేస్తాం..

వివిధ రకాల నిధులతో పనులను నెల రోజుల్లో పూర్తి చేస్తాం. బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్ నిధులతో చేపట్టిన 39 పనుల్లో 21 పూర్తయ్యాయి. మరో ఆరు చోట్ల జరుగుతున్నాయి. రూ.65 లక్షల విలువైన 12 పనులు మొదలుకావాల్సిఉంది. రాజీవ్ గృహ నిర్మాణాలు పూర్తయ్యాయి. రంగులు మాత్రమే వేయాలి. నిత్యం కమిషనర్ రాజు పర్యవేక్షణలో నాణ్యతాప్రమాణాలతో పనులు పూర్తిచేస్తున్నాం. **– అభిలాష్, ఇంజినీరింగ్ అధికారి**

తాటిపర్తిలో తాగునీటి ఎద్దడి

గొల్లప్రోలు: తాటిపర్తిలోని గజ్జాలమ్మగుడి దగ్గరున్న బోరు పనిచేయకపోవడంతో గ్రామంలోని సగం మంది ప్రజలు తాగునీరందక ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకరు ద్వారా సరఫరా చేపట్టినా అందరికీ పూర్తిస్థాయిలో చేరడం లేదు. శివారు ప్రాంతాలకు రక్షిత నీటి సరఫరా ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. పాత బోరు పనిచేయకపోవడంతో కొత్తగా బోరు ఏర్పాటు చేసేమని, ప్రస్తుతం బురద నీరు బయటకు తోడే పనులు జరుగుతున్నాయని డిప్యూటీ ఎంపీడీవో కుమార్ తెలిపారు. సమస్య పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు.

సంతకం చేయలేదని సర్పంచిపై ఫిర్యాదు

కొత్తపల్లి: ఆశా కార్యకర్త ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుని గ్రామ తీర్మానం సంతకం కోసం సర్పంచి అప్పారావును సంప్రదించాను. సంతకం చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని యండపల్లికి చెందిన చాందిని ఫిర్యాదు చేశారు. మహిళను చూడకుండా ఇష్టానుసారం మాట్లాడారని గురువారం కొత్తపల్లి ఎంపీడీవో లక్ష్మిరెడ్డికి ఫిర్యాదు చేశారు.

ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కాకినాడలోని ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని స్కిల్ హబ్‌లో ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.గోవిందరావు తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివి, 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన యువతీయువకులు ఈ శిక్షణకు అర్హులన్నారు. ఇతర వివరాలకు కోఆర్డినేటర్‌ను సంప్రదించాలని సూచించారు.

13న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తాళ్లరేవు: తాళ్లరేవు, చొల్లంగి ఉపకేంద్రాల పరిధిలో ఈ నెల 13న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఈఈ ఉదయ్‌భాస్కర్ గురువారం తెలిపారు. పి.మల్లవరం, పత్తిగొంది, జార్జిపేట, ఎంపీకేనగర్, నీలపల్లి, పోలేకుర్రు, గ్రాంటు, గాడిమొగ, భైరవపాలెం, చొల్లంగి, చొల్లంగిపేట, పటవల, కొత్తూరు, రామన్నపాలెం, జి.వేమవరం గ్రామాల ప్రజలు గమనించాలన్నారు.

ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు క్షేత్ర పరిచయం

పిఠాపురం: నర్సింగపురంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు క్షేత్ర సందర్శన, అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. వారాని కృష్ణశర్మ వ్యవసాయ క్షేత్రంలో సదస్సు ఏర్పాటు చేశారు. పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల కిట్లను తయారు చేశారు. కషాయాల తయారీ వివరించారు. ప్రాజెక్ట్ మేనేజర్ ఎలియాజరు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య భారతి సేవలు చిరస్మరణీయం

సామర్లకోట: మహాకవి సుబ్రహ్మణ్య భారతి సేవలు చిరస్మరణీయమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ అన్నారు. గురువారం సామర్లకోటలోని పీఎంశ్రీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కవి జయంతి సందర్భంగా భారతీయ భాషా ఉత్సవ్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పి.గిరిప్రసాద్, బేబీరాణి, దుర్గాప్రసాద్, సైదున్నీసాబేగం, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయుడు సాయిరామకృష్ణ

22 నుంచి సప్తాహ మహోత్సవాలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి భూసమేత జనార్దన స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 22వ తేదీ సోమవారం నుంచి శ్రీరామసప్తాహ మహోత్సవాలు నిర్వహిస్తామని ఆధ్యాత్మిక వేత్త డా.చింతలపూడి కామేశ్వరరావు తెలిపారు. వారం రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలతోపాటు భక్తిగీతాలాపన కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

బాల్య వివాహాలు నేరం

సామర్లకోట: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించాలని సీడీపీవో ఉష సూచించారు. గురువారం సామర్లకోట పట్టణంలోని యార్లగడ్డ అక్కిరాజు పురపాలిక ఉన్నత పాఠశాలలో 'బాల్య వివాహ ముక్త భారత్' 100 రోజుల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడారు.

వివాదంపై రెండు వర్గాలతో ఆర్డీవో చర్చలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు కొత్తపేట వీధిలో రెండు ప్రార్థనాలయాల వివాదంపై కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ఇతర అధికారులతో కలిసి గురువారం సాయంత్రం చర్చలు జరిపారు. గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో రెండు వర్గాల వారితో వేర్వేరుగా మాట్లాడారు. భారీగా జనం రావడంతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 7న అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రార్థనాలయాల్లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. చర్చల అనంతరం ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ సామరస్యంగా సమస్య పరిష్కారానికి సహకరించాలని రెండు వర్గాలను కోరామన్నారు. తహసీల్దార్ రామ్‌కుమార్, నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణ, టీపీవో నీలిమాదీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

కరప: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డా.చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. వడ్డిపాలెంలో మంగళవారం ఆత్మకమిటీ డైరెక్టర్‌గా నియామకమైన వనుం విమలావతిని అభినందించారు. మద్దా వికాష్, వి.శ్రీనివాస్, ఏడుకొండలు వెంట ఉన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

కుంపటుద్ది బిలక్ష W/O కొండబాబు, డోర్ నెం.10-45, వేజంగి గ్రామం, కరప మండలం, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా నుండి ది.13-11-2025న ఇంటి దగ్గర నుండి వేజంగి సెంటర్ జిరాక్స్ షాపునకు నా యొక్క S5322230 నెం. గల పాస్‌పోర్ట్ జిరాక్స్ తీయించుటకు వెళుతుండగా పడిపోయినది. కావున పై నెంబర్ గల పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

✆ 79896 69491

భవనం.. ఎన్నడు సౌకర్యం

గొల్లప్రోలు మండలం ఎ.కె.మల్లవరంలో సచివాలయ భవనం పనులు పూర్తికాక శిథిలమైన పంచాయతీ భవనంలోనే కార్యాలయం కొనసాగిస్తుండడంతో సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పట్టించుకోవడంలేదని ఉపసర్పంచి మణిబాబు తెలిపారు. నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఇంజినీర్ కృష్ణమోహన్ తెలిపారు. **– న్యూస్‌టుడే, గొల్లప్రోలు**

చెత్తతో చింత.. వాసనే అంతా..

మండల కేంద్రమైన కొత్తపల్లి గ్రామ శివారులో పొలాలకు వెళ్లే రహదారిపై చెత్త పేరుకుపోయింది. రాకపోకలు సాగించే రైతులు ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలోని చెత్తనంతా తీసుకొచ్చి ఇక్కడే వేయడంతో సమస్య తలెత్తింది. దీనిపై పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు తెలుపగా చెత్తను అక్కడ్నుంచి తొలగిస్తామన్నారు. **– న్యూస్‌టుడే, కొత్తపల్లి**

కాలువ తీరు.. శుభ్రం చేయరూ..

కరపలోని శహపురం డ్రెయిన్‌లో గుర్రపు డెక్క చాపలా అల్లుకుపోవడంతో నీరు కదలక రైతులు ఇబ్బందిపడుతున్నారు. కాలువలో గుర్రపుడెక్క తీసే పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో వర్షపునీరు కదలని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఏఈ సుబ్బారావును అడగ్గా ఉన్నతాధికారులకు చెప్పి చర్యలు తీసుకుంటామని తెలిపారు. **– న్యూస్‌టుడే, కరప**

కుక్కల సంచారం.. భయం

గొల్లప్రోలు ప్రధాన రహదారి, వీధుల్లో కుక్కల సంచారంతో వాహనదారులు, ప్రజలు భయపడుతున్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనాల వెంట పడుతుండడంతో పలువురు పడిపోతున్నారు. కుక్కల సంఖ్యను అరికట్టేందుకు సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు చేయిస్తున్నామని పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు. **– న్యూస్‌టుడే, గొల్లప్రోలు**

కేసు విచారణకు పోలీస్ బృందాల ఏర్పాటు

పెద్దాపురం: రాయభూపాలపట్నంలో రాఘవమ్మచెరువు వద్ద వినాయకుడి ఆలయంలో వెండి ఆభరణాల చోరీ జరిగింది. దొంగల్ని పట్టుకునేందుకు బృందాలను నియమించామని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు పేర్కొన్నారు.

15 ఎకరాల గ్రాసం దగ్ధం

పెద్దాపురం, న్యూస్‌టుడే: చదలాడలో గురువారం రాత్రి 15 ఎకరాల గ్రాసం దగ్ధమైంది. పెద్దాపురం అగ్నిమాపకశాఖ సిబ్బంది వెళ్లి మంటలార్పారు. గ్రామానికి చెందిన చిక్కాల శ్రీరామగంగాధర్, గట్టు ఉప్పయ్య, అడబాల సత్యనారాయణలకు చెందిన ఈ గడ్డితోపాటు 10 కొబ్బరి చెట్లు అంటుకుని సుమారు రూ.4 లక్షల నష్టం వాటిల్లిందని అగ్నిమాపక సిబ్బంది పేర్కొన్నారు. ఎమ్మెల్యే చినరాజప్ప తదితరులు రైతులను పరామర్శించారు.

మోటారు సైకిళ్ల చోరీ కేసుల్లో ఒకరికి జైలు

గొల్లప్రోలు, పిఠాపురం: గొల్లప్రోలు, పిఠాపురం, యు.కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో 48 మోటారు సైకిళ్ల చోరీకి సంబంధించి నమోదైన 15 కేసుల్లో ప్రస్తుతం పిఠాపురంలో ఉంటున్న హైదరాబాద్‌లోని చింతల్ ద్వారకానగర్‌కు చెందిన శొంటిని గంగాధర్ అలియాస్ రేసు గంగాధర్‌కు 13 నెలల జైలుశిక్ష, రూ.30 వేల జరిమానా విధిస్తూ పిఠాపురంలోని అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట అపర్ణ గురువారం తీర్పునిచ్చారని సీఐ శ్రీనివాస్ తెలిపారు. గంగాధర్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచామన్నారు. గంగాధర్‌కు సహకరించిన, వాహనాలు కొన్న గణేశుల ఆనంద్‌కుమార్, కార్తిక సత్తిబాబు, కురుమళ్ల వీరబాబులకు ఒక్కో కేసుకు రూ.2 వేల జరిమానా విధించారన్నారు. కేసును ఛేదించిన సీఐ శ్రీనివాస్, ఎస్సైలు రామకృష్ణ, జాన్‌బాషా, కోర్టు కానిస్టేబుళ్లు శ్యామలరావు, లచ్చుబాబులను ఎస్పీ బిందుమాధవ్, ఏఎస్పీ మనీష్ అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325, పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544 (ఉ॥ 10 - మ॥ 1)

సమస్య: గొల్లప్రోలు పాపయ్య చావిడి వీధిలో వ్యర్థాలతో కాలువ మూసుకుపోయి మురుగు నిలిచి వాసనొస్తోంది. **- స్థానికులు**

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు. **– న్యూస్‌టుడే, గొల్లప్రోలు**

సమస్య: ఉప్పాడ అనంతలక్ష్మికాలనీ సమీపంలో రహదారి వెంట చెత్త పేరుకుపోయింది. **- స్థానికులు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నాగన్నదొర సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు. **– న్యూస్‌టుడే, కొత్తపల్లి**

సమస్య: కరపలో వీధి దీపాలు సరిగా వెలగక రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిపడుతున్నాం. **- సురేష్**

పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుకు చెప్పగా పంచాయతీ సిబ్బందితో బాగు చేయించారు. **– న్యూస్‌టుడే, కరప**

రంగా ఆశయ సాధనే లక్ష్యంగా పని చేస్తాం

సర్పవరం(కరప), న్యూస్‌టుడే: వంగవీటి రంగా ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేస్తామని ఉమ్మడి జిల్లాల రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు సలాది శ్రీనివాస్ అన్నారు. గైగోలుపాడులో గురువారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. కృష్ణా జిల్లాకు వంగవీటి రంగారావు జిల్లాగా కూటమి ప్రభుత్వం నామకరణం చేసేవరకు ఉద్యమం ఆగదన్నారు. అనంతరం 'రంగా నాడు' బహిరంగ సభకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించి ఈ నెల 26న చలో వైజాగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి బీఎన్ మూర్తి, బండారు నారాయణమూర్తి, రెడ్ల రాఘవరావు, గరగ పెద కాపు, మెహర్ గంగాధర్, చూగాని మనోజ్, కె.పుత్రరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సలాది శ్రీనివాస్

పదిలో సంపూర్ణ ఉత్తీర్ణత లక్ష్యం

పెద్దాపురం: పురపాలిక ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. గురువారం పట్టణంలోని జవహర్‌లాల్‌నెహ్రూ పురపాలిక ఉన్నత పాఠశాలను కమిషనర్ పరిశీలించారు. ఏపీ ఐక్యఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయులు ప్రసాద్, శివప్రసాద్, విజయ, షర్మిల, సంధ్య, సుజాత, శాంతకుమారి, అమూల్య పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న కమిషనర్

పంట కాలువకు కళ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బందిలేకుండా సకాలంలో నీరందించే పంట కాలువలు ఇదివరకు గుర్రపు డెక్క, తూడుతో నిండి అధ్వానంగా కనిపించేవి. ఖరీఫ్ పంటకు ఇబ్బందులు ఎదురయ్యాయి. దాంతో రబీ పంటకు సాగునీటి సరఫరాకు సాఫీగా సాగేలా జలవనరుల శాఖ, సాగునీటి సంఘాలు సంయుక్తంగా పనులు చేపట్టి వాటిని శుభ్రం చేయడంతో హర్షం వ్యక్తమవుతోంది. పోలేకుర్రు నీటి సంఘం పరిధిలోని పెదబావనపల్లి నుంచి పోలేకుర్రు వరకు ప్రధాన పంట కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూడు, గట్టు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను సిబ్బందితో తొలగించి శుభ్రం చేయించారు. ప్రస్తుతం ఆ కాలువ కళకళలాడుతోంది. నీలపల్లి, పి.మల్లవరం, ఇంజరం, కోరింగ ప్రధాన కాలువలను కూడా ఈ పంట కాలంలోనే బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.

పోలేకుర్రులో ప్రధాన పంట కాలువ ఇలా..

వీఆర్వోలపై ఆర్డీవో ఆగ్రహం

గొల్లప్రోలు: గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని ఏడుగురు వీఆర్వోలు, కార్యాలయ సబార్డినేట్‌పై కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 7న గొల్లప్రోలులో వివాదం నెలకొని ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినా అధికారులకు సమాచారం అందించకపోవడంతో వీఆర్వోలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆర్డీవోను వీఆర్వోలు, కార్యాలయ సబార్డినేట్ కలిసి సమాధానాలు అందించారు. డీటీ సౌజన్య పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కూకట్‌పల్లి, కె.పి.హెచ్.బి. కాలనీ, లోధ బెల్జ్‌జ, బ్లాక్-2ఎ, ఫ్లాట్ నెం.3100 కాపురస్తుడు లేటు యార్లగడ్డ రంగారావు గారి కుమారుడు యార్లగడ్డ శ్రీనివాస్ చౌదరి గారు నాకు ఇచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ది.08-12-2025 సం.రం. తేదీన సామర్లకోట పట్టణంలో యార్లగడ్డ వారి వీధి నుండి మఠం సెంటర్‌కు వెళ్తుండగా వారి ఆస్తి తాలూకు ది.03-03-1971 సం.రం. తేది గల ఒరిజినల్ రిజిస్టర్డ్ పారీఖత్తు దస్తావేజు (దస్తావేజు నెం.293/1971, ఆఫ్ యస్.ఆర్.ఓ., సామర్లకోట) పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందచేయగలరు. సదరు దస్తావేజు పై ఎవరికైనా ఎట్టి క్లైములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది లగాయితు 15 రోజులలో ఈ క్రింది అడ్రస్‌కు వ్రాతపూర్వకముగా తెలుపవలెను. దర్మిలా ఎట్టి క్లైములు చెల్లనేరవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

దేవేంద్ర కుమార్ (జైన్)
అడ్వకేట్ & నోటరి పబ్లిక్
మెయిన్‌రోడ్డు, పెద్దాపురం, సెల్: 98484 81071

మరుగుదొడ్ల నిర్వహణ ఇలాగేనా..?

న్యూస్‌టుడే, తాళ్లరేవు

నిత్యం ప్రజలకు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చే వైద్యారోగ్యశాఖ సిబ్బంది విధులు నిర్వహించే చోటనే శుభ్రత మరిచారు. పి.మల్లవరం, నీలపల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల వద్ద మరుగు దొడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. చుట్టు పక్కల అపరిశుభ్ర వాతావరణం దర్శనమిస్తోంది. అక్కడ విధులు నిర్వహించే ఉద్యోగులు, ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రభుత్వం నిధులు వెచ్చించి మరుగుదొడ్లు నిర్మించింది. వాటిని వినియోగించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. బూజు పట్టి, ధూళిచేరి అధ్వానంగా మారాయి. కొన్నిచోట్ల వీటిలో సామగ్రి నిల్వ చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వీటిని శుభ్రం చేయించి వినియోగంలోనికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

నీలపల్లిలో పీహెచ్‌సీ వద్ద అధ్వానంగా మరుగుదొడ్డి

(c) eenadu

చెరువు పరిసరాలను శుభ్రం చేశారు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని డొండవాక పంచాయతీ పరిధిలోని చెరువు వద్ద చెత్త పేరుకుపోయిందని ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి గోవింద్ జేసీబీ, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి, వ్యర్థాలు తీయించి శుభ్రం చేయించారు.

తాగునీటి వృథా అరికట్టారు..

ఈనాడు స్పందన

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రం శ్రీరామ్‌నగర్‌లో వీధి కుళాయి నుంచి వృథాగాపోతున్న తాగునీటిని పంచాయతీ అధికారులు అరికట్టారు. 'ఈనాడు'లో 'తాగునీరు.. రోడ్డుపాలు..!' శీర్షికన ప్రచురితమైన కథనానికి కార్యదర్శి శివప్రసాద్ సిబ్బందిని సమకూర్చి కుళాయికి మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు.

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

పంటకోత ప్రయోగం.. అధిక దిగుబడి

శంఖవరం: ప్రస్తుతం మండలంలో పంట కోత ప్రయోగాలతో అధిక దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. వెంకటాపురం గ్రామంలో గురువారం పంటకోత ప్రయోగంలో ఆయన పాల్గొని దిగుబడి లెక్కించారు. ఎకరాకు 30 నుంచి 33 బస్తాలు దిగుబడి వచ్చేలా ఉందన్నారు.

స్కేటింగ్‌లో రజత పతకం

కెవిన్

తుని: అండర్ -15 నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 10వ తరగతి విద్యార్థి పెదపాటి కెవిన్ రజత పతకం సాధించాడు. విశాఖలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచాడు. కెవిన్ గతంలో జిల్లా స్థాయిలో రెండు పసిడి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరో మూడు రజత పతకాలు దక్కించుకున్నాడు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

ఉ. 10 – మ. 1

తుని	91000 20946
ప్రత్తిపాడు	98669 62946
జగ్గంపేట	80086 22066

కాలువలు నిర్మించాలి..!

సమస్య: పేమవరం ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాలువలు లేక వాడుకనీరు నిల్వ ఉంటోంది. - బాబూరావు, గ్రామస్థుడు

సమాధానం: పంచాయతీలో నిధుల కొరత ఉంది. నిధులు సమకూరిన వెంటనే కాలువలు ఏర్పాటు చేస్తాం. - అప్పారావు, పంచాయతీ కార్యదర్శి

మురుగు సమస్యలు తీర్చండి

సమస్య: మండలంలోని తూర్పులక్ష్మీపురంలో మురుగు కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. నీరు ముందుకు పారకపోవడంతో రోగాల బారిన పడుతున్నాం. వ్యర్థాలను కాలువల నుంచి తీయించి, గ్రామానికి దూరంగా తరలించే పనులు చేపట్టాలి - అర్జున, తూర్పులక్ష్మీపురం

సమాధానం: గ్రామంలోని కాలువల నుంచి పూడిక తీయిస్తాం. నీరు ముందుకు ప్రవహించేందుకు అవసరమైన పనులు చేయిస్తాం. - రామరాజువర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం

– న్యూస్‌టుడే, తొండంగి, ఏలేశ్వరం

రోడ్లపైన మురుగు

సమస్య: కొంతంగి గ్రామంలో కాలువలు లేక నీరు రహదారులపైనే పారుతుంది. - లోవరాజు, స్థానికుడు

సమాధానం: గ్రామంలో కాలువల నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. - సుధాకర్, కార్యదర్శి, కొంతంగి

– న్యూస్‌టుడే, శంఖవరం

కూడళ్లు దాటాలంటే గుబులు..

పట్టణం, మండల కేంద్రాల్లో ఇదే తీరు

ఏలేశ్వరం, జగ్గంపేట, రౌతులపూడి, న్యూస్‌టుడే: ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగడం లేదు. ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపివేస్తుండడం అదనపు సమస్యను సృష్టిస్తోంది. మెట్ట ప్రాంతం ఏలేశ్వరం పట్టణం, జగ్గంపేట, ప్రత్తిపాడు, రౌతులపూడి, కత్తిపూడి, యర్రవరంలో రోజూ ట్రాఫిక్ కష్టాలే. కూడళ్లు దాటాలంటే ప్రయాస పడక తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. నాలుగు రహదారులు కలిసే ప్రాంతంలో తరచూ వాహనాలు మొరాయిస్తున్నాయి. ఈ తరహా ఇబ్బందులతో సకాలంలో గమ్యస్థానాలకు చేరలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా రోజూ 10 వేల మంది ట్రాఫిక్ ఇక్కట్లతో సతమతమవుతున్నారు.

ఏలేశ్వరం కూడలిలో ట్రాఫిక్ ఇక్కట్లు..

ఎవరిష్టం వారిది

కూడళ్లలో ఎక్కడపడితే అక్కడే వాహనాలు నిలిపివేయడమే ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం. ఏలేశ్వరంలో ఆర్టీసీ బస్సులు, లారీలు కూడలిలో ఆపుతున్నారు. నిర్దిష్ట ప్రదేశం లేకపోవడంతో ఆటోలు రోడ్డుపైనే ఉంచేస్తున్నారు. యర్రవరం జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు, లారీలను నిలుపుతున్నారు. జగ్గంపేట నుంచి కాకినాడ, గోకవరం వెళ్లే రహదారిపై వాహనాల శబ్దాలతో చెవులకు చిల్లులు పడుతున్నాయి. నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో వాహనాలు మలుపు తిరిగేందుకు హైరానా పడాల్సి వస్తోంది. కత్తిపూడి నుంచి శంఖవరం వెళ్లే రహదారి, హైవేపై రద్దీతో యాతన తప్పడంలేదు. రౌతులపూడిలోనూ రాకపోకలు సజావుగా సాగట్లేదు. సాఫీగా ప్రయాణం సాగుతుందనుకునేలోగా మెట్ట హైవేపైన అడ్డదిడ్డంగా వస్తున్న ఆటోలు, లారీలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.

పర్యవేక్షణ పెరగాలి

నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పోలీస్ పర్యవేక్షణ పెంచాలి. ఆటోస్టాండ్లకు ప్రత్యేక స్థలాలను కేటాయించాలి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో వాహనాలు నిలిపి ఉంచకుండా చూడాలి. ప్రైవేటు బస్సులు, లారీలు కూడలి వద్ద నిలపకుండా చర్యలు తీసుకోవాలి. దాబాల వద్ద రోడ్డుపై ఈ విధమైన సమస్యలు అధికంగా ఉన్నాయి. ప్రత్యేక దృష్టి పెట్టాలి. నాలుగు రహదారుల జంక్షన్లల్లో వాహనాలు సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలను సంబంధిత అధికారులు, సిబ్బంది తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమన్వయంతో ముందుకు..

ప్రధాన మార్గాల్లో శాఖాపరంగా పర్యవేక్షణ చేస్తున్నాం. ఇష్టారాజ్యంగా వాహనాలు ఆపే వారిపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పోలీసులకు సూచనలు జారీచేశాం. ఇక కార్యాచరణకు ఉపక్రమిస్తాం. దాబాలు, హోటళ్ల యజమానులకు ఆదేశాలిస్తాం. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని ముందుకెళతాం. - జి.సూర్య అప్పారావు, సీఐ, ప్రత్తిపాడు

నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం: అన్నవరం ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి అయినవల్లి మండలం తోతారాముడు గ్రామానికి చెందిన వి.వీరభద్రరావు, ఈశ్వరి దంపతులు రూ.1,11,111 విరాళాన్ని గురువారం అందించారు. వీరికి పీఆర్వో ప్రసాద్ సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

15న సర్వసభ్య సమావేశం

తొండంగి: తొండంగి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ దడాల సువర్ణలత అధ్యక్షతన 15న ఉదయం 10:30 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో సాయినవీన్ తెలిపారు.

యర్రవరం పంచాయతీ కార్యదర్శిగా గోవిందు

ఏలేశ్వరం: మేజర్ పంచాయతీ యర్రవరం పంచాయతీ కార్యదర్శిగా ఏవీ గోవిందు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటి వరకు రంపయర్రంపాలెం కార్యదర్శిగా పనిచేశారు. డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ యర్రవరం గ్రామ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా వ్యవహరించారు. అందరి సహకారంతో సమస్యలు పరిష్కరిస్తానని కార్యదర్శి గోవిందు పేర్కొన్నారు.

తేటగుంటలో సాయిని సత్కరిస్తున్న యనమల

మరిన్ని సూక్ష్మ పరికరాలు తయారుచేయాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల సూక్ష్మ పరికరం తయారు చేసి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్న తిరుమలనీడి సాయిని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అభినందించారు. తేటగుంట కార్యాలయంలో సాయిని జ్ఞాపికతో అభినందించి భవిష్యత్తులో మరిన్ని సూక్ష్మ పరికరాలు తయారుచేయాలని సూచించారు. కార్యక్రమంలో చింతనీడి అబ్బాయి, యనమల లక్ష్మణరావు, మోతుకూరి వెంకటేష్, యినుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ● అన్నవరం దేవస్థానం కార్యనిర్వాహక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి.త్రినాధరావు యనమలను తేటగుంటలో మర్యాదపూర్వకంగా కలిశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని యనమల ఆయనకు సూచించారు.

ఒమ్మంగిలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఒమ్మంగిలో క్రిస్మస్ వేడుకలు గురువారం జరిగాయి. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రార్థనలో పాల్గొన్నారు. పాస్టర్ ఫెలోషిప్ ప్రతినిధులు కృపావరం, రత్నం, ఇమ్మానియేల్, ప్రభాకర్, దొరబాబు, షాలేమ్, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

తుని గ్రామీణం: తేటగుంట జీవన్ మెమోరియల్ చర్చిలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఏసుక్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వేపచేదు ప్రసాద్‌బాబు, ఎన్.సోనీవుడ్, రాజ్‌కిషోర్, ఆంటోనిరాజు, ఆగ్వా ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

31 నుంచి విశాఖలో సీఐటీయూ సభలు

కోటనందూరు, తుని పట్టణం: విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కమిటీ గురువారం గోడపత్రికలు ఆవిష్కరించారు. డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు సభలు జరుగుతాయి. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత తదితర డిమాండ్లతో సభ ఉంటుంది. ముక్కుడుపల్లి బాబురావు, ఎస్కే. పద్మ తదితరులు గోడపత్రిక ఆవిష్కరణలో పాల్గొన్నారు. ● తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిల్లో ఒప్పంద సిబ్బందితో నాయకులు నక్కెళ్ల శ్రీనివాస్, ధనలక్ష్మి తదితరులు గోడపత్రికలు విడుదల చేశారు.

గూగుల్ క్లౌడ్ సహకారంతో హ్యాకథాన్

గండేపల్లి, న్యూస్‌టుడే: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో గురువారం హాక్ స్ప్రింట్ - 2కే25 హ్యాకథాన్‌ను గూగుల్ క్లౌడ్ సహకారంతో నిర్వహించామని డిప్యూటీ ప్రోఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. హ్యాకథాన్‌ను గీక్స్ ఫర్ గీక్స్ టీమ్ నిర్వహిస్తోందన్నారు. 148 జట్లలో 621 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హేనోటెక్ గ్రూప్ వ్యవస్థాపకుడు, సీఈవో బి.మల్లేష్, గీక్స్ ఫర్ గీక్స్ మెంటార్లు హర్షవర్ధన్ సింగ్, దేవాశిష్ ఖారే పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు

ఉత్సాహంగా క్రీడా పోటీలు

తుని గ్రామీణం: కెవో మల్లవరంలో ఉన్న శాంతినికేతన్ స్కూల్లో క్రీడాపోటీలు జరిగాయి. అనేక విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభచూపారు. స్కూలు కరస్పాండెంట్ చిటికెల శ్రీనివాసరావు విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం గోవిందరావు, ప్రిన్సిపల్ సువర్ణజ్యోతి, అకడమిక్ అడ్వయిజర్లు రవికాంత్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీఆర్క స్కూల్లో ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థి

చక్కటి ఉపన్యాసమిచ్చి విజేతలయ్యారు..

● 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్న విజేతలు

తుని: పట్టణంలోని ఆర్క ఇంగ్లిష్ మీడియం స్కూల్లో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు గురువారం జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై పిల్లలు ఉపన్యాసం ఇచ్చారు. ఉపాధ్యాయులే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి టి.ప్రషీత, రసమయి, వర్షితలను విజేతలుగా ఎంపిక చేశారు. విద్యాసంస్థల ఛైర్మన్ డి.అరుణ నాగేంద్రన్, డైరెక్టర్లు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

జాతీయ రహదారిపై గుంత

తమ్మయ్యపేట సమీపంలో రావికంపాడు వెళ్లే జాతీయ రహదారి కూడలి వద్ద పెద్ద గుంత ఏర్పడింది. ఈ మార్గం గుండా వందల సంఖ్యలో క్వారీ లారీలు రావికంపాడు రైల్వేస్టేషన్‌కు లాటరైట్‌ను తీసుకువెళ్తుంటాయి. పరిమితికి మించి అధిక లోడుతో రాకపోకలు సాగించడం వల్ల భారీ గుంత ఏర్పడింది. ఈ కూడలి వద్ద లైట్లు లేకపోవడంతో రాత్రి సమయాల్లో ఇబ్బందిగా ఉంది. హైవే అధికారులు స్పందించి ఆ గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తొండంగి

నిర్వహణలేక సీసీ రోడ్డు ఛిద్రం

జగ్గంపేట ముస్లిం షాదీఖానా ఎదురుగా ఉన్న సీసీ రోడ్డు నిర్వహణ లేక ఛిద్రమైంది. రహదారి నిర్మాణ సమయంలో ఇరువైపులా కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగు తిష్ఠ వేస్తోంది. దీంతో సీసీరోడ్డుపై పగుళ్లు ఏర్పడి ఛిద్రమై రాకపోకలకు అంతరాయంగా ఉంది. ఈ మార్గంలో ఎంఈవో, ఐసీడీఎస్ కార్యాలయాలకు రోజూ పలువురు రాకపోకలు సాగిస్తున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

దారి బావుంది..అందుకే ఇలా..!

దారి సాఫీగా ఉంటే రాకపోకలకే కాదు.. ఇలా రైతులకు అక్కరకొస్తుంది. ఒమ్మంగి- ఉత్తరకంచి రహదారి పొలాల మధ్య నల్లని తివాచీలా ఉంది. వరి కోత యంత్రాల సాయంతో నూర్పిళ్లు జరుగుతుండగా ధాన్యం ఆరబోతకు ఈ మార్గం సౌకర్యంగా ఉంది. రాకపోకలకు మార్గం వదిలిపెట్టి ధాన్యాన్ని చక్కగా ఆరబెట్టుకుంటున్నారు. కోత కోస్తే యంత్రసాయంతో నూర్చి ఓ రోజు ఆరబోసి మిల్లుకు తరలిస్తున్నారు. – న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

రోజూ మురుగుతో సావాసమే..!

శంఖవరం మండలం కత్తిపూడి హైవే సర్వీస్ రోడ్డులో మురుగు రోడ్డుపైనే ప్రవహిస్తుంది. వేల మంది పనులు నిమిత్తం ఈ రోడ్డులోనే ప్రయాణిస్తారు. విద్యార్థులు, కొండవారిపేటకు వెళ్లే వారికి ఇదే ప్రధాన రహదారి. సర్వీస్ రహదారిలో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాల ముందే మురుగు ఉండడంతో అమ్మకాలు లేక అవస్థలు పడుతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, శంఖవరం

చరవాణిలో మాటలు కట్టిపెట్టు.. !

దారి పక్కన ఆగి మాట్లాడి వెళ్లొచ్చు. క్షణాల్లో చక్కపెట్టాల్సిన కార్యాలేమున్నాయో.. 80 శాతం మంది చోదకులు 'సెల్లు' మాటలు చెప్పుకుంటూ వాహనాలు నడుపుతున్నారు. రోడ్డుపై ఉన్న వారిని కష్టాల్లో నెట్టి.. వినిపించే వారిపైన ధ్యాసతో రహదారి భద్రతకు సవాలు విసురుతున్నారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో సగం చరవాణి వల్లే. మారితేనే ఉభయకుశలోపరి! గురువారం ప్రత్తిపాడు హైవే కూడలిలోనిది చిత్రం. – న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

మాజీ ఛైర్‌పర్సన్ కుటుంబానికి పరామర్శ

తుని పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక తొలి మహిళా ఛైర్‌పర్సన్ బొండ రత్నావతి కుటుంబాన్ని గురువారం మాజీమంత్రి యనమల రామకృష్ణుడు, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు తదితరులు ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె సేవలు స్మరించుకున్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ దంతులూరి శ్రీనివాసరాజు మాతృవియోగం పొందడంతో ఆయనను పరామర్శించారు. ● రత్నావతి కుటుంబసభ్యులను మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, ఇతర నాయకులు పరామర్శించారు.

రైలుని ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

తుని, అన్నవరం, న్యూస్‌టుడే: జీఆర్పీ పరిధిలో అన్నవరం స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి (45) మృతదేహం ఛిద్రమై కనిపించిందని ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. అతని వద్ద ఏవిధమైన ఆధారాలు లభించలేదని, మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమైందన్నారు. రైలుకు ఎదురుగా వెళ్లి, లేదా పట్టాలు దాటుతూ మృతి చెంది ఉంటాడని పోలీసులు చెబుతున్నారు. తుని ఏరియా ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని భద్రపరిచామన్నారు.

భార్యపై అనుమానంతో చాకుతో దాడి

తొండంగి, న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో భర్త చాకుతో పొడిచిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్‌రావు తెలిపారు. అవల్దారిపాడు గ్రామానికి చెందిన యాదాల గోవిందు తన భార్య దేవుడమ్మపై కొంతకాలం నుంచి అనుమానం పెంచుకున్నాడు. దీంతో తరచూ మద్యం తాగి వచ్చి వేధిస్తున్నాడు. బుధవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చి లోపల వంట చేస్తున్న భార్యను చాకుతో రెండుసార్లు పొడిచాడు. దీంతో పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకున్నారు. దేవుడమ్మను కుటుంబసభ్యులు పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

రహదారి ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రం జగ్గంపేట జేవీఆర్ జంక్షన్ వద్ద రెండు మోటారు సైకిళ్లు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలివీ.. అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు మోటారు సైకిల్‌పై జగ్గంపేట వైపు వస్తున్నారు. ఇదే సమయంలో కిర్లంపూడి మండలం ఎస్.తిమ్మాపురం గ్రామానికి చెందిన మరో ఇద్దరు మోటారుసైకిల్‌పై వస్తూ ముందు వెళుతున్న మోటారు సైకిల్‌ను ఢీకొట్టారు. ఈప్రమాదంలో అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో ఎస్.తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై ఎటువంటి కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

పెద్దిపాలెంలో బాధితులకు సాయం అందిస్తున్న మురళీకృష్ణంరాజు

బాధితులకు ఆర్థిక సాయం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పెద్దిపాలెం గ్రామంలో అగ్నిప్రమాద బాధితులను ఎంఎంఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు గురువారం పలకరించారు. నిరాశ్రయులైన కుటుంబాలకు రూ.35 వేలు సాయం అందజేశారు. ప్రజల కష్టకాలంలో ట్రస్టు ద్వారా సేవలదించడాన్ని పలువురు అభినందించారు. నాయకులు చంటిబాబు, లక్ష్మణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలు

తలపడుతున్న జట్లు

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ (పురుషులు) ఛాంపియన్ షిప్ పోటీలు రెండోరోజూ కొనసాగాయి. నాకౌట్ - కమ్ - లీగ్ ఫార్మాట్‌లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని డిప్యూటీ ప్రోఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. వీటిలో జేపీయార్, ఆచార్య నాగార్జున, కన్నూర్, జేఎన్‌టీయూ అనంతపురం, హైదరాబాద్, వెల్‌టెక్ చెన్నై, కర్పగం కోయంబత్తూరు జట్లు విజేతలుగా నిలిచాయన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

గండేపల్లి, న్యూస్‌టుడే: తాళ్లూరు నుంచి యల్లమిల్లి రోడ్డు పనులకు రూ.రెండు కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ర.భ.శాఖ డీఈ రాఘవరావు తెలిపారు. ఈ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. 4.5 కి.మీ. రహదారికి రూ.2 కోట్లు నిధులు విడుదలయ్యాయని డీఈ అన్నారు. కండి కాలువ వద్ద వంతెన నిర్మిస్తామని జేఈ సాయి కిరణ్ తెలిపారు. తెదేపా నాయకులు జాస్తి వసంత్, అడబాల భాస్కరరావు, పి.వెంకటేశ్వరరావు, పాలచర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో రహదారి నిర్మాణ పనులు

పెద్దనాపల్లిలో పనులు పర్యవేక్షిస్తున్న ఎంపీపీ బుజ్జి తదితరులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రతీ పథకాన్ని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. పెద్దనాపల్లిలో రెండు లేఅవుట్లల్లో నిర్మిస్తున్న గ్రావెల్ రహదారుల నిర్మాణ పనులను గురువారం తెదేపా నాయకుడు సుంకర సత్తిబాబుతో కలిసి ఆయన పర్యవేక్షించారు. మండల పరిషత్ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించామన్నారు. నిర్మాణాలు పది కాలాలపాటు మన్నికగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రత్తిపాడు ఏఎంసీ డైరెక్టర్ శెట్టి అప్పారావు ఉన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు: పీడీ

గండేపల్లి, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల్లో వీవోఏలు, అధ్యక్షులు, కార్యదర్శులు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మురారి, గండేపల్లి, కె.గోపాలపురం, మల్లేపల్లి, తాళ్లూరు, ఉప్పలపాడు, నీలాద్రిరావుపేట, సూరంపాలెం గ్రామాల్లోని సంఘాలతో ఆయన మాట్లాడారు. రుణాలు తీసుకున్న సభ్యుల వద్ద నుంచి వీవోఏలు అధిక మొత్తంలో డిమాండ్ చేసినా, రుణాల్లో అక్రమాలకు పాల్పడిన ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల గ్రామ సంఘాలు సమావేశాలు నిర్వహిస్తూ, పుస్తకాలు నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలి. స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు రుణాలను సక్రమంగా చెల్లించాలి. డీఆర్‌డీఏ అడిషనల్ డైరెక్టర్ జీలాని, ఏపీఎం సన్యాసీరావు, వీవోఏలు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో సత్తాచాటుతున్న క్రీడాకారులు

ప్రత్యేక దృష్టిసారిస్తే పతకాలే

క్రీడల కోసం శిక్షణ పొందుతున్న విద్యార్థులు

గండేపల్లి, న్యూస్‌టుడే: వారికి శిక్షణ ఇచ్చేవారు లేకున్నా, ఆడేందుకు మైదానాలు, అరకొర సౌకర్యాలు ఉన్నా బరిలో దిగితే పతకాలు మా సొంతమే అంటున్నారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు. గండేపల్లి మండలం తాళ్లూరు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న కొందరు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో (ఎస్‌జీఎఫ్) సత్తాచాటుతున్నారు. వీరిపై పీఈటీలు, ఉపాధ్యాయులు, దృష్టిసారించి ప్రత్యేక శిక్షణ ఇస్తే పతకాలు సాధిస్తామంటున్నారీ విద్యార్థులు.

పోలీసు కొలువు సాధిస్తా..

గతంలో 'ఆడుదాం ఆంధ్రా'లో జరిగిన పోటీల్లో మండల, జిల్లాస్థాయిలో పాఠశాల తరఫున వాలీబాల్ ఆడాను. గతనెలలో జరిగిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి అండర్-17 పోటీల్లో వాలీబాల్ క్రీడ ఆడి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. డివిజన్ స్థాయి పోటీల్లోనూ ఆడాను. క్రీడల్లో ఉన్నతంగా రాణించి పోలీస్ అవ్వాలనేదే నా లక్ష్యం. - ఎస్.రోహిత్ చిన్నదొర

త్రోబాల్‌లో ఉన్నతంగా రాణిస్తా..

నవంబర్‌లో జరిగిన స్కూల్ గేమ్స్‌లో అండర్ 14లో త్రోబాల్లో మండల స్థాయిలో ఎంపికయ్యాను. మండల స్థాయికి ఎంపికై డివిజన్ స్థాయిలో ఆడి సత్తా చాటాం. గతంలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడల్లో పాఠశాల తరఫున జిల్లా స్థాయిలో ఆడడం జరిగింది. భవిష్యత్తులో రాష్ట్రం తరఫున ఆడి భారత సైన్యంలో చేరాలనేది నా లక్ష్యం. - శ్రీహర్షిణి

సీతారామ్ పోరాటస్ఫూర్తి ఆదర్శం

సీతారాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీరాంజనేయులు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రైతుకూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సీతారామ్ అకాల మరణం తీరనిలోటని రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. రామవరం శివారు రంగవల్లినగర్ కాలనీలో సీతారామ్ చిత్రపటానికి సంఘం తరఫున నివాళులర్పించారు. కర్నాకుల మాట్లాడుతూ సీతారామ్ నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పోరాడుతూ పేద, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషిచేశారన్నారు. నాయకులు డాన్ శ్రీను, సత్తిబాబు, తాతబాబు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఆర్థిక కోత..
మంచినీటి వెత

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : జిల్లా పరిషత్తుకు కేంద్రం విడుదల చేసే 16వ ఆర్థిక సంఘం నిధుల్లో 5 శాతం కోత పెట్టారు.. దీంతో నీటి పథకాల నిర్వహణ భారంగా మారనుంది. నిర్వహణ వ్యయం రూ. 25 లక్షల దాటే పథకాల పరిపాలనా అనుమతులను ఇక నుంచి ప్రభుత్వమే ఇవ్వనుంది.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు (సీపీడబ్ల్యూఎస్) 59 ఉన్నాయి. జడ్పీకి వచ్చే ఆర్థిక సంఘం నిధులతోనే ఈ పథకాలను నిర్వహించాలన్న నిబంధనలున్నాయి. జడ్పీకి ఏడాదికి వచ్చే రూ. 25 కోట్ల ఆర్థిక సంఘం నిధుల్లో ఏప్రిల్ నుంచి రూ. 7.56 కోట్ల వరకు కోత పడనుంది. అంటే జడ్పీకి 16వ ఆర్థిక సంఘం ద్వారా ఇక నుంచి రూ. 17.44 కోట్ల నిధులు మాత్రమే రానున్నాయి. ఏడాదికి వచ్చే రూ. 17.44 కోట్ల బడ్జెట్‌లో సీపీడబ్ల్యూఎస్ పథకాలను రూ. 96.67 కోట్లతో నిర్వహిస్తామని ఎలా ప్రతిపాదించారని ప్రభుత్వం ప్రశ్నిస్తే ఏం చెప్పాలని అధికారులు మదనపడుతున్నారు. ప్రభుత్వం అనుమతించాకే జడ్పీ సీపీడబ్ల్యూఎస్ పథకాలకు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది.

● నిర్వహణ వ్యయం రూ. 25 లక్షలు దాటే నీటి పథకాల జాబితాను ప్రభుత్వానికి పంపితే ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందోనని అధికారులు హడలిపోతున్నారు.

● జడ్పీ పరిధిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో నడుస్తున్న సమగ్ర రక్షిత నీటి పథకాలకు సంబంధించి రూ. 61 కోట్ల వరకు బకాయిలున్నాయి. ఏళ్ల తరబడి చెల్లింపులు లేకపోవడంతో గుత్తేదారులు నిర్వహణ పనులు చేసేందుకు ముఖం చాటేస్తున్నారు. విద్యుత్తు బకాయిలు సైతం రూ. 115 కోట్లకు చేరడం గమనార్హం.

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా తుగ్గలి నాగేంద్ర

రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థలకు ఛైర్మన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ప్రకటించారు. ఇందులో తెదేపాకు 10, జనసేనకు 2, భాజపాకు 1 చొప్పున కేటాయించారు. కర్నూలు జిల్లా గ్రంథాయల ఛైర్మన్‌గా తెదేపా రాష్ట్ర కార్యదర్శి, శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు తుగ్గలి నాగేంద్ర పేరును ఖరారు చేశారు. అయితే ఈ పదవి పట్ల ఆయన విముఖత చూపుతున్నారు. గతంలోనే రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ పదవి చేపట్టారు.. ఇప్పుడు జిల్లా పదవి కట్టబెట్టడంపై అసంతృప్తిగా ఉన్నారు. పదవి వద్దని అధిష్ఠానానికి చెప్పినట్లు సమాచారం.

– న్యూస్‌టుడే, పత్తికొండ

గోదాముల్లో ఇంటి గుట్టు

☛ తుప్పుపట్టిపోయి.. మాయమైన నిర్మాణ సామగ్రి

గోదాంలో వృథాగా ఉన్న సిమెంట్ సంచులు

గత ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాల కోసం కొనుగోలు చేసిన రూ. కోట్లది విలువైన ఇంటి సామగ్రి ఎందుకూ పనికిరాకుండా పోతోంది. అధికారుల నిర్లక్ష్యం.. సమన్వయ లోపంతో ఏళ్లు గడుస్తున్నా లబ్ధిదారులకు చేరకుండా నిరుపయోగంగా మారింది. ఇంటి నిర్మాణానికి పనికి రాకుండా పోతుండగా.. మరికొంత మాయమవుతోంది. సిమెంట్ గడ్డకట్టుకుపోయి పాడైంది.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం, కోసిగి

వానకు తడిసి

● లబ్ధిదారుడికి కిలో రూ. 65 చొప్పున 343 కిలోల ఇనుము సరఫరా చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాకు 20 లక్షల కిలోల ఇనుము కొనుగోలు చేశారు. అందులో 10.53 లక్షల కిలోలు లబ్ధిదారులకు విక్రయించారు. మరో 9.46 లక్షల కిలోల నిల్వలున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఇందులో లక్ష కిలోలకు పైగా స్టీల్ మాయమైందని స్థానికులు అంటున్నారు. మిగిలిన స్టీల్ కూడా ఎండకు ఎండి.. వానకు తడిసి పాడైపోయింది. రూ. 6.10 కోట్ల విలువైన స్టీల్ పనికి రాకుండా పోయిందని పలువురు విమర్శిస్తున్నారు.

యూనిట్ రూ.20 వేలు

14 రకాలు కలిపి ఒక యూనిట్ చేసి రూ.20 వేల ధరగా నిర్ణయించారు. ఇందులో ట్యాంకులు తప్ప మిగిలిన అన్ని రకాల సామగ్రి తెప్పించారు. రెండు జిల్లాలకు 7 వేలకు పైగా యూనిట్లను కొనుగోలు చేశారు. ఉమ్మడి జిల్లాలో 2,500 యూనిట్లను లబ్ధిదారులకు విక్రయించారు. ఇందులో సుమారు 4,500 యూనిట్లు ఉన్నాయని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. సుమారు రూ.9 కోట్ల విలువైన సరకు గోదాముల్లో మూలుగుతోంది.

సిమెంటు గడ్డకట్టిపోయి..

గత ప్రభుత్వంలో ఒక సిమెంట్ బస్తా రూ. 236 చొప్పున ఒక్కో లబ్ధిదారుడికి 90 బస్తాల సిమెంట్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో సుమారు 23.05 లక్షల సిమెంట్ బస్తాలను ఆయా కంపెనీల నుంచి కొనుగోలు చేసి మండల కేంద్రాల్లో గోదాములకు చేర్చారు. అందులో లబ్ధిదారులకు 22.75 లక్షల బస్తాల సిమెంట్‌ను విక్రయించగా.. మరో 30 వేల బస్తాలు ఉండాల్సి ఉంది. అందులో 15 వేల బస్తాల వరకు మాయం కాగా.. మరో 15 వేల బస్తాలు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

టన్నుల ఇనుప కడ్డీలు అదృశ్యం

కోసిగి మండలానికి 109 టన్నుల ఇనుము రాగా.. అందులో ఇప్పుడు 27 టన్నులు మాత్రమే గోదాములో ఉన్నట్లు రికార్డులు చూపిస్తున్నాయి. పాత రైతు భరోసా కేంద్రం ఆవరణలో నాలుగేళ్లుగా ఎండ, వానకు తడిసి తుప్పుపట్టి పాడైపోయాయి. బయట పెట్టడంతో గతంలో గుర్తుతెలియని దుండగులు దొంగిలించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న గోదాములో 294 సిమెంట్ బస్తాలు నిల్వ ఉంచారు. సంచులన్నీ గడ్డకట్టి పనికిరాకుండా పోయాయి. రూ. 2.75 కోట్ల విలువ చేసే సామగ్రి మాయమైనట్లు సమాచారం. ప్రస్తుతం రూ. 16.15 కోట్ల విలువైన ఇంటి సామగ్రిని గోదాములో పెట్టారు.

బంగారు కల్పన

సాధించిన పతకాలతో కల్పన

ఆళ్లగడ్డ మండలం లింగందిన్నె గ్రామానికి చెందిన కల్పన చదువుతోపాటు ఆత్మరక్షణ క్రీడలో రాణిస్తోంది. నంద్యాల పట్టణ శివారులోని ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. మొదటి నుంచి ఆమె కరాటేపై దృష్టి సారించింది. అవసరమైన నైపుణ్యాలు పెంచుకుని వివిధ పోటీల్లో పాల్గొనడం ప్రారంభించింది. ప్రస్తుతం జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతోంది. 2022లో మహారాష్ట్రలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. అదే ఏడాది కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పసిడి పతకంతో అందరి మన్ననలు అందుకుంది. ఈ ఏడాది డిసెంబరులో కర్నూలులో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రత్యర్థులను మట్టి కరిపించి మరోసారి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ కరాటేకు ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నానని.. కళాశాల పూర్తైన తర్వాత నిత్యం శిక్షణ పొందుతున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే తన లక్ష్యమని ఆమె పేర్కొంది. – న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్

కరి సేవకు దక్కిన గౌరవం

నాలుగు శతాబ్దాల చరితకు నేటికీ చెదరని జ్ఞాపకాలు ఎన్నో ఉన్నాయి. కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో ఓ ఏనుగు, ఒంటె సమాధులను అప్పటి రాజులు నిర్మించారు. ఈ సమాధులు ప్రస్తుతం ఆదోని పట్టణంలోని నిర్మల్ థియేటర్ సమీపంలో ఉన్నాయి. 1662 సంవత్సరంలో ఆదోనిలో సిద్ధి మసూద్ ఖాన్ ఆధ్వర్యంలో జామియా మసీదు నిర్మాణం, సిద్ధి మసూద్ ఖాన్ వద్ద దివాన్‌గా పని చేస్తున్న వెంకన్నపంత్ వెంకన్నబావి నిర్మాణాలు చేపట్టారు. ఆ సమయంలో నిర్మాణాలకు సంబంధించి పెద్ద పెద్ద రాళ్లు, స్తంభాలు తరలించేందుకు ఏనుగులు, ఒంటెలను వినియోగించారని పలువురు చెబుతున్నారు. ఆ సమయంలో నిర్మాణ సేవలు అందించిన జంతువులు చనిపోతే వాటికి ఆదోనిలో ఘనంగా అంత్యక్రియలు చేసి, సమాధాలు నిర్మించారని పూర్వీకులు పేర్కొన్నారని స్థానికులు చెబుతున్నారు. ఏనుగు, ఒంటెలకు సమాధులు నిర్మించడం చూస్తే అప్పటి రాజులు, ప్రజలకు వాటి సేవలపై ఉన్న ప్రేమ, గౌరవం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు.

– న్యూస్‌టుడే, ఆదోని సాంస్కృతికం

తెల్లబోయిన రైతు

పత్తి రైతులను కష్టాలు వెన్నాడుతున్నాయి.. అకాల వర్షాలు, తెగుళ్లు నిండా ముంచాయి.. తేమ 12 శాతం కన్నా అధికంగా ఉందని, నాణ్యత లేదని, రంగు మారిందని, గింజ పరిమాణం సరిగా లేదని తదితర కారణాలు చూపుతూ సీసీఐ కేంద్రాల్లో కొనుగోలుకు నిరాకరిస్తున్నారు. చేసేది లేక రైతులు రోజుల తరబడి ఆరబెడుతున్నారు. ప్రత్యేకంగా కూలీలను పెట్టి నల్లగా మారిన దూదిని ఏరేస్తున్నారు. – ఈనాడు, కర్నూలు

ఖైదీలు హక్కులను తెలుసుకోవాలి

దస్త్రాలు పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : ఖైదీలు తమకున్న హక్కుల గురించి తెలుసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రితో కలిసి కర్నూలు మండల పరిధిలోని జిల్లా కారాగారం, స్థానిక మహిళా కారాగారాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్‌డెస్క్, క్లినిక్‌ను పరిశీలించారు. ఖైదీలతో సమావేశమై మాట్లాడారు. ఖైదీలు కోరుకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని చెప్పారు. 70 ఏళ్లు పైబడిన వారు, అనారోగ్య పీడితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. న్యాయ సేవల కోసం 15100 నంబరుకు సంప్రదించాలని సూచించారు. ఖైదీలను వాయిదాలకు విధిగా హాజరుపరచాలని జైలు అధికారులను ఆదేశించారు. లీగల్ ఎయిడ్ న్యాయవాది శివరాం పాల్గొన్నారు.

కంకర మింగుతున్న కింకరులు

☛ ప్రైవేటు సంస్థతో అక్రమార్కుల ఒప్పందం

కృష్ణగిరి మండలం కంబాలపాడు సమీపంలో హంద్రీ కాల్వ తవ్వకాల్లో బయటపడిన బండరాళ్లను కంకరగా మార్చేస్తున్న అక్రమార్కులు

నంద్యాల పట్టణం, పాణ్యం గ్రామీణం, డోన్ గ్రామీణం, న్యూస్‌టుడే : ఖనిజ అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా సీనరేజ్ వసూలు చేసే బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ప్రభుత్వం ఓ రకంగా ఆలోచిస్తే.. అక్రమార్కులు మరోలా పావులు కదుపుతున్నారు. అందొచ్చిన అవకాశంతో అక్రమ మైనింగ్‌ను మరింత పెంచారు. ప్రైవేటు సంస్థతో కొందరు ఒప్పందాలు చేసుకుని అనుమతుల్లేకుండానే తవ్వేస్తున్నారు. కంకర, రోడ్డు మెటల్‌కు సంబంధించిన అనుమతులు వేళ్లమీద లెక్కపెట్టే స్థాయిలో ఉండగా.. పదుల సంఖ్యలో అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి.

నిబంధనలకు చెల్లు

నంద్యాల జిల్లాలో రోడ్డు మెటల్ క్వారీ లీజులు ఎనిమిది మాత్రమే ఉన్నాయి. బనగానపల్లి కార్యాలయ పరిధిలో మూడు, నంద్యాల పరిధిలో ఐదింటికి మాత్రమే లీజులున్నాయి. కానీ పదుల సంఖ్యలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. పాణ్యం మండలం తమ్మరాజుపల్లె గద్దెలకొండలో రెండు లీజులు మాత్రమే అధికారికంగా ఉన్నాయి. మరికొన్ని రెన్యువల్ దశలో ఉన్నాయి. ఇక్కడ ఏకంగా 35 ప్రాంతాల్లో తవ్వకాలు జరుగుతుండటం గమనార్హం. ఆరు క్రషర్ యంత్రాల ద్వారా అక్రమ మైనింగ్ జరుగుతోంది. ఈ ప్రాంతమంతా కాలుష్య కోరల్లో చిక్కుకుపోయింది. క్వారీ నిర్వాహకులు నిబంధనలు తుంగలో తొక్కి తవ్వకాలు చేస్తున్నారు. ఇక్కడ ఏమేరకు మైనింగ్ జరుగుతుందన్న వివరాలు.. అటు రెవెన్యూ, ఇటు గనుల శాఖల వద్ద లేవు. బనగానపల్లిలో రెండింటికి మాత్రమే అధికారిక అనుమతులుండగా మరో మూడింటిలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి.

బండరాళ్లను వదలరు..

కర్నూలు జిల్లాలో ఏడు కంకర లీజులున్నాయి. పత్తికొండ నియోజకవర్గ పరిధి.. కృష్ణగిరి మండలం కంబాలపాడు సమీపంలోని హెచ్ఎన్ఎస్ఎస్ కాల్వ నిర్మాణంలో భాగంగా బయట పడిన రాళ్లను పగులగొట్టి కంకరగా మారుస్తున్నారు. దీనిని డోన్ సమీపంలోని కంకర క్వారీలకు తరలిస్తున్నారు. మరికొంత రోడ్డు నిర్మాణాలకు వాడుతున్నారు. కల్లూరు మండలం.. ఉలిందకొండ సమీపంలో నాలుగు కంకర క్వారీలకు అనుమతులుండగా మరో క్వారీలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఓర్వకల్లు మండలంలో పూడిచెర్ల సమీపంలో ఒకచోట అనధికార క్వారీ నడుస్తోంది.

కానరాని తనిఖీలు

అనుమతులున్న లీజుల నుంచి వసూలు చేసిన సీనరేజ్‌ను మాత్రమే సదరు సంస్థ ప్రభుత్వానికి చెల్లిస్తోంది. అనధికారికంగా.. అక్రమంగా తవ్వకాలు చేస్తున్న కంకర, రోడ్డు మెటల్ క్వారీల నుంచి తరలే 'సరకు' నుంచి వసూలవుతున్న మొత్తాన్ని స్వాహా చేస్తోంది. సీనరేజ్ వసూళ్ల బాధ్యతను ప్రైవేటు పరం చేసిన నాటి నుంచి గనుల శాఖ అధికారులు దాదాపు తనిఖీలు ఆపేశారు. ఇదే సమయంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని క్వారీలపై సదరు ప్రైవేటు సంస్థ గురి పెట్టింది. అనుమతి ఉన్న క్వారీల్లో ఎలాగైతే సీనరేజ్ వసూలు చేస్తుందో.. అనధికార క్వారీల్లోనూ అలానే వసూళ్లకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతోంది.

రారండోయ్
ప్రధానితో మాట్లాడండి

ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: బాలబాలికలు నేరుగా దేశ ప్రధాన మంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తోంది.. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ప్రధానమంత్రి 'పరీక్షా పే చర్చ' యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు కావాల్సి ఉంటుందని విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. వార్షిక పరీక్షల ముందు విద్యార్థుల్లో భయం, మానసిక ఒత్తిడి, ఆందోళన ఉండటం సహజం. వీటిని తొలగించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

❑ ఆరో తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇందులో పాల్గొనొచ్చు.

❑ www.innovateindia.mygov.in వెబ్‌సైట్‌లో పార్టిసిపేట్ బటన్‌పై క్లిక్ చేసి విద్యార్థి, టీచర్, తల్లిదండ్రుల్లో ఒక ఆప్షన్ ఎంచుకోవాలి. చరవాణి లేదా ఈ-మెయిల్‌తో లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకోవాలి.

❑ 2026 జనవరి 11వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

❑ వివరాలు నమోదు చేసిన తర్వాత తెరపై కనిపించే చిన్న మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతిభ ఆధారంగా ప్రధాన మంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. విజేతలకు ఎగ్జామ్ వారియర్స్ కిట్లను బహుమతిగా అందజేస్తారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రశంసాపత్రాలు అందిస్తారు.

మొత్తం	నంద్యాల	కర్నూలు
పాఠశాలలు, కళాశాలలు	702	801
విద్యార్థులు	1,86,167	3,03,981

కౌశలం.. సర్వర్ల విఘ్నం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువతకు స్థానికంగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కౌశలం పేరిట ఇంటి నుంచే ఉద్యోగం (వర్క్ ఫ్రం హోం) కల్పనకు చర్యలు చేపట్టింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. వీరి అర్హతలను తేల్చేందుకు సచివాలయ ఉద్యోగులు చేపట్టిన సర్వే కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 68 శాతం మంది విద్యార్హతల ధ్రువపత్రాలను కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేశారు. వీరికి ఈనెల 2వ తేదీ నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో కౌశలం పరీక్షలు నిర్వహిస్తున్నారు.

లక్ష మందికి అవస్థ

● ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,36,596 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను సచివాలయ సిబ్బంది కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రసుతం వీరందరికీ గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్‌లో కౌశలం పరీక్ష నిర్వహిస్తున్నారు.

● పరీక్ష వ్యవధి 60 నిమిషాలు. రెండు పేపర్లు ఉంటాయి. కమ్యూనికేషన్ స్కిల్ అసెస్‌మెంట్‌కు 15 నిమిషాలు, స్కిల్ అసెస్‌మెంట్‌కు 45 నిమిషాలు కేటాయించారు. రోజుకు ఒకరిద్దరు చొప్పున ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య పరీక్ష నిర్వహిస్తున్నారు.

కల్లూరు మండలం పర్ల గ్రామ సచివాలయం-1లో కౌశలం ఆన్‌లైన్ పరీక్ష రాస్తున్న మహిళ

● అభ్యర్థి ఎక్కడి నుంచి పరీక్ష రాస్తున్నారో గుర్తించేందుకు వీలుగా లైవ్ లొకేషన్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సి ఉంది. ఈ విధానంతో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి.

అభ్యర్థులకు తప్పని పరీక్ష

పరీక్షకూ ఇబ్బందులు తప్పడం లేదు. సమస్య పరిష్కారానికి లైవ్ లొకేషన్ క్యాప్చర్ కోడ్‌ను తొలగించినా చాలాచోట్ల సర్వర్లు పనిచేయడం లేదు. సచివాలయాల్లోని కంప్యూటర్లకు యూపీఎస్, ఇన్వర్టర్ సదుపాయం లేకపోవడం వల్ల కూడా సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో పరీక్షకు గైర్హాజరవుతున్నారు. అనివార్య కారణాల వల్ల పరీక్ష రాయలేని అభ్యర్థులు వారికిచ్చిన లింక్‌లో ఆధార్ నంబరు ద్వారా రీషెడ్యూల్ చేసుకోవచ్చని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.

స్మార్ట్‌గా నమోదు

☛ అంగన్‌వాడీలకు 5జీ ఫోన్లు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కార్యకర్తలకు కూటమి ప్రభుత్వ అండగా నిలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలకు వేతనాలు పెంచింది. వారికి గ్రాట్యుటీ అమలుచేసేందుకు చర్యలు చేపట్టింది. మరోవైపు పాత ఫోన్లతో సిబ్బంది పడుతున్న కష్టాలను గుర్తించిన ప్రభుత్వం కొత్త 5జీ ఆండ్రాయిడ్ ఫోన్లు అందిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సీడీపీవో కార్యాలయాలకు బుధవారం చరవాణులు చేరుకున్నాయి. అంగన్‌వాడీ సిబ్బందికి వచ్చేవారం ఇవ్వనున్నారు.

గట్టెక్కనున్న కష్టాలు..

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల హాజరును బాలసంజీవని, పోషణ్ ట్రాకర్ యాప్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. టేక్ హోం రేషన్ ఇచ్చే సమయంలో గర్భిణులు, బాలింతలకు ముఖ గుర్తింపు తప్పనిసరిగా తీయాలి. యాప్‌లో వివరాలు నమోదు చేసే క్రమంలో నెట్‌వర్క్ సరిగా రాకపోవడం.. చరవాణులు మొరాయించడం తదితర సమస్యలతో అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించే 5జీ ఫోన్లను కష్టాలు గట్టెక్కనున్నాయి.

● అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, బ్లాక్ కోఆర్డినేటర్లకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వనున్నారు. నంద్యాల జిల్లాకు 1,753 చరవాణులు వచ్చాయని, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అయ్యాక అందిస్తామని నంద్యాల ఐసీడీఎస్ పీడీ లీలావతి తెలిపారు.

ముంచెత్తిన నిర్లక్ష్యం

కోడుమూరు మండలంలోని పంట కాల్వలకు గాజులదిన్నె జలాశయం నుంచి గురువారం నీటిని విడుదల చేశారు. పలు చోట్ల కాల్వ నిర్వహణ సరిగా లేక పొలాలు మునుగుతున్నాయి. 9 ఎల్, 10 ఎల్, 11 ఎల్ పంట కాల్వల అధ్వాన స్థితి కారణంగా గురువారం 11ఎల్ కాల్వ కింద రైతు వీరేశ్ 2.4 ఎకరాల్లో సాగు చేసిన వేరుసెనగ నీటమునిగింది. రూ.వెయ్యి ఖర్చు చేసి మోటారు తెచ్చి నీటిని బయటకు పంపాల్సి వచ్చింది.

– న్యూస్‌టుడే, కోడుమూరు

నేడు అటల్- మోదీ సుపరిపాలన యాత్ర

కర్నూలు సచివాలయం, బి.క్యాంపు, న్యూస్‌టుడే : రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రెండు రోజుల పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కర్నూలులో జరిగే 'అటల్- మోదీ సుపరిపాలన యాత్ర' కార్యక్రమంలో పాల్గొంటారు. స్థానిక శ్రీకృష్ణ దేవరాయ కూడలి సమీపంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. 4.30 గంటలకు ఎస్టీబీసీ మైదానంలో జరిగే బహిరంగ సభలో మంత్రి పాల్గొననున్నారు.

పోగు.. ఉపాధి పేగు

\- సిద్ధమవుతున్న టెక్స్‌టైల్ పార్కు

గద్వాల పట్టుచీరకు ఎమ్మిగనూరు పుట్టినిల్లు.. ఇక్కడ చేనేత ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతుంటాయి.. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుతో మరింత వన్నెరాబోతోంది. ఇక్కడి కార్మికులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో బనవాసిఫారం వద్ద యుద్ధప్రాతిపదికన టెక్స్‌టైల్ పార్కును నిర్మిస్తున్నారు. 77.37 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 249 ప్లాట్లు అందుబాటులోకి తేనున్నారు. తొలిదశలో 24.38 ఎకరాల్లో లేఅవుట్‌ను అభివృద్ధి చేసి 107 ప్లాట్లు అందుబాటులోకి తెచ్చారు. తమిళనాడులోని ఈరోడ్, సేలం ప్రాంతాల టెక్స్‌టైల్ పార్కుల మాదిరిగా తీర్చిదిద్దనున్నారు. ఇప్పటికే రహదారుల నిర్మాణం పూర్తయ్యింది. మిగిలిన పనులు రెండు నెలల్లో పూర్తి చేసి ప్లాట్లను కార్మికులకు అప్పగించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే కొందరు వ్యాపారులు ముందుకొచ్చారు. సమగ్రమైన నివేదికతో రావాలని ఏపీఐఐసీ అధికారులు సూచించారు.

– న్యూస్‌టుడే, ఈనాడు, కర్నూలు, ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్క్ ప్రాంగణం

విదేశాలకు ఎగుమతి చేసేలా

టెక్స్‌టైల్ పార్క్ నుంచే ఆన్‌లైన్‌లో ఉత్పత్తులు విక్రయించుకొనే సౌకర్యం కల్పించనున్నారు. ప్రస్తుతం సింగపూర్, అమెరికా వంటి దేశాలకు చీరలు ఎగుమతి అవుతున్నాయి. ప్రభుత్వపరంగా వేగంగా సాయం అందేలా 'ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్'ను ఏర్పాటు చేయనున్నారు.

కేటాయించిన స్థలం	77.77 ఎకరాలు
చేనేత కార్మికుల సంఖ్య	18 వేల మంది
ప్రస్తుతం ఉన్న మగ్గాలు	9 వేలు
ఉపాధి పొందనున్న వారు	10 వేల మంది

కార్మికులకు 22 ఎకరాలు

టెక్స్‌టైల్ పార్కులో చేనేతల కోసం ప్రత్యేకంగా 22 ఎకరాలు కేటాయించనున్నారు. చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రూ. 50 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. 1,500 వరకు అధునాతన ఎలక్ట్రానిక్ జాకార్డ్ మగ్గాలు అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. ఇందుకు వర్క్‌షెడ్లు నిర్మించనున్నారు. వాటిని వీవర్లకు కేటాయిస్తారు. దీంతో అధునాతన విధానాల్లో పలు రకాల వస్త్రాలు ఉత్పత్తి చేయడానికి వీలుంటుంది. అదేవిధంగా ప్రత్యేక శిక్షణ కేంద్రం, డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం, డయ్యింగ్ సౌకర్యాలు, గోదాముల సదుపాయం, బ్రాండింగ్, ప్యాకేజింగ్‌లకు అవసరమైన ఏర్పాట్లు చేస్తారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీ K.A. రామప్రసాద రావు గారు 11-12-2025 వ తేదీన ఉదయం: 5:30 గం॥లకు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గౌ॥ శ్రీ K.A.రామప్రసాద రావు గారు
Retd.Supdt. APGLI, Kurnool
నందవరీక సంఘం కార్యదర్శి
కరిమద్దుల గ్రామం, నంద్యాల జిల్లా

కమిటీ సభ్యులు
నందవరీక బ్రాహ్మణ సంఘం
నందవరం, బనగానపల్లె

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు 99899 97628

(c) eenadu

పత్తి పరిశ్రమల పరిశీలన

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ఎన్‌డీబీఎల్ పత్తి జిన్నింగ్ పరిశ్రమలో గురువారం జరిగిన అగ్నిప్రమాద ఘటనను ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని విఘ్నేశ్వరి, శ్రీరామ, లక్ష్మీ చెన్నకేశవ, అభిరామ్, ధారశ్రీ, భవాని, ఐశ్వర్య కాటన్స్ పత్తి పరిశ్రమలను ఆయన తనిఖీ చేశారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకునే చర్యలు, అగ్నిమాపకశాఖ, విద్యుత్తు శాఖల అనుమతులు, తదితర దస్త్రాల పరిశీలించారు. అగ్నిప్రమాదాలు చోటు చేసుకోకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట అగ్నిమాపక జిల్లా అధికారి అవినాశ్ జయసింహ, తహసీల్దారు రమేశ్, యార్డు కార్యదర్శి శాంతకుమార్, ఆదోని అగ్నిమాపక అధికారి రామాంజనేయులు, విద్యుత్తు డీఈఈ నాగభూషణం ఉన్నారు.

రక్షణ తరుణం.. పరదోపాయం

పంటల రక్షణకు రైతులు వివిధ ప్రయత్నాలు చేస్తుంటారు. హొళగుంద గ్రామశివారులోని హొన్నూరు క్యాంపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఓ రైతు క్యాబేజీ పంట సాగు చేశారు. ఈ దారిలో హొన్నూరు కొట్టాల, హొన్నూరు గ్రామాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని శిరుగుప్పకు అన్నదాతలు వరి దిగుబడులు తరలిస్తుంటారు. ప్రస్తుతం క్యాబేజీ పంట పూతదశలో ఉంది. ఇప్పటి వరకు పురుగు మందులు పిచికారీ చేస్తూ.. కాపాడుతూ వచ్చా. రహదారిపై వాహనాల రాకపోకలతో వచ్చే దుమ్ము వల్ల పంట దెబ్బతింటోంది. దుమ్ముతో పూత రాలిపోతుండటంతో రహదారి అంచున పొలం చుట్టూ పరదా ఏర్పాటు చేసుకొని, రక్షించుకుంటున్నట్లు రైతు పెద్ద నారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, హొళగుంద

వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా చూడండి

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ డా.సిరి అధికారులను ఆదేశించారు. తుంగభద్ర జలాశయం నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు వరకు నీటిని విడుదల చేసే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం టీబీ డ్యాం నీటి విడుదల, వేసవిలో తాగునీటి సమస్యపై టీబీ బోర్డు, నీటి పారుదల, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. నీటి విడుదలపై బోర్డు ఎస్ఈ నారాయణనాయక్, కర్నూలు ఎస్ఈ బాల చంద్రారెడ్డి, ఎల్లెల్సీ ఈఈ పి.పాండురంగయ్యతో చర్చించారు. వేసవిలో 15 రోజులే నీటిని విడుదల చేస్తే తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతాయని, 30 రోజుల పాటు విడుదల చేయించేందుకు ప్రత్యేక కార్యదర్శితో మాట్లాడతామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో టీబీ డ్యాం డీఈఈ చెన్నకేశవనాయక్, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీపీవో జి.భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంబలనూరు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: పింఛన్ల పంపిణీ, చెత్త సేకరణ తదితర అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను హెచ్చరించారు. కౌతాళం మండలం కంబలనూరు గ్రామంలో చెత్త సేకరించడం లేదని 90 శాతం మంది ఫిర్యాదు చేశారని తెలిపారు. కంబలనూరు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ డీపీవోను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ చేయకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో గురువారం పాజిటివ్ పర్సెప్షన్‌పై జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీపీవో భాస్కర్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి తదితరులతో కలెక్టర్ సమీక్షించారు. కోసిగి, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ, దేవనకొండ, కౌతాళం మండలాల్లో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం లేదని, పింఛన్ల పంపిణీలో డబ్బులు తీసుకుంటున్నారని, మర్యాదగా మాట్లాడటం లేదని ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పింఛన్లు పంపిణీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో, డీఆర్డీఏ పీడీలను ఆదేశించారు. ఫిర్యాదులు వచ్చిన ఇద్దరు వీఆర్వోలు, ఏడుగురు విలేజ్ సర్వేయర్లపై కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కౌతాళం మండలం కుంబలనూరు పంచాయతీ కార్యదర్శి సీబీ మహదేవ్‌ను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ డా.సిరి గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు డీపీవో భాస్కర్ తెలిపారు.

పిడికిలి బిగించి.. గెలుపు సాధించి

జాతీయ స్థాయికి హాలహర్వి విద్యార్థులు

హాలహర్వి, న్యూస్‌టుడే: ప్రోత్సహిస్తే చాలు.. ఆటంకాలు అధిగమిస్తారు.. నిత్య సాధన చేస్తారు.. గెలుపు వైపు అడుగులు వేస్తారు. పల్లె బాలికలు పట్టుబడితే విజయం సాధించే వరకు వదలరని నిరూపిస్తున్నారు ఈ విద్యార్థులు. జిల్లాలో వెనకబడిన హాలహర్వి మండలం నుంచి బాక్సింగ్ పోటీలో పాల్గొని తమ సత్తా చాటుతున్నారు. ఇద్దరు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ.. తమ ప్రత్యేకతను చాటుతున్నారు. ఈ నెల 9న రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో హాలహర్వి జిల్లా పరిషత్తు పాఠశాల తరపున 8 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ జిల్లాలు నుంచి వచ్చిన క్రీడాకారులతో తలపడిన ఏడో తరగతి శశికళ, అమితకుమారి బంగారు పతాకం సాధించి, జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఫిబ్రవరిలో కేరళ రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వ్యాయమ ఉపాధ్యాయిని నాగసులోచన వీరి ప్రతిభను గుర్తించి ప్రత్యేక దృష్టిసారించి, శిక్షణ ఇచ్చారు. పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయినిని ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ అజీజ్ అభినందించారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

శశికళ.. సాధన భళా

రామకృష్ణ, తులసమ్మ దంపతుల కుమార్తె శశికళ బాక్సింగ్‌లో ప్రత్యేకతను చాటుతోంది. తండ్రి ఆటో డ్రైవర్, తల్లి వంట ఏజెన్సీలో కూలీగా పనిచేస్తున్నారు. కుమార్తె క్రీడాసక్తిని వారు కూడా ప్రోత్సహిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయిని చూపిన మెలకువలు అందిపుచ్చుకొని పోటీలో పాల్గొంది. ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైంది. అక్కడా పతకం సాధించేలా ప్రత్యేకంగా సాధన చేసి, విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తోంది. భవిష్యత్తులో పోలీసు శాఖలో చేరి, సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని చెబుతోంది శశికళ.

అమితమైన ప్రతిభ

హాలహర్వికి చెందిన విజయ్‌కుమార్, చిన్నమారెమ్మ దంపతుల కుమార్తె అమితకుమారి. వీరిది వ్యవసాయ కుటుంబం. నిత్యం సాధన చేయడం వల్లే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాం. పీఈటీ ఎప్పటికప్పుడు చేస్తున్న పొరపాట్లను ప్రత్యక్షంగా చెప్పడంతో ఆ లోపాలను అధిగమించామని చెబుతోంది క్రీడాకారిణి. జాతీయ స్థాయిలో సైతం రాణించేందుకు శ్రమిస్తాను. భవిష్యత్తులో ఉపాధ్యాయినిగా సేవలందించడమే తన లక్ష్యమని, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే విద్యార్థుల్లో ప్రతిభ వెలుగు చూస్తుందని చెబుతోంది అమితకుమారి.

నాణ్యమైన పెట్రోలు అందించడమే లక్ష్యం

ఆదోనిలో పెట్రోలు బంకును ప్రారంభిస్తున్న డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు శాఖకు సంబంధించిన రక్షక్ ఫ్యూయల్ పెట్రోల్ బంకు ద్వారా వినియోగదారులకు నాణ్యమైన పెట్రోలు అందించడమే లక్ష్యమని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఆదోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోలు బంకును గురువారం ప్రారంభించారు. దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని పోలీసు సంక్షేమ నిధికి వినియోగిస్తామన్నారు. పోలీసు శాఖ, హెచ్‌పీసీఎల్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ కృష్ణమోహన్, రాయలసీమ హెచ్‌పీసీఎల్ రీజియన్ మేనేజరు మన్మథరావు, ఆదోని డీఎస్పీ హేమలత, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, పట్టణ సీఐలు రాజశేఖర్‌రెడ్డి, రామలింగమయ్య, నల్లప్ప, గౌస్, శ్రీరామ్, ఆర్ఎస్సై ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వంద శాతం వేయాలి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: ఈనెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చిన్నారులకు వందశాతం చుక్కలమందు వేయించాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పీహెచ్‌సీ, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సూపర్‌వైజర్లు, ఇతర వైద్య సిబ్బందికి గురువారం పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఐదేళ్లలోపు వయసున్న 3,52,164 మంది పిల్లలందరికీ చుక్కలమందు వేయాలని చెప్పారు. పీహెచ్‌సీ, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. డీఎంహెచ్‌వో భాస్కరరావు మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రైల్వేస్టేషన్లు, బస్ స్టాండ్‌లు, మార్కెట్లు తదితర ప్రదేశాల్లో 1600 వ్యాక్సినేషన్ బూత్‌లు, 52 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేశామని, 63 సంచార బృందాలను నియమించామని కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఐవో డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు ఎంపిక

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన ఆదోని తాలుకా క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారిణి మీడియం పేస్ బౌలర్ వై.మేఘనారెడ్డి సౌత్‌జోన్ అండర్-15 క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు ఆదోని తాలుకా క్రికెట్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు విట్టా రమేశ్, ఉపాధ్యక్షుడు ముజిబ్‌అహ్మద్ తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఇటీవల జరిగిన అంతర్ జిల్లా అండర్-15 క్రికెట్ పోటీల్లో వై.మేఘనా రెడ్డి తన బౌలింగ్‌తో ప్రతిభ చాటి సౌత్‌జోన్ బాలికల జట్టుకు ఎంపికైందన్నారు. ఈ నెల 13 నుంచి 19వ తేదీల్లో నెల్లూరులో జరగనున్న సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొంటుందన్నారు. క్రీడాకారిణి మేఘనారెడ్డి, కోచ్ బాలాజీరావును అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు కంబిరెడిడ, జె.ఎం.బాషా, సాబీర్ పాల్గొన్నారు.

క్రీడాకారిణి మేఘనారెడ్డిని అభినందిస్తున్న ఆదోని తాలూకా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు

ఆదోని జిల్లా సాధించేవరకు ఉద్యమం ఆగదు

రిలే దీక్షల్లో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్, డీఎస్ఎఫ్ నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన ఆదోని డివిజన్ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించే వరకు ప్రజాఉద్యమం ఆగదని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడు, అశోకానందరెడ్డి, దస్తగిరినాయుడు, కుంకునూరు వీరేశ్, కోదండ, టి.వీరేశ్, లలితమ్మ, గోపాల్ ఆచారి తదితరులు అన్నారు. ఆదోని జిల్లా సాధనకు పట్టణంలోని కోట్ల కూడలి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం 26వ రోజుకు చేరింది. నాయకులు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.

◆ రిలే నిరాహారదీక్షల్లో ఫొటోగ్రాఫర్లు, డీఎస్ఎఫ్ నాయకులు కూర్చొని తమ మద్దతు తెలిపారు. నాయకులు విశ్వనాథ్, హుసేన్, సత్యనారాయణ, విరుపాక్షిస్వామి, సామ్రాట్, రమేశ్, ఇస్మాయిల్, మల్లికార్జున కూర్చొన్నారు. డీఎస్ఎఫ్ నాయకులు ఉదయ్‌కుమార్, బాలకృష్ణ, రోషన్, హుసేన్ బాషా, హర్షద్, బాషా దీక్షలో కూర్చున్నారు.

◆ పీడీఎస్‌వో ఆధ్వర్యంలో విద్యార్థినులు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. అనంతరం దీక్షా శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో రాష్ట్ర నాయకుడు తిరుమలేశ్, శివ, గిడ్డయ్య, పీవైఎల్ నాయకులు రంగస్వామి, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌వో ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన

డీఈవో బాధ్యతల స్వీకరణ

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఈవో సుధాకర్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా సుధాకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా కలెక్టర్ డా.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీఈవోను కలిసి అభినందనలు తెలిపారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి చేరేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ పద్మావతి అన్నారు. కర్నూలు ఎ-క్యాంప్‌లోని మాంటిస్సోరి పాఠశాలలో గురువారం సూపరింటెండెంట్, అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రానికి చేరుకునేలా చూడాలన్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి నంద్యాల 9, కర్నూలులో 16 కేంద్రాలను ఏర్పాట్లు చేశామని.. 6469 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని చెప్పారు. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు.

ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ పద్మావతి

ఇద్దరు నేరగాళ్లపై జిల్లా బహిష్కరణ వేటు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని శరీన్‌నగర్‌కు చెందిన కరుడుగట్టిన నేరగాళ్లు వడ్డె రామాంజనేయులు అలియాస్ వడ్డె అంజి, పఠాన్ ఇమ్రాన్‌ఖాన్‌పై జిల్లా బహిష్కరణ వేటు పడినట్లు పోలీసులు తెలిపారు. వరుసగా తీవ్ర నేరాలకు పాల్పడుతున్న వీరిపై గతంలో పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కడప జిల్లా కారాగారానికి పంపారు. అయినాసరే వీరి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ప్రతిపాదనల మేరకు వీరిని జిల్లా నుంచి బహిష్కరిస్తూ కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఉత్తర్వులు జారీ చేశారు. మరికొంత మందికి కూడా జిల్లా బహిష్కరణ విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 50-760-114ఎ, 2వ అంతస్తు, శాంసంగ్ ప్లాజా, గాయత్రీ ఎస్టేట్, గూటి రోడ్డు, కర్నూలు - 518003

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడెడి, ఎన్‌సీఎల్‌టీ బెంచ్-II చెన్నై, తేది : 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 (hereinafter referred as Company/ Lender) వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు మరియు డి.నెం. 50-760-114ఎ, 2వ అంతస్తు, శాంసంగ్ ప్లాజా, గాయత్రీ ఎస్టేట్, గూటి రోడ్డు, కర్నూలు - 518003 నందు బ్రాంచి ఆఫీసును కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు [illegible] 06 డిసెంబర్ 2025న లాంఛనాత్మక స్వాధీనం చేసుకోవడమైనది.

రుణగ్రహీత & హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం
1) యం. గోవింద రెడ్డి, తండ్రి : యం. చంద్రశేఖర్ రెడ్డి, ప్లాట్ నెం. 402, 43 అంతస్తు, సాయి బాలాజీ రెసిడెన్సీ, కర్నూలు - 518002. 2) యం. రాజేశ్వరమ్మ, భర్త : యం. చంద్రశేఖర్ రెడ్డి, హెచ్.నెం. 7-322-1, [illegible] కర్నూలు - 518222. 3) కె. [illegible] వెంకటేశ్వరరెడ్డి, హెచ్.నెం. 77-112-బి-3-3-యం, [illegible], కర్నూలు - 518003	రుణ ఖాతా నెం. KURN4TF2307310007 ద్వారా రూ. 26,20,326/- [illegible] తేది : 28-06-2025.

[illegible]

ప్రదేశం : కర్నూలు
తేది : 06-12-2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వాహనం అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం

సిద్ధప్ప (పాత చిత్రం)

హొళగుంద, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో పాత పోలీసు స్టేషన్ పక్కన ఉన్న కొర్చే వంక మురుగు కాల్వ వద్ద గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. 'హొళగుందలోని అయోధ్యనగర్ కాలనీకి చెందిన రొడ్డె సిద్ధప్ప (45) హమాలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. బస్టాండు నుంచి పని నిమిత్తం ద్విచక్రవాహనంపై బయలుదేరారు. కొర్చేవంక సమీపానికి రాగానే వాహనం అదుపుతప్పి వంకలో పడిపోయింది. దీంతో ఆయన తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆలూరుకు తరలించారు. మృతుడికి భార్య రొడ్డె సిద్ధమ్మ, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తెకు గతేడాది వివాహం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హొళగుంద ఎస్సై దిలిప్‌కుమార్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వంక మలుపుపై రక్షణ గోడలు, పూర్తిగా కల్వర్టు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

చంద్రకళ (పాత చిత్రం)

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగర పరిధిలోని బి.తాండ్రపాడులో ఉన్న ప్రభుత్వ డైట్ కళాశాలలో మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థిని జి.చంద్రకళ (18) వసతిగృహంలో ఉరేసుకుని మృతి చెందిన ఘటన గురువారం కలకలం సృష్టించింది. అధ్యాపకులు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా మిడుతూరు మండలం చింతలపల్లె గ్రామానికి చెందిన గొల్లవారి ఆదినారాయణ కుమార్తె చంద్రకళ డైట్ ప్రవేశ పరీక్ష రాయగా కృష్ణా జిల్లాలోని అంగలూరు డైట్ కళాశాలలో సీటు వచ్చింది. అక్కడి నుంచి రెండు నెలల కిందట తాండ్రపాడు డైట్ కళాశాలకు వచ్చింది. ఇక్కడికి వచ్చినప్పటి నుంచి ఆమె ఎవరితోనూ సరిగా మాట్లాడేది కాదని అధ్యాపకులు చెబుతున్నారు. ఈ క్రమంలో గురువారం కళాశాల క్యాంపస్‌లోనే ఉన్న వసతిగృహంలోని 16వ నంబరు గదిలో కిటికీకి చున్నీతో ఉరేసుకున్న స్థితిలో ఆమెను గుర్తించినట్లు తెలిపారు. వెంటనే ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ వైద్యం అందిస్తుండగానే మృతి చెందినట్లు తమకు సమాచారం వచ్చిందని అధ్యాపకులు వివరించారు. విద్యార్థిని మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మానసిక స్థితి సరిలేని యువకుడు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గంజహళ్లి గ్రామంలో గురువారం జరిగింది. శిక్షణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బోయ రమేష్(33)కు భార్య కృష్ణవేణి, కుమార్తె ఉన్నారు. వీరు ఎమ్మిగనూరులో నివాసముంటున్నారు. రమేష్‌కు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో కొన్ని నెలల క్రితం స్వగ్రామం గంజహళ్లికి చేరుకున్నాడు. తల్లిదండ్రుల వద్దే ఉంటూ నిత్యం ఆలయాల్లో పూజలు చేస్తూ తిరుగుతున్నాడు. బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. మృతుడి తల్లి సుంకులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు శిక్షణ ఎస్సై పేర్కొన్నారు.

కేసు నమోదు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: రైలులో బాలురను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం నంద్యాల స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించినట్లు ఆర్పీఎఫ్ సీఐ రవీంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరుగురు బాలురను రైలులో అక్రమంగా తరలిస్తున్నవారిని అదుపులోకి తీసుకొన్నట్లు చెప్పారు. పిల్లలను పట్టణంలోని చిల్డ్రన్‌హోంకు తరలించారు. అక్రమ రవాణాదారులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎక్సైజ్ శాఖలో రచ్చకెక్కిన విభేదాలు

☛ మద్యం దుకాణం మూసి వ్యాపారి నిరసన

ఈనాడు, కర్నూలు, బేతంచెర్ల, డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా ఎక్సైజ్‌శాఖలో మద్యం వ్యాపారులు, అధికారుల మధ్య విభేదాలు పతాకస్థాయికి చేరాయి. ఎక్సైజ్ అధికారుల వైఖరికి నిరసనగా బేతంచెర్లలోని కాకతీయ వైన్స్ దుకాణాన్ని దాని యజమాని ఉన్నం చంద్రశేఖర్ గురువారం మూసివేయడం ఎక్సైజ్ వర్గాల్లో కలకలం రేపింది. బేతంచెర్లలో బార్ తీసుకోవాలని నలుగురు ఎక్సైజ్ ఉద్యోగులను తన దుకాణం దగ్గరకు పంపారని, తనకు మద్యం దుకాణం చాలని, బార్ నిర్వహించలేనని చెబుతున్నా వినిపించుకోకుండా ఒత్తిడి చేశారని దీంతో రూ.5లక్షల డీడీ ఎక్సైజ్ వారికి ఇచ్చానని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఆగస్టు నెలలో రూ.5లక్షలు ఇచ్చి బార్ పెట్టుకోకుండా వదిలేయడంతో తాను నష్టపోవాల్సి వచ్చిందని పేర్కొంటున్నారు. ఆ మొత్తం చెల్లించి నాలుగు నెలలు కూడా పూర్తికాకుండానే మళ్లీ మరో రూ.5లక్షలు మామూలు అడుగుతున్నారని బాధితుడు వాపోతున్నాడు.

దుకాణం ముందు నిరసన తెలుపుతున్న చంద్రశేఖర్

బెల్టు దుకాణాలపై దాడులు

డోన్ ఎక్సైజ్ అధికారులు బుధవారం కొన్ని బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించారు. వారి దగ్గర నుంచి కొన్ని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ మూడు బెల్టు దుకాణాల్లో దొరికిన మద్యం బాటిళ్లు బేతంచెర్లలోని కాకతీయ వైన్స్‌లో కొనుగోలు చేసినవేనని నిర్ధారణ అయ్యింది. దీంతో బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్నందుకు దుకాణ లైసెన్సును రద్దు చేస్తామని ఆయనపై ఎక్సైజ్ అధికారులు ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారు - వరలక్ష్మి, ఎక్సైజ్ సీఐ, డోన్

ఉన్నం చంద్రశేఖర్ అధికారిక లైసెన్స్ దుకాణాదారుడు కాదు. కొంత మందితో కలిసి గుడ్‌విల్‌కు తీసుకుని దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. హెచ్.కొట్టాలలో ఈనెల 10న బెల్టు దుకాణాల్లో దాడులు చేసి నలుగురిపై కేసులు నమోదు చేశాం. కేసులు నమోదు చేయకుండా విడిచిపెట్టాలని చంద్రశేఖర్ కోరారు. దానికి నిరాకరించడంతో డబ్బు డిమాండు చేస్తున్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

TO LET

COMMERCIAL

కర్నూలు బళ్లారి చౌరస్తాలో యమహా షోరూం పైన 1250 అడుగుల స్థలం ఆఫీసులు, ఫైనాన్స్ కంపెనీలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 77995 09982, 99891 22563.

JOBS

Wanted Male Academic Principals qulification any Degree/ P.G, Salary: 25000/- to 30,000/- Having Experience in Educational Sector will be preferable, Age limit: 30 to 45 years. Working Location: Kurnool. Contact: 92487 33342.

కర్నూలులోని ప్రముఖ మహిళా కళాశాల హాస్టల్ నందు ఉండి పనిచేయుటకు లేడీ హాస్టల్ వార్డెన్స్ కావలెను. భోజన &వసతి సౌకర్యం కల్పించబడును. అనుభవంగలవారికి ప్రాధాన్యత. ✆ 89192 34655.

ప్రముఖ SML షోరూంలో మండలాల వారిగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్ కావలెను. కర్నూలు. సం||.7075184999, 9059855449.

FACULTY/ TEACHERS

Wanted Maths Teacher to teach 8th to 10th in CBSE School at Jadcherla. Please Contact ✆ 94904 10009, 99853 46485.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఆస్పరి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకుడు అంజనయ్య, హనుమంతు, రంగన్న, పాండు, గోపాల్, శేకర్, వీరేంద్ర పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

గూళ్యం (హాలహర్వి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. గూళ్యం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. గాదిలింగేశ్వరస్వామి దర్శనం చేసుకొని, రథోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, మారుతి, ప్రకాశ్, పూజారి మల్లన్న, ప్రహ్లదరెడ్డి, రాజశేఖర్‌గౌడు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా రంగన్న

మద్దికెర, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడిగా రంగన్నను ఎన్నుకున్నారు. పెరవలిలో గురువారం నిర్వహించిన సమావేశంలో జిల్లా నాయకులు యెహోషువా, బాబు సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా రంగన్న, మండల ప్రధాన కార్యదర్శిగా పాండు, గౌరవాధ్యక్షుడిగా నారాయణస్వామి, జిల్లా కార్యదర్శిగా ఎంజీ నాగరాజు, మహిళా కార్యదర్శిగా సరస్వతిని ఎన్నుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

హొళగుంద: ?: హొళగుంద నుంచి హొన్నూరు క్యాంపునకు వెళ్లే మార్గంలో ఉన్న చేతిపంపునకు మరమ్మతు చేయాలి. - **అయ్యప్ప స్వామి, హొళగుంద**

✔: సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం - **చక్రవర్తి, డిప్యూటీ ఎంపీడీవో హొళగుంద**

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని ఎరువుల దుకాణాల ప్రాంతంలో పాత గౌరీగోపాల్ ఆస్పత్రి పక్క వీధి ముఖద్వారంలో మురుగు కాల్వపై సగం సీసీ కల్వర్టు లేదు. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. - **చంద్రశేఖర్, ఆదోని**

✔: ఆ ప్రాంతంలో పర్యటించి సమస్య పరిష్కరిస్తాం. - **నాసిర్‌హుసేన్, ఇన్‌ఛార్జి కమిషనర్, ఆదోని పురపాలక సంఘం**

ఆస్పరి, న్యూస్‌టుడే:?:తొగలగల్లు నుంచి తంగరడోణ వరకు రహదారి గుంతలతో అధ్వానంగా ఉంది. మా గ్రామానికి కనీసం 108, 104 వాహనాలు రావడంలేదు. - **కృష్ణ, మాజీ సర్పంచి, తొగలగల్లు**

✔: గతంలో రహదారి కోసం నిధులు మంజూరయ్యాయి. పనులు చేయలేదు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - **వెంకటేశ్వర్లు, పీఆర్ఏఈ, ఆస్పరి**

అగ్రహారం (మద్దికెర): ?:అగ్రహారం ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి తీర్చాలి. - **శ్రీనివాసులు, అగ్రహారం**

✔:పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. - **విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, అగ్రహారం**

ఆలూరు గ్రామీణం:?: కురవళ్లిలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు సీసీ రహదారులపై నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **తిక్కన్న, కురవళ్లి**

✔:కాల్వల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి నివేదించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. - **రమేష్, పంచాయతీ కార్యదర్శి**

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాయలసీమ పరిధిలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ అన్నారు. గురువారం ఆలూరుకు వచ్చిన ఆయనను తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి దంపతులు సన్మానించారు. కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, సీఐ రవిశంకర్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, ఎస్సైలు మన్మథ విజయ్, దిలీప్‌కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించండి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదోని ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. సైబర్ నేరాలు, మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ మర్రిపాటి హేమలత, డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్‌బాబు, ఒకటో పట్టణ సీఐ శ్రీరామ్, ఎస్సై సమీర్‌బాషా ఉన్నారు.

భూములు ఇనాం.. పథకాలు ఎగనామం

★ అందని రుణాలు.. అమ్ముదామన్నా కొనరు

★ గత ప్రభుత్వ నిర్వాకంతో అన్నదాతలకు అష్టకష్టాలు

భూములున్నాయి.. శ్రమించి సేద్యం చేస్తున్నారు.. బ్యాంకుల నుంచి రుణాలు మాత్రం అందడం లేదు. అత్యవసరానికి అమ్ముకోనూ లేరు. గత వైకాపా ప్రభుత్వం చేపట్టిన రీసర్వే, గత అధికారులు చేసిన పొరపాట్ల వల్ల వారసత్వ, కొనుగోలు చేసిన భూములన్నీ ఇనాం జాబితాలోకి చేరాయి. వాటిని మార్చాలని ప్రభుత్వ అధికారులు.. నాయకుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా నేటికీ అవి మారలేదు. చిప్పగిరి మండలంలోని పలు పలు గ్రామాలదీ ఇదే పరిస్థితి. గ్రామాల రైతులు ఈనాడు- ఈటీవీతో తమ గోడు వెళ్లబోసుకున్నారు.

– న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణం, చిప్పగిరి

చిప్పగిరి మండలం తిమ్మాపురం గ్రామంలో మొత్తం 284 మందికి చెందిన భూములన్నీ రీ-సర్వే వల్ల ఇనాం భూములుగా మారిపోయాయి. దీంతో వారి అవస్థలుచెప్పరానివి. వీటిని మార్చాలంటూ అధికారులకు, నాయకులకు విన్నవించారు. అయినా వీరి సమస్య తీరలేదు.

● బెస్త భీమన్నకు ల్యాండ్‌సీలింగ్ ద్వారా 2.42 ఎకరాల భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది. వ్యవసాయం చేసుకొని, బ్యాంకులో రుణం సైతం తీసుకున్నారు. అలాంటిది ఇప్పుడు ఇనాంగా మారిపోయింది. అది తెలియక అడంగల్ తీసుకొని బ్యాంకుకు వెళ్తే.. ఇది ఇనాం భూమిగా ఉందని, దీన్ని నవీకరించడం కుదరదని, తీసుకున్న రుణం చెల్లించాలని బ్యాంకు వారు చెప్పారు. ఏం చేయాలో దిక్కుతోచక అవస్థలు పడ్డారు.

సమస్య ఎప్పటికి తీరేనో..

మాకు వారసత్వంగా వచ్చిన భూములు మారిపోయాయి. కొన్ని అవసరాలకు అమ్ముకోవాలన్నా.. కొనేందుకు ఎవరూ ముందుకు రావడంలేదు. ఈ సమస్య ఎప్పటికి తీరుతుందోమరి. మూడేళ్లుగా మా అవస్థలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడంలేదు. వీఆర్వో, తహసీల్దారులకు చాలా సార్లు విన్నవించాం. వారేమో అన్ని తయారు చేసి ప్రభుత్వానికి నివేదించామని చెబుతున్నారు. తమకేమో సమస్య పరిష్కారం కాలేదు.

● ఈ విషయమై తహసీల్దారు ఇజాజ్ అహ్మద్‌తో ప్రస్తావించగా.. కొన్ని సాంకేతిక కారణాల వల్ల భూములన్నీ ఇనాం భూములుగా మారిపోయాయి. బ్యాంకుల్లో రుణాల రెన్యువల్ కోసం వచ్చే వారికి ధ్రువపరుస్తూ ఇస్తున్నాం. ఈ సమస్యలపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని వెల్లడించారు.

● బెనికే రంగమ్మ, నారాయణస్వామి దంపతుల స్వగ్రామం తిమ్మాపురం. బెనికే రంగమ్మ పేరిట గ్రామంలో పాత సర్వే నంబర్ 99, ఎల్‌పీ నెంబర్ 456లో 1.805 ఎకరాలు, మరో సర్వే నెంబర్‌లో 2.05 ఎకరాల భూమి ఉంది. గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కారణంగా అదంతా ఇనాం భూమిగా మారిపోయింది. ఆమె అనారోగ్యానికి గురై చాలా ఇబ్బందులు పడ్డారు. ఆ సమయంలో బ్యాంకులో రుణం ఇవ్వలేదు. అమ్ముదామంటే కొనేందుకు ఎవరూ ముందుకు రాలేదు. బయట అప్పుచేసి భార్యకు చికిత్స చేయించానని భర్త నారాయణస్వామి వెల్లడించారు. అప్పుల వారు ఒత్తిడితో ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు.

మరికొందరు..

● కావలి అంజినయ్యకు సర్వే నంబర్ 82ఏలో తన వాటాకు వచ్చిన 1.05 ఎకరాల భూమి ఉంది. అన్నదమ్ములందరికీ వారసత్వంగా వచ్చిన భూములను పంచుకున్నారు. ఎవరికి వారు వారి వాటాకు వచ్చిన భూములను సాగుచేసుకుంటున్నారు. ప్రస్తుతం అన్నదమ్ముల భూమంతా మారిపోయింది.

● తలారి గోవిందు స్వగ్రామం తిమ్మాపురం. 112ఏలో 2.12 ఎకరాల భూమి ఉంది. ఇది తాత ముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చింది. అలాంటి భూమి ప్రస్తుతం ప్రభుత్వ భూమిగా మారిపోయింది.

పొదుపు సంఘాలను మోసగించిన వ్యక్తిపై కేసు

ఆదోని నేరవార్తలు, గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం మాంత్రికి గ్రామానికి చెందిన పొదుపు మహిళల రుణాలకు సంబంధించిన డబ్బును బ్యాంకులో చెల్లించకుండా సొంతానికి వినియోగించుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రామానికి చెందిన మాజీ వీవోఏ నాగరాజు అలియాస్ నగేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దతుంబళం ఎస్సై మల్లికార్జున తెలిపారు. పొదుపు రుణాలకు సంబంధించిన డబ్బులు బ్యాంకులో చెల్లించకుండా కొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఈ నెల 11న 'ఈనాడు'లో ప్రచురితమైన 'వెలుగులో కమ్ముకున్న చీకట్లు' అనే కథనానికి పోలీసులు స్పందించి విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన యూన్సీ పొదుపు సంఘానికి సంబంధించిన పొదుపు మహిళలు 2018 సంవత్సరంలో రుణాలు తీసుకున్నారన్నారు. ఆ రుణాలకు సంబంధించి నెల నెలా బ్యాంకులో జమ చేయాలని అప్పట్లో పనిచేస్తున్న వీవోఏ నాగరాజుకు పొదుపు మహిళలు డబ్బులు చెల్లించగా.. ఆ డబ్బులు బ్యాంకులో జమ చేయకుండా సుమారు రూ.3.72 లక్షలు మోసం చేశాడని పొదుపు గ్రూపు లీడరు గిరిజమ్మ ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్పందనకు వందనం

చిన్నారుల పరిస్థితిపై ఆరా

చిన్నారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సుదర్శనం

తెర్నేకల్ (దేవనకొండ) న్యూస్‌టుడే: తాత మృతితో అనాథలుగా మారిన చిన్నారులను వసతిగృహంలో చేరుస్తామని తహసీల్దారు సుదర్శనం అన్నారు. గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'నా అనేవారు దూరమై.. ఒంటరితనం చేరువై' అనే కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని తెర్నేకల్ గ్రామంలోని చిన్నారులను తహసీల్దారు సుదర్శనం పరామర్శించారు. ఆర్డీవో భరత్‌నాయక్ ఆదేశాల మేరకు చిన్నారుల సంక్షేమం కోసం వసతి గృహంలో చేర్పిస్తామన్నారు. సందీప్ పదో తరగతి, మమత ఎనిమిదో తరగతి స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. కార్యక్రమంలో సర్పంచి అరుణ్, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

పల్లెకు పోదాం.. జాతర చూద్దాం

ఒకప్పుడు జాతరంటే.. పల్లెలు ఎడ్ల బండ్లపైనే కదిలొచ్చేవి. ప్రస్తుత ఆధునిక సమాజంలో ఇంటింటికీ ద్విచక్ర వాహనం తప్పనిసరిగా మారింది. కార్లు సైతం సాధారణం అయ్యాయి. ఆటోలు, ఇతర వాహనాలకు లెక్కేలేదు. ఇలాంటి తరుణంలో ఎడ్ల బండ్లపై జాతరకు వెళ్లడం అరుదుగా మారింది. తాజాగా హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో గాదిలింగేశ్వరస్వామి పూల రథోత్సవం జరుగుతోంది. సిద్ధాపురం గ్రామానికి చెందిన భక్తులు జాతర తిలకిచేందుకు వెళ్తుండటంతో పాతరోజులు గుర్తుకొచ్చాయని పలువురు ఆసక్తిగా తిలకించారు. కర్ణాటక రాష్ట్రంలోని బసరకోడు, హడ్లిగి గ్రామాల వారు సైతం ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా భారీగా తరలివచ్చారు. – **న్యూస్‌టుడే, హాలహర్వి**

పాత భవనానికి కొత్త పూతలు

మద్దికెరలోని ఈ భవనానికి రూ.లక్షలు వెచ్చించి మరమ్మతులు చేపట్టినా.. నిరుపయోగంగానే మిగిలింది. గతంలో ఎస్సీ వసతి గృహానికి కొత్త భవనం నిర్మించారు. శిథిలం కావడంతో పంచాయతీ నిధులు వెచ్చించి మరమ్మతు చేయించారు. ఇందులో కొంత కాలం తహసీల్దారు కార్యాలయం నిర్వహించారు. కొత్త భవనం నిర్మించడంతో కార్యాలయాన్ని అందులోకి మార్చారు. గత పంచాయతీ పాలకవర్గం రూ.8 లక్షలు వెచ్చించి మరమ్మతు చేయించారు. నిధులు ఖర్చయ్యాయి తప్ప ఉపయోగం లేకుండాపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు, పాలకులు దీనిపై దృష్టిసారించాలని కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, మద్దికెర**

చెప్పినా వినరు.. ప్రమాదాలు కనరు

రైలు వచ్చే సమయంలో గేటు వేసినప్పుడు అవతలి వైపునకు వెళ్లకూడదని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని రైల్వే పోలీసులు ఎంత అవగాహన కల్పిస్తున్నా కొందరు పట్టించుకోవడం లేదు. ప్రమాదకరంగా గేటును దాటుతున్నారు. ఇటీవల ఆదోని పట్టణంలోని డీఎస్పీ బంగ్లా సమీపంలో వేసిన రైల్వే గేటు నుంచి వాహనచోదకులు అవతలి వైపునకు వెళ్లారు. సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– **న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు**

వంతెన శిథిలం.. రాకపోకలు కష్టం

చిప్పగిరి మండలం, నేమకల్లు నుంచి తిమ్మాపురానికి వెళ్లే మార్గంలో ఏబీసీ కాలువపై 1977లో నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెన ఇరువైపుల రక్షణ గోడలు కూలిపోయి ఇనుప కడ్డీలు తేలాయి. భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. రాత్రి వేళల్లో ప్రయాణం మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. ఇరుకు వంతెనను వెడల్పు చేసి రక్షణ గోడలు నిర్మించాలని తిమ్మాపురం గ్రామస్థులు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, చిప్పగిరి, ఆలూరు గ్రామీణం**

సంక్షిప్త సమాచారం

హాలహర్వి, న్యూస్‌టుడే: గూళ్యం గాదిలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. గురువారం ఆయన స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానికులతో కలిసి పూల రథోత్సవంలో పాల్గొన్నారు.

కామినహాల్ (హాలహర్వి), న్యూస్‌టుడే: ప్రణాళికతో విద్యార్థులకు బోధించాలని ఎంఈవో ఈరన్న సూచించారు. కామినహాల్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు.

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని దారాశ్రీ పరిశ్రమలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని గురువారం సీసీఐ విభాగానికి చెందిన విజిలెన్స్ బృందాలు తనిఖీ చేశాయి.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులకు ప్రకటించిన పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండు చేశారు. పత్తికొండ పట్టణంలోని ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో గురువారం పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేష్‌రెడ్డి, రంగారెడ్డి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: గోవర్ధనగిరి గ్రామంలోని కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో ఈనెల 14న నిర్వహించే హిందూ సమ్మేళానికి ప్రతి ఒక్క హిందువు తరలొచ్చి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయోజక్ కన్వీనర్ కళ్లె భాస్కరయ్య, ముక్కర రంగడు కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కరివేముల (దేవనకొండ) న్యూస్‌టుడే: మండలంలోని కరివేముల గ్రామ సమీపంలో గురువారం మనోజ్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ద్విచక్రవాహనంపై గ్రామానికి సాయంత్రం వస్తుండగా మంచు వాతావరణంలో ఎద్దులబండిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలైయ్యాడు. క్షతగాత్రుడిని కర్నూలు ఆస్పత్రికి తరలించారు.

జూదరులపై కేసు నమోదు

ఆర్ఎస్ పెండేకల్లు(తుగ్గలి), న్యూస్‌టుడే: ఆర్ఎస్ పెండేకల్లు గ్రామ శివారులో జూదం స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. అదే గ్రామానికి చెందిన ఆరుమంది జూదరుల పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.5470 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తుగ్గలి ఎస్సై బాలనరసింహులు తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక పోలీసుస్టేషన్ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను ఎస్సై నరేష్ స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా రూ.20 వేలు విలువచేసే 113 మద్యం సీసాలను గోవర్ధనగిరి గ్రామానికి ఆటోలో తరలిస్తుండగా మార్గమధ్యలో పట్టుకున్నారు. సమీర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఆటోను, మద్యం సీసాలను వెల్దుర్తి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

ఆదోని జిల్లా ఏర్పాటు చేయాల్సిందే

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమానికి ముందుకు రావాలని ఐకాస సభ్యులు భూపేష్, కత్తి రామంజనేయులు, ఏబీసీ ఆయకట్టు కమిటీ ఛైర్మన్ కిష్టప్ప రాంభీం నాయుడు అన్నారు. ఆలూరులోని వాసవి కల్యాణ మండపంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆదోని జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ అశోక్, భాస్కర్, వరుణ్, రామంజనేయులు, రామకృష్ణ, శివకృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరులో నినాదాలు చేస్తున్న జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు

పెద్దతుంబళం మండలం ఏర్పాటుకు తీర్మానం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు పలు విధులాగా కార్యక్రమాలు చేపడుతున్నారు. మండలంలోని కుప్పగల్, బల్లెకల్, గణేకల్, జాలిమంచి, దొడ్డనగేరి తదితర గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులను కలిసి మండలం ఏర్పాటుపై చర్చించారు. సర్పంచుల నుంచి తీర్మానాలు తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామాల నాయకులు షరీఫ్, సూర్పరాజు, కౌలుట్ల, వీరాజు తదితరులు పాల్గొన్నారు.

తీర్మానం కాపీలు చూపుతున్న సర్పంచులు

విలీన గ్రామాల నాయకుల నిరసన

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటు కానున్న పెద్దహరివాణం మండలంలో తమ గ్రామాలను విలీనం చేయొద్దని గ్రామాల నాయకులు, ప్రజలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి, వినతి పత్రం అందజేశారు. పెద్దహరివాణం మండలంలో తమ 16 గ్రామాలను విలీనం చేయొద్దని, ఆదోనిలోనే కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు రామస్వామి, విరుపాక్షి, మల్లికార్జున, లోకనాథరెడ్డి, షణ్ముక తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

వాహనదారులు వేగం నియంత్రించాలి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని 167వ జాతీయ రహదారి అధికారికంగా పూర్తికాలేదని, వాహనదారులు వేగాన్ని నియంత్రించాలని ఎమ్మెల్యే పార్థసారథి సూచించారు. బైపాస్‌పై గురువారం జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. వేగ నిరోధకాలు, హెచ్చరిక సూచికలు, రేడియం స్టిక్కర్లు తదితరాలు అమర్చాల్సి ఉందన్నారు.

అగ్నిప్రమాదాలు జరగడం దురదృష్టకరం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో పత్తి పరిశ్రమల్లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతుండటం దురదృష్టకరమని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. అగ్నిప్రమాదం జరిగిన ఎన్‌డీబీఎల్ పత్తి పరిశ్రమను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దారు రమేశ్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ విజయ్‌కృష్ణ, సహాయ కార్యదర్శి శాంతకుమార్, నాయకులు చంద్ర, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం

మదిరెలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అంజినమ్మ

మదిరె (ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: బాల్యవివాహలను అందరం కలిసి అరికడదామని ఆదోని ఐసీడీఎస్ పర్యవేక్షురాలు అంజినమ్మ అన్నారు. ఆదోని మండలం మదిరె గ్రామంలో గురువారం బాల్య వివాహలపై అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, అయాలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ తీరుకు నిరసనగా రైతుల ధర్నా

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోనిలోని జయంతి పరిశ్రమలో గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. నాణ్యత పేరుతో పత్తిని కొనుగోలు చేయకుండా తిరిగి పంపడం సరికాదన్నారు. సీసీఐ నిబంధనలను సడలించి పత్తిని కొనుగోలు చేయాలని డిమాండు చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రోజూ పది వాహనాల పత్తిని కొనుగోలు చేయకుండా వెనక్కి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ అధికారులు నాణ్యత పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి పత్తి రైతులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, నాయకులు హనుమంతరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

వైభవంగా గాదిలింగేశ్వరుడి పూల రథోత్సవం

ముందుకు సాగుతున్న రథం...

గూళ్యం (హాలహర్వి), న్యూస్‌టుడే: ఆంధ్ర- కర్ణాటక రాష్ట్రాల ఇలవేల్పుగా కొలిచే గూళ్యం గాదిలింగేశ్వరస్వామి పూల రథోత్సవం గురువారం వైభవంగా సాగింది. స్వామికి ఉదయాన్నే వేదవతి నది నుంచి ప్రత్యేక జలంతో జలాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి వంటి విశేష పూజలు నిర్వహించారు. 15 రోజులుగా స్వామి జీవిత చరిత్ర ప్రవచనం ద్వారా వినిపించారు. చివరి రోజు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారి రథానికి కొన్ని రూ.లక్షల విలువ చేసే పూలతో అలంకరించారు. అనంతరం స్వామి పూల రథోత్సవం భక్తజన సందోహం నడుమ ముందుకు సాగింది. దేవాదాయ శాఖ అధికారులు భక్తులకు ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

బైపాస్ రహదారిపై ప్రమాదం

బోల్తాపడిన కారు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ఇటీవల పూర్తయిన జాతీయ బైపాస్ రహదారిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్రగాయాలైనట్లు ట్రాఫిక్ సీఐ అబ్దుల్‌గౌస్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం తుమకూరుకు చెందిన దొరెప్ప, శ్వేత, మన్విత, మితెన కారులో ఎమ్మిగనూరు వైపు నుంచి కొత్తగా నిర్మించిన బైపాస్ రోడ్డుపై వెళ్తుండగా.. ఎదురుగా పత్తిలోడుతో వస్తున్న ట్రాక్టరును ఢీకొని, బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఈరప్పతో పాటు కారులో ఉన్న పై నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. గుర్తించిన స్థానికులు చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స చేయించుకున్న కర్ణాటక వాసులు మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో బళ్లారికి వెళ్లారు. ఈరప్ప పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

భవనం సిద్ధం.. బోధనే ఆలస్యం

★ జూనియర్ కళాశాల ప్రారంభానికి ఎదురుచూపులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదోని పట్టణంలో మైనారిటీ బాలికల ఉన్నత చదువులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉన్నత చదువులు అందించాలన్న లక్ష్యంతో ఆదోని ప్రభుత్వ మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టింది. కళాశాలకు స్థలం సైతం కేటాయించి, భవనం సైతం నిర్మించింది. నిర్మాణం పూర్తయినా ఇంతవరకు కళాశాలను మాత్రం ప్రారంభించలేదు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. నేటికీ విద్యాభ్యాసం కోసం ఆటంకాలు తప్పడం లేదు. వచ్చే విద్యా సంవత్సరంలోనైనా కళాశాల ప్రారంభమయ్యేనా అంటూ బాలికలు ఎదురు చూస్తున్నారు.

ప్రారంభానికి నోచుకోని మైనారిటీ బాలికల జూనియర్ కళాశాల భవనం

రూ.1.60 కోట్ల నిధులతో..

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని టీజీఎల్ కాలనీలో దాదాపు రూ.1.60 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మైనారిటీ బాలికల జూనియర్ కళాశాల(ఉర్దూ మీడియం) భవనాన్ని రెండేళ్ల కిందట మంజూరు చేశారు. ఈ భవనం నిర్మాణానిన పూర్తి చేశారు. విద్యార్థినుల కోసం 4 తరగతి గదులు, స్టాఫ్ గదులు 2, ప్రిన్సిపల్, ప్రయోగశాల గదులను నిర్మించారు. భవన నిర్మాణంతో పాటు విద్యుదీకరణ, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు వంటి పరికరాలు సైతం అమర్చారు.

వందల మంది విద్యార్థులకు ఉపయోగం

మైనారిటీ బాలికల జూనియర్ కళాశాల భవనంలో సుమారు 300 మంది విద్యార్థినులు చదివే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ భవన నిర్మాణం పూర్తయింది. ప్రజాప్రతినిధులు స్పందించి ఈ కళాశాల ప్రారంభానికి పరిపాలన అనుమతులు తీసుకొచ్చి వచ్చే విద్యా సంవత్సరానికైనా ప్రారంభమయ్యేలా చూడాలని పురవాసులు కోరుతున్నారు. దీనిపై దృష్టిసారిస్తే.. ప్రయోజనం ఉంటుంది.

అనుమతులకు ప్రతిపాదనలు పంపాం

- సబిహా పర్వీన్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి, కర్నూలు

ఆదోని పట్టణం టీజీఎల్ కాలనీలో ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల(ఉర్దూ మీడియం) భవనాన్ని ప్రారంభించాలని అనుమతులు కోసం రాష్ట్ర ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. అక్కడి నుంచి పరిపాలన అనుమతులు రాగానే కళాశాలను ప్రారంభిస్తాం. అన్ని సౌకర్యాలు ఉన్నాయి. బోధన చేపట్టేందుకు అన్నీ సిద్ధంగా ఉన్నాయి.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

చలానాలు రద్దు చేయాలని డిమాండ్

కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఆటో నాయకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆటో కార్మికులను వేధింపులకు గురి చేసేలా వేసిన చలానాలను తక్షణమే రద్దు చేయాలని ఆటో కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు రాముడు డిమాండు చేశారు. పట్టణంలో గురువారం ఆటో కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులను పదే పదే వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పోలీసుల చలానాలతో వేల మంది తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. కార్మికుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్, బడేసాబ్, రంగస్వామి, సురేష్, రాజు పాల్గొన్నారు.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.7,893

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.7,893 మధ్యస్థ, కనిష్ఠ ధర రూ.5,100 చొప్పున వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,961 మధ్యస్థ ధర రూ.5,790 కనిష్ఠ ధర రూ.5,780 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సాయినగర్‌లో ఓ విద్యుత్తు స్తంభానికి వీధి దీపం లేక చీకటిలో అవస్థలు పడుతున్నాం. - **లక్ష్మన్న, కాలనీవాసి**

✔: కొత్త వీధి దీపం ఏర్పాటు చేయిస్తాం. **-నీరజ, డీఈఈ**

?: ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో కొందరు డబ్బాలు వేసి ఆక్రమణకు పాల్పడుతున్నారు. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - **సుంకన్న, స్థానికుడు**

?: గాయత్రిసర్కిల్ రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ద్విచక్రవాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. **-హరి**

✔: ఆసుపత్రి సమీపంలోని ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. గుంతల రహదారికి మరమ్మతులు చేయిస్తాం. - **గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

నందవరం, న్యూస్‌టుడే: ?: నదికైరవాడి గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. మురుగు కాల్వలను శుభ్రం చేయించండి. - **చాంద్ బాషా, నదికైరవాడి**

✔: సంబంధిత అధికారులకు తెలియజేసి, కాలువలు శుభ్రం చేయిస్తాం. **-పుల్లయ్య, ఎంపీడీవో, నందవరం మండలం**

ఆదోని జిల్లా కోసం కొనసాగుతున్న దీక్షలు

ఎమ్మిగనూరు: వెనుకబడిన పశ్చిమ ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే ఆదోనిని జిల్లా కేంద్రంగా చేయాలని ఆదోని జిల్లా జేఏసీ గౌరవ అధ్యక్షుడు గణేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో గురువారం రెండోరోజు దీక్షలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదోని పట్టణానికి అన్నీ అర్హతలు ఉన్నా జిల్లా ప్రకటించకపోవడం దారుణమన్నారు. ఆదోనిని జిల్లా చేస్తే అభివృద్ధి పనులకు అధికంగా నిధులు మంజూరు అవుతాయన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాడతాయని వివరించారు. దీక్షకు విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్‌నాయుడు, ఉదయ్, రఘు, ఖాజా, కృష్ణ, ఆఫ్రిది, పీజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్, సీపీఐ ఎంఎల్‌న్యూ డెమోక్రసీ నాయకులు రాజు, సీపీఐ ఎంఎల్ సత్యన్న, తదితరులు మద్దతు తెలిపారు.

దీక్షలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

సచివాలయాల నిర్మాణానికి భూమి పూజ

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంగులపాడు, బసలదొడ్డి గ్రామాల్లో గురువారం సచివాలయాల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అన్ని శాఖల సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పంచాయతీల అభివృద్ధి కూటమితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రమాకాంత్‌రెడ్డి, బాబురావు, నర్సిరెడ్డి, మల్లికార్జున, అంజినయ్య పాల్గొన్నారు.



గంగులపాడులో భూమి పూజ చేస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి

సంక్రాంతికి గృహయోగం

■ టిడ్కో ఇళ్లలో వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదనే లక్ష్యంతో గతంలో తెదేపా హయాంలో టిడ్కో(జీ ప్లస్ త్రీ) ఇళ్లను నిర్మించారు. వాటిని రూ.1కే రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి లబ్ధిదారులకు హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారు. 2022 సెప్టెంబర్ 23న నాటి పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పట్టణంలోని శివన్ననగర్ కాలనీలో 3,395 గృహాలకు గాను 2,500 మందికి ఇంటి తాళాలు పంపిణీ చేసినా వాటిలో కనీస మౌలిక వసతులు కల్పించలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మౌలిక వసతులపై దృష్టి సారించింది. 2026 సంక్రాంతికి వాటిని పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

శివన్ననగర్‌లో ముళ్లపొదల మధ్య ఉన్న జీ ప్లస్ త్రీ ఇళ్లు

అభివృద్ధి వైపు అడుగులు

జీ ప్లస్ త్రీ ఇళ్లలో ఉన్న ముళ్లపొదలను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా కిటికీలకు మరమ్మతులు, పార్కులో ఉన్న ముళ్లపొదలు, మట్టి తొలగింపు పనులు చేస్తున్నారు. పగుళ్లు ఇచ్చిన రోడ్లకు సైతం బాగు చేస్తున్నారు. డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీలో తాగునీటి కోసం ప్రత్యేకంగా బోర్లు వేసి సంపులోకి పంపింగ్ చేసి పైపులైన్ ద్వారా ఇళ్లకు అందించనున్నారు. వీధి దీపాల ఏర్పాటు పనులు చేస్తున్నారు. ఇళ్ల చుట్టూ ఉన్న ముళ్లపొదలను తొలగించనున్నారు.

పండగకు పంపిణీ చేస్తాం

– గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

లబ్ధిదారుల్లో 2 వేల మందికి గతంలో తాళాలు పంపిణీ చేశారు. అయితే కాలనీలో విద్యుత్తు, తాగునీటి సౌకర్యాలు కల్పించలేదు. ప్రస్తుతం తాగునీరు, విద్యుత్తు, ఇతర వసతులు కల్పించేందుకు శ్రీకారం చుట్టాం. మరమ్మతు పనులపై దృష్టి సారించాం. సంక్రాంతికి లబ్ధిదారులతో కొత్త ఇళ్లలోకి గృహప్రవేశాలు చేయిస్తాం.

సీసీ రహదారులు:	8.7 కి.మీ
మురుగు కాల్వలు:	2.65 కి.మీ
వాటర్ సప్లై కాలువలు:	3.9 కి.మీ
మొత్తం నిర్మాణాలు:	10 లక్షల చ.అ

మొత్తం మంజూరు చేసిన ఇళ్లు

క్యాటగిరి-1(300 చ.అ):	3792
క్యాటగిరి-2(375 చ.అ):	192
క్యాటగిరి-3(430 చ.అ):	288

ప్రస్తుత పరిస్థితి ఇది

ఖాళీగా ఉన్నవి:	139
రిజిస్ట్రేషన్ పూర్తయినవి:	3692
పంపిణీ చేసినవి:	1920

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

ఎమ్మిగనూరు: కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఏసేపు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వ్యవసాయంలో పూర్తిగా నష్టపోయిన రైతులను ఆదుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఏసేపు ధ్వజమెత్తారు. ఎమ్మిగనూరు పట్టణంలో గురువారం రైతుకూలీ సంఘం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం సాయం అందిస్తామని హామీ ఇచ్చి మొండిచేయి చూపిందని విమర్శించారు.

గోనెగండ్ల: రైతులు సాగు చేసి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సీపీఐ, రైతు సంఘం నాయకులు మదిలేటినాయుడు, రంగన్న డిమాండ్ చేశారు. గురువారం గోనెగండ్లలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దారు రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. పత్తి దిగుబడులను అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ కోసం రైతులు నరకం అనుభవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీరాములు, శివ, రామాంజి, లింగన్న, సుధాకర్, సత్యనారాయణ, నరసన్న, ఓబుల్లన్న పాకీర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కడబూరు, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఏఐకేఎస్ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై తహసీల్దార్ గీతాప్రియదర్శినికి వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌యాదవ్, చంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి నిర్మాణం... తప్పని అవస్థలు

మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో నిర్మించ తలపెట్టిన సచివాలయ భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో ప్రస్తుతం సిబ్బంది పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. గత వైకాపా పాలనలో భవన నిర్మాణానికి రూ.40 లక్షలు వెచ్చించారు. కూటమి ప్రభుత్వం చొరవ చూపి నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దకడబూరు

రహదారి పనులు.. ట్రాఫిక్ చిక్కులు

పట్టణంలో ఎమ్మిగనూరు నుంచి కర్నూలు రోడ్డు వరకు 4 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేశారు. పట్టణంలో కర్నూలు కూడలి వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డుతో గురువారం ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. స్థానిక సర్కిల్ నుంచి ఎద్దుల మార్కెట్ వరకు వాహనాలు నిలిచాయి. అలాగే శ్మశానవాటిక నుంచి దాదాపు అర కిలోమీటరు వరకు వాహనాలు ఆగిపోవడంతో వాహనదారులు గంటసేపు అవస్థలు పడ్డారు. ట్రాఫిక్ సిబ్బంది వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. నిత్యం రద్దీ ఉండే ప్రదేశాల్లో రాత్రి వేళల్లో పనులు చేపడితే మేలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

దుమ్ములోంచి వెళ్లాల్సిందే

సి.బెళగల్ మండలం సంకేసుల నుంచి బ్యారేజీ ఎగువ ప్రాంతంలో ఇసుక రేవులు ఉన్నాయి. వీటి నుంచి పెద్దఎత్తున ఇసుకను తరలిస్తున్నారు. భారీ వాహనాలు, ట్రాక్టర్లతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ముడుమాల, గుండ్రేవుల ఇసుక రేవు నుంచి ఇసుకను తరలించే వాహనాల వల్ల రహదారి దెబ్బతిని దుమ్ములేస్తోంది. దీని కోసం రేవు నిర్వాహకులు కనీసం రోడ్డు తడపడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – ఈనాడు, కర్నూలు

వైభవంగా బంగారు పల్లకిసేవ

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠంలో మృత్తికా బృందావనానికి గురువారం బంగారు పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. గురువారం కావడంతో స్వామి బృందావనాన్ని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తరలి వచ్చారు. ఉదయం ప్రహ్లాదరాజుల ఉత్సవమూర్తిని వెండి సింహాసనంపై ఉంచి అర్చకులు పాదపూజ నిర్వహించారు. అనంతరం బంగారు పల్లకిలో ఉంచి శ్రీమఠం ప్రాకారంలో వైభవంగా ఊరేగించారు. సహాయ పీఠాధిపతి వ్యాసరాజాచార్, మఠం అర్చకులు శ్రీకాంత్ ఆర్కట్, గురు స్వామి, భక్తులు పాల్గొన్నారు.

పల్లకిసేవలో పాల్గొన్న భక్తులు

అదనపు గదులకు మోక్షమెప్పుడు?

గోనెగండ్ల, న్యూస్‌టుడే: బడి బయట పిల్లల కోసం ప్రభుత్వాలు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను తీసుకొచ్చాయి. ఇవి జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని వలస కూలీల పిల్లలకు ఎంతో బాసటగా నిలిచాయి. ప్రస్తుతం పాఠశాలల్లో వసతులు లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకు గోనెగండ్లలోని కేజీబీవీ నిదర్శనం. పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి పెంచడంతో గదుల కొరత వేధిస్తోంది. పాఠశాల ముందు భాగంలో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణాలు ప్రారంభించగా పిల్లర్ల స్థాయిలోనే నిలిచి పోయాయి. అలాగే పాఠశాల భవనంపై నాలుగు అదనపు గదుల నిర్మాణాలు చేపట్టారు. వీటిలో రంగులు, విద్యుత్తు, బండపరుపు, తలుపులు తదితర పనులు చేపట్టాల్సి ఉంది. అసంపూర్తి పనులు పూర్తి చేయించి గదుల కొరత తీర్చాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆరోప్లాంటుకు మరమ్మతులు చేపట్టాలంటున్నారు.

కస్తూర్బా బాలికల పాఠశాలలో నిలిచిపోయిన అదనపు గదులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ భార్గవి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ భార్గవి సూచించారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గురువారం 'హలో యువత మేలుకో.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండు' అనే నినాదంతో గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత డ్రగ్స్, గుట్కా, మద్యం, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. వీటిపై యువత, విద్యార్థులకు మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసులు, సంతోష్, వెంకట్, విష్ణు, వలి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం కరవై.. రోగాలకు నిలయమై

ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం తీసికట్టుగా మారుతోంది. కాల్వల్లో పూడిక తొలగించకపోవడంతో పాటు చెత్తాచెదారం చేరి పురుగులు దర్శనమిస్తున్నాయి. ఎంపీడీవో కార్యాలయం వెనుక ఉన్న కాలనీలో పరిసరాల పరిశుభ్రత గురించి పట్టించుకునే వారు కరవయ్యారు. అలాగే పెద్దకడబూరు మండల కేంద్రంలోని లక్ష్మీపేటలోనూ ఇదే పరిస్థితి. అధికారులు స్పందించి కాలువలు శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నాను. దాదాపు ఆరునెలలుగా పూడిక గురించి పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీంతో దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలంటున్నారు.

← లక్ష్మీపేటలో చెత్తాచెదారంతో నిండిపోయిన మురుగు కాలువ

ప్రకృతి వ్యవసాయ కషాయాల స్టాళ్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

ఆధునిక పద్ధతులతో సాగు లాభదాయకం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసుకోవాలని కేవీకే సమన్వయ కర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి అన్నారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం చిరు ధాన్యాలపై శిక్షణ, అధిక సాంద్రత పత్తిపై కిసాన్ మేళా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సాగులో ఆధునిక సాంకేతికత, కొత్త వంగడాలు, మార్కెట్లో డిమాండ్, ధర ఉన్న పంటలు వేసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలతో ఏడాది పొడవునా ఆదాయం పొందవచ్చన్నారు. ఏడీఏ ఎస్.మహమ్మద్‌ఖాద్రీ మాట్లాడుతూ.. చిరు ధాన్యాలకు డిమాండ్ ఉన్నందున సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. భూసార పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా ఎరువులు వాడితే మేలన్నారు. మండల వ్యవసాయాధికారి శివశంకర్ మాట్లాడుతూ.. సూక్ష్మ సేద్యంతో నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మౌనిక, శ్రీచందన, నిరంజన్‌రెడ్డి, ఉద్యానాధికారిణి శ్రీవాణి, అనూష, రైతులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి సమయపాలన తప్పనిసరి

కోడుమూరు గ్రామీణం, కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది వేళకు విధులకు హాజరు కావాలని ఎంపీడీవో రాముడు సూచించారు. కోడుమూరులోని సచివాలయం 1, 2లను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఉదయం 10.30కు, సాయంత్రం 5 గంటలకు బయోమెట్రిక్ లేదా ముఖ హాజరు వేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో దస్త్రాలను తనిఖీ చేశారు. దరఖాస్తులను పరిశీలించారు. అర్హులైన వారికి మంజూరు చేయాలని తెలిపారు.

హాజరు పట్టికను పరిశీలిస్తున్న ఎంపీడీవో

గంధకంతో మిరపలో బూడిద తెగులు నివారణ

ఎమ్మిగనూరు గ్రామీణం: మిరపలో చలి వాతావరణానికి బూడిద తెగులు ఆశిస్తుందని నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ మౌనిక, ఉద్యానాధికారిణి శ్రీవాణి సూచించారు. గురువారం కోటేకల్‌లో మిరప, బొప్పాయి, టమాటా పంటలను వారు పరిశీలించారు. తెగుళ్లు, నివారణ చర్యలను వివరించారు. మిరప పంట చుట్టూ కంచె పంటగా జొన్న, సజ్జ, కంది వంటి పంటలను నాలుగైదు వరుసలు వేసుకోవాలని సూచించారు. వారి వెంట వ్యవసాయ సహాయకుడు నరసప్ప ఉన్నారు.

శ్రీమఠం అన్నదానానికి రూ.లక్షన్నర విరాళం

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠం అన్నదానానికి తిరువళ్లూరుకు చెందిన నరసింహ, భారతి లక్ష రూపాయలు, ఎస్ఎస్ కళావతి రూ.50 వేలను విరాళంగా అందజేసినట్లు మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి తెలిపారు. గురువారం వారు కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయం చేరుకుని గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. విరాళం చెక్కులను అందజేసిన దాతల కుటుంబ సభ్యులకు అర్చకులు ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

కౌశలంను యువత సద్వినియోగం చేసుకోవాలి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కౌశలం కార్యక్రమాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాముడు తెలిపారు. ఉద్యోగాలకు ఎదురుచూస్తున్న వారికి సచివాలయాల్లో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. నమోదు చేసుకున్న వారందరికి సచివాలయ డిజిటల్ సహాయకులు సమాచారం ఇచ్చి పరీక్షలు రాయిస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు సచివాలయానికి వెళ్లి పరీక్ష రాయాలని కోరారు.

భవిత కేంద్రానికి రూ.30 లక్షలు మంజూరు

మంత్రాలయం, న్యూస్‌టుడే: స్థానికంగా భవిత కేంద్రం నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరైనట్లు మండల విద్యాధికారి రాఘన్న తెలిపారు. రాఘవేంద్రపురంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని, ఇంజినీర్ రంగరాజు, ఎంపీడీవో సూర్జహాన్‌లతో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణానికి కొలతలు తీసుకున్నారు. ప్రస్తుతం పాత జడ్పీ జిల్లా ఉన్నత పాఠశాల భవనంలో ఒక గదిలో భవిత కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల విద్యాధికారి భవనం కూడా శిథిలావస్థకు చేరినందున మరమ్మతుల కోసం దాదాపు రూ.8 లక్షలు వ్యయం అవుతుందని సమగ్ర శిక్ష అభియాన్ ఇంజినీర్ రంగరాజు నివేదికలు పంపించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీలు నరసన్న గౌడు, బంగారప్ప, భీమేశ్, భవిత కేంద్రం అధ్యాపకులు కల్యాణి, ప్రసాద్, పాఠశాల అధ్యాపకులు బ్రహ్మయ్య, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రపురంలోని ప్రాథమిక పాఠశాలలో కొలతలు వేస్తున్న అధికారులు

తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించండి

అవగాహన కల్పిస్తున్న కమిషనర్ గంగిరెడ్డి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ చేస్తున్న సిబ్బంది తడి, పొడి చెత్తలను వేరు చేసి సేకరించాలని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి ఆదేశించారు. పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మరిన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి అండగా తరలిరావాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు శుక్రవారం మంత్రాలయంలో నిర్వహించనున్న రిలే నిరహార దీక్షలకు మద్దతుగా ప్రజాస్వామ్యవాదులంతా అండగా నిలవాలని బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం కన్వీనర్ రామతీర్థం అమ్రేశ్ పిలుపునిచ్చారు. మంత్రాలయంలోని ప్రజా సంఘాల నాయకులు, మండల విద్యాధికారి రాఘన్న, ఉపాధ్యాయులను గురువారం కలిసి వినతిపత్రాలు అందజేశారు. దీక్షలకు మద్దతు కోరారు.

సాగు చేయించి.. నష్టాల్లో తోసి

✦ ఎదుగుదల లేని సీడు విత్తనాల పంట
✦ పట్టించుకోని కంపెనీ ప్రతినిధులు

ఈ చిత్రంలో ఎదుగుదల లేని మొక్కజొన్న మొక్కను చూపుతున్న రైతు బెల్లం ఉరుకుంది. ఈయనకు రెండెకరాల సొంత పొలం ఉంది. మరో ఎనిమిదెకరాలు ఎకరాకు రూ.25 వేల చొప్పున కౌలుకు తీసుకుని సీడు మొక్కజొన్న వేశారు. ఇప్పటివరకు సేద్యం, పురుగుమందులు, ఎరువుల ఇతర ఖర్చులు కలిపి రూ.లక్ష దాకా ఖర్చు చేశారు. రెండు నెలల గడిచినా పంటలో ఎదుగుదల లేదు. దీంతో ఆయన ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ఖరీఫ్ నష్టాల నుంచి బయటపడవచ్చనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన పలువురు రైతులు రబీలో మొక్కజొన్న సాగు చేశారు. సీడు విత్తనాల సాగు కోసం ఈ ఏడాది విత్తన కంపెనీ రైతుల వెంట పడ్డాయి. కంపెనీనే పెట్టుబడి పెడుతుందని, పంటను క్వింటా రూ.3600 చొప్పున కొనుగోలు చేస్తామని విత్తన కంపెనీ సభ్యులు భరోసానిచ్చారు. దీంతో 8 మంది రైతులు 16 ఎకరాల్లో సీడు వేశారు. విత్తనాలు నాటి రెండు నెలలైనా పంటలో ఎదుగుదల లేదని.. యాజమాన్యం పట్టించుకోవడం లేదని బాధిత రైతులు వాపోతున్నారు.

చట్టపరమైన చర్యలు అవసరం

నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకూడదని ఏటా ప్రభుత్వం ప్రకటనలు చేయిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం తంతు యథావిధిగానే కొనసాగుతోంది. సంబంధిత అధికారులు విచారించి నకిలీ విత్తన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైతులు ఒప్పందం చేసుకోవాలి – మహ్మద్‌ఖాద్రీ, ఏడీఏ, ఎమ్మిగనూరు

సీడు ఉత్పత్తి చేసే రైతులు ముందుగా విత్తన కంపెనీతో ఒప్పందం చేసుకోవాలి. దానికి సంబంధించిన పత్రాలు, విత్తనాల బిల్లులు కంపెనీ సభ్యుల నుంచి తీసుకోవాలి. నకిలీ విత్తనాలపై సీజన్ వారీగా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

రెండు లారీలు ఢీ

ప్రమాదంలో నుజ్జయిన లారీ ముందుభాగం

మంత్రాలయం, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న లారీని మరో లారీ ఢీకొనడంతో క్లీనర్‌కు తీవ్ర గాయాలు అయిన ఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బేతంచెర్లకు చెందిన బలరాముడికి చెందిన లారీతో డ్రైవర్ రోషన్ రెడ్డి, రంగాపురానికి చెందిన క్లీనర్ ఓబులేశులు మంత్రాలయం మీదుగా మాధవరం వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో చెట్నిహళ్లి సమీపంలో 167 జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీ నెమ్మదించడంతో రోషన్ రెడ్డి ఆ వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో క్లీనర్ ఓబులేశు రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ను ఎమ్మిగనూరు వైద్యశాలకు, అక్కడ నుంచి కర్నూలు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించి చికిత్స చేయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదన్నారు.

ప్రాణం కాపాడారు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామానికి చెందిన తెలుగు లక్ష్మి అనే వృద్ధురాలు జీవితంపై విరక్తి చెంది ఎల్లెల్సీ కాల్వలోకి దూకి గురువారం ఆత్మహత్యాయత్నం చేశారు. గుర్తించిన చిన్న కడబూరు గ్రామస్థులు ఆమెను కాపాడి పోలీసులకు అప్పగించారు. వృద్ధురాలిని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. దీంతో గ్రామస్థులకు వృద్ధురాలి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పోలీసులు కూడా అభినందనలు తెలిపారు.

డెంగీ కేసుల నమోదు

ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

నందవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కనకవీడు, నదికైరవాడి గ్రామాల్లో రెండు డెంగీ కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా మండల వైద్యురాలు శ్రీలేఖ గురువారం మాట్లాడుతూ.. కనకవీడులో ఓ వ్యక్తి, నదికైరవాడిలో మరో వ్యక్తి డెంగీ బారిన పడ్డారన్నారు. ఈ నెల 10న నదికైరవాడిలో పరీక్షలు చేయించగా నిర్ధారణ అయ్యిందన్నారు. కనకవీడుకు చెందిన వృద్ధుడికి 8న జ్వరం రావడంతో పీహెచ్‌సీకి తీసుకెళ్లారని.. అక్కడ నుంచి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డెంగీగా తేలినట్లు తెలిపారు. ప్రస్తుతం బాధితులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న పీహెచ్‌సీ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, క్లోరినేషన్ చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాసులు, సుశీలబాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

నాణ్యమైన భోజనం అందించండి

అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : అన్న క్యాంటీన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులను ఆదేశించారు. స్థానిక సర్వజన వైద్యశాలలోని అన్న క్యాంటీన్‌ను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం నాణ్యత, వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు. భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడారు. ఆహార పదార్థాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతపై ప్రతి రోజు తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

బ్యాడిగ మిర్చి గరిష్ఠ ధర రూ.17,869

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో గురువారం బ్యాడిగ మిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.17,869 పలికింది. ఆర్మూర్ రకం మిర్చి రూ.14,819, మిర్చి తేజ రకాలు క్వింటా రూ.14,800తో అమ్ముడుపోయాయి. వేరుసెనగకాయలు రూ.7,500, ఆముదాలు రూ.5,939, మొక్కజొన్నలు రూ.1,849, కందులు రూ.6,939, కందుల వడకలు రూ.2,766, ఉల్లిని కింటా రూ.1,511తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: రెండో పట్టణ పోలీసుస్టేషన్ సమీపంలోని క్వార్టర్స్ కాలనీల్లో మురుగు కాలువలు పూడిపోయాయి. **- గిరిజ**

?: ఎ.క్యాంపు సమీపంలో రహదారులపై వ్యర్థాలు కుప్పగా పేరుకుపోయాయి. సకాలంలో తొలగించాలి. **- జయంత్**

✔: మురుగు కాలువలు, రహదారులను శుభ్రం చేయిస్తాం. **- నగరపాలక అధికారులు**

ఉపన్యాస పోటీలు.. ప్రతిభకు సోపానాలు

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ ఇమ్రాన్

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఉపన్యాస పోటీలు విద్యార్థుల ప్రతిభను మెరుగుపరుస్తాయని భారత్ పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇమ్రాన్ పేర్కొన్నారు. కర్నూలు పాతనగరంలోని భారత్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. సి.చైతన్య, షేక్ మహమ్మద్ రిహాన్ (ఏడో తరగతి), సి. అశ్వర్ధ (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా స్థానిక ఏపీజే అబ్దుల్‌కలాం స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో గురువారం 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చరవాణి దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బి.చక్రవర్తి (ఏడో తరగతి), బి.మోక్షిత (తొమ్మిదో తరగతి), ఎం.సాయి రోషన్ (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

పోటీలో ప్రసంగిస్తున్న విద్యార్థి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

సర్వీసింగ్ రోడ్లు.. వాహనదారులకు పాట్లు

☛ యథేచ్ఛగా అనుసంధాన రహదారుల ఆక్రమణ ☛ వాహనాల రాకపోకలకు సమస్యలు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలు నగర పరిధిలోని 44వ జాతీయ రహదారికి అనుబంధంగా ఏర్పాటు చేసిన సర్వీసు రోడ్లు అడుగడుగునా ఆక్రమణలకు గురయ్యాయి. సంతోష్‌నగర్ నుంచి గుత్తి పెట్రోలు బంకు వరకు ఇదే పరిస్థితి. సగం రోడ్డును పార్కింగ్ స్థలంలా మార్చేసుకున్నారు. మెకానిక్‌లు, సర్వీసింగ్ సెంటర్ల నిర్వాహకులు రహదారిపైనే వాహనాలకు మరమ్మతులు చేస్తున్నారు. రాత్రిళ్లు క్రేన్‌లు, పొక్లెయిన్లు, లారీలు, బస్సులను పార్క్ చేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు ఇరుకుగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

సంపత్ నగర్ వద్ద మరమ్మతుల కోసం సర్వీసు రోడ్డుపై నిలిపిన ట్రాక్టర్లు

రోడ్డుపైనే మరమ్మతులు

ప్రధానంగా సర్వీసు రోడ్లపై అనుకుని పలు మెకానిక్ షాపులు, సర్వీసింగ్ సెంటర్లు ఉన్నాయి. వారు రోడ్డుపైనే వాహనాలను నిలిపి మరమ్మతులు చేస్తున్నారు. దుకాణాలు, హోటళ్లు, వాహనాల సర్వీసు సెంటర్లు ఇతర వాణిజ్య కేంద్రాలకు పార్కింగ్ స్థలాలు లేవు. వాటి వద్దకు వచ్చే వాహనాలను సర్వీసు రోడ్లపైనే నిలుపుతున్నారు. ◆ సంతోష్‌నగర్ నుంచి హోండా షోరూం వరకు సర్వీసు రోడ్డుకు ఒకవైపు మెకానిక్ షాపులు, హోటళ్లు, దుకాణాలకు వచ్చే వాహనాలు నిలుపుతున్నారు. మరో వైపు లారీలు, క్రేన్‌లు, బస్సులను పార్క్ చేస్తున్నారు. భారీ వాహనాలను రోడ్డుపైన నిలిపి మరమ్మతులు చేస్తున్నారు. ఇక్కడ విపరీతమైన రద్దీ ఉండటంతో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు.

పార్కింగ్‌లా మార్చేశారు

◆ బళ్లారి చౌరస్తా నుంచి ఏపీఎస్పీ డీఐజీ బంగ్లా గేటు వరకు హైదరాబాద్‌కు వెళ్లే అద్దె కార్లను నిలుపుతున్నారు. సగం రోడ్డు వీటికే సరిపోతోంది. రాత్రి వేళల్లో ప్రయాణికులను ఎక్కించుకునేందుకు పోటీలు పడి పూర్తి రోడ్డును ఆక్రమిస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ◆ అశోకానగర్ వద్ద హోటళ్లు, వాహనాల షోరూంలు, సర్వీసింగ్ సెంటర్లు, మెకానిక్ దుకాణాలకు వచ్చే వాహనాలు, క్రేన్‌లతో సర్వీసు రోడ్డు పూర్తిగా నిండిపోతోంది. ◆ టీజీ పెట్రోలు బంకు నుంచి బాలాజీనగర్ వరకు సర్వీసు రోడ్డుపై రాత్రి సమయాల్లో పెద్దసంఖ్యలో లారీలను నిలిపేస్తున్నారు. ◆ బళ్లారిచౌరస్తా నుంచి మహవీర్‌నగర్ మీదుగా కల్లూరు చక్రవాళం వంతెన వరకు ఉండే సర్వీసురోడ్డు పూర్తిగా లారీల పార్కింగ్ స్థలంగా మారింది. మధ్యలో పంక్చర్‌షాపులు, మెకానిక్ దుకాణాలు, వాహన విడిభాగాల విక్రయ కేంద్రాలు ఉండటంతో వాటి కోసం వచ్చే వాహనాలు ఆగుతున్నాయి. ◆ వక్కెర వాగు వద్ద, బళ్లారి రస్తా పెట్రోలు బంకు నుంచి కల్లూరు చెన్నమ్మ కూడలి వరకు, సంపత్‌నగర్, అబ్బాసనగర్ వద్ద, శరీన్‌నగర్ వైపు సర్వీసు రోడ్డు సగానికిపైగా ఆక్రమణకు గురవ్వడంతో వాహనాల రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు.

దారితప్పితే ముప్పే

కర్నూలు కొత్త బస్టాండు సమీపంలోని సుందరయ్య సర్కిల్‌లో వాహనదారులు రహదారి నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఒకేసారి అన్నివైపుల నుంచి దూసుకెళ్తున్నారు. దీనివల్ల ఇక్కడ తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయి. నగరంలోని పలు కూడళ్లలో వాహన చోదకులు ఇష్టారీతిన ప్రయాణిస్తున్నా నియంత్రించే వారు కరవయ్యారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బందిని నియమించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కర్నూలు విద్య**

చెత్త నిర్వహణ.. పారిశుద్ధ్యం కలేనా

నగరంలోని చిల్డ్రన్స్ పార్కు వెనకవైపు సెయింట్ జోసఫ్ పాఠశాల ముందు చెత్తబుట్టలను నడిరోడ్డుపైనే వదిలేశారు. మూడు రోజుల కిందట పాఠశాలలో పోగైన చెత్తాచెదారాన్ని బుట్టల్లో తీసుకొచ్చి గేటు పక్కన రోడ్డుపై ఉంచారు. గురువారం వరకు పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణకు రాలేదు. నగరపాలక సంస్థ కార్యాలయానికి కూతవేటు దూరంలో మూడు రోజులకు పైగా నడిరోడ్డుపై చెత్త నిల్వ ఉన్నా పట్టించుకునే వారు లేరంటే పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉందో అర్థమవుతుందని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పేర్కొంటున్నారు. **- న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్**

కొమ్మలు కొట్టేసి.. కష్టాలు కుప్పేసి

నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల వద్ద వారం రోజుల కిందట కరెంటు తీగలను తాకుతున్న చెట్ల కొమ్మలను విద్యుత్తుశాఖ అధికారులు కొట్టించారు. వాటిని పాఠశాల, కళాశాల ప్రధాన గేటు ముందే కుప్పగా వేశారు. వారం రోజులులైనా నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది ఎండిన కొమ్మలను తరలించలేదు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో పాటు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం**

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలని బీఎస్ఎన్ఎల్ జిల్లా జీఎం రమేష్ సూచించారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ విధులతో పాటు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. అనంతరం వైద్యులు ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓమ్ని ఆసుపత్రి కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఎన్.ప్రవీణ్‌కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న బీఎస్ఎన్ఎస్ ఉద్యోగులు, జిల్లా జీఎం రమేష్

రైతులకు సరిపడా యూరియా నిల్వలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి అన్ని పంటలకు అవసరమైన 24,580 టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి పీఎల్ వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు నుంచి డిసెంబరు నెలాఖరు నాటికి 15,657 టన్నులు అవసరం కాగా.. ఇప్పటికే 16,302 టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈనెల 10వ తేదీ నాటికి జిల్లాలో 8,320 టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని వివరించారు. ఈ నెలాఖరుకు 2,075 టన్నుల యూరియా జిల్లాకు రానుందని తెలిపారు. జిల్లాలో సహకార సొసైటీలు, రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్, హోల్‌సేల్, కంపెనీల గోదాముల్లో మరో 7,982 టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను కూడా అందుబాటులో ఉంచినట్లు వివరించారు. సంప్రదాయ ఎరువులకు వందశాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటి వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఇతర ప్రాంతాలకు మళ్లించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వేలంపాటలో చక్రం తిప్పిన అధికారి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని ఓ వాణిజ్య సముదాయంలో దుకాణాలను కేటాయించేందుకు ఇటీవల వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ఓ ప్రజాప్రతినిధి బంధువు పాల్గొనకపోయినా ఆయన తరఫున ఓ అధికారి దగ్గరుండి వ్యవహారం నడిపించినట్లు తెలిసింది. డబ్బులు డిపాజిట్ చేయడం మొదలు సంతకాలు చేయించేంత వరకు అన్నీ ఆయనే చూసుకున్నట్లు సమాచారం. పోటీ లేకుండా కీలకంగా వ్యవహరించి ప్రజాప్రతినిధి బంధువుకు దుకాణం వచ్చేలా చూసినట్లు నగరపాలక సిబ్బంది చర్చించుకుంటున్నారు. నగరపాలకకు రావాల్సిన ఆదాయం సమకూరడంతో అధికారులు సైతం చూసీచూడనట్లు వదిలేశారని తెలిసింది. వేలం పాట ప్రక్రియ మొత్తం నిబంధనలకు విరుద్ధంగా జరిగిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఓర్వకల్లు- ఉప్పలపాడు రోడ్డుకు రూ.2.80 కోట్లు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ఓర్వకల్లు నుంచి గుట్టపాడు, ఎన్.కొంతలపాడు మీదుగా ఉప్పలపాడు వరకు రహదారి అభివృద్ధికి రూ.2.80 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని తెదేపా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అధ్వానంగా మారిన ఉప్పలపాడు రోడ్డుకు నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారని వెల్లడించారు. ఈమేరకు ఉప ముఖ్యమంత్రి స్పందించి నిధులు కేటాయించేలా చూశారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

కల్లూరు కాలనీల అభివృద్ధికి కృషి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు కాలనీల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చెప్పారు. కల్లూరు పట్టణం 34వ వార్డు పరిధిలోని నిర్మల్‌నగర్, కృష్ణారెడ్డినగర్, బృందావన్‌నగర్, గణేశ్‌నగర్, 36వ వార్డులోని పలు కాలనీల్లో రూ.3.29 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్లూరు కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా నవీన్‌కుమార్



కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఆఫ్కాఫ్) ఛైర్మన్‌గా కర్నూలు జిల్లాకు చెందిన బి.ఎస్.నవీన్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లా డీఎఫ్‌సీఎస్ ఛైర్మన్‌గా ఉన్న నవీన్‌కుమార్‌ను రాష్ట్ర ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పోతుల శేఖర్, సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన క్రీడా పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : చిన్నటేకూరులోని డిల్లీ పబ్లిక్ పాఠశాల మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్ పాఠశాలల ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, రగ్బీ పోటీలు గురువారం ముగిశాయి. బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో కంబదహాల్ జడ్పీ పాఠశాల, బాలికల విభాగంలో ఆదోని అక్షర పాఠశాల జట్టు, వాలీబాల్ బాలుర విభాగంలో కర్నూలు ప్రభుత్వ టౌన్ హైస్కూల్, బాస్కెట్‌బాల్ బాలికల విభాగంలో ఆదోని అక్షర పాఠశాల, వాలీబాల్ బాలికల విభాగంలో గూడూరు జడ్పీ, హ్యాండ్‌బాల్ బాలుర విభాగంలో గోరంట్ల రెసిడెన్షియల్ పాఠశాల, బాలికల విభాగంలో నెహ్రూనగర్ మాంటిస్సోరి జట్టు, రగ్బీ బాలికల విభాగంలో లక్ష్మాపురం ఏపీఎస్ ఆర్‌డబ్ల్యూ జట్టు విజేతలుగా నిలిచాయి. గెలుపొందిన జట్లకు డిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జస్మిత్‌కౌర్, క్రీడా సంఘం ప్రతినిధి రామాంజనేయులు చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా చూడాలి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా చూడాలని కర్నూలు నియోజకవర్గ ఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. స్థానిక నగరపాలక కార్యాలయంలో గురువారం ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎస్‌ఐఆర్ మ్యాపింగ్‌ను బూత్‌స్థాయిలో జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలను శుభ్రం చేసుకోండి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరాన్ని స్వచ్ఛ, హరిత నగరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక నగరపాలక కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర పరిధిలోని ఖాళీ స్థలాలను ఈనెల 14వ తేదీ నాటికి తప్పనిసరిగా శుభ్రం చేసుకోవాలని, లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని యజమానులను హెచ్చరించారు. పశువులు, జంతువులను వారంలోపు నగర శివారులోకి తరలించాలన్నారు. నగరపాలక అనుమతి ఉన్న వాహనాలకే భవన నిర్మాణ వ్యర్థాలను అప్పగించాలన్నారు. స్టేడియం రోడ్డులో ఈట్‌స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

శక్తియాప్ సేవలపై అవగాహన సదస్సు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : స్థానిక ముజఫర్‌నగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శక్తి యాప్ సేవలపై ఆ బృందం పోలీసులు శ్రీనివాసులు, మద్దిలేటి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆపద సమయాల్లో ఆదుకునే శక్తి యాప్, శక్తి వాట్సప్ నంబరు 7993485111, డయల్ 112, 181 సేవలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు పీవీ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 11కెఎన్‌502 : రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాధిక, రెడ్‌క్రాస్ ఛైర్మన్ గోవిందరెడ్డి

క్రీడలతో చురుకుదనం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా చురుకుగా ఉంటారని ప్రముఖ వైద్యుడు డా.శంకర్‌శర్మ ఎర్కొన్నారు. ఈనెల 6 నుంచి 7వ తేదీ వరకు గుంటూరులో జరిగిన దక్షిణ మండలం సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన 22 మంది క్రీడాకారులను కర్నూలు గాయత్రీ ఎస్టేట్‌లోని గురుదత్తా పాలీ క్లినిక్‌లో గురువారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరూ సిలంబం క్రీడను నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో శిక్షకుడు మహవీర్ తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులతో డా.శంకర్‌శర్మ

రక్తదానంతో మరొకరి ప్రాణాలు నిలపొచ్చు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలు నిలపొచ్చని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాధిక పేర్కొన్నారు. నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె స్వచ్ఛందంగా రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో మద్దిలేటి, రెడ్‌క్రాస్ వైద్యులు డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ కుమారస్వామిరెడ్డి, వసతి గృహ అధికారులు వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రెడ్‌క్రాస్ సభ్యుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో సంతృప్త స్థాయి పెంచేందుకు చర్యలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పింఛన్లు, రేషన్ పంపిణీ, అన్న క్యాంటీన్ల నిర్వహణ, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, తదితర అంశాల్లో ప్రజల సంతృప్త స్థాయిని మరింత పెంచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులను ఆదేశించారు. పింఛన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు, ఆర్టీసీ, ధాన్యం సేకరణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ డా.సిరి, జేసీ నూరుల్ ఖమర్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల్లో సంతృప్త స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఎస్‌కు వివరించారు. అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్సులో జేసీ నూరుల్ ఖమర్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, డీపీవో భాస్కర్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, డీఎస్‌వో వెంకటరాముడు, సీపీవో భారతి, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు పాల్గొన్నారు.

అప్పు ఇచ్చిన వ్యక్తిపై కానిస్టేబుల్ దాడి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నందవరం పోలీసుస్టేషన్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ ఉదంతం వివాదాస్పదంగా మారింది. ప్రస్తుతం సెలవులో ఉన్న కానిస్టేబుల్ గతంలో స్థానిక కృష్ణానగర్‌కు చెందిన అమర్నాథ్‌గౌడ్ వద్ద రూ.50 వేలు అప్పు తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయంలో ఇరువురి మధ్య వివాదం నెలకొంది. కానిస్టేబుల్ తన స్నేహితులతో కలిసి బుధవారం రాత్రి కృష్ణానగర్ వద్ద అమర్నాథ్‌గౌడ్‌పై దాడికి పాల్పడ్డారు. చేతి కడియంతో కొట్టడంతో బాధితుడికి గాయాలయ్యాయి. ఆయన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

దళారుల పాగా.. అన్నదాతలకు దగా

◆ సి.క్యాంపు రైతుబజార్‌లో వ్యాపారులదే రాజ్యం
◆ అధికారులు చెప్పినా కర్షకులను రానివ్వని వైనం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రైతులు పండించిన కూరగాయలను వారే అమ్ముకునే అవకాశం కల్పించడం ద్వారా నష్టాల నుంచి గట్టెక్కించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన రైతుబజార్‌లు.. దళారులు, వ్యాపారులకు అడ్డాలుగా మారాయి. నగరంలో ప్రధానమైన సి.క్యాంపు రైతుబజార్‌లో రైతుల ముసుగులో బినామీలు పాగా వేశారు. అక్కడి అరుగులను కబ్జా చేసి రైతులను రానివ్వడం లేదు. తమకు కాస్త చోటివ్వాలని అన్నదాతలు అడిగితే దౌర్జన్యం చేస్తున్నారు. గత్యంతరం లేక రైతులు కింద కూర్చుని కూరగాయలు అమ్మాల్సి వస్తోంది. లేదా తెచ్చిన దిగుబడులను దళారులకే తక్కువ ధరకు ఇచ్చేసి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

రైతులకు స్థలాలు కేటాయించాలని వ్యాపారులు, దళారులతో మాట్లాడుతున్న ఎస్టేట్ అధికారిణి కల్యాణి, సిబ్బంది, త్రీటౌన్ పోలీసులు

నేతల అండతో పెత్తనం

సి.క్యాంపు రైతుబజార్‌లో కూరగాయలు విక్రయిస్తున్న వారిలో 70- 80 శాతం మంది దళారులు, వ్యాపారులే. పదిశాతం మంది పొదుపు మహిళలు ఉంటారు. అసలైన రైతులు పదిశాతం మది మాత్రమే ఇక్కడ ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అంటే తెలియని వారు.. సెంటు భూమిలేని వారు.. దర్జాగా అంగళ్లలో కూర్చుని కూరగాయలు విక్రయిస్తున్నారు. అధికారులు దళారులను బయటకు పంపినా వారు ప్రజాప్రతినిధుల చెంతకు చేరి వారి సిఫారసు లేఖలతో మళ్లీ రైతుబజార్‌లోకి చొరబడుతున్నారు.

అక్కడ కొని.. ఇక్కడ విక్రయిస్తూ

రైతుబజార్‌లో తిష్టవేసిన దళారులు, వ్యాపారులు రైతుల నుంచే కాయగూరలను కొనుగోలు చేస్తున్నారు. మరి కొందరు కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారుల నుంచి కొనుగోలు చేసిన కూరగాయలను ఇక్కడికి తెచ్చి విక్రయిస్తున్నారు. ఇదంతా మార్కెటింగ్ శాఖ అధికారులకు తెలిసినా ఏం చేయలేని పరిస్థితి. త్రీటౌన్ సీఐ శేషయ్య, ఎస్టేట్ అధికారిణి కల్యాణి, హార్టికల్చర్ కన్సల్టెంట్ శివకుమార్‌లతో కలిసి ఇటీవల రెండు, మూడుసార్లు రైతుబజార్‌లో సమావేశాలు నిర్వహించారు. రైతులు కాని వారు రైతుబజార్ నుంచి బయటకు వెళ్లిపోవాలని హెచ్చరికలు చేశారు. అయినాసరే ఒక్కరూ ఇక్కడి నుంచి కదల్లేదు.

తూకాల్లో మోసాలు.. ప్రశ్నిస్తే దాడులు

వ్యాపారులు రైతుబజార్‌కు యూజర్ ఛార్జీలు చెల్లించడం లేదు. పైసా ఖర్చు లేకుండా ఇక్కడ కూరగాయల విక్రయాలు సాగిస్తున్నారు. అటు రైతులను, ఇటు వినియోగదారులను దోచుకుంటున్నారు. అధిక ధరలకు విక్రయించడంతో పాటు తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. ఇదేమని వినియోగదారులు ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. వీరిని బయటికి పంపడంలో అధికారులు విఫలమవుతున్నారు. బుధవారం మూడో పట్టణ పోలీసులు, ఎస్టేట్ అధికారిణి కల్యాణి, హార్టికల్చర్ కన్సల్టెంట్ శివకుమార్ రైతుబజార్‌లో తిరిగి.. రైతులకు తగిన స్థలాలు కేటాయించాలని వ్యాపారులకు, దళారులను కోరినా ఎలాంటి మార్పు రాలేదు. కలెక్టర్, జేసీలు స్పందించి సి.క్యాంపు రైతుబజార్‌లో తమకు స్థలాలు కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని అన్నదాతలు విన్నవిస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నగర శివారులోని దూపాడు సమీపంలో ఉన్న అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం టెక్ ఫర్ ఆల్ రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీటీ అకాడమీ రీజినల్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కృష్ణానగర్ సమీపంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఉజ్వల పథకం లబ్ధిదారులకు మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చేతులమీదుగా గురువారం అందజేశారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : నన్నూరుకు చెందిన తెదేపా కార్యకర్త సర్కార్ తల్లి శాలిబీ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి గురువారం నన్నూరుకు వచ్చి సర్కార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెదేపా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన శిరిగిరి గోపాల్ రావు, S/o. S.ఈశ్వరరావు (లేట్), బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల వారు D.No.125/2002, తేదీ:11.3.2002న ఓర్వకల్లు మండలం, శకునాల గ్రామం, S.No.154 లో Ac.3.68 Cents భూమిని కొని వారి స్వాధీన అనుభవములో ఉన్నవి మరియు నా క్లయింట్స్ అయిన శ్రీ B.చంద్రశేఖర్ S/o. B.మునిస్వామి, పగ్గిరాలు, నంద్యాల వారు ఓర్వకల్లు మండలం, శకునాల గ్రామ S.No.154, 161, 157, 158, 256, 158,159 మరియు160 లో Ac.14.34 Cents భూమిని 5 రిజిష్టరు డాక్యుమెంట్లు ద్వారా కొని వారి స్వాధీన అనుభవములో ఉంటున్నది. అయితే షేక్ అబుజాహి S/o. షేక్ ఖాదర్ వలి, Flat No.306, VJ క్రిసెంట్ హైట్స్ బాలాజీ నగర్, కర్నూలు అనునతడు "Abhivruddi-2" అను ప్లాట్ల పథకము మరియు Venture వేసి అందులో మా క్లయింట్స్ ఇద్దరి పొలములను కూడా కలుపుకొని Plan తయారు చేసి ప్లాట్లు విక్రయించుచున్నాడు. కావున యావన్మందికి తెలియజేయడమేమనగా పై తెలిపిన షేక్ అబుజాహి వేసిన Plots Venture లో S.No.154 లోని Plots No.1 నుండి 69 వరకు మరియు 640 నుండి 650 వరకు నా క్లయింటు S.గోపాల్ రావు గారివి అనియు అలాగే అన్ని S.No.'s లోని 84 నుండి 98, 108 నుండి 149, 169 నుండి 191, 213 నుండి 424, 434 నుండి 436, 496 నుండి 504 మరియు 565 నుండి 599 ప్లాట్లు నా రెండవ క్లయింట్లుకు చెందినవి. కాబట్టి ఎవరైననూ తెలిపిన ప్లాట్స్ పై క్రయవిక్రయములు జరుపరాదని తెలియచేయడమైనది. అలాగే సదరు అబుజాహి ప్లాట్ నెం.647, 648, 342, 230, 214, 227, 263, 228, 310 మరియు 328 పై జరిపిన రిజిష్టరు డాక్యుమెంట్స్ మరియు చేసుకొన్న వారు కూడా సదరు రిజిష్టర్లను ఒక వారము లోపల రద్దుపరుచుకొనవలెనని తెలియచేయడమైనది. అట్లు రద్దు చేయకున్నా అందరిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

అలాగే సదరు అబుజాహికు నా క్లయింట్స్ పొలముపై ఎటువంటి హక్కులు లేవని మరియు వేసిన ప్లాట్ల ప్లాను కూడా సరియైన ప్లాను కాదు. దానికి KUDA మరియు గవర్నమెంటు వారి అనుమతులు కూడాలేవని అందువలన ఎవరైనా నా క్లయింట్స్ స్థలంలోని ప్లాట్లు కొన్న వారిపై తగిన చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది.

ఇట్లు: జీతూరి లక్ష్మీనారాయణ, బి.వెంకటేశ్వర్లు, అడ్వకేట్స్
కర్నూలు. సెల్: 94406 55245.

(c) eenadu

మహా ఉత్సవాలకు సన్నద్ధం

■ రూ.7 కోట్లతో పనులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు అధికారులు, దేవస్థానం పాలకమండలి సిద్ధమవుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. లక్షలాది మంది తరలిరానున్న నేపథ్యంలో అందరికీ తాత్కాలిక వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. క్యూలైన్లలో పలు మార్పులు చేస్తున్నారు. శ్రీశైలంలో ఫిబ్రవరి 8 నుంచి 18వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే దేవస్థానం అధికారులు ప్రణాళికలు రూపొందించారు. మహాశివరాత్రి, ఉగాది పర్వదినాల్లో చేయాల్సిన పనులతోపాటు ఇతరాలు కలిపి 82కు పైగా టెండర్లు పిలిచారు. మహాశివరాత్రి పనులకే సుమారు రూ.7 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈనెల 12న టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది. గుత్తేదారులకు అప్పగించిన వెంటనే పనులు ప్రారంభమవుతాయి.

కల్లాల కొరత.. రైతుల వెత

కోవెలకుంట్ల మండలం చిన్నకొప్పెర్ల గ్రామంలోని ఆర్‌ఎస్‌కే వద్ద ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు

గోస్పాడు, కోవెలకుంట్ల మండలాల పరిధిలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వరి దిగుబడులతో పొలాలు కళకళలాడుతున్నాయి. ధాన్యంలో తేమ శాతం ఉండటంతో ఆరబెట్టుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. కల్లాలు లేకపోవడంతో రహదారులు.. చివరికి పాఠశాలల సమీపంలోనూ ఎండబెట్టుకోవాల్సి వస్తోంది. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

కంకర మింగుతున్న కింకరులు

■ ప్రైవేటు సంస్థతో చీకటి ఒప్పందం
■ అనుమతుల్లేకుండా తవ్వకాలు

ఖనిజ అక్రమ రవాణాను అరికట్టడంతోపాటు.. అడ్డదిడ్డంగా జరిగే తవ్వకాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సీనరేజ్ వసూలు చేసే బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించింది. ప్రభుత్వం ఒక రకంగా ఆలోచిస్తే.. అక్రమార్కులు మరోలా పావులు కదుపుతున్నారు. అందివచ్చిన అవకాశంతో అక్రమ మైనింగ్ మరింత పెంచారు. సదరు ప్రైవేటు సంస్థతో కొన్ని ప్రాంతాల్లో ఒప్పందాలు చేసుకుని అనుమతులు లేని క్వారీల్లో భారీగా తవ్వకాలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కంకర, రోడ్డు మెటల్‌కు సంబంధించిన అనుమతులు వేళ్లమీద లెక్కపెట్టే స్థాయిలో ఉండగా.. పదుల సంఖ్యలో అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి.

నిబంధనలకు చెల్లు

నంద్యాల జిల్లాలో రోడ్డు మెటల్ క్వారీ లీజులు ఎనిమిది మాత్రమే ఉన్నాయి. బనగానపల్లి కార్యాలయ పరిధిలో మూడు, నంద్యాల పరిధిలో ఐదింటికి మాత్రమే లీజులున్నాయి. కానీ పదుల సంఖ్యలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. పాణ్యం మండలం తమ్మరాజుపల్లె గద్దెలకొండలో రెండు లీజులు మాత్రమే అధికారికంగా ఉన్నాయి. మరికొన్ని రెన్యువల్ దశలో ఉన్నాయి. ఇక్కడ ఏకంగా 35 ప్రాంతాల్లో తవ్వకాలు జరుగుతుండటం గమనార్హం. ఆరు క్రషర్ యంత్రాల ద్వారా అక్రమ మైనింగ్ జరుగుతోంది. ఈ ప్రాంతమంతా కాలుష్య కోరల్లో చిక్కుకుపోయింది. క్వారీ నిర్వాహకులు నిబంధనలు తుంగలో తొక్కి తవ్వకాలు చేస్తున్నారు. ఇక్కడ ఏమేరకు మైనింగ్ జరుగుతుందన్న వివరాలు.. అటు రెవెన్యూ, ఇటు గనుల శాఖల వద్ద లేవు. బనగానపల్లిలో రెండింటికి మాత్రమే అధికారిక అనుమతులుండగా మరో మూడింటిలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి.

బండరాళ్లను వదల్లేదు

కర్నూలు జిల్లాలో ఏడు కంకర లీజులున్నాయి. పత్తికొండ నియోజకవర్గ పరిధి.. కృష్ణగిరి మండలం కంబాలపాడు సమీపంలోని హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాల్వ నిర్మాణంలో భాగంగా బయట పడిన రాళ్లను పగులగొట్టి కంకరగా మారుస్తున్నారు. దీనిని డోన్ సమీపంలోని కంకర క్వారీలకు తరలిస్తున్నారు. మరికొంత రోడ్డు నిర్మాణాలకు వాడుతున్నారు. కల్లూరు మండలం.. ఉలిందకొండ సమీపంలో నాలుగు కంకర క్వారీలకు అనుమతులుండగా మరో క్వారీలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఓర్వకల్లు మండలంలో పూడిచెర్ల సమీపంలో ఒకచోట అనధికార క్వారీ నడుస్తోంది.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, పాణ్యం గ్రామీణం, డోన్ గ్రామీణం

కనరాని తనిఖీలు

అనుమతులున్న లీజుల నుంచి వసూలు చేసిన సీనరేజ్‌ను మాత్రమే సదరు సంస్థ ప్రభుత్వానికి చెల్లిస్తోంది. అనధికారికంగా.. అక్రమంగా తవ్వకాలు చేస్తున్న కంకర, రోడ్డు మెటల్ క్వారీల నుంచి తరలే 'సరకు' నుంచి వసూలవుతున్న మొత్తాన్ని స్వాహా చేస్తోంది. సీనరేజ్ వసూళ్ల బాధ్యతను ప్రైవేటు పరం చేసిన నాటి నుంచి గనుల శాఖ అధికారులు దాదాపు తనిఖీలు ఆపేశారు. ఇదే సమయంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని క్వారీలపై సదరు ప్రైవేటు సంస్థ గురి పెట్టింది. అనుమతి ఉన్న క్వారీల్లో ఎలాగైతే సీనరేజ్ వసూలు చేస్తుందో.. అనధికార క్వారీల్లోనూ అలానే వసూళ్లకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతోంది.

రారండోయ్
ప్రధానితో మాట్లాడండి

విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: బాలబాలికలు నేరుగా దేశ ప్రధాన మంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తోంది.. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ప్రధానమంత్రి 'పరీక్షా పే చర్చ' యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు కావాల్సి ఉంటుందని విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. వార్షిక పరీక్షల ముందు విద్యార్థుల్లో భయం, మానసిక ఒత్తిడి, ఆందోళన ఉండటం సహజం. వీటిని తొలగించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

- ఆరో తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇందులో పాల్గొనొచ్చు.
- www.innovateindia.mygov.in వెబ్‌సైట్‌లో పార్టిసిపేట్ బటన్‌పై క్లిక్ చేసి విద్యార్థి, టీచర్, తల్లిదండ్రుల్లో ఒక ఆప్షన్ ఎంచుకోవాలి. చరవాణి లేదా ఈ-మెయిల్‌తో లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకోవాలి.
- 2026 జనవరి 11వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
- వివరాలు నమోదు చేసిన తర్వాత తెరపై కనిపించే చిన్న మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతిభ ఆధారంగా ప్రధాన మంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. విజేతలకు ఎగ్జామ్ వారియర్స్ కిట్లను బహుమతిగా అందజేస్తారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రశంసాపత్రాలు అందిస్తారు.

మొత్తం	నంద్యాల	కర్నూలు
పాఠశాలలు, కళాశాలలు	702	801
విద్యార్థులు	1,86,167	3,03,981

చిట్టిగువ్వలకు చువ్వల గండం

గోస్పాడు మండలం ఒంటివెలగల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముఖద్వారం కోసం దిమ్మెలు నిర్మించాలని ఇనుప చువ్వల ఫ్రేములు ఏర్పాటు చేశారు. దిమ్మెలు నిర్మించకపోవడం వల్ల చువ్వలు ప్రమాదకరంగా మారాయి. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆడుకునే సమయంలో చువ్వలు తగిలి గాయాలపాలవుతున్నారు. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నాడు- నేడు కింద మంజూరైన పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. విద్యార్థులకు ముప్పు తప్పించాలంటే.. ఈ పనులు పూర్తిచేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

అవుకు జలాశయానికి మరమ్మతులు

అవుకు, న్యూస్‌టుడే: అవుకు జలాశయం పరిధిలో నెలకొన్న మరమ్మతులకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు అత్యాధునిక పరికరాలతో పరిశోధనలకు గురువారం శ్రీకారం చుట్టారు. తిమ్మరాజు చెరువు కట్ట వద్ద నీటి లీకేజీ, రాతిపరుపు కుంగడం తదితర సమస్యలు యంత్రాంగానికి సవాలుగా మారింది. మద్రాసు ఐఐటీకి చెందిన నిపుణుల బృందం సూచనల మేరకు అండర్ గ్రౌండ్ వాటర్ వర్క్ పరికరాల సాయంతో అధికారులు పరిశీలన చేపడుతున్నారు. ఇందులో భాగంగా భూగర్భ సర్వే పనులు చేస్తున్నారు. దీని ద్వారా సమస్యకు మూలం తెలుస్తుందని అనంతరం తగిన రీతిలో మరమ్మతులు చేపడతామని డీఈ మల్లికార్జునసింగ్ తెలిపారు.

గోదాముల్లో ఇంటి గుట్టు

■ తుప్పుపట్టిపోయి.. మాయమైన నిర్మాణ సామగ్రి

కర్నూలు సచివాలయం, కోసిగి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల కోసం కొనుగోలు చేసిన రూ.కోట్లాది విలువైన ఇంటి సామగ్రి ఎందుకూ పనికిరాకుండా పోతోంది. అధికారుల నిర్లక్ష్యం.. సమన్వయ లోపంతో ఏళ్లు గడుస్తున్నా లబ్ధిదారులకు చేరకుండా నిరుపయోగంగా మారింది. ఇంటి నిర్మాణానికి పనికి రాకుండా పోతుండగా.. మరికొంత మాయమవుతోంది. సిమెంట్ గడ్డకట్టుకుపోయి పాడైంది.

టన్నుల ఇనుప కడ్డీలు అదృశ్యం

కోసిగి మండలానికి 109 టన్నుల ఇనుము రాగా.. అందులో ఇప్పుడు 27 టన్నులు మాత్రమే గోదాములో ఉన్నట్లు రికార్డులు చూపిస్తున్నాయి. పాత రైతు భరోసా కేంద్రం ఆవరణలో నాలుగేళ్లుగా ఎండ, వానకు తడిచి తుప్పుపట్టి పాడైపోయాయి. బయట పెట్టడంతో గతంలో గుర్తుతెలియని దుండగులు దొంగిలించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న గోదాములో 294 సిమెంట్ బస్తాలు నిల్వ ఉంచారు. సంచులన్నీ గడ్డకట్టి పనికిరాకుండా పోయాయి. సుమారు రూ.వంద కోట్ల విలువ చేసే సామగ్రి అప్పట్లో కొనుగోలు చేశారు. అందులో రూ.81.70 కోట్ల విలువైన సామగ్రిని లబ్ధిదారులకు విక్రయించినట్లు చెబుతున్నారు. రూ.2.75 కోట్ల విలువ చేసే సామగ్రి మాయమైనట్లు సమాచారం. ప్రస్తుతం రూ.16.15 కోట్ల విలువైన ఇంటి సామగ్రి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

గోదాములో సిమెంట్ సంచులు

వానకు తడిసి

లబ్ధిదారుడికి కిలో రూ.65 చొప్పున 343 కిలోల ఇనుము సరఫరా చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాకు 20 లక్షల కిలోల ఇనుము కొనుగోలు చేశారు. అందులో 10.53 లక్షల కిలోలు లబ్ధిదారులకు విక్రయించారు. మరో 9.46 లక్షల కిలోల నిల్వలున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఇందులో లక్ష కిలోలకు పైగా స్టీల్ మాయమైందని స్థానికులు అంటున్నారు. మిగిలిన స్టీల్ కూడా ఎండకు ఎండి.. వానకు తడిసి పాడైపోయింది. రూ.6.10 కోట్ల విలువైన స్టీల్ పనికి రాకుండా పోయిందని పలువురు విమర్శిస్తున్నారు. గత పాలకులు పర్సంటేజీలకు కక్కుర్తి పడి.. ఇబ్బడిముబ్బడిగా కొనుగోలు చేయడంతో రూ.6 కోట్లకు పైగా విలువ చేసే ఇనుము తుప్పుపట్టి పోయిందని.. ఆరుబయట ఉండటంతో రక్షణ లేకుండా పోయిందనే విమర్శలున్నాయి.

సిమెంటు గడ్డకట్టిపోయి..

గత ప్రభుత్వంలో ఒక సిమెంట్ బస్తా రూ.236 చొప్పున ఒక్కో లబ్ధిదారుడికి 90 బస్తాల సిమెంట్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో సుమారు 23.05 లక్షల సిమెంట్ బస్తాలను ఆయా కంపెనీల నుంచి కొనుగోలు చేసి మండల కేంద్రాల్లో గోదాములకు చేర్చారు. అందులో లబ్ధిదారులకు 22.75 లక్షల బస్తాల సిమెంట్‌ను విక్రయించగా.. మరో 30 వేల బస్తాలు ఉండాల్సి ఉంది. అందులో 15 వేల బస్తాల వరకు మాయం కాగా.. మరో 15 వేల బస్తాలు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఆ బస్తాలు కూడా గడ్డకట్టిపోయి ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఈ లెక్కన రూ.70.80 లక్షల సిమెంట్ దుర్వినియోగమైందన్న ఆరోపణలు ఉన్నాయి.

యూనిట్ రూ.20 వేలు

లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే డోర్ ఫ్రేమ్స్, కిటికీలు, డోర్, విండో షట్టర్లు, టాయ్‌లెట్లు, ఎలక్ట్రికల్ వస్తువులు, పెయింట్స్, పైపులు, ట్యాంకులు, కరెంటు వైర్లు ఇలా.. 14 రకాలు కలిపి ఒక యూనిట్ చేసి రూ.20 వేల ధరగా నిర్ణయించారు. ఇందులో ట్యాంకులు తప్ప మిగిలిన అన్ని రకాల సామగ్రి తెప్పించారు. రెండు జిల్లాలకు 7 వేలకు పైగా యూనిట్లను కొనుగోలు చేశారు. ఉమ్మడి జిల్లాలో 2,500 యూనిట్లను లబ్ధిదారులకు విక్రయించారు. ఇందులో సుమారు 4,500 యూనిట్లు ఉన్నాయని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. సుమారు రూ.9 కోట్ల విలువైన సరకు గోదాముల్లో మూలుగుతోంది. ఇందులో ఎన్ని వస్తువులు పనికి వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది.

బంగారు కల్పన

సాధించిన పతకాలతో కల్పన

ఆళ్లగడ్డ మండలం లింగందిన్నె గ్రామానికి చెందిన కల్పన చదువుతోపాటు ఆత్మరక్షణ క్రీడలో రాణిస్తోంది. నంద్యాల పట్టణ శివారులోని ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. మొదటి నుంచి ఆమె కరాటేపై దృష్టి సారించింది. అవసరమైన నైపుణ్యాలు పెంచుకుని వివిధ పోటీల్లో పాల్గొనడం ప్రారంభించింది. ప్రస్తుతం జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతోంది. 2022లో మహారాష్ట్రలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. అదే ఏడాది కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పసిడి పతకంతో అందరి మన్ననలు అందుకుంది. ఈ ఏడాది డిసెంబరులో కర్నూలులో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రత్యర్థులను మట్టి కరిపించి మరోసారి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ కరాటేకు ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నానని.. కళాశాల పూర్తైన తర్వాత నిత్యం శిక్షణ పొందుతున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే తన లక్ష్యమని ఆమె పేర్కొంది. – న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్

కరి సేవకు దక్కిన గౌరవం

నాలుగు శతాబ్దాల చరితకు నేటికీ చెదరని జ్ఞాపకాలు ఎన్నో ఉన్నాయి. కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో ఓ ఏనుగు, ఒంటె సమాధులను అప్పటి రాజులు నిర్మించారు. ఈ సమాధులు ప్రస్తుతం ఆదోని పట్టణంలోని నిర్మల్ థియేటర్ సమీపంలో ఉన్నాయి. 1662 సంవత్సరంలో ఆదోనిలో సిద్ధి మసూద్ ఖాన్ ఆధ్వర్యంలో జామియా మసీదు నిర్మాణం, సిద్ధి మసూద్ ఖాన్ వద్ద దివాన్‌గా పని చేస్తున్న వెంకన్నపంత్ వెంకన్నబావి నిర్మాణాలు చేపట్టారు. ఆ సమయంలో నిర్మాణాలకు సంబంధించి పెద్ద పెద్ద రాళ్లు, స్తంభాలు తరలించేందుకు ఏనుగులు, ఒంటెలను వినియోగించారని పలువురు చెబుతున్నారు. ఆ సమయంలో నిర్మాణ సేవలు అందించిన జంతువులు చనిపోతే వాటికి ఆదోనిలో ఘనంగా అంత్యక్రియలు చేసి, సమాధులు నిర్మించారని పూర్వీకులు పేర్కొన్నారని స్థానికులు చెబుతున్నారు. ఏనుగు, ఒంటెలకు సమాధులు నిర్మించడం చూస్తే అప్పటి రాజులు, ప్రజలకు వాటి సేవలపై ఉన్న ప్రేమ, గౌరవం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు.

– న్యూస్‌టుడే, ఆదోని సాంస్కృతికం

కౌశలం.. సర్వర్ల విఘ్నం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువతకు స్థానికంగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కౌశలం పేరిట ఇంటి నుంచే ఉద్యోగం (వర్క్ ఫ్రం హోం) కల్పనకు చర్యలు చేపట్టింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. వీరి అర్హతలను తేల్చేందుకు సచివాలయ ఉద్యోగులు చేపట్టిన సర్వే కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 68 శాతం మంది విద్యార్హతల ధ్రువపత్రాలను కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేశారు. వీరికి ఈనెల 2వ తేదీ నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో కౌశలం పరీక్షలు నిర్వహిస్తున్నారు.

లక్ష మందికి అవస్థ

- ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,36,596 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను సచివాలయ సిబ్బంది కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రసుతం వీరందరికీ గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్‌లో కౌశలం పరీక్ష నిర్వహిస్తున్నారు.
- పరీక్ష వ్యవధి 60 నిమిషాలు. రెండు పేపర్లు ఉంటాయి. కమ్యూనికేషన్ స్కిల్ అసెస్‌మెంట్‌కు 15 నిమిషాలు, స్కిల్ అసెస్‌మెంట్‌కు 45 నిమిషాలు కేటాయించారు. రోజుకు ఒకరిద్దరు చొప్పున ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య పరీక్ష నిర్వహిస్తున్నారు.

కల్లూరు మండలం పర్ల గ్రామ సచివాలయం-1లో కౌశలం ఆన్‌లైన్ పరీక్ష రాస్తున్న మహిళ

- అభ్యర్థి ఎక్కడి నుంచి పరీక్ష రాస్తున్నారో గుర్తించేందుకు వీలుగా లైవ్ లొకేషన్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సి ఉంది. ఈ విధానంతో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి.

అభ్యర్థులకు తప్పని పరీక్ష

పరీక్షకూ ఇబ్బందులు తప్పడం లేదు. సమస్య పరిష్కారానికి లైవ్ లొకేషన్ క్యాప్చర్ కోడ్‌ను తొలగించినా చాలాచోట్ల సర్వర్లు పనిచేయడం లేదు. సచివాలయాల్లోని కంప్యూటర్లకు యూపీఎస్, ఇన్వర్టర్ సదుపాయం లేకపోవడం వల్ల కూడా సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో పరీక్షకు గైర్హాజరవుతున్నారు. అనివార్య కారణాల వల్ల పరీక్ష రాయలేని అభ్యర్థులు వారికిచ్చిన లింక్‌లో ఆధార్ నంబరు ద్వారా రీషెడ్యూల్ చేసుకోవచ్చని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.

స్మార్ట్‌గా నమోదు

■ అంగన్‌వాడీలకు 5జీ ఫోన్లు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలకు వేతనాలు పెంచింది. వారికి గ్రాట్యుటీ అమలుచేసేందుకు చర్యలు చేపట్టింది. మరోవైపు పాత ఫోన్లతో సిబ్బంది పడుతున్న కష్టాలను గుర్తించిన ప్రభుత్వం కొత్త 5జీ ఆండ్రాయిడ్ ఫోన్లు అందిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సీడీపీవో కార్యాలయాలకు బుధవారం చరవాణులు చేరుకున్నాయి. అంగన్‌వాడీ సిబ్బందికి వచ్చేవారం ఇవ్వనున్నారు.

గట్టెక్కనున్న కష్టాలు..

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల హాజరును బాలసంజీవని, పోషణ్ ట్రాకర్ యాప్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. టేక్ హోం రేషన్ ఇచ్చే సమయంలో గర్భిణులు, బాలింతలకు ముఖ గుర్తింపు తప్పనిసరిగా తీయాలి. యాప్‌లో వివరాలు నమోదు చేసే క్రమంలో నెట్‌వర్క్ సరిగా రాకపోవడం.. చరవాణులు మొరాయించడం తదితర సమస్యలతో అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించే 5జీ ఫోన్లను కష్టాలు గట్టెక్కనున్నాయి.

☛ అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, బ్లాక్ కోఆర్డినేటర్లకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వనున్నారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అయ్యాక అందిస్తామని నంద్యాల ఐసీడీఎస్ పీడీ లీలావతి తెలిపారు.

నిండా ముంచిన కేసీ

కాల్వకు గండిపడి పోటెత్తిన వరద

నీట మునిగిన శనగ పంట

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి మండలంలోని గొట్లూరు గ్రామ సమీపంలో కేసీ పంట కాల్వల్లో నీటి ప్రవాహం అధికమై పొంగి పొర్లడంతో శనగ పంట నీట మునిగింది. వైఎస్సార్ కడప జిల్లా జంగాలపల్లె, గొట్లూరు గ్రామాల సమీపంలో కేసీ ప్రధాన కాల్వ వెళ్తుంది. అక్కడి నుంచి దిగువన ఉప, పంట కాల్వలకు నీరు చేరుతుంది. కేసీ ప్రధాన కాల్వ 18వ బ్లాకు వద్ద నీరు అధికంగా విడుదల కావడంతో కేసీ పంట ఉప కాల్వలు 57, 58 బ్లాకుల వద్ద దిగువకు ఉద్ధృతి ఒక్కసారిగా పెరిగింది. దీంతో గొట్లూరు సమీపంలో కేసీ పంట కాల్వలు పొంగాయి. దీంతోపాటు కేసీ పంట కాల్వలకు రెండు చోట్ల గండి పడింది. దీంతో గొట్లూరు శివారులో వెంకటసుబ్బారెడ్డి, శివారెడ్డి, అశోక్, వెంకటేశ్వర్‌రెడ్డి, రోసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితర రైతులు సాగు చేసిన 150 ఎకరాల్లోని శనగ పంట పూర్తిగా నీటమునిగింది. ఎకరానికి రూ.20 వేల మేర పెట్టుబడి పెట్టామని పంటంతా ఎందుకూ పనికిరాకుండా పోయిందని అన్నదాతలు వాపోయారు.

ఆపరేషన్ థియేటర్

■ కనీస వసతులు లేక రోగులకు ఇబ్బందులు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆసుపత్రుల్లో అత్యంత కీలకమైన ఆపరేషన్ థియేటర్(ఓటీ)లో సరైన వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోగుల ప్రాణాలను రక్షించే అత్యవసర, సంక్లిష్ట శస్త్రచికిత్సలు ఇందులో జరుగుతుంటాయి. నంద్యాల సర్వజన ఆసుపత్రిలో గత నాలుగేళ్ల క్రితం ఉన్న వసతులే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దీంతో శస్త్రచికిత్సల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది.

నంద్యాల సర్వజన ఆసుపత్రిలో రోజుకు 1200 నుంచి 1600 వరకు ఓపీ ఉంటుంది. అందులో శస్త్రచికిత్సల విభాగానికి సంబంధించి రోజుకు వందకు పైగానే ఓపీలు ఉంటాయి. అన్ని రక్త, ఇతర పరీక్షలు చేసిన తర్వాత శస్త్రచికిత్సలు అవసరమైతే వారిని ఆసుపత్రిలో చేర్చుకుంటారు. 24 గంటల ఓటీని ఏర్పాటు చేసినప్పటికీ సరైన వసతులు లేకపోవడంతో పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు.

సర్వజన ఆసుపత్రిలో ఓటీ విభాగం

రోజుకు శస్త్ర చికిత్సలు ఇలా..
- ☛ జనరల్: 10 నుంచి 14
- ☛ ఈఎన్‌టీ: 2
- ☛ న్యూరో: వారంలో రెండు రోజులకు 4
- ☛ ఆర్థో: వారంలో నాలుగు రోజుల్లో 20
- ☛ ల్యాప్రోస్కోపి: నెలకు 20

ప్రత్యేకంగా లేకపోవడంతో...

ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు లేవు. దీంతో ఉన్నవాటిలో ఆర్థో వైద్యులకు వారానికి నాలుగు రోజులు.. న్యూరో సర్జన్లకు రెండు రోజులు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. అత్యవసరంగా పక్షవాతంతో వచ్చే రోగులకు శస్త్రచికిత్స చేయాలంటే వారికి కేటాయించిన రోజు వరకు వేచి చూడాల్సిన పరిస్థితి వస్తోంది.

ఏ విభాగంలో ఎలా..

- సర్వజన ఆసుపత్రిలో వైద్యులు ఉన్నప్పటికీ శస్త్రచికిత్సలకు అవసరమైన పరికరాలు, స్టెరిలైజర్లు, ఆధునిక శస్త్రచికిత్స సాధనాలు, మానిటర్లు, వెంటిలేటర్లు, లైటింగ్ వంటి ముఖ్యమైన సదుపాయాలు లేవు. శస్త్రచికిత్సల అనంతరం రోగిని ఉంచాల్సిన రికవరీ గదులు కూడా సరిగా లేవు. పవర్ బ్యాకప్‌లో లోపాలు, శానిటేషన్ సమస్యలు, తగిన సంఖ్యలో సాంకేతిక నిపుణులు లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.
- శస్త్రచికిత్సలు చేసే గదిలో ఏసీలు లేకపోవడంతో ఫ్యాన్లతో నెట్టుకొస్తున్నారు.
- అనస్థీషియా మందు ఇచ్చే యంత్రం ఉండాలి. కానీ లేకపోవడంతో అనస్థీషియా వైద్యుడు వచ్చే వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితి.
- న్యూరోకు సంబంధించి తల శస్త్రచికిత్సకు, వెన్నెముక వంటి శస్త్రచికిత్సలకు అరకొర వసతులు ఉన్నాయి.
- కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలకు ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో నెలకు పది కూడా చేయడం లేదు.

శ్రద్ధాంజలి
కీ॥శే॥ శ్రీ K.A. రామప్రసాద రావు గారు
11-12-2025 వ తేదీన ఉదయం: 5:30 గం॥లకు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
కీ॥శే॥ శ్రీ K.A.రామప్రసాద రావు గారు
Retd.Supdt. APGLI, Kurnool
కమిటీ సభ్యులు
నందవరీక బ్రాహ్మణ సంఘం
నందవరం, బనగానపల్లె

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పెళ్లి పేరంటం
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు 99899 97628

(c) eenadu

రక్షణ తరుణం.. పరదాపాయం

పంటల రక్షణకు రైతులు వివిధ ప్రయత్నాలు చేస్తుంటారు. హొళగుంద గ్రామశివారులోని హొన్నూరు క్యాంపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఓ రైతు క్యాబేజీ పంట సాగు చేశారు. ఈ దారిలో హొన్నూరు కొట్టాల, హొన్నూరు గ్రామాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని శిరుగుప్ప అన్నదాతలు వరి దిగుబడులు తరలిస్తుంటారు. ప్రస్తుతం క్యాబేజీ పంట పూతదశలో ఉంది. ఇప్పటి వరకు పురుగు మందులు పిచికారీ చేస్తూ.. కాపాడుతూ వచ్చారు. రహదారిపై వాహనాల రాకపోకలతో వస్తున్న దుమ్ము వల్ల పంట దెబ్బతింటోంది. దుమ్ముతో పూత రాలిపోతుండటంతో రహదారి అంచున పొలం చుట్టూ పరదా ఏర్పాటు చేసుకొని, రక్షించుకుంటున్నట్లు రైతు పెద్ద నారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, హొళగుంద

దారి అంచున.. పొంచి ఉన్న ప్రమాదం

నంద్యాల నుంచి కోవెలకుంట్ల వరకు 167-కె జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. రహదారికి ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు తవ్వారు. ప్రమాదకరంగా ఉన్న చోట ఎలాంటి హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయలేదు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

సేవల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజాభిప్రాయాన్ని మెరుగుపరిచేలా.. జిల్లాను తొలి పది స్థానాల్లో నిలిపేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారం, పారదర్శక వ్యవస్థ వంటి అంశాల్లో సమర్థంగా పనిచేయాలని సూచించారు. జేసీ కార్తీక్, డీఆర్వో రామునాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి, జేసీ కార్తీక్

సమావేశంలో మాట్లాడుతున్న సావిత్రి

రజకుల సంక్షేమానికి కృషి

బనగానపల్లి, న్యూస్‌టుడే: రజకుల సంక్షేమానికి కృషి చేస్తామని ఆ సంఘం రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి హామీ ఇచ్చారు. గురువారం బనగానపల్లెలోని ఓ ఫంక్షన్ హాలులో రజకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. అర్హులకు ప్రభుత్వ పరంగా రాయితీ రుణాలు ఇచ్చి ఆదుకుంటామన్నారు. నంద్యాలలో ఈ నెల 28న రాయలసీమ స్థాయిలో రజకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సుకుమాంబ కుమారి, ఆల్వకొండ మద్దిలేటి పాల్గొన్నారు.

పల్లె బాలికా.. బాక్సింగ్ భళా

☛ జాతీయ స్థాయికి హొళహర్వి విద్యార్థులు

హొళహర్వి, న్యూస్‌టుడే: ప్రోత్సహిస్తే చాలు.. ఆటలకు అదిరిపోస్తారు. నిత్య సాధన చేస్తారు.. గెలుపు వైపు అడుగులు వేస్తారు. పల్లె బాలికలు పట్టుబడితే విజయం సాధించే వరకు వదలరని నిరూపిస్తున్నారు ఈ విద్యార్థులు. జిల్లాలో వెనకబడిన హొళహర్వి మండలం నుంచి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటుతున్నారు. ఇద్దరు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ.. తమ ప్రత్యేకతను చాటుతున్నారు. ఈ నెల 9న రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో హొళహర్వి జిల్లా పరిషత్తు పాఠశాల తరఫున 8 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో తలపడిన ఏడో తరగతి శశికళ, అమితకుమారి బంగారు పతకం సాధించి, జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఫిబ్రవరిలో కేరళ రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వ్యాయమ ఉపాధ్యాయిని నాగసులోచన వీరి ప్రతిభను గుర్తించి ప్రత్యేక దృష్టిసారించి, శిక్షణ ఇచ్చారు. పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయినిని ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ అజీజ్ అభినందించారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

శశికళ.. సాధన భళా

రామకృష్ణ, తులసమ్మ దంపతుల కుమార్తె శశికళ బాక్సింగ్‌లో ప్రత్యేకతను చాటుతోంది. తండ్రి ఆటో డ్రైవర్, తల్లి వంట ఏజెన్సీలో కూలీగా పనిచేస్తున్నారు. కుమార్తె క్రీడాసక్తిని వారు కూడా ప్రోత్సహిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయిని చూపిన మెలకువలు అందిపుచ్చుకొని పోటీలో పాల్గొంది. ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైంది. అక్కడ పతకం సాధించేలా ప్రత్యేకంగా సాధన చేసి, విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తోంది. భవిష్యత్తులో పోలీసు శాఖలో చేరి, సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని చెబుతోంది శశికళ.

అమితమైన ప్రతిభ

హొళహర్వికి చెందిన విజయకుమార్, నిర్మమ్మ దంపతుల కుమార్తె అమితకుమారి. వీరిది వ్యవసాయ కుటుంబం. నిత్యం సాధన చేయడం వల్లే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాం. పీఈటీ ఎప్పటికప్పుడు చేస్తున్న పొరపాట్లను ప్రత్యక్షంగా చెప్పడంతో ఆ లోపాలను అధిగమించామని చెబుతోంది క్రీడాకారిణి. జాతీయ స్థాయిలో సైతం రాణించేందుకు శ్రమిస్తాను. భవిష్యత్తులో ఉపాధ్యాయినిగా సేవలందించడమే తన లక్ష్యమని, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే విద్యార్థుల్లో ప్రతిభ వెలుగు చూస్తుందని చెబుతోంది అమితకుమారి.

మల్లన్న సేవలో అఖండ-2 చిత్ర బృందం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో భ్రమరాంబదేవి, మల్లికార్జునస్వామివార్లను అఖండ-2 చిత్ర బృందం సభ్యులు గురువారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న దర్శకుడు బోయపాటి శ్రీను, సంగీత దర్శకుడు తమన్‌కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ ప్రీమియర్ షోతో అఖండ-2 సినిమా ప్రారంభమైందని, శుక్రవారం థియేటర్లలో ప్రేక్షకులు వీక్షించవచ్చన్నారు. ఈ సినిమా అందరిని మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న ఎస్.ఎస్.తమన్, బోయపాటి శ్రీను

విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయండి

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే : విద్యార్థుల అభ్యున్నతికి అంకిత భావంతో పనిచేయాలని డీఈవో జనార్దన్‌రెడ్డి సూచించారు. మహానంది మండల కేంద్రం.. ఎం.తిమ్మాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం తనిఖీ చేశారు. డీఈవో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకోవాలని పదో తరగతి విద్యార్థులకు సూచించారు. వంద రోజుల ప్రణాళికను సక్రమంగా అమలు చేయడంలో ఉపాధ్యాయులు మరింతగా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చక్కటి మార్గదర్శనం చేయాలన్నారు. డ్రాపౌట్ అయిన పిల్లలను మళ్లీ బడిలో చేర్చుకోవాలని, అపార్‌ను పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈవోలు 1, 2.. రామసుబ్బయ్య, విజయ కుమార్, హెచ్‌ఎం సీహెచ్ చంద్రశేఖరరెడ్డి, ఉపాధ్యాయులతో సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు.

ఉపాధ్యాయులతో సమావేశమైన డీఈవో జనార్దన్‌రెడ్డి

కోర్టు కాంప్లెక్స్ ఏర్పాటుకు స్థల పరిశీలన

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా కోర్టు కాంప్లెక్స్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ గురువారం పరిశీలించారు. కౌలూరు గ్రామ పరిధిలో శాంతిరాం వైద్యశాల సమీపంలో 10.70 ఎకరాలను పరిశీలించి వివరాలు సేకరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోర్టు కాంప్లెక్స్‌కు అవసరమైన స్థలాన్ని పరిశీలించామని.. ప్రతిపాదనలు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి, ఆర్ఐ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో విశ్వనాథ్

విజయ డెయిరీలో ముదురుతున్న వివాదాలు

☛ అడ్డగోలు నామినేషన్‌పై చర్యలు సున్నా ☛ పరాకాష్టకు చేరుతున్న ఆధిపత్యపోరు

ఈనాడు, కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లాలోని విజయ డెయిరీలో ఆధిపత్యపోరు పరాకాష్ఠకు చేరింది. డెయిరీ ఛైర్మన్ పదవిని దక్కించుకోవాలని తెదేపా తరఫున ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోదరుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు వైకాపాకు చెందిన ప్రస్తుత ఛైర్మన్ ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఆ పదవిని సొంతం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కర్నూలుకు చెందిన ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డికి ఆళ్లగడ్డలో ఓటుహక్కు ఉంది. రుద్రవరం మండలం మాచినేనిపల్లి పాల సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికవడం మ్యాక్స్ చట్టం నిబంధనలకు విరుద్ధం. డెయిరీ పరిధిలో 116 సొసైటీలకు గాను 70 సొసైటీలకు ఇప్పటి వరకు ఎన్నికలు జరిగాయి. శాంతిభద్రతల సమస్య తలెత్తడంతో 46 సొసైటీలకు ఎన్నికలు జరగలేదు. ఎన్నికలు జరగని సొసైటీల్లో మాచినేనిపల్లి సొసైటీ కూడా ఉంది. గతనెల 24వ తేదీన ఆ సొసైటీకి ఎన్నిక జరగాల్సి ఉండగా ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణీత సమయంలోపు రాలేదు. సొసైటీ ఎన్నికల అధికారి ఎస్.శరత్‌కుమార్‌రెడ్డి కూడా రాలేదు. దీంతో అదేరోజు శరత్‌కుమార్‌రెడ్డి స్థానంలో టి.ప్రతాప్‌రెడ్డిని మాచినేనిపల్లి ఎన్నికల అధికారిగా నియమించారు. నామినేషన్ వేయాల్సిన సమయం దాటిపోయిన తర్వాత ఎస్.వి.జగన్‌మోహన్ రెడ్డి, జల్లయ్యలు నామినేషన్ వేసినట్లు సొసైటీలో అతికించడం అప్పట్లో వివాదాస్పదంగా మారింది. ఆయా అక్రమాలపై రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విజయ డెయిరీలోని మార్కెటింగ్ విభాగంలో విధులు నిర్వర్తించే ఆ సొసైటీ ఎన్నికల అధికారి టి.ప్రతాప్‌రెడ్డి డెయిరీకి రాకపోవడం ప్రస్తుతం సొసైటీలో చర్చనీయాంశంగా మారింది.

నంద్యాలలోని విజయ డెయిరీ ప్రాంగణం

వేతనాలు ఇష్టారాజ్యం

ఒక్కో హోదా పోస్టుకు ఒక్కో వేతన స్కేలును నిర్ణయిస్తారు. సీనియారిటీ, పదోన్నతులు, ఇంక్రిమెంట్ల ఆధారంగా వారి వేతనాలు క్రమంగా పెరుగుతుంటాయి. విజయ డెయిరీలో మాత్రం అందుకు భిన్నంగా ఉద్యోగాల స్థాయితో సంబంధం లేకుండా నచ్చినవారికి అధిక వేతనాలు ఇవ్వడంతో వివాదాలు రాజుకున్నాయి. పలువురు ఉద్యోగులు మేనేజ్‌మెంట్ వైఖరిని వ్యతిరేకంగా ఆందోళన చేశారు.

తెరపైకి పాత వివాదం

సొసైటీ ఎన్నికల నేపథ్యంలో వైకాపా సమయంలో డెయిరీలో చోటుచేసుకున్న పలు అక్రమాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. సొసైటీకి ప్రభుత్వ ఆస్తులు ఏమైనా ఉన్నాయా? అని విజయ డెయిరీ పూర్వ మేనేజరు 2023లో సమాచార హక్కు చట్టం ప్రకారం కర్నూలు జిల్లా సహకార అధికారిని అడిగారు. దానికి నాటి జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఆస్తులేవీ లేవని సమాధానం ఇవ్వడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి విజయ డెయిరీ సహకారశాఖ పరిధి నుంచి 2012లోనే బయటకు వచ్చింది. అయినప్పటికీ డెయిరీ ఆస్తుల గురించి డీసీవోను సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడగడం, దానికాయన డెయిరీలో ప్రభుత్వ ఆస్తులు లేవని ప్రకటించడం వివాదాస్పదంగా మారింది.

తెదేపా అనుకూలురపై వేటు

విజయ డెయిరీలో గతంలో డెరెక్టర్లుగా ఉన్న సరళమ్మ, బండారు సుబ్బరాయుడు, సూర సుబ్బరాయుడులు, గంగుల పృథ్వీరాజ్‌కుమార్‌రెడ్డిలు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ మద్దతుదారులుగా ఉండేవారు. దీంతో వారిని ఎలాగైనా డెరెక్టర్ పోస్టుల నుంచి తొలగించాలన్న ఉద్దేశంతో వారి సొసైటీలను ఏకపక్షంగా రద్దు చేశారు. సొసైటీ రద్దు కావడంతో డెయిరీ డైరెక్టర్ పోస్టు కూడా రద్దయిందని ప్రకటించారు. డెయిరీపై తెదేపా పట్టు పెరగకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా ప్రశ్నించే వారే కరవయ్యారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఊసేలేని డీడీ విచారణ

విజయ డెయిరీలో అక్రమాలు జరుగుతున్నాయని, ఛైర్మన్ ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నారంటూ రఘుస్వామిరెడ్డి అనే డైరెక్టర్ పశు సంవర్ధకశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్‌లో ఉపసంచాలకులుగా (డీడీ) విధులు నిర్వర్తిస్తున్న వెంకటసిద్ధులను విచారణ అధికారిగా నియమించింది. ఆ విచారణకు ఫిర్యాదుదారుడు గైర్హాజరు కావడంతో నాటి నుంచి ఎలాంటి విచారణ జరగలేదు.

గుట్టుగా సర్వసభ్య సమావేశం

ఏటా అత్యంత పారదర్శకంగా ప్రతి సభ్యుడి సమక్షంలో నిర్వహించే వార్షిక సర్వసభ్య సమావేశాన్ని కూడా ప్రస్తుత సంవత్సరం గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించడం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్టోబరు 27వ తేదీన నంద్యాల డెయిరీలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని మొదట ప్రకటించారు. తర్వాత అదేనెల 28వ తేదీన కర్నూలులో నిర్వహిస్తామన్నారు. దీంతో కొందరు కర్నూలు వెళ్లారు. ఆరోజు కూడా సమావేశం జరగలేదు. అక్టోబరు 29న కర్నూలులో సమావేశం నిర్వహించినట్లు ప్రకటించారు.

చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించండి

నందికొట్కూరు, మిడుతూరు, నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే : న్యాయం కోసం పోలీసుస్టేషన్‌ను ఆశ్రయిస్తున్న బాధితులతో మాట్లాడి వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశించారు. నందికొట్కూరు పట్టణం, మిడుతూరు, బ్రాహ్మణకొట్కూరు తదితర పోలీసు స్టేషన్లను గురువారం తనిఖీ చేశారు. ఆయా స్టేషన్లలోని పరిసరాలు, దస్త్రాలు పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర ఘటనలపై త్వరితగతిన స్పందించేలా ఎస్‌హెచ్‌వోలు చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని చెప్పారు. రౌడీషీటర్లపై ప్రత్యేక దృషి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ సునీల్ షొరాణ్

కేసు నమోదు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : రైలులో బాలురను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం నంద్యాల స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించినట్లు ఆర్పీఎఫ్ సీఐ రవీంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరుగురు బాలురను రైలులో అక్రమంగా తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకొన్నట్లు చెప్పారు. పిల్లలను పట్టణంలోని చిల్డ్రన్‌హోంకు తరలించారు. అక్రమ రవాణాదారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

బ్రాంచి ఆఫీస్ : డి.నెం. 50-760-114ఎ, 2వ అంతస్తు, శాంసంగ్ ప్లాజా, గాయత్రీ ఎస్టేట్, గూటి రోడ్డు, కర్నూలు - 518003

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్** కంపెనీ **లిమిటెడ్‌లో** విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 (hereinafter referred as Company/ Lender) వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు మరియు డి.నెం. 50-760-114ఎ, 2వ అంతస్తు, శాంసంగ్ ప్లాజా, గాయత్రీ ఎస్టేట్, గూటి రోడ్డు, కర్నూలు - 518003 నందు బ్రాంచి ఆఫీస్‌ను కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి. ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06 డిశంబర్ 2025**న లాంఛనాత్మక స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత & హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) యం. గోవింద రెడ్డి, తండ్రి : యం. చంద్రశేఖర్ రెడ్డి, ఫ్లాట్ నెం. 402, 4వ అంతస్తు, సాయి బాలాజీ రెసిడెన్సీ, కర్నూలు - 518002. **2) యం. రామేశ్వరమ్మ**, భర్త : యం. చంద్రశేఖర్ రెడ్డి, హెచ్.నెం. 7-322-1, తారకరామ నగర్, డోన్, కర్నూలు జిల్లా - 518222. **3) సి. మహేశ్వర రెడ్డి**, తండ్రి : సి. వెంకటేశ్వరరెడ్డి, హెచ్.నెం. 77-112-బి-3-3-యం, కల్లూర్ ఎస్టేట్, కర్నూలు - 518003	రుణ ఖాతా నెం. **KURN4TF2307310007** ద్వారా రూ. **26,20,326/-** (అక్షరాలా ఇరవై ఆరు లక్షల ఇరవై వేల మూడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : **28-06-2025.**

ఆస్తికి యజమాని : యం. గోవిందరెడ్డి తండ్రి : యం. చంద్రశేఖర్‌రెడ్డి డాక్యుమెంట్ నెం. 4867/2023. **స్థిరాస్తి వివరములు :** కర్నూలు జిల్లా, డోన్ సబ్ డిస్ట్రిక్ట్, డోన్ మండలం, డోన్ నగర పంచాయితీ మరియు గ్రామ అకౌంట్స్, వార్డు నెం. 7, తారకరామ నగర్ ఉత్తరం, సర్కారు డ్రై సర్వే నెం. 385/2బి వద్ద మొత్తం ఎకరా 39.78 సెంట్లు మరియు అందలి ప్లాట్ నెం. 4కి చెందిన ఎకరా 0.70 సెంట్లుతో పాటు అందలి నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ దానికి చెందిన డి.నెం. 7-322-1. **హద్దులు : తూర్పు :** బి. హైమవతి గారి ఇల్లు, **పడమర :** కె.ఎ. మద్దిలేటి గారి స్థలము, **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** పెనుమాడ రామిరెడ్డి గారి ఇల్లు. పై సరిహద్దుల మధ్య తూర్పు నుండి పడమరకు 5 గజాలు లేదా 4.56 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 14.4 గజాలు లేదా 13.13 మీటర్లు మొత్తం కలుపగా 72 చ॥గ॥లు లేదా 59.88 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ దానికి తూర్పు నుండి పడమరకు 15 అ॥ లేదా 4.56 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 43.2 అ॥ లేదా 13.13 మీటర్లు మొత్తం కలుపగా 648 చ॥అ॥లు విస్తీర్ణంలోని ఆస్తినందు మొత్తం ఫిక్చర్స్, సౌలభ్య హక్కులతో సహా స్థలం.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ సూచనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : కర్నూలు
తేది : 06-12-2025

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

టెట్‌కు 93.2 శాతం మంది హాజరు

నంద్యాల పట్టణం, పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్షకు గురువారం 93.2 శాతం మంది హాజరయ్యారు. నాలుగు కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలో భాగంగా ఉదయం సెషన్‌కు సంబంధించి 151 మందికిగాను 103 మంది వచ్చారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలో 410 మందికిగాను 382 మంది హాజరయ్యారు. పాణ్యం మండలంలోని ఆర్జీఎం.. శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన టెట్ ప్రశాంతంగా సాగిందని ఎంఈవో కోటయ్య తెలిపారు.

మృత్యువేగం.. ముగ్గురి దుర్మరణం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: కడప- కర్నూలు జాతీయ రహదారిలో శిరివెళ్లమెట్ట వద్ద గురువారం రాత్రి ద్విచక్రవాహనాన్ని ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన నాగయ్య (40), సుబ్బరాయుడు (31) ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం నంద్యాలకు వెళ్లారు. పని ముగించుకుని స్వగ్రామానికి రాత్రి బయలు దేరారు. రాత్రి 11.15 సమయంలో శిరివెళ్లమెట్ట వద్ద మలుపు తిరుగుతున్న క్రమంలో నంద్యాల నుంచి ఆళ్లగడ్డ వైపు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్‌కు చెందిన బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఘటనలో నాగయ్య అక్కడికక్కడే మృతి చెందగా సుబ్బరాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే తనువు చాలించాడు. ఘటనపై విచారణ చేపట్టినట్లు ఎస్సై చిన్నపీరయ్యయాదవ్ తెలిపారు.

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కొలిమిగుండ్ల మండలం రామాపురానికి చెందిన బండి చరణ్(20) బంధువులతో కలిసి ద్విచక్రవాహనంలో బంధువులతో కలిసి తాడిపత్రికి బయలుదేరి వచ్చారు. సజ్జలదిన్నె గ్రామ సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ద్విచక్రవాహనం ఢీకొంది. దీంతో చరణ్‌కు తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్రవాహనంలో ఉన్న మద్దిలేటికి స్వల్ప గాయాలవ్వగా మరో ఇద్దరు చిన్నారులు బయటపడ్డారు. గమనించిన స్థానికుల వెంటనే గాయపడిన మద్దిలేటిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు సీఐ వివరించారు.

ఎక్సైజ్‌శాఖలో రచ్చకెక్కిన విభేదాలు

☛ మద్యం దుకాణం మూసి వ్యాపారి నిరసన

ఈనాడు, కర్నూలు, బేతంచెర్ల, డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా ఎక్సైజ్‌శాఖలో మద్యం వ్యాపారులు, అధికారుల మధ్య విభేదాలు పతాక స్థాయికి చేరాయి. ఎక్సైజ్ అధికారుల వైఖరికి నిరసనగా బేతంచెర్లలోని కాకతీయ వైన్స్ దుకాణాన్ని దాని యజమాని ఉన్నం చంద్రశేఖర్ గురువారం మూసివేయడం ఎక్సైజ్ వర్గాల్లో కలకలం రేపింది. బేతంచెర్లలో బార్ తీసుకోవాలని నలుగురు ఎక్సైజ్ ఉద్యోగులను తన దుకాణం దగ్గరకు పంపారని, తనకు మద్యం దుకాణం చాలని, బార్ నిర్వహించలేనని చెబుతున్నా వినిపించుకోకుండా ఒత్తిడి చేశారని దీంతో రూ.5లక్షల డీడీ ఎక్సైజ్ వారికి ఇచ్చానని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఆగస్టు నెలలో రూ.5లక్షలు ఇచ్చి బార్ పెట్టుకోకుండా వదిలేయడంతో తాను నష్టపోవాల్సి వచ్చిందని పేర్కొంటున్నారు. ఆ మొత్తం చెల్లించి నాలుగు నెలలు కూడా పూర్తికాకుండానే మళ్లీ మరో రూ.5లక్షలు మామూలు అడుగుతున్నారని బాధితుడు వాపోతున్నాడు.

దుకాణం ముందు నిరసన తెలుపుతున్న చంద్రశేఖర్

బెల్టు దుకాణాలపై దాడులు

డోన్ ఎక్సైజ్ అధికారులు బుధవారం కొన్ని బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించారు. వారి దగ్గర నుంచి కొన్ని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ మూడు బెల్టు దుకాణాల్లో దొరికిన మద్యం బాటిళ్లు బేతంచెర్లలోని కాకతీయ వైన్స్‌లో కొనుగోలు చేసినవేనని నిర్ధారణ అయ్యింది. దీంతో బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్నందుకు దుకాణ లైసెన్సును రద్దు చేస్తామని ఆయనపై ఎక్సైజ్ అధికారులు ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారు - వరలక్ష్మి, ఎక్సైజ్ సీఐ, డోన్

ఉన్నం చంద్రశేఖర్ అధికారిక లైసెన్స్ దుకాణాదారుడు కాదు. కొంత మందితో కలిసి గుడ్‌విల్‌కు తీసుకుని దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. హెచ్.కొట్టాలలో ఈనెల 10న బెల్టు దుకాణాల్లో దాడులు చేసి నలుగురిపై కేసులు నమోదు చేశాం. కేసులు నమోదు చేయకుండా విడిచిపెట్టాలని చంద్రశేఖర్ కోరారు. దానికి నిరాకరించడంతో డబ్బు డిమాండు చేస్తున్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

అందుబాటులో యూరియా

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే : రబీలో పంటల సాగుకు సంబంధించి అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అన్ని పంటలకు అవసరమైన 68,777 మె.టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అక్టోబరు నుంచి డిసెంబరు చివరి వరకు జిల్లాలో 30,059 మెట్రిక్ టన్నులు అవసరం కాగా 29,047 మె.టన్నులు అందుబాటులో ఉంచామన్నారు. మరో 35 వేల మె.ట. యూరియా రానుందని చెప్పారు. జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

TO LET

COMMERCIAL

కర్నూలు బళ్ళారి చౌరస్తాలో యమహా షోరూం పైన 1250 అడుగుల స్థలం ఆఫీసులు, ఫైనాన్స్ కంపెనీలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 77995 09982, 99891 22563.

JOBS

Wanted Male Academic Principals qulification any Degree/ P.G, Salary: 25000/- to 30,000/- Having Experience in Educational Sector will be preferable, Age limit: 30 to 45 years. Working Location: Kurnool. Contact: 92487 33342.

కర్నూలులోని ప్రముఖ మహిళా కళాశాల హాస్టల్ నందు ఉండి పనిచేయుటకు లేడీ హాస్టల్ వార్డెన్స్ కావలెను. భోజన &వసతి సౌకర్యం కల్పించబడును. అనుభవంగలవారికి ప్రాధాన్యత. ✆ 89192 34655.

ప్రముఖ SML షోరూంలో మండలాల వారిగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్ కావలెను. కర్నూలు. సం॥.7075184999, 9059855449.

FACULTY/ TEACHERS

Wanted Maths Teacher to teach 8th to 10th in CBSE School at Jadcherla. Please Contact ✆ 94904 10009, 99853 46485.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల
•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

నిధుల మంజూరుకు వినతి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులపై వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో గురువారం చర్చించినట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. శ్రీశైలం, మహానంది దేవస్థానాల అభివృద్ధి, సాగునీటి పథకాలకు నిధుల మంజూరుతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వంద శాతం సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి కుళాయి సౌకర్యం కల్పించేందుకు సహకరించాలని వినతిపత్రం అందించినట్లు తెలిపారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తాం

మహానంది, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజలు అందించే వినతులను పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉంటారని తహసీల్దారు రమాదేవి చెప్పారు. ఆమె గురువారం మాట్లాడుతూ ప్రతి చిన్న సమస్య పరిష్కరించాలంటూ మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

?: పట్టణంలోని సంగపేట తదితర ప్రాంతాల్లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - **శివుడు, బ్రహ్మం**

?: నబీనగర్, ఫాతిమా నగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. దాడి చేస్తున్నాయి. - **రసూల్, సులేమాన్**

✔: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయించడంతోపాటు ఫాగింగ్ చేయిస్తాం. కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. - **లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

– న్యూస్‌టుడే, నంద్యాల పురపాలకం

?: పాణ్యం బస్టాండ్ సమీపంలో బనగానపల్లి రహదారిలో కుక్కల బెడద ఎక్కువైంది. వీటి బారినపడి పలువురు ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. తగిన చర్యలు అవసరం. - **కరీముల్లా**

✔: కుక్కల సమస్యను పరిష్కరిస్తాం

- **వరలక్ష్మి, ఏవో, ఎంపీడీవో కార్యాలయం, పాణ్యం**

– న్యూస్‌టుడే, పాణ్యం గ్రామీణం

?: కప్పలకుంటలోని మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - **రమణ, స్థానికుడు**

✔: కాలువల్లో పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - **జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు**

?: అగ్నిమాపక కార్యాలయం పక్కనున్న మినీ ట్యాంకుకు సంబంధించి బిరడాలు లేవు. - **నబీరసూల్**

✔: కుళాయిలకు బిరడాలు అమర్చేలా చర్యలు తీసుకుంటాం. - **షాహీర్‌బాషా, పురపాలక ఏఈ**

– న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దు

మాట్లాడుతున్న సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, లేకుంటే సైబర్ మోసాలకు గురవుతారని పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో 'సైబర్ నేరాలు, ర్యాగింగ్, మత్తు పదార్థాల నివారణ'పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గుర్తుతెలియని వాట్సప్ లింక్‌లను ఓపెన్ చేయడం ద్వారా మన సమాచారంతోపాటు సెల్‌ఫోన్ నిర్వహణ వారి చేతిలోకి వెళ్లే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని చెప్పారు. కొత్త ఏటీఎం కార్డు వచ్చిందని, ఆధార్ నవీకరణ చేసుకోవాలంటూ వివరాలు, ఓటీపీ అడుగుతున్నారని.. వాటికి స్పందిస్తే నష్టపోయే అవకాశముందని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని.. బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని పేర్కొన్నారు. సైబర్ బారిన పడిన వెంటనే 1930 నంబరుకు సమాచారం అందిస్తే నేరగాళ్ల ఖాతాల్లోకి డబ్బు వెళ్లకుండా అడ్డుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అకడమిక్ సమన్వయకర్త శివశంకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణులకు రాచబాట

◆ నాలుగు నియోజకవర్గాలకు నిధుల మంజూరు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం సాస్కి నిధులు మంజూరు చేసింది. నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం నియోజకవర్గాల పరిధిలో 27 రహదారులకు కేటాయింపులు చేసింది. ఈ నిధులతో 106.08 కిలోమీటర్ల పొడవునా గ్రామాల్లో పలు మార్గాలను అభివృద్ధి చేయనున్నారు.

ఎంతెంత సొమ్ము కేటాయించారంటే..

నియోజకవర్గం	రహదారులు (కి.మీ.లు)	మొత్తం పనులు	నిధులు (రూ.కోట్లలో)
నందికొట్కూరు	42.43	6	14.37
నంద్యాల	35.84	11	19.75
పాణ్యం	8.06	3	7.17
శ్రీశైలం	19.75	7	10.87

గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో..

నాలుగు నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్నాయి. గత వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. కనీసం మరమ్మతులు చేయకపోవడంతో పూర్తిగా రూపు కోల్పోయాయి. అధికారులు నివేదికలు పంపినా వాటిని బుట్టదాఖలు చేసింది. ఫలితంగా గ్రామీణులు ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది.

చాపిరేవుల-పాండురంగాపురం రహదారి అధ్వానంగా మారి..

అభివృద్ధి చేయనున్న రహదారులివే..

● నంద్యాల నియోజకవర్గ పరిధిలో.. నంద్యాల మండలంలోని పుసులూరు-కానాల, పీబీజీ రోడ్డు వయా రామ్మూర్తినగర్, ఎన్‌హెచ్-18-చాబోలు, ఎన్‌పి రోడ్డు-బిల్లాలాపురం, అయ్యలూరు-మసీదుపురం, చాపిరేవుల-పాండురంగాపురం మార్గాలకు నిధులు కేటాయించారు. గోస్పాడు మండలంలోని దీబగుంట్ల-చెన్నూరు, జిల్లెల్ల-పసురపాడు, ఎస్.నాగులవరం-జిల్లెల్ల, యాళ్లూరు-జీనపల్లె, ఒంటివెలగల-ఎస్.కూలూరు మార్గాలను అభివృద్ధి చేయనున్నారు.

● పాణ్యం నియోజకవర్గ పరిధిలో.. పాణ్యం మండలంలోని ఆలమూరు-రామతీర్థం రహదారి, గడివేముల మండలంలోని ఎన్‌ఎన్ రోడ్డు-బిలకలగూడూరు, బండిఆత్మకూరు-కరిమద్దెల రహదారులకు నిధులు మంజూరు చేశారు.

● శ్రీశైలం నియోజకవర్గం.. వెలుగోడు మండలంలోని గుంతకందాల-మద్దూరు, మహానంది మండలంలోని తిమ్మాపురం-కృష్ణనంది, ఎన్ఎం రోడ్డు-దర్గా, బండిఆత్మకూరు మండలంలోని సంతజూటూరు-జి.లింగాపురం, ఆత్మకూరు మండలంలోని కరివేన-నల్లకాల్వ, ఎన్‌పి రోడ్డు-భానుముక్కల, కేజీ రోడ్డు-అమలాపురం రోడ్లను గుర్తించారు.

● నందికొట్కూరు నియోజకవర్గం.. పాములపాడు మండలంలోని పాములపాడు-నాగంపల్లి, పగిడ్యాల మండలంలోని పగిడ్యాల రోడ్డు-ఎన్‌జీ అనపురం, నందికొట్కూరు మండలం జడ్పీ హైస్కూల్-లక్ష్మాపురం, మిడుతూరు మండలంలోని ఎన్ఎన్ రోడ్డు-గని, కొత్తపల్లి మండలంలోని కొత్తపల్లె-పాలెంచెరువు, జూపాడుబంగ్లా మండలంలోని కేజీ రోడ్డు- చాబోలు రహదారులకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయనున్నారు.

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

పట్టణంలోని నందమూరి నగర్ తోపాటు నౌమాన్ నగర్‌లోని అబ్దుల్లా గ్రీన్‌సిటీలో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నట్లు 'ఈనాడు'లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన పురపాలక డీఈ పవన్‌కుమార్ స్పందించి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చి వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. దీంతో జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పురపాలకం

నేడు ఉద్యోగ మేళా

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరులోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, పీజీ పూర్తి చేసినవారు అర్హులన్నారు. ఆసక్తిగలవారు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను నిర్మూలిద్దామని.. దీనిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని సీడీపీవో చంద్రకళ అన్నారు. పోక్సో, చిన్న పిల్లలకు సంబంధించిన చట్టాలపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బందికి ఎంపీడీవో కార్యాలయంలో సదస్సు నిర్వహించారు.

న్యాయవాదికి గాయాలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: న్యాయవాది వెంకటరాముడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గురువారం కర్నూలుకు వెళ్లి ద్విచక్రవాహనంలో తిరిగి వస్తుండగా గార్గేయపురం సమీపాన గేదె అడ్డు రావడంతో అదుపు తప్పి కిందపడ్డారు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తపాలా ఆధ్వర్యంలో డిజిటల్ సేవలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : తపాలా శాఖ డిజిటల్ సేవలు అందిస్తోందని నంద్యాల పోస్టల్ సూపరింటెండెంటు అప్పలస్వామి, సబ్ డివిజన్ ఏఎస్పీ సత్యనారాయణ రావు అన్నారు. నంద్యాల గాంధీచౌక్‌లోని ప్రధాన తపాలా కార్యాలయంలో నంద్యాల సబ్ డివిజన్ తపాలా ఉద్యోగుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను తపాలా ద్వారా పొందవచ్చన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం కింద చిన్న మొత్తాలు దాచుకోవడం ద్వారా భవిష్యత్తులో పెద్ద మొత్తం పొందే వీలుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ ఖాసీంవలి, ఐపీపీబీ మేనేజరు, శ్రీనివాసులు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోస్టల్ సూపరింటెండెంటు అప్పలస్వామి

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రసంగిస్తున్న విద్యార్థి

విజేతలకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించి

నందికొట్కూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి బహుమతులు సాధించారని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై మాట్లాడే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎనిమిదో తరగతికి చెందిన కె.ఆనంద్‌కుమార్, ఎం.మహేంద్ర, జి.యశ్వంత్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, వేణుమాధవ్‌లు బహుమతులు అందించారు.

శ్లోకా పాఠశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలతో ఉపాధ్యాయులు, సిబ్బంది

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు పట్టణంలోని శ్లోకా పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఏడో తరగతికి చెందిన షేక్ సోఫియా, ఎనిమిదో తరగతికి చెందిన సి.లక్ష్మి తులసి, తొమ్మిదో తరగతికి చెందిన అబ్దుల్ కలామ్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ఏవో దిలీప్, ఉపాధ్యాయులు ఎస్.రామ్ ప్రసాద్‌రెడ్డి, ఎస్.జానకి, ఎస్.ఫరత్‌సుల్తానాలు బహుమతులు పంపిణీ చేశారు.

బాధితులను ఆదుకోవాలి

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలో రెండ్రోజుల కిందట జరిగిన అగ్ని ప్రమాదంలో గుడిసె కాలిపోయి రోడ్డున పడిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లబోతుల కొండయ్య డిమాండు చేశారు. బాధితులు రాజు, కృష్ణవేణి దంపతులకు గురువారం నిత్యావసర వస్తువులు, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అధికారులు బాధితులను పరామర్శించకపోవడం విచారకరమన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన తప్పనిసరి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్‌పై అవగాహన కలిగి ఉండాలని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్‌కుమార్ సూచించారు. కృష్ణాపురం గ్రామంలో గురువారం పొదుపు సంఘాల మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సూపర్‌వైజర్ రమణయ్య, ఎంఎల్‌హెచ్‌పీ రజిత తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల రాణింపు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని గురురాజ పాఠశాలకు చెందిన హరిణి, విజయసాయిలు జిల్లా స్థాయిలో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు గురురాజ పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. స్థానిక పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడాకారులను అభినందించారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న పేద రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం నాయకులు రత్నమయ్య, రామచంద్రుడు, రాజు డిమాండు చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏ కోడూరు గ్రామంలో దళితులు, పేద రైతులు ఏళ్ల నుంచి భూములు సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. కల్వకుర్తి, నంద్యాల జాతీయ రహదారి పనుల్లో భూములు కోల్పోతున్నారని, వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండు చేశారు.

ఆలయ అభివృద్ధికి చేయూత అవసరం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : తితిదే ఛైర్మన్ బి.ఆర్.నాయుడును శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, సభ్యులు గురువారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు స్వామి, అమ్మవార్ల ప్రసాదం, జ్ఞాపిక అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని.. తితిదే తరఫున వసతి గదుల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకట సుబ్బారావు, రమణ, అనిల్‌కుమార్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

తితిదే ఛైర్మన్‌కు చిత్రపటం అందజేస్తున్న శ్రీశైలం ట్రస్టు బోర్డు అధ్యక్షుడు, సభ్యులు

పంటల సాగులో మెలకువలు తప్పనిసరి

మహానంది, న్యూస్‌టుడే: పంటల సాగులో మెలకువలు పాటిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చని తెలంగాణ రైతురత్న అవార్డు గ్రహీత తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మహానందిలోని గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను గురువారం ఆయన దర్శించుకున్నారు. మహానందిలోని

తిరుపతిరెడ్డిని సన్మానించిన రైతు సంఘం ప్రతినిధులు

ఎస్వీఆర్ కల్యాణ మండపంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత రమణయ్య, ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ చిన్నమాబుహుస్సేన్, సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేదాకా అండగా ఉంటాం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే వీరయ్య కుటుంబానికి న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ అన్నారు. కలెక్టర్ నియమించిన విచారణ కమిటీ ముందు తాళ్లపల్లి వీరయ్య కుటుంబ సభ్యులు గురువారం నంద్యాల పురపాలక కార్యాలయంలో హాజరయ్యారు. వారి వెంట సీపీఐ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ సభ్యులకు అన్ని ఆధారాలు అందించినట్లు చెప్పారు.

జూడో పోటీలు ప్రారంభం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లా స్థాయి జూడో పోటీలు గురువారం స్థానిక పద్మావతి నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైనట్లు జూడో సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మకాయల సుధాకర్, కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఈ పోటీలను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజు గురువారం ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఈనెల 19, 20, 21 తేదీల్లో కర్నూలు నగరంలో జరిగే అంతర్రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

యువత రక్తదానం చేయాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని, యువత రక్తదానం చేయాలని పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శోభారాణి అన్నారు. పాణ్యంలోని డిగ్రీ కళాశాలలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ప్రభుత్వ వైద్యాధికారి వేణుగోపాలకృష్ణుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సయ్యద్‌బాబు, వైద్య సిబ్బంది లలిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

◆ తల్లిదండ్రుల అనుమతి లేకుండా విద్యార్థుల చేత రక్తదానం చేయించడం దారుణమని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఉప సర్పంచి రమణమూర్తి అన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషి

నారాయణస్వామిని సన్మానిస్తున్న సంఘం గౌరవాధ్యక్షుడు డా.రవికృష్ణ, అధ్యక్షుడు రమణయ్య తదితరులు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషి చేస్తామని ఆ కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణ స్వామి పేర్కొన్నారు. పట్టణంలోని దివ్యాంగుల సంఘం కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. సంఘం గౌరవాధ్యక్షుడు డా.రవికృష్ణ, అధ్యక్షుడు రమణయ్య మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామలింగం, రంగస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని పురపాలక కార్యాలయంలో ఛైర్‌పర్సన్ మాబున్నీసా, కమిషనర్ శేషన్న ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందికి గురువారం చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. శానిటరీ సూపర్‌వైజర్ మురళీ, లక్ష్మీనారాయణశర్మ పాల్గొన్నారు.

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే : పట్టణంలోని షాదీక్ నగర్, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ శేషన్న గురువారం పరిశీలించారు. ప్రభుత్వ వైద్యశాల వద్ద అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మహిళలు, విద్యార్థుల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచమని శక్తి బృందం సభ్యులు ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు, మౌనిక అన్నారు. బండిఆత్మకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కొత్తపల్లి, న్యూస్‌టుడే: నిర్ణీత సమయంలోపు సర్వే పూర్తి చేయాలని ఎంపీడీవో మేరి, డిప్యూటీ ఎంపీడీవో కేపీఆర్ శర్మ సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

మిడుతూరు, న్యూస్‌టుడే : మిడుతూరు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరవుతున్నట్లు ఎంపీడీవో దశరథరామయ్య తెలిపారు.

మిడుతూరు : పాసు పుస్తకాలు, రస్తా తదితర సమస్యలేమైనా ఉంటే తహసీల్దారు కార్యాలయంలో పరిష్కరించుకోవాలని తహసీల్దారు శ్రీనివాసులు గురువారం సూచించారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రోటరీక్లబ్ నంద్యాల ఆధ్వర్యంలో పేదలు, అనాథలు తదితరులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఎన్‌సీ మోహన్‌రెడ్డి సౌజన్యంతో క్లబ్ అధ్యక్షులు ఎం.వివేకానందరెడ్డి, కార్యదర్శి కామిని బాలకృష్ణ, ఉపాధ్యక్షులు ఎస్.ప్రసాదరెడ్డి తదితరులు అందించారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శారదా విద్యాపీఠం ఉన్నత పాఠశాలలో బాలికలకు కౌమార దశ.. సమస్యలపై అవగాహన కల్పించారు. డా.డి.మాధవి, ఎం.సునీత, డా.జి.రాధిక, డా.ఎన్.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల గ్రామీణం : పురపాలక పాఠశాలకు ప్రవాస భారతీయుడు వెంకట శివకుమార్‌రెడ్డి తన తండ్రి శంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం సౌండ్ సిస్టంను ఉప విద్యాశాఖాధికారి శంకర్ ప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం చలపతికి గురువారం అందించారు.

అవకాశాలను వినియోగించుకోవాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: అవకాశాలను పూర్తిగా వినియోగించుకుని స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలని ఎంఎస్ఎంఈ ఏడీ వీరయ్య పేర్కొన్నారు. పరిశ్రమల కార్యాలయంలో ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ యోజనపై గురువారం అవగాహన సదస్సు

హాజరైన అభ్యర్థులు

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన కింద కళాకారులు, ఇతర వృత్తుల్లో నిపుణులు, సాంకేతిక నైపుణ్యం కలిగినవారికి కేంద్ర ప్రభుత్వం రుణాలు అందిస్తోందని చెప్పారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు మహబూబ్ బాషా, మెప్మా సీఎంఎం భాస్కర్‌రెడ్డి, క్రీడా అధికారి రాజు, నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుకాణం సీజ్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలో మున్సిపల్ దుకాణాన్ని అధికారులు సీజ్ చేశారు. గుర్రాలపేటలోని మున్సిపల్ దుకాణాల సముదాయంలో ఓ లబ్ధిదారుడు రూ.5 లక్షల బకాయి చెల్లించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ అధికారి వెంకట్రామిరెడ్డి, ఆర్ఐ విక్రమ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

పాములపాడు, న్యూస్‌టుడే: స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి సూచించారు. పొదుపు మహిళల ఆర్థిక అభివృద్ధిపై పాములపాడు వెలుగు కార్యాలయంలో గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు కేవీకే స్టేడియంలో బాక్సింగ్‌లో శిక్షణ పొందిన ఉపేంద్ర రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ఛైర్మన్ పస్పిల్‌మున్నా అన్నారు. ఆత్మకూరు కేవీకే స్టేడియంలో క్రీడాకారుడిని గురువారం అభినందించారు.

నారీమణులు.. శక్తిమంతులు

◆ అండగా ప్రత్యేక బృందాలు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : మహిళలు తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకొనేందుకు పోలీసు శాఖ ప్రత్యేకంగా శక్తి బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా మహిళా కానిస్టేబుళ్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. నంద్యాల పట్టణంలో 8 శక్తి బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందంలోని సభ్యులు నిత్యం అందుబాటులో ఉంటూ బాధితులకు అండగా ఉంటున్నారు. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్న సమయంలో ఫోన్ చేస్తే చాలు.. వెంటనే అక్కడికి చేరుకుని ఆకతాయిల పని పట్టి కేసులు నమోదు చేస్తారు..

పట్టణ పరిధిలో నిర్వహించిన సదస్సులు

కళాశాలలు : 32, వసతి గృహాలు : 62

యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నవారు : 20 వేలు

స్వీయ రక్షణ : 77 పాఠశాలలు, కళాశాలలు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శక్తి బృంద సభ్యులు

112ను ఆశ్రయిస్తే..

ఏదైనా సమస్య ఎదురైన సమయంలో బాలికలు, యువతులు, మహిళలు తక్షణమే 112 నంబరుకు సమాచారం ఇవ్వాలి. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని మహిళా పోలీసుస్టేషన్ సీఐ జయరాములు తెలిపారు. మహిళలు ఏమాత్రం భయపడకుండా తమ సమస్యను వెల్లడించడం ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కాగా ఇప్పటికే పట్టణానికి చెందిన పలువురు బాధితులు శక్తి బృందాలను ఆశ్రయించి తమ సమస్యలు పరిష్కరించుకున్నారు.

సమాచారం అందిస్తే..

నంద్యాల పట్టణంలో పెద్దఎత్తున పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. వందలాది మంది విద్యార్థినులు చదువుకొంటున్నారు. ఇటీవలకాలంలో పలువురు వేధింపులకు గురవుతున్నారు. తమ సమస్యలు బయటకు చెప్పుకోలేక లోలోపల కుమిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో శక్తి బృంద సభ్యులు వారికి అండగా ఉంటున్నారు. పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలు, మహిళల హాస్టళ్లలో ప్రతిరోజూ అవగాహన కల్పిస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే తమకు ఎలా సమాచారం ఇవ్వాలో సూచిస్తున్నారు. స్వీయ రక్షణపై శిక్షణ ఇస్తుండటం విశేషం. చరవాణుల్లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఫలితంగా ఎవరైనా సమస్యల్లో ఉన్నప్పుడు దీనిద్వారా సమాచారం ఇస్తే చాలు.. సమీపంలోని పోలీసులు అక్కడికి చేరుకుని బాధితులను రక్షిస్తారు.

కూలేలా.. ప్రాణాలు పోయేలా

నంద్యాల నుంచి కోవెలకుంట్ల వెళ్లే మార్గంలో గోస్పాడు వద్ద టెలిఫోన్ స్తంభం పూర్తిగా వాలిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. బలమైన గాలి వీస్తే పడిపోయే అవకాశమున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో జనం భయాందోళన చెందుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

పేదల పెన్నిధి.. సీఎం సహాయనిధి

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

డోన్ పట్టణం, ప్యాపిలి, న్యూస్‌టుడే: ఆర్థిక సమస్యలతో వైద్యసేవలు పొందలేక పేదలు సతమతమవుతుంటారని, అటువంటి వారికి సీఎం సహాయ నిధి ఒక వరమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తున్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. ప్యాపిలి మండలం చిన్నపూజర్ల గ్రామానికి చెందిన జీవన్ అనే బాలుడి శస్త్రచికిత్సకు అవసరమైన రూ.2.50 లక్షల చెక్కును ఎమ్మెల్యే గురువారం బాలుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 14న ఆత్మీయ సభ

బనగానపల్లె, న్యూస్‌టుడే: గుంటూరులో ఈ నెల 14న జరిగే మాల ఆత్మీయసభను విజయవంతం చేయాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాల సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ముఖ్యకార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మద్దిలేటి, కేశవుడు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

మాట్లాడుతున్న కల్నల్ అలోక్ త్రిపాఠి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రమశిక్షణతో ఎన్‌సీసీ దోహదం చేస్తుందని కర్నూలు గ్రూపు కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి పేర్కొన్నారు. ఆయనతో పాటు 28 ఆంధ్ర కమాండింగ్ అధికారి కల్నల్ శేఖర్, 9వ ఆంధ్ర బాలికల బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ శ్రీధర గంధలం పట్టణంలోని విద్యాసంస్థలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాళ్లు, ఎన్‌సీసీ అధికారులు, విద్యార్థులతో కలిసి పలు విషయాలపై చర్చించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా అలోక్ త్రిపాఠి మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థులకు నాయకత్వ, సేవా గుణం అలవడుతుందన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: శిరివెళ్ల సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు సీఐ దస్తగిరిబాబు పేర్కొన్నారు. యర్రగుంట్ల వద్ద సీఐ, ఎస్సై చిన్న పీరయ్యయాదవ్‌తతో కలిసి గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా విధింపుతోపాటు న్యాయస్థానంలో హాజరుపరుస్తామని సీఐ హెచ్చరించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి ముజీబ్‌కుమార్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీహెచ్‌సీ పరిధి గ్రామాల్లో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నరికేస్తున్నారు.. తరలించేస్తున్నారు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి అటవీ పరిధి అక్రమార్కులకు వరంగా మారింది. డోన్ పరిధిలో ఉన్న వెల్దుర్తి, బనగానపల్లి, అవుకు, నొస్సం, కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ పరిధిలోని కొంత భాగాన్ని బనగానపల్లి రేంజ్‌లోకి తీసుకొచ్చారు. ఇక్కడే కార్యాలయం ఏర్పాటు చేశారు. అధికారులు పర్యవేక్షణ చేయలేక పోవడంతో అటవీ సంపద అక్రమార్కుల పాలవుతోంది.

పరిధి తెలియక..

అటవీ, రెవెన్యూ, గనుల శాఖల పరిధిలోకి అటవీ ప్రాంతం ఉంది. ఎవరి పరిధి ఎక్కడుందో తెలియక పోవడంతో ఎవరికి వారు అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అక్రమార్కులు అటవీ సంపదను కొల్లగొడుతున్నారు. చెట్ల నుంచి మట్టి వరకు ఎలాంటి రుసుం చెల్లించకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రధానంగా చెట్లను కొట్టి తరలిస్తే పట్టించుకునే అధికారే కరవయ్యారు.

అటవీశాఖ అధికారులు పట్టుకున్న కలప ట్రాక్టర్

పర్యవేక్షణ లేకపోవడంతో..

ఇటీవల గనులశాఖ పరిధిలో ప్రైవేటు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. గనుల శాఖ పరిధిలో ఖనిజాలకు మాత్రమే అనుమతులు ఇస్తున్నారు. చెట్లను తరలించే అక్రమార్కులను అడ్డుకోవడం లేదు. దీంతో నిత్యం అక్రమాలు పెరిగిపోతున్నాయి. ప్రధానంగా అటవీ శాఖ అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడం, అటవీ సంపద దోచుకెళ్లేందుకు సులువుగా మారింది. పట్టపగలు చెట్లు నరికి తీసుకెళ్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతోంది. ఎక్కడో కొన్నిసార్లు పట్టుకొని కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తున్నారు.

నిత్యం 20 ట్రాక్టర్లలో రవాణా..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు పొలంలో కానీ ఎక్కడైనా చెట్లు నరికివేయాలన్నా తహసీల్దార్ అనుమతి తీసుకోవాలి. నిబంధనలు పట్టించుకోకుండా తరలిస్తున్నారు. ఇటు రెవెన్యూ అటు అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. బనగానపల్లి డివిజన్‌లో నిత్యం 10 నుంచి 20 ట్రాక్టర్లలో చెట్లను నరికి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. స్థానిక అటవీ శాఖలో బీట్ ఆఫీసర్లు, సెక్షన్ అధికారులు, గార్డులు తగినంత లేక పోవడంతో పర్యవేక్షణ కొరవడింది. ఇటీవల రేంజ్ అధికారి పదవీ విరమణ పొందడంతో డీఆర్‌ఓ ఇన్‌ఛార్జి అధికారిగా కొనసాగుతున్నారు.

చర్యలు తీసుకుంటాం - ముస్తఫా, ఇన్‌ఛార్జి ఫారెస్ట్ రేంజ్ అధికారి

అటవీ పరిధిలో అక్రమాలు చోటుచేసుకున్న చర్యలు తీసుకుంటాం. రెవెన్యూ అధికారుల నుంచి వచ్చిన దరఖాస్తులను తప్పకుండా పరిశీలించి అనుమతులు ఇస్తాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూనే ఉన్నాం. బనగానపల్లి పరిధిలో తగినంత సిబ్బంది లేకపోయినా నిఘా ఉంచాం. అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని కర్రా సుబ్బారెడ్డి కాలనీలో సీసీ రహదారి నిర్మించాలి. **- సుధాకర్, స్థానికుడు.**

✔: పరిశీలించి రహదారి పనులకు చర్యలు తీసుకుంటాం. **- ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ?: కొలిమిగుండ్లలో గ్రామీణ బ్యాంకు వెనుక కాలనీలో వీధి దీపాలు వెలగటం లేదు. **- కాలనీ వాసులు.**

✔: వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాం. **- చంద్రమౌళీశ్వరగౌడ్, డిప్యూటీ ఎంపీడీవో.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: ఆర్ఎస్ రంగాపురం నుంచి గూటుపల్లె వెళ్లే దారిలో వ్యర్థాలు రోడ్డుపక్కనే వేస్తున్నారు. **- ప్రయాణికులు.**

?: రంగాపురంలోని గూటుపల్లె వెళ్లే దారిలో ఉన్న శ్మశాన వాటికలో ముళ్లపొదలు పెరిగి అసౌకర్యంగా ఉంది. **- గ్రామస్థులు.**

✔: పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం. **- మల్లికార్జున, డిప్యూటీ ఎంపీడీవో.**

బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె గ్రామంలో ఆటోస్టాండ్ పరిసరాల్లోని కాల్వలు పూడికకు గురయ్యాయి. **- ప్రసాద్, బాచేపల్లె.**

✔: కాల్వలు పూడిక తొలగిస్తాం. **-అశ్విన్, ఈవోపీఆర్డీ.**

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ?: కొండుపల్లె గ్రామంలో ప్రధాన వీధుల్లోని మురుగు కాల్వల్లో వ్యర్థాలు నిండిపోయాయి. **- సుబ్బారెడ్డి, కొండుపల్లె.**

✔: పరిశీలించి చర్యలు చేపడతాం. **- ఉమా మహేశ్వరరావు, ఎంపీడీవో, ఉయ్యాలవాడ.**

డోన్, న్యూస్‌టుడే: ?: మండలంలోని దొరపల్లి గ్రామంలో తాగు నీటి కుళాయిలకు నీరు సరిగా రావడం లేదు. **- రాజు, గ్రామస్థుడు.**

✔: గ్రామంలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- తిరుమలేశ్, పంచాయతీ కార్యదర్శి, దొరపల్లి.**

నిర్లక్ష్యానికి.. ముళ్ల చెట్లే నిదర్శనం

చాగలమర్రి పట్టణంలో నూతన తహసీల్దారు భవనం నిర్మాణం కల కలగానే మిగిలిపోతోంది. 2017లో తహసీల్దారు భవన నిర్మాణానికి రూ.90 లక్షల నిధులు మంజూరయ్యాయి. అప్పట్లో గుత్తేదారుడు కొద్ది మేర పనులు చేసి వదిలేశారు. నాటి నుంచి నేటి వరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు. అధికారులు మాత్రం రెండు సార్లు పరిశీలించి ప్రతిపాదనలు పంపించారు. భవన నిర్మాణం ప్రదేశంలో చెట్లు పెరిగి శిథిలంగా దర్శనమిస్తోంది.

– న్యూస్‌టుడే, చాగలమర్రి

పెరిగిన పొదలు.. పట్టించుకోని అధికారులు

బేతంచెర్ల- తవిశికొండ, బేతంచెర్ల- బలపాలపల్లె, బలపాలపల్లె- పాపసానికొట్టాల, పాపసానికొట్టాల- తవిశికొండ గ్రామం వరకు రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు పెరిగిపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మలుపుల్లో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంత వరకు కనిపించడం లేదని చోదకులు వాపోతున్నారు. దీనివల్ల ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని వాపోతున్నారు. అధికారులు పెరిగిన కొమ్మలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, బేతంచెర్ల

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

ఉయ్యాలవాడ మండలం ఎస్.లింగందిన్నె- కొండుపల్లె గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రహదారి ఉంది. దారి పొడవునా ఉన్న మలుపులు ప్రమాదకరంగా మారాయి. కొండుపల్లె ఉన్నత పాఠశాల సమీపంలో మలుపు ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గతంలోనూ పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అధికారులు మలుపు వద్ద వేగ నియంత్రికలను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొండుపల్లె(ఉయ్యాలవాడ)

క్విజ్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రుద్రవరం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు రుద్రవరం జడ్పీ విద్యార్థినులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటరమణ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తమ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు ఆయేషా, శరణ్య కౌశల్-2025 జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో అద్భుత ప్రతిభ చూపారన్నారు. వీరి ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. తిరుపతిలో ఈ నెల 27న జరిగే ఈ పోటీల్లోనూ తమ విద్యార్థినులు విజయం సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు పట్టణంలోని ఆర్.ఆర్. అకాడమీలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.సుధాకర్ మట్లాడుతూ పదోతరగతి, ఇంటర్ పూర్తి చేసిన 18-23 ఏళ్ల మధ్యనున్న అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ఆర్.ఆర్. అకాడమీ ముందుకు రావడం సంతోషకరమన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సుధాకర్

అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, కరుణాకర్, సామేల్, రమేష్, విజయ్‌కుమార్, ఓబులేసు పాల్గొన్నారు.

పంట మార్పిడితో ప్రయోజనం

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం మండలం బి.నాగిరెడ్డిపల్లెలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరిగింది. నంద్యాల సహాయ వ్యవసాయాధికారి చెన్నయ్య కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. రెండో పంటగా వరి కాకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలన్నారు. పంట మార్పిడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుమతి, వీఏఏ అంజలి, అనిల్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

ఓజీ తండా(చాగలమర్రి), న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ ఎరువులు వాడితే భూమి సారవంతంగా మారడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సహాయ సంచాలకులు చెన్నయ్య, ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్‌శేఖర్ తెలియజేశారు. ఓజీ తండా గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేల స్వభావం, పంట రక్షణ తదితరాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌సీ ఏవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏవో రంగనేతాజీ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పచ్చర్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: నంద్యాల-ఒంగోలు రహదారిలోని నల్లమల అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని అటవీశాఖ ఉన్నతాధికారులు నిషేధించినట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈవో సాయి జయచంద్రారెడ్డి తెలిపారు.

గంగవరం (శిరివెళ్ల), న్యూస్‌టుడే: అర్హత ఉండి అన్నదాత సుఖీభవ జాబితాలో పేరులేని రైతులు ధ్రువపత్రాలతో స్థానిక రైతు సేవా కేంద్రాల్లో మరోమారు దరఖాస్తు చేసుకోవాలని ఏవో సుధాకర్ తెలిపారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఈనెల 12వ తేదీన రానున్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని వెంగళాంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా మాదిరి ప్రశ్నపత్రాలను విశ్రాంత ఉపాధ్యాయురాలు సామ్రాజ్యలక్ష్మి ఉచితంగా అందజేశారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ రాజకుమారి ఉత్తమ సేవలు అందిస్తూ రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉన్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం హర్షణీయమని ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బాలనాగన్న తెలిపారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ డిపోనకు చెందిన బస్సులో ఇటీవల చెరుకులపాడు గ్రామానికి చెందిన రామాంజనమ్మ ప్రయాణిస్తూ బంగారు ఆభరణం ఉన్న సంచి మరిచిపోయారు. దీన్ని డిపో యూనియన్ నాయకుల సమక్షంలో సదరు మహిళకు అప్పజెప్పారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పలు విభాగాల అధికారులు, సచివాలయాల సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

పుణ్య క్షేత్రాలకు తరలిన భక్తులు

ఆళ్లగడ్డ: విజయవాడకు వెళ్తున్న భక్తులు

ఆళ్లగడ్డ, ప్యాపిలి, న్యూస్‌టుడే: భవానీ మాల ధరించిన భక్తులు గురువారం దీక్ష విరమణకు కనకదుర్గమ్మ సన్నిధికి బయలు దేరారు. పట్టణంలోని కాళికామాతాలయం నుంచి వీరు భవానీ మాత నామస్మరణ చేస్తూ ఇరుముడి ధరించి విరమణకు వెళ్లారు. కాళికామాతకు ప్రత్యేక పూజలు చేశారు. బంధుమిత్రులు వీరికి వీడ్కోలు పలుకుతూ ఆశీర్వాదాలు పొందారు. ప్యాపిలి పట్టణంలో గురువారం అయ్యప్పస్వాములు మండల దీక్ష పూర్తి చేసుకుని ఇరుముడి కట్టుకుని శబరిమలకు వెళ్లారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన భక్తులు భవానీ మాలధారణ స్వీకరించి 41 రోజులు పూర్తి కావడంతో ఇరుముడులను కట్టుకొని గురువారం విజయవాడకు బయలుదేరి వెళ్లారు. అర్చకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏకశిలపదునెట్టాంబడి అయ్యప్ప ఆలయ ఆవరణ నుంచి దాదాపు 50 మంది అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు బయల్దేరి వెళ్లారు. ఆలయంలో గురుస్వాములు రాయుడు, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తులు ఇరుముడులు కట్టుకుని ప్రత్యేక పూజలు చేసి శబరిమలకు బయల్దేరారు.

చాగలమర్రి: శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

ఇంటి పట్టాలిచ్చి న్యాయం చేయండి

శిబిరంలో నినాదాలు చేస్తున్న నాయకులు

డోన్ న్యూస్‌టుడే: గుడిసెలు కూల్చి వేయడంతో నష్టపోయామని, ఇంటి పట్టాలిచ్చి న్యాయం చేయండని సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, రామాంజినేయులు అన్నారు. గురువారం డోన్ తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలు సర్వే నంబరు 503లో వేసుకున్న గుడిసెలను మూడు నెలల క్రితం అధికారులు తొలగించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో చిన్నరహిమాన్, షమీమ్‌బేగం, నక్కిహరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రామిశెట్టి వీరభద్రుడు కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీడీవో, జిల్లా సంచార చికిత్సల నోడల్ అధికారి జగదీష్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్యానికి చర్యలు, స్టేషనరీ కొనుగోలు చేయడంపై చర్చించి తీర్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తాహీర్‌హుసేన్, వైద్యులు ఇమ్రాన్, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో చర్చిస్తున్న అధికారులు

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

సంజామల, అవుకు, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించే 'ప్రజా సమస్యల ఫిర్యాదు వేదిక' ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని సంజామల, అవుకు తహసీల్దార్లు అనిల్‌కుమార్, మల్లికార్జునరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల ప్రజలు దరఖాస్తులు సమర్పించుకునేందుకు నంద్యాలకు వెళుతున్నారన్నారు. దీంతో వారికి వ్యయప్రయాసలతో పాటు సమయం వృథా అవుతోందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కోవెలకుంట్లలోని తహసీల్దారు కార్యాలయంలో ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దారు పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కూల్చివేతపై దుష్ప్రచారం తగదు

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో నగర వనం కూల్చివేతపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డోన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. డోన్ నుంచి బేతంచెర్లకు ఎన్‌హెచ్ 340బీ జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ రహదారి నిర్మాణం కోసం నార్త్ డోన్ రిజర్వ్ ఫారెస్ట్‌లో కొంత అటవీ భూమిని చట్టపరమైన అనుమతులతో కేటాయించినట్లు తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న రోడ్డు విస్తరణలో భాగంగానే నగరవనం ముఖ ద్వారాన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. తొలగించిన ఆస్తులకు హైవే అధికారులు అటవీశాఖకు నష్టపరిహారం చెల్లించిందన్నారు.

వేర్వేరు ఘటనలపై కేసుల నమోదు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కలువటాల గ్రామానికి చెందిన కె.మాధురిని అదనపు కట్నం తీసుకురావాలంటూ వేధిస్తున్నారని కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు గురువారం చెప్పారు. భర్త నాగేంద్ర, కుటుంబ సభ్యులు వేధిస్తున్నారంటు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు గురువారం చెప్పారు. తుమ్మలపెంట గ్రామానికి చెందిన శివలింగారెడ్డి, తన అనుచరులతో వచ్చి బాలదస్తగిరిని కులం పేరుతో దూషిస్తూ, అంతు చూస్తానని బెదిరించాడన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శివలింగారెడ్డి, మరి కొందరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

పాతకందుకూరులో చోరీ

పాతకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని పాతకందుకూరు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. సంచిలో ఉన్న ఐదు తులాల బంగారు ఆభరణాలు, రూ.30 వేలు నగదు అపహరణకు గురైనట్లు బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఇంటి పక్కన వారే తీసి ఉంటారని బాధితురాలు అనుమానం వ్యక్తం చేశారని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బకాయిలను వెంటనే విడుదల చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఓబులేసు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యారంగ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండెల ఓబులేసు అన్నారు. గురువారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. బకాయిలున్న కారణంగా పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బకాయిలను సాకుగా చూపి పేద విద్యార్థులను ప్రైవేటు కళాశాలలు వేధిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, నరసింహనాయక్, పాల్‌రాజ్, హరి, ప్రవీణ్, మోహిత్, దినేష్ పాల్గొన్నారు.

మట్టి తరలింపుపై చర్యలు తీసుకోవాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కుందూనది మట్టి తరలింపుపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డిమాండ్ చేశారు. కోవెలకుంట్లలోని కుందూనది ఒడ్డును ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో కుందూనది వెడల్పు పనులు చేసి పరివాహక గ్రామాలు ముంపునకు గురికాకుండా కరకట్టలు నిర్మించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అక్రమార్కులు ఈ కట్టలను మాయం చేశారన్నారు. అంతా అయిపోయాక నీటిపారుదల శాఖ అధికారులు గుర్తుతెలియని వ్యక్తులు వాహనాల్లో మట్టిని తరలించారని పోలీసులకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసి చేతులుదులుపుకున్నారని విమర్శించారు.

కో ఆప్షన్ సభ్యుడి ఎన్నిక

దొర్నిపాడు, న్యూస్‌టుడే: దొర్నిపాడు మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడిగా అచ్చుకట్ల షఫిబాషా ఎంపికైనట్లు ప్రిసైడింగ్ అధికారి బి.గోవిందనాయక్ తెలిపారు. గురువారం కో-ఆప్షన్ సభ్యుడి ఎన్నికలకు నామపత్రాల దాఖలు కార్యక్రమం జరిగింది. ఇందులో వైకాపా బలపరిచిన షఫి బాషా నామపత్రం దాఖలు చేయగా తెదేపా బలపరిచిన ఇద్దరు అభ్యర్థుల నామపత్రాలు తిరస్కరణకు గురయ్యాయి.

బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోండి

మాట్లాడుతున్న ఏడీ శ్రీనివాసులు

చాగలమర్రి, న్యూస్‌టుడే: గ్రామాల్లో విద్యుత్తు మొండి బకాయిల వసూలుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్తు శాఖ ఆళ్లగడ్డ డివిజన్ ఏడీ శ్రీనివాసులు తెలియజేశారు. పట్టణంలోని విద్యుత్తు ఉప కేంద్రంలో సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. వినియోగదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. మండల వ్యాప్తంగా రూ.2 కోట్ల మేర బకాయిలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏఈ రమణయ్య పాల్గొన్నారు.

రైతులకు యూరియా కష్టాలు

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో రైతులు మొక్కజొన్న, మినుములను రెండో పంటగా సాగు చేశారు. సాగు ప్రారంభంలో కర్షకులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. ఎక్కడా దొరక పోవడంతో ఇతర మండలాలకు సైతం వెళ్లి తెచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

అతివ.. స్వయం ఉపాధి తోవ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలకు వరాలుగా మారాయి. ప్రభుత్వ నినాదంగా మారిన 'మహిళా సాధికారత' సాధించాలంటే మహిళలు వారి కాళ్లమీద వారే నిలబడే స్థాయికి చేరాలి. ఇందుకు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా పొదుపు సంఘాల ద్వారా రుణాలు ఇస్తున్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఉపాధి పొందడమేకాక, మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారు. పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలతో ఉపాధి పొందుతూ తమ వంతుగా వీరు కుటుంబ భారాన్ని మోస్తున్నారు. స్వయం ఉపాధి పొందుతున్న మహిళలపై కథనం.

కుట్టులో ప్రత్యేక గుర్తింపు

ఆళ్లగడ్డ పట్టణంలోని కరీమున్ గ్రూపులో సభ్యురాలిగా ఉన్న కరీమున్ అనే మహిళ పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణంతో ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ పనుల్లో అధునాతన కంప్యూటర్ ఆధారిత కుట్టు యంత్రాలను తీసుకున్నారు. భర్తతో కలిసి పని చేస్తూ దుస్తులను కుట్టడమే కాక, వాటికి అలంకరణ కూడా చేస్తున్నారు. అంతేకాక మరో నలుగురు మహిళలు కరీమున్ వద్ద పనిచేస్తున్నారు. వీరు కుట్టు శిక్షణ తీసుకుంటూ ఉపాధి మార్గాలను నేర్చుకున్నారు. నెలనెలా తీసుకున్న రుణాలను చక్కగా చెల్లిస్తూ రాబోయే రోజులు మరింత రుణాన్ని పొంది వ్యాపారాన్ని పెంచుకోవాలని కరీమున్ ప్రయత్నిస్తున్నారు.

కుటుంబానికి అండగా నిలిచి

ఆళ్లగడ్డ పట్టణంలోని కొత్త మసీదు వీధికి చెందిన ముబీనా అనే మహిళ రేష్మ అనే పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. గత ఏడేళ్లుగా చక్కగా రుణాలను తీసుకుంటూ వాటిని క్రమం తప్పకుండా చెల్లిస్తూ తీసుకున్న రుణంతో చిన్న పాటి వ్యాపారాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఆమె పొదుపు రుణంతో ఫ్యాన్సీ స్టోర్, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాల దుకాణాన్ని ప్రారంభించారు. పొదుపు రుణంతోనే గత కొన్నేళ్లుగా వ్యాపారం చేస్తూ కుటుంబానికి తనవంతుగా ఆమె అండగా నిలుస్తున్నారు. నెలకు రూ.15 వేల వరకు ఆర్జిస్తున్నట్లు ముబీనా పేర్కొన్నారు. ఇది తన పిల్లల చదువుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు.

(c) eenadu

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా. చిత్రంలో కె.ఎల్.విశ్వవిద్యాలయం డీన్ ఎం.కిషోర్‌కుమార్ తదితరులు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

మరిన్ని చిత్రాలు.. www.eenadu.net లో చూడవచ్చు

భళారే బాల.. ఆవిష్కరణ అదిరేలా..

- అద్భుత ప్రాజెక్టులతో అబ్బురపరిచిన విద్యార్థులు
- 'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకట్టుకున్న నమూనాలు

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 126. స్వయంగా వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులివి. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు తమదైన శైలిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పరిష్కారం చూపించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' కేఎల్ విశ్వవిద్యాలయం సంయుక్తాధ్వర్యంలో గురువారం గుంటూరు లక్ష్మీపురంలోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు అనూహ్య స్పందన వచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రాజెక్టులు ప్రదర్శించారు. మూడింటికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించగా... ఐదింటికి ప్రోత్సాహకాలు అందజేశారు. శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాల కరస్పాండెంట్ విష్ణు ప్రాజెక్టులను తిలకించారు.

1 ప్రథమ: ప్రమాదాల వేళ కాపాడే స్మార్ట్ హెల్మెట్
పాఠశాల: వేములూరిపాడు జడ్పీహెచ్ఎస్, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా
విద్యార్థులు: కొండా ప్రశాంత్, షేక్ మహమ్మద్ ఆరిఫ్

ఉపయోగం: ద్విచక్రవాహనాలకు ప్రమాదం జరిగినప్పుడు లొకేషన్.. జీపీఎస్ విధానంలో కుటుంబ సభ్యుల మొబైల్ ఫోన్‌కు మెసేజ్ రూపంలో వెళ్తుంది. కుటుంబ సభ్యులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవచ్చు. వాహనదారులు హెల్మెట్ పెట్టుకుంటేనే అది స్టార్ట్ అవుతుంది. రాత్రి వేళల్లో భారీ వాహనాల డ్రైవర్లు నిద్రపోతుంటే వారిని శబ్దం ద్వారా అప్రమత్తం చేస్తుంది. జీపీఎస్ ఆర్డినో మైక్రో కంట్రోలర్, జీపీఎస్ మాడ్యూల్స్, ఎలక్ట్రిక్ సెన్సార్ల ద్వారా దీనిని తయారుచేశారు.

2 ద్వితీయ: హైడ్రో ఫోనిక్ సిస్టం.. తక్కువ స్థలంలో సాగు
పాఠశాల: దొడ్లేరు జడ్పీహెచ్ఎస్, క్రోసూరు మండలం, పల్నాడు జిల్లా
విద్యార్థులు: పల్లా శ్రీలక్ష్మి (8వ తరగతి), పల్లా యుక్త కృష్ణప్రియ (9వ తరగతి)

ఉపయోగం: తక్కువ స్థలంలో కొద్ది నీటితో పంటలను సేద్యం చేయొచ్చు. ఎకరా విస్తీర్ణంలో పండించే పంటను ఈ విధానంలో సెంటు స్థలంలోనే సాగు చేయొచ్చు. మొక్కలకు అవసరమైన ఖనిజ లవణాలను నేరుగా అందేలా చేయడం ద్వారా నీటి వినియోగం తగ్గించొచ్చు.

3 తృతీయ: అగ్రి గ్రో ఆటో మోటార్.. సాంకేతికతతో వ్యవసాయం
పాఠశాల: శ్రీ పాటిబండ్ల సీతారామయ్య పాఠశాల, గుంటూరు
విద్యార్థులు: రుషిధ అంజుం, షిజాయుస్కాన్, 9వ తరగతి

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ తమీమ్

ఉపయోగం: సోలార్ విద్యుత్తు ద్వారా పంటలకు సాగునీరందించడం. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. తక్కువ నీటితో సాగు చేయొచ్చు. పెట్టుబడి తగ్గుతుంది. విత్తనాలు నాటడం, నీరు పెట్టడం వరకు అంతా సాంకేతిక పరిజ్ఞానంతోనే. బ్లూటూత్‌కు కనెక్ట్ చేసి ఫోన్‌తోనే ఆపరేట్ చేస్తారు.

చక్కని వేదిక
– ఎ.తమీమ్ అన్సారియా, గుంటూరు కలెక్టర్

పిల్లలు పాఠ్యాంశాలు చదువుతారు.. పరీక్షల్లో ఆ విషయాలు రాస్తారు. వారు ఎంత మేరకు సబ్జెక్టును అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు చక్కని వేదికలు. ఆ కోవలో 'ఈనాడు' ప్రదర్శన నిర్వహించడం అభినందనీయం. ప్రభుత్వ పాఠశాలల పిల్లలు ప్రైవేటుకు దీటుగా ప్రతిభ చూపడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ బడుల్లో ప్రమాణాల మెరుగుదలకు ఇది నిదర్శనం. విద్యార్థులు పోటీతత్వంతో అడుగేయాలి.

ప్రోత్సాహకం: స్మార్ట్ సెక్యూరిటీ లాకర్
పాఠశాల: సిరిపురం జడ్పీహెచ్ఎస్, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా
విద్యార్థులు: షేక్ అబ్బాస్, కె.ప్రవీణ్, తొమ్మిదో తరగతి

ఉపయోగం: లాకర్లకు పటిష్ఠ భద్రతను ఇచ్చేలా స్మార్ట్ సెక్యూరిటీ రూపొందించారు. మొబైల్‌లో పాస్‌వర్డ్ కొడితే లాకర్ తలుపు తెరుచుకుంటుంది. మళ్లీ మొబైల్ ద్వారానే పాస్‌వర్డ్ ఎంటర్ చేసి మూసేయొచ్చు. పాస్‌వర్డ్‌ను ఫోటోలో నమోదు చేసుకోవడంతో ఎవరూ తెరిచే వీలుండదు. ఒకవేళ ఎవరైనా తెరవాలని చూస్తే మొబైల్‌కు మెసేజ్ వెళ్తుంది. నోడ్ ఎంసీయూ, సర్వో మోటార్, బ్యాటరీ పవరను వినియోగించారు.

ప్రోత్సాహకం: వరి పొట్టు, మైదాతో బయో డిగ్రేడబుల్ టీ కప్పులు
పాఠశాల: వినుకొండ జడ్పీహెచ్ఎస్, పల్నాడు జిల్లా
విద్యార్థులు: వెంకటసాయి, కార్తిక్, తొమ్మిదో తరగతి

ఉపయోగం: వరి పొట్టు, మైదా కలిపి తయారు చేశారు. ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ తాగడం వల్ల ఎన్నో దుష్ప్రభావాలున్నాయి. క్యాన్సర్ బారిన పడుతున్నారు. వరి పొట్టు, మైదా మిశ్రమంతో తయారు చేసిన కప్పులో తాగితే విటమిన్లు సైతం శరీరానికి అందుతాయి. తాగి పడేశాక భూమిలో కలిసిపోతుంది.

ఆసక్తిగా తిలకించిన కలెక్టర్.. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతీ ప్రాజెక్టు గురించి కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆసక్తిగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రెండుగంటలకుపైగానే అక్కడే ఉన్నారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రశ్నలు అడుగుతూ.. వాటికి విద్యార్థులు చెప్పిన సమాధానాలకు మెచ్చుకున్నారు. ప్రేరణ నింపిన సమాధానాలకు కృషిని ప్రశంసించారు. ఇటువంటి పోటీలు దిగ్విజయంగా విద్యార్థులు పోటీ పడ్డారు.

పోటెత్తిన విద్యార్థులు.. ప్రదర్శన తిలకించేందుకు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మూడు వేలకుపైగా విద్యార్థులు తరలివచ్చారు. శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాల ఉపాధ్యాయురాలు కె.అనూష, పెదనందిపాడు జడ్పీ ఉపాధ్యాయుడు పి.మల్లికార్జునరావు, కొర్నెపాడు జడ్పీ ఉపాధ్యాయుడు సీహెచ్ గంగాధరరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. మరో ఐదు ప్రాజెక్టులకు ప్రోత్సాహక బహుమతులందించారు.

ప్రోత్సాహకం: క్వాంటమ్ కంప్యూటింగ్
పాఠశాల: శ్రీ చైతన్య పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరు
విద్యార్థులు: పి.కోమలి చందన రాయల్, వి.సింధు, తొమ్మిదో తరగతి

ఉపయోగం: భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటర్ల వినియోగం పెరగనుంది. కేవలం అర సెకనులోనే సమాచారం చేరవేస్తోంది. యూనివర్సల్ కంప్యూటర్ కన్నా.. క్వాంటమ్ కంప్యూటర్ సమాచార వ్యవస్థ వేగంగా పని చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 2026 జనవరిలో రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సును ప్రారంభిస్తామని చెప్పడంతో విద్యార్థులు ఈ ప్రాజెక్టు రూపొందించారు.

ప్రోత్సాహకం: స్టెమ్ సెల్ ఎవల్యూషన్.. మూల కణాలతో వైద్యం
పాఠశాల: శ్రీ చైతన్య స్కూల్, నవభారత్‌నగర్, గుంటూరు
విద్యార్థులు: ఈదర సాయి ప్రీతిక, ఎం.జెనిత సుజన, పదో తరగతి

ఉపయోగం: బిడ్డ పుట్టాక బొడ్డు పేగు నుంచి మూల కణాలను సేకరించి మైనస్ 190 డిగ్రీల వద్ద నిల్వ చేస్తారు. భవిష్యత్తులో తలసీమియా, క్యాన్సర్‌లాంటి వ్యాధులు వచ్చినప్పుడు అవసరమైన దాత దొరక్కపోతే ఈ మూల కణాలను వినియోగించొచ్చు.

ప్రోత్సాహకం: మునగ చెట్టు కాండంతో నీరు శుభ్రం
పాఠశాల: ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, ఎర్రపాలెం, పల్నాడు జిల్లా
విద్యార్థులు: ఎం.శ్రీలక్ష్మి(8వ తరగతి), ఎన్.త్రిష(9వ తరగతి)

ఉపయోగం: ప్లాస్టిక్ సీసాను సగానికి కోసి మూత భాగంలో మునగచెట్టు కాండం బిగించారు. అందులో మురికి నీరు పోయగా.. మునగలోని పోషకాలతో తక్కువ ఖర్చుతోనే శుద్ధి చేస్తోంది. ఈ నీరు ఆరోగ్యకరం. నమూనాలను పరీక్షించగా.. పీహెచ్ 8-9 వరకు వచ్చింది.

సృజనాత్మకత వెలికితీతకు ఉపయుక్తం
– ఆర్ రవిచంద్ర, ఐజీ, ఈగల్ విభాగాధిపతి

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయి. ప్రతీ విద్యార్థి మంచి స్నేహాలు, అలవాట్లతో ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి. గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి. వీటికి సంబంధించి సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబరు 1972కు తెలియజేయండి. వివరాలు గోప్యంగా ఉంచుతాం.

ఉత్తమ పౌరులుగా రాణించండి
– కిషోర్‌కుమార్, డీన్, కేఎల్ విశ్వవిద్యాలయం

చక్కగా చదువుకోండి.. ఉత్తమ పౌరులుగా ఎదగండి.. ప్రతిభ సానబడుతూ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోండి. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రాజెక్టులు చాలా బాగున్నాయి. సౌరశక్తిపై అవగాహన పెంచుకుని విద్యుదుత్పత్తి అంశాలపై దృష్టి పెట్టాలి. రోడ్డు పక్కన సిమెంటు బెంచీలు ఖాళీగా ఉంటున్నాయి. వాటిపై సోలార్ ప్యానెల్స్ బిగించి విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చన్న ఆలోచన వచ్చింది.

– ఈనాడు, అమరావతి – న్యూస్‌టుడే, పట్టాభిపురం, కలెక్టరేట్, గుంటూరు విద్య, సాంస్కృతికం, క్రైమ్, జడ్పీ, ఏటీ అగ్రహారం, నగరంపాలెం, మేడికొండూరు

పట్టర పట్టు.. పాయింటు వచ్చేట్టు

పెదకూరపాడు జీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య పాఠశాలలో రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. రెండోరోజు గురువారం కబడ్డీ పోటీల్లో 20 జట్లు తలపడ్డాయి. నువ్వా నేనా అన్నట్లు క్రీడాకారులు పాయింట్లు సాధించేందుకు శ్రమించారు. - న్యూస్‌టుడే, పెదకూరపాడు

ధర నిర్ణయించేది తేమ శాతమే

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించింది. తేమ శాతం ఆధారంగా ఒక్కో పంటకు ఒక్కో విధంగా మద్దతు ధర నిర్ణయించారు. పంట ఉత్పత్తుల్లో తేమ శాతం పరిశీలించేందుకు ఇప్పటికే ఒక్కో రైతు సేవా కేంద్రానికి ఒక్కో పరికరం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 12 శాతం తేమతో కంది, శనగలు, పెసర, మినుముకు క్వింటాకు రూ.8 వేలు.. కొర్రలు, సజ్జలు రూ.2,775.. రాగులు రూ.4,886 మద్దతు ధర ప్రకటించారు.

తేమను నిర్ధారించే పరికరం

పంట	తేమ శాతం	క్వింటా ధర (రూ.)
పత్తి	6.5–8	8,110
వరి	20	2,389
మొక్కజొన్న	22–25	2,400
జొన్నలు	12–16	3,699

నోరూరించే చీరాల స్వీట్ సమోసా

సమోసా అంటే ఉల్లిపాయలు, ఆలు, క్యారెట్ ముక్కలు, మొక్కజొన్న పొత్తు గింజలు, మిర్చి వంటి వాటిని కలిపి ఎక్కువగా చేస్తుంటారు. ఇవి ఎక్కడైనా లభిస్తాయి. చీరాలలో మాత్రం ప్రత్యేకంగా స్వీట్ సమోసా దొరుకుతుంది. సుమారు రెండు దశాబ్దాలుగా ఇక్కడ తయారు చేస్తున్నారు. జీడిపప్పు, కొబ్బరి, రవ్వ, బెల్లం, యాలకలు, నెయ్యి మిశ్రమంతో దీన్ని తయారు చేస్తారు. నోరూరించే దీన్ని రుచి చూసిన వారు వదలరు. ఇతర ప్రాంతాల్లోని మిత్రులకు పంపిస్తుంటారు. విజయవాడ, గుంటూరు, తెనాలి, ఒంగోలు తదితర ప్రాంతాల్లో జరిగే శుభ కార్యాలకూ వీటిని తీసుకెళ్తుంటారు. ఆర్డర్లపై మూడు రకాల సైజుల్లో తయారు చేస్తారు. ఇవి నాలుగు రోజులపాటు నిల్వ ఉంటాయని తయారీదారులు చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, దర్బార్ రోడ్డు (చీరాల అర్బన్)

నియంత్రిక దొర్లించి.. కన్నీరు మిగిల్చి

❖ ఈ నెల 3న వెల్దుర్తి మండలం మండాదిలో ఏకకాలంలో నాలుగు విద్యుత్తు నియంత్రికలను ధ్వంసం చేసి, రాగి తీగలు చోరీ చేశారు. వాటిలో రైతు సైదారెడ్డికి చెందిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఆయన పదెకరాల్లో కొబ్బరి, మిర్చి సాగుతోపాటు నర్సరీని నిర్వహిస్తున్నారు. వీటికి బోర్ల నీరే ఆధారం. పంటలకు నీరందక రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది.

❖ ఈ నెల 6న మాచర్ల మండలం రాయవరానికి చెందిన రైతు మట్టారావు పొలంలోని నియంత్రిక చోరీకి గురైంది. రైతు ఐదెకరాల్లో మిర్చి, మొక్కజొన్న వేశారు. పంటలకు నీరు పెట్టడానికి నానా అవస్థలు పడ్డారు. అదే రోజు ఊరిలో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురయ్యాయి.

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, రాయవరం(మాచర్ల)

జిల్లాలో విద్యుత్తు నియంత్రికల చోరులు రైతుల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. నిత్యం ఏదో ఒకచోట దొంగలు నియంత్రికలను ధ్వంసం చేసి, రాగితీగ ఎత్తుకెళుతున్నారు. ముఖ్యంగా మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, మాచవరం మండలాల్లో చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. రూ.పది వేల విలువ చేసే రాగితీగ, ఆయిల్ కోసం రైతుకు రూ.1.80 లక్షల నష్టం కలిగిస్తున్నారు. మరోవైపు విద్యుత్తుశాఖకూ తీవ్ర నష్టం వాటిల్లుతోంది. నిఘా పెట్టాల్సిన పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు.

రాయవరంలో ధ్వంసం చేసిన నియంత్రిక

జిల్లాలో జనవరి నుంచి ఇప్పటివరకు..	
చోరీకి గురైన నియంత్రికలు: 155	
విద్యుత్తుశాఖకు నష్టం: రూ.5.15 కోట్లు	నష్టపోయిన రైతులు:390 మంది

పల్నాడులో దొంగల హల్‌చల్

భారీగా నష్టం.. నియంత్రికలను ధ్వంసం చేస్తుండటంతో రైతులకు రెండు విధాల నష్టం వాటిల్లుతోంది. చేలో పంటకు నీరు అందక ఎండుతోంది. పెట్టుబడి నష్టపోవాల్సి వస్తుంది. మరోవైపు ట్రాన్స్‌ఫార్మర్‌కు దరఖాస్తు చేసుకోవాలి. అది ఎప్పుడొస్తుందో తెలియదు. అత్యవసరంగా కావాలంటే సిబ్బంది చేయి తడపాల్సిందే. విద్యుత్తు శాఖకు ఏటా రూ.5 కోట్లకు పైగా నష్టం వాటిల్లుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

నిఘా లేదాయె.. మాచర్ల పట్టణానికి నలువైపులా సీసీ కెమెరాలు ఉన్నాయి. రాత్రిపూట అనుమానాస్పద వ్యక్తులను పోలీసులు గుర్తిస్తే దొంగలు పట్టుపడతారు. స్థానిక పాత సామగ్రి దుకాణాల యజమానులను విచారించినా దొంగ ముఠాల గుట్టు బయటపడుతుంది.

➠ నియంత్రిక చుట్టూ కంచె వేసుకోవడం.. లేదా ఎత్తులో నిర్మించుకోవడం చేయాలి. రాత్రిళ్లు రైతులు వంతులవారీగా పొలాల్లో కాపాలా ఉంటే మేలని విద్యుత్తుశాఖ ఎస్ఈ విజయ్‌కుమార్ తెలిపారు. చోరీలపై పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నామన్నారు.

అరాచకవాదులకు అరదండాలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: తెదేపా నేతల జంట హత్యల కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైకాపా పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఎట్టకేలకు అరెస్ట్ అయ్యారు. హత్యల కేసుతో తమకు సంబంధం లేదని ఇంతకాలం బుకాయిస్తూ వచ్చారు. పోలీసులు పక్కా ఆధారాలు కోర్టుకు సమర్పించడం, సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగలడంతో జైలుకు వెళ్లక తప్పలేదు.

పిన్నెల్లి సోదరులను జైలుకు తరలిస్తున్న పోలీసులు

సోదరుల అరాచకాలెన్నో.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి ఇద్దరూ అధికారమే అండగా చెలరేగిపోయారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక వారి అరాచకాలకు అడ్డే లేకుండా పోయింది. మద్యం, ఇసుక, మట్టి, గ్రానైట్ అక్రమ రవాణా, భూదందాలన్నీ వారి కనుసన్నల్లోనే జరిగాయి. కార్యకర్తలను రెచ్చగొట్టి తెదేపా కార్యాలయానికి నిప్పు పెట్టించారు. తెదేపా నేతల ఇళ్లు, వాహనాలను ధ్వంసం చేయించారు. 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి అరాచకం పరాకాష్ఠకు చేరింది. మాచర్ల మున్సిపాలిటీతోపాటు, సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో ప్రత్యర్థి పార్టీ నాయకులను నామినేషన్ కూడా వేయనివ్వలేదు.

❖ తెదేపా సానుభూతిపరులను గ్రామాల్లో లేకుండా తరిమికొట్టారు. 2022 జనవరిలో గుండ్లపాడు తెదేపా నేత చంద్రయ్యను నడిరోడ్డుపై పట్టపగలే వైకాపా నాయకులు గొంతుకోసి చంపడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. 2022 జూన్‌లో జంగమహేశ్వరపాడులో తెదేపా నేత జల్లయ్యను వైకాపా నేత హత్య చేశాడు. 2024 సాధారణ ఎన్నికల పోలింగ్ రోజు ఈవీఎం యంత్రం ధ్వంసం చేసి, ప్రశ్నించిన తెదేపా ఏజెంట్‌పై దాడి చేశారు.

వదిలేశారా.. వద్దనుకున్నారా..

ముఖం చాటేసిన వైకాపా శ్రేణులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: పిన్నెల్లి సోదరులు మాచర్ల నియోజకవర్గాన్ని 20 ఏళ్లు గుప్పిట్లో పెట్టుకుని నడిపించారు. అలాంటి నేత అరెస్టు అవుతుంటే చుట్టుపక్కల పెద్ద పరిచయ ముఖాలేవీ కనిపించకపోవడం విశేషం. జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలను ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. వారి సంగతి సరే.. నియోజకవర్గ ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తల జాడ లేదు.

భద్రత కట్టుదిట్టం.. పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగుబాటు సందర్భంగా మాచర్లలో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. నరసరావుపేటలో మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, మహేశ్ రెడ్డి, బ్రహ్మనాయుడు, చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజినిని బుధవారం రాత్రే హౌస్ అరెస్టు చేశారు. పట్టణంలో 144 సెక్షన్ అమలు చేశారు. డ్రోన్లతో నిఘా పెట్టారు.

ఆయన ఎలా వచ్చారు..? మాచర్ల వెళ్లొద్దని పోలీసులు ముందస్తుగా అద్దంకి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త చింతలపూడి అశోక్‌కుమార్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేసినట్లు ప్రకటించారు. కానీ అతను మాచర్లలో ప్రత్యక్షం అయ్యారు. పిన్నెల్లి ఇంటికి వెళ్లి పరామర్శించి, కోర్టుకు వెళ్తున్న సమయంలో పోలీసులు అడ్డుకుంటున్నా వారిని తోసుకుంటూ వెళ్లారు.

పబ్లిక్ పరీక్షలకు 49.. ప్రాక్టికల్స్‌కు 77

కేంద్రాల్లో వసతులు, సౌకర్యాల పరిశీలన

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు, సౌకర్యాలపై ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు దృష్టి సారించారు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పటిష్ఠ నిఘా ఉన్న కళాశాలలనే పబ్లిక్ పరీక్షలతోపాటు ప్రాక్టికల్స్‌కు కేంద్రాలుగా ఎంపిక చేశారు. యాభై మంది పైబడి విద్యార్థులున్న కళాశాలలోనే ప్రాక్టికల్స్‌కు అనుమతిచ్చారు. భవనాలు, ల్యాబ్‌లు, బెంచీలు, ప్రహరీ, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలను పరిశీలిస్తున్నారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయనున్నారు. ఇప్పటికే ఉన్న కళాశాలల్లో.. బాగా పనిచేస్తున్నాయా లేదా అని పరిశీలన చేస్తున్నారు. నిఘా నీడలో పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా ఇంటర్ బోర్డు పర్యవేక్షక అధికారి నీలావతిదేవి 'న్యూస్‌టుడే'కు చెప్పారు. వచ్చే నెల 21న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్.. 23న ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. వీటితోనే పబ్లిక్ పరీక్షల సందడి మొదలవనుంది. జిల్లాలోని 49 కేంద్రాల్లో పబ్లిక్ పరీక్షలు, 77 కేంద్రాల్లో ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి మొత్తం 32,500 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

పిడుగురాళ్ల కళాశాలలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న నీలావతిదేవి

అంగన్‌వాడీలకు 5జీ ఫోన్లు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పరిధిలోని తొమ్మిది సెక్టార్లకు అందజేసిన 246 సెల్‌ఫోన్లను అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే అరవిందబాబు అందజేశారు. కూటమి ప్రభుత్వం కార్యకర్తల వెతలు తీర్చేందుకు 5జీ సెల్‌ఫోన్లు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. సీడీపీవో కాంతకుమారి, ఏసీడీపీవో మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

పదిలో నూరు శాతం ఫలితాలే లక్ష్యం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికే అధిక ప్రాధాన్యం ఇస్తామని డీఈవో పీవీజే రామారావు అన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని 275 ఉన్నత పాఠశాలల్లో 19,200 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులను షైనింగ్ స్టార్స్, రైజింగ్ స్టార్స్‌గా విభజించి తదనుగుణంగా ప్రత్యేకంగా విద్యా సామగ్రి రూపొందించి అందజేశామన్నారు. పదోతరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు చదవడం, రాయడం, గణితంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ 75 రోజులపాటు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు కలెక్టర్ కృతికా శుక్లాను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డీఈవోను ఉపాధ్యాయ సంఘాల నేతలు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు అభినందించారు.

కలెక్టర్ కృతికా శుక్లాకు మొక్క అందిస్తున్న డీఈవో రామారావు

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా వందనాదేవి

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం పణిదం గ్రామానికి చెందిన భీమనేని వందనాదేవి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెదేపా సీనియర్ నాయకురాలిగా, పార్టీకి విధేయురాలిగా వందనాదేవి గుర్తింపు పొందారు. ప్రస్తుతం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

గిరిజన సంక్షేమ అధికారిగా గోవిందనాయక్

నరసరావుపేట అర్బన్ : జిల్లా గిరిజన సంక్షేమ అధికారిగా గోవింద నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఈ స్థానంలో బాధ్యతలు నిర్వహించిన జ్యోత్స్న పదోన్నతిపై బదిలీ అయ్యారు.

Dr. NTR VAIDYA SEVA TRUST
(GOVERNMENT OF ANDHRA PRADESH)
NOTIFICATION FOR APPOINTMENT OF AUDITORS
Invite Tender from qualified Audit Firms for conducting of Statutory Audit for financial year 2024-25 and Last date for submission Tender 19-12-2025, 03:00 PM. visit the website for Tender Documents : **https://www.drntrvaidyaseva.ap.gov.in**
Sd/- Executive Officer, Dr. NTR Vaidya Seva Trust.

IDBI BANK
ఐడిబిఐ నరసరావుపేట శాఖ చిరునామా మార్పు పై పబ్లిక్ నోటీసు
ఇందుమూలముగా యావత్ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా మా ఖాతాదారులకు తెలియజేయడమేమనగా మా యొక్క నరసరావుపేట శాఖను **15.12.2025** వ తేది నుండి ఈ క్రింది చిరునామాకు మార్పు చేయబడును.

ప్రస్తుత చిరునామా	ప్రతిపాదిత చిరునామా
విష్ణుసాయి టవర్స్, పాత ఎల్ఐసి రోడ్, అరుండల్‌పేట, నరసరావుపేట, గుంటూరు, పిన్‌కోడ్-522601, ఆంధ్రప్రదేశ్.	డి.నెం. 9-6-4, పాత ఎల్ఐసి ఆఫీస్ రోడ్, అరుండల్‌పేట, నరసరావుపేట, గుంటూరు, పిన్‌కోడ్-522601, ఆంధ్రప్రదేశ్.

శాఖ యొక్క చిరునామా మార్పును **15.12.2025** వ తేది నుండి అమలు పరుచుటకు ప్రతిపాదించడమైనది. తేది: **15.12.2025** నుండి యథావిధిగా కొత్త చిరునామాలో వారి కార్యకలాపాలను నిర్వహించుకొనవచ్చును. మా బ్యాంక్ పట్ల మీరు కనబరచిన నమ్మకం మరియు విశ్వాసానికి మేము ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. **15.12.2025** నుండి కొత్త బ్రాంచ్ ప్రదేశం నుండి పనిచేస్తుంది.
తేది: **10.12.2025**, నరసరావుపేట — బ్రాంచ్ హెడ్ - నరసరావుపేట శాఖ

ప్రభుత్వ కార్యక్రమాలు సమీక్షించేందుకే ప్రగతిసూచికలు

శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ కృతికాశుక్లా, ప్రణాళిక విభాగం అధికారులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలును సమీక్షించి స్వర్ణాంధ్ర 2047 సాధనకు అనుగుణంగా ప్రగతి సూచికలు ఉండాలని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. ప్రగతి సూచికల రూపకల్పనపై జిల్లా అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రంగాల్లో మెరుగైన పాలన, అభివృద్ధిని పర్యవేక్షించేందుకు సూచికలు కీలకమని తెలిపారు. ఈ సూచికలు ప్రభుత్వ పనితీరును అంచనా వేసేందుకు స్వర్ణాంధ్ర 2047 సాధనకు మార్గనిర్దేశం చేస్తాయన్నారు. 200 ప్రభుత్వ విభాగాలు, పనితీరు సూచికలను ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీటిపై సీఎం, ఉన్నతాధికారులు నెల, త్రైమాసిక, వార్షిక సమీక్షలు చేస్తారని వివరించారు. వ్యవసాయం, సేవలు, ఆర్థిక వృద్ధి, పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, ఈ-పరిపాలన విభాగాల్లో పనితీరు సూచికలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రణాళిక విభాగం సంచాలకులు రాంబాబు గ్రేడింగ్ విధానం గురించి వివరించారు. జిల్లా గణాంకాధికారి మాలతీదేవి, జిల్లా అధికారులు ఉన్నారు.

మాతృ మరణాలు నిరోధించాలి

నరసరావుపేట అర్బన్: జిల్లాలో కాన్పు తదనంతర మాతృ మరణాలను నిరోధించాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. జిల్లా మాతృమరణాల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని ఆమె తన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో సంభవించిన ఐదు మాతృమరణాలపై విచారణ చేశారు. బాధితుల కుటుంబసభ్యుల అభిప్రాయాలను సేకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి, గర్భిణుల ఆరోగ్యం, స్థితిగతులకు అనుగుణంగా చికిత్స అందించాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రసూన, మెడికల్ అసోసియేట్ ప్రతినిధి డాక్టర్ గౌతమి, డీఐవో రాంబాబు, డీటీటీసీ డాక్టర్ పద్మావతి తదితరులు ఉన్నారు.

విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

రొంపిచర్ల: గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, లాభసాటి వ్యవసాయ విధానాలు.. ప్రతి కుటుంబంలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా తయారవ్వటం.. నిరుద్యోగం రూపుమాపటమే ధ్యేయంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని గ్రామ సమైక్య అధ్యక్షులకు పనిచేయాలని డీఆర్‌డీఏ అదనపు పీడీ రాజా ప్రతాప్ కోరారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం వీవోఏలు, గ్రామ సమైక్య అధ్యక్షులకు శిక్షణ ఇచ్చారు.

అపురూప శిల్పాలు.. ఆదరణ మరిచారు..!

దుస్థితిలో కాలచక్ర మ్యూజియం

శిథిలమవుతున్నా పట్టని దైన్యం

ధరణికోట, (అమరావతి), న్యూస్‌టుడే

బౌద్ధారామాల చరిత్ర ఉట్టిపడేలా కనిపించే అమరావతి శిల్పాలు శిథిలావస్థకు చేరాయి. అంతర్జాతీయంగా పేరున్న ప్రాచీన సంపదను, చరిత్రను భవిష్యత్తు తరాలకు కళ్లకు కట్టినట్టుగా చూపించే చారిత్రక ఆధారాలైన శిలలు పర్యాటకులకు కనిపించకుండా వస్త్రాల చాటున దాగాయి. బుద్ధుని జీవిత ఘట్టాలు, బౌద్ధ చిహ్నాలు, పూర్ణకుంభం ఆనవాళ్లు కళ్లకు కట్టినట్లు చెక్కిన కళారూపాలు దీనావస్థకు చేరడంతో చరిత్రకారులు, పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పూర్వ వైభవం ఎలా?: బౌద్ధం అమరావతి ప్రాంతంలో విస్తరించిందని దానికి అనేక సాక్ష్యాలు ఉన్న అమరావతిలోని కాలచక్ర మ్యూజియం కొన్నాళ్లుగా మూసి వేసి ఉండటంతో అందులో ఉన్న చారిత్రక శిల్ప సంపద శిథిలావస్థకు చేరుకుంటోంది. 2006లో అమరావతిలో బౌద్ధ గురువు దలైలామా ఆధ్వర్యంలో జరిగిన కాలచక్ర మహాసభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మ్యూజియాన్ని ఏర్పాటు చేసి అమరావతి, పల్నాడు ప్రాంతంలో దొరికిన శిలలను ప్రదర్శనకు ఉంచారు. 2014-19లో తెదేపా ప్రభుత్వంలో మ్యూజియాన్ని హెరిటేజ్ సెంటర్‌గా మార్చి కొత్త వైభవాన్ని తీసుకొచ్చారు. విదేశీ ప్రతినిధులను తీసుకొచ్చి హెరిటేజ్ సెంటరును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. అరకొరగా ఉన్న మ్యూజియం అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఆ తరువాత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో ఏడేళ్లుగా మ్యూజియం మూతపడి ఉంది. శిల్పాలు పాడవకుండా పర్యాటక సిబ్బంది వస్త్రాలతో కప్పి ఉంచారు. మ్యూజియం తెరవక పోవడంతో శిలలు పాడవుతున్నాయి. మ్యూజియం దుస్థితి చూసి పర్యాటకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో మంది అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి చూసి వెళుతున్నారు తప్ప వాటి రక్షణ చర్యలు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మ్యూజియానికి పూర్వ వైభవం తీసుకురావాలని చరిత్రకారులు, స్థానికులు కోరుతున్నారు.

మూతపడిన కాలచక్ర మ్యూజియంలో వస్త్రాలు కప్పిన చారిత్రక శిల్పాలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

రెంటపాళ్ల (19271) బ్రాంచి

హెచ్.నెం. 4-199, మెయిన్ రోడ్డు, రెంటపాళ్ల గ్రామము, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఏపీ-522403

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ. 16,78,000/- బయానా: రూ. 1,67,800/-

ఇ-వేలం తేది మరియు సమయం: 30.12.2025, మరియు సమయము: ఉ. 12-00 గం.ల నుండి సా. 5-00 గం.ల వరకు

[illegible]

అనగా www.unionbankofindia.co.in / https://baanknet.com నందు సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడమైనది.

తేది: 11.12.2025 సం/- అధీకృత అధికారి

ప్రదేశం: రెంటపాళ్ల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మాచవరం ఎంపీపీ పీఠం.. తెదేపా కైవసం

అంజమ్మకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

మాచవరం, న్యూస్‌టుడే: మాచవరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్ష పీఠాన్ని తెదేపా సొంతం చేసుకుంది. గురువారం జరిగిన ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి, పిల్లుట్ల-1 ఎంపీటీసీ సభ్యురాలు కొట్టా అంజమ్మ విజయం సాధించారు. ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. వైకాపా ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 14మందిలో ముగ్గురు గైర్హాజరు అయ్యారు. తెదేపా తరఫున అంజమ్మ, వైకాపా నుంచి ముంగి మంగమ్మ(మోర్జంపాడు-1) నామినేషన్లు దాఖలు చేశారు. అంజమ్మకు ఆరుగురు, మంగమ్మకు నలుగురు మద్దతు తెలిపారు. ఒకరు తటస్థంగా ఉన్నారు. అంజమ్మ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి శ్రీకృష్ణదేవరాయలు ప్రకటించారు. ధ్రువపత్రం అందజేశారు. ఎన్నికల ప్రక్రియను జిల్లా ఆడిటింగ్ అధికారి శ్రీకృష్ణదేవరాయలు పర్యవేక్షించారు. అధికారులు, తెదేపా నేతలు ఎంపీపీని అభినందించి, శాలువాలతో సన్మానించారు. మోర్జంపాడు-2 ఎంపీటీసీ సభ్యురాలు దారం అంజమ్మ అనారోగ్య కారణాలతో గత నెల 24న చనిపోవడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఎన్నిక సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలను దూరంగా పంపించి వేశారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వైకాపా ఎంపీటీసీ సభ్యులకు ప్రత్యేక భద్రత కల్పించారు. ఏఎస్పీ లక్ష్మీపతి పరిస్థితిని సమీక్షించారు. సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పెద్ద ఎత్తున మోహరించారు.

సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు ముప్పాళ్ల విద్యార్థులు

రవితేజ

భానుప్రకాష్

ఏసుపాదం

నరేంద్ర

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు మండలం ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు చెన్నైలో జరిగే సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చుండు వెంకటరావు తెలిపారు. ఈనెల 8, 9 తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర కళాశాలల పురుషుల బాస్కెట్ బాల్ పోటీల్లో కళాశాలకు చెందిన విద్యార్థులు ఎస్. రవితేజ్, కె. భానుప్రకాష్, ఎం. ఏసుపాదం, ఎన్. నరేంద్ర ప్రతిభ కనబరిచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురుషుల బాస్కెట్‌బాల్ జట్టులో స్థానం సంపాదించినట్లు ఆయన తెలిపారు. వీరు ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు చెన్నైలో నిర్వహించే సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ తెలిపారు. విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టరు దరవూరి శ్రావ్య, అధ్యాపకులు ఆర్. బలరాం నాయక్, సీహెచ్. అరవింద్, ఎం. దాస్, కె. సాయిప్రసాద్ అభినందించారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కృషి

సమావేశంలో ఈఈ రాంభొట్లు, డీఈఈ వెంకటేశ్వరరెడ్డి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయటానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఈఈ సీహెచ్ రాంభొట్లు కోరారు. రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ కార్యాలయ పరిధిలోని రొంపిచర్ల, శావల్యాపురం, ఈపూరు, నకరికల్లు మండలాల ఏఈలు, సిబ్బందితో రొంపిచర్ల సబ్‌స్టేషన్ కార్యాలయం ఆవరణలో ఆయన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరుశాతం విద్యుత్తు బిల్లులు వసూలు చేయాలన్నారు. విద్యుత్తు వినియోగదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారుల పట్ల గౌరవంగా నడుచుకోవాలన్నారు. విద్యుత్తు సరఫరాలో తరచూ వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలు నూరుశాతం సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. వెంకటేశ్వరరెడ్డి, రొంపిచర్ల ఏఈ రాంబాబు, నకరికల్లు ఏఈ జి. సుచరిత, జూనియర్ అకౌంట్స్ అధికారి వెంకటేశ్వర్లు, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ కృషి అభినందనీయం

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న డీఈవో రామారావు, యూటీఎఫ్ నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేలా యూటీఎఫ్ ప్రతి ఏటా మాదిరి ప్రశ్నాపత్రాలను పుస్తకాలను అందుబాటులోకి తేవడం అభినందనీయమని డీఈవో పీవీజే రామారావు అన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గురువారం యూటీఎఫ్ రూపొందించిన ఎస్ఎస్‌సీ మాదిరి ప్రశ్నపత్రాల పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రతి విద్యార్థి 80 శాతం మార్కులు సులువుగా సాధించేలా ప్రశ్నపత్రాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహన్‌రావు, సహ అధ్యక్షురాలు భాగేశ్వరిదేవి, రాష్ట్ర కౌన్సిలర్ సుందరరావు, జిల్లా కార్యదర్శులు తిరుపతి స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఇద్దరు డీఆర్వోలకు ఉద్యోగోన్నతి

అధికారులను సత్కరిస్తున్న ఎఫ్ఆర్వో మాధవరావు, సిబ్బంది

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ అటవీ రేంజ్ పరిధిలోని డిప్యూటీ రేంజ్ అధికారులు (డీఆర్వో) ఇద్దరికి ఫారెస్ట్ రేంజ్ అధికారులు(ఎఫ్ఆర్వోలు)గా ఉద్యోగోన్నతి లభించింది. నాయుడుపాలెం సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న సురేంద్రబాబు బాపట్ల డివిజన్ రేపల్లె రేంజ్ ఎఫ్ఆర్వోగా, బొల్లాపల్లి సెక్షన్ అధికారి సూర్యనారాయణ మార్కాపురం డివిజన్ గంజివారిపల్లి రేంజ్ ఎఫ్ఆర్వోగా బదిలీ అయ్యారు. సురేంద్రబాబు వినుకొండ రేంజ్ పరిధిలో ఏడున్నరేళ్లుగా, సూర్యనారాయణ నాలుగేళ్లుగా వినుకొండ రేంజ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఇద్దరిని రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్వో మాధవరావు, సిబ్బంది సత్కరించారు.

నరసరావుపేటలో నటి అనసూయ సందడి

జ్యోతి వెలిగిస్తున్న అనసూయ

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం నరసరావుపేటలో సినీ నటి అనసూయ భరద్వాజ్ గురువారం సందడి చేశారు. కోట సెంటర్‌లోని స్వాతి షాపింగ్ మాల్ ప్రారంభించారు. ముందుగా అభిమానులకు అభివాదం చేశారు. దుకాణంలో జ్యోతి వెలిగించారు. ఆమెను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన అభ్యున్నతికి టీవీ షోలే కారణమని తెలిపారు. పుష్ప చిత్రంలోని 'తగ్గేదేలే' అనే డైలాగ్ చెప్పి ప్రేక్షకుల్ని అలరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవిందబాబు, స్వాతి షాపింగ్ మాల్ యజమానులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి / వంట, బేబీ కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

గుంటూరు శ్రీనివాసరావుపేట, 60 అ||ల రోడ్డు, సౌత్ ఫేస్ 58 గజాలలో G+1హౌస్ రాఘవయ్య పార్కు దగ్గర, అమ్మకం. నోబ్రోకర్స్. ఓనర్: ✆ 97312 17728

PLOT FOR SALE

CHUTTUGUNTA

గుంటూరు, చిలకలూరిపేట రోడ్డు, మిర్చియార్డ్, వినాయక స్వామి గుడి వెనుక, 200 చ'' గ'' సౌత్- నార్త్ ఫేస్ స్థలం అమ్మకం. 85550 55155.

GENERAL

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజీ ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Wanted Nursery, Telugu (II-VII) Class) and Biology (X Class) Teacher. Contact immediately. Guntur. Ph : 99123 77669.

Wanted Ex Female Telecallers cum Computer Operators in Educational Consultancy GNT. Sal: 15kto20k, Q: Degree, 9052975353.

Jayalakshmi Nexa Hiring for Autonagar Guntur. Good opertunity for Freshers/Experienced. Whatsapp: 91007 87054.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

Wanted Milk Delivery Boys 5am to 8am Sal: 6000+Petrol 1500. Bike & Smart Phone must Raithanna Milk Dairy GNT. 8247595344.

Required Tally Accountant with GST Knowledge for Individuals Part Time/Full Time. ✆ 93919 33861 & 98481 33861.

ఆంధ్ర,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను. 77310 66066

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను. 95508 92787.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలికాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

గుంటూరులోని పెట్రోల్ బంకులో పనిచేయుటకు పంపు బాయ్స్ & స్టాఫ్ కావలెను. Gntలోకల్ వారికి ప్రాధాన్యత ✆ 99495 24208.

రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూమ్ తాడేపల్లి నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ & మెకానిక్ కావలెను. Contact: 99891 28328.

తుళ్లూరు మం, అనంతవరం గ్రామంలో స్టోన్ క్రషర్ ఆఫీస్ నందు 8-12 సం|| అనుభవమున్న అకౌంటెంట్ (Male) కావలెను. 80082 95361.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. వీక్లీ 5000 to 10000. సంపాదించుకొనే అవకాశం. ✆ 90329 53345

చుట్టుగుంట నుండి యడ్లపాడు హైవే వరకు గల పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు మరియు సూపర్‌వైజర్ కావలెను. 9149986335, 9652689259.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3 సం||ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30సం||ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 550/- . ఏజ్: 20-50. ✆ 80994 44758 / 63012 23697.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

సాంకేతికతతో చదువుకు సాన

పాల్ ల్యాబ్‌లో ట్యాబ్‌లతో విద్యార్థులు

శావల్యాపురం, అచ్చంపేట, న్యూస్‌టుడే

పాల్ ల్యాబ్‌లతో విద్యార్థులకు మేలు

జిల్లాలో పీఎంశ్రీ పాఠశాలలో అమలు

చదువులో చురుగ్గా లేని విద్యార్థులు రాణించేందుకు సాంకేతికత ఎంతగానో తోడ్పడుతోంది. విద్యా వ్యవస్థ సంస్కరణల్లో భాగంగా కూటమి ప్రభుత్వం పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పాల్) పేరిట ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇవి ఉన్నత పాఠశాలల పిల్లలు చదువుల్లో ముందుండేలా సహకరిస్తున్నాయి. జిల్లాలో మొత్తం 74 పాఠశాలల్లో సమగ్రశిక్షా ఆధ్వర్యంలో ఏర్పాటయ్యాయి. ఆయా పాఠశాలలకు ట్యాబ్‌లను అందచేశారు. విద్యార్థులు ఇప్పుడు తరగతి గదుల్లోనే కాక ఈ ల్యాబ్‌ల్లోనూ తమ చదువులకు సాన పడుతున్నారు.

పీఎంశ్రీ పాఠశాలల్లో అమలు... ఈ ఏడాది జిల్లాలో 9 పీఎంశ్రీ హైస్కూల్ పాఠశాలలను కూడా ఎంపిక చేశారు. వీటిలో పాల్ ల్యాబ్‌లను సైతం తాజాగా సిద్ధం చేశారు. ప్రతి స్కూల్‌లో ఒక ప్రత్యేక గదిని దీనికి కేటాయించారు. ఇందులో 30 చొప్పున ట్యాబ్‌లు, హెడ్‌ఫోన్లు సమకూర్చారు. వీటి వినియోగం తదితర విషయాలపై ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి చేశారు. వీరు ఇప్పుడు అన్నీ వివరించడంతో విద్యార్థులు ట్యాబ్‌లతో తమ చదువు కొనసాగిస్తున్నారు.

అక్షరాలు రాయలేని వారికి సైతం.. హైస్కూళ్లలో 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులను వారి స్థాయి ఆధారంగా నేర్చుకునేలా పాల్ ల్యాబ్‌లను ప్రవేశపెట్టారు. అక్షరాలు రాయలేని స్థితిలో ఉన్న వారికి ఇవి బాగా ఉపకరిస్తాయి. ప్రస్తుతం తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో రాణించేందుకు ఇవి ఉపయోగపడుతున్నాయి. విద్యార్థులు ఈ ట్యాబ్‌ల్లోనే పరీక్షలు రాసే వెసులుబాటు కల్పించారు. ఇలా వెనుకబడిన వారందరిని బాగా తీర్చిదిద్ది పదో తరగతికి అన్ని విధాలా సిద్ధం చేసేందుకు ఈ విధానం ఉపయోగపడుతోందని ఉపాధ్యాయులు అంటున్నారు. వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నైపుణ్య మెరుగుదల.. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం నూతనంగా పాల్ ల్యాబ్‌లు రూపొందించిందని జిల్లా ఏఎంవో పూర్ణచంద్రరావు తెలిపారు. విద్యార్థుల నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవడానికి, పదో తరగతిలో ప్రవేశించే నాటికి వారు తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో రాణించడానికి వీలుంటుదని పేర్కొన్నారు.

దేశంలోనే అగ్రగామిగా ఏపీటీడీసీ

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ

బాలాజీని సత్కరిస్తున్న అధికారులు

విజయపురిసౌత్: సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీటీడీసీని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. గురువారం నాగార్జునసాగర్, ఎత్తిపోతలను తెదేపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. దారు నాయక్‌తో కలిసి సందర్శించారు. విజయపురిసౌత్‌లోని బోటింగ్ యూనిట్, హరిత రిసార్ట్స్‌లో పర్యాటకులకు అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. సాగర్ జలాశయంలో శాంతిసిరి లాంచీలో షికారు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏపీ టూరిజం నూతన పాలసీతో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూసి పర్యాటక శాఖ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పర్యటకుల సౌకర్యార్థం రెండు చిన్న బోట్లను ప్రవేశపెడతామన్నారు. నాగార్జునసాగర్‌లో రూ.25 కోట్లతో రూపుదిద్దుకుంటున్న హెరిటేజ్ పార్కును ఆయన సందర్శించారు. పర్యాటక శాఖ ఎస్‌ఈ ఈశ్వరయ్య, జీఎం నాంచారయ్య, డీవీఎం కృష్ణచైతన్య, జిల్లా టూరిజం ఆఫీసర్ నాయుడమ్మ, మేనేజర్లు మస్తాన్‌బాబు యల్లాల బ్రహ్మం, మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ పాల్గొన్నారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో /కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠా అరెస్టు

ఈనాడు- హైదరాబాద్: ఆన్‌లైన్ బెట్టింగ్‌లో నష్టపోయిన యువకుడు.. కమీషన్ల కోసం సైబర్ ముఠాలకు కరెంటు ఖాతాలు ఇవ్వడం మొదలుపెట్టాడు. తన స్నేహితులు మరో నలుగురితో పాటు మరికొందరి పేర్లతో ఖాతాలు, సిమ్‌కార్డులు తీయించి ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలకు పంపుతున్నాడు. తాజాగా సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అల్వాల్‌లో జరిపిన దాడుల్లో ఈ ముఠా చిక్కింది. కేసు వివరాలివి.. ఏపీలో పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన కనుగుల వెంకటేశ్ (27) హైదరాబాద్‌లోని ఓల్డ్ అల్వాల్‌లో ఉంటూ వస్త్ర వ్యాపారం చేస్తున్నాడు. 2024లో ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు అలవాటుపడి రూ.75 లక్షల దాకా నష్టపోయాడు. ఈ రుణాలు తీర్చడానికి.. తన బ్యాంకు ఖాతాలు కమీషన్లకు ఇవ్వాలనుకున్నాడు. టెలిగ్రామ్ ద్వారా బెట్టింగ్ యాప్ నిర్వాహకుల్ని సంప్రదించాడు. తన పేరుమీదే ఉన్న మూడు కరెంటు ఖాతాలను సైబర్ నేరగాళ్లకు ఇచ్చాడు. కమీషన్లు బాగా రావడంతో తన బాల్యమిత్రుడు వెల్దుర్తి మండలానికి చెందిన మొగిలి గోపిని ఒప్పించి నకిలీ డాక్యుమెంట్లతో కరెంటు ఖాతాలు తీయించాడు. తన దుకాణంలో పని చేసే మహిళ పేరుతోనూ ఖాతాలు తీయించాడు. తెలిసిన వ్యక్తులకు డబ్బు ఆశచూపి వారితోనూ బ్యాంకు ఖాతాలు తెరిపించి కమీషన్ల కోసం సైబర్ నేరగాళ్లకు పంపించేవాడు. వెంకటేశ్, గోపి ఇద్దరూ ఇప్పటివరకూ 36 ఖాతాలు, సిమ్‌కార్డుల్ని ట్రావెల్ ఏజెన్సీల సైబర్ నేరగాళ్లకు పంపించాడు. ఈ మోసానికి అర్జున్, సాయిరామ్, రాజేశ్ తదితరుల సాయం తీసుకున్నాడు. ఈ సమాచారం అందుకున్న సైబరాబాద్ సైబర్‌క్రైమ్, ఎస్‌వోటీ బాలానగర్ పోలీసులు తాజాగా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

400 గ్రాముల గంజాయి పట్టివేత

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణంలోని గుంటూరు రోడ్డులో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో రెండో పట్టణ పోలీసులు గురువారం తనిఖీలు చేపట్టారు. కృష్ణాజిల్లా, వీరులపాడు మండలం, జమ్మవరం గ్రామానికి చెందిన యు. నాగేశ్వరరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని నుంచి 400 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇతను మూడు నెలలుగా అరకు నుండి గంజాయి కొనుగోలు చేసి నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడని ప్రాథమికంగా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకరరావు తెలిపారు. గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

మాదిరి ప్రశ్నపత్రాలతో ఉపయుక్తం

రొంపిచర్ల: యూటీఎఫ్ రాష్ట్ర ప్రచురణ కమిటీ ఆధ్వర్యంలో నిష్ణాతులైన సీనియర్ ఉపాధ్యాయులు రూపొందించిన మోడల్ పేపర్లు పదోతరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంఈవో-2 డి.బ్రహ్మేశ్వరరావు, ఎంఈవో-1 వి.యశోదర అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఎస్ఎస్‌సీ-2026 మోడల్ పేపర్లను రొంపిచర్ల జడ్పీ స్కూల్ హెచ్ఎం బి.ఎం. సుభాని, యూటీఎఫ్ నేతలతో కలిసి రొంపిచర్ల ఎమ్మార్సీ భవనంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఈ మోడల్ పేపర్లను చదివి తేలిగ్గా ఉత్తీర్ణులు కావచ్చని, అలాగే బాగా చదివేవారు నూరుశాతం మార్కులు సాధించేందుకు తోడ్పడతాయన్నారు. ఎంఈవో-1 యశోదర హిందీ ప్రశ్నపత్రం తయారు చేయటం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కార్మెల్‌మేరీ, రామాంజనేయులు, రవి, సుబ్రహ్మణ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

?పట్టణంలో చీరాల రోడ్డుకు వెళ్లే దారిలో మలుపు వద్ద చేతి పంపు పనిచేయడం లేదు. దీనిని బాగు చేయిస్తే చుట్టుపక్కల వారికి ఉపయోగకరంగా ఉంటుంది. **- నాగేశ్వరరావు** ✔ పరిశీలించి చేతి పంపును త్వరలో బాగు చేయిస్తాం. **- అన్సర్, పురపాలక సంఘ ఏఈ** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

వినుకొండలో వినతుల స్వీకరణ

నేడు

వినుకొండ: ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తారని ఆయన కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి వాటిని అధికారులకు పంపి పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు.

రూ.23.12 కోట్ల రుణాలు పంపిణీ

చిలకలూరిపేట గ్రామీణ: స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ రుణాలు, ఉన్నతి, సీఐఎఫ్, పీఎంఈజీపీ, స్వయంసిద్ధ, ఈజీ మార్ట్ ద్వారా రూ.23.12కోట్ల రుణాలు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మండల కేంద్రం యడ్లపాడులో శుక్రవారం పంపిణీ చేయనున్నారు. తొలుత తన కార్యాలయంలో ప్రజల నుంచి వినతిపత్రాలు కూడా స్వీకరిస్తారని తెదేపా సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు తెలిపారు.

హిందూ సమ్మేళనం

రేపు

గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం): చిలకలూరిపేట ఆర్‌వీఎస్ సీవీఎస్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం ఉదయం 9గంటలకు హిందూ సమ్మేళనం జరుగుతుందని భాజపా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివనాగేశ్వరరావు, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, కార్యవర్గ సభ్యుడు వరికూటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత కార్యకారిణి సదస్యులు భాగయ్య, భారతీయ హైందవ సనాతన ధర్మ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నిత్య విద్యానంద భారతిస్వామి, చిన్మయ మిషన్ ఇన్‌ఛార్జి ప్రెసిడెంట్ స్వామి యజ్ఞానంద, కుమ్మరి ట్రాక్స్ సంయుక్త కమిషనర్ తోట రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.

మనోబంధు సేవలు స్ఫూర్తిదాయకం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: సమాజంలో మానసిక వికలాంగులు, దివ్యాంగులకు సేవలందించేందుకు మనోబంధు ఫౌండేషన్, రెడ్‌క్రాస్ సంస్థలు కలిసి పని చేయడం అభినందనీయమని డీఆర్వో మురళి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో గురువారం మనోబంధు ఫౌండేషన్ గోడపత్రికను ఆవిష్కరించారు. మానసిక రోగుల కోసం ప్రభుత్వం, పోలీస్‌శాఖ, సేవా సంస్థలు కలిసి పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు వీలు కలుగుతుందన్నారు. జిల్లా రహదారుల పక్కన ఉండే మానసిక వికలాంగులను గుర్తించి వారికి వైద్యం, ఆహారం, ఆశ్రయం కల్పించేందుకు కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావు, ఫౌండేషన్ ప్రతినిధి బాలసురేష్ తదితరులు ఉన్నారు.

మెలకువలు నేర్చి.. మేటిగా నిలిచి..

నిరంతర సాధనతో ఆటల్లో సత్తాచాటుతున్న బాలలు

యడ్లపాడు, న్యూస్‌టుడే

వారంతా గ్రామీణ ప్రాంతాల్లో సర్కారు బడుల్లో చదువుకుంటున్న పేదింటి బిడ్డలు. కన్నవారు కూలి పనులకు వెళితే గానీ కుటుంబం గడవని పరిస్థితి. తల్లిదండ్రుల కష్టాలను గుర్తెరిగి ఇళ్ల వద్ద వారికి అన్ని విషయాల్లో చేదోడువాదోడుగా ఉంటున్నారు. అలాగే తమకు ఆసక్తి ఉన్న ఆటలు నిరంతరం సాధన చేస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణతో మెలకువలు నేర్చుకుని క్రీడా నైపుణ్యాలను మెరుగుపరచుకున్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పలు రాష్ట్రాల్లో నిర్వహించిన వాలీబాల్, సాఫ్ట్‌బాల్, మార్షల్ ఆర్ట్స్‌లో సత్తా చాటారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ జట్టుల్లో చోటు దక్కించుకున్నారు. పసిడి, రజత, కాంస్య పతకాలు సాధించి జన్మభూమికి, చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారు.

'థాంగ్టా'లో ప్రతిభ

వంకాయలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న **బి.అఖిల్** ఈనెల 6, 7 తేదీల్లో విశాఖపట్నంలోని పరవాడలో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'థాంగ్టా' మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో అండర్-19 విభాగంలో పాల్గొన్నాడు. ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి జట్టు విజయానికి దోహదపడ్డాడు. పసిడి పతకం సాధించి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు.

డబుల్ ధమాకా

తిమ్మాపురం గ్రామానికి చెందిన **బిరుదు ప్రవీణ్‌కుమార్** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జట్లలో మెరుగైన ఆటతీరు కనబరిచాడు. జట్టు విజయంలో కీలక భూమిక పోషించాడు. దీంతో రజత పతకం దక్కింది. రాష్ట్ర స్థాయి బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ జట్లకు ఎంపికయ్యాడు. కష్టించి పని చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్న తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చాడు.

కుస్తీలో సత్తా..

వంకాయలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో **ఆర్.శివ మల్లికార్జున** 9వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల విజయవాడలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మట్టి కుస్తీ పోటీల్లో (అండర్-19) సత్తా చాటి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. బంగారు పతకం సాధించి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు.

ఒకేసారి రెండు జట్లలో చోటు

ఉప్పరపాలెంకు చెందిన **వి.ప్రభాస్** తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జట్లలో రాణించాడు. రాష్ట్ర స్థాయి బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ జట్లకు ఎంపికయ్యాడు. చిన్న వయసులోనే ఒకేసారి రాష్ట్ర స్థాయి జట్లకు ఎంపికై పాఠశాలకు గుర్తింపు తెచ్చాడు.

25 నుంచి ఎడ్ల బండలాగుడు పోటీలు

భూమి పూజలో ఎమ్మెల్యే చదలవాడ, కూటమి నేతలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: పట్టణంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు సంప్రదాయ ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు తెలిపారు. పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లకు గురువారం ఆయన పార్టీ నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే ఎడ్ల పోటీలు ఈ ప్రాంత ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. ఈ పోటీలకు పెద్ద ఎత్తున ఎద్దుల యజమానులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఇస్సపాలెం మహంకాళి ఆలయ హుండీ లెక్కింపు

నరసరావుపేట సెంట్రల్: మండలంలోని ఇస్సపాలెం శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో గడిచిన మూడు నెలల హుండీ లెక్కింపు గురువారం జరిగింది. హుండీ ద్వారా రూ.6,57,446, అన్నదానానికి రూ.75,825 రాగా మొత్తం రూ.7,33,271 ఆదాయం వచ్చినట్లు ఈవో మాధవి దేవి తెలిపారు. హుండీ లెక్కింపు ప్రక్రియను దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కె.మంజూష, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యసాయి వ్రతం

పూజల్లో పాల్గొన్న దంపతులు

చిలకలూరిపేట పట్టణం: చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలోని శిర్డీసాయి మందిరంలో దత్తమాల భక్తులు, సాయి భక్తుల ఆధ్వర్యంలో సాయిసత్య వ్రతాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 256 మంది దంపతులు పాల్గొన్న ఈ వ్రత మహోత్సవంలో గురుస్వామి మరికిపూడి లక్ష్మీనారాయణ పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. గురుస్వామి సాయిబాబా గుడిలో ఉదయం 10 గంటలకు అనుష్ఠాన వ్రతం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉనికి గమనించాలి

పంట పరిశీలిస్తున్న ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సత్యనారాయణ, ఏవో శ్రీలత

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మొక్కజొన్న పంటలో లింగాకర్షక బుట్టలను ఉపయోగించి కత్తెర పురుగు ఉనికిని గమనించాలని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.వి.సత్యనారాయణ రైతులకు సూచించారు. నాదెండ్ల మండలం కనపర్రు, అప్పాపురం గ్రామాల్లో గురువారం క్షేత్రస్థాయిలో మొక్కజొన్న పంటను ఏవో శ్రీలతతో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కత్తెర పురుగు నివారణకు ప్రారంభ దశలో వేపనూనెను 5 మి.లీ. ఆ తర్వాత క్లోరిపైరిఫాస్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. అనంతరం ఇమామెక్టిన్‌బెంజోయేట్, స్పైనోసాడ్ వంటి మందులను వాడుకోవాలన్నారు. చివరి అస్త్రంగా విషపు గుళికలను లార్వాన్ మందుతో తయారుచేసుకుని సుడులో వేసుకోవాలన్నారు. ఇసుక మట్టి, లోతు దుక్కుల ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. శనగ సాగులో తెగుళ్ల నివారణకు సూచనలు చేశారు. రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

శావల్యాపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర క్వింటా ఏ-గ్రేడు రకం రూ.2389, సాధారణ రకం రూ.2369గా నిర్ణయించిందని, రైతులు దళారులకు విక్రయించి నష్టపోవద్దని మండల వ్యవసాయాధికారి రామినేని రామారావు తెలిపారు. 'నాలుగు కొనుగోలు కేంద్రాలు ఉన్నా... ఒక్క గింజా కొనలేదు' శీర్షికన ఈనెల 11న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆయన శావల్యాపురంలో నూర్పిళ్లు చేసిన రైతుల ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నూర్పిడి చేసిన వెంటనే ధాన్యాన్ని తమ సమీపంలోని రైతు సేవా కేంద్రం వద్దకు తీసుకెళ్లి తేమశాతం చూపించుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే మిల్లరుతో కొనుగోలు చేయిస్తామన్నారు. ఆయన వెంట మండల సమాఖ్య అధ్యక్షురాలు గోగులగుంట్ల భారతి, సీసీలు మేరి, కమలమ్మ, వీవోఏ వెంకాయమ్మ, బోడెపూడి వెంకాయమ్మ తదితరులు ఉన్నారు.

బీసీ వసతిగృహంలో మరుగుదొడ్ల నిర్మాణం

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్ల బీసీ బాలుర వసతిగృహంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న వైనంపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు రావడంతో స్పందించిన అధికారులు 10 మరుగుదొడ్లు, స్నానగదుల నిర్మాణానికి రూ.33 లక్షలు విడుదల చేశారు. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా నిర్మాణ పనులు చేపట్టి స్లాబ్ పనులు పూర్తి చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కుమార్‌రాజా, ఏఈ ఆకాష్, లక్ష్మణ్ పర్యవేక్షణలో పనులు పూర్తి చేశారు. దీంతో విద్యార్థులకు వసతులు సమకూరడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే స్టిక్కర్ మార్ఫింగ్ చేసిన వ్యక్తిపై కేసు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేరుతో స్టిక్కర్ మార్ఫింగ్ చేసి, నంబర్ ప్లేట్ సైతం మార్చి వాహనం నడుపుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ సంఘటన ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో చోటు చేసుకుంది. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ అజయ్‌కుమార్ విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. మార్కాపురానికి చెందిన షేక్ మున్వర్ గత వైకాపా ప్రభుత్వంలో ఓ ఎమ్మెల్యేకు డ్రైవర్‌గా పనిచేశాడు. అయితే నిందితుడు ఎమ్మెల్యే స్టిక్కర్‌ను భద్రపరిచి, ప్రస్తుత వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేరుతో మార్ఫింగ్ చేశాడు. దాన్ని కారు ముందు భాగంలో అతికించి, కారు నంబర్ ప్లేట్ సైతం మార్చి కారు నడుపుతున్నాడు. టోల్‌గేట్లు, అటవీ చెక్‌పోస్టుల వద్ద నగదు చెల్లించకుండా తప్పించుకునేందుకు ఈ ఎత్తుగడ వేశాడు. గురువారం కారు వై.పాలెం మిల్లంపల్లె టోల్‌గేట్ వద్ద స్థానిక ఎస్సై చౌడయ్య వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎమ్మెల్యే ఆంజనేయులుకు సంబంధించిన కారు అని చెప్పి డ్రైవర్ మున్వర్ తప్పించుకునే యత్నం చేశాడు. అయితే పోలీసులకు అనుమానం వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకుని కారును వై.పాలెం స్టేషన్ తరలించారు. అతనిపై మార్ఫింగ్, ట్యాంపరింగ్ తదితర నేరాలు మోపి కేసు నమోదు చేసినట్లు సీఐ అజయ్‌కుమార్ తెలిపారు. సీఐ వెంట ఎస్సై చౌడయ్య, సిబ్బంది ఉన్నారు.

తాగునీటి వృథా పట్టదా?

చిలకలూరిపేట పట్టణంలో గ్రంథాలయం పక్క బజారు, రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక ప్రాంతంలో పైపులైన్ లీకై రోజుల తరబడి నీరు వృథాగా పోతోంది. లీకైన నీరంతా రోడ్డును ముంచెత్తి ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు, సమీపంలో నివసించే వారికి అసౌకర్యంగా మారింది. సమస్యను పురపాలక సంఘ ఏఈ అన్సర్ దృష్టికి తీసుకెళ్లగా పైపులైన్‌కు మరమ్మతులు చేయించి నీటి వృథా అరికడతామన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

చేతిపంపు ఇలా.. నీరెలా?

యడ్లపాడులో మహేంద్ర సంఘం బజారులో చేతిపంపు పాడైంది. చాలా కాలంగా అది పనిచేయకపోవడంతో స్థానికులు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుళాయిలకు నీటి సరఫరా లేనప్పుడు, రోజూ వాడుకునేందుకు ఈ పంపు ఉపయోగపడేదని మరమ్మతులు నిర్వహించి నీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై యడ్లపాడు ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి బాపిరాజును సంప్రదించగా పంపునకు మరమ్మతులు నిర్వహించి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, యడ్లపాడు

జీవితాన్ని 'మలుపు' తిప్పేస్తుంది!

వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెంలో కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై 'ఎస్' ఆకారంలో మలుపు ప్రాణాలు తోడేస్తుంది. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరిగి స్థానికులతో పాటు వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. రహదారికి మధ్యలో డివైడర్ లేకపోవడమే ప్రధాన కారణం. ఇటీవల రోడ్డు మధ్యలో కొంత దూరం వరకు దిమ్మెలు ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు వెడల్పు తగ్గి ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరుగుతున్నాయి. వారంలో ఒకసారైనా ఇక్కడ ప్రమాదాలు సంభవిస్తుండడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పట్టణ సీఐ ప్రభాకర్‌ను వివరణ కోరగా హైవే సిబ్బందితో మాట్లాడి ప్రమాద నివారణ చర్యలు చేపడతామని తెలిపారు. **- న్యూస్‌టుడే, వినుకొండ రూరల్**

పగులగొట్టి.. కష్టాల్లోకి నెట్టి..

మండలంలో చిన్నతురకపాలెంలోని పాఠశాల వద్ద మురుగు నీరు పోవటం లేదని గత వైకాపా ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్డును పగులగొట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ రోడ్డుకు మరమ్మతులు చేయలేదు. దీంతో ఆ ప్రాంతంలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువలో వాహనాలు ఇరుక్కుపోయి ద్విచక్రవాహనదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజల కష్టం తీరలేదని వాపోతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో టి.వి.కృష్ణకుమారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కాలువకు మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్**

తెదేపాను రక్షించాలని ధర్నా

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలోని వీరవట్నంలో తెదేపాను అవినీతి పరుల నుంచి కాపాడాలని ఆ పార్టీ నేతలు గురువారం ధర్నా చేయటం చర్చనీయాంశమైంది. గ్రామంలో గురువారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఇన్‌ఛార్జి సర్పంచి జాష్టి ప్రసాదు, సాగునీటి సంఘం మాజీ ఛైర్మన్ వెలగటూరి వెంకటనారాయణ, పార్టీ నేత జాష్టి శ్రీను తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెదేపా జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు దందాలు చేయడం ప్రారంభించారని, ఉద్యోగాలు ఇప్పిస్తానని వీరవట్నం ఎస్సీ కాలనీలో డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. అతని వల్ల గ్రామం, పార్టీకి చెడ్డపేరు వస్తోందన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారితో చర్చించారు. పార్టీ విషయాలు అంతర్గతంగా చర్చించుకోవాలని సూచించటంతో వారు ధర్నా విరమించారు.

ఘనంగా పాలిఫ్యూజన్ ఫెస్ట్

విజేతలతో నిర్వాహకులు

నరసరావుపేట అర్బన్: ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఈశ్వర్ పాలిఫ్యూజన్ ఫెస్ట్-2025 ఘనంగా నిర్వహించారు. పాలిటెక్నిక్, డిప్లొమా విద్యార్థులకు ప్రత్యేకంగా క్రీడలు, సాంస్కృతిక, సాంకేతిక అంశాల్లో పోటీలు నిర్వహించారు. పోటీలను జేఎన్‌టీయూ కళాశాల ప్రొఫెసర్ కిశోర్‌బాబు అసెండియాన్ సీనియర్ ఇంజినీర్ జానీ బాషా ప్రారంభించారు. పోటీల్లో విజేతలకు కళాశాల కార్యదర్శి కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్ బహుమతులు అందజేసి అభినందించారు. కళాశాల ఈడీ నజీమా, ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరరావు పర్యవేక్షించారు.

స్వాముల సేవ @ 20 ఏళ్లు

గ్రామస్థుల చేయూతతో నిరంతరాయంగా అన్నదానం

నూజండ్ల, న్యూస్‌టుడే

దైవచింతనలో గడిపే దీక్షాపరుల ఆకలి తీర్చడమే మాధవసేవగా భావించి రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు నూజండ్లకు చెందిన అయ్యప్ప సేవా సమితి సభ్యులు. ఏటా ఆశ్వయుజ మాసంలో ప్రారంభించి సంక్రాంతి వరకు అయ్యప్ప, ఆంజనేయ, భవాని, శివ, గోవింద దీక్షల్లో ఉండే భక్తులకు మధ్యాహ్న సమయంలో సద్ది అందిస్తున్నారు. 50 మందితో ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రస్తుతం అయిదారు వందల మంది దీక్షాపరులకు సద్ది అందించే స్థాయికి చేరింది. ఈ క్రతువుకు పలువురు దాతలు సైతం చేయూత ఇవ్వడంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగుతోంది. ఈ ఏడాది కూడా స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

నిర్విఘ్నంగా కొనసాగుతున్న అన్నదానం

దీక్షాపరుల ఇబ్బంది గమనించి..

మండల కేంద్రం నూజండ్లకు రోజూ సమీప గ్రామాల నుంచి దీక్షాపరులు పలు పనుల నిమిత్తం వస్తుంటారు. దీక్ష సమయంలో వారు మధ్యాహ్న సమయంలో పూజ చేసి సద్ది స్వీకరించేందుకు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ విషయం గమనించిన నూజండ్లకు చెందిన నలుగురైదుగురు స్వాములు 2005లో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికి గ్రామస్థులు కూడా స్వచ్ఛందంగా చేయూత అందించారు. కొందరు బియ్యం, మరికొందరు కూరగాయలు, ఇంకొందరు నగదు, ఆసక్తి ఉన్న వారు సరకులు ఇలా ఎవరికి తోచినది వారు సమకూర్చేందుకు ముందుకు వచ్చారు. అలా ఆరంభమైన కార్యక్రమం నేటికీ కొనసాగుతోంది. మధ్యాహ్న భోజన సమయంలో ఎంతమంది వచ్చినా లేదనకుండా సద్ది అందిస్తున్నారు.

పక్కాగా లెక్క.. ఈ మహత్తర కార్యానికి గ్రామస్థులు నిత్యం విరాళాలు అందిస్తున్నారు. గ్రామానికి చెందిన శ్రీరామనేని సుబ్బారావు, శ్రీనివాసరావు, గంగినేని బ్రహ్మానాయుడు, నరేంద్ర, యోగేశ్వరరావు, వెలగటూరి రామాంజనేయులు, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లగడపాటి సూరిబాబు, వంగూరి ప్రసాద్ తదితరులు ఈ అన్నదాన నిర్వహణ చేస్తున్నారు. ప్రతి విరాళాన్ని రికార్డులో నమోదు చేసి మైకు ద్వారా ప్రకటిస్తారు. స్థోమత ఉన్న వారు, స్వామికి మొక్కుకున్న వారు ఒక రోజు సద్ది కార్యక్రమానికి అయ్యే ఖర్చు మొత్తం భరిస్తారు.

సమష్టి సహకారంతోనే..



అందరి సహకారంతోనే అన్నదాన నిర్వహణ సాధ్యమవుతోంది. ఎవరికి వారే స్వచ్ఛందంగా ముందుకు రావడంతో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఇన్నేళ్లుగా ఈ కార్యక్రమం కొనసాగించగలుగుతున్నాం. మాలధారణతో మనిషిలో క్రమశిక్షణ అలవడుతోంది. సేవా కార్యక్రమాల వైపు నడిపిస్తోందని గురుస్వామి **ఎస్.సుబ్బారావు** అన్నారు.

నీటి సరఫరాలో వివాదాలు రానీయొద్దు

నూజండ్ల, న్యూస్‌టుడే: పల్నాడు, ప్రకాశం జిల్లాల మధ్య సాగు నీటి సరఫరాలో వివాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు ప్రకాశం జిల్లా ఎస్ఈ వరలక్ష్మి అన్నారు. పమిడిపాడు బ్రాంచి కెనాల్ రవ్వారం హెడ్ రెగ్యులేటర్ వద్ద గురువారం రెండు జిల్లాల అధికారులు, నీటి సంఘాలతో సమావేశం నిర్వహించారు. చివరి భూములకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని, నీటి సరఫరా పెంచాలని పల్నాడు జిల్లా నీటి సంఘాల వారు డిమాండ్ చేశారు. పీబీసీ నిర్వహణ ప్రకాశం జిల్లా అధికారుల చేతుల్లో ఉండటంతో నీటి సరఫరాలో వివక్షత చూపుతున్నట్లు ఆరోపించారు. ప్రకాశం జిల్లాకు నీటి సరఫరా చేసే మోదేపల్లి మేజర్ నీటి సరఫరా కోసం ఆ జిల్లా అధికారులు త్రిపురాపురం, నూజండ్ల మేజర్ల నీటి సరఫరా నిలుపుదల చేయడంపై వివాదం ఏర్పడింది. దీనిపై త్రిపురాపురం డీసీ ఛైర్మన్ గంగనేని రాఘవరావు, ప్రకాశం జిల్లా డీఈ పూర్ణచంద్రరరావు మధ్య వివాదం నెలకొంది. నీటి సరఫరాపై డీసీ ఛైర్మన్లకు ఎందుకని ప్రశ్నించడంతో వివాదం పెరిగింది. పమిడిపాడు బ్రాంచ్ కెనాల్‌కు 500 క్యూసెక్కులు మాత్రమే ఇవ్వడంపై ప్రశ్నించారు. వారబందీ విధానం అమలు చేద్దామని ఎస్ఈ అన్నారు. దీనిపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించకుండానే సమావేశం ముగించారు. చివరి భూములకు నీరు సరఫరా చేయించాలని డిమాండ్ చేశారు. రెండు జిల్లాల ఈఈలు శ్రీనివాసరావు, విజయలక్ష్మి, డీఈలు వెంకటనారాయణ, అనిల్, డీసీ ఛైర్మన్‌లు నక్కా బుల్లీశ్వరరెడ్డి, కంచుమాటి శ్రీనివాసరావు, నీటి సంఘాల అధ్యక్షులు వీరాంజనేయులు, సాంబశివరావు, ఏఈలు నర్సయ్య, ప్రసన్నకుమార్, బ్రహ్మానాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా పాడి రైతుల సంఘాల ఏర్పాటు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: మహిళా సాధికారత సాధించే దిశలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళల భాగస్వామ్యంతో మహిళా పాడిరైతుల కోసం కొత్తగా పాలకేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని పశుసంవర్ధక శాఖ ఏడీ కోటిరత్నం గురువారం తెలిపారు. గ్రామంలో 11 మందికి తక్కువ కాకుండా మహిళా పాడి రైతుల పరస్పర సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఔత్సాహికులు తమను సంప్రదించాలని కోరారు.

ఘనంగా సెమీక్రిస్మస్

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ): నాదెండ్ల మండలం గణపవరం అంబేడ్కర్‌నగర్‌లో గురువారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్ల పర్యవేక్షణలో క్రిస్మస్ కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. క్రిస్మస్ సందేశాన్ని అహరోను అందించారు. కార్యక్రమంలో పెద్దలు ఓబయ్య, కోలారు హనుమయ్య, నారా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మిరపలో సస్యరక్షణ అవసరం

చేను పరిశీలిస్తున్న లాంఫాం అసోసియేట్ డైరెక్టర్ (పరిశోధన) డాక్టర్ సీవీ రమణ, హెచ్‌వో లక్ష్మి

యడ్లపాడు, న్యూస్‌టుడే: మిరపలో నల్లి, తామర పురుగులు, వైరస్ తెగుళ్ల నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫామ్ అసోసియేట్ డైరెక్టర్(పరిశోధన) డాక్టర్ సీవీ రమణ అన్నారు. యడ్లపాడు మండలం సొలసలోని మిరప చేలను గురువారం ఆయన సందర్శించారు. మిరప చేలను పరిశీలించి తెగుళ్లను గుర్తించారు. నల్లతామర పురుగు, వైరస్ పెరగకుండా చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట ఉద్యాన అధికారి లక్ష్మి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలు సహా వ్యక్తి అదృశ్యం

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు మండలం గోపువారిపాలెం గ్రామానికి చెందిన మాచర్ల సురేష్, అతని ఇద్దరు కుమారులు కనిపించకుండా పోయారు. ఈమేరకు గురువారం ఈపూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై కె.వేణుగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సురేష్, రొంపిచర్ల మండలం గుడిపాడుకు చెందిన మహిళను పదేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాడు. వాళ్లకు ఇద్దరు మగ సంతానం ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో అతని భార్య పదిహేను రోజులక్రితం పుట్టింటికి వెళ్లింది. అనంతరం భర్త తనను అనుమానంతో వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మనస్తాపం చెందిన సురేష్ తన ఇద్దరు కుమారులను తీసుకుని ద్విచక్రవాహనంపై ఈనెల 8న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రెండ్రోజుల పాటు వెతికిన కుటుంబ సభ్యులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మండల పరిధిలో తాతపూడి వద్ద జాతీయ రహదారి పైవంతెన వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గోవిందమాల ధరించి పశ్చిమగోదావరి జిల్లా భీమడోలు నుంచి తిరుమలకు నడక మార్గాన వెళ్తున్న సతీష్, ప్రసాద్ తాతపూడి వద్ద వంతెనపై నడుస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది శోభన్‌బాబు, శివనాగాంజనేయులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. గాయపడిన వారిలో సతీష్ పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

బాలయ్య అభిమానుల ఉత్సాహం

అమరావతి, న్యూస్‌టుడే: నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 సినిమా విడుదల సందర్భంగా అమరావతిలోని శ్రీనివాస థియేటర్ వద్ద అభిమానులు సందడి చేశారు. గురువారం రాత్రి ప్రీమియర్ షో వేయడంతో బాలయ్య అభిమానులు పండగ చేసుకున్నారు. థియేటర్‌ను ఫ్లెక్సీలతో అలంకరించారు. ధరణికోట తెదేపా యువనేత, బాలకృష్ణ అభిమాన సంఘ నేత కామిరెడ్డి నవీన్ ఆధ్వర్యంలో కేకు కోసి మిఠాయిలు పంచి పెట్టారు. బాలయ్య అభిమానులు మద్దకూరి అనిల్, నగేష్, రామకృష్ణ, లోకేశ్, శ్రీను, నరేంద్ర, అమరేంద్ర పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో హెబ్బాపటేల్ సందడి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని భవిరిశెట్టి వారి వీధి వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం సినీనటి హెబ్బా పటేల్ సందడి చేశారు. ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. వారితో ఆమె సెల్ఫీలు దిగి ఉత్సాహపరిచారు.

కోటి సంతకాలు కాకి లెక్కలే

కారంపూడి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటుపరంపై కోటి సంతకాల సేకరణ కాకి లెక్కలని తేలిపోయిందని తెదేపా మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్ అన్నారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద మాట్లాడుతూ రాత్రి వేళల్లో ఇంటింటికీ వెళ్లి సంతకాలు పెట్టించుకున్నారు. రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబు వల్లే సాధ్యమన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ? పట్టణంలో నాగార్జునానగర్‌లో మాతెటి హనుమంతరావు ఇంటి సమీపంలోని వీధుల్లో చెత్త, వ్యర్థాలు సక్రమంగా తరలించకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువలు శుభ్రం చేయట్లేదు. చెత్త, వ్యర్థాలు రోడ్లపై వేస్తుండటంతో దోమలు వృద్ధి చెందడం కారణంగా దుర్వాసన వస్తోంది. - **స్థానికులు, నాగార్జునానగర్.**
✔ నాగార్జునానగర్‌లో ఇంటింటికీ చెత్త సేకరణ, వ్యర్థాల డంపింగ్ యార్డుకు తరలించే చర్యలు మరింత మెరుగ్గా ఉండేలా చూస్తాం. కాలువలు, రోడ్లను శుభ్రంగా ఉంచుతాం. - **విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

మామూళ్లు ఇస్తేనే బిల్లులు

★ ఓ అధికారి తీరుతో గుత్తేదారుల బేజారు

నకరికల్లు, న్యూస్‌టుడే: నకరికల్లు మండలంలో ఓ అధికారి దెబ్బకు గుత్తేదారులు హడలిపోతున్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు, కాలువలు, పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. పనులు పూర్తయి, బిల్లులు అందే నాటికి ప్రభుత్వం మారింది. వైకాపా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకుండా గుత్తేదారులను ఇబ్బందులకు గురిచేసింది. తాజాగా కూటమి ప్రభుత్వం పెండింగ్ బిల్లులకు సంబంధించి నిధులు మంజూరు చేసింది. ఆ నిధుల చెల్లింపునకు ఓ మండల అధికారి కొర్రీలు వేస్తూ.. 7 నుంచి 10 శాతం ఇస్తేనే బిల్లులు అప్లోడ్ చేస్తామని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు గుత్తేదారులు ఆరోపిస్తున్నారు. ఆ అధికారికి రాజకీయ నాయకులు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని విమర్శిస్తున్నారు.

పిల్లల భద్రత ఎలా..?

ప్రభుత్వ బడుల్లో సామాజిక తనిఖీలు
వసతులు, సౌకర్యాలకు అనుగుణంగా ర్యాంకులు

సత్తెనపల్లి, రఘురామ్‌నగర్, 75త్యాళ్లూరు, న్యూస్‌టుడే

ప్రభుత్వ బడుల్లో తల్లిదండ్రుల కమిటీల సమక్షంలో సామాజిక తనిఖీలు జరుగుతున్నాయి. మండల, జిల్లా పరిషత్, ఎయిడెడ్, ప్రభుత్వ పాఠశాలలతోపాటు గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో ఉన్న వసతులు, సౌకర్యాలకు అనుగుణంగా ర్యాంకులు ఇవ్వనున్నారు. బడిలో తనిఖీ బృందాలు నిశిత పరిశీలన చేస్తున్నాయి. క్షేత్రస్థాయి నుంచి తీసుకున్న నివేదికలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో పాఠశాలలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది.

విద్యార్థుల వివరాలు చూస్తున్న విద్యాశాఖ సిబ్బంది

వసతుల పరిశీలన ఇలా..

తరగతి గదుల్లో వెలుతురు, విద్యుత్తు సదుపాయం, సరిపడా పంకాలు ఉన్నాయా, స్విచ్‌బోర్డులు ఎంత ఎత్తులో ఉన్నాయి, గ్రీన్‌చాక్ బోర్డులు సరిపడా ఉన్నాయా? ఆర్వోప్లాంట్ పనితీరు, బడి తోట, వ్యర్థాల నిర్వహణ, బల్లలు, కుర్చీల సంఖ్య, బడి పరిసరాల్లో ప్రమాదాలకు ఆస్కారం ఉన్న కట్టడాలు, గుంతలు, విద్యుత్తు పరికరాలు, అగ్ని ప్రమాదం నుంచి పిల్లలకు రక్షణ, భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. పరిశుభ్రత నిర్వహణతో పాటు అదనపు తరగతి గదులు, దూర ప్రాంతాల నుంచి చదువుకు వస్తున్న విద్యార్థుల కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించి ఆ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. పాఠశాల ప్రహరీ, ప్రవేశ ద్వారం బాగుందా, మధ్యాహ్న భోజనం ఎక్కడ వండుతున్నారు, వంటశాల ఎలా ఉంది, మరుగుదొడ్ల వాడకం, వాష్‌బేసిన్ అందుబాటులో ఉందా? సబ్బు వాడుతున్నారా? తదితర అంశాలు కూడా పరిశీలిస్తున్నారు.

నాలుగు నియోజకవర్గాల్లో పాఠశాలలు..

నియోజకవర్గం	ప్రాథమిక	ప్రాథమికోన్నత	ఉన్నత	మొత్తం పాఠశాలలు
సత్తెనపల్లి	189	21	71	281
పెదకూరపాడు	191	31	59	281
గురజాల	143	22	79	244
మాచర్ల	193	30	88	311

కస్తూర్బా విభజించి..

పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, సౌకర్యాలకు అనుగుణంగా ర్యాంకులు కేటాయిస్తారు. 1 నుంచి 4 వరకు స్థాయిలు నిర్ణయించనున్నారు. అన్నీ ఉంటే లెవల్ 4గా గుర్తిస్తారు. బాగాలేకుంటే లెవల్ 1గా పరిగణించనున్నారు. జిల్లాలోని 1,583 విద్యాలయాల్లో సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. 107 కస్తూర్బా బడుల్లో విడిగా తనిఖీలు చేస్తున్నారు. 107 మంది సీఆర్‌పీలు, క్లస్టర్ కాంప్లెక్సు హెచ్‌ఎంలు తనిఖీల్లో పాల్గొంటున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సామాజిక తనిఖీలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సమగ్రశిక్ష సీఎంవో పద్మారావు తెలిపారు.

ఆదర్శంగా అంగన్‌వాడీ కేంద్రాలు

చరవాణులు తీసుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకమైన అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్‌నగర్‌లోని ప్రజావేదికలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు ఆయన నూతన చరవాణులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో శ్రీలత, కూటమి పార్టీల నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రామచంద్రరావు, శంకరరావు, శారద దేవి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపడాలి

పట్టణంలోని 27వ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడేలా సచివాలయ ఉద్యోగులు శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే కన్నా చెప్పారు. సచివాలయ ఉద్యోగులు, పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ✦ సీయోను లూథరన్ దేవాలయం వందేళ్ల వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కన్నా అన్నారు. చర్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చర్చి అభివృద్ధి కమిటీ బాధ్యులు కన్నాను సత్కరించారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్, అధికారులు

తాడువాయి(అచ్చంపేట) న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం ఆయన అచ్చంపేట మండలం తాడువాయిలో 15వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో మాట్లాడారు. తొలుత ఆయన బంగారుతండాలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. అక్కడే రూ.20లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడారు. వివిధ సమస్యలతో కార్యాలయాలు, సచివాలయాల చుట్టూ వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టకుండా అధికారులు సత్వర పరిష్కారం చూపాలన్నారు. రెవెన్యూ, పింఛన్ల సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, డీటీ జానీబాషా, ఎంఈవో, విద్యుత్తు ఏఈ, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు, కోమటినేని శ్రీనివాసరావు, ఆశీర్వాదం, బాపిరాజు, పాపిరెడ్డి, బాలునాయక్, వెంకటేశ్వరరావు, సీతాబాయి, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

వైకుంఠపురంలో రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

అమరావతి, న్యూస్‌టుడే : రాజధాని అమరావతి కోసం రెండో దశ భూసమీకరణకు సంబంధించి వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడి గ్రామాలలో గురువారం అధికారులు రెవెన్యూ మేళా నిర్వహించారు. నోటిఫికేషన్ జారీ అయ్యే లోపు రైతుల భూముల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. నాలుగు బృందాలుగా ఏర్పడిన సిబ్బంది గ్రామసచివాలయాల వద్ద ఉండి రైతుల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను నమోదు చేసుకొన్నారు. పెదమద్దూరు 4, వైకుంఠపురం 4, యండ్రాయి 22, కర్లపూడి 9 చొప్పున తొలి రోజు 39 అర్జీలు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ రాజ తెలిపారు. గ్రామ సర్వేయర్లు గ్రామాలలోని హద్దులను నిర్ణయించే పనిలో నిమగ్నమయ్యారు.

కార్మికుల అభిప్రాయాలు తీసుకోవాలి

అమరావతి: రెండో దశ భూసమీకరణ సందర్భంగా భూములు తీసుకోవడంతో వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతారని, వారిని ఏ విధంగా ఆదుకుంటారో స్పష్టత ఇవ్వాలని సీపీఎం నాయకులు రవి డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో నేతలు మాట్లాడారు. భూసేకరణ సందర్భంగా గ్రామాలలో ఉన్న వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు, కౌలు రైతులు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. నేతలు సూరిబాబు, మెహిద్దీన్‌వలీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

భావం పలికించి.. ప్రదర్శన అలరించి

మాచర్ల: విజేతలతో ఉపాధ్యాయినులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : మాచర్ల మండలంలోని ఎత్తిపోతల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపి బహుమతులు పొందారు. గురువారం ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అంశంపై ప్రసంగం పోటీలు నిర్వహించారు. కటికల దీక్షా, నేనావత్ బాలాంజమ్మ, కేతావత్ వసంత వరుసగా తొలి మూడు స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ దుర్గాభవాని, నాగమల్లేశ్వరి, సుగంధ, మాధురీ బహుమతులు ప్రదానం చేశారు. ☛ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు మునగ చెట్టుతో కలుషిత నీటిని శుద్ధజలంగా మార్చటంపై చేసిన ప్రయోగం బహుమతి తెచ్చిపెట్టింది. ఈనాడు-కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగున్న సృజనను వెలికి తీసేందుకు గుంటూరు పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మాచర్ల మండలం, ఎత్తిపోతలకు చెందిన సంక్షేమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శ్రీలక్ష్మి, త్రిషారాణి మునగ చెట్టు ద్వారా కలుషిత నీటిని శుద్ధజలంగా మార్చటంపై ప్రదర్శన ఇచ్చారు. న్యాయనిర్ణేతలు కన్సోలేషన్ బహుమతి అందించారు. విద్యార్థినులను ప్రిన్సిపల్ దుర్గాభవాని, సైన్స్ ఉపాధ్యాయిని ఎం.సుజాత అభినందించారు.

బహుమతులు పొందిన శ్రీలక్ష్మి, త్రిషారాణి

పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: తుమ్మలచెరువులోని కొత్త హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శ్రీ ఫౌండేషన్ ట్రస్టు పెదగార్లపాడు ఆధ్వర్యంలో సుమారు రూ.70వేలు విలువ చేసే క్రీడా పరికరాలు గురువారం అందజేశారు. జనరల్‌మేనేజర్ కె.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మన్లు అంగులూరి వీరచంద్రరావు, ఎస్ కేబాజీ, తెదేపా నాయకులు అంగులూరి గురుమూర్తి, కొమ్మా పాండు, మారుపాకుల కొండలు, చట్టు నాగరాజు, వంశీ, పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

మందిరం.. వ్యర్థాల మయం

అమరావతి, న్యూస్‌టుడే : అమరావతిలోని సాయిబాబా మందిరంలో ఉన్న ధ్యాన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద రోడ్డు మీదే వ్యర్థాలు పడేస్తున్నారు. తొలగించాల్సిన పంచాయతీ సిబ్బంది అలసత్వం కారణంగా ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. పందులు, కుక్కలు చేరి చిందర వందర చేస్తున్నాయి. భక్తులు, పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆలయ పరిసరాల పవిత్రతను కాపాడాలని కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి నగర పంచాయతీ సచివాలయం-3 పరిధిలోని 9వ వార్డు ముత్యాలంపాడు రోడ్డు పక్కన గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా రహదారిని అక్రమిస్తూ నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు గురువారం తొలగించారు. ప్రజా ప్రయాణానికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేయాలన్న అనుమతులు తీసుకోవాలన్నారు.

రైల్వేలైను పనులు ప్రారంభం

సత్తెనపల్లి : గుంటూరు-బీబీనగర్ నూతన రైల్వేలైన్ పనులు ప్రారంభం అయ్యాయి. గుంటూరు నుంచి సత్తెనపల్లి మీదుగా హైదరాబాద్ వెళ్లేందుకు ఈ మార్గం ఎంతో కీలకంగా ఉంది. నూతన రైల్వేలైను నిర్మాణానికి సత్తెనపల్లి, రాజుపాలెం, పెదకూరపాడు, బెల్లంకొండ మండలాల్లో 76.19 ఎకరాల భూమిని రైల్వేశాఖ సేకరించింది. ప్రస్తుతమున్న రైల్వేలైను పక్కనే మట్టి పనులు ఇటీవల మొదలయ్యాయి.

ప్రమాదకరంగా వంతెన

గురజాల గ్రామీణ: మాచర్ల - గుంటూరు రహదారిలోని గురజాల మేజర్ కాలువపై ఏర్పాటుచేసిన వంతెనకు ఇరువైపులా ఏర్పాటుచేసిన రక్షణ వలయాలు విరిగిపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వస్తుంటాయి. రాత్రి సమయాల్లో కనిపించక ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు అంటున్నారు. అధికారులు స్పందించి వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రక్షణ గోడ ఏర్పాటు చేయరూ!

దుర్గి, న్యూస్‌టుడే: మండలంలోని పోలేపల్లి ఎస్సీకాలనీ, చంద్రకుంటతండా, లక్ష్మీపురం తండా, గజాపురంతండా, దుర్గి జంగాల కాలనీ, మహబూబ్‌నగర్‌కాలనీ, ముటుకూరు ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాలలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి రక్షణగోడలు ఏర్పాటు చేయాలని ఆయాగ్రామాల ప్రజలు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. పాఠశాలలకు రక్షణగోడలు లేకపోవడంతో విషపురుగులు, కుక్కలు వస్తున్నాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారు.

సమగ్ర సస్య రక్షణతో మిరపకు మేలు

సత్తెనపల్లిగ్రామీణ, దుర్గి, న్యూస్‌టుడే: సత్తెనపల్లి మండలం గుడిపూడి, నందిగామ గ్రామాలలో మిరప తోటలను ఉద్యానపరిశోధన స్థానం లాంఫామ్ శాస్త్రవేత్త బి.నాగేంద్రరెడ్డి, సత్తెనపల్లి ఉద్యానశాఖాధికారి ఎన్.సురేష్ గురువారం సందర్శించారు. మిరపలో పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. గుడిపూడి రైతుసేవా కేంద్రంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్త మాట్లాడుతూ తెగుళ్లు, నల్ల తామర పురుగునివారణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. గుడిపూడి పీఏసీఎస్ ఛైర్మన్ గద్దె అప్పారావు, గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు ఎన్.శాంతిశ్రీ, శివశంకర్, షేక్ రేష్మ సుల్తాన్, భార్గవి, మిరపసాగు రైతులు పాల్గొన్నారు. ★ మండలంలోని అడిగొప్పల, ముటుకూరు గ్రామాల్లో సస్య రక్షణ చర్యలపై రైతులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జంగమహేశ్వరపురం పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త వి.సైదానాయక్ పాల్గొని సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యానశాఖాధికారి వై.మోహనరావు, ఏవో అమీర్‌రెడ్డి, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ముటుకూరు: మిర్చిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త సైదానాయక్

హోరాహోరీగా క్రీడా పోటీలు

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పెదకూరపాడు జీఆర్ సీఆర్‌కే శ్రీచైతన్య పాఠశాలలో మండడి శివరామ కాళిబాబు, రాయపూడి పాపయ్య-వెంకట సుబ్బమ్మ, తుమూలూరి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ డే అండ్ నైట్ పోటీలు రెండో రోజు గురువారం హోరాహోరీగా సాగాయి. కబడ్డీలో మొత్తం 52 జట్లు, వాలీబాల్‌లో 20 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. శుక్రవారం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయని, సాయంత్రం బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని జీఆర్‌సీఆర్‌కె శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ గుత్తా కవిత, రాములు తెలిపారు. కూటమి నేతలు అర్తిమళ్ల రమేష్, బెల్లంకొండ రాంగోపాలరావు, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబు, మద్దినేని సత్యం, అంద్ర ప్రసద్, గల్లా శివ, గంగినేని చిన్న, దాసరి రాంబాబులు ఏటుకూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కరాటేలో ప్రతిభ

బంగారు పతకంతో రోహిత

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతలకు చెందిన గొంటు లక్ష్మీరోహితారెడ్డి కరాటేలో బంగారు పతకం సాధించింది. ఇటీవల దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ పోటీలో పతకం సాధించి త్వరలో దుబాయ్‌లో జరగనున్న ప్రపంచ యూత్ లీగ్ పోటీలకు అర్హత సాధించినట్లు కోచ్ నవీన్ కుమార్ గౌడ్ తెలిపారు. తెదేపా నేతలు రవికిరణ్‌రెడ్డి, సుమంత్ రెడ్డి, ఆదిరెడ్డి చిన్నారిని అభినందించారు. రోహితా హైదరాబాదులో 8వ తరగతి చదువుతోంది.

కో ఆప్షన్ సభ్యునిగా నాగుల్‌మీరా

రాజుపాలెం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కోఆప్షన్ సభ్యునిగా రెడ్డిగూడేనికి చెందిన షేక్ గుళ్లపల్లి నాగుల్‌మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ ఒక్కటే దాఖలు కావటంతో అతను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు అందజేశారు. తెదేపా, జనసేన నాయకులు అభినందించారు.

డ్వాక్రా మహిళల ఉపాధికి కృషి

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల ఉపాధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి చెప్పారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో గురువారం పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా మహిళల విద్య, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, పారిశుద్ధ్యం, ఆరోగ్యం శారీరక, మానసిక ఆరోగ్యం అభివృద్ధి తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

మహనీయుల విగ్రహాలకు మరమ్మతులు

అమరావతి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని లింగాపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలు కొందరు ఆకతాయిల చర్యలతో రూపుకోల్పోయాయి. దీనిపై ఈనాడులో ప్రచురితమవగా మునగోడు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శౌరయ్య స్పందించారు. సొంత ఖర్చులతో పాఠశాలలో ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణనన్, మహాత్మా గాంధీ, అబ్దుల్ కలాం, సరస్వతీదేవి విగ్రహాలకు మరమ్మతులు చేయించారు. రంగులు వేసి తీర్చిదిద్దారు.

చేతులు శుభ్రతతో ఆరోగ్యం

రాజుపాలెం, న్యూస్‌టుడే: భోజనం ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకొంటే ఆరోగ్యంగా ఉండవచ్చని కోటనెమలిపురి ఆయుష్ వైద్యుడు శ్రీనివాస్ సూచించారు. రాజుపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయుర్వేద మందులను బాలికలకు అందజేశారు. ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిన్నెల్లి సోదరులను కలవడం నేరమా?

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : మాచర్ల కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులను పరామర్శించడం నేరమా అని యర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రశ్నించారు. గురువారం మాచర్లకు వచ్చిన వైకాపా నాయకులను పోలీసులు నిలువరించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

తాడువాయి(అచ్చంపేట)దుర్గి, న్యూస్‌టుడే: మండలంలోని తాడువాయిలో నూతనంగా రూ.38లక్షల అంచనాలతో నిర్మించే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన నిర్మాణానికి గురువారం సాయంత్రం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. గ్రామ నాయకులు పాల్గొన్నారు. ★ మండల పరిధిలోని ఆత్మకూరు సమీపంలో మహబూబ్‌నగర్‌కాలనీలో నీటి కష్టాలు ఉండడంతో శాసనసభ్యుడు జూలంటి బ్రహ్మారెడ్డి సహకారంతో కాలనీలో రూ.4లక్షలతో బోరు, మోటారు, పైపులైను ఏర్పాటు చేయనున్నారు. గురువారం కాలనీలో బోరువేసేందుకు తెదేపా మండల నాయకులు ఏచూరి సాయిశంకర్, లింగా రమేష్, ఎంపీడీవో సుగుణ తదితరులు భూమిపూజ చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. గురువారం రాత్రి పట్టణ పోలీసు స్టేషన్ ఎదురుగా శాస్త్రి నగర్‌కు చెందిన దాసు ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. ఫోను మాట్లాడుతూ స్టేషన్ ఎదురుగా పెట్టిన బారికేడును ఢీకొన్నాడు. బైకు అదుపు తప్పి రోడ్డుపై పడిపోవటంతో దాసుకు గాయాలయ్యాయి.

పోలీసుల అదుపులో దొంగలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవాలయం, శివాలయంలో చోరీకి పాల్పడిన దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. సీసీ కెమెరా పుటేజ్ ద్వారా పోలీసులు దొంగలను గుర్తించారు. దేవాలయాల్లో చోరీలు చేసేవారిగా అనుమానించి విచారిస్తున్నారు.

బాలిక మెడలో పసుపు కొమ్ము కట్టి లైంగిక దాడి

ఇద్దరి అరెస్టు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పదిహేనేళ్ల బాలిక మెడలో పసుపుతాడు కట్టి లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తితోపాటు అతనికి సహకరించిన మరో వ్యక్తిని పోక్సో చట్టం కింద అరెస్టు చేసినట్లు గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయ తెలిపారు. గురువారం డీఎస్పీ తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. సత్తెనపల్లికి చెందిన దేవెళ్ల కొండ అలియాస్ పండు (22) గుంటూరులో ఉంటూ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తొమ్మిదో తరగతికి చెందిన బాలికతో పరిచయం పెంచుకున్నాడు. నవంబరు 23న మార్కెట్‌సెంటర్‌కు రావాలని, లేకపోతే చనిపోతానని బెదిరించాడు. అక్కడికి వెళ్లిన బాలికను తన స్నేహితుడు సుబ్బు సహాయంతో బలవంతంగా విజయవాడకు అక్కడి నుంచి మహారాష్ట్ర తీసుకెళ్లాడు. అక్కడ బేల్దారి పని చేస్తున్న స్నేహితుడు కంచర్ల అనిల్‌ను కలిసి అతని సహకారంతో చించోళి ప్రాంతంలో గది అద్దెకు తీసుకున్నాడు. బాలిక మెడలో పసుపుతాడు కట్టి 12 రోజులు లైంగిక దాడి చేశాడు. కుమార్తె కనిపించడంలేదని పండుపై అనుమానం వ్యక్తం చేస్తూ బాలిక తల్లిదండ్రులు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ భానోదయ ప్రత్యేక బృందాలతో గాలింపులు చేపట్టారు. ఇది తెలుసుకున్న పండు ఈ నెల 7న బాలికను వాళ్లింట్లో దించేసి తనపై పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలని బెదిరించి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో పండుతోపాటు అతని స్నేహితుడు అనిల్‌కుమార్‌లను గురువారం మధ్యాహ్నం అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్టు డీఎస్పీ చెప్పారు. సుబ్బును కొద్ది రోజుల కిందటనే అరెస్టు చేశామని డీఎస్పీ తెలిపారు.

రెయిలింగ్ ఏర్పాటు చేయరూ!

రాజుపాలెం మండలం ఉప్పలపాడు-నకరికల్లు మండలం చాగల్లు మార్గంలో గోరంట్ల మేజరు కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. రెయిలింగ్ లేకపోవటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, రాజుపాలెం

బాధిత కుటుంబానికి అండ

నివాళి అర్పిస్తున్న తెదేపా నేతలు

రెంటచింతల, న్యూస్‌టుడే : మాచర్ల కెనాల్స్ డివిజన్ మాజీ డీసీ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మండల తెదేపా అధ్యక్షుడు అబ్బిరెడ్డి అన్నారు. ఇటీవల మృతిచెందిన కృష్ణారెడ్డి సంతాప సభ గురువారం రెంటాలలో జరిగింది. ఆయన చిత్రపటానికి పూలదండవేసి నేతలు నివాళి అర్పించారు. కార్యక్రమంలో సుమంత్‌రెడ్డి, రామకృష్ణ, ప్రభురాజు, బ్రహ్మారెడ్డి, నాగయ్య, సర్వారెడ్డి, శౌరెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశం
గోదావరి ఆంధ్ర కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, మాచర్ల బ్రాంచ్ నందు ఉద్యోగ అవకాశాలు:
బిజినెస్ ఆఫీసర్స్ -3 - జీతం: 15,000/-
కలెక్షన్ ఆఫీసర్స్ -02 - జీతం:15,000/-
బ్రాంచ్ ఇన్‌చార్జ్ -01 - 22,000/-
(Age 30 Above) Qual : Any డిగ్రీ/ పీజీ.
అనుభవం కలవారికి ప్రాధాన్యత.
Ph No. 9381485172 / 8897167661

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం
శుక్రవారం డిసెంబరు 12, 2025 5

రామాకాలనీవాసులు
పాఠశాల రూపుమార్చారు..

పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన వారితో హెచ్‌ఎం, టీచర్లు

పగిలిన గచ్చుల పైనే బాలలు కూర్చొనేవారు. సరైన సదుపాయాలు లేక ఉపాధ్యాయులు నిల్చొనే పాఠాలు బోధించేవారు. ఈ ఇబ్బందులు గమనించిన గ్రామస్థులు బడి బాగుకు కదిలారు. చేయి చేయి కలిపి శ్రమదానం చేశారు. తోచినంత విరాళంతో తోడ్పాటు అందించారు. రంగులతో పాఠశాల రూపురేఖలను మార్చేశారు.

సాలూరు పట్టణంలోని రామాకాలనీ వాసుల స్ఫూర్తిబాట ఇది. తమ పిల్లలు చదువుకునే పాఠశాల అభివృద్ధికి అంతా అడుగేశారు. గత ప్రభుత్వ పాలనలో పాఠశాల విలీన ప్రక్రియలో భాగంగా 3, 4, 5 తరగతులు బాలికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టగా కాలనీ వాసులంతా పోరాటం చేసి కాపాడుకున్నారు. పాఠశాల భవనం బాగోలేని పరిస్థితిని స్థానిక యువత గ్రహించారు. మరమ్మతులకు నిధులు సమీకరించి, శ్రమదానం చేసి వివిధ పనులు చేశారు. సుమారు రూ.లక్ష వరకు నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేశారు. ప్రజల సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందిందని హెచ్‌ఎం ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

– న్యూస్‌టుడే, సాలూరు

గచ్చుల బాగుతో వరండాలో బాలల భోజనాలు

శంకరరావును అభినందిస్తున్న జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

నీలాంటోడు ఊరికి ఒక్కడుంటే చాలు

- అన్నదాతకు అండగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

మంచి చేయాలనే తలంపు ఉండాలేగానీ సాకులు వెతకాల్సిన అవసరం లేదు రూ.కోట్లు ఖర్చుపెట్టి కోటలూ కట్టక్కర్లే అవసరానికి అండగా నిలిస్తేచాలు అవతలి వ్యక్తులకు కొండంత భరోసా అదే చేస్తున్నారు ఈ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ధాన్యం సొమ్ము దళారులపాలు కాకుండా అన్నదాత కళ్లల్లో ఆనందం నింపుతున్నారు

న్యూస్‌టుడే, వీరఘట్టం

వీరఘట్టం మండలం కడకెల్లకు చెందిన మరడాన శంకరరావు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలో ప్రాజెక్టు మేనేజర్. 2019లో ఊళ్లో కల్లాల్లో ధాన్యం వర్షాలకు తడిసి పాడవడం.. కొనుగోలు కేంద్రాల వద్ద అవకతవకల కారణంగా హలధారులు నష్టపోయారు. ఇదంతా కళ్లారా చూశారు శంకరరావు. అప్పటికి ఉద్యోగం లేకపోవడంతో తల్లిదండ్రులు, స్నేహితులు దామోదరరావు, రాఘవ సాయంతో గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. నాటి నుంచి గ్రామంలో రైతులు పండించిన పంట నేరుగా కొనుగోలు కేంద్రాలు, మిల్లులకు తరలించేందుకు తన సొంత నగదు ముందుగా వెచ్చించి.. సంచులు, వాహనాలు సమకూరుస్తున్నారు. రైతుల ఖాతాల్లో నగదు పడిన తర్వాత వీరు వెచ్చించిన మొత్తాన్ని తీసుకుంటున్నారు. 2022లో ఉద్యోగం సాధించిన ఈ యువకుడు.. వడ్డీ లేకుండా రూ.లక్ష వరకు రుణం రైతులకు అందిస్తున్నారు. ధాన్యం సొమ్ము జమ అయిన తర్వాత వారే గౌరవంగా ఆ మొత్తాన్ని చెల్లిస్తున్నారు. గురువారం నడిమికెల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి శంకరరావు సేవలను ప్రశంసించారు. వచ్చే గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా సత్కరిద్దామని, వివరాలు అందజేయాలని ఏడీ రత్నకుమారి, ఏవో సౌజన్యను ఆదేశించారు.

అందాల నిధి

సినీనటి నిధి అగర్వాల్ గురువారం విజయనగరంలో సందడి చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని రుక్మిణి శిల్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆమె కుర్రకారును ఉర్రూతలూగించారు. నృత్యం చేస్తూ.. స్వీయ చిత్రాలు దిగుతూ అలరించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

చందనమూర్తి.. చల్లని స్వామి

సీతానగరం మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలోని లక్ష్మీనరసింహుడు గురువారం చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యుల ఆధ్వర్యంలో మూల విరాట్‌ను 8 కిలోల చందనంతో అలంకరించారు. ఈనెల 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు

– న్యూస్‌టుడే, సీతానగరం

డీఈవో బాధ్యతల స్వీకరణ

బ్రహ్మాజీరావుకు స్వాగతం పలుకుతున్న అధికారులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిగా బ్రహ్మాజీరావు గురువారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి జిల్లా డీఎస్‌ఈవో కార్యాలయంలో ఏడీగా పనిచేసిన ఆయన బదిలీపై వచ్చారు. విద్యా ప్రమాణాల మెరుగు, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు డీఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన రాజ్‌కుమార్ డిప్యూటీ డీఈవోగా వెళ్లిపోయారు. బ్రహ్మాజీరావును సమగ్ర శిక్ష ఏపీసీ తేజేశ్వరరావు, ఏడీ రమాజ్యోతి, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మిల్లర్లు.. మీరు మరపెట్టొద్దు

పార్వతీపురం, న్యూస్‌టుడే

జిల్లాలో పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగు చేసి తిరిగి ఆ సంస్థకు బియ్యాన్ని అందించే విధానంలో భాగస్వాములుగా ఉండాల్సిన మిల్లర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన నేపథ్యంలో వారిపై అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ఆరు మిల్లులకు ఈ ఏడాది ధాన్యాన్ని మరపట్టించే అవకాశం ఇవ్వకుండా నిలుపుదల చేశారు. క్షేత్రస్థాయి పరిశీలనలో కలెక్టర్ ప్రభాకరరెడ్డి, సబ్‌కలెక్టరు వైశాలి రెండు మిల్లుల్లో లోపాలు గుర్తించి, చర్యలు తీసుకున్నారు. నాలుగు మిల్లులు బ్యాంకు గ్యారెంటీలను సమర్పించకపోవడంతో వారి సేవలను ఆపినట్లు జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నిబంధనల అతిక్రమణ.. ఆరు మిల్లులపై చర్యలు

- కలెక్టరు ప్రభాకరరెడ్డి బలిజిపేటలోని ఒక రైస్ మిల్లును తనిఖీ చేశారు. మౌలిక వనరులు కల్పించడంలో వైరుధ్యాలు గుర్తించారు. మిల్లులో ధాన్యం ఎక్కువ ఉన్నట్లు తేలింది. తూకం కంటే ఎక్కువ ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారనే ఫిర్యాదులు కూడా కలెక్టర్ దృష్టికి వచ్చాయి.

లోపాల గుర్తింపు.. రైతుల ఫిర్యాదులు

- మక్కువలోని ధాన్యం మిల్లును పార్వతీపురం సబ్‌కలెక్టరు ఆర్.వైశాలి తనిఖీ చేశారు. బస్తాకు 2.3 కిలోల నుంచి 2.5 కిలోల వరకు అదనంగా ధాన్యం తీసుకున్నట్లు తూకంలో గుర్తించారు. దస్త్రాల నిర్వహణలోనూ తేడా కనుగొన్నారు.
- కొమరాడ మండలంలోని ఒక మిల్లులో 80 కిలోలకు గానూ 84 కిలోలు, ధాన్యం దింపుడు కూలిగా బస్తాకు రూ.10 తీసుకుంటున్నారని రైతు ఫిర్యాదు చేశారు. దీంతో మూడింటికి ఈ ఏడాది సీఎంఆర్ కింద ధాన్యాన్ని ఇవ్వకుండా నిలుపుదల చేశారు.
- ఇవి కాకుండా భామిని, బలిజిపేట, గరుగుబిల్లి మండలం పెద్దూరులో మిల్లులు బ్యాంకు గ్యారెంటీలు సమర్పించని కారణంగా వాటికి కూడా ధాన్యం మరపట్టించే అవకాశం నుంచి మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇబ్బంది పెడితే.. ఫోన్ చేయండి.. ధాన్యం కొనుగోలులో రైతులు, మిల్లర్లకు సంబంధం లేదని గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ చెప్పారు. అన్నదాతలు నేరుగా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఎవరైనా ఇబ్బందిపెడితే 089632 21003, 77020 03582 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు

అవిగో పరిశ్రమలు మోసుకొస్తున్నాయ్ అవకాశాలు

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లాకు కొత్త పరిశ్రమలు వస్తున్నాయి. సముద్రతీర ప్రాంతాన్ని 'గ్లోబల్ ఎకనామిక్ హబ్'గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. ముఖ్యమైన ప్రాజెక్టులు అమలయ్యేలా ప్రణాళికలు అమలు చేస్తోంది. విజయనగరం లాంటి పారిశ్రామిక కేంద్రాల్లో ఉత్పత్తుల విక్రయాలకు అనువైన వాతావరణం కల్పించాలని లక్ష్యం నిర్దేశించింది. విశాఖలో శుక్రవారం జరిగే విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్(వీఈఆర్) సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.

ఈ నెల 9న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన జెఎస్‌డబ్ల్యు చైర్మన్ సజ్జన్ జిందాల్, సంస్థ కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ కనకరావు

కొత్తవాటి రాకతో యువతకు ఉపాధి

జిందాల్ భూముల్లో మట్టి పనులు

ఎస్.కోట మండలం బొడ్డవర వద్ద ప్రైవేటు రంగంలో బహుళ ఉత్పత్తుల పార్కును జిందాల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. గతంలోనే 1,166.43 ఎకరాలను ఈ సంస్థ కొనుగోలు చేసింది. రూ.531.36 కోట్ల పెట్టుబడితో 45 వేల మందికి ఉపాధి కల్పిస్తామని పేర్కొంది. ఇటీవల ఎంవోయూ కుదుర్చుకుంది. ఈనెల 25లోగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది.

అయిదు క్లస్టర్లతో ఐటీ హబ్

జాతీయ రహదారి, విమానాశ్రయానికి సమీపంలోని మూడు మండలాల్లో ఉన్న 21 గ్రామాలను కలుపుతూ అయిదు క్లస్టర్లుగా విభజించారు. వీటిని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే 1,100.84 ఎకరాలు గుర్తించారు.

- క్లస్టర్.. మండలం.. భూమి(ఎకరాల్లో) • 1 భోగాపురం 58.78 • 2 భోగాపురం 329.83 • 3 పూసపాటిరేగ 618.35 • 4 డెంకాడ 60.04 • 5 డెంకాడ 33.84

ఆహార పదార్థాల ఉత్పత్తి

కొత్తవలస మండలం చినరావుపల్లి, పెదరావుపల్లి గ్రామాల పరిధిలో పతంజలి ఆయుర్వేద సంస్థ ఫుడ్ అండ్ హెర్బల్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు 2017లో ముందుకొచ్చింది. అప్పట్లోనే 172.84 ఎకరాలను ఏపీఐఐసీ కేటాయించింది. ఆ తర్వాత సంస్థ వెనుకంజ వేసింది. తాజాగా నూతన డీపీఆర్‌తో ముందుకొచ్చింది. ఒప్పందం సైతం పూర్తి చేసింది.

పర్యాటక ఆకర్షణకు ప్రణాళికలు

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఇక్కడ ఏరో సిటీలోని 300 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ హబ్ ఏర్పాటు కానుంది. దీంట్లో పర్యాటకులను ఆకర్షించే ప్రాజెక్టులు రానున్నాయి.

రేగలో బొమ్మల తయారీ

పూసపాటిరేగ మండల పరిధిలో బొమ్మల తయారీ పరిశ్రమ రానుంది. ఈమేరకు జి.చోడవరంలో 155.92 ఎకరాలు, కనిమెట్టలో 39.21 ఎకరాలు అవసరమని 2017లోనే ఏపీఐఐసీ ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో 28.14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మిగిలింది డీపట్టా. జాతీయ రహదారికి కిలోమీటరు దూరంలో ఇది ఏర్పాటయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అడుగేద్దాం.. అంతం చేద్దాం

మాదక ద్రవ్యాలు కట్టడి చేద్దామంటూ పాలకొండలో గురువారం చేపట్టిన సైకిల్ యాత్రలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. అవగాహన కల్పిస్తూ చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

– న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

పండితులు, పీటీలకు పదోన్నతులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ శిక్షకులకు పదోన్నతులు కల్పించే దిశగా గురువారం మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి సంధ్యారాణి తెలిపారు. దీనివల్ల జిల్లా పరిధిలోని పార్వతీపురం ఐటీడీఏలో 40 మందికి, సీతంపేట ఐటీడీఏ పరిధిలో 18 మంది ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరుతుంది. గిరిజన సంక్షేమ శాఖలో ఇప్పటివరకు గ్రేడ్-2 భాషా పండితులుగా పనిచేస్తున్న వారికి పాఠశాల సహాయకుల స్థాయి కల్పించలేదు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంతో మిగిలిన యాజమాన్యాల్లో పనిచేస్తున్న వారితో సరి సమానంగా గి.సం. ఉపాధ్యాయులు ఉద్యోగోన్నతి పొందనున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల తరఫున సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సంధ్యారాణి తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్, ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ ఉపాధ్యాయుల సంఘ సభ్యులు స్వాగతించారు.

ANNAPURNA FINANCE GROWING TOGETHER
మెగా జాబ్ మేళా

స్థానం	అర్హత	వయస్సు	అనుభవం	జీతం (నెలకు)
ఫీల్డ్ క్రెడిట్ ఆఫీసర్	12వ తరగతి మరియు అంతకంటే ఎక్కువ	18-30 సంవత్సరాలు	అనుభవం అవసరం లేదు	20,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
అభివృద్ధి అధికారి	గ్రాడ్యుయేషన్	18-30 సంవత్సరాలు	1 సంవత్సరం అనుభవం ఉంటే మంచిది	25,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్	గ్రాడ్యుయేషన్	18-32 సంవత్సరాలు	MFI లేదా బ్యాంక్‌లో కనీసం 2 సంవత్సరాల అనుభవం	30,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
బ్రాంచ్ మేనేజర్	గ్రాడ్యుయేషన్	21-32 సంవత్సరాలు	MFI/BANK లో ABM/BM గా కనీసం 3 సంవత్సరాల అనుభవం	35,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)

9124874969 9398952344 6203716616
ఈ ఉద్యోగానికి బైక్ /స్కూటీ తప్పనిసరి

ఉద్యోగి ప్రయోజనాలు
★ ఇంధన ప్రోత్సాహకం రూ. 5000 వరకు అందిస్తుంది ★ ప్రావిడెంట్ ఫండ్ ★ గ్రాట్యుటీ మరియు ESIC ★ ఉచిత వసతి ★ రెండు చక్రాల రుణం ★ భీమా

ఇంటర్వ్యూ తేదీ	ఇంటర్వ్యూ స్థలం	ఇంటర్వ్యూ చిరునామా
13th, 14th & 15th DECEMBER 2025	విజయనగరం	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. కె.ఎల్.పురం, RTO ఆఫీస్ దగ్గర, బొబ్బిలి రోడ్, విజయనగరం-535 003
	శ్రీకాకుళం	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. కొత్త రోడ్ జంక్షన్, పాలకొండ రోడ్, ఫ్లిప్‌కార్ట్ ఆఫీస్ పైన, శ్రీకాకుళం-532001
	సోంపేట	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. ఇంటి నెం: F6/7933, వారణాసి క్వార్టర్స్, మొదటి అంతస్తు, సోంపేట-532 284

ఉద్యోగ స్థలం: విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, బొబ్బిలి, సోంపేట, టెక్కలి, పార్వతీపురం, రాజాం
అవసరమైన పత్రాలు: రెజ్యూమ్, విద్యా సర్టిఫికేట్ల కాపీ, పాన్‌కార్డ్, ఆధార్ కార్డ్, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, బైక్ ఆర్‌సి కాపీ, తల్లిదండ్రులు ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో
గమనిక: పోస్టు ఎంపికకు ఎటువంటి రుసుములు లేదా ఛార్జీలు అవసరం లేదు. మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

మన్యం మరింత ముస్తాబు

న్యూస్‌టుడే, పార్వతీపురం


- కలెక్టర్ ప్రభాకరరెడ్డి

ముఖాముఖి

జిల్లాలో అమలవుతున్న 'ముస్తాబు' కార్యక్రమంతో మంచి ఫలితాలు వస్తున్నాయని, దీన్ని మరో అడుగు ముందుకు తీసుకెళ్లేలా చర్యలు ప్రారంభించామని కలెక్టర్ ప్రభాకరరెడ్డి చెప్పారు. తన ఛాంబరులో గురువారం 'న్యూస్‌టుడే'తో ఆయన మాట్లాడారు.

జిల్లాయే ప్రథమం

ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా ముందంజలో ఉంది. జిల్లాకు సంబంధించి రెండు పరిష్కారాల్లో మాత్రమే చిన్నపాటి లోపం ఉందని గుర్తించారు. ఈసారి శతశాతం దోషరహితంగా పీజీఆర్‌ఎస్ సమస్యలు పరిష్కరించేలా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నాం. 'రెవెన్యూ క్లినిక్'ను ఏర్పాటు చేశాం. గడిచిన ఆరు వారాల్లో వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరించాం. ప్రజల సంతృప్తి స్థాయి కూడా తెలుసుకుంటున్నాం.

పర్యాటకంగా ముందుకు..

జిల్లాలో అపార జలరాశులను పర్యాటకంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకున్నాం. పూర్తిగా ప్రజా భాగస్వామ్యంతోనే వీటన్నింటినీ తీర్చిదిద్దాం. ప్రతి జలపాతానికి రోజుకు 1,000 నుంచి 1,500 మంది వరకు సందర్శకులు వెళ్తున్నారు. శిఖపరువు, మొగనాలిగెడ్డ, దళాయివలస, నీలంవలస జలపాతాలు అభివృద్ధి చేశాం. మరిన్ని చేస్తున్నాం.

పిల్లల ఆరోగ్యం కోసమే..

కురుపాం గురుకులంలో చదువుతున్న వందలాది మంది పిల్లలు పచ్చకామెర్ల బారినపడడానికి వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడమే ప్రధాన కారణంగా గుర్తించామని, ఈ సమస్య భవిష్యత్తులో రాకుండా 'ముస్తాబు' కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు.

కొత్తగా ట్రాకింగ్ విధానం

ఆరోగ్యంగా ఉంటే చదువులు మెరుగుపడతాయి. ఇటీవల భామిని పర్యటకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఆ పాఠశాల విద్యార్థులు 'ముస్తాబు' కార్యక్రమం గురించి తీసుకెళ్లారు. ఆయన ప్రశంసించి, రాష్ట్రవ్యాప్తంగా అమలుపై చర్చిస్తామని చెప్పారు. 'ముస్తాబు' వల్ల అనారోగ్య సమస్యలు తగ్గాయి. పాఠశాలల్లో హాజరు పెరిగింది. కొత్తగా.. విద్యార్థుల రోజువారీ ఆరోగ్య స్థితి తెలుసుకుని, ఎక్కడ ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారో ట్రాకింగ్ చేస్తున్నాం. కొన్నిచోట్ల చర్మ వ్యాధులు వచ్చినట్లు గుర్తించాం. ఆ పాఠశాలల్లో ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా విధులు అప్పగించి, దృష్టి కేంద్రీకరిస్తాం.

పల్లెలు.. కుటుంబాలకు..

'ముస్తాబు'ను గ్రామాలకు విస్తరించేలా సర్పంచులకు సోమవారం సమావేశాన్ని నిర్వహిస్తున్నాం. పంచాయతీలకు వచ్చిన నిధుల్లో ఎక్కువ శాతం పారిశుద్ధ్యంపైనే వెచ్చించేలా అవగాహన కల్పిస్తాం. ప్రజల వ్యక్తిగత, గ్రామ పరిశుభ్రతకు బాధ్యులను చేస్తాం. 'ఫ్యామిలీ ముస్తాబు'ను కూడా అమలు చేయాలని నిర్ణయించాం. కుటుంబంలో వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిశుభ్రతపై అవగాహన కల్పించే దిశగా అడుగులు వేస్తున్నాం.

సంకల్పబలంతో సాగారు..

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంగవైకల్యం శరీరానికే తప్పా.. మనసుకు కాదని.. సంకల్పంతో ఏదైనా సాధించగల సత్తా దివ్యాంగుల్లో ఉందని జిల్లా రెవెన్యూ అధికారిణి హేమలత అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా గురువారం దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలను ప్రారంభించారు. స్కూటీ రేస్‌లో ఎం.ప్రసాద్, కె.రమేష్, నడకలో ఎం.రమణి, పి.లక్ష్మి, కర్రల ఊత పరుగు పందెంలో కె.గౌరమ్మ, రాములమ్మ, పరుగు పందెంలో ఎం.సంతోష్, ఎ.శివ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరికి జ్ఞాపికలు అందించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా మూడు చక్రాల సైకిళ్లు, ఊత కర్రలు, కళ్ల జోళ్లు, వినికిడి పరికరాలు, బ్లైండ్ స్టిక్స్ పంపిణీ చేశారు. దివ్యాంగుల శాఖ పర్యవేక్షకుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

స్కూటీ రేస్ పోటీలను ప్రారంభిస్తున్న డీఆర్వో హేమలత

పేదలకు సంక్రాంతి కానుక

న్యూస్‌టుడే – రాజాం

ప్రజాపంపిణీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం మరింత బలోపేతం చేసేలా సరకుల సంఖ్యను పెంచుతోంది. ఇన్నాళ్లూ బియ్యం, పంచదారకు పరిమితం చేశారు. జనవరి నుంచి గోధుమపిండి, రాగులను అందించాలని యోచిస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో 8.61 లక్షల కుటుంబాలకు మేలు జరగనుంది. గతంలో వివిధ నిత్యావసర సరకులు పేదలకు అందేవి. తర్వాత క్రమేపీ అవన్నీ దూరమై కేవలం బియ్యం, పంచదారకు పరిమితం కావడంతో బడుగులు ప్రైవేటు మార్కెట్‌లో సరకులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ప్రస్తుతం ప్రభుత్వ ప్రకటనతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

వచ్చే నెల నుంచి గోధుమ పిండి, రాగులు

కిలో రూ. 16 కే..

మార్కెట్లో గోధుమపిండి కిలో రూ.64 వరకు ఉంది. దీన్ని ప్రభుత్వం రూ.16కే అందించనుండడంతో ప్రజలకు లబ్ధిచేకూరనుంది. కార్డుకు కిలో చొప్పున పంపిణీ చేస్తారు. వీటిని ప్యాకెట్లలో అందించేలా చర్యలు ముమ్మరం చేశారు. ఈ లెక్కన విజయనగరం జిల్లాలో 580.15 టన్నులు, పార్వతీపురం మన్యం జిల్లాలో 280.93 టన్నుల మేర గోధుమపిండి అవసరమని అధికారులు గుర్తించారు. లబ్ధిదారుల ఆసక్తిని బట్టి క్రమేపీ సరకు నిల్వ పెంచాలని యోచిస్తున్నారు.

రాగులు ఇలా..

ఇప్పుడిస్తున్న బియ్యంలో రెండు మూడు కిలోలు తగ్గించి, వాటి స్థానంలో రాగులు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉదాహరణకు ఒక కుటుంబానికి 20 కిలోలు బియ్యం ఇస్తుంటే వీటిలో మూడు కిలోలు తగ్గించి 17 కిలోల బియ్యం, మూడు కిలోల రాగులు ఇచ్చేలా ఏర్పాటు చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో పరిస్థితి..

జిల్లా	కార్డులు	యూనిట్లు
విజయనగరం	5,80,150	16,62,299
మన్యం	2,80,939	8,41,135

శిక్షకులకు లీప్ యాప్

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ఆత్మరక్షణ విద్య నేర్పించే ఇన్‌స్ట్రక్టర్లకు ముఖ ఆధారిత హాజరు అమలు చేస్తున్నారు. గురువారం జిల్లాలోని శిక్షకులు సమగ్ర శిక్ష కార్యాలయానికి హాజరై ఫోనులో లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ప్రభుత్వం బాలికల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ విద్య అమలు చేస్తోంది. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు తదితర చోట్ల ఆరు నుంచి ఇంటర్ వరకు బాలికలకు మెలకువలు నేర్పుతున్నారు. జిల్లాలో 15 మండలాలకు 15 మంది శిక్షకులను నియమించారు. ఒక్కొక్కరికీ నాలుగైదు పాఠశాలలు అప్పగించారు. శిక్షణ సక్రమంగా అమలవ్వాలనే ఆలోచనతో ముఖ ఆధారిత హాజరుకు చర్యలు తీసుకున్నారు. సమగ్ర శిక్ష ఏపీసీ తేజేశ్వరరావు పర్యవేక్షణ చేస్తున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

(c) eenadu

నగరంలోని సిటీబస్టాండ్ అభయాంజనేయస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న కనక మహాలక్ష్మి అమ్మవారికి గురువారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. భక్తులు తరలివచ్చారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

కొత్త చోదకులు వచ్చేస్తున్నారు

విజయనగరంలోని ఆర్టీసీ డ్రైవింగ్ పాఠశాల ఆధ్వర్యంలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించి 29వ బ్యాచ్‌ను జిల్లా ప్రజా రవాణాధికారిణి జి.వరలక్ష్మి గురువారం తరగతులు ప్రారంభించారు. 40 రోజుల పాటు తర్ఫీదు సాగుతుందన్నారు. తొలిసారిగా ఓ మహిళా అభ్యర్థిని చేరినట్లు చెప్పారు. ఇక్కడ శిక్షణ పూర్తిచేసుకున్న వందలాది మంది వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. విజయనగరం డిపో ప్రబంధకుడు శ్రీనివాసరావు, శిక్షకుడు రాజు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అభ్యర్థులతో డీపీటీవో వరలక్ష్మి, డిపో ప్రబంధకుడు తదితరులు

దూసుకొచ్చిన ట్రాక్టర్.. ధ్వంసమైన ఆర్చీ

వరి చేను లోడుతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ ఆర్చిని ఢీకొని, దూసుకెళ్లిన ఘటన వంగర మండలంలోని ఓని మగ్గూరు గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. విరిగిన ప్రారంభ ద్వారాన్ని కొంత దూరం ఈడ్చుకుంటూ వెళ్లడంతో స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు. అనంతరం స్థానికులు చేరుకుని నిర్మాణాన్ని తొలగించారు. మగ్గూరు, సంగాం, యం.సీతారాంపురం, తలగాం తదితర గ్రామాల నుంచి నిత్యం ట్రాక్టర్లు, లారీలు సంకిలిలోని చక్కెర కర్మాగారానికి వెళ్తున్నాయని ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వంగర

ఓని మగ్గూరులో వాహనంపై ఆర్చీ

బాధితులకు రూ.10 లక్షల అందజేత

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు శాఖ బాధిత కుటుంబీకులకు అన్ని వేళలా అండగా ఉంటుందని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. ఇటీవల కానిస్టేబుల్ పాడి బాబూరావు అనారోగ్యంతో మృతిచెందగా.. బాధిత కుటుంబానికి స్టేట్ బ్యాంకు పోలీసు శాలరీ ప్యాకేజీ(పీఎస్‌పీ) ద్వారా మంజూరైన రూ.10 లక్షల చెక్కును గురువారం అందజేశారు. జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందరికీ ఈ సేలరీ ప్యాకేజీని ప్రారంభించామన్నారు. ఎవరైనా ఉద్యోగి విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.కోటి, సాధారణ మరణమైతే బ్యాంకు ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఏఆర్ డీఎస్పీ థామస్‌రెడ్డి, ఆర్ఐ నాయుడు, పాలకొండ ఎస్బీఐ బ్రాంచి మేనేజరు హిమాన్షు బెహరా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

అట్టాడ రోడ్డుకు రూ.1.92 కోట్లు మంజూరు

ఈనాడు కథనానికి స్పందన

జామి, న్యూస్‌టుడే: జామి మండలంలోని అట్టాడ రహదారి దుస్థితిపై 'ఈనాడు'లో ప్రచురితమైన పలు కథనాలకు అధికారులు స్పందించారు. పలు ప్రాంతాలకు రాకపోకలు సాగించడానికి ఇదే ప్రధాన మార్గం కావడంతో గుంతల కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారు. దీంతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసినట్లు పీఆర్ డీఈ స్వామినాయుడు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

టెండరు నోటీసు :: పాలకొండ నగర పంచాయితీ

ఆర్.సి. నెం: 820/2025/I, తేదీ: 11-12-2025

పాలకొండ నగర పంచాయితీకి చెందిన ఈ దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

నేషనల్ హెల్త్ మిషన్ (గ్రాంట్ (I పని)	అంచనా కాంట్రాక్ట్ విలువ రూ: 9,16,533/-
బిడ్ డౌన్ లోడ్ ప్రారంభ తేది & సమయం	12-12-2025, 9.30 AM
బిడ్ డౌన్ లోడ్ ఆఖరి తేది & సమయం	15-12-2025, 5.00 PM
బిడ్ సమర్పించుటకు ముగింపు తేది & సమయం	15-12-2025, 5.05 PM

ఇతర వివరములకు కాంటాక్ట్ నెం: 9849944722కు సంప్రదించి తెలుసుకోవచ్చును.

సం/- కమిషనర్
పాలకొండ నగర పంచాయితీ

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION

1st Floor, Central Medicine Stores, Beside DM & HO's Office Building, Govt. General Hospital Compound, Vizianagaram-535003 Phone No.7674002024 (Mail Id: eeapmsidcvzm@gmail.com)

Short Tender Notice No. 04/APMSIDC/EE-VZM/2025-26, Dt.11.12.2025

Tender invited through e-procurement platform for the Ayush Infrastructure works for 1) Construction of Stand Alone Government Ayurveda Dispensary **(GAD)-Gotlam** in Vizianagaram District Est. Cost **Rs.30.00 Lakhs** (2) Construction of Stand Alone Government Ayurveda Dispensary **(GAD) - Bheemali** in Vizianagaram District Est. Cost **Rs. 30.00 Lakhs** (3) Renovation of Stand Alone Government Homeo Dispensary **(GHD) - Sivadavalasa** in Vizianagaram District Est. Cost **Rs. 30.00 Lakhs** (4) Construction of Stand Alone Government Homeo Dispensary **(GHD)-Bellanki** in Vizianagaram District Est. Cost **Rs. 30.00 Lakhs** (5) Construction of Stand Alone Government Homeo Dispensary **(GHD)- Pedamedapalli** in Vizianagaram District Est. Cost **Rs.30.00 Lakhs,** (6) Construction of Stand Alone Government Ayurveda Dispensary **(GAD)-Duggeru** in Parvathipuram Manyam District Est. Cost **Rs.30.00 Lakhs,** (7) Construction of Co-Located Government Ayush Dispensary **(GAD) at PHC Ramabhadrapuram** in Vizianagaram District Est. Cost **Rs.20.00 Lakhs** (8) Construction of Co-Located Government Ayush Dispensary **(GAD) at PHC-Kottam** in Vizianagaram District Est. Cost **Rs. 20.00 Lakhs** (9) Construction of Co-Located Government Ayush Dispensary **(GAD) at PHC-Makkuva** in Parvathipuram Manyam District Est. Cost **Rs.20.00 Lakhs** (10) Construction of Co-Located Ayush Dispensary **GUD/GAD at CHC- Bhogapuram** in Vizianagaram District Est. Cost **Rs.30.00 Lakhs** (11) Repairs in NQAS Infrastructure gaps at **CHC-Bhogapuram** in Vizianagaram District Est. Cost **Rs. 40.00 Lakhs** (12) Repairs in **NQAS Infrastructure gaps at D.H.Parvathipuram** in Parvathipuram Manyam District Est.Cost **Rs.38.00 Lakhs** and (13) Repairs in **NQAS Infrastructure gaps at CHC-Chinamerangi** in Parvathipuram Manyam District Est. Cost **Rs.25.00 Lakhs.** For further details please visit **www.tender.apeprocurement.gov.in**

Sd/- XXX
Executive Engineer
APMSIDC Division, Vizianagaram

ఊళ్లన్నారు.. కన్నీళ్లే మిగిల్చారు!!

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

'రాష్ట్రంలోని అతిపెద్ద కాలనీ ఇది. ఇక్కడ ఇళ్లు కాదు. ఓ ఊరినే కడుతున్నాం' అని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ప్రగల్భాలు పలికారు. తీరా ఇక్కడే పైలాన్‌ను ఆవిష్కరించారు. మాయ మాటలు చెప్పారు. రోడ్లు, కాలువలు, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండానే గుత్తేదారులతోనే ఇళ్లు కట్టిస్తామని నమ్మబలికారు. ఐదేళ్లలో ఒక్కటీ నెరవేర్చకపోవడంతో పట్టాదారులు గగ్గోలు పెడుతున్నారు. సొంతంగా కట్టుకున్నవారు సదుపాయాలకు దూరమయ్యారు.

విజయనగరం జిల్లా కేంద్రంలోని పేదల కోసం గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ మండల పరిధిలోని గుంకలాంలో లేఅవుట్ వేశారు. తొలుత 12 వేల మందికి పట్టాలిచ్చారు. రానురాను కొన్నింటిని రద్దు చేస్తూ 10,165 మందికి అవకాశం కల్పించారు. ఇందులో 8,025 ఇళ్లను నిర్మించాలని ఓ గుత్తేదారు సంస్థకు బాధ్యతలు అప్పగించారు. సకాలంలో పనులు జరగకపోగా.. చేపట్టిన నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడంతో చాలామంది తిప్పిపంపారు. దీంతో 3 వేల వరకు రద్దు చేశారు. 5,100 నిర్మించాలని సూచించారు. ఐదేళ్లలో ఒక్కటీ పూర్తికాలేదు. సొంతంగా 460 మంది నిర్మించుకున్నారు.

సౌకర్యాల కరవు..

ప్రస్తుతం ఇక్కడ 202 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇక్కడ మట్టి రోడ్లే. కాలువల్లేవు. కొన్ని వీధుల్లో దీపాలు కానరావడం లేదు. తాగునీటి సౌకర్యం సైతం దూరమైంది. దీంతో కొందరు సొంతంగా బోర్లు వేసుకున్నారు. రాత్రయితే చీకట్లు అలుముకుంటున్నాయి. మందుబాబులు, గంజాయి తాగేవాళ్లు ఎక్కడికక్కడే తిష్ఠ వేస్తున్నారు. దొంగల భయం వేధిస్తోంది. రెండు, మూడేళ్లుగా బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

గుంకలాంలో గృహ లబ్ధిదారుల గోడు

ఇప్పటికే నిధులు దోచేసిన గుత్తేదారులు

గుంకలాం కాలనీలో అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు

దూరం కావడంతో..

ఇక్కడ నగరానికి చెందిన పేదలే ఎక్కువగా ఉన్నారు. దూరం కావడంతో నిర్మాణ పనులు చేపట్టేందుకు వెనకడుగు వేస్తున్నారు. నిర్మాణ సామగ్రి కొరత, సకాలంలో బిల్లులు పడకపోవడం, దళారులు చేరుకుని అమ్మాలని డిమాండ్లు.. తదితర కారణాలతో చాలామంది వదిలేశారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ స్పందన కరవవుతోంది. రెండు రోజుల కిందట రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎండీ అరుణ్‌బాబు సందర్శించి, సమస్యలను తెలుసుకున్నారు. సౌకర్యాల కల్పన, ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.

ఉన్నతాధికారుల దృష్టికి..

గుంకలాం అర్బన్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉన్నతాధికారులను కోరాం. స్థానిక పంచాయతీ, విజయనగరం నగరపాలకసంస్థ, ఇతర శాఖల అధికారులతో చర్చిస్తాం' అని **గృహనిర్మాణ సంస్థ పీడీ మురళీమోహన్** తెలిపారు.

విజయనగరంలో రుక్మిణి శిల్క్స్ ప్రారంభం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో రుక్మిణి శిల్క్స్ వస్త్రాలయం గురువారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించారు. విజయనగరంలో ఏర్పాటు కావడం ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు సినీనటి నిధి అగర్వాల్ సందడి చేశారు. షోరూమ్‌లో వస్త్రాలను ధరించి, అలరించారు. తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలను అందుబాటులో ఉంచినట్లు అధినేతలు జేవీ.మురళీ, శ్రీనివాస్ తెలిపారు. నెల్లూరు, ఖమ్మంలో ఇప్పటికే ప్రారంభించామన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కొనుగోలు చేయవచ్చన్నారు. నగర పాలక సంస్థ మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దీపం వెలిగిస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

ఐటీడీఏలో సీఆర్టీలకు కౌన్సెలింగ్

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో గురువారం డీడీ ఎం.అన్నాదొర ఆధ్వర్యంలో కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల(సీఆర్టీ)కు కౌన్సెలింగ్ జరిగింది. మెగా డీఎస్సీ కారణంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, జీపీఎస్‌లలో పనిచేస్తున్న పలువురు సిబ్బంది పోస్టులు, స్థానాలకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టారు. 56 మందిని పిలవాల్సి ఉండగా.. 38 మందినే పరిగణనలోకి తీసుకున్నారు. మెళియాపుట్టి ఏటీడబ్ల్యూవో సూర్యనారాయణ, డీడీ కార్యాలయ పర్యవేక్షకుడు అప్పారావు, మల్లి ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఓ నిందితుడికి జైలు శిక్ష పడింది. ఎస్పీ దామోదర్ వివరాల ప్రకారం.. పూసపాటిరేగ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా.. అదే ప్రాంతానికి చెందిన ఎం.హరీష్(19) 2023 జులై 3న ఎత్తుకెళ్లి లైంగికంగా దాడి చేశాడు. బాధితురాలు కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆ మరుసటి రోజు వారి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ గోవిందరావు దర్యాప్తు నిర్వహించారు. తాజాగా కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేయడంతో నేరారోపణ రుజువైంది. ఈమేరకు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,500 జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి గురువారం తీర్పునిచ్చారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించినట్లు ఎస్పీ వెల్లడించారు.

విజయవంతం చేయాలి

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న రాజీవ్ క్రీడా మైదానంలో జరిగే దివ్యాంగుల పవర్ లిఫ్టింగ్ పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కోరారు. గురువారం నగరంలో సంబంధిత పోస్టర్లను ఆవిష్కరించారు.

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా రామకృష్ణ

పార్వతీపురం, జియ్యమ్మవలస: గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా జియ్యమ్మవలస మండలం చినకుదమకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు డొంకాడ రామకృష్ణ నియమితులయ్యారు. గతంలో కురుపాం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ఉన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

యాప్‌సోపాలు ఉండవిక

ఎట్టకేలకు అంగన్‌వాడీలకు చరవాణులు

న్యూస్‌టుడే, అయ్యన్నపేట, రాజాం

కూటమి ప్రభుత్వం రాకతో అంగన్‌వాడీలు ప్రగతి దిశగా పయనిస్తున్నాయి. ఇటీవల మరుగుదొడ్ల నిర్మాణాలకు, తాగునీటి సౌకర్యానికి నిధులు మంజూరు చేశారు. తాజాగా అంతర్జాల కష్టాలను అధిగమించేందుకు చరవాణులను అందిస్తోంది. గర్భిణుల నమోదు నుంచి శిశువుల జననం, కేంద్రంలో చేరికలు, పౌష్టికాహారం సరఫరా, నిల్వల తీరు.. తదితర అంశాలను ఎప్పటికప్పుడు బాలసంజీవిని, పోషణ్‌ట్రాకర్ తదితర యాప్‌లలో నమోదు చేయాలి. అయితే ఏళ్లనాటి మొబైళ్లు కావడంతో ప్రక్రియ సక్రమంగా సాగేది కాదు. అవకతవకలు సైతం సాగేవి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కొత్తవి ఇస్తున్నారు.

జిల్లాకు చేరిన ఫోన్లు

5జీ నెట్‌వర్క్.. ప్రస్తుతం ఉన్న యాప్‌లతో పాటు 5జీ నెట్‌వర్క్‌ను సపోర్టు చేసేలా రూ.12,500 విలువ గల చరవాణులు విజయనగరం జిల్లాకు చేరాయి. ఐసీడీఎస్ పరిధిలోని 11 ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 2608 మందికి ఇవ్వనున్నారు. మన్యంలో 2,169 అందించనున్నారు.

పనిచేయనివి అందించి..

గత ప్రభుత్వ హయాంలో తక్కువ ధరతో కూడిన వాటిని అందించారు. ఇంటర్‌నెట్ పనిచేయకపోవడం, సంకేతాలు సక్రమంగా అందక, యాప్‌లను సపోర్టు చేయకపోవడంతో కార్యకర్తలు ఇబ్బందులు పడేవారు. ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురయ్యేవి. జిల్లా అధికారులకు వివరాలు సైతం సక్రమంగా చేరేవి కావు. ఇక నుంచి ఈ పరిస్థితికి అడ్డుకట్ట పడనుంది.

తీరనున్న కష్టాలు..

జిల్లాలో 2499 కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 7,093 మంది గర్భిణులు, 6,457 మంది బాలింతలు, 58,493 మంది చిన్నారులున్నారు. సేవల్లో పారదర్శకత కోసం పోషణ్‌ట్రాకర్, బాలసంజీవిని యాప్‌లను కూటమి ప్రభుత్వం నవీకరించింది. అన్ని వివరాలనూ నమోదు చేయాలని స్పష్టం చేసింది. మాన్యువల్ వ్యవస్థను పక్కన పెట్టాలని సూచించింది. అంతేకాకుండా ప్రధానమంత్రి మాతృవందన యోజన, మిషన్ వాత్సల్య, సఖి, బిల్లుల నమోదుకు ఉపయోగించాలని ఆదేశించింది. కొత్త చరవాణుల రాకతో ఈ పనులన్నీ సులువుగా సాగనున్నాయని పీడీ విమలారాణి తెలిపారు. కార్యకర్తలకు 2499, పర్యవేక్షకులకు 98, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ కింద పనిచేస్తున్న 11 మంది కోఆర్డినేటర్లకు త్వరలోనే అందిస్తామన్నారు.

ప్రాజెక్టులు	చరవాణులు
వియ్యంపేట	236
ఎస్.కోట	187
గజపతినగరం	223
రాజాం	353
విజయనగరం	329
చీపురుపల్లి	183
గంట్యాడ	174
భోగాపురం	284
బొబ్బిలి	220
బాడంగి	234
గరివిడి	185

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flat 2nd Floor at UDA Colony, Paul Nagar, 7th Lane, Near Muchalamma Gudi, Vizianagaram. Contact: 9778527106.

PLOT FOR SALE

Vizag "G" VMRDA Apvd. Well Developed. Spot Reg. / Bank Loan Avble. Plots 167, 200, 400, 600 Sqyds Nr. Google Data Centre / IT Hub Tarluwada @ Bakurpalem 150 ft. Rd. Padmanabham - NKU - NH-16. Cont : 9346516388.

రామభద్రాపురం (కాంప్లెక్స్‌కు 2km) - బొబ్బిలి రోడ్డులో ఎర్రవందనం మొక్కలతో ఫామ్ ల్యాండ్ సైట్స్ అమ్మకం. భవిష్యత్తుకు మెరుగైన పెట్టుబడి. డైరెక్ట్ ఓనర్. 9989773031

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

LEASE

విజయనగరం టౌన్, RKటౌన్‌షిప్ నందు 980 S.Yd., 880 S.Yd. లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించగలరు ✆ 7382941809.

JOBS

విజయనగరం జిల్లా Kotak Mahendra బ్యాంకింగ్ రంగంలో పార్ట్‌టైమ్ & ఫుల్‌టైమ్ ఉద్యోగావకాశాలు (వర్క్ ఫ్రమ్ హోమ్) రిటైర్డ్ ఉద్యోగులు, ఎడ్యుకేటెడ్, గృహిణులు, బిజినెస్‌మెన్స్ మరియు 25 సం|| పైబడిన నిరుద్యోగ యువతి, యువకులకు గొప్ప అవకాశం. మంత్లీ శాలరీతో పాటు ఆకర్షణీయమైన కమీషన్, విదేశీ ప్రయాణాలు & వినోదాలు వగైరా వివరాలకు సంప్రదించండి ✆ 6302575292, 8886339797.

విజయనగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతి యువకులు కావలెను. జీతం - 10,000 - 13,500. Ph: 9030588502, 9154296345.

లాడ్జి వైజాగ్‌లో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. జీతము (Rs. 12,000), భోజనము, రూమ్ ఇవ్వబడును. ఫోన్: 9441335999.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

Extreme బొబ్బిలిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు ASOలు కావాలి. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 8977010103, 7877010104.

MVP కాలనీ గెస్ట్‌హౌస్ (OYO హోటల్) & భీమిలి, తిమ్మాపురంనందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఫుడ్ & రూం ఫ్రీ. వ|| 28 సం||లోపు. ✆ 7036488899

కాంట్రాక్టర్ల వద్ద పనిచేయుటకు సూపర్‌వైజర్, రికార్డ్ అసిస్టెంట్, స్టోర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్స్ ఎనీ క్వాలిఫికేషన్. 8341177761, 9063222817.

ఇంటర్, డిగ్రీ ఆపై చదువుకున్న యువతీ, యువకులకు, గృహిణులకు గొప్ప అవకాశం. ఇంటి వద్ద చేస్తూ నెలకు వేలల్లో సంపాదన. ✆ 89193 30411

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు PET, Qul. B.PEd. Sal: 10K +ఉచిత భోజనవసతి, Incharges Qul. B.Sc./B.Ed. Sal: 12K +ఉచిత భోజనవసతి. 9848577745, 9666694545

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
కేవలం 315 /-
(GST 5% అదనం)
మాత్రమే
సంప్రదించండి:
8008597609

మిల్లు యజమానితో మాట్లాడుతున్న జేసీ

ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల కష్టానికి ఫలితం దక్కేలా మిల్లర్లు, కొనుగోలు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టరు యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశించారు. గురువారం పార్వతీపురం మండలంలోని నర్సిపురంలోని మిల్లును తనిఖీ చేశారు. తూకం, ట్రక్‌షీట్లు, రవాణా తదితర అంశాలపై ఆరా తీశారు. యంత్రాలు, పనితీరు, సామర్థ్యాన్ని పరిశీలించారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ ప్రబంధకుడు శ్రీనివాస్, డీఎస్‌వో బాలసరస్వతి, తహసీల్దారు సురేష్, ఏవో అశోక్, సీఎస్‌డీటీ వర్జీనియా తదితరులు పాల్గొన్నారు.

శతశాతం పంపిణీకి గడువివ్వండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ఉన్న భౌగోళిక, సాంకేతిక ఇబ్బందుల నేపథ్యంలో సామాజిక పింఛన్లు శతశాతం పంపిణీ చేయడానికి రెండు, మూడు రోజులు గడువు పెంచాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కోరారు. గురువారం సచివాలయం నుంచి ప్రధాన కార్యదర్శి జిల్లా యంత్రాంగంతో దూర దృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. ఇప్పటికే పింఛన్ల పంపిణీలో రాష్ట్రంలో జిల్లా మూడో స్థానంలో ఉందని తెలిపారు. ఆవాసప్రాంతాలు ఎక్కువ ఉన్నాయని, నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, ఎస్డీసీ దిలీప్ చక్రవర్తి పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

ఆటోను ఢీకొన్న ప్రైవేటు పాఠశాల బస్సు

విద్యార్థికి తీవ్రగాయాలు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం మండలం కొత్తపేట కూడలి వద్ద గురువారం పెనుప్రమాదం తప్పింది. ఏఎస్సై జనార్దనరావు వివరాల ప్రకారం.. తెర్లాం మండలం అరసబలగ, మాధంబట్లవలస గ్రామాల నుంచి తొమ్మిది మంది విద్యార్థులను తీసుకుని రాజాంలోని ఒక ప్రైవేటు పాఠశాలకు ఆటో వెళ్తుండగా.. అదే మార్గంలో వస్తున్న పెన్ విద్యాలయానికి చెందిన బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో కూర్చున్న మాధంబట్లవలసకు చెందిన నాలుగో తరగతి విద్యార్థి దుర్గాప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలినవారు క్షేమంగా బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చోదకుడు మహేష్ అప్రమత్తంగా లేకుంటే పొలాల్లోకి బోల్తా కొట్టేదని స్థానికులు చెబుతున్నారు. గాయపడిన బాలుడ్ని రాజాంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖలోని మరో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనా స్థలాన్ని ఏఎస్సై పరిశీలించారు. ఆటో చోదకుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

రస్తాకుంటుబాయిలో ఆటో బోల్తా

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: అదుపుతప్పి ఆటో బోల్తా పడి పలువురు గాయపడిన ఘటన కురుపాం మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. సీతంపేట మండలం దోనుబాయి నుంచి కురుపాం మండలంలోని సూర్యనగరానికి గృహప్రవేశానికి వెళ్లి వస్తుండగా రస్తాకుంటుబాయి సమీపంలో అదుపు తప్పింది. 15 మంది ప్రయాణికుల్లో 8 మంది గాయపడగా.. స్థానికులు 108 వాహనంలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆ ఇంటి ఆశాదీపం ఆరిపోయింది

విహార యాత్రకెళ్లి ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం

రుద్రసాయి (పాతచిత్రం)

గరివిడి, హుకుంపేట, న్యూస్‌టుడే: స్నేహితులతో విహార యాత్రకు వెళ్లిన ఓ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. అల్లూరి జిల్లా హుకుంపేట సీఐ సన్యాసినాయుడు వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా గరివిడి మండలం వెదుళ్లవలస గ్రామానికి చెందిన గుడివాడ రుద్రసాయి(19) విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో బీటెక్(సీఎస్ఈ) ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అయిదుగురు స్నేహితులతో కలిసి కారులో విహార యాత్రకని విశాఖ నుంచి వంజంగి వెళ్లాడు. అక్కడి నుంచి అరకు వెళ్తుండగా మంచు కారణంగా రహదారి కనిపించక హుకుంపేట మండలం రాళ్లగడ్డ సమీపంలో కారు వంతెన గోడను ఢీకొనడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. చేతికందొచ్చిన కుమారుడు దూరం కావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విద్యార్థి తండ్రి రామ్మూర్తి నాయుడు ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. తల్లి ధనలక్ష్మి గృహిణి. సోదరి హరిప్రియ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృత్యువాత

చంద్రశేఖరరావు (పాతచిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన సీతంపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అమ్మనరావు తెలిపిన వివరాల ప్రకారం.. సీతంపేటకు చెందిన ఎస్.చంద్రశేఖరరావు(చిన్న)(23) బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా గడిగుడ్డి కూడలి సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. తలకు బలమైన గాయం కావడంతో రక్తపు మడుగులో రోడ్డుపై పడి ఉన్న క్షతగాత్రుడ్ని స్థానికులు ప్రాంతీయాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల కోసం రాగోలు జెమ్స్‌కు తీసుకెళ్లగా.. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చారు. అందరితో సరదాగా ఉండే చంద్రశేఖరరావు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గతంలో తల్లి మృతి చెందడంతో తండ్రి, సోదరుడితో కలిసి ఉంటున్నాడు. చిన్నచిన్న పనులు చేస్తూ కుటుంబానికి అండగా ఉంటున్న సమయంలో ఇలా జరిగిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ బాధితులను పరామర్శించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రామస్వామిపేటలో అయిదు తులాల బంగారం చోరీ

వేపాడ, న్యూస్‌టుడే: పట్టపగలే బంగారం చోరీ చేసిన ఘటన వేపాడ మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సుదర్శన్ వివరాల మేరకు.. రామస్వామిపేటకు చెందిన బెహరా ఈశ్వరరావు, చిలకమ్మ దంపతులు గురువారం ఉదయం పొలం పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికొచ్చేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. లోపలకు వెళ్లి చూడగా బీరువాలోని అయిదు తులాల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. దీనిపై వల్లంపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. క్లూస్ టీమ్‌ను రప్పించి దర్యాప్తు చేపడుతున్నామని, సీసీ ఫుటేజీలు పరిశీలిస్తున్నామని చెప్పారు.

పారా క్రీడాకారుడు దుర్గాప్రసాద్‌కు సత్కారం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీలంకలో జరిగిన మొదటి దక్షిణాసియా పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో దేశం తరఫున పాల్గొని పాలకొండకు వచ్చిన దివ్యాంగ క్రీడాకారుడు బెహరా శివ దుర్గాప్రసాద్‌ను గ్రామస్థులు, స్నేహితులు, కుటుంబసభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ నెల 6 నుంచి 8 వరకు జరిగిన ఈ పోటీల్లో మన దేశ జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది.

గ్రామ యువతతో దుర్గాప్రసాద్

జాతీయ పోటీలకు విద్యార్థిని ఎంపిక

బాడంగి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీలకు బాడంగి జడ్పీ పాఠశాల విద్యార్థిని మరడాన శ్రావణి ఎంపికైంది. ఈ నెలలో గుంటూరు జిల్లాలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనపరిచి అర్హత సాధించింది. గురువారం పీడీ రాము, హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయుడు ఈశ్వరరావు అభినందించారు.

(c) eenadu

లీకులతో వృథా.. సాకులతో పదా

కె.గుమ్మడలో సమగ్ర రక్షిత మంచి నీటి సరఫరా పథకం ఏళ్లుగా లీకవుతోంది. వంశధార నది జలాలు సీతంపేట మండలం గొయిది వరకు పైప్‌లైన్ ఏర్పాటు చేసిన మెగా పథకంలో భాగంగా దీన్ని నిర్మించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే సమస్య ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిధుల కోసం ప్రతిపాదన పెట్టామని, వచ్చిన వెంటనే సరి చేయిస్తామని ఏఈ పాపారావు 'న్యూస్‌టుడే'తో అన్నారు. – న్యూస్‌టుడే, సీతంపేట

అద్దె భవనమే దిక్కు..!

కరాసవలస అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. 3 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ పూర్తికాలేదు. నాడు-నేడులో భాగంగా రూ.13 లక్షలు మంజూరు చేయగా.. బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు పనులు వదిలేశారు. మరోపక్క చిన్నారులు శిథిల అద్దె భవనంలో ఉంటున్నారు. ఏఈ గౌస్ మాట్లాడుతూ.. నిధులు విడుదలలో జాప్యం కారణంగా పనులు ఆలస్యమైనట్లు చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

సగం సగం పనులతో తిప్పలు

నారాయణపురం గ్రామం నుంచి శ్రీరంగరాజపురం వరకు ఉన్న రహదారి ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తోంది. ఇక్కడ రెండేళ్ల క్రితం రూ.15 లక్షలతో పంచాయతీరాజ్‌శాఖ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. నిధుల సమస్యతో గుత్తేదారు పనుల మధ్యలో ఆపేశారు. బిల్లులు వచ్చేలా చూస్తామని ఏడాది క్రితం ఎమ్మెల్యే విజయచంద్ర హామీ ఇచ్చారు. పనులు చేయిస్తామని పంచాయతీరాజ్ శాఖ జేఈ అంబేడ్కర్ అన్నారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

పగలే విద్యుత్తు వెలుగులు

మండలంలోని తలవరం గ్రామంలో పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో విద్యుత్తు వృథా అవుతోందని, బిల్లు అధికంగా వస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి దశరథ్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. లైన్ సమస్య ఉందని, విద్యుత్తు శాఖ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. త్వరలో పరిష్కరిస్తారని చెప్పారు. – న్యూస్‌టుడే, వీరఘట్టం గ్రామీణ

ఆదమరిస్తే ప్రమాదమే..

పాలకొండ-శ్రీకాకుళం ప్రధాన రహదారిలో కొండాపురం వద్ద మధ్యలో ఉన్న గొయ్యి ప్రమాదకరంగా మారింది. అంతర్రాష్ట్ర రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఏమరపాటుగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ ఇప్పటికే పలువురు ప్రమాదాలకు గురయ్యారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ ఏఈ కిరణ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

మీతో మన్యం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? రంగంపేట గ్రామంలోని రక్షిత పథకం ఓవర్ హెడ్ ట్యాంకు రక్షణ గోడ లేకపోవడంతో పశువులు అధ్వానంగా మారాయి. - రామారావు, స్థానికుడు ● గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - పవన్‌కుమార్, ఏఈ - న్యూస్‌టుడే, సీతానగరం

? నర్సిపురం పంచాయతీలో విజయ బ్యాంకు ఎదురు వీధిలో సిమెంటు రోడ్డు నిర్మాణం మధ్యలో వదిలేశారు. - రాజీవ్, స్థానికుడు ● క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. - సత్యం, ఎంపీడీవో - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? బలిజిపేట నుంచి చిలకలపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో ఏడు చోట్ల మలుపులు ఉన్నాయి. ప్రమాద సూచికలు, వేగ నియంత్రికలు లేవు. - గోవిందరావు, యాదవపల్లి ● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను. - రామ్మోహనరావు, జేఈ - న్యూస్‌టుడే, బలిజిపేట

? పాలకొండ పట్టణం ఆంజనేయనగర్ కూడలిలో చెత్త తొట్టి లేదు. - రవి, వ్యాపారి ● తొట్టి ఏర్పాటుకు చర్యలు చేపడతాం. - రత్నరాజ్, కమిషనర్ - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? బూర్జ కొత్త ఊరులోని రామమందిరం పక్కన ఉన్న ప్రాథమిక పాఠశాల శిథిల భవనాన్ని తొలగించాలి. - స్థానికులు ● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - ప్రసాద్, ఎంపీడీవో – న్యూస్‌టుడే, సీతానగరం

? గుమ్మ వీధి కాలువల్లో పూడిక తీయాలి. - శ్రీను, స్థానికుడు ● పూడిక తొలగించి, దోమల మందు పిచికారీ చేయిస్తాం. - రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

బడి బయటే బాల్యం.. భవిత బలహీనం

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

దేశాభివృద్ధితోపాటు ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు విద్యే కీలకం. అందుకే ప్రభుత్వాలు చదువుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చాయి. నిరుపేదలకు చదువు భారం కాకుండా.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. ప్రత్యేక అవసరాల పిల్లలను సైతం విద్యావంతులుగా మార్చాలని తల్లిదండ్రులకు ప్రోత్సాహక నగదు అందిస్తున్నాయి. కానీ ఇంకా మన్యం జిల్లాలో 276 మంది చిన్నారులు బడి బయటే ఉన్నారు. వీరు కూడా పుస్తకం పట్టినప్పుడే బంగారు భవిత సాధ్యం అవుతుంది. శుక్రవారం 'అందరికీ విద్య' దినోత్సవం సందర్భంగా కథనం.

మన్యం జిల్లాలో 1,705 పాఠశాలలు ఉన్నాయి. 1.30 లక్షల మంది విద్యార్థులున్నారు. 116 ఎస్సీ, బీసీ, ఎస్టీ వసతి గృహాల్లో 28 వేల మంది చదువుతున్నారు. గురుకులాలు, ఏకలవ్య, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ 34 ఉండగా.. 8 వేల మంది వరకు విద్య అభ్యసిస్తున్నారు. ఎవరి చదువూ మధ్యలో ఆగిపోకుండా అందరికీ విద్య అన్న నినాదంతో ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నా.. డ్రాపౌట్ల సంఖ్య సున్నాకు చేరడం లేదు. అవగాహన లోపంతో వందల మంది పిల్లలు పల్లెల్లో పశువులు కాయడం, పట్టణాల్లో చెత్త ఏరడం వంటి పనులు చేస్తున్నట్లు చెబుతున్నారు. తల్లిదండ్రుల వలసలు కూడా డ్రాపౌట్లకు మరో కారణం అవుతోంది.

అందరికీ విద్య లక్ష్యంతో..

ప్రతి ఒక్కరు చదువుకోవాలి. విలువలతో కూడిన విద్య అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రభుత్వ సౌకర్యాలతో డ్రాపౌట్ల సంఖ్య ఏటా తగ్గుతూ వస్తోంది. బడి బయట ఎవరూ ఉండకూడదన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. – తేజేశ్వరరావు, ఏపీసీ

తల్లిదండ్రులారా.. భారం కాదు

- ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, బ్యాగ్‌లు, షూ, బెల్టులు ప్రభుత్వం అందజేస్తుంది.
- ఏటా పిల్లలకు రూ.15 వేల ఆర్థిక సహాయం.
- పదో తరగతి పూర్తయ్యాక చదువు మానకూడదనే ఆలోచనతో ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ మెటీరియల్ అందజేస్తోంది.
- భవిత కేంద్రాల్లో దివ్యాంగ పిల్లలకు చదువుతోపాటు ఫిజియోథెరిపీ సేవలు, రవాణా ఛార్జీలు, ఇతర అలవెన్సులను అందిస్తోంది.

ప్రతిభకు ప్రశంస

పార్వతీపురం సురేష్ హైస్కూల్ విద్యార్థులకు 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'క్విజ్' పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రశ్నలకు సమాధానాలు సరిగా రాసిన ముగ్గురు విద్యార్థులను విజేతలుగా నిర్ణయించి కరస్పాండెంట్ జి.ప్రసాదరావు బహుమతులు అందజేశారు. ఎ.వేద వర్షిణి(9వ తరగతి), టి.మహిధర్‌సాయి, డి.ధనుష్(8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఏవో రవి ఉన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

వైద్య కళాశాలకు స్థల పరిశీలన

అధికారులు, నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నర్సిపురంలోని ప్రభుత్వ స్థలం వైద్య కళాశాల నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే బి.విజయచంద్ర సూచించారు. గురువారం వైద్యశాఖ డీఈఈ, కూటమి నాయకులతో విశ్వంభరపురం సమీపంలోని దాలినాయుడు చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. గతంలో ఇక్కడ పేదల ఇళ్లకు 20 ఎకరాల స్థలం గుర్తించారని, నిర్మాణాలు చేపట్టక ఖాళీగా ఉందన్నారు. పక్కన డి.పట్టా, ప్రభుత్వ భూమి మరో 20 ఎకరాలు ఉండటంతో అనుకూలమని చెప్పారు. డీఈఈ రావు, జీవీ రమణ, మణి తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు చర్యలు

గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గురుకులాల్లో వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలోని భద్రగిరి పీటీజీ బాలికల పాఠశాల ఆవరణలో రూ.1.67 కోట్లతో మంజూరైన భవన నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ కళావతి, ఎస్టీ కమిషన్ సభ్యుడు మల్లేశ్వరరావు, మండల కన్వీనర్ నరేష్, ఎస్టీ సెల్ కన్వీనర్ భూషణరావు, డీఈఈ చాణిక్య, ప్రిన్సిపల్ సత్యవతి తదితరులు ఉన్నారు. ● కో-ఆప్షన్ సభ్యుడి హఠాత్తు మరణం నేపథ్యంలో నూతన సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కేఆర్‌ఎన్‌వలస గ్రామస్థుడు షేక్ యాసిన్‌కు జగదీశ్వరి పత్రాన్ని అందజేశారు. పరిశీలకుడిగా జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, ఎన్నిక నిర్వహణ అధికారిగా కె.రామచంద్రరావు వ్యవహరించారు.

భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న విప్ జగదీశ్వరి

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

ర్యాలీలో ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు

పాలకొండ, గ్రామీణం: డ్రగ్స్ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జయకృష్ణ అన్నారు. అభ్యుదయ సైకిల్ యాత్ర పాలకొండకు చేరుకుంది. పోలీసుస్టేషన్ నుంచి నాగవంశం వీధి కూడలి వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ మాధవరెడ్డి, సబ్‌కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తోపాటు అధిక సంఖ్యలో విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు. డీఎస్పీ ఎం.రాంబాబు, సీఐలు ఎ.ప్రసాదరావు, తిరుపతిరావు, హరి, ఎస్సై ప్రయోగమూర్తి ఉన్నారు.

చురుగ్గా పని చేయాలి

రవికుమార్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న డీఎఫ్‌వో

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో అటవీశాఖ అభివృద్ధికి చురుగ్గా పని చేయాలని డీఎఫ్‌వో జీపీపీ ప్రసూన సిబ్బందికి సూచించారు. గురువారం తన కార్యాలయంలో పార్వతీపురం రేంజి అధికారిగా బదిలీపై వచ్చిన రవికుమార్‌కు ఉత్తర్వులు అందించారు. అందరినీ కలుపుకుని పనులు చేసి అభివృద్ధి సాధించాలన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాసరావు

భామిని: భామిని డిప్యూటీ ఎంపీడీవోగా ఎం.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్తు అకౌంట్ సెక్షన్‌లో పని చేస్తూ పదోన్నతిపై వచ్చారు.

పదోన్నతుల ఆమోదంపై హర్షం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితులు, పాఠశాల సహాయకుల పదోన్నతులకు ప్రభుత్వం ఆమోదం తెలపడం హర్షణీయమని ఆప్టా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.రాము, బి.నర్సింగరావు ఒక ప్రకటనలో అన్నారు ఈ నిర్ణయం గిరిజన సంక్షేమ శాఖలో విద్యా నాణ్యతను పెంచడంతో పాటు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. మంత్రి సంధ్యారాణికి ధన్యవాదాలు తెలిపారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

సీతానగరం: యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. సీతానగరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా మధుసూదనరావు, అధ్యక్షుడిగా గోవిందరావు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాదరావు, కోశాధికారిగా వెంకటరమణతోపాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

పాఠశాలలో చోరీ

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణ శివారులోని ఓ ప్రైవేటు పాఠశాలలో చోరీ జరిగినట్లు ఎస్సై గోవిందరావు గురువారం తెలిపారు. కొన్ని ధ్రువపత్రాలు పోయినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన అక్కర్లేదు

సంచార వైద్య చికిత్సలో పాల్గొన్న వైద్యాధికారి

భామిని, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ అనే బ్యాక్టీరియా ఏటా శీతాకాలంలో వస్తుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాలేరు వైద్యాధికారి శివకుమార్ పెద్దదిమిలి గ్రామంలోని ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఆ గ్రామంలో సంచార చికిత్స కార్యక్రమం నిర్వహించారు. 53 మందికి వైద్య పరీక్షలు చేయగా.. లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, తగిన మందులు అందజేశారు. వీరిలో క్యాన్సర్ అనుమానిత కేసులను గుర్తించిన వారిని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. 104, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వీరఘట్టం గ్రామీణం, న్యూస్‌టుడే: వీరఘట్టం మండలంలోని వండువ గ్రామంలో విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పాలకొండ వారి ఆధ్వర్యంలో సంజీవ రక్ష ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 130 మందికి పలు పరీక్షలు చేసి మందులు అందజేశారు. డా.అభినయ్, పీఆర్‌వో సాయిచందు, సిబ్బంది ఉన్నారు.

కర్షకుల నిరసన

పాచిపెంట, సాలూరు మండలాల్లోని మొక్కజొన్న రైతులకు టోకరా వేసిన ఓ వ్యాపారి కోర్టు ద్వారా ఐపీ పెడుతూ వారికి నోటీసులు అందించిన విషయం తెలిసిందే. దీంతో మోసపోయిన రైతులు గురువారం సాలూరు ఏఎంసీ వద్ద నిరసన తెలిపారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలని కోరారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు

అధికారులతో చర్చిస్తున్న పీవో

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో గురువారం పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో ఎస్‌డీఎల్‌సీ సమావేశం నిర్వహించారు. ఫారెస్టు పరిధిలో మంజూరైన గృహాల నిర్మాణాలకు సంబంధించిన ధ్రువపత్రాలు జారీ చేయటంలో భాగంగా 58 ఇళ్ల స్థలాలకు సంబంధించి చర్చించి.. ఆమోదించారు. త్వరలో డీఎల్‌సీ సమావేశం నిర్వహించి, లబ్ధిదారులకు ల్యాండ్ పొజిషన్ ధ్రువపత్రాలు మంజూరు చేయనున్నామన్నారు. అటవీశాఖ అధికారులు, డీటీ పాల్గొన్నారు.

19 లోగా దరఖాస్తు చేసుకోవాలి

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని గిరిజన మ్యూజియం ఎదురుగా పీఎమ్మార్సీ కాంప్లెక్స్ ఆవరణలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎనిమిది దుకాణాలకు నెలవారి అద్దె రూ.1,000 నిర్ణయిస్తూ, రూ.15 వేల డిపాజిట్‌తో కేటాయించనున్నామని పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు. అక్కడే నూతనంగా నిర్మించిన రెస్టారెంట్‌కు నెలవారి అద్దె రూ.3 వేలు నిర్ణయిస్తూ, రూ.50 వేల డిపాజిట్‌తో కేటాయించనున్నామన్నారు. ఆసక్తి ఉన్న గిరిజన అభ్యర్థులు ఈనెల 19వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు డీపీవో వై.సతీష్‌కుమార్‌ను 93929 17690 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కష్టాల సేద్యం.. ఇంధన భారం

భామిని, న్యూస్‌టుడే: రోజురోజుకు పెరుగుతున్న సాగు వ్యయం రైతుల్ని వ్యవసాయానికి దూరం చేస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలతో నష్టాలు, ఎరువుల ధరలతోపాటు ఇంధన భారం తోడైంది. కూలీల కొరత వల్ల యంత్రాలపై ఆధారపడుతున్నారు.

పెరిగిన ఖర్చులు: గతేడాది ఎకరం దుక్కి దున్నడానికి 2 సార్లు కలిపి సుమారు రూ.1,200 వసూలు చేయగా.. ప్రస్తుతం ఆ ధర రూ.1,800కు చేరింది. రోటావేటర్ దుక్కికి రూ.3 వేలు వరకు తీసుకుంటున్నారు. గతంలో ఎకరానికి పురుగు మందు పిచికారీ చేయడానికి రూ.400 తీసుకుంటే ప్రస్తుతం రూ.600కు పెరిగింది. వరి కోత యంత్రం ఎకరానికి గతంలో రూ.2,600 ఉండగా.. ఈ ఏడాది రూ.3,500 వరకు వసూలు చేస్తున్నారు. పంట దిగుబడి లేక అన్నదాతలు అవస్థలు పడుతున్న తరుణంలో ఇంధన ధరలు మరింత భారంగా మారాయి. ఈ నేపథ్యంలో రాయితీపై డీజిల్ ఇచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ఎక్కువ వసూలు చేస్తే చర్యలు: యజమానులు అధిక వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని, అవసరమైతే యంత్రాలను సీజ్ చేస్తామని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు.

ఎకరానికి 3 గంటలకు పైగానే..: 15 ఎకరాల్లో వరి పంట సాగు చేశాను. ప్రారంభంలో ఎకరం పంట కోయడానికి గంటన్నర సమయం పట్టేది. కానీ ప్రస్తుతం 2 గంటలకు పైనే అవుతోందని భామిని గ్రామానికి చెందిన రైతు జి.లక్ష్మీపతినాయుడు తెలిపారు.

అద్దె పెంచారు
.. : ఆరు ఎకరాల్లో వరి సాగు చేశా. ఆశించిన దిగుబడి రాలేదు. డీజిల్ ధర పెరగడంతో యంత్రాల యజమానులు అద్దె పెంచారు. ఖర్చులు అధికమయ్యాయని పసుకిడి గ్రామానికి చెందిన రవినాయుడు వివరించారు.

అమ్మకానికి అంతులేని అవస్థలు

వీరఘట్టం పోలీస్ స్టేషన్ కూడలి వద్ద ప్రధాన రహదారిపై సుమారు 200 మంది రైతులు కూరగాయలు విక్రయిస్తుంటారు. దశుమంతపురం, కొట్టుగుమ్మడ, బూరుగ, గడగమ్మ, చిదిమి తదితర గ్రామాల రైతులు ఇక్కడకు వస్తారు. గత వైకాపా పాలనలో రైతు బజారుకు రూ.38 లక్షలతో ప్రతిపాదనలు చేసినప్పటికీ మంజూరు కాలేదు. కూటమి ప్రభుత్వం రూ.40 లక్షలతో నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. కానీ పనులు ఆరంభం కాలేదు. దీంతో రహదారుల పక్క అమ్ముతున్నారు. సాయంత్రం సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడుతోంది. పాలకొండ పట్టణంలోనూ రైతు బజారు లేదు. రోడ్డుపైనే విక్రయాలు చేయాల్సిన పరిస్థితి. ఇప్పటికే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు విన్నవించామని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, వీరఘట్టం, పాలకొండ

బియ్యం సేకరణ గోదాము ప్రారంభం

కొబ్బరికాయ కొడుతున్న జేసీ తదితరులు

సీతానగరం, గరుగుబిల్లి, న్యూస్‌టుడే: సూరంపేటలోని ఎఫ్‌సీఐ గిడ్డంగులను జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. సీఎంఆర్ నిబంధనల మేరకు బియ్యం సేకరణ చేపట్టాలని సూచించారు. అనంతరం సూరంపేట రైతు సేవా కేంద్రం, చిన్నారాయుడుపేటలోని ధాన్యం మిల్లును పరిశీలించారు. గోనె సంచులు, రవాణాలో లోటుపాట్లు లేకుండా మిల్లుల యజమానులు చూడాలని ఆదేశించారు. డీఎంసీఎస్ శ్రీనివాస్, ఏవో అవినాష్, రైతులు పాల్గొన్నారు. ● గరుగుబిల్లి పీహెచ్‌సీని జేసీ తనిఖీ చేశారు.

మధ్యవర్తుల ప్రమేయం ఉండకూడదు

వీరఘట్టం, న్యూస్‌టుడే: ధాన్యం విక్రయాల్లో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. నడుకూరు, నడిమికెల్ల ధాన్యం సేకరణ కేంద్రాలను గురువారం ఆయన సందర్శించారు. విక్రయ కేంద్రాల పనితీరు మెరుగుపడేందుకు మరోసారి శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు. ఇప్పటివరకు 68,000 మె.ట ధాన్యం సేకరించామన్నారు. నడుకూరు డీఈవో, టీఏ పనితీరు మెరుగుపర్చుకోవాలని చెప్పారు. త్వరలో ప్రారంభం కానున్న జైరామా శ్రీనివాస ఎనర్జీ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తహసీల్దార్ ఎ.సాయికామేశ్వరరావు, ఏడీ కె.రత్నకుమారి, ఏవో జె.సౌజన్య, వీఏఏలు అరవింద్, దేవీశ్రీ తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

కొమరాడ: బాల్య వివాహాల నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని సీడీపీవో సుగుణకుమారి అన్నారు. కొమరాడ సీడీపీవో కార్యాలయంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. సమాచారం ఉంటే 1098 టోల్‌ఫ్రీకి చెప్పాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రజలు బాధ్యతగా ఉంటే ఈ సమస్య పునరావృత్తం కాకుండా ఉంటుందన్నారు. డీఈపీవో సత్యనారాయణ, ఎంఏ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ప్రభుత్వ అధికారులు

స్వచ్ఛత అందరి బాధ్యత

ర్యాలీలో కమిషనరు కిషోర్‌కుమార్, కౌన్సిలర్

పార్వతీపురం పురపాలక, సాలూరు గ్రామీణం: స్వచ్ఛ పార్వతీపురంగా గుర్తింపు తీసుకురావడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కమిషనరు కిషోర్‌కుమార్ అన్నారు. 'మనవీధి-మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా కొత్తవలసలో ప్రజా ప్రతినిధులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ● సాలూరు పట్టణం బంగారమ్మపేటలో 'మన వీధి- మన బాధ్యత' కార్యక్రమాన్ని నిర్వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, మహిళలు అవగాహన ర్యాలీ చేపట్టారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ డివిజన్ పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఈనెల 13, 14వ తేదీల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉప విద్యాశాఖాధికారి పి.కృష్ణమూర్తి పేర్కొన్నారు. దీనికి సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయులతో పాలకొండ ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ క్లబ్ దీన్ని ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎం.రామకృష్ణ, ఎన్.వెంకటరమణ, ఆర్.రాములు, దయానంద్, ఎస్‌వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఉప విద్యాశాఖాధికారి కృష్ణమూర్తి

బస్సులు నిలపాలి.. తాగునీరు అందించాలి

వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకుడు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నచోట ఆర్టీసీ బస్సులు నిలపాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు వి.దాలినాయుడు తదితరులు డీపీటీవో వెంకటేశ్వరరావుకు గురువారం వినతిపత్రాన్ని అందించారు. పాత బస్సుల స్థానంలో కొత్తవి తెప్పించాలని, ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. బలిజిపేట, కూనేరు, పెద్దబుడ్డిడి, ములగ, కూనేరుకు బస్సులు నడపాలన్నారు. కాంప్లెక్స్ ఆవరణలో తాగునీటి సదుపాయం కల్పించి, మరుగుదొడ్ల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. సాయి శ్రీనివాస్, కిరణ్, గౌరీశంకర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ అభిమానుల సందడి

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: ప్రముఖ కథానాయకుడు నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ 2' సినిమా విడుదల నేపథ్యంలో పార్వతీపురం పట్టణ నందమూరి సేవ సంఘం, అభిమానులు సందడి చేశారు. గురువారం పాతబస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై బాలయ్య అంటూ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వై.శ్రీనివాసరావు, ఎస్.నారాయణ, పి.సన్యాసిరావు, పి.సత్యనారాయణ, ఎ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈ నిర్లక్ష్యంలో పాలుపంచుకున్నదెవరు?

చిత్రంలో కనిపిస్తున్నవి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు సరఫరా చేసే పాల ప్యాకెట్లు. మద్దిపాడు సమీపంలోని జాతీయ రహదారిపై వంతెన సర్వీసు రహదారిలో భారీ సంఖ్యలో గుట్టలుగా 500 ఎం.ఎల్. పాల ప్యాకెట్లను ఇలా పారబోశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే రూ.లక్షల విలువైన పోషక విలువలు గల పాలు ఇలా నేలపాలు కావడంపై చర్చ జరుగుతోంది. - న్యూస్‌టుడే, మద్దిపాడు

కంచం కడగాలంటే.. తిన్నది అరిగిపోవాల్సిందే!

చిత్రంలో కనిపిస్తున్నవారు పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు. పాఠశాలలో గురువారం మధ్యాహ్నం భోజనం తరువాత కంచాలు కడుక్కునేందుకు ఇలా నీటి కోసం పోటీ పడుతున్నారు. పాఠశాలలో 900 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల గేటు వద్ద ఉన్న బోరు నుంచి పైపులైను ద్వారా ప్లాస్టిక్ ట్యాంకుకు నీరు ఎక్కించి వినియోగిస్తున్నారు. భోజనం తయారీకి సైతం ఆ నీటినే వాడుతున్నారు. గతంలో సాగర్ నీరు వచ్చేదని, ప్రస్తుతం రావడం లేదని వారంతా వాపోతున్నారు. -న్యూస్‌టుడే, పొదిలి

కలిపితేనే కొత్త జిల్లాకు మార్గదర్శి!

- మార్కాపురంలో దర్శి నియోజకవర్గం కలపాలని డిమాండ్లు
- జిల్లా అధికార యంత్రాంగానికి వెల్లువెత్తుతున్న వినతులు

మార్కాపురం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యావంతులు, మేధావుల వేదిక సభ్యులు

కొత్తగా ఏర్పాటు కానున్న మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గం కలిపితేనే తమకు అన్ని విధాలా మేలు జరుగుతుందని పశ్చిమ ప్రకాశం నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. కొత్త జిల్లా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి దొనకొండ ప్రాంతం దిక్సూచిగా నిలుస్తుందన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని మార్కాపురం జిల్లా విద్యావంతులు, మేధావుల వేదిక ప్రతినిధులు కోరుతున్నారు.

ప్రభుత్వం కొత్త జిల్లా ఏర్పాటుపై ప్రకటన వెలువరించి ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తోంది. మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంతోపాటు ఒంగోలు కలెక్టరేట్‌కు వచ్చి పలువురు వినతులు అందిస్తున్నారు. ప్రధానంగా దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురంలో కలపాలని అర్జీలు అందిస్తున్నారు. యర్రగొండపాలెం, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలు అడవులతో నిండి ఉన్నాయని, ఆర్థికంగా ఎలాంటి దన్ను లేకుండా వెనుకబడి ఉన్నందున దర్శిని కలపాల్సిన అవసరాన్ని విన్నవిస్తున్నారు. మార్కాపురం జిల్లా విద్యావంతులు, మేధావుల వేదిక పేరిట సంతకాల సేకరణ, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అధికారులకు వినతిపత్రాలు అందించారు. న్యాయపరంగా పోరాడేందుకు సంప్రదింపులు జరుపుతున్నామని వేదిక ప్రతినిధులు చెబుతున్నారు.
- ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

దొనకొండ, కురిచేడునైనా కలపండి

దర్శి నియోజకవర్గం పూర్తిగా కాకున్నా దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని మార్కాపురం జిల్లా విద్యాంతులు, మేధావుల వేదిక ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. దొనకొండ మార్కాపురానికి చెంతనే ఉండడం, వేల ఎకరాలు ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండడంతో పారిశ్రామికంగా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. దర్శి నియోజకవర్గంలోని తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి మండలాల వాసులు తమకు ఒంగోలు దగ్గరగా ఉన్నందున ప్రకాశం జిల్లాలోనే ఉంచాలని కోరుతున్నారు. జిల్లా కేంద్రం మార్కాపురం తమకు దగ్గరగా ఉన్నందున ఆ జిల్లాలో కలపాలని దొనకొండ, కురిచేడు వాసులు, ప్రజాప్రతినిధులు విన్నవిస్తున్నారు.

పునరాలోచించాలి

వెనుకబడిన పశ్చిమ ప్రకాశాన్ని ప్రభుత్వం జిల్లాగా ప్రకటించడం ఈ ప్రాంత వాసులకు గొప్ప వరం. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, దర్శి నియోజకవర్గాన్ని కొత్త జిల్లాలో కలిపే విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలి.
- ఓరుగంటి మల్లిక్, వేదిక సభ్యుడు

పార్టీలకతీతంగా ముందుకు

పార్టీలకతీతంగా దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలిపే విషయమై సంతకాల సేకరణ తదితర కార్యక్రమాలు చేపడుతున్నాం. అన్ని పార్టీల నాయకులు, ప్రజలను కలుపుకొని ముందుకు వెళతాం.
-అన్నపురెడ్డి వీరారెడ్డి, వేదిక సభ్యుడు

ప్రతి ధాన్యం గింజ కొంటాం!



'ఈనాడు' ఆధ్వర్యంలో జేసీతో 'ఫోన్ ఇన్'కు స్పందన

రైతులకు మద్దతు ధర లభించేవిధంగా ప్రతి ధాన్యం గింజ కొంటామని సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబంధించి జిల్లాలోని ఆర్ఎస్‌కేల్లో పేర్ల నమోదు నుంచి ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న ఇబ్బందులు, గోతాల సమస్య, తేమ శాతం తదితర సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జేసీతో ఫోన్ ఇన్ కార్యక్రమానికి స్పందన లభించింది. పలువురు తమ సమస్యలను జేసీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కార మార్గాలు తెలుసుకున్నారు. పూర్తి సమాచారంతోపాటు సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 24 గంటలపాటు అందుబాటులో ఉండేవిధంగా కమాండ్ కంట్రోల్ రూం 800 890 1457ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ డీఎం వరలక్ష్మి, డీఎస్వో పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.
- న్యూస్‌టుడే, కలెక్టరేట్

సమస్య: మా గ్రామంలో ధాన్యం సేకరణ నిమిత్తం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.
-కోటిరెడ్డి, ఇసుక త్రిపురపురం, పుల్లలచెరువు మండలం

జేసీ: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 4న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. తక్షణమే ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

?: 260 బస్తాల ధాన్యం పండించాను. మా వద్ద కొనడం లేదు. **- కె.రమణారెడ్డి, మానేపల్లి, పుల్లలచెరువు మండలం**

✓: నమూనాలు తీసుకెళ్లండి, వెంటనే కొనుగోలు చేసేవిధంగా సిబ్బందితో మాట్లాడతాం.

?: అనారోగ్య సమస్యలతో ఈ-పంట నమోదు చేయించుకోలేదు. నా వద్ద 340 బస్తాల ధాన్యం నిల్వ ఉంది. కొనుగోలు చేసి ఆదుకోవాలి.
- గాలి సుబ్రహ్మణ్యం, చినరావిపాడు, చీమకుర్తి మండలం

✓: తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేయించుకోవాలి.

?: మా గ్రామంలో సుమారు 500 మంది రైతులు వరి సాగు చేశారు. తేమ శాతం 20 నుంచి 22 వరకు ఉంది.
- వీరబ్రహ్మయ్య, కల్లూరు, కురిచేడు మండలం

✓: ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 17 లోపు ఉండాలి. రెండు రోజులు ఆర బెట్టండి. ఎక్కువ మంది రైతులు ఉన్నందున తేమ శాతం కొలిచే యంత్రాన్ని గ్రామానికి పంపిస్తాం. ఏ సమస్య ఉన్నా కమాండ్ కంట్రోల్ రూంకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

ఉగ్ర వైపే మొగ్గు!

తెదేపా జిల్లా అధ్యక్ష పదవికి కనిగిరి ఎమ్మెల్యే పేరు



తెదేపా అధిష్ఠానానికి విధేయుడిగా ఉండడం, రాష్ట్ర కమిటీ ఆదేశాలతో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుండడం, అందరిని కలుపుకొని వెళతారనే పేరు ఉండడంతో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించే ప్రతిపాదన వచ్చింది. సామాజిక సమీకరణాల దృష్ట్యా జిల్లాలో మిగతా ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు ఆయన వైపే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే ముగ్గురు సభ్యుల కమిటీ అభిప్రాయ సేకరణ పూర్తి చేసిన నేపథ్యంలో తెదేపా అధిష్ఠానం ఉగ్ర పేరును ప్రకటించడమే తరువాయి. - ఈనాడు, ఒంగోలు

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నందున పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ నెలకొంది. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న నూకసాని బాలాజీ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. అన్ని జిల్లాల్లో సామాజిక సమీకరణాల ఆధారంగా కొత్త వారిని నియమించేందుకు పార్టీ అధిష్ఠానం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీలను జిల్లాలకు పంపించింది. ఇప్పటికే ఆ కమిటీ ఒంగోలు వచ్చి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల అభిప్రాయాలను తీసుకుంది. కమిటీలతో తెదేపా అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమావేశాలు నిర్వహించారు. మరోవైపు జిల్లా నాయకులతోనూ నేరుగా పార్టీ అధిష్ఠానం మాట్లాడి అభిప్రాయాలు సేకరించింది. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పించాలనే ఉద్దేశంతో ఉగ్ర నరసింహారెడ్డి పేరును ప్రతిపాదించినట్లు తెలిసింది. ఉగ్ర మొదటి నుంచి పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి విముఖత వ్యక్తం చేస్తూ వచ్చారు. తాను కనిగిరిలో పార్టీని మరింత పటిష్ఠం చేసుకోవాల్సిన అవసరం ఉందని, మరో బాధ్యత భారంగా మారుతుందని చెబుతూ ముందుకు రాలేదు. చివరకు జిల్లాలో ఆయన పేరే ప్రతిపాదనకు వచ్చింది.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా సుచిత్ర

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి సతీ మణి, చవటపాలెం ఎంపీటీసీ సభ్యురాలు ముప్పవరపు సుచిత్రను నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2025, ఏప్రిల్ 22వ తేదీన ఒంగోలు నగరంలోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరి హత్యకు గురయ్యారు. వీరయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భరోసా కల్పించారు. ఈ నేపథ్యంలో ఆమెను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా నియమించారు. తనకు పదవి దక్కడంపై తెదేపా అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, పార్టీ జిల్లా నాయకులకు సుచిత్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

డీఈవో రేణుక బాధ్యతల స్వీకరణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ అధికారిణిగా సీవీ రేణుక గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజాబాబు, జేసీ గోపాలకృష్ణలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులతోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు డీఈవోను కలిసి అభినందనలు తెలిపారు.

13న నవోదయ ఆరోతరగతి ప్రవేశ పరీక్ష

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయం ఆరోతరగతి ప్రవేశ పరీక్ష శనివారం జరుగుతుందని ప్రిన్సిపల్ శివరామ్ పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మొత్తం 25 కేంద్రాల్లో 5,502 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని, ప్రవేశ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు.

సాఫ్ట్‌వేర్ వదిలి.. సేద్యానికి కదిలి!

- లాభాలార్జిస్తున్న పామూరు యువకుడు

న్యూస్‌టుడే, పామూరు, సి.ఎస్.పురం

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ వ్యవసాయంపై మక్కువతో కొలువును వదిలి పంటల సాగు వైపు కదిలి లాభాలు ఆర్జిస్తున్నారు పామూరు మండలం వగ్గంపల్లికి చెందిన యువకుడు దూపాటి భానుచందర్. వివిధ రకాల పంటలు సాగు చేస్తూ సొంతంగానే మార్కెటింగ్ చేస్తూ ఆదాయం పొందుతున్నారు. తనకున్న పదెకరాల్లో 1,000 మామిడి మొక్కలను నాటి పూర్తిగా ప్రకృతి, సేంద్రియ పద్ధతుల్లోనే సాగు చేశారు. ఇందుకు రూ.15 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టగా, ఏడాది కిందట నుంచి దిగుబడి రావడం ప్రారంభమైంది. మొదటి దిగుబడి రూ.2.50 లక్షలకు విక్రయించారు.

అంతర పంటల సాగు: మామిడి తోటలో అంతర పంటలుగా బీర, చిక్కుడు, టమాట, మిరప తదితర వాటిని సాగుచేస్తున్నారు. వీటి సాగుకు రూ.40 వేలు పెట్టుబడి పెట్టగా ఇప్పటికే రూ.2 లక్షల ఆదాయం సాధించారు.

పందెం కోళ్ల పెంపకంతో రాబడి

అమెరికా, పెరూ దేశాల కోళ్లను తెప్పించి రూ.10 లక్షల పెట్టుబడితో 150 పందెం కోళ్లను పెంచుతున్నారు. ఇప్పటికే రూ.5 లక్షలకు కొన్ని కోళ్లను విక్రయించగా, మరో రూ.10 లక్షల విలువైన కోళ్లు ఉన్నాయి. వీటిని విక్రయించడం ద్వారా పెట్టుబడి పోను రూ.5 లక్షల వరకు ఆదాయం రానున్నట్లు తెలిపారు.

పొట్టేళ్ల అమ్మకాలతో ఆదాయం

మొత్తం 50 పొట్టేళ్ల పిల్లలను తీసుకొచ్చి పెంపకం చేపడుతున్నారు. ఇందుకు రూ.2.50 లక్షలు పెట్టుబడి కాగా, ప్రస్తుతం జత పొట్టేళ్లను రూ.40 వేలకు వ్యాపారులు అడుగుతున్నారని, సంక్రాంతికి ముందు రూ.10 లక్షలకు అమ్మనున్నట్లు భానుచందర్ చెబుతున్నారు.

వ్యవసాయంపై మక్కువతో...

వ్యవసాయంపై మక్కువతో మామిడి తోట సాగు చేపట్టాను. వీటితోపాటు అంతరంగా కూరగాయల సాగు, పందెం కోళ్లు, పొట్టేళ్ల పెంపకం చేపట్టాను. ప్రస్తుతం మంచి ఆదాయమే వస్తోంది. - భానుచందర్, యువరైతు

మిగులు స్మార్ట్ కార్డుదారులెవరు?

రేషన్‌డిపో డీలర్ల వద్ద 39,635 పెండింగ్

ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల స్థానంలో కూటమి ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన స్మార్ట్ కార్డులు అందజేసింది. వీటి పంపిణీ గడువు గత నెల ఖరుతో ముగిసినా కొంత మంది లబ్ధిదారుల ఆచూకీ తెలియలేదు. ఆయా కుటుంబాల పేరిట వచ్చిన కార్డులు నేటికీ డీలర్ల వద్దనే ఉన్నాయి. దీంతో పంపిణీ కాని వాటిలో బోగస్ కార్డులేమైనా ఉన్నాయా..? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. -న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

రెండు నెలలకుపైగా పంపిణీ

పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఆగస్టులో రేషన్‌డిపో డీలర్ల ద్వారా నూతన కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు. క్యూఆర్ కోడ్ విధానంలో ఏటీఎం, డ్రైవింగ్ లైసెన్స్ కార్డు పరిమాణంలో ఉంది. ఏ ప్రభుత్వ పథకానికైనా గుర్తింపు కార్డుగా వినియోగించుకోవచ్చు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 93.92 శాతం కార్డుల పంపిణీ చేయగా; ఒంగోలులో అత్యల్పంగా 88.65 శాతం కుటుంబాలకు అందాయి.

స్మార్ట్ కార్డులు : 6,51,820
పంపిణీ చేసింది: 6,12,185
మిగిలిపోయినవి: 39,635

ఈ-కేవైసీ చేయకుంటే నిలుపుదల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు బియ్యం కార్డు ప్రామాణికం. అది లేకుంటే పథకాలకు దూరమైనట్లే. అంతటి ప్రాధాన్యం గల కార్డు మంజూరుకు గత మూడేళ్లుగా అర్హులైన పేద కుటుంబాలు ఎదురుచూశాయి. గత వైకాపా ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం ఇబ్బందులన్నీ తొలగిస్తూ కార్డుల్లో చిరునామా మార్పులు, సభ్యుల చేర్పులు, తొలగింపు, కొత్తవి మంజూరు, కార్డు విభజన ప్రక్రియకు సంబంధించి అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా మార్పులు చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో మే 7 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. అర్హులైన వారికి కొత్త కార్డులు రాగా; ఈకేవైసీ చేయని కుటుంబాలకు తాత్కాలికంగా కార్డులు నిలిచిపోయాయి.

బతుకు ప్రయాణం బతుకు ప్రమాదం

మినీ వ్యానుపై పరిమితికి మించిన కూలీలతో ప్రమాదకర ప్రయాణం సాగిస్తున్న ఈ దృశ్యం జాతీయ రహదారిపై నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్ సమీపంలో గురువారం సాయంత్రం కనిపించింది. సరుకుల రవాణాకు వినియోగించే ఈ వాహనాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇలా కూలీలతో ప్రమాదకర ప్రయాణం సాగిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి ప్రయాణాలకు అడ్డుకట్ట వేయకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. -న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

మెప్మాలో అక్రమాల నిగ్గు తేల్చేదెప్పుడో?

ఈనాడు, ఒంగోలు : బినామీ సంఘాలు సృష్టించి రూ.కోట్లు వెనకేసుకున్న వైనంపై సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం విచారణ కొనసాగింది. విచారణకు మెప్మా పీడీ శ్రీహరి, అధికారులు హాజరయ్యారు. ఇప్పటికే పలుమార్లు విచారణలు జరిగినా అక్రమాల లెక్కలు మాత్రం తేలడం లేదు. అడ్డగోలుగా మేసిన వైనంపై ఏయే సంఘాల్లో అక్రమాలు జరిగాయి..? ఎంత మేర స్వాహా చేశారు..? తదితర అంశాలపై మెప్మా అధికారులు ఇప్పటికీ నోరు విప్పడం లేదని సమాచారం. మెప్మా అధికారులు నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. మరోపక్క ఎలాంటి ధ్రువీకరణ లేకుండా సంఘాలకు రూ.లక్షల రుణాలు ఇవ్వడంలో బ్యాంకుల్లో కొంతమంది సిబ్బంది పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకర్లే పోలీసులకు ఫిర్యాదు చేస్తే అక్రమార్కులు బయటకొచ్చే అవకాశం ఉండగా, వారు మిన్నకుండడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కొత్త పొదుపు సంఘాలకు మహర్దశ



నూతనంగా ఏర్పాటు చేసుకున్న పొదుపు సంఘాలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నూతన సంఘాల ఏర్పాటుకు అనుమతితో పాటు ఆయా సంఘాల ఆర్థిక బలోపేతానికి అదనంగా ప్రతి సంఘం బ్యాంకు ఖాతాలకు రూ.15 వేల నగదును జమ చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో 201 సంఘాలు ఏర్పాటు కాగా, అందులో బీసీ 133, ఎస్సీ 62, ఎస్టీ 6 ఉండగా, వీరికి రూ.30.15 లక్షల నిధులను నేరుగా ఆయా ఖాతాలకు బదిలీ చేయనుంది. 2024, ఆగస్టు 2వ తేదీ నుంచి 2025 నవంబరు వరకు ఏర్పాటు చేసుకున్న సంఘాలకు మాత్రమే ఈ రివాల్వింగ్ ఫండును జమ చేయనుంది. -న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం

శరవేగంగా రెండో సొరంగం లైనింగ్ పనులు

సొరంగంలో లైనింగ్ క్యూరింగ్ పనులు పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధానమైన రెండో సొరంగం లైనింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దోర్నాల మండలం కొత్తూరు సమీపంలో జరుగుతున్న రెండో సొరంగం లైనింగ్ పనులకు మొంథా తుపాను ఆటంకం కలిగించింది. అక్టోబరు 29, 30వ తేదీల్లో కురిసిన భారీ వర్షాలతో సొరంగంలోకి వరద నీరు చేరడంతో పనులు నిలిచిపోయాయి. గత నెలలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు రెండు సార్లు వచ్చి సొరంగంలో నుంచి నీటిని బయటకు పంపడాన్ని పరిశీలించారు. నీటిని త్వరితగతిగా బయటకు పంపేందుకు చర్యలు తీసుకునేందుకు పలు సూచనలు చేశారు. ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది మోటార్లతో 19 రోజుల్లో నీటిని బయటకు పంపారు. గత నెల 20వ తేదీ నుంచి లైనింగ్ పనులు చేపట్టారు. నిదానంగా ప్రారంభమైన పనులు వేగం పుంజుకున్నాయి. గత నెల 30వ తేదీ వరకు 120 మీటర్ల లైనింగ్ పనులు జరగ్గా, ఈ నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 156 మీటర్ల పనులు జరిగాయి. మరో 3.962 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు జరగాల్సి ఉంది. పనులను పరిశీలించేందుకు శుక్రవారం మంత్రి నిమ్మల రామానాయుడు రానున్నారు.

రేపు జాతీయ లోక్‌అదాలత్

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లావ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్, 1వ అదనపు జిల్లా జడ్జి టి.రాజ్యలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో 29 బెంచ్‌లు ఏర్పాటు చేసినట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు.

చిన్నారి రైతులు!

పంటల సాగులో వెలిగండ్ల విద్యార్థులు

పాఠశాల ఆవరణలో సేద్యం చేస్తున్న బాలికలు

వయసుతో సంబంధం లేకుండా సేద్యం వైపు అడుగులు వేశారు ఆ విద్యార్థులు.. వారిలో మరింత ఆసక్తి నింపేందుకు ఉపాధ్యాయులు నడుం బిగించారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు సహజ సిద్ధంగా పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు వెలిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు.
- న్యూస్‌టుడే, వెలిగండ్ల

పాఠశాలలో 577 మంది విద్యార్థులుండగా, 23 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. పాఠశాల వెనుక 20 సెంట్లలో ప్రధానోపాధ్యాయిని షేక్ గౌసియాబేగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి గత నాలుగేళ్లుగా కూరగాయలు, ఆకు కూరలు, పండిస్తున్నారు. వీటిని మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తున్నారు. సొరకాయలు, గుమ్మడి కాయలు, టమాట, బీర, వంగ, బెండ, గోరుచిక్కుడు, దోస, అల్లుడు చిక్కుడు, దొండతోపాటు గోంగూర, తోటకూర, చుక్కకూర, పాలకూర, మెంతికూర తదతర వాటిని సాగు చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం విద్యార్థులు సంరక్షిస్తున్నారు. మరోపక్క విద్యార్థులు తమ పుట్టిన రోజున ఒక మొక్కను నాటుతూ సంరక్షణ బాధ్యతలు సైతం తీసుకుంటున్నారు. ఇలా ఇప్పటివరకు 80 మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో వనం ఏర్పాటు చేసుకుని వివిధ రకాల, కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నామని, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు మొక్కల సంరక్షణ చేపడుతున్నారు' అని ప్రధానోపాధ్యాయిని చెబుతున్నారు.

పండించిన కూరగాయలు, ఆకుకూరలతో ఉపాధ్యాయులు, విద్యార్థినులు

13న ఉమ్మడి ప్రకాశం బాలుర ఖోఖో జట్ల ఎంపిక

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఈ నెల 13న ఉమ్మడి ప్రకాశం జిల్లా సీనియర్, జూనియర్ బాలుర జట్లను ఎంపిక చేయనున్నట్లు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు మేకల సీతారామిరెడ్డి తెలిపారు. ఈ ఎంపిక పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో జరుగుతుందన్నారు. జూనియర్ విభాగంలో డిసెంబరు 31 నాటికి 18 ఏళ్లలోపు వయసుండాలని, ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రం తీసుకురావాలని, సీనియర్ విభాగంలో ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల పత్రం తీసుకురావాలని సూచించారు.

కన్న ఊరి కోసం..!

- కల్యాణ మండపం, గోశాల నిర్మాణం
- ఎన్నారై దుగ్గిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఔదార్యం

ఆమలక లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో నిర్మించిన కల్యాణ మండపం

విదేశాల్లో స్థిరపడినప్పటికీ తన సొంతూరిలోని ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించి అభివృద్ధి చేశారు మార్కాపురం పట్టణానికి చెందిన దుగ్గిరెడ్డి సత్యనారాయణరెడ్డి. ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కమలమ్మ కుమారుడైన ఈయన అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రంలోని సియాటిల్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా స్థిరపడ్డారు.
-న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్‌లో ఉన్న శ్రీ ఆమలక లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో రూ.1.50 కోట్లతో కల్యాణమండపం, గోశాల నిర్మించారు. ఏటా బ్రహ్మోత్సవాలతోపాటు విశేష పర్వదినాల్లో సొంత నిధులు ఖర్చు చేస్తూ ఉదారత చాటుకుంటున్నారు. 'మనం ఎంత ఎత్తుకు ఎదిగినా..ఏ దేశమేగినా మన మూలాలు, సంస్కృతిని మరువకూడదు. మన సొంత ఊరు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చేలా సమాజ సేవలో భాగస్వాములు కావడంలోనే అసలైన ఆనందం ఉంటుంది.' అని చెబుతున్నారు సత్యనారాయణరెడ్డి.

(c) eenadu

కేంద్ర మంత్రితో ఎంపీ మాగుంట భేటీ

కేంద్ర మంత్రి గడ్కరీతో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని... ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి దిల్లీలోని కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రామాయపట్నం పోర్టును అనుసంధానిస్తూ ఒంగోలు, కావలికి రహదారులు మంజూరు చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

13న అండర్-12 క్రికెట్ జట్టు ఎంపిక

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: అండర్-12 జిల్లా క్రికెట్ బాలుర జట్టు ఎంపిక ఈ నెల 13న ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు కామేపల్లి నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు మంగమూరురోడ్డులోని సబ్ సెంటర్ నెట్స్‌లో ఈ ఎంపికలు ఉంటాయన్నారు. గత నెలలోనే నిర్వహించాల్సి ఉన్నా... భారీ వర్షాల కారణంగా వాయిదా పడినట్లు తెలిపారు. హాజరయ్యే క్రీడాకారులు తెల్లదుస్తులు, బూట్లు, సొంత క్రికెట్ కిట్‌తో పాటు జనన ధ్రువీకరణ పత్రం (ఫారం-5), ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్ వెంట తెచ్చుకోవాలన్నారు. పూర్తి వివరాలకు కోచ్‌లు సుధాకర్ (నం: 97010 22333), బి.చంద్రశేఖర్ (92462 22999)ను సంప్రదించవచ్చని సూచించారు.

పారిశుద్ధ్యం మెరుగుకు ప్రాధాన్యం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. సీఎస్ విజయానంద్ అమరావతిలోని సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు అంశాలను కలెక్టర్ వివరించారు. ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జేసీ గోపాలకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, డీపీవో ఎం.వెంకటేశ్వరరావు, డీఎస్‌ఓ పద్మశ్రీ, సీపీవో సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

బ్రాంచ్ కార్యాలయం: డి.నెం.87-1-41, 1వ అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు-1, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523001, ఆంధ్రప్రదేశ్. వెబ్‌సైట్: www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) [illegible] ... సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) [illegible] ... సెక్షన్ 13(4) [illegible] ... 06-12-2025 న ... స్వాధీనం చేసుకొనబడినది. [illegible]

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

1) తిరుమలశెట్టి మారుతి కుమార్, తండ్రి : కోటేశ్వరరావు, డి.నెం.8-107, మేదరమెట్ల,కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా.

2) తిరుమలశెట్టి మనీషా, భర్త : మారుతి కుమార్, డి.నెం.8-107, మేదరమెట్ల, కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా.

3) కర్లపాటి అప్పారావు, తండ్రి: వీరయ్య చౌదరి, డి.నెం.8-481, నిర్మలనగర్ పార్క్ గేట్ ఎదురు, లాయర్‌పేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : రూ.63,31,660/-(అక్షరాల అరవై మూడు లక్షల ముప్పై ఒక వేల ఆరు వందల అరవై రూపాయలు మాత్రమే)

లోన్ అకౌంట్ నెంబరు : ONGL2TF2201300005

డిమాండ్ నోటీసు తేదీ : 17-08-2025

స్థిరాస్తుల వివరములు

షెడ్యూలు-1 : ప్రకాశం జిల్లా, మార్టూరు సబ్ జిల్లా రిజిస్ట్రేషన్, అద్దంకి ... కొరిశపాడు మండలం, మేదరమెట్ల గ్రామ పంచాయతీ, మేదరమెట్ల ... [illegible] ... 0.05.77 సెంట్ల ... [illegible] ... 279.3 చ.గజముల విస్తీర్ణములో భూమి మాత్రము.

షెడ్యూలు-2 : ప్రకాశం జిల్లా, మార్టూరు సబ్ జిల్లా రిజిస్ట్రేషన్, అద్దంకి ... కొరిశపాడు మండలం, మేదరమెట్ల గ్రామ పంచాయతీ ... [illegible] ... 210.84 చ.గజముల విస్తీర్ణములో భూమి మాత్రము.

షెడ్యూలు ఆస్తి దస్తావేజు నెం. 1481/2022 ప్రకారం తిరుమలశెట్టి మారుతి కుమార్, తండ్రి : కోటేశ్వరరావు వారి పేరుతో కలదు.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (యస్‌యఫ్‌యల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తుల ను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

తేదీ : 06-12-2025, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్

కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్ : 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 15.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 15.01.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 14.01.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత : శ్రీ ముసగపాటి రమేష్, తండ్రి: చిన్న చెన్నయ్య, డోర్ నెం: 3-185, గొట్లగట్టు గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523246. మరొక చిరునామా: డి.నెం. 05/007/414, బాలాజీరావు, 2వ లైన్, పోలేరమ్మ గుడి దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001.

బకాయి మొత్తం: రూ.31,66,985.62 తేది.08.12.2025 నాటికి + తేది.09.12.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

ఎ-షెడ్యూల్ : ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్, ప్రస్తుత రెవెన్యూ వార్డ్ నెం. 4, బ్లాక్ నెం. 1, అంజయ్య రోడ్డు, టి.యస్.నెం. 1 లో మొత్తం భూమి విస్తీర్ణం 50 గదులు లేదా 400 చ॥గ॥ లేదా 334.574 చ॥మీ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు, అనిర్దేశ్యపు మరియు కనిపించని వాటా 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥ల విస్తీర్ణం ఆస్తి మరియు హద్దులు: తూర్పు: 28.00 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: పెర్నమిట్ట డొంకా లేదా అంజయ్య రోడ్డు, పడమర: కుర్రా రమేష్ యొక్క ఆస్తి, ఉత్తరం: శిరనసగండ్ల విశ్వనాథ శర్మ యొక్క ఆస్తి.

బి-షెడ్యూల్ : "ఎ-షెడ్యూల్" ఆస్తి నందు నిర్మించిన "జి.వి. రాయుడు కాంప్లెక్స్" అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తులోని 732 చ॥అ॥ విస్తీర్ణంలో (ప్లింత్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియా) ఫ్లాట్ నెం. T-1, డోర్ నెం. 20-6-59, అసెస్‌మెంట్ నెం. 1035016857, అన్ని ఈజిమెంట్, సాధారణ హక్కులు, సహ యజమానుల హక్కులుతో కలదు. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.T-2, దక్షిణం: శూన్యాకాశం లేదా పెర్నమిట్ట డొంకా లేదా అంజయ్య రోడ్డు, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఫ్లాట్ నెం. T-3 వైపు ఉన్న ఉమ్మడి వరండా బొల్లినేని రామచంద్రరావు గారుకు చెందినది.

(యస్.ఆర్.ఒ. ఒంగోలు, రిజిస్టర్డ్ సేల్ డాడ్ డాక్యుమెంట్ నెం.27205/2024 తేది 20.04.2024 ప్రకారం శ్రీ ముసగపాటి రమేష్ గారి పేరున ఉన్న ఆస్తి).

రిజర్వు ధర: రూ. 31,68,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 3,16,800/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 10.12.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

దయచేసి వినండి.. గార్లపేట స్టేషన్ వచ్చిందండి

న్యూస్‌టుడే, కనిగిరి

నిర్మాణం పూర్తయిన గార్లపేటరోడ్ రైల్వేస్టేషన్

నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులు కనిగిరి నియోజకవర్గంలో వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే మండలంలోని యడవల్లి, పోలవరం(కనిగిరి) వద్ద రెండు రైల్వే స్టేషన్ల నిర్మాణం పూర్తికాగా... వీటి పరిధిలో రైలు ట్రయల్ రన్ సైతం వేశారు. ముచ్చటగా మూడో రైల్వే స్టేషన్ గార్లపేట రోడ్ సమీపంలో పూర్తయింది. మొత్తం మీద మూడు రైల్వే స్టేషన్లు పూర్తికావడంతో కనిగిరి మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక పామూరు మండలం వరకు మొత్తం 50 కిలోమీటర్ల రైల్వేలైన్, వంతెనల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

చింతలపాలెం వద్ద వంతెన

❖ **జనవరిలో రైళ్ల రాకపోకలు..**

వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల భూములు, ఇళ్లు కోల్పోయిన రైతులు, ఇతరులకు నష్టపరిహారం చెల్లించక రైల్వేలైన్ నిర్మాణం నిలిచి పోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక అడ్డంకులు తొలగి పరిహారం రూ.7 కోట్లు చెల్లింపులు జరిగాయి. ఫలితంగా వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయి. మండలంలోని యడవల్లి, పోలవరం(కనిగిరి), గార్లపేట రోడ్ సమీపంలో రైల్వే స్టేషన్, క్వార్టర్స్, ప్లాట్‌ఫారాలు, అధికారులు, ఉద్యోగులు ఉండే క్వార్టర్స్ నిర్మాణాలు పూర్తయ్యాయి. పామూరు మండల పరిధిలో రైల్వే ట్రాక్, వంతెనల నిర్మాణం జరుగుతోంది. మొత్తం మీద కొత్త సంవత్సరం జనవరి మొదటివారం కనిగిరి మండలంలో రైళ్ల రాకపోకలు జరుగుతాయని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. కనిగిరి రైల్వేస్టేషన్(పోలవరం) నుంచి రామాయపట్నం పోర్టు వరకు పార్లమెంట్‌లో రైల్వే లైన్ నిర్మాణం జరుగుతుందని ఎంపీ ... [illegible] ... నంగా ఉంటుందని ఆయన చెప్పారు. పామూరు నుంచి నెల్లూరు జిల్లా మాలకొండ మీదుగా పోర్టు వరకు సరకుల రవాణా జరుగుతుందన్నారు. 2 వేల ఎకరాలకు పైగా భూసేకరణ జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పది రోజుల్లో కాలనీల్లో పనుల పరిశీలన

మాట్లాడుతున్న డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం కింద జగనన్న కాలనీల్లో చేపట్టిన పనుల పరిశీలనను పది రోజుల్లో పూర్తి చేయాలని డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలోని పీఆర్, గృహనిర్మాణశాఖల ఏఈలతో నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 592 కాలనీల్లో పనులను పరిశీలించాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 284 కాలనీల్లో తనిఖీలు పూర్తయ్యాయన్నారు. మిగతా ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రస్తుతం ఉన్న ఎనిమిది తనిఖీ బృందాలకు అదనంగా మరో 13 బృందాలను నియమించినట్లు తెలిపారు. వాస్తవికతను పరిశీలించి గడువులోపు నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు.

బాలికల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఆర్వో ఓబులేసు

దర్శి, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు గురువారం దర్శిలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. దర్శి నియోజకవర్గ ప్రత్యేకాధికారి జాన్సన్‌తో కలిసి బాలికలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. భోజనం, వసతి, స్టడీ అవర్స్ జరుగుతున్న తీరుపై వివరాలు తెలుసుకున్నారు. వసతి గృహంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. బాలికల వసతి, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, జిల్లా కలెక్టర్ వసతి గృహాల పనితీరుపై తరచూ సమీక్ష చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. డీడీ లక్ష్మానాయక్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తేమ శాతం 17 కంటే తక్కువ ఉంటేనే మద్దతు ధర

ధాన్యం కొనుగోలు నిబంధనల కరపత్రాలు ప్రదర్శిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఏవో ప్రసాదరావు, రైతులు

తాళ్లూరు, న్యూస్‌టుడే: రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఆర్ఎస్కేల ద్వారా అవకాశం కల్పించిందని, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో గిట్టుబాటు ధర లభించేందుకు రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. తేమ శాతం 17 లోపు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తాళ్లూరు మండలం లక్కవరం ఆర్ఎస్కేలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ధాన్యాన్ని బాగా ఆరబెట్టాలని, జల్లెడ పట్టి నాణ్యతలో తేడా లేకుండా చూసుకోవాలన్నారు. అలా ఉంటే గిట్టుబాటు ధరలు దక్కుతాయన్నారు. బహిరంగ మార్కెట్‌లో రైతులు ఎవరైనా విక్రయించాలనుకుంటే వారి పేర్లను ఆర్ఎస్కేల్లో తెలియజేయాలని తెలిపారు. ఏవో బి.ప్రసాదరావు, సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి కె.అనిల్‌కుమార్... డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి గురువారం తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఫార్మసీ, వ్యాధినిర్ధారణ, ప్రసవాల గదులను పరిశీలించారు. వైద్యం కోసం వచ్చే వారితో సామరస్యంగా వ్యవహరించాలని... మెరుగైన సేవలందించాలని సిబ్బందికి సూచించారు. వైద్యులు శ్రావణ్‌కుమార్, అనేష్, జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి పాల్గొన్నారు.

❖ వైద్యశాలను 27 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరావు, ఇతర నాయకులు అధికారులకు విన్నవించారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు..

30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలి

మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాయబ్‌రసూల్

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: 12వ పీఆర్సీని వెంటనే నియామకం చేసి, 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు చెల్లింపు పూర్తి చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్, మండల శాఖ అధ్యక్షుడు టి.శ్రీనివాసులు, జె.ఎస్.ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. స్థానిక ప్రధాన ప్రాథమిక పాఠశాలలో గురువారం ఏపీటీఎఫ్ సమావేశం జరిగింది. 5 సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉన్న పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఉద్యోగ విరమణ అయిన ఉపాధ్యాయుల గ్రాట్యుటీ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, జీఐఎస్ బిల్లులు చెల్లించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. మూడు డీఏ బకాయిలను ప్రకటించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కలిగించాలని, అనవసర యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినితో అధ్యాపకుడి పరారీ!

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మైనర్ విద్యార్థినితో ఓ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు పరారయ్యాడు. ఒంగోలులో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. తమ కుమార్తె (17) కనిపించడం లేదని పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఘటనపై లోతుగా విచారించిన పోలీసులు... ఓ అధ్యాపకుడు ఆమెను తనవెంట తీసుకెళ్లినట్లు గుర్తించారు. సదరు అధ్యాపకుడు గతంలో ప్రభుత్వ కళాశాలలో పనిచేశాడు. ప్రవర్తన బాగా లేక తొలగించారు. ప్రస్తుతం ఓ ప్రైవేటు కళాశాలలో పని చేస్తూ... విద్యార్థినిని తీసుకువెళ్లడం చర్చనీయాంశంగా మారింది. అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు... వారి కోసం గాలిస్తున్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 125, రిటైల్ లైవ్ - 152, చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్- 251

వైపాలెం ఏఎంసీ ఛైర్మన్ ఎస్టీలకే కేటాయించాలి

❖ **హైకోర్టు తుది తీర్పు**

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం ఏఎంసీ ఛైర్మన్ నియామకంపై హైకోర్టు తనకు అనుకూలంగా తీర్పునిచ్చినట్లు భాజపా రాష్ట్ర ఎస్టీ కార్యవర్గ సభ్యుడు ఆరె రమణయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన వివరాలు వెల్లడించారు. తన తరపున చిట్టెం వెంకటరెడ్డి వాదించినట్లు చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జిల్లాలో మార్కెట్ యార్డు ఛైర్మన్ల నియామకాలపై అప్పటి కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు వై.పాలెం ఏఎంసీ ఛైర్మన్ పదవిని ఎస్టీలకు కేటాయించారు. అయితే ఆ తరువాత ఏపీ అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ అందుకు విరుద్ధంగా ఓసీ జనరల్ అభ్యర్థిని ఛైర్మన్‌గా నియమిస్తూ జీవో జారీ చేసింది. అయితే ఈ జీవో ఎస్టీ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని, దీన్ని రద్దు చేయాలని ఆరె రమణయ్య హైకోర్టును ఆశ్రయించారు. కొన్ని నెలలుగా వాద ప్రతివాదనలు జరిగాయి. ఈ మేరకు హైకోర్టు సాక్ష్యాధారాలు పరిశీలించి..జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులే రిజర్వేషన్లకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొంది. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడం తగదని తుది తీర్పులో పేర్కొన్నట్లు రమణయ్య తెలిపారు.

ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగం మేలు

మాట్లాడుతున్న కేవీకే కోఆర్డినేటర్ రమేష్

దర్శి, న్యూస్‌టుడే: పంటలకు అవసరమైన మేరకే రసాయన ఎరువులు వినియోగించాలని, పరిమితికి మించి వాడొద్దని దర్శి కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రమేష్ మాట్లాడుతూ యూరియా అతిగా వాడటం వల్ల భూసారం కోల్పోయి కొంతకాలానికి ఏ పంటలు కూడా పండవన్నారు. పిల్లి పెసర, జనుము వంటి పంటలు సాగుచేసి దక్కిలో కలియదున్నటం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్ట, పశువులు ఎరువులు వినియోగించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెంకటేశ్వరరెడ్డి, మానస, ఏవో రాధ తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై డీఎస్పీ విచారణ

కంభం, న్యూస్‌టుడే : తెదేపా ఎస్సీ నాయకుడు గోన చెన్నకేశవులుపై జరిగిన దాడిపై మార్కాపురం డీఎస్పీ నాగరాజు విచారించారు. గురువారం స్థానిక హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలోని టీ దుకాణం వద్ద ఆయన స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. దాడిలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న చెన్నకేశవులు నుంచి వివరాలు సేకరించారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న చెన్నారెడ్డిని అరెస్టు చేసినట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు.

ఎమ్మెల్యే స్టిక్కర్ మార్ఫింగ్ చేసిన వ్యక్తిపై కేసు

స్టిక్కర్‌ను చూపిస్తున్న సీఐ అజయ్‌కుమార్

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వినుకొండ తెదేపా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేరుతో స్టిక్కర్ మార్ఫింగ్ చేసి, నంబర్ ప్లేట్ సైతం మార్చి వాహనం నడుపుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ సంఘటన యర్రగొండపాలెంలో చోటు చేసుకుంది. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ అజయ్‌కుమార్ విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. మార్కాపురానికి చెందిన షేక్ మున్వర్ గత వైకాపా ప్రభుత్వంలో ఓ ఎమ్మెల్యేకు డ్రైవర్‌గా పనిచేశాడు. నాటి ఎమ్మెల్యే స్టిక్కర్‌ను భద్ర పరిచి, ప్రస్తుత వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేరుతో మార్ఫింగ్ చేశాడు. దాన్ని కారు ముందు భాగంలో అతికించి, కారు నంబర్‌ప్లేటును మార్చి బాడుగకు నడుపుతున్నాడు. టోల్‌గేట్లు, అటవీ చెక్‌పోస్టుల వద్ద నగదు చెల్లించకుండా తప్పించుకునేందుకు ఈ ఎత్తుగడ వేశాడు. గురువారం ఉదయం వై.పాలెం మిల్లంపల్లె టోల్‌గేట్ వద్ద స్థానిక ఎస్సై చౌడయ్య వాహనాలను తనిఖీ చేస్తుండగా..ఎమ్మెల్యే ఆంజనేయులుకు సంబంధించిన కారు అని చెప్పి డ్రైవర్ మున్వర్ తప్పించుకునే యత్నం చేశాడు. అయితే పోలీసులకు అనుమానమొచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకుని కారును వై.పాలెం స్టేషన్ తరలించారు. అతనిపై మార్ఫింగ్, ట్యాంపరింగ్ తదితర నేరాలు మోపి కేసు నమోదు చేసినట్లు సీఐ అజయ్‌కుమార్ తెలిపారు. సీఐ వెంట ఎస్సై చౌడయ్య, సిబ్బంది ఉన్నారు.

అత్యాచారం కేసులో పదేళ్ల జైలు

ఒంగోలు న్యాయవిభాగం: మతి స్థిమితం లేని మహిళపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడికి జైలు శిక్ష విధిస్తూ మహిళా కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం, ఒంగోలు రెండో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పి.లలిత గురువారం తీర్పు చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.వి.రామేశ్వరరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు వెంకటేశ్వర కాలనీకి చెందిన నాగినేని నారాయణ... 2021 మార్చి 20న ఆయన ఇంటి ఆవరణలో నిద్రించిన మతి స్థిమితం లేని మహిళపై అత్యాచారం చేశాడు. తరువాత విషయం గుర్తించిన బాధితురాలి బంధువులు ఒంగోలు మహిళా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు కేసు దర్యాప్తు చేసి నిందితుడిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన న్యాయమూర్తి... నేరం రుజువు కావడంతో పదేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధించారు. కేసు నమోదు మొదలు తీర్పు వచ్చే వరకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

మహిళ నుంచి 1.80 కిలోల గంజాయి స్వాధీనం

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం జీఎల్‌పురంలో పోలీసులు గురువారం నిర్వహించిన తనిఖీల్లో... నాగులూరి మార్తమ్మ అనే మహిళ వద్ద 1.80 కిలోల గంజాయి లభ్యమైంది. ఆమెను అరెస్టు చేసినట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు. ముగ్గురు వ్యక్తులు ఆమెకు గంజాయి అమ్మినట్లు విచారణలో తేలిందని... వారికోసం గాలిస్తున్నామని చెప్పారు. ఇక్కడి గ్రానైట్ క్వారీలు, పాలిషింగ్ యూనిట్లలో వివిధ రాష్ట్రాల కార్మికులు పని చేస్తుంటారు. కొందరు వ్యక్తులు చిన్న చిన్న పొట్లాలుగా వారికి గంజాయి విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9701112824

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 8008535779

రైలు ఢీకొని అంగన్‌వాడీ కార్యకర్త మృతి

రమాదేవి (పాతచిత్రం)

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండలోని సోమరాజుపల్లి రైల్వే గేటు మూడో లైను వద్ద గురువారం గూడ్సు రైలు ఢీకొని అంగన్‌వాడీ కార్యకర్త మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగరాయకొండ కరేటివారి వీధికి చెందిన కరేటి రమాదేవి(61) 15 ఏళ్లుగా సోమరాజుపల్లి ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. రోజూ మాదిరిగా సింగరాయకొండ నుంచి విధులకు హాజరయ్యే క్రమంలో రైలు పట్టాలు దాటుతున్నారు. నెల్లూరు నుంచి ఒంగోలు వైపు వస్తున్న గూడ్సు రైలు ఆమెను ఢీకొంది. ప్రమాదంలో రమాదేవి శరీరం మొత్తం ఛిద్రమై పట్టాలపై పడిపోయింది. ఆమె భర్త వెంకటేశ్వర్లు సింగరాయకొండలో క్షౌర వృత్తి చేస్తుంటారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అందరికీ వివాహాలు అయిపోయాయి. ఆమె మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందిన వెంటనే ఒంగోలు జీఆర్పీ ఎస్సై మధుసూధనరావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచనామా కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సముద్రంలో వేటకు వెళ్లి ...

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాకల గ్రామ పరిధిలోని పోతయ్యగారి పట్టపుపాలేనికి చెందిన మత్స్యకారుడు గురువారం సముద్ర తీరంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఎస్సై మహేంద్ర వెల్లడించిన వివరాల మేరకు.. కోడూరి ఏడుకొండలు (47) ఉదయాన్నే తమ బోటులో తీరం వెంబడి వేట సాగిస్తూ సమీప గ్రామమైన ఊళ్లపాలెం పరిధిలోకి ప్రవేశించాడు. వల విసురుతూ నీటిలో పడిపోయాడు. అనంతరం ఒడ్డుకు వచ్చే క్రమంలో వల అతడి కాలికి చుట్టుకుని నీటమునిగి మృతి చెందాడు. అనంతరం సమీప ప్రాంతంలోని మత్స్యకారులు గమనించి మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. గ్రామస్థుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏడుకొండలుకు భార్య అగ్గెమ్మ, నలుగురు సంతానం కలరు. చేపల వేట ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబ పెద్ద మృతితో భార్య, పిల్లలు ఇక తమకు దిక్కెవరంటూ రోదించడం అక్కడి వారిని కంటతడి పెట్టించింది.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

East Facing 364 Sq.Yards Plot in SBI Colony, Kurnool Road, Ongole. is for URGENT sale. No Brokers. Ph: 83285 05374.

TO LET

COMMERCIAL

ఒంగోలు అంజయ్యరోడ్డులో V.డెంటిస్ట్‌పైన 1000 చ॥ అ॥ (25X40) విస్తీర్ణం గల 2nd ఫ్లోర్ ఆఫీసులకు, కోచింగ్ సెంటర్లకు అద్దెకు కలదు. ✆9440056209

JOBS

Wanted Spare Parts In-charge, Assistant, Customer Relationship Executive & Cashier. Location: Saripudi Suzuki, Wood Complex, Ongole. ✆ 77999 60199 & 149.

ఒంగోలు చైతన్య హైస్కూల్ (E.M) లో నర్సరీ to X వరకు బోధించుటకు టీచర్లు, ఆయాలు, డ్రైవర్లు, వాచ్‌మెన్స్ కావలెను. ✆ 91770 14253, 77807 79680.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ JLs కావలెను. అర్హత: M.Sc ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ ✆ 87126 95615

ఒంగోలు, గుంటూరురోడ్‌లోని A 1 క ళ్యాణ మ ం డ ప ం లో సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు చదువుకున్న మహిళ కావలెను. ✆ 98494 49012.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

The eenadu Classifieds

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..

97011 12824

ఒంగోలు 80087 09902

మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 500

Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

మార్కాపురం
•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ **వయస్సు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన. స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

గిద్దలూరు రూరల్, రాచర్ల, వై.పాలెం రూరల్, పుల్లలచెరువు, మార్కాపురం, పొదిలి రూరల్

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ - సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు: తేది: 13.12.2025, శనివారం ఉదయం 10.30 గం.లకు ఈ కింది చిరునామాలో రాత పరీక్షకు హాజరు కాగలరు. గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

పరీక్షా కేంద్రం:
సాధన డిగ్రీ కళాశాల,
రిలయన్స్ స్మార్ట్ ఎదురు, జవహర్‌నగర్, మార్కాపురం

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, ఉషోదయ కాంప్లెక్స్, కర్నూలు రోడ్డు, (ఫ్లైఓవర్ సమీపంలో), ఒంగోలు.

దివ్యాంగుల వినతి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పై అంతస్తులో కాకుండా కింది భవనంలోనే నిర్వహించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఎం.మదార్‌వలీ కోరారు. ఈ మేరకు ఆయన తహసీల్దార్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

గుంతల దారిలో అవస్థల ప్రయాణం

సలకలవీడుకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. శంకర్‌రెడ్డి ఫార్మసీ కళాశాల నుంచి గ్రామంలోకి వెళ్లే ఈ మార్గం పలుచోట్ల దెబ్బతిని గుంతలమయంగా మారింది. దీంతో ఈ దారిలో రాకపోకలు సాగించేందుకు నిత్యం ఇబ్బందులు పడాల్సి వస్తోందని గ్రామస్థులు, వాహనచోదకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.
– బేస్తవారపేట, న్యూస్‌టుడే

త్వరలో రహదారికి మరమ్మతులు

పెద్దారవీడు, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే శ్రీశైలం-దోర్నాల రహదారి కొత్తపల్లి చెరువుకట్ట సమీపంలో దెబ్బతింది. ఈ నెల 2న 'ప్రయాణం..జర భద్రం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్‌అండ్‌బీ డీఈ గణేష్‌కుమార్ గురువారం ప్రమాదకరంగా ఉన్న ఆ రహదారిని పరిశీలించారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు వి.సుదర్శన్ డీఈని కలిసి అక్కడి సమస్యలను వివరించారు. స్పందించిన ఆయన బోర్డులు ఏర్పాటు చేసి, త్వరలోనే రోడ్డు మరమ్మతులు చేస్తామన్నారు.

దస్త్రాల నవీకరణ తప్పనిసరి

మాట్లాడుతున్న సీడీపీవో సుధామారుతి

పొదిలి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్రంలో దస్త్రాల నవీకరణ తప్పనిసరని సీడీపీవో సుధామారుతి చెప్పారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రాజెక్టు సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ డీజీ, ఈకేవైసీ ద్వారా పోషణ్ పఖ్వాడా, అపార్ తదితర విషయాలపై సమీక్షించారు. ప్రతి కేంద్రానికి కొత్త చరవాణి మంజూరైందని త్వరలో పంపిణీ జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ సుభాషిణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: హెచ్.నెం: 7/308, కృష్ణ ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, వాసవి స్కూల్ ఎదురుగా, పేరం బజార్, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మేము, మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడినది, ఇది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం చేయబడి, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II చెన్నై వారి 09.11.2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్‌గా మార్చబడినది. ఆ తర్వాత 30.11.2022) నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుకోవడానికి ఆమోదం పొందినది), కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడిన సంస్థ. అంతేకాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి రిజిస్టర్ చేయబడింది. రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **08 డిసెంబర్ 2025న** లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. అద్దంకి శ్రీను, తండ్రి: అద్దంకి బాలయ్య, R/o. డోర్ నెం: 1-547/ఎ, ఎన్.బి.ఐ. లైన్, త్రిపురాంతకం (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523326. **2. అద్దంకి అంజలి,** భర్త: అద్దంకి శ్రీను, R/o. డోర్ నెం: 1-547/ఎ, ఎన్.బి.ఐ. లైన్, త్రిపురాంతకం (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523326. **3. అద్దంకి శ్రీను,** తండ్రి: లక్ష్మయ్య, R/o. డోర్ నెం: 1-547/ఎ, ఎన్.బి.ఐ. లైన్, త్రిపురాంతకం (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523326.	ఋణ ఖాతా నెం. **MRKPRTF2305100004** ద్వారా రూ. **96,10,983/-** (అక్షరాలా తొంభై ఆరు లక్షల పది వేల తొమ్మిది వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: **17-08-2025**

ఆస్తి వివరములు
ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, యర్రగొండపాలెం సబ్-రిజిస్ట్రేషన్, త్రిపురాంతకం మండలం, త్రిపురాంతకం పంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 134/2, వార్డ్ నెం. 7, ఖాళీ స్థలం కొలతలు తూర్పు-పడమర: 36 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 60 అడుగులు. మొత్తం విస్తీర్ణం 240 చదరపు గజాలు లేదా 200.65 చదరపు మీటర్లు. ఈ స్థలం యొక్క హద్దులు: **తూర్పు:** దగ్గుబాటి వెంకట సుబ్బయ్య గారి ఖాళీ స్థలం, **పడమర:** అద్దంకి శ్రీను గారి స్థలం, **ఉత్తరం:** బొచ్చు చిన్న సుబ్బారెడ్డి గారి స్థలం, **దక్షిణం:** 12 అడుగుల లేఅవుట్ రాస్తా. డాక్యుమెంట్ నెం. 2258/2023 ప్రకారం షెడ్యూల్ ఆస్తి అద్దంకి శ్రీను, తండ్రి: బాలయ్య గారి పేరున ఉన్నది.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 08.12.2025 అధీకృత అధికారి
ప్రదేశం: మార్కాపూర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

స్థల సమస్య తీరడంతో సంబరాలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాల మీదుగా రాష్ట్ర నలుమూలల నుంచి శ్రీశైలానికి 160కి పైగా ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. అక్కడ బస్టాండు లేకపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు ఆర్‌అండ్‌బీ స్థలాన్ని ఆర్టీసీకి బదలాయించేందుకు కృషి చేశారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ తెదేపా, జనసేన నాయకులు బట్టు సుధాకర్‌రెడ్డి, మురళి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎరిక్షన్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ వేడుకలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్, ఎరిక్షన్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న తెదేపా, జనసేన నాయకులు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్: హెచ్.నెం.8-19,43/2, కొత్తపేట వీధి, గిద్దలూరు, ప్రకాశం జిల్లా-523357 (ఎ.పి), వెబ్‌సైట్ : www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **గిద్దలూరు నందు బ్రాంచి ఆఫీస్** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.08-12-2025 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) సాగం వెంకటరెడ్డి, తండ్రి: చలమా రెడ్డి, ఇంటి.నెం. 10-27-67/ఎ, మోదం పల్లె గ్రామం, గిద్దలూరు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా.
2) సాగం వెంకట రమాదేవి, భర్త : వెంకట రెడ్డి, ఇంటి.నెం. 10-27-67/ఎ, మోదం పల్లె గ్రామం, గిద్దలూరు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా.
3) చింతల చెఱువు రామమూర్తి, తండ్రి: వెంకటేశ్వర్లు, ఇంటి.నెం. 10-27-30/1ఎ, యస్‌వి కాలని, యస్‌వి ఐటిఐ దగ్గర, గిద్దలూరు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : **రూ.33,56,902/- (అక్షరాల ముప్పై మూడు లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల రెండు రూపాయలు మాత్రమే)**
లోన్ అకౌంట్ నెంబరు : GDLRUTF1904290002 / GDLRUTF2204270002
డిమాండ్ నోటీసు తేది : 09-08-2025

స్థిరాస్తుల వివరములు
ప్రకాశం జిల్లా, గిద్దలూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గిద్దలూరు మండలం, గిద్దలూరు గ్రామ పంచాయితీ, మోదంపల్లె గ్రామం, సర్వే నెం.111, ఖాళీ స్థలంనకు **సరిహద్దులు: తూర్పు:** సాగం సుబ్బారెడ్డి భూమి, **పడమర:** దారి, **ఉత్తరం:** సాగం శ్రీనివాస రెడ్డి భూమి, **దక్షిణం:** ఎస్.శ్రీనివాస రెడ్డి ఇల్లు. ఈ హద్దులలో తూర్పు నుండి పడమర వరకు 90 చదరపు అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 11 చదరపు అడుగులు మొత్తం కలిపి 110 చ॥గజాలు లేదా 91.97 మీటర్ల భూమి అన్ని సులభతర హక్కులు మరియు అనుబంధ హక్కుదారులతో.
షెడ్యూలు ఆస్తి దస్తావేజు నెం. 1912/2019 మరియు 2564/2022 ప్రకారం **సాగం వెంకట రెడ్డి, తండ్రి: చలమా రెడ్డి వారి పేరుతో కలదు.**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
తేది : 08-12-2025, ప్రదేశం: గిద్దలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్: హెచ్.నెం.8-19,43/2, కొత్తపేట వీధి, గిద్దలూరు, ప్రకాశం జిల్లా-523357 (ఎ.పి), వెబ్‌సైట్ : www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **గిద్దలూరు నందు బ్రాంచి ఆఫీస్** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 08-12-2025 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) నాగిరెడ్డి రాజేశ్వరి, భర్త : రంగ స్వామి రెడ్డి, నివాసము: డి.నెం.8-221, పాత బస్టాండ్, తురిమెళ్ళ (విలేజ్), కంభం మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523374.
2) నాగిరెడ్డి రంగ స్వామి రెడ్డి, తండ్రి : కోటారెడ్డి, నివాసము: డి.నెం.8-221, పాత బస్టాండ్, తురిమెళ్ళ (విలేజ్) కంభం మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523374.
3) తాతూరి మరియన్న, తండ్రి : శాంతయ్య, నివాసము: డి.నెం.13-31, యస్‌సి పాలెం, మొహిద్దీన్‌పురం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా - 523326.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : **రూ. 43,01,035/- (అక్షరాల నలభై మూడు లక్షల ఒక వెయ్యి ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)**
లోన్ అకౌంట్ నెంబరు : GDLRUTF2303300001
డిమాండ్ నోటీసు తేది : 08-08-2025

స్థిరాస్తుల వివరములు
ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, మార్కాపూర్ రిజిస్ట్రేషన్, కంభం సబ్ రిజిస్ట్రేషన్, తురిమెళ్ళ గ్రామ పంచాయితీ, తురిమెళ్ళ గ్రామం, సర్వేనెం.597/3తో మొత్తం ఎకరం 4.20 సెంట్ల నందలి, 0.45 సెంట్లు లేదా 0.182 హెక్టార్లు లేదా 2178 చ॥గ॥లు లేదా 1829.52 చ॥మీటర్ల షెడ్యూలు ఆస్తికి **సరిహద్దులు : తూర్పు :** సర్కార్ రోడ్డు, **దక్షిణం :** గరట రెడ్డి గారి భూమి, **పడమర:** చంద్రశేఖర్ రెడ్డి గారి భూమి, **ఉత్తరం:** ఎస్.పెద్ద ఖాసిం పీరా గారి స్థలం.
షెడ్యూలు ఆస్థి దస్తావేజు నెం. 1470/2023 ప్రకారం **నాగిరెడ్డి రాజేశ్వరి, భర్త : రంగసామి రెడ్డి వారి పేరుతో కలదు.**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
తేది : 08-12-2025, ప్రదేశం: గిద్దలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రూ.78 లక్షలతో చెరువుల అభివృద్ధి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి నీటిపారుదల శాఖ పరిధిలో చెరువులను రూ.78 లక్షలతో అభివృద్ధి చేపడుతున్నట్లు ఏఈ నవీన్ తెలిపారు. పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల్లోని ప్రధాన చెరువుల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ చేయిస్తున్నట్లు చెప్పారు. ఆయా మండలాల్లోని సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే కొన్ని పనులు పూర్తయ్యాయన్నారు. గత నెలలో పడిన వర్షాలకు కొన్ని చెరువులకు నీరు రావడంతో కొన్ని పనులు ప్రారంభించలేదని చెప్పారు. పొదిలి మండలంలోని తలమల్ల, తీగదుర్తిపాడు, యేలూరు చెరువుల అభివృద్ధికి రూ.అయిదేసి లక్షల చొప్పున మంజూరయ్యాయని పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మర్రిపూడి మండలంలోని శివరాయునిపేట, రామాయపాలెం, కెల్లంపల్లి, అయ్యవారిపాలెం చెరువులను రూ.ఏడేసి లక్షల చొప్పున కేటాయించి పనులు పూర్తిచేసినట్లు చెప్పారు.

యువత రక్తదానానికి ముందుకు రావాలి

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మార్కాపురం బ్లడ్ యూనిట్ ఆధ్వర్యంలో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సహకారంతో బీఎం డిగ్రీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చింతల సీహెచ్‌వో పి.హబీబ్‌ఖాన్ మాట్లాడుతూ.. యువత రక్తదానం చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బట్టు విద్యాసంస్థల ఛైర్మన్ రమణారెడ్డి, కళాశాల, వైద్యసిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: హెచ్.నెం: 7/308, కృష్ణ ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, వాసవి స్కూల్ ఎదురుగా, పేరం బజార్, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మేము, మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడినది, ఇది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం చేయబడి, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II చెన్నై వారి 09.11.2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది. ఆ తర్వాత 30.11.2022) నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుకోవడానికి ఆమోదం పొందినది), కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడిన సంస్థ. అంతేకాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి రిజిస్టర్ చేయబడింది. రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **08 డిసెంబర్ 2025న** లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. చేగిరెడ్డి రామ కృష్ణ రెడ్డి, తండ్రి: పోతి రెడ్డి, డి.నెం: 2-101, బోగులు గ్రామం, అర్ధవీడు (మండలం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523336. **2. కొంగలవీటి విష్ణు వర్ధన్ రెడ్డి,** తండ్రి: కొంగలవీటి రామి రెడ్డి, డి.నెం: 1-38, వాల్మీకి నగర్, 1వ లైన్, పాపయపల్లి (గ్రామం), బెస్తవారి పేట (మండలం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523334. **3. చేగిరెడ్డి కవిత,** భర్త: చేగిరెడ్డి రామ కృష్ణ రెడ్డి, డి.నెం: 2-101, బోగులు గ్రామం, అర్ధవీడు (మండలం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523336.	ఋణ ఖాతా నెం. **MRKPRTF2302100003** ద్వారా రూ. **61,40,281/-** (అక్షరాలా అరవై ఒక్క లక్షల నలభై వేల రెండు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: **16-08-2025**

ఆస్తి వివరములు
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కంభం సబ్ జిల్లా, కంభం మండలం, కందులాపురం గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాల ప్రకారం, సర్వే నెం. 174/బి లోని 706.66 చదరపు గజాల విస్తీర్ణంలోని స్థలం, **హద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** పులి వెంకట విజయ భాస్కర్ గారి టిన్ షీట్ షెడ్, **ఉత్తరం:** బూసి స్టాలిన్ బాబు గారి స్థలం, **దక్షిణం:** పులి వెంకట విజయ భాస్కర్ గారి స్థలంనకు పోవు 10 అడుగుల వెడల్పు గల రోడ్డు. ఈ స్థలం లోపల తూర్పు-పడమర 120 అడుగులు మరియు ఉత్తరం-దక్షిణం 53 అడుగుల కొలతలతో మొత్తం 706.66 చదరపు గజాలు లేదా 593.60 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం. ఈ స్థలంతో పాటు తూర్పు వైపున ఉన్న రోడ్డుపై రాకపోకల హక్కు మరియు అన్ని సులభ హక్కులు కలవు. డాక్యుమెంట్ నెం. 643/2023 ప్రకారం ఈ ఆస్తి చేగిరెడ్డి రామకృష్ణారెడ్డి, తండ్రి: పోతిరెడ్డి గారి పేరున ఉన్నది.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 08.12.2025 అధీకృత అధికారి
ప్రదేశం: మార్కాపూర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

దర్శి విలీనంతోనే మార్కాపురం జిల్లా అభివృద్ధి

మిత్రులతో దర్శకుడు బాబ్జీ

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతంతో కొత్త జిల్లా ఏర్పాటు చేయడం హర్షణీయమని సినీ దర్శకుడు బాబ్జీ అన్నారు. గురువారం ఆయన మార్కాపురంలోని సీపీఐ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులను కలిసి ముచ్చటించారు. మార్కాపురం జిల్లా కోసం వివిధ రకాల పోరాటాలు చేసి సాధించుకోవడం గొప్ప విషయమన్నారు. మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కలిపితేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. నల్లపూసలు, ఎన్టీఆర్ నగర్, రఘుపతి వెంకయ్య నాయుడు, పోలీసు వారి హెచ్చరికలు తదితర చిత్రాల్లో బాబ్జీ దర్శకుడిగా పనిచేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బాలికలకు అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర సంచాలకులు స్రవంతి

పొదిలి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నేషనల్ గ్రీన్‌కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి అన్నారు. గురువారం పొదిలిలోని పలు పాఠశాలలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పించి వారిని భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎకోక్లబ్‌ల ద్వారా పచ్చదనం, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణతో వారిలో సామాజిక స్పృహ పెంపొందిస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట జిల్లా సమన్వయకర్త పవని భానుచంద్రమూర్తి, పీవో సత్యనారాయణ, శివకుమార్ ఉన్నారు.



(c) eenadu

పర్సన్ ఆఫ్ ద ఇయర్‌గా 'ఆర్కిటెక్ట్స్ ఆఫ్ ఏఐ'

ఈ ఏడాదికిగాను 'పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా 'ఆర్కిటెక్ట్స్ ఆఫ్ ఏఐ'(ఏఐ సృష్టికర్తలు)ను ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజీన్ టైమ్ ప్రకటించింది. 2025ను ఏఐ ఏడాదిగా అభివర్ణించిన ఈ మ్యాగజీన్.. దాని శక్తి ప్రపంచానికి స్పష్టంగా కనిపించిందని పేర్కొంది. ఏఐ మన జీవితాలను మార్చడంలో, ఆర్థిక వ్యవస్థలను, ఆలోచనను కలిగించడంలో ప్రధాన పాత్ర పోషించిందని వివరించింది. జెన్సెన్ హువాంగ్, సామ్ ఆల్ట్‌మన్, డొనాల్డ్ ట్రంప్, బెంజమిన్ నెతన్యాహు, జోహ్రాన్ మమ్దానీ పర్సన్ ఆఫ్ ద ఇయర్ రేసులో పోటీ పడ్డారు. -న్యూయార్క్

తినండి.. హృదయ పూర్వకంగా!



హిత భుక్... మిత భుక్... ఋతు భుక్! ఏం తినాలో, ఎంత తినాలో, ఎప్పుడు తినాలో... తెలియాలంటారు పెద్దలు. దాన్ని ఎలా తినాలో కూడా తెలిస్తేనే ఆహారం ఆరోగ్యంగా మారుతుంది. అమృతంలా బతికిస్తుంది! వైశ్వానర విద్యగా పిలిచే ఈ విధానాన్ని మన పూర్వీకులు ఓ యజ్ఞంలా ఆచరించారు. ఇప్పుడు మాత్రం నూటికి 90 మంది ఆహార సూత్రాల విషయంలో అలసత్వం వహిస్తున్నారు.

ఎక్కడ కూర్చుంటున్నాం...

- తినడంలో క్రమశిక్షణ చాలా అవసరం.
- ప్రస్తుతం ఎక్కువ మంది.. ఫోన్, టీవీ, ల్యాప్‌టాప్ చూస్తూ, వేరే పని చేసుకుంటూ తింటున్నారు.
- ఆదరాబాదరాగా లాగించడం ఏమాత్రం మంచిది కాదు. ఆహారాన్ని ప్రశాంతంగా, ఆస్వాదిస్తూ ఆరగించాలి.
- పూర్వం నేల మీద కూర్చొని తినే వాళ్లు... తర్వాత పీట, ఆ తర్వాత డైనింగ్ టేబుల్, ఇప్పుడు నుంచొని తినడానికి అలవాటుపడ్డాం. ఇది అనారోగ్యానికి హేతువు.
- నేల మీద కూర్చున్నప్పుడు ముద్ద నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగుతాం. దీంతో పొట్టపై కొంత ఒత్తిడి పడి తిన్నది సరిపోయిందా లేదా అనేది శరీరం చెప్పేస్తుంది.
- బాసింపట్టు వేసుకోవడం వల్ల కాళ్లపై ఒత్తిడి పడి పొట్టకు రక్త సరఫరా పెరుగుతుంది. జీర్ణశక్తి మెరుగవుతుంది.

పొట్టను నింపేయొద్దు!

- జీర్ణాశయాన్ని మూడు భాగాలుగా భావించి రెండు భాగాలే ఆహారం తీసుకోవాలి. మిగతాది ఖాళీగా ఉంచాలి
- చాలా మంది భోజనం చేసిన వెంటనే మళ్లీ ఏదో ఒక చిరుతిండి తింటారు. ఇది ఉడికే అన్నంలో బియ్యం వేయడం లాంటిదే.
- కొందరు అన్నం పూర్తిగా తిన్నాక ఒకేసారి నీళ్లు తాగుతుంటారు. దానికన్నా భోజనం చేసేటప్పుడు కొద్దికొద్దిగా నీళ్లు తాగడం మేలు చేస్తుంది.
- 3–4 గంటల విరామం తర్వాతే మళ్లీ ఏదో ఒకటి తినాలి.
- రాత్రి భోజనాన్ని వీలైనంత త్వరగా ముగించాలి.
- సమయానికి ఆకలి, దాహం, రుచి లేని తేన్పులు రావటం, మల విసర్జన సాఫీగా కావడం..ఈ లక్షణాలన్నీ ఆహారం సరిగా జీర్ణమవుతోందనడానికి సూచనలు.

గుటుక్కుమనిపించొద్దు...

- ముద్ద పెట్టుకోగానే చాలా మంది గుటుక్కున మింగుతారు.
- అలా కాకుండా కనీసం 15 నుంచి 20 సార్లు నమిలి మింగాలి.
- లెక్క పెట్టుకోలేమనుకుంటే... ఆహారం ద్రవరూపంలోకి మారే దాకా నమలాలి. ఇలా చేస్తే సగం నోట్లోనే జీర్ణమయ్యి పొట్ట మీద భారం తగ్గుతుంది.
- సరిగ్గా నమలకపోవడం వల్ల తిన్నది జీర్ణంకావడానికి చాలా సమయం పడుతుంది.
- కచ్చాపచ్చాగా నమిలిన ఆహారం ఎక్కువ సేపు కడుపులో ఉండటంతో పులి తేన్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి.

మీ ప్లేట్‌లో ఏముంది?

- కంచాన్ని నాలుగు భాగాలు చేసుకోవాలి. 50 శాతం కూరగాయలు, ఆకుకూరలు, సలాడ్‌లు ఉండాలి. మిగతా 25 శాతం ప్రొటీన్, మరో పావువంతు కార్బోహైడ్రేట్లు ఉండేలా చూసుకోవాలి. దీన్నే హెల్దీ ప్లేట్ అంటాం.
- మనలో ఎక్కువ మంది పెద్ద ప్లేట్‌లో అన్నం పెట్టుకుని ఏదో ఓ మూల కొంచెం కూర వేసుకుంటాం. అలా కాకుండా ఈసారి నుంచి ప్లేట్‌లో ముందు కూర వడ్డించుకోండి. అందులో సగం అన్నం పెట్టుకొని తినండి. దీని వల్ల కార్బోహైడ్రేట్లు తగ్గి పీచు శాతం పెరుగుతుంది.

–వినీత మామిళ్ల, పోషకాహార నిపుణురాలు

- ఈనాడు, అమరావతి

అబ్బ.. ఏం పెరిగాయి!

చూడగానే ఈ చెట్లు భవనాన్ని దాటి పెరిగాయనిపిస్తోంది కదూ! కానీ ఇవి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కాకతీయ ప్రాసెస్ భవనం పై అంతస్తుపై ఉన్న టెర్రస్ గార్డెన్‌లోనివి. సాధారణంగా మిద్దెపై పది అడుగుల వరకు ఎత్తున్న చెట్లు పెంచుతుంటారు. ఇక్కడ మాత్రం కాండం సన్నగా ఉండి ఏకంగా 80-100 అడుగుల ఎత్తు పెరిగే అరికా కాలేయ అనే ఫిలిప్పీన్స్‌కు చెందిన తాటిజాతి(పామ్ వర్గం) చెట్లను, ఆస్ట్రేలియాకు చెందిన ఫాక్స్ టెయిల్ తాటిచెట్లను ఏర్పాటు చేశారు. ఇక్కడ వంతెన పైనుంచి వెళ్లేవారు వీటిని చూసి మిద్దెపై ఇంత పెద్ద చెట్లా అని ఆశ్చర్యపోతున్నారు. -ఈనాడు, హైదరాబాద్

ఈదే బల్బులు!

విద్యుత్ బల్బుల్లా కనిపిస్తున్న ఈ చిరు జీవులను సముద్ర కప్పలుగా మత్స్యకారులు పిలుస్తారు. తీరానికి దూరంగా చాలా లోతున సంచరించే ఇవి.. ఆహార అన్వేషణ పైకి వచ్చినప్పుడు వలల్లో పడతాయి. ఇటీవల రుషికొండ తీరంలో మత్స్యకారుల వలకు ఈ జీవులు చిక్కాయి. వీటిపై ఏవైనా పెద్ద జీవులు దాడికి యత్నించినా లేదా వలల్లో చిక్కినా భయాందోళనకు గురై బెలూన్ల తరహాలో ఇలా ఉబ్బుతాయని వారు వివరించారు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం (సాగర్‌నగర్)

గిత్తల్లో మొనగాడు!

పొట్టిగా.. దిట్టంగా కనిపిస్తున్న ఈ పుంగనూరు గిత్తను చెన్నైకి చెందిన జాతీయ పాడి అభివృద్ధి సంస్థ(ఎన్‌డీడీబీ) రూ.3 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ గిత్త వీర్యం చాలా నాణ్యమైనదని తేలడంతో ఇంత డబ్బు వెచ్చించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం సమనసకు చెందిన మంచిగంటి మహేష్ ఏడాది క్రితమే రూ.లక్ష పెట్టి కొని, దానికి రావణ్ అని పేరు పెట్టి పెంచుకుంటున్నారు. ఇదే క్రమంలో మంచి పుంగనూరు గిత్తల గురించి ఆరా తీస్తున్న చెన్నై ఎన్‌డీడీబీ ప్రతినిధుల దృష్టిలో ఇది పడింది. వెంటనే దాని వీర్యాన్ని సేకరించి, పరీక్షించి.. కొనుగోలు చేసి గురువారం తమ వెంట తీసుకెళ్లారు. గిత్త వయసు నాలుగేళ్లు.

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పోస్టర్ @ రూ.35 కోట్లు

స్టార్ వార్స్ సినిమాను 50 ఏళ్ల క్రితం ప్రపంచానికి పరిచయం చేసిన పెయింటింగ్ వేలంలో దాదాపు రూ.35.2 కోట్లకు అమ్ముడుపోయింది. గురువారం డాలస్‌లో ఈ వేలం జరిగింది. సినిమా పోస్టర్ డిజైనర్ టామ్ జంగ్ ఈ పెయింటింగ్‌ను వేశారు. వేలంలో దీన్ని కొన్న వారు తమ వివరాలను వెల్లడించలేదు. -వాషింగ్టన్

కోరింగలో కొత్తందాలు!

అంతరించిపోతున్న పక్షి జాతుల్లో ఇండియన్ స్కిమ్మర్ ఒకటి. జలావరణపై తక్కువ ఎత్తులో ఎగురుతూ కింది దవడతో నీటిని చీల్చుకుంటూ చేపలను వేటాడటం వీటి ప్రత్యేకత. మధ్యప్రదేశ్‌లోని చంబల్, ఒడిశాలోని మహానది పరిసరాల్లో సంతానోత్పత్తి కోసం స్థావరాలు ఏర్పాటు చేసుకుంటాయి. శీతాకాలంలో ఆహారం కోసం తెలుగు రాష్ట్రాల్లోని తీరప్రాంత నదీ ముఖద్వారాల వద్దకు వస్తాయి. కాకినాడ జిల్లా కోరింగ అభయారణ్యం, బీచ్ అంబే ద్వార్ కోనసీమ జిల్లాలోని భైరవపాలెం ప్రాంతాల్లో కొన్ని రోజులుగా కనువిందు చేస్తున్నాయి. చాకు లాంటి రెక్కలతో, ఎర్రటి పసుపు ముక్కుతో గుంపులుగా వేట సాగిస్తున్నాయి. ఇసుకలో గూళ్లు కట్టుకొని, సేదదీరుతున్నాయి. వీటిని వేటాడడం నేరమని డీఎఫ్‌వో రామచంద్రరావు చెప్పారు.

– ఈనాడు, కాకినాడ

కొత్త జిల్లాపై అనుచిత వ్యాఖ్యలు తగవు

మాట్లాడుతున్న ఎస్సీసెల్ నాయకుడు జాన్ డేవిడ్

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటు కానున్న మార్కాపురం జిల్లాపై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని తెదేపా నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు బి.జాన్‌డేవిడ్ అన్నారు. గురువారం ఎస్సీసెల్ నాయకులతో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లా ఏర్పాటుపై నోరు మెదపలేని వ్యక్తి.. నేడు కొత్త జిల్లాపై వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఎస్సీ సెల్ నాయకులు పి.ఏసుదాసు, ఎన్.శేఖర్, డి.శ్రావణ్‌కుమార్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దర్శిని కలపాలంటూ..

మార్కాపురం పట్టణం: మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కలపాలంటూ మేధావులు, విద్యావంతుల ఆధ్వర్యంలో వినూత్న నిరసనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి, సాయిబాబా మందిరం తదితర ఆలయాల వద్ద వినతిపత్రాలు ఉంచి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం అయిదు నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మేధావుల సంఘం నాయకులు ఏ.వీరారెడ్డి, ఓ.మల్లిక్, చెన్నయ్య పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలి


శివశంకరాచారిని సన్మానిస్తున్న జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నపల్లి శ్రీనివాసాచారి కోరారు. పెద్దదోర్నాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ముత్తలూరి శివశంకరాచారిని శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయులు, అద్దంకి అధ్యక్షుడు బ్రహ్మానందం, ఉద్యోగ సంఘం కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షల వ్యక్తిగత బీమా చెక్కు అందజేత

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఖాతాదారు బి.పద్మ ఇటీవల రహదారి ప్రమాదంలో మరణించారు. ఆమెకు వ్యక్తిగత ప్రమాద బీమా కింద మంజూరైన రూ.20లక్షల చెక్కును గురువారం బ్యాంక్ సిబ్బంది బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కందుకూరు రీజనల్ మేనేజర్ అప్పలరాజు మాట్లాడుతూ.. స్టేట్ బ్యాంక్ అమలు చేస్తోన్న వ్యక్తిగత ప్రమాదబీమాను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ జక్కుల సుధాకర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు ఎరువుల దుకాణాలను గిద్దలూరు ఏడీఏ కె.రాజా ఆధ్వర్యంలో గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎరువుల లైసెన్సుకు సంబంధించి 'ఓ' ఫారం లేకపోవడంతో రూ.4,87,003 విలువ కలిగిన 27.825 టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపివేసినట్లు ఏవో బి.సంగమేశ్వరరెడ్డి తెలిపారు. ఎంఆర్పీకి మించి ఎరువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

కంభం: అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి షేక్ మహమ్మద్ అన్నారు. పట్టణంలోని నందీశ్వర, సాయి విఘ్నేశ్వర, కల్యాణి ట్రేడర్స్ ఎరువుల దుకాణాలను గురువారం ఆయన తనిఖీ చేసి నమూనాలు సేకరించారు. నాణ్యత పరీక్షించేందుకు ల్యాబ్‌కు పంపించనున్నట్లు తెలిపారు. పలు రకాల దస్త్రాలు పరిశీలించారు.

మోగని నీటి గంట.. ఆరోగ్యానికి తంటా

☛ బడుల్లో అమలేదీ ?

ప్రతి ఒక్కరూ రోజూ తగినంత నీరు తాగాలి. అలా తాగకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముంది. పాఠశాల స్థాయిలో చదివే విద్యార్థులు తగినంత నీరు తాగడం లేదని, దాంతో చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారని పలు సర్వేలు తేల్చిచెప్పాయి. దీంతో విద్యార్థులకు అవసరమైన మేర నీరు తాగేలా చూసేందుకు బడుల్లో నీటి గంటలను ఏర్పాటు చేసింది. ఇది ఆరంభంలో అమలైనా ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో భావి పౌరులు అనారోగ్యం బారిన పడే ప్రమాదముంది. - న్యూస్‌టుడే, కంభం

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నీరు అందుబాటులో లేకుండానే భోజనం చేస్తున్న విద్యార్థులు

పశ్చిమ ప్రాంతంలోని పలు పాఠశాలల్లో బడి గంట కార్యక్రమం అమలుకావడంలేదు. అధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణం. వైకాపా సర్కారు బడులకు అందజేసిన ఆర్వో ప్లాంట్లు మూలకు చేరాయి. దీంతో విద్యార్థులు నీటి సీసాలను ఇళ్ల నుంచి తెచ్చుకోవాల్సి వస్తోంది. మరికొన్నిచోట్ల ఉపాధ్యాయులు, దాతలు బబుల్స్‌లో నీరు రప్పించి దాహార్తి తీరుస్తున్నారు. చాలా బడుల్లో మంచినీరు అందుబాటులో లేకపోవడం ఆవేదన కలిగిస్తోంది. గిద్దలూరు నియోజక వర్గం పరిధిలోని ఆరు మండలాల్లో సుమారు 40 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గిద్దలూరు మండల పరిధిలో 118 పాఠశాలల్లో 13,953, కంభం పరిధిలో 61 పాఠశాలల్లో 10,480 చదువుకుంటున్నారు. వారు తగినంత మోతాదులో నిర్ణీత సమయం ప్రకారం నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. పాఠశాల సమయంలో ఉదయం, మధ్యాహ్నం, స్వల్ప విరామ సమయాల్లో తాగేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్నం 1.40 నుంచి 1.50 మధ్య తప్పకుండా నీరు తాగేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈ నెల 8న తాజాగా ఉత్తర్వులిచ్చారు. ఉపాధ్యాయులు, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. అన్ని పాఠశాలల్లోనూ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంఈవో-2 శ్రీనివాసులు తెలిపారు.

వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు

పశువుల మందు పంపిణీ చేస్తున్న పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు చిన్న బాలునాయక్ తదితరులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మూగజీవాలు వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ చిన్నబాలునాయక్ పశు పోషకులకు సూచించారు. చిన్నదోర్నాలలో గురువారం పశువైద్య శిబిరం జరిగింది. మారిన వాతావరణ పరిస్థితుల్లో పశువులకు సంక్రమించే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. దూడల పెంపకం, పాల దిగుబడి పెంచుకునే విధానాన్ని తెలిపారు. పశువులను పరిశీలించి దూడల్లో నట్టల నివారణకు, గర్భకోశ వ్యాధులు, ఇతర వ్యాధులకు అవసరమైన మందులను పశుపోషకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యుడు ఫణీంద్ర కుమార్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ జి.రమణారెడ్డి పాల్గొన్నారు.

ముసి పనుల పరిశీలన

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి మండలం ఉప్పలపాడు ముసి సప్లైఛానల్‌లో పూడికతీత పనులను తహసీల్దార్ కృష్ణారెడ్డి పరిశీలించారు. తమ భూముల్లో మట్టిని సైతం తొలగిస్తున్నారని స్థానికులిచ్చిన ఫిర్యాదును పరిశీలించినట్లు చెప్పారు. ప్రైవేటు భూముల్లో మట్టి తొలగించి, వారి దారికి ఆటంకం కలిగించేలా వ్యవహరించవద్దని ఇరిగేషన్ అధికారులను సూచించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

యర్రగొండపాలెం పట్టణం: పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ ఏసు క్రీస్తు ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ కృపాసత్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాస్టర్ విజయభాస్కర్ క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కోసి స్టార్‌ను ఆవిష్కరించారు. అనంతరం పేదలు, వితంతువులు, దివ్యాంగులు, పాస్టర్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దైవ సందేశకులు సుందరరాజు, ఎం.ఐ.ప్రసాద్, ఎంఈవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పూసలపాడులో జల సురక్ష

బేస్తవారపేట: జల సురక్షలో భాగంగా గురువారం పూసలపాడులో పలు రక్షిత తాగు నీటి పథకాలను పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించారు. ఆయా పథకాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చిమొక్కలను శుభ్రం చేయించారు. అనంతరం స్థానిక సచివాలయాన్ని తనిఖీ చేసి పలు దస్త్రాలను పరిశీలించారు. ఎంపీడీవో రంగనాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తావు నాయక్ పర్యవేక్షించారు.

ప్రమాదకర మలుపు.. పట్టని చిల్లచెట్ల తొలగింపు

జనం మాట

మార్కాపురం - ఒంగోలు వైపు వెళ్లే జాతీయ రహదారి 565పై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రాయవరం దాటాక ఓ మలుపు వద్ద రోడ్డుకిరువైపులా పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించడం లేదు. ఇక్కడ తరచూ దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. హైవే అధికారులు జంగిల్ క్లియరెన్స్ చేపట్టడంతో పాటు సూచికలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రకృతి సాగుపై రైతులకు అవగాహన

కంభం, న్యూస్‌టుడే : ప్రకృతి సాగుపై రైతుల్లో అవగాహన పెంచాలని ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు వెలుగొండయ్య, విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక బోర్డు స్కూల్ సమీపంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం ట్రైనీ ఐసీఆర్పీలకు డిజిటల్ ఉర్వి యాప్‌పై శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయాన్ని పెంచేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిజిటల్ మాస్టర్ ట్రైనర్ రాజారెడ్డి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

స్వామి కల్యాణానికి పేర్ల నమోదు

రాచర్ల, న్యూస్‌టుడే : ప్రసిద్ధి చెందిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి కల్యాణంలో పాల్గొనాలనుకునే దంపతులు పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ ఈవో ఎం.నాగయ్య ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా రెండో శనివారం మాస కల్యాణం జరుగుతుందని చెప్పారు.

భాషపై పట్టు సాధించడం అవసరం

మాట్లాడుతున్న ఎంఈవో అబ్దుల్ సత్తార్

కంభం, న్యూస్‌టుడే : విద్యార్థులందరూ ప్రాథమిక దశలోనే భాషపై పట్టు, గణితంపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు దిశానిర్దేశం చేయాలని ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు అన్నారు. స్థానిక వాసవీ విద్యానికేతన్‌లో గురువారం వివిధ అంశాల అమలుపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలపై అవగాహన పెంచాలన్నారు. చదవడం, రాయడం వంటి కనీస సామర్థ్యాలు తప్పక వచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గని వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రిసోర్సు పర్సన్లు ఎం.రమేష్, ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కంభం, న్యూస్‌టుడే : రావిపాడు ఉన్నత పాఠశాలను ఎంపీడీవో వీరభద్రాచారి గురువారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు.

సీఐటీయూ మహాసభలను ఫలప్రదం చేయండి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: విశాఖలో 30 తేదీ నుంచి ఆరు రోజుల పాటు జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రఫి కోరారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో మహాసభల గోడ పత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సంఘం నాయకురాలు ముంతాజ్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

దుప్పట్లు అందిస్తున్న అవోపా సభ్యులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బీసీ వెల్ఫేర్ వసతి గృహాల్లో ఇంటర్, డిగ్రీ, బీఫార్మసీ, బీటెక్ చదువుతున్న పేద విద్యార్థులకు గురువారం ఆర్య వైశ్య యంగ్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు తమ కష్టాలను తెలుసుకుని చదువులో రాణించాలన్నారు. కార్యక్రమంలో అవోపా సభ్యులు సి.లక్ష్మణరావు, ఎస్.వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రామశేఖర్ పాల్గొన్నారు.

(c) eenadu

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

530 పొగాకు బేళ్ల తిరస్కరణ

కొండపి గ్రామీణం: కొండపి వేలం కేంద్రంలో గురువారం 530 పొగాకు బేళ్లను తిరస్కరించినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని అయ్యప్పరాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్ద కండ్లగుంట, గుర్రపడియా, కె.అగ్రహారం, చతుకుపాడు, మూగచింతల, రామచంద్రాపురం, కట్టవారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు 1,103 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 573 కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.306, కనిష్ఠ ధర రూ.50 పలికిందన్నారు.

తెల్లరాయి తవ్వకాలకు లీజు గడువు పొడిగింపు

కనిగిరి: మండలంలోని తక్కెళ్లపాడు పరిధిలోని 16.187 హెక్టార్ల భూమిని తెల్ల రాయి తవ్వకాలకు 2038 సంవత్సరం వరకు కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ అనుమతుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం లీజుకు గడువును పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

నేడు సర్వసభ్య సమావేశం

దొనకొండ: దొనకొండ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఉషారాణి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో వసంతరావు నాయక్ చెప్పారు. మండలంలోని సమస్యలపై తీర్మానాలు చేసి నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తామని, తప్పకుండా ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?:జరుగుమల్లి మండలం చింతలపాలెంలోని కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తుంది. దోమలు విపరీతంగా పెరిగి రాత్రివేళ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. –నారాయణ, స్థానికుడు

✓:సర్పంచితో చర్చించి త్వరలో కాలువల్లో పూడిక తీయిస్తాం. –మౌనిక, పంచాయతీ కార్యదర్శి

?: పీసీపల్లి మండలం తలకొండపాడు ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నాం. విషపురుగులు సంచరిస్తున్నాయి. –కాలనీవాసి

✓: రెండు రోజుల్లో వేయిస్తాం. –తిరుపతమ్మ, సర్పంచి

?: మండల కేంద్రం హెచ్ఎంపాడులో తడి, పొడి చెత్త సేకరించేందుకు పారిశుద్ధ్య కార్మికులు రావడం లేదు. దీంతో ఎక్కడిచెత్త అక్కడే పేరుకుపోతుంది. – వై.వెంకటకొండారెడ్డి, మాజీ సర్పంచి

✓: పారిశుద్ధ్య కార్మికులు పనులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం. ఈ మేరకు ఆదేశాలిస్తాం. –రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో

?:మర్రిపూడి పంచాయతీలోని పడమర బజారు మహాలక్ష్మీ అరుగు సమీపంలో చెత్తాచెదారం పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీనివల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దుర్వాసన సైతం వస్తోంది. వెంటనే శుభ్రం చేయించాలి. –శ్రీనివాసులు, మర్రిపూడి

✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి వెంటనే చెత్తను తొలగిస్తాం. –బీవీ.నాయుడు, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, జరుగుమల్లి, పీసీపల్లి, హనుమంతునిపాడు, మర్రిపూడి

జువ్విగుంట నుంచి శివరాయునిపేటకు వెళ్లే రోడ్డు

శివరాయునిపేట రహదారికి మహర్దశ

మర్రిపూడి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మండలంలోని జువ్విగుంట నుంచి చిమట మీదుగా శివరాయునిపేట వెళ్లే సుమారు 10.60 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి సుమారు రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు ఏఈ హనుమంతరావు తెలిపారు. జువ్విగుంట, రావెళ్లవారిపాలెం, చిమట తదితర గ్రామాల ప్రజలకు ఉపయోగపడే మీదుగా ఒంగోలు రహదారికి చేరేందుకు అనువుగా ఉంటుంది. దశాబ్దాల క్రితం ఇలా తారురోడ్డు నిర్మించారు. కొన్నేళ్లుగా మరమ్మతులు చేయించక పోవడంతో గోతులమయంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా చిమట నుంచి పలు రహదారి మధ్యలో ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ఏడాది క్రితం కూలిపోయింది. దీంతో వ్యవసాయ పనుల సమయంలో వరిగడ్డి ట్రాక్టర్లు, లారీల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం రహదారి అభివృద్ధికి నిధులు కేటాయించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్క్రబ్ టైఫస్‌పై జాగ్రత్త

తాళ్లూరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం స్క్రబ్ టైఫస్ వ్యాధి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని, జన సంచారం నుంచి పొలాలకు వెళ్లరాదని, ఇళ్లవద్ద కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కె.మౌనిక ఆధ్వర్యంలో గురువారం వెలుగువారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఆ వ్యాధిపై పిల్లలకు అవగాహన కల్పించారు. జ్వరం సోకిన వెంటనే తగ్గకపోతే త్వరితగతిని ప్రభుత్వాసుపత్రులకు తరలి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

పశువుల్లో వ్యాధుల నివారణపై అవగాహన

సి.ఎస్.పురం: పశువుల్లో వచ్చే వ్యాధుల నివారణపై పోషకులు అవగాహన కలిగి ఉండాలని సి.ఎస్.పురం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ ఆర్.రమేష్ సూచించారు. మండలంలోని ముండ్లపాడులో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల మిషన్ ఆర్థిక సౌజన్యంతో పశువుల్లో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం గురువారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. 103 పశువులకు గర్భకోశ, ఇతర చికిత్సలను పశువైద్యాధికారులు చేశారు. రైతులకు మినరల్ మిక్చర్, ఇతర మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి, హనుమంతునిపాడు ఏడీలు జి.శ్రీనివాసులురెడ్డి, పీవీఆర్.నరేందర్ రెడ్డి, పశువైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీ రమేష్

ప్రయాణ ప్రాంగణం.. కళా విహీనం

దర్శి ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యల మోత

న్యూస్‌టుడే, దర్శి

నియోజకవర్గ కేంద్రంతోపాటు గ్రేడ్-2 మున్సిపాలిటీ అయిన దర్శిలో దాదాపు 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన బస్టాండ్ కనీస వసతులు లేక అధ్వానంగా మారింది. దీని నిర్వహణ పొదిలి డిపో అధికారుల పర్యవేక్షణలో ఉండటంతో ఇక్కడి సమస్యలను పట్టించుకునే నాథుడే కరవయ్యారు. కొత్త జిల్లా మార్కాపురం ఏర్పాటు కానుండటంతో పొదిలి డిపో ఆ జిల్లా పరిధిలోకి వెళ్లనుంది. అందువల్ల దర్శిలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేస్తే కనీస సౌకర్యాలు సమకూరుతాయని ప్రజలు భావిస్తున్నారు. నిత్యం వేల సంఖ్యలో ప్రజలు నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం దర్శికి రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం బెంగళూరు, విజయవాడ, హైదరాబాద్, గుంటూరు వంటి దూర ప్రాంతాలకు పట్టణం నుంచి బస్సులు తిరుగుతున్నాయి. ప్రయాణికుల నుంచి ఆదాయం పొందుతున్న ఆర్టీసీ యాజమాన్యం వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించటంలో విఫలమవుతుంది. బస్టాండులో సౌకర్యాల లేక బస్సులు ఎక్కాల్సిన ప్రయాణికుల్లో అధిక శాతం స్థానిక గడియార స్తంభం కూడలికి చేరుకుని ఎక్కుతూ సాగిస్తున్నారు.

దర్శి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు

ప్రజాప్రతినిధులు పట్టించుకోక..

వైకాపా ప్రభుత్వంలో బస్టాండు గురించి ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోలేదు. విమర్శలు వచ్చిన సమయంలో మాత్రం దీనిని సందర్శించి హడావుడి చేసిన నాటి ప్రజా ప్రతినిధులు సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులు రాబట్టటంలో విఫలమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ప్రయత్నాలు సాగినా అమలుకు నోచుకోలేదు. ఆర్టీసీ బస్టాండు కోసం గడియారస్తంభం కూడలిలో గత తెదేపా ప్రభుత్వంలో స్థలం కేటాయించారు. కోర్టు కేసులతో బస్టాండ్ ఏర్పాటు చేయలేని పరిస్థితి. దీనిపై పొదిలి ఆర్టీసీ డీఎంను వివరణ కోరగా.. స్వచ్ఛంద సంస్థ సహకారంతో తాగునీటి ఏర్పాటు చేశామని, టాయిలెట్ల పనులు చేస్తున్నట్లు, ఇతర సమస్యలను ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లి చర్యలకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.

అధ్వానంగా మరుగుదొడ్లు.. ప్రయాణికుల అవస్థలు..

తాగునీటి కుళాయిలు ఉన్నా నీరు రాదు. మూత్రశాలలు నిరుపయోగంగా ఉన్నా వినియోగించడానికి పనికిరావు. ప్రారంభంలో కేటాయించిన కుర్చీలు ఇతర బస్టాండ్లకు తరలించడంతో కేవలం పది మాత్రమే మిగిలాయి. ఎక్కువ మంది ప్రయాణికులు వస్తే నిల్చొని ఉండాల్సిందే. రాత్రి సమయంలో కాపలాదారుడు కూడా లేక పోవటంతో యాచకులు, ఇతర వ్యక్తులు నిద్రించటానికి బెంచీలు వినియోగిస్తున్నారు. సమీపంలో మద్యం దుకాణం ఉండటం బస్టాండు చుట్టూ ప్రహరీ లేకపోవటంతో రాత్రిపూట మందుబాబులకు నిలయంగా మారింది. పరిసరాల్లో మందు సీసాలు, గ్లాసులు కనిపిస్తున్నాయి. ఇక్కడ నుంచి నిత్యం బస్సుల్లో ప్రయాణికులను చేరవేయడంతో పాటు లగేజీని కూడా రవాణా చేస్తున్నారు. దీనికి సంబంధించి కచ్చితమైన సమాచారం లేక ఈ ఆదాయం కూడా సక్రమంగా రాని పరిస్థితి.

వినియోగించేందుకు వీల్లేని స్థితిలో మరుగుదొడ్డు

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-2 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **Rachuri Sudhanjali, W/o Venkatarao,** R/o DavaGuduru, Jarugumalli Mandal, Prakasam District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the . property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District Registration, Ongole Sub Registration, Ongole Municipal Corporation, Pernamitta Grama Pachayat and Village, Sy.No. 154, an extent of Ac. 33.25 Cents, Sub divided as Sy.No. 154/6 an extent of Ac. 2.77 Cents as per plan Western side of Plot No.5 covering an extent of 1909 Sq.Feet or 26 gadies 37 Sq.feet or 212 1/9 Sq.yards or 177.40 Sq.meters of vacant site bounded by **East :** Site in plot no.5 belongs to executants-65 feet. **South :** 30 feet wide road- 29.4 1/2 feet. **West :** 25 feet wide road - 65 feet. **North :** Site of Komanduri Ammayamma @Venkata Lakshmi -29.4 1/2 feet.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

సైబర్ నేరాలపై అప్రమత్తం చేయండి

వెలిగండ్ల, న్యూస్‌టుడే: ప్రజా సేవలో పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచించారు. గురువారం వెలిగండ్ల పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎస్సై కృష్ణపావని, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

ఆలయాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోండి..

పీసీపల్లి: ఇటీవల దేవాలయాల్లో దొంగతనాలు చోటుచేసుకుంటున్నందున ఆలయాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై జి.కోటయ్య సూచించారు. మండలంలోని పెదఇర్లపాడులో ఆలయ కమిటీలు, గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. హుండీల్లో ఉన్న నగదను బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని, విగ్రహాలకు ఉన్న నగలను కమిటీ సభ్యుల వద్ద ఉంచి పండగలు, ఉత్సవాల సమయంలో మాత్రమే స్వామివార్ల అలంకరణకు ఉపయోగించాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

మిరపలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మిరపలో రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యాన పరిశోధన కేంద్రం హెడ్, శాస్త్రవేత్త, ఎం.రవీంద్రబాబు సూచించారు. మండలంలోని ఉమామహేశ్వపురంలో గురువారం మిరప పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిరపలో తామర పురుగు అధికంగా ఉందని, తీసుకోవాల్సిన నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త రవీంద్రబాబు

భక్తుల కోలాట ప్రదర్శన

వైభవంగా గ్రామోత్సవం

కురిచేడు, న్యూస్‌టుడే: మండలంలోని దేకనకొండ గ్రామ సమీపంలో కొండ దిగువభాగాన వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శాంతి కల్యాణం జరిగి పదహారు రోజులైన సందర్భంగా గురువారం రాత్రి ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్‌పై గ్రామోత్సవం నిర్వహించారు. రామాలయం నుంచి ప్రారంభించి ప్రధాన వీధుల్లో భక్తులు పాటలు పాడుతూ, కోలాటం చేస్తూ వేడుకలో పాల్గొన్నారు. భక్తులు టెంకాయలు కొట్టి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my clint M/s Shriram Finance Ltd., Ongole-I Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant Palaparthi Koteswara Rao S/o Guravaiah, R/o Ulijipeta, Perala, Chirala Municipal, Bapatla District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Bapatla District Registration, Chirala Sub Registration, Chirala Municipal, Perala Village, Old Municipal Ward No.2, New Municipal Ward No.4, Block No.1., T.S.No. 6/1 Part, Sy.No. 125/1, Near Door No. 4-22-109, an extent of 121 sq.yards or 100 sq.meters of vacant site bounded by **East:** 12 feet wide Road -24 feet, **South:** Site sold to Palaparthi Nageswara Rao -44.09 feet, **West:** Remaining site of executants - 24.04 feet, **North:** Remaining site of executants - 44.09 feet.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

తాగునీరు.. నేలపాలు

ముండ్లమూరు మండలం వేంపాడులో విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేసేందుకు గురువారం యంత్రం ద్వారా గుంత తీశారు. ఆ ప్రాంతంలో ఎన్ఏపీ పైపులైన్ ఉండడంతో అది పగిలిపోయింది. దీంతో నీరు వృథాగా పోతుంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటి సరఫరా నిలిపివేశారు. దీనివల్ల శంకరాపురం, నూజెళ్లపల్లి, సుంకరవారిపాలెం, భట్లపల్లి గ్రామాలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబు మాట్లాడుతూ.. వెంటనే పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

-న్యూస్‌టుడే, ముండ్లమూరు

అంగన్‌వాడీ కేంద్రం.. పక్కనే అపరిశుభ్రం

కొండపి మండలం నేతివారిపాలెం గ్రామ సచివాలయం పక్కనే అంగన్‌వాడీ కేంద్రం ఉంది. ఇందులో రెండు సెంటర్లు ఉన్నాయి. ముగ్గురు సిబ్బంది, 16 మంది విద్యార్థులు ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పక్కనే మురుగు నీరు నిలిచిపోతుంది. దీంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో దుర్వాసన వెదజల్లుతుంది. ఈ విషయమై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విక్టోరియా రాణిని వివరణ కోరగా రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్నారు. -న్యూస్‌టుడే, కొండపి గ్రామీణం

తరగతి గది.. పిల్లర్ల వరకే వచ్చింది!

మర్రిపూడి మండలం కూచిపూడి ప్రాథమికోన్నత పాఠశాలను ఏడేళ్ల క్రితం జడ్పీ ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించారు. అప్పటి నుంచి నాలుగు గదులు, వరండా, ఆరు బయటే విద్యార్థులు అవస్థలు పడుతూ చదువులు సాగిస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో భవనాల నిర్మాణానికి సుమారు రూ.కోటి కేటాయించారు. రూ. 20 లక్షలతో గదుల నిర్మాణాలకు పిల్లర్లు వేశారు. అనంతరం నిధుల లేమితో మధ్యలోనే పనులు నిలిపివేశారు. దీనిపై ఎంఈవో రంగయ్య మాట్లాడుతూ.. మంత్రి స్వామి చొరవతో నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. -న్యూస్‌టుడే, మర్రిపూడి

నీళ్లు రావడం లేదని నిరసన

కనిగిరి పట్టణంలోని ఆరో సచివాలయం ఎదుట పాతూరు పదో వార్డు మహిళలు గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. వార్డు పరిధిలో వంద వరకు కుటుంబాలున్నాయని, బోరు పనిచేయడం లేదన్నారు. కుళాయిలకు నీరందించే పైపులైన్లు పూర్తిగా తుప్పుపట్టి లీకు అవుతున్నాయన్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికార్లకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. సచివాలయ సిబ్బంది జోక్యం చేసుకుని.. మున్సిపల్ అధికారులతో మాట్లాడి నీరు సరఫరా అయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడంతో అక్కడ నుంచి వెళ్లి పోయారు. -న్యూస్‌టుడే, కనిగిరి

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-1 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant Jayavarapu Amrutha, W/o Rakesh Reddy, R/o. Flat No.103, Sai Maharaj Villas, Bhagyanagar 4th line, Ongole, Prakasam District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the . property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District Registration, Ongole Sub Registration, Ongole Municipal Corporation, Mukthinuthalapadu Village, Sy.No. 83/1A, out of an extent of Ac.1.60 cents, as per plan Plot No.49, 50, 51 covering total extent of 145.43 gadies in it an extent of 7551 sq.feet or 104 gadies 63 sq.feet or 839 sq.yards or 701.40 sq.meters of vacant site, bounded by **East :** Site of Bodapati Sreenivasarao - 97.3feet **South :** Site of Bodapati Venkateswarlu and others-77.2feet **West :** 30feet wide road besides site in Plot Nos.46,47,48 - 97.5feet **North :** To some extent of 30feet wide road, To some extent of site in Plot No.52 -78feet.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన ముండ్లమూరులోని అద్దంకి- దర్శి ప్రధాన రహదారిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తమ్మలూరు గ్రామానికి చెందిన దాసరి కోటయ్య, వేములబండ గ్రామానికి చెందిన పాలెపోగు సర్జనరావులు పసుపుగల్లు వైపు నుంచి ముండ్లమూరు ద్విచక్రవాహనంపై వస్తున్నారు. ఇదే మార్గంలో దర్శి మండలం చందలూరు గ్రామానికి చెందిన మధు, మరో వ్యక్తి ద్విచక్రవాహనంపై అద్దంకి వెళుతున్నారు. ఈ క్రమంలో మండల పరిషత్ కార్యాలయ సమీపంలోకి వచ్చే సరికి ఒకదాని వెనుక ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో కోటయ్య, సర్జనరావు, మధులకు గాయాలు కావడంతో 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం దర్శిలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

నీటి కాలుష్య నివారణ అందరి బాధ్యత

ముండ్లమూరు, న్యూస్‌టుడే: నీటి కాలుష్య నివారణ అందరి బాధ్యతని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు అన్నారు. ముండ్లమూరు, వేంపాడు గ్రామాల్లో జల సురక్ష మాసంలో భాగంగా పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ట్యాంకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ట్యాంకులను శుభ్రం చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో చేతి పంపుల నుంచి నీటిని సేకరించి పరీక్షలకు పంపిస్తామని తెలిపారు. ఎంపీడీవో శ్రీదేవి, డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీటీఏ కార్యాలయం ప్రారంభం

కనిగిరి: పట్టణంలోని వాసవీ కాంప్లెక్స్‌లో గురువారం రాత్రి బీటీఏ ఉపాధ్యాయ సంఘం కనిగిరి జోన్ కార్యాలయాన్ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముసలయ్య ప్రారంభించారు. ఆ సంఘం నాయకులు ఆంథోని, శ్రీనివాసులు, శివకాశయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరిశోధన కేంద్రం సందర్శన

సి.ఎస్.పురం: మండలంలోని శీలంవారిపల్లి కదిరి బాబురావు ఉద్యాన కళాశాలలో మూడో సంవత్సరం ఉద్యాన బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు గురువారం బాపట్లలోని ఉద్యాన విశ్వవిద్యాలయంలోని జీడిమామిడి పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న పరిశోధనలు, మొక్కల పెంపకం గురించి అడిగి తెలుసుకున్నారు.

నర్సరీ వద్ద విద్యార్థులు

ఇంటర్‌లో మెరుగైన ఫలితాలకు కృషి

కనిగిరి, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మెరుగుకు కృషి చేయాలని ఇంటర్మీడియట్ విద్య గుంటూరు జోన్ సంయుక్త సంచాలయకురాలు జె.పద్మ ఆదేశించారు. గురువారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధనాభ్యాసన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అనుసరించి ఎ.బి.సి కేటగిరీలుగా వర్గీకరించి నిర్వహిస్తున్న పరీక్షల విధానం, ఫలితాలను సమీక్షించారు. ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రిన్సిపల్ పి.రమణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉప సర్పంచిగా రవిశంకర్‌రెడ్డి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ సింగరాయకొండ ఉప సర్పంచి షేక్ కరీమూన్ రాజీనామా చేయడంతో గురువారం ఎంపీడీవో జయమణి వార్డు సభ్యుల సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో 10 మంది సభ్యులు వొలేటి రవిశంకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి జయమణి ఆయనకు నియామక పత్రం అందజేయడంతో ఉప సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేశారు. మండల తెదేపా నాయకులు అతడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రమేష్, ఇన్‌ఛార్జి కార్యదర్శి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటిగంగ దేవస్థానం ఈవోగా నారాయణరెడ్డి

తాళ్లూరు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని గుంటిగంగ గంగాభవాని అమ్మవారి ఆలయం ఈవోగా **నర్రా నారాయణరెడ్డి** గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జి.వాసుబాబు కొరిశపాడు గ్రూపు ఆలయాల అధికారిగా బదిలీ అయ్యారు. పొదిలిలో పనిచేస్తున్న నారాయణరెడ్డి ఇక్కడికి వచ్చారు. దీంతో పలువురు పెద్దలు, ఆలయ సిబ్బంది ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. దేవాలయ అభివృద్ధితోపాటు భక్తులందరికీ అవసరమైన సేవలు అందజేస్తామని తెలిపారు. ఆర్పీ ప్రసాద్, పూర్వపు ఈవో జి.వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ **వయస్సు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన. స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

వెలిగండ్ల, సింగరాయకొండ టౌన్, దర్శి రూరల్

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ - సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు: తేది: 13.12.2025, శనివారం ఉదయం 10.30 గం.లకు ఈ కింది చిరునామాలో రాత పరీక్షకు హాజరు కాగలరు. గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

పరీక్షా కేంద్రం:
ఐకిడ్స్ పాఠశాల
నీలకంఠంవారి వీధి, కనిగిరి

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, ఉషోదయ కాంప్లెక్స్, కర్నూలు రోడ్డు, (ఫ్లైఓవర్ సమీపంలో), ఒంగోలు.

విద్యార్థుల భోజనంలో మెనూ తప్పనిసరి

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పుగంగవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, మండల ప్రత్యేకాధికారి ఎ.కుమార్ తనిఖీ చేశారు. అధికారులతో కలిసి విద్యార్థులతోపాటు ఆహార పదార్థాలను తిని నాణ్యతను పరిశీలించారు. అనంతరం నాగంబొట్లపాలెంలో అపరిశుభ్రంగా ఉన్న ఓహెచ్ఎస్ఆర్‌ను పరిశీలించారు. వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వాలీతో మాట్లాడి శుభ్రం చేయించారు. ఎంపీడీవో పి.అజిత, ఎంఈవోలు జి.సుబ్బయ్య, ఎల్.సుధాకరరావు, ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్కే.ప్రసాద్ పాల్గొన్నారు. ● ముండ్లమూరు: వసతి గృహంలో ఉండే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు సూచించారు. గురువారం రాత్రి మారెళ్లలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలతో కలిసి సందర్శించారు. వసతి గృహంలో అన్ని గదులు, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులతో సమస్యలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఉదయం, సాయంత్రం అల్పాహారం, భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీడీవో ఎం.శ్రీదేవి, డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు. ● కొండపి గ్రామీణం: విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదేశించారు. కొండపి గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు.

తూర్పుగంగవరంలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తింటున్న అధికారులు

పిల్లలూ.. మాయాపెట్టె తెలుసా!

న్యూస్‌టుడే, టంగుటూరు

పిల్లలూ.. ఇప్పటి వరకు మీరు రాసుకునే పలకలు, బలపాలు, బొమ్మలున్న చార్టులనే చూసి ఉంటారు కదా.. మరి ఇప్పుడు మీ బడికి కొత్తగా ఒకటి వచ్చింది. అది మీకోసమే మన అధికారులు పంపించారు. దాని పేరే మాయాపెట్టె. దీనినే పజిల్ బాక్సు, ఇంద్రజాల పెట్టె అని కూడా అంటారు. ఇంకా దీని అసలు పేరు ఏంటంటే.. జాదుయీ పిటారా. ఇది ఎందుకో తెలుసా..! మీరు ఇంకా ఎన్నో విషయాలు సులువుగా.. ఆహ్లాదంగా నేర్చుకుకోవడానికే. ఇంకెందుకు ఆలస్యం.. ఈ మయాపెట్టె గురించి తెలుసుకుందామిప్పుడు.

ఆటపాటలతోనే అభ్యసనం సాగేలా..

ప్రాథమిక విద్యను అభ్యసించే మీ లాంటి చిన్నారులంతా ఆటలతోనే పాఠాలు నేర్చుకునేలా.. సాధన చేసేందుకు ప్రైమరీ పాఠశాలలకు జాదుయీ పిటారా (మ్యాజిక్ బాక్స్) కిట్లను అందించారు. వీటిని కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) సహకారంతో రూపొందించారు. ఇప్పటికే జిల్లా సమగ్ర శిక్షా ద్వారా వీటిని అందించేందుకు మండలాల్లోని విద్యాశాఖ కార్యాలయాలకు వచ్చేశాయి. ఇక త్వరలోనే మీ బడికి కూడా వచ్చేస్తాయ్.

మీకు గుర్తుండిపోయేలా..

పిల్లలూ మీలో నైపుణ్యం పెంపొందించేలా, విద్యాభ్యాసంపై మీరు మరింత పట్టు సాధించేలా జాదుయీ పిటారా కిట్లను తయారు చేశారు. వీటిలో బొమ్మలు, ఆటలు, కథలు, పజిల్స్‌ను యానిమేటెడ్ డిజిటల్ పుస్తకాల రూపంలో రూపొందించారు. ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి చదివే 3 నుంచి 8 ఏళ్ల మధ్య మీలాంటి చిన్నారులకు వీటిని అందిస్తారు. కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు మండలంలో 20 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు మాత్రమే వీటిని ప్రస్తుతానికి అందిస్తున్నారు. ఈ మండలంలో ఇలా 13 పాఠశాలలకు అందించేందుకు కావాల్సిన మాయాపెట్టెలను ఎంఈవో కార్యాలయానికి చేర్చారు. వీటిని త్వరలోనే మీ పాఠశాలలకు అందించేలా పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. అందుకోసం ఎదురు చూస్తారుగా.. మరి రోజూ బడికి తప్పకుండా వస్తారు కదూ..!!

టంగుటూరు మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరిన జాదుయీ పిటారా కిట్లు

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

చెరువుల అభివృద్ధికి వినతి

ఒంగోలు నగరం: పెళ్లూరు, వల్లూరు చెరువులను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. యూనివర్సిటీ స్థలంలో సైన్స్ పార్క్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో శంకుస్థాపన చేశారని.. అది సాకారమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీతో ఈ అంశాలు చర్చిస్తామని తెలిపారు.

ఐసీడీఎస్ ఆర్జేడీగా మనోరంజని

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళా, శిశు సంక్షేమశాఖ ఒంగోలు ఆర్జేడీగా బి.మనోరంజని నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఎ.సూర్యకుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరులో ఉన్న ఆమెకు ఇక్కడ పోస్టింగ్ ఇచ్చారు. ఇప్పటివరకు గుంటూరు జేడీ శివజ్యోతి ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు.

16 నుంచి ధనుర్మాసోత్సవాలు

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: ఈ నెల 16 నుంచి జనవరి 14 వరకు భీమునిపల్లి హరిహరక్షేత్రంలో ధనుర్మాసోత్సవాలు నిర్వహించనున్నారు. సంబంధిత ప్రచార పత్రాలను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు గురువారం ఆవిష్కరించారు. ఆర్యవైశ్య ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మ భాష ఉన్నతికి కృషి

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పూల విక్రమ్‌ను... నరసం గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, కళామిత్ర మండలి తెలుగు లోగిలి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అంకమ్మరావు విజయవాడలో సత్కరించారు. మాతృభాషాభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇందిరమ్మ కాలనీలో పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, ఒడా ఛైర్మన్ రియాజ్, మేయర్ సుజాత

ఒంగోలు సమగ్ర అభివృద్ధే లక్ష్యం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ గురువారం ప్రారంభించారు. భాగ్యనగర్ నాలుగో లైన్ నుంచి పొగాకు బోర్డు కార్యాలయం వరకు రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న సీసీ డ్రైయిన్, రాజీవ్‌నగర్ తేజస్విని అపార్ట్‌మెంట్ వద్ద రూ.1.15 కోట్లతో నిర్మించనున్న కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. 9వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ అభివృద్ధిలో రూ.2.35 కోట్లతో రోడ్డు, కాలువ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక సుమారు రూ.120 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రహదారుల విస్తరణకు రూ.700 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయన్నారు. ఒంగోలు నగర సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంఈ ఏసయ్య, తెదేపా నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి 'ఆటా' సందడి

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు, సెమినార్లు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖతో పాటు పలు ప్రాంతాల్లో బిజినెస్ సెమినార్లు, విద్యాపరమైన చర్చలు, యువజన కార్యక్రమాలు, క్రీడా పోటీలు ఉంటాయని ప్రతినిధులు తెలిపారు. 27న రవీంద్రభారతిలో జరిగే గ్రాండ్ ఫినాలేతో ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. ఫిల్మ్‌నగర్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, ఎలెక్ట్ ప్రెసిడెంట్ సతీష్‌రెడ్డి రామసహాయం ఈ వివరాలు వెల్లడించారు.

పైపులు... నిత్యం లీకులు

✤ ఎయిర్ వాల్వులు లేక తరచూ సమస్య

న్యూస్‌టుడే - ఒంగోలు నగరం

దశాబ్దాల క్రితం వేసిన పైపులైన్లు కావడం, ఎయిర్ వాల్వులు లేకపోవడంతో నగరంలో తరచూ లీకేజీలు ఏర్పడి విలువైన జలాలు వృథాగా పోతున్నాయి. ఈ కారణంగా ఆయా రహదారులు సైతం దెబ్బతిని మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

మరమ్మతులతో సరిపెడుతున్నారు...

గద్దలగుంట - మామిడిపాలెం రోడ్డులోని పైపులైనుకు నిలువెల్లా గాయాలే. నెలలో కనీసం రెండు సార్లు లీకవ్వడం... తవ్వి అతుకులు వేయడం పరిపాటిగా మారింది. ఇలా గత ఆరేళ్లలో యాభైసార్లు మరమ్మతులు చేసి ఉంటారని అంచనా. తవ్వినప్పుడల్లా రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. తరువాత కొద్ది రోజులకే మరో ప్రాంతంలో సమస్య తలెత్తుతోంది. ఈ దారిలోని ప్రధాన పైపులైను ద్వారా రంగారాయుడు చెరువు సమీపంలోని నీటి శుద్ధి కేంద్రం నుంచి హౌసింగ్‌బోర్డు, భాగ్యనగర్ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. దశాబ్దాల నాటి లైను కావడంతో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

లీకేజీలతో గంతల మయమైన గద్దలగుంట - మామిడిపాలెం రహదారి

రహదారులూ దెబ్బతింటున్నాయి..

తాగునీటి పైపులైన్లకు అక్కడక్కడా వాల్వులు ఏర్పాటు చేయాలి. తద్వారా సరఫరా ఒత్తిడి పెరిగినప్పుడు గాలి బయటకు పోయి పైపులు దెబ్బతినకుండా ఉంటాయి. నగరంలో ఎయిర్‌వాల్వులు లేకపోవడంతో ఈ లైన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోనూ తరచూ లీకులు ఏర్పడుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లోని రోడ్లు దెబ్బతిని గుంతలు ఏర్పడుతున్నాయి. పట్టణ ఆరోగ్య కేంద్రం పక్కన ఏకంగా పది అడుగుల మేర కుంగిపోవడంతో... ఆటూ రాకపోకలు సాగించే ఆయా కాలనీల వారు నానా అవస్థలు పడుతున్నారు. వాల్వుల అవసరాన్ని గతంలో పనిచేసిన ఇంజినీర్లు గుర్తించినా అమలుకు నోచుకోలేదు. ఇప్పటికైనా అవసరమైనచోట వాటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు విశ్రాంత ఇంజినీర్లు సూచిస్తున్నారు.

వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రకృతి సేద్యంపై సహాయకులకు శిక్షణ

కొత్తపట్నం, న్యూస్‌టుడే: రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సహాయకులు కొత్తపట్నంలో గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి మాట్లాడుతూ... ప్రకృతి విధానంలో సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. అందరూ ఈ విధానాలు అవలంబించేలా చొరవ చూపాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి... రైతులు అనుసరిస్తున్న ఏటీఎం మోడల్‌పై అవగాహన కల్పించారు. శిక్షకులు బ్రహ్మయ్య, నరసింహులు, రెడ్డప్ప, వికాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కాలువ... శుభ్రత లేక!

ఒంగోలు పదో డివిజన్ కొప్పోలు గాంధీనగర్‌లోని కాలువ పరిస్థితి ఇది. రెండు నెలలుగా శుభ్రం చేయకపోవడంతో మట్టితో పూడిపోయి మురుగు ముందుకు సాగడం లేదు. ఇళ్ల మధ్యనే నిలిచిపోవడంతో దుర్వాసన, దోమల బెడద పెరిగి ఇబ్బంది పడుతున్నామని... శుభ్రత పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

గత పాపం... కొనసాగుతున్న శాపం!

ఒంగోలు రామ్‌నగర్‌లోని పార్కు పరిస్థితి ఇది. గత ప్రభుత్వ హయాంలో రూ.75 లక్షల అంచనా వ్యయంతో ఘనంగా పనులు ప్రారంభించినా తరువాత అసంపూర్తిగా వదిలేశారు. దీంతో కాలనీవాసులకు ఆహ్లాదం అందని ద్రాక్షగానే మిగిలింది. సమీపంలోని అన్నవరప్పాడు పార్కుదీ ఇదే పరిస్థితి. కూటమి ప్రభుత్వమైనా వీటిపై దృష్టి సారించి తమ కల నెరవేర్చాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

మరమ్మతులు... నిలిచిన రాకపోకలు

పట్టాల నిర్వహణ పనుల కారణంగా అమ్మనబ్రోలు రైల్వే గేటు మార్గంలో రాకపోకలు నిలిపేశారు. దీంతో వాహనదారులు చదలవాడ నుంచి చీర్వానుప్పలపాడు మీదుగా వెళ్తున్నారు. లేదంటే చవటపాలెం మీదుగా వెళ్లాల్సి వస్తోంది. ఆర్టీసీ, పాఠశాలల బస్సుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అయిదు రోజుల పాటు పనులు కొనసాగనున్నాయని అక్కడి సిబ్బంది తెలిపారు.
– న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

ఏకేయూకు నిధులివ్వాలని విజ్ఞప్తి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించాలని కోరుతూ విద్యార్థి, యువజన ఐకాస ప్రతినిధులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు లేఖ రాశారు. వర్సిటీ విద్యార్థులతో కలిసి గురువారం దానిని ప్రదర్శించారు. ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ... పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీవో 77 రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఉన్నత విద్యకు సహకారం అందించాలన్నారు. రాజీవ్‌సూర్య, అక్బర్, మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల క్రీడా సంబరం

రాజానగరం, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని దంత, వైద్య కళాశాలలకు నిర్వహించిన పురుషుల అంతర్ కళాశాలల క్రీడా పోటీలు గురువారంతో సందడిగా ముగిశాయి. రెండు దశల్లో నిర్వహించిన పోటీల్లో జీఎస్ఎల్ వైద్య కళాశాల అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచింది. ఛైర్మన్ డా.గన్ని భాస్కరరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఫుట్‌బాల్, చెస్, బ్యాడ్మింటన్, కబడ్డీ, లాన్‌టెన్నిస్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు.

రక్షిత పథకాల నిర్వహణపై దృష్టి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలని ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. ఎనికపాడులోని సీపీడబ్ల్యూ పథకం, పి.తక్కెళ్లపాడులో రూ.72 లక్షలతో చేపడుతున్న జల్‌జీవన్ పైపులైను పనులను పరిశీలించారు. క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేయాలని పథకం సిబ్బందిని ఆదేశించారు. ఎనికపాడులోని మంచినీటి చెరువు, పథకాలను సందర్శించి... నిర్వహణ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదనరావు, పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పైపులైను పనులను పరిశీలిస్తున్న అధికారులు

వసతిగృహాల సందర్శన: సంతనూతలపాడులోని ఎస్సీ వసతిగృహాన్ని ఎంపీడీవో సురేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్... గురువారం రాత్రి పరిశీలించారు. వసతులు సరిగా ఉన్నదీ లేనిదీ చూశారు. విద్యార్థులతో మాట్లాడి... వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. గదులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మద్దలూరు బీసీ వసతిగృహాన్ని డిప్యూటీ ఎంపీడీవో అరుణకుమారి పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన పెంచాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. చిన్న కీటకం కుట్టడం వల్ల ఇది వస్తుందని... సరైన సమయంలో చికిత్స అందజేయడం ముఖ్యమని తెలిపారు. గడ్డి, పొలాల్లో ఈ కీటకం ఎక్కువగా ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఇది కుట్టిన చోట నల్లటి మచ్చ ఏర్పడి.. . అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి తదితర సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

పడి వద్ద పూజలు చేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

వేడుకగా అయ్యప్ప పడిభజన

చీమకుర్తి, న్యూస్‌టుడే: హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి పడిభజన వైభవంగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన పడిపై స్వామి ఉత్సవమూర్తిని కొలువుదీర్చి విశేష కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భజనలు నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప, భవానీ మాలధారులు పాల్గొన్నారు. మణికంఠుడి నామస్మరణతో ఆ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు సద్ది ఏర్పాటు చేశారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి బైపాస్ కూడలిలోని ఎడ్జికటింగ్ యూనిట్‌లో విద్యుదాతంతో మృతి చెందిన చందన్‌కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని వివిధ రాష్ట్రాల కార్మికులు గురువారం ఆందోళన చేపట్టారు. సంస్థ యజమాని ముందుగా ప్రకటించిన విధంగా పరిహారం ఇవ్వాలని నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఇరుపక్షాలతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

నిరసనలో పాల్గొన్న కార్మికులు

ఆపన్నులకు తోడ్పాటు అభినందనీయం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మానసిక దివ్యాంగులకు తోడ్పాటు అందించడం అభినందనీయమని తహసీల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఎండ్లూరు డొంక సమీపంలోని సారా కవనెంట్ హోమ్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. మొత్తం 110 మందికి రూ.2 లక్షల విలువైన నిత్యావసరాలు, రగ్గులు, దుప్పట్లు, ఫ్యాన్లు, గీజర్లు, దుస్తులు అందజేశారు. రిలయబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు తుపాకుల రవి, హోమ్ నిర్వాహకుడు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సరకుల కిట్ అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధి రవి

ఎయిడెడ్ పాఠశాల తనిఖీ

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: తిమ్మసముద్రంలోని జీవీసీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలను ఒంగోలు మండల విద్యాశాఖాధికారి టి.కిషోర్‌బాబు గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులు, సిబ్బంది సంఖ్య, హాజరు పట్టిక, పాఠశాల గుర్తింపు వివరాలు సేకరించారు. దస్త్రాలు పరిశీలించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు ఈ తనిఖీ చేపట్టామని... నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఏంఈవో రమణయ్య, నిడమానూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సరదా విహారం.. కారాదు విషాదం

నిత్యం రద్దీగా ఉండే పదహారో నంబరు జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో మద్దిపాడు సమీపంలో కనిపించిన దృశ్యమిది. ఒకే బైకుపై నలుగురు పిల్లలు అతి వేగంగా వెళ్తున్నారు. వాహనం దొరికిందన్న ఆనందమే తప్ప... ప్రమాదం పొంచి ఉందన్న విషయం గుర్తించడం లేదు. ఏదైనా జరగరానిది జరిగితే తల్లిదండ్రులకు కడుపుకోత తప్పదు. ఈ తరహా ప్రయాణాల నియంత్రణకు పోలీసులతో పాటు ఇంట్లోని పెద్దలూ చొరవచూపాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, మద్దిపాడు

వైభవంగా గ్రామోత్సవం

కురిచేడు: మండలంలోని దేకనకొండ గ్రామ సమీపంలో కొండ దిగువభాగాన వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శాంతి కల్యాణం జరిగి పదహారు రోజులైన సందర్భంగా గురువారం రాత్రి ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్‌పై గ్రామోత్సవం నిర్వహించారు. రామాలయం నుంచి ప్రారంభించి ప్రధాన వీధుల్లో భక్తులు పాటలు పాడుతూ, కోలాటం చేస్తూ వేడుకలో పాల్గొన్నారు. భక్తులు టెంకాయలు కొట్టి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

530 పొగాకు బేళ్ల తిరస్కరణ

కొండపి గ్రామీణం: కొండపి వేలం కేంద్రంలో గురువారం 530 పొగాకు బేళ్లను తిరస్కరించినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని అయ్యప్పరాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్దకండ్లగుంట, గుర్రపడియా, కె.అగ్రహారం, చతుకుపాడు, మూగచింతల, రామచంద్రాపురం, కట్టవారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు 1,103 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 573 కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.306, కనిష్ఠ ధర రూ.50 పలికిందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **నాగులుప్పలపాడు:** ఈదుమూడి ఎస్సీ కాలనీకి గత ఇరవై రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.– సుబ్బాయమ్మ

✓:విద్యుత్తు స్తంభాల ఏర్పాటు చేస్తున్న క్రమంలో ఏడు చోట్ల పైపులైను దెబ్బతిని సమస్య తలెత్తింది. అయిదు చోట్ల బాగు చేశాం. మిగతావీ పూర్తి చేసి సరఫరా పునరుద్ధరిస్తాం.– రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి

?: **ఒంగోలు అంజయ్యరోడ్డు:** అన్నవరప్పాడు రెండో లైన్‌లో కాలువలు పూడిపోయి మురుగు ముందుకు సాగడం లేదు.– లక్ష్మి

✓:కాలువలు శుభ్రం చేయించి సమస్య లేకుండా చేస్తాం.– ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

ఆటల్లో ఆణిముత్యాలు

❖ ఫెన్సింగ్, హ్యాండ్‌బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపిక

చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు పలువురు విద్యార్థులు. అక్కడా సత్తా చాటేందుకు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సైతం వీరికి అన్ని విధాలా అండగా నిలుస్తూ ప్రోత్సహిస్తున్నారు.
– న్యూస్‌టుడే, ఒంగోలు విద్య, సంతనూతలపాడు

సోదరుల జయకేతనం..

ఫెన్సింగ్‌లో సత్తా చాటుతూ ఒకరిని మించి మరొకరు రాణిస్తున్నారు... **జంపాని శ్రీసాయి చరణ్, జగదీశ్వర్** సోదరులు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన అండర్ -14 రాష్ట్రస్థాయి పోటీల్లో సాయిచరణ్ విజేతగా నిలిచి... మహారాష్ట్రలో త్వరలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నాడు. జగదీశ్వర్ సైతం బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. వీరి స్వస్థలం కొత్తపట్నం మండలం గమళ్లపాలెం. ప్రస్తుతం ఒంగోలులో ఉంటూ... ఓపీఎస్‌లో 8, 6 తరగతులు చదువుతున్నారు. తండ్రి బ్రహ్మయ్య ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఫెన్సింగ్ క్లబ్ ప్రతినిధి చిరంజీవి వీరిలోని ప్రతిభను గమనించి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. 'అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే తమ లక్ష్యమ'ని చెప్పారీ సోదరులు.

వరుసగా రెండోసారి...

వాడపల్లి వర్షిత... సంతనూతలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. హ్యాండ్‌బాల్‌లో రాణిస్తూ రెండు సార్లు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం వ్యాయామ ఉపాధ్యాయులు మల్లికారాణి, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతోంది. ప్రత్యర్థులు గోల్ కొట్టకుండా నియంత్రించడంలో దిట్టగా పేరు తెచ్చుకుంది. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన అండర్-14 పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. ఇటీవల విజయవాడలో జరిగిన అండర్-17 టోర్నీలో సత్తా చాటి మరోసారి జాతీయ స్థాయికి ఎంపికైంది. తల్లిదండ్రులు నూర్జహాన్, మస్తాన్... చిన్నపాటి పనులు చేస్తుంటారు. 'భవిష్యత్తులో పోలీసు శాఖలో చేరాలన్న'ది తన లక్ష్యమని వర్షిత తెలిపింది.

అండర్-14లో సత్తా...

గత నెలలో తెనాలిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించింది.. . **కుంచాల హేమ.** సంతనూతలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు నాగమణి, వెంకటరావు చిన్న చిన్న పనులు చేస్తుంటారు. కుమార్తె ఆటల్లో రాణిస్తుండడంతో ఆ దిశగా ప్రోత్సహించారు. ప్రస్తుతం మిగతా జట్టు సభ్యులతో కలిసి జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమవుతోంది. 'ఉపాధ్యాయులు అన్ని విధాలా సహకరిస్తున్నారని... ఆటల్లో మరింతగా రాణించాలన్నదే తన ధ్యేయమ'ని వివరించింది హేమ.

ముగిసిన హాకీ పోటీలు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అండర్ -17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు గురువారంతో ఘనంగా ముగిశాయి. ఫైనల్స్‌లో కడప, విశాఖపట్నం జట్లు హోరాహోరీగా తలపడినా చివరకు కడప జట్టే విజేతగా నిలిచింది. విశాఖ రన్నరప్‌తో సరిపెట్టుకుంది. పశ్చిమ గోదావరి, అనంతపురం జట్లు... మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఎస్‌జీఎఫ్ తరఫున ఆయనను ఘనంగా సత్కరించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం: నిర్వహణ పనుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని సమతానగర్, టీచర్స్ కాలనీ, రాజుల కాలనీ పరిసర ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; జడ్పీ కాలనీ, గాంధీనగర్ తదితర ప్రాంతాలకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ పాండు రంగారావు తెలిపారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ **వయస్సు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

ఒంగోలు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ - సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు: తేది: 13.12.2025, శనివారం ఉదయం 10.30 గం.లకు ఈ కింది చిరునామాలో రాత పరీక్షకు హాజరు కాగలరు.
గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు ప్రాంతీయ కార్యాలయం,
ఉషోదయ కాంప్లెక్స్, కర్నూలు రోడ్డు,
(ఫ్లైఓవర్ సమీపంలో), ఒంగోలు

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం డిసెంబరు 12, 2025

ప్రలోభాలు.. పైరవీలు
అవిశ్వాస తీర్మానం వేళ.. వేడెక్కిన సింహపురి రాజకీయం

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ): నెల్లూరు కార్పొరేషన్‌లో రాజకీయం వేడెక్కింది. ఆరు రోజుల్లో మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మంతనాలు.. పైరవీలు, ప్రలోభాలపర్వం జోరందుకుంది. 42 మంది కార్పొరేటర్ల మద్దతుతో ధీమాగా ఉన్న తెదేపా అప్రమత్తం కాగా- ఈ పార్టీకి మద్దతుగా అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకం చేసిన అయిదుగురు కార్పొరేటర్లు.. మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో తిరిగి వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. అదే సమయంలో మరో నలుగురు చివరి నిమిషం వరకు వేచి చూసే ధోరణిలో ఉన్నట్లు సమాచారం.

37కు తగ్గిన బలం.. కార్పొరేటర్లు మద్దినేని మస్తానమ్మ, ఓబిలి రవిచంద్ర, కాయల సాహితి, వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, షేక్ ఫమిదా తిరిగి వైకాపాలోకి వెళ్లడంతో.. తెదేపా బలం 37కు చేరింది. అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే 38 మంది కార్పొరేటర్ల బలం అవసరం. దీన్ని తగ్గించేలా నగరంలో అయిదుగురు, రూరల్‌లో మరో నలుగురు కార్పొరేటర్లతో వైకాపా నాయకులు మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. పెద్దఎత్తున ప్రలోభాలు మొదలయ్యాయి.

తెదేపా అప్రమత్తం

ఈ పరిణామాలతో తెదేపా అప్రమత్తమైంది. కార్పొరేటర్లు చేజారిపోకుండా.. వారందరినీ ఏకతాటిపైకి తెచ్చే చర్యలు చేపట్టింది. కాస్త ముందుగానే తమ కార్పొరేటర్లను ప్రత్యేక శిబిరాలకు తరలించింది.

హరితం.. ద్వీప సోయగం

అరే.. ఇదేదో ద్వీపంలా.. హరిత కాంతులతో భలే ఉందే అనుకుంటున్నారా! కనిగిరి జలాశయ ప్రాంతంలో కనిపించిందీ ప్రాంతం. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారిస్తే.. మరో పర్యాటక ప్రాంతంగా వర్ధిల్లడంతో పాటు చక్కటి బోటింగ్‌కూ అవకాశం కలుగుతుంది. – ఈనాడు, నెల్లూరు

ఇఫ్కో.. ప్రగతికి మార్గమిదిగో!

ఈనాడు, నెల్లూరు: జిల్లా పారిశ్రామిక రంగంలో మరో మేలి అడుగు పడింది. దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించింది. రాచర్లపాడు సమీపంలో ఏర్పాటు చేసిన ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రత్యేక ఆర్థిక మండలికి రాష్ట్ర మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. భూములిచ్చిన వారికి పరిహారం చెల్లింపు అంశాలు కోర్టులో ఉన్నా.. ఆ భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో గతంలో ఎరువుల పరిశ్రమ కోసం తీసుకోగా.. ప్రస్తుతం పారిశ్రామిక పార్కుగా మార్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఆ మేరకు పరిశ్రమల ఏర్పాటుకు ఇటీవల విశాఖలో జరిగిన పారిశ్రామిక సదస్సులో ఎంవోయూ కుదుర్చుకోవడం గమనార్హం.

పరిశ్రమలను ఆకర్షించేలా..

ఇఫ్కో సెజ్ జాతీయ రహదారికి ఆనుకుని ఉండటం.. రైలు, రోడ్డు, వాయు, జల మార్గాల ద్వారా రవాణా అవకాశాలు పుష్కలంగా ఉండటంతో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతారని అధికారులు భావిస్తున్నారు. మొత్తం రూ. 870 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు సిద్ధమవుతున్నారు. అందుకు సంబంధించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నోటీసును కూడా జారీ చేశారు. ఇప్పటికే మూడు ప్రధాన సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రాగా.. రూ. 356 కోట్లతో రామ్కీ బయో ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు డిసెంబరు 30న పర్యావరణ అభిప్రాయ సేకరణ జరగనుంది.

ప్రత్యేక ఆర్థిక మండలికి కేబినెట్ ఆమోదం
దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం

దీనిపై కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రోత్సాహకాలను అందించనుంది. ఈ సెజ్‌తో ఎంఎస్ఎంఈ/ఎస్ఎంఈలకు, స్థానికులకు ఉపాధి, వ్యాపార అవకాశాలు లభిస్తాయి. పార్కు పూర్తిగా అభివృద్ధి చెందితే కావలి-నెల్లూరు మధ్య కీలక ఆర్థిక కారిడార్‌గా మారుతుంది' అని అన్నారు.

వీధి ఒక్కటే.. జిల్లాలు రెండు

అదో కుగ్రామం.. దానికి రెండు పేర్లు.. రెండు జిల్లాల పరిధి. వీధే హద్దు. ఇదీ వరికుంటపాడు మండలంలోని భోగ్యంవారిపల్లె ప్రత్యేకత. కొత్తవారు వెళితే ఇట్టే తికమకపడే ఈ గ్రామం 565వ నంబరు జాతీయ రహదారిని ఆనుకుని ఉంది. ఇందులో ప్రధాన వీధి ప్రకారం జిల్లా సరిహద్దుగా ఉండగా- ఉత్తరం వైపున్న ప్రాంతాన్ని పామూరు మండలంలోని తిరగలదిన్నెగా.. దక్షిణం వైపున్న భాగాన్ని మండలంలోని భోగ్యంవారిపల్లెగా పిలుస్తారు. భోగ్యంవారిపల్లెకు ఏడు గృహాలు ఉంటే.. తిరగలదిన్నెలో 100 వరకు ఉన్నాయి. జిల్లాల సరిహద్దులు కావడంతో.. ఎన్నికల సమయంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల పోలీసులు 565 జాతీయ రహదారిపై పక్క పక్కనే చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకుంటారు. – న్యూస్‌టుడే, వరికుంటపాడు.

తామేలుకు గొడుగు

సముద్రంలో వదులుతున్న తాబేలు పిల్లలు

సంవత్సరం	సేకరించిన గుడ్లు	సముద్రంలో వదిలిన పిల్లలు
2020–21	52,630	6,158
2021–22	34,368	30,263
2022–23	44,707	39,613
2023–24	44,177	40,555
2024–25	36,507	30,820

న్యూస్‌టుడే, నెల్లూరు (అటవీ విభాగం): డిసెంబరు నుంచి మార్చి వరకు.. ఆలివ్ రిడ్లీ తాబేళ్లు గుడ్లు పెట్టే సమయం. స్వతహాగా సముద్రంలో ఉండే ఈ జీవులు.. ఈ కాలం వచ్చిందంటే.. బయటకు వచ్చి తీరం వెంబడి ఇసుకలో గుడ్లు పెడుతుంటాయి. ఒక్కొక్కటి 90 నుంచి 120 పెడుతుందని అధికారుల లెక్క. కాకుంటే.. కుక్కలు, గద్దలు, ఇతర జంతువుల కారణంగా వాటిలో చాలా వరకు నాశనమవుతున్నాయి. తద్వారా ఈ తాబేళ్ల సంతతి తగ్గుతుండం పర్యావరణ సమతౌల్యంపైనా, మత్స్య సంపదపైనా ప్రభావం చూపుతోంది. అందుకే ప్రతి గుడ్డును సంరక్షించాలన్న లక్ష్యంతో అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి.. గుడ్లను సేకరించి పొదిగించి.. పిల్లలను సముద్రంలోకి వదులుతోంది.

107 కి.మీ... పది కేంద్రాలు

జిల్లాలో 107 కి.మీ. సముద్ర తీరం ఉండగా- దాని వెంబడి తాబేళ్లు గుడ్లు పెట్టే 31 ప్రాంతాలను అధికారులు గుర్తించారు. మైపాడు, ఎర్రన్న దిబ్బ, ఊటుకూరు, రామచంద్రాపురం, కొత్తూరు, పాతపాలెం, లక్ష్మీపురం, ఒట్టూరు, కర్లపాలెం, టెంకాయలచెట్లపాలెం తదితర పది ప్రాంతాల్లో పొదిగే కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటన్నిటినీ సేకరించి.. కేంద్రంలో 45 రోజులు పొదిగిస్తుంటారు.

వందల సంఖ్యలో మృత్యువాత

సముద్రంలో ఎనిమిది కి.మీ. తర్వాతే పెద్ద వలలతో చేపలు పట్టేందుకు అనుమతి ఉంది. కానీ, కొందరు 'ట్రాల్ నెట్' లాంటి భారీ వలలతో ముందుగానే వేట సాగిస్తుండటంతో... వాటిలో పడి తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. ఇలా గత ఏడాది 321 మృతి చెందినట్లు అధికారులు గుర్తించారు.

దీనిపై జిల్లా అటవీశాఖ అధికారి కె.మహబూబ్‌బాషా మాట్లాడుతూ... ఫిషరీస్, ఇండియన్ కోస్ట్‌గార్డు, అటవీశాఖ, మెరైన్ పోలీసుల సమన్వయంతో పర్యావరణానికి ఎంతో మేలు చేసే ఆలివ్ రిడ్లీ తాబేళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. ఆ క్రమంలోనే నిన్నటి కీలక సమావేశం కూడా జరిగిందని అన్నారు.

ఆధార్ సవరణ.. మరో అవస్థ

విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ చేస్తున్న సచివాలయ సిబ్బంది

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆధార్ నమోదు ప్రక్రియలో ప్రభుత్వం ఎన్ని విధానాలు తీసుకొచ్చినా.. ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. నవీకరణ కోసం గతంలో పడిగాపులు కాయగా... తాజాగా పేరు సవరణలు కాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సాంకేతిక సమస్యలంటూ సచివాలయ సిబ్బంది చేతులెత్తేస్తుండగా- విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. 15 ఏళ్లు నిండి.. పదో తరగతి పూర్తయిన వారికి సదరు సర్టిఫికెట్‌ను ఆధారంగా చూపి పేరు సులువుగా సవరణ చేస్తున్నా... ఆ లోపు వారు జనన ధ్రువీకరణ పత్రం అప్‌లోడ్ చేస్తే.. ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నాయి. దీనిపై జిల్లా ఆధార్ కేంద్రాల సమన్వయకర్త రాజేష్ వివరణ కోరగా.. జనన ధ్రువీకరణ పత్రాలు పాతవి కావడంతో కొన్నిసార్లు తిరస్కరణకు గురవుతున్నాయని.. వాటిని నవీకరించి అప్‌లోడ్ చేస్తే సమస్య రాదన్నారు. సాంకేతిక సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

విలువల పాఠం.. విజయ మార్గం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సమాజం పట్ల గౌరవం పెంపొందించేందుకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో 'విలువల విద్యా సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మంతో పాటు తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవంగా మెలిగేలా విద్యార్థుల్లో అవగాహన అవసరమన్నారు. చాగంటి ప్రవచనాలు మార్గదర్శకమని, సమాజంలో మార్పునకు ఉపయోగపడతాయన్నారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు విలువలు.. విద్యా సదస్సుపై పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఈఈఆర్‌టీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, విద్యాశాఖాధికారిణి వందన, విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లింగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక గ్రామం.. నాలుగు పర్యటనలు
- కలెక్టర్ హిమాన్షు శుక్లా

ముఖాముఖి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 500కుపైగా అర్జీలు వస్తున్నాయి. అందులో ప్రధానంగా రెవెన్యూ 24వేలు, సర్వేశాఖకు సంబంధించి 11వేలు ఉండగా- ఎక్కువశాతం పరిష్కారం కాక అర్జీదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా శాశ్వత పరిష్కారానికి వినూత్న ఆలోచన చేశారు. 'వన్ మంత్.. వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్' పేరుతో ప్రజల ముంగిటకే యంత్రాంగాన్ని తీసుకువెళ్లాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆయనతో 'ఈనాడు-ఈటీవీ' ముఖాముఖి.

ప్రత్యేక బృందాలతో..

'భూ సమస్యకు శాశ్వత పరిష్కారం- వన్ మంత్.. వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్ కార్యక్రమం అమలులో భాగంగా 38 మండలాల తహసీల్దార్లు, ఎస్సైలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. వీరు ప్రతి మండలంలో ఓ గ్రామాన్ని గుర్తించారు. తహసీల్దారు, సర్వేయరు, పోలీసు, మిగతా అధికారులు వారానికి ఒకసారి చొప్పున నాలుగు సార్లు అక్కడ పర్యటిస్తారు. మొదటి వారం ఇరు వర్గాలను కూర్చోబెట్టి మాట్లాడుతారు. రెండు, మూడో విడత సమావేశాల నాటికి రాజీకి వచ్చేలా చూస్తారు. తద్వారా ఓ పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తాం.

పనితీరు ఆధారంగా...

తహసీల్దార్లపై నమ్మకం లేకనే కలెక్టరేట్‌కు వస్తున్నారు. కొందరి పనితీరు చాలా బాగుంది. మరి కొందరు పర్వాలేదు. ఇంకొందరి తీరు బాగోలేదు. ఇలా మూడు కేటగిరీలుగా విభజించి.. పరిస్థితిని చక్కదిద్దుతాం.

కలెకరేట్‌లో ప్రత్యేక సెల్

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రతి మంగళవారం సంబంధిత శాఖలకు కేటాయిస్తున్నాం. అనుశీలనకు కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. ఇందులోని సిబ్బంది ప్రతి గురువారం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి.. ఎన్ని అర్జీలు పరిష్కరించారు? ఏం చర్యలు తీసుకున్నారో కనుక్కుంటారు. ఆ వివరాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం.

కావలి, ఆత్మకూరు డివిజన్లలో..

కావలి, ఆత్మకూరు డివిజన్లలో ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఒక వ్యక్తి సమస్య పరిష్కారమైతే.. అది చూసి రెండో వారు ముందుకొస్తారు. తద్వారా 38 మండలాల్లోని 38 గ్రామాల్లో కనీసం 50 శాతం శాశ్వతంగా పరిష్కరించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆ మేరకు అర్జీలను శాఖల వారీగా విభజించాం.

అడుగు దూరంలో.. ఆశల రేవు
నిర్వహణకు నిధులపై యంత్రాంగం తర్జనభర్జన

ఈనాడు, నెల్లూరు: బిట్రగుంట, న్యూస్‌టుడే: దశాబ్దాల మత్స్యకారుల కల.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభానికి ముహూర్తం కుదరడం లేదు. పనులు దాదాపు కొలిక్కి వచ్చినా.. దాని బాధ్యతను ఎవరు తీసుకోవాలన్న దానిపై ప్రతిష్టంభన నెలకొంది. మత్స్యశాఖ పేరు వినిపిస్తున్నా.. ఆ శాఖ సుముఖంగా లేదు. ఒక వేళ తీసుకున్నా. . ప్రతి నెలా అయ్యే నిర్వహణ ఖర్చును ఏ పద్దు నుంచి భరించాలన్న దానిపై స్పష్టత కొరవడింది. ఇటీవల రాష్ట్రస్థాయి అధికారులు కృష్ణబాబు, రాజశేఖర్‌లు పరిశీలించి.. సాధ్యాసాధ్యాలపై సర్వే చేయిస్తున్నా... క్షేత్రస్థాయిలో అందుకు తగ్గ పరిస్థితి కనిపించడం లేదు.

ప్రాజెక్టు	ఫిషింగ్ హార్బర్
ప్రాంతం	జువ్వలదిన్నె
నిధులు	రూ.288.80 కోట్లు
విస్తీర్ణం	115.69 ఎకరాలు
జెట్టీ సామర్థ్యం	1250 పడవలు
నిర్మించిన భవనాలు	45
ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి	25వేల మంది

దృష్టిసారించాల్సినవి ఎన్నో...

బోగోలు మండలం జువ్వలదిన్నె సమీపంలో నిర్మించిన ఫిషింగ్ హార్బర్ దేశంలోనే అతిపెద్దది. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు కొలిక్కి వచ్చినా.. బకింగ్‌హామ్ కెనాల్‌పై వంతెన నిర్మాణం, సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు తాగునీరు, విద్యుత్తు సదుపాయాలు కల్పించాల్సి ఉంది. మత్స్యకారులకు రాయితీపై బోట్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి కాలేదు. మెకనైజ్డ్ బోట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నా.. తమిళనాడు నుంచి వచ్చే మత్స్యకారులను ఎదుర్కొనేందుకు అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బోట్లు అవసరమని భావిస్తున్నారు. వాటి ధర కూడా అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం హార్బర్‌కు వెళ్లే దారిలో వంతెన పూర్తి చేసేందుకు రూ. 2.75 కోట్లు మంజూరు చేసింది. త్వరితంగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కట్టి మూడేళ్లు.. ప్రారంభానికి ఇంకెన్నాళ్లు?

వరికుంటపాడు పరిధిలో నిర్మించిన గోదాము

రూ. 3 కోట్లకు పైగా నాబార్డు నిధులతో మూడేళ్ల క్రితం ఉదయగిరి నియోజకవర్గంలో నిర్మించిన గోదాములవి. పిచ్చి మొక్కలకు నిలయంగా మారాయి. సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు మండలాల్లో ఒక్కొక్క దానికి రూ. 43.55 లక్షలు ఖర్చు చేశారు. రోడ్డు, విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో వినియోగించుకోలేకపోతున్నారు. దుత్తలూరు మండలంలో రెండు అద్దెకు ఇవ్వగా.. మిగిలినవి వృథాగా ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి. – న్యూస్‌టుడే, వరికుంటపాడు

మన నిమ్మ.. ఉత్తరాంధ్రకు..

పొదలకూరు, న్యూస్‌టుడే: నిమ్మ రైతుకు ఊరట కలిగించే చర్యలు మొదలయ్యాయి. గురువారం పొదలకూరు మార్కెట్ యార్డు నుంచి గిరాకీ ఉన్న ఇతర జిల్లాలకు లారీల ద్వారా కాయలను తరలించారు. ఇటీవల కాలంలో ధరలు దిగజారడంతో రైతులు కాయలు కోయకుండా చెట్లకే వదిలేశారు. జేసీ నేరుగా యార్డుకు వెళ్లి వ్యాపారులతో చర్చించారు. కిలో రూ. 15కు తగ్గకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరారు. దానిపై కలెక్టర్ హిమాన్షుశుక్లా మార్కెటింగ్, ఉద్యానశాఖ అధికారులతో సమీక్షించారు. ఇతర జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి.. గిరాకీ ఉన్న జిల్లాలను గుర్తించారు. అక్కడికి తరలించాలని ఆదేశించారు. దాంతో గురువారం జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీఎం అనితాకుమారి ఆధ్వర్యంలో 250 బస్తాల కాయలను రైతుల నుంచి సేకరించి.. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు తరలించారు. శుక్రవారం చిత్తూరు, తిరుపతి, రాజంపేట, కోనసీమ, కాకినాడ, అన్నమయ్య జిల్లాలు, చెన్నై, కోయంబత్తూరు ప్రాంతాలకు తరలిస్తామని వెల్లడించారు.

పోటీ ఏదైనా.. పతకం సొంతమే
ఆట్యా - పాట్యా జాతీయ పోటీలకు అర్హత

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

వారి ఆసక్తికి.. తల్లిదండ్రులు, శిక్షకుల ప్రోత్సాహం తోడైంది. ఆ బాలికలు ఇక వెనుదిరిగి చూడలేదు. ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు పంజాబ్ యూనివర్సిటీలో జరగనున్న ఆట్యా-పాట్యా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఎస్. రిషిత, ఎ. వైష్ణవి. వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్‌కుమార్ శిక్షణలో క్రీడల్లో ముందుకు సాగుతున్నారు.

కూలీ ఇంట.. క్రీడా కుసుమం

నెల్లూరు ఎంఎస్ఎం మున్సిపల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వైష్ణవి.. ఈ ఏడాది ఆగస్టులో ఒంగోలులో జరిగిన సబ్ జూనియర్ ఆట్యా-పాట్యా ఛాంపియన్‌షిప్ పోటీల్లో వెండి పతకం, ఇటీవల సెప్టెంబరులో పిడుగురాళ్లలో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం సొంతం చేసుకుని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఖోఖో, బేస్‌బాల్ పోటీల్లోనూ రాష్ట్రస్థాయిలో పతకాలు కైవసం చేసుకుంది.

ఆల్‌రౌండర్.. రిషిత..

దగదర్తి మండలం బాడుగులపాడుకు చెందిన రిషిత.. ఎంఎస్ఎం మున్సిపల్ పాఠశాలలోనే తొమ్మిదో తరగతి చదువుతోంది. ఆట్యా-పాట్యా క్రీడలోనే కాదు.. ఖోఖో, సాఫ్ట్‌బాల్, అథ్లెటిక్స్‌లోనూ ప్రతిభ కనబరుస్తోంది. స్కూల్ గేమ్స్‌లోనూ రాణించిన ఈమె.. పిడుగురాళ్లలో జరిగిన రాష్ట్రస్థాయి ఆట్యా- పాట్యా పోటీల్లో పతకం సాధించడంతో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది.

అయ్యో.. ఇదేమి దారి!

కలిగిరి నుంచి సంగం వెళ్లే రహదారిపై ఉన్న పాతనాపురం- హసనాపురం మార్గం నరకాన్ని తలపిస్తోంది. ఏళ్లుగా నిర్వహణ చేయకపోవడంతో ఆనవాళ్లు లేకుండాపోయింది. గుంతలతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లడం సాహసంగా మారింది. మధ్యలోనే ప్రాణాలు పోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. –న్యూస్‌టుడే, కలిగిరి

కండలేరు సురక్షితం
తెలుగుగంగ ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు

పెన్నానది గట్టును పరిశీలిస్తున్న ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు

సంగం, న్యూస్‌టుడే: కండలేరు జలాశయం సురక్షితంగా ఉందని, అక్కడి నుంచి అదనపు నీరు వెలుపలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేవని తెలుగుగంగ ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన సంగం బ్యారేజీ దిగువన కోతకు గురవుతున్న పెన్నానది గట్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కండలేరు జలాశయం స్పిల్‌వే గేట్ల నిర్వహణ నీటి నిల్వ లేని సమయంలో చేశామని.. ఆ తర్వాత చేయకపోవడంతో సమస్య ఏర్పడిందన్నారు. అక్కడి నుంచి మూడు గేట్ల ద్వారా 50వేల క్యూసెక్కులు దిగువకు తరలించేందుకు అవకాశం ఉందన్నారు. ప్రారంభంలో 575 మీటర్ల అటవీశాఖ స్థలం ఉండటంతో వరద ప్రవాహం తరలించే కాలువ నిర్మాణానికి ఆటంకం ఏర్పడిందని, దాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం 1700 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే ఉందని.. దాంతో ఆయకట్టుకు సాగునీటిని సరఫరా చేయడం లేదన్నారు. చెన్నై తాగునీటి అవసరాలకూ తరలించాల్సిన అవసరం లేదన్నారు.

కోత.. ఆందోళనకరం

సంగం బ్యారేజీ దిగువన పెన్నా నది గట్టు సుమారు కి.మీ. పొడవునా కోతకు గురవుతుండటం ఆందోళనకరమని.. అత్యవసర మరమ్మతులకు ప్రతిపాదిస్తామన్నారు. రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో పొర్లుకట్ట పటిష్ఠతకు ప్రతిపాదించామని, దాంతో సంబంధం లేకుండా ప్రస్తుతం పనులు చేస్తామన్నారు. బ్యారేజీ ఎగువ భాగంలో పొర్లుకట్ట మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈఈ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏఈ మల్లికార్జున హాజరయ్యారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

ఉప్పు అధరహో!

ఉప్పు ధరలు పెరగడంతో లాభాలు వరిస్తున్నాయి. ప్రస్తుతం క్వింటాల్ రూ.450కి పైగా అమ్ముతున్నారు. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నట్లు స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. తీరంలో నాలుగు వేల ఎకరాల్లో సాగు చేస్తుండగా, ప్రస్తుతం నిల్వలు తక్కువగా ఉన్నాయి. దీంతో డిమాండ్ పెరిగిందని సాగుదారులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, అల్లూరు

కుళాయిలు వేశారు.. నీరు మరిచారు

మండలంలోని కాకుటూరు పంచాయతీలోని చెర్లోపాలెంకి జలజీవన్ మిషన్‌లో రెండేళ్ల క్రితం ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. ఇందుకు రూ.8 లక్షలు నిధులు కేటాయించారు. అప్పటి నుంచి నీటిని సరఫరా చేయకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి. – న్యూస్‌టుడే, వరికుంటపాడు

రక్షణ గోడలు నిర్మించరూ..!

మండలంలోని తాటిపర్తిపాలెం- ఎగువమిట్ట మధ్య పూడిపర్తికి వెళ్లే మలుపు మార్గంలో పంట కాలువపై నిర్మించిన కల్వర్టు ప్రమాదకరంగా మారింది. రెండు వైపులా గోడలు నిర్మించాలి.. ఆరు నెలల క్రితం ఒక వైపు గోడ పూర్తిగా, మరో వైపు సగం కూలింది. ఇటీవల నలుగురు ద్విచక్రవాహనదారులు కాలువలో పడి గాయపడ్డారు. రాత్రుళ్లు ప్రయాణం ప్రమాదకరంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, వెంకటాచలం

ఇ-వేలంలో ఐడీఎస్ఎంటీ ప్లాట్లు: కమిషనర్

కావలి: పట్టణంలోని బాపూజీనగర్ కాలనీలో ఐడీఎస్ఎంటీ ప్లాట్లను ఇ-వేలం ద్వారా విక్రయిస్తామని కావలి పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానికులకు ఈ విషయమై పురపాలక కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వచ్చే నెలలో జరగనున్న వేలం ప్రక్రియకు 29 ప్లాట్లను సిద్ధం చేసినట్లు వివరించారు. అందులో 11, 22, 66 అంకణాలవి ఉన్నట్లు తెలిపారు. అంకణం రూ.1.20 లక్షలుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఈనెల 15 నుంచి 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 6వ తేదీ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

పారిశ్రామిక పార్క్‌తో నిరుద్యోగులకు ఉపాధి

దగదర్తి, న్యూస్‌టుడే: పారిశ్రామిక పార్క్ ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఉలవపాళ్లలో పారిశ్రామిక పార్క్ కోసం ప్రతిపాదించిన భూములను పరిశీలించారు. గ్రామంలోని సర్వే నంబరు 47లో 21 ఎకరాలను పార్క్ కోసం అధికారులు ప్రతిపాదించారు. వాటిని పరిశీలించి ఆర్డీవో వంశీకృష్ణను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కౌరుగుంట, అనంతవరంలో పారిశ్రామిక పార్క్‌లున్నాయి. ఉలవపాళ్లలో ఏర్పాటుచేస్తే మూడోది అవుతుంది. అధికారులు స్పందించి త్వరితగతిన పారిశ్రామిక పార్క్ ఏర్పాటుచేయాలని గ్రామస్థులు కోరారు. అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూముల వివరాలను పరిశీలిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో తదితరులు

అతివ.. ఆర్థిక స్వావలంబన

కొత్త డ్వాక్రా సంఘాలకు పునరుత్పాదక నిధి

మండలాలు:	38
జిల్లాలో డ్వాక్రా సంఘాలు:	37,935
సభ్యులు:	3,75,697
నూతనంగా ప్రారంభించినవి	137
విడుదలైన నిధులు:	రూ. 20,55,000

సంఘానికి రూ.15 వేలు..

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు.. జీవనోపాధులు మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరింత ప్రోత్సాహాన్ని అందించేందుకు శ్రీకారం చుట్టారు. ప్రతి మహిళ కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలవాలనే లక్ష్యంతో కొత్త డ్వాక్రా సంఘాలకు ఊతమిస్తున్నారు.

రూ.20లక్షల వరకు రుణం

డ్వాక్రా సంఘంలో ప్రతి సభ్యురాలు నెలకు రూ.100 చొప్పున పొదుపు చేస్తారు. ఆరు నెలల తర్వాత రివాల్వింగ్ ఫండ్‌ను పరిగణనలోకి తీసుకుని బ్యాంకులు రూ.75వేల వరకు రుణం మంజూరు చేస్తారు. సంఘం సీనియారిటీ ఆధారంగా రూ.20 లక్షల వరకు రుణం కల్పిస్తారు. తద్వారా పొదుపు మహిళలు వివిధ స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం సహకారం అందిస్తోంది. అందులో భాగంగా 2024 ఆగస్టు 2 నుంచి 2025 నవంబరు 30 వరకు కొత్తగా ఏర్పడిన గ్రామీణ ప్రాంతాల్లోని డీఆర్‌డీఏ-సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించే డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ (పునరుత్పాదక నిధి) మంజూరు చేశారు. ఒక్కో సంఘానికి రూ.15వేల చొప్పున ఖాతాలకు జమ చేయనున్నారు.

సృజనాత్మక ఆలోచనలతో ముందుకు: వీసీ

వెంకటాచలం, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం సాంప్రదాయ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమ సృజనాత్మకత, నైపుణ్యాలను వినియోగించి కొత్త వ్యాపార అవకాశాలను అన్వేషించాలని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు సూచించారు. వీఎస్‌యూలో వారం రోజుల పాటు నిర్వహించనున్న 'స్టార్టప్‌ల సామర్థ్య నిర్మాణ సదస్సు' గురువారం ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం యువతలో స్టార్టప్‌లపై ఆసక్తి పెరుగుతోందని, ఆలోచనను విజయవంతమైన వ్యాపారంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సామర్థ్య నిర్మాణ సదస్సులు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమానికి హాజరైన ఎస్వీయూ రూసా సీఈవో వంశీకృష్ణ రాయులు స్టార్టప్‌ల ప్రాముఖ్యత, వ్యాపార ఆలోచనల అమల్లో వ్యూహాలు, పారిశ్రామిక రంగంలో అవకాశాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ సునీత, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంశీకృష్ణ రాయులును సన్మానిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా శాంతకుమారి

ఉదయగిరి, న్యూస్‌టుడే : జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా ఉదయగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శాంతకుమారిని నియమిస్తూ సీఎం చంద్రబాబునాయుడు గురువారం ప్రకటించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల విజయానికి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, శాంతకుమారి కృషి చేశారు. దీంతో అధిష్టానం వారి సేవలను గుర్తించి శాంతకుమారిని తెదేపా రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఈ పదవికి సీఎం ఎంపిక చేశారు. పలువురు తెదేపా నాయకులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

తొలిరోజే హోరా.. హోరీ

రాష్ట్రస్థాయి బాలికల హాకీ పోటీలు ప్రారంభం

కవాతులో పాల్గొన్న క్రీడాకారులు.. పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

నెల్లూరు(క్రీడా విభాగం), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 రాష్ట్రస్థాయి బాలికల హాకీ పోటీలు గురువారం నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి జట్లు పాల్గొని తలపడ్డాయి. పోటీలను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం మహేష్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారులు వెంకట రామిరెడ్డి, ఎస్కే మహబూబ్ బాషా, నిర్వాహక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.నిరంజన్, పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు కె.గురుప్రసాద్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి గురుప్రసాద్, హాకీ అసోసియేషన్ కార్యదర్శి పి.జగన్‌మోహన్, ఎల్.భార్గవి, నిర్వాహక కార్యదర్శి పి.థామస్ పీటర్ పాల్గొన్నారు.

విజేతలు.. తొలిరోజు పోటీల్లో చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జట్లు తలపడగా చిత్తూరు.. కృష్ణా, నెల్లూరు జిల్లాల మధ్య కృష్ణా.. తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాల మధ్య శ్రీకాకుళం.. కర్నూలు, విజయనగరం మధ్య విజయనగరం.. చిత్తూరు, నెల్లూరు జట్లలో చిత్తూరు.. కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాల మధ్య చిత్తూరు.. విశాఖపట్నం, ప్రకాశం జిల్లాల మధ్య విశాఖపట్నం.. అనంతపురం, తూర్పు గోదావరి జిల్లాల మధ్య అనంతపురం.. కడప, కర్నూలు జిల్లాల మధ్య కడప జట్టు గెలుపొందాయి. గుంటూరు, ప్రకాశం జిల్లాల మధ్య పోటీ డ్రాగా నిలిచింది.

అనుమతుల్లేని గ్యాస్ నిల్వలపై విజి'లెన్స్'

నెల్లూరు(నేర విభాగం), : అనుమతులు లేకుండా వ్యాపార గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచడమే కాదు.. విక్రయిస్తున్నారనే సమాచారంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు గురువారం దాడులు చేశారు. గోదాములో గ్యాస్‌తో ఉన్న 133, ఖాళీగా ఉన్న 92 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరుగ్రామీణ పరిధిలోని కొత్తకాలువ నాలుగో మైలు పాత అట్టల ఫ్యాక్టరీ వద్ద మట్టుపల్లి హరీష్‌కు చెందిన గోదామును విజిలెన్స్, రెవెన్యూ అధికారులు కలిసి తనిఖీలు చేశారు. ప్రభుత్వ, అగ్నిమాపక, రెవెన్యూ అనుమతులు లేకుండా భారీస్థాయిలో కమర్షియల్ సిలిండర్లు నిల్వ ఉంచడాన్ని గుర్తించారు. నిల్వ ఉంచిన రూ.6,87,108 విలువ కలిగిన సిలిండర్లతో పాటు రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి రావు, తహసీల్దారు జీఎస్ కృష్ణ ప్రసాద్, ఏఈ బి.వెంకట రెడ్డి, పౌర సరఫరాశాఖ అధికారులు లక్ష్మీ నారాయణ రెడ్డి, రామకృష్ణ ఉన్నారు.

225 సిలిండర్లు స్వాధీనం

నెల్లూరు కేంద్ర కారాగారానికి పిన్నెల్లి సోదరులు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: తెదేపా నేతల హత్య కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట రామిరెడ్డికి పల్నాడు జిల్లా మాచర్ల అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు గురువారం సాయంత్రం నెల్లూరులోని జిల్లా కేంద్ర కారాగారానికి తీసుకువచ్చారు. 14 రోజులు రిమాండ్ విధించడంతో కేసులో ఏ6, ఏ7గా ఉన్న నిందితులను పటిష్ఠమైన బందోబస్తుతో పోలీసులు జైలుకు తరలించారు.

పిన్నెల్లి సోదరులను జైలుకు తీసుకువెళుతున్న పోలీసులు

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 12,328
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 98,624
వెండి గ్రాము :	రూ. 197.70

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	140
లేయర్	122
బ్రాయిలర్స్	250
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	274
లేయర్ మాంసం	207

APSRTC

టెండరు ప్రకటన

పల్లె వెలుగు

నెల్లూరు జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, ఫాస్ట్‌ఫుడ్స్, క్యాంటీన్, ఖాళీ స్థలములలో వ్యాపారములు చేసుకొనుటకు అనుభవము, ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.13-12-2025 నుండి తేది.23-12-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.24-12-2025న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, నెల్లూరు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం. 02/437(63)/2025-DPTO(NLR), తేది: 10-12-2025 సం/- జిల్లా ప్రజారవాణా అధికారి, నెల్లూరు, నెల్లూరు జిల్లా.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్

కందుకూరు మునిసిపాలిటి, కందుకూరు – 523105

ఆర్.ఓ.సి.నెం.1143/2025/E1,1403/2020/E1, తేది. 11–12–2025

మొత్తము పనుల సంఖ్య : General Funds-7 వర్కులు,

మొత్తము పనుల అంచనా విలువ : 31.50 లక్షలు

'ఈ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసుల్లో టెండరు డాక్యుమెంట్ లభ్యమగు ప్రారంభ తేది 7 వర్కులకు 12.12.2025 ఉదయం 10.30 గంటలు నుండి 'ఈ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసుల్లో టెండరు డాక్యుమెంట్ లభ్యమగు చివరి తేదీ 6 వర్కులకు: 18-12-2025 సాయంత్రం 4.30 గంటలు, 1 వర్కులకు: 26-12-2025, సాయంత్రం 4.30 గంటలు, టెండర్లు సమర్పించుటకు చివరి తేది మరియు సమయం 6 వర్కులకు: 18-12-2025 సాయంత్రం 5.00 గంటలు, 1 వర్కులకు: 26-12-2025, సాయంత్రం 5.00 గంటలు వరకు.

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా

www.tender.apeprocurement.gov.in

మునిసిపల్ కమీషనరు, కందుకూరు మునిసిపాలిటి

కందుకూరు – 523105 (SPSR నెల్లూరు జిల్లా)

ఫోన్ నెం: 9849906607, 08598-222009

సం/– కమీషనరు, కందుకూరు పురపాలక సంఘము

బరువు తగ్గేలా.. సృజన విరిసేలా

పక్కాగా నో బ్యాగ్ డే! నిధుల మంజూరు

న్యూస్‌టుడే, దుత్తలూరు

బడి సంచీ మోత నుంచి వారంలో ఒక రోజు విద్యార్థులకు విముక్తి కల్పించి ఆ రోజంతా ఆటపాటలతో అభ్యసన జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోబ్యాగ్ డే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాయి. ఇది పక్కాగా అమలుచేసేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది.

నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా పిల్లలపై బరువు తగ్గించేందుకు ప్రతి శనివారం నో బ్యాగ్‌డే అమలుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఎప్పుడో ఉత్తర్వులిచ్చినా.. అమలుకు నోచుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇకనుంచి తప్పనిసరిగా దీన్ని అమలు చేయడంతో పాటు ఆటపాటలతో చిన్నారుల్లో సృజన పెరిగేలా చర్యలు తీసుకుంది. ఇందుకు పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది. పుస్తకాల సంచీ లేకుండా పాఠశాలలకు వెళ్లి ఆడిపాడవచ్చు. ఇష్టమైన ప్రదర్శనలు చేయవచ్చు.

చదువుకుందాం.. విందాం

విద్యార్థులకు ఆ రోజు సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేలా మానసికోల్లాస కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు పాడుకుందాం... మాట్లాడుకుందాం... నటిద్దాం. సృజన తదితర కార్యక్రమాలు, మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదివే విద్యార్థులకు సృజన, తోటకు పోదాం... పరిశుభ్రం చేద్దాం... చదువుకుందాం... విందాం... తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉన్నత పాఠశాలల్లో సృజనాత్మకత, ఆటపాటలు, విద్యా, వైజ్ఞానిక నమూనాల రూపకల్పన వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. ఇవి నిర్వహించేందుకు ఒక్కో ప్రాథమిక పాఠశాలకు నెలకు రూ. 500, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ. వెయ్యి వంతున నిధులు విడుదల చేశారు. ఆయా పాఠశాలలకు కేటాయించిన నిధులతో అవసరమైన సామగ్రిని పాఠశాలలు కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుందని సమగ్ర శిక్షా అభియాన్ ఏపీసీ వెంకటసుబ్బయ్య తెలిపారు. అన్ని పాఠశాలల్లో ప్రతి శనివారం నో బ్యాగ్‌డేను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టంచేశారు.

జిల్లాలోని విద్యాలయాల వివరాలు ఇలా..

ప్రాథమిక పాఠశాలలు	2,033
ప్రాథమికోన్నత పాఠశాలలు	256
ఉన్నత పాఠశాలలు	295
కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు	12
ఏపీ ఆదర్శ పాఠశాలలు	11
మొత్తం విద్యార్థులు	2,04,327 మంది

బస్సు కింద పడి వృద్ధుడి మృతి

కావలి, న్యూస్‌టుడే: బస్సు కిందపడి వినుకోట వీరరాఘవులు (75) అనే వృద్ధుడు దుర్మరణం చెందిన ఘటన ఇది. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఈ ఘటన జరిగింది. ఆత్మకూరు డిపో బస్సు రివర్స్ చేస్తుండగా నడిచి వెళుతున్న అతన్ని ఢీకొంది. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిది నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం. ఆయన ఓ పని నిమిత్తం రాగా, ప్రమాదానికి గురయ్యారు. మృతదేహాన్ని ప్రాంతీయాసుపత్రికి తరలించారు.

కృత్రిమ గర్భధారణతో మేలు జాతి పశువులు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశువులను పొంది పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి శాఖ విస్తరణాధికారి డాక్టర్ డి.శ్రీనివాసులు, కందుకూరు ఉపసంచాలకులు డాక్టర్ శ్రీధర్‌రావు సూచించారు. రాష్ట్రీయ గోకుల మిషన్ పథకంలో భాగంగా మండలంలోని తిమ్మారెడ్డిపల్లెలో గురువారం సర్పంచి ఏడిద నారాయణమ్మ అధ్యక్షతన పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా చూడి పశువుల పోషణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో దుత్తలూరు ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు కె.సురేష్‌బాబు, పెద్దకొండూరు పశువైద్యాధికారి లక్ష్మీప్రసాద్, గండిపాలెం పశు వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్రశర్మ, వరికుంటపాడు ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి వీరహరిన్, షంషుద్దీన్, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

కైలాస భూమి అభివృద్ధికి ఎంపీ లాడ్స్ నిధులు

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘంలో హిందూ శ్మశానవాటికలో భవన నిర్మాణానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. రూ.25లక్షలు ఎంపీ లాడ్స్ నిధులు కేటాయించినట్లు కైలాస భూమి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎంవీ శేషయ్య, మల్లారెడ్డిలు తెలిపారు. వారు మాట్లాడుతూ కర్మక్రతువులు చేసేందుకు భవనం నిర్మిస్తున్నామన్నారు. గ్రామంలోని దాతలు ముందుకు వస్తే మరింత మేలు జరుగుతుందన్నారు. ఈనెల 15న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతులమీదుగా భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు

రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె.నగర్, నెల్లూరు-4.

ఫోన్: 0861-2326707, మొబైల్: 9440905330

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద ఆస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 29.12.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 29.12.2025, ఉ॥ 11.00 గం నుండి మ॥ 01.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 26.12.2025, సా॥ 4:00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, కందుకూరు బ్రాంచ్ (6162), ఫోన్: 94917 30758

1. ఋణగ్రహీత: శ్రీ గంగాడి వెంకటరావు, తండ్రి: నరసింహం మరియు హామీదారు: శ్రీ ఎమ్. బాలచంద్ర, తండ్రి: కోటయ్య. తేది 08.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 8,90,581.74/– + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్, వలేటివారిపాలెం మండలం, సమీరపాలెం గ్రామం, ఎస్ నెం.286/2హెచ్ నందు 239.11 చ॥గ॥ల రెసిడెన్షియల్ భూమి & బిల్డింగ్. హద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: పాలడుగు రామమూర్తి యొక్క ఇంటి స్థలం, పడమర: దివి మల్లిఖార్జున యొక్క స్థలం, ఉత్తరం: గంగడి శివయ్య యొక్క ఖాళీ స్థలం.
రిజర్వు ధర: రూ. 13,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ.1,30,000/-

కెనరా బ్యాంక్, అల్లూరు బ్రాంచ్ (13464), ఫోన్: 83285 94950

2. ఋణగ్రహీత: శ్రీ పసుపులేటి శ్రీనివాసులు (ఋణగ్రహీత), తండ్రి: లేటు బాల కోటయ్య మరియు శ్రీ అంబటి హజారత్తయ్య, తండ్రి: వెంకట రమణయ్య (హామీదారు) తేది 08.12.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 1,91,395.11/– + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, ఇందుపూర్ గ్రామపంచాయితీ మరియు గ్రామం, 4వ వార్డు, సర్వే నెం.43, డి.నెం. 3/52 నందు రెసిడెన్షియల్ బిల్డింగ్. ఈ హద్దులలో 30 అంకణములు లేదా 240 చ॥గ॥ విస్తీర్ణంగల స్థలం మరియు అందులో నిర్మించిన ఇల్లు పసుపులేటి శ్రీనివాసులు ఆధీనంలో ఉండి అనుభవించబడుతుంది. హద్దులు: ఉత్తరం: బసవరెడ్డి వెంక రెడ్డి ఇల్లు, తూర్పు: రాజవీధి, దక్షిణం: రాజవీధి, పడమర: అంబటి వెంకటేశ్వర్లు ఇల్లు. టైటిల్ హోల్డర్: శ్రీ పసుపులేటి శ్రీనివాసులు.
రిజర్వు ధర: రూ. 10,52,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,06,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, నెల్లూరు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 09.12.2025, ప్రదేశం: నెల్లూరు సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బాలికపై లైంగిక దాడి కేసులో జీవిత ఖైదు

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: బాలిక (14)ను బెదిరించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడి గర్భిణిని చేసిన నిందితుడు రాగల వెంకట రమణయ్యకు (54) జీవిత ఖైదుతో పాటు వివిధ సెక్షన్ల కింద రూ. 61,500 జరిమానా విధిస్తూ జిల్లా పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సిరిపిరెడ్డి సుమ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు. .తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం ఓ గ్రామానికి చెందిన బాలిక సూళ్లూరుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. కరోనా విజృంభించడంతో పాఠశాలకు వెళ్లకుండా ఇంటివద్దనే చదువుకునేది. తల్లిదండ్రులకు గ్రామ సమీపాన మూడెకరాల పొలం ఉండేది. అందులో కోతల అనంతరం కుప్పలు వేయగా.. బాలిక అప్పుడప్పుడు కాపలాకు వెళ్లేది. ఈ నేపథ్యంలో అక్కడే పశువులు మేపుకొంటున్న నిందితుడు రాగల వెంకట రమణయ్య ఓ రోజు ఉదయం పది గంటల సమయంలో ఒంటరిగా ఉన్న బాలికపై అత్యాచారం చేశాడు. విషయం ఎక్కడైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. కొద్ది రోజులు తరువాత పొలం వద్దకు వెళ్లగా బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డారు. ఓ రోజు బాలిక ఇంటి వద్ద వాంతులు చేసుకొని అనారోగ్యానికి గురైంది. తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకువెళ్లగా గర్భవతి అని వైద్యులు తేల్చారు. జరిగిన విషయాన్ని వారికి చెప్పింది. బాధితురాలు సూళ్లూరుపేట పోలీసులకు 2021 ఆగస్టు ఒకటిన ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీటు దాఖలా చేశారు. విచారణలో నేరం రుజువైంది. ప్రాసిక్యూషన్ తరఫున అడిషినల్ పీపీ డి.చంద్రశేఖర్ కేసు వాదించారు.

ఇద్దరు రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నేరాలకు పాల్పడుతున్న ఇద్దరు రౌడీషీటర్లపై చిన్నబజారు పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. నెల్లూరు నగరం మూలాపేట రాజీవ్ గృహకల్పకు చెందిన ఎస్.జయప్రకాష్ ప్రస్తుతం నవాబుపేటలో ఉంటున్నాడు. అతనిపై చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో రౌడీ షీటు ఉంది. నెల్లూరు నగరం, బుచ్చి పోలీసు స్టేషన్లలో అయిదు కేసులు ఉన్నాయి. బోగోలు మండలం బిట్రగుంట మసీదు వీధికి చెందిన షేక్ షాహుల్ హమీద్ ప్రస్తుతం జనార్దన్ రెడ్డి కాలనీ టిడ్కో హౌస్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతనిపై కూడా చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో రౌడీషీటు ఉంది. ఇతనిపై 28 కేసులు ఉన్నాయి. వీరిద్దరికి పోలీసులు పలుమార్లు కౌన్సెలింగ్ ఇచ్చినా.. నేరాలకు పాల్పడుతూనే ఉన్నారు. కలెక్టర్ అనుమతితో వీరిద్దరిపై పోలీసు అధికారులు పీడీ యాక్ట్ నమోదు చేశారు. జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న జయప్రకాష్, షాహుల్ హమీద్‌లకు చిన్నబజారు పోలీసులు నోటీసులు అందజేశారు. అనంతరం కడప కేంద్ర కారాగారానికి తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు తెలిపారు.

EENADU e Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

సరస్వతి నగర్, సాయి దీప్ హైల్యాండ్స్ అపార్ట్‌మెంట్‌లో వెస్ట్ ఫేసింగ్ 3BHK ఫ్లాట్ సెమీ ఫర్నిషెడ్ (4 a/c & 3 గీజర్స్)తో ఫ్లాట్ అమ్మబడును. ✆ 99081 77557

PLOT FOR SALE

ఆత్మకూరు బస్టాండ్ Opp: అల్లీపురం కొత్త కాలువ సెంటర్ 3వ మైలు, పొదలకూరు దగ్గర నుడా అప్రూవ్డ్ ప్లాట్స్ అం॥ లక్ష, స్పాట్ రి॥, బ్యాంకు లోన్. ✆ 9121459131

TO LET

నెల్లూరు వేదాయపాళెంలో HDFC బ్యాంక్ మిద్దెపైన 1st Floor, 4500 Sft ఆఫీసుకు, ఫుల్ ఫర్నిచర్, లీజు/Rent.Contact Number ✆ 9489080646, 8610093509

నెల్లూరు కరెంట్ ఆఫీస్ సెంటర్ కార్ జోన్ సందు రిత్విక్ ఎన్‌క్లేవ్ Duplex ఇల్లు బాడుగకు కలదు. Rent: 45,000/-. Contact Number ✆ 94402 79348

JOBS

Wanted Marketing Executive For Housekeeping Nellore & Chittoor Dist Salary +Allowances Qly: Any Degree With Relevant Experience With Good Communication Skills & Must Have a 2 Wheeler Contact: 9246341344 Please Share The Resume: resolutefacilities@gmail.com

లలితమ్మ డయాగ్నోస్టిక్ సెంటర్ నందు పనిచేయుటకు డ్రైవర్ కావలెను, జీతం: 12,000 to 15,000. Contact Number: 79893 11973, 63024 51781.

నెల్లూరు RTC బస్టాండు దగ్గర మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీ అకౌంటెంట్స్, లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్, బాయ్స్ /గర్ల్స్ కావలెను. Contact ✆ 7569897700

నెల్లూరులోని ప్రముఖ కంపెనీ తరపున పనిచేయుటకు ఫీల్డ్‌ఆఫీసర్స్ (20K ఆపైన), సెక్యూరిటీగార్డ్స్ (10K ఆపైన) కావలెను. అనుభవాన్ని బట్టి జీతం. Min.Qua: 10th, Age: 25 to 55 yrs. Contact Number ✆ 93469 48878

ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట (డేవిస్‌పేట) నెల్లూరు. ✆ 9100574129, 7675974297

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

మాట్లాడుతున్న ఆర్డీవో సన్నీవంశీకృష్ణ, తదితరులు

మాదకద్రవ్యాలతో అనర్థాలు: ఆర్డీవో

కావలి, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలకు బానిసలైతే భవిష్యత్తు కోల్పోతారని కావలి ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణ హెచ్చరించారు. గురువారం విట్స్ కళాశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ వీటికి అలవాటు పడి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని సూచించారు. కరపత్రాలు ఆవిష్కరించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు బెజవాడ రవికుమార్, రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్ల ఆవిష్కరణ

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తయారుచేసిన ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్లను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈవో వెంకటేశ్వర్లు, ఉప ఖజానాధికారి ఉస్మాన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రంతుజానీ, కరీం, మున్నా, సుబ్బారెడ్డి, ఫణిరాజు, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు: 70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మా గ్రామంలోని ఎస్సీ కాలనీకి సరఫరా చేసే నీటి శుద్ధి కేంద్రం మరమ్మతులకు గురైంది. రోజూ నీరు కొనుగోలు చేస్తున్నాం. **- దివ్యవర్షిత, పోట్లూరు**

సమాధానం: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **-వెంకటేశ్వరరావు, ఎంపీడీవో, గుడ్లూరు - గుడ్లూరు, న్యూస్‌టుడే**

? మా గ్రామంలో వీధి దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. **- మాలకొండయ్య, వెంగళాపురం**

✓ పరిశీలించి దీపాలు బాగు చేయిస్తాం. **- శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ, లింగసముద్రం - లింగసముద్రం, న్యూస్‌టుడే**

? ఉపాధ్యాయ కాలనీలో చుక్కల భూముల సమస్యపై స్పందించడం లేదు. **- శ్రీనివాసరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు**

✓ ఇందుకు సంబంధించిన దస్త్రాలను కలెక్టరేట్‌కు పంపించి పరిష్కరిస్తాం. **- ఎం.సన్నీవంశీకృష్ణ, ఆర్డీవో, కావలి - కావలి, న్యూస్‌టుడే**

? మాచవరం చెరువు కట్ట సమీపంలో కొండముడుసుపాలెం తాగునీటి పథకం పైపులైను లీకై నీరు రహదారిపైకి వస్తోంది. వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందిగా ఉంది. **-రమణయ్య, మాచవరం**

✓ పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. **- హనుమంతరావు, కొండముడుసుపాలెం, పంచాయతీ కార్యదర్శి - కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే**

? గ్రామంలోని వినాయక ఆలయం వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. పాదచారులపై దాడి చేస్తున్నాయి. **- శ్రీను, స్థానికుడు**

✓ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. **- వీరయ్య, పంచాయతీ కార్యదర్శి - ఉలవపాడు, న్యూస్‌టుడే**

? గ్రామంలో పశువులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. వీటి సంచారంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. **- కిష్టయ్య, అల్లూరు**

✓ ఇప్పటికే వాటి నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో పరిష్కారమవుతుంది **- ఉమామహేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్ - న్యూస్‌టుడే, అల్లూరు**

ప్రతిభావంతులు

విజేతలకు బహుమతులిస్తున్న ఉపాధ్యాయులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓవీ రోడ్డులో ఉన్న శివసాయి పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో 'సమకాలీన అంశాలపై' నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీహెచ్ అజయ్‌నందాచారి, సీహెచ్ కిషోర్, పి.మణికంటతేజ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ ఓ.శివరామయ్య, హెచ్ఎం పి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఎస్.కె.మలాంగ్‌బాషా, సీహెచ్ వాసుబాబు బహుమతులు అందజేశారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

ఉదయగిరి, దుత్తలూరు, న్యూస్‌టుడే : పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే పెట్టుబడులు తగ్గించుకోవడంతోపాటు అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సురేఖాదేవి, కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైతు సేవా కేంద్ర-1లో గురువారం ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో రబీ సీజన్‌లో పంటల సాగుపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు మదన్‌మోహన్, సునీల్‌కుమార్, ఏఈవోలు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు. దుత్తలూరు మండలంలోని లక్ష్మీపురంలో జొన్న, సెనగ పంటలను వ్యవసాయాధికారులతో కలిసి శాస్త్రవేత్తలు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల శాఖ వ్యవసాయాధికారి రామ్మోహన్, ఏడీఏ చెన్నారెడ్డి, ఆదర్శ రైతు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ కోసమొచ్చి.. కత్తితో దాడి చేసి!

మూసాపేట, న్యూస్‌టుడే: బ్యాటరీ దుకాణ యజమానిపై ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడి చేసిన ఘటన అల్లాపూర్ ఠాణా పరిధిలో జరిగింది. సీఐ వెంకట్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. దగదర్తికి చెందిన శ్రీకాంత్ నాయుడు(38) కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ వచ్చారు. గాయత్రి నగర్‌లో నివాసం ఉంటూ వివేకానంద నగర్‌లో 'సిటీ బ్యాటరీ కార్పొరేషన్' పేరుతో దుకాణం నడుపుతున్నారు. బుధవారం రాత్రి 10 గంటలకు ఓ వ్యక్తి ఫోన్ చేసి ద్విచక్ర వాహనానికి బ్యాటరీ కావాలని.. దుకాణం వద్దకు వస్తున్నామని చెప్పాడు. దుకాణం మూసివేయొద్దని అభ్యర్థించారు. అందుకు సరేనని చెప్పిన తర్వాత కొంతసేపటికి గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చారు. అంతకు ముందు ఫోన్ చేశామని చెప్పారు. బ్యాటరీ కొంటామని చెప్పి రకరకాల బ్యాటరీలు చూసి 20 నిమిషాలు గడిపారు. ఆ తర్వాత అకస్మాత్తుగా కత్తితో శ్రీకాంత్ నాయుడుపై దాడిచేశారు. ఈ క్రమంలో తల వెనుక భాగంలో తీవ్ర గాయమైంది. మరోసారి దాడి చేసినప్పుడు బాధితుడు చేతులు అడ్డుపెట్టడంతో వేళ్లకు సైతం గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆ ప్లాట్లు కొంటే పాట్లే!

స్థిరాస్తి వ్యాపారుల మాయాజాలం

వింజమూరు, న్యూస్‌టుడే

స్థిరాస్తి వ్యాపారుల్లో కొందరు మాయాజాలం చేస్తున్నారు. అనధికారిక ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారు. వీటిని కొనుగోలు చేసిన వారు నిండా మునుగుతున్నారు. ఇళ్లు నిర్మించుకోవాలన్నా.. విక్రయించుకోవాలన్నా వీలుకాక నానాఇబ్బందులు పడుతున్నారు. ఈదందా పట్టణంగా మారిన వింజమూరు పరిధిలో ఎక్కువగా జరుగుతోంది. ఇటీవల అధికారులు తనిఖీ చేయగా పదుల సంఖ్యలో అనుమతులు లేనివాటిని గుర్తించారు. వింజమూరు, నందిగుంట, లెక్కలవారిపాలెంలో 25 వేయగా.. మూడు మినహా మిగిలినవన్నీ అనధికారమేనని ప్రకటించారు. వింజమూరు పరిసర గ్రామాల్లో సుమారు 250 ఎకరాలకు (5 వేలకు పైగా ప్లాట్లు) పైగా నుడా, డీటీసీపీ అనుమతులు లేకుండా లేఅవుట్లు వేశారు. వీటిలో చాలావరకు ప్లాట్లు అమ్మేశారు. కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఇవికాక చిన్న చిన్నవి చాలా ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ప్రకటించి రాయితీతో క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. అయినా వీరు ముందుకురావడం లేదు. దీనిపై నుడా అధికారులు ఇటీవల అనధికార లేఅవుట్ల యజమానులకు నోటీసులు అందజేశారు.

యంత్రంతో హద్దు రాళ్లు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఇవీ నిబంధనలు

లేఅవుట్ వేసే వారు ప్రజావసరాల కోసం పది శాతం స్థలం పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి. నిబంధనల ప్రకారం రహదారులు, విద్యుత్తు, మురుగుకాలువలు, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలి. డీటీసీపీ, నుడా అనుమతి తీసుకోవాలి. ఇవేవీ లేకుండానే ప్లాట్లుగా విభజించి విక్రయించి కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. దశాబ్ద కాలంలో శివారు ప్రాంతాల్లో భారీగా వెంచర్లు వెలిశాయి. కావలి-ఉదయగిరి హైవే రోడ్డుకు ఇరువైపులా పుట్టగొడుగుల్లా వెలిశాయి. అసైన్‌మెంట్, పోరంబోకు స్థలాలు, వాగులను ఆక్రమించి ప్లాట్లుగా చేసి విక్రయించారు. ఈ తంతు అంతా తెలిసినా సంబంధిత అధికారులు మామూళ్లతో మిన్నకుండిపోతున్నారన్న ఆరోపణలున్నాయి.

కొనుగోలుదారుల అవస్థలు

అనుమతులు లేని వాటిలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి విద్యుత్తు కనెక్షన్, బ్యాంకు రుణాలు మంజూరు కావు. వీటిలో ఇల్లు నిర్మించుకోవాలంటే పంచాయతీకి 14 శాతం పన్ను చెల్లించాలి. దళారుల మాటలు నమ్మి మోసపోయామని కొనుగోలుదారులు లబోదిబోమంటున్నారు.

ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

అక్రమ లేఅవుట్ల యజమానులతోపాటు ప్లాట్ల కొనుగోలుదారులు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి. యజమానులకు ఇటీవల నోటీసులు ఇచ్చాం. నుడా నుంచి అనుమతులు తీసుకోవాలి. లేకుంటే రిజిస్ట్రేషన్లు ఆపడంతో పాటు చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

– కె.రామారావు, పంచాయతీ కార్యదర్శి

సుపరిపాలన యాత్ర జయప్రదం చేయండి

వింజమూరు : నెల్లూరులో ఈ నెల 15న జరిగే అటల్ - మోదీ సుపరిపాలన బస్సు యాత్రను జయప్రదం చేయాలని భాజపా మండల శాఖ అధ్యక్షుడు అంబటి ఈశ్వర్‌రెడ్డి కోరారు. స్థానికంగా కల్యాణమండపంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మవరంలో గురువారం యాత్ర ప్రారంభమైందని, 15న నెల్లూరుకు చేరుతుందన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు మద్దూరు నాగేశ్వర్‌రెడ్డి, మాదినేని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయానికి బీరువా బహూకరణ

వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిపాలెం గ్రామ సచివాలయానికి దాతలు బీరువా బహూకరించారని పంచాయతీ కార్యదర్శి యు.వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామానికి చెందిన దాతలు తుమాటి కోటయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు వెంకటేశ్వర్లు, వెంకట నరసింహం బీరువాను సర్పంచి అమరేశ్వరికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్టేటిమిట్ట రహదారి సాగసు చూడతరమా!

స్థానిక యర్రబల్లిపాలెం నుంచి చిట్టేటిమిట్టకు వెళ్లే రహదారి అధ్వానంగా తయారవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వర్షాలకు బురదమయమై అడుగుపెట్టేందుకు వీల్లేకుండా ఉంది. అధికారులు స్పందించి ఈ రహదారిని బాగు చేయించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కె.రామారావు మాట్లాడుతూ పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. **- వింజమూరు, న్యూస్‌టుడే**

పనులు ఇలాగేనా?

జాతీయ రహదారి మరమ్మతుల్లో నిబంధనలను గాలికొదిలేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డుపై కొత్త లేయర్ వేసేందుకు యంత్రంతో ఛిద్రం చేశారు. ఇలా చేసి 20 రోజులవుతున్నా తారు వేయలేదు. దీంతో దుమ్ము రేగుతుంది. ద్విచక్రవాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. **- న్యూస్‌టుడే, వరికుంటపాడు**

కొత్త ప్లాంటు.. లీకులమయం

ఇది పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఇటీవల ఏర్పాటుచేసిన తాగునీటి ప్లాంట్. లీకైపోతోంది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రతినిధులే కొనుగోలు చేసి అమర్చారు. కొత్త ప్లాంట్‌కే ఇలాంటి ఇబ్బందులు రావడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటిండెంట్ ఉషాబాల స్పందిస్తూ ప్లాంట్‌కు సంబంధించిన బిల్లు ఇంకా మంజూరు చేయలేదన్నారు. సమస్య లేకుండా చూస్తామన్నారు. **- కావలి, న్యూస్‌టుడే**

రోడ్డుపై మురుగు.. రాకపోకలకు అవస్థ

పట్టణంలో ఆర్టీసీ డిపో సమీపంలో మంగలికట్టకు వెళ్లే మార్గంలో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అవస్థలు పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. రద్దీగా ఉండే మార్గం కావడంతో స్థానికంగా నివాసాలుండే వారు కూడా సమస్యగా ఉంటుందన్నారు. **-ఉదయగిరి, న్యూస్‌టుడే**

ప్లాస్టిక్ సంచులతో అనర్థాలు

సంచులు పంచుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

బిట్రగుంట : ప్లాస్టిక్ సంచులు వాడితే పర్యావరణంతో పాటు ఆరోగ్యం దెబ్బతింటుందని ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హెచ్చరించారు. బోగోలు మండలం కొండబిట్రగుంటలో గురువారం శిబిరం జరిగింది. సేవా కార్యక్రమాల్లో భాగంగా వస్త్ర, నార సంచులు ఉపయోగిస్తే మేలని సూచించారు. గ్రామంలో ఎకో ఫ్రెండ్లీ సంచులు పంచారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వీవీఎన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (జూనియర్ డివిజన్) కావలి

E.P.No. 15/2018
O.S.No. 143/2008

DHR : మన్నెమేల కిషోర్‌రెడ్డి
Vs
JDR: రాంశింగ్ మురళీమోహన్‌శింగ్
S/o B.రాంశింగ్
S.T. కాలనీ, మఱ్ఱిచెట్టు సంఘం, D.No. 119, ముసునూరు, కావలి మండలం & మున్సిపాలిటి, SPSR నెల్లూరు జిల్లా.

JDR అనువారికి ఈ నెంబరున DHR మీపై EP దాఖలు చేసుకొన్నందున EP షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని జప్తు జరిగించు నిమిత్తం మీకు CPC Order-21 -Rule 54(1) A ప్రకారం నోటీసు నిమిత్తం తే. 31-12-2025దీకి వాయిదా వేయబడి వున్నది. కనుక యిందు విషయమై మీకు గల ఆక్షేపణలు ఆ రోజు పగలు గం॥ 10.30 లకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు : శ్రీ కలికి శ్రీనివాసులురెడ్డి, B.Com., B.L., DHR అడ్వకేట్, కావలి, SPSR నెల్లూరు జిల్లా.

ప్రతిపాదనల్లోనే భూగర్భ డ్రైనేజి

- జంట పంచాయతీలు: బోగోలు, విశ్వనాథరావుపేట
- మొత్తం జనాభా : 25 వేలకు పైనే
- గ్రామంలోని రహదారులు : 29 కిలోమీటర్లు

బిట్రగుంట, న్యూస్‌టుడే

మండల కేంద్రమైన బోగోలు.. పక్కనే ఉన్న విశ్వనాథరావుపేట.. ఇవి రెండు జంట పంచాయతీలు. వీటిలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు పదిహేనేళ్ల కిందటే తెరపైకి వచ్చిన భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు కనుమరుగైంది. అప్పట్లో శాటిలైట్ సర్వేని అనుసరించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పరిశీలించారు. దీంతో భూగర్భ డ్రైనేజీ వచ్చేస్తుందని, ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రజలు ఆశించారు. ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగడం లేదు. అప్పట్లో కోవూరుపల్లి, నాగులవరం గ్రామాన్ని కలిపితే మున్సిపాలిటీగా మార్చవచ్చన్న ప్రచారం కూడా జరిగింది. జంట పంచాయతీల్లో

ప్రజలకు తప్పని అవస్థలు

25 వేల మంది ఉన్నారు. 29 కిలోమీటర్ల మేరకు రోడ్లు ఉన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గత ప్రభుత్వం రెండు పంచాయతీల్లో అయిదు సచివాలయాలు ఏర్పాటుచేసినా సౌకర్యాలపై దృష్టి పెట్టలేదు.

విశ్వనాథరావుపేటలోని వీధిలో మురుగునీరు ఇలా..

రెట్టింపైన కష్టాలు

అసలే ఇరుకు రోడ్లు. దీనికి తోడు 35 ఏళ్ల కిందట నిర్మించిన కాలువలు దెబ్బతిన్నాయి. మురుగునీరు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. రైల్వేకి చెందిన వందల ఎకరాల్లోని మురుగునీరు ప్రజలను అసౌకర్యానికి గురిచేస్తుంది. దోమల బెడద తీవ్రమైంది. రాత్రిళ్లే కాదు పగలు కూడా దాడి చేస్తున్నాయి. బోదకాలు ప్రబలుతోంది.

చాలా అవసరం : శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్, బోగోలు

బోగోలు, విశ్వనాథరావుపేట పంచాయతీల్లో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు ఎంతో అవసరం. దుర్గంధం నుంచి ప్రజలను కాపాడడమే కాకుండా రవాణా వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తాం.

ఎన్జీవో అధ్యక్షుడిగా శివకుమార్

నూతనంగా ఎన్నికైన ఏపీ ఎన్జీవో కావలి కమిటీ ప్రతినిధులు

కావలి, న్యూస్‌టుడే: ఎన్జీవో కావలి కమిటీ అధ్యక్షుడిగా వైద్యారోగ్య శాఖకు చెందిన ఎస్.శివకుమార్ మరోసారి ఎన్నికయ్యారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ పీఆర్‌సీ సాధనే ధ్యేయమన్నారు. సహాయాధ్యక్షులుగా పి.ప్రతిమ, ఉపాధ్యక్షులుగా ఈవోపీఆర్‌డీ శ్రీదేవి, వెంకటేశ్వరరావు, వీరయ్య, రామకృష్ణ, సుజల్‌కుమార్, కార్యదర్శిగా నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉషారాణి, సంయుక్త కార్యదర్శులుగా ప్రశాంతి, బసవమోహన్, వేణుకుమార్, పల్లవి, రూబెన్, భాస్కర్, అరుణ్‌కుమార్, సుధను ఎన్నుకున్నారు.

16న కందుకూరు తాలూకా అసోసియేషన్ ఎన్నిక

కందుకూరు పట్టణం : కందుకూరు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఈనెల 16వ తేదీ పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో జరుగుతుందని తాలూకా ఎన్నికల అధికారి పి.కిరణ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సభ్యత్వం తీసుకోని వారు ఈనెల 16వ తేదీ 11 గంటల్లోపు పొందొచ్చని తెలిపారు.

వ్యాపార అభివృద్ధిపై అవగాహన సదస్సు

ఉదయగిరి, న్యూస్‌టుడే : చెక్క నగిషీ కేంద్రం కళాకారులకు గురువారం పట్టణంలో వ్యాపార అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌ఛార్జి తహసీల్దారు షేక్ షాజియా మాట్లాడుతూ కేంద్రంలో డిమాండ్ అధికంగా ఉన్న చెక్క నగిషీలను తయారు చేయాలన్నారు. వ్యాపారాభివృద్ధిపై ఆరు రోజులపాటు 20 మంది కళాకారులకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీజీబీ సహాయ మేనేజర్ సుధీర్, కేంద్ర నిర్వాహకులు గౌసియాబేగం, జాకీర్‌హుస్సేన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

జనసైనికులపై కేసు కొట్టివేత

కావలి, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో జనసేన నాయకులు, కార్యకర్తలపై నమోదైన కేసును కావలి న్యాయస్థానంలో గురువారం కొట్టేశారు. దత్తపుత్రుడికి ఛాలెంజ్ 175 నియోజకవర్గాల్లో పోటీ చేయగలరా అంటూ చంద్రబాబు పల్లకీ మోస్తున్నట్లు పవన్‌కల్యాణ్ చిత్రంతో 2023 సెప్టెంబరు 9న పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. వాటిని తొలగించాలని కావలి పురపాలక సంఘంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దీంతో జనసేన నాయకులు ఆందోళన చేయగా.. 17 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీన్ని న్యాయస్థానం కొట్టేసింది.

రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు

రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

కొండాపురం, న్యూస్‌టుడే: మండలంలోని సాయిపేట- మక్కెనవారిపాలెం రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు టెలికాం సలహా కమిటీ ఉదయగిరి నియోజకవర్గ డైరెక్టరు తాటికొండ అనూష తెలిపారు. గురువారం నాబార్డు ఏఈ వివేక్, పంచాయతీరాజ్ అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో రూ. 3.85 కోట్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు దామా మహేశ్వరరావు, బొల్లినేని వెంకటరమణయ్య, మక్కెనవారిపాలెం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తీరానికి కొట్టుకొచ్చిన తాబేలు కళేబరం



గుడ్లూరు, ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కరేడు సముద్ర తీరంలో గురువారం సముద్ర తాబేలు కళేబరం కొట్టుకొచ్చింది. 100 కేజీలకు పైనే ఉండే తాబేలు వయసు 50 సంవత్సరాలకు పైగా ఉంటుందని మత్స్యకారులు తెలిపారు. సముద్రంలో వచ్చిన వాతావరణ మార్పులతో మృతి చెంది ఉంటుందని వారు వివరించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : ఒంగోలు: డి.నెం.37-1-41, 1వ అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు-1, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523001, వెబ్‌సైట్ : www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

[illegible]

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా :
1) తిరుమలశెట్టి మారుతి కుమార్, తండ్రి : కోటేశ్వరరావు, డి.నెం.8-107, మేదరమెట్ల, కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా.
2) తిరుమలశెట్టి మనీమాల, భర్త : మారుతి కుమార్, డి.నెం.8-107, మేదరమెట్ల, కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా.
3) [illegible]

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : రూ.63,31,660/-
లోన్ అకౌంట్ నెంబరు : ONGL2TF2201300005
డిమాండ్ నోటీసు తేది : 17-08-2025

స్థిరాస్తి వివరములు

[illegible]

తేది : 06-12-2025, ప్రదేశం : ఒంగోలు   సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రేషన్ దుకాణంపై కేసు నమోదు

కొండాపురం, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పుఎర్రబల్లి పంచాయతీ మన్నంవారిపాలెం రేషన్ దుకాణం నిర్వాహకురాలు బి.జయంతిపై గురువారం అధికారులు 6ఏ కేసు నమోదు చేశారు. 270 కేజీలు అధికంగా సరకులు ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ డీటీ పి.శ్రీనివాసులు తెలియజేశారు. దీంతో కేసు నమోదు చేసినట్లు వివరించారు.

జామాయిల్ మొక్కలు నాటారని ఫిర్యాదు

ఉదయగిరి : మండలంలోని సున్నంవారిచింతల సమీపంలో ఉన్న తన భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు జామాయిల్ మొక్కలు నాటారని షేక్ మల్లిక అనే మహిళ గురువారం ఇన్‌ఛార్జి తహసీల్దారు షాజియాకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 1192 సర్వే నంబరులో 2.50 ఎకరాల భూమిని మంజూరు చేసిందన్నారు. ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు ఆ పొలంలో జామాయిల్ మొక్కలు నాటారన్నారు. దీనిపై ఫిర్యాదు చేయగా.. స్పందించిన తహసీల్దారు విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని ఆమెకు తెలిపారు.

భూఆక్రమణపై ఫిర్యాదు

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని రాళ్లపాడులో ప్రభుత్వ భూమి ఆక్రమణపై రెవెన్యూ అధికారులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 106/3లో ఉన్న భూమిని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి సాగుచేస్తున్నారు. అతనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై నారాయణ మాట్లాడుతూ ఫిర్యాదు అందిందని విచారిస్తున్నామన్నారు.

యువకులు ప్రాణ దాతలు

రక్తదానం చేస్తున్న యువకులు

దగదర్తి, న్యూస్‌టుడే

యువకులు చదువుతో పాటు సేవా కార్యక్రమాలపై ఆసక్తి చూపుతున్నారు. అందరూ కలసికట్టుగా గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారు. వీరికి చిరుద్యోగులు సాయమందిస్తున్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి ప్రాణదాతలుగా ప్రశంసలు అందుకుంటున్నారు. అత్యవసరమైన వారికి తక్షణమే వెళ్లి రక్తం అందిస్తున్నారు. 2005లో ఏర్పడిన ప్రిన్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయ్య చొరవతో వారు రక్తదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పదేళ్లుగా వీరు సమాజ సేవ చేస్తున్నారు. మండలంలోని శ్రీరామపురానికి చెందిన ప్రసాద్, వినోద్ కుమార్, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యువకుడు చినబాబు ఈ ఉద్యమంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

ఐటీఐ చదివి ..

శ్రీరామపురం పంచాయతీలోని రామకృష్ణాపురానికి చెందిన ప్రభాకర్, మేరీ దంపతుల కుమారుడు **చినబాబు.** ఐటీఐ చదివారు. అవసరమైన వారికి రక్తదానం చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు సార్లు దానం చేశారు. ప్రిన్స్ యూత్‌తో కలసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పేరుకు పేద.. సేవల్లో మిన్న

మండలంలోని శ్రీరామపురానికి చెందిన **ప్రసాద్**ది పేద కుటుంబం. ఇంటర్ వరకూ చదువుకున్నారు. తండ్రి లేరు. దీంతో కుటుంబ పోషణకు కూలి పనులు చేస్తున్నారు. మరోవైపు పేదల సేవలో తరిస్తున్నారు. ప్రిన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా రక్తం అవసరమైతే వెళ్లి ఇస్తున్నారు. ప్రాణదాతగా గుర్తింపు పొందారు. ఇప్పటివరకు అయిదుసార్లు దానం చేసి పలువురి ప్రాణాలు కాపాడారు. గ్రామంలో పేదలకు తన వంతు సాయం చేస్తున్నారు.

చిరుద్యోగి అయినా..

శ్రీరామపురానికి చెందిన **వినోద్‌కుమార్** చిరుద్యోగం చేస్తూ సేవలు నిర్వహిస్తున్నారు. తండ్రి కేశవులు. తల్లి శేషమ్మ. పీఈటీ శిక్షణ పూర్తి చేసి, ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదాన ఉద్యమంలో పాల్గొంటున్నారు. ఆరు సార్లు దానం చేశారు. విద్యార్థులకు క్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. యువతకు క్రీడలపై పలు సూచనలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. పండగల సమయాల్లో యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.

(c) eenadu

రిలేనిరాహారదీక్షలో పాల్గొన్న ముస్లిం సోదరులు

నెల్లూరు ముద్దు.. తిరుపతిలో చేర్చొద్దు

కలువాయి, న్యూస్‌టుడే: నెల్లూరులోనే కలువాయిని ఉంచాలని కోరుతూ ముస్లిం సోదరులు డిమాండ్ చేశారు. కలువాయిలో ఐకాస సభ్యులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో గురువారం వారు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఐకాస సభ్యులు గ్రామాల్లో పర్యటించి ప్రజల నుంచి సంతకాల సేకరణ చేస్తున్నారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

కాలానుగుణ వ్యాధులపై అవగాహన

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: పొనుగోడులో గురువారం కాలానుగుణ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం, వైద్యశిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో తిరిగి ప్రజలకు స్క్రబ్‌టైఫస్ వ్యాధి లక్షణాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం జ్వర, రక్తపరీక్షలను చేశారు. మందులు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : పొదలకూరు మండలం నావూరు సచివాలయంలో సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడం లేదు. హాజరు కానివారిపై చర్యలు తీసుకోవాలి– వెంకటేశ్వర్లు, స్థానికుడు

సమాధానం : విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. – నరసింహరావు, ఎంపీడీవో

? అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామంలోని ముస్లిం కాలనీలో మురుగు కాలువలు లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇళ్లలో నుంచి మురుగు రోడ్డుపై వచ్చి చేరుతోంది. –మహబూబ్ బాషా, గ్రామస్థుడు

✓ ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదలైతే మురుగు కాలువలు నిర్మిస్తాం. –పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి

? ఏఎస్‌పేట మండలం కుప్పురుపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు సమస్య తీవ్రంగా ఉంది. – శ్రీనివాసులు, గ్రామస్థుడు

✓ పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటాం. – మహబూబ్‌బాషా, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు రూరల్ పరిధిలోని పార్లపల్లి వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. చర్యలు తీసుకోవాలి. – మీరావలి, గ్రామస్థుడు

✓ ఏర్పాటు చేయిస్తాం.– శ్రీనివాసులు, ఏఈ

? మర్రిపాడు సెంటర్‌లో బస్‌షెల్టర్ వద్ద రూ. లక్షల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. – శేఖర్, స్థానికుడు

✓ పరిశీలించి, వినియోగంలోకి తీసుకొస్తాం. – నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో

? సంగంలో సహకార సంఘం సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద నీరు లీకై రహదారిపైకి వస్తుంది. – రాజేష్, సంగం

✓ సంబంధిత వ్యక్తులకు తెలియచేసి నీటిని రానీయకుండా చేస్తాం.– ఆర్.నరసయ్య, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం అనంతపురం సమీపంలోని పొరుడు కాలువలో వ్యర్థాలు, గుర్రపుడెక్క, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. నీటి పారుదలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – రమణయ్య, స్థానికుడు

✓ కాలువ మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – అలీ, ఏఈ, నీటిపారుదల శాఖ

? తోటపల్లిగూడూరు మండలం వరదపూడి నుంచి అనంతపురం గ్రామానికి వెళ్లే రోడ్డు గతుకులమయంగా ఉంది. – శివశంకర్

✓ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపించాం. మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – రమేష్, ఏఈ, పంచాయతీరాజ్

? విడవలూరు రామక్రిష్ణాలోని మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. – స్థానికులు

✓ పరిశీలించి కాలువల్లో పూడిక తీయిస్తాం. – జగదీష్, పంచాయతీ కార్యదర్శి

? కోవూరు మండలం మోడెగుంటలో చెత్త పేరుకుపోయాయి. – స్థానికులు

✓ పరిశీలించి పారిశుద్ధ్య మెరుగుపరుస్తాం. – వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి

సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయొద్దు

పనులు అడ్డుకుంటున్న రైతులు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: శ్రీకొలను గ్రామంలో సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటు చేయొద్దంటూ కొంతమంది రైతులు గురువారం నిరసనకు దిగారు. అధికారులు భూములను చదును చేయిస్తుండగా అడ్డుకున్నారు. వివరాల మేరకు ఏఎస్‌పేట మండలం లోని శ్రీకొలను గ్రామ పరిధిలోని సర్వే నంబరు 411లో ప్రభుత్వ భూములన్నాయి. వీటిలో 32 ఎకరాల్లో ప్లాంటు ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగా భూములను చదును చేస్తుండగా జేసీబీ యంత్రాన్ని పలువురు రైతులు అడ్డుకున్నారు. అక్కడికి వెళ్లిన రెవెన్యూ అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. గ్రామంలో మేత పోరంబోకు భూములుగా అనాదిగా ఉన్నాయని, వాటిలో తమ పశువులను మేపుకొంటున్నట్లు తెలిపారు. ప్లాంటు ఏర్పాటు చేసేందుకు తొలుత గ్రామసభ ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి తీర్మానం లేకుండా ఎలా ఏర్పాటు చేస్తారంటూ ప్రశ్నించారు. ఈ విషయమై తహసీల్దారు అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేయడం జరిగిందన్నారు. అనంతరం విద్యుత్తు శాఖకు అప్పగించడం జరుగుతుందన్నారు. మండల డిస్కం ఏఈ నిరంజన్ స్పందిస్తూ ప్రభుత్వ భూములను రెవెన్యూ ద్వారా సర్వే చేసి ప్రభుత్వానికి ఇస్తుందని, అక్కడి నుంచి తమకు ఇస్తారన్నారు.

విద్యార్థినులు.. క్రీడా దీపికలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు. ఆత్మకూరులోని ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. చదువులోనే కాకుండా యోగా, కోకో, కబడ్డీలలో ప్రతిభ చూపుతున్నారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో సత్తాచాటి రాష్ట్రపోటీలకు ఎంపికయ్యారు.

యోగాతో ఆరోగ్యం : ఎస్ వెన్నెల

మాది కలువాయి మండలం వెంకటరెడ్డిపల్లి. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నా. . నాన్న వెంకటయ్య, అమ్మ రాధ. వ్యవసాయ కుటుంబం. యోగా వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకున్నా. అంతేకాకుండా వివిధ పోటీలు కూడా ఉంటాయని తెలియడంతో ఆసక్తిగా అనిపించి నేర్చుకున్నా.. క్రమం తప్పకుండా సాధన చేస్తున్నా.. గత నెలలో నెల్లూరులోని ఏసీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయిలో పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపా. త్వరలో జరగబోయే రాష్ట్ర పోటీలకు సిద్ధమతున్నా.. యోగాతో ఆరోగ్యంగా ఉంటాం. భవిష్యత్తులో ఐఏఎస్ అవ్వాలనేదే నా లక్ష్యం.

పనిలో ఏకాగ్రత ఉంటుంది: పి. షర్మిల

కొండాపురం మండలం మాది సత్యవోలు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నా.. నాన్న నాగేశ్వరరావు, అమ్మ లక్ష్మీదేవి. మాది వ్యవసాయ కుటుంబం. వ్యాయామ, ఉపాధ్యాయుల సూచనతో యోగాలో సాధన చేస్తున్నా.. యోగాతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. చేసే ఏ పనిలోనైనా ఏకాగ్రత అలవరుతోంది. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా. పోలీస్‌శాఖలో సేవలు అందించాలనేది నా లక్ష్యం.

కోకో అంటే ఇష్టం: కె. మౌర్య

మాది ముత్తుకూరు. పదో తరగతి చదువుతున్నా. అమ్మ భవాని. రేషన్ డీలర్. కోకో ఆట అంటే నాకు చాలా ఇష్టం. నిత్యం తోటివారితో సాధన చేస్తుంటా. ఇటీవల నెల్లూరులో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రదర్శన చేయడంతో రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాను. త్వరలో జరగబోయే పోటీలకు సన్నద్ధమవుతున్నా.. పోలీసునై ప్రజలకు అండగా నిలుస్తా.

మంచి గుర్తింపు తెచ్చుకుంటా: పి. వైష్ణవి

మాది ఉదయగిరి మండలం ఎర్రంరెడ్డిపల్లి. ప్రస్తుతం పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా.. నాన్న రామానాయుడు, అమ్మ సుభాషిణి. వ్యవసాయ కుటుంబం. చిన్నప్పటి నుంచి కబడ్డీ అంటే ఇష్టం. నా ఆసక్తిని గమనించి ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. ఇటీవల జరిగిన పోటీల్లో ప్రతిభ చూపా. జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటా. భవిష్యత్తులో డాక్టర్ అయి పేదలకు సేవ చేస్తా.

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించి

ఆత్మకూరు, మనుబోలు, కోవూరులోని పలు పాఠశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు.

బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ కోటేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పద్మప్రియ

విజేతలతో ప్రధానోపాధ్యాయిని అమూల్య కుమారి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీగాయత్రీ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించగా.. ఏ. మహిత(ప్రథమ), సీహెచ్ మహేంద్ర(ద్వితీయ), షేక్ నాయబ్ సుల్తాన్(తృతీయ) విజేతలుగా నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పద్మప్రియలు బహుమతులు అందజేశారు.

మనుబోలు: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో వి. గౌతమ్(ప్రథమ), టి.కార్తికేయ(ద్వితీయ), ఎం.సంతోష్(తృతీయ) విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని అమూల్య కుమారి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులందిస్తున్న ప్రిన్సిపల్, కరస్పాండెంట్

కోవూరు: పట్టణంలోని వశిష్ఠ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో జరిగిన పోటీలో వి. సంజన(ప్రథమ), బి. శివకృష్ణ(ద్వితీయ), ఎం. జోషిత(తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ రాధికారెడ్డి, ప్రిన్సిపల్ మదన్‌మోహన్ బహుమతులు అందజేశారు.

నైపుణ్యంతో ఉపాధి అవకాశాలు

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ నాగరాజకుమారి

చేజర్ల, న్యూస్‌టుడే: స్వయం ఉపాధి పొందిందేందుకు నైపుణ్యం అవసరమని తద్వారా జీవన ప్రమాణాలను పెరుగుతాయని డీఆర్డీఏ పీడీ నాగరాజకుమారి అన్నారు. యూనియన్‌బ్యాంకు, సైరైడ్ ఆధ్వర్యంలో గురువారం చేజర్లలో ఏర్పాటు చేసిన ఎంబ్రాయడరీ, ఫాబ్రిక్ పెయింటింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో ప్రస్తుతం విస్తృత అవకాశాలు ఉన్నాయని శిక్షణతో నైపుణ్యం సాధించి ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకోవాలన్నారు. శిక్షణ పొందిన వారు సొంత తయారీ యూనిట్లు ఏర్పాట్లు చేసుకోవడానికి వెలుగు సౌజన్యంతో రుణాలు అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజరు మునిశేఖర్, డీపీఎం మధుసూదన్ తెలిపారు. పొదలకూరు: పొదుపు సంఘాలు ఆర్థిక ప్రయోజనం పొందడం, ఆస్తి ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై మండల సమాఖ్య కార్యాలయ భవనంలో వెలుగు వీవోఏ, సీసీలకు నిర్వహిస్తున్న(విజన్ బిల్డింగ్) శిక్షణ శిబిరాన్ని డీఆర్డీఏ పీడీ నాగరాజకుమారి పరిశీలించారు. ఏపీఎం చిన్నయ్య, ఎంఎస్ అధ్యక్షురాలు మీనా, డీపీఎం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అదిగో కేంద్రం.. అక్కడి దాకా ఏమి వెళ్తాం

కొడవలూరు మండలం బట్రకాగోలు గ్రామ శివారులో చెత్త సంపదకేంద్రాన్ని నిర్మించారు. కానీ గ్రామంలో సేకరించిన చెత్తను రోడ్డుపై పారబోస్తున్నారు. కేంద్రం కనిపిస్తున్నా.. అక్కడ వేయడం లేదు. దీంతో కంపోస్ట్ ఎరువు తయారీ జరగడం లేదు. తద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరడం లేదు. అధికారుల నిర్లక్ష్యానికి ఇదో నిదర్శనమని పలువురు చెబుతున్నారు. – ఈనాడు, నెల్లూరు

రోడ్డుపైనే.. పేడ దిబ్బ

చెత్త, వ్యర్థాలు, పేడదిబ్బలు ఇలా ఏదైనా రహదారుల పైనే వేస్తున్నారు. విడవలూరు ప్రధాన రహదారిపై విద్యుత్తు ఉప కేంద్రం సమీపంలో పేడదిబ్బలు వేస్తుండడంతో సమీపంలో ఉన్న జూనియర్, డిగ్రీ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వేయనీయకుండా చూడాలని వాహనచోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

దశాబ్దాలుగా..అసంపూర్తిగా..!

పొదలకూరు రాంనగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు భోజన వసతితో పాటు చదువుకునేందుకు వీలుగా ఉండేందుకు భవన నిర్మాణాన్ని రెండు దశాబ్దాలు క్రితం మొదలు పెట్టారు. గోడలు వరకు నిర్మించి వదిలేశారు. దీంతో అసంపూర్తి భవనం కాస్త అధ్వానంగా మారింది. గోడలు ధ్వంసమై పునాదులు సైతం బలహీనమవుతున్నాయి. స్వల్ప మరమ్మతులు, భవనానికి స్లాబు ఏర్పాటు చేసి, విద్యుత్తు సౌకర్యం కల్పిస్తే ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు, అధ్యాపకులు విన్నవిస్తున్నారు. – పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే

ఆ దారిలో దుర్వాసన బాబోయ్!

సోమశిలలోని కలువాయి రోడ్డులో వ్యర్థాలు వేస్తున్నారు. దుకాణాలలోని చెత్త, గ్రామంలో చుట్టుపక్కల నివసించే కుటుంబాల వాళ్ల వ్యర్థాలను ఇక్కడే వేయడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. తమ నివాసాల వద్ద కాకుండా దూరప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న వారు లేరని వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య మాట్లాడుతూ సిబ్బందిని పంపి వ్యర్థాలను తొలగిస్తామన్నారు.– న్యూస్‌టుడే, అనంతసాగరం

కాలువ అధ్వానం.. తప్పదు ప్రమాదం

మల్లికార్జునపురంలో వ్యర్థ జలాల వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ కాలనీల పక్కనే ఉండే కాలువ పిచ్చి మొక్కలు, వ్యర్థాలతో నిండిపోయింది. చిన్నపాటి వర్షం కురిసినా వ్యర్థ జలాలతో వీధులు నిండిపోతున్నాయి. కాలువ మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

ఆటోలో ఊయల.. హాయిగా ఊగాల!

నెల్లూరులో జరిగే శుభ కార్యక్రమానికి ఓ కుటుంబం తమ సొంత ఆటోలో కోవూరు నుంచి బయల్దేరింది. ఈ క్రమంలో చిన్నారి రోదించడంతో ఆ కుటుంబ సభ్యులు చీరతో ఆటోలో ఊయలను కట్టి జోలపాడుతూ పడుకోబెట్టారు. ఈ దృశ్యాన్ని గురువారం ఈనాడు క్లిక్‌మనిపించింది. – ఈనాడు, నెల్లూరు

గీత కార్మికుడికి గాయాలు

మనుబోలు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన ఘటన మనుబోలులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల వివరాలమేరకు స్థానిక కోదండరామపురానికి చెందిన మాజీ కల్లుగీత సొసైటీ అధ్యక్షుడు పద్మనాభయ్య చెరువు కట్ట వద్ద ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా నిచ్చెన విరిగిపోవడంతో కింద పడ్డారు. తీవ్రంగా గాయపడటంతో స్థానికులు గుర్తించి నెల్లూరులోని వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో..

సైదాపురం, న్యూస్‌టుడే: వ్యాను ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై వెళుతున్న ప్రసాద్ అనే వ్యక్తి గాయాలపాలయ్యారు. ఈ ఘటన గురువారం సైదాపురం క్రాస్ రోడ్డు వద్ద జరిగింది. స్థానికులు గుర్తించి గాయపడ్డ వ్యక్తిని చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

కారును లారీ ఢీకొనడంతో..

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని గుండవోలు మలుపువద్ద గురువారం రాత్రి లారీ, కారు ఢీ కొన్నాయి. రాపూరు వైపుగా కారు వస్తుండగా రాపూరు నుంచి పెంచలకోన మార్గంలో లారీ పోతోంది. ఈ క్రమంలో అదుపు తప్పి కారును ఢీకొనడంతో అందులో ఉన్న ఓ వ్యక్తి గాయపడ్డారు. వెంటనేవైద్యం కోసం రాపూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు లారీని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

జలాశయానికి 6,944 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో గురువారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి 6,944 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 74.214 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 328.278 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 277 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

కండలేరు జలాలపై హక్కులను కోల్పోతాం: భాజపా

తెలుగుగంగ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న భాజపా నాయకులు

పొదలకూరు, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా నుంచి రాపూరు మండలాన్ని వేరు చేస్తే కండలేరు జలాలపై హక్కులను కోల్పోతామని విభజనను విరమించుకోవాలని పొదలకూరు తెలుగు గంగ ఇంజినీరింగ్ కార్యాలయం ఎదుట గురువారం భాజపా నాయకులు కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మండల భాజపా అధ్యక్షులు ప్రశాంత్, మాజీ అధ్యక్షులు పెంచలురెడ్డిలు మాట్లాడుతూ కొన్ని వందల ఏళ్ల నుంచి కండలేరు నీటిమీద పొదలకూరులోని పలు గ్రామాలు ఆధారపడి ఉన్నాయి. రాపూరు మండలాన్ని వేరుచేస్తే జలాశయంపై ఉన్న నీటిహక్కులు పొదలకూరు మండల ప్రజలు కోల్పోతారని, 18 గ్రామాలకు నీటి సంక్షోభం ఏర్పడుతుందన్నారు. అనంతరం ఇంజినీరింగ్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కొడవలూరు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న యల్లాయపాళెం గ్రామానికి చెందిన పి.శరణ్య రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైందని పీడీ హరయ్య తెలిపారు. ఈనెల 13 నుంచి పశ్చిమగోదావరిలోని వీరవాసంలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననుందని తెలిపారు.

గ్రామకంఠ భూములపై రీసర్వే

మనుబోలు, న్యూస్‌టుడే: గ్రామ కంఠంలోని భూములకు సంబంధించి రీసర్వే చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా సర్పంచి కంచి పద్మమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సర్వే చేసి యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. వివాదాలుంటే ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామన్నారు. అధికారులకు గ్రామస్థులు సహకరించాలన్నారు.

మత మార్పిడి చర్యలను అడ్డుకోవాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మతమార్పిడికి ప్రలోభాలు పెట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మండలం మహిమలూరు వాసులు కోరారు. భాజపా నాయకులతో కలిసి ఆత్మకూరు సీఐ గంగాధర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఇతర మతాలు వారు వచ్చి ప్రచారం చేస్తున్నారని వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

పొదలకూరు, న్యూస్‌టుడే: పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు అన్నారు. గురువారం పొదలకూరు మండలం మరుపూరు గ్రామ గిరిజన కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నాయకులు శ్రీహరి, సందీప్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు నియోజకవర్గంలో జనసేన బలోపేతంగా చేద్దామని జనసేన నాయకులు చదలవాడ హరీష్ కుమార్ అన్నారు. ఆత్మకూరులో గురువారం జనసేన నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

కొడవలూరు, న్యూస్‌టుడే: యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ సురేంద్రబాబు తెలిపారు. కొడవలూరు మండలంలోని నార్తురాజుపాళెంలో శ్రీ వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానంతో సంతోషంగా జీవించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై చిన్నపరెడ్డి కోటిరెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. **రాపూరు :** రాపూరు పంచాయతీలోని మల్లమ్మగుంటలో రాపూరులోని సీవీ కృష్ణయ్య ప్రభుత్వ కళాశాల విద్యార్థులు పదిరోజుల పాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరం ముగిసింది. కాలనీలో విద్యార్థులు పచ్చని మొక్కలు నాటి పచ్చదనంపై స్థానికుల్లో అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ కృష్ణవేణి,ఎన్ఎస్ఎస్ అధికారి సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

నూతన స్తంభం ఏర్పాటు

స్పందనకు వందనం

సంగం, న్యూస్‌టుడే: సంగం శివాజీ సెంటరు నుంచి ముదిరాజ్‌పాళేనికి వెళ్లే మార్గంలో గురువారం డిస్కం ఏఈ మన్మథరావు ఆధ్వర్యంలో నూతన విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేశారు. కూలే విధంగా ఉండడంతో ఈనెల ఎనిమిదిన 'ఈనాడు'లో 'కూలితేనే స్పందిస్తారా' అనే శీర్షికన వార్త ప్రచురితం కావడంతోపై విధంగా డిస్కం అధికారులు చర్యలు తీసుకున్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

సంగం : వేరుసెనగలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ కోవూరు డివిజన్ సహాయ సంచాలకులు అనిత సూచించారు. మర్రిపాడు గ్రామంలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. వేరుసెనగలో దిగుబడులతో పాటు, నూనె శాతం గణనీయంగా ఉంటే రైతులకు రాబడి పెరుగుతుందన్నారు. సాగునీరు, ఎరువు, యాజమాన్యాలను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆత్మపీడీ శారద, శాస్త్రవేత్తలు డా. వినీత,రాజకుమారి పలుసూచనలు చేశారు. మండల వ్యవసాయాధికారి శశిధర్, పీఏసీఎస్ డైరెక్టర్ జనార్దనరెడ్డి తదితరులు హాజరయ్యారు.

నీరు నిలిచి.. అవస్థలు పెంచి

న్యూస్‌టుడే, అనంతసాగరం

పాఠశాల ప్రహరీ వద్ద నిలిచిన నీరు

కొత్తపల్లి గ్రామ శివారులోని ఉత్తర కాలువ నుంచి నీటిని నేరుగా పొలాలకు మళ్లించడంతో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రదేశాల్లో నిల్వ ఉంటోంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. ఉత్తర కాలువ నీటిని చెరువుకు తరలించి తద్వారా పొలాలకు విడుదల చేస్తుంటారు. ఇలా కాకుండా కొంతమంది నేరుగా పొలాలకు మళ్లిస్తున్నారు. వారి అవసరాలు తీరిన తర్వాత నీటిని దిగువకు వదిలేస్తుండడంతో ముస్లిం శ్మశాన వాటిక, పాఠశాల ప్రహరీల వద్దకు చేరుతోంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇప్పటికే నీరు నిలబడిపోగా ప్రస్తుత పరిస్థితి తోడవడంతో మోకాలు లోతుకు చేరింది. నీరు పోయేందుకు ఎలాంటి మార్గం లేకపోవడంతో దుర్వాసన, దోమలతో విద్యార్థులు, ఉపాధ్యాయుల, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. నిల్వ నీటితో ప్రహరీ కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని వారంతా చెబుతున్నారు.

కొత్త వ్యక్తుల సంచారం.. ఆందోళనలో ప్రజలు

- మంచాలపల్లిలో బుధవారం తెల్లవారుజామున ప్రభుత్వ లేఅవుట్లో రెండు విద్యుత్తు నియంత్రికలు చోరీకి గురయ్యాయి.
- ఈ నెల తొమ్మిదో తేదీన ఇద్దరు నూతన వ్యక్తులు మధ్యప్రదేశ్‌కు చెందిన ద్విచక్ర వాహనంలో వచ్చి రోడ్డుపై ఉన్న చిన్నపిల్లలను ఎత్తుకుని పోయేందుకు యత్నించారు. స్థానికులు గమనించి కేకలు వేయడంతో పరారైనట్లు గ్రామస్థులు తెలిపారు.
- ఇరవై రోజుల క్రితం గ్రామంలో దుద్దుకూరు హరికి చెందిన ద్విచక్ర వాహనం చోరీకి గురైంది.

అనంతసాగరం, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా పగలు,రాత్రులంటూ తేడా లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్నారని మంచాలపల్లి గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరవై రోజులుగా. . పది ఇళ్లల్లో రాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తులు చొరబడటం కుక్కల అరుపులతో స్థానికులు మెలుకోవడంతో దుండగులు పరారవుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల వారే చోరీలకు పాల్పడుతున్నట్లు గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనంతసాగరం ఎస్సై సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కొత్త వ్యక్తుల సంచారం, ఇళ్లలోకి చొరబడటంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. రాత్రి వేళల్లో గ్రామంలో గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు. ఎవరైనా అనుమానంగా సంచరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ESTD : 1977
Education for All (అందరికీ విద్య)
మనం నిగ్రహించి, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఏదైనా విజయానికి నిలబడగలిగే సామర్థ్యమే విద్య
VIDYA DARSINI
Educational Suppliers
16-3-222, Madhwapathivari Street,
Nellore - 524001. (A.P) Cell No: 8121 25 6979

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

పోలీస్ స్టేషన్‌ను విభజించండి

నెల్లూరు(టౌన్): హోంశాఖ మంత్రి అనితను తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం అమరావతిలో కలిసి వినతిపత్రం అందించారు. నెల్లూరురూరల్ నియోజకవర్గ పరిధిలోని వేదాయపాలెం పోలీసు స్టేషన్ పరిధి విస్తారంగా ఉందని, శివారు ప్రాంతాలను సమర్థంగా పర్యవేక్షించడం, గంజాయి సంబంధిత కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసులకు కష్టతరంగా ఉందన్నారు. స్టేషన్ పరిధిని విభజించి రెండుగా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మైనార్టీశాఖ మంత్రి ఫరూక్‌ను కలిసి అక్కచెరువుపాడులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు, గాంధీనగర్‌లో క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు, షాదీఖానా నిర్మాణం, జన్నత్‌హుస్సేన్‌నగర్‌లో నిర్మాణ దశలో ఉన్న షాదీమంజిల్‌ను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవితను కలిసి బీసీ భవన్ పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న విద్యుత్తు శాఖ ఎస్ఈ రాఘవేంద్రం

నెల్లూరు(విద్యుత్), న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు సత్వరం సేవలందించాలని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని విద్యుత్తు శాఖ ఎస్ఈ కె.రాఘవేంద్రం పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్వేదా భవన్‌లో జిల్లా ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. తరచూ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రతి వినియోగదారునికి నాణ్యమైన విద్యుత్తును అందించాలని కోరారు. కార్యక్రమంలో ఈఈ లక్ష్మీనారాయణ, డీఈఈలు ప్రభాకర్, రాము, సుబ్రహ్మణ్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు బహుమతి

బహుమతులు అందుకున్న డీకే జూనియర్ కళాశాల విద్యార్థినులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో గురువారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభా పాటవ పోటీలు' జరిగాయి. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులపై కళాశాల విద్యార్థులకు ఉపన్యాసం (స్పీచ్) పోటీలు నిర్వహించారు. పి.సారిక ప్రథమ, పి.భువనేశ్వరి ద్వితీయ, ఎండీ ఆఫియాబేగం తృతీయ బహుమతులు సాధించారు. వీరికి ఆ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కొండయ్య, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, చంద్రకళ, వెంకటరావు బహుమతులు అందించారు.

ప్రజా రవాణాలో ఆర్టీసీ కీలకం

ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్‌కు సత్కారం

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ప్రజా రవాణాలో ఆర్టీసీ ఎంతో కీలకమని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు జోనల్ పరిధిలోని 27 బస్‌స్టేషన్లకు సంబంధించిన మెగా స్వచ్ఛ ఆర్టీసీ పరికరాల పంపిణీ మేళా నిర్వహించారు. ఏఎంఆర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, పీవీఆర్ ఇంజినీర్స్, కాంట్రాక్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థల సహకారంతో సమకూరిన డస్ట్‌బిన్లు, బకెట్లు, స్వెట్టర్లు, రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీకి ప్రజలకు మధ్య ఉన్న అనుబంధం విడదీయలేనిదని చెప్పారు. ఆర్టీసీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాలు దాతలు ఆల్తూరి మహేష్‌రెడ్డి, పి.వి.రమణయ్యనాయుడు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆర్టీసీలో ఉత్తమ సేవలు అందిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ నాగేంద్రప్రసాద్, సీటీఎం రమేష్‌బాబు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

సఫాయి కర్మచారీల సంక్షేమానికి ప్రాధాన్యం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: సఫాయి కర్మచారీల ఆరోగ్య భద్రత, సంక్షేమాన్ని బాధ్యతగా భావించి పని చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో మాన్యువల్ స్కావెంజర్స్ యాక్ట్‌పై జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం ఉద్దేశం, కమిటీ దృష్టికి వచ్చిన అంశాలు, గత సమావేశంలో చర్చించిన విషయాలను సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి వివరించారు. ఆయన మాట్లాడుతూ సఫాయి కర్మచారీల సంక్షేమానికి అన్ని శాఖల అధికారులు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మెప్మా పీడీ లీలారాణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నోటీసులతో సరి!

అధికారులు గుర్తించని 5వేలకు పైగా స్థలాలు

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నెల్లూరు నగరంలో పెద్ద ఎత్తున ఉన్న ఖాళీ స్థలాలు వ్యాధులకు నిలయాలుగా మారాయి. ఆవాసాల మధ్య కంప చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడవులను తలపిస్తున్నాయి. వీటిపై యజమానులు దృష్టి పెట్టకపోవడం, ఇటు నగరపాలకసంస్థ అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం ప్రజలకు శాపంగా మారింది. ఈ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి శుభ్రంగా ఉంచాల్సి ఉన్నా.. ఎక్కడా ఆ పరిస్థితి కనిపించడం లేదు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా..

నగరంలో 6,567 ఖాళీ స్థలాలు ఉన్నట్లు నగరపాలక సంస్థ అధికారులు గుర్తించి వాటికి పన్నులు విధిస్తున్నారు. ఇవి కాకుండా అనధికారికంగా 5వేలకు పైగా స్థలాలు ఉన్నాయి. వీటిని గుర్తించకపోవడంతో ప్రభుత్వానికి పన్నులు రావడం లేదు. కాగా రెండు వేల ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిని చూసి యజమానులు శుభ్రం చేసుకుంటారని భావించారు. కానీ ఫలితం

పన్నులపైనే శ్రద్ధ

నగరంలో ఇంటి, నీటి పన్నులతో పాటు ఖాళీ స్థలాలపై పన్ను వసూలు చేస్తున్నారు. ఏటా ఖాళీ స్థలాల యజమానులకు తాఖీదులు జారీ చేసి పన్నులు రాబడుతున్నారు. కొత్తగా వేసే లేఅవుట్లకు అసెస్‌మెంట్లు కేటాయించి డిమాండ్ తాఖీదులు ఇస్తున్నారు. పన్ను వసూళ్లపై చూపిన శ్రద్ధ ఖాళీ స్థలాలు శుభ్రంగా ఉంచడంపై పెట్టడం లేదు. అసలు వాటిని పట్టించుకోవడం లేదు. ఖాళీ స్థలాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లోనే ఏటా మలేరియా, డెంగి, గన్యా వంటి విష జ్వరాలు అధికంగా ప్రబలుతున్నాయి.

ఇవ్వలేదు. స్పందించని యజమానులకు మరోసారి హెచ్చరికలు జారీ చేయాలి. అయినా వారిలో మార్పురాకపోతే నగరపాలకసంస్థ అధికారులు

మినీ బైపాస్‌రోడ్డులో చెరువును తలపిస్తున్న ఖాళీ స్థలం

రంగంలోకి దిగి ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు తొలగించాలి. ఆ స్థలాలను నగరపాలక అవసరాలకు వాడుకునే విధంగా నిబంధనలు ఉన్నాయి. ఎక్కడా ఇవి అమలు కావడం లేదు.

యజమానులపై చర్యలు చేపడతాం

దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ చేస్తున్నాం. నిలిచిన నీటిలో ఆయిల్ బాల్స్ వేయించి దోమల ఉత్పత్తికి అడ్డుకట్ట వేస్తాం. ఖాళీ స్థలాలను గుర్తించి యజమానులపై చర్యలు చేపడతాం. – నందన్, కమిషనర్

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: మినీ బైపాస్‌రోడ్డు శ్రీహరినగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. –శ్రీలీల, స్థానికురాలు

సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

? ఆదిత్యనగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతున్నాయి. చిన్నారులు, మహిళలపై దాడులు చేస్తున్నాయి. – అశోక్, స్థానికుడు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

అయ్యప్పకు కలశ పూజలు

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోని వేదాయపాలెం అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజల్లో భాగంగా కలశపూజలు చేపట్టారు. ఉదయం నుంచి గణపతి పూజలు, స్వామివారికి అభిషేకాలు జరిగాయి. సాయంత్రం మహాపుష్పాభిషేకం, పూలంగిసేవ, మెట్లపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రికి భిక్ష కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, ఉభయకర్తలు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

ఎం.1 సినిమాస్: స్క్రీన్.1. అఖండ 2(తెలుగు), స్క్రీన్.2. అఖండ 2(తెలుగు), స్క్రీన్.3. అఖండ 2(తెలుగు) **స్పైస్.సినిమాస్:** స్క్రీన్.1. అఖండ 2(తెలుగు), స్క్రీన్.2. ధురంధర్(హిందీ), కిస్ కిస్కో ప్యార్ కరూన్(హిందీ), స్క్రీన్.3. అఖండ 2(తెలుగు), స్క్రీన్.4. అఖండ 2(తెలుగు), స్క్రీన్.5. అఖండ 2(తెలుగు), **రెయిన్ సినిమా:** స్క్రీన్.1. అఖండ 2(తెలుగు), స్క్రీన్.2. అఖండ 2(తెలుగు), స్క్రీన్.3. అఖండ 2(తెలుగు), కిస్ కిస్కో ప్యార్ కరూన్(హిందీ), స్క్రీన్.4. డ్రైవ్(తెలుగు), ధురంధర్(హిందీ)

కాస్మోటిక్స్ దుకాణాలపై విజిలెన్స్ దాడులు

దుకాణం పరిశీలిస్తున్న అధికారులు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: కంపెనీలతో సంబంధం లేకుండా సొంతగా స్టిక్కర్లు అతికించి అందం కోసం ఉపయోగించే కాస్మోటిక్స్ అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు దాడులు చేశారు. ఓ కంపెనీకి చెందిన ముఖానికి రాసుకునే క్రీమ్ రూ.699 ఉండగా స్టిక్కరును తొలగించి రూ.1699కు విక్రయిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో గురువారం విజిలెన్స్, తూ.కొ., నగరపాలక సంస్థ అధికారులు సంయుక్తంగా చిన్నబజారులోని సావన్ పేరుతో ఉన్న రెండు దుకాణాలపై ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. దాడుల్లో తయారీ తేదీ లేకుండా గడువు పూర్తయిన వస్తువులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దాంతో దుకాణంలో ఉన్న సరకును సీజ్ చేసి నిర్వాహకులు శ్రావణ్ కుమార్, మహేంద్ర కుమార్‌పై క్రిమినల్ కేసులు నమోదుకు సిఫార్సు చేసినట్లు విజిలెన్స్ సీఐ నరసింహా రావు తెలిపారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయించినా లైసెన్సులు రద్దు చేయడంతో పాటు ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాగుకు సంబంధించి ఈ నెల 31వ తేదీ వరకు 19 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందన్నారు. ఇప్పటికే 14,927 మెట్రిక్ టన్నుల యూరియా కోపరేటివ్ సొసైటీలు, ఆర్‌ఎస్‌కేలు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్ హోల్‌సేల్ గోదాముల్లో నిల్వలు ఉన్నాయని తెలిపారు.

బాధితులకు సత్వరమే న్యాయం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులను పారదర్శకంగా పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. నెల్లూరు, కందుకూరు, ఆత్మకూరు, కావలి డివిజన్ల వారీగా నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చర్చించారు. ఆయన మాట్లాడుతూ కేసు నమోదైన వెంటనే ప్రాథమికంగా విచారణ చేపట్టి, ఛార్జిషీటు దాఖలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు సెప్టెంబరులో 147 కేసుల్లో రూ.1.74కోట్లు, నవంబరులో 48 కేసులకు రూ.36.76 లక్షలు నష్టపరిహారం చెల్లించినట్లు తెలిపారు. 65 కేసులకు రూ.94లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఎస్పీ డాక్టర్ అజితా వెజెండ్ల మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులను రాజకీయాలు, పార్టీలకతీతంగా నమోదు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, డీఆర్వో విజయకుమార్, సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు వంశీకృష్ణ, పావని, డీఎస్పీలు శ్రీనివాసరావు, వేణుగోపాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భారీ వృక్షాల కూల్చివేత

కాలుష్యాన్ని నివారించేందుకు నగరంలో ఏటా పెద్ద సంఖ్యలో మొక్కలను పెంచుతున్నారు. రోడ్డు విస్తరణ పేరుతో భారీ వృక్షాలను కూల్చేస్తున్నారు. పొదలకూరురోడ్డులోని డైకస్‌రోడ్డు సెంటరు నుంచి కొత్తూరు వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. ఇరువైపులా భారీ వృక్షాలు అడ్డుగా ఉన్నాయని నరికేస్తున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

రాకపోకలకు వాహనదారులకు ఇక్కట్లే

జీఎన్‌టీ రోడ్డులో తాగునీరు, మురుగునీరు కలిసి పారుతున్నాయి. కేవీఆర్ పెట్రోలు బంకు కూడలిలో పైపులైను లీకవుతోంది. ఆ నీరంతా కాలువలోకి వెళుతుండటంతో మురుగునీరు, తాగునీరు కలిసి రోడ్డుపై చేరుతున్నాయి. దీంతో మాగుంట లేఅవుట్‌కు వెళ్లే దారిలో నీరు నిలిచి వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

శునకాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

నగర వీధుల్లో సంచరించే శునకాలను నియంత్రించేందుకు గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. గాంధీనగర్, ఎంజీబీ మాల్, దర్గామిట్ట ప్రాంతాల్లో పది శునకాలను పట్టుకుని పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటరుకు తరలించారు. రోడ్లపై సంచరించే పశువులను యజమానులు సంరక్షించుకోవాలని నగరపాలకసంస్థ వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ఆదమరిస్తే.. గుంతలోకే..

నగరంలోని హరనాథపురం నుంచి నారాయణ ఆసుపత్రికి వెళ్లే మార్గ మధ్యలో గుంత ఏర్పడింది. వాహనదారులు ఆదమరిస్తే రాత్రి వేళల్లో రోడ్డు పక్కన ఉన్న కాలువ గుంతలో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించాలని ప్రయాణికులు, నగరవాసులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

మ్యాన్‌హోల్ నుంచి నీటి లీకేజి

నగరంలోని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ కార్యాలయం సమీపంలో మ్యాన్‌హోల్ నుంచి పదిరోజులుగా నీరు లీకవుతోంది. దీంతో నగర డీఎస్పీ ఆఫీసు మీదుగా రాజరాజేశ్వరి అమ్మవారి గుడి వద్దకు రోడ్డు పక్కనే నీరు పారుతుండంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నీరు లీకు కాకుండా అరికట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

పోలీసు స్టేషన్ వద్ద అర్ధరాత్రి ఉత్కంఠ

నవాబుపేట పోలీసు స్టేషన్ వద్ద మాజీ మంత్రి అనిల్

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలోని నవాబుపేట పోలీసు స్టేషన్ వద్ద గురువారం అర్ధరాత్రి వరకు ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. తమ కార్పొరేటర్లను పోలీసులు అరెస్టు చేశారని సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైకాపా శ్రేణులు పోలీసు స్టేషన్ వద్ద చేరుకున్నారు. పాత కేసుల నేపథ్యంలో విజయవాడ వద్ద నవాబుపేట పోలీసులు కార్పొరేటరు ఓబిలి రవిచంద్ర, కార్పొరేటరు కుమారుడు శ్రీధర్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలిస్తున్నట్లు తెలిసింది. ఈ సమాచారంతో వైకాపా నాయకులు, కార్యకర్తలు స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీస్థాయిలో మోహరించారు. చిన్నబజారు, సంతపేట, బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వర రావు, వైవీ సోమయ్య, కె.సాంబ శివరావు నవాబుపేట పోలీసు స్టేషన్‌లో ఉన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి చెందిన ఘటనపై వేదాయపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. నేతాజీ నగర్ నాలుగో వీధికి చెందిన వెంకటశేషయ్య(90)కు ఇటీవల కిడ్నీల్లో సమస్య తలెత్తి.. చికిత్స పొందుతున్నారు. అనారోగ్య సమస్యల నేపథ్యంలో మనస్తాపం చెంది ఈ నెల 8న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గుర్తించిన కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.

హ్యాండ్ బ్యాగు చోరీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: తల్లీ కుమార్తెల హ్యాండ్ బ్యాగులు, చేతి కర్రల సంచులను కత్తిరించి అందులోని నగదు, సెల్‌ఫోన్ గుర్తుతెలియని దుండగులు అపహరించుకెళ్లిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. మనుబోలు మండలం కొలనకుదురులో సుజాతమ్మ నివాసం ఉంటున్నారు. ఆమె బుధవారం తన కుమార్తెను తీసుకుని నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వచ్చారు. అక్కడ కుమార్తెకు చికిత్స చేయించి తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు ఇరువురు ఆర్టీసీ ప్రధాన బస్టాండుకు వచ్చారు. బస్సు ఎక్కే క్రమంలో సుజాతమ్మ హ్యాండ్ బ్యాగ్‌ను గుర్తుతెలియని దుండగులు కత్తిరించి అందులో ఉన్న రూ.50వేల నగదు, ఆమె కుమార్తె చేతిలోని కర్రల సంచి కోసి అందులో ఉన్న రూ.7వేల నగదు, సెల్‌ఫోన్ దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు గురువారం చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేశారు.

డీసీసీబీ అభివృద్ధికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు ఛైర్మన్ ధనుంజయరెడ్డి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మరింత అభివృద్ధి చేసి రైతులకు ప్రయోజనం చేకూరుస్తామని బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి అన్నారు. నెల్లూరులోని బ్యాంకు కార్యాలయంలో గురువారం బోర్డు సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, డీసీవో గుర్రప్ప, నాబార్డు డీడీఎం బాబు, ఆప్కాబ్ నోడల్ అధికారి లావణ్య, బ్యాంకు జనరల్ మేనేజర్ ఉషారాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన ఆడిట్

2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో నాబార్డు బృందం నిర్వహించిన ఆడిట్ పరిశీలన పూర్తి అయింది. బ్యాంకు కార్యకలాపాలపై బృందం సంతృప్తి వ్యక్తం చేసిందని బ్యాంకు ఛైర్మన్ తెలిపారు.

● వాకాడు శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన బాలకృష్ణ కుటుంబ సభ్యులకు డీసీసీబీ బ్యాంకు ఉద్యోగులు చేయూతనందించారు. ఒక్కరోజు వేతనం రూ.4.55 లక్షలను బాలకృష్ణ కుటుంబ సభ్యులకు బ్యాంకు ఛైర్మన్ అందజేశారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు

నెల్లూరు(నేర విభాగం): జనార్దన్ రెడ్డి కాలనీకి చెందిన అశోక్, భగత్‌సింగ్ కాలనీకి చెందిన అల్తాఫ్, మరో యువకుడు వెళుతున్న బైక్ బుధవారం వెంకటేశ్వరపురం స్పీడ్ బ్రేకర్ల వద్ద అదుపుతప్పడంతో వారు రోడ్డుపై పడ్డారు. గుర్తించిన బాబు వారిని లేపే ప్రయత్నం చేయగా కీచైన్‌తో అతనిపై దాడి చేశారు. బాబు ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. దాడికి పాల్పడిన అశోక్, అల్తాఫ్‌ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుని కోసం గాలిస్తున్నారు.

క్షయ నివారణకు సమష్టి కృషి

మాట్లాడుతున్న క్షయ నివారణ అధికారి ఖాదరవలి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జిల్లాలో క్షయ నివారణకు సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఖాదరవలి పిలుపునిచ్చారు. నెల్లూరు భక్తవత్సల నగర్‌లోని డామేన్ ఫౌండేషన్‌లో గురువారం టీబీ నివారణ సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ బాధితులను గుర్తించి వారికి తగిన వైద్య సహాయం అందజేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

వైకాపాకు ఓటు వేయకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారు

పోలీసులకు కార్పొరేటరు ఫిర్యాదు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: వైకాపాకు అనుకూలంగా ఓటు వేయకపోతే అంతు చూస్తానని.. చంపేస్తానని 24వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి ఉడతా మురళీ యాదవ్ బెదిరిస్తున్నాడని 23వ డివిజన్ కార్పొరేటరు శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. ఈ విషయంపై గురువారం రాత్రి తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావును కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న నగర మేయరుపై అవిశ్వాస తీర్మానం ఉన్న నేపథ్యంలో వైకాపా నాయకులు బెదిరిస్తున్నారని, 19వ డివిజన్ వైకాపా నాయకుడు వరాల లక్ష్మీనారాయణ కూడా ఫోన్ చేసి నానా దుర్భాషలాడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెదిరించిన ఉడతా మురళీ యాదవ్, వరాల లక్ష్మీ నారాయణపై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో ఫిర్యాదు చేశారు.

సీఐకి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటరు శ్రీనివాసులురెడ్డి

శారదా మాత పేరుతో సేవా కార్యక్రమాలు

వైద్యశాలలో రోగులకు దుప్పట్లు అందిస్తున్న సేవా సమితి సభ్యులు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం శ్రీశారదా మాత జయంతిని నిర్వహించారు. ముందుగా సేవా సమితి సభ్యులు రామకృష్ణ పరమహంస జీవిత విశేషాలను, శారదా మాత మహిమలను గుర్తు చేసుకున్నారు. విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు చేరుకుని వివిధవార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్, డాక్టర్ మాధవి, సమితి అధ్యక్షుడు మల్లికార్జున, భారతి దంపతులు, భాజపా సీనియర్ నాయకులు పి.సురేంద్రరెడ్డి, వంశీధర్, మొగరాల సురేష్ పాల్గొన్నారు.

పకడ్బందీగా నవోదయ పరీక్ష

అధికారులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ పార్వతి

నెల్లూరు (విద్య): జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 13న ఉదయం 11.30 నుంచి 1.30 వరకు ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు జవహర్ నవోదయ విద్యాలయ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.పార్వతి పేర్కొన్నారు. గురువారం నగరంలోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్షకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్స్, అబ్జర్వర్లు, సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 15 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గంటముందుగా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా పగడ్బందీగా పరీక్ష నిర్వహించాలని కోరారు.

కాలువలు లేక కష్టాలు

న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

కాలువ లేని పొదలకూరు రోడ్డు

నెల్లూరు నగరంలో రహదారులు నిర్మిస్తున్నారేగానీ.. ఇరువైపులా కాలువలు విస్మరిస్తున్నారు. ఫలితంగా రోడ్లు నిర్మించినా మురుగు పారే చోటు లేకుండా పోయింది. అలాగే అభివృద్ధి పనుల కోసం రహదారులు ధ్వంసం చేసి.. శాశ్వత పనులు చేయడం లేదు. పొదలకూరు రోడ్డు విస్తరణలో భాగంగా నగరంలోని బట్వాడిపాళెం సెంటర్ నుంచి డైకస్ రోడ్డు వరకు పనులు చేశారు. అందులో భాగంగా ఇరు వైపులా ప్రభుత్వ స్థలంలో ఉన్న దుకాణాలు, ఇళ్ల ముందున్న ఆక్రమణలు తొలగించారు. రోడ్డుపై, ఇళ్ల నుంచి వచ్చే నీరు వెళ్లేందుకు ఇరువైపులా కాలువలు తీసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. తూర్పువైపు పొదలకూరు రోడ్డు సర్కిల్ నుంచి డైకస్‌రోడ్డు వరకు కాలువలు నిర్మించారు.

పడమర వైపే సమస్య

రహదారికి పడమర వైపు డైకస్ రోడ్డు నుంచి శ్రామికనగర్ వరకు కాలువలు తీసి.. అక్కడి నుంచి సారాయి అంగడి సెంటర్ వరకు తీయలేదు. దీంతో దుకాణాలు, ఇళ్ల నుంచి వచ్చే నీరు గతంలో పైపులైను ద్వారా వెళ్లేది. రోడ్డు విస్తరణలో పనులు చేపడుతున్న సమయంలో పైపులైన్లు పగిలిపోయి.. నీరు వెళ్లే అవకాశం లేక రోడ్డుపైకి చేరుతోంది. దుర్వాసనతో అల్లాడుతున్నామని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికి తొమ్మిది నెలలు గడిచినా.. కాలువ నిర్మించలేదు. సమస్యను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని స్థానికులు తెలిపారు.

తాత్కాలిక పనులతో సరి

నగరంలోని జడ్పీకాలనీ నాలుగో వీధిలో అండర్ డ్రైనేజీ పనుల కోసం రోడ్డుకు మధ్యలో తవ్వారు. పూడ్చి శాశ్వత పనులు చేయకుండా తాత్కాలిక పనులతో సరిపెట్టారు. నామమాత్రంగా పూడ్చడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్లు బురదమయం కావడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానిక ప్రజలు వాపోయారు. కాలువలు, రోడ్డు పనులపై నగరపాలక సంస్థ అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని తెలిపారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు అయిన **అమరా విజయ్ కుమార్** తండ్రి **చెంచయ్య గారు** తన డాక్యుమెంట్‌కు సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెంబర్ 152/1999 తేది 28/12/1998 **భైరపోగు సీతారామయ్య S/o. వెంకయ్య** అను పేరు మీదగల డాక్యుమెంటును 28.08.2025వ తేదీన నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట లక్ష్మీపురంలోని జెరాక్స్ షాపునుండి పప్పులవీధిలోని వారి ఇంటికి వెళుతున్న మార్గమధ్యంలో పోగొట్టుకోవడం జరిగింది. నా కక్షిదారు ఎంత వెతికిననూ సదరు డాక్యుమెంట్ దొరకలేదు. కనుక ఎవరికైనను సదరు డాక్యుమెంట్ దొరికిన యెడల నా కక్షిదారుకు గాని లేదా నాకు గాని చేర్పగలరని, తగు పారితోషికం పొందగలరు అని తెలియజేయడమైనది

నా కక్షిదారుని సెల్ నెంబర్: 93903 62399

ఇట్లు: ఎ.చంద్రశేఖర్ గుప్త
న్యాయవాది, నెల్లూరు. సెల్: 94405 04037

(c) eenadu

అడగరులే.. ఆక్రమించేయ్

■ ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం
■ గుట్టుచప్పుడు కాకుండా ఇళ్ల నిర్మాణాలు

తనకల్లు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలంలోని అడవిచెరువు, రెడ్డిపల్లి గ్రామాలకు చెందిన కొందరు పేదలమంటూ ప్రభుత్వ భూమిలో పాగా వేస్తున్నారు. రాత్రికిరాత్రి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. వీరికి ప్రజా సంఘాల సహకారం తోడవడంతో మరింత రెచ్చిపోతున్నారు. ఇప్పటికే తొమ్మిది ఇళ్ల నిర్మాణం చేపట్టి తితిదే ఫంక్షన్ హాల్ నుంచి విద్యుత్తు కనెక్షన్ సైతం అక్రమంగా తీసుకున్నారు. ఇదంతా తనకల్లు మండలంలోని బొంతలపల్లి పంచాయతీ, అన్నమయ్య జిల్లా ములకలచెరువు మధ్యలో ఉన్న సర్వేనంబరు 183-ఎలో జరుగుతోంది.

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లు

విలువ చూసి.. పాగా వేసి

ములకలచెరువు వ్యాపారపరంగా అభివృద్ధి చెందుతున్న మండలం. దీనికితోడు 42 జాతీయరహదారి విస్తరించడం.. టమాటా మార్కెట్ ఉండటంతో అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఈ ప్రాంతంలో పీటీఎమ్ రోడ్డుకు తితిదే ఫంక్షన్‌హాల్ వద్ద సర్వేనంబర్ 183-ఎలో తనకల్లు మండలానికి చెందిన ప్రభుత్వ భూమి 4.28 ఎకరాలు ఉంది. ఇక్కడ సెంటు ధర రూ.4 లక్షలకుపైనే పలుకుతోంది. గతంలో రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు సైతం ఏర్పాటు చేశారు. అయినా అక్రమ నిర్మాణాలు వెలుస్తూనే ఉన్నాయి. అమాయక ప్రజల నుంచి కొందరు రూ.10 వేల నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

చర్యలు తీసుకుంటాం..

సర్వే నంబరు 183-ఎలో అక్రమంగా నిర్మిస్తున్న ఇళ్లను గురువారం తహసీల్దారు షాబుద్దీన్ తనిఖీ చేశారు. సిమెంట్ ఇటుకలను ట్రాక్టర్‌లో తీసుకొచ్చి దింపుతుండగా అదుపులోకి తీసుకున్నారు. నిర్మాణాలను పరిశీలించారు. ఇళ్లు ఎప్పటి నుంచి, ఎవరు నిర్మిస్తున్నారనే వివరాలు ఆరా తీశారు. అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. అంతకుముందు బొంతలపల్లి పంచాయతీలోని వడ్డిపల్లికి చెందిన మహిళలు స్థలాలు ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేస్తుండగా అధికారులు అడ్డుకున్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని, ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యోగి వేమన ప్రాజెక్టు నీరు విడుదల

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: యోగి వేమన జలాశయంలో గురువారం రాత్రి రెండు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేసినట్లు ఇరిగేషన్ జేఈ కృష్ణకుమార్ తెలిపారు. ఎగువ ప్రాంతంలోని హంద్రీనీవా కాలువ, ముత్యాల చెరువు నుంచి 160 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని, జలాశయంలో 0.90 టీఎంసీలకు నీరు చేరడంతో వెయ్యి క్యూసెక్కుల నీటిని మద్దిలేరు వాగు ద్వారా దిగువకు వదిలినట్లు చెప్పారు. ప్రస్తుతం జలాశయంలో 0.84 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

వాజ్‌పేయీ స్ఫూర్తితో ధర్మవరం అభివృద్ధి

ధర్మవరం, న్యూస్‌టుడే: ప్రధానిగా అటల్‌బిహారీ వాజ్‌పేయీ ఎన్నో సంస్కరణలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని, ఆయన స్ఫూర్తితో ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. భాజపా ఆధ్వర్యంలో అటల్-మోదీ సుపరిపాలన బస్సు యాత్రను ఎన్డీఏ కార్యాలయం నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. భాజపా శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కూడలి వద్ద వాజ్‌పేయీ విగ్రహాన్ని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం క్రీడా మైదానంలో 1000 మంది పదోతరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎంజేఎస్‌వై కింద పేదలకు ఇళ్ల మంజూరు పట్టాలు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.. ధర్మవరం ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ.. వాజ్‌పేయీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ.. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గుడ్‌మార్నింగ్ పేరుతో భూ కబ్జాలు చేశారని, భాజపా హయాంలో అలాంటివి ఉండవని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ సంధి, లేదంటే సమరం వాజ్‌పేయీ సిద్ధాంతాలన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయీ విగ్రహాన్ని ధర్మవరంలో ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాటమయ్య, భాజపా రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్‌కుమార్, సందిరెడ్డి శ్రీనివాసులు, మిట్టా వంశీ, దేవానంద్, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేశు, కార్యదర్శి డోలా రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు జింకా రామాంజనేయులు, భాజపా నాయకుడు హరీశ్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పట్టణాధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అటల్ - మోదీ సుపరిపాలన బస్సుయాత్రను ప్రారంభిస్తున్న పీవీఎన్ మాధవ్, సత్యకుమార్ యాదవ్

దస్త్రాల పరిష్కారంలో కలెక్టర్‌కు 11వ స్థానం

ఈనాడు, పుట్టపర్తి: దస్త్రాల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ రాష్ట్రస్థాయిలో 11వ స్థానంలో నిలిచారు. ఈ ఏడాది సెప్టెంబరు 9 నుంచి డిసెంబరు 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లకు వచ్చిన ఈ-ఫైళ్లు, వాటి పరిష్కారానికి తీసుకున్న సమయాన్ని అంచనా వేసి ప్రభుత్వం ర్యాంకులు కేటాయించింది. ఈ మూడునెలల కాలంలో కలెక్టర్‌కు 595 ఫైళ్లు అందగా 536 పరిశీలించారు. వీటి పరిశీలనకు ఒకరోజు 14 గంటల 34 నిమిషాల చొప్పున సమయం తీసుకున్నారు. ఒకటి పెండింగ్‌లో ఉంది.

● ఇదే అంశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్యభరద్వాజ్ రాష్ట్రస్థాయిలో 20వ స్థానంలో నిలిచారు. ఈయనకు మొత్తం 261 ఈ-ఫైళ్లు అందగా 144 పరిశీలించారు. ఒకటి పెండింగ్‌లో ఉంది. ఒక్కో ఫైల్ పరిష్కారానికి ఆరు రోజులకుపైగా సమయం తీసుకున్నారు.

పదింతల ఫీజు దోపిడీ!

కొత్తచెరువు, బుక్కపట్నం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్ష ఫీజుల పేరుతో అడ్డగోలు దోపిడీ జరుగుతోంది. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులతో పదింతలు అధికంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. నియంత్రించాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు రాయడానికి రెగ్యులర్ విద్యార్థుల ఫీజు రూ.125, సప్లిమెంటరీ పరీక్షలకు మూడు సబ్జెక్టుల కన్నా ఎక్కువ ఉంటే రూ.125, మూడు కంటే తక్కువ ఉంటే రూ.110గా ఈ నెల 9వ తేదీ వరకూ అపరాధ రుసుం లేకుండా నిర్ణయించారు. గడువు దాటితే ఈనెల 18వ తేదీ వరకూ అపరాధ రుసుంతో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

జిల్లా వ్యాప్తంగా 353 ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు చెందిన 20,733 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. వీటిలో ప్రైవేటు ఉన్నత పాఠశాలలు 41 ఉండగా 6,825 మంది పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. ప్రైవేటు యాజమాన్యాలు రూ.500- రూ.1000 వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన మేరకు రూ.8.53 లక్షలు ఫీజు చెల్లించాలి. అయితే అదనపు వసూళ్లను లెక్క కడితే లక్షల సొమ్మును విద్యార్థుల నుంచి యాజమాన్యాలు దోచుకుంటున్నాయి. దీనిపై ప్రశ్నిస్తే పరీక్షల సమయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తారేమోనన్న భయంతో తల్లిదండ్రులు మౌనం వహిస్తున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

- కృష్ణప్ప, జిల్లా విద్యాశాఖాధికారి

పదోతరగతి పరీక్షల రుసుంలో అధిక వసూళ్లకు పాల్పడినట్లు ఫిర్యాదు అందితే చర్యలు తప్పవు. నిబంధనల మేరకు రెగ్యులర్ విద్యార్థులు రూ.125, సప్లిమెంటరీ విద్యార్థులు మూడు సబ్జెక్టుల కంటే పైన ఉంటే రూ.125, లోపు ఉంటే రూ.110 చెల్లించాలి. తల్లిదండ్రులు, విద్యార్థులు నేరుగా తమకు ఫిర్యాదు చేస్తే పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

సమర్థంగా పనిచేస్తేనే సంక్షేమం సాకారం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో సమర్థంగా పని చేసినప్పుడే ఫలవంతం అవుతాయని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ఆయన గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయం, పట్టు పరిశ్రమ, డ్వామా, డీఆర్‌డీఏ, జిల్లా లీడ్ బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, లక్ష్యాలు, అమలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, కార్యాచరణ తదితర అంశాలపై దిశానిర్దేశనం చేశారు. శాఖాధికారులు గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి శాఖ నెలవారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని, పనులపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు.

చెరువును తవ్వేస్తున్న ఇసుకాసురులు

గుడిబండ చెరువులో ఇసుకను యథేచ్ఛగా తోడేసి కొంత మంది ఇసుకాసురులు సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి వేళల్లో పొక్లెయిన్‌లతో గుంతలు పెట్టి పగటి పూట ట్రాక్టర్లలో పరిసర గ్రామాల్లో విక్రయిస్తున్నారు. పలువురు కర్ణాటకకు తరలిస్తున్నారు. చెరువులో ఉన్న చెట్లను సైతం లెక్కచేయకుండా గుంతలు పెట్టి తోడేస్తున్నారు. ప్రతి రోజు ఇసుక దందా జరుగుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు. ఈ విషయమై గుడిబండ తహసీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ వీఆర్‌ఏ ద్వారా నిఘా పెట్టి ఇసుకను తరలించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

-న్యూస్‌టుడే, గుడిబండ

రామగిరి ఎంపీపీ ఉపఎన్నిక ప్రశాంతం

● కప్పల సాయిలీల ఏకగ్రీవం ● పంతం నెగ్గించుకున్న తెదేపా

రామగిరి, న్యూస్‌టుడే: రామగిరి ఎంపీపీగా కుంటిమద్ది ఎంపీటీసీ సభ్యురాలు కప్పల సాయిలీల ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. గురువారం రామగిరి మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించిన ఉపఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారిన ఈ ఎంపీపీని ఎట్టకేలకు తెదేపా కైవసం చేసుకుంది. కొంతకాలంగా ఎన్నిక వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు వైకాపా ఎంపీటీసీ సభ్యులు తెదేపా తీర్థం పుచ్చుకోవడంతో ఆసక్తిగా మారింది. గురువారం జరిగిన ఎన్నికల్లో కుంటిమద్ది ఎంపీటీసీ సాయిలీలను ఎంపీపీగా నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు ప్రతిపాదించారు. మాదాపురం ఎంపీటీసీ సభ్యుడు సంపత్‌కుమార్, పేరూరు-1 ఎంపీటీసీ కరెన్న బలపరిచారు. కోరం లేకున్నా ఎన్నిక నిర్వహించడానికి అనుమతి ఉండటంతో ఎన్నికల అధికారి సంజీవయ్య ఎంపీపీగా కప్పల సాయిలీల ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. వైకాపా ఎంపీటీసీ సభ్యులు ఐదుగురు గైర్హాజరయ్యారు.

ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సాయిలీల

మడకశిరలో సోలార్ పార్కుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మడకశిర, న్యూస్‌టుడే : మడకశిరలో రోజురోజుకు అభివృద్ధి పరంగా వేగంగా ముందుకెళ్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే భారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని సంబంధిత సంస్థలు, ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటితో పాటు మరో మెగా సోలార్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై మంత్రి కొలుసు పార్థసారథి విజయవాడలో గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రాంతంలో చింత గ్రీన్ ఎనర్జీ రూ.8,500 కోట్ల పెట్టుబడితో 5,800 మందికి ఉపాధి కల్పించే విధంగా 2125 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తి మడకశిర, గుడిబండ మండలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బుళ్లసముద్రం సమీపంలో సోలార్ పార్కు ఏర్పాటు చేసే భూమి

ముఖ్యమంత్రి హామీ నెరవేర్చారు..

గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మడకశిరకు వచ్చినప్పుడు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి గత 15 సంవత్సరాల నుంచి బీడుగా ఉన్న భూముల్లో మెగా సౌర విద్యుత్తు పార్కు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన ఏర్పాటు కోస హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే మడకశిర మండలంలో 7వేలు, గుడిబండ మండలంలో 6వేలు ఎకరాలు ఇప్పటికే రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు భూములను పరిశీలించారు. ఇవే భూముల్లో సోలార్ పార్కు రాబోతోంది. మారుమూల నియోజకవర్గం మడకశిర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్ని నెరవేర్చుతుండటంతో ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

దున్నేవాడిదే భూమి నినాదం సీపీఐదే

పార్టీ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: స్వాతంత్య్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలు చేసిన సీపీఐ పేదవాడికి భూమి దక్కేవరకు ఉద్యమాన్ని కొనసాగించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలో సీపీఐ శతాబ్ది వారోత్సవాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో కలిసి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాల సాగు భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐదేనని గుర్తు చేశారు. రాయలసీమలో ప్రధానంగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిర్బంధాలకు ఎదురొడ్డి భూస్వాముల చెరలో ఉన్న వేల ఎకరాల పేదలకు పంచి.. 'దున్నేవాడిదే భూమి' అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. ఐదుకల్లు సదాశివన్, నీలం రాజశేఖర్‌రెడ్డి, తరిమెల నాగిరెడ్డి, వీకే ఆదినారాయణరెడ్డి, గుత్తి రామకృష్ణ, బంగి రామప్ప, బంగి ఎర్రిస్వామి, పీఎస్ శర్మ వంటి స్వాతంత్య్ర ఉద్యమ నాయకులు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్వాతంత్య్ర ఉద్యమ కాలంలో నెహ్రూ 12 ఏళ్లు జైల్లో ఉంటే, ఆయనను అవమానిస్తూ ప్రధాని మోదీ పార్లమెంటులో మాట్లాడటం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.

● రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెదేపా, వైకాపా, జనసేన పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక ఏర్పాటుకు కమ్యూనిస్టు పార్టీ చొరవ చూపిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, జగన్, పవన్‌కల్యాణ్‌లు ముగ్గురూ ఒకటేననీ, వీరికి ప్రజల బాగోగులు పట్టవన్నారు. నాయకులు సంజీవప్ప, కేశవరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గోవిందు, రమణయ్య, కుళ్లాయిస్వామి, మల్లికార్జున, రమేశ్, చెన్నప్ప, చిరంజీవి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

రహదారులపై అతుకులకు తారు

తలుపుల, న్యూస్‌టుడే: రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన జాతీయ రహదారికి అడుగడుగునా పడిన అతుకులకు గురువారం అధికారులు దగ్గరుండి తారు వేయించి సరిచేశారు. 10న 'అడుగడుగునా అతుకులు' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఈక్రమంలో జాతీయ రహదారుల ఏఈఈ సుజిత, గుత్తేదారుల ప్రతినిధులు పాడైన రోడ్డును పరిశీలించారు. అనంతరం అతుకులకు వేసిన తారును రోలర్‌తో తొక్కించారు. ఈ సందర్భంగా ఏఈఈ సుజిత మాట్లాడుతూ తొలుత వేసిన తారు రోడ్డు పటిష్ఠంగా ఉందన్నారు. రెండో దశలో దానిపై వేసిన తారు వేడికి లేదా భారీ వాహనాల రాకపోకలతో అక్కడక్కడా చెదిరిందన్నారు.

జాతీయ రహదారిలో 18 వంతెనలు

● ప్రమాదాల నివారణకు చర్యలు
● రూ.600 కోట్ల నిధులు మంజూరు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లా మీదుగా వెళ్లే 44వ నంబరు జాతీయ రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్- బెంగళూరులను కలిపే ఈ రహదారిలో ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా బ్లాక్‌స్పాట్లను గుర్తించారు. అవసరమైన చోట అండర్‌పాస్, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మాణానికి రంగం సిద్ధమైంది. 14 అండర్ పాస్ బ్రిడ్జిలు, 4 ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. కేంద్రం నుంచి వీటి నిర్మాణం కోసం రూ.600 కోట్లు మంజూరయ్యాయి. పామిడి సమీపంలో 2, కల్లూరు, లోలూరు, వడియంపేట, ఆర్.ఫంక్షన్‌హాల్, ప్రసన్నాయపల్లి, రామినేపల్లి, హంపాపురం, మరూరు, యర్రంపల్లి, అమ్మవారిపల్లి, అమ్మినాయనపల్లి, మిషన్‌తండా వద్ద అండర్‌పాస్ బ్రిడ్జిలు ఈ రూ.600 కోట్లతో నిర్మించనున్నారు. ఇందులో పాదచారుల కోసం ఫుట్‌ఓబీ కూడా అనంతపురం వద్ద నిర్మిస్తారు వీటితో పాటు తపోవనం, రాప్తాడు, సోమందేపల్లి, కోడూరు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని నిర్ణయించారు. వీటికి సంబంధించిన డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు.

నగరశివారులోని 44వ నంబరు జాతీయరహదారి

ఆక్రమణ దారులకు తాఖీదులు

ప్రసన్నాయపల్లి సమీపాన పెద్దపెద్ద హోటళ్లు జాతీయ రహదారి స్థలాన్ని ఆక్రమించి నిర్మించారని గుర్తించారు. వాటి యజమానులకు ఇటీవల నోటీసులు జారీ చేశారు. ఆక్రమణలు తొలగించడానికి పూనుకొంటున్నారు. ఆక్రమణలు తొలగించడానికి జేసీబీలతో సిబ్బంది వెళ్లారు. కొంత గడువు ఇవ్వాలని, నోటీసులు రాలేదని కొందరు చెబుతున్నారు. అయితే కొందరు ప్రైవేటు వ్యక్తులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోములదొడ్డి, కోడూరు వద్ద కూడా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించి, నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌ఛెఫ్ సమీపంలో ఆక్రమణలకు వారం రోజుల క్రితం నోటీసులు ఇచ్చారు. ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జాతీయ రహదారుల శాఖకు చెందిన అధికారులు తెలిపారు.

వేగంగా మరమ్మతులు

● రూ.90 లక్షలు అంచనా
● తెగిన పీఏబీఆర్ కాలువ గట్టు వద్ద నేటి నుంచే పనులు

గేట్లను పరిశీలిస్తున్న సీఈ నాగరాజు, ఎస్ఈ సుధాకర్‌రావు, ఉప ఎస్ఈ పెంచలయ్య, తదితరులు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: పీఏబీఆర్ కుడి కాలువ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఈ కాలువ తెగిన నాలుగు రోజులకే అత్యవసరంగా శాశ్వత మరమ్మతు చేసేందుకు రూ.90 లక్షల అంచనా విలువతో పరిపాలన అనుమతులు ఇవ్వడం ప్రస్తావనార్హం. ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలకు అనుగుణంగా ఇక్కడి హెచ్చెల్సీ అధికారులు వేగంగా మరమ్మతు అంచనాలను తయారీ చేశారు. హెచ్చెల్సీ ప్రాజెక్టు ఎస్ఈ సుధాకర్‌రావు సారథ్యంలో సీఈ నాగరాజు, కలెక్టర్ ఆనంద్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అధికారుల ఆదేశాలతో సత్వరమే మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టాలని సంకల్పించారు. ఈ కుడి కాలువ గట్టు తెగిన 4 కి.మీ. వద్ద ఈనెల 12న మరమ్మతు పనులు మొదలు పెట్టనున్నారు. ఇందుకు నమ్మకమైన, అంకితభావం కలిగిన గుత్తేదారుడిని ఎంపిక చేసి పనుల ఒప్పందాన్ని అప్పగించారు. శుక్రవారం నుంచి పనులకు శ్రీకారం చుట్టడానికి అనుమతి ఇచ్చారు.

సీఈ, ఎస్ఈ పరిశీలన

శుక్రవారం నుంచి పనులు మొదలు పెట్టనున్న దృష్ట్యా గురువారమే జలవనరుల శాఖ సీఈ నాగరాజు, హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు, ఉప ఎస్ఈ పెంచలయ్య, తదితరులు కట్ట తెగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సత్వరమే ఏమేం శాశ్వత మరమ్మతులు చేయాలన్న దానిపై అక్కడే సమాలోచనలు చేశారు. అక్కడి నుంచి నేరుగా జలాశయం కుడి కాలువ ప్రధాన గేట్లను చూశారు. అసలు గేట్ల పరిస్థితి ఎలా ఉందన్న దానిపై ఆరా తీశారు. తెగిన కట్టను నిర్మించే లోపే. గేట్ల మరమ్మతులు చేసేలా పనులు మొదలు పెడతారు.

10 రోజుల్లో నీరు విడుదల

పీఏబీఆర్ కుడి కాలువకు ఈ నెల 1న నీరు విడుదల చేసిన సంగతి తెలిసిందే. 7న తెల్లవారుజామున కూడేరు మండలం జల్లిపల్లి సమీపాన ఈ కాలువ 4 కి.మీ. వద్ద గట్టు తెగింది. తాత్కాలిక మరమ్మతు చేసేందుకు అవకాశమే లేదని భావించారు. శాశ్వత మరమ్మతు తప్పనిసరి అని అధికారులు తేల్చారు. ఈ విషయాన్ని కలెక్టర్, జలవనరుల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రానున్న పది రోజుల్లో కుడి కాలువకు నీరు విడుదల చేసేలా తగిన మరమ్మతులు చేయనున్నారు. 2 మీటర్ల మేర గట్టు కోతకు గురైంది. ఈ ప్రాంతంలో తొలుత కనీసం రెండు మీటర్ల ఎత్తు కొత్త గట్టు నిర్మిస్తారు. ఈ కాలువ ఎత్తు 5.8 మీటర్లు ఉంది. సత్వరమే రెండు మీటర్లు ఎత్తి నిర్మించి.. నీరు వదులుతారు. ఆ తర్వాత కూడా తక్కిన పనులను పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు.

ERA INTERNATIONAL SCHOOL
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004, Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com
WANTED
EXECUTIVE OFFICERS/PROS
A leading institution providing excellent education since a decade is looking for dynamic and result -oriented Marketing Executive Officers/Public Relations Officers (PROs) to join our school admissions & outreach team
Location : ANANTAPUR
District Salary: 15 K to 30K + Incentives+ Food
Responsibilities:
- Lead Local Promotional Campaign
- Coordinate School Visits & Parent Interactions
- Manage Apartment & Community Engagement Drives
Interested Candidates may call or Whatsapp 7095399991

ERA INTERNATIONAL SCHOOL
WE ARE HIRING
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004, Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com
A leading institution providing excellent education since a decade is looking for dynamic candidates
PRINCIPAL / VICE PRINCIPAL
Master's Degree, Age 40-45 preferred, B.Ed/M.Ed with minimum 5 years of experience
PRE-PRIMARY TEACHER
Graduate with PPTIC
PRIMARY (CLASS 1-5) ALL SUBJECTS
Graduate with B.Ed/D.El.Ed
HIGH SCHOOL (CLASS 6-10) ALL SUBJECTS
Graduate / Post Graduate with B.Ed
MUSIC, ART & CRAFT
Technical Qualification in the respective field
OTHERS
Librarian, Graphic Designer, Wellness Counsellor, Special Educator, Computers, Drivers & Cooks
Interested Candidates may call or Whatsapp 7095399991

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు: 8008709784

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

SUNDRAM FINANCE LTD. 1) Mahindra Alfa 3 Wheeler Model 2025 AP39WC5780. 2) Mahindra Alfa Mahindra 3 Wheeler Model 2025 AP39WD3424. 3) Mahindra Supro Profit Maxi Truck Model 2025 AP39WB5810. Cell: 9440909743, 7382937401.

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్, బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం||. ✆: 7382114647.

REAL ESTATE

LAND FOR SALE

ATPజిల్లా ఆత్మకూరు హైవేకి దగ్గర 3 కిలోమీటర్లు 11 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మబడును. Cell: 9440823006/ 8008538019.

WANTED

హిందూపూర్ మట్టూ రేంజ్‌లోటు ఎకరాలు 10 నుండి 15 ఎకరాల భూమి అవసరం. ✆ 9663614648

TO LET

అనంతపురంలో బస్టాండ్‌కు, రైల్వే స్టేషన్‌కు అతిదగ్గరగా వేణు గోపాల్‌నగర్, పాతవూరు నందు 1 BHK పెంట్‌హౌస్ (2nd Floor) బాడుగకు ఇవ్వబడును. ✆: 6300413604, 9493832318.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ : 8121618919, 8978043042.

Wanted Managers & Sales Staff for Anantapur Biggest Furniture Store MAMATHA FURNITURE. 2 Yrs Exp & Computer Skills. Sal: Upto 25K + Incentives. Interview: 14 & 15th Dec. @ 11 Am - 4 Pm. # Gooty Road, Opp: Market Yard, ATP.

ప్రముఖ SMLషోరూంలో మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనంతపురం. ✆: 7075183999, 7075184999

Online Mktg. Executive (F) - Degree, అనుభవం 1-3, కంప్యూటర్ జ్ఞానం తప్పనిసరి, Sales Executive (M) - ఫీల్డ్ వర్క్, Degree /MBA. అనుభవం 1 & above Yrs. ఉన్న అభ్యర్థులు అవసరం. # మెరైన్ వాటర్ సొల్యూషన్స్ కంపెనీ, ✆ : 9100703123.

అనంతపురం నందు పనిచేయుటకు యువతి/ యువకులు కావలెను. Qualification: డిగ్రీ, 8,000 to 25,000. Contact: 8500242049.

FACULTY/ TEACHERS

Wanted: Tutors, Social, Computer Faculty to Teach upto Class10 (CBSE). Montessori Elite EM School, Gollapalli, ATP. ✆: 9866676304, 7386261972.

URGENTLY WANTED TEACHER For ENGLISH in 6th to 9th EM Classes. Trained (or) Un-Trained (Graduate/Post Graduate) Also Preferable. But 2 years Teaching Experience Must. For Staying Gent Teachers Providing Free Food & Accommodation. Daily Travelling 30 KM (TA) Extra Paying. Contact: VIGNAN EM HIGH SCHOOL, SOMANDEPALLI, NEAR PENUKONDA, SRI SATHYA SAI (Dist), A.P. ✆: 83099 13221, 93479 86668.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్‌రెడ్డి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లాకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన 2006 నుంచి ఉమ్మడి జిల్లా పీఆర్‌టీయూలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆయన సేవలు గుర్తించి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విష్ణువర్ధన్‌రెడ్డి, తిమ్మారెడ్డి అభినందనలు తెలిపారు.

రాయదుర్గం, గుత్తి బస్టాండ్లను ఆధునికీకరించండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం, గుత్తి బస్టాండ్లను ఆధునికీకరణకు నిధులు మంజూరు చేయాలని ఆర్టీసీ కడప జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు వినతి పత్రం అందజేశారు. విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో గురువారం మధ్యాహ్నం ఎండీని కలిశారు. రాయదుర్గం డిపో నుంచి బెంగళూరు, విజయవాడలకు వెన్నెల, సూపర్‌లగ్జరీ స్పెషల్ బస్సులు నడపాలని, కడప జోనల్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న బస్టాండ్లను ఆధునికీకరించాల్సిందిగా ఆయన కోరారు. డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లుగా పూల నాగరాజు తెలిపారు.

ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావుకు వినతి పత్రాన్నిస్తున్న కడప జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు

గ్రామీణ విద్యార్థులకు నవోదయం

రేపే ప్రవేశ పరీక్ష .. 6,634 మంది దరఖాస్తు

లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఈ విద్యాలయంలో సీటు లభిస్తే విద్యార్థి భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. జాతీయ విద్యావిధానం ద్వారా నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే ఈ పాఠశాలల ప్రధాన ఉద్దేశం. అధునాతన పద్ధతుల్లో బోధనలు అందిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం జవహర్ విద్యాలయాల ప్రత్యేకత.

ఆరో తరగతి ప్రవేశానికి..

2026-27 సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశానికి (13వ తేదీ) శనివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. ఆరో తరగతిలో 80 సీట్లకు గాను 6634 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్ష ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుంది. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రానికి ఉదయం 10.30 గంటలకే హాల్‌టికెట్లు తీసుకుని చేరుకోవాల్సి ఉంటుంది.

లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయం

పరీక్షా విధానం

- 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.
- మెంటల్ ఎబిలిటీ, గణితం, పేరాగ్రాఫ్స్ ఇలా మూడు విభాగాల్లో 80 ప్రశ్నలు ఉంటాయి.
- మెంటల్ ఎబిలిటీ(మేధాశక్తి)కి సంబంధించి 50 మార్కులకు గాను 40 ప్రశ్నలు పది విభాగాల్లో ఉంటాయి. ఒక్కొక్క భాగంలో నాలుగు ప్రశ్నలు డయాగ్రమ్స్ రూపంలో ఉంటాయి.
- గణితం సంబంధించి 25 మార్కులకు గాను 20 ప్రశ్నలు ఉంటాయి.
- పేరాగ్రాఫ్స్ (గద్యభాగాలు)కు సంబంధించి 25 మార్కులకు గాను 20 ప్రశ్నలు ఉంటాయి.

దళారుల మాటలు నమ్మొద్దు

నవోదయ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉన్న సమయాన్ని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకుంటే ఎక్కువ మార్కులు సాధించవచ్చు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి అభ్యర్థుల ఎంపిక వరకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) చూసుకుంటుంది. ఎంపికలో పైరవీలకు తావుండదు. పరీక్ష పూర్తిగా పారదర్శకంగా జరుగుతుంది. ప్రవేశాలు కల్పిస్తామని మాటలు చెప్పే దళారులను నమ్మొద్దు.

- నాగరాజు, ప్రిన్సిపల్, జవహర్ నవోదయ విద్యాలయం, లేపాక్షి

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా వెంకట్ నియామకం

రాంనగర్, అశోక్‌నగర్ : ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా వడ్డె వెంకట్ (తెదేపా) నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన 1994 నుంచి తెదేపాలో క్రియాశీలకంగా పనిచేశారు. గతంలో తెలుగు విద్యార్థి సంఘం, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత, వడ్డెర సాధికార రాష్ట్ర కమిటీల్లో చురుగ్గా పనిచేశారు. రాష్ట్ర ఛైర్మన్‌గా గుర్తించి గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమించడంపై వెంకట్ హర్షం వ్యక్తం చేశారు. వెంకటేశ్ది స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ. కాగా ప్రస్తుతం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటారు. పార్టీలో తనను గుర్తించి ఛైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మంత్రులకు ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో గ్రంథాలయాలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఏర్పడింది.

రూ.19.75 లక్షలు డ్రిప్ ఎరువుల అమ్మకం నిలుపుదల

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం డివిజన్‌లో రసాయన ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాల్లో గురువారం రెండో రోజు గుత్తి వ్యవసాయ సబ్ డివిజన్ ఏడీఏ వెంకట్రాముడు, అనంతపురం గ్రామీణం ఏవో వెంకట్ కుమార్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతపురం గ్రామీణం తపోవనంలో సుముఖ ఫార్మ్ ప్రొడక్ట్ లిమిటెడ్, గుత్తిరోడ్డులోని ఎస్ఎంఆర్, టీఆర్ అగ్రి న్యూట్రిన్స్ లిమిటెడ్, న్యూఇండియా క్రాప్ లిమిటెడ్ దుకాణాల్లో తనిఖీలు చేశారు. లైసెన్సులు, '0' ఫారం, బిల్లు పుస్తకాలు, ఎరువుల నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. అయితే లైసెన్సుకు కంపెనీకి సంబంధించిన '0' ఫారం జతపరచక పోవడం గుర్తించారు. ఏ కంపెనీ నుంచి ఏఏ రకాల ఎరువులు ఎంతెంత వచ్చిందన్నది డీలర్ల వద్ద కాగితమే లేకపోతే ఎరువులు ఎలా అమ్ముతారని ఏడీఏ వెంకట్రాముడు డీలర్లను ప్రశ్నించారు. సుముఖ ఫార్మ్ ప్రొడక్ట్ లిమిటెడ్ దుకాణంలో రూ.19,75,522 విలువైన 11.81 మెట్రిక్ టన్నులు డ్రిప్‌లో కరిగే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశామని ఏడీఏ తెలిపారు. అందుకు సంబంధించిన రికార్డులు చూపే వరకు నిలుపుదల చేసిన ఎరువులు అమ్ముకూడదని డీలరుకు సూచించారు.

సుముఖ ఫార్మ్ ప్రొడక్ట్ దుకాణంలో ఎరువుల్ని పరిశీలిస్తున్న ఏడీఏ వెంకట్రాముడు, ఏవో వెంకట్‌కుమార్

రైల్వే ఉద్యోగులకు అత్యాధునిక వైద్యసేవలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లులోని రైల్వే డివిజనల్ ఆసుపత్రిలో కల్పించిన సౌకర్యాలను ఉద్యోగులు, కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాదు జోనల్ చీఫ్ ప్రిన్సిపల్ మెడికల్ డైరెక్టరు నిర్మలారాజారం, డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. రైల్వే ఆసుపత్రిలో రూ.2 కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఐసీయూ భవనాన్ని, అధునాతన పరికరాలను వారు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఉద్యోగులు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఆసుపత్రిలోనే అత్యవసర చికిత్స పొందడానికి సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు రోగులకు వైద్యం అందించడంలో ఎలాంటి జాప్యం చేయకుండా చికిత్సచేసి వారి నుంచి మెప్పు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఏడీఆర్ఎం సుధాకర్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కోఆర్డినేషన్ శ్రీనివాస్, గతిశక్తి అధికారి రామకృష్ణ, సీనియర్ డీఎస్టీఈ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీయూను ప్రారంభిస్తున్న సికింద్రాబాద్ జోనల్ చీఫ్ ప్రిన్సిపల్ మెడికల్ డైరెక్టరు నిర్మలా రాజారాం

కోడిగుడ్ల పరిమాణంలో ఈ తేడాలు ఏంటి?

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాన్ని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం ఉదయమే ఆమె పాఠశాలకు చేరుకున్నారు. నేరుగా వంట గదికి వెళ్లారు. కూరగాయలు, వంటనూనెలు, బియ్యం, చింతపండు, మసాల దినుసలను పరిశీలించారు. కోడిగుడ్ల ట్రేలను తనిఖీ చేసి పరిమాణంలో తేడాను గుర్తించారు. ట్రేలను తూకం కూడా వేయించారు. కొన్ని గుడ్లు చాలా చిన్నవిగా ఉన్నట్లు గుర్తించారు. ఇలాంటి వాటిని గుత్తేదారుడికి వెనక్కి పంపాలని ఆదేశించారు. భోజనం తినే హాలును కూడా పరిశీలించారు. చింతపండులో గింజలు ఎక్కువగా ఉన్నట్లు గమనించారు. ఈ చింతపండు ఎక్కడి నుంచి తెప్పిస్తున్నారని ప్రిన్సిపల్ సునీతను ప్రశ్నించారు. ఈ చింతపండు కడప నుంచి ప్రభుత్వమే సరఫరా చేస్తోందని వివరించారు. తాజా కూరగాయలు తెప్పించి కూరల్లో వాడాలన్నారు. ఆహారం రుచుల్లో, పరిమాణంలో తేడాలు రాకుండా చూడాలన్నారు. పిల్లలకు అడిగినంత భోజనం వడ్డించాలని సూచించారు. ఆమెతో పాటు ఐసీడీఎస్ అధికారులు, అధ్యాపకులు ఉన్నారు.

సిబ్బందిని ప్రశ్నిస్తున్న గంజిమల దేవి

గర్భిణితో లంచం డిమాండ్

☛ ఇద్దరు పొరుగు సేవల సిబ్బంది తొలగింపు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాన్పుల వార్డులో పనిచేస్తున్న ఇద్దరిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పదిరోజుల క్రితం కాన్పు కోసం అనంతపురం నగరానికి చెందిన ఓ గర్భిణి ఆసుపత్రిలో చేరగా.. చికిత్సలో భాగంగా ఆమెను డబ్బు ఇవ్వాలని తీవ్రంగా డిమాండ్ చేశారు. ఆమె భర్త పేదవాడినని చెబుతున్నా డబ్బు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి ఇప్పించుకున్నారు. ఆసుపత్రి నుంచి ఆమె డిశ్చార్జ్ అయిన తర్వాత భర్త ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యంకు ఫిర్యాదు చేశారు. ఫోన్‌పే ద్వారా చెల్లించడంతో తగిన ఆధారాలు కూడా ఆయన అందించారు. అంతర్గత విచారణ జరిపిన తర్వాత ఎంఎన్‌ఓ నరసింహులు, ఎఫ్ఎన్‌ఓ పార్వతిలను ఉద్యోగాల నుంచి తొలగించారు. సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఏఓ మల్లికార్జునరెడ్డి, ఆర్ఎంఓ హేమలతలు స్వయంగా విచారణ నిర్వహించి నిర్ధారించిన తర్వాత వారిని విధుల నుంచి తొలగించారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేటి (శుక్రవారం) ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు. 10 గంటలకు శ్రీవారికి ఆర్జిత కల్యాణోత్సవం. దర్శన వేళలు.. ఉదయం 6 నుంచి 6.30 వరకు, 9 నుంచి మధ్యాహ్నం 2.30, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 9గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వ దర్శనం.

ప్రేమ పేరుతో.. నయవంచన

● యువతిపై వేర్వేరుగా ముగ్గురి అత్యాచారం ● ఆలస్యంగా వెలుగులోకి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రేమ, పెళ్లి పేరుతో ఓ యువతిని ముగ్గురు వ్యక్తులు వంచించారు. ప్రేమిస్తున్నామంటూ మోసపూరిత మాటలతో వేర్వేరుగా అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బస్సులో ఒకరు, ఆటోలో ఒకరు, కళాశాలలో ఒకరు పరిచయమైన నిందితులు మంచిగా నటిస్తూ అఘాయిత్యానికి పాల్పడ్డారు. తాడిపత్రి నియోజకవర్గానికి చెందిన ఓ యువతి అనంతపురం నగరంలో డిప్లొమో రెండో సంవత్సరం చదువుతోంది. రోజూ సొంతూరు నుంచి కళాశాలకు వచ్చి వెళ్తుంటుంది. ఈ క్రమంలో పాతూరులోని ఆటోడ్రైవర్ గురుమోహన్ పరిచయమై, ప్రేమపేరుతో దగ్గరయ్యాడు. ఈనెల 2న కళాశాల నుంచి పంపనూరుకు ఆటోలో తీసుకెళ్లాడు. సాయంత్రం ఇంటికి వెళ్లడానికి ప్రయత్నించిన యువతని తన ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై బలవంతంగా అత్యాచారం చేశాడు. మరుసటి రోజు (3న) సొంతూరికి వెళ్లడానికి బస్సెక్కించాడు. తాడిపత్రి చేరుకున్న బాధితురాలు ఇంటికి వెళ్లడానికి భయపడి అప్పటికే బస్సులో పరిచయమైన ప్రదీప్ (శింగనమల) దుకాణం వద్దకు వెళ్లింది. దీన్ని ఆసరాగా తీసుకుని తాను ఉంటున్న అద్దె గదికి తీసుకెళ్లి ప్రేమిస్తున్నానంటూ చెప్పి శారీరకంగా కలిశాడు. అనంతరం ఆమెను కడపకు వెళ్లే బస్సు ఎక్కించాడు. కడపకు చేరుకున్న యువతి అక్కడ నుంచి తిరుపతికి వెళ్లింది. అక్కడ అప్పటికే కళాశాలలో పరిచయమున్న బ్రహ్మనాయుడు (కదిరి తాలుకా)కు ఫోన్ చేయగా, అతడు బాధితురాలిని తాను నివాసం ఉంటున్న గదికి తీసుకెళ్లాడు. 'నువ్వంటే ఇష్టం.. పెళ్లి చేసుకుంటాను' అంటూ 4 నుంచి 7 వరకు గదిలో ఉంచుకుని అత్యాచారం చేశాడు. బాధితురాలు అక్కడ నుంచి తాడిపత్రి పట్టణానికి చేరుకుని స్నేహితురాలి ఇంట్లో ఆశ్రయం పొందింది. ఇంతలో యువతి కుటుంబ సభ్యులు నగరంలో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. చివరికి బాధితురాలు తన కుటుంబ సభ్యులను కలిసి ముగ్గురి బాగోతాలను బయటపెట్టింది. దీంతో పోలీసులు ముగ్గురిపై పోక్సో కేసు నమోదు చేశారు.

భూ సేకరణ, బదలాయింపుపై శ్రద్ధ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో అభివృద్ధి పనుల కోసం ఎంపిక చేసిన భూసేకరణ, బదలాయింపు సత్వరమే పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జేసీ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో కలెక్టరేట్ కీలక అధికారులు, ఆర్డీఓ, తహసీల్దార్లతో వీసీ నిర్వహించారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించిన రీ ఓపెన్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జేసీ అన్నారు. రీసర్వే చేస్తున్న మూడు విడతల గ్రామాల్లో అన్ని రకాల పనులు త్వరగా పూర్తి చేయాలి. జాతీయ రహదారులు, రైల్వే, నెడ్‌క్యాప్.. వంటి ప్రాజెక్టులకు తగిన భూమిని సేకరించాలి. సేకరించిన భూమిని బదలాయించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఏ సమస్య, పనులు పెండింగ్ ఉండటానికి వీలులేదన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి డీఆర్ఓ రామకృష్ణారెడ్డి, కేఆర్ఆర్‌సీ ఉప కలెక్టర్ తిప్పేనాయక్, సర్వే ఏడీ రూప్లానాయక్, పీజీఆర్ఎస్ ఇన్‌ఛార్జి జయశ్రీ, కలెక్టరేట్ భూమి విభాగం పర్యవేక్షకుడు రియాజుద్దీన్, పాల్గొన్నారు.

'హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి'

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని, లేకుంటే కొత్త జిల్లాకైనా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ఇందాద్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సమితి గౌరవాధ్యక్షుడు బాలాజీమనోహర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ఉమర్‌ఫరూక్‌తో కలిసి మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శాసనసభ్యుడు బాలకృష్ణ జిల్లా సాధనకు ఉద్యమించారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున జిల్లా కేంద్రం తీసుకురావాలని డిమాండ్ చేశారు. నాలుగు దశాబ్దాలుగా నియోజకవర్గం ప్రజలు తెదేపాకు పట్టం కడుతున్నారని అందువలన తప్పని సరిగా జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే 7 రోజుల్లో ప్రకటన చేయాలని లేదంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు శంకర్, రవికుమార్, బాబావలి, కదిరీశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ఇందాద్

వృద్ధురాలికి స్క్రబ్ టైఫస్ పాజిటివ్

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఓ వృద్ధురాలు స్క్రబ్ టైఫస్ లక్షణాలతో 8న ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. జ్వరం, వాంతులు, ఒళ్లునొప్పులతో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు చేయగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.తిప్పేంద్ర నాయక్ తెలిపారు.

గ్రూపు ఆలయాల్లో రికార్డుల పరిశీలన

ఈవో మురళీకృష్ణ అవినీతిపై విచారణ

కదిరి గ్రామీణం, నల్లచెరువు, న్యూస్‌టుడే: యర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఈవో మురళీకృష్ణ ఈ నెల 7న తన భార్యతో కలిసి అమ్మవారి నగలు, చీరలు అక్రమంగా తరలిస్తూ అరెస్టు అయ్యారు. గ్రూపు ఆలయాలకు ఈవోగా వ్యవహరిస్తున్న ఆయన అవినీతి, అక్రమాలపై విచారణకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీని నియమించింది. ఈ నేపథ్యంలో గురుప్రసాద్, కమిటీ సభ్యులు గురువారం గంగమ్మ ఆలయంలో గత ఈవోలుగా పనిచేసిన రామాంజినేయులు, రవీంద్రరాజుతో కలిసి పలు రికార్డులు, బ్యాంకు ఖాతాల వివరాలు, సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. అనంతరం నల్లచెరువు మండలంలోని పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడి కార్యాలయ సిబ్బంది, రికార్డు అసిస్టెంటు, పూజారులను విచారించారు. కొన్ని రికార్డులను మురళీకృష్ణ తన ఇంట్లో ఉంచుకున్నట్లు గుర్తించారు. ఆలయ జమా, ఖర్చులను తప్పనిసరిగా ఆన్‌లైన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సమగ్ర విచారణ అనంతరం నివేదికను ఉన్నత అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఆయన వెంట దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, కమిటీ సభ్యులు ఉన్నారు.

సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్

13, 14 తేదీల్లో వాహనాల మళ్లింపు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పట్టాల మరమ్మతులు, తనిఖీల నేపథ్యంలో పట్టణ పరిధి కుటాగుళ్ల సమీప రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్ వద్ద రెండు రోజుల పాటు వాహనాల రాకపోకలను మళ్లించనున్నట్లు సీనియర్ సెక్షన్ ఇంజినీర్ శివం మాతూర్ తెలిపారు. ఈ నెల 13, 14 తేదీల్లో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను నారాయణమ్మ కాలనీ మీదుగా మళ్లించనున్నట్లు చెప్పారు. దీనిపై తహసీల్దారు, కదిరి డీఎస్పీ, ఆర్టీసీ అధికారులకు సమాచారం ఇచ్చామని, వాహనాల చోదకులు సహకరించాలని ఆయన కోరారు.

పట్టాల మరమ్మతులకు సిద్ధం చేసిన సామగ్రి

వైఎస్ సునీత పోరాటానికి మద్దతు

కదిరి, న్యూస్‌టుడే: తన తండ్రి వివేకానందరెడ్డి హత్య కేసులో వాస్తవాలు తేల్చాలంటూ వైఎస్ సునీత చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఆయన కదిరిలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో సునీత తన తండ్రి హత్య కేసులో నేరస్థులను గుర్తించడానికి సహకరించాలంటూ ఎమ్మెల్యేలు అందరికీ లేఖలు రాసిందన్నారు. రాబోవు రోజుల్లో తమ నియోజకవర్గంలోని పార్టీ నాయకులతో కలిసి ఆమెకు పూర్తిస్థాయిలో సంఘీభావం తెలుపుతామన్నారు. జగన్ సమాజాన్ని ఉద్ధరిస్తున్నట్లు కోటి సంతకాల సేకరణ చేశారన్నారు. పులివెందులకు పక్కనే ఉన్నాం, వాస్తవాలు తెలిసిన వ్యక్తిగా తనవంతు సునీతమ్మకు మద్దతుగా కదిరి నియోజకవర్గంలో సంతకాల సేకరణ, కొవ్వొత్తుల ర్యాలీ చేపడతామన్నారు. ఇక్కడ గొడ్డలి కొని బాబాయ్‌ని చంపిన జగన్ కదిరి ప్రతిష్ఠను దెబ్బతీశారన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే ముందు చెల్లెలికి న్యాయం చేసి, దర్యాప్తునకు సహకరించాలన్నారు. ఆయనపై ఉన్న ఈడీ కేసులను త్వరగా తేల్చాలంటూ కోర్టులో పిటిషన్ వేయడానికి ఆ పార్టీ నాయకులు కోటి సంతకాలు సేకరించి పంపాలని డిమాండ్ చేశారు.

ఆటో బోల్తాపడి బాలుడి మృతి

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే : మండలంలోని మల్లికేతి గ్రామ సమీపంలో నాగలాపురం ప్రధాన రహదారిలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఫైజాన్(12) అనే బాలుడికి తీవ్ర రక్త గాయాలు కాగా హుటాహుటిన బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతిచెందాడు. కుటుంబసభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటకలోని నాగసముద్రం గ్రామానికి చెందిన హుస్సేన్ అనే అతను గురువారం సాయంత్రం తన కుటుంబసభ్యులతో కలిసి ఆటోలో బొమ్మనహాళ్ మండలం దర్గావన్నూరు గ్రామంలోని దైవ దర్శనానికి వెళుతుండగా మార్గమధ్యలో మల్లికేతి గ్రామ సమీపంలోని ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఫైజాన్ అనే బాలుడికి తీవ్ర రక్తపు గాయాలు కాగా, హుటాహుటిన బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు వారు తెలిపారు. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. దీనిపై పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.

ఆర్టీసీ బస్సు కిందపడి ఒకరు దుర్మరణం

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయదుర్గం- కణేకల్లు ప్రధాన రహదారిలోని టి.వీరాపురం గ్రామ సమీపంలో ఏపీఎస్ఆర్టీసీ బస్సు కిందపడి అదే గ్రామానికి చెందిన బోయ ఈశ్వరప్ప(45) దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు, గ్రామ ప్రజలు తెలిపిన వివరాల మేరకు మృతునికి భార్య, కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. మేకల పోషణతో జీవనం సాగించేవారు. ద్విచక్ర వాహనంలో బస్సును ఓవర్‌టేక్ చేస్తూ అదుపుతప్పి బస్సు ముందు చక్రం కిందపడి అక్కడికక్కడే మరణించాడు. మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకునే లోపు ప్రమాదం జరిగి మరణించడంతో బంధువులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఈశ్వరప్ప

రేబిస్‌తో యువకుడి విషాదాంతం

చిలమత్తూరు, న్యూస్‌టుడే: పెంపుడు కుక్క కాటేయడంతో ఓ యువకుడు మృత్యువాత పడిన ఘటన గురువారం చిలమత్తూరు మండలం దేమకేతేపల్లిలో చోటుచేసుకుంది. వివరాలిలా.. గ్రామానికి చెందిన చంద్ర, దేవిల రెండవ కుమారుడు సాయినాథ్(23) ఎంతో అల్లారు ముద్దుగా కుక్కను పెంచుకుంటున్నాడు. 28 రోజులు క్రితం గ్రామంలోని ఓ పిచ్చికుక్క దీన్ని కరిచింది. దీంతో సాయినాథ్ కుక్కకు ప్రథమ చికిత్స చేయించడానికి వెళ్లాడు. ఆ సమయంలో అది సాయినాథ్‌ను కరిచింది. కరిచిన వెంటనే అతడు ఆసుపత్రికి వెళ్లి టీకాలను వేయించుకున్నాడు. అది రియాక్షన్ ఇవ్వడంతో బెంగళూరులోని ఒక ఆసుపత్రిలో చేర్పించగా వైద్య చికిత్స తీసుకుంటూ గురువారం మృతి చెందాడు. తమిళనాడు రాష్ట్రం కొయంబత్తూర్‌లో సాయినాథ్ ఇంజినీరింగ్ పూర్తిచేశాడు. ఇంజినీరింగ్ పూర్తిచేసిన తర్వాత పెట్రోలింగ్ (పెట్రోలను తీసే) కంపెనీలో పనిచేసేవాడు. తోడూనీడగా ఉన్న కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరితరం కాలేదు.

సాయినాథ్

హిందూపురం పురపాలక సంఘం బహిరంగ వేలము ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 106/2023/ఎ1 తేది : 11-12-2025

ఇందుమూలముగా యావన్మంది పురప్రజలకు తెలియజేయడం ఏమనగా హిందూపురం పురపాలక సంఘ యాజమాన్యమునకు చెందిన ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్, పాత బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు లైబ్రరీ షాపింగ్ కాంప్లెక్స్ నందు ఉన్న 21 షాపు రూములను బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకు తేది. 19-12-2025 పురపాలక సంఘము కార్యాలయములో కమిషనరు గారిచే గాని, వారి అధికారము పొందిన వారిచేగాని బహిరంగ వేలము నిర్వహించబడును. కావున వేలములో పాల్గొనదలిచినవారు రూ. 5,00,000/- విలువ గల సాల్వేనీ సర్టిఫికెట్, సెక్యూరిటీ డిపాజిట్ రూ. 2,00,000/-, SC/ST కేటగిరి రూముల వేలములో పాల్గొనదలచిన వారు తహశీల్దార్ వారు జారీచేసిన శాశ్వత కుల ధృవీకరణ పత్రమును మరియు PH కేటగిరి వారు ప్రభుత్వం వారు జారీ చేసిన సదరం సర్టిఫికెట్‌ను హిందూపురము పురపాలక సంఘం కార్యాలయంలో తేది. 18-12-2025 సాయంత్రము 5.00 గంటల లోగా సమర్పించి వేలములో పాల్గొనవలెను.

వేలము నిర్వహించబడుతున్న షాపుల వివరములు

వ నెం.	షాపింగ్ కాంప్లెక్స్ వివరాలు	షాపు నెం.	ఫ్లోర్	కేటగిరి
1	2	3	4	5
1	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	3	GF	PH
2	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	13	GF	General
3	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	15	FF	SC
4	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	16	FF	ST
5	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	17	FF	SC
6	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	19	FF	General
7	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	20	FF	General
8	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	24	FF	ST
9	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	26	FF	General
10	ఇందిరా పార్కు షాపింగ్ కాంప్లెక్స్	27	FF	General
11	పాత బస్టాండు షాపింగ్ కాంప్లెక్స్	6	GF	General
12	పాత బస్టాండు షాపింగ్ కాంప్లెక్స్	10	GF	General
13	పాత బస్టాండు షాపింగ్ కాంప్లెక్స్	11	FF	General
14	పాత బస్టాండు షాపింగ్ కాంప్లెక్స్	13	FF	General
15	పాత బస్టాండు షాపింగ్ కాంప్లెక్స్	16	FF	General
16	పాత బస్టాండు షాపింగ్ కాంప్లెక్స్	17	FF	General
17	పాత బస్టాండు షాపింగ్ కాంప్లెక్స్	18	FF	General
18	లైబ్రరీ కాంప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్	7	GF	General
19	లైబ్రరీ కాంప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్	8	GF	General
20	లైబ్రరీ కాంప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్	11	GF	ST
21	లైబ్రరీ కాంప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్	14	FF	General

గడచిన సంవత్సరాలలో గుత్త కంతులు బాకీ ఉన్నవారు, అగ్రిమెంట్లు చేయించని వారు, ఏ విధమైన పన్నుల బకాయిలు గాని బాకీ ఉన్నవారు మరియు అట్టి సభ్యులైన సమిష్టి కుటుంబంలోని ఏ ఒక్కరైననూ వేలములో పాల్గొనుటకు అనుమతించబడరు. ఇతర వివరముల కొరకు రెవెన్యూ ఆఫీసరు, రెవెన్యూ ఇన్స్పెక్టరు వారిని కార్యాలయ పని వేళలలో సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

సం/- కమిషనరు హిందూపురం పురపాలక సంఘం.

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

పూడిన కాలువ.. రోడ్డుపై మురుగు

చిలమత్తూరు నుంచి చేనేపల్లి వెళ్లేదారిలో కొద్దిరోజులుగా మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ రహదారిలో వాహనదారులు, కాలినడకన వెళ్లేవారికి మురుగును దాటుకుని వెళ్లాల్సి వస్తోంది. దుర్వాసనతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమన్ని ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి సావిత్రి దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం అన్నారు.

-న్యూస్‌టుడే, చిలమత్తూరు

ఒడిశాలో రైతులపై దాడి.. పురంలో నిరసన

నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

హిందూపురం (గ్రామీణం): ఒడిశా రాష్ట్రంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్న నాయకులపై దాడి, అక్రమ అరెస్టులు చేయడాన్ని వ్యతిరేకిస్తు ఆ సంఘం హిందూపురం నాయకులు గురువారం పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు రంగనాయకులు, సంజీవరాయప్ప, రవీంద్ర, వెంకటేశప్ప ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమం చేస్తుంటే భాజపా ప్రభుత్వం, బహుళజాతి సంస్థలు కలిసి కూటమిగా ఏర్పడి దాడులు చేయడం అమానుషమన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: గొల్లపల్లి టీసీ కాలనీలో అంధకారం నెలకొంది. స్థానికుడు **-తిప్పేస్వామి**
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం **-రంగస్వామి, సర్పంచి, తాళికెర**

సమస్య: కందరగుల్లు ఎస్సీ కాలనీలో చెత్తాచెదారం, మురుగు పేరుకుపోయింది స్థానికుడు **-ఈరన్న**
సమాధానం: హరితరాయబారుల ద్వారా తొలగిస్తాం **-జయమ్మ, సర్పంచి, కంకరగల్లు**
-న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: బీమరాయునిపల్లిలో వీధి దీపాలు వెలగడం లేదు. **-అంజప్ప**
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **-వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి, చందకచర్ల**

సమస్య: జక్కేపల్లి ప్రాథమిక పాఠశాల ముందు మురుగు ప్రవహిస్తోంది. **-రంగనాథ్**
సమాధానం: హరితరాయబారుల ద్వారా మురుగు శుభ్రపరుస్తాం **-జయరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, మెళవాయి**
-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

సమస్య: జీ.బీ.హళ్లి ప్రాథమిక పాఠశాల పక్కన ట్యాంకు వృథాగా ఉంది. **-గంగన్న**
సమాధానం: కుళాయిలు ఏర్పాటు చేయించి నీరు నింపుతాం. **-కరియమ్మ, సర్పంచి.**

సమస్య: ఎల్.కే.పల్లి వడ్రహట్టి గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. **-దుర్గప్ప**
సమాధానం: వారంలోపు కొత్తవి ఏర్పాటు చేయిస్తా. **-లక్ష్మమ్మ, సర్పంచి, కాకి.**
-న్యూస్‌టుడే, రొళ్ల

సమస్యల.. పరిష్కారం

స్పందనకు వందనం

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలో వివిధ కాలనీల్లో నెలకున్న సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగా అన్న శీర్షికతో ప్రచురితం కావడంతో సంబంధిత అధికారి స్పందించారు. బెంగళూరు రోడ్డు నుంచి ప్రశాంతనగర్‌కు వెళ్లే రహదారిలో, గాంధీ సర్కిల్ నుంచి హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రహదారిలోని కాలువలను శుభ్రం చేయించారు.

గోరంట్ల, న్యూస్‌టుడే: కొత్తచెరువు నుంచి గోరంట్ల వరకు ఏర్పాటుచేసిన సత్యసాయి నీటి పథకం పైపులైన్ జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో వారం క్రితం పైపులు పగిలి నీటి సరఫరా ఆగింది. ఈసమస్యపై 'ఈనాడు'లో 'రహదారి పనులు - పైపులైన్‌కు లీకేజీలు' శీర్షికతో మంగళవారం కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు బుధ, గురువారాలు మరమ్మతులు చేసి నీటిసరఫరా పునరుద్ధరించారు. దీంతో గోరంట్ల ప్రజలకు నీటిసరఫరా యథావిధిగా సాగనుంది.

ఆడబిడ్డలకు పురం పాత్రికేయుల వితరణ

పరిగి: పరిగిలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఆడబిడ్డలకు గురువారం హిందూపురం ప్రెస్‌క్లబ్‌కు చెందిన 46 మంది విలేకరులు తమవంతుగా రూ.61వేల నగదును అందించారు. కార్యక్రమంలో హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజినేయులు, ప్రశాంత్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

గోరంట్ల, న్యూస్‌టుడే: మందలపల్లి పంచాయతీ ఖాజాపురంలో రూ.10లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణానికి తెదేపా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, కూటమి నాయకులు, ఎంపీడీవో కమలాబాయి ఆధ్వర్యంలో గురువారం భూమిపూజ చేశారు. మండల తెదేపా నాయకుడు నిమ్మల శ్రీధర్ పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సింగిల్‌విండో ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కనులపండువగా అయ్యప్పస్వామి పూజలు

పెనుకొండ, న్యూస్‌టుడే: స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో మూడురోజులుగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ పూజలు కనులపండువగా సాగుతున్నాయి. గురువారం హోమాలు నిర్వహించారు. సాయంత్రం స్థానిక శ్రీకాశీవిశ్వేశ్వరాలయం నుంచి ముత్యాలపల్లకిలో అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్యస్వాముల ఉత్సవమూర్తులను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డీవైఈవో కేంద్రీయ విద్యాలయం పరిశీలన

గోరంట్ల, న్యూస్‌టుడే: పాలసముద్రం సమీపంలో ఉన్న కేంద్రీయ విద్యాలయాన్ని పెనుకొండ డివిజన్ ఉపవిద్యాధికారి జాన్‌రెడ్డెప్ప గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా కొత్తగా ఏర్పాటైన విద్యాసంస్థ కావడంతో మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విచారించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ప్రిన్సిపల్ కృష్ణారావు అన్ని విషయాలను వివరించారు. అక్కడి వాతావరణపై డీవైఈవో సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థికి ప్రశంసలు

పెనుకొండ, న్యూస్‌టుడే: స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థి ఎస్.ఈ.లిఖిత్‌కుమార్ జాతీయ అడ్వెంచర్ శిబిరం విజయవంతంగా పూర్తిచేసుకుని రావడంతో గురువారం ప్రిన్సిపల్ జయప్ప, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ప్రతాప్ ప్రశంసించారు. 2025 నవంబరు 27 నుంచి డిసెంబరు 6వతేదీ వరకు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం పిర్ది జిల్లాలోని కులు, మనాలిలో నిర్వహించిన ఏబీ.వాజ్‌పాయి మౌంటేనరింగ్ అల్లైడ్‌స్పోర్ట్స్‌లో జరిగిన జాతీయ జాతీయ అడ్వెంచర్ శిబిరంలో పాల్గొని, అక్కడి అనుభవాలను విద్యార్థులు, అధ్యాపకులతో పంచుకున్నాడు. ఈసదంర్భంగా విద్యార్థి మాట్లాడుతూ అక్కడ శీతల ఉష్ణోగ్రతలో బోట రోయింగ్, తాడుతో నదిని దాటడం వంటి నేర్చుకోవడం గొప్ప అనుభూతి ఇచ్చిందన్నాడు.

కలగానే ఇండోర్ స్టేడియం నిర్మాణం

గోరంట్ల క్రీడాకారులకు ఎదురుచూపులే..

గోరంట్ల మండల కాంప్లెక్స్ ఆవరణలో వేసిన శిలాఫలకం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలో ఇండోర్ స్టేడియం నిర్మాణం కలగానే మిగిలిపోతోందని మండలానికి చెందిన క్రీడాకారులు, యువకులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఇండోర్ స్టేడియం నిర్మించాలన్న ప్రతిపాదన సుమారు మూడు దశాబ్దాలుగా ఉంది. అంతేకాదు నిర్మాణం కోసం రెండుసార్లు నిధులు మంజూరు కావడం, భూమి పూజలు చేయడం జరిగాయి. అయితే ఇంతవరకు ఆఊసేలేదు, స్థాయి దాటలేదు. మండల వ్యాప్తంగా క్రీడాశక్తి ఉన్న యువకుల ఎందరో ఉన్నారు. కొంతమంది పెద్దషెడ్ అద్దెకు తీసుకుని కొన్నేళ్లు షటిల్, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు సాధన చేశారు. అయితే అద్దె, విద్యుత్తు ఛార్జీలు, నిర్వహణ భారం కావడంతో మిన్నకుండిపోయారు.

మండలం: గోరంట్ల
జనాభా: 80 వేలకు పైగా
కళాశాలలు: 06
విద్యార్థులు: 15 వేలకు పైగా
ఉన్నత పాఠశాలలు: 20 (ప్రభుత్వ, ప్రైవేటు కలిపి)

● **రెండు శంకుస్థాపనలు**

నిర్మాణం కోసం రెండుసార్లు ప్రభుత్వాల్లో వేర్వేరుగా రెండు శంకుస్థాపనలు చేశారు. కాని ఒకటి కార్యరూపం దాల్చలేదు. మంత్రి హోదాలో నిమ్మల కిష్టప్ప పులేరు రహదారిలో ఒకసారి భూమి పూజ చేశారు. అనంతరం 2004లో అప్పటి ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి రూ.16.65 లక్షల నిధులతో నిర్మాణం కోసం శిలాఫలకం వేశారు. ఇప్పటికీ అది వెక్కిరిస్తోంది.

● **ఎందరో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు:** మండల పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న ఎందరో విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయికి వెళ్లారు. మరో ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈక్రమంలో స్థానికంగా మంచి ఇండోర్ స్టేడియం అందుబాటులో ఉంటే ఇంకా బాగా సాధన చేసి అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లడానికి వీలు కల్గుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

● షటిల్, బాల్ బ్యాడ్మింటన్, చదరంగం, క్యారం, టేబుల్‌టెన్నిస్, త్రోబాల్ వంటి ఎన్నో రకాల క్రీడలు ఆడటానికి అవకాశం ఉంటుంది.

భూ రీసర్వే పకడ్బందీగా పూర్తిచేయాలి: ఆర్డీవో

కొడిగెనహళ్లి జగనన్న లేఅవుట్‌లో పక్కా గృహాలను పరిశీలిస్తున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్

పరిగి, న్యూస్‌టుడే: పరిగి మండలంలో చేపట్టిన భూ రీసర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆర్డీవో పరిగి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కొడిగెనహళ్లి జగనన్న లేఅవుట్‌లో చేపట్టిన పక్కా గృహాలను పరిశీలించారు. ఆయన వెంట పరిగి తహసీల్దార్ హసీనాసుల్తానా, రెవెన్యూ, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం నియోజకవర్గం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు సంఘం నాయకులు తెలిపారు. స్థానిక ఎన్జీవో హోంలో గురువారం జరిగిన ఈ ఎన్నికల్లో మూడో సారి అసోసియేషన్ అధ్యక్షుడిగా బి.నరసింహులు ఎన్నికైనట్లు తెలిపారు. అసోసియేట్ అధ్యక్షుడిగా జి.జగదీశ్, ఉపాధ్యక్షులుగా ఎన్.శివన్న, కేఆర్ గంగాధర్, సుబ్రహ్మణ్యం, చైతన్యకుమార్, రాజేశ్, ప్రమీళ, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ దాదాఖలందర్‌వలి, సహాయ కార్యదర్శి వెంకటరెడ్డి, అశ్వర్థప్ప, యాసిన్, శివరాం, భారతి, కోశాధికారి సుదర్శన్‌బాబు ఎన్నికైనట్లు వివరించారు. ఎన్నికలకు జిల్లా ఏపీ ఎన్జీవో కన్వీనర్ శంకర్‌నారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారన్నారు.

ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గం

పెనుకొండలోని జడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో పూర్తికాని మరుగుదొడ్లు

అత్యవసరమైతే.. అవస్థ పడాల్సిందే

పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్య

పెనుకొండ, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడానికి నాడు-నేడులో అభివృద్ధి పనులు అట్టహాసంగా ప్రారంభించారు. పలుచోట్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అత్యవసరమైన మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతు పనులు చేపట్టారు. నాడు నేడు పనులు పాఠశాల యాజమాన్యకమిటీ, ఉపాధ్యాయులు, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో నిర్వహించాల్సి ఉండడంతో అధికారుల మధ్య సమన్వయం లోపించి పనులు నత్తనడకన సాగాయి. పలుచోట్ల నిర్మాణాలు పూర్తి కాకుండానే నిలిచిపోయాయి. ప్రస్తుతం విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాడునేడు పనులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

◆ వెంకటగిరిపాళ్యం జడ్పీ ఉన్నత పాఠశాలలో 197 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. 104మంది బాలలు, 93మంది బాలికలున్న ఈ పాఠశాలలో శిథిలమైన మరుగుదొడ్ల మరమ్మతులు, నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. రెండూ పూర్తికాకపోవడంతో ప్రస్తుతం 93మంది విద్యార్థినులకు, ముగ్గురు ఉపాధ్యాయినులకు కేవలం నాలుగు ఉన్నాయి. 104 మంది బాలలు, ఉపాధ్యాయులు బయటకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

◆ పెనుకొండలోని ఉర్దూప్రాథమిక పాఠశాలలో 30మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయినులు, ఇతర సిబ్బంది ఉన్నారు. కేవలం ఒక్క మరుగుదొడ్డిని మాత్రమే నిర్మించేందుకు పనులు చేపట్టారు. అదికూడా పూర్తి చేయలేక పోయారు. ప్రస్తుతం అత్యవసరమైతే తలుపులేని మరుగుదొడ్డినే ఒకరు, బయట ఒకరులోపల ఉండి వినియోగించాల్సిన దుస్థితి నెలకొంది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా మా క్లయింట్ అయిన **వి.నాగరాజు S/o దేవాంగం ఎన్ వెంకటరమణప్ప,** D/No. 3, Ist Floor, 5th Cross, S.R.Nagar, బెంగళూరు-27, కర్ణాటక స్టేట్ అనువారు క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తిని **శ్రీమతి డి.వెంకటలక్ష్మి** W/o **డి.అశ్వర్థప్ప** హిందూపురం అను వారి నుండి **DOC No.5671/2016** గా కొనుగోలు చేసినారు. సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. **2971/1987** గా హిందూపురం SROలో రిజిస్టర్ అయిన పత్రాన్ని పోగొట్టుకొన్నారు. సదరు విషయాన్ని హిందూపురం II Town పోలీస్ స్టేషన్ అధికారి గారికి ఫిర్యాదు చేసినారు. సదరు విషయమై హిందూపురం II Town పోలీస్ స్టేషన్ అధికారి గారు **DOC No.2971/1987** గుర్తించ బడలేదు అని ధృవీకరించినారు. కనుక ఎవరికైన ఒరిజినల్ **DOC No.2971/1987** గుర్తించిన యెడల క్రింద తెలిపిన న్యాయవాదికి తెలుపగలరు మరియు షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలుగాని, ఎటువంటి తాకట్లుగాని, బ్యాంకు రుణములు గాని, కోర్టు వ్యవహారములు గాని ఉన్న యెడల క్రింద కనబరచిన న్యాయవాదికి 10 రోజుల లోపల తెలియజేయవలెను.

షెడ్యూలు

శ్రీ సత్యసాయి జిల్లా మరియు రిజిస్టర్ ఆఫీస్ హిందూపురం, సబ్ రిజిస్టర్ ఆఫీస్ హిందూపురం గ్రామ పొలం మరియు మునిసిపల్ ఏరియాలో గల ఆస్తి వివరములు. Part-I, Sy.No.278-4A A-C 1-12 సెంట్లు పైకి ప్లాట్ నెం.7 & 8. **ఇందుకు కొలతలు: తూర్పు-పడమర:** 40 అడుగులు, **ఉత్తరం-దక్షిణం:** 60 అడుగులు అనగా 266.66 చ॥గ॥లు విస్తీర్ణం గల బయలు జాగాలకు చెక్కుబంది. **తూర్పు-** రోడ్డు, **పడమర:** వి.రాధాక్రిష్ణ జమీను, **ఉత్తరం:** ప్లాట్ నెంబరు 6, **దక్షిణం:** ప్లాట్ నెంబరు 9.

పి.వి.శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్
D.No: 26-4-1361/1, భవానీశంకర్ నగర్, మేళాపురం, హిందూపురం. Ph:9440746213

ఇసుక తరలింపును ఆపాలంటూ సభ్యుల ధ్వజం

రెవెన్యూ అధికారులతో వాదిస్తున్న దొడగట్ట ఎంపీటీసీ సభ్యుడు బాలాజీ

రొద్దం, న్యూస్‌టుడే : స్థానిక పెన్నానది నుంచి మండల సరిహద్దు గ్రామాల మీదుగా ట్రాక్టర్ల ద్వారా కర్ణాటకకు అధికంగా ఇసుక తరలించడంతో సమీప బోరుబావుల్లో నీరు ఇంకిపోతోందని.. వెంటనే ఆపాలంటూ రెవెన్యూ అధికారుల తీరుపై పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ధ్వజమెత్తారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఎంపీపీ నాగమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల స్థానంలో వారి భర్తలు, కూమారులే అధిక సంఖ్యలో సమావేశానికి హాజరుకావడం గమనార్హం. అయితే మండల సమావేశంలో వైకాపాకు చెందిన ఒక సాధారణ వ్యక్తి కూర్చొని సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎంపీడీవో ఆనంద్ ప్రసాద్, తహసీల్దార్ ఉదయ శంకర్ రాజు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ, ఉపాధిహామీ, వెలుగు, ప్రాథమిక విద్య, శాఖల అధికారులు హాజరయ్యారు.. మిగిలిన శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

అవగాహన కల్పిస్తున్న హబ్‌డైరెక్టర్ జహీర్ అక్తర్‌షేక్

హిందూపురం, న్యూస్‌టుడే: విద్యార్థినులు నైపుణ్యం, వ్యవస్థాపన కెరీర్‌ను పెంచుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని హైదరాబాదుకు చెందిన ఉమెన్ ఎంపవర్‌మెంట్ హబ్ సోషల్ ఇంపాక్ట్ డైరెక్టర్ జహీర్ అక్తర్‌షేక్ అన్నారు. గురువారం ఎన్‌ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'యువవేదిక- బూట్‌క్యాంప్' పేరుతో పారిశ్రామిక వేత్తలుగా ఎలా ఎదగాలి అనే విషయాలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు స్వయం ఉపాధి అవగాహన పెంచుకొని సొంతగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనే దిశగా ఆలోచించాలన్నారు. దీనికి అవసరమైన సలహాలు, సూచనలు సంస్థ అందిస్తోందన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి అవగాహన సదస్సులు, శిక్షణ, పారిశ్రామిక రంగంలో రాణించిన మహిళా పారిశ్రామిక వేత్తల విజయగాథలు వివరించి చైతన్య పరుస్తూ వారి ప్రగతికి కృషి చేస్తామన్నారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ ప్రగతి, అధ్యాపకులు సుమంగళి, పార్వతి, భోజప్ప, కళావతి, నందిని, అఫ్సానా, అనూష పాల్గొన్నారు.

పట్టణాన్ని శుభ్రంగా ఉంచడమే లక్ష్యం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ధర్మపురం షాదీమహల్, త్యాగరాజనగర్, ముక్కిడిపేట, రహదారుల్లోని చెత్త సేకరణకు సంబంధించి మూడు ఎలక్ట్రికల్ ఆటోలనుమున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎవ్వరూ చెత్తను కాలువల్లో, రహదారులపైన పడేయొద్దన్నారు. ఆటోలు ఇళ్ల వద్దకు వస్తాయని, చెత్తను సేకరించి అక్కడి నుంచి స్థానిక మోతుకపల్లి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డుకు తరలిస్తారని పేర్కొన్నారు. త్వరలో పురపాలక సంఘానికి మరో ఆరు ఎలక్ట్రికల్ ఆటోలు రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, మున్సిపల్ అధికారులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

ఆటోలను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్

నేడు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చిలమత్తూరు, న్యూస్‌టుడే: హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం చిలమత్తూరులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలను అర్జీలు రూపంలో తీసుకురావాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు అందుబాటులో ఉంటారని మండల తెదేపా కన్వీనరు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమానికి అధికారులు అందరు హాజరు కావాలని కోరారు.

పాఠశాల ప్రాంగణంలో ఎండిన చెట్టు

మండలంలోని హరేసముద్రం ప్రాథమిక పాఠశాలలో చెట్టు ఎండి కొమ్మలు విరిగి పడే పరిస్థితిలో ఉన్నాయి. చెట్టును తొలగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈఓ-2 నరసింహమూర్తి మాట్లాడుతూ సత్వరమే చెట్టును తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు.

-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

ఐదేళ్లుగా.. అసంపూర్తిగా భవనం

సవనపల్లి ఉన్నత పాఠశాలలో ఐదేళ్ల క్రితం నాడు-నేడు కింద అదనపు భవన నిర్మాణం పనులు చేపట్టారు. టాపు వరకు నిర్మించి వదిలేశారు. వర్షాలకు ఇటుకలు కరిగోపోతున్నాయి. ఇనుప కమ్మీలు తుప్పు పట్టి పోతున్నాయి. ఈ విషయమై ఎంఈవో సత్యనారాయణను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామన్నారు. **-న్యూస్‌టుడే, అమరాపురం**

గుంతల రోడ్డు.. పొంచి ఉన్న ముప్పు

హిందూపురం మడకశిర వెళ్లే రహదారిలో పరిగి చెరువు కట్ట కింద రహదారి గుంతలమయంగా మారింది. వాహన చోదకులు ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. ఈ విషయమై నేషనల్ హైవే అథారిటీ డీఈఈ గిడ్డయ్య దృష్టికి తీసుకెళ్లగా గుంతలు పడిన ప్రాంతాల్లో అవసరమైన మరమ్మతులు చేయిస్తానని తెలిపారు. **-న్యూస్‌టుడే, పరిగి**

భవన క్రమబద్ధీకరణపై సందేహాలా?

ప్రత్యేక కౌంటర్‌లో సంప్రదించండి

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపల్ అనుమతి తీసుకోకుండా వేసిన లేఅవుట్లను, నిర్మించుకొన్న భవనాలను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్.ఆర్.ఎస్., బి.పి.ఎస్ పథకాలపై ప్రజలకు వచ్చే సందేహాలను, అనుమానాలను నివృత్తి చేయడానికి, దరఖాస్తులు తీసుకోవడానికి, ఫిర్యాదులు స్వీకరణకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని పాత మీ-సేవా భవనంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో గురువారం నుంచి సేవలు అందుబాటులోకి వచ్చాయి. లేఅవుట్లు, భవనాల క్రమబద్ధీకరణ పథకాలపై పూర్తి అవగాహన ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందిని ఈ కౌంటర్‌లో నియమించారు. ప్రజలు ప్రైవేటు వ్యక్తులను, దళారులను ఆశ్రయించకుండా నేరుగా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ సూచించారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రత్యేక కౌంటర్‌లో మున్సిపల్ సిబ్బంది

లారీ కంటైనర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

బోల్తాపడిన లారీ

కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ఒక లారీ కంటైనర్‌లో సైకిళ్లను తీసుకెళ్తోంది. గురువారం లారీ కొడికొండ చెక్‌పోస్టు వద్ద ఉన్న డాబా సమీపంలోకి రాగానే డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటంతో డివైడర్‌ను ఢీకొని ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లేదారి వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా కంటైనర్ పడిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇటు, అటువైపు వాహనాలను ఒకే దారిలో వదిలారు. ఉదయం జరిగితే సాయంత్రం వరకు లారీని తీయడానికి క్రేన్ రాకపోవడంతో జాతీయ రహదారి నిర్వాహుకులు అలాగే ఉండిపోయారు. ప్రమాదం జరిగే సమయంలో లారీ చుట్టుపక్కల వాహనాలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

పాముకాటుతో మహిళ మృతి

పరిగి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గొరవనహళ్లికి చెందిన కొల్లమ్మ(46) పాముకాటుకు గురై మృతి చెందిందని పరిగి పోలీసులు తెలిపారు. గురువారం గ్రామ సమీపంలోని కృష్ణారెడ్డి పొలంలో కూలీ పనికి వెళ్లింది. పొలం పనుల్లో నిమగ్నమై ఉన్న ఆమెను పాము కాటు వేసింది. చికిత్స కోసం హిందూపురం ఆస్పత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందింది. భర్త నరసింహప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: MADAKASIRA
I.A.No 161/23 in O.S.No. 184/2022
Between:-
Neeruganti Eeranna ....**Petitioner-Plaintiff**
And
Aswarthamma and others ....**Respondents-Defendants**
NOTICE TO R9
R9. Savithramma W/o Mahesh, age 30 years
R/o Thammidepali, Amarapuram Mandal, Madakasira Tq.
Sir,
Please take notice that the Petitioner-Plaintiff filed an application to add you as D9 in the suit. If you got any objection you can appear either in person or through an advocate in Junior Civil Judge Court, Madakasira and the same is posted to 29-01-2026 for your appearance.
Hearing date 29-01-2026
Place: Madakasira Court
P.RAGHU NATHA SASTRTY, Advocate, Madakasira. Cell : 9441167335

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: MADAKASIRA
I.A.No 162/23 in O.S.No. 184/2022
Between:-
Neeruganti Eeranna ....**Petitioner-Plaintiff**
And
Aswarthamma and others ....**Respondents-Defendants**
NOTICE TO R9
R9. Savithramma W/o Mahesh age 30 years
R/o Thammidepali, Amarapuram Mandal, Madakasira Tq.
Sir,
Please take notice that the Petitioner-Plaintiff filed an application to add you as D9 in the suit. If you got any objection you can appear either in person or throgh an advocate in Junior Civil Judge Court, Madakasira and the same is posted to 29-01-2026 for your appearance.
Hearing date 29-01-2026
Place: Madakasira Court
P.RAGHU NATHA SASTRTY, Advocate, Madakasira. Cell : 9441167335

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: MADAKASIRA
O.S.No. 40/2025
Between:-
Andhra Pragathi Grameena Bank, Madakasira ....**Plaintiff**
And
Sathyanarayana and another ....**Defendants**
NOTICE TO D1 and D2
D1. Sathyanarayana S/o Anjinappa
D2. Gangadharappa S/o Gangappa
Both are R/o Jammanipalli, Madakasira Mandal
Sir,
Please take notice that the -Plaintiff filed suit for recovery of the amount. The same is posted to 31-12-2025. If you got any objection you can appear either in person or throgh an advocate in Junior Civil Judge Court, Madakasira and the same is posted to 31-12-2025 for your appearance.
Hearing date 31-12-2025
Place: Madakasira Court
P.RAGHU NATHA SASTRTY, Advocate, Madakasira. Cell : 9441167335

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

ఆకట్టుకున్న సుపరిపాలన యాత్ర

ర్యాలీలో సందడి చేస్తున్న భాజపా శ్రేణులు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలో గురువారం నిర్వహించిన అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ఆకట్టుకుంది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కూడలి వరకు బస్సు యాత్ర సాగింది. వెంట వందల సంఖ్యలోని ద్విచక్ర వాహనాలు అనుసరించాయి. అనంతరం సభా వేదిక వద్ద లబ్ధిదారులకు పీఎం ఆవాస్ యోజన కింద గృహాల మంజూరు పత్రాలను మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ అందజేశారు.

క్వారీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ

నంబులపూలకుంట: మండలంలోని ధనియానిచెరువు పంచాయతీ కొట్టిరెడ్డివారి పల్లి వద్ద ఏర్పాటు చేయనున్న క్వారీ విషయమై సన్న, చిన్నకారు రైతుల మేలు జరగాలని ఆర్డీఓ, వీవీఎస్ శర్మ అన్నారు. ధనియానిచెరువు సచివాలయంలో ఆయన గురువారం తహసీల్దారు దేవేంద్రనాయక్‌తో కలిసి నిర్వహించిన గ్రామసభలో రైతులతో క్వారీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. పర్యావరణంతో పాటు కర్షకులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, నిర్వాహకులపై ఉందని స్పష్టం చేశారు. సర్వే నంబర్ 104లోని 4.5 హెక్టార్లలో క్వారీ అనుమతులకు ఎస్ఎల్ఎన్ సంస్థ దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కాగా తీర్మానంపై రైతులు సంతకాలు చేసేందుకు నిరాకరించి వెనుదిరిగారు. గ్రామసభలో సర్వేయర్లు ప్రభంజన్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రెడ్డి భాస్కర్, క్వారీ నిర్వాహకుడు సంజీవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన బహుభాషా మహోత్సవాలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బహుభాషా సాహిత్యానికి కృషి చేసిన మహాకవి సుబ్రహ్మణ్య భారతి జయంతి పురస్కరించుకొని నిర్వహించిన భారతీయ భాషా మహోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గోపాల్ మాట్లాడుతూ 4 నుంచి 11 వరకు జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల ప్రాధాన్యం తెలిపేలా పిల్లలు రూపొందించిన భాషా వృక్షం, వివిధ వ్యాకరణం ఛార్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతలక్ష్మి, విశ్వేశ్వరరావు, లక్ష్మీదేవి, ఇందిర, సుధాకర్, రామమూర్తి తదితరులు పర్యవేక్షించారు.

తెలుగు, ఆంగ్ల లిపి ఛార్టులతో బాలురు

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలే ధ్యేయం

తాడిమర్రి, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జరిగే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే ధ్యేయంగా చదవాలని ఏపీసీ దేవరాజ్ కేజీబీవీ విద్యార్థినులకు సూచించారు. ఆయన గురువారం స్థానిక కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులకు పరీక్షలపై దిశానిర్దేశనం చేశారు. ఆయన వెంట ఎస్‌వో వాణిశ్రీ, సిబ్బంది ఉన్నారు.

టీటీలో కదిరి కుర్రాళ్లు అదుర్స్

దక్షిణభారత స్థాయి పోటీలకు అర్హత

కదిరి, న్యూస్‌టుడే: టేబుల్ టెన్నిస్ క్రీడలో ఎస్వీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హర్షవర్ధన్‌రాజు, నాగూర్ సత్తా చాటుతున్నారు. అంతర్ కళాశాలల పోటీల్లో వరుస విజయాలతో కళాశాలను మూడేళ్ల ఛాంపియన్‌గా నిలిపారు. ప్రస్తుతం దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 25 నుంచి 28 వరకు చెన్నైలో జరగనున్న ఈ పోటీల్లో తలపడనున్నారు. అరుదైన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వారి విజయాలు, లక్ష్యం గురించి ఏం చెబుతున్నారో తెలుసుకుందాం రండి.

జాతీయ క్రీడాకారుడిగా ఎదగాలి



నా పేరు హర్షవర్ధన్‌రాజు. మాది కదిరి. బీఏ ఆఖరి సంవత్సరం చదువుతున్నా. నాన్న శ్రీనివాసరాజు మెయింటర్, అమ్మ రమాతులసి గృహిణి. మూడుసార్లు అంతర్ కళాశాలల టేబుల్ టెన్నిస్‌లో రాణించి మా కళాశాలను విజేతగా నిలపడం ఆనందంగా ఉంది. ఇప్పటికే మూడుసార్లు అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొన్నా. భవిష్యత్తులో జాతీయ క్రీడాకారుడిగా రాణించాలనే ధ్యేయంతో సాధన చేస్తున్నా. క్రీడా కోటాలో భవిష్యత్తులో పోలీసు ఉద్యోగం సాధించాలి.

రైల్వేలో ఉద్యోగమే లక్ష్యం

మాది కదిరి పట్టణం. నా పేరు నాగూర్. బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. నాన్న నాగరాజు మృతి చెందారు. అమ్మ అమ్మాజాన్ ఆర్టీసీ కండక్టరుగా పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఇష్టం. ఎన్‌సీసీలో చేరడంతో క్రమశిక్షణ, సేవాభావం అలవడ్డాయి. టీటీలో మెలకువలు అందిపుచ్చుకున్నా. విశ్వవిద్యాలయం స్థాయిలో చూపిన ప్రతిభతో తొలిసారిగా దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు అర్హత సాధించా. అక్కడా రాణించి స్పోర్ట్స్ కోటాలో రైల్వేలో ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నా.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్టమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడుతో** పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.
అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.
న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

అమడగూరు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అహగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 13-12-2025 తేదీన (శనివారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

కనగానపల్లి, న్యూస్‌టుడే:

సమస్య: మండలంలోని తూంచెర్ల ఎస్సీ కాలనీకు ఏర్పాటు చేసిన తాగు నీటి ట్యాంకులోకి నీరు నిల్వ చేయకపోవడంతో వృథాగా మారింది. **- హరి, స్థానికుడు.**

సమాధానం: నీటి ట్యాంకులోకి నీటిని నింపుతాం. **- రమణ, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: మండలంలోని మామిళ్లపల్లి పీఏబీఆర్ కుడి కాల్వ సమీపంలో వ్యవసాయ పొలాలకు ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక చుట్టు పచ్చని గడ్డి తీగలు అల్లుకోవడంతో ఫ్యూజు వైర్లు కాలిపోతున్నాయి. **- శ్రీనివాసులు, స్థానిక రైతు.**

సమాధానం: విద్యుత్తు నియంత్రిక చుట్టు అల్లుకున్న తీగలను తొలగిస్తాం. **- శశిధర్ రెడ్డి, జూనియర్ లైన్‌మెన్**

మైదానంలో వ్యర్థాల తొలగింపు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానం డంప్‌యార్డుగా మారిన వైనంపై గురువారం ఈనాడులో 'డంప్‌యార్డు కాదు పాఠశాల మైదానమే' శీర్షికన ప్రచురితమైన కథనంపై పురపాలిక అధికారులు స్పందించారు. శిథిల భవనాల వ్యర్థాలు తరలించి చదును చేశారు. మైదానాన్ని శుభ్రం చేయడంతో విద్యార్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

దర్గాలో పేదలకు నిత్యావసరాల పంపిణీ

కొత్తచెరువు, న్యూస్‌టుడే: పట్టణంలోని మస్తాన్‌స్వామి దర్గా కమిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా గురువారం పేదలకు నిత్యావరాలు పంపిణీ చేశారు. పల్లె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పేదలకు తమకున్న దాంట్లో కొంత ఇచ్చి మానవత్వం చాటుకోవాలన్నారు. దాదాపు వందమంది వితంతు, ఒంటరి మహిళలకు సరకులు అందజేశారు.

మండలాభివృద్ధికి నిబద్ధతతో పనిచేయండి: ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎంపీపీ సాయిలీల, ఎంపీటీసీ సభ్యులు

రామగిరి: మండలాభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని రామగిరి నూతన ఎంపీపీ సాయిలీల, ఇతర ఎంపీటీసీ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు చేశారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక అనంతరం స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను నూతన ఎంపీపీ, ఇతర సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొంతకాలంగా కొన్ని అభివృద్ధి పనులకు ఎంపీపీ లేకపోవడం అడ్డంకిగా మారిందని, ఇక ఆ పరిస్థితి తొలగిపోయిందన్నారు. మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సభ్యులంతా దృష్టిసారించాలని తెలిపారు. తమ నుంచి పూర్తి సహకారం ఉంటుందని సభ్యులకు భరోసా ఇచ్చారు. తెదేపా నాయకులు రామ్మూర్తినాయుడు, పరంధామ యాదవ్, రంగయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు ముత్యాలప్ప, శివకుమార్, శంకర్, ఆవులు ముత్యాలప్ప, శ్రీధర్‌నాయుడు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి తాఖీదుల జారీ

సిబ్బంది హాజరు పట్టిక పరిశీలిస్తున్న ఎంపీడీఓ తదితరులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండలంలోని వేపరాల, గాండ్లపెంట, సోమయాజులపల్లి సచివాలయాలను ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ పద్మనాథరెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికలు పరిశీలించారు. సోమయాజులపల్లి సచివాలయ పంచాయతీ కార్యదర్శి సెలవులో ఉండగా, ఇంజినీరింగ్ సహాయకుడు మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో మిగిలిన తొమ్మిదిమంది సిబ్బందికి మెమోలు జారీ చేశారు. సిబ్బంది తగిన వివరణతో నివేదికలను కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. గాండ్లపెంట, వేపరాల సచివాలయాల సిబ్బందితో సమావేశమై సర్వేల పనితీరును సమీక్షించారు. సకాలంలో సర్వేలు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, హాజరు, మూమెంట్ రికార్డుల్లో కచ్చితంగా వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని హెచ్చరించారు.

మాతా శిశు మరణాలు లేకుండా చూద్దాం

పుట్టపర్తి పట్టణం: మాతా, శిశు మరణాలు లేకుండా చేద్దామని జిల్లా వైద్యాధికారి ఫైరోజాబేగం అన్నారు. ఆమె గురువారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో వైద్యులతో సమావేశమై పలు సూచనలు చేశారు. మూడు నెలల్లో ఒక తల్లి, 13 శిశు మరణాలు జరిగాయని, వీటికి కారణాలు తెలుసుకొని పునరావృతం కాకుండా చూడాలన్నారు. 'జన్మనిస్తూ ఏ తల్లీ, పుట్టిన ఏ శిశువు మరణించకూడదు' అనే నినాదాన్ని గుర్తుంచుకొని సిబ్బంది వైద్య సేవలు అందించాలన్నారు.

సచివాలయ నిర్మాణానికి నిధుల కేటాయింపు

కనగానపల్లి, న్యూస్‌టుడే: సచివాలయ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు పీఆర్ డీఈ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం మండలంలోని వేపకుంటలో సచివాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి కొలతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక సేవలందించడానికి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే సచివాలయ నిర్మాణానికి నిధులు కేటాయించిందన్నారు. రూ.32లక్షల వ్యయంతో సచివాలయ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని వివరించారు.

అధిక ఫీజులపై చర్యలేవీ?

కదిరి: పట్టణంలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న జైన్ పబ్లిక్ పాఠశాలపై చర్యలు చేపట్టాలని ఎంఈఓ చెన్నకృష్ణను పీడీఎస్‌ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నర్సరీ విద్యార్థులకు రూ.30 వేల నుంచి రూ.50వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. పాఠశాలలోనే యూనిఫారం, పుస్తకాలు అమ్ముతున్నారని, విచారణ జరిపి గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి సర్వే

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని యర్రదొడ్డి పంచాయతీ బోడేనాయక్ తండాలో కొత్తగా నిర్మించనున్న సీసీ రోడ్డు, తాగునీటి పైపు లైన్ ఏర్పాటుకు అధికారులు సర్వే నిర్వహించారు. సచివాలయ సిబ్బందితో కలిసి ఎంపీడీవో సర్వే పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగిని అదృశ్యం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో నివసిస్తూ ఓ మండలంలో ఉద్యాన శాఖ సహాయకురాలిగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని అదృశ్యంపై ఫిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. ఆమె గురువారం ఉదయం విధులకు వెళుతున్నట్లు ఇంట్లో చెప్పిందని, కార్యాలయానికి రాలేదని సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెదికి ఫలితం లేకపోవడంతో తమను ఆశ్రయించినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉంది.

సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

మురళీకృష్ణ

బుక్కపట్నం, న్యూస్‌టుడే: బుక్కపట్నంలోని సత్యసాయి డిగ్రీ కళాశాలలో బీఏ ప్రథమ ఏడాది చదువుతున్న మురళీకృష్ణ సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మక్బూల్‌హుసేన్ తెలిపారు. అనంతపురంలోని ఎస్కేయూలో జరిగిన గ్రూపు-బి వాలీబాల్ టోర్నీలో విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి సౌత్‌జోన్ జట్టులో స్థానం సంపాదించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

రామగిరి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనర్థాలు అధికమని రామగిరి మహిళా శక్తి సొసైటీ సీఈవో కాంచన తెలిపారు. గురువారం రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు కాంతమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయసేవ సదస్సు జరిగింది. హాజరైన సీఈఓ మాట్లాడుతూ 18 సంవత్సరాలు కంటే తక్కువ వయసున్న బాలికలకు వివాహం చేయడం చట్ట ప్రకారం నేరమవుతుందన్నారు. యుక్త వయస్సు రాకుండా పెళ్లి చేస్తే అనారోగ్యం పాలయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఆడపిల్లలు ఇంటికి భారం కాదని, వారిని బాగా చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నా, ప్రయత్నాలు చేస్తున్నా వెంటనే అధికారులక సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

దివ్యాంగులకు ఉపకరణాల వితరణ

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలో గురువారం లిగ్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్డీఓ శ్రీనివాసులు దివ్యాంగులకు వాకింగ్ స్టాండ్లు తదితర ఉపకరణాలు అందజేశారు. ఆక్యుపంక్చర్ ఆసుపత్రి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన వారిపట్ల సేవాభావం చూపడం అభినందనీయమన్నారు. మంచిని పంచడమే మానవత్వమని, సాయం చేయడం దేవుడి సేవతో సమానమన్నారు. కార్యక్రమంలో లిగ్నమ్ ఫౌండేషన్ ఛైర్మన్ అల్తాఫ్ బాషా, డాక్టర్ ఇంతియాజ్‌ఖాన్, ఫౌండేషన్ సభ్యులు బాబూలాల్, మోహన్‌బాబు, సాధిక్, మహమ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ఆసుపత్రుల్లో అందని వైద్యం

వైద్యుల కొరతతో రోగులకు అవస్థలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా అందరికీ వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసినవే అర్బన్ ఆరోగ్య కేంద్రాలు. వీటిలో వైద్యుల కొరతతో రోగులకు చికిత్సలు సక్రమంగా అందడంలేదు. పట్టణంలోని కుటాగుళ్ల, రాజీవ్‌గాంధీ నగర్, నిజాంవలి కాలనీ, మూర్తిపల్లిలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. సాధారణ పరీక్షలతో పాటు వివిధ చికిత్సలు అందజేసేందుకు వీలుగా ఆధునిక పరికరాలు అందుబాటులో ఉంచారు. ప్రతి కేంద్రంలో వైద్యుడితో పాటు ఇద్దరు నర్సులు, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, క్లాస్-4 సిబ్బందిని నియమించారు. కదిరిలో ఉన్న నాలుగు అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో నిజాంవలి కాలనీకి మాత్రమే వైద్యుడు ఉన్నారు. కుటాగుళ్ల వైద్యురాలు సెలవులో వెళ్లారు. ఫలితంగా మూడు ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు చికిత్సలు అందడం లేదు. రోగులకు నర్సులు సాధారణ పరీక్షలు చేసి మందులిచ్చి పంపుతున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు పనిచేసే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజూ 30 నుంచి 80 మంది వరకు రోగులు వస్తుంటారు. వీరిలో ఎక్కువమంది పేదలే ఉంటున్నారు. వైద్యులు లేని కారణంగా చికిత్సల కోసం ప్రైవేటు ఆసుపత్రులు లేదా ప్రాంతీయ వైద్యశాలకు వెళ్లాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం

ప్రస్తుతం మూడు అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో లేనిమాట వాస్తవమే. కుటాగుళ్ల వైద్యురాలు పెట్టిన సెలవు గడువు ముగిసింది. త్వరలోనే విధుల్లో చేరే అవకాశం ఉంది. మిగిలిన రెండింటిలో ఖాళీల భర్తీపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. త్వరలోనే వైద్యులను నియమించేలా ప్రయత్నిస్తాం.

-డాక్టర్ నాగేంద్రనాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

టెట్ నుంచి మినహాయించాల్సిందే..

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: 2011 ఏడాదికి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాల్సిందేనని ఏపీటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ముదిగుబ్బలోని ప్రాథమిక పాఠశాలలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుగా సైఫుల్లా, గౌరవాధ్యక్షుడిగా పీరూ నాయక్, అధ్యక్షుడిగా నాగేంద్రతో పాటు ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర కోశాధికారి ముత్యాలప్ప, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ఏంటి.. ఎప్పుడూ క్లాస్‌లు.. ల్యాబ్‌లు.. పరీక్ష లేనా..? అని సాధారణంగా విద్యార్థులకు అనిపిస్తుంటుంది. పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నా.. మేటిగా రాణించాలన్నా ప్రత్యేక గుర్తింపు కచ్చితంగా ఉండాలి. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో మైనర్ డిగ్రీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. రెగ్యులర్ బీటెక్ డిగ్రీతో పాటు ఈ తరగతులు నిర్వహిస్తున్నారు.

పాదం కదుపుతూ.. స్వరం కలుపుతూ..!

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు మైనర్ డిగ్రీ కోర్సుల్లో శిక్షణ

కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) పరిధిలో శ్రీకాకుళం క్యాంపస్‌లో ఈ ఏడాది 4 మైనర్ డిగ్రీ కోర్సులు ప్రారంభించారు. కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతం, మిషన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్‌లో విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం నుంచి విద్యార్థులు వీటిని ఎంచుకోవాలి. మూడేళ్లలో ఆరు సెమిస్టర్లు జరుగుతాయి. పరీక్షలు కూడా ఉంటాయి. సంబంధిత కోర్సులో 20 క్రెడిట్స్ వస్తేనే డిగ్రీ అందజేస్తారు.

కోర్సు విద్యార్థులు

కోర్సు	విద్యార్థులు
కూచిపూడి నృత్యం	169
కర్ణాటక సంగీతం	23
మిషన్ లెర్నింగ్	60
క్వాంటం కంప్యూటింగ్	120

చేరితే ఉపయోగాలివీ..

★ విద్యార్థులు ఆసక్తి ఉన్న కోర్సులను ఎంచుకోవడంతో ఇంజినీరింగ్ పట్టాతో పాటు అదనంగా మరో డిగ్రీ కూడా లభిస్తుంది.

★ అదనపు నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు.

★ వర్సిటీ నుంచి రెండు డిగ్రీలు వస్తాయి. సంబంధిత అంశంలో పీజీ కోర్సు కూడా చేయొచ్చు.

★ సంబంధిత సబ్జెక్టులోనే మంచి ఉద్యోగావకాశాలు పొందొచ్చు. స్వయం ఉపాధికి బాటలు వేసుకోవచ్చు.

తరగతులు జరిగే వేళలు..

- ఉదయం 6 నుంచి 8 గంటలు
- సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటలు

ఇదో మంచి అవకాశం..

అకడమిక్ సబ్జెక్టులతో పాటు ఆసక్తి ఉన్న అంశంలో మరో మైనర్ డిగ్రీ చదివితే అదనపు నైపుణ్యాలు పెంపొందుతాయి. ఉద్యోగ ఎంపికల్లోనూ వీరికి ప్రాధాన్యముంటుంది. ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఇదో మంచి అవకాశం. సద్వినియోగం చేసుకోవాలి. – డాక్టర్ కె.వి.జి.డి.బాలాజీ, డైరెక్టర్, ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్

నేడు జీజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వార్డులు ప్రారంభం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో శుక్రవారం సూపర్ స్పెషాలిటీ వార్డులు ప్రారంభించనున్నారు. న్యూరాలజీ, యూరాలజీ, మెడికల్ ఆంకాలజీ, కార్డియో వాస్కులర్ సర్జరీ తదితర విభాగాలు అందుబాటులోకి రానున్నట్లు సూపరిండెంటెంట్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ తెలిపారు.

త్వరగా ఆదుకుంటేనే ఆనందం..!

గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ధాన్యం నిల్వలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా చోట్ల పంటను విక్రయించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. వేగవంతం చేయాలని అధికారుల్ని కోరుతున్నారు. నరసన్నపేట మండలంలోని జల్లువానిపేట వద్ద రహదారిపై ధాన్యాన్ని మూటలు కట్టి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. అదే ఈ చిత్రం. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

ఆ 12 ప్రాజెక్టుల సంగతేంటి?

విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్)లో భాగంగా జిల్లాకు ప్రతిపాదించిన 12 భారీ ప్రాజెక్టు పనుల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన అధికారులతో సమీక్షించారు. భూసేకరణ, మౌలిక వసతులు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక, అభిప్రాయ వ్యక్తీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు శ్రీధర్, ఆర్డీవోలు కృష్ణమూర్తి నాయుడు, సాయిప్రత్యూష తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

మొక్క 1.. బ్రహ్మకమలాలు 42

సాధారణంగా ఒక బ్రహ్మకమలం మొక్కకు 10 నుంచి 12 వరకు పూలు పూస్తుంటాయి. మెళియాపుట్టి మండలం కొసమాలలోని అండాల వేణుగోపాలరావు ఇంటి ఆవరణలో పెంచుతున్న మొక్కకు ఒకేసారి 42 పుష్పాలు పూయడంతో స్థానికులు వాటిని ఆసక్తిగా తిలకిస్తున్నారు. భూసారం, జన్యుపరమైన కారణాలతో శాఖలు విస్తరించి అధిక సంఖ్యలో బ్రహ్మకమలాలు పూస్తాయని ఉద్యానాధికారి శంకర్‌దాస్ తెలిపారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

ధాన్యం సేకరణ, ఎరువుల నిల్వపై పర్యవేక్షణకు కంట్రోల్ రూం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో ధాన్యం సేకరణ, ఎరువుల నిల్వలకు సంబంధించి సమస్యలుంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని.. ★ జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాథస్వామి తెలిపారు. రబీలో మొక్కజొన్న, వరి తదితర పంటలకు అవసరం మేరకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

ఇబ్బందులుంటే ఫోన్ చేయాల్సిన నంబరు: 91218 63788

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా పీరికట్ల

పలాస, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా పలాసకు చెందిన పీరికట్ల విఠల్‌ను ఎంపిక చేసింది. పెదంచల గ్రామానికి చెందిన విఠల్ తెదేపా పార్లమెంటరీ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2015-2019లో మొదటిసారి నాలుగేళ్లపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా పనిచేశారు. తనకు రెండోసారి పదవి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీలకు విఠల్ కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఐటీడీఏ.. అంతా మాదే..

గిరిజనాభివృద్ధి సంస్థలో అవినీతి అధికారులు

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

సీతంపేట సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) అవినీతికి చిరునామాగా మారింది. పర్యవేక్షణ గాడి తప్పడంతో కొందరు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయాన్ని ఆ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులే బాహాటంగా వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినా చర్యల్లేకపోవడం గమనార్హం.

ఉమ్మడి జిల్లాలో 18 పోస్టుమెట్రిక్ వసతి గృహాలు, 47 ఆశ్రమ పాఠశాలలున్నాయి. వీటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత అంతా ఐటీడీఏదే. జిల్లాల పునర్విభజన తర్వాత పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోకి ఐటీడీఏ వెళ్లిపోవడంతో పాలన గాడి తప్పింది. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణను గాలికొదిలేశారు. వీరి అక్రమాలు, నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు పై అధికారులను లంచాల ద్వారా ప్రసన్నం చేసుకుంటున్నారు. ఒక్కో వసతి గృహం నుంచి నెలకు రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకు మామూళ్లు వెళ్తున్నాయనే ఆరోపణలున్నాయి. నేరుగా ఫోన్లు చేసి డబ్బులు ఫలానా నంబరుకు పంపించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఓ వార్డెన్ ఐటీడీఏ అధికారికి నగదు ఫోన్ పే చేశారిలా..

ఇవి కొన్ని ఆరోపణలు..

- ఏడాదిలో ఇచ్చిన ఉద్యోగోన్నతుల్లో రూ.లక్షలు సమర్పించుకున్న వారికే పెద్దపీట వేశారు.
- ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు రవాణా ఖర్చుల కింది స్థాయి ఉద్యోగులే పెట్టుకునేల హుకుం జారీ చేశారు.
- ఉపాధ్యాయ బదిలీల్లో రూ.20 వేల నుంచి రూ.50 వేలు తీసుకుని నచ్చిన చోట పోస్టింగ్ ఇచ్చారు.
- ఒప్పంద ఉద్యోగుల జీతాల విషయంలో పర్సంటేజీ ఇస్తే డబ్బులు వచ్చేలా చేస్తామని డిమాండ్ చేశారు.
- కొన్నిరోజుల కిందట ఓ వసతి గృహాన్ని తనిఖీ చేసి.. పలు కారణాలు చెప్పి ఓ వార్డెన్ వద్ద రూ.40 వేలు తీసుకున్నారు.

విజిలెన్స్ విచారణ చేపడితేనే వెలుగులోకి..

ఐటీడీఏలో అక్రమాలు, అవినీతిపై కొందరు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు ఆధారాలతో ఫిర్యాదులు చేశారు. ప్రతి సోమవారం జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదికలోనూ వినతిపత్రాలు అందిస్తున్నారు. ఐటీడీఏలో అక్రమాలపై విచారణాధికారిగా నియమించిన వ్యక్తిని సైతం మార్చుచేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ చేపడితే అక్రమాలు వెలుగుచూస్తాయని పేర్కొంటున్నాయి.

బదిలీల్లోనూ చేతివాటమే..

బదిలీలు, పోస్టింగులు, డిప్యుటేషన్ల విషయంలోనూ అడుగడుగునా చేతివాటమే రాజ్యమేలుతోంది. ఐటీడీఏ పరిధిలో మే 29, 30వ తేదీల్లో ఉపాధ్యాయ బదిలీలు జువెనైల్ జస్టిస్ కమిటీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా జరగడమే ఇందుకు ఉదాహరణ. ఆ సమయంలో భారీస్థాయిలో అక్రమాలు జరిగినట్లు ఆరోపిస్తూ.. పలువురు ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదులు చేశారు.

పేరుకే ప్రతినిధి.. మాకేదీ భృతి..!

స్థానిక సంస్థల సభ్యులకు అందని గౌరవ వేతనాలు

ఆలోపైనా ఇస్తారా..?

గౌరవ వేతనాల కోసం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు నిరీక్షిస్తున్నారు. పల్లె పాలనలో కీలకమైన ఎంపీపీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో పాటు సర్పంచులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం ప్రతి నెలా గౌరవ భృతి అందిస్తుంది. వైకాపా హయాంలో నెలల తరబడి వారికి ఆ నిధులు విడుదల కాలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక కొంత మేర సర్దుబాటు చేసినా ఇంకా కొన్ని నెలల బకాయిలున్నాయి.

బకాయిల వివరాలిలా..

★ జడ్పీ అధ్యక్షురాలికి 34 నెలల నుంచి గౌరవ భృతి అందలేదు. నెలకు రూ.40 వేలు చొప్పున ఆమెకు రూ.13.60 లక్షలు రావాల్సి ఉంది.

★ ఉమ్మడి జిల్లా పరిధిలోని 38 మంది జడ్పీటీసీ, ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులకు నెలకు రూ.6 వేల చొప్పున రూ.83.64 లక్షలు,

★ ఎంపీటీసీ సభ్యులు 678 మందికి రూ.3 వేల చొప్పున 18 నెలలకు రూ.3.66 కోట్లు,

★ చివరి విడతగా 912 మంది సర్పంచులకు రూ.64.51 లక్షల మేర బకాయిలు చెల్లించాల్సి ఉంది.

వచ్చే ఏడాది మార్చికి సర్పంచులు, సెప్టెంబరు నాటికి జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల పదవీ కాలం ముగియనుంది. అంతంత మాత్రంగా ఇచ్చే గౌరవ భృతి ప్రతి నెలా అందించకపోవడంతో పాటు బకాయిలు సైతం సక్రమంగా చెల్లించకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. 'జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనాల బకాయిల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. నిధులు మంజూరైన వెంటనే వారి ఖాతాల్లో జమ చేస్తాం' అని జడ్పీ సీఈవో (ఇన్‌ఛార్జి) కిరణ్ కుమార్ తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

రెండేళ్లలో ఆఫ్‌షోర్ నిర్మాణం పూర్తి

చాపరలో హెడ్ ఛానల్ పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: రెండేళ్లలో ఆఫ్‌షోర్ జలాశయ నిర్మాణ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు చేస్తున్నామని వంశధార ఎస్ఈ జి.రామచంద్రరావు, ఈఈ శేఖర్‌బాబు తెలిపారు. మెళియాపుట్టి మండలం చాపర వద్ద ఆఫ్‌షోర్ వరద కాలువను గురువారం పరిశీలించారు. మహేంద్రతనయ నదీ పరివాహక ప్రాంతం, వరద కాలువ జీరో పాయింట్ వద్ద ప్రారంభించిన పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈఈ శేఖర్‌బాబు, డీఈఈ, ఏఈఈలు రాజశేఖర్, మీనాక్షి పాల్గొన్నారు.

ఆమె చేతికి 5జీ..!

అంగన్‌వాడీ సిబ్బందికి కొత్త స్మార్ట్ ఫోన్లు

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల సేవలన్నీ ఆన్‌లైన్ ద్వారానే అందిస్తున్నారు. తరచూ పాత ఫోన్లు మొరాయించడం.. ఇతర సాంకేతిక చిక్కులతో తరచూ అంతరాయం కలిగేది. ఆ కష్టాలకు తెరదించేందుకు ప్రభుత్వం కొత్తగా జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపింది. కార్యకర్తలు, పర్యవేక్షకులు, బీపీసీలకు వీటిని అందిస్తారు. మిగిలిన వాటిని జిల్లా కార్యాలయానికి చేరవేయనున్నారు.

సిబ్బందికి అందించనున్న స్మార్ట్‌ఫోన్

ఈ ఇబ్బందులు ఉండవిక..

- టీహెచ్ఆర్ పంపిణీ సమయంలో లబ్ధిదారుల ముఖచిత్రాలు అప్‌లోడ్ చేయాలి. యాప్ సపోర్టు చేయకపోవడంతో చిన్నారులు, గర్భిణులు ఫొటోలు తీయాలంటే ఆపసోపాలు పడాల్సి వచ్చేది.
- జూన్ నుంచి ప్రధానమంత్రి మాతృవందన యోజన బాధ్యతల్ని అంగన్‌వాడీలకే అప్పగించారు. గర్భిణుల వివరాల నమోదు సమయంలో సాంకేతిక ఇబ్బందులు రావడంతో ప్రక్రియ నత్తనడకన సాగేది.
- ఎప్పటికప్పుడు సరకుల వివరాలు, చిన్నారులు ప్రగతికి సంబంధించిన అంశాలను నమోదు చేయడంలోనూ ఇబ్బంది పడేవారు.
- త్వరలో కొత్త స్మార్ట్ ఫోన్లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఐసీడీఎస్ పీడీ ఐ.విమల తెలిపారు.

జిల్లావ్యాప్తంగా 2019లో అంగన్‌వాడీ సిబ్బందికి 4జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. పోషణ్ ట్రాకర్, బాలసంజీవని యాప్‌లలో చిన్నారులు, గర్భిణులు, బాలింతల సమగ్ర వివరాలు పొందుపరిచేందుకు వాటిని వినియోగిస్తున్నారు. రేషన్ సరకులు(టీహెచ్ఆర్) ఇచ్చేటప్పుడు, పిల్లల ఎత్తు, బరువు, ఇతర అంశాలన్నీ ఎప్పటికప్పుడు వాటి ద్వారానే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. కొత్త యాప్‌లు పాత ఫోన్లలో సక్రమంగా పని చేయడం లేదు.

జిల్లాలో వివరాలిలా..

ఐసీడీఎస్ ప్రాజెక్టులు	అంగన్‌వాడీ కేంద్రాలు	పర్యవేక్షకులు	బ్లాక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు (బీపీసీ)
16	3,385	130 మంది	16 మంది

18న పింఛను అదాలత్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా పరిషత్తు కార్యాలయంలో ఈ నెల 18న పింఛను అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర పీఏజీ ఎస్.శాంతిప్రియ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పింఛనుదారులకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ఈ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. డీడీవో, పీఎస్ఏలకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పింఛన్లు, గ్రూపు ప్రావిడెంట్ ఫండ్, అకౌంట్స్ విభాగాల సీనియర్ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆహార్యం.. అభినయం

జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సిక్కోలు హరిత మహోత్సవం ముగిసింది. శ్రీకాకుళం అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్స్, పలు స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. గురువారం చేనేత వస్త్రధారణ పోటీల్లో మహిళలు, పురుషులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. శ్రీకాంత్ రఘుపాత్రుని శిష్యబృందం శాస్త్రీయ నృత్యప్రదర్శనలు కనువిందు చేశాయి.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

రేపు జాతీయ స్థాయి నాట్యోత్సవం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళా మందిరంలో శనివారం శివశ్రీ నృత్య కళానికేతన్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సప్తమి నాట్యోత్సవం నిర్వహించనున్నారు. తెలుగు రాష్ట్రాలు, ఒడిశా, తెలంగాణ, కేరళకు చెందిన ప్రసిద్ధ నర్తకులు పాల్గొంటారని శ్రీకాంత్ రఘుపాత్రుని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ మృదంగ విద్వాంసుడు ఎన్.రఘునందన్‌కు ప్రగడ జానకీ రమణ జీవిత సాఫల్య పురస్కారం అందజేసి సత్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే గొండు శంకర్, రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు పి.జగన్మోహనరావు, ఉమాదేవి పాల్గొంటారన్నారు.

భోజనం చేసి వచ్చేలోగా దోచేశారు..!

బస్సులో రూ.67.90 లక్షలు మాయం

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఆగి ఉన్న బస్సులో భారీ మొత్తంలో నగదు ఉన్న సంచి మాయమైన ఘటన విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలో చోటు చేసుకుంది. శ్రీకాకుళం నగరంలోని వరం కాలనీకి చెందిన జామి చంద్రశేఖర్ తన బావతో కలిసి బుధవారం రాత్రి శ్రీకాకుళం నుంచి ఓ ప్రైవేటు బస్సులో విజయవాడ బయలుదేరారు. జాతీయ రహదారిపై చౌడమ్మ అగ్రహారం వద్ద రాత్రి 9.10 గంటలకు వారు ప్రయాణిస్తున్న బస్సు భోజనాలకు ఆగింది. భోజనానంతరం బస్సెక్కి చూస్తే.. నగదు సంచి కనిపించలేదు. రూ.67.90 లక్షలున్న సంచి చోరీ జరిగిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విజయవాడలో గుర్తింపు..

పోలీసులు జాతీయ రహదారిపై సీసీ కెమెరాలు పరిశీలించారు. వారిద్దరూ స్థిరాస్తి వ్యాపారులని గుర్తించారు. శ్రీకాకుళంలోని నవభారత్ కూడలిలో బస్సెక్కారు. నగదు సంచిలో ఐ ఫోన్ ఉన్నట్లు బాధితులు చెప్పడంతో పోలీసులు ట్రాక్ చేశారు. విజయవాడలో ఆ పరికరాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విసుగెత్తిపోతున్న పత్తి రైతు..!

యాప్ పని చేయక పంట అమ్ముకోలేని దుస్థితి

– న్యూస్‌టుడే, లావేరు

పత్తి రైతులు పంట అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ జిల్లాకు సంబంధించి సాగు వివరాలు నమోదు చేసే సీఎం యాప్ ఓపెన్ కాకపోవడంతో సచివాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మూడు నెలలుగా చాలా మంది పంటను ఇళ్లలోనే దాచుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

ఇదీ పరిస్థితి..

★ యాప్ పని చేయకపోవడంతో దళారులు దోచుకుంటున్నారు. పంట బాగుంటే క్వింటా రూ.4 వేల నుంచి రూ.5 వేల మధ్యలో కొనుగోలు చేస్తున్నారు.

★ జిల్లాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో విజయనగరం జిల్లా రాజాంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకెళ్తే తిరిగి పంపిస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

★ నిల్వ చేసుకుంటే రంగు మారి కష్టం వృథా అవుతోందని వాపోతున్నారు. యాప్ పని చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

లావేరు మండలం ఇజ్జాడపాలెంలో రెండు నెలలుగా ఇంట్లో నిల్వ ఉన్న పత్తి

కొన్ని చోట్ల సాగు వివరాలిలా..

మండలం	విస్తీర్ణం (హెక్టార్లలో)
లావేరు	400
కొత్తూరు	200
మందస	67
రణస్థలం	50

★ జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం: 1,970 ఎకరాలు

★ ఖరీఫ్ పంట వేసిన మండలాలు: లావేరు, కొత్తూరు, మందస, రణస్థలం, హిరమండలం, సరుబుజ్జిలి, పొందూరు, టెక్కలి, ఎచ్చెర్ల, జి.సిగడాం

★ సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ప్రకటించిన మద్దతు ధర రూ.8,110

ఇందుకే తగ్గుముఖం..

వర్షాల ప్రభావం, వాతావరణ ప్రతికూల పరిస్థితులతో ఎకరానికి 3 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఎకరా పొలంలో పత్తి సాగు చేయాలంటే దుక్కి నుంచి ఎరువులు, విత్తనాలు, పురుగు మందు పిచికారీ, కూలీలు ఇతర పనులకు సుమారు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు ఖర్చవుతుంది. పంట బాగా పండితే ఎకరానికి 10 నుంచి 15 క్వింటాళ్ల పండుతుంది. ప్రస్తుతం ఈ పరిస్థితి జిల్లాలో ఎక్కడా లేదు. ఫలితంగా క్రమేపీ సాగువిస్తీర్ణం తగ్గిపోతోంది.

త్వరలోనే పరిష్కారం..

పత్తి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటాం. జిల్లాలో సీఎం యాప్ పని చేయకపోవడం, పత్తి కొనుగోలు, రైతులు ఎదుర్కొంటున్న అంశాలను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే రోజుల్లో సమస్య పరిష్కారమవుతుంది. – ఎన్.ఈశ్వరరావు, ఎమ్మెల్యే, ఎచ్చెర్ల

ANNAPURNA FINANCE GROWING TOGETHER
మెగా జాబ్ మేళా

స్థానం	అర్హత	వయస్సు	అనుభవం	జీతం (నెలకు)
ఫీల్డ్ క్రెడిట్ ఆఫీసర్	12వ తరగతి మరియు అంతకంటే ఎక్కువ	18-30 సంవత్సరాలు	అనుభవం అవసరం లేదు	20,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
అభివృద్ధి అధికారి	గ్రాడ్యుయేషన్	18-30 సంవత్సరాలు	1 సంవత్సరం అనుభవం ఉంటే మంచిది	25,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్	గ్రాడ్యుయేషన్	18-32 సంవత్సరాలు	MFI లేదా బ్యాంక్‌లో కనీసం 2 సంవత్సరాల అనుభవం	30,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
బ్రాంచ్ మేనేజర్	గ్రాడ్యుయేషన్	21-32 సంవత్సరాలు	MFI/BANK లో ABM/BM గా కనీసం 3 సంవత్సరాల అనుభవం	35,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)

9124874969 9398952344 6203716616
ఈ ఉద్యోగానికి బైక్ /స్కూటీ తప్పనిసరి

ఉద్యోగి ప్రయోజనాలు
★ ఇంధన ప్రోత్సాహకం రూ. 5000 వరకు అందిస్తుంది ★ ప్రావిడెంట్ ఫండ్ ★ గ్రాట్యుటీ మరియు ESIC ★ ఉచిత వసతి ★ రెండు చక్రాల రుణం ★ భీమా

ఇంటర్వ్యూ తేదీ	ఇంటర్వ్యూ స్థలం	ఇంటర్వ్యూ చిరునామా
13th, 14th & 15th DECEMBER 2025	విజయనగరం	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. కె.ఎల్.పురం, RTO ఆఫీస్ దగ్గర, బొబ్బిలి రోడ్, విజయనగరం-535 003
	శ్రీకాకుళం	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. కొత్త రోడ్ జంక్షన్, పాలకొండ రోడ్, ఫ్లిప్‌కార్ట్ ఆఫీస్ పైన, శ్రీకాకుళం-532001
	సోంపేట	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. ఇంటి నెం: F6/7933, వారణాసి క్వార్టర్స్, మొదటి అంతస్తు, సోంపేట-532 284

ఉద్యోగ స్థలం: విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, బొబ్బిలి, సోంపేట, టెక్కలి, పార్వతీపురం, రాజాం
అవసరమైన పత్రాలు: రెజ్యూమ్, విద్యా సర్టిఫికేట్ల కాపీ, పాన్‌కార్డ్, ఆధార్ కార్డ్, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, బైక్ ఆర్‌సి కాపీ, తల్లిదండ్రులు ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో
గమనిక: పోస్ట్ ఎంపికకు ఎటువంటి రుసుములు లేదా ఛార్జీలు అవసరం లేదు. మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

నూతన ప్రారంభం
12th DECEMBER - 2025 @ 9:40AM
NUMEROS ALWAYS MOVING
న్యూమెరోస్ కళింగ ఎనర్జీస్
ఇతర EV - 2 వీలర్స్ కంటే ప్రత్యేకమైనది...
న్యూ బ్రిడ్జి రోడ్డు, మెడికవర్ హాస్పిటల్ ఎదురుగా, శ్రీకాకుళం. సెల్: 93980 30171

(c) eenadu

భవితకు నవోదయం..!

13న ఆరో తరగతిలో ప్రవేశానికి పరీక్ష

న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

అంశం	ప్రశ్నలు	మార్కులు	వ్యవధి (నిమిషాల్లో)
మేధాశక్తి	40	50	60
గణితం	20	25	30
భాష	20	25	30

సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీక్ష విధానం, ఇతర అంశాలపై కథనం.

కంప్యూటర్ విద్య

నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందితే 6 నుంచి 12వ తరగతి వరకు ఉచితంగా చదువుకోవచ్చు. ఇక్కడ బాలబాలికలకు వేర్వేరుగా వసతి సౌకర్యాలు కల్పిస్తారు. ఆరో తరగతి నుంచే కంప్యూటర్ విద్య బోధిస్తారు. గ్రంథాలయంలో వేల సంఖ్యలో పుస్తకాలున్నాయి. ఖాళీ సమయాల్లో అక్కడికి వెళ్లి చదువుకుని వివిధ అంశాలు తెలుసుకోవచ్చు.

ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారు..

ఇక్కడ చదివిన విద్యార్థులు వివిధ రాష్ట్రాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించారు. ఐఐటీల్లో సీట్లు పొందారు. ఎంతో మంది సాఫ్ట్‌వేర్ రంగంలో రాణిస్తున్నారు. వారు చదువుకున్న విద్యాలయం అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకొచ్చి కృషి చేస్తున్నారు.

దళారులను నమ్మొద్దు

నవోదయ ప్రవేశ పరీక్ష రాసే పోటీ పడుతున్న అభ్యర్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎక్కువ మార్కులు స్కోర్ చేయొచ్చు. ప్రశ్నపత్రం రూపొందించడం, విద్యార్థుల ఎంపిక వరకు సీబీఎస్ఈ పర్యవేక్షిస్తుంది. ప్రవేశాలు కల్పిస్తామని దళారులు చెప్పే మాటలు నమ్మొద్దు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం పరీక్ష నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

– జె.వేణుగోపాల్, ప్రిన్సిపల్, వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయం

దరఖాస్తు చేసిన అభ్యర్థులు: 7,936 బాలురు: 4,050 బాలికలు: 3,886 పరీక్ష కేంద్రాలు: 35 సీట్లు: 80

మిగులు సీట్ల భర్తీలో ఉల్లంఘనలపై నివేదిక ఇవ్వండి

ఈనాడు కథనానికి స్పందన

ఎచ్చెర్ల: డా. బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో స్పెషల్ బీఈడీ, ఎంబీఏ కోర్సుల్లో మిగులు సీట్ల భర్తీలో నిబంధనల ఉల్లంఘనపై 'ఈనాడు'లో ఈ నెల 11న 'ఇదేం పని గురూ..?' శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఉన్నత విద్యామండలి స్పందించింది. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని వీసీ రజనికి మండలి అధ్యక్షుడు ప్రొ. మధుమూర్తి కోరారు. ఈమేరకు ఆమె గురువారం రిజిస్ట్రార్ అడ్డయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రధానాచార్యులు ఎం.అనూరాధ, కోర్సు కోఆర్డినేటర్లు స్వామినాయుడు, చిన్నసుబ్బారావుల నుంచి వివరణ తీసుకుని మండలికి నివేదిక పంపారు.

పొట్నూరు మణీందర్-కీర్తన ఎస్.వినోద్‌కుమార్-సాయిశ్రీ
మనుమడు : చి॥ పొట్నూరు వామన్ విరాన్ష్
మరియు కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రుల అభినందనలతో...
Best Compliments with:
SMD ఆహార్ & SMD ఫ్యామిలీ రెస్టారెంట్
K.T. రోడ్ - కాశీబుగ్గ

పన్నులు వసూలైతేనే నిధులు..!

పురపాలక సంఘాల్లో భారీగా బకాయిలు

న్యూస్‌టుడే, పలాస

జిల్లాలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలకు వాటా ప్రకారం నిధులు కావాలంటే ఆస్తి పన్ను శత శాతం వసూలు చేయాల్సిందే. 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు గతేడాది కంటే 10 శాతం పెరిగితేనే అవి వచ్చే అవకాశం ఉంది. ఈ నెల 9 వరకు పన్నుల వసూలు ప్రక్రియను పరిశీలిస్తే మందకొడిగా సాగుతోందని లెక్కలు చెబుతున్నాయి.

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఆస్తి పన్ను వసూలుకు నోటీసు అందజేస్తున్న అధికారులు, సిబ్బంది

ప్రత్యేక డ్రైవ్ చేపట్టాం..

ఆస్తి పన్ను వసూలుకు సచివాలయాల వారీగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాం. యజమానులకు అవగాహన కల్పించి శత శాతం రాబట్టేలా చర్యలు తీసుకున్నాం. మొండి బకాయిదారులకు నోటీసులు జారీ చేస్తున్నాం.

– ఇ.శ్రీనివాసులు, కమిషనర్, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

పురపాలక సంఘం	అసెస్‌మెంట్లు	డిమాండ్/ లక్ష్యం (రూ.కోట్లలో)	వసూళ్లు
ఇచ్ఛాపురం	7,811	3.77	1.28
పలాస-కాశీబుగ్గ	17,558	7.23	2.78
ఆమదాలవలస	11,940	4.01	1.70
శ్రీకాకుళం నగరపాలక సంస్థ	43,605	34.07	14.43

ఇదీ పరిస్థితి

- ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ, ఆమదాలవలస, శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో 80,914 అసెస్‌మెంట్లు ఉన్నాయి. పన్నుల రూపంలో రూ. 49.08 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటికి రూ. 20.19 కోట్లు రాబట్టారు.
- అక్టోబరు నుంచి రెండో విడత వసూళ్లకు పురపాలక అధికారులు ఇంటింటికీ వెళ్లినా ఆశించిన స్థాయిలో వసూలు కావడం లేదు.
- ఇచ్ఛాపురంలో రూ. 2.49, పలాస-కాశీబుగ్గలో రూ. 4.45, ఆమదాలవలసలో రూ. 2.31, శ్రీకాకుళం నగరపాలక సంస్థలో రూ. 19.64 కోట్ల మేర ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయాయి.
- ఈ భారం ఆర్థిక సంఘం నిధుల విడుదలపై పడే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

సమావేశమైన బోటు యజమానులు, మత్స్యకార నాయకులు

పోర్టు నిర్మాణంతో మత్స్యకారులకు ఇబ్బందులు

సంతబొమ్మాళి,న్యూస్‌టుడే: మూలపేట పోర్టు నిర్మాణం జరగడంతో రెండేళ్లుగా సక్రమంగా వేట సాగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బోటు యజమానులు, మత్స్యకార నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సంతబొమ్మాళి మండలం భావనపాడులో మంచినీళ్లపేట, దేవునాల్తాడ, గెద్దలపాడు, ఎం.సున్నాపల్లి, భావనపాడు తదితర మత్స్యకారులు గురువారం సమావేశమయ్యారు. భావనపాడులో ఈ ప్రాంత మత్స్యకారులు కోసం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టాల్సిందేనని స్పష్టం చేశారు. సముద్రంలో ఇసుక మేటలు వేయడంతో వేట సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. మత్స్యకార ప్రతినిధులు అడ్ల రాజేష్, కారాడ పోతయ్య, ఆదినారాయణ, అల్లుపల్లి పోతయ్య, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సిక్కోలు హరిత మహోత్సవం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని 80 అడుగుల రహదారిలో ఓ కల్యాణ మండపంలో శ్రీకాకుళం అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్, వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సిక్కోలు హరిత మహోత్సవం గురువారం ముగిసింది. చివరి రోజున ఎమ్మెల్యే గొండు శంకర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, సహాయ కలెక్టర్ డి.పృథ్వీరాజ్‌కుమార్ ఉత్పత్తులను పరిశీలించారు. శ్రీకాకుళం అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్ అధ్యక్ష, కార్యదర్శులు వాకముళ్ల శ్రీరామమూర్తి, డా.ఎల్.వినోద్‌కుమార్, బీఎస్ ఆర్గనైజర్ డా.ఎన్.విజయకుమార్, కార్యదర్శి దార్లపూడి భాస్కర రవికుమార్, నటుకుల మోహన్, అన్నపూర్ణ, సుచిత్ర, పలువురు వైద్యులు, ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏటికొప్పాక బొమ్మల్ని పరిశీలిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

14 నుంచి ఇంధన పొదుపు వారోత్సవాలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 14 నుంచి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈపీడీసీఎల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం, డివిజన్ పరిధిలో ర్యాలీలు, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల బృందాలకు ముగ్గుల పోటీలు జరుగుతాయని తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యుత్తు పొదుపు-నూతన సాంకేతిక అంశంపై కార్యశాలలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. జానపద కళాకారులు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలతో గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన ప్రదర్శనలు చేపడతామని పేర్కొన్నారు. 20న నిర్వహించనున్న ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

మూలపేటను సంక్రాంతి తర్వాత ఖాళీ చేయిస్తాం

నౌపడలో పోర్టు పునరావాస కాలనీ పనులు పరిశీలిస్తున్న టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత మూలపేట గ్రామాన్ని ఖాళీ చేయనున్నట్లు, దానికి ప్రణాళికలు రూపొందించామని, పునరావాస కాలనీ మౌలిక వసతుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం నౌపడలో పోర్టు పునరావాస కాలనీ రోడ్లు, కాలువలు, మట్టి చదును తదితర పనులను గురువారం పరిశీలించారు. పాఠశాల, పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రం పనులు మొదలు పెట్టడానికి నెల రోజులు సమయం కావాలా అని సంబంధిత పీఆర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటికీ కుళాయి పాయింట్లు, తాగునీటి ట్యాంక్ నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని డివిజనల్ తాగునీటి సరఫరా అధికారి రామకృష్ణకు సూచించారు. మూడు నెలలుగా పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నౌపడ సర్పంచి పంచాయతీ తీర్మానం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. మూలపేటలో 75 మంది పేదలకు గుర్తించామని, వారందరికీ ఉచితంగా ఇంటి నిర్మాణ సామగ్రి అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు బి. హేమసుందర్, ఎంపీడీవో జయంత్ ప్రసాద్, మండల పీఆర్ జేఈ అనిజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఒడియా చదువులకు ఉత్కళ్ గ్రహణం

వాలంటీర్ల నియామకంపై అనిశ్చితి

న్యూస్‌టుడే, సోంపేట

జిల్లాలో ఒడియా పాఠశాలలకు ఒడిశా ప్రభుత్వం అందించే ప్రోత్సాహకానికి ఉత్కళ్ సమాజ్ వ్యవహారం ఆటంకంగా మారింది. వాలంటీర్లకు గౌరవభృతి, ఇతర బకాయిలు చెల్లించకపోవడంతో ఈ ఏడాది నియామకాలు జరగలేదు. ఉపాధ్యాయుల కొరత ఏర్పడి తరగతుల నిర్వహణకు ఇబ్బందులు నెలకొన్నాయి.

గౌరవ భృతికి దూరం

- కొవిడ్ సమయంలో ఒడిశాలోని పాఠశాలలు మూతపడటంతో 2021-22కు సంబంధించి గౌరవ భృతి చెల్లించే విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. ఆ సమయంలో ఇక్కడి బడుల్లో వాలంటీర్లు తరగతులు నిర్వహించారని వివరాలు అందజేయడంతో పరిశీలించి చెల్లిస్తామని అక్కడి అధికారులు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు సొమ్ము మంజూరు చేయలేదు.
- 2022-23 నుంచి గౌరవభృతి రూ. 6 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నప్పటికీ 2023-24 వరకు రెండేళ్ల పాటు పాత జీవో ప్రకారమే చెల్లించారు.
- 2024-25కు సంబంధించి గౌరవభృతి పూర్తిగా అందలేదు. రెండేళ్లకు సంబంధించి సొమ్ము రాకపోగా మరో రెండేళ్లకు సంబంధించి పెంచిన మొత్తం చెల్లించలేదు.
- ప్రస్తుత విద్యా సంవత్సరంలో వాలంటీర్లను కొనసాగించాలని అనుమతి వచ్చినప్పటికీ బకాయిలు చెల్లించిన తర్వాతే పని చేస్తామని వారు స్పష్టం చేయడంతో పిల్లల చదువులకు ఇబ్బందులు నెలకొన్నాయి.
- నిధులు విడుదలైన తర్వాతే వాలంటీర్లను నియమించాలని ఉత్కళ్ సమాజ్, ఏపీ ఒడియా ఉపాధ్యాయుల సంఘం, ఒడియా డీఐ నిర్ణయించారు.

- ఒడిశా ప్రభుత్వ సహకారంతో ఉత్కళ్ సమాజ్ నియమించే వాలంటీర్లకు నెలకు రూ. 3 వేలు చొప్పున గౌరవభృతి అందిస్తున్నారు.

కంచిలి మండలం డీజీపురంలో సబ్జెక్టు టీచర్ లేకపోవడంతో ఖాళీగా ఉన్న విద్యార్థులు

- అధికార పార్టీకి అనుబంధంగా ఉన్న ఓ సంఘం ఉత్కళ్ సమాజ్‌పై అవినీతి ఆరోపణలు చేయడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ వ్యవహారంపై ఒడిశా ప్రభుత్వం విద్యాశాఖ డివిజనల్, బ్లాక్ అధికారులతో విచారణ కమిటీ నియమించింది.
- గణితం, బయాలజీ, ఫిజిక్స్, ఎన్ఎస్ సబ్జెక్టుల పరంగా 28 బ్లాక్‌లాగ్ పోస్టులు భర్తీ కాలేదు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో తరగతుల నిర్వహణ ఇబ్బందికరంగా మారింది.
- ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట, మందస, మెళియాపుట్టి, పాతపట్నం, భామిని, కొత్తూరు తదితర మండలాల పరిధిలో వాలంటీర్లను నియమించకపోవడంతో సమస్యలు తలెత్తున్నాయి. ఈ విషయమై జిల్లా ఒడియా ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ చౌదరిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా నిధులు మంజూరైతే వాలంటీర్లను నియమిస్తామని తెలిపారు.
- రెండు నెలలుగా ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం నియోజకవర్గాల పరిధిలోని ఒడియా పాఠశాలల్లో విచారణ చేపట్టారు.

జిల్లాలో ఒడియా ఉన్నత పాఠశాలలు 33 ప్రాథమికోన్నత 11 ప్రాథమిక 127 ఏకోపాధ్యాయ 39 విద్యార్థులు 8,500 ఉత్కళ్ సమాజ్ నియమిస్తున్న వాలంటీర్లు: 130

శ్రీముఖలింగేశ్వరుడి హుండీ ఆదాయం రూ.8.10 లక్షలు

జలుమూరు, న్యూస్‌టుడే: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఈవో ఏడుకొండలు తెలిపారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఆదేశాల మేరకు పరిశీలకుడు ఎస్. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 74 రోజులకు సంబంధించి లెక్కింపు చేపట్టగా రూ. 8,10,214 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వాటిని స్వామి పేరున ఉన్న బ్యాంకు ఖాతాలో జమచేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్చక సంఘం అధ్యక్షుడు ఎస్. వెంకటాచలం, పలువురు అర్చకులు, దేవాదాయశాఖ సిబ్బంది, సత్యసాయి భజనమండలి భక్తులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

బీఆర్ఏయూలో 18, 19 తేదీల్లో జాతీయ సదస్సు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డా. బి.ఆర్. అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 18, 19 తేదీల్లో తత్వశాస్త్రంపై రెండు రోజులపాటు జాతీయ సదస్సు జరుగుతుందని వర్సిటీ రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య గురువారం తెలిపారు. వర్సిటీ, కొత్త సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ మల్టీకల్చరల్ రెలీజియస్ అండ్ పీస్ స్టడీస్ సంస్థ సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సదస్సు 'ది రోల్ ఆఫ్ ఇండియా నాలెడ్జ్ సిస్టమ్ - ఫిలాసఫీ ఇన్ ఇండియా కల్చర్ అండ్ రెలీజియన్: పర్‌స్పెక్టివ్ ఆఫ్ కె.ఎస్. మూర్తి' అనే అంశంపై జరుగుతుందన్నారు. ఒడిశా గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు, రాజ్యసభ మాజీ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఉన్నతవిద్యామండలి అధ్యక్షుడు కె. మధుమూర్తి తదితరులు హాజరవుతున్నారన్నారు.

సిక్కోలు మత్స్యకారులపై మంగళూరులో దాడి

రణస్థలం, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన మత్స్యకారులపై కర్ణాటకలోని మంగళూరులో అక్కడి మత్స్యకారులు విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన చర్చనీయాంశంగా మారింది. రణస్థలం మండలం జీరుపాలెం, కొత్తముక్కాం, ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం, బడివానిపేట, నెల్లూరు జిల్లా నుంచి పలువురు ఉపాధి నిమిత్తం అక్కడికి వెళ్లారు. ఈ నెల 8న మంగళూరు హార్బరులో వీరు బోటు లంగరు వేసి తాడుతో కట్టారు. మంగళూరు మత్స్యకారుల బోటు వీరి పడవను ఢీకొనడంతో తాడు తెగి బోటులో ఉన్న వారికి తగిలింది. దీనిపై ప్రశ్నించినందుకు విచక్షణారహితంగా దాడి చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఫిర్యాదు చేసినా అక్కడి పోలీసులు పట్టించుకోలేదని స్వగ్రామాలకు చేరిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఒక రోజు స్టేషన్లో ఉంచారన్నారు.

వేటకు వెళ్తుండగా బోటుకు మంటలు

రణస్థలం, న్యూస్‌టుడే: మంగళూరు తీరంలో జీరుపాలెం, చీకటిపేటకు చెందిన మత్స్యకారులు వేటకు వెళ్లిన బోటు అగ్ని ప్రమాదానికి గురైంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం బోటులో చేపల వేటకు వెళ్తుండగా మార్గమధ్యలో ఇంజిన్ వేడెక్కి మంటలు చెలరేగాయి. బోటంతా మంటలు వ్యాపించడంతో అందులో ఉన్న మత్స్యకారులు సముద్రంలో దూకేశారు. ఈదుకుంటూ వస్తుండగా మరొక బోటులో ఉన్నవారు గమనించి తీరానికి తీసుకొచ్చారు. ప్రమాదానికి గురైన బోటులో జీరుపాలేనికి చెందిన రాయితి లచ్చుముడు, రాయితి రాంబాబు, దుమ్ము కృష్ణ, అంబటి చిన్నయ్య, చీకటిపేటకు చెందిన చీకటి అప్పన్న ఉన్నారు.

విదేశాలకు వెళ్లకుండానే ఆగిన ఊపిరి

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ఆ మత్స్యకార యువకుడు ఉన్నత చదువులు చదివాడు. కుటుంబానికి తోడుగా ఉంటూ ఉద్యోగం చేస్తున్నారు. విదేశాలకు వెళ్లి భవిష్యత్తును పదిలం చేసుకోవాలని కలలు కన్నాడు. స్వగ్రామానికి వస్తూ మార్గమధ్యలో గుండెపోటుతో మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. సంతబొమ్మాళి మండలం లక్కివలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన **చింతల సంతోష్** (26) జియాలజిస్ట్‌గా హిమాచల్‌ప్రదేశ్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. విదేశాలకు వెళ్లి గొప్పగా స్థిరపడాలని అనుకున్నాడు. ముందుగా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడదామని బుధవారం రాత్రి రైలు ఎక్కాడు. నాగ్‌పూర్ సమీపంలో యువకుడికి గుండెపోటు రావడంతో మృతి చెందాడు. అతని చరవాణిలో నంబర్ల ఆధారంగా రైల్వే సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుమారుడు మృతి చెందాడని తెలుసుకున్న తల్లిదండ్రులు ఆదిలక్ష్మి, రాజు కన్నీరుమున్నీరుగా విలపించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. Website: http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం. బ్రాంచ్ ఆఫీస్ : విజయనగరం - I

లేటు ఎండ కర్రెన్న గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

తేది.26.09.2025 నాటి ఉద్దేశిత అమ్మకం ప్రకటన 30 రోజుల గడువు ముగిసినందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకనెక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన ఇప్పుడు జారీచేయడమైనది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) తో చదువబడు సదరు చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఇ-వేలం విక్రయానికి ఈ నోటీసు జారీ చేయబడింది. ఇది రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు/ సహ-దరఖాస్తుదారులు/ సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

1. కాంతమ్మ ఎండ, W/o కర్రెన్న ఎండ, హిందూ, వయస్సు 47 సంవత్సరాలు, డో.నెం.6-3-135, కొత్తకోట వారి వీధి, ఆమదాలవలస మండలం శ్రీకాకుళం జిల్లా, 532185. (రుణ గ్రహీత).
2. శ్రీరంగస్వామి బాణాల, S/o బాణాల రామమూర్తి, హిందూ, వయస్సు 47 సంవత్సరాలు, డో.నెం. 1-58/A,1-58, నీలంపేట గ్రామం, పట్టుపురం పోస్ట్, కోటబొమ్మాళి మండలం శ్రీకాకుళం జిల్లా. (హామీదారు)
3. వెంకటస్వామి ఎండ S/o లేట్ కర్రెన్న ఎండ, హిందూ వయస్సు 29 సంవత్సరాలు, డో.నెం.6-3-135, కొత్తకోట వారి వీధి, ఆమదాలవలస మండలం శ్రీకాకుళం లేటు కర్రెన్న ఎండ యొక్క చట్టపరమైన వారసుడు(హామీదారు).
4. భానుచందర్ ఎండ S/o లేట్ కర్రెన్న ఎండ, హిందూ, వయస్సు 26 సంవత్సరాలు, డో.నెం.6-3-135, కొత్తకోట వారి వీధి, ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం జిల్లా. లేటు కర్రెన్న ఎండ యొక్క [illegible]

[illegible] అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై SARFAESI చట్టం"గా సూచిస్తారు) లోని సెక్షన్ 13(2) క్రింద 24.06.2023 తేదీ గల డిమాండ్ నోటీసును జారీచేయడమైనది. డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లించడంలో మీరు నిర్లక్ష్యం చేసి యున్నారు మరియు విఫలమయ్యారు.

3. దాని పర్యవసానంగా, సెక్యూర్డ్ క్రెడిటార్ SARFAESI చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని సెక్షన్ 13(4) క్రింద తేది 25.11.2023 గల నోటీసును జారీచేసినారు తదనుగుణంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన అస్తులను విజయనగరం లోని 30.08.2025 తేదీన స్వాధీనం చేసుకున్నారు. దిగువ వివరించిన హామీ గల స్థిరాస్తులను బహిరంగ వేలం మరియు/లేదా చట్టం మరియు రూల్స్‌లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం సూచించిన ఇతర పద్ధతుల ద్వారా విక్రయించాలని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రతిపాదిస్తుంది. తేది. 24.06.2023 నాటి డిమాండ్ నోటీసులో సూచించిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావల్సిన బకాయి రూ.67,12,519/- (రూపాయలు అరవై ఏడు లక్షల పన్నెండు వేల ఐదు వందల పంతొమ్మిది మాత్రమే) మరియు వర్తించు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, న్యాయపరమైన మరియు ఇతర యాదృచ్ఛిక ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు చట్టం మరియు రూల్స్ పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఈ నోటీసు పత్రికా ప్రచురణ తేది నుండి 30 రోజుల వ్యవధితో"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే "అక్కడ ఏముందో అది" అనే ప్రాతిపదికన ఆన్‌లైన్ బహిరంగ ఇ-వేలం ద్వారా దిగువ ఆస్తిని విక్రయించబడును.

ఇటీవల మా కంపెనీకి హామీదారుడు యెండ కరెన్న మరణించాడని మరియు ప్రతివాదులు 3 మరియు 4 మరణించిన యెండ కరెన్న యొక్క చట్టపరమైన వారసులు అని మరియు ప్రతివాది నం.1 ఇప్పటికే కస్టమర్‌గా రికార్డులో ఉన్నారని మరియు ఇప్పుడు ప్రతివాదులు 3 మరియు 4 మరణించిన వ్యక్తి యొక్క చట్టపరమైన ప్రతినిధులుగా చూపబడ్డారని తెలిసింది, అంటే ఎండ కరెన్న s/o రామయ్య.

ఋణగ్రహీతల యొక్కపేరు/ సహ ఋణ గ్రహీతలు/ హామీదారులు/ తనాఖా దారులు వివరాలు	తేది & డిమాండ్ నోటీసు 13(2) ప్రకారం రూ.	లేటు ఎండ కర్రెన్న గారికి చెందిన ఆస్తి వివరాలు	ధరావత్తు (EMD) జమచేయు వివరములు	వేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. కాంతమ్మ ఎండ 2. శ్రీరంగస్వామి బాణాల 3. వెంకటస్వామి ఎండ 4. భానుచందర్ ఎండ	వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన మరియు అన్ని యాదృచ్ఛిక ఖర్చులతో పాటు రూ. 6712519/- (రూపాయలు అరవై ఏడు లక్షల పన్నెండు వేల ఐదు వందల పంతొమ్మిది మాత్రమే) మొత్తాన్ని రుణ ఖాతా నంబర్ SRKLMTF 1705060002 లో చెల్లించాలి డిమాండ్ నోటీసు తేదీ. 24.06.2023	డాక్యుమెంట్ నెంబర్:214/2004 ప్రకారం గల స్థిరాస్తి. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి ఉప జిల్లా, కోటబొమ్మాళి గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల జిరాయితి మెట్టు భూమి కి గల సర్వే నెంబరు 267/8 లో విస్తీర్ణము ఎ.0.45 సెంట్లు ఉత్తర శ్రేణి వైపు కలదు, దక్షిణ శ్రేణి వైపు డోర్ నెంబర్ 5-5-260 లోగల స్థలముకు కొలతలు : తూర్పు పడమరలకు 30 అడుగులు లేదా 9.10 మీటర్లు మరియు ఉత్తర దక్షిణ లకు 60 అడుగులు లేదా18.20 మీటర్లు, మొత్తము 200 చదరపు గజాలు లేదా 168 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : తూర్పు : ఎండ లక్ష్మీ గారికి చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: విక్రయత వదల పెట్టిన పాసేజ్ (రహదారి), పడమర : విక్రయతులకు చెందిన మిగిలిన భూమి ఉత్తరం: సుంకర ఆరుద్ర గారికి చెందిన RCC భవనం.	EMD ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డి.డి. ని జమచేయవలెను.	21-01-2026 సమయం: ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 వరకు డిడి సమర్పించడానికి చివరి తేదీ 20-01-2026 రిజర్వ్ ధర రూ. 24,00,000/- EMD 2,40,000/- ని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడి చెల్లించవలెను	జి.సురేష్ సంప్రదించవలసిన నెం. 9849824246, కస్టమర్ కేర్ 022 - 40081572 ఆస్తి తనిఖీ చేయు తేదీ & సమయం 18.01.2026 ఉదయం 10.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 వరకు

అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో సహాయం M/s. Shriram Automall India Limited, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ నంబూద్రి, కాంటాక్ట్ నెం. 9833922941, ఈమెయిల్ ఐడి: gaurav.n@samil.in ని సంప్రదించవచ్చు మరియు ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్నల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి, జి. సురేష్, కాంటాక్ట్ నంబర్: 9849824246 ని కార్యాలయ వేళలు మరియు పని దినాలలో సంప్రదించవచ్చు.

అధీకృత అధికారికి ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home)లో నిర్వహించబడుతుంది మరియు టెండర్ సమర్పణ స్థలం/ బిడ్ ఫారమ్/ టెండర్ ఓపెన్ & వేలం పొందడానికి, దయచేసి https://eauctions.Samil.in/home వెబ్‌సైట్‌ను సందర్శించండి మరియు అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో అందించిన https://www.shriramfinance.in/auction లింక్‌ను చూడండి.

స్థలం : శ్రీకాకుళం. తేది : 08-12-2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

శ్రీకాకుళం టౌన్ PNకాలనీ జంక్షన్ దగ్గర్లో వెంటనే దిగుటకు ప్రీమియమ్ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ తక్కువ ధరకే లభించును ✆ 9827707719.

PLOT FOR SALE

SAN గ్రూప్ వారి శ్రీకాకుళం ధర్మవరం నరసన్నపేట సుభద్రాపురం భోగాపురం బీచ్ హైవేఫేస్ లేఅవుట్స్‌లో స్థలములు అందుబాటు ధరలో కలవు. ✆ 9032422525

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

LEASE/ RENT

శ్రీకాకుళం డే&నైట్ జంక్షన్ సింధూర హాస్పిటల్ ఎదురుగా శ్రీ శివాని డిగ్రీ కాలేజ్ బిల్డింగ్ (40'x77' కొలతలు గల G+3 బిల్డింగ్) అద్దెకు / లీజుకు ఇవ్వబడును. ✆ 9985344242.

JOBS

Royal App నందు పనిచేయుటకు టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, అకౌంటెంట్స్, రిసెప్షనిస్ట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శ్రీకాకుళం, 7416567719.

సోంపేట TVS షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ మరియు టెక్నీషియన్స్ కావలెను. సంప్రదించండి Mob:8277151090, 9491994420.

శ్రీకాకుళం, నరసన్నపేట షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతి యువకులు కావలెను. జీతం: 10,500-12,000. Ph: 9154296345, 9030588502.

యోగా మరియు జిమ్ ఇన్‌స్ట్రక్టర్ అవసరం. కనీసం 6 నెలల అనుభవం హైదరాబాద్ నగరంలో, ఆహారం మరియు వసతి కల్పించబడింది. ✆ 9381635350

లాడ్జి వైజాగ్‌లో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. జీతము (Rs. 12,000), భోజనము, రూమ్ ఇవ్వబడును. ఫోన్: 9441335999.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

MVP కాలనీ గెస్ట్‌హౌస్ (OYO హోటల్) & భీమిలి, తిమ్మాపురంనందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఫుడ్ & రూం ఫ్రీ. వ॥ 28 సం॥లోపు. ✆ 7036488899

కాంట్రాక్టర్ల వద్ద పనిచేయుటకు సూపర్‌వైజర్, రికార్డ్ అసిస్టెంట్, స్టోర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్స్ ఎనీ క్వాలిఫికేషన్. 8341177761, 9063222817.

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు PET, Qul. B.PEd. Sal: 10K +ఉచిత భోజనవసతి, Incharges Qul. B.Sc./B.Ed. Sal: 12K +ఉచిత భోజనవసతి. 9848577745, 9666694545

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

పలాస వాసులూ.. సమస్యలు వేధిస్తున్నాయా..?

నేడే 'డయల్ యువర్ కమిషనర్'

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పౌర సేవలు అందడం లేదా? పురపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం క్షీణించిందా? కాలువలు శుభ్రం చేయడం లేదా? దోమలు విజృంభిస్తున్నాయా? వీధి దీపాలు వెలగడం లేదా? కుళాయిల ద్వారా నీరు అందడం లేదా? చెత్త తొలగించడం లేదా? ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకెందుకు ఆలస్యం..! మీ సమస్యను నేరుగా పలాస-కాశీబుగ్గ పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పిస్తోంది 'ఈనాడు'. మీరు చేయాల్సిందల్లా కింద పేర్కొన్న నంబరుకు వాట్సప్‌లో సమస్య చిత్రాలు పంపించి, శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటలలోగా దిగువ నంబరుకు ఫోన్ చేయడమే. - న్యూస్‌టుడే, పలాస

తేదీ: 12.12.2025 (శుక్రవారం) | ఫోన్ నంబరు: 98499 05790

(ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు).. సమస్యల చిత్రాలు పంపాల్సిన వాట్సప్ నంబరు: 80085 74279

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని కల్యాణి పాఠశాల ప్రిన్సిపల్ బిందుమాధవి అన్నారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము సైతం స్వచ్ఛతా కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గురువారం పుణ్యక్షేత్రం బీచ్‌లోని చెత్తనంతా ఒక చోట పోగు చేసి కాల్చారు. ఇప్పటికే ఇచ్ఛాపురం, సోంపేట మండలాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుండటంతో వారికి ఇబ్బంది కలగకుండా సరుగుడు తోటలు, బీచ్‌ను శుభ్రం చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

క్రీడలతోనే ఉజ్వల భవిత

కబడ్డీ పోటీలో తలపడుతున్న బాలికలు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: నగరంపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 76వ పలాస నియోజకవర్గ స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు రసవత్తరంగా సాగాయి. గురువారం ప్రధానోపాధ్యాయురాలు హేమారావు ఆధ్వర్యంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు, ఎంఈవో-2 వెంకటరమణ పోటీలు ప్రారంభించారు. సర్పంచి పద్మావతి, పీడీ సీఎస్ మాజీ అధ్యక్షుడు హేమబాబుచౌదరి, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీపతి, జయరాంచౌదరి, బి.మోహనరావు, ఉపేంద్ర, చక్రధర్, పీడీలు గణేష్, నారాయణ, తవిటయ్య, హరిబాబు పాల్గొన్నారు.

విజేతలు..

★ జూనియర్ బాలికల విభాగంలో ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్ క్రీడల్లో కేజీబీవీ జీఆర్‌పురం పాఠశాల (మందస), బాల్ బ్యాడ్మింటన్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల (కాశీబుగ్గ), బాలుర విభాగంలో 100మీ. పరుగు పందెంలో కౌశిక్ (జొన్నపాడు), 200మీ.లో విజయకుమార్ (నగరంపల్లి), 400మీ.లో జస్వంత్ (పెదంచల), 800మీ.లో గంగాధరరావు (బ్రాహ్మణతర్లా), 1500మీ.లో సతీష్ (గోవిందపురం), లాంగ్‌జంప్‌లో లక్ష్మణరావు (కాశీబుగ్గ), హైజంప్‌లో ప్రసాద్ (దినకరపురం), పోల్‌వాల్ట్‌లో మనోజ్ (కాశీబుగ్గ), జావెలిన్ త్రోలో ప్రదీప్ (హరిపురం), ట్రిపుల్ జంప్‌లో తనూష్(కాశీబుగ్గ) ప్రతిభ కనబర్చారు. ★ సీనియర్ బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో పోటీల్లో ఎంజేపీ పాఠశాల (పలాస), వాలీబాల్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల (పాతటెక్కలి), టెన్నికాయిట్, బ్యాడ్మింటన్‌లో బాలికల పాఠశాల (పలాస), బాలుర విభాగంలో 100మీ., 200మీ. పరుగు పందెం, లాంగ్‌జంప్‌లో కుమార్‌స్వామి (నగరంపల్లి), 800మీ.లో మధు(గోవిందపురం), 1500మీ. పరుగుపందెం, ట్రిపుల్ జంప్‌లో కేశవరావు(బ్రాహ్మణతర్లా), హైజంప్‌లో భీమారావు(హుకుంపేట), పోల్‌వాల్ట్‌లో భరత్ (పూండి), జావెలిన్ త్రోలో కిరణ్(నగరంపల్లి) విజేతలుగా నిలిచారు.

వసతులు కరవు.. కలలు నెరవేరవు..

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అధ్వానంగా బెనుగానిపేట సమీప కాలనీ

వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో కనీస వసతులు లేక లబ్ధిదారులు నేటికీ ఇబ్బందులు పడుతున్నారు. నాడు ఆ ప్రభుత్వం పేదలకు స్థలాలిచ్చి, ఇళ్లు నిర్మిస్తామని ప్రచారం చేసింది తప్ప పూర్తి స్థాయిలో నిర్మించిన దాఖలాలు లేవు. కొందరు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నా లేఅవుట్లలో కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

కొండలు, గుట్టలపై..

వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీల పేరిట గ్రామీణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు సెంటున్నర చొప్పున నివాస స్థలాలు కేటాయించింది. ఊరికి దూరంగా ఉన్నాయని వాటి వైపు ఎవరూ చూడ లేదు. దీంతో ప్రస్తుతం ఆ ప్రాంతాలు చిట్టడవులను తలపిస్తున్నాయి. డొంకూరు, బెనుగానిపేట, ముచ్చింద్ర, తులసిగాం, లొద్దపుట్టి, ఈదుపురం తదితర గ్రామాల్లో కొందరు లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకున్నా వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గ వివరాలు

మండలం	లేఅవుట్లు	మంజూరైనవి	పునాది	రూఫ్ లెవల్	స్లాబ్	పూర్తి
ఇచ్ఛాపురం	14	636	190	59	15	371
ఇచ్ఛాపురం పురపాలిక	7	750	403	56	27	264
కవిటి	18	513	266	86	25	135
కంచిలి	25	821	380	86	31	324
సోంపేట	17	877	317	140	55	366

ఇబ్బందులివే..

తాగునీరు, మురుగు కాలువల వ్యవస్థ, సీసీ రోడ్లు కరవయ్యాయి. కొన్ని చోట్ల విద్యుత్తు దీపాలు లేక రాత్రి పూట బయటకు రాలేకపోతున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చాలా చోట్ల పరిసరాల్లో చెట్లు పెరిగి విషకీటకాలకు నివాసంగా మారాయి. కొన్నిచోట్ల బోర్లు వేసి మోటార్లు బిగించలేదు. విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేదు.

రక్షణ గోడ లేక..

డొంకూరు సమీపంలో ఉప్పుటేరును ఆనుకొని ఇళ్ల స్థలాలు కేటాయించారు. సముద్రం పక్కనే ఉండటంతో ఆటుపోట్ల వల్ల కాలనీలోకి నీరు ప్రవేశిస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇక్కడ 107 మందికి ఇళ్ల పట్టాలివ్వగా 49 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. అవీ రోడ్డుకు పక్కన, ఎత్తు ప్రదేశంలో పునాదులు వేసి నిర్మించారు. ఆ ప్రాంతంలో మూడు బోర్లు వేశారు. ఇసుక నేల కావడంతో నెల రోజులకే మూసుకుపోయాయి. దీనికితోడు రక్షణ గోడ లేక అవస్థలు పడుతున్నారు. 'ఇప్పటికే కాలనీల వసతులు, సాంకేతిక ఇబ్బందులపై ఉన్నతాధికారులకు తెలియజేశాం. నిధులు మంజూరు కాగానే వసతులు కల్పించేందుకు కృషి చేస్తామ'ని ఇచ్ఛాపురం గృహనిర్మాణ శాఖ ఏఈ విశ్వనాథం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధి ప్రశాంతనగర్‌లో ఎత్తు రోడ్డు వల్ల బోరు పొట్టిగా మారింది. దీంతో నీరు తోడేందుకు ఇబ్బంది పడుతున్నాం. - జి.నాగభూషణరావు, ఇచ్ఛాపురం

సమాధానం: ప్రశాంతనగర్‌లోని బోరును పరిశీలించి, స్థానికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - రమేష్, పుర కమిషనర్, ఇచ్ఛాపురం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నీరు నింపారు

స్పందనకు వందనం

వజ్రపుకొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్టెలు నిరుపయోగంగా మారాయి. దీనిపై ఇటీవల 'వాడకుండా వదిలేశారు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధితాధికారులు స్పందించారు. తొట్టెల్లో నీరు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురువారం పీఎంపురంలో పంచాయతీ కార్యదర్శి త్రినాథరావు నేతృత్వంలో సచివాలయం వద్ద ఉన్న నీటి తొట్టెలో నీరు నింపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

కాలువలు నిర్మించరూ..

ఇచ్ఛాపురం కండ్రవీధిలోని ప్రధాన మార్గంలో కాలువ మూసుకుపోయి, వాడుకనీరు రోడ్డుపై నిలుస్తోంది. ఈ ప్రాంతీయులు తమ అవసరాల కోసం బయటకు రావాలంటే మురుగులో రాకపోకలు చేయాల్సిందే. స్వేచ్ఛావతి అమ్మవారి వీధిలో కాలువలు నిర్మించి అవస్థ తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

విద్యుత్తు నియంత్రికలతో ప్రమాదం

సోంపేట ఎంపీడీవో కార్యాలయం పరిధిలో మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద రెండు విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేశారు. అవి కార్యాలయం కిటికీలను ఆనుకుని ఉండటంతో భయం భయంగా విధులు నిర్వహించాల్సి వస్తోందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏపీఎం ప్రసాదరావు మాట్లాడుతూ ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్తానన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

రోడ్డుపై సంత.. రాకపోకలకు చింత..

పూండిలో ప్రతి గురువారం వారపు సంత జరుగుతుంది. చెరకుపల్లి, గోవిందపురం ఊరు నుంచి పూండి బస్టాండ్ వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని వ్యాపారులు దుకాణాలు పెడుతున్నారు. ఆ సమయంలో వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. పంచాయతీకి డబ్బులు చెల్లిస్తున్నా ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి శరత్‌చంద్రదొరను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వివక్ష విడనాడుదాం

సమాజంలో లింగ వివక్ష విడనాడాలని పలాస మండల వెలుగు ఏపీఎం జాంబవతి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో గురువారం విజన్ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు వ్యక్తిగతంగా ఆర్థిక పరిపుష్టి కలిగేందుకు లక్ష్యాలు చేరుకోవాలని ఏపీఎం కోరారు. ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. జి.శాంతమ్మ, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, పలాస

శిథిలం.. భయం భయం

సీహెచ్ కపాసుకుద్దిలోని మంచి నీటి ట్యాంకు శిథిలమైంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే స్లాబ్ పెచ్చులూడి, ట్యాంకు స్తంభాలు బలహీనంగా ఉండటంతో అటుగా వెళ్లేందుకు భయపడుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.వంశీని వివరణ కోరగా ట్యాంకు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు రాగానే పనులు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

HAPPY ANNIVERSARY
STATE BANK OF INDIA
PALASA BRANCH
ఖాతాదారులకు, డిపాజిటర్లకు, రైతులకు అమూల్యమైన సేవలందిస్తూ.. నేడు SBI పలాస బ్రాంచ్ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గారికి మరియు సిబ్బందికి హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.
విజయలక్ష్మీ కాష్యూ ఇండస్ట్రీస్
విజయలక్ష్మీ కాష్యూస్
సూర్యరాజ్ ఇన్ A/c - పలాస



ప్రొ॥ పట్నాన వైకుంఠరావు

రీసర్వే సమస్యలు పరిష్కరిస్తాం

రైతుల ఫిర్యాదులు పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్ సీతారామయ్య

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: గతంలో నిర్వహించిన భూ రీసర్వేలో ఎదురైన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని పలాస ఆర్డీవో వెంకటేశ్ అన్నారు. గుణుపల్లిలో ఇటీవల కార్గో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి రైతులతో అభిప్రాయ సేకరణ జరుగుతున్న సమయంలో రీసర్వేలో జరిగిన తప్పులు సరిదిద్దడానికి స్థానిక అధికారులు కార్యాలయాలకు తిప్పుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో తహసీల్దార్‌తో కలిసి గురువారం అదే సచివాలయంలో రీసర్వే సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టారు. మెట్టూరు, చీపురుపల్లి రెవెన్యూ పరిధిలో ఏర్పడిన భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. వివిధ రకాల సమస్యలపై 17 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వనవసరం లేదని ఆర్డీవో పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులుంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. ఆర్ఐ మనోహర్, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పని ఒత్తిడితో సతమతం

ఎంఈవో అప్పారావుకు వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: వివిధ రకాల యాప్‌ల నిర్వహణ, వందరోజుల ప్రణాళిక, విద్యాశక్తి కార్యక్రమాలతో ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌వీ అనంతాచార్యులు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏపీటీఎఫ్ బృందం సందర్శించింది. ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న సమస్యలపై ఎంఈవోలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథానికి గురువారం వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయుల పని భారం తగ్గించాలని, నాడు-నేడు పథకంలో అసంపూర్తిగా ఉండిపోయిన భవనాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, డీఎస్సీ 2025లో నియమితులైన ఉపాధ్యాయుల జీతాలు చెల్లించేందుకు కృషిచేయాలని, ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందిగా సాగుతున్న రత్తకన్న, బిర్లంగి, మండపల్లి, కొళిగాం ఉన్నత పాఠశాలల్లో నియామకాలు చేపట్టాలని కోరారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యమయ్య, ఉమాశంకర్, కామరాజు పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటు చేయాలని వినతి

పలాస: పలాస కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడికి పలాస జిల్లా సాధన సమితి కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ వినతిపత్రం పంపించారు. వారితోపాటు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌లకు గురువారం వేర్వేరుగా వినతిపత్రాలు పంపిచామన్నారు.

ఘనంగా శారదామాత జయంతి

సోంపేట, కాశీబుగ్గ శారదనగర్ రామకృష్ణ మందిరాల్లో గురువారం శారదామాత జయంతి వేడుకలు నిర్వహించారు. రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన సమారాధన ఏర్పాటు చేశారు. రాత్రి భజనలు చేశారు. పలాస ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సమితి ప్రతినిధులు శంకరరావు, నారాయణ, అప్పారావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట, పలాస

భాషలను కాపాడుకోవాలి

సోంపేట, న్యూస్‌టుడే: భాష ఏదైనా భావం ఒకటే అనే స్ఫూర్తితో భాషలన్నింటినీ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. జాతీయ భాషల దినోత్సవం సందర్భంగా గురువారం సోంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు ఒడియా డీఐ దుర్గాప్రసాద్ చౌదరి, ఎంఈవోలు జోరాడు, కృష్ణంరాజు మాట్లాడుతూ భాషల గొప్పతనం గురించి వివరించారు.

సైనికులకు సన్మానం

కంచిలి, న్యూస్‌టుడే: భారత సైనిక దళం అగ్నివీర్‌లో ఇటీవల బూరగాం గ్రామానికి చెందిన బద్రి కాళీ(జనరల్ డ్యూటీ), బద్రి జీవన్(టెక్నికల్ విభాగం) ఎంపికై విధుల్లో చేరి శిక్షణ తీసుకున్నారు. ఇటీవల గ్రామానికి వచ్చిన వీరిని గురువారం గణిత అవధాని తిరుపతిరావు, బి.నాగేష్, ఎం.వెంకటేశ్వరరావు, బి.ఢిల్లీరావు, డి.సూర్యనారాయణ సన్మానించారు.

HAPPY ANNIVERSARY
STATE BANK OF INDIA
PALASA BRANCH
ఖాతాదారులకు, డిపాజిటర్లకు, రైతులకు అమూల్యమైన సేవలందిస్తూ.. నేడు SBI పలాస బ్రాంచ్ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గారికి మరియు సిబ్బందికి హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.
జయలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్
మొగులపాడు - పలాస

ప్రొ॥ మల్లా సూర్యనారాయణ గుప్తా

ఆత్మీయ సత్కారం

రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డిని సత్కరిస్తున్న రాజేష్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడిగా నియమితులైన కొండ శంకర్‌రెడ్డిని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ సత్కరించారు. బెల్లుపడ చినకొండవీధిలో ఉంటున్న శంకర్‌రెడ్డి నివాసానికి గురువారం వెళ్లి అభినందించారు. ● ముడియావీధిలో నివాసముంటున్న జె.సరస్వతికి ఇద్దరు కుమారులు కాగా ఒకరు పుట్టుకతోనే అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ బాధిత కుటుంబానికి నగదుతోపాటు నెలరోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందించారు. జనసేన నాయకులు భాస్కరరావు, నరసింహారెడ్డి, గౌతమ్‌రెడ్డి, నీలవేణి పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాడిన గంగారావు

నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సోంపేట, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేసిన రాంబుడ్డి గంగారావు ఆశయాలు నెరవేర్చేందుకు యువత సమాయత్తం కావాలని సీపీఎం జిల్లా నాయకుడు పాతిని కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. గురువారం రాజాంలో నిర్వహించిన గంగారావు వర్ధంతి కార్యక్రమంలో కృష్ణమూర్తి మాట్లాడారు. వివిధ వర్గాల నాయకులు జె.సింహాచలం, జి.తాతారావు, డి.మోహన్‌రావు, పాపారావు, లోకనాథం, లలిత, మన్మథరావు తదితరులు గంగారావు స్తూపం వద్ద నివాళులర్పించారు.

మహిళల భద్రతపై అవగాహన

పలాస పట్టణం: మహిళలు, చిన్నారుల భద్రతపై పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు శక్తిటీం సభ్యులు గురువారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ కె.నరసింహమూర్తి, ఏఎస్సై ఎస్.బైరాగి, కానిస్టేబుళ్లు బి.ధనలక్ష్మి, కె.వాసుదేవరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: డి.గొనపపుట్టుగలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బడియా నాగమణికి ఆ గ్రామానికి చెందిన అంబేడ్కర్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సభ్యులు పాల్గొన్నారు.

యంత్రాలతో సాగు సులభం

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

వ్యవసాయంలో కోత, నూర్పిడికి యంత్రాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. శ్రమ, కాలం, ఖర్చులు ఆదా అవుతుండటంతో రైతులూ ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో వరి కోత, నూర్పిడి పనులు మొదలయ్యాయి. గతంలో ఈ పనులను కూలీలతో చేయించేవారు. అప్పట్లో రైతులు వ్యయప్రయాసలకు గురి కావాల్సి వచ్చేది. యంత్రాలతో ఈ పనులు ప్రస్తుతం సులువుగా పూర్తవుతున్నాయి. నూర్పిడి యంత్రం వల్ల గడ్డి పాడవ్వడంతో కొందరు వరి కోత యంత్రాలు వినియోగిస్తున్నారు.

ఇదీ పరిస్థితి

★ ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో సుమారు 62వేల ఎకరాల్లో వరి పంట సాగుచేస్తున్నారు. సాధారణంగా ఎకరం విస్తీర్ణంలో వరి పంట కోయాలంటే 10 నుంచి 12 మంది కూలీలు అవసరం. దానికి రూ.3,500 నుంచి రూ.4,000 వరకు ఖర్చవుతుంది. దీంతోపాటు వరి పనులు, కుప్పలు చేయడానికి రూ.2 వేలు, నూర్పిడి చేయడానికి మరో రూ.2 వేలు నుంచి రూ.3 వేలు ఖర్చవుతుంది. యంత్రాలు గంటలో ఎకరం పొలం వరికోత, నూర్పిడి చేస్తున్నాయి. దీంతో రైతులకు ఎకరానికి రూ.4 వేల వరకు ఆదా అవుతుంది.

● రైతులకు కాలం, ఖర్చులు ఆదా

కళింగపట్టణం వద్ద యంత్రాలతో నూర్పిడి చేస్తున్న రైతులు

★ కూలీలతో వరి పంట కోసేటప్పుడు ధాన్యం రాలిపోయే అవకాశం ఉంది. పనలు కూడా వత్తుగా పడతాయి. ఇవి ఆరడానికి పనలు తిరగేయాలి. అదే యాంత్రీకరణతో పనలు పలచగా పడటంతో తిరగేయాల్సిన పని లేదు. వరి నూర్పిడి యంత్రంతో పని చేస్తే ఏకంగా ధాన్యమే చేతికి వస్తాయి.

అవగాహన కల్పిస్తున్నాం

రైతులు వరి పంట కోత, నూర్పిడికి యంత్రాలను ఉపయోగించడం వల్ల ఖర్చులు ఆదా చేసుకోవచ్చు. సకాలంలో వరికోతలు పూర్తికావడంతోపాటు ధాన్యం సులువగా విక్రయించుకోవచ్చు. యంత్రాల వినియోగంపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

– భవానీ శంకర్, వ్యవసాయశాఖ ఏడీ, సోంపేట

HAPPY ANNIVERSARY
STATE BANK OF INDIA
PALASA BRANCH
ఖాతాదారులకు, డిపాజిటర్లకు, రైతులకు అమూల్యమైన సేవలందిస్తూ... నేడు SBI పలాస బ్రాంచ్ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గారికి మరియు సిబ్బందికి హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు
గణేష్ కాష్యూ ఇండస్ట్రీ
ప్రొ॥ బెల్లాల సత్యనారాయణ, పలాస

Government of Andhra Pradesh
Endowments Department
E-PROCUREMENT TENDER NOTICE
3rd CALL
Reconstruction of Mandapam to Sri Chakraperumalla Swamy Temple at Bejjiputtuga (V), Kaviti (M), Srikakulam District. NIT No.P/COE/986/2025, Dt.18.08.2025. For further details log onto website https://tender.apeprocurement.gov.in For further details contact Ph.8897518275.
TRUSTEE
Sri Chakraperumalla Swamy Temple,
Bejjiputtuga (V), Kaviti (M), Srikakulam District.

క్రమశిక్షణతో కూడిన విద్యే లక్ష్యం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కూడిన విద్య వల్ల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చింతాడ శరత్‌బాబు అన్నారు. శాసనాం జడ్పీ ఉన్నత పాఠశాలను అధ్యాపకుల బృందం గురువారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు పైడి గోపాలరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ శరత్‌బాబు

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

పలాస ముత్యాలమ్మకోనేరు పనులపై చర్చిస్తున్న టీపీసీ ఛైర్మన్ బాబూరావు, కమిషనర్ శ్రీనివాసులు

పలాస, న్యూస్‌టుడే: ముత్యాలమ్మకోనేరులో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని టీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. ముత్యాలమ్మకోనేరు, నెహ్రూపార్కులో జరుగుతున్న పనులను గురువారం పరిశీలించారు. కమిషనర్ ఇ.శ్రీనివాసులు, తెదేపా నాయకులు జి.కృష్ణారావు, దేముడు, ఎస్.నవీన్, వై.మోహనరావు, డి.శంకర్, డీఈఈ కనకరాజు, ఏఈ కిరణ్, శ్రీకర్, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

సోంపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో రాణించిన కర్తలిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. పాఠశాలకు చెందిన ఎం.ఢిల్లేశ్వరి, కె.జ్యోత్స్న, తెలుకుల సందీప్ ఖోఖో స్టేట్‌మీట్‌లో ప్రతిభ చూపారు. నియోజకవర్గస్థాయిలో పలువురు విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, పీడీ పి.మోతీలాల్ అభినందనలు తెలిపారు.

ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

సమాజంలో మార్పు తీసుకురావాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: స్వయంశక్తి సంఘాల మహిళలతోనే సమాజంలో మార్పు వస్తుందని ఏపీఎం గోవిందరావు అన్నారు. మహిళా సమాఖ్య భవనంలో మహిళ సమాఖ్య సభ్యులు, సీఎఫ్‌లకు మూడో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, సామాజిక భద్రత వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఎంసీఎల్ఎఫ్‌లు, సీసీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

కంచిలి గ్రామీణం: రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెదేపా మండలాధ్యక్షుడు మాదిన రామారావు సూచించారు. గురువారం పోలేరు నుంచి కొండపోలేరు వరకు రూ.60 లక్షలతో నిర్మిస్తున్న రహదారి పనులను కూటమి నాయకులు పరిశీలించి గుత్తేదారుకు పలు సూచనలు చేశారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ వ్యాపార కార్యాలయం
పెద్దపాడురోడ్, శ్రీకాకుళం
ఈ క్రింది శాఖకు అద్దె భవనము కావలెను
శాఖ పేరు : బారువా శాఖ | కావలసిన కార్పెట్ ఏరియా 2400 Sft. నుండి 2500 Sft.
గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే, పురుషులకు, మహిళలకు వేరువేరుగా బాత్రూములు ఉండవలెను, పార్కింగ్ సౌకర్యం కలిగి ఉండాలి, 3ఫేజ్ విద్యుత్ సౌకర్యం కలిగిన విశాలమైన భవనము కలిగిన వారు మా బ్యాంకు శాఖ ఏర్పాటు నిమిత్తమై ప్లాను ప్రకారం మార్పులు చేసి అద్దెకు (లీజుకు) ఇచ్చుటకు కనీసం 10 సంవత్సరములకు మరియు ఆపైన 5 సంవత్సరముల చొప్పున మరో రెండు పర్యాయములు లీజు పొడిగించుటకు ఆసక్తిగలవారు తేది.31.12.2025 సాయంత్రం 3 గంటలలోగా దరఖాస్తును **ప్రాంతీయ అధికారి, ప్రాంతీయ వ్యాపార కార్యాలయం, అసిరితల్లి కమర్షియల్ కాంప్లెక్స్, పద్మావతి కళ్యాణమండపం, 2వ అంతస్తు పెద్దపాడు రోడ్డు, శ్రీకాకుళం పిన్- 532001** వారికి అందేలాగున పంపుకోవాలి. సదరు భవనము యొక్క కొలతలతో కావలసిన అద్దె తెలుపుతూ దరఖాస్తు చేయవలెను.
దరఖాస్తుతోపాటు భవనము/స్థలము యొక్క ప్లాన్ మరియు హక్కు నిర్ధారించు పత్రము జతచేసి పంపవలెను. దరఖాస్తుదారు సదరు భవనం పై పూర్తి క్రయ విక్రయాధికారములు కలిగి యుండవలెను.
గడువు పిమ్మట అందిన దరఖాస్తులు, పై ఉదహరించిన పూర్తిసమాచారం లేని దరఖాస్తులు పరిశీలించబడవు. దరఖాస్తు పంపు కవరుపై ఈ క్రింది విధముగా వ్రాయవలెను. **"భారతీయ స్టేట్ బ్యాంకు, పై తెలిపిన శాఖపేరు, అద్దెకు భవనము ఇచ్చుటకు దరఖాస్తు".** ఆసక్తి గల బిడ్డర్లు బ్యాంకు వెబ్‌సైట్ https://bank.sbi/web/sbi-in-the-news/procurement-news నుండి టెండర్ ఫారం లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
ఎలాంటి కారణము తెలుపకుండానే అన్ని దరఖాస్తులను లేదా తిరస్కరించు అధికారం బ్యాంకుకు కలదు.
ప్రాంతీయ అధికారి
శ్రీకాకుళం
తేది : 12-12-2025

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

గ్రామ సింహాలు దడపుట్టిస్తున్నాయ్..

కోటబొమ్మాళి- కొత్తపేట రహదారితోపాటు వీధుల్లో శునకాలు స్వైరవిహారం చేస్తూ స్థానికులకు దడపుట్టిస్తున్నాయి. రాత్రి సమయంలో ద్విచక్రవాహనదారులను వెంబడించి బెంబేలెత్తిస్తున్నాయి. మాంసపు దుకాణాల వద్ద గుంపులుగా సంచరిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఉన్నతాధికారులకు తెలియజేసి వాటి నియంత్రణకు చర్యలు తీసుకుంటామని మేజర్ పంచాయతీ ఈవో చింతాడ సన్యాసి వివరించారు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

16న ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీన విజయవాడ బీసీ భవన్‌లో కళింగకోమట్ల రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం ఉంటుందని ఛైర్మన్ బోయిన గోవిందరాజులు తెలిపారు. కార్యక్రమానికి కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, కళింగకోమట్ల ప్రతినిధులు తరలిరావాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

? సారవకోట మండలం మదనాపురం నుంచి కిడిమిబుడితి గ్రామం వరకు ఉన్న 3 కి.మీ గ్రావెల్ రోడ్డు దయనీయంగా ఉంది. ఇరువైపులా పనికిరాని మొక్కలు పెరిగాయి. దారిపొడవునా గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. - మోహనరావు, మదనాపురం ★ పరిశీలించి నిధుల కోసం ప్రతిపాదనలు చేస్తాం. - జి.భార్గవి, ఏఈ, పీఆర్, సారవకోట – న్యూస్‌టుడే, సారవకోట

ప్రసంగించారు..ప్రశంసలు పొందారు

పాతపట్నం మహేంద్ర జూనియర్ కళాశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులు ఉపన్యసించారు. మొదటి మూడు స్థానాల్లో పొట్నూరు తరుణ్ (ద్వితీయ ఎంపీసీ), ఐ.కావ్య (ప్రథమ ఎంపీసీ), టి.ఢిల్లీశ్వరి (ద్వితీయ ఎంపీసీ) నిలిచారు. విజేతలకు కళాశాల కరస్పాండెంట్ శాసనపురి మధుబాబు, ప్రిన్సిపల్ ఎం.ఆంజనేయులు, అధ్యాపకులు బి.వి.రమణ, రవికుమార్ బహుమతులు అందించారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

నైపుణ్యాలు పెంచుకుంటేనే అవకాశాలు

టెక్కలిలోని విశ్వజ్యోతి జూనియర్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. నైపుణ్యాలు పెంచుకుంటేనే విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపల్ ఎం.ప్రమీల సూచించారు. కె.మణికంఠ (ప్రథమ సీఈసీ), ఐ.ఇందు (ద్వితీయ ఎంపీసీ), బి.మేఘన (ద్వితీయ ఎంపీసీ) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

కాలనీలు.. సమస్యల నిలయాలు

– న్యూస్‌టుడే, జలుమూరు, నరసన్నపేట, నరసన్నపేట గ్రామీణం, సారవకోట, పోలాకి

సీసీ రోడ్డు లేని చల్లవానిపేట జగనన్న కాలనీ

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు లేక ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గత వైకాపా ప్రభుత్వం అట్టహాసంగా పేదలకు స్థలాలు ఇచ్చి ఇళ్లు మంజూరు చేసింది. వసతులు కల్పించడంలో విఫలమైంది. అనువుగా లేని ప్రదేశాలు ఎంపిక చేయడంతో పూర్తిస్థాయిలో వసతులు సమకూర్చలేకపోయారు. దీంతో లబ్ధిదారులకు అవస్థలు తప్పడం లేదు.

★ జలుమూరు మండలం చల్లవానిపేట, లింగాలవలస పంచాయతీ చల్లవానిపేటల్లో ఇప్పటికీ మౌలిక వసతులు లేవు. తాగునీరు అరకొరగానే వస్తుంది. వీధుల్లోనే మురుగునీరు ప్రవహిస్తోంది. నగిరికటకం, రావిపాడు, గుగ్గిలి, టెక్కలిపాడు, తిమడాం, తదితర కాలనీల్లో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

★ సారవకోట మండలంలోని సారవకోట కాలనీల్లో వీధి దీపాలు, మురుగు కాలువలు, రహదారులు లేక అవస్థలు తప్పడం లేదు. అవలంగి కాలనీ గ్రామానికి దూరంగా ఉండటంతో లబ్ధిదారులు ఆసక్తి కనబరచడం లేదు. పోలాకి మండలంలో పోలాకి, డోల, గంగివలస, రహమాన్‌పురం తదితర లేఅవుట్‌ల్లో నివాసితులు ఇబ్బంది పడుతున్నారు.

మౌలిక వసతులు లేక నివాసితుల అవస్థలు

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	లేఅవుట్‌లు	మంజూరు	నిర్మాణం పూర్తి
జలుమూరు	29	537	413
సారవకోట	22	305	180
నరసన్నపేట	47	1616	1025
పోలాకి లో	23	372	218

★ నరసన్నపేట మండలంలోని అత్యధికంగా జమ్ము లేఅవుట్‌లో ఎక్కువ మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. సరైన వసతులు లేకపోవడంతో ప్రస్తుతం ఆరు కుటుంబాల వారే నివసిస్తున్నారు. మండలంలోని మడపాం, మాకివలస, దూకలపాడు, రావులవలస, కోమర్తి, ఉర్లాం తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి.

ప్రతిపాదనలు పంపించాం..

లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. రహదారుల నిర్మాణంపై అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించాం. విద్యుత్తు, తాగునీరు వంటి వసతులు సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నవాటికి ఈ నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు చెల్లిస్తాం. – కె.అప్పారావు, డీఈ గృహ నిర్మాణశాఖ, నరసన్నపేట

ధాన్యం కొనుగోలుపై నిర్లక్ష్యం వద్దు... ఎల్ఎన్‌పేట: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తహసీల్దారు జె.ఈశ్వరమ్మ హెచ్చరించారు. మండల రెవెన్యూ కేంద్రంలో సహాయక వ్యవసాయ సిబ్బంది, డీఈవోలతో సమావేశం నిర్వహించారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు ఎంపిక.. ఎల్ఎన్‌పేట: చింతలబడవంజ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సంపతిరావు ఫణిరాజుకు ప్రపంచ తెలుగు మహాసభల నుంచి ఆహ్వానం లభించింది. వచ్చే నెలలో అమరావతిలో జరగనున్న మహాసభలకు తనను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

రాకపోకలు సాగించేదెలా?

సారవకోట మండలం కిడిమి నుంచి గొల్లపేట కూడలి వరకు ఉన్న 2 కి.మీ బీటీ రోడ్డు దుస్థితి ఇది. గ్రానైట్ రాళ్లతో భారీ వాహనాలు నిత్యం రాకపోకలు చేస్తుండటంతో కొన్ని చోట్ల అడుగు లోతులోకి రోడ్డు కూరుకుపోయింది. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదటి ప్రాధాన్యం కింద ప్రతిపాదనలు చేశామని పీఐయూ విభాగం ఏఈ లావణ్య తెలిపారు. - న్యూస్‌టుడే, సారవకోట

రక్షణ కంచె ఏర్పాటు చేయరూ..

పోలాకి మండల పరిధిలోని కిల్లిబుచ్చెన్నపేట వేంకటేశ్వర ఆలయం సమీపంలో విద్యుత్తు నియంత్రికకు రక్షణ లేకపోవడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇక్కడ లేఅవుట్ స్థలాల్లో గృహాలు నిర్మిస్తుండటంతో శివరాంపురం నుంచి ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. పశువులు మేత కోసం పొలాల గట్లపైకి వెళ్తుంటాయని పేర్కొంటున్నారు. దీనిపై ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ కంచె ఏర్పాటు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, పోలాకి

ప్రహరీ ఎత్తు పెంచండి

కేజీబీవీ జూనియర్ కళాశాల ప్రహరీ ఎత్తును పెంచాలని బాలికలు కోరుతున్నారు. ఈ కళాశాలలో సుమారు 275 మంది బాలికలు చదువుతున్నారు. దీంతో రక్షణ గోడ ఎత్తు పెంచాలని వారు కోరుతున్నారు. రూ.30 లక్షలతో ప్రతిపాదనలు పంపించామని, బిల్లులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని సమగ్ర శిక్షా డీఈ రామానందం వివరించారు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

అధ్వాన మార్గం..

నందిగాం మండలం నర్సిపురం కూడలి నుంచి దేవళభద్ర మీదుగా జల్లపల్లి వరకు వెళ్లే బీటీ రహదారి రాళ్లు తేలి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో రాకపోకలు చేసేందుకు వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైతే పనులు చేపడతామని పీఐయూ ఏఈ మోహన్ పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, నందిగాం

ఆలయ అభివృద్ధికి రూ.20 లక్షల మంజూరు

మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: లక్ష్మీనర్సుపేట మండలం శ్యామలాపురం రాధాగోవిందస్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. మంజూరు పత్రాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రామపెద్దలకు అందజేశారు.

చదువే కాదు.. ఆటలూ ముఖ్యమే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

పోలాకి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు ఆసక్తి ఉన్న క్రీడలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. గురువారం మబగాం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నరసన్నపేట నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. పోలాకి, జలుమూరు, సారవకోట, నరసన్నపేట వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం..

సారవకోట, జలుమూరు: ఉన్నత పాఠశాలల్లో 100 రోజుల విద్యా ప్రణాళిక పటిష్ఠంగా అమలు చేసి పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఎంఈవోలు వెంకటరమణ, భూలక్ష్మి సూచించారు. మండలంలోని సవరబొంతు గిరిజన ఆశ్రమోన్నత, చిన్నకిట్టాలపాడు ఉన్నత పాఠశాలలను సందర్శించి మాట్లాడారు. * ఎంఈవో బమ్మిడి మాధవరావు జలుమూరు ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు.

సర్వే చేయకుంటే ఎలా?

కోటబొమ్మాళి: ప్రభుత్వం నిర్దేశించిన సర్వేల్లో కోటబొమ్మాళి మేజర్ సచివాలయాలు రెండూ జిల్లాలోనే వెనకబడటంపై టెక్కలి డివిజన్ డీడీవో అలివేలు మంగమ్మ అసహనం వ్యక్తం చేశారు. ఈ సచివాలయాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. జేఎల్ఎంలు సచివాలయ పరిధిలో ఉన్న సమస్యలను వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

కొత్తూరు, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం మండల నాయకులు అనిల్, గణపతిరావులు డిమాండ్ చేశారు. వీఆర్ఏలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

పోలాకి: మొగవిల్లిపేట పాఠశాలకు రూ.1.10 లక్షలు విలువచేసే క్రీడా పరికరాలు వితరణ చేశారు. సీమెన్‌గా పనిచేస్తున్న గంటపేట గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఎన్.హరికుమార్ వీటిని అందించారు.

మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం: వైకాపా నాయకుడు, తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు పాతపట్నం, హిరమండలం, మెళియాపుట్టి, మండలాల్లో పార్టీ నాయకులు నిర్వహించారు. కేకును కోసి పంచిపెట్టారు. హిరమండలంలోని ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో వైకాపా నాయకులు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

లింగ వివక్ష లేని సమాజానికి కృషి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: లింగ వివక్ష లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కళింగ కోమట్ల కార్పొరేషన్ ఛైర్మన్ బోయిన గోవిందరాజులు, తెదేపా నాయకుడు కింజరాపు ప్రసాదరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను వారు ప్రారంభించారు. డీపీఎం నారాయణరావు జిల్లా రైసు మిల్లర్ల సంఘ అధ్యక్షుడు బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మెమో జారీ

హిరమండలం, న్యూస్‌టుడే: కోరాడకాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, సహాయకురాలికి ఎంఈవో కె.రాంబాబు మెమో జారీ చేశారు. ఈ నెల 5న పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో వారిపై ఫిర్యాదులు రావడంతో మూడు రోజుల్లో సమాధానం చెప్పాలని, తదుపరి చర్యలు చేపడతామన్నారు.

విద్యార్థిని అదృశ్యంపై ఫిర్యాదు

టెక్కలి పట్టణం: ఓ గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థిని గత నెల 22 నుంచి కనిపించడం లేదని తల్లి టెక్కలి పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. బాపట్లలో ఇంజినీరింగ్ చదువుతున్న తన కుమార్తె కళాశాలకు వెళ్తానని బయలుదేరి వెళ్లాక ఆచూకీ తెలియకుండా పోయిందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. టెక్కలి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

ఇంటి పన్ను వసూలు చేయండి

నందిగాం, న్యూస్‌టుడే: ఇంటి పన్ను వసూలు వెంటనే చేపట్టాలని డీఎల్‌పీవో ఐవీ రమణ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాన్ టాక్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్యదర్శులతో మాట్లాడుతున్న ఐవీ రమణ

వైభవంగా హరేకృష్ణ ఉత్సవం

మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్న హరేకృష్ణ భక్తులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ఇందిరా నగర్‌లో గురువారం సాయంత్రం హరేకృష్ణ ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈశ్వర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మార్పు విజయ్ పర్యవేక్షణలో రెండు రోజుల పాటు ఈ వేడుక నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, భక్తులు పాల్గొన్నారు.

కరాటే క్రీడాకారుల ప్రతిభ

టెక్కలికి చెందిన కరాటే క్రీడాకారులు బెల్ట్‌గ్రేడింగ్ పరీక్షలో సత్తాచాటారు. ఈ నెల 7వ తేదీ నుంచి 10 వరకు తెలంగాణలోని ఖమ్మంలో జరిగిన సుమన్ షూ కరాటే అకాడమీ నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబర్చినట్లు శిక్షకుడు అంగులూరి సత్య తెలిపారు. వీరికి సినీనటుడు సుమన్ చేతులమీదుగా బ్లాక్‌బెల్టులు ప్రదానం చేసినట్లు చెప్పారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఉపన్యసించారు.. బహుమతి పొందారు

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (బాలుర) గురువారం ఈనాడు ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి అభిప్రాయాలు వెల్లడించారు. కె. లోహిత (ద్వితీయ సంవత్సరం), కె.కరుణాకర్ (ప్రథమ), ఎం.కుమార్‌రాజు (రెండో ఏడాది) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు గిరిబాబు తదితరులు బహుమతులు అందజేశారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

లింగ వివక్ష తగదు

జి.సిగడాం, న్యూస్‌టుడే: ఆడ, మగ వివక్ష లేకుండా ఇద్దరినీ సమానంగా చూడాలని ఏపీఎం రెడ్డి రామకృష్ణ అన్నారు. జి.సిగడాం మండలం రొతుపేట గ్రామంలో గ్రామైక్య సంఘాల సభ్యులతో లింగ సమానత్వంపై అవగాహన కల్పించారు.

పూరిల్లు దగ్ధం

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలంలోని వికాస్‌నగర్‌లో మైలపల్లి రాజమ్మకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. రూ.20 వేలు నగదు, సామగ్రి అగ్నికి ఆహుతైందని వాపోయిన బాధితురాలు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని తెలిపింది.

ముగిసిన నవచండీ యాగం

శ్రీకాకుళం నగరం తురాయి చెట్టు వీధిలో దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన లక్ష్మీగణపతి నవ చండీ యాగ మహోత్సవం గురువారం పూర్ణాహుతి పూజలతో ముగిసింది. పెంట నీలాచలం, వేదుల చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో జరిగిన క్రతువులో ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి స్వాతి, అంధవరపు సంతోష్, కొల్లి కొండలరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ప్రమాదమైనా.. పని చేయాల్సిందే..!

శిథిలావస్థకు చేరుకున్న కార్యాలయాలు

బిక్కుబిక్కుమంటూ సిబ్బంది విధులు

లావేరు తహసీల్దారు కార్యాలయంలో పెచ్చులూడిన పైకప్పు

లావేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు మారుతున్నా.. ప్రభుత్వ కార్యాలయాల స్థితిగతులు మారడం లేదు. ఎప్పుడో కట్టిన భవనాలు శిథిలావస్థకు చేరుకుని బీటలు వారి శ్లాబ్ పైభాగం పెచ్చులూడి పోతున్నాయి. అధికారులు, సిబ్బంది భయం గుప్పిట్లో విధులు నిర్వహిస్తున్నారు. మోస్తరు వర్షానికే గదులు జలమయమవుతున్నాయి. విలువైన దస్త్రాలు తడిసి ముద్దవుతున్నాయి.

● రణస్థలం మండలం పరిధిలోని ఎంపీడీవో, పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణ నీటిసరఫరా విభాగం కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

● జి.సిగడాం మండలంలోని తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయశాఖ ఇతర కార్యాలయాలు ఏళ్ల కిందట నిర్మించడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి.

● 'లావేరు తహసీల్దారు కార్యాలయం పూర్తిగా శిథిలమవడంతో కొత్త భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. జి.సిగడాం తహసీల్దారు కార్యాలయానికి మరమ్మతులు చేస్తాం.' అని ఎచ్చెర్ల డివిజన్ పంచాయతీరాజ్ శాఖ డీఈ శ్రీరాములు తెలిపారు.

● లావేరు మండలంలోని తహసీల్దారు కార్యాలయం పదేళ్ల కిందట శిథిలావస్థకు చేరుకుంది. ప్రతిపాదనలు పంపించిన తర్వాత ఇప్పటికీ పూర్తి స్థాయిలో కార్యాచరణ నోచుకోలేదు. ప్రస్తుతం కార్యాలయం అంతా పెచ్చులూడిపోయి దర్శనమిస్తోంది. ఎంపీడీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్, వ్యవసాయశాఖ ఇతర కార్యాలయాలు పరిస్థితి అంతే.

● ఎచ్చెర్ల మండలంలోని తహసీల్దారు, ఎంపీడీవో, పంచాయతీరాజ్‌శాఖ డీఈ కార్యాలయం భవనాలు దయనీయంగా మారాయి. అధికారులు బిక్కుబిక్కుమంటూ విధులను నిర్వర్తిస్తున్నారు.

వైభవంగా మార్గశిరమాస పూజలు

లావేరు మండల కేంద్రంలోని శ్రీకనకదుర్గాదేవి ఆలయంలో గురువారం అష్టోత్తర శతకలశపూజలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని భక్తులు ముత్యాలతో జలాభిషేకం చేశారు. పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. - న్యూస్‌టుడే, లావేరు

తెరపై ఆనందం

- మారుతి: రాజు వెడ్స్ రాంబాయి
- కిన్నెర: అమరకావ్యం
- శ్రీదేవి: అఖండ 2 ● కిరీటి: డ్రైవ్
- సన్‌మాల్స్: అఖండ 2
- ఎస్‌వీసీ(రామలక్ష్మణ): అఖండ 2
- సూర్యమహల్: అఖండ 2

- న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే

సమస్య: శ్రీకాకుళం పాలకొండ ప్రధాన రహదారి పైవంతెనపై విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. - అప్పలరాజు, స్థానికుడు ● సమాధానం: సమస్య పరిష్కరిస్తాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

? పంతులుపేటకు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పొదలు పెరగడంతో ప్రయాణం కష్టంగా ఉంది. - శ్రీను, స్థానికుడు ● తొలగిస్తాం. - టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

? శ్రీకూర్మంలో పంచాయతీకి సంబంధించిన (బస్టాండ్) వివాదాస్పద స్థలంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు మీటరు తొలగించాలి. - స్థానికుడు, శ్రీకూర్మం ● పంచాయతీ అభ్యంతర పత్రం తీసి తొలగించాలని ఉత్తర్వులు వస్తే చర్యలు తీసుకుంటాం. - కుమరేశ్వరరావు, ఏఈ, గార మండలం - న్యూస్‌టుడే, గార

సభలను విజయవంతం చేయాలని పిలుపు

విశాఖలో జనవరి 4 నుంచి జరగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్. అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. పైడిభీమవరం సీఐటీయూ కార్యాలయంలో గోడ ప్రతులు విడుదల చేశారు. - న్యూస్‌టుడే, రణస్థలం

దోమల బెడద

ఆమదాలవలస పట్టణంలో ఫాజుల్‌బాగ్‌పేట, జెజేనాయుడుకాలనీ, వెంగళరావు కాలనీ, పార్వతీశంపేట, మెట్టక్కివలస, గేదెలవానిపేట, ఊసవానిపేట, కస్పవీధి, కృష్ణాపురం, మొండిగాపోలీలి, టీచర్స్ నగర్, ప్రశాంతినగర్ తదితర ప్రాంతాల్లో కాలువలేక రోడ్డుపై మురుగు నిలిచిపోతోంది. రోజుల తరబడి నిల్వ ఉండి దోమలు ఎక్కువవుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా అన్ని వార్డుల్లో కాలువ నిర్మిస్తున్నామని త్వరలో సమస్య పరిష్కరమవుతుందన్నారు. న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

అమ్మో కాలువ..!

పొందూరు మండలం కృష్ణాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో కాలువ ఉంది. దాని పైన ప్రహరీ లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆడుకునే సమయంలో ప్రమాదం సంభవించే పరిస్థితి ఉందని భయపడుతున్నారు. సర్పంచి అంబల్ల శ్రీనివాసరావు వివరణ కోరగా నిధులు రాగానే ప్రహరీ నిర్మిస్తామన్నారు. - న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

చేతికందే ఎత్తులో ప్రమాదం

పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో శ్రీకాకుళం వెళ్లే రోడ్డులోని విద్యుత్తు నియంత్రిక దిగువన ఉండటంతో పాటు తీగలు వేలాడుతుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఎత్తులో నియంత్రిక ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. విద్యుత్తుశాఖ ఏఈ సుధీర్‌తో మాట్లాడగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. –న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

అంతర్గత మార్గం.. బురదమయం

ఆమదాలవలస మండలం కనుగులవలస వద్ద నిర్మించిన అంతర్గత మార్గంలో నీరు నిలిచి బురదమయంగా మారుతోంది. నీరు చేరి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు జారి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని రైల్వే అధికారి బి.వి.ఎస్.మూర్తి తెలిపారు. -న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

మధ్యలో ఆపేశారు

పొందూరు మండలం నందివాడలో రైతు సేవా కేంద్రం పునాదులకే పరిమితమైంది. బిల్లులు రాకపోవడంతో సగంలో నిర్మాణం ఆపేశారు. అద్దె భవనాల్లో కార్యకలాపాలు జరుగుతున్నాయి. నిర్మాణాన్ని పూర్తిచేయాలని రైతులు, సిబ్బంది కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

రైతుల నుంచి ఇష్టానుసారంగా దోచేస్తున్నారు

జి.సిగడాం, న్యూస్‌టుడే: రైతుల నుంచి మిల్లర్లు ధాన్యం దోచేస్తున్నారని సర్పంచి దోరబోయిన రెయ్యమ్మ ఆరోపించారు. తేమ శాతం చాలడం లేదని క్వింటాలుకు సుమారు 10 కిలోల అదనంగా తీసుకుంటున్నారని పాలకండ్యాం రైతులు గురువారం పొందూరు మండలం తండ్యాం వద్ద శ్రీనివాస ఎం.ఆర్.ఎం. మిల్లుకు తీసుకెళితే.. క్వింటాలుకు 5.5 నుంచి 7.5 కిలోల వరకు అదనంగా తీసుకున్నారని అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మిల్లర్లదే రాజ్యమైపోయిందన్నారు. అధికారులు ఇప్పటికైనా.. చర్యలు తీసుకోవాలన్నారు.



రైతు పేరిట క్వింటాలు 7.5 ధాన్యం అదనంగా ఇవ్వాలని మిల్లరు ఇచ్చిన రసీదు

మిల్లర్ల అవినీతి అరికట్టడంలో విఫలం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని మాజీ సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం తన నివాసంలో మాట్లాడారు. జిల్లాకు చెందిన వ్యక్తే వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నా. . మిల్లర్లు దోపిడీని అడ్డుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. బస్తాకు అదనంగా ఐదు నుంచి పది కిలో ఇస్తే కొనుగోలు చేస్తామంటున్నారని తెలిపారు. జిల్లాలో రైతులు పరిస్థితులు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. కలెక్టర్ సైతం చర్యలు తీసుకోవడం లేదన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

శ్రీకాకుళం నగరం 80 అడుగుల రహదారిలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన సిక్కోలు హరిత మహోత్సవంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు శుక్రవారం ఎమ్మెల్యే గొండు శంకర్, పలువురు ప్రముఖులు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

బాల్యవివాహాలతో మసకబారుతున్న జీవితాలు

సరుబుజ్జిలి, బూర్జ, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో బాలికల జీవితాలు మసకబారుతాయని సరుబుజ్జిలి సెక్టార్ సూపర్‌వైజర్ అమ్మన్నమ్మ తెలిపారు. చిన్నకాకితాపల్లి, గోనెపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో గురువారం అవగాహనతోపాటు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.

● పాలవలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతాపరుద్రుడు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ రాష్ట్ర పోటీలకు ఎంపిక

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఈ నెల 13, 14 తేదీల్లో బాపట్లలో నిర్వహించనున్న మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ రాష్ట్ర పోటీలకు జిల్లా నుంచి 21 మంది ఎంపికయ్యారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ నగరపాలకోన్నత పాఠశాల మైదానంలో గురువారం జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులు క్రీడాకారులను అభినందించారు. వారికి క్రీడా దుస్తులు, ఆర్థిక సాయం అందజేశారు. పతకాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. 35+ నుంచి 85+ వరకు వయసున్న వారు పోటీ పడతారని సీనియర్ క్రీడాకారుడు ఖాసింఖాన్ తెలిపారు. ప్రథయ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు. కోచ్ అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీల్లో విద్యార్థుల సత్తా

పొందూరు గ్రామీణం, బూర్జ, సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పొందూరు మండలం కస్తూర్బా పాఠశాల విద్యార్థులు నియోజకవర్గ గ్రిగ్స్ పోటీల్లో సత్తా చాటారు. అన్ని విభాగాల్లో 15 బహుమతులను సాధించినట్లు ప్రిన్సిపల్ సీపాన లలితకుమారి తెలిపారు. ● గ్రిగ్స్ పోటీల్లో వివిధ క్రీడల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ చూపిన ఓవీపేట ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయిని ధర్మాన కృష్ణవేణి ఆమె అభినందించారు. ● చిన్న కాకితాపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు క్రీడా విభాగాల్లో ప్రతిభ చూపడంతో గురువారం ఎంఈవో-2 కె.శ్రీనివాసరావు బహుమతులు అందించారు.

ప్రశంసా పత్రాలతో కస్తూర్బా విద్యార్థులు

ధ్రువపత్రాల అందజేత

శ్రీకాకుళం నగరం పాలకొండ రోడ్డులోని సత్యసాయి పెద్ద మందిరంలో గురువారం సత్యసాయి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కుట్టు, జర్దోసి, మగ్గం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పొందిన వారికి సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ నెల 21న సత్యసాయి సేవా సంస్థల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. రిమ్స్ అన్నపూర్ణ పథకం అధ్యక్షుడు గంగుల రమణబాబు, సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు సూర రామచంద్రరావు, కమల త్రివేణి, డి.నరసింహమూర్తి కుట్టు యంత్రం అందజేశారు. సత్యసాయి పెద్ద మందిరం కన్వీనర్ కె.మురళీకృష్ణ, సేవాదళ్, ఆధ్యాత్మిక సమన్వయకర్తలు, సత్యసాయి భక్తులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

పడకేసిన పారిశుద్ధ్యంపై అసంతృప్తి

జి.సిగడాం, న్యూస్‌టుడే: పెంట గ్రామంలో పరిసరాలు అధ్వానంగా, చెత్త సంపద కేంద్రం నిర్వహణ సరిగా లేకపోవడంతో జిల్లా డీపీవో కార్యాలయ రిసోర్సు పర్సన్లు కె.రాజేష్, మమోదిన్‌ఖాన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం గ్రామంలో పరిశీలించారు. ఇక్కడున్న పరిస్థితులపై నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు అందిస్తామన్నారు.

వ్యవసాయ కళాశాలలో నేటి నుంచి క్రీడా పోటీలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం సంతసీతారాంపురం పంచాయతీలోని కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాలలో శుక్రవారం నుంచి 15 వరకు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన అంతర్ కళాశాలల క్రీడలు, సాంస్కృతిక సాహిత్య పోటీలు జరుగుతాయని కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డా. బుడుమూరు శ్రీరామమూర్తి తెలిపారు.

దుకాణం తొలగించమన్నారని ఫిర్యాదు

రణస్థలం, న్యూస్‌టుడే: పైడిభీమవరం కూడలిలో సొంత జిరాయితీ స్థలంలో దుకాణం నడుపుకొంటున్న తమను హైవే సిబ్బంది వేధిస్తున్నారని బావిశెట్టి నారాయణప్పుడు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కూడలిలో అందరి దుకాణాలు ఉన్నా.. తమదే తొలగించమంటున్నారన్నారు.

భాషోపాధ్యాయులకు కార్యశాల

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: బోధనలో సృజనాత్మకతను పెంచి విద్యార్థులకు మెరుగైన ఫలితాలు వచ్చేలా మెటీరియల్ తయారు చేయాలని జిల్లా సమన్వయాధికారి వై.యశోదలక్ష్మి అన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం పెద్దపాడు సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకల పాఠశాలలో గురువారం పది, ఇంటర్ భాషోపాధ్యాయులు, అధ్యాపకులకు కార్యశాల నిర్వహించారు.

సాంకేతిక నైపుణ్యాలతో మెరుగైన అవకాశాలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు అకాడమిక్ అంశాలతోపాటు ఉద్యోగాలకు అవసరమయ్యే అదనపు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సెంట్రల్ టూల్ రూమ్ ట్రైనింగ్ సెంటర్(భువనేశ్వర్) రిసోర్స్ పర్సన్ శ్రీ శక్తి పద మహాపాత్ర్ అన్నారు. ఎచ్చెర్ల మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఒక్కరోజు కార్యశాలలో పాల్గొని 3డీ ప్రింటింగ్, ఐవోటీ, రోబోటిక్స్, సీఎన్‌సీ, మాస్టర్ కేం, రివిట్, ఎలక్ట్రికల్ క్యాడ్ వంటి కోర్సులపై శిక్షణ ఇచ్చారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పారిశ్రామిక రంగంపై అవగాహన పెంచుకుని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఆంత్రప్రెన్యూర్‌షిప్ కం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.సూర్యచంద్రరావు, ఎంఎస్ఎంఈ శిక్షకులు సంతోషి పట్నాయక్, లలితాబాయి, రాజు, మనోజ్, దివాకర్, సమన్వయకర్త కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్, ప్రిన్సిపల్ సూర్యచంద్రరావు తదితరులు

అపరిష్కృత బిల్లులు విడుదల చేయండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన పథకంలో జూనియర్ కళాశాలలకు సంబంధించి 6 నెలలుగా వంట కార్మికులకు అపరిష్కృత బిల్లులు విడుదల చేయాలని.. ప్రతి నెల 5 లోగా బిల్లులు, వేతనాలు చెల్లించాలని ఏపీ మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్తర, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి కోరారు. శ్రీకాకుళం నగరంలో డీఈవో ఎ.రవిబాబును గురువారం ఆయన కార్యాలయంలో కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులు చేసి వండి పెట్టిన వంట కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిత్యావసర సరకుల ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సంఘ నాయకురాలు టి.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

డీఈవో రవిబాబుకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథక కార్మికులు

పొందూరు ఈవోగా జగదీశ్వరరావు

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు మేజర్ పంచాయతీ ఈవోగా పొన్నాడ జగదీశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఆబోతులపేటలో భారీ అన్నసమారాధన

జి.సిగడాం,న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం ఆబోతులపేట గ్రామంలో భవానీ దీక్ష భక్తుల ఆధ్వర్యంలో గురువారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు భవానీ మాతకు ప్రత్యేక పూజలు చేపట్టారు.

వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేస్తారా?

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని విమర్శించే స్థాయి వైకాపాకు లేదని తెదేపా నేతలు పీఎంజే బాబు, చౌదరి నారాయణమూర్తి తదితరులు వ్యాఖ్యానించారు. తెదేపా జిల్లా కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఇండిగో అంశంలో వాస్తవాలు తెలుసుకోకుండా కేంద్ర మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రిగా చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. తెదేపా నేతలు అరవల రవీంద్ర, పాంచ్రంకి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీఎంజే బాబు, చౌదరి నారాయణమూర్తి తదితరులు

వరి గడ్డి కాల్చొద్దు

రణస్థలం, న్యూస్‌టుడే : పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చొద్దని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు గురువారం పలు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. భూసారం క్షీణించి, మేలు చేసే సూక్ష్మజీవులు నాశనమవుతాయని, పోషకాలు తగ్గిపోతాయన్నారు. వరి కోసిన తర్వాత నీటితో కుళ్లబెట్టి.. ఆరిన తర్వాత జీరో టిల్లేజీ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేసుకోవాలన్నారు.

రైతులకు అవగాహన కలిగిస్తున్న రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి

సాధారణ జలమే గతి..!

పాఠశాలల్లో మూలకు చేరిన ఆర్వోప్లాంట్లు

ఆమదాలవలస గ్రామీణం, సరుబుజ్జిలి, బూర్జ, న్యూస్‌టుడే

వైకాపా హయాంలోని ఆర్వో ప్లాంట్లు నిర్వహణ కరవై మరమ్మతులకు గురి కావడంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుద్ధ జలం అందడం లేదు. ఇంటి నుంచే నీరు తెచ్చుకుంటున్నారు.

● సంబంధిత ఏజెన్సీ ప్రతి మూడు, ఆరు నెలలకు ఒకసారి నీటిశుద్ధ యంత్రాలను పరిశీలించి, పనితీరును చూడాలి. వారి పర్యవేక్షణ లేకపోవడంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ఆర్వో ప్లాంట్లు మూలకు చేరాయి.

● ఫిల్టర్లు, వాల్స్, పైపులు, ట్యాంకులు మరమ్మతులు చేయడం మరిచారు. దీంతో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు బాగు చేయిస్తున్నారు. మిగతా చోట్ల ఇంటి నుంచి నీళ్ల సీసా తెచ్చుకోవడం లేదంటే కుళాయి నీరు తాగేయడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. శీతాకాలంలో శుద్ధ జలం తాగని పక్షంలో అనారోగ్య పరిస్థితులు దరి చేరే అవకాశాలు ఉన్నాయి. అధికార యంత్రాంగం స్పందించి సమస్య పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

ఆమదాలవలస లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మరమ్మతులకు గురైన ఆర్వో ప్లాంటు

పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు

మండలం	పాఠశాలలు	మంజూరైన	పనిచేస్తున్నవి	పనిచేయనవి
ఆమదాలవలస	99	39	18	21
సరుబుజ్జిలి	53	9	3	6
బూర్జ	60	20	12	8
పొందూరు	70	8	5	3

● ఆర్వోప్లాంట్ల నిర్వహణ బాధ్యత ఏజెన్సీలదే. వారి పట్టించుకోకపోవడంతో అవి మూలకు చేరుతున్నాయి. సమస్య జిల్లా అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లాం. అని ఆమదాలవలస, పొందూరు, బూర్జ ఎంఈవోలు రాములు, బాలరాజు, వాగ్దేవి తెలిపారు.

హిందీ ఉపాధ్యాయుడిపై విచారణ

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సరుబుజ్జిలి మండలంలోని కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు తాడేల రాజారావుపై గురువారం జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎం.విజయకుమారి విచారణ చేపట్టారు. రొట్టవలస గ్రామానికి చెందిన తాడేల రాజారావు కొత్తకోట పాఠశాలలో నాడు-నేడు భాగంగా అందించిన ఫ్లోరింగ్ టైల్స్ మాయం చేశారని కలెక్టర్ ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేయడంతో విజయకుమారి తరగతి గదులను పరిశీలించారు. ఎంఈవోలు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఆరా తీసి లిఖిత పూర్వకంగా వివరాలు సేకరించారు. ఫిర్యాదు దారుడు అందుబాటులో లేకపోవడంతో తదుపరి విచారణ చేపట్టి రాతపూర్వకంగా తీసుకుంటామన్నారు.

విచారిస్తున్న డిప్యూటీ డీఈవో ఎం.విజయకుమారి

ఆధ్యాత్మిక గ్రంథాల అందజేత

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర గ్రంథాలయానికి గురువారం రఘు ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డా. కేవీ సత్యనారాయణ, ఎక్కిరాల వేదవ్యాస్‌లు ఆధ్యాత్మిక గ్రంథాలు అందజేశారు. వెంకటేశ్వర వైభవం, గణేష్ పురాణం, రామాయణం, పరాశరజ్యోతిష భాగాలు, విష్ణు సహస్ర నామ నవనీత వ్యాఖ్యానం, భగవద్గీత, వ్యాససూక్తులు పుస్తకాలు అందజేశారని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వీవీజీఎస్ శంకరరావు తెలిపారు. సహాయ గ్రంథాలయాధికారి పీవీ భాస్కరరాజా, సిబ్బంది వరలక్ష్మి, కల్యాణి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PARUVADA RADHA RANI @ GOLLU RADHA RANI** W/o Paruvada Venugopala Rao Late, D/o Gollu Tirupati Rao, R/o Flat No 104, Saisurya Nivas Near Asirithalli Temple, Arasavelli, Srikakulam Mandalam & District AP, Pin 532001. Change my name from **PARUVADA RADHA RANI** (Old name) to **GOLLU RADHA RANI** (New Name) henceforth I am being called as **GOLLU RADHA RANI** for all purposes.

(c) eenadu

బియ్యం కార్డు పొందండి ఇలా..

చిత్తూరు(మిట్టూరు), న్యూస్టుడే: గతంలో కొత్త బియ్యం కార్డు కావాలన్నా.. పిల్లల పేర్లు చేర్చాలన్నా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ అవస్థలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను తీసుకొచ్చారు. డిజిటల్ సహాయకులకు ఆయా బాధ్యతలు అప్పగించారు.

● జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జులైలో.. జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జనవరిలో కొత్త బియ్యం కార్డులు అందజేయనున్నారు.

కొత్తగా పెళ్లయితే..

పెళ్లైన దంపతులు బియ్యం కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే గతంలో తొలుత ఆ మహిళను తల్లిదండ్రుల కార్డు నుంచి తొలగించి తదుపరి ప్రక్రియ చేపట్టేవారు. ఈ వ్యవధిలో లబ్ధిని కోల్పోయేవారు. ఇకపై అలాంటి ఇబ్బందులు ఉండవు. భార్యాభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాత బియ్యం కార్డు, పెళ్లి ధ్రువీకరణ పత్రం తీసుకుని సచివాలయానికి వెళ్లే ప్రభుత్వ వెబ్సైట్లో మ్యారేజ్ స్ప్లిట్ ఆప్షన్లో నమోదు చేస్తారు. వారికో నంబరు కేటాయించి దాని ఆధారంగా ఈకేవైసీ చేస్తారు. తర్వాత వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. అక్కడి నుంచి అనుమతి పొందగానే కార్డు మంజూరు చేస్తారు.

పిల్లల పేర్లు చేర్చాలంటే..

పిల్లల ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల బియ్యం కార్డు వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దారుల పరిశీలనకు పంపుతారు. వారు అనుమతించగానే కార్డులో పేర్లు చేరుస్తారు. మరిన్ని వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలని డీఎస్వో శంకరన్ తెలిపారు. కార్డుల్లో చిరునామా మార్పులకు అవకాశం ఉందన్నారు.

● అర్హులైన లబ్ధిదారులు గ్రామ, వార్డు సచివాలయాలు, వీఆర్వోలను సంప్రదించాలని డీఎస్వో కోరారు.

ఇసుక మేట.. కన్నీటి కథ

పొలంలో సాగుచేసుకోలేని విధంగా మేట వేసిన ఇసుక..రాళ్లు

ఈ చిత్రం చూడండి.. ఇదేదో బీడు భూమిలా ఉంది కదూ.. పచ్చని పంటలు పండే పొలం అంటే నమ్ముతారా..? కేవీబీ పురం మండలంలోని రాయలచెరువుకు గత నెల 6న గండి పడి ఆ నీరు ఐదు గ్రామాలను ముంచెత్తింది. అరుందతివాడ సమీపంలోని ఓ పొలం మీదుగా నీరు ప్రవహించి ఇసుక మేటలు వేసింది. దీనికి తోడు రాళ్లు చేరాయి. చాలామంది రైతులదీ ఇదే పరిస్థితి. మేటలు తొలగించాలంటే రూ.లక్షలు ఖర్చవుతుందని రైతులు వాపోతున్నారు.

- ఈనాడు, తిరుపతి

వ్యర్థం వేయండి.. రూ.5 పొందండి

తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మరిన్ని రీసైకిల్ యంత్రాలు ఏర్పాటు చేయాలని తితిదే నిర్ణయించింది. సెప్టెంబరులో ప్రయోగాత్మకంగా యాత్రికుల వసతి సముదాయం (పీఏసీ-05)లో ఏర్పాటు చేసిన రెక్లెమ్ డిపాజిట్ రీఫండ్ మిషన్లకు స్పందన రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. భక్తులు టెట్రాప్యాక్, టిన్నుల్లోని పానీయాలు స్వీకరించిన అనంతరం వాటిని ఈ డిపాజిట్ మిషన్లో వేస్తే రూ.5 తిరిగి వస్తుంది. ఈ విషయమై తిరుమలలోని వ్యాపారులు, టెట్రాప్యాక్ డీలర్లు భక్తులకు అవగాహన కల్పించాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదేశించారు. గురువారం శ్రీపద్మావతి అతిథి గృహంలో రెక్లెయిమ్ రీసైకిల్ సంస్థ ప్రతినిధులు కిరణ్, రవి, తితిదే అధికారులతో సమీక్షించారు.

- న్యూస్టుడే, తిరుమల

నక్కలేరు.. దాటలేరు

రామచంద్రాపురం మండలంలోని పీవీపురం సమీపంలోని నక్కలేరు వాగు దాటలేక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. విధిలేని పరిస్థితుల్లో వాగు దాటాలంటే ప్రాణాలు పణంగా పెట్టాల్సి వస్తోందని, 2021లో భారీ వర్షాల సమయంలో గ్రామానికి చెందిన మహిళ కొట్టుకుపోయి నేటికీ ఆమె జాడ దొరకలేదు. వంతెన నిర్మాణం విషయం గతంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్టుడే, రామచంద్రాపురం

బస.. ప్రయాస

అతిథి గృహాల్లో అష్టకష్టాలు

శ్రీకాళహస్తి, న్యూస్టుడే: శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చే యాత్రికుల బస సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గంగాసదన్, కైలాస సదన్లో సరైన వసతులు లేవు. కైలాస సదన్లో వంద గదులుంటే, గంగాసదన్లో 32 గదులు, ఐదు డార్మెటరీలు అందుబాటులో ఉన్నాయి. ఎక్కువ మంది భక్తులు ఈ అతిథి గృహాల్లో బస చేసేందుకు వస్తుంటారు.

గంగాసదన్లో మంచాలపై కనిపించని బెడ్షీట్లు

సమస్యలు ఇవీ..

● గదుల్లో మంచాలపై వేయడానికి బెడ్షీట్లు కొరత ఉంది. అందులోనూ చలికాలం కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ● తాగునీటి ప్లాంట్లు పని చేయడం లేదు. కైలాస సదన్లో ఏర్పాటు చేసినా ఇప్పటి వరకు అనుసంధానం చేయలేదు.
● అతిథి గృహాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. ● ఫోన్ సిగ్నల్స్ రాకపోవడం, వైఫై కనెక్షన్లు ఇవ్వాలని ఉన్నతాధికారి ఆదేశాలిచ్చినా కింది స్థాయి ఉద్యోగులు పట్టించుకోవడం లేదు. ● ఇన్ని గదులకు ఒక్కటే క్యాంటిన్ ఉండటం, వాళ్లు ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూత వేస్తారో తెలియని పరిస్థితి. కాఫీ, టీ, బిస్కెట్లు కావాలంటే సన్నిధివీధికి రావాల్సిందే.
● వర్షం వస్తే గదుల్లో పైకప్పులు కారుతున్నాయి.

వేట ముగిసింది.. వేటు మొదలైంది

ఎస్పీడీసీఎల్లో అక్రమార్కులపై చర్యలు

న్యూస్టుడే, చిత్తూరు (మిట్టూరు),తిరుపతి (నగరం)

ఐదేళ్ల వైకాపా పాలనలో ఏపీఎస్పీడీసీఎల్లో అవినీతి అక్రమాలకు అంతే లేకుండాపోయింది. నాటి జిల్లా పెద్ద మంత్రి 'పెద్దాయన పెద్దిరెడ్డి' అండదండలతో ఇటీవల తొలగించిన సీఎండీ నుంచి ప్రస్తుతం కొనసాగుతున్న ఆ పార్టీకి అంటకాగిన క్షేత్రస్థాయి అధికారుల్లో కొందరు అడ్డగోలుగా వ్యవహరించారని ఆ శాఖ అధికారులే బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. మూడు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన సీఎండీ శివశంకర్ అవినీతి, అక్రమార్కుల భరతం పట్టారు. తొలుతగా డిస్కం పరిధిలో నిర్లక్ష్యం సహా అక్రమాలకు పాల్పడిన 25 మంది అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఎస్పీడీసీఎల్ వర్గాల్లో ప్రకంపనలు రేపింది.

చర్యలెందుకంటే..?

ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న 25 మంది అధికారులు, సిబ్బందిపై సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి గురువారం క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. ఒక ఈఈ, ఐదుగురు డీఈఈలు, 13 మంది ఏఈలు, ఒకరు చొప్పున జూనియర్ ఇంజినీర్, లైన్ ఇన్స్పెక్టర్, జూనియర్ లైన్మెన్, అసిస్టెంట్ లైన్మెన్, మరో ఇద్దరు ఎనర్జీ అసిస్టెంట్లపై చర్యలకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరందరిపై పలు ఆరోపణలు రావడంతో అంతర్గత విచారణ అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

■ తిరుపతిలో విధులు నిర్వర్తిస్తూ వ్యవసాయ సర్వీసుల జారీ, నియంత్రికలు అమర్చడంలో నిబంధనలు అతిక్రమించిన ఏఈ ఉత్తన్నకు ఇంక్రిమెంట్ నిలిపేశారు.
■ తిరుపతిలో గోశాల, నీటి సరఫరా ప్లాంట్లకు విద్యుత్తు సర్వీసులు అనధికారికంగా ఇచ్చిన డీఈఈ డి.వసంతయ్యకు సైతం ఇంక్రిమెంట్ ఆపేశారు.
■ తిరుపతి సర్కిల్లో విధులు నిర్వర్తిస్తూ ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండా ఉన్నత విద్య అభ్యసించిన ఏఈలు రవిచంద్రబాబు, మోహన్రావు, బి.వెంకటరమణ, బాలగున్నయ్యకు షోకాజ్ నోటీసులిచ్చారు.
■ వ్యవసాయ సర్వీసుల జారీలో అవినీతి అక్రమాలపై తిరుపతి సర్కిల్లో పనిచేస్తున్న డీఈఈ శంకరయ్య, ఏఈ మల్లికార్జునకు ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జెస్ అందజేశారు.

అవినీతిపై కదలని దర్యాప్తు..

● నాటి సీఎండీకి అవినీతి అధికారులు వంతపాడి రూ.కోట్లు దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చిత్తూరు జిల్లా పలమనేరు, అన్నమయ్య జిల్లా పీలేరులోని నియంత్రికల మరమ్మతు కేంద్రాల్లో రూ.10 కోట్ల -రూ.12 కోట్ల విలువైన తుప్పుపట్టిన తీగలు, కమ్మీలు మాయమైనట్లు ఏపీటీఎస్ విభాగం నిర్ధారించి నివేదిక సమర్పించినా స్వాహాచేసిన వారిని వదిలేసి కిందిస్థాయి అధికారిపై వేటు వేశారు. దీని దర్యాప్తు గాలికొదిలేశారు.
● వైకాపా పాలనలో నాటి విద్యుత్తు శాఖ మంత్రి సిఫార్సు లేఖలతో నిబంధనలకు విరుద్ధంగా ఉపకేంద్రాల్లో ఒప్పంద పద్ధతిలో 2,100 మందిని నియమించారు. అక్రమ నియామకాల దర్యాప్తు దస్త్రం సైతం నేటికీ ముందుకు కదల్లేదు.
● డిస్కం పరిధిలో గోదాముల్లో నిల్వ ఉన్న రూ.కోట్ల విలువైన తుక్కు(స్క్రాప్)ను రిపీట్ ఆర్డర్ల పేరుతో తమకు అనుకూలమైన గుత్తేదారులకు అప్పగించి రూ.కోట్లు దండుకున్నా దర్యాప్తు పత్తా లేదు.

నిరంతర పర్యవేక్షణతో వైకుంఠ భక్తులకు భద్రత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్టుడే: వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల భద్రత నిరంతరం పర్యవేక్షణతోనే సాధ్యమని ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్వో మురళీకృష్ణ పేర్కొన్నారు. గురువారం శ్రీనివాసమంగాపురం ఆలయం, శ్రీవారి మెట్టు, అలిపిరి పాదాలు, టోల్గేట్ తదితర ప్రాంతాలు పరిశీలించారు. క్యూలైన్ ఎంట్రీ పాయింట్లు, పార్కింగ్ స్థలాలు చూశారు. బందోబస్తు సిబ్బంది నియామకం, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ మార్గదర్శకాలు, అత్యవసర సేవలు, కమ్యూనికేషన్ నెట్వర్క్, కంట్రోల్ రూమ్ మానిటరింగ్ వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకుని.. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించేలా బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నడక దారిలో లైటింగ్, సీసీ కెమెరాలు, డ్రోన్ పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ముక్కోటిలో అతిచిన్న పుష్కరిణి

ఆసియాలోనే అతిపెద్ద పుష్కరిణి కార్వేటినగరంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయం పరిధిలో ఉన్న విషయం తెలిసిందే. అతిచిన్న పుష్కరిణి తిరుపతి నుంచి చంద్రగిరికి వెళ్లే మార్గంలోని ముక్కోటి వద్ద శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉంది. ఇక్కడి పుష్కరిణి మధ్యలో ఉన్న శివయ్య విగ్రహానికి కోనేటి నీటితో అభిషేకం చేసి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. భీమా, కల్యాణి, స్వర్ణముఖి నదుల సంగమం కావడంతో ఈ ప్రాంతానికి ముక్కోటి అని పేరు వచ్చింది. ఉపాలయాలతో పాటు ఈ పుష్కరిణిని నిర్మించారు.

పూర్వం ఇక్కడ అగస్త్యమహాముని ఆశ్రమం ఉండేది. వేంకటేశ్వర స్వామివారు శ్రీపద్మావతిని వివాహం చేసుకున్న అనంతరం ఇక్కడే ఆరు మాసాలు ఉన్నట్లు స్థలపురాణం చెబుతోంది. **- ఈనాడు, తిరుపతి**

కిలకిల.. కళకళ

దొరవారిసత్రం, న్యూస్టుడే: దిత్వా తుపాను, తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలోని చెరువులు నిండుకుండల్లా మారాయి. దీంతో దేశవిదేశాల నుంచి వచ్చిన వలస పక్షులు కడప చెట్లపై గూళ్లు కట్టుకొని గుడ్లు పెట్టి పొదిగి పిల్లలను చేశాయి. పక్షి కూనల కిలకిలలతో ఆ ప్రాంతం సందడిగా మారింది. చెరువులోని చెట్లన్నీ విహంగాలతో నిండిపోయాయి. పక్షులు ప్రస్తుతం పొదిగిన పిల్లల సంఖ్య పది వేల మార్కును దాటడం మరో విశేషం. గురువారం స్థానిక అటవీశాఖ అధికారుల లెక్కల ప్రకారం ఇక్కడ వలస పక్షులసంఖ్యను పరిశీలిస్తే...

ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న తెడ్డు ముక్కు కొంగలు

కడప చెట్లపై పిల్లలతో ఉన్న నత్తగుల్ల కొంగలు

పక్షి పేరు	పెద్ద పక్షులు	పిల్లలు	గూళ్లు
గూడబాతులు	1358	--	664
నత్తగుల్లకొంగలు	3112	614	1228
తెల్లకంకణాయిలు	1656	988	862
చిన్ననీటి కాకులు	1544	536	684
తెడ్డుముక్కు కొంగలు	194	--	76

(శబరికొంగలు 334, ఈలవేసే చిలువ 162, పశువుల కొంగలు 314, గుడ్డికొంగలు 77)

నౌకల మరమ్మతుల కేంద్రంగా దుగరాజపట్నం

▸ సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక

గూడూరు గ్రామీణం, నాయుడుపేట, న్యూస్టుడే: నౌకల మరమ్మతులకు వాకాడు మండలం దుగరాజపట్నం తీర ప్రాంతం కేంద్రం కానుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో భాగంగా ఇక్కడ ఓడరేవు నిర్మించాలని తలపెట్టినా అభ్యంతరాల కారణంగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. మళ్లీ ఈ ప్రాంతాన్ని నౌకల మరమ్మతు, నిల్వల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది.

షిప్ బ్రేకింగ్ భవనాలు నిర్మించనున్న ప్రాంతం

భూసేకరణలో యంత్రాంగం

రాష్ట్రంలో నౌకల మరమ్మతులు, నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ లేదు. కేరళలోని కొచ్చిన్, ముంబయితోపాటు గుజరాత్లో ఉన్న షిప్యార్డులపై ఆధారపడాల్సి వస్తోంది. రాష్ట్రంలో విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మూలపేట, రామయపట్నం, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులు ఉన్నాయి. వీటి ద్వారా ఏటా వందల మిలియన్ టన్నుల సరకు రవాణా జరుగుతోంది. నౌకల మరమ్మతులు, నిర్వహణ కోసం భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఇక్కడ కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఇందులో భాగంగా షిప్ బ్రేకింగ్ యూనిట్ ఏర్పాటుకు భూసేకరణ పనులు జరుగుతున్నాయి

పోర్టు ప్రాక్సిమల్ ప్రాంతంగా

దుగరాజపట్నం సముద్ర తీరం నుంచి 100 కి.మీ దూరంలో ఉన్న ప్రాంతాలను పోర్టు ప్రాక్సిమల్ ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి చేస్తారు. ఈ ప్రాంతంలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు కల్పనకు ఏపీ మారిటోరియం బోర్డు తయారు చేసి కేంద్రానికి పంపారు. దీని సమీపంలో ఉన్న గ్రామాలను పోర్టు ఆధారిత సమగ్ర ఆర్థిక నగరాలుగా అభివృద్ధి చేస్తారు. నౌకల మరమ్మతుల కేంద్రానికి అనుబంధంగా మెరైన్ సెజ్, రోబోటిక్ షిప్ యార్డు మాడ్యులర్ డ్రై డాక్యార్డులు, ఏకోసిస్టమ్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశారు. కేంద్రం కూడా ఆమోదం తెలిపింది.

మారనున్న రూపురేఖలు

ఈ ప్రాంతంలోని వాకాడు, చిట్టమూరు, కోట, నాయుడుపేట మండలాల్లోని గ్రామాలు అభివృద్ధి చెందనున్నాయి. మౌలికవసతులు మెరుగుపడటంతోపాటు స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయి.

మొత్తం పెట్టుబడి: రూ.3 వేల కోట్లు
సేకరిస్తున్న భూములు: 5.028 ఎకరాలు
ఉద్యోగ అవకాశాలు: 10 వేలు

బస్సు రాదు.. వచ్చినా ఆగదు

జిల్లాలోని పలు గ్రామాల నుంచి మండల, నియోజకవర్గ కేంద్రాల్లోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సేవలు అందడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బస్సులు ఆపకపోవడం, సమయపాలన లేకపోవడంతో ఒక్కోసారి తరగతులకు వెళ్లలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. **- న్యూస్టుడే, తిరుపతి(ఆర్టీసీ)**

■ విద్యార్థులకు అందని ఆర్టీసీ సేవలు
■ పాఠశాల, కళాశాల సమయంలో ఎదురుచూపులే

● తిరుపతి- చిత్తూరు మార్గంలోని రాయలచెరువు, కుప్పంబాదూరు, చిట్టత్తూరు గ్రామాల్లో ఉదయం, సాయంత్రం రద్దీ కారణంగా బస్సులు ఆపడం లేదని విద్యార్థులు అంటున్నారు.
● శ్రీకాళహస్తి- పిచ్చాటూరు మార్గంలోని పవనవారికండ్రిగ, తిమ్మసముద్రం, రాగిగుంట, కేవీపురం వరకు ఫుట్బోర్డుపై ప్రయాణం చేయాల్సిందే. ● తిరుపతి- వెంకటగిరి మార్గంలో బస్సుల సమయపాలన లేకపోవడంతో ఏర్పేడు, ఐఐటీ, పల్లంపేట వరకు రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
● ఏర్పేడు మండలంలోని ముసలిపేడు, పాపానాయుడుపేట గ్రామాల నుంచి తిరుపతిలోని కళాశాలలకు చేరుకోవాలంటే విద్యార్థుల పరిస్థితి గగనంగా ఉంది.

వివరాలు ఇలా..

ప్రత్యేక బడి బస్సులు: 22
బస్పాస్లు: 23,438
రోజువారీగా ప్రయాణించే విద్యార్థుల సంఖ్య: సుమారు 20వేలు
బస్పాస్ ద్వారా నెలకు ఆదాయం: రూ.40,94,340

చర్యలు తీసుకుంటాం

విద్యార్థుల సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఉదయం, సాయంత్రం అదనంగా బస్సులు ఏర్పాటు చేస్తాం. సమస్యలు ఉంటే సమీపంలోని డిపోను సంప్రదిస్తే పరిష్కరిస్తాం.
- జగదీష్, జిల్లా ప్రజా రవాణాధికారి

జూపార్కు అభివృద్ధికి రూ.97 లక్షల మంజూరు

తిరుపతి (తితిదే), న్యూస్టుడే: ఎస్వీ జూ పార్కు అభివృద్ధికి రూ.97 లక్షల నిధులివ్వాలంటూ ప్రభుత్వం గురువారం తితిదే ఈవోకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులను జంతువుల ఆహారం, సంరక్షణ, అభివృద్ధి పనులకు వినియోగించనున్నారు.

104FM Tirupati
ఈ FM 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సీఎం పర్యటనకు పటిష్ఠ బందోబస్తు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి పర్యటనకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఈనెల 26 నుంచి జరిగే నాలుగు రోజుల సదస్సులో సీఎం పాల్గొంటారన్నారు. గురువారం వర్సిటీ ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన ప్రముఖులు వచ్చి.. వెళ్లే మార్గాలు, వేదిక పరిసరాలు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని, బారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీలు రవి మనోహర్ ఆచారి, శ్రీనివాసరావు, డీఎస్పీలు భక్తవత్సలం, ప్రసాద్, చంద్రశేఖర్ సీఐ మద్దయ్య ఆచారి, మురళీమోహన్, సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

తితిదే ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

☛ రూ.10 లక్షలు, 320 గ్రాముల బంగారు కాజేత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్టుడే: తితిదే ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ జరిగింది. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. 'పెరుమాళ్లపల్లి పంచాయతీ ఎస్వీనగర్కు చెందిన మురళీమోహన్ తిరుచానూరు అమ్మవారి ఆలయంలో దఫేదార్గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన విధులకు వెళ్లగా భార్య జ్యోతి అదేరోజు రాత్రి బెంగళూరులోని బంధువుల నిశ్చితార్థ వేడుకలకు వెళ్లారు. ఆ సమయంలో బీరువా తాళం హ్యాంగర్కు తగిలించి ఇంటి బీగాలు సమీపంలో నివసిస్తున్న అన్న భార్య రాణెమ్మకు ఇచ్చి వెళ్లారు. మరుసటి రోజు మధ్యాహ్నం రాణెమ్మ ఇంటికి రాగా దొంగతనం జరిగిన విషయం వెలుగుచూసింది. సమాచారం అందుకున్న సీఐ చిన్నగోవిందు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇంటి వెనుక.. పైభాగం నుంచి గుర్తుతెలియని వ్యక్తులు లోపలకు ప్రవేశించినట్లు గుర్తించారు. చోరీకి పాల్పడిన అనంతరం ప్రధాన ద్వారం పగులగొట్టి వెళ్లినట్లు తెలుసుకున్నారు. బీరువాలో ఉన్న రూ.10 లక్షల నగదు, 320 గ్రాముల బంగారం చోరీకి గురైనట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఏర్పేడు ఎంపీపీగా ఆదిలక్ష్మి ఏకగ్రీవం

ఏర్పేడు, న్యూస్టుడే: ఏర్పేడు ఎంపీపీగా పంగూరు ప్రాదేశిక సభ్యురాలు ఆదిలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైకాపా పాలనలో ఎన్నికైన ఎంపీపీ గీత కూటమి ప్రభుత్వంలో రాజీనామా చేశారు. గతంలో వైకాపా మొత్తం 16 ప్రాదేశిక స్థానాలకు అన్నింటినీ ఏకగ్రీవం చేసుకుంది. ఇందులో ఒకరు మృతి చెందగా.. మరొకరు రాజీనామా చేయడంతో ప్రస్తుతం 14 మంది సభ్యులు ఉన్నారు. ఈ పదవి ఎస్టీకి రిజర్వు కావడంతో.. ఆ వర్గం నుంచి వైకాపాకు చెందిన ఆదిలక్ష్మి ఒక్కరే ఉండటంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి ఆధ్వర్యంలో హాజరైన అందరూ తెదేపా తీర్థం పుచ్చుకున్నారు.

ఆదిలక్ష్మికి నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ తదితరులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

మరీ ఇంత దారిద్ర్యమా!

తడ నుంచి శ్రీకాళహస్తి వెళ్లే ర.భ.శాఖ పరిధిలోని తారురోడ్డుపై తుపాన్లకు పలుచోట్ల గుంతలు పడ్డాయి. ఈ మార్గంలో రాకపోకలకు ప్రయాణికులు హడలిపోతున్నారు. ద్విచక్ర వాహనదారులైతే గుంతలను తప్పించేందుకు రోడ్డు దింపి నడుపుతున్నారు. రహదారి అంచులు సైతం కోతకు గురవడంతో పట్టుతప్పి బోల్తా పడుతున్నారు. -న్యూస్‌టుడే, తడ

పంచాయతీల్లో పెనుమార్పులు

❖ పీడీవోలుగా ఇక కార్యదర్శులు

❖ క్లస్టర్ విధానం రద్దు

నాయుడుపేట, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో పాలనా వ్యవహారాలు గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలో పెనుమార్పులు చేయనుంది. ఇప్పటి వరకు ఉన్న క్లస్టర్ విధానం రద్దు చేసి స్వతంత్ర పాలనా యూనిట్లుగా ప్రకటించనున్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇక పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీవో)గా మారనున్నారు.

జీలపాటూరు గ్రామ సచివాలయం

ఎన్నికల నాటికి పూర్తి చేయాలని

రూర్బన్ పంచాయతీల్లో మెరుగైన పాలన అందించే దిశగా జూనియర్, సీనియర్ సహాయకులు, బిల్ కలెక్టర్లను నియమించనున్నారు. ప్రతి పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక, వీధి దీపాలు, ఇంజినీరింగ్, ఆదాయం విభాగాల్లో సిబ్బందిని నియమించనున్నారు. డిజిటల్ సహాయకులను ఏర్పాటు చేసి ప్రతి పంచాయతీలో ఐటీ విభాగం రూపకల్పన చేయనున్నారు. గ్రేడ్-1 కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీవో హోదా కల్పించనున్నారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్చనున్నారు. ఇప్పటికే మండల స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు, జీఎస్‌డబ్ల్యూఎస్‌వోలను నియమించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ అధికారులు మార్పులు చేర్పులపై కసరత్తు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల నాటికి ప్రక్రియ పూర్తి చేయనున్నారు.

ఎందుకంటే..

పంచాయతీల పాలనా వ్యవహారాలపై అధికారుల పర్యవేక్షణ సరిగా ఉండటం లేదు. రెండు మూడు పంచాయతీలకు ఒక కార్యదర్శి ఉంటున్నారు. చివరికి పంచాయతీ సమావేశాలు, గ్రామసభలు కూడా సకాలంలో జరపలేకున్నారు. స్థానిక ఆదాయ వనరులను సద్వినియోగం చేసుకోలేకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధులు పక్కదారి పడుతున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేసే విధంగా ఇటీవల జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రస్తుతం ఉన్న క్లస్టర్ విధానం రద్దు చేసి పంచాయతీ జనాభా, ఆదాయ వనరుల ఆధారంగా నాలుగు గ్రేడ్లుగా వర్గీకరణ చేయనున్నారు. పట్టణ తరహాలో అధిక జనాభా ఉన్న పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా, మిగతా వాటిని జనాభాను బట్టి గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3గా విభజించనున్నారు.

జిల్లాలోని పంచాయతీలు	స్పెషల్ గ్రేడ్	మొదటి గ్రేడ్	ద్వితీయ గ్రేడ్	తృతీయ గ్రేడ్
774	15	49	145	565

శ్రీసిటీ ఫేజ్-2 భూసేకరణ వేగవంతం చేయాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: శ్రీసిటీ ఫేజ్-2కు సంబంధించిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. కోర్టు కేసులు, వెబ్‌ల్యాండ్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. శిక్షణ కలెక్టర్ రఘువాన్షీ, ఆర్డీవో కిరణ్మయి, శ్రీసిటీ జీఎం భగవాన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్‌భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చరవాణులతో కలెక్టర్ డా.వెంకటేశ్వర్, డీఆర్వో నరసింహులు, వసంతబాయి, అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణుల అందజేత

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలకు మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా అందజేసిన శాంసంగ్ 5జీ మొబైల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడుతాయని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కో-ఆర్డినేటర్లకు వాటిని అందజేశారు. ఒక్కో ఫోన్ రూ.14 వేలు చొప్పున రూ.3.64 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి వసంతబాయి, డీఆర్వో నరసింహులు, నోడల్ అధికారిణి వాసంతి, సీడీపీవో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియామకం

రెడ్డివారి గురవారెడ్డి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా రెడ్డివారి గురవారెడ్డిని నియమిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన రెడ్డివారి గురవారెడ్డి ప్రస్తుతం తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి హోదాలో కొనసాగుతున్నారు. గురవారెడ్డి నియామకం పట్ల పలువురు తెదేపా నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) 25వ రాష్ట్ర మహాసభలు నగరంలోని కచ్చపి ఆడిటోరియంలో శుక్రవారం నుంచి మూడురోజుల పాటు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. స్థానిక ఎస్వీ ఆర్ట్స్ కళాశాల నుంచి ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభం కానుంది. నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో బహిరంగ సభ జరగనుంది. జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు ఆదర్శ్ ఎం.సాజి, శ్రీజన్ భట్టాచార్య హాజరుకానున్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే : తిరుపతి కోర్టు విధులను శుక్రవారం బహిష్కరిస్తూ తీర్మానం చేసినట్లు తిరుపతి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గొట్టి గజేంద్ర, ప్రధాన కార్యదర్శి వి.విద్యానాథరెడ్డి గురువారం తెలిపారు. హిందూపురంలో న్యాయవాదిపై సీఐ దురుసు ప్రవర్తనని ఖండిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని, కేసులు వాయిదా వేయాల్సిందిగా న్యాయమూర్తులను కోరారు.

సేవలు ప్రారంభిస్తున్న సత్యనారాయణరాజు, సీవీఎస్‌వో మురళీకృష్ణ

అలిపిరిలో తనిఖీలకు కెనరా బ్యాంకు చేయూత

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అలిపిరిలో రెండు నూతన లగేజీ తనిఖీ కేంద్రాలకు సామగ్రిని వితరణ చేసినట్లు కెనరాబ్యాంక్ బ్యాంకు ఎండీ, సీఈవో కె.సత్యనారాయణరాజు పేర్కొన్నారు. గురువారం తితిదే ఏవీఎస్వో మురళీకృష్ణతో కలిసి వాటిని ప్రారంభించారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు నూతన తనిఖీ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రవీందర్ కుమార్, రీజనల్ హెడ్ రామమోహన్, డివిజినల్ మేనేజర్ సువర్ణ కృష్ణ, తిరుమల శాఖ మేనేజర్ జయసింహ పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బ్రహ్మోత్సవ పనులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్రవరిలో నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచించారు. ముక్కంటి ఆలయ పరిపాలన భవనంలోని సమావేశపు హాలులో గురువారం ధర్మకర్తల మండలి సమావేశాన్ని ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఆలయ ఈవో బాపిరెడ్డిల సమక్షంలో నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రూ.6 కోట్లు బడ్జెట్‌తో ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటన్నింటికి ట్రస్టుబోర్డు ఆమోదం తెలిపింది.

బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

సమస్యలపై సభ్యుల డిమాండ్

ట్రస్టుబోర్డు సమావేశంలో పలువురు సభ్యులు పలు అంశాలకు సంబంధించి ప్రశ్నలను మండలి సమావేశం దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిసింది. ప్రధానంగా వైకాపా హయాంలో ధర్మకర్తల మండలి అనుమతి లేకుండా ఛైర్మన్ ఇష్టానుసారం ఆలయ నిధులు వ్యయం చేయడంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆలయంలో అనధికారిక సిఫార్సులు, అడ్డదారి దర్శనాలతో ఆలయ పవిత్రకు విఘాతం కలుగుతోందని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం.

చర్చకు వచ్చిన అంశాల్లో కొన్ని..

❖ రూ.39 లక్షలతో విద్యుద్దీపాలంకరణలు, రూ.27 లక్షలతో సాంస్కృతిక వేదిక ఏర్పాటు, రూ.19.50 లక్షలతో తాత్కాలిక సౌండ్ సిస్టమ్స్, జనరేటర్ల ఏర్పాటు, రూ.15.75 లక్షలతో కార్మికులకు యంత్రాలు, సామగ్రి అందజేత తదితర బ్రహ్మోత్సవ ఏర్పాట్ల అంశాలకు ఆమోదం తెలిపారు. ❖ రూ.18 లక్షల వ్యయంతో రథం షెడ్డు, ఊరేగింపునకు వినియోగించే బండ్లు, రథాల మరమ్మతులు, తెప్పోత్సవ నిర్వహణ తదితర అంశాలను ఆమోదించారు. ❖ బ్రహ్మోత్సవాల బ్యానర్లు, హోర్డింగ్‌ల ఏర్పాటుకు రూ.10 లక్షల వ్యయానికి ఆమోదం. ❖ రూ.37 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆర్జిత సేవా కౌంటర్లను అందుబాటులోకి తీసుకురావడం. ❖ శివరాత్రి రోజు పుష్పాలు, పండ్లతో పాటు విద్యుద్దీపాలంకరణ, ప్రత్యేక అలంకరణలకు ఈ-టెండర్లు పిలవడం. ❖ లోబావిలో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్డు ఏర్పాటుకు అనుమతి ఇస్తూ మండలి తీర్మానం చేసింది. దర్శనం పూర్తయిన భక్తులకు ఆలయం తరఫున కుంకుమ, విభూదిలను అందించేందుకు సభ్యులు ఆమోదించారు. సమావేశంలో ట్రస్టుబోర్డు సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఎస్వీయూ స్టోర్స్ కమిటీ గడువు పొడిగింపు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ ఉద్యోగుల సహకార స్టోర్స్‌కు గతంలో నియమించిన ముగ్గురు నిర్వహణ కమిటీ సభ్యుల పదవీ కాలాన్ని వచ్చే ఏడాది జూన్ 7 వరకు పొడిగిస్తూ సహకారశాఖ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మూడు మాసాలకు కమిటీని పొడిగించడంపై ఉద్యోగుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఏడేళ్లపాటు అడహాక్ కమిటీ పాలన కొనసాగింది. నిధులు దుర్వినియోగం అయినట్లు విజిలెన్స్ నివేదికలు రూపొందించింది. ప్రస్తుత ప్రభుత్వంలోనూ ఎన్నికలు ఆలస్యం చేస్తుండటాన్ని వారు తప్పుబడుతున్నారు. గతనెల 30న ఎన్నికలు నిర్వహించాలంటూ బోధనేతర సిబ్బంది సంఘం ప్రతినిధులు జిల్లా సహకార శాఖ అధికారికి ఓ వినతిపత్రాన్ని సమర్పించారు. రానున్న రెండు మాసాల వ్యవధిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

పరిశోధనలతోనే ప్రగతి

సైన్స్ విభాగం ఆచార్యులతో వీసీ ఆచార్య నరసింగరావు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ వినూత్న సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనాంశాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తన శాయశక్తులా కృషి చేస్తున్నానని వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావు పేర్కొన్నారు. గురువారం రసాయనశాస్త్రం విభాగంలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. తనకు తొలినుంచి ఇష్టమైన అంశం రసాయన శాస్త్రమని, ఇందులోనే అనేక పరిశోధనలు చేసి దేశ, అంతర్జాతీయ స్థాయిలో అనేక నివేదికలు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు దేశం గర్వించదగ్గ స్థాయిలో ఎదగాలని, అందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తగిన సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పద్మావతి, హెచ్‌వోడీ పద్మజ, సీనియర్ ప్రొఫెసర్లు యుగంధర్‌రెడ్డి, సుబ్బానాయుడు, దామోదరం తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలో ఈ ఏడాది మేలో నిర్వహించిన డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేశారు. వివరాలను ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చని ఆ విభాగం పేర్కొంది.

టెట్‌కు 722 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు గురువారం రెండోరోజు టెట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు కేంద్రాల్లో మొత్తం 333 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 302 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం ఐదు కేంద్రాల్లో 470 మందికిగాను 420 మంది హాజరయ్యారు.

గంగమ్మ గుడి ఆదాయం రూ.30 లక్షలు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: శ్రీతాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో భక్తులు అమ్మవారికి శాశ్వత హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. 83 రోజులకు రూ.30,00,346 నగదు, విదేశీ కరెన్సీని సమర్పించారు.

గోడు విని.. గూడు నిలబెట్టి

⏭ రూ.85.06 కోట్ల బకాయిల చెల్లింపునకు కసరత్తు

⏭ వైకాపా హయాంలో కక్షపూరితంగా నిలిపేసిన వైనం

వి.కోట మండలం పాపేపల్లిలో లబ్ధిదారుడి ఇంటి వద్ద గృహ నిర్మాణ శాఖ సిబ్బంది

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక నాటి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్ధాంతరంగా నిలిపేసింది. చివరకు పేదల గృహ నిర్మాణాలపైనా తన ప్రతాపం చూపింది. అప్పట్లో మంజూరైన ఇళ్లకు బిల్లులు చెల్లించకుండా కక్ష తీర్చుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ పథకంపై దృష్టి సారించింది. ప్రస్తుతం వాటికి బిల్లులు చెల్లించేందుకు కసరత్తు జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పంలో ఇటీవల మరోదఫా సర్వే చేశారు. తొలుత వీరికి బిల్లులు మంజూరు కానున్నాయి.

51,827 మందికి లబ్ధి

ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో బిల్లులు రాని లబ్ధిదారులకు ఆ మొత్తం వచ్చేలా చర్యలు చేపట్టారు. అప్పట్లో ఒక్కో ఇంటికి రూ.2 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.2.50 లక్షలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. 2019లో తెలుగుదేశం అధికారం కోల్పోయే నాటికి తిరుపతి జిల్లాలో 23,484 గృహ నిర్మాణాలకు రూ.39.06 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. చిత్తూరులో 28,343 ఇళ్లకు రూ.46 కోట్లు రావాలి. మొత్తంగా 51,827 మందికి రూ.85.06 కోట్లు చెల్లించాలి.

యాప్‌లో నమోదు..

గతేడాది ఆయా గృహాల వద్దకు వెళ్లి ప్రస్తుత స్థితిని తెలిపేలా యాప్‌లో వివరాలు నమోదు చేశారు. ఒకవేళ బిల్లు రాకున్నా పేదలే సొంతంగా డబ్బు ఖర్చు పెట్టుకుని పూర్తి చేయించుకుని ఉంటే ఆ వివరాలు కూడా పొందుపరిచారు. 2019 నాటికి గృహ నిర్మాణ స్థితి, ఇప్పుడు పూర్తయిన ఇంటి ఫొటోను అప్‌లోడ్ చేశారు. సర్కార్ నుంచి రావాల్సిన మిగతా మొత్తాన్ని పేదల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇప్పటికీ పూర్తి కాని లబ్ధిదారుల ఖాతాలు క్రియాశీలకంగా ఉన్నాయా? లేదా? అని తెలుసుకోవడానికి తొలుత వారి ఖాతాల్లో ఒక్క రూపాయి జమ చేయనున్నారు. ఎలాంటి ఇబ్బంది లేదనుకుంటే మిగతా మొత్తం విడుదల చేయనున్నారు. రెండు- మూడు నెలల్లో నగదును గృహ నిర్మాణదారులకు చెల్లించాలని కసరత్తు చేస్తున్నారు.

జిల్లాలో బిల్లులు రావాల్సిన ఇళ్లు 23,484 బకాయిలు రూ.39.06 కోట్లు

14న బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ (సీడీసీఏ) ఆధ్వర్యంలో అండర్- 12 బాలుర క్రికెట్ జట్టు ఎంపికలు ఈనెల 14న నిర్వహించనున్నట్లు సీడీసీఏ కార్యదర్శి మందపాటి సతీష్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. మదనపల్లె డివిజన్‌కు పీలేరులో తిరుపతి డివిజన్‌కు మంగళం రోడ్డులోని కజారియా టైల్స్ ఎదుట ఉన్న సీవీ క్రికెట్ అకాడమీలో చిత్తూరు డివిజన్‌కు అక్కడి పోలీస్ గ్రౌండ్‌లో ఎంపికలు జరుగుతాయని, వివరాలకు 88861 85559, 90002 14966లో సంప్రదించాలన్నారు.

జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: రాజస్థాన్‌లో ఈనెల 19 నుంచి 23 వరకు జరగనున్న జాతీయ బ్లైండ్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలకు శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పి.యశ్వంత్ రెడ్డి, బి.అంజి, ఎం.అంజి, వి.నవీన్, ఎ.జీవన్‌బాబును కళాశాల ప్రిన్సిపల్ సి.ప్రకాష్‌బాబు గురువారం అభినందించారు. ప్రతి సవాలును అవకాశంగా మార్చుకుని జాతీయస్థాయిలో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

JOBS

ఉద్యోగ అవకాశం వాటర్ ప్రూఫింగ్ వర్క్‌చేయుటకు అభ్యర్థులు కావలెను. అనుభవం అవసరం లేదు. ట్రైనింగ్ ఇవ్వబడును. ఫ్రీ వసతి, రూమ్. జీతం: 12,000/- తిరుపతి ✆ 9866440565.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

Wanted for Primary Teachers and Marketing PRO's. Attractive Salary, Immediate Contact ✆ 7731809480.

తిరుపతిలో గవర్నమెంట్ సెక్టార్‌లో నడుపు ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ వర్క్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. Con: 95421 94369.

వార్డెన్ (మేల్) వాచ్‌మెన్, ఆయాలు వెంటనే కావలెను. మాతృశ్రీ హైస్కూల్, తిరుపతి. రైల్వేకాలనీ. ✆ 94407 29853.

గాయత్రి హాస్పిటల్స్ నందు పని చేయుటకు స్వీపర్లు మరియు ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి కావలెను. D.No: 484 & 485 వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యూవెలరీ ప్రక్కన, తిరుపతి ✆ 0877- 2253714, 2228082, 78422 89558.

EENADU THE WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చలిమంట.. ప్రాణం తీసింది

మంటల్లో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలి మృతి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: చలి.. యుక్త వయసు వారికే ప్రస్తుతం వణుకు పుట్టిస్తోంది.. పైగా ఆమెది వృద్ధాప్యం.. కర్ర పుల్లలను, వ్యర్థాలను చలిమంటగా వేసి నులక మంచంపై నిద్రకు ఉపక్రమించింది. ఆ చలిమంటే తన పాలిట మృత్యువు అవుతుందని ఊహించలేకపోయింది. ప్రమాదవశాత్తు మంట అంటుకొని తీవ్రంగా గాయ పడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన తొట్టంబేడు మండలం చిన్నకనపర్తి ఎస్సీ కాలనీలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కాలనీకి చెందిన వృద్ధురాలు నాగమ్మ(65) కూలి పనులకు వెళుతూ జీవిస్తోంది. ఇమె భర్త కొన్నాళ్ల క్రితం మృతి చెందగా.. ప్రస్తుతం ఒంటరిగా ఉంటోంది. బుధవారం రాత్రి చలిమంట దుప్పటికి అంటుకొని గాయపడింది. శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో నిందితుడికి జీవితఖైదు

సూళ్లూరుపేట, నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడు రాగల వెంకట రమణయ్య(54)కు నెల్లూరు జిల్లా పోక్సో కోర్టు గురువారం జీవిత ఖైదు, రూ.61,500 జరిమానా విధించింది. సూళ్లూరుపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(14)ను 2021లో నిందితుడు బెదిరించి లైంగిక దాడికి పాల్పడి గర్భిణిని చేశాడు.

తిరుమలలో యువకుడి హల్‌చల్

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో ఓ యువకుడు తనకు తానుగా చేతిని గాయపర్చుకుని హల్చల్ చేసిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. తిరుమల టూటౌన్ సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం నల్గొండకు చెందిన గోగుల శ్రీనివాస్(20) తండ్రి నగేష్ రెండు దశాబ్దాల కిందట భవన నిర్మాణ పనుల నిమిత్తం ఇక్కడకు వచ్చారు. రేణిగుంటలో ఉంటూ తిరుమలకు వచ్చి వెళ్లేవారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ తిరుమలలో ఉంటూ సమస్యలు సృష్టిస్తుండటంతో ఏడాది కిందట కిందకు పంపారు. గురువారం మరోసారి తిరుమలకు చేరుకున్నాడు. తన ప్రేమ విఫలమైందంటూ స్థానిక డీఎన్‌బీ రోడ్డులో తనను తాను బ్లేడ్‌తో గాయపరుచుకున్నాడు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు, తితిదే భద్రతా సిబ్బంది అతడిని ఆసుపత్రికి తరలించారు. ఎవరైనా తిరుమల పవిత్రతకు భంగం కలిగించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. రౌడీషీట్ ఓపెన్ చేయడంతోపాటు అతని కుటుంబాన్ని తిరుమలకు రాకుండా బహిష్కరిస్తూ ఆదేశాలు జారీచేశారు.

టిడ్కో ఇళ్లు.. శిథిల ఆనవాళ్లు

శ్రీకాళహస్తి నుంచి కేవీబీపురం వెళ్లే మార్గం పిచ్చాటూరు రోడ్డులో ఉన్న టిడ్కో ఇళ్లు పిచ్చిమొక్కల మధ్య దర్శనమిస్తున్నాయి. ఇక్కడ ఉన్న రహదారి గుంతలమయమై ఉండటంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి టిడ్కో ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచి.. రహదారి మరమ్మతు పనులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. -ఈనాడు, తిరుపతి

'శ్రీవారి ప్రతిష్ఠ దెబ్బతినేలా విమర్శలు'

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: హైందవ ధర్మానికి తూట్లు పొడుస్తున్నామన్న విచక్షణ మరచి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నిర్వీర్యం చేస్తున్నామన్న భ్రమలోపడి చంద్రబాబు ప్రభుత్వం పనికట్టుకుని శ్రీవారి ప్రతిష్ఠ దెబ్బతినేలా తితిదే వేదికగా ఆరోపణలు చేస్తోందని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. తిరుపతిలో గురువారం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఏడాదిన్నర కాలంగా చేసిన ఆరోపణలేవీ నిరూపించలేకపోయారని, చేస్తున్న తప్పులు సరిదిద్దుకోవాల్సిందిపోయి వైకాపా పాలనలోనే అన్నీ జరిగాయని కల్తీ నెయ్యి, భక్తుల తొక్కిసలాట, పరకామణి దొంగతనం, పట్టు శాలువాల కొనుగోళ్లలో అక్రమాలను తనపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తన వెనుక ఓన్యాయాధికారి ఉన్నాడని బి.ఆర్.నాయుడుతోపాటు వర్లరామయ్య ఆరోపణలు చేస్తున్నారని, అయితే వారికి ధైర్యం ఉంటే ఆయన పేరేమిటో బయటకు చెప్పాలని సవాల్ విసిరారు. ఛైర్మన్ గుడిలో ఉన్నప్పుడు వీవీఐపీలు దయచేసి దర్శనానికి వెళ్లొద్దంటూ తీవ్ర విమర్శలు చేశారు.

పాకాల హెచ్‌ఎం, ఉపాధ్యాయుడికి తాఖీదులు

పాకాల, న్యూస్‌టుడే: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం పాఠశాల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. పదోతరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించడంలో నిర్లక్ష్యం, మధ్యాహ్న భోజన రికార్డులు సక్రమంగా లేకపోవడం, ఉపాధ్యాయుల హాజరు పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతోపాటు ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు చేయకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతికి హాజరయ్యే 130 మంది విద్యార్థుల వివరాలు వెల్లడించలేకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. గణితంలో అత్యధిక శాతం విద్యార్థులు వెనకబడి ఉండటంతో హెచ్‌ఎంతోపాటు గణిత ఉపాధ్యాయునికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అన్ని పాఠశాలల్లోనూ పదోతరగతి విద్యార్థులకు సంబంధించి వందరోజుల కార్యాచరణ ప్రణాళికలు అమలుచేసి పరీక్షలకు వారిని సన్నద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

కన్నీటి నిరీక్షణ..

మదనపల్లి పోలీసుస్టేషన్ ఎదుట నిరీక్షిస్తున్న నరసింహులు భార్యా పిల్లలు

చంద్రగిరి, మదనపల్లె (నేరవార్తలు) న్యూస్‌టుడే: ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసి పాతిపెట్టి నెలలు గడుస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మదనపల్లె మండలం రామాపురానికి చెందిన నరసింహులు(35) అక్టోబరు 27న కనిపించకుండాపోయాడు. ఎక్కడో కూలి పనులకు వెళ్లి ఉంటాడని అనుకున్న భర్త నెలరోజులకు పైగా ఇంటికి రాకపోవడంతో తన భర్త నరసింహులు ఆచూకీ తెలపాలని.. భార్య విజయలక్ష్మి ముగ్గురు పిల్లలు, గ్రామస్థులతో కలిసి నవంబరు 20న పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులకు డైరీలో ఎంట్రీ పెట్టడానికే రోజుల వ్యవధి పట్టింది. వ్యక్తి అదృశ్యమైనట్టు డిసెంబరు 3న మదనపల్లె పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతలో చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురం సమీపంలో ఓ వ్యక్తిని హత్యచేసి మామిడితోటలో పాతిపెట్టారన్న వివరాలు బుధవారం సామాజిక మాధ్యమాల్లో వెలుగులోకి వచ్చాయి. అయినా.. మృతదేహాన్ని వెలికితీయడం, ఫోరెన్సిక్ పరిశీలన, దర్యాప్తు వేగవంతం, ఏ విషయం మీదా పోలీసుల నుంచి స్పందన లేకపోవడం ఆ కుటుంబాన్ని, బంధువులను, పల్లెప్రజలను మరింత మానసికంగా గాయపరచింది. పోలీసుల నిర్లక్ష్యంపై విమర్శలు వ్యక్తమయ్యాయి.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

విద్యార్థులకు అవగాహన.. యర్రావారిపాలెం: శిరస్త్రాణంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎస్సై లోకేష్ తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ సరళ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు.. తిరుపతి (నగరం): నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ గంగాధర్‌రెడ్డి తెలిపారు. కేబీ లేఔట్, సింగాలగుంట, మంచాలవీధి, అనంతవీది, విజయలక్ష్మీవీధి, తాతయ్యగుంట, ఇందిరానగర్, సాయిరాంవీధి తదితర ప్రాంతాల్లో సరఫరాను నిలిపివేయనున్నారు.

IN THE COURT OF THE HONOURABLE III ADDITIONAL CIVIL JUDGE, (JUNIOR DIVISION): TIRUPATI

O.S NO:1124/2023

Between
CANARA BANK, KARAKAMBADI branch, Renigunta Town and Mandal, Tirupati District Andhra Pradesh rep by its Branch Manager, Karakambadi,. ... PLAINTIFF
And.
(1) Sri K.VENKATESH, S/o Sri K.Venkataramaiah,
(2) Sri K.VENKATRAMAIAH, S/o Sri K.Chinna Venkata Subbaiah, ... DEFENDANTS

SUIT SUMMONS TO THE DEFENDANTS

To
(1) Sri K.VENKATESH, S/o Sri K.Venkataramaiah, Hindu, aged about 23 years, residing at House No: 4-4-1042, Nehru Nagar, Near Annamaiah School TIRUPATI Town and Mandal and District
(2) Sri K.VENKATRAMAIAH, S/o Sri K.Chinna Venkata Subbaiah, Working as Vigilance constable with Emp No: 21438 O/o Chief Vigilance officer, Tirumala Tirupati Devasthanams, Tirupati and residing at House No: 4-4-1042, Nehru Nagar, Near Annamaiah School, TIRUPATI
Sirs

Please take notice that the above suit filed against you for recovery of loan amount of Rs. 6,68,663/- and interest and costs thereon due from you and the said suit is posted to 16-12-2025 for your appearance. If you got any objections in the above suit you can appear either in person or through an advocate on 16-12-2025 at about 10-30 AM., before the above named court and file objections if any. Failing which the matter will be decided expartee in your absence

By order of the Court
Date of Hearing : 16-12-2025
PREM KUMAR KARANAM, ADVOCATE, HOUSE NO: 6-7-605, SRIPURAM COLONY, KT ROAD, TIRUPATI TOWN AND DISTRICT

భక్తుడికి ఐఫోన్ అప్పగింత

తిరుమల: తితిదే ఛైర్మన్ కార్యాలయంలో ఓ భక్తుడు పోగొట్టుకున్న ఐఫోన్‌ను సిబ్బంది తిరిగి అప్పగించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఒంగోలుకు చెందిన కామిని చైతన్య తన ఐఫోన్‌ను స్థానిక సన్నిధానం విశ్రాంతి భవనం బ్లాక్ నెం. 4 వద్ద మరిచిపోయి వెళ్లిపోయాడు. సిబ్బంది ఫోన్‌ను గుర్తించి భద్రపరిచారు. అనంతరం భక్తుడు సంప్రదించగా అతడికి అప్పగించారు. సిబ్బందికి భక్తుడు ధన్యవాదాలు తెలిపారు.

కళ తప్పిన కలల కొలను

- ప్రారంభించిన మరుసటిరోజే మూత
- ఆర్నెల్లుగా పట్టించుకోని నగరపాలక అధికారులు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతిలో పలు స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు వృథాగా మారాయి. వినాయకసాగర్‌లో నిర్మించిన అత్యాధునిక ఈత కొలనును జులై 15న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, కమిషనర్ ఎన్.మౌర్య చేతుల మీదుగా ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. ఆ మరుసటి రోజు గేటుకు వేసిన తాళాలు ఇప్పటివరకు తెరుచుకోలేదు. * స్మార్ట్ సిటీ నిధులు రూ.3.30 కోట్లు వెచ్చించి అత్యాధునిక సౌకర్యాలతో చిన్నపిల్లలు, పెద్దలకు వేరువేరుగా ఈత కోసం కొలనులు నిర్మించారు. 25*21 మీటర్ల విస్తీర్ణం, 6-15 అడుగుల లోతుతో అధునాతన ఫిల్టరేషన్ సౌకర్యంతో నిర్మించినా గాలికి వదిలేయడం విమర్శలకు తావిస్తోంది.

వినాయకసాగర్‌లో మూతబడిన స్విమ్మింగ్ పూల్

ఆసక్తి కనబరచని గుత్తేదారులు

స్విమ్మింగ్‌పూల్‌ను నగరపాలక సంస్థ నిర్వహించడం కష్టమని భావించిన అధికారులు ప్రైవేటు వ్యక్తులకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. ఇప్పటికే రెండుసార్లు టెండర్లు ఆహ్వానించగా గుత్తేదారులు ఆసక్తి కనబరచలేదు. నెలకు రూ.లక్ష నగరపాలక సంస్థకు చెల్లించడంతోపాటు వారానికి రెండు పర్యాయాలు శుభ్రం చేసుకోవడం, స్విమ్మర్లను, శిక్షకులను, ఇతర సౌకర్యాలు గుత్తేదారే సమకూర్చుకోవాలన్న నిబంధన విధించడంతో ఆసక్తి కనబరచలేదని తెలుస్తోంది. పూల్ డిజైన్ సైతం అన్నివర్గాల ఈతగాళ్లకు అనుకూలంగా లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈతలో సాధనతోపాటు ఆరోగ్య సంరక్షణకు నగరవాసులు, యువత, చిన్నారులు పెద్దఎత్తున ఆసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు సమీక్షించి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

పబ్లిక్ నోటీసు

మదనపల్లి టౌన్, యస్.బి.ఐ కాలనీ నందు కాపురం ఉండు గుండ్లూరు ఈశ్వనందన్‌రెడ్డి, తండ్రి మోహన్‌రెడ్డి, మైనర్ అయినందున అతని తల్లి మరియు సంరక్షకురాలైన లింగాల స్నేహ రెడ్డి తరపున యావన్మందికి తెలియజేయడమైనది ఏమనగా!

ఈ క్రింది షెడ్యూల్డ్ దాఖలా ఆస్తిపై మా కక్షికర్త తనకు రాబడిన 1/3 వ భాగం ఆస్తి కొరకు రాజశ్రీ పీలేరు అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు నందు ఓ.యస్. నెం. 1/2003 అను దావాను మా కక్షికర్త తాత గుండ్లూరు రామచంద్రారెడ్డి, అవ్వ గుండ్లూరు మహేశ్వరి, కక్షికర్త తండ్రి గుండ్లూరు మోహన్ రెడ్డి పైన భాగపరిష్కరం కొరకు దావా దాఖలా చేసియున్నాడు. కావున షెడ్యూల్డ్ దాఖలా ఆస్తిపై ఏలాంటి క్రయవిక్రయాలు చెల్లనేరవు. ఏపరైన దావా ఆస్తిపై ఏలాంటి క్రయవిక్రయములు జరిపినసూ మా కక్షికర్త తరపున వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

PLAINT SCHEDULE PROPERTIES

Chittoor District - Chinnagottigallu Sub-District, Rompicherla Mandal - Bommaiahgaripalle Revenue Village.

Sl. No.	Survey Number	Extents
1	Sy.No.1639/6A	Ac.0.16 cents
2	Sy No. 1639/4A2	Ac 0.04 cents
3	Sy. No. 1639/3A	Ac 0.02 cents
4	Sy.No. 1639/2	Ac.0.20 cents
5.	Sy.No. 1639/1A	Ac. 1.28 cents
6.	Sy. No. 1638/8	Ac.0.76 cents
7.	Sy.No. 1638/7B	Ac. 0.28 cents
8.	Sy.No 1638/6	Ac.0.10 cents
9.	Sy.No. 1638/5	Ac.0.18 cents
10.	Sy.No. 1638/4	Ac.0.05 cents
11.	Sy. No. 1638/3	Ac.0.10 cents
12.	Sy. No. 1638/2B	Ac.0.10 cents
13.	Sy. No. 1638/1	Ac.0.38 cents
14.	Sy.No. 1637/9A	Ac.0.07 cents
15.	Sy No. 1637/2	Ac.0.26 cents
16.	Sy. No. 1637/10	Ac.0.25 cents
17.	Sy.No. 1637/1	Ac.0.24 cents
18.	Sy. No. 1615/5A	Ac.0.72 cents
19.	Sy No. 1615/44	Ac.0.20 cents
20.	Sy.No. 1613/2	Ac.0.60 cents
21.	Sy No. 1602/2B	Ac.0.09 cents
22.	Sy No. 1605/1	Ac.0.50 cents
23.	Sy. No. 1605/2	Ac.0.01 cents
24.	Sy. No. 1606/4	Ac.0.32 cents
25.	Sy. No.494/1B/1	Ac.0.18 cents
26.	Sy.No.564/1A1	Ac. 1.50 cents
27.	Sy.No.881/2B	Ac. 1.73 cents
28.	Sy. No.881/2A	Ac.0.29 cents
29.	Sy.No.884/1B	Ac.0.06 cents
30.	Sy.No.884/1C	Ac.0.09 cents
31.	Sy No.887/2	Ac.0.10 cents
32.	Sy.No.881/1B	Ac.0.46 cents
33.	Sy.No.881/1C	Ac.0.46 cents
34.	Sy.No. 887/1B3	Ac. 0.09 cents

35.	879/1B	Agricultural Land fit for House Sites	2.80
36.	879/5B	Agricultural Land fit for House Sites	0.40
37.	494/1A2	Agricultural Land fit for House Sites	0.18

B-SCHEDULE

Tirupathi District - Chinnagottigallu Sub-district - Chinnagottigallu Revenue Mandal - Chattevaripalem Revenue Village

S. No.	Survey No.	Classification of land	Extent (In Acres)
38	1360/7	Agricultural Land fit for House Sites	0.15
39.	1360/7A	Agricultural Land fit for House Sites	0.15
40.	1452/c	DRY	0.19
41.	1452/B	House Sites	2.00
42.	1440/ D1B	Land Abutting NH/SH/ZPP/MPP	0.08
43.	1358/4	Sircar Dry	0.43
44.	1359/2	Sircar Dry	1.00
45.	1441/C2	Land Abutting NH/SH/ZPP/MPP	0.34
46.	1443/a1	Land Abutting NH/SH/ZPP/MPP	0.13
47.	1443/E	Land Abutting NH/SH/ZPP/MPP	0.30
48.	1443/ F1B	Land Abutting NH/SH/ZPP/MPP	0.15

C-SCHEDULE

Tirupathi District - Chinnagottigallu Sub-district, Chinnagottigallu Revenue Mandal - Bhakarapaet Revenue Village

49.	330/1A1	Land Abutting TONH/SHMPP/ZPP	2.12

D-SCHEDULE

Tirupathi District - Chinnagottigallu Sub-district - Chinnagottigallu Revenue Mandal - Diguvuru Revenue Village

50.	478	Agricultural land fit for House sites	5.50
51.	467/A2	Sircar Dry	0.035
52.	466/B2	Land Abutting NH/SH/ZPP/MPP	0.0650

B.AMARNATHA REDDY
B.Sc., B.L.,
Advocate, Madanapalli.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే:

సమస్య: రాయల చెరువు రోడ్డులోని రైతుబజార్ వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. వ్యాపారులు రోడ్డు మొత్తం ఆక్రమించుకుని కూరగాయలు, పండ్లు, వస్తువులు అమ్ముతున్నారు. కొనుగోలు దారులతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- సుబ్రహ్మణ్యం, యాదవకాలనీ.**

సమాధానం: సమస్యపై రైతుబజారు అధికారులతో చర్చించి పరిష్కరిస్తాం. **- ఖాన్, నగరపాలక విభాగం అధికారి**

సమస్య: బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని నగరపాలక మరుగుదొడ్డికి తాళం వేశారు. చాలాకాలంగా సమస్య నెలకొన్నా పట్టించుకోవట్లేదు. పరిసరాల్లో ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో భక్తులు, స్థానికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. **- శ్రీనివాసులు, రేణిగుంట**

సమాధానం: ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- డా.యువ అన్వేష్, నగరపాలిక వైద్యాధికారి**

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని తెలంగాణ ఎమ్మెల్సీ మహేంద్రరెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని ఎమ్మెల్సీ దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

నిత్యావసరాల పంపిణీ

తిరుపతి (జీవకోన): సంచారజాతులకు చెందిన పది కుటుంబాలకు తిరుపతికి చెందిన దివ్యాంగురాలు మధులత గురువారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. రేణిగుంట పరిధిలోని చెంగారెడ్డిపల్లె సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన టెంట్లు వేసుకుని జీవనం సాగిస్తున్నవారికి ఆమె చేయూతనందించారు.

తోపుడుబండ్ల అందజేత

తిరుపతి (గ్రామీణం): సి.మల్లవరం పంచాయతీలో పలువురికి ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. గురువారం సచివాలయం వద్ద హెచ్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. సర్పంచి భారతి పాల్గొన్నారు.







(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

శిరస్త్రాణం ఇక అనివార్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాల సంరక్షణకు శిరస్త్రాణం అనివార్యమని పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్ సూచించారు. పట్టణంలోని బేరివారి మండపం వద్ద గురువారం శిరస్త్రాణాన్ని ధరించి వాహనాలు నడపాలన్న విషయమై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఎస్సై పాల్గొన్నారు.

గుడిమల్లం ఆలయ పాలక మండలి ఏర్పాటు

ఏర్పేడు, న్యూస్‌టుడే: పురాతన ఆలయమైన ఏర్పేడు మండలంలోని గుడిమల్లం శ్రీపరశురామేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త మండలి సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిబాబు, బాబు, అరుణ, హంస, గీత, రాజ్‌కుమార్, కిరణ్‌కుమార్, రేవతి, నిరంజన్, ఉషా పేర్లను ప్రకటించింది. దీంతో నూతన పాలకమండలి ఈనెల 14వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు

ఆలయంలో పూజలు

నారాయణవనం: స్థానిక శ్రీ సొరకాయలస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవర్లకు అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. భక్తులు స్వామి వారికి సొరకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు అన్నప్రసాదాలు అందజేశారు.

భద్రతా నైపుణ్యాలపై అవగాహన

ఏర్పేడు : మహిళలు భద్రతా నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్‌ఓఎస్ బాలల గ్రామానికి చెందిన నిపుణుడు రత్నశేఖర్ తెలిపారు. ప్రాథమిక చికిత్సపై గురువారం మహిళలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన ప్రాథమిక ప్రాణరక్షణ చర్యలు, సీపీఆర్, కాలిన గాయాలు, రక్తస్రావం, ఎముకల విరిగినప్పుడు, పాముకాటు వంటి వాటి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. మునిరత్నం, మహిళలు పాల్గొన్నారు.

నిధులు పోసి.. విస్మరించి

పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద విస్తారంగా పశువుల నీటి తొట్టెలు నిర్మించారు. ఈ నేపథ్యంలో మండలంలోని బసవయ్యపాలెంలో పశువుల దాహార్తి తీర్చేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన నీటి తొట్టె అధికారుల అలసత్వానికి ఆనవాళ్లుగా దర్శనమిస్తోంది. నిర్మించి ఏళ్ల గడుస్తున్నా వినియోగంలోకి తీసుకురాక పోవడంతో తొట్టె శిథిలమవుతోంది. నీరు నిల్వ చేయకుండా ప్రభుత్వ లక్ష్యానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. - న్యూస్‌టుడే, తొట్టంబేడు



అటవీ సంపదకు రక్షణ ఏదీ..?

అటవీ సందపకు రక్షణ లేకుండా పోయింది. అక్రమార్కుల గొడ్డలివేటుకు, రంపపు కోతకు అడవులు పూర్తిగా అంతరించిపోతున్నాయి. విలువైన అటవీ సంపద చెక్‌పోస్టులు దాటుతున్నా అధికారుల నిర్లక్ష్యంతో తరలిపోతుంది. కొత్తమారికుప్పం సమీప అటవీ ప్రాంతంలోని దిరిసెన, వేప చెట్లను కొందరు ట్రాక్టర్లలో టింబర్ డిపోలకు గుట్టుచప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అటవీ సంపద కరిగిపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. - న్యూస్‌టుడే, సత్యవేడు

ప్రమాదకరంగా రహదారి

నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారిలోని రేణిగుంట మండలం గుత్తివారిపల్లి సమీపంలో వంతెన ప్రారంభ ప్రదేశంలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. ఆ ప్రదేశం నుంచి డివైడర్ ప్రారంభం కావడంతో ప్రమాదం పొంచి ఉంది. హెచ్చరిక బోర్డులు, స్టిక్కర్లు లేక పోవడంతో ఇబ్బందిగా మారింది. వెంటనే మరమ్మతులకు గురైన దీపాలను బాగు చేయాలి. - న్యూస్‌టుడే, రేణిగుంట

నిత్యం ట్రాఫిక్ పద్మవ్యూహమే

స్థానిక ఖాదర్ బాషా కూడలి సమీపంలో ఉదయం ఏర్పాటు చేస్తున్న టిఫిన్ దుకాణాలతో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. పెద్ద సంఖ్యలో వాహనాల్లో వచ్చేవారు రోడ్డుపైనే తమ వాహనాలను పార్కింగ్ చేయడంతో ఈ సమస్య తలెత్తుతోంది. ఉదయం వేళల్లో కార్యాలయాలకు, కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లాల్సిన ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రేణిగుంట

రూ.లక్షలు వ్యయం.. వృథామయం

పట్టణ వీధుల్లో పచ్చదనం విస్తరణ లక్ష్యంగా గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన పూల కుండీలను ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సంతకు సమీపంలో నిరుపయోగంగా పడేశారు. దాదాపు రూ.లక్షన్నర పైగా వ్యయం చేసి కుండీలు సిద్ధం చేశారు. ప్రస్తుతం అన్నీ వృథాగా పడేయడంతో విరిగిపోతున్నాయి. అడ్డంతో పాటు ప్రమాదకరంగా ఉండటంతో సంతకు వచ్చే వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఆరోగ్యానికి క్రీడలు దోహదం

పోటీలను ప్రారంభిస్తున్న బొజ్జల రిషితారెడ్డి

తొట్టంబేడు: క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి దోహదపడతాయని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్పీవీ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గురువారం ఆమె ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. పలు పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ ఈ నెల 13న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఆడనున్న ఫ్రెండ్లీ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించవచ్చునని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు హైదరాబాద్ వెళ్లేందుకు ఖర్చులు, ఏర్పాట్లను బొజ్జల సుధీర్‌రెడ్డి చేసినట్లు తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ తెలిపారు.

ప్రణాళిక అమలు అవశ్యం

శ్రీకాళహస్తి: పదో తరగతిలో మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని తీసుకువచ్చేలా ప్రభుత్వం రూపకల్పన చేసిన వంద రోజుల ప్రణాళిక అమలు పకడ్బందీగా అమలు చేయాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్జేడీ) శామ్యూల్ సూచించారు. పురపాలక సంఘ పరిధిలోని బాబు అగ్రహారం ఉన్నత పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తిరుపతి జిల్లా సీఎంవో సురేష్, ఐటీసెల్ అధికారులు ధనుంజయనాయుడు, ఎంఈవో భువనేశ్వరి పాల్గొన్నారు.

విజృంభిస్తున్న రోగాలు.. ఇబ్బందుల్లో ప్రజలు

స్థానిక పీహెచ్‌సీ వద్ద సంచరిస్తున్న పందులు

రేణిగుంట, న్యూస్‌టుడే: ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పది సంవత్సరాలుగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సేవలు అందడం లేదు. మండలానికి రెండో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవసరమని గుర్తించారు. అయితే కేవలం దస్త్రాలకే పరిమితమైంది.

రేణిగుంట మండలంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 75 వేల మంది ఉన్నారు. ప్రస్తుతం లక్షకు పైగా చేరుకున్నారు. ఒక్క రేణిగుంట పంచాయతీలోనే 35 వేలకు చేరారు. గతంలో ఉన్న పీహెచ్‌సీ దుస్థితికి చేరుకోవడంతో నూతన భవనాల అవసరమని 2017లో అప్పటి ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గుర్తించి నిర్మాణాలను చేపట్టారు. రోజుకు 150 నుంచి 180 వరకు ఓపీ వస్తుంది. పైగా ఆస్పత్రి ఆవరణలో పందుల సంచారంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కలగా మరో పీహెచ్‌సీ

రేణిగుంట మండలంలో జనాభా 75 వేలను దాటింది. దీంతో కరకంబాడి పంచాయతీలో జనాభా సంఖ్య 15 వేలకు పైగా పెరిగింది. మామండూరు, వెంకటాపురం, చెంగారెడ్డిపల్లి, తారకరామానగర్ గ్రామాలన్నింటికీ కరకంబాడి దగ్గర. ఈ ప్రాంతాలన్నింటి జనాభా కలుపుకుంటే సుమారు 25 వేలకు పైగానే ఉంటుంది. దీంతో తారకరామానగర్‌లో మరో పీహెచ్‌సీ నిర్మాణం అవసరమని గుర్తించి అక్కడ స్థలాన్ని కేటాయించారు. దీంతో పాటు నిధులు కేటాయించాల్సి ఉంది. నిధుల విడుదలలో జాప్యం కారణంగా ఏర్పాటు నోచుకోలేదు. రేణిగుంటలోని పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చి, తారకరామానగర్‌లో పీహెచ్‌సీ నిర్మిస్తే సమస్య పరిష్కారమౌతుంది.

సిబ్బంది కొరత

ప్రస్తుతం రేణిగుంట పీహెచ్‌సీలో సిబ్బంది కొరతతో ఇబ్బందులు తప్పడంలేదు. ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండాల్సి ఉండగా ఇద్దరే ఉన్నారు. మరో ఇద్దరు సెలవుల్లో వెళ్లారు. నలుగురు వైద్యులు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఒకరు పీహెచ్‌సీలో ఉండగా మరొకరు 104లో విధులు నిర్వర్తిస్తున్నారు. అవసరమైన మందులు అందుబాటులో లేవు. కుక్కకాటుకు తగినన్ని మందులు లేవు. ఎప్పటి కప్పుడు వచ్చిన మందులను సర్ది అందిస్తున్నారు. నిల్వ ఉండేంత సరఫరా కావడంలేదు. ఈ సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని స్థానిక వైద్యులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

సమస్య: నాగలాపురం మసీదు ఎదురుగా పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. కాలువల్లో వ్యర్థాలు పేరుకుని పోయాయి. - సలీమ్

సమాధానం: రెండు రోజుల్లో కాలువలు శుభ్రం చేయించి వ్యర్థాలను తరలిస్తాం. - చిన్నదురైసుధ, సర్పంచి

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: ఎరికలపల్లి ఎస్సీ కాలనీలో కాలువల నిర్మాణం సక్రమంగా లేక పోవడంతో మురుగు సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - మహేష్

సమాధానం: కాలువల్లో మురుగు తొలగించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. - హరి, పంచాయతీ కార్యదర్శి

మొక్కల తొలగింపు

ఈనాడు స్పందన

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట వంతెనపై మొక్కలను పంచాయతీ కార్మికులు తొలగించారు. ఇప్పటి వంతెనపై మొక్కలు మొలవడంతో గురువారం ఈనాడులో 'అధికారుల అలక్ష్యం.. . వంతెనకు శాపం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వెంటనే మొక్కలు తొలగించాల్సిందిగా రేణిగుంట పట్టణాధ్యక్షుడు మహబుబ్‌బాషాను ఆదేశించడంతో గురువారం మొక్కలు తొలగించారు.

విజేతలతో రాయలసీమ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జైభారత్‌రెడ్డి

ప్రతిభను జోడించి.. బహుమతులు సాధించి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాయలసీమ జూనియర్ కళాశాల ఆవరణలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు తమదైన రీతిలో సత్తాను చాటుకున్నారు. కళాశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన పోటీల్లో 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు'పై విద్యార్థులు ఉత్సాహంగా మాట్లాడారు. కళాశాలకు చెందిన హర్షిత, త్రివేణి, ధనుష్కలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ జైభారత్‌రెడ్డి బహుమతులతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

- పట్టణంలోని విక్రం జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో కృష్ణవేణి, జగన్, ముషీరా వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో తమదైన ప్రతిభను కనబరిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో విక్రం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున

వైస్ ఎంపీపీగా శరవణ ఏకగ్రీవ ఎన్నిక

సత్యవేడు : మండలంలోని అంబాక్కం ఎంపీటీసీ శరవణ వైస్ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మదనంబేడుకు చెందిన వైస్ ఎంపీపీ సరోజిని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక మండల సర్వసభ్య సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన యాత్ర విజయవంతానికి పిలుపు

'అటల్-మోదీ' సుపరిపాలన యాత్ర కరపత్రాలు ఆవిష్కరిస్తున్న భాజపా నేతలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర' విజయవంతానికి పార్టీ శ్రేణులందరూ సిద్ధం కావాలని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కోరారు. పట్టణంలోని స్థానిక కార్యాలయ ఆవరణలో గురువారం పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 14వ తేదీన రేణిగుంటలో మర్రిగుంట జాతీయ రహదారి వద్ద విగ్రహావిష్కరణ, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కరపత్రాలను ఆవిష్కరించారు. సుబ్రహ్మణ్యంరెడ్డి, హరీష్‌రెడ్డి, గోవర్ధన్, గోపాల్, ప్రజ్ఞశ్రీ, వెంకటేశ్వర్లు, ప్రసాద్, యుగంధర్, సుధాకర్ పాల్గొన్నారు.

గోడ పత్రికల విడుదల.. రేణిగుంట: మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సారథ్యంలో చేపడుతున్న అటల్-మోది సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కోరారు. వాజ్‌పాయ్ విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన గోడపత్రికలను గురువారం స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యరెడ్డి, వన్నెకుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ తేజోవతి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర క్వారీ ఏర్పాటుపై ఫిర్యాదు

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువపూడిలో ప్రతిపాదిత స్టోన్ క్రషర్ స్థలాన్ని తిరుపతి మైన్స్ అండ్ జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ నాయక్, స్థానిక అధికారులతో కలసి గురువారం పరిశీలించారు. క్రషర్ ఏర్పాటైతే గ్రామ ప్రజలకు, కొండ దగ్గర ఉన్న చెరువుపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. గ్రామస్థుల అభిప్రాయాలతో సంతకాలు తీసుకున్నారు. అక్రమంగా ఇచ్చిన అనుమతులను రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, గ్రామ ప్రజల పక్షాన నిలిచి ప్రజల ఆరోగ్యం, సహజ వనరులు, పర్యావరణాన్ని రక్షించేందుకు పూర్తి సహకారం అందిస్తామని అధికారులు గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు.

బాలాజీ నాయక్‌కు సమస్యను విన్నవిస్తున్న బాధిత గ్రామాల ప్రజలు →

'సత్యవేడు ఎమ్మెల్యేగా నాకు పవర్‌పట్టా'

నాగలాపురం-పీవీపురం రోడ్డు శిలాఫలక ఆవిష్కరణలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు, నాగలాపురం, న్యూస్‌టుడే: సత్యవేడు ఎమ్మెల్యేగా నా పదవీ కాలం ముగిసేవరకు నాకు పవర్‌పట్టా ఉందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. నాగలాపురం-పీవీపురం గ్రామాల నడుమ రూ.11 కోట్ల అంచనాతో రహదారి నిర్మాణానికి ఆయన గురువారం భూమిపూజ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎస్సీల నడుమ చిచ్చులు పెట్టవద్దని ఆయన హెచ్చరించారు. కలెక్టర్, ఎస్పీల సమక్షంలోనే బానిస బతుకులను పోలీసులు బతకవద్దని సూచించానన్నారు. మర్యాదల కోసం అవసరమైతే తాను రాజీనామా చేయటానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈ అమర్నాథ్‌రెడ్డి, సర్పంచి చిన్నదురైసుధ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, తెదేపా మాజీ మండలాధ్యక్షుడు ప్రసాదరాజు, నేతలు పాల్గొన్నారు. వీఆర్ కండ్రిగ-టీపీపాళెం రోడ్డుకు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు 10.400కిలో మీటర్ల మేర రూ.1.80లక్షలతో దీని నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సర్పంచి సుజాత, న్యాయవాది రాజా, రమణ, కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థల అభివృద్ధికి మహిళా సంస్థలు మూల స్తంభాలు

నారాయణవనం, న్యూస్‌టుడే: సంస్థల అభివృద్ధికి మహిళా సంస్థలు మూల స్తంభాలని ఏపీఎం దనంజయరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎంఎస్ కార్యవర్గ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అన్ని అంశాలపై అవగాహన కలిగి గ్రామాభివృద్ధికి బాటలు వేయాలన్నారు. సీసీలు రాజేశ్వరి, నాగేంద్రం, నిమ్మి, అరుణ్ కుమార్, అకౌంటెంట్ మల్లిక, మండల సమైక్య అధ్యక్షులు రామతులసి, కార్యదర్శి శాంతి, కోశాధికారి జ్యోతి పాల్గొన్నారు.

హర్షవర్ధన్‌ను అభినందిస్తున్న రాజులకండ్రిగ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు

హర్షవర్ధన్‌కి అభినందనలు

ఏర్పేడు: ఎండీపుత్తూరుకు చెందిన అంధ విద్యార్థి హర్షవర్ధన్ 200 కి.మీ స్కేటింగ్ పూర్తి చేసి జీనియస్, వండర్‌బుక్ ఆఫ్ రికార్డు, వజ్ర వరల్డ్ ఆఫ్ రికార్డు సాధించడంతో రాజులకండ్రిగ ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు బాలసరస్వతి పాల్గొన్నారు.

డాక్టర్ కిషోర్‌రత్నం పాఠశాల విద్యార్థులు

నిరాశ్రయులకు నిత్యావసర సరకులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'హ్యాండ్స్ టు హ్యాపినెస్' కార్యక్రమంలో భాగంగా నిత్యావసర సరకులను నిరాశ్రయల కేంద్రానికి గురువారం అందజేసినట్లు డాక్టర్ కిషోర్‌రత్నం విద్యా సంస్థల ప్రిన్సిపల్ ఎన్.కిరణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివాహమై ఏడాది గడవకనే మృతి

రేణిగుంట : వివాహమై ఏడాది గడవక ముందే మృత్యువు కబళించింది. ఈ సంఘటన రేణిగుంట మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పట్టణ పోలీసుల కథనం మేరకు.. ఆదివారం రాత్రి రేణిగుంటకు చెందిన చరణ్, గురవయ్య ద్విచక్ర వాహనంలో వస్తుండగా కారు ఢీకొన్న విషయం విధితమే. ఈ ప్రమాదంలో చరణ్ తీవ్రంగా గాయ పడడంతో అతన్ని చికిత్స నిమిత్తం బాలాజీ ఆస్పత్రికి తరలించారు. అనంతరం చెన్నైకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చరణ్ గురువారం మృతి చెందాడు. చరణ్‌కు ఇటీవలే వివాహమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ఢీకొని యువకులకు గాయాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: బస్సు ఢీకొని ఇద్దరు యువకులు గాయ పడ్డారు. పట్టణ పోలీసుల కథనం మేరకు... మండలంలోని గుత్తివారిపల్లె గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గురువారం ద్విచక్ర వాహనంలో సర్వీసు రోడ్డులో వస్తుండగా బస్సు ఢీ కొంది. ఈ ప్రమాదంలో యువకులు ఇద్దరు గాయ పడ్డారు.

చోరీ కేసులో వేలిముద్రల సేకరణ

వరదయ్యపాళెం: చెన్నవారిపాళెంలో జరిగిన చోరీ కేసులో గురువారం క్లూస్‌టీం వేలిముద్రలు సేకరించారు. బుధవారం చెన్నవారిపాళెం ఎస్సీకాలనీకి చెందిన విజయ్‌కుమార్ అతని భార్య కంపెనీకి విధులకు వెళ్లగా ఇంటిలో చోరీ చోటు చేసుకుంది. చోరీ కేసులో ఆధారాలు సేకరించిన తర్వాత దర్యాప్తు పూర్తి చేస్తామని ఎస్సై మల్లికార్జున్ తెలిపారు.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

శ్రీకాళహస్తి: గుంటూరు పట్టణానికి చెందిన మురళి పోగొట్టుకున్న పర్సును ఆలయ ఎస్పీఎఫ్, భద్రతా సిబ్బంది తిరిగి అప్పగించారు. మురళి కుటుంబ సభ్యులతో కలసి గురువారం ముక్కంటీశుని దర్శనార్థం వచ్చారు. క్యూలైన్లో పోగొట్టుకున్న పర్సును భద్రతా సిబ్బంది నీలా పర్సును అప్పగించారు. ఆలయ ఉద్యోగి హరికృష్ణ, ఎస్పీఎఫ్ ఉద్యోగులు చంద్రమోహన్‌రెడ్డి, పీరారెడ్డి, మస్తాన్‌రావు, నాగభూషణం పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాల కేసు కొట్టివేత

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: శ్రీసిటీ సమీపంలోని అటవీ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని హైకోర్టులో వేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని ఏపీ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. శ్రీసిటీకి అనుకూలంగా జిల్లా కలెక్టరు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ మేరకు రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల కలెక్టరు వెంకటేశ్వర్లు అటవీశాఖ అధికారులు, జలవనరులశాఖ అధికారులు శ్రీసిటీలోని సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పిటిషనర్ ఆరోపించినట్లుగా శ్రీసిటీ సమీపంలోని అటవీభూముల్లో ఎలాంటి ఆక్రమణలు జరగలేదని, ఎలాంటి అక్రమ మట్టి తవ్వకాలు జరగలేదని అటవీభూములకు రెండు కి.మీ దూరంలోని శ్రీసిటీ పరిధిలోని భూముల్లో మాత్రమే మట్టి తవ్వకాలు చేపట్టారని కలెక్టరు హైకోర్టుకు నివేదించారు. ఈ నివేదికను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం ఈ వ్యాజ్యాన్ని కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

బాలిక అదృశ్యంపై కేసు

పిచ్చాటూరు: మండలంలో బాలిక(16) అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ స్టోర్లో పని చేస్తున్న బాలిక గురువారం ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.రాఘవేంద్ర తెలిపారు.

ఆహారం తయారీపై అంగన్‌వాడీలకు శిక్షణ .. పిచ్చాటూరు: అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పోర్టిఫైడ్ బియ్యంతో భోజనం తయారీపై టాటా ట్రస్టు, విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ సిబ్బంది గురువారం ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో శిక్షణ అందించారు. ఏ మోతాదులో పదార్థాలు వేయాలో వంట చేసి చూపించారు.

జనరల్ నోటీసు

03-03-2003 నాటి డాక్. నెం. 411/2003 పార్టీషన్ డీడు సంబంధించి కతా నెం. 462, సర్వే నెంబర్లు **05/1, 06/18, 07, 08/3B2, 11/A & 17/B,** మొత్తం 40.20 ఎకరాల వ్యవసాయ భూమి, కొత్తమరికుప్పం గ్రామం, సత్యవేడు మండలం, తిరుపతి జిల్లా, కనిపించలేదు / తప్పిపోయింది. పోలీస్ ఫిర్యాదు : **CSR No. MLD012500603814.**

15 రోజుల్లో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి. లేనిచో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్యవేడు, ఆంధ్రప్రదేశ్, బ్యాంకు మేనేజర్ ఋణము మంజూరు చేసెదరు.

ఆస్తి యజమాని : కప్పల వీరసామి సుబ్రహ్మణ్యం కమల్ తండ్రి కీర్తి శేషులు శ్రీ కప్పల వీరసామి సుబ్రహ్మణ్యం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్యవేడు, ఆంధ్రప్రదేశ్ తరపున

అడ్వొకేట్ : డి. బాలకృష్ణ రెడ్డి, బ్యాంక్ అడ్వొకేట్ & నోటరీ, సత్యవేడు

బేస్‌బాల్ వీరులు.. సిద్ధిరాజుకండ్రిగ విద్యార్థులు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో సరైన ఆట స్థలం లేకున్నా క్రీడా పోటీల్లో సత్తా చాటుతున్నారు గ్రామీణ విద్యార్థులు. సిద్ధిరాజుకండ్రిగలో అయిదు నెలల కిందట పీడీగా బాధ్యతలు తీసుకున్న దశరథ విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న బేస్‌బాల్‌లో సొంత ఖర్చులతో కిట్లను సమకూర్చుకుని శిక్షణ అందిస్తున్నాడు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారు.

రాహుల్.. పోలీసు అధికారి

సిద్ధిరాజుకండ్రిగ ఉన్నత పాఠశాల విద్యార్థి రాహుల్ ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొని మంచి ప్రతిభ కనపరిచాడు. ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్న మహేష్, గుణ దంపతుల కుమారుడైన అతడిలోని ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు దిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. భవిష్యత్తులో పోలీసు అధికారి కావాలన్నదే తన ఆకాంక్షగా తెలిపాడు.

నిఖిల్.. రాష్ట్రస్థాయి

పదో తరగతి విద్యార్థి నిఖిల్ బేస్‌బాల్‌తో పాటు సాఫ్ట్‌బాల్ ఆటలోనూ విశేషంగా సత్తాచాటాడు. వ్యవసాయ కూలీ పనులు చేసుకునే బాలాజీ, కుమారిల కుమారుడు. ఆటలతో పాటు చదువులోనూ ప్రతిభ చూపిస్తున్నాడు. రాష్ట్ర స్థాయిలో బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి పతకాలు గెలుచుకున్నాడు. భవిష్యత్తులో పోలీసు అధికారి కావాలన్నదే తన ఆకాంక్షగా తెలిపాడు.

భవ్యశ్రీ.. వైద్యురాలు



వ్యవసాయ కూలీలైన మురళి, గోమతిల కుమార్తె భవ్యశ్రీ పలమనేరులో జరిగిన అండర్-14 పోటీల్లో బేస్‌బాల్‌లో జిల్లా జట్టు తరపున పోటీ పడి ప్రతిభ చూపింది. రెండో స్థానంతో నిలిచింది. పులివెందులలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లోనూ జిల్లా జట్టులో స్థానం సాధించి పతకాన్ని సాధించింది. భవిష్యత్తులో వైద్యురాలిగా సేవలందిస్తానంటోంది.

విద్యార్థుల ఆకాంక్షతోనే విజయం

పాఠశాలలో విద్యార్థులకు ఆటల పట్ల ఆసక్తి ఉన్నా క్రీడా స్థలం సక్రమంగా లేక పోవడంతో ఇబ్బంది ఎదురైంది. దీంతో సమీపంలోని చెరువు వద్ద ఖాళీ స్థలంలోనే క్రీడల్లో శిక్షణ అందిస్తున్నాను. విద్యార్థులు బేస్‌బాల్ పట్ల ఇష్టం చూపడంతో కిట్లను కొనుగోలు చేసి శిక్షణ అందించాను. విద్యార్థులు పతకాలు సాధించడం సంతృప్తినిచ్చింది. **- దశరథ, పీడీ, సిద్ధిరాజుకండ్రిగ**

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 16 నుంచి రూ. 25 వరకు

రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 15 వరకు

నివాస స్థలాల కోసం ఆందోళన

కోట, న్యూస్‌టుడే: గోవిందపల్లి గ్రామస్థులు తమ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని నివాస స్థలాలకు కేటాయించాలని తహసీల్దారు కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. తహసీల్దారు జయజయరావుకు వినతిపత్రం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.

శిరస్త్రాణం ధరించండి.. పెట్రోలు పట్టించండి

సూళ్లూరుపేటలోని హోలీక్రాస్ సర్కిల్ వద్ద ఎస్సై బ్రహ్మనాయుడు ద్విచక్ర వాహనదారులకు నో హెల్మెట్- నో పెట్రోల్ కరపత్రాలను పంచారు. శిరస్త్రాణం వినియోగం వల్ల 40 శాతం మరణాలు తగ్గుతాయని చెప్పారు. ఈ నెల 15 నుంచి శిరస్త్రాణం ధరించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

వెన్ను విరిచిన నకిలీ విత్తు

- వరి సాగులో నష్టపోయిన అన్నదాతలు
- యంత్రాంగం నుంచి స్పందన లేక లబోదిబో

సూళ్లూరుపేట, సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ ఆగ్రో సర్వీస్ సెంటర్‌లో సెప్టెంబర్‌లో బీపీటీ 2782 నంబరు విత్తనాలను రైతులు కొనుగోలు చేశారు. నారు పోసి నాటిన 60-70 రోజులకు రావాల్సిన వెన్ను 20 రోజులకే వచ్చేసింది. నకిలీ విత్తనాలతో తీవ్ర నష్టం జరిగిందని రైతులు మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేశారు. ఆమె పొలం దగ్గరకి వెళ్లి చూసి జిల్లా వ్యవసాయ అధికారులకు తెలియజేశారు. ఇటీవల శాస్త్రవేత్తలు వచ్చి పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు. కానీ ఇప్పటివరకు స్పందన లేకపోవడంతో రైతులు కలెక్టరేకు వినతిపత్రం అందజేశారు. కలెక్టరేట్ నుంచి కూడా స్పందన లేకపోవడంతో లబోదిబోమంటున్నారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ● ఆగ్రో సర్వీస్ వారికి షోకాజ్ నోటీసు జారీ చేస్తామని ఏవో కాంచన తెలిపారు.

పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

రూ.2 లక్షల పెట్టుబడి పెట్టా

పది ఎకరాలు వరి సాగు చేశా. నాటిన 20 రోజులకే వెన్ను తీసింది. ఇప్పటికే ఎకరాకు రూ.20 వేలు చొప్పున 10 ఎకరాలకు రూ.2 లక్షలు ఖర్చు చేశాను. నకిలీ విత్తనాలతో తీవ్రంగా నష్టపోయా. వ్యవసాయ అధికారులకు చెబితే ఎలాంటి స్పందన లేదు. **సుధాకర్, రైతు, కొణ్ణెంబట్టు**

- సూళ్లూరుపేట మండలంలో కొనుగోలు చేసిన విత్తన బస్తాలు: **1300**
- సాగు: **11** వేల ఎకరాలు
- నకిలీ విత్తనాలు నాట్లు: **1300** ఎకరాలు
- నష్టపోయిన రైతులు: **250** మంది

● కొనుగోలు చేసిన గ్రామాలివే: కోటపోలూరు, మన్నేముత్తూరు, ఉలసాపడవ, కొమ్మినేనిపల్లి, జంగాలగుంట, జంగాలపల్లి, పెద్ద పడవ, గుంపలకండ్రిగ, కేవీఎన్ గుంట, పిండిపాలెం, నాదెండ్లవారికండ్రిగ, కొణ్ణెంబట్టు, మన్నారుపోలూరు, పడమటకండ్రిగ, మంగళంపాడు, నూకలపాలెం తదితర గ్రామాలు.

దిక్కుతోచడం లేదు



నేను 11 ఎకరాలు కౌలుకు వరి సాగు చేశా. ఎకరాకు 10 వేలు చొప్పున రూ.1.10 వేలు చెల్లించాలి. పెట్టుబడిగా రూ.2 లక్షలు ఖర్చు చేశా. నకిలీ విత్తనాలు నాటి నష్టపోయాం. ఈ పంటను దున్నేశా. మళ్లీ నాటేందుకు పెట్టుబడి లేక దిక్కుతోచడం లేదు. **కస్తూరయ్య, రైతు, నాదెండ్లవారికండ్రిగ**

పట్టించుకునే వారు లేరు

13 ఎకరాల్లో సాగు చేశా. నకిలీ విత్తనాలతో నష్టం వాటిల్లింది. 20 రోజులుగా వ్యవసాయ కార్యాలయం చుట్టు తిరుగుతున్నా మా బాధను పట్టించుకునేవారు లేరు. **బాబు, రైతు, పడమటకండ్రిగ**

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

నాయుడుపేట పట్టణం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణం ప్రహరీ, గేటు నిర్మాణానికి గురువారం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వి.హనుమంతురావు, సీపీడీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి భూమిపూజ చేశారు. ఎంపీ గురుమూర్తి రూ.10 లక్షలు కేటాయించడంతో పనులు చేపట్టారు.

ఉపాధ్యాయుల నిరసన

నాయుడుపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్షను మినహాయించాలని కోరుతూ గురువారం నాయుడుపేట తహసీల్దారు కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సుప్రీం కోర్టులో ప్రభుత్వం పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గోవర్దన్‌రెడ్డి, ఎఫ్‌డబ్ల్యూఎస్ డైరెక్టర్ కె.సుబ్బారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

రహదారి కోత.. వాహనదారులకు వెత

విర్లగుపాడు సమీపంలో వర్షాలకు రోడ్డు కోతకు గురైంది. పునరుద్ధరణలో జాప్యంతో 10 రోజులుగా ఈ మార్గంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. బస్సు కూడా తిరగక 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పీఆర్ డీఈ సురేష్‌బాబుతో ప్రస్తావించగా పంచాయతీ పాలకవర్గంతో చర్చించి మరమ్మతులు చేస్తామన్నారు. -న్యూస్‌టుడే, ఓజిలి

చెరువులోకి చెత్త.. ఎరువు తయారీ ఎట్లా?

పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడులోని చెత్త సంపద తయారీ కేంద్రం ఆనుకుని చెరువు ఉంది. ఇక్కడి కేంద్రంలో చెత్తతో వర్మీకంపోస్టు తయారు చేయకుండా చెరువులో వేస్తున్నారు. దీంతో నీరు కలుషితమవుతోంది. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

విరిగిన స్తంభం.. తీగలే ఆధారం

సూళ్లూరుపేట నుంచి మన్నారుపోలూరు వెళ్లే మార్గంలో ర.భ రహదారి పక్కన విద్యుత్తు స్తంభం విరిగిపోయి ఉంది. ఎప్పుడు కూలుతుందో తెలియక అటుగా వెళ్లే వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్తంభాన్ని మార్పు చేయాలని వారు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

ప్రమాదకర మలుపు.. ఆదమరిస్తే ముప్పు

చిట్టమూరులోని జనావాసాల నుంచి ఉన్న ర.భ. రోడ్డు మలుపు ఎల్ ఆకారంలో ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. స్థానిక సాయిబాబా మందిరం దాటిన తరువాత వాకాడుకు వెళ్లే మార్గంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించవు. ప్రమాదాలు జరిగే అవకాశముంది. సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.- న్యూస్‌టుడే, చిట్టమూరు

కార్యాలయానికి వెళ్లే దారేదీ?

కోట గృహనిర్మాణశాఖ కార్యాలయం చుట్టూ పిచ్చి చెట్లు పెరిగి, వెళ్లడానికి దారి లేకుండా ఉంది. అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ కార్యాలయానికి నిత్యం లబ్ధిదారులు వస్తుంటారు. ఇప్పటికైనా స్పందించి వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఏఈ భాస్కర్‌రావును వివరణ కోరగా సమస్య పరిష్కరిస్తామన్నారు. -న్యూస్‌టుడే, కోట

ఆపత్కాలంలో ఆపన్నహస్తం

● సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికసాయం ● ఇప్పటివరకు రూ.3.16 కోట్ల పంపిణీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కూటమి ప్రభుత్వ హయాంలో సీఎం సహాయ నిధి నుంచి 275 మంది లబ్ధిపొందారు. రూ.3.16 కోట్లకు పైగానే రోగులకు అందింది. పేదలు, నిరుపేదలు అనారోగ్యం బారిన పడి అప్పులు చేసి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆపన్నహస్తం అందిస్తోంది. ఒక్కో లబ్ధిదారునికి రూ.లక్ష, ఆపైన మొత్తంలో నగదు అందిస్తున్నారు. శస్త్ర చికిత్సలు చేయించుకుని విశ్రాంతి పొందుతున్న వారికి, అనారోగ్యం బారిన పడి ఎటువంటి పనులు చేయలేక జీవనం సాగించడం కష్టంగా మారిన కుటుంబాలకు ఇది ప్రయోజనకరంగా మారింది. దరఖాస్తు చేసుకున్న మూడు నెలల కాలంలో చెల్లిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న అందరికీ ప్రభుత్వం సాయం చేస్తోంది.

మండలం	బాధితులు	మంజూరు (రూ.లక్షల్లో)
నాయుడుపేట	58	56.18
పురపాలిక	9	7.74
సూళ్లూరుపేట	50	57.55
పురపాలిక	16	18.18
తడ	24	35.18
దొరవారిసత్రం	50	53.31
పెళ్లకూరు	39	43.62
ఓజిలి	29	44.35

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే విజయశ్రీ, నాయకులు

ఇలా దరఖాస్తు చేసుకోవాలి

రోగ నిర్ధారణ పత్రాలు సక్రమంగా సేకరించుకోవాలి. పేదలు తమ తెల్లకార్డు, ఆధార్‌కార్డు జత చేయాలి. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మందులు, శస్త్ర చికిత్సల పత్రాలు దరఖాస్తుకు జతపరచాలి. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి వివరాలు, తేదీలు, స్టాంపు, వైద్యుల సంతకాల పత్రాలు అవసరం. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా స్థానిక సచివాలయంలో నమోదు చేసి ఎమ్మెల్యే కార్యాలయంలో సమర్పించాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966

తడ, న్యూస్‌టుడే: సమస్య: తడ- శ్రీకాళహస్తి రోడ్డులో రాత్రిళ్లు వీధి దీపాలు వెలగడం లేదు. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. – శెల్వం

సమాధానం: ఫ్యూజ్ క్యారియర్లు దెబ్బతిన్నాయా లేక మరేదైనా కారణమా పరిశీలిస్తాం. వెంటనే దీపాలువెలిగే ఏర్పాటు చేస్తాం. – **తుమ్మ జయప్రద, తడకండ్రిగ సర్పంచి**

కోట, న్యూస్‌టుడే: సమస్య: కోట మండల కాంప్లెక్స్ మార్గంలోని తాగునీటి పైపులైన్ పగిలి 15 రోజుల నుంచి నీరు వృథాగా పోతోంది. **-రవికుమార్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. – **వేణు, డిప్యూటీ ఎంపీడీవో**

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సమస్య: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వీధిలో దీపం వెలగడం లేదు. **–నవీన్**

సమాధానం:కొత్తది ఏర్పాటు చేస్తాం. **చిన్నయ్య, కమిషనర్**

సమస్య: కోళ్లమిట్ట వై-జంక్షన్ రహదారి పక్కన ఉన్న కాలువలో మురుగు పారడం లేదు.**–రమణయ్య,**

సమాధానం: వెంటనే తొలగిస్తాం. **-చిన్నయ్య, కమిషనర్**

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

కోట, న్యూస్‌టుడే: స్థానిక వెలుగు కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు ఏపుగా పెరిగి ఇబ్బందికరంగా ఉండేది. ఇటీవల ఈనాడులో 'మేమున్నాం.. మీకు తోడుగా'లో సమస్య ప్రచురితమైంది. అధికారులు స్పందించి పరిసరాలు శుభ్రం చేశారు. ● అడ్డరోడ్డు సమీపంలోని రోడ్డుపై గుంతలను పూడ్చారు. **నాయుడుపేట పట్టణం:** పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు వద్ద 71వ జాతీయ రహదారి పనులు మొదలు పెట్టారు. ఇక్కడి రోడ్డు మలుపు వద్ద దెబ్బతిని గుంతలు పడ్డాయి.

ముందస్తు క్రిస్మస్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పట్టణంలోని వీవీఆర్‌కల్యాణ మండపంలో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లకు నూతన వస్త్రాలను తెదేపా సీనియర్ నాయకుడు కొండేపాటి గంగాప్రసాద్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి సంధ్యారాణి, కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ● **వాకాడు, న్యూస్‌టుడే:** స్థానిక లూథరన్ చర్చిలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి పాస్టర్ల సంఘం అధ్యక్షుడు వేము దినకర్ బాబు 150 మంది పేద క్రైస్తవులకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ పాపారెడ్డి మనోజ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఎమ్మెల్యే పాశం, తెదేపా నేత గంగాప్రసాద్ తదితరులు

భూమి హద్దులు ఏర్పాటు చేయాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని కొండాగుంట శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంకు చెందిన భూమికి రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేయాలని ఆలయ ప్రతినిధి వి.రాధయ్య గురువారం అన్నారు.

భూసార పరీక్షల్లో మంచి దిగుబడులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: రైతులు భూసార పరీక్షలు నిర్వహించి ఎరువులు వినియోగించాలని జిల్లా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్యలక్ష్మి అన్నారు. గురువారం రైతులకు భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీ అనసూయ, ఏవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

తిక్కచెరువు పరిశీలన

కోట, న్యూస్‌టుడే: వంజివాక తిక్కచెరువును తహసీల్దారు జయజయరావు, ఇరిగేషన్ ఏఈ మునిరత్నం గురువారం పరిశీలించారు. ఇటీవల చెరువు ఆయకట్టు రైతులు, ఇతరులు అధికారులకు ఫిర్యాదు చేశారు. చెరువు కలుజు వదిలేస్తే వెలుపలి పొలాలు మునిగిపోతాయని కొందరు.. నీరు వదలకపోతే లోపల భూములు దెబ్బతింటాయని మరికొందరు వినతులు చేశారు. ఈ క్రమంలో వారు ఇరు పక్షాలతో మాట్లాడి సమస్య పరిష్కరించారు.

భూసేకరణకు గ్రామసభలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో వీసీఐసీ రహదారి నిర్మాణం భూసేకరణకు గురువారం పండ్లూరు, అయ్యప్పరెడ్డిపాళెం గ్రామాల్లో తహసీల్దారు రాజేంద్ర గ్రామ సభలు నిర్వహించారు. పండ్లూరు గ్రామంలో ఏడుగురు రైతులు 3.30 ఎకరాలు, అయ్యప్పరెడ్డిపాళెంలో 15 మంది రైతులు 15.98 ఎకరాలు రహదారి నిర్మాణానికి ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు.

గాయపడిన వ్యక్తి మృతి

డక్కిలి, న్యూస్‌టుడే: మండలంలోని లింగసముద్రం గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో వ్యక్తి చనిపోయినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై గోపి తెలిపారు. నడుచుకుంటూ వెళ్తున్న వెంకట్రామయ్యను ద్విచక్రవాహనం ఢీకొనడంతో మృతి చెందిన సంగతి విదితమే. ద్విచక్రవాహనంపై ఉన్న మాధవాయపాళెం గ్రామానికి చెందిన శివశంకర్(24) చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారని ఎస్సై తెలిపారు.

పలువురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పోలీసులు గురువారం విన్నమాల వాసి కె.శేఖర్ ఫిర్యాదుతో కొందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సీఐ బాబీ తెలిపారు. భూ వివాదంలో నమోదు చేశామని, ఇంకా విచారించాల్సి ఉందన్నారు.

చెంగాళమ్మ సేవలో నెలవల కుటుంబం

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీచెంగాళమ్మ పరమేశ్వరిని గురువారం ఎమ్మెల్యే దంపతులు, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సహాయ కమిషనరు ప్రసన్నలక్ష్మి ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి.. అమ్మవారికి పూజలు చేయించారు. ● **నాయుడుపేట, న్యూస్‌టుడే:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృత సరళ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెదేపా నాయకులు వారిని సత్కరించారు.

ఆలయంలో ఎమ్మెల్యే విజయశ్రీ కుటుంబ సభ్యులు

రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: సఖి సురక్ష కార్యక్రమంలో భాగంగా రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తిసుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. గురువారం సుఖి సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందిస్తారని ఆయన అన్నారు. మెప్మా సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. పాలకేంద్రం వద్ద నిర్మిస్తున్న ఆర్బీ పనులను పరిశీలించారు. డక్కిలి మండలం డి.ఉప్పరపల్లి గ్రామంలోని రమణయ్య నాయుడు మృతి చెందడంతో నివాళులర్పించారు. నేతలు రాజేశ్వరరావు, ఆనంద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు దారి చూపారు



వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని దుగరాజపట్నం పంచాయతీ పరిధిలోని కాకివాకం గ్రామస్థులకు వారం రోజుల తరువాత రాకపోకలు మొదలయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పువాగు పొంగి రహదారి కొట్టుకుపోయింది. వారం రోజులపాటు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఈనాడులో 'వారమైంది.. ఊరు దాటలే' అన్న శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

దివ్యాంగులతో ప్రేమగా మెలగాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: దివ్యాంగులతో ప్రతి ఒక్కరూ ప్రేమగా మెలగాలని విశ్రాంత ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. బుద్ధి మాంద్యం కలిగిన వారు చిన్నపిల్లలతో సమానమని ఆయన అన్నారు.

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న డిస్కం డీఈఈ సీనయ్య

విద్యుత్తు పొదుపుతో భవిష్యత్తు

వెంకటగిరి, న్యూస్‌టుడే: విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని డిస్కం డీఈఈ శీనయ్య అన్నారు. గురువారం ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా నదీతీరం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులిచ్చారు. కార్యక్రమంలో ఎంఈవోలు కొండయ్య, బాబయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లు.. ప్రజలకు తిప్పలు

బొగ్గులమిట్ట వద్ద రోడ్డుపై పారుతున్న నీరు

వెంకటగిరి, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో రోడ్లు ధ్వంసం కావడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ధర్మాపురం చెరువు వరవ కాలువను 14వ వార్డు బొగ్గులమిట్ట మీదుగా కైవల్య నదిలోకి వెళ్లేలా నిర్మాణం చేపట్టారు. ఈ కాలువ అసంపూర్తిగా ఉండడంతో ఈ ప్రాంతవాసులకు ముంపు కష్టాలు తప్పడం లేదు.

నీటిలో అదుపుతప్పి పడుతూ..

బొగ్గులమిట్ట కాలనీ ముందు భాగంలో ర.భ.శాఖ రోడ్డు వెళ్తుంది. కుర్జాగుంట, మన్నేగుంట, చెలికంపాడు తదితర గ్రామాలు సహా శ్రీకాళహస్తి మండలానికి చెందిన పలు గ్రామాలకు ఈ రోడ్డు మార్గం ఉంది. రోడ్డుకు ఇవతల వైపు ప్రైవేటు వ్యక్తుల స్థలం ఉండడంతో ఈ కాలువను అక్కడ వరకే నిర్మించి వదిలేశారు. పూర్తిగా కైవల్య నదిలోకి నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ నీరంతా నివాసాల్లోకి వెళ్లడమే కాకుండా అడ్డుగా ఉన్న రోడ్డుపై ప్రవహిస్తుంది. దాంతో ఈ మార్గంలోని రోడ్డంతా దెబ్బతింది. నిత్యం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులు రోడ్డుపై పారుతున్న నీటిలో గుంతలు కనపడక అదుపుతప్పి పడిపోతున్నారు. వాస్తవానికి ఈ కాలువను బొగ్గులమిట్ట వెనుక భాగం నుంచి మళ్లించి విద్యుత్తు ఉపకేంద్రం మీదుగా నదిలోకి కాలువ నిర్మాణం చేపడితే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

కాలువ పూడ్చి ఆక్రమించడంతో..

కాంపాళెం నుంచి రాపూరుకు వెళ్లే మార్గంలోని రోడ్డుపై వరద ప్రవహించి రోడ్డంతా గుంతలయమంగా మారింది. వెంకటగిరి చెరువు వరవ కాలువ నీటితో పాటు సమీప పొలాల్లో పడిన వర్షపు నీరు కైవల్య నదిలోకి చేరుతుంది. రోడ్డుకు ఓ వైపు ఉన్న వరవ కాలువను సమీప రైతు పూర్తిగా పూడ్చేసి కంచె నాటి ఆక్రమించడంతో ప్రస్తుతం ఈ నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే నిల్వ ఉండి చెరువును తలపిస్తోంది. ఇక్కడున్న కల్వర్టు సైతం చాలా వరకు దెబ్బతిని పూడిపోయింది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోకపోతే ఈ సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది.

గూడూరులో కొనసాగుతున్న రిలే దీక్షలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరును జిల్లా చేయాలి, లేదంటే నెల్లూరులో విలీనం చేయాలని గూడూరు జిల్లా సాధన ఐకాసా నాయకులు చేపట్టిన రిలే దీక్షలు గురువారం 5వ రోజుకు చేరుకున్నాయి. దీనికి పలు పార్టీ నాయకులు మద్దతిచ్చారు. మహబూబ్ బాషా, దశరథరామి రెడ్డి భాస్కర్, శశికుమార్, సుబ్బయ్య, వెంకటయ్య, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

రజత పతకం సాధించిన ఇంజినీరింగ్ విద్యార్థి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న హారిక పెన్‌కాక్‌సీలాట్ క్రీడలో రజత పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ విశ్వక్సేనారెడ్డి తెలిపారు. విద్యార్థినిని ఆయన అభినందించారు. పీడీ రాఘవ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

మట్టి నింపి మరమ్మతు

ఈనాడు కథనానికి స్పందన

వాకాడు, న్యూస్‌టుడే: బాలిరెడ్డిపాలెం వంతెనపై వరద పారడంతో నెల రోజులుగా పది గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. 'వంతెనపై నిర్లక్ష్యపు నీడలు' అనే శీర్షికతో 'ఈనాడు'లో కథనం వచ్చింది. స్పందించిన జమీన్‌కొత్తపాలెం ఉప సర్పంచి కిరణ్‌కుమార్‌రెడ్డి గుంతల్లో మట్టిని పోయించి మరమ్మతు చేయించారు.

14న ఐకాస సమావేశం

కోట, న్యూస్‌టుడే: గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని చేపట్టే సమావేశాన్ని విజయవంతం చేయాలని బహుజన ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక రెడ్డి కల్యాణ మండపంలో ఈ నెల 14వ తేదీన ఐకాస సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

(c) eenadu

పర్సన్ ఆఫ్ ద ఇయర్‌గా 'ఆర్కిటెక్ట్స్ ఆఫ్ ఏఐ'

ఈ ఏడాదికిగానూ 'పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా 'ఆర్కిటెక్ట్స్ ఆఫ్ ఏఐ'ని (ఏఐ సృష్టికర్తలు) ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజీన్ టైమ్ ప్రకటించింది. 2025ను ఏఐ ఏడాదిగా అభివర్ణించిన ఈ మ్యాగజీన్.. దాని శక్తి ప్రపంచానికి స్పష్టంగా కనిపించిందని పేర్కొంది. ఏఐ మన జీవితాలను మార్చడంలో, ఆశ్చర్యపరచడంలో, ఆందోళన కలిగించడంలో ప్రధాన పాత్ర పోషించిందని వివరించింది. జెన్సెన్ హువాంగ్, సామ్ ఆల్ట్‌మన్, డొనాల్డ్ ట్రంప్, బెంజమిన్ నెతన్యాహు, జోహ్రాన్ మమ్దానీ పర్సన్ ఆఫ్ ద ఇయర్ రేసులో పోటీ పడ్డారు. -న్యూయార్క్

తినండి.. హృదయపూర్వకంగా!



హిత భుక్... మిత భుక్... రుతు భుక్! ఏం తినాలో, ఎంత తినాలో, ఎప్పుడు తినాలో... తెలియాలంటారు పెద్దలు. దాన్ని ఎలా తినాలో కూడా తెలిస్తేనే ఆహారం ఆరోగ్యంగా మారుతుంది... అమృతంలా బతికిస్తుంది! వైశ్వానర విద్యగా పిలిచే ఈ విధానాన్ని మన పూర్వీకులు ఓ యజ్ఞంలా ఆచరించారు. ఇప్పుడు మాత్రం నూటికి 90 మంది ఆహార సూత్రాల విషయంలో అలసత్వం వహిస్తున్నారు.

ఎక్కడ కూర్చుంటున్నాం...

- తినడంలో క్రమశిక్షణ చాలా అవసరం.
- ప్రస్తుతం ఎక్కువ మంది.. ఫోన్, టీవీ, ల్యాప్‌టాప్ చూస్తూ, వేరే పని చేసుకుంటూ తింటున్నారు.
- ఆదరాబాదరాగా లాగించడం ఏమాత్రం మంచిది కాదు. ఆహారాన్ని ప్రశాంతంగా, ఆస్వాదిస్తూ ఆరగించాలి.
- పూర్వం నేల మీద కూర్చొని తినే వాళ్లు... తర్వాత పీట, ఆ తర్వాత డైనింగ్ టేబుల్, ఇప్పుడు నుంచొని తినడానికి అలవాటుపడ్డాం. ఇది అనారోగ్యానికి హేతువు.
- నేల మీద కూర్చున్నప్పుడు ముద్ద నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగుతాం. దీంతో పొట్టపై కొంత ఒత్తిడి పడి తిన్నది సరిపోయిందా లేదా అనేది శరీరం చెప్పేస్తుంది.
- బాసింపట్టు వేసుకోవడం వల్ల కాళ్లపై ఒత్తిడి పడి పొట్టకు రక్త సరఫరా పెరుగుతుంది. జీర్ణశక్తి మెరుగవుతుంది.

పొట్టను నింపేయొద్దు!

- జీర్ణాశయాన్ని మూడు భాగాలుగా భావించి రెండు భాగాలే ఆహారం తీసుకోవాలి. మిగతాది ఖాళీగా ఉంచాలి
- చాలా మంది భోజనం చేసిన వెంటనే మళ్లీ ఏదో ఒక చిరుతిండి తింటారు. ఇది ఉడికే అన్నంలో బియ్యం వేయడం లాంటిదే.
- కొందరు అన్నం పూర్తిగా తిన్నాక ఒకేసారి నీళ్లు తాగుతుంటారు. దానికన్నా భోజనం చేసేటప్పుడు కొద్దికొద్దిగా నీళ్లు తాగడం మేలు చేస్తుంది.
- 3-4 గంటల విరామం తర్వాతే మళ్లీ ఏదో ఒకటి తినాలి.
- రాత్రి భోజనాన్ని వీలైనంత త్వరగా ముగించాలి.
- సమయానికి ఆకలి, దాహం, రుచి లేని తేన్పులు రావటం, మల విసర్జన సాఫీగా కావడం..ఈ లక్షణాలన్నీ ఆహారం సరిగా జీర్ణమవుతోందనడానికి సూచనలు.

గుటుక్కుమనిపించొద్దు...

- ముద్ద పెట్టుకోగానే చాలా మంది గుటుక్కున మింగుతారు.
- అలా కాకుండా కనీసం 15 నుంచి 20 సార్లు నమిలి మింగాలి.
- లెక్కపెట్టుకోలేమనుకుంటే... ఆహారం ద్రవరూపంలోకి మారే దాకా నమలాలి. ఇలా చేస్తే సగం నోట్లోనే జీర్ణమయ్యి పొట్ట మీద భారం తగ్గుతుంది.
- సరిగ్గా నమలకపోవడం వల్ల తిన్నది జీర్ణంకావడానికి చాలా సమయం పడుతుంది.
- కచ్చాపచ్చాగా నమిలిన ఆహారం ఎక్కువ సేపు కడుపులో ఉండటంతో పులి తేన్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి.

- ఈనాడు, అమరావతి

మీ ప్లేట్‌లో ఏముంది?

- కంచాన్ని నాలుగు భాగాలు చేసుకోవాలి. 50 శాతం కూరగాయలు, ఆకుకూరలు, సలాడ్‌లు ఉండాలి. మిగతా 25 శాతం ప్రొటీన్, మరో పావువంతు కార్బోహైడ్రేట్లు ఉండేలా చూసుకోవాలి. దీన్నే హెల్దీ ప్లేట్ అంటాం.
- మనలో ఎక్కువ మంది పెద్ద ప్లేట్‌లో అన్నం పెట్టుకుని ఏదో ఓ మూల కొంచెం కూర వేసుకుంటాం. అలా కాకుండా ఈసారి నుంచి ప్లేట్‌లో ముందు కూర వడ్డించుకోండి. అందులో సగం అన్నం పెట్టుకొని తినండి. దీని వల్ల కార్బోహైడ్రేట్లు తగ్గి పీచు శాతం పెరుగుతుంది.

–వినీత మామిళ్ల, పోషకాహార నిపుణురాలు

అబ్బ.. ఏం పెరిగాయి!

చూడగానే ఈ చెట్లు భవనాన్ని దాటి పెరిగాయనిపిస్తోంది కదూ! కానీ ఇవి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కాకజ్యోతి ప్రాసెస్ భవనం పైన ఉన్న టెర్రస్ గార్డెన్‌లోనివి. సాధారణంగా మిద్దెపై పది అడుగుల వరకు ఎత్తున్న చెట్లు పెంచుతుంటారు. ఇక్కడ మాత్రం కాండం సన్నగా ఉండి ఏకంగా 80-100 అడుగుల ఎత్తు పెరిగే అరికా కాటేచు అనే ఫిలిప్పీన్స్‌కు చెందిన తాటిజాతి(మనం వక్క చెట్లని పిలుస్తాం) చెట్లను, ఆస్ట్రేలియాకు చెందిన ఫాక్స్ టైల్ తాటిచెట్లను ఏర్పాటు చేశారు. ఉక్కు వంతెన పైనుంచి వెళ్లేవారు వీటిని చూసి మిద్దెపై ఇంత పెద్ద చెట్లా అని ఆశ్చర్యపోతున్నారు. –ఈనాడు, హైదరాబాద్

ఈదే బల్బులు!

విద్యుత్ బల్బుల్లా కనిపిస్తున్న ఈ చిరు జీవులను సముద్ర కప్పలుగా మత్స్యకారులు పిలుస్తారు. తీరానికి దూరంగా చాలా లోతున సంచరించే ఇవి.. ఆహార అన్వేషణకు పైకి వచ్చినప్పుడు వలల్లో పడతాయి. ఇటీవల రుషికొండ తీరంలో మత్స్యకారుల వలకు ఈ జీవులు చిక్కాయి. వీటిపై ఏవైనా పెద్ద జీవులు దాడికి యత్నించినా లేదా వలల్లో చిక్కినా భయాందోళనకు గురై బెలూన్ల తరహాలో ఇలా ఉబ్బుతాయని వారు వివరించారు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం (సాగర్‌నగర్)

గిత్తల్లో మొనగాడు!

పొట్టిగా.. దిట్టంగా కనిపిస్తున్న ఈ పుంగనూరు గిత్తను చెన్నైకి చెందిన జాతీయ పాడి అభివృద్ధి సంస్థ(ఎన్‌డీడీబీ) రూ.3 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ గిత్త వీర్యం చాలా నాణ్యమైనదని తేలడంతో ఇంత డబ్బు వెచ్చించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం సమనసకు చెందిన మంచిగంటి మహేష్ ఏడాది క్రితమే రూ.లక్ష పెట్టి కొని, దానికి రావణ్ అని పేరుపెట్టి పెంచుకుంటున్నారు. ఇదే క్రమంలో మంచి పుంగనూరు గిత్తల గురించి ఆరా తీస్తున్న చెన్నై ఎన్‌డీడీబీ ప్రతినిధుల దృష్టిలో ఇది పడింది. వెంటనే దాని వీర్యాన్ని సేకరించి, పరీక్షించి.. కొనుగోలు చేసి గురువారం తమ వెంట తీసుకెళ్లారు. గిత్త వయసు నాలుగేళ్లు.

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పోస్టర్ @ రూ.35 కోట్లు

స్టార్ వార్స్ సినిమాను 50 ఏళ్ల క్రితం ప్రపంచానికి పరిచయం చేసిన పెయింటింగ్ వేలంలో దాదాపు రూ.35.2 కోట్లకు అమ్ముడుపోయింది. గురువారం డాలస్‌లో ఈ వేలం జరిగింది. సినిమా పోస్టర్ డిజైనర్ టామ్ జంగ్ ఈ పెయింటింగ్‌ను వేశారు. వేలంలో దీన్ని కొన్న వారు తమ వివరాలను వెల్లడించలేదు. -వాషింగ్టన్

కోరింగలో కొత్తందాలు!

అంతరించిపోతున్న పక్షి జాతుల్లో ఇండియన్ స్కిమ్మర్ ఒకటి. జలవనరులపై తక్కువ ఎత్తులో ఎగురుతూ కింది దవడతో నీటిని చీల్చుకుంటూ చేపలను వేటాడడం వీటి ప్రత్యేకత. మధ్యప్రదేశ్‌లోని చంబల్, ఒడిశాలోని మహానది పరిసరాల్లో సంతానోత్పత్తి కోసం స్థావరాలు ఏర్పాటు చేసుకుంటాయి. శీతాకాలంలో ఆహారం కోసం తెలుగు రాష్ట్రాల్లోని తీరప్రాంత నదీ ముఖద్వారాల వద్దకు వస్తాయి. కాకినాడ జిల్లా కోరింగ అభయారణ్యం, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని భైరవపాలెం ప్రాంతాల్లో కొన్ని రోజులుగా కనువిందు చేస్తున్నాయి. చాకు లాంటి రెక్కలతో.. ఎర్రటి పదునైన ముక్కుతో గుంపులుగా వేటసాగిస్తున్నాయి. ఇసుకలో గూళ్లు కట్టుకొని, సేదదీరుతున్నాయి. వీటిని వేటాడడం నేరమని డీఎఫ్‌వో రామచంద్రరావు చెప్పారు.

– ఈనాడు, కాకినాడ

గ్రామీణ తహసీల్దార్‌గా జనార్దన్‌రాజు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ తహసీల్దార్‌గా జనార్దన్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. గురువారం కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు డీటీలు జయంత్, మోహన్‌బాబు, సీఎస్‌డీటీ యుగంధర్, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటేశ్వరనాయుడు ఆధ్వర్యంలో సభ్యులు ఆయన్ను అభినందించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ రామాంజులునాయక్ కలెక్టర్ కార్యాలయ ఏవోగా బదిలీపై వెళ్లారు. ఆర్ఐ రఘువర్మ, సర్వేయర్ హేమకుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

జనార్దన్ రాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రెవెన్యూ అధికారులు

యూటీఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఎన్నికలు గురువారం కమ్మకండ్రిగ ఉన్నత పాఠశాలలో జరిగాయి. పరిశీలకులుగా గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య వ్యవహరించారు. మండల నూతన అధ్యక్షుడిగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా పీవీఎస్ రాజు, గౌరవాధ్యక్షులుగా జగన్నాథం, కోశాధికారిగా రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా పరమేశ్వరి, రామకృష్ణలను ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శి అవనిగడ్డ పద్మజ, నాగేశ్వరనాయుడు పాల్గొన్నారు.

రాజేష్, రాజు

ఎస్సైలుగా బాధ్యతల స్వీకరణ

తిరుచానూరు: తిరుచానూరు ఎస్సైలుగా టీవీ సుధాకర్, సిద్ధారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సీఐ సునీల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఎస్సైలకు ఆయన దిశానిర్దేశం చేశారు.

టీవీ సుధాకర్, సిద్ధారెడ్డి

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

తిరుపతి (విద్య) : బైరాగిపట్టెడలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీశంకర్, మండల విద్యాధికారి బాలాజీ, సీఎంఓ సురేష్, ఏఎంఓ చంద్రశేఖర్ నాయుడు, ఏపీవో సుధాకర్ పాల్గొన్నారు.

కర్మక్రియలకు ఎమ్మెల్యే హాజరు

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: రామిరెడ్డిపల్లి పంచాయతీ కూచువారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల వాసునాయుడు కర్మక్రియలకు గురువారం ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. తెదేపా మండలాధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, నాయకులు సునీల్, మేఘనాథనాయుడు, గౌస్‌బాషా, ధనంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసునాయుడు చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే నాని, స్థానిక నాయకులు

ఆలకించి.. అడ్డంకులు తొలగించండి

ఎమ్మెల్యే జనవాణిలో విన్నపాల వెల్లువ

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పలువురు తమ కష్టాలను, సమస్యలను విన్నవించారు. స్థానిక ఎన్జీవో కాలనీలోని కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి 102 వినతులు అందాయి. రెవెన్యూ విభాగానికి సంబంధించి 39 వినతులు వచ్చాయి. ఎక్కువ భాగం రేషన్ కార్డులు, ఇంటిపట్టాలు, భూఆక్రమణలకు సంబంధించినవి ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 22 వినతులు అందాయి. ఇకపై మొదటి, మూడో శనివారాల్లో కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

జనవాణిలో ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక అధికారులు

రహదారిని ఆక్రమించారు

13వ డివిజన్ ఎస్టీవీనగర్‌లోని డా.బి.ఆర్.అంబేడ్కర్ ప్రాథమిక పాఠశాల వెనుకవీధిలో రోడ్డు ఆక్రమణలు తొలగించాలని లక్ష్మీదేవి, అమరావతిలు వినతిపత్రం అందజేశారు. రోడ్డును ఆక్రమించి తొట్టెలు, పూల చెట్లు పెట్టడంతో అత్యవసర పరిస్థితుల్లో ఆటో రావాలన్నా ఇబ్బందిగా ఉందని, వెంటనే తొలగించి న్యాయం చేయాలని కోరారు.

పించను కోసం నిరీక్షణ

స్థానిక 44వ డివిజన్ మధురానగర్‌కు చెందిన నిర్మలాదేవి పించను నిలిపివేశారని వాపోయారు. తన కుమారుడు కారు అమ్మేసి చాలారోజులు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్లుగా తిరుగుతున్న తనకు పించనుతోపాటు గృహం మంజూరు చేయాలని కోరారు.

డివైడర్లతో అడ్డంకులు

తిరుమల బైపాస్ రోడ్డు కొర్లగుంట కూడలిలో డివైడర్లు తొలగించి వాహనాల రాకపోకలను అనుమతించాలని ఐదో డివిజన్‌కు చెందిన న్యాయవాది నారాయణ వినతిపత్రం అందించారు. రోడ్డు మార్గం మూసేయడంతో పాఠశాలలు, ఆసుపత్రులకు వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

పనులు వేగవంతం చేయండి

కెనడినగర్‌లోని ఎంఆర్ఎఫ్ టైర్స్ వద్ద డివైడర్‌ను తొలగించి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎం.నాగరాజయాదవ్, కొండా రాజా కోరారు. లక్ష్మీపురం కూడలిలో జరుగుతున్న పనులు వేగవంతం చేసి రాకపోకలను అనుమతించాలని విన్నవించారు.

పద్మావతీ ఘాట్‌లో ఆకట్టుకునేలా సుందరీకరణ

తిరుచానూరు, న్యూస్‌టుడే: స్వర్ణముఖి నదిలో చేపట్టనున్న శ్రీపద్మావతీ ఘాట్ వద్ద సందర్శకులను ఆకట్టుకునేలా సుందరీకరణ పనులు చేస్తామని తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఘాట్ అభివృద్ధి పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. దాదాపు రెండు వంద మీటర్ల విస్తీర్ణంలో పదివేల మంది నుంచి ఇరవై వేల మంది కూర్చొనేలా ఘాట్‌ను తీర్చిదిద్దుతామన్నారు. ప్రతిరోజూ సాయంత్రం గంగా హారతి కార్యక్రమం ఉంటుందని.. అదే సమయంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా లేజర్ షో ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు.

అధికార ప్రతినిధుల సమావేశానికి హాజరు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ అధికార ప్రతినిధుల సమావేశానికి జిల్లాకు చెందిన నాయకులు హాజరయ్యారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనితతో జిల్లా నాయకులు డా.కోడూరు బాలసుబ్రహ్మణ్యం, రెడ్డివారి గురవారెడ్డి, ప్రమోద్ సమావేశమయ్యారు.

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యూదిల్లీ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ తప్పనిసరి అని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఐటీ ఛైర్మన్ సత్యమూర్తి అన్నారు. వెంకట్రామాపురంలోని సెవెన్‌హిల్స్ ఫార్మసీ కళాశాలలో గురువారం రాష్ట్రంలోని ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, నోడల్ అధికారులకు ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. అనంతరం బయోమెట్రిక్ విధానంపై అవగాహన కల్పించారు. జషు భాయ్ హిరాభాయ్ చౌదరి, డా.నిరంజన్ బాబు పాల్గొన్నారు.

ఎమ్మెస్ సుబ్బలక్ష్మి వర్ధంతి

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఎమ్మెస్ సుబ్బలక్ష్మి వర్ధంతి సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. స్థానిక పూర్ణకుంభం కూడలి వద్ద ఉన్న సుబ్బలక్ష్మి విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. గుండాల గోపీనాథ్‌రెడ్డి, చిత్రపు హనుమంతరావు, ఎం.రామచంద్రయ్య, కృష్ణారావు, కృష్ణమూర్తి, కేఎన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

మఠం భూముల్లో ఇరువర్గాల వివాదం

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: గాంధీపురం పంచాయతీలోని హథీరాంజీ మఠం భూముల్లో ఇరువర్గాల మధ్య భూవివాదం నెలకొంది. బాలాజీ డెయిరీకి పడమరగా సర్వే నం.13లో గురువారం ఓ వర్గం వచ్చి జేసీబీతో పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లు తొలగించడానికి పనులు ప్రారంభించారు. స్థానికంగా ఉన్న కొందరు ఆ స్థలాన్ని తాము ఓ రైతు నుంచి 31 మంది ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేశామని అడ్డుకున్నారు. ఇరువర్గాలు తమ అనుచరగణంతో మఠం భూముల్లోకి రావడంతో ఉత్కంఠ నెలకొంది. నాలుగు నెలల కిందట ఈ భూమిలో ఇరువర్గాల మధ్య వివాదం రేగడంతో పంచాయితీ పోలీస్ స్టేషన్‌కు చేరి తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. ఇప్పుడు నిర్మాణాలు చేపట్టడానికి పనులు ప్రారంభించడంతో స్థానికులు అడ్డుకున్నారు. విషయం తెలియడంతో ముత్యాలరెడ్డిపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను పంపించేశారు. దస్త్రాలు తీసుకురావాలని ఆదేశించారు. విషయం తెలుసుకున్న మఠం సూపరింటెండెంట్ కేశవులు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మఠం భూముల్లో క్రయవిక్రయాలు చెల్లవని, దీనికి సంబంధించి గతంలోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. పనులు నిలుపుదల చేయాలని సూచించారు.

యూరియాపై రైతులకు ఆందోళన వద్దు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో క్లస్టర్ల వారీగా యూరియా సరఫరా జరుగుతోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏవో మమత అన్నారు. గురువారం రాయలచెరువులో ఆమె రైతులతో మాట్లాడారు. మండలంలో ప్రస్తుత రబీ సీజన్‌లో 1400 ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేశామని, అందుకు అనుగుణంగా మొదటి దఫా కింద ఎకరాకు 30 కిలోల చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు రైతులకు ప్రతి పంచాయతీలో యూరియా సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. యూరియా పంపిణీపై రైతులతో రాజకీయం చేయడం వైకాపాకు తగదని తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి విమర్శించారు. సింగల్‌విండో కార్యాలయాలలో తెదేపా నాయకులు, వ్యవసాయ అధికారి మమతతో కలిసి మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలో 2,255 బస్తాల యూరియా పంపిణీ చేశామని, మరో రెండురోజుల్లో 1200 బస్తాలు పంపిణీకి సిద్ధంగా ఉందన్నారు. సింగల్‌విండో ఛైర్మన్ జనార్దన్‌చౌదరి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గిరిబాబు, కోరా హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గజరాజుల రాకతో ఆరేపల్లి గజగజ

చంద్రగిరి గ్రామీణ: కొద్ది రోజులుగా అలికిడి లేని ఏనుగులు గురువారం అర్ధరాత్రి ఆరేపల్లి రంగంపేట పంచాయతీ పరిధిలోని నాగపట్ల గ్రామ సమీపంలో ప్రత్యక్షమయ్యాయి. 12 పెద్ద, నాలుగు గున్న ఏనుగులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మారిశెట్టి సిద్ధప్ప, రవి అనే రైతులకు చెందిన పశుగ్రాసం, మామిడి తోట, ఫెన్సింగ్ కూసాలు ధ్వంసం చేశాయి. అటవీశాఖ అధికారులు వాటిని దట్టమైన అటవీ ప్రాంతంలోకి తరమడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని తిరుపతి డీఎఫ్ఓ సాయిబాబాతో మాట్లాడారు. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చూడాలని కోరడంతో ఆయన డ్రోన్ బృందాన్ని హుటాహుటిన పంపారు. అత్యాధునిక నైట్‌విజన్ డ్రోన్ సాయంతో ఏనుగుల సంచారం గుర్తించి అటవీ ప్రాంతంలోకి తరిమేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఏనుగులను తరుముతున్న అటవీశాఖ అధికారులు, గ్రామస్థులు

తీర్థకట్ట వీధి.. మురుగుతోంది

తీర్థకట్ట వీధిలోని సాయిబాబా ఆలయం సమీపంలో ఉన్న యూడీఎస్ మ్యాన్‌హోల్ నుంచి మురుగు నిరంతరం పొంగుతోంది. మూడునెలలుగా సమస్య నెలకొన్నప్పటికీ నగరపాలిక అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. దుర్వాసన తోడు పరిసరాల్లో కాలు మోపలేని దుస్థితి నెలకొందని, వేలాదిమంది రాకపోకలు సాగించే రద్దీ వీధిలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని స్థానికులు విన్నవిస్తున్నారు. - **న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)**

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తిరుపతి వెస్ట్ చర్చి వద్ద గురువారం జరిగింది. కాట్పాడి ప్యాసింజర్ రైలు వెళ్తుండగా సుమారు 50 ఏళ్ల పురుషుడు దాని కిందపడ్డారు. ఎలాంటి గుర్తింపు ఆధారాలు లేకపోవడంతో గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని రుయా ఆస్పత్రికి తరలించారు.

జూదరుల అరెస్టు

యర్రావారిపాలెం: ఆవులయ్యగారిపల్లి వద్ద జూదం ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1100 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లోకేశ్ గురువారం తెలిపారు. సిబ్బంది సునీల్, సుబ్రహ్మణ్యం, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖకు మహర్దశ

నేడు తొమ్మిది కంపెనీలకు భూమి పూజ

ఈనాడు-విశాఖపట్నం: సాగరతీరంలో ఐటీ వెలుగులు మొదలయ్యాయి. కొత్త పెట్టుబడులతో విశాఖ కొంగొత్తగా మారనుంది. ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్‌తోపాటు మరో ఎనిమిది కంపెనీల భూమి పూజకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శుక్రవారం శంకుస్థాపనలు జరగనున్నాయి. ఈ కంపెనీల ద్వారా రాబోయే మూడేళ్లలో భారీగా ఉద్యోగాలు కల్పించనున్నారు.



విశాఖ ఐటీ హబ్‌గా మారుతున్న నేపథ్యంలో రుషికొండ ఐటీ అసోసియేషన్ ప్రతినిధులు సృజనాత్మకంగా రూపొందించిన విశాఖ ఏఐ చిత్రం

అందివచ్చే అవకాశాలు ఎన్నో..

★ గూగుల్, మెటా, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుండటంతో ఏఐ ఆధారిత స్టార్టప్స్ వస్తాయి.

★ రెండు ప్రధాన భూగర్భ సముద్ర కేబుల్స్, ల్యాండింగ్ స్టేషన్స్‌తో హై స్పీడ్ ఇంటర్నెట్, హైస్పీడ్ కంప్యూటింగ్ వల్ల హై టెక్నాలజీ ఇండస్ట్రీస్ వస్తాయి. ★ పెరుగుతున్న ఐటీ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలతో స్థానిక యువతను సన్నద్ధం చేసుకోవచ్చు.

★ బ్యాంకింగ్, బీమా రంగాల పెట్టుబడులు పెరుగుతాయి.

★ రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంటుంది.

★ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

★ టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి కంపెనీలు క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తుండటంతో అనుభవజ్ఞులైన నిపుణులు, కంపెనీల దృష్టి విశాఖపై ఉంటుంది.

వీటిపైనా దృష్టి పెడితేనే..

విశాఖకు భారీగా పెట్టుబడులు వస్తున్న సమయంలో కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. పార్కింగ్ స్థలాలు, బస్‌స్టాప్‌లు, విశాలమైన రోడ్లు, ఫ్లైఓవర్లతో సహా పట్టణ మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, ముంబైకి కొత్త రైళ్లను ఏర్పాటు చేసి కనెక్టివిటీని మెరుగుపర్చాలి. దువ్వాడ, గోపాలపట్నం రైల్వేస్టేషన్ల సామర్థ్యం పెంచాలి.

★ భోగాపురంలో నిర్మించే కొత్త విమానాశ్రయంతో పాటు.. విశాఖ విమానాశ్రయాన్ని కూడా అందుబాటులో ఉంచాలి.

భూమి పూజ జరిగే కంపెనీలు ఇవే..

కంపెనీ	పెట్టుబడి (రూ.కోట్లలో)	భూ కేటాయింపు (ఎకరాల్లో)
కాగ్నిజెంట్	1583	22.19
మదర్సన్ టెక్నాలజీ	109.73	3.55
ఫ్లూయెంట్ గ్రిడ్	150	4.05
నాన్‌రెల్ టెక్నాలజీస్	50.60	1.00
క్వార్క్స్ టెక్నోసాఫ్ట్	115	4.00
టెక్ తమ్మిన	62	0.81
సత్వా గ్రూప్	1500	30.00
ఇమాజిన్నోవేట్	140	3.32
ఏసీఎన్ ఇన్ఫోటెక్ హెల్త్‌కేర్	30	--

వేగంగా అమలు కావాలి: మౌలిక సదుపాయాలపై ప్రణాళిక వేగంగా అమలు కావాలి. అప్పుడు ఇంకా పెట్టుబడులు వస్తాయి. ఇప్పటికే చంద్రబాబు, లోకేశ్ విజన్‌తో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు విశాఖకు వస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిపెట్టి కేంద్ర సాయంతో పూర్తి చేస్తారన్న నమ్మకం ఉంది' అని రుషికొండ ఐటీ హిల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, విశాఖ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు **ఓ.నరేష్‌కుమార్** పేర్కొన్నారు.

కోల్‌కతాలో.. ఏపీ పర్యాటక కేంద్రం

★ ఏర్పాటు దిశగా ప్రణాళిక

కోల్‌కతాలో ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్

ఈనాడు, విశాఖపట్నం: అరకు, అనంతగిరి, విశాఖ నగరంలో పర్యటించే సందర్శకుల్లో పశ్చిమ బెంగాల్ వాసులు అధికం. డిసెంబరు, జనవరిలో ఎక్కువగా వస్తారు. వారిని మరింతగా ఆకర్షించేలా ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) అధికారులు ఇటీవల కోల్‌కతాలో పర్యటించారు. అక్కడ ఏపీ సెంట్రల్ రిజర్వేషన్ కేంద్రాన్ని కొత్తగా ఏర్పాటు చేసేందుకు ఆ రాష్ట్ర అధికారులను సంప్రదించారు. ఇటీవల కోల్‌కతాలో నిర్వహించిన 'ట్రావెల్ మార్ట్' ప్రదర్శనలో ఏపీటీడీసీ స్టాల్‌కు మంచి స్పందన వచ్చింది. రిసార్ట్‌లు ఎక్కడెక్కడున్నాయి, వసతులు ఏమిటి.. ఎవర్ని సంప్రదించాలనే అంశాలను ఎక్కువ మంది ఆరా తీశారు. డిమాండ్ గమనించిన అధికారులు ... కోల్‌కతా పర్యాటకశాఖాధికారులతో కలిసి ఏపీ కేంద్రాన్ని నిర్వహిస్తే బాగుంటుందని భావించారు. ఏపీటీడీసీ ఎండీ ఆదేశాల మేరకు ముందుకు సాగనున్నారు.

మిగిలిన రాష్ట్రాల్లోనూ: పశ్చిమ బెంగాల్‌తో పాటు తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల పర్యాటకులు విశాఖను సందర్శిస్తారు. ఆయా రాష్ట్రాల పర్యాటకశాఖ ఉన్నతాధికారులతోనూ చర్చించాలనుకుంటున్నాం. అక్కడా సెంట్రల్ రిజర్వేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఇరు రాష్ట్రాల సిబ్బందితో కార్యకలాపాలు నిర్వహించాలనేది ఆలోచన. ఉన్నతాధికారుల సూచన మేరకు కసరత్తు ఆరంభించాం. - **జి.జగదీష్, డీవీఎం, విశాఖ**

నగరానికి చేరుకున్న మంత్రి లోకేశ్

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: నగరంలో శుక్రవారం జరగనున్న ఐటీ కంపెనీల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం చేరుకున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, పి.గణబాబు, జిల్లా ఉన్నతాధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన నగరంలోని తెదేపా కార్యాలయానికి చేరుకొని అక్కడ పలువురి నుంచి వినతులు స్వీకరించారు.



మంత్రి లోకేశ్‌కి స్వాగతం పలుకుతున్న మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు

సింహాచలానికి డబుల్ డెక్కర్ సర్వీసు ప్రారంభం

సింహాచలం, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో పర్యాటక ఆకర్షణగా ప్రవేశపెట్టిన డబుల్ డెక్కర్ బస్సు సర్వీసులు గురువారం నుంచి సింహాచలం వరకు పొడిగించారు. ఇప్పటికే ఈ దారిలో బస్సులు నడిపేందుకు పర్యాటక శాఖ అధికారులు ట్రయల్‌రన్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆర్‌కే బీచ్ నుంచి సింహాచలం కొండ దిగువ బస్టాండు వరకు డబుల్ డెక్కర్ బస్సులు నడపనున్నట్లు సిబ్బంది తెలిపారు. తొలిరోజు మూడు సర్వీసులు నడిపారు. పెద్దలు రూ.263, పిల్లలు రూ.105లతో టికెట్లు కొనుగోలు చేస్తే 24 గంటల్లోగా ఎప్పుడైనా ఈ బస్సులో ప్రయాణించవచ్చని సిబ్బంది తెలిపారు. ఆర్‌కే బీచ్ నుంచి సింహాచలం సర్వీసులకు సంబంధించి రాకపోకల సమయాలు ఇంకా నిర్ణయించాల్సి ఉందన్నారు. సింహాచలంలో బస్సు నిలిపేందుకు బస్‌స్టాప్, టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే దీనిపై దేవస్థానం ఈవోను లేఖ ద్వారా కోరినట్లు వివరించారు.

నేడు సీఎం చంద్రబాబు రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ శుక్రవారం విశాఖ రానున్నారు. ఉదయం 11.30 గంటలకు మధురవాడ ఐటీహిల్-3 హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. పలు ఐటీ సంస్థల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. తర్వాత రుషికొండ సమీప ఏ-1 గ్రాండ్ ఫంక్షన్ హాల్లో 'విశాఖ ఎకనామిక్ రీజియన్(వీఈఆర్)'పై సమీక్షలో పాల్గొంటారు. తర్వాత తిరుగుపయనమవుతారు.

అమ్మవారి దర్శనం.. శుభకరం

కనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం కలువ పూలతో ప్రత్యేక అలంకరణ చేశారిలా. -న్యూస్‌టుడే, వన్‌టౌన్

6లో

పైరవీలతో పాగా.. వసూళ్లు బాగా..!

దుకాణాల ఏర్పాటులో లోగుట్టు

మద్దిలపాలెంలో వ్యాపారాల కోసం జీవీఎంసీ ఎంపిక చేసిన స్థలం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో నడక మార్గాలు, రహదారి పక్క స్థలాలు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిని 'ఆపరేషన్ లంగ్స్' పేరిట ఇటీవల జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు తొలగించారు. అప్పుడే 'నైట్ ఫుడ్ స్ట్రీట్'ను ఖాళీ చేయించారు.

ఆ సమయంలో వ్యాపారులు ఆందోళన చేయగా, ప్రత్యామ్నాయంగా వ్యాపార స్థలాలు ఎంపిక చేసి.. దుకాణదారులకు కేటాయిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. నేటికీ హామీ నెరవేర్చలేదు. దీంతో వ్యాపారాలు బాగా జరిగే ప్రాంతాల్లో దుకాణాల కోసం పైరవీలు ప్రారంభమయ్యాయి.

మళ్లీ అక్కడే..!

దుకాణాలు కోల్పోయిన వారంతా ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, గతంలో తొలగించిన ప్రాంతంలోనే దుకాణం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు దుకాణాలు ఏర్పాటు చేశారు. వారంతా స్థానిక చోటా నాయకులకు రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకు ముట్టజెప్పినట్టు సమాచారం.

★ ఎంవీపీకాలనీ, పెదవాల్తేరు, కరకచెట్టు పోలమాంబ దేవాలయం, జగదాంబకూడలి- కొత్తరోడ్డు, ఆరిలోవ సమీప బాలాజీనగర్, అంబేడ్కర్ విగ్రహం పరిసర ప్రాంతాల్లో నూతనంగా దుకాణాలు వెలిశాయి.

పాతవాళ్లదే హవా...!

జీవీఎంసీ ఏర్పాటు చేయబోయే స్మార్ట్ వెండింగ్ జోన్‌లోనూ దుకాణాల కోసం బేరసారాలు జరుగుతున్నాయి. ఒక్కో దుకాణానికి రూ.1.50 లక్షలు నుంచి రూ.2 లక్షలు ఇచ్చేలా ఒప్పందాలు కుదురుతున్నాయి. ఆ మేరకు ముందుగా రూ.30 వేలు వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. గతంలో ఎవరైతే దుకాణాల నిర్వహణ చూస్తూ, నెలవారీ మామూళ్లు వసూలు చేశారో... ఇప్పుడు మళ్లీ ఆ వ్యక్తులే కొత్త దుకాణాల ఏర్పాటుకు పలువురు వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

సమన్వయం లేకపోవడంతోనే..: ★ 'ఆపరేషన్ లంగ్స్'లో దుకాణాలు తొలగించిన వ్యాపారులకు వ్యాపార స్థలాలను కేటాయించేలా జీవీఎంసీ ఆధ్వర్యంలో 22 ప్రాంతాలను ఎంపిక చేశారు. ఆయా ప్రాంతాల్లో వసతులు కల్పించి, వ్యాపారులను అక్కడికి తరలించాల్సి ఉన్నా.. నేటికీ ఒక్క వెండింగ్ జోన్ ప్రారంభించలేదు. ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎవరికీ మామూళ్లు ఇవ్వకుండా వ్యాపారాలు చేసుకోవడానికి సహకరిస్తామని చెప్పిన అధికారులు, ఆ మేరకు ఏర్పాట్లు చేయలేదు.

★ క్షేత్రస్థాయిలో వ్యాపారుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసిన యూసీడీ అధికారులకు, స్థలాలను ఎంపిక చేసిన పట్టణ ప్రణాళికాధికారులకు మధ్య సమన్వయం లేకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది.

సకాలంలో చికిత్సే కీలకం..

'స్క్రబ్ టైఫస్'పై ఆందోళన వద్దు
జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు

ఈనాడు, విశాఖపట్నం: ఉత్తరాంధ్రలో 'స్క్రబ్ టైఫస్' కేసులు పెరుగుతుండటంతో ప్రజలు భయపడుతున్నారు. తాజాగా వ్యాధి లక్షణాలతో దేవరాపల్లికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి మరణించడంతో ఆందోళన చెందుతున్నారు. అయితే 'స్క్రబ్ టైఫస్'పై ఆందోళన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. ఇది కొత్తగా వచ్చిన వ్యాధి కాదని, సకాలంలో చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఇక్కడే ఎందుకంటే..

★ ఈ ఏడాది ఇప్పటివరకు ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో 200కు పైగా కేసులు బయటపడ్డాయి. అందులో ఎక్కువ శాతం విశాఖలోవే.

★ జిల్లాలో ఆసుపత్రులు, ప్రయోగశాలలు ఎక్కువగా ఉన్నాయి. మెరుగైన వైద్య సదుపాయాలుండటంతో అనకాపల్లి, విజయనగరం జిల్లాల నుంచి అనుమానిత లక్షణాలున్న బాధితులు ఎక్కువగా ఇక్కడికి వస్తున్నారు. దీంతో ఇక్కడే కేసులు ఎక్కువగా బయట పడుతున్నాయి. అందులో అధిక భాగం కేజీహెచ్‌లో నిర్ధారణ అవుతున్నాయి.

★ మరోవైపు రాష్ట్రంలోనే ఎక్కువ కేసులు నమోదైన జాబితాలో విశాఖ ఉండటంతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు.

★ కలెక్టర్ సూచనల మేరకు వైద్యులు, సిబ్బందితో కూడిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ఆర్ఆర్‌టీ)లు ఏర్పాటు చేశారు. ఒకే ప్రాంతంలో ఐదు కంటే ఎక్కువ కేసులుంటే ఆ బృందం వెళ్లి పరీక్షిస్తుంది.

★ ఎవరికైనా వ్యాధి లక్షణాలుంటే నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించాలని డీఎంహెచ్‌వో **జగదీశ్వరరావు** సూచించారు.

లక్షణాలు.. అకస్మాత్తుగా 99 డిగ్రీలకు పైగా జ్వరం, అలసట, తలనొప్పి, వాంతులు, దద్దుర్లు, శరీరంపై నల్లటి మచ్చలు.

అలా.. గుర్తించారు

ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన మైక్రోబయాలజీ విభాగ వైద్యులు గతేడాది దీనిపై పరిశోధన చేశారు. 2023 ఫిబ్రవరి నుంచి 2024 ఫిబ్రవరి వరకు కేజీహెచ్‌లో ఇన్‌పేషెంట్లుగా చేరిన మొత్తం 507 మంది అనుమానితుల నమూనాలు పరీక్షించారు. అందులో 49 మందికి స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా గుర్తించారు. బాధితుల్లో మహిళల (30.6 శాతం) కంటే పురుషులే (69.4 శాతం) ఎక్కువగా ఉన్నారు. వారిలో ఆరుగురు జ్వరం రావడానికి ముందు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినట్లు గుర్తించారు. వారిలోనూ యువత ఎక్కువగా ఉండటం గమనార్హం.

నిర్లక్ష్యం చేస్తేనే సమస్య..

'స్క్రబ్ టైఫస్'పై భయపడాల్సిన అవసరం లేదు. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. జ్వరం వచ్చిన 3 నుంచి 5 రోజుల్లో పరీక్షలు చేయించుకోవాలి. త్వరగా గుర్తించకపోవడం వల్ల సమస్య తీవ్రమవుతుంది' అని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ **కె.రాంబాబు** పేర్కొన్నారు.


48వ వర్ధంతి
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ..
మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ..
భార్య: K.చిట్టెమ్మ (లేటు)
కుమారుడు
K. రవికుమార్
కోడలు
ఇందిరా ప్రియదర్శిని
మనుమలు, మునిమనుమలు
మరియు కుటుంబ సభ్యులు
కీ॥శే॥ కొత్తపల్లి రామారావు గారు
INTUC: General Secretary, AP and Member of India
శ్రీ వెంకటేశ్వరనగర్ - RKబీచ్
మరణం : 12-12-1977

9 జిల్లాలు.. 49 ప్రాజెక్టులు

'వీఈఆర్'పై నేడు కీలక భేటీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్) పరిధిలోని 9 జిల్లాల్లో చేపట్టే 49 ప్రాజెక్టుల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. ఇదే అంశంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన నగరంలో కీలక సమావేశం జరగనుంది. ★ సీఎంతో పాటు సీఎస్, 9 జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, కలెక్టర్లు, 12 ప్రభుత్వ శాఖలకు చెందిన ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ★ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేయనున్నారు.

అక్రమాస్తుల కేసులో.. విశ్రాంత ఈఎన్‌సీ శ్రీనివాస్‌కు రిమాండ్

అనిశా అధికారులు స్వాధీనం చేసుకున్న దస్త్రాలు

ఈనాడు-విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖలో ఈఎన్‌సీగా పదవీ విరమణ చేసిన సబ్బవరపు శ్రీనివాస్‌ను అక్రమాస్తుల కేసులో విశాఖలో అరెస్టు చేశారు. గురువారం న్యాయస్థానంలో హాజరుపర్చగా ఈ నెల 24 వరకు రిమాండ్ విధించి విశాఖ కేంద్ర కారాగారానికి తరలించినట్లు అనిశా (అవినీతి నిరోధక శాఖ) డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా పని చేస్తూ శ్రీనివాస్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని అనిశా అధికారులకు పక్కా సమాచారం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఈ నెల 10న దర్యాప్తు చేపట్టామన్నారు. విశాఖ, హైదరాబాద్, ఏలూరు ప్రాంతాల్లో శ్రీనివాస్ బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, వ్యవసాయ భూములు, మెట్ట భూములు వంటి పది స్థిరాస్తులు గుర్తించామని, బంగారం, వెండి, ఓ విలువైన కారు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. శ్రీనివాస్ ఈ ఏడాది ఆగస్టులో లంచం తీసుకుంటూ పట్టుబడి జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. అక్రమాస్తుల కేసులో మరోసారి జైలుకు వెళ్లారు.

ఫిర్యాదు చేయండి: ప్రభుత్వ విభాగాల్లో అవినీతి జరిగినా, లంచాలు డిమాండ్ చేసినా అనిశా కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని విశాఖ అనిశా డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. టోల్‌ఫ్రీ నెంబరు 1064, ఏసీబీ ఈ మెయిల్ ఐడీ (ఏసీబీఏపీ.జీవోవీ.ఇన్)కు ఫిర్యాదు చేయొచ్చన్నారు.

(c) eenadu

అలా ఎలా కట్టబెడతారు?!

ఉక్కు యాజమాన్యం తీరుపై కార్మికుల ఆగ్రహం

ఈనాడు-విశాఖపట్నం: స్టీలు ప్లాంటులో 32 విభాగాల నిర్వహణ ప్రైవేటుకు ఇచ్చేందుకు ఇటీవల ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) పిలిచారు. ఆ విభాగాల్లో ఒకటైన ఎస్ఎంఎస్-1లోని కంటిన్యూ కాస్టింగ్ డివిజన్ (సీసీడీ) యంత్రాలను అనుభవం లేని కంపెనీకి కట్టబెట్టడంపై కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందులోని ఆరు యంత్రాలు, ఆరు జీసీఎం (గ్యాస్ కటింగ్ యంత్రాలు) నిర్వహణ, ఆపరేషన్స్‌ను రెండేళ్ల పాటుకు రూ.120 కోట్లకు ఓ ప్రైవేటు కంపెనీకి అప్పగించేందుకు అడుగులు పడుతున్నాయి. ఈ విభాగంలో సుమారు 400 మంది ఉద్యోగ, కార్మికులు పనిచేస్తున్నారు. స్టీలు ప్లాంటు సీఎండీగా ఉన్న ఇన్‌ఛార్జి సక్సేనా ఇక్కడి నుంచి వెళ్లేలోపు అనుభవం లేని సంస్థకు అప్పగించేందుకు గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ కార్మిక సంఘాలు అభ్యంతరం చెబుతున్నాయి. సీసీడీలో రెండు రకాల బ్లూమ్స్ తయారవుతాయి. ప్లాంటులో కీలకమైన విభాగాన్ని అనుభవం ఉన్నవారికి ఇవ్వకుండా... అనుకున్నవారికి కట్టబెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

★ ఉక్కు ఉద్యోగుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ)ను ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం తాజాగా ఆహ్వానించింది. వీటిని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఉద్యోగులకు అద్దెకు ఇవ్వాలని నిర్ణయించడంపైనా అభ్యంతరాలొస్తున్నాయి. ఉక్కు విశ్రాంత ఉద్యోగులకు ఇవ్వడానికి నిరాకరించిన యాజమాన్యం ఇలా ఈవోఐ పిలవడంపై విమర్శలు వస్తున్నాయి.

ANDHRA UNIVERSITY
VISAKHAPATNAM
TENDER NOTICE OF A.U. HOSTELS
(Ref: No. A.IV (1) / 2025 - 26)
Item rate tenders are invited from reputed suppliers for processed and packed food commodity & other items for A.U. Student hostels. Last date for receipt of tenders is : **29-12-2025 at 04.00 p.m.** For detailed information, please visit : www.andhrauniversity.edu.in
Date : 11.12.2025 Sd/-Registrar

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION
Tender Notice No.20/APMSIDC/2025-26, Dt.11.12.2025
Tenders are invited for 14 Nos works (ECV 294.88 Lakhs), of submission Close date:23.12.2025 @5.30PM for further details please Contact Ph.No. 8978680793 & 9652770880.
Technical Officer, APMSIDC Division, Visakhapatnam

इंडियन बैंक Indian Bank ALLAHABAD
ఇండియన్ బ్యాంక్, మొఘల్రాజపురం బ్రాంచి
డి.నెం.40-9-32, ఆచార్య రంగనగర్, నలంద విద్యానికేతన్ ఎదురు, బెంజిసర్కిల్ దగ్గర, విజయవాడ-520010. ఫోన్: 0866-247 4003/8994
APPENDIX-IV-A [See provison to rule 6(2), 8(6) & 8(9)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) & 8(9) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఋణగ్రహీత: 1) M/s.అగ్రి గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ - ఇన్‌ఫ్రా డివిజన్ తరపున మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ అవ్వ ఉదయ భాస్కరరావు, ఆఫీస్ చిరునామా: 40-1-21/3, సూర్య టవర్స్, 1వ ఫ్లోర్, యమ్.జి రోడ్డు, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్. 2) M/s. అగ్రి గోల్డ్ ఇన్ ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ అవ్వ సీతారామారావు, రిజిష్టర్డ్ చిరునామా: 6-3-668/10/4, దుర్గా నగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ. 3) శ్రీ అవ్వ సీతారామారావు, తండ్రి: శ్రీ వెంకట అప్పారావు, ఇంటి నెం. 23-35-40, ఎయస్ రావు స్ట్రీట్, లక్ష్మీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011, ఆంధ్రప్రదేశ్. 4) శ్రీ అవ్వ ఉదయ భాస్కరరావు, తండ్రి: శ్రీ వెంకట అప్పారావు, ఇంటి నెం. 23-35-40, ఎయస్ రావు స్ట్రీట్, లక్ష్మీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011, ఆంధ్రప్రదేశ్. 5) శ్రీమతి కోంపల్లి అలివేలు మంగ తై, భర్త: ఏ.వెంకట రామారావు, R/o. 23-35-40, ఎయస్ రావు స్ట్రీట్, లక్ష్మీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011. 6) శ్రీ అవ్వ వెంకటశేషు నారాయణరావు, తండ్రి: శ్రీ వెంకట రామారావు, R/o. 23-35-40, ఎయస్ రావు స్ట్రీట్, లక్ష్మీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011. 7) శ్రీ అవ్వ వెంకట రామారావు, తండ్రి: శ్రీ వెంకట అప్పారావు, R/o. 23-35-40, ఎయస్ రావు స్ట్రీట్, లక్ష్మీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011. 8) M/s. అగ్రి గోల్డ్ ప్రాజెక్ట్స్ ఇట్స్ ఇన్‌ఫ్రా డివిజన్ తరపున మేనేజింగ్ డైరెక్టర్ / శ్రీ అవ్వ ఉదయ భాస్కరరావు, 6-3-680/A/B, ఠాకూర్ మ్యాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, మొఘల్రాజపురం బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము **దీ.01.12.2025 తేదీనాటికి రూ.20,67,79,009/- (అక్షరాల ఇరవై కోట్ల అరవై ఏడు లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు 02.12.2025 తేదీనుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలు వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) మొఘల్రాజపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని **దీ.16.01.2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా"** పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని **1) M/s.అగ్రి గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ - ఇన్‌ఫ్రా డివిజన్ తరపున మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ అవ్వ ఉదయ భాస్కరరావు, 2) M/s. అగ్రి గోల్డ్ ఇన్ ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ అవ్వ సీతారామారావు, 3) శ్రీ అవ్వ సీతారామారావు, 4) శ్రీ అవ్వ ఉదయ భాస్కరరావు, 5) శ్రీమతి కోంపల్లి అలివేలు మంగ తై, 6) శ్రీ అవ్వ వెంకటశేషు నారాయణరావు, 7) శ్రీ అవ్వ వెంకట రామారావు, 8) M/s. అగ్రి గోల్డ్ ప్రాజెక్ట్స్ ఇట్స్ ఇన్‌ఫ్రా డివిజన్ తరపున మేనేజింగ్ డైరెక్టర్ / శ్రీ అవ్వ ఉదయ భాస్కరరావు** మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:
తనఖాపువంచిన ఆస్తి యొక్క వివరములు
ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం మునిసిపాలిటీ, సూర్య భాగ్, కోణార్క్ ప్లాజా, అల్లిపురం వార్డు, బ్లాక్ నెం.47, అసెస్‌మెంట్ నెం.18188 & 18189, డి.నెం. 28-10-11 & 12 నందు M/s.అగ్రిగోల్డ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన 1114 చ.గ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.29 కమర్షియల్ స్థలము మరియు అందులో నిర్మించిన జి+4 ఫ్లోర్స్ ఆర్‌సిసి భవనము (రోడ్డు విస్తీర్ణములో కోల్పోయిన స్థలముతో పాటు). **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** ఫ్లాట్ నెం.30; **దక్షిణం:** రాజ్‌కమల్ థియేటర్ యొక్క సరిహద్దు గోడ; **పడమర:** ఫ్లాట్ నెం.30 స్థలము; **ఉత్తరం:** 60' వెడల్పుగల రోడ్డు.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వుధర	**రూ.18.03 కోట్లు (అక్షరాల పద్దెనిమిది కోట్ల మూడు లక్షల రూపాయలు)**
బయానా మొత్తం	**రూ.1.80 కోట్లు (అక్షరాల ఒక కోటి ఎనభై లక్షల రూపాయలు)**
బిడ్ పెంపుదల మొత్తం	రూ.5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు)
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	**తేది: 16.01.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు**
ఆస్తి ఐడి నెం.	**IDIB947096014**

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నెంబర్ **8291220220, email ID: support.baanknet@psballiance.com** ను మరియు సర్వీస్ ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో** రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220ను సంప్రదించండి. **https://baanknet.com** వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.
తేది: 02.12.2025, ప్రదేశం: మొఘల్రాజపురం సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

పారా త్రోబాల్‌లో బంగారు పతకం

సాధించిన పతకంతో సరోజిని

గాజువాక, న్యూస్‌టుడే : పారా త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 10 వరకూ శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గాజువాక చిట్టినాయుడుకాలనీకి చెందిన దివ్యాంగురాలు చీర సరోజిని బంగారు పతకం సాధించారు. ఇప్పటికే సరోజిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు పతకాలను సొంతం చేసుకున్నారు.

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: టెక్నికల్ కోర్సులకు సంబంధించిన డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, హ్యాండ్‌లూమ్ అండ్ వీవింగ్ లోయర్, హయ్యర్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. ఇందుకోసం అపరాధ రుసుము లేకుండా డ్రాయింగ్ లోయర్‌కు రూ.100, హయ్యర్‌కు రూ.150, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ లోయర్‌కు రూ.150, హయ్యర్‌కు రూ.200 చొప్పున చెల్లించాలన్నారు. బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఈనెల 27వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ప్రతికి విద్యార్హత ధ్రువీకరణ జిరాక్స్ ప్రతులు జతపర్చి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

టెట్‌కు 93.45 శాతం హాజరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: నగర పరిధిలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 2383 మందికి గాను 2227 మంది (93.45 శాతం) హాజరయ్యారని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. తాను చినముషిడివాడ, కొమ్మాదిలోని పరీక్ష కేంద్రాలను సందర్శించానని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఐదు కేంద్రాలను తనిఖీ చేశాయని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఏయూ ముస్తాబు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 13న నిర్వహించనున్న నేపథ్యంలో ఏయూ పరిపాలనా భవనంతో పాటు పలు విభాగాలను ముస్తాబు చేశారు. ఆ రోజు సాయంత్రం 3 గంటల నుంచి బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి సతీమణి, ఎంపీ సుధామూర్తి, ఏయూ పూర్వ విద్యార్థి గ్రంథి మల్లికార్జునరావు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు.

విద్యుత్తు దీపాల వెలుగులో ఏయూ పరిపాలనా భవనం

'రాజీ మార్గం'.. సత్వర న్యాయం..!

రేపు జిల్లాలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహణ

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి రాజీమార్గం ఉత్తమమని, లోక్ అదాలత్‌తోనే సత్వర న్యాయం సాధ్యమని జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు, ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 13న జిల్లాలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏటా నాలుగుసార్లు..

★ రాష్ట్ర న్యాయసేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏటా నాలుగుసార్లు జాతీయ లోక్‌అదాలత్‌లు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మూడుసార్లు పూర్తవగా, శనివారం నాలుగోది నిర్వహించనున్నారు. ★ జిల్లా న్యాయశాఖ పరిధిలోకి వచ్చే అన్ని మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు 42 బెంచ్‌లు ఏర్పాటు చేశారు. ★ దాదాపు 21 వేల పెండింగ్ కేసుల్ని రాజీ ద్వారా పరిష్కరించేందుకు వీలుగా గుర్తించారు. వీటికి అదనంగా మరో 2500 ప్రీలిటిగేషన్ వివాదాలను సరి చేసేందుకు ప్రయత్నించనున్నారు. ★ ఇప్పటివరకు నిర్వహించిన మూడు పర్యాయాల్లో దాదాపు 31 వేలకుపైగా వివాదాలను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు.

ఏఏ కేసులు..?

★ పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ వివాదాలు, రాజీకి అర్హత ఉన్న క్రిమినల్ కేసులు, చెక్కుబౌన్స్ కేసులు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, అన్ని రకాల ట్యాక్స్ వివాదాలు, ప్రీలిటిగేషన్ వివాదాలు, కార్మిక, కుటుంబ వివాదాలు (విడాకులు మినహా), ట్రాఫిక్ జరిమానాలను రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చు. ★ న్యాయ సహాయం కావాల్సిన వారు ముందుగానే కేసు వివరాలు, సంబంధిత దస్త్రాలను జత చేసి న్యాయసేవల సాధికార సంస్థ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలి. దీనికి ఎలాంటి రుసుము ఉండదు.

వివాద రహిత సమాజమే ధ్యేయం

వివాద రహిత సమాజమే ధ్యేయంగా న్యాయశాఖ పని చేస్తుంది. సత్వర న్యాయం పొందేందుకు నిర్వహిస్తున్న లోక్‌అదాలత్‌లను అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలి. ఇదే అంశంపై తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. – సీహెచ్.రాజు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి

అప్పీల్‌కు ఆస్కారం ఉండదు

వివాదాలకు లోక్‌అదాలత్‌లో లభించే తీర్పులు శాశ్వతమైనవి. వాటిపై భవిష్యత్తులో ఎలాంటి అప్పీల్‌కు అవకాశం ఉండదు. ప్రజలంతా ఉచిత న్యాయ సదస్సుల ద్వారా చట్టపరిజ్ఞానం పెంచుకోవాలి. వివాహ సంబంధిత వివాదాల పరిష్కారానికి ఉచితంగా కౌన్సిలింగ్ ఇస్తున్నాం. – టి.సింధూర, సీనియర్ ఫ్యామిలీ కౌన్సెలర్

అమ్మవారి దర్శనం..శుభకరం

మూడో గురువారం పోటెత్తిన భక్తులు

అర్ధరాత్రి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్‌బాబు, ఆలయ ఈఓ శోభారాణి తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనాలకు గురువారం భక్తులు పోటెత్తారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12.01 గంటల నుంచి పూజలు ప్రారంభమయ్యాయి. అర్చకులు, వేదపండితుల సమక్షంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వర్ణాభరణాలతో అలంకరించారు. రూ.10 వేలు చొప్పున చెల్లించిన 19 మంది ఉభయదాతలు ఆయా పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్సీ గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారద, ఆలయ ఈఓ కె.శోభారాణి, ఈఈ సీహెచ్.వీ.రమణ, ఏఈఓలు రాజేంద్రకుమార్, ఆనంద్‌కుమార్ హాజరయ్యారు. తెల్లవారుజాము 2 గంటల నుంచి సాధారణ భక్తులకు దర్శనాలు కల్పించారు. రాత్రి వరకు రద్దీ కొనసాగింది.

'అరుదైన వ్యాధిని నయం చేశాం'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వేర్వేరు లక్షణాలతో బాధపడుతున్న బాలుడికి సకాలంలో వైద్యం అందించి కాపాడినట్లు సిరిపురం లోటస్ ఆసుపత్రి వైద్యులు గురువారం పేర్కొన్నారు. ఆ వివరాలిలా.. 'ఆరు నెలల వయసు గల బాలుడు జియాన్స్‌ను వారం రోజుల కిందట కుటుంబీకులు ఆసుపత్రిలో చేర్పించగా తొలుత ఐసీయూలో ఉంచి పరీక్షలు చేపట్టాం. అరుదైన వైరల్ మయోకార్డిటిస్ వ్యాధి సోకినట్లు గుర్తించాం. ఆ సమయంలో గుండె 20 శాతం మాత్రం పనిచేస్తోంది. దాంతో గుండె, పిల్లల వైద్య నిపుణులు ఇతర సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాం. వారం రోజుల పాటు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్యం అందించడంతో బాలుడు కోలుకున్నాడు.' అని వైద్యులు వెల్లడించారు. ఇలాంటి అరుదైన వ్యాధుల వల్ల చిన్నారుల్లో 60 నుంచి 70 శాతం మరణాలు సంభవిస్తాయని, ఈ వ్యాధి ప్రమాదకరమైనదని పేర్కొన్నారు.

బాలుడితో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది

సింహగిరిపై మూలమంత్ర దీక్షలకు శ్రీకారం

భక్తులకు మాలధారణ చేస్తున్న అర్చక స్వామి

సింహాచలం, న్యూస్‌టుడే : శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి సన్నిధిలో మూలమంత్ర దీక్షలు గురువారం నుంచి సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. 32 రోజుల ఈ దీక్షలను భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో వేకువజామునే అర్చకులు స్వామికి సుప్రభాతసేవ, ప్రాతఃకాల పూజలు జరిపారు. ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు తులసి మాలలు, ఇతర పూజా సామగ్రి అంతరాలయంలో స్వామి చెంతన ఉంచి పూజలు చేశారు. అనంతరం ఆలయ ఏఈఓ కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు కంది మూర్తి, అర్చకులు, భక్తులు పూజా సామగ్రితో సింహగిరి మాడవీధుల్లో ప్రదక్షిణ చేశారు. తూర్పు మాడవీధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామివారి నమూనా విగ్రహాన్ని కొలువుదీర్చి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం పూజలు జరిపారు. భక్తులకు మాలధారణ చేసి దీక్షలు ప్రారంభించారు. వందలాది మంది భక్తులు పాల్గొని సంకీర్తనలతో స్వామిని కొలిచారు.

పూజా సామగ్రితో మాడవీధుల్లో ఊరేగింపులో పాల్గొన్న అధికారులు, అర్చకులు, భక్తులు

'రసాయన' భద్రతకు ప్రాధాన్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్) ఆధ్వర్యంలో గురువారం విశాఖపట్నంలోని ప్రైవేటు హోటల్లో 'కెమికల్, పెట్రోకెమికల్ ఇండస్ట్రియల్ సేఫ్టీ' అనే అంశంపై రెండో రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ డైరెక్టర్ శాలివాహన్, బీపీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.శివశంకర్‌రెడ్డి, సీపెట్‌ఈటీ డైరెక్టర్ సీహెచ్.శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పారిశ్రామిక భద్రత చర్యలు, నిబంధనలు, ప్రమాద ముందస్తు అంచనా, అత్యవసర ప్రణాళిక, తదితర అంశాలకు సంబంధించిన సెషన్స్ జరిగాయి. వివిధ రంగాల నిపుణులు హాజరై పలు అంశాలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ యాక్సిడెంటల్ హజార్డ్ (ఎంఏహెచ్) కేటగిరీలో ఉన్న 60 రసాయన పరిశ్రమల నుంచి 108 మంది భద్రత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న శివశంకర్‌రెడ్డి, శాలివాహన్, శేఖర్

'ఆస్తి పన్నులు ఆన్‌లైన్‌లో చెల్లించండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను ఆన్‌లైన్‌లో చెల్లించేలా ఏర్పాట్లు చేశామని కమిషనర్ కేతన్‌గార్గ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ వెబ్‌పోర్టల్ gvmc.gov.inలో క్రెడిట్, డెబిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ, యూపీఐ క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించే వీలుందన్నారు.

పరిహారం అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : గాజువాకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పి.లక్ష్మీనారాయణకు రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం ద్వారా రూ.2 లక్షలు మంజూరైంది. గురువారం కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీ శంఖబ్రతబాగ్చీ పాల్గొని.. పరిహారం సొమ్మును మృతుడి భార్య గంగమ్మకు అందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.
శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ దరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.
FOR SALE
Good Running UPVC Windows Fabricating Machine for Sale or Lease. Contact Phone Number: 9502138279.
FINANCIAL SERVICES
ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 73862 01191.
PEOPLE CARE
OLD AGE HOME
హైవే ప్రక్కనే ఓల్డ్‌ఏజ్ హోంలో వృద్ధులకు, తిరిగే వారికి డార్మిట్రీ 8,000/- షేరింగ్ 24 గం॥ డాక్టర్, నర్స్ మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 8500519737.
REAL ESTATE
GENERAL
***మీఇంటిపైగల** ఓపెన్ స్పేస్ అమ్మదలచిన / షేరింగ్‌కి ఇవ్వగలవారు. * 10 అ॥ రోడ్డు ఉన్న100 నుండి 200 గ॥లోపు స్థలాలు అవుట్ రేట్ / డెవలప్‌మెంట్‌కు కావలెను. *కన్‌స్ట్రక్షన్ కంపెనీకై కొలేటరల్ సెక్యూరిటీ కావలెను. Contact Phone: 9963585556.
LAND FOR SALE
SEETHAMMADHARA
484 sq.yd, prime location corner land, no broker direct contact Phone Number: 9441887237.
GENERAL
పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం సేల్. ✆ 9440255187
PLOT FOR SALE
BHOGAPURAM
భోగాపురం Airportకి దగ్గరలో ఉడాఅప్రూవ్ లేఅవుట్‌నందు ఇంటిస్థలం అమ్మకానికి కలదు. 40Ft రోడ్స్ & పార్క్, మొ॥ సదుపాయాలతో కలవు. బ్యాంకులోన్ కలదు. 10Daysలో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి రిజిస్ట్రేషన్ Free. Contact Phone Number: 8142619849.
Rs. 15,999/- చ॥గ॥ భోగాపురం టోల్‌గేట్ ప్రక్కన హైవేఫేసింగ్ లేఅవుట్‌లో 202 చ॥గ॥ E/F అప్రూవ్డ్ ఫ్లాట్ అమ్మకం. ఫోన్ 9603434344.
JOBS
Wanted a Reputed Multi Crore Org. Requires * Team Development Officers/ Business Partners. Qualification: 40+, M/F Prefer: Retd/ VRS/ Employees, Housewives, LIC, Insurance Marketing Agents. Salary+Incentives. T&C Apply. Contact: 7576964466, 9398372019.
కావలెను
పేరం గ్రూప్ న్యూ వెంచర్స్ మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ కావలెను. ఆఫీస్ ప్రెమిసెస్ మరియు ఆకర్షణీయమైన ప్యాకేజీ ఇవ్వబడును.
Peram Group రామాటాకీస్ థియేటర్ ఎదురుగా
9246812689, 8688400230
Earn Extra Income Part/ Full Time Looking For Young & Dynamic People. Contact Phone Number: 81062 82856.
Marketing Executives 10K to 30K, Telecallers (F) 10K to 15K, DTP & Digital (F&M) 15 to 25K. Ph: 0891-2563215, 9381756318.
Wanted Chartered Certified Accountant or Chartered Accountant for BVK With 2Years Experience in Financial Accounting. Apply on or Before 14-12-2025. Mail: bvkvsp@gmail.com. ✆ 90146 46936.
Wanted *Receptionist (F)-1 No. Age: 30 above English must. *Jr. Accountant (F)-1 No. *Collection Executive-1 No. Ph.: 9348738659.
Wanted Senior Driver Sagar nagar Near Iskon Temple Married Experienced Salary 16,000 - 18,000/- ✆ 8328539794, 8121755558.
WANTED MARKETING EXECUTIVES with bike, For International Couriers
SVS COURIER & CARGO Near Diamond Park, Vizag
9291901303
శృతి హోంకేర్ HYD నందు వృద్ధులు/ పేషెంట్స్ చూసుకునేందుకు వర్కర్స్/ ఏజెంట్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 20K to 25K. ✆ 8106172211.
వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్ రూము 9704637370, 9949904532.
వైజాగ్ ఇండస్ట్రియల్ ఏరియా సెక్యూరిటీ గార్డులు -M, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు-M, హాస్టల్ ఆయాలు -F కావలెను. 12గం॥ డ్యూటీ. జీతం: 15-18K. ✆ 7306582829
MVP కాలనీ గెస్ట్‌హౌస్ (OYO హోటల్) & భీమిలి, తిమ్మాపురంనందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఫుడ్ & రూం ఫ్రీ. వ॥ 28 సం॥లోపు. ✆ 7036488899
శ్రీతిరుమల ఆటోఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 18K + పెట్రోల్. లొకేషన్: నర్సీపట్నం. ✆ 9100960677.
FACULTY/ TEACHERS
ప్రైమరీ టీచర్స్ & విద్యా వాలంటీర్లు 20-40 సం॥ వారు కావలెను. జీతం 15000 & బోనస్ ఇవ్వబడును. గాజువాక / కూర్మన్నపాలెం ✆ 8096767935.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా సతీష్‌కుమార్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా జనసేన పార్టీ దక్షిణ నియోజకవర్గం నాయకుడు వి.సతీష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యాయి.

శిశువు మృతిపై విచారణకు హామీ

నిరసన విరమించిన బాధితురాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కింగ్‌జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) ప్రసూతి విభాగంలో ఇటీవల శిశువు మృతి చెందిన ఘటనపై థర్డ్‌పార్టీతో విచారణ చేయించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో బాధితురాలు (బాలింత) ఉమాదేవి నిరసన విరమించారు. ఈనెల 2న కేజీహెచ్‌లో చేరిన రోజే ప్రసవం జరిగిందని, వైద్యుల నిర్లక్ష్యంతోనే పుట్టిన బిడ్డ చనిపోయిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కేజీహెచ్ వైద్య బృందం విచారణ పూర్తి చేసి, నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. ఘటన జరిగిన నాటి నుంచి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఉమాదేవి పూర్తిగా కోలుకోవడంతో గురువారం డిశ్చార్జి చేశారు. అయితే న్యాయం జరిగే వరకు ఇంటికి వెళ్లనంటూ ఆమె ప్రసూతి విభాగం వద్ద ధర్నాకు దిగారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, అడ్మిన్ బీవీ.రమణ సర్ది చెప్పారు. కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేయిస్తామని హామీ ఇవ్వడంతో, బాధితురాలు నిరసన విరమించారు.

కేజీహెచ్ ప్రసూతి విభాగం వద్ద నిరసన తెలుపుతున్న బాలింత ఉమాదేవి

త్రిసభ్య కమిటీ ఏర్పాటు: ఈ ఘటనపై పీజీఆర్ఎస్‌లో తాజాగా అందిన ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు, ఆరోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ పి.రాధారాణి, అగనంపూడి ఏరియా ఆసుపత్రి సివిల్ సర్జన్ (గైనకాలజిస్టు) డాక్టర్ ఎం.లక్ష్మీప్రసన్నలతో త్రిసభ్య కమిటీని కలెక్టర్ ఏర్పాటు చేశారు.

విహారంలో విషాదం

రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం

హుకుంపేట, గరివిడి, న్యూస్‌టుడే: మన్యంలో మంచు అందాలు చూసేందుకు వచ్చిన యువకులు అదే మంచు కారణంగా ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. సీఐ సన్యాసినాయుడు, స్థానికుల వివరాల ప్రకారం.. విశాఖలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సమీప వంజంగి మేఘాలకొండలను గురువారం ఉదయం సందర్శించి.. కారులో అరకు బయల్దేరారు. మార్గమధ్యలో మంచు కారణంగా రహదారి కనిపించక.. హుకుంపేట సమీపంలోని రాళ్లగెడ్డ వంతెనను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో విజయనగరం జిల్లా గరివిడి మండలం ఎదుర్లవలస గ్రామానికి చెందిన గుడివాడ రుద్రసాయి(19) సంఘటనాస్థలంలోనే మృతి చెందాడు. శ్రీయాన్ నిహార్ తలకు బలమైన గాయాలయ్యాయి. శ్రీవాస్తవ్ కాలు విరిగిపోయింది మరో ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. 108 వాహనం, పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనాస్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. నిహార్‌ను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. ★ రుద్రసాయి తండ్రి రామ్మూర్తి నాయుడు ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. తల్లి ధనలక్ష్మి గృహిణి. సోదరి హరిప్రియ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది.

రుద్రసాయి (పాతచిత్రం)

రోలర్ స్కేటింగ్ పోటీల్లో సత్తా

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో ఏపీ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. ఆర్టిస్టిక్ విభాగంలో ఏపీ జట్టు 83 పతకాలు సొంతం చేసుకుని అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో తెలంగాణ, తృతీయ స్థానంలో కేరళ జట్లు నిలిచాయి. గురువారం శివాజీపార్కు రింక్ వద్ద జరిగిన కార్యక్రమంలో విజేత క్రీడాకారులకు ఏపీ రోలర్ స్కేటింగ్ సంఘం అధ్యక్షుడు జె.సుధాకర్‌రెడ్డి పతకాలు అందించారు. సంఘం సభ్యుడు శీలం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిగర్ స్కేటింగ్ విభాగంలో క్రీడాకారుల విన్యాసం

విజేతకు పతకం అందించిన సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్, తదితరులు

కైలాసగిరిపై ఎకో హైట్స్ కాటేజీలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) ప్రాతిపదికన మరో ప్రాజెక్టుకు ముందడుగు పడింది. కైలాసగిరిపై ఎకో హైట్స్ కాటేజీలు, రెస్టారెంట్, బే వ్యూ కేఫ్‌లు ఏర్పాటు కానున్నాయి. గత నెల 29వ తేదీన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా కైలాసగిరిపై 1.99 ఎకరాల స్థలంలో సుమారు రూ.20 కోట్ల అంచనా వ్యయంతో 18 నెలల్లో పూర్తి చేసే విధంగా సంబంధిత నిర్మాణం చేపట్టడానికి ఆమోదముద్ర పడినట్లు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈమేరకు టెర్న్‌జెట్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థకు అంగీకారపత్రం అందజేసినట్లు తెలిపారు.


నిర్మించనున్న కాటేజీల నమూనా

అంగన్‌వాడీలకు.. 5జీ ఫోన్లు!

మాధవధార, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లు శుక్రవారం అందించనున్నారు. కేంద్రాలకు వచ్చే బాలింతలు, గర్భిణులు, చిన్నారుల్లో పౌష్టికాహారం అందించి, ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు నిత్యం కృషి చేస్తున్నారు. వీరు పోషణ్ ట్రాకర్, బాల సంజీవని యాప్‌లలో వివరాలను ప్రతి రోజూ నమోదు చేయాల్సి ఉంటుంది. గత వైకాపా ప్రభుత్వం ఇచ్చిన 4జీ ఫోన్లు వేగం సరిపోక తరచూ మొరాయించేవి. మరోవైపు ఇంటింటా సరకుల పంపిణీ(టీహెచ్ఆర్), పిల్లల హాజరు, బరువు, ఎత్తు కొలతలు నమోదుతో పాటు, కిశోర వికాస్, మిషన్ వాత్సల్య, సఖి గ్రూపులు ఇలా పలు రకాల నమోదులు చేయాల్సి ఉండేది. పాత ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో రోజువారీ పనులు నిలిచిపోయేవి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఖరీదైన 5జీ ఫోన్లు అందించనుంది. నగర పరిధిలోని రెండు ప్రాజెక్టుల్లో 273, భీమునిపట్నం, పెందుర్తి పరిధిలో 503 అంగన్‌వాడీ కేంద్రాలుండగా అందులోని కార్యకర్తలు, పర్యవేక్షకులకు ఫోన్లు అందించనున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	118
లైవ్	148	138
డ్రెస్డ్	215	246
స్కిన్‌లెస్	244	256

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ థియేటర్-1
అఖండ-2
స్క్రీన్-2 - ఆంధ్ర కింగ్ తాలూకా

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆశయం మేరకు యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆదర్శ్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టి.థియోఫిలస్ పేర్కొన్నారు. కళాశాలలో గురువారం ఎంఎస్ఎంఈ శిక్షణ శిబిరం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన నిమ్స్‌మీ సంస్థ నుంచి నిపుణుడు వంశీకృష్ణ హాజరై విద్యార్థులకు ఎంఎస్ఎంఈ, డీప్ టెక్నాలజీ ఫర్ స్టార్టప్ డెవలప్‌మెంట్ అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. యువత సొంతంగా అంకురాలను స్థాపించేందుకు అవసరమైన విషయాలపై అవగాహన కల్పించారు.

పెందుర్తి

నేడు జనసేన నేత నాగబాబు రాక

వేపగుంట, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ రూరల్‌జిల్లా జనసేన క్రియాశీలక సమావేశం శుక్రవారం వేపగుంట సమీప మీనాక్షి కల్యాణ మండపంలో (చీమలాపల్లి) మధ్యాహ్నం 2 గంటల నుంచి జరుగుతుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తెలిపారు. ఈ సమావేశానికి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు హాజరవుతారని పేర్కొన్నారు. రూరల్ జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల నుంచి జనసేన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తీరంలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. – నాగేశ్వరరావు, నాయుడుపాలెం ✓: పర్యాటకశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. – రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: అప్పన్నపాలెం పాఠశాల వీధుల్లో కాలువలు లేక ఎక్కడికక్కడ వ్యర్థాలు నిలిచిపోతున్నాయి. – అప్పారావు, అప్పన్నపాలెం ✓: కొత్త కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. సిబ్బందితో తక్షణ చర్యలు చేపడతాం. – శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ ఎస్సీ, బీసీ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెలువడుతోంది. – ఎం. శ్రీనివాసరావు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – పి. ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: సబ్బవరం ప్రశాంతినగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. – ఎస్.మల్లేశ్వరరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. – డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: చినముషిడివాడ చాణక్యనగర్‌లో 280ఎ/5/1 స్తంభానికి ఉన్న వీధిదీపం కొన్నాళ్లుగా వెలగక ఇబ్బంది పడుతున్నాం. – శివకుమార్, చాణక్యనగర్. ✓: త్వరలో మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. – ప్రసాద్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 97వ వార్డు

భయపెడుతున్న పైవంతెన...

రాకపోకలకు నిత్యం ఇక్కట్లే..

గుంతలు పడి బయటకు కనిపిస్తున్న ఇనుప చువ్వలు

డివైడర్ మధ్యలో ధ్వంసమైన పలకలు

రెయిలింగ్ ఇలా..

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జాతీయ రహదారి లంకెలపాలెం కూడలి నుంచి ఫార్మాసిటీ మీదుగా పరవాడ వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి శిథిలావస్థకు చేరుకుని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మార్గంలో ఫార్మాసిటీ నుంచి లంకెలపాలేనికి మధ్యనున్న సుమారు 800 మీటర్ల పొడవు గల పైవంతెన మరమ్మతులకు గురై ఏడాదవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనదారులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ★ పైవంతెన మార్గంలో గుంతలు ఏర్పడి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. పలు చోట్ల కాంక్రీటు దెబ్బతిని రంధ్రాలు ఏర్పడ్డాయి. ★ ఫార్మాసిటీకి 25వేల మంది ఉద్యోగులు, కార్మికులతో పాటు వందలాది ఫార్మా బస్సులు, ముడిసరకు తీసుకెళ్లే లారీలు, భారీ సంఖ్యలో బొగ్గు, ఫ్లైయాష్ బూడిద లారీలు ఈ మార్గంలో నిత్యం రాకపోకలు చేస్తాయి.

★ నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి అధిక లోడుతో బూడిద, బొగ్గు లారీలు పయనిస్తుండడంతో పైవంతెన మరమ్మతులకు గురైంది. ★ డివైడర్‌లో సిమెంట్ పలకలు ధ్వంసమయ్యాయి. శాంతి టొరెంట్ స్కూల్ సమీపంలో వంతెన రెయిలింగ్ కొంతమేర దెబ్బతినడంతో స్థానికులు రాకపోకలకు భయపడుతున్నారు.

తక్షణ మరమ్మతులు చేపట్టకుంటే కొన్నాళ్లకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పరిసర గ్రామాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు కోరుతున్నారు.

ప్రతిరోజు బిక్కుబిక్కుమంటూ పయనిస్తున్నాం. వందల సంఖ్యలో లారీలు పరిమితికి మించి అధికలోడుతో రాకపోకలు చేస్తున్నాయి. అలాంటి వాహనాలను గుర్తించి అధికారులు చర్యలు చేపట్టాలి. ఈ వంతెన ప్రాధాన్యాన్ని గుర్తించి తక్షణ మరమ్మతులతో పాటు ఎప్పటికప్పుడు నిర్వహణ పనులు చేపట్టాలి. –నాయుడు, ఫార్మాసిటీ కార్మికుడు

లంకెలపాలెం పైవంతెనతో పాటు పరవాడ వరకు శిథిల రహదారికి మరమ్మతులు చేపట్టడానికి రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి. త్వరలో మరమ్మతులు చేపడతాం. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. –లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బి

రోటరీ క్లబ్ సౌజన్యం.. వంటగది నిర్మాణం

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, రోటరీ క్లబ్ ప్రతినిధులు

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం రాంపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సౌజన్యంతో రూ.6లక్షల వ్యయంతో నూతనంగా వంటగది, స్టోర్ రూం నిర్మించారు. ఈ భవన ప్రారంభోత్సవం గురువారం జరిగింది. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధి రాంప్రసాద్ శోభన్, ప్రధానోపాధ్యాయుడు కె.రాము, ఎంపీటీసీ సభ్యురాలు జి.హిమబిందు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేపగుంట-పినగాడి రహదారి విస్తరణకు మార్గం సుగమం

పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

రహదారి విస్తరణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి మార్గంలో జీవీఎంసీ పరిధి రహదారిని కమిషనర్ కేతన్‌గార్గ్ గురువారం పరిశీలించారు. ఆక్రమణలు ఏమేరకు ఉన్నాయి..ఎంతమందికి నష్టపరిహారం అందించాలి.. ఎక్కడెక్కడ మలుపులున్నాయి.. వాటిని ఎలా సరిచేయవచ్చుననే విషయాలను పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగు విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీపురం సమీపంలో కొంత భాగం బాగా వంపుగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని ఇక్కడ కొంతభాగం సరిచేస్తే మంచిదని స్థానిక అధికారులు కమిషనర్‌కు వివరించారు. అనంతరం వేపగుంట నుంచి జుత్తాడకు నిర్మించనున్న మరో రహదారి పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

స్పందనకు వందన

ఎట్టకేలకు రహదారులకు మోక్షం

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 95, 97 వార్డుల్లోని పలు కాలనీల్లో రహదారి పనులు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. గుత్తేదారులు సీనరేజీ సమస్య నేపథ్యంలో రహదారులపై కంకర వేసి వదిలేశారు. దీంతో ప్రజలు రాళ్ల దారుల్లో నరకయాతన అనుభవించారు. ఆయా సమస్యలపై గత నెల 8న 'కంకర దారులు.. అడుగేయలేక అవస్థలు..!' ఈ నెల 8న 'సీనరేజీ భారం.. నిలిచిన పనులు..' శీర్షికలతో 'ఈనాడు'లో వెలువడిన కథనాలకు ఎట్టకేలకు అధికారులు స్పందించారు. సీనరేజీ సమస్యను పరిష్కరించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ మేరకు 95వ వార్డు పరిధిలోని ఎన్‌ఏడీ లేఅవుట్, ఎల్ఎన్‌నగర్, లక్ష్మీనరసయ్యమ్మనగర్ ప్రాంతాల్లో బీటీ రహదారి పనులు పూర్తి చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్‌ఏడీ లేఅవుట్‌లో నిర్మించిన బీటీ రోడ్డు

అ వీ ఇ వీ

వినియోగదారుల హక్కులపై అవగాహన

ఇస్లాంపేట(పరవాడ), న్యూస్‌టుడే: ఇస్లాంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం వినియోగదారుల హక్కులపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఆసరా సంస్థ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈనెల 18 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న జాతీయ వినియోగదారుల వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో భాగంగా నిర్వహించనున్న వ్యాసరచన తదితర పోటీల్లో విద్యార్థులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దేవస్థానం ఛైర్మన్‌కు పరామర్శ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం లింగాల తిరుగుడు సోమలింగేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ దొడ్డి రామ వెంకట సత్యనారాయణ అనారోగ్యం కారణంగా అస్వస్థతకు గురై విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. ఈనేపథ్యంలో పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెదేపా నాయకులు దాడి కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్లకు ఉచిత శిక్షణ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ (న్యాక్) గాజువాక ఆధ్వర్యంలో పవర్ సెక్టార్ కింద జూనియర్ టెక్నీషియన్ స్మార్ట్ ఎనర్జీ కోర్సులో 10 రోజుల ఉచిత స్వల్పకాలిక కోర్సు శిక్షణకు అనుభవం కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు న్యాక్ విశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌వీఎస్‌ఎస్ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 నుంచి 55 ఏళ్లలోపు వయసు ఉండి, ఏడాదిపాటు ఎలక్ట్రీషియన్ రంగంలో అనుభవం కలిగినవారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 93948 85164, 75696 56576కు సంప్రదించవచ్చన్నారు.

నేడు స్పాట్ అడ్మిషన్లు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ) కోర్సులో ప్రవేశానికి శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ పి. సురేఖ తెలిపారు. 9 సీట్లు ఖాళీగా ఉన్నాయని, బీఎస్సీ పాసైన విద్యార్థులు నేరుగా ధ్రువపత్రాలతో హాజరై ప్రవేశాలు పొందొచ్చని సూచించారు. ఇతర వివరాలకు 94401 33142 నంబరులో సంప్రదించాలన్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) మండల నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం రాత్రి పెందుర్తిలోని సిటూ కార్యాలయంలో జరిగింది. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేడ్కర్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడు జి.అప్పలరాము, ప్రధాన కార్యదర్శిగా పి. తమ్మారావు, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేడ్కర్, చుక్క సత్యం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

'విలీనం'పై జూనియర్ లైన్‌మెన్ల హర్షం

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యుత్తు పంపిణీ సంస్థల్లో పనిచేస్తున్న గ్రేడ్-2 ఉద్యోగులను జూనియర్ లైన్‌మెన్లుగా విద్యుత్తు సంస్థలో విలీనం చేయడంపై 'తెలుగు నాడు విద్యుత్తు కార్మిక సంఘం' డిస్కం అధ్యక్షుడు బీఎం నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం పెందుర్తి సెక్షన్‌లో జూనియర్ లైన్‌మెన్లతో కేకు కోయించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎం నాయుడు మాట్లాడుతూ విలీనం కోసం అయిదేళ్లుగా చేస్తున్న పోరాటానికి ఎట్టకేలకు ఫలితం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీరు హైమావతి, లైన్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో కేకు కోస్తున్న కార్మిక సంఘం నాయకులు, జూనియర్ లైన్‌మెన్‌లు

మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

మాట్లాడుతున్న మండల పరిషత్ పరిపాలనాధికారి వెంకటరావు

పెందుర్తి, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చి వారు సొంతంగా బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకునే స్థాయికి చేరుకునేలా తీర్చిదిద్దాలని పెందుర్తి మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు సూచించారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం పెందుర్తి వెలుగు కార్యాలయంలో వీవోఏలకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. వెలుగు ఏపీఎం పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటరావు మాట్లాడుతూ ప్రతి పది మంది నిరక్షరాస్యులకు ఒక డ్వాక్రా మహిళ, వీవోఏ చొప్పున శిక్షణ అందించాలని సూచించారు.

వైభవంగా స్వర్ణపుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువైన అప్పన్న స్వామికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని అందంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శత నామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఫార్మసీ విద్యలో సాంకేతికత

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిరంజన్‌బాబు, తదితరులు

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: ఫార్మసీ విద్యలో సాంకేతికత జోడించడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు నిరంజన్ బాబు అన్నారు. గురువారం దువ్వాడ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) సహకారంతో ఆధార్ ఎనేబుల్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టం(ఏఈబీఏఎస్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మసీ విద్యలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పీసీఐ సభ్యులు ప్రసాదరెడ్డి, పీసీఐ ఐటీ ఛైర్మన్ సత్యమూర్తి, ఉపాధ్యక్షులు జశుభాయ్ హీరాభాయ్ చౌదరి కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు. విజ్ఞాన్ ఫార్మా కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ప్రాణాధారం నేలపాలు

బంటాకాలనీలో లీకవుతోందిలా..

వేపగుంట, న్యూస్‌టుడే: 92వ వార్డు బంటాకాలనీ సామాజిక మరుగుదొడ్ల సమీపంలో మంచినీటి పైపులైను పగిలిపోయి కొద్దిరోజులుగా నీరు వృథాగా పోతోంది. స్థానిక సచివాలయ అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. ఈ నీటి కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధికారులు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

భ్రమరాంబికా దేవికి నీరాజనం

పరవాడ, న్యూస్‌టుడే: మార్గశిర గురువారం సందర్భంగా పరవాడ మల్లికార్జునస్వామి ఆలయంలోని శ్రీభ్రమరాంబికా దేవిని 9రకాల డ్రైఫ్రూట్స్‌తో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం దేవీపురంలో మార్గశిర గురువారాన్ని పురస్కరించుకుని మహాలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో ప్రత్యేక హోమం జరిగింది. భక్తులను గురుమాత అన్నపూర్ణమ్మ ఆశీర్వదించారు. గురుకులం విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైఫ్రూట్స్ అలంకరణలో అమ్మవారు, పూజలు చేస్తున్న భక్తులు

ధనుర్మాస పూజలకు సన్నాహాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలో ధనుర్మాస పూజలకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ మేరకు ఈనెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు సబ్బవరం కోదండ సీతారామ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5గంటల నుంచి తిరుప్పావై, సుప్రభాత సేవ, నగర సంకీర్తనలు జరుగుతాయని వారు పేర్కొన్నారు.

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: శీలానగర్ ఎస్బీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం విశిష్ట పూజలు జరిగాయి. బాలాజీని సుందరంగా అలంకరించి తిరప్పావడ సేవ చేపట్టారు. సుమారు 25 కిలోల పులిహోరను రాశిగా పోసి పండ్లు, పూలతో అలంకరించి తిరుప్పావడ సేవను అర్చకులు నిర్వహించారు. పులిహోరను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.

వృద్ధురాలి అదృశ్యం

సరస్వతి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రశాంతినగర్‌కు చెందిన ఎం.సరస్వతి (67) గత నెల 28 నుంచి అదృశ్యమయ్యారు. అంతటా గాలించినా ఆచూకీ లేకపోవడంతో కటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సబ్బవరం ఎస్సై సింహాచలం పేర్కొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

కళ్లద్దాలు అందజేస్తున్న ఎన్టీపీసీ జీఎం పద్మప్రియ

కలపాక(పరవాడ), న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా గురువారం కలపాక సామాజిక భవనం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఎన్టీపీసీ టెక్నికల్ సర్వీస్ విభాగం జీఎం పద్మప్రియ ముఖ్యఅతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య సిబ్బంది 525 మందికి పరీక్షలు చేసి 239 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 395 మందికి అక్కడికక్కడే కళ్లద్దాలు పంపిణీ చేశారు. మరో 39మందిని శస్త్రచికిత్స నిమిత్తం శంకర్ ఫౌండేషన్‌కు తరలించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఎన్టీపీసీ హెచ్ఆర్ డీజీఎం శ్రీమంత మహాపాత్ర, సీఎస్ఆర్ అసోసియేట్ అధికారి ప్రకాశరావు, సర్పంచి బొండా కనకారావు తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ మహిళల టీటీ విజేత జైన్ వర్సిటీ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీలో గురువారం జరిగిన దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్ టెన్నిస్ (టీటీ పోటీల) ఫైనల్స్‌లో జైన్ విశ్వవిద్యాలయం(కర్ణాటక) జట్టు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం(తమిళనాడు) జట్టుపై(3-2) స్కోరుతో విజయం సాధించింది. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయూ) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విశాఖపట్నం టీటీ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో జరిగిన ఈ పోటీల్లో దక్షిణ భారతదేశంలోని వివిధ యూనివర్సిటీల నుంచి 400 మంది క్రీడాకారిణులు హాజరయ్యారు.

★ ఎస్ఆర్ఎం, అన్నా, మద్రాస్ యూనివర్సిటీల (తమిళనాడు) జట్లు వరుసగా ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాల్లో నిలిచాయి. విజేత జట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం(తెలంగాణ)లో త్వరలో జరగనున్న ఏఐయూ అఖిల భారత మహిళల టీటీ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించాయి. ★ గీతం ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్ కార్తిక్, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, మేనేజర్ కె.తపస్వి, విశాఖ టీటీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ డీవీఎస్‌వై. శర్మ విజేత జట్లను అభినందించి ట్రోఫీలు, పతకాలు అందజేశారు.



గీతం ప్రొ-వీసీ గౌతమ్‌రావుతో విజయం సాధించిన జట్లు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ఆకట్టుకున్న బాలికల నృత్య ప్రదర్శన

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వవార్డు పరిధి ఇస్లాంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం భాషోత్సవాలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ప్రమీల మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి భాషపై పట్టు సాధించాలన్నారు. త్రిభాషా సూత్రం ప్రకారం విద్యార్థులు మూడు భాషలు నేర్చుకుంటే రాణిస్తారన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణతపై కార్యశాల

సబ్బవరం, న్యూస్‌టుడే: వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పది, ఇంటర్ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 65మంది ఉపాధ్యాయులు, 5గురు ప్రధానోపాధ్యాయులతో గురువారం కార్యాచరణ ప్రణాళిక తయారు చేసినట్లు విశాఖ, అనకాపల్లి జిల్లాల గురుకుల పాఠశాలల సమన్వయాధికారిణి గ్రేస్ తెలిపారు. ఈమేరకు సబ్బవరం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో కార్యశాల చేపట్టామన్నారు. సబ్బవరం అంబేడ్కర్ గురుకులం ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు, సమన్వయాధికారి గ్రేస్ మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారు కూడా ఉత్తీర్ణులయ్యే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

మెరుగైన వైద్యంతో వైకల్యం దూరం

బ్రోచర్ ఆవిష్కరణలో వైద్యులు సంధ్యాదేవి, చక్రవర్తి, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నవజాత శిశువుల్లో మెదడు ఎదుగుదల లోపాలను సరైన సమయంలో గుర్తించి, మెరుగైన చికిత్స అందిస్తే... భవిష్యత్తులో పిల్లలకు రాబోయే తీవ్రమైన వైకల్యాలను నివారించవచ్చునని వైద్య నిపుణులు పేర్కొన్నారు. నియోకాన్ సదస్సులో భాగంగా 'హై రిస్క్ న్యూబోర్న్, న్యూరో డెవలప్‌మెంట్' అనే అంశంపై గురువారం ఏఎంసీలో కార్యశాల నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్ కె.ముఖోపాధ్యాయ, డాక్టర్ ఎన్‌బీఈ.మాథుర్, డాక్టర్ ఐవీ. పద్మావతి, డాక్టర్ సెంథిల్ తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించి, శిక్షణ ఇచ్చారు. దేశ నలుమూలల నుంచి 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యాదేవి, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ బీఎస్.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ★ అనంతరం అదే కార్యశాలలో 'అడ్వాన్స్‌డ్ లాక్టేషన్, హ్యూమన్ మిల్క్ బ్యాంకింగ్' అనే అంశంపై పిల్లల వైద్య నిపుణులు చర్చించారు. తర్వాత మిల్క్ బ్యాంకింగ్‌పై ప్రచురించిన బ్రోచర్ ఆవిష్కరించారు.

ఇంజినీరింగు విద్యార్థుల ప్రతిభ

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు నగరంలో ఇటీవల జరిగిన మిలీనియం ఆప్టిట్యూడ్ అండ్ కోడింగ్ టెస్ట్(మ్యాక్ట్)-2025లో నరవ విశాఖ ఇంజినీరింగు కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపల్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు 5వేల మంది హాజరుకాగా తమ కళాశాలకు చెందిన 10మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

అంతర్జాతీయ ఐటీ హబ్‌గా విశాఖ

మధురవాడ, న్యూస్‌టుడే : విశాఖను అంతర్జాతీయ ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లు కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ హరిత గృహ సముదాయాలకు సమీపంలో ఏర్పాటు కానున్న ప్రముఖ ఐటీ సంస్థ 'కాగ్నిజెంట్'కు శుక్రవారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనుండటంతో వాటికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం కార్యక్రమ సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్‌తో కలిసి గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం రుషికొండ ఏ-1 గ్రాండ్‌లో ముఖ్యమంత్రి సమీక్షించే విశాఖ రీజియన్ ఎకనామిక్ జోన్ సమావేశ ఏర్పాట్లను గంటా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. కార్పొరేటర్‌లు లొడగల అప్పారావు, పి.వి.నరసింహం, నాయకులు చిక్కాల విజయ్‌బాబు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, మొల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హిల్స్ వద్ద సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సమన్వయకర్త వెంకటేశ్ తదితరులు

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గజేష్- అఖండ-2
రామలక్ష్మి- అఖండ-2
తాతా- అఖండ-2
సప్తగిరి- అఖండ-2

నూతన నియామకం


డి.పి.రాజు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా గొట్టిపల్లి గ్రామానికి చెందిన డి.పి. రాజును నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్. పరశురామరాజు గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. లొడగలవానిపాలెం పంచాయతీ పరిధి నేరెళ్ల గ్రామానికి చెందిన భాస్కర్‌వర్మను కార్యదర్శిగా నియమించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: బీచ్‌నగరం (మధురవాడ)లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. -నాయుడు. ✓: రెండు రోజుల్లో కుక్కల నివారణ చర్యలు తీసుకుంటాం. -రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: గాయత్రీనగర్(పీఎంపాలెం)లో రోడ్డు నంబరు 9లో పందుల బెడద తీవ్రంగా ఉంది. -కిరణ్, పీఎంపాలెం ✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. -రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: విజయనగర్ టీచర్ లేఅవుట్(మధురవాడ)లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. -రాము ✓: కాలువల్లో పూడికలు తొలగిస్తాం. -సాయికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: పీఎంపాలెం ఆఖరి బస్‌స్టాప్ నుంచి బాబా కళాశాల వెళ్లే దారిలో పలుచోట్ల విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. -కృష్ణారావు, పీఎంపాలెం. ✓: విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేపడతాం. -గాయత్రి, విద్యుత్తు ఏఈ.

?: గణేష్‌నగర్(ఎండాడ) నుంచి దసపల్లా లేఅవుట్ దారిలో పలుచోట్ల మంచినీటి పైపులైన్ మరమ్మతుల కోసం గోతులు తవ్వి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. -సర్వ, దసపల్లా లేఅవుట్ ✓: తవ్విన గోతులు పూడ్చేలా చర్యలు చేపడతాం. -శ్రీనివాస్, ఏఈ

?: రామలయపువీధి(పీఎంపాలెం)లో ఎంఐజీ గృహ సముదాయాల్లో రోడ్డు గుంతలు పడి అధ్వానంగా ఉంది. -పీఎంపాలెం వాసులు. ✓: త్వరలో రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. -కనకమహాలక్ష్మి, జేఈ.

?: ఎండాడ పెట్రోల్ బంక్ సమీపంలో భారీ వాహనాలు పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. -కృష్ణమోహన్, ప్రయాణికుడు. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -ప్రభాకర్, ఆరిలోవ ట్రాఫిక్ సీఐ

అంత్యక్రియలకూ అవస్థలే..

నిర్వహణ లేని శ్మశానవాటికలు

ఎండాడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో శ్మశానవాటికల సమస్యలతో ఇబ్బందులు తప్పడం లేదు. ఎవరైనా చనిపోతే అంతిమ సంస్కారాలకు సమస్యలు తప్పడం లేదు. కనీస వసతులు కూడా ఉండటం లేదు. ఎండాడ, గొల్లల ఎండాడలో శ్మశానవాటికలు మూన్నే చెట్లవలెని తలపిస్తున్నాయి. పొదలు, ముళ్ల మొక్కలు దట్టంగా పెరిగిపోయాయి. దారులు కబ్జాకు చేరుకొని అధ్వానంగా ఉన్నాయి. కొన్ని చోట్ల వ్యర్థాలను శ్మశానవాటికలోకే పారబోస్తున్నారు.

వాగు దాటాల్సిందే..: గొల్లల ఎండాడకు దూరంగా సముద్ర తీర సమీపంలో శ్మశానం ఉంది. దారిలో వాగు దాటేందుకు వంతెన లేక వాగులోని దిగి బురదలో నడుచుకుంటూ మృతదేహాన్ని తీసుకెళ్లాల్సి వస్తోంది. శ్మశానంలో ముళ్ల చెట్లు దట్టంగా పెరిగిపోయి స్థలం దారి కూడా లేదు. షెడ్డు, దహన వాటికలు ఏర్పాటు చేయపోవడంతో అంత్యక్రియల నిర్వహణలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎండాడ గ్రామంలో పెరిగిన జనాభాకు తగిన రీతిలో శ్మశానవాటికలను అభివృద్ధి చేయలేదు. లోపలకు వెళ్లే దారిలో గోతులు, పిచ్చిమొక్కలు, మద్యం సీసాలతో పరిసరాలు దుర్భరంగా ఉన్నాయి. విద్యుత్తు దీపాలు వెలగవు. చేతిపంపు పనిచేయక కర్మకాండల నిమిత్తం ఇబ్బంది పడుతున్నారు. స్నానాలు చేయడానికి వీలు కుదరడం లేదు.

ఎండాడ శ్మశానవాటిక ఇలా..

పట్టించుకునే నాథుడే లేరు..: శ్మశానవాటిక అభివృద్ధిపై నిర్లక్ష్యం చూపడం తగదు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేడు. ఇప్పటికైనా అధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.
- దామిరెడ్డి అప్పన్న, ఎండాడ వీసీ కాలనీ

చర్యలు తీసుకుంటాం..: పొదలు, పిచ్చిమొక్కలు ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. శ్మశానవాటికల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేసేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం.
-రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

జాతీయస్థాయిలో 'ఎన్‌సీసీ' విద్యార్థి ప్రతిభ

వంశీకృష్ణకు ధ్రువపత్రం అందజేస్తున్న ప్రొఫెసర్ వినయ్, తదితరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యాపరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థి జి.వంశీకృష్ణ స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (ఎస్ఎన్ఐసీ)లో ప్రతిభ కనబరిచాడు. జీవీపీ సంబంధిత విభాగాధిపతి కెప్టెన్ ఆర్.వి. అనంతరావు మాట్లాడుతూ.. వంశీకృష్ణ ప్రథమస్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించారని గురువారం తెలిపారు. రాజస్థాన్‌లో నవంబరు 26వ తేదీ నుంచి ఈనెల 7వ తేదీ వరకు జరిగిన క్యాంప్‌లో దేశవ్యాప్తంగా 300 మంది ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారని, వీరిలో (ఏపీ తెలంగాణ) డైరెక్టరేట్ నుంచి హాజరైన 17 మంది క్యాడెట్లలో వంశీకృష్ణ ఒకరన్నారు. జీవీపీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి.వినయ్, సీనియర్ విభాగాధిపతి ప్రొఫెసర్ జీఆర్ఎస్. మూర్తి తదితర అధ్యాపకులు విద్యార్థికి ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.

పశు వైద్యశాల భవనం ప్రారంభం

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురంలో నూతనంగా నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. మండల కార్యాలయాల సముదాయంలో శిథిలమైన భవనాన్ని తొలగించి వేసి, దివీస్ సంస్థ సమకూర్చిన రూ.38.52లక్షల సీఎస్ఆర్ నిధులతో పునర్ నిర్మించారు. కార్యక్రమంలో దివీస్ జీఎం కోటేశ్వరరావు, డీజీఎం సుధాకర్, మేనేజర్ సురేష్, ఎంపీపీ చైర్మన్ కె.రామస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ ప్రారంభోత్సవ శిలాఫలకంపై ఆనందపురం పంచాయతీకి చెందిన ప్రజాప్రతినిధుల పేర్లు ముద్రించకుండా, లొడగలవానిపాలెం పంచాయతీ ప్రజాప్రతినిధుల పేర్లు ముద్రించడంతో స్వల్ప వివాదం చెలరేగింది.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న గంటా శ్రీనివాసరావు, తదితరులు

నేడు స్పాట్ అడ్మిషన్లు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ) కోర్సులో ప్రవేశానికి శుక్రవారం స్పాట్ అడ్మిషన్ల నిర్వహణ చేపట్టనున్నట్లు ప్రిన్సిపల్ పి. సురేఖ తెలిపారు. 9 సీట్లు ఖాళీగా ఉన్నాయని, బీఎస్సీ పాసైన విద్యార్థులు నేరుగా ధ్రువపత్రాలతో హాజరై ప్రవేశాలు పొందొచ్చని సూచించారు. ఇతర వివరాలకు 94401 33142 నంబరులో సంప్రదించాలన్నారు.

సౌత్‌జోన్ మహిళల టీటీ విజేత.. 'జైన్ వర్సిటీ'

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీలో గురువారం జరిగిన దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్ టెన్నిస్ (టీటీ పోటీ) ఫైనల్‌లో జైన్ విశ్వవిద్యాలయం(కర్ణాటక) జట్టు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం(తమిళనాడు) జట్టుపై(3-2) స్కోరుతో విజయం సాధించింది. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయూ) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విశాఖపట్నం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో జరిగిన ఈ పోటీల్లో దక్షిణ భారతదేశంలోని వివిధ యూనివర్సిటీల నుంచి 400 మంది క్రీడాకారిణులు హాజరయ్యారు. ★ ఎస్ఆర్ఎం, అన్నా, మద్రాస్ యూనివర్సిటీల (తమిళనాడు) జట్లు వరుసగా ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాల్లో నిలిచాయి. విజేత జట్టు ఉస్మానియా విశ్వవిద్యాలయం(తెలంగాణ)లో త్వరలో జరగనున్న ఏఐయూ అఖిల భారత మహిళల టీటీ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించాయి. ★ గీతం ప్రో-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్ కార్తిక్, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, మేనేజర్ కె.తపస్వి, విశాఖ టీటీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ డీఎస్ఎన్. శర్మ విజేత జట్లను అభినందించి ట్రోఫీలు, పతకాలు అందజేశారు.

గీతం ప్రొ-వీసీ గౌతమ్‌రావుతో విజయం సాధించిన జట్లు

అడ్డదిడ్డంగా ఆటోలు.. ట్రాఫిక్‌తో కష్టాలు

ఎండాడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ఇష్టారాజ్యంగా ఆటోలను ఎక్కడపడితే అక్కడ రహదారి మధ్యలో నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ప్రధానంగా ఎండాడ జాతీయ రహదారి కూడలిలో ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ఆటోలు నడిరోడ్డుపైనే ఉంచుతున్నారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. ఈ ప్రాంతంలో పోలీసులు ట్రాఫిక్ (క్రమబద్ధీకరించాల్సి) ఉన్నా వారి జాడ కనిపించడం లేదు. దీంతో వాహనదారులు ఇక్కట్లు తప్పడం లేదు. ఈ ప్రాంతం ఆరిలోవ, పీఎంపాలెం స్టేషన్ పరిధిలో ఉండడంతో 'మాది కాదంటే మాది కాదంటూ' పోలీసులు చేతులు దులిపేసుకుంటున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు ఈ కూడలిపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

ఎండాడ కూడలిలో ఆటోలు ఇలా..

విద్యార్థుల నైపుణ్యాలు పెంచుకోవాలి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: యువత కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి ఆధునిక శాస్త్రాలను లోతుగా అర్థం చేసుకుని నైపుణ్యాల్ని మరింతగా పెంచుకోవాలని ఆశోక విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ డాక్టర్ ధీరజ్ సంఘీ సూచించారు. గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన కెరీర్ ఎదుగుదలకు ఉపయోగపడుతుందనే దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల సందేహాన్ని నివృత్తి చేశారు. గీతం ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ, విభాగాధిపతి జి.ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ ధీరజ్ సంఘీని సత్కరిస్తున్న ప్రో-వీసీ గౌతమ్‌రావు, తదితరులు

ఫిబ్రవరి 1న వాడబలిజ మహా సమ్మేళనం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

తగరపువలస, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర వాడబలిజ మహా సమ్మేళనం కార్యక్రమానికి ఫిబ్రవరి 1న నిర్వహిస్తామని సంఘం అధ్యక్షులు ఎల్.జగన్నాథరావు, కో-ఆర్డినేటర్ బి.జోగారావు తెలిపారు. గురువారం కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. వాడబలిజల హక్కుల సాధనే లక్ష్యంగా నిర్వహించే కార్యక్రమానికి ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి వాడబలిజ సామాజిక వర్గానికి చెందిన వారు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాపారావు, రాజు, కోటి, సూర్యనారాయణ, రఘుమణి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు సాయిరాం కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన లభించింది. యాక్సిస్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన వైద్య శిబిరంలో గాయత్రీ విద్యా పరిషత్ ఆసుపత్రి వైద్యనిపుణులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ ప్రిన్సిపల్ ఎం.పద్మారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉప్పాడ వెంకటరమణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

బిల్లులు చెల్లించాలని గుత్తేదారుల డిమాండ్

జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న జీవీఎంసీ గుత్తేదారులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జోన్ పరిధిలో జీవీఎంసీ తరపున చేపట్టిన నిర్మాణ పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని గుత్తేదారులు కోరారు. ఈ మేరకు గురువారం భీమిలి జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు రొబ్బి భాస్కరప్రసాద్ మాట్లాడుతూ... బకాయిల్లో కనీసం సగం మొత్తాన్ని చెల్లించకపోతే, వచ్చే రోజుల్లో అభివృద్ధి పనులు చేయలేమని తేల్చి చెప్పారు. అనంతరం జోనల్ కార్యాలయం పర్యవేక్షక అధికారి ఎస్.శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. గుత్తేదారులు జె.కె.డి.వి.ప్రసాదరాజు, బి.రాము, గాడు రవికుమార్ పాల్గొన్నారు.

కొమ్మాది, న్యూస్‌టుడే: బకాయిలు చెల్లించాలని గుత్తేదారుల సంఘం నాయకులు కోరారు. గురువారం వారు జెడ్సీ అయ్యప్పనాయుడుకు వినతిపత్రాన్ని అందించారు. సభ్యులు చంద్రమౌళి, సూరిబాబు, కృష్ణ, ఈశ్వరరావు, కూర్మారావు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్యలో మెలకువలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ ఎన్ఎస్ఎస్, గీతం న్యాయ విద్యా విభాగం ఆధ్వర్యంలో రుషికొండ ప్రాంతాల జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. న్యాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె.ప్రతిమ, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్వీజీ రెడ్డి మాట్లాడారు. బాలలకు పలు ఆత్మరక్షణ విద్యాలపై మెలకువలు తెలియజేశారు. పాఠశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. హెచ్ఎం రాణి లలిత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ అధికారులతో విద్యార్థులు

దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రవేశాలు

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రాంతీయ శిక్షణ కేంద్రం(ఆర్టీసీ-మహిళ)లో ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థులందరికీ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ డాక్టర్ బి.సుజాత తెలిపారు. ఈ మేరకు శిక్షణ కేంద్రంలో 128 సీట్లకు గాను 123 మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడంతో వారందరికీ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. డీఎంహెచ్‌వో కార్యాలయం పరిపాలనాధికారి ఎల్.విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, సీనియర్ సహాయకులు నాగభూషణం, పాడేరు ఆర్టీసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వర్ణపుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువైన అప్పన్న స్వామికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని అందంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శత నామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

అంతర్జాతీయ ఐటీ హబ్‌గా 'విశాఖ'

మధురవాడ, న్యూస్‌టుడే : విశాఖను అంతర్జాతీయ ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లు కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ హరిత గృహ సముదాయాలకు సమీపంలో ఏర్పాటు కానున్న ప్రముఖ ఐటీ సంస్థ 'కాగ్నిజెంట్'కు శుక్రవారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనుండటంతో వాటికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం కార్యక్రమ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్‌తో కలిసి గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం రుషికొండ ఏ-1 గ్రాండ్‌లో ముఖ్యమంత్రి సమీక్షించే విశాఖ రీజియన్ ఎకనామిక్ జోన్ సమావేశ ఏర్పాట్లను గంటా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. కార్పొరేటర్‌లు లొడగల అప్పారావు, పి.వి.నరసింహం, నాయకులు చిక్కాల విజయ్‌బాబు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, మొల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హిల్స్ వద్ద సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ తదితరులు

శారదాదేవి జయంతి

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలిలోని రామకృష్ణ సంఘం మందిరంలో గురువారం శారదాదేవి జయంతి నిర్వహించారు. ఉదయం లలితాసహస్ర నామ పారాయణం చేశారు. సాయంత్రం శ్రీకృష్ణ కూచిపూడి నిలయం నిర్వాహకురాలు ఆర్.కృష్ణవేణి ఆధ్వర్యంలో బాలికలు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. నిర్వాహకులు కె.రామకృష్ణ, ఎం.ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

బాలికల నృత్యప్రదర్శన

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

పద్మనాభం, న్యూస్‌టుడే: అఖిల భారత సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు అనంతవరం గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ **కె.రాంబాబు** ఎంపికయ్యారు. ఈనెల 13 నుంచి బిహార్‌లోని పట్నాలో జరిగే 100, 200 మీటర్ల పరుగు పందెంలో ఏపీ తరపున రాంబాబు పాల్గొంటారు. సింహాచలం డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాంబాబు ఇప్పటికే పలు రాష్ట్ర, జాతీయ పోటీల్లో పాల్గొని అనేక పతకాలు సాధించారు.

దాడి ఘటనపై కేసు నమోదు

సంగివలస(తగరపువలస), న్యూస్‌టుడే : జీవీఎంసీ రెండో వార్డు నమ్మివానిపేటలో పి. వీర వెంకట రవికుమార్‌పై దాడి చేసిన ఎన్.మాధవరావు, ఆయన అనుచరులపై కేసు నమోదు చేశామని సీఐ తిరుమలరావు గురువారం తెలిపారు. అతిగా మద్యం తాగిన మాధవరావు, మరో నలుగురు బుధవారం రాత్రి తన ఇంటికి వచ్చి దాడి చేశారని బాధితుడు ఫిర్యాదు ఇచ్చారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

పద్మనాభం, న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీమెటీరియల్‌ను గురువారం ఎంఈవో పి.రమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు ఎంవీవీఎస్.రెడ్డి, సభ్యులు పైడిరాజు, రామకృష్ణ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వైద్య కళాశాలల క్రీడా పోటీలు

రాజానగరం, న్యూస్‌టుడే: డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని వైద్య, దంతవైద్య కళాశాలలకు ఇక్కడ నిర్వహించిన పురుషుల అంతర్ కళాశాలల క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. జీఎస్ఎల్ ఛైర్మన్ డా.గన్ని భాస్కరరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ★ లాన్‌టెన్నిస్‌లో విశాఖ ఏఎంసీ ద్వితీయ స్థానం సాధించింది. ★ వాలీబాల్‌లో ఏఎంసీ ప్రథమ స్థానం, విశాఖ ఎన్ఆర్ఐ ద్వితీయ స్థానం సాధించాయి.

చంద్రంపాలెం పాఠశాలకు మంచిరోజులు

ఈనాడు కథనానికి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు కలిగిన చంద్రంపాలెం ఉన్నత పాఠశాలకు మంచిరోజులు వచ్చాయి. గత ఐదేళ్లు అభివృద్ధికి నోచుకోక పలు సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా సమస్యలను ప్రస్తావిస్తూ 'ఈనాడు'లో పలు కథనాలను సైతం ప్రచురించడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాఠశాలకు మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చారు. చిన్నపాటి వర్షం వస్తే చెరువును తలపించే మైదానాన్ని దివీస్ సంస్థ సహకారంతో అందంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల వాహనాలు, సైకిళ్లు ఒకే చోట ఏర్పాటు చేసుకునేలా సిమెంట్ గచ్చుతో పార్కింగ్ స్థలాన్ని నిర్మిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నడక వంతెన నిర్మాణ పనులు సైతం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రూ.3.23 కోట్ల నిధులతో వంతెన నిర్మించే ప్రక్రియ చేపడుతున్నారు. ఆరునెలల్లో నడక వంతెన నిర్మాణ కల సాకారం చేయనున్నామని జీవీఎంసీ ఈఈ శాంతిరాజు తెలిపారు.

మారిన మైదానం రూపురేఖలు

మహిళా వైద్యుల భాగస్వామ్యం పెరగాలి

గ్రామీణభీమిలి, సాగర్‌నగర్, న్యూస్‌టుడే : వైద్య రంగంలో మహిళా వైద్యుల భాగస్వామ్యం పెరగాలని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఆర్.శైలజ అన్నారు. ఎండాడ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో ఏఓఎంఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసోసియేషన్ ఆఫ్ ఓరల్ అండ్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా వార్షిక కాన్ఫరెన్స్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. శస్త్రచికిత్స రంగంలో భారతీయ సర్జన్లు అంతర్జాతీయ స్థాయిలో సాధించిన పురోగతిని ప్రశంసించారు. ఏఓఎంఎస్ఐ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... మూడు రోజుల పాటు జరిగే కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న పలువురు సర్జన్లు పాల్గొని పలు అంశాలపై చర్చిస్తారన్నారు. వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శైలజ

రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వ ఆమోదం : కమిషనర్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (హైబ్రిడ్ యాన్యూటీ మోడల్)తో జీవీఎంసీ పరిధిలో 88.35 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర పురపాలకశాఖ ఆమోదం తెలిపిందని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. జోన్-2 పరిధిలోని పీఎంపాలెం ప్రధాన రహదారిని గురువారం ఆయన పలు విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. యాన్యూటీ విధానంలో సంబంధిత రహదారిని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ తరహాలో రోడ్లను అభివృద్ధి చేసేందుకు రూ.306.95 కోట్ల నిధులు వెచ్చించనున్నామన్నారు. జోన్-2 పరిధిలో కారు షెడ్డు కూడలి నుంచి పీఎంపాలెం ఆఖరి బస్టాప్ మీదుగా బాబా కళాశాల వరకు, సాయిప్రియ లేఅవుట్ వంటి ప్రాంతాల్లో మూడు దశల్లో 4.6 కి.మీ మేర పనులు చేపడతామన్నారు. జోన్-2 జెడ్సీ ఒ.అయ్యప్పనాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శాంతిరాజు, డీసీపీ హరిదాసు, ఏసీపీ శాస్త్రిషబ్నాన్, ఇంజినీరింగ్ డీఈ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.


రహదారిని పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

సీఎం నిర్ణయంపై హర్షం

పద్మనాభం, న్యూస్‌టుడే: ఈపీడీసీఎల్ సంస్థలో జూనియర్ లైన్‌మెన్‌లను విలీనం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయంపై తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వేదుల నగేష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం పద్మనాభం సబ్‌స్టేషన్‌లో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఆనందపురం, న్యూస్‌టుడే : ఆనందపురం విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగునాడు విద్యుత్తు సంఘం సభ్యులు పాల్గొన్నారు.


పద్మనాభంలో కేక్ కోస్తున్న విద్యుత్తు శాఖ సిబ్బంది

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే : బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమిలి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం.శ్రీదేవి హెచ్చరించారు. బాల్య వివాహ ముక్తి భారత్‌లో భాగంగా గురువారం భీమిలి కేజీబీవీలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీదేవి మాట్లాడుతూ... విద్యార్థినులు మెరుగైన లక్ష్యాలు నిర్ణయించుకుని, వాటి సాధనకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే సమాచారం ఇవ్వాలని సూచించారు. కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు గంగాకుమారి, న్యాయవాదులు కె.మంజుల, డి.కనకమహాలక్ష్మి, పి.బాలభాస్కర్ పాల్గొన్నారు.

పద్మనాభం, న్యూస్‌టుడే : పద్మనాభం కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రిన్సిపల్ కె.గ్రేస్‌లిల్లీ మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనపై ఐసీడీఎస్ సిబ్బంది, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం.శ్రీదేవి

(c) eenadu

విశాఖ తూర్పు

పెండింగ్ కేసులకు చక్కటి మార్గం లోక్‌అదాలత్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ పెండింగ్ కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని మూడో పట్టణ ట్రాఫిక్ సీఐ అమ్మినాయుడు తెలిపారు. ఈ మేరకు ఈనెల 13వ తేదీన జిల్లా కోర్టులో జరగనున్న లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. మూడో పట్టణ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో సుమారు 400 మద్యం కేసులు, సుమారు 42 ప్రమాదాలకు సంబంధించిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాజీ పడాలనే ఆలోచన ఉంటే ఇరువర్గాలు ముందుగా స్టేషన్ సిబ్బందిని కలిస్తే లోక్‌అదాలత్‌కు సంబంధించి సహాయ సహకారాలు అందిస్తారన్నారు.

క్రీడల్లో ప్రతిభావంతులుగా రాణించాలి

మహిళల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: క్రీడల్లో ప్రతిభావంతులుగా రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. ఏయూ వ్యాయామ క్రీడా మైదానంలో గురువారం అంతర్ కళాశాల పురుషులు, మహిళలు అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఖేలో ఇండియా వర్సిటీ పోటీల్లో బంగారు, వెండి పతకాలు ఈ ఏడాది ఏయూ విద్యార్థులకు దక్కాయన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో పురుషులు, మహిళలు 60 కళాశాలల నుంచి పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులకు నగదు బహుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్య విభాగాధిపతి ఆచార్య ఎ. పల్లవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీఐఎస్‌పై విద్యార్థులకు అవగాహన

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఎం.వి.ఆర్.రాజు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్)పై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, పరిశ్రమల్లో ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించారు. వివిధ బీఐఎస్ విద్యార్థి విభాగాల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు, సలహాదారులు హాజరయ్యారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు మాట్లాడుతూ ప్రయోగశాల పద్ధతులు, పరిశోధన కార్యకలాపాలు, వ్యవసాయం, బయోటెక్నాలజీ, వైద్య పరికరాల తయారీలో నాణ్యత, విశ్వసనీయత వల్ల పోటీతత్వాన్ని నిర్ధారించవచ్చునన్నారు. విద్యార్థి విభాగం మెంటార్ ఆచార్య పి.రాధిక బయోటెక్నాలజీ విభాగంలో ఈ విభాగాన్ని స్థాపించడానికి తీసుకున్న చర్యలు దీని ఆధ్వర్యంలో నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: చినవాల్తేరు ఛాతీ ఆసుపత్రి ప్రహరీ పక్కన వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. –లక్ష్మి, స్థానికులు ✓: రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగిస్తాం. –ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఎంవీపీ కాలనీ మూలపాలెంలో యూజీడీ గోతులు తవ్వి అసంపూర్తిగా వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. –వాసుపల్లి విశాలాక్షి, గృహిణి, మూలపాలెం ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. –కొల్లి అప్పలనాయుడు, ఏఈ, జీవీఎంసీ

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పదోవార్డు పరిధి ఇందిరానగర్ దశరథ రామాలయం వీధి, రాజీవ్‌నగర్, నేతాజీ నగర్‌లలో దోమల బెడద వెంటాడుతోంది. –బొట్టా కుసుమ, గృహిణి, రాజీవ్‌నగర్ ✓: ఆ ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం. –మంగరాజు, మలేరియా విభాగాధికారి

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు పరిధి టీఐసీ పాయింట్, అంబేడ్కర్‌నగర్ కాలనీ ఎగువ ప్రాంతాల్లో కొళాయిల ద్వారా చిన్న ధార రావడంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. –సన్యాసిరావు, అంబేడ్కర్‌నగర్ ✓: లీకుల వల్ల సమస్య తలెత్తి ఉండొచ్చు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. –చంద్రశేఖర్, సూపర్‌వైజర్, నీటి సరఫరా విభాగం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: ఎంవీపీ కాలనీ సెక్టర్-1లో చెట్టుకొమ్మలు బాగా పెరిగి వీధి దీపాల వెలుగులకు ఆటంకంగా ఉన్నాయి. –కామేశ్వరరావు, స్థానికుడు ✓: రెండురోజుల్లో సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. –ఆశ, వీధిదీపాల నిర్వహణాధికారి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే, ?: జీవీఎంసీ 20వ వార్డు రామలక్ష్మి అపార్టుమెంట్ ప్రాంతంలోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. వీటివల్ల దుర్వాసన వస్తోంది. –రమేశ్ ✓: సిబ్బందిని పంపించి పూడికలు తొలగించేలా చూస్తాం. – ప్రకాశ్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

వ్యర్థాలు తరలించారు: మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 15వ వార్డు సింహాద్రిపురం కాలనీలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్ స్పందించారు. సిబ్బందితో వ్యర్థాలను తీయించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు.

అరకొర పనులు.. ప్రజలకు అవస్థలు..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

మహా విశాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో పాటు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని జీవీఎంసీ 22వ వార్డులోని న్యూరేసపువానిపాలెం, సిద్ధార్థనగర్, శివానందపురం ప్రాంతాల్లో యూజీడీ పైపుల ఏర్పాటు కోసం రహదారులను తవ్వేసి ధ్వంసం చేశారు. ఈ పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానికుల అవస్థలు వర్ణనాతీతం. గోతుల తవ్వేసి మట్టిని రోడ్డుపై ఉంచేశారు. దీంతో వీధులన్నీ మట్టిదారులను తలపిస్తున్నాయి. గొయ్యిలను కాంక్రీటుతో పూడ్చకపోవడంతో రహదారి ఎగుడుదిగుడుగా మారి ప్రమాదకరంగా ఉంది. ద్విచక్ర వాహనదారులు జారి పడి గాయాలపాలవుతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్సులు ప్రయాణించేందుకు వీలులేకుండా ఉందని స్థానికులు వాపోతున్నారు.

యూజీడీ కోసం గోతులు తీసి పూడ్చకుండా వదిలేసిన దృశ్యం..

కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

అధ్వానంగా పారిశుద్ధ్య నిర్వహణ: వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. ఎప్పటికప్పుడు పూడికలు తొలగించకపోవడంతో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీనివల్ల మురుగు ముందుకు కదలడం లేదు. తీవ్ర దుర్వాసనతో పాటు దోమలు వృద్ధి చెంది రాత్రుళ్లు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయని పరిసర కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో వీధి దీపాలు సైతం సక్రమంగా వెలగడం లేదు. రాత్రుళ్లు చిల్లర దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని నివాసితులు చెబుతున్నారు. సిరిపురం వీఐపీ రోడ్డు ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్న జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో కుక్కల బెడద అధికంగా ఉండటంతో ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోతున్నామని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బాలాజీనగర్ ప్రాంతాల్లో చెట్టుకొమ్మలు తొలగించి రోడ్డుకు అడ్డంగా పడేశారు. ఈ ప్రాంతంలో చాలావరకు చేతిపంపులు మరమ్మతులకు గురై అలంకారప్రాయంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

మెరుగైన వైద్యంతో వైకల్యం దూరం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నవజాత శిశువుల్లో మెదడు ఎదుగుదల లోపాలను సరైన సమయంలో గుర్తించి, మెరుగైన చికిత్స అందిస్తే... భవిష్యత్తులో పిల్లలకు రాబోయే తీవ్రమైన వైకల్యాలను నివారించవచ్చునని వైద్య నిపుణులు పేర్కొన్నారు. నియోకాన్ సదస్సులో భాగంగా 'హై రిస్క్ న్యూబోర్న్, న్యూరో డెవలప్‌మెంట్' అనే అంశంపై గురువారం ఏఎంసీలో కార్యశాల నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్ కె. ముఖోపాధ్యాయ, డాక్టర్ ఎన్‌బీఈ. మాథుర్, డాక్టర్ ఐవీ. పద్మావతి, డాక్టర్ సెంథిల్ తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించి, శిక్షణ ఇచ్చారు. దేశ నలుమూలల నుంచి 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం. సంధ్యాదేవి, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ బీఎస్. చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ★ అనంతరం అదే కార్యశాలలో 'అడ్వాన్స్‌డ్ లాక్టేషన్, హ్యూమన్ మిల్క్ బ్యాంకింగ్' అనే అంశంపై పిల్లల వైద్య నిపుణులు చర్చించారు. డాక్టర్ సంతోష్, డాక్టర్ వీణా, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ కాశీనాథ్ పాల్గొన్నారు. మిల్క్ బ్యాంకింగ్‌పై ప్రచురించిన బ్రోచర్ ఆవిష్కరించారు.

బ్రోచర్ ఆవిష్కరణలో వైద్యులు సంధ్యాదేవి, చక్రవర్తి, తదితరులు

ఇలా ఉంటే మురుగు పారేదెలా..

ఆరిలోవ, న్యూస్‌టుడే: 12వ వార్డు పరిధి బీటీఆర్ నగర్‌లో రక్షణ గోడ నిర్మించేందుకు సంబంధిత గుత్తేదారు రెడీమిక్స్ కంకర లారీని కాలువపై నుంచి దాటించేందుకు ఇలా కప్పేశారు. పని పూర్తయ్యాక దానిని తొలగించకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై నుంచి పారుతోంది. దీనివల్ల రహదారి కూడా దెబ్బ తింటోందని, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దేశ నిర్మాణంలో క్రీడాకారుల పాత్ర కీలకం

భారతమాత చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న అతిథులు, క్రీడాకారులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: దేశ నిర్మాణంలో క్రీడాకారుల పాత్ర ముఖ్యమని క్రీడా భారతి జాతీయ కార్యదర్శి ప్రసాద్ మహంకార్ అన్నారు. జాతీయ క్రీడా పాలన బిల్లు, డోపింగ్ వ్యతిరేక సవరణ బిల్లు అంశంపై ఏయూ కెమిస్ట్రీ ప్రయోగశాలల మందిరంలో క్రీడా భారతి రాష్ట్ర శాఖ విశాఖ విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2025 ఆగస్టు నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లుపై క్రీడా నిపుణులు, క్రీడాకారులు, అనుబంధ విభాగాల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. క్రీడా భారతి రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. మాణిక్యాలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పటిష్ఠమైన వ్యవస్థ ఉన్నప్పుడే క్రీడాకారులు తయారవుతారన్నారు. పాఠశాల స్థాయిలో వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ద్రోణాచార్య పురస్కార గ్రహీతలు ప్రసాదరావు, బి. వెంకటేశ్వరరావు, అర్జున్ అవార్డు గ్రహీత ఎస్.లక్ష్మి, శాప్ డైరెక్టర్ రజని, ఏయూ క్రీడ, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్. విజయమోహన్, ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత ఎస్.ఉష తదితరులు పాల్గొన్నారు. తొలుత వీరంతా భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

ఎంతటివారైనా కర్మ నుంచి తప్పించుకోలేరు..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంతటివారైనా కర్మ నుంచి తప్పించుకోలేరని ప్రవచనకర్త ఆకెళ్ల విభీషణశర్మ అన్నారు. ఎంవీపీకాలనీ సెక్టార్-6 భద్రం సామాజిక భవనంలో రుషిపీఠం విశాఖపట్నం సత్సంగ్ ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి వైభవంపై నిర్వహిస్తున్న ప్రవచనాలు గురువారం రెండోరోజుకు చేరుకున్నాయి. ఆకెళ్ల విభీషణశర్మ ప్రవచనం చేశారు. వేంకటేశ్వరుడి అవతార విశేషాలను ప్రచారం చేసిన ఘనత అన్నమాచార్యులదేనని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రవచిస్తున్న విభీషణశర్మ , పాల్గొన్న భక్తులు

16 నుంచి జాతీయ నాటకోత్సవాలు

నాటకోత్సవాల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, నిర్వాహకులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో బహు భాషా జాతీయ నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు వేమలి త్రినాథరావు తెలిపారు. ఈ మేరకు నాటకోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను మేయర్ పీలా శ్రీనివాసరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. త్రినాథరావు మాట్లాడుతూ 16న కోలాటం, జానపద నృత్యాలు, సత్కారాలు, 17న బెంగాలీ సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. 18న ధన్యోస్మి, ముళ్లతీగలు నాటిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సినీ నిర్మాత పి.తిలక్, రాపేటి గోవింద్ పాల్గొన్నారు.

నూతన నియామకం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బేకాలనీ భాజపా జిల్లా కార్యాలయంలో గురువారం కిసాన్‌మోర్చా పదాధికారుల సమావేశం జరిగింది. భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులుగా పొట్నూరు వెంకట కృష్ణారావు నియమితులయ్యారు. అనంతరం కిసాన్‌మోర్చా కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ నాయకులు ప్రసాదరావు, రత్నం, కామేష్ అయ్యంగార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా జిల్లా కమిటీ సభ్యులు

విశాఖ వ్యాలీ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

గ్రీష్మను అభినందిస్తున్న నిర్వాహకులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాఖ వ్యాలీ పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న దొంతర గ్రీష్మ ఈనెల 8, 9, 10 తేదీల్లో నగరంలోని శివాజీపార్కు, వుడా పార్కులలో నిర్వహించిన జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చాటి మూడు విభాగాల్లో బహుమతులు గెలుచుకుంది. ఈ మేరకు గురువారం శివాజీపార్కులో నిర్వహించిన కార్యక్రమంలో గ్రీష్మకు నిర్వాహకులు పతకాలు అందించి అభినందించారు. శిక్షకులు సత్యనారాయణ, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్కులో ఎక్కడికక్కడ వ్యర్థాలే..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చినవాల్తేరులోని పార్కులో పచ్చదనం కరవై అధ్వానంగా తయారైంది. క్రీడామైదానం ప్రమాదకరంగా మారింది. ఎక్కడికక్కడ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. చిన్న పిల్లల క్రీడా సామగ్రి కానరాదు. కొంత కాలం పాటు ప్రైవేటు కార్యక్రమాలు నిర్వహించి తర్వాత నిర్వహణ లేకపోవడంతో అధ్వానంగా మారింది. రాత్రిపూట ఈ పార్కు అసాంఘిక శక్తులకు అడ్డాగా మారుతోందని స్థానికులు అంటున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముగిసిన వైద్య కళాశాలల క్రీడా పోటీలు

రాజానగరం, న్యూస్‌టుడే: డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని వైద్య, దంతవైద్య కళాశాలలకు ఇక్కడ నిర్వహించిన పురుషుల అంతర్ కళాశాలల క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. జీఎస్ఎల్ ఛైర్మన్ డా. గన్ని భాస్కరరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ★ లాన్‌టెన్నిస్‌లో విశాఖ ఏఎంసీ ద్వితీయ స్థానం సాధించింది. ★ వాలీబాల్‌లో ఏఎంసీ ప్రథమ స్థానం, విశాఖ ఎన్ఆర్ఐ ద్వితీయ స్థానం సాధించాయి.

హాకీ టోర్నీలో విశాఖకు ద్వితీయ స్థానం

పులివెందుల, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి అండర్-17 హాకీ పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్స్‌లో వైఎస్సార్ కడప - విశాఖపట్నం జిల్లాల జట్లు తలపడగా.. కడప జిల్లా జట్టు 2-0 స్కోరుతో విజయం సాధించింది. విశాఖపట్నం జిల్లా జట్టు రన్నర్స్‌గా నిలిచింది. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

విశాఖ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

వైభవంగా స్వర్ణపుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువైన అప్పన్న స్వామికి గురువారం స్వర్ణపుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని అందంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శత నామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ అంతర్ కళాశాల బ్యాడ్మింటన్ పోటీలను గురువారం ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ ప్రారంభించారు. ఏయూ జిమ్నాజియం మ్యూజియంలో పురుషులు, మహిళల విభాగంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఈ సందర్భంగా వీసీ అభినందించారు. కార్యక్రమంలో ఏయూ క్రీడ, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్. విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ. పల్లవి తదితరులు పాల్గొన్నారు.

అటవీ స్థలంలో నిర్మాణం అడ్డగింత

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాలాక్షినగర్ సాగర తీరంలోని నాగక్షేత్రం చుట్టూ గురువారం ఓ వ్యక్తి రక్షణగోడ నిర్మిస్తుండగా అటవీశాఖాధికారిణి శ్రావణి సిబ్బందితో వచ్చి సంబంధిత నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఆధారాలుంటే డీఎఫ్‌వో కార్యాలయంలో చూపించాలని అంతవరకు పనులు చేపట్టవద్దన్నారు. అటవీ స్థలంలోకి ఇతరులు ప్రవేశిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు.

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక, రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

బీచ్ రోడ్, అబిద్‌నగర్, ఉషోదయకూడలి, రైల్వేన్యూకాలనీ, మహారాణిపేట, మద్రిపాలెం, సాంస్కృతికం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు డిసెంబరు 12, 2025 శుక్రవారం ఉదయం 10.30 గం.లకు ఈక్రింది చిరునామాలో రాత పరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o. ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, రత్నమాల రెసిడెన్సీ, Door No. 45-40-42, 3rd Floor, Near Union Bank, Opp. More Super Market, అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్, విశాఖపట్నం

అంతర్జాతీయ ఐటీ హబ్‌గా విశాఖ

మధురవాడ, న్యూస్‌టుడే : విశాఖను అంతర్జాతీయ ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లు కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ హరిత గృహ సముదాయాలకు సమీపంలో ఏర్పాటు కానున్న ప్రముఖ ఐటీ సంస్థ 'కాగ్నిజెంట్'కు శుక్రవారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనుండటంతో వాటికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం కార్యక్రమ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్‌తో కలిసి గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం రుషికొండ ఏ-1 గ్రాండ్‌లో ముఖ్యమంత్రి సమీక్షించే విశాఖ రీజియన్ ఎకనామిక్ జోన్ సమావేశ ఏర్పాట్లను గంటా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. కార్పొరేటర్‌లు లొడగల అప్పారావు, పి.వి. నరసింహం, నాయకులు చిక్కాల విజయ్‌బాబు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, మొల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హిల్స్ వద్ద సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ తదితరులు

దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రవేశాలు

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రాంతీయ శిక్షణ కేంద్రం(ఆర్‌టీసీ-మహిళ)లో ఎంపీహెచ్‌ఏ కోర్సు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకుని కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థులందరికీ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ డాక్టర్ బి.సుజాత తెలిపారు. ఈ మేరకు శిక్షణ కేంద్రంలో 128 సీట్లకు గాను 123 మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడంతో వారందరికీ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. డీఎంహెచ్‌వో కార్యాలయం పరిపాలనాధికారి ఎల్. విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, సీనియర్ సహాయకులు నాగభూషణం, పాడేరు ఆర్‌టీసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్‌లో పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు

దర్పణం

వ్యాయామ పరికరాలకు తుప్పు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 12వ వార్డు పరిధి చినగదిలి నేతాజీనగర్ సమీప బీఆర్టీఎస్ గ్రీన్‌బెల్ట్‌లో చెట్లను తొలగించి వ్యాయామ పరికరాలు (ఓపెన్ జిమ్) ఏర్పాటు చేశారు. సిమెంటు దిమ్మలు నిర్మించకుండా వీటిని నేరుగా భూమిలోకి పాతడంతో పరికరాలు తుప్పు పట్టి విరిగిపోతున్నాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

సాయినాథుడికి అష్టోత్తర పూజలు

అలంకరణలో శిర్డీ సాయినాథుడు

మురళీనగర్, న్యూస్‌టుడే: స్థానిక శిర్డీ సాయి ధ్యాన మందిరంలో మార్గశిర మాసం మూడో గురువారం సందర్భంగా సాయినాథుడికి ఉదయం 6 గంటలకు క్షీరాభిషేకం చేశారు. ఆలయ అర్చకులు అయిలూరి రామశాస్త్రి సాయి అష్టోత్తర శతనామావళి పూజలు జరిపారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై సాయినాథుడిని దర్శించుకున్నారు.

క్రీడా పోటీలతో విద్యార్థుల్లో స్ఫూర్తి

విజేతలతో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, రోటరీ క్లబ్ సభ్యులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: క్రీడా పోటీలతో విద్యార్థుల్లో స్ఫూర్తి పెరుగుతుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ మెట్రో, జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అక్కయ్యపాలెంలోని పోర్టు స్టేడియంలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రోటరీ క్లబ్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ నెల రోజుల పాటు ఎంతో కష్టపడి ఈ పోటీలను సమన్వయంతో నిర్వహించారు. జిల్లాలోని 175 పాఠశాలలకు చెందిన సుమారు 2,200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, క్లబ్ అధ్యక్షుడు కె.రవికిరణ్‌ప్రసాద్, కార్యదర్శి పి.బి.ఎస్.ఎన్.రెడ్డి, జిల్లా గవర్నర్ శోభన్‌ప్రకాశ్, కంటిపూడి వెంకటేశ్వరరావు, మహిళా సాధికారత చైర్‌పర్సన్ సునీతలావణ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రవేశాలు

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రాంతీయ శిక్షణ కేంద్రం(ఆర్‌టీసీ-మహిళ)లో ఎంపీహెచ్‌ఏ కోర్సు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. హాజరైన అభ్యర్థులందరికీ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ డాక్టర్ బి.సుజాత తెలిపారు. ఈ మేరకు శిక్షణ కేంద్రంలో 128 సీట్లకు గాను 123 మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడంతో వారందరికీ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. డీఎంహెచ్‌వో కార్యాలయం పరిపాలనాధికారి ఎల్.విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, సీనియర్ సహాయకులు నాగభూషణం, పాడేరు ఆర్‌టీసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్‌లో పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు

సొంత భవనం లేక.. ఇక్కట్లు తీరక..

గురుద్వారా, న్యూస్‌టుడే

సొంత భవనం లేక వేరే స్టేషన్‌లో ఆశ్రయం పొందుతున్నారు ద్వారకా స్టేషన్ పోలీసులు. ఉన్న భవనంలోనూ అరకొర వసతులు ఉండటంతో సిబ్బందికి ఇక్కట్లు తప్పడం లేదు. సొంత భవనం కోసం ఏళ్లుగా ఎదురుచూపులు తప్పడం లేదు. సీతమ్మధారలో సగభాగం, గాంధీనగర్, టీపీటీ, పీఅండ్‌టీకాలనీలు, సీతంపేట, రాజేంద్రనగర్, ఆక్సీనగర్, ద్వారకానగర్ ప్రాంతాలన్నీ ద్వారకా స్టేషన్ పరిధిలోకి వస్తాయి. ఆ ప్రాంతాల పరిధిలోని స్టేషన్ ఉండాల్సి ఉండగా ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఈ పరిధికి సంబంధం లేకుండా నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లోని భవనంపై అంతస్తులోనే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

నాలుగో పట్టణ, ద్వారకా పోలీస్ స్టేషన్ ఉన్న భవనం

నిలబడటానికి చోటు కరవాయె..

పైఅంతస్తులోనే క్రైం, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలన్నీ ఉన్నాయి. వీరంతా కలిపి సుమారు 100 మంది వరకు ఉన్నారు. పురుషులతో సమానంగా మహిళా సిబ్బంది ఉన్నారు. ఇంతమందికి రెండే మరుగుదొడ్లు ఉండటంతో మహిళా సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. అత్యవసర సమయంలో సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిని ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇరుకుగదులు కావడంతో ఫిర్యాదుదారులు నిలబడటానికి కూడా స్థలం కరవైంది. పదుల సంఖ్యలో జనాలు వస్తే స్టేషన్ కిక్కిరిసిపోతోంది.

గతంలో స్థలం కేటాయింపు..

ద్వారకా స్టేషన్‌కు సొంత భవనం నిర్మించేందుకు గతంలో సీతమ్మధార ఆర్‌అండ్‌బీ క్వార్టర్స్ ప్రాంతంలో కొంత స్థలాన్ని కేటాయించారు. ఆ ప్రతిపాదన కూడా గతంలో డీజీపీ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి పురోగతి లేదు. ఉన్నతాధికారులు స్పందించి ప్రతిపాదనను పరిశీలించి భవనం మంజూరు చేసి సహకరిస్తే తమ కష్టాలు తీరుతాయని సిబ్బంది కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వీధుల్లోకి అనుమతి లేకుండా భారీ వాహనాలు రావడంతో ఇక్కట్లు తప్పడం లేదు. - హనుమంతు ✓: వాహనాలు రాకుండా చర్యలు తీసుకుంటాం. - రామారావు, ద్వారకా ట్రాఫిక్ ఎస్సై

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు కొంగనగర్ ప్రధాన రహదారిలోని కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. ముగురు రోడ్డుపై ప్రవహిస్తూ తీవ్ర దుర్వాసన వస్తోంది. - కె.వెంకటరావు ✓: సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. - వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎమ్మెల్సీ నాగబాబు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు వివరిస్తున్న బాలింత ఉమాదేవి

వైద్యుల తీరుపై ఫిర్యాదు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ ప్రసూతి విభాగ వైద్యుల తీరుపై ఎమ్మెల్సీ నాగబాబుకు ఫిర్యాదు అందింది. ఇటీవల నవజాత శిశువు మృతి చెందిన ఘటనకు సంబంధించి బాధిత బాలింత ఉమాదేవి గురువారం నగర పర్యటనకు వచ్చిన నాగబాబును కలిశారు. వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి, న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

17న బహిరంగ వేలం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ జోన్-4 పరిధి వాణిజ్య సముదాయాలు, కళ్యాణ మండపం, మార్కెట్, ప్రధాన కార్యాలయంలో క్యాంటీన్ కాంట్రాక్ట్‌కు ఇవ్వడానికి 17న బహిరంగ వేలం నిర్వహిస్తామని జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు తెలిపారు.

ప్రయాణికుల రద్దీకి ప్రత్యేక రైళ్లు..

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పలు ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 12న ఉదయం 4.45 గంటలకు బయలుదేరే యలహంక-సంత్రాగచ్చి రైలు, అదే రోజు రాత్రి 11 గంటలకు దువ్వాడ చేరుకొని అక్కడ నుంచి 11.02 గంటలకు బయలుదేరి వెళ్తుంది. ★ ఈనెల 16న సాయంత్రం 4 గంటలకు బయలుదేరే రంగసార నార్ల- సికింద్రాబాద్ రైలు, 18న ఉదయం 8.15 గంటలకు దువ్వాడ చేరుకొని, అక్కడ నుంచి 8.17 గంటలకు బయలుదేరి వెళ్తుంది.

షిప్‌యార్డు విశ్రాంత అధికారి కన్నుమూత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లోని షిప్ డిజైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో పని చేసిన విశ్రాంత అధికారి ఏవీ.వెంకటకృష్ణారావు(90) గురువారం అమెరికాలోని కుమార్తె ఇంట్లో కన్నుమూశారు. ఆయన సేవల్ని నాటి ప్రధాని పీవీ.నరసింహారావు మెచ్చుకున్నారు. ఉత్తమ పనితీరుకు అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ పోర్టులోని వైజాగ్ జనరల్ కార్గో బెర్త్ (వీజీసీబీ) సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా గురువారం పాతనగరంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. స్థానికులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.

రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

పారిశుద్ధ్య కార్మికుల సేవలు కీలకం

అల్లిపురం, న్యూస్‌టుడే: పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు కీలకమని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. 33వ వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య కార్మికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సీతంరాజు సుధాకర్ చేతులు మీదుగా కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, నారాయణరావు, పాల్గొన్నారు.

16న అంగన్‌వాడీ పోస్టులకు మౌఖిక పరీక్షలు

మాధవధార, న్యూస్‌టుడే: విశాఖ అర్బన్ పరిధిలో అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాల పోస్టుల మౌఖిక పరీక్షలకు సంబంధించి అభ్యర్థులకు అర్హత పత్రాలు గురువారం సీడీపీఓ నీలిమ అందజేశారు. అర్బన్ పరిధిలోని 2 కార్యకర్తల పోస్టులకు 22 దరఖాస్తులు రాగా, 21 ఆయా పోస్టులకు 89 దరఖాస్తులు వచ్చాయి. గత నెలలో వీరి ధ్రువపత్రాల పరిశీలనను పూర్తి చేశారు. మౌఖిక పరీక్షలకు ఎంపికైన అభ్యర్థులకు అర్హత పత్రాలు అందజేశారు. వీరంతా ఈనెల 16న కలెక్టర్ కార్యాలయంలో జరిగే మౌఖిక పరీక్షలకు హాజరవ్వాలని, అందులో ఎంపికైన అభ్యర్థులను పోస్టుల్లో నియమిస్తున్నట్లు తెలియజేశారు.

అభ్యర్థులకు అర్హత పత్రాలు అందజేస్తున్న సీడీపీఓ నీలిమ

28న కాళింగుల ఆత్మీయ సమావేశం

మాధవధార, న్యూస్‌టుడే: ఈ నెల 28న శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల వద్ద నిర్వహించనున్న కాళింగుల ఆత్మీయ సమావేశానికి కాళింగ కుటుంబ సభ్యులందరూ హాజరుకావాలని మాధవధార కాళింగుల ఆహ్వాన కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం మాధవధారలో సమావేశానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. నగరంలోని మాధవధార, ఖారవేళ నగర్, మల్కాపురం ఇతర ప్రాంతాల్లో ఉన్న కాళింగులందరూ సమావేశానికి హాజరు కావాలన్నారు.

కొరవడిన పర్యవేక్షణ.. భక్తుల నిరీక్షణ..!

బారులు తీరిన భక్తులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మార్గశిరమాసం మూడో గురువారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనాలకు వచ్చిన వారికి ఇక్కట్లు తప్పలేదు. కొందరు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు తమ అనుచరులతో పెద్ద సంఖ్యలో 'వీఐపీ మార్గం' ద్వారా లోపలకు రావడంతో సాధారణ భక్తులు, టికెట్లు తీసుకున్న వారికి అవస్థలు తప్పలేదు. ★ సాధారణ భక్తులకు త్వరగా దర్శనాలు కల్పించేందుకు వీలుగా ఈ వారం నుంచి అమ్మవారి పూజా సమయాన్ని కుదించారు. అయితే ఎక్కువమంది పైరవీలతో ఆలయం లోపలకు ప్రవేశించడంతో ఇతర భక్తుల నిరీక్షణ సమయం రెట్టింపు అయింది. ఆలయ అధికారులతో పాటు, పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో అర్ధరాత్రి నుంచి సాయంత్రం వరకు ఇదే తీరు కొనసాగింది. ఈ పరిస్థితిపై పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ★ స్థానిక జగన్నాథ స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మూడు చోట్ల శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. క్యూలైన్లలో భక్తులకు పాలు, బిస్కెట్లు, తాగునీరు పంపిణీ చేశారు.

అలంకరణలో అమ్మవారు

★ ఆలయ ఈఓ శోభారాణి ఆధ్వర్యంలో ఏఈఓలు ఆనంద్‌కుమార్, రాజేంద్రకుమార్, ఈఈ సీహెచ్.వీ.రమణ, డీఈఈ రామారావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కలెక్టర్ సతీమణి దివ్యప్రసాద్‌కు ప్రసాదం అందజేస్తున్న ఈఓ శోభారాణి

బ్రోచర్ ఆవిష్కరణలో వైద్యులు సంధ్యాదేవి, చక్రవర్తి, తదితరులు

మెరుగైన వైద్యంతో వైకల్యం దూరం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నవజాత శిశువుల్లో మెదడు ఎదుగుదల లోపాలను సరైన సమయంలో గుర్తించి, మెరుగైన చికిత్స అందిస్తే... భవిష్యత్తులో పిల్లలకు రాబోయే తీవ్రమైన వైకల్యాలను నివారించవచ్చునని వైద్య నిపుణులు పేర్కొన్నారు. నియోకాన్ సదస్సులో భాగంగా 'హై రిస్క్ న్యూబోర్న్, న్యూరో డెవలప్‌మెంట్' అనే అంశంపై గురువారం ఏఎంసీలో కార్యశాల నిర్వహించారు. డాక్టర్ కె.ముఖోపాధ్యాయ, డాక్టర్ ఎన్‌బీఈ. మాధుర్, డాక్టర్ ఐవీ.పద్మావతి, డాక్టర్ సెంధిల్ తదితరులు పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం. సంధ్యాదేవి, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ బీఎస్.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ సంతోష్, డాక్టర్ వీణా, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ కాశీనాథ్ పాల్గొన్నారు. మిల్క్ బ్యాంకింగ్‌పై ప్రచురించిన బ్రోచర్ ఆవిష్కరించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న శిర్డీ సాయిబాబా ధ్యాన మందిరంలో భక్తులకు, ప్రయాణికులకు మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారందరికీ రక్తపోటు, మధుమేహం, ఈసీజీ పరీక్షలు చేసి సలహాలు అందజేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మందిరం కమిటీ సభ్యులు, వైద్యురాలు ఎం.పి.సుప్రియ, అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్, నర్సులు కుసుమ, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

శిబిరానికి వచ్చిన వారిని పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న విష్ణుకుమార్‌రాజు

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

మురళీనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పిలుపునిచ్చారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా జీవీఎంసీ 49, 50, 51వ వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల ప్రక్రియ పత్రాలను గురువారం ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

బలవన్మరణానికి ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

గురుద్వారా, న్యూస్‌టుడే: భార్యా, భర్తల మధ్య మనస్పర్థల నేపథ్యంలో మనస్తాపానికి గురై బలవన్మరణానికి ప్రయత్నించిన వ్యక్తిని నాలుగో పట్టణ పోలీసులు రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కైలాసపురం ప్రాంతానికి చెందిన తరుణ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గురువారం రాత్రి సమయంలో ఎడమచేతిని చాకుతో కోసుకొని బలవన్మరణానికి పాల్పడగా తల్లి సీపీ శంఖబ్రత బాగ్చీకి సమాచారం అందించారు. సీపీ నాలుగో పట్టణ స్టేషన్‌కు చెప్పడంతో ఎస్సై వెంకట్రావ్ సకాలంలో వెళ్లి తరుణ్‌ను రక్షించి సమీపంలోని పోర్టు ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. ప్రస్తుతం తరుణ్ ఆరోగ్యం నిలకడగా ఉంది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ అయిన కంటుముచ్చు పద్మ, W/o. సత్తిరాజులు, డోర్ నెం. 24-27-22, కోట వీధి, విశాఖపట్నం వారు వాదిగా, 1) షాహీముస్సీష బేగం, W/o. యస్.కె. హుస్సేన్, 2) యస్.కె. హారీఫ్, S/o. యస్.కె. హుస్సేన్ ప్రతివాదులపై మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, విశాఖపట్నం నందు దావా నెం. O.S.1449/2024, I.A.474/2019 నందు తేది.03-04-2024న డిక్రీ పొందియున్నారు. ఇందు I.A.474/2019 నందు గౌరవ కోర్టువారు క్రిందనుదహరించిన షెడ్యూలుఆస్తిని జప్తుచేసియున్నారు. కానీ గౌరవ కోర్టువారి ఉత్తర్వులు ప్రతివాదులు దాచిపెట్టి షెడ్యూలు ఆస్తిని ఇతరులకు అమ్మకం చేయడానికి మరియు తనఖాచేయుటకు ప్రయత్నిస్తున్నారని తెలియవచ్చినది. ఇలా అమ్మిన ఆస్తిగాని, ఎవరైనా కొన్నయెడల మరియు తనఖాచేసినయెడల అటువంటి చర్యలు చట్టరీత్యాచెల్లనేరవు. ఇలా కొనడంగాని, తనఖా పెట్టడంగాని చట్టరీత్యాచెల్లవు. కావున ఎవరైనా ఈ షెడ్యూలు ఆస్తితో లావాదేవీలు జరిపినయెడల వారిపై తీసుకొనే చట్టబద్ధమైనచర్యలకు వారే బాధ్యులు

షెడ్యూలు: విశాఖపట్నం జిల్లా, జి.వి.యం.సి పరిధి, అంబుసరంగి, కోట వీధిలో 60 చ॥గ॥లు గల ఇంటి డోర్ నెం.24-30-35గల ఆస్తికి హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం:ఇబ్రహీంకు చెందిన ఇంటి స్థలం, పడమర: అహ్మద్‌కు చెందిన ఇంటి స్థలం, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు.

PERLA NOOKA RAJU, T. SIRISHA
G. RAMESH NAIDU & D. SHOBA RANI
Advocates # 3-44/1, Flat No.104, Harsha Towers
Sagar Nagar, VSP. Cell: 97010 24046

ఉన్నత విద్య పాఠ్యాంశాలపై చర్చ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అకడమిక్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆచార్యులు మన్మథరావు, జి. చంద్రమౌళి, కామేశ్వరి, సంధ్యాదీపిక, రాజేశ్వరరావు, న్యాయవాది లక్ష్మీగుప్తా, పరిశ్రమల నిపుణులు జగన్నాథరావు, కళాశాల ప్రిన్సిపల్ ఆర్. మంజుల పాల్గొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ బోర్డుల పాఠ్యాంశాలపై చర్చించారు. కొన్ని కీలక నిర్ణయాలు, ముఖ్యమైన తీర్మానాలు చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్యులు, ఇతర నిపుణులు

రెవెన్యూ ప్రక్షాళనకు ప్రత్యేక అధికారులను నియమించాలి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర రెవెన్యూ శాఖలో అంతులేని అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, అధికారుల అలసత్వం కూడా అదే స్థాయిలో ఉందని వీటిని ప్రక్షాళన చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక అధికారులను నియమించాలని లోక్‌సత్తా పార్టీ ఏపీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పేర్కొన్నారు. అక్కయ్యపాలెంలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పులు, రీసర్వేలో జరిగిన పొరపాటు, పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్‌కు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగలేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. పార్టీ ప్రచురిస్తున్న జనబలం సంపుటిని ఆవిష్కరించారు. సమావేశంలో లోక్‌సత్తా విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్.మూర్తి, సోమయాజుల నాగభాస్కరం తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న భీశెట్టి బాబ్జీ, మూర్తి తదితరులు

శారదామాత సేవలు మరువలేనివి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరంలోని స్వామి వివేకానంద ఆశ్రయంలో గురువారం శ్రీశారదా మాత జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రామకృష్ణ పరమహంస బోధనలను భావితరాలకు అందించడం, రామకృష్ణ మఠం, మిషన్ కార్యక్రమాలను విస్తరించడంతో శారదామాత పాత్ర కీలకమని వక్తలు కొనియాడారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సభ్యులు సత్తిబాబు, సూర్యచంద్రరావు, ఈశ్వరరావు, భవానీ పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న వివేకానంద సేవా సంస్థ ప్రతినిధులు

నిరాశ్రయులకు ఆశ్రయం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలు మేరకు గురువారం కంట్రోల్‌రూం ఎస్ఐ ప్రసాద్, హెచ్‌సీ శ్రీనివాస్, కానిస్టేబుల్ ప్రతాప్ నగరంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. పలుచోట్ల ఉన్న 12 మంది నిరాశ్రయులను చేరదీసి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సమీప ఆశ్రమంలో చేర్పించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు, మానసిక రోగులు ఉన్నారని పోలీసులు తెలిపారు.

అభాగ్యులను కేంద్రానికి తీసుకొచ్చిన పోలీసులు

13న 'సిటూ' బీచ్‌వాక్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సీఐటీయూ(సిటూ) ఆధ్వర్యంలో నిర్వహించే అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ 13న బీచ్‌వాక్ నిర్వహిస్తామని సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ.కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6.30 గంటలకు కాళీమాత ఆలయం నుంచి వాక్ ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. విశాఖలో ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు మహాసభలు జరుగుతాయన్నారు.

25వ వర్ధంతి

ఓం నమఃశివాయ ఓం నమఃశివాయ ఓం నమఃశివాయ

మీరు మానుండి దూరమై నేటికి 25 సం॥లు గడిచినమా... మీ మధురస్మృతులు ప్రతిరోజు, ప్రతి నిమిషము స్మరించుకుంటూ.. మీకు మా నివాళులు అర్పిస్తున్నాం.

కీ॥శే॥ శ్రీ కల్లి శంకర్‌రెడ్డి MCA
Mech. / C&W. S.E. Rly, VSP

భార్య: కల్లి లక్ష్మి

కుమారుడు : నిహార్‌బాబు, B.Tech, MBA
కుమార్తె : డా॥ ప్రణీత MBBS
అల్లుడు : పిల్లి సంతోష్‌కుమార్‌రెడ్డి
చెల్లెళ్ళు : అనురాధ (అమ్మాజీ), చాముండేశ్వరి (ఛాఛా)
బావలు : జి. నాగేశ్వరరావు, బి. భవానిశంకర్
మనుమడు : పి. రేయాన్‌రెడ్డి

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు.

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక, రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

బీచ్ రోడ్, అబిద్‌నగర్, ఉషోదయకూడలి, రైల్వేన్యూకాలనీ, మహారాణిపేట, మద్రిపాలెం, సాంస్కృతికం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు డిసెంబరు 12, 2025 శుక్రవారం ఉదయం 10.30 గం.లకు ఈక్రింది చిరునామాలో రాత పరీక్షకు హాజరు కాగలరు. **గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.**

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o. ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, రత్నమాల రెసిడెన్సీ,
Door No. 45-40-42, 3rd Floor, Near Union Bank, Opp.
More Super Market, అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్, విశాఖపట్నం

విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పాతనగరంలోని సెయింట్ అల్లోసియస్ ఆంగ్లో ఇండియన్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. 'ఉయ్ ఆర్ విత్ యూ' ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు కె.జయరోహన్, ప్రణవ్ సత్తా చాటారు. వారికి ప్రిన్సిపల్ డి.జయప్రకాష్ చేతుల మీదుగా రూ.10 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ జయప్రకాష్

రైల్వే క్రీడాకారుడికి అభినందనలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : పారా బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తాచాటిన వై.సత్తిబాబును గురువారం డీఆర్ఎం లలిత్‌బోహ్రా అభినందించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గుంటూరులో శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన పారా బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తిబాబు మూడు స్వర్ణ పతకాలు సాధించారు. ప్రస్తుతం ఆయన విజయనగరం డీజిల్ లోకో షెడ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రైల్వే క్రీడాధికారి హరనాథ్, క్రీడా సంఘం కార్యదర్శి ఉష తదితరులు పాల్గొన్నారు.

సత్తిబాబును అభినందిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

మాస్టర్‌ప్లాన్ రహదారుల పరిశీలన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ పరిధిలో విస్తరించనున్న మాస్టర్‌ప్లాన్ రహదారులను గురువారం కమిషనర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. వేపగుంట, పినగాడి, జుత్తాడ రహదారుల విస్తరణకు ఎలాంటి అడ్డంకులు లేకుండా స్థానికులతో చర్చలు జరపాలని అధికారులను ఆదేశించారు. ఆస్తులు కోల్పోయే వారికి ప్రత్యామ్నాయ స్థలాలు, లేదా టీడీఆర్‌లు మంజూరు చేయాలని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకర్‌కు సూచించారు. జీవీఎంసీ ప్రధాన ఇంజినీర్ పీవీవీ.సత్యనారాయణరాజు, పర్యవేక్షక ఇంజినీర్ శ్రీనివాసరావు, డీసీపీ రామ్మోహన్, ఏసీపీ రామలింగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ కేతన్‌గార్గ్

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం సెయింట్ ఆంథోని పాఠశాలలో నిర్వహిస్తున్న విశాఖ బాలోత్సవం కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరై నృత్య ప్రదర్శనలు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బాలోత్సవం కార్యదర్శి జీవీఎస్. రాజేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.

బాలల నృత్య ప్రదర్శన

(c) eenadu

చిత్రలేఖనం విజేతలకు అభినందన

హైస్కూలురోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే: విశాఖ బాలోత్సవంలో గాజువాక హైస్కూలు బాలికలు చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభను కనబర్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కార్యక్రమంలో సీనియర్ విభాగంలో తృతీయస్థానం సాధించిన భవ్యశ్రీ, మరో ముగ్గురు విజేతలను హైస్కూలు హెచ్‌ఎం విజయప్రశాంతి, చిత్రలేఖనోపాధ్యాయుడు ఎన్ఎస్ భావనారుషి, పలువురు ఉపాధ్యాయులు ప్రశంసాపత్రాలను అందజేశారు.

బాలికలను అభినందిస్తున్న హెచ్‌ఎం విజయప్రశాంతి, ఉపాధ్యాయులు

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

గ్రంథాలయానికి రూ.15 లక్షల విరాళం

గాజువాక, న్యూస్‌టుడే: సామాజిక బాధ్యతలో భాగంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యాజమాన్యం గాజువాక శాఖ గ్రంథాలయంలో రీడింగ్ సెక్షన్ అభివృద్ధికి రూ.15 లక్షలు అందజేసింది. ఆయా పనులను గురువారం వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, సంస్థ డిప్యూటీ మేనేజర్ వెంకటరమణ, నాగార్జున చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రంథాలయాధికారి బి. సూర్యకళ, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, కోరమాండల్ ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: **సమస్య:** గాజువాక శ్రీనివాసనగర్, 76వ వార్డు బాలచెరువులో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉంది. దారిలో నడవ లేకపోతున్నాం. – శ్యామ్, గాజువాక, అప్పలనాయుడు, పెదగంట్యాడ **సమాధానం:** సిబ్బందితో దీనిపై పరిష్కారం [illegible]. –శివ, [illegible]

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 90వ వార్డు గాంధీనగర్‌లో పారిశుద్ధ్య పనులు అధ్వానంగా ఉన్నాయి. –సంతు, గాంధీనగర్ ✓: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. – బుచ్చిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ?: జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్-సుసర్లకాలనీ రోడ్డు గోతులతో అధ్వానంగా తయారైంది. – వరలక్ష్మి, సుసర్లకాలనీ, ✓: రోడ్డు మరమ్మతులు చేపడతాం. –వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

ఎల్ఈడీ దీపాల వెలుగులు

స్పందనకు వందనం

గాజువాక, న్యూస్‌టుడే: 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా.?'లో చీకటి కష్టాలపై వార్తలు రావడంతో అధికారులు స్పందించారు. బీసీరోడ్డు, సీతారాంనగర్, పంతులుగారిమేడ, సంద్రానివానిపాలెం, శ్రీనివాసనగర్‌లో దీపాలను పునరుద్ధరించారు.

స్థలం దొరికేనా? రైతుబజారు వచ్చేనా?

మొదటికొచ్చిన సమస్య

అగనంపూడి రైతుబజారు కోసం మొదట అనుకున్న స్థలం

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రాంతంలో రైతుబజారు ఏర్పాటు కలగానే మిగులుతోంది. దీనికోసం కేటాయించిన స్థలంపై అభ్యంతరాలు రావడంతో మళ్లీ సమస్య మొదటికొచ్చింది. దాదాపు పదేళ్లుగా నలుగుతూ వస్తున్న సమస్య కూటమి ప్రభుత్వ హయాంలో పరిష్కారమవుతుందని ఆశించిన ప్రజలకు మరోసారి నిరాశ తప్పటం లేదు. కూరగాయలు, నిత్యావసరాలు కొనుగోలుకు ఎప్పటి మాదిరిగానే అవస్థలు పడాల్సి వస్తోంది.

★ జీవీఎంసీ 79, 85 వార్డుల్లో విస్తరించిన అగనంపూడి ప్రాంతంలో 50వేల పైబడిన జనాభా నివసిస్తోంది. 2015లో తెదేపా ప్రభుత్వ హయాంలోనే తొలుత అగనంపూడిలో రైతు బజారు ఏర్పాటుకు ప్రతిపాదించారు. సంతబయలు వద్ద స్థలపరిశీలన జరిగింది. కొంతమంది అభ్యంతరం చెప్పడంతో ప్రతిపాదన మరుగున పడిపోయింది. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పినమడక కూడలికి ఎదురుగా సర్వేసంఖ్య 56లో మొత్తం 66 సెంట్ల స్థలం కేటాయించారు. ఈలోపు మళ్లీ ఎన్నికలు రావడంతో జాప్యం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చిరకాల ప్రతిపాదనకు కదలిక వచ్చింది. విశాఖ జిల్లా పరిధిలో అగనంపూడితో సహా నాలుగు చోట్ల కొత్తగా రైతుబజార్లు ఏర్పాటు చేయడానికి జిల్లా అధికారులు అనుమతులు మంజూరు చేశారు. తీరా పనులు మొదలుపెట్టబోతుండగా కొంతమంది ఆ స్థలంపై తమకు హక్కులు ఉన్నాయంటూ అడ్డుకున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని స్థలం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మరి కొందరు తమ వాదన వినిపించారు. దీంతో రెవెన్యూ, మార్కెటింగ్ శాఖ అధికారులు ఆ ప్రతిపాదనను వెనక్కు తీసుకుని మరోచోట కొత్తగా స్థల అన్వేషణ మొదలుపెట్టారు.

ప్రజలకు తప్పని అవస్థలు: అగనంపూడి ప్రాంత ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయాలంటే ప్రస్తుతం సంత ఒక్కటే దిక్కు. అదికూడా వారానికి ఒకరోజే నిర్వహిస్తుండడం వల్ల మిగిలిన రోజుల్లో ఇబ్బందులు తప్పడం లేదు. ఇదే అదనుగా కొంతమంది ప్రైవేటు వ్యాపారులు అధిక ధరలకు అమ్మకాలు సాగించి సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికంగా రైతుబజారు లేక పోవడం వల్ల సమీపంలోని గ్రామాల రైతులు అవస్థలు పడుతున్నారు. తాము పండించిన ఉత్పత్తులను విక్రయించుకోవడానికి గాజువాక, అనకాపల్లికి వెళ్లాల్సి వస్తోంది.

మరోచోటుకు తరలించే ఎత్తుగడ: అగనంపూడిలో రైతుబజారు ఏర్పాటైతే అందరికీ అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశంతో పినమడక వద్దున్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం జరిగింది. దీనిపై ఎవరికీ ఎలాంటి హక్కులు లేవు. ప్రతి బుధవారం వారపు సంతను స్థానికంగా జాతీయ రహదారికి ఆనుకునే నిర్వహిస్తున్నారు. అక్కడ లేని ట్రాఫిక్ సమస్య, రైతుబజారు వల్ల వస్తుందనడం విడ్డూరంగా ఉంది. రైతుబజారును మరో చోటుకు తరలించడం కోసమే ఏవో సాకులు చెబుతున్నట్టుగా ఉంది.

– జి.పూర్ణానందశర్మ, సద్భావన సేవా సంఘం అధ్యక్షుడు

క్రీడలతో మానసిక ఉల్లాసం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆటోనగర్ దరి తోకాడలోని ఎస్ఎస్ పాఠశాలలో ఆల్ ఇండియా మెగాస్టార్ చిరంజీవి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బాక్సింగ్, రెజ్లింగ్, తైక్వాండో తదితర పోటీల్లో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని పల్లా ప్రారంభించారు. ఫౌండేషన వ్యవస్థాపకులు పి.రుక్మాకరరావు, ట్రస్టు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కంటి మహంతి గోవిందరావు, కరస్పాండెంట్ గోవిందరావు, ఏపీఐఐసీ డైరక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, ప్రతినిధులు, పిల్లలు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తదితరులు

ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: నేటి బిజీ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ వ్యక్తికి ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరని మెడికవర్ వైద్యులు రమేశ్ బాబు అన్నారు. షీలానగర్ దరి ఎస్టీబీఎల్ సీతారామ గార్డెన్స్‌లో గురువారం సీతారామ గార్డెన్స్ సంక్షేమ సంఘం, కారుణ్య స్వచ్ఛంద సేవాసంస్థ, మెడికవర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రాంబాబు, విద్యాసాగర్, శివరామకృష్ణ, సంస్థ ప్రతినిధులు మల్లెపూల నిర్మలాకుమారి, వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.

గోవిందరావు బాధ్యతల స్వీకరణ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : భెల్ పొదుపు, పరపతి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా వారణాసి గోవిందరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల రుణ పరిమితిని పెంచేందుకు కృషిచేస్తానని గోవిందరావు పేర్కొన్నారు. ఆయనను గుర్తింపు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బొండా బాబూరావు, ఎస్.సాహు, గౌరవ అధ్యక్షులు పీవీఎన్ రాజు, సొసైటీ డైరెక్టర్లు ఎ.వెంకటరావు, ధర్మారావు, ఆనందరావు, మేనేజర్ గవర వెంకటరమణారావు, సభ్యులు సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో తిరుప్పావడ సేవ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం విశిష్ట పూజలు జరిగాయి. బాలాజీని సుందరంగా అలంకరించి తిరప్పావడ సేవ చేపట్టారు. సుమారు 25 కిలోల పులిహోరను రాశిగా పోసి పండ్లు, పూలతో అలంకరించి తిరుప్పావడ సేవను అర్చకులు నిర్వహించారు. పులిహోరను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.

తిరుప్పావడ సేవలో భాగంగా పులిహోర రాశిగా పోసి..

మౌలిక సదుపాయాలకు వినతి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 65వ వార్డులో పలు అసంపూర్తి పనులకు నిధులు మంజూరు చేయాలని వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు గురువారం మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతులు అందజేశారు. భానోజీతోట, సంజీవ కాలనీ, కొండ కాలనీల్లో రహదారులు, మెట్ల మార్గాల అభివృద్ధికి ప్రత్యేక గ్రాంట్లు మంజూరు చేయాలని కోరారు.

మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతి అందజేస్తున్న కార్పొరేటర్ పాత్రుడు

నేడు శ్రీనగర్‌లో మెగా జాబ్ మేళా

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న తెదేపా నాయకులు

గాజువాక, న్యూస్‌టుడే: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శ్రీనగర్‌లోని టీఎస్సార్, టీబీకే కళాశాలలో శుక్రవారం మెగా జాబ్‌మేళాకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా గురువారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోడపత్రికను తెదేపా నాయకులు ఆవిష్కరించారు. తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యలో సాంకేతికత

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: ఫార్మసీ విద్యలో సాంకేతికత జోడించడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు నిరంజన్‌బాబు అన్నారు. గురువారం దువ్వాడ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) సహకారంతో ఆధార్ ఎనేబుల్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టం(ఏఈబీఏఎస్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మసీ విద్యలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పీసీఐ సభ్యులు ప్రసాదరెడ్డి, పీసీఐ ఐటీ ఛైర్మన్ సత్యమూర్తి, ఉపాధ్యక్షులు జశుభాయ్ హేరాభాయ్ చౌదరి కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు. విజ్ఞాన్ ఫార్మా కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న నిరంజన్‌బాబు, ప్రసాదరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

దాతలకు ఘన సత్కారం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడిలోని శ్రీ శిర్డీ సాయి ధ్యాన మందిరంలో సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తున్న జంపా అప్పలరాజు, జానకిలక్ష్మి దంపతులను గురువారం ఆలయ కమిటీ అధ్యక్షుడు కె.వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా దాతల ఆర్థిక సాయంతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు డి.వ్యాసశర్మ, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

దాతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ఎలక్ట్రీషియన్లకు ఉచిత శిక్షణ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ (న్యాక్) గాజువాక ఆధ్వర్యంలో పవర్ సెక్టార్ కింద జూనియర్ టెక్నీషియన్ స్మార్ట్ ఎనర్జీ కోర్సులో 10 రోజుల ఉచిత స్వల్పకాలిక కోర్సు శిక్షణకు అనుభవం కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు న్యాక్ విశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌వీఎస్ఎస్ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 నుంచి 55 ఏళ్లలోపు వయసు ఉండి, ఏడాదిపాటు ఎలక్ట్రీషియన్ రంగంలో అనుభవం కలిగినవారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 93948 85164, 75696 56576కు సంప్రదించవచ్చన్నారు.

నిత్యావసరాలు అందజేత

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాకలోని డిజైర్ సొసైటీ అనాథ బాలల పాఠశాలకు కరణంరెడ్డి చిరు జన్మదినం పురస్కరించుకుని గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాలల సమక్షంలో కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు చేతుల మీదుగా నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందజేశారు.

కళా భవనం నిర్మించాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడిలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళా భవనం నిర్మించాలని స్థానిక రంగ స్థలం కళా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కోరారు. ఈ మేరకు గురువారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. కళా సమితి అధ్యక్షుడు కట్టా పైడిరాజు, కోశాధికారి బి.ఆర్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా పునరుద్ధరణ

సింధియా, న్యూస్‌టుడే : జీవీఎంసీ 59వ వార్డు హిమాచల్‌నగర్ సామాజిక భవనం వద్ద మంచినీటి సరఫరాను గురువారం పునరుద్ధరించారు. ఈ సందర్భంగా కూటమి పశ్చిమ సమన్వయకర్త విశ్వనాథుల దినకర్ మాట్లాడుతూ. . కొన్ని రోజులుగా మంచినీటి పంపిణీలో సమస్య తలెత్తినట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు రాగా.. అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీంతో వారు సమస్య పరిష్కరించారన్నారు. అనంతరం స్థానికులతో కలిసి బోరు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలి

గోపాలపట్నం, న్యూస్‌టుడే : స్క్రబ్ టైఫస్ లక్షణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని డీహెచ్‌సీ పి.శంకరప్రసాద్ అన్నారు. గోపాలపట్నం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని ఆయన గురువారం సందర్శించారు. వైద్యసేవలు, ఓపీని పరిశీలించారు. స్క్రబ్ టైఫస్ (నల్లి) లక్షణాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాలుగు బెడ్‌లు కేటాయించాలని సూచించారు. ఆసుపత్రి పర్యవేక్షకురాలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని పరిశీలిస్తున్న డీహెచ్‌సీ శంకరప్రసాద్

సిటూ మహాసభలకు విరాళాల సేకరణ

సింధియా (ములగాడ కాలనీ), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీలో గురువారం సాయంత్రం సిటూ ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మల్కాపురం జోన్ సిటూ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ.. విశాఖ నగరంలో తొలిసారిగా అఖిలభారత 18వ మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కాలనీలో ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో రాజేష్, రమణ, సురేష్, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ములగాడ కాలనీలో విరాళాలు సేకరిస్తూ..

రంగస్థల నటుడికి సన్మానం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నంకు చెందిన రంగస్థల నటుడు వై.రమణారావును స్థానిక కళాసేవా పీఠం ఆధ్వర్యంలో గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.సోములు మాట్లాడుతూ. . కళలను, కళాకారులను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో చందు సుబ్బారావు, రామదాసు, శ్రీనివాసరావు, నూక రాజేశ్వరరావు, రామారావు, అప్పారావు, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

రంగస్థల నటుడు రమణారావును సన్మానిస్తున్న సంఘ సభ్యులు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 92వ వార్డు ఎస్సీబీసీకాలనీలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మేహాద్రిగెడ్డ గురుకుల పాఠశాలలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎంలు రమణి, ప్రియదర్శిని, సిబ్బంది సులేఖ, ఎన్.రాణి పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సిబ్బంది

వర్షం కురిసినా.. గాలి వీచినా.. ఫోకస్

ప్రమాదకరంగా స్తంభం అడుగుభాగం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : విద్యుత్తు తీగల పనుల పేరుతో సమతానగర్ నుంచి వియ్యపువానిపాలెం వెళ్లే దారిలో చేపట్టిన తవ్వకాలతో విద్యుత్తు, టెలిఫోన్ స్తంభాలకు నష్టం వాటిల్లుతోంది. ఇక్కడ గొయ్యి తవ్వే క్రమంలో ఒక స్తంభం అడుగుభాగం పట్టుతప్పి గాలికి ఊగుతోంది. గట్టిగా వర్షం కురిసినా, గాలి వీచినా మట్టి కోసుకుపోయి పడిపోయేలా ఉంది. పలుచోట్ల విద్యుత్తు, టెలిఫోన్ స్తంభాల తీగలకు నష్టం జరుగుతోంది. తగిన జాగ్రత్తలు చేపట్టాలని నివాసితులు కోరుతున్నారు.

కొమ్మలు తొలగించరు.. కుళాయి కనిపించదు..

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికులకు తాగునీటి కోసం ఏర్పాటు చేసిన కుళాయిలు ఏపుగా పెరిగిన చెట్టు వల్ల కనిపించడం లేదు. దువ్వాడ రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్‌ఫాం నడక వంతెన సమీపంలో ఈ కుళాయి ఉంది. ప్రయాణికులకు ఇక్కడ కుళాయి ఉన్న విషయం కూడా ఈ చెట్టు వల్ల కనిపించడం లేదు. కొంత మేరకు చెట్టు తొలగించాల్సిన అవసరం ఉంది.

దర్పణం
దువ్వాడ రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్‌ఫాంపై కుళాయి కనిపించనంతగా దట్టంగా పెరిగిన చెట్టు

మట్టిదిబ్బలతో బేజారు..

క్లిక్ క్లిక్

సింధియా(హిమాచల్‌నగర్), న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం జింక్ గేటు వద్ద గాజువాక మెరకపై నుంచి హిమాచల్ నగర్ వైపు కిందకు వచ్చే వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. వేగ నియంత్రికకు అడుగున్నర దూరంలోనే మట్టిదిబ్బలు పేరుకున్నాయి. దూరం నుంచి చూస్తే రోడ్డుపై మట్టి పరుచుకున్నట్టు కనిపిస్తోంది. తీరా వాహనాన్ని స్పీడు బ్రేకర్ దాటించాక మరో స్పీడు బ్రేకర్ మాదిరిగా మట్టిదిబ్బలు ఉన్నాయి. మట్టిదిబ్బలు తొలగించి స్పీడు బ్రేకర్లకు తెల్లటి రేడియం రంగును పూయాలని కోరుతున్నారు.

జింక్ గేటు వద్ద స్పీడు బ్రేకర్ చెంతనే ప్రమాదకరంగా..

ఎండిన చెట్టు.. తొలగించకుంటే ముప్పు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రక్షణగోడను ఆనుకుని ఒక చెట్టు ఎండిపోయింది. దీంతో చెట్టుకొమ్మ భాగం బీఆర్టీఎస్ నడక మార్గంలో ప్రమాదకరంగా వాలిపోయి ఉంది. ఏమాత్రం గాలి వీచినా ఎండిన కొమ్మ రోడ్డు వైపు పడే ప్రమాదం ఉంది. దీన్ని పడక ముందే పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

పాఠశాల గోడను ఆనుకుని ఉన్న ఎండిన చెట్టు

సాయంత్రమైతే జన సంద్రమే..!

పాతగాజువాక కూడలిలో రద్దీ

గాజువాక, న్యూస్‌టుడే: బస్‌షెల్టర్ ఒకచోట.. బస్సులు ఆగేది మరోచోట! ప్రయాణికులు నుంచునేది ఇంకోచోట..! ఇదీ పాతగాజువాక అనకాపల్లి బస్‌స్టాప్ వద్ద పరిస్థితి. సాయంత్రమైతే జనసంద్రమే. ఏ వాహనాలు ఎట్నుంచి వస్తున్నాయో, ఎవరెటు వెళ్తున్నారో అంతా గందరగోళం. ఈ పరిస్థితితో బస్సులెక్కాలంటే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక్కడ రోడ్డు పక్కన పాత బస్‌షెల్టరు ఉంది. పాతగాజువాక కూడలి విస్తరించక ముందు దీన్ని అందరూ వినియోగించుకునే వారు. ఇప్పుడు దాని ఉపయోగం లేకుండా పోయింది. ఇటు కూర్మన్నపాలెం, అనకాపల్లి, పరవాడ, సబ్బవరం, యలమంచిలివైపు వెళ్లే వాహనాలన్నీ ఇక్కడే ఆగేవి. ఈ బస్‌షెల్టరును దూరాన పెట్రోల్ బంకు సమీపంలో మార్చడానికి గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రత్యేక నిధులు మంజూరు చేసి నాటి మేయర్ హరివెంకటకుమారి శంకుస్థాపన చేశారు. తీరా స్థల సమస్య తలెత్తడంతో ప్రతిపాదనను అటకెక్కించారు.

పడుతూ.. లేస్తూ..: పాతగాజువాక కూడలిని ఆధునికీకరించినా ప్రయాణిలకు తగిన సదుపాయాల్లేకుండా పోయాయి. సాయంత్రమైతే దూర ప్రాంతాలకు వెళ్లేవారంతా జాతీయ రహదారి డివైడర్లు, ట్రాఫిక్ సిమెంట్ స్టాపర్లపై కూర్చోవాల్సి వస్తోంది. బస్సులు రాగానే గుంపులుగా తోసుకుంటూ ఎక్కుతుంటారు. ఇదే అదునుగా డ్రైవర్లు ట్రాఫిక్ రద్దీని కారణంగా చూపుతూ ముందుకు ఆపుతుంటారు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. పెట్రోల్ బంకు సమీపంలో షెల్టర్లు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు స్టాప్ అక్కడ ఉందని తెలిసేది. పాత స్టాపును గాలికి వదిలేయడంతో ఇక్కడే బస్సులు ఆగుతాయని జనాలు రోడ్డుపై నుంచుంటున్నారు. ఆర్టీసీ సిటీ బస్సు డ్రైవర్లు ఇక్కడే ఆపుతుంటే.. దూరప్రాంతాల బస్సులను దూరాన నిలుపుతున్నారు. పెరుగుతున్న రద్దీ, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని తగిన బస్‌షెల్టరు సదుపాయం కల్పించాల్సిన అవసరాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు.

నిరుపయోగంగా బస్ షెల్టర్

విమానాశ్రయం నుంచి గురువారం రాత్రి బయటకు వస్తున్న మంత్రి లోకేశ్. చిత్రంలో మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు గణబాబు, పల్లా శ్రీనివాసరావు, తదితరులు. –న్యూస్‌టుడే, గోపాలపట్నం

షిప్‌యార్డు విశ్రాంత అధికారి కన్నుమూత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : [illegible] షిప్‌యార్డ్‌లోని షిప్ డిజైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో పని చేసిన విశ్రాంత అధికారి ఏవీ.వెంకటకృష్ణారావు(90) గురువారం అమెరికాలోని కుమార్తె ఇంట్లో కన్నుమూశారు. ఆయన సేవల్ని నాటి ప్రధాని పీవీ.నరసింహారావు మెచ్చుకున్నారు. ఉత్తమ పనితీరుకు అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు.

పనులయ్యాక.. పట్టించుకోరేం..

అడ్డంగా దూసుకొస్తున్న కారు

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం బీఆర్టీఎస్ బస్‌స్టాపు సమీపంలో ఇటీవల మంచినీటి పైపులైను మరమ్మతులు చేపట్టారు. ఇందులోభాగంగా మధ్యరోడ్డులో రాకపోకలు నియంత్రించి పనులు చేపట్టేందుకు ఇరువైపులా విభాగినులు తొలగించారు. పనులు ముగించుకుని సంబంధిత అధికారులు వెళ్లిపోయారు. అయితే అవసరం కోసం తొలగించిన విభాగినులను మాత్రం యథాతథంగా ఉంచకుండా వదిలేశారు. దీంతో ఎన్ఏడీ పైవంతెన నుంచి వచ్చే వాహనాలు, బీఆర్టీఎస్ సేవామార్గం నుంచి రాకపోకలు సాగించే వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణిస్తున్నాయి. దీనికితోడు పైపులైను కోసం తీసిన గోతులను క్రషర్ ఇసుకతో పైపైనే పూడ్చి వేసి వదిలేయడంతో దుమ్మూ, ధూళి ఎగిసిపడుతోంది. సంబంధిత అధికారులు స్పందించి విభాగినులను మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు.

బారికేడ్ల మధ్యలో నుంచి వెళ్తున్న వాహనచోదకుడు

వచ్చే నెలకు కేసు వాయిదా

కూర్మన్నపాలెం (ఉక్కునగరం), న్యూస్‌టుడే : కార్మిక చట్టాల్లోని నిబంధనలకు విరుద్ధంగా ఒప్పంద కార్మికులను తొలగించినందుకు ఉక్కు యాజమాన్య చర్యలపై హైదరాబాదులోని సెంట్రల్ గవర్నమెంట్ ఇండస్ట్రియల్ లేబర్ కోర్టును ఆశ్రయించగా.. ఆ కేసు జనవరి 21వ తేదీకి వాయిదా పడినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. గురువారం వాయిదా ఉన్నా ఉక్కు యాజమాన్య ప్రతినిధులు న్యాయస్థానానికి హాజరు కాకపోవడంతో కేసు వాయిదా వేశారని కాంట్రాక్టు లేబర్ యూనియన్ నాయకులు కొవిరి అవతారం, పి.భాస్కరరావు, పీవీ నాగేష్ తెలిపారు.

తృతీయ వర్ధంతి

మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మాకు పూలబాట పరిచిన మీరు మా నుండి భౌతికంగా దూరమై నేటికి 3 సం॥లు గడిచిననూ మీ మధురస్మృతులు మరువలేకున్నాము.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....

కీ॥శే॥ అదపాక మోహన్‌కుమార్ గారు
జననం: 13-06-1955 మరణం: 12-12-2022

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

వేళ్లు లేకపోతేనేం.. విజయం ఉందిగా!!

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

పతకాలతో పారా క్రీడాకారిణి లక్ష్మి

తండ్రి భవన నిర్మాణ కార్మికుడు. తల్లి గృహిణి. నిరుపేద కుటుంబం. కానీ ఆటలంటే ఆమెకు ప్రాణం. చిన్ననాటి నుంచే సాధనకు వెళ్లేది. ఈక్రమంలో మూడేళ్ల వయసులోనే దీపావళి నాడు ఎడమ చేతి వేళ్లను పోగొట్టుకుంది. అయినా పట్టు వదల్లేదు. చదువును కొనసాగిస్తూనే పోటీల్లో పాల్గొనేది. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్‌లో సత్తా చాటుతూ పతకాలు సాధిస్తోంది నెల్లిమర్ల మండలం ఒమ్మి గ్రామానికి చెందిన కర్రోతు లక్ష్మి.

అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్‌లో సత్తా

పతకాలు సాధిస్తున్న లక్ష్మి

ఆడలేనన్నారు..

'చిన్నప్పుడే వేళ్లు కోల్పోవడంతో అన్నివిధాలా ఇబ్బంది పడేదాన్ని. కొన్ని పనులు చేసుకోలేకపోయేదాన్ని. అయినా మైదానానికి వెళ్లేదాన్ని. కొందరు ఆడలేవని, వద్దని చెప్పేవారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే కావడంతో పోటీలకు వెళ్లడానికి నానా కష్టాలు పడాల్సి వచ్చేది. కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకెళ్లా. గతంలో వ్యవసాయ శాఖలో ఒప్పంద ఉద్యోగిగా పనిచేసేదాన్ని. టోర్నమెంట్లలో పాల్గొనేందుకు ఇబ్బంది ఉండడంతో మానేసి, శిక్షణపైనే దృష్టిసారించా. ఇటీవల నా సోదరుడు మరణించడంతో ఇక్కడే ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నా. క్రీడాకోటాలో ప్రభుత్వ ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకెళుతున్నా' అని చెబుతోంది మన పారా అథ్లెట్ లక్ష్మి.

పరుగులో చిరుత..

స్థానికంగానే విద్యాభ్యాసం సాగిస్తూ విజయనగరంలో తర్ఫీదు పొందింది. కొన్నేళ్లుగా విశాఖలో ఏయూలో శిక్షణ తీసుకుంటోంది. 2020లో అక్కడే జరిగిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో రజతం(సింగిల్స్), స్వర్ణం(డబుల్స్), కాంస్యం(మిక్స్‌డ్ డబుల్స్) సాధించి ఔరా అనిపించింది. అనంతపురంలో 2021లో నిర్వహించిన పారా మీట్‌లో రజతంతో మెరిసింది. అథ్లెటిక్స్ విభాగంలో 100, 200 మీటర్ల పరుగు పందెంలో మరో రజతం సాధించింది. 2023లో విజయవాడలో నిర్వహించిన అయిదో పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో తానేంటో నిరూపించింది. సింగిల్స్, డబుల్స్‌లో వరుసగా స్వర్ణాలతో జయకేతనం ఎగరేసింది.

రబీ సీజన్‌కు అందుబాటులో ఎరువులు

వ్యవసాయ విభాగం: రబీ సీజన్‌కు సంబంధించి ఎరువులు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయశాఖ జిల్లా అధికారి వీటీ రామారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాబోయే 21 రోజులకు గానూ 3,500 మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. ఇప్పటికే 3,058 మెట్రిక్ టన్నులను రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ గోదాములు, ఎరువుల దుకాణాలు, వివిధ కంపెనీల నిల్వ కేంద్రాల్లో సిద్ధంగా ఉంచామన్నారు. కృత్రిమ కొరత సృష్టించినా, పక్కదారి పట్టించినా, అధిక ధరలకు అమ్మినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా రసీదులు పొందాలని సూచించారు.

అవిగో పరిశ్రమలు మోసుకొస్తున్నాయ్ అవకాశాలు

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లాకు కొత్త పరిశ్రమలు వస్తున్నాయి. సముద్రతీర ప్రాంతాన్ని 'గ్లోబల్ ఎకనామిక్ హబ్'గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. ముఖ్యమైన ప్రాజెక్టులు అమలయ్యేలా ప్రణాళికలు అమలు చేస్తోంది. విజయనగరం లాంటి పారిశ్రామిక కేంద్రాల్లో ఉత్పత్తుల విక్రయాలకు అనువైన వాతావరణం కల్పించాలని లక్ష్యం నిర్దేశించింది. విశాఖలో శుక్రవారం జరిగే విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్(వీఈఆర్) సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.

ఈ నెల 9న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన జెఎస్‌డబ్ల్యూ ఛైర్మన్ సజ్జన్ జిందాల్, సంస్థ కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ కనకారావు

జిందాల్ భూముల్లో మట్టి పనులు

ఎస్.కోట మండలం బొడ్డవర వద్ద ప్రైవేటు రంగంలో బహుళ ఉత్పత్తుల పార్కును జిందాల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. గతంలోనే 1,166.43 ఎకరాలను ఈ సంస్థ కొనుగోలు చేసింది. రూ.531.36 కోట్ల పెట్టుబడితో 45 వేల మందికి ఉపాధి కల్పిస్తామని పేర్కొంది. ఇటీవల ఎంవోయూ కుదుర్చుకుంది. ఈనెల 25 లోగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది.

అయిదు క్లస్టర్లతో ఐటీ హబ్

జాతీయ రహదారి, విమానాశ్రయానికి సమీపంలోని మూడు మండలాల్లో ఉన్న 21 గ్రామాలను కలుపుతూ అయిదు క్లస్టర్లుగా విభజించారు. వీటిని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే 1,100.84 ఎకరాలు గుర్తించారు.

కొత్తవాటి రాకతో యువతకు ఉపాధి

ఆహార పదార్థాల ఉత్పత్తి

కొత్తవలస మండలం చినరావుపల్లి, పెదరావుపల్లి గ్రామాల పరిధిలో పతంజలి ఆయుర్వేద సంస్థ ఫుడ్ అండ్ హెర్బల్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు 2017లో ముందుకొచ్చింది. అప్పట్లోనే 172.84 ఎకరాలను ఏపీఐఐసీ కేటాయించింది. ఆ తర్వాత సంస్థ వెనుకంజ వేసింది. తాజాగా నూతన డీపీఆర్‌తో ముందుకొచ్చింది. ఒప్పందం సైతం పూర్తి చేసింది.

పర్యాటక ఆకర్షణకు ప్రణాళికలు

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఇక్కడ ఏరో సిటీలోని 300 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ హబ్ ఏర్పాటు కానుంది. దీంట్లో పర్యాటకులను ఆకర్షించే ప్రాజెక్టులు రానున్నాయి.

రేగలో బొమ్మల తయారీ

పూసపాటిరేగ మండల పరిధిలో బొమ్మల తయారీ పరిశ్రమ రానుంది. ఈమేరకు జి.చోడవరంలో 155.92 ఎకరాలు, కనిమెట్టలో 39.21 ఎకరాలు అవసరమని 2017లోనే ఏపీఐఐసీ ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో 28.14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మిగిలింది డీపట్టా. జాతీయ రహదారికి కిలోమీటరు దూరంలో ఇది ఏర్పాటయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

క్లస్టర్..	మండలం..	భూమి(ఎకరాల్లో)
1	భోగాపురం	58.78
2	భోగాపురం	329.83
3	పూసపాటిరేగ	618.35
4	డెంకాడ	60.04
5	డెంకాడ	33.84

కొత్త పరికరాలు వచ్చేశాయ్

విజయనగరంలోని మహారాజా ప్రభుత్వాసుపత్రి(జీజీహెచ్)కి కొత్త పరికరాలు సమకూరాయి. వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకటరామరాజు నుంచి రూ.32 లక్షలు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుంచి రూ.65 లక్షల విలువైన వైద్య పరికరాలు చేరాయి. ఏటీ టేబుల్స్, రిఫ్రాక్టోమీటర్లు, స్లిట్ ల్యాంప్స్, పోర్టబుల్ స్టెరిలైజర్, వీల్‌ఛైర్లు, వీడియో లారింగోస్కోప్ తదితరాలను విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు గురువారం ప్రారంభించారు. ఇకమీదట సేవలు మరింత మెరుగు పడనున్నాయన్నారు. అనంతరం వాటి పనితీరును తెలుసుకున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

విజయనగరాన అందాల నిధి

సినీనటి నిధి అగర్వాల్ గురువారం విజయనగరంలో సందడి చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని లక్ష్మీ శిల్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆమె కుర్రకారును ఉర్రూతలూగించారు. నృత్యం చేస్తూ.. స్వీయ చిత్రాలు దిగుతూ అలరించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

జిల్లాకు గోవా గవర్నర్ రాక

విజయనగరం అర్బన్: గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు గురువారం రాత్రి 8 గంటలకు నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి, స్వాగతం పలికారు. ఈనెల 17 వరకు ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. శుక్రవారం ఉదయం కోటలో సింహాచలం ఈవోతో సమావేశమవుతారు. సాయంత్రం బంగ్లాలో ఫోర్ట్ హెరిటేజ్ భవనం పునరుద్ధరణపై సంబంధిత ప్రతినిధులతో చర్చించనున్నారు.

నాయకులతో మాట్లాడుతున్న అశోక్ గజపతిరాజు

ప్రైవేటుకే స్పాట్

తక్షణ ప్రవేశాలకు జేఎన్‌టీయూకు దక్కని అవకాశం

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ఇంజినీరింగ్ విద్యలో ఇప్పటికే యూజీలో మూడు, పీజీలో రెండు విడతలుగా ప్రవేశాలకు కౌన్సెలింగ్ నిర్వహించినా ఇంకా సీట్లు మిగిలి ఉన్నాయి. ఖాళీలను స్పాట్ అడ్మిషన్ల ద్వారా నింపేందుకు ప్రైవేటు కళాశాలలకు మాత్రమే అవకాశం కల్పించారు. విశ్వవిద్యాలయాలకు అవకాశమివ్వకపోవడంతో జేఎన్‌టీయూజీవీ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలలో పెద్దఎత్తున ఖాళీలుండిపోయాయి.

జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో యూజీతో పోల్చితే పీజీ కోర్సుల్లోనే ఖాళీ సీట్ల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇక్కడ పీజీలో సాంకేతిక విద్యా కోర్సులతో పాటు ఏపీఐసెట్ ద్వారా భర్తీ చేసే ఎంబీఏ, ఎంసీఏ ప్రధానమైనవి. ఇవికాకుండా ఏపీ ఈసెట్ ద్వారా(డిప్లొమా నుంచి ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలోకి), ఏపీఈఏపీసెట్ ద్వారా యూజీలో చేరేందుకు అవకాశం కల్పిస్తారు. వీటిలో ఖాళీలు కొంత మేర ఉన్నా.. పీజీలోనే 114 వరకు సీట్లు మిగిలిపోయాయి.

★ యూజీ కోర్సుల్లో ప్రధానమైన సీఎస్సీలో 6, ఐటీలో 8 భర్తీ చేయాల్సి ఉంది. మెటలర్జీలో 13 మంది చేరవచ్చు.

పీజీసెట్ ద్వారా...

ఏపీపీజీసెట్ ద్వారా సాధారణ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 30 కళాశాలలున్నాయి. వీటిల్లో ఎక్కువగా ఆర్గానిక్ కెమిస్ట్రీ, అనలిటికల్ కెమిస్ట్రీ కోర్సులే ఉన్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంటును గత ప్రభుత్వం ఎత్తేయడంతో ప్రవేశాలు తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో పేరున్న విద్యాలయాలకు మాత్రమే వెళుతున్నారు. జేఎన్‌టీయూకు అవకాశం కల్పిస్తే మెరుగైన విద్య అందే అవకాశం ఉందని ఉప కులపతి వీవీ సుబ్బారావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

జేఎన్‌టీయూలో కోర్సులు



పేదలకు సంక్రాంతి కానుక

న్యూస్‌టుడే– రాజాం

ప్రజాపంపిణీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం మరింత బలోపేతం చేసేలా సరకుల సంఖ్యను పెంచుతోంది. ఇన్నాళ్లూ బియ్యం, పంచదారకు పరిమితం చేశారు. జనవరి నుంచి గోధుమపిండి, రాగులను అందించాలని యోచిస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో 8.61 లక్షల కుటుంబాలకు మేలు జరగనుంది. గతంలో వివిధ నిత్యావసర సరకులు పేదలకు అందేవి. తర్వాత క్రమేపీ అవన్నీ దూరమై కేవలం బియ్యం, పంచదారకు పరిమితం కావడంతో బడుగులు ప్రైవేటు మార్కెట్‌లో సరకులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ప్రస్తుతం ప్రభుత్వ ప్రకటనతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

వచ్చే నెల నుంచి గోధుమ పిండి, రాగులు

కిలో రూ.16కే..

మార్కెట్లో గోధుమపిండి కిలో రూ.64 వరకు ఉంది. దీన్ని ప్రభుత్వం రూ.16కే అందించనుండడంతో ప్రజలకు లబ్ధిచేకూరనుంది. కార్డుకు కిలో చొప్పున పంపిణీ చేస్తారు. వీటిని ప్యాకెట్లలో అందించేలా చర్యలు ముమ్మరం చేశారు. ఈ లెక్కన విజయనగరం జిల్లాలో 580.15 టన్నులు, పార్వతీపురం మన్యం జిల్లాలో 280.93 టన్నుల మేర గోధుమపిండి అవసరమని అధికారులు గుర్తించారు. లబ్ధిదారుల ఆసక్తిని బట్టి క్రమేపీ సరకు నిల్వ పెంచాలని యోచిస్తున్నారు.

ఆరోగ్యానికి మేలు

ప్రస్తుత పరిస్థితుల్లో పేదల నుంచి ధనికుల వరకు ఆరోగ్యంపై దృష్టి పెట్టారు. పూర్వం ప్రతి పేదింట్లో చోడిపిండి జావ (అంబలి) తప్పనిసరిగా ఉండేది. కాలమాన పరిస్థితుల్లో ఇది దాదాపుగా కనుమరుగైంది. జీర్ణశక్తి, ఇతర ఆరోగ్యం దెబ్బతింటోంది. దీంతో రాగులను అందిస్తే ఆరోగ్య రీత్యా మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాగులు సాగు చేసే రైతులకూ మేలు ఒనగూరుతుంది. గిట్టుబాటు ధర దక్కే వీలుంటుంది. ఇప్పుడిస్తున్న బియ్యంలో రెండు మూడు కిలోలు తగ్గించి, వాటి స్థానంలో రాగులు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉదాహరణకు ఒక కుటుంబానికి 20 కిలోల బియ్యం ఇస్తుంటే వీటిలో మూడు కిలోలు తగ్గించి 17 కిలోల బియ్యం, మూడు కిలోల రాగులు ఇచ్చేలా ఏర్పాటు చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో పరిస్థితి..

జిల్లా	కార్డులు	యూనిట్లు
విజయనగరం	5,80,150	16,62,299
మన్యం	2,80,939	8,41,135

ఆదేశాల మేరకు చర్యలు

గోధుమపిండి, రాగులు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– బి.శాంతి, పౌరసరఫరాల సంస్థ డీఎం

పప్పేంటి పల్చగా ఉంది..

ఆహార నాణ్యతపై డీడీ అసంతృప్తి

విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న డీడీ అన్నపూర్ణమ్మ

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కూరేంటి పుల్లగా ఉంది.. పప్పేంటి పల్చగా ఉంది.. మిగతాచోట్ల ఈ పరిస్థితి లేదే.. అంటూ సిబ్బందిని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.అన్నపూర్ణమ్మ ప్రశ్నించారు. ఎల్.కోటలోని ఎస్సీ వసతి గృహాన్ని గురువారం రాత్రి ఆమె సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆమె.. ఆహారం రుచి, నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాలలతో మాట్లాడుతూ.. నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలన్నారు. బొబ్బిలి తప్ప మిగతా 27 చోట్ల భవనాల పనులు బాగున్నాయన్నారు. మెస్‌ల ఏర్పాటు, కుళాయిలు వేస్తున్నామన్నారు. వసతి గృహాల్లో రాజాం, గుల్ల సీతారాంపురంలో నీటి శుద్ధి యంత్రాల కోసం ప్రతిపాదన చేశామన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్ఆర్కే నాయుడు, సిబ్బంది ఉన్నారు.

ANNAPURNA FINANCE GROWING TOGETHER

మెగా జాబ్ మేళా

స్థానం	అర్హత	వయస్సు	అనుభవం	జీతం (నెలకు)
ఫీల్డ్ క్రెడిట్ ఆఫీసర్	12వ తరగతి మరియు అంతకంటే ఎక్కువ	18-30 సంవత్సరాలు	అనుభవం అవసరం లేదు	20,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
అభివృద్ధి అధికారి	గ్రాడ్యుయేషన్	18-30 సంవత్సరాలు	1 సంవత్సరం అనుభవం ఉంటే మంచిది	25,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్	గ్రాడ్యుయేషన్	18-32 సంవత్సరాలు	MFI లేదా బ్యాంక్‌లో కనీసం 2 సంవత్సరాల అనుభవం	30,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)
బ్రాంచ్ మేనేజర్	గ్రాడ్యుయేషన్	21-32 సంవత్సరాలు	MFI/BANK లో ABM/BM గా కనీసం 3 సంవత్సరాల అనుభవం	35,000 రూపాయల వరకు (వేరియబుల్ పేతో సహా)

9124874969 9398952344 6203716616

ఈ ఉద్యోగానికి బైక్ /స్కూటీ తప్పనిసరి

ఉద్యోగి ప్రయోజనాలు

★ ఇంధన ప్రోత్సాహకం రూ. 5000 వరకు అందిస్తుంది ★ ప్రావిడెంట్ ఫండ్ ★ గ్రాట్యుటీ మరియు ESIC ★ ఉచిత వసతి ★ రెండు చక్రాల రుణం ★ భీమా

ఇంటర్వ్యూ తేదీ	ఇంటర్వ్యూ స్థలం	ఇంటర్వ్యూ చిరునామా
13th, 14th & 15th DECEMBER 2025	విజయనగరం	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. కె.ఎల్.పురం, RTO ఆఫీస్ దగ్గర, బొబ్బిలి రోడ్, విజయనగరం-535 003
	శ్రీకాకుళం	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. కొత్త రోడ్ జంక్షన్, పాలకొండ రోడ్, ఫ్లిప్‌కార్ట్ ఆఫీస్ పైన, శ్రీకాకుళం-532001
	సోంపేట	అన్నపూర్ణ ఫైనాన్స్ PVT. LTD. ఇంటి నెం: F6/7933, వారణాసి క్వార్టర్స్, మొదటి అంతస్తు, సోంపేట-532 284

ఉద్యోగ స్థలం: విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, బొబ్బిలి, సోంపేట, టెక్కలి, పార్వతీపురం, రాజాం

అవసరమైన పత్రాలు: రెజ్యూమ్, విద్యా సర్టిఫికేట్ల కాపీ, పాన్‌కార్డ్, ఆధార్ కార్డ్, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, బైక్ ఆర్‌సి కాపీ, తల్లిదండ్రులు ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో

గమనిక: పోస్ట్ ఎంపికకు ఎటువంటి రుసుములు లేదా ఛార్జీలు అవసరం లేదు. మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

బస్సులో రూ.67.90 లక్షలు మాయం

భోజనం చేసి వచ్చేలోగా..

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఆగి ఉన్న బస్సులో భారీ మొత్తంలో నగదు ఉన్న సంచి మాయమైన ఘటన పూసపాటిరేగ మండలంలో చోటు చేసుకుంది. శ్రీకాకుళం జిల్లా వరం కాలనీకి చెందిన జామి చంద్రశేఖర్ తన బావతో కలిసి బుధవారం రాత్రి శ్రీకాకుళం నుంచి ఓ ప్రైవేటు బస్సులో విజయవాడ బయలుదేరారు. జాతీయ రహదారిపై చౌడమ్మ అగ్రహారం వద్ద రాత్రి 9.10 గంటలకు వారు ప్రయాణిస్తున్న బస్సు భోజనాలకు ఆగింది. భోజనానంతరం బస్సెక్కి చూస్తే.. నగదు సంచి కనిపించలేదు. రూ.67.90 లక్షలున్న సంచి చోరీ జరిగిందని బాధితులు పూసపాటిరేగ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు పరుగులు

భారీ మొత్తంలోని నగదు సంచి మాయమైందని ఫిర్యాదు అందడంతో సీసీఎస్ పోలీసులు పరుగుతీశారు. పూసపాటిరేగ పోలీసులతో సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. జాతీయ రహదారిపై, భోగాపురంలోని టోల్ ప్లాజా వద్ద సీసీ కెమెరాలు పరిశీలించారు. సమీప బంధువులైన వీరిద్దరూ స్థిరాస్తి వ్యాపారులని గుర్తించారు. శ్రీకాకుళం నవభారత్ కూడలిలో బస్సెక్కారు. నగదు సంచిలో ఐ ఫోన్‌తో వినియోగించే ఐపాడ్, ఇతర పరికరాలు ఉన్నట్లు బాధితులు చెప్పడంతో పోలీసులు ట్రాక్ చేసినట్లు సమాచారం. విజయవాడ ఇబ్రహీంపట్నంలో ఆ పరికరాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇతరులు ఎవరైనా ఆ నగదు సంచి చోరీ చేశారా.. వీరు బస్సెక్కిన సమయం నుంచి ఇతరులు ఎవరైనా ప్రయాణికుల మాదిరి వారిని అనుసరించారా.. బస్సు ఆగిన తర్వాత ఇద్దరూ ఒకేసారి దిగారా.. వేర్వేరు సమయాల్లో దిగారా.. ఇలా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

మా ఊరికి కావాలి పంచాయతీ

గజపతినగరం మండలం కాలంరాజుపేట పంచాయతీలోని డోలపాలెం గ్రామం ఇది. ప్రస్తుతం 1045 మంది జనాభా, 670 ఓటర్లు ఉన్నారు. గ్రామ పంచాయతీ కేంద్రం అర కి.మీ. దూరంలో ఉంది. కొత్త పంచాయతీ ఏర్పాటుకు గ్రామస్థులు ప్రతిపాదనలు చేస్తున్నారు.

జిల్లాలో మండలాలు	27
ఇప్పటి వరకు ఉన్న పంచాయతీలు	777
పంచాయతీల్లోని శివారు గ్రామాలు	581
దరఖాస్తు చేసిన వారు	35

35 గ్రామాల నుంచి దరఖాస్తులు

న్యూస్‌టుడే, గజపతినగరం

ప్రభుత్వం కొత్తగా పంచాయతీలు ఏర్పాటుకు ప్రజల నుంచి ప్రతిపాదనలు కోరింది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శివారు గ్రామాల వారు సిద్ధమవుతున్నారు. గజపతినగరం మండలంలో ఇప్పటి వరకు రెండు గ్రామాల వారు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దత్తిరాజేరు మండలం మరడాం పంచాయతీకి చెందిన మర్రివలసలో గ్రామ సభ తీర్మానం చేశారు. చెరకుపల్లి, జగన్నాథపురం, వంగర, పాపయ్యవలస ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. బొండపల్లి మండలం అంబటివలస పంచాయతీలో గల రోళ్లవాక గ్రామస్థులు, బొబ్బిలి, బాడంగి, రామభద్రపురం మండలాల్లో పలు గ్రామాలవారు కొత్త పంచాయతీల ప్రతిపాదనకు సిద్ధమవుతున్నారు.

ప్రతిపాదనలు పరిశీలిస్తాం

ప్రభుత్వం కొత్తగా పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు కోరింది. దరఖాస్తులు చేస్తే డిప్యూటీ ఎంపీడీవోలు పరిశీలిస్తారు. జిల్లా పంచాయతీ కార్యాలయానికి ఆ నివేదిక వచ్చాక ప్రభుత్వానికి పంపిస్తాం. ప్రస్తుతం దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉంది.

– ఎం.వి.మల్లికార్జునరావు, జిల్లా పంచాయతీ అధికారి

జనవరిలో ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ పరీక్ష

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ పరీక్ష జనవరిలో జరుగుతుందని డీఈవో మాణిక్యంనాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్జీబీటీ, ఈజీబీటీ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు, జూనియర్ ఇన్‌స్పెక్టర్స్ ఆఫ్ స్కూల్స్, ఇతర కేటగిరీల వారు అర్హులని పేర్కొన్నారు. రూ.60 రుసుముతో ఈనెల 21 లోపు, రూ.260తో 23లోగా www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ★ ప్రధానోపాధ్యాయుల అకౌంట్స్ టెస్ట్‌కు రుసుము చెల్లించేందుకు ఈనెల 21 వరకు గడువు పెంచినట్లు డీఈవో తెలిపారు. 23లోగా దరఖాస్తులు అందించాలన్నారు.

అయిదు మిల్లులకు నోటీసులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నారసింహునిపేట, గొల్లపల్లి, కోమటిపల్లి, కింతలవానిపేట, కలవరాయి గ్రామాల్లోని మిల్లుల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దారు శ్రీను గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకు గ్యారెంటీలు తీయకుండా కొనుగోలు చేయడం, అదనంగా ధాన్యం ఇవ్వాలని రైతులను డిమాండు చేయడంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు జేసీ వీటిని జారీ చేశారన్నారు. మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. మరపట్టిన బియ్యంలో ముక్క ఎక్కువగా వస్తోందని గురువారం అధికారులు నిర్వహించిన సమావేశంలో మరోసారి మిల్లర్లు తెలిపారు. బ్యాంకు గ్యారెంటీల విషయంలో నిర్లక్ష్యంపై వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా చైతన్యానికే అభ్యుదయం

యాత్రలో సైకిల్ తొక్కుతున్న డీఎస్పీ రాఘవులు, సీఐ ఉపేంద్ర తదితరులు

రాజాం, రేగిడి, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వల్ల తలెత్తే అనర్థాలు, వాటిని పూర్తిగా అరికట్టేలా ప్రజలను చైతన్యం చేసేందుకు అభ్యుదయం యాత్ర నిర్వహిస్తున్నట్లు పాలకొండ డీఎస్పీ ఎస్.రాఘవులు పేర్కొన్నారు. పాలకొండ నుంచి ప్రారంభించిన యాత్ర రాజాం చేరిన సందర్భంగా వారికి స్థానికులు స్వాగతం పలికారు. డీఎస్పీతో పాటు రాజాం గ్రామీణ సీఐ ఉపేంద్ర సైకిల్ తొక్కి అందరిలో ఉత్సాహం నింపారు. ఇంత వరకు 819 కి.మీ. పూర్తి చేసినట్లు చెప్పారు. రేగిడి, సంతకవిటి ఎస్సైలు బాలకృష్ణ, గోపాలరావు పాల్గొన్నారు. ★ అనంతరం రేగిడి మండలం సంకిలి చేరుకుని జడ్పీ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోలాట నృత్యం ఆకట్టుకుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

9000866020, 8008597609



నగరంలోని సిటీబస్టాండ్ అభయాంజనేయస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న కనక మహాలక్ష్మి అమ్మవారికి గురువారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. భక్తులు తరలివచ్చి, మొక్కులు చెల్లించారు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

కొత్త చోదకులు వచ్చేస్తున్నారు

విజయనగరంలోని ఆర్టీసీ డ్రైవింగ్ పాఠశాల ఆధ్వర్యంలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించి 25వ బ్యాచ్‌కు జిల్లా ప్రజా రవాణాధికారిణి జి.వరలక్ష్మి గురువారం తరగతులు ప్రారంభించారు. 40 రోజుల పాటు తర్ఫీదు సాగుతుందన్నారు. తొలిసారిగా ఓ మహిళా అభ్యర్థిని చేరినట్లు చెప్పారు. ఇక్కడ శిక్షణ పూర్తిచేసుకున్న వందలాది మంది వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. విజయనగరం డిపో ప్రబంధకుడు శ్రీనివాసరావు, శిక్షకుడు రాజు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అభ్యర్థులతో డీపీటీవో వరలక్ష్మి, డిపో ప్రబంధకుడు తదితరులు

దూసుకొచ్చిన ట్రాక్టర్.. ధ్వంసమైన ఆర్చీ

వరి చేను లోడుతో వెళ్తున్న ఓ ట్రాక్టరు ఆర్చీని ఢీకొని, దూసుకెళ్లిన ఘటన వంగర మండలంలోని ఓని మగ్గూరు గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. విరిగిన ప్రారంభ ద్వారాన్ని కొంత దూరం ఈడ్చుకుంటూ వెళ్లడంతో స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు. అనంతరం స్థానికులు చేరుకుని నిర్మాణాన్ని తొలగించారు. మగ్గూరు, సంగాం, యం.సీతారాంపురం, తలగాం తదితర గ్రామాల నుంచి నిత్యం ట్రాక్టర్లు, లారీలు సంకిలిలోని చక్కెర కర్మాగారానికి వెళ్తున్నాయని ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వంగర

ఓని మగ్గూరులో వాహనంపై ఆర్చీ

బాధితులకు రూ.10 లక్షల అందజేత

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు శాఖ బాధిత కుటుంబీకులకు అన్ని వేళలా అండగా ఉంటుందని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. ఇటీవల కానిస్టేబుల్ పాడి బాబురావు అనారోగ్యంతో మృతిచెందగా.. బాధిత కుటుంబానికి స్టేట్ బ్యాంకు పోలీసు శాలరీ ప్యాకేజీ(పీఎస్‌పీ) ద్వారా మంజూరైన రూ.10 లక్షల చెక్కును గురువారం అందజేశారు. జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అందరికీ ఈ సేలరీ ప్యాకేజీని ప్రారంభించామన్నారు. ఎవరైనా ఉద్యోగి విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.కోటి, సాధారణ మరణమైతే బ్యాంకు ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఏఆర్ డీఎస్పీ థామస్‌రెడ్డి, ఆర్ఐ నాయుడు, పాలకొండ ఎస్‌బీఐ బ్రాంచి మేనేజరు హిమాన్షు బెహరా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

అట్టాడ రోడ్డుకు రూ.1.92 కోట్ల మంజూరు

ఈనాడు కథనానికి స్పందన

జామి, న్యూస్‌టుడే: జామి మండలంలోని అట్టాడ రహదారి దుస్థితిపై 'ఈనాడు'లో ప్రచురితమైన పలు కథనాలకు అధికారులు స్పందించారు. పలు ప్రాంతాలకు రాకపోకలు సాగించడానికి ఇదే ప్రధాన మార్గం కావడంతో గుంతలు కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారు. దీంతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసినట్లు పీఆర్ డీఈ స్వామినాయుడు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

పోలీసుల బందోబస్తుతో యూరియా పంపిణీ

సంకిలి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం చిత్తారపురం పంచాయతీలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఏవో యశ్వంత్‌రావు, సహాయకులు రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఇక్కడి సచివాలయానికి ఆర్‌బీకేలకు 400 బస్తాలు రాగా, పంపిణీ చేపట్టారు. ఆ సమయంలో చిత్తారపురం, పోడలి, గుజ్జన్నపేట, జీఎస్‌పురం, పనసపేట గ్రామాల రైతులు పెద్దఎత్తున రావడంతో గొడవ చోటుచేసుకోవడంతో పంపిణీ నిలిపేశారు. ప్రస్తుతం రైతులు మొక్కజొన్న వేయడంతో గురువారం ఏవో, రాజాం గ్రామీణం సీఐ ఉపేంద్ర, ఎస్సై గోపాలరావు, పోలీసుల భద్రత మధ్య పంపిణీ చేపట్టారు. అన్నదాతలు సచివాలయం వద్ద బారులుదీరి తీసుకెళ్లారు.

చిత్తారపురం సచివాలయం వద్ద పోలీసులు

చికెన్ ధరలు

రకం	బ్యాగ్‌లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

ఊళ్లన్నారు.. కన్నీళ్లే మిగిల్చారు!!

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

'రాష్ట్రంలోని అతిపెద్ద కాలనీ ఇది. ఇక్కడ ఇళ్లు కాదు. ఓ ఊరినే కడుతున్నాం' అని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ప్రగల్భాలు పలికారు. తొలుత ఇక్కడే పైలాన్‌ను ఆవిష్కరించి, మాయ మాటలు చెప్పారు. రోడ్లు, కాలువలు, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండానే గుత్తేదారులతోనే ఇళ్లు కట్టిస్తామని నమ్మబలికారు. ఇందులో ఒక్కటీ నెరవేర్చకపోవడంతో పేదలు గగ్గోలు పెడుతున్నారు. సొంతంగా కట్టుకున్నవారు సదుపాయాలు లేక దూరమయ్యారు.

విజయనగరం జిల్లా కేంద్రంలోని పేదల కోసం గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ మండల పరిధిలోని గుంకలాంలో లేఅవుట్ వేశారు. తొలుత 12 వేల మందికి పట్టాలిచ్చారు. రానురానూ కొన్నింటిని రద్దు చేస్తూ 10,165 మందికి అవకాశం కల్పించారు. ఇందులో 8,025 ఇళ్లను నిర్మించాలని ఓ గుత్తేదారు సంస్థకు బాధ్యతలు అప్పగించారు. సకాలంలో పనులు జరగకపోగా.. చేపట్టిన నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడంతో చాలావరకు దెబ్బతిన్నాయి. దీంతో 3 వేల వరకు రద్దు చేశారు. 5,100 నిర్మాణాలను మొదలుపెట్టారు. అయినప్పటికీ ఒక్కటీ పూర్తికాలేదు. సొంతంగా 460 మంది నిర్మించుకున్నారు.

సౌకర్యాల కరవు..

ప్రస్తుతం ఇక్కడ 202 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అన్నీ మట్టి రోడ్లే. కాలువల్లేవు. కొన్ని వీధుల్లో దీపాలు కానరావడం లేదు. తాగునీటి సౌకర్యం సైతం దూరమైంది. దీంతో కొందరు సొంతంగా బోర్లు వేసుకున్నారు. రాత్రయితే చీకట్లు అలుముకుంటున్నాయి. మందుబాబులు, గంజాయి తాగేవాళ్లు ఎక్కువ కావడంతో తిప్పలు పడుతున్నారు. దొంగల భయం వేధిస్తోంది. రెండు, మూడేళ్లుగా బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

గుంకలాంలో గృహ లబ్ధిదారుల గోడు

ఇప్పటికే నిధులు దోచేసిన గుత్తేదారులు

గుంకలాం కాలనీలో అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు

దూరం కావడంతో..

ఇక్కడ నగరానికి చెందిన పేదలే ఎక్కువగా ఉన్నారు. దూరం కావడంతో నిర్మాణ పనులు చేపట్టేందుకు వెనకడుగు వేస్తున్నారు. నిర్మాణ సామగ్రి కొరత, సకాలంలో బిల్లులు పడకపోవడం, ధరలు పెరగడం తదితర కారణాలతో చాలామంది వదిలేశారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ స్పందన కరవవుతోంది. రెండు రోజుల కిందట రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎండీ అరుణ్‌బాబు సందర్శించి, సమస్యలను తెలుసుకున్నారు. సౌకర్యాల కల్పన, ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.

ఉన్నతాధికారుల దృష్టికి..

గుంకలాం అర్బన్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉన్నతాధికారులను కోరాం. స్థానిక పంచాయతీ, విజయనగరం నగరపాలకసంస్థ, ఇతర శాఖల అధికారులతో చర్చిస్తాం' అని **గృహనిర్మాణ సంస్థ పీడీ మురళీమోహన్** తెలిపారు.

విజయనగరంలో రుక్మిణి శిల్క్స్ ప్రారంభం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో రుక్మిణి శిల్క్స్ వస్త్రాలయం గురువారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించారు. విజయనగరంలో ఏర్పాటు కావడం ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు సినీనటి నిధి అగర్వాల్ సందడి చేశారు. షోరూంలో వస్త్రాలను ధరించి, అలరించారు. తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలను అందుబాటులో ఉంచినట్లు అధినేతలు జేవీ మురళీ, శ్రీనివాస్ తెలిపారు. నెల్లూరు, ఖమ్మంలో ఇప్పటికే ప్రారంభించామన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కొనుగోలు చేయవచ్చన్నారు. నగర పాలక సంస్థ మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దీపం వెలిగిస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

ఐటీడీఏలో సీఆర్టీలకు కౌన్సెలింగ్

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో గురువారం డీడీ ఎం.అన్నాదొర ఆధ్వర్యంలో కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల(సీఆర్టీ)కు కౌన్సెలింగ్ జరిగింది. మెగా డీఎస్సీ కారణంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, జీసీఎస్‌లో పనిచేస్తున్న పలువురు సిబ్బంది పోస్టులు, స్థానాలకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టారు. 56 మందిని పిలవాల్సి ఉండగా.. 38 మందినే పరిగణనలోకి తీసుకున్నారు. మెళియాపుట్టి ఏటీడబ్ల్యూవో సూర్యనారాయణ, డీడీ కార్యాలయ పర్యవేక్షకుడు అప్పారావు, మల్లి లక్ష్మయ్యనాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఓ నిందితుడికి జైలు శిక్ష పడింది. ఎస్పీ దామోదర్ వివరాల ప్రకారం.. పూసపాటిరేగ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా.. అదే ప్రాంతానికి చెందిన ఎం.హరీష్(19) 2023 జులై 3న ఎత్తుకెళ్లి లైంగికంగా దాడి చేశాడు. బాధితురాలు కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆ మరుసటి రోజు వారి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ గోవిందరావు దర్యాప్తు నిర్వహించారు. తాజాగా కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేయడంతో నేరారోపణ రుజువైంది. ఈమేరకు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,500 జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి గురువారం తీర్పునిచ్చారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించినట్లు ఎస్పీ వెల్లడించారు.

క్రీడాకారుడికి సత్కారం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీలంకలో జరిగిన మొదటి దక్షిణాసియా పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో దేశం తరఫున పాల్గొని పాలకొండ వచ్చిన దివ్యాంగ క్రీడాకారుడు బెహరా శివ దుర్గాప్రసాద్‌ను గ్రామస్థులు, స్నేహితులు, కుటుంబసభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు.

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా రామకృష్ణ

పార్వతీపురం, జియ్యమ్మవలస: గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా జియ్యమ్మవలస మండలం చినకుదమకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు డొంకాడ రామకృష్ణ నియమితులయ్యారు. గతంలో కురుపాం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ఉన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION

1st Floor, Central Medicine Stores, Beside DM & HO's Office Building, Govt. General Hospital Compound, Vizianagaram-535003 Phone No.7674002024 (Mail Id: eeapmsidcvzm@gmail.com)

Short Tender Notice No. 04/APMSIDC/EE-VZM/2025-26, Dt.11.12.2025

Tender invited through e-procurement platform for the Ayush Infrastructure works for 1) Construction of Stand Alone Government Ayurveda Dispensary **(GAD)-Gotlam** in Vizianagaram District Est. Cost **Rs.30.00 Lakhs** (2) Construction of Stand Alone Government Ayurveda Dispensary **(GAD) - Bheemali** in Vizianagaram District Est. Cost **Rs. 30.00 Lakhs** (3) Renovation of Stand Alone Government Homeo Dispensary **(GHD) - Sivadavalasa** in Vizianagaram District Est. Cost **Rs. 30.00 Lakhs** (4) Construction of Stand Alone Government Homeo Dispensary **(GHD)-Bellanki** in Vizianagaram District Est. Cost **Rs. 30.00 Lakhs** (5) Construction of Stand Alone Government Homeo Dispensary **(GHD)- Pedamedapalli** in Vizianagaram District Est. Cost **Rs.30.00 Lakhs,** (6) Construction of Stand Alone Government Ayurveda Dispensary **(GAD)-Duggeru** in Parvathipuram Manyam District Est. Cost **Rs.30.00 Lakhs,** (7) Construction of Co-Located Government Ayush Dispensary **(GAD) at PHC Ramabhadrapuram** in Vizianagaram District Est. Cost **Rs.20.00 Lakhs** (8) Construction of Co-Located Government Ayush Dispensary **(GAD) at PHC-Kottam** in Vizianagaram District Est. Cost **Rs. 20.00 Lakhs** (9) Construction of Co-Located Government Ayush Dispensary **(GAD) at PHC-Makkuva** in Parvathipuram Manyam District Est. Cost **Rs.20.00 Lakhs** (10) Construction of Co-Located Ayush Dispensary **GUD/GAD at CHC- Bhogapuram** in Vizianagaram District Est. Cost **Rs.30.00 Lakhs** (11) Repairs in NQAS Infrastructure gaps at **CHC-Bhogapuram** in Vizianagaram District Est. Cost **Rs. 40.00 Lakhs** (12) Repairs in **NQAS Infrastructure gaps at D.H.Parvathipuram** in Parvathipuram Manyam District Est.Cost **Rs.38.00 Lakhs** and (13) Repairs in **NQAS Infrastructure gaps at CHC-Chinamerangi** in Parvathipuram Manyam District Est. Cost **Rs.25.00 Lakhs.** For further details please visit **www.tender.apeprocurement.gov.in**

Sd/- XXX
Executive Engineer
APMSIDC Division, Vizianagaram

యాప్‌సోపాలు ఉండవిక

ఎట్టకేలకు అంగన్‌వాడీలకు చరవాణులు

న్యూస్‌టుడే, అయ్యన్నపేట, రాజాం

కూటమి ప్రభుత్వం రాకతో అంగన్‌వాడీలు ప్రగతి దిశగా పయనిస్తున్నాయి. ఇటీవల మరుగుదొడ్ల నిర్మాణాలకు, తాగునీటి సౌకర్యానికి నిధులు మంజూరు చేశారు. తాజాగా అంతర్జాల కష్టాలను అధిగమించేందుకు చరవాణులను అందిస్తోంది. గర్భిణుల నమోదు నుంచి శిశువుల జననం, కేంద్రంలో చేరికలు, పౌష్టికాహారం సరఫరా, నిల్వల తీరు.. తదితర అంశాలను ఎప్పటికప్పుడు బాలసంజీవిని, పోషణ్‌ట్రాకర్ తదితర యాప్‌లలో నమోదు చేయాలి. అయితే ఏళ్లనాటి మొబైళ్లు కావడంతో ప్రక్రియ సక్రమంగా సాగేది కాదు. అవకతవకలు సైతం సాగేవి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కొత్తవి ఇస్తున్నారు.

జిల్లాకు చేరిన ఫోన్లు

5జీ నెట్‌వర్క్.. ప్రస్తుతం ఉన్న యాప్‌లతో పాటు 5జీ నెట్‌వర్క్‌ను సపోర్టు చేసేలా రూ.12,500 విలువ గల చరవాణులు విజయనగరం జిల్లాకు చేరాయి. ఐసీడీఎస్ పరిధిలోని 11 ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 2608 మందికి ఇవ్వనున్నారు. మన్యంలో 2,169 అందించనున్నారు.

పనిచేయనివి అందించి..

గత ప్రభుత్వ హయాంలో తక్కువ ధరతో కూడిన వాటిని అందించారు. ఇంటర్‌నెట్ పనిచేయకపోవడం, సంకేతాలు సక్రమంగా అందక, యాప్‌లను సపోర్టు చేయకపోవడంతో కార్యకర్తలు ఇబ్బందులు పడేవారు. ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురయ్యేవి. జిల్లా అధికారులకు వివరాలు సైతం సక్రమంగా చేరేవి కావు. ఇక నుంచి ఈ పరిస్థితికి అడ్డుకట్ట పడనుంది.

తీరనున్న కష్టాలు..

జిల్లాలో 2499 కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 7,093 మంది గర్భిణులు, 6,457 మంది బాలింతలు, 58,493 మంది చిన్నారులున్నారు. సేవల్లో పారదర్శకత కోసం పోషణ్‌ట్రాకర్, బాలసంజీవిని యాప్‌లను కూటమి ప్రభుత్వం నవీకరించింది. అన్ని వివరాలనూ నమోదు చేయాలని స్పష్టం చేసింది. మాన్యువల్ వ్యవస్థను పక్కన పెట్టాలని సూచించింది. అంతేకాకుండా ప్రధానమంత్రి మాతృవందన యోజన, మిషన్ వాత్సల్య, సఖి, బిల్లుల నమోదుకు ఉపయోగించాలని ఆదేశించింది. కొత్త చరవాణుల రాకతో ఈ పనులన్నీ సులువుగా సాగనున్నాయని పీడీ విమలారాణి తెలిపారు. కార్యకర్తలకు 2499, పర్యవేక్షకులకు 98, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ కింద పనిచేస్తున్న 11 మంది కోఆర్డినేటర్లకు త్వరలోనే అందిస్తామన్నారు.

ప్రాజెక్టులు	చరవాణులు
వియ్యంపేట	236
ఎస్.కోట	187
గజపతినగరం	223
రాజాం	353
విజయనగరం	329
చీపురుపల్లి	183
గంట్యాడ	174
భోగాపురం	284
బొబ్బిలి	220
బాడంగి	234
గరివిడి	185

రామస్వామిపేటలో బంగారం చోరీ

వేపాడ, న్యూస్‌టుడే: పట్టపగలే బంగారం చోరీ చేసిన ఘటన వేపాడ మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సుదర్శన్ వివరాల మేరకు.. రామస్వామిపేటకు చెందిన బెహరా ఈశ్వరరావు, చిలకమ్మ దంపతులు గురువారం ఉదయం పొలం పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికొచ్చేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. లోపలకు వెళ్లి చూడగా బీరువాలోని అయిదు తులాల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. దీనిపై వల్లంపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. క్లూస్ టీమ్‌ను రప్పించి దర్యాప్తు చేపడుతున్నామని, సీసీ ఫుటేజీలు పరిశీలిస్తున్నామని చెప్పారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆం.ప్ర. ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 30.12.2025, ఉ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

[illegible]

రిజర్వు ధర: రూ. 1,89,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 18,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,89,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 19,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 19,000/-

[illegible] https://baanknet.com [illegible] www.unionbankofindia.co.in [illegible]

తేది : 04.12.2025 స్థలం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆ ఇంటి ఆశాదీపం ఆరిపోయింది

విహార యాత్రకెళ్లి ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం

రుద్రసాయి (పాతచిత్రం)

గరివిడి, హుకుంపేట, న్యూస్‌టుడే: స్నేహితులతో విహార యాత్రకు వెళ్లిన ఓ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. అల్లూరి జిల్లా హుకుంపేట సీఐ సన్యాసినాయుడు వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా గరివిడి మండలం వెదుళ్లవలస గ్రామానికి చెందిన గుడివాడ రుద్రసాయి(19) విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో బీటెక్(సీఎస్ఈ) ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అయిదుగురు స్నేహితులతో కలిసి కారులో విహార యాత్రకని విశాఖ నుంచి వంజంగి వెళ్లాడు. అక్కడి నుంచి అరకు వెళ్తుండగా మంచు కారణంగా రహదారి కనిపించక హుకుంపేట మండలం రాళ్లగడ్డ సమీపంలో కారు వంతెన గోడను ఢీకొనడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. చేతికందొచ్చిన కుమారుడు దూరం కావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విద్యార్థి తండ్రి రామ్మూర్తి నాయుడు ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. తల్లి ధనలక్ష్మి గృహిణి. సోదరి హరిప్రియ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృత్యువాత

సీతంపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన సీతంపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అమ్మనరావు వివరాల ప్రకారం.. సీతంపేటకు చెందిన ఎస్.చంద్రశేఖరరావు(23) బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా గడిగుడ్డి కూడలి సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. తలకు బలమైన గాయం కావడంతో రక్తపు మడుగులో రోడ్డుపై పడి ఉన్న క్షతగాత్రుడ్ని స్థానికులు ప్రాంతీయాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల కోసం రాగోలు జెమ్స్‌కు తీసుకెళ్లగా.. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆటోను ఢీకొన్న ప్రైవేటు పాఠశాల బస్సు

విద్యార్థికి తీవ్రగాయాలు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం మండలం కొత్తపేట కూడలి వద్ద గురువారం పెనుప్రమాదం తప్పింది. ఏఎస్సై జనార్దనరావు వివరాల ప్రకారం.. తెర్లాం మండలం అరసబలగ, మాధంబట్లవలస గ్రామాల నుంచి తొమ్మిది మంది విద్యార్థులను తీసుకుని రాజాంలోని ఒక ప్రైవేటు పాఠశాలకు ఆటో వెళ్తుండగా.. అదే మార్గంలో వస్తున్న పెన్ విద్యాలయానికి చెందిన బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో కూర్చున్న మాధంబట్లవలసకు చెందిన నాలుగో తరగతి విద్యార్థి దుర్గాప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలినవారు క్షేమంగా బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చోదకుడు మహేష్ అప్రమత్తంగా లేకుంటే పొలాల్లోకి బోల్తా కొట్టేదని స్థానికులు చెబుతున్నారు. గాయపడిన బాలుడ్ని రాజాంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖలోని మరో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనా స్థలాన్ని ఏఎస్సై పరిశీలించారు. ఆటో చోదకుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

EENADU e Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flat 2nd Floor at UDA Colony, Paul Nagar, 7th Lane, Near Muchalamma Gudi, Vizianagaram. Contact: 9778527106.

PLOT FOR SALE

Vizag "G" VMRDA Apvd. Well Developed. Spot Reg. / Bank Loan Avble. Plots 167, 200, 400, 600 Sqyds Nr. Google Data Centre / IT Hub Tarluwada @ Bakurpalem 150 ft. Rd. Padmanabham - NKU - NH-16. Cont : 9346516388.

రామభద్రపురం (కాంప్లెక్స్‌కు 2km) - బొబ్బిలి రోడ్డులో ఎర్రచందనం మొక్కలతో ఫామ్ ల్యాండ్ సైట్స్ అమ్మకం. భవిష్యత్తుకు మెరుగైన పెట్టుబడి. డైరెక్ట్ ఓనర్. 9989773031

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

LEASE

విజయనగరం టౌన్, RKటౌన్‌షిప్ నందు 980 S.Yd., 880 S.Yd. లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించగలరు ✆ 7382941809.

JOBS

విజయనగరం జిల్లా Kotak Mahendra బ్యాంకింగ్ రంగంలో పార్ట్‌టైమ్ & ఫుల్‌టైమ్ ఉద్యోగావకాశాలు (వర్క్ ఫ్రమ్ హోమ్) రిటైర్డ్ ఉద్యోగులు, ఎడ్యుకేటెడ్, గృహిణులు, బిజినెస్‌మెన్స్ మరియు 25 సం॥ పైబడిన నిరుద్యోగ యువతి, యువకులకు గొప్ప అవకాశం. మంత్లీ శాలరీతో పాటు ఆకర్షణీయమైన కమీషన్, విదేశీ ప్రయాణాలు & వినోదాలు వగైరా వివరాలకు సంప్రదించండి ✆ 6302575292, 8886339797.

విజయనగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతి యువకులు కావలెను. జీతం - 10,000 - 13,500. Ph: 9030588502, 9154296345.

లాడ్జి వైజాగ్‌లో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. జీతము (Rs. 12,000), భోజనము, రూమ్ ఇవ్వబడును. ఫోన్: 9441335999.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

Extreme బొబ్బిలిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు ASOలు కావాలి. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 8977010103, 7877010104.

MVP కాలనీ గెస్ట్‌హౌస్ (OYO హోటల్) & భీమిలి, తిమ్మాపురంనందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఫుడ్ & రూం ఫ్రీ. వ॥ 28 సం॥లోపు. ✆ 7036488899

కాంట్రాక్టర్ల వద్ద పనిచేయుటకు సూపర్‌వైజర్, రికార్డ్ అసిస్టెంట్, స్టోర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్స్ ఎనీ క్వాలిఫికేషన్. 8341177761, 9063222817.

ఇంటర్, డిగ్రీ ఆపై చదువుకున్న యువతీ, యువకులకు, గృహిణులకు గొప్ప అవకాశం. ఇంటి వద్ద చేస్తూ నెలకు వేలల్లో సంపాదన. ✆ 89193 30411

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు PET, Qul. B.PEd. Sal: 10K +ఉచిత భోజనవసతి, Incharges Qul. B.Sc./B.Ed. Sal: 12K +ఉచిత భోజనవసతి. 9848577745, 9666694545

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

బొండపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ రహదారులపై ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. గురువారం బొండపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. దస్త్రాలు పరిశీలించి నిర్వహణపై ఎస్సై మహేష్‌ను అభినందించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలకు ఆస్కారమున్న చోట వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ జీవీ రమణ, ఎస్సై యు.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ దామోదర్

అమోఘం.. విషయ పరిజ్ఞానం

రాజాం పురపాలిక పరిధిలోని డోలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. టి.హర్షిణి (9వ తరగతి), ఎం.మనీష్ (10వ తరగతి), డి.మోహిత్ (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. హెచ్ఎం ఆర్‌వీ జీఎస్ మురళీకృష్ణ, ఉపాధ్యాయులు బి.రామకృష్ణ, లక్ష్మి భాను, సులోచన, వెంకటరావు, సుచిత్ర విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. – న్యూస్‌టుడే, రాజాం

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

బాడంగి: జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఎస్‌జీఎఫ్ అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీలకు బాడంగి జడ్పీ పాఠశాల విద్యార్థిని మరడాన గ్రాణవి ఎంపికైంది. 2026 జనవరిలో నాగ్‌పూర్‌లో జరగనున్న పోటీలకు రాష్ట్రం తరఫున ఆడనుంది. ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చి, అర్హత సాధించింది. ఈ సందర్భంగా గురువారం పీడీ రాము, హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయుడు ఈశ్వరరావు అభినందించారు.

కా'పాడి'న రుణం

నా పేరు వాకాడ నూకమ్మ. మాది గోపాలపురం. శ్రీవాసవీ స్వయం శక్తి సంఘంలో చేరి రూ.100 పొదుపుతో ప్రయాణం ప్రారంభించాను. తొలి రుణంగా రూ.10వేలు, రెండో విడతగా రూ.50వేలు, మూడో విడతగా రూ.2 లక్షలు రుణం తీసుకున్నాను. ఈ మొత్తాన్ని 'పాడి' పరిశ్రమపై వెచ్చించాను. ఇప్పటి వరకు పది గేదెలను కొనుగోలు చేశాను. సంఘం మద్దతుతో వ్యాపారాన్ని విస్తరణ చేశాను. కొద్దిగా కష్టపడితే ఈ రంగం లాభదాయకం. నాకు నెలకు అన్ని ఖర్చులు పోను రూ.20వేలు మిగులుతోంది. పాడి సంపద మరింత పెంచుతాను.

ఉపాధి బాటేశారు.. రాణిస్తున్నారు

న్యూస్‌టుడే – రాజాం

ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోంది. వాటిని అందిపుచ్చుకుని.. ఉపాధి పొందవచ్చు. మరికొందరికి చేయూతనిచ్చే స్థాయికి ఎదుగుతున్నారు రాజాం పురపాలిక సంఘం పరిధిలోని స్వయంశక్తి సంఘాల మహిళలు. పలువురు బ్యాంకు లింకేజీ రుణాలు సద్వినియోగం చేసుకుని వివిధ వ్యాపారాల్లో 'రాజిస్తు' అంచెలంచెలుగా ఎదుగుతున్నారు.. మరికొందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అవి వారి మాటల్లోనే..

ఆదాయం బాగు

కొత్తవలస గ్రామానికి చెందిన నా పేరు ముగద దొరిందమ్మ. వెంకటేశ్వర సంఘంలో సభ్యురాలిని. బ్యాంకు రుణం రూ.1.50 లక్షలతో కిరాణా వ్యాపారం ప్రారంభించాను. క్రమేపీ పుంజుకోవడంతో మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నాను. అన్నీ పోను నెలకు రూ.12 వేలకుపైగా మిగులుతోంది. ఆయ్యప్ప స్వామి సెల్ పెడరేషన్‌లో సభ్యురాలిగానూ ఉన్నాను. అవసరమైతే సమాఖ్య నుంచి కూడా రుణ సహాయం పొందే వీలుంది.

ఆదుకున్న పీఎంఎఫ్ఎంఈ పథకం

నా పేరు బి.అనిత. రాజాంలోని సాయిలక్ష్మి సంఘంలో సభ్యురాలిని. పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా ఫ్లోర్‌మిల్లు ఏర్పాటు చేశాను. పట్టణంలోని ఒక బ్యాంకు ద్వారా రూ.1.80 లక్షల రుణం ఇచ్చింది. దీని యోగించుకుని యూనిట్ ఏర్పాటు చేయడంతో నెలకు రూ.15 వేలకు పైగా ఆదాయం పొందుతున్నాను. దీన్ని మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నాను.

వడ్డీ బాధలు తప్పాయి

నా పేరు వి.వెంకట రాధిక. పొడిశ్వరదేవి సంఘంలో సభ్యురాలిని. రూ.50తో పొదుపు ప్రారంభించి క్రమేపీ పెంచాను. ప్రస్తుతం తీసుకున్న రూ.2 లక్షలు వ్యాపారానికి బాగా తోడ్పాటు అందించింది. కిరాణా, జనరల్ స్టోర్ విస్తరణకు దోహదపడింది. తొలుత వడ్డీలు కట్టే దానిని, ప్రస్తుతం ఆ సమస్య తీరింది. నెలకు రూ.30 వేల వరకు మిగులు కనిపిస్తోంది. సంఘాలు, సమాఖ్యలు వెన్నుదన్నుగా నిలిచాయి.

పురపాలిక: రాజాం ● సంఘాలు: 849 ● సమాఖ్యలు: 30 ● పట్టణ సమాఖ్య: 01 ● ఆర్పీలు: 30 మంది

పీజీఆర్‌పోలో అర్జీలను పరిష్కరించాలి

సంతకవిటి, న్యూస్‌టుడే: కలెక్టరేట్, డివిజన్, మండల స్థాయి కార్యాలయాలకు వచ్చిన అర్జీలను పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి, సెట్విన్ జిల్లా అధికారి విశ్వేశ్వరరావు తెలిపారు. మండలంలో పీజీఆర్‌ఎస్‌లో వచ్చిన సమస్యలపై వీడియోలో చర్చించారు. ఆయనతోపాటు ఎంపీడీవో కె.సురేష్ ఉన్నారు.

మేము న్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? రామభద్రపురం లోని బంగారమ్మ కాలనీలో సీసీరోడ్డు, కాలువల నిర్మాణం చేపట్టక మురుగు వెళ్లే దారిలేక ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు

★ కాలనీలో సీసీరోడ్డు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం. - రమేష్, ఈఈ - న్యూస్‌టుడే, రామభద్రపురం

? శేషపుపేట ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. వర్షం వస్తే కారిపోయి పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. - స్థానికులు

★ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. - భానుప్రకాష్, ఎంఈవో. - న్యూస్‌టుడే, గుర్ల

? డొలపేట శృంగవాదిక దగ్గర జీఎంఆర్ ఐటీ కళాశాలకు వెళ్లే రహదారి పక్కన చెత్త ఉండడంతో దోమల బెడద ఎక్కువై అనారోగ్యాల బారిన పడుతున్నాం. - స్థానికులు

★ చర్యలు చేపడతాం. - ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ –న్యూస్‌టుడే, రాజాం పట్టణం

సూచికల ఏర్పాటు

స్పందనకు వందనం

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం జాతీయ రహదారి మలుపుల వద్ద సూచికలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై గతనెల 26న 'ఈనాడు'లో ఇచ్చిన కథనంపై అధికారులు స్పందించి, ప్రమాదాలు జరగకుండా సూచికలు ఏర్పాటు చేశారు.

భవనం ప్రారంభమెప్పుడో..!

గత వైకాపా ప్రభుత్వం 2020 జూన్ 8న జిల్లా స్థాయి అగ్రిల్యాబ్‌ను రూ.3.68 కోట్లతో బొండపల్లి మండలం నెలివాడ గ్రామంలో ఏర్పాటు చేసింది. 2023 నాటికి దీని నిర్మాణం పూర్తయింది. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఈ భవనం ప్రారంభం కాకుండా నిలిచిపోయింది. ఇప్పటికైనా అధికారులు భవనాన్ని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు వద్ద ప్రస్తావించగా నివేదికలు పంపామన్నారు. – న్యూస్‌టుడే, బొండపల్లి

రూ.లక్షల ఖర్చు.. నిరుపయోగం

బొబ్బిలి మండలంలోని కోమటిపల్లిలో రూ.35 లక్షలు వెచ్చించి జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయిలు వేశారు. వినియోగంలోకి తేలేదు. దీంతో గతంలో వేసిన వీధి కుళాయి వద్దే అంతా నీళ్లు పడుతున్నారు. అక్కడా సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని ఏఈ విశ్వతేజ వద్ద ప్రస్తావించగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

కాలువలు లేక.. కష్టాలు!

మండలంలోని కొండతామరాపల్లి ప్రధాన వీధుల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. కాలువలు లేక మురుగు పోయే మార్గం లేక తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామని ఏఈ కృష్ణమూర్తి 'న్యూస్‌టుడే'కు చెప్పారు. –న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

మురుగు వ్యవస్థ అస్తవ్యస్తం

బొబ్బిలి మండలంలోని రంగరాయపురంలో పలు వీధుల్లో రోడ్లు మురుగుతో నిండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దోమల బెడద పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూడికపోవడంతో వాడుక నీరు నిలిచిపోతుందన్నారు. వ్యాధులపై వైద్యులు అప్రమత్తం చేస్తున్నా స్పందన లేదని వాపోతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు మాట్లాడుతూ పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

పక్కా రహదారి ఎప్పటికో

బొబ్బిలి పట్టణంలోని రత్నాలనగర్‌లో పక్కా రహదారులు లేక ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పక్కా కాలువలకు నిధులు కేటాయించినా, రోడ్డు నిర్మించలేదన్నారు. వెనుక వీధుల్లో కాలువల్లేక వాడుక నీరు రోడ్డుపైకి చేరుతోందని స్థానికులు వాపోతున్నారు. ఆ నీటిని మళ్లించేందుకు కచ్చా కాలువలైనా తవ్వాలని కోరుతున్నారు. వర్షాకాలం వస్తే ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు, కాలువలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని పుర కమిషనర్ రామలక్ష్మి తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

మద్యం వద్దని మందలిస్తే ఆత్మహత్య

రామభద్రపురం, న్యూస్‌టుడే: మద్యం తాగొద్దని భార్య మందలించడంతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాడంగి మండలం గజరాయునివలసలో చోటుచేసుకుంది. రామభద్రపురం ఎస్సై ప్రసాదరావు వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నల్ల ఈశ్వరరావు(32) రామభద్రపురం మండలం ఆరికతోట సచివాలయంలో గురువారం మద్యాన్ని తాగి మందు తాగి ఆస్పత్రికి తరలించేందుకు యత్నించారు. స్థానికులు బాడంగి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందారు. ఈశ్వరరావు దంపతులకు ఇద్దరు పిల్లలు. వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఈశ్వరరావు (పాత చిత్రం)

నేడు తాగునీటి సరఫరా నిలిపివేత

బొబ్బిలి: పురపాలిక పరిధిలో గురువారం తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని కమిషనర్ రామలక్ష్మి తెలిపారు. రైల్వేస్టేషన్ కూడలిలో పైపులైన్ల మరమ్మతుల అనంతరం పునరుద్ధరిస్తామన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బొబ్బిలి: డివిజన్ పరిధిలోని రంగరాయపురం, చల్లారపువలసలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ రఘు తెలిపారు.

మెగా లోక్‌అదాలత్ రేపు

గజపతినగరం: దీర్ఘకాలికంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఇతర కేసులు రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు మెగా లోక్‌అదాలత్ శనివారం ఏర్పాటు చేయనున్నట్లు న్యాయమూర్తి విజయ్‌రాజ్ కుమార్ తెలిపారు.

రోడ్డేశారు.. థాంక్యూ బేబినాయన

బొబ్బిలి గ్రామీణం, : ఏళ్లుగా పడుతున్న కష్టాలపై స్పందించారు.. బొబ్బిలి మండలంలోని అలజంగి నుంచి కారాడ గ్రామం వరకు తారు రోడ్డు వేయించారు.. థాంక్యూ బేబినాయన అంటూ ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు, యువకులు ఎమ్మెల్యేకు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. అలజంగి కూడలి వద్ద ప్లకార్డులు పట్టుకుని 'థాంక్యూ బేబినాయన' అంటూ నినాదాలు చేసి హర్షం వ్యక్తం చేశారు. అయిదేళ్లుగా మొరపెట్టుకున్నా గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు నిధులు మంజూరు చేశారని నాయకులు జాని, బుజ్జి, జనార్దనరావు అన్నారు.

శుద్ధజలం... ఎప్పటికి అందేనో!

పెదమజ్జిపాలెం(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పెద మజ్జిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుద్ధజలం అందని పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు ఏర్పాటుచేసిన శుద్ధజల యంత్రం మరమ్మతులకు గురై నిరుపయోగంగా మారింది. 252 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారు. మధ్యాహ్నభోజన సమయాల్లో సమీపంలో ఉన్న తాగునీటి బోరు నుంచి నీటిని తెచ్చుకొని తాగాల్సిన పరిస్థితి.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు యంత్రాన్ని బాగుచేసి సురక్షిత నీటిని సరఫరా చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై పాఠశాల హెచ్ఎం సునీతను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామని, మరమ్మతులు చేపడతామన్నారు.

డబ్బాల్లో నీటిని పట్టుకుంటున్న విద్యార్థులు

పెదమజ్జిపాలెం పాఠశాలలో పనిచేయని శుద్ధజల యంత్రం

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

సంతకవిటి: మండలంలోని వాల్తేరు, జీఎన్ పురం, గొల్లవలస సచివాలయాలను తహసీల్దార్ బి.సుదర్శనరావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

ఉచిత నేత్రవైద్య శిబిరానికి స్పందన

తెర్లాం: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో వాసవీ కల్యాణమండపంలో నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరానికి స్పందన వచ్చింది. 92 మందికి కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేశారు. శస్త్రచికిత్స 30 మందికి అవసరమని గుర్తించినట్లు కోఆర్డినేటర్ చెప్పారు.

చీపురుపల్లి గ్రామీణం: రావివలసలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. సత్యరామ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు 60 మందిని పరీక్షించారు. 25 మందిని శస్త్రచికిత్సలకు గుర్తించారు. ప్రధానాచార్యుడు జగదీశ్, ఎన్ఎస్ఎస్ పీవో ముకుంద పాల్గొన్నారు.

సమస్యను ప్రస్తావించినందుకు సత్కారం

చీపురుపల్లి: పంచాయతీల శాశ్వత పారిశుద్ధ్య కార్మికులకు 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని పీఆర్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి ఎంపీడీవో సురేష్ తీసుకెళ్లారు. దీంతో కార్మికులు ఆయన్ను సత్కరించారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

రేగిడి: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వీఆర్‌ఏలు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. 16న సీసీఎల్ఏ కార్యాలయం మంగళగిరిలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కృష్ణలతకు వినతిపత్రం అందించారు.

సాగు భూములకు పట్టాలివ్వండి

గరివిడి: వెదుళ్లవలసలో భూమి లేని దళిత కుటుంబాలు గత 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు డి.పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు వై.ఈశ్వరరావు, వై.నారాయణరావు, వై.రాముడు తెలిపారు. ఆ భూములు ఖాళీ చేయాలని కొందరు ఇబ్బంది పెడుతున్నారని రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని కోరుతున్నారు.

కొబ్బరిబొండాలు రోడ్లపై వేస్తే చర్యలు

రాజాం: కొబ్బరిబొండాలు రోడ్లు, బహిరంగ ప్రదేశాలు, మురుగు కాలువల్లో పడేస్తుండడంతో అనర్థాలు తలెత్తుతున్నాయని పురకమిషనర్ రామచంద్రరావు పేర్కొన్నారు. కార్యాలయంలో బొండాల వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలి

గంట్యాడ, న్యూస్‌టుడే: శాఖల వారీగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను శతశాతం సాధించాల్సిందేనని డీఆర్‌డీఏ పీడీ, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసపాణి అధికారులకు సూచించారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి నేపథ్యంలో గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీనివాసపాణి

ఉద్యాన పంటల సాగుపై శిక్షణ

మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

బొబ్బిలి గ్రామీణం: చింతాడలో జీడిమామిడిపై రైతులకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. దీనిలో రస్తాకుటుంబాయి కృషి విజ్ఞన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరావు మాట్లాడుతూ జీడి, మామిడి తోటల్లో కొమ్మకత్తిరింపు విధానం, ఎరువుల యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణపై వివరించారు. బొబ్బిలి ఉద్యాన అధికారి వెంకటరత్నం పాల్గొన్నారు.

రూ.42 కోట్ల రుణాల మంజూరు

గుర్ల, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాలకు రూ.50 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాల మంజూరు లక్ష్యమని గుర్ల మండల వెలుగు ఏపీఎం భారతి అన్నారు. ఇప్పటికే రూ.42 కోట్లు వరకు అందించామన్నారు. గురువారం గుర్లలో జరిగిన డ్వాక్రా సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్త్రీనిధి రుణాలు రూ.12 కోట్లు లక్ష్యం కాగా రూ.8 కోట్లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో సీసీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీఎం

ఐవీఎఫ్ జిల్లా సంఘ ఉపాధ్యక్షుడిగా గుప్త

గరివిడి, న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) జిల్లా సంఘం ఉపాధ్యక్షుడిగా గరివిడికి చెందిన ఆర్యవైశ్య సంఘం నేత గుప్త నియమితులయ్యారు. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు నుంచి నియామక పత్రాలు అందుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం నేతలు ఆయన్ను అభినందించారు.

పుర అధ్యక్షుడి పుట్టినరోజు వేడుక

బొబ్బిలి, న్యూస్‌టుడే: పుర పాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్ బాబు పుట్టినరోజు వేడుకలు గురువారం పుర కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే బేబినాయన, బుడా అధ్యక్షుడు లక్ష్మునాయుడు, ఉద్యోగులు, నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ రామలక్ష్మి, కౌన్సిలర్లు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందించారు. ఆసుపత్రిలో రోగులకు భోజనాలు పెట్టారు. హ్యాండ్ ఇన్ హ్యాండ్, ఎయిర్‌ఫర్‌సేవా అనాథాశ్రమాల్లోని చిన్నారులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని ఆర్డీవో రామ్మోహనరావు మిల్లర్లను హెచ్చరించారు. తహసీల్దార్ శ్రీను తన కార్యాలయంలో గురువారం మిల్లుల యజమానులతో సమావేశంలో మాట్లాడారు. బ్యాంకు గ్యారెంటీలు వెంటనే తీయాలన్నారు. ముక్క అవుతోందని అదనంగా డిమాండు చేయకూడదన్నారు. బీజీలలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముక్క అవుతున్న విషయం సాంకేతిక సిబ్బంది పరిశీలించి ప్రభుత్వానికి తెలిజేస్తారన్నారు. కార్యక్రమంలో ఏవో శ్యామ్‌సుందర్, సీఎస్‌డీటీ సాయికృష్ణ ఉన్నారు.

మిల్లర్లతో సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీవో రామ్మోహనరావు

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండల ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. సంఘం మండల అధ్యక్షుడిగా రామకృష్ణ, గౌరవాధ్యక్షుడిగా శ్రీనివాసరావు, సహాధ్యక్షులుగా అప్పలనాయుడు, లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, కోశాధికారిగా తవిటిరాజు సహా పలువురిని ఎన్నుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.

కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

మెరకముడిదాం, న్యూస్‌టుడే: మెరకముడిదాం మండల ప్రజా పరిషత్తు కోఆప్షన్ సభ్యుడిగా షేక్ సుభాన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మల్లికార్జునరావు గురువారం తెలిపారు. ఒకే నామినేషన్ రావడంతో ధ్రువపత్రాలు పరిశీలించి ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణవేణి, తహసీల్దారు సులోచనరాణి, ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బొండపల్లి, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కోఆప్షన్ సభ్యురాలిగా షేక్ జైనాబీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాల్మన్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాల, డిప్యూటీ ఎంపీడీవో రఘుపతిరావు, ఎంపీపీ చెల్లంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెరకముడిదాం ప్రమాణం చేయిస్తున్న ఎన్నికల అధికారి మల్లికార్జునరావు

డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనుకు రేషన్ డీలర్లు గురువారం వినతిపత్రం అందజేశారు. రెండు నెలలుగా కమీషన్ చెల్లించలేదన్నారు. కార్డుదారులు పంచదార కోసం డీడీలు కట్టి తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. క్రెడిట్ రూపేన సరఫరా చేయాలన్నారు. గోదాం నుంచి వచ్చే బియ్యం డిపోకు వచ్చేసరికి తరుగుదల వస్తోందని వాపోయారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకుడు సత్యనారాయణ, డీలర్లు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని భాజపా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పిల్లా నవీన్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా పెణసాం గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి 183 మందికి కంటి పరీక్షలు చేయించారు అనంతరం 11 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భవానీ భక్తుల ర్యాలీ

బొబ్బిలి: పట్టణంలోని భవానీ భక్తులు ఇరుముళ్లతో విజయవాడ దుర్గాదేవి దర్శనానికి గురువారం బయలుదేరారు. భక్తులు గొల్లపల్లి నుంచి రైల్వేస్టేషన్ వరకు కంచర్ల ప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో మేళతాళాల మధ్య భారీ ర్యాలీగా వెళ్లారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
విజయనగరం పట్టణం- 80089 02900
విజయనగరం గ్రామీణం-80085 74317
ఎస్.కోట -80085 74326
భోగాపురం -70959 54646

? రాజపాత్రునిపాలెంలో ప్రధాన రహదారికి ఆనుకుని చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- వి.చిట్టిబాబు** ★ చర్యలు తీసుకుంటాం **- ప్రసాద్, శానిటరీ మేస్త్రి** – న్యూస్‌టుడే, కొత్తవలస

? జరజాపుపేటలో దుర్గాదేవి కోవెల వద్ద పైపులైను పాడై తాగునీరు వృథాగా పోతోంది. **- కె.దుర్గారావు** ★ లీకులు అరికడతాం. **-రాజా, ఏఈ, నగర పంచాయతీ**

? నెల్లిమర్ల, జరజాపుపేటలో శునకాలు దాడులు చేస్తున్నాయి. ఇబ్బంది పడుతున్నాం. **- పి.రాము, థామస్‌పేట** ★ కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు చేస్తాం. **- ఉమాభాస్కరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? నెల్లిమర్ల ప్రధాన రహదారిపై ఉన్న డస్ట్ బిన్లలో చెత్త తొలగించడం లేదు. దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. **- సంతోష్ కుమార్** ★ చెత్త తొలగించేందుకు చర్యలు చేపడతాం. **- టి.రాము, కార్యదర్శి** - నెల్లిమర్ల

? కల్లేపల్లిలో కాలువల్లో మురుగు నిండిపోయింది. తొలగించాలి. **-స్థానికులు** ★ చర్యలు చేపడతాం. **-కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

? సన్ స్కూలు ప్రాంతంలో కాలువలో మురుగు నీరు నిలిచిపోయింది. **- రాజేష్ రాజు** ★ శుభ్రం చేయిస్తాం. **- సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి**

? తోటపాలెం నుంచి ప్రదీప్ నగర్ వరకు రోడ్డు గుంతలమయంగా మారింది. **- రామకృష్ణ** ★ బాగు చేస్తాం. **- పి.నల్లనయ్య, కమిషనరు** – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

తెరపై ఈనాడు

★ ఎస్వీఎస్: **అఖండ 2** ★ శ్రీకృష్ణ: **అఖండ 2** ★ ఆదిత్య: **అఖండ 2** ★ లీలామహల్: **అఖండ 2** ★ రంజనీ స్క్రీన్- 1: **అఖండ 2** ★ శివరంజనీ స్క్రీన్-2: **అఖండ 2** ★ హిమగిరి: **అఖండ 2** ★ సప్తగిరి: **అఖండ 2**

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

చేదెక్కిన చెరకు

మద్దతు ధర ప్రకటించక ఆందోళనలో రైతులు

న్యూస్‌టుడే, జామి

భీమసింగి చక్కెర కర్మాగారం

మండలంలో పండించిన చెరకు పంట భీమసింగి సహకార చక్కెర కర్మాగారం నుంచి సంకిలికి తరలించే ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ ఏడాదికి సంబంధించి సంకిలి యాజమాన్యం చెరకు మద్దతు ధర ప్రకటించినా, భీమసింగిలో ఇంకా తేల్చకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సారి కూడా నష్టం తప్పేలా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల దీనిపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సంకిలి యాజమాన్యంతో సమావేశం నిర్వహించినా ఆ వివరాలు వెల్లడించలేదు. దీని ప్రభావం పంట ఉత్పత్తిపై పడుతుంది. ఏళ్లుగా సరైన ధర లేక ఉత్పత్తి తగ్గుతూ వస్తోంది. గతంలో 9 వేల టన్నులు ఇక్కడి నుంచి 2025-26లో 5 వేల టన్నులే ఉన్నట్లు యాజమాన్యం పేర్కొంటోంది. చాలామంది రైతులు నేటికీ నాట్లు వేయడం లేదు.

గత నాలుగు సీజన్లలో సంకిలికి తరలించిన చెరకు

సీజన్	2022-23	2023-24	2024-25	2025-26
పంట (టన్నుల్లో)	21,000	11,000	9,000	5,000 (అంచనా)

నష్టమే మిగిలింది..

గతేడాది కర్మాగార జేసీ, ఎండీ, ఏసీసీ సమక్షంలో సంకిలి యాజమాన్యం భీమసింగి రైతుకు రవాణా ఛార్జీ మినహా టన్నుకు రూ.2,800లుగా ప్రకటించారు. కానీ రూ.2,725లు మాత్రమే చెల్లించారు. రూ.75 కోత విధించడంతో చాలామంది రైతులు నష్టపోయారు. విత్తనాల రాయితీలో మోసపోయినట్లు పలువురు వాపోతున్నారు. మద్దతు ధర ప్రకటించి తమను ఆదుకోవాలని చెరకు రైతులు కోరుతున్నారు.

బకాయి చెల్లించండి..

గత సీజన్‌లో 500 టన్నులు తరలించాను. టన్ను ధర రూ.2,800లు కాగా రూ.2,725 మాత్రమే చెల్లించారు. బకాయిలు చెల్లించేలా భీమసింగి యాజమాన్యం ఒత్తిడి తేవాలి.

–కె.వెంకటరావు, రైతు

భీమసింగి చెరకు శుక్రవారం నుంచి సంకిలి తరలింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. యాజమాన్యంతో మాట్లాడి బకాయిలు వచ్చేలా చూస్తాం. ప్రజాప్రతినిధుల సమక్షంలో మద్దతు ధర ప్రకటిస్తాం.

– వేమలి సన్యాసినాయుడు, ఎండీ

పోటీల్లో మెరిసి.. బహుమతులు పొంది

శ్రీఆదిత్య పాఠశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజయనగరంలోని శ్రీఆదిత్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొని, ప్రతిభ కనబర్చారు. కె.దీక్షిత(ఏడో తరగతి), ఎం.సాగరిక(ఏడో తరగతి), ఎం.యోగితశ్రీ(తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. కరస్పాండెంట్ ఎ.యు.వి.ఎస్.నాయుడు, ప్రధానాచారిణి బి.కళ్యాణి, ఉపాధ్యాయులు కె.బాలాజీ, ఎం.పరమేష్, ఎస్.శ్రీలక్ష్మి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. ★ గీతాంజలి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో టి.భవ్యశ్రీ(తొమ్మిదో తరగతి), ఎ.లిఖితేశ్వరి(ఏడో తరగతి), జి.హాసిని(ఎనిమిదో తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు, ప్రధానాచారిణి ఎ.వెంకటలక్ష్మి, ఉపాధ్యాయిని సి.హెచ్.లక్ష్మి బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

శ్రీఆదిత్య పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్, ప్రధానాచారిణి, ఉపాధ్యాయులు

గీతాంజలి పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం... కొత్తవలస, న్యూస్‌టుడే: దేశపాత్రునిపాలెం ఎన్ఆర్ఎస్ కాలనీలో వేంకటేశ్వరస్వామి కల్యాణం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆదిత్య నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో వేదపండితులు నేదునూరి రామశర్మ స్వామివారి పల్లకీసేవ, అన్నసమారాధన చేశారు. ఎమ్మెల్యే లలితకుమారి, రాంప్రసాద్ దంపతులు, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పి.వి.రత్నాజీ, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను విజయవంతం చేయాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న రాజీవ్ క్రీడా మైదానంలో జరిగే దివ్యాంగుల పవర్ లిఫ్టింగ్ పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అదితి గజపతి రాజు అన్నారు. గురువారం విజయనగరంలోని తన క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కె.దయానంద్‌తో కలిసి సంబంధిత పోస్టర్లను ఆవిష్కరించారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రైతులకు న్యాయం చేస్తాం

స్థలం పరిశీలిస్తున్న ఆర్డీవో దాట్ల కీర్తి

భోగాపురం, న్యూస్‌టుడే: కొంగవానిపాలెం రెవెన్యూలో 133కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి 4.50ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో సేకరించారు. ప్రహరీ నిర్మిస్తుండడంతో వెనకున్న పొలాలకు దారి మూసుకుపోయింది. రైతులు పనులు అడ్డుకుని, బుధవారం ఆర్డీవో దాట్ల కీర్తికి సమస్య వివరించారు. గురువారం స్థలం పరిశీలించిన ఆమె రాత పూర్వకంగా వినతిపత్రం ఇస్తే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్నారు. తహసీల్దార్ రమణమ్మ, మండల సర్వేయర్ శివాజీ, ఇతర అధికారులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని చింతపల్లి బీచ్‌లో అండర్-14, 17 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను గురువారం నిర్వహించారు. ఇందులో తిప్పవలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నక్కా లక్ష్మి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. హెచ్‌ఎం పీవీఎస్ చలం, పీఈటీ అప్పలనాయుడు ఆమెను అభినందించారు.

లక్ష్మిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వైభవంగా చండీ హోమం

కొత్తవలస, న్యూస్‌టుడే: దేవాడ-ముసిరాం గ్రామాల మధ్య తోటలో కొలువైన ఉత్తరాంధ్ర కనకదుర్గమ్మ దేవాలయంలో గురువారం చండీహోమం ప్రారంభమైంది. 108 పుట్టల మట్టి, 108 కిలోల పసుపు, కుంకుమలతో హోమ గుండాన్ని ఏర్పాటు చేశారు. 15 వరకు జరుగుతుందని దేవీ ఉపాసకులు వెంకటరమణ తెలిపారు. ఎమ్మెల్యే లలితకుమారి ఆమె భర్త రాంప్రసాద్‌తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

తపాలా సేవలు వినియోగించుకోవాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: తపాలా సేవలను ప్రజలంతా వినియోగించుకోవాలని విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎస్.కోట సబ్ డివిజన్ పరిధిలో గల తపాలాశాఖ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. తపాలా సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించనున్న బీమా డ్రైవ్‌ను అందరూ వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎస్.కోట సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టరు సతీష్, ఎస్‌పీఎంలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి

మాట్లాడుతున్న జిల్లా సమన్వయ అధికారిణి మాణిక్యం

కొత్తవలస, వేపాడ, న్యూస్‌టుడే: ఉమ్మడి విజయనగరం జిల్లాల్లోని 13 డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకులాల్లో చదువుతున్న పది, ఇంటర్మీడియట్ విద్యార్థుల్ని పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా పని చేయాలని జిల్లా సమన్వయ అధికారిణి ఎం.మాణిక్యం సూచించారు. మండలంలోని వియ్యంపేట గురుకులంలో రెండు జిల్లాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులకు గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. పది విద్యార్థులు 911 మంది, ఇంటర్ మొదటి ఏడాది 639 మంది, ద్వితీయ 653 మంది పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా బోధించాలన్నారు. ప్రిన్సిపాళ్లు ఎన్.వి.ఎస్.లక్ష్మి, జయశ్రీ, రాణిశ్రీ, ఉషారాణి, కె.వి.రమణ, బి.అప్పారావు, పీఎస్ఎన్ మూర్తి, వియ్యంపేట గురుకులం వైస్ ప్రిన్సిపల్ మాధవి పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే డిజిటల్ సమ్మిట్

కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, ప్రతినిధులు

భోగాపురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానం చేరువ చేసేందుకు డిజిటల్ సమ్మిట్-2025కు వారిని స్పాన్సర్ చేస్తున్నట్లు మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ సంస్థ తెలిపింది. గురువారం ఆ పరిశ్రమలో ఎమ్మెల్యే మాధవి దీనికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సంస్థ సీఈవో ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసేందుకు దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇది ఈ నెల 18-21 వరకు భోగాపురం మిరాకిల్ సిటీలో జరుగుతుందన్నారు. జనరేటివ్ ఏఐ, క్లౌడ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, సామాజిక సమస్యల పరిష్కార హ్యాకథాన్ ఉంటాయన్నారు. ప్రతినిధులు తరుణ్, జగదీష్ పాల్గొన్నారు.

ఆత్మహత్యల నివారణపై దృష్టి

విద్యావిభాగం: వైద్య కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రత్యేకదృష్టి పెట్టాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి(ఈసీ) సభ్యుడు జె.సి.నాయుడు తెలిపారు. విజయవాడలోని విద్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు.

పరిసరాల శుభ్రత తప్పనిసరి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి అన్నారు. విజయనగరం ప్రాజెక్టు పరిధిలోని వీటీ అగ్రహారంలో ఉన్న కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. హాజరైన పిల్లల వివరాలను సకాలంలో నమోదు చేయాలన్నారు.

గంజాయి స్వాధీనం

అయ్యన్నపేట: విజయనగరం గ్రామీణ స్టేషన్ పరిధిలోని రామనారాయణం సమీపంలోని కాళీమాత ఆలయం వద్ద ఇద్దరు వ్యక్తుల నుంచి 1.27 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు. గుమ్మలక్ష్మీపురానికి చెందిన ఎ.తరుణ్, విజయనగరం మండలం కోరాడపేటకు చెందిన ఎ.ఉత్తమ్‌కుమార్‌ను అరెస్టు చేశామన్నారు.

ఆర్థికసాయం అందజేత

శృంగవరపుకోట: తిమిడి గ్రామంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితుడు కె.రాముడు కుటుంబాన్ని ఎమ్మెల్సీ రఘురాజు గురువారం పరామర్శించారు. రూ.10వేల నగదు, నిత్యావసర సరకులు అందజేశారు. ఇల్లు మంజూరయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బలక్ష్మి, ఎంపీపీ సోమేశ్వరరావు, త్రినాథమ్మ ఉన్నారు.

15న అమరజీవి వర్ధంతి

విజయనగరం అర్బన్: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని ఈనెల 15న ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల అధికారులు పాల్గొనాలని ఆదేశించారు.

నేడు స్టాండింగ్ కమిటీ సమావేశం

విజయనగరం పట్టణం: విజయనగరం నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ బడ్జెట్ సమావేశం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మేయరు వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన జరగనుందని కార్యదర్శి కె.అప్పలరాజు తెలిపారు.

ఎస్.కోటలో ప్రజాదర్బార్

ఎస్.కోట: శృంగవరపుకోట తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే లలితకుమారి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజలు సమస్యలపై వినతులు అందజేసుకోవచ్చని తెలిపారు.

దళారులు బారిన పడొద్దు

జామి: రైతులు దళారుల బారిన పడకుండా, మద్దతు ధరకు ధాన్యం అమ్మాలని కొత్తవలస ఏడీ భానులత సూచించారు. జామి ఆర్ఎస్‌కేలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించారు. మండల వ్యవసాయాధికారిణి పూర్ణిమ ఉన్నారు.

వంతెన మంజూరుతో హర్షం

జామి: శాసనాపల్లి -పెదవేమలి మధ్యలో ఉన్న గెడ్డపై వంతెన నిర్మాణానికి రూ.6.12 కోట్లు మంజూరు కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, జిల్లా మంత్రి కె.శ్రీనివాసరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఆస్తిపన్ను మొండి బకాయిలను ఉపేక్షించబోమని నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య అన్నారు. గురువారం నగరంలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు ★ ప్లాస్టిక్ నిషేధానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కమిషనర్ కోరారు. ★ బీపీఎస్ పథకాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జాతీయస్థాయి పోటీలకు అర్హత

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: బిహార్‌లో ఈనెల 13 నుంచి 16 వరకు జరిగే జాతీయస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్- 2025 పోటీలకు డీఎస్సీ ఇండోర్ స్టేడియంలో శాప్ కోచ్‌గా పనిచేస్తున్న గుంట్రోతు శ్రీనివాసరావు, క్రీడాకారుడు గంటా నవనీత్ అర్హత సాధించారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన

వేపాడ: సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను ఎంఈవో పి.బాల భాస్కరరావు గురువారం పరిశీలించారు. వంద రోజుల ప్రణాళికను అమలు చేయాలన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు

వేపాడ: మండలంలోని బల్లంకి, కుంపల్లి, నీలకంఠరాజపురం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎఫ్‌పీవో సిబ్బంది నిర్లక్ష్యంపై విజయనగరం జిల్లా ఉప కలెక్టరు సేధుమాధవన్ గురువారం చర్యలు తీసుకున్నారు. వీటిని వెలుగు సిబ్బందికి బదలాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను Bolla Venkata Krishna Rao, S/o Manga Rao, శ్రీరామ్‌పురం గ్రామం నుండి తే 09-12-2025న మంగళవారం నేను కొన్ని ల్యాండ్ డాక్యుమెంట్స్ నెం: 2157/2004ని తీసుకొని S.కోటలో ఉన్న లాయర్‌గారిని కలవడానికి బైక్‌పై వెళుతుండగా జారి పడిపోయినవి. L.కోట సమీపంలోకి వచ్చేసరికి నా దగ్గర ఉన్న ల్యాండ్ డాక్యుమెంట్స్ కనబడుట లేదు. కావున దయచేసి ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్లకు తెలియపరచగలరని మనవి.
డాక్యుమెంట్ వివరములు: డాక్యుమెంట్ నెం: 2157, Year: 2004, SRO: S.కోట, డాక్యుమెంట్ హోల్డర్స్: బండి జయపద్మావతి, W/o సురేష్‌కుమార్.
B. Venkata Krishna Rao
Cell: 94914 86302

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గర్భాం రాజేంద్రప్రసాద్ S/o అప్పలనరశింగరావు D.No. 14-164-25, Laxminagar, China Haridivada, విశాఖపట్నం వారు, నాకు యిచ్చిన సమాచారంపై ఈ ప్రకటన విడుదల చేయడమైంది. నా క్లయింటు, గారి తల్లి అయిన, గర్భాం అప్పలనరశింగరావు భార్య అయిన గర్భాం సరస్వతమ్మ మరియు వాకాడ చిట్టిబాబు గారి భార్య అచ్చెయ్యమ్మ మరియు అణపా గురుమూర్తి గారి కుమారుడు రామమూర్తి కలిసి, విజయనగరం జిల్లా, యస్.కోట మండలం కాపుసోంపురం గ్రామ రెవిన్యూలో SNO 195/1, A.C 61 1/2 సెంట్లు, శృంగవరపుకోట గ్రామ వాస్తవ్యులైన శిరిపురపు సూరి, ఈయన కుమారుడు అప్పారావు, పరదేశి, ఈయన కుమారుడు నాగరాజు దగ్గర నుంచి రిజిష్టర్డ్ క్రయిచీటీ మూలంగా 60 సం॥ క్రితం దఖలుపడినది, నా క్లయింటు తల్లి గారు చనిపోయిన తర్వాత, సదరు ఆస్తిలో A.C 0-20 1/2 సెంట్లు దఖలుపడి, యిప్పటివరకు, సదరు S.No. 195/1, A.C. 0-20 1/2 సెంట్లు నా క్లయింటు యొక్క పూర్తి హక్కు, అనుభవంలో ఉన్నది. నా క్లయింటు చినముషిడివాడలో నివాసం ఉండుట మూలంగా పోతనపల్లి గ్రామ వాస్తవ్యులు వాకాడ సన్యాసిరావు యొక్క కుటుంబ సభ్యులు మరియు ముఖ్య అనుచరులు, నా క్లయింటు యొక్క భూమి, వారిదని చెప్పుకుంటు, సదరు ఆస్తిని అమ్ముటకు ప్రయత్నాలు చేయుచున్నారనిని, నా క్లయింటుకు తెలియవచ్చింది. హక్కు, అనుభవం కాకుండా ఎటువంటి క్రయ విక్రయాలు, సదరు వ్యక్తులు జరిపించినచో, అవన్నియు, నా క్లయింటును బంధింపజాలవు. కొనుకున్న వ్యక్తులకు, చట్టప్రకారం హక్కులు సిద్దింపవని ఈ ప్రకటన మూలంగా తెలియ జేయడమైనది.
R. Satyanarayana, Advocate
Srungavarapukota (Vill & Mdl)
Vizianagaram Dist, Cell: 9959234766

కొత్తాగ్రహారంలో కొలువుదీరిన సమస్యలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

బీపీఎం పాఠశాలలో ఆర్వో ప్లాంటు పనిచేయక ఏర్పాటు చేసిన ట్యాంకు

నగరపాలక సంస్థ పరిధిలోని కొత్తాగ్రహారంలో సమస్యలు కొలువుదీరాయి. అయిదు వీధుల్లో మౌలిక సదుపాయాల కొరత వేధిస్తోంది. పురాతన డ్రైనేజీ వ్యవస్థ కారణంగా మురుగు సమస్య వెంటాడుతోంది. ★ గాజులరేగ వైపు వెళ్లే ఆర్‌యూబీ కింద ఎప్పటికప్పుడే నీరు నిలిచిపోతోంది. చోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు ★ బీపీఎం, సంతపేట పాఠశాలల్లో నాడు- నేడు పనులు నిలిచిపోయాయి. బీపీఎంలో ఆర్వో ప్లాంటు పనిచేయక పోవడంతో నీళ్ల ట్యాంకును ఏర్పాటు చేశారు. ★ సంతపేటలో మధ్యలో భవనాలు నిలిచిపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి ★ కొత్తగ్రహారం నీళ్ల ట్యాంకు దారిలో నీరు వృథాగా పోతోంది ★ శాంతి నగర్‌లో వీధిదీపాలు ఏర్పాటు చేయాల్సి ఉంది ★ ఐదో లైనులో రోడ్లు, కాలువలు అవసరం. ★ ఎన్సీఎస్ దారిలో అక్రమ నిర్మాణాలు వెలిశాయి ★ అన్నిచోట్లా కుక్కలు, పందుల బెడద ఎక్కువగా ఉంది. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కమిషనర్ నల్లనయ్య తెలిపారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తిచేయిస్తామని ఎంఈవో లలితకుమారి పేర్కొన్నారు.

సదుపాయాల్లేక సతమతం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపేట పంచాయతీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని పరిధిలో టొంపలపేట, సువ్వానిపేట, దిపిల్లిపేట, అప్పియ్యపేట గ్రామాలున్నాయి. 10 వార్డుల్లో 1835 మంది జనాభా ఉండగా, 1473 మంది ఓటర్లున్నారు. మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. కొత్తపేటలో డిజిటల్ గ్రంథాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. దీంతో యువతీ, యువకులు పోటీ పరీక్షలకు చదువుకునేందుకు అవకాశం లేకపోతోంది. పలు చోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. టొంపల పేటలో జల్‌జీవన్ మిషన్ ద్వారా వేసిన ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయిలు మరమ్మతులకు గురయ్యాయి. తాగునీటికి అవస్థలు పడుతున్నారు. సమస్యల పరిష్కారానికి దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎంపీడీవో కె.రామకృష్ణ రాజు తెలిపారు.

కొత్తపేటలో అసంపూర్తిగా గ్రంథాలయ భవనం

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
సులభంగా... సంతోషంగా

FREE SEMINAR
DECEMBER 14th SUNDAY
11 AM , 3 PM, 7 PM
HOTEL SVN LAKE PALACE
Near RTC Complex
VIZIANAGARAM.
KRISHNA KAILAS
703 280 4888
703 280 5888

వేగ నిరోధకాల ఏర్పాటు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : రహదారి ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు మండలంలోని ఎస్.కోట-అరకు జాతీయ రహదారిలోని వెంకటరమణపేట నాలుగు రోడ్ల కూడలి, కాపుసోంపురం-1, 2, రాజీపేట, భవానీ నగర్, గౌరీపురం కూడళ్లు, పోతనాపల్లి వై జంక్షన్‌లో గురువారం వేగ నిరోధకాలు ఏర్పాటు చేసినట్లు సీఐ నారాయణమూర్తి తెలిపారు.

శక్తి యాప్‌తో మహిళలకు భద్రత

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: చరవాణుల్లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే తగిన భద్రత దక్కుతుందని మహిళా పోలీసు స్టేషన్ సీఐ నర్సింహమూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు యాప్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై శిరీషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహిళా పోలీసు స్టేషన్ అధికారులు

ఈ-శ్రమ్‌తో రూ.2లక్షల ప్రమాద బీమా

అవగాహన కల్పిస్తున్న కిరణ్

ఎస్.కోట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ శ్రమ్ పథకం ద్వారా 18-59 ఏళ్ల వయసున్న కార్మికులకు ఒక్క రూపాయి కట్టకుండానే రూ.2లక్షల ప్రమాద బీమా, అంగవైకల్య బీమా రూ.లక్ష వరకు వర్తిస్తుందని కార్మికశాఖ అధికారి కె.కిరణ్ అన్నారు. గురువారం పట్టణంలో గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ బాయ్స్‌కు అవగాహన కల్పించారు. 18-40ఏళ్ల ఉన్న కార్మికులు పథకంలో కొంతమొత్తం చెల్లిస్తే 60ఏళ్లు దాటిన తర్వాత పింఛను రూపంలో ఇస్తుందన్నారు.

అంతర పంటలతో అధిక ఆదాయం

కొత్తవలస, న్యూస్‌టుడే: జీడిమామిడి తోటల్లో అనాసను అంతర పంటగా వేసుకుంటే అధిక ఆదాయం పొందొచ్చని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త ఎస్.శ్రీనివాసరాజు సూచించారు. రెల్లిలో జీడిమామిడి పంటపై ఉద్యానశాఖ ఆధ్వర్యంలో గురువారం రైతులకు శిక్షణ ఇచ్చారు. పురుగు నివారణ, ఎరువుల వాడకంపై సూచనలు చేశారు. ఉద్యాన శాఖ పరంగా అమలవుతున్న పథకాలు, రాయితీలను తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారిణి పి.పద్మ, సర్పంచి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరాజు

అందరికీ విద్య, అందరికీ బాధ్యత
(ఎడ్యుకేషన్ ఫర్ ఆల్)
- "విద్య అనేది ప్రతి మనిషి జన్మహక్కు, దానిని అందించడం ప్రతి సమాజం యొక్క ప్రాథమిక బాధ్యత"
- "అంధకారం నుండి వెలుగులోకి తీసుకెళ్లే ఏకైక మార్గం విద్య"
- "రేపటి కోసం తయారు చేసే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య"
- ఒక బిడ్డ పాఠశాలకు వెళ్లకపోతే అది కేవలం ఆ బిడ్డ వైఫల్యం కాదు, ఆ సమాజం వైఫల్యం, అందరూ నేర్చుకొనేలా చూడడం అందరి కర్తవ్యం
- ప్రతిభ కేవలం కొందరి సొత్తు కాదు, దానికి సరైన అవకాశం కల్పించడం ద్వారా దేశ భవిష్యత్‌ను మెరుగుపరచడం మన అందరి ఉమ్మడి బాధ్యత.
- "మానవుడికి రెక్కలు ఇచ్చే గొప్ప శక్తి విద్య"

T. లలితకుమారి, MEO-1, విజయనగరం
P. సత్యవతి, MEO-2, విజయనగరం
& సిబ్బంది

(c) eenadu

ఈనాడు పశ్చిమగోదావరి
శుక్రవారం డిసెంబరు 12, 2025

రాలేవి గింజలు కావు.. రైతు కన్నీళ్లు

చిరిగిన పాతసంచికి గడ్డి అడ్డంగా ఉంచినా కారిపోతున్న ధాన్యం

ఉండి, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ధాన్యం పట్టుబడుల్లోనూ ప్రతికూల పరిస్థితులు అన్నదాతలకు ఎదురవుతున్నాయి. అతివృష్టి ప్రభావంతో ఖరీఫ్‌ పంట దిగుబడులు బాగా పడిపోయాయి. కనీసం పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితులు వివిధచోట్ల తలెత్తుతున్నాయి. ఆశాజనకంగా కనిపించని చోట్ల చేలోనే పంటను వదిలేయలేక యంత్రంతో రైతులు గట్టెక్కిస్తున్నారు. ఆ ధాన్యాన్ని పది.. పదిహేను రోజులకు మించి ఆరబెడుతున్నా.. నిబంధనలకు లోబడి తేమ శాతం తగ్గని పరిస్థితులు చవిచూస్తున్నారు.

ఆర్‌ ఎస్కేల నుంచి ధాన్యం రవాణా కోసం అందజేస్తున్న సంచుల్లో పాత బండిల్స్‌ అత్యధికంగా ఉన్నాయి. కల్లాల్లోకి తీసుకెళ్లిన తర్వాత వాటిలో కొన్ని పెద్ద చిరుగులున్నవి బయటపడుతున్నాయి. ఆ ప్రాంతంలో గడ్డి అడ్డం పెట్టి ధాన్యాన్ని మిల్లులకు తరలించాల్సిన దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నామని సాగుదారులు లబోదిబోమంటున్నారు.

ధాన్యం సేకరణకు సర్వం సిద్ధం చేశామని అధికారిక ప్రకటనలకు.. క్షేత్రస్థాయిలో అన్నదాతలకు ఎదురవుతున్న పరిస్థితులకు పొంతన కనిపించడం లేదు. 1.12 కోట్ల సంచులకు కోటి వరకూ ఆర్‌ఎస్కేలకు ఇచ్చామని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే జిల్లాలో ఎక్కడ చూసినా పాతవి, చిరిగిన వాటిలోనే ధాన్యం రవాణా చేస్తున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. బస్తాకు 41 కిలోల చొప్పున తూకం వేస్తున్నా.. రైస్‌మిల్లుకు చేరాక వాటిలో కొంత తరుగొస్తుందని లబోదిబోమంటున్నారు. అతుకులేసిన చోట్ల చిరిగితే మరోసారి కుట్టి బండిల్స్‌లో పెట్టేస్తున్నారని చెబుతున్నారు. కొత్త సంచులు పూర్తిస్థాయిలో ఎందుకు అందుబాటులో లేవని సాగుదారులు ప్రశ్నిస్తున్నారు.

ఇలా గడ్డి పెట్టి మిల్లులకు తరలింపు

జిల్లాలో ధాన్యం సేకరణ వివరాలు

ఆర్‌ఎస్కేలు	సేకరిస్తున్నవి	అవసరమైన సంచులు:	అందజేసినవి	కొనుగోలు లక్ష్యం:	సేకరించిన పంట	లక్ష్య శాతం
307	237	1,12,50,000	1,00,62,608	5 లక్షల టన్నులు	2,83,373 టన్నులు	56.67

వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరిద్దాం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ఈ నెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేద్దామని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌.శ్రీదేవి పిలుపునిచ్చారు. స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలోని తన ఛాంబర్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశానుసారం శనివారం లోక్‌ అదాలత్‌ ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో రాజీయోగ్యమైన క్రిమినల్‌, సివిల్‌ తగాదాలు, కుటుంబ వివాదాలు, బ్యాంకు లావాదేవీలు, వాహన ప్రమాద బీమా కేసులు పరిష్కరించనున్నట్లు చెప్పారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనంలో రోజూ ప్రీ లోక్‌అదాలత్‌ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో 13,800 కేసులు రాజీ చేయదగినవిగా గుర్తించామని, అన్ని న్యాయస్థానాల్లో కలిపి 33 బెంచులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్‌ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

సహాయ నిధి.. సామాన్యులకు పెన్నిధి

ఏడాదిన్నరలో 2,304 మందికి లబ్ధి

మార్టేరు, న్యూస్‌టుడే: తీవ్ర అనారోగ్య సమస్యలు, ప్రమాదాలకు గురైనప్పుడు చికిత్స పేద, మధ్యతరగతి వారికి భారంగా మారుతోంది. స్థోమతకు మించి ఖర్చు చేయాల్సిన పరిస్థితుల్లో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. ఇలాంటి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా భరోసా లభిస్తోంది. ఎన్టీఆర్‌ ఆరోగ్య సేవ పథకం పరిధిలోకి రాని చికిత్సలకు సొంతంగా నగదు వెచ్చించిన వారికి ఇది వర్తిస్తుంది.

ఎమ్మెల్యే కార్యాలయాల ద్వారా..

సీఎం సహాయ నిధి దరఖాస్తులు గ్రామ, వార్డు, సచివాలయాలు, ఎమ్మెల్యే కార్యాలయం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల వద్ద అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులో అడిగిన సమాచారాన్ని స్పష్టంగా కనిపించేలా నింపాలి. జత చేసే పత్రాల ఆధారంగా వివరాలు పేర్కొనాలి. దరఖాస్తుకు బిల్లులు, ఇతర పత్రాలన్నీ జత చేసి స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. వాటిని రాష్ట్ర స్థాయికి పంపాక పరిశీలించి సక్రమంగా ఉన్న వాటిని ఎంపిక చేసి చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయానికి పంపుతారు.

ఈ పత్రాలు అవసరం

➤ రోగి ఆధార్‌, రేషన్‌కార్డు నకళ్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఫొటో, బ్యాంకు ఖాతా వివరాలు. ➤ ఆసుపత్రిలో చేసిన రోగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన పత్రాలు, చికిత్స వివరాలు, మందులకు సంబంధించిన బిల్లులు. ➤ చికిత్స పూర్తయ్యాక వైద్యులు జారీ చేసే ధ్రువపత్రం, ఆసుపత్రికి సంబంధించిన పత్రాలు. ➤ అన్ని బిల్లులపై కచ్చితంగా సంతకం, స్టాంపు, తేదీ స్పష్టంగా కనిపించేలా ఉండాలి.

➤ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో 2,304 మందికి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం లభించింది.

ఎక్కడా లేదు.. ఇంత దారిద్ర్యం

రహదారి దుస్థితి ఇదీ

పాములపర్రు-పెదకాపవరం

ఉండి మండలం పాములపర్రు నుంచి ఆకివీడు మండలం పెదకాపవరం వరకు 12 కిలోమీటర్ల మేర రూ.25 కోట్లతో రహదారిని వెడల్పు చేసి పటిష్ఠపరచాల్సి ఉంది.

ఆకివీడు, ఉండి, నిడమర్రు, కాళ్ల మండలాలను కలుపుతూ సరిహద్దు గ్రామాల మధ్య ఉన్న రహదారుల అభివృద్ధికి కేంద్రం సీఆర్‌ఎఫ్‌ నిధులు మంజూరు చేయగా అప్పటి వైకాపా పాలనలో పనులు ప్రారంభించారు. చేసిన పనులకు కేంద్రం నిధులు విడుదల చేసినా ప్రభుత్వం

● రూ.47.50 కోట్లున్నా.. రెండేళ్లుగా పూర్తికాని పనులు

గుత్తేదారుకు బిల్లులు చెల్లించక అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పటి వరకు రహదారుల లెవెలింగ్‌, కల్వర్టుల తదితర పనులు పూర్తిచేశారు. రహదారులను వెడల్పు చేసి పూర్తిస్థాయిలో నిర్మించాల్సి ఉంది. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ జేఈ కె.శ్రీహరిరాజు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా భారీ గోతులను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయించేలా కృషి చేస్తామన్నారు.

రహదారులు: 2
సీఆర్‌ఎఫ్‌ నిధులు: రూ.47.50 కోట్లు
శంకుస్థాపన చేసిన తేదీ: 20.04.2023

ఆకివీడు, న్యూస్‌టుడే, ఈనాడు-ఆకివీడు

ఎగసిపడుతున్న దుమ్ము

క్రొవ్విడి - పెదకాపవరం

నిడమర్రు మండలం క్రొవ్విడి నుంచి ఆకివీడు మండలం పెదకాపవరం వరకు, మరికొంత భాగం ఉండి మండలం అయిభీమవరం నుంచి కాళ్ల మండలం ఏలూరుపాడు వరకు 16 కిలోమీటర్ల పొడవునా రహదారిని రూ.20.50 కోట్లతో వెడల్పు చేసి నిర్మించాల్సి ఉంది. ఈ పనులు రెండేళ్లుగా నిలిచిపోయాయి.

ప్రస్తుత పరిస్థితి

☛ పెదకాపవరం నుంచి పాములపర్రు వెళ్లే రహదారి గోతులమయంగా తయారైంది. వర్షం కురిస్తే గోతుల్లో నీరు నిల్వ ఉండి చెరువుల్లా మారుతున్నాయి. ఎండకాస్తే దుమ్ముతో కళ్లు దెబ్బతింటున్నాయి. దీంతో నిత్యం రాకపోకలు సాగించే పెదకాపవరం, పాములపర్రు, చినకాపవరం, అప్పారావుపేట, గుమ్ములూరు, అయిభీమవరం, చెరుకుమిల్లి తదితర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు నరకం చూస్తున్నారు. వాహనాలు పాడవుతున్నాయి. ఒళ్లు నొప్పులతో పాటు అనారోగ్యం పాలవుతున్నారు.

☛ పెదకాపవరం నుంచి క్రొవ్విడి గ్రామాల మధ్య రహదారితో పాటు అయిభీమవరం నుంచి ఏలూరుపాడు వరకు ఉన్న మార్గం ఛిద్రమై భారీ గోతులతో నిండి ఉంది. ఈ రహదారి పలు చోట్ల కుంగిపోయింది. పెదకాపవరం-క్రొవ్విడి మధ్య రహదారి పల్లంగా తయారవడంతో పక్కనే ఉన్న కాలువలో నీటి ఊట చేరి బురదమయంగా మారుతోంది. దీంతో వాహనాలు తరచు దిగబడిపోతున్నాయి. ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం.

గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా నాగరాజు

ఉండి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఉండి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజును నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కష్టకాలంలో జనసేన వెన్నంటి ఉండి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషిచేశారు. జనసేన తరఫున టిక్కెట్‌ ఇస్తే పోటీ చేస్తానని ఎన్నికలకు ముందు ఆయన తెలిపారు. ఒక దశలో ముందస్తుగా ప్రచారం చేపట్టారు. పొత్తులో భాగంగా తెదేపా అభ్యర్థిగా రఘురామకృష్ణరాజును ఎంపిక చేయడంతో ఆయన అభ్యర్థిత్వానికి మద్దతుగా నాగరాజు ప్రచారం చేశారు. ఉండిలో ఇటీవల జరిగిన ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో.. తన గెలుపులో కీలకంగా పనిచేసిన నాగరాజు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా త్వరలో నియమితులవుతున్నారని రఘురామ ప్రకటించారు. పదవికి వన్నె తెచ్చేలా శ్రమిస్తానని నాగరాజు అన్నారు.

దొరికినా దొరలం బియ్యం వ్యాపారులం

● పెనుమంట్ర మండలం ఆలమూరు, మార్టేరు గ్రామాల్లో ఈ నెల 5న విజిలెన్స్‌ తనిఖీల్లో రూ.5 లక్షల విలువైన 125 క్వింటాళ్ల రేషన్‌ బియ్యం పట్టుబడింది. వివిధ ప్రాంతాల నుంచి ఈ బియ్యాన్ని తరలిస్తున్న రూ.15.53 లక్షల విలువైన మూడు వ్యానులను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి కోనసీమ జిల్లాకు చెందిన ఓ వ్యాపారికి బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో తేలింది.

పంథా మార్చి..

విజిలెన్స్‌ అధికారుల తనిఖీల్లో పట్టుబడిన వ్యాపారులు కేసులకు ఏ మాత్రం వెరవడం లేదు. ప్రతిసారీ పంథా మార్చుకొంటూ అక్రమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఒకసారి పట్టుబడిన వారికి ఇతర బాధ్యతలు అప్పగించి రవాణాకు కొత్త వారిని ఎంపిక చేసుకుంటున్నారు. ఆయా మార్గాల్లో ముందుగా తమ మనుషులను పంపి తనిఖీలేమీ లేవని నిర్ధారించుకున్నాకే వాహనాలను పంపుతున్నారు. కార్డుదారుల నుంచి కిలో రూ.15 నుంచి రూ.16కు బియ్యం కొనుగోలు చేసి ఒక చోటకు చేరుస్తున్నారు. అక్కడి నుంచి లారీలు, వ్యాన్లలో తరలించి కిలో రూ.22 చొప్పున విక్రయిస్తున్నారు. ఇలా ప్రతి నెలా ఇలా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతోంది.

మార్టేరు, న్యూస్‌టుడే:

● అత్తిలి మండలానికి చెందిన ఓ వ్యాపారిపై ఇటీవల పీడీఎస్‌ బియ్యం అక్రమ నిల్వ, తరలింపుపై రెండు కేసులు నమోదయ్యాయి. గతంలోనూ అతడిపై ఐదు కేసులు నమోదు కాగా అక్రమ వ్యాపారం మాత్రం ఆపలేదు. అధికారులు దాడులు చేసినప్పుడల్లా స్థావరాలు, తరలింపు మార్గాలు మార్చి దందా కొనసాగిస్తున్నారు. మార్టేరు, ఆలమూరు, ఆచంట ప్రాంతాల్లోనూ ఇలాంటి వ్యాపారులు ఉన్నారు.

టన్నుల కొద్దీ అక్రమ రవాణా

ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపడుతున్నా రేషన్‌ బియ్యం అక్రమ తరలింపునకు అడ్డుకట్ట పడటం లేదు. క్షేత్ర స్థాయిలో నిఘా కొరవడటంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పుతోంది. గ్రామాల్లో ప్రతి నెలా ఒకటో తేదీ నుంచే దళారులు ద్విచక్ర వాహనాలపై వీధుల్లో తిరుగుతూ లబ్ధిదారుల నుంచి బియ్యం కొనుగోలు చేస్తున్నారు. కొందరు కిరాణా వ్యాపారులు బియ్యం తీసుకుని ఇతర సరకులు ఇస్తున్నారు. అయినా యంత్రాంగం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది.

బియ్యం కొని ఇలా రవాణా

మొక్కుబడి కేసులతో...

విజిలెన్స్‌ అధికారులు తనిఖీ చేసినా బాధ్యులపై 6ఏ కేసులతో సరిపెడుతున్నారు. దీంతో అక్రమ రవాణాకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. మండల స్థాయి అధికారులు కొందరు దళారులతో కుమ్మక్కవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

వేయ్‌.. స్టెప్పేయ్‌

అమరావతి బాలోత్సవం ముగింపు సందర్భంగా గురువారం కేరింతలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు సందడి చేశారు. విజయవాడలో సిద్ధార్థ ఆడిటోరియంలో మూడు రోజులుగా జరుగుతున్న అమరావతి బాలోత్సవం-పిల్లల పండగ గురువారం ముగిసింది.. శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలతో బాలలు ఆకట్టుకున్నారు. అమ్మవారి వేషధారణలతో అలరించారు. పల్లె వాతావరణం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి జానపద నృత్యాలు చేశారు. ఏకపాత్రాభినయంతో ఆహూతులను కట్టిపడేశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలలకు బహుమతులు అందజేశారు. ఎన్టీఆర్‌, కృష్ణా, గుంటూరు, పల్నాడు, ఏలూరు జిల్లాల నుంచి వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. **- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ**

భలే భలే.. పుస్తకాలు వద్దంట

మూడో శనివారం విద్యార్థులకు ఆట విడుపు

న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

పుస్తకాల సంచి భారం తగ్గించి విద్యార్థులు ఉల్లాసంగా.. ఉత్సాహంగా పాఠశాలకు వెళ్లేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ప్రతి శనివారం పుస్తకాల సంఖ్య తగ్గించి కృత్యాల తయారీతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా విద్యార్థులకు ఆట విడుపుగా నెలలో మూడో శనివారం నో బ్యాగ్‌ డే అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. పాఠాల బోధనతో విద్యార్థులకు విసుగు కలగకుండా..సంచి మోతకు ఓ రోజు విరామం ఇస్తారు. ఆట విడుపులో భాగంగా పలు పాఠశాలల్లో చిన్నారులతో వివిధ కార్యక్రమాలు చేయిస్తున్నారు. మిగిలిన పాఠశాలల్లోనూ దీన్ని అమలు చేయిస్తామని డీఈవో ఇ.నారాయణ తెలిపారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయిని

ఏం చేయిస్తారంటే..

ప్రతి శనివారం పాఠ్యాంశాలకు బదులు పిల్లలతో వివిధ రకాల కృత్యాలు చేయిస్తారు. తరగతుల వారీగా పిల్లల స్థాయిని బట్టి సమకాలీన అంశాలపై క్విజ్‌, వక్తృత్వం, సదస్సుల నిర్వహణతో పాటు భాష, జీవన నైపుణ్యాలు, ఆటల పోటీలు, ఆర్ట్స్‌, క్రాఫ్ట్స్‌ తయారీపై అవగాహన కల్పిస్తారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి ప్లస్‌ 2 విద్యార్థులకు అమలు చేస్తారు. మూడో శనివారం మాత్రం బాలలు పుస్తకాల సంచి లేకుండానే వచ్చి ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ మేరకు విద్యాశాఖ పాఠశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించింది.

నిధుల వినియోగం ఇలా..

జిల్లాలోని 1,341 పాఠశాలలకు రూ.7.70 లక్షలు విడుదలయ్యాయి. ఈ నిధులతో పేపర్లు, పెయింట్లు, బ్రష్‌లు, మార్కర్లు, క్లే, క్రాఫ్ట్‌ మెటీరియల్‌, యోగా మ్యాట్‌లు, స్కిప్పింగ్‌ రోప్‌లు, పజిల్‌ బాక్సులు వంటివి కొనుగోలు చేస్తారు. ఉన్నత పాఠశాలకు రూ.1,000, ప్రాథమిక పాఠశాలకు రూ.500 చొప్పున నిధులు కేటాయించారు.

- సీహెచ్‌ చంద్రశేఖర్‌, సమగ్ర శిక్షా ఏఎంవో

ఆటల పయనంలో.. గెలుపు తీరంలో..

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:

చిన్నప్పటి నుంచి ఆటలంటే అమితమైన ఇష్టం. ఆరుగాలం కష్ట పడుతూ వ్యవసాయంతో కుటుంబాన్ని పోషిస్తున్న తల్లిదండ్రుల నేపథ్యం. నలుగురు ఆడపిల్లలను చదివించి ఉత్తమంగా తీర్చిదిద్దాలన్న వారి తాపత్రయం ఆమెలో మరింత స్ఫూర్తిని నింపింది. చదువుతోపాటు ఆటల్లోనూ ప్రతిభ చాటి ఉద్యోగ సాధనే లక్ష్యంగా కృషి చేస్తోంది మన్యానికి చెందిన **ముచ్చిక సంధ్య.**

కబడ్డీ, వాలీబాల్‌, పరుగు పందెం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తోంది. పలుమార్లు స్కూల్‌ గేమ్స్‌లో పాల్గొంది. నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్‌, కబడ్డీ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. తాజాగా కేఆర్‌పురం మైదానంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మన్యంలోని పెసా కమిటీల పరిధి గ్రామాల్లోని గిరిజన యువతకు జిల్లాస్థాయిలో నిర్వహించిన కబడ్డీ, పరుగు పందెం ఎంపిక పోటీల్లో పాల్గొని.. విశాఖలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంది. ఏలూరు జిల్లా నుంచి 10కె రన్‌, కబడ్డీలో ప్రతిభ చాటి.. 22 నుంచి జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది.

పునరావాసంలో.. వసతిగృహంలో..

'మా స్వగ్రామం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మల్లెతోట. తల్లిదండ్రులు కాంతమ్మ, రామయ్య. నేను మూడో కుమార్తెను. ముంపు పరిధిలో ఉన్న మాకు జీలుగుమిల్లి మండలంలో ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోంది. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ డిగ్రీ మొదటి సంవత్సరం వసతిగృహంలో ఉండి చదువుతున్నా. జాతీయ స్థాయికి ఎంపికవడం చాలా సంతోషంగా ఉంది' అని చెబుతోంది సంధ్య.

పల్లె వించేలా..

వీరవాసరం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల పునఃవ్యవస్థీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. విభజన నిషేధాన్ని ఎత్తివేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లాలో కొత్త పంచాయతీల ఏర్పాటుకు అవకాశం లభించింది. వచ్చే ఏడాది ఏప్రిల్‌ 2 నాటికి ప్రస్తుతమున్న పంచాయతీ పాలకవర్గాల గడువు తీరనున్న నేపథ్యంలో త్వరలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్త పంచాయతీలు ఏర్పాటు చేసి అన్నింటికీ ఒక్కసారే ఎన్నికలు నిర్వహించేలా ఆలోచన చేసింది.

జిల్లాలో 409 పంచాయతీలు:	స్పెషల్‌ గ్రేడ్‌: 18	గ్రేడ్‌ 1: 84 గ్రేడ్‌ 2:158	గ్రేడ్‌ 3: 149

ఇవీ నిబంధనలు: పంచాయతీల విభజన చేయాలంటే జనాభా, వనరులు, పంచాయతీల మధ్య దూరం, రెవెన్యూ సర్వే నంబర్ల విభజన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది. శివారు గ్రామాలను పంచాయతీలుగా విభజన చేయాలంటే 3 కిలోమీటర్ల దూరం, 3 వేల జనాభా తప్పనిసరని జిల్లా పంచాయతీ అధికారి ఎన్‌.రామ్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

మార్గదర్శకాలు ఇలా.. ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల తీర్మానం తప్పనిసరి. పాలకవర్గాలు లేని గ్రామాల్లో ప్రత్యేకాధికారులు గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానాలు ఆమోదించాలి. మండల పరిధిలోనే మార్పులకు అవకాశం. తీర్మానాలను కలెక్టర్‌, జిల్లా పంచాయతీ అధికారికి అందజేయాలి.

అదిగో లారీ.. అతిక్రమణ భారీ

పిప్పర నుంచి భీమవరం వెళ్లే రోడ్డులోని గరగపర్రు సమీపంలోని వంతెన బలహీనపడింది. ఎప్పుడు కూలుతుందో తెలియక.. ఆర్‌అండ్‌బీ అధికారులు భారీ వాహనాల రాకపోకలను నిషేధించారు. అది తెలిసేలా పిప్పర, గొల్లలకోడేరు కూడళ్లలో బారికేడ్లను ఉంచి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయినా భారీ వాహనాల రాకపోకలు సాగిస్తూనే ఉన్నాయి. రక్షణ గోడలు శిథిలమైన వంతెనపైనే ఎదురెదురుగా రెండు వాహనాలొస్తున్నాయి. ఏ మాత్రం అదుపు తప్పినా కాలువలో పడిపోవాల్సిందే. దీంతో గరగపర్రు వంతెనకు ఇరువైపులా భారీ వాహనాలు రాకుండా గడ్డర్లు ఏర్పాటు చేస్తున్నారు. **- ఈనాడు, భీమవరం**

గరగపర్రు వంతెనపై వెళ్తున్న భారీ వాహనం

గొల్లలకోడేరు కూడలిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు
ఆ పక్క నుంచే భారీ వాహనాల రాకపోకలు

భారమనుకోవద్దు.. భవితను బలిచేయొద్దు
148 పనులు.. 203 కోట్లు 6లో

రైళ్ల సేవల పొడిగింపు

ఏలూరు అర్బన్‌, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు రైళ్ల సేవలను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌ పీఆర్వో కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ నెల 29 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 వరకు ప్రతి సోమవారం సికింద్రాబాద్‌- అనకాపల్లి(07059), ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 10 వరకు ప్రతి మంగళవారం అనకాపల్లి-సికింద్రాబాద్‌(07060) రైళ్లు నడపనున్నట్లు చెప్పారు. ఈ నెల 17 నుంచి ఫిబ్రవరి 14 వరకు ప్రతి శనివారం చర్లపల్లి-అనకాపల్లి(07035), ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 15 వరకు ప్రతి ఆదివారం అనకాపల్లి-చర్లపల్లి(07036) రైళ్లు తిరుగుతాయని వారు గురువారం పేర్కొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

స్మార్ట్ ఫోన్లతో సత్వర సేవలందించాలి : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు కలెక్టర్ నాగరాణి గురువారం స్మార్ట్‌ఫోన్లను అందజేశారు. వాటిని ఉపయోగించి సత్వర సేవలందించాలని సూచించారు. డిజిటల్ సేవల కోసం వాటిని అందించామన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సమాచారం ఇతర వివరాలను ఎప్పటికప్పుడు డిజిటల్ పద్ధతిలో నమోదు చేయాలన్నారు. జిల్లాలో 1626 మంది అంగన్‌వాడీలకు, 64 మంది సూపర్‌వైజర్లకు వాటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ లక్ష్మీస్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి ఫోన్లు అందిస్తున్న నాగరాణి, నయోమిట్స్

హాకీ టోర్నీలో పశ్చిమకు మూడో స్థానం

పులివెందుల, న్యూస్‌టుడే: అండర్ -17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీల విజేతగా కడప జిల్లా జట్టు నిలిచింది. వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్లో కడప - విశాఖపట్నం జిల్లాల జట్టు తలపడగా.. కడప జిల్లా జట్టు 2-0 స్కోరుతో విజయం సాధించి విన్నర్స్‌గా నిలిచింది. విశాఖపట్నం జిల్లా జట్టు రన్నర్స్ స్థానంతో సరిపెట్టుకుంది. తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో అనంతపురం జిల్లా జట్టుపై పశ్చిమ గోదావరి జిల్లా జట్టు గెలుపొందింది. విజేతలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బహుమతులు అందజేసి మాట్లాడారు.

విజేతగా నిలిచిన జిల్లా జట్టు

నేటి నుంచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నుంచి ఈ నెల 14 వరకు అండర్ 17 బాలబాలికల అంతర జిల్లాల సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వీఎస్ఎన్. మల్లేశ్వరరావు గురువారం తెలిపారు. పోటీలకు హాజరయ్యేందుకు వచ్చిన క్రీడాకారులకు పాఠశాలల్లో వసతి, భోజన ఏర్పాట్లు చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు తెలిపారు.

చిన వేంకన్న దేవస్థానం గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
11న రాత్రి 10గంటల సమయానికి	12న	13న
ధర్మప్రచార సదనం	90	110
టి.టి.డి. సత్రం	12	16
రాణి చిన్నమ్మారావు సత్రం	30	25
కాటేజీలు	29	29
బాలాజీ	05	05

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం: **www.aptemples.ap.gov.in**

దేవుడా?

☛ శ్రీవారి కొండపై మద్యపానం
☛ నిద్ర మత్తులో భద్రతా సిబ్బంది

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి కొండపై కొందరు మద్యం తాగుతూ.. బిర్యానీ పొట్లాలు తింటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇలాంటివి జరగకుండా చూడాల్సిన భద్రతా సిబ్బంది నిద్ర మత్తులో జోగుతున్నారు. దీంతో రాత్రి సమయంలో మందు బాబులు కొండపై ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం తాగి ఖాళీ సీసాలను వదిలేస్తున్నారు.

అంత మంది ఉన్నా..: దేవస్థానంలో ఓ ప్రైవేట్ సంస్థ ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో సెక్యూరిటీ గార్డులు సుమారు 120 మంది, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు నలుగురు, సెక్యూరిటీ అధికారులు ఇద్దరు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఒక్కరు పనిచేస్తున్నారు. అలాగే సుమారు 18 మంది హోంగార్డులు ఉన్నారు. వీరంతా ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఇలా మూడు షిఫ్ట్‌లలో విధులు నిర్వహిస్తారు. ఇంత మంది భద్రతా సిబ్బంది పని చేస్తున్నప్పటికీ సాక్షాత్తు చిన వేంకన్న కొలువైన పవిత్రమైన కొండపై కొందరు మద్యం తాగుతూ.. బిర్యానీ ప్యాకెట్లు తెచ్చుకుని తింటూ అపవిత్రం చేస్తున్నా.. చర్యలు మాత్రం శూన్యం.

కొండపై మంచినీటి ట్యాంక్ వద్ద సీసాలు

ఎక్కడెక్కడ అంటే..: మందుబాబులు వాటర్ ట్యాంక్ దగ్గర, సూర్య గడియారం, 120 గదుల సత్రం వద్ద, కేశఖండనశాల వెనుక ఖాళీ ప్రదేశాల్లో మద్యం తాగుతున్నారు. శ్రీవారి క్షేత్రానికి వచ్చే మందుబాబులు కొండపైన పండ్లు అమ్ముకుంటున్న కొందరు చిరు వ్యాపారుల వద్ద మద్యం సీసాలను సరఫరా చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల కొండపై నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామానికి చెందిన ఓ మహిళ పండ్ల గంపలో సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు చేయగా.. రెండు మద్యం సీసాలు దొరికాయి. దీంతో ఆమెను పోలీసులకు అప్పగించారు. 'కొండపైకి కొంత మంది మద్యం తాగుతున్నారని తెలిసి నిఘా పెట్టాం. మద్యం తాగుతున్న ప్రదేశాలను గుర్తించాం. సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి ఇలాంటివి జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం.' అని దేవస్థానం ఈఈ భాస్కర్ తెలిపారు.

అంటుకట్టు.. అధిక దిగుబడులు పట్టు

తాడేపల్లిగూడెం వెంకటరామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయంలోని విశిష్ట రక్షిత సాగు పరిశోధన కేంద్రంలో కాయగూరల్లో అంటు మొక్కలు తయారు చేస్తున్నారు. అడవి వంగ మొక్కల కాండానికి అంటు కట్టడం ద్వారా దేశవాళీ, హైబ్రిడ్ వంగ, టమాట నారును పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. ఈ విధానం ద్వారా నేల నుంచి వచ్చే నులిపురుగు, ఎండు తెగులు బెడద తట్టుకుంటాయని, సాధారణ మొక్కలతో పోలిస్తే పంటకాలం, దిగుబడి అధికంగా ఉంటుందని ప్రధాన శాస్త్రవేత్త బి.రమేష్‌బాబు తెలిపారు. 3 అడుగులకు ఒకటి చొప్పున ఎకరానికి 3,300 మొక్కలు నాటొచ్చన్నారు. వాటిని పరిశోధన కేంద్రం ఆవరణలో ప్రయోగాత్మకంగా పెంచుతున్నారు. ఒక్కో మొక్కకు రూ.10 చొప్పున ఇప్పటి వరకూ 20 వేల వంగ, టమాట మొక్కలు రైతులకు అందించామన్నారు. వారిని చూసి మరింతమంది రైతులు సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారని.. ఆర్డర్లపై ముందుగానే అంట్లు కట్టి నిర్దేశించిన సమయానికి అందిస్తున్నామన్నారు. త్వరలో మిరప నారును తయారు చేస్తామన్నారు. **- ఈనాడు, తాడేపల్లిగూడెం**

ఆవరణలో పెంచుతున్న మొక్కలు

గుత్తులుగా కాసిన టమాట

148 పనులు.. రూ.203 కోట్లు

గ్రామీణ రహదారుల నిర్మాణానికి నిధులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. ఉమ్మడి జిల్లాలో 148 రహదారుల అభివృద్ధికి సాస్కి పథకం కింద రూ.203.73 కోట్ల నిధులకు పంచాయతీరాజ్ (గ్రామీణాభివృద్ధి) శాఖ అనుమతి మంజూరు చేసింది. ఏపీ గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు(ఏపీఆర్ఆర్ఎస్‌పీ-ప్లెయిన్) లో భాగంగా పనులను చేపట్టనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 97 పనులకు రూ. 111.01 కోట్లు మంజూరుకు అనుమతి లభించింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో మంజూరైన పనుల వివరాలు

నియోజకవర్గం	పనులు	నిధులు (రూ.కోట్లలో)
ఆచంట	09	09.46
భీమవరం	09	08.27
నరసాపురం	17	24.43
పాలకొల్లు	16	19.52
తాడేపల్లిగూడెం	15	14.29
తణుకు	08	09.59
ఉండి	20	19.98

పునరావాస కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం రామన్నగూడెం శివారున పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాస కాలనీలో అభివృద్ధి పనులకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు గురువారం శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్ల నిర్మాణానికి మార్కింగ్‌లు ఇచ్చి, డ్రెయిన్ల కోసం గోతులు తవ్వే పనులను చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా తుమ్మిలేరు పంచాయతీ కొండేపూడి, కొల్లూరు, తుమ్మిలేరు, పోచవరం, చొక్కనపల్లి గ్రామాల నిర్వాసితులకు ఈ కాలనీలో 562 గృహాలను నిర్మించారు. పాఠశాల, గుడి, చర్చి, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, పశువుల తొట్టెలు, ఆరోగ్య ఉప కేంద్ర భవనం వంటి 13 రకాల మౌలిక సదుపాయాలతో పాటూ సీసీ రహదారులు, డ్రెయిన్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం సుమారు రూ. 16 కోట్లు కేటాయించింది. ఆయా పనులను చురుగ్గా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ అంకిరెడ్డి తెలిపారు.

సీసీ రోడ్డుకు మార్కింగ్ ఇచ్చి, డ్రెయిన్ నిర్మాణానికి తవ్విన గొయ్యి

పాఠశాలల్లో స్పెల్ బి పోటీలు

నేటి నుంచి జనవరి 31 వరకు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు స్పెల్ బి క్విజ్ పోటీల నిర్వహణకు పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. భాషానైపుణ్యాల సాధనలో కీలకమైన ధారణను అంచనా వేయడానికి ఇవి ఉపయోగపడతాయి. రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్(ఆర్ఏఏ)లో భాగంగా వర్డ్ పవర్ ఛాంపియన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్న విభా-ఎల్ఎఫ్‌డబ్ల్యు, ఎస్‌సీఈఆర్టీ సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయి. జిల్లాలో పోటీల నిర్వహణకు రూ.లక్ష నిధులు మంజూరు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ✦ మండలస్థాయిలో డిసెంబరు 12న, జిల్లాస్థాయిలో 27న, జోనల్ జనవరి 22న, రాష్ట్రస్థాయి జనవరి 31న జరుగుతా యి. 2-5 తరగతులకు మండల, జిల్లా స్థాయి పోటీలు ఆన్‌లైన్, మిగిలిన పోటీలతోపాటు 6-12 తరగతులకు ఆఫ్‌లైన్ విధానంలో జరుగుతాయి. 2-5 తరగతుల పోటీలు ఎస్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో విభా-లీప్ సహకారంతో నిర్వహిస్తారు. ప్రతిస్థాయిలోనూ విజేతలకు ధ్రువపత్రాలను అందజేస్తారు.

లెవల్	తరగతులు
1	2, 3, 4, 5
2	6, 7, 8
3	9,10
4	11, 12

పెంటపాడు ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవం

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నూతన ఎంపీపీ ఎన్నిక అనంతరం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పుల్లా బాబి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఎంపీపీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎం.ప్రభాకర్ చేతుల మీదుగా వెంకటలక్ష్మి ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. అనంతరం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి రూ.20 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. కొత్తగా ఎన్నికైన ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని వివరించారు. వైకాపా ఖాతాలో ఉన్న ఎంపీపీ స్థానం ఇప్పుడు జనసేనకు దక్కిందన్నారు. భాజపా నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, పెంటపాడు తెదేపా, భాజపా మండల అధ్యక్షులు కిలర్తి వెంకట్రావు, దత్తు ప్రసాద్, నాయకులు బండారు వెంకట్రావు, పాలూరి వెంకటేశ్వరరావు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, బొలిశెట్టి రాజేష్, ఎంపీడీవో రాంప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న వెంకటలక్ష్మి

తాబేళ్ల కళేబరాల ఖననం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని పేరుపాలెంసౌత్, కేపీపాలెంసౌత్‌లలోని సముద్రతీరంలోని ఆలివ్‌రిడ్లే తాబేళ్ల కళేబరాలను అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఖననం చేశారు. ఈ నెల 10న 'తీరంలో ఆలివ్ రిడ్లే తాబేలు కళేబరం' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు తీరంలో గాలించారు. మరో నాలుగు తాబేళ్ల మృతదేహాలను గుర్తించారు. వాటి నమూనాలు సేకరించి ఖననం చేశామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కరుణాకర్ తెలిపారు.

యునాని ఆసుపత్రికి మందులొచ్చాయి

ఆకివీడు, న్యూస్‌టుడే: జిల్లాలో ఏకైక ప్రభుత్వ యునాని వైద్యశాల ఆకివీడులో ఉంది. ఏడాది నుంచి ఇక్కడ ఔషధాలు లేక రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన ఉన్నతాధికారులు తొలి విడతగా జ్వరం, జలుబు, దగ్గు, మలబద్ధకం, చర్మవ్యాధులు తదితర వ్యాధుల నిర్మూలనకు సంబంధించిన 13 రకాల ఔషధాలు పంపించారని వైద్యుడు బి.అశోక్ తెలిపారు.

టెట్‌కు 963 మంది హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 5 పరీక్షా కేంద్రాల్లో రెండో రోజు గురువారం జరిగిన టెట్‌కు 963 మంది హాజరయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. 84 మంది గైర్హాజరయ్యారు.

తాడేపల్లిగూడెంలో ఘోష్ పదసంచలన్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెంలో ఘోష్ పదసంచలన్ కార్యక్రమాన్ని ఉమ్మడి గోదావరి జిల్లాల విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత సంఘ్ సంచాలక్ సుంకవల్లి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ వేడుకకు పట్టణంలోని గోయంకా మహిళా కళాశాల వేదికగా నిలిచింది. భారతీయ విద్యా కేంద్రం, కిర్లంపూడి, కొమరగిరిపట్నం, రామచంద్రపురం, భీమవరం, తాడేపల్లిగూడెం విద్యాసంస్థలకు చెందిన 150 మంది విద్యార్థులు, 50 మంది ఆచార్యులు ఘోష్ పదసంచలన్ ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకం, విద్యాభారతి, జాతీయ విద్యా కేంద్రం పతాకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతీయ విద్యా కేంద్ర ఉపాధ్యక్షుడు మంతెన రామచంద్రరాజు, ఉభయ కళాశాలల కరస్పాండెంట్ ముత్తా రామారావు, గోయంకా కళాశాల ప్రిన్సిపల్ గణపతిరామ్, విద్యా సంస్థల సిబ్బంది, పురప్రముఖులు పాల్గొన్నారు.

వాయిద్యాలతో విద్యార్థుల ప్రదర్శన

వృద్ధురాలిపై అత్యాచార యత్నం

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెం బీచ్‌లో ఒక వ్యక్తి వృద్ధురాలిపై అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటనపై గురువారం కేసు నమోదు చేశామని ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. మండలంలో ఓ గ్రామానికి చెందిన 60 ఏళ్ల వృద్ధురాలు బీచ్‌లో ఒంటరిగా కూర్చొని కొబ్బరి ఈనెలు తీసుకుంటుండగా.. రామన్నపాలెం పంచాయతీ జెట్టిపాలేనికి చెందిన గుత్తుల పెద్దిరాజు మద్యం మత్తులో ఆమెపై దాడి చేసి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆమె బిగ్గరగా కేకలు వేయడంతో దూరంగా ఉన్న ప్రజలు అక్కడకు చేరుకుని పెద్దిరాజుకు దేహశుద్ధి చేశారు. బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. చికిత్స నిమిత్తం ఆమెను నరసాపురం ప్రాంతీయాసుపత్రికి తరలించామన్నారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతి

యలమంచిలి, న్యూస్‌టుడే: రెండు రోజుల కిందట గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైందని పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. యలమంచిలి మండలం వైవీలంకకు చెందిన మందా ఏసురాజు(41), అతని స్నేహితుడు పాలపర్తి సుధాకర్‌తో కలిసి ఈ నెల 9న చించినాడ గోదావరి రేవులో స్నానానికి వెళ్లారు. ఏసురాజు ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతయ్యారు. అప్పటి నుంచి అతని ఆచూకీ కోసం గోదావరిలో వెతుకుతుండగా.. గురువారం చించినాడ వశిష్ఠ గోదావరిపై నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన సమీపంలో అతని మృతదేహాన్ని గుర్తించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్షలు నిర్వహించి బంధువులకు అప్పగించారు. దీనిపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె.గురయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయాల్లో చోరీలు.. నిందితుల అరెస్టు

రూ.27.50 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

మైలవరం, న్యూస్‌టుడే: ఊరి చివర, నిర్మానుష్య ప్రాంతాల్లోని ఆలయాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు పట్టుకుని పెద్ద మొత్తంలో ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఎన్టీఆర్ జిల్లా మైలవరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజయవాడ రూరల్ డీసీపీ పి.లక్ష్మణరావు, ఏసీపీ వై.ప్రసాదరావు, సీఐ చంద్రశేఖర్‌తో కలిసి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలానికి చెందిన ఆరముళ్ల పురుషోత్తం పదేళ్లుగా నూజివీడు మండలం సిద్ధార్థనగర్‌లో పొట్లూరి పద్మ అనే మహిళతో కలిసి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆమెతో పాటు మైలవరం మండలం వెల్వడానికి చెందిన ఏకుల రవికుమార్, ఏకసిరి అభిలాష్, చిట్టెమ్మలతో బృందంగా ఏర్పడి కొంత కాలంగా దేవాలయాల్లో ఆభరణాలే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్నారు. తెలంగాణలోనూ పలు నేరాలకు పాల్పడిన పురుషోత్తం, ఆంధ్రప్రదేశ్‌లోని మైలవరం నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ చోరీలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో గురువారం మైలవరం ప్రభుత్వాసుపత్రి వద్ద గస్తీలో ఉన్న పోలీసులకు తారసపడిన ముఠాను విచారించగా పలు నేరాలను అంగీకరించినట్లు డీసీపీ వివరించారు. వారి వద్ద నుంచి రూ.16,84,050 విలువైన 11.227 కిలోల వెండి ఆభరణాలు, రూ.10.66 లక్షల విలువైన 106.6 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ద్వారకాతిరుమల, తడికలపూడి, విజయవాడ టూ టౌన్, ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 10 కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసినట్లు వెల్లడించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ ప్రసాదరావు

పాఠాలే కాదు.. కాసేపు క్రీడలు

వారంతా ఉపాధ్యాయులు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే గురువులు. వారంతా మైదానంలో అడుగెట్టారు. క్రీడల్లో పాల్గొని రోజంతా ఉల్లాసంగా గడిపారు. నగరంలో విద్యాశాఖ ఆధ్వర్యాన ఏలూరు డివిజన్ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను డీవైఈవో రవీంద్రభారతి ప్రారంభించారు. . స్థానిక అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానంలో ఉపాధ్యాయులకు క్రికెట్, అశోక్ నగర్ కేపీడీటీ పాఠశాలలో ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. 11 మండలాల నుంచి సుమారు 450 మంది గురువులు తరలివచ్చారు. జాతీయ క్రీడాకారులకు ఏమాత్రం తగ్గకుండా హోరాహోరీగా తలపడ్డారు **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

13న సెలవు దినంగా ప్రకటించండి: ఫ్యాప్టో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ యాజమాన్య పాఠశాలల్లో విద్యా క్యాలెండర్ ప్రకారం 220 పని దినాలు పూర్తయినందున.. ఈ నెల 13న రెండో శనివారం సెలవు దినంగా ప్రకటించాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. స్థానిక డీఈవో కార్యాలయంలో ఎమ్మెల్సీ గోపిమూర్తి, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. 220 పని దినాలు పూర్తికాని పాఠశాలలు విద్యా క్యాలెండర్ ప్రకారం 13న పని దినంగా కొనసాగించుకునేలా ఆదేశాలివ్వాలన్నారు. మిగతా బడులకు సెలవు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డీఈవో వెంకట లక్ష్మమ్మకు వినతి పత్రం అందజేశారు. ఫ్యాప్టో నాయకులు జి.మోహన్, ఎం.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

లింక్ క్లిక్ చేస్తే రూ.1.70 లక్షలు లాగేశారని ఫిర్యాదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండోపట్టణ పోలీసుస్టేషన్ ప్రాంతం శివరావుపేటకు చెందిన వృద్ధుడి బ్యాంకు ఖాతా నుంచి గుర్తుతెలియని వ్యక్తులు నగదు లాగేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు..డి.భక్తశ్రీరామతులసీదాస్‌కు యండగండిలోని ఓ బ్యాంకులో ఖాతా ఉంది. ఈ ఏడాది సెప్టెంబరు 7న చరవాణికి లింక్ వచ్చింది, దాన్ని క్లిక్ చేయడంతో వరుసగా 5 సార్లు ఆయన ఖాతా నుంచి రూ.1.70 లక్షలను లాగేసినట్లు గుర్తించి అప్పట్లోనే సైబర్ క్రైమ్ నంబరు 1930కి సమాచారం ఇవ్వడంతో పోగొట్టుకున్న మొత్తంలో రూ.90 వేలు బ్యాంకు ఖాతాలో నిలుపుదల చేశారు. గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ జి.కాళీచరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపట్నుంచి శిక్షణ తరగతులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం వేదికగా శని, ఆదివారాల్లో పీడీఎస్‌యూ జిల్లా విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు కె.నాని, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.సునీల్ కుమార్ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559.

PLOT FOR SALE

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ॥ 21500/- Hyma Prasad ✆9959645468

JOBS

SIMPLE & SMART work using Mobile. Work from any where. 1st Importance Marketing Experience. Best Salary, Spl. Incentives. ✆ 99129 55558.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల మందుల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, కైకలూరు,అమలాపురం,ఆకివీడు,గణపవరం హెడ్‌క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం&అలవెన్సులు కలవు. 2వీలర్ తప్పనిసరి. సంప్ర॥ అల్ట్రాటెక్ మినరల్స్, గుంటూరు. మెయిల్: ultratechminerals@gmail.com. Ph: 95733 08158. గమనిక: ఆక్వా రంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్ర.

శృతి హోంకేర్ HYD నందు వృద్ధులు/పేషెంట్స్ చూసుకునేందుకు వర్కర్స్/ఏజెంట్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 20K to 25K. ✆ 8106172211

MARKETING/ SALES

విజయవాడ- ఏలూరు హైవేఫేసింగ్, అమరావతి ORR Exitకి సమీపంలో అప్రూవుడ్ లేఅవుట్ వెంచర్‌కు ఉత్సాహవంతులైన మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. సంప్ర. ✆ 99125 12356.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. **6.55** పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

భారమనుకోవద్దు.. భవితను బలి చేయొద్దు!

'బాల్య వివాహ ముక్తి భారత్'కు శ్రీకారం

పాలకొల్లు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టే దిశగా ఎన్ని యత్నాలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఫలితాలు అంతంతమాత్రంగా ఉండటంతో కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. 'బాల్య వివాహ ముక్తి భారత్' పేరిట 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందింది అమల్లోకి తెచ్చింది. ఈ నెల 1 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం 2026 మార్చి 8వ తేదీ వరకు కొనసాగనుంది. దీనిలో భాగంగా స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెండు విడతల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

☛ ఆర్థిక, సామాజిక అసమానతల కారణంగా కొందరు తల్లిదండ్రులు ఇప్పటికీ ఆడ బిడ్డలను భారంగా భావిస్తూ.. చిన్న వయసులోనే వారికి వివాహం చేసి.. ఆ తరువాత ఇబ్బందుల పాలవుతున్నారు. గత ఏడాది కాలంలో జిల్లా వ్యాప్తంగా 30కు పైగా బాల్య వివాహాలను ఐసీడీఎస్ అధికారులు అడ్డుకున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

తొలి విడతలో.. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది వెళ్లి అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నారు. అవకాశం ఉంటే తల్లిదండ్రులను కూడా పిలిచి బాల్య వివాహాలతో తలెత్తే నష్టాలను వారికి వివరిస్తున్నారు. విద్యార్థులతో చైతన్య ర్యాలీలు, మానవహారాలు నిర్వహించడంతో పాటు బాలికలకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాలల నోటీసు బోర్డుల్లో దీనికి సంబంధించిన ప్రచార చిత్రాలు, ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నంబర్లను ఉంచుతున్నారు.

మలి దశలో.. కల్యాణ మండపాలు, చర్చిలు, మసీదులు, ఆలయాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తారు. పాస్టర్లు, ఇమామ్‌లు, పురోహితులను కూడా దీనిలో భాగస్వాములను చేయనున్నారు. వారికి అవగాహన కల్పించి సహకారం కోరడం ద్వారా బాల్య వివాహాల నివారణకు కట్టుదిట్టంగా కృషి చేయాలని భావిస్తున్నారు. నేరం జరిగిన సందర్భాల్లో అవసరమైతే వారిని కూడా బాధ్యులను చేసేలా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తారు. షెడ్యూలు ప్రకారం ప్రచార, అవగాహన కార్యక్రమాలు అమలవుతున్నాయని.. అవసరమైతే పోలీసు, సచివాలయ సిబ్బంది సహకారం కూడా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు అధికారిణి ఉమ పేర్కొన్నారు.

ఆహార భద్రత నిబంధనలు పాటించనివారిపై చర్యలు

జుబ్లీరోడ్డు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఆహార భద్రత అధికారి ఎ.సుందర రామిరెడ్డి హెచ్చరించారు. తాడేపల్లిగూడెం పట్టణంలో పురపాలక కమిషనర్‌తో కలిసి పట్టణంలోని మాయాబజార్ రెస్టారెంట్, రమేష్ మిక్స్‌డ్ బిర్యానీ సెంటర్లలో గురువారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మాయాబజార్ రెస్టారెంట్లో నిల్వ ఉంచిన మాంసం, అధిక మోతాదులో కట్ చేసిన ఉల్లిపాయలు, వంటగది, ఆహార సరఫరా సిబ్బంది నిబంధనలు పాటించకుండా ఉండటం గుర్తించి నోటీసులు జారీ చేశారు. పాలిథిన్ సంచులు వాడుతున్నట్టు గుర్తించి కమిషనర్ రూ.10 వేలు జరిమానా విధించారు. రమేష్ మిక్స్‌డ్ బిర్యానీ సెంటర్లో ప్రమాదకర రసాయనాలు, రంగులు అధిక మొత్తంలో ఉన్నట్లు గుర్తించారు. ఆహార పదార్థాల నమూనాలు సేకరించి హైదరాబాద్‌లోని ఆహార పరీక్ష కేంద్రాలకు పంపామని తెలిపారు.

వంటశాలలో తనిఖీలు నిర్వహిస్తున్న ఆహార భద్రత ఇన్‌స్పెక్టర్ సుందరరామిరెడ్డి

ఉద్యోగోన్నతుల కల్పనకు వినతి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్వో)కు ఉద్యోగోన్నతులు కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడను గురువారం వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. రవీంద్రరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న గ్రేడ్-1 వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

భీమవరం
• భీమవరం • ఉండి

ఐక్యతతో పోరాడాలి

కార్మికులతో మాట్లాడుతున్న గోపాలన్

ఆకివీడు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేసేవరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరూ ఐక్యతతో పోరాడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జేఎన్‌వీ గోపాలన్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన స్థానిక జవహర్‌పేట రైస్‌మిల్లు కూడలి వద్ద నిర్వహించిన కార్మికుల సమావేశంలో మాట్లాడారు. కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, బొర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం నియోజకవర్గంలో 28వ విడతలో భాగంగా 32 మందికి రూ.19.23 లక్షల విలువైన చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు 427 మందికి రూ.3.66 కోట్లు అందజేశామన్నారు. వైద్యపరంగా ఆర్థికంగా ఈ నిధులు ఉపయోగపడుతున్నాయని పలువురు లబ్ధిదారులు తెలిపారు.

ఉపసర్పంచి ఎన్నిక

కాళ్ల(భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ఎల్విన్‌పేట ఉప సర్పంచిగా ఏలేటి ఆశ ఎన్నికయ్యారు. పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో తెదేపా బలపరిచిన 3వ వార్డు సభ్యురాలు ఆశ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి, డిప్యూటీ ఎంపీడీవో సీహెచ్‌ఎస్ వెంకటరెడ్డి తెలిపారు.

కాలనీ ఉంది.. వసతులెక్కడ?

అధ్వానంగా ప్రధాన రహదారి

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు కోడిగట్టు కాలువ సమీపంలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీలో మౌలిక వసతులు మృగ్యంగా మారడంతో కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. సుమారు నాలుగేళ్ల కిందట ఇక్కడ 235 మందికి స్థలాలు పంపిణీ చేయగా 204 మందికి ఇళ్లు మంజూరు చేశారు. ప్రస్తుతం సుమారు 100 కుటుంబాలు నిర్మాణాలను పూర్తిచేసుకుని జీవిస్తున్నారు. కాలనీకి చేరే ప్రధాన రహదారితో పాటు అంతర్గత రహదారుల నిర్మాణాన్ని పూర్తిచేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. కాలనీకి చేరే ప్రధాన రహదారి కాలువ గట్టు మీదుగా ఏర్పాటు చేయడంతో వాహనాల తాకిడికి తరచూ కాలువ ఇరువైపులా కుంగిపోయి అధ్వానంగా తయారైంది.

మట్టి దారులే దిక్కు

అప్పట్లో కాలనీలో గ్రావెల్‌తో వేసిన అంతర్గత రహదారులు వర్షాల తాకిడికి ఆనవాళ్లులేకుండా కొట్టుకుపోయాయి. పలు వీధుల్లో కనీసం గ్రావెల్ కూడా వేయకపోవడంతో నేటికీ మట్టి రహదారులే దిక్కయ్యాయి. తాగునీరు, డ్రైనేజీ వంటి సౌకర్యాలు కూడా కరవయ్యాయి. కాలనీలో రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్లు మండల గృహనిర్మాణశాఖ ఏఈ నరసింహారావు తెలిపారు.

లక్షలు పోశారు.. ఇలా వదిలారు

పనులు పూర్తి కాకుండానే నిర్మాణాలు శిథిలం

వీరవాసరం, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు తాము ప్రాధాన్యం కల్పించే వ్యవస్థలకే నిధులు ఖర్చుచేయడంతో గత ప్రభుత్వాల హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు అలానే మిగిలిపోతున్నాయి. దీంతో రూ.లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. భవనాలు మొండిగోడలతో శిథిలావస్థకు చేరుతున్నాయి. వీరవాసరం మండలంలోని పలు గ్రామాల్లో ఇలా నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన భవనాలు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి సాక్ష్యంగా దర్శనమిస్తున్నాయి.

● వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో తెదేపా ప్రభుత్వ హయాంలో క్రీడా వికాస కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం ఈ కేంద్రానికి నిధులు నిలిపివేయడంతో పునాదుల దశలో ఉన్న భవనం అయిదేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ఇదే ప్రాంగణంలో మండల వనరుల కేంద్రం నిర్మాణ పనులు పదిహేనేళ్లుగా నిలిచిపోయాయి.

వీరవాసరంలో పదిహేనేళ్లుగా నిలిచిపోయిన మండల వనరుల కేంద్రం పనులు

వీరవల్లిపాలెంలో గత ప్రభుత్వ హయాంలో డ్వాక్రా సంఘాల మహిళల కోసం గ్రామ సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. ఇంకా సుమారు రూ.4 లక్షలు ఖర్చు చేస్తే వినియోగానికి వస్తుంది. ఈ గ్రామంలో అంగన్‌వాడీ భవనం లేకపోవడంతో అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న ఆ భవనాన్ని అంగన్‌వాడీ కేంద్రానికైనా కేటాయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

చాలా ఉన్నాయి.. వీరవాసరం, కొణితివాడ, వీరవల్లిపాలెం, మత్స్యపురి తదితర గ్రామాల్లో స్త్రీశక్తి భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, క్రీడా వికాస కేంద్రాలు, మండల వనరుల కేంద్ర, పాలశీతలీకరణ కేంద్రాలు, లేసు భవనాలు ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యలో భవనాలు నిర్మాణం పూర్తికాక, ఏటా వినియోగానికి నోచుకోక నిరుపయోగంగా మారాయి. రూ.లక్షలు ఖర్చు చేసి కొత్తవి నిర్మించేకంటే గతంలో నిర్మాణంలో ఉన్న భవనాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తే ప్రజాధనం వృథా కాదని పలువురు పేర్కొంటున్నారు. మండల వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న భవనాల విషయమై వచ్చే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వైజయంతి తెలిపారు. వీరవాసరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల వనరుల కేంద్రం పూర్తి చేయడానికి ఎంపీపీ దుర్గాభవాని నిధులు కేటాయించారని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఉండి, న్యూస్‌టుడే: ? ఆరేడు నుంచి కలిగొట్ల వెళ్లే పంట కాలువలో తూడు, గుర్రపుడెక్క ఇతర వ్యర్థాలు పేరుకుపోయి సాగునీటి పారుదల వ్యవస్థకు తీవ్ర అడ్డంకులు కలిగిస్తున్నాయి. - కె.వెంకట్రావు, ఆరేడు.

✔ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. - ప్రసాదరాజు, ఏఈ, జలవనరులశాఖ, యండగండి

స్మార్ట్ ఫోన్ల పంపిణీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో డిజిటల్ సేవలు చేరువ చేసేందుకు స్మార్ట్ ఫోన్లను కూటమి ప్రభుత్వం అందిస్తోందని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరంలోని ఆయన కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో 192 మందికి స్మార్ట్ ఫోన్లు అందించారు. సీడీపీవో లక్ష్మీకాంతం, టి.అనిల్‌కుమారి, విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి

ఉండి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాదిరాజు రంగరాజు తెలిపారు. ఉండి ఉన్నత పాఠశాలలో దాతలు లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు ద్వారంపూడి నారాయణరెడ్డి, మాజీ అధ్యక్షుడు సత్తి బ్రహ్మారెడ్డి ఆర్థిక సహకారంతో గురువారం మొక్కలు నాటారు.

తెలుగు భాషను విస్మరించొద్దు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: తరాలు మారినా తెలుగు భాష గొప్పతనం తరగదని కవి బాలత్రిపుర వెంకటరమణ అన్నారు. నరసాపురం పట్టణం వైఎన్ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో పొన్నపల్లి శ్రీరామారావు సభా సంచాలకులుగా గురువారం తెలుగు వెలుగు కార్యక్రమం నిర్వహించారు. గురుసహస్రావధాని కడిమిళ్ల వరప్రసాద్, కవి వెంకటరమణ మాట్లాడుతూ పద్యం గొప్పతనం, తెలుగు మహాకావ్యాల గురించి విద్యార్థులకు వివరించారు.

పనులు వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివిధ శాఖల సంబంధించి జరుగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి పనులపై గురువారం ఆమె సమీక్షించారు. జలజీవన్‌మిషన్ ప్రాజెక్టు కింద చేపట్టనున్న పైపులైను నిర్మాణ పనులను అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ప్రారంభించాలన్నారు. ★ భావి తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు-2025 గోడపత్రాన్ని ఎస్పీ నయీంఅస్మీతో కలిసి ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబరు 14 నుంచి 20 వరకు నిర్వహించే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ★ డిసెంబరు 21న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ఆసుపత్రుల వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలన్నారు. ★ అవసరమైన వారికి రక్తం అందించడం కనీస బాధ్యతని కలెక్టర్ అన్నారు. రక్తసేకరణ కోసం నిర్వహించే శిబిరాల్లో అందరూ పాల్గొనాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఉచిత వైద్య శిబిరం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడలో బైట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రిన్సిపల్ కొప్పర్తి సురేశ్ ప్రారంభించారు. విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొని సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు

భయపెట్టే చెరువు

రాయకుదురు తాగునీటి చెరువులో చిన్నారులు ఇలా

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: రాయకుదురులో వినియోగంలో లేని తాగునీటి చెరువులో గుర్రపుడెక్క ఇతర వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో చెరువులో లోతు ఎంత ఉందో తెలియని పరిస్థితి. తరచూ కొందరు చిన్నారులు ఇలా చెరువులో తామర కాయలు ఏరుకునేందుకు వెళ్తూ సాహసం చేస్తున్నారు. అనుకోని ప్రమాదం జరిగితే మూల్యం తప్పదు. చెరువు, కాలువల్లో స్నానాలకు వెళ్లిన చిన్నారులు ఎందరో మృత్యువాత పడిన ఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రాళ్ల దారి.. అవస్థగా మారి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణంలోని బీఎస్ ఆర్‌కే అపార్టుమెంటు ప్రాంతంలో రహదారి పూర్తిగా శిథిలమైంది. రాళ్లు లేచి నడవడానికి కష్టంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో మోకాలిలోతున నీరు నిలిచి ఉండేదని, ఇప్పుడు మరింత అధ్వానంగా తయారైందన్నారు. ఇలాంటి దారుల్లో ప్రయాణం సాగిస్తుంటే వాహనాలు పాడైపోతున్నాయన్నారు. ఈ విషయాన్ని డీఈ వై.శ్రీను దృష్టికి తీసుకెళ్లగా.. రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, ఈలోగా తాత్కాలిక మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

డంపింగ్‌యార్డు కాదిది.. పంటకాలువే!

భీమవరం-ఉండిరోడ్డులోని పంటకాలువల్లో పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో శివారు ప్రాంతాల ఆయకట్టు రైతులకు నీరు చేరడంలో అవరోధాలు ఏర్పడుతున్నాయి. చుట్టుపక్కల ప్రాంతాలవారంతా వ్యర్థాలను తెచ్చి పంటకాలువల్లోనే వేస్తుండడంతో ఈ దుస్థితి ఏర్పడింది. అధికారులు పరిశీలించి కాలువలో వ్యర్థాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, భీమవరం.

చకచకా పనులు!

భీమవరం-ఉండిరోడ్డులో రైల్వేస్టేషన్ సమీపంలోని రహదారికి ఇరువైపులా కాలువ నిర్మాణపనులు జోరుగా సాగుతున్నాయి. వానాకాలంలో ఈ రోడ్డులో కాలువలు నిండిపోయి రహదారి చెరువును తలపించేది. పాత కాలువలను పొక్లెయిన్‌తో తొలగించి ఆ స్థానంలో వెడల్పాటి కొత్త కాలువలను నిర్మించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. -ఈనాడు, భీమవరం

ఆదిలోనే అటకెక్కించారు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాత వస్తువులు సేకరణకు భీమవరం పురపాలక సంఘం రెడ్యూస్, రీయూజ్(పునర్వినియోగం), రీసైకిల్(పునరుత్పాదన)పేరుతో కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిని నిరుపయోగంగా వదిలేశారు. ఇందుకు ప్రత్యేకంగా గదులు కేటాయించారు, రంగులు వేయించారు. ఇందుకు రూ.లక్షలు ఖర్చులు చూపారు. ఆదిలోనే వదిలేసి వాడేసినవి కాలువల్లో విసిరికొట్టేట్టు చేశారు

ఎక్కడెక్కడ అంటే!

పాత బస్టాండ్ ఆవరణలో, సుంకర పద్దయ్య వీధిలోని శానిటరీ కార్యాలయంలో, వీరమ్మపార్కు ఎదురుగా ఉన్న శానిటరీ కార్యాలయ ఆవరణలో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో కొన్ని చోట్ల గదులను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్నారు. మరికొన్నింటిని ముగ్గు, బ్లీచింగ్ నిల్వ గదులుగా మార్చారు.

మళ్లీ.. అప్పుడే గుర్తొచ్చేది

పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత కొన్నేళ్ల కిందట వాటిని ఏర్పాటు చేశారు. ఉపయోగించిన వస్తువులను కాలువల్లోకి వేస్తుంటారు. అవి మురుగు ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. పంటకాలువల్లోకి వేయడంతో తాగునీరు కలుషితమవుతుంది. పాత దుస్తులు, ప్లాస్టిక్ వ్యర్థాలు, శీతల పానీయాల సీసాలు, పిల్లలకు కొనుగోలు చేసిన ప్లాస్టిక్ బొమ్మలు ఈ కేంద్రాల్లో అప్పగించొచ్చు.

భీమవరంలో గతంలో ఏర్పాటు చేసి వదిలేసిన ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రం

అవగాహన లోపం.. ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలకు సరైన ప్రచారం లేదు. ఇవి ఎక్కడ ఉన్నాయో కూడా ప్రజలకు తెలియదు. ఇళ్లలో వినియోగించిన వస్తువులు, దుస్తులు, బ్యాగులు ఏవైనా ఇక్కడ సేకరిస్తారు. ప్రస్తుతం ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టామని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. ప్లాస్టిక్ సేకరించే కేంద్రాలతో పాటు ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు.

ఇకపై స్వచ్ఛమైన తాగునీరు

కొత్తగా ఏర్పాటు చేసిన మైక్రోఫిల్టర్

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు ప్రజలకు ఇక నుంచి శుద్ధిచేసిన తాగునీరు అందనుంది. ఇప్పటి వరకు అలం ఫిల్టర్ ద్వారా మంచినీరు అందిస్తున్నారు. దీంతో పూర్తిస్థాయిలో శుద్ధికాకపోవడంతో పలుమార్లు నలకలతో, మురుగుగా కుళాయి ద్వారా నీరు వస్తుందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలోనూ ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పంచాయతీ నిధులు సుమారు రూ.20 లక్షలతో రెండు మైక్రోఫిల్టర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న 0.50 ఎంఎల్‌డీ మైక్రోఫిల్టర్ ఏర్పాటు పనులు చివరి దశకు చేరుకున్నాయి.

గర్భకోశ వ్యాధులపై అప్రమత్తత అవసరం

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: పాడి పశువుల్లో గర్భకోశ వ్యాధులు రాకుండా రైతులు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయిస్తుండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆర్.కోటిలింగరాజు అన్నారు. కొణితివాడ పశువైద్యశాలలో గురువారం పాడి పశువుల్లో గర్భకోశ వ్యాధుల వైద్య శిబిరం, లేగ దూడలకు అందాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డీడీ జాఫర్ హుస్సేన్, ఏడీ సుధీర్‌బాబు, మండల పశువైద్యాధికారి జి.వరలక్ష్మి, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ యరకరాజు హరిహరరాజు, రైతులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
కాళ్లకూరు గ్రామం, కాళ్ల మండలం, ప.గో.జిల్లా, 08816-245341, Cell: 89852 44445

కొటేషన్ ప్రకటన

ఆర్.సి.సంఖ్య: 39/2025 తేది: 10-12-2025

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కాళ్లకూరు వార్కి. ఈ క్రింది తెల్పిన ఐటమ్స్‌నకు కొటేషన్ ద్వారా కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	టెండరు స్వభావం	కాలపరిమితి	కొటేషన్ దాఖలు చేయుటకు ఆఖరు తేదీ సమయం	కొటేషన్ తెరచు తేదీ/సమయం
1	ముక్కోటి ఏకాదశి సందర్భముగా Q లైన్స్ వేయుటకు అవసరమైన సర్వే బాదులు, గెడలు సప్లయి చేయుట	కొటేషన్	ది. 28-12-2025 నుండి 3 రోజులు	18-12-2025 ఉదయం 10.00 గం.ల వరకు	18-12-2025 ఉదయం 10.30 గం.లకు
2	ముక్కోటి ఏకాదశి సందర్భముగా దేవాలయము ఆవరణలో పార్కింగ్ స్థలము నందు పెండాల్స్ వేయుట	కొటేషన్	ది. 28-12-2025 నుండి 3 రోజులు	18-12-2025 ఉదయం 10.00 గం.ల వరకు	18-12-2025 ఉదయం 10.30 గం.లకు
3	ముక్కోటి ఏకాదశి సందర్భముగా దేవాలయము ఆవరణలో ఉత్తర ద్వారము నందు విద్యుత్ అలంకరణ చేయుట	కొటేషన్	ది. 30-12-2025 నుండి 3 రోజులు	18-12-2025 ఉదయం 10.00 గం.ల వరకు	18-12-2025 ఉదయం 10.30 గం.లకు
4	ముక్కోటి ఏకాదశి సందర్భముగా Q లైన్స్ వేయుటకు, తీయుటకు వగైరా పనులు చేయుటకు	కొటేషన్	ది. 30-12-2025 నుండి 3 రోజులు	18-12-2025 ఉదయం 10.00 గం.ల వరకు	18-12-2025 ఉదయం 10.30 గం.లకు

ఇతర వివరములకు దేవాలయ కార్యాలయం పని వేళల యందు సంప్రదించగలరు.
కాళ్లకూరు, ది. 10-12-2025 ఛైర్మన్ సం/- కార్యనిర్వహణాధికారి

గొల్లవానితిప్పలో మెగా వైద్య శిబిరం

రోగులకు మందులు పంపిణీ చేస్తున్న పాండురంగరాజు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని డీఎన్నార్ కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండు రంగరాజు అన్నారు. ఆ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-ఆశ్రమం ఆస్పత్రి(ఏలూరు) సంయుక్త ఆధ్వర్యంలో గొల్లవానితిప్పలో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు మందులు పంపిణీ చేసి మాట్లాడారు. మొత్తం 500 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ప్రవీణ్, వైద్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధ్రువపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

ప్రతి రక్తదాత.. ప్రాణదాత

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రతి రక్తదాత ప్రాణదాతతో సమానమని వక్తలు కొనియాడారు. ఏపీనిట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, లయన్స్ క్లబ్ తాడేపల్లిగూడెం సంయుక్తాధ్వర్యంలో నిట్ ప్రాంగణంలోని రవీంద్రభారతి ఆడిటోరియంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీనిట్ డీన్(రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ) రవికిరణ్ శాస్త్రి, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ వి.సందీప్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి విద్యార్థులు రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఆచార్యులు కృష్ణమూర్తి, రాజేశ్వరరెడ్డి, సంతోష్‌కుమార్ రక్తదానం చేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఏలూరు, తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రులకు చెందిన వైద్యులు రమ్యశృతి, సోనియామోహన్ రక్తాన్ని సేకరించారు. అసోసియేట్ డీన్ రాజేశ్వరరెడ్డి, సమన్వయకర్తగా వ్యవహరించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు సుబ్రహ్మణ్యం, శివసాయి కృష్ణ, ఆదిత్య లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు దాతల సహకారం

వాంద్రంలో ఆరోగ్య ఉపకేంద్ర భవనం

వాంద్రం (ఉండి), న్యూస్‌టుడే: గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు దాతలు ముందుకొస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ దశలో నిలిచిన ప్రభుత్వ సంస్థల భవనాల పనులు పూర్తి చేసేందుకు సహకారాన్ని అందిస్తున్నారు. కేవలం మూడు నెలల వ్యవధిలోనే సుమారు రూ.27 లక్షల వ్యయంతో ఈ పనులు ప్రారంభమయ్యాయి. పీ-4లో భాగంగా ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సూచనలతో గ్రామంలో వివిధ నిర్మాణాలకు ప్రధాన దాతగా ముందుకొచ్చానని సర్పంచి దాసరి వెంకటకృష్ణ తెలిపారు. పునాదుల్లో నిలిచిన గ్రామ ఆరోగ్య భవనాన్ని పూర్తి చేసేందుకు రూ.12 లక్షలు ఖర్చు చేశామని చెప్పారు. గ్రామంలో హిందూ శ్మశాన వాటిక వద్ద షెడ్డు నిర్మాణానికి రూ.3 లక్షలు, గ్రామ సమాఖ్య భవనానికి తుది మెరుగులు దిద్దే పనులకు రూ.2 లక్షలు ఖర్చు చేసి తాను అభివృద్ధి పనులు చేయిస్తున్నానన్నారు.

కొండ మార్గం కాదు క్రొవ్విడి రహదారే

ఆకివీడు, నిడమర్రు, న్యూస్‌టుడే: నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామ పరిధిలోని ప్రధాన రహదారిలో సుమారు రెండు నెలల క్రితం పలు చోట్ల కుంగిపోయి, భారీగా గోతులు ఏర్పడ్డాయి. సమస్య పరిష్కరించే దిశగా ఆ ప్రాంతాల్లో పెద్దసైజు రాళ్లను లారీల్లో తీసుకొచ్చి దిగుమతి చేశారు. ప్రస్తుతం రాళ్లు కొండ మార్గాల్లో ఉన్నట్లు ఎత్తుగా ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చదనం పెంచుదాం


నాటేందుకు సిద్ధంగా ఉంచిన మొక్కల వద్ద విద్యార్థులు

చినఅమిరం(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ సేవా శిబిరాన్ని గురువారం చినఅమిరం గ్రామంలో నిర్వహించారు. స్థానికంగా పలు చోట్ల మొక్కలు నాటారు. పచ్చదనం పెంపుతో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కృష్ణ చైతన్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

తలుపులు, కిటికీలు లేకుండా ఎలా..

రాయకుదురు(వీరవాసరం), న్యూస్‌టుడే: రాయకుదురు పశువైద్య కేంద్రం శిథిలావస్థకు చేరింది. మూడు దశాబ్దాల క్రితం స్థానిక రైతుల ఆర్థిక సాయంతో దీనిని నిర్మించారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరి స్లాబు నుంచి వర్షపునీరు కారుతుండటంతో విలువైన ఔషధాలు, దస్త్రాలు తడిచిపోతున్నాయని సిబ్బంది వాపోతున్నారు. మరోవైపు తలుపులు, కిటికీలు లేకపోవడంతో భద్రత ఉండటంలేదని సిబ్బంది వాపోతున్నారు. ఇన్‌ఛార్జి మండల పశువైద్యాధికారిని జి.వరలక్ష్మి మాట్లాడుతూ భవన పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

రోడ్లు ఉండవు... దీపాలు వెలగవు

5వ వార్డు నివేదన

సాయినగర్‌లో మట్టి రహదారితో ఇబ్బందులు

ఆకివీడు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలోని ఐదో వార్డు పరిధిలో ప్రజలు పలు సమస్యలతో అవస్థలు పడుతున్నారు. స్వచ్ఛమైన తాగునీరు పూర్తిస్థాయిలో సరఫరా కావడం లేదు. ఈ వార్డుతో పాటు మరి కొన్ని వార్డు ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేందుకు వినియోగించే భుజబలరాయుడు మంచినీటి చెరువు ఈ వార్డు పరిధిలో ఉంది. అయితే ఈ చెరువు చుట్టూ రక్షణగా కనీసం ఇనుప కంచె ఏర్పాటు చేయాల్సి ఉంది. చెరువు, గట్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. వీటితో పాటు రహదారులు, డ్రెయినేజీ, వీధి దీపాలు, మురుగు నిర్వహణ, సీసీ రోడ్ల నిర్మాణం తదితర సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. వార్డుల్లోని నివాసిత ప్రాంతాలను పరిశీలించి అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణమోహన్ చెప్పారు.

జనాభా: 2,800
ప్రధాన ప్రాంతాలు: సాయినగర్, రెల్లిస్సుకాలనీ, సంతమార్కెట్, భుజబలరాయుడు చెరువు ప్రాంతం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టౌన్ హాల్ రోడ్డు బ్రాంచ్-20410, భీమవరం, ప॥ గో॥ జిల్లా-534202

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ హాల్ రోడ్డు బ్రాంచ్-20410, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.16.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.43,48,264/- (అక్షరాల నలభై మూడు లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) (హోమ్ లోన్ అకౌంట్ నెం.39851393833 & సురక్ష లోన్ అకౌంట్ నెం.39850426102)** + ఒప్పందపు రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీ వేగేశ్న బాల వెంకట నాగ రాజు, తండ్రి : నారాయణ రాజు, డోర్ నెం.1-168,** పంచాయతీ వీధి, కొలనపల్లి, కాళ్ల మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర-534237. **సహ-ఋణగ్రహీత : శ్రీమతి వేగేశ్న దివ్య, తండ్రి : రుద్రరాజు కృష్ణం రాజు,** డోర్ నెం.1-168, పంచాయతీ వీధి, కొలనపల్లి, కాళ్ల మండలం పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర-534237. **ఆస్తి చిరునామా : శ్రీ వేగేశ్న బల్ల వెంకట నాగరాజు, తండ్రి: వేగేశ్న నారాయణ రాజు, ఫ్లాట్ నెం.బ్లాక్-5,** 2వ అంతస్తు శ్రీ చక్ర ఆర్ కె ప్రైడ్ ఆర్ ఎస్ నెం.111E, చినమీరం గ్రామ పంచాయతీ ఏరియా, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534202 వారిని కోరుతూ సదరు చట్టం నందలి సెక్షన్ 13(2) ప్రకారం తేది.**18.09.2025** న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని **తేది.10.12.2025 నా స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతలు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **రూ.43,48,264/- + తేది.16.09.2025** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ హాల్ రోడ్డు బ్రాంచ్-20410, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

ఆస్తి షెడ్యూల్ : పశ్చిమ గోదావరి జిల్లా, ఎస్‌ఆర్‌ఓ భీమవరం, భీమవరం సబ్-రిజిస్ట్రార్, భీమవరం మండలం, చినమీరం గ్రామ పంచాయతీ ఏరియా, చినమీరం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.111, ఇందులో ఉప-విభజన ఆర్ ఎస్ నెం.111E నందు విస్తీర్ణం ఎకరా 5-55 సెంట్లులోని పడమర వైపున ఎకరా 0.92 1/2 సెంట్లు లేదా 4477 చ॥గ॥లు మరియు ఆర్ ఎస్ నెం.109/7 నందు విస్తీర్ణం ఎకరా 0-54 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0-45 సెంట్లులోని విస్తీర్ణం 4596.22 చ॥గ॥లు లేదా 3834.36 చ॥మీ॥లు స్థలంలోని ఇందులో విస్తీర్ణం 119.22 చ॥గ॥లులోని అవిభాజ్యమైన ఉమ్మడి వాటా 42.24 చ॥గ॥లు లేదా 35.31 చ॥మీ॥లులోని స్థలం శ్రీ వేగేశ్న బల్ల వెంకట నాగరాజు, తండ్రి : వేగేశ్న నారాయణ రాజు గారికి చెందినది, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.**5806/2020** ప్రకారం. **హద్దులు : తూర్పు :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** సాగి వెంకటపతి రాజు మరియు ఇతరులు యొక్క భూమి, **పడమర :** సాగి సత్యనారాయణ రాజు మరియు ఇతరులు యొక్క భూమి, **ఉత్తరం :** మంతెన అప్పల రాజు మరియు గొట్టుముక్కల రామలింగ రాజు గార్ల భూమి.

ఫ్లాట్ షెడ్యూల్: పైన చెప్పబడిన విస్తీర్ణం 4596.22 చ॥గ॥లు స్థలంలో 65% (స్లాబ్ లెవెల్) నిర్మాణం కొరకు ఒప్పందం చేయబడిన "శ్రీ చక్రాస్ ఆర్‌కె ప్రైడ్" అను పేరుతో గల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ యొక్క స్టిల్ట్ + గ్రౌండ్ + నాలుగు అప్పర్ ఫ్లోర్స్ మల్టీ స్టోర్డ్ అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు (F-2) నందు ప్లింత్ ఏరియా 1339 చ॥అ॥లుతో కామన్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక టూ వీలర్ మరియు ఒక కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ నెం.బ్లాక్-5 తో ఉన్న టు బెడ్ రూమ్స్ ఫ్లాట్ కలదు. డాక్యుమెంట్ నెం. **5807/2020, తేది.10.12.2020** ప్రకారం **హద్దులు : తూర్పు :** కారిడార్, **దక్షిణం :** కారిడార్, **పడమర :** డక్ట్, **ఉత్తరం :** డక్ట్.

తేది : 10.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: భీమవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నరసాపురం

●నరసాపురం ●పాలకొల్లు ●ఆచంట

భూముల ఆధారాలు అందించాలి: ఆర్డీవో

మాట్లాడుతున్న దాసి రాజు

మొగల్తూరు, న్యూస్‌టుడే: భూములకు సంబంధించి ఆధారాలు అందించాలని ఆర్డీవో దాసి రాజు రైతులకు సూచించారు. మండలంలోని కాళీపట్నంపశ్చిమలో తహసీల్దారు కె.రాజకిశోర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. రైతులు వారి హక్కు పత్రాలు అందిస్తే వాటికి సర్వే నిర్వహించి సమస్య పరిష్కారం చూపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా అనుభవ ధ్రువపత్రం అందించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. సమావేశంలో డీటీ కుమార్, ఆర్ఐ ఎం.నిరంజన్ కృష్ణ, మండల సర్వేయర్ బి.శ్రీనివాస్, జనసేన మండలశాఖ అధ్యక్షుడు కొల్లాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలతో పునరుత్పాదక శక్తి

పాలకొల్లు, న్యూస్‌టుడే: వ్యర్థాల నుంచి పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేసుకోవచ్చని స్వచ్ఛ ఆంధ్ర జిల్లా కోఆర్డినేటర్ రోహిత్‌విద్యానంద్ అన్నారు. స్థానిక డీఎన్నార్ ప్రభుత్వ మహిళా కళాశాలలో వ్యర్థాల నిర్వహణపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపల్ శోభారాణి, అధ్యాపకులు మణిమాలసంధ్య, ప్రసన్న, రమేశ్, నోబుల్‌రాజ్ పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ కార్యదర్శికి ఫిర్యాదు

అర్జీ అందిస్తున్న ఆచంట నాయకులు

ఆచంట, న్యూస్‌టుడే: ఎస్సీ సర్పంచులను వేధిస్తున్నారంటూ కొడమంచిలి సర్పంచి సుంకర సీతారామ్, ఆచంట సర్పంచి భర్త కోట వెంకటేశ్వరరావు తదితరులు గురువారం విజయవాడలోని ఏపీ ఎస్సీ కమిషన్ కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆచంట నియోజకవర్గంలో ఇసుక దందా చేసేవారు పోడూరు మండలానికి చెందిన నాయకుడి గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందుకు ఎస్సీ సర్పంచులపై కక్ష సాధిస్తున్నారని ఆరోపిస్తూ వ్యక్తం చేశారు. ఆచంట, కొడమంచిలి, మార్టేరు, జగన్నాథపురం, పెండ్యాలవిల్లూరు తదితర గ్రామ పంచాయతీ సర్పంచులపై ఆ నాయకుడు తప్పుడు ఫిర్యాదులు చేసి వేధిస్తున్నారని ఆరోపించారు.

'చలో విశాఖ' విజయవంతానికి పిలుపు

మొగల్తూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 31న జరుపతలపెట్టిన చలో విశాఖపట్నం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘ ఉపాధ్యక్షురాలు తెంగాటెట్టి సత్యనారాయణ కోరారు. ఈ మేరకు గురువారం మొగల్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద గోడపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.

14న తెలగ, కాపు ఆత్మీయ సమ్మేళనం

మొగల్తూరు, న్యూస్‌టుడే: రుస్తుంబాద పంచాయతీ కొండలిపేటవారితోటలో ఈ నెల 14న నిర్వహించనున్న తెలగ, కాపు సమీయుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. గురువారం మొగల్తూరు, కొత్తకాయలతిప్ప, పేరుపాలెంసౌత్, పేరుపాలెం నార్తు తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబ సభ్యులతో కలిసి తరలి రావాలని ఆహ్వానించారు. పులఖండం వీరరాఘవులు, ముక్కు పుల్లయ్య, దేశంశెట్టి శ్రీను, మేళం బన్ను, తస్నీడి గిరి పాల్గొన్నారు.

అంతరిక్షంపై అవగాహన సదస్సు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో ఇస్రో అంతరిక్ష పరీక్షలు, కార్యకలాపాలపై గురువారం ఏపీ స్పేస్ టెక్ అకాడమీ స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్‌తో కలిసి 'క్రియేటింగ్ కాస్మిక్ క్యూరియాసిటీ-కాటలైజింగ్ స్పేస్ కల్చర్' అనే అంశంపై అంతరిక్ష అవగాహన సదస్సు నిర్వహించారు. చంద్రయాన్ ఉపాధ్యక్షుడు వి.శేషగిరిరావు మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. ఏవీ మురళీకృష్ణ మాట్లాడుతూ రిమోట్ సెన్సింగ్ ప్రాముఖ్యతతో పాటు ఇస్రో కార్యకలాపాలను వివరించారు. కేవీ రమణ మాట్లాడుతూ వ్యవసాయం, అంతరిక్ష శాస్త్రం, భారతీయ ఆర్థిక వ్యవస్థపై అంతరిక్ష అనువర్తనల ప్రభావాన్ని వివరించారు.

ఆటకు చోటేది..!
సౌకర్యాల లేమితో క్రీడా ప్రాంగణాలు

మార్టేరు, పెనుగొండ గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లోని పాఠశాలల ప్రాంగణంలో అర్ధాంగులుగా నిర్మాణాలు చేపట్టారు. దీంతో ఉన్న కొద్దిపాటి క్రీడా స్థలాలు సైతం కనుమరుగయ్యాయి. ఆచంట, పోడూరు, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల పరిధిలో 503 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ప్రాథమిక, యూపీ పాఠశాలల్లో దాదాపుగా ఆటస్థలాలు లేవనే అధికారం. ఉన్నత పాఠశాలల్లో కొద్దిపాటి స్థలాల్లో విద్యార్థులు ఆటలాడుతున్నారు. కొన్ని జాగా కూడా లేని పరిస్థితుల్లో ప్రతిభ, ఆసక్తి ఉన్న వారు ఆయా క్రీడల్లో ముందుకు వెళ్లే అవకాశాన్ని కోల్పోతున్నారు.

పెనుగొండ మండలం సిద్ధాంతం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సుమారు 400 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడే ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులను సైతం నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో పూడిక చేయకపోవడంతో ఆసక్తి ఉన్నా ఆడే అవకాశం లేక పిల్లలు నిరుత్సాహం చెందుతున్నారు. మండలంలోని ఖండవల్లి, చెరుకువాడ, చినమల్లం, నడిపూడి పాఠశాలల్లో సైతం మైదానాలు లేవు.

పాలకొల్లు మండలం లంకలకోడేరు జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగిపోయింది. ఇక్కడి విద్యార్థులు పలు రకాల క్రీడల్లో రాణిస్తున్నారు. మైదానం బాగుండకపోవడంతో ఆటల్లో గాయాలపాలవుతున్నారు. పెనుమంట్ర మండలం మామిడూరు, ఆలమూరు ఉన్నత పాఠశాలల్లో స్వల్ప విస్తీర్ణంలో క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి. ఆచంట, పోడూరు, మొగల్తూరు, నరసాపురం మండలాల్లోనూ ఇదే పరిస్థితి.

బందీ అవుతున్న బాల్యం.. విద్యార్థులను ఆటలాడించకుండా వ్యాయామానికి దూరం చేస్తే వారిలో చదువు ఒత్తిడి తీవ్రంగా పెరిగి, పలు రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉందని వైద్యరాలు దీపిక తెలిపారు. ఆటపాటలతో ఆరోగ్యంగా గడపాల్సిన బాల్యం నాలుగు గోడల మధ్య బందీ కావడంపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ విషయమై డీవైఈవో సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాలు ఇబ్బంది ఉన్నవి గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

పోడూరు, న్యూస్‌టుడే: ? పండితవిల్లూరు కొత్తకాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. చర్యలు తీసుకోవాలి. -సత్యనారాయణ
✔ చర్యలు తీసుకుంటాం. -సన్నీ, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి
పెనుగొండ, న్యూస్‌టుడే: ? వడలి తుపాకులవారి వీధిలో చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. -పి.విష్ణు, వడలి
✔ చెత్తను తొలగింపజేస్తాం. -సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో
నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? జావదాలపేటలో చెత్త సక్రమంగా తొలగించడం లేదు. -కోటేశ్వరరావు, నరసాపురం
✔ చర్యలు తీసుకుంటాం. - పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? స్థానిక అచ్యుగట్టపాలెం ముఖద్వారమ్మ ఆలయం వద్ద చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. భక్తులు ఇబ్బంది పడుతున్నారు. - రాము, స్థానికుడు
✔ పరిశీలించి శుభ్రం చేయిస్తాం. -లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి

స్పందనకు వందనం

శుభ్రం చేయించారు.. పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు యడ్లబజారు వీధిలో కొద్ది రోజులుగా డ్రెయిన్లు శుభ్రం చేయకపోవడంతో స్థానికులు 'ఈనాడు' నిర్వహిస్తున్న 'మేమున్నాం మీకు తోడుగా'కు చెప్పగా ఈనెల 4న ప్రచురితమైంది. దీనిపై పురపాలక ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి లక్ష్మణ్ స్పందించి సిబ్బందితో శుభ్రం చేయించారు.

సంక్షేమ పథకాలకు సర్కారు పెద్దపీట: పితాని

పోడూరు, న్యూస్‌టుడే: ప్రజలు సురక్షిత మంచినీరు అందించడంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పండితవిల్లూరులో పలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ 6 హామీలన్నీ అమలు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, ఏడాదికి 3 సిలిండర్లు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తోందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలను రాష్ట్రానికి రప్పిస్తోందన్నారు. జలజీవన్ మిషన్ నిధులు రూ.70 లక్షలతో పెదపూలిజపేటలో రక్షిత మంచినీటి పథకం, కొత్త కాలనీలో రహదారి, పైపులైన్ విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్‌రాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గణపతినీడి రాంబాబు, నీటి సంఘం అధ్యక్షుడు కొడలి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు పిల్లి రామకృష్ణ, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ కోడెటి లక్ష్మీకుకుడర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కడలి నాగలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సత్యనారాయణ

కవి వెంకటరమణను సన్మానిస్తున్న అతిథులు

తెలుగు భాషను విస్మరించొద్దు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: తరాలు మారినా తెలుగు భాష గొప్పతనం తరగదని కవి బాలాంత్రపు వెంకటరమణ అన్నారు. నరసాపురం పట్టణం వైఎన్ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో పొన్నపల్లి శ్రీరామారావు సభా సంచాలకులుగా గురువారం తెలుగు వెలుగు కార్యక్రమం నిర్వహించారు. గురుసహస్రావధాని కడిమిళ్ల వరప్రసాద్, కవి వెంకటరమణ మాట్లాడుతూ పద్యం గొప్పతనం, తెలుగు మహాకావ్యాల గురించి విద్యార్థులకు వివరించారు. తెలుగు భాషను విస్మరించరాదని అన్నారు. కార్యక్రమంలో ఆర్.వి.సుబ్బారావు, కె.ఎస్.వి.రంగారావు, బి.వెంకటరత్నం, పి.శాంతి, ఎస్.యాకోబు తదితరులు పాల్గొన్నారు.

భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పురపాలక సంఘ పరిధిలో అనధికారికంగా 1985 జనవరి నుంచి ఉన్న భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ బి.విజయసారథి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు పొందని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 2026 మార్చి 11వ తేదీలోపు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

మొగల్తూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం సరఫరా చేసిన 5జీ ఫోన్లను గురువారం మొగల్తూరు ఐసీడీఎస్ కార్యాలయంలో ఆయన అంగన్‌వాడీ సిబ్బందికి పంపిణీ చేశారు. సీడీపీవో బి.ఊర్మిళ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచి బోణం నరసింహారావు, మెట్ల రాంబాబు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, మండల ఎండీ ఆల్టాఫ్‌హుస్సేన్, ఎస్. పద్మావతి, పి.విజయకుమారి, ఎం. శ్రీదేవి, సీహెచ్ దుర్గాభవాని పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఫోన్లు అందజేస్తున్న నాయకర్

ఏడు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు

పెనుగొండ, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం జలవనరుల శాఖలో గోదావరి కుడి ఏటిగట్టు ఎగువ సెక్షన్‌లో పనిచేస్తున్న లస్కర్లకు ఏడు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సిద్ధాంతం సెక్షన్ పరిధిలోని లస్కర్ల సమస్యలపై సీఐటీయూ నాయకులు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధాంతం సెక్షన్‌లో పనిచేస్తున్న లస్కర్లకు గాను నలుగురికే కాలం గడుపుతున్నారన్నారు. వీరికి పనిభారం తగ్గించాలని, కనీస వేతనం రూ.28 వేలు అందించాలని, వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.రత్నంరాజు, లస్కర్లు కడలి చింతరావు, బొల్ల ప్రభాకర్, దాసిరెడ్డి సత్యనారాయణ, యాతం మాధవరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ విద్యాలయాలుగా తీర్చిదిద్దాలి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛత సర్వేక్షణ్ రేటింగ్స్ ఎంపికైన నరసాపురం స్టీమర్ రోడ్డులోని పురపాలక ప్రాథమిక పాఠశాలను గురువారం ఆర్డీవో దాసి రాజు, డీఈవో నాగమణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పాఠశాలలకు రేటింగ్ ఇస్తోందన్నారు. ఎంపికైన పాఠశాలలను కమిటీ పరిశీలించి మార్కులు వేస్తుందని తెలిపారు. ఆయన వెంట సమగ్ర శిక్షా అభియాన్ సీఎంవో చంద్రశేఖర్, డీఈవో నారాయణ, ఎంఈవోలు పుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఉపకారంలేని కేంద్రాలు!
గ్రామీణ ప్రాంతాలకు అందని వైద్యం
బీపీ బిళ్లలకు నోచుకోలేక అవస్థలు

పాలకొల్లు, నరసాపురం గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఆరోగ్య సేవలు అందించాల్సిన ఆరోగ్య ఉపకేంద్రాలు (సబ్ సెంటర్లు) ఉపకారం ఉండటం లేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎక్కడ ఉంటారో తెలియని దుస్థితి. పాలకొల్లు, ఆచంట, నరసాపురం నియోజకవర్గాల్లో గురువారం పరిశీలించగా అనేక ఉపకేంద్రాలు మూతపడి ఉన్నాయి. ఆయా గ్రామాల్లో స్థానికులను అడగా తరచూ ఇదే పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు.

పాలకొల్లు మండలం చింతపర్రుకు చెందిన పెద్దింట్లు అనారోగ్యంతో గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రానికి గురువారం వచ్చారు. ఉదయం 11 గంటలకే కేంద్రానికి తాళాలు వేసి ఉండటంతో కొంతసేపు వేచిచూసి ఫలితం లేకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. పట్టణానికి దూరంగా ఉన్న చింతపర్రు ఆరోగ్య పనితీరు ఇలా ఉండటంతో ఏ అవసరమొచ్చినా 10 కి.మీ. దూరంలో ఉన్న పాలకొల్లుకు వెళ్లాల్సి వస్తోందని పెద్దింట్లు వాపోయారు.

ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే సర్వేకు వెళ్లామని, పీహెచ్‌సీలో సమావేశంలో ఉన్నామని సమాధానం సిబ్బంది నుంచి వస్తుందని చెబుతున్నారు. పాలకొల్లు మండలం కాపవరంలో 'న్యూస్‌టుడే' సంబంధిత సిబ్బందిని ప్రశ్నించగా.. సర్వే నిమిత్తం వెళ్లామని, సర్కార్ పని చేసే సమయంలో వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. ప్రతి సబ్‌సెంటర్‌కు కనీసం ఇద్దరు సిబ్బంది ఉండగా వీరిలో ఒకరు అందుబాటులో ఉండటం లేదని నరసాపురం మండలం సీతారాంపురం నార్త్ వాసులు వాపోతున్నారు. పోడూరులో రెండు ఉపకేంద్రాలు ఉండగా ఒకటి శిథిలావస్థలో, మరొకటి గురువారం తాళంవేసి ఉండటం గమనార్హం.

గోతులు పూడ్చండి

మల్లప్పదిబ్బలో..

వడలి(పెనుగొండ), న్యూస్‌టుడే: పెనుగొండ-సిద్ధాంతం ఆర్అండ్‌బీ రహదారి పలు ప్రాంతాల్లో గోతులమయంగా మారడంతో ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పెనుగొండ నక్కల కాలువ సమీపం, మల్లపుదిబ్బ, వడలి తదితర ప్రాంతాల్లో వాహన చోదకులు గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్అండ్‌బీ ఏఈ టీవీర్వీ ప్రసాదును సంప్రదించగా త్వరలో మరమ్మతు చర్యలు చేపడతామన్నారు.

పశు సంరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని పశు యజమానులు, రైతులు పశు సంరక్షణపై జాగ్రత్తలు తీసుకుని పశు సంపదను కాపాడుకోవాలని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అన్నారు. చిట్టవరంలో చేపట్టిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం గురువారం నాలుగోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వాలంటీర్లు పశువులు, ఆవుల యజమానులతో మాట్లాడి పాడి పశువుల పరిరక్షణ, పశు సంరక్షణతో పాటు పోషణ విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీధుల్లో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు 21వ వార్డులో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక రింగ్‌రోడ్డులో రోజుకు ఒక్కపూట మాత్రమే తాగునీరు సరఫరా చేస్తున్నారని స్థానికులు తెలిపారు. అప్పుడప్పుడు వచ్చే కుళాయి నీటిలో తెలుపు మురుగు వస్తున్న కారణంగా అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, మురుగు నీరు, చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా ఉంటున్నాయి. ఫలితంగా దుర్వాసన, దోమల బెడదతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని చెబుతున్నారు.

నాగేంద్రపురంలో దాహం.. దాహం

డ్రెయిన్లు నిండిపోయి.. స్థానిక వెలుగూడెం, లాకు సెంటర్‌లో డ్రెయిన్లు శుభ్రం చేయక మురుగుతో నిండిపోతున్నాయి. ఎటూ కదలని స్థితిలో దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. గాంధీనగర్(రజకపేట)లో వీధిదీపాలు వెలగక రాత్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపై చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తున్నారు. దిగమర్రు పంటకాలువలో చెత్త, వ్యర్థాలు వేస్తున్న కారణంగా నీరు కలుషితమవుతోంది. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

21 వార్డు నివేదన
జనాభా : 2,200
ప్రాంతాలు: వెలుగూడెం, లాకుపేట, గాంధీనగర్, నాగేంద్రపురం

ఖాళీ స్థలంలో చెత్త, మురుగు

చర్యలు చేపడతాం.. వార్డులో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని పురపాలక కమిషనర్ బి.విజయసారథి తెలిపారు.

అవీ ఇవీ అన్నీ

ఆకలి తీరుస్తోన్న అన్నక్యాంటీన్లు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అభిమానులు గురువారం అన్న క్యాంటీన్‌లో భోజనాలకు విరాళం ఇచ్చారు. ఆయన తండ్రి బండారు ప్రతాప్ నాయుడు జ్ఞాపకార్థం 400 మంది పేదలకు భోజనాలు అందజేశారు. ఆయన కుమారుడు బండారు చేతన్, బండారు అభిమానులు భోజనాలు వడ్డించారు.

బాధితుడికి సాయం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం వల్లూరు శివారు బిళ్లేవారిపాలెం గ్రామానికి చెందిన నరేంద్ర ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లడంతో మెదడుకు శస్త్ర చికిత్స చేశారు. అతడికి జైభీమ్ యువసేన ఫౌండేషన్ తరఫున రూ.44 వేలు సాయం అందించినట్లు యువసేన ప్రతినిధులు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గెడ్డం సునీల్ గవాస్కర్, గౌరవాధ్యక్షులు ఓబీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

265 మంది శ్రామికులకు లబ్ధి

పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో 265 మందికి శ్రామికులు లబ్ధి పొందారని ఏపీవో కోట బాబూరావు తెలిపారు. తూర్పుపాలెంలో గురువారం సర్పంచి గుబ్బల ఉషారాణి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. 2024-25లో గ్రామంలో 39 పనులు చేపట్టి రూ. 22,55,925 ఖర్చు చేసినట్లు ఏపీవో బాబూరావు నివేదించారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్కా నాగేశ్వరరావు, ఎన్ఆర్ఈజీ రమణ, డీఆర్పీ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోగులకు దుప్పట్లు పంపిణీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: వెల్లూరుకు చెందిన చుండ్రు కళ్యాణి పాలకొల్లు ఎల్ఆర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 25 మందికి హెచ్ఐవీ రోగులకు దుప్పట్లను గురువారం పంపిణీ చేశారు. మానవత సభ్యులు ముత్యాల శ్రీనివాస్, శ్రీవత్సవ ప్రదీప్, చిలుకూరి భీమన్న, బొళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను నిరోధిద్దాం

నరసాపురం గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజల సంస్థ ఏపీ సమన్వయకర్త శ్రావ్యశ్రుతి అన్నారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మానవ అక్రమ రవాణాపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.నాసరరెడ్డి, గ్రామ సచివాలయ పర్యవేక్షణ అధికారి బి.ఆనందబాబు పాల్గొన్నారు. ★ పాలకొల్లు మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజల స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్ ప్రతినిధులు అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్.ఉమామహేశ్వరరావు, ప్రజల కోఆర్డినేటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడానికి అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మూర్తిబాబు, రెవెన్యూ అధికారి నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. పాలకొల్లు మండలం తిల్లపూడి, వెలివెల, గ్రామాల్లో పశువుల దాణా 50 శాతం సబ్సిడీపై 80 బస్తాలను కూటమి నాయకులు గురువారం రైతులకు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పాముల రజనీకుమార్, కలిదిండి రామచంద్రరాజు, కె.చిన్న పోతురాజు, పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయభాస్కర్

మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు అన్నారు. పాడి రైతులకు 50 శాతం రాయితీపై దాణా పంపిణీ చేసిన సర్కారుకు ఆయన మాట్లాడారు. ఉపసర్పంచి వీరగొమ్ముల బుజ్జి, మేడిశెట్టి సత్యనారాయణ (బుజ్జి), యర్రంశెట్టి వెంకట నారాయణ, బొలిశెట్టి నాగరమేష్ పాల్గొన్నారు. పెనుమదంలో 50 మంది పాడి రైతులకు రాయితీపై దాణా అందజేశారు. సర్పంచి తోసెట్టి బాబూరావు, నీటి సంఘం అధ్యక్షుడు దేవరపు దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు కలగా ఆంజనేయులు పాల్గొన్నారు.

పోడూరు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా

పాత కక్షలతో వ్యక్తికి గాయాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాత కక్షల దృష్ట్యా వ్యక్తిని గాయపర్చిన ఘటన యలమంచిలి మండలం పెనుమర్రులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గ్రామానికి చెందిన పి.నరసింహస్వామి, ఈ.కమలాకర్ గతంలో స్నేహితులు. కొన్ని కారణాలతో వారి మధ్య గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఈనెల 8న అర్ధరాత్రి నరసింహస్వామి ఇంటిలో నిద్రించి ఉండగా కమలాకర్, అతని తండ్రి గనిరాజు కర్రతో కొట్టి గాయపరిచారు. నరసింహస్వామిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఏలూరు, అక్కడ నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై కె.గురువు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లారీ ఢీకొని ఇద్దరికి.. మార్టేరు, న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన నెగ్గిపూడిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. నరసాపురానికి చెందిన 15 ఏళ్ల ప్రదీప్ మరో బాలుడితో కలిసి పెనుమంట్ర నుంచి పాలకొల్లు వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. వీరిద్దరూ భవానీ మాలధారులు. ఈ క్రమంలో నెగ్గిపూడి ప్రధాన రహదారిపై ఎదురుగా వచ్చిన మినీ లారీ ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలు కావడంతో 108 వాహనంలో నరసాపురంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

అసభ్య ప్రవర్తనపై కేసు

మొగల్తూరు, న్యూస్‌టుడే: వివాహితపై దాడిచేసి అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. ఎస్సై తెలిపిన సమాచారం మేరకు.. కోమటితిప్ప గ్రామానికి చెందిన వివాహిత గురువారం తన ఇంటి పరిసరాల్లో ఊడ్చిన చెత్తను గోడపక్కన వేసి నిప్పంటించారు. దీంతో అతిపక్కింట ఉండే వ్యక్తి ఆమెపై దౌర్జన్యానికి పాల్పడి అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆమె భర్త ఐరుమండ వెంకటరత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

కోడి పుంజుల చోరీ

మొగల్తూరు, న్యూస్‌టుడే: కోడిపుంజులు చోరీ జరిగిన సంఘటనపై గురువారం కేసు నమోదు చేశామని ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. వారతిప్ప గ్రామానికి చెందిన వాటాల సత్యనారాయణ తన అక్కా చెరువుల వద్ద నాటు కోళ్లు పెంచుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పలు విడతల్లో 16 కోడి పుంజులను అపహరించుకెళ్లారు. దీనిపై సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

మాలమహానాడు అధ్యక్షుడిగా జయరాజు

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండల మాలమహానాడు అధ్యక్షుడిగా బుంగ జయరాజు ఎన్నికయ్యారు. ఆడపాలెంలో గురువారం నిర్వహించిన మాలమహానాడు నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ హాజరయ్యారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జయరాజును మండల మాలమహానాడు అధ్యక్షుడిగా ప్రకటించారు. అనంతరం రాజేష్ స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముండే నగేష్‌బాబు, కార్యదర్శి నల్లి జయరాజు, మోకా జాన్‌బాబు పాల్గొన్నారు.

టెండర్ - కం - బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ మండలం చెరుకువాడ గ్రామములో వేంచేసియున్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి దేవస్థానం నందు గల కొబ్బరి చెట్లు మరియు భక్తులు సమర్పించబడిన సగం కొబ్బరి చిప్పలు మరియు అమ్మవారికి సమర్పించిన చల్లాలు, రవికలు, చీరలు ప్రోగు చేసుకొను హక్కులకు ది. 05-01-2026 సోమవారం ఉదయం గం. 10-00 లకు శ్రీ అమ్మవారి ఆలయము వద్ద శ్రీ తనిఖీదారు దేవాదాయ ధర్మాదాయ శాఖ, తణుకు వారి సమక్షమున కార్యనిర్వహణాధికారి బహిరంగ వేలం పాట నిర్వహించబడును. ఆసక్తి గల పాటదారులు ఈ పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

వ.సం.	వివరములు	ధరావతు సొమ్ము	కాలపరిమితి	పాట తేది
1	54 కొబ్బరి చెట్లు ఫలసాయం పొందు హక్కులు	రూ.5,000	01-02-2026 to 31-01-2028	05-01-2026
2	కొబ్బరి చెక్కలను ప్రోగు చేసుకొను హక్కులు (కాయలోని సగ భాగం)	రూ.5,000	01-02-2026 to 31-01-2028	05-01-2026
3	చల్లాలు, రవికలు, చీరలు ప్రోగు చేసుకొను హక్కులు	రూ.5,000	01-02-2026 to 31-01-2028	05-01-2026

హెచ్చుపాటదారుడు మొదటి సంవత్సరము హెచ్చు పాటపై 10% పెంపుదల చేసి రెండవ సంవత్సరము చెల్లించు పద్ధతిన పాటలో పాల్గొనవలెను. ఇతర వివరములు కొరకు, నియమ నిబంధనలు తెలుసుకొనుటకు ఆఫీసు పనివేళల యందు సంప్రదించగలరు.

పెనుగొండ (చెరుకువాడ), తేది. 10-12-2025 సం/- కార్యనిర్వహణాధికారి

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

మండపాక విద్యార్థుల సత్తా

పతకాలు సాధించిన చిన్నారులతో ప్రధానోపాధ్యాయిని, పీడీ

మండపాక(తణుకు గ్రామీణం), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ అండర్ 14 బాలికల టీమ్ విభాగంలో బి.భావాని బంగారు పతకం, బాలుర విభాగంలో ఎస్.లోహిత్, జి.ఆనంద్ శ్రీనివాస్ కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.ఫణిశ్రీ తెలిపారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ సంకు సూర్యనారాయణను సర్పంచి జానా వెంకటలక్ష్మి, ఉప సర్పంచి నగేశ్, తెదేపా మండల అధ్యక్షుడు రామకృష్ణ, కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

రాజీతో సమయం, డబ్బు ఆదా

మాట్లాడుతున్న న్యాయమూర్తి సత్యవతి

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకొని విలువైన సమయం, డబ్బు ఆదా చేసుకునే విధంగా అధికారులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని తణుకు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.సత్యవతి పేర్కొన్నారు. శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో తణుకు కోర్టు పరిధిలోని పోలీసు అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులు రాజీ చేసుకొని కోర్టుకు కట్టిన ఫీజు కూడా తిరిగి తీసుకునే అవకాశం ఉందన్నారు. బెంచ్ కోర్టు మెజిస్ట్రేట్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుంచి కడకట్ల నూతన వంతెన వరకు ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు మొలిచి విష పురుగులకు నిలయంగా మారింది - **బుచ్చయ్య దొర**

✔ ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించేలా స్థల యజమానులపై చర్యలు చేపడతాం - **ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? కడకట్లలో పందుల సంచారంతో పరిసరాలు కాలుష్యమవుతున్నాయి. దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - **వెంకట్**

✔ అరికట్టేలా చర్యలు చేపడతాం - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు, అధికారులు

మంచి ప్రవర్తనతో మెలగాలి

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థులు బాగా చదువుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని ఐసీడీఎస్ సీడీపీవో ఎం.శ్రీలక్ష్మి సూచించారు. బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం శాంతి నికేతన్ పాఠశాలలో సూపర్‌వైజర్ కృష్ణకుమారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వారి హక్కులు, చట్టాలు తదితర అంశాలపై వివరించారు. అనంతరం విద్యార్థినులతో కృష్ణకుమారి బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయుడు రాజేంద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుమతులు పొందినవారితో అధికారులు

భవిత కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోండి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భవిత కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్షా జిల్లా ప్రాజెక్టు అధికారి పి.శ్యాంసుందర్ సూచించారు. గురువారం అత్తిలి ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులను ప్రోత్సహిస్తే గొప్ప విజయాలు అందుకుంటారన్నారు. అత్తిలి మండల విద్యాశాఖాధికారి ప్రసాద్, సమగ్ర శిక్షా జిల్లా సహిత విద్య సమన్వయకర్త శ్రీనివాస్ దివ్యాంగులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రత్యేక ఉపాధ్యాయులు నాగరమ్య, ఏసురాజు, ప్రధానోపాధ్యాయిని సుజాత, కూటమి నాయకులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా వంటగ్యాస్ అక్రమ వ్యాపారం

వాణిజ్య అవసరాలకు గృహ వినియోగ సిలిండర్లు

న్యూస్‌టుడే, తణుకు

వంట గ్యాస్ సిలిండర్ల అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. గృహ అవసరాలకు కేటాయించిన రాయితీ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు. ప్రధానంగా హోటళ్లు, బేకరీలు, అల్పాహార కేంద్రాలు, టీస్టాల్, వెల్డింగ్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వంట గ్యాస్ విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతోంది. షామియాన సప్లయర్స్, కిరాణా దుకాణదారులు పదుల సంఖ్యలో నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొందరు అక్రమార్కులు దీన్ని ఆదాయ వనరుగా మార్చుకోవడంతో ఉచిత గ్యాస్ పథకం పక్కదారి పడుతోంది.

అక్టోబరు 14న ఇంట్లో నిల్వ ఉంచిన 33 రాయితీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

అక్రమార్కులు ఏజెన్సీలతో కుమ్మక్కై..

కంపెనీలు ఇచ్చే నెలవారీ లక్ష్యాలను చేరుకునేందుకు గ్యాస్ ఏజెన్సీలు అక్రమార్కులతో కుమ్మక్కై అడ్డదారులు తొక్కుతున్నారు. పలువురు దుకాణదారులను అడ్డంపెట్టుకొని విక్రయాలు సాగిస్తున్నారు. పలు ఏజెన్సీలు అధికంగా సిలిండర్లు వాడని ఖాతాలను గుర్తించి వారి పేరుతో బుక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో నీరుగారుతోంది.

అరకొర తనిఖీలు

గృహ అవసర గ్యాస్ 14.2 కిలోల సిలిండర్ ధర రూ.885.5 ఉండగా, వాణిజ్య గ్యాస్ 19 కిలోల సిలిండర్ రూ.1,861 ఉంది. దీంతో గృహ అవసరాల సిలిండర్లను వినియోగదారుల నుంచి అక్రమంగా సేకరిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఏజన్సీలు దర్జాగా అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నాయి. ఫిర్యాదులొస్తే అరకొరగా తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

ఉదాహరణలివిగో..

☛ అక్టోబర్ 14న పట్టణంలోని ఉదయ భాస్కర రావు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 33 రాయితీ గ్యాస్ సిలిండర్లను అగ్నిమాపక, పౌర సరఫరాల అధికారులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

☛ సెప్టెంబరు 27న పట్టణంలో జీఎంఆర్ సిద్ధేశ్వర కిరాణా దుకాణంలో సిలిండర్లను అక్రమంగా నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్న నరసింహగుప్తా ఇంటి నుంచి విజిలెన్స్ అధికారులు 9 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు.

☛ ఆగస్టు 4న పట్టణంలోని వివిధ హోటళ్లలో రెవెన్యూ అధికారులు దాడి చేసి 25 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు.

పుస్తకాన్ని అందజేస్తున్న వర్మ

రాజ్యాంగ విలువలు తెలుసుకోండి

తణుకు, న్యూస్‌టుడే: రాజ్యాంగం కల్పించిన హక్కులు, విలువలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని రాజ్యాంగ ప్రచార వేదిక కన్వీనర్ డి.వి.వి.ఎస్.వర్మ పేర్కొన్నారు. వరిష్ఠ పౌరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేల్పూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంబేడ్కర్ స్ఫూర్తి, రాజ్యాంగ విలువలు అనే అంశంపై సంఘం అధ్యక్షుడు చిటుకూరి కరుణాకర్ చౌదరి అధ్యక్షతన వ్యాసరచన పోటీలు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికలోని విలువలను విద్యార్థులకు వివరించి పీఠిక పఠనం చేయించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు జి.రాధాకృష్ణ, సంఘం కార్యదర్శి స్వాలిషా, కోశాధికారి అర్జి భాస్కర రావు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి రక్తదాత.. ప్రాణదాత

ధ్రువపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రతి రక్తదాత ప్రాణదాతతో సమానమని వక్తలు కొనియాడారు. ఏపీనిట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, లయన్స్ క్లబ్ తాడేపల్లిగూడెం సంయుక్తాధ్వర్యంలో నిట్ ప్రాంగణంలోని రవీంద్రభారతి ఆడిటోరియంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీనిట్ డీన్(రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ) రవికిరణ్ శాస్త్రి, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ వి.సందీప్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి విద్యార్థులు రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఆచార్యులు కృష్ణమూర్తి, రాజేశ్వరరెడ్డి, సంతోష్‌కుమార్ రక్తదానం చేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఏలూరు, తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రులకు చెందిన వైద్యులు రమ్యశృతి, సోనియామోహన్ రక్తాన్ని సేకరించారు. అసోసియేట్ డీన్ రాజేశ్వరరెడ్డి, సమన్వయకర్తగా వ్యవహరించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు సుబ్రహ్మణ్యం, శివసాయికృష్ణ, ఆదిత్య లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు

గణపవరం, న్యూస్‌టుడే: వాహనదారులు రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని నిడమర్రు సీఐ రజనీకుమార్, ఎస్సై మణికుమార్ హెచ్చరించారు. గణపవరంలో గురువారం రాత్రి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులతో మాట్లాడారు. అనంతరం బస్టాండ్‌కు చేరుకొని లగేజీలను పరిశీలించారు.

కొండ దారి కాదు.. క్రొవ్విడి రహదారే

ఆకివీడు, నిడమర్రు, న్యూస్‌టుడే: నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామ పరిధిలోని ప్రధాన రహదారిలో సుమారు రెండు నెలల క్రితం పలు చోట్ల కుంగిపోయి, భారీగా గోతులు ఏర్పడ్డాయి. సమస్య పరిష్కరించే దిశగా ఆ ప్రాంతాల్లో పెద్దసైజు రాళ్లను లారీల్లో తీసుకొచ్చి దిగుమతి చేశారు. ప్రస్తుతం రాళ్లు కొండ మార్గాల్లో ఉన్నట్లు ఎత్తుగా ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కేకు కోస్తున్న బాబ్జీ, రాజేశ్ తదితరులు

అఖండ-2 విజయపథం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అఖండ-2 శుక్రవారం నుంచి థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో తాడేపల్లిగూడెం కాన్ ఫ్లెక్స్ సినిమా హాల్‌లో గురువారం రాత్రి డానిడాబా నిర్వాహకుడు వడ్లపట్ల దినేష్ మిత్రబృందం, అభిమానుల ఆధ్వర్యంలో ప్రీమియర్ షోను కేకు కోసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ, తాడేపల్లిగూడెం జనసేన ముఖ్య నాయకుడు బొలిశెట్టి రాజేశ్ పాల్గొని కేకు కోసి అభిమానులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖండ - 2 విజయవంతం కావాలని ఆకాంక్షించారు. హిందూపురం ఎమ్మెల్యేగా, సినీ హీరోగా, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ నందమూరి బాలకృష్ణ పలువురి మన్ననలు పొందుతున్నారన్నారు. అభిమానులతోపాటు కూటమి నాయకులు పాల్గొని ప్రీమియర్ షో తిలకించారు.

ప్లాస్టిక్ వాడొద్దు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని డైమండ్ లయన్స్ క్లబ్ కోశాధికారి బడుగు చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఉదయం స్థానిక గుణ్ణం ఫంక్షన్ హాల్‌లో జరిగిన యోగా శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు దైనందిన కార్యక్రమాల్లో ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని, ముఖ్యంగా ఆహార పదార్థాలను పాలిథిన్ సంచుల్లో, ప్లాస్టిక్ డబ్బాల్లో తీసుకెళ్లొద్దని ఆయన హెచ్చరించారు. అనంతరం యోగా సభ్యులకు పౌష్టికాహారం అందచేశారు.

పనులు వేగంగా పూర్తి చేయండి : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వివిధ శాఖలకు సంబంధించి జరుగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి పనులపై గురువారం ఆమె సమీక్షించారు. జల జీవన్‌మిషన్ ప్రాజెక్టు కింద చేపట్టనున్న పైపు లైను నిర్మాణ పనులను అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ప్రారంభించాలన్నారు.

★ భావి తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు-2025 గోడపత్రాన్ని ఎస్పీ నయీంఅస్మితో కలిసి ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబరు 14 నుంచి 20 వరకు నిర్వహించే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ★ డిసెంబరు 21న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ఆసుపత్రుల వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలన్నారు. ★ అవసరమైన వారికి రక్తం అందించడం కనీస బాధ్యతని కలెక్టర్ అన్నారు. రక్తసేకరణ కోసం నిర్వహించే శిబిరాల్లో అందరూ పాల్గొనాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

వంతెన.. ప్రమాదం చెంతన

ఇరగవరం నుంచి ఏలేటిపాడు వెళ్లే రహదారిలో వేండ్రవారిపాలెం వద్ద రాపాక కాలువపై ఉన్న వంతెనకు రెయిలింగ్ సగ భాగం విరిగిపోయింది. వంతెన కూడా శిథిలావస్థకు చేరింది. భారీ వాహనాలు, పాఠశాల బస్సులు తిరిగే ఈ మార్గంలో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రెయిలింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇరగవరం**

రాపాక కాలువపై రెయిలింగ్ విరిగిన వారధి

దారి లేదు.. మురుగు పారదు

పెంటపాడు మండలం పరిమెళ్ల కాలనీలో రోడ్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలనీ ఏర్పాటై ఏళ్లు గడుస్తున్నా .. కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. మట్టి రోడ్లు కావడంతో వర్షాకాలం బురద, వేసవిలో దుమ్ము రేగుతోందని, డ్రెయినేజీ లేక వాడిన నీరు ఇళ్ల ముందు నిలిచి దుర్వాసనతో అవస్థలు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం టూటౌన్**

మంచి నీటి ట్యాంక్ మెట్లు ధ్వంసం

తణుకు మండలం మండపాక గ్రామం ఇండస్ట్రియల్ రోడ్డు సమీపంలోని మంచి నీటి ట్యాంక్ మెట్లు శిథిలావస్థకు చేరాయి. దీంతోపాటు మెట్ల రెయిలింగ్ అనేక చోట్ల ధ్వంసమైంది. ట్యాంక్ నిర్వహణ సిబ్బంది ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి వస్తోంది. దీనికి తోడు ట్యాంక్ ఆవరణ పిచ్చి మొక్కలతో చిట్టడవిని తలపిస్తోంది. 1.20 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఈ ట్యాంక్ నుంచి నిత్యం వందలాది కుటుంబాలకు తాగు నీరు సరఫరా చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మండపాక (తణుకు గ్రామీణం)**

ధ్వంసమైన రెయిలింగ్

రామ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఏడో తేదీలోపు జీతాలు చెల్లించండి

తణుకు, న్యూస్‌టుడే: మున్సిపల్ ఒప్పంద కార్మికుల జీతాలు ప్రతి నెలా ఏడో తేదీ దాటకుండా చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. పెరుగుతున్న పట్టణ విస్తీర్ణానికి అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకు ప్రతి నెలా జీతాలు చెల్లించాలని కోరారు. నాయకులు నీలాపు ఆదినారాయణ, మందుల ముత్తయ్య, సోమి పద్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై పశువుల దాణా అందజేత

ఇరగవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న దాణాను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి శ్రీనివాసు అన్నారు. 10 టన్నుల మిశ్రమ దాణా మండలానికి సరఫరా కాగా 120 మంది రైతులకు గురువారం పంపిణీ చేశారు. దాణా 50 కిలోల ధర రూ.1,110 కాగా, 50 శాతం రాయితీపై రూ.555కే అందించామన్నారు. మండలానికి మరో 50 టన్నుల దాణా సరఫరా అవుతుందని.. అవసరమైన రైతులు తమను సంప్రదించాలన్నారు. సొసైటీ అధ్యక్షుడు వేండ్ర నాగ రాజేశ్వరరావు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ పనులపై ఆరా

మౌంజీపాడు (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం మౌంజీపాడులో ఇటీవల ప్రారంభించిన రూ.64 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులను జిల్లా నీటి పారుదల, పారిశుద్ధ్య శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ అధికారి పి.సోమేశ్వరరావుతో కలిసి గురువారం పరిశీలించారు. నిర్మాణ సామగ్రి ఎంత మేర వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. సర్పంచి ఆలపాటి రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, తెదేపా గ్రామ అధ్యక్షుడు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధులపై అప్రమత్తత అవసరం

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: పాడి పశువుల్లో గర్భకోశ వ్యాధులు రాకుండా రైతులు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయిస్తుండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆర్.కోటిలింగరాజు అన్నారు. కొణితివాడ పశువైద్యశాలలో గురువారం పాడి పశువుల్లో గర్భకోశ వ్యాధుల వైద్య శిబిరం, లేగ దూడలకు అందాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డీడీ జాఫర్ హుస్సేన్, ఏడీ సుధీర్‌బాబు, మండల పశువైద్యాధికారి జి.వరలక్ష్మి, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ యరకరాజు హరిహరరాజు, రైతులు పాల్గొన్నారు.

పిల్లలకు మెరుగైన బోధన: ఆర్జేడీ

బాదంపూడి (ఉంగుటూరు), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకొచ్చే పిల్లలకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య బోధించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ బి.సుజాతరాణి సూచించారు. బాదంపూడిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, సౌకర్యాలు, దస్త్రాల నిర్వహణపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీల ద్వారా అందించే సేవలపై రాజీ పడొద్దని దిశానిర్దేశం చేశారు. భీమడోలు సీడీపీవో ఎంఎస్ రాజశేఖర్, సెక్టారు పర్యవేక్షకురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఆదమరిస్తే అపాయమే..!

10వ వార్డు నివేదన జనాభా: 2406

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణం పదో వార్డు ఆంజనేయ స్వామి గుడి సమీపంలోని విద్యుత్తు నియంత్రిక పెట్టె ప్రమాదకరంగా మారింది. సమీపంలో ప్రభుత్వ పాఠశాల ఉండడంతో నిత్యం విద్యార్థులు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. విద్యుత్తు తీగలు చేతికందేంత ఎత్తులో ఉండడంతో పాటు విద్యుత్తు నియంత్రిక పెట్టె తలుపులు ధ్వంసమై ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వార్డులో గోస్తని కాలువ అంచుల్లో వ్యర్థాలు పారబోస్తుండడం వల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక రాత్రి సమయాల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ మూర్తి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా విద్యుత్తు నియంత్రిక వద్ద రక్షణ చర్యలు చేపడతామన్నారు.

ప్రాంతాలు: డీఎల్‌కే రోడ్డు, ముళ్లపూడి వారి వీధి, గోస్తని కెనాల్ బండ్, పరిమివారి వీధి, పులవర్తివారి వీధి, రాష్ట్రపతి రోడ్డు, ఆంజనేయస్వామి గుడి వీధి, పాలెపువారి వీధి, వావిలాలవారి వీధి, గంధ్రోతువారి వీధి, బోయుడువారి వీధి, అల్లవరపు వారి వీధి.

ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక

అగ్నిప్రమాద బాధితుడికి సహాయం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక 15వ వార్డు సవిత్రుపేటలో గత సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో శివ అనే వ్యక్తి ఇల్లు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. వారి పరిస్థితిని గమనించిన తాడేపల్లిగూడెం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి.రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో గురువారం బాధితుడిని పరామర్శించి నిత్యావసర వస్తువులు, వంట సామగ్రి, దుప్పట్లు అందజేశారు. సంస్థ కోశాధికారి ఎర్ర ఆంజనేయులు, కార్యదర్శి మిరియాల కిశోర్, యెగ్గిన శరత్‌బాబు, బురిడి సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా రహదారుల అభివృద్ధి

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతిస్తోంది. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నేతృత్వంలో కొనసాగుతున్న అభివృద్ధిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇరగవరం మండలం పెద్దిరెడ్డిపాలెం, కంతేరు గ్రామాల్లో నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. 1185 మీటర్లు మేర రూ.45 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం రోడ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ దిశగా దృష్టి సారించడం శుభపరిణామం అని పలువురు పేర్కొంటున్నారు.

పెద్దిరెడ్డిపాలెంలో కొనసాగుతున్న పనులు

స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన

తణుకు, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ సూచించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కార్యాలయంలో మహిళా స్వయం ఉపాధిపై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా కాస్మొటిక్ ట్రైనర్ కంభంపాటి లీలావతి మహిళల స్వయం ఉపాధికి హెర్బల్ సబ్బులు, షాంపూలు, క్రీమ్స్, నూనెల తయారీపై అవగాహన కల్పించారు.

మాధవరం ఆరోగ్య కేంద్రం పరిశీలన

మాధవరం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మాధవరం ఆరోగ్య కేంద్రాన్ని సహాయ మలేరియా అధికారి వై.నాగబాబు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ఫ్రైడే డ్రైడే నిర్వహణపై ఆరా తీశారు. రోగ నిర్ధారణ పరీక్షలను, దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఏవీ వెంకటేష్, టి.సింధు, ఎంపీహెచ్‌ఈవో జి.వెంకటేశ్వరరావు, సబ్ యూనిట్ అధికారి ప్రసాద్, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
శుక్రవారం డిసెంబరు 12, 2025 5

రీమా.. అందాల భామ

సుండుపల్లి, న్యూస్‌టుడే: ఇటీవల జైపూర్‌లో నిర్వహించిన మిస్ ఎకో ఇంటర్నేషనల్ ఇండియా 2025 పోటీల్లో సుండుపల్లెకు చెందిన షేక్ రీమా విజేతగా నిలిచింది. ఆమె షాహినా జహూద్, బాషాల కుమార్తె. రీమా బెంగళూరులో ఇంటర్మీడియట్ స్థాయి విద్య పూర్తి చేసింది. జైపూర్‌లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేలో మిస్ ఎకో ఇంటర్నేషనల్ ఇండియా పోటీల్లో పాల్గొని కిరీటం దక్కించుకుంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, తన ఆసక్తి కిరీటం సాధనకు బాటలు వేసినట్లు ఆమె తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతినిధిగా పాల్గొని ప్రతిభ చాటేందుకు సన్నద్ధమవుతానని చెప్పారు. కిరీటం గెలిచిన తర్వాత స్వగ్రామానికి వచ్చిన ఆమెను పలువురు అభినందించారు.

కడప.. హాకీ విజేత

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అండర్ -17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు గురువారంతో ముగిశాయి. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు గెలుపు కోసం హోరాహోరీ తలపడ్డారు. ఫైనల్స్‌లో కడప - విశాఖపట్నం జిల్లాల జట్లు పోటీ పడగా.. కడప విజేతగా నిలిచింది.

వినాశకాలే అరాచక బుద్ధి

రాజంపేట ఇలాకాలో సాగుతున్న భూదందాలు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- రాజంపేట గ్రామీణ: రాజంపేట నియోజకవర్గంలో కొందరి వైకాపా నేతల అరాచకాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. వారి ఆగడాలు ఆగడం లేదు. తెదేపాలోని కొందరి సహకారంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైకాపా హయాంలో ఆ పార్టీ నేతలతో అంటకాగిన అధికారులు ఇందుకు తమవంతు సహకారం అందిస్తున్నారు. ఈ పరిణామాలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. భూఅక్రమాలపై ఉక్కుపాదం మోపాలని పదే పదే చెబుతున్నా ప్రభుత్వ పెద్దల మాటలను చెవికెక్కించుకోకపోవడంపై తెదేపా శ్రేణులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నాయి.

నందలూరు మండలం నల్లతిమ్మాయపల్లె వద్ద గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ ఏర్పాటైంది. ఈ భూమి చుట్టూ వైకాపా నేతకు చెందిన మామిడి తోట ఉంది. కాలనీ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి సదరు నేత విద్యుత్తు స్తంభాలను కూల్చివేయించారు. సమీపంలోని ఇరవై ఎకరాల్లో పాగా వేశారు. ఇదే నేత నందలూరు, రాజంపేట మండలాల్లో విలువైన ప్రభుత్వ భూములు కాజేశారు.

పాగా వేశారు.. పాడేసుకున్నారు

రాజంపేట మండలం తాళ్లపాక రెవెన్యూ గ్రామంలోని ఎంజీ పురం ప్రభుత్వ భూమికి ఇద్దరు నేతలు అక్రమంగా డీకేటీ పట్టా పొందారు. రాజంపేట, నందలూరుకు చెందిన ఆ ఇద్దరు.. ఆ తర్వాత దొడ్డిదారిలో డీసీసీబీ రుణం కూడా తీసుకున్నారు. ఉద్దేశ పూర్వకంగా ఆ మొత్తం చెల్లించకుండా ఎగవేశారు. వేలం వేయగా ఆపై ఆ ఇద్దరు నేతలే పాడుకుని భూమిని దక్కించుకున్నారు. తాజాగా అందులో వెంచర్ వేసి ఇళ్ల స్థలాల కింద అమ్మకానికి పెట్టారు.

అనుమతులు లేకుండానే వెంచరు

వైకాపాకు చెందిన కొందరు నేతలు రాజంపేట పట్టణానికి సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ వెంచర్ వేశారు. విషయం తెలుసుకున్న పురపాలక కమిషనర్ నోటీసు ఇచ్చారు. అంతే తెదేపాకు చెందిన ఓ కీలక నేత రంగంలోకి దిగారు. వైకాపా నేతల వెంచర్‌కు అండగా నిలిచారు. కమిషనర్‌పై ఒత్తిడి తెచ్చి నోటీస్ ఉపసంహరించుకునేలా చేశారు.

నందలూరుకు చెందిన వైకాపా ప్రజాప్రతినిధి భర్త ఒకరు రాజంపేట మండలం మన్నూరు రెవెన్యూ గ్రామంలోని జాతీయ రహదారిని ఆక్రమించారు. రాత్రికి రాత్రే దౌర్జన్యంగా దుకాణాలు నిర్మించారు. అయినా అటు జాతీయ రహదారుల విభాగం, ఇటు రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. ఇతనే గతంలో ఓ దళితుడిపై దాడి చేసి గాయపర్చారు.

ఆర్టీసీ మృత్యు చక్రాలు

2023 జులై 23	2025 ఆగస్టు 24	2025 డిసెంబరు 10
● పుల్లంపేట వద్ద ఆర్టీసీ-కారు ఢీకొని ఐదుగురు మృతిచెందారు.	● కడప శివారులో ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకుల ప్రాణాలు గాలిలో కలిశాయి.	● ఎర్రగుంట్ల వద్ద బస్సు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు.

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే: సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ పెట్టింది పేరు. అలాంటి బస్సులు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. బస్సుల చక్రాలు మృత్యు ఘంటికలు మోగిస్తున్నాయి. ప్రతి మంగళ, శుక్రవారం కడపలోని జిల్లా ఆర్టీసీ కార్యాలయంలో డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అప్పటికీ ఫలితం కనిపించడం లేదు. అద్దె బస్సులతో చోటుచేసుకుంటున్నవే ఎక్కువగా ఉంటున్నాయి. అద్దె బస్సు డ్రైవర్లలో కొందరు ఇష్టారాజ్యంగా నడుపుతున్నారు. పూర్తిస్థాయిలో పరీక్షించకుండానే బస్సుల స్టీరింగ్ అప్పగిస్తుండటం ఇందుకు కారణం. కొన్ని సార్లు బస్సుల సామర్థ్యం సక్రమంగా లేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

● జిల్లాలోని డిపోలు:	● జిల్లా వ్యాప్తంగా	● 2.25 లక్షల
కడప, మైదుకూరు, బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల	బస్సులు రోజూ 3.26 లక్షల కిలోమీటర్లు తిరుగుతున్నాయి.	మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి.

చివరికి రహదారే దిక్కాయే

ఈ ఏడాది వరుణుడు కరుణించడంతో పాటు కేసీ కాలువ నుంచి నీటిని ముందుగా విడుదల చేశారు. దీంతో చాపాడు మండలంలో రైతులు వరి పంటను విస్తారంగా సాగు చేశారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు అనువైన స్థలాలు లేకపోవడంతో రైతులు నిర్మాణంలోని విజయవాడ- బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేపై ధాన్యం ఆరబోసుకుంటూ.. అక్కడే విక్రయాలు సాగిస్తున్నారు. - న్యూస్‌టుడే, చాపాడు

ఈ- ఆఫీసులో మనోళ్లు నెమ్మది!

ఈనాడు, కడప: దస్త్రాల్ని ఆన్‌లైన్‌లో(ఈ-ఆఫీస్) పరిష్కరించడంలో మంత్రులు, అధికారుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి మార్కులు వేశారు. ఈ విషయంలో ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చివరి స్థానంలో ఉండగా.. కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ 13వ స్థానంలో నిలిచారు. జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ చివర నుంచి మూడో స్థానం(24వ స్థానం)తో సరిపెట్టుకున్నారు.

● ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేషీకి జులై 15 నుంచి ఈ నెల 9 వరకు మొత్తంగా 690 దస్త్రాలు రాగా 669 వరకు పరిష్కరించారు. దస్త్రాల పరిష్కారానికి సగటున 15 రోజుల 19 గంటల 53 నిమిషాల సమయం తీసుకున్నారు.

● కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆయా శాఖల సమస్యల పరిష్కారంలో కొంత ప్రత్యేక చొరవ కనబరిచారు. వివిధ విభాగాల నుంచి జులై 15 నుంచి ఈ నెల 9 వరకు ఆయన లాగిన్‌కు 1,913 దస్త్రాలు వస్తే.. 1,895 పరిష్కరించారు. సగటున రెండు రోజుల 2 గంటల 56 నిమిషాల సమయం తీసుకున్నారు. రాష్ట్రంలో మధ్యమ స్థానంలో నిలిచారు.

● జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ దస్త్రాల పరిష్కారానికి సగటున ఏడు రోజుల 23 గంటల సమయం తీసుకున్నారు. జులై 15 నాటికే 133 దస్త్రాలు పెండింగ్‌లో ఉండగా.. ఆ తర్వాత వచ్చిన 1,064 కలిపి మొత్తంగా 1,080 వరకు పరిష్కరించారు. ఇందుకు సగటున వారానికి పైగా సమయం తీసుకున్నారు.

తలమానికానికి సొంత గూడూ లేదు

◆ నెలకు రూ. కోట్లలో విక్రయాలు
◆ అద్దె భవనంలోనే కార్యకలాపాలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో పట్టు పరిశ్రమల సమాఖ్య(సిరిఫెడ్) ఉంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో 2005 నుంచి ప్రొద్దుటూరులో డూపియాన్ పట్టుదారం(కచ్చా/పేక) విక్రయాలు సాగిస్తున్నారు. ఈ కేంద్రం ప్రస్తుతం పసిడిపురికి తలమానికంగా ఉంది. హిందూపురం, పలమనేరు, కదిరి, ధర్మవరం, కృష్ణా జిల్లాలోని హనుమాన్ జంక్షన్ రీలర్స్(అమ్మకందారులు) తెచ్చిన డూపియాన్ పట్టు దారాన్ని బహిరంగ వేలంలో ఇక్కడ విక్రయిస్తుంటారు. ఈ సందర్భంగా కొనుగోలుదారుల నుంచి కిలోకు రూ.8 చొప్పున కమీషన్ వసూలు చేస్తుంటారు. ఇంతవరకు బాగానే ఉంది. ఇంతటి కీలకమైన కార్యాలయం స్థానిక ముస్లింపురంలోని ఓ అద్దె భవనంలో గత ఇరవై ఏళ్లుగా కొనసాగుతోంది. ఇందుకుగాను నెలకు

ప్రొద్దుటూరులో అద్దె గదిలో ఉన్న సిరిఫెడ్ కార్యాలయం

రూ. 20,300 చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. ఈ మొత్తంతో ఏకంగా స్థలం కొనుగోలుతో పాటు సొంత భవనం ఏర్పాటు చేసుకోవచ్చని.. ఆ దిశగా చర్యలు లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై జిల్లా సెరిఫెడ్ అధికారి రామశివ దీక్షిత్ మాట్లాడుతూ.. కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటుకు అనువైన స్థలం అన్వేషిస్తున్నామన్నారు. భూమి కేటాయిస్తే అద్దె భారం ఉండదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

సిరిఫెడ్ కార్యాలయంలో డూపియాన్ పట్టు దారం వేలంలో పాల్గొన్న మాస్టర్ వీవర్స్‌లు

దేశ, విదేశాలకూ ఎగుమతులు

రెండో రకమైన మల్బరీ డూపియాన్ పట్టుదారం అమ్మకాలకు రాష్ట్రంలో ప్రొద్దుటూరు కేంద్రంగా కొనసాగుతోంది. ● మాస్టర్ వీవర్లు నెలకు 12 నుంచి 15 వేల కిలోల డూపియాన్ ముడిపట్టును బహిరంగ వేలంలో ఇక్కడ కొనుగోలు చేస్తుంటారు. విలువ రూ. 2.50 కోట్ల వరకు ఉంటుంది. ● రోజుకు కనీసం రూ. 20 లక్షలకు పైగా మాస్టర్ వీవర్లు సరకు కొనుగోలు చేస్తుంటారు. ● పేక(పట్టుదారం)తో గుంత, పైమగ్గాలపై డూపియాన్ వస్త్రాలకు దేశ, విదేశాల్లో గిరాకీ ఉంది. ● బెంగళూరు మార్కెట్ కేంద్రంగా వీటిని ఐరోపా, గల్ఫ్ దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు.

ఉత్కంఠ వీడింది.. ఎన్నిక ముగిసింది

కేఎంసీ మేయర్‌గా పాకా సురేష్

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగర పాలక సంస్థ మేయర్ పదవికి సంబంధించి వారం రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తెర పడింది. కేఎంసీ మేయర్‌గా 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ కుమార్ ఎన్నికయ్యారు. తెదేపాకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ ఎన్నికకు దూరంగా ఉన్నారు.

కార్పొరేషన్ కార్యాలయ భవనం వద్ద బందోబస్తు

జేసీ అదితిసింగ్ నుంచి ఎన్నిక పత్రం స్వీకరిస్తున్న పాకా సురేష్

దీంతో వైకాపాకు మార్గం సుగమం అయింది. తొలుత జేసీ అదితిసింగ్ కేఎంసీ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డితో పాటు 38 మంది వైకాపా కార్పొరేటర్లు హాజరయ్యారు. అనంతరం పాకా అభ్యర్థిత్వాన్ని డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, 30వ డివిజన్ కార్పొరేటర్ షఫీ బలపరిచారు. పోటీకి ఇతరులు ముందుకు రాకపోవడంతో సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి నియామక పత్రం అందించారు. ఓటింగ్ సమయంలో మాజీ మేయర్ సురేష్‌బాబు, పాకా సురేష్ పక్కపక్కనే కూర్చున్నారు. ఎన్నిక అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ బాధ్యుడు అంజాద్‌బాషా, కార్పొరేటర్లు, నాయకులు నూతన మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలకు పదో డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది.

సురేష్‌ను అభినందిస్తున్న వైకాపా నేతలు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు

రేపు నవోదయ ప్రవేశ పరీక్ష

కడప విద్య, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు జిల్లాలోని పద్నాలుగు కేంద్రాల్లో శనివారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు డీఈవో షంషుద్దీన్ తెలిపారు. మొత్తం 2,616 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు. హాల్‌టికెట్లతో గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఉదయం 11.30 తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చకచకా నిత్యాన్నదానం ఏర్పాట్లు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రాముడి దర్శనానికి వచ్చే భక్తులకు మూడు పూటలా భోజన వసతి కల్పించేందుకు తితిదే ముందుకొచ్చింది. అందుకుగాను శ్రీరామ కుటీరం(ప్రస్తుతం అన్నప్రసాద కేంద్రం) కాలిబాట పక్కనే ఉన్న ఉద్యాన వనంలో అవసరమైన పనులకు కేంద్ర పురావస్తు శాఖ ఉన్నతాధికారులు ఇటీవల అనుమతిచ్చారు. ఈ నేపథ్యంలో సివిల్ విభాగం సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో జర్మన్ షెడ్డును గురువారం ఏర్పాటు చేశారు. వర్షం కురిసినా తడవకుండా ఉండేలా.. ఒకేసారి 200-250 మంది భక్తులు కూర్చునేలా 60 x 40 అడుగుల వైశాల్యంతో పందిరి ఏర్పాటు చేస్తున్నారు. కూరగాయలు, సరకుల నిల్వకు ఇక్కడే ప్రత్యేక గదిని సిద్ధం చేస్తున్నారు. వంట తయారీకి అవసరమైన బాయిలర్లు, ఇతర యంత్ర సామగ్రిని తిరుపతి నుంచి తెప్పిస్తున్నారు. ఈ నెల 30న ముక్కోటి ఏకాదశిలోపే పనులన్నీ పూర్తి చేస్తామని సివిల్ ఏఈ కె.అమరనాథ్‌రెడ్డి తెలిపారు.

ఒంటిమిట్ట శ్రీరామ కుటీరంలో ఏర్పాటు చేసిన జర్మన్‌షెడ్

వేదిక నుంచి ప్రసంగిస్తున్న కలెక్టర్ శ్రీధర్

నీటి నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: నీటి భద్రతతోనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కలెక్టర్ శ్రీధర్ స్పష్టం చేశారు. ఐఐటీ దిల్లీ- నీతి ఆయోగ్ దిల్లీలో సంయుక్తంగా నిర్వహించిన ఇండియా వాటర్ ఇంపాక్ట్ సమ్మిట్‌కు కలెక్టర్ శ్రీధర్ హాజరై ప్రసంగించారు. వర్షపు నీటి సంరక్షణ, నదుల ప్రవాహ నిర్వహణ మెరుగు, భూగర్భ జలాల పెంపు, నదీ పరీవాహక నిర్వహణ వంటి అంశాలపై ఆయన మాట్లాడారు. నీటి నిర్వహణకు ఒక డిస్ట్రిక్ట్ వాటర్ గవర్నెన్స్ కమిటీ, డిస్ట్రిక్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు.

ఉపాధ్యాయుల ఆటవిడుపు

త్రోబాల్ ఆడుతున్న మహిళా ఉపాధ్యాయినులు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల్లో ఒత్తిడిని తొలగించడంతో పాటు వారిలో నూతనోత్సాహానికి కూటమి ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా కడప డివిజన్ పరిధిలోని చింతకొమ్మదిన్నె, కడప, కమలాపురం, పెండ్లిమర్రి, చెన్నూరు, ఒంటిమిట్ట, ఖాజీపేట, వల్లూరు, సిద్దవటం మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ పోటీలను గురువారం చేపట్టారు. పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించగా.. సుమారు 250 మంది పోటీ పడ్డారు. పోటీలకు టోర్నమెంట్ కోఆర్డినేటర్లుగా శివశంకర్‌రెడ్డి, జిలానీబాషా వ్యవహరించారు. కేఎస్ఆర్ఎంలో ఏర్పాటు చేసిన పోటీల ప్రారంభోత్సవానికి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

25 మంది ఏపీ ఎస్పీడీసీఎల్ ఉద్యోగులపై చర్యలు

తిరుపతి, న్యూస్‌టుడే : ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న 25 మంది అధికారులు, సిబ్బందిపై సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి గురువారం క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఒక ఈఈ, ఐదుగురు డీఈఈలు, 13 మంది ఏఈలు, ఒకరు చొప్పున జూనియర్ ఇంజినీర్, లైన్ ఇన్‌స్పెక్టర్, జూనియర్ లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్, మరో ఇద్దరు ఎనర్జీ అసిస్టెంట్లపై చర్యలకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరందరిపై తీవ్రమైన ఆరోపణలు రావడంతో అంతర్గత విచారణ అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. పైస్థాయి అధికారుల సహకారంతో వీరిలో కొందరు క్షేత్రస్థాయిలో ప్రతి పనికి ఓ ధర నిర్ణయించి అక్రమంగా వసూలు చేసినట్లు విచారణలో తేలింది. కడప సర్కిల్‌లో ఈఈగా విధులు నిర్వహిస్తున్న ఎన్.రాజశేఖర్‌రెడ్డి కోర్టు కేసులకు సంబంధించి అప్పీల్‌ను సకాలంలో ఫైల్ చేయకపోవడంపై వివరణ ఇవ్వాలంటూ ఆదేశించారు.

నైపుణ్యమే రక్షణ కవచం

◆ 14 వరకు హస్త కళా వారోత్సవాలు
◆ ప్రోత్సాహం కోరుతున్న కళాకారులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మీరు ఏదేని ప్రసిద్ధ దేవాలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకుంటే.. అక్కడ కనిపించే కవచాలు ఆ ఊరి కళాకారుల చేతిలో సుందరంగా రూపుదిద్దుకున్నది కావొచ్చు. వారు శిల్పాలను చెక్కితే జీవకళ ఉట్టి పడుతుంది. దేవతామూర్తులకు కవచాలు తయారు చేస్తే ఎంతో సుందరంగా ఉంటాయి. పంచలోహాలతో రకరకాల విగ్రహాలు, కిరీటాలు, అభరణాలను అద్భుతంగా తీర్చిదిద్దుతారు. ఆ నైపుణ్యమే వారిని వెతుక్కుంటూ కడప, అన్నమయ్య, అనంతపురం, నంద్యాల, కర్నూలు తదితర జిల్లాల నుంచి భక్తులు శిలా విగ్రహాల తయారీకి వచ్చేలా చేస్తుంది.

గూడెంచెరువులో వెండి కవచాల తయారీలో నిమగ్నమైన కళాకారులు

● **తయారీలో వహ్వా:** జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలోని రాజీవ్ నగర్‌లో సుమారు పాతికేళ్ల నుంచి ఆల్వార్ కుటుంబం ఇలాంటి హస్తకళల్లో నిమగ్నమై ఉంది. పంచ లోహాలతో హనుమత్, గరుడ, ఒంటె వాహనాలు, ద్వార బంధాలు, పల్లకీలు తయారు చేస్తుంటారు. పంచలోహ విగ్రహాలు, మకర తోరణాలు, శిలా విగ్రహాల రూపకల్పనలోనూ సిద్ధహస్తులు. ఎత్తు, వెడల్పు ప్రకారం ఒక్కో వస్తువు తయారీకి కనీసం రెండు నెలల సమయం తీసుకుంటారు. చూడచక్కగా రూపొందించి వహ్వా అనిపిస్తారు. అరుదైన ఈ కళ అంతరించిపోకుండా ఉండేందుకు, ఇతరులకు నేర్పేందుకు ప్రభుత్వం ఆధునిక పరికరాలు సమకూర్చాలని, రాయితీ రుణాలు అందజేస్తే తమ వంటి కళాకారులకు ఎంతో ప్రోత్సహించినవారవుతారని జక్కా కులశేఖర్ ఆల్వార్ అనే శిల్ప కళాకారుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

(c) eenadu

ముగిసిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు

ప్రథమ స్థానంలో నిలిచిన కడప జిల్లా జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే : అండర్ -17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీల విజేతగా కడప జిల్లా జట్టు నిలిచింది. వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న హాకీ పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్లో కడప - విశాఖపట్నం జిల్లా జట్టు తలపడగా.. కడప జిల్లా జట్టు 2-0 స్కోరుతో విజయం సాధించి విన్నర్‌గా నిలిచింది. విశాఖపట్నం జిల్లా జట్టు రన్నర్స్ స్థానంతో సరిపెట్టుకుంది. తృతీయ స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా జట్టు, నాల్గో స్థానంలో అనంతపురం జట్టు నిలిచింది. విజేతలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి బహుమతులు అందజేసి మాట్లాడారు.

రిమ్స్‌లో రోగులకు దారేదీ!

రోగిని చక్రాల కుర్చీలో ఐపీ నుంచి ఓపీ విభాగానికి తీసుకెళ్లేందుకు అష్ట కష్టాలు పడుతున్న బంధువులు

కడప సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే : రిమ్స్‌లో ఐపీ నుంచి ఓపీ రావాల్సిన రోగులకు సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐపీ వార్డుల్లో ఉండి వైద్యం తీసుకునే రోగులు నడవలేని, లేవలేని వారు అత్యవసర విభాగాల్లో వైద్యం తీసుకుంటున్న రోగులకు సీటీ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్ స్కాన్, ఎక్సెరే, ఇరత రక్త పరీక్షలు చేయించాలంటే ఓపీ విభాగానికి తీసుకుని రావాలి. వారిని స్ట్రెచ్చర్ లేదా చక్రాల కుర్చీల్లో ఎక్కించుకుని రావాల్సి ఉంటుంది. ఐపీ నుంచి ఓపీకి రావాలంటే మూడు చోట్ల గేట్ల కోసం కట్టలు కట్టి ఉన్నారు. మరో చోట ఇనుప కడ్డీలు ఏర్పాటు చేశారు. ఈ కట్టలను దాటి చక్రాల కుర్చీలు, స్ట్రెచ్చర్‌లు రావాలంటే చాలా కష్టం. గతంలో గేటుకు ఇరు వైపులా చెక్కలు ఏర్పాటు చేశారు. కానీ అవి ప్రస్తుతం పాడైపోయాయి. మరో చోట ఏర్పాటు చేసిన కడ్డీలు సైతం ఊడిపోయాయి. గుంతలుగా ఏర్పడ్డాయి. ప్రస్తుతం రోగిని స్ట్రెచ్చర్, చక్రాల కుర్చీలో ఓపీకి తీసుకుని రావాలంటే రోగులు వారి బంధువులు నానా యాతన పడుతున్నారు. రోగిని కట్టలు దాటించాలంటే కనీసం ముగ్గురు, నలుగురు మనుషులు ఉంటేనే అది సాధ్యమవుతుంది. ఎవరూ లేని వారు రోగిని అవతలికి దాటించలేక ఎవరైనా సహాయకులు వచ్చే వరకు కట్టల దగ్గర పెట్టుకుని నిరీక్షించాల్సిందే. సమస్య చిన్నదే అయినా రోగులు రోజూ పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారు. రోగులను స్ట్రెచ్చర్‌పై, చక్రాలకుర్చీలో తీసుకుని స్కానింగ్ కేంద్రాలకు ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలు రావాలి. ప్రస్తుతం రిమ్స్‌లో ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోలు రోగులకు అందుబాటులో ఉండటం లేదు. వారు ఇండెంట్‌కు వెళ్లడం తప్ప వేరే పని చేయడం లేదని పలువురు ఆరోపణలున్నాయి. దీంతో రోగుల బంధువులే రోగులను స్ట్రెచ్చర్‌లపై, చక్రాల కుర్చీలలో తీసుకుని స్కానింగ్ కేంద్రాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వారికి స్ట్రెచ్చర్, చక్రాలకుర్చీ తోయడం చేతకాక కొంత మంది రోగులను గేటు దాటించలేక కిందపడేసిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. అధికారులు స్పందించి ఐపీ ఓపీ మధ్యలో ఏర్పాటు చేసిన గేట్ల వద్ద స్ట్రెచ్చర్‌లు, చక్రాల కుర్చీలు సాఫీగా తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేయాలని రోగులు వారి బంధువులు కోరుతున్నారు.

అవస్థలు పడుతూ రోగిని తీసుకెళ్తున్న సహాయకులు

గ్యాస్ సిలిండర్ సరఫరాలో అక్రమ వసూళ్లు అరికట్టండి

దృశ్యమాధ్యమ సమీక్షకు హాజరైన జాయింట్ కలెక్టర్ అదితిసింగ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతం చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ దృశ్యమాధ్యమంలో జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ భరోసా, దీపం, రేషన్ సరఫరా, ప్రజా ఫిర్యాదులు, ధాన్యం కొనుగోలు, ప్రజా రవాణా సేవలు, రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై దిశానిర్దేశం చేసి పలు సూచనలిచ్చారు. దృశ్యమాధ్యమం అనంతరం జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ జిల్లాలోని క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీజీఆర్ఎస్‌ను పారదర్శకంగా అమలు చేయాలని, గ్యాస్ సిలిండర్ సరఫరాలో డెలివరీ బాయ్స్ అక్రమంగా డబ్బులు వసూళ్లను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా రవాణాలో ప్రయాణికుల సంతృప్తికరమైన సేవలందించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 15వ నాటికి అన్ని రంగాల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
S.O.P. No.15/2025

1) Myla Ujwala Prem Kumar, S/o M. Venkata Chalapathi Naidu, aged about 45 years, Occ. Business, 2) Saritha Sumadhura, W/o G. Suresh Kumar, D/o M.Venkata Chalapathi Naidu, aged about 47 years, Occ. house wife, 3) A. Swapna, W/o A Sreenivasulu, D/o M.Venkata Chalapathi Naidu, Aged about 49 years, Occ. house wife. Petitioners 1 to 3 all are Door No. 39/457-3, Om Santhi Nagar, Vivekananda Nagar, Kadapa Town and Mandal, Y.S.R. Kadapa District. Presently residing at 20-5-366A, Sanjay Gandhi Colony, Korlakunta Road, Thirupathi Town and Mandal ...Petitioners

Vs

Nil ...Respondent

[illegible]

SCHEDULE

An amount of Rs. 1,74,600/- (Rupees One Lakh Seventy Four Thousand Six Hundred only) lying with The Accounts Officer (Pension), E.P.F.O., Regional Office, Railway Station Road, Kadapa City and District under P.P.O. No. GRCDP00030576 being State Bank of India, Main Branch, Kadapa (Code No. 830).

ఇట్లు: A.V.RAMANA, B.A., LL.B
MANDA NAGESWARA RAO, M.A., LL.B.,
పిటిషనరు తరపు న్యాయవాదులు,
KADAPA / RAYACHOTY.

NOTICE
W.P. No.8204/2023 In The High Court of Andhra Pradesh
Respondent No.2: S.Subba Rami Reddy, S/o Rami Reddy

With reference to above mentioned Writ Petition and in complying the directions given by Hon'ble High Court order Dt. 11/11/2025 in W.P. No.8204/2023, giving this Notice. Please take notice that my client Mr. K.Ramesh Babu, S/o Venkataiah, has filed a Writ petition in Hon'ble High Court of A.P. Amaravati praying the Hon'ble court to Quash the order dated 19th January 2023 in L.A.C. No.3/2023 passed in Lok Adalat. Aggrieved by the said Lok - Adalat order, the above mentioned W.P. is being filed. S.Subba Rami Reddy, S/o Rami Reddy, R/o Erraguntla Town and Mandal, here by informed that, being Respondent No.2 in the above said case, your presence is very much required to adjudicate the matter. Hence please take this notice and ensure to attend the case on next adjournment Dt. 16/12/2025 either in person or through Advocate and enable us to conclude the matter.

Mudunuri Anand Kumar
High Court Advocate.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our PRODDATUR Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT CC	50	60,000	30,00,000
FT B	40	5,000	2,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager Mr. G. VIJAYA BHASKAR, for further details. Mobile No. 80082-88878, Landline: 08564-256733, 243978

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, తిరుపతి. ఫోన్ నెం.0877-2221464
అద్దెకు / లీజుకు భవనము కావలెను
మా నూతన శాఖలు 1. చింతకొమ్మ దిన్నె (సి కె దిన్నె) మరియు 2.ఖాజీపేట లను ప్రారంభించుటకుగాను అద్దె/లీజు ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ వసతులతో కూడిన 1500 చ.అ.ల వరకు కార్పెట్ ఏరియా గల భవనం కావలెను. ఆసక్తి గల వారు తేది. 19.12.2025న మ॥ 3 గం.ల లోపు దరఖాస్తు ఫారములు పంపవలెను. పూర్తి వివరములకు బ్యాంకు యొక్క వెబ్‌సైట్ www.iob.in లేదా మా కడప - జయానగర్ కాలనీ శాఖ - బ్రాంచి మేనేజర్: 8925951256ను సంప్రదించగలరు.
చీఫ్ రీజనల్ మేనేజర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పురపరిపాలన శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Short Tender Notice No.42 to 46/2025-26/E1, Dt: 11-12-2025
పులివెందుల పురపాలక సంఘము నందు అభివృద్ధి పనులకు సంబంధించి దిగువ తెలిపిన మేరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు కోరడమైనది.

వ. నెం.	టెండరు నోటీసు నెం.	పనుల సంఖ్య	అంచనా మొత్తము
1	42 to 46/2025-26 General Funds	5	రూ. 47.00 లక్షలు

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ప్రారంభపు తేది: 12.12.2025 ఉ॥ 11.00 గం.,
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 26.12.2025 మ॥ 3.00 గం.,
బిడ్స్ స్వీకరణ చివరి తేది: 26.12.2025 మ॥ 3.30 గంటలకు
బిడ్స్ తెరుచు తేది: 26.12.2025 సా॥ 4.30 గంటలకు
తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అంటే www.ap.eprocurement.gov.inలో చూడవచ్చును. ఫోన్: 9866556185.
సం/- కమిషనరు, పులివెందుల పురపాలక సంఘము

ఎక్సైజ్ నేరాలపై నిఘా పెంచాలి

మాట్లాడుతున్న ఎక్సైజ్ డీసీ జయరాజు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : ఉమ్మడి కడప జిల్లా పరిధిలో ఎక్సైజ్ నేరాలపై నిఘా పెంచాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు అధికారులను ఆదేశించారు. గొలుసు దుకాణాలు, సారా తయారీ, విక్రయ స్థావరాలపై దాడులు పెంచాలన్నారు. గురువారం కడప ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని ఎక్సైజ్ సీఐలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఒక్కో స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దాడులు చేశారు, ఎంత మందిని అరెస్టు చేశారు, ఇంకా పెండింగ్‌లో ఉన్న కేసులు తదితర వాటిని పరిశీలించారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న ఎక్సైజ్ నేరాలు కట్టడి చేయాలన్నారు. ములకలచెరువులో జరిగిన ఘటన జిల్లాలో ఎక్కడా జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఎక్సైజ్ నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంటు అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎక్సైజ్ పర్యవేక్షణ అధికారి రవికుమార్, ఎక్సైజ్ సీఐలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు ఎంపిక

కడప డిప్యూటీ డీఈవో రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ప్రణీత్‌రెడ్డి

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరంలోని ఎస్సీఎస్ఆర్ పురపాలిక ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి ప్రణీత్‌రెడ్డి రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు-2025లో భాగంగా ఏపీఎస్‌పీడీసీఎల్ వారు కడపలోని సైన్స్ సెంటర్‌లో 'ఇంధన పరిరక్షణ' అనే అంశంపై జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో ప్రణీత్‌రెడ్డి 58 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కడప డిప్యూటీ డీఈవో రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నాడు. పాఠశాల హెచ్ఎం సత్యబాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

జనవరిలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

కడప విద్య, న్యూస్‌టుడే : టీసీసీ - 2026 డ్రాయింగ్, హ్యాండ్లూమ్, వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్, హయ్యర్ గ్రేడ్‌లలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు జనవరిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు లోయర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులన్నారు. లోయర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్ష, లోయర్ గ్రేడ్ పరీక్షకు సమానమైన ఉత్తీర్ణత సాధించిన వారు సంబంధిత హయ్యర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులన్నారు. ఈ పరీక్షకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా డిసెంబరు 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో చెల్లించిన దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని దరఖాస్తు ఫారాలను 2026 జనవరి 6వ తేదీలోగా డీఈవో కార్యాలయంలో సమర్పించాలన్నారు.

ఏపీఐఐసీ భూముల పరిశీలన

మ్యాపు సహాయంతో చర్చిస్తున్న అధికారులు

మైదుకూరు, న్యూస్‌టుడే : పరిశ్రమల మౌలిక వసతుల సంస్థ మైదుకూరు మండలం నంద్యాలంపేట రెవెన్యూ పరిధిలో కేటాయించిన భూములను గురువారం ఆర్డీవో చంద్రమోహన్ పరిశీలించారు. తహసీల్దారు రాజసింహా నరేంద్రతోపాటు సర్వే అధికారులు, ఏపీఐఐసీ అధికారులు సంస్థకు కేటాయించిన భూములను పరిశీలించారు. కొలతలు వేసి భూమిని అప్పగించాలని ఆర్డీవో సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఈ భూములు అనువుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం రూ.3.17 కోట్లను కేటాయించింది. రోడ్డు, విద్యుత్తు సౌకర్యం కల్పించి పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి స్థలాలను కేటాయించే అవకాశం ఉంది.

క్రీడలతో మానసికోల్లాసం

క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని, ముఖ్యంగా ఒత్తిడిని దరి చేరనీయవని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు సంబంధించి డివిజనల్ స్థాయి లీగ్ క్రికెట్, త్రోబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎప్పుడూ విధి నిర్వహణలో ఉండటం వల్ల ఒత్తిడికి గురవుతుంటారని, అయితే ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల నూతన ఉత్తేజంతోపాటు ఉత్సాహం వస్తుందన్నారు. కార్యక్రమంలో డివిజనల్ సమన్వయకర్త ఎంఈవో గంగాధర్ నాయక్, తొమ్మిది మండలాల ఎంఈవోలు, తెదేపా మండల కన్వీనర్ కృష్టారెడ్డి, నాగిరెడ్డిపల్లె సొసైటీ అధ్యక్షుడు మోహన్‌బాబు, తెదేపా నాయకులు రామచంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

14న నాటక ప్రదర్శన

కడప విద్య: కడప నగరంలోని హరితా ఫంక్షన్ హాలులో ఈ నెల 14వ తేదీ సాయంత్రం 6 గంటలకు బుద్దిస్ట్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో 'బుద్ధునితో నా ప్రయాణం' నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు పిళ్లా కుమారస్వామిరెడ్డి తెలిపారు. గురువారం కడప నగరంలో వివిధ సంఘాల నాయకులు నాటక ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గుర్రప్ప, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు, న్యాయవాది సంపత్‌కుమార్, బుద్దిస్ట్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి లెనిన్ ప్రసాద్, సహాయ కార్యదర్శి భాస్కర్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, శంకర్‌ధీరజ్ పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఒకరికి తీవ్ర గాయాలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప శివారులోని చలమారెడ్డిపల్లెలో ఓ ఇంట్లో అయిదు కిలోల గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. చలమారెడ్డిపల్లెకు చెందిన రవి (40) ప్రైవేటు ట్రావెల్స్‌లో క్లీనర్‌గా పని చేస్తున్నాడు. ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడు. గురువారం రాత్రి ఇంట్లో వంట పని చేస్తుండగా ఒక్కసారిగా సిలిండర్ పేలడంతో స్లాబ్ కుప్పకూలిపోయి అతనిపై పడటంతో తీవ్రగాయాలయ్యాయి. పొక్లెన్ సహాయంతో స్లాబ్‌ను తొలగించి అతన్ని బయటికి తీసి ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో వేల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లింది. ఇంట్లో ఉన్న సామగ్రి కాలిపోవడంతో పాటు ఇల్లు పూర్తిగా దెబ్బతింది. రిమ్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కొండచిలువ కలకలం

కొండచిలువను పట్టుకున్న మధుసూదన్‌రెడ్డి

కొండాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లావనూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో సుమారు పది అడుగుల కొండచిలువ గురువారం సాయంత్రం కలకలం సృష్టించింది. నాగేంద్ర, ఆదినారాయణ ఇంటి పరిసరాల్లో భారీ కొండచిలువ కనబడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే పాములు పట్టే నేర్పరి మధుసూదన్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆయన అక్కడకు చేరుకుని కొండచిలువను పట్టుకున్నారు.. దీంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల కొండచిలువల సంచారంతో కాలనీలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాలనీల్లో పశువులు ఎక్కువగా ఉన్నాయని వాటికి ఏమైనా హాని చేస్తాయోమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ అధికారులు కాలనీ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇద్దరు విద్యార్థి సంఘం నాయకులపై కేసు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : విద్యాశాఖ కార్యాలయానికి వెళ్లి అధికారులను భయభ్రాంతులకు గురి చేసి వారి విధులకు ఆటంకం కలిగిస్తూ ఆరోపణలు చేస్తున్న ఇద్దరు విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసినట్లు చిన్నచౌకు ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డి తెలిపారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు, ఏపీ షెడ్యూల్డ్ కుల హిందూ మహాసభ అధ్యక్షుడు జయరాములు, పీఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కేబీ ఓబులేశు తరచూ కడప పాఠశాల విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయం వద్దకు వెళ్లి అధికారులపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ, అధికారుల నుంచి లబ్ధి పొందాలని భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరించారు. ఆర్జేడీ శ్యామ్యూల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భార్య గౌరు సుజాత (41)ను హత్య చేసిన కేసులో భర్త ప్రొద్దుటూరు మండలం శంకరాపురం గ్రామానికి చెందిన గౌరు రవిశంకర్‌రెడ్డిని గురువారం మూడో పట్టణ ఠాణా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల మేరకు.. శంకరాపురానికి చెందిన రవిశంకర్‌రెడ్డి చాపాడు మండలం రాజువారిపేటకు చెందిన సుజాతకు 16 ఏళ్ల కిందట పెళ్లైంది. స్థానిక బొల్లవరంలో ఉంటున్నారు. భర్త గతంలో వ్యవసాయంతో పాటు ఫైనాన్స్ వ్యాపారం చేసేవాడు. బరువు అధికంగా ఉండటంతో తగ్గేందుకు గతంలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. అతను మద్యానికి అలవాటు పడడంతో దంపతుల మధ్య గొడవలు జరిగేవి. భర్త ఆరోగ్యం క్షీణించగా భార్య అన్ని సపర్యలు చేసేవారు. భార్య తన బంగారం నగలను పుట్టింట్లో భద్రపరిచిందనే విషయంపై ఈ నెల 7న దంపతుల మధ్య మాటామాటా పెరిగింది. ఈ క్రమంలో భార్యను భర్త నెట్టగా ఆమె కిందపడి తల వెనుక భాగం మంచానికి బలంగా తగిలి చనిపోవడంతో ఆమె ఉరేసుకుని మృతి చెందినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. పోలీసులు అనుమానాస్పదంగా మృతిచెందినట్లు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION: KADAPA
Tender Notice No.03/EE/APMSIDC/Div/Kdp/2025-26, dt: 11.12.2025
Tender is invited through 'e' procurement platform for the following works

S. No.	Name of the work	Estimate Amount
I	Ayush Works	
1	Construction of Stand Alone Government Ayush Dispensary (Ayurveda) at Kandinimmayapalli in YSR District.	Rs.30.00 lakhs
2	Construction of Stand Alone Government Ayush Dispensary (Ayurveda) at Jammalamadugu in YSR District.	Rs.30.00 lakhs
3	Construction of Co-Located Government Ayush Dispensary (Ayurveda) at CHC, Chennur in YSR Kadapa District.	Rs.30.00 lakhs
4	Renovation of Old Ayush Dispensary Building (Ayurveda) at CHC, Sidhout in YSR Kadapa District.	Rs.30.00 lakhs
5	Construction of Co-Located Government Ayurva Dispensary at PHC, Chilamkur in YSR District.	Rs.20.00 lakhs
6	Construction of Co-Located Government Homeo Dispensary at PHC, C.K.Dinne in YSR Kadapa District.	Rs.20.00 lakhs
7	Construction of Co-Located Government Unani Dispensary at PHC, Khajipet in YSR Kadapa District.	Rs.20.00 lakhs
8	Construction of Stand Alone Government Ayush Dispensary (Ayurveda) at Pullampet in Annamayya District.	Rs.30.00 lakhs
9	Construction of Co-Located Government Ayush Dispensary (Homeo) at CHC, Rly.Koduru in Annamayya District.	Rs.30.00 lakhs
10	Construction of Co-Located Government Ayush Dispensary (Homeo) at CHC, Lakkireddypalli in Annamayya District.	Rs.30.00 lakhs
11	Construction of Co-Located Government Unani Dispensary at PHC, Penagalur in Annamayya District.	Rs.20.00 lakhs
II	DSH (APVVP) Maintenance works	
1	Providing DG set and Repairs to E.I at CHC Mydukur in YSR District.	Rs.26.00 lakhs
2	Providing Kitchen and Laundry at Porumamilla in YSR District.	Rs.26.00 lakhs
III	DME Maintenance works	
1	Maintenance of certain works in Teaching Hospitals in Government General Hospital, Kadapa, YSR District.	Rs.30.00 lakhs
2	Maintenance of certain works in Government Medical College, Kadapa, YSR District.	Rs.23.63 lakhs
3	Maintenance of certain works in Government Dental College and Hospital, Kadapa, YSR District	Rs.4.23 lakhs

Tender Schedules to be uploaded in www.apeprocurement.gov.in on 15.12.2025 For any other information and clarification, please contact the Executive Engineer, APMSIDC Division office, New RIMS Campus, Kadapa in office working hours. Ph. No.08562-225632 (8978680849) (8523839240)
EE/APMSIDC/DIV/KDP

టెట్‌కు 1,338 మంది హాజరు

కడప విద్య, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా నిర్దేశించిన పరీక్షా కేంద్రాల్లో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు మొత్తం 1,338 మంది హాజరయ్యారు. ఉదయం 710 మందికి గాను 674 మంది, మధ్యాహ్నం 710కి గాను 664 మంది హాజరయ్యారు. డీఈవో షంషుద్దీన్ పలు కేంద్రాలను తనిఖీ చేసి నిర్వహణ తీరును పర్యవేక్షించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకం

పులివెందుల, న్యూస్‌టుడే : కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పులివెందులకు చెందిన భాజపా రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ **దాసరి భానుప్రకాశ్** నియమితులయ్యారు. గురువారం కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో భానుప్రకాశ్‌కు చోటు దక్కింది. ఆయన పులివెందులలోని శ్రీవిద్యాధరి విద్యా సంస్థల సీఈవోగా ఉన్నారు.

ఇంధన పరిరక్షణ అందరి బాధ్యత

విజేతలతో కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, అధికారులు, విద్యార్థులు

కడప విద్య, న్యూస్‌టుడే : 'ఇంధనాన్ని విచ్చలవిడిగా వాడుకుంటూ పోతే భవిష్యత్ తరాలకు దొరకదు.. దాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత' అని కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా సైన్స్ మ్యూజియంలో ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు పురస్కరించుకుని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎస్‌పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీహరిసేవ్యానాయక్ మాట్లాడారు. అనంతరం పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి ఎంఈవో వెంకటరామిరెడ్డి, జిల్లా సైన్స్ మ్యూజియం క్యూరేటర్ రెహమాన్, జిల్లా సైన్స్ అధికారి వేపరాల ఎబినేజర్, ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఇంజినీర్ నాగశేషారెడ్డి, పూర్వ జిల్లా సైన్స్ అధికారి నిత్యానందరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యుత్తు ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రామలింగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక విశ్వేశ్వరయ్య భవన్ (ఇంజినీర్ల సంఘ భవన్)లో ఏర్పాటుచేసిన సంఘ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యుత్తు సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు చట్టం-2003కు 2025 సవరణ పేరుతో పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. విద్యుత్తు సంస్థలను కార్పొరేట్లకు అప్పగించేందుకు చూడటం అన్యాయమన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు ఉద్యోగ సంఘాలు మరింత పటిష్ఠం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు బాలకాశి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య, సంఘ నాయకుడు మల్లికార్జునరెడ్డి, ఏఐటీయూసీ నాయకుడు నాగసుబ్బారెడ్డి, డిస్కం అధ్యక్షుడు సురేశ్‌బాబు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కృపాకర్, ప్రతాప్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రామలింగారెడ్డి

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

ఇల్లు అమ్మబడును, ఇండిపెండెంట్ ఇల్లు (గ్రౌండ్‌ఫ్లోర్ & ఫస్ట్‌ఫ్లోర్), కడప, ఎర్రముక్కపల్లి, పి.ఎఫ్.ఆఫీసు డౌన్, గరుడాద్రి అపార్ట్‌మెంట్ దగ్గర. సంప్ర: 9963451132.

JOBS

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

ప్రముఖ SMLషోరూం నందు మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కడప. Cont: 7075183999, 7075184999.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626, 8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏ డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

కాలమానిని ఆవిష్కరిస్తున్న చర్చి పాలక మండలి ప్రతినిధులు

నూతన కాలమానిని ఆవిష్కరణ

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు సీఎస్ఐ గోల్డెన్ జూబ్లీ టౌన్ చర్చిలో గురువారం ఆ చర్చి పాలక మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి అధ్యక్షుడు సి. సోలమన్, కార్యదర్శి ప్రభుకుమార్ వివిధ అంశాలపై చర్చించారు. ముందస్తు క్రిస్మస్, కొత్త సంవత్సరం వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నూతన సంవత్సరం-2026 కాలమానిని ఆవిష్కరించారు. మండలి కోశాధికారి క్రిస్టఫర్, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో గురువారం అయ్యప్ప స్వామి సామూహిక పడిపూజ వైభవంగా చేపట్టారు. తెదేపా జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి 18 మెట్లను ఏర్పాటుచేసి ప్రత్యేకంగా పూలతో అలంకరించి అయ్యప్పస్వాములు భజనలు, కీర్తనల మధ్య వేడుకగా నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న భూపేష్‌రెడ్డి, స్వాములు

మేమున్నాం... మీకు తోడుగా... (10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు గ్రామీణ: 94942 94241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

?: బద్వేలు పురపాలికలోని లక్ష్మీపాళెం ఎస్సీ కాలనీలో, ప్రధాన రహదారిపై వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో అంధకారం నెలకొంది. ప్రజలు భయాందోళన చెందుతున్నారు. **-డేనియల్, లక్ష్మీపాళెం, దళితవాడ**

✓: వెలగని ఎల్ఈడీ దీపాలను గుర్తించి బాగు చేయిస్తాం.

?: బద్వేలు పురపాలికలోని శోత్రియం రామాపురంలో మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. దీంతో దోమలు ఎక్కువై అంటురోగాల బారిన పడుతున్నాం. **-నాగయ్య, శోత్రియం రామాపురం**

✓: శోత్రియం రామాపురంలో పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి పూడిక తీయించి దుర్వాసన లేకుండా చూస్తాం. **(పై సమస్యలకు పురపాలిక కమిషనరు నరసింహారెడ్డి సమాధానం చెప్పారు.)** **-న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ**

?: చియ్యపాడు గ్రామంలోకి ప్రవేశించగానే కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ద్విచక్రవాహనాల్లో వెళ్లేవారు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రివేళ వీధి దీపాలు పనిచేయడంలేదు? **-చియ్యపాడు గ్రామప్రజలు**

✓: వీధి దీపాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటాం. కుక్కల బెడదపై అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తాం. **-చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి**

?: చాలా కాలంగా కరెంటు తీగలు ఇళ్లమీద వెలుతున్నాయి. ప్రమాదాలు జరగకముందే సమస్య చక్కదిద్దాలని పలుమార్లు విద్యుత్తు శాఖాధికారుల దృష్టికి వెళ్లినా ప్రయోజనంలేదు? **-రెడ్డెయ్యరెడ్డి, వెదురూరు**

✓: సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. ప్రమాదాలు జరగకుండా చేస్తాం. **-గోవింద్, లైన్ఇన్‌స్పెక్టర్, -న్యూస్‌టుడే, చాపాడు**

?: మైదుకూరు పట్టణం బద్వేల్‌రోడ్డులోని గిరిజన పాఠశాల పరిసరాల్లో చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలి? **-రాజారెడ్డి, మైదుకూరు**

✓: చెత్త ఎత్తి వేయించి పరిసరాల బాగుకు చర్యలు తీసుకుంటాం. **-మధుబాబు, సచివాలయ ప్రజారోగ్య అధికారి** **-న్యూస్‌టుడే, మైదుకూరు**

తెలుగు భాషా కోయిలలు.. తాళ్లప్రొద్దుటూరు విద్యార్థులు

✧ సృజనాత్మకతతో ఆకట్టుకుంటున్న చిన్నారులు
✧ మంత్రి లోకేశ్ మెచ్చిన ఉపాధ్యాయుడి కృషి

పద్యాలు పఠిస్తున్న విద్యార్థులు

-న్యూస్‌టుడే, కొండాపురం

కొండాపురం మండలం తాళ్లప్రొద్దుటూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలోనే చదువుతున్నప్పటికి అమ్మభాషపై సాటిలేని పట్టు సాధిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చదువుతో పాటు సృజనాత్మకత ఎంతో అవసరం. మెదడుకు పదును పెట్టి సృజనాత్మకంగా ఆలోచించేవారు భవిష్యత్తులో ఏ రంగంలో నైనా రాణించే అవకాశం ఉంటుంది. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు ఆ పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులకు వేమన పద్యాలు, సుమతీ శతకాలు వాటి అర్థాలు, గణితం పజిల్స్ నేర్పిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఉపాధ్యాయుడు హయత్ బాషా పోస్టు చేస్తున్నారు. ఇలా విద్యార్థుల్లోని ప్రతిభను వీడియోలు తీసి వారిలోని ప్రతిభను అందరికి తెలిసేలా కృషి చేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్ సైతం మాస్టారి తెలుగు భాషాభిమానం చూస్తే ముచ్చటేస్తోందని ప్రశంసించారు. చక్కటి ప్రతిభను కనబరుస్తున్న విద్యార్థులపై ప్రత్యేక కథనం.

వందకుపైగా వేమన పద్యాలు పఠిస్తూ..

మేము వందకుపైగా వేమన పద్యాలను సులువుగా పుస్తకం చూడకుండా చెప్పగలం. వేమన, సుమతీ శతకాలను చెబుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ఉన్నాయి. దీంతో చాలా మంది మా ప్రతిభను ప్రశంసిస్తున్నారు. తెలుగు భాషపై మంచి ప్రావీణ్యం పొందుతున్నాం. **-ప్రణతి లక్ష్మి, సాయిచరిష్మారెడ్డి, ఐదో తరగతి**

56 సెకన్లలో రాష్ట్రాలు.. రాజధానుల పేర్లు

నేను కేవలం 56 సెకన్లలో దేశంలోని 28 రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లు చెప్పగలను. ఏ రాష్ట్రం పేరు అడిగినా దాని రాజధాని పేరును క్షణాల్లో చెప్పగలను. ప్రస్తుతం జాతీయ చిహ్నాలు గురించి నేర్చుకుంటున్నాం. గణితం పజిల్స్ వేగంగా చేస్తాను. **-సాత్విక, మూడో తరగతి**

భాషపై మమకారం

తెలుగు శతక పద్యాల్లో ఎంతో విలక్షణత, వైవిధ్యం పిల్లలకు నేర్పించా. సామాజిక మధ్యమాల్లో విద్యార్థులకు తెలుగు భాషపై ఉన్న ప్రతిభను అందరికి తెలిసేలా వాటిని పోస్టు చేశాను. దీంతో మంత్రి నారా లోకేశ్, సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌రావు అభినందించడంతో చాలా సంతోషం కలిగింది. **-హయత్‌బాషా, ఉపాధ్యాయుడు**

రేపు, ఎల్లుండి తాగునీటి సరఫరా నిలిపివేత

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో శనివారం, ఆదివారాల్లో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు పురపాలక ఇంజినీరు శ్రీనివాసులు తెలిపారు. జాతీయరహదారి విస్తరణ పనుల్లో భాగంగా వాల్వ్‌ల తొలగింపు, రామేశ్వరం హెడ్‌వాటర్ వర్క్స్ ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం, శనివారం మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత్తు సరఫరా పంపిణీ ఆగిపోవడం వలన రెండు రోజులకొకసారి తాగునీటిని పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.

త్రోబాల్ విజేత మైలవరం జట్టు

త్రోబాల్ ఆడుతున్న ఉపాధ్యాయినులు

చాపాడు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు డివిజినల్ స్థాయిలో ఉపాధ్యాయినుల త్రోబాల్‌లో మైలవరం జట్టు విజేతగా నిలిచినట్లు కోఆర్డినేటర్ చిట్టిబాబు తెలిపారు. గురువారం స్థానిక సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో డివిజనల్ స్థాయి క్రీడలను డిప్యూటీ డీఈవో మీనాక్షి ప్రారంభించారు. మొత్తం పది మండలాల నుంచి టీచర్లు పోటీల్లో పాల్గొనగా ఫైనల్లో చాపాడుతో తలపడి మైలవరం జట్టు ఉపాధ్యాయినులు విజేతగా నిలిచారన్నారు. ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు జరిగాయి. దువ్వూరు టీచర్లు క్రీడా దుస్తులు ధరించి ఆడుతూ అందరినీ ఆకర్షించారు. ఎంఈవోలు చంద్రశేఖర్, రవిశంకర్, సావిత్రి, ఓబులేసు, రామయ్య, చౌడయ్య పాల్గొన్నారు.

గ్యారేజీలో నీటి ఊట నివారణకు చర్యలు

స్పందనకు వందనం

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు ఆర్టీసీ గ్యారేజీలో నీటి ఊట రాకుండా యుద్ధప్రాతిపదికపైన చర్యలు తీసుకుంటామని కడప ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి తెలిపారు. 'ప్రమాదపుటంచున డీజిల్ బంక్' అన్న శీర్షికన బుధవారం 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి ఆయన స్పందించారు. గురువారం ఆర్టీసీ గ్యారేజీలో పూడికతో నిండిన మురుగు కాలువ, ఆవరణలో నిలిచిన నీటి ఊటను స్థానిక పుర కమిషనర్ నరసింహారెడ్డి, ఆర్టీసీ ఈఈ శ్రీనివాస శర్మ, ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్‌తో కలిసి పరిశీలించారు. గ్యారేజీ అపరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టాలని ఆదేశించారు. బస్టాండులో ప్రయాణికులకు సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామన్నారు. బస్టాండు ఆవరణలో నూతన అద్దె రూములను త్వరలో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందుకు ఆర్డీవో చంద్రమోహన్‌తో చర్చించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని స్టేడియంలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అండర్-17 బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో జమ్మలమడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన **నాగమౌనిక** ప్రతిభ కనబరిచి జిల్లా జట్టు రెండో స్థానంలో నిలపడంలో కీలక పాత్ర పోషించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు శాంతకుమారిని, నాగమౌనికను గురువారం ప్రిన్సిపల్ ప్రణీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

మృతుడి ఆచూకీ గుర్తింపు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌లో ఏర్పాటుచేసిన గుర్తుతెలియని మృతదేహాల ఫొటోను కుటుంబ సభ్యుడు గుర్తించినట్లు గురువారం రైల్వే ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 9వ తేదీన గుర్తుతెలియని రైలు కిందపడి ఓ వ్యక్తి మృతి చెందారు. ఇలాంటి వారి ఫొటోలను ఉంచిన ప్రత్యేక నోటీసు బోర్డు ద్వారా షేక్ మహబూబ్‌బాషా అనే వ్యక్తిని గురువారం అతని కుమారుడు హాజీపీరా గుర్తించారని పోలీసులు తెలిపారు.

మడూరు కాలువలో పడిన వ్యక్తి.. కాపాడిన ప్రజలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం శ్రీనివాసనగర్ పరిధిలో గురువారం ఉదయం మాబూ అనే వ్యక్తి మడూరు వరదకాలువలో పడ్డారు. ఈ ప్రాంతం నుంచి వెలుతున్న కొందరు గుర్తించారు. ఆ వార్డు కౌన్సిలర్ జిలానీబాషా స్థానికుల సహకారంతో కొబ్బరిపీచు తాడు సాయంతో బయటకు లాగారు. మద్యం మత్తులో ఉండడం, కాలువకు ప్రహరీ లేకపోవడం వలన ఈ సంఘటన జరిగినట్లు కౌన్సిలర్ చెప్పారు. చిన్నారులైతే మరణించే అవకాశం ఉందని కౌన్సిలర్‌తో పాటు ఆప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల కిందట రెండో పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన ఓ విద్యార్థి సైకిల్ తొక్కుతూ వరద కాలువల్లోకి పడుతున్న సమయంలో స్థానికులు ప్రమాదం బారినుంచి కాపాడారని.. ఇక్కడ గోడ నిర్మించాలని ఆరో తరగతి చదువుతున్న ఎబినేజర్ అనే విద్యార్థి కమిషనర్‌కు పది రోజుల కిందట ఫిర్యాదు కూడా చేశారు.

కొత్తపల్లె కాలువలో పడిన ట్రాక్టర్ : స్థానిక శాంతకుమారివీధి ఉస్మాన్‌మసీదుకు ముందు వైపున్న కొత్తపల్లె వరద కాలువలో గురువారం ఇటుకల ట్రాక్టర్ బోల్తాపడింది. ట్రాలీ పూర్తిగా మరలకపోవడంతో డ్రైవర్, మరో కార్మికుడు పడి గాయపడ్డారు. రక్షణ గోడ లేకపోవడం వలన ఈ దుస్థితి నెలకొంది.

రెండు తులాల బంగారం చోరీ

చాపాడు, న్యూస్‌టుడే: మండలంలోని సిద్దారెడ్డిపల్లెకు చెందిన సుబ్బిరెడ్డి ఇంట్లో జరిగిన చోరీపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిన్నపెద్దయ్య తెలిపారు. మంగళవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో చోరీకి పాల్పడ్డారని రెండు తులాల బంగారం, కొంత నగదు అపహరించారని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

పైపులు ధ్వంసంపై ..: పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: తన పొలంలోని సాగునీటి పైపులను ధ్వంసం చేశారని రామేశ్వరం గ్రామానికి చెందిన రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్, స్టార్టర్, సాగునీటి పైపులను అదేగ్రామానికి చెందిన లక్షుమయ్య, లక్ష్మీదేవి, సురేష్ కోసివేశారని బాధితురాలు తెలిపారు. వీరిమధ్య భూముల భాగ పరిష్కారాల సమస్య ఉందని ఎస్సై తెలిపారు.

వేధింపులపై : పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణం సుమిత్రానగర్‌కు చెందిన పోతుగంటి షహీనాను ఆమె భర్త బాదుల్లా అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేశామని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోరుమామిళ్ల మండలం పుల్లివీడుకు చెందిన బాదుల్లా గత కొన్ని నెలలుగా వేధిస్తున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కె.సుగుమంచిపల్లెలో గడ్డివాముల దగ్ధం

కొండాపురం: కె.సుగుమంచిపల్లె గ్రామంలో వంశీ, ఓబులయ్యకు చెందిన రెండు గడ్డివాములు గురువారం తెల్లవారుజామున దగ్ధమయ్యాయి. తాడిపత్రి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. కానీ ఈ లోపే గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.లక్ష ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

మద్యం విక్రేత అరెస్టు

పెద్దముడియం, న్యూస్‌టుడే: మద్యం అక్రమంగా కలిగి ఉన్న ఒకరిని అరెస్టు చేసినట్లు గురువారం ఎస్ఐ.సుబ్బారావు తెలిపారు. మండలంలోని జీరెడ్డి కొత్తపల్లె గ్రామానికి చెందిన వంశీకుమార్‌రెడ్డి అక్రమంగా తన ఇంటి వద్ద మద్యం విక్రయిస్తుండగా దాడి చేసి అతని నుంచి 14 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్సీ చేసింది శూన్యం'

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: సుమారు 30 ఏళ్ల రాజకీయ జీవితంలో 20 ఏళ్ల పాటు అధికారంలో ఉన్నారు. అన్నేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏమి చేశారని వైకాపా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం స్థానిక తాడిపత్రి బస్టాప్‌లోని అన్న క్యాంటీన్‌లో భోజనం చేశాక ఆయన విలేకరులతో మాట్లాడారు. 2019 వరకు తెదేపాలో ఎమ్మెల్యే, మంత్రిగా అన్ని పదవులు అనుభవించిన ఎమ్మెల్సీ ఇప్పుడు వైకాపాలో చేరి చంద్రబాబును విమర్శించడం సమంజసమా అన్నారు. 18 ఏళ్లుగా దేవగుడి సోదరులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని తమపై బురదజల్లుతున్నారని, ఇసుక ట్రాక్టర్లన్నీ గుండ్లకుంట మీదుగానే జిల్లా సరిహద్దులు దాటుతున్నాయని, చేతనైతే వాటిని వెనక్కి పంపించగలరా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానం తీసుకురావడంతో భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని దొరుకుతోందన్నారు. ఈ రోజుకు కూడా ఎర్రగుంట్లలోని ఓ సిమెంటు కర్మాగారంలో జరిగిన ప్యాకింగ్ కాంట్రాక్టు విషయంలో సొంత కార్యకర్తలతో సంతకాలు పెట్టించుకుని కార్యక్రమాన్ని పూర్తి చేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో 18 మెడికల్ కళాశాలలు మంజూరుకాగా మూడో, నాలుగో పూర్తి చేసి కేంద్రం నిధులు దుర్వినియోగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, ఏఎంసీ అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరు ఎంపీపీగా పుష్పలత

ఎంపీపీగా ఎన్నికైన పుష్పలతకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఆర్డీవో సాయిశ్రీ, ఎంపీడీవో

ముద్దనూరు, న్యూస్‌టుడే: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ ఎన్నిక భారీ పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించారు. ఎంపీపీగా వైకాపాకు చెందిన పుష్పలతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్డీవో సాయిశ్రీ ఎన్నికల అధికారిగా, డీఎఫ్‌వో వినీత్‌కుమార్ పరిశీలకుడిగా వ్యవహరించారు. 9 మంది ఎంపీటీసీ సభ్యుల్లో ఆరుగురు వైకాపా వారు మాత్రమే హాజరయ్యారు. భాజపాకు చెందిన ముగ్గురు రాలేదు. దీంతో కొర్రపాడు గ్రామానికి చెందిన వెన్నపూస పుష్పలతను ఎంపీపీగా ఎన్నుకున్నారు. అనంతరం ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎంపిక రాష్ట్ర వైకాపా కార్యకర్తల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ దస్తగిరి, ఎంపీడీవో రాధాకృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు.

సుపరిపాలన యాత్ర విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌రెడ్డి, నాయకులు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: అటల్-మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన దొరసానిపల్లెలో పార్టీ నాయకులతో సమావేశమై మాట్లాడారు. భారతరత్న, మాజీ ప్రధాని ఎ.బి.వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 11 నుంచి 25వ తేదీ వరకు ఆయన స్ఫూర్తిని యువతలో నింపేందుకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ బస్సు యాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. యాత్ర ఈనెల 13న కడపకు చేరుకుంటుందని, నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నాయకులు జయలక్ష్మి, గురు, నరేంద్ర, కిరణ్‌కుమార్, అస్మద్, గోపిరెడ్డి మురళీరెడ్డి, వెంకటనాయుడు, రవిశంకర్, చెన్నా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం ధరలపై రైతులకు అవగాహన అవసరం

మాట్లాడుతున్న ఎంపీపీ లక్షుమయ్య, ఉపాధ్యక్షుడు బాలనరసింహారెడ్డి ఎంపీడీవో వీరకిషోర్

చాపాడు, న్యూస్‌టుడే: ధాన్యానికి మద్దతు ధరలేక ఆరబోసుకుంటూ రైతులు ఎదురుచూస్తున్నారని, వ్యవసాయశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ధరలపై అవగాహన కల్పించాలని మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించారు. గురువారం మండలాధ్యక్షుడు లక్షుమయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఇప్పటివరకు 900 క్వింటాళ్ల ధాన్యం సేకరించామని ఏవో దేవీపద్మలత చెప్పారు. గత 16నెలలుగా మండలానికి విద్యుత్తుశాఖ ఏఈ లేరని, కింది స్థాయి సిబ్బంది సమావేశాలకు రావొద్దని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సభ్యులు అధికారులను కోరారు.

స్టేషన్‌లో రికార్డుల తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ భావన

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక రెండో పట్టణ ఠాణాను డీఎస్పీ భావన గురువారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. సీఐ సదాశివయ్య, ఎస్.ఐ రాఘవేంద్రరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీపీపీ పనులపై ఎండీకి ఫిర్యాదు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఆర్టీపీపీలో కాంట్రాక్టు పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఏపీ జెన్‌కో ఎండీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు గురువారం గుత్తేదారుడు పంజగళ్ల సూర్యుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల విషయంలో అధికారులు, గుత్తేదారులు లోపాయికారి ఒప్పందాలతో యాజమాన్యానికి నష్టం వాటిల్లే విధంగా వ్యవహరిస్తున్నట్లు వివరించారు. ఉద్యోగులే అధికారులతో ఒప్పందాలను కుదుర్చుకుని బినామీలతో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కావాల్సిన వ్యక్తికి పనులప్పగించేందుకు కొందరు అధికారులు నిబంధనలను కూడా మార్చుతున్నారని ఆరోపించారు. ఎమర్జెన్సీ పేరుతో నామినేషన్ పద్ధతిలో కేటాయిస్తున్నట్లు ఆరోపించారు. ఇక్కడి పనులపై విజిలెన్స్ అధికారులు విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఏపీ జెన్‌కో ఎండీకి, విజిలెన్స్ అధికారులకు లేఖ ద్వారా ఫిర్యాదు చేశానన్నారు. ఈ విషయంపై డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఫిర్యాదు విషయం తన దృష్టి రాలేదని తెలిపారు.

అధ్యాపకుడికి పురస్కారం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్రావు ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఎక్స్‌లెన్స్ అవార్డు పొందారని ప్రిన్సిపల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం వెంకట్రావును పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్‌రావు, అధ్యాపకులు డాక్టర్ సులోచన, తదితరులు పాల్గొన్నారు.

రహదారి.. ప్రమాదకారి

రాజుపాళెం మండలంలోని కొర్రపాడు నుంచి పొట్టిపాడు వెళ్లే దారిలో గత కొన్నిరోజుల కిందట పడిన భారీ వర్షంతో చాలాచోట్ల రోడ్డు కోతకు గురైంది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్నశెట్టిపల్లె నుంచి కుంటదారిలో కనిపిస్తోంది. పొరపాటున వాహనదారులు పక్కకు పోతే మూల్యంచెల్లించుకోవాల్సిన పరిస్థితి కలుగుతోంది. అధికారులు పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని రైతులు వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, రాజుపాళెం**

సూచిక.. ఏ దారీ చూపక

చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి నుంచి మైదుకూరు పట్టణంలోకి మలుపు తిరిగే పురపాలకలోని గుంటూరు కొట్టాలు వద్ద ఏర్పాటు చేసిన నామ పలక సూచిక కింద పడిపోయింది. వాహనం ఢీకొనడంతో చట్రం ఒరిగి అలంకారప్రాయంగా మారింది. మైదుకూరు వైపునకు వెళ్లాలనుకునే వాహనదారులు తికమక పడుతున్నారు. టోల్ వసూలు చేస్తున్న నిర్వాహకులు పేరు పలక సూచికను పునరుద్ధరించాల్సి ఉంది. **-న్యూస్‌టుడే, మైదుకూరు**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

కలిసికట్టుగా అభివృద్ధిలో పోటీ పడదాం

వేంపల్లె, న్యూస్‌టుడే: 'గడచిన నెల రోజులుగా మంచి చరిష్మా ఉన్న నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. పులివెందుల నియోజకవర్గంలో పార్టీకి మంచి ఊపు వచ్చింది' అని తెదేపా మండల పరిశీలకుడు అజ్జుగుట్ట రఘునాథరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపాను వీడి తెదేపాలో చేరుతుండటాన్ని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. తెదేపా నేతలను మానసికంగా, రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలో సొంత పత్రికలో తెదేపా నేతలపై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజలకు మంచి చేసే విషయంలో, అభివృద్ధిలో అందరం కలిసికట్టుగా పోటీ పడదామన్నారు. సమావేశంలో నాయకులు రామమునిరెడ్డి, షబ్బీర్, వేమకుమార్, బాలకృష్ణారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

15న వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్ఠ

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప శివారులోని జేఎంజే కళాశాల వద్ద ఈ నెల 15న మొదటి స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రగిరి నారాయణ తెలిపారు. గురువారం కడపలోని ఆ సంఘం కార్యాలయంలో భూమి పూజకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి పూజ కార్యక్రమానికి అన్ని విధాలా సహకరించిన రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిలకు కృతజ్ఞతలు తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బాలకొండయ్య, రమణయ్య, వెంకటసుబ్బయ్య, పీరభాష్యర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులు దుర్భరం.. కాలువలు అధ్వానం

● నగర ప్రజల అవస్థలు వర్ణనాతీతం

హోంగార్డుల కాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగు

పరిశ్రమల వాడలోని రహదారి దుస్థితి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రకటనలకే పరిమితం అవుతుండటంతో కడప నగరంలోని రహదారులు అధ్వానంగా మారాయి. చాలా కాలనీల్లో రాకపోకలు సాగించేందుకు రహదారులు ఏమాత్రం అనువుగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా కాలనీల్లో, వీధుల్లో సరైన రహదారులు లేకపోవడం నడక కూడా నరకప్రాయంగా మారింది. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నగరంలోని ప్రధాన రహదారులపైనే దృష్టి సారిస్తున్నారు. శివారు కాలనీల ప్రజలను ప్రజాప్రతినిధులు మాటలతో మభ్యపెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ● శ్రీనగర్ నుంచి పుట్టంపల్లెకు వెళ్లే దారి దారుణంగా ఉంది. కొద్ది దూరం వరకు ఎక్కడా కానీ తారు రోడ్డు కనిపించలేదు. రాళ్లు తేలిన మట్టిరోడ్డే కనిపిస్తుంది. ఈ మార్గంపై వాహనదారులు, పాదచారులు వెళ్లాలంటే అవస్థలు పడుతున్నారు. ● కడప పాతబస్టాండులో కంకర తేలిన రోడ్డు ఉండటంతో వాహన చోదకులు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. జీవిత బీమా కార్యాలయం పక్కనున్న దారి మొత్తం గుంతలు పడ్డాయి. పైగా ఆ దారిపై మురుగు చేరడంతో వాహన చోదకులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. ● ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలో రాజంపేట బైపాస్‌రోడ్డు, పాతబస్టాండు అలానే హోంగార్డు కాలనీ, పరిశ్రమలవాడ, శాంతినగర్, బీడీ కాలనీ, పీఎస్ నగర్, ఆటోనగర్ ఇలా పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. శ్రీకృష్ణదేవరాయల కాలనీ నుంచి నగరంలోకి వెళ్లే దారి సగం వరకు మట్టిరోడ్డే. పైగా దారికిరువైపులా ముళ్లపొదలు పెరగడంతో విషసర్పాలు తిరుగుతున్నాయి. ● తిలక్‌నగర్‌లో ఇప్పటికీ సరైన రోడ్లు, మురుగు కాలువలు లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో నివాసాల వద్ద గుంతను ఏర్పాటు చేసుకుని అందులోకి మురుగును వదిలారు. వర్షాకాలం వస్తే మురుగు పొంగి రోడ్లపైకి చేరుతుండటంతో నడిచి వెళ్లాలన్నా కష్టంగా ఉంటోంది. ఎగుడు.. దిగుడు రోడ్లు కావడంతో వాహన చోదకులు అదుపు తప్పి కిందపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. నగరంలోని రోడ్లను బాగు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోరు : నగరంలోని పలు కాలనీల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఏళ్ల తరబడిగా మట్టి రోడ్లపైనే ప్రయాణం సాగిస్తున్నారు. ఎంతో మంది ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు వచ్చి వెళ్తున్నారే కానీ ప్రజల సమస్య గురించి మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి దెబ్బ తిన్న రోడ్లను బాగు చేస్తే వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులుండవు.
- మణి, కడప.

అధికారులు దృష్టి సారించరు : శివారు కాలనీలపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించడంలేదు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కాలువలు లేవు. మురుగు రోడ్లపై పారుతోంది. కాలనీల్లో మట్టిరోడ్లే కనిపిస్తున్నాయి. వర్షాకాలం వస్తే పరిస్థితి అధ్వానంగా మారుతున్నాయి.
- విజయలక్ష్మి, తిలక్‌నగర్, కడప.

న్యాయవాదుల సంఘం దైనందిని ఆవిష్కరణ

భారత న్యాయవాదుల సంఘం దైనందినిని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే : భారత న్యాయవాదుల సంఘం దైనందినిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని గురువారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ గౌరవాన్ని పెంచే బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారత న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సి. సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆనంద్ కుమార్, జిల్లా నాయకులు నాగముని, రాజగోపాల్‌రెడ్డి, అక్బర్ అలీ ఖాన్, వెంకటశివ సుబ్బరామయ్య, నాగభూషణం, సూర్య నారాయణరెడ్డి, ప్రభావతి, ఆయేషా, రాఘవేంద్ర, బాల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన యాత్ర విజయవంతం చేద్దాం : భాజపా

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : ఈ నెల 13న కడపలో జరిగే అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర విజయవంతం చేయాలని జిల్లా భాజపా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కడప ఎన్జీవో కాలనీలో భాజపా కార్యాలయంలో ఆ యాత్రకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న కడప ఎర్రముక్కపల్లెలో అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు మంత్రి సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ రానున్నారన్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. భాజపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరైన యాత్రను జయప్రదం చేయాలని కోరారు. వాజ్‌పేయీను ఆదర్శంగా తీసుకుని మోదీ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణాయాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, శారద, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు విజయ్, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

కడప విద్య, న్యూస్‌టుడే : నగరంలోని యూటీఎఫ్ భవన్‌లో గురువారం ఆ సంఘం కడప మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అంతకుముందు జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు హాజరయ్యారు. నూతన మండల గౌరవాధ్యక్షుడిగా శివశంకర్‌బాబు, అధ్యక్షుడిగా వెంకటరమణయ్య, సహాధ్యక్షులుగా మహబూబ్‌బాషా, సరోజ, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, ట్రెజరర్‌గా మొహమ్మద్ అష్రఫ్ అహ్మద్, కార్యదర్శులుగా ముజీబుర్ రెహమాన్, నాగరాజు, రమణమ్మ, ప్రసూన, లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిలర్లుగా గోపాల్‌రెడ్డి, మాబున్ని, విజయకుమారి, లక్ష్మణరావు, నాగన్న, సూర్యప్రకాశ్, ఆడిట్ కమిటీ కన్వీనర్ మధుసూదన్ ఎన్నికయ్యారు.

ఆత్మవిశ్వాసంతో చదివితే ఉత్తీర్ణత

ఒంటిమిట్ట: పదో తరగతి విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదివితే వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారని ఎంఈవో-2 వల్లూరు బ్రహ్మయ్య పేర్కొన్నారు. ఒంటిమిట్ట, మంటపంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గురువారం తనిఖీ చేశారు. ఎంఈవో-2 మాట్లాడుతూ నిరంతరం పుస్తకాలతో సాధన చేస్తే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. విద్యార్థులు తమపై నమ్మకం పెంచుకోవాలని తెలిపారు. కొటికెవారిపల్లె, కోనరాజుపల్లెలో అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. హెచ్‌ఎంలు రవీంద్రకుమార్, ఐజయ్య పాల్గొన్నారు.

పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ప్రసాద్ డిమాండు చేశారు. గురువారం మండలంలోని ఇందిరానగర్‌లో అర్హులైన పేదలకు దరఖాస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్సీపీ నాయకులు రవి, షద్రక్, బాలస్వామి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

25న సీకే దిన్నెలో సమ్మేళనం

చింతకొమ్మదిన్నె : సీకేదిన్నెలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కండ హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు దుగ్గిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన సీకేదిన్నెలో ఆ సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వం అజరామరం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : వేలాది మంది కరవు బాధితులను అక్కున చేర్చుకుని వారికి అంబలి అందించిన మహనీయుడు బుడ్డా వెంగళరెడ్డి అని, ఆయన దాతృత్వం అజరామరమని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వేశ్వరనాయుడు అన్నారు. గురువారం కడప కలెక్టరేట్‌లో మహాదాత బుడ్డా వెంగళరెడ్డి జీవిత చరిత్రపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఆర్వో మాట్లాడుతూ ఆనాటి కరవులో లక్షల మంది మృతి చెందారన్నారు. అలాంటి విపత్కర పరిస్థితుల్లో వేలాది మందిని ఆదుకున్న చరిత్ర వెంగళరెడ్డిదని, ఆయన నేటి తరానికి ఆదర్శప్రాయులన్నారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రూపకల్పన చేసిన దండా ప్రసాద్‌ను అభినందించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు జనార్దన్‌రాజు, చంద్రారెడ్డి, దేవరకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు తెదేపా నాయకుల విన్నపం

సీఎం చంద్రబాబుకు అర్జీ సమర్పిస్తున్న మండల తెదేపా నాయకులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను వైఎస్సార్ కడప జిల్లాలోనే కొనసాగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మండల తెదేపా నాయకులు విన్నవించారు. మంగళగిరిలోని తెదేపా ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో సీఎంను జడ్పీటీసీ సభ్యుడు అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, నాయకులు ఎస్వీ రమణ, వెంకటరమణ, ఈశ్వరయ్య, వెంకటయ్య, ఎంపీటీసీ బాషాతోపాటు మరికొందరు కలిసి అర్జీలు సమర్పించారు. నాయకులు గజ్జల శ్రీనివాసులురెడ్డి, కట్టా సుబ్బరాయుడు, చంద్రపాల్ పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను వైఎస్సార్ కడప జిల్లాలో కొనసాగిస్తామని ప్రభుత్వం నుంచి అధికారికంగా ప్రకటన వచ్చే దాకా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఐకాస నాయకులు తెలిపారు. ఒంటిమిట్టలో ఆరో రోజు గురువారం పాటూరు గంగిరెడ్డి, పందేటి గురుజీవర్మ, అరవ సుబ్బారెడ్డి, టక్కోలు వెంకటసుబ్బారెడ్డి, ఒంటిమిట్ట వెంకటసుబ్బయ్య, మామిడి మురళీమోహన్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు రామదాసు, యానాదయ్య, రఘురామిరెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు ఉండాలని ఎంపీపీ కల్లూరు రఘునాథరెడ్డి అన్నారు. గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. అధికారులు కూడా వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. ఎంపీటీసీ సభ్యుడు రాఘవ మాట్లాడుతూ సకాలంలో విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న కడప ఎమ్మెల్యే మాధవి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : కడప అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు కడప ఎమ్మెల్యే మాధవి భూమి పూజ చేశారు. గురువారం కడప నగరంలోని నాల్గో డివిజన్‌లోని ఆర్కేనగర్‌లో రూ.41.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.4 లక్షలతో డ్రైనేజీ కల్వర్టులు, రూ.4.2 లక్షలతో తాగునీటికి కోసం బోర్‌వెల్ నిర్మాణానికి ఎమ్మెల్యే మాధవి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎఫ్‌సీఓఎఫ్ రాష్ట్ర ఛైర్మన్ యాటగిరి రాంప్రసాద్, నాయకులు రాజా, వెంకటేష్, వినోద్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. ● 47వ డివిజన్ పరిధిలోని శాస్త్రినగర్‌లో ఎమ్మెల్యే మాధవి 'మన కడప.. స్వచ్ఛ కడప' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంకు సేవలపై కళాజాత ప్రదర్శన

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే : జిల్లా సహకార బ్యాంకు తమ సేవలను అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో కళాజాత ప్రదర్శన నిర్వహిస్తోంది. గురువారం కమలాపురం డీసీసీ బ్యాంకు అధికారి వీరశేఖర ఆధ్వర్యంలో గోనుమాకులపల్లె, ఓబులరెడ్డిపల్లె గ్రామాల్లో బ్యాంకు సేవలను కళాజాత సభ్యులు ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో గోనుమాకులపల్లె సహకార పరపతి సంఘం సీఈవో దేశాయిరెడ్డి పాల్గొన్నారు.

బస్‌షెల్టర్‌లో నిరీక్షిస్తే కాళ్లనొప్పులే!

ఎక్కడైనా బస్‌షెల్టర్‌లో ప్రయాణికులు బస్సు కోసం నిలబడి నిరీక్షించకూడదని కుర్చీలను ఏర్పాటు చేస్తారు. కానీ కడప కోటిరెడ్డి కూడలి వద్ద ఉన్న బస్ షెల్టర్‌లో మాత్రం కుర్చీలు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రయాణికులు గంటల తరబడి నిల్చొని బస్సు కోసం నిరీక్షించలేక ఇబ్బందులు పడుతున్నారు. నడుము వాల్చేందుకు కుర్చీలు లేక అవస్థలు పడుతున్నామని, కాళ్ల నొప్పులు భరించలేక నేలపై కూర్చుంటున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ బస్ షెల్టర్‌లో రాయచోటి, చిత్తూరు, మదనపల్లె, బెంగళూరు తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షిస్తుంటారు. సంబంధిత అధికారులు స్పందించి కుర్చీలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కడప (చిన్నచౌకు)**

నిరుద్యోగ భృతి అమలుకు డిమాండ్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : 'ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదు' అని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్న, శివకుమార్ ఆరోపించారు. గురువారం కడపలోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో 46,371 మంది నిరుద్యోగులున్నట్లు లెక్కలు చెబుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో నిరుద్యోగులున్నారన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అనేక హామీలిచ్చారని, కానీ అమలు చేయలేదన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇవ్వాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షుడు పెద్దన్న, సహాయ కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.

విద్యార్థులకు ఆటపాటలూ ముఖ్యమే

లింగాల: విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాదు.. ఆటపాటలు కూడా ముఖ్యమేనని ఎస్సై జగదీశ్వరరెడ్డి పేర్కొన్నారు. అప్పుడే విద్యార్థుల్లో ఆరోగ్యంతో పాటే పరిపక్వత వస్తుందన్నారు. గురువారం మండలంలోని వెలిదండ్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులకు, మహిళలకు ప్రత్యేక చట్టాలున్నాయని.. వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆపద సమయాల్లో ఫోన్ చేస్తే తక్షణం స్పందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలువ నిండా జంబు.. పారని నీరు

పులివెందుల బ్రాంచి కెనాల్ (పీబీసీ) జంబుతో నిండడంతో పంట పొలాలకు ముప్పు వాటిల్లుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో సాగులో ఉన్న పంటలకు సాగునీరందించేందుకు పీబీసీతోపాటు లింగాల కుడికాలువ నిర్మించారు. ప్రస్తుతం కాలువ జంబుతో నిండిపోయింది. రెండేళ్ల కిందట మట్టి, జంబును తొలగించినా తిరిగి పూర్వపు పరిస్థితికి చేరింది. ఉప కాలువల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పైనుంచి మట్టి కాలువలో జారిపడుతుండడంతో పూడికతోపాటు జంబు పెరిగిపోతోంది. దీంతో వేంపల్లె మండలానికి సాగు నీరందడంలేదు. సమస్యను పీబీసీ ఈఈ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా జంబుతోపాటు మట్టిని తొలగించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. నిధులు రాగానే పనులు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, వేముల**

తిరుమలకు పాదయాత్ర

లింగాల : వర్షాలు బాగా కురవాలని, పంటలు పండాలని ఆకాంక్షిస్తూ కర్ణపాపాయపల్లె, గుణకనపల్లె, పెద్దకుడాల, లింగాల గ్రామాలకు చెందిన వంద మంది భక్తులు గురువారం కాలినకడన తిరుమల వెళ్లారు. గండి, రాయచోటి మీదుగా పాదయాత్రతో తిరుమలకు చేరుకుని స్వామి సన్నిధిలో పూజలు నిర్వహిస్తామని భక్తులు తెలిపారు.

తహసీల్దార్‌కు వీఆర్‌ఏల వినతి

వీరపునాయునిపల్లె : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16న మంగళగిరి సీసీఎల్ఏ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వీఆర్‌ఏల సంఘం రాష్ట్రకార్యదర్శి ఈశ్వరయ్య తెలిపారు. మండలంలోని వీఆర్ఏలు మహాధర్నాలో పాల్గొనేలా అవకాశం ఇవ్వాలని తహసీల్దారు లక్ష్మీదేవికి మండల వీఆర్‌ఏలు వెంకటసుబ్బయ్య, పుల్లయ్య, బోగాది, ముస్తఫా, కేశవ, అరుణకుమారి, గోపాల్ తదితరులు విన్నవించారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను బద్వేలు డివిజన్ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య, ఏఓ శ్యామ్‌బాబుతో కలిసి గురువారం తనిఖీ చేశారు. దుకాణాలలో నిల్వలు.. రికార్డుల్లో వివరాలు పరిశీలించారు. గోదాములలోని ఎరువులను పరిశీలించి.. రైతులకు రసీదులు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందుల పట్టణ ఎస్ఐగా తిమోతి గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం పులివెందుల డీఎస్పీ మురళీనాయక్, పట్టణ సీఐ సీతారామిరెడ్డిలను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

మత్తు జోలికి వెళ్లొద్దు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : యువత మత్తు జోలికి వెళ్లొద్దంటూ ఈగల్ అధికారులు సూచించారు. గురువారం నగరంలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తు, గంజాయి జోలికి వెళ్తే కలిగే నష్టాలను తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కడప నగరాన్ని మత్తురహిత నగరంగా మార్చాలన్నారు.

కడప ఏడురోడ్లు, చెన్నూరు : చెన్నూరు మండల పరిధిలోని రామనపల్లె, చిన్నమాసుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలల్లో మాదక ద్రవ్యాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు, లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఈగల్ సిబ్బంది విద్యార్థులు

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

వేంపల్లెలో గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ రీజియన్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు

వేంపల్లె, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటమే ఎస్టీయూ లక్ష్యమని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) లక్ష్యమని ఆ సంఘ రీజియన్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి అన్నారు. వేంపల్లెలోని ఎస్టీయూ కార్యాలయంలో గురువారం ఈ నెల 13, 14 తేదీల్లో కడప జడ్పీ సభా భవనంలో జరిగే 79వ రాష్ట్ర మహాసభలు, విద్యా సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంక్షేమానికి ఎస్టీయూ నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, గోవిందు, కుళాయిబాబు, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, జనార్దన్‌రెడ్డి, మహబూబ్‌బాషా, సుబ్రహ్మణ్యం, ధర్మారెడ్డి, గోవర్ధన్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో సమస్యల వెల్లువ

వల్లూరు, న్యూస్‌టుడే : వల్లూరులోని తెదేపా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సమస్యలపై అర్జీలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యే అర్జీదారులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉదయం ప్రారంభమైన అర్జీల స్వీకరణ సాయంత్రం 4 గంటల వరకూ కొనసాగింది. మూడు వందలకు పైగా అర్జీలు రాగా వీటిలో అధిక శాతం గృహాలు, పింఛన్ల కోసం కాగా, మిగతావి భూ సమస్యలపై వచ్చినట్లు అధికారులు తెలిపారు. వచ్చిన అర్జీలలను శాఖల వారీగా సంబంధిత అధికారులకు పంపుతామన్నారు. వల్లూరు సచివాలయ సిబ్బందిలో కొంతమంది పనితీరుపై తీవ్ర ఆరోపణలు రావడంతో పద్ధతి మార్చుకోవాలని ఎమ్మెల్యే వారిని మందలించారు. తహసీల్దారు శ్రీవాణి, ఎంపీడీవో రఘురామ్, సహకార సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి

భక్తిశ్రద్ధలతో భాగవత పఠనం

శ్రీకృష్ణ ఆలయంలో పూర్ణ కలశంతో పూజలు నిర్వహిస్తున్న భాగవత సప్తాహులు

పులివెందుల, న్యూస్‌టుడే : భాగవతం చదవడం ద్వారా సమాజ హితులవుతామని భాగవత ప్రియులు, గీతామందిరం భాగవత పండితులు శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. గత 7 రోజులుగా పులివెందుల పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయంలో భాగవత పఠనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా మహిళలు పూర్ణ కలశంతో ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భాగవతంలోని అంతిమ పర్వాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కె.వెలమవారిపల్లెకు చెందిన హృషీకేష్ అనే 6 ఏళ్ల బాలుడు భాగవతంలోని శ్లోకాలను చూడకుండా పఠించడంతో అందరూ ప్రశంసించారు.

హిందూ సమ్మేళనం రేపు

వేంపల్లె : పట్టణంలోని కడపరోడ్డు కల్యాణ మండపంలో ఈ నెల 13న నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వేంపల్లెలో ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మేళనానికి కడప చిన్మయ మిషన్ పీఠాధిపతి తురియానంద సరస్వతి, తిరుపతి శ్రీనివాసమంగాపురం లలితాపీఠ వ్యవస్థాపక పీఠాధిపతి స్వరూపనందగిరి హాజరవుతున్నారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్రతినిధులు జై శ్రీరామ్ అంటూ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.

KVB Karur Vysya Bank Smart way to bank
42వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఖాతాదారుల సేవయే పరమావధిగా విశిష్ట సేవలందిస్తున్న "కరూర్ వైశ్యా బ్యాంక్" కడప శాఖ నేటికి 41 సంవత్సరములు పూర్తిచేసుకొని 42వ సంవత్సరములోనికి అడుగెడుతున్న శుభసందర్భంగా బ్రాంచి సీనియర్ మేనేజర్ శ్రీ సురేష్ మంచిరాజు గారికి మరియు సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ సురేష్ మంచిరాజు గారు
సీనియర్ మేనేజర్, కరూర్ వైశ్యా బ్యాంక్, కడప బ్రాంచి
Mobile : 9573339090, 9440923556
M.S.Sreenivasa Reddy, B.E., MIE., FIV
Chartered Engineer, Approved Panel Valuer for Banks & Income Tax / Wealth Tax Valuer
Office : # 21, MPL Corp. Complex, Beside Traffic P.S, Maruthi Nagar, Kadapa. E-mail: ermsreddy5@gmail.com

KVB Karur Vysya Bank
42వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఖాతాదారుల సేవయే పరమావధిగా విశిష్ట సేవలందిస్తున్న "కరూర్ వైశ్యా బ్యాంక్" కడప శాఖ నేడు 42వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా బ్రాంచి మేనేజర్ గారికి మరియు సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ సురేష్ మంచిరాజు గారు
సీనియర్ మేనేజర్
M/s SRI VIJAYA DURGA DECORTICATOR
Mfrs: GROUND NUT SEEDS, GROUND NUT OIL
D.No.33/43-1-1, Gandi Road, KADAPA - 516002, (A.P.)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

KVB Karur Vysya Bank Smart way to bank
42వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఖాతాదారుల సేవయే పరమావధిగా విశిష్ట సేవలందిస్తున్న "కరూర్ వైశ్యా బ్యాంక్" కడప శాఖ నేటికి 41 సంవత్సరములు పూర్తి చేసుకొని 42వ సంవత్సరములోనికి అడుగెడుతున్న శుభసందర్భంగా బ్రాంచి సీనియర్ మేనేజర్ శ్రీ సురేష్ మంచిరాజు గారికి మరియు సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ సురేష్ మంచిరాజు గారు
సీనియర్ మేనేజర్
కరూర్ వైశ్యా బ్యాంక్, కడప బ్రాంచి.
Arshiya
With Best Compliments
A1 Modern Rice Mill
Managing Partner
S.Khadeer Ahammed
Sorted Rice Stared Broken
Railway Station Road, Opp LIC, Kadapa.
Factory : Patha Kadapa bypass, Kadapa, Cell : 9849151355.

(c) eenadu